ఈ-నారి.. చూపేను వెలుగు దారి!

జి.మాడుగుల, న్యూస్‌టుడే: గ్రామీణ పేదరిక నిర్మూలనకు, మహిళా సాధికారతకు ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వెలుగు కార్యాలయాల్లో ఈ-నారీలు, సీఆర్‌పీల నియామకంతో స్వయం సహాయక సంఘాల వ్యవస్థకు కొత్త ఊపిరిపోస్తోంది. గ్రామస్థాయిలో మహిళలతో నేరుగా పనిచేసే ఈ-నారీలు, సంఘాల పనితీరు పటిష్ఠం చేయడంలో కీలక పాత్ర పోషించనున్నారు. స్వయం సహాయక సంఘాల సమావేశాలు క్రమబద్ధంగా నిర్వహించడం, పొదుపు, రుణాల నిర్వహణపై అవగాహన కల్పించడం, మహిళలను ప్రభుత్వ పథకాలతో అనుసంధానం చేయడం వంటి బాధ్యతలు వీరికి అప్పగించారు. ఇక సీఆర్‌పీలు (కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్) అనుభవం కలిగిన సంఘ సభ్యులుగా, మార్గదర్శకులుగా వ్యవహరించనున్నారు. బాగా పనిచేస్తున్న సంఘాల అనుభవాన్ని వెనుకబడిన గ్రామాలకు తీసుకెళ్లి, జీవనోపాధి కార్యక్రమాలపై శిక్షణ ఇవ్వడం, వ్యవసాయం, పశుపోషణ, చిన్న వ్యాపారాల అభివృద్ధికి దిశానిర్దేశం చేయడం వీరి విధులు.

మహిళలను ఆర్థికంగా సొంత కాళ్లపై నిలబడేలా చేయడం, స్వయం సహాయక సంఘాలను గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాదిగా నిలబెట్టడం, బ్యాంకులు, ప్రభుత్వ శాఖలు, సంఘాల మధ్య వారధిగా ఈ-నారి, సీఆర్‌పీలు వ్యవహరించనున్నారు. దీంతో మహిళా సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల లబ్ధి నేరుగా అర్హులైన పేద కుటుంబాలకు చేరే అవకాశం ఉంది.

జిల్లాలో గ్రామైక్య సంఘాలు : 1,099
స్వయం సహాయక సంఘాలు : 22,011
ఈ-నారీలు : 2166 మంది
సీఆర్‌పీలు : 554 మంది

మరింత చురుగ్గా కార్యకలాపాలు..: ప్రతి గ్రామైక్య సంఘం పరిధిలో సంఘాల పనితీరు మెరుగుపడేలా ఈ-నారీలు నిత్యం పర్యవేక్షణ చేయనున్నారు. సీఆర్‌పీలు అనుభవాధారిత మార్గదర్శకులుగా పని చేయనున్నారు. భారీ సంఖ్యలో మహిళా ప్రతినిధులను నియమించడం ద్వారా స్వయం సహాయక సంఘాల కార్యాకలాపాలు మరింత చురుగ్గా మారతాయి.
– వీరభద్రరావు, వెలుగు ఏపీఎం, జి.మాడుగుల

సైక్లోథాన్‌కు ఘన స్వాగతం

సీఐఎస్ఎఫ్ బృందం చేపట్టిన 'వందేమాతరం తీర సైక్లోథాన్-2026' శుక్రవారం సాయంత్రం విశాఖ చేరుకుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, పలువురు అధికారులు ఘన స్వాగతం పలికారు. –ఈనాడు, విశాఖపట్నం

అడవికి ఆహ్వానం.. అదిరే ఆతిథ్యం!

చివరిదశకు చేరిన ఎకో టూరిజం ప్రాజెక్టు పనులు

ఈనాడు డిజిటల్, పాడేరు: ప్రకృతి ఒడిలో సేదదీరే విధంగా అనంతగిరి అటవీ ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న ఎకోటూరిజం ప్రాజెక్టు పనులు తుదిదశకు చేరుకున్నాయి. పర్యాటకాన్ని ప్రోత్సహించేలా, స్థానిక గిరిజనులకు జీవనోపాధి కల్పించేలా ఈ ప్రాజెక్టును తీర్చిదిద్దుతున్నారు. పర్యాటకులను ఆకట్టుకునేలా ఇక్కడ బ్రిడ్జిలు, హట్స్, కాటేజీలు నిర్మిస్తున్నారు. విశాఖ నుంచి అరకు వెళ్లే దారిలో అనంతగిరి మండలం మర్రిగడ వద్ద అటవీ ప్రాంతం, కాఫీ తోటల మధ్య నిర్మిస్తున్నారు. గతంలో ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 4.70 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వ హయాంలో ఈ పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ ఊపందుకున్నాయి.

గత ప్రభుత్వంలో అందని నిధులు

గత ప్రభుత్వంలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిని కనీసం పట్టించుకోలేదు. ఈ ఎకో పార్కుకు నిధులు సక్రమంగా అందలేదు. ఫలితంగా పనుల్లో తీవ్ర జాప్యం జరిగింది. దీంతోపాటు అధికారుల బదిలీలతో ఈ పనుల పర్యవేక్షణ గాడితప్పింది. పూర్తయిన కాఫీ హౌస్ నిర్వహణను స్థానిక వన సంరక్షణ సమితికి (వీఎస్ఎస్) అప్పగించినా మూడు రోజుల ముచ్చటగానే మారిపోయింది. వీటి గురించి స్థానికులకు అవగాహన లేకపోవడం, వ్యవసాయ పనులకే గిరిజనులు ఆసక్తి చూపడంతో కాఫీ హౌస్ నిర్మించలేకపోయారు.

కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత నిధులు విడతల వారీగా విడుదల చేయడంతో పనులు చకచకా జరుగుతున్నాయి. కాటేజీలు, ఉడ్ రెస్టారెంట్లు, సీతాకోక చిలుకల పార్క్ నిర్మాణం పూర్తయింది. మరుగుదొడ్లు, చెక్క బ్రిడ్జిలు, ప్రత్యేక ఆకర్షణగా సెల్ఫీ పాయింట్ల నిర్మాణం జరుగుతోంది.

ఇవీ ఇక్కడ ప్రత్యేకతలు..

- ఇక్కడకు వచ్చే పర్యాటకులకు చెట్ల మధ్యనే ఆతిథ్యం ఇచ్చేలా జంతువుల పేర్లతో చెక్క కాటేజీలను నిర్మించారు. చెట్లపైనే హట్స్ వేసి వాటిలోనే బస చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. రూ. 40 లక్షల చొప్పున వెచ్చించి ఎనిమిది కాటేజీలు, రూ. 55 లక్షలతో మరో రెండు ప్రత్యేక వసతి గృహాలు ఏర్పాటు చేశారు.
- పార్క్‌లో ఏర్పాటు చేసే బ్రిడ్జిలు, సెల్ఫీ పాయింట్లు, హట్స్ ఎక్కువ కాలం మన్నిక వచ్చేందుకు బెంగళూరు నుంచి తెచ్చిన కర్రలతో నిర్మిస్తున్నారు.

ఇక్కడ జీవవైవిధ్యం గురించి అవగాహన కల్పించేలా ప్రత్యేక స్టడీ సెంటర్, సీతాకోక చిలుకల పార్క్, ఔషధ మొక్కల వనం, వాచ్‌టవర్ ఏర్పాటు చేస్తున్నారు.

ఎకోపార్క్‌లో కాఫీ స్టాల్

- మన్యంలో లభించే పనస, చింతపండు, తదితర అటవీ ఫలసాయం, సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులను అక్కడ విక్రయించుకునేలా ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నారు.

నెలాఖరులోగా పనులు పూర్తి..: ఎకో ప్రాజెక్టుకు సంబంధించిన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. బయట నుంచి వచ్చే పర్యాటకులను ఆకర్షించేలా తయారు చేస్తున్నాం. బయట నుంచి కుటుంబ సమేతంగా వచ్చినా బస చేసేందుకు సకల సౌకర్యాలు కల్పించేలా దీనిని నిర్మిస్తున్నాం. విద్యుత్తు పనులు, చెక్క వంతెనల నిర్మాణం చేయాల్సి ఉంది. ఈ నెలాఖరుకు పనులన్నీ పూర్తి చేస్తాం. మార్చిలో పార్క్ ప్రారంభిస్తాం. – ఉమామహేశ్వరి, డీఎఫ్ఓ, అల్లూరి

ఈ పంట.. మాదేనంట!

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి అనుబంధంగా నడుస్తున్న సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులంతా.. కోర్సులో భాగంగా వ్యవసాయంలో మెలకువలు నేర్చుకుంటుంటారు. రైతుల తరహాలోనే వీరు కొంత వ్యవసాయ క్షేత్రాలను తీసుకుని అందులో వివిధ రకాల పంటలు పండిస్తుంటారు. వ్యవసాయ విద్యలో ఇది ఒక భాగమే ఎటువంటి రసాయనిక ఎరువులూ వినియోగించకుండా కేవలం ఘనబీజామృతం వంటి విధానాలతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. అన్ని రకాల కాయగూరలు, ఆకుకూరలు పండిస్తున్నారు. ఇక్కడ వ్యవసాయ పాలిటెక్నిక్‌లో చదువుతున్న విద్యార్థులంతా వసతిగృహంలో భోజనశాలను వారే స్వయంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన కాయగూరలన్నీ వారికి సరిపడా వినియోగించుకోగా.. మిగిలినవి విక్రయిస్తున్నారు. ఇలా విద్యార్థులు పండించిన సేంద్రియ కాయగూరలను వారే వినియోగించుకోవడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలూ తలెత్తడం లేదు. మిగిలిన కాయగూరలను విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని భోజనశాల నిర్వహణకు వినియోగిస్తున్నారు. గిరిజన రైతులను పూర్తిగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి.. వారి పంటలకు మంచి ఆదాయం, గుర్తింపు తీసుకురావాలన్న లక్ష్యంతోనే తాము విద్యార్థులతో ఈ పంటలు పండించి.. ప్రదర్శనా క్షేత్రాల్లో సాగు చేయిస్తున్నట్లు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పలస్వామి తెలిపారు.

సేంద్రియ విధానంలో పండించిన టమాటాలతో విద్యార్థులు

మలివయసులో అండగా..

అనంతగిరి/గ్రామీణం, న్యూస్‌టుడే: అటల్ పింఛన్ యోజనను మరో ఐదేళ్లపాటు కొనసాగించేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. అసంఘటిత రంగ కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ పథకంతో వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. వృద్ధాప్యంలో వారికి, అనంతరం వారి కుటుంబ సభ్యులకు ఈ పథకం ద్వారా భరోసా లభించనుంది.

అర్హులు వీరు..

▼ ఆదాయపుపన్ను చెల్లించే వారు మినహా 18-40 ఏళ్లలోపు వయసు వారు అర్హులు. ▼ చందాదారు మరణిస్తే నామినీకి అదే మొత్తంలో పింఛన్‌తోపాటు నిధి మొత్తాన్ని చెల్లిస్తారు. ▼ ఏకమొత్తంలో రూ. 8.5 లక్షల వరకు నామినీకి చెల్లించే వెసులుబాటు ఉంటుంది. ▼ ఎంచుకున్న ప్రకారం నెలవారీ, మూడు, ఆరు నెలల్లో వాయిదా సొమ్ము బ్యాంకు లేదా తపాలా ఖాతా నుంచి పింఛను పథకంలోకి వెళ్తాయి. ఇలా చెల్లించిన సొమ్ము ఆధారంగా ప్రతి నెలా రూ. వెయ్యి నుంచి రూ. 5 వేల వరకు పింఛను పొందేందుకు అవకాశం ఉంటుంది.

▼ 18 ఏళ్ల వయస్సు ఉన్నవారు నెలకు రూ. 210 చెల్లిస్తే 60 ఏళ్ల అనంతరం వారికి రూ. 5 వేల వరకు పింఛన్ వస్తుంది.

▼ 39 సంవత్సరాల వయస్సు వారైతే రూ. 1313 వరకు చెల్లించాలి.

▼ అన్ని తపాలా కార్యాలయాలు, ప్రభుత్వ రంగ బ్యాంకుల్లో ఖాతా ఉన్నవారు దరఖాస్తు సమర్పించాలి.

హోటళ్ల ఏర్పాటుకు రాయితీలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు హోటల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తే.. ప్రభుత్వం 45 శాతం రాయితీ అందించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఆర్. వి. రమణరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ రంగానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు చెప్పారు. హోటల్ నిర్మించేందుకు అవసరమైన భూమి, ఫర్నిచర్, వంట సామగ్రిని పెట్టుబడి కింద పరిగణించి 45 శాతం రాయితీ అందించనున్నట్లు చెప్పారు. విద్యుత్తు ఛార్జీలలోనూ యూనిట్‌కు రూ. 1.5 చొప్పున చొప్పున ఐదు సంవత్సరాల వరకూ రాయితీ వర్తిస్తుందన్నారు. కలెక్టర్ అధ్యక్షతన దరఖాస్తుల పరిశీలన జవాబుదారీతనంగా, పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఔత్సాహికులు అదనపు వివరాల కోసం జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

గంజాయి గుప్పు
చిన్నప్యాకెట్లుగా విక్రయాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయి. మన్యం నుంచి గుట్టుగా గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా చిన్నచిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తున్నారు. వీటి ధర తక్కువగా ఉండడంతో యువత సులువుగా అలవాటు పడుతున్నారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో గంజాయి తాగుతూ పట్టుకున్న వారిని పోలీసులు ఆరా తీస్తుండగా అనకాపల్లిలో కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నారు. జిల్లాకు చెందిన వారే కాకుండా విశాఖపట్నానికి చెందిన వారు కూడా ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల ఓ కళాశాల వద్ద పట్టుబడిన నిందితుల నుంచి సమాచారం రాబట్టగా... పట్టణంలోని కృష్ణాపురానికి చెందిన ఒకరి నుంచి కొనుగోలు చేసినట్లు చెప్పారు. పోలీసులు గాలిస్తున్నారని తెలిసి అమ్మకందారుడు పరారయ్యాడు. అనకాపల్లిలోని అండర్ బ్రిడ్జి సమీపాన ఒక మహిళ యువతకు గంజాయిని ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మహిళను పట్టణ పోలీస్ స్టేషన్‌కు రప్పించి హెచ్చరించినా మార్పు రాలేదు. ఇటీవల కాలంలో అచ్యుతాపురం, పరవాడలలో గంజాయి తాగుతూ పట్టుబడిన యువకుల సమాచారంతో ఆ మహిళను అరెస్ట్ చేశారు. పట్టణంలో క్రమేపీ ఇలా చిన్నప్యాకెట్లుగా విక్రయాలు సాగిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది.

తాగే వారిపైనా కేసులు: గంజాయికి అలవాటు పడిన యువకులను గుర్తిస్తున్న పోలీసులు వీరితో ఈ అలవాటు మాన్పించేందుకు అనకాపల్లిలో వ్యసన విముక్తి కేంద్రానికి తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి మందులు అందిస్తున్నారు. ఇటీవల ఓ యువకుడికి గంజాయి వ్యసనం మాన్పించారు. ఇంతకాల అమ్మకాలు చేస్తున్న వారిపై కేసులు పెడుతూ.. తాగే వారిని చూసీచూడనట్లు వ్యవహరించేవారు. ఇక నుంచి తాగేవారిపైనా కేసులు పెట్టాలని నిర్ణయించారు. నిందితులకు రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గంజాయి తాగితే శిక్ష తప్పదనే విషయం ప్రచారం చేస్తున్నారు.

ప్రత్యేక నిఘా: గంజాయిని ప్యాకెట్ల రూపంలో తయారు చేసి అమ్మకాలు చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాం. అండర్ బ్రిడ్జి సమీపంలోని మహిళను అరెస్ట్ చేశాం. ఇంకా ఎక్కడెక్కడ అమ్మకాలు జరుగుతున్నాయనే దానిపై నిఘా పెట్టాం. వీటి అమ్మకాలపై సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచి విచారణ చేస్తాం.
– ప్రేమ్‌కుమార్, అనకాపల్లి పట్టణ సీఐ

కాబోయే అమ్మ ఆరోగ్యానికి ఆసరా!

నక్కపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలోని గర్భిణుల్లో ఎక్కువగా కనిపించే ఆరోగ్య సమస్య రక్తహీనత. తగినంత పోషకాహారం తీసుకోకపోవడంతో పెద్ద సంఖ్యలో గర్భిణులు రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కోసం ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్‌సీఎం) ఇంజక్షన్లను గర్భిణులకు ఇవ్వాలని నిర్ణయించింది.

ఆరోగ్య కేంద్రం వివరం	ఏడాదికి జరిగే కాన్పులు (సుమారు)
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(46)	15200
సామాజిక ఆసుపత్రులు (8)	10200

గర్భిణులకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తోంది. కానీ పలు కారణాలతో చాలామంది వీటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు. ఫలితంగా రక్తహీనత బారిన పడుతున్నారు. దీనివల్ల కాన్పు సమయంలో తల్లీబిడ్డల ప్రాణానికే ప్రమాదం. కాన్పు తర్వాత రక్తం బాగా తక్కువగా ఉన్నవారికి ప్రభుత్వాసుపత్రుల్లో ఐరన్ సుక్రోజు సూదిమందు వేసేవారు. బాలింతలు ఆసుపత్రికి ఎక్కువ సార్లు రాకపోకలు సాగించడం కష్టంగా ఉండటంతో సమస్య పరిష్కారంలో భాగంగా ఏడాది కిందట వైద్య, ఆరోగ్య శాఖ పెద్ద ఆసుపత్రుల్లో ఎఫ్‌సీఎం ఇంజక్షన్లను అందుబాటులో ఉంచింది. ఈ ఇంజక్షన్ ధర బయట మార్కెట్‌లో ఒక్కోటి రూ. 1500 వేల వరకు ఉంటోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో వీటికి రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ ఇంజక్షన్ ఒక ట్రెండు సార్లు వేయించుకుంటే తద్వారా రక్తహీనత సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది.

ఇంతవరకు బాలింతలకు మాత్రమే ఇస్తున్న ఎఫ్‌సీఎం ఇంజక్షన్లను ప్రభుత్వం గర్భిణులకూ ఇవ్వాలని నిర్ణయించింది. వీరికి కూడా అవసరాన్ని బట్టి ఇచ్చేలా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 55 ఉండగా, ఇందులో 46 చోట్ల మాత్రమే కాన్పులు జరుగుతున్నాయి. జిల్లా, ఏరియా ఆసుపత్రి సహా సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఎనిమిది ఉన్నాయి. ఏటా వీటన్నింటి పరిధిలో 25 వేలకు పైగా కాన్పులు జరుగుతున్నాయి. తాజా నిర్ణయంతో వందలాది మంది గర్భిణులకు మేలు చేకూరనుంది. ఇంజక్షన్ అవసరమైన గర్భిణులను తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లలో సమీప ఆసుపత్రికి తరలించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది.

వైద్యపరీక్షల కోసం నక్కపల్లి ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు

పూర్తి ఆదేశాలు రాగానే: రక్తహీనత త్వరగా తగ్గేందుకు ఎఫ్‌సీఎం ఇంజక్షన్లు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ఎవరైనా సరే పోషకాహారాన్ని సరిపడా తీసుకుంటే మందులు, ఇంజక్షన్ల అవసరం ఉండదు. ఆహారంపై శ్రద్ధ పెట్టకపోతేనే రక్తహీనత ఇతర అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఈ దిశగా ప్రతిఒక్కరూ ఆలోచించాలి. ప్రభుత్వ నిర్ణయంతో గర్భిణులకు చాలా మేలు జరుగుతుంది. పూర్తిస్థాయి ఆదేశాలు రాగానే వీరికి ఇంజక్షన్లు ఇస్తాం.
– డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, డీసీహెచ్

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు 8 నుంచి

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి లీప్ యాప్ క్రీడా పోటీలు ఈ నెల 8, 9 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రామకృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు, మహిళలకు త్రోబాల్ పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ముంచంగిపుట్టు మండలానికి చెందిన ఉపాధ్యాయులు కిముడు సింహాద్రి, మేనేజర్‌గా వ్యాయమ సంచాలకులు పాంగి సూరిబాబు వ్యవహరించనున్నట్లు తెలిపారు. మహిళల త్రోబాల్ పోటీలకు కెప్టెన్‌గా గాంధీనగర్ పాఠశాల పీఈటీ చిన్నమ్మి.. మేనేజర్‌గా జి.మాడుగుల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కుమారి రాజులమ్మను నియమించినట్లు పేర్కొన్నారు.

పది పరీక్ష ఫీజు చెల్లింపు గడువు 12

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఈ ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్ష ఫీజును తత్కాల్ ద్వారా వెయ్యి రూపాయల అదనపు రుసుంతో చెల్లించేందుకు ఈ నెల 12 వరకు గడువు పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు గతంలో పరీక్ష తప్పిన విద్యార్థులు www.bseap.org వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చన్నారు.

కె.కోటపాడులో జాబ్‌మేళా 10న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా కె.కోటపాడు అయ్యన్న డిగ్రీ కళాశాలలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఈ సంస్థ అధికారి ఎన్. గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. 20 బహుళజాతి కంపెనీలతో జరిగే జాబ్‌మేళాకు పదో తరగతి, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ చదువుకొని, 18 నుంచి 40 ఏళ్ల వయస్సు ఉన్న యువతీ, యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. వివరాలకు 79811 02224 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

గూడెం పట్టుపట్టి.. బడికి గూడుకట్టి!

ఒకప్పుడు విద్యను నిర్లక్ష్యం చేసే గిరిజనులు నేడు అదే విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామంలో అందరూ చేయి చేయి కలిపి శ్రమదానంతో చక్కని విద్యాలయాన్ని సమకూర్చుకుని మరికొందరికి ఆదర్శంగా నిలిచారు. ఇందుకు రోలుగుంట మండలంలోని అర్ల పంచాయతీ శివారు గదబపాలెం లోని ప్రాథమిక పాఠశాలే నిదర్శనం. మండలంలోని గిరిజన పంచాయతీ అయిన అర్ల శివారు గదబపాలెంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకూ 9 మంది పిల్లలు చదువుతున్నారు. వీరికి సరైన వసతి లేక ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నారు. పాఠశాల భవనం లేక ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడానికి వచ్చేవారు కాదు. గతంలో సుమారు రూ. 30 లక్షల అంచనా వ్యయంతో ఓ భవనాన్ని మంజూరు చేశారు. కాని మధ్యలోనే పనులను నిలిపివేశారు. ఈ దుస్థితిని గుర్తించిన గ్రామస్థులంతా రేషన్ కార్డుకు రూ. వెయ్యి, రూ. రెండేసివేల చొప్పున నిధులను పోగుచేసి సుమారు రూ. లక్షన్నర అంచనా వ్యయంతో చక్కని షెడ్డు నిర్మించి ఇచ్చారు. ప్రస్తుతం ఇందులో పాఠశాలను కొనసాగిస్తున్నారు. – రోలుగుంట, న్యూస్‌టుడే

గిరిజనులు నిర్మించిన విద్యాలయం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు వెలమ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' వెలమ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని రత్నమాల రెసిడెన్సీలో ఉన్న 'ఈనాడు' కార్యాలయం వేదికగా కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 07న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 08న) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. ★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపొచ్చు. –న్యూస్‌టుడే, విశాఖపట్నం

8న సింహాచలం నూతన ఈవో బాధ్యతల స్వీకరణ!

సింహాచలం: సింహాచలం దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా స్పెషల్ గ్రేడ్ ఉప కలెక్టర్ జె. వెంకటరావు విధుల్లో చేరడానికి సన్నాహాలు పూర్తయ్యాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలనా విభాగం ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం. హరిజవహర్‌లాల్ ఏడాది కాలం ఈవోగా పని చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన విధుల్లో చేరడంతో పాటు ప్రస్తుతం ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విశాఖ జిల్లా దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్. సుజాతను విధుల నుంచి రిలీవ్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. వెంకటరావు ఆదివారం సింహాచలంలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది.

బైక్ రేసింగ్ పోటీలకు.. సై

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : జాతీయస్థాయి మోటార్ బైక్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం సాయంత్రం నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరగనున్నాయి. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి విశాఖ చేరుకున్న 70 మంది రైడర్లు శుక్రవారం రాత్రి స్టేడియంలో ట్రయల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సాహస విన్యాసాలతో పలువురిని ఆకట్టుకున్నారు. నగర పోలీస్‌కమిషనర్ శంఖబ్రతబాగ్చీ స్టేడియంలో ఏర్పాట్లు పరిశీలించారు. శనివారం పోటీల నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేశామని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జబర్దస్ ఫేం రాంప్రసాద్ స్టేడియంలో సందడి చేశారు. శాప్ డైరెక్టర్ రాజా ఆధ్వర్యంలో పోటీలు జరగనున్నాయి.

భూ సమస్యలకు తక్షణ పరిష్కారం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: భూ సమస్యలు తక్షణమే పరిష్కరించేలా ప్రజా సమస్యల పరిష్కార వేదిక వద్ద ప్రత్యేకంగా రెవెన్యూ క్లినిక్ ఏర్పాటు చేయనున్నట్లు సహాయ కలెక్టర్ సాహిత్ పేర్కొన్నారు. స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక-మీకోసం కార్యక్రమం నిర్వహించారు. సహాయ కలెక్టర్ సాహిత్‌తోపాటు అటవీ అధికారి (ట్రైనీ) చిదానందం, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి అంబేడ్కర్ అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. సహాయ కలెక్టర్ మాట్లాడుతూ.. భూ సమస్యలు సత్వరమే పరిష్కరించేలా క్లినిక్‌ల వద్ద రెవెన్యూ అధికారులు, ఉప తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు, గ్రామ రెవెన్యూ అధికారులు అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. అర్జీదారులు మీ కోసం కాల్ సెంటర్ నంబర్ 1100 సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అరకులోయ మండలం రవ్వలగూడెం డిగ్రీ కళాశాలకు కొత్త భవనం మంజూరు చేయాలని స్థానికులు అర్జీ సమర్పించారు. పెదబయలు మండలం గంపరాయి పంచాయతీ జీడిపుట్టు గ్రామంలో జల్‌జీవన్ మిషన్ ద్వారా తాగునీటి పథకం నిర్మించాలని స్థానికులు విన్నవించారు. జి.మాడుగుల మండలం సొలభం గ్రామస్థులు తమకు గ్రామంలో సీసీ రోడ్డు నిర్మించాలని కోరారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి గ్రామానికి చెందిన పీఎం జన్‌మన్ లబ్ధిదారులు.. బకాయిలు విడుదల చేయాలని అర్జీ సమర్పించారు. జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న సహాయ కలెక్టర్ సాహిత్, పక్కన అటవీ అధికారి చిదానందం, ఇన్‌ఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి అంబేడ్కర్

సందర్భమేదైనా ఈనాడును చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా..
ఈనాడును
చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

(c) eenadu

ప్రతి పౌరుడికి ఆభా కార్డు

పాడేరు, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రతి పౌరుడికి 14 అంకెలతో కూడిన ఆభా(ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్) ఆరోగ్య కార్డు ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి.కృష్ణమూర్తి నాయక్ పేర్కొన్నారు. పాడేరులోని కార్యాలయంలో ఆయుష్మాన్ భారత్ డిజిటల్ హెల్త్ మిషన్ కార్యక్రమ బ్యానర్, కరపత్రాలను శుక్రవారం ఆవిష్కరించారు. వైద్య రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచడం ద్వారా వైద్య సేవలు మరింత వేగంగా అందుతాయని పేర్కొన్నారు. ఆధార్ కార్డు ద్వారా వెబ్‌సైట్‌లో లేదా ఏబీహెచ్‌ఏ యాప్‌లో ఐడీ పొందవచ్చని పేర్కొన్నారు. ఆధార్‌కు మొబైల్ నంబర్ అనుసంధానం లేకపోతే సమీప ఏఎన్‌ఎం లేదా ఎంఎల్‌హెచ్‌పీ వద్ద బయోమెట్రిక్ విధానంలో నమోదు చేసుకొని ఆభా కార్డు పొందాలన్నారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రుల్లో ఓపీ రిజిస్ట్రేషన్ వేగవంతం అవుతోందని చెప్పారు. రోగి అనుమతి లేకుండా ఎవరూ ఆరోగ్య వివరాలను చూడలేరని స్పష్టం చేశారు. జిల్లా కార్యక్రమ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్‌కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యానర్, కరపత్రాలు ఆవిష్కరిస్తున్న డీఎంహెచ్‌వో కృష్ణమూర్తి నాయక్ తదితరులు

త్వరితగతిన గృహ నిర్మాణాలు

కొయ్యూరు, న్యూస్‌టుడే: గృహ నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలని ఎంపీడీవో ప్రసాదరావు అన్నారు. మూలపేట పంచాయతీ కొండసంతలో పీఎం జన్‌మన్ పథకంలో మంజూరైన గృహ నిర్మాణాలను శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం పీవీటీజీలందరికీ గృహాలు మంజూరు చేసిందన్నారు. ఈ అవకాశాన్ని గిరిజనులంతా వినియోగించుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లించనున్నట్లు పేర్కొన్నారు. హౌసింగ్ వర్క్ ఇన్‌స్పెక్టర్ గోవిందరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొబ్బరికాయ కొడుతున్న ఎంపీడీవో ప్రసాదరావు

కళారాధన.. ఆసక్తిగా సాధన!

కర్ణాటక సంగీతం.. కూచిపూడి నృత్యం
'మైనర్ డిగ్రీ'గా విద్యార్థులకు శిక్షణ

ఈనాడు, విశాఖపట్నం: సాంకేతిక పరికరాలతో తలమునకలయ్యే విద్యార్థులు.. సంప్రదాయ నృత్యంతో అందరినీ మంత్రముగ్ధులను చేయగలరు. కంప్యూటర్లలో కోడింగ్ నేర్చుకుంటూనే.. వీనులవిందుగా కర్ణాటక సంగీతం ఆలపించగలరు. గీతం విశ్వవిద్యాలయంలోని ఫైన్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగంలో కనిపించే దృశ్యాలివి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థులు కోర్ సబ్జెక్టులతోపాటు మైనర్ డిగ్రీగా తమకు నచ్చిన అంశం నేర్చుకునే వీలుంది. ఆర్థిక శాస్త్రం, సైన్స్, హ్యూమానిటీస్ చదువుతూనే మైనర్ డిగ్రీగా కూచిపూడి, భరతనాట్యం తదితర లలితకళల్లో ప్రతిభ చూపుతున్నారు. వివిధ కళారూపాలను ఇష్టంగా నేర్చుకుంటూ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతున్నారు.

ప్రతి రోజూ తరగతులు..

★ గీతంలోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ బిజినెస్, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు ఇది వర్తిస్తుంది.

★ ప్రస్తుతం ఆయా విభాగాలకు చెందిన 293 మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేషన్ కింద కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక సంగీతం, మృదంగం, థియేటర్ ఆర్ట్స్, చిత్రలేఖనం నేర్చుకుంటున్నారు. ★ పాఠ్య ప్రణాళిక ప్రకారం సోమవారం నుంచి శుక్రవారం వరకు మిగిలిన సబ్జెక్టుల మాదిరిగానే తరగతులు నిర్వహిస్తారు. రోజుకు 2 నుంచి 3 గంటలు వీటిని నేర్పిస్తారు.

ఏటా ప్రదర్శనలు

అక్టోబరులో ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా ఆ విభాగం విద్యార్థులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. ఏటా 'వాగ్గేయకార వైభవం-అన్నమాచార్య' పేరిట సంగీత ప్రదర్శన నిర్వహిస్తున్నారు. అందులో కర్ణాటక సంగీతం నేర్చుకునే విద్యార్థులు పాల్గొంటున్నారు. ఏడాది చివరిలో 'సంకల్ప' పేరిట కార్యక్రమం నిర్వహిస్తారు.

★ ఆ ఏడాది మొత్తం విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై ప్రదర్శనలిస్తారు. విద్యార్థులకు మిగిలిన కళలపైనా అవగాహన కల్పించేందుకు 'కళావృక్ష' పేరిట ఆర్ట్ హబ్ ఏర్పాటుచేశారు.

★ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రతి సెమిస్టర్‌లో ఎలక్టివ్స్‌లో భాగంగా వీటిని ఎంపిక చేసుకుంటున్నారు.

విద్యార్థినులతో ఆచార్య కె.మాల్యద, తదితరులు

★ మిగతా సబ్జెక్టుల మాదిరిగానే మిడ్, సెమిస్టర్, ప్రాక్టికల్, థియరీ పరీక్షలు జరుగుతాయి. కోర్సు పూర్తయిన అనంతరం ధ్రువపత్రాలు కూడా అందిస్తారు. మూడేళ్లకు గాను 24 క్రెడిట్లు కేటాయిస్తారు. దీని ద్వారా భవిష్యత్తులో ఎంఏ చదివేందుకు అవకాశముంది.

ఆసక్తి పెరుగుతోంది: చిన్నప్పుడు చాలా మంది సంగీతం, నృత్యం నేర్చుకుంటున్నారు. తర్వాత పరిస్థితులు అనుకూలించక మానేస్తుంటారు. అలాంటివారు మళ్లీ ఆ ఆసక్తిని కొనసాగిస్తున్నారు. విద్యార్థుల్లో సంప్రదాయ కళలు నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతోంది. ఈ తరం పిల్లలకు సరైన మార్గనిర్దేశం చేస్తే తప్పనిసరిగా నేర్చుకుంటారు.
– డా.కె.మాల్యద, అసోసియేట్ ప్రొఫెసర్

పెద్దగొందిలో ప్రత్యేక పాఠశాల

పెదబయలు(గ్రామీణం): పాఠశాలలు లేని మారుమూల గ్రామాల్లో ప్రాథమిక విద్యకు దూరమవుతున్న ఆదివాసీ పిల్లల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోందని ఆదివాసీ మిత్ర వెల్ఫేర్ సొసైటీ సీఈవో మన్మధరావు అన్నారు. కేదారిపురి పంచాయతీ పెద్దగొందిలో శుక్రవారం సొసైటీ ఆధ్వర్యంలో రేకుల షెడ్డులో ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ.. ఈ పాఠశాలలో డ్రాపవుట్ అయిన పిల్లలను గుర్తించి తిరిగి బడిలో చేర్పించాలన్నారు. పిల్లలకు మాతృభాషలో, స్నేహపూర్వక వాతావరణంలో బోధన, జీవన నైపుణ్యాలు, పరిశుభ్రత, సామాజిక విలువలపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. సర్పంచి చిట్టిబాబు, సంస్థ ట్రైనింగ్ కోఆర్డినేటర్ మత్స్యరాజు వెంకటలక్ష్మి, మైక్రో లెర్నింగ్ సెంటర్ ఉపాధ్యాయుడు రాంబాబు, గ్రామస్థులు పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న సొసైటీ ప్రతినిధులు

పెదబయలులో కు.ని. శస్త్రచికిత్సలు

పెదబయలు (గ్రామీణం), న్యూస్‌టుడే: పెదబయలు పీహెచ్‌సీలో శుక్రవారం కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్సలను వైద్యాధికారి నిఖిల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. మండల పరిధిలోని మూడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి సుమారు 102 మందికి శస్త్రచికిత్స చేసినట్లు వైద్యులు తెలిపారు. వైద్యులు కృష్ణారావు, చైతన్య, సత్యశ్రీ, సంతోషి పాల్గొన్నారు.

శుద్ధ దండగ!

పంటపొలాలకు ఫిల్టర్ నీరు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, పాయకరావుపేట పట్టణం

మూడు నియోజకవర్గాలకు దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన మెగా ప్రాజెక్టు లక్ష్యం నీరుగారుతోంది. రూ. కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన బృహత్తర పథకం ఫలితం బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. వేల గృహాలకు చేరాల్సిన మంచి నీరు పక్కదారి పడుతోంది. ఫిల్టర్ చేసిన నీటిని పంటపొలాలకు చేరవేస్తున్నారు. ఈ దందా గత కొన్నాళ్లుగా బహిరంగానే జరుగుతున్నా.. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

మెగా తాగునీటి పథకంలో భాగంగా నక్కపల్లి మండలం ఉద్దండపురంలో పదేళ్ల క్రితం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. అప్పట్లోనే దీనికోసం దాదాపు రూ. 51 కోట్లు కేటాయించారు. నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట మండలాల్లోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నది దీని లక్ష్యం. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పనులు అసంపూర్తిగా కొన్నేళ్లు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి అనిత ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మరిన్ని నిధులు మంజూరు చేయించడంతో పనులు వడివడిగా సాగుతున్నాయి.

కాలువలు తవ్వి.. పంపులతో తోడి..: ఈ మెగా ప్రాజెక్టులో లక్షల లీటర్ల జలాలు శుద్ధి అవుతూ ఉంటాయి. వాస్తవానికి దీని సామర్థ్యంతో 80 గ్రామాలకు పైగా తాగునీరు అందించవచ్చు. కానీ.. అన్ని గ్రామాలకు పైపు లైన్లు వేయకపోవడంతో పది గ్రామాలకు మాత్రమే అందుతోంది. జలాలు పుష్కలంగా అందుబాటులో ఉండటంతో ఇక్కడి నుంచి పక్కనే ఉన్న పంటభూములకు చేరేందుకు వీలుగా రోడ్డుకు ఒకవైపు కాలువలను ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో నుంచి నీటిని మోటార్లతో తోడి కొబ్బరి, మామిడి, ఇతర పంటలకు వినియోగిస్తున్నారు. ఫలితంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన నీరు వృథాగా పక్కదారి పడుతోంది.

పర్యవేక్షణ కరవు: అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని నీరు వృథా ఎందుకు అవుతుందని ప్రశ్నిస్తే.. పైపులకు సంబంధించిన వాల్వ్‌లు దెబ్బతినడంతో వృథా అవుతోందని చెబుతున్నారు. కొన్నాళ్ల క్రితం ఇక్కడ డీఈగా పనిచేసిన ఆనంద్.. ఎస్.రాయవరంలోని పెట్టుగోళ్లపల్లిలో ఓ మంచినీటి ట్యాంక్ నాసిరకంగా నిర్మించారు. ప్రారంభానికి వెళ్లే సమయానికి లీకులు ఏర్పడటంతో.. మంత్రి అనిత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో డీఈని కలెక్టర్ సస్పెండ్ చేశారు. దీంతో ఇన్‌ఛార్జి డీఈని నియమించారు. అయినా.. నీటి పథకాన్ని పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

మంచినీటి ప్రాజెక్టు నుంచి బయటకు వదులుతున్న శుద్ధనీరు

■ **పరిశీలిస్తాం..:** తాగునీటి ప్రాజెక్టు నీరు వృథా అవుతుందనే విషయం నా దృష్టికి రాలేదు. వెంటనే క్షేత్రస్థాయి సిబ్బంది పంపించి పరిశీలిస్తాం. కావాలనే నీటిని మళ్లిస్తే.. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. – జయరాం, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్, నక్కపల్లి

ముగిసిన వర్క్‌షాపు

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సైబర్ సెక్యూరిటీపై నిర్వహించిన వర్క్‌షాపు శుక్రవారంతో ముగిసింది. ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధ మాట్లాడుతూ.. నేటి డిజిటల్ యుగంలో సైబర్ సెక్యూరిటీపై ప్రతి విద్యార్థికి అవగాహన అవసరమన్నారు. భవిష్యత్తులో మెరుగైన ఉపాధి అవకాశాలు పొందేందుకు ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయన్నారు. కోఆర్డినేటర్‌గా కామర్స్ అధ్యాపకుడు బి.శేఖర్ వ్యవహరించారు. కంప్యూటర్ ట్రైనర్ శరత్‌బాబు సైబర్ సెక్యూరిటీకి సంబంధించిన అంశాలపై శిక్షణ ఇచ్చారు. విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థినులతో ప్రిన్సిపల్ సుధ

లైసెన్సు లేకపోతే చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి ఎస్సై సురేష్ ఆధ్వర్యంలో పెదవలస, గూడెంకొత్తవీధిలలో శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. లైసెన్సు, హెల్మెట్ లేని వాహనదారులకు ఎస్సై కౌన్సెలింగ్ చేశారు. లైసెన్సు, హెల్మెట్ లేకుండా ప్రయాణం చేస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పేర్కొన్నారు. మద్యం తాగి వాహనాలు నడపొద్దని పేర్కొన్నారు.

వాహన రికార్డులు పరిశీలిస్తున్న ఎస్సై సురేష్

'మీకోసం'లో ఫిర్యాదుపై విచారణ

సీలేరు: మీకోసంలో వచ్చిన ఫిర్యాదుపై గుమ్మిరేవుల పంచాయతీ చెరుకుమళ్లులో తహసీల్దార్ హెచ్.అన్నాజీరావు విచారణ జరిపారు. భూవివాదంపై కాకనూరు గ్రామస్థులు గతంలో మీకోసంలో అర్జీ సమర్పించారు. అనంతరం సప్పర్ల, కొంగపాకలలో జీసీసీ డిపోలను తహసీల్దార్ పరిశీలించారు. సరకుల పంపిణీ ప్రక్రియపై ఆరా తీశారు. ఆర్‌ఐ బాల మజ్జీ, సర్వేయర్ శ్రీను, సర్పంచి కమలమ్మ, మాజీ ఎంపీపీ చెల్లారావు పాల్గొన్నారు.

చెరుకుమళ్లులో విచారణ చేస్తున్న తహసీల్దార్ అన్నాజీరావు

సర్వసభ్య సమావేశం 10న

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఈనెల 10వ తేదీన జి.మాడుగుల మండల పరిషత్తు సర్వసభ్య సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో డేవిడ్‌రాజు తెలిపారు. ఎంపీపీ ఎల్.అప్పలరాజు అధ్యక్షతన జరిగే సమావేశానికి మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరుకావాలన్నారు.

చెట్టు నీడన బోధన

పెదబయలు, న్యూస్‌టుడే: ఇంజరి పంచాయతీ తల్లాబు గ్రామంలో బడికి భవనం నిర్మించాలని గ్రామస్థులు, తల్లిదండ్రులు కోరారు. పాఠశాలకు భవనం లేకపోవడంతో చెట్టునీడలో బోధన సాగిస్తున్నారని పేర్కొన్నారు. 30 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. శుక్రవారం పాడేరులో అధికారులకు వినతిపత్రం అందించారు. బడి కోసం గ్రామస్థులు తాత్కాలికంగా షెడ్డు నిర్మిస్తున్నారన్నారు. ట్రైబల్ రైట్స్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోనంగి వెంకటపడాల్, బి.రాజు పడాల్, కృష్ణదేవ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్థులు నిర్మిస్తున్న తాత్కాలిక షెడ్డు

కార్మిక చట్టాలు అమలు చేయాలి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కార్మికుల హక్కులను కాపాడాలని, చట్టాలను పటిష్ఠంగా అమలు చేయాలని కోరుతూ సీఐటీయూ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు నిరసన చేపట్టారు. మండల కార్యదర్శి శంకరరావు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో నిరసన తెలిపారు. కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న దేశవ్యాప్తంగా కార్మికులు చేపడుతున్న సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

ముంచంగిపుట్టులో నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, నాయకులు

మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యం

కొయ్యూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు అన్ని రంగాల్లో ప్రాధాన్యమిస్తున్నాయని భాజపా జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి పేర్కొన్నారు. కొయ్యూరు మండలం కినపర్తి గ్రామంలో భాజపా మండల అధ్యక్షుడు శివకుమార్ అధ్యక్షతన శుక్రవారం ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. గిరిజన మహిళను రాష్ట్రపతి చేసిన ఘనత తమ పార్టీకే దక్కుతుందన్నారు. గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పాంగి రాజారావు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, నిబద్ధత కలిగిన పార్టీ భాజపా అని కొనియాడారు. కినపర్తి పంచాయతీలో వైకాపాకు చెందిన సుమారు 70 మంది భాజపాలో చేరారు. వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అనేక మంది పార్టీలో చేరుతున్నారని భాజపా రాష్ట్ర కార్యదర్శి స్వప్నకుమారి పేర్కొన్నారు. గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అబ్బాయిదొర, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండబాబు, పాడేరు ఏఎంసీ ఛైర్‌పర్సన్ మంగతల్లి, కెజియారాణి, అచ్యుత్, పద్మరాజు, సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

కండువా వేసి భాజపాలోకి ఆహ్వానిస్తున్న శాంతకుమారి

ఆకట్టుకున్న కళాకృతుల ప్రదర్శన

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర జౌళి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన హస్తకళాకృతులపై అవగాహన కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం హస్తకళల విభాగం సహాయ డైరెక్టరు అపర్ణలక్ష్మి, తహసీల్దారు కుమారస్వామి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రదర్శనను ప్రారంభించారు. అంతకు ముందు విద్యార్థులకు అవగాహన కల్పించారు. సుమారు 125 మంది మహిళా కళాకారులు తయారుచేసిన హస్తకళాకృతులను ప్రదర్శనగా ఉంచారు. మహిళా కళాశాల ప్రిన్సిపల్ చలపతిరావు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ నాయక్, అధ్యాపకులు పాల్గొన్నారు.

హస్తకళాకారులు తయారుచేసిన ఆకృతులను పరిశీలిస్తున్న అతిథులు

రహదారి నిర్మాణానికి చర్యలు

సీలేరు, న్యూస్‌టుడే: దారలుబయలులో రహదారి నిర్మాణానికి శుక్రవారం అటవీశాఖ రేంజి అధికారి సుంకరి వెంకటరావు ఆధ్వర్యంలో సిబ్బంది కొలతలు సేకరించారు. ఈ గ్రామానికి మెటల్ రహదారి మంజూరైంది. అటవీ అభ్యంతరాలపై సిబ్బంది కొలతలు సేకరించారు. నివేదికను చింతపల్లి డీఎఫ్‌వోకు పంపిస్తామని పేర్కొన్నారు. సెక్షన్ అధికారి డి.పుష్పవతి, బీట్ అధికారులు ఆర్.వీరభద్రరావు, జి.శ్రీనివాస కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొలతలు సేకరిస్తున్న అటవీ సిబ్బంది

30 వేల మట్టి నమూనాల సేకరణ

అనకాపల్లి, న్యూస్‌టుడే: 'మట్టి పరీక్షలకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలి. ఎరువులు వేసుకోవాలి. అప్పుడే వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చు' ఇదీ ప్రతి రైతు సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు చెబుతుంటారు. గతంలో ఏటా క్రమం తప్పకుండా తెదేపా సర్కారు సకాలంలో మట్టి పరీక్షలు చేసి వాటి ఫలితాలను రైతులకు అందించేది. వైకాపా ప్రభుత్వ హయాంలో అయిదేళ్లూ వీటి జోలికి పోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మట్టి పరీక్షలు చేపట్టాలని ఆదేశించింది. గత ఏడాది రెండు దఫాలుగా 43,852 మట్టి పరీక్షలు పూర్తి చేశారు. ఈ ఏడాది 30 వేల మట్టి నమూనాలను సేకరించాలని నిర్ణయించారు. ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆసక్తి ఉన్న రైతుల భూముల్లో ముందుగా వీటిని సేకరిస్తున్నారు. ఇప్పటికే 650 నమూనాలు సేకరించినట్లు జిల్లా వ్యవసాయాధికారిణి ఎం.ఆశాదేవి తెలిపారు. మార్చి 25లోపు సేకరణ పూర్తి చేసి, పరీక్ష ఫలితాలను భూసార పరీక్ష పత్రం రూపంలో రైతులకు అందిస్తామని తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే ముందు భూమిలో సారం ఏమేరకు ఉంది తర్వాత ఏవిధంగా ఉందో తెలుసుకుంటామన్నారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా నమూనాలను సేకరిస్తామని, వ్యవసాయశాఖ సిబ్బందితో పాటు ప్రకృతి వ్యవసాయశాఖ సిబ్బంది దీనిలో పాల్గొంటున్నారని వివరించారు. వీటిని ఖరీఫ్ సాగుకు ముందే ఇవ్వాలని భావిస్తున్నామన్నారు. నత్రజని, పొటాష్, భాస్వరంతో పాటు మరో 9 సూక్ష్మధాతు పోషకాలను పరీక్ష చేస్తామని తెలిపారు.

ఇక అన్నీ శుభ ఘడియలే!

శుభ ముహూర్త తేదీలివే!

ఫిబ్రవరి : 19 నుంచి 21 వరకు, 24–26
మార్చి : 1, 3, 4, 7–9, 11, 12
ఏప్రిల్ : 15, 20, 21, 25–29
మే : 1, 3, 5–8, 13, 14
జూన్ : 3–7, 10–12 21–27, 29
జులై : 1, 6, 7, 11

అనకాపల్లి, న్యూస్‌టుడే: మాఘమాసం శుభ ముహూర్తాలతో జిల్లా వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. ఈ మాసం శుభప్రదం కావడంతో ఎక్కువగా శుభ కార్యక్రమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, ప్రారంభోత్సవాలు, నిశ్చితార్థాలు, శంకుస్థాపనలు ఇలా ఒక్కటేంటి అన్నింటా శుభముహూర్తాలతో సందడి నెలకొంది. ఆరు నెలలపాటు ముహూర్తాలు ఉండడం విశేషం. ఇప్పటికే అన్ని కల్యాణ మండపాలు బుకింగ్ అయ్యాయి. జిల్లావ్యాప్తంగా వేల సంఖ్యలో పెళ్లిళ్లు జరగనున్నాయి. శుభ ముహూర్తాలతో పురోహితులు, మంగళ వాయిద్యాలు, రజకులు, విద్యుత్తు, వేదిక అలంకరణ, మైక్‌సెట్లు, విందు భోజనాలు, షామియానా, బంగారం, వెండి, ఆభరణాల తయారీ, వస్త్ర దుకాణాలు, నిత్యావసరాలు తదితరాలకు గిరాకీ ఏర్పడనుంది. పూలు, పండ్లు, దండలు, కళాకారులు ఇలా వివిధ వృత్తుల వారికి చేతి నిండా పని దొరకనుంది. ముఖ్యంగా జూన్‌నెలలో వేల సంఖ్యలో జంటలు ఏకంకానున్నాయి. ■ ఆగస్టు నుంచి అక్టోబరు వరకు చాతుర్మాసం, శూన్యమాసం వల్ల ముహూర్తాలు లేవు. దీంతో ఈ మూడు నెలలు శుభ కార్యాలకు బ్రేకులు పడనున్నాయి. తిరిగి నవంబరు, డిసెంబరు నెలలో మళ్లీ ముహూర్తాలు రానున్నాయి.

ఆటాపాటా.. మాకెదురే లేదంట!

పోటీల్లో విభిన్న ప్రతిభావంతుల సత్తా

చిత్రలేఖనంలో దివ్యాంగ బాల బాలికలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మాలో సత్తా ఉంది. మేమేం తక్కువ కాదు.. మా ప్రతిభను చూడండి అంటూ దివ్యాంగ బాలలు సత్తా చాటారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించేలా ప్రభుత్వం చూపుతున్న చొరవను అందిపుచ్చుకున్నారు. విద్య, సమగ్ర శిక్షా విద్యావిభాగం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు మొదటిసారిగా అనకాపల్లిలోని శంకరన్ హాల్‌లో శుక్రవారం కళలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. వీటికి జిల్లాలోని 24 భవిత కేంద్రాల నుంచి 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. సత్తా చాటారు. సోలో, గ్రూప్ డ్యాన్స్, చిత్రలేఖనం, పాటలు, పెయింటింగ్, స్కిట్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో ప్రతిభ చాటారు. ప్రదర్శనను జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి థింసా నృత్యం చేసి వీరిని అభినందించారు. జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బి.రామకృష్ణ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

ఆకట్టుకున్న దివ్యాంగ బాలల వేషధారణ

JOBS

ఉచిత శిక్షణ భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో అర్హత: 10 ఆపైన, వయసు : 18-30. ✆ 9490441513, 7331144861.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక పోటీలు శుక్రవారం అచ్యుతాపురంలో జరిగాయి. జిల్లావ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 120 మంది ఈ పోటీలకు హాజరయ్యారు. బాలుర, బాలికల జట్లు రెండింటిలోనూ కె.కోటపాడు మండలం చౌడువాడ విజేతగా నిలిచింది. బాలుర జట్టులో సిద్ధార్థ ఈ-టెక్నో పాఠశాల ద్వితీయస్థానం, ఎం.జగన్నాథపురం విద్యార్థులు తృతీయ స్థానం పొందారు. బాలికల విభాగంలోనూ ఎం.జగన్నాథపురం ద్వితీయస్థానం, అచ్యుతాపురం కైట్స్ విద్యావిహార్ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు. ఉత్తమ ప్రతిభ చూపించిన 24 మందిని ఈనెల 13, 14 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు శిక్షకుడు వెంకట్ తెలిపారు. జిల్లా రగ్బీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కూండ్రపు వెంకునాయుడు, అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎన్.వి.జగదీశ్ పాల్గొన్నారు.

జైలు నుంచి సీపీఎం నేత విడుదల

నక్కపల్లి, న్యూస్‌టుడే: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈయనపై కలెక్టర్ పీడీ యాక్టు పెట్టడంతో డిసెంబరు 24న పోలీసులు అరెస్టు చేసి విశాఖ కేంద్ర కారాగానికి పంపించారు. అప్పటి నుంచి ఆయన జైలులో ఉన్నారు. ఆయనపై పెట్టిన పీడీ యాక్టు చెల్లదంటూ న్యాయస్థానం స్పష్టం చేయడంతో జైలు నుంచి విడుదలైనట్లు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం తెలిపారు. కారాగారం బయట అప్పలరాజుకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నేతలు ఎం.జగ్గునాయుడు, బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎస్.రాయవరం మండలం ధర్మవరంలో నివాసానికి చేరుకున్నారు.

ఆత్మస్థైర్యం అవసరం

అనంతగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సంస్కారం అలవాటు చేసుకోవాలని అరకులోయ సీఐ హిమగిరి పేర్కొన్నారు. అనంతగిరి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల-2 పాఠశాలలో విద్యార్థినులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై శుక్రవారం అవగాహన కల్పించారు. సీఐ మాట్లాడుతూ.. గంజాయి, మాదకద్రవ్యాలతో అనర్థాలపై తల్లిదండ్రులకు వివరించాలన్నారు. ఓటమికి కుంగిపోకుండా.. ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఏఎస్సై రాజునాయుడు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినులతో మాట్లాడుతున్న సీఐ హిమగిరి

తాళంవేసిన ఇంట్లో చోరీ

బుచ్చెయ్యపేట: తురకలపూడి గ్రామంలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంట్లో చొరబడి బంగారు నగలు, వెండి వస్తువులు అపహరించుకుపోయారు. గ్రామానికి చెందిన తోకల రాము కుటుంబం సంక్రాంతి పండగ తర్వాత కూలి పనుల కోసం చెన్నై వలస వెళ్లింది. ఇంటి తలుపులు తెరిచి ఉండటం పక్కన ఉన్న వారు గమనించి రాముకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వారు చెన్నై నుంచి శుక్రవారం ఇంటికొచ్చారు. బీరువాలో వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి ఉండటం, రెండు తులాల నాంతాడు, మూడు జతల వెండి పట్టీలు, వెండి భరిణె కనిపించలేదని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	125	117
లైవ్	152	137
డ్రెస్డ్	220	244
స్కిన్‌లెస్	251	254

(c) eenadu

చదువులో రాణిస్తే ఉన్నత శిఖరాలకు..

విద్యార్థినుల ప్రదర్శన

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువులో రాణించి.. ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రంపచోడవరం బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ అన్నామణి అన్నారు. చింతపల్లి ఏకలవ్య మోడల్ విద్యాలయంలో ఇంటర్, పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన అన్నామణి మాట్లాడుతూ.. ఏకలవ్య పాఠశాలలో విద్యనభ్యసించడం విద్యార్థులకు మంచి అవకాశమని పేర్కొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

జాబ్‌మేళాకు విశేష స్పందన

అరకులోయ, న్యూస్‌టుడే: రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అరకులోయలో శుక్రవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. సుమారు 137 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరిలో 56 మందిని అపోలో ఫార్మసీ, నవత ట్రాన్స్‌పోర్ట్, వరుణ్ మోటార్స్, కోరమండల్ ఫెర్టిలైజర్స్ తదితర కంపెనీలు ఎంపిక చేసుకున్నాయి. ఎంపికైన అభ్యర్థులకు రూ. 12 వేల నుంచి రూ. 23 వేల వరకు వేతనాలు అందించేందుకు సంస్థలు ముందుకు వచ్చాయని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి రోహిణి తెలిపారు. నిరుద్యోగ గిరిజన యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు జాబ్‌మేళాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉపాధి కల్పనాధికారి మనోరమ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూకు హాజరైన అభ్యర్థులు

అభివృద్ధికి రాచ 'బాట'

జి.మాడుగుల, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన మారుమూల గ్రామాల రహదారుల పనులను పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. జి.మాడుగుల మండలంలో రహదారుల నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. బీటీ రహదారులుగా రూపుదిద్దుకుంటున్నాయి. నిధుల కొరత కారణంగా ఏళ్ల తరబడి అర్ధాంతరంగా నిలిచిన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేయడంతో నిర్మాణాలు ఊపందుకున్నాయి.

★ రాచకొండ, చుట్టుగుమ్మి, పనసపల్లి గ్రామాలను కలుపుతూ రూ.1.85 కోట్లతో నాలుగు కిలోమీటర్ల రహదారి ఇప్పటికే పూర్తయింది. ★ సంగులోయ నుంచి వంచెబు రూ.1.25 కోట్లు, సంగులోయ కూడలి నుంచి బొడ్డాపుట్టుకు రూ.40 లక్షలు, పాడేరు, చింతపల్లి ప్రధాన రహదారి నుంచి కొమ్ములవాడకు రూ.40 లక్షలు, నుర్మతి ప్రధాన రహదారి నుంచి గొడ్డుబుసులు, సలమరంగి నుంచి వల్లాయి వరకు రూ.1.60 కోట్లు, బొయితిలి నుంచి సుబ్బులకు రూ.1.20 కోట్లు, బి.కొత్తూరుకు రూ.80 లక్షలు, జి.కొత్తూరు నుంచి గెమ్మెలి, గెమ్మెలి ప్రధాన రహదారి నుంచి భూంబొడ్డు వరకు రూ.40 లక్షలతో బీటీ రహదారి పనులు పూర్తయ్యాయి. మరికొన్ని రహదారి నిర్మాణాల పనులు వివిధ దశల్లో ఉన్నాయి.

★ ఈ రహదారుల అభివృద్ధితో గిరిజన ప్రాంతాల ప్రజలకు రాకపోకలు సులభమయ్యాయి. విద్య, వైద్యం, మార్కెట్‌లకు చేరుకోవడం సౌకర్యంగా మారిందని స్థానికులు చెబుతున్నారు. గతంలో నిర్లక్ష్యానికి గురైన మన్యం ప్రాంతం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తుండటంపై గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి కొనసాగితే తమ జీవన స్థితి మెరుగుపడుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

పూర్తయిన కొమ్ములవాడ బీటీ రహదారి

ప్రత్యేక దృష్టిపెట్టాం

జి.మాడుగుల మండలంలో రహదారుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నాం. పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో గతంలో నిలిచిపోయిన రహదారుల జాబితాను ప్రభుత్వానికి పంపించి మరోసారి మంజూరు తెచ్చుకున్నాం. ఇప్పటికే పలు బీటీ రహదారుల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. అత్యంత మారుమూల గ్రామాలకు రహదారులను నిర్మించాం. అతి తక్కువ రోజుల్లోనే పదికిపైగా రహదారుల నిర్మాణానికి కృషి చేశాం. మరో పది రహదారులు నిర్మాణ దశల్లో ఉన్నాయి. వాటిని త్వరలోనే పూర్తిచేయిస్తాం.– ఎస్.మాణిక్యం, ఇంజినీరింగ్ అధికారి, జి.మాడుగుల

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

పాడేరు, న్యూస్‌టుడే: పాడేరు ఐటీడీఏ పరిధిలోని 8 గురుకుల పాఠశాలల్లో ఐదో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీపూజ తెలిపారు. పాడేరు, అరకులోయ, కొయ్యూరు, పెదబయలు, సీలేరు, జి.మాడుగుల, తుమ్మలవలస, మారికవలస గురుకులాల్లో ఒక్కో పాఠశాలలో 80 చొప్పున 640 సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. ఏప్రిల్ 4న రాత పరీక్ష ఉంటుందని తెలిపారు.

వృత్తి నైపుణ్య శిక్షణకు..

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: సీడాప్, డీడీయూజీకేవై సంయుక్తంగా నిర్వహించనున్న వృత్తి నైపుణ్య శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వెలుగు జేఆర్‌పీ బొజ్జన్న శుక్రవారం తెలిపారు. మూడు నెలలపాటు ఉచితంగా ఫీల్డ్ టెక్నీషియన్, ఎలక్ట్రీషియన్, రిటైల్‌సేల్స్ అసిస్టెంట్, వేర్‌హౌస్ క్లెయిమ్స్ కో-ఆర్డినేటర్‌పై శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. అభ్యర్థులు పదో తరగతి ఉత్తీర్ణులై, 30 ఏళ్ల లోపు వయసు కలిగి ఉండాలన్నారు. ఈనెల 8న అరకులోయ వెలుగు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

కళ్లాబులో తాగునీటి కష్టాలు

నిరుపయోగంగా తాగునీటి ట్యాంకు

పెదబయలు గ్రామీణం, న్యూస్‌టుడే: మన్యంలో ఇంటింటికీ తాగునీరు అందించేందుకు జల్‌జీవన్ మిషన్ కింద ప్రభుత్వం రూ. కోట్లాది నిధులు అందిస్తోంది. నేటికీ గ్రామాల్లో తాగునీటి సమస్య వేధిస్తోంది. పెదబయలు మండలం పర్రెడ పంచాయతీ కళ్లాబు గ్రామంలో సుమారు 26 కుటుంబాలు జీవిస్తున్నాయి. ఇక్కడ తెదేపా ప్రభుత్వ హయాంలో తాగునీటి పథకాన్ని ఏర్పాటు చేశారు. గ్రామ సమీపంలో ట్యాంకు ఏర్పాటు చేసి.. అర కిలోమీటరు దూరంలోని బోరు ద్వారా ట్యాంకుకు నీటిని సరఫరా చేసి గ్రామస్థులకు అందించేవారు. వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో మూలకు చేరింది. సుమారు ఏడాది నుంచి గ్రామంలో తాగునీటి పథకం పడకేయడంతో మహిళలు కిలోమీటర్ల దూరంలోని ఊటగెడ్డలకు వెళ్లి నీరు తెచ్చుకుంటున్నారు. ఈ నీరు తాగి రోగాలబారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని వారంతా కోరుతున్నారు.

మరమ్మతులకు గురైన బోరు

పుట్ట.. ఎట్టెట్టా?

సుమారు 10 అడుగుల ఎత్తుతో ఇంటి పైకప్పును తాకే స్థాయిలో పుట్ట పెరిగి.. అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. జి.మాడుగుల పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన లక్ష్మయ్య ఇంట్లో ఈ భారీ పుట్ట వెలిసింది. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వచ్చి ఈ పుట్టను దర్శించి పూజలు చేస్తున్నారు. – జి.మాడుగుల, న్యూస్‌టుడే

ఆటో.. అటో.. ఇటో!

పెదబయలు- ముంచంగిపుట్టు మార్గంలో ఇలా..

పెదబయలు నుంచి ముంచంగిపుట్టు, మారుమూల గోమంగి, లక్ష్మీపేట, రూఢకోట తదితర ప్రాంతాలకు ప్రతి రోజూ ఆటోల్లో వేలాదిమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. మారుమూల గ్రామాలకు సరైన బస్సు సర్వీసులు లేకపోవడం, ఇంటివద్దనే ఆటోలు ఎక్కి వెళ్లే అవకాశం ఉండటంతో వీటిపైనే ఎక్కువమంది ఆసక్తి కనబరుస్తున్నారు. వారపు సంతలు, ఇతరత్రా రద్దీ ఉన్న రోజుల్లో ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుని వెళ్తున్నారు. ఆటోలో కిక్కిరిసి కూర్చోవడంతో పాటు.. వెనుక కొంతమంది కూర్చుంటున్నారు. ప్రమాదకర మలుపులు, అకస్మాత్తుగా బ్రేకులు వేసే సమయంలో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – పెదబయలు, న్యూస్‌టుడే

పాతది అసంపూర్ణం.. కొత్తది వేగవంతం

పెదబయలులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వసతి సమస్య తీర్చేలా ఐదేళ్ల క్రితం నాడు-నేడు పనులతోపాటు అదనపు భవనాలకు నిధులు మంజూరుచేశారు. గుత్తేదారులు ఐదేళ్ల గడుస్తున్నా భవనాలను పూర్తిచేయకుండా అసంపూర్తిగా వదిలేశారు. ఆ భవనాలకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో విద్యార్థులకు ఉపయోగపడటం లేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అదనపు భవనాలు మంజూరు చేయడంతో ఇవి ప్రస్తుతం వేగవంతంగా జరుగుతున్నాయి. మూడు నుంచి నాలుగు ఫ్లోర్ల వరకు భవనాల నిర్మాణాలు జరుగుతున్నాయి. ఉన్నతాధికారులు స్పందించి పాత భవనాలూ పూర్తయ్యేలా చూడాలని విద్యార్థులు, తల్లిదండ్రులు విన్నవిస్తున్నారు. – పెదబయలు, న్యూస్‌టుడే

పెదబయలు కేజీబీవీలో ఐదేళ్లుగా పూర్తవని అదనపు భవనాలు

వర్సిటీ గుర్తింపు రద్దుచేయాలి

పాడేరు పట్టణం, అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: మోహన్‌బాబు యూనివర్సిటీలో జరుగుతున్న అక్రమాలను అరికట్టి.. వర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు డిమాండ్ చేశారు. పాడేరు పట్టణంలో శుక్రవారం ర్యాలీ, ధర్నా చేపట్టారు. ఏఐఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజశేఖర్, కృష్ణ, ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శులు జీవన్, కార్తీక్ పాల్గొన్నారు. ★ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అరకులోయ డిగ్రీ కళాశాల ఎదుట నిరసన చేపట్టారు. విద్యార్థి నాయకుల కిడ్నాప్‌లతో ఉద్యమాలను ఆపలేరన్నారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ప్రేమ్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

పాడేరు ఐటీడీఏ వద్ద నిరసన

మెనూ అమల్లో నిర్లక్ష్యం సహించం

సీలేరులో బాలికలతో మాట్లాడుతున్న డీడీ పరిమళ

సీలేరు, న్యూస్‌టుడే: పాడేరు ఐటీడీఏ పరిధిలో వసతిగృహాల్లో చదువుతున్న పదోతరగతి విద్యార్థుల కోసం పక్కా ప్రణాళిక అమలు చేస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ ఉపసంచాలకురాలు పరిమళ తెలిపారు. శుక్రవారం సీలేరు వచ్చిన ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. సుమారు ఐదు వేల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని, వీరి కోసం వంద రోజులు ప్రణాళిక అమలు చేస్తున్నామన్నారు. పరీక్షలు కట్టుదిట్టంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. మెనూ అమల్లో నిర్లక్ష్యంపై కఠినంగా వ్యవహరిస్తున్నామని పేర్కొన్నారు.

★ సీలేరు ఆశ్రమ పాఠశాలను డీడీ తనిఖీ చేశారు. మరుగుదొడ్లు, వంటశాల పరిశీలించారు. పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు. ఏటీడబ్ల్యూవో బి.నాగజయలక్ష్మి, ప్రధానోపాధ్యాయురాలు నాగశకుంతల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను చితకబాదిన ఘటనపై విచారణ

సీలేరు, న్యూస్‌టుడే: ధారకొండ ఆశ్రమోన్నత పాఠశాలలో విద్యార్థులను ప్రధానోపాధ్యాయుడు చితకబాదిన ఘటనపై శుక్రవారం గిరిజన సంక్షేమ శాఖ డీడీ పరిమళ విచారణ జరిపారు. ఏటీడబ్ల్యూవో బి.నాగజయలక్ష్మితో కలిసి పాఠశాలకు చేరుకుని విద్యార్థులతో మాట్లాడారు. మెనూ అమలుపై ఆరా తీశారు. వంటలు రుచిగా ఉండటం లేదని, భోజనం సరిగ్గా తినలేకపోతున్నామని విద్యార్థులు వివరించారు. అనంతరం డీడీ స్టాక్‌రూం పరిశీలించారు. కూరగాయలు లేకపోవడంతో వార్డెన్‌ను ప్రశ్నించారు.

త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఉన్న భారీ వృక్షం శుక్రవారం సాయంత్రం ఒక్కసారిగా కూలిపోయింది. చెట్టుకు సమీపంలోని విద్యుత్తు తీగలపై కొమ్మలు పడటంతో మంటలు చెలరేగాయి. ఉద్యోగులు అప్పుడే విధులు ముగించుకుని ఇళ్లకు వెళ్లిపోవడంతో భారీ ప్రమాదం తప్పింది.

చింతపల్లి ఎంపీడీవో కార్యాలయం ఎదుట నేలకొరిగిన చెట్టు

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: పోతంగి పంచాయతీ మారుమూల గొడసరు గ్రామంలో ఇప్పటికీ తాగునీటి పథకం లేదు. దశాబ్దాలుగా ఊటగెడ్డ కలుషిత నీటితో అవసరాలు తీర్చుకుంటున్నాం. – రామన్న, స్థానికుడు, ✔: గొడసరు గ్రామంలో గ్రావిటీ పథకం నిర్మాణానికి ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులతో కలిసి సర్వే చేపట్టి.. ప్రతిపాదనలు పంపాం. నిధులు విడుదలైతే పనులు చేపడతాం. – గౌతమి, పంచాయతీ కార్యదర్శి

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కించాయిపుట్టు పంచాయతీ మఠ్రిపుట్టు నుంచి ఇతర గ్రామాలు, సాగుభూములకు వెళ్లేందుకు ఉన్న మార్గంలో కల్వర్టు లేక రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. విరిగిన చెట్టు దుంగను గట్టుపై వేసి రాకపోకలు సాగిస్తున్నాం. – రామకృష్ణ, స్థానికుడు, ✔: మఠ్రిపుట్టు గ్రామంలో కల్వర్టు నిర్మించాల్సిన ప్రదేశాన్ని పరిశీలించాం. నిధులు కేటాయించాలని ప్రతిపాదించాము. నిధులు విడుదలైతే పనులు చేపడతాం. – మురళీకృష్ణ, మండల ఇంజినీరు, ముంచంగిపుట్టు

మన్యం.. పర్యాటకులకు స్వర్గధామం

చింతపల్లి, న్యూస్‌టుడే: కనుచూపుమేరలో పచ్చటి కొండలు, పాలసముద్రాన్ని తలపించే పొగమంచు వంటి సహజసిద్ధ అందాలు గిరిపుత్రులకు ప్రకృతి ప్రసాదించిన వరమని ప్రముఖ రచయిత యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. శుక్రవారం ఆయన తన సన్నిహితులతో కలిసి చింతపల్లి మండలంలోని లంబసింగి, తాజంగి, చెరువులవెనం పర్యాటక ప్రదేశాలను తిలకించారు. లంబసింగిలో పూల తోటల్లో సేదదీరారు. తాజంగిలో బోటుషికారును ఆస్వాదించారు. ప్రకృతి రమణీయత ఉట్టిపడే మన్యం.. పర్యాటకులకు స్వర్గధామంగా అభివర్ణించారు. పర్యావరణానికి హాని తలపెట్టకుండా భావితరాల కోసం ఇక్కడ సహజసిద్ధ అందాలు, ప్రకృతి వనరులను వారసత్వ సంపదగా కాపాడుకోవాల్సిన అవసరం అందరిపైనా ఉందన్నారు. నేనుసైతం ఛారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు శివప్రసాద్, పర్యాటకవికాస్ సంఘం అధ్యక్షుడు చెట్టి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తాజంగి జలాశయంలో బోటు షికారు చేస్తున్న యండమూరి

కాఫీ రైతులకు రుణాలు

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి, గూడెం కొత్తవీధి మండలాల్లో వాణిజ్యపరంగా కాఫీ సాగు చేస్తున్న గిరిజన రైతులకు యూనియన్ బ్యాంకు ద్వారా రుణాలు మంజూరు చేస్తున్నామని చింతపల్లి బ్రాంచి మేనేజరు గౌతమ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం ఆయన ఫీల్డ్ అధికారి అభినాష్‌నాయక్‌తో కలసి వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది రెండు మండలాల్లోనూ ఎంపిక చేసిన 91 మంది రైతులకు రూ.1.7 కోట్ల వరకూ రుణాలు ఇచ్చామన్నారు. గత ఏడాది 68 మంది రైతులకు రూ.91 లక్షల వరకూ రుణాలు అందించామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రుణాలు ఇచేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

నినాదాలుచేస్తున్న పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టు జేఏసీ సభ్యులు

స్థానికులకు అన్యాయం చేయొద్దు

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరు పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టులో స్థానికులకు అన్యాయం జరిగితే సహించమని ప్రాజెక్టు జేఏసీ సభ్యులు పేర్కొన్నారు. శుక్రవారం వారు సమావేశమయ్యారు. శాండికొరి, బూసుకొండ, పార్వతీనగర్‌తోపాటు సీలేరులో నివాసముంటున్నవారికి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా సీలేరుతోపాటు చింతపల్లి క్యాంపు, లైఖన్‌పూర్, చందూర్‌పల్లి గ్రామాల్లో కూలి పనులు చేసుకుంటూ బతుకుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ యువతీ యువకులకు అవకాశం కల్పించాలని కోరారు.

మారుమూల గ్రామాలకు రహదారుల నిర్మాణం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో మారుమూల గిరిజన గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నవరం సర్పంచి సన్యాసిరావు అన్నారు. జోహార్ గ్రామం నుంచి వెదురుపల్లి వరకు రూ.2.71 కోట్లతో తారురోడ్డు నిర్మాణానికి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఎంపీటీసీ సభ్యుడు సూరిబాబు, చిన్నబ్బాయి, కృష్ణ, కూటమి నాయకులు గంగరాజు పాల్గొన్నారు.

రోడ్డు పనుల శంకుస్థాపనలో కూటమి నాయకులు

పశుసంవర్ధక శాఖ ఏడీగా రమేష్

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: చింతపల్లి పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీ)గా డాక్టర్ **లోకుల రమేష్‌**ను నియమిస్తూ ఆశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. స్థానిక వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ చంద్రశేఖర్ వ్యక్తిగత కారణాలతో సెలవుపై వెళ్లారు. గూడెంకొత్తవీధి సీనియర్ పశువైద్యాధికారి రమేష్‌కు ఏడీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: రైతు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేస్తున్నట్లు గూడెంకొత్తవీధి మండల వ్యవసాయాధికారి గిరిబాబు శుక్రవారం తెలిపారు. పోడు పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు కలిగి ఉన్న గిరిజన రైతులంతా తప్పనిసరిగా వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. మండలంలో మొత్తం 12,357 మంది రైతులు ఉండగా.. ఇప్పటివరకూ 6,259 మందికి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తిచేశామన్నారు. మిగిలిన వారంతా రైతు భరోసా కేంద్రాల సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

రక్తదాన శిబిరం 9న

జి.మాడుగుల, న్యూస్‌టుడే: ఈనెల 9వ తేదీన జి.మాడుగుల మండల పరిషత్తు కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ సౌజన్యంతో రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు రాజ్‌కుమార్ తెలిపారు. కలెక్టర్ దినేష్‌కుమార్ ముఖ్య అతిథిగాహాజరుకానున్నారని పేర్కొన్నారు. స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు.

ఎన్టీఏ సంఘ అధ్యక్షుడిగా సంజీవరావు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: నోబుల్ టీచర్స్ అసోసియేషన్ (తెదేపా అనుబంధ ఉపాధ్యాయ సంఘం) అధ్యక్షుడిగా కమ్మిడి సంజీవరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డుంబ్రిగుడలో ఆ సంఘ మండల శాఖ నూతన కమిటీని జిల్లా అధ్యక్షుడు సింహాచలం ఆధ్వర్యాన ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా లవకుశ, ఉపాధ్యక్షుడిగా రమేష్, కార్యదర్శులుగా పద్మావతి, అప్పలస్వామి, వీర్రాజు, మధు ఎన్నికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షుడిగా బాబూరావు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గిరిజన ఉద్యోగుల సంఘం మండలశాఖ అధ్యక్షుడిగా బాజంగి బాబూరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం ముంచంగిపుట్టులో సంఘ నూతన కార్యవర్గ ఎన్నికను నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా నీలాంబరం, ఉపాధ్యక్షులుగా రవికుమార్, చిన్నగున్నిపడాల్, దాసయ్యలు ఎన్నికయ్యారని జిల్లా నాయకులు ముక్కి రామకృష్ణ తెలిపారు.. ప్రధాన కార్యదర్శిగా ఆర్.రామకృష్ణ, కార్యదర్శులుగా సీతారామరాజు, దాసు, పద్మారావు, సంఘం మహిళా ఉద్యోగుల అధ్యక్షురాలిగా నూకలమ్మ, ఉపాధ్యక్షురాలుగా రత్నకుమారి, రాధలు నియమితులయ్యారు. నూతన కార్యవర్గాన్ని స్థానిక ఉద్యోగులు, జిల్లా నాయకులు సత్కరించారు.

నూతన కార్యవర్గాన్ని సత్కరించిన ఉద్యోగులు

రహదారి లేక ఇబ్బందులు

కొయ్యూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రానికి సుదూరంలోని మఠంభీమవరం పంచాయతీ పుట్టకోట, పీఎల్ కొత్తూరు, యు.చీడిపాలెం గ్రామాల్లో తహసీల్దార్ మురళీబాబు శుక్రవారం పర్యటించారు. గిరిజనులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రహదారి సౌకర్యం లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని గిరిజనులంతా ఆవేదన వ్యక్తం చేశారు. రీసర్వేపై వివరాలను తహసీల్దార్ పరిశీలించారు. పాఠశాలలను తనిఖీ చేశారు. మొబైల్ ఆధార్ కేంద్రాన్ని సందర్శించారు.

గిరిజనులతో తహసీల్దార్ మురళీబాబు

అభివృద్ధి పనుల్లో జాప్యం తగదు

హుకుంపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనులపై స్థానిక ప్రజాప్రతినిధులకు సమాచారం అందించాలని ఎంపీపీ రాజుబాబు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. పంచాయతీల్లో అభివృద్ధి పనుల్లో జాప్యం తగదన్నారు. పని పూర్తి చేస్తే ఎప్పటికైనా బిల్లులు మంజూరవుతాయని స్పష్టం చేశారు. ఎన్ఆర్‌జీఎస్, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమశాఖల అధికారులు.. నాయకులతో సంబంధం లేకుండా రహదారుల నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏవో సన్యాసిరావు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ, అధికారులు

ఉపాధ్యాయుడి చొరవతో పాఠశాల బాగు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: గ్రామస్థుల సహకారంతో బడిరూపు మార్చేశారు ఓ ఉపాధ్యాయుడు. రంగబయలు పంచాయతీ మల్లెపాదోర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంటీఎస్ ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొండారెడ్డి పాఠశాలను బాగుచేసేందుకు చొరవ చూపారు. కడప జిల్లాకు చెందిన కొండారెడ్డి ఈ పాఠశాలకు బదిలీపై వచ్చారు. పాఠశాలను చూసి చలించిన ఆయన మరమ్మతులకు సంకల్పించారు. కొత్త రేకులు, సున్నాలు వేయించారు. ఉపాధ్యాయుడిని పాఠశాల కమిటీ ఛైర్మన్ మల్లి, సర్పంచి ధనియా తదితరులు అభినందించారు.

ఉపాధ్యాయుడు సొంత నిధులతో వేయించిన రేకులు

బడ్జెట్‌లో ఆదివాసీలకు అన్యాయం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం విమర్శించారు. పాడేరులో శుక్రవారం నిర్వహించిన ఆ పార్టీ ప్లీనరీ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో ఆదివాసీలకు 8.8 శాతం నిధులు మాత్రమే కేటాయించినట్లు చెప్పారు. పీఎం జన్‌మన్ ద్వారా నిర్మిస్తున్న ఇళ్లకు నిధుల కొరత ఏర్పడుతోందన్నారు. గిరిజన వర్సిటీకి నిధులు విడుదల చేయకపోవడంతో అద్దె భవనంలో నడుపుతున్నట్లు గుర్తుచేశారు. ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన లేకపోవడం ఏంటని ప్రశ్నించారు. జీవో నం.3ను పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చిన సీఎం చంద్రబాబు మాట నిలబెట్టుకోవాలన్నారు. హైడ్రో ప్రాజెక్టుల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర, జిల్లా కార్యదర్శి అప్పలనర్స, నాయకులు గంగరాజు, ఉమామహేశ్వరరావు, పోతురాజు, చిన్నయ్య పడాల్, త్రినాథ్, లక్కు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర కమిటీ సభ్యులు లోకనాథం, వేదికపై అప్పలనర్స తదితరులు

బాల్యవివాహాలు నేరం

కొయ్యూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ సీడీపీవో దేవమణి అన్నారు. చుట్టుబంద, కినపర్తి గ్రామాల్లో బాల్య వివాహ ముక్త భారత్ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. సీడీపీవో మాట్లాడుతూ.. బాల్యవివాహాలతో కలిగే అనర్థాలు, చట్టాలను వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

చిన్నారులు, తల్లిదండ్రులతో సీడీపీవో దేవమణి

(c) eenadu

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

జిల్లాపరిషత్తు: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని రిజిస్ట్రార్ ఎం.వి.రమణ తెలిపారు. చిరుధాన్యాలు-ఉత్పత్తి, విలువ ఆధారిత ఉత్పత్తులు, వర్మీ కంపోస్ట్- ఉత్పత్తి, సేంద్రియ సూత్రీకరణలు కోర్సుల్లో ప్రవేశానికి రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి ఈనెల 15 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు www.angrau.ac.in ను సందర్శించాలన్నారు. పూర్తి సమాచారం కోసం 90632 19959, 94413 55595, 80960 85560 నంబర్లలో సంప్రదించాలన్నారు

రాజధాని రైతుల భూముల విలువ పెరిగేలా నిర్మాణాలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: అమరావతి రెండో దశ భూ సమీకరణలో తీసుకుంటున్న భూముల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, రైల్వే స్టేషన్, స్మార్ట్ ఇండస్ట్రీస్ నిర్మాణాలు రానున్నాయని పురపాలకశాఖ మంత్రి పొంగూరు నారాయణ తెలిపారు. శుక్రవారం రాజధానిలో మంత్రుల కోసం నిర్మిస్తున్న బంగ్లాల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. 'ఇటీవల లండన్, ఖతార్‌లో ఒలింపిక్స్ క్రీడలు జరిగిన అంతర్జాతీయ స్టేడియాలను పరిశీలించాం. నేషనల్ ఆర్కిటెక్ట్‌లను సంప్రదించి నిర్మాణాలకు డిజైన్‌లను రూపొందిస్తాం. అమరావతిలో కేవలం భవనాలు, రహదారులు నిర్మించడం మాత్రమే కాదు.. రైతుల భూములకు విలువ పెరిగేలా నిర్మాణాలను చేపడుతున్నాం' అని చెప్పారు.

మంత్రుల బంగ్లాల నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి నారాయణ

☛ నేలపాడు సమీపంలో జీఏడీ ఐకానిక్ టవర్స్ నిర్మాణాలకు అవసరమైన డయాగ్రిడ్ స్టీల్ ఫ్యాబ్రికేషన్ యూనిట్‌ను మంత్రి నారాయణ ప్రారంభించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'రైతులు ఎంత త్వరగా భూములు ఇస్తే.. అదే వేగంతో రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించి సౌకర్యాలు కల్పిస్తాం. టెండర్లు పిలిచిన నాటి నుంచి 3 ఏళ్లలో ఐకానిక్ టవర్ల నిర్మాణ పనులు పూర్తి చేస్తాం. అమరావతిలో రైల్వే స్టేషన్ నిర్మాణానికి ఎంత భూమి అవసరమో సంబంధిత అధికారుల నుంచి ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం రాలేదు' అని పేర్కొన్నారు.

మాటేసిన ప్రమాదం

కల్వర్టుల వద్ద పొంచి ఉన్న ముప్పు.. రక్షణ గోడల్లేక వెతలు

ఇంకా అనేక చోట్ల గుంతలతో ఇబ్బందులు

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – మేడికొండూరు, నగరం, రేపల్లె, అమృతలూరు, బాపట్ల

ప్రమాదం మాటేసింది.. కుంగిన కల్వర్టులు, పట్టు తప్పిన రక్షణ గోడలు, కానరాని సూచికలతో ప్రయాణానికి భద్రత లేకుండా పోయింది. ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ, జిల్లా, రాష్ట్రస్థాయి రహదారులపై కొన్నిచోట్ల రక్షణ గోడలు లేక వాహనాలు కల్వర్టుల నుంచి పంట కాలువల్లోకి పడిపోయిన ఉదంతాలు కోకొల్లలు. మరమ్మతులు, తిరిగి నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు పంపినా.. ఇంతవరకు మంజూరు కాలేదు.

ఇదీ పరిస్థితి..

గుంటూరు జిల్లాలో రాష్ట్ర రహదారుల్లో 143 కిలోమీటర్లు.. జిల్లా ప్రధాన రోడ్లలో 508 కిలోమీటర్ల మేర గుంతలు పడినట్టు అధికారులు గుర్తించారు. వీటిలో 85 శాతం గుంతలను పూడ్చినట్టు చెబుతున్నారు. ఈ నెలాఖరుకల్లా మొత్తం పూర్తి చేస్తామంటున్నారు. 40 కల్వర్టులు దెబ్బతిన్నట్టు తేల్చి.. పునర్నిర్మాణానికి ప్రతిపాదించగా నిధులు మంజూరు కాలేదు.

☛ పల్నాడు జిల్లాలో 899 కిలోమీటర్ల మేర గుంతలు పడినట్టు తేల్చి... 800 కిలోమీటర్లలో పూడ్చినట్టు అధికారులు చెబుతున్నారు. మొంథా తుపాను దెబ్బకు మళ్లీ 130 కిలోమీటర్ల పరిధిలో దెబ్బతినగా.. మరమ్మతులకు ప్రతిపాదనలు వెళ్లాయి. 40 కల్వర్టులు దెబ్బతినగా.. అంచనాలు సిద్ధం చేసి రోడ్డు భద్రత కింద నిధులకు ప్రతిపాదించారు.

☛ బాపట్ల జిల్లాలో కుంగిన, పెద్దగోతులు పడ్డ రహదారులు 152. ఇందులో ఆర్‌అండ్‌బీ రోడ్లు 32, పంచాయతీరాజ్‌వి 120 ఉన్నాయి. చందోలు-ఇంటూరు-తెనాలి రోడ్డు దారుణంగా ఉంది. ఈ మార్గంలో వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నాయి. గత ఏడేళ్లలో 20కు పైగా ప్రమాదాల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు.

మేడికొండూరు: సిరిపురం ఆర్‌అండ్‌బీ రోడ్డుపై దెబ్బతిన్న కల్వర్టు

విశదల అడ్డరోడ్డు వద్ద కల్వర్టు రక్షణగోడ కూలిపోయి ఇలా..

మేడికొండూరు: రక్షణగోడ ఎత్తులేక కాలువలోకి దూసుకెళ్లిన లారీ

ఈ చిత్రాలు పొంచి ఉన్న ప్రమాదానికి ఆనవాళ్లు. ప్రాణాంతక పరిస్థితులకు సాక్ష్యాలు. గుంటూరు నుంచి మేడికొండూరు వెళ్లే దారిలో 12 కిలోమీటర్ల పరిధిలో 8 కల్వర్టులు ఉండగా... 7చోట్ల రక్షణగోడలు లేక, కుంగిపోయి.. దుర్భర స్థితిలో దర్శనమిస్తున్నాయి. వాహనదారులు అజాగ్రత్తగా ఉంటే.. వాహనాలు కాలువలోకి దూసుకెళ్లడం ఖాయం. సిరిపురం ఆర్‌అండ్‌బీ రోడ్డుతో పాటు, విశదల అడ్డరోడ్డు, భీమినేనివారిపాలెం, నరుకుళ్లపాడు పంటకాలువ, పేరేచర్ల శివారులో, మేడికొండూరు శివారులో ఈ పరిస్థితి కనిపిస్తోంది.

ఇంత అన్యాయమా?

అధునాతన బోగీలు వచ్చినా ఇతర జోన్లకు తరలింపు

గుంటూరు రైల్వే డివిజన్‌పై అధికారుల పక్షపాతం

ఈనాడు - అమరావతి

ఇది అన్యాయమనాలా..? సవతి తల్లి ప్రేమ అనాలా...? గుంటూరు డివిజన్ అంటే లెక్కే లేదనుకుంటున్నారనుకోవాలా...? అడిగేవారు లేరనా..? ఇప్పటివరకూ చేసినా అనలేం పట్టించుకోరనా..? డివిజన్‌లో కీలకమైన సింహాద్రి, పల్నాడు, గుంటూరు-తిరుపతి రైళ్లకు వచ్చిన అధునాతన ఎల్‌హెచ్‌బీ బోగీలను వేరే జోన్లకు తరలించేశారు. ఇలా ఒకటి రెండూ కాదు.. ఏకంగా 60 కోచ్‌లు. ఇవే కాదు... గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కేటాయించిన నాన్‌ఏసీ కోచ్‌లు 26 సైతం వేరే జోన్లకు వెళ్లిపోయాయి.

ఎల్‌హెచ్‌బీ (లింక్ హాఫ్‌మెన్ బుష్) బోగీల ప్రత్యేకత

- తేలిగ్గా ఉంటాయి. వేగం ఎక్కువ.
- సురక్షితం.. సౌకర్యంగా ఉంటాయి.
- ప్రమాదాలు సంభవించినప్పుడు ఒక బోగీపై మరో బోగీ ఎక్కే అవకాశం తక్కువ. దీనివల్ల అధిక ప్రాణ నష్టం ఉండదు.
- రైలు ప్రారంభమయ్యే సమయంలో, ఆగేటప్పుడు, ప్రయాణ సమయంలో కుదుపులు ఉండవు.
- బ్రేక్ సిస్టం మెరుగ్గా ఉంటుంది.
- శబ్దం తక్కువ.
- పెద్ద కిటికీలు, బయో టాయిలెట్లు ఉంటాయి.

గుంటూరు రైల్వే డివిజన్‌లో సింహాద్రి, పల్నాడు, గుంటూరు-తిరుపతి రైళ్లు కీలకం. నిత్యం అధిక సంఖ్యలో ప్రయాణికులు వీటిలో రాకపోకలు సాగిస్తుంటారు. అనేక ఏళ్లుగా ఉన్న పాత బోగీలతో ఇబ్బందులు. భద్రతపరంగానూ అనుమానాలు కావడంతో రైల్వేబోర్డుకు ఫిర్యాదులు వెళ్లాయి. ఎట్టకేలకు సింహాద్రి, పల్నాడు రైళ్లకు 3 రేకులతో 60 ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 28న ఉత్తర్వులు వెలువడ్డాయి. అవి చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నుంచి గతేడాది సెప్టెంబరు 13 - నవంబరు 19 మధ్య వచ్చాయి. వీటిని సకాలంలో వినియోగంలోకి తీసుకురాకపోవడంతో 33 కోచ్‌లను వేరే జోన్లకు కేటాయించాలని రైల్వేబోర్డు చెప్పింది. మిగిలిన 27 బోగీలనూ దక్షిణ మధ్య రైల్వే అధికారులు కాచిగూడ-అకోలా, కాచిగూడ-నాగర్‌సోల్ రైళ్లతోపాటు విజయవాడ నుంచి పినాకిని, శాతవాహన, ఇంటర్‌సిటీ రైళ్లకు వినియోగిస్తున్నారు.

➤ గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు నాన్‌ఏసీ కోచ్‌లు 26 అనుసంధానించాలని రైల్వేబోర్డు గతేడాది నవంబరు 14న ఆదేశించింది. చెన్నైలోని ఐసీఎఫ్ ఈ మేరకు సరఫరా చేసింది. వీటిలో ఏడింటిని సకాలంలో వినియోగించుకోకపోవడంతో మూడింటిని కేటాయించుకుని ఉన్న పశ్చిమ రైల్వేకు ఐదింటిని చేయాలని రైల్వేబోర్డు సూచించింది.

➤ మిగిలిన 19 బోగీలను కాచిగూడ-రేపల్లె, సికింద్రాబాద్-మణుగూరు రైళ్లతోపాటు కాకినాడ నుంచి రాకపోకలు సాగించే శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వినియోగిస్తున్నారు.

➤ ఇలా.. గుంటూరుకు కేటాయించిన ఎల్‌హెచ్‌బీ బోగీలన్నీ వేరే ప్రాంతాలకు వెళ్లిపోవడంతో పాత బోగీలే దిక్కు అయ్యే పరిస్థితి ఏర్పడింది. పల్నాడు, సింహాద్రి కోసం వచ్చిన ఏసీ ఛైర్‌కార్ బోగీలు ఇప్పటికీ మూలన పడి ఉండడం గమనార్హం. ఈ సమస్యపై శుక్రవారం ప్రయాణికులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు, రైల్వేబోర్డుకు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం.

'శరీర అవశేషాలను తిరిగి అప్పగించడంలో సీబీఐ నిర్లక్ష్యం'

ఈనాడు - అమరావతి: ఆయేషామీరా శరీర భాగాలకు రీపోస్టుమార్టం తర్వాత తిరిగి.. వాటిని అప్పగించే విషయంలో సీబీఐ అధికారులు నిబంధనలను పాటించలేదని ఆయేషా మీరా తల్లిదండ్రుల తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ ఆరోపించారు. ఆయేషా మీరా కేసు శుక్రవారం విజయవాడలోని సీబీఐ కోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన వాదనలు వినిపించారు. తిరిగి పోస్టుమార్టం కోసం శరీర భాగాలను సేకరించే సమయంలో పది రోజుల్లో తిరిగి అప్పగిస్తామని మతపెద్దలు, తల్లిదండ్రులకు సీబీఐ అధికారులు హామీ ఇచ్చి ఉల్లంఘించారని అన్నారు. శరీర అవశేషాలను తిరిగి అప్పగించకుండా.. కేవలం కోర్టుకు అప్పగించి చేతులు దులుపుకొన్నారన్నారు. సక్రమ పద్ధతిని అనుసరించలేదని, వాటిని తల్లిదండ్రులకు అప్పగించాలని న్యాయవాది శ్రీనివాస్ వాదించారు. ఆయేషామీరా తల్లిదండ్రులకు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఆయేషా మీరా తల్లిదండ్రుల నుంచి సమ్మతి తీసుకుని ఆదేశాలు ఇస్తామని న్యాయాధికారి అన్నపూర్ణ చెప్పారు. మృతురాలి తల్లిదండ్రులు ఈనెల 18న కోర్టుకు హాజరుకావాలని ఆదేశిస్తూ వాయిదా వేశారు.

మిర్చి రైతుకు అన్నం పెట్టేదెప్పుడు?

ఇంకా ఖరారుకాని టెండర్లు

న్యూస్‌టుడే మిర్చియార్డు

గుంటూరు మిర్చి యార్డులో అన్నదాతలకు భోజన పథకం ఇంకా ప్రారంభం కాలేదు. ఈపాటికి ఆలస్యమవుతోంది. గతేడాది జనవరి 23న ప్రారంభించారు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటివారం ముగుస్తున్నా టెండర్ల దశలోనే ఉంది. సంక్రాంతి తరువాత మిర్చి సీజన్ ఊపందుకుంటుంది. పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతోపాటు రాయలసీమ, తెలంగాణ నుంచి కూడా పెద్ద సంఖ్యలో రైతులు వస్తారు.

అల్పాహారం మెనూ..
- రోజూ రెండు ఇడ్లీలు పెద్దవి, చట్నీ, కారం పొడి, కప్పు టీ
- సోమవారం కట్టె పొంగలి సాంబారుతో..
- మంగళవారం టమాటా బాత్
- బుధవారం కట్టె పొంగలి సాంబారుతో
- గురువారం టమాటా బాత్

మధ్యాహ్నం భోజనం ఇలా.. సోనా మసూరి లేదా బీపీటీ బియ్యంతో వండిన అన్నం, స్వీటు, గుడ్డు, పప్పు, వేపుడు, చట్నీ, సాంబారు, పెరుగు, కూర, గడ్డపెరుగు, పాపడ్.

నిత్యం వెయ్యిమందికిపైగానే..

సీజన్లో నిత్యం వెయ్యి మంది వరకు రైతులు యార్డుకు వస్తుంటారు. వీరంతా ఉదయంపూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఉచితంగా వినియోగించుకుంటుంటారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో అయితే రోజూ 1,500 మందికిపైగానే వస్తుంటారు.

తక్కువ ధరకు సాధ్యమేనా?

☛ ఇటీవల అధికారులు టెండర్లు పిలిచారు. రూ.99కే అల్పాహారం, భోజనం పెడతామని ఒక గుత్తేదారు... రూ.88కే పెడతామని మరొకరు ముందుకొచ్చారు. రూ.99 ధర ఖరారు చేస్తే అల్పాహారానికి రూ.22, భోజనానికి రూ.77 చొప్పున పద్ధతిలో కలిసి ఖరారు చేయాల్సి ఉంటుందని అధికారులు లెక్క కట్టారు. అంత తక్కువకు నాణ్యమైన ఆహారం అందించడం సాధ్యం కాదని తేల్చడంతో ఖరారు చేయలేదు.

☛ గతేడాది అల్పాహారానికి రూ.42.75 చొప్పున, భోజనానికి రూ.89.90 చొప్పున ఇచ్చేలా గుత్తేదారుతో ఒప్పందం కుదిరింది. ఇంత ధర చెల్లించినా.. గుత్తేదారు నాసిరకం ఆహారం పెట్టడంతో రైతులు ఆందోళన చేశారు.

☛ 2024లో అల్పాహారానికి రూ.50, భోజనానికి రూ.వంద కేటాయించారు. ☛ యార్డు పర్సన్ ఇన్‌ఛార్జి, సంయుక్త కలెక్టర్ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని యంత్రాంగం చెబుతోంది.

జిల్లా కోర్టు పీపీగా రమేష్

గుంటూరు లీగల్, న్యూస్‌టుడే: జిల్లా ప్రధాన న్యాయస్థానం పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా సీనియర్ న్యాయవాది చుక్కపల్లి రమేష్‌ను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆయన జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.సాయికల్యాణ చక్రవర్తిని మర్యాదపూర్వకంగా కలిసి బాధ్యతలు స్వీకరించారు. 1994 నుంచి న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్న రమేష్ గతంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా పనిచేశారు. తొమ్మిదేళ్లుగా జిల్లా తెదేపా లీగల్ సెల్ అధ్యక్షునిగా కొనసాగుతున్నారు. రమేష్ నియామకం పట్ల పబ్లిక్ ప్రాసిక్యూటర్ దుర్గాప్రసాద్, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ వై.కోటేశ్వరరావుతోపాటు న్యాయవాదులు వేమూరి శ్రీనివాసరావు, బాబూరావు తదితరులు అభినందనలు తెలిపారు.

వైద్య కళాశాల మెడికల్ ఎగ్జిబిషన్‌లో కలకలం

☆ ఫీడ్‌బ్యాక్ పత్రంలో 'బూమ్' అని రాసిన నలుగురు యువకులు

☆ లోపలికి అనుమతించలేదని వైద్య విద్యార్థులపై కొందరి దాడి

ఈనాడు, అమరావతి: గుంటూరు వైద్య కళాశాల మెడికల్ ఎగ్జిబిషన్‌లో శుక్రవారం కలకలం రేగింది. ఫీడ్‌బ్యాక్ పత్రంలో నలుగురు యువకులు బూమ్ అనే పదంతో రాసిన వాక్యం జీఎంసీ వైద్యులను కంగారు పెట్టించింది. అదే సమయంలో కళాశాల లోపలకు అనుమతించలేదంటూ ముగ్గురు వ్యక్తులు జీఎంసీ అసిస్టెంట్ ప్రొఫెసర్ సహా మరో ఇద్దరు మెడికోలపై దాడికి దిగడం చర్చనీయాంశమైంది. వివరాల్లోకి వెళితే.. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి మెడికల్ ఎగ్జిబిషన్‌కు శుక్రవారం మధ్యాహ్నం 3.30 గంటల సమయంలో నలుగురు యువకులు వచ్చారు. మైక్రోబయాలజీ విభాగం వద్ద ఏర్పాటు చేసిన ఫీడ్‌బ్యాక్ పత్రాల్లో ఓ వాక్యం రాశారు. అది గుర్తించిన అక్కడి అధికారులు.. పోలీసులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సీసీ కెమెరాల ఆధారంగా రాసిన వారిని గుర్తించి పట్టుకున్నారు. సదరు యువకులను విచారిస్తే ఇన్‌స్టాలో రీల్స్ కోసం అలా రాసినట్లు చెప్పడంతో అధికారులు విస్తుపోయారు. ఆలోపే అక్కడికి చేరుకున్న పోలీసులు వారిని మందలించి వదిలేశారు.

☛ అదే సమయంలో ప్రదర్శన తిలకిస్తున్న పిల్లలను వైద్యకళాశాల వర్గాలు క్రమేణా బయటకు పంపించాయి. ఈలోగా తమను కళాశాల లోపలికి ఎందుకు పంపించరంటూ అక్కడే ఉన్న ముగ్గురు వ్యక్తులు మీడియా ప్రతినిధులమంటూ వాదనకు దిగారు. కళాశాల కమ్యూనిటీ మెడిసిన్ అసిస్టెంట్ ప్రొఫెసర్ శివగోపాల్‌తో పాటు.. వైద్య విద్యార్థి మూర్తి, మరో యువతిపై దాడి చేసినట్లు జీఎంసీ వర్గాలు చెబుతున్నాయి. ఈ దృశ్యాలు సీసీకెమెరాల్లో రికార్డు అయ్యాయి. మూర్తికి మెడపై, యువతికి చేతిపై గాయాలయ్యాయి. ఈ వ్యవహారాన్నీ పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు.

వైద్యులు, విద్యార్థుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు

నిబంధనలతో నాకేమని?...

● దారి మార్చినా తీరు మార్చుకోని జగన్ ● నిలిచిన ట్రాఫిక్‌తో జనాలకు నరకం

ఈనాడు, డిజిటల్ – అమరావతి

అరగంట పరామర్శకు వచ్చిన జగన్.. జనానికి ఆరు గంటలు నరకం చూపించారు. పెద్దగా జనం లేకున్నా భారీ సంఖ్యలో వాహనాలు రప్పించి ట్రాఫిక్ స్తంభించేలా చేశారు. విజయవాడ బైపాస్‌తోపాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో వాహనదారులు గంటల పర్యంతం ముందుకు కదలేక చిక్కుకుపోయారు. శుక్రవారం జోగి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ తాడేపల్లిలో తన నివాసం నుంచి ఇబ్రహీంపట్నం వరకు 39 కిలోమీటర్ల దూరం రావడానికి 6గంటలకు పైగా సమయం తీసుకున్నారు. హైవే, కాన్వాయ్‌లో అక్కడికి వెళ్లేందుకు అరగంట కూడా పట్టదు.

ప్రాంతం: తాడేపల్లి సమయం: ఉదయం 11.06

తాడేపల్లి నివాసం నుంచి కాజ టోల్ ప్లాజాకు 13 కిమీ. ఇక్కడకు రావడానికి కాన్వాయ్‌కు 10 నిమిషాలు చాలా ఎక్కువ. జగన్‌కు మాత్రం 1.24 గంటలు పట్టింది. దీంతో ట్రాఫిక్ నిలిచి.. జనం పడరాని పాట్లు పడ్డారు. ఇంత సమయం పట్టడానికి భారీ జనసందోహం ఉందా అంటే అదీ లేదు. కాన్వాయ్‌లో వాహనాలు తప్ప మరేమీలేవు.

ప్రాంతం: కాజ సమయం: మధ్యాహ్నం 12.30

కాజ నుంచి గొల్లపూడి శివారుకు 16 కిమీ.. 15 నిమిషాల్లో రావాల్సి ఉండగా 1.15 గంటలు పట్టింది. ఆ మధ్యలో వెంకటపాలెం టోల్‌ప్లాజా దగ్గర మినహా ఎక్కడా జనం లేరు. అయినా నెమ్మదిగా వెళ్లడంతో బైపాస్‌పై హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పోలీసులు వేగంగా వెళ్లమని చెబుతున్నా ఖాతరు చేయలేదు.

కొండవీడు వైభవం చూసొద్దాం రండి!

నేటినుంచి రెండ్రోజుల పాటు ఉత్సవాలు

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే

యడ్లపాడు మండలంలోని కొండవీడు కోట వైభవం శని, ఆదివారాల్లో పర్యాటకులకు కనువిందు చేయనుంది. కొండవీడును రాజధానిగా చేసుకుని క్రీ.శ.1325 నుంచి 1425 మధ్య రెడ్డిరాజుల పాలన సాగింది. కొండవీడు కోటపై మొత్తం 23 బురుజులున్నాయి. అప్పట్లో శత్రు మూకలను పసిగట్టి సైన్యాన్ని అప్రమత్తం చేసేందుకు వీటిని ఉపయోగించేవారు. రెడ్డి రాజుల అనంతరం కొండవీడు కోటను అనేక రాజ వంశీకులు పరిపాలించారు.

విద్యుత్తు వెలుగుల్లో వేదిక

వారంతా శైవ, వైష్ణవ ఆలయాలను నిర్మించారు. కొండపై లక్ష్మీనరసింహ ఆలయం, శివాలయం, రెండు మసీదులున్నాయి. కోట దిగువ భాగంలో గోపీనాథ ఆలయాన్ని విజయనగర రాజుల కాలంలో నిర్మించారు. 40 స్తంభాలతో గర్భగుడి, అంతరాలయం, అర్ధమండపం, ముఖమండపం, ప్రాకారం, దీపపు స్తంభాలు ఇక్కడి ప్రత్యేకత. అచ్యుతరాయల కాలంలో భాస్కరుడు అనే మంత్రి తనవద్ద పనిచేసిన 72 మంది పాలెగాళ్లు తిరుగుబాటు చేయగా వారిని గోపీనాథ ఆలయ ఉత్సవాలకు పిలిచి గుడి బావిలో కత్తులు అమర్చి అందులో పడి వారు మరణించేలా పథకాన్ని రచించాడని కొండవీటి చరిత్ర చెబుతోంది. చెంఘీజ్‌ఖాన్‌పేటలో దేశంలో ఎక్కడా లేని విధంగా చేత వెన్నముద్దతో బాలకృష్ణుడు కొలువై ఉన్నాడు. ఫిరంగిపురం సమీపంలోని అమీనాబాద్‌లో చిన్న కొండపై రెడ్డిరాజుల కులదైవం మూలాంకురేశ్వరి కొలువై ఉంది. కొండవీడు వారసత్వ ప్రదర్శనశాల పేరుతో అధునాతన మ్యూజియం అలరిస్తుంది.

17 మలుపులతో ఘాట్‌రోడ్డు

కొండవీడు ఘాట్ రోడ్డు 5.1 కి.మీ. పొడవున 30 అడుగుల వెడల్పు, 17 మలుపులతో మెలికలు తిరిగి ఉంటుంది. రోడ్డుపై ప్రయాణిస్తున్నంత సేపు పచ్చల హారం అద్దుకున్న ప్రకృతి రమణీయత పలకరిస్తుంది. కొండవీడు అడవుల్లో 56 రకాల ఔషధ మొక్కలు ఉన్నట్లు వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎన్నో చారిత్రక విశేషాలున్న కొండవీడు కోట ఉత్సవాలకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షణలో పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఘాట్ రోడ్డు దిగువన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు.

'క్వాంటమ్' వేడుకకు సిద్ధం

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో శనివారం నిర్వహించే క్వాంటమ్ వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. సీఎం చంద్రబాబు, ఇతర ప్రముఖులు, పలు టెక్ సంస్థల ప్రతినిధులు హాజరు కానున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. సీడ్ యాక్సెస్ రహదారి (ఈ-3) ఎన్-10 జంక్షన్‌లో జర్మన్ టెంట్లు, పార్కింగ్, బారికేడ్లు, కుర్చీలు, ప్రధాన వేదిక పనులు పూర్తయ్యాయి. ఆహ్వానితులందరికీ భోజనం, అల్పాహారం, తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఈ పనులను జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, పోలీసు అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

వేదిక వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలు

సేంద్రియ సాగు.. ఆరోగ్యం బాగు

విస్తరణే లక్ష్యంగా జిల్లాలో నూతన గ్రామాల ఎంపిక

న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఇబ్బడిముబ్బడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వాడకం వల్ల అటు భూమి, ఇటు రైతులతోపాటు ప్రజల ఆరోగ్యాలు తీవ్రంగా దెబ్బతింటున్న క్రమంలో నష్ట నివారణకు 'ప్రకృతి సాగు' విస్తరణే మార్గమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్ణయించాయి. ఈ క్రమంలో సేంద్రియ సాగును ప్రోత్సహించడం, విస్తరించడం, రైతులను ఈ దిశగా మళ్లించడం లక్ష్యంగా జాతీయ ప్రకృతి వ్యవసాయ మిషన్ జిల్లాలో కార్యాచరణ చేపట్టింది.

వెనిగండ్ల లో మట్టి నమూనాల సేకరణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న మంజీర్ జిలాని సమూన్, నాగేశ్వరరావు, రాజకుమారి

జిల్లాలో ఇప్పటి వరకు 86 గ్రామాల్లో సుమారు 22,500 మంది రైతులు 25,500 ఎకరాల్లో సేంద్రియ సాగు చేస్తున్నారు. తాజాగా మరో 76 గ్రామాలను ఎంపిక చేశారు. వాటి పరిధిలో సేంద్రియ సాగుకు ముందుకొచ్చిన 125 మంది రైతుల వివరాలను నమోదు చేశారు. ఈ ఏడాది ఆఖరుకు సుమారు 30 వేల మంది రైతులతో 30,750 ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయం చేయించాలన్న సంకల్పంతో అధికారులు ముందుకు సాగుతున్నారు. నూతనంగా ఎంపిక చేసిన గ్రామాల్లో తొలిగా మట్టి నమూనాలను సేకరించి, వాటిని విశ్లేషించి రైతులకు భూమి ఆరోగ్య కార్డు అందిస్తారు. ఆ భూమిలో ఏ పంటలు వేస్తే మంచిది, సాగు సమయంలో చేసుకు బలం కోసం ప్రకృతి విధానంలో ఘన, ద్రవ జీవామృతాలు, చీడపీడల నివారణకు కషాయాల తయారీ, పిచికారీ నేర్పిస్తారు. అటుపై దేశవ్యాప్త సర్టిఫికేషన్ ద్వారా నేరుగా తమ ఉత్పత్తులను మార్కెటింగ్ చేసుకునే వెసులుబాటు, సౌకర్యాల సమాచారం చేరుస్తారు.

అన్ని గ్రామాలకు విస్తరించడమే లక్ష్యం:

రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగంతో భూములనేగాక, ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బ తీసుకుంటున్నాం. మరో వంక అన్నదాతలకు సాగు ఖర్చు పెరుగుతోంది. వీటన్నింటి నివారణకు సేంద్రియ సాగు మాత్రమే పరిష్కారం. ఈ విధానాన్ని జిల్లాలోని 257 పంచాయతీల్లోనూ దశల వారీగా విస్తరించే లక్ష్యంతో తొలి దశ కార్యక్రమాలను ప్రారంభించాం. రెండేళ్లుగా ప్రకృతి సాగు చేస్తూ పదో తరగతి చదువుకున్న సుమారు 35 ఏళ్ల లోపు ఉన్న రైతుల్లో కొంతమందిని రిసోర్స్ పర్సన్లుగా ఎంపిక చేసి వారితో మరింత ప్రచారం చేయిస్తాం. సేంద్రియ ఉత్పత్తులకు మార్కెటింగ్ బాగా ఉంది.

- రాజకుమారి, డీపీఎం

వైకాపా నాయకులపై కేసు

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: వైకాపా అధినేత జగన్ రాక సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తాను బందోబస్తు నిర్వహిస్తున్న సమయంలో ప్రజలకు ఆటంకం కలిగించిన వైకాపా నాయకులు బాలసాని కిరణ్‌కుమార్, పోతిన మహేష్, నందిగం సురేష్‌లపై చర్యలు తీసుకోవాలని ఎస్సై మధుపవన్ నల్లపాడు పోలీస్‌స్టేషన్‌లో గురువారం రాత్రి ఫిర్యాదు చేశారు. 30 పోలీస్ యాక్ట్ ఉన్నప్పటికీ 50 కార్లు, 200 ద్విచక్రవాహనాలతో ర్యాలీగా వెళుతూ ప్రజలకు, ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎస్సై ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వంశీధర్ తెలిపారు.

(c) eenadu

మోహన్‌బాబు వర్సిటీ అక్రమాలపై విచారణ చేయండి

తాడేపల్లి: మోహన్‌బాబు యూనివర్సిటీలో అక్రమాలు, విద్యార్థి సంఘ నాయకులపై దాడి ఘటనలపై విచారణ చేయాలని ఎస్టీ కమిషన్ మాజీ సభ్యుడు వడిత్యా శంకర్‌నాయక్ కోరారు. తాడేపల్లిలోని ఉన్నత విద్య, నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సీఈవోను కలిసి వినతిపత్రం అందజేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి
శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయము, అనంతవరం, తుళ్లూరు(మండలం), గుంటూరు జిల్లా
టెండరు నోటీసు

అనంతవరం శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయము నందు ఫాల్గుణ మాసములో వచ్చే నాలుగు శనివారములు, బ్రహ్మోత్సవాలు, ఉగాది 2026 (మొత్తం 10 రోజులు) నిమిత్తం టెండర్లు **10.02.2026 మధ్యాహ్నం 03:00 గంటలకు** నిర్వహించబడును. ఆసక్తి గల వారు ఆలయ కార్యాలయంలో సంప్రదించగలరు. వివరాల కోసం ఈ నంబరుకు సంప్రదించండి: ఫోన్: 9333666143

TTD-40021/10/2025-PRO SEC (Adv.No:388), Dt: 06-02-2026 కార్యనిర్వహణాధికారి

ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు
రిజిస్టర్ నెం. ఐ-908
మహాజన సభ సమావేశపు నోటీసు

అయ్యా
ది గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు వారి మహాజన సభ సమావేశము ది. 27-02-2026 శుక్రవారము మధ్యాహ్నం 2.30 గం.లకు గుంటూరులోని మెడికల్ కాలేజీ రోడ్డు, కన్నావారితోట, సంఘ ప్రధాన కార్యాలయము నందు జరుగును. గాన సంఘ మహాజన సభ సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరడమైనది. ఎజెండా అంశములు సభ్యులకు విడిగా పంపించబడును.

స్థలము: **గుంటూరు** — శ్రీ డి.హరగోపాలం, బిజినెస్ మేనేజర్ — శ్రీ వడ్రాణం హరిబాబు, పర్సన్-ఇన్-ఛార్జీ
తేది: **06-02-2026**
అన్ని సభ్య సంఘములకు

పుస్తకాలు, సినిమాలే మంచి ఆలోచనలకు వేదికలు

ఘనంగా విజ్ఞాన్ మహోత్సవ్ - 2కే26

పొన్నూరు, న్యూస్‌టుడే

జీవితాన్ని.. పుస్తకాలను.. సినిమాలను గమనిస్తే మంచి ఆలోచనలు వస్తాయని ఇండియన్ ఫిల్మ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం పేర్కొన్నారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో విజ్ఞాన్ మహోత్సవ్-2కే26 శుక్రవారం సందడిగా కొనసాగింది. ఈసందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో తప్పులు చేయడం సహజమని, మంచి విమర్శలను అంగీకరించడం వ్యక్తి ఎదుగుదలకు దోహదపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. విజయానికి స్పష్టమైన నిర్వచనం లేదన్నారు. సినిమాల నిర్మాణంలో ఏఐ కీలక పాత్ర పోషిస్తుందని, భవిష్యత్తులో ఇంట్లో కూర్చొనే అవతార్ తరహా సినిమాలను రూపొందించే అవకాశాలున్నాయని పేర్కొన్నారు. సినిమాలో నటుడిగా రాణించాలంటే భాషపై పట్టు అవసరమని తెలిపారు. ఇన్‌ఛార్జి ఉపకులపతి కేవీ.కృష్ణకిషోర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా నేర్చుకునే ప్రక్రియలో భాగస్వాములు కావాలని చెప్పారు. క్రీడాకారులు శిక్షకుల మాటలను ఆచరిస్తే విజయం సాధ్యపడుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో విజ్ఞాన్ విద్యా సంస్థల అధ్యక్షుడు లావు రత్తయ్య, సీఈవో మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ పీఎంవీ.రావు తదితరులు పాల్గొన్నారు.

డాన్స్‌ను వీక్షిస్తున్న ఫిల్మ్ డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం

సందడే.. సందడి

విజ్ఞాన్ మహోత్సవ్‌లో భాగస్వాములైన విద్యార్థులు సందడి చేశారు. జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు, డాన్స్ తదితర పోటీలతో అకట్టుకున్నారు. కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్‌బాల్, పరుగు పందెం, టేబుల్ టెన్నిస్, త్రోబాల్, ఫుట్‌బాల్ తదితర పోటీలు పోటాపోటీగా సాగాయి.

పరుగు పందెంలో క్రీడాకారులు

కూచిపూడి నృత్య ప్రదర్శన..

కబడ్డీ ఆడుతున్న విద్యార్థినులు

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు
ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. గుంటూరు ఈనాడు కార్యాలయంలో (9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (7 & 8 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
92475 20500 & 95501 28306
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వ రంగ సంస్థ — A Government of India Undertaking
ప్రాంతీయ కార్యాలయం : గుంటూరు
రికవరీ సెక్షన్, జె.కె.సి. కాలేజ్ రోడ్డు, 5వ లైను, విజయపురి, గుంటూరు-6. ఫోన్: 9492758257, 8019308696

స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఇ-వేలం తేది: 27-02-2026, మ. 02:00 గం.ల నుండి సా. 04:00 గం.ల వరకు

రిజర్వు ధరలో 10% ధరావతు సొమ్మును M/s. పిఎస్‌బి అలయెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ ద్వారా తేది: 27.02.2026, మ. 12.00 గం.ల లోపుగా చెల్లించవలెను.

కెనరా బ్యాంక్, తెనాలి-2 బ్రాంచ్ (13272), ఫోన్: 94409 05143

1. బకాయి మొత్తం: తేది 31.01.2026 నాటికి రూ.14,21,400/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
రిజర్వుధర: రూ. 14,50,000/- ధరావతు సొమ్ము: రూ.1,45,000/-

కెనరా బ్యాంక్, గుంటూరు మెయిన్-II బ్రాంచ్ (13270), ఫోన్: 94409 05119

2. బకాయి మొత్తం: తేది 31.01.2026 నాటికి రూ.32,71,472.10/- + తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
రిజర్వుధర: రూ. 9,95,000/- ధరావతు సొమ్ము: రూ. 99,500/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.bank.in లో ఇవ్వబడిన లింక్‌ను చూడగలరు లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, గుంటూరు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఇ-వేలం సహాయం కొరకు M/s. పిఎస్‌బి అలయెన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ http://baanknet.com హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 06-02-2026, ప్రదేశం: గుంటూరు — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు నేడు

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు స్థాయీ సంఘాల సమావేశాలు శనివారం ఉదయం 10.30 గంటలకు గుంటూరులోని జడ్పీ సమావేశ మందిరంలో జరగనున్నాయి. జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన 1, 2, 4, 7వ కమిటీల సమావేశాలను నిర్వహిస్తారు. తెనాలి జడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమా ప్రణతి అధ్యక్షతన 5వ కమిటీ, జడ్పీ ఉపాధ్యక్షులు శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, బత్తుల అనురాధ అధ్యక్షతన 3, 6వ కమిటీల సమావేశాలు జరుగుతాయి. జడ్పీటీసీ సభ్యులు ప్రతిపాదించిన పనుల ప్రాధాన్యం ఇవ్వడం లేదని అధ్యతంతో చెప్పిన జడ్పీటీసీ సభ్యులు నవంబరు 26న జరిగిన 1, 7వ స్థాయీ సంఘ సమావేశాల్లో ఆజెండాలోని అంశాలను ఆమోదించలేదు. దాంతో ఆలి వృద్ధి పనులకు సంబంధించిన ఆమోద్యాగోచర పరిస్థితి నెలకొంది. స్థాయీ సంఘంలో తిరస్కరించిన అంశాలను జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమోదింపజేసుకున్నప్పటికీ మార్చి బిల్లుల చెల్లింపులకు వీలుంది. లేకుంటే బిల్లుల చెల్లింపులకు అవకాశం ఉండదు. జడ్పీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని పలువురు జడ్పీటీసీ సభ్యులు కోరుతున్నప్పటికీ వివిధ కారణాలతో వాయిదా వేస్తూ వస్తున్నారు.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	72,663
అమ్మకాలు:	82,642
నిల్వలు:	14,687

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)

334	13,500-23,000
నంబర్ 5	13,500-23,000
273	14,000-22,000
341	14,000-26,000

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-20,500
బాడిగ	14,000-25,000
దేవనూరు డీలక్స్	15,500-27,000
ఆర్మూర్	13,000-17,500

ఏసీ కామన్ వెరైటీ

334	13,500-22,000
నంబర్ 5	13,000-21,500
341	14,000-24,000
సూపర్ 10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-19,000
బాడిగ	14,000-25,000
దేవనూరు డీలక్స్	15,000-25,000
తాలు	7,200-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎం కార్యక్రమాలు శనివారం

కార్యక్రమం	ప్రసార వేళలు
ఉపోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
పువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలక్షేపం	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact **80080 03297**

ర్యాంప్ శిక్షణ షెడ్యూల్ విడుదల చేయాలి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ర్యాంప్ (రైజింగ్ అండ్ యాక్సిలరేటింగ్ ఎంఎస్ఎంఈ ప్రోగ్రాం) శిక్షణ కార్యక్రమాల షెడ్యూల్‌ను ముందుగా విడుదల చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలులో జిల్లా పరిశ్రమలు, ఎగుమతుల ప్రోత్సాహక మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ నాణ్యతతో కూడిన శిక్షణ ఉండాలని, శిక్షణ పొందిన ప్రతి ఒక్కరూ ప్రయోజనం పొందాలని స్పష్టం చేశారు. ముద్ర రుణాల కింద చిన్న మొత్తాల అవసరమైన వారికి ఎక్కువ అవకాశం కల్పించాలని సూచించారు. పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ జయలక్ష్మి మాట్లాడుతూ జనవరి 22 నుంచి 862 దరఖాస్తులు సింగిల్ విండో ద్వారా అందగా.. 798 దరఖాస్తులకు అనుమతి మంజూరు చేసినట్లు తెలిపారు. పెట్టుబడి రాయితీ కింద రూ.2.77 కోట్లు మంజూరు చేశామని వివరించారు. సమావేశంలో డీఆర్వో షేక్ ఖాజావలీ, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ ఎం.ఏ.నజీనా బేగం, ఎల్డీఎం మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

అక్షరాస్యతలో జిల్లాను అగ్రగామిగా నిలపడమే లక్ష్యం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర అభ్యాసకులను యాప్‌లో అప్‌డేట్ చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంపై శుక్రవారం వర్చువల్ సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ తాడేపల్లి, పెదకాకాని, గుంటూరు పట్టణం, తెనాలి తదితర మండలాల్లో నమోదు తక్కువగా ఉందని, జిల్లాను అక్షరాస్యతలో అగ్రగామిగా నిలపాలని పిలుపునిచ్చారు. డ్వాక్రా సభ్యులకు, ఉపాధి పథకం కూలీలు అమలు చేసి ప్రతి ఒక్కరికీ అక్షర జ్ఞానం నింపడమే లక్ష్యంగా.. వారు పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలన్నారు. ఫిబ్రవరి 28న ప్రీ ఫైనల్, మార్చి 29న ఫైనల్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. ఏకీకృత కుటుంబ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. హౌస్‌హోల్డ్ సర్వే చేసి తప్పులను సరిచేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఆంజనేయులు, డీఈవో షేక్ సలీంబాషా, డ్వామా పీడీ వి.శంకర్, ఐసీడీఎస్ పీడీ పి.ప్రసన్న, సమగ్ర శిక్ష ఏపీసీ ఆశా, డీఎల్‌డీవో రమేష్, తెనాలి మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రేరణ కలిగించిన 'టెడెక్స్ వీవీఐటీయూ'

పెదకాకాని: నంబూరులోని వీవీఐటీయూలో శుక్రవారం నిర్వహించిన 'టెడెక్స్ వీవీఐటీయూ' విద్యార్థులకు స్ఫూర్తినిచ్చి ప్రేరణ కలిగించింది. ప్రో ఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ప్రపంచంలో ప్రభావం చూపుతున్న అంశాలపై ప్రతిభావంతుల ఆలోచనలు వ్యక్తం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సవాళ్లు ఎదురైనప్పుడు ఏ విధంగా ముందుకు సాగాలో పద్మశ్రీ గోపాల్ శంకర్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు(అంతర్జాతీయ నైపుణ్యం, మొబిలిటి) సీతా శర్మ, టాలీవుడ్ నటుడు, చెఫ్ జీవన్‌కుమార్, డీఆర్డీవో పరిశోధకురాలు స్వప్న, ఉమెన్ ఫెలోషిప్ ప్రోత్సాహకురాలు సలోని జైన్, సోషల్ మీడియా క్యాంపెయినర్ దేదీప్య అబ్బగాని, మానవ వనరుల నిపుణుడు రంగనాథ్ గంధం, వీవీఐటీయూ విద్యార్థులు సెరీనా జోసెఫిన్, సౌమ్యశ్రీ పాల్గొని ప్రసంగించారు. విద్య, విజ్ఞానం, కళ, మానసిక ఆరోగ్యం, సామాజిక మార్పు వంటి అంశాలపై ఆలోచనలు, జీవిత అనుభవాలను పంచుకొని, అధిగమించిన సవాళ్లను వారు వివరించారు. క్లిష్ట సమయాల్లో మార్గాలు ఎంచుకునేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని చెప్పారు.

కార్యక్రమంలో పాల్గొన్న వక్తలు

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

WANTED

We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617.

BUILDING CONSTRUCTION

చిర్రావూరులోని పాత భవనాన్ని (చర్చిని) తొలగించు వారు మరియు రద్దు, (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు, బంగళా పెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి. 95334 86482, 88867 32208.

HEALTH & CARE

ఆఫర్:- ఆయుర్వేదిక్ ద్వారా బరువు, పొట్ట, లావు తగ్గించుకొండి కీళ్లనొప్పులు, డయబెటిస్ రివర్సల్ Dr.RK శర్మ వాట్సాప్ కన్సల్టేషన్, కొరియర్ స్పాట్‌బుక్. 7993522774.

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేస్-1, ఫేస్-2, ఫేస్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్లు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

HOUSE FOR SALE

NALLAPADU ROAD

గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్ 217 sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. ✆ 6302549602.

GENERAL

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

PLOT FOR SALE

TENALI

తెనాలిలో రాబోవు బైపాస్, ఇన్నర్ రింగ్‌రోడ్‌కు ప్రక్కనే CRDAవెంచర్లో స్థలాలు గ|| 13వేలకే కలవు. 50లక్షలకే 2BR ఇల్లు బుకింగ్స్. ✆: 7673930924.

GENERAL

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే దానకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

TO LET

COMMERCIAL

గుంటూరు, అరండల్‌పేట 11/1, నెం:6-11-42నందు 2వ & 3వ ఫ్లోర్స్ ఆఫీస్‌పర్పస్ & హౌస్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలవు. 73968 87273, 9492716403.

JOBS

Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Location: Guntur. ✆ 77999 60199, 149.

We are hiring Open Positions Pre Primary, Secondary, Middle School Teachers, Marketing Executives, PET, Art & Craft Councillors and Front Office Staff. Cont: International Delhi Public School, Sattenapalli. 70955 00572, watsapp @ 90303 21818. corporate@idpshyderabad.com

Lakshmi Spares Corporation, Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted:Service Engineers Qul:B.Tech/Diploma Location:Krishna,Guntur & Prakasam Districts. Note: Complete field work please send your resumes to Mail ID: hr.lakshmispares@gmail.com ✆: 90325 74443.

SKILL Flex Academy Bapatla Hiring Jr. Marketing Executives MBA (Marketing) 0-2 Yrs. Exp. Eligible Candidates Apply Via. Contact: 89770 07055.

గుంటూరు దగ్గరలో మేడికొండూరు గ్రామంలో గల బిల్డింగ్ పౌడర్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఆపరేటర్లు మరియు ఎలక్ట్రీషియన్లు కావలెను. 94948 63859, 99089 20230.

ఇంటీరియర్ కంపెనీ నందు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి ఏరియాలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 98855 37058.

అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు వెటర్నరీ డాక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. ✆ : 88864 43969.

అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గల వారు ఈ నెంబరుకు సంప్రదించగలరు. ✆: 88864 43969.

గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్టు, నర్సింగ్ స్టాఫ్, రిసెప్షనిస్ట్ (డిగ్రీ చదువుకున్న ఫిమేల్స్) స్టాఫ్ & డ్రైవర్ వీరికి వసతి+జీతం). ✆:7799977855.

DTDC కొరియర్ గోరంట్ల, కన్నావారితోట నందు ఫుల్ టైమ్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. లోకల్స్‌కు ప్రాధాన్యత. 91003 47997, 98661 08599.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌ఛార్జ్‌స్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 22 సం||లు నుండి 40సం||ల వరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు బ్యాచ్ ఇన్‌ఛార్జ్, క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటరు నుండి పి.జి. వరకు. వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు ఫోన్ నెంబర్: ✆: 9248713335.

ప్రముఖ దినపత్రికలో పని చేయుటకు ఇంటర్/డిగ్రీ అర్హత కలిగి తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ చేయగల DTP ఆపరేటర్ కావలెను. QuarkXPress, Photoshop, MS Excel వచ్చిన వారికి ప్రాధాన్యత. జీతం: మీ అనుభవాన్ని బట్టి రూ.20,000/- నుండి రూ.30,000/- వరకు ఇవ్వబడును. ✆ 80085 51769 (టైం: 9.00-5.30 PM).

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు ఆటో నడుపుటకు డ్రైవర్లు కావలెను. జీతం: 15000 - 20000. Ph. No. 9347166699.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ / బాయ్స్ కావలెను. Q: 10th P/F, జీతం: 10K - 20K అర్హతను బట్టి. ✆ 93471 66699.

గుంటూరు, JKC కాలేజీ రోడ్ స్టోన్ క్రషర్ ఆఫీస్ నందు 8-12 సం|| అనుభవమున్న GST & TDS వచ్చిన అకౌంటెంట్ (Male) కావలెను. 8008295361.

పద్మాప్రియ ఆటో ఫైనాన్స్‌లో పనిచేయుటకు టెలికాలర్ (F) కావలెను. 7th లైన్, గుంటూరు వారితోట, సాయికృష్ణ లాడ్జ్ పక్కన, గుంటూరు. 8074590361.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/పేషెంట్స్‌/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663.

ప్రముఖ హాస్పటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ (B.Sc., GNM, ANM) మరియు ఫార్మసిస్టు, అనస్థీషియా అసిస్టెంట్ కావలెను. (3 సం|| అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత) సం|| 8886077467.

HUDA DATE'S నందు డ్రైవర్/ సేల్స్‌మ్యాన్ కావలెను. భోజనం & వసతి కల్పించబడును. తగిన జీతం ఇవ్వబడును. Huda Inpex & General Trading, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా. ✆: 96187 71495, 94911 33960.

ఆఫీస్ గర్ల్స్ కావలెను. 9th, 18 to 35 సం||ల లోపు వారు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్‌తో కళ్యాణి యాడ్స్, 5/1, అరండల్‌పేట (SBI ప్రక్కన) గుంటూరుకు హాజరు కాగలరు.

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN VIJAYAWADA, GUNTUR, HYDERABAD.
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 96698 41000.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- — 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- — 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

అదృశ్యమైన వృద్ధురాలు.. మృతదేహంగా తేలి..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 3న అదృశ్యమైన వృద్ధురాలు శుక్రవారం పంట కాలువలో మృతదేహమై తేలింది. తెనాలి త్రీ టౌన్ పోలీసులు తెలిపిన సమాచారం మేరకు తెనాలి మండలం నందివెలుగు గ్రామానికి చెందిన మాణిక్యం (70) ఈ నెల 3వ తేదీ సాయంత్రం మందుల కోసమని తెనాలి వచ్చారు. రైల్వే స్టేషన్ రోడ్డులో తమకు పరిచయం ఉన్న వారి దుకాణంలో మందులు తీసుకుని రాత్రి 7.30 గంటల సమయంలో తమ గ్రామం వెళ్లేందుకు నాలుగు వరుసల రోడ్డులోని ఆటో స్టాండ్‌కు చేరుకున్నారు. కాని రాత్రి 10 గంటల వరకు ఆమె రాకపోవడంతో కుటుంబ సభ్యులు మందుల దుకాణం వారికి ఫోన్ చేశారు. తమ వద్ద మందులు తీసుకుని, ఆటో స్టాండ్‌కు చేరుకున్నారని వారు తెలిపారు. దీంతో బంధుమిత్రులు ఈ నెల 4వ తేదీన అంతా వెతికి, సామాజిక మాధ్యమాల ద్వారా ఆచూకీ కోసం ప్రయత్నించారు. ఎటువంటి సమాచారం లేక పోవడంతో ఈ నెల 5వ తేదీన పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు అదృశ్యం కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో శుక్రవారం తెనాలి- నందివెలుగు మార్గంలో ఆటోనగర్ శివారులోని పంట కాలువలో వృద్ధురాలి మృతదేహం పడి ఉందని సమాచారం రావడంతో పరిశీలించగా, అది మాణిక్యందేనని గుర్తించారు. మృతదేహం పడి ఉన్న తీరు చూసి ఆమె అదృశ్యమైన రోజు నుంచే నీటిలో ఉన్నట్లు భావిస్తున్నారు. కంటి, మెడ వద్ద ఉన్న గాయాలు జలచరాల వల్ల కలిగాయా లేక ఇంకేదైనా కారణం ఉందా అనేది విచారణ చేస్తున్నారు. మృతురాలికి ఉన్న బంగారపు చెవిదుద్దులు, ఉంగరం లేవు. ఆటోలో ఎక్కిన తర్వాత లేక ఎవరైనా ద్విచక్ర వాహనంపై ఎక్కించుకుని వస్తూ ఆమె ఒంటిపై బంగారం తీసుకుని హత్య చేసి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. పోస్టుమార్టం నివేదిక అనంతరమే స్పష్టత వస్తుందని పోలీసులు వివరించారు. మాణిక్యం భర్త గతంలో మృతిచెందగా ఒక కుమారుడు సింగపూర్‌లో ఉద్యోగం చేస్తున్నారు. రెండో కుమారుడికి వివాహం కాలేదు. రాత్రి సమయంలో ఒంటరిగా రాకపోకలు సాగించే వారి పరిస్థితిపై ఆందోళన నెలకొంది.

మాణిక్యం (పాతచిత్రం)

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 133, రిటైల్ ధర - 160, చికెన్ విత్‌స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్ - 264.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

విజ్ఞాన్స్‌లో 'చైనా పీస్' సినిమా యూనిట్ సందడి

పొన్నూరు, న్యూస్‌టుడే: వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శుక్రవారం సాయంత్రం చైనా పీస్ సినిమా యూనిట్ సభ్యులు సందడి చేశారు. సినిమా హీరో నిహాల్ కోదాటి, నటి శిరీష, దర్శకుడు అక్కి విశ్వనాధరెడ్డి, విద్యార్థులతో కలిసి డాన్స్ వేశారు. హీరో నిహాల్ మాట్లాడుతూ చైనా పీస్ సినిమా మార్చి 6న ప్రేక్షకుల ముందుకొస్తుందని తెలిపారు. దేశ భక్తి థీమ్‌తో విడుదలైన భగ భగ పాటకు మంచి స్పందన వస్తోందని చెప్పారు. విద్యార్థులు ఈ సినిమాను ఆదరించి ఆఖండ విజయాన్ని అందించాలని కోరారు.

హీరో నిహాల్ కోదాటి, నటి శిరీష తదితరుల నృత్యం

12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోండి

మంగళగిరి, న్యూస్‌టుడే: 12వ వేతన సవరణ కమిషన్ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాంద్ బాషా కోరారు. ఈ మేరకు ఆయన శుక్రవారం మంగళగిరిలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 21 నెలలు గడిచినా.. గత పీఆర్సీ ముగిసి 30 నెలలు గడిచినా ఉద్యోగులకు ఎదురు చూపులు తప్పడం లేదన్నారు. పెండింగ్ బకాయిలపై స్పష్టత ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో పనిచేస్తున్న కొంతమంది ఉద్యోగులకు డిసెప్లీనరీ ప్రొసీడింగ్ పెండింగ్‌లో ఉన్నందున వారికి పదోన్నతులు, పెన్షన్ బెన్ఫిట్లు నిలిచిపోయాయన్నారు. సీపీఎస్ విధానంపై ఉద్యోగులకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవాలని పేర్కొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము, గోరంట్ల గ్రామము, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా
ఇ-టెండర్, సీల్డ్ టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తమునకు చెందిన గోరంట్ల గ్రామం సర్వే నెం. 138/3లో గల య. 2-56 సెంట్ల బీడు మెట్ట భూమిని 1 ప్లాట్‌గా మరియు 503/3లో గల య. 9-76 సెంట్ల మెట్ట భూమిని 4 ప్లాట్‌గా విభజించినది. 11 సం||ములకు కాలమునకు లీజుకు ది: 26-2-2026 గురువారము ఉదయం 11-00 గం||లకు శ్రీయుత ఉప కమిషనర్ దేవదాయ శాఖ వారి కార్యాలయం, నాజ్ సెంటర్, గుంటూరు నందు దేవదాయ శాఖ అధికారులచే బహిరంగ వేలం నిర్వహించబడుచున్నది.
వివరముల కొరకు www.apeprocurement.gov.in లో చూడగలరు.
Ph: 98666 08387 — సం/- కార్యనిర్వహణాధికారి

తెనాలి

•తెనాలి •పొన్నూరు

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: లైన్ల నిర్వహణ పనుల నిమిత్తం శనివారం పట్టణంలోని చెంచుపేట, ఇందిరానగర్, స్టేడియం రోడ్డు, బస్టాండ్ రోడ్డు పరిసరాల్లో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తామని డీఈ అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

కొల్లిపర, న్యూస్‌టుడే: దావులూరులో విద్యుత్తు నియంత్రికల మరమ్మతు పనులు శనివారం నిర్వహించనున్నట్లు ఆ శాఖ ఏఈ ప్రదీప్ శుక్రవారం తెలిపారు. ఈనేపథ్యంలో దావులూరు ఫీడరు పరిధిలోని దావులూరు, చెముడుబాడు పరిసర గ్రామాల్లో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేడు ఏఎన్‌యూకి చాగంటి

ఏఎన్‌యూ : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, ప్రముఖ ప్రవచనకర్త చాగంటి కోటేశ్వరరావు శనివారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పర్యటించనున్నారు. వ్యక్తిగత నిర్మాణం, నైతిక విలువలు అనే అంశంపై విద్యార్థులకు పలు సూచనలు చేస్తారని రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం తెలిపారు. విద్యార్థులంతా విధిగా పాల్గొనాలని రిజిస్ట్రార్ ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్లక్ష్యం.. ఈ భవనమంత!

న్యూస్‌టుడే, తెనాలి టౌన్

ఆరేళ్లుగా నిరుపయోగంగా ఉన్న ఈ- సేవ భవంతి

ఎన్నో ఏళ్లుగా సేవలందించిన ఈసేవ భవంతి నిర్లక్ష్యానికి నిలువెత్తుగా నిలిచింది. ప్రభుత్వ విభాగ ఆన్‌లైన్ సేవలందించిన ఈ కేంద్రానికి విద్యుత్తు అంతరాయాలు కలగకుండా ఉండేందుకు ఒక ప్రత్యేక గది ఏర్పాటుచేసి జనరేటర్ ఏర్పాటు చేశారు. 2019లో రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సేవ విధానానికి స్వస్తి పలకడంతో దీన్ని మూసివేశారు. 2024 ఎన్నికల సమయంలో ఈ భవంతిని పోలింగ్ కేంద్రంగా వినియోగించి తిరిగి మూసివేశారు. తిరిగి నేటి వరకు వినియోగించకపోవడంతో పిచ్చి చెట్లు మొలిచి భవంతి దెబ్బతింటోంది. విలువైన జనరేటర్ తుప్పు పట్టిపోయింది. నాడు కొవిడ్ సమయంలో రూ.లక్షలతో కొన్న ఇనుప మంచాలను (సుమారు 100కు పైగా) ఇందులో పడేసి తాళం వేయడంతో తుప్పుపట్టిపోయాయి. కనీసం ప్రభుత్వ వైద్యశాలలకు అందించినా సద్వినియోగం అయ్యేవి. ప్రస్తుతం భవనం లోపల పాములు, విష పురుగులు చేరి ఆవరణలోనే ఉన్న పాఠశాలలోకి వస్తున్నాయి. దీంతో బడిలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకున్న 65 మంది పిల్లలు బిక్కుబిక్కుమంటూ విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ సమస్యలపై స్థానిక వార్డు కౌన్సిలర్, ఉపాధ్యాయులు పలుమార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించినా ఫలితం లేకుంది. కనీసం ప్రస్తుత ప్రభుత్వమైనా భవంతిని, అందులోని మంచాలను, జనరేటర్‌ను వినియోగంలోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. సమీపంలో అద్దెభవనంలో నడుస్తున్న అంగన్ వాడీ కేంద్రాన్ని ఇందులోకి మార్చటం, బడి పిల్లల మధ్యాహ్న భోజనం కోసం వినియోగించుకునే అవకాశం ఉంది. ప్రజాప్రతినిధులు, అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? పాత పొన్నూరు పాల కేంద్రం వద్ద వెలగని వీధి దీపం మరమ్మతులు చేపట్టేలా చూడాలి. - కె.ప్రదీప్, పాత పొన్నూరు

✔ పాడైపోయిన వీధి దీపాన్ని బాగు చేసే విధంగా చర్యలు తీసుకుంటాం. - షేక్ హసీనా, సహాయ ఇంజినీరు

? పొన్నూరు భావనగర్ కాలనీలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -పి.నాగమణి, భావనగర్ కాలనీ, డి.అబ్రహాం

✔ వ్యర్థాలను తొలగిస్తాం. - పోతురాజు, ప్రజారోగ్య శాఖాధికారి

స్పందన: 'మేమున్నాం...మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని 14వ వార్డులో మూడు రోజులుగా పేరుకుపోయిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులతో తీయించారు. - న్యూస్‌టుడే, పొన్నూరు

ప్రభుత్వ కార్యాలయాల్లో పట్టించుకోరని..

న్యూస్‌టుడే, తెనాలి(కొత్తపేట)

డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయం చెంతన పందులు

పట్టణంలో వీధి కుక్కలు, పందులు, గాడిదల సంచారంతో జనం ఇబ్బంది పడుతున్నారు. ఇవి ఇప్పుడు ఎవరూ పట్టించుకోరని.. ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో తిరుగుతున్నాయి. కొత్తపేటలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయం ప్రాంగణంలో పలు ప్రభుత్వ కార్యాలయాలున్నాయి. ఇందులోకి వచ్చిన జంతువులను బయటకు తోలే వారు ఎవరూ ఉండరు. పందులు మురుగు కాలువల్లో ప్రవాహానికి అడ్డుగా పడుకోవటంతో కాలువలు పొంగి పొర్లుతుంటాయి. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు మున్సిపల్ అధికారులు వీధి కుక్కలు ప్రభుత్వ కార్యాలయాలలోకి రానీయకుండా చూసుకోవాలని సంబంధిత అధికారులకు నోటీసులు అందించినా, శాఖల మధ్య సమన్వయం కరవైంది. 'గాడిదలు పట్టణ ప్రధాన రహదారుల మధ్య ఉన్న డివైడర్లపై పచ్చిక, రొడ్డు పక్క గడ్డి తినటానికి వస్తున్నాయి. ఇవి రోడ్లపై పరుగెడుతూ వాహనదారులను ఢీకొడుతున్నాయి.

సబ్‌కలెక్టర్ కార్యాలయం వద్ద కుర్చీ ఎక్కిన వీధి కుక్క

★ 'పందుల, గాడిదల పెంపకందారులను పిలిపించి చెబుతాం. వీధి కుక్కలకు ఆపరేషన్లు చేయిస్తామని' పురపాలిక కమిషనర్ రామ అప్పలనాయుడు తెలిపారు.

దాచారా.. దోచారా!

గుత్తేదారుల రూ. అరకోటి డిపాజిట్లు ఎక్కడ

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు చేసే గుత్తేదారుల నుంచి ముందుగా పని విలువలో ఐదు శాతాన్ని డిపాజిట్ రూపంలో వసూలు చేస్తారు. పనులు పూర్తి చేశాక వీటిని రెండేళ్ల తరవాత తిరిగి వారికి చెల్లించాలి. మున్సిపల్ అధికారులు కొన్నేళ్లుగా వీటిని గుత్తేదారులకు ఇవ్వకుండా ఇబ్బందిపెడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. అధికారులు ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ తాత్సారం చేస్తుండటంపై డబ్బులు నిజంగా దాచారా లేక దోచుకున్నారా అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ గ్రాంటు కింద వచ్చిన 14వ ఆర్థిక సంఘం నిధులతో పట్టణంలోని పలు వార్డుల్లో గుత్తేదారులు రోడ్లు, కాలువలు వంటి అభివృద్ధి పనులు చేశారు. సుమారు రూ.10కోట్ల పనులకుగాను ఐదు శాతం డిపాజిట్ కింద గుత్తేదారుల నుంచి సుమారు రూ.50 లక్షలు వసూలు చేశారు. నిబంధనల ప్రకారం రెండు సంవత్సరాల తరవాత తిరిగి వారికి చెల్లించాల్సి ఉన్నా.. ఇవ్వకుండా అధికారులు తిప్పుతున్నారు. దీనిపై కాంట్రాక్టర్లు ఆడిట్ అధికారులను సంప్రదించగా ఆ డిపాజిట్ల వివరాలు నమోదు చేసిన దస్త్రాన్ని మున్సిపల్ అధికారులు పంపించాలని బదులిచ్చారు. ఇదే విషయాన్ని మున్సిపల్ అధికారులకు చెపితే అదుగో ఇదుగో చూద్దాం అంటూ తిప్పుతున్నారు. పట్టణ పరిధిలో అభివృద్ధి పనులు దక్కించుకున్న సుమారు 15 మంది గుత్తేదార్లు డిపాజిట్లు అందక ఇబ్బందిపడుతున్నారు. మున్సిపల్ కమిషనర్ ఇటీవల నిర్వహించిన అధికారుల, గుత్తేదార్ల సమావేశంలో డిపాజిట్లు చెల్లించాలని కోరినా కూడా సమాధానమే లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడును సంప్రదించగా 'అభివృద్ధి పనుల డిపాజిట్లు నిబంధనల ప్రకారం గడువు ముగిసిన తరవాత కాంట్రాక్టర్లకు చెల్లించాలి. ఇక్కడ ఎందుకు చెల్లించలేదో సంబంధిత అధికారులను పిలిపించి మాట్లాడతా. త్వరలో అందించేలా చర్యలు తీసుకుంటా'నని పేర్కొన్నారు.

మురుగు కాలువలు లేక అవస్థలు

పొన్నూరు, న్యూస్‌టుడే : మండల పరిధి మామిళ్లపల్లి గ్రామ పరిధిలోని 5వ వార్డు వలికుట్టు బజారులో మురుగు కాలువలు లేకపోవడంతో దుర్వాసనతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రోజులు తరబడి మురుగు నిల్వ ఉండటంతో దోమల సమస్య ఎక్కువగా ఉందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. మండల అధికారులు స్పందించి కాలువలు తవ్వించి మురుగు పోయే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తక్కెళ్లపాడులో కేంద్ర బృందం పర్యటన నేడు

తక్కెళ్లపాడు(పెదకాకాని): తక్కెళ్లపాడులో శనివారం కేంద్ర బృందం పర్యటనకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. కేంద్రం మంజూరు చేసిన జలజీవన్ నిధులు రూ.20లక్షలు ఎలా సద్వినియోగం చేశారు..గ్రామంలో తాగునీటి సరఫరాకు అనుసరిస్తున్న విధానం, నిర్వహణ బాధ్యత, గ్రామ కమిటీల పనితీరును ఈ బృందం తనిఖీ చేయనుంది. రాష్ట్రంలో ఈ బృందం పర్యటనకు మూడు గ్రామాలు ఎంపిక చేయగా అందులో తక్కెళ్లపాడు ఒకటి అని అధికారులు చెప్పారు. తాగునీటి పంపిణీ, వాటర్ ట్యాంక్, గ్రామాన్ని పరిశీలించిన తరువాత శివాలయం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో వారితోపాటు పలువురు ఐఏఎస్ అధికారులు పాల్గొంటారని తెలిపారు.

దోమల లార్వా నిర్మూలనతో వ్యాధులు దూరం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: దోమల లార్వా నిర్మూలనతో దోమకాటు వ్యాధులు దరి చేరవని సబ్‌యూనిట్ మలేరియా అధికారి ఉమాకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణ సాలిపేటలో నిర్వహించిన డ్రై డే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కాలువల్లో మురుగునీరు పారుదలకు అడ్డంకులు తొలగించాలని పేర్కొన్నారు. పట్టణంలోని సాలిపేటలో అవగాహన ప్రదర్శన నిర్వహించారు.

విరాళం అందజేత

పెదనందిపాడు: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి నిమిత్తం పాఠశాల పూర్వ విద్యార్థి లక్ష్మీనరసింహారావు తన తండ్రి కొలను కృష్ణమూర్తి (ఉపాధ్యాయుడు) పేరిట రూ. 50 వేలు విరాళం అందజేసినట్లు అప్న జడ్పీ హెచ్‌ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీకే రామయ్య తెలిపారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

విజ్ఞాన్ మహోత్సవ్‌లో విద్యార్థుల సందడి

పొన్నూరు, న్యూస్‌టుడే

నేటి యువత నచ్చిన రంగంలో రాణించగలరనేందుకు నిదర్శనంగా నిలిచింది విజ్ఞాన్ మహోత్సవ్-2కె26. ఆటల్లో, పాటల్లో, నృత్యాల్లో ఇలా ఒక్కో రంగంలో హుషారుగా పాల్గొని విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. నాలుగు గోడల మధ్య తరగతి గదికే పరిమితమైనా.. అవకాశమొస్తే తామేంటో.. తమ సత్తా ఏంటో చూపించారు. మహోత్సవ్‌లో భాగస్వాములైన విద్యార్థులు వారి అభిప్రాయాలను 'ఈటీవీ-ఈనాడు'తో పంచుకున్నారు.

యువతుల ఫ్యాషన్ షో

ఇదో మంచి అవకాశం

ఇలాంటి పోటీల్లోనే విద్యార్థుల ప్రతిభ ఏంటో తెలుస్తుంది. నచ్చిన అంశాల్లో పాల్గొనడం ద్వారా ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. ఇలాంటి వేదికలు ప్రోత్సాహాన్ని పెంపొందించుకునేందుకు తొలి మెట్టుగా నిలుస్తాయి. - **హిమతేజ**

సందడిగా ఉంది

కళాశాలలు, క్రీడాకారులతో మహోత్సవ్ చాలా సందడిగా ఉంది. ఇలాంటి మహోత్సవ్‌లో పాలుపంచుకోవడం వల్ల ఒత్తిడి దూరం కావడంతో పాటు మనసుకు ఉల్లాసం కలుగుతుంది. నిన్నటిదాకా ఎటువంటి పరిచయం లేని సహచర విద్యార్థులతో కలిసి భావాలను పంచుకోగలుగుతున్నాం. - **ఆదిత్య**

ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి

నేటి సమాజాన్ని దృష్టిలో ఉంచుకుని తైక్వాండోలో శిక్షణ పొందా. అత్యవసరమైన సమయంలో ఆత్మ రక్షణకు ఎంతో గానే దోహదపడుతుంది. ఇప్పటికే అనేక ఆటల పోటీల్లో భాగస్వామిగా పతకాలు సాధించా. ఇంజినీరింగ్ విద్యలో మార్కులు సాధించడంతోపాటు క్రీడల్లో ప్రావీణ్యం సాధిస్తే క్రీడా కోటాలో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.- **వర్షిత**

నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి

నేటి పోటీ ప్రపంచంలో ప్రధానమైన నాయకత్వ లక్షణాలు లేకపోతే ఎంత విద్య అభ్యసించినా ప్రయోజనం ఉండదు. వీటిపై పట్టు సాధించేందుకు ఈ మహోత్సవ్‌లో పాల్గొన్నా. పదిమందితో కలిసి పనిచేయడంపై అవగాహన కలుగుతుంది. - **మహిజ**

విద్యార్థులను భాగస్వాములను చేశాం

విజ్ఞాన్ మహోత్సవ్-2కె26లో తమ యూనివర్సిటీకి చెందిన సుమారు 1000 మంది విద్యార్థులను భాగస్వాముల్ని చేశాం. 80 రకాల పోటీలు నిర్వహించి వారిలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసే ప్రయత్నం చేస్తున్నాం. విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందిచేందుకు ఎంతోగానే ఉపయోగపడుతోంది.- **ఎంఎస్‌ఎస్. రుక్మిణి, విజ్ఞాన్ మహోత్సవ్ సమన్వయకర్త**

చురుగ్గా యూనిఫైడ్ సర్వే

కొల్లిపర,న్యూస్‌టుడే: యూనిఫైడ్ సర్వే వేగవంతం చేశామని ఎంపీడీవో వి. విజయలక్ష్మి అన్నారు. మండలంలో జరుగుతున్న సర్వే పనులను శుక్రవారం ఆమె పర్యవేక్షించారు. కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. మండలంలో 20516 గృహాలను 327 క్లస్టర్లుగా విభజించామని, నలభై శాతం సర్వే పూర్తయిందన్నారు. రోజుకు 2,998 గృహాల లక్ష్యంతో సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు.

తెనాలిలో 'చైనా పీస్' సినిమా యూనిట్

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తను నటించిన చైనా పీస్ సినిమా ఫిబ్రవరి నెల 6న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్నట్లు హీరో నిహాల్ కోదాటి పేర్కొన్నారు. తెనాలి వచ్చిన ఆయన శుక్రవారం సుల్తానాబాద్‌లో మాట్లాడారు. గ్లోబల్ సమస్య ఎదుర్కొన్న ఓ అబ్బాయి దాని నుంచి బయట పడ్డాడా లేదా అనే అంశాన్ని ఇతివృత్తంగా తీసినట్లు ఆయన వివరించారు. ఈ సినిమా ప్రమోషన్ పనులు చేపట్టినట్లు ఆయన వివరించారు. ఈక్రమంలో తెనాలి వచ్చానన్నారు. తను విజ్ఞాన్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్ చదువుకున్నట్లు గుర్తు చేసుకున్నారు. సినిమాని ఆదరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. హీరోయిన్ శిరీష, దర్శకుడు విశ్వనాథరెడ్డి మాట్లాడారు. వారిని పెసర్లంక రమణ ఘనంగా సత్కరించారు.

మానవ ప్రవర్తనను నియంత్రించేదే చట్టం

మాట్లాడుతున్న ఆచార్య మాణిక్యాలరావు

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: మానవ ప్రవర్తనను నియంత్రించే యంత్రాంగమే చట్టమని ఔరంగాబాద్ ఎంజీఎం విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లీగల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ డైరెక్టర్ డాక్టర్ మాణిక్యాలరావు చెప్పారు. శుక్రవారం ఏఎన్‌యూలోని డాక్టర్ అంబేడ్కర్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్‌లో నిర్వహించిన సదస్సుకు మాణిక్యాలరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మాణిక్యాలరావు మాట్లాడుతూ జీవితంలో శ్రమిస్తేనే విజయం సాధిస్తారని చెప్పారు. న్యాయవృత్తిలో రాణించాలంటే సాఫ్ట్ స్కిల్స్‌పై పట్టు సాధించాలని.. అదే సమయంలో నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవాలని మాణిక్యాలరావు సూచించారు. వీటన్నిటికంటే వ్యక్తిగత ప్రవర్తన ముఖ్యమన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటరమణ, చంద్రశేఖర్, సురేష్, జ్యోతి సంపూర్ణ, రామకోటిరెడ్డి, అభిలాష్ గోపినాథన్ తదితరులు పాల్గొన్నారు.

'కూచిపూడి'కి వెంకటసుబ్రహ్మణ్యం విశేష సేవలు

సుబ్రహ్మణ్యం దంపతులను సత్కరిస్తున్న వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ పక్కన డాక్టర్ మద్దినేని సింహకౌటిల్య చౌదరి, రవికృష్ణ, సత్యనారాయణరాజు

నంబూరు(పెదకాకాని), న్యూస్‌టుడే: కూచిపూడి నృత్యానికి విశేష సేవలు అందించినందుకు సాయిమంజీర కూచిపూడి ఆర్ట్ అకాడమీ వ్యవస్థాపకుడు డాక్టర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యంకు విశ్వనాథ సాహిత్య అకాడమి జీవన సాఫల్య పురస్కారం అందించింది. గుంటూరుకు చెందిన విశ్వనాథ సాహిత్య అకాడమీ శుక్రవారం నంబూరు వీవీఐటీయూలో దశమ వార్షికోత్సవం నిర్వహించింది. ముఖ్య అతిథులుగా వీవీఐటీయూ ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్, విశ్వనాథ సాహిత్య అకాడమీ ఛైర్మన్ డాక్టర్ మద్దినేని సింహకౌటిల్య చౌదరి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ, విదేశాల్లో కూచిపూడికి సేవలందిస్తున్న గురువులు కాజ వెంకట సుబ్రహ్మణ్యం శిష్యులేనని చెప్పారు. రుక్మిణీ, గోదా కల్యాణం వంటి 20కి పైగా నృత్య నాటికలను ఆయన రచించినట్లు తెలిపారు. 350 ఏళ్ల నాటి తంజావూరి విజయరాఘవ నాయకుడు రచించిన విప్రనారాయణ చరిత్రము యక్షగానానికి, 250 ఏళ్ల క్రితం త్యాగరాజస్వామి రచించిన ప్రహ్లాద భక్తి విజయం, నౌకాచరితము యక్షగానాలకు ఆయన చేసిన నృత్యరూప కల్పన అత్యద్భుతమని కొనియాడారు. అనంతరం వాసిరెడ్డి విద్యాసాగర్ కాజ వెంకట సుబ్రహ్మణ్యం దంపతులను సత్కరించారు. కేంద్ర సంగీత నాటక అకాడమి అవార్డు గ్రహీత డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి బృందం ప్రదర్శించిన భక్త ప్రహ్లాద కూచిపూడి నృత్యరూపకం ప్రేక్షకులను అలరించింది. ఈ కార్యక్రమంలో విశ్వనాథ సాహిత్య అకాడమి కార్యదర్శి మోదుగుల రవికృష్ణ, సభ్యులు పి.సత్యనారాయణ రాజు, భూసురపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమ్మెను విజయవంతం చేయండి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఈ నెల 12న సమ్మెలో పాల్గొనాలని సీఐటీయూ నాయకులు కార్మికులను కోరారు. ఈ మేరకు ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల కార్యాలయంలో, మార్కెట్ యార్డు గోదాముల వద్ద శుక్రవారం నిర్వహించిన సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు.

శునకాల నియంత్రణ చర్యలు తీసుకోవాలి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: వీధి కుక్కల నియంత్రణపై పురపాలక సంఘం చర్యలు తీసుకోవాలని పలువురు న్యాయవాదులు కోరారు. ఈ విషయంలో సుప్రీం కోర్టు సైతం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన విషయాన్ని గమనించాలని కోరారు.

ద్విచక్ర వాహనదారుడికి గాయాలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణంలోని సుల్తానాబాద్ వద్ద శుక్రవారం రాత్రి ద్విచక్ర వాహనంపై వెళుతున్న వ్యక్తిని, వేగంగా వచ్చిన మరో ద్విచక్ర వాహనదారు ఢీ కొట్టడంతో గాయపడ్డారు. స్థానికులు గమనించి 108 ద్వారా తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు పంపారు.

చరవాణి సంక్షిప్త సందేశంపై ఘర్షణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఒక యువతికి చరవాణి ద్వారా పంపిన సంక్షిప్త సందేశం నేపథ్యంలో ఇరు కుటుంబాల నడుమ పట్టణంలోని కాలనీలో గొడవ జరిగింది. ఘటనపై అందిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు రెండో పట్టణ పోలీసులు శుక్రవారం తెలిపారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తోడ్పాటు

లబ్ధిదారుకు చెక్కు అందిస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: అర్హులందరికీ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి తోడ్పాటు అందించడానికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తెలిపారు. తెనాలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం 25 మంది లబ్ధిదారులకు రూ. 14.75 లక్షల విలువైన చెక్కులను అందించారు. తొలుత ప్రజల నుంచి ఏడు అర్జీలు స్వీకరించారు. పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఘనంగా ప్రతిష్ఠ మహోత్సవం

భక్తులకు అన్నప్రసాద వితరణ

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: తెనాలి మండలం కొలకలూరులో శ్రీపంచముఖ గాయత్రి ద్వాదశ జ్యోతిర్లింగ దివ్య క్షేత్రంలో దశమ వార్షిక ప్రతిష్ఠ మహోత్సవం ఈ నెల 5, 6 తేదీల్లో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు, శాంతి హోమం అనంతరం పెద్ద సంఖ్యలో హాజరైన భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. విశ్వగాయత్రి ఛారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు పర్యవేక్షించారు.

ఆరోగ్యం.. ఆనందం

తెనాలి జేఎంజే మహిళా కళాశాలలో శుక్రవారం గృహ విజ్ఞాన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఆరోగ్యం... ఆనందం అనే అంశంపై పోషణ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధ్యాపకులు పాటిబండ్ల హేమలత, స్రవంతి తదితరులు ఆరోగ్యానికి మేలు చేసే ఆహారం, అలవాట్లు మొదలైన అంశాలను వివరించారు. పలువురు విద్యార్థినులు మాట్లాడారు. ప్రిన్సిపల్ సిస్టర్ శాంత కుమారి పర్యవేక్షించారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న అతిథులు

- న్యూస్‌టుడే, తెనాలి టౌన్

3డీ కాంక్రీట్ సాంకేతికతతో గృహనిర్మాణాలు

గ్రామస్థులతో మాట్లాడుతున్న కేంద్ర బృంద ప్రతినిధులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పేదల ఇళ్ల నిర్మాణాలను 3డీ కాంక్రీట్ ప్రింటింగ్ సాంకేతికత సాయంతో నిర్మించడానికి సాధ్యాసాధ్యాలు, స్థానిక పరిస్థితులను పరిశీలించడానికి కేంద్ర బృందం తెనాలి మండలం బుర్రిపాలెం గ్రామాన్ని శుక్రవారం సందర్శించింది. కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ సూచనలతో సంబంధిత విభాగ శాస్త్రవేత్తలు ఆశిష్‌కుమార్, డాక్టర్ అజయ్‌చౌరాస్య, సిబ్బంది, అధికారులతో కలిసి పర్యటించారు. స్థల ఖరారు, నేల పరిస్థితి తదితరాలను పరిశీలించారు. స్థానిక అధికారులతో చర్చించారు. ఆధునిక సాంకేతికతతో సమకూరే నాణ్యమైన ఇళ్ల తీరుపై గ్రామస్థులకు అవగాహన కలిగించారు. వివరాలు నమోదు చేసుకున్నామని, తదుపరి ప్రక్రియ ప్రారంభిస్తామని శాస్త్రవేత్తలు వివరించారు. పర్యటనలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ చీఫ్ ఇంజినీర్ వేణుగోపాల్, విశ్రాంత ఎస్ఈ జయరామాచారి, జిల్లా పీడీ ప్రసాద్, ఈఈ భాస్కరరావు, ఏఈ గౌసుద్దీన్, ఎంపీడీవో ఏ.దీప్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఆక్రమణదారులకు జరిమానా

ఆక్రమణల తొలగింపును పరిశీలిస్తున్న కమిషనర్ రామ అప్పలనాయుడు, ఎంహెచ్‌వో ఏసుబాబు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణంలో జనజీవనానికి ఇబ్బందిగా మారిన, పారిశుద్ధ్యానికి అవరోధంగా ఉన్న ఆక్రమణలను ఉపేక్షించేది లేదని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు పేర్కొన్నారు. పట్టణ 23వ వార్డులో శుక్రవారం ఆయన పర్యటించి పలువురి ఆక్రమణదారులకు రూ.1000 చొప్పున జరిమానా విధించారు. స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని పేర్కొన్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమణలు గుర్తించి వెంటనే తొలగించాలని, ఇందు కోసం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని సూచించారు.

మూడు లైసెన్స్ హక్కుల వేలం ఖరారు

తలనీలాల హక్కు వేలంపై ఈవో అనుపమతో మాట్లాడుతున్న పాటదారులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: వైకుంఠపురంలోని లక్ష్మీ పద్మావతీ సమేత వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలంలో పాల్గొన్న పాటదారులు తలనీలాలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకొను, పూలు పూల దండలు అమ్మకాల లైసెన్స్ హక్కును హెచ్చుమొత్తానికి దక్కించుకున్నారు. మరో 14 పనుల హక్కు వేలానికి తగినంత మంది పాటదారులు రాక వాయిదా వేశారు అధికారులు. తలనీలాలు పోగు చేసుకొను లైసెన్స్ హక్కు వేలం సందర్భంగా పాటదారులు నిబంధనల ప్రకారం తమకు ఇంకా రెండు నెలల గడువుందని గుర్తు చేశారు. నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన నగదును రెండు నెలల తరవాత చెల్లిస్తామన్నారు. అధికారులు కూడా అభ్యంతరం చెప్పలేదు. నిబంధనల ప్రకారం వేలంలో పాల్గొనాల్సినంత మంది రాకున్నా..వేలం నిర్వహించాలని అధికారులను ప్రాధేయపడ్డారు పలువురు పాటదారులు. నిబంధనల మేరకు నిర్వహిస్తామని, లేకుంటే వాయిదా వేస్తామని ఈవో అనుపమ బదులిచ్చారు. కొందరు పాటదారులు ఆలయానికి సంబంధించిన మహిళా ఉద్యోగితో తరచూ మంతనాలు జరపడంపై ఇతర పాటదారులు అనుమానం వ్యక్తం చేశారు. ఈవో అనుపమ వేలానికి సంబంధించి వేసిన సీల్డ్ టెండర్లను తెరచి పరిశీలించారు.

CHANGE OF NAME

I, **PATHAN SHARFUNNISA** W/o **BALEKHAN PATHAN** (Old Name), R/o. D. No : 15-78, Pathan street. Jamiya Masjid, Telaprolu (Village), Tenali (Mandal), Guntur (Dist), A. P. I have changed my name as **RAZZEYA PATTAN** W/o **BALE KHAN** (New Name). Hereafter my name is **RAZZEYA PATTAN** W/o **BALE KHAN**. Cell : 6301692706

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినది

రేగులగడ్డ ప్రమీల, W/o.(లేటు) రేగులగడ్డ వెంకటేశ్వర్లు, D.No. 2-163, ఈతేరు, బాపట్ల మండలం, బాపట్ల జిల్లా వీరికి సంబంధించిన ఖాళీ స్థలం డాక్యుమెంట్ నెం. 1591/2014 ది. 02-02-2026న ఈతేరు నుండి పొన్నూరులోని గుంటూరు బస్టాప్ దగ్గర గల జిరాక్స్ సెంటర్‌కు జిరాక్స్ నిమిత్తం వెళ్ళుచుండగా పోయినవి. దొరికినచో క్రింది నెంబర్‌కు తెలుపగలరు.

సెల్: 90143 88510

చిరు వ్యాపారులకు అండ

తాడేపల్లి, న్యూస్‌టుడే: చిరు వ్యాపారులకు మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. తన సొంత నిధులతో దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామానికి చెందిన షేక్ అలీంబీకి అల్పాహార బండి, తాడేపల్లి 12వ వార్డుకు చెందిన రత్నాకరం ఏడుకొండలకు తోపుడు బండిని సమకూర్చారు. వాటిని శుక్రవారం తెదేపా నాయకులు షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు లబ్ధిదారులకు అందజేశారు.

నేటి నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న కోటేశ్వరరావు తదితరులు

మంగళగిరి గ్రామీణం, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరిలోని గంగా, భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆలయ కమిటీ ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. ప్రధాన అర్చకుడు మహేష్ కుమార్ శర్మ, ధర్మకర్తలు బాపనపల్లి వాసు, తిరుమలశెట్టి మురళీకృష్ణ, జంజనం వెంకట సుబ్బారావు, చిలకా బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

మెల్లెంపూడి(తాడేపల్లి), న్యూస్‌టుడే: మెల్లెంపూడిలో సిద్ధి, బుద్ధి సమేత శ్రీమహాగణపతి ఆలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవం శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. తొలుత స్వామివారికి అభిషేకాలు, ద్వాదశ ఫల అభిషేకం, ఉదయం గణపతి హోమం, స్వామివారి దివ్య కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కాగా గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ 11వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

బాధ్యతల స్వీకరణ

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం నూతన అధ్యక్షుడిగా గుత్తికొండ ధనుంజయరావు శుక్రవారం భావనారుషి స్వామి ఆలయంలో బాధ్యతలను చేపట్టారు. తొలుత ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం గౌరవాధ్యక్షుడు చింతికింది కనకయ్య, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేరస్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, పద్మశాలీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, జొన్నాదుల బాలకృష్ణ పాల్గొన్నారు.

TMB తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్

చేబ్రోలు బ్రాంచి, డోర్ నెం.6-30, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్ ప్రక్కన, మెయిన్ రోడ్, చేబ్రోలు, గుంటూరు జిల్లా, ఫోన్ : 08644-253150, 8790915151, 9150038404.

బంగారు నగల వేలం నోటీసు

నెం.	ఖాతా నెం.	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	చెల్లించవల్సినది	మొత్తం బరువు
1	273700300117305	శ్రీమతి వడ్లమూడి జీవన జ్యోతి, భర్త: వడ్లమూడి ప్రసాద్, డి.నెం.10-1-19, సబ్ స్టేషన్ ప్రక్కన, చెంచుపేట, తెనాలి, గుంటూరు జిల్లా-522201.	రూ.1,15,000/- మరియు వడ్డీ	25.400 గ్రాములు

పైన ఉదహరించిన బంగారు నగలపై అప్పులు తీసుకున్న ఖాతాదారుడు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం తేది.16-02-2026 సోమవారం సాయంత్రం గం॥4.00లకు మా చేబ్రోలు బ్రాంచి ఆవరణలో వేలం వేయబడును.

షరతులు - నిబంధనలు: 1) విజయవంతమైన పాటదారుడు మొత్తం సొమ్ము అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. 2) నగల బరువునకు నాణ్యతకు బ్యాంకు వారి పూచీ ఏమాత్రం లేదు. 3) ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుకొనుటకు గాని వాయిదా వేయుటకు గాని, వేలం ఆపుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఈ ఖాతాదారులలో ఎవరైన మరణించిన యెడల వారి వారసులకు ఈ ప్రకటన పూర్వకముగా తెలియపరచినట్లు భావించగలరు. 5) అప్పు వసూలు నోటీసులు అందని వారి మరియు నోటీసులు తిరస్కరించిన వారు ఈ ప్రకటనను తుది నోటీసుగా భావించి వేలం తేదిలోగా సొమ్ము చెల్లించవచ్చును. 6) పేపరు ప్రకటన చార్జీలు అదనం. 7) ఈ వేలం పాటలో పాల్గొనదలచిన వారు తప్పక పాన్‌కార్డు మరియు అడ్రసు ప్రూఫ్‌తో రావలెను.

స్థలం : చేబ్రోలు, తేది : 06-02-2026 సం/- బ్రాంచి మేనేజర్, తమిళనాడ్ మర్కంటైల్ బ్యాంక్ లిమిటెడ్, చేబ్రోలు బ్రాంచి, గుంటూరు జిల్లా.

(c) eenadu

ఇంటిని మరిపించేలా.. వసతులు మురిపించేలా..

రూ.11 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మూడు హాస్టళ్లు
మంత్రి నారా లోకేశ్ చొరవ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే

విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తన మంగళగిరి నియోజకవర్గంలో చదువుకునే బాలబాలికలకు కార్పొరేట్ వసతులతో కూడిన వసతి గృహాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో బాలురు, బాలికలకు వేర్వేరుగా వసతి కల్పించేందుకు సంకల్పించారు. అన్ని వసతులు ఉండే విధంగా సొంత ఇంటిని మరిపించే రీతిలో భవనాలు నిర్మిస్తున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంతోపాటు చక్కటి పడక గదులు, డైనింగ్ హాల్స్, చదువుకునేందుకు రీడింగ్ రూమ్‌లతో అత్యాధునిక వసతులు జోడించి సీఎస్ఆర్ నిధులతో వీటి నిర్మాణం శరవేగంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది విద్యా సంవత్సరానికి వీటిని అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారు.

☛ పెనుమాకలో రూ.3.50 కోట్లతో బీసీ బాలుర వసతిగృహాన్ని నిర్మిస్తున్నారు. గతంలో ఉన్న భవనాలు జరుకుగా మారడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ సుమారు 100 మంది పైగా చదువుకుంటున్నారు. వసతులు పూర్తయితే ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

☛ మంగళగిరి గణపతినగర్‌లో బాలికల వసతిగృహ నిర్మాణం చేపట్టారు. నంబూరు వీవీఐటీ ఇంజినీరింగ్ కళాశాల రూ.4 కోట్ల సీఎస్ఆర్ నిధులతో దీన్ని నిర్మిస్తున్నారు. బైపాస్‌రోడ్డు వెంబడి ఆధునిక వసతులతో దీని నిర్మాణం శరవేగంగా జరుగుతుంది.

☛ దుగ్గిరాలలో బాలిక వసతి గృహాన్ని రూ.3.50 కోట్ల సీఎస్ఆర్ నిధులతో నిర్మాణం చేపట్టారు. ఆయా నిర్మాణాల నిమిత్తం సుమారు రూ.11 కోట్ల నిధులు వెచ్చిస్తున్నారు.

పెనుమాకలో బీసీ బాలుర వసతి గృహం నమూనా

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

కల్యాణం.. కమనీయం

మెల్లెంపూడి (తాడేపల్లి), న్యూస్‌టుడే: మెల్లెంపూడిలో సిద్ధి, బుద్ధి సమేత శ్రీమహా గణపతి ఆలయ 20వ వార్షిక బ్రహ్మోత్సవం శుక్రవారం అత్యంత వేడుకగా నిర్వహించారు. తొలుత స్వామివారికి అభిషేకాలు, ద్రావ్య ఫల అభిషేకం, ఉదయం గణపతిహోమం, స్వామివారి దివ్య కల్యాణం నిర్వహించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కాగా గ్రామంలోని ప్రసన్నాంజనేయస్వామి ఆలయ 11వ వార్షికోత్సవం సందర్భంగా శనివారం స్వామివారికి విశేష పూజలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.

అందని జలం.. అల్లాడుతున్న జనం

తాడికొండ పరిధిలో తాగునీటి కష్టాలు

తాడికొండ, న్యూస్‌టుడే

నియోజకవర్గ కేంద్రం తాడికొండతోపాటు మండలంలో తాగునీటి కష్టాలు తప్పడం లేదు. గ్రామాల్లో చెరువులు ఉన్నప్పటికీ కుళాయిలకు మాత్రం నీరు అందడం లేదు. పలుచోట్ల ఫిల్టర్ చేయకుండా నీటిని సరఫరా చేయడంతో తాగేందుకు వీలులేని వైనం. తాడికొండ గ్రామంలో రెండు చెరువులు అందుబాటులో ఉన్నాయి. పెద్ద చెరువు 800 ఎకరాలు, చిన్న చెరువు 16 ఎకరాలు విస్తీర్ణంలో ఉన్నాయి.

గరికపాడు చెరువు కట్టపై నిరుపయోగంగా పంపింగ్ హౌస్

తాడికొండ జనాభా: సుమారు 20,118

తెదేపా హయాంలో తాడికొండ పంచాయతీ వెనుక రూ.25 లక్షల ఖర్చుతో రెండు మైక్రోఫిల్టర్లను ఏర్పాటు చేశారు. చిన్న చెరువును ఆధునికీకరించి తాగునీటికి వనరుగా వినియోగించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. నిధుల జాప్యంతో ఇప్పటి వరకు పని ముందుకు సాగడం లేదు. తుళ్లూరు మండలం హరిశ్చంద్రాపురం నుంచి తాగునీరు సరఫరా చేయాల్సిన పరిస్థితి. దీంతో గ్రామ శివారు ప్రాంతాలకు సక్రమంగా తాగునీరు అందడం లేదు.

గరికపాడు జనాభా: సుమారు 5061

గరికపాడు గ్రామంలో ఇప్పటి వరకు గృహాలకు తాగునీటి కుళాయిలు సైతం లేవు. 2010లో ట్యాంకును నిర్మించి వదిలేశారు. అప్పటి నుంచి ఆ ట్యాంక్ ఉపయోగించింది లేదు. గ్రామంలో ఉన్న రెండు బావుల పరిస్థితి అంతంతమాత్రమే.

బేజాత్పురం జనాభా: సుమారు 3,220

బేజాత్పురం గ్రామంలో ఫిల్టర్లు, చెరువు శిథిలావస్థకు చేరాయి. వైకాపా హయాంలో గ్రామంలో తాగునీటి సరఫరా పూర్తిగా అటకెక్కించేశారు. దీంతో ఫిల్టర్ బెడ్‌లు, మోటార్లు మరమ్మతులకు గురయ్యాయి. తెదేపా అధికారంలోకి వచ్చాక చెరువును పునరుద్ధరించి నూతన మైక్రోఫిల్టర్లు అమర్చారు. నిధుల జాప్యంతో ఫిల్టర్ల ప్రక్రియ అందుబాటులోకి రాలేదు. దీంతో తాగునీటిని శుద్ధి చేయకుండానే కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. నీరు మురికిగా ఉండడంతో రావెల గ్రామానికి వెళ్లి మినరల్ వాటర్ కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది.

దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఇప్పటికే మరమ్మతులకు కార్యాచరణ చేపట్టామని, త్వరలో తాగునీటి పరిష్కారమవుతుందని చెప్పారు.

చిరు వ్యాపారులకు అండ

తాడేపల్లి, న్యూస్‌టుడే: చిరు వ్యాపారులకు మంత్రి నారా లోకేశ్ అండగా నిలిచారు. తన సొంత నిధులతో దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామానికి చెందిన షేక్ అలీంకి అల్పాహార బండి, తాడేపల్లి 12వ వార్డుకు చెందిన రత్నాకరం ఏడుకొండలకు తోపుడు బండిని సమకూర్చారు. వాటిని శుక్రవారం తెదేపా నాయకులు షేక్ రియాజ్, గోవాడ దుర్గారావు లబ్ధిదారులకు అందజేశారు.

అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా నియామకం

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి సివిల్ జడ్జి కోర్టు సీనియర్ డివిజన్, సివిల్ జడ్జి జూనియర్ డివిజన్ కోర్టులకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా సీనియర్ న్యాయవాది పొట్లూరి శరత్‌చంద్రప్రసాద్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మంగళగిరి బార్ అసోసియేషన్ న్యాయవాదులు ఆయనను అభినందనలు తెలిపారు.

శరత్‌చంద్రప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

స్పందన: మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: నీరుకొండ గ్రామ ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్యను పంచాయతీ అభివృద్ధి అధికారి సత్యసాయి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. స్పందించిన ఆయన కార్మికులతో పూడిక తీయించి బ్లీచింగ్ చల్లించారు.★ ఆత్మకూరు గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్ ఏరియా వద్ద చెత్తపేరుకుపోయిందని, దోమలతో నరకం చూస్తున్నామని స్థానికులు శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ కరుణ్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన కార్మికులతో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేయించారు.

తాడికొండ: బేజాత్పురం గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా లేదు. తాగునీరు పాచి రంగులో వస్తుంది. తాగడానికి పనికి రావడం లేదని 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షిక 'ఈనాడు'లో ఈ నెల 2న కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించారు.

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ★ ప్రత్తిపాడు ప్రధాన రహదారిలో మార్కెట్ సెంటర్ వద్ద చెత్తవేసే వ్యర్థాలను తొలగించాలని పంచాయతీ అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన డిప్యూటీ ఎంపీడీవో ఆదామ్ కార్మికులతో ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు. ★ గనికపూడి ముస్లిం బజారులో కాలువలు పూడుకుపోయి పూడిక తీయాలని స్థానికులు కార్యదర్శి కల్యాణి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆమె కార్మికులతో పూడిక తీయించారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల నిమిత్తం మంగళగిరి పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈఈ సురేష్‌బాబు శుక్రవారం తెలిపారు. మంగళగిరి పట్టణంలోని ఎల్‌బీ నగర్, మైల నగర్, ద్వారకానగర్, ఆంజనేయ కాలనీ, సాయినగర్, వీవర్స్ కాలనీ, బైపాస్ రోడ్డు, గ్రామీణం యర్రబాలెం ప్రాంతాల్లో ప్రజలు గమనించాలని కోరారు.

విరాళం అందజేత

పెదనందిపాడు: పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల అభివృద్ధి నిమిత్తం పాఠశాల పూర్వ విద్యార్థి లక్ష్మీనరసింహారావు (కొమ్మూరు) తన తండ్రి కొలను కృష్ణమూర్తి (పూర్వోపాధ్యాయుడు) పేరిట రూ.50 వేలు విరాళం అందజేసినట్లు అప్ప జడ్పీహెచ్ఎస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ సీకే రామయ్య తెలిపారు. దాతకు అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఇంటికో పారిశ్రామికవేత్త ఉండాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు): ఇంటికో పారిశ్రామికవేత్తను తయారు చేయాలనే సంకల్పంతో సీఎం చంద్రబాబు పని చేస్తున్నారని, అతి రుణాలు, బ్యాంకుల్లో ఈ తరహా మహిళా రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. జడ్పీ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన బ్యాంకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. వట్టిచెరుకూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు, కాకుమాను మండలాల్లో బల్క్ కూలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాల సేకరణ చేసేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని తెలిపారు. ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి, యూనియన్ బ్యాంక్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టరు సందీప్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్ బాసట.. బాధితులకు ఊరట

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కురగల్లు గ్రామంలో అనారోగ్య బాధితులకు మంత్రి నారా లోకేశ్ చొరవతో సీఎం సహాయ నిధి చెక్కులు మంజూరయ్యాయి. బేతపూడి లావణ్యకు రూ.1,05,452, కుర్రా సుబ్బారావుకు 42,833 వేల చొప్పున చెక్కులు మంజూరు కాగా తెదేపా నాయకులు వాటిని శుక్రవారం పంపిణీ చేశారు. తెదేపా గ్రామ పార్టీ అధ్యక్షుడు తోట రామారావు, నాయకులు కట్టెపోగు ఉదయ్ భాస్కర్, మీసాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.* పెదవడ్లపూడి గ్రామానికి చెందిన ఆలమూరి విజయ్ కుమార్‌కు రూ.3,26,445, భావన సుధారాణికి రూ.2,86,735, కూరపాటి ప్రమీలకు రూ.1,62,000, జవ్వాది రత్నాంజలికి రూ.72,419, చల్లపల్లి గంగాధరరావు రూ.53,047, నెప్పల్లి శ్రీకాంత్‌కు రూ.40,350, అన్నె నాగేశ్వరరావుకు రూ.35,000 చొప్పున మంగళగిరి మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ శుక్రవారం పంపిణీ చేశారు. నాయకులు యేళ్ల శివరావు, మాదల రమేష్‌బాబు, నడవన రమేష్ రావు, యేళ్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

చెక్కు పంపిణీ చేస్తున్న జవ్వాది కిరణ్ చంద్ తదితరులు

నేటి నుంచి శివరాత్రి బ్రహ్మోత్సవాలు

మంగళగిరి గ్రామీణం, మంగళగిరి: మంగళగిరిలోని గంగా, భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామివారి దేవస్థానంలో ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను ఆలయ కమిటీ ఛైర్మన్ భోగి కోటేశ్వరరావు శుక్రవారం ఆవిష్కరించారు. ప్రధాన అర్చకుడు మహేష్ కుమార్ శర్మ, ధర్మకర్తలు బాపనపల్లి వాసు, తిరుమలశెట్టి మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రికలు ఆవిష్కరిస్తున్న కోటేశ్వరరావు తదితరులు

ప్రహరీ నిర్మాణానికి రూ.80 లక్షల నిధులు

కాకుమాను, న్యూస్‌టుడే: కాకుమానులోని అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలను రూ.13 కోట్లతో 2018లో తెదేపా ప్రభుత్వం నిర్మించింది. ఆ తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన సౌకర్యాలు కల్పించలేదు. బాలికల భద్రతకు ఎంతో ప్రాధాన్యం కలిగిన ప్రహరీ నిర్మాణంలో ప్రతిపాదనలు పంపినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ విషయమై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు ప్రచురితమయ్యాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బాలికల భద్రతను దృష్టిలో ఉంచుకొని ఏపీఈడబ్ల్యూఐడీసీ ఆధ్వర్యంలో రూ.80 లక్షల నిధులు మంజూరు చేశారు. ఆ నిధులతో పాఠశాల చుట్టూ ప్రహరీ, డ్రైనేజీ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ విషయమై ఏపీఈడబ్ల్యూఐడీసీ ఏఈ నరేంద్ర కుమార్‌ను వివరణ కోరగా.. నిధులు మంజూరు చేశారన్నారు. గోడ నిర్మాణ పనులు ప్రారంభించినట్లు చెప్పారు. పాఠశాల ఆట మైదానంలో మెరక తోలేందుకు నిధుల కోసం ప్రతిపాదనలు త్వరలో తయారు చేసి పంపుతామని చెప్పారు.

నిర్మాణ పనుల కోసం తెచ్చిన సిమెంట్ రాళ్లు

అధ్యక్షుడిగా బాధ్యతల స్వీకరణ

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహుత్తమ సంఘం నూతన అధ్యక్షుడిగా గుత్తికొండ ధనుంజయరావు శుక్రవారం భావనారుషి స్వామి ఆలయంలో బాధ్యతలు చేపట్టారు. తొలుత ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సంఘం గౌరవాధ్యక్షుడు చింతకింది కనకయ్య, ప్రధాన కార్యదర్శి దామర్ల కుబేరస్వామి, కోశాధికారి గంజి రవీంద్రనాథ్, పద్మశాలీ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ కందుల నాగార్జున, జొన్నాదుల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధనుంజయరావుతో సంఘం ప్రతినిధులు

కడతానే..ఉన్నారు!

మేడికొండూరు ప్రధాన రహదారిలో ఒక పక్క సిమెంట్ మురుగు కాలువ నిర్మాణం జరుగుతోంది. మంగళగిరిపాడు వెళ్లే మలుపు వద్ద పాత కల్వర్టు తొలగించి కొత్తది కట్టేందుకు రోడ్డుకు రెండు వైపులా గుంతలు తీశారు. ఇనుము చువ్వలు కూడా ఏర్పాటు చేశారు. పనులు మాత్రం ముందుకు సాగడం లేదు. దీంతో రాకపోకలకు జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. - మేడికొండూరు, న్యూస్‌టుడే

నెత్తిమీద ముప్పు

యలవర్తిపాడులోని ఓవర్ హెడ్ ట్యాంకు నాణ్యత దెబ్బతింది. సిమెంట్ పెచ్చులూడుతోంది. ఇనుప చువ్వలు బయటకు కనిపిస్తున్నాయి. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించకుంటే ముప్పు తప్పదని జనం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. - మేడికొండూరు, న్యూస్‌టుడే

సాగునీటికి ఎదురుచూపులు

మండలంలోని లేమల్లెపాడు, ముట్లూరు మధ్యన పంచాయతీ రాజ్ రోడ్డు పక్కన చిగురుపాటివారి సాగునీటి చెరువు జనవరిలోనే నీరు ఎండిపోయి ఖాళీ అయ్యింది. దీనికి సాగునీరు రావాల్సిన కోవెలమూడి మేజరు కాలువకు నీటి కొరత ఉండటంతో చెరువులోకి నీరు చేరడం లేదు. దీంతో ఆ పరిధిలోని అన్నదాతలు సాగునీటికి ఎదురు చూస్తున్నారు.
- వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే

తటాకం..తీరు అధ్వానం..

పెదనందిపాడు చెరువులో జమ్ము, ఇతర చెట్లు మొలిచి నీరు రంగు మారి వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చెరువును శుభ్రం చేయించాలని వారు కోరుతున్నారు. - పెదనందిపాడు, న్యూస్‌టుడే

నమ్మండి.. ఇది మైదానమే..

పెదనందిపాడు జడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో దట్టంగా గడ్డి మొలిచి దారుణంగా తయారైంది. విద్యార్థులు ఆటలు ఆడేందుకు వీలు లేక నిరుపయోగంగా మారింది. అధికారులు స్పందించి బాగు చేయించాలని విద్యార్థులు కోరుతున్నారు. -పెదనందిపాడు, న్యూస్‌టుడే

ఇంటి పన్ను వసూళ్లలో భేష్

దుగ్గిరాల, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటి పన్ను వసూళ్లలో నియోజకవర్గంలోని దుగ్గిరాల, మంగళగిరి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. అత్యుత్తమంగా వసూళ్లు చేసినందుకు రెండు మండలాల డిప్యూటీ ఎంపీడీవోలు జవహర్‌లాల్‌నెహ్రూ, పురం శ్రీనివాసరావు పంచాయతీ రాజ్ ప్రత్యేక అధికారి ఆనంద్‌బాబు నుంచి శుక్రవారం ప్రశంసాపత్రాలు అందుకున్నారు. జిల్లాలోని 17 మండలాల్లో మొత్తం 2,50,823 ఇళ్లు ఉండగా వాటిలో 89,320 ఇళ్ల నుంచి పన్ను వసూలు చేశారు. ప్రస్తుత సంవత్సరం కానీ, బకాయిలు కానీ రూ.49.26 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా గురువారం సాయంత్రానికి రూ.18.93 కోట్లు వసూలు చేశారు. గతంలో నగదు తీసుకుని బిల్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు అలా కాదు. తప్పనిసరిగా స్వర్ణ పంచాయత్ యాప్‌లో ఆన్‌లైన్లో చెల్లించాల్సిందే. ప్రజల సహకారం, పంచాయతీ కార్యదర్శులు, బిల్ కలెక్టర్లు, సిబ్బంది కృషితోనే పన్ను వసూళ్లలో ముందు ఉన్నామని జవహర్‌లాల్ నెహ్రూ తెలిపారు.

ఆనంద్‌బాబు నుంచి ప్రశంసాపత్రం అందుకుంటున్న జవహర్‌లాల్‌నెహ్రూ

మండలం	గ్రామాలు	ఇళ్ల సంఖ్య	చెల్లించినవి	మొత్తం పన్ను	వసూలైంది
దుగ్గిరాల	18	17287	9630	రూ.1.81 కోట్లు	రూ.1.11 కోట్లు
మంగళగిరి	03	2293	2004	రూ.1.74 కోట్లు	రూ.1.01 కోట్లు

ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేయడం తగదు

తాడేపల్లి: పేదలకు, కార్మికులకు ఆసరాగా ఉన్న ఉపాధి పథకాన్ని ప్రధాని మోదీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తుందని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి సావిత్రి అన్నారు. ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. స్థానిక ఐద్వా నాయకులతో కలిసి శుక్రవారం ఆమె కొలనుకొండలోని కార్యాలయంలో ప్రచార ప్రతులను ఆవిష్కరించారు.

'మన మిత్ర'యాప్‌పై అవగాహన కల్పించరేంటో!

మేడికొండూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా 'మన మిత్ర' (వాట్సప్ గవర్నెన్స్) కార్యక్రమం అమలు చేస్తోంది. 'హాయ్' అని '95523 00009' టైప్ చేసి వాట్సప్ సందేశం పంపితే చాలు. మొత్తంగా 700 రకాల సేవలు పొందవచ్చు. ప్రస్తుతం వీటిలో 100 రకాలు సేవలు ఎక్కువగా ఉపయోగించుకుంటున్నారు. ముఖ్యంగా ఆధార్, ఓటరు, రైసు కార్డు, ఈకేవైసీ చేయించుకోవడం, రైలు, ఆర్టీసీ బస్సు టిక్కెట్లు బుకింగ్, రాష్ట్ర పరిధిలోని ప్రముఖ దేవాలయాల సందర్శనకు ముందుగా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవడం వంటివి ప్రజలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటున్నాయి. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ, తల్లికి వందనం, పింఛన్లు, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఆటో డ్రైవర్ల సేవలో, ఇల్లు, స్థలాలు వంటివి పొందేందుకు ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకునే వెసులుబాటు కల్పించారు.

సదస్సుల జాడేదీ..

ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఆయా సేవలు గురించి ప్రజలకు క్షుణ్నంగా వివరించాలని అధికారులకు సూచించింది. గ్రామాల్లో ప్రతి శుక్రవారం సదస్సులు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేసింది. గ్రామ సచివాలయాల్లో పని చేసే ఆయా శాఖల సిబ్బందిని అందరూ పాల్గొని అవగాహన కల్పించాలని సూచించింది. కాగా, మేడికొండూరు పరిధిలో దీనికి ఎవరూ హాజరు కావడం లేదు. చివరకు ప్రభుత్వ ఆశయం దెబ్బ తినే పరిస్థితి ఏర్పడింది.

విశిష్ట సంఖ్యతో విశేష ప్రయోజనం

ఫార్మర్ రిజిస్ట్రీతో రైతన్నలకు మేలు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

రైతులకు ప్రభుత్వ సేవలు సులభతరం చేసేందుకు, సంక్షేమ పథకాలు అర్హులైన అన్నదాతలకు అందాలనే లక్ష్యంతో కేంద్రంలోని వ్యవసాయం, రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ సమన్వయంతో ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఫార్మర్ రిజిస్ట్రీలో ఆయా రైతుల వివరాలు నమోదు చేసి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్యను జారీ చేస్తున్నారు.

ప్రయోజనం ఇదీ.. పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ, పంటల బీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, రాయితీపై ఎరువులు, వ్యవసాయ పరికరాలు, సూక్ష్మ పోషకాలు, రాయితీపై సూక్ష్మ సేద్యం పరికరాలు, బ్యాంకుల ద్వారా పంట సాగుకు రుణాలు పొందాలంటే ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి కానుంది.

కావాల్సిన పత్రాలు: రైతు ఆధార్ నంబరు, దానికి అనుసంధానమైన ఫోన్ నంబరు, భూమి రికార్డుల వివరాలు

ఇప్పటి వరకు ఇలా.. గుంటూరు పశ్చిమ, తూర్పు మండలాల పరిధిలో 5692 మంది రైతులకు గాను 3787 మంది వివరాలు నమోదు చేసుకున్నారు. పెదనందిపాడు, ప్రత్తిపాడు, వట్టిచెరుకూరు, కాకుమాను పరిధిలో మొత్తం 33475 మందికి గాను 31022 మంది, మేడికొండూరు, ఫిరంగిపురం పరిధిలో 20713 మందికి గాను 14913 మంది అన్నదాతలు నమోదు ప్రక్రియ పూర్తి చేసుకున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..

రైతు సేవా కేంద్రాల్లో సిబ్బంది అందుబాటులో ఉంటారు. సంబంధిత పత్రాలతో వెళితే వెంటనే ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేస్తారు. దీన్ని అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలి.
- ఎన్.మోహన్‌రావు, ఏడీఏ, గుంటూరు

రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన

వట్టిచెరుకూరు: కాట్రపాడు, సౌపాడు గ్రామాలలో రూ.10 లక్షల చొప్పున నిధులతో చేపట్టే అంతర్గత రహదారుల నిర్మాణానికి తెదేపా మండలాధ్యక్షుడు మర్రి సాంబశివరావు, ఆయా గ్రామాల నాయకులు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. ఉపాధి పథకం నిధులు రూ.20 లక్షలతో ఈ పనులు చేపట్టినట్లు సాంబశివరావు తెలిపారు.

కోడి పందేలపై దాడి

లేమల్లెపాడు (వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: లేమల్లెపాడులో రామారావు ఇంటి ముందు నిర్వహిస్తున్న కోడి పందేలపై గుంటూరు టాస్క్‌ఫోర్స్ పోలీసుల బృందం శుక్రవారం దాడులు చేశారు. ఈ ఘటనలో మొత్తం 8 మందిని అరెస్ట్ చేసి, 8 చరవాణులు, రూ.27500ల నగదు స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ సమాచారం మేరకు జరిగిన దాడులలో గుంటూరు టాస్క్‌ఫోర్స్ పోలీసులు పాల్గొని, అనంతర విచారణ నిమిత్తం ఈ కేసును వట్టిచెరుకూరు పోలీసులకు అప్పజెప్పినట్లు తెలిపారు.

ఐక్య పోరాటాలతో కార్మిక హక్కుల రక్షణ

మంగళగిరి, న్యూస్‌టుడే: కేంద్రం తీసుకొస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను తిప్పికొట్టి హక్కుల రక్షణకు వామపక్షాలు ఐక్య ఉద్యమాలు చేపట్టాలని పలువురు వక్తలు కోరారు. కాజలో వామపక్షాల నాయకులు శుక్రవారం సమావేశమయ్యాయి. కేంద్రంలో ప్రధాని మోదీ అధికారం చేపట్టిన తరువాత పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు చేస్తూ కార్మికుల శ్రమను దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. ఈ నెల 12వ తేదీ జరిగే దేశవ్యాప్త సమ్మెకు కదలిరావాలని పిలుపునిచ్చారు. రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వర రావు, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, ఈమని అప్పారావు, సీపీఎం మండల కార్యదర్శి దుర్గారావు పాల్గొన్నారు.

తాడేపల్లి, తాడికొండ, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్‌లకు రద్దు చేయాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యాన శుక్రవారం ఉండవల్లిలో పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 12వ తేదీ జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ రాజధాని డివిజన్ కమిటీ నాయకులు ఎం.రవి కోరారు. ✦ మంగళగిరి అంబేడ్కర్ కూడలిలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు అరుణకుమార్, సహాయ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు లక్ష్మణరావు, జిల్లా కార్యదర్శి అరుణ, తాడికొండలోనూ ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు ప్రచార జాతా నిర్వహించారు.

తాడేపల్లి : నిరసన తెలుపుతున్న పారిశుద్ధ్య కార్మికులు

కేంద్ర బడ్జెట్‌పై అవగాహన

గుంటూరు రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ భారత ఆర్థిక ప్రగతికి కొత్త బాటలు వేస్తుందని ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ హరనాథ్ బాబు పేర్కొన్నారు. ఆర్‌వీఆర్‌జేసీ కళాశాలలో శుక్రవారం 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' అనే అంశంపై చర్చ వేదికలో ఆయన పాల్గొని మాట్లాడారు. అధ్యక్షుడు శ్రీనివాస్, కరస్పాండెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలకు సమాయత్తం

వట్టిచెరుకూరు: గుంటూరు నగరపాలక సంస్థలో కొర్నెపాడు, పుల్లడిగుంట పంచాయతీల విలీనంపై కార్యాచరణ చేపట్టాలని డీపీవో కార్యాలయం నుంచి ఎంపీడీవో రమేష్ బాబుకు ఇటీవల నోటీసులు అందాయి. ఈ అంశంపై గ్రామ సభలు నిర్వహించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు.

లారీ చోదకుడి మృతి

తుళ్లూరు: వెంకటపాలెం వద్ద వాజ్‌పేయి విగ్రహం సమీపంలో అసోంకు చెందిన లారీ డ్రైవర్ జి.లంగేశ్వర్ (28) ఈ నెల 5న అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్లు తుళ్లూరు పోలీసులు శుక్రవారం తెలిపారు. కృష్ణాయపాలెంలో ఉంటున్న అతడు.. కొద్దిరోజుల కిందటే శేషాద్రి అనే వ్యక్తి టిప్పరుపై డ్రైవర్‌గా పనికి కుదిరాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

బహిరంగ ప్రకటన

నాక్లయింటు వల్లూరు ప్రకాశరావు గారి కుమారుడు రామాంజనేయులు, డోరు నెం. 1-24/బి, కాజ, గుంటూరు జిల్లా-522503 గారి సంజాయిషీ పొంది యావన్మందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా:

నాక్లయింటు దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని కెనరా బ్యాంకు పెదకాకాని బ్రాంచి నుండి తీసుకున్న ఋణముతో లేటు షేక్ మహబూబ్ బాషా గారి కుమారుడు షేక్ సుభాన్ నుండి విక్రయ ద.నెం.27709/2025, తేది.29-12-2025, యస్.ఆర్.ఓ. మంగళగిరి ద్వారా రిజిష్టరు పొందియున్నారు. సదరు ఆస్తికి లింకు దస్తావేజులు (1) విక్రయ ద.నెం.6859/2021, (2) జీపీఏతో కూడిన విక్రయ అగ్రిమెంట్ ద.నెం.11979/2016, (3) సప్లిమెంటరీ డీఏజీపీఏ ద.నెం.5798/2016, (4) డీఏజీపీఏ ద.నెం. 2742/2016 వగైరాలు అన్ని యస్.ఆర్.ఓ మంగళగిరి అయివున్నవి. ది.29-12-2025న ఒరిజినల్ దస్తావేజులు బ్యాంకు నందు డిపాజిట్ చేయు సమయంలో షేక్ సుభాన్ గారి వద్ద ఒరిజినల్ లింకు జీపీఏతో కూడిన విక్రయ అగ్రిమెంట్ ద.నెం.11979/2016 పోగొట్టుకొని విజయవాడ వన్ టౌన్ పోలీసు వారికి రిపోర్టు ఇచ్చి సర్టిఫికెట్ కూడా పొందియున్నారు. అవిధంగా దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి నా క్లయింటు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో ఉన్నది, సదరు ఆస్తి నిర్వివాద ఆస్తి అని సదరు విషయములు వాస్తవములని, సదరు దస్తావేజు ఏవిధంగాను దుర్వినియోగంచేయలేదని నాక్లయింటు తెలియజేయుచున్నారు.

ఆ విధంగా నాక్లయింటు సదరు ఆస్తిని కెనరా బ్యాంకు పెదకాకాని బ్రాంచి వారికి మెమోరండం ఆఫ్ డిపాజిట్ ఆఫ్ టైటిల్ డీడ్ దస్తావేజు రిజిష్టరు చేయబోవుచున్నారు. సదరు ఆస్తి విక్రయం, తనఖాపై ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్ననూ ఈబహిరంగ ప్రకటన తేది నుంచి వారం రోజులలోగా నాకు లిఖిత పూర్వకంగా తెలియజేయవలెను. తదుపరి క్లయిములు నా క్లయింటును గానీ, సదరు ఋణదాతైన కెనరా బ్యాంకు పెదకాకాని బ్రాంచి వారిని గానీ బైండు చేయజాలవు.

ఎ-షెడ్యూలు: గుంటూరు జిల్లా, మంగళగిరి సబ్ రిజిష్టారు వారి యిలాకా, మంగళగిరి మున్సిపల్ యేరియాలో చేరిన మంగళగిరి రెవిన్యూ గ్రామం తాలూకు సర్వే నెం:66రు దాఖలా మంగళగిరి మున్సిపల్, డోర్ నెం:11-84రుకు సమీపమున గల చ.గ.4932.43లు నివేశన స్థలమునకు హద్దులు. తూర్పు : సూర్యదేవర నాగార్జున గారి ఆస్తి హద్దు. దక్షిణము: సూర్యదేవర కమల గారి ఆస్తి హద్దు. పడమర: సూర్యదేవర కమల, శ్రీ బాలాజీ ఫౌంటెన్ టవర్స్ ఆస్తి హద్దు. ఉత్తరము: రోడ్డు హద్దు.

ఈ హద్దుల మధ్య చ.గ. 4932.43లు నివేశన స్థలములో అనిర్దిష్టపు అవిభాజ్యపు జాయింటు స్థలము చ.గ.62.91 లు స్థలమున్నూ,

బి-షెడ్యూలు: సదరు ఎ షెడ్యూలు దాఖలా మొత్తము స్థలములో నిర్మించియున్న శ్రీ లిఖిత ప్రైడ్ అను అపార్టుమెంట్లోని నార్త్ బ్లాక్ నందలి మంగళగిరి మున్సిపల్ అసిస్మెంట్ నెం:1023022195, డోర్ నెం:11-84/N206రు దాఖలా ఫస్ట్ ఫ్లోర్ లోని ఫ్లాట్ నెం:206రు గల ఫ్లాటునకు హద్దులు. తూర్పు : కామన్ కారిడార్. దక్షిణము: ఈ ఫ్లాటుకు మరియు ఫ్లాటు నెం:205రుకు మధ్య గల ఓపెన్ టు స్కై. పడమర : ఓపెన్ టు స్కై. ఉత్తరము: ఓపెన్ టు స్కై. ఈ నాలుగు హద్దుల మధ్య చ.అ.1465లు ప్లింత్ మరియు కామన్ యేరియా, చ.అ. 100లు కార్ పార్కింగ్ యేరియా, వెరశి చ.అ.1565లు గల అపార్ట్‌మెంట్ ఫ్లాటు కట్టడములున్నూ, వగైరాలతో సహా

మంగళగిరి, ది.07-02-2026

ఇట్లు : వాకా రామగోపాల్ గౌడ్, న్యాయవాది, డోర్ నెం.1-443, కొత్తపేట, మంగళగిరి, సెల్ నెం: 98481 16475

(c) eenadu

గుంటూరు తూర్పు

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం పాతగుంటూరులోని పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణస్వామి గుడి వీధి, బూరెలవారివీధి, కృష్ణుడి కళ్యాణ మండపం సెంటర్, బాలాజీనగర్ 7వ లైను నుంచి 11వ లైను వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

ధర వరలు

ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 17, వంగ 19, బెండ 30, పచ్చిమిర్చి 35, కాకర 44, క్యారెట్ 26, క్యాబేజీ 20, బీర 24, దొండ 44, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 23, గోరు చిక్కుడు 35, దోస 36, పొట్ల 20, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 24, కీర 35, క్యాప్సికం 55, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 65, సొర 10, అరటి 8. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM 94406 38515, 80085 73097

వెంకట్రావుపేట ప్రధాన రోడ్డులో చెత్తకుప్పలు తీయకపోవడంతో వీధి అపరిశుభ్రంగా మారిందని స్థానికుడు ప్రభాకరరావు 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ ఆయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో చెత్తకుప్పలు తీయించారు. తారకరామనగర్ 2వ లైన్ సైడుకాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు మోహన్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను ప్రజారోగ్య అధికారులకు తెలియజేయడంతో కాలువల్లో పూడికలు తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళిక ఎక్కడ?

ఏఈఈల వారీగా ప్రతిపాదనలు సిద్ధం కాని వైనం

న్యూస్‌టుడే - నగరపాలక సంస్థ

వేసవి సమీపిస్తోంది.. ఎండల తీవ్రత అధికమవుతోంది. నగరంలో తాగునీటి అవసరాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఆ మేరకు జీఎంసీ ఇంజినీరింగ్ విభాగం అప్రమత్తం కావాల్సిన తరుణం. కానీ ఈ ఏడాది ఇప్పటి వరకు వేసవి తాగునీటి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం కాలేదు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని నగరంలో తూర్పు, పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలోని విలీన గ్రామాల్లో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ముందస్తుగా ప్రణాళికలు తయారు చేసుకోవాల్సి ఉంది. పైపులైన్లు లేని ప్రాంతాలకు విస్తరణ, బోర్ల నిర్మాణాలు, తాగునీటి సరఫరా ట్యాంకర్లను సిద్ధంగా ఉంచడం వంటివి చేయాలి. ఎక్కడెక్కడ లీకేజీలు ఉన్నాయో గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలి. ఇవన్నీ చేయాలంటే ముందస్తుగా కార్యాచరణ ప్రణాళిక కీలకం. ఏఈఈల వారీగా ప్రతిపాదనలు స్వీకరించాల్సి ఉంది. గతేడాది జనవరిలో సంక్రాంతి వెళ్లాక వేసవి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి పనులు ప్రారంభించారు. దీనితోపాటే మాన్‌సూన్ యాక్షన్ ప్లాన్ కూడా (జూన్‌లో పూడిక తీత పనులు) తయారు చేసి రూ.4.50 కోట్లతో పనులు చేయించారు. ఇంత చేసినా గతేడాది ఇన్నర్ రింగురోడ్డు, గోరంట్ల, అడవితక్కెళ్లపాడు, పలకలూరు రోడ్డు తదితర ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఉత్పన్నమయ్యాయి.

హెచ్‌ఎల్‌ఆర్ వద్ద నీటిని పట్టుకుంటున్న ట్యాంకర్

కొందరు ఇంజినీరింగ్ అధికారులు.. తాగునీటి సరఫరాపై దృష్టి పెట్టడం లేదు. కమిషనర్ ఆదేశాలు పడిన కింది స్థాయి అధికారులు ప్రజల సమస్యలు పట్టడం లేదు. అవసరమైన పనులు మార్చి మూడు, నాలుగు వారాలకల్లా పూర్తి చేస్తేనే మంచినీటి అవస్థలు తప్పుతాయి. ఇటీవల అనధికార ట్యాంకర్లు ఇష్టానుసారం తిరుగుతున్నా పట్టించుకున్నవారు లేరు.

బీపీఎస్, ఎల్‌ఆర్‌ఎస్‌ల దరఖాస్తుల పరిష్కారానికి కార్యాచరణ

మాట్లాడుతున్న కమిషనర్ మయూర్ అశోక్

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో అక్రమ భవన క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్), లేఔట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్‌ఆర్‌ఎస్)లకు అందిన దరఖాస్తులను ఈ నెలాఖరులోపు పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ చాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూర్ అశోక్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల ప్రణాళిక కార్యదర్శులు తమ లాగిన్‌లో ఉన్న దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వారంరోజుల్లో పైస్థాయి అధికారులకు పంపాలన్నారు. దరఖాస్తుల్లో లోపాలు లేకుండా ఉండడానికి ఎల్టీపీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సీపీని ఆదేశించారు. అనధికార నిర్మాణాలు, వాటిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక ఇవ్వాలన్నారు. మీడియా డిస్‌ప్లే ఫీజులకు సంబంధించి పాత, ప్రస్తుత బకాయిలు నూరు శాతం మార్చి నాటికి, ఈనెలాఖరుకు 70 శాతం చెల్లించాలన్నారు. మాస్టర్ ప్లాను మేరకు ఇప్పటి వరకు విస్తరణ చేపట్టిన రహదార్లు, చేపట్టాల్సిన రహదార్ల వివరాలతో నివేదిక ఇవ్వాలని చెప్పారు. జీఎంసీకి అదనపు సర్వేయర్ల కోసం సంబంధిత ఏడీ, సర్వేతో సమన్వయం చేసుకోవాలని సీపీని ఆదేశించారు. సమావేశంలో సీపీ రాంబాబు, డీసీపీ సూరజ్‌కుమార్, ఏసీపీలు, టీపీఎస్‌లు, టీపీబీవోలు పాల్గొన్నారు.

మోహన్‌బాబు, విష్ణు అరెస్టుకు డిమాండ్

నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: విద్యార్థి సంఘ నేతల కిడ్నాప్ కేసులో మోహన్‌బాబు, విష్ణులను వెంటనే అరెస్టు చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బందెల నాసర్‌జీ డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేట బోసుబొమ్మ కూడలిలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), భారత విద్యార్థి పెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నాసర్‌జీ మాట్లాడుతూ అక్రమ ఫీజులను అడ్డుకోవాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు అక్బర్, వినోద్‌లను ఎంబీయూ విశ్వవిద్యాలయానికి చెందిన 40 మంది బౌన్సర్లు దాడి చేసి కిడ్నాప్ చేయడం దుర్మార్గపు చర్య అన్నారు. విద్యార్థి సంఘం నాయకులకు మోహన్‌బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ సమీర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి యశ్వంత్ మాట్లాడుతూ ఎంబీయూ విశ్వవిద్యాలయంపై క్రిమినల్ కేసు నమోదు చేసి సీజ్ చేయాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అమర్నాథ్, సాయి, అజయ్, దుర్గాప్రసాద్, రాజేంద్ర, కిరణ్, సౌమ్య, పద్మ పాల్గొన్నారు.

ప్రజలు తిరస్కరించినా జగన్‌లో మార్పు రాలేదు : ఎమ్మెల్యే నసీర్

శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో ప్రజలు ఛీ కొట్టినా జగన్‌లో మార్పు రాలేదని, సమస్యలపై మాట్లాడేందుకు కనీసం అసెంబ్లీకి కూడా రాకుండా పరామర్శల పేరుతో రోడ్డెక్కడం చూసి ప్రజలు అసహ్యించుకుంటున్నారని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ విమర్శించారు. 3, 9 డివిజన్లలోని బాలాజీనగర్, లక్ష్మీనగర్ ప్రాంతాల్లో రూ.3.73 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అభివృద్ధికి దూరమైన ప్రాంతాల రూపురేఖలను మారుస్తున్నామన్నారు. గతంలో చంద్రబాబు ఇంటిపై జోగి రమేష్ దాడులకు పాల్పడినప్పుడు జగన్ ఎక్కడకు వెళ్లారని ప్రశ్నించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ షేక్ సజీల, కార్పొరేటర్ ఎల్లావు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రవాణా కార్మికులకు గుదిబండగా వాహన చట్టం

మాట్లాడుతున్న శివాజీ. పక్కన మస్తాన్‌వలి, రవి, నాగేశ్వరరావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం మోటార్ వాహనాల చట్టానికి సవరణ చేస్తూ అన్ని రకాల ఫీజులు, పెనాల్టీలు పెంచడం, చిన్న పొరపాట్లకుగాను డ్రైవర్లకు జైలుశిక్షలు విధించడం వంటి మార్పులు తీసుకురావడంతో రవాణారంగ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు నన్నపనేని శివాజీ చెప్పారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో జిల్లా నాయకులతో సమావేశం నిర్వహించారు. రవాణారంగ కార్మికుల హక్కులను కాల రాసే లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరారు. ఈ నెల 12న జరిగే సమ్మెలో పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మస్తాన్‌వలి, రవి, నాగేశ్వరరావు, ఏడుకొండలు, ఇస్మాయిల్, వెంకటరామిరెడ్డి పాల్గొన్నారు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేయండి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న పోతురాజు, వలి, మాల్యాద్రి, ముత్తయ్య

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నాలుగు లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని ప్రగతిశీల కార్మిక సమాఖ్య నగర కార్యదర్శి పోతురాజు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వ విధానాలకు నిరసనగా ఈ నెల 12న నిర్వహిస్తున్న సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం అంబేడ్కర్ విగ్రహం వద్ద కరపత్రాలు ఆవిష్కరించారు. వలి, మాల్యాద్రి, ముత్తయ్య పాల్గొన్నారు.

రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ముప్పు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: పాలకులు నిజాయితీపరులైతేనే రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందుతాయని శాసనమండలి మాజీ సభ్యుడు కేఎస్ లక్ష్మణరావు అన్నారు. రాజ్యాంగ చర్చావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మణరావు రచించిన భారత రాజ్యాంగ నిర్మాణం, రాజ్యాంగ పీఠిక పుస్తకాన్ని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాజ్యాంగ మౌలిక రూపాన్ని మార్చేలా ఉన్నాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలిచిన భారత సమాజాన్ని మతాలు, ప్రాంతాలవారీగా విభజించి పాలించడానికి పాలకులు ప్రయత్నిస్తున్నారన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, అవధానుల హరి, సేవకుమార్, ధనుంజయరెడ్డి, కొండా శివరామిరెడ్డి, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించండి

భార్గవ్ తేజకు వినతిపత్రం అందిస్తున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు, మాల్యాద్రి, చిన తిరుపతయ్య, సాంబశివరావు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో పెరిగిన రద్దీకి అనుగుణంగా తక్షణమే నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం సీఆర్‌డీఏ అదనపు కార్యదర్శి భార్గవ్ తేజను కలిసి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరు నుంచి అమరావతిరోడ్డులో తాడికొండ అడ్డరోడ్డు నుంచి రాయపూడి వరకు భారీ గుంతలు పడటంతో ద్విచక్రవాహనచోదకులు, ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ రోడ్డును యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని కోరారు. లింకు రోడ్లతోపాటు ప్రధాన రహదారుల్లో సోలార్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరారు. లాం గ్రామం వద్ద కొండవీటివాగుపై శాశ్వత ప్రాతిపదికన ఎత్తైన వంతెన నిర్మించాలన్నారు. స్పందించిన భార్గవ్ తేజ ఆయా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని సీపీఐ నాయకులు తెలిపారు. సీపీఐ జిల్లా కార్యదర్శి మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్న తిరుపతయ్య, సాంబశివరావు, శివశంకరరావు, వెంకటేశ్వరరావు, మీరావలి, దేవుని దయ, యాకోబు ఉన్నారు.

బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగుల సమస్యలు ప్రస్తావించండి

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.వి.రామిరెడ్డి, సంఘ నాయకులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, సమస్యల పరిష్కారంపై రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం శుక్రవారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అదే విధంగా ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావులకు కూడా సంఘ నాయకులు వినతిపత్రాలను అందించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి వై.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ, వి.పెద్దరత్తయ్య, సంయుక్త కార్యదర్శి ఈశ్వరప్రసాద్, నగర శాఖ అధ్యక్షుడు కరిముల్లాషాఖాదరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ద్వారం.. నిర్వహణ ఘోరం

నగరంలోని బీఆర్ స్టేడియంలోకి వెళ్లే మార్గం పొన్నూరురోడ్డువైపు ప్రవేశద్వారం ఆకట్టుకునేలా ఉంటుంది.. రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన ఈ ద్వారాన్ని అనేక సంవత్సరాలుగా వినియోగించలేదు. దీంతో ఇది కళావిహీనంగా మారింది. ఈ ద్వారం ఎదుట నిత్యం వాహనాలను అనధికారికంగా పార్కింగ్ చేస్తున్నారు. మూత్రవిసర్జన ప్రాంతంగా వినియోగిస్తున్నారు. స్టేడియం అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో ఈ ద్వారాన్ని బాగు చేయించి వినియోగంలోకి తీసుకుని రావాలని పలువురు కోరుతున్నారు. **- నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే**

వ్యర్థాలకు నిలయంగా చెరువు

పాతగుంటూరు శివాలయం వెనుక ఉన్న ఎర్ర చెరువు వ్యర్థాలతో నిండిపోయింది. సమీపంలో ఉన్న సత్రాల్లో మిగిలిన ఆహార పదార్థాలు, ఇతర సామగ్రిని చెరువులో పడేస్తున్నారు. దీనివల్ల నీరు కలుషితమవుతోంది. వీటి నుంచి వచ్చే దుర్వాసన కారణంగా ఇళ్లలో ఉండలేకపోతున్నామని స్థానికులు తెలిపారు. చుట్టుపక్కల వారు జంతు కళేబరాలను సైతం చెరువులో పడేస్తున్నారు. **- న్యూస్‌టుడే, పట్నంబజారు**

అస్తవ్యస్తంగా నిర్మాణ పనులు

కొత్తపేట బోసుబొమ్మ కూడలి నుంచి పెద్ద మహాలక్ష్మమ్మ ఆలయం వరకు గత పది రోజులుగా సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నారు. నాణ్యత పాటించేందుకు వీలుగా జాగ్రత్తలు తీసుకోవడం లేదన్న ఆరోపణలొస్తున్నాయి. నీటితో సరిగా తడపడం లేదని స్థానికులు చెబుతున్నారు. **- న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

క్లస్టర్ కంపోస్ట్ మాటలకే పరిమితమా?

ఇళ్ల నుంచి తడి, పొడి చెత్త సేకరణతోపాటు హోం, క్లస్టర్ కంపోస్ట్‌ల తయారీపై ప్రజలకు అవగాహన కల్పించి ఆ దిశగా ప్రోత్సహించాలని అధికారులు మాటలు చెప్పడమేగానీ ఆచరణలో విఫలమౌతున్నారు. నందివెలుగు రోడ్డు జీవనోపాధుల కేంద్రం ఎదురుగా క్లస్టర్ కంపోస్ట్ యూనిట్ ఉన్నా ఉపయోగించుకుంటున్న దాఖలా లేదు. గత కమిషనర్ హయాంలో క్లస్టర్ కంపోస్ట్ యూనిట్లను పెద్ద ఎత్తున తయారు చేయించారు. వాటిని త్వరలో అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో క్లస్టర్ కంపోస్ట్ తయారీపై ప్రజల్లో విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

కాంక్రీట్ మిక్సర్ ఢీకొని వృద్ధుడి మృతి

నగరపాలకసంస్థ, గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కాంక్రీట్ మిక్సర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందారు. ఈ ఘటనపై పశ్చిమ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏటీ అగ్రహారానికి చెందిన వేమూరి శివరామకృష్ణశర్మ (64) పౌరోహిత్యం చేసేవారు. భార్య, పిల్లలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. శివరామకృష్ణశర్మ వయోభారంతో పౌరోహిత్యానికి వెళ్లకుండా కొంతకాలంగా ఇంట్లోనే ఉంటున్నారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం నడుచుకుంటూ ఇంటికి వస్తున్న శివరామకృష్ణశర్మను ఏటీ అగ్రహారం ఒకటో వీధిలో ప్రధాన రహదారి నిర్మాణ పనులకు ఉపయోగించే కాంక్రీట్ మిక్సర్ వాహనం ఢీకొట్టింది. కింద పడిపోగా.. వాహనం చక్రాలు ఆయన పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారని స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పశ్చిమ ట్రాఫిక్ సీఐ సింగయ్య ఘటనాస్థలిని పరిశీలించారు. కుటుంబ సభ్యుడు రవిశంకర్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

పర్యవేక్షణ లోపంతోనే ఘటన.. అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో అధికారులు, గుత్తేదారులకు సంబంధించిన సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటూ పర్యవేక్షిస్తుండాలి. ఇంజినీరింగ్ విభాగం అధికారులు, కార్యదర్శులు ఎవరూ పనుల వద్ద లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరితో గతేడాది దేవాపురం ప్రాంతంలో ప్రధాన డ్రెయిన్‌పై నిర్మిస్తున్న ఓ కల్వర్టు శ్లాబ్ కూలిపోయి కార్మికుడు మృతి చెందాడు. ఇలా వరుస ఘటనలు జరుగుతున్నా ఇంజినీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి.

చోరీ కేసులో దొంగ అరెస్టు

నిందితుని వివరాలు తెలుపుతున్న డీఎస్పీ అరవింద్, సీఐ ఆరోగ్యరాజ్

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చోరీ కేసులో నిందితుడిని అరండల్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. శుక్రవారం పశ్చిమ డీఎస్పీ అరవింద్ తన కార్యాలయంలో వివరాలు తెలిపారు. బొంగరాలబీడుకు చెందిన చిమిటికంటి చరణ్ గత నెల 29న అరండల్‌పేట పరిధిలో సాయి పవన్‌కుమార్ ఇంట్లో చొరబడి బంగారు వస్తువులు, చరవాణి, రూ. 2 వేల నగదు చోరీ చేశాడని పోలీసులు చెప్పారు. సీఐ ఆరోగ్యరాజు కేసు దర్యాప్తు చేశారు. శుక్రవారం బ్రాడీపేటలో చోరీ చేసిన వస్తువులను విక్రయించటానికి వచ్చిన చరణ్‌ను అరెస్టు చేసి అతని వద్ద రూ. 7.05 లక్షల విలువైన బంగారు వస్తువులు జప్తు చేసినట్లు డీఎస్పీ తెలిపారు.

సిబ్బంది చాలరు... ఇబ్బందులు తప్పవు

న్యూస్‌టుడే - పట్నంబజారు

తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో తగినంత సిబ్బంది లేరు. ఫలితంగా రద్దీ నియంత్రణకు పూర్తిస్థాయిలో అందుబాటులో లేని పరిస్థితి. శంకర్ విలాస్ పైవంతెన పనులతోపాటు పాతబస్టాండ్ సెంటర్లో ట్రాఫిక్‌ను కట్టడి చేసి మాయాబజారు సెంటర్ వైపు మళ్లించటంతో నిత్యం సమస్యలు ఎదురవుతున్నాయి. స్త్రీ శక్తి పథకం అమల్లోకి వచ్చినప్పట్నుంచి వివిధ పనుల నిమిత్తం జిల్లా నలుమూలల నుంచి ఆర్టీసీ బస్సుల్లో గుంటూరుకు వచ్చే మహిళల సంఖ్య పెరిగింది. శంకర్‌విలాస్ ఆర్వోబీ పనుల కారణంగా అధికారులు ట్రాఫిక్‌ను బసవపున్నయ్య ఆసుపత్రి సెంటర్ మీదుగా మూడు వంతెనల కిందకు మళ్లించారు. ఇక్కడ నిత్యం వాహనాల హారన్ ధ్వనులతో ప్రధాన రహదారులు హోరెత్తిపోతున్నాయి. పెరిగిన రద్దీని నియంత్రించేందుకు వీలుగా తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌లో తగినంత సిబ్బంది లేరు. ఒక సి.ఐ, ముగ్గురు ఎస్.ఐలు, ఐదుగురు ఏఎస్సైలు, 10మంది హెడ్ కానిస్టేబుళ్లు, ఏడుగురు ట్రాఫిక్ పోలీసులు, 8మంది హోంగార్డులు విధులు నిర్వర్తిస్తున్నారు. శంకర్ విలాస్ పైవంతెన పనులు పూర్తయ్యే వరకు ఐదుగురు కానిస్టేబుళ్లను పోలీసు ఉన్నతాధికారులు కేటాయించారు. వీరిలో ముగ్గురు ప్రతిరోజు ఎస్సైలతో ఉంటున్నారు. ఒక హెడ్ కానిస్టేబుల్, ఒక హోంగార్డు కలిసి రికవరీ వ్యాన్‌తో తిరుగుతూ ట్రాఫిక్‌కు అడ్డుగా ఉన్న వాహనాలపై కేసులు నమోదు చేస్తుంటారు. మిగిలినవారు తమకు కేటాయించిన ట్రాఫిక్ పాయింట్ల వద్ద విధులు నిర్వర్తిస్తుంటారు. పెరిగిన వాహనాల రద్దీతోపాటు నగరంలోని పలు ప్రాంతాల్లో పని చేయని ట్రాఫిక్ సిగ్నళ్ల కారణంగా సిబ్బందిపై ఒత్తిడి పడుతోంది. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి తూర్పు విభాగపు పరిధిలో అదనపు సిబ్బందిని కేటాయించాల్సి ఉంది.

కష్టపడి పని చేసే వారికి ప్రత్యేక గుర్తింపు

శ్రావణకుమారిని అభినందిస్తున్న రంగరాజు, మాధవరావు తదితరులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: కష్టపడి పని చేసే వారికి భారతీయ జనతా పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని భాజపా నాయకుడు జూపూడి రంగరాజు చెప్పారు. మిర్చియార్డు డైరెక్టర్‌గా నియమితులైన మాజీ కార్పొరేటర్ కె.శ్రావణకుమారిని శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో పలువురు భాజపా నాయకులు అభినందించారు. మాజీ కార్పొరేటర్ నేరెళ్ల మాధవరావు, వైవీ సుబ్బారావు, దేసు సత్యనారాయణ, నారాయణరెడ్డి, రావూరి లక్ష్మీనారాయణశాస్త్రి, రమణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

హోంగార్డులను సొంత రాష్ట్రానికి బదిలీ చేయండి

మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నియమితులై రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణలో కొనసాగుతున్న ఏపీ, తెలంగాణ రాష్ట్రాల స్థానికత కలిగిన హోంగార్డులను వారి సొంత రాష్ట్రాలకు బదిలీ చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తపేటలోని ఆ పార్టీ కార్యాలయంలో మాట్లాడారు. సుమారు 11 సంవత్సరాలుగా ఉద్యోగం ఒక రాష్ట్రంలో కుటుంబం మరో రాష్ట్రంలో ఉండటంతో మానసిక, ఆర్థిక, కుటుంబపరమైన సమస్యలతో ఇబ్బంది పడుతున్నారని చెప్పారు.

'జగన్ పరామర్శ యాత్రల్ని నిషేధించాలి'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పరామర్శల పేరిట ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసి ప్రాణాలు తీస్తున్న జగన్ పరామర్శ యాత్రల్ని తక్షణమే నిషేధించాలని తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య కోరారు. గుంటూరులోని అంబటి రాంబాబు ఇంటికి పరామర్శ అంటూ ఆరు గంటల పాటు సాగదీసిన యాత్ర వల్ల ట్రాఫిక్ కష్టాలతో ప్రజలు నరకయాతన పడ్డారు. ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ ఇంటికి జగన్ పరామర్శకు వెళ్తున్న సందర్భంగా.. ఒక యువకుడు ఇష్టానుసారంగా వాహనం నడుపుతూ ప్రమాదంలో మృతి చెందాడు. కల్తీ నెయ్యి సరఫరా చేసి తిరుమల, శ్రీశైలం లడ్డూ ప్రసాదాలను అపవిత్రం చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ప్రజలపై కక్ష తీర్చుకుంటున్నట్లు జగన్ వైఖరి ఉంది'..అని ధ్వజమెత్తారు.

నేతాజీ నగర్ పాఠశాలకు రంగులు

పాఠశాల వద్ద క్రెడాయ్ గుంటూరు చాప్టర్ సభ్యులు

పట్టాభిపురం, గోరంట్ల, న్యూస్‌టుడే: క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా నేతాజీనగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలకు రంగులు వేయించినట్లు క్రెడాయ్ ఏపీ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి తెలిపారు. ప్రతి నెలా చాప్టర్ తరఫున ఒక సీఎస్ఆర్ యాక్టివిటీ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ పాఠశాలకు రంగులు వేయించి పునరుద్ధరించామని వివరించారు. కార్యక్రమంలో గుంటూరు చాప్టర్ అధ్యక్షుడు మామిడి రాము, సీఎస్ఆర్ యాక్టివిటీ కన్వీనర్ పాదర్తి సాహిత్, కార్యదర్శి మెట్టు సాంబశివారెడ్డి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ఆధునిక డిజైన్లతో వెండి ఆభరణాలు

ప్రారంభోత్సవంలో ఇమ్మడి సిల్వర్ జువెలరీ షోరూం ఛైర్మన్ యిమ్మడి రమేష్

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ప్రీమియం వెండి ఆభరణాల్లో పేరున్న ఇమ్మడి సిల్వర్ జువెలరీ 16వ బ్రాంచిని గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో సీఈవో ఇమ్మడి సునీత, ఛైర్మన్ ఇమ్మడి రమేష్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రమేష్ మాట్లాడుతూ అత్యుత్తమ హస్తకళ, సృజనాత్మకతకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. సంప్రదాయం, ఆధునికతను మిళితం చేసే డిజైన్లతో బ్రైడల్ సిల్వర్ జువెలరీని ప్రత్యేకంగా రూపొందించామన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారులకు పలు ఆఫర్లు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు ఇమ్మడి రాకేష్, జాబిల్లి, రాజేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

VASUNDHARA
COUNTLESS TALES OF PRECIOUS
29 Years of Trust
JEWELLERY EXHIBITION
సంప్రదాయ వధూవరుల కలెక్షన్
7th & 8th Feb 2026
11 AM TO 7 PM
The Capital Hotel, Guntur
Hyderabad | Vijayawada | Visakhapatnam
+91 9100015222

(c) eenadu

గుంటూరు పశ్చిమ

రాజధాని ప్రాంతంలో మౌలిక వసతులు కల్పించండి

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: రాజధాని ప్రాంతంలో పెరిగిన రద్దీకి అనుగుణంగా తక్షణమే నిధులు కేటాయించి మౌలిక సదుపాయాలు కల్పించాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు కోరారు. శుక్రవారం సీఆర్‌డీఏ అదనపు కార్యదర్శి భార్గవ్ తేజను కలిసి వినతిపత్రం అందించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ గుంటూరు నుంచి అమరావతిరోడ్డులో తాడికొండ అడ్డరోడ్డు నుంచి రాయపూడి వరకు భారీ గుంతలు పడటంతో ద్విచక్రవాహనచోదకులు, ఉద్యోగులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ఈ రోడ్లను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించాలని కోరారు.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 14, వంగ 20, బెండ 30, పచ్చిమిర్చి 32, కాకర 42, బీర 42, క్యాలీఫ్లవర్ 22 క్యాబేజి 18 క్యారెట్ 26, దొండ 40 బంగాళదుంప 20, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్లు 35, దోస 35, సొర 12, పొట్ల 20, అరటికాయ 10, పెద్దచిక్కుళ్లు 45, చామదుంప 23, బీట్‌రూట్ 24, కీరదోసకాయ 35, బీన్స్ 65, క్యాప్సికమ్ 55, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 37, అల్లం 75, వెల్లుల్లి 160.

- న్యూస్‌టుడే, పట్టాభిపురం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80086 22566, 97042 53525, 80085 74897

కాలువలో పూడికతీత: కోదండరామయ్యనగర్‌లో డ్రెయిన్లలో చెత్త పేరుకుపోయి మురుగు ముందుకు కదలడంలేదు. దీంతో దుర్వాసన వెదజల్లుతోంది. దోమల బెడద ఎక్కువైంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ ఇన్‌స్పెక్టర్ బుల్లయ్య దృష్టికి తీసుకెళ్లాం. ఆయన సిబ్బందితో డ్రెయిన్లలో పూడిక తీయించి మురుగు ముందుకు కదిలేలా చర్యలు తీసుకున్నారు.

వ్యర్థాల తొలగింపు: ఆకులవారితోట రోడ్డులోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో దోమల బెడద ఎక్కువైంది. సమస్యను 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంగడి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లాం. ఆయన వెంటనే స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో కాలువలో వ్యర్థాలు తీసేలా చర్యలు తీసుకున్నారు. **- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం**

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

పట్నంబజారు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల దృష్ట్యా శనివారం పాతగుంటూరులోని పలు ప్రాంతాల్లో కరెంటు సరఫరా నిలిపేస్తున్నట్లు ఏఈ మస్తాన్ ఒక ప్రకటనలో తెలిపారు. సత్యనారాయణస్వామి గుడి వీధి, బూరెలవారివీధి, కృష్ణుడి కల్యాణ మండపం సెంటర్, బాలాజీనగర్ 7వ లైను నుంచి 11వ లైను వరకు ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని తెలిపారు.

సేవకు కదిలి.. స్ఫూర్తిగా నిలిచి..

టీజేపీఎస్ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లకు పురస్కారాలు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) ద్వారా విద్యార్థులకు సేవా దృక్పథం, నాయకత్వ లక్షణాలు, సామాజిక సమస్యలపై ఐక్యంగా పోరాడే ధైర్యం అలవడతాయి. ఇదే కోవలో నగరంలోని టీజేపీఎస్ కళాశాలలో రెండు ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్లలో సుమారు 200 మంది వాలంటీర్లు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కరస్పాండెంట్ కె.వి.బ్రహ్మం, ప్రిన్సిపల్ కామేశ్వరశాస్త్రి ప్రోత్సాహంతో ఎన్‌ఎస్‌ఎస్ నోడల్ అధికారి జె.వి.సుధీర్‌కుమార్, పీవో ఆర్.జె.శైలజలతో వాలంటీర్లు దత్తత గ్రామాల్లో శిబిరాలు నిర్వహించి అభివృద్ధి, చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రక్తదానం, ప్లాస్టిక్ నివారణ, ప్రభుత్వ పథకాలపై ప్రచారం, ఆరోగ్య శిబిరాలు, స్వచ్ఛత సేవ, డ్రగ్స్, మహిళా సాధికారతపై అవగాహన వంటి అంశాలపై ఏఎన్‌యూ స్థాయిలో 2025-26లో ఐశ్వర్య, షరీన్‌లు ఉత్తమ పురస్కారాలు అందుకున్నారు. ఎన్.నరేష్ హిమాచల్‌ప్రదేశ్‌లో శిక్షణలో ప్రతిభ చాటాడు.

మొక్కలు నాటుతున్న విద్యార్థులు

ప్రజలతో మమేకమయ్యాం

సీహెచ్ ఐశ్వర్య, బీబీఏ

సామాజిక సేవ చేయాలనే ఆలోచనతో వాలంటీర్‌గా చేరా. ఇటీవల వెంగళాయపాలెంలో ఎన్‌ఎస్‌ఎస్ శిబిరం నిర్వహించాం. వారం రోజులు అక్కడే ఉండి ప్రజల జీవన విధానంపై అధ్యయనం చేశాం. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, పిల్లలను తప్పనిసరిగా చదివించాలని సూచించాం. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణపై ప్రజలకు వివరించాం. ఇతరుల కంటే భిన్నంగా కార్యక్రమాలు చేయడంతో పురస్కారం లభించింది.

అవగాహన.. చైతన్యం: షేక్ షరీన్, బీసీఏ



ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో పేదలకు సేవలందించాం. వారం రోజులు గ్రామంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం. వైద్య శిబిరాలు నిర్వహించాం. బాల్యవివాహాల వల్ల కలిగే ఇబ్బందులు వివరించాం. మత్తు పదార్థాల వినియోగంతో జీవితాలు నాశనమవుతాయని, గంజాయి, మద్యం తాగి కుటుంబాలు వీధిన పడుతున్నాయని ప్రజలకు అవగాహన కల్పించాం. చైతన్య కార్యక్రమాల్లో ప్రత్యేకత చాటడంతో ఉత్తమ పురస్కారం దక్కింది.

నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి: ఎన్.నరేష్, బీఎస్సీ

ఈ శిబిరం ద్వారా నాయకత్వ లక్షణాలు అలవడ్డాయి. ప్రస్తుతం చెట్లు విపరీతంగా నరికేస్తున్నారు. భవిష్యత్తులో స్వచ్ఛమైన ఆక్సిజన్ లభించడం కష్టంగా మారుతోంది. అందుకని ఇంటింటా తిరిగి మొక్కల పెంపకంపై అవగాహన కల్పించాం. సమాజంలో మార్పు కోసం అవగాహన సదస్సులు నిర్వహించాం. హిమాచల్‌ప్రదేశ్‌లో జరిగిన నేషనల్ ఇంటిగ్రేషన్ శిబిరానికి ఎంపికై ప్రతిభ చాటా.

'జగన్ పరామర్శ యాత్రల్ని నిషేధించాలి'

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పరామర్శల పేరిట ప్రజల్ని ఇబ్బందులకు గురి చేసి ప్రాణాలు తీస్తున్న జగన్ పరామర్శ యాత్రల్ని తక్షణమే నిషేధించాలని తెదేపా జిల్లా కార్యాలయ కార్యదర్శి కంచర్ల శివరామయ్య కోరారు. గుంటూరులోని అంబటి రాంబాబు ఇంటికి పరామర్శ అంటూ ఆరు గంటల పాటు సాగదీసిన యాత్ర వల్ల ట్రాఫిక్ కష్టాలతో ప్రజలు నరకయాతన పడ్డారు. ఇబ్రహీంపట్నంలో జోగి రమేష్ ఇంటికి జగన్ పరామర్శకు వెళ్తున్న సందర్భంగా.. ఒక యువకుడు ఇష్టానుసారంగా వాహనం నడుపుతూ ప్రమాదంలో మృతి చెందాడు. కల్తీ నెయ్యి సరఫరా చేసి తిరుమల, శ్రీశైలం లడ్డూ ప్రసాదాలను అపవిత్రం చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని ప్రజలపై కక్ష తీర్చుకుంటున్నట్లు జగన్ వైఖరి ఉంది'.. అని ధ్వజమెత్తారు.

యువ క్రికెటర్లకు అభినందనలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : భారత అండర్-19 క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలుపొందడం దేశానికే గర్వకారణమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు అభిప్రాయపడ్డారు. జట్టులో చెలరేగి ఆడిన వైభవ్ సూర్యవంశీతో పాటు, ఇతర యువ క్రికెటర్లకు వారు శుక్రవారం అభినందనలు తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నామని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం గ్రీవెన్స్ డే నిర్వహించారు. ప్రజల నుంచి వచ్చిన అర్జీలు స్వీకరించి పరిశీలించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకుని వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు తెలుసుకుని, పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. మిర్చియార్డు డైరెక్టర్లుగా నియమితులైన భాజపాకు చెందిన వెలగలేటి గంగాధర్, శ్రావణకుమారిలను ఎమ్మెల్యే మాధవి సత్కరించారు. కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవి

మార్కెట్‌యార్డు డైరెక్టర్‌కు అభినందన

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: గుంటూరు మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా నియామకం పొందిన శ్రావణకుమారిని భాజపా జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు శుక్రవారం అభినందించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో శ్రావణకుమారి మాట్లాడారు. తనకు అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని తెలిపారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మధుకర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

శ్రావణకుమారిని అభినందిస్తున్న భాజపా నేతలు

పన్నుల వసూలుపై దృష్టి సారించండి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: గ్రామాల్లో ఇంటి పన్ను లక్ష్యం మేరకు వసూలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఓఎస్‌డీ ఆనంద్ అన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆనంద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఆస్తి పన్ను విధిగా వసూలు చేసి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి, నీటి పన్నుల వసూలు చేయడంపై దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలని, ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అదనపు సంచాలకులు చందన, జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు, డీపీవో నాగసాయి కుమార్, గుంటూరు డీఎల్‌డీవో పిచ్చిరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త కావాలి

జిల్లాపరిషత్తు(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్తను తయారుచేయాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పని చేస్తున్నందున అధికారులు, బ్యాంకర్లు ఆ దిశగా మహిళలకు రుణాలు మంజూరు చేసి ప్రోత్సహించాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు అన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో ప్రత్తిపాడు నియోజకవర్గ స్థాయి బ్యాంకర్ల సమావేశం శుక్రవారం జరిగింది. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ మహిళలు పారిశ్రామికవేత్తలుగా మారడంలో ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, బ్యాంకర్ల సహకారం అవసరమన్నారు. వట్టిచెరుకూరు, పెదనందిపాడు, ప్రత్తిపాడు, కాకుమాను మండలాల్లో బల్క్ కూలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసి పాల సేకరణ చేసేందుకు ఎక్కువ అవకాశాలున్నాయని తెలిపారు. బ్యాంకర్లు ఈ ఏడాది ఇప్పటికి రూ.2,200 కోట్ల రుణాలు ఇచ్చారని, రానున్న కాలంలో వివిధ మహిళలకు రుణాలు ఇవ్వాలన్నారు. ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డి, యూనియన్ బ్యాంక్ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం డైరెక్టరు సందీప్‌బాబు బ్యాంకుల ద్వారా చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. సమావేశంలో జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు, డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టరు వి.విజయలక్ష్మి, ఏపీడీ కిరణ్‌కుమార్, వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రత్తిపాడు ఎమ్మెల్యే రామాంజనేయులు

బీపీఎస్, ఎల్ఆర్‌ఎస్‌ల దరఖాస్తుల పరిష్కారానికి కార్యాచరణ

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: జీఎంసీ పరిధిలో అక్రమ భవన క్రమబద్ధీకరణ పథకం (బీపీఎస్), లేఅవుట్ రెగ్యులేషన్ స్కీం (ఎల్ఆర్‌ఎస్)లకు అందిన దరఖాస్తులను ఈ నెలాఖరులోపు పరిష్కరించేందుకు కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని కమిషనర్ మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం కమిషనర్ ఛాంబర్‌లో పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మయూర్ అశోక్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల ప్రణాళిక కార్యదర్శులు తమ లాగిన్‌లో ఉన్న దరఖాస్తును సమగ్రంగా పరిశీలించి వారంరోజుల్లో పైస్థాయి అధికారులకు పంపాలన్నారు. దరఖాస్తుల్లో లోపాలు లేకుండా ఉండడానికి ఎల్టీపీలకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయాలని సీపీని ఆదేశించారు. అనధికార నిర్మాణాలు, వాటిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక ఇవ్వాలన్నారు. మీడియా డిస్‌ప్లే ఫీజులకు సంబంధించి పాత, ప్రస్తుత బకాయిలు నూరు శాతం మార్చి నాటికి, ఈనెలాఖరుకు 70 శాతం చెల్లించాలన్నారు. మాస్టర్ ప్లాను మేరకు ఇప్పటి వరకు విస్తరణ చేపట్టిన రహదార్లు, చేపట్టాల్సిన రహదార్ల వివరాలతో నివేదిక ఇవ్వాలని చెప్పారు. జీఎంసీకి అదనపు సర్వేయర్ల కోసం సంబంధిత ఏడీ, సర్వేతో సమన్వయం చేసుకోవాలని సీపీని ఆదేశించారు. సమావేశంలో సీపీ రాంబాబు, డీసీపీ సూరజ్‌కుమార్, ఏసీపీలు, టీపీఎస్‌లు, టీపీబీవోలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్ మయూర్ అశోక్

టెంట్లు వేసి.. పరదాలు కట్టి..

ఏరులై పారుతున్న అక్రమ మద్యం

పట్టాభిపురం, న్యూస్‌టుడే

అనుమతుల్లేకుండా ఎవరైనా మద్యం విక్రయాలు చేస్తూ.. ప్రజలకు అసౌకర్యం కలిగించినా.. శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా ఉపేక్షించవద్దని పదే పదే ముఖ్యమంత్రి చంద్రబాబు చెబుతున్నా అధికారులకు అవేమీ పట్టడం లేదు. అనుమతుల్లేకపోయినా నల్లపాడు రోడ్డులో గొర్రెల మండి సమీపంలో టెంట్లు వేసి.. వెలుపలకు కనిపించకుండా పరదాలు కట్టి అక్రమ మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. ఈవిధంగా ఎప్పటి నుంచో జరుగుతున్నా అటు పోలీసులు, ఇటు ఎక్సైజ్ అధికారులు అటువైపు తొంగి చూడడంలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

మద్యం మత్తులో గొడవలు... ప్రతి శుక్రవారం గొర్రెల మండీలో వ్యాపారం నిమిత్తం పలు ప్రాంతాల నుంచి జీవాలను తీసుకొస్తుంటారు. గుంటూరు పరిసర ప్రాంతాల నుంచే కాకుండా పల్నాడులోని పలు ప్రాంతాల నుంచి వేల సంఖ్యలో జీవాలను తరలిస్తుంటారు. ఎంతో మంది అక్కడకు వస్తుంటారు. అక్కడ ఓ హోటల్ నిర్వహిస్తున్న వ్యాపారి ప్రత్యేకంగా టెంట్లు వేసి.. రోడ్డు వైపు కనిపించకుండా పరదాలు కట్టి మద్యం తాగేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. మద్యం మత్తులో కొందరు గొడవలకు దిగుతూ గందరగోళం సృష్టిస్తున్నారని స్థానికులు తెలిపారు. ప్రధాన రహదారి కావడంతో పలు ప్రాంతాల నుంచి ఎంతో మంది వెళ్తుంటారు. నరసరావుపేట, సత్తెనపల్లి తదితర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు ఈ మార్గం నుంచే వెళ్లాల్సి ఉంటుంది. సమీపంలోని బార్ నుంచి మద్యం తీసుకొచ్చి మందు బాబుల్ని ఇక్కడ తాగిస్తున్నారని, కేకలు వేస్తూ ఘర్షణలకు పాల్పడుతున్నారని వాహనచోదకులు వాపోతున్నారు. కొందరైతే మద్యం మత్తులో రోడ్ల మీదకు వచ్చి వీరంగం వేస్తున్నారని, ఫలితంగా ట్రాఫిక్ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయంటున్నారు. పోలీసులు, ఎక్సైజ్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతీయులు కోరుతున్నారు.

నల్లపాడు రోడ్డులో అక్రమంగా గొర్రెల మండి సమీపంలో వేసిన టెంట్లు

కాంక్రీట్ మిక్సర్ ఢీకొని వృద్ధుడి మృతి

నగరపాలకసంస్థ, గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: కాంక్రీట్ మిక్సర్ ఢీకొని వృద్ధుడు మృతి చెందారు. ఈ ఘటనపై పశ్చిమ ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏటీ అగ్రహారానికి చెందిన వేమూరి శివరామకృష్ణశర్మ (64) పౌరోహిత్యం చేసేవారు. భార్య, పిల్లలు హైదరాబాద్‌లో ఉంటున్నారు. శివరామకృష్ణశర్మ వయోభారంతో పౌరోహిత్యానికి వెళ్లకుండా కొంతకాలంగా ఇంట్లోనే ఉంటున్నారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం నడుచుకుంటూ ఇంటికి వస్తున్న శివరామకృష్ణశర్మను ఏటీ అగ్రహారం ఒకటో వీధిలో ప్రధాన రహదారి నిర్మాణ పనులకు ఉపయోగించే కాంక్రీట్ మిక్సర్ వాహనం ఢీకొట్టింది. కింద పడిపోగా.. వాహనం చక్రాలు ఆయన పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే ప్రాణాలు విడిచారని స్థానికులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న పశ్చిమ ట్రాఫిక్ సీఐ సింగయ్య ఘటనాస్థలిని పరిశీలించారు. కుటుంబ సభ్యుడు రవిశంకర్ ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ తెలిపారు.

పర్యవేక్షణ లోపంతోనే ఘటన..

అభివృద్ధి పనులు జరుగుతున్న సందర్భంలో అధికారులు, గుత్తేదారులకు సంబంధించిన సిబ్బంది జాగ్రత్తలు తీసుకుంటూ పర్యవేక్షిస్తుండాలి. ఇంజినీరింగ్ విభాగం అధికారులు, కార్యదర్శులు ఎవరూ పనుల వద్ద లేకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు. ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరితో గతేడాది దేవాపురం ప్రాంతంలో ప్రధాన డ్రెయిన్‌పై నిర్మిస్తున్న ఓ కల్వర్టు శ్లాబ్ కూలిపోయి కార్మికుడు మృతి చెందాడు. ఇలా వరుస ఘటనలు జరుగుతున్నా ఇంజినీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో అభివృద్ధి పనుల పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి.

రాజ్యాంగ మౌలిక స్వరూపానికి ముప్పు

గుంటూరు నగరం: పాలకులు నిజాయితీపరులైతేనే రాజ్యాంగ ఫలాలు ప్రజలకు అందుతాయని శాసనమండలి మాజీ సభ్యుడు కేఎస్ లక్ష్మణరావు అన్నారు. రాజ్యాంగ చర్చావేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో లక్ష్మణరావు రచించిన భారత రాజ్యాంగ నిర్మాణం, రాజ్యాంగ పీఠిక పుస్తకాన్ని వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ఆవిష్కరించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ నేడు కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా రాజ్యాంగ మౌలిక రూపాన్ని మార్చేలా ఉన్నాయన్నారు. హైకోర్టు సీనియర్ న్యాయవాది నర్రా శ్రీనివాసరావు, అవధానుల హరి, సేవకుమార్, ధనుంజయరెడ్డి, కొండా శివరామిరెడ్డి, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

వారధిపై ఢీకొన్న కార్లు.. నిలిచిన ట్రాఫిక్

కృష్ణలంక, న్యూస్‌టుడే: కనకదుర్గమ్మ వారధిపై మూడు కార్లు ఢీకొనడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. శుక్రవారం ఉదయం వారధిపై గుంటూరు వైపునకు వెళ్లే మార్గంలో ముందు వెళుతున్న కారును వెనుక ఉన్న కారు ఢీకొట్టగా..దానిని మరోకారు ఢీకొంది. దీంతో మూడు కార్లు వారధిపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు సర్దిజెప్పడంతో రెండు కార్ల చోదకులు అక్కడి నుంచి వెళ్లిపోగా..మధ్యలో ఉన్న కారు ధ్వంసమై అక్కడే నిలిచిపోయింది. పోలీసులు కారును వారధి నుంచి తరలించారు. ఈక్రమంలో గుంటూరు వైపునకు వెళ్లే మార్గంలో సుమారు 45 నిమిషాలు ట్రాఫిక్ నిలిచిపోయింది.

నేతాజీ నగర్ పాఠశాలకు రంగులు

పట్టాభిపురం, గోరంట్ల, న్యూస్‌టుడే: క్రెడాయ్ గుంటూరు చాప్టర్ ఆధ్వర్యంలో కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా నేతాజీనగర్‌లోని మున్సిపల్ కార్పొరేషన్ పాఠశాలకు రంగులు వేయించినట్లు క్రెడాయ్ ఏపీ మాజీ ఛైర్మన్ ఆళ్ల శివారెడ్డి తెలిపారు. ప్రతి నెలా చాప్టర్ తరఫున ఒక సీఎస్ఆర్ యాక్టివిటీ చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ పాఠశాలకు రంగులు వేయించి పునరుద్ధరించామని వివరించారు. కార్యక్రమంలో గుంటూరు చాప్టర్ అధ్యక్షుడు మామిడి రాము, సీఎస్ఆర్ యాక్టివిటీ కన్వీనర్ పాదర్తి సాహిత్, కార్యదర్శి మెట్టు సాంబశివారెడ్డి, పలువురు సభ్యులు పాల్గొన్నారు.

నేతాజీనగర్ పాఠశాల వద్ద క్రెడాయ్ గుంటూరు చాప్టర్ సభ్యులు

మాస్టర్ అథ్లెటిక్స్‌లో గుంటూరు క్రీడాకారుల సత్తా

విజేతలతో మాజీ ఎస్పీ చక్రపాణి, విశ్రాంత ఏఎస్పీ వెంకటేశ్వరరావు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: రాజస్థాన్‌లో జరిగిన జాతీయ స్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ పోటీల్లో గుంటూరు జిల్లా క్రీడాకారులు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా ఆఫీసర్స్ క్లబ్‌లో శుక్రవారం అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విశ్రాంత ఎస్పీ సీహెచ్.చక్రపాణి, విశ్రాంత ఏఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు విచ్చేసి విజేతలను అభినందించారు. వి.దివాకర్, ఎస్.ఎస్.మూర్తి, వై.వెంకటేశ్వరరావు, వి.వెంకటేశ్వరరావు, ఎండీ షహీదుల్లా, ఎం.లక్ష్మయ్యలు బంగారు, రజత, కాంస్య పతకాలు గెలుపొందారు. వీరికి దాక్షిణ్య గ్రూప్ ఛైర్మన్ డాక్టర్ టి.వి.రావు అభినందనలు తెలిపారు.

బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగుల సమస్యలు ప్రస్తావించండి

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన బకాయిలు, సమస్యల పరిష్కారంపై రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు టి.వి.రామిరెడ్డి ఆధ్వర్యంలో కార్యవర్గం శుక్రవారం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. అదే విధంగా ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, మురుగుడు హనుమంతరావులకు కూడా సంఘ నాయకులు వినతిపత్రాలను అందించారు. కార్యక్రమంలో సంఘ జిల్లా కార్యదర్శి వై.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు టి.లక్ష్మీనారాయణ, వి.పెద్దరత్తయ్య, సంయుక్త కార్యదర్శి ఈశ్వరప్రసాద్, నగర శాఖ అధ్యక్షుడు కరిముల్లాషాఖాదరి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న టి.వి.రామిరెడ్డి, సంఘ నాయకులు

ఆధునిక డిజైన్లతో వెండి ఆభరణాలు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: ప్రీమియం వెండి ఆభరణాల్లో పేరున్న ఇమ్మడి సిల్వర్ జువెలరీ 16వ బ్రాంచిని గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్డులో సీఈవో ఇమ్మడి సునీత, ఛైర్మన్ ఇమ్మడి రమేష్‌లు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ రమేష్ మాట్లాడుతూ అత్యుత్తమ హస్తకళ, సృజనాత్మకతకు ప్రసిద్ధి చెందిన బ్రాండ్లు అందుబాటులో ఉన్నాయన్నారు. సంప్రదాయం, ఆధునికతను మిళితం చేసే డిజైన్లతో బ్రైడల్ సిల్వర్ జువెలరీని ప్రత్యేకంగా రూపొందించామన్నారు. ప్రారంభోత్సవం సందర్భంగా వినియోగదారులకు పలు ఆఫర్లు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో మేనేజింగ్ డైరెక్టర్లు ఇమ్మడి రాకేష్, జాబిల్లి, రాజేష్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవంలో ఇమ్మడి సిల్వర్ జువెలరీ షోరూం ఛైర్మన్ రమేష్

ట్రేడ్ యూనియన్ సేవలు అభినందనీయం

గోరంట్ల, న్యూస్‌టుడే: డ్రైవర్ల సంక్షేమం, అభ్యున్నతికి రాష్ట్రీయ చాలక్ ఏక్తా మంచ్ ట్రేడ్ యూనియన్ అందిస్తున్న సేవలు అభినందనీయమని ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్, ప్రజా హక్కుల జేఏసీ ఛైర్మన్ జొన్నలగడ్డ వెంకటరత్నం తెలిపారు. డ్రైవర్ల దినోత్సవం సందర్భంగా నగరంలోని సంఘ జాతీయ కార్యాలయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ వాహనాలను నడిపే సమయంలో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. డ్రైవర్ల సంక్షేమంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వ్యవస్థాపకుడు హబీబ్ షేక్ మాట్లాడుతూ డ్రైవర్ల అభ్యున్నతి కోసం ట్రేడ్ యూనియన్ స్థాపించామని, దీని ద్వారా డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో యూనియన్ నేత మహమ్మద్ జాన్ షేక్, జాతీయ ఉపాధ్యక్షుడు కాలిశెట్టి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి షేక్ మహబూబ్ బాషా, కోశాధికారి పూజారి మారుతి కుమార్, కార్యదర్శి విజయచందర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్లను సన్మానిస్తున్న డీఎస్పీ అబ్దుల్ అజీజ్

పెద్దలు నేర్పిన విలువల్ని పిల్లలు అలవర్చుకోవాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: పెద్దలు నేర్పిన విలువల్ని పిల్లలు అలవర్చుకోవాలని పాటిబండ్ల సీతారామయ్య పాఠశాల పాలకవర్గ సభ్యుడు మదమంచి రవీంద్ర పేర్కొన్నారు. పాటిబండ్ల సీతారామయ్య పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు శుక్రవారం నిర్వహించారు. విద్యార్థులతో పాటు తాతయ్యలు, నాయనమ్మలు, అమ్మమ్మలు వేడుకలకు విచ్చేశారు. విద్యార్థులు నృత్యాలు చేస్తూ పెద్దల పట్ల ఉన్న గౌరవాన్ని వ్యక్తం చేశారు. గౌరవ అధ్యక్షుడు డాక్టర్ యలమంచిలి శివాజీ మాట్లాడుతూ పెద్దలు కుటుంబాలకు మూలస్తంభాలని, వారి అనుభవాలు, జీవన పాఠాలు పిల్లలకు ఎంతో ఉపకరిస్తాయన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సూర్యదేవర హనుమంతరావు, కార్యదర్శి పాటిబండ్ల విష్ణువర్ధన్, సభ్యులు గింజుపల్లి వరప్రసాదరావు, అకడమిక్ డైరెక్టర్ కృష్ణవేణి, ప్రిన్సిపల్ దుర్గాశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

తాతయ్యలు, నాయనమ్మలు, అమ్మమ్మలతో చిన్నారులు

అధ్వాన దారులు.. రాకపోకలకు వెతలు

✤ చంద్రమౌళీనగర్ 3/6లైన్‌లో రహదారి పాడైపోవడంతో ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. మట్టిరోడ్డు ఎగుడు దిగుడుగా ఉండడంతో అవస్థలు పడుతున్నామని వాహనచోదకులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రహదారిని మెరుగుపర్చాలని ప్రజలు కోరుతున్నారు.

✤ రింగ్‌రోడ్డులోని శాంతినగర్ 1వలైన్‌లో శ్రీరాయపాటి నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల దగ్గర రహదారిని కొంత మేర నిర్మించారు. చివర్లో వదిలేయడంతో వర్షం వచ్చినప్పుడల్లా బురదమయం అవుతోందంటున్నారు. అధికారులు స్పందించి ఆ మిగిలిన రహదారిని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

చంద్రమౌళీనగర్ 3/6లైన్‌లో ..

- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

(c) eenadu

ఈతరం

youthpage@eenadu.in

ప్రేమ పండగ మొదలు..

ఫిబ్రవరి 14 వస్తుందంటేనే.. ప్రేమికులకు పండగ. ఆ సందడి వారం ముందు నుంచే మొదలవుతుంది. ఇవాళ రోజ్ డే. మనసుకు నచ్చిన మనిషికి అందమైన ఓ గులాబీ ఇచ్చి ప్రేమను తెలియజేసే రోజు. ఇక్కడి నుంచి మరో వారంపాటు ప్రతిరోజూ ప్రత్యేకమే. వరసగా ప్రపోజ్ డే, చాక్లెట్ డే, టెడ్డీ డే, కిస్ డే, హగ్ డే.. వచ్చేస్తాయి. ఆఖరుగా వాలంటైన్స్‌డేతో ప్రేమ పండగ రసకందాయంలో పడుతుంది. ఇంతకీ రోజ్ డే ప్రత్యేకత ఏంటంటే..

రిలేషన్‌లో ఒక్కొక్కరు ఒక్కో ఫేజ్‌లో ఉంటారు. ప్రతి అనుభూతిని ఒక్కో రంగుతో పోల్చి.. ఏ ఎమోషన్‌కు తగిన రంగు గులాబీని అవతలి వారికి ఇస్తారీ రోజు. గాఢమైన రొమాంటిక్ లవ్‌కు రెడ్, సున్నితమైన స్నేహపూర్వక భావాలను తెలియజేయడానికి ఎల్లో, స్వచ్ఛమైన అభిమానాన్ని చూపించడానికి తెల్లని గులాబీలను నచ్చిన వ్యక్తికి ఇస్తారు. లేత గులాబీ రంగున్న రోజ్‌లను కృతజ్ఞత, అడ్మిరేషన్ చూపడానికీ బహూకరిస్తారు. మరి మీ వాలంటైన్‌కు ఏ కలర్ రోజ్ ఇవ్వాలో ఆలోచించుకోండి!

ఆదివారం.. అదో అద్భుతం!

ఇప్పుడంటే ఓటీటీలో సినిమాలు, టీవీలో కొత్త కొత్త ప్రోగ్రామ్స్‌తో ప్రతిరోజూ ఒకేలా గడిచిపోతోంది. కానీ అప్పటి రోజులు వేరు. వారమంతా స్కూలు, ట్యూషన్లు.. చదవడం తప్ప అన్నీ చేసేవాళ్లం! అంత ఆటలాడినా శనివారం వస్తుంది అనగానే ఓ సరదా, ఎందుకంటే నెక్స్ట్ ఆదివారం కాబట్టి! మామూలు రోజుల్లో అమ్మ ఫ్యాన్ ఆపితే కానీ నిద్ర లేచిందే లేదు. కానీ ఆదివారం మాత్రం ఆరింటికే లేవాల్సిందే. నాన్న వెంట సంచి పట్టుకుని రైతుబజారుకు వెళ్లడం, వచ్చాక మళ్లీ డ్రాయింగ్, పెయింటింగ్ క్లాసులకు పరుగు. నచ్చిన ఆటలు ఆడుకోవడానికి, ఇష్టమైనవి నేర్చుకోవడానికి ఆదివారం ఓ మంచి అవకాశంలా ఉండేది. మధ్యాహ్నం అమ్మ చేసిన చికెన్ కర్రీ ఓ పట్టు పట్టి, ఓ మంచి యాక్షన్ మూవీ చూసేసరికి నాలుగైపోయేది. ఇక అప్పుడు బ్యాట్లు పట్టుకుని బయటకు వెళ్తే చీకటిపడ్డా ఇంట్లోవాళ్లకు చిక్కేది లేదు. తీరా చూస్తే అప్పుడు గుర్తొచ్చేవి హోంవర్క్స్! గబగబా కూర్చుని చకచకా రాసేసి మళ్లీ టీవీ చూస్తూ భోజనం పూర్తిచేసి పడుకుంటే.. ఒళ్లు అలసిపోయి, ఎంత మత్తుగా పట్టేదో నిద్ర. ఆరోజు చేసిన అల్లర్లన్నీ తెల్లారి స్కూల్‌లో గొప్పగా చెప్పుకొంటుంటే.. ఎక్కడలేని ఆనందం! మళ్లీ ఆదివారం కోసం మొదలయ్యేది ఆరాటం.

– వివేక్‌వర్ధన్, బొబ్బిలి

కెరియర్ కప్పగెంతులు

జెన్ జీలు పనిలో సిన్సియర్‌గా ఉంటారు.. కానీ ప్రమోషన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడమంటే వారి వల్ల కాదు. గ్రోత్ ఎప్పటికప్పుడు కళ్లకు కనపడుతూ ఉండాలి. లేదంటే రాం రాం చెప్పేయడమే! అందుకే చాలామంది తరచూ కంపెనీలు మారుతున్నారు.

మీకు తెలుసా?

ఎక్కువ జీతం, మంచి పొజిషన్ వచ్చే ఉద్యోగాల వేటలో నిరంతరం శ్రమిస్తున్నారు. దీని కోసం వారో పేరు కూడా పెట్టుకున్నారు. అదే 'ఆఫీస్ ఫ్రాగింగ్'! అంటే కప్పలా అటూఇటూ గెంతడం అని వీరి ఉద్దేశం. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో.. ఇలా తరచూ స్థానాలు మారేందుకు 27శాతం మంది ఎప్పుడూ సిద్ధంగా ఉంటున్నారని తెలిసింది.

'యువత తలచుకుంటే ప్రపంచ చరిత్రనే తిరగరాయగలరు. అలాంటిది అంగవైకల్యం ఒక లెక్కా' అనుకున్నారు వీరు. ముందునుంచి సంతోషంగా సాగిన జీవితం ఒక్కసారిగా మారిపోయినా కుంగిపోలేదు. పరిస్థితులకు ఎదురునిలిచి తమ లక్ష్యాలను సాధించారు. ప్రభుత్వ కొలువులు కొట్టి.. మేమే ఓ బ్రాండ్ అని నిరూపించారు!

వైకల్యం.. వెక్కిరించినా ధిక్కరించారు

చక్రాల కుర్చీకే పరిమితమైనా..

ఆడుతూ పాడుతూ తిరిగే కుర్రాడు. తండ్రి వాచ్‌మెన్‌గా పడుతున్న కష్టం చూస్తూ పెరిగాడు. బాధ్యతగా ఎంబీఏ పూర్తిచేసి చక్కని కొలువులో కుదురుకున్నాడు. తన జీతంతో అమ్మానాన్నలను బాగా చూసుకోవాలని కలలు కన్న ఆ అబ్బాయి.. అనుకోకుండా వారికే భారమయ్యే పరిస్థితి తలెత్తింది. అరుదైన వెన్నెముక వ్యాధి దాడిచేయడంతో ఒక్కసారిగా మంచానికి పరిమితం అయ్యాడు. జీవితం కుప్పకూలిపోతోంది అనిపించే ఆ బాధ నుంచి.. తిరిగి ఎదిగాడు. తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో సత్తాచాటిన **మోతుకూరు సురేష్‌బాబు** ప్రయాణమిది!

వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సురేష్.. పది, ఇంటర్, డిగ్రీ అక్కడే చదివాడు. అమ్మానాన్నలు సుబ్రహ్మణ్యం, అంజనమ్మ. తండ్రి స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయంలో వాచ్‌మెన్, అమ్మ గృహిణి. కడపలో పీజీ పూర్తి చేసిన తర్వాత సురేష్ తిరుపతిలో ఓ ప్రైవేటు సంస్థలో అకౌంటెంట్‌గా ఉద్యోగం లభించింది. హఠాత్తుగా ఒక రోజు కాళ్లు, చేతులు పనిచేయడం మానేశాయి. హుటాహుటిన ఇంట్లో వారు ఆసుపత్రికి తీసుకెళ్లారు. నెలరోజులు ఐసీయూలోనే ఉండిపోయాడు. లక్షల రూపాయలు అప్పులు తెచ్చి ఖర్చుపెట్టినా ఫలితం లేదు. పది లక్షల మందిలో ఒకరికి వచ్చే ఆటోఇమ్యూన్ డిజార్డర్‌గా వైద్యులు నిర్ధారించారు. మరింత ఉత్తమశ్రేణి వైద్యానికి వెళ్లే స్థోమత లేకపోయింది. ఫిజియోథెరపీ, ధ్యానంతో కొంత మెరుగుపడవచ్చన్న వైద్యుల సలహాతో.. చేసేదేమీ లేక ఇంటి బాట పట్టారు.

కోచింగ్ లేకుండా..

తర్వాత రెండేళ్లపాటు పూర్తిగా మంచం మీదే. అమ్మానాన్న సపర్యలు చేస్తుంటే, తమ్ముడు భుజాన వేసుకుని బయటకు తీసుకెళ్తుంటే.. సురేష్ గుండె తల్లడిల్లేది. ఏదైనా రంగంలో రాణించాలని ప్రయత్నించాడు. మెల్లగా డాక్టర్లు చెప్పినట్టు చేస్తూ చేతులు, కాళ్లు కదిలించడం ప్రాక్టీస్ చేసేవాడు. స్పోర్ట్స్ వైపు వెళ్లాలనుకున్నా.. చేతులు అంతగా సహకరించక కుదరలేదు. అప్పుడే గ్రూప్-1 ఉద్యోగం సాధించాలి అనే ఆలోచన కలిగింది. కానీ వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం రాయడం కష్టమనిపించింది. దాంతో గ్రూప్-2 ఎంచుకున్నాడు. కోచింగ్‌కి వెళ్లే పరిస్థితులు లేక యూట్యూబ్ మీదే ఆధారపడ్డాడు. అప్పటి నుంచి పుస్తకాలే లోకమయ్యాయి. విధిని ఎదిరించి జీవితంలో పైకొచ్చిన వారి వీడియోలు చూసి ఉత్తేజితం అయ్యేవాడు. తనను తాను మానసికంగా, శారీరకంగా పరీక్షలకు సిద్ధం చేసుకునేందుకు చక్రాల కుర్చీలో ఉంటూనే ప్రతి నిమిషం కష్టపడ్డాడు.

● 2018 గ్రూప్-2 నోటిఫికేషన్‌లో మెయిన్స్ వరకూ వెళ్లినా రెండు మార్కుల దూరంలో పోస్టు దక్కలేదు. తిరిగి 2023 నోటిఫికేషన్ ప్రిలిమ్స్, మెయిన్స్‌లో సత్తా చాటి రాష్ట్ర సచివాలయంలో ఏఎస్‌వో(జీఏడీ) ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఫలితాలు తెలిసిన మరుక్షణం అమ్మానాన్నల కళ్లల్లో ఆనందం చూశాకే.. తనకు తృప్తిగా అనిపించింది అంటాడు సురేష్. ఇన్నేళ్ల కష్టం తర్వాత కూడా తను విశ్రాంతి తీసుకోవాలని అనుకోవడం లేదు. ఈసారి గ్రూప్-1లో పోస్టు దక్కించుకోవాలని మరింత గట్టిగా ప్రయత్నిస్తున్నాడు!

– పెద్దిరెడ్డిగారి పవన్‌కుమార్‌రెడ్డి, కడప

కాలు, చేయి లేకున్నా..

అనుకోని విద్యుత్ ప్రమాదం.. 11 ఏళ్ల వయసులో ఒక కాలు, చేయి కోల్పోయింది ఆ అమ్మాయి. అమ్మానాన్నలు దినసరి కూలీలు. ఏం చేయాలో, ఎలా బతకాలో తెలియని స్థితి. అలాంటి రోజు నుంచి నేడు గ్రూప్-1లో స్టేట్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్‌గా ఎంపికయ్యే వరకూ తన ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిమంతం. ఆ వివరాలు తన మాటల్లోనే..

'నా పేరు **కృష్ణవేణి.** మాది చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం జీఎంఆర్ వడ్డి కండ్రిగ గ్రామం. పదకొండేళ్ల వయసులో ఒకరోజు ఇంటిపైన దుస్తులు ఆరబెడుతుండగా.. కరెంటు తీగలు తగిలి షాక్ కొట్టింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన నేను.. ఆసుపత్రిలో కళ్లు తెరిచి చూశాను. అప్పటికే ఒక కాలు, చేయి పూర్తిగా తొలగించారు వైద్యులు! ఒక్కసారిగా పరిస్థితులు తారుమారు అయ్యాయి. అయినా కష్టపడి, కుటుంబ సభ్యుల సాయంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే పదోతరగతి వరకూ చదివాను. తర్వాత కూడా చదువు కొనసాగించాలని చాలా శ్రమించా. 2021లో ట్రిపుల్ ఐటీ ఇడుపులపాయలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశా! ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో హైదరాబాద్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో చేరా. శిక్షణ సమయంలో చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దాంతో నా చదువుకు అయ్యే ఖర్చులు భరించడం కష్టంగా ఉండేది. నా పరిస్థితి గమనించిన ఉపాధ్యాయులు బాసటగా నిలిచి నన్ను ముందుకు నడిపించారు. 2022లో మొదటి ప్రయత్నంలో విఫలమైనా... తర్వాత జరిగిన గ్రూప్-2లో ఎంపికయ్యా. ఆ వెంటనే వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించడంతో ఆనందానికి అవధుల్లేవు!

అయితే ఇదేమీ అంత సులువుగా జరగలేదు. నాన్న దొరస్వామి, అమ్మ రత్నమ్మ, అన్నాతమ్ముళ్లు ఇద్దరూ నేను ఐఏఎస్ కావాలని ఆకాంక్షించారు. కూలి పనులకు వెళ్తూ.. నాకు డబ్బులు పంపేవారు. నేను ట్రిపుల్ ఐటీలో చదువుతున్న సమయంలో ఫ్రెండ్ అన్నపూర్ణ పరిచయమైంది. నా వెన్నంటే ఉంటూ ముందుకు నడిపేది. నేను కోచింగ్‌కు వెళ్లిన సమయంలో తను కూడా హైదరాబాద్ వచ్చింది. నా విజయానికి ఎంతో సహకరించింది. ప్రమాదం జరిగిన సమయంలో సహాయం కోసం కలెక్టర్ కార్యాలయానికి తిరిగే క్రమంలోనే.. 'నేనే ఐఏఎస్ ఎందుకు కాకూడదు' అనే ఆలోచన వచ్చింది. ఆ పట్టుదలతోనే గ్రూప్-1కు ప్రిపేర్ అయ్యాను. త్వరలో మరింత కష్టపడి సివిల్స్ రాస్తాను.'

– తలారి నవీన్ కుమార్, తిరుపతి

బ్రూచ్.. భంభం బోలే!

కుర్తా వేసినా, కోటు ధరించినా.. బ్రూచ్ పెడితే వచ్చే రాయల్ లుక్ వేరు! అందుకే కుర్రాళ్లకు ఇవంటే భలే సరదా. కానీ ఎక్కువశాతం పాశ్చాత్య సంస్కృతిని ప్రతిబింబించేలా ఉంటాయివి. అయితే తాజాగా ఇందులో లోకల్ లుక్ తీసుకొచ్చేలా కొత్త డిజైన్లు ఆకట్టుకుంటున్నాయి. అందులోనివే పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న ఈ లార్డ్ శివ థీమ్ బ్రూచెస్. ఈ శివరాత్రికి మీరు కూడా ధరించేయండి మరి!

భూ వినిమయ మార్పిడికి రైల్వే పచ్చజెండా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు నగరంలో రైల్వే ఫైవంతెన నిర్మాణానికి అవసరమైన భూ వినిమయ మార్పిడి ప్రక్రియకు రైల్వే శాఖ అనుమతులు మంజూరు చేసిందని కేంద్ర సహాయ మంత్రి ఎక్స్ వేదికగా తెలిపారు. అవసరమైన రైల్వే భూమిని నగరపాలక సంస్థ తీసుకుని వంతెన నిర్మాణం చేపట్టనున్నారు. అందుకనుగుణంగా రైల్వే శాఖకు అంతే విలువ కలిగిన భూమిని బొంగరాలబీడు ప్రాంతంలో కేటాయించనుంది. భూ వినిమయ మార్పిడికి వేగవంతంగా ఆమోదం తెలిపినందుకు రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, సహాయ మంత్రి వి.సోమన్న, రైల్వేబోర్డు అధికారులు, ప్రజాప్రతినిధులకు పెమ్మసాని చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు. బొంగరాలబీడులో 1,076 చదరపు అడుగుల స్థలాన్ని రైల్వేకు బదలాయించనుంది.

కులగణనపై పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ నిర్వహించాలి

మాట్లాడుతున్న శంకరరావు, పక్కన బీసీ సంఘ నాయకులు

మంగళగిరి, న్యూస్‌టుడే: పార్లమెంటు బడ్జెట్ సమావేశంలో కులగణనపై ప్రత్యేక చర్చ జరపాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు కోరారు. ఈమేరకు మంగళగిరిలోని సంఘం రాష్ట్ర కార్యాలయంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పారెపల్లి మహేష్, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి శివరామ్‌బాబాజీ, మహిళా అధ్యక్షురాలు జయలక్ష్మీతో కలసి శుక్రవారం జరిగిన బీసీ నేతల సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న ఓబీసీల జనాభాను కచ్చితంగా తేల్చేందుకు కేంద్రం చేపడుతున్న జనగణన ఫార్మెట్‌లో ప్రతీ వ్యక్తి కులంతోపాటు ఓబీసీ కాలమ్ కూడా చేర్చాలని కోరారు. ఓబీసీ కాలమ్ లేకుండా విడుదల చేసిన నోటిఫికేషన్‌ను సమావేశంలో నాయకులు చించివేసి నిరసన తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జనగణనతోపాటు సమగ్ర కులగణన నిర్వహిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చినా ఇంతవరకు దీనికి సంబంధించి ఎలాంటి కార్యాచరణ చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. ఆ సంఘం నాయకులు వాకా వెంకటేశ్వరరావు, బత్తుల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మందులన్నీ పీహెచ్‌సీల్లో అందుబాటులో ఉంచాల్సిందే

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, రోగులతో మర్యాదగా ప్రవర్తించాలని, అవసరమైన మందులన్నీ అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీసీ హాలు నుంచి శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పీహెచ్‌సీల్లో పబ్లిక్ పెర్సెప్షన్, ఎంసీహెచ్ సేవల నమోదు, ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రాలపై సానుకూల ప్రజాభిప్రాయం మరింతగా మెరుగుపర్చాలన్నారు. యూపీహెచ్‌సీ, పీహెచ్‌సీల పర్యవేక్షణకు జిల్లా స్థాయిలో ప్రత్యేకంగా ప్రోగ్రాం ఆఫీసర్, ప్రత్యేక అధికారులను నియమించాలని డీఎంహెచ్‌వోను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రాల పరిధిలో హైరిస్క్ బాలింతల ఆరోగ్యం పర్యవేక్షించడంలో నిర్లక్ష్యం వహించే వైద్య సిబ్బందిపై చర్యలు తీసుకుంటామన్నారు. వైద్యాధికారులు.. ఏఎన్‌ఎంలతో నిరంతరం సమావేశాలు నిర్వహించి వైద్య సేవలపై సమీక్షించి.. మినిట్స్ జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయానికి సమర్పించాలని సూచించారు. పీహెచ్‌సీల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, మాతృత్వ మరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సమావేశంలో డీఎంహెచ్‌వో విజయలక్ష్మి, డీపీఎంవో డాక్టర్ సుజాత, డీఐవో శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

8న కృష్ణా రివర్‌క్రాస్ ఈత పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8న 26వ కృష్ణా రివర్ క్రాస్ 1.5 కి.మీ. ఈత పోటీలు నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ, కార్యదర్శి వైవీ రమేష్‌కుమార్ తెలిపారు. విజయవాడ దుర్గా ఘాట్ నుంచి ప్రకాశం బ్యారేజీ లోటస్ ఫుడ్ సిటీ వరకు జరిగే రివర్ క్రాస్ పోటీలో అత్యల్పంగా 10 సంవత్సరాల నుంచి అత్యధికంగా 88 సంవత్సరాల వయసుగల వారు తలపడతారని పేర్కొన్నారు. ఎనిమిది కేటగిరీల్లో స్త్రీ, పురుషుల విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు. కేటగిరీ వారీగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మొత్తం రూ.3.20 లక్షల నగదు బహుమతులు, వ్యక్తిగత పతకాలు, ప్రశంసాపత్రాలు బహూకరిస్తామన్నారు. పోటీలో తలపడేందుకు సుమారు 600 మందికిపైగా నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తలపడుతున్నారని వివరించారు. పోటీలను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభిస్తారని, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విపత్తుల, అగ్నిమాపకశాఖ డీజీ పి.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరవుతారని వారు తెలిపారు.

కళాతరంగం.. భారత్ రంగ్ మహోత్సవం

✤ అంతర్జాతీయ నాటకోత్సవాలు ప్రారంభం

కనుప్రియ నాటకంలో ఓ సన్నివేశం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం (వేదిక -యడ్లపాడు) సంయుక్తంగా అంతర్జాతీయ నాటకోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యమిస్తూ కోలాటం, చెక్కభజనలు, డప్పులు, జానపద నృత్యాలు తదితర కళారూపాలను ప్రదర్శించారు. అంతకుముందు కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. భాష్యం స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన భద్రాద్రి రామ కోలాటం, కస్తూర్బా బాలిక విద్యాలయం (నరసరావుపేట) రేపల్లె వాడలో చిన్ని కృష్ణుడు జానపద నృత్యం, ఈశ్వర్ ఇంజినీరింగ్-ఐగ్రో ఇంటర్నేషనల్ స్కూల్ బాలల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా జరిగిన సభకు వేదిక అధ్యక్షుడు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షత వహించారు. సభలో గంగోత్రి పెదకాకాని వ్యవస్థాపకుడు నాయుడు గోపి, నాటక రంగ ప్రముఖుడు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, ఏఎన్‌యూ థియేటర్ ఆర్ట్స్ విభాగాధిపతి ఎల్‌వీ నాగభూషణం, టీఎంటీ ట్రస్ట్ కార్యదర్శి పి.రామచంద్రరాజు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రతినిధి వీణాశర్మ తదితరులు ప్రసంగించారు. వక్తలు ముత్తవరపు సురేష్ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఉత్సవాలను భారత్ రంగ్ పేరున తొలిగా దక్షిణభారత దేశంలో గుంటూరుకు తీసుకురావడం అభినందనీయమన్నారు. ఎన్ఎస్‌డీ శాఖను కూడా గుంటూరుకు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

కన్నార్పనివ్వని కనుప్రియ నాటకం

ఉత్సవాల్లో తొలి రోజున మణిపురి నుంచి వచ్చిన కళాకారులు కనుప్రియ నాటకాన్ని ప్రదర్శించారు. ధరమ్ వీర్ భర్తీ రచించగా.. పద్మశ్రీ రతన్ థీయం దర్శకత్వంలో మైటై భాషలో నాటకం ప్రదర్శితమైంది. స్టేజ్ క్రాఫ్ట్, రీరికార్డింగ్, లైటింగ్, సంగీతం తదితర అంశాల సమ్మేళనం నాటక ఇతివృత్తానికి జీవం పోశాయి. సాంకేతికంగా సినిమా స్థాయిలో నాటకం ఉండేందుకు నిర్వాహకులు చేసిన కృషి ప్రేక్షకులను కన్నార్పనివ్వలేదు. కృష్ణ సంబంధ ఇతివృత్తం కావడంతో భాషతో పనిలేకుండా భావం అర్థమై ప్రేక్షకులు ఆనందించగలిగారు. శ్రీకృష్ణుడు సుదర్శన, మీరా అనే ఇద్దరి ప్రేమను స్వీకరించే విషయంలో ప్రకటించిన హావభావాలు రసాత్మకంగా సాగాయి. సాంకేతికంగా వేదికపై గోపికల నృత్యాలు, నదీతీర సన్నివేశాలు ముచ్చటగొలిపాయి.

నీటి నాణ్యతకు ప్రాధాన్యం తప్పనిసరి

సమగ్ర నివేదికను విడుదల చేస్తున్న కలెక్టర్ అన్సారియా, అధికారులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: నీటి నాణ్యతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టర్ అధ్యక్షతన కేంద్ర భూగర్భ జలాల బోర్డు (సీజీడబ్ల్యూబీ), దక్షిణ ప్రాంతం, హైదరాబాద్ ఆధ్వర్యంలో గుంటూరు, అమరావతి, విజయవాడ పట్టణాల్లో అక్విఫర్ మ్యాపింగ్, నిర్వహణ- ప్రణాళిక, ప్రచారం, వినియోగం అంశంపై శుక్రవారం ఒక్కరోజు కార్యశాల నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టణ విస్తరణ, జనాభా పెరుగుదల వల్ల భూగర్భ జలాల లభ్యత, నాణ్యతకు సంబంధించిన సవాళ్లు పెరుగుతున్నాయన్నారు. గుంటూరు, అమరావతి పట్టణ సముదాయాల్లో కేంద్ర భూగర్భ జలాల బోర్డు చేపట్టిన సమగ్ర అధ్యయనాన్ని అభినందించారు. కేంద్ర భూగర్భ జలాల బోర్డు శాస్త్రవేత్త టి.మాధవ్ కార్యక్రమం లక్ష్యాలు వివరించారు. సీజీడబ్ల్యూబీ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.ఎస్.విఠల.. గుంటూరు, అమరావతి, విజయవాడ పట్టణ సముదాయాలకు సంబంధించిన హైడ్రోజియోలాజికల్ నిర్మాణం, భూగర్భ జల వనరులు, నీటి నాణ్యత సమస్యలు, నిర్వహణ ప్రణాళికలు తదితర అంశాలను వివరించారు. కేంద్ర భూగర్భ జలాల బోర్డు శాస్త్రవేత్త పెరిక యాదయ్య, భూగర్భ జలాలు, వాటర్ ఆడిట్ శాఖ డీడీ డి.వందనం, డీడబ్ల్యూఎంఏ పీడీ వి.శంకర్, ఉద్యానశాఖ డీడీ రవీంద్రబాబు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ శ్రీనివాస్, నీటిపారుదల, టౌన్ ప్లానింగ్, మున్సిపల్ కార్పొరేషన్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రోజా.. నోరు అదుపులో పెట్టుకో!



మాట్లాడుతున్న జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: రాష్ట్ర సంక్షేమాన్ని మాత్రమే కాంక్షించి నడుస్తున్న ఏకైక పార్టీ జనసేన, ఏకైక నాయకుడు పవన్ కల్యాణ్ అని గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరరావు అన్నారు. గుంటూరు లాడ్జి సెంటర్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. 'ఇటీవల జగన్ మోహన్‌రెడ్డి.. అంబటి కుటుంబాన్ని పరామర్శించే పేరుతో గుంటూరు వచ్చి నోటికి వచ్చినట్లు మాట్లాడారు. ఆ పార్టీకి చెందిన మాజీ మంత్రి రోజా శుక్రవారం మళ్లీ గుంటూరులో పర్యటించి ఇష్టారాజ్యంగా మాట్లాడారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి వెళ్లాలే గాని, కూటమి ప్రభుత్వంపై, ముఖ్యంగా పవన్ కల్యాణ్‌పై అవాకులు, చవాకులు పేలితే చూస్తూ ఊరుకోం. రోజా మాటలు చూస్తుంటే అసలు స్పృహలో ఉందా అన్న అనుమానం వస్తుంది. ఆమె మంత్రిగా పని చేసినప్పుడు 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో అక్రమాలకు పాల్పడ్డారు. దీనికి ఆమె త్వరలోనే మూల్యం చెల్లించుకోవాలి. జనసేన పార్టీ గురించి మాట్లాడేటప్పుడు నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి, లేదంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుంది'.. అని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు అడపా మాణిక్యాలరావు, శిఖ బాలు, చట్టాల త్రినాథ్, కార్పొరేటర్ దాసరి లక్ష్మీదుర్గ, మిర్చియార్డు వైస్ ఛైర్మన్ బిట్రగుంట మల్లిక, డైరెక్టర్ కటకంశెట్టి విజయలక్ష్మి, మధులాల్, వట్టిచెరుకూరు మండల అధ్యక్షుడు పత్తి భవనారాయణ, పి.లింగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వెనుకబడ్డ విద్యార్థులకు హాస్టళ్లలో ప్రత్యేక శిక్షణ

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లోని పదోతరగతి విద్యార్థులు నూరుశాతం అత్యున్నత మార్కులు సాధించాలని, విద్య, సంక్షేమ శాఖల వసతిగృహాల అధికారులు ఫలితాల్లో ముందుండేందుకు కృషి చేయాలని జిల్లా పాలనాధికారి ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ వీసీ సమావేశ మందిరంలో పదో తరగతిలో వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక అమలు, తక్కువ మార్కులు వస్తున్న విద్యార్థులను సంక్షేమ వసతిగృహాల్లో ఉంచి ప్రత్యేక శిక్షణ ఇచ్చే కార్యక్రమం సన్నద్ధతపై ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ చదువులో వెనుకబడుతున్న విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి వారి అనుమతితో పరీక్షలు ప్రారంభమయ్యే వరకు సమీపంలోని సంక్షేమ వసతి గృహాల్లో ఉంచి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులు గైర్హాజరు కాకుండా పర్యవేక్షించాలని చెప్పారు. రోజువారీ పరీక్షల్లో వస్తున్న మార్కుల ఆధారంగా విద్యార్థులతో సాధన చేయించాలన్నారు. వారిలో ఆరోగ్య సమస్యలుంటే వైద్య పరీక్షలు చేయించి, అవసరమైన మందులు అందించాలన్నారు. సమావేశంలో జిల్లా సాంఘిక సంక్షేమశాఖ ఉపసంచాలకులు చెన్నయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి సలీంబాషా, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల జిల్లా సమన్వయకర్త శ్రీదేవి, బీసీ సంక్షేమశాఖ అధికారి మయూరి, జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి మురళీధర్, జిల్లా పరీక్షల విభాగం కార్యదర్శి ఎ.తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

8న శ్రీశైల మల్లన్న తలపాగా దర్శనం

ప్రచారప్రతులు ఆవిష్కరిస్తున్న అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం ప్రతినిధులు

మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం జిల్లా లావేరు గ్రామంలో చేనేత మగ్గంపై తయారు చేసిన శ్రీశైల మల్లన్న తలపాగాను ఈ నెల 8వ తేదీ భక్తుల దర్శనార్థం మంగళగిరి శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయంలో ఉదయం 6 నుంచి 7 గంటల వరకు భక్తులు దర్శనార్థం ఉంచుతున్నట్లు అమరావతి దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బల్ల వెంకటరమణ, అల్లక తాతారావు శుక్రవారం తెలిపారు. మహాశివరాత్రి రోజు శ్రీశైలంలో స్వామివారి కళ్యాణం జరిగే ముందు శ్రీశైల దేవస్థానంపై ఉన్న నందులకు స్వామివారి శిఖరానికి దేవాంగ వంశస్థులు ఈ తలపాగా చుట్టిన తర్వాతే దేశంలో ఉన్న ఏ శివాలయంలోనైనా శివపార్వతుల కల్యాణాలు జరుగుతాయని వారు వివరించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఆ సంఘం కోశాధికారి అల్లక నమశ్శివాయ తదితరులు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల వినూత్న నిరసన

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: సహకార సంఘాల ఉద్యోగ సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో శ్యామలానగర్‌లోని సహకార శాఖ కమిషనర్ కార్యాలయం ఎదుట చేపట్టిన నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. తొమ్మిదో రోజు శుక్రవారం నిరసన కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా నుంచి నాయకులు పాల్గొన్నారు. కమిషనర్ కార్యాలయం ఎదుట ఖాళీ కంచాలు పట్టుకుని సమస్యలు పరిష్కరించి ఆకలి తీర్చాలని నినాదాలు చేశారు. నిరసనలో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మొవ్వా వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు అంజిబాబు, అనకాపల్లి జిల్లా నాయకులు లక్ష్మణరావు, రమణ, కాకినాడ జిల్లా నాయకులు ఆదినారాయణ, నరసరాజు తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ కంచాలతో సంఘ నాయకుల నిరసన

(c) eenadu

'క్వాంటమ్' వేడుకకు సిద్ధం

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో శనివారం నిర్వహించే క్వాంటమ్ వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. సీఎం చంద్రబాబు, ఇతర ప్రముఖులు, పలు టెక్ సంస్థల ప్రతినిధులు హాజరు కానున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. సీడ్ యాక్సెస్ రహదారి (ఈ-3) ఎన్-10 జంక్షన్‌లో జర్మన్ టెంట్లు, పార్కింగ్, బారికేడ్లు, కుర్చీలు, ప్రధాన వేదిక పనులు పూర్తయ్యాయి. ఆహ్వానితులందరికీ భోజనం, అల్పాహారం, తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఈ పనులను జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, పోలీసు అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

వేదిక వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో...

జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు రేపు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పాఠశాలల ప్రతిభా పోటీలు ఆదివారం జరగనున్నాయి. విజయవాడ కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో ఉదయం 9.30కి పోటీలు ప్రారంభం కానున్నాయి. నాలుగు నెలలుగా ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని వివిధ కేంద్రాల్లో 133 పాఠశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పోటీలు జరిగాయి. రీజినల్ స్థాయిలో 1420 మంది హాజరు కాగా, 144 మంది బహుమతులు అందుకుని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, విసన్నపేట, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, పెనమలూరు, విజయవాడలోని పలు కేంద్రాల నుంచి 144 మంది విద్యార్థులు జిల్లా పోటీలకు అర్హత సాధించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఆదివారం ఉదయం 9 గంటలకు వేదిక వద్దకు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. - చిట్టినగర్, న్యూస్‌టుడే

జగన్ ఊరేగింపు.. జనం ఈసడింపు

బలప్రదర్శనకు పరాకాష్ట: విజయవాడ బైపాస్ రోడ్డు నుంచి గొల్లపూడి వద్ద జాతీయ రహదారిలోకి ప్రవేశిస్తున్న భారీ వాహనశ్రేణి..

అరగంట పరామర్శకు వచ్చిన జగన్.. జనానికి ఆరు గంటలు ప్రత్యక్ష నరకం చూపించారు. పెద్దగా జనం లేకున్నా భారీ సంఖ్యలో వాహనాలు రప్పించి ట్రాఫిక్ స్తంభించేలా చేశారు. విజయవాడ బైపాస్‌తోపాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో వాహనదారులు గంటల తరబడి ముందుకు కదలలేక చిక్కుకుపోయారు. శుక్రవారం జోగి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ తాడేపల్లిలో తన నివాసం నుంచి ఇబ్రహీంపట్నం వరకు 39 కిలోమీటర్ల దూరం రావడానికి 6గంటలకు పైగా సమయం తీసుకున్నారు. హైవే, కాన్వాయ్‌లో అక్కడికి వెళ్లేందుకు అరగంట కూడా పట్టదు. జగన్ యాత్ర మాత్రం నెమ్మదిగా సాగడంతో అవస్థలు తప్పలేదు.

నిబంధనలతో నాకేమని?...

షెడ్యూల్ ప్రకారం 10 గంటలకు పర్యటన మొదలై 12 గంటలకు ముగియాలి. ఎక్కడా పోలీసుల నిబంధనలను జగన్ పట్టించుకోలేదు. ప్రధాన కూడళ్లలో ఇష్టారాజ్యంగా జన సమీకరణ చేయడంతో తాడేపల్లి, పెదకాకాని, వెంకటపాలెం, గొల్లపూడి, గుంటుపల్లి, తిరుమలపాలెం... ఇలా ప్రతి చోట రాకపోకలు రెండు కిలోమీటర్ల మేర నిలిచాయి. విజయవాడ, గుంటూరు, ఏలూరు వైపుల నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు గొల్లపూడి వద్దకు చేరుకొని.. పద్మవ్యూహంలో చిక్కుకొని గగ్గోలు పెట్టారు. వైకాపా శ్రేణులు మద్యం మత్తులో అడ్డగోలుగా ప్రయాణికులను ఇబ్బంది పెడుతూ నడిరోడ్డుపై బైకులతో విన్యాసాలు చేశారు.

దారి మార్చినా తీరు మార్చుకోలేదు... | అరగంట పరామర్శ.. ఆరు గంటల నరకం

ఉదయం 11.06 తాడేపల్లి

తాడేపల్లి నివాసం నుంచి కాజ టోల్ ప్లాజాకు 13 కి.మీ. ఇక్కడకు రావడానికి కాన్వాయ్‌కు 10 నిమిషాలు చాలా ఎక్కువ. జగన్‌కు మాత్రం 1.24 గంటలు పట్టింది. దీంతో ట్రాఫిక్ నిలిచి.. జనం పడరాని పాట్లు పడ్డారు. ఎటూ కదల్లేక ఎండలోనే ఉండిపోయారు. ఇంత సమయం పట్టడానికి భారీ జనసందోహం ఉందా అంటే అదీ లేదు. కాన్వాయ్‌లో వాహనాలు తప్ప మరేమీలేవు.

భవానీపురం నుంచి గొల్లపూడి వరకు గంటల తరబడి కదలని వాహనాలు...

మధ్యాహ్నం 12.30 కాజ

కాజ నుంచి గొల్లపూడి శివారుకు 16 కిమీ.. 15 నిమిషాల్లో రావాల్సి ఉండగా 1.15 గంటలు పట్టింది. సమయం తీసుకుని 1.45కి వచ్చారు. ఆ మధ్యలో వెంకటపాలెం టోల్ ప్లాజా దగ్గర మినహా ఎక్కడా జనం లేరు. అయినా నెమ్మదిగా వెళ్లడంతో బైపాస్‌పై హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పోలీసులు వేగంగా వెళ్లమని చెబుతున్నా ఖాతరు చేయలేదు.

విజయవాడ బైపాస్ మీద చుక్కలు...

వైకాపా శ్రేణుల అత్యుత్సాహం

మధ్యాహ్నం 3.00 గొల్లపూడి

గొల్లపూడి నుంచి గుంటుపల్లి 5 కి.మీ. దీనికి 1.15 గంటలు పట్టింది. ముందుగా చెప్పిన ప్రకారం విజయవాడ నగరం మీదుగా పర్యటన రద్దవడంతో నగర శ్రేణులు గొల్లపూడి చేరుకున్నాయి. ఆకతాయిలు రప్పా రప్పా నినాదాలతో.. బైకులపై విన్యాసాలతో చెలరేగారు. దారంతా ఆక్రమించి వెళ్లేందుకు వీలు లేకుండా చేశారు. అటు విజయవాడ నుంచి వచ్చేవారు, ఇటు బైపాస్ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు కదల్లేక ఉక్కిరిబిక్కిరయ్యారు. దాదాపు 4 కి.మీ. ట్రాఫిక్ నిలిచింది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు విలవిల్లాడారు. గొల్లపూడి దాటాక గుంటుపల్లి వరకు పెద్దగా జనం లేకున్నా కాన్వాయ్‌ను నెమ్మదిగా నడిపి ప్రజలకు నరకం చూపించారు.

సాయంత్రం 5.00 గుంటుపల్లి

గుంటుపల్లి నుంచి ఇబ్రహీంపట్నం 4.8 కి.మీ. జగన్ కాన్వాయ్‌కు పట్టిన సమయం రెండు గంటలు. ఇబ్రహీంపట్నం కూడలిలో తప్ప గుంటుపల్లి నుంచి ఇబ్రహీంపట్నం మధ్య జనమే లేకున్నా...సాగదీస్తూ సాగారు. రింగ్‌లో భారీగా జనాన్ని కూడేసి. . రప్పారప్పా ప్రత్యేక పాటలతో వికృత నృత్యాలు చేశారు. దీంతో హైదరాబాద్ వెళ్లే వారే కాదు.. మైలవరం, తిరువూరు వెళ్లే వాహనాలు సైతం స్తంభించి వాహనదారులు నరకం చూశారు.

జోగి రమేష్ నివాసంపై దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జగన్

ఇబ్రహీంపట్నం కూడలి: హైదరాబాద్ నుంచి వస్తున్న వాహనాలు నిలిచాయిలా..

తిరుగు ప్రయాణంతోనూ తంటాలే..

జగన్ పర్యటన సాయంత్రం 6.30 గంటలకు ముగిసింది. కాన్వాయ్‌ను పంపేందుకు పోలీసులు ట్రాఫిక్‌ను ఆపగా సాధారణ స్థితికి తేవడానికి 2.30 గంటలు పట్టిందంటే ప్రజల ప్రయాస తెలుస్తోంది. ★ ఇబ్రహీంపట్నం రింగు నుంచి గుంటుపల్లి వరకు 4 కి.మీ. ట్రాఫిక్ స్తంభించింది. చాలా మంది అపసవ్య దిశలో ప్రమాదకరంగా సాగగా.. ట్రాఫిక్ నియంత్రణ పోలీసులకు తలకు మించిన భారమైంది.

– ఈనాడు, డిజిటల్ – అమరావతి, న్యూస్‌టుడే – ఇబ్రహీంపట్నం, రూరల్, మైలవరం, గొల్లపూడి, తాడేపల్లి

ప్రేమించానని.. వివాహితకు వేధింపులు

పురుగుల మందు నోట్లో పోసి పరారీ

మధురానగర్, న్యూస్‌టుడే: ప్రేమించానంటూ వివాహిత వెంట పడ్డాడు. భర్తకు తప్పుడు మాటలు చెప్పి ఇద్దరినీ విడగొట్టాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తీవ్రమైన ఒత్తిడికి గురిచేశాడు. తన గదికి తీసుకొచ్చి ఆ తరవాత వేరే యువకుడితో మాట్లాడుతుందని గుర్తించి గొడవ పడి పురుగుల మందు బలవంతంగా గొంతులో పోశాడు. ఆ తరువాత ఆసుపత్రిలో చేర్పించి అక్కడ నుంచి పారిపోయాడు. అజిత్ సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువతికి గతేడాది ఏప్రిల్‌లో వివాహమైంది. పరిచయస్థుడైన భవానీశంకర్ ప్రేమించానంటూ ఆమె వెంట పడ్డాడు. ఆమె భర్తకు ఫోన్ చేసి తప్పుడు ఆరోపణలు చేయడంతో వారిద్దరి మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో యువతి తన తల్లిదండ్రుల వద్దకు వచ్చేసింది. విజయవాడలో నర్సింగ్ కోర్సులో చేరేందుకు శిక్షణ తీసుకుంటూ ఉండడంతో భవానీశంకర్ ఆమె వెంట పడి పెళ్లి చేసుకుంటానని వేధించడం ప్రారంభించాడు. యువతి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఆమెను హైదరాబాద్‌లో ఒక హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నారు. యువతి ఇన్‌స్టాగ్రామ్ ఐడీ ద్వారా ఆమె వివరాలు తెలుసుకుని తరచూ ఫోన్ చేసి వేధిస్తున్నాడు. ఈ క్రమంలో పెళ్లి చేసుకుంటానని తరచూ ఒత్తిడి చేయడంతో అతని మాటలు నమ్మి ఈ నెల 2న హైదరాబాద్ నుంచి బయలుదేరి విజయవాడకు వచ్చింది. భవానీశంకర్ ఆమెను దేవీనగర్‌లోని తన గదికి తీసుకొచ్చాడు. 3న సాయంత్రం యువతి చరవాణిని చెక్ చేయగా దానిలో మహేష్ అనే యువకుడి ఫోన్ నంబరు ఉండడంతో ఆమెను అనుమానించాడు. గొడవపడి కొట్టాడు. ఆమె హైదరాబాద్ వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌కు వెళ్లగా మళ్లీ ఆమెను తన గదికి తీసుకొచ్చాడు. మళ్లీ గొడవ పెట్టుకుని ఆమె నోట్లో బలవంతంగా పురుగుల మందు పోశాడు. అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించి తల్లికి సమాచారం ఇచ్చి పారిపోయాడు. దీనిపై యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు గురువారం సాయంత్రం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రమించే కార్యకర్తలకు తెదేపాలోనే గుర్తింపు

ఈనాడు డిజిటల్-మచిలీపట్నం, న్యూస్‌టుడే-పామర్రు గ్రామీణం: తెలుగుదేశం పార్టీ కృష్ణా జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం శుక్రవారం రాత్రి ఘనంగా జరిగింది. కష్టపడి పనిచేసిన కార్యకర్తలకు తెదేపా ఎప్పుడూ అండగా ఉంటుందనేందుకు వీరంకి గురుమూర్తి లాంటి వారే నిదర్శనమని మంత్రులు కొల్లు రవీంద్ర, కొలుసు పార్థసారథి, సవిత పేర్కొన్నారు. పామర్రు మండలం నిమ్మకూరులో ఎమ్మెల్యే కుమార్ రాజా అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి గురుమూర్తి, ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, ఇతర కార్యవర్గ సభ్యులతో మంత్రి కొల్లు రవీంద్ర ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా రవీంద్ర మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిపై విషం కక్కుతున్న వైకాపా నేతలకు గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. శాసనసభ ఎన్నికల్లో మాదిరిగానే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ కూటమిని గెలిపించాలని కోరారు. * ముఖ్య అతిథిగా వచ్చిన నందమూరి రామకృష్ణ మాట్లాడుతూ తెలుగుజాతి గౌరవాన్ని పెంచిన ఎన్టీఆర్ గ్రామంలో జిల్లా అధ్యక్షుడి ప్రమాణం జరగడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, కాగిత కృష్ణ ప్రసాద్, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణ, డీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా తెదేపా కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర. వేదికపై మంత్రులు పార్థసారథి, సవిత తదితరులు

నిరూపిస్తే రాజీనామా చేస్తా: మంత్రి కొలుసు పార్థసారథి

వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అన్ని విధాలుగా ఆటంక పరిచారు. పాలు లేని నెయ్యిని తయారు చేసి లడ్డూల్లో కలిపిన వైకాపాది నీచ ఘనత. లడ్డూ విషయంలో తప్పు జరగలేదని సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని మాజీ మంత్రి పేర్ని నాని మాట్లాడారు. వైకాపా నేతలకు ఛాలెంజ్ చేస్తున్నా. సీబీఐ క్లీన్ చిట్ ఇచ్చిందని జనాల్లోకి వచ్చి నిరూపిస్తే నేను మంత్రి పదవికి రాజీనామా చేస్తా. దమ్ముంటే ఛాలెంజ్‌ను స్వీకరించండి. ఐదేళ్ల పాలనలో యువతకు గంజాయి సంస్కృతిని ప్రోత్సహించి బానిసలుగా మార్చారు.

కల్తీకి కేరాఫ్ వైకాపా: మంత్రి సవిత

కల్తీకి కేరాఫ్ అడ్రస్ వైకాపా. అధికారాన్ని అడ్డు పెట్టుకొని గత ప్రభుత్వంలో చేయని అక్రమాలు లేవు. పవిత్రమైన దేవుడి ప్రసాదాన్ని కల్తీ చేసిన నీచ పార్టీ అది. అధికారం కోల్పోగానే రప్పా..రప్పా అంటూ రాష్ట్రంలో అలజడి సృష్టించి సొంత కార్యకర్తలనే చంపుకొంటోంది. అలాంటి నీచ సంస్కృతి కలిగిన పార్టీకి అందరం తగిన బుద్ధి చెబుదాం.

జగన్‌కు అన్నం పెడితే.. నాకు సున్నం పెట్టారు: యార్లగడ్డ, ప్రభుత్వ విప్

వైకాపా కోసం రూ.96 కోట్లు ఖర్చు చేశా. జగన్ జిల్లాలోని నియోజకవర్గాల్లో పాదయాత్ర చేసేందుకు వస్తే రూ.6కోట్లు ఖర్చు చేశా. జగన్‌కు నేను అన్నం పెడితే.. నాకు సున్నం పెట్టారు. నేను రాజీ పడితే ఆప్కాబ్ ఛైర్మన్ ఇస్తానన్నారు. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ ఇస్తానంటే నాకు అవసరం లేదు రాజీ పడనని చెప్పా. నేను వైకాపాలో ఉండగా ఎన్టీఆర్ కుమార్తె గురించి అవమానకరంగా మాట్లాడితే ఎదిరించా.

పర్యవేక్షణ మరిచి.. ప్రమాదాలకు దారి తెరిచి..

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

రహదారి ప్రమాదాల్లో ఎక్కువ శాతం మితిమీరిన వేగం, నిద్రమత్తు వల్ల జరుగుతున్నాయి. వీటితో పాటే రహదారుల నిర్మాణంలో లోపాలు కూడా వీటికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నట్లు పలు అధ్యయనాల్లో తేలింది. 16వ నంబరు జాతీయ రహదారిపై పలు నిర్వహణ లోపాలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తాయి. చిన్నఆవుటపల్లి నుంచి కలపర్రు వరకు 24 కి.మీ మేర ఆరు వరుసలుగా విస్తరించిన తర్వాత సరైన పర్యవేక్షణ కొరవడడంతో, రాకపోకలు మరింత ప్రమాదకరంగా మారాయన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వాహనాలు ఎగిరిపడుతున్నాయ్

ఆరు వరుసలుగా విస్తరించిన క్రమంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాలను ప్రధాన మార్గంతో సంబంధం లేకుండా సర్వీసు రోడ్లు నిర్మించారు. 15 చోట్ల అండర్ పాస్‌లు ఏర్పాటు చేశారు. వివిధ వాగులు, కాల్వలు ఉన్నచోట్ల కల్వర్టులు సైతం నిర్మించారు. కల్వర్టులు, అండర్‌పాస్‌ల నిర్మాణం సందర్భంగా పలుచోట్ల నిర్మించిన దారులు పూర్తి లోపభూయిష్టంగా ఉన్నాయి. ఎక్స్‌పాన్షన్ జాయింట్ల వద్ద పనులు సరిగా లేక ఎత్తుపల్లాలుగా ఉండడంతో వాహనాలు ఒక్కసారిగా కుదుపులకు గురై, అమాంతం ఎగిరిపడుతున్నాయి. వేగంగా వచ్చే వాహనాలు.. ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా ఇక్కడ ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు నెలకొన్నాయి.

వీరవల్లి ఫ్లైఓవర్ దిగగానే బళ్లగాడిలా తయారైన రహదారి

జాతీయ రహదారిపై ప్రయాణించే క్రమంలో పలు చోట్ల పొలాల్లోకి వెళ్లే బళ్లగాడి మాదిరిగా తయారైంది. ప్రధానంగా చిన్నఅవుటపల్లి, పొట్టిపాడు ఫ్లైఓవర్లు, వీరవల్లి ఫ్లైఓవర్ దిగువన ఇది స్పష్టంగా కనిపిస్తోంది. రహదారి కుంగిపోయి ఎగుడు దిగుడుగా ఉండడంతో అమిత వేగంతో దూసుకుపోయే వాహనాలు ప్రమాదాల బారిన పడుతున్నాయి. ఇటీవల కాలంలో పలు వాహనాలు ఈ కారణంగానే అదుపు తప్పి రిటైనింగ్ గోడలు, విభాగినులను ఢీకొట్టాయి.

లోపాలను సరి చేస్తేనే..

చిన్నఅవుటపల్లి నుంచి కలపర్రు వరకు ఆరు వరుసలుగా విస్తరించిన తర్వాత 2022 జనవరిలో పూర్తి స్థాయిలో రాకపోకల్ని ప్రారంభించారు. అప్పటి నుంచి నిర్ణీత కాల వ్యవధికి నిర్మాణ సంస్థ రహదారి నిర్వహణ బాధ్యతల్ని పర్యవేక్షించాల్సి ఉంది. అరకొరగా తప్పితే పూర్తి స్థాయిలో పనులు చేపట్టకపోవడమే ప్రస్తుత దుస్థితికి కారణమన్న వాదన వినిపిస్తుంది. ఒకప్పుడు 16వ నంబరు జాతీయ రహదారిని ప్రమాదరహిత మార్గంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు రూపొందించిన ఉన్నతాధికారులు క్షేత్ర పరిశీలన చేసి, ఈ లోపాలను సరి చేయాల్సిన ఆవశ్యకత ఉందని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. దీనిపై ఎన్‌హెచ్‌ఏఐ పీడీ విద్యాసాగర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. పరిశీలించి త్వరలోనే పనులు చేయిస్తామన్నారు.

విశ్వ విద్యాలయం... సమస్యల వలయం

నత్తనడకన విద్యార్థినుల వసతి గృహ భవన నిర్మాణం

కొలిక్కిరాని వసతిగృహ నిర్మాణాలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

'కృష్ణా వర్సిటీని ఏళ్లుగా సమస్యలు వేధిస్తున్నాయి. కొత్త ప్రాంగణంలోకి మారాక విద్యార్థుల చేరికలు, అధ్యాపకుల సంఖ్య మరింత తగ్గింది. విశాల మైదానం ఉన్నా నాలుగైదు అడుగుల లోతున ఉండటంతో ఏడాది పొడవునా చెరువులానే దర్శనమిస్తోంది.'

'బందరు శివారులో వర్సిటీ ఉండటంతో స్థానికేతర విద్యార్థులు 10 కి.మీ. దూరంలో అద్దెకు ఉండాల్సిందే. వైకాపా ప్రభుత్వంలో స్వామి భక్తికే వీసీలు, రిజిస్ట్రార్లు పాకులాడగా... భవనాల నిర్మాణ దశలోనే నిధులు పక్కదారి పట్టాయి.'

--- వెరసి వసతి భవనాలు, ఇంజినీరింగ్ బ్లాక్ తదితర నిర్మాణాలు పునాదుల్లోనే నిలిచాయి. నిరుడు జూన్‌లోనే పూర్తి కావాల్సిన విద్యార్థినుల గృహ వసతి భవనం నేటికీ నిర్మాణంలోనే ఉంది.

దిగజారుతున్న ప్రతిష్ఠ... 2008లో వర్సిటీ స్థాపించినప్పుడు 167 కళాశాలలు ఉంటే ప్రస్తుతం 144కు తగ్గాయి. 108 మంది శాశ్వత ప్రొఫెసర్లకు 17 మందే ఉన్నారు. 53 మంది ఒప్పంద ఉద్యోగులతో నెట్టుకొస్తున్నారు. ● ఏళ్లుగా ఒప్పంద ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బందికి వేతనాలు.. పని భద్రతలో సమస్యలు వీడట్లేదు. వైకాపా జమానాలో వర్సిటీని అంతర్గత రాజకీయాలతో దిగజార్చారు.

బోధన అంతంతే... ప్రొఫెసర్లకు ఒకరంటే ఒకరికి పడట్లేదు. తరగతుల నిర్వహణ సరిగాలేదు. ఇటీవల ఇంజినీరింగ్ విద్యార్థులు భారీగా పరీక్షలు తప్పారు. ●

● **చెరువులోనే మైదానం...** 102 ఎకరాల్లో భవనాలు పోగా మిగిలిన మైదానం చెరువులా మారింది. మెరక చేసేందుకు రూ.12 కోట్లు అవసరమని అంచనా వేసి ప్రజాప్రతినిధుల సహకారం కోరినా పట్టించుకోలేదు. వర్సిటీ కార్యక్రమాలకు బయట సంస్థలపై ఆధారపడే దుస్థితి నెలకొంది. పీహెచ్‌డీ విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వకుండా పలుపురు సిబ్బంది తిప్పుతున్నారు. బోధన రుసుములు రాలేదనీ.. బకాయి ఫీజులు కడితేనే ధ్రువపత్రాలని కోర్సు పూర్తయిన వారిని ఇబ్బంది పెడుతున్నారు.

పునాదుల్లోనే నిలిచిన అబ్బాయిల వసతి గృహం.. తుప్పుపట్టిన చువ్వలు

రూ.45 కోట్లు కావాలండి...

రాజధాని డిమాండ్‌కు తగిన కోర్సులు.. విజయవాడలో పీజీ సెంటర్ ఏర్పాటుకు 10 ఎకరాల కేటాయింపు ప్రతిపాదన ముందుకు కదల్లేదు. ● కొత్త కోర్సుల తాత్కాలిక భవనమూ కొలిక్కిరాలేదు. ● ఆరేళ్ల కిందట ఇంజినీరింగ్ బ్లాక్, యువకుల హాస్టళ్లకు పునాదుల్లోనే రూ.10 కోట్లు ఖర్చుచేసి వదిలేశారు. పూర్తవడానికి రూ.45 కోట్లు కావాలని ప్రభుత్వ సాయం కోరినా స్పందన లేదు. చువ్వలు తుప్పుపట్టిపోతున్నాయి. ● 'సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఈ మార్చి నాటికి విద్యార్థినుల హాస్టల్ అందుబాటులోకి తెస్తామని' ఉపకులపతి రాంజీ తెలిపారు.

నూరు శాతం అక్షరాస్యత సాధించేలా కృషి

కలెక్టరేట్(మచిలీపట్నం): జిల్లాలో నూరు శాతం అక్షరాస్యత సాధించే దిశగా అందరూ బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులకు సూచించారు. అక్షరాంధ్ర(ఉల్లాస్) కార్యక్రమం అమల్లో భాగంగా శుక్రవారం ఎంపీడీవోలు, వయోజన విద్య అధికారులు, సర్పంచులు, స్వర్ణ గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది, అక్షరాంధ్ర వాలంటీర్లకు కలెక్టర్ వీసీ ద్వారా పలు సూచనలు చేశారు. క్షేత్ర స్థాయి సందర్శనలో భాగంగా తాను అధ్యాపకులు, వాలంటీర్లతో మాట్లాడినప్పుడు ఆసక్తికర అంశాలు గమనించినట్లు చెప్పారు. అభ్యాసకుల వెసులుబాటు గమనించి ప్రతి రోజూ రెండు గంటల పాటు తరగతులు నిర్వహించాలన్నారు. నూరు శాతం అక్షరాస్యత సాధించిన సర్పంచులను ప్రత్యేకంగా సన్మానిస్తామని తెలిపారు. వయోజన విద్య ఉప సంచాలకుడు హాజీబేగ్ మాట్లాడుతూ అంగలూరు డైట్ విద్యార్థుల సహకారంతో ఆ గ్రామంలో నూరు శాతం అక్షరాస్యతకు కృషి చేస్తున్నట్లు వివరించారు. జడ్పీ డిప్యూటీ సీఈవో ఆనంద్ కుమార్, వయోజన విద్య ఏడీ శేషుకుమార్ తదితరులు వీసీలో పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు. ✪ 07033/07034 కాకినాడ టౌన్-మైసూర్ ప్రత్యేక రైలు మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు రాకపోకలు సాగిస్తుంది. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య స్టేషన్లలో ఆగుతుంది. ✪ 07153/07154 బెంగళూరు- నర్సాపూర్ ప్రత్యేక రైలు మార్చి 6వ తేదీ నుంచి మార్చి 28 వరకు రాకపోకలు సాగిస్తుంది. పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది.

పలు రైళ్ల రద్దు: నిర్వహణ పనుల దృష్ట్యా ఈ నెల 7, 8 తేదీల్లో డివిజన్‌లో నడిచే రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 67767/67768 విజయవాడ-డోర్నకల్, 67769/67770 విజయవాడ-గుంటూరు

ఉయ్యూరులో సిడిబండి వేడుక నేడు

ఉయ్యూరు: వీరమ్మతల్లి తిరునాళ్లలో భాగంగా సిడిబండి వేడుకను శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. సంప్రదాయం ప్రకారం ఉయ్యూరులోని ఎస్సీ కాలనీకి చెందిన ఓ కుటుంబంలో వివాహానికి సిద్ధంగా ఉన్న యువకుడిని సిడి బండికి కట్టిన ఉట్టిలో కూర్చోబెట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయిస్తారు. ఉట్టిలో ఉన్న పెళ్లి కుమారుడు మీదకు భక్తులు అరటి పళ్లు విసురుతారు. ఈ వేడుక చూసేందుకు ఉమ్మడి కృష్ణా, వివిధ ప్రాంతాల భక్తులు వేలాదిగా వస్తారు. డీఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో బందోబస్తు ఏర్పాటు చేశారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

(c) eenadu

విద్యా ప్రమాణాలు మెరుగుపరిచేందుకు చర్యలు

విద్యార్థులతో ముచ్చటిస్తున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్(మచిలీపట్నం), న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యా బోధనే కాకుండా విద్యార్థుల్లో గ్రహణశక్తిని పరిశీలిస్తుండాలని కలెక్టర్ డీకే బాలాజీ ఉపాధ్యాయులకు సూచించారు. బందరులోని 50వ డివిజన్ డ్రైవర్స్ కాలనీలోని మున్సిపల్ పాఠశాలను ఆయన శుక్రవారం సందర్శించారు. ఎఫ్ఎల్ఎస్- 75 డేస్ కార్యక్రమ అమలును సమీక్షించడంతో పాటు స్ట్రీమ్ కేటగిరికి చెందిన విద్యార్థులతో మాట్లాడుతూ చదువులో వారి స్థాయి గురించి తెలుసుకునే ప్రయత్నం చేశారు. స్కై కేటగిరిలో చేరేందుకు అవసరమైన నైపుణ్యం, కూడికలు, తీసివేతలు తదితరాలను విద్యార్థులకు వివరించారు. విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపర్చే విధానాలను ఉపాధ్యాయులకు చూపించారు. కొందరు చిన్నారులకు కూడికలు, తీసివేతలు చేయించి తప్పిదాలను వారికి అర్థమయ్యేలా చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు, మండల విద్యాశాఖాధికారులు ఎంవీఎస్ దుర్గాప్రసాద్, ఏఎస్ఆర్కే గురుప్రసాద్ తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

అన్నదానం.. ప్రసాదాలపోటు పరిశీలన

విద్యాధరపురం: దుర్గగుడిలో నిర్మాణంలో ఉన్న అన్నదానం, ప్రసాదాల పోటును తితిదే టెక్నికల్ బృంద సభ్యులు శుక్రవారం పరిశీలించారు. వంటగది, బాయిలర్ పనుల గురించి ఎక్కడ ఏర్పాటు చేయాలన్న స్థలాన్ని పరిశీలించారు. వారం రోజుల కిందట దుర్గగుడి ఈవో శీనానాయక్ నేతృత్వంలో అధికారుల బృందం తిరుమలలోని అన్నప్రసాదం తయారీ చేసే విధానాన్ని పరిశీలించారు. దుర్గగుడి ఈవో ఆహ్వానం మేరకు తితిదే సభ్యులు పార్థసారథి, దేవాదాయ శాఖ సీఈ శేఖర్ దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో దుర్గగుడి ఈఈ కోటేశ్వరరావు, డీఈ రవీంద్ర, ఏఈ మస్తాన్ పాల్గొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వైద్యం!

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

రోగులకు సకాలంలో అందించే ప్రథమ చికిత్స ఎంతో కీలకం. వాటిని అందించాల్సిన ఆర్ఎంపీలు పలుచోట్ల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడంపై ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ఏ సేవలు అందించాలి.. ఏం చేస్తున్నారో? తెలుసుకొనేందుకు జిల్లా వైద్యారోగ్య శాఖ దృష్టి సారించింది. ఈ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా ఆర్ఎంపీలు నిర్వహిస్తున్న కేంద్రాలను ముమ్మర తనిఖీలు చేస్తున్నారు.

నోటీసు జారీ చేసి..: చాలాచోట్ల ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా సేవలందిస్తున్నారు. అధికారులు నిర్వహించిన తనిఖీల్లో ఈ విషయం తెలిసింది. చిన్న ఆరోగ్య సమస్యలకు మందుబిళ్లలు పంపిణీ వరకు పరిమితం అవ్వాల్సిన ఆర్ఎంపీల్లో కొందరు ఏకంగా నర్సింగ్ హోంలు మాదిరిగా కేంద్రాలు నిర్వహిస్తున్నారు. అలా మచిలీపట్నం జవ్వారుపేటలోని ఓ కేంద్రాన్ని డీఎంహెచ్‌వో యుగంధర్ శుక్రవారం తనిఖీ చేయగా అక్కడ పడకలు ఏర్పాటు చేసి రోగులకు సెలైన్లు ఎక్కించడాన్ని గమనించారు. వెంటనే ఆర్ఎంపీ నాగబాబుకు షోకాజు నోటీసు జారీ చేసి హెచ్చరించడంతో పాటు కేంద్రాన్ని సీజ్ చేశారు. ఇటీవల పామర్రులో నిర్వహించిన తనిఖీల్లో ఒకే రోజు ఆరు ఆర్ఎంపీ కేంద్రాలను సీజ్ చేశారు. ఇంకా ఇలాంటివి జిల్లా వ్యాప్తంగా ఎక్కడెక్కడ ఉన్నాయి... పడకలు ఏర్పాటు చేసి సేవలందించేవి ఎన్ని ఉంటాయి అనే అంశంపై వైద్యారోగ్య శాఖ దృష్టి సారించింది.

జవ్వారుపేటలో సెలైన్ ఎక్కించుకుంటున్న వ్యక్తితో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో యుగంధర్

అవగాహన అవసరం: పలు కారణాలతో ఎక్కువ మంది ఆర్ఎంపీలను ఆశ్రయిస్తున్నారు. అయితే వీరికి తెదేపా హయాంలో ప్రాథమిక చికిత్సపై శిక్షణ ఇచ్చి ధ్రువపత్రాలు పంపిణీ చేయగా తర్వాత ఆ ప్రక్రియ ఆగిపోయింది. ప్రస్తుతం జిల్లా వైద్యారోగ్య శాఖ తనిఖీలు చేసిన్నందున నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే కేంద్రాలపై చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వ నిబంధనలు, అందించాల్సిన సేవలపై సదస్సులు పెట్టాల్సిన అవసరం ఉందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. దీనిపై డీఎంహెచ్‌వో యుగంధర్ మాట్లాడుతూ ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్ఎంపీ సంఘాల నాయకులతో సమావేశాలు నిర్వహించి సమస్యను వివరిస్తామన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
మాదిగ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (7 & 8 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 92475 20500
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

వహ్వా.. బాలికా!

చల్లపల్లి, న్యూస్‌టుడే

బంగారు, వెండి పతకాలతో మనోజ్ఞమాన్వి

క్రమశిక్షణ, కష్టపడే మనస్తత్వం, పట్టుదల కలిస్తే అసాధ్యమేదీ లేదని నిరూపిస్తోంది... చల్లపల్లికి చెందిన చిన్నారి ఎం.మనోజ్ఞమాన్వి. ప్రస్తుతం 6వ తరగతి చదువుతున్న ఈమె ఉదయానే ఇంటింటికీ దినపత్రిక పంచుతూ చదువు, క్రీడల్లో సమానంగా రాణిస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. • తనకు ఎంతో ఇష్టమైన తైక్వాండో క్రీడలో జాతీయస్థాయి పోటీల్లో పాల్గొని రాణిస్తూ ఇప్పటివరకు 25కు పైగా బంగారు, వెండి పతకాలు సాధించింది. హైదరాబాద్, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, చెన్నై వంటి పట్టణాల్లో జరిగిన వివిధ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటింది. ప్రత్యర్థిపై పంచ్ కొడితే పతకం ఖాయమన్న స్థాయిలో ఆమె ఆటతీరు ఉంటుందని కోచ్‌లు, క్రీడావర్గాల అభిప్రాయం.

• క్రీడల్లోనే కాదు, చదువులోనూ మనోజ్ఞమాన్వి ముందంజలోనే ఉంది. పరీక్షల్లో 90శాతం పైగా మార్కులు సాధిస్తోంది. ఇందుకు ఆమె రోజువారీ జీవితమే నిదర్శనం. ప్రతిరోజూ తెల్లవారుజామున లేచి చల్లపల్లి, కమ్యూనిస్టు బజార్, విజయనగర్ కాలనీల్లోని ప్రాంతాల్లో పేపర్ పంపిణీ చేస్తుంది. బాధ్యత అనేది మనపై ఉంటే తెల్లవారుజామున లేస్తామన్న ఆలోచనతో ఈ పనిచేస్తోంది. ఆపై పాఠశాలకు సిద్ధమవుతుంది. భవిష్యత్‌లో ఆమె అంతర్జాతీయ స్థాయిలో దేశానికి పేరు తీసుకురాగలదని తైక్వాండో కోచ్ సుబ్బు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. చిన్నారి మనోజ్ఞమాన్వి ప్రయాణం.. కష్టపడితే కలలు నిజమవుతాయనే సత్యానికి సజీవ ఉదాహరణగా నిలుస్తోంది.

చల్లపల్లిలో పేపర్ వేస్తున్న విద్యార్థిని ఎం.మనోజ్ఞమాన్వి

రక్షణ రంగంలో ఆవిష్కరణలు.. పరిశోధనలు కీలకం

నీతి ఆయోగ్ సభ్యులు డా.విజయ్ కుమార్ సారస్వత్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యుడు డా.విజయ్ కుమార్ సారస్వత్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్ఐ సంయుక్తంగా నిర్వహిస్తున్న 'డిఫెన్స్ సైన్స్ కాన్ఫరెన్స్'ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రక్షణ వ్యవస్థ ప్రపంచ దేశాలకు దీటుగా పెంపొందించే దిశగా ఈ వార్షిక బడ్జెట్ ఉండటం గమనార్హం అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రక్షణ వ్యవస్థను మన యువ ఇంజినీర్లు పెంపొందించి, శత్రుదేశాలకు సవాల్ విసిరే స్థాయికి చేరాలని, దానిని మరింత బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లాలని సూచించారు. హైదరాబాద్ పూర్వ వైస్ చాన్స్‌లర్ డా.డి.ఎన్.రెడ్డి కోరారు.

క్షిపణి రంగంలో సూరి భగవంతం పాత్ర కీలకం: ఈ సందర్భంగా డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు డా.ఎస్.వీ.ఎస్ నారాయణ మూర్తి, డా.అంకతి, డా.ఎన్.మోహనరావు, డా.ఆర్.బాల మురళీకృష్ణ, డా.మనోజ్ కుమార్‌లు తమ విలువైన సందేశాలను యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. భారత క్షిపణి రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాల్లో భారతదేశాన్ని నిలపడంలో డీఆర్‌డీవో పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖ మంత్రికి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా.సూరి భగవంతం కీలక పాత్ర పోషించారని అన్నారు. సదస్సు సావనీరును శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జబల్‌పూర్‌కు చెందిన మంగళ్ యాతన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్.సాంబశివరావు, కళాశాల డైరెక్టర్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి.నాగభూషణ్, సీఈవో ఎమ్.తేజ సాయి, అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఎ.ఎస్.టి.సి. కార్యదర్శి డా. సి.ఎల్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

సదస్సు సావనీర్‌తో నీతి ఆయోగ్ సభ్యుడు డా.విజయ్ కుమార్ సారస్వత్, ఇతర అతిథులు

కలంకారీ కళ అపురూపం

పెడన, న్యూస్‌టుడే: కలంకారీ హస్త కళలు అపురూపమని ఒడిశా కళాకారులు ప్రశంసించారు. ఒడిశాలోని జబస్తాన్‌పురి శ్రీపార్వతీ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీకి చెందిన 20 మంది చేనేత కళాకారులు శుక్రవారం పెడన కలంకారీ, చేనేత పరిశ్రమలను సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ వీవర్స్ సర్వీస్ సెంటర్ సౌజన్యంతో పెడనకు వచ్చిన వీరు స్థానిక బ్రహ్మపురంలోని సదాశివ లింగేశ్వర సొసైటీలో చేనేత వస్త్రాలను పరిశీలించారు. అనంతరం కలంకారీ హస్త కళలు రూపుదిద్దుకునే ప్రక్రియను తిలకించారు. సూపర్‌వైజర్ విజయసింగ్, సంశలిత తదితరులు కళాకారులకు మార్గదర్శకం చేశారు. ఈ కళాకారులు ఒడిశాలో సంబల్‌పూర్ కాటన్ చీరలు ఉత్పత్తి చేస్తారు.

• తిరుపతి అలిపిరిలోని శ్రీవేంకటేశ్వర శిల్ప కళాశాల విద్యార్థులు కలంకారీ పరిశ్రమను సందర్శించారు. కలంకారీ కళ పై అధ్యయనం చేసేందుకు పెడన వచ్చామని తెలిపారు. ముందుగా జాతీయ హస్తకళల అవార్డు గ్రహీతలు కొండ్రు గంగాధర్, నరసయ్యలను కలిసి అభినందించారు.

కలంకారీని తిలకిస్తున్న ఒడిశా కళాకారులు

వీరమ్మతల్లిని దర్శించుకున్న రామకృష్ణ

ఉయ్యూరు, న్యూస్‌టుడే: ఉయ్యూరు వీరమ్మతల్లిని శుక్రవారం మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు తనయుడు రామకృష్ణ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ దయ వల్ల ప్రజలందరూ సుఖ, సంతోషాలు, సౌభాగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు చెప్పారు. మాజీ ఎమ్మెల్యే వైవీబీ రాజేంద్రప్రసాద్, తెదేపా నాయకులు రాజులపాటి ఫణి, కిరణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీరమ్మతల్లి వద్ద రామకృష్ణ, వైవీబీ తదితరులు

రతన్‌టాటా ఇన్నోవేషన్‌తో ఉషారామా ఒప్పందం

తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: విజయవాడలోని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్), ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. విద్యార్థుల్లో ఉపాధి సృష్టి, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపల్ జీవీకే ఎస్ వీ ప్రసాద్ తెలిపారు. సీఎం చంద్రబాబు దృక్పథాన్ని వివరించిన ఆర్‌టీఐహెచ్ అధికారులు, సూచించిన 'ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త' అనే లక్ష్యం సాధించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమల స్థాపనలో మార్గదర్శకత్వం, అనుభవం లభించనుందని పేర్కొన్నారు. తొలుత అవగాహన ఒప్పందంపై ఆర్‌టీఐహెచ్ ముఖ్యకార్యనిర్వహణ అధికారి జి.కృష్ణ, ఉషారామా ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకేఎస్‌వీ ప్రసాద్, డాక్టర్ కేవీ శివకుమార్‌రెడ్డిలు సంతకాలు చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం పార్ట్‌నర్‌షిప్ కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, అనిల్‌కుమార్, గొప్ప తదితరులు పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలతో ఆర్‌టీఐహెచ్, కళాశాల ప్రతినిధులు

ఢీకొన్న కార్లు.. నిలిచిన ట్రాఫిక్

కృష్ణలంక, న్యూస్‌టుడే: కనకదుర్గమ్మ వారధిపై మూడు కార్లు ఢీకొనడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం వారధిపై గుంటూరు వైపునకు వెళ్లే మార్గంలో ముందు వెళుతున్న కారును వెనుక ఉన్న కారు ఢీకొట్టగా..దానిని మరోకారు ఢీకొంది. దీంతో మూడు కార్లు వారధిపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు సర్దిజెప్పడంతో రెండు కార్ల చోదకులు అక్కడి నుంచి వెళ్లిపోగా..మధ్యలో ఉన్న కారు ధ్వంసమై అక్కడే నిలిచిపోయింది. అనంతరం పోలీసులు కారును వారధి నుంచి తరలించారు. ఈక్రమంలో గుంటూరు వైపునకు వెళ్లే మార్గంలో సుమారు 45 నిమిషాలు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు సమన్వయంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

వీరమ్మతల్లి తిరునాళ్ల శుభాకాంక్షలు
వానప్రస్థ వృద్ధాశ్రమం, ఉయ్యూరు
ప్రశాంత వాతావరణంలో రోటరీ కమ్యూనిటీ సర్వీస్ ట్రస్ట్ వారిచే నిర్వహించబడే వృద్ధాశ్రమం
వానప్రస్థ, ఉయ్యూరు. ✆ 70950 97308

కలిసి సాగితే కలదు 'వారధి'

కుందేరు (కంకిపాడు), న్యూస్‌టుడే

కంకిపాడు మండలం కుందేరు వంతెన పదేళ్లుగా అసంపూర్తిగా ఉండడంతో సహా ఆరు గ్రామాల ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. 2014-24 వరకు ప్రత్యర్థులుగా ఉన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్, మంత్రి కొలుసు పార్థసారథి.. పెనమలూరు శాసనసభ్యులుగా ఉన్న సమయంలో ఆనేక ప్రమాదాలు చోటు చేసుకున్న మటనలు ఉన్నాయి. ప్రస్తుతం వీరిద్దరూ ఒకటైనా వంతెన మాత్రం దిశనుంచలేదని ధర్మసనిస్తోంది.

❖ ఆంగ్లేయుల కాలంలో రైవస్ కాలువపై నిర్మించిన వంతెన 17 ఏళ్ల కిందట కూలింది. దీనిపై ఇనుప గడ్డర్, రేకులు వేసి తాత్కాలిక (బెయిలీ బ్రిడ్జి) వంతెన ఏర్పాటు చేశారు. దీని మరమ్మతులకు ఇప్పటి వరకు దాదాపు రూ.25 లక్షలు వెచ్చించారని అంచనా. రేకులు తుప్పు పట్టి ధ్వంసమవడంతో ట్రాక్టర్లు, ఎడ్ల బళ్లు, ఆటోలు, వ్యాన్లు, ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడ్డారు.

❖ కొత్త వంతెన నిర్మాణానికి పార్థసారథి మంత్రిగా ఉన్న సమయంలో శంకుస్థాపన చేసిన పనులు సకాలంలో చేపట్టకపోవడంతో నిధులు మురిగిపోయాయి.

పదేళ్లుగా అసంపూర్తిగా కుందేరు వంతెన

❖ 2014లో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కృషితో రూ.3.5 కోట్లు మంజూరు కాగా 70 శాతం పనులు పూర్తయ్యాయి. వంతెన విస్తరణలో భూమి కోల్పోయిన నిర్వాసితులకు నష్ట పరిహారం, ప్రత్యామ్నాయ స్థలాలు, ఎలైన్‌మెంట్‌లో మార్పులు తదితర విషయాల వల్ల తరచూ పనులు ఆగిపోవడంతో 2018లో గుత్తేదారు పనులు వదిలేశారు. 2019-24 మధ్య వైకాపా హయాంలో కొత్త వంతెనను పూర్తి చేయడానికి నిధులు మంజూరు కాలేదు.

మూడు రెట్లు పెరిగిన వ్యయం

పనులు సవ్యంగా సాగనిచ్చే పదేళ్ల కిందటే వంతెన అందుబాటులోకి వచ్చేది. అప్పటి వర్క్ ప్రకారం మరో రూ.50 లక్షలు వెచ్చిస్తే సరిపోయేది. 2024 ఎన్నికల తర్వాత అంచనా వ్యయం రూ.1.50 కోట్లకు పెరిగింది. ఈ అంశాన్ని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ అసెంబ్లీ సమావేశాల్లో రెండు పర్యాయాలు ప్రస్తావించారు. అయినా నిధులు మంజూరు కాలేదు. ప్రస్తుతం వైబ్రేషన్ బ్రెయిలీ వంతెన శిథిలమవ్వడంతో గత రెండు రోజుల నుంచి మరమ్మతులు చేస్తున్నారు.

ప్రజాప్రతినిధులు స్పందించాలి

ప్రస్తుత ప్రభుత్వంలో మంత్రి పార్థసారథి, ఎమ్మెల్యే బోడే ప్రసాద్ ఉన్నారు. ఇద్దరూ కలిసి వంతెన నిర్మాణం పూర్తి చేస్తే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయి. - **చలసాని వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు, కుందేరు**

38 మంది అధికారులపై చర్యలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం: మచిలీపట్నం మున్సిపాలిటీలోని రెవెన్యూ, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల్లో గతంలో అనిశా(అవినీతి నిరోధక శాఖ) నిర్వహించిన తనిఖీల్లో పలు అవకతవకలు బయటపడ్డాయి. ప్రజల నుంచి లంచాలు వసూళ్లు.. కొత్త నీటి కనెక్షన్లకు బిల్లులు ఇవ్వకపోవడం.. బహుళ అంతస్థు భవనాలను పూరి గుడిసెలు, రేకుల షెడ్లుగా చూపించి తక్కువ పన్నులు విధించడం. ఖాళీ స్థలాలు.. గృహ నిర్మాణాలకు పన్నులు వసూలు చేయకుండా యాజమాన్య పత్రాలు బదిలీ చేయడం తదితర అవకతవకలను అనిశా గుర్తించింది. దీనికి బాధ్యులైన అప్పటి మున్సిపల్ కమిషనర్ ఎస్.శివరామకృష్ణ.. మరో 37 మంది అధికారులు, సిబ్బందిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది.

• అప్పటి కమిషనర్ శివరామకృష్ణ సహా.. కార్యనిర్వాహక ఇంజినీరు త్రినాథరావు, డీఈఈలు జి.సాంబశివరావు, వై.వెంకటరమణ, ఏఈలు ఆర్.గంగా వీరప్రసాద్, పి.ప్రసాద్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు బి.వెంకటకల్యాణ్, సి.మోహన్ గోపాల్, వి.వినయ్ రాజేంద్రప్రసాద్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ నాగశాస్త్రులు, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్లు పి.వెంకటరావు, జి.కృష్ణ, కె.శ్రీహరిప్రసాద్, టీపీబీవోలు హెచ్.శ్రీధర్, కె.ఆశ, వీరబ్రహ్మం, సీనియర్ అసిస్టెంట్ పి.శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్లు ఎం.శ్రీనివాస్ కుమార్, ఎం.లత సౌజన్య, బి.పార్వతి, ఎం.స్వర్ణకుమారి, బి.శివశేషుబాబు, ఎస్.హరిప్రసాద్, రికార్డు అసిస్టెంట్ ఎన్.ఏడుకొండలు, బిల్లు కలెక్టర్ టి.రాజేశ్వరరావు, వార్డు పరిపాలన కార్యదర్శులు ఎ.చందు, ఎ.దినకర సుబ్రహ్మణ్యం, బి.దుర్గాప్రకాశ్, కె.భవానీ, కె.శేషు కుమారి, వి.లీలా నాగ రాఘవరావు, కె.దుర్గాప్రసాద్, ఎం.వీర నాగేంద్రరావు, పి.ఆదిత్య, వీధి దీపాల సహాయకుడు కె.ఏడుకొండలు, పైప్‌లైను ఫిట్టర్లు బి.సాయికుమార్, ప్రసాద్, మీటరు రీడర్ విజయ కృష్ణ, వాచ్‌మెన్ పి.నాగరాజుపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు వెలువడ్డాయి.

బ్రాయిలర్ ధరలు
(కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

ప్రకటన

ఇందుమూలముగా కలవపాముల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము లి. నెం. H993 కలవపాముల, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా సంఘ సభ్యులకు తెలియచేయునది ఏమనగా.. సంఘము నందు జరిగిన ఆర్థిక అవకతవకలపై విచారణ చేయు నిమిత్తము జిల్లా సహకార అధికారి, కృష్ణా జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 1964 నందలి సెక్షన్ 51 ప్రకారము విచారణకు ఆదేశించియున్నారు. సదరు విచారణ జరుగుచున్నది. కావున సంఘ సభ్యులందరూ తమతమ ఋణములు, డిపాజిట్లకు సంబంధించి విచారణాధికారి వద్ద ఆఫీస్ పనివేళలలో ది. 13-02-2026 సా॥ 5 గంటలలోపు రుజువు పరచుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

Ch.రవికుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్
గన్నవరం మరియు విచారణ అధికారి
ది. చిత్తరంజన్ LSCS లిమిటెడ్, నెం.H 993, కలవపాముల

విశ్రాంత ఉపాధ్యాయురాలి శరీరదానం

ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రికి నేత్రాలు..


వసుమతి

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లిలో విశ్రాంత ఉపాధ్యాయురాలు, వక్కలగడ్డ కమలానెహ్రూ మహిళా మండలి నాయకురాలు పరుచూరి వసుమతి(86) గురువారం రాత్రి మృతి చెందారు. వసుమతి కోరికపై నేత్రదానం, శరీరదానం చేసేందుకు కుటుంబసభ్యులు నిర్ణయం తీసుకున్నారు. కుమార్తెలు మాకినేని వెంకటరమణ-దుర్గాప్రసాద్, వెలివోలు ఇందిర-విద్యాసాగర్‌లు వసుమతి భౌతికకాయాన్ని వైద్య విద్యార్థుల పరిశోధనల కోసం పిన్నమనేని సిద్ధార్థ మెడికల్ కళాశాలకు దానం చేశారు. నాగాయలంకకు చెందిన సుదర్శి మానవతా సేవా సంస్థ ద్వారా అవయవదానం చేసినట్లు బంధువులు తెలిపారు. చల్లపల్లి వాసవీక్లబ్ ఆధ్వర్యంలో ఎల్వీ ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది విచ్చేసి కార్నియాలను సేకరించినట్లు తెలిపారు. వసుమతి భౌతికకాయానికి సీపీఐ నేతలు హనుమానుల సురేంద్రనాథ్ బెనర్జీ, గుత్తికొండ రాము, అట్లూరి వెంకటేశ్వరరావు, పాలడుగు రత్నబాబు, తదితరులు నివాళులర్పించారు.

91.9FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజ్ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008003297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించిఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

EDUCATION

Prabhas College, Vja: Dist/Online: MBA/ MCA- (63k), BBA/ BCA.(78K), MA, M.Com, M.Sc, M.LIS, BA, B.COM, Adms. L.dt : 28-2-26. ✆ 94418 02525, 99634 72819

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

రామిశెట్టి ప్రాపర్టీస్ నేషనల్ హైవే ఫేసింగ్ గేటెడ్ కమ్యూనిటీ CRDA అప్రూవ్ లేఅవుట్స్‌తో పరిటాల, కంచికచర్ల, పామర్రు ఏరియాలలో ఓపెన్ ప్లాట్లు కలవు ✆ 99481 10645

BOOK YOUR COLOUR CLASSIFIED
₹1200/-
(5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

FLAT FOR SALE

Paradise: 2/3BHK Flat at Paradise, Hayathnagar near LB Nagar. Gated Community with Club House & Amenities 2BHK From Rs.52 Lacs onwards. Modi Builders-76771 20120.

HOUSE FOR SALE

292 గజాలలో G+1 బిల్డింగ్ 3500SFt Fully Renovated Funtimes ప్రక్కన, మారుతి కోపరేటివ్ కాలనీ వద్ద అమ్మకం. ✆98854 42812

PLOT FOR SALE

పైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16 య॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ॥ రోడ్ ఫేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్‌లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ గ॥ 21,500/- Hyma Prasad ✆ 99596 45468

రాజధాని అమరావతి, ఔటర్ రింగ్ రోడ్డు, కొత్త రైల్వేలైన్, ఇళ్ళ ప్రక్కన సెంటు కేవలం 2,49,999/- కొద్ది ప్లాట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 84989 73586.

AP రాజధాని అమరావతి ప్రక్కన కంతేరులో శ్రీభ్రమరా ఆనంద విహార్-2లో CRDA అప్రూవ్ 50x62 344 చ॥గ W/F ప్లాట్ అమ్మకం 96763 58196

JOBS

Wanted: Telecallers for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. ✆ +91 90103 63377.

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10ఆపై చదివి 30 సంలోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర॥✆ 81798 68999.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆76599 88728

Wanted Accountant & Receptionist for Zoya Labs (Homoeo Div) Moghalraj puram VJA. Send Resume to zoyalabs@gmail.com or ✆98495 83667.

Wanted Team Leaders/ Data Entry/ HR Manager Salary: 10K To 20K. Timing: 9.30 To 6.30. ✆ 99080 98305.

Lakshmi Spares Corporation, Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers Qul: B.Tech/ Diploma Location: Krishna, Guntur & Prakasam Districts. Note: Complete field work please send your resumes to Mail ID:hr.lakshmispares@gmail.com 90325 74443

Hiring Now: Finger6 Architects, Vijayawada. Vacancy: Architect, Civil Engineer, Freshers/ Experienced can apply. ✆90630 26178, Mail- Id: stepinfinger6@gmail.com

ప్రముఖ AD AGENCYలో పనిచేయుటకు Computer Operator, Marketing Executive, Corel Draw Designer, Supervisor కావలెను. ✆ 98665 01439.

ఎన్టీఆర్ & కృష్ణ జిల్లాల్లో బ్యాంకింగ్ అనుబంధ సంస్థలో కలెక్షన్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం+ ఫ్రెషర్స్. టూ వీలర్. 90322 31756, 86393 28227

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN VIJAYAWADA, GUNTUR, HYDERABAD.
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

VJA, గాంధీనగర్ హోటల్ రూమ్స్‌లో పనిచేయుటకు M/F అనుభవంకల్గి డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్ గల రిసెప్షనిస్టులు, మల్టీపర్పస్ స్టాఫ్, స్వీపర్స్ కావలెను. 81256 69996.

మా CRDA అప్రూవ్డ్ ప్లాట్లు సేల్స్ చేయుటకు ఉద్యోగులు, నిరుద్యోగులు, LIC ఏజెంట్లు, గృహిణులు, ఫ్రెషర్స్ కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 99082 27609.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ను/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

నున్న దగ్గర ఫాంహౌస్‌లో పనిచేయుటకు హౌస్ కీపర్లు:5, మేనేజర్+ సూపర్‌వైజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ 90005 83508

లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. విజయవాడ 1టౌన్ వస్త్రలత క్లాత్ షాపులో పనిచేయుటకు, బిల్లింగ్ చేయుటకు అకౌంట్స్ తెలిసిన విజయవాడ లోకల్ వారు మాత్రమే సంప్రదించండి. ✆ 92464 74109.

వామకుంట గ్రామం తిరువూరు మండలం ఖమ్మం దగ్గర DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. లేడీస్ & జెంట్స్ ✆96422 23242

ACCOUNTING

Accountant with 5 years experience to work in Jharkhand construction site. WhatsApp resume to: 95023 93999.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 96698 41000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

నీటి నాణ్యత, మేత యాజమాన్యంపై శిక్షణ

మాట్లాడుతున్న మత్స్యశాఖ శాస్త్రవేత్త యశ్వంత్‌కుమార్

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మాజేరులో చేపలు, రొయ్యల చెరువుల్లో నీటి నాణ్యత, మేత యాజమాన్యంపై శిక్షణను మంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మత్స్యశాఖ శాస్త్రవేత్త జె.యశ్వంత్‌కుమార్ పాల్గొని చేపలు, రొయ్యల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను వివరించారు. చెరువుల్లో నీటి నాణ్యత, మేత యాజమాన్యంపై సూచనలు చేశారు. మత్స్య అభివృద్ధి అధికారి శేఖర్, అసిస్టెంట్ నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

ధర వరలు

టమాట 15, వంగ 20, బెండ 30, పచ్చిమిర్చి 34, కాకర 32, క్యాబేజీ 16, క్యారెట్ 26, దొండ 42, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 32, దోస 32, సొర 10/ 08, అరటికాయ 7/6, చిక్కుడు 25, బీర 28, చామదుంప 26, ముల్లంగి 12/10, కంద 38, బీట్‌రూట్ 26, కీరదోస 38, బీన్స్ 50, క్యాప్సికం 60, అలసందలు 24, చిలకడదుంప 30, కొత్తిమీర 12/06, పుదీనా 15/05 శనివారం ఉదయం 7 గంటల వరకు ఈ ధరలే వర్తిస్తాయి. ఏమైనా సమస్యలు ఉంటే ఎస్టేట్ అధికారి బలి చక్రపాణి ఫోన్ 91823 61295లో సంప్రదించవచ్చు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

సినిమాలు

రేవతి: ఓంశాంతి శాంతి శాంతి
మినీరేవతి: అనగనగా ఒక రాజు
సిరికృష్ణ: మన శంకర వరప్రసాద్
సిరివెంకట్: చిరంజీవ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

స్పందన: ✦ మచిలీపట్నంలోని వలందపాలెం వసతి గృహం సమీపంలో ప్రధాన రహదారి పక్కన చెత్త పేరుకుందని ఆ ప్రాంతవాసులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై వారు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందిని పంపించి చెత్తను తీయించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించి సమస్య తీర్చారు.

✦నగరంలోని గాంధీనగర్ అంతర్గత డ్రెయిన్‌లో పూడిక తొలగించడం లేదని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా అధికారులకు తెలుపగా వారు స్పందించి పూడిక తీయించేలా చర్యలు తీసుకుని సమస్యను పరిష్కరించారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

పనులు త్వరగా పూర్తి చేయాలి

పెడన గ్రామీణం : మండలంలో ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు మార్చి 10లోపు పూర్తి చేయాలని వీబీజీ రాంజీ ఏపీఎం అజయ్ తెలిపారు. రోడ్లు, పశువుల షెడ్లు, ఇతర నిర్మాణాలు, ఉపాధి హామీ పనులు పూర్తి చేసి బిల్లులు అప్‌లోడ్ చేయాలని సూచించారు. కొత్తగా అమల్లోకి రానున్న పథకానికి సంబంధించి 24 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించినట్లు చెప్పారు. ఈ సీజన్‌లో 125 రోజుల పని దినాలు ఉండే విధంగా ప్రణాళిక రూపొందించినట్లు వివరించారు.

మాటల్లోనే... స్వచ్ఛ సంకల్పం

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

బందరులోని డంపింగ్ యార్డు సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని కూటమి ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. దీంతో యార్డులోని చెత్తను బయోమైనింగ్ చేసే పనులు చేపట్టారు. అక్టోబరు నాటికి చెత్తను పూర్తి స్థాయిలో తొలగించాలని సర్కారు ఆదేశించినా ఇప్పటికీ పూర్తి కాని పరిస్థితి. ఎప్పటికప్పుడు గడువు పెంచుతూ వెళ్లడం తప్పా తరలింపు ప్రక్రియ పూర్తికాక పోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

గడువు పొడిగింపు..: ఇందులో 50 వేల మెట్రిక్ టన్నుల చెత్త ఉంటుందని అధికారులు తొలుత అంచనా వేశారు. తర్వాత 65 వేల మెట్రిక్ టన్నులకు పైగా ఉంటుందని లెక్కించారు. దాన్ని తొలగించేందుకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రూ.3.75 కోట్లు కేటాయించగా పనులు ప్రారంభించారు. కానీ అనుకున్న సమయానికి పనులు పూర్తి కాకపోవడంతో గడువు పొడిగిస్తూ వస్తున్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ప్రతినిధులు, నగరపాలక సంస్థ అధికారులు పర్యవేక్షించడం, సమీక్షిస్తూనే ఉన్నా ఆశించిన స్థాయిలో పనులు సాగడం లేదు. బయోమైనింగ్ ద్వారా వేరు చేసిన వ్యర్థాలు, ఎరువు ఇంకా యార్డులోనే గుట్టలుగా ఉంది.

ఈ పరిస్థితులు చూస్తుంటే..: డంపింగ్ యార్డులోని వ్యర్థాలన్నింటినీ తొలగించి ఆ ప్రాంతంలో ఉద్యానవనం ఏర్పాటు చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర ఇటీవల ప్రకటించారు. ఈ పరిస్థితులు చూస్తుంటే ఇంకా ఎప్పుడు తొలగిస్తారో? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నగరంలో చెత్త సమస్యను పరిష్కరించేందుకు ఇళ్ల నుంచి వచ్చే దాన్ని డంపింగ్ యార్డుకు తీసుకెళ్లకుండా సరాసరి జిందాల్ ప్లాంట్‌కు పంపించేలా చర్యలు తీసుకున్నారు. నగరపాలక సంస్థకు చెందిన రెండు చిన్న కంపాక్టర్లతో 27 మెట్రిక్ టన్నుల చెత్తను తరలిస్తుండగా ఇటీవల ప్రభుత్వం మరో రెండు కంపాక్టర్లు కేటాయించింది. వీటి ద్వారా అదనంగా మరో 70 మెట్రిక్ టన్నుల చెత్తను తరలిస్తున్నారు. అయితే యార్డులోని వ్యర్థాలు గుట్టలుగా ఉండటం, కంపాక్టర్లు రావడానికి ఆలస్యం కావడంతో వివిధ ప్రాంతాల నుంచి సేకరించిన చెత్తను రహదారి పక్కనే వేస్తున్నారు.

పాక్లెయిన్‌తో వ్యర్థాలను కంపాక్టర్‌లో నింపుతున్న కార్మికులు

దీనిపై ఈ పనులు పర్యవేక్షిస్తున్న ప్రజారోగ్య విభాగ డీఈ ప్రవీణ్ 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. నెలరోజుల్లోపు పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యర్థాలను త్వరితగతిన తరలించేలా సంబంధిత గుత్తేదారులను కూడా ఆదేశించామని చెప్పారు.

నగరంలోని జనాభా	1.80 లక్షలు
మొత్తం గృహాలు	56 వేలు
ప్రతిరోజూ వచ్చే చెత్త	84 టన్నులు
డంపింగ్ యార్డులోని మొత్తం వ్యర్థాలు	65,861 (టన్నులు)
ఇప్పటి వరకు తరలించింది	27,000

నగర వ్యాప్తంగా దోమల నివారణకు కృషి

సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ బాపిరాజు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : నగర వ్యాప్తంగా దోమల నివారణ చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్‌వీవీఎస్ బాపిరాజు సిబ్బందిని ఆదేశించారు. శుక్రవారం ఆయన నగరంలోని పలు డివిజన్లలో చేపట్టిన దోమల మందు పిచికారీ ప్రక్రియను పరిశీలించారు. సిబ్బంది ఆయా డివిజన్‌లలో సక్రమంగా పిచికారీ చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని హెచ్చరించారు. కూటమి నాయకులు చిన్నం సురేష్, అంకెం రాము, ఊసా చంటి, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో కూటమి ప్రభుత్వం

బంటుమిల్లి, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ అన్నారు. అందులో భాగంగానే ప్రజా దర్బార్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెదేపా మండల కార్యాలయం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వారి నుంచి దరఖాస్తులు స్వీకరించారు. పలువురు వారి వ్యక్తిగత సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత శాఖ అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరించారు. డీసీ ఛైర్మన్ బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, భూపతి రమేష్, నజీర్, సంకర మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యను ఎమ్మెల్యే కృష్ణప్రసాద్‌కు వివరిస్తున్న అముదాలపల్లి మహిళలు

ప్రత్యేక అవసరాల చిన్నారులకు సేవలు

విద్యార్థికి బహుమతి అందిస్తున్న కుముదినిసింగ్ తదితరులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : ప్రత్యేక అవసరాల చిన్నారులకు ప్రభుత్వం అనేక సేవలు అందిస్తుందని సమగ్ర శిక్షా ఏపీసీ కుముదినీసింగ్ అన్నారు. శుక్రవారం నగరంలోని తిలక్ కల్యాణ మండపంలో భవిత ప్రత్యేక అవసరాల చిన్నారులకు జిల్లా స్థాయి ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. ఇందులో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభ చాటుకున్నారు. పోటీల్లో విభాగాల వారీగా విజేతలకు కుముదినీ సింగ్ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. భవిత కేంద్రాల్లో చిన్నారులకు ప్రత్యేక తర్ఫీదు అందించడంతో పాటు పలు ప్రోత్సాహకాలు అందించడం జరుగుతుందన్నారు. సహిత విద్య సమన్వయకర్త కళ్లేపల్లి ఏడుకొండలు, సీఎంఓ రమేష్, ఎఎంఓ కోఆర్డినేటర్ సుభాన్, అధికారులు నగేష్, రామకృష్ణ, సీతామహాలక్ష్మి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

పెడన, న్యూస్‌టుడే : బందరులో నిర్వహించిన జిల్లా స్థాయి పోటీల్లో పెడన విద్యార్థులు తరంగిణీ అహల్య, ఎన్. శశికళ, పి. మహేశ్వరీ, కె. నాగ కావ్య ప్రతిభ చూపి బహుమతులు సాధించినట్లు ఎంఈవో సలోమి తెలిపారు. సమన్వయకర్తలు అబ్దుల్ హమీద్, ఎన్. శ్రీరమ్య విజేతలను అభినందించారు.

పసుపు దళం.. కదిలిన క్షణం

ర్యాలీలో బారులు తీరిన వాహనాలు

బాబాప్రసాద్‌ను సత్కరిస్తూ..

గూడూరు మండలం నుంచి..

మచిలీపట్నం కార్పొరేషన్, గూడూరు, న్యూస్‌టుడే : నిమ్మకూరులో శుక్రవారం నిర్వహించిన తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి బందరు, పెడన నియోజకవర్గాల నుంచి అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. బందరు మండలం కానూరుకు చెందిన గోపు సత్యనారాయణ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ప్రమాణస్వీకారం చేయడానికి వెళ్తున్నందున భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. తెదేపా నాయకులు టపాసులు కాల్చి సత్యనారాయణను గజమాలతో సత్కరించారు. గూడూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి కూటమి నాయకులు ద్విచక్ర వాహనాలతో ర్యాలీగా వెళ్లారు.

బందరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సత్యనారాయణ, నాయకులు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : మున్సిపల్ మాజీ ఛైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా బందరు నియోజకవర్గానికి చెందిన వివిధ ప్రాంతాలకు చెందిన నాయకులు ఆయన్ను సత్కరించి అభినందించారు.

కృత్తివెన్ను, న్యూస్‌టుడే : మండలానికి చెందిన కూనసాని వెంకటరత్నరావు(చిన్న) తెదేపా జిల్లా అధికార ప్రతినిధిగా ప్రమాణ స్వీకారం చేశారు. పెడన నియోజకవర్గం నుంచి చిన్న ఒక్కరికే ఈ అవకాశం లభించడం గమనార్హం.

దివ్యాంగులకు మినహాయింపు ఇవ్వాలి

డీఈవోకి వినతిపత్రం ఇస్తున్న యూటీఎఫ్ నాయకులు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే : పది పరీక్షల విధులు కేటాయించేటప్పుడు దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, చంటి పిల్లల తల్లిదండ్రులు, పదవీ విరమణకు దగ్గరగా ఉన్నవారు, దివ్యాంగులకు మినహాయింపు ఇవ్వాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కోరారు. ఈ మేరకు పలు సమస్యలతో కూడిన వినతిపత్రాలను డీఈవో యూవీ సుబ్బారావుకు శుక్రవారం అందించారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎండీ షౌకత్ హుస్సేన్, బి.కనకారావు, తెలుగునాడు ఉపాధ్యాయ సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైతేపల్లి దాను, జిల్లా అధ్యక్షుడు బొకినాల కృష్ణ, ఎస్టీయూ(257) జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అంబటిపూడి సుబ్రహ్మణ్యం, వి.సాంబశివరావు వినతిపత్రాలు అందించిన వారిలో ఉన్నారు.

9న నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా

గుడివాడ(సత్యనారాయణపురం): పట్టణంలోని కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 9న ప్రధాన మంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తామని ప్రిన్సిపల్ ఓ.మంజులాదేవి తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి ప్రారంభమయ్యే మేళాలో ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారు. ఐటీఐలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటోలతో హాజరు కావాలన్నారు.

వృథాగా నీరు.. మారదా తీరు

నగరంలోని బైపాస్ రోడ్డులో నిజాంపేట సమీపంలో పైపులైను వాల్వ్ వద్ద ఏర్పడిన లీకు నుంచి తాగునీరు వృథాగా పోతోంది. ఎప్పటి నుంచో ఇలా ఉన్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఆ లీకు నుంచి వచ్చే నీరు అంతా డ్రెయిన్‌లో చేరుతోంది. ఇలా వివిధ ప్రాంతాల్లో తాగునీరు వృథాగా పోవడంతో శివారు ప్రాంతాల ప్రజలకు సక్రమంగా నీరు అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి లీకులకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

అధ్వానంగా.. డ్రెయిన్

గూడూరు పఠాన్‌పేట మసీదు ప్రాంతంలోని డ్రెయిన్ పిచ్చిమొక్కలతో అధ్వానంగా ఉంది. అసంపూర్తిగా ఉన్న దానిపై పర్యవేక్షణ లేక అస్తవ్యస్తంగా మారింది. కనీసం ఉన్నంత వరకు అయినా వినియోగంలోకి తెచ్చి మిగిలిన ప్రాంతంలో కచ్చా డ్రెయిన్ తవ్వినా స్థానికులు ఎదుర్కొంటున్న మురుగు సమస్య పరిష్కారమవుతోంది. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా స్పందించి డ్రెయిన్ పొడవునా ఉన్న పొదలు తొలగించి వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. - గూడూరు

చెట్ల కొమ్మల వ్యర్థాలు.. ఇలా ఎన్నాళ్లు!

నగరంలోని 45వ డివిజన్ సచివాలయ సమీపంలో చెట్ల కొమ్మల వ్యర్థాలను గుట్టగా వేసి నెలలు గడుస్తున్నా వాటిని తొలగించకపోవడంపై ఆ ప్రాంతవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. స్థానికులు, రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. వాటిని తొలగించాలని ఇప్పటికే పలు మార్లు సచివాలయ సిబ్బంది, నగరపాలక సంస్థ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి వాటిని తొలగించేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

అల్లుకున్న తూడు.. పట్టదా గోడు?

బందరు మండలంలోని సుల్తానగరం డ్రెయిన్‌లో తూడు దట్టంగా అల్లుకుంది. దీని పొడవునా గుర్రపు డెక్క వ్యాపించడంతో మురుగు పారక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. సుల్తానగరం పరిసర గ్రామాలు, గూడూరు మండలంలోని కోకనారాయణపాలెం తదితర గ్రామాల ఆయకట్టు నుంచి వచ్చే మురుగంతా దీని ద్వారానే శివగంగ డ్రెయిన్‌లో కలుస్తోంది. అధికారులు స్పందించి ఈ వేసవిలోనైనా పూడిక తొలగింపు పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయా ప్రాంతాల వారు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

ఉత్సవాలు...ప్రత్యేక పూజలు

మచిలీపట్నం(గొడుగుపేట): నగరంలోని పలు ఆలయాల్లో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉల్లింగిపాలెంలోని దొంతులమ్మ ఆలయ వార్షిక మహోత్సవాల్లో భాగంగా అమ్మవారికి విశేష పూజలు జరిపించారు. ఈ మేరకు భక్తులు ఆలయం ఎదుట తీర్చిదిద్దిన ఓంకార ఆకృతి ఆకట్టుకుంది. సాయంత్రం నిర్వహించిన భక్తిగీతాలాపన కార్యక్రమం అలరించింది. పోతేపల్లి జ్యూయలరీ పార్కు ప్రాంతంలోని విజయ కనకదుర్గ ఆలయంలో నిర్వహించిన పూజల్లో భక్తులు పాల్గొనగా సత్యసాయి సేవా సమితి ప్రతినిధులు సేవా కార్యక్రమాలు చేపట్టారు.

దొంతులమ్మ వారు

మచిలీపట్నం(గొడుగుపేట), న్యూస్‌టుడే : నగరంలోని ఈడేపల్లి ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో స్వామి వారి నల్లరాతి విగ్రహ ప్రతిష్ఠ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం విశేష పూజలు చేశారు. సువర్చలా, ఆంజనేయ స్వామి కల్యాణ క్రతువును వేద పండితుల ఆధ్వర్యంలో నిర్వహించగా భక్తులు పాల్గొన్నారు.

బంటుమిల్లి, న్యూస్‌టుడే : పెదతుమ్మిడిలో శ్రీపార్వతి సమేత అగస్త్యేశ్వర స్వామి ఆలయం వద్ద వార్షిక కల్యాణోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఆలయ కమిటీ ఛైర్మన్ మట్టా విజయలక్ష్మి, నాగబాబు దంపతుల పర్యవేక్షణలో ఆలయ అర్చకులు సోమరాజుపల్లి ఈశ్వర శర్మ, సాయిలు ప్రత్యేక పూజలు చేశారు. జల్లూరి శరభయ్య గుప్త, భక్తులు పాల్గొన్నారు.

ఈడేపల్లి: కల్యాణ పూజలు చేస్తున్న దంపతులు

ఉల్లింగిపాలెం : అలరించిన భక్తి సంగీత విభావరి

★ బంటుమిల్లిలోని శ్రీగంగా పార్వతీ చంద్రమౌళేశ్వర స్వామి ఆలయం వద్ద చండీహోమం, మహిళలతో లలితా సహస్రనామ సహిత కుంకుమార్చన నిర్వహించారు.

కృత్తివెన్ను: కృత్తివెన్ను పల్లెపాలెంలో శుక్రవారం అయోధ్య దివ్య రామమందిర ధర్మప్రచార రథంతో ప్రచారం నిర్వహించారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా ధర్మప్రచార సహప్రముఖ్ బస్వాని నీలాజలం, హిందు భక్తులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను పల్లెపాలెంలో ప్రచార రథం వద్ద భక్తులు

సార్వత్రిక సమ్మె జయప్రదం చేయండి

పెడన, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కార్మిక చట్టాలను నిరసిస్తూ ఈ నెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో జిల్లా వ్యాప్తంగా హమాలీ వర్కర్స్ పాల్గొంటారని హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.ప్రసాద్ చెప్పారు. సమ్మెకు సంబంధించిన నోటీసును శుక్రవారం పెడనలో పలువురు యజమానులకు అందజేశారు. అసంఘటిత కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు, ప్రభుత్వ గోదాములు, సంస్థల్లో పని చేస్తున్న కార్మికులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించడం తదితర డిమాండ్లను ప్రభుత్వం ముందు ఉంచినట్లు తెలిపారు. సీఐటీయూ పెడన మండల కార్యదర్శి పంచల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

యజమానులకు నోటీసు అందజేస్తున్న కార్మికులు

బంటుమిల్లి, న్యూస్‌టుడే : సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ, రైతు, పలు ప్రజా సంఘాల నాయకులు పిలుపు నిచ్చారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక గుండాబత్తుల ఆంజనేయులు స్మారక భవనంలో సీఐటీయూ మండల కార్యదర్శి మాజేటి శివశ్రీనివాసరావు అధ్యక్షతన వివిధ ప్రజా సంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. కేంద్రంలో భాజపా ప్రభుత్వం వ్యవహరిస్తున్న కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రతి ఒక్కరు పోరాడాలని కోరారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు, లంకదాసుల అజయ్‌ఘోష్, ఉదయభాస్కర్, సుజ్ఞానం జనార్దనరావు, పొదిలి వెంకన్న, బొడ్డు నాగరాజు, కస్తూరి తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలతో నాయకులు

నందమూరు యువకుడికి అభినందన

సుబ్రమణ్యేశ్వరరావు

పెడన, న్యూస్‌టుడే : పెడన మండలం నందమూరు గ్రామ యువకుడు పరసా సుబ్రమణ్యేశ్వరరావు గ్రూప్- 2లో ఏఎస్‌వో ఉద్యోగం సాధించారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన ఇతను ఇంజినీరింగ్ పూర్తి చేసిన తర్వాత ఇంటి వద్ద నుంచే గ్రూపు పరీక్షలకు సిద్ధమై ఉద్యోగం పొందారు. తల్లిదండ్రులు పరసా భాస్కరరావు, లక్ష్మీనాంచారమ్మ సాధారణ రైతులు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన ఈ యువకుడు తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించడాన్ని పలువురు ప్రశంసించారు. గ్రూప్- 1 తమ లక్ష్యమని సుబ్రమణ్యేశ్వరరావు తెలిపారు.

బూడిద తెగులు నివారణకు చర్యలు

సుల్తానగరం (మచిలీపట్నం రూరల్): మండల పరిధి సుల్తానగరంలోని మినుము పొలాలను మచిలీపట్నం వ్యవసాయ పరిశోధన స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ కె.నాగేంద్రరావు, మండల వ్యవసాయాధికారి ఎం.రామ్‌కుమార్ శుక్రవారం పరిశీలించారు. కొన్ని పొలాల్లో బూడిద తెగులు ఉన్నట్లు గుర్తించారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గడం, మంచు, చలి వాతావరణం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుందని నాగేంద్రరావు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అసిస్టెంట్ జ్యోతి, రైతులు పాల్గొన్నారు.

మినుము పంట పరిశీలిస్తున్న నాగేంద్రరావు

రేషన్ దుకాణం సీజ్

మొవ్వ (కూచిపూడి): మొవ్వలోని రెండో నెంబరు రేషను దుకాణాన్ని అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఆ దుకాణదారుడుపై స్థానికుడు, తెదేపా మండల కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీకృష్ణ జిల్లా అధికారులకు గ్రీవెన్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. తనిఖీకి వచ్చిన సివిల్ సప్లై అధికారులు ఆ షాపునకు తాళం వేసి ఉండటంతో డీలరు శ్రీనివాసరావుకు ఫోను చేశారు. ఆయన స్పందించకపోవటంతో తహసీల్దారు మస్తాన్ పర్యవేక్షణలో సీజ్ చేశారు. శ్రీనివాసరావు మండల రేషన్ షాపు డీలర్ల సంఘానికి ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

దేవాలయ అభివృద్ధి పనులు ప్రారంభం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే : కొమరవోలులోని శ్రీ అమర లింగేశ్వర దుర్గా నాగేశ్వర స్వామి ఆలయాభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని మాజీ సర్పంచి హరిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరి సహకారంతో విజయవాడ కనక దుర్గమ్మ ఆలయ ట్రస్టు ద్వారా ఆలయానికి మరమ్మతులు నిర్వహిస్తున్నారన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ఉద్యోగుల సంక్షేమానికి నిరంతరం కృషి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఎల్ఐసీ కార్యాలయం వద్ద కొత్తగా ఏర్పడిన ఐఎన్‌టీయూసీ శాఖ నాయకులు ఏర్పాటు చేసిన జెండా దిమ్మె, సంఘ పతాకాన్ని ఆలిండియా అధ్యక్షుడు వి. నరసింహన్ ఆవిష్కరించి ప్రసంగించారు. సంఘ చరిత్రను వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసే సంఘం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సంఘం ఉపాధ్యక్షుడు శోభన్‌కుమార్, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి యు.వి.రమణ, డివిజన్ అధ్యక్షుడు ఎల్.వి.ఎల్.ఎన్.శాస్త్రి, స్థానిక బ్రాంచి మేనేజర్ ఎ.హరిప్రసాద్, కార్యదర్శి వై.వి.రమణమూర్తి, అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న అధ్యక్షుడు నరసింహన్

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తోందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కురుమద్దాలి గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. పామర్రు, పెనమలూరు, గుడివాడ, తదితర నియోజకవర్గాలకు చెందిన 116 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇంటర్వ్యూలు నిర్వహించగా వారిలో 60 మంది ఎంపికయ్యారు. ఎమ్మెల్యే సోదరుడు వర్ల చైతన్య, పామర్రు డీసీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, రమేష్, కార్యదర్శి భార్గవి, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి మధు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గుణరంజన్, సిబ్బంది చంద్రశేఖర్, వినయ్‌కాంత్, మనోజ్, కావ్య, దిలీప్ పాల్గొన్నారు.

ధ్రువపత్రాలు అందుకున్న వారితో అధికారులు, ప్రజా ప్రతినిధులు

పాస్‌పోర్ట్ పోయినది
కోళ్ల A.K.P. గోపాలకృష్ణమూర్తి, S/o. వెంకటేశ్వర్లు పేరుతో గల ఇండియన్ పాస్‌పోర్టు నెం. J 8359378 రు గల ఒరిజినల్ గూడూరు మండలం, కంచా కోడూరులో పోయినది. దొరికినవారు తెలుపగలరు,
✆ 99080 39452

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

నీటి నాణ్యత, మేత యాజమాన్యంపై శిక్షణ

మాట్లాడుతున్న మత్స్యశాఖ శాస్త్రవేత్త జె.యశ్వంత్‌కుమార్

చల్లపల్లి, న్యూస్‌టుడే: చల్లపల్లి మండలం మాజేరులో చేపలు, రొయ్యల చెరువులలో నీటినాణ్యత, మేత యాజమాన్యంపై శిక్షణను ఘంటశాల కృషివిజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. మత్స్యశాఖ శాస్త్రవేత్త జె.యశ్వంత్‌కుమార్ పాల్గొని చేపలు, రొయ్యల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెలకువలను వివరించారు. చెరువులలో నీటి నాణ్యత, మేత యాజమాన్యంపై సూచనలు చేశారు. మత్స్య అభివృద్ధి అధికారి శేఖర్, అసిస్టెంట్ నరేంద్ర, రైతులు పాల్గొన్నారు.

కాలనీ పేరు ఎన్టీఆర్ నగర్‌గా మార్పు

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: 'నవరత్నాలు-అందరికీ ఇళ్లు' పథకం పేరిట పూర్తి చేసిన, చేస్తున్న కాలనీలకు 'పీఎం ఏవై-ఎన్టీఆర్ నగర్' పేరు పెట్టాలంటూ కూటమి ప్రభుత్వం గృహనిర్మాణ శాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటి వరకూ వీటిని జగనన్న కాలనీలుగా వ్యవహరిస్తున్నారు. ఈ ఆదేశాలు 2025 జనవరిలోనే ఇచ్చినా ఎక్కడా ఈ పేర్లతో బోర్డులు ఏర్పాటు చేయలేదు. గుడ్లవల్లేరు పంచాయతీ ఎట్టకేలకు శుక్రవారం ఈ పేరుతో బోర్డును ఏర్పాటు చేయడం విశేషం.

అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణం వేగవంతం చేయాలి

పనుల్ని పరిశీలిస్తున్న కమిషనర్ మనోహర్ తదితరులు

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: అర్బన్ హెల్త్ సెంటర్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ సింహాద్రి మనోహర్ ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న భవనాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఎన్టీఆర్ కాలనీ, ధనియాలపేటలోని హెల్త్ సెంటర్ల పనులు గడువులోపు నూరు శాతం పూర్తి కావాలని, పనుల నాణ్యతలో రాజీ పడరాదని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇంజినీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి

మోపిదేవి, న్యూస్‌టుడే: చదువుల తల్లి సరస్వతి కటాక్షం ఉంటేనే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని తపాల శాఖాధికారి సింహాద్రి రామ లింగేశ్వరరావు, మోపిదేవి ఎస్.ఐ గౌతమ్‌కుమార్ పేర్కొన్నారు. గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలల వార్షికోత్సవం శుక్రవారం రాత్రి జరిగింది. ఉదయం సర్పంచ్ నందిగం మేరీరాణి జాతీయ పతాకం ఎగురవేశారు. ప్రధానాచార్యులు కేవీ రవి మాట్లాడుతూ పది పరీక్షల్లో నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతిభాపాటవ విజేతలకు బహుమతులు అందించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్సైను సత్కరించారు. రావి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సై గౌతమ్‌కుమార్‌ను సత్కరిస్తున్న ప్రధానాచార్యులు, తదితరులు

ఆలయ అభివృద్ధికి చర్యలు

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: కొమరవోలులోని శ్రీ అమరలింగేశ్వర దుర్గా నాగేశ్వరస్వామి ఆలయాభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయని మాజీ సర్పంచి హరిబాబు తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ ట్రస్టు ఛైర్మన్ నారా భువనేశ్వరి సహకారంతో విజయవాడ కనక దుర్గమ్మ ఆలయ ట్రస్టు ద్వారా ఆలయానికి మరమ్మతులు నిర్వహిస్తున్నారన్నారు.

వృద్ధులకు అన్నదానం

పామర్రు, న్యూస్‌టుడే: స్థానిక మచిలీపట్నం రోడ్డులోని వాసవీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు దివంగత పరిశ దిలీప్ కుమార్ వర్ధంతిని పురస్కరించుకుని దిలీప్ కుమార్ ఛారిటబుల్ ట్రస్టు అధినేత నాంచారయ్య, రత్నమాలతి దంపతులు అన్నదానం చేశారు. ఆశ్రమం నిర్వాహకుడు భరతుడు, శివయ్య, భాస్కరరావు, కుమార్, వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.

9న నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: పట్టణంలోని కేబీఆర్ ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో ఈ నెల 9న ప్రధానమంత్రి నేషనల్ అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహిస్తామని ప్రిన్సిపల్ ఓ. మంజులాదేవి తెలిపారు. ఉదయం 10గంటల నుంచి ప్రారంభమయ్యే మేళాలో ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారు. ఐటీఐలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు, పాస్‌పోర్టు ఫొటోలతో హాజరు కావాలన్నారు.

ఏకీకృత కుటుంబ సర్వేకు సహకరించండి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలన మరింత పారదర్శకంగా పనిచేసేందుకు ఏకీకృత కుటుంబ సర్వే ఉపయోగపడుతుందని మున్సిపల్ కమిషనర్ సి.మనోహర్ పేర్కొన్నారు. పట్టణంలోని 33, 34, 35 వార్డుల్లో అమలవుతున్న కుటుంబ సర్వే ప్రగతిని శుక్రవారం పరిశీలించారు. అర్హులెవ్వరూ ప్రభుత్వ సంక్షేమ పథకాల నుంచి తప్పిపోకుండా చూడటమే ఈ సర్వే లక్ష్యమన్నారు. ప్రతి కుటుంబ వివరాలు ప్రభుత్వ రికార్డుల్లో కచ్చితంగా నమోదవుతుందన్నారు. పట్టణ ప్రాంతాల్లోని వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వచ్చినప్పుడు ప్రజలు సహకరించాలన్నారు.

పుప్పాలకు ఘన నివాళి

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పుప్పాల ఆంజనేయులు వర్ధంతి సందర్భంగా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రావి వెంకటేశ్వరరావు, పిన్నమనేని పూర్ణవీరయ్య, తదితరులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి శుక్రవారం ఘన నివాళులర్పించారు. గోకరకొండ బలరాం, జోగా సూర్యప్రకాశరావు, సింగిరెడ్డి గగారిన్, సానా భోగేశ్వరరావు, నరింహారావు, గుత్తా శివరామకృష్ణ, గోళ్ల సోమేశ్వరరావు. వాడరేవు రఘు తదితరులు పాల్గొన్నారు.

ఐలూరు ఘాట్‌లో సౌకర్యాలేవీ..

భక్తులు నడిచే ఘాట్ ముందు ఉన్న తూములు

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: ఐలూరు క్షేత్రంలో ఫిబ్రవరి 15న జరిగే మహాశివరాత్రి ఉత్సవానికి లక్ష మందికి పైగా భక్తులు దర్శనానికి వస్తారు. భక్తుల ఇబ్బందులు రాకుండా దేవాలయం వద్ద క్యూలైన్లు, బారికేడ్లు ఏర్పాటు చేయాలి. చాలా చోట్ల చెత్తతో చాలా అధ్వానంగా దుర్వాసన కూడా వస్తుంది. అలాగే భక్తులు నదీపాయలోకి వెళ్లే ఘాట్ ముందు పెద్దపెద్ద తూములు అడ్డంగా ఉన్నాయి. వాటిని వెంటనే తొలగించాలి. భక్తులకు జల్లు స్నానాలు చేసిన మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు సౌకర్యం కల్పించాలి. ప్రమాదకరమైన నీటి గుండాలు ఉన్న చోట్ల ఎర్ర జెండాలు ఏర్పాటు చేయాలి. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

నిమ్మకూరుకు పయనమైన అవనిగడ్డ, మోపిదేవి మండల తెదేపా నాయకులు

తరలివెళ్లిన తెదేపా శ్రేణులు

ర్యాలీని ప్రారంభిస్తున్న రమేష్‌చౌదరి

పెదపారుపూడి, న్యూస్‌టుడే: నిమ్మకూరులో జరిగిన కృష్ణాజిల్లా తెదేపా కమిటీ ప్రమాణ స్వీకారానికి మండలం నుంచి తెదేపా శ్రేణులు శుక్రవారం భారీగా తరలి వెళ్లారు. వెంట్రప్రగడలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్‌చౌదరి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.

రాష్ట్రంలో జగన్ రాక్షస క్రీడకు తెరతీశారు

మాట్లాడుతున్న జనసేన నాయకులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్రంలో జగన్ మోహన్‌రెడ్డి రాక్షస క్రీడకు తెరతీశారని జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు మత్తి వెంకటేశ్వరరావు, అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాల్‌రావు విమర్శించారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో కులం కుంపటి రగిల్చేందుకు అంబటి రాంబాబుతో ముఖ్యమంత్రి చంద్రబాబుపై బూతులు మాట్లాడించి వికృత క్రీడకు ఆజ్యం పోశారని విమర్శించారు. రాంబాబు కాపు కుల ప్రతిష్ఠను కాపాడే ఒక్క పనైనా చేశారా అని ప్రశ్నించారు. తిరుమల పవిత్రతతో రాజకీయం చేయడం మానుకోవాలని హితవు చెప్పారు. నాయకులు అన్నపరెడ్డి వెంకటస్వామి, బొప్పన భాను, కటికల వసంత్, బచ్చు శ్రీహరి, తుంగల నరేష్, తోట సోమశేఖర్, బచ్చు కృష్ణకుమారి పాల్గొన్నారు.

ఈ గుంతలను పూడ్పించరూ...

అగినపర్రు (పమిడిముక్కల), న్యూస్‌టుడే: అగినపర్రు నుంచి వీరంకిలాకు వెళ్లే మార్గంలో ఊరి మొదట్లో ఆర్అండ్‌బీ రోడ్డుపై ఇరుపక్కలా పడిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని పూడ్పించాలని అగినపర్రు, మామిళ్లపల్లి వాసులు కోరుతున్నారు. రోడ్డు కిందుగా ఉన్న తూములు పగిలిపోవటంతో ఈ గుంతలు ఏర్పడ్డాయన్నారు. ఒకరు ఈ గుంత కారణంగా పడిపోవటంతో అందులో ప్రస్తుతం హెచ్చరికగా పుల్లలు పెట్టారని తెలిపారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై డీఈవోకు వినతి

జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావుకు వినతిపత్రాన్ని అందజేస్తున్న తెలుగునాడు ఉపాధ్యాయ నేతలు

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలపై జిల్లా విద్యాశాఖాధికారి యు.వి.సుబ్బారావుకు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కైతేపల్లి దాస్ శుక్రవారం వినతిపత్రాన్ని అందజేశారు. మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు పెండింగ్ లేకుండా చేయాలని, ఉపాధ్యాయుల సీనియారిటీ లిస్టు అన్ని క్యాడర్ల వారీగా ఉన్నతీకరించాలన్నారు. తెలుగునాడు జిల్లా అధ్యక్షుడు బొకినాల కృష్ణ ఉన్నారు.

అవనిగడ్డ ఐఎన్‌టీయూసీ శాఖ ఆవిర్భావం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక ఎల్ఐసీ కార్యాలయం వద్ద కొత్తగా ఏర్పడిన ఐఎన్‌టీయూసీ శాఖ నాయకులు ఏర్పాటు చేసిన జెండా దిమ్మ, సంఘ పతాకాన్ని ఆలిండియా అధ్యక్షుడు వి.నరసింహన్ ఆవిష్కరించి ప్రసంగించారు. సంఘ చరిత్రను వివరించారు. ఉద్యోగుల సంక్షేమం కోసం నిరంతరం కృషిచేసే సంఘం అని పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. సంఘం ఉపాధ్యక్షుడు శోభన్‌కుమార్, మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి యు.వి.రమణ, డివిజన్ అధ్యక్షుడు ఎల్.వి.ఎల్.ఎన్.శాస్త్రి, స్థానిక బ్రాంచి మేనేజర్ ఎ.హరిప్రసాద్, కార్యదర్శి వై.వి.రమణమూర్తి, అధ్యక్షుడు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న అధ్యక్షుడు నరసింహన్

శ్రీకృష్ణదేవరాయలు మహోత్సవాలను జయప్రదం చేయండి

కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సాయిబాబు, తదితరులు

ఘంటసాల, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో శ్రీకాకుళేశ్వరస్వామి ఆలయం ప్రాంగణంలో ఈనెల 10, 11 తేదీలలో నిర్వహించే శ్రీకృష్ణదేవరాయలు మహోత్సవాలను జయప్రదం చేయాలని అవనిగడ్డ నియోజకవర్గ ప్రత్యేక అధికారి పి.సాయిబాబు అన్నారు. 15వ శతాబ్దంలో శ్రీకృష్ణదేవరాయలు శ్రీకాకుళంలో ఆంధ్రమహావిష్ణువును దర్శించి ఆలయంలో బసచేయగా స్వామివారు కలలో కన్పించి మహాకావ్యాన్ని రాయమని ఆదేశించారన్నారు. దీంతో ఆలయం ప్రాంగణంలో ఆముక్తమాల్యద గ్రంథరచనను రాయలు వారు ప్రారంభించారన్నారు. రాయలు వారి మహోత్సవాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు జయప్రదం చేయాలన్నారు. తహసీల్దార్ బి.విజయప్రసాద్, డిప్యూటీ ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు, ఏపీఎం శ్రీనివాసరావు, ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), ఎ.సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలకు తప్పని అవస్థలు

గుంతలు పడిన రహదారి

అవనిగడ్డ, న్యూస్‌టుడే: అవనిగడ్డ 8వ వార్డు నుంచి జగనన్న లేఅవుట్ మీదుగా ఎడ్లంక వెళ్లే రహదారిపై పలు ప్రదేశాలలో తారు రోడ్డు గుంతలు పడి అస్తవ్యస్తంగా తయారైంది. ఇప్పటికే ప్రజలు ఆ రోడ్డుపై రాకపోకలు సాగించడానికి అవస్థలు పడుతున్నారు. రహదారికి ఇరువైపులా మామిడి తోటలు ఉండటంతో రాత్రి సమయంలో విష సర్పాలు సంచరిస్తుంటాయని, వీధి దీపాలు పూర్తి స్థాయిలో వెలగకపోవడంతో మరింత ఇబ్బందికరంగా మారిందని జనం వాపోతున్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన నిధులు రూ.2.22 కోట్లతో 2009లో తారు రోడ్డుగా అభివృద్ధి చేశారు. ఆ తర్వాత తిరిగి అభివృద్ధికి నోచుకోలేదని లంక భూముల రైతులు, ఎడ్లంక వాసులు వాపోతున్నారు.

పొగ మంచుతో మాడుతున్న పూత

అవనిగడ్డలో కొన్నింటికి పూత, కొన్నింటికి పూతరాని మామిడి చెట్లు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: దివిసీమలో సుమారు వెయ్యి ఎకరాలలో మామిడి సాగుచేస్తుండగా కొన్ని చెట్లకు ఇప్పటికీ పూత రాలేదు. మరి కొన్ని చెట్లు విరగ బూశాయి. ఇటీవల పొగ మంచు ప్రభావంతో వచ్చిన పూత మాడిపోతోందని రైతులు ఆవేదన చెందుతున్నారు. గతంలో ఉద్యానశాఖ అధికారులు క్షేత్ర పరిశీలన చేసి సూచనలు చేసేవారు. ఈ ఏడాది ఎక్కడా అవగాహన సదస్సులు పెట్టిన దాఖలాలు లేవని రైతులు ఆరోపిస్తున్నారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

మాట్లాడుతున్న సీపీఎం నాయకులు పంచకర్ల రంగారావు, శీలం నారాయణరావు

చల్లపల్లి, న్యూస్‌టుడే: ఈనెల 12వతేదీన జరగనున్న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం కృష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు, ఏపీ వ్యకాస జిల్లా అధ్యక్షుడు శీలం నారాయణరావు అన్నారు. ఈమేరకు కరపత్రాలను, గోడపత్రికలను ఆవిష్కరించారు. ఏపీ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు కోసూరు శివనాగేంద్రం, జిల్లా ఉపాధ్యక్షుడు యద్దనపూడి మధు, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్ కరీముల్లా పాల్గొన్నారు.

గుడివాడ(సత్యనారాయణపురం): దేశవ్యాప్తంగా ఈ నెల 12న జరగనున్న ఒకరోజు కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక నేత ఆర్‌సీపీ రెడ్డి తెలిపారు. ఈమేరకు శుక్రవారం పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తూ, లారీ, కారు స్టాండ్ల వద్ద కార్మికులను కలిసి కరపత్రాలు అందించారు. కార్యక్రమంలో యర్రంశెట్టి ప్రసాద్, కోటయ్య, మెరుగుమాల రామచంద్రరావు, నాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఈనెల 12వ తేదీన జరిగే జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కరిముల్లా, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు శీలం నారాయణరావు, జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కోసూరు శివనాగేంద్రం కోరారు. శుక్రవారం స్థానిక ఎన్జీవో సంఘం కార్యాలయంలో కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. సమ్మెలో పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొనాలని పిలుపు ఇచ్చారు. నాయకులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, భూషయ్య, నాంచారయ్య, నాగమణి, సుశీల, రమాదేవి, జగన్, చిల్లర శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె నోటీసు

సమ్మె నోటీసు అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

మొవ్వ, న్యూస్‌టుడే: ఈనెల 12న జరగనున్న దేశవ్యాప్త సమ్మెలో తమ అపరిష్కృత సమస్యల పరిష్కారానికి తాము కూడా పాల్గొంటున్నామని తెలుపుతూ మొవ్వ మండలంలోని పాఠశాలల మధ్యాహ్న భోజన కార్మికులు, ఆయాలు శుక్రవారం ఎంఈఓ-2 శ్రీలక్ష్మికి సమ్మె నోటీసు అందజేశారు.

కిచెన్ గార్డెన్ ఉత్పత్తులతో ఆరోగ్యం బాగు

పెదప్రోలు(మోపిదేవి), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలలో కిచెన్‌గార్డెన్ ద్వారా కూరగాయలు, ఆకుకూరలు పండించి రసాయనిక ఎరువులు వాడని ఉత్పత్తులను విద్యార్థులకు ఇవ్వటం వల్ల ఆరోగ్య సమస్యలు రావని ఐసీడీఎస్ మండల పర్యవేక్షకురాలు కె.వెంకటధనలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం పెదప్రోలు-2 అంగన్‌వాడీని ఆమె తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. కార్యకర్త కాకి నాగలక్ష్మి, తిరుపతమ్మ పాల్గొన్నారు.

సిమెంటు రోడ్డు నిట్టనిలువునా చీలింది

కప్తాన్‌పాలెం(మోపిదేవి), న్యూస్‌టుడే: పెదప్రోలు పంచాయతీ శివారు కప్తాన్‌పాలెం అంబేడ్కర్ నగర్‌లో నిర్మించిన సీసీ రోడ్డు నిట్టనిలువునా చీలిపోయింది. నిర్మాణంలో నాణ్యత కొరవడిన ఫలితమిదని గ్రామస్థులు పేర్కొంటున్నారు. బాగుచేసి రాకపోకలకు అనువుగా చేయాలని కోరుతున్నారు.

అష్టలక్ష్మీ అమ్మవారికి విశేష పూజలు

గుడివాడ(సత్యనారాయణపురం), న్యూస్‌టుడే: గణపతి సచ్చిదానంద జ్ఞాన బోధ సభ ట్రస్ట్ ఆధ్వర్యంలో గుడివాడ రూరల్ మండలం చినఎరుకపాడు గ్రామంలో వేంచేసిన శ్రీఅష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో పంచామృతాభిషేకం, సహస్ర నామార్చనలు శుక్రవారం విశేషంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు.

ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య

మోపిదేవి, న్యూస్‌టుడే: పెదప్రోలు పంచాయతీ కప్తాన్‌పాలెంలో సీలింగ్ ఫ్యాన్‌కి ఉరేసుకుని మాతంగి వెంకటేశ్వరరావు(35) మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఎస్.ఐ గౌతమ్‌కుమార్ తెలిపిన వివరాల మేరకు మృతుడికి గతంలో మతి స్థిమితం లేక మందులు వాడితే మెరుగైంది. మూడు నెలల నుంచి సమస్య పునరావృతం అయింది. శుక్రవారం కొన ఊపిరితో ఉన్న వెంకటేశ్వరావును చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేదు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

ఈనెల 20న మహాధర్నా

పామర్రు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయాలంటూ ఈనెల 20న తాడేపల్లిలో మహాధర్నాను నిర్వహిస్తున్నట్టు రజక సంఘం జిల్లా కార్యదర్శి నాగభూషణం అన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సంఘ సభ్యులు రాజు, వెంకటేశ్వరరావు, రజనీకాంత్, పాండురంగారావు, వెంకటేశ్వరరావు, మహేష్‌బాబు, మురళీ, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరి బడిని కాపాడుకుందాం..

పామర్రు: 'మన ఊరి బడిని కాపాడుకుందాం', విద్యారంగాన్ని పటిష్ఠ పరుద్దామని ఎమ్మీవో భానుప్రకాష్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యావనరుల కేంద్రం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. బడి ఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి నరేంద్ర, మండల అధ్యక్షుడు ముస్తఫా, ప్రధాన కార్యదర్శి రవి, ఎమ్మీవో 2 పద్మవాణి, కిషోర్ కుమార్ పాల్గొన్నారు.

గోడపత్రికను ఆవిష్కరిస్తున్న విద్యాశాఖాధికారులు, యూటీఎఫ్ నాయకులు

రేషన్ దుకాణం సీజ్

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వలోని రెండో నెంబరు రేషను దుకాణాన్ని అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. ఆ దుకాణదారుడుపై స్థానికుడు, తెదేపా మండల కమిటీ మాజీ అధ్యక్షుడు శ్రీకృష్ణ జిల్లా అధికారులకు గ్రీవెన్ సెల్‌లో ఫిర్యాదు చేశారు. తనిఖీకి వచ్చిన సివిల్ సప్లై అధికారులు ఆ షాపునకు తాళం వేసి ఉండటంతో డీలరు శ్రీనివాసరావుకు ఫోను చేశారు. ఆయన స్పందించకపోవటంతో తహసీల్దారు మస్తాన్ పర్యవేక్షణలో సీజ్ చేశారు. శ్రీనివాసరావు మండల రేషన్ షాపు డీలర్ల సంఘానికి ఉపాధ్యక్షుడిగా ఉన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

నందివాడ(గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: నందివాడ మండలంలోని నందివాడ, తుమ్మలపల్లి, తమిరిశ గ్రామాలలో శనివారం విద్యుత్తుమరమ్మతుల నిమిత్తం దయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకూ సరఫరా నిలిపివేయనున్నట్లు గుడివాడ ఈఈ జి.బి.శ్రీనివాసరావు తెలిపారు.

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక 4వ వార్డులో రామకృష్ణా థియేటర్ పక్క రోడ్డులో కొత్తగా విద్యుత్ లైన్లు ఏర్పాటు చేస్తున్నందున ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అవనిగడ్డ మండలంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ ఎన్.సుబ్రహ్మణ్యేశ్వరరావు తెలిపారు.

తోట్లవల్లూరు, న్యూస్‌టుడే: తోట్లవల్లూరు సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 10 నుంచి 12 గంటల వరకు మండలంలోని భద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు గ్రామాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని మండల విద్యుత్తుశాఖ ఏఈ దేవదాసు తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించగలరని కోరారు.

మూడో వార్డులో దొంగతనం

అవనిగడ్డ: స్థానిక మూడో వార్డు, వెంకటేశ్వర థియేటర్ పక్క రోడ్డులో దేసు భవానీప్రసాద్ గృహంలో శుక్రవారం తెల్లవారుజామున దొంగ చొరబడి 6 గ్రాముల బంగారు ఉంగరం, రూ.10 వేల నగదు దొంగిలించినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్.ఐ కె.శ్రీనివాసరావు, సీఐ యువకుమార్ సంఘటన జరిగిన స్థలానికి వెళ్లి పరిశీలించారు. తెల్లవారు జామున భవానీ ప్రసాద్‌కు మెలకువ రాగా నిందితుడు నిక్కరుతో ఇంట్లో ఉండటాన్ని చూసి కేకలు వేయడంతో పారిపోయినట్లు చెబుతున్నారు. ఎస్.ఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

దోమల నివారణకు చర్యలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలో దోమల నివారణకు శుక్రవారం వైద్యఆరోగ్య శాఖ సిబ్బంది చర్యలు చేపట్టారు. మురుగు నీటి గుంతల్లో, చెత్త కుప్పల్లోనూ దోమల నివారణ మందు పిచికారీ చేశారు. ఆరోగ్య శాఖ సిబ్బంది కే టీ రామారావు, ఎన్.సునీత, నిర్మల పాల్గొన్నారు. సర్పంచి దాసరి విజయ్‌కుమార్ పర్యవేక్షించారు.

ఎమ్మెల్యే చొరవతో మురుగు తొలగింపు

మంటాడ (పమిడిముక్కల): మంటాడ ఎస్సీ, బీసీ కాలనీల్లో ఏళ్ల తరబడి నిలిచిపోయిన మురుగు తొలగింపు పనులను శుక్రవారం సర్పంచి వీరమ్మ, ఉప సర్పంచి రమాదేవి ప్రారంభించారు. మురుగును బయటకు తీసుకొచ్చే చిన్నపాటి యంత్రాన్ని పంచాయతీరాజ్ శాఖ నుంచి ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా మంటాడ పంచాయతీకి ఇప్పించారని వీరమ్మ తెలిపారు. పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు శంకుస్థాపన

అమీనపురం (పమిడిముక్కల), న్యూస్‌టుడే: అమీనపురంలో శుక్రవారం అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటుకు మాల మహానాడు అధ్యక్షుడు రమేష్ శంకుస్థాపన చేసి మాట్లాడారు. త్వరలో ఇక్కడ పెద్ద స్థాయిలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ప్రతిష్ఠాపన జరుపనున్నట్టు తెలిపారు. న్యాయవాదులు శ్రీనివాసరావు, చింతయ్య, బుచ్చిబాబు, విజయ్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత గర్జనను జయప్రదం చేయాలి

మాట్లాడుతున్న అందె జగదీష్

ఘంటసాల, న్యూస్‌టుడే: చేనేత సమస్యల పరిష్కారానికి ఈనెల 22న మంగళగిరిలో నిర్వహించనున్న చేనేత గర్జనను జయప్రదం చేయాలని చేనేత సంఘం రాష్ట్ర నాయకులు అందె జగదీష్ అన్నారు. శుక్రవారం ఘంటసాలలో సమావేశం నిర్వహించారు. చేనేత సంఘం నాయకుడు ఆకురాతి జనార్ధనరావు మాట్లాడుతూ చేనేత సంఘాలకు రావాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. జీఎస్టీని తొలగించాలన్నారు. నాయకులు హేమ సుందరరావు, ఫణికుమార్, గోరురాజు, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి వాటర్ ట్యాంకు ఏర్పాటు

వాటర్ ట్యాంకు నుంచి తాగునీటిని పట్టుకుంటున్న గ్రామస్థులు

కోడూరు, న్యూస్‌టుడే: లింగారెడ్డిపాలెం శివారు పెదగుడుమోటు గ్రామంలో గ్రామస్థులు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న విషయం అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ద్వారా తెలుసుకున్న జనసేన పార్టీ కోడూరు టౌన్ అధ్యక్షుడు కోట రాంబాబు తాత్కాలికంగా వాటర్ ట్యాంకును శుక్రవారం వెంటనే ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలో కుళాయి ద్వారా ఏర్పడిన తాగునీటి సమస్యకు తాత్కాలిక పరిష్కారం లభించినట్లైంది. నాగాయలంక మండలం బావదేవరపల్లి శివారు కుమ్మరిపాలెంలో బోరు నుంచి పైప్ లైన్ల ద్వారా తాగునీటి సరఫరా జరుగుతుంది. అక్కడ బోరు వద్ద సమస్య ఏర్పడింది.

'పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని అపవిత్రం చేయొద్దు'

అవనిగడ్డ, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డూ ప్రసాదాన్ని రాజకీయ వేదికగా అపవిత్రం చేయవద్దని జిల్లా విశ్వహిందూ పరిషత్ సహ ప్రముఖ్ అన్నపరెడ్డి కృష్ణ కోరారు. లడ్డూ ప్రసాదాన్ని అన్ని రాజకీయ పార్టీలు రాజకీయ అంశంగా మార్చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. లోతైన దర్యాప్తు జరిపించి బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు.

ఎంపికైన వారితో అధికారులు, ప్రజా ప్రతినిధులు

యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: నిరుద్యోగ యువతకు ఉద్యోగావకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం కృషిచేస్తోందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ నరేష్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలోని కురుమద్దాలి గ్రామీణ నైపుణ్యాభివృద్ధి కేంద్రంలో ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. పామర్రు, పెనమలూరు, గుడివాడ, తదితర నియోజకవర్గాలకు చెందిన 116 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇంటర్వ్యూలు నిర్వహించగా వారిలో 60 మంది ఎంపికయ్యారు. ఎమ్మెల్యే సోదరుడు వర్ల చైతన్య, పామర్రు డీసీ ఛైర్మన్ వెంకటేశ్వరరావు, రమేష్, కార్యదర్శి భార్గవి, నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి మధు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గుణరంజన్, సిబ్బంది చంద్రశేఖర్, వినయ్‌కాంత్, మనోజ్, కావ్య, దిలీప్, తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పెనమలూరు

• పెనమలూరు • గన్నవరం

న్యాయ విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న విశ్రాంత జిల్లా జడ్జి జి.వి.కృష్ణయ్య

కానూరు, న్యూస్‌టుడే : న్యాయ విద్యార్థులు కళాశాలలో నేర్చుకునే చట్టాలతోపాటు న్యాయవృత్తిలోకి అడుగు పెట్టినప్పుడు న్యాయవాదులుగా మరిన్ని చట్టాలను తెలుసుకోవాల్సిన అవసరం ఉందని విశ్రాంత జిల్లా జడ్జి జి.వి.కృష్ణయ్య తెలిపారు. శుక్రవారం కానూరులోని వీడీ సిద్ధార్థ న్యాయకళాశాలలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. నేర్చుకున్న చట్టాలను నిజజీవిత అంశాలకు జోడించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. న్యాయ కళాశాలలోనూ అందుకు తగిన నైపుణ్యాలు అందిపుచ్చుకోవాలన్నారు. సబ్ స్టాంటివ్ చట్టాలు, ప్రొసీజర్ చట్టాలపై నడుమ ఉన్న అవినాభావ సంబంధాన్ని తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ చెన్నుపాటి దివాకరబాబు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

కానూరు, పోరంకి: కానూరు సర్కిల్ పరిధిలోని సనత్‌నగర్, తులసీనగర్ ప్రాంతాల్లో శనివారం ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు మరమ్మతుల నిమిత్తం సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. ★ పోరంకి సర్కిల్ పరిధిలోని ప్రభునగర్, బందరు రోడ్డు ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఒక ప్రకటనలో చెప్పారు.

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠము విజయవాడ
ఈ రోజు సా॥ గం॥6.00 లకు, అన్నపూర్ణా పిక్చర్స్, మేనేజింగ్ డైరెక్టర్
కీ॥శే॥ దుక్కిపాటి మధుసూధనరావు స్మృత్యంజలిగా
అన్నపూర్ణా పిక్చర్స్ వారి ఆణిముత్యాలు
"పాడవోయి భారతీయుడా"
సినీ సంగీత విభావరి
సిద్ధార్థ ఆడిటోరియం లో జరుగును. అందరూ ఆహ్వానితులే

అధ్వాన రహదారులకు మోక్షం

రూ.13.50 కోట్లు మంజూరు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే

గన్నవరం నియోజకవర్గంలో సుదీర్ఘ కాలం నుంచి అభివృద్ధికి నోచుకోని కీలక రహదారుల పునర్నిర్మాణానికి ఎట్టకేలకు నిధులు మంజూరయ్యాయి. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అయిదేళ్ల పాటు కనీస మరమ్మతులు, నిర్వహణకు నోచుకోని ఆర్‌అండ్‌బీ పరిధిలోని కీలక రోడ్లు అత్యంత అధ్వానంగా మారాయి. దీంతో రాకపోకలు దుర్భరంగా మారి, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం రాగానే ప్రాధాన్య క్రమంలో పనుల నిర్వహణకు వీలుగా కార్యాచరణ చేపట్టింది. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు చొరవతో నియోజకవర్గంలోని 5 కీలక రహదారుల అభివృద్ధికి వీలుగా ఆర్‌అండ్‌బీ అధికారులు సన్నాహాలు ప్రారంభించారు.

మంజూరైన రోడ్ల పనులు ఇవీ..
గన్నవరం - పుట్టగుంట
గన్నవరం - మానికొండ
చిక్కవరం - పురుషోత్తపట్నం
వీరవల్లి - వట్టిగుడిపాడు
ఎన్‌హెచ్ 16 నుంచి వేలేరు జడ్పీ హైస్కూల్ రోడ్డు

పలు చోట్ల దారుణం

మూడు ప్రధాన మండలాల్లో కీలక గ్రామాల మీదుగా ఉన్న ఈ రహదారులు ఇతర మండలాలు, నియోజకవర్గాలను అనుసంధానం చేసేవి. సాధారణ ప్రయాణికులతో పాటు, విద్యార్థులు, ఉద్యోగులు నిత్యం ఆయా మార్గాల్లోనే వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తుంటారు. కొయ్యగురపాడు నుంచి పుట్టగుంట వరకు, వీరవల్లి-మల్లవల్లి వెళ్లే మార్గం అత్యంత దారుణంగా తయారయ్యాయి. ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు ప్రయాణించడం దుర్లభంగా మారింది.

వీరవల్లి-వట్టిగుడిపాడు రహదారి ప్రస్తుత పరిస్థితి

దీంతో చాలామంది తప్పనిసరి పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

24.5 కి.మీ.. రూ.13.50 కోట్లు

మొత్తం అయిదు రహదారులకు సంబంధించి ఆర్‌అండ్‌బీ శాఖ నుంచి రూ.13.50 కోట్లు మంజూరయ్యాయి. వీటితో దాదాపు 24.5 కి.మీ మేర రహదారులను పునర్నిర్మించనున్నారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని, ఇందుకు సంబంధించిన సాంకేతికపరమైన కార్యాచరణ చేపట్టామని ఆర్‌అండ్‌బీ ఏఈలు శ్రీహరి, అరవింద్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

గండిగుంటలో శాస్త్రవేత్తల బృందం పర్యటన

గండిగుంట(ఉయ్యూరు(గ్రామీణం) : ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం శుక్రవారం ఉయ్యూరు మండలం గండిగుంటలో బయో ఫోర్టిఫైడ్ వరి రకం డి.ఆర్.ఆర్-దాన్48 క్షేత్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త డి.సుధారాణి, ఎం.వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. ఈ రకం పంటలో జింక్ అధిక శాతం ఉంటుందని తెలిపారు. సాగు వేసే విధానం, రక్షణ చర్యలు గురించి రైతులకు వివరించారు.

రైతులకు సూచనలిస్తున్న శాస్త్రవేత్తలు

లబ్ధిదారులకు త్వరలో టిడ్కో గృహాలు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : వైకాపా ప్రభుత్వ హయాంలో జగన్ కక్ష సాధింపు వల్ల ఉయ్యూరు పట్టణంలో నిలిచిపోయిన సుమారు మూడు వేల టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు ఇవ్వాలని మాజీ ఎమ్మెల్సీ వైవీబీ రాజేంద్రప్రసాద్ అన్నారు. ఈ మేరకు ఆయన అమరావతిలోని సచివాలయంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. దీనిపై సీఎం స్పందించారు. మొదటి విడతలో ఉయ్యూరు నగర పంచాయతీ ఏరియాలో నిర్మించిన టిడ్కో ఇళ్ల పనులు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగిస్తామని హామీ ఇచ్చినట్లు రాజేంద్రప్రసాద్ శుక్రవారం మీడియాకు తెలియజేశారు.

మాజీ ఎమ్మెల్సీ వైవీబీ ఇచ్చిన వినతి పత్రం పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

వైభవంగా వేంకటేశ్వరుని కల్యాణోత్సవం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్‌లో వేంకటేశ్వరుని కల్యాణోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు పైడి సుధాకర్, సుబ్బలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో తితిదే పురోహితులు శ్రీదేవి, భూదేవిలతో స్వామివారికి కనుల పండువగా కల్యాణం జరిపించారు. ఇందుకోసం స్థానిక రైల్వే స్టేషన్ సమీపంలో ప్రత్యేకంగా వేదిక రూపొందించారు. తెల్లవారుజామున సుప్రభాత సేవతో పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. తోమాల, అర్చన, స్నపన, తిరుమంజనం, తిరుప్పావడ సేవల అనంతరం కల్యాణోత్సవం నిర్వహించారు. సాయంత్రం ఊంజల్ సేవ, పుష్పాభిషేకం, ఏకాంత సేవతో వేడుకల్ని ముగించారు. భక్తులు భారీగా తరలిరాగా.. అన్నదానం చేశారు.

క్రతువు నిర్వహిస్తూ..

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: పెనమలూరు పాతపోలీస్ స్టేషన్‌రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి అహ్మద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఆ రోడ్డులో ఆరు కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.
★ వణుకూరు లేవుట్లలో వీధి దీపాలు పగలు, రాత్రి వెలుగుతున్నాయని కొందరు స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన ఆయా ప్రాంతాల్లోని 200 వీధి దీపాలకు స్విచ్‌లు, బోర్డులు ఏర్పాటు చేయించారు.
★ వణుకూరు పరిధిలో మద్దూరు రహదారి పక్కనే ఉన్న పైప్‌లైన్ పగిలిపోవడంతో తాగునీరు కలుషితమవుతోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన పైప్‌లైన్‌కు మరమ్మతులు చేయించారు.
★ వణుకూరు లేవుట్-2లో బోరు మోటారు పనిచేయడం లేదని మేమున్నాం మీకు తోడుగా ద్వారా కార్యదర్శి దుర్గాప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన మోటారు ఏర్పాటు చేయించారు.

- న్యూస్‌టుడే, పెనమలూరు

కంకిపాడులో తెదేపా నాయకుల సందడి

కంకిపాడు, న్యూస్‌టుడే : తెదేపాలో పలువురు ... పార్టీ నాయకులు ప్రమాణ స్వీకారానికి శుక్రవారం పామర్రు నియోజకవర్గం నిమ్మకూరు ... తరలి వెళ్లారు. ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు. ముందుగా ద్విచక్ర వాహనాలపై కంకిపాడు నుంచి బయలుదేరిన ర్యాలీలో స్థానిక నాయకులు ర్యాలీ నిర్వహించారు. తెలుగు యువత నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో నాయకుడు బోడే వెంకటరామ్ ఉన్నారు.

నిమ్మకూరు బయలు దేరిన హరికృష్ణ, కమ్మేశ్వరరావులతో బోడే వెంకటరామ్

కోటి లింగార్చనకు శివలింగాలు

గుంటూరు జిల్లాలో తాళ్లాయపాలెం శైవక్షేత్రంలో మహాశివరాత్రి పురస్కరించుకొని నిర్వహించే కోటి లింగార్చనకు సుమారు రెండు లక్షల శివలింగాలను గన్నవరంలో తయారుచేశారు. గన్నవరం సత్యసాయి భజనమండలి ఆధ్వర్యంలో నిర్వాహకులు పంపిన 50 కిలోల మట్టితో లింగాలను సుమారు 32 మంది భక్తులు నాలుగు రోజులుగా తయారుచేశారు. కోటి లింగార్చనలో భాగస్వాములు అవుతున్నందుకు సంతోషంగా ఉందని మహిళలు తెలిపారు. - న్యూస్‌టుడే, గన్నవరం గ్రామీణం

పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని గుడివాడ డీఎల్పీవో సంపత్‌కుమారి సూచించారు. రేమల్లెలో శుక్రవారం పర్యటించిన ఆమె పన్నుల వసూళ్ల తీరుని క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. ఈనెల 15వ తేదీ నాటికి 100 శాతం లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా నేరుగా పన్నులు చెల్లించే విధానంపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ఈవోపీఆర్డీ లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు పాల్గొన్నారు.

వసూళ్ల ప్రక్రియను పరిశీలిస్తున్న డీఎల్పీవో సంపత్‌కుమారి తదితరులు

ముఖ్యమంత్రి సహాయ నిధి అందజేత

పెనమలూరు, న్యూస్‌టుడే: యనమలకుదురు చెందిన చలపాటి గజేంద్రమ్మకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.1.06 లక్షల చెక్కు మంజూరైంది. తెదేపా నాయకుడు అనుమోలు ప్రభాకరరావు శుక్రవారం పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో చెక్కు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ నేతలు కొమ్మినేని శ్రీనివాసరావు, సుంకర రమేష్, కొలుసు లక్ష్మణ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

కంకిపాడు గ్రామీణం, న్యూస్‌టుడే: ఉప్పులూరు గ్రామంలో రైతు సంఘ రాష్ట్ర నాయకుడు వెలగపూడి ఆజాద్ శుక్రవారం పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్‌కోడ్‌ను రద్దు చేయాలని, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, కొత్త కౌలు చట్టాన్ని రద్దు చేసి పాత కౌలు చట్టం అమలు చేయాలని, నూతన ఉపాధి హామీ చట్టం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామస్థులకు సమ్మె కరపత్రాలు పంపిణీ చేశారు. ఈనెల 12న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్.శ్రీహరి, వి.శివశంకర్, కుమారి, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉప్పులూరులో కరపత్రాలు పంపిణీ చేస్తున్న నాయకులు

కార్మెల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

ఫాదర్ సలివేంద్రశౌరిని సన్మానిస్తున్న ఓసీడీ ఫాదర్స్

కానూరు, న్యూస్‌టుడే : కానూరులోని కార్మెల్ చర్చిలో ఫాదర్ సలివేంద్రశౌరి 25 ఏళ్ల దేవుడి సేవలో ఉన్నందుకు ఆయన్ను ప్రత్యేకంగా సన్మానించారు. శుక్రవారం పూజా బలికి అనేక మత సంఘ సన్యాసులు, విశ్వాసులు హాజరై ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో పలువురు ఓసీడీ ఫాదర్లు, విశ్వాసులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో మెడికల్ రిప్రజెంటేటివ్‌కు గాయాలు

పెనమలూరు, న్యూస్‌టుడే: పోరంకిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బాణావత్ ఏలియా లాజర్‌నాయక్ పెనమలూరు నివాసి. ఓ కంపెనీలో మెడికల్ రిప్రజెంటేటివ్ పనిచేస్తుంటాడు. ఈనెల ఒకటో తేదీ రాత్రి ద్విచక్రవాహనంపై నగరం నుంచి ఇంటికి బయల్దేరాడు. పోరంకి కూడలి వద్ద ఓ కారు ద్విచక్ర వాహనానికి అడ్డుగా వచ్చింది. దీంతో లాజర్ నాయక్ అదుపు తప్పి కారును ఢీకొట్టి పడిపోయాడు. ఈ ఘటనలో అతడికి బలమైన గాయాలయ్యాయి. ఆసుపత్రిలో చికిత్స పొందిన అనంతరం బాధితుడు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగ్గురిపై దాడి.. కేసు నమోదు

పెనమలూరు, న్యూస్‌టుడే: ముగ్గురిపై దాడి చేసి ఇనుపరాడ్లతో కొట్టిన ఐదుగురు వ్యక్తులపై పెనమలూరు పోలీసులు కేసు నమోదు చేశారు. యనమలకుదురుకు చెందిన షేక్ ఇమ్రాన్ ఏసీ మెకానిక్‌గా పనిచేస్తుంటాడు. ఈనెల 3న తన స్నేహితులు షేక్ బాజీ, రిజ్వాన్‌లతో కలిసి హైదరి మసీదులో నమాజు చేసుకొని తిరిగి ఇంటికి బయల్దేరారు. పాత గొడవల నేపథ్యంలో అదే ప్రాంతంలో నివసించే కరీముల్లా, సలీం, రసూల్, కాజా, సోను అనే వ్యక్తులు వీరిపై ఇనుపరాడ్లతో దాడి చేశారు. బాధితులు చికిత్స అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విశ్రాంత ఆర్మీ ఉద్యోగి అదృశ్యం

పెనమలూరు, న్యూస్‌టుడే: కానూరులోని మురళీనగర్‌లో విశ్రాంత ఆర్మీ ఉద్యోగి పిల్లి ఏసుపాద ఉదయశ్రీ దంపతులు నివాసముంటున్నారు. ఈనెల 4న సాయంత్రం వాకింగ్ చేయడానికి బయటకు వచ్చారు. తిరిగి ఇంటికి చేరుకోకపోవడం, ఆచూకీ తెలియకపోవడంతో భార్య శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

ముస్తాబాదలో న్యాయవాది ఇంటికి నిప్పు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఓ న్యాయవాది ఇంటికి గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించిన సంఘటన గన్నవరం స్టేషన్ పరిధిలోని ముస్తాబాదలో గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన మహమ్మద్ అల్లామస్ న్యాయవాదిగా పని చేస్తున్నారు. అర్ధరాత్రి ఇంటిలో నిద్రిస్తున్న సమయంలో ఆయన ఇంటికి గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టారు. దీంతో అప్రమత్తమైన అల్లామస్, కుటుంబ సభ్యులు మంటలను అదుపు చేశారు. ఈ ఘటనపై గన్నవరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అదే గ్రామానికి చెందిన కొందరు ఈ దాడికి పాల్పడినట్లుగా అల్లామస్ అనుమానం వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు కుటుంబ వివాదంలో అతని భార్య తరఫున కోర్టులో పిటిషన్ వేసి వాదనలు వినిపించినందుకే తనపై ఈ దాడికి పాల్పడినట్లు న్యాయవాది ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకటేశ్వరరావుతో పాటు ఆయన సోదరి సుకన్య, మేనల్లుడు సురేంద్ర దినేష్ ఈ దాడికి పాల్పడినట్లు ఫిర్యాదులో ప్రస్తావించారు. ఈ ఘటనపై ప్రస్తుతానికి ఎటువంటి కేసు నమోదు చేయలేదని పేర్కొన్నారు.







(c) eenadu

బెయిళ్ల రద్దు పిటిషన్లపై..

జోగి సోదరులకు వ్యక్తిగత నోటీసులు

ఈనాడు - అమరావతి: వైకాపా నేత జోగి రమేష్, అతని సోదరుడు రాము బెయిల్ రద్దు పిటిషన్లపై ప్రతివాదులకు నోటీసుల నిమిత్తం కోర్టు విచారణ వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో సిట్ దాఖలు చేసిన ఈ పిటిషన్లు శుక్రవారం విజయవాడలోని 8వ ఏడీజే కోర్టులో విచారణకు వచ్చాయి. నోటీసులను నిందితులకు వ్యక్తిగతంగా అందించేందుకు వీలుగా ఈనెల 12కు న్యాయాధికారి వాయిదా వేశారు. ● ఇదే కేసులో నిందితుడు సెంథిల్ (ఏ22) 8వ ఏడీజే కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో అరెస్టయి మదనపల్లి కారాగారంలో రిమాండ్‌లో ఉన్నాడు. ఇబ్రహీంపట్నంలో భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిగా చేర్చారు. దీంతో ఇక్కడి కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. నిందితుడిపై ఎక్సైజ్ కోర్టు జారీ చేసిన పీటీ వారెంట్ అమలులో ఉన్నందున.. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు అనుమతించలేదు.

దరఖాస్తు చేసిన వెంటనే విద్యుత్తు కనెక్షన్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్ ఇవ్వాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం విద్యుత్తు సర్కిల్ కార్యాలయంలో అన్ని జిల్లాల ఎస్‌ఈలు, ఈఈలతో ఆయన నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్తు బిల్లుల వసూళ్లు నూరు శాతం ఉండాలన్నారు. వచ్చే వేసవి డిమాండ్‌ను తట్టుకునేందుకు సిద్ధం కావాలని, లోటెజ్ సమస్య రాకుండా చూసుకోవాలని కోరారు. వీడర్ స్థాయిలో ఎక్కడా అంతరాయాలు రాకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలన్నారు. సోలార్ విద్యుత్తు కనెక్షన్లు మరింతగా పెంచాలని, వాటి వల్ల ఉపయోగాలు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్, టీవీఎస్ఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యువ క్రికెటర్ల ఘన విజయం దేశానికే గర్వకారణం

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: అండర్-19 ప్రపంచ కప్ సాధించిన యువ భారత క్రికెట్ జట్టు దేశానికే గర్వకారణమని ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ తెలిపారు. భారత్ అండర్-19 క్రికెట్ జట్టుకు ఏసీఏ తరఫున అభినందనలు తెలుపుతూ శుక్రవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్టు భారీ ఆధిక్యంతో ఇంగ్లండ్ జట్టుపై విజయం సాధించి ఆరోసారి ప్రపంచ కప్ సాధించి దేశ గౌరవాన్ని మరోసారి నిలబెట్టిందని పేర్కొన్నారు.

'శరీర అవశేషాలను తిరిగి అప్పగించడంలో సీబీఐ నిర్లక్ష్యం'

ఈనాడు - అమరావతి: ఆయేషామీరా శరీర భాగాలను రీపోస్ట్‌మార్టం తర్వాత తిరిగి అప్పగించే విషయంలో సీబీఐ అధికారులు ప్రాసిక్యూషన్ పాటించలేదని ఆయేషా మీరా తల్లిదండ్రుల తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ అన్నారు. ఆయేషా మీరా కేసు శుక్రవారం విజయవాడలోని పోక్సో కోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన వాదనలు వినిపించారు. తిరిగి పోస్ట్‌మార్టం కోసం శరీర భాగాలను తీసుకెళ్లే సమయంలో పది రోజుల్లోనే తిరిగి అప్పగిస్తామని మతపెద్దలు, తల్లిదండ్రులకు సీబీఐ అధికారులు హామీ ఇచ్చి ఉల్లంఘించారని అన్నారు. శరీర అవశేషాలను తిరిగి అప్పగించకుండా.. కేవలం కోర్టులో అప్పగించి చేతులు దులుపుకొన్నారన్నారు. సరైన పద్ధతిని అనుసరించలేదని, వాటిని బంధువులకు తరలించి ముతవాలి తల్లిదండ్రులకు అప్పగించాలని న్యాయవాది శ్రీనివాస్ వాదించారు. ఈవిషయంలో కోర్టు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఆయేషా మీరా తల్లిదండ్రుల నుంచి సమ్మతి తీసుకుని ఆదేశాలు ఇవ్వాలని న్యాయాధికారి అన్నట్లు చెప్పారు. ముతవాలి తల్లిదండ్రులు ఈనెల 18న కోర్టుకు హాజరుకావాలని ఆదేశిస్తూ వాయిదా వేశారు.

విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ప్రసాద్ మృతి

ప్రసాద్

విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి గుడే లక్ష్మీ వరప్రసాద్ (65) విజయవాడ పాతబస్తీ ఇస్లాంపేటలోని స్వగృహంలో గురువారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన ప్రసాద్ 1995-99 మధ్య విజయవాడ ఆదాయపు పన్ను శాఖలో డిప్యూటీ కమిషనర్‌గా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లోనూ పని చేశారు. తమిళనాడులోని చెన్నైలో ఆదాయపు పన్ను శాఖ కమిషనర్‌గా పని చేస్తూ 2021లో పదవీ విరమణ చేశారు. విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన సతీమణి మమతాప్రసాద్ తెలంగాణలో రవాణా శాఖ కమిషనర్‌గా పని చేసి పదవీ విరమణ పొందారు. ప్రసాద్‌కు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతితో అధికారులు, సహోద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

కృష్ణా రివర్ క్రాస్ ఈత పోటీలు 8న

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8న 26వ కృష్ణా రివర్ క్రాస్ 1.5 కి.మీ. ఈత పోటీలు నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ, కార్యదర్శి వైవీ రమేష్ కుమార్ తెలిపారు. విజయవాడ దుర్గాఘాట్ నుంచి ప్రకాశం బ్యారేజీ లోటస్ ఫుడ్ సిటీ వరకు జరిగే రివర్ క్రాస్ పోటీలో అత్యల్పంగా 10 సంవత్సరాల నుంచి అత్యధికంగా 88 సంవత్సరాల వయసుగల వారు తలపడతారని పేర్కొన్నారు. ఎనిమిది కేటగిరీల్లో స్త్రీ, పురుషుల విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు. కేటగిరీ వారీగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మొత్తం రూ.3.20 లక్షల నగదు బహుమతులు, వ్యక్తిగత పతకాలు, ప్రశంసాపత్రాలు బహూకరిస్తామన్నారు. పోటీలో తలపడేందుకు సుమారు 600 మందికిపైగా స్విమ్మర్లు దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తలపడనున్నారని వివరించారు. పోటీలను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభిస్తారని, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విపత్తుల, అగ్నిమాపకశాఖ డీజీ పి.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరవుతారని వారు వివరించారు.

9న కృష్ణా వర్సిటీ దేహదారుఢ్య పోటీలు

విజయవాడ (క్రీడలు), న్యూస్‌టుడే: స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 9న కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల ఉత్తమ దేహదారుఢ్య పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికలు నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. ఆసక్తిగల వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు ముందు సెట్ట అర్హత పత్రాలతోపాటు గుర్తింపు కార్డులతో అదే రోజు ఉదయం 9 గంటలకు పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి టీవీబీ కృష్ణారెడ్డికి కళాశాలలో రిపోర్టు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 99639 92102 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

మద్యం కేసులో.. బెయిల్ పిటిషన్లపై కౌంటర్ల దాఖలుకు గడువు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో ముగ్గురు నిందితుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లు శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చాయి. వీటిపై ప్రాసిక్యూషన్ కౌంటర్లు దాఖలు చేయాల్సి ఉంది. దీనికి గడువు కోరడంతో అంగీకరించిన న్యాయాధికారి.. ఈనెల 12కు వాయిదా వేశారు.

వైద్యురాలు దీపిక మృతిపై పారదర్శకంగా దర్యాప్తు

రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

ఆసుపత్రి అధికారులు, పోలీసుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న రాయపాటి శైలజ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ దీపిక ప్రతిభావంతురాలని, ఆమె మరణం వైద్య రంగానికి తీరని లోటని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం ఆమె విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులు, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె ప్రవర్తనలో ఏమైనా మార్పులు గమనించారా..? ఏదైనా ఒత్తిడి ఉందా..? అనే కోణంలో తోటి విద్యార్థులు, సహచర వైద్యులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఆమెలో ఎటువంటి అసాధారణ మార్పులు లేవని సహచరులు తెలిపారన్నారు. ఆమె శరీరంపై ఉన్న సూది గుర్తులు దేనివలన వచ్చాయనేది తెలాల్సి ఉందని తెలిపారు. నమూనాలను పరీక్షల నిమిత్తం పంపామని, ఈనివేదికలు రావడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుందన్నారు. దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా పోలీసులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బాధితురాలి కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. విషప్రయోగం జరిగి ఉండవచ్చనే అనుమానంతో సమాచారం ఆమె తోసిపుచ్చారు. దీపికతో కలిసి భోజనం చేసిన మరో జూనియర్ వైద్యురాలు ఆరోగ్యం బాగానే ఉన్నట్లు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వాంతులు నివారణకు వాడే ఇంజక్షన్ తీసుకున్నట్లు సమాచారం ఉందని, కేసు దర్యాప్తులో భాగంగా కాల్‌డేటా రికార్డ్స్, పోస్టుమార్టం నివేదికల కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు. ఫోరెన్సిక్ నివేదికలు వచ్చాక ఇది ఆత్మహత్యా లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది స్పష్టమవుతుందని వెల్లడించారు. మాచవరం పోలీసుస్టేషన్ సిబ్బంది నుంచి కూడా ఆమె వివరాలు తెలుసుకున్నారు. ఆమె వెంట ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ ఏడుకొండలరావు ఉన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు ఎంపిక

జట్టు సభ్యులతో ఉపకులపతి చంద్రశేఖరరావు, రిజిస్ట్రార్ సాయిసుధీర్, ఇ.త్రిమూర్తి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు జరిగే అఖిలభారత అంతర్ వర్సిటీల మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి శుక్రవారం వెల్లడించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్‌లు శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో ఎంపికైన జట్టు సభ్యులకు స్పోర్ట్స్ కిట్ అందజేశారు. జట్టులో ఎన్.నాగశ్రీస్వపంతి, టి.గ్రీష్మ, జి.గీత(ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు), బీఎన్‌జీ గౌరి అన్నపూర్ణాదేవి, కె.పూజశ్రీ, కె.ఉదయలక్ష్మి(సిద్ధార్థ వైద్య కళాశాల, విజయవాడ), ఎన్.చరితారెడ్డి (డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల, చిన్నఅవుటపల్లి), ఎ.జ్యోతిమణిమాల, బి.శిరీష(అనిల్ నీరుకొండ దంత కళాశాల, విశాఖపట్నం), కె.జయ సాయిశ్రీ(మహారాజ హోమియోపతి కళాశాల, విజయనగరం)లు స్థానం సాధించారు. ఈ జట్టుకు వీవీఎస్ఎం శ్రీనివాసరాజు(పీడీ, ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు) మేనేజరుగా, డీవీవీఎస్ శ్రీనివాసరావు (పీడీ, జీఎస్ఎల్ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం)కోచ్‌గా నియమితులయ్యారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడికి జైలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి పోక్సో కోర్టు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలిక(12) పాఠశాలకు వెళ్లి తిరిగొచ్చే క్రమంలో అదే ప్రాంతానికి చెందిన యువకుడు వంగల సాయి అలియాస్ యాము ప్రేమిస్తున్నానంటూ వెంటపడి వేధిస్తుండడంతో బాలిక విషయాన్ని ఇంట్లో చెప్పింది. దీంతో బాలిక తండ్రి సదరు యువకుడిని మందలించారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో కృష్ణలంక పోలీసుస్టేషన్‌లో బాలిక తండ్రి ఫిర్యాదు చేశారు. ఆమేరకు పోలీసులు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2020 జనవరి 9న నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. విచారణ అనంతరం నేరం రుజువైనందున నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవానీ శుక్రవారం తీర్పు చెప్పారు.

ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయం

ఏపీ ఐకాస నేతలు బొప్పరాజు, పలిశెట్టి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతిపై ఉద్యోగులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పని చేస్తామని ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో గురువారం నిర్వహించిన ఐకాస నాలుగో సభను జయప్రదం చేసినందుకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. వేల మందితో కూడిన ఉద్యోగుల భారీ ర్యాలీ, మహాసభ ద్వారా ఏపీ ఐకాసలో ఉన్న ఐక్యతను చూపగలిగామని పేర్కొన్నారు. 96 ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఐకాస రాష్ట్ర కమిటీకి గురువారం 21 మంది కార్యవర్గంతో కూడిన కమిటీని ఎన్నుకున్నట్టు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు చెందిన బొప్పరాజు నాలుగోసారి ఐకాస ఛైర్మన్‌గా, ఆర్టీసీకి చెందిన పలిశెట్టి సెక్రటరీ జనరల్‌గా రెండో పర్యాయం, సహకార శాఖకు చెందిన ఫణి పేర్రాజు సహాధ్యక్షుడిగా మూడోసారి, మున్సిపల్ శాఖకు చెందిన తిమ్మసర్తి నాగేశ్వరరావు కోశాధికారిగా తొలిసారి ఎన్నికైనట్లు తెలిపారు. కార్యవర్గంలో మిగతా 17 మందిలో పోలీసు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, నాల్గవ తరగతి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ డ్రైవర్లు, ఏపీ ప్రభుత్వ డాక్టర్ల సంఘం, పశుసంవర్ధక శాఖ డాక్టర్ల సంఘం, హెడ్ మాస్టర్ల సంఘం, గ్రామ/వార్డు ఉద్యోగులు తదితర సంఘాల నాయకులు ఉన్నట్లు పేర్కొన్నారు.

ప్రింటర్ బహూకరణ

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండేలా వేలేరు జడ్పీ ఉన్నత పాఠశాలలో భౌతిక, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఎస్.సత్యనారాయణ, జి.భాస్కరరావు సంయుక్తంగా రూ.12 వేల విలువ చేసే ప్రింటర్‌ని బహూకరించారు. శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు కొమ్మా విజయ్, మాజీ సర్పంచి వేములపల్లి శ్రీనివాసరావు సమక్షంలో అందజేశారు.

ప్రకటన

నా క్లయింటు అయిన కొమ్మినేని భాగ్యలక్ష్మి, భర్త: సర్వారాయుడు, ఏలూరు జిల్లా, ఏలూరు, చాణక్యపురం కాలనీ, ఫస్టు రోడ్డు ఏటిగట్టు, డోరు నెం.24ఎ-12-17 వాస్తవ్యులు నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా..

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఉయ్యూరు విజయ్ ఆనంద్ ఎలిషా S/o. నిరీక్షణరావు వద్ద నుండి విక్రయ ఖరారుకు బయానా చెల్లించి అగ్రిమెంటు పొంది, రిజిష్టరు చేయించుకొనుటకు సిద్ధంగా వున్నారు. సదరు ఆస్తిపై ఏవిధమైన బాగలబ్దితగాయిదాలు, దఖలు, తనఖాలు, లీజులు, కోర్టు ఇంజక్షన్లు, సెక్యూరిటీలు, చెల్లదగు జప్తులు, హక్కులు, విక్రయ ఖరారు అగ్రిమెంట్లు వగైరాలు ఏమి వున్ననూ ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో తగిన లిఖిత పూర్వక ఆధారములతో రిజిష్టరు పోస్టు ద్వారా దిగువ అడ్రస్‌కు తెలియచేయవలసినది. అట్లు తెలియచేయని యెడల సదరాస్తిని నిర్వివాదమైన ఆస్తిగా యెంచి నా క్లయింటు రిజిష్టరు క్రయ దస్తావేజు పొందగలరు. తదుపరి వచ్చు ఎట్టి క్లయములు నా క్లయింటును బైండు చేయజాలవు.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, ఉయ్యూరు సబ్ రిజిష్ట్రారు వారి యిలాకా, ఉయ్యూరు మండలం, ఉయ్యూరు గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన రెవిన్యూ గ్రామ రీ సర్వే నెం.677/2, డోరు నెం.5-177/బి దాఖలా చ.గ. 282లు స్థిరాస్తి నివేశన స్థలము అందలి ఆర్.సి.సి. డాబా యింటికి హద్దులు: తూర్పు: పంచాయితీ రోడ్డు అ.33లు, దక్షిణం: జాఫర్ రెహమాన్ గారి యిల్లు, స్థలము అ.76.11లు, పడమర: వెంట్రప్రగడ రామకృష్ణ వగైరాల గార్ల ఆస్తి అ.33 లు, ఉత్తరం: కూనపరెడ్డి పేరేజు వగైరాల గార్ల యిల్లు, స్థలము అ.76.1ర్లు.

యీ నాలుగు హద్దుల మధ్య చ.గ. 282 లు లేక చ.మీ. 235.75ర్లు.

తల్లాప్రగడ శ్రీరామ్, న్యాయవాది
ఫ్లాట్ నెం.401, బొప్పన రివర్ వ్యూ అపార్టుమెంట్సు, సి.యస్.ఆర్. కళ్యాణ మండపం రోడ్డు, తాడేపల్లి, గుంటూరు జిల్లా-522501

అత్యుత్తమ సేవలతో గుర్తింపు

సత్కరిస్తున్న ఎమ్మెల్యే, ఇతర ప్రజాప్రతినిధులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు అత్యుత్తమ వైద్య సేవలందించడం ద్వారానే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు పేర్కొన్నారు. శేరీనరసన్నపాలెంకు చెందిన వైద్యుడు బళ్లా నాగార్జున ఇటీవల టైమ్స్ ఐకాన్ హెల్త్ కేర్ పురస్కారం అందుకున్న నేపథ్యంలో గురువారం రాత్రి స్థానికంగా పౌర సన్మానం నిర్వహించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ, మారుమూల పల్లె నుంచి వైద్యవృత్తిలోకి ప్రవేశించి, మంచి గుండె వైద్య నిపుణుడిగా పేరు పొందడం అభినందనీయమన్నారు. సర్పంచి అడపా అంజిబాబు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కార్గోతో ఆర్టీసీకి అధిక ఆదాయం



ప్రదీప్‌ను సత్కరిస్తున్న ఎన్.మోషే, లాజిస్టిక్స్ ప్రతినిధులు, తదితరులు

నున్న, న్యూస్‌టుడే: ఏపీఎస్ ఆర్టీసీ సరకు రవాణా విషయంలో వ్యాపారులకు మరిన్ని వసతులు కల్పించడంతో పాటు వాటిని గమ్యస్థానానికి చేర్చడంలో మరింత కృషి చేస్తామని ఏపీఎస్ఆర్టీసీ అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ ఎన్.మోషే తెలిపారు. శుక్రవారం నున్నలోని ప్రదీప్‌ఫార్మ్స్‌లో ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగంలోని వ్యాపారులకు సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయవాడ డివిజన్‌కు అత్యధికంగా వ్యాపారం అందిస్తోన్న ప్రదీప్ ఫార్మ్స్ అధినేత ప్రదీప్‌ను సత్కరించారు. ఎన్.మోషే మాట్లాడుతూ... ప్రభుత్వం అమలు చేస్తోన్న స్త్రీశక్తి పథకం వల్ల ఆర్టీసీ కొంతమేర ఆదాయం తగ్గిందని తెలిపారు. కార్గో పార్సిల్ ద్వారా ఆర్టీసీకి ఏడాదికి సుమారు రూ. 200కోట్ల ఆదాయం వస్తుందని తెలిపారు. ఆర్టీసీని వ్యాపారులతో పాటు ప్రజలు కూడా ఆదరించాలని కోరారు. లాజిస్టిక్స్ విభాగం ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

మాట్లాడుతున్న ఎస్సై సురేష్

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే చట్టాలపై కనీస అవగాహన పెంపొందించుకోవాలని వీరవల్లి ఎస్సై సత్యం సురేష్ సూచించారు. శుక్రవారం వీరవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, శక్తి యాప్, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాల ప్రభావం తదితర అంశాలపై విద్యార్థులకు సదస్సు నిర్వహించారు. ప్రస్తుత సమాజంలో సైబర్ నేరగాళ్ల ముసుగులో ప్రజల్ని దారుణంగా మోసం చేస్తున్న నేపథ్యంలో, తల్లిదండ్రులను అప్రమత్తం చేయాల్సిన బాధ్యత విద్యార్థులదేనన్నారు. ప్రధానోపాధ్యాయురాలు నిర్మల పాల్గొన్నారు.

సిబ్బంది కొరత.. తప్పని చింత

కానూరు, యనమలకుదురు, న్యూస్‌టుడే

గ్రేడ్-1 పురపాలిక సంఘం తాడిగడప పురపాలక సంఘం ఏర్పాటై 5 ఏళ్లు పూర్తి అవుతున్నా ఇంత వరకు టౌన్ ప్లానింగ్ విభాగంలో పూర్తిస్థాయిలో సిబ్బంది రాలేదు. అరకొర సిబ్బందితోనే కాలం వెళ్లదీస్తున్నారు. ప్రస్తుతం ప్రభుత్వం కీలకమైన ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలతో పాటు, హోర్డింగ్‌ల ఏర్పాటుపై కూడా రుసుము చెల్లించే విధానాలను ప్రకటించింది. వీటన్నింటిని సమన్వయంతో అమలు చేయాల్సిన పట్టణ ప్రణాళికా విభాగంలో పూర్తి స్థాయిలో సిబ్బంది లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

సర్కిల్స్: కానూరు, యనమలకుదురు, పోరంకి, తాడిగడప.
జనాభా: 2,00,000
వార్డులు: 38
టౌన్ ప్లానింగ్‌లో ఏపీపీలు: 2 (ఉండాల్సినవి 2)
టౌన్‌ప్లానింగ్ సూపర్‌వైజర్లు: 0 (ఉండాల్సినవి 2)
వార్డు ప్లానింగ్ రెగ్యులేటరీ సెక్రటరీలు: 3 (మొత్తం పోస్టులు 19)

పర్యవేక్షణ కొరవడి..

తాడిగడప పురపాలికలోని కానూరు, యనమలకుదురు, తాడిగడప, పోరంకిలో అక్రమ నిర్మాణాలు యథేచ్ఛగా జరుగుతున్నాయి. వీటిని అడ్డుకుని, అరికట్టాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ విభాగానిదే. పూర్తిస్థాయిలో సిబ్బంది లేక అక్రమ కట్టడాలపై పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉండడం లేదు.

★ ప్రస్తుతం ఈ ప్రాంతంలో ఎల్ఆర్ఎస్, బీపీఎస్‌కు విశేష స్పందన లభించింది. 3 వేలకు పైగా దరఖాస్తులు దాఖలయ్యాయి. వీటిని క్షేత్రస్థాయిలో పరిశీలించి క్రమబద్ధీకరణ చేయాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులదే.. కానీ తగినంత సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

★ ఈ ప్రాంతంలో ఎక్కువ హోర్డింగ్‌లు రుసుములు చెల్లించకుండా ఏర్పాటు చేస్తున్నారు. వీటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత వీరిదే. పూర్తిస్థాయిలో సిబ్బంది ఉంటే వీటన్నింటిపై టౌన్‌ప్లానింగ్ నిఘా ఉంటుంది. అలానే పురపాలికకు ఆదాయం చేకూరుతుంది. సిబ్బందిని నియమించాలని పురపాలలిక ప్రజలు కోరుతున్నారు

ప్రభుత్వానికి నివేదిక పంపించాం

టౌన్‌ప్లానింగ్ విభాగంతో పాటుపలు విభాగాలలో ఇంకా సిబ్బంది లేరు. ఈవిషయంపై ప్రభుత్వంలోని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరుగుతుంది. అక్కడ నుంచి అనుమతులు రాగానే పూర్తిస్థాయిలో సిబ్బంది ఇక్కడ వస్తారు. సిబ్బంది తక్కువగా ఉన్నా ఇబ్బంది లేకుండా పనులు చేస్తున్నాం.

- షేక్‌నజీర్, కమిషనర్, తాడిగడప పురపాలక సంఘం.

ఇంటికి నిప్పు పెట్టడంపై ఆందోళన

హనుమాన్‌జంక్షన్: వీరవల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణపురం కాలనీకి చెందిన ఎరుకపాటి రాధాకృష్ణ ఇంటి వద్ద జరిగిన అగ్నిప్రమాద ఘటన స్థానికంగా కలకలం రేపింది. రాధాకృష్ణ కుటుంబం నిద్రకు ఉపక్రమించిన తర్వాత గుర్తు తెలియని వ్యక్తులు కొందరు ఆయన ఇంటి గుమ్మం ముందు వరిగడ్డి వేసి పెట్రోల్ పోసి నిప్పు పెట్టారు. మంటలు చెలరేగడంతో భయాందోళనలకు గురైన రాధాకృష్ణ, అతని కుటుంబ సభ్యులు గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు మంటల్ని అదుపు చేశారు. ఈ ఘటనలో ఇంటి తలుపులు, కొంత సామగ్రి కాలిపోయింది. కుటుంబ కలహాల నేపథ్యంలో బంధువులే ఈ దుశ్చర్యకు పాల్పడినట్లుగా బాధితులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. వీరవల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ప్రకటన

మా క్లయింట్లు సుంకర జ్యోతిచాన్ గారు మరియు వారి భార్య అయిన కోనేరు అనూష గారలు యీ దిగువ షెడ్యూలు ఆస్తిని క్రయం పొందుటకు, ప్రస్తుతం పెనమలూరు మండలం, యనమలకుదురు ఆంధ్రా బ్యాంకు ఎ.టి.యమ్. దగ్గర పాత వాటర్ ట్యాంకు, డోరు నెం. 26-190 కాపురస్తులు కంచేటి నాగేశ్వరరావు గారి కుమారుడు రాజేష్ గారి వద్ద నుండి విక్రయ అగ్రిమెంటు పొందియున్నారు.

సదరు కంచేటి రాజేష్ గారు వారి స్వార్జిత సొమ్ముతో ది. 03-05-2019న విజయవాడ టౌన్, పటమట, హైస్కూల్ రోడ్డు, విజయ సౌధ అపార్టుమెంట్సు, ఫ్లాటు నెం. 314, డోరు నెం. 56-11-10 కాపురస్తులు కనుమూరి (లేటు) కోటేశ్వరరావు గారి కుమారుడు, భాస్కరరావు గారి వద్ద నుండి పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఫైలు- దస్తావేజు నెం. 4138/2019 రీత్యా క్రయం పొంది, వారి సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములలో వుండివున్నది. కావున షెడ్యూలు ఆస్తిని మా క్లయింట్లు సదరు కంచేటి రాజేష్ గారి వద్ద నుండి క్రయం పొంది విక్రయ దస్తావేజును పొందుటలో ఎవరికైననూ ఏవిధమైన అభ్యంతరములు కాని, హక్కులు కాని, క్లయిములు కాని, ఇతరత్రా ఆక్షేపణలు కాని ఉన్నయెడల పది రోజులలో లిఖితపూర్వకముగా తెలియపరచవలసిందిగా కోరడమైనది. తదుపరి వచ్చు క్లయిములు మా క్లయింట్లని బైండ్ చేయజాలవు.

షెడ్యూలు: పెనమలూరు మండలం, యనమలకుదురు గ్రామ పంచాయితీలో చేరిన యనమలకుదురు గ్రామ రీ.సర్వే నెం. 14 దాఖలా 193.6 చ॥గ॥ లేక 161.868 చ॥మీ॥ల నివేశన స్థలము, అందలి అసెస్‌మెంట్ నెం. 1192020129, డోర్ నెం. 15-310లుగాగల సెల్లార్, గ్రౌండ్, ఫస్టు, సెకండు, థర్డ్ ఫ్లోర్ల ఆర్.సి.సి. బిల్డింగుకు హద్దులు. తూర్పు: ధనేకుల వెంకట సుబ్బారావు, సీతారాంప్రసాద్ గారల ఆస్తి, దక్షిణం: కృష్ణానది కరకట్ట రోడ్డు, పడమర: పంచాయితీ వారి రాజవీధి, ఉత్తరం: కోట శంకరరావు గారి ఆస్తి.

తుర్లపాటి భైర్రాజు
పి.వి.వి.హరినాథ్‌బాబు, అడ్వకేట్స్
సత్యనారాయణపురం, విజయవాడ - 520 011, ఫోన్: 97053 53284

విద్యాసాగర్ ప్యానల్‌కు గన్నవరం శాఖ మద్దతు

మద్దతు తెలియజేస్తున్న గన్నవరం ఏపీఎన్జీవోస్ సంఘ నాయకులు

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: ఉద్యోగ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న ఎన్జీవోస్ నేత విద్యాసాగర్‌కు మద్దతు తెలుపుతున్నట్లు గన్నవరం తాలూకా యూనిట్ అధ్యక్షుడు వి.సాంబశివరావు తెలిపారు. స్థానిక ఏపీ ఎన్జీవోస్ కార్యాలయంలో సంఘ కార్యవర్గ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ.. ఉద్యోగుల సమస్యల విషయంలో రాజీలేని సేవలందించిన విద్యాసాగర్ ప్యానల్‌కు సంపూర్ణ మద్దతును కార్యవర్గం, సభ్యులు తెలియజేసినట్లు చెప్పారు. తొలుత 11మంది డీసీ, ఈసీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సంఘ నాయకులు రత్నబాబు, వెంకటేశ్వరరావు, రాంబాబు, కృష్ణారావు, ఉమామహేశ్వరరావు, అరుణకుమారి, నళిని తదితరులు పాల్గొన్నారు.

బాబోయ్ మెట్ల మార్గం

గోడ పడిపోవడంతో ప్రమాదకరంగా మారిన మెట్ల మార్గం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: హనుమాన్‌జంక్షన్ రైల్వే ఫైవంతెన నుంచి దిగువనున్న అప్రోచ్ రోడ్లపైకి చేరుకునేందుకు వీలుగా ఇరువైపులా మెట్ల మార్గాలు నిర్మించారు. రైల్వేస్టేషన్‌కు, ఏపూరు గ్రామాలకు పాదచారులు రాకపోకలు సాగించేందుకు ఇవి ఉపయుక్తంగా ఉంటాయి. ఫైవంతెన నిర్మించిన నాటి నుంచి వీటి నిర్వహణను ఎవరూ పట్టించుకోకపోవడంతో అధ్వాన స్థితికి చేరాయి. దీంతో ఓవైపు మార్గాన్ని అనధికారికంగా మూసివేయగా, మరో మార్గం గోడ ధ్వంసమైపోయి రాకపోకలు ప్రమాదకరంగా మారాయి. పడిపోయిన గోడ శిథిలాలు గాల్లో వేలాడుతూ ప్రమాదాలకు తావిచ్చేలా ఉన్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

కార్మికుల సమ్మె విజయవంతం చేయాలి

హనుమాన్‌జంక్షన్, గన్నవరం, న్యూస్‌టుడే: జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న తలపెట్టిన కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు నల్లి ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హనుమాన్‌జంక్షన్ (నూజివీడు) రైల్వేస్టేషన్‌లో గూడ్స్ షెడ్ ముఠా కార్మికుల తరఫున సూపరింటెండెంట్ రాజేష్‌ని కలిసి సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోవడంలేదన్నారు. కార్మిక చట్టాల స్థానంలో లేబర్ కోడ్ అమల్లోకి తెచ్చి కార్మికుల ప్రయోజనాలను దారుణంగా దెబ్బతీశారన్నారు. అనంతరం రైల్వే ప్రయాణికులకు కరపత్రాలు పంపిణీ చేశారు. కార్మిక నాయకులు మోజెస్, ఆదిమూర్తి, ఖాదర్‌వలి, లక్ష్మణరావు, శ్రీను, రాంబాబు, పాల్గొన్నారు.

గన్నవరం గ్రామీణం: ఈనెల 12వ తేదీ జరగనున్న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని ప్రజాసంఘాల నాయకులు అన్నారు. ఈ మేరకు గన్నవరం, ఉంగుటూరు మండలాల్లో వ్యవసాయ, కార్మిక, రైతు సంఘ నాయకులు శుక్రవారం ప్రచారాన్ని నిర్వహించారు. రద్దు చేసిన లేబర్ కోడ్‌లు అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ, ఉపాధిహామీ చట్టం నిబంధనలు, పేరు మార్పు ఇతర సమస్యలపై పోరాడాలని సూచించారు.

గూడ్స్ షెడ్ సూపరింటెండెంట్‌కు సమ్మె నోటీసు ఇస్తున్న కార్మిక నాయకులు

ప్రకటన

మా క్లయింటు కృష్ణా జిల్లా, కానూరు కాపురస్తులు అబ్దుల్ రహమాన్ గారి కుమారుడు అబ్దుల్ మన్నన్ గారి సంజాయిషీ పొంది తెలియచేయునది ఏమనగా.. కృష్ణా జిల్లా, పెదపులిపాక గ్రామ కాపురస్తులు పోలవరపు సాంబశివ బసవేశ్వరరావు గారి భార్య పోలవరపు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి గారు ది. 02.02.2026వ తేదీన పోలవరపు సాంబశివ బసవేశ్వరరావు గారి కుమారుడు పోలవరపు హేమంత్ చౌదరి గారి తరఫున జి.పి.ఎ. ఏజెంటు అయిన పోలవరపు సీతారామయ్య గారి కుమారుడు పోలవరపు సాంబశివ బసవేశ్వరరావు గారి వలన దఖలు పొంది శ్రీ పటమట సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసులో 1వ పుస్తకం. నెం. 1814/2026 రుగా రిజిస్టరు కాబడిన దఖలు దస్తావేజు రీత్యా వారికి సంక్రమించి తదాది నేటి వరకు వారికి మాత్రమే సర్వ సంపూర్ణ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములతో అనుభవించుచున్నారు. సదరు షెడ్యూలు దాఖలా ఆస్తులను మా క్లయింటు క్రయమును పొందుటకు విక్రయ ఒప్పందము కుదుర్చుకుని కొంత సొమ్ము బయానాగా చెల్లించి త్వరలో మా క్లయింటు పేరగాని, వారు కోరిన వారి పేరున గాని రిజిష్టరు దస్తావేజును వ్రాసుకొనబోవుచున్నారు. కావున యీ దిగువ షెడ్యూలు దాఖలాస్తిపై ఎవ్వరికి ఎట్టి ఆక్షేపణలు, తనఖాలు, కోర్టు దావాలు, డబల్ రిజిస్ట్రేషన్లు, క్లయిములు, మైనరు హక్కులు, వారసత్వపు హక్కులు వగైరాలు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ లగాయతు 10 రోజుల లోపల చేరునట్లుగా ఎక్నాలెడ్జిమెంట్ గల రిజిష్టరు పోస్టు ద్వారా మా చిరునామాకు తెలియపరచవలసినది. అట్లు గడువు తేదీలోపు ఎట్టి అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు రానియెడల దిగువ షెడ్యూలు దాఖలాస్తి నిర్వివాదమైన ఆస్తిగా పరిగణించి మా క్లయింటు క్రయమును పొందుదురు. గడువు తేదీ దాటి వచ్చు ఎట్టి క్లయిములు, ఛార్జీలు, అభ్యంతరములు, ఆక్షేపణలు వగైరాలు మా క్లయింటును బద్దులను చేయజాలవని ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, పటమట సబ్-రిజిష్ట్రారు వారి యిలాకా పెనమలూరు మండలం, పెదపులిపాక గ్రామ పంచాయితీ ఏరియాలో చేరినటువంటిన్నీ, పెదపులిపాక గ్రామ రీ. సర్వే నెం.138రు దాఖలా చ.గ. 275.5ల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు: తూర్పు: అ.33.0 లు వెడల్పు గల రోడ్డు; దక్షిణం: కె.లలితకుమారి మరియు ఎం. అంజయ్య గారల ఆస్తి; పడమర: పి.ఉమామహేశ్వరరావు వగైరాల ఆస్తి; ఉత్తరం: వై.శ్రీదేవి గారి ఆస్తి.

ఇట్లు: యలమంచిలి రామకృష్ణ,
యలమంచిలి యశస్విని పద్మావతి, న్యాయవాదులు
షాపు నెం. 10, రాధాకృష్ణ రెసిడెన్సి, న్యూ ఆర్.టి.సి. కాలని, పటమట, విజయవాడ-7 ఫోన్: 9494623679, 9959454322
విజయవాడ, తేది: 05.02.2026

(c) eenadu

దరఖాస్తు చేశారా?

☛ సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్‌లో 66 సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు
చివరి తేదీ: 11-02-2026

☛ స్పేస్ అప్లికేషన్ సెంటర్ అహ్మదాబాద్‌లో 49 సైంటిస్ట్/ఇంజినీర్ ఖాళీలు
చివరి తేదీ: 2026 ఫిబ్రవరి 12

కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు

★ యునిసెఫ్ ఇండియా సెలబ్రిటీ అడ్వకేట్‌గా ఇటీవల ఏ ప్రముఖ నటి నియమితులయ్యారు? (పిల్లల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ శ్రేయస్సు, వారి హక్కుల అవగాహన లాంటి అంశాలపై ఈమె కృషి చేస్తారు.) **జ:** కీర్తి సురేష్

★ భారత ప్రభుత్వం ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అశ్వినీ కుమార్ తివారీ పదవీ కాలాన్ని ఎప్పటి వరకు పొడిగించింది? (2021, జనవరిలో మూడేళ్ల కాలానికి నియమితులైన ఈయనకు ఇది రెండో పదవీ కాలం పొడిగింపు.) **జ:** 2027, డిసెంబరు 31

★ ఆఫ్రికాలో తన మొదటి నావికా స్థావరాన్ని ఏర్పాటు చేసుకోవడానికి రష్యాకు ఇటీవల ఏ ఆఫ్రికా దేశం అనుమతించింది? (ఈ కొత్త రష్యన్ స్థావరం పోర్ట్ సూడాన్ సమీపంలో ఎర్రసముద్రం నుంచి సూయజ్ కాలువకు అనుసంధానించే కీలక మార్గంలో ఉంటుంది.) ఈ జల మార్గం ప్రపంచవాణిజ్యంలో దాదాపు 12 శాతం వాటాను నిర్వహిస్తుంది. 25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం కొనసాగుతుంది.) **జ:** సూడాన్

★ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ డిక్షనరీ 2025 సంవత్సరానికి 'వర్డ్ ఆఫ్ ది ఇయర్' గా ఏ పదాన్ని ప్రకటించింది? **జ:** పారా సోషల్ ('పారాసోషల్' అనేది ఎవరైనా తమ ఉనికిని గురించి తెలియని వ్యక్తితో ఏర్పరుచుకునే ఏక-మార్గ భావోద్వేగ సంబంధాన్ని సూచిస్తుంది. ఈ పదాన్ని మొదటిసారిగా 1956లో అమెరికన్ సామాజిక శాస్త్రవేత్తలు డొనాల్డ్ హోర్టన్, రిచర్డ్ వోల్ ప్రవేశపెట్టారు.)

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

3 ముళ్లు.. 12 గంటలు నిరంతర ప్రయాణం!

జనరల్ స్టడీస్ — రీజనింగ్

గడియారాలు

కాలం ఎవరి కోసం ఆగదు. కానీ ఆ కాలాన్ని కొలిచే గడియారాలు మాత్రం తార్కిక ఆలోచనలకు వేదికలుగా నిలుస్తాయి. గడియారం అంటే కేవలం సెకన్లు, నిమిషాలు, గంటల కలయిక మాత్రమే కాదు. అది వృత్తాకార బాటలో మూడు ముళ్ల మధ్య సాగే నిరంతర గణిత ప్రయాణం. అందులో కోణాలు, వేగం, దిశల విశ్లేషణ ఉంటుంది. రీజనింగ్‌లో భాగంగా పలు రకాల పోటీ పరీక్షల్లో వీటిపై ప్రశ్నలు అడుగుతున్నారు. ముళ్ల కదలికల వెనుక ఉన్న లాజిక్‌ను అర్థం చేసుకుంటే వాటికి సమాధానాలను తేలికగా గుర్తించవచ్చు. ముళ్లు ఏకీభవించడం, వ్యతిరేక దిశలో, లంబకోణంలో ఉండటం మొదలైన అంశాలపై అభ్యర్థులు అవగాహన పెంచుకోవాలి. ముళ్ల మధ్య కోణాన్ని, ఇచ్చిన కోణంతో ఏర్పడే సమయాన్ని కనుక్కునే ప్రశ్నలను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి.

గడియారంలోని ముళ్లు వృత్తాకారంలో తిరుగుతూ ఉంటాయి. దీన్ని 12 పెద్ద సమాన భాగాలుగా విభజిస్తారు. ప్రతి భాగాన్ని 'ఒక గంట అవధి' అంటారు. ప్రతి గంట అవధి తిరిగి ఐదు చిన్న సమాన భాగాలుగా విభజితమై ఉంటుంది. అలా గడియారంలో 60 చిన్న సమాన భాగాలు ఉంటాయి. ప్రతి భాగాన్ని 'నిమిష అవధి' అంటారు. గడియారంలో గంటల ముల్లు నిమిషాల ముల్లు తిరుగుతూ ఉన్నప్పుడు కింది సందర్భాలు ఎదురవుతాయి.

ముళ్లు ఏకీభవించడం (0°): ప్రతి ఒక గంట సమయానికి రెండు ముళ్లు ఒకసారి ఏకీభవిస్తాయి. కానీ 12 గంటల సమయంలో 11 సార్లు, 24 గంటల సమయంలో కేవలం 22 సార్లు మాత్రమే ఏకీభవిస్తాయి. (11-12, 12-1 గంటల మధ్య కేవలం ఒకసారి మాత్రమే 12 వద్ద ఏకీభవిస్తాయి.)

ముళ్లు వ్యతిరేక దిశలో ఉండటం (180°): ప్రతి ఒక గంట సమయానికి రెండు ముళ్లు ఒకసారి వ్యతిరేక దిశలో ఉంటాయి. కానీ 12 గంటల సమయంలో 11 సార్లు, 24 గంటల సమయంలో కేవలం 22 సార్లు మాత్రమే వ్యతిరేక దిశలో ఉంటాయి. (5-6, 6-7 గంటల మధ్య కేవలం ఒకసారి మాత్రమే వ్యతిరేక దిశలో ఉంటాయి.)

ముళ్లు లంబంగా ఉండటం (90°): ప్రతి ఒక గంట సమయానికి రెండు ముళ్లు రెండుసార్లు లంబంగా ఉంటాయి. కానీ 12 గంటల సమయంలో 22 సార్లు, 24 గంటల సమయంలో 44 సార్లు మాత్రమే రెండు ముళ్లు లంబంగా ఉంటాయి. (8-9, 9-10, 2-3, 3-4 గంటల మధ్య కేవలం 6 సార్లు మాత్రమే లంబంగా ఉంటాయి.)

గంటల ముల్లు: ప్రతి 12 గంటల సమయంలో గంటల ముల్లు ఒక పూర్తి భ్రమణం చేస్తుంది.

12 గంటలు = 360° ★ గంటల ముల్లు ఒక గంటలో చేసే కోణం 30°

$12 — 360°, 1 — ? \Rightarrow \frac{360°}{12} = 30°$

1 గంట = 30°

★ గంటలముల్లు ఒక నిమిషంలో చేసే కోణం

1 గంట — 30°

60 నిమిషాలు — 30°

1 నిమిషం — ?

$\frac{1}{30} \times 60° = \left(\frac{1}{2}\right)°$

1 నిమిషం = $\left(\frac{1}{2}\right)°$

నిమిషాల ముల్లు

★ నిమిషాల ముల్లు ఒక గంట సమయంలో ఒక పూర్తి భ్రమణం చేస్తుంది.

1 గంట = 360°

60 నిమిషాలు = 360°

★ నిమిషాల ముల్లు ఒక నిమిషంలో చేసే కోణం

60 నిమిషాలు = 360°

1 నిమిషం = ?

$\frac{1 \times 360}{60} = 6°$

1 నిమిషం = 6°

గమనిక: 1) నిమిషాల ముల్లు ఒక నిమిష కాలంలో గంటల ముల్లు కంటే $5\frac{1}{2}$ కోణం అధికంగా చేస్తుంది.

$6° - \frac{1}{2}° = 5\frac{1}{2}°$

2) కింది సూత్రం ఆధారంగా వివిధ రకాల సమస్యలను సాధించవచ్చు.

$M = \frac{2}{11}[H \times 30° \pm \theta]$

M = నిమిషాలు

H = ప్రారంభ గంట

θ = రెండు ముళ్ల మధ్య కోణం

★ ప్రారంభ గంట 12 గా ఉన్నప్పుడు H = 0 గా తీసుకోవాలి. ★ ఆగిపోయిన గడియారం ఒక రోజులో రెండుసార్లు సరైన సమయాన్ని సూచిస్తుంది.

మాదిరి ప్రశ్నలు

టైప్ - 1

1. గడియారంలో గంటల ముల్లు ఉదయం 6 గంటల నుంచి 6 : 20 వరకు ఏర్పరిచే కోణం ఎంత?

1) 15° 2) 10° 3) 12° 4) 20°

వివరణ: $6:00 \rightarrow 6:20 = 20$ నిమిషాలు

గంటల ముల్లు ఒక నిమిషంలో ఏర్పరిచే కోణం = $\left(\frac{1}{2}\right)°$

1 నిమిషం — $\left(\frac{1}{2}\right)°$

20 నిమిషాలు — ?

$= \frac{20}{1} \times \frac{1}{2} = 10°$

జ: 2

2. గడియారంలో నిమిషాల ముల్లు సాయంత్రం 5:32 నిమిషాల నుంచి 5:48 నిమిషాల వరకు ఏర్పరిచే కోణం ఎంత?

1) 89° 2) 69° 3) 94° 4) 96°

వివరణ: $5:32 \rightarrow 5:48 = 16$ నిమిషాలు

నిమిషాల ముల్లు ఒక నిమిషంలో ఏర్పరిచే కోణం = 6°

1 నిమిషం — 6°

16 నిమిషాలు — ?

$= \frac{16}{1} \times 6 = 96°$

జ: 4

టైప్ - 2

3. గడియారంలో సమయం 9, 10 గంటల మధ్య ఏ సమయంలో రెండు ముళ్లు ఏకీభవిస్తాయి?

1) 9 గం. $44\frac{1}{9}$ ని.

2) 9 గం. $40\frac{1}{9}$ ని.

3) 9 గం. $49\frac{1}{11}$ ని.

4) 10 గం. $49\frac{1}{11}$ ని.

వివరణ: రెండు ముళ్లు ఏకీభవించినప్పుడు వాటి మధ్య కోణం '0°'

$M = \frac{2}{11}[H \times 30 \pm \theta]$

$M = \frac{2}{11}[9 \times 30 + 0°]$

$= \frac{2}{11} \times 270 = \frac{540}{11}$

$= 49\frac{1}{11}$ నిమిషాలు

∴ 9 గంటల $49\frac{1}{11}$ నిమిషాల వద్ద రెండు ముళ్లు ఏకీభవిస్తాయి.

జ: 3

టైప్ - 3

4. గడియారంలో సమయం 4:20 వద్ద రెండు ముళ్ల మధ్య ఏర్పడే కోణం ఎంత?

1) 20° 2) 10° 3) 30° 4) 15°

వివరణ: M = 20; H = 4

$M = \frac{2}{11}[H \times 30 \pm \theta]$

$20 = \frac{2}{11}[4 \times 30 \pm \theta]$

$20 \times \frac{11}{2} = 120 \pm \theta$

$110 = 120 \pm \theta$ (పెద్ద విలువలో నుంచి చిన్న విలువను తీసివేయాలి.)

$\theta = 10°$ **జ:** 2

5. గడియారంలో సమయం 7:26 వద్ద రెండు ముళ్ల మధ్య ఏర్పడే పరావర్తన కోణం ఎంత?

1) 67° 2) 180° 3) 113° 4) 97°

వివరణ: M = 26; H = 7

$M = \frac{2}{11}[H \times 30 \pm \theta]$

$26 = \frac{2}{11}[7 \times 30 \pm \theta]$

$26 \times \frac{11}{2} = 210 \pm \theta$

$143 = 210 \pm \theta$

$\theta = 210 - 143 = 67°$

పరావర్తన కోణం = $180° - 67° = 113°$ **జ:** 3

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

పదో తరగతి — ఫిజికల్ సైన్స్

లోహాలు, అలోహాలు

ఫైనల్ పరీక్షలు - 2026 — ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. అధిక చర్యాశీలత ఉన్న లోహాన్ని దాని ధాతువు నుంచి సంగ్రహించడానికి ఒక పద్ధతిని ప్రతిపాదించండి.
జ: విద్యుత్తు విశ్లేషణ
2. అధిక చర్యాశీలత ఉన్న లోహాల ఆక్సైడ్‌లను ఎందుకు కార్బన్ ద్వారా క్షయకరణం చేయరు?
జ: ఈ లోహాలు కార్బన్‌తో కంటే ఆక్సిజన్‌తో చురుకుగా బంధంలో పాల్గొంటాయి.
3. నీలం రంగు ఉన్న కాపర్ సల్ఫేట్ ద్రావణంలో ఇనుప మేకును ఉంచితే ఏం జరుగుతుంది?
జ: మేకులపై ఎర్రని కాపర్ పూత ఏర్పడుతుంది. ద్రావణం లేత ఆకుపచ్చని రంగులోకి మారుతుంది.
4. సోడియం లేదా పొటాషియంలను ఎందుకు కిరోసిన్‌లోఉంచాలి?
జ: ఇవి అత్యధిక చర్యాశీలతతో ఉంటాయి. బహిరంగ ప్రదేశాల్లో ఉంచినట్లయితే మంటలు అంటుకుంటాయి. కాబట్టి కిరోసిన్‌లో ఉంచుతారు.
5. అయానిక సమ్మేళనాలు ఎందుకు అధిక ద్రవీభవన స్థానాలను కలిగి ఉంటాయి?
జ: అయానిక సమ్మేళనాల మధ్య ఉన్న బలమైన అంతర అయానిక ఆకర్షణను విచ్ఛిన్నం చేయడానికి అధిక శక్తి కావాలి.
6. Fe, Na, Ag, Zn లోహాలను రసాయనిక చర్యాశీలత పెరుగుతున్న క్రమంలో రాయండి.
జ: Ag < Fe < Zn < Na
7. ఆక్సైడ్ నుంచి లోహాన్ని పొందడానికి ఏ రసాయన ప్రక్రియను ఉపయోగిస్తారు?
జ: క్షయకరణం
8. ఇనుము తుప్పు పట్టకుండా నిరోధించడానికి ఏదైనా ఒక పద్ధతిని తెలపండి.
జ: పెయింట్ వేయడం, నూనె పూయడం, గాల్వనీకరణం మొదలైనవి.
9. ఒక మూలకం ఆక్సిజన్‌తో చర్య జరిపి అధిక ద్రవీభవన స్థానం ఉన్న సమ్మేళనాన్ని ఇస్తుంది. ఈ సమ్మేళనం నీటిలో కూడా కరుగుతుంది. ఈ మూలకం
ఎ) కాల్షియం బి) కార్బన్ సి) సిలికాన్ డి) ఇనుము
జ: ఎ) కాల్షియం
10. ఆహార డబ్బాలకు జింక్‌తో కాకుండా టిన్‌తో పూత వేస్తారు ఎందుకంటే...
ఎ) జింక్.. టిన్ కంటే ఖరీదైంది.
బి) జింక్.. టిన్ కంటే ఎక్కువ ద్రవీభవన స్థానం కలిగి ఉంటుంది.
సి) జింక్.. టిన్ కంటే ఎక్కువ చర్యాశీలతగా ఉంటుంది.
డి) జింక్.. టిన్ కంటే తక్కువ చర్యాశీలతగా ఉంటుంది.
జ: బి) జింక్.. టిన్ కంటే ఎక్కువ ద్రవీభవన స్థానం కలిగి ఉంటుంది

ముఖ్యమైన ప్రశ్నలు-జవాబులు



రచయిత: డి.వి. సుబ్బానాయుడు

బెయిళ్ల రద్దు పిటిషన్లపై..

జోగి సోదరులకు వ్యక్తిగత నోటీసులు

ఈనాడు - అమరావతి: వైకాపా నేత జోగి రమేష్, అతని సోదరుడు రాము బెయిళ్ల రద్దు పిటిషన్లపై ప్రతివాదులకు నోటీసుల నిమిత్తం కోర్టు విచారణ వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో సిట్ దాఖలు చేసిన ఈ పిటిషన్లు శుక్రవారం విజయవాడలోని 8వ ఏడీజే కోర్టులో విచారణకు వచ్చాయి. నోటీసులను నిందితులకు వ్యక్తిగతంగా అందించేందుకు వీలుగా ఈనెల 12కు న్యాయాధికారి వాయిదా వేశారు. ● ఇదే కేసులో నిందితుడు సెంథిల్ (ఏ22) 8వ ఏడీజే కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో అరెస్టయి మదనపల్లి కారాగారంలో రిమాండ్‌లో ఉన్నాడు. ఇబ్రహీంపట్నంలో వెలుగుచూసిన నకిలీ మద్యం వ్యవహారంలోనూ భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిగా చేర్చారు. దీంతో ఇక్కడి కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. నిందితుడిపై ఎక్సైజ్ కోర్టు జారీ చేసిన పీటీ వారెంట్ అమలులో ఉన్నందున.. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు అనుమతించలేదు.

దరఖాస్తు చేసిన వెంటనే విద్యుత్తు కనెక్షన్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్ ఇవ్వాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం విద్యుత్తు సర్కిల్ కార్యాలయంలో అన్ని జిల్లాల ఎస్ఈలు, ఈఈలతో ఆయన నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్తు బిల్లుల వసూళ్లు నూరు శాతం ఉండాలన్నారు. వచ్చే వేసవి డిమాండ్‌ను తట్టుకునేందుకు సిద్ధం కావాలని, లోఓల్టేజీ సమస్య రాకుండా చూసుకోవాలని కోరారు. ఫీడర్ స్థాయిలో ఎక్కడా అవాంతరాలు రాకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సౌర విద్యుత్తు కనెక్షన్లు మరింతగా పెంచాలని, వాటి వల్ల ఉపయోగాలు ఎప్పటికపుడు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్, టీవీఎస్ఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యువ క్రికెటర్ల ఘన విజయం దేశానికే గర్వకారణం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-19 ప్రపంచ కప్ సాధించిన యువ భారత క్రికెట్ జట్టు దేశానికే గర్వకారణమని ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ తెలిపారు. భారత్ అండర్-19 క్రికెట్ జట్టుకు ఏసీఏ తరఫున అభినందనలు తెలుపుతూ శుక్రవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్టు భారీ ఆధిక్యంతో ఇంగ్లండ్ జట్టుపై విజయం సాధించి ఆరోసారి ప్రపంచ కప్ సాధించి దేశ గౌరవాన్ని మరోసారి నిలబెట్టిందని పేర్కొన్నారు.

'శరీర అవశేషాలను తిరిగి అప్పగించడంలో సీబీఐ నిర్లక్ష్యం'

ఈనాడు - అమరావతి: ఆయేషామీరా శరీర భాగాలకు రీపోస్టుమార్టం తర్వాత తిరిగి.. వాటిని అప్పగించే విషయంలో సీబీఐ అధికారులు ప్రొసీడర్‌ను పాటించలేదని ఆయేషా మీరా తల్లిదండ్రుల తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ అన్నారు. ఆయేషా మీరా కేసు శుక్రవారం విజయవాడలోని సీబీఐ కోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన వాదనలు వినిపించారు. తిరిగి పోస్టుమార్టం కోసం శరీర భాగాలను తీసుకెళ్లే సమయంలో పది రోజుల్లోనే తిరిగి అప్పగిస్తామని మత పెద్దలు, తల్లిదండ్రులకు సీబీఐ అధికారులు హామీ ఇచ్చి ఉల్లంఘించారని అన్నారు. శరీర అవశేషాలను తిరిగి అప్పగించకుండా.. కేవలం కోర్టులో అప్పగించి చేతులు దులుపుకొన్నారన్నారు. సరైన పద్ధతిని అనుసరించాలని, వాటిని అంబులెన్సులో తరలించి మృతురాలి తల్లిదండ్రులకు అప్పగించాలని న్యాయవాది శ్రీనివాస్ వాదించారు. ఈవిషయంలో కోర్టు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఆయేషా మీరా తల్లిదండ్రుల నుంచి సమ్మతి తీసుకుని ఆదేశాలు ఇస్తామని న్యాయాధికారి అన్నపూర్ణ చెప్పారు. మృతురాలి తల్లిదండ్రులు ఈనెల 18న కోర్టుకు హాజరుకావాలని ఆదేశిస్తూ వాయిదా వేశారు.

విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ప్రసాద్ మృతి

ప్రసాద్

విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి గుదే లక్ష్మీ వరప్రసాద్ (65) విజయవాడ పాతబస్తీ ఇస్లాంపేటలోని స్వగృహంలో గురువారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన ప్రసాద్ 1995-99 మధ్య విజయవాడ ఆదాయపు పన్ను శాఖలో డిప్యూటీ కమిషనర్‌గా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లోనూ పని చేశారు. తమిళనాడులోని చెన్నైలో ఆదాయపు పన్ను శాఖ కమిషనర్‌గా పని చేస్తూ 2021లో పదవీ విరమణ చేశారు. విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన సతీమణి మమతాప్రసాద్ తెలంగాణలో రవాణా శాఖ కమిషనర్‌గా పని చేసి పదవీ విరమణ పొందారు. ప్రసాద్‌కు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతితో అధికారులు, సహోద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

కృష్ణా రివర్ క్రాస్ ఈత పోటీలు 8న

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8న 26వ కృష్ణా రివర్ క్రాస్ 1.5 కి.మీ. ఈత పోటీలు నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ, కార్యదర్శి వైవీ రమేష్ కుమార్ తెలిపారు. విజయవాడ దుర్గాఘాట్ నుంచి ప్రకాశం బ్యారేజీ లోటస్ ఫుడ్ సిటీ వరకు జరిగే రివర్ క్రాస్ పోటీలో అత్యల్పంగా 10 సంవత్సరాల నుంచి అత్యధికంగా 88 సంవత్సరాల వయసుగల వారు తలపడతారని పేర్కొన్నారు. ఎనిమిది కేటగిరీల్లో స్త్రీ, పురుషుల విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు. కేటగిరీ వారీగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మొత్తం రూ.3.20 లక్షల నగదు బహుమతులు, వ్యక్తిగత పతకాలు, ప్రశంసాపత్రాలు బహూకరిస్తామన్నారు. పోటీలో తలపడేందుకు సుమారు 600 మందికిపైగా నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తలపడుతున్నారని వివరించారు. పోటీలను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభిస్తారని, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విపత్తుల, అగ్నిమాపకశాఖ డీజీ పి.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరవుతారని వారు తెలిపారు.

9న కృష్ణా వర్సిటీ దేహదారుఢ్య పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 9న కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల ఉత్తమ దేహదారుఢ్యం పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. ఆసక్తిగల వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు మూడు సెట్ల అర్హతా పత్రాలతోపాటు గుర్తింపు కార్డులతో అదే రోజు ఉదయం 9 గంటలకు పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి టీవీబీ కృష్ణారెడ్డికి కళాశాలలో రిపోర్టు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 99639 92102 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

మద్యం కేసులో.. బెయిల్ పిటిషన్లపై కౌంటర్ల దాఖలుకు గడువు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో ముగ్గురు నిందితుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లు శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చాయి. వీటిపై ప్రాసిక్యూషన్ కౌంటర్లు దాఖలు చేయాల్సి ఉంది. దీనికి గడువు కోరడంతో అంగీకరించిన న్యాయాధికారి.. ఈనెల 12కు వాయిదా వేశారు.

వైద్యురాలు దీపిక మృతిపై పారదర్శకంగా దర్యాప్తు

రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

ఆసుపత్రి అధికారులు, పోలీసుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న రాయపాటి శైలజ

సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ దీపిక ప్రతిభావంతురాలని, ఆమె మరణం వైద్య రంగానికి తీరని లోటని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం ఆమె విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులు, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె ప్రవర్తనలో ఏమైనా మార్పులు గమనించారా..? ఏదైనా ఒత్తిడి ఉందా..? అనే కోణంలో తోటి విద్యార్థులు, సహచర వైద్యులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఆమెలో ఎటువంటి అసాధారణ మార్పులు లేవని సహచరులు తెలిపారన్నారు. ఆమె శరీరంపై ఉన్న సూది గుర్తులు దేనివలన వచ్చాయనేది తెలాల్సి ఉందని తెలిపారు. నమూనాలను పరీక్షల నిమిత్తం పంపామని, ఈనివేదికలు రావడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుందన్నారు. దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బాధితురాలి కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. విషప్రయోగం జరిగి ఉండవచ్చనే అనుమానాలను ఆమె తోసిపుచ్చారు. దీపికతో కలిసి భోజనం చేసిన మరో జూనియర్ వైద్యురాలు ఆరోగ్యంగానే ఉన్నట్టు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వాంతులు నివారణకు వాడే ఇంజక్షన్ తీసుకున్నట్లు సమాచారం ఉందని, కేసు దర్యాప్తులో భాగంగా కాల్‌డేటా రికార్డ్స్, పోస్టుమార్టం నివేదికల కోసం వేచి చూస్తున్నట్టు తెలిపారు. ఫోరెన్సిక్ నివేదికలు వచ్చాక ఇది ఆత్మహత్యా లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది స్పష్టమవుతుందని వెల్లడించారు. మాచవరం పోలీసుస్టేషన్ సిబ్బంది నుంచి కూడా ఆమె వివరాలు తెలుసుకున్నారు. ఆమె వెంట ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ ఏడుకొండలరావు ఉన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు ఎంపిక

జట్టు సభ్యులతో ఉపకులపతి చంద్రశేఖరరావు, రిజిస్ట్రార్ సాయిసుధీర్, ఇ.త్రిమూర్తి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు జరిగే అఖిలభారత అంతర్ వర్సిటీల మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి శుక్రవారం వెల్లడించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్‌లు శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో ఎంపికైన జట్టు సభ్యులకు స్పోర్ట్స్ కిట్ అందజేశారు. జట్టులో ఎన్.నాగశ్రీస్వపంతి, టి.గ్రీష్మ, జి.గీత(ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు), బీఎన్‌జీ గౌరి అన్నపూర్ణాదేవి, కె.పూజశ్రీ, కె.ఉదయలక్ష్మి(సిద్ధార్థ వైద్య కళాశాల, విజయవాడ), ఎన్.చరితారెడ్డి (డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల, చిన్నఅవుటపల్లి), ఎ.జ్యోతిమణిమాల, బి.శిరీష(అనిల్ నీరుకొండ దంత కళాశాల, విశాఖపట్నం), కె.జయ సాయిశ్రీ(మహారాజ హోమియోపతి కళాశాల, విజయనగరం)లు స్థానం సాధించారు. ఈ జట్టుకు వీవీఎస్ఎం శ్రీనివాస రాజు(పీడీ, ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు) మేనేజరుగా, డీవీవీఎస్ శ్రీనివాసరావు (పీడీ, జీఎస్ఎల్ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం)కోచ్‌గా నియమితులయ్యారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడికి జైలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి పోక్సో కోర్టు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలిక(12) పాఠశాలకు వెళ్లి తిరిగొచ్చే క్రమంలో అదే ప్రాంతానికి చెందిన యువకుడు వంగల సాయి అలియాస్ యాము ప్రేమిస్తున్నానంటూ వెంటపడి వేధిస్తుండడంతో బాలిక విషయాన్ని ఇంట్లో చెప్పింది. దీంతో బాలిక తండ్రి సదరు యువకుడిని మందలించారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో కృష్ణలంక పోలీసుస్టేషన్‌లో బాలిక తండ్రి ఫిర్యాదు చేశారు. ఆమేరకు పోలీసులు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2020 జనవరి 9న నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. విచారణ అనంతరం నేరం రుజువైనందున నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవానీ శుక్రవారం తీర్పు చెప్పారు.

ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయం

ఏపీ ఐకాస నేతలు బొప్పరాజు, పలిశెట్టి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతిపై ఉద్యోగులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పని చేస్తామని ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో గురువారం నిర్వహించిన ఐకాస నాలుగో సభను జయప్రదం చేసినందుకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. వేల మందితో కూడిన ఉద్యోగుల భారీ ర్యాలీ, మహాసభ ద్వారా ఏపీ ఐకాసలో ఉన్న ఐక్యతను చూపగలిగామని పేర్కొన్నారు. 96 ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఐకాస రాష్ట్ర కమిటీకి గురువారం 21 మంది కార్యవర్గంతో కూడిన కమిటీని ఎన్నుకున్నట్టు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు చెందిన బొప్పరాజు నాలుగోసారి ఐకాస ఛైర్మన్‌గా, ఆర్టీసీకి చెందిన పలిశెట్టి సెక్రటరీ జనరల్‌గా రెండో పర్యాయం, సహకార శాఖకు చెందిన ఫణి పేర్రాజు సహధ్యక్షుడిగా మూడోసారి, మున్సిపల్ శాఖకు చెందిన తిమ్మసర్తి నాగేశ్వరరావు కోశాధికారిగా తొలిసారి ఎన్నికైనట్లు తెలిపారు. కార్యవర్గంలో మిగతా 17 మందిలో పోలీసు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, నాల్గవ తరగతి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ డ్రైవర్లు, ఏపీ ప్రభుత్వ డాక్టర్ల సంఘం, పశు సంవర్ధక శాఖ డాక్టర్ల సంఘం, హెడ్ మాస్టర్ల సంఘం, గ్రామ/వార్డు ఉద్యోగులు తదితర సంఘాల నాయకులు ఉన్నట్లు పేర్కొన్నారు.

(c) eenadu

'క్వాంటమ్' వేడుకకు సిద్ధం

తుళ్లూరు, న్యూస్‌టుడే: తుళ్లూరు మండలం ఉద్దండరాయునిపాలెంలో శనివారం నిర్వహించే క్వాంటమ్ వ్యాలీ శంకుస్థాపన కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. సీఎం చంద్రబాబు, ఇతర ప్రముఖులు, పలు టెక్ సంస్థల ప్రతినిధులు హాజరు కానున్న నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్ట భద్రతా ఏర్పాట్లు చేశారు. సీడ్ యాక్సెస్ రహదారి (ఈ-3) ఎన్-10 జంక్షన్‌లో జర్మన్ టెంట్లు, పార్కింగ్, బారికేడ్లు, కుర్చీలు, ప్రధాన వేదిక పనులు పూర్తయ్యాయి. ఆహ్వానితులందరికీ భోజనం, అల్పాహారం, తాగునీరు అందించేందుకు ఏర్పాట్లు చేశారు. శుక్రవారం ఈ పనులను జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, పోలీసు అధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు.

వేదిక వద్ద ఏర్పాటు చేసిన కుర్చీలు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో...
జిల్లా స్థాయి ప్రతిభాపాటవ పోటీలు రేపు

ఈనాడు-ఈటీవీ ఆధ్వర్యంలో ఉమ్మడి కృష్ణాజిల్లా స్థాయి పాఠశాలల ప్రతిభా పోటీలు ఆదివారం జరగనున్నాయి. విజయవాడ కొత్తపేటలోని కేబీఎన్ కళాశాలలో ఉదయం 9.30కి పోటీలు ప్రారంభం కానున్నాయి. నాలుగు నెలలుగా ఉమ్మడి కృష్ణాజిల్లా పరిధిలోని వివిధ కేంద్రాల్లో 133 పాఠశాలల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో పోటీలు జరిగాయి. రీజినల్ స్థాయిలో 1420 మంది హాజరు కాగా, 144 మంది బహుమతులు అందుకుని జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. మచిలీపట్నం, అవనిగడ్డ, గుడివాడ, గన్నవరం, విసన్నపేట, మైలవరం, నందిగామ, జగ్గయ్యపేట, పెనమలూరు, విజయవాడలోని పలు కేంద్రాల నుంచి 144 మంది విద్యార్థులు జిల్లా పోటీలకు అర్హత సాధించారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఆదివారం ఉదయం 9 గంటలకు వేదిక వద్దకు చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు. - చిట్టినగర్, న్యూస్‌టుడే

జగన్ ఊరేగింపు.. జనం ఈసడింపు

బలప్రదర్శనకు పరాకాష్ఠ: విజయవాడ బైపాస్ రోడ్డు నుంచి గొల్లపూడి వద్ద జాతీయ రహదారిలోకి ప్రవేశిస్తున్న భారీ వాహనశ్రేణి..

అరగంట పరామర్శకు వచ్చిన జగన్.. జనానికి ఆరు గంటల ప్రత్యక్ష నరకం చూపించారు. పెద్దగా జనం లేకున్నా భారీ సంఖ్యలో వాహనాలు రప్పించి ట్రాఫిక్ స్తంభింపజేశారు. విజయవాడ బైపాస్‌తోపాటు విజయవాడ-హైదరాబాద్ జాతీయ రహదారిలో వాహనదారులు గంటల తరబడి ముందుకు కదల్లేక చిక్కుకుపోయారు. శుక్రవారం జోగి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించేందుకు జగన్ తాడేపల్లిలోని తన నివాసం నుంచి ఇబ్రహీంపట్నం వరకు 39 కిలోమీటర్ల దూరం రావడానికి 6గంటలకు పైగా సమయం తీసుకున్నారు. హైవే, కాన్వాయ్‌లో అక్కడికి వెళ్లేందుకు అరగంట కూడా పట్టదు. జగన్ యాత్ర మాత్రం నెమ్మదిగా సాగడంతో అవస్థలు తప్పలేదు.

నిబంధనలతో నాకేమని?..

షెడ్యూల్ ప్రకారం 10 గంటలకు పర్యటన మొదలై 12 గంటలకు ముగియాలి. ఎక్కడా పోలీసు నిబంధనలను జగన్ పట్టించుకోలేదు. ప్రధాన కూడళ్లలో ఇష్టారాజ్యంగా జన సమీకరణ చేయడంతో తాడేపల్లి, పెదకాకాని, వెంకటపాలెం, గొల్లపూడి, గుంటుపల్లి, తిరుమలపాలెం... ఇలా ప్రతి చోట వాహనాలు రెండు కిలోమీటర్ల మేర నిలిచాయి. విజయవాడ, గుంటూరు, ఏలూరు వైపుల నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు గొల్లపూడి వద్దకు చేరుకొని.. పద్మవ్యూహంలో చిక్కుకొని గగ్గోలు పెట్టారు. వైకాపా శ్రేణులు మద్యం మత్తులో అడ్డగోలుగా ప్రయాణికులను ఇబ్బంది పెడుతూ నడిరోడ్డుపై బైకులతో విన్యాసాలు చేశారు.

ఉదయం 11.06 తాడేపల్లి

తాడేపల్లి నివాసం నుంచి కాజ టోల్ ప్లాజాకు 13 కి.మీ. ఇక్కడకు రావడానికి కాన్వాయ్‌కు 10 నిమిషాలు చాలా ఎక్కువ. జగన్‌కు మాత్రం 1.24 గంటలు పట్టింది. దీంతో ట్రాఫిక్ నిలిచి.. జనం పడరాని పాట్లు పడ్డారు. ఎటూ కదల్లేక ఎండలోనే ఉండిపోయారు. ఇంత సమయం పట్టడానికి భారీ జనసందోహం ఉంది అంటే అదీ లేదు. కాన్వాయ్‌లో వాహనాలు తప్ప మరేమీలేవు.

భవానీపురం నుంచి గొల్లపూడి వరకు గంటల తరబడి కదలని వాహనాలు...

దారి మార్చినా తీరు మార్చుకోలేదు.. | అరగంట పరామర్శ.. ఆరు గంటల నరకం

మధ్యాహ్నం 12.30 కాజ

కాజ నుంచి గొల్లపూడి శివారుకు 16 కి.మీ.. 15 నిమిషాల్లో రావాల్సి ఉండగా 1.15 గంటలు పట్టింది. సమయం తీసుకుని 1.45కి వచ్చారు. ఆ మధ్యలో వెంకటపాలెం టోల్ ప్లాజా దగ్గర మినహా ఎక్కడా జనం లేరు. అయినా నెమ్మదిగా వెళ్లడంతో బైపాస్‌పై హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు. పోలీసులు వేగంగా వెళ్లమని చెబుతున్నా ఖాతరు చేయలేదు.

విజయవాడ బైపాస్ మీద చుక్కలు...

వైకాపా శ్రేణుల అత్యుత్సాహం

మధ్యాహ్నం 3.00 గొల్లపూడి

గొల్లపూడి నుంచి గుంటుపల్లి 5 కి.మీ. దీనికి 1.15 గంటలు పట్టింది. ముందుగా చెప్పిన ప్రకారం విజయవాడ నగరం మీదుగా పర్యటన రద్దవడంతో నగర శ్రేణులు గొల్లపూడి చేరుకున్నాయి. ఆకతాయిలు రప్పా రప్పా నినాదాలతో.. బైకులపై విన్యాసాలతో చెలరేగారు. దారంతా ఆక్రమించి వెళ్లేందుకు వీలు లేకుండా చేశారు. అటు విజయవాడ నుంచి వచ్చేవారు, ఇటు బైపాస్ నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికులు కదల్లేక ఉక్కిరిబిక్కిరయ్యారు. దాదాపు 4 కి.మీ. ట్రాఫిక్ నిలిచింది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు విలవిల్లాడారు. గొల్లపూడి దాటాక గుంటుపల్లి వరకు పెద్దగా జనం లేకున్నా కాన్వాయ్‌ను నెమ్మదిగా నడిపి ప్రజలకు నరకం చూపించారు.

సాయంత్రం 5.00 గుంటుపల్లి

గుంటుపల్లి నుంచి ఇబ్రహీంపట్నం 4.8 కి.మీ. జగన్ కాన్వాయ్‌కు పట్టిన సమయం రెండు గంటలు. ఇబ్రహీంపట్నం కూడలిలో తప్ప గుంటుపల్లి నుంచి ఇబ్రహీంపట్నం మధ్య జనమే లేకున్నా...సాగదీస్తూ సాగారు. రింగ్‌లో భారీగా జనాన్ని కూడేసి. రప్పారప్పా ప్రత్యేక పాటలతో వికృత నృత్యాలు చేశారు. దీంతో హైదరాబాద్ వెళ్లే వారే కాదు.. మైలవరం, తిరువూరు వెళ్లే వాహనాలు సైతం స్తంభించి వాహనదారులు నరకం చూశారు.

జోగి రమేష్ నివాసంపై దాడి జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న జగన్

ఇబ్రహీంపట్నం కూడలి: హైదరాబాద్ నుంచి వస్తున్న వాహనాలు నిలిచాయిలా..

తిరుగు ప్రయాణంతోనూ తంటాలే..

జగన్ పర్యటన సాయంత్రం 6.30 గంటలకు ముగిసింది. కాన్వాయ్‌ను పంపేందుకు పోలీసులు ట్రాఫిక్‌ను ఆపగా సాధారణ స్థితికి తేవడానికి 2.30 గంటలు పట్టిందంటే ప్రజల ప్రయాస తెలుస్తోంది. ★ ఇబ్రహీంపట్నం రింగు నుంచి గుంటుపల్లి వరకు 4 కి.మీ. ట్రాఫిక్ స్తంభించింది. చాలా మంది అపసవ్య దిశలో ప్రమాదకరంగా సాగగా.. ట్రాఫిక్ నియంత్రణ పోలీసులకు తలకు మించిన భారమైంది.

- ఈనాడు, డిజిటల్ - అమరావతి, న్యూస్‌టుడే - ఇబ్రహీంపట్నం, రూరల్, మైలవరం, గొల్లపూడి, తాడేపల్లి

ప్రేమించానని.. వివాహితకు వేధింపులు
పురుగుల మందు నోట్లో పోసి పరారీ

మధురానగర్, న్యూస్‌టుడే: ప్రేమించానంటూ వివాహిత వెంట పడ్డాడు. భర్తకు తప్పుడు మాటలు చెప్పి ఇద్దరినీ విడగొట్టాడు. పెళ్లి చేసుకుంటానని నమ్మించి తీవ్రమైన ఒత్తిడికి గురిచేశాడు. తన గదికి తీసుకొచ్చి ఆ తరవాత వేరే యువకుడితో మాట్లాడుతుందని గుర్తించి గొడవ పడి పురుగుల మందు బలవంతంగా గొంతులో పోశాడు. ఆ తరువాత ఆసుపత్రిలో చేర్పించి అక్కడ నుంచి పారిపోయాడు. అజిత్‌సింగ్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన జరిగింది. కృష్ణా జిల్లా పమిడిముక్కల మండలంలోని ఒక గ్రామానికి చెందిన యువతికి గతేడాది ఏప్రిల్‌లో వివాహమైంది. పరిచయస్థుడైన భవానీశంకర్ ప్రేమించానంటూ ఆమె వెంట పడ్డాడు. ఆమె భర్తకు ఫోన్ చేసి తప్పుడు ఆరోపణలు చేయడంతో వారిద్దరి మధ్య గొడవలు జరిగాయి. ఈ క్రమంలో యువతి తన తల్లిదండ్రుల వద్దకు వచ్చేసింది. విజయవాడలో నర్సింగ్ కోర్సులో చేరేందుకు శిక్షణ తీసుకుంటూ ఉండడంతో భవానీశంకర్ ఆమె వెంట పడి పెళ్లి చేసుకుంటానని వేధించడం ప్రారంభించాడు. యువతి తల్లిదండ్రులకు చెప్పడంతో వారు ఆమెను హైదరాబాద్‌లో ఒక హాస్టల్‌లో ఉంచి చదివిస్తున్నారు. యువతి ఇన్‌స్టాగ్రామ్ ఐడీ ద్వారా ఆమె వివరాలు తెలుసుకుని తరచూ ఫోన్ చేసి వేధిస్తున్నాడు. ఈ క్రమంలో పెళ్లి చేసుకుంటానని తరచూ ఒత్తిడి చేయడంతో అతని మాటలు నమ్మి ఈ నెల 2న హైదరాబాద్ నుంచి బయలుదేరి విజయవాడకు వచ్చింది. భవానీశంకర్ ఆమెను దేవీనగర్‌లోని తన గదికి తీసుకొచ్చాడు. 3న సాయంత్రం యువతి చరవాణిని చెక్ చేయగా దానిలో మహేష్ అనే యువకుడి ఫోన్ నంబరు ఉండడంతో ఆమెను అనుమానించాడు. గొడవపడి కొట్టాడు. ఆమె హైదరాబాద్ వెళ్లేందుకు రైల్వేస్టేషన్‌కు వెళ్లగా మళ్లీ ఆమెను తన గదికి తీసుకొచ్చాడు. మళ్లీ గొడవ పెట్టుకుని ఆమె నోట్లో బలవంతంగా పురుగుల మందు పోశాడు. అపస్మారక స్థితికి చేరుకున్న ఆమెను చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేర్పించి తల్లికి సమాచారం ఇచ్చి పారిపోయాడు. దీనిపై యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు గురువారం సాయంత్రం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అవి చూశారో.. అంతేనండోయ్!

- చైల్డ్ పోర్న్ వీక్షిస్తూ.. షేర్ చేస్తూ దొరికిపోతూ..
- ఎక్కువగా 10 నుంచి 16 ఏళ్లలోపు వారే అధికం

యువతలో పలువురు చైల్డ్‌పోర్న్ వీక్షణకు అలవడుతున్నారు. చూడటమే కాదు.. ఇతరులకు షేర్ చేస్తూ కేసుల్లో చిక్కుకుంటున్నారు. ప్రయోజకులు కావాల్సిన వయసులో చట్టం ముందు దోషులుగా నిలుస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది పదేళ్ల నుంచి 16 ఏళ్లలోపు వారు ఉంటున్నారు. ఇటీవల విజయవాడ నగరంలో ఈ కేసులు అధికంగా నమోదవుతున్నాయి.

తెలిసీ తెలియక..

వెబ్‌సైట్లను బ్రౌజ్ చేస్తుండగా పోర్న్‌సైట్లకు చెందిన పాప్‌అప్‌లు వస్తుంటాయి. వీటిపై క్లిక్ చేస్తే అశ్లీల ప్రపంచంలోకి అడుగుపెట్టినట్లే. ఇలా అలవాటు పడి బానిసలుగా మారుతున్నారు. చైల్డ్ పోర్న్ వీక్షించే వారి సంఖ్య గణనీయంగా పెరిగింది. ఇటీవల నమోదవుతున్న కేసులే నిదర్శనం. నిరుడు 678 మందిపై విజయవాడలో కేసులు నమోదయ్యాయి.

అప్‌లోడ్ చేసినా.. షేర్ చేసినా నేరమే: పోక్సో చట్టం ప్రకారం యుక్త వయసులోపు వారితో అభ్యంతరకర చిత్రాలు తీయడం పూర్తిగా నిషేధం. తీసినా, సేకరించినా, చూసినా, ఇతరులకు పంపినా నేరమే. ఐటీ చట్టంలో 67 (బి) సెక్షన్ ప్రకారం చిన్నారులకు సంబంధించి.. దుస్తులు లేకుండా చిత్రీకరించిన వీడియోలు, ఫొటోలను తీసి సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసినా నేరమే. నిందితులు తొలిసారి నేరానికి పాల్పడితే ఐదేళ్ల వరకు శిక్ష, రూ.10 లక్షల జరిమానా విధిస్తారు. రెండోసారి.. ఏడేళ్ల వరకు జైలు శిక్ష, రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తారు.

చట్టం ముందు దోషులుగా.. పదో తరగతి వరకు చదివిన ఓ యువకుడు.. డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. తరచూ చిన్నారుల అశ్లీల వీడియోలను చూస్తుంటాడు. ఇన్‌స్టాగ్రామ్‌లో చైల్డ్ పోర్న్ వీడియోను తన ఫోన్ నుంచి స్నేహితుడికి పంపాడు. ఈ సమాచారాన్ని ఎన్‌సీఎంఈసీ సంస్థ.. విజయవాడ పోలీసులకు అందజేసి అతనిపై కేసు నమోదు చేయాలంది. ఆ యువకుడిపై ఐటీ చట్టం కింద కేసు నమోదైంది.

నిఘా కళ్లు.. ✪ అంతర్జాలం, సామాజిక మాధ్యమాల్లో ఈ కంటెంట్‌ను శోధించే వారిపై నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరో నిఘా పెట్టింది. వారి ఐపీ చిరునామాల ఆధారంగా కేసులు పెడుతున్నారు. దిల్లీలోని ఎన్‌సీఎంఈసీ (నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్) కూడా చైల్డ్ పోర్న్‌పై నిఘా పెడుతోంది. ఎవరు ఈ తరహా వీడియోలు షేర్ చేసినా సమాచారం వారికి వెళ్తుంది. ✪ బీఎన్ఎస్ 67 కింద కూడా కేసులు నమోదు చేస్తున్నారు. ఈమేరకు.. 3-7 ఏళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. కోర్టులు జరిమానా కూడా విధించే వీలుంది.

- ఈనాడు, అమరావతి

విశ్వ విద్యాలయం... సమస్యల వలయం

నత్తనడకన విద్యార్థినుల వసతి గృహ భవన నిర్మాణం

కొలిక్కిరాని వసతిగృహ నిర్మాణాలు

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

"కృష్ణా వర్సిటీని ఏళ్లుగా సమస్యలు వేధిస్తున్నాయి. కొత్త ప్రాంగణంలోకి మారాక విద్యార్థుల చేరికలు, అధ్యాపకుల సంఖ్య మరింత తగ్గింది. విశాల మైదానం ఉన్నా నాలుగైదు అడుగుల లోతున ఉండటంతో ఏడాది పొడవునా చెరువులానే దర్శనమిస్తోంది."

"బందరు శివారులో వర్సిటీ ఉండటంతో స్థానికేతర విద్యార్థులు 10 కి.మీ. దూరంలో అద్దెకు ఉండాల్సిందే. వైకాపా ప్రభుత్వంలో స్వామి భక్తికే వీసీలు, రిజిస్ట్రార్లు పాకులాడగా... భవనాల నిర్మాణ దశలోనే నిధులు పక్కదారి పట్టాయి."

--- వెరసి వసతి భవనాలు, ఇంజినీరింగ్ బ్లాక్ తదితర నిర్మాణాలు పునాదుల్లోనే నిలిచాయి. నిరుడు జూన్‌లోనే పూర్తి కావాల్సిన విద్యార్థినుల గృహ వసతి భవనం నేటికీ నిర్మాణంలోనే ఉంది.

దిగజారుతున్న ప్రతిష్ఠ... 2008లో వర్సిటీ స్థాపించినప్పుడు 167 కళాశాలలు ఉంటే ప్రస్తుతం 144కు తగ్గాయి. 108 మంది శాశ్వత ప్రొఫెసర్లకు 17 మందే ఉన్నారు. 53 మంది ఒప్పంద ఉద్యోగులతో నెట్టుకొస్తున్నారు. ● ఏళ్లుగా ఒప్పంద ఉద్యోగులు, కిందిస్థాయి సిబ్బందికి వేతనాలు.. పని భద్రతలో సమస్యలు వీడట్లేదు. వైకాపా జమానాలో వర్సిటీని అంతర్గత రాజకీయాలతో దిగజార్చారు.

బోధన అంతంతే... ప్రొఫెసర్లకు ఒకరంటే ఒకరికి పడట్లేదు. తరగతుల నిర్వహణ సరిగాలేదు. ఇటీవల ఇంజినీరింగ్ విద్యార్థులు భారీగా పరీక్షలు తప్పారు.

పునాదుల్లోనే నిలిచిన అబ్బాయిల వసతి గృహం.. → తుప్పుపట్టిన చువ్వలు

● **చెరువులోనే మైదానం...** 102 ఎకరాల్లో భవనాలు పోగా మిగిలిన మైదానం చెరువులా మారింది. మెరక చేసేందుకు రూ.12 కోట్లు అవసరమని అంచనా వేసి ప్రజాప్రతినిధుల సహకారం కోరినా పట్టించుకోలేదు. వర్సిటీ కార్యక్రమాలకు బయట సంస్థలపై ఆధారపడే దుస్థితి నెలకొంది.

● పీహెచ్‌డీ విద్యార్థులకు ధ్రువపత్రాలు ఇవ్వకుండా పలువురు సిబ్బంది తిప్పుతున్నారు. బోధన రుసుములు రాలేదనీ.. బకాయి ఫీజులు కడితేనే ధ్రువపత్రాలని కోర్సు పూర్తయిన వారిని ఇబ్బంది పెడుతున్నారు.

రూ.45 కోట్లు కావాలండి...

రాజధాని డిమాండ్‌కు తగిన కోర్సులు.. విజయవాడలో పీజీ సెంటర్ ఏర్పాటుకు 10 ఎకరాల కేటాయింపు ప్రతిపాదన ముందుకు కదల్లేదు. ● కొత్త కోర్సుల తాత్కాలిక భవనమూ కొలిక్కిరాలేదు. ● ఆరేళ్ల కిందట ఇంజినీరింగ్ బ్లాక్, యువకుల హాస్టళ్లకు పునాదుల్లోనే రూ.10 కోట్లు ఖర్చుచేసి వదిలేశారు. పూర్తవడానికి రూ.45 కోట్లు కావాలని ప్రభుత్వ సాయం కోరినా స్పందన లేదు. చువ్వలు తుప్పుపట్టిపోతున్నాయి. ● 'సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నాం. ఈ మార్చి నాటికి విద్యార్థినుల హాస్టల్ అందుబాటులోకి తెస్తామని' ఉపకులపతి రాంజీ తెలిపారు.

సిడిబండి వేడుక నేడు

ఉయ్యూరు, న్యూస్‌టుడే : ఉయ్యూరు వీరమ్మతల్లి తిరునాళ్లలో భాగంగా సిడిబండి వేడుకను శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. ఈ వేడుక చూసేందుకు ఉమ్మడి కృష్ణాతో పాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వేలాదిగా వస్తారు. ఏళ్ల నుంచి వస్తున్న సంప్రదాయం ప్రకారం ఉయ్యూరులోని ఎస్సీ కాలనీకి చెందిన ఓ కుటుంబంలో వివాహానికి సిద్ధంగా ఉన్న యువకుడిని సిడి బండికి కట్టిన ఉట్టిలో కూర్చోబెట్టి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేయిస్తారు. ఉట్టిలో ఉన్న పెళ్లి కుమారుడు మీదకు భక్తులు అరటి పళ్లు విసురుతారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలో చోటుచేసుకోకుండా డీఎస్పీ శ్రీనివాస్ నేతృత్వంలో పోలీసులతో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేయనున్నారు.

AN ORGANIZATION WITH A PROVEN TRACK RECORD OF MORE THAN 23 YEARS IN THE COMMERCE EDUCATION DOMAIN
WE'RE HIRING
ACADEMIC PRINCIPALS
Qualification : ANY DEGREE/B.TECH
Preference : Male, Age 35 to 45 (Must be Married)
Experience : 5 Yrs. Experience in Education or any Sector
Salary : Upto 35,000/-
Contact : 9248733369
Work location : VIJAYAWADA
INTERESTED CANDIDATES MAY WHATSAPP THEIR CV TO ABOVE NUMBER
MASTER MINDS CA • CMA • CS • MEC • CEC
Candidates willing to work on long run basis will be prefered

ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ✪ 07033/07034 కాకినాడ టౌన్-మైసూర్ ప్రత్యేక రైలు మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు రాకపోకలు సాగిస్తుంది. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య స్టేషన్లలో ఆగుతుంది. ✪ 07153/07154 బెంగళూరు- నర్సాపూర్ ప్రత్యేక రైలు మార్చి 6వ తేదీ నుంచి మార్చి 28 వరకు రాకపోకలు సాగిస్తుంది. పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది.

పలు రైళ్ల రద్దు: నిర్వహణ పనుల దృష్ట్యా ఈ నెల 7, 8 తేదీల్లో డివిజన్‌లో నడిచే రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. 67767/67768 విజయవాడ-డోర్నకల్, 67769/67770 విజయవాడ-గుంటూరు

దుర్గాపురం సంగీత కళాశాల ప్రాంతంలో సర్వే ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

కచ్చితత్వంతో ఏకీకృత కుటుంబ సర్వే

ఎన్టీఆర్ కలెక్టరేట్: జిల్లాలో ఏకీకృత కుటుంబ (యూనిఫైడ్ ఫ్యామిలీ) సర్వేను కచ్చితత్వంతో నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. నగరంలోని దుర్గాపురం సంగీత కళాశాల ప్రాంతంలో శుక్రవారం సర్వే తీరును పరిశీలించి మాట్లాడారు. సంక్షేమ పథకాల లక్ష్యసాధన, సమర్థ అమలు, పర్యవేక్షణ, సేవల పంపిణీని మరింత మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను అమలు చేస్తున్నట్టు చెప్పారు. గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో కుటుంబ డేటాబేస్‌లో నమోదైన కుటుంబాల సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. అర్హులైన కుటుంబాలకు సంక్షేమ ప్రయోజనాలు అందించడం, రియల్ టైమ్ గవర్నెన్స్ డేటా సంతృప్తికర స్థాయిలో నాణ్యంగా రూపొందించడం, వివిధ శాఖల ద్వారా ఆధార సహిత విధానాల రూపకల్పనకు సర్వే నిర్వహిస్తున్నట్లు వివరించారు. జోనల్ కమిషనర్ ప్రభుదాసు పాల్గొన్నారు.

గ్యాస్ డెలివరీ బాయ్స్ కోసం వేట
నిందితుల కోసం రాజస్థాన్‌కు మూడు ప్రత్యేక బృందాలు

భవానీపురం, న్యూస్‌టుడే: నగరంలో కలకలం సృష్టించిన విద్యాధరపురంలోని రమ్యకృష్ణ గ్యాస్ ఏజెన్సీ ఘటనపై పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. తుపాకీతో బెదిరించి నగదు తీసుకెళ్లిన ఘటనలో పాల్గొన్న ముగ్గురి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. రాజస్థాన్‌కు చెందిన భజరంగి, దినేష్‌లు స్నేహితుడు ధీరజ్‌తో కలిసి బుధవారం రాత్రి గ్యాస్ ఏజెన్సీకి వచ్చి తుపాకీతో ఉద్యోగినులను బెదిరించి రూ.1.50లక్షల నగదు, రెండు ఫోన్లను ఎత్తుకెళ్లారు. వీరిని వారం కిందట ఏజెన్సీ యాజమాన్యం విధుల నుంచి తొలగించింది. రాజస్థాన్ రాష్ట్రం జోధ్‌పూర్‌కు చెందిన భజరంగి, బికనీర్‌కు చెందిన దినేష్, మరో యువకుడు ధీరజ్ ఆచూకీ ఇంకా దొరకలేదు. నిందితులను పట్టుకునేందుకు సీపీ రాజశేఖరబాబు ఏడు బృందాలు ఏర్పాటు చేశారు. మూడు బృందాలు రాజస్థాన్‌లోని నిందితుల స్వస్థలాలకు వెళ్లాయి. మిగిలినవి స్థానికంగా గాలిస్తున్నాయి. స్థానికంగా నివాసం ఉండే రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వారి సాయాన్ని పోలీసులు తీసుకున్నారు. ఘటన జరిగిన తర్వాత ద్విచక్రవాహనంపై ముగ్గురు వెళ్లినట్లుగా సీసీ కెమెరాల్లోని దృశ్యాల ఆధారంగా గుర్తించారు. ద్విచక్ర వాహనం విద్యాధరపురంలో వారు ఉంటున్న గదికి దిగువన నివాసం ఉండే వారికి చెందినదిగా తేలింది. గ్యాస్ సిలిండర్ డెలివరీ ఇచ్చి వస్తామంటూ వాహనాన్ని తీసుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైంది. బైక్‌ను ఎక్కడ ఉంచారో ఇంకా తేలలేదు. వీరి ఫోన్లు స్విచాఫ్ చేయడంతో లోకేషన్ గుర్తించలేని పరిస్థితి. దీంతో పోలీసులు ఇతర మార్గాల్లో అన్వేషిస్తున్నారు. వీరిపై గతంలో ఎటువంటి కేసులు లేనట్లు తేలింది. మొత్తం పది మంది రాజస్థానీయులను ఏజెన్సీ పనిలో పెట్టుకుంది. మిగిలిన వారు రాజస్థాన్ వెళ్లినట్లు తేలింది. వీరి గురించి కూడా పోలీసులు ఆరా తీస్తున్నారు.

ముగ్గురిపై కేసు : ఈ ఘటనపై ఏజెన్సీలో పనిచేసే మేనేజర్ గడ్డం సత్యశ్రీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు బీఎన్ఎస్ 308 (5) రెడ్‌విత్ 3 (5) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు. నిందితులుగా దినేష్, భజరంగి, ధీరజ్‌ను పేర్కొన్నారు.

రైల్వే ప్యాంట్రీ కార్లలో నిలువు దోపిడీ

ప్రయాణికుల నుంచి ఫిర్యాదుల వెల్లువ



5 కాఫీలకు రూ.150 వసూలు చేసి..

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే

రైళ్లల్లో ప్యాంట్రీ కార్ల నిర్వాహకులు ప్రయాణికులను నిలువునా దోచుకుంటున్నారు. తాజా ఆహార పదార్థాలను సరఫరా చేయకుండా నాసిరకమైన వాటిని విక్రయిస్తున్నారు. దీనికి తోడు అధిక ధరలు వసూలు చేస్తున్నారు. ధరల దోపిడీపై ప్రయాణికుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు వస్తున్నాయి. గతంలో ప్యాంట్రీ కార్లలో ప్రమాదాలు జరగడంతో ప్రయాణికుల భద్రత దృష్ట్యా దశలవారీగా అన్ని రైళ్లలో ప్యాంట్రీ కార్లు ఎత్తివేసి ఆయా మార్గాల్లోని ముఖ్య రైల్వేస్టేషన్ల నుంచి తాజా ఆహార పదార్థాలను ఎప్పటికప్పుడు సరఫరా చేయాలని రైల్వే శాఖ గతంలో నిర్ణయించింది. అయితే కొన్ని రైళ్లకు కాంట్రాక్ట్ ఇంకా ముగియకపోవడంతో ప్రస్తుతం యథావిధిగా నడుస్తున్నాయి. ● విజయవాడ డివిజన్‌లో కంటే ఇతర రాష్ట్రాల రైళ్లలోనే ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ప్రయాణికుల ఫిర్యాదులపై రైల్వే అధికారులు చర్యలు తీసుకుంటున్నా నిర్వాహకుల్లో మార్పు రావడం లేదు. ● ఇటీవల విజయవాడ సత్యనారాయణపురానికి చెందిన 15 మంది ప్రయాణికుల బృందం రైలు నంబరు 18190 కోయంబత్తూర్ వెళ్లగా రెండు వైపులా రైళ్లల్లో ఇదే పరిస్థితి. మంచినీటి సీసా రూ.14 ఉండగా రూ.20కి విక్రయించారు. రూ.20 ఉన్న కాఫీని రూ.30కి విక్రయించగా ఐదుగురు కలిసి రూ.150 చెల్లించారు. రూ.28 ఉన్న కూల్ డ్రింక్ రూ.50 వసూలు చేశారు. దీనిపై ప్రయాణికులు 139లో అధికారులకు ఫిర్యాదు చేశారు. ● ప్యాంట్రీ కార్లలో ఆహార పదార్థాల నాణ్యత కూడా అంతంత మాత్రంగానే ఉంటుంది. కొన్ని పదార్థాలు ముక్క వాసన వస్తున్నట్లు ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. మంచినీటికి వేసవి సీజన్‌లో మంచి డిమాండ్ ఉంటుంది. దీన్ని ఆసరాగా తీసుకొని కొందరు ప్యాంట్రీకార్ల నిర్వాహకులు రెట్టింపు ధరలకు విక్రయిస్తూ ప్రయాణికులను దోచుకుంటున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

అన్నదానం.. ప్రసాదాలపోటు పరిశీలన

ప్రసాదాల పోటు పరిశీలిస్తున్న తితిదే టెక్నికల్ బృంద సభ్యులు

విద్యాధరపురం: దుర్గగుడిలో నిర్మాణంలో ఉన్న అన్నదానం, ప్రసాదాల పోటును తితిదే టెక్నికల్ బృంద సభ్యులు శుక్రవారం పరిశీలించారు. వంటగది, బాయిలర్ పనుల గురించి ఎక్కడ ఏర్పాటు చేయాలన్న స్థలాన్ని పరిశీలించారు. వారం రోజుల కిందట దుర్గగుడి ఈవో శీనానాయక్ నేతృత్వంలో అధికారుల బృందం తిరుమలలోని అన్నప్రసాదం తయారీ చేసే విధానాన్ని పరిశీలించారు. దుర్గగుడి ఈవో ఆహ్వానం మేరకు తితిదే సభ్యులు పార్థసారథి, దేవాదాయ శాఖ సీఈ శేఖర్ దేవస్థానం ఇంజినీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో దుర్గగుడి ఈఈ కోటేశ్వరరావు, డీఈ రవీంద్ర, ఏఈ మస్తాన్ పాల్గొన్నారు.

ధర వరలు

వంకాయలు-20, టమాటా-14, బెండ-30, పచ్చిమిర్చి-34, కాకర-32, బీర-30/28, క్యాలీ ఫ్లవర్-15/20, క్యాబేజి-14, క్యారెట్-26, దొండ-42, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుళ్లు-30, దోస-20/30, సొర-12/10, పొట్ల-30, అరటికాయ-7/6, చామదుంప-24, అల్లం-72, మునగ-10/12. **(నిన్నటివి). - న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు**

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
మాదిగ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు మాదిగ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, మాదిగ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. విజయవాడ ఆటోనగర్‌లోని స్టాలిన్ కార్పొరేట్ బిల్డింగ్, బి బ్లాక్, 3వ అంతస్తులోని ఈనాడు కార్యాలయం వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (7 & 8 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
95501 28306 & 92475 20500
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

8న శ్రీసత్యసాయి రన్.. రైడ్-2026

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ జిల్లా శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 8న బీఆర్‌టీఎస్ రోడ్డు శారద కళాశాల కూడలి వద్ద శ్రీసత్యసాయి రన్ అండ్ రైడ్-2026 కార్యక్రమం నిర్వహిస్తామని ఆ సంస్థల రాష్ట్ర మీడియా ఇన్‌ఛార్జి ద్వారం స్వామి తెలిపారు. భగవాన్ శ్రీసత్యసాయి బాబా శతవర్ష జయంతి వేడుకల్లో భాగంగా ఐక్యతాభావాన్ని పెంపొందించడం, ఫిట్ ఇండియా ఉద్యమానికి మద్దతివ్వాలనే ప్రధాన లక్ష్యంతో దేశవ్యాప్తంగా అదేరోజు 60 ప్రధాన నగరాల్లో ఇటువంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. 15 సంవత్సరాలు, అంతకన్నా పైబడిన అన్ని వర్గాలకు చెందిన వారు ఈ 5కే రన్, 5కే సైకిల్ రైడ్‌లో పాల్గొంటారని వివరించారు. ఇప్పటికే సుమారు 9 వేల మందికిపైగా పేర్లు నమోదు చేసుకున్నారని, వారందరూ ఈనెల 7వ తేదీ ఉదయం 7 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సీతారాంపురంలోని శ్రీసత్యసాయి నిలయం(మందిరం)లో ఉచిత టీ-షర్టు, బిబ్ పొందవచ్చన్నారు. పాల్గొనే వారందరూ తమ గుర్తింపు పత్రంతో హాజరవ్వాలన్నారు. ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, వీఎంసీ కమిషనర్ హెచ్‌ఎం ధ్యానచంద్ర, డీసీపీ(ట్రాఫిక్) షేక్ షిరీన్ బేగం అతిథులుగా హాజరై రన్, రైడ్‌ను జెండా ఊపి ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో సంస్థల రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.లక్ష్మణరావు, ఇతర సీనియర్ పదాధికారులు పాల్గొంటారని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 92487 77749, 94266 12394, 99485 03231 ఫోన్ నంబర్లలో సంప్రదించాలన్నారు.

దేశాన్ని ప్రేమిస్తే డ్రగ్స్ జోలికి వెళ్లరు: కలెక్టర్ లక్ష్మీశ

ప్రమాణం చేస్తున్న ఈగల్ ఐజీ రవికృష్ణ, సీపీ రాజశేఖరబాబు, కేబీఎన్ కళాశాల కార్యదర్శి శ్రీనివాస్, ఏవో నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి

చిట్టినగర్, న్యూస్‌టుడే: దేశాన్ని ప్రేమించే వ్యక్తులు డ్రగ్స్ జోలికి వెళ్లరని కలెక్టర్ లక్ష్మీశ యువతను ఉద్దేశించి పిలుపునిచ్చారు. కేబీఎన్ కళాశాలలో కొత్తపేట పోలీస్‌స్టేషన్ సీఐ చిన కొండలరావు ఆధ్వర్యంలో డ్రగ్స్‌పై దండయాత్ర సైకిల్ ర్యాలీ, అవగాహనా కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మత్తుకు అలవాటు పడితే జీవితం నాశనం అవుతుందని తెలిపారు. మన కుటుంబం, సమాజం బాగుండాలంటే డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లాను డ్రగ్స్ ఫ్రీగా నిలిపేందుకు కృషి చేయాలన్నారు. ఈగల్ ఐజీ రవికృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ఈగల్ వ్యవస్థ ద్వారా 'డ్రగ్స్ వద్దు బ్రో' ప్రచారం సుమారు 40 వేల ఈగల్ క్లబ్స్‌లో చేస్తున్నామని అన్నారు. 70 లక్షల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకు వెళ్లడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. గంజాయి, డ్రగ్స్ గురించి తెలిస్తే 1972కు సమాచారం అందించాలని సూచించారు. సీపీ ఎస్.వి.రాజశేఖర బాబు మాట్లాడుతూ.. డ్రగ్స్‌పై దండయాత్ర ఒక మహత్తర కార్యక్రమం ప్రారంభించి 11 రోజుకు చేరుకున్నామన్నారు. సుమారు 115 కిలో మీటర్లు పోలీసు మహిళా అధికారులు సైకిల్ యాత్ర నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్నట్లు తెలిపారు. ఆంధ్ర, ఒడిశా సరిహద్దులో ఒకప్పుడు దాదాపు 9 వేల ఎకరాల్లో గంజాయి సాగు చేసేవారని.. కూటమి ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే గంజాయి పంటను అన్ని రకాలుగా సాంకేతికతను వినియోగించి గంజాయి సాగు లేకుండా చేస్తున్నారు. డ్రగ్స్‌ను వందశాతం నిర్మూలించాలని పిలుపునిచ్చారు. ముందుగా సైకిల్ ర్యాలీ కేబీఎన్ కళాశాల వరకు సాగింది. బెలూన్లు ఎగురవేశారు. కార్యక్రమంలో ఏడీసీపీ రామకృష్ణ, ఏసీపీ దుర్గారావు, సీఐ చిన కొండలరావు, కేబీఎన్ కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, ప్రిన్సిపల్ కృష్ణవేణి, కార్యక్రమ కో-ఆర్డినేటర్ పతావుల్లా తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి భూరి విరాళం

దాత రఘువీర్‌కు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న ట్రస్టుబోర్డు సభ్యులు ధర్మారావు

ఇంద్రకీలాద్రి: శ్రీదుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి హైదరాబాద్ జూబ్లీహిల్స్ ప్రాంతానికి చెందిన పెద్ది రఘువీర్ రూ.6,66,666 విరాళాన్ని శుక్రవారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు.

బారికేడును ఢీకొని యువకుడి మృతి

భార్గవ్

కొండపల్లి: ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్లను ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన కొండపల్లి డీఏవీ పాఠశాల వద్ద శుక్రవారం చోటుచేసుకొంది. పోలీసుల వివరాల ప్రకారం.. కొండపల్లి శ్రామికనగర్‌కు చెందిన భార్గవ్(22) ద్విచక్ర వాహనంతో జాతీయ రహదారి మీదుగా కొత్తగేటుకు వెళుతున్నాడు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల వద్ద విద్యార్థుల రాకపోకల కోసం రహదారిపై బారికేడ్లను పోలీసులు ఏర్పాటు చేశారు. ద్విచక్ర వాహనంపై వేగంగా వచ్చిన యువకుడు ముందు ఉన్న కారును దాటుకొని వెళ్లే క్రమంలో వాహనం అదుపు తప్పి బారికేడ్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఇబ్రహీంపట్నం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఉద్యోగుల భాగస్వామ్యం కీలకం


మాట్లాడుతున్న మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, చిత్రంలో కాటమనేని భాస్కర్, శివప్రసాద్ తదితరులు

విజయవాడ(విద్యాధరపురం), న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఉద్యోగుల భాగస్వామ్యం అత్యంత కీలకమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జిల్లా, అర్బన్‌లోని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారులకు రెండు రోజుల పాటు నిర్వహించే అవగాహన కార్యక్రమాన్ని మంత్రి శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్-2047 లక్ష్యంగా స్వర్ణాంధ్ర ప్రదేశ్ సాధించేందుకు కార్యాచరణ మొదలు పెట్టారని తెలిపారు. ప్రతి పౌరుడికి నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించేందుకు ఉద్యోగులు కృషి చేయాలని సూచించారు. గతంలో మున్సిపల్, పంచాయితీ రాజ్ శాఖల పర్యవేక్షణ వేర్వేరుగా ఉండేదని.. ప్రస్తుతం వాటిని సమన్వయం చేస్తూ ఖాళీగా ఉన్న 20 వేల పోస్టులు భర్తీ చేస్తామని.. వారు కూడా 1,40,000 మంది రాష్ట్రంలో పని చేస్తున్నారన్నారు. జనాభా ప్రాతిపదికన ఎ, బీ, సీ కేటగిరీలుగా సిబ్బందిని విభజించి సేవలు క్రమబద్ధీకరిస్తున్నట్లు తెలిపారు. విశాఖపట్నం వంటి మహానగరాల్లో 18 మందిని, పంచాయితీల్లో జనాభాను అనుసరించి 4 నుంచి 10 మందిని నియమిస్తామన్నారు. స్వర్ణ వార్డు-స్వర్ణ గ్రామ సచివాలయాల కార్యదర్శి కాటమనేని భాస్కర్ మాట్లాడుతూ.. జిల్లా, మండల, పట్టణ స్థాయిల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ప్రజలకు మెరుగైన సేవలు అందించాల్సిన బాధ్యత ఉద్యోగులపై ఉందన్నారు. రోడ్లు, పారిశుద్ధ్యం, డ్రెయిన్లు వంటి మౌలిక వసతులు కల్పించడం ద్వారా లక్ష్య సాధనకు చేరువ కావాలని చెప్పారు. డైరెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ.. పని భారాన్ని క్రమబద్ధీకరించేందుకు జనాభా ఆధారంగా కార్యాలయాలను మూడు కేటగిరీలుగా విభజించామన్నారు. ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ సెక్రటరీలు పదోన్నతిపై ఉన్న సందిగ్ధతను తొలగించేందుకు గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్‌తో కమిటీని ప్రభుత్వం నియమించిందన్నారు. ఈసందర్భంగా మంత్రిని శాలువాతో కార్యక్రమ నిర్వాహకులు సత్కరించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

'పరామర్శ పేరుతో జగన్ అరాచకం'

మాట్లాడుతున్న బుద్దా వెంకన్న, పక్కన నాయకులు

పటమట, న్యూస్‌టుడే: పులివెందుల ఎమ్మెల్యే జగన్ పరామర్శల పేరుతో అరాచక రాజకీయాలకు తెరలేపారని.. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు తెదేపా అధినేత చంద్రబాబు ఇంటిపై దాడి చేసినప్పుడే ఆపార్టీ నుంచి జోగి రమేష్‌ను సస్పెండ్ చేసి ఉంటే ఇప్పుడు ఈ పరిస్థితి వచ్చేది కాదని మాజీ ఎమ్మెల్సీ, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న పేర్కొన్నారు. శుక్రవారం గురునానక్ కాలనీలోని ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ప్రశాంత వాతావరణంలో జగన్ యాత్ర సాగించారన్నారు. జనాలను డబ్బులు ఇచ్చి తరలించారని, గంజాయి బ్యాచ్‌ని కూడా దించారని ఆరోపించారు. వైలెన్స్ రాజకీయాలకు జగన్ బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవాచేశారు. దాడులను ప్రోత్సహించే సంస్కృతి చంద్రబాబుకు లేదన్నారు. జోగి రమేష్ ఇంటిపై పెట్రోలు బాంబులు విసిరింది వైకాపా వాళ్లేనని ఆరోపించారు. అక్కడ నిరసన తెలిపిన 41 మంది తెదేపా వారిపై కేసు నమోదు చేశారని, చంద్రబాబు పాలనకు ఇది నిదర్శనమన్నారు. తప్పు చేస్తే సొంత పార్టీ నేతల మీద కూడా చర్యలు తీసుకునేందుకు తమ పార్టీ అధినేత వెనుకాడరని తెలిపారు. రాష్ట్ర ప్రజలు మళ్లీ జగన్‌ను నమ్మే పరిస్థితి లేదన్నారు. సమావేశంలో తెదేపా నేతలు కాకు మల్లికార్జున్‌యాదవ్, గురునాథం, కోగంటి రామారావు, వల్లభనేని నరసింహచౌదరి పాల్గొన్నారు.

సృజన వెలికితీస్తాం

విజేతలతో రజనికుమారి, నారాయణ తదితరులు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: ప్రత్యేక అవసరాల పిల్లల్లో దాగి ఉన్న సృజన, నైపుణ్యాలను వెలికితీసేందుకు పోటీలు నిర్వహిస్తున్నామని సమగ్ర శిక్షా జిల్లా అదనపు కోఆర్డినేటర్ ఎం.రజని కుమారి తెలిపారు. జిల్లాలోని భవిత కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మేరీ స్టెల్లా కళాశాలలో శుక్రవారం చిత్రలేఖనం, క్రాఫ్ట్ పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా రజనికుమారి పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో సహిత విద్య సమన్వయకర్త నారాయణ, ఏఎంవో ఎస్.శుక్, ఏఎంవో శశికిరణ్, జీసీడీవో విశ్వనాథ్, ఏపీసీ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు.

ఎంబీ వర్సిటీపై చర్యలు తీసుకోవాలి

విద్యార్థి, యువజన సంఘాల ఐక్యవేదిక డిమాండ్

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్

మాచవరం, న్యూస్‌టుడే: తిరుపతిలోని మోహన్‌బాబు యూనివర్సిటీపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి యువజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శుక్రవారం చుట్టుగుంట బీఎస్ఎన్ఎల్ కూడలి నుంచి మాచవరంలోని ఎస్సారార్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ కళాశాల వరకు ఏలూరు రోడ్డులో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు రామ్మోహన్ మాట్లాడుతూ. . ఎంబీ వర్సిటీలో అక్రమాలను అరికట్టాలని, ఫీజుల దోపిడీ ఆపాలంటూ గత కొంతకాలంగా విద్యార్థి సంఘాల నాయకత్వంలో అనేక ఆందోళనలు చేశామన్నారు. ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ రూ.25కోట్లను పెనాల్టీ విధించినా.. ఏమాత్రం వెనక్కి తగ్గకుండా విద్యార్థులను వేధిస్తున్నారన్నారు. దీన్ని ప్రశ్నించిన ఎస్ఎఫ్ఐ తిరుపతి జిల్లా కార్యదర్శి అక్బర్, ఉపాధ్యక్షుడు వినోద్‌లను మోహన్‌బాబు బౌన్సర్లు, ప్రైవేటు గూండాలు దుర్మార్గంగా కిడ్నాప్ చేశారన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బాలరాజు మాట్లాడుతూ మోహన్‌బాబు తన ప్రైవేటు సైన్యంతో విద్యార్థి సంఘాల నాయకులను నిర్బంధించాలని చూస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. దీనిపై మంత్రి నారా లోకేశ్ చొరవ తీసుకోవాలన్నారు. ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర సమన్వయకర్త శ్రీనివాస్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ అక్రమాలకు పాల్పడుతున్న యూనివర్సిటీని బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని డిమాండ్ చేశారు. కిడ్నాప్ చేయించిన మంచు మోహన్‌బాబు, విష్ణులను వెంటనే అరెస్ట్ చేసి జైలుకు పంపాలన్నారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు కృష్ణ, కుమారస్వామి, వెంకటేశ్వరరావు, సాయికుమార్, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

ప్రకటన

ఇందుమూలముగా కలవపాముల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘము లి. నెం. H993 కలవపాముల, ఉయ్యూరు మండలం, కృష్ణా జిల్లా సంఘ సభ్యులకు తెలియచేయునది ఏమనగా.. సంఘము నందు జరిగిన ఆర్థిక అవకతవకలపై విచారణ చేయు నిమిత్తము జిల్లా సహకార అధికారి, కృష్ణా జిల్లా వారు ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 1964 నందలి సెక్షన్ 51 ప్రకారము విచారణకు ఆదేశించియున్నారు. సదరు విచారణ జరుగుచున్నది. కావున సంఘ సభ్యులందరూ తమతమ ఋణములు, డిపాజిట్లకు సంబంధించి విచారణాధికారి వద్ద ఆఫీస్ పనివేళలలో ది. 13-02-2026 సా॥ 5 గంటలలోపు రుజువు పరచుకొనవలసినదిగా తెలియజేయడమైనది.

Ch.రవికుమార్, అసిస్టెంట్ రిజిస్ట్రార్
గన్నవరం మరియు విచారణ అధికారి
ది. చిత్తరంజన్ LSCS లిమిటెడ్, నెం.H 993, కలవపాముల

వారధిపై ఢీకొన్న కార్లు.. నిలిచిన ట్రాఫిక్

వారధి మధ్యలో నిలిచిన కారును తరలిస్తూ..

కృష్ణలంక, న్యూస్‌టుడే: కనకదుర్గమ్మ వారధిపై మూడు కార్లు ఢీకొనడంతో ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శుక్రవారం ఉదయం వారధిపై గుంటూరు వైపునకు వెళ్లే మార్గంలో ముందు వెళుతున్న కారును వెనుక ఉన్న కారు ఢీకొట్టగా.. దానిని మరోకారు ఢీకొంది. దీంతో మూడు కార్లు వారధిపై నిలిచిపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. ఘటనా స్థలానికి చేరుకున్న ట్రాఫిక్ పోలీసులు సర్దిజెప్పడంతో రెండు కార్ల చోదకులు అక్కడి నుంచి వెళ్లిపోగా.. మధ్యలో ఉన్న కారు ధ్వంసమై అక్కడే నిలిచిపోయింది. అనంతరం పోలీసులు కారును వారధి నుంచి తరలించారు. ఈక్రమంలో గుంటూరు వైపునకు వెళ్లే మార్గంలో సుమారు 45 నిమిషాలు ట్రాఫిక్ నిలిచిపోయింది. పోలీసులు సమన్వయంతో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు.

ప్రకటన

నా క్లయింటు, శ్రీమతి పక్కలగడ్డ అనూష, భర్త సందీప్ చక్రవర్తి, విజయవాడ వాస్తవ్యుల నుండి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియచేయునది ఏమనగా,

నా క్లయింటు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని, సదరు స్థిరాస్తి యజమాని అయిన శ్రీ కందుకూరి చిన సుబ్బారావు, తండ్రి చెంచు బసవయ్య గారి నుండి క్రయం పొందుటకు నిశ్చయించుకొని కొంత సొమ్మును బయానాగా చెల్లించి వారి నుండి విక్రయ ఖరారును పొందుటకు సంసిద్ధులైయున్నారు. సదరు స్థిరాస్తిని శ్రీ కందుకూరి చిన సుబ్బారావు ది.13.08.1982న క్రయ దస్తావేజు నెం.8843/1982, సబ్ రిజిస్ట్రారు, విజయవాడగా శ్రీమతి కూచిపూడి (లేటు) బాపయ్య గారి భార్య శ్రీమతి కూచిపూడి సీతమ్మ వగైరాల నుండి క్రయం పొందిన తదాది వారి సర్వ స్వాధీన యాజమాన్య హక్కు భుక్తములతో ఎటువంటి క్లయిములు, తగాయిదాలు గాని, కోర్టు గ్రంధములు గాని, మనోవర్తి దావాలు గాని, తనఖాలు గాని లేని నిర్వివాదముగా అనుభవించుచున్న ఆస్తియని, సదరు స్థిరాస్తి యజమానులైన శ్రీ కూచిపూడి బాపయ్య గారు ది.14-09-1957న పరమపదించినందున తన విక్రయదారులు కుటుంబ సభ్యుల ధృవీకరణ పత్రమును తనకు అందచేయలేదని శ్రీ కందుకూరి చిన సుబ్బారావు గారు నా క్లయింటుకు తెలియచెప్పుచూ విక్రయించుచున్నారు. సదరు విషయమై ఎవరికైననూ, ఏవిధమైన అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లయిములు గానీ, మరియే యితర మనోవర్తి దావాలు, హక్కులు గానీ ఉన్న యెడల ఈ ప్రకటన తేదీ నుండి ఏడు రోజులలో లిఖితపూర్వకముగా తగిన ఆధారములతో ఈ దిగువ చిరునామాకు రిజిస్టర్ పోస్టు తిరుగు రశీదు ద్వారా తెలియచేయవలసినదిగా కోరడమైనది. సదరు గడువు తేదీలోగా చట్టప్రకారము చెల్లదగు ఎటువంటి అభ్యంతరములు గానీ, ఆక్షేపణలు గానీ, క్లయిములు గానీ రానియెడల నా క్లయింటు షెడ్యూలు దాఖలా ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి నా క్లయింటు వారి నుండి విక్రయ ఖరారును పొంది, దరిమిలా క్రయ ప్రతిఫలమును చెల్లించి, వారి నుండి నా క్లయింటు పేరిట గాని, లేదా నా క్లయింటు కోరిన వారి పేరిట గాని రిజిస్టర్ చేయించుకొనగలరు. తదుపరి వచ్చు క్లయిములు నా క్లయింటును గానీ సదరు ఆస్తిని గానీ ఏ విధంగానూ బైండు చేయజాలవు.

షెడ్యూలు: ప్రస్తుత యన్.టి.ఆర్. జిల్లా, విజయవాడ, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలో చేరిన, గొల్లపూడి గ్రామ ఆర్.ఎస్.నెం. 193/బి రులోని యం.2.00 సెంట్లలో భాగమైన యం. 0.07.1/4 సెంట్లు లేక హె.0.03ర్లు లేక సుమారు చ॥గ॥ 347లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు: తూర్పు:** డొంక - అ.40.0లు, **దక్షిణం:** కాశీ నాగేశ్వరరావు గారు క్రయం పొందిన భూమి - అ.77.6లు, **పడమర:** విక్రయదారుల మిగులు భూమి - అ.40.0లు, **ఉత్తరం:** విక్రయదారుల మిగులు భూమి అ.78.9లు.

ఈ నాలుగు హద్దుల మధ్య యం.0.07.1/4 సెంట్లు లేక హె.0.03ర్లు లేక షుమారు చ॥గ॥ 347లు ఖాళీ నివేశన స్థలమునకు మరియు అందలి రివాజుగాగల హక్కులతో సహాయున్నూ.

K.VENKATARAMULU, S.VIJAYA LAKSHMI, Advocates,
Door No.11-267/10, Beeruvala Street, Polakampadu Village. Tadepalli Mandal,
Guntur District - 522 501. Cell No : 6302504564.
విజయవాడ తేది: 06-02-2026

Dr. NTR UNIVERSITY OF HEALTH SCIENCES: A.P.: VIJAYAWADA-8

TENDER NOTICE

No. 25/We/TS/DM2/25 Date : 06.02.2026

Sealed Tenders are invited for the following work at Dr. NTR University of Health Sciences, Vijayawada.

Name of the work : Providing Paintings To The External Surfaces of The Administrative Block of Dr. NTR UHS, Vijayawada
Note: For further details visit www.apeprocurement.gov.in

VIJAYAWADA
DATE: 06-02-2026

Sd/- Dr. T. Sai Sudheer
REGISTRAR

సమ్మె జయప్రదం కోరుతూ ప్రచారజాత

బైక్ ర్యాలీలో పాల్గొన్న సీఐటీయూ నాయకులు

పాయకాపురం, న్యూస్‌టుడే: ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వరరావు, నగర ప్రధాన కార్యదర్శి కె.దుర్గారావులు కోరారు. శుక్రవారం పాయకాపురం కండ్రిక ప్రాంతం నుంచి మోటారు వాహనాలతో ప్రచార జాత నిర్వహించారు. వారు మాట్లాడుతూ...ఆ రోజు నగరంలో భారీ ప్రదర్శన ఉంటుందన్నారు. కేంద్రంలోని భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక లేబర్ కోడ్‌లను అమలులోకి తీసుకొచ్చిందని విమర్శించారు. కేరళ రాష్ట్రం ఒకటే లేబర్ కోడ్‌లను అమలు చేయడం లేదని, కేంద్రం విజ్ఞప్తిని తిరస్కరించిందని తెలిపారు. బిహార్ ఎన్నికల్లో గెలిచిన వారం రోజుల్లోనే లేబర్ కోడ్‌లను అమలులోకి భాజపా తీసుకొచ్చిందని ఆరోపించారు. సీఐటీయూ నాయకులు మునిశంకర్, కిషోర్, బాషా, మరీదు ప్రసాద్, కమల, ప్రవీణ్, సుబ్బారావు, సోమేశ్వరరావు పాల్గొన్నారు.

91.9 FM Vijayawada — ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact **8008003297**

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166

బంగారం కొనబడును. బ్యాంకులలో ఇతరప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించిఈరోజు మార్కెట్ ధరకు కొనబడును. స్పాట్‌క్యాష్ ✆81422 92071

EDUCATION

Prabhas College, Vja: Dist/Online: MBA/ MCA- (63k), BBA/ BCA.(78K), MA, M.Com, M.Sc, M.LIS, BA, B.COM, Adms. L.dt : 28-2-26. ✆ 94418 02525, 99634 72819

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటి బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

రామిశెట్టి ప్రాపర్టీస్ నేషనల్ హైవే పేసింగ్ గేటెడ్ కమ్యూనిటీ CRDA అప్రూవ్డ్ లేఅవుట్స్‌తో పరిటాల, కంచికచర్ల, పామర్రు ఏరియాలలో ఓపెన్ ప్లాట్లు కలవు ✆ 99481 10645

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

FLAT FOR SALE

Paradise: 2/3BHK Flat at Paradise, Hayathnagar near LB Nagar. Gated Community with Club House & Amenities 2BHK From Rs.52 Lacs onwards. Modi Builders-76771 20120.

HOUSE FOR SALE

292 గజాలలో G+1 బిల్డింగ్ 3500SFt Fully Renovated Funtimes ప్రక్కన, మారుతి కోఆపరేటివ్ కాలనీ వద్ద అమ్మకం. ✆98854 42812

PLOT FOR SALE

ప్రైడ్ ప్రాజెక్ట్ వారి ఆఫీసర్స్ ఎవెన్యూ 16 య॥ ఓపెన్ ప్లాట్లు & విల్లాస్ గన్నవరం నుండి పురుషోత్తపట్నం 100అ॥ రోడ్ పేసింగ్ CRDA, RERA 50% బ్యాంక్‌లోన్, స్పాట్ రిజిస్ట్రేషన్ గ॥ 21,500/- Hyma Prasad ✆ 99596 45468

రాజధాని అమరావతి, ఔటర్ రింగ్ రోడ్డు, కొత్త రైల్వేలైన్, ఐకాన్ ప్రక్కన సెంటు కేవలం 2,49,999/- కొద్ది ప్లాట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ✆ 84989 73586.

AP రాజధాని అమరావతి ప్రక్కన కంతేరులో శ్రీభ్రమరా ఆనంద విహార్-2లో CRDA అప్రూవ్డ్ 50x62 344 చ॥గ W/F ప్లాట్ అమ్మకం 96763 58196

JOBS

Wanted: Telecallers for Reputed Overseas Educational Consultancy in Vijayawada. Experience Preferred. ✆ +91 90103 63377.

క్రాంతి రోడ్ ట్రాన్స్‌పోర్ట్ VJA ఆటోనగర్ ఆఫీస్ నందు గుమస్తాలుగా పనిచేయుటకు 10ఆపై చదివి 30 సం॥లోపు వయస్సు గల మేల్ అభ్యర్థులు కావలెను. బ్యాచిలర్స్‌కు వసతి సౌకర్యం కలదు. సంప్ర॥ ✆ 81798 68999.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్ క్లర్క్స్, లోన్ రికవరీ బాయ్స్ కావలెను. ✆76599 88728

Wanted Accountant & Receptionist for Zoya Labs (Homoeo Div) Moghalraj puram VJA. Send Resume to zoyalabs@gmail.com or ✆98495 83667.

Wanted Team Leaders/ Data Entry/ HR Manager Salary: 10K To 20K. Timing: 9.30 To 6.30. ✆ 99080 98305.

Lakshmi Spares Corporation, Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted: Service Engineers Qul: B.Tech/ Diploma Location: Krishna, Guntur & Prakasam Districts. Note: Complete field work please send your resumes to Mail ID:hr.lakshmispares@gmail.com 90325 74443

Hiring Now: Finger6 Architects, Vijayawada. Vacancy: Architect, Civil Engineer, Freshers/ Experienced can apply. ✆90630 26178, Mail- Id: stepinfinger6@gmail.com

ప్రముఖ AD AGENCYలో పనిచేయుటకు Computer Operator, Marketing Executive, Corel Draw Designer, Supervisor కావలెను. ✆ 98665 01439.

ఎన్టీఆర్ & కృష్ణ జిల్లాల్లో బ్యాంకింగ్ అనుబంధ సంస్థలో కలెక్షన్ ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అనుభవం+ ఫ్రెషర్స్. టూ వీలర్. 90322 31756, 86393 28227

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN **VIJAYAWADA, GUNTUR, HYDERABAD.**
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: **SINDHU HR-EXECUTIIVE**
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

VJA, గాంధీనగర్ హోటల్ రూమ్స్‌లో పనిచేయుటకు M/F అనుభవంకల్గి డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్ గల రిసెప్షనిస్టులు, మల్టీపర్పస్ స్టాఫ్, స్వీపర్స్ కావలెను. 81256 69996.

మా CRDA అప్రూవ్డ్ ప్లాట్లు సేల్స్ చేయుటకు ఉద్యోగులు, నిరుద్యోగులు, LIC ఏజెంట్లు, గృహిణులు, ఫ్రెషర్స్ కావలెను. మంచి కమీషన్ ఇవ్వబడును. ✆ 99082 27609.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

నున్న దగ్గర ఫాంహౌస్‌లో పనిచేయుటకు హౌస్ కీపర్స్:5, మేనేజర్+ సూపర్‌వైజర్ కావలెను. ఆకర్షణీయమైన జీతం ✆ 90005 83508

లేడీ కంప్యూటర్ ఆపరేటర్ కావలెను. విజయవాడ 1టౌన్ వస్త్రలత క్లాత్ షాపులో పనిచేయుటకు, బిల్లింగ్ చేయుటకు అకౌంట్స్ తెలిసిన విజయవాడ లోకల్ వారు మాత్రమే సంప్రదించండి. ✆ 92464 74109.

వామకుంట గ్రామం తిరువూరు మండలం ఖమ్మం దగ్గర DTCP అప్రూవ్డ్ ప్లాట్స్ మార్కెటింగ్ చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. లేడీస్ & జెంట్స్ ✆96422 23242

ACCOUNTING

Accountant with 5 years experience to work in Jharkhand construction site. WhatsApp resume to: 95023 93999.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 96698 41000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

తిరువూరు

● తిరువూరు ● మైలవరం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

? స్థానిక సొసైటీ బ్యాంకు సమీపంలోని నాగేంద్రస్వామి పుట్ట బజార్‌లో కాలువల్లో మురుగు పారక దోమలతో అవస్థలు పడుతున్నాం. -రవి, గ్రామస్థుడు

✔ సమస్య మా దృష్టికి వచ్చింది. తక్షణమే పారిశుద్ధ్య సిబ్బందితో పూడిక తీయించి దోమల నివారణకు చర్యలు చేపడతాం. - బసవలింగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి

– న్యూస్‌టుడే, జి.కొండూరు

స్పందనకు వందనం: ✤ పట్టణ 8వ వార్డులోని కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి ఇబ్బందిగా ఉందని స్థానికుల సమస్యను మున్సిపల్ అధికారులు పరిష్కరించారు. ✤ పట్టణంలోని 5వ వార్డులోని కాలువల్లో పిచ్చిమొక్కలు పెరిగి దోమలతో ఇబ్బందులు పడుతున్నామన్న స్థానికుల సమస్యపై మున్సిపల్ శానిటరీ అధికారి సంతోష్ స్పందించారు. సిబ్బందిని పంపి శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం: మూలపాడు గ్రామంలో మురుగు కాలువల నుంచి తీసి రోడ్డుపై వదిలేసిన పూడిక కుప్పల వల్ల దుర్వాసన వస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా తెలిపిన సమస్యపై గ్రామ కార్యదర్శి అనిల్ కుమార్ స్పందించి పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించారు. – తిరువూరు ఇబ్రహీంపట్నం గ్రామీణం

అల్లుకున్నాయ్.. అల్లాడిస్తున్నాయ్ శీర్షికతో గురువారం ఈనాడులో ప్రచురితమైన సమస్య వార్తకు సంబంధిత విద్యుత్తు శాఖాధికారులు, సిబ్బంది స్పందించారు. ఏఈ విజయ్ భాస్కర్ సిబ్బందిని పంపి స్తంభాలకు అల్లుకుపోయిన పిచ్చి మొక్కల తీగలను తొలగింపజేశారు. ప్రజలు హర్షించారు.– న్యూస్‌టుడే, విస్సన్నపేట

పంటల మార్పిడి మేలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: పంటల మార్పిడి విధానం ద్వారా తెగుళ్లు, పురుగులను అదుపు చేయవచ్చని రెడ్డిగూడెం మండల వ్యవసాయ అధికారి డి.శ్రీనివాసరావు పేర్కొన్నారు. శుక్రవారం కూనపరాజుపర్వ గ్రామంలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించి రైతులకు పలు సూచనలు చేశారు. ఉద్యాన అధికారి నరేంద్రకుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

భూముల వివరాలు పరిశీలించుకోండి

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: భూమి రీసర్వే నిర్వహించిన రుద్రవరం, కుదప, పాతనాగులూరు గ్రామాల్లో రెవెన్యూ సిబ్బంది భూమి రికార్డుల ఆధారంగా నూతన పాస్‌పుస్తకాలు మంజూరుకు చేస్తున్న కార్యక్రమాలను శుక్రవారం తహసీల్దార్ జె.సుశీలాదేవి తనిఖీ చేశారు. భూమి వివరాలు సక్రమంగా ఉన్న రైతులు ఆధార్ కార్డులతో ఈ కేవైసీ చేయించుకోవాలన్నారు. ఆర్ఐ జి.పుల్లయ్య, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అభినందన

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇటీవల విడుదలైన గ్రూప్స్ ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్‌గా ఎంపికైన బి.నిఖిలశ్రీని ఎమ్మెల్యే కృష్ణప్రసాద్ శుక్రవారం అభినందించారు. ఇబ్రహీంపట్నంలోని ఆమె ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. శ్రమించి విజయాన్ని సొంతం చేసుకుని యువతకు ఆదర్శంగా నిలిచారని తెలిపారు.

వైభవంగా శత దీపాలంకరణ

నెమలి(గంపలగూడెం), న్యూస్‌టుడే: మండలంలోని నెమలి వేణుగోపాల స్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి అర్చకులు గోపాలాచార్యుల ఆధ్వర్యంలో అష్టోత్తర శత దీపాలంకరణ సేవ ఘనంగా నిర్వహించారు. భక్తులు పాల్గొని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామిని దర్శించుకున్నారు.

ప్రభుత్వ సాయం.. లేదిక భయం

పూల తోటల సాగుతో లాభాల బాట

గంపలగూడెం, న్యూస్‌టుడే: జిల్లాలో పూల తోటల సాగు విస్తీర్ణం ఏటేటా పెరుగుతోంది. ఆహార, వాణిజ్య పంటలతో పాటు ఉద్యాన పంటలు కూడా లాభసాటిగానే ఉంటున్నాయి. దీంతో పూల తోటల పెంపకంపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు వస్తుండడంతో సాగు చేస్తున్నారు. పూల తోటల సాగుదారులకు ప్రభుత్వం ప్రోత్సాహక ఆర్థిక చేయూతనందిస్తోంది. జిల్లాలో మల్లె సాగు అగ్రస్థానంలో ఉండగా బంతి సాగు ద్వితీయ స్థానంలో ఉంది. ఇక గులాబీ, కనకాంబరం, లిల్లీ తదితర రకాల పూల తోటలు సాగవుతున్నాయి. జిల్లాలో మెట్ట ప్రాంతమైన తిరువూరు, మైలవరం నియోజకవర్గాల్లో పూల తోటల సాగు విస్తరిస్తోంది. మైలవరం నియోజకవర్గంలో మల్లె సాగు, తిరువూరు నియోజకవర్గంలో పసుపు, నారింజ రంగు ముద్ద బంతి సాగుపై ఆసక్తి చూపిస్తున్నారు.

900 ఎకరాల్లో..: జిల్లాలో 900 ఎకరాల్లో పూల తోటలు సాగు చేస్తున్నారు. ఈ ఏడాది నుంచి పలువురు రైతులు గులాబీ సాగును ఆరంభించి ఇప్పుడిప్పుడే విపణిలో విక్రయాలు ఆరంభించారు. గంపలగూడెం మండలం సొబ్బాలకు చెందిన చింతల రమేష్ ఏటా బంతి పూలు సాగు చేస్తున్నారు. ఏడాది కిందట బెంగళూరు నుంచి గులాబీ మొక్క ఒక్కోటి రూ.70 చొప్పున కొనుగోలు చేసి 80 సెంట్లలో సాగు చేశారు. ప్రస్తుతం గులాబీ పూలు దిగుబడి సిద్ధంగా ఉన్నాయి. ఎకరా లోపు విస్తీర్ణంలో గులాబీ సాగుకు రూ.2.50 లక్షల వరకు పెట్టుబడి అవగా..పూల దిగుబడి ప్రారంభమైతే ఐదేళ్ల వరకు ఉత్పత్తి లభిస్తుందని తెలిపారు. ప్రస్తుతం ప్రధాన విపణిలో కిలో గులాబీలు రూ.125, ప్రయివేటుగా రూ.200 వరకు ధర ఉందన్నారు.

మెండుగా పసుపు రంగు ముద్దబంతి

హెక్టార్‌కు రూ. 20వేలు : సోహైల్ అహ్మద్, గంపలగూడెం మండల ఉద్యానాధికారి

ప్రభుత్వం పూల తోటల సాగు చేసే రైతులకు హెక్టార్‌కు రూ.20వేలు వరకు రాయితీ అందిస్తోంది. గంపలగూడెం మండలంలోని పలు గ్రామాల రైతులకు ఈ ఏడాది కూడా ప్రభుత్వ రాయితీ లభించింది. పూల తోటలు సాగు చేసిన రైతులు వివరాలను రైతు సేవా కేంద్రంలో అందజేయాలి. దరఖాస్తు అందగానే ఉద్యానాధికారులు క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేసి సాగుదారుల బ్యాంక్ ఖాతాలకు ప్రభుత్వం ప్రోత్సాహక సొమ్ము జమ చేస్తుంది.

ఉచిత వైద్యశిబిరం రేపు

మైలవరం, న్యూస్‌టుడే: వేరికోస్ వీన్స్‌పై ద్వారకా తిరుమల దేవస్థాన ఛైర్మన్ ఎస్వీ. సుధాకరరావు, లయన్స్ క్లబ్ ఆఫ్ మైలవరం ఆధ్వర్యంలో శుశ్రుత ఫౌండేషన్ సహకారంతో స్థానిక ఎస్వీఎస్ కల్యాణ మండపంలో ఈ నెల 8న ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'అసత్యాలు చెప్పడంలో జగన్ దిట్ట'

సుబ్బారావు

గొల్లపూడి, న్యూస్‌టుడే: అసత్యాలు చెప్పడంలో జగన్ దిట్ట అని తెదేపా రాష్ట్ర ప్రచార కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు పేర్కొన్నారు. శుక్రవారం గొల్లపూడిలో మాట్లాడుతూ..జోగి రమేష్ ఇంటిపై దాడికి తాను కుట్ర పన్నినట్లుగా మీడియా సమావేశంలో జగన్ చెప్పడం, తన చిత్రాలను చూపించడం తగదన్నారు. కుట్రలు పన్నే అలవాటు తనకు లేదని, అది జగన్ సొంతమని అన్నారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ వద్ద వ్యక్తిగత పనుల నిమిత్తం పోలీసులతో మాట్లాడుతుండగా వైకాపా నాయకులు వీడియోలు తీసి అసత్య ప్రచారానికి దిగారని వెల్లడించారు. తెదేపా నాయకులపై బురద చల్లడం జగన్, వైకాపా నాయకులకు అలవాటని తెలిపారు. వైకాపా నాయకులు ఇచ్చిన స్క్రిప్టును జగన్ చదివారని చెప్పారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

జి.కొండూరు, న్యూస్‌టుడే: కుంటముక్కల డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల అభివృద్ధికి తొలి అడుగు పడిందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ఇటీవల గురుకులం సందర్శించి విద్యార్థినులతో మాట్లాడినప్పుడు పలు సమస్యలు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వాటిని దత్తత తీసుకుని అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో గతేడాది వరదల కారణంగా గురుకులం వద్ద కోతకు గురైన రోడ్లను అభివృద్ధి చేసేందుకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ నిధుల కింద రూ.40 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. అక్కల రామ్మోహన్‌రావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వరరావు, నాగేశ్వరరావు, గురుకులం ప్రిన్సిపల్ బ్యూలా, సిబ్బంది పాల్గొన్నారు.✤ అనంతరం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల శంకుస్థాపన ప్రారంభోత్సవాల్లో పాల్గొన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో రూ.36 లక్షలు చొప్పున చెవుటూరు, వెంకటాపురం, కోడూరు గ్రామాల్లో ఆరోగ్య కేంద్రాలను రూ.1.08 కోట్లతో నిర్మించేందుకు శంకుస్థాపన, భూమిపూజ చేశారు. ✤ ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో నడిచే ప్రజా ప్రగతి ట్రస్ట్(విజయవాడ) మండలంలోని పలు పాఠశాలలకు విద్యా సామగ్రిని శుక్రవారం వితరణగా అందించారు. వీటిని ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆయా పాఠశాలలకు ప్రాజెక్టు డైరెక్టర్ సుష్మిత అందజేశారు. ఎంపీడీవో బీవీ.రామకృష్ణ నాయక్, సీడీపీవో పుష్పలత, ప్రధానోపాధ్యాయులు షేక్.షరీఫ్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్, నాయకులు

పోటీల్లో విద్యార్థులకు పతకాలు

ధ్రువపత్రాలు అందజేస్తున్న ప్రిన్సిపల్ అప్పారావు

మైలవరం, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ కాకినాడ సెంట్రల్ జోన్ అంతర కళాశాలల పవర్ లిఫ్టింగ్, బెస్ట్ ఫిజిక్ పోటీల్లో స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు సత్తా చాటి పతకాలు సాధించారని ప్రిన్సిపల్ కె.అప్పారావు తెలిపారు. చీరాలలోని సెయింట్ ఆన్స్ కళాశాలలో నిర్వహించిన బెస్ట్ ఫిజిక్ విభాగంలో ఈఈఈ విద్యార్థి ఎం.సాగర్‌కు బంగారు పతకం, డి.రామ్‌కుమార్ కాంస్య పతకం సాధించినట్లు పేర్కొన్నారు. పవర్ లిఫ్టింగ్ పోటీల్లో వివిధ విభాగాల్లో కేకే సిద్ధార్థ, టి.గోపిచంద్, రేవంత్‌కుమార్, డి.రామ్‌కుమార్ రజత పతకాలు సాధించారని వివరించారు. విజేతలను, శిక్షకుడు బి.నటరాజ్, వ్యాయామ విద్య విభాగాధిపతి రాజ్‌కుమార్‌లను కళాశాల అధ్యక్షుడు జి.శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపల్, ఉప ప్రిన్సిపల్ తదితరులు అభినందించారు.

పేదలకు అండగా సీఎం సహాయనిధి

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండ అని శాసనసభ్యులు కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కొత్త రేపూడి, మాధవరం, రామచంద్రాపురం, అట్లప్రగడ గ్రామాల్లో పలువురు అనారోగ్యానికి గురవగా వారికి వైద్య సదుపాయం కోసం మంజూరైన రూ.2.02 లక్షల సీఎం ఆర్ఎఫ్ చెక్కులను శుక్రవారం ఆయన అందజేశారు. నాయకులు జి.కృష్ణారెడ్డి, వి.డేవిడ్‌రాజు, గోపిరాజు పాల్గొన్నారు.

లబ్ధిదారుడికి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

ఆరోగ్య సంరక్షణ సేవలు అందించాలి

విస్సన్నపేట, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను సీహెచ్‌సీల ద్వారా అందించాలని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం విస్సన్నపేట సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజల ఆరోగ్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. సీహెచ్‌సీ మెడికల్ సూపరింటెండెంట్ పావనితో కలిసి ఆసుపత్రి వార్డులు సందర్శించి చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించారు. స్థానిక బీజేఆర్ నగర్, కమ్ముటూరు బాధితుల ఇళ్లకు వెళ్లి సీఎం సహాయ నిధి చెక్కులు అందజేశారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ మురుగుల ప్రసాద్, కూటమి నాయకులు యాసిన్, సాంబారు నాగలక్ష్మి, సీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

పత్ర సమర్పణకు సత్కారం

మైలవరం, న్యూస్‌టుడే: విజయవాడలోని మేరీస్ స్టెల్లా కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అంతర్జాతీయ సదస్సులో పత్ర సమర్పణకు గాను స్థానిక లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగాధిపతి మెండ దేవానంద్‌కుమార్‌ను సత్కరించారు. తెలుగుశాఖ ఆధ్వర్యంలో జ్ఞాన పరంపర తెలుగు సాహిత్యం అంశంపై నిర్వహించిన అంతర్జాతీయ సదస్సుకు అధ్యక్షత వహించిన ఆయన సదస్సులో ప్రాచీనాంధ్ర లేఖనాల్లో సంప్రదాయాలు, పరిశీలన అంశంపై పత్ర సమర్పణ చేశారు. నాగరికత, తాళపత్ర గ్రంథాలకు సంబంధించి చేసిన సమర్పణపై సత్కారం అందుకున్న ఆయనను ప్రిన్సిపల్ పి.రంగారావు అభినందించారు.

గురుకులంలో చేరదాం.. చదువులో రాణిద్దాం

గంపలగూడెం, ఎ.కొండూరు, న్యూస్‌టుడే: గురుకులాల్లో విద్యాభ్యాసనకు ప్రభుత్వం ఆహ్వానిస్తోంది. 5వ తరగతి, ప్రథమ ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తు చేసేందుకు పిలుపునిచ్చింది. కార్పొరేట్ విద్యా సంస్థలను తలదన్నేలా సకల సౌకర్యాలు, సాంకేతిక వసతులతో విద్యాబోధన చేసేందుకు సాంఘిక సంక్షేమ గురుకులాలు సిద్ధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో 2026-27 విద్యా ఏడాదిలో నియోజకవర్గంలోని ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం (బాలురు), తిరువూరు (బాలురు), విస్సన్నపేట మండలం నరసాపురం(బాలికలు)లో డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకులాల్లో విద్యార్థులను చేర్చుకునేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఆహ్వానించారు. ఏపీ సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే విద్యాలయాల్లో అర్హులైన విద్యార్థుల ప్రవేశాలకు ఈ నెల 19వ తేదీలోపు తమ ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తులు ఆన్‌లైన్‌లో పంపించవచ్చని అధికారులు తెలిపారు.

ఎ.కొండూరు మండలం కృష్ణారావుపాలెం డాక్టర్ బీఆర్.అంబేడ్కర్ గురుకులం

ఉచిత సౌకర్యాలతో: గురుకులం గ్రామీణ పేద విద్యార్థులకు ఆశాకిరణంగా ఉంది. ఉచిత విద్య, వసతి, భోజనం, దుస్తులు, పుస్తకాలు, కాస్మోటిక్స్ ఛార్జీలు అందిస్తారు. సబ్జెక్టు నిపుణులతో నాణ్యమైన విద్యాబోధన గురుకులాలతోనే సాధ్యం. శారీరక దారుఢ్యం, ప్రతిభను చాటేందుకు క్రీడల్లో శిక్షణిస్తారు. 5వ తరగతిలో 80 మంది, ప్రథమ ఇంటర్‌లో ఎంపీసీ 40, బైపీసీ 40 మంది విద్యార్థుల ప్రవేశాలకు అవకాశం ఉంది. అదేవిధంగా 6, 7, 8, 9 తరగతుల్లో ఖాళీలు ఉన్న ప్రవేశ పరీక్ష ద్వారా భర్తీ చేస్తారు. ప్రతి తరగతిలో రిజర్వేషన్ ప్రాతిపదికన సీట్లు భర్తీ చేస్తారు. గురుకులాల్లో ఎస్సీ 60, బీసీ 4, బీసీ-సీ 10, ఎస్టీ 5, ఇతరులు 1 చొప్పున సీట్లు కేటాయించారు. ఈ ఏడాది మార్చి 1న ప్రవేశాలకు అర్హత పరీక్ష ఆయా గురుకులాల్లో నిర్వహిస్తారు. విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానించినట్లు కృష్ణారావుపాలెం గురుకుల విద్యాలయం ప్రిన్సిపల్ కె.సిద్దయ్య తెలిపారు.

నిందితులను అరెస్టు చేయాలి

తిరువూరు, న్యూస్‌టుడే: స్థానిక బోసుబొమ్మ కూడలిలో ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం శుక్రవారం చేపట్టారు. తిరుపతి ఎంబీ యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అడ్డుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు ఇప్పటి వరకు వారిని అరెస్టు చేయకపోవడాన్ని నిరసించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ బాధ్యులైన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థుల నినాదాలు

ప్రాథమిక పాఠశాలలో క్రీడాపరికరాలను హెచ్ఎంకు అందజేస్తున్న ట్రస్టు సభ్యులు

పాఠశాలలకు ఆట వస్తువుల పంపిణీ

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రజా ప్రగతి ట్రస్టు ఇండియా లిటరసీ ప్రాజెక్టు (ఐఎల్‌పీ) ఆధ్వర్యంలో శుక్రవారం జూపూడి ప్రాథమిక పాఠశాలకు క్రీడా పరికరాలు, కేతనకొండ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రానికి బోధన కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు కో ఆర్డినేటర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండల పరిధిలో పది పాఠశాలలకు రూ.3 వేల చొప్పున క్రీడా పరికరాలను, మూడు అంగన్‌వాడీ కేంద్రాలకు ఒక్కొక్క కేంద్రానికి రూ.1,500 విలువైన బోధన పరికరాలు, బొమ్మల చార్టులు అందజేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రెడ్డెప్ప, విద్యాకమిటీ సభ్యులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు భవాని, కార్యకర్తలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇష్టంలేని పెళ్లి చేస్తున్నారని యువతి పరారీ

తిరువూరు, న్యూస్‌టుడే: ఇష్టం లేని పెళ్లి కుదర్చడంతో మండలానికి చెందిన ఓ యువతి ఇంట్లో నుంచి పారిపోయిన ఘటన గురువారం చోటుచేసుకుంది. దీనిపై తల్లిదండ్రులు తమ కుమార్తె కనిపించడంలేదని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా. .సెక్టార్-1 ఎస్సై శాతకర్ణి ఆధ్వర్యంలో పోలీసులు రెండు బృందాలుగా గాలించి..సాంకేతిక పరిజ్ఞానంతో హైదరాబాద్‌లో ఉన్నట్లు గుర్తించి శుక్రవారం తిరువూరు పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చి కుటుంబ సభ్యులకు అప్పగించారు. యువతి కుటుంబ సభ్యులు పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

కొనసాగుతున్న సాగర్ జలాల సరఫరా

గంపలగూడెం, న్యూస్‌టుడే: ఎన్నెస్పీ రెండో జోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబంధం నియంత్రిక నుంచి 1150 క్యూసెక్కుల సాగర్ జలాలు శుక్రవారం విడుదలైనట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు. మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 587 క్యూసెక్కులు చేరగా, దిగువన మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు- 1కి 80, పెదకొమిర 30, మధిర 60, నిదానపురం 70 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు వివరించారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మైలవరం, న్యూస్‌టుడే: మండలంలోని గణపవరానికి చెందిన తెదేపా కార్యకర్త ఓర్సు దుర్గారావు అనారోగ్యంతో మరణించగా, గ్రామ తెదేపా నాయకులు శుక్రవారం రూ.5 వేల ఆర్థిక సాయం అందజేశారు. నాయకులు బుజ్జిరెడ్డి, శ్యాంప్రసాద్, అంబేడ్కర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

జగన్ పర్యటనలో దొంగ చేతివాటం

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జోగి రమేష్‌ను పరామర్శించడం కోసం వచ్చినప్పుడు ఓ జేబు దొంగ హడావుడి చేశాడు. వైకాపా కార్యకర్తలు, అభిమానులు శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు జోగి ఇంటి ముందు జగన్ కోసం గుంపులుగా ఏర్పడ్డారు. ఆ సమయంలో యువకుడు కొందరి జేబుల్లో చేతులు పెట్టి దోచేశాడు. దీనిని గమనించిన మరో యువకుడు అతడిని పట్టుకున్నాడు. పోలీసులు అప్రమత్తమై స్థానిక స్టేషన్‌కు తరలించారు.

దొంగను తీసుకెళుతున్న సిబ్బంది

శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

వ్యాపార అవకాశాలు పెంపొందించుకోండి

గుంటుపల్లి(ఇబ్రహీంపట్నం గ్రామీణం), న్యూస్‌టుడే: గుంటుపల్లి రైజ్ కేంద్రంలోని సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని కలెక్టర్ జి.లక్ష్మీశ సూచించారు. ఆయన శుక్రవారం కేంద్రాన్ని పరిశీలించి శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడారు. కేంద్రంలో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, బోధన విధానాలను అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని వ్యాపార అవకాశాలను విస్తృతం చేసుకోవాలని చెప్పారు. స్వయం ఉపాధి ద్వారా ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ నాంచారరావు, అధికారులు పాల్గొన్నారు.

సమ్మె జయప్రదానికి పిలుపు

ఎ.కొండూరు, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 12న నిర్వహించనున్న దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ నాయకులు కోరారు. మండలంలోని కంభంపాడులో శుక్రవారం కార్మిక సంఘాల నాయకులు సమ్మె గోడపత్రికలు ఆవిష్కరించారు. స్కీం వర్కర్లకు నెలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పని చేయాలని నినాదాలు చేశారు.

సమ్మె గోడపత్రికలు ఆవిష్కరించిన కార్మిక సంఘాల నాయకులు →

'పరామర్శల పేరుతో దండయాత్ర'

గొల్లపూడి, న్యూస్‌టుడే: పోలీసుల ఆంక్షలు, నిబంధనలను తుంగలో తొక్కుతూ పరామర్శల పేరుతో జగన్ దండయాత్ర చేస్తున్నారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. గొల్లపూడిలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ..జగన్ పరామర్శ కారణంగా విజయవాడ- హైదరాబాద్ జాతీయ రహదారిపై ట్రాఫిక్ స్తంభించిందని, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడ్డారని పేర్కొన్నారు. వైకాపా కార్యకర్త రాంబాబు ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. ప్రజల ప్రాణాలు బలిగొనేందుకు వస్తున్నారని మండిపడ్డారు. పరామర్శల పేరుతో జరుగుతున్న ప్రాణనష్టంపై సుమోటోగా కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న దేవినేని ఉమా

ముత్యాలమ్మ తల్లికి పూజలు నిర్వహిస్తున్న భక్తులు

సామూహిక శుభదుర్గా వ్రతం

గంపలగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామదేవత ముత్యాలమ్మ తల్లి గుడిలో భక్తులు సామూహిక శుభదుర్గా, కామాక్షి వ్రతాలు నిర్వహించారు. అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాభిషేకాలు, ఆభరణాలు, పుష్పాలతో అలంకరణ చేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు.

అంకమ్మతల్లి.. దీవించమ్మా

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిగూడెంలో అంకమ్మతల్లి దేవాలయం వార్షికోత్సవం పురస్కరించుకుని శుక్రవారం హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు సిహెచ్.పవన్‌కుమార్ ఆధ్వర్యంలో వేద పండితులు మేధా దక్షిణామూర్తి, వాగ్దేవి హోమాలు, అమ్మవారికి అభిషేకాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేశారు.



అలంకరణలో అమ్మవారు

ఘనంగా ముగిసిన బ్రహ్మోత్సవాలు

విస్సన్నపేట, న్యూస్‌టుడే: విస్సన్నపేట మండలం నరసాపురం గ్రామంలోని శ్రీ సూర్య లక్ష్మీ నారాయణ దేవాలయ ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు మూడో రోజు శుక్రవారం ఘనంగా ముగిశాయి. స్వామి వారి శాంతి కల్యాణం కనులపండువగా జరిగింది. ఈ కల్యాణంలో దాత గొట్టేటి సుబ్రహ్మణ్యేశ్వరరావు దంపతులు, గ్రామ ప్రముఖులు పీటల మీద కూర్చొని వైభవంగా నిర్వహించారు. అనంతరం జరిగిన అన్నసంతర్పణలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్వామివార్ల శాంతి కల్యాణంలో భక్తులు

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం

పుట్రేల గ్రామం, విస్సన్నపేట మండలం, ఎన్టీఆర్ జిల్లా.

ఆర్.సి. నెంబర్ నిల్/2026 **టెండర్ కం బహిరంగ వేలం ప్రకటన** తేది: 06-02-2026

ఎన్టీఆర్ జిల్లా, విస్సన్నపేట మండలం, పుట్రేల గ్రామంలో వేంచేసియున్న శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఈ క్రింది షెడ్యూల్ ఒక్కటినందు తెలిపిన అయిటమ్‌లకు టెండరు కం బహిరంగ వేలము మరియు షెడ్యూల్ రెండు నందు గల ఐటములకు సీల్డ్ టెండర్ ప్రక్రియగాను **దీ. 20-02-2026** అనగా శుక్రవారం **ఉదయం 10.00 నుండి శ్రీ అమ్మవారి దేవస్థానం ఆలయ ప్రాంగణంలో** దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో ఆలయ కార్యనిర్వహణ అధికారి వారిచే టెండర్ కం బహిరంగ వేలము నిర్వహించబడును.

వ.నెం	లైసెన్స్ వివరములు	కాల పరిమితి	ప్రథమ ధరావత్తు
షెడ్యూల్-1			
1.	షాపు నెం.4, 5, 6, 9ల యందు పూజాద్రవ్యములు మొదలైన వ్యాపారములు చేసుకొనే అద్దె హక్కు	దీ. 01-04-2026 నుండి దీ. 31-03-2028 వరకు	రూ. 10,000/- ఒక షాపుకి
2.	భక్తులచే సమర్పించబడిన తలనీలాలు ప్రోగుచేసుకొను హక్కునకు	- డిటో -	రూ.75,000/-
3.	భక్తులచే సమర్పించబడిన వస్త్రములు, పాలు, బియ్యం, కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొను హక్కునకు	- డిటో -	రూ. 75,000/-
షెడ్యూల్-2			
1.	పూజ సామగ్రి, పచారి సామగ్రి మరియు శానిటరీ వస్తువులు సప్లయి చేయుటకు	దీ. 01-04-2026 నుండి దీ. 31-03-2027 వరకు	రూ.10,000/-
2.	శ్రీ అమ్మవారి దేవస్థానమునకు గజమాలలు, పూలదండలు, విడి పువ్వులు, మాలలు, తమలపాలకులు సప్లయ్ చేయుటకు	- డిటో -	రూ.5,000/-
3.	శ్రీ అమ్మవారికి వస్త్రములు మరియు శేష వస్త్రములు సప్లయ్ చేయుటకు	- డిటో -	రూ. 5,000/-

ప్రధాన షరతులు: (1) ఈ వేలము G.O.MS.No. 866 Revenue Endowments department Dt. 08-08-2003 మరియు G.O.MS.No. 426 Revenue Endowments Department Dt. 9-11-2015 ననుసరించి హిందూ దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల ఆమోదపు ఉత్తర్వులకు లోబడి కార్యనిర్వాహణాధికారి వారిచే నిర్వహింపబడుచున్నది. (2) ఈ వేలం పాటలో పాల్గొను వారు పాటకు ముందుగా షెడ్యూల్ లో తెలిపిన ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలెను. (3) హెచ్చు పాటదారు పాట అయిన వెంటనే ధరావతు కాక ఆరు నెలల లైసెన్స్ ఫీజు అడ్వాన్సుగా చెల్లించు నిర్ణయము. (4) టెండర్ షెడ్యూల్ దాఖలు చేయువారు రూ. 100/- రూపాయలు చెల్లించి టెండర్ షెడ్యూల్ ఫారం పొంది, పూర్తి చేసిన తదుపరి ప్రథమ ధరావత్తు డి.డి.ని కార్యనిర్వహణాధికారి, శ్రీ మారెమ్మ అమ్మవారి దేవస్థానం వారి పేరున జతపరిచి టెండర్ బాక్స్‌లో వేయవలెను. ముందుగా బహిరంగ వేలము నిర్వహించబడును. ఆ తదుపరి సీల్డ్ టెండర్లు పరిశీలన జరుగును. బహిరంగ వేలము/ టెండరు ఈ రెండిటిలో ఏది హెచ్చుగా ఉంటే దానిని పరిగణలోనికి తీసుకొనుట జరుగును. (5) టెండర్ షెడ్యూలు జారీ చేయు ప్రారంభ తేది: 10-02-2026 (6) టెండర్ షెడ్యూలు బాక్స్ నందు వేయు తేది: 20-02-2026 ఉదయం 9 గంటల వరకు మాత్రమే. (7) టెండర్ బాక్స్ తెరచు సమయము దీ. 20-02-2026వ తేదీ బహిరంగ వేలం పాట జరిపిన తదుపరి ఇతర షరతులు మరియు వివరముల కొరకు ఆలయ కార్యాలయమునందు పనివేళల్లో సంప్రదించగలరు. సంప్రదించవలసిన సెల్ నెంబర్: 94907 84293.

ఇట్లు

టి.శ్రీనివాసరావు, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

వి. దుర్గా ధనప్రసాద్ కార్యనిర్వహణాధికారి

నందిగామ

•నందిగామ •జగ్గయ్యపేట

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దాములూరు శివారు కూడలి శ్రీచక్ర సహిత రాజరాజేశ్వరి దేవి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా అర్చకుడు దాములూరి శ్రీనివాసశర్మ అమ్మవారికి పంచామృతాభిషేకం, శ్రీచక్రానికి కుంకుమార్చన చేశారు. రాజరాజేశ్వరి సమేత సోమేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు గాదెల వెంకటేశ్వరరావు, నువ్వుల సత్యనారాయణ దంపతులు హోమంలో పూర్ణాహుతి ద్రవ్యాలు సమర్పించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

పూర్ణాహుతి ద్రవ్యాలు సమర్పిస్తున్న దంపతులు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

స్పందన: ★ జుజ్జూరు తులసమ్మ బావి నుంచి సుమారు 100 కుటుంబాలకు వాడుక నీరు రావడం లేదని స్థానికులు 'మేమున్నాం మీకు తోడుగా' ద్వారా అధికారులకు ఫిర్యాదు చేశారు. కార్యదర్శి మీర్జావలి స్పందించి బావిలోని మోటారుకు మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరించారు.

★ వెల్లంకి బీసీ కాలనీలో మురుగు పారడం లేదని స్థానికుడు వెంకట్రావు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా ఇన్‌ఛార్జి కార్యదర్శి వెంకటేశ్వరరావు దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన కార్మికులను పంపి కాలువలోని వ్యర్థాలను తొలగించారు.

★ జుజ్జూరు మెయిన్ రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా కార్యదర్శి మీర్జావలికి ఫిర్యాదు చేశారు. ఆయన స్పందించి స్విచ్ బోర్డుకు మరమ్మతులు చేయించారు. **-న్యూస్‌టుడే, వీరులపాడు**

? జగ్గయ్యపేట పద్మావతి నగర్‌లోని డ్రెయిన్లు నిండి దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. **- స్థానికులు**

✔ వెంటనే పారిశుద్ధ్య సిబ్బంది పంపి పూడిక తీయిస్తాం. ప్రజల సమస్య పరిష్కరిస్తాం. **- మున్సిపల్ కమిషనర్**

స్పందన: జగ్గయ్యపేటలోని తొర్రగుంటపాలెంలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదని, దీంతో రాత్రి సమయంలో బయటకు వెళ్లాలంటే అవస్థలు పడుతున్నామని స్థానికులు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా మున్సిపల్ కమిషనర్‌కు తెలిపారు. ఆయన వెంటనే స్పందించి దీపాలకు మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరించారు.

- న్యూస్‌టుడే, జగ్గయ్యపేట గ్రామీణం

నూరుశాతం ఉత్తీర్ణత లక్ష్యం

పది విద్యార్థులకు ప్రత్యేక తరగతులు, ప్రణాళిక అమలు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతకు వందరోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్నారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం నిత్యం ఒక సబ్జెక్టులో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. స్ఫూర్తి స్టడీ మెటీరియల్ ఇచ్చి సాధన చేయిస్తున్నారు. వెనుకబడిన విద్యార్థులపై శ్రద్ధ తీసుకుంటున్నారు.

● నందిగామ డివిజన్‌లో 6283 మంది విద్యార్థులు పదోతరగతి పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధం అవుతున్నారు. గత డిసెంబరు 6 నుంచి వందరోజుల ప్రణాళిక అమలు చేస్తున్నారు. ఉన్నత పాఠశాలల్లో నిత్యం ఒక సబ్జెక్టుపై ఉదయం తరగతులు, సాయంత్రం పరీక్ష నిర్వహిస్తున్నారు. విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రేడ్లుగా విభజిస్తున్నారు. ఏ, బీ గ్రేడ్ల విద్యార్థులను షైనింగ్ స్టార్స్, సీ, డీ గ్రేడ్ విద్యార్థులను రైజింగ్ స్టార్స్‌గా విభజించి శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పటికే సిలబస్ పూర్తికాగా పునశ్చరణ చేయిస్తున్నారు. స్ఫూర్తి స్టడీ మెటీరియల్‌లో ప్రతి సబ్జెక్టులో మూడు మాదిరి ప్రశ్నపత్రాలను జవాబులతో ముద్రించి ఇచ్చారు. ఇవి వెనుకబడిన విద్యార్థులకు ఉపయోగంగా ఉన్నాయి. ఈనెల 9నుంచి ప్రీ పబ్లిక్ పరీక్షలు ప్రారంభిస్తున్నారు. ప్రస్తుతం విద్యార్థులను ఈ పరీక్షలకు సన్నద్ధం చేస్తున్నారు. మార్చి 16 నుంచి పబ్లిక్ పరీక్షలు ప్రారంభిస్తారు. విద్యార్థులకు ఇంకా 38 రోజుల సమయం ఉంది. విద్యార్థులు సబ్జెక్టులపై పట్టుసాధించేలా ఉపాధ్యాయులు బోధిస్తున్నారు.

లింగాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

మండలం	పదోతరగతి విద్యార్థులు
నందిగామ	1616
చందర్లపాడు	593
కంచికచర్ల	969
వీరులపాడు	379
జగ్గయ్యపేట	1707
పెనుగంచిప్రోలు	515
వత్సవాయి	504

హాజరుపై నిశిత పరిశీలన

పాఠశాలకు గైర్హాజరైన పదోతరగతి విద్యార్థుల ఇళ్లకు ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు వెళుతున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి పాఠశాలకు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. పదో తరగతి విద్యార్థుల హాజరును నిశితంగా పరిశీలిస్తున్నారు. నిత్యం ఒక సబ్జెక్టు ఉపాధ్యాయుడు ప్రత్యేక తరగతులు తీసుకుంటున్నారు. సబ్జెక్టుల్లో వెనుకబడిన విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని నందిగామ ఇన్‌ఛార్జి డీవైఈవో యు.గురునాథం తెలిపారు.

బుర్రకథకు ప్రజాదరణ కల్పించిన నాజర్

నందిగామ, న్యూస్‌టుడే: బుర్ర కథను ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిపిన మహనీయుడు షేక్ నాజర్ అని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. స్థానిక ఎన్ఎస్పీ క్వార్టర్స్‌లో బళ్లారి రాఘవ కళాసమితి అధ్యక్షుడు బొబ్బెళ్లపాటి గోపాలకృష్ణ సాయి ఆధ్వర్యంలో నాజర్ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి రాష్ట్ర సామాజిక సంక్షేమ మండలి కార్పొరేషన్ ఛైర్మన్ పొతుల బాలకోటయ్యతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక చైతన్యం, దేశభక్తి, సంస్కృతి పరిరక్షణకు నాజర్ కృషి చేశారని సౌమ్య అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ పాల్గొన్నారు.

కళాకారులను సన్మానిస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య, బాలకోటయ్య

ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

నందిగామ, న్యూస్‌టుడే: నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. స్థానిక 9వవార్డు నాగేంద్ర స్వామి పుట్ట రోడ్డులో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇళ్లస్థలాలు కావాలని ఎక్కువ మంది అడుగుతున్నారని తెలిపారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి మంజూరు చేయిస్తానన్నారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి, కమిషనర్ లోవరాజు, కౌన్సిలర్ వాణి, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే : రాష్ట్రంలో వైద్య చికిత్సలకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే సీఎం సహాయనిధి నుంచి నిధులు కేటాయిస్తున్నారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్(తాతయ్య) తెలిపారు. శుక్రవారం మండలంలోని పెనుగంచిప్రోలు అనిగండ్లపాడు, గుమ్మడిదుర్రు, శివాపురం గ్రామాలకు చెందిన 32 మంది లబ్ధిదారులకు రూ.16 లక్షలు సీఎంఆర్ఎఫ్ నిధులు మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేసి మాట్లాడారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి తగిన సాయం అందించేందుకు కూటమి ప్రభుత్వం ముందుంటుందని చెప్పారు. మాజీ ఎంపీపీ వేగినేటి గోపాలకృష్ణమూర్తి, తిరుపతమ్మ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యుడు చుంచు రమేష్ బాబు, మునేరు ప్రాజెక్టు కమిటీ ఛైర్మన్ పొన్నం బాలాజీ, నాయకులు పొందూరు వెంకటేశ్వరరావు, మురళీ పాల్గొన్నారు.



పెనుగంచిప్రోలు : లబ్ధిదారులతో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : మండలంలోని 28 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.10.98 లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పట్టణంలోని తన నివాసంలో అందించారు. అందించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలతో అనర్థాలు

నందిగామ, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నివారణకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య కోరారు. నందిగామలో శుక్రవారం ప్రభుత్వం చేపట్టిన బాల్య వివాహాల విముక్తి రథాన్ని ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా సౌమ్య మాట్లాడుతూ బాల్య వివాహాలతో అనేక అనర్థాలు ఉన్నాయని చెప్పారు. చట్టప్రకారం వధువుకు వివాహం చేయడం నేరమన్నారు. దీనివల్ల బాలికల విద్య, ఆరోగ్యం, స్వావలంబనపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికపై అవగాహన

నందిగామ, న్యూస్‌టుడే : నందిగామ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికపై న్యాయవాదులకు అవగాహన కల్పించారు. ప్రధానకార్యదర్శి ఎన్నికల అధికారి అధ్యక్షతన మణిబాబు ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈనెల 13న ఎన్నిక జరుగుతుందని..పోటీలో ఉన్న 23 మంది అభ్యర్థులకు ప్రాధాన్య క్రమంలో ఓటు వేయవచ్చని తెలిపారు. నందిగామ బార్ అసోసియేషన్‌లో 171 మందికి ఓటుహక్కు ఉందన్నారు. ఉదయం 10:30 గంటలకు ఓటింగ్ ప్రారంభమవుతుందని..అందరూ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు.

రామకోటి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో ఈనెల 23 నుంచి ప్రారంభించే రామకోటి ఉత్సవాల కరపత్రాలను శుక్రవారం వేదాంత రాంబాబు ఈవో నారాయణ నరసింహమూర్తి ఆవిష్కరించారు. సీతారామ నామ సంకీర్తన సంఘం ఆధ్వర్యంలో 73వ వార్షిక రామకోటి ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ వేడుకలకు గుంటూరు శృంగేరి విరూపాక్ష పీఠాధిపతి గంటేరాంబాబుశర్మ స్వామి హాజరవుతున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయాస్తమయ పూజలు నిర్వహించే వేడుకల్లో నిత్యం వేదపారాయణం, కల్యాణాలు, ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, సాంస్కృతిక వేడుకలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈనెల 28న రామ సమేత సత్యనారాయణస్వామి వ్రతం, అన్నప్రసాద వితరణ ఏర్పాటుచేస్తామని చెప్పారు.

విద్యార్థుల్లో సృజనాత్మకత అవసరం

కంచికచర్ల: మిక్ మెకానికల్ ఇంజినీరింగ్ విభాగం, సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం వ్యవస్థాపక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, స్వయం ఉపాధి అవకాశాల గురించి వివరించారు. నైపుణ్యాలు మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమానికి డోపవదేవుడు కళాశాల ప్రిన్సిపల్ బీ.వంశీకృష్ణ తెలిపారు. కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్, ఇనుప వ్యర్థాల సేకరణ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని రాఘవాపురం గ్రామంలో శుక్రవారం స్వచ్ఛరథం ద్వారా ప్లాస్టిక్, ఇనుప వ్యర్థాలను సేకరించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ రథం రోజుకో గ్రామంలో వ్యర్థాలను సేకరిస్తోంది. ప్రజల నుంచి ప్లాస్టిక్, ఇనుప వ్యర్థాలు, పాతపేపర్లు, అట్టముక్కలు తీసుకుని వీటికి నిర్ణయించిన ధర ప్రకారం నిత్యావసర సరుకులు ఇస్తున్నారు. ప్లాస్టిక్ కవర్లు, వస్తువులు వాడొద్దని పంచాయతీ కార్యదర్శి ఆకుల బాబు ప్రజలను కోరారు. తడిచెత్త, పొడిచెత్తను వేర్వేరుగా పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని చెప్పారు.

రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : పంచాయతీరాజ్ శాఖ ద్వారా జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని ఏడు రహదారుల అభివృద్ధికి రూ.11.33 కోట్ల నిధులు మంజూరు అయినట్లు స్థానిక ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య తెలిపారు. పట్టణంలోని తన నివాసంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని చెప్పారు. పంచాయతీరాజ్ శాఖ ద్వారా రోడ్ల అభివృద్ధికి ఇంత పెద్ద మొత్తంలో నిధులు మంజూరు కావడం ఆనందకరమన్నారు. వీటి అభివృద్ధితో రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు రైతులు, వ్యాపారులు, విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం ప్రజా ఆకాంక్షలకు అనుగుణంగా పని చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తుందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, నెల్లూరి శ్రీనివాసరావు, చిట్యాల రమేష్, చావా నాగేశ్వరరావు, చెన్నబాలకృష్ణ, గుడారు వేరయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రయాణం.. ప్రమాదకరం

మండలంలోని అగ్రహారం సమీపంలో పాలేరుపై ఉన్న అగ్రహారం వంతెనపై ఉన్న రెయిలింగ్‌లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. గతంలో పాలేరుకు వచ్చిన వరదల కారణంగా వారు కూడా దెబ్బతిని ప్రమాదాలకు నిలయంగా మారింది. దీనిపై నుంచి శ్రీవానికి ముక్త్యేశ్వర స్వామి దేవస్థానానికి, శ్రీకోటి లింగాల హరిహర మహాక్షేత్రాన్ని భక్తులు వెళ్తుంటారు. ఈ నెల 15న మహాశివరాత్రి పర్వదినం రోజు కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి, దేవాలయాల్లో స్వామివార్లను దర్శించుకునేందుకు అధిక మంది వస్తుంటారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వంతెనకు మరమ్మతులు చేయించాలని వాహనదారులు, భక్తులు కోరుతున్నారు. **- జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే**

కాలువ ఇలా.. మురుగు పారేదెలా?

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే : కీసరలో మురుగునీటి పారుదల నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పలు చోట్ల కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారుదల నిలిచిపోయి రహదారుల పైకి చేరుతుంది. మురుగు రోజుల తరబడి నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోందని, దోమలు వృద్ధి చెంది జ్వరాలు వస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. కీసర టోల్ గేట్ వద్ద, గండేపల్లి రహదారిలో, పెండ్యాల రహదారిలో ఇలా పలు చోట్ల కాలువలు పూడికతీతకు సైతం నోచుకోవడం లేదు. అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

కీసర-గండేపల్లి రహదారిలో దుస్థితి..

వాలిన స్తంభం.. ప్రమాద భయం

కంచికచర్ల-ఎస్.అమరవరం రహదారి పంట పొలాల వద్ద విద్యుత్తు స్తంభం ఒరిగి ప్రమాదకరంగా మారింది. పనులు చేసుకునే సమయంలో స్తంభం కూలిపోయే అవకాశం ముందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ముఖ్యంగా వర్షాకాలంలో పెను ప్రమాదం పొంచి ఉందని.. అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, కంచికచర్ల

కంచికచర్ల-ఎస్.అమరవరం దారిలో ఇలా..

కీలక దారి.. అధ్వానంగా మారి

ప్రతిపాదనలు ఆచరణ దాల్చక..

న్యూస్‌టుడే, కంచికచర్ల, వీరులపాడు

ఎన్టీఆర్ జిల్లాలోని ప్రాచీన శివాలయాల్లో అత్యంత ప్రసిద్ధి చెందిన కూడలి సంగమేశ్వరస్వామి ఆలయానికి కార్తిక మాసంలో, శివరాత్రి రోజున వందల సంఖ్యలో భక్తులు వస్తుంటారు. 2024 సెప్టెంబరులో కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలతో కూడలికి వెళ్లే రహదారులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వీరులపాడు మండలం పల్లంపల్లి నుంచి కూడలి రహదారి, నందిగామ మండలం దాములూరు నుంచి కూడలి వెళ్లే రహదారి పలు చోట్ల భారీగా కోతకు గురవడంతో పాటు రహదారి అధ్వానంగా మారి భక్తులు ఇబ్బందులు పడుతున్నారు.

ఆనవాళ్లు కోల్పోయిన పల్లంపల్లి-కూడలి రోడ్డు

భక్తులకు ఇక్కట్లు.. గత వైకాపా ప్రభుత్వ హయాంలో రహదారుల కనీస నిర్వహణ పట్టించుకోకపోవడంతోపాటు వరదలతో ఈ రెండు రహదారులు మరింత అధ్వానంగా మారాయి. దీంతో రానున్న శివరాత్రి రోజున సంగమేశ్వరుడి దర్శనానికి వచ్చే భక్తులకు ఇక్కట్లు తప్పేలా లేవు. శివరాత్రి రోజున నందిగామ, వీరులపాడు, కంచికచర్ల, తెలంగాణ రాష్ట్రం మధిర, ఎర్రుపాలెం మండలాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తెల్లవారుజామున వచ్చి సంగమేశ్వర ఆలయానికి పక్కనే ఉన్న వైరా-కట్టలేరులో స్నానాలు ఆచరించి ఆలయంలో పూజలు నిర్వహిస్తారు.

అధ్వానంగా ఉన్న ఈ రహదారుల్లో తెల్లవారుజామున రావాలంటే శివయ్య చూడాలని కోటి గండాలను దాటినట్లేనని భక్తులు వాపోతున్నారు. రహదారుల పునర్నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధమైనప్పటికీ అవి కార్యరూపం దాల్చక పోవడంతో శివరాత్రి రోజున శివుడిని దర్శించుకునేందుకు ఎలా అని భక్తులు ఆందోళన చెందుతున్నారు. రహదారులకు కనీసం తాత్కాలిక మరమ్మతులు నిర్వహించినా బాగుంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది.

రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

పట్టాదారు పాస్‌పుస్తకం అందజేస్తున్న ప్రభుత్వ విప్ సౌమ్య

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: రీసర్వేతో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ప్రభుత్వ విప్ తంగిరాల సౌమ్య తెలిపారు. శుక్రవారం కేతవీరునిపాడులోని పంట పొలాల్లో రైతులకు ఆమె పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా సౌమ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల హక్కులకు భరోసా ఇస్తోందని చెప్పారు. పంటభూముల విస్తీర్ణాలు పాస్ పుస్తకాల్లో కచ్చితంగా నమోదవుతున్నాయన్నారు. కార్యక్రమంలో కృష్ణామిల్క్ యూనియన్ డైరెక్టర్ నెలకుదిటి నాగేశ్వరరావు, తెదేపా మండల అధ్యక్షుడు వీరంకి వీరాస్వామి, సొసైటీ అధ్యక్షుడు గర్మిడి సురేష్, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ శ్రీరాములు, ఎంఆర్ఐ లావణ్య పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలిచి ఇబ్బందులు

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: జగ్గయ్యపేట నియోజకవర్గం పరిధిలోని ఏటిపట్టు గ్రామాలకు శుక్రవారం సాయంత్రం గంటల తరబడి విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. నందిగామ నుంచి తొర్రగుడిపాడు ఉపకేంద్రానికి విద్యుత్తు సరఫరా చేసే లైన్‌లో అనాసాగరం వద్ద జంపర్ తెగింది. మాగల్లు, కొండూరు, రామిరెడ్డిపల్లి, తొర్రగుడిపాడు, జొన్నలగడ్డ, కొణతమాత్మకూరు, దాములూరు, సోమవరం, రుద్రవరం, గోళ్లమూడి, పల్లగిరి, కమ్మవారిపాలెం, రాఘవాపురం గ్రామాలకు మూడు గంటల పాటు సరఫరా నిలిచి వినియోగదారులు ఇబ్బంది పడ్డారు. ఏఈ పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మరమ్మతులు చేసి రాత్రి 8 గంటల సమయంలో విద్యుత్తు సరఫరా పునరుద్ధరించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో జాతీయ అంధత్వ, దృష్టిలోప నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. పాఠశాలలో ఎంపికచేసిన 15 మంది విద్యార్థులకు కళ్లజోళ్లను నందిగామ డీవీఆర్ ప్రాంతీయ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ వేపూరి నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయుడు అట్లూరి రాజశేఖర్, డాక్టర్లు స్వప్నలత, శేషకుమారి అందజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

చందర్లపాడు, న్యూస్‌టుడే: కోనాయపాలెం ఉన్నత పాఠశాల విద్యార్థులకు కళ్లజోళ్లు పంపిణీ చేశారు. జాతీయ అంధత్వ నివారణ వారోత్సవాల్లో దృష్టి లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి నందిగామ ఏరియా ఆసుపత్రి ఛైర్మన్ ఏపూరి నాగేశ్వరరావు, వీపీఎస్ అధ్యక్షుడు వాసిరెడ్డి ప్రసాద్, వైద్యాధికారులు స్వప్నలత, శేషుకుమారిలు అందజేశారు. ప్రధానోపాధ్యాయులు డీవీఎల్ నారాయణ, రఘునాథబాబు, కమిటీ ఛైర్మన్ మార్కపూడి జాన్‌కోటయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నందిగామ గ్రామీణం: కళ్లజోళ్లు అందుకున్న విద్యార్థులతో నాగేశ్వరరావు

జడ్పీ పాఠశాలలో పరీక్షాపే చర్చ

కంచికచర్ల, న్యూస్‌టుడే : కంచికచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పరీక్షాపే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ప్రధాని మోదీ ఉపన్యాసాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థులకు డిజిటల్ స్క్రీన్‌పై ప్రదర్శించారు. ఎన్టీఆర్ జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల పురోగతిని చర్చించారు. పీపీసీ పాల్గొనే విద్యార్థుల నమోదులో కంచికచర్ల మండలం జిల్లాలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. మండల విద్యాశాఖాధికారి బాలాజీ, ప్రభుత్వ డైట్ కళాశాల అధ్యాపకురాలు వి.వి. సుబ్బలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఎస్ఎఫ్ఐ నాయకుల ఆందోళన

తిరువూరు, న్యూస్‌టుడే: తిరువూరు బోసుబొమ్మ కూడలిలో ఎస్ఎఫ్ఐ నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఆందోళన చేపట్టారు. తిరుపతి ఎంబీ యూనివర్సిటీలో విద్యార్థుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడానికి వెళుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులను అపహరించగా..దీనిపై పోలీసులు ఇప్పటి వరకు కేసు నమోదు చేసి..వారిని అరెస్టు చేయకపోవడంపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ బాధ్యులైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నినాదాలు చేస్తున్న నాయకులు, విద్యార్థులు

28 లోపు జీవన ధ్రువపత్రం సమర్పించాలి

కంచికచర్ల, న్యూస్‌టుడే : పింఛనుదారులు ఈనెల 28 లోపు జీవన ధ్రువీకరణ పత్రం సమర్పించాలని..లేని పక్షంలో మార్చి నెల పింఛను నిలిపేస్తారని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు సానె రామ్మోహన్‌రావు తెలిపారు. స్థానిక పెన్షనర్స్ సేవాభవన్‌లో విశ్రాంత ఉద్యోగుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. అనారోగ్య సంబంధిత కారణాలతో ఉప ఖజానా కార్యాలయానికి రాలేని వారు సమాచారం అందిస్తే..వారి ఇంటి వద్దనే జీవన ధ్రువీకరణ పత్రం తీసుకునేలా అధికారులు ఏర్పాట్లు చేస్తారన్నారు. విజయవాడ మాక్సివిజన్ కంటి ఆసుపత్రి వైద్యుల సహకారంతో పింఛనుదారులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రామ్మోహన్ రావు

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే : సీపీఐ, ఏఐటీయూసీ నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో కార్మిక చట్టాలను కేంద్రం ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధానాన్ని వ్యతిరేకిస్తూ ఈ నెల 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. ఈ సందర్భంగా పట్టణంలోని పిల్లలమర్రి భవనంలో దీనికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. సీపీఐ, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శులు అంబోజి శివాజీ, పోతుపాక వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలని కోరారు. విశాఖ ఉక్కుతో సహా ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని డిమాండ్ చేశారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

జగ్గయ్యపేట గ్రామీణం: పట్టణంలోని బాలికోన్నత పాఠశాలను ఇటీవల డీఈవో ఎల్.చంద్రకళ సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె సూచనల మేరకు జిల్లా వైద్య శాఖ ఆదేశాలతో ప్రభుత్వ వైద్యురాలు అరుణ ఆ బడిలోని విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులు అందించారు. ప్రధానోపాధ్యాయురాలు హేమమాధవి పాల్గొన్నారు.

వాసిరెడ్డి బెనర్జీకి ప్రముఖుల పరామర్శ

పెనుగంచిప్రోలు: పెనుగంచిప్రోలుకు చెందిన శ్రీతిరుపతమ్మ ఆలయ మాజీ ఛైర్మన్, శ్రీఅయ్యప్ప సేవా సమితి అధ్యక్షుడు వాసిరెడ్డి బెనర్జీ సతీమణి భవానీ(69) అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. నందిగామలోని వైద్యశాలలో చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయారు. ఆమె మృతి పట్ల మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు, కేడీసీసీబీ ఛైర్మన్ నెట్టెం రఘురాం, జనసేన జిల్లా అధ్యక్షుడు సామినేని ఉదయభాను సంతాపం తెలిపారు. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ ఎమ్మెల్సీ తొండెపు దశరథ జనార్దన్ ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. బెనర్జీని, ఆయన కుమారుడిని పరామర్శించారు.

మధిర కాల్వకు 1150 క్యూసెక్కుల సాగర్ జలాలు

గంపలగూడెం: ఎన్నెస్పీ రెండోజోన్ పరిధిలోని మధిర బ్రాంచి కెనాల్‌కు ఖమ్మం జిల్లా కల్లూరు మండలం కప్పలబందం నియంత్రిక నుంచి 1150 క్యూసెక్కుల సాగర్‌జలాలు శుక్రవారం విడుదలైనట్లు ఏఈ మహేష్‌బాబు తెలిపారు. మండల సరిహద్దులోని 23వ కి.మీ వద్దకు 587 క్యూసెక్కులు చేరగా, దిగువున మేజర్ల వారీగా గంపలగూడెం 30, ఊటుకూరు- 1కి 80, పెద కొమిర 30, మధిర 60, నిడానపురం 70 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు.

(c) eenadu

దోమల నివారణకు చర్యలు

భవానీపురం, న్యూస్‌టుడే: దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని కోనేరు వారి వీధిలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలు నివాసాల్లో ఉన్న నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. కూలర్లు, పూల కుండీల్లో నీరు తరచూ మార్చాలని పేర్కొన్నారు. ఇంటి కిటికీలకు, తలుపులకు దోమ తెరలు వాడాలని సూచించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. కార్పొరేటర్ ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

విజయవాడ తూర్పు

రహదారులపై చెత్త వేస్తే జరిమానా

నగరపాలక సంస్థ(భవానీపురం), న్యూస్‌టుడే: రహదారులపై చెత్త వేసే వారికి జరిమానా విధిస్తామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై కలరా ఆసుపత్రి వద్ద ఉన్న సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టు శుక్రవారం నిర్వహించారు. 8వ అదనపు జ్యుడీషియల్ న్యాయమూర్తి గోలి లెనిన్‌బాబు విచారణ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన 17 కేసులపై విచారణ చేసి రూ.4,140లు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, అధికారులు సోమరాజు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందన: గుణదల ఎన్జీవోస్ కాలనీ కలపాల వారి వీధిలో భూగర్భ డ్రెయినేజీ మ్యాన్‌హోల్ పొంగుతోందని స్థానికుడు రాబర్ట్ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.

★ గుణదల పుల్లేటికట్ట డ్రెయిన్‌లో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికురాలు రంగనాయకమ్మ మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి హెచ్.శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో మందులు పిచికారీ చేయించారు. ★ కరెన్సీనగర్ బాయిస బాబాజీ వీధిలో 3-9/161, 162 విద్యుత్ స్తంభాలకున్న దీపాలు వెలగడం లేదని స్థానికుడు బాలాజీ మేమున్నాం...మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాలను ఏర్పాటు చేయించారు. -న్యూస్‌టుడే, కరెన్సీనగర్

స్నానఘాట్లను పరిశుభ్రంగా ఉంచాలి

భవానీపురం, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నగర పరిధిలోని స్నానఘాట్లను పరిశుభ్రంగా ఉంచేలా అధికారులు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర పరిధిలోని స్నానఘాట్లను శుక్రవారం కమిషనర్ పరిశీలించి మాట్లాడారు. శివరాత్రి పండగ సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్నానఘాట్ల వద్ద పారిశుద్ధ్య నిర్వహణ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఘాట్ల వద్ద శాశ్వతంగా చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిత్యం శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. భవానీపురంలోని దుర్గాఘాట్ వద్ద పచ్చదనం పెంపొందించాలని, పున్నమిఘాట్ వద్ద మొక్కలను నాటి ఆహ్లాదంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆర్జీసీ ఘాట్, పాపులర్‌షూమార్ట్ వద్ద ఉన్న క్యాంటిన్‌లను పరిశీలించారు. నీటి సరఫరా ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పర్యటనలో హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, సహాయ వైద్య అధికారి అన్నపూర్ణ, ఈఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

జ్యోతి వెలిగిస్తున్న సినీనటి పాయల్ రాజ్‌పుత్

విజయవాడ సిటీ: విజయవాడలోని జమ్మిచెట్టు వీధి, పీవీపీ మాల్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిద్య వస్త్ర షోరూమ్‌ను ప్రముఖ సినీనటి పాయల్ రాజ్‌పుత్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నగరవాసులు కోరుకునే విధంగా వివిధ రకాల నాణ్యమైన వస్త్రాలు ఈ షోరూమ్‌లో అందుబాటు ధరల్లో లభిస్తాయని తెలిపారు. షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ఓం ప్రకాశ్ మాట్లాడుతూ డిజైనర్ చీరలు, లెహంగాస్, డ్రెస్సెస్, కుర్తాస్ సెట్స్ ఇలా అనేక రకాల వస్త్రాలను నూతన డిజైన్లలో ఉంచామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా అన్నిరకాల వస్త్రాలపై పది శాతం రాయితీ ఇస్తున్నామని వెల్లడించారు.

సృజన మెరిసె.. భవిత మురిసె..

ఆకృతులతో ఆకట్టుకున్న ప్రత్యేక అవసరాల పిల్లలు

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే: జన్మపరమైన, ఇతరత్రా కారణాలతో వారు దివ్యాంగులయ్యారు. అయినా వారిలో సృజనకు కొదవ లేదు. తమలో దాగి ఉన్న నైపుణ్యాలను ప్రదర్శించి శెభాష్ అనిపించుకున్నారు. వివిధ రకాల చిత్రాలను వేసి భళా అనిపించారు. వ్యర్థాలు, ఇతర వస్తువులతో ఆకృతులు తయారు చేసి అందరి మన్ననలు అందుకున్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం, దేశభక్తిని చాటి చెప్పేలా జాతీయ జెండా, సంక్రాంతి పండగ విశిష్టత, ఇలా స్ఫూర్తిదాయక చిత్రాలను వారు ఎన్నో వేసి ప్రదర్శించారు.

ఆకులతో చిలుక ఆకృతి

కాగితాలతో ఫ్లవర్ బొకే

వెల్లివిరిసిన ఆనందం.. పోటీలను మూడు విభాగాలుగా విభజించి విజేతలను ఎంపిక చేశారు. వారిని వేదిక పైకి ఆహ్వానించగానే ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. తోటి విద్యార్థులు చప్పట్లు కొట్టి ఉత్సాహపరిచారు. మాట్లాడలేకపోయినా తమ మనసులోని భావాలను వ్యక్తపరిచారు. తమ విద్యార్థులు సాధించిన విజయాన్ని చూసి శిక్షకులు మురిసిపోయారు. వివిధ విభాగాల్లో ప్రథమస్థానంలో నిలిచిన కె.ప్రేరణ్ (విజయవాడ పశ్చిమ), డి.కీర్తి(చందర్లపాడు), ఆర్.పవన్‌కుమార్ (నందిగామ)లను అభినందించారు.

మానసిక వికాసం..ఆత్మవిశ్వాసం.. ప్రత్యేక అవసరాల పిల్లల్లో ఉండే ఆత్మన్యూనత, నిస్సహాయతను పోగొట్టి.. సృజన వెలికితీయడం, ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెంపొందించేందుకు సమగ్ర శిక్షా చర్యలు చేపట్టింది. అందులో భాగంగా తొలిసారిగా జిల్లాలోని భవిత కేంద్రాల్లో విద్యాబుద్ధులు నేర్చుకునే చిన్నారులకు చిత్రలేఖనం, క్రాఫ్ట్ పోటీలలను నగరంలో స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో శుక్రవారం నిర్వహించారు. 60 మంది విద్యార్థులు చిత్రలేఖనం, 15 మంది క్రాఫ్ట్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగు పేపర్లతో ఇల్లు, గ్రీటింగ్‌లు, ఫ్లవర్ డెకరేషన్, పిస్తా పప్పులతో లవ్ సింబల్, పచ్చటి ఆకులతో చిత్రాలు, వివిధ రకాల పప్పు దినుసులతో కళాకృతులు తయారు చేసి ఆకట్టుకున్నారు.

ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థులు


పిస్తా పప్పులతో ఇలా..

మాటిచ్చారు.. నెరవేర్చారు..!

ఈద్గాకు స్థలం కేటాయింపు
ప్రహరీ పనులు ప్రారంభం

పటమట, న్యూస్‌టుడే

★ 2023 మార్చి 20న యువగళం పాదయాత్ర సందర్భంగా యువనేత లోకేశ్ కానూరు వచ్చారు. పలు మసీదుల నిర్వాహకులు కలిసి నమాజ్ చేసుకోవడానికి ఈద్గా లేదని తెలిపారు. ఈ క్రమంలో తెదేపా అధికారంలోకి రాగానే ఈద్గాకు స్థలాన్ని కేటాయిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు.

★ 2026 ఫిబ్రవరి 5న పెనమలూరు, విజయవాడ తూర్పు నియోజకవర్గాల్లోని ముస్లింలు నమాజ్ చేసుకునేందుకు వీలుగా తాడిగడపలో సుమారు రూ.15 కోట్ల నుంచి రూ.20 కోట్ల విలువ చేసే రెండు ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఆ స్థలానికి రూ.33 లక్షల నిధులతో గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

పెనమలూరు నియోజకవర్గంతోపాటు తూర్పు నియోకవర్గంలోని 12, 19 డివిజన్లలో ముస్లింలు ఎక్కువగా నివసిస్తుంటారు. రంజాన్, బక్రీద్ వంటి పండగల సమయాల్లో వీరు ప్రత్యేక స్థలం లేక ఏటా ఏదో ఒక ఖాళీ స్థలాన్ని చూసుకుని దాన్ని శుభ్రం చేయించి నమాజ్ చేసుకోవాల్సిన పరిస్థితి. ఈ ఏడాది వీరికి ప్రత్యేక స్థలం సమకూరింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కూటమి ప్రభుత్వం ఈద్గా కోసం తాడిగడపలో రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించింది. ఈ స్థలం ఆక్రమణలకు గురి కాకుండా చుట్టూ ప్రహరీ నిర్మించేందుకు కూడా నిధులు కేటాయించారు. రంజాన్ నాటికి గోడ నిర్మాణం పూర్తి చేసి సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించేలా స్థానిక ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకుంటున్నారు.

ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యం
-గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే

రాష్ట్రంలో ముస్లిం మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తాడిగడపలో ముస్లింల కోసం ఈద్గాకి ప్రభుత్వం స్థలం కేటాయించింది. రంజాన్ నాటికి పనులు పూర్తి చేసి అక్కడే నమాజు నిర్వహించుకునేలా చర్యలు తీసుకుంటున్నాం.

అక్షరజ్ఞానం పొందండి

మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

పటమట, న్యూస్‌టుడే: అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారి.. బంగారు భవితకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రామలింగేశ్వరనగర్‌లో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలతో ముచ్చటించి, బోధనా పద్ధతులు పరిశీలించారు. వాలంటీర్లు అందిస్తున్న శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో వయోజనులైన దాదాపు 96 వేల మంది నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించామన్నారు. వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్‌తో ఎన్ని సౌకర్యాలు పొందుతున్నామో..దానితో అంతే ప్రమాదం కూడా పొంచి ఉందని..సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మేరీమాత నవదిన ప్రార్థనలు

పాల్గొన్న మత గురువులు

ప్రార్థనకు హాజరైన విశ్వాసులు

గుణదల(పటమట), న్యూస్‌టుడే: గుణదల మేరీమాత మహోత్సవాల నవదిన ప్రార్థనల్లో భాగంగా శుక్రవారం ఏడో రోజు నవదిన ప్రార్థనలకు ఫాదర్ నూతలపాటి జయబాబు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విజయవాడ కథోలిక పీఠం మోన్సిన్యోర్ ఫాదర్ మువ్వల ప్రసాద్, గుణదల పుణ్యక్షేత్ర రెక్టర్ యేలేటి విలియం జయరాజు తదితర గురువులు దివ్యబలిపూజ సమర్పించారు. ఆరాధనతో కొండపై పూజాపీఠం వద్దకు చేరుకుని సమిష్టి దివ్యపూజాబలి సమర్పించారు. ఫాదర్లు గాబ్రియేలు, మరియన్న, ఆళ్ల వంశీ, తోట సునీల్‌రాజు తదితర గురువులు పాల్గొన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

దీపిక మరణం బాధాకరం

కొవ్వొత్తుల ప్రదర్శనలో ప్రిన్సిపల్ ఏడుకొండలరావు, తదితరులు

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థిని డా.దీపిక అకాల మరణం బాధాకరమని, దీపిక తమ మధ్య లేదనే విషయాన్ని జీర్ణించుకోలేకున్నామని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రుల ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డా.ఏడుకొండలరావు అన్నారు. ఏపీ జూడా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆసుపత్రి ప్రాంగణంలో దీపిక ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆసుపత్రి, కళాశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఏపీ జూడా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక కమిటీల సమావేశాలు నేటికి వాయిదా

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీల సమావేశం శుక్రవారం జరగాల్సి ఉండగా.. పలు కారణాలతో శనివారానికి వాయిదా పడ్డాయి. నాలుగు ప్రత్యేక కమిటీల సమావేశాలు ఆయా కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతాయి. ఆ సమావేశంలో పలు అంశాలను చర్చించనున్నారు.

'కేంద్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం'

గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏపీ రాష్ట్ర జేఏసీ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రెస్‌ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం విడుదల చేసిన ఎకనామిక్ సర్వేలో గ్రామీణ సంక్షోభం, ఉపాధి లేక గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని స్పష్టంగా హెచ్చరించినప్పటికీ బడ్జెట్‌లో వారిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలకు రూ.వేల కోట్ల రాయితీలు ఇస్తూ ఎస్సీ, ఎస్టీలకు మాత్రం మొండిచేయి చూపారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కూడా తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు.

రోడ్డు తవ్వారు..ఇలా వదిలేశారు..!

మొగల్రాజపురం(విజయవాడ సిటీ): ఎనిమిదో డివిజన్‌లోని పీవీపీ మాల్ రోడ్డులో ఓ దుకాణం వారు వినియోగించిన మురుగు పోయేందుకు భూగర్భ డ్రెయిన్‌లోని మ్యాన్‌హోల్‌కు పైపులైన్ వేశారు. ఈ క్రమంలో రహదారిని తవ్వారు. పనులు పూర్తయ్యాక మొక్కుబడిగా పూడ్చి మమ అనిపించారు. దీంతో ఆ ప్రాంతం గొయ్యిగా మారింది. అటుగా రాకపోకలు కొనసాగించే వాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పూడ్చిం చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రతి సమస్య పరిష్కరిస్తాం

వినతులు వింటున్న ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్

పటమట, న్యూస్‌టుడే: ప్రజాదర్బార్‌లో తెలియజేసిన ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ అన్నారు. అశోక్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో గద్దె రామ్మోహన్ పాల్గొని ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. అనంతరం వాటిని పరిష్కరించాలిందిగా ఆయా ప్రభుత్వ విభాగాల అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమం తప్పకుండా ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. పలు శాఖల ఉద్యోగులు, నాయకులు పాల్గొన్నారు.

కీలక ప్రాంతం.. కచ్చా డ్రెయిన్‌తో సరి

కచ్చా డ్రెయిన్

మొగల్రాజపురం(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ఎనిమిదో డివిజన్‌లోని పాత ఐదో నంబరు రూట్‌లో పలు అపార్టుమెంట్లు, సాధారణ గృహాలు ఉన్నాయి. ఇది నగరంలో కీలక ప్రాంతమే. అయినా ఇక్కడ కచ్చా డ్రెయినే ఉంది. పక్కా డ్రెయిన్ నిర్మించ లేదు. దీంతో ఉదయం సమయంలో మురుగు పొంగి రహదారి పైకి ప్రవహిస్తోందని స్థానికులు చెబుతున్నారు. చిన్నపాటి వర్షానికే కాలువ పొంగి రాకపోకలకు తీవ్ర ఇక్కట్లు పడుతున్నామని వాపోతున్నారు. కాలువను అభివృద్ధి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ప్రపంచ శాంతి రోటరీ లక్ష్యం

మాట్లాడుతున్న రోటరీ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ శ్యామ్

విజయవాడ సిటీ, న్యూస్‌టుడే : కోట్లాది మంది ప్రజలు నివసిస్తున్న ప్రపంచం శాంతి, సామరస్యంతో ఉండాలనేది లక్ష్యమని రోటరీ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ శ్యామ్ మొవ్వ అన్నారు. అందుకు అనుగుణంగా ప్రపంవ్యాప్తంగా రోటరీ క్లబ్ కార్యక్రమాలు నిర్వహిస్తోందని వివరించారు. విజయవాడ రోటరీక్లబ్ సాధారణ సమావేశాన్ని గుణదలలోని రోటరీ హాలులో శుక్రవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతి, సంఘర్షణల పరిష్కారం- రోటరీ మార్గం అనే అంశంపై సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన శ్యామ్ మాట్లాడుతూ శాంతి అంటే కేవలం గొడవలు లేకపోవడమే కాదని.. మనందరి మధ్య సహకారం ఉండడం అని తెలిపారు. మంచికై ఏకమవుదాం అనే లక్ష్యంతో సేవా కార్యక్రమాలు నిర్వహించి అంతర్జాతీయ మార్పును తీసుకురావాలని సూచించారు. ఇన్‌ఛార్జి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ఎస్.రవిప్రకాశ్, ఇన్‌ఛార్జి కార్యదర్శి యు.రామకృష్ణ ప్రసాద్, పూర్వ జిల్లా గవర్నర్‌లు డాక్టర్ కామినేని పట్టాభిరామయ్య, డాక్టర్ జి.వి.మోహన్ ప్రసాద్, రావూరి దత్తా సుబ్బారావు, రోటరీ మిడ్‌టౌన్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

కృష్ణలంక, న్యూస్‌టుడే: సమాజానికి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని పారిశ్రామికవేత్త ఆకుల శ్రీనివాసకుమార్ అన్నారు. క్లబ్ విజన్ కేర్ ఛైర్‌పర్సన్ యర్రంశెట్టి శ్రీనివాసరావు కృష్ణలంక ఏపీఎస్సారెమ్ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. క్లబ్ విజన్ కేర్ క్యాబినెట్ సెక్రటరీ పి.దివ్య, ట్రెజరర్ వాణి, శ్రీలక్ష్మి, పద్మజ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్డిని మూసేశారే..!

కృష్ణలంక, న్యూస్‌టుడే: రాణిగారితోట 18వ డివిజన్ తారకరామానగర్ కరకట్టకు అనుసంధానించి 2018లో కార్పొరేషన్ సామాజిక మరుగుదొడ్డిని ఏర్పాటు చేసింది. కరకట్ట ప్రాంత నివాసితులు దీనిని వినియోగించుకునే వారు. తరువాత నిర్వహణ లోపాలు తలెత్తడం..నీటి సరఫరా నిలిచిపోవడం తదితర కారణాలతో సుమారు రెండేళ్లుగా దీన్ని మూసేసినట్లు స్థానికులు చెబుతున్నారు. దీనిని వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం

పత్రాలను అందిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతి చెందిన సచివాలయ ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సర్కిల్-1 పరిధిలోని 155వ వార్డు సచివాలయంలో కార్యదర్శిగా పనిచేస్తున్న కళ్లేపల్లి విశ్వనాథ్ గత ఏడాది డిసెంబరు 27న గుండెపోటుతో చనిపోయారు. ఆ తర్వాత జరిగిన సంతాపసభలో విశ్వనాథ్ కుటుంబానికి అండగా నిలవాలని వార్డు సచివాలయ ఉద్యోగులు తీర్మానించారు. ఆమేరకు రూ.3 లక్షలు సేకరించారు. ఆ మొత్తాన్ని అతని ఇద్దరు కుమార్తెల పేరున ఒక్కొక్కరికీ రూ.1.50 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ పత్రాలను విశ్వనాథ్ భార్య హస్మత్‌కు కమిషనర్ చేతుల మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అందించారు. అలాగే నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ సేకరించిన రూ.1.16 లక్షల చెక్కును అందజేశారు.

పుల్లేటికట్ట రెయిలింగ్‌కు మరమ్మతులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: గుణదల ఈఎస్ఐ హాస్పిటల్ రోడ్డు నుంచి గుణదల సెంటర్ వరకు వెళ్లే పుల్లేటికట్ట వెంట నిర్మించిన రెయిలింగ్ ఒరిగిందని శుక్రవారం ఈనాడులో ప్రచురితమైన కథనంతో అధికారులు స్పందించారు. పలుచోట్ల డ్రెయిన్‌లోకి ఒరిగిన ఇనుప రెయిలింగ్‌కు మరమ్మతులు చేశారు. కొన్ని చోట్ల నిటారుగా నిలబెట్టారు.

ఆకట్టుకున్న విద్యా వైజ్ఞానిక ప్రదర్శన

ప్రదర్శన తిలకిస్తున్న విజయలక్ష్మి, లలిత్‌కుమార్ తదితరులు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: వెటర్నరీకాలనీలోని ది బ్రిలియంట్స్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో రెండు రోజుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన శుక్రవారం ప్రారంభమైంది. విద్యార్థులు విజ్ఞాన శాస్త్ర, గణిత విషయాలపై పలు నమూనాలు రూపొందించారు. ప్రాథమిక స్థాయిలో భారతీయ శాస్త్రవేత్తల వేషధారణ, మానవ శరీర అంతర్గత అవయవాలు, ఆర్గానిక్ వ్యవసాయం నమూనాలు ఆకట్టుకున్నాయి. ఉన్నత పాఠశాలలో సంప్రదాయేతర ఇంధన వనరులు, వాటి ఉత్పత్తులు ప్రదర్శనలో ఉంచారు. ప్రదర్శనను ప్రిన్సిపల్ ఈడే విజయలక్ష్మి, డైరెక్టర్ ఈడే లలిత్‌కుమార్ పరిశీలించారు.

అలరించిన భక్తి గీతాలు

గీతాలు ఆలపిస్తున్న భవజ్ఞ బృందం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై ధర్మపథం భాగంగా భవానీపురానికి చెందిన భవజ్ఞ బృందం స్థానిక కళావేదికపై ఆలపించిన గీతాలు భక్తులను అలరించాయి. దుర్గమ్మను కీర్తిస్తూ గీతాలు ఆలపించారు. కళాకారులు రివీష్, జగన్మోహని వాయిద్య సహకారం అందించారు. దేవస్థానం సిబ్బంది వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకం

సదస్సు సావనీర్‌తో నీతి ఆయోగ్ సభ్యుడు విజయ్‌కుమార్ సారస్వత్, ఇతర అతిథులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యుడు డా.విజయ్‌కుమార్ సారస్వత్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'డిఫెన్స్ సైన్స్ కాంక్లేవ్‌'ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రక్షణ వ్యవస్థను మన యువ ఇంజినీర్లు పెంపొందించి, శత్రుదేశాలకు సవాల్ విసిరే స్థాయికి చేరారని, దానిని మరింత బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లాలని జేఎన్‌టీయూ హైదరాబాద్ పూర్వ వైస్ ఛాన్సలర్ డా.డి.ఎన్.రెడ్డి కోరారు.

క్షిపణి రంగంలో సూరి భగవంతం పాత్ర కీలకం

ఈ సందర్భంగా డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు డా.ఎస్‌వీఎస్ నారాయణ మూర్తి, డా.అంకిత్, డా.సి.మోహనరావు, డా.ఆర్.బాల మురళీకృష్ణ, డా.మనోజ్ కుమార్‌లు విలువైన సందేశాలు ఇచ్చారు. వారు మాట్లాడుతూ..భారత క్షిపణి రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాల్లో భారతదేశాన్ని నిలపడంలో డీఆర్డీవో పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖ మంత్రికి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా.సూరి భగవంతం కీలక పాత్ర పోషించారని అన్నారు. సదస్సు సావనీరును శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. జబల్‌పూర్‌కు చెందిన మంగల్ యాతన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్.సాంబశివరావు, కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, సీఈవో ఎమ్.తేజ్‌సాయి, అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఎ.ఎస్.టి.సి. కార్యదర్శి డా.సి.ఎల్.నరసింహారావు పాల్గొన్నారు.

నిత్య సాధనతో అవకాశాలు

విజయవాడ సాంస్కృతికం: కళాకారులు నిత్యం సాధన చేస్తే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని విశ్వమాత ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నిడుమోలు రమా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై తెలుగు కళావాహిని, కామ్రేడ్ పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు.

సవరణ

ది. 05-02-2026న ఈనాడు దినపత్రిక, తూర్పు నగరం జోన్‌లో పేజి నెం. 7లో లీగల్ ప్రకటనలో జోష్యుల సీతారామలక్ష్మి ఈ పేరుని జోష్యుల సీతావరలక్ష్మిగా చదువుకొనగలరు.

రోడ్డు ప్రమాదంలో బాలుడి దుర్మరణం

కృష్ణలంక, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో బాలుడు ప్రాణాలు కోల్పోయాడు. కృష్ణలంక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామలింగేశ్వరనగర్‌కు చెందిన కెర్ల వీర్రాజు పెద్ద కుమారుడు గిరిధర్(17) ఉషారామ కళాశాలలో డిప్లొమో రెండో సంవత్సరం చదువుతున్నాడు. గురువారం రాత్రి 9 గంటలకు గిరిధర్ తాడేపల్లిలో జన్మదిన వేడుకకు వెళుతున్నట్లు ఇంట్లో చెప్పి బయలుదేరాడు. రాత్రి బాగా పొద్దుపోయిన తర్వాత స్నేహితుడైన పవన్‌తో ద్విచక్రవాహనంపై ఇంటికి బయలుదేరాడు. పవన్ వాహనాన్ని నడుపుతుండగా గిరిధర్ వెనుక కూర్చున్నాడు. వారధిని దాటి బెంజిసర్కిల్ వైపునకు మితిమీరిన వేగంతో వెళుతున్న క్రమంలో వాహనం నేతాజీ వంతెన సాయిబాబా గుడి సమీపంలో డివైడర్‌ను ఢీకొనడంతో ఇద్దరు కిందపడ్డారు. సమీపంలోని వారు వారిని చికిత్స నిమిత్తం 108 వాహనంలో ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా గిరిధర్ మార్గమధ్యలోనే మృతిచెందగా, పవన్‌కు కుడి చేతికి గాయాలయ్యాయి. ఘటనాస్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠము విజయవాడ
ఈ రోజు సా।। గం।।6.00 లకు, అన్నపూర్ణా పిక్చర్స్, మేనేజింగ్ డైరెక్టర్
కీ।।శే।। దుక్కిపాటి మధుసూధనరావు స్మృత్యంజలిగా
అన్నపూర్ణా పిక్చర్స్ వారి ఆణిముత్యాలు
"పాడవోయి భారతీయుడా"
సినీ సంగీత విభావరి
సిద్ధార్థ ఆడిటోరియం లో జరుగును. అందరూ ఆహ్వానితులే

(c) eenadu

విజయవాడ పశ్చిమ

భాజపా బలోపేతానికి కృషి చేయాలి

భవానీపురం, న్యూస్‌టుడే: భాజపా బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పేర్కొన్నారు. భాజపా ఎస్సీ మోర్చా సమావేశం విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖపట్నం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాధవ్ దిశానిర్దేశం చేశారు. భాజపాను గ్రామ స్థాయి వరకు విస్తరించడంలో మోర్చా పాత్ర కీలకమన్నారు. ఎస్సీల్లో ఉన్న విభిన్న ఉపకులాల ఆలోచనలు, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలని తెలిపారు. ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ సమగ్ర కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. భాజపా సిద్ధాంతాలను క్షేత్రస్థాయిలో అమలయ్యేలా కార్యాచరణ రూపొందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు పనతల సురేష్, నాయకులు బసవరాజు, ఉదయ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. ● భాజపా రాష్ట్ర కార్యాలయంలో జనతా వారధి కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పలువురు సమస్యలను ఎమ్మెల్సీ పోతుల సునీత, మీడియా బాధ్యుడు కిలారు దిలీప్‌కు అందజేశారు. నాయకులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

స్పందన: ✦ గొల్లపాలెం గట్టు క్వారీ సెంటర్ ప్రాంతంలో మురుగు కాలువలో పూడిక పేరుకుపోయి దుర్వాసన వస్తోందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇచ్చారు. దీనికి స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో పూడిక తీయించారు. ✦ కేఆర్ మార్కెట్ పోస్టాఫీసు వెనుక ప్రాంతంలో రోడ్డుపై చెత్త పేరుకుందని స్థానికులు మేమున్నాం మీకు తోడుగాకు సమాచారం ఇవ్వగా, స్పందించిన పారిశుద్ధ్య అధికారులు కార్మికులతో చెత్త తీయించారు.- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్
? గణపతిరావు రోడ్డులో కుక్కల బెడద అధికంగా ఉంది.
- సత్యవతి, స్థానికురాలు. ✔ వాటిని పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - సోమశేఖర్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్
? కటికల మస్తానయ్యవీధిలో మెట్ల మార్గంలో డ్రెయినేజీ పొంగిపొర్లుతుంది. - అప్పారావు, స్థానికుడు ✔ పూడిక తీయిస్తాం. - నరసింహారావు, స్థానిక శానిటరీ అధికారి.
– న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

గేటు పడితే.. గండమే..

అండర్ పాస్ నిర్మించాలని వినతులు

విజయవాడ వన్‌టౌన్, న్యూస్‌టుడే

విజయవాడ పాతబస్తీ, నైజాంగేటు నుంచి కంసాలిపేట, పాతరాజరాజేశ్వరీపేట వైపునకు వెళ్లేందుకు ఆరేళ్ల కిందట వరకు రైల్వేట్రాక్ మీదుగా రాకపోకలు ఉండేవి. ప్రస్తుత ఆ రహదారిని రైల్వే అధికారులు మూసివేశారు. ఆ సమయంలో ఈమార్గంలో అండర్‌పాస్ కాని, పైవంతెన మార్గాన్ని కాని ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఏళ్లు పూర్తయినా నేటికి ఆ హామీ అమలుకు నోచుకోలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
● 2016 ముందు వరకు పాతరాజరాజేశ్వరీపేట, కొత్త రాజరాజేశ్వరీపేట నుంచి కంసాలిపేట మీదుగా నైజాం గేటు, వించిపేట, పంజాసెంటర్, కేఆర్ మార్కెట్ వరకు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. కొత్త రాజరాజేశ్వరీపేట నుంచి కేఆర్ మార్కెట్‌కు కంశాలీపేట, నైజాంగేటు మీదుగా అయితే ఐదు కిలోమీటర్లు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న రహదారి మార్గాన్ని మూసివేయడంతో వారంతా అదనంగా మరో నాలుగు కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోందని చెబుతున్నారు.

ఆర్‌యూబీ నిర్మిస్తే మేలు: ఆర్‌యూబీ నిర్మిస్తే వేల సంఖ్యలో ప్రజలు, ద్విచక్ర వాహనదారులకు ప్రయోజనం కలుగుతుంది. ఫలితంగా వారంతా అదనంగా నాలుగు కిలోమీటర్లు ప్రయాణించే బాధ తప్పుతుంది. కేదారేశ్వరీపేట, సింగ్‌నగర్ వైపుగా మీదుగా సత్యనారాయణపురం, రైల్వే స్టేషన్ మీదుగా రాకపోకలు సాగించే వారంతా నైజాంగేటు వైపు వస్తుంటారు. ఫలితంగా నగరంలో ట్రాఫిక్ సమస్య కూడా తగ్గుముఖం పడుతుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
● 2014-19 మధ్య కాలంలో అప్పటి పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే జలీల్‌ఖాన్ ఈ మార్గం నుంచి కేఆర్ మార్కెట్‌కు వైపుగా నిర్మించాలని ప్రయత్నించారు. తర్వాత పాతరాజరాజేశ్వరీపేట నుంచి కేఆర్ మార్కెట్‌కు వంతెన ఏర్పాటైతే ట్రాఫిక్ సమస్య పరిష్కారం అవుతుందని ఆలోచన చేశారు. కానీ సాధ్యపడలేదు. అనంతరం ఆ కాలంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం అండర్ పాస్ అంశాన్ని గాలికొదిలేసింది. ప్రస్తుత ఎమ్మెల్యే సుజనా చౌదరి ఈ అంశంపై దృష్టి సారించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యుడు డా.విజయ్ కుమార్ సారస్వత్ తెలిపారు. ఆగిరిపల్లి

సదస్సు సావనీర్‌తో నీతి ఆయోగ్ సభ్యుడు డా.విజయ్ కుమార్ సారస్వత్, ఇతర అతిథులు

సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏపీఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'డిఫెన్స్ సైన్స్ కాంక్లేవ్'ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రక్షణ వ్యవస్థ ప్రపంచ దేశాలకు దీటుగా పెంపొందించే దిశగా ఈ వార్షిక బడ్జెట్ ఉండడం గమనార్హం అన్నారు.

క్షిపణి రంగంలో సూరి భగవంతం పాత్ర కీలకం

డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు డా.ఎస్వీఎస్ నారాయణ మూర్తి, డా.అంకిత్, డా.సి.మోహనరావు, డా.ఆర్.బాల మురళీకృష్ణ, డా.మనోజ్ కుమార్‌లు తమ విలువైన సందేశాలను యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు ఇచ్చారు. భారత క్షిపణి రంగంలో తొలి దశలో మొదటి మూడు స్థానాల్లో దేశాన్ని నిలపడంలో డీఆర్‌డీవో పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖ శాస్త్రీయ విజ్ఞాన సలహాదారు డా.సూరి భగవంతం కీలక పాత్ర పోషించారన్నారు. జబల్‌పూర్‌కు చెందిన మంగళ్ యాతన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్.సాంబశివరావు, కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి.నాగభూషణ్, సీఈవో ఎమ్.తేజస్విని, అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఎ.ఎస్.టి.సి. కార్యదర్శి డా.నరసింహారావు పాల్గొన్నారు.

స్నానఘాట్‌లను పరిశుభ్రంగా ఉంచాలి

భవానీపురం, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినం పురస్కరించుకుని నగర పరిధిలోని స్నానఘాట్‌లు పరిశుభ్రంగా ఉండేలా అధికారులు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర పేర్కొన్నారు. నగర పరిధిలోని స్నానఘాట్‌లను శుక్రవారం కమిషనర్ పరిశీలించి మాట్లాడారు. శివరాత్రి పండగ సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. స్నానఘాట్ వద్ద పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఘాట్‌ల వద్ద శాశ్వతంగా చెత్త బుట్టలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిత్యం శుభ్రం చేయించాలని పేర్కొన్నారు. భవానీపురంలోని దుర్గఘాట్ వద్ద దానం పెంపొందించాలని, పున్నమిఘాట్ వద్ద

స్నానఘాట్ వద్ద అధికారులకు సూచనలు చేస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

మొక్కలు నాటి ఆహ్లాదంగా తీర్చిదిద్దాలని తెలిపారు. ఆక్రీస్ పట్టీ, పాపులర్‌లోని అన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. నీటి సరఫరాకు ఆటంకం లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. పర్యటనలో హార్టికల్చర్ డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్, సహాయ వైద్య ఆరోగ్య అధికారి అన్నపూర్ణ, ఈఈ జె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: శ్రీదుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఇద్దరు దాతలు రూ.2 లక్షలు విరాళాన్ని శుక్రవారం అందజేశారు. గుంటూరు జిల్లా ఉద్దండరాయునిపాలెంకు చెందిన ఎం.కె.లక్ష్మీనారాయణ రూ.లక్ష, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రత్తిపాడుకు చెందిన ఎ.శివరామకుమార్ రూ.లక్ష విరాళాన్ని వేర్వేరుగా అందజేశారు. దాతల కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. సూపరింటెండెంట్లు సత్యనారాయణ, శ్రీనివాసరావు వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత లక్ష్మీనారాయణ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ సత్యనారాయణ

దాత శివరామకుమార్ కర్తకు అమ్మవారి చిత్రపటం అందజేస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాసరావు

జగన్మాత సేవలో శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆదిదంపతుల పల్లకీ సేవలో దుర్గగుడి ట్రస్టుబోర్డు ఛైర్మన్ రాధాకృష్ణతో కలిసి రమేష్ నాయుడు పాల్గొన్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

పల్లకీ సేవలో దుర్గగుడి ట్రస్టుబోర్డు ఛైర్మన్ రాధాకృష్ణ, శ్రీశైలం ట్రస్టుబోర్డు ఛైర్మన్ రమేష్ నాయుడు

అలరించిన భక్తి గీతాలు

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దర్శనం కోసం భవానీపురంకు చెందిన భజన బృందం స్థానిక కళావేదికపై ఆలపించిన గీతాలు భక్తులను అలరించాయి. దుర్గమ్మ కీర్తిస్తూ గీతాలు ఆలపించారు. కళాకారులు రవీష్, జగన్మోహన వాయిద్య సహకారం అందించారు. దేవస్థానం సిబ్బంది వారికి ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించి ప్రసాదాలను అందజేశారు.

భక్తి గీతాలు ఆలపిస్తున్న భజన బృంద సభ్యులు

దోమల నివారణకు చర్యలు

భవానీపురం, న్యూస్‌టుడే: దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని కోనేరు వారి వీధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలు నివాసాల్లో ఉన్న నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. కూలర్లు, పూల కుండీల్లో నీరు తరచూ మార్చాలని పేర్కొన్నారు. ఇంటి కిటికీలకు, తలుపులకు దోమ తెరలు వాడాలని సూచించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. కార్పొరేటర్ ఉషారాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న బయాలజిస్టు కామేశ్వరరావు, కార్పొరేటర్ ఉషారాణి, సిబ్బంది

నేటి నుంచి మొబైల్ వాహనంలో వైద్య సేవలు

భవానీపురం, న్యూస్‌టుడే: సుజనా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నుంచి మొబైల్ వాహనం ద్వారా వైద్య సేవలను ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ తెలిపారు. భవానీపురం 42వ డివిజన్‌లోని 300, 450 ఎస్‌ఎఫ్‌టీ గృహాల వద్ద ఉదయం వైద్య సేవలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గంలో రోజుకు ఒక ప్రాంతంలో సేవలు అందజేస్తారని తెలిపారు. ప్రజలు వినియోగించుకోవాలని కోరారు.

నిత్య సాధనతో అవకాశాలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళాకారులు నిత్యం సాధన చేస్తే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని విశ్వమాత ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నిడుమోలు రమా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై తెలుగు కళావాహిని, కామ్రేడ్ పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయకులు రాజా రామన్న, సాయిబాబు, వెంకటేష్, మీనాకుమారి, కీర్తి తదితరులు సినీ గేయాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు.

భక్తుల సేవలో మరో అడుగు

విశ్రాంతి కేంద్రంగా పాత ప్రసాదాల ప్రాంగణం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

దుర్గగుడి మల్లికార్జున మహా మండపంలో పాత ప్రసాదాల కౌంటర్ల ప్రాంగణాన్ని భక్తుల విశ్రాంతి కేంద్రంగా మార్పు చేశారు. ప్రసాదాల కౌంటర్లను కనకదుర్గానగర్‌లోకి శాశ్వతంగా తరలించడంతో మల్లికార్జున మహా మండపం గ్రౌండ్ ఫ్లోర్ ఖాళీ అయ్యింది. గతంలో లిఫ్టుల వద్ద రూ.25 లక్షల వ్యయంతో భక్తులు కూర్చునేందుకు వీలుగా ఏర్పాటు చేశారు. భవానీ దీక్షల విరమణ సందర్భంగా రెండు నెలల కిందట ప్రసాదాల కౌంటర్లను కనకదుర్గానగర్‌లో దాత ఠాగూర్ ఏర్పాటు చేసిన షెడ్డులోకి శాశ్వతంగా ఈవో శీనానాయక్ మార్చారు. ఆ స్థలాన్ని భక్తులు విశ్రాంతి తీసుకునేందుకు ఉపయోగపడే విధంగా ఉండాలని నిర్ణయించారు. దీంతో భక్తులు నేల మీదే విశ్రాంతి తీసుకోవడానికి ఇబ్బందులు తొలగిపోయాయి.
● దీనిపై దుర్గ గుడి డీఈ రవీంద్రను సంప్రదించగా.. లిఫ్టుల వద్ద ఉన్న కుర్చీలు పాడైపోవడంతో వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయమని ఈవో శీనానాయక్ ఆదేశించారని తెలిపారు. భక్తుల విశ్రాంతి కేంద్రంలో వాటిని ఏర్పాటు చేసేందుకు టెండర్లు పిలిచామన్నారు. దుర్గమ్మ దర్శనానికి వచ్చిన భక్తులు ఇబ్బందులు లేకుండా విశ్రాంతి కేంద్రం నుంచి లిఫ్టు వద్దకు, మెట్ల మార్గానికి వెళ్లేందుకు వీలుగా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు.

రహదారులపై చెత్త వేస్తే జరిమానా

నగరపాలక సంస్థ (భవానీపురం), న్యూస్‌టుడే: రహదారులపై చెత్త వేసే వారికి జరిమానా విధిస్తామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై కలరా ఆసుపత్రి వద్ద ఉన్న సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టు శుక్రవారం నిర్వహించారు. 8వ అదనపు జ్యుడీషియల్ న్యాయమూర్తి గోలి లెనిన్ బాబు విచారణ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన 17 కేసులపై విచారణ చేసి రూ.4,140లు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, అధికారులు సోమరాజు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్-I కార్యాలయంలో నిర్వహిస్తున్న మొబైల్ కోర్టు

దీపిక మరణం బాధాకరం

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థిని డా.దీపిక అకాల మరణం బాధాకరమని, దీపిక తమ మధ్య లేదనే విషయాన్ని జీర్ణించుకోలేకున్నామని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రుల ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ డా.ఏడుకొండలరావు అన్నారు. ఏపీ జూడా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆసుపత్రి ప్రాంగణంలో దీపిక ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు.

వంద రోజుల ప్రణాళికను వినియోగించుకోవాలి

విద్యార్థుల మెటీరియల్ తనిఖీ చేస్తున్న డీఈవో చంద్రకళ

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు వందరోజుల ప్రణాళికను వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని డీఈవో చంద్రకళ సూచించారు. లేబరుకాలనీలోని జీఎన్ఆర్ మున్సిపల్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థుల వందరోజుల ప్రణాళిక అమలును ఆమె గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. పాఠశాలలు ఉపాధ్యాయులు అంకిత భావంతో పని చేయాలని తెలిపారు. పాఠశాలలోని ఐటీటీ ల్యాబ్, గ్రంథాలయం పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని విద్యార్థులను కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని రవికుమార్, ఉపాధ్యాయులు గణేష్, ఉదయ్‌కిరణ్, లక్ష్మీనారాయణ, లత తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే ప్రమాదాల నియంత్రణ

మాట్లాడుతున్న అమర్, పక్కన విద్యార్థులతో చర్చిస్తున్న అశోక్ కుమార్

చిట్టినగర్, న్యూస్‌టుడే: ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన పెంచుకుంటే ప్రమాదాలకు దూరంగా ఉండవచ్చని మారుతీ సుజుకీ డ్రైవింగ్ స్కూల్ మేనేజర్ అమర్ సూచించారు. కొత్తపేట కేబీఎన్ జూనియర్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగం ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనం నడిపే సమయంలో చరవాణిలో మాట్లాడకుండా ఉండాలని చెప్పారు. వరుణ్ మారుతీ షోరూం మేనేజర్ జె.అశోక్‌కుమార్ మాట్లాడుతూ.. రహదారి భద్రతా నియమాలను తప్పక పాటించాలని సూచించారు. విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ విజయకుమార్ మాట్లాడుతూ.. అధునాతన ద్విచక్ర వాహనాలపై విన్యాసాలు చేయడం యువతకు ఫ్యాషన్‌గా మారిందన్నారు. వేగం కన్నా ప్రాణం మిన్న అనే సూక్తిని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. విద్యార్థులకు రహదారి భద్రతా నిబంధనల పుస్తకాలు పంపిణీ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ కృష్ణవేణి, ఏవో వి.నారాయణరావు, జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవీంద్రనాథ్, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ అధికారులు పాల్గొన్నారు.

ప్రత్యేక కమిటీల సమావేశం నేటికి వాయిదా

నగరపాలక సంస్థ: నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీల సమావేశం శుక్రవారం జరగాల్సి ఉండగా..పలు కారణాలతో శనివారానికి వాయిదా పడ్డాయి. నాలుగు ప్రత్యేక కమిటీల సమావేశాలు ఆయా కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతాయి. సమావేశంలో పలు అంశాలను చర్చించనున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

విజయవాడ సిటీ: విజయవాడలోని జమ్మిచెట్టు వీధి, పీవీపీ మాల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిద్య వస్త్ర షోరూమ్‌ను ప్రముఖ సినీనటి పాయల్ రాజ్‌పుత్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నగరవాసులు కోరుకునే వివిధ రకాల నాణ్యమైన వస్త్రాలు ఈ షోరూమ్‌లో అందుబాటు ధరల్లో లభిస్తాయని తెలిపారు. షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ఓం ప్రకాశ్ మాట్లాడుతూ డిజైనర్ చీరలు, లెహంగాస్, డ్రస్సెస్, కుర్తాస్ సెట్స్ ఇలా అనేక రకాల వస్త్రాలను నూతన డిజైన్లలో ఉంచామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా అన్నిరకాల వస్త్రాలపై పది శాతం రాయితీ ఇస్తున్నామని వెల్లడించారు.

జ్యోతి వెలిగిస్తున్న సినీనటి పాయల్ రాజ్‌పుత్

చికిత్స పొందుతూ యువకుడి మృతి

చిట్టినగర్, న్యూస్‌టుడే: ఆంజనేయవాగు, పోతినవారివీధిలో బచ్చు సుబ్బలక్ష్మి నివాసం ఉంటూ నగరపాలక సంస్థలో స్వీపర్‌గా పని చేస్తున్నారు. దంపతుల మధ్య గొడవల కారణంగా వేర్వేరుగా ఉంటున్నారు. ఆమె కుమారుడు బచ్చు తరుణ్(26) గొల్లపూడి కమర్షియల్ కాంప్లెక్సులో ముఠా కార్మికుడిగా చేస్తున్నాడు. ఈనెల 5న సాయంత్రం తరుణ్ ఎలుకల మందు తిని ఆత్మహత్య చేసుకుంటున్నానని తల్లికి చెప్పాడు. దీంతో ఆమె గమనించి ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో అదే రోజు రాత్రి చనిపోయాడు. ఈ మేరకు మృతుడి తల్లి కొత్తపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

క్రైం కార్నర్

కామకోటినగర్‌లో మహిళ..

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురం కామకోటినగర్‌లో యనమండ్ర భువనేశ్వరి(54) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఆమె భర్త సుబ్రహ్మణ్య శాస్త్రి దుర్గగుడిలో పూజారిగా పని చేస్తున్నారు. గత నెల 22న భువనేశ్వరి ఇంట్లో పూజ చేస్తూ దేవుడికి హారతి ఇస్తుండగా చీరకు నిప్పంటుకుంది. ఆమె కేకలు వేయడంతో కుటుంబసభ్యులు వచ్చి మంటలను ఆర్పారు. మంటలను ఆర్పే క్రమంలో కుమారుడి స్వల్ప గాయాలయ్యాయి. గాయపడిన భువనేశ్వరిని కుటుంబ సభ్యులు భవానీపురంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించారు. పరిస్థితి విషమించడంతో శుక్రవారం చనిపోయారు. కుమారుడు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అనుమానాస్పద స్థితిలో గుర్తు తెలియని వ్యక్తి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: కాళేశ్వరరావు మార్కెట్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని వన్‌టౌన్ పోలీసులు శుక్రవారం గుర్తించారు. సుమారు 50 ఏళ్ల వయసు ఉంటుందని తెలిపారు. అనారోగ్యం కారణంగా మృతి చెంది ఉంటాడని భావిస్తున్నారు. సచివాలయ వీఆర్వో సత్యనారాయణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

నిందితులను శిక్షించాలి

విద్యాధరపురం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగానికి కారకులను కఠినంగా శిక్షించాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. జనసేన పశ్చిమ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో దుర్గగుడి ట్రస్టుబోర్డు మెంబరు పద్మావతి ఠాకూర్‌తోపాటు కార్పొరేటర్లు అప్పాజీ, రాజేష్, వీరమహిళలు గోవిందలక్ష్మి, అనూష, సౌజన్య టోల్‌గేటు సమీపంలోని కామధేను అమ్మవారి ఆలయాన్ని శుక్రవారం శుద్ధి చేశారు. కార్యక్రమంలో నాయకులు లీలా కరుణాకర్, శంకర్, పెదబాబు పాల్గొన్నారు.

కామధేను అమ్మవారి ఆలయాన్ని శుద్ధి చేస్తున్న జనసేన నాయకులు

భవానీపురం, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూలో కల్తీ జరిగిన మాట వాస్తవమని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ పేర్కొన్నారు. భవానీపురంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లడ్డూలో పామాయిల్, రసాయనాలను వినియోగించారని పేర్కొన్నారు. ప్రభుత్వం వాస్తవాలను చెబుతుంటే వైకాపా నాయకులు అసత్యాలు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. లడ్డూ విషయాన్ని పక్కదారి పట్టించేందుకు గొడవలు చేస్తున్నారని వెల్లడించారు. జనసేన పార్టీ నాయకుడు అమ్మిశెట్టి వాసు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజేష్

ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతిచెందిన సచివాలయ ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సర్కిల్-1 పరిధిలోని 155వ వార్డు సచివాలయంలో కార్యదర్శిగా పనిచేస్తున్న కళ్లేపల్లి విశ్వనాథ్ గత ఏడాది డిసెంబరు 27న గుండెపోటుతో చనిపోయారు. ఆ తర్వాత జరిగిన సంతాపసభలో విశ్వనాథ్ కుటుంబానికి అండగా నిలవాలని వార్డు సచివాలయ ఉద్యోగులు తీర్మానించారు. ఆమేరకు రూ.3 లక్షలు సేకరించారు. ఆ మొత్తాన్ని అతని ఇద్దరు కుమార్తెల పేరున ఒక్కొక్కరికీ రూ.1.50 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ పత్రాలను విశ్వనాథ్ భార్య హస్మత్‌కు కమిషనర్ చేతుల మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అందించారు. నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ సేకరించిన రూ.1.16 లక్షల చెక్కు అందజేశారు.

అక్షరజ్ఞానం పొందండి

పటమట, న్యూస్‌టుడే: అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారి..బంగారు భవితకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రామలింగేశ్వరనగర్‌లో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు.

'కేంద్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం'

గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆప్ రాష్ట్ర జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం విడుదల చేసిన ఎకనామిక్ సర్వేలో గ్రామీణ సంక్షోభం, ఉపాధి లేక గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని స్పష్టంగా హెచ్చరించినప్పటికీ బడ్జెట్‌లో వారిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలకు రూ.వేల కోట్ల రాయితీలు ఇస్తూ ఎస్సీ, ఎస్టీలకు మాత్రం మొండిచేయి చూపారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కూడా తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు.

దుర్గగుడిలో అంతర్గత బదిలీలు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: దుర్గగుడిలో పరిపాలన సౌలభ్యంలో భాగంగా అంతర్గత బదిలీలకు ఈవో శీనానాయక్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసరావుకు ల్యాండ్స్, లీగల్‌తో పాటు అదనంగా ఈవో పేషీ బాధ్యతలు అప్పగించారు. సీనియర్ అసిస్టెంట్ కామేశ్వరికి ప్రసాదాల కౌంటర్ల, దర్శనం టికెట్ కౌంటర్ల పర్యవేక్షణ బాధ్యతలు కేటాయించారు. జూనియర్ అసిస్టెంట్ చెన్నకేశవరావును ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి బదిలీ చేశారు. జూనియర్ అసిస్టెంట్ సాకేత్ రామ్‌కు సెక్యులర్ ఎస్టాబ్లిష్‌మెంట్ విధులు కేటాయించారు. రికార్డు అసిస్టెంట్ జయప్రకాష్‌కు శానిటేషన్ సూపర్‌వైజర్ విధులతోపాటు అదనంగా ఈవో పేషీ విధులు కేటాయించారు.

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠము
విజయవాడ
ఈ రోజు సా॥ గం॥6.00 లకు, అన్నపూర్ణా పిక్చర్స్, మేనేజింగ్ డైరెక్టర్
కీ॥శే॥ దుక్కిపాటి మధుసూదనరావు స్మృత్యంజలిగా
అన్నపూర్ణా పిక్చర్స్ వారి ఆణిముత్యాలు
"పాడవోయి భారతీయుడా"
సినీ సంగీత విభావరి
సిద్ధార్థ ఆడిటోరియం లో జరుగును. అందరూ ఆహ్వానితులే

(c) eenadu

విజయవాడ మధ్య

సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలకు అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపుతామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు అన్నారు. శుక్రవారం అజిత్‌సింగ్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సెంటు పట్టాల పేరుతో ఎందుకూ పనికి రాని పట్టాలను అంటగట్టారన్నారు. ఇలాంటి పట్టాలతో ప్రజలను మోసం చేసిన ఘటనలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి సమస్యను పరిష్కారం చూపడమే తమ లక్ష్యంగా పనిచేస్తున్నామని వివరించారు. కార్యక్రమంలో 30వ డివిజన్ కార్పొరేటర్ ఇసర్లపల్లి మంతా కృష్ణమోహన్, మహిళా అధ్యక్షురాలు దాసరి ఉదయశ్రీ, డివిజన్ అధ్యక్షులు, కార్యదర్శులు, స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు వింటున్న ఎమ్మెల్యే బొండా ఉమా

దోమల నివారణకు చర్యలు

భవానీపురం, న్యూస్‌టుడే: దోమల నివారణకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు నగరపాలక సంస్థ బయాలజిస్టు వి.కామేశ్వరరావు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాల మేరకు నగరంలోని కోనేరు వారి వీధిలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కామేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలు నివాసాల్లో ఉన్న నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని కోరారు. కూలర్లు, పూల కుండీల్లో నీరు తరచూ మార్చాలని పేర్కొన్నారు. ఇంటి కిటికీలకు, తలుపులకు దోమ తెరలు వాడాలని సూచించారు. అనంతరం ప్రదర్శన నిర్వహించారు. కార్పొరేటర్ ఉషారాణి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న బయాలజిస్టు కామేశ్వరరావు, కార్పొరేటర్ ఉషారాణి, సిబ్బంది

అక్షరజ్ఞానం పొందండి

పటమట, న్యూస్‌టుడే: అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని నిరక్షరాస్యులు అక్షరాస్యులుగా మారి.. బంగారు భవితకు బాటలు వేసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రామలింగేశ్వరనగర్‌లో నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం సందర్శించారు. అక్షర జ్ఞానాన్ని పొందుతున్న మహిళలతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాన్ని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమానికి హాజరైన మహిళలతో ముచ్చటించి, బోధనా పద్ధతులు పరిశీలించారు. వాలంటీర్లు అందిస్తున్న శిక్షణపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ జిల్లాలో జనవరిలో దాదాపు 96 వేల మంది నిరక్షరాస్యులను గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా గుర్తించామన్నారు. వీరందరినీ అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మొబైల్ ఫోన్‌తో ఎన్ని సౌకర్యాలు పొందుతున్నామో.. దానితో అంతే ప్రమాదం కూడా పొంచి ఉందని.. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వీఎంసీ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

రతన్‌టాటా ఇన్నోవేషన్‌తో ఉషారామా ఒప్పందం

తేలప్రోలు(గన్నవరం గ్రామీణం), న్యూస్‌టుడే: విజయవాడలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్(ఆర్‌టీఐహెచ్), ఉంగుటూరు మండలం తేలప్రోలు ఉషారామా ఇంజినీరింగ్ కళాశాల మధ్య శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. విద్యార్థుల్లో ఉపాధి సృష్టి, స్టార్టప్ సంస్కృతిని ప్రోత్సహించడమే ఈ ఒప్పందం ముఖ్య ఉద్దేశమని ప్రిన్సిపల్ జీవీకేఎస్ ప్రసాద్ తెలిపారు. సీఎం చంద్రబాబు సంకల్పించిన 'ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త' అనే దృక్పథాన్ని వివరించిన ఆర్‌టీఐహెచ్ అధికారులు.. రాష్ట్ర యువత అందులో భాగస్వాములు కావాలన్నారు. ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమల స్థాపనలో మార్గదర్శకత్వం, అనుభవం లభించనుందని పేర్కొన్నారు. తొలుత అవగాహన ఒప్పందంపై ఆర్‌టీఐహెచ్ ముఖ్యకార్యనిర్వాహక అధికారి జి.కృష్ణన్, ఉషారామా ప్రిన్సిపల్ డాక్టర్ జీవీకేఎస్ ప్రసాద్, డాక్టర్ కేవీ శివకుమార్‌బాబు సంతకాలు చేశారు. కార్యక్రమంలో ప్రోగ్రాం పార్థసారథి కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, అనిల్‌కుమార్, గౌష్య పాల్గొన్నారు.

ఒప్పంద పత్రాలతో ఆర్‌టీఐహెచ్, కళాశాల ప్రతినిధులు

వెదురు అల్లికలు.. నూతన సొబగులు

న్యూస్‌టుడే, అజిత్‌సింగ్‌నగర్

వెదురు బొంగులతో చాటలు, బుట్టలు, తడికలు, గంపలు, విసనకర్రలు వంటివి అల్లడం మేదరుల ప్రధాన కుల వృత్తి. ఇది తరతరాలుగా వస్తున్న గ్రామీణ కళ. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో వీరు తయారు చేసే వస్తువులకు విశేష ప్రాధాన్యం ఉండేది. ప్లాస్టిక్ వస్తువుల వాడకం పెరగడంతో వారూ తమ కళకు నూతన సొబగులు అద్దుతున్నారు. పెళ్లిళ్ల కోసం వేసే పందిళ్లు, వాటి అలంకరణకు వెదురు బొంగులు, కొబ్బరి ఆకులను వినియోగించి అనేక రకాల ఆకృతులతో బొమ్మలు, చాపలు, అలంకరణకు ఉపయోగించే పూవుల ఆకృతులు తయారు చేస్తున్నారు. పెళ్లిళ్లలో అలంకరణ చేసి వచ్చే ఆదాయంతో జీవనం సాగిస్తున్నారు.

కుల వృత్తిని నమ్ముకున్నాం

న్యూరాజరాజేశ్వరిపేటకు చెందిన మొగ్గ మహా, సత్తిబాబు భార్యాభర్తలు. సత్తిబాబు హోటల్‌లో రిసెప్షనిస్టుగా విధులు నిర్వర్తిస్తున్నారు. మహా తన కుల వృత్తిని నమ్ముకుని తెలిసిన కుటుంబీకుల వద్ద అల్లికలు నేర్చుకున్నారు. అనంతరం 6 ఏళ్లుగా ఇంటి వద్ద అల్లికలు చేయడం ప్రారంభించారు. జనం అభిరుచులను తెలుసుకుని మార్కెట్‌లో వస్తున్న మార్పులకు అనుగుణంగా నైపుణ్యాలు మెరుగుపరుచుకుని ఉపాధి పొందుతున్నట్లు మహా తెలిపారు.

యూట్యూబ్‌లో చూసి నేర్చుకుంటూ..

న్యూరాజరాజేశ్వరిపేట చెందిన రొట్ట వెంకటలక్ష్మి, నానాజీ దంపతులు గత 20 ఏళ్లుగా కుల వృత్తిలో కొనసాగుతున్నారు. కొడుకు రవివర్మ ఇంటర్, కూతురు జ్యోష్ణ 9వ తరగతి చదువుతున్నారు. వెంకటలక్ష్మి భర్తకు తోడుగా నిలవాలని యూట్యూబ్‌లో కొత్తగా వస్తున్న అల్లికలను నేర్చుకున్నారు. దీంతో పెళ్లిళ్ల కాంట్రాక్టులు తీసుకుని అలంకరణలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ప్రభుత్వం సైతం నైపుణ్య శిక్షణ ఇచ్చి మరింత ప్రగతి సాధిస్తామని వారు చెబుతున్నారు.

10 ఏళ్లుగా వ్యాపారంలో..

న్యూరాజరాజేశ్వరిపేటకు చెందిన రొట్ట సుమబు, రమేష్ భార్యాభర్తలు. వీరికి ఒకటో తరగతి చదువుతున్న జోయెల్, ఏడాదిన్నర జోయ్ సుహాస్ పిల్లలు ఉన్నారు. అక్క 15 ఏళ్లుగా ఈ వృత్తిలోనే సాగుతుండటంతో వారు కూడా కుల వృత్తిని నమ్ముకున్నారు. 10 ఏళ్లుగా ఇందులోనే సాగుతున్నారు. కొత్తగా వస్తున్న మార్పులను యూట్యూబ్ ద్వారా తెలుసుకుంటున్నారు. దీని ద్వారా పెళ్లిళ్లు, శుభకార్యాలకు అల్లికలను సప్లయ్ వ్యాపారం చేస్తున్నారు. వ్యాపార అభివృద్ధికి, పిల్లల భవిష్యత్తు ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం చేయూత ఇవ్వాలని మహా కోరుకుంటున్నారు.

ఉల్లాస్ కేంద్రం పరిశీలన

సిబ్బందితో మాట్లాడుతున్న జేసీ ఇలక్కియ

గాంధీనగర్, న్యూస్‌టుడే: అక్షరాస్యత పెంపునకు కృషి చేయాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కేదారేశ్వరపేటలో ఏర్పాటు చేసిన ఉల్లాస్, అక్షరాంధ్ర కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రంలో అమలవుతున్న కార్యక్రమాల తీరు, బోధనా విధానాలు, నమోదు ప్రక్రియను పరిశీలించారు. కేంద్రానికి వస్తున్న లబ్ధిదారులతో మాట్లాడి బోధన అందేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో అవగాహన పెంచేందుకు విస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు.

'కేంద్ర బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం'

గాంధీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆప్ రాష్ట్ర జోనల్ కోఆర్డినేటర్ నేతి మహేశ్వరరావు అన్నారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రం విడుదల చేసిన ఏకనామిక్ సర్వేలో గ్రామీణ సంక్షోభం, ఉపాధి లేక గ్రామాల నుంచి పట్టణాలకు వలసలు పెరుగుతున్నాయని స్పష్టంగా హెచ్చరించినప్పటికీ బడ్జెట్‌లో వాటిని పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. కార్పొరేట్ సంస్థలకు రూ.వేల కోట్లు రాయితీలు ఇస్తూ ఎస్సీ, ఎస్టీలకు మాత్రం మొండిచేయి చూపారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి కూడా తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్టుకు పూర్తి స్థాయిలో నిధులు కేటాయించాలని, రాజధాని అమరావతి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందించాలని కోరారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు కొలిని వినయ్‌కుమార్, ఆంధ్ర మాల్యాద్రి, జమలయ్య, పరమేశ్వరరావు, పర్వతనేని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నేతి మహేశ్వరరావు

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

కేదారేశ్వరపేట, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని విజయ కృష్ణా సూపర్‌బజార్ ఛైర్మన్ వెలగా సురేష్ కోరారు. డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం 32వ డివిజన్‌లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా శుభ్రత పాటించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో డివిజన్ నాయకులు నవీన్, నగేష్, సునీల్, బాబూరావు, శ్రీనివాసరావు, ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రచారంలో పాల్గొన్న సురేష్, వివిధ శాఖల సిబ్బంది

దీపిక మరణం బాధాకరం

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థిని డా.దీపిక అకాల మరణం బాధాకరమని, దీపిక తమ మధ్య లేదనే విషయాన్ని జీర్ణించుకోలేకున్నామని సిద్ధార్థ వైద్య కళాశాల ప్రిన్సిపల్, ప్రభుత్వ ఆసుపత్రుల ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ డా.ఏడుకొండలరావు అన్నారు. ఏపీ జూడా ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి ఆసుపత్రి ప్రాంగణంలో దీపిక ఆత్మకు శాంతి చేకూరాలని, ఆమె మరణానికి సంతాపం వ్యక్తం చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. కార్యక్రమంలో ఆసుపత్రి, కళాశాల సిబ్బంది, వైద్య విద్యార్థులు, ఏపీ జూడా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ప్రదర్శనలో ప్రిన్సిపల్ ఏడుకొండలరావు తదితరులు

రహదారులపై చెత్త వేస్తే జరిమానా

నగరపాలక సంస్థ(భవానీపురం), న్యూస్‌టుడే: రహదారులపై చెత్త వేసే వారికి జరిమానా విధిస్తామని నగరపాలక సంస్థ అధికారులు పేర్కొన్నారు. పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన కేసులపై కలరా ఆసుపత్రి వద్ద ఉన్న సర్కిల్-1 కార్యాలయంలో మొబైల్ కోర్టు శుక్రవారం నిర్వహించారు. 8వ అదనపు జ్యుడీషియల్ న్యాయమూర్తి గోలి లెనిన్‌బాబు విచారణ చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు నమోదు చేసిన 17 కేసులపై విచారణ చేసి రూ.4,140లు జరిమానా విధించారు. కార్యక్రమంలో ఏఎంహెచ్-1 అన్నపూర్ణ, అధికారులు సోమరాజు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

సర్కిల్-1 కార్యాలయంలో నిర్వహిస్తున్న మొబైల్ కోర్టు

యువకుడి బలవన్మరణం

మధురానగర్, న్యూస్‌టుడే: వేరు కాపురం పెట్టే విషయమై మనస్తాపానికి గురైన ఒక యువకుడు ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన న్యూరాజరాజేశ్వరీపేటలో బుధవారం రాత్రి జరిగింది. ఈ ఘటనపై అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు గురువారం ఉదయం కేసు నమోదు చేశారు. న్యూఆర్‌ఆర్‌పేటకు చెందిన బలరాం (25) ఎలక్ట్రికల్ షాపు నిర్వహిస్తుంటారు. అతనికి గతేడాది ఫిబ్రవరిలో వివాహం జరిగింది. న్యూరాజరాజేశ్వరీపేటలో కాపురం పెట్టారు. కొద్ది రోజులుగా భార్యాభర్తల మధ్య వేరు కాపురం విషయమై భేదాభిప్రాయాలు వచ్చాయి. అనంతరం భార్య యోగిత పుట్టింటికి వెళ్లిపోయింది. అనంతరం ఇరువైపులా పెద్దలు జోక్యం చేసుకుని నచ్చజెప్పడంతో వేరు కాపురం పెట్టేందుకు బలరాం తల్లి లక్ష్మీ అంగీకరించింది. బుధవారం సాయంత్రం 3.30 గంటల సమయంలో ఇంటికి భోజనానికి వెళ్లి వస్తానని చెప్పి దుకాణాన్ని తల్లికి అప్పగించి వెళ్లారు. రాత్రి 10గంటలైనా తిరిగి రాకపోవడంతో దుకాణం మూసేసి ఇంటికి వెళ్లారు. ఇంటి లోపల నుంచి తాళం వేసి ఉండడంతో భర్త, చిన్న కుమారుడు సాయంతో తలుపులు పగలకొట్టి చూడగా బలరాం ఉరేసుకుని కనిపించాడు. జరిగిన ఘటనపై గురువారం ఉదయం అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళా న్యాయవాదిపై దాడి ఘటన..
కోర్టు అనుమతితో కేసు నమోదు

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: న్యాయస్థానాల సముదాయంలో అజిత్‌సింగ్‌నగర్‌కు చెందిన మహిళా న్యాయవాదిపై దాడి చేసిన చంద్రిక అనే మహిళపై సూర్యారావుపేట పోలీసులు గురువారం రాత్రి కేసు నమోదు చేశారు. మహిళా న్యాయవాది గతేడాది నవంబరు 22న మరో పురుష న్యాయవాదితో కలిసి న్యాయస్థానాల వద్దకు వచ్చారు. ఈ లోగా అక్కడకు వచ్చిన చంద్రిక మహిళా న్యాయవాదితో గొడవపడ్డారు. తనతో పురుష న్యాయవాది మాట్లాడడం లేదని, దానికి కారణం ఆమె అంటూ జుట్టు పట్టుకుని కొట్టారు. మిగిలిన న్యాయవాదులు వారిని విడదీసేందుకు ప్రయత్నించినా చంపుతానంటూ హెచ్చరించారు. గతంలో తన ఇంటిపై చంద్రిక దాడి చేసి తన తల్లి దండ్రులను చంపేందుకు ప్రయత్నించిందంటూ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. గత ఏడాది జరిగిన ఘటనపై కేసు నమోదు చేసేందుకు న్యాయస్థానం అనుమతి ఇవ్వటంతో సూర్యారావుపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వృద్ధురాలి అదృశ్యం

గాంధీనగర్, న్యూస్‌టుడే: సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో ఓ వృద్ధురాలి అదృశ్యంపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం..పూర్ణానందంపేటకు చెందిన షేక్ జమీల(78)కు మతిస్థిమితం సరిగా లేదు. అప్పుడప్పుడూ ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి వస్తుంది. ఈ నెల 5న రాత్రి 11గంటల సమయంలో ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగి రాలేదు. తెలిసిన ప్రదేశాలతో పాటు బంధువుల ఇళ్ల వద్ద వెతికినా ప్రయోజనం లేకపోవడంతో బంధువు జానీబాషా ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మురుగు పారేదేలా..?

అజిత్‌సింగ్‌నగర్ స్మైల్ హాస్పిటల్ సమీప సైడు కాల్వలో వ్యర్థాలు అడ్డుగా ఉన్నాయి. ఫలితంగా మురుగునీరు ముందుకు పారడం లేదు. రోజుల తరబడి మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు విజృంభిస్తున్నాయి. దోమలు కంటి మీద కునుకు లేకుండా చేస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాల్వలోని వ్యర్థాలను తీయించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. **-అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే**

అందుబాటు ధరల్లో నాణ్యమైన వస్త్రాలు

విజయవాడ సిటీ: విజయవాడలోని జమ్మిచెట్టు వీధి, పీవీపీ మాల్‌రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీవిద్య వస్త్ర షోరూమ్‌ను ప్రముఖ సినీనటి పాయల్ రాజ్‌పుత్ శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వస్త్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విజయవాడ నగరవాసులు కోరుకునే వివిధ రకాల నాణ్యమైన వస్త్రాలు ఈ షోరూమ్‌లో అందుబాటు ధరల్లో లభిస్తాయని తెలిపారు. షోరూమ్ మేనేజింగ్ డైరెక్టర్ ఓం ప్రకాశ్ మాట్లాడుతూ డిజైనర్ చీరలు, లెహంగాస్, డ్రస్సెస్, కుర్తాస్ సెట్స్ ఇలా అనేక రకాల వస్త్రాలను నూతన డిజైన్లలో ఉంచామని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా అన్నిరకాల వస్త్రాలపై పది శాతం రాయితీ ఇస్తున్నామని వెల్లడించారు.

జ్యోతి వెలిగిస్తున్న సినీనటి పాయల్ రాజ్‌పుత్

ప్రత్యేక కమిటీల సమావేశం నేటికి వాయిదా

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ ప్రత్యేక కమిటీల సమావేశం శుక్రవారం జరగాల్సి ఉండగా..పలు కారణాలతో శనివారానికి వాయిదా పడ్డాయి. నాలుగు ప్రత్యేక కమిటీల సమావేశాలు ఆయా కమిటీల అధ్యక్షుల ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతాయి. ఆ సమావేశంలో పలు అంశాలను చర్చించనున్నారు.

రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకం

నీతి ఆయోగ్ సభ్యులు డా.విజయ్ కుమార్ సారస్వత్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యుడు డా.విజయ్‌కుమార్ సారస్వత్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్‌ఆర్‌ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌ఆర్‌ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'డిఫెన్స్ సైన్స్ కాంక్లేవ్'ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రక్షణ వ్యవస్థ ప్రపంచ దేశాలకు దీటుగా పెంపొందించే దిశగా ఈ వార్షిక బడ్జెట్ ఉండడం గమనార్హం అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రక్షణ వ్యవస్థను మన యువ ఇంజినీర్లు పెంపొందించి, శత్రుదేశాలకు సవాల్ విసిరే స్థాయికి చేరారని, దానిని మరింత బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లాలని మరో విశిష్ట అతిథి జేఎన్‌టీయూ హైదరాబాద్ పూర్వ వైస్ ఛాన్స్‌లర్ డా.డి.ఎన్.రెడ్డి కోరారు.

సదస్సు సావనీర్‌తో డా.విజయ్ కుమార్ సారస్వత్, ఇతర అతిథులు

క్షిపణి రంగంలో సూరి భగవంతం పాత్ర కీలకం

ఈ సందర్భంగా డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు డా.ఎస్‌వీఎస్ నారాయణ మూర్తి, డా.అంకిత్, డా.సి.మోహనరావు, డా.ఆర్.బాల మురళీకృష్ణ, డా.మనోజ్ కుమార్‌లు తమ విలువైన సందేశాలను యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. భారత క్షిపణి రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాల్లో భారతదేశాన్ని నిలపడంలో డీఆర్డీవో పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖ మంత్రికి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా.సూరి భగవంతం కీలక పాత్ర పోషించారని అన్నారు. అనంతరం యువ పరిశోధన శాస్త్రవేత్తలకు జ్ఞాపికలు అందజేశారు. సదస్సు సావనీరును శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జబల్‌పూర్‌కు చెందిన మంగల్ యాతన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్.సాంబశివరావు, కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, సీఈవో ఎమ్.తేజ్ సాయి, అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఎ.ఎస్.టి.సి. కార్యదర్శి డా.సి.ఎల్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రమా సత్యనారాయణ, వేదికపై డేవిడ్, చిట్టిబాబు తదితరులు

నిత్య సాధనతో అవకాశాలు

విజయవాడ సాంస్కృతికం, న్యూస్‌టుడే: కళాకారులు నిత్యం సాధన చేస్తే అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని విశ్వమాత ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నిడుమోలు రమా సత్యనారాయణ అన్నారు. శుక్రవారం గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానంద కళావేదికపై తెలుగు కళావాహిని, కామ్రేడ్ పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో సినీ సంగీత విభావరి నిర్వహించారు. గాయకులు రాజా రామన్న, సాయిబాబు, వెంకటేష్, మీనాకుమారి, కీర్తి తదితరులు సినీ గేయాలు ఆలపించి ప్రేక్షకులను అలరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న రమా సత్యనారాయణ, డా.బి.ఆర్.అంబేడ్కర్ సాంస్కృతిక సామాజిక సేవా సంఘం అధ్యక్షుడు కె.డేవిడ్‌రాజు కళాకారులను అభినందించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ నూతన గాయకులకు అవకాశం అందించడం కళా సంస్థల బాధ్యత అన్నారు. కార్యక్రమానికి చింతకాయల చిట్టిబాబు అధ్యక్షత వహించారు.

పత్రాలను అందిస్తున్న కమిషనర్ ధ్యానచంద్ర

ఉద్యోగి కుటుంబానికి అండగా నిలబడడం అభినందనీయం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అనారోగ్యంతో మృతిచెందిన సచివాలయ ఉద్యోగి కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. సర్కిల్-1 పరిధిలోని 155వ వార్డు సచివాలయంలో కార్యదర్శిగా పనిచేస్తున్న కళ్లేపల్లి విశ్వనాథ్ గత ఏడాది డిసెంబరు 27న గుండెపోటుతో చనిపోయారు. ఆ తర్వాత జరిగిన సంతాపసభలో విశ్వనాథ్ కుటుంబానికి అండగా నిలవాలని వార్డు సచివాలయ ఉద్యోగులు తీర్మానించారు. ఆమేరకు రూ.3 లక్షలు సేకరించారు. ఆ మొత్తాన్ని అతని ఇద్దరు కుమార్తెల పేరున ఒక్కొక్కరికీ రూ.1.50 లక్షల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ చేశారు. ఆ పత్రాలను విశ్వనాథ్ భార్య హస్మత్‌కు కమిషనర్ చేతుల మీదుగా నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం అందించారు. అలాగే నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ డి.చంద్రశేఖర్ సేకరించిన రూ.1.16 లక్షల చెక్కును అందజేశారు.

క్రికెట్ టోర్నమెంట్ విజేత కేజీఎన్‌యూపీ ఫైటర్స్

గాంధీనగర్, న్యూస్‌టుడే: రైల్వే మైదానంలో ఉత్తరప్రదేశ్ ప్రీమియర్ లీగ్ సీజన్ వన్, సురేంద్రసింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొన్న 6 టీమ్‌లకు శుక్రవారం బహుమతులు అందజేశారు. తెదేపా యువ నాయకుడు బొండా రవితేజ ముఖ్యఅతిథిగా విచ్చేసి విన్నర్ టీమ్ కేజీఎన్‌యూపీ ఫైటర్స్, రన్నర్ టీమ్ రాజస్థాన్ రాయల్స్ జట్టుకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆకుల సూర్యప్రకాష్, కూరాకుల అంజి, డి.డి.నాయుడు, రియాజ్, అఖిల్‌ఖాన్, అన్వర్‌ఖాన్, షేక్ సల్మాన్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతి అందజేస్తున్న బొండా రవితేజ

అన్నదాన పథకానికి ఆదర్శం డొక్కా సీతమ్మ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే: అన్నదాన కార్యక్రమాలకు ఆదర్శం డొక్కా సీతమ్మ అని బొండా సిద్ధార్థ అన్నారు. శుక్రవారం పైపుల రోడ్డులోని ఆంజనేయ స్వామి ఆలయం వద్ద డొక్కా సీతమ్మ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. గత రెండేళ్లుగా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ట్రస్ట్ అధ్యక్షురాలు విజయకుమారి, జ్యోతీశ్వరి, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

అన్నం వడ్డిస్తున్న సిద్ధార్థ

దుర్గగుడిలో అంతర్గత బదిలీలు

విద్యాధరపురం: దుర్గగుడిలో పరిపాలన సౌలభ్యంలో భాగంగా అంతర్గత బదిలీలకు ఈవో శీనానాయక్ శుక్రవారం శ్రీకారం చుట్టారు. సూపరింటెండెంట్ ఎం.శ్రీనివాసరావుకు ల్యాండ్స్, లీగల్‌తోపాటు అదనంగా ఈవో పేషీ బాధ్యతలు అప్పగించారు. సీనియర్ అసిస్టెంట్ కామేశ్వరికి ప్రసాదాల కౌంటర్ల, దర్శనం టికెట్ కౌంటర్లు పర్యవేక్షణ బాధ్యతలు కేటాయించారు. జూనియర్ అసిస్టెంట్ చెన్నకేశవరావును ఎస్టాబ్లిష్‌మెంట్ విభాగానికి బదిలీ చేశారు. జూనియర్ అసిస్టెంట్ సాకేత్ రామ్‌కు సెక్యులర్ ఎస్టాబ్లిష్‌మెంట్ విధులు కేటాయించారు. రికార్డు అసిస్టెంట్ జయప్రకాష్‌కు శానిటేషన్ సూపర్‌వైజర్ విధులతోపాటు అదనంగా ఈవో పేషీ విధులు కేటాయించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

శారదా డిగ్రీ కళాశాల
BRTS రోడ్ దగ్గర, గాంధీనగర్,
విజయవాడ. Ph: 2430406
B.A., B.Com (General / Computers),
B.Sc. (Computers, ELE, VC,
Data Science, Artificial intelligence)

ముమ్మనేని సుబ్బారావు సిద్ధార్థ కళాపీఠము
విజయవాడ
ఈ రోజు సా॥ గం॥6.00 లకు, అన్నపూర్ణా పిక్చర్స్, మేనేజింగ్ డైరెక్టర్
కీ॥శే॥ దుక్కిపాటి మధుసూధనరావు స్మృత్యంజలిగా
అన్నపూర్ణా పిక్చర్స్ వారి ఆణిముత్యాలు
"పాడవోయి భారతీయుడా"
సినీ సంగీత విభావరి
సిద్ధార్థ ఆడిటోరియం లో జరుగును. అందరూ ఆహ్వానితులే

(c) eenadu

దరఖాస్తు చేశారా?

★ సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్‌లో 66 సెక్యూరిటీ గార్డ్ ఉద్యోగాలు
చివరి తేదీ: 11-02-2026

★ స్పేస్ అప్లికేషన్ సెంటర్ అహ్మదాబాద్‌లో 49 సైంటిస్ట్/ఇంజినీర్ ఖాళీలు
చివరి తేదీ: 2026 ఫిబ్రవరి 12

కరెంట్ అఫైర్స్

మాదిరి ప్రశ్నలు

★ యునిసెఫ్ ఇండియా 'సెలబ్రిటీ అడ్వకేట్'గా ఇటీవల ఏ ప్రముఖ నటి నియమితులయ్యారు? (పిల్లల మానసిక ఆరోగ్యం, భావోద్వేగ శ్రేయస్సు, వారి హక్కుల అవగాహన లాంటి అంశాలపై ఈమె కృషి చేస్తారు.)
జ: కీర్తి సురేష్

★ భారత ప్రభుత్వం ఎస్‌బీఐ మేనేజింగ్ డైరెక్టర్ అశ్విని కుమార్ తివారీ పదవీ కాలాన్ని ఎప్పటి వరకు పొడిగించింది? (2021, జనవరిలో మూడేళ్ల కాలానికి నియమితులైన ఈయనకు ఇది రెండో పదవీ కాల పొడిగింపు.)
జ: 2027, డిసెంబరు 31

★ ఆఫ్రికాలో తన మొదటి నావికా స్థావరాన్ని ఏర్పాటు చేయడానికి ఇటీవల ఏ ఆఫ్రికా దేశం అనుమతించింది? (ఈ కొత్త రష్యన్ స్థావరం పోర్ట్ సూడాన్ సమీపంలో ఎర్రసముద్రం నుంచి సూయజ్ కాలువకు అనుసంధానించే కీలక మార్గంలో ఉంటుంది.) ఈ జల మార్గం ప్రపంచవాణిజ్యంలో దాదాపు 12 శాతం వాటాను నిర్వహిస్తుంది. 25 ఏళ్ల పాటు ఈ ఒప్పందం కొనసాగుతుంది.)
జ: సూడాన్

★ ప్రఖ్యాత కేంబ్రిడ్జ్ డిక్షనరీ 2025 సంవత్సరానికి 'వర్డ్ ఆఫ్ ది ఇయర్'గా ఏ పదాన్ని ప్రకటించింది?
జ: పారా సోషల్ (పారాసోషల్ అనేది ఎవరైనా తమ ఉనికిని గురించి తెలియని వ్యక్తితో ఏర్పరుచుకునే ఏక-మార్గ భావోద్వేగ సంబంధాన్ని సూచిస్తుంది. ఈ పదాన్ని మొదటిసారిగా 1956లో అమెరికన్ సామాజిక శాస్త్రవేత్తలు డొనాల్డ్ హోర్టన్, రిచర్డ్ వోల్ ప్రవేశపెట్టారు.)

మరింత సమాచారం

ఈనాడు ప్రతిభ
◆ https://pratibha.eenadu.net ◆ https://eenadupratibha.net
విద్య, ఉద్యోగ పరీక్షల ప్రత్యేకం!

3 ముళ్లు.. 12 గంటలు
నిరంతర ప్రయాణం!

జనరల్ స్టడీస్ – రీజనింగ్

కాలం ఎవరి కోసం ఆగదు. కానీ ఆ కాలాన్ని కొలిచే గడియారాలు మాత్రం తార్కిక ఆలోచనలకు వేదికలుగా నిలుస్తాయి. గడియారం అంటే కేవలం సెకన్లు, నిమిషాలు, గంటల కలయిక మాత్రమే కాదు. అది వృత్తాకార బాటలో మూడు ముళ్ల మధ్య సాగే నిరంతర గణిత ప్రయాణం. అందులో కోణాలు, వేగం, దిశల విశ్లేషణ ఉంటుంది. రీజనింగ్‌లో భాగంగా పలు రకాల పోటీ పరీక్షల్లో వీటిపై ప్రశ్నలు అడుగుతున్నారు. ముళ్ల కదలికల వెనుక ఉన్న లాజిక్‌ను అర్థం చేసుకుంటే వాటికి సమాధానాలను తేలికగా గుర్తించవచ్చు. ముళ్లు ఏకీభవించడం, వ్యతిరేక దిశలో, లంబకోణంలో ఉండటం మొదలైన అంశాలపై అభ్యర్థులు అవగాహన పెంచుకోవాలి. ముళ్ల మధ్య కోణాన్ని, ఇచ్చిన కోణంతో ఏర్పడే సమయాన్ని కనుక్కునే ప్రశ్నలను ఎక్కువగా ప్రాక్టీస్ చేయాలి.

గడియారాలు

గడియారంలోని ముళ్లు వృత్తాకారంలో తిరుగుతూ ఉంటాయి. దీన్ని 12 పెద్ద సమాన భాగాలుగా విభజిస్తారు. ప్రతి భాగాన్ని 'ఒక గంట అవధి' అంటారు. ప్రతి గంట అవధి తిరిగి ఐదు చిన్న సమాన భాగాలుగా విభజితమై ఉంటుంది. అలా గడియారంలో 60 చిన్న సమాన భాగాలు ఉంటాయి. ప్రతి భాగాన్ని 'నిమిష అవధి' అంటారు. గడియారంలో గంటల ముల్లు నిమిషాల ముల్లు తిరుగుతూ ఉన్నప్పుడు కింది సందర్భాలు ఎదురవుతాయి.

ముళ్లు ఏకీభవించడం (0°): ప్రతి ఒక గంట సమయానికి రెండు ముళ్లు ఒక సారి ఏకీభవిస్తాయి. కానీ 12 గంటల సమయంలో 11 సార్లు, 24 గంటల సమయంలో కేవలం 22 సార్లు మాత్రమే ఏకీభవిస్తాయి. (11-12, 12-1 గంటల మధ్య కేవలం ఒక సారి మాత్రమే 12 వద్ద ఏకీభవిస్తాయి.)

ముళ్లు వ్యతిరేక దిశలో ఉండటం (180°): ప్రతి ఒక గంట సమయానికి రెండు ముళ్లు ఒకసారి వ్యతిరేక దిశలో ఉంటాయి. కానీ 12 గంటల సమయంలో 11 సార్లు, 24 గంటల సమయంలో కేవలం 22 సార్లు మాత్రమే వ్యతిరేక దిశలో ఉంటాయి. (5-6, 6-7 గంటల మధ్య కేవలం ఒకసారి మాత్రమే వ్యతిరేక దిశలో ఉంటాయి.)

ముళ్లు లంబంగా ఉండటం (90°): ప్రతి ఒక గంట సమయానికి రెండు ముళ్లు రెండుసార్లు లంబంగా ఉంటాయి. కానీ 12 గంటల సమయంలో 22 సార్లు, 24 గంటల సమయంలో 44 సార్లు మాత్రమే రెండు ముళ్లు లంబంగా ఉంటాయి. (8-9, 9-10, 2-3, 3-4 గంటల మధ్య కేవలం 6 సార్లు మాత్రమే లంబంగా ఉంటాయి.)

గంటల ముల్లు: ప్రతి 12 గంటల సమయంలో గంటల ముల్లు ఒక పూర్తి భ్రమణం చేస్తుంది.

12 గంటలు = 360° ★ గంటల ముల్లు ఒక గంటలో చేసే కోణం 30°

$12 — 360^\circ,\ 1 — ? \Rightarrow \frac{360^\circ}{12} = 30^\circ$

1 గంట = 30°

★ గంటలముల్లు ఒక నిమిషంలో చేసే కోణం

1 గంట — 30°

60 నిమిషాలు — 30°

1 నిమిషం — ?

$\frac{1}{30} \times 60^\circ = \left(\frac{1}{2}\right)^\circ$

1 నిమిషం = $\left(\frac{1}{2}\right)^\circ$

నిమిషాల ముల్లు

★ నిమిషాల ముల్లు ఒక గంట సమయంలో ఒక పూర్తి భ్రమణం చేస్తుంది.

1 గంట = 360°

60 నిమిషాలు = 360°

★ నిమిషాల ముల్లు ఒక నిమిషంలో చేసే కోణం

60 నిమిషాలు = 360°

1 నిమిషం = ?

$\frac{1 \times 360}{60} = 6^\circ$

1 నిమిషం = 6°

గమనిక: 1) నిమిషాల ముల్లు ఒక నిమిష కాలంలో గంటల ముల్లు కంటే $5\frac{1}{2}^\circ$ కోణం అధికంగా చేస్తుంది.

$6^\circ - \frac{1}{2}^\circ = 5\frac{1}{2}^\circ$

2) కింది సూత్రం ఆధారంగా వివిధ రకాల సమస్యలను సాధించవచ్చు.

$M = \frac{2}{11}[H \times 30^\circ \pm \theta]$

M = నిమిషాలు

H = ప్రారంభ గంట

θ = రెండు ముళ్ల మధ్య కోణం

★ ప్రారంభ గంట 12 గా ఉన్నప్పుడు H = 0 గా తీసుకోవాలి. ★ ఆగిపోయిన గడియారం ఒక రోజులో రెండుసార్లు సరైన సమాయాన్ని సూచిస్తుంది.

మాదిరి ప్రశ్నలు

టైప్ - 1

1. గడియారంలో గంటల ముల్లు ఉదయం 6 గంటల నుంచి 6 : 20 వరకు ఏర్పరిచే కోణం ఎంత?
1) 15° 2) 10° 3) 12° 4) 20°

వివరణ: $6:00 \rightarrow 6:20$ = 20 నిమిషాలు

గంటల ముల్లు ఒక నిమిషంలో ఏర్పరిచే కోణం = $\left(\frac{1}{2}\right)^\circ$

1 నిమిషం — $\left(\frac{1}{2}\right)^\circ$

20 నిమిషాలు — ?

$= \frac{20}{1} \times \frac{1}{2} = 10^\circ$

జ: 2

2. గడియారంలో నిమిషాల ముల్లు సాయంత్రం 5:32 నిమిషాల నుంచి 5:48 నిమిషాల వరకు ఏర్పరిచే కోణం ఎంత?
1) 89° 2) 69° 3) 94° 4) 96°

వివరణ: $5:32 \rightarrow 5:48 = 16$ నిమిషాలు

నిమిషాల ముల్లు ఒక నిమిషంలో ఏర్పరిచే కోణం = 6°

1 నిమిషం — 6°

16 నిమిషాలు — ?

$= \frac{16}{1} \times 6 = 96^\circ$

జ: 4

టైప్ - 2

3. గడియారంలో సమయం 9, 10 గంటల మధ్య ఏ సమయంలో రెండు ముళ్లు ఏకీభవిస్తాయి?
1) 9 గం. $44\frac{1}{9}$ ని.
2) 9 గం. $40\frac{1}{9}$ ని.
3) 9 గం. $49\frac{1}{11}$ ని.
4) 10 గం. $49\frac{1}{11}$ ని.

వివరణ: రెండు ముళ్లు ఏకీభవించినప్పుడు వాటి మధ్య కోణం '0°'

$M = \frac{2}{11}[H \times 30 \pm \theta]$

$M = \frac{2}{11}[9 \times 30 + 0^\circ]$

$= \frac{2}{11} \times 270 = \frac{540}{11}$

$= 49\frac{1}{11}$ నిమిషాలు

$\therefore$ 9 గంటల $49\frac{1}{11}$ నిమిషాల వద్ద రెండు ముళ్లు ఏకీభవిస్తాయి.

జ: 3

టైప్ - 3

4. గడియారంలో సమయం 4:20 వద్ద రెండు ముళ్ల మధ్య ఏర్పడే కోణం ఎంత?
1) 20° 2) 10° 3) 30° 4) 15°

వివరణ: M = 20; H = 4

$M = \frac{2}{11}[H \times 30 \pm \theta]$

$20 = \frac{2}{11}[4 \times 30 \pm \theta]$

$20 \times \frac{11}{2} = 120 \pm \theta$

$110 = 120 \pm \theta$ (పెద్ద విలువలో నుంచి చిన్న విలువను తీసివేయాలి.)

$\theta = 10^\circ$ జ: 2

5. గడియారంలో సమయం 7:26 వద్ద రెండు ముళ్ల మధ్య ఏర్పడే పరావర్తన కోణం ఎంత?
1) 67° 2) 180° 3) 113° 4) 97°

వివరణ: M = 26; H = 7

$M = \frac{2}{11}[H \times 30 \pm \theta]$

$26 = \frac{2}{11}[7 \times 30 \pm \theta]$

$26 \times \frac{11}{2} = 210 \pm \theta$

$143 = 210 \pm \theta$

$\theta = 210 - 143 = 67^\circ$

పరావర్తన కోణం = $180^\circ - 67^\circ = 113^\circ$ జ: 3

రచయిత: గోలి ప్రశాంత్ రెడ్డి

పదో తరగతి – ఫిజికల్ సైన్స్
లోహాలు, అలోహాలు

ఫైనల్ పరీక్షలు - 2026 – ముఖ్యమైన ప్రశ్నలు - జవాబులు

ఒక మార్కు

1. అధిక చర్యాశీలత ఉన్న లోహాన్ని దాని ధాతువు నుంచి సంగ్రహించడానికి ఒక పద్ధతిని ప్రతిపాదించండి.
జ: విద్యుత్తు విశ్లేషణ

2. అధిక చర్యాశీలత ఉన్న లోహాల ఆక్సైడ్‌లను ఎందుకు కార్బన్ ద్వారా క్షయకరణం చేయరు?
జ: ఈ లోహాలు కార్బన్‌తో కంటే ఆక్సిజన్‌తో చురుకుగా బంధంలో పాల్గొంటాయి.

3. నీలం రంగు ఉన్న కాపర్ సల్ఫేట్ ద్రావణంలో ఇనుప మేకును ఉంచితే ఏం జరుగుతుంది?
జ: మేకులపై ఎర్రని కాపర్ పూత ఏర్పడుతుంది. ద్రావణం లేత ఆకుపచ్చని రంగులోకి మారుతుంది.

4. సోడియం లేదా పొటాషియంలను ఎందుకు కిరోసిన్‌లోఉంచాలి?
జ: ఇవి అత్యధిక చర్యాశీలతతో ఉంటాయి. బహిరంగ ప్రదేశాల్లో ఉంచినట్లయితే మంటలు అంటుకుంటాయి. కాబట్టి కిరోసిన్‌లో ఉంచుతారు.

5. అయానిక సమ్మేళనాలు ఎందుకు అధిక ద్రవీభవన స్థానాలను కలిగి ఉంటాయి?
జ: అయానిక సమ్మేళనాల మధ్య ఉన్న బలమైన అంతర అయానిక ఆకర్షణను విచ్ఛిన్నం చేయడానికి అధిక శక్తి కావాలి.

6. Fe, Na, Ag, Zn లోహాలను రసాయనిక చర్యాశీలత పెరుగుతున్న క్రమంలో రాయండి.
జ: Ag < Fe < Zn < Na

7. ఆక్సైడ్ నుంచి లోహాన్ని పొందడానికి ఏ రసాయన ప్రక్రియను ఉపయోగిస్తారు?
జ: క్షయకరణం

8. ఇనుము తుప్పు పట్టకుండా నిరోధించడానికి ఏదైనా ఒక పద్ధతిని తెలపండి.
జ: పెయింట్ వేయడం, నూనె పూయడం, గాల్వనీకరణం మొదలైనవి.

9. ఒక మూలకం ఆక్సిజన్‌తో చర్య జరిపి అధిక ద్రవీభవన స్థానం ఉన్న సమ్మేళనాన్ని ఇస్తుంది. ఈ సమ్మేళనం నీటిలో కూడా కరుగుతుంది. ఈ మూలకం
ఎ) క్యాల్షియం బి) కార్బన్ సి) సిలికాన్ డి) ఇనుము
జ: ఎ) క్యాల్షియం

10. ఆహార డబ్బాలకు జింక్‌తో కాకుండా టిన్‌తో పూత వేస్తారు ఎందుకంటే...
ఎ) జింక్.. టిన్ కంటే ఖరీదైంది.
బి) జింక్.. టిన్ కంటే ఎక్కువ ద్రవీభవన స్థానం కలిగి ఉంటుంది.
సి) జింక్.. టిన్ కంటే ఎక్కువ చర్యాశీలతగా ఉంటుంది.
డి) జింక్.. టిన్ కంటే తక్కువ చర్యాశీలతగా ఉంటుంది.
జ: బి) జింక్.. టిన్ కంటే ఎక్కువ ద్రవీభవన స్థానం కలిగి ఉంటుంది

ముఖ్యమైన ప్రశ్నలు-జవాబులు



రచయిత: డి.వి. సుబ్బనాయుడు

బెయిళ్ల రద్దు పిటిషన్లపై..

జోగి సోదరులకు వ్యక్తిగత నోటీసులు

ఈనాడు - అమరావతి: వైకాపా నేత జోగి రమేష్, అతని సోదరుడు రాము బెయిళ్ల రద్దు పిటిషన్లపై ప్రతివాదులకు నోటీసుల నిమిత్తం కోర్టు విచారణ వాయిదా పడింది. నకిలీ మద్యం కేసులో సిట్ దాఖలు చేసిన ఈ పిటిషన్లు శుక్రవారం విజయవాడలోని 8వ ఏడీజే కోర్టులో విచారణకు వచ్చాయి. నోటీసులను నిందితులకు వ్యక్తిగతంగా అందించేందుకు వీలుగా ఈనెల 12కు న్యాయాధికారి వాయిదా వేశారు. ● ఇదే కేసులో నిందితుడు సెందిల్ (ఏ22) 8వ ఏడీజే కోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ వేశారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువు నకిలీ మద్యం కేసులో అరెస్టయి మదనపల్లి కారాగారంలో రిమాండ్‌లో ఉన్నాడు. ఇబ్రహీంపట్నంలో వెలుగుచూసిన నకిలీ మద్యం వ్యవహారంలోనూ భవానీపురం ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదైన కేసులో నిందితుడిగా చేర్చారు. దీంతో ఇక్కడి కేసులో ముందస్తు బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేశాడు. నిందితుడిపై ఎక్సైజ్ కోర్టు జారీ చేసిన పీటీ వారెంట్ అమలులో ఉన్నందున.. ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కోర్టు అనుమతించలేదు.

దరఖాస్తు చేసిన వెంటనే విద్యుత్తు కనెక్షన్

సూర్యారావుపేట, న్యూస్‌టుడే: విద్యుత్తు వినియోగదారులకు దరఖాస్తు చేసుకున్న వెంటనే కనెక్షన్ ఇవ్వాలని ఏపీసీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం విద్యుత్తు సర్కిల్ కార్యాలయంలో అన్ని జిల్లాల ఎస్ఈలు, ఈఈలతో ఆయన నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యుత్తు బిల్లుల వసూళ్లు నూరు శాతం ఉండాలన్నారు. వచ్చే వేసవి డిమాండ్‌ను తట్టుకునేందుకు సిద్ధం కావాలని, లోఓల్టేజీ సమస్య రాకుండా చూసుకోవాలని కోరారు. ఫీడర్ స్థాయిలో ఎక్కడా అవాంతరాలు రాకుండా నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. సౌర విద్యుత్తు కనెక్షన్లు మరింతగా పెంచాలని, వాటి వల్ల ఉపయోగాలు ఎప్పటికపుడు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో ఏపీసీపీడీసీఎల్ డైరెక్టర్లు మురళీకృష్ణయాదవ్, టీవీఎస్ఎన్ మూర్తి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

యువ క్రికెటర్ల ఘన విజయం దేశానికే గర్వకారణం

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: అండర్-19 ప్రపంచ కప్ సాధించిన యువ భారత క్రికెట్ జట్టు దేశానికే గర్వకారణమని ఏసీఏ అధ్యక్షుడు కేశినేని శివనాథ్, కార్యదర్శి సానా సతీష్ తెలిపారు. భారత్ అండర్-19 క్రికెట్ జట్టుకు ఏసీఏ తరఫున అభినందనలు తెలుపుతూ శుక్రవారం రాత్రి ఒక ప్రకటన విడుదల చేశారు. శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో భారత్ జట్టు భారీ ఆధిక్యంతో ఇంగ్లండ్ జట్టుపై విజయం సాధించి ఆరోసారి ప్రపంచ కప్ సాధించి దేశ గౌరవాన్ని మరోసారి నిలబెట్టిందని పేర్కొన్నారు.

'శరీర అవశేషాలను తిరిగి అప్పగించడంలో సీబీఐ నిర్లక్ష్యం'

ఈనాడు - అమరావతి: ఆయేషామీరా శరీర భాగాలకు రీపోస్ట్‌మార్టం తర్వాత తిరిగి.. వాటిని అప్పగించే విషయంలో సీబీఐ అధికారులు ప్రొసీడర్‌ను పాటించలేదని ఆయేషా మీరా తల్లిదండ్రుల తరఫు న్యాయవాది పిచ్చుక శ్రీనివాస్ అన్నారు. ఆయేషా మీరా కేసు శుక్రవారం విజయవాడలోని సీబీఐ కోర్టులో విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ తన వాదనలు వినిపించారు. తిరిగి పోస్ట్‌మార్టం కోసం శరీర భాగాలను తీసుకెళ్లే సమయంలో పది రోజుల్లోనే తిరిగి అప్పగిస్తామని మతపెద్దలు, తల్లిదండ్రులకు సీబీఐ అధికారులు హామీ ఇచ్చి ఉల్లంఘించారని అన్నారు. శరీర అవశేషాలను తిరిగి అప్పగించకుండా.. కేవలం కోర్టులో అప్పగించి చేతులు దులుపుకొన్నారన్నారు. సరైన పద్ధతిని అనుసరించాలని, వాటిని అంబులెన్సులో తరలించి మృతురాలి తల్లిదండ్రులకు అప్పగించాలని న్యాయవాది శ్రీనివాస్ వాదించారు. ఈవిషయంలో కోర్టు తగిన ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ఆయేషా మీరా తల్లిదండ్రుల నుంచి సమ్మతి తీసుకుని ఆదేశాలు ఇస్తామని న్యాయాధికారి అన్నపూర్ణ చెప్పారు. మృతురాలి తల్లిదండ్రులు ఈనెల 18న కోర్టుకు హాజరుకావాలని ఆదేశిస్తూ వాయిదా వేశారు.

విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి ప్రసాద్ మృతి

ప్రసాద్

విజయవాడ (ఎన్టీఆర్ కలెక్టరేట్), న్యూస్‌టుడే: విశ్రాంత ఐఆర్ఎస్ అధికారి గుడే లక్ష్మీ వరప్రసాద్ (65) విజయవాడ పాతబస్తీ ఇస్లాంపేటలోని స్వగృహంలో గురువారం సాయంత్రం గుండెపోటుతో మరణించారు. కృష్ణా జిల్లా గుడివాడకు చెందిన ప్రసాద్ 1995-99 మధ్య విజయవాడ ఆదాయపు పన్ను శాఖలో డిప్యూటీ కమిషనర్‌గా పని చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైదరాబాద్‌లోనూ పని చేశారు. తమిళనాడులోని చెన్నైలో ఆదాయపు పన్ను శాఖ కమిషనర్‌గా పని చేస్తూ 2021లో పదవీ విరమణ చేశారు. విజయవాడలో స్థిరపడ్డారు. ఆయన సతీమణి మమతాప్రసాద్ తెలంగాణలో రవాణా శాఖ కమిషనర్‌గా పని చేసి పదవీ విరమణ పొందారు. ప్రసాద్‌కు భార్య, ఒక కుమారుడు, కూతురు ఉన్నారు. ఆయన ఆకస్మిక మృతితో అధికారులు, సహోద్యోగులు దిగ్భ్రాంతికి గురయ్యారు. కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.

కృష్ణా రివర్ క్రాస్ ఈత పోటీలు 8న

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 8న 26వ కృష్ణా రివర్ క్రాస్ 1.5 కి.మీ. ఈత పోటీలు నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ, కార్యదర్శి వైవీ రమేష్ కుమార్ తెలిపారు. విజయవాడ దుర్గాఘాట్ నుంచి ప్రకాశం బ్యారేజీ లోటస్ ఫుడ్ సిటీ వరకు జరిగే రివర్ క్రాస్ పోటీలో అత్యల్పంగా 10 సంవత్సరాల నుంచి అత్యధికంగా 88 సంవత్సరాల వయసుగల వారు తలపడతారని పేర్కొన్నారు. ఎనిమిది కేటగిరీల్లో స్త్రీ, పురుషుల విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు. కేటగిరీ వారీగా తొలి మూడు స్థానాల్లో నిలిచిన వారికి వరుసగా రూ.10 వేలు, రూ.6 వేలు, రూ.4 వేలు నగదు బహుమతులు అందజేస్తామన్నారు. మొత్తం రూ.3.20 లక్షల నగదు బహుమతులు, వ్యక్తిగత పతకాలు, ప్రశంసాపత్రాలు బహూకరిస్తామన్నారు. పోటీలో తలపడేందుకు సుమారు 600 మందికిపైగా నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. వీరిలో ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి తలపడుతున్నారని వివరించారు. పోటీలను జిల్లా కలెక్టర్ జి.లక్ష్మీశ, ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం వ్యవస్థాపక ఛైర్మన్, మాజీ ఎంపీ గోకరాజు గంగరాజు ముఖ్యఅతిథులుగా హాజరై ప్రారంభిస్తారని, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర విపత్తుల, అగ్నిమాపకశాఖ డీజీ పి.వెంకటరమణ ముఖ్యఅతిథిగా హాజరవుతారని వారు తెలిపారు.

9న కృష్ణా వర్సిటీ దేహదారుఢ్య పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: స్థానిక పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆధ్వర్యంలో ఈ నెల 9న కృష్ణా వర్సిటీ అంతర్ కళాశాలల పురుషుల ఉత్తమ దేహదారుఢ్యం పోటీలు, వర్సిటీ జట్టు ఎంపికలు నిర్వహిస్తామని కళాశాల ప్రిన్సిపల్ మేకా రమేష్ తెలిపారు. ఆసక్తిగల వర్సిటీ అనుబంధ కళాశాలల విద్యార్థులు మూడు సెట్ల అర్హతా పత్రాలతోపాటు గుర్తింపు కార్డులతో అదే రోజు ఉదయం 9 గంటలకు పోటీల కార్యనిర్వాహక కార్యదర్శి టీవీబీ కృష్ణారెడ్డికి కళాశాలలో రిపోర్టు చేయాలన్నారు. మరిన్ని వివరాలకు 99639 92102 ఫోన్ నంబరులో సంప్రదించాలన్నారు.

మద్యం కేసులో.. బెయిల్ పిటిషన్లపై కౌంటర్ల దాఖలుకు గడువు

ఈనాడు - అమరావతి: మద్యం కేసులో ముగ్గురు నిందితుల బెయిల్ పిటిషన్లపై విచారణ వాయిదా పడింది. ధనుంజయరెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, బాలాజీ గోవిందప్ప దాఖలు చేసుకున్న బెయిల్ పిటిషన్లు శుక్రవారం విజయవాడలోని ఏసీబీ కోర్టులో విచారణకు వచ్చాయి. వీటిపై ప్రాసిక్యూషన్ కౌంటర్లు దాఖలు చేయాల్సి ఉంది. దీనికి గడువు కోరడంతో అంగీకరించిన న్యాయాధికారి.. ఈనెల 12కు వాయిదా వేశారు.

వైద్యురాలు దీపిక మృతిపై పారదర్శకంగా దర్యాప్తు

రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే

ఆసుపత్రి అధికారులు, పోలీసుల నుంచి వివరాలు తెలుసుకుంటున్న రాయపాటి శైలజ

సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ దీపిక ప్రతిభావంతురాలని, ఆమె మరణం వైద్య రంగానికి తీరని లోటని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం ఆమె విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులు, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె ప్రవర్తనలో ఏమైనా మార్పులు గమనించారా..? ఏదైనా ఒత్తిడి ఉందా..? అనే కోణంలో తోటి విద్యార్థులు, సహచర వైద్యులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఆమెలో ఎటువంటి అసాధారణ మార్పులు లేవని సహచరులు తెలిపారన్నారు. ఆమె శరీరంపై ఉన్న సూది గుర్తులు దేనివలన వచ్చాయనేది తెలాల్సి ఉందని తెలిపారు. నమూనాలను పరీక్షల నిమిత్తం పంపామని, ఈనివేదికలు రావడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుందన్నారు. దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. బాధితురాలి కటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. విషప్రయోగం జరిగి ఉండవచ్చనే అనుమానాలను ఆమె తోసిపుచ్చారు. దీపికతో కలిసి భోజనం చేసిన మరో జూనియర్ వైద్యురాలు ఆరోగ్యంగానే ఉన్నట్టు తెలిపారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వాంతులు నివారణకు వాడే ఇంజక్షన్ తీసుకున్నట్లు సమాచారం ఉందని, కేసు దర్యాప్తులో భాగంగా కాల్‌డేటా రికార్డ్స్, పోస్టుమార్టం నివేదికల కోసం వేచి చూస్తున్నట్టు తెలిపారు. ఫోరెన్సిక్ నివేదికలు వచ్చాక ఇది ఆత్మహత్యా లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది స్పష్టమవుతుందని వెల్లడించారు. మాచవరం పోలీసుస్టేషన్ సిబ్బంది నుంచి కూడా ఆమె వివరాలు తెలుసుకున్నారు. ఆమె వెంట ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌ఛార్జ్ సూపరింటెండెంట్ ఏడుకొండలరావు ఉన్నారు.

బాల్‌బ్యాడ్మింటన్ పోటీలకు ఎన్టీఆర్ వర్సిటీ జట్టు ఎంపిక

జట్టు సభ్యులతో ఉపకులపతి చంద్రశేఖరరావు, రిజిస్ట్రార్ సాయిసుధీర్, ఇ.త్రిమూర్తి

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: చెన్నైలోని అన్నా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 11 నుంచి 15వ తేదీ వరకు జరిగే అఖిలభారత అంతర్ వర్సిటీల మహిళా బాల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో పాల్గొనే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వవిద్యాలయం జట్టును వర్సిటీ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శి ఇ.త్రిమూర్తి శుక్రవారం వెల్లడించారు. విశ్వవిద్యాలయం ఉపకులపతి డాక్టర్ పి.చంద్రశేఖర్, రిజిస్ట్రార్ డాక్టర్ టి.సాయిసుధీర్‌లు శుక్రవారం వర్సిటీ ప్రాంగణంలో ఎంపికైన జట్టు సభ్యులకు స్పోర్ట్స్ కిట్ అందజేశారు. జట్టులో ఎన్.నాగశ్రీస్వపంతి, టి.గ్రీష్మ, జి.గీత(ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు), బీఎన్‌జీ గౌరి అన్నపూర్ణాదేవి, కె.పూజశ్రీ, కె.ఉదయలక్ష్మి(సిద్ధార్థ వైద్య కళాశాల, విజయవాడ), ఎన్.చరితారెడ్డి (డాక్టర్ పిన్నమనేని సిద్ధార్థ వైద్య కళాశాల, చిన్నఅవుటపల్లి), ఎ.జ్యోతిమణిమాల, బి.శిరీష(అనిల్ నీరుకొండ దంత కళాశాల, విశాఖపట్నం), కె.జయ సాయిశ్రీ(మహారాజ హోమియోపతి కళాశాల, విజయనగరం)లు స్థానం సాధించారు. ఈ జట్టుకు వీవీఎస్ఎం శ్రీనివాసరాజు(పీడీ, ఆశ్రం వైద్య కళాశాల, ఏలూరు) మేనేజరుగా, డీవీవీఎస్ శ్రీనివాసరావు (పీడీ, జీఎస్ఎల్ వైద్య కళాశాల, రాజమహేంద్రవరం)కోచ్‌గా నియమితులయ్యారు.

బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన యువకుడికి జైలు

కృష్ణలంక, న్యూస్‌టుడే: బాలికతో అసభ్యంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి పోక్సో కోర్టు జైలు శిక్ష, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పింది. కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలోని బాలిక(12) పాఠశాలకు వెళ్లి తిరిగొచ్చే క్రమంలో అదే ప్రాంతానికి చెందిన యువకుడు వంగల సాయి అలియాస్ యాము ప్రేమిస్తున్నానంటూ వెంటపడి వేధిస్తుండడంతో బాలిక విషయాన్ని ఇంట్లో చెప్పింది. దీంతో బాలిక తండ్రి సదరు యువకుడిని మందలించారు. అయినప్పటికీ అతని ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో కృష్ణలంక పోలీసుస్టేషన్‌లో బాలిక తండ్రి ఫిర్యాదు చేశారు. ఆమేరకు పోలీసులు యువకుడిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. 2020 జనవరి 9న నిందితుడిని అరెస్ట్ చేసి న్యాయస్థానంలో హాజరు పరిచారు. విచారణ అనంతరం నేరం రుజువైనందున నిందితుడికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.1000 జరిమానా విధిస్తూ పోక్సో కోర్టు జడ్జి వేల్పుల భవానీ శుక్రవారం తీర్పు చెప్పారు.

ఉద్యోగుల నమ్మకాన్ని వమ్ము చేయం

ఏపీ ఐకాస నేతలు బొప్పరాజు, పలిశెట్టి

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ ఐకాస అమరావతిపై ఉద్యోగులు పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా పని చేస్తామని ఐకాస ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు శుక్రవారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విజయవాడలో గురువారం నిర్వహించిన ఐకాస నాలుగో సభను జయప్రదం చేసినందుకు ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. వేల మందితో కూడిన ఉద్యోగుల భారీ ర్యాలీ, మహాసభ ద్వారా ఏపీ ఐకాసలో ఉన్న ఐక్యతను చూపగలిగామని పేర్కొన్నారు. 96 ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ఐకాస రాష్ట్ర కమిటీకి గురువారం 21 మంది కార్యవర్గంతో కూడిన కమిటీని ఎన్నుకున్నట్టు వెల్లడించారు. రెవెన్యూ శాఖకు చెందిన బొప్పరాజు నాలుగోసారి ఐకాస ఛైర్మన్‌గా, ఆర్టీసీకి చెందిన పలిశెట్టి సెక్రటరీ జనరల్‌గా రెండో పర్యాయం, సహకార శాఖకు చెందిన ఫణి పేర్రాజు సహాధ్యక్షుడిగా మూడోసారి, మున్సిపల్ శాఖకు చెందిన తిమ్మసర్తి నాగేశ్వరరావు కోశాధికారిగా తొలిసారి ఎన్నికైనట్లు తెలిపారు. కార్యవర్గంలో మిగతా 17 మందిలో పోలీసు, పీఆర్, ఆర్‌డబ్ల్యూఎస్, నాల్గవ తరగతి ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు, ప్రభుత్వ డ్రైవర్లు, ఏపీ ప్రభుత్వ డాక్టర్ల సంఘం, పశు సంవర్ధక శాఖ డాక్టర్ల సంఘం, హెడ్ మాస్టర్ల సంఘం, గ్రామ/వార్డు ఉద్యోగులు తదితర సంఘాల నాయకులు ఉన్నట్లు పేర్కొన్నారు.

(c) eenadu

ఈనాడు
అనకాపల్లి

ముగ్గురు హెచ్‌ఎంలకు నోటీసులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: జిల్లాలో ముగ్గురు ప్రధానోపాధ్యాయులపై ప్రాంతీయ సంయుక్త సంచాలకు విజయభాస్కర్ అభియోగాల పత్రాన్ని శుక్రవారం జారీ చేసినట్లు డీఈఓ గిడ్డి అప్పారావునాయుడు పేర్కొన్నారు. వీరిలో పాటిపల్లి మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ పి.పి.ఎస్.శ్రీలక్ష్మి, రాజానగరం జడ్పీ పాఠశాల హెచ్‌ఎం షేక్ రామ్ రహీం, కశింకోట జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం స్వర్ణకుమారి ఉన్నారు. ఫిర్యాదుల మేరకు కమిటీ విచారణ చేసింది. ఈ సమాచారం ప్రకారం ఆరోపణలు ఎదుర్కొంటున్న ముగ్గురు ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు ఎందుకు తీసుకోరాదో సమాధానం ఇవ్వాలన్నారు.

మార్గాల్లో ప్రత్యేక రైళ్లు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: హోలీ పండగ దృష్ట్యా మార్గాల్లో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్ కుమార్ తెలిపారు. సంబల్‌పూర్-ఈరోడ్, విశాఖ-తిరుపతి, విశాఖ-బెంగళూరు, విశాఖ-చర్లపల్లి, విశాఖ-పాలిమార్, పూరీ-పట్నా, పూరీ-ఉద్నా, భువనేశ్వర్-యశ్వంత్‌పూర్, భువనేశ్వర్-దన్‌బాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు తెలిపారు.

పోటీలతో వెలుగులోకి ప్రతిభ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. గోపాలపట్నంలోని శ్రీమురళీకృష్ణ డిగ్రీ కళాశాల ఇందుకు వేదికైంది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి, విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్, కళాశాల కరస్పాండెంట్ వి.నిరంజన్ సాయి ప్రసన్నకుమార్ బహుమతులు అందించి అభినందించారు. విద్యార్థుల్లోని ప్రతిభ వెలుగులోకి తెచ్చేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అతిథులు వివరించారు.

14లో

మాట్లాడుతున్న విశాఖ డీఈవో ప్రేమకుమార్... పోటీలకు హాజరైన విద్యార్థులు

గూడెం పట్టుపట్టి.. బడికి గూడుకట్టి!

ఒకప్పుడు విద్యను నిర్లక్ష్యం చేసే గిరిజనులు నేడు అదే విద్యకు ఎంతో ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామంలో అందరూ చేయి చేయి కలిపి శ్రమదానంతో చక్కని విద్యాలయాన్ని సమకూర్చుకుని మరికొందరికి ఆదర్శంగా నిలిచారు. ఇందుకు రోలుగుంట మండలంలోని అర్ల పంచాయతీ శివారు గడబపాలెంలోని ప్రాథమిక పాఠశాల నిదర్శనం. మండలంలోని గిరిజన పంచాయతీ అయిన అర్ల శివారు గడబపాలెంలో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు 9 మంది పిల్లలు చదువుతున్నారు. వీరికి సరైన వసతి లేక ఎన్నో అవస్థలు ఎదుర్కొన్నారు. పాఠశాల భవనం లేక ఉపాధ్యాయులు పాఠాలు చెప్పడానికి వచ్చేవారు కాదు. గతంలో సుమారు రూ. 30 లక్షల అంచనా వ్యయంతో ఓ భవనాన్ని మంజూరు చేశారు. కాని మధ్యలోనే పనులను నిలిపివేశారు. ఈ దుస్థితిని గుర్తించిన గ్రామస్థులంతా రేషన్ కార్డుకు రూ. వెయ్యి, రూ. రెండేసివేల చొప్పున నిధులను పోగుచేసి సుమారు రూ. లక్షన్నర అంచనా వ్యయంతో చక్కని షెడ్డు నిర్మించి ఇచ్చారు. ప్రస్తుతం ఇందులో పాఠశాలను కొనసాగిస్తున్నారు.

– రోలుగుంట, న్యూస్‌టుడే

గిరిజనులు నిర్మించిన విద్యాలయం

శుద్ధ దండగ!

పంటపొలాలకు ఫిల్టర్ నీరు

ఈనాడు డిజిటల్, అనకాపల్లి – న్యూస్‌టుడే, పాయకరావుపేట పట్టణం

మూడు నియోజకవర్గాలకు దాహార్తి తీర్చేందుకు ఏర్పాటు చేసిన మెగా ప్రాజెక్టు లక్ష్యం నీరుగారుతోంది. రూ. కోట్లు ఖర్చు చేసి ఏర్పాటు చేసిన బృహత్తర పథకం ఫలితం బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. వేల గృహాలకు చేరాల్సిన మంచి నీరు వృథాగా పోతోంది. ఫిల్టర్ చేసిన నీటిని పంటపొలాలకు వదిలేస్తున్నారు. ఈ దందా గత కొన్నాళ్లుగా బహిరంగానే జరుగుతున్నా.. అధికారులు కనీసం పట్టించుకోవడం లేదు. పర్యవేక్షణ సక్రమంగా లేకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

మెగా తాగునీటి పథకంలో భాగంగా నక్కపల్లి మండలం ఉద్దండపురంలో పెద్ద శ్రీతం సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. అప్పట్లోనే దీనికి దాదాపు రూ. 51 కోట్లు ఖర్చుయించారు. నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేట మండలాల్లోని ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నది దీని లక్ష్యం. గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా పనులు అసంపూర్తిగా కొన్నేళ్లు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి అనిత ప్రత్యేక చొరవ తీసుకున్నారు. మరిన్ని నిధులు మంజూరు చేయించడంతో పనులు వడివడిగా సాగుతున్నాయి.

కాలువలు తవ్వి.. పంపులతో తోడి..: ఈ మెగా ప్రాజెక్టులో లక్షల లీటర్ల జలాలు శుద్ధి అవుతూ ఉంటాయి. వాస్తవానికి దీని సామర్థ్యంతో 80 గ్రామాలకు పైగా తాగునీరు అందించవచ్చు. కానీ.. అన్ని గ్రామాలకు పైపు లైన్లు వేయకపోవడంతో పది గ్రామాలకు మాత్రమే అందుతోంది. జలాలు పుష్కలంగా అందుబాటులో ఉండటంతో ఇక్కడి నుంచి పక్కనే ఉన్న పంటభూములకు చేరేందుకు వీలుగా రోడ్డుకు ఒకవైపు కాలువలను ఏర్పాటు చేసుకున్నారు. ఇందులో నుంచి నీటిని మోటార్లతో తోడి కొబ్బరి, మామిడి, ఇతర పంటలకు వినియోగిస్తున్నారు. ఫలితంగా లక్షలాది రూపాయలు ఖర్చు చేసిన నీరు వృథాగా పక్కదారి పడుతోంది.

పర్యవేక్షణ కరవు: అక్కడ పనిచేస్తున్న సిబ్బందిని నీరు వృథా ఎందుకు అవుతుందని ప్రశ్నిస్తే.. పైపులకు సంబంధించిన వాల్వ్‌లు దెబ్బతినడంతో వృథా అవుతోందని చెబుతున్నారు. కొన్నాళ్ల క్రితం ఇక్కడ డీఈగా పనిచేసిన ఆనంద్.. ఎస్.రాయవరంలోని పెట్టుగోళ్లపల్లిలో ఓ మంచినీటి ట్యాంక్ నాసిరకంగా నిర్మించారు. ప్రారంభానికి వెళ్లే సమయానికి లీకులు ఏర్పడటంతో.. మంత్రి అనిత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో డీఈని కలెక్టర్ సస్పెండ్ చేశారు. దీంతో ఇన్‌ఛార్జి డీఈని నియమించారు. అయినా.. నీటి పథకాన్ని పర్యవేక్షణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో క్షేత్రస్థాయి సిబ్బంది ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారు.

మంచినీటి ప్రాజెక్టు నుంచి బయటకు వదులుతున్న శుద్ధనీరు

■ **పరిశీలిస్తాం..:** తాగునీటి ప్రాజెక్టు నీరు వృథా అవుతుందనే విషయం నా దృష్టికి రాలేదు. వెంటనే క్షేత్రస్థాయి సిబ్బంది పంపించి పరిశీలిస్తాం. కావాలనే నీటిని మళ్లిస్తే.. చట్టపరంగా చర్యలు తీసుకుంటాం. – జయరాం, డీఈ, ఆర్‌డబ్ల్యూఎస్, నక్కపల్లి

ఇక అన్నీ శుభ ఘడియలే!

కలెక్టరేట్, న్యూస్‌టుడే: మాఘమాసం శుభ ముహూర్తాలతో జిల్లా వ్యాప్తంగా సందడి వాతావరణం నెలకొంది. ఈ మాసం శుభప్రదం కావడంతో ఎక్కువగా శుభ కార్యక్రమాలు చేయడానికి ఆసక్తి చూపిస్తారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాలు, ప్రారంభోత్సవాలు, నిశ్చితార్థాలు, శంకుస్థాపనలు ఇలా ఒక్కటేంటి అన్నింటా శుభముహూర్తాలతో సందడి నెలకొంది. ఆరు నెలలపాటు ముహూర్తాలు ఉండడం విశేషం. ఇప్పటికే అన్ని కల్యాణ మండపాలు బుకింగ్ అయ్యాయి. జిల్లావ్యాప్తంగా వేల సంఖ్యలో పెళ్లిళ్లు జరగనున్నాయి. శుభ ముహూర్తాలతో పురోహితులు, మంగళ వాయిద్యాలు, రజకులు, విద్యుత్తు, వేదిక అలంకరణ, మైక్‌సెట్లు, విందు భోజనాలు, షామియానా, బంగారం, వెండి, ఆభరణాల తయారీ, వస్త్ర దుకాణాలు, నిత్యావసరాలు తదితరాలకు గిరాకీ ఏర్పడనుంది. పూలు, పండ్లు, దండలు, కళాకారులు ఇలా వివిధ వృత్తుల వారికి చేతి నిండా పని దొరకనుంది. ముఖ్యంగా జూన్‌నెలలో వేల సంఖ్యలో జంటలు ఏకంకానున్నాయి. ■ ఆగస్టు నుంచి అక్టోబరు వరకు చాతుర్మాసం, శూన్యమాసం వల్ల ముహూర్తాలు లేవు. దీంతో ఈ మూడు నెలలు శుభ కార్యాలకు బ్రేకులు పడనున్నాయి. తిరిగి నవంబరు, డిసెంబరు నెలలో మళ్లీ మహూర్తాలు రానున్నాయి.

శుభ ముహూర్త తేదీలివే!
- ఫిబ్రవరి : 19 నుంచి 21 వరకు, 24–26
- మార్చి : 1, 3, 4, 7–9, 11, 12
- ఏప్రిల్ : 15, 20, 21, 25–29
- మే : 1, 3, 5–8, 13, 14
- జూన్ : 3–7, 10–12 21–27, 29
- జులై : 1, 6, 7, 11

ఆటాపాటా.. మాకెదురే లేదంట!

పోటీల్లో విభిన్న ప్రతిభావంతుల సత్తా

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: మాలో సత్తా ఉంది. మేమేం తక్కువ కాదు.. మా ప్రతిభను చూడండి అంటూ దివ్యాంగ బాలలు సత్తా చాటారు. చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక రంగాల్లో రాణించేలా ప్రభుత్వం చూపుతున్న చొరవను అందిపుచ్చుకున్నారు. విద్య, సమగ్ర శిక్షా విద్యావిభాగం ఆధ్వర్యంలో విభిన్న ప్రతిభావంతులకు మొదటిసారిగా అనకాపల్లిలోని శంకరన్ హాల్‌లో శుక్రవారం కళలు, సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. వీటికి జిల్లాలోని 24 భవిత కేంద్రాల నుంచి 275 మంది విద్యార్థులు హాజరయ్యారు. సత్తా చాటారు. సోలో, గ్రూప్ డ్యాన్స్, చిత్రలేఖనం, పాటలు, పెయింటింగ్, స్కిట్, ఫ్యాన్సీ డ్రెస్ పోటీల్లో ప్రతిభ చాటారు. ప్రదర్శనను జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావు నాయుడు ప్రారంభించారు. విద్యార్థులతో కలిసి థింసా నృత్యం చేసి వీరిని అభినందించారు. జిల్లా సహిత విద్యా సమన్వయకర్త బి. రామకృష్ణ పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

చిత్రాలు గీస్తున్న దివ్యాంగ బాల బాలికలు

ఆకట్టుకున్న దివ్యాంగ బాలల వేషధారణ

గంజాయి గుప్పు

చిన్నప్యాకెట్లుగా విక్రయాలు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లిలో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి అమ్మకాలు సాగుతున్నాయి. మన్యం నుంచి గంజాయిని తీసుకొచ్చి స్థానికంగా చిన్న చిన్న ప్యాకెట్లుగా విక్రయిస్తున్నారు. వీటి ధర తక్కువగా ఉండడంతో యువత అలవాటు పడుతున్నారు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లో గంజాయి తాగుతూ పట్టుకున్న వారిని పోలీసులు ఆరా తీస్తుండగా అనకాపల్లిలో కొనుగోలు చేస్తున్నట్లు చెబుతున్నారు. జిల్లాకు చెందిన వారే కాకుండా విశాఖపట్నానికి చెందిన వారు కూడా ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తున్నారు. ఇటీవల ఓ కళాశాల వద్ద పట్టుబడిన నిందితుల నుంచి సమాచారం రాబట్టగా... పట్టణంలోని కృష్ణాపురానికి చెందిన ఒకరి నుంచి కొనుగోలు చేసినట్లు చెప్పారు. పోలీసులు గాలిస్తున్నారని తెలిసి అమ్మకందారుడు పరారయ్యాడు. అనకాపల్లిలోని అండర్‌బ్రిడ్జి సమీపాన ఒక మహిళ యువతకు గంజాయిని ప్యాకెట్లు విక్రయిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఆ మహిళను పట్టణ పోలీస్‌స్టేషన్‌కు రప్పించి హెచ్చరించినా మార్పు రాలేదు. ఇటీవల కాలంలో అచ్యుతాపురం, పరవాడలలో గంజాయి తాగుతూ పట్టుబడిన యువకుల సమాచారంతో ఆ మహిళను అరెస్ట్ చేశారు. పట్టణంలో క్రమేపీ ఇలా చిన్నప్యాకెట్లుగా విక్రయాలు సాగిస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది.

తాగే వారిపైనా కేసులు: గంజాయికి అలవాటు పడిన యువకులను గుర్తిస్తున్న పోలీసులు వీరితో ఈ అలవాటు మాన్పించేందుకు అనకాపల్లిలో వ్యసన విముక్తి కేంద్రానికి తీసుకొచ్చి కౌన్సెలింగ్ ఇచ్చి మందులు అందిస్తున్నారు. ఇటీవల ఓ యువకుడికి గంజాయి వ్యసనం మాన్పించారు. ఇంతకాల అమ్మకాలు చేస్తున్న వారిపై కేసులు పెడుతూ.. తాగే వారిని చూసీచూడనట్లు వ్యవహరించేవారు. ఇక నుంచి తాగేవారిపైనా కేసులు పెట్టాలని నిర్ణయించారు. నిందితులకు రెండేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గంజాయి తాగితే శిక్ష తప్పదనే ప్రచారం చేస్తున్నారు.

ప్రత్యేక నిఘా: గంజాయిని ప్యాకెట్ల రూపంలో తయారు చేసి అమ్మకాలు చేస్తున్న వారిపై ప్రత్యేక నిఘా పెట్టాం. అండర్‌బ్రిడ్జి సమీపంలోని మహిళను అరెస్ట్ చేశాం. ఇంకా ఎక్కడెక్కడ అమ్మకాలు జరుగుతున్నాయనే దానిపై నిఘా పెట్టాం. వీటి అమ్మకాలపై సమాచారం అందిస్తే వివరాలు గోప్యంగా ఉంచి విచారణ చేస్తాం. – ప్రేమ్‌కుమార్, అనకాపల్లి పట్టణ సీఐ

30 వేల మట్టి నమూనాల సేకరణ

అనకాపల్లి, న్యూస్‌టుడే: 'మట్టి పరీక్షలకు అనుగుణంగా పంటలు సాగు చేసుకోవాలి. ఎరువులు వేసుకోవాలి. అప్పుడే వ్యవసాయంలో పెట్టుబడి ఖర్చులు తగ్గించి అధిక దిగుబడులు సాధించవచ్చు'.. ఇదీ ప్రతి రైతు సదస్సులో వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పేమాట. గతంలో ఏటా క్రమం తప్పకుండా తెదేపా సర్కారు సకాలంలో మట్టి పరీక్షలు చేసి వాటి ఫలితాలను రైతులకు అందించేది. వైకాపా ప్రభుత్వ హయాంలో అయిదేళ్లూ వీటి జోలికి పోలేదు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే మట్టి పరీక్షలు చేపట్టాలని ఆదేశించింది.

● ప్రకృతి వ్యవసాయం చేసే ముందు భూమిలో సారం ఏమేరకు ఉంది తర్వాత ఏవిధంగా ఉందో తెలుసుకుంటారు. జిల్లాలోని రైతు సేవా కేంద్రాల ద్వారా నమూనాలను సేకరిస్తారు. నమూనాల ఫలితాలు ఖరీఫ్ సాగుకు ముందే ఇవ్వాలని భావిస్తున్నారు. నత్రజని, పొటాష్, భాస్వరంతో పాటు మరో 9 సూక్ష్మధాతు పోషకాలను పరీక్షిస్తారు.

● గతేడాది జిల్లాలో రెండు దఫాలుగా 43,852 మట్టి పరీక్షలు పూర్తి చేశారు. ఈ ఏడాది 30 వేల మట్టి నమూనాలను సేకరించాలని నిర్ణయించారు. ప్రకృతి వ్యవసాయం చేయాలని ఆసక్తి ఉన్న రైతుల భూముల్లో ముందుగా వీటిని సేకరిస్తున్నారు. ఇప్పటికే 650 నమూనాలు సేకరించినట్లు జిల్లా వ్యవసాయాధికారిణి ఎం. ఆశాదేవి తెలిపారు. మార్చి 25లోపు సేకరణ పూర్తి చేసి, పరీక్ష ఫలితాలను భూసార పరీక్ష పత్రం రూపంలో రైతులకు అందిస్తామని తెలిపారు.

కాబోయే అమ్మ ఆరోగ్యానికి ఆసరా!

నక్కపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలోని గర్భిణుల్లో ఎక్కువగా కనిపించే ఆరోగ్య సమస్య రక్తహీనత. తగినంత పోషకాహారం తీసుకోకపోవడంతో పెద్ద సంఖ్యలో గర్భిణులు రక్తహీనతతో బాధపడుతున్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కోసం ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్‌సీఎం) ఇంజక్షన్లను గర్భిణులకు ఇవ్వాలని నిర్ణయించింది.

ఆరోగ్య కేంద్రం వివరం	ఏడాదికి జరిగే కాన్పులు (సుమారు)
ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు(46)	15200
సామాజిక ఆసుపత్రులు (8)	10200

గర్భిణులకు ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందిస్తోంది. కానీ పలు కారణాలతో చాలామంది వీటిని సక్రమంగా వినియోగించుకోవడం లేదు. ఫలితంగా రక్తహీనత బారిన పడుతున్నారు. దీనివల్ల కాన్పు సమయంలో తల్లీబిడ్డల ప్రాణానికే ప్రమాదం. కాన్పు తర్వాత రక్తం బాగా తక్కువగా ఉన్నవారికి ప్రభుత్వాసుపత్రుల్లో ఐరన్ సుక్రోజు సూదిమందు వేసేవారు. బాలింతలు ఆసుపత్రికి ఎక్కువ సార్లు రాకపోకలు సాగించడం కష్టంగా ఉండటంతో సమస్య పరిష్కారంలో భాగంగా ఏడాది కిందట వైద్య, ఆరోగ్య శాఖ పెద్ద ఆసుపత్రుల్లో ఎఫ్‌సీఎం ఇంజక్షన్లను అందుబాటులో ఉంచింది. ఈ ఇంజక్షన్ ధర బయట మార్కెట్‌లో ఒక్కోటి రూ. 1500 వేల వరకు ఉంటోంది. ప్రైవేటు ఆసుపత్రుల్లో వీటికి రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు వసూలు చేస్తున్నారు. ఈ ఇంజక్షన్ ఒకటి రెండు సార్లు వేయించుకుంటే తద్వారా రక్తహీనత సమస్యకు త్వరగా పరిష్కారం లభిస్తుంది.

ఇంతవరకు బాలింతలకు మాత్రమే ఇస్తున్న ఎఫ్‌సీఎం ఇంజక్షన్లను ప్రభుత్వం గర్భిణులకూ ఇవ్వాలని నిర్ణయించింది. వీరికి కూడా అవసరాన్ని బట్టి ఇచ్చేలా చర్యలు చేపట్టింది. ప్రస్తుతం జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 55 ఉండగా, ఇందులో 46 చోట్ల మాత్రమే కాన్పులు జరుగుతున్నాయి. జిల్లా, ఏరియా ఆసుపత్రి సహా సామాజిక ఆరోగ్య కేంద్రాలు ఎనిమిది ఉన్నాయి. ఏటా వీటన్నింటి పరిధిలో 25 వేలకు పైగా కాన్పులు జరుగుతున్నాయి. తాజా నిర్ణయంతో వందలాది మంది గర్భిణులకు మేలు చేకూరనుంది. ఇంజక్షన్ అవసరమైన గర్భిణులను తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్‌లలో సమీప ఆసుపత్రికి తరలించే సదుపాయాన్ని ప్రభుత్వం కల్పించింది.

వైద్యపరీక్షల కోసం నక్కపల్లి ఆసుపత్రికి వచ్చిన గర్భిణులు



పూర్తి ఆదేశాలు రాగానే: రక్తహీనత త్వరగా తగ్గేందుకు ఎఫ్‌సీఎం ఇంజక్షన్లు ఎంతగానో ఉపకరిస్తున్నాయి. ఎవరైనా సరే పోషకాహారాన్ని సరిపడా తీసుకుంటే మందులు, ఇంజక్షన్ల అవసరం ఉండదు. ఆహారంపై శ్రద్ధ పెట్టకపోతేనే రక్తహీనత ఇతర అనారోగ్య సమస్యలు వస్తుంటాయి. ఈ దిశగా ప్రతిఒక్కరూ ఆలోచించాలి. ప్రభుత్వ నిర్ణయంతో గర్భిణులకు చాలా మేలు జరుగుతుంది. పూర్తిస్థాయి ఆదేశాలు రాగానే వీరికి ఇంజక్షన్లు ఇస్తాం.
– డాక్టర్ ఎస్.శ్రీనివాసరావు, డీసీహెచ్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు వెలమ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' వెలమ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని రత్నమాల రెసిడెన్సీలో ఉన్న 'ఈనాడు' కార్యాలయం వేదికగా కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం, ఫిబ్రవరి 07న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 08న) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపొచ్చు. –న్యూస్‌టుడే, విశాఖపట్నం

తెలుగు భాష పరిరక్షణకు 'మండలి' విశేష కృషి

విశాఖపట్నం, న్యూస్‌టుడే: ప్రపంచ తెలుగు మహాసభలను మొదటిసారిగా తీసుకొచ్చిన వ్యక్తి మండలి వెంకటకృష్ణారావు అని, ఆయన తెలుగు భాషను పరిరక్షించడం కోసం విశేష కృషి చేశారని స్పీకర్ అయ్యన్నపాత్రుడు కొనియాడారు. విద్యావ్యవస్థ కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. శుక్రవారం విశాఖపట్నం కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ, రైటర్స్ అకాడమీ, గాంధీ కళాక్షేత్రం అవనిగడ్డ సంయుక్త ఆధ్వర్యంలో మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

అయ్యన్నని సత్కరిస్తున్న నిర్వాహకులు

పది పరీక్ష ఫీజు చెల్లింపు గడువు 12

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఈ ఏడాది మార్చిలో జరగనున్న పదో తరగతి పరీక్ష ఫీజును తత్కాల్ ద్వారా వెయ్యి రూపాయల అదనపు రుసుంతో చెల్లించేందుకు ఈ నెల 12 వరకు గడువు పెంచినట్లు జిల్లా విద్యాశాఖాధికారి గిడ్డి అప్పారావునాయుడు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రెగ్యులర్ విద్యార్థులతో పాటు గతంలో పరీక్ష తప్పిన విద్యార్థులు www.bseap.org వెబ్‌సైట్ ద్వారా చెల్లించవచ్చన్నారు.

కె.కోటపాడులో జాబ్‌మేళా 10న

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగ కల్పనలో భాగంగా కె.కోటపాడు అయ్యన్న డిగ్రీ కళాశాలలో ఈనెల 10న జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు ఈ సంస్థ అధికారి ఎన్.గోవిందరావు ఓ ప్రకటనలో తెలిపారు. 20 బహుళజాతి కంపెనీలతో జరిగే జాబ్‌మేళాకు పదో తరగతి, ఐటీఐ, డిప్లమా, డిగ్రీ, పీజీ చదువుకొని, 18 నుంచి 40 ఏళ్ల వయస్సు ఉన్న యువతీ, యువకులు పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ వివరాలను https:///naipunyam.ap.gov.in వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. ఉదయం 9 గంటలకు హాజరుకావాలన్నారు. వివరాలకు 79811 02224 నంబర్‌ను సంప్రదించాలన్నారు.

గట్టు గుటుక్కు!

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: శారదా నది గట్టు ఆక్రమణ చెరకు చిక్కి తరిగిపోతోంది. కొత్తూరు పంచాయతీ పరిధిలోని ముత్రాసుకాలనీ ప్రభుత్వ పాఠశాల వెనుక సర్వే సంఖ్య 583/7/ఏ ఉన్న జిరాయితీని ఆనుకొని శారదానది పడమట గట్టు ఉంది. దీనిని ఆక్రమించి పక్కాగా నిర్మాణాలు చేస్తున్నారు. పంచాయతీ సిబ్బంది హెచ్చరించినా తమకేం అడ్డు అన్నట్టు వ్యవహరిస్తున్నారు. గతంలో నది గట్టు లారీలు వెళ్లడానికి సరిపడే విధంగా ఉండేది. నేడు నడిచి వెళ్లడానికి కూడా వీలులేనంత చిన్నదైపోయింది. గట్టు బలహీనం కావడంతో పాటు కొన్నిచోట్ల ఆనవాలు లేకుండా పోవడంతో వర్షాలు పడినా, నదిలో నీరు అధికంగా వచ్చినా శారదానగర్, ముత్రాసుకాలనీ, దేవీనగర్, ఇస్లాంపేట, కొత్తూరు తదితర ప్రాంతాలకు ముంపు సమస్య ఎదురవుతోంది. అధికారులు విచారణ చేసి శారదానది గట్టుపై నిర్మాణాలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

★ శారదానది పడమట గట్టుపై అక్రమ నిర్మాణాలు తమ దృష్టికి వచ్చాయని పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు తెలిపారు. పనులు నిలిపివేయాలని కోరినా ఖాతరు చేయకుంఆడ నిర్మాణం కొనసాగిస్తున్నారని చెప్పారు. ఇక్కడి పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లానని... జలవనరులు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి పూర్తి స్థాయిలో సర్వే చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు.

శారదానది గట్టు ఒడ్డున నిర్మాణం

అన్నదాతల అరచేతిలో డిజిటల్ సేవలు



చరవాణికి వచ్చిన సమాచారం చూపుతున్న రైతు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: అన్నదాత అరచేతికి డిజిటల్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. కేంద్రం ఈ-పంట నమోదు యాప్ తాజాగా నవీకరించింది. దీంతో ఇప్పుడు ఈ-కేవైసీతో రైతుల చరవాణిలకు మూడు ఎస్ఎంఎస్‌లు (సంక్షిప్త సమాచారం) అందుతున్నాయి. ఇవి ఈ-పంట నమోదు పూర్తి చేసేందుకు ఉపకరిస్తున్నాయి. దీనిలో ఇప్పుడు జిల్లా రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచి సేవలను వేగవంతం చేస్తోంది. వ్యవసాయ అధికారులు, సిబ్బంది పొలాల వద్దకు ఎప్పుడు వచ్చేది తదితర అన్ని విషయాలు అన్నదాతలకు వీటి ద్వారా తెలియజేసి ప్రకియ పూర్తి చేస్తున్నారు. పంట వివరాల నమోదులో సంతృప్తి చెందకుంటే ఆ విషయాన్ని సైతం ఫోన్‌లోనే ఫిర్యాదు చేసే వెసులుబాటు కల్పించారు.

★ ఇప్పటివరకు ఈ విధానంలో రైతులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సిబ్బంది, అధికారులు పొలాలకు ఎప్పుడు వచ్చేది ముందుగా తెలియడం లేదు. ఆ సమయంలో ఏ కారణం చేతనైనా అందుబాటులో లేకుంటే కర్షకులకు పనుల వాయిదాతో అవస్థలు తప్పడం లేదు. పంట వివరాలు నమోదు పూర్తయిన తర్వాత చివరిగా మాత్రమే కర్షకుల చరవాణికి ఆ విషయం ఎస్ఎంఎస్‌తో స్పష్టమవుతోంది. దీనిపై అభ్యంతరాలుంటే అవి తెలపడానికి అవకాశం లేక అయోమయానికి గురవుతున్నారు. యాప్ నవీకరణతో ఈ సమస్యలకు తెరపడింది.

★ యాప్‌లో తీసుకువచ్చిన మార్పులతో ఇప్పుడు ఓటీపీ, ఈ-కేవైసీలు తప్పనిసరి చేశారు. రైతు సేవా కేంద్రాల (ఆర్ఎస్‌కే) ఇన్‌ఛార్జులు ముందుగానే ఏ సర్వే నంబరు పొలాల్లో ఈ-పంట నమోదు చేపడుతారన్న సమాచారంపై షెడ్యూల్‌ను యాప్‌లో పొందుపరుస్తున్నారు. దీని ప్రకారం రైతులను సిద్ధంగా ఉంచేలా వారికి ఎస్ఎంఎస్‌లు చేరుతున్నాయి.

★ జిల్లాలో ప్రస్తుత రబీలో 45 వేల రైతుల పంటలు సాగవుతున్నాయి. వీటి ఈ-పంట నమోదు ఇప్పుడు కొత్త విధానంలో అమలవుతోంది. ఇప్పటికే 15 వేల మందికి మూడు ఎస్ఎంఎస్‌లు చేరవేసే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి జిల్లా రెండో స్థానంతో గుర్తింపు తెచ్చుకుంది. మొదటి ఎస్ఎంఎస్‌లు ఏకంగా 2.37 లక్షల సర్వే నంబర్లకు చెందిన రైతులకు అందజేశారు. ఎక్కడా ఏ రైతు నుంచి అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. ఇదే కాకుండా సిబ్బందితో నిమిత్తం లేకుండా 125 మంది అన్నదాతలు ఎవరికి వారే స్వయంగా ఈ-పంట నమోదుకు వీలుగా యాప్ రిజిస్ట్రేషన్లు పూర్తి చేసుకున్నారని జిల్లా వ్యవసాయాభివృద్ధి అధికారిణి **ఎం.ఆశాదేవి** తెలిపారు.

(c) eenadu

ఎయిడ్స్ నివారణపై అవగాహన తప్పనిసరి

కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఎయిడ్స్ వ్యాధి నివారణపై మరింత అవగాహన పెంచేలా ఐసీటీఎస్ సేవలు అందిస్తుందని కలెక్టర్ విజయకృష్ణన్ పేర్కొన్నారు. కలెక్టరేట్ వద్ద శుక్రవారం ప్రభుత్వం సమకూర్చిన సంచార ఐసీటీఎస్ వాహనాన్ని ఆమె జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ కౌన్సెలింగ్, నిర్ధారణ పరీక్షలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. వ్యాధి వ్యాప్తి తగ్గించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈ వాహనంలో కౌన్సిలర్, ల్యాబ్ టెక్నీషియన్, అటెండర్, డ్రైవర్ విధులు నిర్వహిస్తారన్నారు. వ్యక్తిగత గోప్యతకు పూర్తి భద్రత ఇస్తారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మరింత మందికి

సంచార వాహనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ విజయకృష్ణన్

సేవలు చేరువ అవుతాయన్నారు. దిశ క్లినిక్ సర్వీసెస్ అధికారి స్పందన మాట్లాడుతూ హైరిస్క్ జనాభా ఉన్న ప్రాంతాల్లో ఈ వాహనం సేవలు అందిస్తుందన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖాధికారిణి హైమావతి, డీటీఏటీవో స్వప్న, ఎన్‌జీఓ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇళ్లకు పరిహారం చెల్లించేందుకు అంచనాలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఎస్ఈజెడ్ భూసేకరణలో లాలంకోడూరు శివారు సీతపాలెం గ్రామకంఠంలో ఉన్న ఇళ్లకు నష్టపరిహారం చెల్లించేందుకు రెండు రోజులుగా అంచనాలు వేస్తున్నారు. మొత్తం 56 నివాసాలు ఉన్నాయని వీఆర్వో సూరిబాబు చెప్పారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు జేఈ ఎస్.పద్మిని, రెవెన్యూ సిబ్బంది ఇళ్ల కొలతలు తీసుకుని నమోదు చేస్తున్నారు. నిర్వాసితుల ఇళ్లకు పరిహారం చెల్లించాకే గ్రామాన్ని ఖాళీ చేయిస్తామని తహసీల్దారు ఎ.శ్రీనివాసరావు చెప్పారు. సీతపాలెం, కృష్ణంపాలెం నిర్వాసితులకు పునరావాసం కల్పించేందుకు పంచదార్లలో కొండవాలు ప్రాంతంలో 25 ఎకరాలు కేటాయించామన్నారు. పునరావాసానికి కేటాయించిన స్థలాన్ని ఏపీఐఐసీకి అప్పగించడంతో లేఅవుట్ నిర్మించే పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు.

ఇంటి కొలతలు నమోదు చేస్తున్న జేఈ పద్మిని, సిబ్బంది

జైలు నుంచి సీపీఎం నేత విడుదల

నక్కపల్లి, న్యూస్‌టుడే: సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు శుక్రవారం జైలు నుంచి విడుదలయ్యారు. ఈయనపై కలెక్టర్ పీడీ యాక్టు పెట్టడంతో డిసెంబరు 24న పోలీసులు అరెస్టు చేసి విశాఖ కేంద్ర కారాగారానికి పంపించారు. అప్పటి నుంచి ఆయన జైలులో ఉన్నారు. ఆయనపై పెట్టిన పీడీ యాక్టు చెల్లదంటూ న్యాయస్థానం స్పష్టం చేయడంతో జైలు నుంచి విడుదలైనట్లు సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు కె.లోకనాథం తెలిపారు. కారాగారం బయట అప్పలరాజుకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, నేతలు ఎం.జగ్గునాయుడు, బి.గంగారావు, ఆర్.కె.ఎస్.వి.కుమార్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఎస్.రాయవరం మండలం ధర్మవరంలో నివాసానికి చేరుకున్నారు.

అప్పలరాజుకు స్వాగతం పలుకుతున్న రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు

సమయం సద్వినియోగమే విజయానికి మార్గం

విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమకుమార్ ◆ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని, ఇతర వ్యాపకాలతో సమయాన్ని వృథా చేయకుండా.. సద్వినియోగం చేసుకోవాలని విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ సూచించారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం గోపాలపట్నం శ్రీమురళీకృష్ణ డిగ్రీ కళాశాలలో 'ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి' పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో జరిగిన పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ ఒకప్పుడు ప్రతిభ చాటాలన్నా కనీస అవకాశాలు లేవని, 'ఈనాడు' ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఇటువంటి పోటీలు నిర్వహిస్తుండటంతో విద్యార్థులకు మంచి అవకాశం కలుగుతోందన్నారు. శ్రీ మురళీకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.నిరంజన్ సాయిప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశంలో శ్రద్ధ చూపితే విజయాలు వెన్నంటే వస్తాయని, తల్లిదండ్రులు కోరుకున్న విధంగా ప్రతి ఒక్కరు ఆశించిన స్థాయిలో ఎదగాలన్నారు.

విజేతలు వీరే...

వ్యాసరచన: ప్రథమ: బి.మౌనిషారెడ్డి(9వ తరగతి, నారాయణ స్కూల్, నర్సీపట్నం); **ద్వితీయ:** ఎస్.లోహిత(10వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పాయకరావుపేట); **తృతీయ:** ఎస్.మెహర్ లక్ష్మి(10వ తరగతి, కేవీఎస్ఆర్ సిటీ హైస్కూల్, అనకాపల్లి).

చిత్రలేఖనం: ప్రథమ: పి.సాయిశివతేజ (10వ తరగతి, నారాయణ స్కూల్, నర్సీపట్నం); **ద్వితీయ:** ఎస్.రేష్మ(9వ తరగతి, శ్రీవిజేత స్కూల్, మధురవాడ); **తృతీయ:** కె.మంజుశ్రీ(8వ తరగతి, సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్, పాయకరావుపేట).

ఉపన్యాసం: ప్రథమ: ఎం.అమృత (9వ తరగతి, విద్యార్థి ఇంగ్లిష్ మీడియం స్కూల్, అనకాపల్లి); **ద్వితీయ:** ఎస్.భువనేశ్వరి(9వ తరగతి, ప్రియాంక విద్యోదయ స్కూల్, అక్కయ్యపాలెం, విశాఖ); **తృతీయ:** కె.హారిక(10వ తరగతి, పెన్ స్కూల్, డాబాగార్డెన్స్, విశాఖ)

క్విజ్: ప్రథమ: ఎన్.భరద్వాజ్(9వ తరగతి, శ్రీప్రకాశ్ స్కూల్, పాయకరావుపేట); **ద్వితీయ:** ఎం.పార్థనాగచైతన్య (10వ తరగతి, జీవీఎంసీ స్కూల్, అనకాపల్లి); **తృతీయ:** కె.కార్తికేయ(10వ తరగతి, పెన్‌స్కూల్, డాబాగార్డెన్స్, విశాఖ).

ఆత్మస్థైర్యం పెరిగింది: పాఠశాల స్థాయిలో విద్యార్థులకు 'ఈనాడు' నిర్వహిస్తున్న పోటీలతో నాలో ఆత్మస్థైర్యం మరింత పెరిగింది. విద్యావంతులుగా ఎదిగేందుకు ఈ తరహా పోటీలు దోహద పడతాయి. -ఎం.అమృత

ఎదిగేందుకు దోహదం: అందరితో కలిసి పోటీల్లో పాల్గొనడం వల్ల నాలో భయం పోయింది. ఆలోచనాశక్తితో పాటు అనేక అంశాలపై అవగాహన పెరిగి జీవితంలో ఎదిగేందుకు ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయి. -ఎస్.భువనేశ్వరి

ఆనందంగా ఉంది: చిన్నతనం నుంచే పోటీలంటే ఇష్టం. చదువుతో పాటు పలు రకాల పోటీల్లో పాల్గొన్నా. నాకు ఇష్టమైన దినపత్రిక 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొని బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది. -ఎస్.భరద్వాజ్

సామాజిక అంశాలపై అవగాహన తప్పనిసరి

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు తరగతి గదిలో ఉపాధ్యాయులు బోధించే పాఠాలతోపాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగి ఉండాలని ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అన్నారు. కొక్కిరాపల్లి గురుకుల పాఠశాలను శుక్రవారం సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రతి సబ్జెక్టుపై విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. దృష్టి లోప నివారణ కార్యక్రమంలో భాగంగా పాఠశాల, కళాశాల విద్యార్థులకు కంటి అద్దాలను ఉచితంగా అందించారు. వైద్యులు నిహారిక, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు. రూ.40 లక్షలతో రుక్మిణీపురం-నాయనమ్మ పాలెం సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. పోతిరెడ్డిపాలెం గ్రామ సంఘంలో ఎగ్‌కార్టు స్టాల్‌ను ప్రారంభించారు. ఎంపీపీ రాజాన శేషు, తెదేపా, జనసేన అధ్యక్షులు యిత్తంశెట్టి సన్యాసినాయుడు, బొద్దపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొక్కిరాపల్లి గురుకుల విద్యార్థినులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయకుమార్

అభివృద్ధి పనులు వేగవంతం

ఎలమంచిలి, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులు వేగవంతం చేసి ఆదర్శ మున్సిపాలిటీగా మారుద్దామని మున్సిపల్ ఛైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి అన్నారు. ఎలమంచిలి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఆమె అధ్యక్షతన పాలకవర్గ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. చెత్తపై ప్రజల నుంచి ఫిర్యాదులు రాకుండా ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వీధి దీపాల నిర్వహణ మెరుగుపరచాలన్నారు. ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. అనంతరం ఆర్థిక సంఘం నిధులతో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై చర్చించారు. అన్ని వార్డులకు నిధుల కేటాయించాలన్నారు. కౌన్సిలర్లు తమ సమస్యలు వివరించారు. క్రీడామైదానాన్ని మురుగు నీటిశుద్ధి ప్లాంట్‌కు కేటాయించ వద్దని తెరువుపల్లి గ్రామస్థులు ఛైర్‌పర్సన్‌కు వినతిపత్రం అందించారు.

మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రమాకుమారి

రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక

ఎంపికైన క్రీడాకారులతో అసోసియేషన్ ప్రతినిధులు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక శుక్రవారం అచ్యుతాపురంలో జరిగాయి. అనకాపల్లి జిల్లాలో వివిధ పాఠశాలల నుంచి 120 మంది బాలబాలికలు ఈ పోటీలకు హాజరయ్యారు. బాలుర, బాలికల జట్లు రెండింటిలోనూ కె.కోటపాడు మండలం చౌడువాడ విజేతగా నిలిచింది. బాలుర జట్టులో సిద్ధార్థ ఈ-టెక్నో పాఠశాల ద్వితీయస్థానం, ఎం.జగన్నాథపురం విద్యార్థులు తృతీయ స్థానం పొందారు. బాలికల విభాగంలోనూ ఎం.జగన్నాథపురం ద్వితీయస్థానం, అచ్యుతాపురం కైట్స్ విద్యావిహార్ పాఠశాల విద్యార్థులు తృతీయ స్థానంలో నిలిచారు.

13 నుంచి గుంటూరులో..

ఉత్తమ ప్రతిభ చూపించిన 24 మందిని ఈనెల 13, 14 తేదీల్లో గుంటూరులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేసినట్లు శిక్షకుడు వెంకట్ తెలిపారు. జిల్లా రగ్బీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు కూండ్రపు వెంకునాయుడు, అధ్యక్షుడు డాక్టర్ ఎస్.ఎన్.వి.జగదీశ్, కార్యదర్శి వెంకట్, వర్కింగ్ ప్రెసిడెంట్ రెడ్డి గణేష్, సంయుక్త కార్యదర్శి డాక్టర్ అడిగర్ల సుధీర్ పాల్గొన్నారు.

షష్ఠిపూర్తి మహోత్సవ శుభాకాంక్షలు
నేడు షష్ఠిపూర్తి మహోత్సవం జరుపుకుంటున్న ఆదర్శ దంపతులైన మీకు మా హృదయపూర్వక శుభాకాంక్షలు.
శ్రీ ఆడారి రామకృష్ణ (బుజ్జి) గారు
శ్రీమతి తులసీదేవి దంపతులు
మీ అన్నయ్య, వారి కుటుంబ సభ్యులు
బండారు సత్తిబాబు Retd. Teacher - సత్యవతి
మతాల పి. సంఘమిత్ర
అప్పల వెంకట సత్యనారాయణ
సింగంపల్లి శాంతి స్వరూప - కృష్ణనాయుడు
గుడిశెట్టి అశోక్ - రాజ్యలక్ష్మి
గుడిశెట్టి ప్రదీప్ చైతన్య

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ఈ క్రింది చిట్ గ్రూపులు మా అనకాపల్లి బ్రాంచి వద్ద లభించును

చిట్ (గ్రూపు)	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT A	50	3,000	1,50,000
FT N	40	12,500	5,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎం. సుధీర్ గారిని సంప్రదించగలరు.
మొబైల్ నెం.లు 80082-46969, ల్యాండ్‌లైన్: 08924-224988

ఆరిన ఆశల దీపం

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన కారు

ఒకరు మృతి, ముగ్గురికి గాయాలు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురు గాయపడినట్లు ఎస్సై భీమరాజు తెలిపారు. ఆ వివరాలివీ.. వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీకి చెందిన ఈర్ల అనిల్‌కుమార్ (30) మెడ్‌టెక్‌జోన్‌లోని ఓ కంపెనీలో స్టోర్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు అప్పికొండ శ్రీరామ్‌నగర్‌కు చెందిన కె.పవన్ కుమార్, దరిమిరెడ్డి అప్పారావు అలియాస్ మధు, ఈర్ల సతీష్‌లతో కలిసి గురువారం రాత్రి పరవాడ మండలం మరిశవానిపాలెం పండగకు వచ్చారు. అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో కలపాక వైఎస్ఆర్ కూడలి వద్దకు చేరుకునే సరికి కారు అదుపుతప్పి ఓ చెట్టును బలంగా ఢీకొట్టి పక్కనున్న కాలువలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో కారు నడుపుతున్న అనిల్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను పరవాడలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అనిల్‌కుమార్‌కు గతేడాది అక్టోబరులో వివాహమైంది. పెళ్లి జరిగిన నెలల వ్యవధిలోనే అతడు మృతి చెందడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు. తమకు అన్ని విధాలా అండగా ఉంటాడనుకున్న వ్యక్తి తిరిగిరానిలోకాలకు వెళ్లిపోవడంతో వారి వేదన వర్ణనాతీతం. మృతుడికి భార్య ప్రియాంక, తల్లిదండ్రులు, సోదరి ఉన్నారు. కారు ముందుభాగం బాగా దెబ్బతింది. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రి మార్చురీలో పోస్టుమార్టం జరిగాక పోలీసులు మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

బంగారం చోరీ కేసులో ఇద్దరి అరెస్టు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: ఆటోలో తిరుగుతూ ప్రయాణికుల బంగారు నగలు, విలువైన వస్తువులను అపహరించే ఇద్దరు దొంగలను నర్సీపట్నం పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. సీఐ గఫూర్ తెలిపిన వివరాల ప్రకారం.. అనకాపల్లికి చెందిన గాడి సత్యవతి, షేక్ బాషా ఆటో అద్దెకు తీసుకుని గొలుసు చోరీలకు పాల్పడుతుంటారు. బాషా ఆటో నడుపుతాడు. సత్యవతి వెనుక సీట్లో కూర్చుని ప్రయాణికులను మాటల్లో పెట్టి విలువైన వస్తువులను అపహరిస్తుంటుంది. నర్సీపట్నానికి చెందిన దేవాడ త్రివేణి గత నెల 31న అనకాపల్లి వెళ్లారు. తిరిగి నర్సీపట్నం చేరుకున్న ఆమె బస్టాండ్ ఎదుట ఆగి ఉన్న ఆటో ఎక్కారు. ఇంటికి వెళ్లి చూడగా చేతి సంచిలోని 60 గ్రాముల బంగారు నగలు కనిపించలేదు. బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన సీఐ గఫూర్ కానిస్టేబుళ్లు నాని, నరేంద్ర, సతీష్‌కుమార్‌ను బృందంగా ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. తుని రహదారిలో శుక్రవారం ఆటోలో వెళ్తున్న ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్టు చేశారు. వీరి నుంచి రెండు గాజులు, రెండుపేటల గొలుసు, చెవిదిద్దులు స్వాధీనం చేసుకున్నారు. విలువైన వస్తువులతో ఆటోల్లో ప్రయాణించే సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని సీఐ సూచించారు.

పోలీసులకు పట్టుబడిన నిందితులు

తాళం వేసిన ఇంట్లో చోరీ

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని తురకలపూడిలో చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఓ ఇంట్లో చొరబడి బంగారు నగలు, వెండి వస్తువులు అపహరించుకుపోయారు. గ్రామానికి చెందిన తోకల రాము కుటుంబం సంక్రాంతి పండగ తర్వాత కూలి పనుల కోసం చెన్నై వలస వెళ్లింది. ఇంటి తలుపులు తెరిచి ఉండటం పక్కన ఉన్న వారు గమనించి రాముకు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వారు చెన్నై నుంచి శుక్రవారం ఇంటికొచ్చారు. బీరువాలో వస్తువులన్నీ చెల్లాచెదురుగా పడి ఉండటం, రెండు తులాల నాంతాడు, మూడు జతల వెండి పట్టీలు, వెండి భరిణె కనిపించలేదని బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీం సిబ్బంది వేలిముద్రలు సేకరించారు. ఎస్సై శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికెన్ ధరలు (కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్రాగ్
ఫారం గేటు	125	117
లైవ్	152	137
డ్రెస్డ్	220	244
స్కిన్‌లెస్	251	254

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

FLAT FOR SALE

AUTONAGAR

1000 Sft East & West facing Flat for sale at Mindi Village, Nr. BHPV Vijayadurga Colony. Flat cost 33 Laks. Ph: 9951316250.

GAJUWAKA

కూర్మన్నపాలెం MVVపార్క్ గేటెడ్ కమ్యూనిటీ E/F 2 BHK 895 Sft., 8th ఫ్లోర్ D-బ్లాక్, ఫ్లాట్ నెం.814, టూవీలర్ పార్కింగ్-2, 32L అమ్మకం. 7075553377

KURMANNAPALEM

3BHK 1223 Sft. 3 Yrs. Old S/W Facing with Cupboards, Lift, Car Parking, Vadlapudi, Near Sivalayam, VEPZ Road. 9949701827.

MURALINAGAR

New 2 B.H.K flat for sale at Madhavadhara near East park E\F, car parkg & lift availble. Ph: 9855321992

3BHK, 2210 sft East Facing F/10 2400 sft West Facing F/3 & 4 Flats for Sale @ Hema Abodes Pvt Ltd, Birla Junction, Muralinagar, VSP. Ph: 9885553333, 7036553333

N A D

2BHK 940 Sft S/F (UDS 35 Sq.yd) Car parking, Sampat Enclave NAD Jn., Subramanyam Swamy Temple Ct : 9441101303.

SIRIPURAM

1.16 CR Siri Avenue Apartment 3BHK N/F 1375 Sft UDS 46 Sqy Jos Alukas Jewellery Road Opp Sampath Vinayaka Swamy Temple. 9849352323.

SUJATHANAGAR

3BHK with modern wood work, E/F, 1350 sft 6yrs old, 100ft Road 50L & 2BHK 1060 sft, W/F 2yrs old 38L ✆7997274447, 8639168165.

YENDADA

MK One Seaview Luxury Flat 2350 Sft. 14th Floor West Facing Flat for Sale at Yendada, VSP. ✆ 8074879185, 7093508848.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121Sq. yards నార్త్, ఈస్ట్ కార్నర్ రెండు అంతస్తులు, మంచి లోకేషన్, మంచి రెంట్స్ వస్తాయి. తక్షణమే అమ్మకానికి ✆9885824528.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ANAKAPALLI

అనకాపల్లి బుచ్చెయ్యపేట రోడ్‌కి దగ్గరలో అతి తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. ✆ 9866022961.

అనకాపల్లి RTC కాంప్లెక్స్ దగ్గర AMAL కాలేజ్ వెనుక 162 గ॥ N/F పంచాయతీ లేఅవుట్‌లో ప్లాటు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ 6302888458

ATCHYUTAPURAM

అచ్యుతాపురం టు గాజువాక మెయిన్ రోడ్డు ఫేసింగ్ కమర్షియల్ బిట్ 20 సెంట్లు భూమి సుమారు 960 గజాలు అమ్మకమునకు కలదు. Cell: 9393271777.

BHOGAPURAM

CMR Gold Fields @ Savaravelli Jn. towards Sun Ray Resort Road Premium Plots E/N Facing 251, 267, 402, 533 Sq.Yds. 8309646918.

Plots for sale in Prime area exactly opposite to Bhogapuram Airport in Redcarpet North facing 471 sq.yds and 266 sq.yds. contact: 9848605355

VMRDA Apprvd. Plots in Ayinada, Korada, Kothavalasa & Bhogapuram Nr to Beach & Airport with Bank Loan. Cont: 9030762360.

భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు అతి దగ్గరలో హైవేకు 2KM లో కేవలం 6.5 లక్షలకు ఇళ్ల స్థలాలు అమ్మకంనకు కలవు. ఫోన్: 7660080270.

CHODAVARAM

SS Vally A. కొత్తపల్లి K. కోటపాడు దగ్గర 23 ఎకరాల లేఅవుట్‌లో 145 చ॥గ॥ 521 Plots అమ్మకానికి కలదు. Ph.: 8977612333.

KOTHAVALASA

13,500/- కే గజం కొత్తవలస జంక్షన్‌కి కేవలం 1KM లో ఉడా అప్రూవ్డ్. వెంటనే ఇల్లు కట్టుకునేలా ఇళ్ళ స్థలం అమ్మకం. ✆ 9652635807.

SABBAVARAM

PLOTS FOR SALE
సబ్బవరం: V.V. రామారావు VUDA లే-అవుట్ కాలనీలో 433.33 గజాలు, 40 ఫీట్ రోడ్స్, 2 స్థలాలు, ఈస్ట్ ఫేసింగ్‌లో వెంటనే అమ్మబడును.
CONTACT 9542166678

SIMHACHALAM

VUDA LP 200Sqyds N/F 40ftRoads at SRPuram Near Adavivaram to Sontyam Road, Rdy to Build House Rate PerSqy. 23000/- Rate Per Sqy.23,000/- Bank Loan Available. ✆9346109000

TAGARAPUVALASA

"Vizag-Vizianagaram" Tagarapu Valasa, near Avanti College 603 N/E Corner Plot for Sale Sq.Yd, Rs.25000/- Also Available for Lands Layout Purpose we buy Plots and Lands Around Vizag-Vizianagaram. Cont: 9849356645.

GENERAL

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 5,55,555/- (1 BHK, రెయిన్‌డాన్స్ & పూల్) MNR స్పేస్, 9393120181, 7675873076

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

2600 Sq.Ft. Commercial Space for Sale. Near Madhavadhara VUDA Colony Corner Building. Near 48 Last Bus Stop, Vizag. Now receiving Rs.70,000/- Month Rent. ✆ 8143099665.

డాబా గార్డెన్స్ నందు 1000 చ.గ.ల గోడౌన్స్ అమ్మకమునకు కలదు. Ph: 7337231537

LEASE/ RENT

GENERAL

Long Lease/Rent 5000 Sft. with Shed, 2 Floors Building with Shop, Near to Highway B Block, Autonagar, Vizag. Ph: 9949082222, 9949775504, 9437783111

WANTED

GENERAL

WANTED
One Independent Building for School purpose or old School setup in front of big road within main city of Vizag.
Contact Ph: 94408 78272

JOBS

We are Hiring 1. Telecaller- Full Time BIM ERA is looking for Experienced with at Least 1Year Exp. ✆ 9133665544.

Wanted Cashier-1 Waiters -5, Stall Boys-5, Captain-1 to work at Subbaiahgaru Hotel, Vizag. Contact (✆): 8919836717.

VBC On TV News Channel Req News Readers-2, Reporters-3, Content Writers-3, Video Editor-1 Dwarakanagar, VSP. ✆ 9032535228

Wanted*BPO Trainer *Logistics Trainer *MS Office, Tally Trainer *English & Softskills, Trainer @ srikalash Rushikonda 8074349460

Require Accountant-Male only. Qlf: B.Com., M.Com., MBA(Finance) Salary 15K-20K(Negotiable) Job @ Madhurawada, Job Role-Tally, Prime, E-Invoicing, M.S.Office, GST TDS. Walk-In: Sat-Sunday. 9942323499. 10AM-1PM.

WANTED
BTAH, Gajuwaka, Vizag.
1. SUPERVISORS Mechanical for Dumpers
2. WELDERS
3. ELECTRICIAN for Dumpers
4. MECHANICS for Loaders & Excavators
5. SUPERVISORS (STORE) for Dumper Spares
9966228132

WORKSHOP CALL
"CAREER OPPORTUNITY IN REPUTED BANK & FINANCIAL SERVICES - TRAINING PROVIDED"
LOOKING FOR STABLE INCOME + LONG TERM CAREER
Join our career opportunity workshop designed for career restart, Retired but not tired officials, Educated House wives and anyone intrested in finance and wealth creation.
BENEFITS:
Flexible working opportunity
Unlimited income potential
Career as an financial Partner
Stock market basics & fundamentals
Certifications included
HAND HOLDING AND MENTORSHIP PROVIDED
CAD LABS, R&B Jn., NAD Jn., VSP
7036416761

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైవ్స్ టెలీకాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు *బ్రాంచ్ మేనేజర్స్, *టీమ్‌లీడర్స్ & టెలీకాలర్స్ (F) జీతం+కమీషన్ ఇవ్వబడును. Ph.: 7075301602

VZM మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పనిచేయుటకు జనరల్‌సర్జన్, గైనకాలజిస్ట్, ENT, రేడియాలజీ, న్యూరాలజీ& స్టాఫ్‌నర్స్ కావలెను. C:9440193650, 9440181635.

హౌస్‌కీపింగ్ మహిళలు జగదాంబకి దగ్గరగా మరియు MVPకి దగ్గరగా ఉన్నవారు కావలెను. జీతం: 12 వేలు. సంప్రదించండి. Ph: 8885555513.

Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు,ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. 9989765615, 9912208283

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సిబ్బంది కావలెను. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు, టీచర్స్, బిజినెస్‌వారు. Ph: 7893938040, 9553529529.

Rks ఫౌండేషన్‌లో పనిచేయుటకు GNM B.Sc నర్సు అనుభవంగల స్టాఫ్, 20 వేలు జీతం & వార్డ్‌బాయ్స్, ఆయాలు. జీతం 15 వేలు, ఫుడ్, అకామిడేషన్ ఫ్రీ. సికింద్రాబాద్- 9676532323.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

ప్రముఖ FMCG సంస్థలో పనిచేయుటకు ఫ్రెషర్స్ (M) సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ఆకర్షణీయమైన జీతం, పెట్రోల్, ఇన్సెంటివ్. ✆ 8897455789, 9390918114

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ లీడర్స్ మరియు టెలీకాలర్స్ కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Con: 9030542929.

కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు * కంప్యూటర్ ఆపరేటర్ (F) * సూపర్‌వైజర్ * ఆఫీస్‌బాయ్ * సర్వెంట్స్ కావలెను. వాట్సాప్: 9949129054, 9347473257.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ ఆంధ్రలో చేపడుతున్న న్యూప్రాజెక్ట్స్ ముఖ్యంగా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్, విజయనగరం అయినాడ జంక్షన్ గ్రేటర్ కమ్యూనిటీ లేఅవుట్ ప్రాజెక్ట్స్ కొరకు వైజాగ్ సీతమ్మధార ఆఫీస్‌నందు వర్క్ చేయుటకు మేనేజర్స్ కావలెను. M/F, వయస్సు: 30+ డిగ్రీ, రిటైర్డ్, వి.ఆర్.యస్, ఎనీ బిజినెస్ పర్సన్స్, హౌస్‌వైవ్స్ అర్హులు. పార్ట్/ఫుల్‌టైం జాబ్+కమీషన్ 1,60,000/-+ మంత్లీ ట్రావెల్‌బిల్స్ ఇవ్వబడును. 7330811149

BPO కాల్‌సెంటర్‌లో వాయిస్, నాన్‌వాయిస్, చాట్‌ప్రోసెస్ నెట్‌వర్కింగ్, ఎనీక్వాలిఫికేషన్ below 45 Yrs. ✆ 8341177761, 8019647888.

FACULTY/ TEACHERS

Wanted Teachers for KG to 7th Class Maths, Schience, Hindi, English, Social, Chinnamusidiwada Cont: 9110723438, 9573968872.

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ Female కావలెను. ఇంటర్/ డిగ్రీ, జీ॥ 8K. 9AM to 6PM. 9848577745/ 9666694545

DRIVERS

సీతమ్మధారలోని ప్రముఖ కంపెనీ నందు ఆటోగేర్ కార్లు నడుపుటకు 5 సం॥లు అనుభవం గల డ్రైవర్ కావలెను. Ct: 9355558899.

ENGINEERING

We Are Hiring - Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

MEDICAL

Wanted Female Pharmacist (B Pharmacy) for Kameswari Medicals, Gopalapatnam, Visakhapatnam. Cont: 9393031193.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

రాజా: చిదంబరం గారు రామచంద్ర: సుమతీ శతకం వెంకటేశ్వర: హని సత్యనారాయణ స్క్రీన్1: అనగనగా ఒకరాజు, స్క్రీన్2: యుఫోరియా పర్తిసాయి: మన శంకర వరప్రసాద్‌గారు షిర్డిసాయి: విత్‌లవ్ అచ్యుతాపురం: శ్రీబాలాజీ విలేజ్ సినిమా స్క్రీన్-1: మన శంకర వరప్రసాద్‌గారు స్క్రీన్-2: అనగనగా ఒకరాజు

శిక్షణ తరగతులకు పేట నాయకులు

పాయకరావుపేట, నక్కపల్లి, న్యూస్‌టుడే: మంగళగిరి తెదేపా కార్యాలయంలో నిర్వహించిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాపునకు పాయకరావుపేట నాయకులు వెళ్లారు. కాపు కార్పొరేషన్ డైరెక్టర్ పెదిరెడ్డి చిట్టిబాబు, నాటక అకాడమీ డైరెక్టర్ పలా విలియంకేరీ, నియోజకవర్గ కన్వీనరు కొప్పిశెట్టి వెంకటేష్, నేతలు జానకి శ్రీను హాజరయ్యారు. బూత్‌ల వారీగా ఉన్న సమస్యల పరిష్కారానికి 90 రోజుల కార్యాచరణ ఇచ్చారని నాయకులు తెలిపారు.

ఆవలో కొత్త అందాలు

కొండకర్ల ఆవ ప్రకృతి సోయగాలు ప్రకృతి ప్రేమికులను కట్టిపడేస్తున్నాయి. విశాలంగా పరుచుకున్న ఆవ నీటి మీద పచ్చని తామరాకుల మధ్య తెల్లటి గడ్డి పువ్వులు విరబూసి ఆవకు కొత్త అందాలను తీసుకొచ్చాయి. శీతాకాలం సూర్యోదయం, సంధ్య సమయాల్లో సూర్యుని కిరణాలు తెల్లటి పువ్వులపై పడటాన్ని చూడటానికి వేలాదిమంది వరస కడుతున్నారు. పచ్చని ఆకుల సమ్మేళనం తెల్లని పూలతో అలంకరించిన వేదికలా మార్చింది. – న్యూస్‌టుడే, అచ్యుతాపురం

జీఎస్టీ రద్దుపై హర్షం

పాయకరావుపేట: సాగునీటి సంఘాలు చేపట్టే పనులపై జీఎస్టీ రద్దు చేయడంపై తెదేపా మండల శాఖ అధ్యక్షుడు చించలపు ప్రదీప్, మురా కాలువ అధ్యక్షుడు రామారావు హర్షం వ్యక్తం చేశారు. వారు ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయంతో ఎంతో మేలు జరుగుతుందన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు సూచనలు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీఓ మీనాకుమారి ఆదేశించారు. మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. రోజూ వీధులు శుభ్రంగా ఉండేలా పనులు చేయాలని తెలిపారు. ఉప ఎంపీడీఓ సత్యనారాయణ, ఏఓ రమేష్‌బాబు పాల్గొన్నారు.

వీబీఎస్ఏ బిల్లు రద్దుకు డిమాండ్

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్ శిక్ష అధిష్ఠాన్ (వీబీఎస్ఏ) బిల్లును వెంటనే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బి.బాబ్జీ, జి.ఫణీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. సంఘ ప్రతినిధులు, విద్యార్థులతో కలిసి శుక్రవారం ప్రధాన మార్గాల్లో ర్యాలీ నిర్వహించి బిల్లు ప్రతులను దహనం చేశారు. జగదీష్, అజయ, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తూ, అణగారిన వర్గాలకు అండగా నిలవాలని ఐద్వా కేంద్ర కమిటీ సభ్యురాలు వై.సత్యవతి పిలుపునిచ్చారు. అనకాపల్లి సీపీఎం కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలన్నారు. జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి.మాణిక్యం, డీడీ వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

తెదేపా నేత మృతికి సంతాపం

మునగపాక: తెదేపా సీనియర్ నాయకుడు బీలా లక్ష్మణరావు మృతిపట్ల శుక్రవారం మాజీ ఎంపీ పప్పల చలపతిరావు, ఆ పార్టీ పరిశీలకులు బొండా జగన్ సంతాపం ప్రకటించారు. మునగపాకకు చెందిన లక్ష్మణరావు రోడ్డు ప్రమాదంలో గురువారం మృతి చెందారు. మునగపాక వచ్చిన నేతలు మృతదేహంపై తెదేపా జెండా కప్పి అంతిమయాత్ర నిర్వహించారు. జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, మండల పార్టీ అధ్యక్షుడు పెంటకోట విజయ, నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరి గడ్డితో ట్రాక్టర్ తొట్టె దగ్ధం

ఎస్.రాయవరం: ఎస్.రాయవరంలో విద్యుత్తు తీగలు తగిలి శుక్రవారం సాయంత్రం వరి గడ్డి ట్రాక్టర్ తొట్టె దగ్ధమైంది. ఎస్.రాయవరం నుంచి గడ్డి లోడ్‌తో ఉప్పరాపల్లి వైపు వెళ్తున్న ట్రాక్టర్‌కు విద్యుత్తు తీగలు తగిలి మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తమై ఇంజిన్ వేరుచేశారు. మరో ట్రాక్టర్‌తో పక్కనున్న పొలాలోకి కాలిపోతున్న ట్రాక్టర్ తొట్టెని తోయించారు. నక్కపల్లి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలు అదుపు చేశారు.

జోన్ సూపరింటెండెంట్‌గా అప్పలనాయుడు

అనకాపల్లి, న్యూస్‌టుడే: జీవీఎంసీ అనకాపల్లి జోన్ సూపరింటెండెంట్‌గా పూసి అప్పలనాయుడు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. పెందుర్తి జోన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా ఈయన పదోన్నతి పై ఇక్కడికి వచ్చారు. ఐదేళ్లుగా రెవెన్యూ అధికారి కె.రామం ఇన్‌ఛార్జిగా ఉండేవారు.

రూ. కోటి పరిహారం చెల్లించాలి

నక్కపల్లి: హెటెరోలో స్లాబు కూలి మృతిచెందిన చిరంజీవి కుటుంబానికి రూ. కోటి పరిహారం చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎం.రాజేశ్ డిమాండ్ చేశారు. గాయపడిన వ్యక్తికి మెరుగైన వైద్యం అందించాలన్నారు.

మేమున్నామని.. భయం వద్దని

'పది' విద్యార్థులకు అకడమిక్ బృందం సూచనలు

పాయకరావుపేట, న్యూస్‌టుడే

పదో తరగతిలో శతశాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా విద్యాశాఖ ప్రయత్నిస్తోంది. ఇప్పటికే విద్యార్థులను రైజింగు, షైనింగు స్టార్లుగా విభజించి బోధన చేస్తున్నారు. అంతేగాక వీరు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా పరీక్షలను దీటుగా ఎదుర్కొనేలా తీర్చిదిద్దేందుకు అధికారులతో కూడిన బృందాలు జిల్లా అంతటా పర్యటిస్తున్నాయి. వీరంతా పరీక్షలు ఏవిధంగా రాయాలనే అంశాలపై చక్కటి సూచనలిస్తూ భయం వద్దంటూ భరోసానిస్తున్నారు.

విద్యార్థులకు సూచనలిస్తున్న అధికారులు

» జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ఈ ఏడాది 15,250 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. వీరికి డిసెంబరు ఆరు నుంచి ప్రత్యేకంగా పునశ్చరణ తరగతులు ప్రారంభించారు. స్టడీ అవర్లు, రోజువారీ పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈనెల తొమ్మిది నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే దిశగా అధికారులు దృష్టి సారించారు.

» మార్చి 16వ తేదీ నుంచి నిర్వహించనున్న పబ్లిక్ పరీక్షల్లో చదువుల్లో వెనుకబడిన విద్యార్థులు రాణించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేశారు. జిల్లా విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో అన్ని మండలాలకు అకడమిక్ మానిటరింగు బృందాలను పంపిస్తున్నారు. జిల్లా ఉప విద్యాశాఖాధికారి, ఎంఈఓ-1, 2, సబ్జెక్టుల్లో మంచి నైపుణ్యం ఉన్న ఉపాధ్యాయులను ఈ బృందంలో చేర్చారు.

ఏడు పరీక్షలు..

ఈ ఏడాది పబ్లిక్ పరీక్షలు ఏడు సబ్జెక్టులకు పరీక్షలు నిర్వహించనున్నారు. గణితం, భౌతిక, జీవశాస్త్రం తదితర సబ్జెక్టుల్లో 8 మార్కులు, 2 మార్కుల్లో ముఖ్యమైన ప్రశ్నలను చదివిస్తున్నారు. పటాలు గీయడం, సాంఘికశాస్త్రంలో మ్యాప్ పాయింటింగు, ఒక మార్కు ప్రశ్నలు బాగా చదివేలా ప్రోత్సాహిస్తున్నారు. లెక్కల్లో గ్రాపు గీయడాన్ని సాధన చేయిస్తున్నారు.

» వీరంతా నిత్యం పాఠశాలలకు సందర్శిస్తూ ఉపాధ్యాయులతో విద్యార్థుల నైపుణ్యాలపై చర్చిస్తున్నారు. అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తున్నారు. వారిలో భయాన్ని పోగొట్టే విధంగా తర్ఫీదు ఇస్తున్నారు.

శతశాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా..

వంద రోజుల ప్రణాళికను పక్కాగా అమలు చేస్తున్నాం. విద్యార్థుల్లో పురోగతి బాగుంది. ప్రతి రోజూ అడకమిక్ మానిటరింగు బృందం పాఠశాలలకు వెళుతున్నాయి. సందేహాలను నివృత్తి చేస్తున్నారు. శతశాతం ఉత్తీర్ణత సాధించాలన్నదే లక్ష్యం. – అప్పారావు, జిల్లా విద్యాశాఖాధికారి

వాహనదారుల కళ్లల్లో మసి

ఇటుక బట్టీల ఏర్పాటులో నిబంధనలు అమలు కావడం లేదు. రహదారుల పక్కన బట్టీలు ఉండకూడదనే నియమాన్ని అధికారులు అమలు చేయడం లేదు. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు. మండలంలోని సీతారాంపురం, ఒడ్డిమెట్ట నుంచి గుంటపల్లి వెళ్లే దారిలోనూ, పాల్తేరు సమీపంలోనూ, నక్కపల్లి, ఎస్.రాయవరం మండలాల్లోనూ ఇటుక బట్టీలు ఉన్నాయి. ఇవన్నీ రోడ్డుకు దూరంగా నిర్వహించుకోవాలి. రహదారుల పక్కనే ఉండటం వల్ల పెద్ద ఎత్తున దూళి, పొగ కమ్ముకుంటోంది. కళ్లలోకి ఇటుక కాల్చిన బూడిద పడుతుండటంతో ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోందని వాపోతున్నారు. వాస్తవానికి ఇటుకబట్టీ ఏర్పాటుకు ఇండస్ట్రియల్ రిజిస్ట్రేషన్, లైసెన్సు తీసుకోవాలి. పంచాయతీల నుంచి నిరభ్యంతర పత్రం పొందాల్సి ఉంది. ఇవేమీ లేకుండానే బట్టీలు నిర్వహిస్తున్నారు. అధికారులు స్పందించి నిబంధనలు యజమానులు పాటించేలా చర్యలు చేపట్టాల్సి ఉంది. – న్యూస్‌టుడే, పాయకరావుపేట

సీతారాంపురం రోడ్డు పక్కన ఇటుక బట్టీ

నూకాలమ్మ మాలధారణ ప్రారంభం

మునగపాకలో గౌరీ పరమేశ్వరులు

అనకాపల్లి, న్యూస్‌టుడే: అనకాపల్లి నూకాలమ్మ మాల ధారణ కార్యక్రమం శుక్రవారం ప్రారంభించారు. ఈనెల 14న ఉత్సవమూర్తితో పట్టణంలో ఘటాల ఊరేగింపు నిర్వహిస్తామని మాల ధారణ సంఘ వ్యవస్థాపకులు పొలిమేర శ్రీను తెలిపారు. ఛైర్మన్ పీలా నాగశ్రీను, ఈవో యళ్ల శ్రీధర్, ధర్మకర్తలు పాల్గొన్నారు. నూకాలమ్మను తితిదే సభ్యుడు వై.శాంతారామ్ కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: గోకులపాడులో ఆంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. అర్చకులు స్వామివారికి పూజలు, హోమం నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయ ప్రాంగణంలో న్నసమారాధన నిర్వహించారు. స్వామివారిని తెదేపా మండల అధ్యక్షుడు అమలకంటి అబద్ధం, కొరుప్రోలు సహకార సంఘం ఛైర్మన్ గుర్రం రామకృష్ణ, మాజీ సర్పంచులు అద్దేపల్లి నూకినాయుడు, మాలెం బాబ్జీ దర్శించుకున్నారు.

లింగాపురం అడవి రాజుల ఆలయం వద్ద భక్తులు

కోటవురట్ల: గ్రామాల్లో అడవి రాజుల బాబు జాతర నిర్వహించారు. రాజగోపాలపురం, లింగాపురం, కె.వెంకటాపురం, కొడవటిపూడి, పాములవాక, యండపల్లి, తిమ్మాపురం, సన్యాసిరాజుపాలేనికి చెందిన భక్తులు, తోటల్లోని అడవిరాజులబాబు ఆలయాలకు జాతరగా తరలి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అక్కడే వంటలు చేసుకొని సామూహిక విందు చేశారు.

మాల ధరిస్తున్న భక్తులు.. చిత్రంలో ఎమ్మెల్యే కొణతాల

కశింకోట: సుందరయ్యపేట విశాఖ డిస్టిలరీ కర్మాగారం ఆవరణలో వినాయక మందిర వార్షికోత్సవాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కర్మాగారం ఎండీ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉదయం అభిషేకాలు నిర్వహించారు.

మునగపాక: మునగపాకలో గౌరీపరమేశ్వరుల మహోత్సవం శనివారం నిర్వహిస్తున్నారు. సాయంత్రం విగ్రహాన్ని ప్రత్యేక రథంపై నెలకొల్పి గ్రామవీధుల్లో ఊరేగిస్తారు.

ఆత్మవిశ్వాసమే ఆయుధం

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఏ రంగంలో రాణించాలన్నా ఆత్మవిశ్వాసమే ఆయుధమని జిల్లా సాంఘిక సంక్షేమ షెడ్యూల్డు కులాల సాధికారిత అధికారి సంక్షేమాధికారి రామానందం పేర్కొన్నారు. పట్టణంలోని బాలికల వసతి గృహం ఆవరణలో నక్కపల్లి, ఎస్.రాయవరం, పాయకరావుపేటలకు చెందిన వసతి గృహాల్లోని పదోతరగతి విద్యార్థులకు ప్రేరణ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రణాళికాబద్ధంగా చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. చిన్న వయసు నుంచే లక్ష్యాలను నిర్దేశించు కోవాలన్నారు. వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు. మండల విద్యాశాఖాధికారులు రమేష్‌బాబు, జాన్‌ప్రసాద్, సహాయ సాంఘిక సంక్షేమాధికారి పి.శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు భవాని, శ్రీనివాసరావు, సంక్షేమాధికారులు నాగార్జున, వరలక్ష్మి, రాజు, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా సాంఘిక సంక్షేమాధికారి రామానందం

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: పాయకరావుపేట బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కంటి వైద్య నిపుణుడు బొండా వెంకట్రావు చేతులమీదుగా వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దృష్టి సమస్యలతో బాధపడుతున్న వారిని గుర్తించి కళ్లద్దాలు సరఫరా చేశామని తెలిపారు. ప్రధానోపాధ్యాయిని భవాని, రవికుమారి, శ్యామ్, మీనా తదితరులు పాల్గొన్నారు.

కళ్లద్దాలు అందుకున్న విద్యార్థులతో నేత్ర వైద్యుడు వెంకట్రావు, ఉపాధ్యాయులు

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో పెదగుమ్ములూరు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. గతంలో ఇక్కడి విద్యార్థులకు నిర్వహించిన నేత్ర వైద్య పరీక్షల్లో బోర్డుపై అక్షరాలు స్పష్టంగా కనిపించలేని 15 మంది విద్యార్థులు కళ్లద్దాలు అవసరమని నేత్ర వైద్యుడు వెంకట్రావు గుర్తించారు. దీంతో శుక్రవారం విద్యార్థులకు కళ్లద్దాలు అందజేశారు.

సమస్యల పరిష్కారానికి హామీ

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: త్వరితగతిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం వివిధ వర్గాల నుంచి వినతులు స్వీకరించారు. పార్టీ ఎల్లప్పుడూ ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో ఆర్టీఓగా ఎంపికైన అనకాపల్లి మండలం కొత్తూరు నరసింగరావుపేటకు చెందిన గొల్లవిల్లి భరత్ కుమార్‌ను ఎమ్మెల్యే అభినందించారు. తల్లిదండ్రులు, గ్రామానికి మంచి పేరు తెచ్చారని కొనియాడారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో తమ సమస్యలపై ప్రస్తావించాలని అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగశేషు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందించారు.

ఆక్రమణల తొలగింపు

పాయకరావుపేట: నర్సీపట్నం రోడ్డు కూడలి వద్ద ఉన్న ఆక్రమణలను శుక్రవారం తొలగించారు. 'ఈనాడు'లో గురువారం 'ఖాళీ జాగా.. వేసెయ పాగా' శీర్షికన కథనంతో గురువారం అధికారులు ఆక్రమణదారులకు తాఖీదులు జారీ చేశారు. దీంతో దుకాణదారులంతా శుక్రవారం స్వచ్ఛందంగా దుకాణాల తొలగింపు చేపట్టారు.

శత శాతం ఉత్తీర్ణతకు చర్యలు

కోటవురట్ల: కె.గొట్టివాడ ప్రాథమిక, జల్లూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను జిల్లా అకడమిక్ బృందం సభ్యులతో కలిసి ఉప విద్యాశాఖ అధికారి పెన్నాడ అప్పారావు శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులతో తెలుగు, ఆంగ్లం, గణితం పుస్తకాలు చదివించారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లా అకడమిక్ ఫోరం సభ్యులు నరేష్, నాగన్నదొర, అచ్చారావు, ఎంఈఓ రామారావు, హెచ్ఎం శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

నక్కపల్లి: మానవాలపాలెంలో ఎంఈఓ కె.నరేశ్ విద్యార్థుల స్టడీ అవర్స్ శుక్రవారం పరిశీలించారు. తల్లిదండ్రులు ఇళ్ల వద్ద విద్యార్థులకు సానుకూల వాతావరణం కల్పించాలన్నారు. పిల్లలను టీవీ, సెల్‌ఫోన్‌ల వినియోగానికి దూరంగా ఉంచాలన్నారు.

పుస్తకాలు చదివిస్తున్న అధికారులు

ఆర్టీసీ సిబ్బందికి అవగాహన

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రజా రవాణా అధికారి ప్రవీణ, పట్టణ ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ ఆర్టీసీ సిబ్బందికి జాగ్రత్తలు వివరించారు. శుక్రవారం జరిగిన డ్రైవర్లు, కండక్టర్లు పాల్గొన్నారు.

12 నుంచి శివరాత్రి వేడుకలు

కొత్తూరు (అనకాపల్లి): అనకాపల్లి ఉమా రామలింగేశ్వరస్వామి ఆలయంలో 12 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తామని ఆలయ కమిటీల ప్రతినిధులు బీశెట్టి జగన్, బుద్ధ భగవాన్, పలకా కాసులు తెలిపారు. ఆలయంలో శుక్రవారం గోడ, కరపత్రాలను విడుదల చేశారు.

భవన నిర్మాణ బోర్డు పునరుద్ధరణతో కార్మికులకు ఊరట

పాయకరావుపేట, న్యూస్‌టుడే: భవన నిర్మాణ బోర్డు పునరుద్ధరణతో నిర్మాణ రంగ కార్మికులకు ఊరట దక్కిందని తుని, పాయకరావుపేట తాపీ మేస్త్రిల సంఘం అధ్యక్షుడు ఎం.నారాయణ పేర్కొన్నారు. సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా హయాంలో దీన్ని పక్కన పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు తీసుకున్న నిర్ణయం పట్ల కార్మికుల తరపున ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.చిన్నారావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడం సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీవీ శ్రీనివాసరావు, ఆర్.శంకరరావు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇది కార్మిక విజయమన్నారు. 2019 నుంచి కార్మికులకు అందాల్సిన సదుపాయాలు, బకాయిలు అందజేయాలని కోరారు.

వృథాగా తాగునీరు

పట్టణంలోని గవరపాలెం గౌరీ పరమేశ్వరుల ఆలయం వద్ద తాగునీటి పైపు నుంచి రోజులు తరబడి నీరు వృథాగా పోతోంది. నీరు పట్టుకున్న తరువాత కట్టడానికి వీలుగా ట్యాపు లేకపోవడంతో స్వచ్ఛమైన తాగునీరు మట్టిపాలవుతుందని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జీవీఎంసీ అధికారులు దృష్టికి తీసుకని వెళ్లినా పట్టించుకోలేదని స్థానికులు చెబుతున్నారు. తక్షణమే ట్యాపు ఏర్పాటు చేసి నీటి వృథాకు అడ్డుకట్ట వేయాలని మహిళలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, లక్ష్మీదేవిపేట (అనకాపల్లి)

మాదక ద్రవ్యాలతో అనర్థాలు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అచ్యుతాపురంలో శుక్రవారం విద్యార్థులు, ఉపాధ్యాయులు, పోలీసులు ర్యాలీ నిర్వహించారు. వీటి వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఎస్సై సుధాకరరావు కోరారు. హెచ్ఎం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో రైళ్ల హాల్ట్‌కు వినతి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి రైల్వే స్టేషన్‌లో పలు రైళ్లకు హాల్ట్ సౌకర్యం కల్పించాలని రైల్వే జనరల్ మేనేజర్‌కు రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు శుక్రవారం లేఖ రాశారు. పది రైళ్లకు కొత్తగా ఇక్కడ హాల్టు సౌకర్యం కల్పించాలన్నారు. దీన్ని పరిశీలించి న్యాయం చేయాలని కోరారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వీటికి అనుమతి ఇవ్వాలన్నారు.

మౌలిక వసతులు కల్పిస్తాం

అనకాపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతులు కల్పనకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. బీసీ గురుకుల పాఠశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలని, గ్రామాల్లో తాగునీటి సౌకర్యం కల్పించాలని పలువురు వినతులు అందజేశారు. ఈ సందర్భంగా పీలా మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని వివరించారు. అర్హత కలిగిన అందరికీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు.

వినతులు స్వీకరిస్తున్న పీలా

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో మాజీ ఎంపీ పప్పల చలపతిరావు శుక్రవారం వినతులు స్వీకరించారు. దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి వినతులు తీసుకున్నారు. పట్టణ పార్టీ అధ్యక్షులు గొర్లె నానాజీ, జిల్లా అధికార ప్రతినిధి దాడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మ్యాన్‌హోల్‌కు మరమ్మతులు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: అనకాపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ సమీపాన మ్యాన్‌హోల్ మరమ్మతుకు గురైంది. ఈ సమస్యను జనసేన ఇన్‌ఛార్జి భీమరశెట్టి రామకృష్ణ దృష్టికి తీసుకువచ్చారు. శుక్రవారం రాత్రి 82వ వార్డు జనసేన ఇన్‌ఛార్జి ఆళ్ల రామచంద్రరావు పర్యవేక్షణలో సొంత నగదుతో మరమ్మతులు చేపట్టారు.

మరమ్మతు పనుల్లో జనసైనికులు

'కార్మిక వ్యతిరేక నిర్ణయాలు సరికాదు'

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: కేంద్రంలోని భాజపా ప్రభుత్వం కార్మిక వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ కార్మికులు, వారి కుటుంబ సభ్యులకు అన్యాయం చేస్తోందని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకరరావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజాన దొరబాబు ఆరోపించారు. అనకాపల్లి సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అన్ని కార్మిక సంఘాల ముఖ్య జిల్లా నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో వారు మాట్లాడారు. 12న సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వీవీ శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

అచ్యుతాపురం: దేశవ్యాప్త కార్మికుల సమ్మెకు ఆటో, టాటాఏస్, మోటారు కార్మికులు మద్దతు ప్రకటించారు. మండలకేంద్రంలో యూనియన్ ప్రతినిధులు ర్యాలీ చేపట్టారు. నాయకులు కాకి శ్రీను, పోలార్పు గోవిందు, దమ్ము శేఖర్, పైడికొండ, లోవరాజు, రొంగలి రాము పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722 | ఎలమంచిలి- 80085 74726 | పాయకరావుపేట- 80085 74750

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: అనకాపల్లి రఘురాం కాలనీలో కాలువలు లేక ఇబ్బందిగా ఉంది. – కాండ్రేగుల రాందాస్ బుజ్జి, అనకాపల్లి, ✓: కాలువల నిర్మాణాలకు చర్యలు తీసుకుంటాం. – చక్రవర్తి, జోనల్ కమిషనర్

అనకాపల్లి పట్టణం: ?: కశింకోటలో శ్మశాన వాటిక వద్ద బోరు పనిచేయడం లేదు. – పి.సతీష్‌కుమార్, కశింకోట, ✓: వెంటనే మరమ్మతులు చేపడతాం. – శ్రీనివాసరావు, ఏఈ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ముస్లిం వీధి శివారు రైల్వేట్రాక్ పక్కన మురుగు పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. – కె.నానాజీ, స్థానికుడు, ✓: మురుగు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. – వై.సత్యానారాయణ, ఈవో

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: ఎలమంచిలి పట్టణంలోని పెంజెరువులో వ్యర్థాలు డంపింగ్ చేయడంతో చెరువులో నీరంతా పాడైపోతోంది. చెరువులో వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టాలి. – బి.సత్యబాబు ✓: చెరువు వద్ద చెత్త వేయవద్దని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. కార్తిక మాసంలో చెరువులో చెత్తను తొలగించి మెట్ల వద్ద శుభ్రం చేయించాం. – ప్రసాదరాజు కమిషనర్‌ఎలమంచిలి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: ?: కుమారపురంలో పగలూ విద్యుత్తు దీపాలు వెలుగుతున్నాయి. -సత్యవతి, కుమారపురం, సమాధానం: పగలు లైట్లు వెలగకుండా నిర్వహణ మెరుగుపరుస్తాం. – శైలజారాణి, పంచాయతీ కార్యదర్శి

?: ఎలమంచిలి పట్టణంలోని బైపాస్ రోడ్డు గోతులు పడి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఈ మార్గంలో గోతులు పూడ్చించాలి. – ఎం.ఆదినారాయణ ఎలమంచిలి, ✓: రోడ్డు మరమ్మతులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పక్కారోడ్డు నిర్మిస్తాం. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటాం. –సత్యవేణి రోడ్లు భవనాలశాఖ ఏఈ

చోడమాంబిక ఆలయ కమిటీ అధ్యక్షుడిగా నూకరాజు

అచ్యుతాపురం: చోడపల్లి చోడమాంబిక అమ్మవారి ఆలయ కమిటీ అధ్యక్షునిగా గ్రామానికి చెందిన కాకి నూకరాజును నియమించారు. చోడపల్లిలో గురువారం సర్పంచి గండిబోయిన వెంకటభాను అధ్యక్షతన సమావేశమై నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా అనసూరి శ్రీనివాసరావు, కోశాధికారిగా గెద్దాడ నూకరాజు, సహా కోశాధికారిగా నాగేశ్వరరావులను నియమించారు.

అభివృద్ధి పనులకు రూ.5 కోట్లు మంజూరు

లక్ష్మీదేవిపేట(అనకాపల్లి): జీవీఎంసీ 84వ వార్డుకు రూ.5 కోట్లు మంజూరయ్యాయని వార్డు ఇన్‌ఛార్జి మాదంశెట్టి నీలబాబు పేర్కొన్నారు. వార్డు కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్పొరేటర్ చినతల్లి ప్రతిపాదించిన పనులకు జీవీఎంసీ నిధులు మంజూరు చేసిందన్నారు. రూ.2 కోట్లతో రింగురోడ్డు అభివృద్ధి, రూ.2 కోట్లతో కొండకొప్పాకలో కల్యాణ మండపం, పెరుగుబజార్ నుంచి స్టేషన్ రహదారి వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు తదితర పనులు చేపడతామన్నారు.

Centre of Excellence
Integrated Preparation
CBSE +2 with JEE / NEET / IPMAT / SAT
K-12 SCHOOL
మీ కుటుంబ స్వప్నం మీ చిరంజీవుల గమ్యం
ఇంటిగ్రేటెడ్ CBSE +2 JEE/NEET
ప్రయాణం ఇక్కడే మొదలౌతుంది

MEET THE ADMISSIONS TEAM OF LAUREL HIGH GLOBAL SCHOOL, RAJAHMUNDRY @ ANAKAPALLI
8th February 2026 9:30AM to 4:30PM
Board Room, Vijaya Residency, Anakapalli
SCAN FOR JEE RESULTS
Admissions open for 2026-27
+91 91540 42670
LAUREL HIGH GLOBAL SCHOOL Beaming Intelligence
BOARDING FACILITY AVAILABLE FROM GRADE - VI TO XII
AIRPORT ROAD, RAJAMAHENDRAVARAM WWW.LAURELHIGH.NET

(c) eenadu

సందడిగా క్రీడోత్సవం

నర్సీపట్నంలోని బాప్టిస్ట్ స్కూల్లో శుక్రవారం క్రీడోత్సవ సందడి నెలకొంది. బాల బాలికలకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కవాతు అనంతరం విద్యార్థుల జాతీయ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి నాగజ్యోతి క్రీడాజ్యోతి వెలిగించారు. ప్రిన్సిపల్ శేషు, ప్రధానోపాధ్యాయులు మేబల్ జోసెఫ్ పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, నర్సీపట్నం అర్బన్

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

తితిదే నిధులతో ధన్వంతరి ఆలయం

చోడవరం, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో చోడవరంలో ధన్వంతరి ఆలయ నిర్మాణం చేపట్టనున్నట్లు తితిదే బోర్డు సభ్యుడు, తెదేపా నాయీ బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షుడు వైద్యం శంతరామ్ పేర్కొన్నారు. వెంకన్నపాలెంలో శుక్రవారం సాధికార సమితి జిల్లా సమావేశం నిర్వహించారు. శంతారామ్ మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి తితిదే రూ.20 లక్షలు మంజూరు చేస్తుందన్నారు. ఆలయ కమిటీల్లో నాయీబ్రాహ్మణులకు స్థానం కల్పించాలని, కళాకారుల పింఛను మంజూరు చేయాలని తీర్మానం చేశారు. సమితి జిల్లా అధ్యక్షుడు కె.అప్పారావు, ప్రధాన కార్యదర్శి కె.గోవిందరావు, ఉపాధ్యక్షుడు డి.ఈశ్వరరావు, సత్తిబాబు, సత్యనారాయణ, సతీష్, గోవిందు పాల్గొన్నారు.

నిధుల లేమితో నిలిచిన నిర్మాణాలు

రోలుగుంట, న్యూస్‌టుడే: సచివాలయ వ్యవస్థ ఏర్పాటుతో హడావుడి చేసిన వైకాపా ప్రభుత్వం భవన నిర్మాణాలను మధ్యలో వదిలేసింది. నిధుల లేమితో చాలాచోట్ల సచివాలయ, రైతు సేవా, మినీ ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణాలు అసంపూర్తిగా దర్శనమిస్తున్నాయి. చోడవరం, రోలుగుంట, రావికమతం, బుచ్చెయ్యపేట మండలాల్లో 84 సచివాలయాలకు 57 భవనాలే పూర్తయ్యాయి. మిగిలిన వాటిలో 12 తుది దశలో, 15 మధ్యలో ఉండిపోయాయి. వీటిని పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలంటే.. రూ.7.69 కోట్లు అవసరమని అంచనా. 85 రైతు భరోసా కేంద్రాలకు 42 పూర్తవగా, 14 చివరలో, 29 అసంపూర్తిగా ఉన్నాయి. వీటిని పూర్తి చేసేందుకు రూ.7.12 కోట్లు కావాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. గ్రామ ఆరోగ్య కేంద్రాలకు సంబంధించి 74 భవనాలకు 34 పూర్తయ్యాయి. 9 నిర్మాణ దశలో ఉండగా, 28 ఆగిపోయాయి. ఇవి పూర్తి కావాలంటే రూ.5.20 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపినట్లు ఏఈ సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు.

రత్నంపేటలో అసంపూర్తిగా రైతు సేవా కేంద్రం

పల్లెలకూ మహర్దశ

రూ.3.67 కోట్లతో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణం

చీడికాడ, న్యూస్‌టుడే: పట్టణ ప్రాంతాలతోపాటు పల్లెలకూ మహర్దశ పట్టనుంది. వీధులను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేయడంతోపాటు సిమెంటు లైనింగ్‌తో మురుగు కాలువలను నిర్మించనున్నారు. వీబీ జీ రామ్‌జీ పథకంలో మాడుగుల నియోజకవర్గానికి రూ.3.67 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో నాలుగు మండలాల్లో 63 పనులు చేపట్టనున్నారు.

నిధుల కేటాయింపు ఇలా.. (రూ.లక్షల్లో)

మండలం	పనులు	నిధులు
మాడుగుల	34	1.62
చీడికాడ	11	0.57
దేవరపల్లి	11	0.90
కె.కోటపాడు	07	0.58

అదనపు నైపుణ్యాలు.. ఉపాధికి బాటలు

ఐటీఐలో సీఎన్‌సీ ల్యాబ్ ప్రారంభం నేడు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఐటీఐ)ల్లో ఆధునిక సాంకేతికత అందుబాటులోకి వస్తోంది. కంప్యూటర్ న్యూమరికల్ కంట్రోల్ మిషన్ (సీఎన్‌సీ)తో సిమ్యులేటర్ ల్యాబ్‌ను ఉత్తరాంధ్రలో తొలిసారిగా నర్సీపట్నం ఐటీఐలో శనివారం ప్రారంభించనున్నారు. విద్యార్థుల్లో నైపుణ్యాల పెంపునకు ఇది దోహదపడనుంది. తద్వారా వారికి స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్‌ఆర్)గా ఓ కంపెనీ ఈ ల్యాబ్ ఏర్పాటుకు ముందుకు వచ్చింది.

★ నర్సీపట్నంలో పాత ఐటీఐగా పేరున్న పారిశ్రామిక శిక్షణ సంస్థ ఇప్పటికే పలు ప్రత్యేకతలతో గుర్తింపు పొందింది. ఇక్కడ పారిశ్రామిక ఆటో మిషన్ ల్యాబ్ ఏర్పాటుకు వీలుగా అన్నింటినీ సమకూరుస్తున్నారు. స్కోప్ ఐటీఐగా ఎంపికైన నేపథ్యంలో సమృద్ధిగా నిధులు మంజూరై మరింతగానో అభివృద్ధికి నోచుకోనుంది. ఆర్‌హెవీఆ మాగ్నసిటా ఇండియా లిమిటెడ్ కంపెనీ రూ.10 లక్షల వ్యయంతో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసింది.

సీఎన్‌సీ సిమ్యులేటర్ ల్యాబ్

★ సీఎన్‌సీ ల్యాబ్ ద్వారా ఐటీఐ విద్యార్థులతోపాటు నిరుద్యోగ యువతకూ నైపుణ్య శిక్షణ ఇచ్చే అవకాశముంది. ఇప్పటివరకు ఐటీఐ ఎల్ లేత్ మిషన్‌పై చేతితో కట్ చేసే పనులు ఇక ఈ ల్యాబ్ ద్వారా కంప్యూటర్ ప్రోగ్రామింగ్‌తో ఆటోమెటిగ్గా సులువుగా పూర్తికానున్నాయి. విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఏడాది కోర్సు అందుబాటులోకి తీసుకురానున్నారు. 18 ఏళ్ల పైబడిన యువతకు ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) కింద మూడు నెలల స్వల్పకాలిక కోర్సులో శిక్షణ ఇచ్చే అవకాశం ఉందని ప్రిన్సిపల్ గౌరీ మణి పేర్కొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకృష్ణ ఆడి1: నారి నారి నడుమ మురారి, భర్త మహాశయులకు విజ్ఞప్తి, ఆడి2: మన శంకర వర ప్రసాద్ గారు, ఆడి3: అనగా అనగా ఓ రోజు, ఆడి4: మన శంకర వర ప్రసాద్ గారు, రాజు: మన శంకర వరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, బంగార్రాజు: అనగా అనగా ఓ రోజు

చోడవరం: సాయిలక్ష్మి: బరాబర్ ప్రేమిస్తే.., శ్రీ సాయిలక్ష్మి: యూఫోరియా, పూర్ణా: మన శంకర వరప్రసాద్ గారు

అ వీ ఇ వీ

ఐదు, ఇంటర్‌లో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

చీడికాడ, న్యూస్‌టుడే: కోనాంలోని బాలికల గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మకుమారి చెప్పారు. వచ్చే విద్యా సంవత్సరానికి ఐదో తరగతి, ఇంటర్ ప్రవేశాలకు ఈ నెల 19లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రవేశ పరీక్ష మార్చి 1న ఉంటుందని పేర్కొన్నారు.

పథకాల పునరుద్ధరణ హర్షణీయం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అమలు చేస్తున్న పథకాలన్నింటినీ పునరుద్ధరించాలని ప్రభుత్వం నిర్ణయించడం హర్షణీయమని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వం ఈ పథకాలన్నీ ఆపేయడం వల్ల కార్మికులు నష్టపోయారన్నారు. బకాయిలు చెల్లించాలని కోరారు.

మద్యం గొలుసు దుకాణాలే అధికం

గొలుగొండ, న్యూస్‌టుడే: గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలపై నియంత్రణ కొరవడిందని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.వి.రమణ పేర్కొన్నారు. లింగంపేట, చోద్యం గ్రామాల్లో పార్టీ కార్యకర్తలతో శుక్రవారం సమావేశమయ్యారు. రేషన్ దుకాణాలు, తాగునీటి పథకాల కంటే గ్రామాల్లో మద్యం గొలుసు దుకాణాలు మూడు రెట్లు అధికంగా ఉన్నట్లు గుర్తించామన్నారు.

మౌలిక వసతుల పరిశీలన

దేవరాపల్లి, న్యూస్‌టుడే: పాఠశాలల్లో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల అమలుతోపాటు మౌలిక వసతులను జిల్లా అకడమిక్ మానిటరింగ్ కమిటీ పరిశీలించింది. కొన్ని చోట్ల లోపాలను గుర్తించి ఉపాధ్యాయులకు సూచనలు చేశారు.

60 మంది వాహనచోదకులపై కేసు

దేవరాపల్లి, న్యూస్‌టుడే: తిమిరాం సమీపంలో ఎస్సై సత్యనారాయణ శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా, వాహన రికార్డులు లేకుండా రాకపోకలు సాగిస్తున్న 60 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు.

15 లోగా ఇంటి పన్ను చెల్లించాలి

దేవరాపల్లి, న్యూస్‌టుడే: ఇళ్ల పన్నులు ఈ నెల 15లోగా చెల్లించాలని గ్రామాభివృద్ధి అధికారిణి అనంత ఉమాదేవి కోరారు. లేనిపక్షంలో పంచాయతీరాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు కేవలం రూ. 14 లక్షలు (35 శాతం) వసూలయ్యాయన్నారు.

నాటుసారా నిల్వల పట్టివేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే: నాటుసారా విక్రయిస్తున్నట్లు అందిన సమాచారంతో ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ పాపునాయుడు శుక్రవారం దాడులు నిర్వహించారు. దేవరాపల్లికి చెందిన ఎ.మణికంఠ వద్ద 3 లీటర్ల సారా పట్టుబడింది. బేతపూడికి చెందిన ఉగ్గిన సింహాచలం నుంచి తీసుకొచ్చినట్లు మణికంఠ విచారణలో వెల్లడించాడు.

జలాశయంలో అడుగంటిన నీటి నిల్వలు

నాడు జలకళ.. నేడు వెలవెల

పది రోజుల కిందట ఇలా..

కోనాం మధ్యతరహా జలాశయం కొద్దిరోజుల కిందటి వరకు నిండుగా నీటితో తొణికిసలాడింది. స్పిల్‌వే గేట్ల మరమ్మతు చేసేందుకు ఉన్నతాధికారుల ఆదేశాలతో నీటిని ఆయకట్టుకు విడుదల చేశారు. ప్రస్తుతం జలాశయ గర్భంలో నీటి నిల్వలు అడుగంటాయి. పనులన్నీ పూర్తయి మళ్లీ వర్షాలు పడితేనే జలాశయంలోకి నీరు చేరుతుంది. - న్యూస్‌టుడే, చీడికాడ

నేటి నుంచి దుర్గాదేవి ఆలయ వార్షికోత్సవం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం నుంచి ప్రారంభంకానుంది. తొలిరోజు ప్రత్యేక పూజలు, 8న తేదీ ఉదయం తిరుచ్చి ఉత్సవం, సాయంత్రం శివపార్వతుల కల్యాణం, 9న అన్నప్రసాద వితరణ, రాత్రికి పుష్పయాగం ఉంటుందని ఆలయ కమిటీ ఛైర్మన్ నాగేంద్రరాజు చెప్పారు.

13 నుంచి గౌరీశ్వరుల కల్యాణ మహోత్సవాలు

చోడవరం, న్యూస్‌టుడే: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చోడవరంలో గౌరీశ్వరుల కల్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. ఈ నెల 13 నుంచి 18 వరకు జరగనున్న ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రికలను శుక్రవారం ఆవిష్కరించారు. ఉత్సవ కమిటీ ఛైర్మన్ గూనూరు సురేష్, తెదేపా నాయకులు మల్లునాయుడు, పెదబాబు, చిన్న, కోటేశ్వరరావు, కేశవస్వామి ఆలయ కమిటీ అధ్యక్షుడు పూసర్ల రవీంద్ర, పీఏసీఎస్ అధ్యక్షుడు గూనూరు మూలునాయుడు, డీవీ అప్పారావు, శ్రీను, సుధాకర్, అర్చకులు పాల్గొన్నారు.

గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రాజు

ప్లాస్టిక్ వ్యర్థాలకు సరకులు.. స్పందన బాగు

పల్లెలు, పట్టణాల తేడా లేకుండా అంతటా ప్లాస్టిక్ వినియోగం ఇబ్బడిముబ్బడిగా పెరిగింది. ప్లాస్టిక్ వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. కూటమి ప్రభుత్వం వినూత్నంగా ఆలోచించి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించేందుకు స్వచ్ఛ రథాలను ప్రారంభించింది. తొలి విడతగా మండలానికో వాహనాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. గ్రామాల్లో తిరుగుతూ ప్లాస్టిక్, అట్టలు, పాత సామగ్రిని అందజేస్తే.. వాటికి విలువ కట్టి నిత్యావసర సరకులు అందజేస్తున్నారు. సరకులు వద్దంటే నగదు ఇస్తున్నారు. స్వచ్ఛ రథాలకు గ్రామాల్లో ప్రజల నుంచి స్పందన వస్తోంది. చీడికాడ మండలంలో స్వచ్ఛ రథానికి మైకు ఏర్పాటు చేసి ఊరూరా తిప్పుతున్నారు. ప్రభుత్వ ఆలోచన బాగుందంటూ మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, చీడికాడ

తురువోలులో సరకులు అందజేస్తున్న నిర్వాహకులు

జాతర మూడు రోజులు అన్నదానం

కల్యాణపులోవలో ఏర్పాట్ల పరిశీలన

రావికమతం, న్యూస్‌టుడే: చీమలపాడు శివారు కల్యాణపులోవలో మహాశివరాత్రి సందర్భంగా పోతురాజుబాబు జాతర జరిగే మూడు రోజులు భక్తులకు అన్నదానం చేయనున్నట్లు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు చెప్పారు. జాతరకు సంబంధించి ఏర్పాట్లను అధికారులు, కూటమి నాయకులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తులకు మూడు రోజులూ ఉదయం 7 గంటల నుంచే భోజనం వడ్డన జరుగుతుందన్నారు. ఇందుకోసం 28 కౌంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కొత్తగా చేపట్టిన మట్టి రోడ్డు నిర్మాణంతో ఆర్టీసీ బస్సులు, భక్తుల వాహనాలు ప్రధాన ఆలయం వద్దకు వస్తాయన్నారు. వాహనాలను ఆలయం వెనుక పార్కింగ్ చేయాలని సూచించారు.

భక్తుల భద్రత.. ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి

పోతురాజుబాబు జాతరకు వచ్చే భక్తుల భద్రతతోపాటు ట్రాఫిక్ సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేకంగా దృష్టిసారించాలని అనకాపల్లి డీఎస్పీ శ్రావణి పోలీసులను ఆదేశించారు. పోతురాజుబాబు ఆలయం, పెద్దింటమ్మ గుడి, జలాశయం పరిసరాలను పరిశీలించారు. దొండపూడి అటవీ చెక్ పోస్టు నుంచి కల్యాణపులోవ వరకు ఆరు కి.మీ. దూరం దూరం ట్రాఫిక్ ఉంటుందని కొత్తకోట సీఐ కోటేశ్వరరావు డీఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. జలాశయంలో భక్తులు స్నానాలు చేసే చోట ప్రమాదాలకు ఆస్కారం లేకుండా గజఈతగాళ్లను, 108, అగ్నిమాపక వాహనాలను సిద్ధంగా ఉంచాలని డీఎస్పీ సూచించారు. కల్యాణపులోవ జలాశయం నీటి సంఘం అధ్యక్షుడు రామునాయుడు, నాయకులు శ్రీనివాసరావు, రాములు, కొత్తకోట ఎస్సై శ్రీనివాస్ వెంట ఉన్నారు.

జలాశయం వద్ద సీఐ కోటేశ్వరరావుకు సూచనలు ఇస్తున్న డీఎస్పీ శ్రావణి

'తప్పుడు ఫిర్యాదులతో ఇరికించే యత్నం'

చోడవరం, న్యూస్‌టుడే: పట్టణంలో మరిడమ్మ పండగ సందర్భంగా జరిగిన దాడిలో కొందరు తప్పుడు ఫిర్యాదులతో ఇరికించేందుకు యత్నిస్తున్నారని తెదేపా నాయకులు నౌడు సుధాకర్, శ్రీనివాసరావు ఆరోపించారు. చోడవరం పంచాయతీలో సామాజిక సేవ చేస్తున్న తమపై తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. పోలీసుల విచారణలో దాడి వెనుక ఎవరున్నారో తేలుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

గౌరీపరమేశ్వరుల సారె ఊరేగింపు

చోడవరం పట్టణం, నాతవరం, న్యూస్‌టుడే: చిన్నబజారులో గౌరీ పరమేశ్వరుల మహోత్సవం సందర్భంగా అమ్మవారి సారె ఊరేగింపు శుక్రవారం కనుల పండువగా జరిగింది. చిన్నబజారు వీధి నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ మీదుగా ఊరేగింపు నిర్వహించారు. మహిళలు వివిధ రకాల పిండివంటలను నైవేద్యంగా సమర్పించారు.

ఘనంగా వీరాంజనేయ తీర్థం: నర్సయ్యపేటలో వీరాంజనేయ తీర్థం శుక్రవారం ఘనంగా జరిగింది. తమలపాకులతో ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం ఎడ్లబళ్ల పరుగు పోటీలు నిర్వహించారు. విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. అనంతరం తోడపెద్దు సేవ, మహిళల కోలాటం పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. నాతవరం మండలం మర్రిపాలెంలో అడవి రాజులబాబు జాతర శుక్రవారం ఘనంగా జరిగింది. కళాకారుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి.

చీడికాడ: ఖండివరంలో శుక్రవారం కోదండ సీతారామ అభయాంజనేయస్వామి తీర్థం వైభవంగా నిర్వహించారు. భక్తులకు తిరుమల లడ్డూ, పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. ముగ్గులు, ఎడ్ల పరుగు పోటీలు నిర్వహించారు. కోలాటం, పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అప్పలరాజుపురంలో శనివారం అభయాంజనేయస్వామి తీర్థం జరగనుంది.

మాడుగుల గ్రామీణం: కె.జె.పురం కూడలిలో వెలసిన సంతోషిమాత అమ్మవారి తీర్థం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అమ్మవారికి పసుపు కుంకుమలతో ప్రత్యేక పూజలు, అమ్మవారికి 108 బిందెల జలాలతో కుంభాభిషేకం, ఏకాహం భజన సేవ, మధ్యాహ్నం భారీ అన్నసమారాధన, మహిళలు, చిన్న పిల్లల ప్రత్యేక కోలాటం, మహిళలకు ముగ్గుల పోటీలతోపాటు పలు ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ కాళ్ల అమ్మతల్లినాయుడు పర్యవేక్షించారు.

పోటీల్లో పరుగు తీస్తున్న ఎడ్లబండి

చోడవరం రహదారిపై సారె ఊరేగింపులో భక్తులు

అభివృద్ధి పనులకు భూమిపూజ

రావికమతం, చోడవరం, న్యూస్‌టుడే: రావికమతం మండల చిలపాచిలలో రూ.1.15 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజు శుక్రవారం భూమిపూజ చేశారు. జల్‌జీవన్ మిషన్‌లో రూ.90 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు, రూ.25 లక్షలతో సీసీ రోడ్డు, కాలువల నిర్మాణ పనులను ప్రారంభించారు. సర్పంచి రామలక్ష్మి, తెదేపా మండల అధ్యక్షుడు శంకరరావు, ఎంపీడీవో మహేష్, తహసీల్దారు ఎస్వీ అంబేడ్కర్, ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ భగవంత్‌రావు, ఎంపీటీసీ సభ్యురాలు గంగాభవాని, పీఏసీఎస్ అధ్యక్షుడు పరదేశినాయుడు, నాయకులు తాతలు, సత్యారావు పాల్గొన్నారు. చోడవరం మండలంలో రహదారుల అభివృద్ధికి పంచాయతీరాజ్ నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రాజును తెదేపా నాయకులు సత్కరించారు. తెదేపా మండల అధ్యక్షుడు సన్యాసిరావు, రమణ, గౌరీశంకరరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు మూలునాయుడు సన్మానించిన వారిలో ఉన్నారు.

రైతుల హక్కులను కాలరాసిన వైకాపా

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో రైతుల హక్కులను కాలరాసిన ప్రభుత్వం ఏదైనా ఉందంటే ఒక్క వైకాపానే అని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి విమర్శించారు. మాడుగుల మండలం సత్యవరం గ్రామంలో శుక్రవారం రాజముద్రతో ఉన్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సర్పంచి జెర్రిపోతుల నాగమణి, రామారావు, జెర్రిపోతుల సూర్యనారాయణ ఆధ్వర్యంలో చేపట్టారు. తహసీల్దారు కె.రమాదేవి అధ్యక్షతన కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు, కార్యదర్శి రమేష్, పెద్దేరు జలాశయం ఛైర్మన్ అద్దేపల్లి జగ్గారావు, కింతలి సహకార సంఘం పర్సన్ ఇన్‌ఛార్జి ఉండూరు దేముడు, ఉప సర్పంచి ఒమ్మలి పెంటారావు పాల్గొన్నారు.

పుస్తకాలు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, తాతారావు, తాతయ్యబాబు

క్రీడల్లోనూ సత్తా చాటండి

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రీడల్లోనూ సత్తా చాటాలని ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్ ఆకాంక్షించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పోర్ట్స్, గేమ్స్ ముగింపు సందర్భంగా శుక్రవారం పోటీలను ప్రారంభించారు. కళాశాల మైదానంలో జిల్లా స్థాయి పోటీలు నిర్వహించడం శుభ పరిణామమన్నారు. బాలికలకు కబడ్డీ, వంద మీటర్ల పరుగు, బాలురకు క్రికెట్, వాలీబాల్ పోటీలు జరిగాయి.

★ బాలికల కబడ్డీలో.. చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రథమ, ఉషోదయా డిగ్రీ కళాశాల ద్వితీయ, వంద మీటర్ల పరుగులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు నిలిచారు.

★ బాలుర వాలీబాల్ పోటీల్లో.. ఉషోదయా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, వంద మీటర్ల పరుగులో ఉషోదయా, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వైస్ ప్రిన్సిపల్ సత్యవతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి మాల్యాద్రి, పిచ్చమ్మ, నారాయణమూర్తి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ప్రిన్సిపల్ కిరణ్‌కుమార్

తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు

గొలుగొండ, న్యూస్‌టుడే: ఈ ఏడాది వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఎంపీపీ మణికుమారి, ఎంపీడీవో శ్రీనివాసరావు చెప్పారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద బోర్ల మరమ్మతుకు ఏర్పాటు చేసిన సంచార వాహనాన్ని శుక్రవారం ప్రారంభించారు. మార్చి నెలాఖరు వరకు చేతిపంపులు, బోర్లకు మెకానిక్‌లు మరమ్మతు చేస్తారని పేర్కొన్నారు.

మా భూములు ఎక్కడున్నాయో చూపండి

చోడవరం, న్యూస్‌టుడే: వెంకన్నపాలెంకు చెందిన భూములు భోగాపురంలో ఉన్నాయంటూ రీసర్వే నిలిపివేయడం అన్యాయమంటూ గ్రామానికి చెందిన 20 మంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. మా భూములు ఎక్కడున్నాయో చూపాలంటూ శుక్రవారం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. వెంకన్నపాలెంలో సర్వే నంబరు 591-1, 2, 3, 4లో 20 మంది రైతులకు భూములున్నాయి. వీరంతా 30 ఏళ్లుగా సాగులో ఉన్నారు. ఇటీవల రెవెన్యూ సిబ్బంది రీసర్వే చేస్తామని రైతులకు నోటీసులిచ్చారు. భూముల వద్దకు వెళ్లి సిబ్బంది కోసం వేచి చూస్తే.. మీ భూములు భోగాపురంలో ఉన్నాయంటూ రీసర్వే నిలిపివేశారని రైతులు పేర్కొన్నారు. విచారణ జరిపి భూములను రీసర్వే చేయించాలని కోరారు.

ఇద్దరు డీటీలకు తహసీల్దార్లుగా పదోన్నతి

నాతవరానికి చందన, గొలుగొండకు నూకరాజు

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నం నియోజకవర్గంలో ఇద్దరు ఉప తహసీల్దార్లు (డీటీ) పదోన్నతిపై తహసీల్దార్లుగా నియమితులయ్యారు. నర్సీపట్నం పౌర సరఫరాల డీటీగా పనిచేసిన చందనరేఖను నాతవరం తహసీల్దారుగా నియమించారు. మాకవరపాలెం డీటీ నూకరాజు గొలుగొండ తహసీల్దారుగా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

సబ్ కలెక్టరేట్ ఏఓగా ముజీబ్

నర్సీపట్నం, న్యూస్‌టుడే: నర్సీపట్నం సబ్ కలెక్టరేట్ ఏఓగా ముజీబ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. కొంతకాలంగా ఈ పోస్టు ఖాళీగా ఉండటంతో ఇన్‌ఛార్జిలతోనే కొనసాగిస్తున్నారు. గతంలో ఏఓలుగా పనిచేసిన సూర్యనారాయణ, సుధాకర్ పదవీ విరమణ చేశారు. ఆ తర్వాత ఎవర్నీ నియమించలేదు. కలెక్టరేట్‌లో డీటీగా పని చేసిన ముజీబ్‌ను పదోన్నతిపై ఇక్కడ ఏఓగా నియమించారు.

ఈసీ మృతికి సంతాపం

చీడికాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం ఉపాధి హామీ పథకంలోని ఇంజినీరింగ్ సలహాదారుగా పనిచేస్తున్న జనపరెడ్డి వెంకట తాతాజీ గురువారం జాతీయ రహదారి తాళ్లపాలెం వద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందడం ఎంతో బాధాకరమని ఎంపీడీఓ హేమసుందరరావు అన్నారు. చీడికాడ మండల పరిషత్తు కార్యాలయంలో తాతాజీ చిత్రపటానికి ఏపీఓ గంగునాయుడు, సిబ్బందితో కలిసి నివాళులర్పించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: వ్యవసాయ మోటార్లకు విద్యుత్తు సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ ఎనిమిది నెలలుగా పనిచేయడం లేదు. బోర్లు నిరుపయోగంగా మారాయి. పంటలకు నీరు పెట్టేందుకు ఇబ్బంది పడుతున్నాం. - పినపాత్రుని సాంబశివరావు, రైతు, బంగారుమెట్ట, ✔: కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి విద్యుత్తు సరఫరాను పునరుద్ధరిస్తాం. - సురేష్‌కుమార్, ఏడీఈ

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేటలో 20 కుటుంబాల కోసం ప్రభుత్వం గతంలో సామూహిక మరుగుదొడ్లు ఏర్పాటు చేసింది పది రోజుల కిందట నీటి ట్యాంకు కూలిపోయింది. అధికారులు స్పందించి ట్యాంకు ఏర్పాటు చేసి నీటి వసతి కల్పించాలి. - ఎం.సత్యవతి, లింగంపేట, ✔: సమస్య మా దృష్టికి వచ్చింది. కూలిపోయిన ట్యాంకును పరిశీలించాం. పంచాయతీ పాలకవర్గంతో చర్చించి కొత్త ట్యాంకు ఏర్పాటుకు చర్యలు చేపడతాం.- శివ, పంచాయతీ కార్యదర్శి

రోలుగుంట, న్యూస్‌టుడే: అడ్డసరం గ్రామం నడిబొడ్డున సచివాలయానికి సమీపంలోని 10 వేల లీటర్ల సామర్థ్యం గల నీటి ట్యాంకు శిథిలమైంది. పెచ్చులూడి పడుతున్నాయి. ఎప్పుడు కూలుతుందో అన్నట్లు ఉంది. - రాజారావు, అడ్డసరం, ✔: ట్యాంకు ప్రమాదకరంగా ఉందని గుర్తించి మూడు నెలల కిందట నీటి సరఫరా నిలిపివేశాం. పంచాయతీ నిధులతో ట్యాంకును కూల్చేస్తాం. - రమేష్‌బాబు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

పాముకాటుతో మహిళకు అస్వస్థత

దేవరాపల్లి, న్యూస్‌టుడే: వాకపల్లికి చెందిన రాణం సత్యవతి (35) శుక్రవారం పాము కాటుకి గురై తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.. ఈమెకు వేచలం ప్రభుత్వం ఆసుపత్రిలో ప్రథమ చికిత్స చేసిన అనంతరం 108 వాహనంలో కె.కోటపాడు సీహెచ్‌సీకి... ఆమె ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో విశాఖ కేజీహెచ్‌కు తరలించారు.

కె.జె.పురంలో లేగ దూడల ప్రదర్శన

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కె.జె.పురం గ్రామంలో శుక్రవారం విజయవంతంగా లేగ దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ ప్రదర్శనలో గ్రామంలో ఉన్న పాడి రైతులు సంవత్సరంలోపు వయసున్న జెర్సీ, హెచ్‌ఎఫ్, ఒంగోలు, పుంగనూరు దేశవాళీ, ముర్రా తదితర జాతులకు చెందిన 47 దూడలు తీసుకొని వచ్చారు. పశుగణాభివృద్ధి కార్యాలయం నుంచి సౌజన్య హాజరై రైతులకు పలు సూచనలు చేశారు. రాపేటి మహాలక్ష్మమ్మకు చెందిన ఒంగోలు జాతి పెయ్యకు మొదటి బహుమతి, రేగాడ సూరి అప్పారావుకు చెందిన క్రాస్ బ్రీడ్ జెర్సీ దూడకు రెండో బహుమతి, భీశెట్టి అప్పారావుకు చెందిన ముర్రా జాతి పెయ్యకు మూడో బహుమతి లభించింది. మాడుగుల ఏరియా పశు వైద్య శాఖ సహాయ సంచాలకులు చిట్టినాయుడు, సర్పంచి జామి రమణబాబు, భీశెట్టి విజయలక్ష్మి, పాల సంఘం అధ్యక్షుడు ఎల్లపు శ్రీను, కూటమి నాయకులు, పశు వైద్యాధికారులు శివకుమార్, గణేష్, వర్మ, పాల్గొన్నారు.

గెలుపొందిన పెయ్యిలతో రైతులు, పశువైద్యాశాఖ అధికారులు

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1: **శ్రీ చిదంబరం గారు**
స్క్రీన్-2: **మన శంకర వరప్రసాద్ గారు**

నైపుణ్య శిక్షణతో మహిళలకు ఉపాధి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడ అశోక్‌నగర్‌లోని సత్యసాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు భజన మండలి భవనంలో శుక్రవారం జరిగిన శిబిరాన్ని కార్పొరేటర్ శానాపతి వసంత ప్రారంభించారు. ఇక్కడ 40 రోజుల పాటు మహిళలకు కుట్టు శిక్షణ అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

రైతులకు అందుబాటులో డ్రోన్ సేవలు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ పథకం ద్వారా ఏపీఏఐఎం 2.0 యాప్ ద్వారా రైతులకు పలు ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నట్లు పెందుర్తి మండల వ్యవసాయాధికారిణి చంద్రావతి తెలిపారు. రైతులు ఈ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సర్వీస్ ప్రొవైడర్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా అవసరమైన పనిముట్లను అద్దెకు ఆర్డర్ చేసుకోవచ్చునని తెలిపారు. క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలను కూడా బుక్ చేసుకోవచ్చునన్నారు. డ్రోన్‌ల ద్వారా పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు వెదజల్లవచ్చునన్నారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: పెందుర్తి ప్రశాంతినగర్ గిగిల్స్ ప్లేస్కూల్ సమీపంలోని 15బి/3తో పాటు మరో స్తంభానికి ఉన్న వీధిదీపాలు వెలగడం లేదు. – బుడుమూరు రాజేశ్, ప్రశాంతినగర్. ✓: త్వరలో మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. – సోమేశ్, వీధిదీపాల నిర్వహణ ఏఈ, 96వ వార్డు

వేపగుంట, న్యూస్‌టుడే : ?: 94వవార్డు నాయుడుతోట ప్రధానగెడ్డలో చెత్త పేరుకుపోయింది. – శ్రీరాములు ✓: వెంటనే శుభ్రత చర్యలు చేపడతాం. – ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోయాయి. – ఆర్.వెంకటరావు ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: గోపాల్‌నగర్‌లో చెత్త తొలగించకపోవడంతో దోమల బెడద వెంటాడుతోంది. – కె.సోమేశ్వరరావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సబ్ స్టేషన్ కూడలిలో బస్‌షెల్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – నాగేశ్వరరావు, పరవాడ ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. – రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

ఆరోగ్య భాగ్యం.. జలాల చెంత ఆహ్లాదం

రూ.2కోట్లతో పెందుర్తి పెద్ద చెరువు అభివృద్ధి

పెందుర్తి, న్యూస్‌టుడే

ప్రతిరోజు అడుగులో అడుగేస్తూ నడిస్తే ఆరోగ్యానికి మేలని వైద్యులు సూచిస్తున్నారు. అలాంటి నడకను ఆహ్లాదకరమైన పరిసరాల్లో ప్రకృతి ఒడిలో సాగిస్తే మనసుకు సాంత్వన చేకూరుతుంది. పెందుర్తి పెద్ద చెరువు వద్ద ఇది సాకారం కానుంది. రూ. 2కోట్ల వ్యయంతో జీవీఎంసీ 96వ వార్డు కార్పొరేటర్, మేయర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చెరువు గట్టు పటిష్ఠం చేయడం, వాకింగ్ ట్రాక్ పనులు వేగంగా జరుగుతున్నాయి.

చెరువు గట్టుపై వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు

■ సుమారు పదిహేను ఎకరాల ఆయకట్టు ఉన్న పెందుర్తి పెద్ద చెరువుకు ఎగువ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వరద నీరు చేరడం వల్ల నిత్యం జలకళతో ఉంటుంది. పెందుర్తి పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఈ చెరువు ఎంతో ఉపయోగపడుతోంది. ఈ నేపథ్యంలో చెరువు చుట్టూ సుమారు 2.5 కిలోమీటర్ల మేర గట్టును పటిష్ఠం చేసే పనులు చేపట్టడం ద్వారా జల సంరక్షణకు ప్రాధాన్యం కల్పించారు.

■ పెందుర్తి పరిసర ప్రాంతాల ప్రజలు ఉదయపు నడక కోసం రహదారులను ఆశ్రయిస్తున్నారు. గతంలో పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లే వారు. ఇప్పుడు అక్కడ అంతర్గత నేపథ్యంలో జాతీయ రహదారిపై నడకకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో చెరువు గట్టుపై సుమారు 1.5 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నారు. దీంతో పాటు బహిరంగ వ్యాయామ పరికరాలు, సిమెంటు బెంచీలు, మినీ క్రికెట్, గేమ్ జోన్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో పెద్దలతో పాటు పిల్లలకు కూడా పెద్ద చెరువు ఆహ్లాదం, ఆరోగ్యం పంచనుంది. ఈ నెలాఖరుకు వాటన్నింటినీ సిద్ధం చేయాలన్న లక్ష్యంతో వేగంగా పనులు చేయిస్తున్నట్లు వార్డు ఏఈ గొల్లవిల్లి శివరామ్ ప్రసాద్ తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సమీప కలపాకలో దుర్గమాంబ పండగ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీల విజేత జట్టుకు గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో వరుస విజేతలుగా నిలిచిన వాడచీపురుపల్లి-1, కలపాక, వాడచీపురుపల్లి-2 జట్లకు వరుసగా రూ. 6వేలు, రూ. 4వేలు, రూ. 3వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను స్థానిక నాయకులు నగిరెడ్డి చిన్నారావు, ఇందల అశోక్, బొండా పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా అందజేశారు.

జగన్ గగ్గోలు చూస్తుంటే జాలేస్తోంది: ఎమ్మెల్యే

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు విషయంలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి గగ్గోలు చూస్తుంటే ఎంతో జాలేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో వైకాపా ప్రదర్శిస్తున్న హైడ్రామా నేపథ్యంలో శుక్రవారం ఆయన రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైకాపా నాయకులు తప్పులు చేసి చట్టానికి దొరికిపోయే పరిస్థితి వచ్చినప్పుడు.. ఆ విషయాన్ని తప్పుదోవ పట్టించడంలో జగన్ సిద్ధహస్తుడని ఆరోపించారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో [illegible] సమావేశాలకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరై ప్రజా వేదికపై స్పష్టత ఇవ్వాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అయితి సింహాచలంనాయుడు, గొరపల్లి సోమునాయుడు, ఆర్ఎస్‌నాయుడు, సరగం బీమేశ్, శానాపతి సోమశేఖరనాయుడు, కంచిపాటి మధు, పిన్నింటి పార్వతి, వరుదాని, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి

97వ వార్డులో రూ.5.86 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి పాలనలో గత ప్రభుత్వంలో చూడని విధంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులంతా సమష్టిగా కృషి చేస్తున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ 97వ వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రూ. 5.86 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రమేశ్‌బాబు, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో గత, ప్రస్తుత ప్రభుత్వాల తీరును, జరుగుతున్న పురోగతిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. తొలుత వార్డు పరిధిలోని సిద్ధార్థనగర్, శ్రమశక్తినగర్, భాస్కర రెడ్డి లేఅవుట్, నరవవానిపాలెం, కుమ్మరికాలనీ, పులగవానిపాలెం, తదితర ప్రాంతాల్లో రోడ్లు, ప్రహరీల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జెడ్సీ సీహెచ్.శంకరరావు, ఈఈ దిలీప్, డీఈ పార్వతి, పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ అయితి సింహాచలంనాయుడు, నాయకులు శానాపతి శంకరరావు, శానాపతి సోమశేఖర్ నాయుడు, వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నరవవానిపాలెంలో రహదారుల నిర్మాణానికి శిలాఫలకాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల, మేయర్ పీలా, కార్పొరేటర్ వసంత, తదితరులు

■ **8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు**

పరవాడ, న్యూస్‌టుడే: శ్రీపైడిమాంబ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా పరవాడలో ఈనెల 8వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వర్రి చంద్రశేఖర్, బత్తి లోకేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 95428 40541 నంబరుకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

■ **ఆధార్ సెంటర్ ప్రారంభం**

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఈ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

■ **యంత్రాలతో పరిసరాల శుభ్రత పనులు**

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి లంకెలపాలెం పరిసరాల్లో శుక్రవారం పరిశుభ్రత పనులు చేపట్టారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పర్యవేక్షణలో యంత్రాల సహాయంతో లంకెలపాలెం పైవంతెన వద్ద పేరుకుపోయిన ఫ్లైయాష్ బూడిదను తొలగించి పరదేశిమాంబ ఆలయ రహదారిని శుభ్రపర్చారు.

■ **రక్తదాన శిబిరానికి స్పందన**

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ బెహరా విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 71మంది విద్యార్థులు, అధ్యాపకుల నుంచి స్టీల్‌సిటీ లయన్స్ క్లబ్ వైద్య బృందం రక్తాన్ని సేకరించింది. లయన్స్ క్లబ్ రక్తనిధి కేంద్రం కోఆర్డినేటర్ మంత్రి జగన్నాథరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోవిందరాజు, నిర్వాహకులు పాల్గొన్నారు.

■ **రహదారి నిర్మాణానికి భూమి పూజ**

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెం మేడపురెడ్డి వారి ఇళ్ల నుంచి బీసీ హాస్టల్ మీదుగా సబ్బవరం గుల్లేపల్లి రోడ్డును కలుపుతూ ఉపాధి హామీ నిధులు రూ. 80లక్షలతో నిర్మించనున్న పనులకు శుక్రవారం భూమి పూజ జరిగింది. ఎంపీటీసీ సభ్యుడు చొక్కాకుల గోవింద, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

■ **8న పండగ ఏర్పాట్లపై గ్రామసభ**

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర 14 గ్రామాల ప్రజల ఆరాధ్యదైవం ముత్యమాంబ అమ్మవారి పండగ నిర్వహణపై ఈనెల 8వ తేదీన గ్రామసభ జరుగుతుందని గ్రామపెద్దలు బల్ల శ్రీనివాసరావు, ముత్తానాయుడు తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటలకు వేపగుంట రామాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

■ **ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన**

పరవాడ, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ సూచించారు. పరవాడ ఫార్మాసిటీలోని రాంకీ ఎస్ఈజెడ్ కూడలిలో శుక్రవారం డీఎస్పీ విష్ణుస్వరూప్, సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా రాకపోకలు సాగిస్తున్న ద్విచక్రవాహనదారులను గుర్తించి కౌన్సెలింగ్ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు.

పాఠశాలల్లో 'పీఎం పరీక్షా పే చర్చా'

పెందుర్తి, న్యూస్‌టుడే: దేశ ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని పెందుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రధాని సందేశాన్ని తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని చేసిన సూచనలను విద్యార్థులు శ్రద్ధగా విన్నారు. మండల ఎంఈవో-1, 2 సువర్ణ, మధుమూర్తి ఏర్పాట్లను సమీక్షించారు.

విద్యార్థులను అన్ని విధాలా తీర్చిదిద్దాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కేజీబీవీ అధికారులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావునాయుడు అన్నారు. సబ్బవరం కేజీబీవీలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ప్లానింగ్ (ఎన్ఐఈపీఏ) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డెన్లు, ప్రిన్సిపాళ్లనుద్దేశించి మాట్లాడారు. ఇక్కడ తెలుసుకున్న అంశాలను అమలు చేసి కస్తూర్బా విద్యాలయాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఇక్కడ శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందించారు. జీసీడీవో జమీమా, రిసోర్సు పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు

వృద్ధులను ఆదరించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: వృద్ధులు, దివ్యాంగుల పట్ల పిల్లలు ఆదరణతో మెలగాలని జిల్లా దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ పద్మావతి సూచించారు. పెందుర్తికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్థానిక లయోలా వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి వృద్ధుల సంక్షేమానికి చట్టంలో ఉన్న అంశాలను పిల్లలకు వివరించారు. బాల బాలికలు నిరాశ్రయులతో కలిసి ఆటలాడి సందడి చేశారు. పిల్లల్లో సేవాభావాన్ని పెంచడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

నిరాశ్రయులతో కలిసి చదరంగం ఆడుతున్న విద్యార్థులు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలని సీఐ మల్లికార్జునరావు అన్నారు. పరవాడ సర్వజ్ఞ పబ్లిక్ స్కూల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ సుగుణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

పెందుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

పెందుర్తి, న్యూస్‌టుడే: బాలలు చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలని పెందుర్తి ఎస్ఐ పి.లక్ష్మి సూచించారు. పాత పెందుర్తిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పిల్లలకు వివిధ అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. దురలవాట్ల వల్ల కలిగే అనర్థాలపై వివరించి వారిని చైతన్యపర్చారు. ట్రాఫిక్ నియమాలు, సామాజిక భద్రతపై సూచనలు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: సామాన్య ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తోందని ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పెందుర్తి మండలం రాంపురంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ

శ్రీనివాసుడికి వైభవంగా స్నపన తిరుమంజనం

పెందుర్తి, వేపగుంట, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు స్వామికి విశేష నివేదనలు సమర్పించాక భక్తులకు దర్శనం కల్పించారు.

★ సింహపురికాలనీ రామాలయం వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమపూజలు జరిగాయి. సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహించారు.

కనకదుర్గమ్మకు నీరాజనం

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురంలో కొలువైన కనకదుర్గ అమ్మవారు శుక్రవారం వివిధ వర్ణాల చామంతుల అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు జగన్మాతను ప్రత్యేకంగా అలంకరించి సహస్రనామార్చన చేశారు.

చెరువు అభివృద్ధి మాటలకే పరిమితమా!

దేశపాత్రుని పాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో నివాసాల మధ్యనున్న చెరువు నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడి శివాలయాన్ని ఆనుకుని ఉన్న చెరువును ఉద్యానవనంగా అభివృద్ధి చేస్తామని అధికారులు తరచూ చెబుతున్నారే తప్ప.. కార్యాచరణ లేదని అంటున్నారు. ఈ చెరువు గట్టు వెంబడి వాకింగ్ ట్రాక్, కూర్చోవడానికి బెంచీలు, ఎల్ఈడీ దీపాలు, బోటు షికారు తదితర సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

'సింహాద్రి'లో విద్యుదుత్పత్తి పునఃప్రారంభం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ రెండో యూనిట్‌లో గురువారం అర్ధరాత్రి విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించారు. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ యూనిట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ నెల 2వ తేదీన సంస్థ అధికారులు ఉత్పత్తిని నిలుపదల చేశారు. కార్మికులు, ఉద్యోగులు ఎంతో శ్రమించి మరమ్మతుల ప్రక్రియ పూర్తి చేయడంతో ఉత్పత్తిని పునఃప్రారంభించారు. ఇదిలాఉంటే 500 మెగావాట్ల సామర్థ్యం గల 1వ యూనిట్‌లో మరమ్మతులు జరుగుతున్నాయి. ప్రస్తుతం 2, 3, 4 యూనిట్లలో ఉత్పత్తి యథావిధిగా కొనసాగుతోందని కార్మిక వర్గాలు పేర్కొన్నాయి.

సబ్బవరంలో కలగా మిగిలిన కాలనీ ఇళ్లు

సబ్బవరం, న్యూస్‌టుడే: అధికారుల అలసత్వం వల్ల 150 కుటుంబాలకు సొంతింటి కల నెరవేరలేదు. ఆ వివరాలిలా.. సబ్బవరం మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీ కోసం 2016-17లో సర్వే సంఖ్య 271లో స్థలాన్ని చూపించారు. చదును చేశాక పట్టాలిస్తామని చెప్పారు. కాలనీ నిర్మాణానికి ఆటంకం లేకుండా సంబంధిత లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇచ్చారు. అప్పటి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ కాలనీకి శంకుస్థాపన చేశారు. తర్వాత కొండపై స్థలాన్ని చదును చేసి కొంత మంది లబ్ధిదారులు సొంత నిధులు వెచ్చించి శ్లాబ్‌ల వరకు ఇళ్లు నిర్మించుకోగా, మరికొన్ని పునాదుల దశలో ఉండిపోయాయి. ఆ తర్వాత అప్పటి తెదేపా ప్రభుత్వ పదవీ కాలం పూర్తి కావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కార్ ఈ కాలనీని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. సంబంధిత అధికారులకు వినతులిచ్చినా ప్రయోజనం లేకపోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు. కూటమి నేతలు ఈ విషయంలో వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

దుర్గంధం బెడద

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం వంగలి గ్రామంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివల్ల నిత్యం దుర్వాసనతో సతమతం అవుతున్నామని ప్రయాణికులు, వాహన చోదకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

(c) eenadu

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @ 50, ఈటీవీ @ 30 వసంతాల వేడుకలకు అనంతపురం వేదిక కాబోతోంది. ఈనెల 8న అనంతపురం జేఎన్‌టీయూ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్‌ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ గాయని సునీత, వర్ణం బ్యాండ్ సంగీత విభావరితో అలరించనున్నారు. వీరితోపాటు వందేమాతరం శ్రీనివాస్, రోహిత్, దీపు, మోహన భోగరాజు, శ్రీలలిత తమ గానంతో ఉర్రూతలూగించనున్నారు. జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది పంచ్ డైలాగ్‌లతో కడపుబ్బా నవ్వించనున్నారు. డీ ఫేమ్ అభి మాస్టర్, సాకేత్ డాన్స్‌లతో హోరెత్తించనున్నారు. బుల్లితెర ప్రయోక్త, సినీనటుడు ప్రదీప్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.



నేడు పాస్‌ల పంపిణీ

ఈరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జేఎన్‌టీయూ కాలేజ్ గ్రౌండ్స్ వద్ద పరిమిత సంఖ్యలో పాస్‌లు పంపిణీ చేస్తారు. అంతేకాదు పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్‌బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

9 నుంచి 13 వరకు ఏపీపీఎస్సీ పరీక్షలు

అనంతపురం (శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: ఈనెల 9 నుంచి 13 వరకు జరిగే ఏపీపీఎస్సీ పరీక్షలను అత్యంత పకడ్బందీగా జరపాలని ఇన్‌ఛార్జి డీఆర్‌ఓ రామ్మోహన్ పేర్కొన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో పరీక్షల నిర్వహణ అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. పరీక్షలు ప్రతిరోజూ ఉదయం 9.30 నుంచి, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి జరుగుతాయని ఆయన చెప్పారు. జిల్లాలో నాలుగు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ట్రైబల్ అధికారులు తహసీల్దార్లు శేషారెడ్డి, దివిటి ఓబులేసు, శ్రీధర్ మూర్తి, పుణ్యవతిని నియమించినట్లు వివరించారు. 9, 10న అటవీ బీట్ అధికారి, సహాయ బీట్ అధికారుల పోస్టులకు 691 ఉంటే.. 13,845 మంది అభ్యర్థులు హాజరు కానున్నారు. 10న అటవీ సబార్డినేట్ పోస్టులకు 3190, 11న జరిగే ఎగ్జిక్యూటివ్ (గ్రేడ్-3) అధికారులకు సంబంధించి ఏడు పోస్టులకు 20,106 మంది, 12, 13 తేదీల్లో జరిగే అటవీ సెక్షన్ అధికారులకు చెందిన 100 పోస్టులకు 2346 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని చెప్పారు. అభ్యర్థులు నిర్దేశిత తేదీల్లో గంటవు కంటే గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు. ఏఓ అలగ్జాండర్, ఏపీపీఎస్సీ ఎస్‌ఓలు శ్రీనివాస్, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

తవ్వేసి.. కనుమరుగు చేసి

● చెరువులను చెరబడుతున్న అక్రమార్కులు

అభివృద్ధి పనులు బూచిగా చూపి..

డి.హీరేహాళ్ మండలంలో అభివృద్ధి పనులు బూచిగా చూపుతూ వందల టిప్పర్ల మట్టిని తరలించారు. స్థానికుల ఫిర్యాదుతో తవ్వకాలను కొద్దిరోజులు ఆపారు. మళ్లీ రాత్రి వేళల్లో యథేచ్ఛగా తరలిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాయదుర్గం-బళ్లారి రహదారి అభివృద్ధి పనులకు ప్రైవేటు స్థలం నుంచి మట్టిని తరలించాల్సి ఉంది. కానీ గుత్తేదారు దగ్గరా చెరువు మట్టిని తరలించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన సొమ్మును సైతం చెల్లించలేదు.

వేపరాళ్లలో చెరువు దుస్థితి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: కొందరు అక్రమార్కులు చెరువులను చెరబడుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారు. పది అడుగుల మేర భారీ యంత్రాలతో తవ్వి మట్టిని కల్లాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. స్థానిక చెరువుల్లో నాణ్యమైన మట్టి లభిస్తుండటంతో కల్లాలకు టిప్పర్ మట్టి రూ.15వేలు పలుకుతుండటంతో అక్రమార్కులు యథేచ్ఛగా మట్టిని రాత్రికి రాత్రే తరలిస్తున్నారు.

స్థానికులే పట్టించినా..: వేపరాళ్ల చెరువులో సుమారు రూ.కోటి విలువ చేసే మట్టిని తరలించినట్లు అధికారులు వెల్లడించిన గణాంకాలే స్పష్టం చేస్తున్నాయి. చెరువులో ఒకే చోట 3 వేల క్యూబిక్ మీటర్లు తవ్వినట్లు గుర్తించారు. ఇటీవల నాలుగు టిప్పర్లను స్థానికులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. కానీ టిప్పర్లు స్టేషన్‌కు వెళ్లకుండా మాయమయ్యాయి.

తగిన చర్యలు తీసుకుంటాం

ఇటీవల వేపరాళ్ల, హులికల్లు చెరువుల్లో మట్టి తవ్వకాలను అడ్డుకున్నాం. చెరువుల్లో మట్టి తవ్వకాలకు ఎటువంటి అనుమతులు లేవు. అక్రమంగా మట్టిని తవ్వుతున్న పొక్లెయిన్‌ను పోలీసులకు అప్పగించాం. చెరువుల్లో రైతులు మినహా ఇతరులు మట్టి తరలించకుండా తగిన చర్యలు తీసుకుంటాం.

- హరి, ఏఈ, జలవనరుల శాఖ

ఉపాధి పనుల్లో అక్రమాలు

● సామాజిక తనిఖీలో వెల్లడి

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలంలో 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 'ఉపాధి హామీ పథకం' కింద చేపట్టిన పనుల్లో పలు అక్రమాలు చోటు చేసుకున్నట్లు వెలుగు చూసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉపాధి, పంచాయతీరాజ్ శాఖల ఆధ్వర్యంలో మండలంలో రూ.9.24 కోట్ల విలువైన పనులు జరిగాయి. వాటిపై వారంరోజులుగా సామాజిక తనిఖీ బృందం క్షేత్రస్థాయిలో విచారించింది. ఈ సందర్భంగా శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం వద్ద డ్వామా పీడీ సలీంబాషా, ఏపీడీ సుధాకర్‌రెడ్డి, డీవీవో శ్రీనివాసులు, అంబుడ్స్‌మాన్ పద్మనాభరెడ్డి పర్యవేక్షణలో బహిరంగ వేదికను నిర్వహించారు. తనిఖీ బృందం గ్రామాల వారీగా వివరాలు వెల్లడించారు. ఈ మొత్తం పనుల్లో రూ.45 లక్షల విలువైన పనులకు సరైన కొలతలు లేకపోవడం, మొక్కలు నాటకపోయినా.. నాటినట్లు కాగితాల్లో చూపించారని, బినామీ పేర్లతో వేతనాలు డ్రా చేశారని సామాజిక తనిఖీ బృందం ఎస్ఆర్పీ నీలకంఠ అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. వీటిని పరిశీలించిన అధికారులు రూ.49429 రికవరీ చేయాలని ఆదేశించారు. మరో రూ.65వేలు జరిమానా విధించడంతోపాటు రూ.16.92 లక్షల పనులపై పునఃవిచారణ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుళ్లాయిస్వామి, ఏపీడీ చెన్నకేశవులు, పీవీవో పోలేరయ్య తదితరులు పాల్గొన్నారు.

గుట్టుగా గుట్కా దందా

" ధర్మవరంలో వారం రోజుల కిందట రూ.10 లక్షల విలువైన గుట్కాను తరలిస్తున్న వాహనాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. పన్నులు కట్టకుండానే సరకు రవాణా చేస్తున్నట్లు గుర్తించి ఏసీటీవోకు అప్పగించారు. "

" అనంత నగరంలో గురువారం గుట్కాను పార్శిల్ రూపంలో తరలిస్తుండగా స్పెషల్ బ్రాంచి పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తుండటంతో డీసీటీవోకు అప్పగించి విచారిస్తున్నారు. "

ఈనాడు, అనంతపురం: కొందరు గుట్కా వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో సిండికేట్‌గా ఏర్పడి అక్రమ రవాణా సాగిస్తున్నారు. గుట్కా, పాన్‌మసాలాపై ఉన్న నిషేధంపై కోర్టు స్టే విధించడం. ఇటీవల పన్నుల శాతాన్ని పెంచడం వంటి కారణాలతో అడ్డదారులు వెతుకుతున్నారు. పన్ను చెల్లించకుండానే జిల్లాలోకి సరకును అక్రమంగా తీసుకొస్తున్నారు. పార్శిళ్లు, నిత్యావసర వస్తువుల మధ్యలో ఉంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా సాగిస్తూ ఖజానాకు గండి కొడుతున్నారు.

డాన్ కనుసన్నల్లోనే..

గతంలో ధర్మవరం కేంద్రంగా ఓ వ్యాపారి గుట్కా అక్రమ రవాణా చేసేవారు. గుట్కా డాన్‌గా పేరొందిన ఆయనపై ఇరు జిల్లాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. గంజాయి సరఫరా చేసినట్లుగా కేసులున్నాయి. కొంతకాలంగా అతను అనంతపురానికి మకాం మార్చినట్లు తెలుస్తోంది. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి సరకును తీసుకొచ్చి అనంత నగరంలో దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ధర్మవరం కేంద్రంగా మరో ముగ్గురు దందాలో భాగస్వాములుగా ఉన్నట్లు తెలుస్తోంది. అడ్డుకునేవారు లేకపోవడంతో నకిలీవి సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది.

పెరిగిన పన్ను శాతంతో..

అక్రమార్కులు పాన్‌మసాలా, గుట్కాతో పాటు చిన్న ప్యాకెట్లతో నిషేధిత గుట్కాను సరఫరా చేస్తున్నారు. సాధారణంగా గతంలో పాన్‌మసాలాపై 28 శాతం పన్ను చెల్లించాల్సి ఉండగా ఫిబ్రవరి 1 నుంచి 40 శాతానికి పెంచారు. ఎక్సైజ్ డ్యూటీ, పరిహార సెస్సు అదనంగా చెల్లించాలి. ఇవేమి కట్టకుండానే ఇతర రాష్ట్రాల నుంచి సరకు తీసుకొస్తున్నారు. వినియోగదారులకు మాత్రం అన్ని రకాల పన్నుల భారం వేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

జలచౌర్యానికి తార్కాణం

గుత్తి మండలంలోని ఊబిచెర్ల గ్రామలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. తాగునీటి గొట్టానికి కొందరు లెక్కకు మించి అక్రమ కనెక్షన్లు తీసుకున్నారు. ఫలితంగా చాలా మందికి తాగునీరు సక్రమంగా అందడం లేదు. జల్‌జీవన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయి ఏర్పాటు చేస్తామని అధికారులు చెబుతున్నా పట్టించుకోవడం లేదు. అక్రమ కనెక్షన్లు తొలగిస్తే తప్ప తాగునీటిని సక్రమంగా రావని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

దుర్గంలో చింతపండు సంత షురూ

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: దొడగట్ట రోడ్డులోని వ్యవసాయ మార్కెట్ యార్డులో శుక్రవారం చింతపండు సంత ప్రారంభమైంది. కొనుగోళ్లను యార్డు కార్యదర్శి శ్రీనివాసులు, సూపర్‌వైజర్ కేశవకుమార్ పరిశీలించారు. ఫ్లవర్ రకం క్వింటాల్‌కు రూ.8వేల నుంచి రూ.11 వేలు, కరిపురి రూ.13వేల నుంచి రూ.17,500 ధర పలికిందని, మొత్తం 265 క్వింటాళ్ల చింతపండు వచ్చిందని వారు తెలిపారు.

దేవతామూర్తుల చెంతన కలశాలు

మహా కుంభాభిషేక క్రతువు ప్రారంభం

అనంత సాంస్కృతికం: అనంత నగరంలోని హౌసింగ్‌బోర్డు వెంకటేశ్వర స్వామి ఆలయంలో మహా కుంభాభిషేక ఉత్సవాలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు వేడుకలు జరుగనున్నాయి. తొలిరోజు మహాగణపతి పూజతో ఉత్సవం ప్రారంభించారు. అనంతరం వందలాది టెంకాయలతో కలశస్థాపన, మహాగంగా హారతులు కొనసాగించారు. సాయంత్రం దీక్షా హోమం, మహాగణపతి, హోమాలు, నిర్వహించారు. తర్వాత దేవతామూర్తులను ప్రత్యేకంగా అలంకరించి.. కొలువుదీర్చారు. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని కలశపూజలు చేశారు.

రెవెన్యూ డీటీల పోస్టింగ్‌పై మతలబు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న సీనియర్ సహాయకులు/ఎంఆర్ఐలకు ఉప తహసీల్దార్లగా పదోన్నతుల బాగోతంలో వివాదం రాజుకుంది. ఉమ్మడి అనంత జిల్లా స్థాయిలో రెండు వారాల క్రితం జరిగిన పదోన్నతుల్లో ఏ సమస్య తలెత్తలేదు. కానీ పోస్టింగ్‌ల వ్యవహారంలోనే చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. సీనియార్టీ జాబితాలో పైన ఉన్న వారికేమో శ్రీసత్యసాయి జిల్లాకు, కిందన ఉన్న వారికి అనంత జిల్లాకు పోస్టింగ్ ఇచ్చిన తీరుపై అసలు సమస్య మొదలైంది. పోస్టింగ్‌లో ప్రభుత్వ మార్గదర్శకాలను పరిగణలోకి తీసుకోనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే.. అన్యాయం జరిగిందంటూ కొందరు న్యాయస్థానం మెట్లు ఎక్కడంతో అసలు తతంగం ఆరంభమైంది. ఇదే తంతుపై కొందరు బాధిత ఉద్యోగులు కలెక్టర్ ఆనంద్‌ను కలిసి తమ గోడును చెప్పుకున్నట్లు సమాచారం.

16 మందికి..: డీటీ పోస్టులు ఖాళీలు ఉన్నాయా లేదా అన్న దానిపై ఇప్పటికే చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో 16 మంది సీనియర్ సహాయకులు/ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్ఐ)లకు డీటీలుగా పదోన్నతి కల్పించారు. గత నెల 9న అప్పటి ఇన్‌ఛార్జి కలెక్టర్/జేసీ శివనారాయణ శర్మ పదోన్నతులు కల్పించారు. ఆ రోజు ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం పదోన్నతి పొందిన వారిలో శ్రీసత్యసాయి జిల్లాలో ఒకరు, అనంత జిల్లాలో 15 మంది ఉన్నారు. కేటాయింపును చూస్తే.. శ్రీసత్యసాయి జిల్లాకు నలుగురు, అనంత జిల్లాకు 12 మందిని కేటాయించారు.

వైకాపా కీలకనేత సిఫార్సు..

తొలి ఉత్తర్వును రివైజ్డ్‌గా గత నెల 13న మరొక ఉత్తర్వుతో అనంతకు పోస్టింగ్ ఇచ్చిన ముగ్గురికి శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయించారు. వీరు ముగ్గురూ సీనియార్టీ జాబితాలో పైన ఉన్నవారే. ఇందులో ఒక ఉద్యోగి అన్యాయం చేశారంటూ కోర్టుకు వెళ్లి యథాస్థితి(స్టేటస్కో) తెచ్చుకున్నారు. పోస్టింగ్ వ్యవహారంలో సిఫార్సులకే ప్రాధాన్యం ఇచ్చారన్న విమర్శ లేకపోలేదు. రాష్ట్ర స్థాయిలో వైకాపాకు చెందిన ఓ కీలక నేత సిఫార్సు సైతం పని చేసింది. సీసీఎల్ఏ కార్యాలయంలో పని చేసే ఓ కింద స్థాయి అధికారి మాట కూడా చెల్లినట్లు సమాచారం. అప్పటి జేసీ పేరుతో ఓ వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేసి దగ్గర పోస్టింగ్ ఇప్పించుకున్నారన్న ఆరోపణ ఉంది. ఇలా సిఫార్సు ఉన్న కొందరికి సముచిత స్థానాలు లభించాయన్న చర్చ జోరుగా సాగుతోంది.

ఏమి జరిగిందో తెలుసుకుంటా..

డీటీలుగా పదోన్నతి కల్పించిన సమయంలో తాను శిక్షణలో ఉన్నా. ఏమి జరిగిందో తెలుసుకుంటా. ఏదైనా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే చేస్తాం. పోస్టింగ్ ప్రక్రియను పరిశీలిస్తాం.

- ఆనంద్, కలెక్టర్, అనంతపురం

అనంత నగర కమిషనర్‌గా జశ్వంత్‌రావు

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: అనంతపురం నగరపాలక సంస్థ కమిషనరు బాలస్వామి విజయనగరం నగరపాలక సంస్థకు బదిలీ అయ్యారు. అనంత కమిషనర్‌గా పోస్టు కోసం నిరీక్షిస్తున్న ఎమ్.జశ్వంత్‌రావును నియమించారు. గత 20 రోజుల నుంచి ఆయన బదిలీ అవుతారన్న చర్చ సాగుతుండగా ఎట్టకేలకు శుక్రవారం రాత్రి బదిలీ ఉత్తర్వులు వచ్చాయి. నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాలస్వామి గతేడాది ఫిబ్రవరి 6న బాధ్యతలు చేపట్టగా సంవత్సరం పాటు విధులు నిర్వర్తించారు. 22.7.2024 నుంచి 5.2.2025 వరకు ఏడు నెలలకు ఐదుగురు కమిషనర్లు బదిలీ అయ్యారు.

గుంతకల్లు కమిషనర్ బదిలీ: గుంతకల్లు కమిషనరు సీఎంఏ నయీమ్ అహమ్మద్‌ను ఆదోని పురపాలక కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మరొక మహిళా కమిషనరును గుంతకల్లుకు నియమించినా ఆఖరి నిమిషంలో అయిష్టత వ్యక్తం చేయడంతో ఉత్తర్వులు ఆగాయి.

ముగిసిన పీహెచ్‌డీ ప్రవేశాల పరీక్షలు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఏపీఆర్‌సెట్-2025 ద్వారా పీహెచ్‌డీ ప్రవేశాలకు జేఎన్‌టీయూలో నిర్వహించిన మౌఖిక పరీక్షలు శుక్రవారం ముగిశాయి. కంప్యూటర్ సైన్స్‌లో 136 మంది, కెమికల్ ఇంజినీరింగ్ 4, కంప్యూటర్ అప్లికేషన్ విభాగం 103, ఎకనామిక్స్ 31, ఎంబీఏ 139 మంది అభ్యర్థులు హాజరైనట్లు ప్రవేశాల సంచాలకులు సురేష్‌బాబు తెలిపారు.

ఎక్కడి నుంచైనా.. పంటకు నీటి తడులు

● సూక్ష్మ సేద్యంలో ఆటోమేషన్‌కు శ్రీకారం

ఆటోమేషన్ పరికరాలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పంటలకు నీరందించాలంటే పొలం వద్దే ఉండాల్సి వస్తోంది. ఎంతో ప్రయాస పడుతున్నారు. ఈనేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం రాయితీతో, ఇతర రైతులకు 45 శాతంతో ఏపీఎంఐపీ ద్వారా ఆటోమేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ఏమిటీ సాంకేతికత: ఈ వ్యవస్థ ఒక ఆధునిక సాంకేతిక పరిష్కారం. రైతు స్మార్ట్ మొబైల్ యాప్ ద్వారా వారి పొలాన్ని ఎక్కడి నుంచైనా నియంత్రించేందుకు అవకాశం ఉంటుంది.

40 నుంచి 60 శాతం ఆదా : సంప్రదాయ సాగునీటి పద్ధతుల్లో నీటి వృథా అధికంగా ఉంటుంది. ఆటోమేషన్ ద్వారా మొక్కకు అవసరమైన నీరే అందుతుంది. మరోవైపు 60 శాతం వరకు వృథా తగ్గుతుంది.

దరఖాస్తుకు: డ్రిప్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లుగానే ఆటోమేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు ఏపీఎంఐపీ, ఎంఐఏవోలను సంప్రదించవచ్చని అధికారులు చెబుతున్నారు.

ప్రయోజనం ఎలాగంటే..

నీటి ఆదా, ఖర్చు తగ్గింపు, దిగుబడి పెరుగుదల, కూలీల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఇంట్లో నుంచే నియంత్రణ, సులభమైన యాప్‌ను సిద్ధం చేశారు. సాంకేతికత ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ముఖ్య ఉద్దేశం.

పనిచేసే విధానం

స్మార్ట్ కంట్రోల్, సెన్సర్లు, వాల్వ్ కంట్రోల్ యూనిట్లు, మొబైల్ యాప్.. ఇలా అన్ని కలిసి ఆటోమేటెడ్ వ్యవస్థగా పని చేస్తాయి. రైతు తన మొబైల్ యాప్‌లో మోటారు ఆన్, ఆఫ్ చేయవచ్చు. ఏ వాల్వ్ ఎప్పుడు తెరవాలి అనేది షెడ్యూల్ చేయవచ్చు. ఎంతసేపు నీరు ఇవ్వాలో అనేది ఏర్పాటు చేసుకోవచ్చు. రోజువారి నీటి వినియోగం నివేదికను చూసుకోవచ్చు.

'వృద్ధులకు ఇంటికే సరకులు అందించాల్సిందే'

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు 65 ఏళ్లపైబడిన వృద్ధులకు, దివ్యాంగులకు ప్రతినెలా 26-30వ తేదీ వరకు ఇంటి వద్దకే సరకులు పంపిణీ చేయాల్సిందేనని సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్ ఆదేశించారు. 4న 'ఈనాడు'లో 'అడిగే నోరురాక.. అడుగేసే శక్తిలేక!' అన్న శీర్షికతో ప్రచురితమైన వార్తకు జేసీ స్పందించారు. శుక్రవారం నగరంలోని పలు చౌకధరల దుకాణాలను జేసీ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

సరదాగా గణితం నేర్చుకో.!

ప్రయోగశాలలో గణిత అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయుడు చంద్రశేఖర్

న్యూస్‌టుడే, ఉరవకొండ

సైన్స్ అనుబంధ అంశాలపై విద్యార్థులు ప్రత్యక్షంగా ప్రయోగాలు చేస్తుంటారు. ఇదే మాదిరి గణిత అంశాలు నేర్చుకునే కృత్యాన్ని ఉరవకొండ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ చేసి చూపించారు. జనవరి 19 నుంచి 23 వరకు హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రదర్శన పోటీల్లో 'టచ్ ఎంజాయ్ అండ్ లర్న్ మ్యాథ్స్' ప్రయోగానికి దక్షిణ భారతదేశ స్థాయిలో మొదటి స్థానం లభించింది. ఆరు రాష్ట్రాల నుంచి నిపుణులు పాల్గొనగా.. చంద్రశేఖర్ ప్రదర్శన ప్రత్యేకంగా, ఆలోచనాత్మకంగా నిలిచింది. గణితం సరదాగా నేర్చుకునేలా ఈ ప్రయోగం ఉండటంతోపాటు విద్యార్థులకు ఎక్కువ రోజులు గుర్తుండే అవకాశం ఉంటోంది.

వారినే భాగస్వాములను చేశా..

ఏడేళ్లుగా ప్రయోగంపై దృష్టిపెట్టా. స్వయంగా కొన్ని ఉపకరణాలు తయారు చేసుకుని విద్యార్థులకు బోధిస్తున్నా. వారినీ భాగస్వాములను చేయడంతో గణిత అంశాలు ఎంతో సులువుగా, చక్కగా నేర్చుకొంటున్నారు.

- చంద్రశేఖర్, గణిత ఉపాధ్యాయుడు

వెనువెంటనే..

సాధారణంగా గణితం అనగానే కాగితం, పెన్ను అవసరం. ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రూపొందించిన నమూనా వల్ల సిద్ధాంతాల నిరూపణ, సమస్యల సాధన, ధర్మాలు, కృత్యాలను వెనువెంటనే ఫలితం పొందే అవకాశం కలుగుతోంది. సిలబస్‌తో సంబంధం లేకుండా విద్యార్థులు గణిత ఉపకరణాలపై అవగాహన పొందేలా దోహదం చేస్తోంది. పాఠ్యాంశాలపై వచ్చే అనుమానాలను ఈ ప్రయోగం ద్వారా చిటికెలో తీర్చుకునే అవకాశం ఉంది.

బతుకు బండి.. ఆత్మవిశ్వాసమే ఇంధనమండి!

ఐచర్ వాహనంలో హోటల్ నిర్వహణ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లు మండలం దోసలుడికి గ్రామానికి చెందిన పొదుపు సంఘం సభ్యురాలు సునీత స్వయం ఉపాధితో రాణిస్తున్నారు. గతంలో వంట మాస్టారుగా పని చేస్తూ జీవనం సాగించేవారు. మహిళలు వ్యాపారవేత్తలుగా రాణించాలన్న లక్ష్యంతో ఒంటరి మహిళలకు ఆర్డీటీ శిక్షణ ఇచ్చింది. శిక్షణలో నైపుణ్యాలు పెంచుకొని నాలుగు నెలల కిందట ఎన్.నరసాపురం జాతీయ రహదారి పక్కన ఐచర్ వాహనాన్ని అద్దెకు తీసుకుని అందులోనే హోటల్ ప్రారంభించారు. అల్పాహారం, భోజనం, బిర్యానీ తదితరాలు రుచికరంగా వండుతూ స్థానికంగా మంచి పేరు తెచ్చుకున్నారు. రోజూ రూ.10 వేల వరకు వ్యాపారం జరుగుతోంది. పెట్టుబడి పోను రోజుకు 4 వేలు దాకా ఆదాయం ఉంటోంది. ఈమెతో పాటు మరో ముగ్గురికి ఉపాధి కల్పిస్తోంది. తన ఇద్దరి కుమార్తెలను బాగా చదివిస్తున్నారు. మహిళలు ధైర్యంగా ముందుకొచ్చి సమాజంలో రాణించాలని చెబుతున్నారు.

సునీత

తిరుమల పవిత్రతను దెబ్బతీసిన వైకాపా

✧ మంత్రి సత్యకుమార్‌యాదవ్



లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందిస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: వైకాపా నాయకులు అవినీతి చేసే క్రమంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆరోపించారు. ఒక లీటరు పాలు కొనకుండా 68 లక్షల లీటర్ల నెయ్యిని తయారు చేశారు. అందులో 59 లక్షల కిలోల నెయ్యిని పవిత్రమైన తిరుమలకు సరఫరా చేయించారన్నారు. శుక్రవారం ముదిగుబ్బ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. 2022 సంవత్సరంలో అప్పటి ఈవోగా ఉన్న ధర్మారెడ్డి నెయ్యి నాణ్యతను పరిశీలించాలని సీఎఫ్‌టీఆర్ఐ సంస్థకు పంపించారు.

నెయ్యి కల్తీ జరిగినట్లు తేల్చినా మూడేళ్లు దాన్ని తొక్కిపెట్టారు. బయట దేశాల నుంచి తెచ్చిన కెమికల్స్, పామాయిల్ కలిపారు. కోట్ల మంది స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. అవినీతి కోసం చేశారా.. లేక వాళ్ల డీఎన్ఏలోనే హిందూ మత విశ్వాసాలను దెబ్బతీయాలనే ఆలోచన ఉందో తెలీదని జగన్‌ను ఉద్దేశించి మంత్రి అన్నారు. సరిహద్దు రాళ్లు, పాసుపుస్తకాలపై బొమ్మలేసుకున్న చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదు. హిట్లర్‌లాంటోళ్లు కూడా ఆ పని చేయలేదని.. అది జగన్ మాత్రం చెల్లిందని ఎద్దేవా చేశారు.

(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/సెట్లింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

G+2 Independent residential cum commercial House. Ward 100- 3rd Block, 3rd Stage, Basaveswara Nagar, 18"x54" Size. Ph: 9246547670, 9885142641

TO LET

ఇల్లు అద్దెకు ఇవ్వబడును. అనంతపురం టౌన్‌లోని 3వ రోడ్డు D.No. 3/219, 10వ క్రాస్ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఖాళీ ఉన్నది. కావలసినవారు సంప్రదించండి. ✆ 8520845922.

JOBS

అనంతపురం పట్టణంలో ప్రముఖ కంపెనీ నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు యువతులు కావలెను. జీతం: 9000 - 11000 + Incentive సెల్: 9052160413.

ATP ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు 4 సం|| అనుభవము రిసెప్షనిస్ట్ కావలెను. జీతం 30K అనుభవం కల స్టాఫ్ భాయ్స్ కావలెను. ✆ 9441143615

మా MTE Foundationలో పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ/B.Tech., ✆ 6303511233/6281841572.

ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఎక్స్పీరియన్స్ నర్సు, ఆఫీసు అబ్బాయి కావలెను. సంప్ర: 7989290348.

అనంతపురం G-Studio నందు పనిచేయుటకు ఫోటోగ్రాఫర్ ఎడిటర్స్ పురుషులు, స్త్రీలు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు. సంప్ర: ✆ 9151590505

పారల్ యూనివర్సిటీ, ATP నందు పనిచేయుటకు 1 సం|| అనుభవం కల విమెన్ టెలికాలర్లు కావలెను. అర్హత: డిగ్రీ. సెల్: 8074171792.

ప్రముఖ Bank అనుబంధ సంస్థలో Part Time పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు మహిళలు కావలెను. 9న తేదీ City Function Hall శ్రీనగర్ కాలనీ, దగ్గర, రామనగర్, ATP నందు ఉదయం 10గం|| Seminar నిర్వహించనున్నారు. Free Registration కొరకు సంప్ర: Lunch Follows. 9441355500

ఒమేగా హాస్పిటల్‌లో ఫ్యామిలీస్ (పేషెంట్స్) సేవలను చూసుకునుటకు వార్డ్‌బాయ్స్/ నర్సులు కావలెను. వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలు ప్రచురించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనలను చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిముతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సంబంధం అనుకూల లేదా అంచి చేసే సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనను పొందండి. వాహనాలు అమ్మకం/కొనుట. భర్తీ... ఇళ్లు, ప్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, భవనాలు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ ప్రకటనలకు...

వివరాలకు: 8008709784

ప్రకటనలపై జీ.ఎస్.టీ. 5% వర్తించబడును.

ప్రభుత్వం కరుణించినా.. అధికారులు మెలిక పెట్టారు!

పండ్ల తోటల రైతులకు అందని ప్రోత్సాహం

గుత్తి, ఉరవకొండ, తాడిపత్రి, పామిడి, న్యూస్‌టుడే: ఉద్యాన రైతులకు ప్రభుత్వం విడుదల చేసిన సొమ్మును వెలుగు అధికారులు ఇవ్వడానికి పేచీ పెడుతున్నారు. పండ్ల మొక్కలు బతికి ఉంటేనే ఇస్తామని అధికారులు మెలిక పెడుతున్నారు. జిల్లాలోని పలు మండలాల్లోని వెలుగు అధికారులు వెండర్ ఖాతాల ద్వారా రైతులకు సొమ్ము చెల్లిస్తుండగా మరి కొందరు పండ్ల తోటలు సాగులో ఉంటేనే ఇస్తామని రైతులతో అంటున్నారు.

గత తెదేపా ప్రభుత్వంలో..

2014-18 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం ఉపాధిపథకం కింద వెలుగు అధికారుల ఆధ్వర్యంలో పండ్ల మొక్కలను రైతులతో నాటించారు. అప్పట్లో రైతులు సంధ్యాల జిల్లా పాణ్యం, రాజమండ్రి, కడియం నర్సరీల నుంచి చీనీ, జామ, మామిడి తదితర మొక్కలు కొనుగోలు చేసి తమ పొలాల్లో నాటుకున్నారు. ప్రభుత్వం మారిపోవడంతో రైతులకు బిల్లులు ఇవ్వలేదు.

గుత్తి మండలంలో సాగులో ఉన్న చీనీతోట

● ఈక్రమంలో కూటమి ప్రభుత్వం జిల్లాలోని 31 మండలాల్లోని 2,508 మంది రైతులకు రూ.1.66 కోట్లు విడుదల చేసింది. రెండు నెలల కిందటే ప్రభుత్వం నిధులు ఇవ్వగా ఇప్పటికీ చాలా మందికి ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

కొందరికే చెల్లింపులు

● ఉరవకొండలో 31 మంది, వజ్రకరూరులో 112 మంది రైతులకు నిధులు రాగా అక్కడ ఓ వెండర్ పేరుమీద ఇచ్చారు. ఇప్పటి వరకు 70 శాతం సొమ్ము పంపిణీ చేశారు. పామిడి, పెద్దవడుగూరు, తాడిపత్రిలోనూ రైతులకు చెల్లింపులు జరిగాయి.

● గుత్తి మండలంలోని 196 మంది రైతులు పండ్ల తోటలను సాగు చేశారు. పలు గ్రామాల్లో మొక్కలు ఎండిపోయాయి. వాటికి డబ్బులు రావని చెబుతున్నారు. దీంతో అధికారుల తీరుపై రైతులు మండిపడుతున్నారు.

మొక్కలుంటేనే సొమ్ము ఇస్తున్నాం

గత తెదేపా ప్రభుత్వ హయాంలో పండ్ల మొక్కలను నాటుకున్న రైతులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం బిల్లుల చెల్లింపునకు నిధులు ఇచ్చింది. మొక్కలు ఉంటేనే సొమ్ము ఇస్తున్నాం. తోటల్లో మొక్కలులేకపోతే ఇవ్వడం లేదు.

-అరుణకుమారి, ఏపీఎం, గుత్తి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

భావసార క్షత్రియ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు భావసార క్షత్రియ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', భావసార క్షత్రియ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు **నేడు (శనివారం ఫిబ్రవరి 07న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 08న) ఉదయం 9 గం|| నుంచి సాయంత్రం 5.30 గం|| వరకు** తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల బయోడేటా, ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

జడ్పీలోకి విలీనం చేస్తే పథకం నిర్వీర్యం

శ్రీసత్యసాయి తాగునీటి సరఫరాపై మంత్రి సత్యకుమార్ యాదవ్

ఈనాడు, పుట్టపర్తి: శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా నిర్వహణ బాధ్యతలను జిల్లా పరిషత్తుకు అప్పగిస్తే పథకం నిర్వీర్యమైపోతుందని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి పేర్కొన్నారు. ఈ పథకాన్ని శ్రీసత్యసాయి వాటర్ సప్లయ్ ప్రాజెక్ట్ బోర్డు నుంచి కాకుండా జిల్లా పరిషత్తు నిధులతో నిర్వహించి, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంలోని సీడబ్ల్యూఎస్‌లో విలీనం చేయాలని ఆశాఖ ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు కార్మికులు ఆరోపించారు. ఈ అంశంపై జడ్పీలో విలీనం చేస్తారా.. నిర్వహిస్తారా? శీర్షికన ఈనెల 3న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ముదిగుబ్బలో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రిని తాగునీటి పథకం కార్మికులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పథకాన్ని జడ్పీలో విలీనం చేస్తే మూడురకాల నష్టం జరుగుతుందన్నారు. స్వామి ఏ ఉద్దేశంతో ప్రారంభించారో అది నిరుగారిపోతుంది. ఇప్పటిలా సమర్థంగా నడుస్తుందన్న నమ్మకం లేదు. జీతాలు పడవా.. పదవిపోయినా ఇన్నేళ్లుగా దీన్నే నమ్ముకొని పనిచేస్తున్న వందలాదిమంది కార్మికులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. శ్రీసత్యసాయి తాగునీటి పథకం గురించి సీఎంకు బాగా తెలుసని, నిర్వహణ బాధ్యతలను బాబా నాడు ఆయనకే అప్పగించారని గుర్తు చేశారు. దీన్ని బోర్డు పరిధిలోనే కొనసాగించాలని సీఎం చంద్రబాబుకు లేఖ రాశారు. త్వరలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కూడా కలుస్తానని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ మాట్లాడుతానని మంత్రి హామీ ఇచ్చారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీస్ సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్పీ జగదీశ్ అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ -2025ను స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. జిల్లాలోని ఏఆర్, స్పెషల్ పార్టీ విభాగాలతో కలిపి ఏడు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా క్రీడల ప్రారంభానికి సంకేతంగా కాగడా(జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభసూచికగా తెల్లకపోతాలు, బెలూన్లను ఎగురవేశారు. టీమ్‌లు పరిచయం చేసుకొని వారి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి, ట్రైనీ ఐపీఎస్ అశ్విని మణిదీప్, ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు శ్రీనివాసరావు, నీలకంఠేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ఎస్పీ జగదీశ్

సేవాలాల్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: శ్రీసేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్ని శాఖల జిల్లా అధికారులను జేసీ విష్ణు చరణ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో గిరిజన శాఖ జిల్లా అధికారులు, సేవాలాల్ మహరాజ్ ట్రస్టు సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 13 నుంచి మూడు రోజులపాటు గుత్తి మండలం సేవాఘడ్‌లో జరిగే సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జేసీ సూచించారు. ఆర్టీసీ తగినన్ని బస్సులను తిప్పాలన్నారు. 104, 108 అంబులెన్స్, వైద్య శిబిరాలను నిర్వహించాలని చెప్పారు. గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీనివాస్, డీటీడబ్ల్యూవో శ్రీనివాసరావు, డీఎల్‌డీఓ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు, ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో జిల్లాకు రెండు స్వర్ణాలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: చిత్తూరులో శుక్రవారం ముగిసిన రాష్ట్రస్థాయి అండర్-20 కుస్తీ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు స్వర్ణ పతకాలు సాధించారు. 86 కిలోల విభాగంలో బి.శాంతు, 57 కిలోల విభాగంలో అమర్‌కుమార్ నిషాద్ రాణించి స్వర్ణాలు సొంతం చేసుకొని జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులను డీఎస్‌డీఓ ఎస్ఎం మంజుల, కుస్తీ శిక్షకుడు రామచెంద్ర తదితరులు అభినందించారు.

పతకాలతో అమర్‌కుమార్, శాంతు

TADIPATRI MUNICIPALITY

"e"Procurement Notice

Nos. 67,73 &74/2023-24/15FC 2020-21/E1(10th Call), 70/2023-24/15FC 2020-21/E1 (12th Call), 31 to 33/2024-25/15FC 2020-21/E1 (2nd Call),

15th Finance Commission 2020-21 Grant Total 7 Nos works with value of Rs. 109.30 Lakhs, download Starting Date: 07-02-2026 at 10.00 A.M & Last Date: 23-02-2026 at 04.00 P.M and details of the Name of work, Tender Document, Eligibility Criteria and EMD details etc., may be seen on e-procurement website : tender.apeprocurement.gov.in

Any further information contact (in office hours) : + 91 8096901750

Commissioner, Tadipatri Municipality

ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారి కార్యాలయము

టెండర్ నోటీసు సంఖ్య: 01/2026, తేది:06-02-2026

టమాటో సరుకును రవాణా చేయుటకు ఉపయోగించే BIS ధృవీకరించిన 10,000 ప్లాస్టిక్ టమాటో క్రేట్లు (25 కేజీల) సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు నిర్వహించబడుట గాను RJDM, Kadapa వారి కార్యాలయము నందు కార్యాలయ పని వేళల్లో టెండరు దరఖాస్తు పొందవలెను. తేదీ: 21.02.2026 నాడు సాయంత్రం 03:00 గంటల లోపు నిర్వహించు సీల్డ్ టెండర్ ప్రక్రియలో పాల్గొనవలసిందిగా కోరడమైనది. సదరు టెండరుకు సంబంధించిన పూర్తి వివరములు కొరకు ఈ కార్యాలయ సిబ్బంది మొబైల్ నెం. 7386769673ను సంప్రదించగలరు.

ఇట్లు: ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప.

Nandi Automotives

(Authorised Dealer for Ashok Leyland Light-Vehicle)

ASHOK LEYLAND Aapki Manzil Door Nahin

Wanted

Management
- General Manager - 1
- HR Manager - 1

Sales
- Team Leader - 4
- Sales Executive - 19
- Finance Coordinator - 1
- Insurance & RTO Coordinator - 1

Service
- Service Manager - 2
- Senior Technician - 15
- Helper - 15
- Service CRE - 3
- Service Advisor - 1
- Electrician - 2

★ Preferable small & Light commercial vehicle experience
★ Freshers also can apply

Location at: Kurnool, Adoni, Nandyal Ananthapur, Hindupur, Kalyandurg

Candidates with relevant experience may Walk-In for Interview on 08-02-2026 between 9.30 AM to 5 PM.

Along with Bio-data and Certificates.

Drop your Resume to: nandiautomotives3699@gmail.com

Interview

Address: Behind Sri Divya Restaurant (Kunda Biryani) Hyderabad - Bangalore Highway, Kurnool.

Cell: 99486 36339, 89195 06614, 80195 25535

కోటంకలో అంతర్జాతీయ పరిశోధనా బృందం

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కోటంక గ్రామంలో వ్యవసాయ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రసాయన వ్యవసాయం చేస్తున్న పొలాలను ఏపీసీఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ పరిశోధనా బృందం సభ్యులు పర్యటించి తోటలను పరిశీలించారు. సహజ వ్యవసాయ విధానాలను అధ్యయనం చేయడానికి వచ్చిన పరిశోధన బృందం రైతులతో వారు సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయం, రసాయన వ్యవసాయం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఫ్రాన్స్ సీనియర్ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ బ్రూనో డోరిన్, పీహెచ్‌డీ పరిశోధకురాలు డాక్టర్ క్లైర్ లేపాల్ట్, బృందం సభ్యులు లక్ష్మానాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్, రైతులు పాల్గొన్నారు.

తోటలను పరిశీలిస్తున్న ఫ్రాన్స్ శాస్త్రవేత్తలు

సంజీవపురంలో చిరుత కలకలం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని సంజీవపురం గ్రామ పంటపొలాల్లో శుక్రవారం మళ్లీ చిరుత రైతులు కంటపడటంతో భయంతో పరుగులు తీశారు. మూడు రోజుల కిందట సంజీవపురంలో ఒకరు, బొందలవాడలో ముగ్గురిపై చిరుత దాడిచేసి గాయపరిచిన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం మొక్కజొన్న తోటలో పనిచేస్తున్న రైతులకు చిరుత తారసపడటంతో రైతులు గుంపుగా ఉండటంతో అది బెదిరి పారిపోయింది. రైతులు గ్రామస్థులకు సమాచారమివ్వడంతో కర్రలు తీసుకుని చిరుత కోసం పంట పొలాల్లో గాలించారు. పొలాల్లో చిరుతలు సంచరిస్తున్నా అటవీశాఖ అధికారులు వాటిని పట్టుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిరుతలను బంధించడానికి బోనులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

సంజీవపురం పొలాల్లో కర్రలతో తిరుగుతున్న గ్రామస్థులు

వ్యాపారం పేరుతో రూ.28.7 లక్షలు మోసం

వైకాపా నాయకురాలిపై కేసు నమోదు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: మేడా రామలక్ష్మి వ్యాపారం పేరుతో రూ.28.7 లక్షలు తీసుకుని తనను మోసగించారని బాధితుడు ఆనంద్‌రెడ్డి బుక్కరాయసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు బుక్కరాయసముద్రం ముసలమ్మకట్ట దగ్గర రఘురామిరెడ్డి పేరుతో చక్కెర, బియ్యం, జొన్నలు వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. మేడా రామలక్ష్మి చక్కెర సరఫరా చేస్తానని తనతో బ్యాంకు లావాదేవీల రూపంలో రూ.28.7 లక్షలు తీసుకున్నారన్నారు. 18 నెలలుగా సరకు, ఇచ్చిన డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. డబ్బులు ఇవ్వాలని కోరితే చంపుతామని బెదిరిస్తూ గురిచేస్తున్నారన్నారు. వైకాపాకు చెందిన సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ హోదాలో ఉన్న రామలక్ష్మి, భర్త దామోదర్ ఇలా మోసాలకు పాల్పడటం దారుణమన్నారు. పోలీసులు చర్యలు తీసుకుని, డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఐ పుల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పీఎంకిసాన్‌కి డ్రోన్ కావాలంటే పేర్లు నమోదు చేసుకోండి

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు కిసాన్ డ్రోన్ యాప్‌లో పొలాల్లో మందుల పిచికారీ కోసం పేర్లు నమోదు చేసుకుంటే డ్రోన్ పొలం వద్దకే వస్తుందని జిల్లా వ్యవసాయాధికారి రవి సూచించారు. గుత్తిలోని పార్లమెంటువాడలో ఉన్న పురుగు మందుల తయారీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఏడీఏ కార్యాలయంలోని గుత్తి, పెద్దవడుగూరు, యాడికి, పామిడి, శింగనమల వ్యవసాయాధికారులు, రైతులతో సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ ఓబులేసు, రాష్ట్ర డైరెక్టర్ శరత్‌తో కలిసి ... మాట్లాడుతూ రైతులు కిసాన్ డ్రోన్ యాప్ వినియోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏడీఏ వెంకటరాముడు, వ్యవసాయాధికారి ముస్తాక్ అహ్మద్, ఏవో శశికళ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి రవి

551 అక్రిడిటేషన్లకు ఆమోదం

అనంతపురం(శ్రీనివాసనగర్), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ అక్రిడిటేషన్ సౌకర్యాన్ని కల్పిస్తామని కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ ఒ.ఆనంద్ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో ఆ కమిటీ తొలి సమావేశం జరిగింది. దరఖాస్తులను నిశితంగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం వాటిలో తొలి విడతగా 551 మందికి అక్రిడిటేషన్ ఇవ్వడానికి ఆమోదించినట్లు కలెక్టర్ ప్రకటించారు. కేసులు, ఇతరత్రా ప్రతికూలతలు కలిగిన వారి జాబితాను పరిశీలనలో ఉంచామన్నారు. జేసీ విష్ణు చరణ్, ప్రత్యేక ఉప కలెక్టర్ పద్మావతి, డీఐపీఆర్‌ఓ బాల కొండయ్య, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు షఫీవుల్లా, రేవతి రామాంజినేయులు, వి.రామకృష్ణుడు, సురేశ్‌బాబు, రసూల్, అనిల్‌కుమార్ రెడ్డి, ఆయుష్, రవికుమార్, ప్రతాప్, మల్లికార్జునరావు, చంద్రశేఖర్, ప్రసాద్ పాల్గొన్నారు.

'తాగుబోతు ఉపాధ్యాయుడు మాకొద్దు'

కూడేరు(ఉరవకొండ), న్యూస్‌టుడే: కూడేరు మండలం కొర్రకోడు జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుడు(పీఈటీ) మల్లికార్జున రెడ్డి మాకొద్దని పాఠశాల కమిటీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు రెండు రోజుల కిందట హెచ్ఎం గాయత్రికి వినతిపత్రంతో ఫిర్యాదు చేసిన విషయం శుక్రవారం ఆలస్యంగా వెలుగుచూసింది. గతంలో కూడా ఈ ఉపాధ్యాయుడు విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తించగా.. తీరు మార్చుకోవాలని హెచ్చరించినా మార్పు రాలేదని తల్లిదండ్రులు వాపోయారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఉపాధ్యాయుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. ఈ విషయంపై డిప్యూటీ డీఈవో శ్రీనివాసులును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా.. పాఠశాలలో పీఈటీ ప్రవర్తన తీరును స్థానిక హెచ్ఎం ద్వారా దృష్టికి తీసుకొచ్చారని, దీనిపై డీఈవోతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని దొడగట్ట వద్ద ద్విచక్ర వాహనాన్ని బొలెరో ఢీకొన్న ప్రమాదంలో గణేష్(18) దుర్మరణం చెందిన ఘటన శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు.. నారాయణ- ఆదిలక్ష్మిల కుమారుడు గణేష్ ఆటో నడుపుకొంటూ జీవిస్తుండేవాడు. శుక్రవారం గణేష్ తన స్నేహితుడు యోగేష్‌తో కలిసి సొంత పనిపై ములకలూరు గేటు వద్దకు వెళ్లి ద్విచక్రవాహనంపై స్వగ్రామానికి తిరిగొస్తుండగా కళ్యాణదుర్గం నుంచి ఎదురుగా వస్తున్న బొలెరో ఢీకొంది. రోడ్డుపై పడిన గణేష్‌పై నుంచి బొలెరో చక్రాలు వెళ్లడంతో అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. యోగేష్ కుడికాలు నుజ్జునుజ్జు కాగా, శరీర భాగాల్లోనూ గాయాలయ్యాయి. వెంటనే చికిత్స నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వాస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం అనంతపురం తరలించారు. ప్రమాదానికి కారణమైన బొలెరో వాహనం ఆపకుండా వెళ్లిపోయింది. కళ్యాణదుర్గం గ్రామీణ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గణేష్

'డాక్టర్ దీపిక మృతిపై పారదర్శకంగా దర్యాప్తు'

విజయవాడ వైద్యం, న్యూస్‌టుడే: శ్రీ సిద్ధార్థ వైద్య కళాశాల విద్యార్థిని డాక్టర్ దీపిక ప్రతిభావంతురాలని, ఆమె మరణం వైద్య రంగానికి తీరని లోటని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ రాయపాటి శైలజ అన్నారు. శుక్రవారం ఆమె విజయవాడ ప్రభుత్వాస్పత్రిని సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులు, తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆమె ప్రవర్తనలో ఏమైనా మార్పులు గమనించారా..? ఏదైనా ఒత్తిడి ఉందా..? అనే కోణంలో తోటి విద్యార్థులు, సహచర వైద్యులతో వ్యక్తిగతంగా మాట్లాడారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. ఆమెలో ఎటువంటి అసాధారణ మార్పులు లేవని సహచరులు తెలిపారన్నారు. ఆమె శరీరంపై ఉన్న సూది గుర్తులు దేనివలన వచ్చాయనేది తెలాల్సి ఉందని తెలిపారు. నమూనాలను పరీక్షల నిమిత్తం పంపామని, ఈ నివేదికలు రావడానికి రెండు నుంచి మూడు వారాల సమయం పడుతుందన్నారు. దర్యాప్తు పారదర్శకంగా జరిగేలా అధికారులను ఆదేశించామని హామీ చేశామన్నారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం న్యాయం జరిగేలా మహిళా కమిషన్ చర్యలు తీసుకుంటుందన్నారు. విషప్రయోగం జరిగి ఉండవచ్చనే అనుమానాలు ఉన్నాయని, దీనికి తోడు దీపికతో కలిసి భోజనం చేసిన మరో జూనియర్ వైద్యురాలు ఆరోగ్యం బాగాలేదని తెలిసిందన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం వాంతులు, నిద్రమత్తు సమస్యలకు ఆ ఇంజెక్షన్ తీసుకున్నట్లు తెలిసిందని, దీని దర్యాప్తు చాలా కీలకమని గూడేరు డేటా రికార్డ్స్ పోస్టుమార్టం నివేదిక కోసం వేచి చూస్తున్నట్లు తెలిపారు. ఫోరెన్సిక్ నివేదిక వచ్చాక ఇది ఆత్మహత్యా లేక ఇతర కారణాలు ఉన్నాయా అన్నది స్పష్టమవుతుందన్నారు. అంతకుముందు మాచవరం పోలీస్‌స్టేషన్ సిబ్బంది నుంచి కూడా ఆమె వివరాలు తెలుసుకున్నారు. ఆమె వెంట ప్రభుత్వ ఆసుపత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ ఏడుకొండలు ఉన్నారు.

పదోతరగతి విద్యార్థి ఆత్మహత్యాయత్నం!

బెళుగుప్ప, న్యూస్‌టుడే: మండలంలోని ఓ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదోతరగతి చదువుతున్న విద్యార్థి(15) పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. శుక్రవారం ఉదయం ఇంటి వద్దే పురుగుమందు తాగి ప్రత్యేక తరగతులకు హాజరైన విద్యార్థి వాంతులు చేసుకుని కింద పడిపోగా.. ఉపాధ్యాయులు గుర్తించి స్థానికంగా ప్రథమ చికిత్స అనంతరం కళ్యాణదుర్గం ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం విద్యార్థి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నట్లు ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఆత్మహత్యాయత్నానికి కారణం తెలియలేదు.

బోరుపైపు మీదపడి ఒకరి మృత్యువాత

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: బ్రహ్మసముద్రం మండలంలోని భైరసముద్రంలో బావి తవ్వుతున్న సమయంలో ప్రమాదవశాత్తు బోరుపైపు అజ్జప్ప(45)పై పడటంతో అక్కడికక్కడే మృత్యువాత పడిన ఘటన గురువారం రాత్రి చోటుచేసుకుంది. కూలి పనులు చేసుకుని జీవించే అజ్జప్ప మృతితో ఆయన కుటుంబం పెద్ద దిక్కును కోల్పోవడంతో విషాదం నెలకొంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



అజ్జప్ప

4.5 కిలోల బాబు జననం

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కంబదూరు మండలం గొల్లపల్లికి చెందిన రాధమ్మ శుక్రవారం కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆస్పత్రిలో రెండో కాన్పులో 4.5 కిలోల బిడ్డకు జన్మనిచ్చారు. ఎక్కువ బరువుతో కుమారుడు జన్మించడంతో కుటుంబం సంతోషంలో మునిగిపోయారు.

బాలుడిని ఎత్తుకెళ్లిన మహిళకు దేహశుద్ధి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: ఓ మహిళ 5 ఏళ్ల బాలుడిని తీసుకుని వెళ్తుండగా జగ్జీవన్‌రామ్ కాలనీవాసులు పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. ఈ సంఘటన శుక్రవారం జరిగింది. బాలుడి తండ్రి శ్రీనివాసులు తెలిపిన వివరాల మేరకు గుంతకల్లులోని గుత్తిరోడ్డులో జగ్జీవన్‌రామ్ కాలనీలో విష్ణు జాన్ అనే 5 ఏళ్ల బాలుడు ఇంటి వద్ద ఆడుకుంటుండగా ఓ మహిళ చాక్లెట్ ఇచ్చి తీసుకుని వెళ్తుండగా స్థానికులు గమనించారు. ఎవరు నీవు అని గట్టిగా అడిగారు. ఆమెను అదుపులోకి తీసుకుని దేహశుద్ధి చేసి 100 కాల్ చేసి సమాచారమిచ్చారు. గ్రామీణ పోలీసులు రాగానే ఆమెను పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. తాండూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు బాలుడి తండ్రి తెలిపారు. ఎస్సై బాలమునిని వివరణ కోరగా విచారణ చేస్తున్నామన్నారు. ఆమె తెలంగాణకు చెందిన మహిళ అని చెబుతున్నారన్నారు.



రాయదుర్గం

•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

గ్రామాల అభివృద్ధే ధ్యేయం: అమిలినేని

కుందుర్పి, కళ్యాణదుర్గం గ్రామీణం, శెట్టూరు: న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే ప్రధాన లక్ష్యమని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. తెనగల్లులో రూ.99 లక్షలతో నిర్మిస్తున్న రోడ్డు పనులు శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. యాదవుల ఆలమ్మ కురుముత్తు దేవి ఆలయ అభివృద్ధికి ఆయన రూ.75 వేలు అందించారు. మండల తెదేపా కన్వీనర్ ధనుంజయ, గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపాల్, మార్కెట్ యార్డు డైరెక్టర్ గవిరెడ్డి, మాజీ సర్పంచులు శేఖర్‌గౌడ్, చెన్నరాయప్ప, రామిరెడ్డి బాబు, డీఈ రాజన్న పాల్గొన్నారు.

పాఠశాలకు విరాళం: శెట్టూరు మండలం మాకొడికి పాఠశాల అభివృద్ధికి జగన్నాథనాయక్ రూ. 2,00,116 విరాళం ఇవ్వగా ఎమ్మెల్యే సమక్షంలో ఆయనను హెచ్ఎం సన్మానించారు. ఇదే గ్రామానికి చెందిన ఉపాధ్యాయులు తిప్పేస్వామి ఆయన భార్య అంగన్‌వాడీ కార్యకర్త కలిసి రూ. 59990 ఇవ్వగా, తెదేపా సీనియర్ నాయకుడు యల్లప్ప రూ. 25 వేలు విరాళంగా ఇచ్చినట్లు హెచ్ఎం శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు. • ఉరుముల కళాకారులకు పింఛన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు కళాకారులు వినతిపత్రం అందజేశారు. ఉరుముల కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు సోమశేఖర్, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, నియోజకవర్గ అధ్యక్షులు తిమ్మప్పస్వామి పాల్గొన్నారు.

దాతను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో విద్యార్థులు

విజేతలతో ఆర్డీవో వసంతబాబు, న్యాయనిర్ణేతలు

లక్ష్యం నిర్దేశించుకుని ముందుకెళ్లండి: ఆర్డీవో

'ఈనాడు-ఈటీవీ' ప్రతిభాపాటవ పోటీలు

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: లక్ష్యాన్ని నిర్దేశించుకుని అడుగులు ముందుకువేస్తే విజయతీరాలను చేరుకోవచ్చని ఆర్డీవో వసంతబాబు పేర్కొన్నారు. శుక్రవారం 'శర్వాస్ సార్ ట్యుటోరియల్'లో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రాంతీయ స్థాయిలో నిర్వహించిన ప్రతిభాపాటవ పోటీల్లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు భవిష్యత్తుపై ఇప్పుడే ఒక నిర్ణయానికి వచ్చి దానికి అనుగుణంగా ప్రణాళికతో చదివి ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. సెల్‌ఫోన్‌కు ఆకర్షితులు కావద్దని, చదువుపైనే దృష్టి సారించాలన్నారు. విద్యార్థుల్లోని ప్రతిభాపాటవాలను వెలికితీయడంలో 'ఈనాడు-ఈటీవీ' చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం విజేతలకు ప్రశంసా పత్రాలు, బహుమతులను అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా జూనియర్ కళాశాల అధ్యాపకులు మహేశ్వర, గుండ్లపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు మారెన్న, విశ్రాంత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ వ్యవహరించారు. కార్యక్రమంలో ట్యుటోరియల్ నిర్వాహకులు శర్వాస్, సంజీవ్, సురేష్, మృత్యుంజయులు పాల్గొన్నారు.

విజేతలు వీరే

వ్యాసరచన: ఎస్. గౌతమ్‌రాజు(గోల్డెన్ బెల్స్ పాఠశాల) ప్రథమ, ఎస్. జబీఉ హువుద్(కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల) ద్వితీయ, సి. లక్ష్మీకాంత్(ఆదర్శ పాఠశాల) తృతీయ.

చిత్రలేఖనం: కె. మనుతేజ (జ్ఞానభారతి పాఠశాల)ప్రథమ, పి. గౌతమ్(కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల) ద్వితీయ, బి.కె. హారిక (వివేకానంద పాఠశాల) తృతీయ.

ఉపన్యాసం: జి. రిత్విక్ (గోల్డెన్ బెల్స్ పాఠశాల) ప్రథమ, పి. తనూజ (చైతన్య ఈ టెక్నో పాఠశాల) ద్వితీయ, ఎ. గయ్యు (గోల్డెన్ బెల్స్ పాఠశాల) తృతీయ.

క్విజ్ పోటీల్లో: ఎస్. అల్తాఫ్ (కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల) ప్రథమ, పి. హరిక (ప్రభుత్వ విద్యానికేతన్ పాఠశాల) ద్వితీయ, హెచ్. హరికిషన్ (కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల) తృతీయ స్థానంలో నిలిచి బహుమతులు సాధించారు.

ఆధ్యాత్మిక భావాల్ని పెంపొందించుకోవాలి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పట్టాభి రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా డాక్టర్ గరికపాటి నరసింహారావు ప్రవచనాలను నియోజకవర్గం ప్రజలు విని ఆధ్యాత్మిక భావాల్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. శుక్రవారం రాత్రి కరణం చిక్కప్ప క్రీడామైదానంలో ఏర్పాట్లను ఆలయ కమిటీ అధ్యక్షులు దేవినేని అవినాష్, డీఎస్పీ రవిబాబు, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు.

లబ్ధి పొందాలంటే... రైతు గుర్తింపు తప్పనిసరి

దుర్గంలో 79.60 శాతమే పూర్తి

న్యూస్‌టుడే, రాయదుర్గం: ప్రభుత్వం అందించే పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' తప్పక చేయించుకోవాలని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అసైన్‌మెంట్ పొలాలు మినహా సాగు భూమి ఉన్న ప్రతిరైతు వివరాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం, ఎరువుల రాయితీ, పంటల బీమా, పంట దిగుబడి ఉత్పత్తుల విక్రయాలు, బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు పొందటానికి ఫార్మర్ రిజిస్ట్రేషన్ సంఖ్య తప్పనిసరి.

నమోదు ఎలాగంటే?

రైతులు 'రైతు సేవ' కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. ఆధార్ నంబరు, పట్టాదారు పాసుపుస్తకం వివరాలు ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి వివరాలు వ్యవసాయ శాఖ సహాయకులకు అందజేస్తే వారు నమోదు చేస్తారు. ఆ తర్వాత ఆధార్‌తో దీనిని అనుసంధానించిన రైతుల ఫోన్‌కు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ సంఖ్యతో మీసేవ కేంద్రాలలో స్మార్టు కార్డును డౌన్‌లోడ్ చేయించుకోవచ్చు.

రిజిస్ట్రేషన్ చేయించుకుంటున్న రైతులు

రిజిస్ట్రేషనే ప్రామాణికం

-ఎన్.పద్మావతి, ఏడీఏ, రాయదుర్గం

ప్రభుత్వ పథకాలు వర్తించేందుకు అర్హతలు ఉన్న రైతులకు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి. భవిష్యత్తులో పీఎం కిసాన్‌తోపాటు ఇతర పథకాల్లో లబ్ధి పొందాలంటే దీనినే ప్రామాణికంగా తీసుకునే అవకాశం ఉంది. వ్యవసాయశాఖ కొత్తగా ప్రారంభించిన రైతు మొబైల్ యాప్(ఏపీఏఐఎంఎస్ 2.0)ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని స్వయంగా అన్నదాతలే ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. లేదా సమీప రైతుసేవా కేంద్రాల్లో సంప్రదించాలి.

నియోజకవర్గంలో రిజిస్ట్రేషన్ వివరాలు ఇలా..

మండలం	మొత్తం రైతులు	చేయించుకున్న వారు	చేయించుకోని వారు
రాయదుర్గం	9394	8399	995
డి.హీరేహాళ్	9070	7348	1722
గుమ్మఘట్ట	10098	7641	2457
బొమ్మనహాళ్	10811	8111	2700
కణేకల్లు	12352	9679	2673

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణం: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: పెదుకల్లులో ఆగిన అంగన్‌వాడీ గది పూర్తి చేయాలి. -ఎర్రిస్వామి

సమాధానం: ఇంజినీర్‌తో మాట్లాడి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం. -రఘురామ్‌రావు, ఈవోఆర్డీ

సమస్య: బైపాస్ గేటులో బస్‌షెల్టర్‌ను ఏర్పాటు చేయాలి. - శ్రీరాములు

సమాధానం: అనువైన స్థలాన్ని పరిశీలించి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. -గోవింద్, గ్రామకార్యదర్శి

- న్యూస్‌టుడే, శెట్టూరు

సమస్య: గొడశలపల్లి- రాయదుర్గం దారిపై మురుగు చేరడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. -గొడశలపల్లి

సమాధానం: రోడ్డుపైకి మురుగు చేరకుండా చర్యలు తీసుకుంటాం. -సాద్రున్, కార్యదర్శి

సమస్య: మురడి- రాయదుర్గం దారి గుంతలు పడి, రాళ్లు తేలడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. -నాగరాజు, నల్లబిల్లు గ్రామం

సమాధానం: రోడ్డు నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరయ్యాక పనులు ప్రారంభిస్తాం. -సురేష్‌రెడ్డి, ఏఈ

సమస్య: డి.హీరేహాళ్- గడిహొసకెరె దారిలో గుంతల వల్ల రాకపోకలకు ఇబ్బందులతోపాటు ప్రమాదాలు జరుగుతున్నాయి. -జీకేల నాగేష్

సమాధానం: నూతన రోడ్డుకు ప్రతిపాదనలు పంపాం. నిధులు రాగానే పనులు మొదలు పెడతాం. -నాగేంద్రప్రసాద్, ఏఈఈ

- న్యూస్‌టుడే, డి.హీరేహాళ్

తొలగిన తీగజాతి మొక్కలు

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం కడదరబెంచిలో విద్యుత్తు స్తంభానికి తీగజాతి మొక్కలు అల్లుకున్నాయని 'నియంత్రికలు అల్లుకున్న తీగలు' అనే శీర్షికన 'ఈనాడు'లో గురువారం ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ ఏఈ సత్యం స్పందించారు. శుక్రవారం ఉదయం గ్రామానికి వెళ్లి సిబ్బంది సాయంతో స్తంభానికి ఉన్న తీగజాతి మొక్కలను తొలగింపజేశారు. దీంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

స్పందనకు స్పందన

వైభవోపేతంగా రథోత్సవాలు

తెనగల్లు(కుందుర్పి), న్యూస్‌టుడే: తెనగల్లులో శుక్రవారం శ్రీమైలార లింగేశ్వరస్వామి రథోత్సవం వైభవంగా కొనసాగింది. ముందుగా స్వామికి అలంకరణ చేసి, విశేష పూజలు అనంతరం రథంపై కొలువుదీర్చి ఊరేగించారు. ఎమ్మెల్యే అమిలినేనితోపాటు చుట్టుపక్కల గ్రామాలు, కర్ణాటకలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. • మహా శివరాత్రి సందర్భంగా ఈనెల 8 నుంచి 16 వరకు మల్లేశ్వరస్వామి దేవాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాల ఆహ్వాన పోస్టర్లను ఎగ్గి క్యాటెట్ ఆధికార దేవనార్, ధర్మకర్త హనుమంతరాయుడు, తెదేపా నాయకులు విడుదల చేశారు.

బ్రహ్మసముద్రం: సంతే కొండాపురంలో మారెమ్మ, దేవమ్మల విగ్రహాల ప్రతిష్ఠాపన శుక్రవారం తెల్లవారుజామున వైభవంగా సాగింది. ఎమ్మెల్యే అమిలినేని హాజరై అమ్మవార్లను దర్శించుకున్నారు. రూ.50 సొంత డబ్బుతో గ్రామంలోని ఆడపడుచులందరికి ఎమ్మెల్యే గాజులు తొడిగారు. తెదేపా మండల కన్వీనర్ శ్రీరాములు, ధనుంజయ, తిప్పేస్వామి, వెంకటేశులు, సింగిల్ విండో అధ్యక్షుడు ఓబులేశు, సర్పంచి వనిత, మల్లికార్జున, వన్నూర్ స్వామి, నాగరాజు పాల్గొన్నారు.

బెళుగుప్ప: మంజునాథ స్వామి దేవాలయంలో శుక్రవారం ధ్వజస్తంభ వార్షికోత్సవం సందర్భంగా ఘనంగా పూజలు నిర్వహించారు. • కొలిచిన భక్తులకు కొంగు బంగారంగా విరాజిల్లుతున్న రామసాగరం బూదిగమ్మ హనుమంతరాయస్వామి ఉత్సవాలు మంగళవారం ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు మూలవిరాట్టుకు పంచామృత అభిషేకాలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. • బెళుగుప్ప మంజునాథ స్వామి దేవాలయంలో శివస్వాముల గ్రామోత్సవం వైభవంగా సాగింది. శివస్వాములు నృత్యం చేస్తూ అగ్నిగుండ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

స్వామి వారి ఊరేగింపు

బాలికకు గాజులు తొడుగుతున్న ఎమ్మెల్యే

శ్రీవారి రథానికి రక్షణేదీ?

మండలంలోని పెన్నహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఆలయ మహారథానికి రక్షణ నామమాత్రంగా ఉంది. ఆలయ పరిసరాలు సహజంగానే అటవీ వాతావరణాన్ని కలిగి ఉంటాయి. రథాన్ని నిలిపి ఉంచే షెడ్డు తలుపులు భద్రంగా లేకపోవడంతో అగంతకులు సులభంగా చేరుకునే అవకాశం ఉంది. గతంలో షెడ్డు పరిసరాల్లో ఏర్పాటుచేసిన నిఘానేత్రాలు ప్రస్తుతం కనిపించడం లేదు. దేవదాయ జిల్లా సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్ స్పందిస్తూ రక్షణ చర్యలు చేపట్టేలా అధికారులకు సూచిస్తామన్నారు. - **న్యూస్‌టుడే,** ఉరవకొండ

నిర్లక్ష్యానికి ప్రాణాలు మూల్యమా..?

విద్యుత్తు శాఖ అధికారుల నిర్లక్ష్యానికి ప్రజలు ప్రాణాలు మూల్యంగా చెల్లించాల్సిందేనా? ఇదే తీరు కనిపిస్తోంది.! లక్ష్మీపురంతండా గ్రామంలో ఓ విద్యుత్తు స్తంభాన్ని పాతి సపోర్టు తీగ(స్టేవైరు)ను సమీపంలోని చెట్టుకు కట్టి చేతులు దులుపుకున్నారు. గాలులు వీచే సమయంలో చెట్టు కదుతుండగా ఈ తీగ సైతం అటుఇటుగా వేలాడుతోంది. ఈ సమయంలో ప్రమదవశాత్తు కరెంటు సరఫరా అయిందంటే ప్రజలకు, మూగజీవాలకు ముప్పు తప్పదు. స్టేవైరు ఏర్పాటు విషయంలో ఆ శాఖ అధికారుల నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, కళ్యాణదుర్గం గ్రామీణం

మురుగు తొలగించరూ?

రాయదుర్గం పట్టణంలోని కోతిగుట్ట ఆంజనేయస్వామి దేవాలయం సమీపంలో మురుగు తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. సాయంత్రం అయిందంటే దోమలు విజృంభిస్తున్నాయి. అనంతపురం రహదారికి ఆనుకుని ఉండటంతో పాదచారులకు కూడా ఇబ్బందిగా మారింది. సంబంధిత అధికారులు మురుగు తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర 'న్యూస్‌టుడే'తో మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. - **న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం**

ఎన్నాళ్లీ తాగునీటి వృథా?

విడపనకల్లు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయానికి వెళ్లే దారిలో తాగునీటి పైపులైన్ లీకవడంతో కొన్నాళ్లుగా తాగునీరు రహదారిలో వృథాగా పోతోంది. ఇది వాహనదారులతోపాటు స్థానికులు ఇబ్బందిగా మారింది. అధికారులు స్పందించి వెంటనే తాగునీటి పైపులైన్ లీకేజీ మరమ్మతులు చేసి తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, విడపనకల్లు

నెర్రలు చీలిన జాతీయ రహదారి!

ఉరవకొండ పరిసరాల్లో 42వ జాతీయ రహదారిలో కిలోమీటర్ల మేర నెర్రలు ఏర్పడ్డాయి. అవి క్రమంగా అధికం అవుతున్నాయి. కొన్ని చోట్ల గుంతలు పడుతున్నాయి. భారీ వాహన రాకపోకలు నిత్యం ఎక్కువగా ఉండడంతో రహదారి దెబ్బతినడం అధికం అవుతోంది. దీనిని జాతీయ రహదారి అధికారులు ప్రాథమిక దశలోనే గుర్తించి, తగిన మరమ్మతులు చేయించడం లేదు. దీంతో కొన్ని చోట్ల రహదారి కుంగి పోతోంది. అలాంటి ప్రదేశాల్లో వేగంలో వాహనాలు అదుపు తప్పే అవకాశాలు ఉన్నాయి. దారి శిథిలం కాకమునుపే జాతీయ రహదారి అధికారులు మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుతున్నారు. ఈ దిశగా వారు చొరవ చూపాల్సిన అవసరం ఉంది.

- న్యూస్‌టుడే, ఉరవకొండ

ఓబులేసుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఆ సంఘం రాష్ట్ర నాయకుడు అక్కులప్ప

వాల్మీకి సేవాదళ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా ఓబులేసు

కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: కళ్యాణదుర్గం మండలం ఎం. కొండాపురం గ్రామానికి చెందిన ఓబులేసు వాల్మీకి సేవాదళ్ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడిగా నియమితులయ్యారు. శుక్రవారం అనంతపురంలోని వాల్మీకి కల్యాణ మండపంలో జరిగిన సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయన వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి అక్కులప్ప చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన ఓబులేసు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఫీజు బకాయిలు విడుదల చేయండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పెండింగులో ఉన్న ఫీజు రీయంబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం అంబేడ్కర్ కూడలిలో విద్యార్థులతో కలిసి నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్, ఆ సంఘం నాయకులు ధనుష్, సతీష్, గణేష్ పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాల నివారణపై అవగాహన

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల యువకులు, విద్యార్థులు మాదక ద్రవ్యాలు ఉచ్చులో పడరాదని వైద్యాధికారి శ్రీలక్ష్మి, ఏఎస్సై విజయకుమార్, పీఈటీ అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

ఆక్రమణదారులు విచారణకు హాజరవ్వాలి

కణేకల్లు: కణేకల్లులోని సర్వే నెం. 40, 41లలో ఇచ్చిన ఇళ్ల పట్టాలు రద్దయ్యాయని, ఈ స్థలంలో నివారు ఈనెల 7, 8 తేదీల్లో రెవెన్యూ కార్యాలయంలో విచారణకు పట్టా, ఆధార్ తదితర పత్రాలతో హాజరు కావాలని తహసీల్దారు బ్రహ్మయ్య పేర్కొన్నారు. విచారణ అనంతరం అర్హులకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయనున్నట్లు వివరించారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ శివారు బళ్లారి జాతీయ రహదారిలో శుక్రవారం ద్విచక్రవాహనం, ఆటో ఢీకొన్నాయి. ద్విచక్ర వాహనంలో ప్రయాణిస్తున్న విడపనకల్లు మండలం చీకలగురికి చెందిన ఆంజేయులు, బాలాంజనేయులు, ఆటోలో ప్రయాణిస్తున్న మాదమ్మకు గాయాలవగా.. స్థానికులు వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

విద్యుత్తు తీగ దొంగల అరెస్టు

డి.హీరేహాళ్: హీరేహాళ్, సిద్దాపురం గ్రామాల రైతుల పొలాల్లో కేబుల్ తీగలు చోరీ చేసిన నిందితులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. డి.హీరేహాళ్ పోలీసులు ఓబుళాపురం చెక్‌పోస్టు వద్ద తనిఖీలు చేపట్టగా బళ్లారి జిల్లా గుడారినగర్‌కు చెందిన శ్రీను, పరుశురాంలు అనుమానాస్పదంగా కనిపించగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. వారి నుంచి సుమారు రూ.50 వేలు విలువైన తీగలు, ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై వివరించారు.

తితిదే ఆరోగ్య వరప్రసాదినికి విరాళం

కణేకల్లు: సొల్లాపురానికి చెందిన తెదేపా నాయకుడు యర్రగుంట్ల వెంకటేష్ చౌదరి, తనయుడు కళ్యాణి బిల్డర్స్ అధినేత కళ్యాణచక్రవర్తి తితిదే శ్రీబాలాజీ ఆరోగ్య వరప్రసాదినికి రూ. 10,11,111 విరాళం చెక్కును జేఈఓ వెంకయ్య చౌదరికి అందించారు. ఈ సందర్భంగా దాతను ఆలయ సిబ్బంది సత్కరించి లడ్డూ ప్రసాదం అందజేశారు. తదుపరి కుటుంబ సమేతంగా శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

గోడ పత్రాల విడుదల

వజ్రకరూరు: బంజారాల ఆరాధ్య దైవం సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల గోడ పత్రాలు శుక్రవారం ఎంపీడీఓ శివాజిరెడ్డి, బంజారా ట్రస్టు సభ్యులు రాగూర్‌నాయక్, ప్రచార కమిటీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, ఉప ఎంపీడీఓ దామోదర్ రెడ్డి, ఏపీఓ విమల శుక్రవారం విడుదల చేశారు.

ఆయిల్ పామ్ సాగుతో లాభాలు

వజ్రకరూరు: రాగులపాడులో శుక్రవారం ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఉద్యాన ఏడీహెచ్ దేవానంద్ అవగాహన కల్పించారు. ఈ పంటకు పెట్టుబడి తక్కువ, లాభాలు ఎక్కువగా ఉంటాయన్నారు. వాల్యూ ఆయిల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ రామ్‌మోహన్, మండల ఉద్యానవన అధికారిణి యామిని, ఆర్బీకే ఎంపీఓ సుజాత, దివాకర్, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీహెచ్ దేవానంద్

కుట్టు శిక్షణ.. స్వయం ఉపాధికి మార్గం

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: కుట్టు శిక్షణ స్వయం ఉపాధికి మార్గమని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 'పీఎం-ఉష' పథకంలో భాగంగా కుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఆసక్తి ఉన్న వారు కళాశాలలో సంప్రదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పీఎం-ఉష కోఆర్డినేటర్ పరీసా ఫిర్దోస్, సభ్యులు లక్ష్మీనారాయణ, నైపుణ్యాభివృద్ధి సంస్థ సమన్వయకర్త వనిత, వీణ బొటిక్ నిర్వాహకురాలు వీణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ శ్రీనివాసులు

'గణిత ప్రయోగం' స్ఫూర్తిదాయకం

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ కరిబసవస్వామి ప్రభుత్వ ఉన్నత పాఠశాల గణిత ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ రూపొందించిన 'తాకుతూ గణితం నేర్చుకునే' ప్రయోగానికి దక్షిణ భారత స్థాయి వైజ్ఞానిక మేళాలో మొదటి స్థానం లభించడం స్ఫూర్తిదాయకమని డీఈవో ప్రసాద్‌బాబు, సీఐ మహానంది, ఎంపీడీవో రవిప్రసాద్, జూ. కళాశాల ప్రిన్సిపల్ షాషావలి, విశ్రాంత డిప్యూటీ డీఈవో మల్లారెడ్డి పేర్కొన్నారు. ఈ ప్రయోగం ఆచరణాత్మకమైందన్నారు. శుక్రవారం పాఠశాలలో హెచ్ఎం సత్యనారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఉపాధ్యాయుడిని ఘనంగా సత్కరించారు. పదో తరగతిలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను చైతన్యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ ఛైర్మన్ గోపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణిత ఉపాధ్యాయుడిని సత్కరిస్తున్న డీఈవో ప్రసాద్‌బాబు, ఇతర అధికారులు

గోడ పత్రాలు విడుదల చేస్తున్న కార్మిక సంఘం నాయకులు

కార్మికుల సమస్యలపై నిరసన

కళ్యాణదుర్గం, కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల చనిపోయిన మున్సిపల్ కార్మికుల చిత్రపటాలతో శుక్రవారం కమిషనర్ గది వద్ద పలువురు నిరసన తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు నాగరాజు, రంగనాథ్, కార్మిక సంఘం నాయకులు నటరాజ్, వన్నూరస్వామి, దుర్గమ్మ, కేశవకుమార్, శేషాద్రి, తిప్పేస్వామి పాల్గొన్నారు. ● తహసీల్దారు కార్యాలయం వద్ద కార్మికులు సమ్మెకు సంబంధించిన గోడ పత్రాలు విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరమేష్, అంగన్‌వాడీ అండ్ హెల్పర్స్ యూనియన్ కార్యదర్శి పాతక్క, సెక్టార్ నాయకులు పాల్గొన్నారు.

మార్కెట్ యార్డు కమిటీ నియామకం

ఉరవకొండ: ఉరవకొండ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీని నియమిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. కమిటీ గౌరవ ఛైర్మన్‌గా మంత్రి పయ్యావుల కేశవ్, ఛైర్మన్‌గా తెదేపా మండల కన్వీనరు విజయభాస్కర్, వైస్‌ఛైర్మన్‌గా శింగనమల నజీర్, సభ్యులుగా పరమేశప్ప, గాజుల నరసమ్మ, అమిలినేని లక్ష్మీ, కల్లు సుజాత, జవాజి శివప్ప, పద్మావతి, శకుంతలమ్మ, సులోచనమ్మ, రామాంజినాయక్, అచ్చనాల కేశవ, రామాంజనేయులు, రాజేశ్వరి, మీనుగ వరప్రసాద్‌తో పాటు విడపనకల్లు పీఏసీఎస్ పర్సన్ ఇన్‌ఛార్జి, వ్యవసాయ ఏడీ, స్థానిక సర్పంచి, జిల్లా మార్కెటింగ్ అధికారిని నియమించారు.

వార్డుల్లో వసతుల కల్పనకు ప్రాధాన్యం

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలో అభివృద్ధి పనులకు బాటలు పడుతున్నాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోని 6వ వార్డు పార్వతీనగర్‌లో సీసీ రోడ్డు పనులకు భూమిపూజ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వంశీకృష్ణభార్గవ, మార్కెట్ యార్డు ఉపాధ్యక్షులు కోనంకి రాజశేఖర్, డైరెక్టర్ హనుమంతరెడ్డి, తెదేపా నాయకులు మురళి, గొర్ల గోవింద్, కిష్టప్ప, సత్తి, పాపన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పనులు ప్రారంభిస్తున్న గౌతమిసోమశేఖర్

పాఠశాలకు మైక్‌సెట్ వితరణ

కుందుర్పి, న్యూస్‌టుడే: కుందుర్పి ఎస్సీ కాలనీ పాఠశాలకు కళ్యాణదుర్గంలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న రామలింగ రూ. 20 వేల మైక్‌సెట్, స్పీకరు, డ్రమ్స్ ఇతర పరికరాలు అందజేశారు.

భూ సమస్యలు పరిష్కరించండి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: రెవెన్యూ డివిజన్ పరిధిలోని మల్లిపల్లి, రాంపురం, చిన్నంపల్లి, మల్లాపురం, వెంకటంపల్లి, కురాకులపల్లి గ్రామాల్లో నెలకొన్న దళితుల భూ సమస్యలు పరిష్కరించాలని ఎస్సీ, ఎస్టీ సంఘాల ఐకాస రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి శుక్రవారం ఆర్డీవో వసంతబాబును కలిసి వినతిపత్రం అందజేశారు. ఐకాస తాలూకా అధ్యక్షుడు చెలిమప్ప, నాయకులు గోపాల్, మాదవ, మల్లేష్, రామ్‌మోహన్, నాగభూషణం పాల్గొన్నారు.

'విద్యార్థి నాయకులపై దాడులు తగవు'

ఉరవకొండ: తిరుపతి ఎంబీయూలో అక్రమ ఫీజుల వసూళ్లు నియంత్రించాలని ఆందోళన చేపట్టిన ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులపై యాజమాన్యం దాడులు, కిడ్నాప్ చేయించడం దారుణమని ఆయా విద్యార్థి సంఘాల నాయకులు పురుషోత్తం, నందు, వినయ్‌నాయక్, నగేశ్ వాపోయారు.

(c) eenadu

మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి

'వైకాపా హయాంలో మార్కెట్‌యార్డు నాశనం'

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి మార్కెట్‌యార్డుకు పూర్వ వైభవం తీసుకొస్తామని మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మార్కెట్‌యార్డు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు సౌకర్యంగా మార్కెట్‌లో అన్ని రకాల వసతులు కల్పిస్తామన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో మార్కెట్‌యార్డును నాశనం చేశారన్నారు. మార్కెట్‌యార్డును అభివృద్ధి దిశగా తీసుకెళ్తామన్నారు.

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడుద్దాం

యాడికి, న్యూస్‌టుడే: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని తాడిపత్రి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి శుక్రవారం ఆవిష్కరించారు. యాడికి ప్రధాన కూడలిలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే వారిని అభినందించారు. యాడికిలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణ చేసి కట్టిన కట్టడాలను కూలగొట్టిస్తామని తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి పేర్కొన్నారు. యాడికిలో అంబేడ్కర్ నూతన విగ్రహ ఆవిష్కరణకు అతిథిగా పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి

పొదుపు మహిళ.. జీవనం ఆనందంగా!

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే: గుంతకల్లులోని నాగప్ప కాలనీలో విశ్వేశ్వర సంఘంలో 15 ఏళ్లుగా సభ్యురాలిగా ఉంటున్న అలివేలు మంగమ్మ స్వయం ఉపాధి దిశగా రాణిస్తున్నారు. ఈమె టైలరింగ్‌లో ప్రత్యేక శిక్షణ తీసుకున్నారు. బ్యాంకు లింకేజీ, విద్యారంగ సంస్థ ద్వారా జగ్ జగ్ మిషన్ తెప్పుకుని చీరలకు లైనింగ్, ఇతరత్రా అల్లికలతో ఉపాధి పొందుతున్నారు. ఈ ఉపాధిని విస్తరించుకునే క్రమంలో 9 నెలల కిందట రూ.2లక్షల రుణం తీసుకున్నారు. టైలరింగ్‌కు అవసరమైన లైనింగ్, ఫ్లాట్, మెటీరియల్ తెప్పుకుని వ్యాపారం ప్రారంభించారు. అనుకున్నట్లే కలిసొచ్చింది. ఇంట్లో ఉంటూనే ఆదాయాన్ని గడిస్తున్నారు. కుటుంబ పోషణ ఇబ్బంది లేకుండా జీవనం సాగిస్తున్నానని చెబుతున్నారు.

అలివేలు మంగమ్మ

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

వాల్మీకుల ఐక్యత ప్రదర్శిస్తున్న సంఘం నాయకులు అక్కులప్ప తదితరులు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు అక్కులప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం బుక్కరాయసముద్రం వాల్మీకి కల్యాణ మండపంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకులను ఎస్టీ జాబితాలో ఉంచుతూ రాజకీయంగా, విద్యాపరంగా అన్నిరకాల లబ్ధి పొందుతున్నారన్నారు. మన రాష్ట్రంలో వాల్మీకులకు ఆ అవకాశం లేదన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి ఎస్టీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అంతకు ముందు అసోసియేషన్ 'సేవాదళ్' యువజన విభాగం అధ్యక్షుడిగా ఓబులేశును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు కొండపల్లి అక్కులప్ప చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన ఓబులేశు తెలియజేశారు. వాల్మీకి సంఘం నాయకులు రవి, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

బడిపిల్లలు... సృజనతో మెప్పించారు!

• వైజ్ఞానిక ప్రదర్శనలతో ప్రతిభ

గుంతకల్లు, న్యూస్‌టుడే: బడి వయసులోనే విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలతో ముందుకెళ్తున్నారు. గుంతకల్లుకు చెందిన రైల్వే ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాల విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనల్లో సమాజహిత నమూనాలను రూపొందిస్తూ అందరి చేత ఔరా అనిపించుకుంటున్నారు. తాజాగా రూపొందించిన కొన్ని ప్రదర్శనలు అతిథులతో ప్రశంసలు అందుకున్నాయి.

ఏటీఎం, మైక్రోస్కోప్ నమూనా..

పాఠశాలకు చెందిన విద్యార్థులు సాత్విక్, శ్రేయస్, ఇర్షాద్, నవనీత్ అట్టల సాయంతో ఏటీఎం, మైక్రోస్కోప్, రైలు ఇంజిన్ తదితర నమూనాలను తయారు చేశారు. అవి ఎలా పని చేస్తాయో చక్కగా వివరించారు. విద్యార్థులు తమ మనసులోని ఆలోచనలకు రూపమివ్వడంతో రైల్వే డీఆర్‌ఎం చంద్రశేఖర్ గుప్తా ప్రశంసించారు.

పురాతన కట్టడాలకు దర్పణం

విద్యార్థినులు పూజశ్రీ, పూజ, దివ్యలు చారిత్రక కట్టడాల నమూనాలను తయారు చేసి వైజ్ఞానిక ప్రదర్శనలో ఉంచారు. ప్రధానంగా ఎర్రకోట, చార్మినార్, తాజ్‌మహల్ తదితర కట్టడాలను కళ్లకు కట్టినట్లు ప్రదర్శించారు. గత కళా వైభవాలకు తార్కాణంగా నిలిచిన పురాతన నిర్మాణాల గురించి నేటి తరం తెలుసుకోవాల్సిన అవసరముందని భావించి తాము వాటిని రూపొందించామని విద్యార్థులు అంటున్నారు. పురాతన కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందంటున్నారు.

బీసీల అభ్యున్నతికి కృషి

బుక్కరాయసముద్రం: మండల పరిధిలో బీసీల అభ్యున్నతికి కృషి చేస్తానని తెదేపా మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ తెలిపారు. తెదేపా మండల కన్వీనర్‌గా ఎన్నికైన ఆయన్ను మండల బీసీ సంఘాల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో తెదేపా బీసీ నాయకులు కేశవ, అశోక్, నారాయణస్వామి, రంగమ్మ, మల్లేష్, చిదంబరి పాల్గొన్నారు.

శ్రీవారికి ప్రత్యేక పూజలు

గుంతకల్లు పట్టణం: గుంతకల్లులో రాజేంద్రనగర్‌లో వేంకటేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించి 24ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా అభిషేకం, సుగంధ ద్రవ్యాలు కలిపిన జలంతో అభిషేకం, విశేష పూజలు జరిగాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులోని గుంత బావి రోడ్డు నుంచి సోఫియా స్ట్రీట్‌కు వెళ్లే దారిలో ఒక వైపు సీసీరోడ్డు దెబ్బతినింది.- **పరమేశ్**

సమాధానం : మరమ్మతులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.- **హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలక సంఘం**

సమస్య: ఆర్టీసీ బస్టాండు ఆవరణలో ఆటో స్టాండు దగ్గర చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. - **రాజశేఖర్, ప్రయాణికుడు**

సమాధానం: బస్టాండును శుభ్రంగా ఉంచడానికి చర్యలు తీసుకుంటాం.- **ఖాజా వలి, ఆర్టీసీ డిపో మేనేజర్, గుంతకల్లు**

సమస్య: పాత గుంతకల్లులో జాతీయ రహదారి పక్కన పీర్ల చావిడి దగ్గర కాలువలో మురుగు పేరుకునిపోయింది.- రాము.

సమాధానం: చెత్తను శుభ్రం చేయిస్తాం.
- వేణుగోపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సమస్య: గుంతకల్లులో ట్రావెల్స్ బంగ్లా వద్ద వ్యర్థాలు వేస్తుండటంతో దుర్వాసన వస్తోంది. **- బాషా**

సమాధానం: వ్యర్థాలును తొలగించి బ్లీచింగ్ పొడి చల్లిస్తాం
.- రవికుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సమస్య: గుంతకల్లులో బళ్లారి రోడ్డులో కల్వరి టెంపుల దగ్గర రహదారి మధ్యలో గుంత పడటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. **-సాధిక్**

సమాధానం: గుంతలకు మరమ్మతుల చేపడతాం.
- కోటేశ్వరరెడ్డి, జేఈ, ఎన్‌హెచ్ విభాగం

సమస్య: గుంతకల్లులోని పాత బస్టాండు ఏరియాలో పబ్లిక్ టాయిలెట్స్ ఎదురుగా పెద్ద కాలువ మురుగు పేరుకుపోయింది.- **బాషా**

సమాధానం: కాలువలో పూడికను తొలగిస్తాం.- **గంగాధర్, శానిటేషన్ కార్యదర్శి, 19వ సచివాలయం**

- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

మహిళలు పారిశ్రామికవేత్తలుగా రాణించాలి

శింగనమల, న్యూస్‌టుడే : డ్వాక్రా మహిళలను పారిశ్రామిక వేత్తలుగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం శింగనమలలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా నిలబడాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అప్పట్లో డ్వాక్రా సంఘాల వ్యవస్థను తీసుకొచ్చారన్నారు. స్వయం సహాయక సంఘాల నుంచి రుణాలు పొందిన మహిళలు వ్యాపారాలతో ఆర్థికంగా బలపడాలన్నారు. అనంతరం స్వయం సహాయక సభ్యులకు బ్యాంకు లింకేజీ స్త్రీనిధి ఉన్నతి పథకం ద్వారా అందించిన చెక్కులను పంపిణీ చేశారు. తహసీల్దారు శేషారెడ్డి, ఐకేపీ పీడీ శైలాజ, ఏపీఎం ఈశ్వరయ్య, తెదేపా నాయకులు, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

కోమటికుంట్ల చెరువుకు నీటి విడుదల

పుట్లూరు (యల్లనూరు), న్యూస్‌టుడే : పుట్లూరు మండల కేంద్రంలోని చెరువు నుంచి కోమటికుంట్ల చెరువుకు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నీటిని విడుదల చేశారు. ఎమ్మెల్యే మాట్లడుతూ కూటమి ప్రభుత్వంలో రైతులకు తొలి ప్రాధాన్యం ఇస్తామన్నారు. సాగు, తాగునీటికి ఎలాంటి ఆటంకం లేకుండా ప్రతి ఎకరాకు నీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మండలంలోని సమస్యలు విని వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలిచ్చారు. తెదేపా జిల్లా కార్యదర్శి కులశేఖర్ రెడ్డి, పుట్లూరు మండల కన్వీనర్ గుత్తా శ్రీనివాసులు నాయుడు, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ సుదర్శన్ నాయుడు, బాల రంగయ్య, రాఘవరెడ్డి, రామచంద్ర, పుట్లూరు మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

మహిళలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

దుకాణ సముదాయం ప్రారంభం

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తిలోని పాతహైవే పక్కన సీఎస్ఐ నిర్మించిన దుకాణ సముదాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ప్రారంభించారు. 23 దుకాణాలతో కాంప్లెక్స్‌ను ఏర్పాటు చేశారు. కాంప్లెక్స్‌ను ఎమ్మెల్యేతోపాటు రాయలసీమ డయాసిస్ బిషప్ వరప్రసాద్ ప్రారంభించారు. ఎం.ఎస్. జూనియర్ కాలేజీ కరస్పాండెంట్ రస్సల్ కిరణ్, పురపాలిక కమిషనర్ జబ్బార్‌మియా, తెదేపా పట్టణ అధ్యక్షుడు ఎంకే చౌదరి, నాయకులు పాల్గొన్నారు.

కంది పంటతో లాభాల బాట

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : మండలంలోని జూటూరు గ్రామం వద్ద ఉన్న జేసీ దివాకర్‌రెడ్డి వ్యవసాయ కళాశాలలో శుక్రవారం కంది పంట సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఇందులో ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు. సరియైన పద్ధతిలో పంట సాగు చేస్తే లాభాలు గడించొచ్చని తెలిపారు. ఏవో మహితాకిరణ్, కళాశాల కరస్పాండెంట్ జానకీనాథ్‌రెడ్డి, సిబ్బంది రంగస్వామి, రితేష్ పాల్గొన్నారు.

ప్రదర్శనలను పరిశీలిస్తున్న మాజీ ఎంపీ జేసీ దివాకర్‌రెడ్డి

శిథిలావస్థకు చేరినా పట్టదా?

గుంతకల్లులోని ఇందిర నగర్‌లో ఎస్‌జేపీ ఉన్నత పాఠశాల ప్రహరీ పక్కన ఉన్న సిమెంటు విద్యుత్తు స్తంభం శిథిలావస్థకు చేరింది. స్తంభం పైభాగంలో సిమెంటు పెచ్చులూడి కడ్డీలు కనిపిస్తున్నాయి. ఇప్పుడో అప్పుడో కూలేలా ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. దీన్ని తొలగించి మరొకటి ఏర్పాటు చేయాలని ప్రజలు ట్రాన్స్‌కో అధికారులను కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం



రాకపోకలకు తిప్పలు

67వ జాతీయ రహదారిపై పదుల సంఖ్యలో వాహనాలు ఆపుతున్నారు. ఇది ట్రాఫిక్ సమస్యకు కారణమవుతోంది. ప్రధానంగా రాయలచెరువు మీదుగా వేల వాహనాలు వెళ్తుంటాయి. చందన గేటు నుంచి హెచ్‌పీ పెట్రోలు పంపు వరకు దుకాణాల వద్ద రోడ్డుకు ఇరువైపులా ద్విచక్ర, భారీ వాహనాలు నిలబెట్టి వ్యాపారాలు సాగిస్తున్నారు. నిబంధనలు పాటించే విధంగా పోలీసులు చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, యాడికి

మురుగు.. రహదారిపై పరుగు

మండల పరిధిలోని నాగులగుడ్డం తండాలో సరైన మురుగు కాలువలు లేవు. దీంతో రహదారిపై మురుగు పారుతోంది. గ్రామంలో 1200 నుంచి 1500 వరకు జనాభా ఉంది. కాలువలు లేని కారణంగా జనం ఇబ్బంది పడుతున్నారు. పరిసరాల్లో మురుగు సమస్య తీవ్రంగా ఉంది. జనం రోగాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించాల్సిన అవసరం ఉంది.

-న్యూస్‌టుడే, శింగనమల

విద్యార్థులను సత్కరిస్తున్న ఉపాధ్యాయిలు

పాఠశాలలో విద్యాంజలి 2.0పై సదస్సు

యల్లనూరు : యల్లనూరులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యాంజలి 2.0పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా అకాడమిక్ మానిటరింగ్ వేణుగోపాల్ హాజరయ్యారు. వీరగాధ 2.0, స్పెల్ బీలో ప్రతిభ చాటిన విద్యార్థులు ఆదిత్యారామ్, వీణా మాధురిలను ఉపాధ్యాయులు సత్కరించారు. ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి, గిరిధర్ రెడ్డి, చంద్రశేఖర్ , పాల్గొన్నారు.

మహిళలకు చీరల పంపిణీ

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పురపాలిక పాఠశాలలోని పనిచేస్తున్న ఆయాలకు ఎద్దుల శైలజమ్మ వర్ధంతి సందర్భంగా 130 మందికి చీరలు పంపిణీ చేశారు. నిర్వాహకుడు అరవిందనారాయణ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్యాయత్నం

గార్లదిన్నె, న్యూస్‌టుడే: మండలంలోని టి.కొత్తపల్లికి చెందిన రామాంజినమ్మ అనే వివాహిత పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. ఈమె శుక్రవారం వ్యవసాయ పొలం వద్ద సర్వే చేపడుతుండగా పొలం విషయంలో తనకు అన్యాయం చేశారని అక్కడే పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. వెంటనే చికిత్స కోసం 108వాహనంలో అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పై ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. దీనిపై ఎలాంటి కేసు నమోదు కాలేదని సమాచారం.

ఆటోడ్రైవర్ అరెస్టు

గుత్తి, న్యూస్‌టుడే : ఓ విద్యార్థినిని ప్రతిరోజు కళాశాలకు ఆటోలో తీసుకువెళుతూ మాయ మాటలు చెప్పి ఆమెను గర్భిణిని చేసిన ఆటోడ్రైవర్ ఓబుళపతిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. ఆటో డ్రైవర్ బాలికను రోజూ కళాశాలకు తీసుకెళ్లేవాడు. మాయమాటలతో ఆమెకు దగ్గరయ్యాడు. సదరు బాలిక 6 నెలల గర్భంతో ఉండటాన్ని చూసి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేసిన గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, గుత్తి సీఐ రామారావు, ఎస్ఐ సురేశ్‌బాబు నాగసముద్రం మలుపులో ఓబుళపతిని అరెస్టు చేశారు.

నీటి కుంటల పరిశీలన

శింగనమల, న్యూస్‌టుడే : ఈస్ట్ నరసాపురం, నాయనవారిపల్లి, తరిమెల గ్రామాల్లో ఉద్యాన శాఖ ద్వారా 2025-26 సంవత్సరానికి మంజురు చేసిన నీటి కుంటల నిర్మాణాలను జిల్లా ఉద్యాన శాఖ అధికారిణి ఉమాదేవి సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి శైలజ, రైతు సేవ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

పిల్లలను బడికి పంపుదాం

గుంతకల్లు, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఉపాధ్యాయులందరూ సమైక్యంగా కృషి చేయాల్సిన అవసరముందని మండల విద్యాశాఖాధికారి సబ్బరాయుడు, యూటీఎఫ్ జిల్లా నాయకుడు, డాక్టర్ సర్వేపల్లి మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసులు అన్నారు. పాఠశాలలో శుక్రవారం ఐక్య ఉపాధ్యాయ సమాఖ్య ఆధ్వర్యంలో విద్యార్థులను బడుల్లో చేర్పిద్దామని కోరుతూ ముద్రించిన గోడపత్రాల ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి రాఘవేంద్ర, నాయకులు రాజ్‌కుమార్, ఎల్లన్న, సుధాకర్, శ్యాంనాయక్, శంకరయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

ఇద్దరికి రిమాండ్

పెద్దపప్పూరు, న్యూస్‌టుడే : బైండోవర్‌ను ఉల్లంఘించిన ఇరువురికి రిమాండ్ విధించినట్లు సీఐ రామసుబ్బయ్య తెలిపారు. తిమ్మనచెరువుకు చెందిన నాగరాజు, నాగేంద్రలు పలుమార్లు నేరాలకు పాల్పడుతుండటంతో గతంలో తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. అయినా ప్రవర్తన మార్చుకోకుండా నేరాలకు పాల్పడుతుండటంతో తహసీల్దార్, ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ బాలాజీ రాజు ముందు హాజరు పరచగా ఆయన విచారణ చేసి ఏడు రోజుల పాటు రిమాండ్ విధిస్తున్నట్లు ఉత్తర్వులు జారీ చేశారు. నిందితులను తాడిపత్రి సబ్‌జైలుకు తరలించినట్లు సీఐ తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా అలజడులు సృష్టిస్తే చర్యలు తప్పవని సీఐ తెలిపారు.

గోడపత్రాల ఆవిష్కరణ

శింగనమల,న్యూస్‌టుడే : మండలకేంద్రలోని ఎమ్మార్సీ కేంద్రంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వబడిలో విద్యార్థులను చేర్చుకుందాం.. ఊరి బడిని కాపాడుదాం అనే పేరుతో గోడపత్రాలను ఆవిష్కరించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోవిందరాజులు, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ మాట్లాడుతూ బడిఈడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ఉపాధ్యాయులందరూ ప్రత్యేక కృషి చేయలన్నారు.

విద్యుత్తు తీగల చోరీలపై అప్రమత్తం

యాడికి, న్యూస్‌టుడే : మండలంలో చోటుచేసుకుంటున్న విద్యుత్తు తీగల చోరీలపై రైతులకు పోలీసులు అవగాహన కల్పిస్తున్నారు. కోనఉప్పలపాడులో యూపీఎస్ సీఐ ఆర్.శ్రీనివాసులు శుక్రవారం రైతులకు చోరీల నివారణకు తీసుకోవాల్సిన మెలకువలు, జాగ్రత్తలను వివరించారు.

పురపాలిక ఆర్వోగా దాశరథి

గుత్తి: గుత్తి పురపాలిక రెవెన్యూ అధికారిగా దాశరథి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. తాడిపత్రి పురపాలికలో సీనియర్ అసిస్టెంట్‌గా ఉన్న ఆయనకు ఉన్నతాధికారులు ఆర్వోగా పదోన్నతి ఇచ్చి బదిలీ చేశారు. రెవెన్యూ విభాగంలోని ఆర్ఐలు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

అన్నదాన ఆహ్వానము

08-02-2026 ఆదివారం గార్లదిన్నె మండలం కోటంక గ్రామం నందు వెలసిన శ్రీ గుంటి సుబ్రమణ్యం స్వామి రథోత్సవము శుభ సందర్భముగా మాచేత నిర్వహించబడు అన్నదాన కార్యక్రమమునకు సమస్త భక్తాదులు విచ్చేసి స్వామివారి కృపకు పాత్రులు కాగలరని మనవి.
ఈ కార్యక్రమమునకు
అందరూ ఆహ్వానితులే.

శ్రీ మోదుపల్లి సుబ్బయ్య
భార్య:
శ్రీమతి మోదుపల్లి శ్యామల
ధ్వజస్తంభము నిర్మాణ దాత
మరియు
కుటుంబ సభ్యులు, బళ్ళారి,
09481736006, 09448922883

చిన్నారులకు పోషకాహారం తప్పనిసరి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు, గర్భిణులకు క్రమం తప్పకుండా పోషకాహారం అందించాలని ఐసీడీఎస్ పీడీ అరుణకుమారి సూచించారు. శుక్రవారం ఆమె రేకులకుంట, ఓబుళాపురం అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కేంద్రాల్లో సరకుల నిల్వ, నాణ్యత, రికార్డులు పరిశీలించారు. గ్రామాల్లో బాల్యవివాహాల నివారణకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. సీడీపీఓ లలిత, సూపర్‌వైజర్ కౌసల్య, అంగన్‌వాడీ కార్యకర్తలు విమల, సుజాత పాల్గొన్నారు.

సరకుల నిల్వల వివరాలు తెలుసుకుంటున్న పీడీ అరుణకుమారి

బాధిత కుటుంబానికి పరామర్శ

యల్లనూరు : 85 నిట్టూరు గ్రామంలో మృతిచెందిన చిన్నారి మృతికి సంతాపం తెలుపుతూ బాధిత కుటుంబాన్ని నియోజకవర్గ వైకాపా బాధ్యుడు శైలజానాథ్ పరామర్శించారు. చిన్నారి మృతి బాధాకరమన్నారు. అన్ని విధాలుగా అండగా ఉంటామన్నారు.

గుత్తి.. పోలీస్ గస్తీ కొరవడి!

● ఇష్టారాజ్యంగా గంజాయి విక్రయాలు ● రెచ్చిపోతున్న అల్లరిమూకలు

గుత్తి గ్రామీణం, న్యూస్‌టుడే : గుత్తి ప్రాంతంలో అల్లరిమూకల ఆగడాలకు అడ్డూఅదుపు లేకుండా పోతోంది. సామాన్య ప్రజలు భయందోళన చెందుతున్నారు. పోలీసు గస్తీ కాస్తున్నా కొందరు అల్లరిమూకలు రెచ్చిపోతున్నారు. గుత్తిలో కొన్ని రోజుల నుంచి భూ వివాదాలు, గంజాయి, జూదం, మాట్కా, ఇసుక అక్రమ రవాణా, గొలుసు దుకాణాలు ఇలా చాలా అక్రమంగానే సాగుతున్నాయి. నాలుగు రోజుల కిందట తొండపాడు గ్రామంలోని రంగనాథస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా విధుల్లో ఉన్న ఓ ఎస్సైపై ఇద్దరు అల్లరి మూకలు దాడికి దిగినట్లు సమాచారం.

కొన్ని రోజులుగా అలజడి..

గుత్తి ఆర్ఎస్‌లోని రైల్వే స్టేషన్, కర్నూలు రోడ్డు, గుంతకల్లు రోడ్డులోని రైల్వే వంతెన, ఆర్అండ్‌బీ వసతి గృహం వద్ద సాయంత్రం, రాత్రి వేళల్లో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా గంజాయి క్రయ, విక్రయాలకు ప్రధాన కేంద్రంగా గుంతకల్లు మారింది. అక్కడి నుంచే గుత్తికి సరఫరా అవుతున్నట్లు తెలిసింది. గుత్తి గ్రామీణ ప్రాంతంలో ఓ రెండు గ్రామాల్లో పెద్ద ఎత్తున జూద స్థావరాలు ఏర్పాటు చేశారని తెలిసింది.

న గుత్తిలో ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. పోలీసు స్టేషన్ పక్కనే ఇసుక ట్రాక్టర్లు, టిప్పర్లు వెళ్తున్నా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

అసాంఘిక శక్తులపై నిఘా ఉంచుతాం

గంజాయి క్రయ, విక్రయాలు చేస్తున్నట్లు తెలిస్తే చట్టపరంగా చర్యలు తీసుసుకుంటాం. ఎక్కడెక్కడ గంజాయి విక్రయిస్తున్నారో తెలుసుకొని దాడులు చేస్తాం. అనుమానం ఉన్న చోటికి సిబ్బందిని పంపి విచారణ చేస్తాం. పోలీసులను గస్తీ పెటిట అల్లరిమూకలను కట్టడి చేస్తాం. **-శ్రీనివాసులు, డీఎస్పీ, గుంతకల్లు**

శ్రీ కుళ్ళాయి స్వామి దేవస్థానము

గూగూడు (గ్రా), నార్పల (మం), అనంతపురము జిల్లా.

సీల్డ్ టెండర్ ప్రకటన

అనంతపురము జిల్లా, నార్పల (మం), గూగూడు గ్రామములో వెలసియున్న శ్రీ కుళ్ళాయిస్వామి దేవస్థానమునకు 1) అన్నదానమునకు సరుకులు 2) కూరగాయలు 3) గ్యాస్ 4) వంట చెరుకు 5) స్వామివారి నిత్య అలంకరణ పూలు 6) ఎలెక్ట్రికల్ గూడ్స్ 7) మినరల్ వాటర్ సప్లయ్ 8) ఆహ్వాన పత్రికలు, బుక్ లెట్స్, వాల్ పోస్టర్లు 9) ఎలక్ట్రికల్ డెకరేషన్ 10) సప్లయర్ సామాన్లు 11) JCB పనులు 12) పారిశుద్ధ్య పనులు చేయుటకు లేబర్స్ 13) పందిర్లు క్యూలైన్లు 14) అన్నదానమునకు వంట మనిషి 15) ఫ్లవర్ డెకరేషన్ 16) మట్టి తోలుటకు 17) సున్నం పూతలు 18) స్వామి వారికి వస్త్రములు మొదలగునవి. ఒక సంవత్సరం కాలం సప్లయ్ చేయుటకు సీల్డ్ టెండర్లు ఆహ్వానించుబడుచున్నవి. ఆసక్తికలవారు సంబంధించిన టెండర్ షెడ్యూల్ కొరకు రూ.200/- డిపాజిటు చెల్లించవలసియుండును. సీల్డ్ టెండర్ కొరకు తేది: 07/02/2026 నుండి 22/02/2026 వరకు దరఖాస్తు చేసుకొనవలెను. కార్యాలయం పనివేళలో ధరల కోడ్ చేయబడిన టెండర్ షెడ్యూల్స్ బాక్స్ నందు వేయవలయును. టెండర్ బాక్స్‌క్లోజ్ చేయు తేది, సమయం 23/02/2026 మధ్యాహ్నం 1.00 గం॥ వరకు.

టెండర్ బాక్స్ తెరుచు తేది. సమయం: 25/02/2026 ఉదయం 10 గంటలకు. ఇతర వివరములకు సంప్రదించవలసిన నెంబర్లు: 9966002757, 9000381286.

యస్.శోభ, కార్యనిర్వహణాధికారి (E.O)

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE, TADIPATRI
E.P. No.114/2022, O.S.No. 21/2021

Between:
కె.మదన్‌ప్రసాదు S/o కె.కొండయ్య, D/No.4/806, జలదుర్గం వారి వీధి, తాడిపత్రి (T & M), అనంతపురం జిల్లా ... **Decree Holder**

V/s

ఎ.శ్రీనివాసులు ... **Judgement Debtor**

వేలం ప్రకటన

ఎ.శ్రీనివాసులు S/o ఎ.రామక్రిష్ణయ్య, D/No.3/478/4, క్రిష్ణాపురం 1st Road, తాడిపత్రి (T & M), అనంతపురం జిల్లా.

పై నెంబరులోని E.P. లో D.Hr అనువారు నీ యొక్క షెడ్యూల్ దాఖల ఆస్తులను వేలంనకు తెచ్చివున్నందున సదరి వేలం వాయిదా 26-02-2026 తేదిన ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల మధ్యన కోర్టు షరతుల మేరకు వేలం వేయబడునని సదరి వాయిదా రోజున కోర్టు వారి వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు

అనంతపురం డి॥, తాడిపత్రి సబ్.డి॥ లో చేరిన తాడిపత్రి మండలం, చిన్న పొలమడ గ్రామ పంచాయతి ఏరియాలో చేరిన చిన్న పొలమడ గ్రామ పొలంలోని ప్లాట్‌కు నెంబరు వారి వివరం

1వ ఐటం

S.No.	యి.సె.
998-J	6.98
998-L	0.49
998-H	1.41
998-I	1.52
998-M	1.15
	11.55 నందు

12004.1 చ॥గ॥ లు పైకి 140 చ॥గ॥ లు.

ప్లాటు నెంబరు: 160, 159 ఈ విస్తీర్ణము నూటనలభై చదరపు గజములు గల ప్లాటుకు చెక్కుబంది. **తూర్పు:** 20 అడుగుల వెడల్పు గల రోడ్డు, **పడమర:** ఇదే సర్వేనెంబర్లలోని 158 నెంబరు గల ప్లాటు, **ఉత్తరం:** 15 అడుగుల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం:** ఇదే సర్వే నెంబర్లలోని 162, 161 గల ప్లాటు. ఈ మధ్యగల ప్లాటుకు కొలతలు. **తూర్పు - పడమర:** 30 అడుగులు లేక 9.15 మీటర్లు, **ఉత్తరం-దక్షిణం:** 42 అడుగులు లేక 12.81 మీటర్లు. ఈ కొలతలు గల ప్లాటును.

2వ ఐటం

సర్వే.నెం	యి.సె.
998-J	6.98
998-L	0.49
998-H	1.41
998-I	1.52
998-M	1.15
	11.55 నందు

12004.1 చ॥గ॥ లు పైకి 70 చ॥గ॥ లు.

ప్లాటు నెంబరు: 162 ఈ విస్తీర్ణం డెభై చదరపు గజములు గల ప్లాటుకు చెక్కుబంది.

తూర్పు: ఇదే సర్వే నెంబరులోని 161 నెంబరు గల ప్లాటు, **పడమర:** ఇదే సర్వే నెంబరులోని 163 నెంబరు గల ప్లాటు, **ఉత్తరం:** ఇదే సర్వే నెంబరులోని 159 నెంబరు గల ప్లాటు, **దక్షిణం:** 15 అడుగులు లేక 4.57 మీటర్లు. **తూర్పు-పడమర:** 15 అడుగులు లేక 4.57 మీటర్లు. **ఉత్తరం-దక్షిణం:** 42 అడుగులు లేక 12.81 మీటర్లు ఈ కొలతలు గల ప్లాటును పై రెండు ఐటంలు వెరసి 210 చ॥గ॥ లు మాత్రం.

అమీనా వ్యాల్యు: 1వ ఐటమ్ Rs. 1,15,000/-
2వ ఐటమ్ Rs. 60,000/-
మొత్తం Rs. 1,75,000/-
D.Hr వ్యాల్యు Rs. 2,00,000/-
కోర్టు వారి ఉత్తర్వులతో

కె.శంకరయ్య, అడ్వకేటు, గుత్తి, 9849684905

(c) eenadu

అనంతపురం
• అనంతపురం • రాప్తాడు

అదనంగా సొమ్ము వసూలు చేస్తే కఠిన చర్యలు

అనంతపురం(వ్యవసాయం), న్యూస్‌టుడే: గ్యాస్ డెలివరీ బాయ్స్ వినియోగదారుల నుంచి అదనంగా సొమ్ము వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా పౌరసరఫరాలశాఖ అధికారి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం డీఎస్‌వో కార్యాలయ ఛాంబర్‌లో గ్యాస్ ఏజెన్సీ డీలర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అదనంగా వసూలు చేస్తున్న పది మంది డీలర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేశామన్నారు. డెలివరీ బాయ్స్‌కు కౌన్సెలింగ్ నిర్వహించాలని గ్యాస్ డీలర్లను ఆదేశించారు. మర్యాదగా మాట్లాడకపోయినా, అదనపు సొమ్ము వసూలు చేసినా లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్‌వో శోభారాణి పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు, పింఛన్లు పునరుద్ధరిస్తాం: ఎమ్మెల్యే

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో తెదేపా సానుభూతిపరులంటూ రేషన్ కార్డులు, పింఛన్లు తొలగించారని వాటన్నింటినీ కూటమి ప్రభుత్వం త్వరలో పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్ స్పష్టం చేశారు. శుక్రవారం అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బార్ నిర్వహించారు. ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

అనంతపురం విద్య: ఉపాధ్యాయులకు ఆర్థిక బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్యే వెంకటేశ్వరప్రసాద్‌కు యూటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. 12 పీఆర్సీ నియమించాలని, 29 మధ్యంతరభృతి చెల్లించాలని కోరారు. జిల్లా అధ్యక్షులు కోటేశ్వరప్ప, దేవేంద్రమ్మ, సుబ్బరాయుడు, చంద్రమోహన్, గోవిందరాజులు, లింగమయ్య, గంగాధర్ పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటిప్రసాద్

మేమున్నాం.. మీకు తోడుగా

రాప్తాడు: 6304766286
తపోవనం: 8008573010
ఆత్మకూరు: 9701452321,

సమస్య: రాంనగర్ రాయలసీమ కో ఆపరేటివ్ కార్యాలయం ఎదురుగా చెత్తను రోజుల తరబడి తొలగించకుండా వదిలేశారు. **- పరమేశ్**
సమాధానం: వెంటనే చెత్తను తొలగిస్తాం.
సమస్య: రహమత్‌నగర్ విగ్రహం వద్ద, ఆ తర్వాత కళాశాల ముందు వీధి దీపాలు వెలగడం లేదు. **- నాగరాజరావు**
సమాధానం: సిబ్బందిని పంపి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. **- దాక్షాయిణి, నగరపాలక డీఈ. – న్యూస్‌టుడే,అశోక్‌నగర్**

అభివృద్ధికి నోచుకోక.. ఎవరూ పట్టించుకోక

శివారు కాలనీల్లో మౌలిక వసతులు లేక ఇక్కట్లు

బళ్లారిరోడ్డు, న్యూస్‌టుడే: నగరానికి కూతవేటు దూరంలో ఉన్న శివారుకాలనీల్లో కనీస వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అభివృద్ధి చెందుతున్న నగరంలో వ్యాపార సముదాయాలు ఏర్పాటు అవుతున్నా.. ప్రజాసమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదు. పన్నులు కడుతున్నా కనీస వసతులు కల్పించకపోవడంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మట్టిరోడ్లపైన రాకపోకలు సాగిస్తూ ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువలు లేకపోవడంతో బాటలపై పొంగిపొర్లుతోంది. నగర శివారులోని బళ్లారిరోడ్డులో ఆంజనేయనగర్, సౌభాగ్యనగర్, లలితానగర్, శాలినినగర్, జనశక్తినగర్, బ్రహ్మయ్య ఆలయం వీధి పరిసర ప్రాంతాల్లో దారులు లేక ఇబ్బందులు పడుతున్నారు. గ్రానైట్, మార్బుల్స్, గృహ నిర్మాణాలకు కావలసిన అన్ని వస్తువులతో పాటు మెకానిక్ దుకాణాలు అందుబాటులో ఉన్నాయి. నిత్యం వందల సంఖ్యలో ప్రజా రవాణాతో పాటు దాదాపు 5 వేల వరకు ఇళ్లు, 6 వేలకు పైగా జనాభా నివాసం ఉంటున్నారు. నారాయణపురం పంచాయతీ పరిధిలోకి వచ్చే ఈ కాలనీల్లో కనీస వసతులు లేక ప్రజలు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు.

సౌభాగ్యనగర్‌లో దాదాపు 200 ఇళ్లు ఉన్నాయి. ఇక్కడ మట్టిరోడ్డుపై వాహనదారులు రాకపోకలు సాగించాల్సిందే. ఈ మార్గంలో విద్యార్థులు సైకిళ్లలో వెళ్తూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వర్షం కురిస్తే అడుగు పెట్టలేని పరిస్థితి.

ఆంజనేయనగర్‌లో మురుగు కాలువలు లేకపోవడంతో మట్టి రోడ్డుపై ప్రవహిస్తోంది. మట్టిదారులు కావడంతో ఎక్కడపడితే అక్కడ గుంతలు ఏర్పడ్డాయి. రాత్రిళ్లు ఈ దారిలో రావాలంటే స్థానికులు భయపడుతున్నారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని కాలనీ వాసులు ఆవేదన చెందుతున్నారు.

మలుపున్నా.. తగ్గేదేలా

ఆత్మకూరు నుంచి అనంతపురం వెళ్లే దారిలో ఎస్ ఆకృతిలో భారీ మలుపు ఉంది. ఇక్కడ భారీ మలుపున్నా వాహనదారులు వేగంగా నడుపుతూ ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారు. ఇక్కడ ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నా కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడం గమనార్హం. రాత్రి వేళలో వాహనదారులు ఈ మలుపు వద్ద ప్రమాదాల బారిన పడుతున్నారు. **- ఈనాడు అనంతపురం**

పారిశుద్ధ్య చర్యలు

స్పందనకు వందనం

రుద్రంపేట: మారుతీనగర్ ఎక్స్‌టెన్షన్ సీఎస్ఆర్ అపార్ట్‌మెంట్ ఎదురుగా కాలువలో మురుగు రోడ్డుపైకి చేరుతుండటంతో వాహనాల రాకపోకలకు కలుగుతున్న ఇబ్బందిపై ఈనాడులో కథనం శుక్రవారం ప్రచురితమైంది. స్పందించిన నగర కార్పొరేషన్ అధికారులు మురుగు సమస్యను పరిష్కరించారు.

ఏపీఎంలు, సీసీలకు శిక్షణ

అనంత సంక్షేమం, న్యూస్‌టుడే: డీఆర్‌డీఏలో విధులు నిర్వహిస్తున్న ఏపీఎంలు, సీసీలకు ఒకరోజు శిక్షణ ఇచ్చారు. రాయదుర్గం, కళ్యాణదుర్గం, తాడిపత్రి నియోజకవర్గాలకు సంబంధించిన వారు హాజరు అయ్యారు. కిషోరి బాలికలు, మహిళలపై జరిగే దాడులు, మహిళా చట్టాలు, జెండర్ రీసోర్స్ కేంద్రాలు, ఐసీసీ కమిటీలు, బాల్యవివాహాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సీడీపీఓ శ్రీదేవి, వన్‌స్టాప్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీదేవి, అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ రాధారాణి, డీపీఎంలు రవీంద్ర, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తా

కోర్టు ఆవరణలో హైకోర్టు జీపీ బాలాజీ ప్రచారం

అనంతపురం(లీగల్), న్యూస్‌టుడే: న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేస్తానని హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది(జీపీ) బాలాజీ యలమంజుల అన్నారు. ఆయన శుక్రవారం జిల్లా కోర్టు ఆవరణలో న్యాయవాదులను కలిసి ఓటు అభ్యర్థించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికల్లో పోటీచేస్తున్నట్లు తెలిపారు. 13న జరిగే పోలింగ్‌లో తనను గెలిపించాల్సిందిగా కోరారు. తనను గెలిపిస్తే హెల్త్ కార్డులు, ఇతర బీమా సౌకర్యాలపై దృష్టి సారిస్తానన్నారు. హైకోర్టు న్యాయవాది రాజేంద్రప్రసాద్, జిల్లా ప్రభుత్వ న్యాయవాది తిరుపతి నాయుడు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు లేపాక్షినాయుడు, బుడేన్‌సాబ్, నారాయణ పాల్గొన్నారు.

గ్రామీణ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలి

అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తేనే స్వయం సహాయక సంఘాలు, రైతులకు మనుగడ ఉంటుందని నాబార్డు డీడీఎం అనురాధ అభిప్రాయపడ్డారు. బ్రాండెడ్ వస్తువుల మోజులో గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పత్తి చేసే వస్తువుల వినియోగం తగ్గించడం సరికాదని ఆమె సూచించారు. శుక్రవారం నాబార్డు ఆధ్వర్యంలో సాయినగర్‌లోని అంబేడ్కర్ భవన్‌లో గ్రామీణ ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకాలను ఆమె ప్రారంభించారు. మూడురోజుల పాటు జరిగే ఈ గ్రామీణ మహోత్సవంలో వివిధ ప్రాంతాల్లో తయారయ్యే చేనేత ఉత్పత్తులు, ఊరగాయలు, పంటలు, మిఠాయిలు, బొమ్మలు, చీరలు ప్రదర్శించి విక్రయాలు నిర్వహిస్తారు. ఎల్‌డీఎం సురేష్‌రెడ్డి, అనంతపురం, పుట్టపర్తి రూడ్‌సెట్ సంస్థల డైరెక్టర్లు విజయలక్ష్మి, శాంతిప్రియ, ఏడీసీసీ బ్యాంకు అధ్యక్షుడు ఎం. కేశవరెడ్డి, సీఈఓ సురేఖరాణి, ఏపీ గ్రామీణ బ్యాంకు ఆర్ఎం శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

భాజపా రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శి నియామకం

తపోవనం: భాజపా రాష్ట్ర మైనార్టీ మోర్చా కార్యదర్శిగా జి.మహమ్మద్ రఫీని నియమించారు. ఈ మేరకు రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్‌బాషా శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. గత 30 ఏళ్ల నుంచి జిల్లా, రాష్ట్ర మైనార్టీ మోర్చా విభాగాల్లో వివిధ పదవుల్లో పనిచేశారు. ఆయన మాట్లాడుతూ భాజపాలో మైనార్టీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

ప్రజారోగ్య విభాగం ఈఈగా సూర్యనారాయణ

అనంత నగరపాలక: పురపాలక ప్రజారోగ్య విభాగం ఈఈగా సూర్యనారాయణను నియమించారు. కర్నూలు టిడ్కో ఈఈగా పని చేస్తుండగా ఇక్కడకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ పనిచేసిన ఈఈ ఆదినారాయణ ఇటీవల విజయవాడ టిడ్కో ఎస్ఈగా పదోన్నతి పొందడంతో ఖాళీ అయిన స్థానాన్ని భర్తీ చేశారు.

గేట్ ఉత్తీర్ణతతో ఉన్నత అవకాశాలు

ఐఐఎస్సీ అధ్యాపకులు శివకుమార్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, కల్యాణిరాధ

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు గేట్ పరీక్షల్లో రాణిస్తే ఉన్నత విద్య, పరిశోధనలకు అవకాశం ఉంటుందని బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అధ్యాపకులు పేర్కొన్నారు. జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూట్ టెస్ట్ (గేట్) పరీక్షలపై ఆయన శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐఐఎస్సీ అధ్యాపకులు శివకుమార్, విశాల్‌సింగ్, గోవిందరాజు రీసోర్స్ పర్సన్లుగా హాజరయ్యారు. పరీక్ష వ్యూహాలు, విషయప్రణాళిక, సమయ నిర్వహణ పద్ధతులు, భావనాత్మక స్పష్టత, సమస్య పరిష్కార విధానాలను వివరించారు. ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, విభాగాధిపతి కల్యాణిరాధ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకుల ఐక్యత ప్రదర్శిస్తున్న సంఘం నాయకులు అక్కులప్ప తదితరులు

వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని వాల్మీకి సేవాదల్ రాష్ట్ర అధ్యక్షుడు అక్కులప్ప డిమాండ్ చేశారు. శుక్రవారం బుక్కరాయసముద్రం వాల్మీకి కల్యాణ మండపంలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతూ కర్ణాటక రాష్ట్రంలో వాల్మీకులు ఎస్టీ జాబితాలో ఉంటూ రాజకీయంగా, విద్యాపరంగా అన్నిరకాల లబ్ధి పొందుతున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం కేంద్రంతో మాట్లాడి ఎస్టీ జాబితాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం సేవాదళ్ యువజన విభాగం అధ్యక్షుడిగా ఓబులేసును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వాల్మీకి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి అక్కులప్ప చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేలా తన వంతుగా కృషి చేస్తానని నూతనంగా ఎంపికైన ఓబులేసు తెలియజేశారు. వాల్మీకి సంఘం నాయకులు రవి, కిరణ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మట్టిదిబ్బ.. వెళ్లాలంటే జంకుతున్నారబ్బా

అనంతపురం గ్రామీణం (మండలం) కక్కలపల్లి పంచాయతీ పరిధి ప్రభాకర్ చౌదరి కాలనీకి సమీపంగా ఉన్న ఆలమూరు రోడ్డుపై మట్టి దిబ్బ వదిలేయడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. మట్టి దిబ్బ ప్రధాన రహదారిపై ఉండటంతో చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. దీంతో రాత్రిపూట ఈ మార్గంలో రావాలంటే వాహనదారులు జంకుతున్నారు. సంబంధిత పంచాయతీ అధికారి స్పందించి మట్టి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

పంపు తీసేసి.. నీరందకుండా చేసి

నగరంలోని వెంకటరెడ్డి కాలనీలోని చేతిపంపుకు మోటారును ఏర్పాటు చేసి కుళాయిల ద్వారా నీరు అందించేవారు. అయితే ప్రారంభించిన కొన్ని రోజులకే మోటారు మరమ్మతుకు గురికావడంతో ఎవరూ పట్టించుకోవడం లేదు. గతంలో నీరు అవసరం పడితే చేతిపంపు ద్వారా తీసుకెళ్లే వారమని సౌకర్యాలు కల్పించినా నేడు ప్రయోజనం లేకుండా పోయిందని కాలనీవాసులు ఆవేదన చెందుతున్నారు. మోటారుకు వెంటనే మరమ్మతు చేయించి నీరు అందేలా చూడాలని అధికారులను స్థానికులు వేడుకుంటున్నారు. **- న్యూస్‌టుడే, అశోక్‌నగర్**

ముంచెత్తుతున్నా.. కదలరు

నగరంలోని మధురానగర్ (స్టేట్ బ్యాంకు కాలనీ) లోకి చెత్తవాహనం రోజుల తరబడి రాకపోవడంతో చెత్త పోగుబడుతోంది. కాలనీవాసులు తమ ఇళ్లలోని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేస్తుండటంతో అపరిశుభ్రత నెలకొంటోంది. స్టేట్‌బ్యాంకు కాలనీ పార్కు ఆవరణ గోడకు ఆనుకుని నాలుగు దిక్కులా చెత్త రోడ్డంతా పరుచుకుంది. దీంతో దోమలకు ఆవాసాలుగా ఆ ప్రాంతాలు మారుతున్నాయి. దోమల స్వైరవిహారంతో స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా చెత్త వాహనం వచ్చేలా అధికారులు చూడాలని వారు కోరుతున్నారు. **- శారదానగర్, న్యూస్‌టుడే**

కాయగూరల ధరలు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 35, మిరపకాయలు 35, బెండకాయలు 10, వంకాయలు 10, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 30, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 35, అనపకాయలు 40, క్యారెట్ 40, బీన్స్ 40, క్యాబేజీ 40

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే :
గౌరి : **విత్ లవ్,** గాయత్రి : **శ్రీచిదంబరం,** గౌతమి : **బరాబర్ ప్రేమిస్తా,** నీలిమ : **3,** త్రివేణి : **సుమతీ శతకం,** తరంగిణి : **అనగనగా ఒక రాజు,** తేజశ్విని : **భర్త మహాశయులకు విజ్ఞప్తి,** శాంతి : **మన శంకర వరప్రసాద్.** ఎస్వీ సినిమా, సుధా : **ఆరెంజ్, హనీ.**

నేడు ప్రభుత్వ వైద్యకళాశాలలో పైలాన్‌కు శంకుస్థాపన

అనంతపురం(వైద్యం): అనంతపురం ప్రభుత్వ వైద్యకళాశాలను ఏర్పాటు చేసి 25 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా సిల్వర్‌జూబ్లీ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ విజయశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల మధ్య ప్రారంభ స్థూపం(పైలాన్) ఏర్పాటుకు సంబంధించి కళాశాల ఆవరణలో శంకుస్థాపన కార్యక్రమం ఉంటుందన్నారు. మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, కలెక్టర్ ఆనంద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొంటారని పేర్కొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా డాక్టర్ పరదేశీనాయుడు

అనంతపురం(వైద్యం): నగరంలోని ప్రభుత్వ వైద్యకళాశాలలో 2007 నుంచి ఒప్పంద పద్ధతిలో ట్యూటర్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిగా పనిచేస్తున్న డాక్టర్ ఆదిరెడ్డి పరదేశీనాయుడు అసిస్టెంట్ ప్రొఫెసర్ ఉద్యోగానికి ఎంపికయ్యారు. ఆయన్ను అనంతపురం ప్రభుత్వ వైద్యకళాశాల మైక్రోబయాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమిస్తూ డీఎంఈ డాక్టర్ రఘునందన్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఆప్కో చేనేత వస్త్రాలపై తగ్గింపు అమ్మకాలు

కమలానగర్, న్యూస్‌టుడే: ఆప్కో చేనేత వస్త్రాలపై 7 నుంచి ఎంపిక చేసిన వస్త్రాలపై 40- 60 శాతం తగ్గింపుతో అమ్మకాలు చేయనున్నట్లు చేనేత జౌళిశాఖ ఏడీ వరప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. నగరంలోని టవర్‌క్లాక్ వద్ద ఉన్న నేతబజార్ ఆప్కో దుకాణంలో పేరుగాంచిన మాధవరం కాటన్, సిల్క్స్, సీకో చీరలు, రాజమహేంద్రవరం బందరు కాటన్ చీరలు, మంగళగిరి చీరాల డ్రెస్ మేటీరియల్స్, చిన్న పిల్లల పట్టు పావడాలు, రెడిమేట్ షర్ట్స్, టవల్స్, గోరంచు అన్నమయ్య పంచలు సిల్క్, దోతిస్, దుప్పట్లు, దోమతెరలు తదితర వస్త్రాలపై తగ్గింపు అందుబాటులో ఉన్నాయని చెప్పారు.

వడ్డెర్ల సమావేశానికి తరలిరండి

అనంత గ్రామీణం (తపోవనం), న్యూస్‌టుడే: విజయవాడ నగరంలోని లీలాగ్రాండ్‌లో జరగనున్న రాష్ట్ర వడ్డెర్ల సంఘం సమావేశానికి కార్యవర్గ సభ్యులంతా హాజరుకావాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ల మురళీ పిలుపునిచ్చారు. శుక్రవారం తపోవనంలోని ఆ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 11న విజయవాడలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తామన్నారు. సమావేశానికి రాష్ట్రంలోని అన్ని జిల్లాల వడ్డెర్ల సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు హాజరై భవిష్యత్తు కార్యాచరణ ప్రణాళికపై చర్చించాలని కోరారు. వడ్డెర్ల సంఘం సభ్యులు నాగరాజు, పి.రవీంద్ర, వెంకటేశులు, రాజు పాల్గొన్నారు.

భూ సమస్యలకు పరిష్కారం

ఆత్మకూరు: ఎక్కడా భూ సమస్యలు లేకుండా చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకుంటోందని ఆర్డీవో కేశవ నాయుడు పేర్కొన్నారు. మండలంలోని తలుపూరు గ్రామంలో జరుగుతున్న రీసర్వే రికార్డులను శుక్రవారం ఆర్డీవో పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రీసర్వే పూర్తి అయిన గ్రామాల్లో డ్రాఫ్ట్ పనులు పూర్తయ్యాయని చెప్పారు. డ్రాఫ్ట్‌లో ఎలాంటి తప్పులు ఉన్నా అక్కడే సవరించి పాసు పుస్తకం ముద్రణకు ఆమోదం తెలుపుతామని వెల్లడించారు.

శివ మహోత్సవ ఏర్పాట్ల పరిశీలన

అనంత సాంస్కృతికం: నగరంలో 15న శ్రీనగర్‌కాలనీ నీరుప్రగతి పార్క్ ఎదురుగా 'శివ మహోత్సవం' వైభవోపేతంగా నిర్వహించనున్నట్లు ఏపీఐపీసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీప్రసాద్ తెలిపారు. ఉత్సవానికి సంబంధించి ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించారు. శివరాత్రికి 12 వేల మంది మహిళలు సామూహిక రుద్రాభిషేకంలో పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తున్నట్లు వివరించారు. అరుణాచలేశ్వర ప్రధానార్చకులతో మహా రుద్రాభిషేకం, మహా రుద్ర పారాయణం, 12 వేల మందితో సామూహిక రుద్రాభిషేకం, శివపార్వతుల ఉత్సవ మూర్తుల కల్యాణం జరుగుతుందన్నారు.

ఆధార్ శిబిరానికి అనూహ్య స్పందన

అరవిందనగర్: తపాలాశాఖ నిర్వహించిన ఆధార్ శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. స్థానిక రామ్‌నగర్, కాగ్నిజెంట్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఆధార్ శిబిరంలో సుమారు 180 మంది విద్యార్థులు ఆధార్ సేవలను వినియోగించుకున్నారని తపాలాశాఖ, డివిజన్ ఎస్పీ కోనేటి అమర్‌నాథ్ తెలిపారు.

తాగునీటి సమస్యలకు తావివ్వొద్దు

ఆత్మకూరు: ఏ గ్రామంలోనూ తాగునీటి సమస్యలకు తావులేదని తెదేపా మండల కన్వీనర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని ముట్టాల గ్రామంలో బోర్ పనులను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఎంపీడీవో లక్ష్మీనరసింహ, ముట్టాల సొసైటీ ఛైర్మన్ లింగన్న, రమేష్, వేణు, రవీంద్ర, పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయండి

ఆజాద్‌నగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: దేశవ్యాప్తంగా కార్మిక, రైతు సంఘాల ఆధ్వర్యంలో 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీపీఐ, సీపీఎం, రైతు సంఘాల నాయకులు వేర్వేరు ప్రకటనల్లో శుక్రవారం పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యదర్శి నారాయణస్వామి, సీపీఎం జిల్లా కార్యదర్శి నల్లప్ప, రైతు సంఘం నాయకులు మల్లికార్జున, చంద్రశేఖర్‌రెడ్డిలు మాట్లాడారు. నాలుగు కార్మిక కోడ్‌ల అమలును అడ్డుకోవడానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

కాశీ విశ్వేశ్వరాలయానికి రూ.1.36 లక్షల వితరణ

దాతను సత్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

అనంత సాంస్కృతికం: నగరంలోని మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండరామాలయ పునర్నిర్మాణానికి శుక్రవారం పలువురు దాతలు రూ. 1,36,464లను చెక్కుల రూపంలో విరాళాలందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు తెలిపిన మేరకు స్థానిక సిప్లాన్ అధినేత ఆర్ అనంతయ్య (రూ. 1,01,116), రోహిత్‌రెడ్డి (రూ. 15,116), రాజహంస శ్రీనివాసులు (రూ. 10,116), రవి (రూ. 10,116) విరాళం అందించారని తెలిపారు.

చల్లని తల్లి.. భక్తుల కల్పవల్లి

అనంత సాంస్కృతికం: నగరంలో జగజ్జనని ఆలయాలు శుక్రవారం భక్తులతో కిటకిటలాడాయి. మాఘమాసం మూడో శుక్రవారం కావడంతో ఆలయాల్లో పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. పంచామృతాభిషేకాలు, కుంకుమార్చనలు, ప్రత్యేక అలంకరణలు చేసి లలితా సహస్ర నామ పారాయణం చేశారు. చల్లని తల్లీ దీవెన లివ్వు అంటూ ప్రార్థించారు.

68 మంది ఉద్యోగాలకు ఎంపిక

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ప్రాంగణ నియామకాల్లో 68 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఏఐఎల్ డిక్సోన్ సంస్థ శుక్రవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించింది. 120 మంది విద్యార్థులు హాజరయ్యారు. వారిలో 50 మంది ఎలక్ట్రికల్, 18 మంది ఎలక్ట్రానిక్స్ విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి, సంస్థ ప్రతినిధులు పవన్, గౌతమ్, అధ్యాపకులు చంద్రశేఖర్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఓంకార్, కృష్ణప్ప పాల్గొన్నారు.

IN THE COURT OF THE 2nd ADDITIONAL SENIOR CIVIL JUDGE BENGALURU RURAL DISRTICT AT BENGALURU
O.S. NO. 2185/2024.
BETWEEN :Sri, Manjunath, S/o Late, Muniyappa, Aged about 43 years, Residing at, No.252, Ambedkar Layout, Balagere Village, Varthur Hobli, Bangalore East Taluk, ...Plaintiff.
AND : 1. Sri. Ramaiah S/o. Late. Muniyappa, Aged about 64 years, 10. Sri. Allu Kumara Swamy, S/o. Allu Srinivasulu, Aged about 36 years, Residing at No. 1-65, Mannila, Anantapur, Andhara Pradesh -505721,
12. Sri. Devanand anna Reddy, S/o. A. Krishna Reddy, Aged about 45 years, Residing at Flat No. A-206, Eco-Life Apartment, Balagere Main Road, Balagere, Bengaluru -560087, ...Defendants.
NOTICE TO THE DEFENDANT NO.10 AND 12.
Whereas the plaintiff has filed a bonafide suit for partition and separate possession against the defendants in respect of the suit schedule property is an agricultural land bearing Sy. No.300/4 (old Sy.No.300) measuring 0.6.02 guntas out of 18 guntas, situated at Amani Bellandur Khane Village, Varthur Hobli, Bangalore East Taluk, bounded as hereunder:
EAST BY : Land belongs to Ramachandraiah,
WEST BY : Land belongs to Bodimuniyappa,
NORTH BY : Land belonging to Sangappa & Narayanappa, SOUTH BY : Road.
Wherefore this notice to the defendant no.10 and 12 is published, directing you to appear before this Court on 6/3/2026 at 11.00 A.M., if you fail to appear before this Court on that day either in person or through your respective counsel, you will be placed ex-parte and case will be dealt with and disposed of in accordance with law.
Given under my hand and seal of this court on 2/2/2026.
By Order of the Court
Sd/- Chief Ministerial Officer
Senior Civil Judge Court
Bengaluru Rural District, Bengaluru
Advocate for Plaintiff:
Shankaramurthy. S.K, Advocate,
No.52, 4th Cross, Seethappa layout
Manorayanapalya, R.T. Nagar Post,
Bengaluru - 560032. Phone : 9945823842.

అభాగ్యుల సేవ.. సంతృప్తే పరమావధి

అన్నప్రసాద వితరణలో ఆలయ కమిటీ సభ్యులు

అనంత సాంస్కృతికం: శ్రీనివాసుడి సన్నిధిలో అభాగ్యులకు సేవ చేయాలనుకున్నారు. తమ వంతు బాధ్యతగా వివిధ సేవా కార్యక్రమాలను ఆలయ కమిటీ సభ్యులు కొనసాగిస్తున్నారు. స్థానిక హౌసింగ్‌బోర్డు వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల పట్ల పలువురు హర్షం వ్యక్తంచేస్తున్నారు.

చేపట్టిన కార్యక్రమాలు

- కరోనా సమయంలో తిరుమల వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి కల్యాణ కట్ట నిర్మించారు.
- 2012లో గ్రంథాలయం, భజన మందిరం నిర్మించారు.
- 2003 నుంచి ప్రతి శనివారం హోమియో ఫిజీషియన్ డా.సురేఖ రోగులకు పరీక్షలు జరిపి హోమియో మందులు ఇస్తున్నారు.
- ప్రతినెల మొదటి శనివారం రక్త, కంటి పరీక్షలు చేస్తున్నారు. అంతేగాక తరచుగా దంత, కంటి, జనరల్ వైద్య చికిత్స శిబిరాలు నిర్వహిస్తున్నారు.
- కల్యాణ మండపాన్ని అతి తక్కువ ధరకే పేదల వివాహ కార్యక్రమాలకు అద్దెకు ఇస్తున్నారు.
- శనివారం అన్నప్రసాద వితరణ చేస్తున్నారు.
- ఆలయంలో కమిటీ సభ్యులు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వడంతో కేంద్ర ప్రభుత్వం అవార్డు ప్రకటించింది. సేవా కార్యక్రమాలతోపాటు ఆలయంలో సకల శుభకరమైన, మంగళదాయకమైన ఏడు శనివారాల వ్రతాలు, వైకుంఠ ఏకాదశి, వరలక్ష్మి వ్రతాలు, శ్రావణ నక్షత్ర, శ్రావణమాస పూజలు జరపడం ఆలయ సంప్రదాయంగా కొనసాగిస్తున్నారు.

ముఖ హాజరులో వ్యత్యాసాలొస్తే చర్యలు

అనంత నగరపాలక,న్యూస్‌టుడే: ఉద్యోగులకు ముఖహాజరు తప్పనసరి అని సమయపాలన పాటించకుంటే చర్యలు తప్పవని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ వెంకట్ హెచ్చరించారు. శుక్రవారం గ్రంథాలయ సంస్థ ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు. ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, సాయంత్రం 4 నుంచి 7 గంటల వరకు గ్రంథాలయాలు తెరిచే ఉంచాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో నిబంధనలకు విరుద్ధంగా జరిగిన నియామకాలపై సమగ్ర విచారణ చేయిస్తామన్నారు. అనంతరం జేఏసీ కాలమానిని ఆవిష్కరించారు. కార్యదర్శి కమ్మన్న, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

జేఏసీ కాలమానిని ఆవిష్కరిస్తున్న ఛైర్మన్ వెంకట్, ఉద్యోగులు

(c) eenadu

శ్రీవారి సేవలో మీనాక్షి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు శుక్రవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారి అభిషేక సేవలో సినీనటి మీనాక్షీచౌదరి ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో కర్ణాటకలోని శ్రీయోగానందేశ్వర సరస్వతి పీఠం, శ్రీబ్రహ్మానంద భారతీ స్వామీజీ దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనం అందించగా తితిదే అధికారులు తీర్థప్రసాదాలను అందజేశారు.

గాజుసీసాలో శ్రీవారి గోపురం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరస్వామి భక్తుడైన మధ్యప్రదేశ్‌లోని మదాలకు చెందిన త్రిలోక్ శింధ్య సూక్ష్మ కళాకారుడు. ఇతను గాజు సీసాలో చెక్కతో రూపొందించిన శ్రీవారి గోపురం భక్తులను ఆకట్టుకుంది. ఇది తయారు చేయడానికి నెల రోజుల పట్టిందని తెలిపారు. శుక్రవారం ఆయన శ్రీవారి దర్శనం చేసుకున్న తర్వాత కళా రూపాన్ని ప్రదర్శించారు.



చేతివృత్తికి నైపుణ్యం

నూతన నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు నిత్యం శ్రమించే ఐఐటీ విద్యార్థులు విరామ సమయంలో నచ్చిన చేతివృత్తులపై శిక్షణ పొందుతున్నారు. కుండల తయారీని ఆసక్తిగా తిలకిస్తుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.
- న్యూస్‌టుడే, ఏర్పేడు

జేబులో పైసా లేకున్నా 'రతన్ టాటా' ఇన్నోవేషన్ హబ్ తోడ్పాటు

ఆలోచన ఉంటే రండి!

ఈనాడు డిజిటల్, తిరుపతి: మన వద్ద అద్భుతమైన ఆలోచన ఉన్నా.. దాన్ని అమలు చేయడానికి అనేక అవాంతరాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వారి బాధ్యతను తిరుపతిలోని 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్టీఐహెచ్) భుజానికెత్తుకుంది. అంకుర పరిశ్రమ (స్టార్టప్) అంటే కేవలం ఐటీ కుర్రాళ్లకే పరిమితం కాదు. అది బడికి వెళ్లే విద్యార్థి కావొచ్చు.. పెరటిలో పని చేసుకునే గ్రామీణ మహిళ కావొచ్చు.. కష్టాల్లో ఉన్న ఎంఎస్ఎంఈ యజమాని కావొచ్చు.. మీ బుర్రలో ఒక చిన్న ఆలోచన మెరిస్తే చాలు.. దాన్ని వ్యాపారంగా మలిచేవరకు తోడుంటారు.

ఆర్టీఐహెచ్‌లోని కోవర్క్ స్పేస్ స్టేషన్ మెంటర్స్, సిబ్బంది

● 'మీ ఆలోచనలో లోపాలున్నా.. దాన్ని వ్యాపారంగా ఎలా మలచాలో నేర్పిస్తాం' అంటూ భరోసానిస్తోంది రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో నడుస్తున్న ఆర్టీఐహెచ్. ఐఐటీ తిరుపతి నాలెడ్జ్ పార్టనర్‌గా, అదానీ, నవయుగ, అమరరాజ వంటి దిగ్గజ సంస్థలు కార్పొరేట్ భాగస్వాములుగా ఉన్నారు.

కొన్ని ఆవిష్కరణలు ఇలా..

● చెన్నైకి చెందిన ఓ స్టార్టప్ తిరుపతి హబ్‌లో ఇంక్యుబేట్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు ప్రతి వాహనాన్ని ఆపి చెక్ చేసే పని లేకుండా.. కారులో అమర్చే ఒక డివైజ్‌ను వీరు తయారు చేశారు. డ్రైవర్ లైసెన్స్ ఉందా? కారు దొంగిలించిందా? డ్రైవర్ నిద్రపోతున్నాడా? వంటి విషయాలను ఈ పరికరం గుర్తించి గ్రీన్, ఆరెంజ్ లేదా రెడ్ లైట్ల ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తుంది. ● సౌర ఫలకాలు చెడిపోతే పారేయకుండా, ఏఐ సాయంతో వాటిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ, సర్వీసింగ్ చేసే సబ్‌స్క్రిప్షన్ మోడల్ స్టార్టప్ కూడా ఇక్కడ రూపుదిద్దుకుంది.

చేరడం ఎలా?

ఇక్కడ అత్యాధునిక కో-వర్కింగ్ స్పేస్ ఉంది. నెలకు రూ. 2500- రూ. 3000 చెల్లించి ఆఫీస్ స్పేస్ తీసుకోవచ్చు. సోషల్ మీడియాలో (ఆర్. టి. ఐ. హెచ్. తిరుపతి) పేజీ ద్వారా లేదా నేరుగా రేణిగుంట రోడ్డులోని హబ్‌ను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవచ్చు.

గ్రాంట్లు ఇలా..

తిరుపతిని ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడమే మా లక్ష్యం. ఐడియా ఏ దశలో ఉన్నా మా దగ్గరకు రావొచ్చు. టెక్నాలజీ నుంచి ఫండింగ్ వరకు సాయం చేస్తాం. ప్రొటోటైప్ డెవలప్‌మెంట్ కోసం రూ.2-7 లక్షలు, స్కేల్ అప్ కోసం రూ.10-15 లక్షలు గ్రాంట్లు వస్తాయి. ఎంఎస్ఎంఈలను స్టార్టప్‌లుగా మార్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.
- విజయ్, సీఈఓ, ఆర్.టి.ఐ.హెచ్, తిరుపతి

అడుగడుగునా అండ..

● **స్పార్క్:** ఇది ఐదు రోజుల ఉచిత ప్రోగ్రాం. మీ ఆలోచన మార్కెట్‌కు పనికొస్తుందా? లేదా? అని చూస్తారు. పిచ్ డెక్ ఎలా తయారు చేయాలి.. మేధోహక్కులు ఎలా పొందాలని అవగాహన కల్పిస్తారు. ఇప్పటికే 60 మందికి పైగా శిక్షణ పొందారు.

● **ఫ్యూచర్ ఫౌండర్స్:** ఇది 45 రోజుల ప్రోగ్రాం. ఆలోచన ఉన్నవారికి మెంటార్లను కేటాయించి, ప్రొటోటైప్ (నమూనా) తయారు చేయడంలో సాయం చేస్తారు. ఐఐటీ లాబ్స్, పద్మావతి మహిళా వర్సిటీ నిపుణుల సహకారం ఉంటుంది.

● **క్యాటలిస్ట్:** ఇది 4 నుంచి 6 నెలల ఇంక్యుబేషన్ ప్రోగ్రాం. ప్రొడక్ట్ సిద్ధంగా ఉన్నవారికి ఇన్వెస్టర్లను వెతికి పెట్టడం, మార్కెటింగ్, ఫండింగ్ ఇప్పించడం దీని ముఖ్య ఉద్దేశం.

మల్లయ్యకొండపై మైనింగ్ వద్దు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె సమీపంలోని పుణ్యక్షేత్రం మల్లయ్యకొండపై గనుల అనుమతుల పరిశీలనకు వచ్చిన ఆ శాఖ సహాయ డైరెక్టర్ రంగకుమార్, అధికారులను శుక్రవారం భక్తులు, స్థానికులు అడ్డుకున్నారు. మల్లయ్య కొండ, సాధుకొండ సముదాయాల్లో విలువైన ఖనిజాలు ఉండడంతో తవ్వకాలు చేపడితే ఎంత మేర నష్టం జరుగుతుందోనని చర్చించారు. మైనింగ్ అధికారుల రాకను తెలుసుకున్న ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్థులు, పెద్దలు చేరుకొని వారిని అడ్డుకున్నారు. ఆలయం ఉన్న కొండపై మైనింగ్ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీయొద్దన్నారు. రాయల్టీ ఇన్‌స్పెక్టర్ విజయకుమారి, మైన్స్ సర్వేయర్ మాధవి, సిబ్బంది వెంకటయ్య ఆర్ఐ, వీఆర్వోలు ఉన్నారు.

గురిపెడితే బుల్లెట్ దిగాల్సిందే!

రాయచోటి, న్యూస్‌టుడే: శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ఆయుధమే కవచమని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. రాయచోటిలోని పోలీసు కవాతు మైదానం, కడప శివారులోని ఫైరింగ్ రేంజిలలో శుక్రవారం ఏఆర్ సిబ్బందికి తుపాకీ గురి, ఏఆర్ మొబిలైజేషన్ శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రజల ప్రాణ, ఆస్తుల రక్షణే పోలీసుల ప్రథమ కర్తవ్యమని, ఆయుధాలపై పూర్తి పరిజ్ఞానం ఉన్నప్పుడే విధి నిర్వహణలో ఆత్మ విశ్వాసం పెరుగుతుందని ఆయన తెలిపారు. ఫైరింగ్‌లో ప్రతిభ కనపరిచిన పోలీసు సిబ్బందిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, డీఎస్పీలు కృష్ణమోహన్, మహేంద్ర, ఏఆర్ డీఎస్పీ ఏడుకొండలరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

తుపాకీ గురి పెడుతున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

ఉపాధి అవకాశాలే లక్ష్యంగా సర్వే: కలెక్టరు

చిన్నమండెం, న్యూస్‌టుడే: యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలే లక్ష్యంగా యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తోందని కలెక్టరు నిశాంత్‌కుమార్ పేర్కొన్నారు. మండల పరిధిలోని వండాడి గ్రామం తూర్పుపల్లిలో శుక్రవారం జరుగుతున్న సర్వేను కలెక్టరు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సర్వేతో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ప్రతి కుటుంబానికీ ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ తదితర వివరాలను నమోదు చేస్తారన్నారు. సర్వే పక్కాగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

చిన్నమండెం మండలం తూర్పుపల్లిలో సర్వేను తనిఖీ చేస్తున్న కలెక్టరు నిశాంత్‌కుమార్

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (NRI) ప్రవాస భారతీయ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (NRI) ప్రవాస భారతీయ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (NRI) ప్రవాస భారతీయ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91543 66099
91547 72006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

అందాల ఝరి.. ఏదీ ప్రగతి సిరి

నిరుపయోగంగా 50 ఎకరాల భూమి

– న్యూస్‌టుడే, పీలేరు

ఐదొందల ఏళ్ల క్రితం పాలెగాళ్ల వంశీయులు నిర్మించిన గుండాల మల్లేశ్వర స్వామి ఆలయం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఆలయానికి సంబంధించి 50 ఎకరాల భూమి ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. కానీ సాగు చేసేందుకు వేలం నిర్వహిస్తే ఒక్కరూ రాకపోవడంతో నిరుపయోగంగా మారాయి.

అడవిలో గుండాల మల్లేశ్వరస్వామి ఆలయం

అడవి మధ్యలో ఆలయం

పీలేరు మండల కేంద్రం నుంచి పది కిలోమీటర్ల దూరంలోని అడవిపల్లె సమీప అటవీ ప్రాంతంలో ఆలయం ఉంది. వర్షాకాలంలో జలాశయం పారుతుంది. దీని ఒడ్డున ఆలయం ఉండటంతో మహాశివ రాత్రికి రెండు రోజుల పాటు పెద్దఎత్తున జాతర నిర్వహించారు. పీలేరు, రొంపిచెర్ల, యర్రావారిపాళెం, కంభంవారిపల్లె మండలాల నుంచి భక్తులు వచ్చి జాగారం చేస్తారు. ఉదయం వంకలో స్నానాలు చేసి గుండాల మల్లేశ్వరుడిని దర్శించుకుంటారు.

ఆలయం ఎదురుగా జలపాతం

హామీల్లోనే అభివృద్ధి

అటవీ ప్రాంతంలో ఉన్న ఆలయ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు హామీలు ఇవ్వడం తప్ప కార్యరూపం దాల్చడం లేదు. సినీనటుడు చిరంజీవి కేంద్ర పర్యాటకశాఖ మంత్రిగా ఉన్నప్పుడు రూ.2 కోట్లు మంజూరుకు హామీ ఇచ్చినా అడుగులు పడలేదు. గత వైకాపా హయాంలో రూ.కోటి ఇస్తామని చెప్పి రూపాయి కూడా విదిల్చలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి సిమెంటు రోడ్డు కోసం రూ.40 లక్షలు మంజూరు చేయగా.. అటవీశాఖ అనుమతుల పేరుతో అడ్డగించింది.

అటవీశాఖ అనుమతికి ప్రతిపాదన

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి మంజూరు చేసిన నిధులతో అభివృద్ధి పనులు చేయనున్నాం. అటవీశాఖ అభ్యంతరం చెప్పడంతో అనుమతి కోసం ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపాం. ఆలయ వ్యవసాయ భూములు వేలం నిర్వహిస్తున్నా లీజుకు తీసుకునేందుకు ఎవరూ రావడం లేదు.

- విశ్వనాథం, జిల్లా అధికారి, దేవాదాయశాఖ

కుంకుమార్చనలో పాల్గొన్న దంపతులు

జగజ్జనని దర్శనం.. సకల పాపహరణం

బోయకొండ(చౌడేపల్లె), న్యూస్‌టుడే: భక్తుల పాలిట జగజ్జననిగా పూజలందుకుంటున్న బోయకొండ గంగమ్మకు మూడు రోజులుగా నిర్వహించిన లక్ష కుంకుమార్చన శుక్రవారం ముగిసింది. సూర్యోదయానికి ముందే ఆదిశక్తి మూలవిరాట్‌కు ప్రాతఃకాల అభిషేకం చేసి ఆలయ అర్చకులు విశేషాలంకరణ చేపట్టారు. అనంతరం యాగశాలలో ఉత్సవమూర్తికి ప్రత్యేక పూజలు చేశారు. ఉభయదారులుగా హాజరైన దంపతులకు అమ్మవారి ప్రతిమ అందజేశారు. వేదపండితులు గోవర్దన శర్మ ఆధ్వర్యంలో దుర్గాదేవి, లలిత సహస్ర నామాలు చేయించారు. 332 జంటలు రావడంతో ఉదయం నుంచి సాయంత్రం వరకు నాలుగు పర్యాయాలు కుంకుమార్చనలు చేపట్టారు. ఈవో ఏకాంబరం పర్యవేక్షించారు.

అమ్మవారి దివ్యరూప దర్శనం

స్కూల్ టీచర్స్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నిక

శివకుమార్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: స్కూల్ టీచర్స్ అసోసియేషన్ అన్నమయ్య జిల్లా నూతన కార్యవర్గాన్ని శుక్రవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎంపిక చేశారు. జిల్లా అధ్యక్షుడిగా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా అర్జున్ నాయక్‌ను రాష్ట్ర కోశాధికారి పుల్లయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు: పి.రమణప్ప, వర్కింగ్ అధ్యక్షుడు: విశ్వనాథ్‌నాయక్, అసోసియేట్ అధ్యక్షుడు: లక్ష్మీరమణ, సంయుక్త కార్యదర్శి: కాశీవరప్రసాద్, ఉపాధ్యక్షులు: నరహరి, ప్రతాప్‌నాయక్, భాస్కర్, అయాజ్‌అహ్మద్, జి.నాగరాజు, ఎస్‌పి పాతిమా, కార్యదర్శులుగా హరిబాబు, జయరామ్, కల్యాణి, రెడ్డెప్ప, కామేశ్వరిని ఎన్నుకున్నారు. వారు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమవంతు కృషి చేస్తామని పేర్కొన్నారు.

అధికారులు, నాయకులతో కలిసి పరిశీలిస్తున్న లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

గంగ జాతర ఏర్పాట్ల పరిశీలన

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని అనంతపురంలో వెలసిన గంగమ్మ ఆలయంలో ఈ నెల 17, 18వ తేదీల్లో జరగనున్న జాతరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని తెదేపా నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఈవో కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో సమీక్షించారు. లక్షలాది మంది భక్తులు వస్తారని, ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. చాందినీ బండ్లు వచ్చే దారిలో విద్యుత్తు స్తంభాల వద్ద ప్రమాద నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

మండిపల్లి ట్రస్టు ద్వారా చెల్లింపు..

జాతరకు వచ్చే వ్యాపారుల బండ్లు, వాహనాలకు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు ద్వారా టోల్‌గేటు చెల్లిస్తామని లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. బండ లాగుడు పోటీల్లో మొదటి బహుమతిగా రూ.1,00,116 అందిస్తామన్నారు. తెదేపా మండలాధ్యక్షుడు మదన్‌మోహన్, ఈవో శ్రీనివాసులు, తహసీల్దారు క్రాంతికుమార్, ఎంపీడీవో రెడ్డెయ్య, సీఐ కృష్ణంరాజునాయక్, కమిటీ ఛైర్మన్ వెంకటేశ్వర్లు, సర్పంచి వెంకటనారాయణరెడ్డి పాల్గొన్నారు.

క్యూఆర్ కోడ్‌తో భూమి వివరాలు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పట్టాదారు పాసు పుస్తకంలోని క్యూఆర్ కోడ్ ద్వారా భూమి వివరాలు సులభంగా తెలుసుకోవచ్చని కలెక్టర్ నిశాంత్‌కుమార్ తెలిపారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె మండల పరిధిలోని వెంకటరాజుగారిపల్లెలో పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి ప్రభుత్వ రాజముద్ర కలిగిన నూతన పట్టాదారు పాసు పుస్తకాలను ప్రతి రైతుకు అందజేస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపట్టిన రీ సర్వేలో అధునాతన, సాంకేతికతతో భూమి సమస్యలు, వివాదాలను పరిష్కరించుకోవచ్చన్నారు. తహసీల్దారు క్రాంతికుమార్, ఆర్ఐ రాజేష్, వీఆర్వో లక్ష్మీకాంతమ్మ, రైతులు పాల్గొన్నారు.

రైతులకు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తున్న కలెక్టర్ నిశాంత్‌కుమార్

నానో ఎరువుల వినియోగంతో మేలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: నానో ఎరువుల వినియోగంతో పంటల్లో మంచి దిగుబడులు వస్తాయని జిల్లా వ్యవసాయశాఖ జేడీ జి.శివన్నారాయణ తెలిపారు. శుక్రవారం మదనపల్లెలో వ్యవసాయశాఖ, ఇఫ్కో ఆధ్వర్యంలో నానో ఎరువుల వినియోగంపై అవగాహన కల్పించారు. జేడీ మాట్లాడుతూ. . జిల్లాలో క్షేత్రస్థాయి పరీక్షలు నిర్వహించి ఫలితాలు గుర్తించామన్నారు. నానో ఎరువు వినియోగంతో దిగుబడితో పాటు నాణ్యత బాగుంటుందన్నారు. ఇఫ్కో అధికారి బి.ఎల్.రాజు, ఏడీఏ రమేశ్, ఏవో నవీన్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జేడీ శివన్నారాయణ

భారత్.. గ్లోబల్ నాలెడ్జ్ హబ్ కావడమే లక్ష్యం

☛ అకడమిక్ - ఇండస్ట్రీ అంతరాలు తగ్గించడానికే 'వికాస్ -2026'

☛ 'న్యూస్‌టుడే'తో యూజీసీ కార్యదర్శి మనీష్‌జోషి

మనీష్‌జోషి

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: దేశంలో ఉన్నత విద్య విస్తరణ వేగంగా జరుగుతున్నా.. విద్యార్థుల ఉద్యోగ యోగ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డిగ్రీలున్నా నైపుణ్యలేమితో యువత ఉద్యోగాల కోసం పోరాడాల్సిన పరిస్థితి. దీన్ని అధిగమించేందుకు అకాడమియా- ఇండస్ట్రీ మధ్య సమన్వయం అవసరమని నిపుణులు భావిస్తున్నారు. ఉన్నత విద్యలో గుణాత్మక మార్పులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నడుం బిగించింది. దీనిలో భాగంగా శుక్రవారం తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో 'వికాస్-2026' జోనల్ స్థాయి సదస్సు నిర్వహించారు. యూజీసీ కార్యదర్శి ఆచార్య మనీష్‌జోషి పలు అంశాలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. భారత్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు యూజీసీ కృషి చేస్తోందని చెప్పారు.

నైపుణ్యాలతో ఉన్నత విద్య..

'వికాస్-2026' కేవలం సదస్సు కాదు. ఉన్నత విద్యా వ్యవస్థలో నాణ్యత పెంచే సంస్కరణాత్మక ప్రక్రియ. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడమే ఉద్దేశం. దేశంలో 5 కోట్ల మందికి పైగా ఉన్నత విద్య అభ్యసిస్తున్నా.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన వారు పరిమితమే. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది.

అంతరానికి ప్రధాన కారణం..

పరిశ్రమలు వేగంగా మారుతున్నాయి. టెక్నాలజీ రోజుకో కొత్త రూపం దాల్చుతోంది. కానీ విద్యాసంస్థల్లో పాఠ్యాంశాలు మారడం లేదు. విద్యా సంస్థలు సిలబస్ ఆధారిత బోధనపై దృష్టి సారిస్తున్నాయి. పరిశ్రమలు సమస్య పరిష్కారం, కమ్యూనికేషన్, ప్రాక్టికల్ స్కిల్స్ కలిగిన వారిని కోరుకుంటున్నాయి. ఈ రెండింటి మధ్య అనుసంధానం లేకపోవడమే అంతరానికి ప్రధాన కారణం

ఏఈడీపీ అమలే పరిష్కారం

అంతరాన్ని అధిగమించేందుకు అప్రెంటిషిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏఈడీపీ)తో పరిష్కారం చూపవచ్చు. విద్యార్థి దశలోనే పరిశ్రమలో పని అనుభవం సంపాదిస్తాడు. డిగ్రీ పూర్తయ్యే సమయానికి ఉద్యోగానికి సిద్ధంగా ఉంటారు. ఇది విద్యార్థి, విద్యా సంస్థ, పరిశ్రమలకు లాభదాయకం. కరికులం అప్‌డేట్, ఇండస్ట్రీ భాగస్వామ్యం, ఫ్యాకల్టీ అప్‌స్కిల్లింగ్ తదితర అంశాలు సమపాళ్లలో ఉండేలా చూస్తున్నాం. ● స్వయం ప్లస్‌లో రూపొందించిన స్కిల్ ఆధారిత కోర్సులు అందుబాటులోకి వస్తాయి. స్కిల్ ఓరియెంటెడ్, అసెస్‌మెంట్ ఆధారితంగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్య పొందగలుగుతారు.

శాశ్వత అధ్యాపకులు అవసరం

తగినంత మంది శాశ్వత అధ్యాపకులు లేకుండా నాణ్యమైన బోధన, పరిశోధనలు అసాధ్యం. చాలా విశ్వవిద్యాలయాల్లో ఖాళీలున్నాయి. వీటి భర్తీపై యూజీసీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేస్తుంది. రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉంటే విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయి. సమస్య పరిష్కారానికి ఉపయోగపడే పరిశోధనల సంఖ్య పెరగాలి. పరిశ్రమలతో కలిసి చేసే పరిశోధనలు ఎక్కువ ఫలితాన్నిస్తాయి. అందుకే ఇండస్ట్రీ ప్రాజెక్టులు, సర్టిఫికేషన్లు, ఫండెడ్ రీసెర్చ్ అబ్జెక్టివ్‌లపై యూజీసీ దృష్టి పెడుతోంది.

పదిలో వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఎస్టీ గురుకులాల్లో ఈ విద్యా సంవత్సరం పదిలో వంద శాతం ఉత్తీర్ణత నమోదు చేయాలని గిరిజన సంక్షేమ శాఖ పీవో సుజాత అన్నారు. ఈ మేరకు శుక్రవారం పీలేరులోని ఎస్టీ బాలికల గురుకుల పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటేనే మానసికంగా దృఢంగా ఉంటారని, అందుకు ప్రభుత్వం సూచించిన మెనూ అమలు చేయాలని ఆమె స్పష్టం చేశారు. పేద విద్యార్థులకు మెనూ ప్రకారం వంట చేయకుంటే ఉపేక్షించబోమని, తేడాలొస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మెనూ అమలపై ఆరా తీశారు. ప్రిన్సిపాళ్లు సుబ్రహ్మణ్యం, విజయలక్ష్మీ పాల్గొన్నారు.

ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారి కార్యాలయము

టెండర్ నోటీసు సంఖ్య: 01/2026, తేది:06-02-2026

టమాటో సరుకును రవాణా చేయుటకు ఉపయోగించే **BIS ధ్రువీకరించిన 10,000 ప్లాస్టిక్ టమాటో ట్రేట్లు (25 కేజీల)** సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు నిర్వహించుటకు గాను **RJDM, Kadapa వారి కార్యాలయము** నందు కార్యాలయ పని వేళల్లో టెండరు దరఖాస్తు పొంది, **తేదీ: 21.02.2026** నాడు సాయంత్రం 03:00 గంటల లోపు నిర్వహించు **సీల్డ్ టెండర్ ప్రక్రియలో** పాల్గొనవలసిందిగా కోరడమైనది. సదరు టెండరుకు సంబంధించిన తదుపరి వివరములు కొరకు ఈ కార్యాలయ సిబ్బంది మొబైల్ నెం. **7386769673**ను సంప్రదించగలరు.

ఇట్లు: ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప.

బంగారు కొండ బాలాజీ

❖ భారీగా నగలు, నగదు స్వాధీనం

❖ బీసీ సంక్షేమాధికారి ఇంట అనిశా తనిఖీలు

కదిరి బీసీ సంక్షేమశాఖ సహాయ అధికారి బాలాజీ ఇంట్లో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కదిరి బీసీ సంక్షేమ శాఖ సహాయాధికారి పురం బాలాజీ ఇంట్లో ఏసీబీ అధికారులు 24 గంటల పాటు సోదాలు చేశారు. గురువారం కదిరిలో అదే శాఖకు చెందిన వసతి గృహ సంక్షేమాధికారి లక్ష్మీనారాయణ పెట్టిన భోజనం బిల్లుల ఆమోదానికి రూ.15 వేలు లంచం తీసుకుంటుండగా అనిశా డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐలు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు. ఆయన స్వస్థలమైన రాయచోటిలోని చలపతివీధి ఇంట్లో అనిశా సీఐ జయమ్మ ఆధ్వర్యంలో రోజంతా కొనసాగిన తనిఖీల్లో భారీగా నగదు, వెండి, బంగారు నగలు దొరికినట్లు అధికారులు గుర్తించారు. పట్టణంలోని ఓ బ్యాంకులో బాలాజీ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న లాకర్‌ను ఓపెన్ చేశారు. రూ.21 లక్షల నగదు, 38 తులాల బంగారు నగలు, 4 కిలోల వెండి వస్తువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ జయమ్మ తెలిపారు. బాలాజీ, కుటుంబ సభ్యుల పేరిట రాయచోటి, తిరుపతి, ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆస్తులకు సంబంధించిన దస్త్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. పట్టుబడిన ఆస్తుల విలువ రూ.కోట్లలోనే ఉండొచ్చని తెలిపారు. అనిశా సీఐ రామకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు. ❖ అవినీతి అధికారులపై 1064 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం అందించాలని సూచించారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు న్యాయమూర్తి మహేష్, చిత్రంలో న్యాయమూర్తులు రవి, జియావుద్దీన్

లోక్ అదాలత్‌తో న్యాయం

పీలేరు, న్యూస్‌టుడే: లోక్ అదాలత్‌లో రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకుంటే ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని పీలేరు 11వ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎ.మహేష్ సూచించారు. శుక్రవారం పీలేరు న్యాయస్థానంలో మార్చి 6న జరగనున్న జాతీయ లోక్ అదాలత్‌పై న్యాయవాదులతో సమావేశమయ్యారు. న్యాయమూర్తి మాట్లాడుతూ.. కక్షిదారులు, పోలీసు, బీమా అధికారులు, న్యాయవాదులు కేసుల పరిష్కారంలో సహకారం అందించాలన్నారు. మోటారు వాహనాలు, కుటుంబ తగాదాల కేసుల కక్షిదారులు అదాలత్‌ను ఆశ్రయించవచ్చని సూచించారు. సీనియర్ సివిల్ న్యాయమూర్తి కె.రవి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి జియావుద్దీన్, న్యాయవాదులు బీసీ పురుషోత్తంరెడ్డి, ఆర్.చంద్రశేఖర్, చంద్రశేఖర్ రెడ్డి, రామసుబ్రమణ్యం పాల్గొన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGO's కాలనీలో అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK Pent House అమ్మకానికి కలదు. ✆ 96668 21667.

PLOT FOR SALE

GENERAL

తొండవాడ మెయిన్‌రోడ్డు జె.ఎస్. రోడ్డు సర్వే నెం: 220-3, 220-4 ప్లాట్ (టేక్ వుడ్ ట్రీస్) 219 అంకణములు అమ్మకానికి కలదు. Cont: 98497 55977.

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్‌అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

ఏర్పేడు to వెంకటగిరి రోడ్డు పల్లం నందు అప్రోవెల్ కలిగిన 36.66 అంకణాల ప్లాట్ కేవలం రూ.6,25,000/- మాత్రమే. సంప్ర: 80997 85333.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

తిరుపతిలో 80x100, 40x100కొలతలు గల 2 గోడౌన్‌లు అద్దెకు కలవు. రామాపురం రోడ్డు, CPR Villas &GATEకాలేజీకి Opp.✆9346211020.

JOBS

WANTED Female Office Asst. our Tirupati Office. Skilled in MS Office, Tally, Salary 15000/-, PF, ESI, Cont: 99490 08909.

ప్రముఖ MNC కంపెనీ తిరుమల కొండపై గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు కాఫీ సర్వీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్ వర్కర్స్, ఎలక్ట్రీషియన్ వెంటనే కావలెను. Ph: 9866355113.

తిరుపతిలో ఒక CBSE స్కూల్‌లో అర్హత కలిగిన ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, రిసెప్షనిస్ట్ & టెలీకాలర్లు (స్త్రీ/ పు) కావలెను. ఏదైనా డిగ్రీ చదివిన మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళ్) ఉన్నవారు అలానే గర్ల్స్ హాస్టల్ వార్డన్ కొరకు (లేడీస్) దరఖాస్తు చేసుకోవచ్చు. టైమింగ్స్: ఫుల్‌టైమ్. జీతం పని ఆధారంగా ఉంటుంది. సం: 63019 59921, 63019 59922. E-mail ID: hrvsstpt@gmail.com

కారు డ్రైవర్ తిరుపతిలో 3 స్టార్ హోటల్ కోసం పనిచేయుటకు కావలెను. Cont: 9000095333.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ తిరుపతి బ్రాంచ్ కొరకు. 9866698833, 9885528453.

తిరుపతి ఎయిర్‌బైపాస్‌రోడ్లో గల KVR జ్యువెలరీలో పనిచేయుటకు Sales Executives కావలెను. Q-డిగ్రీ, Age 25 - 35Y. ఆకర్షణీయమైన జీతం. 7702496916, 8639768068.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీలో టీం లీడర్స్‌గా చిత్తూరు, తిరుపతి ఏరియాలలో On/ Off Roleలో M/F కావలెను. Q: డిగ్రీ, MBA, MCA etc., ✆94403 51657.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

THE EENADU WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు

వివరాలకు...

80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

విభిన్న ప్రతిభ.. వేషధారణలు వహ్వా

వినాయక వేషధారణలో ఉన్న విద్యార్థిని అభినందిస్తున్న డీఈవో సుబ్రహ్మణ్యం, అధికారులు అనురాధ, జనార్దన్

వివిధ వేషధారణల్లో ప్రత్యేక ప్రతిభావంతులు

ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లల వేషధారణ ఆకట్టుకుందని డీఈవో సుబ్రహ్మణ్యం, సమగ్ర శిక్షా ఏపీసీ అనురాధ అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రత్యేక అవసరాల పిల్లలకు జిల్లా స్థాయి సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, వేషధారణలో అందరినీ అలరించారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఐఈ సమన్వయకర్త జనార్దన్, ఎంఈవో ప్రభాకర్‌రెడ్డి, హెచ్ఎం సుబ్బారెడ్డి, సహిత విద్య రిసోర్స్ సభ్యులు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, మదనపల్లె విద్య

పరీక్ష ఫీజు చెల్లింపునకు గడువు పొడిగింపు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపునకు గడువు పొడిగించినట్లు డీఈవో సుబ్రహ్మణ్యం, పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాసరాజు తెలిపారు. రూ.1000 ఫీజుతో ఈనెల 12 వరకు అవకాశం ఉందన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఎన్ఆర్, ఫీజులు చెల్లించవచ్చన్నారు. తర్వాత గడువు మరి పెంచరని, హెచ్ఎంలు అధికారిక వెబ్‌సైట్‌లో లాగిన్ అయ్యి మాత్రమే ఫీజు చెల్లించాలన్నారు. 2026లో పదో తరగతి పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వివరాలు నిర్ణీత సమయంలో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు.

ఉపాధి అక్రమార్కులపై చర్యలు: పీడీ

చిన్నమండెం, న్యూస్‌టుడే: ఉపాధి పథకంలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ వెంకటరత్నం హెచ్చరించారు. చిన్నమండెంలోని స్త్రీశక్తి కార్యాలయ ఆవరణలో శనివారం 20వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పీడీ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో అక్రమాలకు తావు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. 2024 ఏప్రిల్ 1 నుంచి మార్చి 31, 2025 వరకు జరిగిన రూ.14 కోట్ల విలువైన పనులకు సంబంధించి గుర్తించిన లోపాలు, అక్రమాలపై డీఆర్పీలు వివరించారు. మస్టర్లలో తేడాలు, కొలతల్లో వ్యత్యాసాలు ఉన్నట్లు తెలిపారు. రూ.26,582 రికవరీ చేశారు. ఏపీడీ మధుబాబు, ఎంపీడీవో ఆదినారాయణ, అంబుడ్స్‌మెన్ శ్రీరాములు, స్థానిక ఉపాధి సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

విద్యుత్తు ప్రైవేటీకరణను అడ్డుకుంటాం

రాయచోటి గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు సంస్థల ప్రైవేటీకరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చిన ముసాయిదా బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి రామాంజులు, యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా కార్యదర్శి రమణ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక విద్యుత్తు శాఖ కార్యాలయం ఆవరణలో యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని ఈ నెల 12న చేపట్టబోయే దేశవ్యాప్త సమ్మెకు సంబంధించిన గోడ ప్రతులు విడుదల చేశారు. ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. పాత పింఛను విధానాన్ని కొనసాగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు సుబ్రహ్మణ్యం, సుధీర్ కుమార్, శ్రీనివాసులురెడ్డి, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న యూనియన్ నాయకులు

పాల వ్యాను ఢీకొని వృద్ధుడి మృతి

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వెళ్తున్న వృద్ధుడిని పాల వ్యాను ఢీకొనడంతో ప్రమాద స్థలంలోనే మృతి చెందిన ఘటన పెద్దపంజాణి మండలం రామాపురం మలుపులో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఆరడికుంటకు చెందిన చిన్నరెడ్డెప్ప (64) రామాపురం నుంచి ఇంటికి వెళ్తున్నారు. పలమనేరు వైపు వెళ్తున్న పాల వ్యాను ఢీకొనగా ఆయన మృతి చెందారు. మృతదేహాన్ని పుంగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

చోరీల్లో ఆరితేరిన నలుగురి అరెస్టు

రాయచోటి, రామాపురం, న్యూస్‌టుడే: జిల్లాలో చైన్ స్నాచింగ్, ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడుతున్న నలుగురు దొంగలను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. రామాపురం పోలీసు ఠాణా పరిధిలో గత నెలలో వరుస చోరీలకు పాల్పడిన ఏడుకొండలు, ఉదయ్‌కుమార్‌ను శుక్రవారం అరెస్టు చేసి రూ.10.62 లక్షల విలువైన 62 గ్రాముల బంగారు నగలు, రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. రాయచోటిలోని ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికులను మోసగించి బంగారు నగలు దోచుకెళ్లిన జె.వెంకటలక్ష్మి, జె.అంజనమ్మను అరెస్టు చేశామన్నారు. డీఎస్పీ కృష్ణమోహన్, సీఐలు చలపతి, కృష్ణమరాజునాయక్, ఎస్సైలు శివకుమార్, విష్ణువర్ధన్, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

వందల సంఖ్యలో నాటుకోళ్ల మృత్యువాత

సదుం, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల్లో రైతులు షెడ్లలో పెంచుతున్న నాటుకోళ్లు నాలుగు రోజులుగా వందల సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. పుట్టావారిపల్లెకు చెందిన రైతు వెంకట రమణ షెడ్డులో 10 వేల నాటు కోళ్లు పెంచుతున్నారు. ఇప్పటి వరకు 8 వేలు చనిపోయినట్లు ఆవేదన చెందుతున్నారు. అమ్మగారిపల్లె సమీపంలో రైతు కరుణాకర్‌రెడ్డి, కంభంవారిపల్లెకు చెందిన బాలచంద్రారెడ్డి షెడ్లలోని కోళ్లు సైతం ఇలానే మృతి చెందాయి. విషయం తెలుసుకున్న జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ ఉమామహేశ్వరి శుక్రవారం వైద్య బృందంతో కలిసి పరిశీలించారు. వాటి రక్త నమూనాలు సేకరించి అమరావతిలోని ల్యాబ్‌కు పంపించామని, సోమవారం రిపోర్టు వస్తుందని ఇన్‌ఛార్జి వైద్యాధికారి ప్రదీప్‌కుమార్ తెలిపారు.

మృతి చెందిన కోళ్ల వద్ద యజమాని

(c) eenadu

రాయచోటి
• రాయచోటి • పీలేరు

ఇంజినీరింగ్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు

రామాపురం, న్యూస్‌టుడే: రాయచోటి-కడప మార్గంలోని భాస్కర్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందజేశారు. విశ్వ విద్యాలయ పరిధిలో సెమిస్టర్ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులకు కళాశాల కరస్పాండెంట్ మన్నూరు భాస్కర్ జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థినికి జ్ఞాపిక అందజేస్తున్న కరస్పాండెంట్ భాస్కర్

ర్యాలీ నిర్వహిస్తున్న కలికిరి ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాల విద్యార్థినులు, ఆరోగ్య సిబ్బంది

పరీక్ష.. క్యాన్సర్ నుంచి రక్ష

కలికిరి, న్యూస్‌టుడే: ముందస్తు పరీక్షలతో క్యాన్సర్ నుంచి రక్షణ అని డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ప్రిన్సిపల్ అంజలీదేవి అన్నారు. ప్రపంచ క్యాన్సర్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలికిరి ప్రభుత్వ బాలికల డిగ్రీ కళాశాలలో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా క్యాన్సర్ రావడానికి గల కారణాలు సంక్లిష్టమైన జన్యు ఉత్పరివర్తనాలు, పొగాకు, గుట్కా, మద్యపానం, వైరస్ ఇన్ఫెక్షన్, కలుషిత వాతావరణం, జీవనశైలి, ఆహారపు అలవాట్లు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ గులాబ్‌జాన్, ఎంఎల్‌హెచ్‌పీ సాయిరా బాను, ఏఎన్ఎం రమాదేవి, ఆశాకార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్సు నడపాలని వినతి

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, రామచంద్రారెడ్డితో తెదేపా నాయకులు

కల్లూరు, న్యూస్‌టుడే: పుంగనూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తానని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రితో పాటు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డిని తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కల్లూరు- రొంపిచెర్ల మార్గంలో ఆర్టీసీ బస్సు నడపాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. కురబ కార్పొరేషన్ డైరెక్టర్ యు.రమణ, సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు, మండల నాయకులు కుమార్‌రెడ్డి, రెడ్డిప్రసాద్‌రెడ్డి, మహేష్, రమేష్ ఉన్నారు.

బాధితుడికి ఆర్థిక సాయం

చిన్నమండెం, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నమండెంకు చెందిన ముత్యాలయ్యకు మండిపల్లి నాగిరెడ్డి ట్రస్టు ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయాన్ని తెదేపా నియోజకవర్గ నాయకుడు మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అందజేశారు. రాయచోటిలోని క్యాంపు కార్యాలయంలో ఈ మొత్తాన్ని అందజేసి ధైర్యం చెప్పారు. ట్రస్టు ద్వారా పేద ప్రజలను ఆదుకొంటున్నామని వివరించారు.

కలికిరిలో వృద్ధులకు వైద్య పరీక్షలు చేస్తున్న జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివప్రతాప్

వృద్ధులకు వైద్య పరీక్షలు తప్పనిసరి

కలికిరి, న్యూస్‌టుడే: 60 ఏళ్లు పైబడిన వృద్ధులందరూ క్రమం తప్పకుండా నెలవారీగా ఆరోగ్య, వైద్య పరీక్షలు చేసుకోవాలని జిల్లా ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ శివప్రతాప్ సూచించారు. శుక్రవారం కలికిరి రెడ్డివారిపల్లె, కొర్లకుంట సర్వోదయ వృద్ధాశ్రమంలో వైద్య పరీక్షలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వృద్ధులు మానసికంగా ఆరోగ్యంగా జీవనాన్ని గడపాలని, మంచి ఆహారపు అలవాట్లను ఏర్పరచుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ శశిధర్, డాక్టర్ ఆశలత, మేడికుర్తి ఆఫీసర్ లక్ష్మీప్రసన్న, మురళి, ఫిజియోథెరపిస్టు, సూపర్‌వైజర్ సుధాకర్, ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విధుల్లో నిర్లక్ష్యం.. వీధుల్లో చీకటే సాక్ష్యం!

పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పీలేరు నియోజకవర్గ కేంద్రం.. రెవెన్యూ డివిజన్ కేంద్రం.. పట్టణంలో రాత్రి వేళల్లో అంధకారం రాజ్యమేలుతోంది. వీధి దీపాలు ఏడాదిన్నర కాలంగా మరమ్మతులెరుగక అవి వెలగడం లేదు. పంచాయతీ అధికారులు వీటి గురించి పట్టించుకోవడం లేదు. పీలేరు మీదుగా చెన్నై- హైదరాబాద్, బళ్లారి-నాయుడుపేట నగరాలకు వెళ్లే జాతీయ రహదారులు పీలేరు మీదుగా వెళతాయి.

ఇదే మార్గాల్లో వాణిజ్య, ఇతర వాహనాల రద్దీ ఉంటుంది. ఇంత ప్రాధాన్యం సంతరించుకున్న పట్టణంలో వీధి దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో చీకటి అలముకుంటోంది. రాత్రి పూట వ్యాపారాలు నిలిపేసిన అనంతరం వీధుల్లో అంధకారం నెలకొంటోంది.

అంధకారంతో తలెత్తే సమస్యలు

పీలేరు మేజర్ పంచాయతీ ప్రధాన వీధుల్లో విద్యుత్తు దీపాలు వెలగకపోవడంతో రాత్రి వేళల్లో ఎవరు వస్తున్నారో పోతున్నారో తెలియని పరిస్థితి నెలకొంది. ఇలాంటివి చీకట్లో సీసీ కెమెరాల్లో కూడా సరిగ్గా నమోదయ్యే పరిస్థితి లేకుండా పోతోంది. ఫలితంగా చోరీలకు అవకాశం ఏర్పడుతోంది. రోడ్డుపై పాదచారులను కుక్కల బెడద వేధిస్తోంది.

అధికార పాలక వర్గానికి పట్టదా!

ఏడాదన్నరగా వీధి దీపాలు పూర్తి స్థాయిలో వెలగడం లేదు. ప్రజలు అంధకారంలోనే ప్రయాణిస్తున్నారు. అక్కడక్కడ తాత్కాలిక మరమ్మతులు చేపడుతుండడంతో అవి తిరిగి మరమ్మతులకు గురౌతున్నాయి. పరిస్థితి ఇంత దారుణంగా ఉన్నా.. అధికార పాలక వర్గాలు మాకెందుకులే అన్నట్లు నిర్లక్ష్యం వహిస్తున్నారు. సమస్య ఉన్న ప్రాంతంలో పరిశీలించి పూర్తి స్థాయిలో వీధి దీపాల మరమ్మతులకు చర్యలు తీసుకుంటామని ఈవో బ్రహ్మారెడ్డి న్యూస్‌టుడేకి వివరించారు.

పీలేరు పంచాయతీ ప్రధాన వీధుల్లో పరిస్థితిని పరిశీలిస్తే... జనాభా-60వేలు, వార్డులు-20, సెంట్రల్ లైటింగ్ దీపాలు-65, పని చేస్తున్నవి-20

మాట్లాడుతున్న డాక్టర్ రాధిక

కుష్ఠుపై అవగాహన అవసరం

రాయచోటి, న్యూస్‌టుడే: కుష్ఠు వ్యాధిపై అందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కుష్ఠు, క్షయ నివారణాధికారిణి డాక్టర్ రాధిక తెలిపారు. మాసాపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. వైకల్యాన్ని నివారించడానికి ముందుగానే కుష్ఠును గుర్తించి చికిత్స అందించాలన్నారు. స్పర్శ లేని మచ్చలు, రాగి రంగులో ఉండి మచ్చపై భాగంలో వెంట్రుకలు ఉండవన్నారు. శరీరంపై ఏ భాగంలో మచ్చలున్నా పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేస్తామన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ, ప్రతిజ్ఞ చేయించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

విద్యాంజలితో ప్రగతి అడుగులు

కలకడ: విద్యాంజలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో మునీంద్రనాయక్ సూచించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో శుక్రవారం కార్యక్రమంపై అవగాహన కల్పించారు. పాఠశాలల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా వాలంటీర్లు, సంస్థలు పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో-2 రామచంద్రారెడ్డి, మండల రీసోర్స్‌పర్సన్ రెడ్డిశేఖర్‌రెడ్డి, ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కమనీయం.. గణపతి కల్యాణం

నీరుగట్టువారిపల్లె (మదనపల్లె అర్బన్), న్యూస్‌టుడే: నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లేఔట్‌లోని వరసిద్ధి వినాయక ఆలయం 19వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు శ్రీనివాసులు పర్యవేక్షణలో కల్యాణం నిర్వహించారు. లడ్డూ వేలం నిర్వహించగా రూ.3 లక్షలకు బి.చిన్నానాయక్, పి.బాలాజీ, బి.గణేష్ పాడుకున్నారు. కమిటీ ఛైర్మన్ ఆర్.శివయ్య, ఆర్.మంజు, సీహెచ్.గణేష్, సోమశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

గేటు పడితే.. అంతే!

పీలేరు పట్టణం చిత్తూరు, మదనపల్లె మార్గాల్లో ఉన్న రైల్వే గేట్ల వద్ద రైళ్ల రాకపోకల సమయంలో తీవ్రమైన ట్రాఫిక్ సమస్యతో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా రూ.134.9 కోట్లతో మూడేళ్ల కిందట చేపట్టిన ఆర్వోబీ పనులు సాగుతూనే ఉన్నాయి. ఫలితంగా గేట్లు వేసిన సమయంలో రోడ్డు ఇరుగ్గా ఉండడంతో వాహనాలు బారులు తీరుతున్నాయి. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

రోడ్డుపైనే మురుగు పరుగు

మండల కేంద్రమైన కలకడలోని పోస్టాఫీసు వీధిలో రోడ్డుపైనే మురుగు పారుతోంది. వీధిలో సిమెంట్ రోడ్డు ఏర్పాటు చేసినా మురుగు కాలువ లేక ఇళ్లలోని మురుగు నీరంతా రోడ్డుపైనే పారుతోంది. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, కలకడ

కల్వర్టు.. కూలేట్టు

గుర్రంకొండ మండలంలోని టి.పసలవాండ్లపల్లె పంచాయతీలోని జాతీయ రహదారి నుంచి తుమ్మలగొందికి వెళ్లే రహదారి వర్షాలకు కొట్టుకుపోవడంతో ఇసుక మూటలు వేశారు. అవి కాస్తా సంచులు దెబ్బతిని ఇసుక రాలిపోతోంది. కల్వర్టు పూర్తిగా రాకపోకలకు ఇబ్బందిగా తయారైంది. అయిదేళ్లుగా కల్వర్టు ఇలాగే ఉన్నా పట్టించుకునే వారే కరవయ్యారు. అధికారులు చొరవ తీసుకుని కల్వర్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గుర్రంకొండ

పీలేరు.. ఇలాగైతే పోలేరు

రాయచోటి బస్టాండులో పీలేరు వైపునకు వెళ్లే బస్సు ఎక్కాలంటే ప్రయాణికులు సర్కస్ ఫీట్లు చేయాల్సి వచ్చింది. రెండు బస్సుల మధ్య ఇరుకైన స్థలంలో ఒక వైపు ప్రయాణికులు దిగుతుంటే, మరో వైపు బస్సెక్కేందుకు పిల్లలు, తల్లులు ఇబ్బందులు పడ్డారు. బస్సులిలా ఆపితే ఎలా ఎక్కాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ చిత్రమే ఇది. - న్యూస్‌టుడే, రాయచోటి

బాలబడి.. బిల్లుతో ముడి

అన్నీ ఉన్నా భవనం ప్రారంభానికి నోచుకోలేదు. బెస్తపల్లెలో అంగన్వాడీ కేంద్ర భవనాన్ని ఏడేళ్ల కిందట నిర్మించారు. అప్పట్లో బిల్లులు పూర్తి స్థాయిలో గుత్తేదారుకు అందలేదు. దీంతో భవనాన్ని అప్పగించకుండా తాళాలు వేశారు. అంగన్వాడీ సిబ్బంది చిన్న అద్దె గదిలో కాలం వెళ్లదీస్తున్నారు. ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని పెండింగ్ బిల్లు చెల్లించి భవనాన్ని వినియోగంలోకి తెస్తే చిన్నారులకు సౌకర్యంగా ఉంటుంది. - న్యూస్‌టుడే, చిన్నమండెం

పీలేరులో పెరిగిన ఓటర్లు

పీలేరు, న్యూస్‌టుడే: భారత ప్రభుత్వం స్వాతంత్య్రం సిద్ధించిన తరవాత ప్రజాప్రతినిధుల ఎంపికకు ఎన్నికలు నిర్వహిస్తోంది. ఎన్నికల్లో ఓటర్లు ఎన్నుకున్న వ్యక్తే ప్రజా ప్రతినిధిగా వ్యవహరిస్తారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవచ్చు. ఓటర్ల నవీకరణ ప్రక్రియ నిత్యం కొనసాగుతుండగా 2024 ఆగస్టులో ఎన్నికల అనంతరం ఇప్పటి వరకు నియోజకవర్గంలో 3,386 మంది పెరిగినట్లు గుర్తించారు. ఇది 1.44 శాతం మాత్రమే.

పట్టణంలో ఓటర్ల నమోదును పరిశీలిస్తున్న తహసీల్దారు శివకుమార్

పీలేరులో ప్రస్తుత ఓటర్ల వివరాలు

మండలం	పురుషులు	మహిళలు	ఇతరులు	మొత్తం	పెరిగిన ఓటర్లు
గుర్రంకొండ	17,415	17,668	2	35,085	607
కలకడ	13,896	14,137	0	28,033	419
కంభంవారిపల్లె	15,993	15,956	1	31,950	355
వాల్మీకిపురం	17,775	19,015	1	36,791	459
కలికిరి	19,833	21,054	7	40,894	586
పీలేరు	30,588	32,559	10	63,157	960
మొత్తం	1,15,500	1,20,389	21	2,35,910	3,386

మహాత్ముడే నీడ.. ఏదీ వసతుల జాడ

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో ప్రయాణికులు సేదదీరేందుకు ఎలాంటి షెల్టర్ లేకపోవడంతో గాంధీజీ కోసం నిర్మించిన మండపం ప్రయాణికులకు దిక్కుగా మారింది. ఇక్కడ బస్సులు స్టాపింగ్ ఉండటంతో ప్రజలు గంటల తరబడి వేచి ఉంటారు. ఈ క్రమంలో ఇక్కడ తాగునీరు, మరుగుదొడ్ల సౌకర్యం లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు పడుతున్న ఇబ్బందులు వర్ణనాతీతంగా మారాయి. గ్రామ పంచాయతీ అధికారులు చొరవ తీసుకుని పంచాయతీ ఆధ్వర్యంలో ఇక్కడ తాగునీటి కొళాయితో పాటు మరుగుదొడ్లు ఏర్పాటు చేసి ప్రయాణికులకు వసతులు కల్పించాలని కోరుతున్నారు.

వాల్మీకిపురం గాంధీ సర్కిల్ ప్రాంగణం

ట్రాక్టర్ల వేగానికి కళ్లెం పడేనా!

గాలివీడు ప్రధాన రోడ్డులో గొర్రెల సంత నుంచి నాలుగు రోడ్ల కూడలి వరకు రెండు కి.మీల వరకు వాణిజ్య సముదాయాలున్నాయి. వివిధ పనుల కోసం వచ్చే జనంతో రద్దీగా ఉంటుంది. బుధ, గురువారాల్లో వారపు సంతలు నిర్వహించే రోజు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. ఇవేవీ తమకు పట్టనట్టు ఎర్రమట్టి వ్యాపారం చేసే వారు ట్రాక్టర్లతో పోటీ పడి వేగంగా నడుపుతున్నారు. రోడ్డుపై నడవాలంటే ప్రయాణికులు బెంబేలెత్తిపోతున్నారు. వాహన ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గాలివీడు

మానసిక ఆరోగ్యంతో ఆనందం

సంబేపల్లె, న్యూస్‌టుడే: మానసిక ఆరోగ్యం కెరీర్ మార్గదర్శకంపై ఆరోగ్య కౌన్సిలర్ డాక్టర్ నల్లి సుప్రియ ఆదర్శ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పరీక్షల్లో ఒత్తిడి, ఆందోళన, భావోద్వేగ అసమతుల్యత, మానసిక సమస్యలు, కౌమారదశలో ఏర్పడే మార్పులపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పదవ తరగతి అనంతరం అవకాశాలు, లక్ష్య నిర్దేశం, భవిష్యత్ ప్రణాళికపై కెరీర్ గైడెన్స్ అందించారు. మూడు నెలలకు ఒకసారి ఇలా అవగాహన సదస్సులు విద్యార్థులకు కౌన్సెలింగ్ తరగతులను నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ దిలీప్ కుమార్ తెలిపారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న కౌన్సిలర్ డాక్టర్ నల్లి సుప్రియ

మంత్రి లోకేశ్ దృష్టికి సమస్యలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నెలకున్న సమస్యలను మంత్రి లోకేశ్‌కు విన్నవించినట్లు తెదేపా ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం మంగళగిరిలో జరిగిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో హాజరైన ఆయన మంత్రిని కలిశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇన్‌ఛార్జి లేకపోవడంతో కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. పరిష్కారం చూపుతామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చినట్లు ఖాదర్‌ఖాన్ తెలిపారు.
● తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్.ప్రసాద్‌బాబు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేశ్, రైతు విభాగం నాయకుడు ఆర్.మధుబాబు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌తో ఖాదర్‌ఖాన్

లైంగిక దాడికి యత్నించారని ఫిర్యాదు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కురబలకోట మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై అదే గ్రామానికి చెందిన వృద్ధుడు సురేంద్ర (60) గతంలో లైంగిక దాడికి యత్నించినట్లు డీఎస్పీ చెప్పారు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉండగా.. మరోసారి నిందితుడు విద్యార్థిని స్నానం చేస్తుండగా బలవంతంగా వెళ్లి లైంగిక దాడికి యత్నించగా ఆమె సోదరుడు రక్షించాడన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ చెప్పారు.

కారు బోల్తా.. ముగ్గురికి గాయాలు

వంతెన వద్ద బోల్తాపడిన కారు

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని రాయచోటి- వేంపల్లె రహదారి మద్దిరేవుల వంతెన వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయలయ్యాయి. స్థానికుల వివరాల మేరకు.. వేంపల్లెకు చెందిన ముగ్గురు వ్యక్తులు కారులో కాణిపాకం వెళ్లి తిరుగు ప్రయాణంలో మార్గం మధ్యలో మద్దిరేవుల వంతెన వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి కారు బోల్తా పడింది. కారులో ఉన్న ముగ్గురికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనం ద్వారా లక్కిరెడ్డిపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేశారు. మెరుగైన వైద్యం కోసం కడప సర్వజన ఆసుపత్రికి తరలించినట్లు ఆసుపత్రి సిబ్బంది తెలిపారు. ఈ మేరకు జరిగిన ఘటనపై పోలీసులు విచారణ చేపట్టారు.

తృటిలో తప్పిన పెను ప్రమాదం

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చింతకుంటవాండ్లపల్లె వద్ద శుక్రవారం రాత్రి ఇన్నోవా కారు విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. వేంపల్లెకు చెందిన వాహనం రాయచోటికి వస్తుండగా చింతకుంటవాండ్లపల్లె వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న మరో వాహనాన్ని తప్పించడానికి వెళ్లి అదుపు తప్పి విద్యుత్తు స్తంభాన్ని ఢీకొంది. ప్రమాదంలో కారు ముందు భాగం నుజ్జునుజ్జు అయింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు.

విద్యుత్తు స్తంభం వద్ద దెబ్బతిన్న కారు

వసతా.. ఆ ఒక్కటి అడక్కు!

కలికిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కలికిరిలో ఎంతో ఉన్నతాశయంతో పదేళ్ల కిందట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలను ఏర్పాటు చేశారు. ఇక్కడ చదువుకోవడానికి విద్యార్థులు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ర్యాంకులు పొందినవారు కూడా ఇక్కడ చదవడానికి ముందుకు వచ్చి ప్రవేశాలు పొందుతున్నారు. నాణ్యమైన విద్య అందుతున్నా వసతికి నానాతంటాలు తప్పడం లేదని వాపోతున్నారు. మెరిట్ విద్యార్థులు చేరకుండానే వెనుదిరుగుతున్నారు. అత్యాధునిక భవన సముదాయం, ప్రయోగశాలలు ఉన్నాయి. కళాశాల పట్టణానికి కూతవేటు దూరంలో మదనపల్లె-తిరుపతి జాతీయ రహదారికి ఆనుకుని ఉంది. అన్నీ ఉన్నప్పటికీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక వసతి సదుపాయం లేకపోవడంతో కొందరు పీజీలను ఆశ్రయిస్తుండగా మరికొందరు 50 నుంచి 90 కి.మీల నుంచి కళాశాలకు రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

• అసంపూర్తిగా భవన నిర్మాణం
• పీజీల్లో ఉంటేనే పాలిటెక్నిక్ విద్య

భవనాలు.. అసంపూర్తి

పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో ఆరేళ్ల కిందట బాలుర వసతి గృహ నిర్మాణం పనులు ప్రారంభించారు. నిర్మాణ పనులు పూర్తయినా, ప్లంబింగ్, డ్రైనేజీ పైప్‌లైన్ల ఏర్పాటు తదితర 20 శాతం పనులు అసంపూర్తిగా నిలిచి పోయాయి. బిల్లులు రాకపోవడంతో గుత్తేదారు ఎక్కడి పనులు అక్కడే నిలిపేశారు. వసతి భవనం పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. ● కళాశాలలో ఈసీఈ, ఈఈఈ బ్రాంచిలుండగా ఏటా 130 మంది విద్యార్థులు ప్రవేశాలు పొందుతున్నారు. ప్రస్తుతం 280 మంది వరకు ఉన్నారు. రాష్ట్రంలో సుదూర ప్రాంతాల నుంచి ర్యాంకుల ద్వారా ప్రవేశాలు పొందిన విద్యార్థులు ఇక్కడ చదువుతున్నారు. వసతి గృహాలు లేకపోవడంతో కలికిరి పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అద్దె గదులు, పీజీల్లో ఉంటున్నారు.

అసంపూర్తిగా ఆగిన పాలిటెక్నిక్ కళాశాల బాలుర వసతి గృహ సముదాయం

నెలకు రూ.5 వేలు ఖర్చు వస్తోంది

విజయవాడ నుంచి వచ్చి చేరాను. అద్దె గదుల్లో ఉంటూ చదువుకుంటున్నాను. నెలకు రూ.5 వేలు అదనంగా ఖర్చు వస్తోంది. వసతి గృహం ఉంటే సౌకర్యంతో పాటు భద్రత ఉండేది. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి బాలికలకు వసతి గృహం ఏర్పాటు చేయించాలి. - పి.గీత, పాలిటెక్నిక్ విద్యార్థిని కలికిరి

దూర ప్రాంతాల నుంచి రాకపోకలు

కళాశాల ఆవరణలో బాలుర వసతి భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. దీంతో నా సహచరులతో కలసి పీజీలో ఉంటూ కళాశాలకు వస్తున్నాను. మరికొందరు విద్యార్థులు పాకాల, చిత్తూరు, మదనపల్లె, ములకలచెరువు తదితర ప్రాంతాల నుంచి రాకపోకలు సాగిస్తున్నారు. త్వరగా అసంపూర్తి భవన నిర్మాణం పూర్తి చేయాలి. - జి.అకిల్, పాలిటెక్నిక్ విద్యార్థి కలికిరి

విద్యార్థుల భద్రతకు భరోసా

కళాశాల ఆవరణలోనే వసతి గృహాలు ఉంటే విద్యార్థిని, విద్యార్థులకు పూర్తిస్థాయిలో భద్రత ఉంటుంది. విద్యార్థులందరూ అధ్యాపకుల ఆధీనంలో ఉంటారు. పీజీలు, గదులలో ఉండటంతో కొందరు కళాశాలకు గైర్హాజరవుతున్నారు. వసతి సదుపాయం లేకపోవడంతో కొందరు మెరిట్ విద్యార్థులు ఇక్కడ చేరడం లేదు. - ఎస్.శ్రీనివాసులు, ప్రిన్సిపల్, పాలిటెక్నిక్ కళాశాల, కలికిరి

CHANGE OF SURNAME

I, Santhappa Parimalamma (Old Name) C/o Potta Joseph Reddy, R/o D.No: 26-142-1, Bethal Colony, Rayachoty (T&M), Annamayya Dist., A.P.- 516269. I changed my Surname as **DANDU PARIMALAMMA.** Henceforth I will be known as **DANDU PARIMALAMMA (New Name).**

రాజ శ్రీ లక్కిరెడ్డిపల్లి జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

E.P.NO.18/2019 / OS.NO.80/2017

కుడుముల రామచంద్ర రెడ్డి, తండ్రి నాగి రెడ్డి @ నడిపన్న, సాకిన్ నాగిరెడ్డిగారిపల్లి H/O తూముకుంట గ్రామం, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా ..పిటీషనర్/డి.హెచ్.ఆర్

V/s

పప్పిడి వీరభద్ర నాయుడు @ వీరభద్రయ్య, తండ్రి పాపిబతుడు, హిందూ, 55 సంIIలు, వ్యవసాయం మరియు వ్యాపారం వలన జీవనం, సాకిన్ ఎగువమూలపల్లి, H/O తూముకుంట గ్రామం, గాలివీడు మండలం, అన్నమయ్య జిల్లా ..రెస్పాండెంట్/ జె.డి.ఆర్.

ప్రకటన

పై నెంబరు దావాలోని పిటీషనర్ రెస్పాండెంట్ అయిన మీ పైన ఈ క్రింద కనబరచిన షెడ్యూల్ ఆస్తిని వేలం వేయుటకు గాను రాజశ్రీ కోర్టు వారు 02-03-2026 వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. ఆ దినం రాజశ్రీ కోర్టు వారి ఎదుట ఉదయం 10.30 గంII లకు వేలంలో పాల్గొనవలసిన వారు వేలంలో పాల్గొనవచ్చును. అని యిందు మూలంగా తెలుపుచున్నాము.

షెడ్యూల్

అన్నమయ్య జిల్లా, గాలివీడు మండలం, తూముకుంట గ్రామ పొలంలో ఉండు భూములకు నెంబరు వారి వివరం.
1). సర్వే నెం.589-1 AC. 1.00 సెంట్లు పూరా,
2). సర్వే నెం.588-1 AC.0.56 సెంట్లు పూరా,
డి. హెచ్.ఆర్ విలువ: 2,00,000/-
జమీనా విలువ: 3,00,000.00

యం.యల్.రామచంద్ర రెడ్డి, బి.కాం.యల్.యల్.బి, పిటీషనర్ తరపున వకీలు, లక్కిరెడ్డిపల్లి.

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

కమనీయం.. గణపతి కల్యాణం

నీరుగట్టువారిపల్లె (మదనపల్లె అర్బన్), న్యూస్‌టుడే: నీరుగట్టువారిపల్లె రామిరెడ్డి లేఅవుట్‌లోని వరసిద్ధి వినాయక ఆలయం 19వ వార్షికోత్సవం శుక్రవారం నిర్వహించారు. ప్రధాన అర్చకుడు శ్రీనివాసులు పర్యవేక్షణలో కల్యాణం నిర్వహించారు. లడ్డూ వేలం నిర్వహించగా రూ.3 లక్షలకు బి.చిన్నానాయక్, పి.బాలాజీ, బి.గణేష్ పాడుకున్నారు. కమిటీ ఛైర్మన్ ఆర్.శివయ్య, ఆర్.మంజు, సీహెచ్.గణేష్, సోమశేఖర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మకు పూజలు

పుంగనూరు: పట్టణంలోని విరూపాక్షి మారెమ్మ ఆలయంలో శుక్రవారం రాహుకాల పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో రద్దీ నెలకొంది. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు.

శక్తియాప్ మహిళలకు వరం

రామసముద్రం, న్యూస్‌టుడే: మహిళల రక్షణకు శక్తి యాప్ వరంలాంటిదని సీఐ రవినాయక్ పేర్కొన్నారు. మండలంలోని చెంబకూరు ఉన్నత పాఠశాలలో అవగాహన కల్పించారు. కిశోర బాలికలు, మహిళలు చరవాణుల్లో యాప్‌ను డౌన్‌లోడు చేసుకోవాలన్నారు. ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులు మొదలైన వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. హెచ్‌ఎం రమేష్‌బాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సహాయ నిధి చెక్కుల పంపిణీ

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరమని పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పుంగనూరు నియోజకవర్గంలోని 10 మందికి రూ.9,38,628 విలువైన చెక్కులను అందజేశారు.

చెక్కబొమ్మల జీఐ ట్యాగ్‌కు దరఖాస్తు

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలో ప్రాముఖ్యం కలిగిన ఎర్ర చందనంతో తయారయ్యే లక్ష్మీగారిపల్లె రాజారాణి చెక్క బొమ్మలకు జీఐ ట్యాగ్ కోసం దరఖాస్తు చేసినట్లు మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయం వీసీ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. చెక్క బొమ్మలు ఏపీ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో గుర్తింపు పొందాయన్నారు. శ్రీలక్ష్మి వేంకటేశ్వర ఉడెన్ టాయ్స్ వర్కర్స్ ఇండస్ట్రియల్ కోఆపరేటివ్ సొసైటీ పేరుతో చెన్నైలోని జీఐ రిజిస్ట్రీకి సమర్పించినట్లు చెప్పారు.

అడ్డంగా కట్టేశారు.. ప్రయాణాలకు అడ్డేశారు!

మదనపల్లె పట్టణం, పుంగనూరు, న్యూస్‌టుడే: పట్టణాల్లో ప్రయాణమంటేనే ప్రజలు హడలిపోతున్నారు. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఏళ్లు గడుస్తున్నా చాలా రోడ్లు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. కొన్ని ఆక్రమణలకు గురవ్వగా, మరికొన్ని చోట్ల కాలువలను ఆక్రమించి దుకాణాలు నిర్మించారు. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు తప్పడం లేదు.

గుంతలు.. బురద..

రోడ్ల పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో ఎక్కడికక్కడ గుంతలుగా మారాయి. వర్షాలు పడితే బురదతో ఇబ్బందులు తప్పడం లేదు. కొన్ని చోట్ల సగం సగం పనులు చేసి వదిలేశారు. ప్రతిపాదనలు చేశామని అధికారులు చెబుతున్నా కార్యాచరణకు నోచుకోవడంలేదు. పుంగనూరు, మదనపల్లె పురపాలికల్లో అంతర రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉంది. పలు ప్రాంతాల్లో ఏదో ఒక చోట గోతుల్లో పడి ప్రజలు గాయాలపాలవుతున్నారు.

పుంగనూరులో ట్రాఫిక్ సమస్య

8 అడుగుల మేర ముందుకు..

పుంగనూరు పట్టణంలో చౌడేపల్లి రోడ్డు, నాగప్పల్యం, ఎన్టీఆర్ కూడలి నుంచి ఇందిర సర్కిల్ వరకు, గోకుల్ వీధి, కొత్తపేట సర్కిల్ ప్రాంతాల్లో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నాయి. వాహనాల రద్దీకి తగినట్లు లేకపోవడంతో తరచూ రాకపోకలు స్తంభిస్తున్నాయి. రోడ్డుపై పడిన వర్షం నీరు కాలువల్లోకి వెళ్లే దారిలేక మురుగు నిలిచిపోతోంది. కొన్ని చోట్ల కాలువ కంటే ముందుకు వచ్చి 8 అడుగుల మేర నిర్మాణాలు చేపట్టారు. పుంగనూరులో 250 కిలోమీటర్ల మేర రోడ్లు ఉండగా 15 కిలోమీటర్ల మేర ఆక్రమణకు గురయ్యాయి.

మదనపల్లె పట్టణంలో..

నెహ్రూ బజారు, అప్పారావు వీధి, సీటీఎం రోడ్డు, బర్మావీధి, గొల్లపల్లె రింగ్‌రోడ్డు, బజారువీధి, బెంగళూరు రోడ్డు, సొసైటీ కాలనీ మార్గాలు రద్దీగా మారుతున్నాయి. చాలా చోట్ల రోడ్లపై ఆక్రమణలు పెరగడంతో ఈ పరిస్థితి నెలకొంది. కొన్ని ప్రాంతాల్లో స్థలాలు ఉన్నప్పటికీ రోడ్డు పనులు చేసి ఏళ్లు గడుస్తుండటంతో గుంతలే కనిపిస్తున్నాయి. మదనపల్లె పురపాలికలో 300 కిలోమీటర్ల పరిధిలో రోడ్లు ఉండగా 30 కిలోమీటర్ల మేర ఆక్రమించేశారు.

కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తాం..

మదనపల్లె, పుంగనూరు పట్టణాల్లో ఇరుకైన, ఆక్రమణలకు గురైన రోడ్లను గుర్తించి కౌన్సిల్ దృష్టికి తీసుకెళ్తాం. వారి నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటాం. రోడ్లను ఆక్రమిస్తే నోటీసులు జారీ చేస్తాం.

- మధుసూదనరెడ్డి, ప్రమీల, కమిషనర్లు, పుంగనూరు, మదనపల్లె

ఆర్టీసీ బస్సు నడపాలని వినతి

మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, రామచంద్రారెడ్డిని కలిసిన నాయకులు

కల్లూరు, న్యూస్‌టుడే: పుంగనూరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు సహకారం అందిస్తానని మంత్రి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రితో పాటు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డిని తెదేపా నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కల్లూరు- రొంపిచెర్ల మార్గంలో ఆర్టీసీ బస్సు నడపాలని మంత్రికి వినతిపత్రం ఇచ్చారు. కురబ కార్పొరేషన్ డైరెక్టర్ యు.రమణ, సింగిల్ విండో అధ్యక్షుడు ధనంజయనాయుడు, మండల నాయకులు కుమార్‌రెడ్డి, రెడ్డిప్రసాద్‌రెడ్డి, మహేష్, రమేష్ ఉన్నారు.

వీఆర్వోల సమస్యల పరిష్కారంపై దృష్టి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: వీఆర్వోల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఏపీ వీఆర్వో సంఘం మదనపల్లె మండలాధ్యక్షుడు కె.నారాయణ పేర్కొన్నారు. శుక్రవారం ఎన్నికల అధికారి చంద్రయ్య ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నారాయణ, ఉపాధ్యక్షుడు: మహేశ్, కార్యదర్శి: ప్రవీణ్‌కుమార్, సంయుక్త కార్యదర్శి: సంధ్య, కోశాధికారిగా కల్యాణి ఎన్నికయ్యారు. వారిని తహసీల్దారు కిశోర్‌కుమార్ అభినందించారు.

కమిటీ సభ్యులను అభినందిస్తున్న తహసీల్దారు

అంగన్‌వాడీ పోస్టులకు ముఖాముఖి

ముఖాముఖి నిర్వహిస్తున్న సబ్‌కలెక్టర్ కల్యాణి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలోని మదనపల్లె డివిజన్ పరిధిలో అంగన్‌వాడీ పోస్టులకు శుక్రవారం సబ్ కలెక్టర్ చల్లా కల్యాణి ఆధ్వర్యంలో ముఖాముఖి నిర్వహించారు. మదనపల్లె ప్రాజెక్టు పరిధిలో కువపల్లె, చలపతిరావుకాలనీ, మిట్టపల్లె, తంబళ్లపల్లె ప్రాజెక్టులో బండకిందతాండ, కలిచర్ల-2, బి.కొత్తకోట పరిధిలో ములకలచెరువు 3, బూర్లపల్లెలో 1 ఖాళీలకు దరఖాస్తులు ఆహ్వానించారు. 8 మందిని ఎంపిక చేసి ముఖాముఖి నిర్వహించారు. స్త్రీశిశు సంక్షేమశాఖ పీడీ హేమావతి, డీపీఎంవో డాక్టర్ రమేశ్‌బాబు, సీడీపీవోలు నాగవేణి, సుజాత పాల్గొన్నారు.

విద్యాంజలితో పాఠశాలల బలోపేతం

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: విద్యాంజలి కార్యక్రమంతో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం అవుతాయని ఎంఈవోలు త్యాగరాజు, నాగసుబ్బరాయుడు అన్నారు. శుక్రవారం తంబళ్లపల్లె ఉన్నత పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల హెచ్‌ఎంలకు శిక్షణ ఇచ్చారు. ఎంఈవోలు మాట్లాడుతూ.. పాఠశాలల్లో సమస్యలను దాతల వద్దకు తీసుకెళ్లి పరిష్కారం పొందేలా చూడాలన్నారు. దాతలు, స్వచ్ఛంద సంస్థలు, పూర్వ విద్యార్థులు తోచిన రీతిలో పాఠశాలలకు సహకరించాలని పిలుపునిచ్చారు. రిసోర్స్ సభ్యుడు సత్యనారాయణరావు, ఉపాధ్యాయులు ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న ఎంఈవో త్యాగరాజు

ప్రాంగణ నియామకాల్లో ఎంపిక.. మదనపల్లె విద్య: ప్రాంగణ నియామకాల్లో పలువురు విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్లు విశ్వం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ రమణారెడ్డి తెలిపారు. బెంగళూరుకు చెందిన ఫాక్స్ కాన్ కంపెనీలో ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగాలకు 9 మంది ఎంబీఏ విద్యార్థులు ఎంపికైనట్లు చెప్పారు. మంజుల, శివాని, స్నేహ, లావణ్య, శైలజ, మౌనిక, శిరీష, సబిత, పూజితను ఛైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు అభినందించారు.

దివ్యాంగులకు అండగా నిలవాలి.. కల్లూరు: ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న దివ్యాంగులకు అండగా నిలవాలని ఆ సంఘ మండలాధ్యక్షుడు రెడ్డి శేఖర్‌నాయుడు, ఉపాధ్యక్షుడు రాజేష్, కార్యనిర్వాహక కార్యదర్శి ఢిల్లీబాబు కోరారు. శుక్రవారం కల్లూరు జడ్పీ బంగ్లాలో సంఘ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. దివ్యాంగులు ప్రమాదాల బారిన పడితే సంఘటితంగా సాయం చేయాలన్నారు.

ఐసీవోసీ అధ్యక్షురాలిగా సుభాషిణి.. పుంగనూరు: వనమలదిన్నెకు చెందిన పి.సుభాషిణిని ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ (ఐసీవోసీ) జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు సుబీర్‌పాల్ ఉత్తర్వులు జారీ చేశారు.

డాక్యుమెంట్ దారిపోయినది

తరిగొండ లక్ష్మీనారాయణ,తండ్రి టి. వెంకటరమణ, డోర్‌నెం. 4-107-I, ఈశ్వరమ్మ కాలనీ, కొత్తపల్లి పంచాయతీ మదనపల్లి టౌన్ & మండలం, అన్నమయ్యజిల్లా, A.P. నాకు సంబంధించి ఒరిజినల్ లింక్ డాక్యుమెంట్ దారిపోయినది. డాక్యుమెంట్ నెం.450/2018 SRO మదనపల్లి 19-01-2026 తేదీన మా ఇంటి నుండి ఈశ్వరమ్మ కాలనీ జిరాక్స్ షాపునకు వెల్లుతున్న సమయంలో దారిపోయినది. ఎవ్వరికైనా దొరికినచో ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

సెల్: 9966803939

రూ.36 లక్షలతో పనులు ప్రారంభం

రంగసముద్రం (పెద్దతిప్పసముద్రం), న్యూస్‌టుడే: మండలంలోని రంగసముద్రం పంచాయతీ కేంద్రంలో ఆరోగ్య ఉప కేంద్రం నూతన భవన నిర్మాణానికి శుక్రవారం వేద పండితులు దుర్గరాజు మురళీమోహన్ పూజ చేశారు. ఇక్కడ భవనం శిథిలావస్థకు చేరడంతో రూ.36 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రతాప్‌రెడ్డి, పీఆర్ డీఈ మునిరాజ, జేఈ రాజేంద్ర, సర్పంచి శివప్రసాద్, నాయకులు నరసింహులు, కృష్ణప్ప, నాగరాజు పాల్గొన్నారు.

గ్రూప్-I విజేతకు సన్మానం

ములకలచెరువు, న్యూస్‌టుడే: ములకలచెరువు వినాయక నగర్‌కు చెందిన నిత్యశ్రీ గ్రూప్-1, 2లో ఒకేసారి ఉద్యోగాలు సాధించింది. గ్రూప్-1లో ఏపీ కో-ఆపరేటివ్ సర్వీస్ డిప్యూటీ రిజిస్ట్రార్‌గా ఎంపికైన ఆమెను భాజపా ఓబీసీ మోర్చా స్టేట్ ట్రెజరర్ రామదాసు, నాయకులు శుక్రవారం సత్కరించారు. ● ములకలచెరువుకు చెందిన సురేష్ కుమార్ దీపక్‌రాయల్ ఈసీఐఎల్‌లో జూనియర్ టెక్నికల్ అధికారిగా అర్హత సాధించడంతో ఆయనకు సన్మానం చేశారు.

నిత్యశ్రీని సత్కరిస్తున్న రామదాసు

ఉచిత సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం

బి.కొత్తకోట, న్యూస్‌టుడే: విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లను ఉచితంగా భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు బి.కొత్తకోట ఎంఈవో-1 ఆర్.రెడ్డిశేఖర్ తెలిపారు. 2026-27లో ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఈనెల 7 నుంచి 16 వరకు వివరాలు నమోదు చేసుకోవాలన్నారు. 20 నుంచి మార్చి 10 వరకు నేరుగా విద్యాశాఖ వెబ్‌సైట్ లేదా గ్రామ, వార్డు సచివాలయాల నుంచి విద్యార్థులు దరఖాస్తులు పంపించాలన్నారు. 25న ఎంపిక జాబితా విడుదల చేస్తామన్నారు. ఏప్రిల్ 12న రెండో విడత సీట్ల వివరాలను విడుదల చేస్తామని చెప్పారు.



మంత్రి లోకేశ్ దృష్టికి సమస్యలు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: రాజంపేట పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో నెలకున్న సమస్యలను మంత్రి లోకేశ్‌కు విన్నవించినట్లు తెదేపా ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ తెలిపారు. శుక్రవారం మంగళగిరిలో జరిగిన బూత్ మేనేజ్‌మెంట్ వర్కుషాప్‌నకు హాజరైన ఆయన మంత్రిని కలిశారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇన్‌ఛార్జి లేకపోవడంతో కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. పరిష్కారం చూపుతామని మంత్రి లోకేశ్ భరోసా ఇచ్చినట్లు ఖాదర్‌ఖాన్ తెలిపారు. ● తెదేపా కేంద్ర కార్యాలయంలో జరిగిన బూత్ మేనేజ్‌మెంట్ వర్క్‌షాప్‌లో తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్‌చినబాబు, రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం అధ్యక్షుడు ఎస్.ప్రసాద్‌బాబు, ఏఎంసీ ఉపాధ్యక్షుడు ఆంజనేయులు, అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేశ్, రైతు విభాగం నాయకుడు ఆర్.మధుబాబు పాల్గొన్నారు.

మంత్రి లోకేశ్‌తో ఖాదర్‌ఖాన్

బొలేరో, లారీ ఢీ: ఒకరి పరిస్థితి విషమం

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: లారీ ఢీకొట్టడంతో బొలేరో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. కడప జిల్లా లింగాలకు చెందిన రాజు పుంగనూరు నుంచి బొలేరోలో వెళ్తున్నారు. మదనపల్లె మండలం బసినికొండ సమీపంలో లారీ ఢీకొంది. తీవ్రగాయాలైన రాజును మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

దంపతులకు తీవ్ర గాయాలు.. కొండసానిపల్లెకు చెందిన దంపతులు గుణ, అనూష ఆటోలో మదనపల్లె వెళ్తున్నారు. ఎగువమాచిరెడ్డిగారిపల్లె వద్ద ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి ఆటో బోల్తా పడింది. దంపతులకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు.

ఉపాధ్యాయుడిపై చర్యలకు డిమాండ్

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు శుక్రవారం డీఈవో సుబ్రహ్మణ్యంకు ఫిర్యాదు చేశారు. తరిగొండ జడ్పీ ఉన్నత పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు విద్యార్థినులను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని, సమగ్ర విచారణ చేపట్టి సస్పెండ్ చేయాలన్నారు. ఏబీవీపీ నాయకులు సాయిహితేష్, విష్ణువర్ధన్, సాయిప్రకాష్‌రెడ్డి, నవీన్, హేమంత్, వెంకటరమణ, అనిల్‌కుమార్ ఉన్నారు.

లైంగిక దాడి యత్నంపై ఫిర్యాదు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: కురబలకోట మండలంలోని ఓ గ్రామానికి చెందిన యువతిపై అదే గ్రామానికి చెందిన వృద్ధుడు సురేంద్ర (60) గతంలో లైంగిక దాడికి యత్నించినట్లు డీఎస్పీ చెప్పారు. ఈ కేసు ప్రస్తుతం కోర్టులో ఉండగా.. మరోసారి నిందితుడు విద్యార్థిని స్నానం చేస్తుండగా బలవంతంగా వెళ్లి లైంగిక దాడికి యత్నించగా ఆమె సోదరుడు రక్షించాడన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ తెలియజేశారు.

సమ్మె విజయవంతానికి పిలుపు

మదనపల్లె వైద్యం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని ఆశా వర్కర్ల యూనియన్ నాయకులు శుక్రవారం డీఎంహెచ్‌వో కార్యాలయంలోని ఆశా కార్యకర్తల విభాగం అధికారికి సమ్మె నోటీసు ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. ఈనెల 12న చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఆశాలను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ.26 వేలు, పింఛను రూ.10 వేలు ఇవ్వాలన్నారు. సంఘ జిల్లా అధ్యక్షురాలు జయమ్మ, కార్యదర్శి మోహరాజ్ ఉన్నారు.

ఆటో చోదకులకు అవగాహన

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తే ఆటో చోదకులపై చర్యలు తీసుకుంటామని సీఐ సుబ్బరాయుడు తెలిపారు. శుక్రవారం ఆటో యూనియన్ నాయకులకు సూచనలు చేశారు. యూనిఫాం ధరించాలని, ప్రయాణికులతో మర్యాదగా నడుచుకోవాలన్నారు.

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

సోమల: దృష్టి లోపాన్ని నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తు అంధకారం అవుతుందని వైద్యాధికారులు జయసింహ, ప్రసాద్‌బాబు, నరసింహులు తెలిపారు. సోమల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ చేశారు. హెచ్‌ఎం హేమసుధాకర్, సీహెచ్‌వో అమరనాథ్ పాల్గొన్నారు.

వైభవంగా గంగ జాతర

చౌడేపల్లె, న్యూస్‌టుడే: బూరగపల్లెలో శుక్రవారం గంగ జాతర వైభవంగా జరిగింది. ఉదయం నుంచి మహిళలు గ్రామం చుట్టూ ఉన్న దేవతలకు ఉపవాస దీక్షలతో దివ్వెలు చెల్లించి పొంగళ్లు పెట్టారు. చిరవగా గ్రామంలోని నడివీధి గంగమ్మకు మొక్కులు తీర్చుకున్నారు.

ఎస్ఎఫ్ఐ నాయకుల నిరసన

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేయించిన మోహన్‌బాబుపై చర్యలు తీసుకోవాలని, యూనివర్సిటీని ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు నరసింహ డిమాండ్ చేశారు. శుక్రవారం కదిరి రోడ్డులో నిరసన తెలిపారు. ప్రైవేటు యూనివర్సిటీల ఫీజుల దోపిడీని అరికట్టాలని, పేద విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఉన్నత విద్యామండలి నివేదిక ప్రకారం యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలన్నారు. సంఘ నాయకులు అఫ్రీద్, ధనుష్, యువరాజు, సాయికుమార్, సుల్తాన్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

‘ప్రధానిపై నిందలు సరికాదు’

పుంగనూరు, న్యూస్‌టుడే: దేశాన్ని అభివృద్ధి వైపు నడిపిస్తున్న ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, భాజపా ప్రభుత్వంపై పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆరోపణలు చేయడం తగదని భాజపా పట్టణాధ్యక్షుడు జగదీష్‌రాజు పేర్కొన్నారు. ఉపాధి హామీ పథకం పరిరక్షణ యాత్రలో భాగంగా షర్మిల చేసిన వ్యాఖ్యలపై నాయకులు నిరసన తెలిపారు. షర్మిల చిత్రపటాలను దహనం చేశారు. నాయకులు విజయశంకర్, బాబు, మల్లికారాణి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న భాజపా నాయకులు



(c) eenadu

ఈనాడు
బాపట్ల
శనివారం ఫిబ్రవరి 7, 2026

ప్రజా విశ్వాసమే పోలీసు వ్యవస్థకు బలం

క్యాంప్ ఫైర్ వెలిగిస్తున్న ఎస్పీ ఉమామహేశ్వర్

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రజా విశ్వాసమే పోలీసు వ్యవస్థకు బలమని ఎస్పీ ఉమామహేశ్వర్ అన్నారు. సాయుధ పోలీసు బలగాల వార్షిక మొబిలైజేషన్ కార్యక్రమం ముగింపు సందర్భంగా పోలీసు కవాతు మైదానంలో బడావానా ఉత్సవం నిర్వహించారు. ఎస్పీ క్యాంప్ ఫైర్ వెలిగించి ఉత్సవాన్ని ప్రారంభించారు. పోలీసు సిబ్బంది ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఆయన మాట్లాడుతూ మహిళలు, చిన్నారుల భద్రత, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. నైపుణ్యాలు ఎప్పటికప్పుడు మెరుగుపరచుకుంటూ అంకితభావంతో విధులు నిర్వహించాలన్నారు. పోలీసు విధులు నిరంతరం ఒత్తిడితో కూడుకున్నవని పేర్కొన్నారు. కొద్ది సమయంలో ఆహ్లాదంగా గడపటానికి బడావానా వంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సిబ్బంది 24 గంటలు అప్రమత్తతతో వ్యవహరించాలన్నారు. ఉత్తమ పనితీరుతో జిల్లా పోలీసు శాఖకు రాష్ట్ర స్థాయిలో పేరు, ప్రతిష్ఠలు తీసుకురావాలన్నారు. విందులో సిబ్బందితో కలిసి ఎస్పీ భోజనాలు వడ్డించారు. డీఎస్పీలు మొయిన్, జగదీష్‌నాయక్, సీఐలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

కోటప్పకొండ తిరునాళ్లకు 618 బస్సులు

నరసరావుపేట, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతి పెద్ద జాతర కోటప్పకొండ తిరునాళ్లకు నాలుగు జిల్లాల నుంచి 618 బస్సులు నడపాలని రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) నిర్ణయించింది. ఈ నెల 14న అర్ధరాత్రి నుంచి 16వ తేదీ సాయంత్రం వరకు ప్రత్యేక బస్సులు తిప్పనున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట డిపో నుంచి కోటప్పకొండకు 308 బస్సులు తిరగనున్నాయి. వీటిలో 95 బస్సులు కోటప్పకొండ ఘాట్ రోడ్డులోనే ప్రత్యేకంగా నడపనున్నారు. మిగిలిన 213 నరసరావుపేట - కోటప్పకొండ మధ్య రాకపోకలు సాగిస్తాయి. జిల్లాలోని చిలకలూరిపేట నుంచి 121, వినుకొండ నుంచి 50, మార్కాపురం జిల్లా అద్దంకి నుంచి 39, ప్రకాశం జిల్లా ఒంగోలు నుంచి 50, బాపట్ల జిల్లా చీరాల నుంచి 50 ప్రత్యేక బస్సులు కోటప్పకొండకు నడపనున్నారు. లక్షలాదిగా తరలివచ్చే ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా కోటప్పకొండ తిరునాళ్లకు 618 బస్సులు నడపనున్నట్లు పల్నాడు డీపీటీవో అజితకుమారి తెలిపారు.

కళాతరంగం.. భారత్ రంగ్ మహోత్సవం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం (వేదిక -యువదమ్) సంయుక్తంగా అంతర్జాతీయ నాటకోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గుంటూరు శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో స్థానిక కళాకారులు ప్రదర్శించిన కోలాటం, చెక్కభజనలు, డప్పులు, జానపద నృత్యాలు తదితర కళారూపాలను ప్రదర్శించారు. అంతకు ముందు కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వేదిక అధ్యక్షుడు డాక్టర్ ముత్యవరపు సురేష్ బాబు అధ్యక్షత వహించారు. సభలో గంగోత్రి పెదకాకాని వ్యవస్థాపకుడు నాయుడు గోపి, నాటక రంగ ప్రముఖుడు డాక్టర్ కందిమళ్ల సాంబశివరావు, ఎన్ఎస్‌డీ డైరెక్టర్ ఆర్ట్స్ విభాగాధిపతి ఎలివీ నాగభూషణం, టీఎంటీ ట్రస్ట్ కార్యదర్శి పి.రామచంద్రరాజు, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ప్రతినిధి వీణాశర్మ తదితరులు ప్రసంగించారు.

కళాకారిణి నృత్య ప్రదర్శన

కన్నార్పనివ్వని కనుప్రియ నాటకం.. ఉత్సవాల్లో తొలి రోజున మణిపురి నుంచి వచ్చిన కళాకారులు కనుప్రియ నాటకాన్ని ప్రదర్శించారు. ధరమ్ వీర్ భర్తీ రచించగా.. పద్మశ్రీ రతన్ థీయం దర్శకత్వంలో మైటై భాషలో నాటకం ప్రదర్శితమైంది.

ప్రమాదం మాటేసి.. ప్రాణం తోడేసి

కల్వర్టుల వద్ద పొంచి ఉన్న ముప్పు.. రక్షణ గోడల్లేక వెతలు

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే నగరం, రేపల్లె, అమృతలూరు, బాపట్ల

అధ్వానంగా ధూళిపూడి-కనగాల రోడ్డు

బాపట్ల జిల్లా నగరం మండలం పమిడిమర్రు నుంచి ధూళిపూడి మీదుగా కనగాల వెళ్లే ఆర్‌అండ్‌బీ రోడ్డు పరిస్థితి ఇది. దీని అభివృద్ధికి రూ.12 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. గుత్తేదారు ఇప్పటికీ పనులు ప్రారంభించలేదు. ఇదే మార్గంలో జిల్లేపల్లి సమీపంలో రెండు కల్వర్టులు పాడై ప్రమాదకరంగా తయారయ్యాయి.

బాపట్ల జిల్లా అమృతలూరు మండలం పెదపూడి వెలువల ఎలెల్‌ఈ కాలువపై వంతెన గోడలకుండా గద్దర జారి ప్రమాదకరంగా కనిపిస్తోంది. వాహనాల రద్దీ ఎక్కువ. ఇదే మండలంలో కృష్ణా పశ్చిమ డెల్టా మధ్య కాలువపై వంతెనకు రక్షణ గోడలేదు. మలుపు ఉండటంతో వాహనాలు వంతెనపై నుంచి కాలువలో పడిన సంఘటనలున్నాయి. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

కృష్ణా పశ్చిమ డెల్టా మధ్య కాలువపై ఉన్న వంతెన

ఇదీ పరిస్థితి..

✦ గుంటూరు జిల్లాలో రాష్ట్ర రహదారుల్లో 143 కిలోమీటర్లు.. జిల్లా ప్రధాన రోడ్లలో 508 కిలోమీటర్ల మేర గుంతలు పడినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో 85 శాతం గుంతలను పూడ్చినట్లు చెబుతున్నారు. ఈ నెలాఖరుకల్లా మొత్తం పూర్తి చేస్తామంటున్నారు. 40 కల్వర్టులు దెబ్బతిన్నట్లు తేల్చి.. పునర్నిర్మాణానికి ప్రతిపాదించగా నిధులు మంజూరు కాలేదు.

✦ పల్నాడు జిల్లాలో 899 కిలోమీటర్ల మేర గుంతలు పడినట్లు తేల్చి... 800 కిలోమీటర్లలో పూడ్చినట్లు అధికారులు చెబుతున్నారు. మొంథా తుపాను దెబ్బకు మరో 130 కిలోమీటర్ల పరిధిలో దెబ్బతినగా.. మరమ్మతులకు ప్రతిపాదనలు వెళ్లాయి. 40 కల్వర్టులు దెబ్బతినగా.. అంచనాలు సిద్ధం చేసి రోడ్డు భద్రత కింద నిధులకు ప్రతిపాదించారు.

✦ బాపట్ల జిల్లాలో కుంగిన, పెద్దగోతులు పడ్డ రహదారులు 152. ఇందులో ఆర్‌అండ్‌బీ రోడ్లు 32, పంచాయతీరాజ్‌వి 120 ఉన్నాయి. చందోలు-ఇంటూరు-తెనాలి రోడ్డు దారుణంగా ఉంది. ఈ మార్గంలో వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నాయి. గత ఏడేళ్లలో 20కు పైగా ప్రమాదాల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు.

భద్రత కరవు.. కుంగిన కల్వర్టులు, పట్టు తప్పిన రక్షణ గోడలు, కానరాని సూచికలతో ప్రయాణానికి భద్రత లేకుండా పోయింది. ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ, జిల్లా, రాష్ట్రస్థాయి రహదారులపై కొన్నిచోట్ల రక్షణ గోడలు లేక వాహనాలు కల్వర్టుల నుంచి పంట కాలువల్లోకి పడిపోయిన ఉదంతాలు కోకొల్లలు. మరమ్మతులు, తిరిగి నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు పంపినా.. ఇంతవరకు మంజూరు కాలేదు.

కొండవీడు వైభవం చూసొద్దాం రండి!

విద్యుత్తు వెలుగుల్లో వేదిక

కొండవీడు ఘాట్ రోడ్డు

నేటినుంచి ఉత్సవాలు

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, న్యూస్‌టుడే: యడ్లపాడు మండలంలోని కొండవీడు కోట వైభవం శని, ఆదివారాల్లో పర్యాటకులకు కనువిందు చేయనుంది. కొండవీడును రాజధానిగా చేసుకుని క్రీ.శ.1325 నుంచి 1425 మధ్య రెడ్డిరాజుల పాలన సాగింది. కొండవీడు కోటపై మొత్తం 23 బురుజులున్నాయి. అప్పట్లో శత్రు మూకలను పసిగట్టి సైన్యాన్ని అప్రమత్తం చేసేందుకు వీటిని ఉపయోగించేవారు. రెడ్డి రాజుల అనంతరం కొండవీడు కోటను అనేక రాజ వంశీకులు పరిపాలించారు. వారంతా శైవ, వైష్ణవ ఆలయాలను నిర్మించారు. కొండపై లక్ష్మీనరసింహ ఆలయం, శివాలయం, రెండు మసీదులున్నాయి. కోట దిగువ భాగంలో గోపినాథ ఆలయాన్ని విజయనగర రాజుల కాలంలో నిర్మించారు. 40 స్తంభాలతో గర్భగుడి, అంతరాలయం, అర్ధమండపం, ముఖ మండపం, ప్రాకారం, దీపపు స్తంభాలు ఇక్కడి ప్రత్యేకత. అచ్యుతరాయల కాలంలో భాస్కరుడు అనే మంత్రి తనవద్ద పనిచేసిన 72 మంది పాలెగాళ్లు తిరుగుబాటు చేయగా వారిని గోపినాథ ఆలయ ఉత్సవాలకు పిలిచి గుడి బావిలో కత్తులు అమర్చి అందులో పడి వారు మరణించేలా పథకాన్ని రచించాడని కొండవీటి చరిత్ర చెబుతోంది. చెంఘీజ్ ఖాన్‌పేటలో దేశంలో ఎక్కడా లేని విధంగా చేత వెన్నముద్దతో బాలకృష్ణుడు కొలువై ఉన్నాడు. ఫిరంగిపురం సమీపంలోని అమీనాబాద్‌లో చిన్నకొండపై రెడ్డి రాజుల కులదైవం మూలాంకురేశ్వరి కొలువై ఉంది. కొండవీడు వారసత్వ ప్రదర్శనశాల పేరుతో అధునాతన మ్యూజియం అలరిస్తుంది.

17 మలుపులతో ఘాట్‌రోడ్డు

కొండవీడు ఘాట్ రోడ్డు 5.1 కి.మీ. పొడవున 30 అడుగుల వెడల్పు, 17 మలుపులతో మెలికలు తిరిగి ఉంటుంది. రోడ్డుపై ప్రయాణిస్తున్నంత సేపు పచ్చల హారం అద్దుకున్న ప్రకృతి రమణీయత పలకరిస్తుంది. కొండవీడు అడవుల్లో 56 రకాల ఔషధ మొక్కలు ఉన్నట్లు వృక్ష శాస్త్ర నిపుణులు చెబుతున్నారు. ఇలా ఎన్నో చారిత్రక విశేషాలున్న కొండవీడు కోట ఉత్సవాలకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పర్యవేక్షణలో పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఘాట్ రోడ్డు దిగువన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు.

8న కృష్ణా రివర్ క్రాస్ ఈత పోటీలు

విజయవాడ క్రీడలు: ఆక్వా డెవిల్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 8న 26వ కృష్ణా రివర్ క్రాస్ 1.5 కి.మీ. ఈత పోటీలు నిర్వహిస్తున్నామని సంఘం అధ్యక్షుడు ఎల్.రామకృష్ణ, కార్యదర్శి వైవీ రమేష్‌కుమార్ తెలిపారు. విజయవాడ దుర్గా ఘాట్ నుంచి ప్రకాశం బ్యారేజీ లోటస్ ఫుడ్ సిటీ వరకు జరిగే రివర్ క్రాస్ పోటీలో అత్యల్పంగా 10 సంవత్సరాల నుంచి అత్యధికంగా 88 సంవత్సరాల వయసుగల వారు పాల్గొంటారని పేర్కొన్నారు. ఎనిమిది కేటగిరీల్లో స్త్రీ, పురుషుల విభాగాల్లో వేర్వేరుగా పోటీలు జరుగుతాయన్నారు.

సాయమందించే చేతులకు స్వాగతం

విద్యార్థుల అవసరాలు తెలియజేసేలా సేవా సేతు వెబ్‌సైట్ రూపకల్పన

న్యూస్‌టుడే, బాపట్ల

సీఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన పీ-4 స్ఫూర్తితో ప్రభుత్వ సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో దాతల సహకారంతో మౌలిక వసతుల కల్పనకు బాపట్ల సేవా సేతు పేరుతో కలెక్టర్ వినోద్‌కుమార్ ప్రత్యేక వెబ్‌సైట్ రూపొందించి ప్రారంభించారు. చిన్నారులు, విద్యార్థులు, రోగుల అవసరాలు తెలియజేస్తూ bapatla.EL91.com వెబ్‌సైట్లో వివరాలు పొందుపరిచారు. దాతల నుంచి సాయాన్ని నగదు రూపంలో కాకుండా వస్తువులు, సామగ్రి రూపంలో సేకరిస్తున్నారు. తొలుత కలెక్టర్ ముందుకు వచ్చి తన సొంత నిధులతో చీరాల బీసీ బాలికల సంక్షేమ వసతిగృహానికి 18 బెడ్ రోల్స్ అందజేసి ఆదర్శంగా నిలిచారు.

ఏపీ మోడల్ స్కూల్‌కు ఇన్సినిరేటర్ పరికరాన్ని అందజేస్తున్న ఈఓఎస్ నరేష్

సాంఘిక సంక్షేమ వసతిగృహాలు	18
వసతి పొందుతున్న విద్యార్థులు	1134
బీసీ సంక్షేమ వసతి గృహాలు	15
ప్రవేశం పొందిన వారు	1481
ఎస్టీ సంక్షేమ వసతిగృహాలు	7
వసతి పొందుతున్న వారు	784
జిల్లాలో పీహెచ్‌సీలు	44
సామాజిక ఆసుపత్రులు	11
ప్రాంతీయ ఆసుపత్రులు	02
అంగన్‌వాడీ కేంద్రాలు	1888

✦ సంక్షేమ వసతి గృహాల్లో సరైన సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. రక్షిత తాగునీరు అందడం లేదు. గీజర్లు లేక చన్నీటితో స్నానం చేయాల్సి వస్తోంది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక, ప్రాంతీయ ఆసుపత్రుల్లో తాగునీరు, గీజర్ల సమస్య ఉంది. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతుల కొరత ఉంది.

✦ పీ-4 కార్యక్రమాన్ని స్ఫూర్తిగా తీసుకుని దాతల సహకారంతో వసతిగృహాలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వసతుల మెరుగుకు బాపట్ల సేవా సేతు పేరుతో వెబ్‌సైట్‌ను ఇటీవల కలెక్టర్ ప్రారంభించారు. అధికారుల ద్వారా 600కు పైగా అవసరాల్ని గుర్తించి ఆ వివరాలను వెబ్‌సైట్లో నమోదు చేశారు. తహసీల్దారు, ఆర్డీవో, జిల్లా సంక్షేమాధికారులు, ఐసీడీఎస్ పీడీ, డీఎంహెచ్‌వో, డీసీహెచ్‌ఎస్, ఆసుపత్రుల సూపరింటెండెంట్లు, వైద్యులకు మాత్రమే వెబ్‌సైట్ లాగిన్ ఇచ్చారు. దాతలు సంబంధిత అధికారులను సంప్రదిస్తే వెబ్‌సైట్లో పొందుపరిచిన విద్యార్థులు, రోగుల అవసరాలు తెలియజేస్తారు. ఎక్కడ ఎవరికి సాయం చేయాలన్న విషయమై నిర్ణయాధికారం దాతలదే. నేరుగా వారి ద్వారా వస్తువులను వార్డెన్లు, వైద్యాధికారులకు అందజేస్తున్నారు. కలెక్టర్ జిల్లాకు చెందిన వివిధ రంగాల ప్రముఖులతో సమావేశాలు నిర్వహించి బాపట్ల సేవా సేతు వెబ్‌సైట్‌పై అవగాహన కల్పిస్తున్నారు.

మిర్చి రైతుకు అన్నం పెట్టేదెప్పుడు?

ఇంకా ఖరారుకాని టెండర్లు

న్యూస్‌టుడే మిర్చియార్డు

గుంటూరు మిర్చియార్డులో అన్నదాతలకు ఉచిత భోజన పథకం ఇంకా ప్రారంభం కాలేదు. ఏటా మాదిరిగానే ఈసారీ ఆలస్యమవుతోంది. గతేడాది సంక్రాంతి ముగిశాక జనవరి 23న ప్రారంభించారు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటివారం ముగుస్తున్నా ఇప్పటివరకు టెండర్ల దశలోనే ఉంది. సంక్రాంతి తరువాత మిర్చి సీజన్ ఊపందుకుంటుంది. ఒక్క గుంటూరు జిల్లా నుంచే కాకుండా.. పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటు రాయలసీమ, పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి కూడా పెద్ద సంఖ్యలో రైతులు వస్తారు. ప్రస్తుతం రోజూ 90 వేలకు పైగానే మిర్చి బస్తాలు యార్డుకు వస్తున్నాయి.

అల్పాహారం మెనూ..

- రోజూ రెండు ఇడ్లీలు పెద్దవి, చట్నీ, కారం పొడి. కప్పు టీ
- సోమవారం కట్టె పొంగలి సాంబారుతో..
- మంగళవారం టమాటా బాత్
- బుధవారం కట్టె పొంగలి సాంబారుతో
- గురువారం టమాటా బాత్

మధ్యాహ్నం భోజనం ఇలా... సోనా మసూరి లేదా బీపీటీ బియ్యంతో వండిన అన్నం, స్వీటు, గుడ్డు, పప్పు, వేపుడు, చట్నీ, సాంబారు, ఇగురు కూర, గడ్డ పెరుగు, పాపడ్.

నిత్యం వెయ్యి మందికి పైగానే..

సీజన్లో నిత్యం వెయ్యి మంది వరకు రైతులు యార్డుకు వస్తుంటారు. వీరంతా ఉదయంపూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఉచితంగా వినియోగించుకుంటుంటారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో అయితే రోజూ 1,500 మందికిపైగానే వస్తుంటారు.

తక్కువ ధరకు సాధ్యమేనా?

☛ ఇటీవల అధికారులు టెండర్లు పిలిచారు. రూ.99కే అల్పాహారం, భోజనం పెడతామని ఒక గుత్తేదారు... రూ.88కే పెడతామని మరొకరు ముందుకొచ్చారు. ఒకవేళ రూ.99 ధర ఖరారు చేస్తే అల్పాహారానికి రూ.22, భోజనానికి రూ.77 చొప్పున అన్ని పన్నులతో కలిసి భరించాల్సి ఉంటుందని అధికారులు లెక్క కట్టారు. మరింత లోతుగా ఆరా తీయగా.. అంత తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందించడం సాధ్యం కాదని తేలడంతో టెండర్లను ఖరారు చేయలేదు. పాలకవర్గం కొలువుదీరేవరకు ఇది కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు.

☛ గతేడాది అల్పాహారానికి రూ.42.75 చొప్పున, భోజనానికి రూ.89.90 చొప్పున ఇచ్చేలా గుత్తేదారుతో ఒప్పందం కుదిరింది. ఇంత ధర చెల్లించినా.. గుత్తేదారు నాసిరకం ఆహారం పెట్టడంతో రైతులు ఆందోళన చేశారు.

☛ 2024లో అల్పాహారానికి రూ.50, భోజనానికి రూ.వంద కేటాయించారు. ☛ గతంలో కొన్ని సందర్భాల్లో గుత్తేదారులు మెనూలో కోత పెట్టిన ఉదంతాలున్నాయి. నాసిరకం వడ్డించడంతో రైతులు ఆందోళనలకు దిగారు.

ఈ-నారీలొస్తున్నారు!

స్వయం సహాయక సంఘాల పటిష్ఠానికి సహకారం

న్యూస్‌టుడే, చందోలు (పిట్టలవానిపాలెం)

ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలపై మహిళల్లో అవగాహన కల్పించేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గ్రామీణ అభివృద్ధి శాఖల ఆధ్వర్యంలో ప్రభుత్వం ఈ-నారీ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. జిల్లాలోని స్వయం సహాయక సంఘాల మహిళల్లో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్నవారిని ఎంపిక చేసి పొదుపు సంబంధిత అంశాలే కాకుండా సమాజానికి ఉపయోగపడే అంశాలపై శిక్షణ ఇస్తున్నారు. గ్రామస్థాయిలోనూ ఇదే తరహాలో సంఘాల్ని పటిష్ఠపరిచేందుకు సహకారం అందించే వ్యవస్థగా ఈ-నారీ సీఆర్పీలను గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ అందుబాటులోకి తీసుకొస్తోంది.

పీవీపాలెం మండల స్థాయిలో శిక్షణ పొందుతున్న ఈ-నారీలు

ప్రతి పది సంఘాలకు ఒకరు.. గ్రామాలను స్వయం సహాయక సంఘాల సంఖ్య ఆధారంగా రెండుగా విభజించారు. 25 గ్రామైక్య సంఘాల కంటే ఎక్కువ ఉన్న గ్రామాల్ని ఒక కేటగిరీగా, అంతకన్నా తక్కువ ఉన్న గ్రామాలను రెండో కేటగిరీగా గుర్తించారు. మొదటి కేటగిరీలో ఇద్దరు, రెండో కేటగిరీలో ప్రతి పది సంఘాలకు ఒక ఈ-నారీ ఉంటారు. వీరికి కేటాయించిన సంఘాల్లో నిర్దేశిత కార్యక్రమాలు చూస్తారు.

ఏం చేస్తారంటే.. సంఘాల్లోని పేద మహిళలకు సంక్షేమ పథకాలు చేరువ చేయడం, వ్యవసాయేతర జీవనోపాధులపై అవగాహన పెంపొందిస్తారు. ✦ వివిధ యాప్‌లపై అవగాహన కల్పిస్తారు. పోషకాహారం, ఆరోగ్యం, పిల్లల పోషణ, రక్తహీనత సమస్యలను గుర్తించి వైద్య సిబ్బంది సహకారంతో నివారణ మార్గాలు సూచిస్తారు. మహిళలకు జీవనోపాధుల కల్పన, ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పిస్తారు. ✦ శారీరక వ్యాయామం, యోగా, ధ్యానం, సమతుల ఆహారం తీసుకోవడం ద్వారా కుటుంబ సభ్యుల ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పిస్తారు. ✦ లింకేజీ రుణాలు సద్వినియోగం చేసుకుని వ్యాపార యూనిట్లు స్థాపించి విజయవంతంగా నడిపేలా చూస్తారు. ✦ వ్యక్తిగత పరిశుభ్రత, పర్యావరణహిత జీవనశైలిపై చైతన్యపరుస్తూ కిశోర బాలికలు, గర్భిణులు, బాలింతలు, మధ్యవయస్కులు, వృద్ధుల ఆరోగ్య సంరక్షణకు కృషి చేస్తారు.

జిల్లాలో ఇలా.. స్వయం సహాయక సంఘాలు : 30,538 సభ్యుల సంఖ్య : 3,05,682 గ్రామైక్య సంఘాలు : 1039 ఈ-నారీలు : 3053 సీఆర్పీలు : 1524

పన్నులు వసూలవక.. ప్రగతి పడక

చీరాల అర్బన్, బాపట్ల, రేపల్లె, న్యూస్‌టుడే

ఆస్తి పన్ను, నీటి ఛార్జీల పన్నులా.. ఆ చెల్లిద్దాం... ఇంకా సమయం ఉంది కదా.. ఇదీ పట్టణవాసుల ధోరణి. ఫలితంగా బకాయిలు పేరుకుపోతున్నాయి. ఏడాదికి రెండు విడతలుగా పన్నులు వసూలు చేస్తున్నారు. అయినా రావాల్సినవి రూ.కోట్లలో ఉన్నాయి. వార్డు సచివాలయాల వారీగా కార్యదర్శులు ఇంటింటికి వెళ్లి పన్ను బకాయిలపై అవగాహన కల్పిస్తున్నారు. జిల్లాలోని పురపాలక సంఘాల్లో 41,627 అసెస్‌మెంట్లు ఉండగా వీటి నుంచి రూ.28.24 కోట్లు వసూలు కావాల్సి ఉండగా. . ఇప్పటివరకు రూ.18.22 కోట్లు (64.51 శాతం) మాత్రమే వసూలు చేశారు.

బకాయిలు ఎక్కువగా ఉండటంతో చిన్న చిన్న అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి వీలుకాని పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లా కేంద్రం బాపట్లలో ఏళ్ల కిందట వేసిన రహదారుల మరమ్మతులకు రూ.30 లక్షల వరకు టెండర్లు పిలిచినా గుత్తేదారులు ముందుకురాని పరిస్థితి. దీనికి ప్రధాన కారణం గతంలో చేసిన పనులకు బిల్లులు చెల్లించకపోవడమే. ఇక చిన ముంబయిగా ప్రసిద్ధికెక్కిన చీరాలలోనూ ఇదే పరిస్థితి. పలుచోట్ల రోడ్లు పగిలిపోయాయి. కొన్ని ప్రాంతాల్లో ఎప్పుడో నిర్మించిన మురుగు కాలువలు దెబ్బతిని అధ్వానంగా మారాయి. మురుగు రహదారులపై ప్రవహిస్తోందని ఆయా ప్రాంతాల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చీరాల-కారంచేడు రోడ్డులోని విజిలీపేటలో నేటికీ మురుగు కాలువలు నిర్మించలేదు. ఇక రేపల్లె పాతపట్నంలోని గూనివారిపాలెం, రజక కాలనీ, ఎన్టీఆర్ నగర్ ప్రాంతాల్లో నేటికీ మురుగు కాలువల నిర్మాణం జరగలేదు. ఇకనైనా ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించి పట్టణాల అభివృద్ధికి సహకరించాలని అధికారులు కోరుతున్నారు.

పేరాలలో అధ్వానంగా మురుగు కాలువ

పురపాలిక	అసెస్‌మెంట్లు	డిమాండ్ (రూ.కోట్లలో)	వసూలు
చీరాల	23475	11.00	7.00
బాపట్ల	17060	11.04	6.72
రేపల్లే	1092	6.20	4.50

పట్టాదారు పాసు పుస్తకం అందిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

పాసు పుస్తకంతో రైతుకు భరోసా

నగరం, న్యూస్‌టుడే: ఇంట్లో పట్టాదారు పాసు పుస్తకం ఉంటే రైతుకు కొండంత అండగా ఉంటుందని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. నగరం మండలం పెద్దవరంలో శుక్రవారం పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. భూమి కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకం అందించాలన్న దృఢసంకల్పంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. చట్ట పరిధిలో ప్రతి సమస్యకు రెవెన్యూ అధికారులు పరిష్కారం చూపుతారన్నారు. అనంతరం రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ముందుగా గ్రామంలోని శ్రీరంగనాయకస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెదేపా నేత అనగాని శివప్రసాద్, ఆర్డీవో రామలక్ష్మి, తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

జడ్పీ స్థాయీ సంఘాల సమావేశాలు నేడు

గుంటూరు, న్యూస్‌టుడే: ఉమ్మడి గుంటూరు జిల్లాపరిషత్తు స్థాయీ సంఘాల సమావేశాలు శనివారం ఉదయం 10.30 గంటలకు గుంటూరులోని జడ్పీ సమావేశ మందిరంలో జరగనున్నాయి. జిల్లాపరిషత్తు ఛైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన 1, 2, 4, 7వ కమిటీల సమావేశాలను నిర్వహిస్తారు. తెనాలి జడ్పీటీసీ సభ్యురాలు పిల్లి ఉమా ప్రణతి అధ్యక్షతన 5వ కమిటీ, జడ్పీ ఉపాధ్యక్షులు శొంఠిరెడ్డి నర్సిరెడ్డి, బత్తుల అనురాధ అధ్యక్షతన 3, 6వ కమిటీల సమావేశాలు జరుగుతాయి. జడ్పీటీసీ సభ్యులు ప్రతిపాదించిన పనులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదని అభ్యంతరం చెప్పిన జడ్పీటీసీ సభ్యులు నవంబరు 26న జరిగిన 1, 7వ స్థాయీ సంఘ సమావేశాల్లో అజెండాలోని అంశాలను ఆమోదించలేదు. దాంతో అభివృద్ధి పనులకు సంబంధించి అగమ్యగోచర పరిస్థితి నెలకొంది. స్థాయీ సంఘంలో తిరస్కరించిన అంశాలను జడ్పీ సర్వసభ్య సమావేశంలో ఆమోదింపజేసుకున్నప్పుడు మాత్రమే బిల్లులు చెల్లించేందుకు వీలుంది. లేకుంటే బిల్లుల చెల్లింపులకు అవకాశం ఉండదు. జడ్పీ సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేయాలని పలువురు జడ్పీటీసీ సభ్యులు కోరుతున్నప్పటికీ వివిధ కారణాలతో వాయిదా వేస్తూ వస్తున్నారు.

ఇంత అన్యాయమా?

అధునాతన బోగీలు వచ్చినా ఇతర జోన్లకు తరలింపు

గుంటూరు రైల్వే డివిజన్‌పై అధికారుల పక్షపాతం

ఈనాడు - అమరావతి

ఇది అన్యాయమనాలా..? సవతి తల్లి ప్రేమ అనాలా...? గుంటూరు డివిజన్ అంటే లెక్కే లేదనుకుంటున్నారనుకోవాలా...? అడిగేవారు లేరనా..? ఇక్కడేం చేసినా అసలేం పట్టించుకోరనా...?

డివిజన్‌లో కీలకమైన సింహాద్రి, పల్నాడు, గుంటూరు-తిరుపతి రైళ్లకు వచ్చిన అధునాతన ఎల్‌హెచ్‌బీ బోగీలను వేరే జోన్లకు తరలించేశారు.

ఎల్‌హెచ్‌బీ (లింక్ హాఫ్‌మెన్ బుష్) బోగీల ప్రత్యేకత

- ☛ తేలిగ్గా ఉంటాయి. వేగం ఎక్కువ.
- ☛ సురక్షితం.. సౌకర్యంగా ఉంటాయి.
- ☛ ప్రమాదాలు సంభవించినప్పుడు ఒక బోగీపై మరో బోగీ ఎక్కే అవకాశం తక్కువ. దీనివల్ల అధిక ప్రాణనష్టం ఉండదు.
- ☛ రైలు ప్రారంభమయ్యే సమయంలో, ఆగేటప్పుడు, ప్రయాణ సమయంలో కుదుపులు ఉండవు.
- ☛ బ్రేక్ సిస్టం మెరుగ్గా ఉంటుంది.
- ☛ శబ్దం తక్కువ.
- ☛ పెద్ద కిటికీలు, బయో టాయ్‌లెట్లు ఉంటాయి.

ఇలా ఒకటీ రెండూ కాదు.. ఏకంగా 60 కోచ్‌లు. ఇవే కాదు... గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కేటాయించిన నాన్‌ఏసీ కోచ్‌లు 26 సైతం వేరే జోన్లకు వెళ్లిపోయాయి.

గుంటూరు రైల్వే డివిజన్‌లో సింహాద్రి, పల్నాడు, గుంటూరు-తిరుపతి రైళ్ల కీలకం. నిత్యం అధిక సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుంటారు. అనేక ఏళ్లుగా ఉన్న పాత బోగీలతో ఇబ్బందులు.. భద్రతపరంగానూ అనుకూలం కావడంతో రైల్వేబోర్డుకు ఫిర్యాదులు వెళ్లాయి. ఎట్టకేలకు సింహాద్రి, పల్నాడు రైళ్లకు 3 రేక్‌లలో 60 ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 28న ఉత్తర్వులు వెలువడ్డాయి. అవి చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నుంచి గతేడాది సెప్టెంబరు 13 - నవంబరు 19 మధ్య సరఫరా అయ్యాయి. వీటిని సకాలంలో వినియోగంలోకి తీసుకురాకపోవడంతో 33 కోచ్‌లను వేరే జోన్లకు కేటాయించాలని రైల్వే బోర్డు చెప్పింది. మిగిలిన 27 బోగీలనూ దక్షిణ మధ్య రైల్వే అధికారులు కాచిగూడ-అకోలా, కాచిగూడ-నాగర్‌సోల్ రైళ్లతోపాటు విజయవాడ నుంచి పినాకిని, శాతవాహన, ఇంటర్‌సిటీ రైళ్లకు వినియోగిస్తున్నారు.

✦ గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు నాన్‌ఏసీ కోచ్‌లు 26 అనుసంధానించాలని రైల్వేబోర్డు గతేడాది నవంబరు 14న ఆదేశించింది. చెన్నైలోని ఐసీఎఫ్ ఈ మేరకు సరఫరా చేసింది. వీటిలో ఏడింటిని సకాలంలో వినియోగించకపోవడంతో ముంబై కేంద్రంగా ఉన్న పశ్చిమ రైల్వేకు బదిలీ చేయాలని రైల్వేబోర్డు సూచించింది. మిగిలిన 19 బోగీలను కాచిగూడ-రేపల్లె, సికింద్రాబాద్-మణుగూరు రైళ్లతోపాటు కాకినాడ నుంచి రాకపోకలు సాగించే శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వినియోగిస్తున్నారు.

✦ ఇలా.. గుంటూరుకు కేటాయించిన ఎల్‌హెచ్‌బీ బోగీలన్నీ వేరే ప్రాంతాలకు వెళ్లిపోవడంతో పరిస్థితి ఇబ్బందికరంగా తయారైంది. పల్నాడు, సింహాద్రి కోసం వచ్చిన ఏసీ ఛైర్‌కార్ బోగీలు ఇప్పటికీ మూలన పడి ఉండడం గమనార్హం. ఈ సమస్యపై శుక్రవారం ప్రయాణికులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు, రైల్వే బోర్డుకు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం.

ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

గుంటూరు: ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆన్‌లైన్ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వర్సిటీ రిజిస్ట్రార్ ఎం.వి.రమణ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. చిరుధాన్యాలు-ఉత్పత్తి, విలువ ఆధారిత ఉత్పత్తులు, వర్మీ కంపోస్ట్- ఉత్పత్తి, సేంద్రియ సూత్రీకరణలు కోర్సుల్లో ప్రవేశానికి రూ.1,500 చొప్పున ఫీజు చెల్లించి ఈనెల 15 లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు www.angrau.ac.in ను సందర్శించాలన్నారు. పూర్తి సమాచారం కోసం 90632 19959, 94413 55595, 80960 85560 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

(c) eenadu

చలో మంగళగిరి విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న చేనేత జన సమాఖ్య నాయకులు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్‌లో చేనేతల ఊసేలేదని రాష్ట్ర చేనేత జన సమాఖ్య అధ్యక్షుడు దేవన వీర నాగేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. 2018 నుంచి సహకార సంఘాలకు ఎన్నికలు లేకపోవడంతో అవి నిర్వీర్య మయ్యాయని వాపోయారు. శుక్రవారం సమాఖ్య ఆధ్వర్యంలో స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేనేతలను ఆదుకుంటామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం నిలుపుకోలేదన్నారు. చేనేత వస్త్రాలపై చెల్లిస్తున్న జీఎస్టీని సర్కారు చెల్లిస్తోందని చెప్పినా అది నెరవేరలేదన్నారు. పై సమస్యల పరిష్కారానికి పోరాటమే సరైన మార్గమన్నారు. ఈనెల 22న సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే 'చలో మంగళగిరి' కార్యక్రమంలో చేనేతలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సజ్జా శ్రీనివాసరావు, దేవన హేమసుందరరావు, చింతం గంగాధర్, గుంటూరు మల్లికార్జునరావు పాల్గొన్నారు.

ఎట్టకేలకు పోతుకట్ల వాగు సర్వే పనులు ప్రారంభం

వాగు పునరుద్ధరణకు సర్వే చేస్తున్న రెవెన్యూ, సర్వే సిబ్బంది

పర్చూరు: ఎట్టకేలకు పర్చూరు-ఉప్పుటూరు-పోతుకట్ల వాగు పునరుద్ధరణకు సర్వే పనులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. గతేడాది డిసెంబర్ 24న 'ఈనాడు'లో 'కనిపించకుండా కలిపేసుకుంటున్నారు!' అనే శీర్షికన ప్రచురితమైన కథనంతో పాటు కారంచేడు గ్రామానికి చెందిన రైతు జాగర్లమూడి రామానాయుడు గతంలోనూ ఈ వాగును పునరుద్ధరించాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయంలో జరిగే పీజీఆర్ఎస్‌లో అర్జీలు అందజేశారు. స్పందించిన కలెక్టర్ వి.వినోద్‌కుమార్ వాగుకు సంబంధించి సర్వే పనులు చేపట్టాలని ఆదేశాలు ఇవ్వడంతో స్థానిక తహసీల్దార్ పి.బ్రహ్మయ్య ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు. పర్చూరు వాగు నుంచి ఉప్పుటూరు- పోతుకట్ల మీదుగా సాకివాగులో కలుస్తూ రొంపేరు లెఫ్ట్ ఆర్మ్‌లో కలిసే ఈ వాగుకు సంబంధించిన భూమిని గుర్తించనున్నారు. ఇది పూర్తిస్థాయిలో అందుబాటులోకి తెస్తే వరదల సమయంలో పంటలు నష్టపోకుండా ఉంటాయని రైతులు తెలుపుతున్నారు.

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

మహిళతో మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ సింగయ్య

పర్చూరు, న్యూస్‌టుడే: మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ప్రభుత్వం రుణాలు మంజూరు చేస్తోందని డీఆర్‌డీఏ పీడీ బి.సింగయ్య చెప్పారు. శుక్రవారం స్థానిక మండల సమాఖ్య వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాల అధ్యక్షులకు జరుగుతున్న విజన్ బిల్డింగ్ శిక్షణలో ఆయన మాట్లాడారు. ప్రతి మహిళ ఉన్నతంగా జీవించాలనే లక్ష్యాలను నిర్దేశించుకుని ఆ దిశగా ప్రయత్నాలు చేయాలన్నారు. పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించి కుటుంబాలకు అండగా నిలవాలన్నారు. ఏపీఎం రామకృష్ణ, డీపీఎం పి.సునీత, సీసీలు విజయ్‌కుమార్, శ్రీనివాసమూర్తి పాల్గొన్నారు.

ఏం కొంటాం.. తింటాం

పెరిగిన పప్పులు, నూనెల ధరలు

పర్చూరు, మార్టూరు, న్యూస్‌టుడే

నిత్యావసర సరకుల ధరలు అమాంతం ఆకాశాన్ని అంటాయి. పప్పు, నూనెల ధరలకు రెక్కలొచ్చాయి. దీంతో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలు బెంబేలెత్తుతున్నాయి. ఒక్కసారిగా ధరల పెరుగుదలతో వ్యాపారులు సైతం అర్థం కాని పరిస్థితికి చేరారు. పట్టణాల నుంచి పల్లెల వరకు ఈ ధరలతో ఏం కొనేట్టు... ఏం తినేట్టు అన్నచందాన ప్రజల పరిస్థితి మారింది. సంక్రాంతి పండక్కి ముందు వరకు వేరుసెనగ గుళ్లు కిలో రూ.130 ఉండగా ప్రస్తుతం రూ.165, కందిపప్పు రూ.100 ఉండగా రూ.120 పెరిగింది. పామాయిల్ రూ.105 నుంచి రూ.125 చేరింది. అన్ని రకాల నూనెలపై రూ.15 నుంచి రూ.20 వరకు పెరగడంతో మార్కెట్‌లో మండుతున్న నూనెలను కొనుగోలు చేసేందుకు సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇక కూరగాయలు కిలో రూ.40 పైగా పలుకుతున్నాయి. మరోవైపు కోడిగుడ్డు ధర రూ.7 చేరింది. వీటితో పేదలకు పౌష్టికాహారం అందే పరిస్థితి కనిపించడం లేదు. ధరలను అదుపు చేసేవారు లేక సామాన్య ప్రజల జీవనం అస్తవ్యస్తంగా మారింది. జిల్లా వ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఇదే పరిస్థితి తలెత్తడంతో పొయ్యి మీద వంటలు ఉడకడం లేదని మహిళలు బెంబేలెత్తుతున్నారు.

• ధరలు ఇలా..

	గతంలో	ప్రస్తుతం
పామాయిల్	105	120
వేరుసెనగ నూనె	150	170
సన్‌ఫ్లవర్ ఆయిల్	150	165
వేరుసెనగ గుళ్లు	130	165
కందిపప్పు	100	120
మినపగుళ్లు	100	120

వేరుసెనగ గుళ్లు

ఏకీకృత సర్వే నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

వీసీలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేను నిర్దిష్ట గడువులోగా సచివాలయ సిబ్బంది పూర్తి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి వీసీ ద్వారా ఎంపీడీవోలు, ఎంఈవోలతో ఆయన శుక్రవారం సాయంత్రం మాట్లాడారు. సర్వేలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. రైతులకు పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ నేపథ్యంలో వీఆర్వోలకు మినహాయింపు ఇచ్చినట్లు తెలిపారు. మిగతా శాఖల సిబ్బంది సర్వేలో చురుగ్గా పాల్గొనాలన్నారు. పీ-4 వెరిఫికేషన్ సర్వే త్వరగా పూర్తి చేసి బంగారు కుటుంబాలను గుర్తించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సిటిజన్ ఈకేవైసీ నివేదికలు వెంటనే పూర్తి చేయాలని చెప్పారు. వాట్సాప్ సేవలపై సర్వే చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం తగ్గకుండా చూడాలని పేర్కొన్నారు. డీఈవో శ్రీనివాస్, సచివాలయాల సమన్వయకర్త యశ్వంత్ పాల్గొన్నారు.

ఆ డిప్యూటేషన్లు చెల్లవు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో అనుమతి లేకుండా ఇచ్చిన డిప్యూటేషన్ల ఆదేశాలు చెల్లుబాటు కావని కలెక్టర్ వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. కలెక్టరేట్లో అధికారులతో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వర్ణ ఉద్యోగుల డిప్యూటేషన్లపై ఆరా తీశారు. వివిధ శాఖల్లో అనుమతి లేకుండా డిప్యూటేషన్లపై పని చేస్తున్న ఉద్యోగుల వివరాలు, ఆర్డర్ కాపీలు సేకరించాలని ఆదేశించారు. డీఆర్వో గంగాధర్ గౌడ్ పాల్గొన్నారు.

పిల్లలను జాగ్రత్తగా సంరక్షించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: గర్భధారణ నుంచి రెండేళ్ల వయసు వచ్చే వరకు పిల్లలను జాగ్రత్తగా సంరక్షించాలని వైద్య నిపుణుడు వినయ్‌కుమార్ అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో హెల్త్ ఎడ్యుకేటర్స్, సీహెచ్‌వోలు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లకు నిర్వహించిన శిక్షణ తరగతుల్లో ఆయన శుక్రవారం మాట్లాడారు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదలను జాగ్రత్తగా గమనించాలన్నారు. పోషకాహారం అందించి ఆరోగ్యంగా ఎదిగేలా చూడాలన్నారు. చిన్నతనంలో ఆట పాటలు పిల్లలపై సానుకూల ప్రభావాన్ని చూపిస్తాయన్నారు. పిల్లలపై లైంగిక దాడి అవగాహన కార్యక్రమంలో మానసిక నిపుణుడు సందీప్ మాట్లాడుతూ పిల్లలను తల్లిదండ్రులు జాగ్రత్తగా గమనించాలన్నారు. చిన్నారులతో సౌమ్యంగా మాట్లాడాలన్నారు. వారి భావాలను అర్థం చేసుకోవాలని చెప్పారు. లైంగిక దాడికి గురైన పిల్లలకు మనోధైర్యాన్ని ఇస్తూ కౌన్సిలింగ్ చేయాలని సూచించారు. మానసిక నిపుణుడు నాగేశ్వరరావు, వైద్యులు లలితా రాజేశ్వరి, మనోజ్ ప్రద్యుమ్న, మౌనిక పాల్గొన్నారు.

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. గుంటూరు ఈనాడు కార్యాలయంలో (9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (7 & 8 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్లో యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
92475 20500 & 95501 28306
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

గల్లంతైన విద్యార్థుల మృతదేహాలు లభ్యం

శ్రీరామ్ మృతదేహం వద్ద కుటుంబ సభ్యుల రోదన

చినగంజాం, ఇంకొల్లు: పుట్టిన రోజు.. సరదాగా ఉందాం అనుకున్నారు.. కానీ అదే చివరి రోజు అవుతుందని అనుకోలేదు.. అప్పటి వరకు స్నేహితులతో కలిసి సంతోషంగా గడిపిన ఆ బాలుడు సముద్రపు అలల మాటున మృత్యువు దాగుందని ఊహించలేదు. సంద్రం తనలోకి లాగేసుకుంటుందని గ్రహించలేదు. అతడితో పాటు మరో విద్యార్థి కొట్టుకుపోగా పుట్టిన రోజు జరుపుకొన్న శ్రీరామ్ మృతదేహం మత్స్యకారుల వలకు చిక్కడం గమనార్హం. రెండో విద్యార్థిది లభించింది. ఇంకొల్లు సీఐ వైవీ రమణయ్య అందించిన వివరాల ప్రకారం... ఇంకొల్లు మండలం దుద్దుకూరు గ్రామానికి చెందిన చందలూరి శ్రీరామ్, బిక్కి అవినాష్, గుంజి హేమవర్ధన్, రాచపూడికి చెందిన తాటిపర్తి హేమంత్‌సాయిలు దుద్దుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు. శ్రీరామ్‌ది గురువారం పుట్టినరోజు. ఈ సందర్భంగా నలుగురు కలిసి చినగంజాం మండలంలోని పల్లెపాలెం బీచ్‌కు మధ్యాహ్నం సుమారు 1.30 గంటల ప్రాంతంలో వచ్చారు. స్నానాలు చేస్తుండగా ప్రమాదవశాత్తు శ్రీరామ్, అవినాష్ అలల తాకిడికి చిక్కుకొని సముద్రంలో గల్లంతయ్యారు. సాయంత్రం నుంచి రాత్రంతా గాలింపు చర్యలు చేపట్టారు. వీరిద్దరి మృతదేహాలు శుక్రవారం ఉదయం లభించాయి. తొలుత శ్రీరామ్ మృతదేహం గల్లంతైన ప్రాంతానికి సుమారు కిలోమీటరు దూరంలో సముద్రంలో మత్స్యకారులు చేపల కోసం వేటాడుతుండగా వారి వలకు చిక్కింది. దానిని ఉదయం 9 గంటల ప్రాంతంలో వారు ఒడ్డుకు చేర్చారు. అవినాష్ మృతదేహం పల్లెపాలెం, ఏటిమొగ గ్రామాల మధ్య ఉన్న సముద్రం పొగరు వద్దకు ఉదయం 10 గంటల సమయంలో బయటకు కొట్టుకువచ్చింది. మృతదేహాల్ని పోస్టుమార్టం నిమిత్తం చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం వాటిని వారి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు సీఐ తెలిపారు. చీరాల ఆర్డీవో తూమాటి చంద్రశేఖర్‌నాయుడు, తహసీల్దార్ జె.ప్రభాకరరావు, మెరైన్ సీఐ రమేష్‌బాబు, ఇంకొల్లు ఎస్సై సురేష్, చినగంజాం ఏఎస్సై విజయభాస్కర్, రెవెన్యూ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

13న నాటు బండి పోలురాధా ఎడ్ల పోటీలు

చినగంజాం: సోపిరాల శివాలయం వద్ద మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 13న రెండు తెలుగు రాష్ట్రాల స్థాయి సీనియర్ విభాగంలో నాటు బండి పోలురాధా ఎడ్ల పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీల్లో విజేతలకు ప్రథమ బహుమతి రూ.30 వేల నగదు, తర్వాత స్థానంలో వరుసగా నిలిచే ఎడ్ల జతలకు రూ.25 వేలు (ద్వితీయ), రూ.20 వేలు(తృతీయ). . ఇలా తొమ్మిదో స్థానం వరకు నగదు బహుమతులు ఉంటాయని చెప్పారు. పది నిమిషాల వ్యవధిలో రెండు క్వింటాళ్ల బరువుతో ఎక్కువ దూరం లాగిన జతలను పరిగణనలోకి తీసుకొని విజేతలుగా ప్రకటిస్తామని వెల్లడించారు.

ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు
రిజిస్టర్ నెం. ఐ-908
మహాజన సభ సమావేశపు నోటీసు

అయ్యా
ది గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు వారి మహాజన సభ సమావేశము ది. 27-02-2026 శుక్రవారము మధ్యాహ్నం 2.30 గం.లకు గుంటూరులోని మెడికల్ కాలేజీ రోడ్డు, కన్నావారితోట, సంఘ ప్రధాన కార్యాలయము నందు జరుగును. గాన సంఘ మహాజన సభ సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరడమైనది. ఎజెండా అంశములు సభ్యులకు విడిగా పంపించబడును.
స్థలము: గుంటూరు
తేది: 06-02-2026
అన్ని సభ్య సంఘములకు
శ్రీ డి.హరగోపాలం, బిజినెస్ మేనేజర్
శ్రీ వడ్లాణం హరిబాబు, పర్సన్-ఇన్-ఛార్జీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము, గోరంట్ల గ్రామము,
గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా
ఇ-టెండర్, సీల్డ్ టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన

శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తమునకు చెందిన గోరంట్ల గ్రామం సర్వే నెం. 138/3లో గల య. 2-56 సెంట్ల బీడు మెట్ట భూమిని 1 ప్లాట్‌గా మరియు 503/3లో గల య. 9-76 సెంట్ల మెట్ట భూమిని 4 ప్లాట్‌గా విభజించినది. 11 సం॥ములకు కాలమునకు లీజుకు ది. 26-2-2026 గురువారము ఉదయం 11-00 గం॥లకు శ్రీయుత ఉప కమిషనర్ దేవదాయ శాఖ వారి కార్యాలయం, నాజ్ సెంటర్, గుంటూరు నందు దేవదాయ శాఖ అధికారులచే బహిరంగ వేలం నిర్వహించబడుచున్నది.
వివరముల కొరకు www.apeprocurement.gov.in లో చూడగలరు.
Ph: 98666 08387
సం/- కార్యనిర్వహణాధికారి

చురుగ్గా సాగి.. నెమ్మదించి

వాడరేవు-పిడుగురాళ్ల 167ఏ రహదారి పూర్తికి మరికొంత సమయం

చీరాల అర్బన్, మార్టూరు, న్యూస్‌టుడే

ఇప్పటి వరకు చురుగ్గా సాగిన వాడరేవు-పిడుగురాళ్ల 167ఏ రహదారి పనులు పూర్తి కావడానికి మరింత సమయం పట్టే అవకాశం కనపడుతోంది. చిలకలూరిపేట-వాడరేవు మధ్య దాదాపు 47 కిలోమీటర్ల పొడవునా నాలుగు వరుసల రహదారి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.825.76 కోట్లు కేటాయించింది. దీంతో 2024 ఫిబ్రవరిలో దీని పనులు ప్రారంభించారు. ప్రారంభం నుంచి శరవేగంతోనే జరుగుతున్నాయి. కొన్నిచోట్ల ఇంకా పనులు పూర్తి కాకపోవడంతో ఫిబ్రవరికి పూర్తి కావాల్సిన ఈ రహదారి పూర్తి అయ్యేందుకు మరో రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందనే అభిప్రాయాన్ని అధికారులు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం చీరాలలో విజయనగర్ కాలనీ వద్ద రైల్వేట్రాక్‌పై నుంచి రోడ్డు నిర్మించేందుకు వీలుగా గడ్డర్లు ఏర్పాటు చేస్తున్నారు. రైల్వే శాఖ నుంచి అనుమతి వచ్చిన వెంటనే ఈ భాగాన్ని పూర్తి చేసేలా జాతీయ రహదారుల ఇంజినీరింగ్ అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. అక్కడ నుంచి వాడరేవు తీరం వరకు పనులు పూర్తికావడం గమనార్హం. పర్చూరు సమీపంలోని ఉప్పుటూరు వంతెన వద్ద ఎత్తిపోతల పథకం నిర్మాణం ఉండటంతో రాకపోకలకు ఇబ్బంది ఏర్పడటంతో రోడ్డు పనులు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. ఉప్పుటూరు-బోడవాడ మధ్య నూతనంగా నిర్మించిన నాలుగు వరుసల బైపాస్ నిర్మాణంతో మొంథా తుపాను సమయంలో పర్చూరు పట్టణానికి వరద ముంపు ఏర్పడటంతో కలెక్టరు స్వయంగా పరిశీలించి, అక్కడ గండ్లు కొట్టించడంతో ఆ ప్రాంతంలో ఇంకా వంతెనలు నిర్మిస్తున్నారు. ఇవన్నీ పూర్తయితే చిలకలూరిపేట నుంచి నేరుగా వాడరేవు చేరుకోవడానికి మార్గం సుగమం అవుతుంది. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవుతుందనే అభిప్రాయాన్ని వాహనచోదకులు వ్యక్తం చేస్తున్నారు.

విజయనగర్ కాలనీ వద్ద రైల్వే ట్రాక్‌పై జరుగుతున్న పనులు

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

WANTED

We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617.

BUILDING CONSTRUCTION

చిర్రావూరులోని పాత భవనాన్ని (చర్చిని) తొలగించు వారు మరియు రద్దు, (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు, బంగళా పెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి. 95334 86482, 88867 32208.

HEALTH & CARE

ఆఫర్:- ఆయుర్వేదిక్ ద్వారా బరువు, పొట్ట, లావు తగ్గించుకొండి కీళ్లనొప్పులు, డయబెటిస్ రివర్సల్ Dr.RK శర్మ వాట్సాప్ కన్సల్టేషన్, కొరియర్ స్పాట్‌బుక్. 7993522774.

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

HOUSE FOR SALE

NALLAPADU ROAD

గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్ 217 sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. ✆ 6302549602.

GENERAL

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

PLOT FOR SALE

TENALI

తెనాలిలో రాబోవు బైపాస్, ఇన్నర్ రింగ్‌రోడ్‌కు ప్రక్కనే CRDAవెంచర్లో స్థలాలు గII 13వేలకే కలవు. 50లక్షలకే 2BR ఇల్లు బుకింగ్స్. ✆: 7673930924.

GENERAL

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే దానకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

TO LET

COMMERCIAL

గుంటూరు, అరండల్‌పేట 11/1, నెం:6-11-42నందు 2వ & 3వ ఫ్లోర్స్ ఆఫీస్‌పర్పస్ & హౌస్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలవు. 73968 87273, 9492716403.

JOBS

Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Location: Guntur. ✆ 77999 60199, 149.

We are hiring Open Positions Pre Primary, Secondary, Middle School Teachers, Marketing Executives, PET, Art & Craft Councillors and Front Office Staff. Cont: International Delhi Public School, Sattenapalli. 70955 00572, watsapp @ 90303 21818. corporate@idpshyderabad.com

Lakshmi Spares Corporation, Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted:Service Engineers Qul:B.Tech/Diploma Location:Krishna,Guntur & Prakasam Districts. Note: Complete field work please send your resumes to Mail ID: hr.lakshmispares@gmail.com ✆: 90325 74443.

SKILL Flex Academy Bapatla Hiring Jr. Marketing Executives MBA (Marketing) 0-2 Yrs. Exp. Eligible Candidates Apply Via. Contact: 89770 07055.

గుంటూరు దగ్గరలో మేడికొండూరు గ్రామంలో గల చిల్లీస్ పౌడర్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఆపరేటర్లు మరియు ఎలక్ట్రీషియన్లు కావలెను. 94948 63859, 99089 20230.

ఇంటీరియర్ కంపెనీ నందు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి ఏరియాలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 98855 37058.

అమర్‌నాథ్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు వెటర్నరీ డాక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. ✆ : 88864 43969.

అమర్‌నాథ్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గల వారు ఈ నెంబరుకు సంప్రదించగలరు. ✆: 88864 43969.

గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్టు, నర్సింగ్ స్టాఫ్, రిసెప్షనిస్ట్, (డిగ్రీ చదువుకున్న ఫిమేల్స్) స్టాఫ్ & డ్రైవర్ వీరికి వసతి+జీతం). ✆:7799977855.

DTDC కొరియర్ గోరంట్ల, కన్నావారితోట నందు ఫుల్ టైమ్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. లోకల్స్‌కు ప్రాధాన్యత. 91003 47997, 98661 08599.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 22 సం॥లు నుండి 40సం॥ల వరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు బ్యాచ్ ఇన్‌ఛార్జీస్, క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటర్ నుండి పి.జి. వరకు. వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు ఫోన్ నెంబర్: ✆: 9248713335.

ప్రముఖ దినపత్రికలో పని చేయుటకు ఇంటర్/డిగ్రీ అర్హత కలిగి తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ చేయగల DTP ఆపరేటర్ కావలెను. QuarkXPress, Photoshop, MS Excel వచ్చిన వారికి ప్రాధాన్యత. జీతం: మీ అనుభవాన్ని బట్టి రూ.20,000/- నుండి రూ.30,000/- వరకు ఇవ్వబడును. ✆ 80085 51769 (టైం: 9.00-5.30 PM).

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు ఆటో నడుపుటకు డ్రైవర్లు కావలెను. జీతం: 15000 - 20000. Ph. No. 9347166699.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ / బాయ్స్ కావలెను. Q: 10th P/F, జీతం: 10K - 20K అర్హతను బట్టి. ✆ 93471 66699.

గుంటూరు, JKC కాలేజీ రోడ్ స్టోన్ క్రషర్ ఆఫీస్ నందు 8-12 సం॥ అనుభవమున్న GST & TDS వచ్చిన అకౌంటెంట్ (Male) కావలెను. 8008295361.

పద్మాప్రియ ఆటో ఫైనాన్స్‌లో పనిచేయుటకు టెలికాలర్ (F) కావలెను. 7th లైన్, గుంటూరు వారితోట, సాయికృష్ణ లాడ్జ్ పక్కన, గుంటూరు. 8074590361.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663.

ప్రముఖ హాస్పటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ (B.Sc., GNM, ANM) మరియు ఫార్మసిస్టు, అనస్థీషియా అసిస్టెంట్ కావలెను. (3 సం॥ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత) సం॥ 8886077467.

HUDA DATE'S నందు డ్రైవర్/ సేల్స్‌మ్యాన్ కావలెను. భోజనం & వసతి కల్పించబడును. తగిన జీతం ఇవ్వబడును. Huda Inpex & General Trading, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా. ✆: 96187 71495, 94911 33960.

ఆఫీస్ గర్ల్స్ కావలెను. 9th, 18 to 35 సం॥ల లోపు వారు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్‌తో కళ్యాణి యాడ్స్, 5/1, అరండల్‌పేట (SBI ప్రక్కన) గుంటూరుకు హాజరు కాగలరు.

WANTED

WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN VIJAYAWADA, GUNTUR, HYDERABAD.
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 96698 41000.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

Book your 5 lines Classified Colour Rs.770/-
3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/-
3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

పన్నుల వసూలుపై దృష్టి సారించండి

ఆనంద్‌కు మొక్క ఇస్తున్న జ్యోతిబసు, నాగసాయికుమార్

గుంటూరు: గ్రామాల్లో ఇంటి పన్ను లక్ష్యం మేరకు వసూలు చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఓఎస్డీ ఆనంద్ అన్నారు. జిల్లాపరిషత్తు సమావేశ మందిరంలో జిల్లాకు చెందిన పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆనంద్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల పరిధిలో ఆస్తి పన్ను విధిగా వసూలు చేసి బ్యాంకు ఖాతాల్లో జమ చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు ఇంటి, నీటి పన్నులు వసూలు చేయడంపై దృష్టి సారించాలని తెలిపారు. పంచాయతీలు ఆర్థికంగా బలోపేతం కావాలని, ఆదాయ వనరులు పెంచుకోవాలన్నారు. సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ అదనపు సంచాలకులు చందన, జిల్లాపరిషత్తు సీఈవో వి.జ్యోతిబసు, డీపీవో నాగసాయికుమార్, తదితరులున్నారు.

బాపట్లకు గర్వకారణం క్రీడాకారిణి అనురాధారెడ్డి

అనురాధారెడ్డిని సత్కరిస్తున్న ఎమ్మెల్యే వేగేశన

బాపట్ల: దిల్లీలో ఇటీవల నిర్వహించిన ప్రపంచ షూటింగ్ బాల్ పోటీల్లో పసిడి పతకం గెలిచిన యువ క్రీడాకారిణి అనురాధారెడ్డి బాపట్లకు గర్వకారణంగా నిలిచారని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. బాపట్లలోని పీ-4 కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ప్రపంచ షూటింగ్ బాల్ ఛాంపియన్ అనురాధారెడ్డిని ఎమ్మెల్యే వేగేశన అభినందించి సత్కరించారు. ఆయన మాట్లాడుతూ ఏట్రవారిపాలేనికి చెందిన యువ క్రీడాకారిణి కఠోర సాధన, ప్రతిభతో అంతర్జాతీయ పోటీల్లో విజేతగా నిలిచి దేశానికి స్వర్ణ పతకం సాధించి వర్ధమాన క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. భవిష్యత్తులో అంతర్జాతీయ పోటీల్లో మరిన్ని పతకాలు గెలవాలని ఆకాంక్షించారు. ఆమెను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామన్నారు. సర్పంచి చీరాల వెంకటలక్ష్మి, జిల్లా షూటింగ్ బాల్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగి దారుణ హత్య

కావలి: రైల్వేశాఖలో కిందిస్థాయి ఉద్యోగి దారుణ హత్యకు గురికాగా దాన్ని తప్పుదోవ పట్టించే క్రమంలో నిందితులను పట్టుకున్నట్లు కావలి గ్రామీణ స్టేషన్ సీఐ గుడి రాజేశ్వరరావు శుక్రవారం వెల్లడించారు. రుద్రకోటకు చెందిన ఆరె నాగరాజు(48) కావలి మండలం అడవిరాజుపాలెం రైల్వే గేట్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు 24 ఏళ్ల కిందట బంధువైన మాధవితో వివాహమైంది. వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. దంపతుల మధ్య కలహాలు రావడంతో.. 12 ఏళ్లుగా మాధవి బాపట్ల జిల్లా చిన్నగంజాంలోని పుట్టినింట్లో.. నాగరాజు గ్రామంలో ఒంటరిగా ఉంటున్నారు. శుక్రవారం ఇంటి పక్కనే ఉన్న మేనత్త శేషమ్మ రోజులాగే ఇల్లు శుభ్రం చేసేందుకు వెళ్లగా.. మేనల్లుడు విగతజీవిగా పడి ఉండటం చూసి బంధువులకు సమాచారం ఇచ్చారు. సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు.

ఆస్తి కోసమే..: రుద్రకోటలో ఉన్న ఇంటిని తమ పేరిట రాసివ్వాలని భార్య, కుమారులు నాగరాజుపై ఒత్తిడి తెస్తున్నారు. ఆ క్రమంలో పలు దఫాలు గ్రామానికి వచ్చి వెళుతున్నారు. తన బాగోగులు కోరిన సోదరుల కుటుంబాలకు రాసిస్తానని ఆయన చెబుతుండేవారని, అందువల్లే అంతమొందించినట్లు దర్యాప్తులో వెల్లడైందని సీఐ తెలిపారు.

అనుమానం రాకుండా..: వ్యవహారాన్ని దారి తప్పించేందుకు నిందితులు పన్నాగం పన్నారు. ఏళ్లుగా భార్యకు దూరంగా ఉండటంతో.. స్థానికంగా వేరొకరితో వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు సందేహం వచ్చేలా ప్రచారం చేశారు. వివాహేతర సంబంధం వల్లే హతమైనట్లు పోలీసులు భావించేలా జననాంగంపై గాయం చేశారు. ఈ పరిణామాలకు తోడు.. హతుడి పెద్ద కుమారుడు మహేశ్ ఉదయం పది గంటలకల్లా ఇంటికి రావడంతో పోలీసులకు అనుమానం బలపడింది. అతడి ఫోన్ స్వాధీనం చేసుకుని పరిశీలించారు. హత్యలో పాల్గొన్నట్లు నిర్ధారణకు వచ్చి భార్య కుమారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 133, రిటైల్ ధర - 160, చికెన్ విత్‌స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్ - 264.
కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజి స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల

•బాపట్ల •రేపల్లె •వేమూరు

పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయ నిధి

ముఖ్యమంత్రి సహాయ నిధి మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

చుండూరు, న్యూస్‌టుడే: పేదలకు ఆపన్న హస్తం సీఎం సహాయనిధి అని ఎమ్మెల్యే ఆనందబాబు అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన అనారోగ్య బాధితులు ప్రైవేటు వైద్యశాలల్లో శస్త్ర చికిత్స చేయించుకున్నారు. వీరు వైద్య ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా రూ.3.76 లక్షల సాయం మంజూరైంది. మంజూరు పత్రాలను ఎమ్మెల్యే ఆనందబాబు బాధిత కుటుంబాలకు అందజేశారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: మండలంలోని పెదపులివర్రు విద్యుత్తు సబ్‌స్టేషన్లో శనివారం మరమ్మతుల కారణంగా విద్యుత్తు సరఫరా నిలిపేస్తున్నట్లు ఆ శాఖ అధికారులు తెలిపారు. ఓలేరు, తూర్పుపాలెం, గొరిగపూడి, కోళ్లపాలెం, పెదపులివర్రు గ్రామాల పరిధిలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఉండదన్నారు.

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె నాలుగో ఫీడర్‌లో విద్యుత్తు మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు ఉండదని డీఈ శ్యాంసుందరరావు తెలిపారు. రేపల్లె 7, 8 వార్డులు, పల్లె ఆసుపత్రి నుంచి ఉప్పుడి రోడ్డు వరకు సరఫరా ఉండదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల: 80085 73141, రేపల్లె: 80085 73136, వేమూరు: 91107 83738

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: ? చెరుకుపల్లి తెనాలి రోడ్డులో పాత రామాలయం సమీపంలో మురుగు కాల్వలో చెత్త పేరుకుపోయింది. ✔ సిబ్బందిని పంపి మురుగు కాల్వలో అడ్డంకులను తొలగిస్తాం. -శ్రీనివాసన్, ఈవోపీఆర్‌డీ, చెరుకుపల్లి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? పేటేరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల పక్కనున్న మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుని దోమలు వృద్ధి చెందుతున్నాయి. -వెంకటేశ్వరరావు, స్థానికుడు. ✔ కాలువలో పేరుకున్న వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. -బొర్రా ప్రసాద్, పంచాయతీ కార్యదర్శి, పేటేరు

చేతిపంపులకు మరమ్మతులు

స్పందన: రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 24వ వార్డు నేతాజీనగర్, రైల్వేస్టేషన్ రోడ్డులో రెండు చేతిపంపులు పని చేయడం లేదు. సమస్యను మేమున్నాం..మీకుతోడుగా శీర్షిక ఈనెల 6న 'ఈనాడు' అధికారుల దృష్టికి తీసుకెళ్లింది. స్పందించిన మున్సిపల్ ఏఈ శామ్యూల్ శుక్రవారం కార్మికులను పంపి చేతిపంపులకు మరమ్మతులు చేయించారు.

విద్యార్థులు.. సమాజ హితులు

న్యూస్‌టుడే, ఇసుకపల్లి (రేపల్లె అర్బన్)

రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పలువురు విద్యార్థులు చదువుతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీలో వాలంటీర్లుగా చేరి సేవలు అందిస్తున్నారు. చదువుతో పాటు మొక్కలు నాటించడం, ప్లాస్టిక్ నిర్మూలన, నీటి పొదుపు, పరిసరాల పరిశుభ్రత, ఓటుహక్కు, ప్రాధాన్యం తదితర అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని అవగాహన కల్పిస్తూ రక్తదానం చేసి ఆదర్శంగా నిలుస్తున్నారు.

ప్లాస్టిక్ నిర్మూలిద్దాం

ప్లాస్టిక్ వినియోగం గణనీయంగా పెరిగి పర్యావరణం దెబ్బతింటోందని ఇంటింటా ప్రచారం నిర్వహించాం. ఇలాగే కొనసాగితే భావి తరాల భవిత అంధకారంగా మారుతుందని అవగాహన కల్పించాం. గోనె సంచులు, పేపరుతో తయారు చేసిన వాటిని వాడాలని చైతన్యపరిచాం. యువత మాదక ద్రవ్యాలకు అలవాటైతే కలిగే అనర్థాలను వివరించాం. - శ్రావణి

ఓటుహక్కు వినియోగం

ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు సామాన్యుల చేతిలో వజ్రాయుధం. 18 ఏళ్లు నిండిన వారు ఓటు నమోదు చేసుకునేలా, ఎన్నికల్లో బాధ్యతగా వినియోగించుకునేలా చైతన్యం పెంపొందించాం. పరిసరాల పరిశుభ్రత, ఎయిడ్స్, క్యాన్సర్ తదితరాలపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో పాల్గొన్నాం. స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో భాగస్వాములమయ్యాం. -లక్ష్మీమానస

రక్తదానంతో ప్రాణదానం

రెడ్‌క్రాస్ సొసైటీ వాలంటీర్‌గా చేరడం వల్ల సామాజిక సేవపై అవగాహన పెరిగింది. ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి పలు సందర్భాల్లో రక్తం అందక మృతి చెందుతున్నారని తెలిసి మొదటిసారి రక్తదానం చేశా. ఏటా రక్తదానం చేసే స్నేహితుల్లో స్ఫూర్తి నింపుతా. రక్తదానం చేస్తే అనారోగ్యానికి గురవుతామన్న అనుమానాన్ని వీడాలి. యువత ముందుకొచ్చి రక్తదాతలు కావాలి. -గీతానందిని

సామాజిక సేవలో ఆనందం

సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం సంతోషంగా ఉంది. పదోతరగతి చదువుతున్న పిల్లలకు ఇంటింటికి వెళ్లి పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించాం. పచ్చదనం ప్రాధాన్యం గురించి చాలామంది గృహిణులు ఇంటి ఆవరణలో మొక్కలు నాటి సంరక్షించేలా చొరవ చూపా. నీటి పొదుపుపై అవగాహన కల్పించా. వృథా అయ్యే నీటిని మొక్కలకు వినియోగించుకుని పచ్చదన పరిరక్షణకు కృషి చేసేలా వివరించా. -జయనావి

మహిళా శిశు సంక్షేమానికి ప్రాధాన్యం

భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

బాపట్ల: మహిళా శిశు సంక్షేమానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ అన్నారు. ఐసీడీఎస్ కార్యాలయ సమీపంలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న సఖి వన్ స్టాప్ కేంద్ర భవన నిర్మాణ పనులకు ఆయన శుక్రవారం భూమి పూజ, శంకుస్థాపన చేశారు. బాలికా సదన్‌లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. వేగేశన మాట్లాడుతూ వేధింపులు, దాడులకు గురైన యువతులు, మహిళలకు సఖి వన్ స్టాప్ కేంద్రంలో ఆశ్రయం కల్పించి అవసరమైన సాయం చేస్తున్నట్లు తెలిపారు. బాలికాసదన్ పరిశుభ్రంగా ఉంచి బాలలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. పిల్లల్లో పోషకాహార లోపం లేకుండా చూడాలన్నారు. పౌష్టికాహారం విషయంలో రాజీ పడరాదన్నారు. పిల్లల ఆరోగ్యం, భద్రతపై నిరంతరం అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తెస్తే సత్వరమే పరిష్కరిస్తానన్నారు. ఐసీడీఎస్ పీడీ రాధా మాధవి, సీడీపీఓ శివపార్వతి, నేతలు శివనారాయణ, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

8న ఉచిత వైద్యశిబిరం

రాంభొట్లపాలెం (చెరుకుపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: మండలంలోని రాంభొట్లపాలెంలో వాసిరెడ్డి సుబ్బారావు వైద్యశాల వద్ద ఈనెల 8న ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు వైద్యుడు వాసిరెడ్డి విష్వక్‌సేన్ తెలిపారు. ఆదివారం ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు శిబిరం ఉంటుందన్నారు. వైద్య పరీక్షలు ఉచితమని, రక్త పరీక్షలు, శస్త్రచికిత్స ఫీజుల్లో రాయితీ ఉంటుందన్నారు.

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం వ్యక్తిత్వ వికాసంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆత్మవిశ్వాసం, నైపుణ్యాల అభివృద్ధిపై విద్యార్థులకు మానసిక వైద్యనిపుణుడు శ్రీమన్నారాయణ అవగాహన కల్పించారు. ఫిజికల్ ఎడ్యుకేషన్, ఆర్థిక శాస్త్ర విభాగం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుభాషిణి, భాస్కరరావు, బుజ్జిబాబు తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక వైద్యశాలకు ఇన్వర్టర్ బహూకరణ

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి విశ్రాంత ఉపాధ్యాయుడు బొలిశెట్టి శ్రీనివాసరావు ఉచితంగా ఇన్వర్టర్‌ను అందించారు. విద్యుత్తు లేని సమయంలో వైద్యశాలకు వచ్చిన రోగులు ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో అందించినట్లు తెలిపారు. సునీల్‌కుమార్, నాగభూషణం, రామనాథం, రామకృష్ణ, వెంకటేశ్వరరావు, కిరణ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

చౌకగా కొట్టేసి.. అక్రమంగా దోచేసి..

న్యూస్‌టుడే, భట్టిప్రోలు

ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని కొందరు పక్కదారి పట్టిస్తున్నారు. భట్టిప్రోలు కేంద్రంగా బియ్యం దొడ్డిదారిలో తరలివెళుతోంది. ఇటీవల మండలంలోని గొరిగపూడిలోని ఓ ప్రైవేటు గోదాములో 404 రేషన్ బియ్యం బస్తాలు అక్రమంగా నిల్వ చేయడంతో విజిలెన్స్ అధికారులు దాడి చేసి బియ్యం స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేశారు. గతంలోనూ భట్టిప్రోలు గోదాములో నిల్వ చేసిన బియ్యాన్ని ఆ శాఖ అధికారులు గుర్తించి సీజ్ చేశారు. అధికారులు దాడులు చేస్తున్నప్పటికీ అక్రమ రవాణా ఆగటం లేదు. భట్టిప్రోలు నుంచి నేరుగా పోర్టులకు బియ్యం తరలివెళుతోంది. పేదలకు అందాల్సిన బియ్యం అక్రమార్కులకు ఆదాయ వనరుగా మారింది.

ప్రైవేటు గోదాములో పట్టుబడిన రేషన్ బియ్యం వద్ద అధికారులు

ఇంటింటికీ తిరుగుతూ కొనుగోలు

ఇటీవల కాలంలో ఇంటింటికి తిరుగుతూ రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసేవారు ఎక్కువయ్యారు. భట్టిప్రోలు, పరిసర ప్రాంతాల్లో ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ మహిళల నుంచి కిలో బియ్యం రూ.10 నుంచి రూ.12కు కొంటున్నారు. వీరి నుంచి పెద్ద వ్యాపారులు కిలో రూ.15 నుంచి రూ.20కు కొంటున్నారు. రూ.లక్షల్లో వ్యాపారం సాగుతోంది. అధికారులు కేసులు నమోదు చేసి నిందితులను కోర్టులకు పంపుతున్నా అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. ఇప్పటికైనా అధికారులు పూర్తిస్థాయిలో నిఘా ఉంచితే బియ్యం అక్రమ రవాణాను అడ్డుకునే అవకాశం ఉంటుంది.

రహదారి నిర్మాణ పనుల పరిశీలన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులు త్వరగా పూర్తయ్యేలా దృష్టి సారించాలని రహదారులు భవనాలశాఖ ఎస్ఈ శ్రీనివాసమూర్తి చెప్పారు. రేపల్లె మండలం లక్ష్మీపురం నుంచి పెనుమూడి వరకు రూ.10.20 కోట్లతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు శుక్రవారం పరిశీలించారు. లక్ష్మీపురం నుంచి మోర్తోట లాకుల వరకు నిర్మించిన పనుల నాణ్యతను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మోర్తోట నుంచి పెనుమూడి వరకు ప్రధాన రహదారి పనులు సైతం సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. ఈఈ నళిని, డీఈ రాజేష్, ఏఈ విద్యాసాగర్ పాల్గొన్నారు.

సేవా సేతుకు స్పందన

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్లలో సేవా సేతు కార్యక్రమానికి అన్ని వర్గాల నుంచి స్పందన లభిస్తోందని కలెక్టర్ వినోద్ కుమార్ అన్నారు. చీరాల ఏపీ మోడల్ పాఠశాలకు సేవా సేతు కింద కలెక్టర్ చేతుల మీదుగా డీఈవో శ్రీనివాస్‌కు ఈఎస్ నరేష్ ఇన్సినిరేటర్ పరికరాన్ని శుక్రవారం అందజేశారు. ఆయన మాట్లాడుతూ సమాజ సేవ చేయాలనే భావన ఉన్నవారికి బాపట్ల సేవా సేతు చక్కని వేదికగా నిలుస్తోందన్నారు. దాతలు ముందుకు వచ్చి వెబ్‌సైట్లో సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన పరికరాలు పరిశీలించి అందజేయాలని కోరారు.

కుష్ఠువ్యాధి నివారణపై అవగాహన

ప్రదర్శనలో సర్పంచి, ఆశా కార్యకర్తలు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: కుష్ఠువ్యాధి నివారణ దినోత్సవం పురస్కరించుకొని ఆశా కార్యకర్తలు, సర్పంచి దారా కిరణ్మయి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. కుష్ఠువ్యాధి నివారణపై ప్రతిజ్ఞ చేయించారు. ఎవరికైనా అనుమానం ఉంటే ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందవచ్చని సూచించారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులపై దాడులకు నిరసన

మానవహారంగా ఏర్పడిన ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు, నాయకులు

కొల్లూరు, న్యూస్‌టుడే: ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ విద్యార్థులు మానవహారంగా ఏర్పడి నిరసన తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకుడు మనోజ్ మాట్లాడుతూ విద్యార్థుల నుంచి అదనంగా ఫీజులు వసూలు చేస్తున్న విషయమై ఎస్‌ఎఫ్‌ఐ విద్యార్థులు సంబంధిత యాజమాన్యాలను ప్రశ్నిస్తే దాడులు చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆ ఫీజులను తల్లిదండ్రులకు ఇప్పించాలి

బాపట్ల, న్యూస్‌టుడే: శ్రీవివేకానంద స్కూల్లో విద్యార్థుల నుంచి అక్రమంగా రూ.కోట్ల ఫీజులు వసూలు చేశారని ప్రశ్నించినందుకు ఎస్‌ఎఫ్‌ఐ నాయకులను అపహరించి దాడికి పాల్పడిన సంస్థ యాజమాన్యంపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఎం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమోహన్ డిమాండ్ చేశారు. పట్టణంలో సీపీఎం, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి వారి చిత్రపటాలను దహనం చేశారు. అక్రమంగా వసూలు చేసిన ఫీజులను ప్రభుత్వం తిరిగి రాబట్టి తల్లిదండ్రులకు ఇవ్వాలన్నారు.

మురుగు కదిలేదెలా!

కాలువలో గుర్రపుడెక్క

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 28వ వార్డు నుంచి రైలుపేట మీదుగా వెళ్లే వాడ పంట మురుగు కాలువలో గుర్రపుడెక్క పేరుకుపోయింది. పట్టణంలోని 21వ వార్డు నుంచి 28 వార్డులోని మురుగు ఈ కాలువలోకి చేరుతోంది. గతేడాది తుపానుల నేపథ్యంలో ఓల్డ్‌టౌన్ నుంచి బేతపూడి వరకు గుర్రపుడెక్కను తాత్కాలికంగా తొలగించారు. అధికారులు స్పందించి గుర్రపుడెక్కను పూర్తిగా తొలగించి సమస్య పరిష్కరించాలని పరిసర రైతులు కోరుతున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

మలుపులో కోతకు గురైన రహదారి

నగరం, న్యూస్‌టుడే: పెద్దవరం-కనగాల రహదారిలో గ్రామ శివారు చెరువు మలుపు వద్ద కోతకు గురైంది. ఈ మార్గంలో ఆర్టీసీతో పాటు పాఠశాలల బస్సులు, ద్విచక్ర వాహనాలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటాయి. మలుపు సమీపంలో రోడ్డు కోతకు గురవడంతో ప్రమాదం పొంచి ఉంది. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆరోగ్యానికి పొగ బెడుతున్నారు!

వెలువడుతున్న పొగ

బాపట్ల, న్యూస్‌టుడే: పంచాయతీల్లో ఘన వ్యర్థాల నిర్వహణ తీరు దారి తప్పుతోంది. వ్యర్థాల నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసి విక్రయించటం ద్వారా సంపద సృష్టి చేయాలని ప్రభుత్వం చెబుతోంది. వ్యర్థాల నిర్వహణలో విఫలమై గుట్టలుగా పేరుకుపోతున్నాయి. పంచాయతీ సిబ్బంది నిప్పంటించి చేతులు దులిపేసుకుంటున్నారు. పడమర బాపట్ల-వెదుళ్లపల్లి సరిహద్దుల్లో 216ఏ ఎన్‌హెచ్ వంతెన సమీపంలో వ్యర్థాల గుట్టకు శుక్రవారం నిప్పంటించగా మంటలు ఎగిసిపడి ఈ ప్రాంతమంతా పొగ కమ్ముకుంది. కాలుష్యంతో అటుగా వెళుతున్న వాహనదారులు ఉక్కిరిబిక్కిరి అయ్యారు.

పదో తరగతి విద్యార్థులకు ప్రేరణ తరగతులు



సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

అమృతలూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు విద్యార్థుల జీవితంలో ముఖ్యమైన దశ అని, రాబోయే 50 రోజులు ఒక లక్ష్యంతో, మనసును అదుపులో ఉంచుకుని చదవాలని సైకాలజిస్ట్ ప్రత్యూష సుబ్బారావు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం అమృతలూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు స్టైప్-మానవత టీం ఆధ్వర్యంలో మోటివేషన్ క్లాస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరీక్షలు సమయంలో విద్యార్థులు ఒత్తిడికి గురవకుండా రాయాలన్నారు. కార్యక్రమంలో అమృతలూరు ప్రధానోపాధ్యాయుడు నిరీక్షణరావు, గోవాడ ప్రధానోపాధ్యాయుడు శివశంకరరావు, మాజీ ఎంపీపీ మైనేని రత్నప్రసాద్, ఉప్పల సాంబశివరావు, మానవత టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సమ్మె విజయవంతం చేయాలి

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ ఈనెల 12న జరిగే సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక, రైతు సంఘాల నేతలు పిలుపునిచ్చారు. రేపల్లె సీఐటీయూ కార్యాలయంలో శుక్రవారం సీఐటీయూ, ఏఐటీయూసీ, ఏఐఎఫ్‌టీయూ (న్యూ), రైతు కూలీ సంఘం నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కల్పిస్తామని, నల్లచట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చి కేంద్రం మోసం చేసిందని మండిపడ్డారు. లేబర్‌కోడ్‌లను రద్దు చేసే వరకు పోరాడతామని హెచ్చరించారు. మణిలాల్, శోభారాణి, శ్రీనివాసరావు, బిక్షాలు, వాణి, ఈశ్వరరావు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ రైతు కూలి సంఘం మద్దతు

చెరుకుపల్లి , న్యూస్‌టుడే: లేబర్‌కోడ్‌లకు నిరసనగా ఈనెల 12న కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెకు ఏపీ రైతు కూలీ సంఘం పూర్తి మద్దతు ఇస్తుందని రైతు కూలీ సంఘం, ఏఐఎఫ్‌టీయూ (న్యూ) నాయకులు బొల్లిముంత సాంబశివరావు, మరివాడ వెంకట్రావు తెలిపారు. సమ్మెకు మద్దతు కోరుతూ శుక్రవారం వారు మండలంలో పర్యటించి కార్మిక సంఘ నాయకులతో సమావేశమయ్యారు.

నరేగాలో మార్పులు వద్దని వినతి

బాపట్ల, న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఎలాంటి మార్పులు చేయకుండా పాత విధానాన్నే కొనసాగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి సింగరకొండ అన్నారు. పీ-4 కార్యాలయంలో ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మను సీపీఐ నాయకులు శుక్రవారం కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఆయన మాట్లాడుతూ కూలీలకు ఏడాదికి 200 రోజుల పని దినాలు కల్పించాలని కోరారు. రోజుకు రూ.700 కూలీ చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లోనే స్థానికంగా ఉపాధి కల్పించి వలసలను అడ్డుకోవాలన్నారు.

శ్రీలక్ష్మి తిరుపతమ్మ తిరునాళ్ల

బాపట్ల, న్యూస్‌టుడే: పడమర పిన్నిబోయినవారిపాలెంలో శ్రీలక్ష్మి తిరుపతమ్మ గోపయ్య స్వామి తిరునాళ్ల శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ ప్రత్యేక పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మందులకు చోటేది.. రోగులకు వసతులేవి

న్యూస్‌టుడే, చుండూరు

గ్రామీణ పేదల వైద్యం కోసం ప్రభుత్వం రూ.లక్షలు వెచ్చించి మందులు సరఫరా చేస్తోంది. అయితే కొన్ని వైద్యశాలలో సరఫరా అయిన మందులను భద్రపరిచే అవకాశం లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితే చుండూరు ప్రాథమిక వైద్యశాలలో నెలకొంది. స్థానిక వైద్యశాలకు, 104 వైద్యసేవలకు, ఆయుర్వేద ఆసుపత్రికి ఇటీవల వైద్యశాఖ నుంచి మందులు సరఫరా అయ్యాయి. అయితే వాటిని భద్రపరచడానికి ఖాళీ లేకపోవడంతో ఆరుబయట వరండాలో నిల్వచేశారు. విలువైన మందుల విషయంలో అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రాథమిక వైద్యశాలలో నిత్యం 40 నుంచి 50 మంది రోగులు వస్తుంటారు. ఇక్కడ ఇద్దరు వైద్యులు పనిచేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా వైద్యశాలలో రోగులకు చికిత్స చేయడానికి సరైన వసతులు లేవు. వైద్యశాలలో ఉన్న సామగ్రిని సైతం గదుల్లో నిల్వ చేసుకునే అవకాశం లేదు. దీంతో వాటిని నడిచే ఆవరణలో ఉంచారు. దీనిపై వైద్యాధికారిణి ఇందిరా ప్రియదర్శిని మాట్లాడుతూ వైద్యశాలలో ఖాళీ లేకనే మందులు అలా ఉంచాల్సి వచ్చిందన్నారు. సమస్యను ఇప్పటికే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రపరుస్తామని చెప్పారు.

చుండూరు ప్రాథమిక వైద్యశాల ప్రాంగణంలో నిల్వచేసిన మందులు

ఉద్యోగాల పేరుతో మోసం.. న్యాయం చేయాలని విజ్ఞప్తి

బాపట్ల, న్యూస్‌టుడే: ఇద్దరికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పిస్తానని సాఫ్ట్‌వేర్ శిక్షణ సంస్థ నిర్వాహకురాలు కొల్లపూడి హారిక అనే మహిళ నమ్మించి మూడేళ్ల క్రితం రూ.11 లక్షలు వసూలు చేసి మోసానికి పాల్పడినట్లు ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు అప్పికట్లకు చెందిన లక్ష్మీనారాయణ దంపతులు శుక్రవారం ఫిర్యాదు చేశారు. పీ-4 కార్యాలయంలో ఎమ్మెల్యే ప్రజాదర్బార్ నిర్వహించి సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వేగేశనను కలిసిన బాధితులు మాట్లాడుతూ పిల్లలకు కొలువులు వచ్చి జీవితంలో స్థిరపడతారని నమ్మి అప్పులు చేసి అడిగినంత నగదు చెల్లించామన్నారు. ఉద్యోగాలు ఇప్పించ లేదు, కనీసం చెల్లించిన సొమ్ములు అయినా తిరిగివ్వాలని హారికను పలుమార్లు అడిగినా ఇస్తానని చెప్పి భర్త వెంకటేష్‌తో కలిసి హైదరాబాద్‌కు మకాం మార్చినట్లు తెలిపారు. చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె నుంచి నగదు ఇప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ తగిన చర్యలు చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానన్నారు. చుండూరుపల్లి నుంచి ములుకుదురు, మాచవరం, గుడిపూడిలకు చెందిన సాగుదారులకు ఉపయోగపడేలా రెండు కి.మీ. మేర డొంక మార్గంలో మెటల్ రోడ్డు వేయాలని వేగేశనను రైతులు కలిసి విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్యే స్పందిస్తూ ఉపాధి నిధులతో మెటల్ రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతానన్నారు.

గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

నిజాంపట్నం, న్యూస్‌టుడే: నిజాంపట్నం అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ పద్మావతి తెలిపారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థల్లో 4వ తరగతి చదివినవారు, 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. అభ్యర్థులు ఈ నెల19 లోపు సమీపంలోని అంబేడ్కర్ గురుకులంలోగానీ, దగ్గరలోని ఇంటర్నెట్ కేంద్రంలో గానీ రూ.100 చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

‘భక్తుల విరాళాలు పారదర్శకంగా ఖర్చు చేశాం’

బాపట్ల: భావనారాయణ స్వామి ఆలయ జీర్ణోద్ధరణకు భక్తులు ఇచ్చిన విరాళాలను పారదర్శకంగా ఖర్చు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. వైకాపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తమ హయాంలో ఆలయాన్ని జీర్ణోద్ధరణ చేసే అవకాశం రావటం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. మాకర్ల రామానుజ కూటమికి కొత్త భవనాన్ని నిర్మించి నెలకు రూ. రెండు లక్షల ఆదాయం వచ్చేలా చేశామని పేర్కొన్నారు. రామానుజ కూటమిని భావనారాయణ స్వామి ఆలయంలో విలీనం చేశామన్నారు. నిత్య పూజా కైంకర్యాలకు ఇబ్బంది లేకుండా నిధులు అందుబాటులో ఉంచామన్నారు. దాతల నుంచి విరాళాల రూపంలో రూ.2.34 కోట్లు అందినట్లు తెలిపారు. స్వామి, అమ్మవార్లకు రూ.1.11 కోట్ల విలువైన బంగారం, వెండి, ఇత్తడి ఆభరణాలు కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. దాతలు 200 గ్రాముల బంగారాన్ని అందజేశారన్నారు. కొత్త రథం నిర్మాణానికి రూ.13 లక్షలు చెల్లించామన్నారు. పాతబస్టాండ్ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి రూ.15 లక్షలు ఇచ్చినట్లు చెప్పారు. బాలాలయ ప్రతిష్ఠ, జీర్ణోద్ధరణ ఉత్సవాలు, పూజా కార్యక్రమాలకు రూ.80 లక్షలు ఖర్చు చేసినట్లు వివరించారు. విరాళాలను ఆడిట్ చేయంచామని, దాతలకు రసీదులు అందజేసినట్లు పేర్కొన్నారు. కమిటీ సభ్యులు నారాయణరెడ్డి, శ్రీనివాసరావు, భరద్వాజ పాల్గొన్నారు.

స్థల వివాదం.. మల్లె తోట తొలగింపు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: స్థల వివాదం కారణంగా మల్లె తోటలో మొక్కలు పీకేసిన సంఘటన చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ పరిధి తులసీనగర్‌లో చోటుచేసుకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మలకమ్మ తనకున్న స్థలంలోని 30 సెంట్లలో మల్లెతోట పెంచుకుని, మల్లెలు విక్రయించుకుంటూ జీవిస్తున్నారు. ఈమెకు తన భర్త అక్క అయిన కోటేశ్వరమ్మతో స్థల వివాదం ఉంది. ఈ నేపథ్యంలో తన తోటలో ఉన్న మొక్కలను కోటేశ్వరమ్మ తొలగించారంటూ మలకమ్మ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

పోలీసు సంరక్షణలో చిన్నారులు

వేటపాలెం, న్యూస్‌టుడే: చీరాల-వేటపాలెం బైపాస్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం తిరుగుతున్న ముగ్గురు చిన్నారులను గుర్తించిన ఎస్సై పి.జనార్దన్ వారితో మాట్లాడగా జ్యోతి, చందన, మిధున్ అని పేర్లతో సహా కుటుంబ వివరాలు చెప్పారు. నెల్లూరు హోం నుంచి పారిపోయి వచ్చినట్లు ఎస్సైకి తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వేటపాలెం పోలీసుల సంరక్షణలో ఉన్నారు. వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని చెప్పారు.

చేనేత కార్మికులపై ప్రభుత్వం నిర్లక్ష్యం

గోడ పత్రికలు ఆవిష్కరిస్తున్న చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నేతలు

పేటేరు (రేపల్లె అర్బన్), న్యూస్‌టుడే: చేనేత కార్మికులను రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రాష్ట్ర చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు విమర్శించారు. ఈనెల 22న జరిగే చలో మంగళగిరి చేనేత గర్జన విజయవంతం చేయాలని రేపల్లె మండలం పేటేరులో శుక్రవారం గోడపత్రికలు ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం నేతన్న భరోసా పథకం కింద రూ.25 వేలు, నెలకు 200 యూనిట్ల విద్యుత్తు పథకం అమలు చేయడం లేదన్నారు. ఉపాధి కోల్పోతున్న కార్మికులకు రూ.10వేల చొప్పున రెండు నెలలు అందించాలన్నారు. సహకార సంఘాలకు చెల్లించాల్సిన రూ.203 కోట్లు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత గర్జనకు పెద్దఎత్తున కార్మికులు తరలిరావాలని కోరారు. మర్రివాడ వెంకట్రావు, మురుగుడు సత్యనారాయణ, గొట్టుముక్కల బాలాజీ, పట్టెంశ్రీనివాసరావు, పార్వతి, సుజాత, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

చుండూరు ఎస్సైగా చంద్రావతి

చుండూరు, న్యూస్‌టుడే: చుండూరు ఎస్సైగా చంద్రావతి శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. ఈమె బాపట్ల ఎస్పీ కార్యాలయంలోని స్త్రీ శక్తి బృందంలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై రఫీ ఏడాది క్రితం బదిలీపై వెళ్లారు. అప్పటి నుంచి ఇక్కడ ఆ పోస్టు ఖాళీగా ఉంది. ఎట్టకేలకు ఉన్నతాధికారులు భర్తీ చేశారు.

అమృతలూరు ఎస్సైగా ..

ఎస్సై సుమన్

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరు నూతన ఎస్సైగా సుమన్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన బాపట్ల టౌన్ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ బదిలీపై వచ్చారు. ఇదివరకు ఇక్కడ పనిచేసిన ఎస్సై రవితేజ వీఆర్‌కు వెళ్లారు.

(c) eenadu

చీరాల
• చీరాల • పర్చూరు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 915484713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? మున్నంవారిపాలెం పరిధిలోని రాజమాత కాలనీలోనూ, కొత్తపాలెం పరిధిలోని భాగ్యనగర్ తూర్పు వీధిలోనూ వీధి దీపాలు వెలగడం లేదు. సమస్యను పరిష్కరించగలరు.
- సుబ్బారావు, శ్రీనివాసరావు ✔ ఆ ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో వీధి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
- కొండూరి సునీత, మున్నంవారిపాలెం, ఆర్.వర్ధని, కొత్తపాలెం గ్రామ కార్యదర్శులు - న్యూస్‌టుడే, చినగంజాం

స్పందన: కాలువలు శుభ్రం.. పర్చూరు: మండల పరిధి రమణాయపాలెంలోని సైడ్ కాలువల్లో మురుగు నీరు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో స్థానికులు ఈనెల ఒకటో తేదీన సమస్యను 'మేమున్నాం...మీకు తోడుగా' దృష్టికి తీసుకురాగా వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు శుక్రవారం కాలువలను శుభ్రపరిచి బ్లీచింగ్ చల్లించారు.

చిన్నారులతో కలిసి భోజనం చేస్తున్న సత్యసాగర్

విద్యార్థుల విద్య సామర్థ్యాలు పరిశీలన

మార్టూరు, న్యూస్‌టుడే: మార్టూరులోని ఎంపీపీ పాఠశాల, క్వారీ గుంటల పాఠశాలను శుక్రవారం సమగ్రశిక్ష జిల్లా ఎ.ఎల్.ఎస్ కో-ఆర్డినేటర్ వి.సత్యసాగర్ తనిఖీ చేశారు. రికార్డులు పరిశీలించి, మధ్యాహ్న భోజనాన్ని రుచిచూసి, సంతృప్తి వ్యక్తం చేశారు. 75 రోజుల జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని సూచించారు. సీజనల్ వసతి గృహాల ప్రతిపాదనలు, విద్యార్థుల రవాణా భత్యం ప్రతిపాదనలతో ఎంఈవో కార్యాలయంలో సిబ్బందితో చర్చించారు. సీఆర్ఎంటీ రామారావు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీరాల, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 9గంటల నుంచి 12 వరకు పాతచీరాల ప్రాంతంలో విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ బి.శంకర్ తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

అనుమతి లేకుండా ఇసుక తరలింపు

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను ఈపూరుపాలెం పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. బోయినవారిపాలెం ఇసుక క్వారీ నుంచి తోటవారిపాలెం గ్రామానికి తరలిస్తుండగా గుర్తించిన వీఆర్వో జానకి ఇచ్చిన ఫిర్యాదు మేరకు.. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

9న రెవెన్యూ క్లినిక్‌కు ఆర్డీవో రాక

ఇంకొల్లు, న్యూస్‌టుడే: రెవెన్యూ కార్యాలయంలో ఈనెల 9న నిర్వహించనున్న రెవెన్యూ క్లినిక్‌లో చీరాల ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు హాజరుకానున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. సమస్యలు ఆర్డీవోకు వివరించి పరిష్కారం పొందాలనుకునేవారు వినతిపత్రం రూపంలో అందజేయాలన్నారు. సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని చెప్పారు.

వ్యాసరచన, ఉపన్యాస పోటీల విజేతలు వీరే

ఇంకొల్లు, న్యూస్‌టుడే: ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్టు సెంటర్ 35వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రతిభ పోటీల విజేతలను సెంటర్ అధ్యక్షుడు సత్యనారాయణ ప్రకటించారు. 6, 7వ తరగతులకు నిర్వహించిన వ్యాసరచనలో ఎస్.ఆకాష్య (బూదవాడ), లిఖిత(ఇంకొల్లు), నాగలక్ష్మి (కొండమంజులూరు) మొదటి మూడు బహుమతులు గెలుచుకున్నారన్నారు. ఉపన్యాస పోటీలో సుధీప మోహన్ (ఇంకొల్లు), సుగంధిని(బూదవాడ), నిహారిక (ఇంకొల్లు), 8, 9, 10 తరగతులకు నిర్వహించిన ఉపన్యాస పోటీలో జాకబ్ జపానియా శాస్త్రి (కొండమంజులూరు), లక్ష్మిశ్రీ(ఇంకొల్లు), హరిణి (బూదవాడ), వ్యాసరచనలో కావ్యశ్రీ(చందలూరు), నిఖిల(బూదవాడ), వైష్ణవి (కొండమంజులూరు) మొదటి మూడు స్థానాల్లో నిలిచారని వివరించారు. వీరికి ఈనెల 8న జరిగే వార్షికోత్సవ సభలో బహుమతులు అందజేస్తారని చెప్పారు.

మట్టి నమూనాల సేకరణపై శిక్షణ

పర్చూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో భాగంగా పంట పొలాల్లో మట్టి నమూనాలు సేకరించే విధానాలపై శుక్రవారం పర్చూరు మండలంలోని ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ప్రకృతి వ్యవసాయం జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ జె.మోహన్ హాజరై మట్టి నమూనాల సేకరణ, భూసార పరీక్షల ప్రాధాన్యం, పంటల్లో చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలపై సిబ్బంది సూచనలు చేశారు. సిబ్బంది అప్పారావు పాల్గొన్నారు.

పరీక్షల సమయం... ఆరోగ్యం భద్రం

నాగులపాలెం(పర్చూరు), మార్టూరు, న్యూస్‌టుడే: పరీక్షల సమయం వచ్చేసింది. ఏడాదిగా చదివిన తీరు ఒకటైతే.. ఈ సమయంలో అభ్యాసమే విద్యార్థి భవిష్యత్తుకు కీలకం కానుందని విద్యావేత్తలు చెబుతున్నారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పది, ఇంటర్ చదివే విద్యార్థుల కోసం 100 రోజుల ప్రణాళికను అమలుచేసి, ప్రత్యేక తరగతులు నిర్వహిస్తోంది. ఇంటర్ పరీక్షలు ఈనెల 23నుంచి, పదో తరగతి వచ్చేనెల 16 నుంచి ప్రారంభంకానున్నాయి. పరీక్షల సమయం దగ్గరపడే కొద్దీ పిల్లలు ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉండటంతో నిపుణులు చేస్తున్న పలు సూచనలను తల్లిదండ్రులు పాటించి, తమ బిడ్డలను పరీక్షలకు సంసిద్ధం చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది.

వ్యాయామం, పౌష్టికాహారంపై దృష్టి

పరీక్షల సమయంలో విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది. రాత్రి వేళ ఎక్కువగా చదవడం వల్ల నీరసానికి గురై, చదువుపై దృష్టికి సారించలేని పరిస్థితి వస్తోంది. ఈ సమయంలో వారి ఆహారంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. ఒకేసారి కాకుండా ప్రతి మూడు, నాలుగు గంటలకు ఒకసారి ఆహారం అందించాలి. తద్వారా మెదడుకు సరైన పోషకాలు అందుతాయి. ప్రతి రోజూ ఉదయం నిద్ర లేవగానే 15నుంచి 30 నిమిషాల పాటు వ్యాయామం, ధ్యానం చేయడం ద్వారా రక్త సరఫరా మెరుగుపడి చలాకీగా ఉంటారు. ఒకేచోట కూర్చుని చదవడంతో నడుంనొప్పి వచ్చే అవకాశాలు ఉండటంతో ప్రతి మూడు, నాలుగు గంటలకు ఒకసారి 10 నిమిషాలపాటు బ్రేక్ తీసుకుని నడవాలి. రోజుకు 8 గంటలపాటు నిద్రపోయేలా చూడాలి.

నాగులపాలెంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో చదువుతున్న బాలికలు

తేలికపాటివి అందించాలి

ఉదయం అల్పాహారంగా తేలికపాటి ఇడ్లీ, దోశ, పాలు, కోడిగుడ్లు ఇవ్వాలి. పరీక్షల కాలం ముగిసే వరకు మాంసాహారంతో పాటు మసాలాలు, నూనెల ఆహార పదార్థాలకు దూరంగా ఉండాలి. పీచు పదార్థాలు, వాల్‌నట్స్, కార్బోహైడ్రేట్స్‌తో కూడిన పదార్థాలను రోజుకు రెండు నుంచి మూడు సార్లు అందించాలి. నీరు ఎక్కువగా తాగేలా చూడాలి.

ప్రత్యేక దృష్టి సారించాలి

పరీక్షల సమయంలో టీవీలు, సామాజిక మాధ్యమాలు, సినిమాలు, ఫోన్లకు దూరంగా ఉంచాలి. తల్లిదండ్రులు తమ బిడ్డలు చదువుతున్న తీరుపై ఉపాధ్యాయులతో మాట్లాడి, ఏయే పాఠ్యాంశాల్లో వెనుకబడి ఉన్నారో తెలుసుకుని వాటిపై పట్టుసాధించేలా చర్చించాలి. తల్లిదండ్రులు ఏ చిన్న సమయం దొరికినా వారితో మాట్లాడి ధైర్యాన్ని నింపితే ఉత్తమ ఫలితాలు సాధించే అవకాశం ఉంటుంది.

ఇంటర్ విద్యార్థులు

	బాలురు	బాలికలు	మొత్తం
మొదటి సంవత్సరం	4619	5125	9744
రెండో సంవత్సరం	4860	4428	9288

10వ తరగతి విద్యార్థులు
బాలురు-7977 మంది, బాలికలు-7967, మొత్తం-15,944

ఖాళీ కడుపుతో పంపొద్దు: ఎం.గౌతమ్, వైద్యాధికారి, చెరుకూరు పీహెచ్‌సీ

తల్లిదండ్రులు తమ పిల్లలను ఖాళీ కడుపుతో పాఠశాలలకు పంపవద్దు. అలా పంపితే నీరసించి చదువుపై దృష్టి సారించలేరు. పరీక్షల సమయంలో ఏదొక పండు తినేలా చూడాలి. దీంతో ఎక్కువసేపు కూర్చుని పరీక్ష రాసే అవకాశం ఉంటుంది. ఆరోగ్య సూత్రాలు పాటించడంతో ఏకాగ్రత పెరుగుతోంది.

పార్టీ బలోపేతానికి కృషి చేయండి

చీరాల, న్యూస్‌టుడే: చీరాలలో జనసేన పార్టీని బలోపేతం చేసేందుకు నాయకులు కృషిచేయాలని ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్ పి.విజయ్‌కుమార్ అన్నారు. శుక్రవారం వ్యక్తిగత పనిమీద చీరాల వచ్చిన ఆయనను పార్టీ నాయకులు గూడూరి శివరామప్రసాద్ మరికొందరు కలిశారు. ఈసందర్భంగా స్థానికంగా పార్టీ పరిస్థితులను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. విజయ్‌కుమార్ మాట్లాడుతూ త్వరలో అన్ని స్థాయిల్లో కమిటీల నిర్మాణం జరుగుతుందని చెప్పారు.

వసతి గృహానికి సీలింగ్ ఫ్యాన్లు వితరణ

వేటపాలెం, న్యూస్‌టుడే: బాపట్ల సేవాసేతు అనే కార్యక్రమంలో భాగంగా కలెక్టరు పిలుపు మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలకు డీఆర్‌డీపీ పీడీ సింగయ్య శుక్రవారం రాత్రి 20 సీలింగ్ ఫ్యాన్లు అందజేశారు. ఎంపీడీవో రాజేష్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో వెంకటేశ్వరరావు, ఏపీఎం అంజిబాబు, సురేష్, సీసీలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే ఆరోగ్య చీరాల

చీరాల, న్యూస్‌టుడే: ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకున్నట్లే బయట పరిసరాలు పరిశుభ్రంగా ఉంచినపుడే రోగాలు దూరమై ఆరోగ్య చీరాల సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఎం.ఎం.కొండయ్య పేర్కొన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద జరిగిన స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్రలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు రిక్షా బళ్లను ఎమ్మెల్యే అందజేశారు. అదేవిధంగా ప్రజాదర్బార్‌లో అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. డీఎల్‌పీవో పద్మావతి, తహసీల్దార్ గోపికృష్ణ, ఎంపీడీవో విజయశ్రీ, సుబ్బయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ✦ ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా ప్రభుత్వ వైద్యశాలలో వాడరేవు రామానంద ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. పేద విద్యార్థులకు చెక్కులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజసేవలో అరుణానందస్వామి సేవలు అభినందనీయమన్నారు. అనంతరం ఎమ్మెల్యే, అధికారులు ప్రభుత్వ ఆసుపత్రిలో క్రిటికల్ కేర్ యూనిట్ నిర్మాణ పనులు పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలు పాటించాలని, నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అరుణానందస్వామి, వైద్యశాల పర్యవేక్షకుడు డాక్టర్ పి.శ్రీకాంత్, ఆర్ఎంవో హరిబాబు పాల్గొన్నారు. ✦ వైకాపాకు చెందిన 28వ వార్డు కౌన్సిలర్ కీర్తి వెంకటరావు ఆధ్వర్యంలో పలువురు నాయకులు తెదేపాలో చేరారు. ఈసందర్భంగా పట్టణంలో ప్రదర్శన ఏర్పాటు చేశారు. పోలేరమ్మ గుడి వద్ద జరిగిన సభలో ఎమ్మెల్యే వారికి పసుపు కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. మహేంద్రనాథ్, నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహార కిట్ల పంపిణీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కొండయ్య, అరుణానందస్వామి

ప్రభుత్వానికి తరగతి గదులు అప్పగింత

పర్చూరు: పర్చూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో బోర్డు ఎలిమెంటరీ స్కూల్ కమిటీ ఆధ్వర్యంలో రూ.30 లక్షలతో నిర్మించిన నాలుగు తరగతి గదులను ప్రభుత్వానికి అప్పగిస్తూ కమిటీ సభ్యులు శుక్రవారం పత్రాలు అందజేశారు. బాపట్లలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో డీఈవో డి.శ్రీనివాస్‌ను కమిటీ సభ్యులు కలిసి పత్రాలు అందించారు. ఈసందర్భంగా కమిటీ సభ్యులు కృష్ణంశెట్టి రామకోటేశ్వరరావు, కార్యదర్శి కాసా అజయలు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలను అప్‌గ్రేడ్ చేయడంతో విద్యార్థుల సౌకర్యార్థం తరగతి గదులు నిర్మించామని, ఇటీవల ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చేతులమీదుగా ప్రారంభించినట్లు చెప్పారు. విద్యాశాఖతో పాటు పంచాయతీ అధికారులకు భవనాలు అప్పగించినట్లు తెలిపారు. హెచ్ఎం ఎం.నాగిరెడ్డి, ఉపాధ్యాయుడు వై.సుబ్బారావు పాల్గొన్నారు.

డీఈవోకు పత్రాలు అందజేస్తున్న బోర్డు ప్రాథమిక పాఠశాల కమిటీ సభ్యులు

పగలూ.. వెలుగులే!

మండలంలోని పూనూరులో వీధి దీపాలు నిత్యం వెలుగుతూనే ఉంటున్నాయి. స్థానిక వేణుగోపాలస్వామి ఆలయం వెనుక భాగాన ఏర్పాటుచేసిన కరెంటు స్తంభానికి ఉన్న ఎల్ఈడీ వీధిలైటు శుక్రవారం పగలు వెలుగుతూనే ఉంది. దీంతో పాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ ఇదే పరిస్థితి ఉందని గ్రామస్థులు తెలుపుతున్నారు. వీటిని రాత్రిపూట వెలిగేలా పాలకులు, అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేస్తున్నారు.
– న్యూస్‌టుడే పూనూరు (యద్దనపూడి)

వ్యర్థాలకు నిలయంగా దండుబాట

పట్టణ పరిధి కొత్తపాలెం సమీపంలోని దండుబాట ప్రాంతాలు వ్యర్థాలకు నిలయంగా మారాయి. ఇక్కడ చెత్త, ఇతర వ్యర్థాలను రోడ్డుకు ఇరువైపులా పెద్దఎత్తున వేయడంతో నిండిపోయి దుర్వాసన వెదజల్లుతోంది. దీనికి తోడు వీటికి నిప్పంటించడంతో దట్టంగా పొగ కమ్ముకుంటోంది. ఫలితంగా అటువైపు వెళ్లే వాహన చోదకులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు దండుబాటశివారుపై ప్రత్యేకంగా దృష్టి సారించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తిచేస్తున్నారు.
– న్యూస్‌టుడే, పేరాల

కాలువలు.. లేవు ఆనవాళ్లు!

ఇంకొల్లు, న్యూస్‌టుడే: కోటపాడు మేజరు పావులూరు మైనరులోని సబ్ మైనరు కాలువలో పూడిక పేరుకుపోయి ఆనవాళ్లు కనిపించడంలేదు. పావులూరు మైనరులోని 11 కిలో మీటర్ల మేర పలు చిన్న కాలువలు ఉన్నాయి. 1969లో ఏర్పాటు చేసిన కాలువల ఆయకట్టుకు పూర్తిగా నీరందక పూడిపోయాయి. ముఖ్యంగా ఇంకొల్లు నరెడ్డివారి కాలువ ద్వారా రెండో చెరువుకు నీరందాలి. ముప్పవరం, పాతచెన్నై రహదారులు దాటి కడవకుదురు రోడ్డు వరకు ఉన్న కాలువలో ప్రస్తుతం ముప్పవరం రోడ్డు వరకు మాత్రమే సాగునీరు అరకొరగా అందుతోంది. అక్కడ నుంచి పూర్తిగా పూడిపోయింది. కొన్నిచోట్ల ఆక్రమణలు చోటుచేసుకున్నాయి. రెండు దశాబ్దాలుగా పాతచెన్నై రహదారి దాటి నీరు దిగువకు ప్రవహించలేదు. కాలువకు మరమ్మతులు చేపడితే ఆరుతడి పంటలు వేసుకుంటామని ఈ ప్రాంత రైతులు సాగర్ అధికారులకు, సాగునీటి సంఘ ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.

ఇంకొల్లు సబ్ మైనరు పరిస్థితి ఇదీ..

బైక్‌ల చోరీ కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం: మోటారు సైకిళ్ల దొంగతనం చేసినట్లు నమోదైన కేసులో నిందితుడు చీరాల మండలం ఈపూరుపాలేనికి చెందిన ఉయ్యూరు మణికంఠకు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వర్లు శుక్రవారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. మణికంఠ కొత్తపాలెం మండలం అల్లూరులో 2025 జనవరి 1న ఇంటి ముందు నిలిపి ఉంచిన పి.రామకృష్ణారెడ్డి మోటారు సైకిల్‌ను చోరీ చేశాడు. జులై 31న అదే గ్రామంలో కె.వెంకటనారాయణ ద్విచక్ర వాహనాన్ని అపహరించాడు. నిందితుడి వద్ద చోరీ సొత్తు గుర్తించిన చీరాల పోలీసులు అతడ్నిఅదుపులోకి తీసుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. చీరాల పోలీసుల సమాచారం మేరకు.. కొత్తపట్నం పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు. కేసు విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువైనందున ఏడాది జైలు శిక్ష విధించారు.

దుస్తులు అపహరించి.. పారిపోతూ..

అద్దంకి: వస్త్ర దుకాణంలో జరిగిన చోరీపై ప్రకాశం జిల్లా అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు.. చీరాలకు చెందిన ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఓ ఆటోలో అద్దంకి వచ్చారు. అక్కడి కుమ్మరేశ్వర ఆలయ సమీపంలోని ఓ వస్త్ర దుకాణంలో దుస్తులు చోరీ చేసి ఆటోలో పరారవుతుండగా, దుకాణ యజమాని గుర్తించారు. వారు ప్రయాణిస్తున్న ఆటో సమీపంలోని నూడిల్ బండిని ఢీకొని నిలిచిపోగా, వస్త్రదుకాణ యజమాని ఒకరిని పట్టుకోగా, మిగిలిన వారు పరారయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చీరాలకు చెందిన నిందితుడు కె.మధుని అదుపులోకి తీసుకుని ఆటో, దుస్తులు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు.

పట్టించుకోకపోతే.. శిథిలమే

న్యూస్‌టుడే, చీరాల అర్బన్

పట్టణంలోని ముక్కోణపు పార్కు సమీపంలో డ్రెయినేజీ శాఖ అతిథి గృహం నిర్మించి ఐదు దశాబ్దాలు దాటింది. ఆ రోజుల్లో ఇది ఒక్కటే ప్రభుత్వ తరఫున అతిథి గృహం కావడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు ఎవరు వచ్చినా ఇక్కడే బస చేసేవారు. ప్రస్తుతం భవనం గోడల్లో మొక్కలు పెరిగాయి. శ్లాబు సైతం దెబ్బతింటోంది. ఒకప్పుడు దీని నిర్వహణ కోసం ముగ్గురు వాచ్‌మెన్‌లు ఉండేవారు. వీరిలో ఇద్దరు ఉద్యోగ విరమణ చేయగా మరొకరు రెండేళ్ల క్రితం మృతి చెందారు. ఆనాటి నుంచి వాచ్‌మెన్‌ని నియమించలేదు. ఫలితంగా నిర్వహణ లేక చుట్టుపక్కల పిచ్చిమొక్కలు పెరిగాయి. ఇప్పటికైనా దీనికి మరమ్మతులు చేసి వాచ్‌మెన్‌ను నియమిస్తే అందరికి ఉపయోగకరంగా ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఈ దిశగా అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది.

అతిథి గృహం

శుద్ధ జల కేంద్రం వద్ద మోహనరావు, ఎంఈవో వస్రాం నాయక్

గ్రామీణ బాలల అభ్యున్నతే ఎఫర్ట్ లక్ష్యం

కోలలపూడి, ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: గ్రామీణ బాలల అభ్యున్నతే లక్ష్యంగా ఎఫర్ట్ సేవా సంస్థ పనిచేస్తోందని, పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేస్తున్నట్లు సంస్థ సంచాలకుడు జాష్టి వెంకట మోహనరావు తెలిపారు. శుక్రవారం ఎఫర్ట్, ఏకం (అమెరికా సంస్థ) సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శుద్ధజల పథకాలను ఎంఈవో వస్రాం నాయక్‌తో కలిసి మోహనరావు ప్రారంభించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభ్యసిస్తున్న పేదింటి బాలలకు స్వచ్ఛ జలాలు అందించాలనే లక్ష్యంతో కోలలపూడి, ఇసుకదర్శి ఉన్నత పాఠశాలల్లో ఈ ప్లాంట్లను సమకూర్చామన్నారు. సర్పంచి మోరపాకుల సతీష్, తాటి నాగేశ్వరరావు, ఉప సర్పంచి పాలెపు రాంబాబు, మురకొండ ఈశ్వరప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

క్యాంపు కార్యాలయంలో పత్రాన్ని అందజేస్తున్న హరిబాబు

వైద్య ఖర్చులకు రూ.12 లక్షల ఎల్వోసీ అందజేత

ఇసుకదర్శి (మార్టూరు), న్యూస్‌టుడే: అత్యవసర చికిత్స కోసం ప్రభుత్వం మంజూరుచేసిన రూ.12 లక్షల ఎల్వోసీ పత్రాన్ని ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం తెదేపా సీనియర్ నేత కామేపల్లి హరిబాబు అందజేశారు. ఇంకొల్లు మండలం దుద్దుకూరుకు చెందిన ఎం.ప్రసాద్‌కి కార్పొరేట్ వైద్యం అత్యవసరం కావడంతో ఎమ్మెల్యే ఏలూరి సిఫార్సు మేరకు నిధులు మంజూరుచేశారన్నారు. బాధిత కుటుంబానికి సంబంధిత పత్రాన్ని అందజేశారు. బి.అఖిల్ పాల్గొన్నారు.

మహా శివరాత్రి తిరునాళ్లకు రండి

చినగంజాం, న్యూస్‌టుడే: చినగంజాం మండలంలోని సోపిరాల శివాలయం వద్ద ఈ నెల 15న జరిగే మహాశివరాత్రి తిరునాళ్లకు రావాలని పర్చూరు శాసనసభ్యుడు ఏలూరి సాంబశివరావును ఆ ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ టీఎస్ఆర్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు తాడేపల్లిలోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి ఆహ్వానించారు. అలాగే చినగంజాం ఎత్తిపోతల పథకానికి ప్రస్తుతం ఇస్తున్న విద్యుత్తు సరఫరా వేళలను మార్చి ఉదయం 6 నుంచి రాత్రి 10 గంటల వరకు ఇవ్వాలని గ్రామ పెద్దలు వినతిపత్రం అందజేశారు. సోపిరాలలోని పోలేరమ్మ గుడి వద్ద నుంచి 216 జాతీయ రహదారి వరకు ఉన్న గ్రావెల్ రహదారిని డబుల్ రోడ్డుగా అభివృద్ధి చేయాలని మరో వినతిపత్రం అందించారు. చినగంజాంను ఆదర్శంగా చేస్తానని ఏలూరి చెప్పారు. అందులో భాగంగా చీరాల-ఒంగోలు పట్టణాలకు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డును వెడల్పు చేసి, మధ్యలో డివైడర్‌ను ఏర్పాటుచేసి అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఎమ్మెల్యే వారికి వివరించారు. ఉప సర్పంచి చెరుకూరి రాఘవయ్య, పెద్దలు తుమ్మలపెంట సీతయ్య, తుమ్మలపెంట జయరావు, పల్లపోలు రవికుమార్, నరహరి శ్రీనివాసరావు, వుల్చి అంజినాయుడు, సంధు శ్రీనివాసరావు, ఏవీ సుబ్బారావు, ప్రసాద్, హరినాథ్ పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్, ఎస్పీ ఉమామహేశ్వర్, చీరాల డీఎస్పీ మొయిన్‌లను కలిసి ఆహ్వానించినట్లు ఛైర్మన్ ఆంజనేయులు తెలిపారు.

ఎమ్మెల్యే ఏలూరిని ఆహ్వానిస్తున్న శివాలయం అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆంజనేయులు, గ్రామ పెద్దలు

కార్యాలయంలో వెంకట్‌కి వినతిపత్రం అందజేస్తున్న సంఘ నేతలు రోశయ్య, శ్రీనివాసరావు తదితరులు

త్వరితగతిన బకాయిల విడుదలకు వినతి

మార్టూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనుదారులకు రావాల్సిన బకాయిలను త్వరితగతిన విడుదల చేయాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కె.రోశయ్య కోరారు. శుక్రవారం మార్టూరులో ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాసరావు మాట్లాడారు. రాబోయే రాష్ట్ర బడ్జెట్‌లో ఈ అంశాన్ని ప్రజాప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వెంటనే విడుదల చేసేలా ప్రత్యేక శ్రద్ధ చూపి న్యాయం చేయాలని విజ్ఞప్తిచేశారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ సూచనల మేరకు ఇసుకదర్శిలోని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు క్యాంపు కార్యాలయంలో ఏలూరి ప్రతినిధి కొమ్మినేని వెంకట్‌కి వినతిపత్రం అందజేశారు. చిలకలూరిపేటలో రాష్ట్ర మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రతినిధికి వినతిపత్రం ఇచ్చినట్లు రోశయ్య, శ్రీనివాసరావు వెల్లడించారు. వారివెంట ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడు మారుతీప్రసాద్, సుబ్బారావు, యరాంరెడ్డి, దుర్గారావు, సింగారెడ్డి ఉన్నారు.

చీరాలలో 'మహా పాపం నిజం..'

చీరాల అర్బన్: తిరుపతి లడ్డూ తయారీలో వైకాపా పెద్దలు కల్తీ నెయ్యి వినియోగించారంటూ చీరాలలో శుక్రవారం సాయంత్రం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'మహా పాపం నిజం...' 68.17 లక్షల కిలోల కల్తీ నెయ్యి.. అది నెయ్యే కాదనే ఫ్లెక్సీని గడియారస్తంభం కూడలిలో ఏర్పాటు చేశారు. కొంత సమయం తరువాత అక్కడికి వైకాపా నాయకులు చేరుకుని ఫ్లెక్సీని పక్కన పెట్టి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లకార్డులతో నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి రావడంతో వారు వెళ్లిపోయారు. ఈ సమయంలో గుర్తు తెలియని వ్యక్తి ఒకరు ఫ్లెక్సీని తీసుకెళ్లి పక్కనే ఉన్న ఆలయం గోడ వద్ద పెట్టారు. దీన్ని గమనించిన పోలీసులు స్థానిక పోలీసు స్టేషనుకు తీసుకెళ్లారు. ఆ తరువాత మళ్లీ తెదేపా నేతలు కొందరు స్టేషనులోకి వెళ్లి దాన్ని తీసుకొచ్చి, మొదట ఎక్కడ కట్టారో మళ్లీ అక్కడే ఫ్లెక్సీని ఏర్పాటు చేశారు.

స్థల వివాదం.. మల్లె తోట తొలగింపు

చీరాల గ్రామీణం: స్థల వివాదం కారణంగా మల్లె తోటలో మొక్కలు పీకేసిన సంఘటన చీరాల మండలం కావూరివారిపాలెం పంచాయతీ పరిధి తులసీనగర్‌లో చోటుచేసుకుంది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మలకమ్మ తనకున్న స్థలంలోని 30 సెంట్లలో మల్లెతోట పెంచుకుని, మల్లెలు విక్రయించుకుంటూ జీవిస్తున్నారు. ఈమెకు తన భర్త అక్క అయిన కోటేశ్వరమ్మతో స్థల వివాదం ఉంది. ఈ నేపథ్యంలో తన తోటలో ఉన్న మొక్కలను కోటేశ్వరమ్మ తొలగించారంటూ మలకమ్మ శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

పోలీసుల సంరక్షణలో చిన్నారులు

వేటపాలెం: చీరాల-వేటపాలెం బైపాస్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం తిరుగుతున్న ముగ్గురు చిన్నారులను గుర్తించిన ఎస్సై పి.జనార్దన్ వారితో మాట్లాడగా జ్యోతి, చందన, మిధున్ అని పేర్లతో సహా కుటుంబ వివరాలు చెప్పారు. నెల్లూరు హోం నుంచి పారిపోయి వచ్చినట్లు ఎస్సైకి తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వేటపాలెం పోలీసుల సంరక్షణలో ఉన్నారు. వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని చెప్పారు.

దాడిపై కేసు నమోదు

మార్టూరు, న్యూస్‌టుడే: తనపై అల్లుడు, అతని తండ్రి దాడి చేసి గాయపరిచారంటూ దేవరకొండ వెంకటేశ్వర్లు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు మార్టూరు పోలీసులు తెలిపారు. ప్రకాశం జిల్లా చీమకుర్తి ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు కొంతకాలంగా మండలంలోని కోలలపూడిలో బాతులు మేపుకొంటూ జీవిస్తున్నారు. గురువారం రాత్రి తన అల్లుడు పాలపర్తి సుధాకర్, అతని తండ్రి వేణు తన వద్దకు వచ్చి నగదు ఇవ్వాలని కోరారని, తాను తిరస్కరించడంతో గొడవ జరిగిందన్నారు. దీంతో తనపై గడ్డపారతో దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడికి సమస్యను వివరిస్తున్న బాధితులు

సొసైటీ అక్రమాలపై నిగ్గు తేల్చాలి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఐఎల్‌టీడీ స్టాఫ్- కోపరేటివ్ ఇండస్ట్రియల్ హౌస్ కన్‌స్ట్రక్షన్ సొసైటీకి సంబంధించి కొత్తపేటలో ఉన్న భూములను అన్యాక్రాంతం చేసి రూ.కోట్లు దోచుకున్న అధ్యక్షుడు తక్కెళ్లపాటి చిన వెంకటేశ్వర్లుపై తక్షణమే విచారణ జరిపించి, అక్రమాలు నిగ్గు తేల్చాలని సభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం తెదేపా అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడిని కలిసి బాధితులు సమస్యను విన్నవించారు. సొసైటీకి చెందిన స్థలాన్ని ఇటీవల బినామీలు, అనర్హులకు రిజిస్ట్రేషన్ చేశారని... వాటిని వెంటనే రద్దు చేయాలన్నారు. దీనిపై పూర్తిస్థాయి విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని మహేంద్రనాథ్ ఆర్డీవోకి వివరించారు. కోటి సుధ, చింతా శ్రీనివాసరావు, మొగిలి బాబ్జి, కందుల రవి, సీహెచ్.సురేష్ పాల్గొన్నారు.

ఉన్నతాధికారుల నుంచి ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న కార్యదర్శి కోటేష్‌కృష్ణ

ఆదిపూడి కార్యదర్శికి ప్రశంసాపత్రం

కారంచేడు, న్యూస్‌టుడే: మండల పరిధి ఆదిపూడి పంచాయతీ కార్యదర్శి లింగిశెట్టి కోటేష్‌కృష్ణ పంచాయతీలో ప్రజలకు అందిస్తున్న సేవలను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖాధికారులు అభినందించారు. గురువారం జిల్లా కేంద్రమైన బాపట్లలో జరిగిన పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో ఆయనకు ప్రశంసాపత్రాన్ని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఉప కమిషనర్ ఆనంద్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి కె.ఎల్ ప్రభాకరరావు అందించారు. నూరు శాతం ఇంటి పన్నుల వసూళ్లు, ఐవీఆర్ఎస్ కాల్స్ ద్వారా చెత్తసేకరణ విధులను సకాలంలో నిర్వహించి ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో సత్కరించారని కోటేష్‌కృష్ణ శుక్రవారం తెలిపారు.

(c) eenadu

చేతివృత్తికి నైపుణ్యం

నూతన నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు నిత్యం శ్రమించే ఐఐటీ విద్యార్థులు విరామ సమయంలో నచ్చిన చేతివృత్తులపై శిక్షణ పొందుతున్నారు. కుండల తయారీని ఆసక్తిగా తిలకిస్తుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.
- **న్యూస్‌టుడే, ఏర్పేడు**

తిరుచ్చిపై శ్రీపద్మావతీ అమ్మవారు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం సాయంత్రం తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు.

గాజుసీసాలో శ్రీవారి గోపురం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరస్వామి భక్తుడైన మధ్యప్రదేశ్‌లోని మదాలకు చెందిన త్రిలోక్ శింధ్య సూక్ష్మ కళాకారుడు. ఇతను గాజు సీసాలో చెక్కతో రూపొందించిన శ్రీవారి గోపురం భక్తులను ఆకట్టుకుంది. ఇది తయారు చేయడానికి నెల రోజుల పట్టిందని తెలిపారు. శుక్రవారం ఆయన శ్రీవారి దర్శనం చేసుకున్న తర్వాత కళా రూపాన్ని ప్రదర్శించారు.



మన చరవాణి.. మన మిత్ర

■ చిత్తూరు నగరానికి చెందిన ఒకరు వైకుంఠ ఏకాదశి సందర్భంగా మన మిత్ర ద్వారా వాట్సప్‌లో తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం నిర్వహించిన డిప్‌లో తమ పేరును నమోదు చేసుకున్నారు. డిప్‌లో ఎంపికైనట్లు చరవాణికి సందేశం రావడంతో స్వామివారిని దర్శించుకున్నారు.

■ పలమనేరుకు చెందిన యువకుడు బెంగళూరులో ఉద్యోగం చేస్తున్నారు. గతంలో ఆయన చిత్తూరు వచ్చిన సమయంలో కార్యాలయానికి వెళ్లి ఆస్తి, నీటి పన్నులు చెల్లించేవారు. ఇప్పుడు వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా చెల్లింపులు జరుపుతున్నారు.

జిల్లా సమాచారం

స్వర్ణ గ్రామ/వార్డు కార్యాలయాలు మొత్తం: **536**

ఉద్యోగులు: **4,003**

వాట్సాప్ గవర్నెన్స్‌పై క్యాంపెయిన్ చేసిన ఉద్యోగులు : **3,016**

అవగాహన కల్పించిన హౌస్‌హోల్డ్స్ సంఖ్య : **1,23,865**

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: మెరుగైన పౌర సేవల నిర్వహణ నిమిత్తం ప్రభుత్వం 'మన మిత్ర' పేరిట వాట్సప్ గవర్నెన్స్‌ను తీసుకొచ్చింది. వివిధ ధ్రువపత్రాల కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా చరవాణి నుంచి వాట్సప్‌లో 95523 00009 నంబరుకు మెసేజ్ చేసి... దరఖాస్తు చేసే విధానాన్ని అమలు చేస్తోంది. తొలి దశలో 161 రకాల పౌర సేవలను ప్రభుత్వం మన మిత్ర ద్వారా అందిస్తోంది.

మెసేజ్ చేసిన వెంటనే సేవల వివరాలు: ఈ వాట్సప్ నంబరుకు హాయ్ అని మెసేజ్ చేస్తే వెంటనే ఒక లింక్ వస్తుంది. వీటిలో దేవదాయ, ఇంధన, ఏపీఎస్ఆర్టీసీ, రెవెన్యూ, పురపాలక తదితర శాఖల సేవలు కనిపిస్తాయి. ఓబీసీ, ఈడబ్ల్యూఎస్, ఆదాయ, నో ఎర్నింగ్.. ఇలా వివిధ శాఖలకు సంబంధించిన అనేక ధ్రువపత్రాలను వాట్సప్ ద్వారా పొందవచ్చు. ఆస్తిపన్ను, నీటి పన్ను, కరెంట్ బిల్లులను చెల్లించవచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి 1-బి అడంగల్ ప్రతిని డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వీటి కోసం ప్రభుత్వ నిర్ణీత రుసుములు చెల్లించాల్సి ఉంటుంది.

రూసా నిధుల వ్యయంలో పర్సంటేజీలు!

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీ యూనివర్సిటీని కామధేనువులా ఆదుకుంటున్న రూసా నిధుల వ్యయంలో పర్సంటేజీల వ్యవహారం అభివృద్ధి పనులకు అడ్డుగా మారింది. బాధ్యతగా నిధులు వ్యయం చేయాల వ్యయ బాధ్యత ఓ ప్రైవేటు ఉద్యోగి చేతిలో పెట్టడంతో గడువు పెంచినా వినియోగించడం కష్టమనే పరిస్థితి నెలకొంది. ఎస్వీయూకు మొదటి విడతలో మంజూరైన రూ.20 కోట్ల రూసా నిధులతో భవనాలు నిర్మించారు. రెండో విడత రూ.100 కోట్లు వచ్చినా రూ.20 కోట్లు మాత్రమే వ్యయం చేయగలిగారు. ఆపై పలు పనుల కోసం రూ.45 కోట్లతో టెండర్లు పిలిచారు.

ఇష్టానుసారం చేస్తున్నారని రాజీనామా

పరికరాల కొనుగోలు, నైపుణ్యాభివృద్ధి తదితరాలు పరిశీలించేందుకు రూసా సమన్వయకర్తగా ఆచార్య రమాశ్రీ వ్యవహరించారు. రూసా డైరెక్టర్ వంశీ రాయల్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో పనులు ప్రణాళిక ప్రకారం జరగటం లేదని ఆమె గతేడాది సెప్టెంబర్ 4న తన పదవికి రాజీనామా సమర్పించారు. తర్వాత ఆచార్య సుచరిత, ఆచార్య బాలాజీలు సమన్వయకర్తలుగా నియమితులయ్యారు. వర్సిటీలో నిర్మాణ పనుల్ని బయట గుత్తేదారులకు పనులు అప్పజెప్పి వారి నుంచి ఉన్నత స్థాయి వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి.

అప్పటికీ కష్టమే..

నిధుల వ్యయానికి మార్చి 31 వరకు గడువు ఉండగా సగం కూడా వినియోగించుకోలేకపోవడం గమనార్హం. అయితే కేంద్రం సెప్టెంబర్ వరకు వినియోగించుకోవచ్చని అనుమతి ఇచ్చినా కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'నేను కొత్తగా వచ్చాను. ఆన్‌లైన్ల ద్వారా టెండర్లు నిర్వహిస్తున్నాం. లోటుపాట్లు ఉంటే చర్చించి సరిచేస్తాం. ఆడిట్ నివేదిక ప్రకారం బిల్లులు చేస్తాం' అని వీసీ టి.నర్సింగరావు తెలిపారు.

ఆలోచన ఉంటే రండి!

జేబులో పైసా లేకున్నా 'రతన్ టాటా' ఇన్నోవేషన్ హబ్ తోడ్పాటు

ఈనాడు డిజిటల్, తిరుపతి: మన వద్ద అద్భుతమైన ఆలోచన ఉన్నా.. దాన్ని అమలు చేయడానికి అనేక అవాంతరాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వారి బాధ్యతను తిరుపతిలోని 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్టీఐహెచ్) భుజానికెత్తుకుంది. అంకుర పరిశ్రమ (స్టార్టప్) అంటే కేవలం ఐటీ కుర్రాళ్లకే పరిమితం కాదు. అది బడికి వెళ్లే విద్యార్థి కావొచ్చు.. పెరటిలో పని చేసుకునే గ్రామీణ మహిళ కావొచ్చు.. కష్టాల్లో ఉన్న ఎంఎస్ఎంఈ యజమాని కావొచ్చు.. మీ బుర్రలో ఒక చిన్న ఆలోచన మెరిస్తే చాలు.. దాన్ని వ్యాపారంగా మలిచేవరకు తోడుంటారు.

ఆర్టీఐహెచ్‌లోని కోవర్క్ స్పేస్ స్టేషన్ మెంటర్స్, సిబ్బంది

● 'మీ ఆలోచనలో లోపాలున్నా.. దాన్ని వ్యాపారంగా ఎలా మలచాలో నేర్పిస్తాం' అంటూ భరోసానిస్తోంది రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో నడుస్తున్న ఆర్టీఐహెచ్. ఐఐటీ తిరుపతి నాలెడ్జ్ పార్టనర్‌గా, అదానీ, నవయుగ, అమరరాజ వంటి దిగ్గజ సంస్థలు కార్పొరేట్ భాగస్వాములుగా ఉన్నారు.

చేరడం ఎలా?

ఇక్కడ అత్యాధునిక కో-వర్కింగ్ స్పేస్ ఉంది. నెలకు రూ. 2500- రూ.3000 చెల్లించి ఆఫీస్ స్పేస్ తీసుకోవచ్చు. సోషల్ మీడియాలో (ఆర్.టి.ఐ.హెచ్. తిరుపతి) పేజీ ద్వారా లేదా నేరుగా రేణిగుంట రోడ్డులోని హబ్‌ను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవచ్చు.

కొన్ని ఆవిష్కరణలు ఇలా..

● చెన్నైకి చెందిన ఓ స్టార్టప్ తిరుపతి హబ్‌లో ఇంక్యుబేట్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు ప్రతి వాహనాన్ని ఆపి చెక్ చేసే పని లేకుండా.. కారులో అమర్చే ఒక డివైజ్‌ను వీరు తయారు చేశారు. డ్రైవర్ లైసెన్స్ ఉందా? కారు దొంగిలించిందా? డ్రైవర్ నిద్రపోతున్నాడా? వంటి విషయాలను ఈ పరికరం గుర్తించి గ్రీన్, ఆరెంజ్ లేదా రెడ్ లైట్ల ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తుంది. ● సౌర ఫలకాలు చెడిపోతే పారేయకుండా, ఏఐ సాయంతో వాటిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ, సర్వీసింగ్ చేసే సబ్‌స్క్రిప్షన్ మోడల్ స్టార్టప్ కూడా ఇక్కడ రూపుదిద్దుకుంది.

గ్రాంట్లు ఇలా..

తిరుపతిని ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడమే మా లక్ష్యం. ఐడియా ఏ దశలో ఉన్నా మా దగ్గరకు రావొచ్చు. టెక్నాలజీ నుంచి ఫండింగ్ వరకు సాయం చేస్తాం. ప్రొటోటైప్ డెవలప్‌మెంట్ కోసం రూ.2-7 లక్షలు, స్కేల్ అప్ కోసం రూ.10-15 లక్షలు గ్రాంట్లు వస్తాయి. ఎంఎస్ఎంఈలను స్టార్టప్‌లుగా మార్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.
- **విజయ్, సీఈఓ, ఆర్.టి.ఐ.హెచ్, తిరుపతి**

అడుగడుగునా అండ..

● **స్పార్క్:** ఇది ఐదు రోజుల ఉచిత ప్రోగ్రాం. మీ ఆలోచన మార్కెట్‌కు పనికొస్తుందా? లేదా? అని చూస్తారు. పిచ్ డెక్ ఎలా తయారు చేయాలి.. మేధోహక్కులు ఎలా పొందాలని అవగాహన కల్పిస్తారు. ఇప్పటికే 60 మందికి పైగా శిక్షణ పొందారు.

● **ఫ్యూచర్ ఫౌండర్స్:** ఇది 45 రోజుల ప్రోగ్రాం. ఆలోచన ఉన్నవారికి మెంటార్లను కేటాయించి, ప్రొటోటైప్ (నమూనా) తయారు చేయడంలో సాయం చేస్తారు. ఐఐటీ లాబ్స్, పద్మావతి మహిళా వర్సిటీ నిపుణుల సహకారం ఉంటుంది.

● **క్యాటలిస్ట్:** ఇది 4 నుంచి 6 నెలల ఇంక్యుబేషన్ ప్రోగ్రాం. ప్రొడక్ట్ సిద్ధంగా ఉన్నవారికి ఇన్వెస్టర్లను వెతికి పెట్టడం, మార్కెటింగ్, ఫండింగ్ ఇప్పించడం దీని ముఖ్య ఉద్దేశం.

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి: నారా భువనేశ్వరి

శాంతిపురం, న్యూస్‌టుడే: మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలని సీఎం చంద్రబాబునాయుడు సతీమణి ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. చిత్తూరు జిల్లా శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లె వద్ద ప్రభుత్వ సహకారంతో స్థాపించిన చరిష్మా డెయిరీ ఉత్పత్తుల తయారీ పరిశ్రమను శుక్రవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు ప్రతి ఇంట్లోనూ ఒక మహిళ పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. వ్యాపార రంగంలో తనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మహిళలు భయాన్ని వీడి ఆలోచిస్తే అన్ని రంగాల్లో లక్ష్యాలు చేరుకోవచ్చన్నారు. స్వయం ఉపాధి, వాణిజ్యపరంగా అభివృద్ధిని సాకారం చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతి కుటుంబం సంతోషంగా జీవనం సాగించేలా మహిళలు ఎదగాలని కోరారు. స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కుప్పం నియోజక వర్గాన్ని పారిశ్రామిక, ఉపాధి రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందని వివరించారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, పీఎంకే ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, డెయిరీ వ్యవస్థాపకులు అనసూయ, లోకేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

డెయిరీ ఉత్పత్తుల తయారీ పరిశ్రమను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే): శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 661,655 మంది దర్శించుకున్నారు. రూ.3.89 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

15 వేల టోకెన్ల జారీ: తిరుపతిలో శ్రీవారి దర్శనానికి సంబంధించి శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం భక్తులకు 15 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం వేకువ జామున మూడు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడక దారి భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

బ్రాహ్మణ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు బ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యుత్తమ వేదిక అయిన "ఈనాడు పెళ్లిపందిరి", "బ్రాహ్మణ కుల" అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సాప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల ఫొటో & పొటోలను పక్కన తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో స్పోర్ట్స్ డే

బహుమతులు అందజేస్తున్న నటి మీనాక్షి చౌదరి, ప్రొఫెసర్ కృష్ణయ్య, ఛైర్మన్ డా.అశోకరాజు, వైస్ ఛైర్మన్ ఇందిరావేణి

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా 10వ రోజు స్పోర్ట్స్ డే కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జేఎన్‌టీయూ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణయ్య, సినీ నటి మీనాక్షి హాజరయ్యారు. కళాశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి వీరు బహుమతులు అందజేశారు. ఆదివారం జరిగే వేడుకల్లో నటీమణులు నిధి అగర్వాల్, శ్రీలీల, నటుడు తేజ సజ్జ పాల్గొంటారని తమన్ సంగీత విభావరి, నటరాజ్ నృత్య ప్రదర్శన ఉంటాయని ఛైర్మన్ డా. అశోకరాజు తెలిపారు. వైస్ ఛైర్మన్ ఇందిరా వేణి తదితరులు పాల్గొన్నారు.

3,635 మట్టి నమూనాల సేకరణ

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ప్రకృతి వ్యవసాయ శాఖ 16,401 మట్టి నమూనాల సేకరణే లక్ష్యంగా పెట్టుకుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి, ప్రకృతి వ్యవసాయ పథకం డీపీఎం శివశంకర్ తెలిపారు. ఇప్పటివరకు 3,625 మట్టి నమూనాలను సేకరించామని.. మార్చి 20లోపు పూర్తి చేయాలని నిర్ణయించామన్నారు.

ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప వారి కార్యాలయము

టెండర్ నోటీసు సంఖ్య: 01/2026, తేది:06-02-2026

టమాటో సరుకును రవాణా చేయుటకు ఉపయోగించే **BIS ధ్రువీకరించిన 10,000 ప్లాస్టిక్ టమాటో క్రేట్లు (25 కేజీల)** సరఫరా చేయుటకు సీల్డ్ టెండర్లు నిర్వహించుటకు గాను **RJDM, Kadapa వారి కార్యాలయము** నందు కార్యాలయ పని వేళల్లో టెండరు దరఖాస్తు పొంది, **తేది: 21.02.2026** నాడు సాయంత్రం 03:00 గంటల లోపు నిర్వహించు **సీల్డ్ టెండర్ ప్రక్రియలో** పాల్గొనవలసిందిగా కోరడమైనది. సదరు టెండరుకు సంబంధించిన తదుపరి వివరములు కొరకు ఈ కార్యాలయ సిబ్బంది మొబైల్ నెం. **7386769673**ను సంప్రదించగలరు.

ఇట్లు: ప్రాంతీయ సంయుక్త మార్కెటింగ్ సంచాలకులు, కడప.

దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీకందాల గోవిందాచార్యులు ట్రస్ట్, తిరుపతి పట్టణము మరియు జిల్లా

ఖాళీ స్థలము లైసెన్సు హక్కునకు ఈ- టెండరు కమ్ సీలు టెండరు కమ్ బహిరంగ వేలము ప్రకటన

తిరుపతి జిల్లా తిరుపతి పట్టణము నందు గల శ్రీ కందాల గోవిందాచార్యులు ట్రస్టుకు తిరుపతి పట్టణము మరియు జిల్లా నందు T.S.No.3347లో 4,513 చదరపు అడుగులు /501.44 చదరపు గజములు ఈ క్రింద షెడ్యూల్ దాఖలు ఖాళీ స్థలము11 సంవత్సరముల కాలపరిమితికి లైసెన్సు నిమిత్తం శ్రీ గాలిగోపురం మఠం, తిరుపతి ప్రాంగణం వద్ద తేది 26.02.2026 ఉదయం.11.00గంటలకు G.O.Ms.No.866 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ తేది 08.08.2003 మరియు G.O.Ms.No.426 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ తేది.09.11.2015 అనుసరించి ఖాళీ స్థలము లైసెన్స్ హక్కునకు ఈ-టెండర్ కమ్ సీల్డ్ టెండర్ కమ్ బహిరంగ వేలము.

వరుస సంఖ్య	గ్రామము& మండలం	సర్వేనెంబర్	విస్తీర్ణము	హద్దులు	ధరావత్తు రూ.	పాట జరుగు ప్రదేశము	లైసెన్సు కాలపరిమితి
1.	తిరుపతి	T.S.No.3347	4,513చదరపు అడుగులు/ 501.44 చదరపు గజములు	తూర్పు:ప్రైవేట్ఇల్లు పడమర:ట్రస్ట్ స్థలం ఉత్తరం:ట్రస్ట్ స్థలం దక్షిణం:గిరిధరదాస్ వీధి	రూ.3,00,000/-	శ్రీగాలిగోపురం మఠం, తిరుపతి	11సం. లు

ఆసక్తిగలవారు పైన పేర్కొన్న షెడ్యూల్‌దాఖలు ఖాళీ స్థలము లైసెన్సు పాటలో పాల్గొనవచ్చు. ఇ-టెండర్ వివరాల కోసం https://tender.apeprocurement.gov.in(Tender ID:895176) నందు తేది06.02.2026 నుండి తేది. 25.02.2026 సాయంత్రం 5.00లోపల చూడవచ్చు. మరియు సీల్డ్ టెండర్ వేయువారు టెండర్ ఫారంనకు Room.No.705, 7th Floor, B Block, Collectorate Building, Tirupati నందు సంప్రదించగలరు. మిగిలిన వివరాలు ట్రస్ట్ కార్యనిర్వహణాధికారి వారి సెల్ నెంబర్. 9393608447ని సంప్రదించగలరు.

సం/- **కార్యనిర్వహణాధికారి, శ్రీ కందాల గోవిందాచార్యులు ట్రస్ట్, తిరుపతి**

EENADU Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGO's కాలనీలో అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK Pent House అమ్మకానికి కలదు. ✆ 96668 21667.

PLOT FOR SALE

GENERAL

తొండవాడ మెయిన్‌రోడ్డు జె.ఎస్. రోడ్డు సర్వే నెం: 220-3, 220-4 ప్లాట్ (టెక్ వుడ్ ట్రీస్) 219 అంకణములు అమ్మకానికి కలదు. Cont: 98497 55977.

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్‌అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

ఏర్పేడు to వెంకటగిరి రోడ్డు పల్లం నందు అప్రూవెల్ కలిగిన 36.66 అంకణాల ప్లాట్ కేవలం రూ.6,25,000/- మాత్రమే. సంప్ర: 80997 85333.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

తిరుపతిలో 80x100, 40x100కొలతలు గల 2 గోడౌన్‌లు అద్దెకు కలవు. రామాపురం రోడ్డు, CPR Villas &GATEకాలేజ్‌కి Opp.✆9346211020.

JOBS

WANTED Female Office Asst. our Tirupati Office. Skilled in MS Office, Tally, Salary 15000/-, PF, ESI, Cont: 99490 08909.

ప్రముఖ MNC కంపెనీ తిరుమల కొండపై గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు కాఫీ సర్వీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్ వర్కర్స్, ఎలక్ట్రీషియన్ వెంటనే కావలెను. Ph: 9866355113.

తిరుపతిలో ఒక CBSE స్కూల్‌లో అర్హత కలిగిన ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, రిసెప్షనిస్ట్ & టెలీకాలర్లు (స్త్రీ/ పు) కావలెను. ఏదైనా డిగ్రీ చదివిన మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళ్) ఉన్నవారు అలానే గర్ల్స్ హాస్టల్ వార్డన్ కొరకు (లేడీస్) దరఖాస్తు చేసుకోవచ్చు. టైమింగ్స్: ఫుల్‌టైమ్. జీతం పని ఆధారంగా ఉంటుంది. సం: 63019 59921, 63019 59922. E-mail ID: hrvsstpt@gmail.com

కారు డ్రైవర్ తిరుపతిలో 3 స్టార్ హోటల్ కోసం పనిచేయుటకు కావలెను. Cont: 9000095333.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ తిరుపతి బ్రాంచ్ కొరకు. 9866698833, 9885528453.

తిరుపతి ఎయిర్‌బైపాస్‌రోడ్లో గల KVR జ్యువెలరీలో పనిచేయుటకు Sales Executives కావలెను. Q-డిగ్రీ, Age 25 - 35Y. ఆకర్షణీయమైన జీతం. 7702496916, 8639768068.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీలో టీం లీడర్స్‌గా చిత్తూరు, తిరుపతి ఏరియాలలో On/ Off Roleలో M/F కావలెను. Q: డిగ్రీ, MBA, MCA etc., ✆94403 51657.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/- Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి

B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

భారత్.. గ్లోబల్ నాలెడ్జ్ హబ్ కావడమే లక్ష్యం

✦ అకడమిక్ - ఇండస్ట్రీ అంతరాలు తగ్గించడానికే 'వికాస్ -2026'

ఇంటర్వ్యూ

'న్యూస్‌టుడే'తో యూజీసీ కార్యదర్శి మనీష్‌జోషి

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: దేశంలో ఉన్నత విద్య విస్తరణ వేగంగా జరుగుతున్నా.. విద్యార్థుల ఉద్యోగ యోగ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డిగ్రీలున్నా నైపుణ్యలేమితో యువత ఉద్యోగాల కోసం పోరాడాల్సిన పరిస్థితి. దీన్ని అధిగమించేందుకు అకాడమియా- ఇండస్ట్రీ మధ్య సమన్వయం అవసరమని నిపుణులు భావిస్తున్నారు. ఉన్నత విద్యలో గుణాత్మక మార్పులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నడుం బిగించింది. దీనిలో భాగంగా శుక్రవారం తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో 'వికాస్-2026' జోనల్ స్థాయి సదస్సు నిర్వహించారు. యూజీసీ కార్యదర్శి ఆచార్య మనీష్‌జోషి పలు అంశాలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. భారత్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు యూజీసీ కృషి చేస్తోందని చెప్పారు.

నైపుణ్యాలతో ఉన్నత విద్య..

'వికాస్-2026' కేవలం సదస్సు కాదు. ఉన్నత విద్యా వ్యవస్థలో నాణ్యత పెంచే సంస్కరణాత్మక ప్రక్రియ. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడమే ఉద్దేశం. దేశంలో 5 కోట్ల మందికి పైగా ఉన్నత విద్య అభ్యసిస్తున్నా.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన వారు పరిమితమే. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది.

అంతరానికి ప్రధాన కారణం..

పరిశ్రమలు వేగంగా మారుతున్నాయి. టెక్నాలజీ రోజుకో కొత్త రూపం దాల్చుతోంది. కానీ విద్యాసంస్థల్లో పాఠ్యాంశాలు మారడం లేదు. విద్యాసంస్థలు సిలబస్ ఆధారిత బోధనపై దృష్టి సారిస్తున్నాయి. పరిశ్రమలు సమస్య పరిష్కారం, కమ్యూనికేషన్, ప్రాక్టికల్ స్కిల్స్ కలిగిన వారిని కోరుకుంటున్నాయి. ఈ రెండింటి మధ్య అనుసంధానం లేకపోవడమే అంతరానికి ప్రధాన కారణం

శాశ్వత అధ్యాపకులు అవసరం

తగినంత మంది శాశ్వత అధ్యాపకులు లేకుండా నాణ్యమైన బోధన, పరిశోధనలు అసాధ్యం. చాలా విశ్వవిద్యాలయాల్లో ఖాళీలున్నాయి. వీటి భర్తీపై యూజీసీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేస్తుంది. రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉంటే విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయి. సమస్య పరిష్కారానికి ఉపయోగపడే పరిశోధనల సంఖ్య పెరగాలి. పరిశ్రమలతో కలిసి చేసే పరిశోధనలు ఎక్కువ ఫలితాన్నిస్తాయి. అందుకే ఇండస్ట్రీ ప్రాజెక్టులు, సర్టిఫికేషన్లు, వండెడ్ రీసెర్చ్ అబ్జెక్టివ్‌లపై యూజీసీ దృష్టి పెడుతోంది.

ఏఈడీపీ అమలే పరిష్కారం

అంతరాన్ని అధిగమించేందుకు అప్రెంటిషిప్ ఎంబెడెండ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏఈడీపీ)తో పరిష్కారం చూపవచ్చు. విద్యార్థి దశలోనే పరిశ్రమలో పని అనుభవం సంపాదిస్తాడు. డిగ్రీ పూర్తయ్యే సమయానికి ఉద్యోగానికి సిద్ధంగా ఉంటారు. ఇది విద్యార్థి, విద్యా సంస్థ, పరిశ్రమలకు లాభదాయకం. కరికులం అప్‌డేట్, ఇండస్ట్రీ భాగస్వామ్యం, ఫ్యాకల్టీ అప్‌స్కిల్లింగ్ తదితర అంశాలు సమపాళ్లలో ఉండేలా చూస్తున్నాం. ● స్వయం ప్లస్‌లో రూపొందించిన స్కిల్ ఆధారిత కోర్సులు అందుబాటులోకి వస్తాయి. స్కిల్ ఓరియెంటెడ్, అసెస్‌మెంట్ ఆధారితంగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్య పొందగలుగుతారు.

పౌర సేవలు మెరుగ్గా అందించాలి

మాట్లాడుతున్న డీఆర్వో మోహన్‌కుమార్

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: పౌర సేవల్ని ప్రజలకు మెరుగ్గా అందించాలని డీఆర్వో మోహన్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం ఆర్డీవోలు, తహసీల్దార్లతో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. రీసర్వే నిర్దేశిత గడువులోగా పూర్తిచేయాలని, ప్రతినెలా 5న రెండు గ్రామాల్లో పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమం చేపట్టాలన్నారు. రెవెన్యూ క్లినిక్ నిర్వహణ, పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారం, నోషనల్ ఖాతాల్ని రెగ్యులర్ ఖాతాలుగా మార్పిడి చేయడం, నకిలీ సర్వే నంబర్ల తొలగింపు తదితర అంశాలపై సమీక్షించారు. శిక్షణ కలెక్టర్ నరేంద్రపడాల్, సర్వే భూ రికార్డుల శాఖ డీడీ జయరాజు, ఆర్డీవోలు శ్రీనివాసులు, భవాని, అనుపమ పాల్గొన్నారు.

సామాజిక కార్యకర్తల భాగస్వామ్యం అవసరం

పుత్తూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో సామాజిక కార్యకర్తల భాగస్వామ్యం ఎంతో అవసరమని శ్రీపతివర మహేశ్వరరావు పేర్కొన్నారు. పుత్తూరు జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యాంజలి కార్యక్రమంపై ప్రధానోపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ ప్రవేశపెట్టిన విద్యాంజలి కార్యక్రమంలో ప్రతి పాఠశాల తప్పనిసరిగా వెబ్‌సైట్‌లో నమోదు కావాలన్నారు. పాఠశాలకు అవసరమైన అంశాలను విద్యాంజలి వైబ్‌సైట్‌లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలన్నారు. నమోదు చేస్తే కంపెనీలు, స్వచ్ఛంద సంస్థలు దాతలు ముందుకు వచ్చి పాఠశాలల అవసరాలను తీర్చే అవకాశం ఉందన్నారు. సమగ్ర శిక్షా ఏపీవో భువనేశ్వరి, డైట్ లెక్చరర్ మునిచంద్ర, గేటు పుత్తూరు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రభాకర్ పాల్గొన్నారు.

రూ.608 కోట్లతో ఆలయాల పునర్నిర్మాణం

✤ దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నాయకులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా రూ.608 కోట్ల వ్యయంతో 495 ఆలయాల పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి శుక్రవారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 5,821 ఆలయాల్లో నిత్య ధూప, దీప, నివేదన జరిగేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శైవాలయాల్లో ఏర్పాట్లు చేపట్టేలా అధికారులను ఆదేశించామన్నారు. ముక్కంటికి ప్రభుత్వం తరపున ఫిబ్రవరి 14న పట్టువస్త్రాల సమర్పణ చేయాల్సి ఉందని, ఇందుకు ముఖ్యమంత్రిని ఆహ్వానించామని, అదే రోజున బడ్జెట్ ఉండటంతో సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్రమోహన్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి తదితరులు ఉన్నారు.

గణనాథుడి హుండీ ఆదాయం రూ.1.82 కోట్లు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామికి భక్తులు హుండీల్లో సమర్పించిన కానుకల లెక్కింపు ద్వారా గడిచిన 25 రోజుల్లో రూ.1,82,25,471 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో పెంచల కిశోర్ తెలిపారు. ఆ స్థాన మండపంలో హుండీల్లోని కానుకలను శుక్రవారం లెక్కించారు. 11 గ్రాముల బంగారం, 910 గ్రాముల వెండి వచ్చినట్లు వివరించారు. అన్నదానం హుండీలో రూ.1,57,895, గోసంరక్షణ హుండీలో రూ.17,200 వచ్చాయని తెలిపారు. 481 యూఎస్ఏ, 20 ఆస్ట్రేలియా, 12 సింగపూర్ డాలర్లు, 1070 యూఏఈతో పాటు వివిధ దేశాల కరెన్సీ వచ్చినట్లు ఈవో తెలిపారు. దేవాదాయశాఖ జిల్లా ఏసీ చిట్టెమ్మ, ఏఈవోలు రవీంద్రబాబు, ప్రసాద్, సీఎఫ్‌వో నాగేశ్వరరావు, ఆలయ, స్థానిక యూనియన్ బ్యాంకు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



హుండీ లెక్కింపును పర్యవేక్షిస్తున్న ఈవో పెంచల కిశోర్

'మార్పు చేసే వరకు పోరాటం ఆగదు'

సమావేశంలో మాట్లాడుతున్న షర్మిల

పలమనేరు, గంగవరం, న్యూస్‌టుడే: మోదీ పాలనలో ఉపాధి హామీ పథకానికి గ్రహణం పట్టిందని పీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. శుక్రవారం మండలంలోని నలగుట్లపల్లెకు వచ్చిన ఆమె దండపల్లె నాలుగురోడ్ల కూడలి వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి గజమాల వేశారు. అనంతరం జరిగిన సభలో ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పాలనలో ఉపాధి పథకం ద్వారా పేదవారికి భరోసా ఉండేదన్నారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఉపాధి పథకాన్ని నిర్వీర్యం చేసిందన్నారు. మోదీ తెచ్చిన కొత్త చట్టాన్ని ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. చట్టం మార్పు చేసే వరకు పోరాటం ఆగదన్నారు. కార్యక్రమంలో నాయకుడు శివశంకర్ పాల్గొన్నారు.

కాణిపాకంలో హస్తకళ కార్పొరేషన్ ఛైర్మన్

హరిప్రసాద్‌కు జ్ఞాపికను అందిస్తున్న ఏఈవో రవీంద్రబాబు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని ఏపీ హస్తకళ కార్పొరేషన్ ఛైర్మన్ పసుపులేటి హరిప్రసాద్ శుక్రవారం దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు, అర్చకులు రాజగోపురం వద్ద ఆయనకు స్వాగతం పలికారు. మూలమూర్తి దర్శన అనంతరం ఆయనకు స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలను అందజేశారు. పాలకమండలి సభ్యుడు శివప్రసాద్ పాల్గొన్నారు.

సామాన్య భక్తులకు ప్రాధాన్యం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి అంతరాలయ దర్శనానికి సామాన్య భక్తులకు ప్రాధాన్యం కల్పిస్తున్నట్లు ఎమ్మెల్యే మురళీ మోహన్ తెలిపారు. అంతరాలయ దర్శనం చేసుకున్న భక్తులకు ఉచితంగా అభిషేకం లడ్డూ ప్రసాదాన్ని శుక్రవారం అందించి మాట్లాడారు. సామాన్య భక్తులను దృష్టిలో ఉంచుకొని వారు స్వామివారిని దగ్గరగా చూసుకొనే అవకాశం కల్పించామన్నారు. విస్తృత ప్రచారం కల్పించి, ఎక్కువ మంది భక్తులు దర్శనం చేసుకొనేలా ప్రణాళికలను రూపొందించనున్నట్లు పేర్కొన్నారు. ఈవో పెంచల కిశోర్, ఏఈవో రవీంద్రబాబు, నాయకులు పాల్గొన్నారు.

చస్తే తీసుకెళ్తాం.. వచ్చేలోగా మాయం చేస్తాం..!

ఏనుగు కళేబరాల నుంచి దంతాల చోరీ

జిల్లా వివరాలు..	
ఏనుగుల సంఖ్య:	70
మదపుటేనుగులు:	15

పలమనేరు, న్యూస్‌టుడే: 1980లో కేరళలోని మధుమలై అటవీ ప్రాంతంలో ఏనుగు దంతాల కోసం వేటగాళ్లు విచ్చలవిడిగా వేట సాగించేవారు. వేటగాళ్ల ఉచ్చులు, దాడులకు భయపడి అప్పట్లో ఏనుగులు తమిళనాడు, కర్ణాటక సరిహద్దు అడవిలోకి చేరాయి. ఇక అప్పటి నుంచి తమ ఉనికిని కాపాడుకోవడం కోసం అక్కడే స్థావరాలు ఏర్పాటు చేసుకున్నాయి. తమిళ, కర్ణాటక సరిహద్దుల్లో కూడా అప్పుడప్పుడు వేట సాగేది. ఇతర కారణాలతో ఏనుగులు మృతి చెందినా కూడా.. దంతాలను కత్తిరించుకుని తీసుకెళ్లిన ఘటనలు లేకపోలేదు.

పలమనేరు వ్యక్తి ప్రమేయం

గతేడాది తమిళనాడులోని పేర్నంబట్ అటవీ ప్రాంతంలో ఒక మదపుటేనుగు, మరో ఆడ ఏనుగుతో పాటు పిల్ల ఏనుగు ఇతర కారణాలతో మృతి చెందాయి. విషయం తెలుసుకున్న అధికారులు అక్కడికి వచ్చేలోపు వాటి దంతాలను మాయం చేశారు. ఇక అప్పటి నుంచి దంతాలను తీసుకెళ్లిన వారి కోసం దర్యాప్తు మొదలు పెట్టారు. ఇటీవల తమిళనాడులో ముగ్గురు వ్యక్తులు ఏనుగు దంతాలను విక్రయిస్తుండగా ముందస్తు సమాచారం మేరకు అధికారులు అక్కడికి చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. విచారణలో పలమనేరు మండలం చెత్తపెంటకు చెందిన చంద్రను తమిళనాడు అధికారులు తమతో తీసుకెళ్లినట్లు సమాచారం.

తిరుపతికి తరలింపు..

సాధారణంగా ఏనుగులు చనిపోతే వాటి దంతాలను కత్తిరించి తిరుపతి అటవీశాఖకు చెందిన డిపోలో భద్రపరుస్తారు. ఇటీవల పెద్దపంజాణి మండలంలో వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్తు తీగలకు తగిలి ఏనుగు మృతి చెందగా దంతాలను అటవీ అధికారులు సేకరించి తిరుపతి తరలించారు.

దర్యాప్తు చేస్తేనే వెలుగులోకి..

ఈ కేసులో పలమనేరు వ్యక్తిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా అపహరించిన దంతం ఎక్కడ ఉందనే విషయం మాత్రం ఇంతవరకు వెల్లడి కాలేదు. పోలీసులు దర్యాప్తు చేస్తే అసలు విషయం వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

విలువ రూ.లక్షల్లో

ఏనుగు దంతాల విలువ రూ.10 నుంచి రూ.20 లక్షల వరకు ఉంటుంది. వీటిని ఎక్కువగా చైనాకు ఎగుమతి చేస్తారు. అక్కడ రకరకాల బొమ్మలను తయారు చేసి విక్రయిస్తుంటారు. వారికి ఇక్కడి స్మగ్లర్లు దంతాలను సరఫరా చేస్తుంటారు. గతంలో బైరెడ్డిపల్లె మండలం వెంగంగారిపల్లె గ్రామం వద్ద అడవిలో ఓ ఏనుగు తుపాకి గాయంతో మృతి చెందింది.

అమ్మవారిని దర్శించుకున్న తితిదే ఈవో రవిచంద్ర

ఆలయంలో అధికారులతో ఈవో రవిచంద్ర

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని తితిదే నూతన ఈవో రవిచంద్ర దంపతులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. ఆలయంలో ఆయన అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అధికారులు అమ్మవారి ప్రసాదాలు అందజేశారు.

70.46 శాతం పంపిణీ

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: జిల్లాలో బియ్యం కార్డుదారులకు ఫిబ్రవరి నెల కోటా నిత్యావసర సరకుల పంపిణీ వేగంగా కొనసాగుతోంది. జిల్లాలో 5.47లక్షల కార్డులుండగా.. ఇప్పటి వరకు 3.83లక్షలకు సరకులు అందజేసి.. 70.46 శాతం పూర్తి చేసినట్లు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శంకరన్ తెలిపారు. జిల్లాలోని నాలుగు పట్టణ ప్రాంతాల్లో గోధుమ పిండి అందజేస్తున్నామన్నారు. సరకుల పంపిణీలో అక్రమాలకు పాల్పడితే సంబంధిత డీలర్లపై చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: చెన్నై-ముంబయి జాతీయ రహదారిలో పెద్దారికుంట మలుపు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం చెందారు. పోలీసుల వివరాల మేరకు.. పెద్దారికుంటకు చెందిన చిన్నరెడ్డెప్ప(55) శుక్రవారం రాత్రి శ్రీరామాపురం నుంచి స్వగ్రామానికి ద్విచక్రవాహనంపై వెళ్తుండగా పలమనేరు నుంచి మదనపల్లె వస్తున్న పాల కంటైనర్ ఢీకొంది. ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయమై ఘటనా స్థలంలోనే చిన్నరెడ్డెప్ప మృతి చెందారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పెద్దపంజాణి ఎస్సై మారెప్ప తెలిపారు.

ఉత్తమ వైద్య సేవలందించండి

పుత్తూరు ఆసుపత్రి అభివృద్ధి సలహా మండలి సభ్యులతో ప్రమాణం చేయిస్తున్న ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు ఆసుపత్రికి 126 సంవత్సరాల చరిత్ర ఉందని.. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఉత్తమ సేవలు అందించాలని ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. పుత్తూరు వైద్య విధాన పరిషత్తు ఆసుపత్రిలో శుక్రవారం అభివృద్ధి సలహా మండలి సభ్యులుగా నియమింపబడిన అశోక్, మధు, మోహనలతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పుత్తూరు ఆసుపత్రిలో ఒకప్పుడు ప్రసవాలు బాగా జరిగేవన్నారు. ప్రస్తుతం చాలా వరకు తగ్గాయని వాటిని పెంచాలన్నారు. వంద పడకల స్థాయికి తగ్గట్లు రోగులు వస్తున్నారని.. పడకల స్థాయిని పెంచాలని సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ మేరకు కమిటీని నియమించారన్నారు. ఆసుపత్రి సూపరింటెండెంట్ చంద్రశేఖర్, పట్టణ తెదేపా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి గాలి జీవరత్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు రూపురేఖలు మారుస్తాం

వినతులు స్వీకరిస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: రానున్న 40 నెలల్లో చిత్తూరు రూపురేఖలు మారుస్తామని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం చిత్తూరు నగరానికి వచ్చిన ఆయన స్థానిక లక్ష్మీనగర్ కాలనీలోని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కార్యాలయంలో ఆయనతో కలిసి ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను పరిష్కారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు ప్రతి నియోజవకర్గంలో ప్రతి శుక్రవారం పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో మేయర్ అముద, మాజీ ఎమ్మెల్సీ రాజసింహులు, ఉప మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, పుంగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి, కమిషనర్ నరసింహప్రసాద్ పాల్గొన్నారు.

అర్ధగిరి మహిమ అందరికీ తెలపాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మురళీమోహన్

తవణంపల్లె, న్యూస్‌టుడే: అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయ చరిత్ర, సంజీవరాయ పుష్కరిణి మహిమను అందరికీ తెలిపి ఆలయ ప్రతిష్ఠను పెంచాలని ఎమ్మెల్యే మురళీమోహన్ పిలుపునిచ్చారు. అర్ధగిరి వీరాంజనేయస్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. పైమాఘం గ్రామానికి చెందిన రఘుపతిని ఛైర్మన్‌గా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో ఈవో మునిశేఖర్, జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ ఏఎంసీ ఛైర్మన్ భాస్కర్‌నాయుడు, భాజపా జిల్లా అధ్యక్షుడు జగదీశ్వర్‌నాయుడు పాల్గొన్నారు. ● మహాకవి విద్వాన్ చలంకోట బురుజు మునస్వామి రచించిన 'శ్రీ అర్ధగిరి వీరాంజనేయస్వామి మహత్యం' పుస్తకాన్ని ఎమ్మెల్యే చేతులమీదుగా ఆవిష్కరించారు.

ఎర్రచందనం కేసులో ఇద్దరిపై పీడీ యాక్ట

నారాయణస్వామి, సయ్యద్ అబ్దుల్ లతీఫ్

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: పలు ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో నిందితులైన కర్ణాటకకు చెందిన నారాయణ స్వామి, తమిళనాడుకు చెందిన సయ్యద్ అబ్దుల్ లతీఫ్ అలియాస్ సేటు బాయ్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం పీడీ యాక్ట్ నమోదు చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణానే వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. వారిద్దరూ వన్యమృగాలను వేటాడుతూ, ఎర్రచందనం తరలింపులో కీలకంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారిని అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. స్మగ్లర్లకు శిక్షతో పాటు ఆస్తులూ జప్తు చేస్తామని తెలిపారు.

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజీ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

(c) eenadu

చిత్తూరు

● చిత్తూరు ● పూతలపట్టు ● గంగాధరనెల్లూరు ● నగరి

బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయండి

చిత్తూరు (జిల్లా పంచాయతీ) : బూత్ స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని మంత్రి నారా లోకేశ్ జిల్లా నాయకులకు సూచించారు. శుక్రవారం మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో జిల్లాలోని ఏడు నియోజకవర్గాల నాయకులతో ఆయన సమావేశమయ్యారు. బలహీనంగా ఉన్న బూత్‌ల పరిధిలోని నాయకులకు దిశానిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలోపు బలహీనంగా ఉన్నచోట ప్రత్యేక దృష్టి సారించాలని సూచనలు, సలహాలు ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. సమావేశంలో చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ తెదేపా అధ్యక్షుడు షణ్ముగరెడ్డి, ప్రధాన కార్యదర్శి సునీల్‌కుమార్‌చౌదరి, రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ ఛైర్మన్ త్యాగరాజన్, కాణిపాకం ఆలయ బోర్డు ఛైర్మన్ మణినాయుడు పాల్గొన్నారు.

15న కాణిపాకంలో మహాశివరాత్రి వేడుకలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ మరగదాంబికా సమేత మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 15న మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పెంచల కిశోర్ శుక్రవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
చిత్తూరు నగరం: 80085 74598
నగరి: 9866112017
గంగాధరనెల్లూరు: 80085 74605
పూతలపట్టు: 9505557466

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: సమస్య: రక్షిత మంచినీటి ట్యాంకు నుంచి నాసంపల్లెలో కొన్ని ఇళ్లకు కుళాయిలు ఏర్పాటు చేయలేదు. **- నాగేంద్ర**

సమాధానం: గుత్తేదారుతో మాట్లాడి కుళాయిలు ఏర్పాటు చేయిస్తాం. **- కిరణ్, కార్యదర్శి**

వడమాలపేట: సమస్య: బుట్టిరెడ్డికండ్రిగలో కాల్వల్లో చెత్తాచెదారం పేరుకుపోయింది. **- చంద్రశేఖర్**

సమాధానం: రెండు రోజుల్లో కాలువలు శుభ్రం చేయిస్తాం. **- దిలీప్, కార్యదర్శి**

వీధిదీపాల ఏర్పాటు

స్పందనకు వందనం

పాలసముద్రం, న్యూస్‌టుడే: అయ్యావారికండ్రిగలో అధికారులు వీధి దీపాలు ఏర్పాటు చేయించారు. **కాలువతో చెత్త తొలగింపు.. పాలసముద్రం, న్యూస్‌టుడే:** ఆముదాల పుత్తూరులోని మురుగు కాలువల్లో వ్యర్థాలను కార్యదర్శి సత్యనారాయణ ఆదేశాల మేరకు సిబ్బంది తొలగించి బ్లీచింగ్ చేశారు.

బాధితులకు బ్రాస్‌లెట్‌ను అందజేస్తున్న ఈవో పెంచల కిశోర్, చిత్రంలో చినపాపమ్మ

కాణిపాకం ఆలయ మహిళా ఉద్యోగి నిజాయితీ

కాణిపాకం, న్యూస్‌టుడే: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి ఆలయంలో పని చేస్తున్న ఓ మహిళా ఉద్యోగి తన నిజాయితీ చాటుకున్నారు. వివరాలిలా.. యాదమరి మండలం వేపనపల్లెకు చెందిన భక్తుడు దేవరాజులురెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి శుక్రవారం స్వామివారి దర్శనానికి వచ్చారు. ఆలయ సమీపంలో కొబ్బరికాయలు కొట్టే ప్రదేశంలో తన చేతికున్న 15 గ్రాముల బంగారు బ్రాస్‌లెట్‌ను పోగొట్టుకున్నారు. అక్కడే విధులు నిర్వహిస్తున్న ఆలయ మహిళా ఉద్యోగి చినపాపమ్మకు దొరికింది. ఆమె దానిని ఈవో పెంచల కిశోర్‌కు అప్పగించి తన నిజాయితీ చాటుకున్నారు. పోగొట్టుకున్న బ్రాస్‌లెట్‌ను బాధితులకు ఈవో అందజేశారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

చిత్తూరు కలెక్టరేట్: గిరింపేటలోని శ్రీశివగామి సుందరి అమ్మా సమేత శ్రీచిదంబరేశ్వరస్వామి ఆలయంలో మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం ఉదయం విఘ్నేశ్వర పూజ పుణ్యాహవాచనం, అంకుర్పారణం, ధ్వజారోహణ క్రతువుని శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం సింహ వాహన సేవలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు.

రైతులకు అప్పులు.. బిల్లులు రాక తిప్పలు

✦ ఏడాదిన్నరగా అందని వైనం ✦ రూ.7 కోట్లు బకాయిలు

జీడీనెల్లూరు మండలంలో నిర్మించిన గోకులం షెడ్డు

బంగారుపాళ్యం మండలానికి చెందిన ఓ రైతు డ్వామా పీడీ రవికుమార్‌కు ఫోన్ చేశారు. తాను అప్పు చేసి గోకులం షెడ్డును నిర్మించుకున్నానని, ఆరు నెలలైనా బిల్లు మంజూరు కాకపోవడంతో అప్పులకు వడ్డీ చెల్లించలేక ఇబ్బంది పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. సాంకేతిక కారణాలతో బిల్లులు మంజూరు ఆలస్యమైందని, త్వరలో బకాయిలు విడుదలవుతాయని ఆయన హామీనిచ్చారు.

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాడి పరిశ్రమను ప్రోత్సహిస్తోంది. ఉపాధిహామీ పథకం నిధులతో పాడి రైతులకు ఉపయోగపడే గోకులం షెడ్లు, మొక్కల పెంపకానికి అవకాశం కల్పించింది. పెద్ద ఎత్తున రైతులు గోకులం షెడ్ల నిర్మాణానికి ఆసక్తి చూపారు. పనులు పూర్తయినా ఏడాదిన్నరగా బిల్లులు మంజూరు కాకపోవడంతో గోకులం షెడ్లు నిర్మించుకున్న వారిలో అనేక మంది రైతులు నిరీక్షిస్తున్నారు.

నియోజకవర్గం	మంజూరైనవి	పూర్తయినవి	బకాయున్నవి
చిత్తూరు	132	131	57
జీడీనెల్లూరు	281	238	230
నగరి	153	139	102
పూతలపట్టు	388	378	261

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ ఏడాది అక్టోబరులో ఉపాధిహామీ నిధుల ద్వారా పాడి రైతులకు గోకులం షెడ్ల నిర్మాణాలను చేపట్టింది. నియోజకవర్గాల వారీగా షెడ్లను మంజూరు చేసి, పశుసంవర్ధక శాఖ, ఉపాధి హామీ సిబ్బంది సంయుక్తంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు. రూ.2.30 లక్షల అంచనా విలువతో ఒక్కో షెడ్డును మంజూరు చేశారు. పనులు చేయడమే ఆలస్యం, వెంటనే బిల్లులు మంజూరవుతాయని క్షేత్రస్థాయి సిబ్బంది రైతుల వెంట పడటంతో అప్పులు చేసి మరీ రూ.లక్ష నుంచి రూ.1.8 లక్షల మేర వెచ్చించి షెడ్లను నిర్మించారు. పనులు పూర్తి చేసి, ఎఫ్‌టీవోలు జనరేట్ చేశారు. అందులో పలువురికి బిల్లులు మంజూరు కాగా, మరి కొందరికి విడతలు వారీగా ఎఫ్‌టీవోలు జనరేట్ చేయడంతో కొంత మొత్తం రైతులు ఖాతాల్లో జమైనా పూర్తిగా బిల్లులు మంజూరు కాలేదు. మొదటి విడతగా నిర్మించుకున్న గోకులం షెడ్లకు గాను ఇప్పటివరకూ రూ.7 కోట్లు బకాయిలున్నాయి. పూతలపట్టు నియోజకవర్గంలో 388 గోకులం షెడ్లు మంజూరు కాగా.. 378 షెడ్లు పూర్తయ్యాయి. వీటిలో 261 షెడ్లకు బిల్లులు రావాల్సి ఉంది.

త్వరలో జమ చేస్తాం

ఉపాధిహామీ ద్వారా పాడి రైతులు గోకులం షెడ్లు నిర్మించుకున్నారు. పనులు పూర్తయిన వాటిలో కొందరికి బిల్లులు బకాయిలున్నాయి. సాంకేతిక కారణాలతో ఆలస్యమైంది. అన్నింటినీ సరి చేశాం. గోకులం షెడ్లకు రూ.7 కోట్లు బకాయిలున్నాయి. ఈ పరిస్థితిని ఉన్నతాధికారులకు వివరించారు. ఈ నెల రెండో వారంలో బకాయిలు విడుదలయ్యే అవకాశముంది. **- రవికుమార్, పీడీ, డ్వామా**

ఏనుగుల సంచారం.. ఆందోళనలో జనం

వెదురుకుప్పం: తిప్పినాయుడుపల్లె గ్రామ పరిసరాల్లో జంట ఏనుగుల సంచారం గ్రామీణులను బెంబేలెత్తిస్తోంది. శుక్రవారం ఉదయాన్నే తిప్పినాయుడుపల్లె సమీపంలోని అటవీ ప్రాంతంలో జంట ఏనుగుల సంచారాన్ని పసిగట్టిన పశువుల కాపర్లు స్థానికులను అప్రమత్తం చేశారు. గురువారం పాలసముద్రం, శ్రీరంగరాజపురం మండలాల్లో సంచరించిన జంట ఏనుగులు శుక్రవారం తెల్లవారుజామున శ్రీరంగరాజపురం మండలంలోని శివారు ప్రాంతమైన మంగుంట(అటవీ ప్రాంతం) మీదుగా వెదురుకుప్పం మండలంలోకి ప్రవేశించాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

పాలసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని వ్యవసాయ పొలంలో ఒంటరి ఏనుగు బీభత్సం సృష్టించింది. గురువారం రాత్రి పాలసముద్రం మండలం బాలకృష్ణాపురం పంచాయతీలో రైతు మనోహర్‌కు చెందిన వరి పొలాన్ని ఒంటరి ఏనుగు తొక్కి నాశనం చేసింది. మండల పరిసర ప్రాంతాల్లో ఇప్పటివరకు కనిపించని ఏనుగు మొదటి సారి ఇలా పొలాల్లో నడిచి వెళ్లినట్లు గుర్తులు ఉండటంతో రైతులు, గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఈ విషయమై ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ.. ఒంటరి ఏనుగు మండలంలో ఎక్కడైనా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

ప్రత్యేక ప్రతిభావంతుల్లో నైపుణ్యాన్ని వెలికితీద్దాం

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని వెలికితీసేందుకు ఈ కార్యక్రమాలు దోహదపడతాయని డీఈవో రాజేంద్రప్రసాద్ తెలిపారు. నగరంలోని జ్యోతిబాపులే భవన్‌లో ప్రత్యేక ప్రతిభావంతులైన పిల్లలకు రెండు రోజులు ఆర్ట్, సాంస్కృతిక కార్యక్రమాల జిల్లా స్థాయి పోటీలను శుక్రవారం ఆయన ప్రారంభించారు. డీఈవో మాట్లాడుతూ దివ్యాంగ పిల్లలకు మిగిలిన పిల్లలతో వ్యత్యాసం లేకుండా బయట ప్రపంచాన్ని చూపించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాలను నిర్వహిస్తోందని చెప్పారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సమగ్ర శిక్షా ఏపీసీ వెంకటరమణ, సెక్టోరియల్ అధికారులు, సహిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

బంగారుపాళ్యం, న్యూస్‌టుడే: మామిడి తోటకు రసాయనిక మందుల పిచికారీ కూలీకి వెళ్లి అక్కడ జరిగిన ఘర్షణలో మృతి చెందిన సదకుప్పం గ్రామానికి చెందిన మనోజ్ కుటుంబానికి పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, మండల అధ్యక్షుడు ధరణీప్రసాద్‌నాయుడు శుక్రవారం రూ.25 వేలు ఆర్థికసాయం అందజేశారు. మృతుడి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

పెండింగ్‌లోని ఆర్థిక ప్రయోజనాలు మంజూరు చేయాలి

ఎమ్మెల్యే భానుప్రకాష్‌కు వినతి అందజేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

పుత్తూరు, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల, పెన్షనర్ల పెండింగ్ ఆర్థిక ప్రయోజనాలు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్‌ను తిరుపతిలోని ఆయన నివాసంలో శుక్రవారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలపై రాష్ట్రంలోని ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రులకు వినతులు అందజేశారన్నారు. కార్యక్రమంలో పుత్తూరు తాలూకా అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి మోహన్‌బాబు, ఉపాధ్యక్షుడు దీపక్, ఉపకార్యదర్శి మనోజ్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు శాంతిదుర్గ పాల్గొన్నారు.

వ్యసనాలకు దూరంగా ఉండాలి

చిత్తూరు(సంతపేట): విద్యార్థులు వ్యసనాలకు దూరంగా ఉండాలని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సమన్వయకర్త చిరంజీవి అన్నారు. స్థానిక కస్తూర్బాగాంధీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం మాదకద్రవ్యాలు, చరవాణి, మానసిక ఆరోగ్యం అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఉపన్యసించారు. కార్యక్రమంలో నిగమ ఫౌండేషన్ సమన్వయకర్త హరీష్, మహిళా పోలీసు హాజీర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. **చిత్తూరు (వైద్యవిభాగం):** విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని నిఘమా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ హరీష్ తెలిపారు. చిత్తూరు నగరంలోని కస్తూర్బా పాఠశాలలో శుక్రవారం ఫౌండేషన్, రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం జరిగింది. రెడ్‌క్రాస్ కో-ఆర్డినేటర్ చిరంజీవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బొమ్మనచేనులో ఉద్రిక్తత

యాదమరి, న్యూస్‌టుడే: బొమ్మనచేనులో ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. సంక్రాంతి రోజు ఇరువర్గాల మధ్య చోటుచేసుకున్న చిన్నపాటి ఘర్షణ ఒకరిపై మరొకరు దాడులు చేసుకునే స్థాయికి చేరింది. గురువారం రాత్రి, శుక్రవారం ఉదయం పరస్పర దాడులు చేసుకోగా పలువురు గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు గ్రామానికి చేరుకుని గొడవలను సద్దుమణిగించారు. అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా సీఐ శ్రీధర్‌నాయుడు, ఎస్సై ఈశ్వర్ సిబ్బందితో గ్రామంలో పికెటింగ్ ఏర్పాటు చేశారు. ఫిర్యాదుల ఆధారంగా దాడులకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేసి చర్యలు చేపడుతామని స్పష్టం చేశారు.

బాధ్యతల స్వీకరణ

చిత్తూరు (నేరవార్తలు): జిల్లాలో బదిలీ అయిన సీఐలు శుక్రవారం వారి వారి స్థానాల్లో రిపోర్టు చేసుకుని బాధ్యతలు స్వీకరించారు. చిత్తూరు తూర్పు విభాగం సీఐగా రామచంద్ర, చిత్తూరు ట్రాఫిక్ సీఐగా నిత్యబాబులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం ఎస్పీ తుషార్‌డూడిని మర్యాదపూర్వకంగా కలిశారు. ✦ **పెనుమూరు:** పెనుమూరు మండల ఎస్సైగా శ్రీనివాసులు శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ విధులు నిర్వర్తించిన వెంకటనరసింహం చిత్తూరు ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో వీఆర్‌లో పని చేస్తున్న శ్రీనివాసులు ఇక్కడకు వచ్చారు. **గంగాధర నెల్లూరు:** స్థానిక పోలీస్‌స్టేషన్ సీఐగా బి.ప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఇన్‌ఛార్జిగా ఉన్న నిత్యబాబు ట్రాఫిక్‌కు బదిలీకావడంతో ఆయన స్థానంలో గంగవరం నుంచి బదిలీపై ప్రసాద్ ఇక్కడకు వచ్చారు.

మహిళపై యువకుడి దాడి.. వడమాలపేట: మహిళపై యువకుడు దాడికి పాల్పడిన ఘటన స్థానిక చాకలివీధిలో జరిగింది. పోలీసుల వివరాల మేరకు... కాలనీలో నివాసముంటున్న జయమ్మ వద్ద భారతి అప్పు తీసుకున్నారు. జయమ్మ ఇంటికి వెళ్లి భారతి కుమారుడు రాజేష్ తలుపుతట్టాడు. డబ్బులు ఇస్తాడేమోనని ఆమె తలుపు తెరిచింది. వెంటనే రాజేష్ ఇంట్లోకి దూరి ఆమెపై దాడికి పాల్పడ్డాడు. జయమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రాజేష్‌ను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై హరీష్ పేర్కొన్నారు.

షెడ్డు వేశారు.. పార్కింగ్ మార్చారు

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి నిత్యం వందల సంఖ్యలో రోగులు, వారి సహాయకులు వచ్చి వెళ్తుంటారు. ప్రధానంగా అత్యవసర విభాగం వద్ద రోగులు కూర్చోవటానికి కుర్చీలు లేకపోవటంతో పాటు.. పరిసరాల్లో ద్విచక్ర వాహనాల పార్కింగ్ ఉండేది. దీంతో రోగులు వారి సహాయకులు ఇబ్బందులు పడేవారు. అధికారులు చొరవ చూపి అత్యవసర విభాగం వద్ద రోగులకు బల్లలు వేసి షెడ్డును ఏర్పాటు చేశారు. అలాగే వాహనాల పార్కింగ్ స్థలం మార్చారు.

- ఈనాడు, చిత్తూరు

దెబ్బతిన్న గేట్‌వాల్వ్

మండలంలోని కుప్పిగానిపల్లె ఎస్సీ కాలనీలో గేట్‌వాల్వ్ దెబ్బతిన డంతో తాగునీరు వృథాగా పోతోంది. ఓవర్ హెడ్ ట్యాంకు నుంచి వీధుల్లోని కుళాయిలకు నీరు సరఫరా చేసేందుకు గేట్‌వాల్వ్‌ను ఏర్పాటు చేశారు. ఇది దెబ్బతినడంతో నీరు వృథాగా పోతూ పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. సంబంధిత ఉన్నతాధికారులు గేట్‌వాల్వ్‌ను మార్చాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గుడిపాల**

ప్రతిభకు సలాం

తవణంపల్లె దిగువ అరుంధతివాడకు చెందిన ఇతడి పేరు ఢిల్లీబాబు. బుద్ధి మాంద్యం సెలబ్రెల్ పాలసీ కేటగిరికి చెందిన ఇతను భవిత కేంద్రం ద్వారా పదో తరగతి పూర్తి చేసి, సార్వత్రిక పాఠశాలలో ఇంటర్ చదువుతున్నాడు. తండ్రి మరణించగా తల్లి, చెల్లి, తమ్ముడు ఉన్నారు. ఢిల్లీ బాబు కూడికలు, తీసివేతలు, భాగాహారాలను కాలు వేళ్లకు పెన్ పెట్టి రాస్తాడు. ఏనుగు, కారు తదితర బొమ్మలను వేస్తారు. క్యారం బోర్డును కూడా కాళ్ల సాయంతో ఆడగలడు. అతనిలోని ప్రతిభను గుర్తించిన సహిత ఉపాధ్యాయుడు దేవేంద్ర శిక్షణ ఇస్తున్నారు.

- న్యూస్‌టుడే, చిత్తూరు విద్య

చెరువులో పడి వ్యక్తి మృతి

తవణంపలె: కూలీ పనికి వచ్చి ఓ వ్యక్తి తిరిగిరాని లోకాలకు వెళ్లిన ఘటన మండలంలోని టి.పుత్తూరలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎస్సై నాయక్ వివరాల మేరకు.. పూతలపట్టు మండలం పాపానాయుడుపల్లెకు చెందిన జి.నందకుమార్‌నాయుడు(48) తవణంపల్లెలో ఉన్న అన్న మొగిలప్ప నాయుడు ఇంటికి ఈ నెల 1న వచ్చి టి.పుత్తూరుకు కూలీ పనికి వెళ్లేవాడు. కాలకృత్యాలు తీర్చుకోవడానికి గ్రామం సమీపంలోని చెరువు వద్దకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో పడి మృతి చెందారు. మొగిలప్పనాయుడు ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

అంతర్రాష్ట్ర రహదారిలో లారీ బోల్తా

యాదమరి: చిత్తూరు గుడియాత్తం అంతర్రాష్ట్ర రహదారిలో కాశిరాళ్ల బస్టాప్ వద్ద శుక్రవారం లారీ బోల్తా పడింది. రహదారి గుంతల మయంగా ఉండటం, కొత్తగా చేపట్టిన రోడ్డు పనులను అసంపూర్తిగా వదిలేయడంతో రోజూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. శుక్రవారం తమిళనాడు నుంచి చిత్తూరు వైపు లోడుతో వెళ్తున్న లారీ కాశిరాళ్ల వద్ద బోల్తా పడింది.

చిత్తూరు నగరంలో చోరీ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడ్డారు. బంగారు, వెండి ఆభరణాలను చోరీచేసి పారిపోయే సమయంలో సమాచారం అందుకున్న పోలీసులు వారిని వెంబడించినా ప్రయోజనం లేకపోయింది. పెద్దిసెట్టిపల్లికి చెందిన విశ్రాంత ఆర్మీ ఉద్యోగి దేవరాజులుకు స్థానిక దుర్గానగర్ కాలనీలో ఇల్లు ఉంది. గురువారం అర్ధరాత్రి దాటాక గుర్తు తెలియని దుండగులు కాలనీలోని ఇంటి తలుపులు పగులగొట్టి లోపలికి వెళ్లారు. సుమారు 180 గ్రాముల బంగారు, రెండు కిలోల వెండి ఆభరణాలు ఎత్తుకెళ్లారు. అలికిడి రావడంతో స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. చిత్తూరు రెండో పట్టణ బీట్ సిబ్బంది అక్కడికి చేరుకునేలోపే దుండగులు కర్ణాటక రిజిస్ట్రేషన్ కారులో వేలూరు వైపు వెళ్లారు. చిత్తూరు రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇరువర్గాల ఘర్షణ

చిత్తూరు (నేరవార్తలు), న్యూస్‌టుడే: నగరంలోని ఓ ప్రార్థనా మందిరంలో శుక్రవారం ఇరువర్గాల వారు ఘర్షణపడగా.. ఇద్దరు గాయపడి ఆసుపత్రిపాలయ్యారు. ప్రార్థనా మందిరంలో కొంతకాలంగా ఇరువర్గాల మధ్య గొడవలు జరుగుతున్నాయి. శుక్రవారం ప్రార్థనలు జరుగుతున్న సమయంలో మాటల యుద్ధానికి దిగారు. ఇద్దరు గాయపడగా.. సమాచారం అందుకున్న చిత్తూరు ఒకటో, రెండో పట్టణ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాల వారికి నచ్చజెప్పడంతో సమస్య సద్దుమణిగింది. ఒకటో పట్టణ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



(c) eenadu

విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్న ఎస్సై చందనప్రియ

మాదక ద్రవ్యాల వాడకంతో జీవితాలు నాశనం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాల వాడకానికి అలవాటు పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఎస్సై చందనప్రియ పేర్కొన్నారు. కడపనత్తం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మత్తుపదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులతో కలిసి గ్రామంలో ర్యాలీ చేపట్టారు. వైద్యాధికారి విజయ్‌చందర్, హెచ్‌ఈ సావిత్రి, పీడీ చిరంజీవి పాల్గొన్నారు.

పలమనేరు

•పలమనేరు • కుప్పం

బంగారు కుటుంబానికి ఆర్థికసాయం

రామకుప్పం, న్యూస్‌టుడే: పేదలకు పీ4 వరం లాంటిదని తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, మాజీ అధ్యక్షుడు ఆనందరెడ్డి, రెస్కో వైస్ ఛైర్మన్ విశ్వనాథ్ పేర్కొన్నారు. శుక్రవారం పీ4 కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని పీఎంకే తండాకు చెందిన గీత, మురళి దంపతులకు రూ.75వేలు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు కృష్ణానాయక్, ప్రధాన కార్యదర్శి కామరాజనాయక్, నాయకులు పాల్గొన్నారు.

పన్నుల వసూలు సరే.. వసతుల కల్పన ఏదీ

గంటా పూరు కాలనీలో రోడ్డు మీద మురుగు

పలమనేరు, న్యూస్‌టుడే: మున్సిపల్ పరిధిలోని కాలనీల్లో కనీస వసతులు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. మొత్తం 6 కాలనీలు ఉండగా దాదాపు అన్నింటిలో అధ్వాన పరిస్థితులే నెలకొన్నాయి. పట్టణ వాసులకు కొంత వరకు వసతులు కల్పిస్తున్న అధికారులు కాలనీలపై చిన్నచూపు చూస్తున్నారు. ఇంటి, ఆస్తి పన్నులు పట్టణ ప్రాంతాలతో సమానంగా సచివాలయ సిబ్బంది వసూలు చేస్తున్నా వసతుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు.

అభివృద్ధికి దూరంగా..

పట్టణంలో గంటావూరు, ఇందిరమ్మ, గడ్డూరు, లక్ష్మీనగర్, షికారీకాలనీ, బోడిరెడ్డిపల్లెకాలనీ ప్రాంతాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. ఈ ప్రాంతాల్లో మొత్తం మట్టికొట్టుకుపోయిన రోడ్లు దర్శనమిస్తున్నాయి. మురుగు కాలువలు లేక మురుగు రోడ్లపై ప్రవహిస్తోంది. వీధి దీపాలు లేని ప్రాంతాలు ఎక్కువే. కొన్ని చోట్ల వీధి దీపాలు ఉన్నా.. వెలగడం లేదు. ఆ కాలనీల్లో తాగునీటి వసతి అంతంత మాత్రమే. అధికారులు పైపులైన్లు విస్తరిస్తామని చెబుతున్నా ఆచరణకు నోచుకోవడం లేదు. ఫలితంగా చాలా ప్రాంతాల్లో ట్యాంకర్లతో నీటి సరఫరా చేయాల్సిన పరిస్థితి. ఇక ఇందిరమ్మ కాలనీలో రోడ్లు అధ్వానంగా తయారై రాళ్లు తేలి ప్రమాదకరంగా ఉన్నాయి. కాలనీలతో పాటు పట్టణంలో మొత్తం ఏడాదికి రూ.2.97 కోట్ల ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. అలాగే కాలనీల్లో ఇంటి పన్నులు వసూలు అవుతున్నాయి. తమకు వసతులు కల్పించనపుడు పన్ను మినహాయింపు ఇవ్వాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

కాలువలు

పక్కా కాలువలు:	212 కి.మీ
కచ్చా కాలువలు:	29 కి.మీ
కాలువల్లేని ప్రాంతం:	30 శాతం

వసతుల కల్పనకు చర్యలు

కాలనీల్లో వసతుల కల్పనకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. ప్రజలకు పన్ను మినహాయింపు చేయడానికి వీలు లేదు. ముఖ్యంగా కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నాం.

- ఎన్వీ రమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్

పేదలకు వరం.. సహాయ నిధి

రొంపిచెర్ల: పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరమని పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం పుంగనూరు నియోజకవర్గంలోని 10 మందికి రూ.9,38,628 విలువైన చెక్కులను అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పేదలు చికిత్స పొందటంతో ఆర్థిక ఇబ్బందులు పడకుండా ఈ నిధి ఉపయోగపడుతుందన్నారు. తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టడానికి ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీపీ రెడ్డెప్ప పేర్కొన్నారు. స్థానిక బాలుర జడ్పీఉన్నత పాఠశాలలో శుక్రవారం మధ్యాహ్న భోజనాన్ని ఆయన తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యత, రుచి ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. సర్పంచి వెంకటేష్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే విజయం మీదే.. పెద్దపంజాణి, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివితే విజయం సాధించవచ్చని ఎంపీడీవో బాలాజీ అన్నారు. శుక్రవారం సాయంత్రం రాయలపేట జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులతో సమావేశం నిర్వహించారు.

శాశ్వత పరిష్కారానికి చర్యలు

పంప్ హౌస్‌కు పూజలు చేసి ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణ పరిసరాల్లోనే కాకుండా గ్రామాల్లో కూడా తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన పట్టణంలోని ఎద్దులసంత రోడ్డులో మున్సిపల్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటును పునఃప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. 2019 వరకు ప్లాంటు సక్రమంగా పనిచేసిందని, వైకాపా నిర్లక్ష్యంతో పాడైందన్నారు. కూటమి చొరవతో రూ.46 లక్షలతో ప్లాంటును పునరుద్ధరించి నీటి సరఫరా క్రమబద్ధీకరించినట్లు చెప్పారు. శాశ్వత పరిష్కారం కోసం రూ.15.80 కోట్లతో 32 కి.మీ. అదనపు పైపు లైన్లు చేపట్టనున్నట్లు వివరించారు. గంగన్న శిరస్సు ప్రాజెక్టుకు అటవీ అనుమతులు రావాల్సి ఉందన్నారు. కమిషనర్ ఎన్వీ రమణారెడ్డి, బాలాజీ కోఆపరేటివ్ సూపర్‌బజార్ అధ్యక్షులు ఆర్వీబాలాజీ, మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజన్న పాల్గొన్నారు. ● ఉద్యోగుల బకాయిలపై బడ్జెట్‌లో పరిష్కారం చూపించాలని ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కోరారు. జిల్లా నాయకుడు శివయ్య ఆధ్వర్యంలో ఉద్యోగులు ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి వినతిపత్రం సమర్పించారు. ● గొల్లపల్లెలో గంగమ్మ జాతర నిర్వహించారు. ఎమ్మెల్యే అమరనాథరెడ్డికి గ్రామస్థులు స్వాగతం పలికారు. ఆయన అమ్మవారి దర్శనం చేసుకుని పూజలు చేశారు.

భవన నిర్మాణానికి సాగుతున్న పనులు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణ నడిబొడ్డున శిథిలావస్థకు చేరుకున్న జడ్పీ అతిథి భవనాన్ని అధికారులు కూల్చివేశారు. ఆ స్థలంలో రూ.50 లక్షలతో దుకాణ సముదాయం నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాన రహదారి వైపు మొత్తం 8 దుకాణాల ఏర్పాటుకు అధికారులు పనులు మొదలు పెట్టారు. దీంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరుతుంది. దాదాపు ఇరవై ఏళ్లుగా జడ్పీ అతిథి భవనం ఎందుకూ పనికి రాకుండా ఉండేది.

భూమి చదును చేస్తున్న యంత్రం

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో దాతలు వీరభద్రగౌడు, శ్రీపురం సీతారామయ్య, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. **కుప్పం గ్రామీణ:** పొన్నాంగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

బహుమతులు అందుకున్న విజేతలు

బీఎంసీ భవనం గోడలకే పరిమితం

గుడుపల్లె మండలం కంచి బందార్లపల్లె పంచాయతీలో బీఎంసీ పాల సేకరణ భవన నిర్మాణం గోడలకే పరిమితమైంది. గత ప్రభుత్వ హయాంలో జగనన్న పాల వెల్లువలో భాగంగా రూ.17 లక్షలతో మంజూరైన నిధులతో చేపట్టిన నిర్మాణం పూర్తి కాలేదు. చుట్టూ పొదలు, పిచ్చి మొక్కలతో దుస్థితికి చేరుకున్న నిర్మాణం విష సర్పాలకు నిలయంగా మారిందని స్థానికులు తెలిపారు. అధికారులు స్పందించి నిర్మాణాన్ని పూర్తి చేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం**

పాఠశాలలో ప్రమాదకరంగా చెట్టు

రాజుపల్లె పంచాయతీ కమ్మినాయనపల్లె ప్రాథమిక పాఠశాల ఆవరణలో చెట్టు ప్రమాదకరంగా మారింది. చెట్టు ఎండిపోవడంతో కొమ్మలు విరిగి విద్యార్థులపై పడుతున్నాయి. వంటగది, మరుగుదొడ్లపై కొమ్మలు పడి దెబ్బతిన్నాయి. చెట్టును తొలగించాలని విద్యార్థుల తల్లిదండ్రులు ఎంఈవోలకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. **- న్యూస్‌టుడే, పెద్దపంజాణి**

నిరుపయోగంగా శుద్ధజల కేంద్రం

పురపాలిక పరిధిలోని కత్తిమానుపల్లె వద్ద ఎన్టీఆర్ సుజల శుద్ధ జల పంపిణీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కేంద్రంలో ప్రజలు రూ.2కు 20 లీటర్ల శుద్ధ జలాన్ని క్యాన్‌ల ద్వారా పట్టుకునేవారు. ఐదేళ్ల వైకాపా ప్రభుత్వంలో ఈశుద్ధ జల పంపిణీ కేంద్రాన్ని రంగులు మార్చి, నిర్లక్ష్యంగా వదిలేశారు. వేరే గత్యంతరం లేక ప్రైవేటు శుద్ధ జల పంపిణీ కేంద్రాలను ఆశ్రయించాల్సి వస్తోందని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పురుషోత్తంను వివరణ కోరగా... బాగు చేయించి, ఉపయోగంలోకి తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం**

వి.కోట గ్రామపంచాయతీ కార్యాలయము

రె.క.నెం.10/2026 తేది:06.02.2026.

బహిరంగ వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా వి.కోట గ్రామపంచాయతీకి చెందిన ప్రతిఫలములునిచ్చు వనరులు మార్కెట్లు యందు రుసుములు వసూలు చేసుకొను హక్కును ఒక్క సంవత్సరమునకు అనగా తేదీ: 01.04.2026 నుండి 31.03.2027 వరకు బహిరంగ వేలము తేదీ: 16.02.2026 ఉదయం 11 గంటలకు, వి.కోట గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణములో వేలము నిర్వహించబడును. సదరు వేలమును శ్రీ డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి, పలమనేరు వారి ఆధ్వర్యంలో మరియు శ్రీమతి పి.ఎన్.లక్ష్మి, సర్పంచ్ వి.కోట గ్రామపంచాయతీ వారి అధ్యక్షత జరుపబడును. వేలంలో పాల్గొనదలచిన వారు వి.కోట గ్రామపంచాయతీ వారి వేలపు నిబంధనలకు లోబడి వేలమునందు పాల్గొనవచ్చును.

2026-27 సంవత్సరమునకు వేలము నిర్వహించు గుత్తలు వివరములు:

వ.నెం.	గుత్తల వివరములు	చెల్లించవలసిన మొత్తము	సాల్వెన్సి సర్టిఫికెట్ రూపాయలు	సాల్వెన్సి లేనివారు చెల్లించవలసిన డిపాజిట్టు రూపాయలు
1	వారపు కూరగాయలు సంతలో రుసుము వసూలు చేసుకొను హక్కు	2,00,000/-	5,00,000/-	4,00,000/-
2	దినసరి కూరగాయలు సంత మార్కెట్లో రుసుము వసూలు చేసుకొను హక్కు	2,00,000/-	5,00,000/-	4,00,000/-
3	ప్రైవేట్ బస్టాండు రుసుము వసూలు చేసుకొను హక్కు	2,00,000/-	5,00,000/-	4,00,000/-
4	వారపు పశువుల మార్కెట్లో రుసుము వసూలు చేసుకొను హక్కు	1,00,000/-	3,00,000/-	2,00,000/-
5	గొర్రెలు, మేకలు సంతలో రుసుము వసూలు చేసుకొను హక్కు	1,00,000/-	3,00,000/-	2,00,000/-
6	కమ్యూనిటి లేట్రిన్లు	1,00,000/-	3,00,000/-	2,00,000/-
7	జంతువధశాలలో రుసుము వసూలుచేసుకొను హక్కు	2,000/-	-	-
8	పాతసామాన్లు	1,000/-	-	-
9	పాత దినపత్రికలు	1,000/-	-	-

1.వేలములో పాల్గొనువారు గ్రామపంచాయతీకి ఎటువంటి పన్నులు మరియు పన్నులేతరములు బకాయిలు ఉండరాదు. **2.** వేలములో పాల్గొనువారు గ్రామపంచాయతీచే నిర్దేశించిన డిపాజిట్టు చెల్లించి వేలములో పాల్గొనవలెను మరియు సదరు మొత్తము వి.కోట స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నుండి తీసిన డిమాండు/డ్రాఫ్ట బ్యాంకర్స్ చెక్కుగానీ, పంచాయతీ కార్యదర్శి, వి.కోట వారి పేరట మాత్రమే సమర్పించవలయును మరియు నగదు రూపంలో కూడా డిపాజిట్లు స్వీకరించబడును. **3.** హెచ్చుపాటదారుడు వేలము ముగిసిన వెంటనే డిపాజిట్టు మొత్తము మినహా, మిగిలిన మొత్తములో సగభాగము వెంటనే చెల్లించవలెను. మిగిలిన మొత్తము 7 దినములలోగా చెల్లించి తగు రశీదు పొందవలెను. అట్లు గడువులోపల చెల్లించని యెడల మీరు కట్టిన డిపాజిట్టు మొత్తము దండుగ క్రింద పంచాయతీకి జమచేసి, తదుపరి మరువేలము నిర్వహించుటకు చర్యలు గైకొనబడును. మరువేలములో గ్రామపంచాయతీకి నష్టము వాటిల్లిన సదరు నష్టమునకు మొదటి హెచ్చుపాటదారుడే బాధ్యత వహించవలెను. **4.** వేలములో డిపాజిట్టుదారు మాత్రమే పాల్గొనవలెను. ఇతరులను లోనికి అనుమతించబడరు. **5.** హెచ్చుపాటదారుడు హెచ్చుపాట మొత్తమునకు అదనముగా 3 శాతము స్టాంపు డ్యూటీ చెల్లించవలెను. **6.** 1994వ సంవత్సరము ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టములోని విభాగము 32, 107, 115, 117, 60(3)ల లోని నిబంధనలను అతిక్రమించిన వారిపై కోర్టులో దావా దాఖలు చేయుటకు పంచాయతీ కార్యదర్శివారికి అధికారము కలదు. **7.** వేలము జరిపించుటకు, నిలుపుదల చేయుటకు, వాయిదా వేయుటకు పంచాయతీ కార్యదర్శివారికి పూర్తి అధికారము కలదు. **8.** ఈ వేలమునకు సంబంధించి పూర్తి వివరములు తెలుసుకొనగోరువారు గ్రామ పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

శ్రీ కె.రామచంద్ర	శ్రీమతి పి.ఎన్.లక్ష్మి	శ్రీ యస్.నరేష్
డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి, పలమనేరు	సర్పంచ్ వి.కోట గ్రామపంచాయతి	E/O పంచాయతీ కార్యదర్శి వి.కోట గ్రామపంచాయతి

వేడుకగా పశువుల పరస

రామకుప్పం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మణేంద్రంలో శుక్రవారం ఘనంగా పశువుల పరస నిర్వహించారు. ఉదయం గ్రామదేవత గంగమ్మకు పొంగళ్లు పెట్టారు. అనంతరం దేవరెద్దును గ్రామంలో డప్పు వాయిద్యాల నడుమ ఊరేగించి బరిలో పరిగెత్తించారు.

ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: విశ్వవిద్యాలయాల అభివృద్ధికి బోధనేతర ఉద్యోగులు చాలా కీలకంగా పనిచేస్తున్నారని, వారి న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. కుప్పం ద్రవిడ విశ్వవిద్యాలయంలో శుక్రవారం విశ్వవిద్యాలయాల బోధనేతర ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో 'సంస్థాగత అభివృద్ధిలో బోధనేతర సిబ్బంది పాత్ర' అంశంపై సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్రంలోని పలు విశ్వవిద్యాలయాల నుంచి బోధనేతర ఉద్యోగులు పాల్గొని సమస్యలు... వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. కార్యక్రమంలో వర్సిటీ వీసీ ఆచార్య దొరస్వామి, రిజిస్ట్రార్ కిరణ్ కుమార్, పీకేఎం ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

15న కాణిపాకంలో మహాశివరాత్రి వేడుకలు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీ వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి అనుబంధ ఆలయమైన శ్రీ మరగదాంబికా సమేత మణికంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఈ నెల 15న మహాశివరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో పెంచల కిశోర్ శుక్రవారం తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

పలమనేరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని యాదవ వీధిలో కాలువలు అపరిశుభ్రంగా ఉన్నాయి. దీంతో దుర్వాసన వేస్తోంది. దోమల నివారణ కోసం ఫాగింగ్ చేయాలి. **- సురేంద్ర, పలమనేరు**

సమాధానం: సిబ్బందిని పంపి పారిశుద్ధ్య పనులు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.

- ఎన్వీరమణారెడ్డి, మున్సిపల్ కమిషనర్

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణం ప్యాలెస్ రోడ్డులో శునకాల బెడద తీవ్రంగా ఉంది. ఇటీవల పలువురిపై దాడి చేసి గాయపరిచాయి. **- సుభాషిని, కుప్పం**

సమాధానం: వీధి శునకాల నియంత్రణకు అవసరమైన చర్యలు తీసుకుంటాం. **- శ్రీనివాసరావు, కమిషనర్**

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: సమస్య: కైగల్ క్రాస్ నుంచి రామసముద్రం రోడ్డు కంకర తేలి ప్రజలు నిత్యం నరక ప్రయాణం సాగిస్తున్నారు. రోడ్డు బాగుకు అధికారులు చర్యలు తీసుకోవాలి. **- సుబ్రహ్మణ్యం, రామసముద్రం**

సమాధానం: కైగల్-రామసముద్రం రోడ్డు అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే సమస్య పరిష్కరిస్తాం.

- విద్యాసాగర్, పంచాయతీరాజ్ ఏఈ

ఒంటరి ఏనుగు దాడిలో ఆవు మృతి

రామకుప్పం, న్యూస్‌టుడే: పీఎం తండాలో శుక్రవారం ఒంటరి ఏనుగు హల్‌చల్ చేసింది. గ్రామానికి చెందిన మునేంద్ర నాయక్ పాడి ఆవును తొక్కి చంపింది. పక్కనే ఉన్న వరి పంటను కూడా ధ్వంసం చేసింది. పొలాల వద్దకు రైతులు ఒంటరిగా వెళ్లకూడదని అటవీ అధికారులు హెచ్చరించారు. ఏనుగు కనిపిస్తే సహచారం అందించాలని కోరారు.

మందుల వాడకంతో కుష్ఠు నివారణ

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కుష్ఠు బాధితులు బహుళ ఔషధ చికిత్స తీసుకోవడంతో సులభంగా నయం చేసుకోవచ్చని డీపీఎంవో దయానంద అన్నారు. లక్కనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం కుష్ఠు నివారణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని కవిత, హెచ్‌ఈ కాంతమ్మ, సీహెచ్‌వో సావిత్రి పాల్గొన్నారు.

(c) eenadu

సుమనసవందిత.. సుందర మాధవి

ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలోని శ్రీసత్తెమ్మతల్లి అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం అమ్మవారిని మహాలక్ష్మిగా అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దర్శించుకున్నారు. ఈనెల 8న అమ్మవారి జాతర, ఊరేగింపు సందర్భంగా ఆలయ ప్రాంగణం విద్యుత్తు దీపాలతో దేదీప్యమానంగా వెలుగులీనుతున్నాయి.

- న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పంట నమోదే ప్రామాణికం..

ఈనెల 20 వరకు అవకాశం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: జిల్లాలో 1.67 లక్షల ఎకరాల్లో రబీ సాగవుతోంది. కొన్నిచోట్ల ఇంకా నాట్లు జరుగుతుండగా మరో 10 వేల ఎకరాల్లో వేసే అవకాశం ఉంది. ఇప్పటివరకు 1.06 లక్షల ఎకరాలకు ఈ-పంట నమోదు పూర్తయింది. దీంతో పాటు ఈకేవైసీ చేయించుకుంటేనే ఈ-కర్షక్ పోర్టల్‌లో నమోదవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది సాగు చేయని భూముల వివరాలు సైతం ల్యాండ్ పార్సిల్స్ పేరిట నమోదు చేయాలి. ఈ-పంట, ఈకేవైసీ అయితేనే ప్రయోజనాలు అందుతాయి. ఈ-పంట నమోదు ఈనెల 20లోగా పూర్తి చేయాలని క్షేత్రస్థాయి సిబ్బందికి సూచించామని జిల్లా వ్యవసాయాధికారి ఎం.వి. రామారావు తెలిపారు.

జిల్లాలో ఇలా.. (ఎకరాల్లో)	
వరిసాగు విస్తీర్ణం	1.83 లక్షల
వరినాట్లు పూర్తయింది	1.67 లక్షల
ఈ-పంట నమోదు	1.06 లక్షల
ల్యాండ్ పార్శిల్స్	3,52,943
నమోదు చేసింది	1,57,823

ఇవీ ప్రయోజనాలు..

● ప్రకృతి విపత్తులు, ఇతర కారణాలతో పంటలను నష్టపోయిన రైతులకు పరిహారం పొందడానికి. ● పంట విక్రయాలకు. ● ఉచిత పంటల బీమా. ● పంట రుణాలు, సున్నా వడ్డీ రాయితీ.

స్వయంగా తెలుసుకునేలా..

ఈ-పంట వెబ్‌లింక్ ద్వారా లేదా క్యూఆర్ కోడ్‌తో రైతులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. ఏపీ ఎయిమ్స్ యాప్ ద్వారా రైతులే స్వయంగా పంట నమోదు చేసుకునే అవకాశాన్ని వ్యవసాయ శాఖ కల్పించింది.

ఎడారి దేశాల్లో.. కన్నీటి చెమ్మ

అవగాహన లేమితో మోసపోతున్న అమాయకులు

● మామిడికుదురు మండలానికి చెందిన ఓ మహిళ ఉపాధి నిమిత్తం స్థానికంగా ఉండే వ్యక్తి ద్వారా రూ.2లక్షలు చెల్లించి గల్ఫ్ వెళ్లారు. తీరా అక్కడకు వెళ్లిన తర్వాత సరైన ఉపాధి చూపకపోవడంతో తిరిగొచ్చేశారు.

● మలికిపురం మండలానికి చెందిన మరో మహిళ ఇజ్రాయెల్‌లో ఎక్కువ వేతనం వస్తుందని ఒకరికి రూ.15లక్షలు ఇచ్చారు. ఏజెంట్.. జోర్డాన్ వరకు తీసుకువెళ్లి అక్కడి నుంచి దొడ్డిదారిన పంపేందుకు ప్రయత్నించి, విఫలమవ్వడంతో ఊరికి వచ్చేశారు.

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే

నిరుపేద బతుకులు.. నిరక్షరాస్యులు.. కుటుంబానికి ఆర్థిక భరోసా కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. అవగాహన లేక నకిలీ ఏజెంట్లను నమ్మి మోసపోతున్నారు.

ఇక్కడకు ఎక్కువగా..

జిల్లా నుంచి దుబాయ్, ఒమన్, ఖతార్, కువైట్, సౌదీ అరేబియా, మలేసియా, మస్కట్ దేశాలకు ఎక్కువగా వెళ్తున్నారు.

వీసాల పేరుతో దగా

వీసా గురించి తెలియని వారిని ఉపాధి, సందర్శన వీసాలతో విమానాలు ఎక్కించేస్తున్నారు. అక్కడికి వెళ్లిన తర్వాత చెప్పిన పనొకటి, చేసేది మరొకటిగా ఉంటుంది. పని ప్రదేశాల్లో ఇబ్బందులు తలెత్తినా, అనారోగ్యానికి గురైనా ఎవరికి చెప్పుకోవాలో తెలియక నానాపాట్లు పడుతున్నారు.

అధికారుల చొరవతో ఇటీవల సురక్షితంగా స్వదేశానికి వచ్చిన బాధితులు

విదేశాలకు వెళ్లాలనుకుంటే..

ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏజెంట్ల ద్వారా విదేశాలకు వెళ్లాలి. వారు చదువు, వృత్తి నైపుణ్యం చూసి ఎంపిక చేస్తారు. వేతనం, పనిచేసే ప్రదేశాల గురించి ముందే చెప్తారు. నైపుణ్యం లేని, నిరక్షరాస్యులను ఈసీఆర్ (ఇమిగ్రేషన్ క్లియరెన్స్ రిక్వైర్డ్) పాస్‌పోర్టుపై పంపుతారు. అక్కడ ఏ ఇబ్బంది వచ్చినా ప్రభుత్వమే బాధ్యత వహిస్తుంది. దీనిపై జాతీయ కార్మిక సంక్షేమ మండలి అవగాహన కల్పిస్తోంది.

ముందుగా సంప్రదించాలి..

వెళ్లాలనుకునే వారు ముందుగా కలెక్టరేట్‌లోని కేసీఎం కేంద్రాన్ని సంప్రదిస్తే ఏజెంట్ ఇచ్చిన వీసా పరిశీలిస్తారు. ఏజెంట్ మంచివాడేనా, లేదా నకిలీ వీసాతో పంపి డబ్బులు కాజేసేందుకు చూస్తున్నాడా వంటి సమగ్ర వివరాలు తెలుపుతారు.

-కె.మాధవి, నోడల్ అధికారి, కేసీఎం కేంద్రం

జిల్లా వాసులకు బాసటగా కేసీఎం..

కలెక్టర్ మహేష్‌కుమార్ చొరవతో కలెక్టరేట్ ఆవరణలో కోనసీమ సెంటర్ ఫర్ మైగ్రేషన్ పేరుతో సహాయక కేంద్రాన్ని ప్రారంభించారు. అవసరార్థులు వీరిని సంప్రదిస్తే సహాయం అందిస్తారు. ఏడాదిన్నర కాలంలో గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న 55 మందిని సురక్షితంగా తీసుకొచ్చారు. పలు కారణాలతో మృతిచెందిన 5 మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

సర్కారు బడి.. సొంతంగా బండి

అదో సర్కారు బడి.. ఎక్కడెక్కడో దూరప్రాంతాల నుంచి అపసోపాలు పడి విద్యార్థులు వస్తారు. వారు సులువుగా వచ్చేలా, పిల్లల సంఖ్య పెంచేలా కొందరు ఆలోచించారు. వారికి దాతల సాయం తోడవ్వడంతో సొంతంగా బండి సమకూరింది.

దాతలు సమకూర్చిన వాహనంతో నాయకులు, ఉపాధ్యాయులు

ముమ్మిడివరం మండలం రామరాజులంక జడ్పీ ఉన్నత పాఠశాల ఎస్‌ఎంసీ ఛైర్మన్ రావూరి రాజారమేశ్ ఆధ్వర్యంలో దాతల విరాళాలతో రూ.7 లక్షలతో దీనిని సమకూర్చారు. శుక్రవారం జడ్పీటీసీ బళ్ల ప్రసన్నకుమారి, ఎంపీపీ వెంకటసత్యవాణి వాహనాన్ని ప్రారంభించారు. ప్రధానోపాధ్యాయిని కె.వి.ఆర్.ఎస్.లక్ష్మి అధ్యక్షతన వహించారు. వారు దూరంగా ఉండే బాడవ ప్రాంత విద్యార్థులను తీసుకొచ్చేందుకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు. గ్రామానికి చెందిన ఎన్నారై చొప్పల రాజశేఖర్ రూ.లక్ష, పాఠశాల సిబ్బంది రూ.75వేలు, గ్రామస్థుల విరాళాలతో ఈ మొత్తం సమకూరిందన్నారు. దాతలను సత్కరించారు. ఉప సర్పంచి మేడిచర్ల గంగరాజు, బొరుసు ఉమారావు, ఎం.శ్రీను, ఎం.సూర్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

- న్యూస్‌టుడే, మలికిపురం

భయపెట్టిన పులి.. బందీగా తరలి

కూర్మాపురంలో పులి చిక్కడంతో ఊపిరిపీల్చుకున్న ప్రజలు

రోజంతా ఉత్కంఠ

- పులి పాదముద్రలు రాయవరం మండలం కూర్మాపురం గ్రామ పొలాల్లో గుర్తింపు
- అక్కడే పాత ఇంట్లో ఉన్నట్లు గుర్తింపు, గాండ్రింపుతో స్థానికుల్లో భయాందోళన
- అటవీ శాఖ, నిపుణులు, పోలీసుల రాక. పులి పట్టివేతపై సమాలోచనలు.
- పాడుబడిన ఇంటి నుంచి బయటకు వచ్చి పొలాల మీదుగా పశువుల పాకలోకి చేరిక
- పాకలోంచి బయటకు వచ్చిన బెబ్బులి, మత్తు ఇంజక్షన్ ప్రయోగించిన నిపుణులు..
- చిక్కిన పులిని ప్రత్యేక వాహనంలో వైద్య పరీక్షలకు రాజమహేంద్రవరం తరలింపు

కూర్మాపురంలో ఇళ్ల మధ్యనుంచి వెళ్తున్న పెద్దపులి


మత్తు ఇంజక్షన్‌తో కూడిన గన్‌తో గురిపెడుతూ..

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, రాయవరం, మండపేట గ్రామీణం, రాజానగరం: మహారాష్ట్రలోని తడోబా జాతీయ పార్కు నుంచి దారితప్పి జనారణ్యంలోకి వచ్చిన పెద్ద పులి ఉభయగోదావరి జిల్లాల్లో సంచరించి దాదాపు 17 రోజుల తర్వాత పట్టుబడింది. శుక్రవారం రాయవరం మండలం కూర్మాపురంలో రోజంతా భయాందోళన నెలకొంది. జనావాసాల్లోనే గంటలకొద్దీ ఉన్న దీనిని ఎట్టకేలకు పుణె రెస్క్యూ బృందం, అటవీశాఖ అధికారులు బంధించారు.

పులిని చూసేందుకు మేడపైకి చేరిన స్థానికులు

జనవరి 20న ప్రవేశించి..

ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలోకి జనవరి 20న ప్రవేశించిన పులి.. 31న పట్టిసీమ నుంచి గోదావరి దాటింది. సీతానగరం మండలం చినకొండేపూడిలో ఈ నెల 1న ప్రత్యక్షమైంది. 2న రాజమహేంద్రవరం గ్రామీణం తొర్రేడులో పశువులను వధించి.. గాడాల మీదుగా 3న రాత్రి దివాన్‌చెరువులో కనిపించడంతో పులి ఆకృతిపై ఓ నిర్ధారణకు వచ్చారు. 4న శాటిలైట్ సిటీ పరిధి అక్కమ్మతల్లి కొండపైకి చేరింది. 5న భూపాలపట్నం, జి.యర్రంపాలెంలో సంచరించింది. ఆరోజు మధ్యాహ్నానికే పుణెలోని 'రెస్క్యూ' నిపుణులు ఆపరేషన్ ప్రారంభించినా జాడ కనిపించలేదు. దీని కదలికపై అంచనాతో కేశవరం ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. రాయవరం మండలం కూర్మాపురంలో ఓ పాత భవనంలో పులి ప్రత్యక్షమైంది. ఆ తర్వాత పశువుల పాకలోకి ప్రవేశించి దౌడు తీయడంతో అధికారులు, నిపుణులు పక్కా ప్రణాళికతో మత్తు ఇంజెక్షన్ ప్రయోగించి పట్టుకున్నారు.

మూగజీవాలను చంపేసి..

వారం పాటు తిరిగిన పులి దాదాపు ఎనిమిది పశువులను హతమార్చింది. తొర్రేడులో రెండు ఆవులు, ఓ లేగదూడ.. రఘునాథపురంలో గేదె, భూపాలపట్నంలో ఆవు, జి.యర్రంపాలెంలో రెండు ఆవులు, లేగదూడను చంపేసింది. కూర్మాపురంలో పశువుల పాకలోనే 5 గంటలుండడంతో అందులో ఉన్న రెండు గేదెల పరిస్థితిపై ఆందోళన నెలకొంది. సాయంత్రం దాడికి పాల్పడినా తప్పించుకున్నాయి.

రెండు దశల్లో జనాభా లెక్కల గణన

అమలాపురం కలెక్టరేట్: దేశ 16వ జనాభా లెక్కలు రెండు దశల్లో డిజిటల్ పద్ధతిలో నిర్వహించనున్నట్లు కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో 2027 జనాభా గణనపై సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ రెవెన్యూ, పురపాలిక అధికారులు గణనకు సంబంధించి క్షేత్రస్థాయిలో వార్డులు, బ్లాకులను గుర్తించాలన్నారు. గణన చేసే వారికి త్వరలోనే శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు చెప్పారు. దీంతో పాటు కులగణన కూడా జరుగుతుందన్నారు. మొబైల్ యాప్, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా డిజిటల్ విధానంలో నిర్వహిస్తామన్నారు. మొదటి దశలో గృహాలు, రెండోదశలో జనాల సంఖ్య లెక్కిస్తారన్నారు. ఎస్పీ రాహుల్ మీనా, డీఆర్వో కె.మాధవి, సీపీవో మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మరమ్మతులకు జాగు.. 'అద్దె'పై మోజు

చెత్తసేకరణ వాహనాల్లో మతలబు

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పురపాలక సంఘ కార్యాలయం పరిధిలో కొందరు సిబ్బంది, అధికారుల వ్యవహారం విమర్శలకు తావిస్తోంది. 'చెత్త' తరలింపులోనూ కాసులు ఏరుకుంటున్న పరిస్థితి. మరమ్మతులకు గురైన వాహనాలను బాగు చేయించకుండా అద్దెవి నడపడంపైనే మక్కువ చూపిస్తున్నారు.

ఏం చేస్తున్నారంటే..

పట్టణంలోని 28 వార్డుల నుంచి నిత్యం దాదాపు 22-26 టన్నుల మేర చెత్త వస్తుంది. వాటిని డంపింగ్ యార్డుకు తరలించేందుకు రెండు కాంపాక్టర్లు, 3 ట్రాక్టర్లు, 5 ఆటోలు ఉన్నాయి. వీటిలో మూడు ఆటోలు, ఒక ట్రాక్టర్, ఒక ట్రక్కు మరమ్మతులకు గురయ్యాయి. ట్రాక్టర్‌ను మెకానిక్ షెడ్డులో ఉంచేసి.. దాని స్థానంలో రోజుకు సుమారు రూ.2 వేలు చెల్లించేలా మూడు నెలలుగా అద్దె వాహనాన్ని చెత్త సేకరణకు వినియోగిస్తున్నారు. అందుకు నెలకు రూ.60 వేల చొప్పున ఖర్చవుతోంది. మూడు నెలలుగా వెచ్చిస్తున్న సొమ్ముతో పాడైన రెండు ట్రాక్టర్లకు మరమ్మతులు చేయించవచ్చు. అధికారులు అలా చేయకుండా ప్రజాధనం వృథా చేస్తున్నారన్న విమర్శలున్నాయి. పారిశుద్ధ్య అధికారులు మాత్రం వాహనాల మరమ్మతులకు నిధులు మంజూరు కాలేదని చెబుతున్నారు. ట్రాక్టర్‌ను అద్దెకు తీసుకొని ఎప్పటికప్పుడు చెత్తను తరలిస్తున్నారా అంటే అదీ లేదు. ఆయా వార్డుల్లో ఎక్కడపడితే అక్కడే వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. సూర్యానగర్, రత్నంపేట, చింతపల్లి సూరన్ననగర్ తదితర ప్రాంతాల్లో దుర్భరంగా ఉంది. శానిటరీ పర్యవేక్షకులు డేవిడ్‌రాజు వద్ద ప్రస్తావించగా ఎప్పటికప్పుడు చెత్త తొలగించే చర్యలు చేపడతామన్నారు.

రామచంద్రపురంలో బాగుచేయకుండా వదిలేసిన వాహనాలు

స్వరనీరాజనం.. నృత్యోత్సవం..

నాట్య కళా తరంగిణి- 6 పేరుతో నిర్వహిస్తున్న సంగీత నృత్యోత్సవం రాజమహేంద్రవరం ఆనంకళా కేంద్రంలో శుక్రవారం ప్రారంభమైంది. కార్యక్రమంలో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నాట్యగురువులు తమ శిష్యులతో హాజరై సంగీత, నృత్య ప్రదర్శనలు చేశారు. మూడు విభాగాల్లో జరిగిన ప్రదర్శనలు విశేషంగా అలరించాయి. గాయత్రీ నృత్య కళానికేతన్ నాట్యాచారిణి గాయత్రీ పట్నాయక్ సారథ్యంలో మూడురోజులు జరగనున్నాయి.

- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

పౌష్టికాహారం.. ఆర్థిక భరోసా..!

జిల్లాలో ఎగ్‌మార్ట్‌ల ఏర్పాటు

న్యూస్‌టుడే, అల్లవరం

కోడి గుడ్లతో తయారు చేసిన ఆహార ఉత్పత్తుల విక్రయంతో వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. మెప్మా ఆధ్వర్యంలో ఎగ్‌మార్ట్‌లను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. స్వయం సహాయక సంఘాల్లో మహిళలకు వీటిని కేటాయించనున్నారు. దీని కోసం నేషనల్ ఎగ్ కో ఆర్డినేషన్ కమిటీ(నెక్)తో మెప్మా ఒప్పందం కుదుర్చుకున్నట్లు అధికారులు తెలిపారు.

ఇవీ అర్హతలు..

లబ్ధిదారులు కనీసం పదో తరగతి ఉత్తీర్ణులై ఉండాలి. ఆహార ఉత్పత్తుల తయారీలో కనీస అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇస్తారు. దీని ఏర్పాటుకు ముందుకు వచ్చిన వారికి నెక్ రూ.35 వేలు విలువ చేసే బండి, రూ.15వేలు విలువ చేసే సామగ్రి ఉచితంగా అందిస్తుంది. ఎగ్‌మార్ట్ ఏర్పాటు చేసిన తర్వాత ప్రతి నెలా వ్యాపార కార్యకలాపాలకు సంబంధించి నెక్ ఏర్పాటు చేసిన వాట్సాప్ గ్రూపులో వీడియోలు పెట్టాల్సి ఉంటుంది. సామగ్రి వినియోగించకుంటే స్వాధీనం చేసుకుని మరొక లబ్ధిదారుడికి అప్పగిస్తారు.

అల్పాహార కేంద్రాలుగా..

పట్టణ ప్రాంతాల్లో ఎగ్‌మార్టులను అల్పాహార కేంద్రాలుగా ఏర్పాటు చేయనున్నారు. ఆహార ఉత్పత్తుల తయారీలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు.

జిల్లాలో ఇలా..

జిల్లాలోని మూడు పురపాలక సంఘాలు, తూర్పు గోదావరిలో విలీనమైన మండపేటతో కలిపి 10 ఎగ్ మార్టులను ఏర్పాటు చేయనున్నారు. వీటిలో అమలాపురం పట్టణం పరిధిలో 3, ముమ్మిడివరంలో 2, మండపేటలో 3, రామచంద్రపురంలో 2 ఏర్పాటు కానున్నాయి. దీనిపై మెప్మా పీడీ పెంచలయ్య మాట్లాడుతూ.. ఆసక్తి ఉన్న వారిని ఎంపిక చేశామన్నారు. పట్టణాల వారీగా ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు.



స్థాపితం 1918

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., రాజమహేంద్రవరం

డిపాజిట్‌దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు విన్నపము

ప్రియమైన డిపాజిట్ దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు నా తరుపున మరియు పాలకవర్గ సభ్యుల తరుపున అభినందనలతో...

- అతిత్వరలో Mobile Banking మరియు UPI Payments అనగా Phonepe, Google Pay తదితర మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలియచేయడంలో ఎంతో ఆనందిస్తున్నాను.
- ఇది చైర్మన్‌గా నా రెండవ టర్మ్, నేను బాధ్యతలు స్వీకరించిన తేది.23-07-2024 నాటి నుండి ది. 31-12-2025 నాటికి బ్యాంకులో జరిగిన అభివృద్ధి గురించి క్రింది విధముగా మీకు తెలియపరుస్తున్నాను.
- డిపాజిట్లు రూ.678.41 కోట్లు నుండి రూ.696.57 కోట్లుకు - రూ.18.16 కోట్లు పెంచుట.
- లోన్సు రూ.403.04 కోట్లు నుండి రూ.537.32 కోట్లుకు - రూ.134.28 కోట్లు పెంచుట.
- Gross NPAను రూ.90.44 కోట్లు (22.45%) నుండి రూ.26.08 కోట్లు (4.85%) - రూ. 64.36 కోట్లు తగ్గించుట.
- Net NPAను రూ. 46.01 కోట్లు (12.48%) నుండి రూ. 0.00 (0.00%) - కోట్లు . 46.01 కోట్లు తగ్గించుట
- FY 2024 - 25లో మన బ్యాంకు మెంబర్లకు 12% డివిడెండ్ మంజూరు చేయుట
- Cloud Based Data Center మరియు Cloud Based Disaster Recovery Center ఏర్పాటు చేయుట జరిగినది.
- Rupay Debit Cards ఇచ్చుట జరుగుచున్నది.
- సీనియర్ సిటిజన్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇచ్చుట జరుగుచున్నది.

గతంలో నేను చైర్మన్‌గా డిసెంబర్ 2013 నుండి జూన్ 2019, నాటికి బ్యాంక్ లో జరిగిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని బ్యాంకు మెంబర్లు అందరూ ఆశీర్వదించి మరల రెండవ సారి మా పేనల్ మొత్తాన్ని అఖండ మెజారిటీతో బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా గెలిపించారు. ఇటీవల ఒక మీడియా ఛానెల్లో వివిధ తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు మా బ్యాంకుపై ప్రచారం చేయుట జరుగుచున్నది.

ఇది కాక కొంత మంది కుట్రదారులు మా బ్యాంకు యొక్క ప్రగతిని చూచి ఓర్వలేక బ్యాంకు డిపాజిటర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఈ నిరాధారమైన ఆరోపణలు మరియు తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు. తద్వారా బ్యాంకు యొక్క ప్రతిష్టను మరియు ప్రజలలో బ్యాంకుపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి నిరాధారమైన కథనాలు మరియు గాలి వార్తలు ఇంతకు ముందు కూడా చాలా సార్లు ప్రచురింపబడినవి. కానీ ఈ బ్యాంకు ప్రతిష్ట చెక్కుచెదరలేదు. ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. ప్రజల బ్యాంకు మరియు 108 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్యాంకు. కావున బ్యాంకు డిపాజిటర్లు, ఖాతాదారులు మరియు సభ్యులు ఎటువంటి తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు పట్టించుకోవద్దని మరియు నమ్మవద్దని తెలియచేస్తున్నాను. బ్యాంకుకు మరింత పురోభివృద్ధి ఆకాంక్షిస్తూ.....

ఇట్లు
శ్రీ చల్లా శంకరరావు - చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు

అగ్నికుల క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అగ్నికుల క్షత్రియ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అగ్నికుల క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మల్లన్న తలపాగాకు గ్రామోత్సవం

అప్పనపల్లిలో మల్లన్న తలపాగాను ఊరేగిస్తున్న భక్తులు

శివరాత్రి పర్వదినంలో శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయ శిఖరాన్ని అలంకరించేందుకు మామిడికుదురు మండలం మొగలికుదురులో కారుపర్తి గణపతి 200 మీటర్ల మేర నేసిన నూలు తలపాగాతో అప్పనపల్లిలో శుక్రవారం గ్రామోత్సవం నిర్వహించారు. అనేకమంది భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. దీనిని శ్రీశైలం దేవస్థానానికి సమర్పిస్తామని గణపతి తెలిపారు. స్థానికులు పిచ్చుక పోలిశెట్టి, నుదురుమాటి సత్యమాణిక్యం తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

బడ్జెట్‌పై ప్రధానితో మాట్లాడాలనుకుంటున్నారా..?

ఆలమూరు, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్ అంటే దేశ పరిపాలనకు సంబంధించినది. ఉద్యోగులకు జీతాలు, సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయింపులు, చెల్లించాల్సిన అప్పులు.. వగైరా అన్నీ బడ్జెట్ పరిధిలో ఉంటాయి. భావి భారత పౌరులైన యువతకు బడ్జెట్‌పై అవగాహన కల్పించేందుకు కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బడ్జెట్ క్వెస్ట్-2026 పేరిట యువత నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తోంది. విజేతలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తోంది.

వేదిక: mybharat.gov.in వెబ్‌సైట్‌లో యువత పేర్లు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనాలి. **అర్హత:** 15-29 ఏళ్ల లోపు **సమయం:** ఈ నెల 17వ తేదీ వరకు.. **ప్రక్రియ ఇలా:** బడ్జెట్ నిబంధనలపై అవగాహనను అంచనా వేసేందుకు ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీలుంటాయి. 15 నిమిషాల్లో 30 ప్రశ్నలకు సమాధానాలివ్వాలి. క్విజ్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి రాష్ట్ర స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. విజేతలకు ప్రధానితో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

ప్రచార పత్రం

చింతలూరులో వేంకటేశ్వరస్వామి

నేటి నుంచి చింతలూరు వెంకన్న బ్రహ్మోత్సవాలు

ఆలమూరు, న్యూస్‌టుడే: గోదావరి జిల్లాల్లో ఏకైక ఉత్తరముఖ సింహద్వార వేంకటేశ్వరస్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందిన చింతలూరు భూసమేత వేంకటేశ్వరస్వామి వారి తృతీయ వార్షిక పాంచాహ్నిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి నిర్వహించనున్నారు. గత ఏడాది బ్రహ్మోత్సవాలకు 60 వేలకుపైగా భక్తులు తరలివచ్చారని ఈసారి అంతకుమించి వస్తారని భావిస్తున్నామని గోపరంధామం, గోశాల అన్నదానం ట్రస్టు వ్యవస్థాపక ట్రస్టీ అల్లంరాజు శివకుమారభరణి తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ● 7న తెల్లవారుజామున పవిత్రోత్సవంతో కార్యక్రమాలు మొదలవుతాయి. మహాసంప్రోక్షణ, సుప్రభాతం, ధ్వజారోహణం, పంచామృతాభిషేకం, సుదర్శన యాగం, తోమాల సేవ, శేషవాహనం, పక్షోత్సవం తదితర కార్యక్రమాలు. ● 8న అష్టదళపాదపద్మారాధన సేవ, తిరుప్పావడ సేవ, జలక్రీడోత్సవం, అష్టలక్ష్మీయాగం, గరుడవాహన సేవ. ● 9న వసంతోత్సవం, గంధోత్సవం, వేంకటేశ్వర వ్రతం, గజవాహన సేవ, అయనోత్సవం, డోలోత్సవం, ఆయుష్‌హోమం. ● 10న అధ్యయనోత్సవం, చూర్ణోత్సవం, మాఘమాస వ్రతం, హనుమద్వాహనం. ● 11న శ్రద్ధోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి, కల్పవృక్ష వాహన సేవ, శ్రీవారి దివ్య కల్యాణోత్సవం, పుష్పయాగం, మహాదాశీర్వచనం.

అంతర్వేది ఆలయదర్శిని

అంతర్వేది, న్యూస్‌టుడే: ● అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని తెల్లవారుజామున 4.45 గంటలకు తెరిచి సుప్రభాత సేవ చేస్తారు. ● 6కు పంచామృతాలతో స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం, 7కు స్వామివారిని అలంకారోత్సవం, భక్తులకు దర్శనం, 10కి నిత్య సుదర్శన నారసింహ హోమం. ● మధ్యాహ్నం 1 గంటకు ఆలయాన్ని మూసివేసి సాయంత్రం 3 గంటలకు తెరుస్తారు. ● రాత్రి 7.30 గంటలకు స్వామివారి పవళింపు సేవ అనంతరం ఆలయాన్ని మూసివేస్తారు. ● ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అన్నప్రసాదం పంపిణీ ఉంటుంది.

అవగాహన కల్పిస్తున్న డీఈవో నాగేశ్వరరావు

ఆలయ అభివృద్ధికి పాలకమండలి చేయూతనివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఈవో ఎన్ఎస్ చక్రధరరావు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు తమవంతు సహకారం అందించాలని దేవస్థానం డిప్యూటీ కమిషనర్(ఈవో) నల్లం సూర్యచక్రధరరావు కోరారు. శుక్రవారం దేవస్థానం పరిపాలన భవనంలో ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అధ్యక్షతన పాలకమండలి సర్వసభ్య సమావేశం జరిగింది. దర్శనాల సమయంలో, టోల్ గేట్ల వద్ద సభ్యులను గౌరవించకుండా విస్మరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి శనివారం క్యూలైన్ల వద్ద ఉండే సిబ్బందిని మార్పు చేస్తూ ఉండాలని డిమాండ్ చేశారు. వేదాశీర్వచనం (1,116) టిక్కెట్టు తీసుకున్నవారికి అంతరాలయ దర్శనం కల్పించడం లేదని, తదితర సమస్యలను ప్రస్తావించారు. 1,116 టిక్కెట్ తీసుకున్నవారికి అంతరాలయం దర్శనం కల్పించాలని, రూ. 200 టిక్కెట్ తీసుకున్న ప్రతి భక్తునికి ఒక లడ్డూ ఉచితంగా ఇవ్వాలని, రూ. 10 వేలు విరాళం అందించిన దాతకు స్వామివారి చిత్రపటం అందించాలని, వచ్చేనెల 28 నుంచి 7 రోజులపాటు కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించాలని.. పలు తీర్మానాలను ఆమోదించారు. ఛైర్మన్ వెంకటరాజు మాట్లాడుతూ సభ్యులు పేర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈవో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం సభ్యులు మాత్రమే సమావేశాల్లో పాల్గొనాలని తెలిపారు.

8న 'శ్రీ షిర్డిసాయి స్కాలర్ షిప్ టెస్ట్'

టి.నగర్, న్యూస్‌టుడే: శ్రీషిర్డిసాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 8న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం ఆల్ బ్యాంకు కాలనీలోని శ్రీ షిర్డిసాయి విద్యానికేతన్ స్కూల్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. అయిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. పరీక్షకు హాజరు కావాలనుకునే వారు శనివారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ స్కాలర్ షిప్‌లు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యా సంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ కోరారు. వివరాలకు 829 732 1119 నంబరును సంప్రదించాలన్నారు.

శతశాతం ఉత్తీర్ణతకు 'ప్రేరణ'

● 4,500 మంది విద్యార్థులకు ప్రయోజనం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ, జిల్లా పరీక్షల విభాగం (డీసీఈబీ) సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ప్రేరణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. పదో తరగతిలో 'డి' గ్రేడు విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు నిపుణులతో ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించి అందజేశారు. వాటిని చదివేలా మూడు రోజులు శిక్షణ ఇచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు తెలిపారు. జిల్లాలో 4,500 మంది విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకున్నారన్నారు. [illegible] తద్వారా శత శాతం ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందన్నారు. సబ్జెక్టు నిపుణులు ప్రభావతి (తెలుగు), మహేశ్వరి (హిందీ), ఆర్ వెంకటేశ్వరరావు, సురేఖ రాణి (ఆంగ్లం), టీవీ సూర్యనారాయణమూర్తి (గణితం), జీవీఎస్ సుబ్రహ్మణ్యం (భౌతిక, రసాయన శాస్త్రం), మేక రామలక్ష్మి (బయోలజీ), కేవీఎస్‌వీ కృష్ణారెడ్డి (సోషల్) ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించారు. ఉప విద్యాశాఖాధికారులు పి.రామలక్ష్మణమూర్తి, కె.వెంకటేశ్వరరావు, గుబ్బల సూర్యప్రకాశం పర్యవేక్షణలో విజయవంతం చేశారని హనుమంతరావు తెలిపారు.

పరీక్షల్లో విరామం.. ఒత్తిడి దూరం

● చదువుపై దృష్టిపెడితే సత్ఫలితాలు

న్యూస్‌టుడే – కొత్తపేట

పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ప్రతి పరీక్షకు మధ్య ఒక రోజు విరామం రావడం విద్యార్థులకు ప్రయోజనకరం కానుంది. మొదటి భాష, రెండో భాష, ఆంగ్లం, గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సామాజిక శాస్త్రం వంటి ప్రధాన సబ్జెక్టులన్నింటికీ మధ్యలో తగిన విరామం [illegible]

జిల్లాలో పాఠశాలల వివరాలు	
ప్రభుత్వ	1,563
ప్రైవేటు	472
విద్యార్థులు	19,296

ఒత్తిడికి దూరం.. ఏకాగ్రతకు అవకాశం

పదో తరగతి వార్షిక పరీక్షల సమయంలో మధ్యలో సెలవులు రావడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి, అలసట కొంతమేర తగ్గుతుంది. పూర్తిగా పుస్తకాలకే పరిమితం కాకుండా తగిన విశ్రాంతి తీసుకోవడం అవసరం. [illegible]

సరైన ప్రణాళికతోనే విజయపథం

పరీక్షల మధ్య సెలవులు వేళల విరామం [illegible] పిల్లలపై తల్లిదండ్రులు అధిక [illegible]

కొత్తపేటలో విద్యార్థులకు బోధన

మంచి ఫలితాలు సాధించాలి..

విద్యార్థులందరూ పరీక్షల మధ్య సెలవులను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలని [illegible] ఈ ఏడాది సంపూర్ణ [illegible] ఫలితాలు సాధించి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలుస్తాం. – నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి

సమస్యలుంటే పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణ వాసులకు ఏమైనా సమస్యలుంటే పురమిత్ర యాప్ ద్వారా తెలియజేయాలని, వాటిని పరిష్కరించేలా [illegible] మిత్ర యాప్ ద్వారా అందుతున్న సేవల పురోగతిపై తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ సేవల వివరాలు తెలుసుకున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, అన్న క్యాంటీన్ల నిర్వహణ, ఈ-ఆఫీసు తదితర అంశాలపై సమీక్షించారు.

దేవాలయాల నిర్మాణానికి విరాళాల వెల్లువ

విరాళం అందజేస్తున్న సాగిరాజు గోపిరాజు

ఆత్రేయపురం: ఆత్రేయపురంలోని బాలాత్రిపురసుందరీ సమేత రాజరాజేశ్వర స్వామి, రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయాల పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు వేగేశ్న రామకృష్ణంరాజు గోపిలీల రూ.20 లక్షలు, ముదునూరి వెంకటరాజు రామభద్రిరాజు సోదరులు, పాతపాటి సోదరులు రూ.10 లక్షలు చొప్పున, గొట్టుముక్కల వైభవ్, రేణుక రూ.9 లక్షల విరాళాలను శుక్రవారం అందజేశారు. కూసంపూడి కిరణ్‌వర్మ, సిందూరి, సినీ డైరెక్టర్ వేగేశ్న అజయ్‌భూపతి, సాగిరాజు గోపి దంపతులు, మంతెన ఆనందరాజు, చిలువూరి లక్ష్మీపతిరాజు, ముదునూరి రామకృష్ణంరాజు రూ.5 లక్షలు చొప్పున, ఎమ్మార్కే రూ.1.23 లక్షలు, ముదునూరి వెంకటరాజు రూ. లక్ష చొప్పున విరాళాలు ఇచ్చారు. ఈ మొత్తాలను ఆలయాల నిర్మాణ ప్రోత్సాహకర్త, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజుకు అందజేశారు. దేవస్థానం ఛైర్మన్లు వేగేశ్న ప్రసాదరాజు, పులవర్తి కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

▲ ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

ప్రాంతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో పేరి లక్ష్మీనరసింహం, కరాటం మనోహర్, ప్రవీణ్, కృష్ణకామేశ్వర్

అమలాపురం పట్టణం: బాల్యదశలోనే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు పట్టుదలతో విద్యార్థులు ప్రయత్నించాలని సాహితీవేత్తలు పేరి లక్ష్మీనరసింహం, సేవారత్న కరాటం ప్రవీణ్ పేర్కొన్నారు. భూపయ్యఅగ్రహారం శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రాంతీయస్థాయి ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ కె.మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహం, ప్రవీణ్ పాల్గొన్నారు. రచయిత పుత్సా కృష్ణకామేశ్వర్ మాట్లాడారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందిస్తాయన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు యాలంగి వరప్రసాద్, చోడే జాన్‌పాల్, కె.వెంకటేష్ పాల్గొన్నారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను కళాశాల కార్యదర్శి కేవీఆర్ నరసింహారావు, శిష్టా శ్రీహరి, మనోహర్, కృష్ణకామేశ్వర్, లక్ష్మీనరసింహం, ప్రవీణ్ అందజేశారు.

విజేతలు వీరే..: మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు. ● **వ్యాసరచన:** ఎస్.జె.ఆర్ షణ్ముఖీ (9వ తరగతి, శ్రీరామ పబ్లిక్ స్కూల్), బీజీవీ సూర్య (9వ తరగతి, శ్రీవాగ్దేవి స్కూల్), ఈతకోట సంజేయ్ (9వ తరగతి, దివ్య తేజనికేతన్) ● **చిత్రలేఖనం:** ఎ.సిరి రమ్యమణి (8వ తరగతి, శ్రీరామ పబ్లిక్ స్కూల్), పి.పూర్వసత్యదేవి (9వ తరగతి, శ్రీరామ పబ్లిక్ స్కూల్), ఎస్ఎస్ మహాలక్ష్మి (10వ తరగతి, నాధ్ స్కూల్) ● **ఉపన్యాసం:** ఆర్.అశ్విన్ (8వ తరగతి, శ్రీవాగ్దేవి), సీహెచ్ హాసిని (8వ తరగతి, దిల్లీ పబ్లిక్ స్కూల్), జి.గిరివాణి (9వ తరగతి, భాష్యం) ● **క్విజ్:** ఎ.జయ ప్రకాష్ (10వ తరగతి, తులిప్స్), జీబీఎస్.ఈశ్వర్ (9వ తరగతి, నాధ్ విద్యానికేతన్), టి.సౌజన్య (9వ తరగతి, శ్రీవాగ్దేవి స్కూల్).

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్ కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో	
ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

'ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉండాలి'

అమలాపురం పట్టణం: ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే వారికి అండగా నిలవడమే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రధాన ఉద్దేశమని ఆర్డీవో మాధవి తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ నాయకులు, అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అట్రాసిటీ కేసులు, పౌరహక్కుల ఉల్లంఘన బాధితులకు పరిహారం దర్యాప్తులో పురోగతి వంటి అంశాలపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలని సూచించారు. సామాజిక సమానత్వం, చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం: ఎస్పీ

అమలాపురం పట్టణం: విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేలా పోలీసు అధికారులకు, సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. అందులో ఎస్పీ పాల్గొని జిల్లా నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి సంబంధించిన వ్యక్తిగత, వృత్తి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

న్యాయసేవలకు ఈ-కోర్ట్

మీ కోసం

పెద్దాపురం, న్యూస్‌టుడే: అర్హులు సత్వరం న్యాయం పొందేందుకు, న్యాయ సేవలను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కోర్ట్ యాప్‌నకు రూపకల్పన చేసింది. జిల్లా న్యాయస్థానాల్లో ఏర్పాటు చేసిన ఈ-కోర్ట్‌లో అందించే సేవలన్నీ చరవాణిలో యాప్ ద్వారా పొందవచ్చు. కక్షిదారులు కేసు వివరాలతోపాటు వాయిదాలు, కోర్టు సెలవులు వంటి వివరాలను ఇందులో తెలుసుకోవచ్చు. ఇంతవరకు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మాత్రమే లభ్యమయ్యే సమాచారమంతా ఇక అందరికీ ఇందులో లభిస్తుంది.

ఇలా పొందండి..

గూగుల్ ప్లే స్టోర్‌లో 'ఈ కోర్ట్స్ సర్వీసెస్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీని ద్వారా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలు కూడా పొందవచ్చు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయసేవల కమిటీల నుంచి ఉచిత న్యాయ సేవలు అందుకోవచ్చు. కేసులకు సంబంధించి కావాల్సిన సాఫ్ట్ కాపీలనూ యాప్ ద్వారా పొందవచ్చు.

ఉపయోగాలివీ..

- సీఎన్ఆర్, ఎఫ్ఐఆర్ సంఖ్యల ఆధారంగా కేసుల వివరాలు తెలుస్తాయి.
- ఏ న్యాయస్థానంలో ఏ న్యాయమూర్తి ఏ కేసులు విచారిస్తున్నారనేది 30 రోజుల వివరాలు కాజ్ లిస్ట్‌లో అందుబాటులో ఉంటాయి.
- కేసు సంఖ్య, ఫైలింగ్ నంబరు, న్యాయవాది పేరు, కేసు, కక్షిదారు వివరాలు, ఇతర సమాచారాన్ని కేసు స్థితిని ఐచ్ఛికం ద్వారా పొందవచ్చు.
- ఈ-పే ఆప్షన్ ద్వారా చలానాలు, ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు జడ్జిమెంట్ సెర్చ్ వంటి సేవలు కూడా అందుకోవచ్చు.

రోగకారకంగా రొయ్యల పరిశ్రమ వ్యర్థాలు

రొయ్యల పరిశ్రమ వద్ద కొబ్బరితోటలో వ్యర్థ జలం

అయినవిల్లి, న్యూస్‌టుడే: పోతుకుర్రు గ్రామంలో రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు కంచకర్ల సందీప్ శుక్రవారం పరిశీలించారు. పరిశ్రమ నిర్వాహకులు వ్యర్థ జలాలను సమీపంలోని కొబ్బరితోటల్లోకి వదిలివేయడంతో దుర్వాసన, దోమల కారణంగా రోగాల బారిన పడుతున్నట్లు సమీప గ్రామాలప్రజలు, కూటమి నాయకులు ఫిర్యాదు చేశారు. మురుగు కాలువలోకి వ్యర్థాలు వదిలేస్తుండటంతో ఇబ్బంది పడుతున్నామని కె.జన్నాథపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు. భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని, దుర్వాసన భరించలేకపోతున్నామని పలువురు ఆయనకు వివరించారు. చుట్టుపక్కల నీటి నమూనాలను ల్యాబ్‌కు పంపుతామని, వాటి నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని సందీప్ తెలిపారు. మాజీ సర్పంచులు మోత సత్తిబాబు, జి.సాగర్, రైతులు మిద్దె పట్టాభి, బొబ్బిలి బాలాజీ, పైబోటి వెంకటేశ్వరరావు, బళ్ల ఆనందం, పెచ్చెట్టి శ్రీనివాసరావు, మద్దా చంటిబాబు, తోలేటి ఉమ గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు వి.ఎస్.ఎంలో ఉద్యోగమేళా

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఈ నెల 7న రామచంద్రపురంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వి.ఎస్.ఎం కళాశాలలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐటీఐ, ఇంటర్ మెకానికల్ డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులకు టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ సంస్థలో ఆపరేటర్స్, ట్రైనీస్, అప్రెంటీస్ మొదలైన ఉద్యోగాలకు అనుభవం ఉన్న వారికి, లేనివారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు వి.ఎస్.ఎం కళాశాలలో జరిగే ముఖాముఖిలో హాజరుకావాలని కోరారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE
LAND FOR SALE
KAKINADA RURAL
కరప గ్రామంలో 1.4 ఎకరాల మెట్టభూమి మరియు 150 గజాల ఇండ్ల స్థలము అమ్మకమునకు కలవు. Cont. Cell: 80748 99712, 86888 84081.

PLOT FOR SALE
KAKINADA CITY
కాకినాడ, కుళాయిచెరువు, సూరాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120గజాలు, APSP ఎదురు ఇందిరా గాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం ✆ 99121 30247.

GENERAL
కమర్షియల్ సైట్ అమ్మకం
కాకినాడ దగరలో పెనుకుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గ॥లు ఏక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు. Cont: 73965 27277

పిఠాపురం-కందరాడ విలేజ్, 25 సెంట్లు సైట్ (తారు రోడ్ ఫేసింగ్‌తో) అమ్మకమునకు కలదు. Contact Cell: 90594 27352, 83416 21789.

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్ళే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాట్లు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో – తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి: 93979 50100

JOBS
ESM/Civilian, Age Limit-Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.
Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175.
కాకినాడ ఇఠ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.
కాకినాడ వాకలపూడి ఇంట్లో పని చేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897,9440396004

భారతదేశంలో అత్యంత నమ్మకమైన TATA గ్రూపులో వర్క్ చేయడానికి టీం మెంబర్స్/ లీడర్స్ కావలెను. 10th ఆపైన, ఫుల్/పార్ట్ టైమ్. Cont: రామకృష్ణ, Ceell: 8688618813
శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీస్ నందు చేయుటకు డీలర్స్ & అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కమీషన్ ఏజెంట్స్ కావలెను. ✆ 95159 54923, 98854 44091
ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER Experience and Freshers Also Apply. Contact 95738 77211 78938 92777 Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

విజయవాడలో VIP ఇంట్లో 1 సం॥ పాపను 24/7 చూసుకొనుటకు చదువుకున్న 25-30 సం॥ స్త్రీలు కావలెను. జీ: 20 వేలు. రూం+భోజనం ఫ్రీ. ✆ 9849053822.
City హోం, Hyd, వృద్ధులు పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. జీతం: 18 to 25K బో+వ ఫ్రీ. 9553684000/9966752121.

కాకినాడలో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 99089 14279, 75692 02292, 82475 65336.

ENGINEERING
We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com Cont. Cell: 96698 41000.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

రాజోలు, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పథకంలో 2024-25లో మండలంలో చేపట్టిన 1,004 పనులకు రూ.7.46 కోట్లు ఖర్చు చేశామని పీడీ మధుసూదన్ తెలిపారు. ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీపై రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజావేదికలో ఆయన పాల్గొని సమీక్షించారు. ఉపాధి కూలీలకు రూ.5.25 కోట్లు, పంచాయతీరాజ్ చేపట్టిన 74 సీసీ రహదారుల పనులకు రూ.2.21 కోట్లు వెచ్చించామన్నారు. చెన్నడం, కడలిలో పశువుల షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. అంబుడ్స్‌మెన్ ఎ.వెంకటశ్రీనివాస్, ఎంపీడీవో కడలి శ్రీధర్, ఎంపీవో కె.వెంకటేశ్వరరావు, హెచ్‌ఆర్ మేనేజర్ సత్యనారాయణ, ఎస్.ఆర్.పి.వెంకటేశ్వరరావు, ఏపీవో రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలి

మలికిపురం, న్యూస్‌టుడే: డ్వాక్రా సంఘాల్లో మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దాలని ఐబీ(ఇన్‌స్టిట్యూషన్ బిల్డింగ్) డిస్ట్రిక్ట్ ప్రాజెక్టు మేనేజరు గణేశ్ అన్నారు. మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో సమాఖ్య కార్యాలయంలో చేపట్టిన విజన్ బిల్డింగ్ శిక్షణ శుక్రవారం ముగిసింది. సమాఖ్య అధ్యక్షురాలు దివ్వి భవాని అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే ఐదేళ్లలో హరిత సుందర ఆదర్శ గ్రామం, మండలం నిర్దేశ కార్యక్రమాల లక్ష్యసాధన దిశగా ఈసీ సభ్యులు, వీవోఏలు కృషి చేయాలని సూచించారు. ఏపీఎం షేక్ సయ్యద్, దళం అశ్విని, కడిమి దివ్య, జోగారావు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

రూ.20 కోట్లతో రహదారుల అభివృద్ధి

మామిడికుదురు, న్యూస్‌టుడే: రాజోలు నియోజకవర్గంలో త్వరలోనే రూ.20 కోట్ల వ్యయంతో మరో 20కోట్ల రహదారులను అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ సిద్ధమవుతోందని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ అన్నారు. మండలంలో ఈదరాడ నుంచి కొమరాడ వరకు 5.20 కిలోమీటర్ల మేర రూ.90 లక్షల వ్యయంతో చేపట్టే తారురోడ్డు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. సర్పంచి చుట్టుగుళ్ల లక్ష్మి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న రాజోలు ఎమ్మెల్యే వరప్రసాద్

మలికిపురం: స్థానిక వెంకటేశ్వరస్వామి ఆలయ కూడలిలో సబ్‌స్టేషన్ రోడ్డు పనులకు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం రూ.5.33 కోట్లతో నాలుగు రహదారుల అభివృద్ధి పనులు ప్రారంభించామన్నారు. ఎంపీపీ వెంకటస్వామి, సర్పంచి రాధాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు శ్రీదేవి, తులసీబాస్కర్, హరిప్రసాద్ రాజు, ఎం.సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి ప్రాధాన్యం

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడానికి కూటమి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా ప్రభుత్వం జాప్యం లేకుండా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. శుక్రవారం పి.గన్నవరంలోని క్యాంపు కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలో 36 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.19.26 లక్షలను లబ్ధిదారులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. నాగుల్లంకలో పవనన్న ఆరోగ్య భరోసా ఉచిత వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే గిడ్డి ప్రారంభించారు. అమలాపురం కిమ్స్ వైద్య కళాశాలకు చెందిన వైద్యులు వైద్య పరీక్షలు చేశారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఎంపీపీ గనిశెట్టి నాగలక్ష్మి, సర్పంచి యల్లమెల్లి కృష్ణవేణి, నగరం ఏఎంసీ ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి మోకా ఆనందసాగర్, తెదేపా రాష్ట్రకార్యదర్శి మద్దాల సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి వాసంశెట్టి కుమార్, సాగినేటి సంఘ అధ్యక్షుడు బొలిశెట్టి సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణ

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174 పి.గన్నవరం: 80085 74229 కొత్తపేట: 90323 93884
ఉ. 10 - మ. 1

పంటబోదెలో పూడికతీత

రావులపాలెం గ్రామీణం: రావులపాలెం మండలం లక్ష్మీపోలవరంలో పంటబోదెల్లో గుర్రపుడెక్క పేరుకుపోవడంతో చేలకు సాగునీరు అందక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి సబిత దృష్టికి తీసుకువెళ్లగా ఉపాధి కూలీలతో పూడిక తీయించి నీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకున్నారు.

వైద్య పరీక్షల వివరాలు పదిలం

● స్కాన్ చేస్తే ఓపీ టోకెన్ నంబరు
● పీహెచ్‌సీల్లో క్యూఆర్ కోడ్‌లు

న్యూస్‌టుడే, రావులపాలెం పట్టణం, కొత్తపేట

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందించేందుకు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. రోగులు సులభంగా వైద్య సేవలు పొందేలా సాంకేతికతను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఆసుపత్రుల్లో ఓపీ చీటీ రాయించుకునేందుకు క్యూలైన్‌లో నిలబడాల్సిన అవసరం లేకుండా అక్కడున్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు టోకెన్ నంబరు వస్తుంది. రోగి వ్యాధి, చికిత్సకు సంబంధించిన, పరీక్షల వివరాలు కాగితాల్లోనే ఉండేవి. ఇకపై ఈ వివరాలను కూడా అభా యాప్ ద్వారా ఆన్‌లైన్‌లో చూసుకునే అవకాశం ఉంది. క్యూఆర్ కోడ్‌పై ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్యులు, సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. ఆన్‌లైన్‌లో నమోదుతో సంబంధిత ఆసుపత్రికి ఎంత మంది రోగులు వచ్చారనే వివరాలు తెలుసుకోవచ్చు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ సులభతరం అవుతుంది.

కొత్తపేట నియోజకవర్గంలో..

మండలం	పీహెచ్‌సీలు
రావులపాలెం	ఊబలంక, గోపాలపురం
ఆత్రేయపురం	ఆత్రేయపురం, ర్యాలి
కొత్తపేట	అవిడి, వానపల్లి
ఆలమూరు	పెదపళ్ల, చొప్పెళ్ల

అభాతో స్కాన్ చేయాలి..

ప్రతిఒక్కరికీ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అక్కౌంట్ (అభా) ఉండాలని వైద్య ఆరోగ్య శాఖ కచ్చితంగా ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటికే కొన్ని గ్రామాల్లో పలువురు ప్రజలకు ఏఎన్‌ఎంలు అభా ఖాతాలను రూపొందించారు. పీహెచ్‌సీలకు వచ్చే రోగులకు వారి స్మార్ట్ ఫోన్లలో యాప్‌ను డౌన్‌లోడ్ చేయించి అవగాహన కల్పిస్తున్నారు. ఈ యాప్‌లో ఉన్న స్కాన్ ఆప్షన్ క్లిక్ చేస్తే చాలు పీహెచ్‌సీ వివరాలు రావడంతోపాటు ఓపీ నమోదయి టోకెన్ నంబరు వస్తుంది. అనంతరం వైద్యుడి వద్దకు వెళ్లి పరీక్షలు చేయించుకోవచ్చు. ఈ యాప్‌లో మనకు సంబంధించిన వైద్య పరీక్షల రిపోర్టులు భద్రపరుచుకోవచ్చు. మరో ఆసుపత్రికి వెళ్లిన సమయంలో కూడా ఈయాప్ నుంచి వీటిని చూసుకోవచ్చు.

క్యూఆర్ కోడ్‌పై అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారి శ్రీకాంత్

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

ఆసుపత్రికి వచ్చే ప్రతి ఒక్కరికీ క్యూఆర్ కోడ్ స్కాన్ విధానంపై అవగాహన కల్పిస్తున్నాం. అభా యాప్ లేని వారికి యాప్ డౌన్‌లోడ్ చేయించి ఉపయోగాలు వివరిస్తున్నాం. పీహెచ్‌సీలకు మొదటిసారి వచ్చే ప్రజలు ఆధార్ కార్డు, కార్డుకు లింక్ అయి ఉన్న ఫోన్‌ను తీసుకురావాలి.
– శ్రీకాంత్, వైద్యాధికారి, ఊబలంక పీహెచ్‌సీ

రోగులకు మెరుగైన సేవలు అందించాలి

అంబాజీపేట, న్యూస్‌టుడే: పీహెచ్‌సీకి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని ముమ్మిడివరం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్, ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు అన్నారు. వైద్యాధికారి టి.దివ్యశ్రీ అధ్యక్షతన శుక్రవారం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో ప్రజల ఇళ్ల వద్దకు వెళ్లి ఆరోగ్య వివరాలు సేకరించాలని సూచించారు. కమిటీ సభ్యులు, సర్పంచి వాసంశెట్టి రేవతి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శంకుస్థాపనలు

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: కొత్తపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శనివారం అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నట్లు తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల బాబ్జి తెలిపారు. 7న ఆలమూరు, 8న రావులపాలెం, 9న ఆత్రేయపురం, 10న కొత్తపేట మండలాల్లో సుమారు రూ.13.85 కోట్ల విలువైన సీసీ రహదారులు, 26 వెల్‌నెస్ సెంటర్లకు శంకుస్థాపనలు చేస్తారన్నారు.

వేదపఠనంతో అష్టలక్ష్మీ హోమం

గణపతి ఆలయంలో హోమం వద్ద పూజలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: స్థానిక వాసంశెట్టివారిపాలెంలో కొలువైన లక్ష్మీగణపతి ఆలయంలో అష్టలక్ష్మీ హోమాన్ని శుక్రవారం వేదపండితులు మంత్రోచ్ఛారణలతో నిర్వహించారు. సౌభాగ్య మంగళగౌరీ కుంకుమార్చనల్లో అనేక మంది దంపతులు భక్తిపూర్వకంగా పాల్గొన్నారు. పూర్ణాహుతి, నీరాజన మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి జరిగాయి. భక్తులకు అన్నసమారాధన చేశారు. వాసంశెట్టి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో పూజోత్సవం జరిగింది.

లక్ష తులసి పూజ

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ధనుర్మాసోత్సవం సందర్భంగా శుక్రవారం ర్యాలి జగన్మోహినీ కేశవస్వామి క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామివారి సన్నిధిలో లక్ష తులసి పూజ ఘనంగా నిర్వహించారు. ఛైర్మన్ మెర్ల నాగేశ్వరరావు, ఈవో బీవీ రమణమూర్తి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

ఘనంగా విష్వక్సేనస్వామి ఊరేగింపు

ఆలమూరు, న్యూస్‌టుడే: చింతలూరు వేంకన్న బ్రహ్మోత్సవాల్లో శనివారం నుంచి నిర్వహించనున్న కళ్యాణం కోసం శుక్రవారం గ్రామంలో విష్వక్సేనస్వామిని తిరుచ్చి వాహనంపై పురవీధుల్లో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వైభవంగా ఏకాహ మహోత్సవం

అంబాజీపేట, న్యూస్‌టుడే: కె.పెదపూడి గ్రామదేవత రాజరాజేశ్వరీ రావుమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం ఏకాహం నిర్వహించారు. భక్తులు కుంకుమ పూజలు చేశారు. సాయంత్రం గ్రామ ఆడపడచులతో దీపోత్సవం నిర్వహించారు.

తిరుచ్చి వాహనంపై విష్వక్సేనుడు

కేశవస్వామికి లక్షతులసి పూజ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: మానేపల్లిలో శ్రీభూసమేత కేశవస్వామి ఆలయంలో లక్షతులసి పూజ వైభవంగా నిర్వహించారు. పెద్దింటి సత్యనారాయణాచార్యుల దంపతులు, కుటుంబ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మానేపల్లిలో లక్షతులసి పూజ

నిత్యాన్నదాన ట్రస్టుకు విరాళాలు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: వాడపల్లి వేంకటేశ్వరస్వామివారి నిత్యాన్నదాన పథకానికి అంకంపాలేనికి చెందిన దంపతులు తవ్వ అరుణ్‌కుమార్, సిరి యశీష రూ.66,892, అమలాపురానికి చెందిన బసవ సత్యవెంకటసుబ్బారావు, దుర్గ రూ.50,116, హైదరాబాద్‌కు చెందిన నవీన్‌కుమార్, నవత దంపతులు రూ.25,116, నూజివీడుకు చెందిన పట్టికోట చిరంజీవి రూ.25,002 చొప్పున శుక్రవారం విరాళాలు అందజేశారు. వీరికి స్వామివారి చిత్రపటాలు అందజేసి దేవస్థానం ఈవో ఎన్ఎస్ చక్రధరరావు అభినందించారు.

దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ఈవో చక్రధరరావు

సీఎం సహాయనిధి పేదల పాలిట వరం

రాజోలు, న్యూస్‌టుడే: సీఎం సహాయనిధి పేదల పాలిట వరమని రాజోలు నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య అన్నారు. తాటిపాకలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.6.22 లక్షలకు సంబంధించిన చెక్కులను పది మంది లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. అనంతరం నిర్వహించిన కేడర్ విత్ లీడర్ కార్యక్రమంలో ప్రజలు, కార్యకర్తల నుంచి వినతులను స్వీకరించారు. ఉమ్మడి జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ భూపతిరాజు ఈశ్వరరాజువర్మ, బొళ్ల వెంకటరమణ, ఈలి శ్రీనివాసరావు, అడబాల సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

తాటిపాకలో లబ్ధిదారునికి చెక్కు అందజేస్తున్న అమూల్య

తుంగతో అల్లుకుని.. అస్తవ్యస్తంగా మారి

నగరం నుంచి లూటుకుర్రు శివారు వరకు ఉన్న వాడ్రేవుపల్లి మీడియం డ్రెయిన్‌లో తుంగ, గుర్రపుడెక్క విపరీతంగా పెరిగిపోవడంతో అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడికక్కడే చెత్త, ఇతర వ్యర్థాలు నిలిచిపోవడంతో దీనిపై ఆధారపడిన 126 హెక్టార్ల వరిచేల రైతులు సతమతమవుతున్నారు. దాళ్వా వరిసాగులో అత్యవసరమైతే ఇందులోంచి నీటిని చేలకు మళ్లించుకోవాల్సి వస్తుందని చెబుతున్నారు. దీనిని పూర్తిగా చక్కదిద్దేందుకు చర్యలు చేపడతామని ఏఈఈ ఆనంద్‌కిరణ్ తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

పూడికతో నిండిన కాలువ

ఆత్రేయపురం మేజర్ పంచాయతీలో అగ్రహారం నుంచి ఎస్సీపేట రహదారి చెంతన మురుగు కాలువ పూడికతో నిండిపోయింది. శుభ్రం చేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. కాలువ పూర్తిస్థాయిలో నిర్మించక పోవటంతో సమస్యలు ఎదురవుతున్నాయి. దుర్వాసన, దోమలతో అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

బెర్మ్ లేక అవస్థలు

అంతర్వేదిపల్లిపాలెంలో నిర్మించిన వసంత మండపం రోడ్డుకు బెర్మ్ నిర్మించకపోవడంతో భక్తులు, పర్యాటకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాల సమయంలో నూతనంగా సీసీరోడ్డు నిర్మించారు. దీనికి బెర్మ్ లేకపోవడంతో అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారు. దీనిపై పంచాయతీరాజ్ జేఈ గంగాధర్‌ను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
– న్యూస్‌టుడే, సఖినేటిపల్లి

అసంపూర్తి భవనం పూర్తయ్యేదెన్నడో..?

అంబాజీపేట శివారు కొర్లపాటివారిపాలెంలో వైకాపా పాలనలో నిర్మాణం చేపట్టిన రైతు భరోసా (రైతు సేవా) కేంద్రం భవనం ఇప్పటికీ అసంపూర్తిగానే ఉంది. అవసరమైన నిధులు రాకపోవడంతో పనులు నిలిచిపోయాయి. మిగిలిన పనులు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానిక రైతులు కోరుతున్నారు. దీనిపై మండల వ్యవసాయాధికారి కడలి ధర్మప్రసాద్‌ను వివరణ కోరగా, పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

కమ్మీలు శిథిలం.. రాకపోకలకు భయం

గెద్దాడలో పంట కాలువపై ఉన్న కల్వర్టుకు రెండు వైపులా రక్షణ కమ్మీలు విరిగి ఇనుప ఊచలు బయటకు కనిపిస్తుండటంతో వాహన చోదకులు, స్థానికులు కలవరపడుతున్నారు. పాఠశాల బస్సులు వెళ్లేటప్పుడు గగుర్పాటుగా ఉంటోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జలవనరులు, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టేందుకు కృషి చేస్తామని జలవనరుల శాఖ ఏఈఈ రమేష్ బాబు తెలిపారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

'ఇంటింటా అంబేడ్కర్' పుస్తకావిష్కరణ

రాజోలు, న్యూస్‌టుడే: బీఆర్ అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్న దళిత చైతన్య వేదిక నాయకుల కృషి అభినందనీయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి అన్నారు. మంగళగిరిలోని సెక్రటేరియట్‌లో శుక్రవారం ఆయన ఇంటింటా అంబేడ్కర్ పుస్తకాలను ఆవిష్కరించారు. వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు బత్తుల మురళీకృష్ణ, సరెళ్ల సురేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా అంబేడ్కర్ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి డోలా

సెల్ టవర్ ఏర్పాటుపై నిరసన

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలులోని పాత ఎండీ హాస్పిటల్ వీధిలో ఓ కంపెనీకి చెందిన సెల్‌ఫోన్ టవర్ ఏర్పాటుపై శుక్రవారం స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. జనావాసాలకు దగ్గరగా దీన్ని ఏర్పాటు చేయడం వల్ల దుష్పరిణామాలు కలుగుతాయని ఆందోళనతో వారు చేసిన ఫిర్యాదు మేరకు తహసీల్దార్ భాస్కర్, ఎంపీడీవో వెంకటేశ్వరరావు అక్కడికి చేరుకుని స్థలాన్ని పరిశీలించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. మొల్లేటి పెద్దిరాజు, గర్నిపూడి వెంకన్న, మామిడిశెట్టి శ్రీకృష్ణ, కడలి లక్ష్మీనారాయణ, అప్పారి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉందాం

ప్రతిజ్ఞ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: డ్రగ్స్ వల్ల అనర్థాలు, పోలీసులకు సమాచారం ఇవ్వడం పై జిల్లాకు చెందిన ఈగల్‌బృంద సభ్యులు కె.సత్యనారాయణ, ఎం.రఘుకిరణ్, బాబీ శుక్రవారం పి.గన్నవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లాలో ఇంతవరకు 60 కళాశాలలు, ఉన్నత పాఠశాలల్లో అవగాహన సదస్సులు నిర్వహించామని బృంద సభ్యులు తెలిపారు.

బాల్య వివాహాలు వద్దు

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయవద్దని కోరుతూ శుక్రవారం సఖినేటిపల్లిలంకలో అంగన్‌వాడీ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించారు. బాల్య వివాహరహిత ఆంధ్రప్రదేశ్ వంద రోజుల జాతీయ ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక సమావేశం నిర్వహించారు. బల్య వివాహాల వల్ల నష్టాలను బాలికల తల్లిదండ్రులకు ఐసీడీఎస్ సీడీపీవో ఇందిర వివరించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్లు విజయభారతి, చంద్రకళ, అంగన్‌వాడీ కార్యకర్తలు ఆశాజ్యోతి, దుర్గాభవాని, సునీత, లీలాదేవి తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమానికి కృషి చేయండి

రాజోలు, న్యూస్‌టుడే: నూతన పాలకవర్గం రైతుల అభ్యున్నతికి కృషి చేయాలని రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆకాంక్షించారు. మండలంలోని తాటిపాకలో శుక్రవారం జరిగిన రాజోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో ఆయన మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌ల ద్వారా రైతులకు అవసరమైన పనులు చేపట్టాలన్నారు. కొత్త భవనాలు నిర్మించేందుకు కార్యాచరణ చేపడతామన్నారు. రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆయుర్వేద వైద్య చికిత్సాలయ నూతన భవనానికి భూమిపూజ చేశారు. ఏఎంసీ ఛైర్‌పర్సన్‌గా కేతా వెంకటలక్ష్మి, వైస్ ఛైర్మన్‌గా సూరిశెట్టి శ్రీనివాసరావు, సభ్యులుగా రుద్రరాజు సూర్యనారాయణరాజు, పెచ్చెట్టి భాస్కరరావు, అడబాల సంజయ్, ఇందుకూరి అచ్యుతరామరాజు, బొమ్మిడి దుర్గాభవాని, ముస్సే వీరపద్మజ, మానేపల్లి సుజాత, కూతాడి గీత, గునిశెట్టి రాంబాబు, రావి అంజనాదేవి, తాడి లలిత, ఆకుల శ్రీనివాసరావు, రావూరి భవానివెంకటలక్ష్మి ప్రమాణ స్వీకారం చేశారు. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొల్లపల్లి అమూల్య, మాజీ ఎమ్మెల్యే అయ్యాజీవేమా, గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ ఈశ్వరరాజువర్మ, సర్పంచి కోటిపల్లి రత్నమాల తదితరులు పాల్గొన్నారు.

తాటిపాకలో ప్రమాణస్వీకారం చేసిన రాజోలు ఏఎంసీ పాలకవర్గం

లక్కవరంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

మలికిపురం, న్యూస్‌టుడే: లక్కవరంలో స్థానిక యువజన సంఘం ఆధ్వర్యంలో చిన్ని మెమోరియల్ క్రికెట్ టోర్నమెంటు శుక్రవారం ప్రారంభమైంది. లక్కవరం ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు రుద్రరాజు గోపాలకృష్ణరాజు బ్యాటింగ్ చేసి పోటీలను ప్రారంభించారు. టోర్నమెంటులో 16 జట్లు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. మంగెన గురయ్య విద్యా సంస్థల కరస్పాండెంట్ మంగెన సత్యప్రసాద్, బోణం నాని, పలచోళ్ల రాంబాబు, బోణం సాయి, ఆచంట నాగబాబు, సిద్ధిరెడ్డి కాశీవిశ్వనాథం, క్రీడాకారులు పాల్గొన్నారు.

బ్యాటింగ్‌తో పోటీలను ప్రారంభిస్తున్న గోపాలకృష్ణరాజు

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి శవమై కనిపించాడు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం రెండో పట్టణంలో అదృశ్యమైన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించామని పోలీసులు తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం డేగలవారిపాలేనికి చెందిన నల్ల వీరవెంకట సత్యహరిప్రసాద్ (49) కొన్నేళ్లుగా భీమవరం మండలం చినఅమిరంలో ఉంటున్నారు. గత నెల 30న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీనిపై అతని భార్య ఈ నెల ఒకటిన ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. చినఅమిరం శ్మశానం సమీపంలో మృతదేహం ఉందని పోలీసులకు శుక్రవారం సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి చూసి సత్యహరిప్రసాద్‌గా గుర్తించారు. అతడి తలకింద చెప్పులు, పక్కన పురుగు మందు డబ్బా ఉందన్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మల్లికార్జునరావు తెలిపారు.

పశు బీమా.. పాడిరైతులకు ధీమా

న్యూస్‌టుడే – రావులపాలెం పట్టణం, ఆలమూరు

పాడి రైతులకు ధీమా కల్పించేలా కూటమి ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టింది. ఉపాధిలో మినీ గోకులాల నిర్మాణం, రాయితీపై పశుగ్రాస విత్తనాలు, దాణా సరఫరా, పశుగ్రాసం పెంపకానికి వంద శాతం రాయితీ వంటి పథకాలు అమలు చేస్తోంది. గత నెలలో ఉచిత పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించింది. తాజాగా పశువులకు రాయితీపై బీమా సౌకర్యం కల్పిస్తోంది. పశుపోషకులు బీమా ప్రీమియం చెల్లింపులో ప్రభుత్వం సింహభాగం చెల్లిస్తూ రాయితీ ఇస్తోంది. ఈ విషయమై ఇప్పటికే పశు ఆరోగ్య శిబిరాల్లో రైతులకు వైద్యులు, సిబ్బంది అవగాహన కల్పించారు.

జిల్లాలో పశుసంపద ఇలా.....

ఆవులు	55,000
గేదెలు	1,07,000
గొర్రెలు, మేకలు	45,000

పాడి పోషణతోనే జీవనం..

ప్రస్తుత కాలంలో వ్యవసాయంలో లాభాలు అంతంతమాత్రంగా ఉండటంతో రైతులు పశుపోషణపై ఎక్కువగా ఆధారపడుతున్నారు. సంకరజాతి పశువుల ధర రూ.50 వేల నుంచి రూ.లక్షకు పైగా పలుకుతోంది. వీటి సంరక్షణ ఎంత ముఖ్యమో బీమా సైతం అంతే ముఖ్యం. ఏదైనా కారణంతో పశువులు మృత్యువాత పడితే ప్రభుత్వం అందించే బీమా ఆదుకుంటుంది.

మూడేళ్ల వరకు..

పశువులకు బీమా చేసుకునే ప్రక్రియ గత నెల 13 నుంచి మొదలైంది. పశువు ధర ఆధారంగా ప్రీమియం చెల్లించాలి. లబ్ధిదారు ఒకసారి ప్రీమియం చెల్లిస్తే మూడేళ్ల వరకూ అవసరం లేదు. పశువు ధర రూ.30 వేలు అయితే 85 శాతం రాయితీపోను మిగిలిన 15 శాతం ప్రీమియం రైతులు కడితే సరిపోతుంది. పశువు ధర రూ.30 వేలకు మించి ధర ఎంత ఉన్నా రూ.1,632 ప్రభుత్వం వాటాగా ఇస్తుంది. మిగిలిన ప్రీమియం రైతు చెల్లించాలి. బీపీఎల్, ఎస్సీ, ఎస్టీలకు ఈ రాయితీ వర్తిస్తుంది. ఒక కుటుంబానికి పది పశువుల వరకూ బీమా చేసుకునే వీలుంది. మేకలు, గొర్రెలు, పందులకు కూడా ఈ పథకం వర్తిస్తుంది.

సద్వినియోగం చేసుకోవాలి



పాడి, జీవాల పెంపకందారులు బీమా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇప్పటికే ప్రీమియం చెల్లించే కార్యక్రమం మొదలైంది. ప్రకృతి విపత్తులు, ఇతర సమస్యలు వచ్చినపుడు బీమా ఆదుకుంటుంది. పెంపకందారులు సమీప పశువైద్యులు లేదా రైతు సేవా కేంద్రాల్లో సహాయకులను కలిసి బీమా చేసుకోవచ్చు.
– డా.ఎల్.అనిత, వెటర్నరీ ఏడీఏ, ఆలమూరు

భూరికార్డుల తారుమారుపై విచారణ నిర్వహించాలి

కొత్తపేట, న్యూస్‌టుడే: ఆలమూరు మండలం బడుగువానిలంకలో భూరికార్డులు తారుమారు చేసిన ఆలమూరు ఎమ్మార్వో కె.జె.ప్రకాష్‌బాబుపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని బీఎస్పీ నాయకుడు పట్నాల విజయ్ కుమార్ కోరారు. శుక్రవారం కొత్తపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బీఎస్పీ నాయకులు, రైతులు ధర్నా నిర్వహించి సూపరింటెండెంటుకు వినతిపత్రం అందజేశారు. సాకా రాజారావు, కాండ్రేగుల గంగరాజు, కోలా త్రిమూర్తులు, గుర్రపు కొత్తియ్య, చంద్రశేఖర్, బీఎస్పీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో బీఎస్పీ నాయకులు, రైతులు

(c) eenadu

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

శాఖల సమన్వయంతో ఉత్సవాల నిర్వహణ

అమలాపురం కలెక్టరేట్: జిల్లాలో సంక్రాంతి నేపథ్యంలో డ్రాగన్ పోటీలు, జగన్నాథ ప్రభల ఉత్సవం, అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి కల్యాణోత్సవాలు అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, డీఆర్వో కె.మాధవి, ఆర్డీవోలు శ్రీకర్, అఖిల తదితరులు పాల్గొన్నారు.

పులి భయంతో ఇంటికి విద్యార్థులు

పామర్రు, రామచంద్రపురం, న్యూస్‌టుడే: పులి కాల్పుల నుంచి తప్పించుకుని యండగండి వైపు వచ్చేసిందట. అంటే పామర్రు కూడా వచ్చే అవకాశాలున్నాయి. పిల్లలకు ఏమవుతుందోనన్న భావనతో పామర్రు ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. ఒక్కొక్కరుగా మధ్యాహ్నం రెండు నుంచి బడికి వచ్చి పిల్లలను ఇళ్లకు తీసుకుని వెళ్లిపోయారు. అలా 150 మంది తమ పిల్లలను తీసుకెళ్లిపోయారు. తల్లిదండ్రులు రాని పిల్లలను ఉపాధ్యాయుల పర్యవేక్షణలో పంపించేశామని ప్రధానోపాధ్యాయురాలు ఈశ్వరుడు వెల్లడించారు. • రామచంద్రపురంలోని పలు పాఠశాలల్లో పిల్లలను ఇంటికి తీసుకెళ్లిపోయారు.

మగసానితిప్పలో మహాశివరాత్రికి ఏర్పాట్లు

కాట్రేనికోన: ఈనెల 15న మహాశివరాత్రి పురస్కరించుకుని కాట్రేనికోన మండలం బ్రహ్మసమేధ్యంలోని మగసానితిప్పలో కాలభైరవుడు, బ్రహ్మేశ్వరుడి ఆలయంలో జరిగే ఏర్పాట్లను ఎస్పీ రాహుల్‌మీనా, డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ స్థానిక అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ ఆలయానికి గోదావరి పాయల గుండా పడవలు, బోట్లలోనే వెళ్లాలి. ఆలయం, బోట్ల వద్ద చేస్తున్న ఏర్పాట్లు, భక్తులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా రక్షణ చర్యలను పరిశీలించారు. సిబ్బందికి సూచనలు చేశారు. తహసీల్దారు రవికిరణ్, సీఐ మోహన్‌కుమార్, రాజేశ్వరరావు, ఎస్సై అవినాష్, పోలీసు, రెవెన్యూ, సిబ్బంది ఉన్నారు.

బోటులో వెళ్లి పరిశీలిస్తున్న ఎస్పీ, డీఎస్పీ

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

ముమ్మిడివరం: జాతర సందర్భంగా ఆలయాలకు తరలివచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఎస్పీ రాహుల్‌మీనా సూచించారు. ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలోని శ్రీసత్తెమ్మతల్లి అమ్మవారి ఆలయం వద్ద ఈనెల 8న జాతర సందర్భంగా ఏర్పాట్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయాలు చూడాలని సీఐ మోహన్‌కుమార్, ఎస్సై డి.జ్వాలాసాగర్‌లకు సూచించారు. డీఎస్పీ టీఎస్ఆర్‌కే ప్రసాద్ పాల్గొన్నారు.

వైకాపా నాయకులు క్షమాపణ చెప్పాలి

రామచంద్రపురం, న్యూస్‌టుడే: గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవిని వైకాపా మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా పరుష పదజాలంతో దూషించారని రజక చైతన్య సేవా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కాకినాడ రామారావు ఆరోపించారు. రామచంద్రపురంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మహిళా శాసనసభ్యురాలిపై అంత చులకనగా మాట్లాడటం వైకాపా నాయకుల దురహంకారానికి నిదర్శనమన్నారు. రాష్ట్ర రజక సంఘాలంతా ఐక్యతతో ఇలాంటి దుశ్చర్యలను ఖండించాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేకు వెంటనే క్షమాపణ చెప్పాలని రాష్ట్ర రజక చైతన్య సేవా సంస్థ తరఫున ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో పలువురు రజక సంఘ నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో కాకినాడ రామారావు, తదితరులు

వాసంశెట్టి ఫౌండేషన్ సేవలు ఆదర్శం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం కేంద్రంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చైర్మన్ వాసంశెట్టి సత్యం ఆధ్వర్యంలో కూటమి నాయకులు కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు మాట్లాడుతూ సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ సేవా నిరతికి నిదర్శనమన్నారు. వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ తన కుమారుడు మంత్రి సుభాష్, కుమార్తె సత్య, కూటమి పార్టీ నాయకుల ప్రోత్సాహంతో ఈ సేవా కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. అనంతరం ముమ్మిడివరం గేటు రోడ్డులో ఉన్న సుస్వాగత్ దివ్యాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేశారు. పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పలువురు కూటమి పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తాం.. అభివృద్ధి చేపడతాం

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: అమలాపురం పట్టణంలో మున్సిపల్ కమిషనర్ నిర్మల్‌కుమార్ ఆధ్వర్యంలో ఆర్డీటీ సీహెచ్ నాగ నరసింహారావు శుక్రవారం పలు ప్రాంతాలను సందర్శించారు. స్థానిక నల్లవంతెన బైపాస్‌రోడ్డులో డంపింగ్‌యార్డులో బయోమైనింగ్ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టణ సమస్యలు, వాటి పరిష్కారానికి చర్యల పురోగతిపై 'న్యూస్‌టుడే' సంప్రదించగా.. పలు విషయాలు చెప్పారిలా..

అమలాపురంలో చెత్తశుద్ధి కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్డీటీ నాగనరసింహారావు

రోజుకు 10 టన్నుల చెత్త శుద్ధి చేసేలా..

కలెక్టర్ మహేష్‌కుమార్ ఆదేశాలపై సీఎస్ఆర్ నిధులతో ప్లాంట్ నిర్మాణం జరుగుతుంది. రోజుకు 10 టన్నుల చెత్తను శుద్ధి చేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు తడి, పొడి చెత్తలను పారిశుద్ధ్య సిబ్బందికి అందించాలి, రోడ్లపై, మురుగుకాలువల్లో చెత్తను, ప్లాస్టిక్ వ్యర్థాలు పడవేయకుండా సహకరించాలి. సేంద్రియ వ్యర్థాలను శుద్ధిచేసే యంత్రం, కంపోస్టు తయారీ కేంద్రం పూర్తి వినియోగంలోకి వచ్చేలా చూస్తామన్నారు.

యాప్‌లో ఫిర్యాదు చేయొచ్చు..

పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, మురుగుకాలువ, మంచినీటి సరఫరా, ఆక్రమ కట్టడాలు తదితర సమస్యలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నాయి. వీటిపై పురమిత్ర యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చు. వాటిపై వెంటనే స్పందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించాం. కూటమి ప్రభుత్వం, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ ఆదేశాలతో పట్టణాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం.

కుక్కల నియంత్రణకు ప్రత్యేక చర్యలు..

పురపాలక సంఘ పరిధిలో కుక్కల సమస్య ఎక్కువగా ఉందనే ఫిర్యాదులు ఉన్నాయి. వీటి నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. కు.ని.చికిత్సలు, కుక్క కాటు టీకాలు అన్నిచోట్ల ఉండేలా చూడాలని ఆదేశించాం. పట్టణంలో అధ్వాన మార్గాలను చక్కదిద్దేలా, ట్రాఫిక్ నియంత్రించేలా సిగ్నల్ లైట్లు వెలిగించేలా చర్యలు తీసుకుంటాం. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తాం.

ఆస్తి పన్ను వివరాలిలా.. (రూ.లక్షల్లో)

మున్సిపాలిటీలు	అంచనాలు	డిమాండ్	వసూలు	బ్యాలెన్స్
అమలాపురం	15,323	1219.64	607.79	611.85
రామచంద్రపురం	12,259	583.32	333.42	249.90
ముమ్మిడివరం	6,037	180.50	113.14	67.35

పాణింగిపల్లిలో పొలంబడిపై అవగాహన

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం మండలం పాణింగిపల్లి గ్రామంలో శుక్రవారం రైతులకు పొలంబడి కార్యక్రమం నిర్వహించామని ఏవో సద్గురుమూర్తి తెలిపారు. ఇందులో తొలుత పురుగుల మందుల విషయంలో ప్రభావం, వాటి తీవ్రత, త్రికాకార గుర్తులు మీద రైతులకు అవగాహన కలిగించారు. అనంతరం వారందరినీ బృందాలుగా విడదీసి సెషన్ ఆఫ్ గేమ్‌ను ఆడిపించారు.

ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థపై అవగాహన

అమలాపురం గ్రామీణం: ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థపై ప్రతి వాహనదారుడు అవగాహన పెంచుకోవాలని జిల్లా రవాణాధికారి డి.శ్రీనివాసరావు సూచించారు. ఆర్టీవో కార్యాలయంలో డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్, రోడ్డు ట్రాఫిక్ సిగ్నల్స్‌పై శుక్రవారం అవగాహన కల్పించారు. లెర్నింగ్ లైసెన్సుకు రూ.260, డ్రైవింగ్ లైసెన్సుకు రూ.960 ప్రభుత్వ రుసుము ఆన్‌లైన్ ద్వారా చెల్లించి కార్యాలయంలో నిర్వహించే పరీక్షకు హాజరు కావాలని సూచించారు. రహదారి భద్రతా నియమాలు పాటించాలని, లేకుంటే కఠినచర్యలు తీసుకుంటామన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పామర్రు: కె.గంగవరం మండలం కోటిపల్లి విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలో 11కె.వి.విద్యుత్తు లైను ఫీడర్ మీద చెట్ల కొమ్మలు తొలగించే పనులు చేస్తున్నట్లు ఈఈ కె.రత్నాలరావు వెల్లడించారు. ఈ సందర్భంగా శనివారం కోటిపల్లిలో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరాను నిలిపేస్తున్నామని, కోటిపల్లి వచ్చే యాత్రికులు, గ్రామస్థులు గమనించి సహకరించాలని కోరారు.

మండల స్థాయి పోటీలు..

పామర్రు: మాతృభాషా ప్రపంచ తెలుగు మహాసభల సందర్భంగా వివిధ అంశాల్లో మూడు నుంచి తొమ్మిది తరగతులు చదివే విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం కె.గంగవరం ఉన్నత పాఠశాలలో మండల స్థాయి పోటీలు ఏర్పాటు చేశారు. విజేతలను అమలాపురంలో జరిగే జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హులుగా ఎంపిక చేస్తారని ఎంఈవో అలజంగి నాగరాజు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గిరిజాల వెంకట సుబ్రహ్మణ్యంలు వెల్లడించారు.

బీకే శివానితో కలెక్టర్ మహేష్‌కుమార్, జేసీ నిశాంతి

భావోద్వేగాలను సానుకూల శక్తిగా మార్చుకోవాలి

అమలాపురం పట్టణం: మనసును నియంత్రించుకోవడం ద్వారా ఒత్తిడి, ఆందోళన, కోపం, నిరాశ వంటి భావోద్వేగాలను సానుకూల శక్తిగా మార్చుకోవచ్చునని బీకే శివాని సూచించారు. అమలాపురం కిమ్స్ వైద్య కళాశాల గ్రౌండ్‌లో బ్రహ్మకుమారీల ఆధ్వర్యంలో 'మనోభావాల సమతుల్యత' అనే అంశంపై శుక్రవారం సదస్సు నిర్వహించారు. అందులో ఆమె ప్రసంగించారు. ముఖ్య అతిథులుగా కలెక్టర్ మహేష్‌కుమార్ దంపతులు, జేసీ నిశాంతి దంపతులు, కిమ్స్ అధినేత చైతన్యరాజు, మాజీ ఎంపీ చింతా అనురాధ, మెట్ల రమణబాబు పాల్గొన్నారు. వారందరికీ సమయం వృథా చేయరాదని, మనసు పాడుచేసుకోకూడదని అన్నారు. పట్టుదలతో జీవితంలో విజయాన్ని సాధించవచ్చన్నారు.

ప్రజా సమస్యలపై దృష్టి

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని, ప్రతి అర్జీని పరిశీలించి చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు తెలిపారు. అమలాపురం తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే ఆనందరావు శుక్రవారం 'ప్రజా దర్బార్' నిర్వహించారు. 112 అర్జీలు అందుకున్నారు. రేషన్‌కార్డులు కావాలని, పింఛన్లు ఇప్పించాలని, మురుగు కాలువలు, రోడ్లు వేయాలని, ఇళ్ల పట్టాలు, వ్యక్తిగత ఆర్థిక సహాయం చేయాలని తదితర సమస్యలపై అర్జీలు ఇచ్చారు. సమస్యలపై అధికారులకు వివరించి పరిష్కారం చేపట్టాలని కృషి చేస్తున్నామన్నారు.

అర్జీలు తీసుకుంటున్న ఎమ్మెల్యే ఆనందరావు

సహకార సంఘాలు బలోపేతం కావాలి

అల్లవరం: గ్రామీణ ప్రాంతాల్లో రైతులకు సేవలందించే సహకార సంఘాలు ఆర్థికంగా బలోపేతం కావాలని ఎమ్మెల్యే ఆనందరావు పేర్కొన్నారు. శుక్రవారం బండారులంక పంచాయతీ పరిధిలో సావరంలో దేవగుప్తం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, నాబార్డ్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంకును ఆయన ప్రారంభించారు. సాగుకు అవసరమైన యంత్ర పరికరాలు, ఇతర పరికరాలను అందుబాటులో ఉంచి రైతులకు తక్కువ అద్దెకు ఇవ్వడంతో ఆదాయం సమకూర్చుకోవడంపై దృష్టి సారించాలన్నారు. దేవగుప్తం పీఏసీఎస్ చైర్మన్ చెరుకూరి వెంకటరాజు, మెట్ల రమణబాబు, కంచిపల్లి అబ్బులు పాల్గొన్నారు.

సమరత సేవా ధర్మనిధి కరపత్రం ఆవిష్కరణ

ముమ్మిడివరం: సమరత సేవా ఫౌండేషన్ ధర్మనిధి కరపత్రాన్ని ముమ్మిడివరం మండలం సీహెచ్ గున్నేపల్లిలోని శ్రీసత్తెమ్మతల్లి అమ్మవారి ఆలయం వద్ద ప్రముఖ వ్యాపారవేత్త నాగేంద్రరావు శుక్రవారం ఆవిష్కరించారు. సేవకులు గొలకోటి వెంకటరెడ్డి మాట్లాడుతూ సమరత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదేళ్లుగా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. జిల్లా మహిళా సహ కన్వీనర్ నల్లా ఆండాలదేవి మాట్లాడుతూ ఏడాదికి ఒకసారి ధర్మనిధి తీసుకోవడం జరుగుతుందన్నారు. గ్రంధి నానాజీ, బొంతు కనకారావు, గాది రాజు విశ్వనాధరాజు, మట్ట సూరిబాబు, గొవ్వాల అర్జునరావు తదితరులు పాల్గొన్నారు

ప్రమాదకరంగా వంతెన..

కామనగరువులోని చిట్టెమ్మ చెరువుకు వెళ్లే మార్గంలో ప్రధాన పంటకాలువపై ఉండే వంతెన ప్రమాదకరంగా మారింది. వంతెనకు ఇరువైపులా రెయిలింగ్ విరిగిపోవడంతో ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ఈ పరిస్థితి చాలా కాలంగా ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులకు యాతన తప్పట్లేదు. అనుకోని ప్రమాదం జరగక ముందే ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ తీసుకుని వంతెనకు మరమ్మతులు చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

పంటబోదెలు బాగుచేయాలి

కాట్రేనికోన మండలంలో పలుచోట్ల పంట బోదెలు దుర్గంధంగా ఉన్నాయి. వాటిని ఆధునికీకరించాలని రైతులు కోరుతున్నారు. చెయ్యేరు, పల్లం కుర్రు, దొంతికుర్రు, గెద్దనపల్లి, రామస్వామితోట తదితరచోట్ల బోదెల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, పిస్టియా పువ్వు వంటివి పేరుకుపోయాయంటున్నారు. రబీసాగులో సాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా బోదెల్లో పూడిక తీయాలని రైతులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కాట్రేనికోన

శిథిలం.. ప్రయాణం భయం

కాట్రేనికోన మండలంలో పల్లం నుంచి నీలరేవు వెళ్లే రెండో వంతెన రక్షణగోడలు పెచ్చులూడి పాడవుతున్న పరిస్థితి నెలకొంది. సుమారు 25 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వంతెన శిథిలస్థితికి చేరడంతో పిల్లర్లు, రక్షణగోడలు పెచ్చులూడి ఇనుప ఊచలు బయటపడుతున్నాయి. వీటికి మరమ్మతులు చేయకుండా ఇలానే వదిలేస్తే మరింత పాడయ్యే అవకాశం ఉందని పలువురు అంటున్నారు. తీర గ్రామాలకు ఏకైక మార్గాలుగా ఉన్న వంతెనకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కాట్రేనికోన

రహదారి చెంత.. చెత్తతో చింత..

అమలాపురం మండలం పేరూరు-బోడసకుర్రు వంతెన సమీపంలో తోట్లపాలెం వెళ్లే రహదారి పక్కన చెత్త కనిపిస్తోంది. వారం నుంచి ఇక్కడ పారిశుద్ధ్య చర్యలు చేపట్టడం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ మార్గమంతా చెత్తతో నిండిపోయి ఉంది. అధికారులు చొరవ తీసుకుని చెత్తను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అమలాపురం గ్రామీణం

ప్రకటన

నా క్లయింటు అయిన ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ వారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారము యావన్మందికి తెలియచేయునది ఏమనగా డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, భీమనపాలెం పంచాయతీ, భీమనపాలెం గ్రామ డోరు నెం 1-25 కాపురస్తులు లేటు పరమట సుబ్బారావు గారి భార్య (1) రాజేశ్వరి గారు వారి కుమారులు, (2) కరుణాకర్, (3) రాజశేఖర్ మరియు కుమార్తె (4) నక్కా మేరి సుజ నా క్లయింటు దగ్గరకు వచ్చి వారి ఆస్తి అనగా, 1వ వారి భర్త మిగతా వారి తండ్రి గారు అయిన పరమట సుబ్బారావు గారి హక్కు దస్తావేజు అనగా ది 30-1-1992న వ్రాయబడి డాక్యుమెంట్ నెంబర్ 573/1992గా అమలాపురం సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నమోదు అయిన దానపట్టా దస్తావేజు యొక్క ఒరిజినల్ లింకు డాక్యుమెంట్ అనగా సదరు సుబ్బారావు గారి తండ్రి గారు అయిన పరమట వెంకన్న గారు, వారి సోదరుడు అయిన పరమట శేషయ్య గార్లు కలసి క్రయము పొందిన క్రయ దస్తావేజు అనగా ది.3-3-1941 తేదీన అమలాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో డాక్యుమెంట్ నెం. 626/1941గా నమోదైన ఒరిజినల్ క్రియదస్తావేజు తమ దగ్గర పోయిందని చెబుతూ దానికి సంబంధించిన నకలు దాఖలు చేసినారు. అదే విధముగా వారు సదరు వెంకన్న గారికి సుబ్బారావు అనే కుమారుడు మరియు గంగమ్మ అనే భార్య మాత్రమే కలరు అని చెబుతూ, సదరు వెంకన్న గారి మరణ మరియు వారసత్వ సర్టిఫికెట్లు దాఖలు చేయలేదు. అదేవిధముగా సదరు శేషయ్య గారు ఎటువంటి సంతానము లేకుండా మరణించారనీ వార్కి భార్య సూరమ్మ మాత్రమే కలరనీ చెబుతూ సదరు శేషయ్య గారి మరణ మరియు వారసత్వ సర్టిఫికెట్లు దాఖలు చేయలేదు. అందువలన పైన పేర్కొన్న ఒరిజినలు దస్తావేజు అనగా 3-3-1941 తేదీన అమలాపురం సబ్ రిజిస్ట్రార్ వారి ఆఫీసులో డాక్యుమెంట్ నెం 626/1941గా నమోదైన ఒరిజినల్ క్రియదస్తావేజు ఎవరి దగ్గరైనా ఉన్ననూ వారికి సదరు దస్తావేజు పై హక్కులున్ననూ, మరియు సదరు పరమట వెంకన్న గారికి పరమట సుబ్బారావు మరియు పరమట గంగమ్మ కాకుండా ఇంకనూ ఎవరైనా కుటుంబసభ్యులు ఉన్ననూ, అంతేకాకుండా సదరు శేషయ్య గారికి భార్య పరమట సూరమ్మ కాకుండా ఇంకా ఎవరైనా కుటుంబసభ్యులు ఉన్ననూ, ఈ ప్రకటన వెలువడిన 10 రోజులలో పై బ్యాంక్ వారికి కానీ, ఈ క్రింది లాయరు గారికి కానీ వ్రాతపూర్వకమైన ఆధారములతో తెలియచేయవలెను. లేనిచో ఎవరికి అభ్యంతరములు లేవనీ పైన పేర్కొన్న భార్య (1) పరమట రాజేశ్వరి గారు వారి కుమారులు, (2) పరమట కరుణాకర్, (3) పరమట రాజశేఖర్ మరియు కుమార్తె (4) నక్కా మేరి సుజ గార్లకు బ్యాంకు వారిచే ఋణము మంజూరు చేయబడును. దర్మిలా వచ్చిన అభ్యంతరములు నా క్లయింటును బైండ్ చేయవని తెలియచేయడమైనది.

రాజమండ్రి, **పి.సూర్యనారాయణ మూర్తి**, బ్యాంకు తరపు లాయరు

ది. 6-2-2026 సెల్: 98856 65808

ఉద్యోగుల ఆందోళనకు సీఐటీయూ సంఘీభావం

యానాం, న్యూస్‌టుడే: తమ డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ యానాం ప్రజాపనుల శాఖ కార్యాలయం వద్ద అయిదు రోజులుగా ఆందోళన చేస్తున్న ఓచర్ పెయిడ్ ఉద్యోగులకు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు జి.దుర్గాప్రసాద్ బృందం శుక్రవారం సంఘీభావం తెలిపారు. పదేళ్లు దాటి పని చేస్తున్న ఉద్యోగుల సర్వీసులు రెగ్యులరైజ్ చేస్తామని సీఎం రంగసామి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. 15ఏళ్లు దాటి పనిచేస్తున్నవారికి పీఎఫ్, ఈఎస్ఐ లేకపోవడం బాధాకరమని దుర్గా ప్రసాద్ అన్నారు.

సుధారాణికి శుభాకాంక్షలు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: అమలాపురం బ్లాక్ ఆత్మా ఛైర్మన్‌గా ఉప్పలగుప్తం గ్రామానికి చెందిన చిక్కం సుధారాణి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెను వ్యవసాయశాఖ ఏడీ జి.కెనడీ, ఏవో కుమార్‌బాబు, సిబ్బంది ప్రవీణ్, కె.విజయ్ తదితరులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

యానాంలో ఎన్నికల ప్రచారం షురూ

యానాం, న్యూస్‌టుడే: పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు కొన్ని నెలల్లో జరగనున్న నేపథ్యంలో ఎన్నికల ప్రచార సందడి శుక్రవారం యానాంలో మొదలైంది. స్థానిక వ్యాపారవేత్త తోట రాజు తీరప్రాంత గ్రామమైన సావిత్రీనగర్‌లో ప్రచారం మొదలుపెట్టారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాల్ని అందజేశారు. విలేకర్లతో మాట్లాడుతూ సావిత్రీనగర్ గ్రామాభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానన్నారు. యానాంలో ఇళ్ల స్థలాలు లేనివారికి ఇచ్చేందుకు కృషి చేస్తానన్నారు. పేర్రాజు, బాబీ, తోట పవన్, కడలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

● వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీకి సిద్ధమని స్థానిక ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఇప్పటికే ప్రకటించారు.

సావిత్రీనగర్‌లో కరపత్రాలు పంపిణీ చేస్తున్న తోట రాజు

సరస్వతీ నమస్తుభ్యం..

అమలాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: బండారులంకలోని పేరి రామేశ్వర శర్మ, బాసిన గంగరాజు జడ్పీ ఉన్నత పాఠశాలలో శ్రీనివాస బాలమిత్ర సంఘం ఆధ్వర్యంలో 10వ తరగతి విద్యార్థులతో సామూహిక సరస్వతీ పూజను శుక్రవారం నిర్వహించారు. జడ్పీటీసీ సభ్యుడు శ్రీహరిరామ్‌గోపాల్ ముఖ్యఅతిథి విచ్చేసి విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. 1997-98 పూర్వ విద్యార్థులు సమకూర్చిన సరస్వతీదేవి డాలర్, పెన్నులు, లడ్డు ప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యురాలు అంకం హిమభారతి, తల్లి దండ్రుల కమిటీ ఛైర్‌పర్సన్ బట్టు సుజాత, బాసిన శివన్నారాయణ, చింతా శంకరమూర్తి, జాన గణేష్, కూర్మ క్రీస్తు తదితరులు పాల్గొన్నారు.

సార్వత్రిక సమ్మె విజయవంతం చేయాలి

ముమ్మిడివరం: కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12న దేశవ్యాప్తంగా నిర్వహించే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. ముమ్మిడివరం బళ్లగేటు సెంటర్‌లో ప్రజా సంఘాల కార్యాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సకిలే సూర్యనారాయణ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సమావేశంలో దుర్గాప్రసాద్ మాట్లాడారు. ఎం.శ్రీనివాసరావు, గుత్తుల రమేష్, నిమ్మకాయల వెంకటేష్, వర్మ, పాము బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

అమలాపురం పట్టణం: ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన అమలాపురంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై కిషోర్ బాబు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం.. రాయవరం మండలం రాయవరానికి చెందిన పెంట శివ(35) పట్టణంలోని ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడు. కల్వకొలనువీధిలో అద్దెకు ఉంటున్నాడు. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. వెళ్లి చూసేసరికి ఉరికి వేలాడుతూ కనిపించాడు. నాలుగురోజులై ఉంటుందని భావిస్తున్నారు. అవివాహితుడని, మద్యం తాగుతాడని, అప్పులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

స్తంభం పడి వాహనం ధ్వంసం

అమలాపురం పట్టణం: చెట్టు పడిపోవడంతో విద్యుత్తు స్తంభాలు, వాహనాలు ధ్వంసమయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. అమలాపురం అశోక్‌నగర్ రామస్వామివీధిలో అకస్మాత్తుగా ఓ చెట్టు విరిగి రెండు విద్యుత్తు స్తంభాలు, వాహనాలపై పడింది. ఈ ఘటనలో ఎవరికీ ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

విద్యాశాఖ అధికారికి జనగణన బాధ్యత

యానాం: భారత జనగణన-2027 ప్రక్రియను యానాంలో నిర్వహించేందుకు విద్యాశాఖాధికారి పంపన లక్ష్మణప్రవీణ్‌ను అదనపు జిల్లా సెన్సస్ అధికారిగా నియమిస్తూ పుదుచ్చేరి డెవలప్‌మెంట్ కమిషనర్ ఉప్పు కృష్ణమోహన్ ఉత్తర్వులు జారీచేశారు. అసెంబ్లీ ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే పుదుచ్చేరిలోని మొత్తం 30 నియోజకవర్గాలలో జనగణన నిర్వహించడానికి అధికార యంత్రాంగం ఇప్పటి నుంచే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

పల్లంలో నాబార్డ్ అధికారుల తనిఖీ

కాట్రేనికోన: మత్స్యకారులు ఆర్థికంగా ఎదిగేందుకు వారికి అవసరమైన సహాయంపై నాబార్డ్ అధికారులు శుక్రవారం పల్లంలో స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. మత్స్యకారులకు అవసరమైన యూనిట్ల అందజేతకు వారికి ఏమేం కావాలో స్థానికులను అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. నాగిడి నాగేశ్వరరావు, దండుప్రోలు సత్యం, లింగేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

యానాం: కొన్నినెలల్లో పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. యానాం నియోజకవర్గం పోలింగ్ కేంద్రాలను శుక్రవారం అధికారులు తనిఖీ చేశారు. రిటర్నింగ్ అధికారి అంకిత్‌కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారి చెల్లె నరేష్, సెక్టార్, సహాయ సెక్టార్ అధకారులు, ప్రజాపనులు, విద్యుత్, పోలీసు శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిధుల స్వాహా ఆరోపణలపై విచారణ

కాట్రేనికోన: కాట్రేనికోన ఎమ్మార్సీలో సమగ్ర శిక్ష ఉద్యోగులు కన్వీయన్స్, ప్యాకింగ్ ఛార్జీలు స్వాహా చేశారనే ఆరోపణలపై ఎస్ఎస్ఏ సీఎంవో సుబ్రహ్మణ్యం, డీవైఈవో సూర్యప్రకాశం శుక్రవారం విచారణ చేపట్టారు. ప్రభుత్వం నుంచి నిధులు ఇంతవరకు ఎందుకు తీసుకోలేదో సీఆర్పీలు, పీటీఐలను అడిగి తెలుసుకున్నారు. తమ సొమ్ము ఎవరూ తీసుకోలేదని, ఇచ్చేశారని వారు తెలిపారు. ఎంఈవోలు వెంకటరమణ, కృష్ణమోహన్, సిబ్బంది పాల్గొన్నారు.

8వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
KVB Karur Vysya Bank Smart way to bank
కరూర్ వైశ్యా బ్యాంక్
అన్నాయిపేట బ్రాంచ్, సెల్: 91004 46836
ఖాతాదారులకు విశిష్ట సేవలందిస్తున్న కరూర్ వైశ్యా బ్యాంక్, అన్నాయిపేట బ్రాంచ్ 8వ వార్షికోత్సవం శుభసందర్భంగా బ్రాంచ్ మేనేజర్ శ్రీ మామిడి వెంకటేష్ గార్కి మరియు బ్రాంచ్ సిబ్బందికి ఇవే మా హార్దిక శుభాకాంక్షలు.
శ్రీ మామిడి వెంకటేష్ గారు బ్రాంచ్ మేనేజర్: కరూర్ వైశ్యా బ్యాంక్ అన్నాయిపేట బ్రాంచ్
శ్రీ గణేష్ ట్రేడర్స్ కాం: శ్రీ గణేష్ రైస్‌మిల్ మే॥పా॥ అల్లం శ్రీరామకృష్ణ (రాంబాబు) తోటపేట, సెల్: 99492 13599
శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ కాం: శ్రీ లక్ష్మీ సత్యనారాయణ రైస్‌మిల్ మే॥పా॥ నల్లమిల్లి భాస్కరరెడ్డి జగన్నాయకులపాలెం, సెల్: 98496 52450
శ్రీ బాలాజీ ఫెర్టిలైజర్స్ & కో., కొప్పిశెట్టి ప్రకాశరావు కోడి సత్యనారాయణ అన్నాయిపేట
తంత్రవహి సుబ్బారావు, B.Sc., B.L., R.V.G.సుబ్బారావు (మణిబాబు) B.Sc., B.L., అడ్వకేట్స్, రామచంద్రపురం
శ్రీ వెంకటేశ్వర ట్రేడర్స్ కాం: శ్రీ లక్ష్మీ గణేష్ రా & బాయిల్డ్ రైస్ మిల్లు మే॥పా॥ కొరిపెల్ల రాజశేఖర్, K.గంగవరం
శ్రీ సూర్య ధనలక్ష్మి రైస్‌మిల్లు మే॥పా॥ నందికోళ్ళ సూర్యప్రకాశరావు వెలంపాలెం
పసుమర్తి సూర్యనారాయణమూర్తి & సన్స్ మెయిన్‌రోడ్, ద్రాక్షారామ సెల్: 99898 10286
వరలక్ష్మి కట్‌పీసెస్ మాచవరం ఏడుకొండలు గారి బట్టలషాపు ద్రాక్షారామ
వినాయక ఐరన్ & హార్డ్‌వేర్ కొమ్మిశెట్టి వేణుగోపాల్ కొమ్మిశెట్టి సుబ్రహ్మణ్యవరప్రసాద్ ద్రాక్షారామ
R.V.వెంకటేశ్వరరావు D.అశోక్ గోల్డ్ అప్రయిజర్స్ కరూర్ వైశ్యా బ్యాంక్, ద్రాక్షారామ
శ్రీ సాయినవ్య ఫెర్టిలైజర్స్ ప్రొ: పామర్తి వీరభద్రరావు కుందూరు, సెల్: 94927 79865
శ్రీ విజయదుర్గా ఫెర్టిలైజర్స్ గెద్దాడ సూరిబాబు తాడిగొయ్యి, సెల్: 96525 83699

(c) eenadu

కళాత్మకం.. సంగీత నృత్యోత్సవం

గాయత్రీ నృత్య కళానికేతన్ నాట్యాచారిణి గాయత్రీ పట్నాయక్ సారథ్యంలో సంగీత నృత్యోత్సవం శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. రాజమహేంద్రవరం ఆనంకళాకేంద్రంలోని వేదికపై ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నాట్య గురువులు తమ శిష్యులతో సంగీత, నృత్య ప్రదర్శనలు చేశారు.

- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

సమష్టి కృషితోనే 'స్వచ్ఛ రాజమహేంద్రవరం'

కలెక్టరేట్, న్యూస్‌టుడే: సమష్టి కృషితోనే 'స్వచ్ఛ రాజమహేంద్రవరం' సాకారమవుతుందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ కీర్తి చేకూరి ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి 'రాజమహేంద్రవరం స్వచ్ఛోత్సవ్'కు సంబంధించిన గోడ పత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం నుంచి వచ్చేనెల 6 వరకు నెల రోజులపాటు స్వచ్ఛత, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనుండటం అభినందనీయమన్నారు. నగర ప్రజల్లో పరిశుభ్రతపై చైతన్యం కల్పించే దిశగా వారానికో లక్ష్యాన్ని నిర్దేశించుకుని కార్యాచరణ రూపొందించడాన్ని ప్రశంసించారు.

రోజంతా ఉత్కంఠ

- పులి పాదముద్రలు రాయవరం మండలం కూర్మాపురం గ్రామ పొలాల్లో గుర్తింపు
- అక్కడే పాత ఇంట్లో ఉన్నట్లు గుర్తింపు, గాండ్రింపుతో స్థానికుల్లో భయాందోళన
- అటవీ శాఖ, నిపుణులు, పోలీసుల రాక. పులి పట్టివేతపై సమాలోచనలు.
- పాడుబడిన ఇంటి నుంచి బయటకు వచ్చి పొలాల మీదుగా పశువుల పాకలోకి చేరిక
- పాకలోంచి బయటకు వచ్చిన బెబ్బులి, మత్తు ఇంజక్షన్ ప్రయోగించిన నిపుణులు..
- చిక్కిన పులిని ప్రత్యేక వాహనంలో వైద్య పరీక్షలకు రాజమహేంద్రవరం తరలింపు

భయపెట్టిన బెబ్బులి.. బందీగా తరలి..

కూర్మాపురంలో చిక్కడంతో ఊపిరిపీల్చుకున్న ప్రజలు

కూర్మాపురంలో ఇళ్ల మధ్యనుంచి వెళ్తున్న పెద్దపులి

మత్తు ఇంజెక్షన్‌తో కూడిన గన్‌తో గురిపెడుతూ..

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, రాయవరం, మండపేట గ్రామీణం, రాజానగరం: మహారాష్ట్రలోని తడోబా జాతీయ పార్కు నుంచి దారితప్పి జనారణ్యంలోకి వచ్చిన పెద్ద పులి ఉభయ గోదావరి జిల్లాల్లో సంచరించి దాదాపు 17 రోజుల తర్వాత పట్టుబడింది. శుక్రవారం రాయవరం మండలం కూర్మాపురంలో రోజంతా భయాందోళన నెలకొంది. జనావాసాల్లోనే గంటలకొద్దీ ఉన్న దీనిని ఎట్టకేలకు పుణె రెస్క్యూ బృందం, అటవీశాఖ అధికారుల బృందం శ్రమించి బంధించాయి.

జనవరి 20న ప్రవేశించి..

ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలోకి జనవరి 20న ప్రవేశించిన పులి.. 31న పట్టిసీమ నుంచి గోదావరి దాటింది. సీతానగరం మండలం చినకొండేపూడిలో ఈ నెల 1న ప్రత్యక్షమైంది. అప్పటి నుంచి దొరికిన పశువులను చంపి తింటూ.. వివిధ ప్రాంతాల్లో సంచరించింది. 2న రాజమహేంద్రవరం గ్రామీణం తొర్రేడులో పశువులను వధించి.. గాడాల మీదుగా 3న రాత్రి దివాన్‌చెరువులోని ఎస్వీపీసీ ఫంక్షన్ హాలు వద్ద స్థానికులకు కనిపించింది. 4న శాటిలైట్ సిటీ పరిధి అక్కమ్మతల్లి కొండపైకి చేరింది. 5న భూపాలపట్నం, జి.యర్రంపాలెంలోని పామాయిల్, కొబ్బరి తోటల్లో సంచరించింది. దీని కదలికలపై అంచనా వేసి మండపేట నియోజకవర్గం కేశవరం పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. రాయవరం మండలం కూర్మాపురంలో ఓ పాత భవనంలో పులి ప్రత్యక్షమైంది. ఆ తర్వాత పశువుల పాకలోకి ప్రవేశించి దౌడు తీయడంతో అధికారులు, నిపుణులు పక్కా ప్రణాళికతో మత్తు ఇంజెక్షన్ ప్రయోగించి పట్టుకున్నారు.

భీకర గాండ్రింపులతో..

నిత్యం ప్రశాంతంగా ఉండే పల్లెలో పులి భీకర గాండ్రింపులతో రాయవరం మండలం కూర్మాపురం వాసులు వణికిపోయారు. ఓ పాడుబడిన ఇంట్లోను, ఆ తర్వాత పశువుల పాకలో ఉనికిని గుర్తించి ఆందోళన చెందారు. దీనికి తోడు చుట్టుపక్కల ప్రాంతీయులు భారీ సంఖ్యలో చేరుకుని భవనాలపైకి ఎక్కడంతో ఎటుచూసినా హడావుడి కనిపించింది. ఈ తరహా ఆటంకాలన్నీ అధిగమించి సురక్షితంగా పట్టుకోగలిగారు.

పులిని చూసేందుకు మేడపైకి చేరిన స్థానికులు

మూగజీవాలను చంపేసి..

● వారం రోజుల పాటు జిల్లాలో తిరిగిన పులి దాదాపు ఎనిమిది పశువులను హతమార్చింది. తొర్రేడులో రెండు ఆవులు, ఓ లేగదూడ.. రఘునాథపురంలో గేదె, భూపాలపట్నంలో ఆవు, జి.యర్రంపాలెంలో రెండు ఆవులు, లేగదూడను చంపేసింది. కూర్మాపురంలో పశువుల పాకలోనే 5 గంటలు ఉండడంతో అందులో ఉన్న రెండు గేదెల పరిస్థితిపై ఆందోళన నెలకొంది. సాయంత్రం దాడికి పాల్పడినట్లు గేదెలపై గాయాలున్నాయి. పెనుగులాటలో అవి తప్పించుకొని ప్రాణాలతో బయటపడ్డాయి.

ఆహారం.. కల్తీమయం..!

తనిఖీల్లో బయటపడిన వైనం

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, **న్యూస్‌టుడే:** రాజమహేంద్రవరంలో ఆహార కల్తీ విభాగం, తూనికలు కొలతల విభాగం బృందాలు శుక్రవారం పలు హోటళ్లల్లో తనిఖీలు చేపట్టాయి. రెస్టారెంట్లు, బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లపై ఏకకాలంలో దాడులు చేశాయి. ఈ దాడుల్లో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. ✦ పేపరుమిల్లు సమీపంలో బిర్యాని సెంటర్‌లో కుళ్లిన చికెన్ అధికారుల తనిఖీల్లో బయటపడింది. ✦ దేవీచౌక్ వద్ద ఓ స్వీట్ స్టాల్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. ✦ శ్యామలాథియేటర్ వద్ద ఓ రెస్టారెంట్‌లో నాణ్యత లేని అల్పాహారం విక్రయిస్తున్నారు. ✦ అర్బన్‌తోపాటు గ్రామీణంలో మల్లయ్యపేటలో స్వీటు స్టాల్‌లో కల్తీ నూనె బయటపడింది.

ఓ హోటల్‌లో గుర్తించిన కుళ్లిన చికెన్

కల్తీ నూనెతో వంటకాలు

తనిఖీలు చేపట్టిన రెస్టారెంట్లు, హోటళ్లలో ఎక్కువ శాతం కల్తీ నూనెతో చేసిన వంటలు బయటపడటం గమనార్హం. మొత్తం 5 కేసులు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు. సేకరించిన ఆహార నమూనాలను హైదరాబాద్‌లోని ఆహార ప్రయోగశాలకు పంపించారు. వీటిపై నివేదిక రాగానే నిబంధనల ప్రకారం సంబంధిత యజమానులపై చర్యలు తీసుకుంటామని సహాయ ఆహార నియంత్రణ అధికారి నందాజీ వివరించారు.

జరిమానాకు వెరవరా.. ప్రాణాలు పోతున్నా మారరా?

యథేచ్ఛగా ట్రాఫిక్ ఉల్లంఘనలు

ఈనాడు, రాజమహేంద్రవరం : నిత్యం ఏదో ఒక ప్రాంతంలో రహదారి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటిస్తే ప్రమాదాలకు దూరంగా కావచ్చు. కొరవడిన చైతన్యం. .ఏమవుతుందిలేనన్న నిర్లక్ష్యంతో ఎందరో ప్రాణాలు ఆవిరవుతున్నాయి. ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఏటా పెద్ద ఎత్తున కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి.

ఇదీ పరిస్థితి

● గత మూడేళ్లలో డ్రంక్ అండ్ డ్రైవ్ మినహా ఇతర అతిక్రమణలపై 1,98,738 కేసులు నమోదయ్యాయి. రూ.8.95 కోట్ల జరిమానా విధిస్తూ ఈ-చలానాలు వచ్చాయి. వీటిలో అత్యధికంగా శిరస్త్రాణం, సీట్ బెల్ట్ ధరించకుండా ప్రయాణాలు చేస్తున్నవారివే ఉండడం గమనార్హం. ● మితిమీరిన వేగం, సిగ్నల్ జంపింగ్, మైనర్, చరవాణి మాట్లాడుతూ వాహనాలు నడపడం వంటి కేసులు న్నాయి. ● గత మూడేళ్లలో 1.99 లక్షల ఉల్లంఘనలు, రూ. 8.95 కోట్ల జరిమానాలు విధించారు.

సంవత్సరం	కేసులు	జరిమానాలు (రూ.కోట్లలో)
2023	55,820	2.39
2024	85,162	3.31
2025	57756	3.25

"వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ కచ్చితంగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి. హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ప్రమాదాలు జరగకముందే తగిన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వాటిని నివారించవచ్చు. ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతోంది.' అని ఎస్పీ డి. నరసింహకిశోర్ అన్నారు.

ఎప్పటికి పూర్తయ్యేనో..!

నత్తనడకన ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సమగ్ర సర్వే జిల్లాలో నత్తనడకన సాగుతోంది. కొన్నిచోట్ల గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది చొరవ చూపకపోవడంతో సర్వే రోజువారీ లక్ష్యం మేరకూ జరగడంలేదు. జిల్లాలో 588 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో మొత్తం 4,513 మంది సిబ్బందికి సర్వే బాధ్యతలు అప్పగించారు. వీరు ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాలకు సంబంధించిన 20 రకాల వివరాలను యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే(యూఎఫ్ఎస్) ప్రత్యేక యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది.

మండలం	సచివాలయాలు	కుటుంబాలు	సర్వే చేసింది
రాజమహేంద్రవరం గ్రామీణం	35	64,125	10,443
నల్లజర్ల	22	29,283	4,905
దేవరపల్లి	21	27,294	4,838
మండపేట అర్బన్	14	19,623	4,030
గోపాలపురం	18	22205	5,485

పూర్తయింది 31 శాతమే

జిల్లాలో 7,29,608 కుటుంబాలను సర్వే చేసి వివరాలు నమోదు చేయాల్సి ఉండగా కేవలం 2,26,708 కుటుంబాలను (31.07 శాతం) మాత్రమే చేశారు. ఇంకా 5,02.900 కుటుంబాలను సర్వే చేసి వివరాలు యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది.

కొత్తగా 17 ఉప విద్యుత్తు కేంద్రాలు

దేవీచౌక్, న్యూస్‌టుడే: రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని జిల్లాలో కొత్తగా 17 కొత్త ఉప విద్యుత్తు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. వీటికి రూ.51 కోట్లు కేటాయించనున్నారు.

ప్రాంతం :	ఏర్పాటు చేసేవి
రాజమహేంద్రవరం :	11
రాజమహేంద్రవరం గ్రామీణం	3
నిడదవోలు డివిజన్ :	3

● దివాన్‌చెరువు వద్ద నిర్మిస్తున్న సబ్‌స్టేషన్ నుంచి 33కేవీ ఇంటర్‌లింకింగ్ లైన్లను వేయాల్సి ఉందని ఎస్ఈ కె.తిలక్‌కుమార్ తెలిపారు. దీని పరిధిలో ఎనిమిది ఫీడర్లు కొత్తగా ఏర్పాటుచేస్తామన్నారు. దివాన్‌చెరువు ఉప విద్యుత్తు కేంద్రం మే నాటికి అందుబాటులోకి వస్తుందన్నారు.

ఏ ఘాట్‌లో స్నానం చేసినా పుణ్యఫలమే

ప్రజలకు తెలియజేసేలా విస్తృత ప్రచారం
సమీక్షా సమావేశంలో మంత్రి దుర్గేశ్

ఈనాడు, రాజమహేంద్రవరం, వీఎల్‌పురం, న్యూస్‌టుడే : వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. పుష్కరాలపై శుక్రవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి దుర్గేశ్.. చిత్రంలో కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్, నగరపాలకసంస్థ కమిషనర్ రాహుల్‌మీనా, ఆర్డీవో రాణిసుస్మిత తదితరులు

అత్యున్నత ప్రమాణాలతో టెంట్ సిటీలు

మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలో ఏ ఘాట్‌లో స్నానం చేసినా పుణ్యఫలమే అన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఇందుకు ప్రముఖ ప్రవచనకారులు చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావు తదితరుల ద్వారా విస్తృత ప్రచారం చేపడతామన్నారు. ● యాత్రికులు బస చేసేందుకు హోంస్టే, అత్యున్నత ప్రమాణాలతో టెంట్ సిటీలు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు. శైవాలయాలు, వైష్ణవాలయాలను రెండు సర్క్యూట్‌లుగా ఏర్పాటు చేయాలని దేవాదాయశాఖకు ఆదేశించారు. ● గోదావరికి ఆనుకుని 5 కి.మీ పరిధిలో ఉన్నవే కాకుండా ఉమ్మడి జిల్లాలోని ఆలయాలన్నింటినీ అభివృద్ధి చేయాల్సి ఉందని ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి పేర్కొన్నారు.

నేతల సలహాలు.. సూచనలు..

● తితిదే బోర్డు సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పుష్కరాలకు వచ్చే యాత్రికులు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలన్నారు. ● రాజమహేంద్రవరంలో తితిదే నమూనా ఆలయం ఏర్పాటు, రోజుకు 5 వేల మందికి అన్నదానం, వసతి కల్పించేందుకు తితిదే సిద్ధంగా ఉందని నెహ్రూ అన్నారు. ● జాతీయ రహదారులకు అనుసంధానమయ్యే ఆర్అండ్‌బీ రోడ్లకు సంబంధించి ప్రతిపాదనలిస్తే కేంద్ర నిధులు తెప్పించే అవకాశముందని ఎమ్మెల్సీ సోము వీర్రాజు అన్నారు. కలెక్టర్ కీర్తి చేకూరి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాజానగరం, మండపేట ఎమ్మెల్యేలు బత్తుల బలరామకృష్ణ, వేగుళ్ల జోగేశ్వరరావు, నైపుణ్య అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ బూరుగుపల్లి శేషారావు, ఎస్పీ నరసింహకిశోర్, రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్‌మీనా తదితరులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

కాకినాడ టౌన్-మైసూరు రైలు పొడిగింపు

సాంబమూర్తినగర్ (కాకినాడ): కాకినాడ టౌన్-మైసూరు(07033), మైసూరు-కాకినాడ టౌన్ (07034)కు ప్రత్యేక రైలును మార్చి 30 వరకు పొడిగిస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. కాకినాడ నుంచి మార్చి 2 నుంచి 30 వరకు ప్రతి సోమ, శుక్రవారాల్లో, మైసూరు నుంచి కాకినాడకు మార్చి 3 నుంచి 31వ తేదీ వరకు ప్రతి మంగళ, శనివారాల్లో ఈ ప్రత్యేక రైలు నడుస్తుందన్నారు.

అక్రమ తవ్వకాల పరిశీలన

గోకవరం: గోకవరం మండలంలోని గంగంపాలెం, సూదికొండ గ్రామాలలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. దీనిపై సమాచారం అందుకున్న జిల్లా గనులు భూగర్భశాఖ అధికారి డి.ఫణిభూషణ్‌రెడ్డి సిబ్బందితో కలిసి శుక్రవారం ఆయా ప్రాంతాలను పరిశీలించారు. కొలతలు వేసి ఎంత మేర మట్టి తరలిపోయిందో గుర్తించారు. ఏవిధమైన అనుమతి లేకుండా సాగుతున్న తవ్వకాలకు సంబంధించిన రెండు ప్రొక్లెయిన్లు సీజ్ చేశారు.



స్థాపితం 1918

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., రాజమహేంద్రవరం

డిపాజిట్‌దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు విన్నపము

ప్రియమైన డిపాజిట్ దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు నా తరుపున మరియు పాలకవర్గ సభ్యుల తరుపున అభినందనలతో...

- అతిత్వరలో Mobile Banking మరియు UPI Payments అనగా Phonepe, Google Pay తదితర మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలియచేయడంలో ఎంతో ఆనందిస్తున్నాను.
- ఇది ఛైర్మన్‌గా నా రెండవ టర్మ్, నేను బాధ్యతలు స్వీకరించిన తేది.23-07-2024 నాటి నుండి ది. 31-12-2025 నాటికి బ్యాంకులో జరిగిన అభివృద్ధి గురించి క్రింది విధముగా మీకు తెలియపరుస్తున్నాను.
- డిపాజిట్లు రూ.678.41 కోట్లు నుండి రూ.696.57 కోట్లుకు - రూ.18.16 కోట్లు పెంచుట.
- లోన్సు రూ.403.04 కోట్లు నుండి రూ.537.32 కోట్లుకు - రూ.134.28 కోట్లు పెంచుట.
- Gross NPAను రూ.90.44 కోట్లు (22.45%) నుండి రూ.26.08 కోట్లు (4.85%) - రూ. 64.36 కోట్లు తగ్గించుట.
- Net NPAను రూ. 46.01 కోట్లు (12.48%) నుండి రూ. 0.00 (0.00%) - కోట్లు . 46.01 కోట్లు తగ్గించుట
- FY 2024 - 25లో మన బ్యాంకు మెంబర్లకు 12% డివిడెండ్ మంజూరు చేయుట
- Cloud Based Data Center మరియు Cloud Based Disaster Recovery Center ఏర్పాటు చేయుట జరిగినది.
- Rupay Debit Cards ఇచ్చుట జరుగుచున్నది.
- సీనియర్ సిటిజన్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇచ్చుట జరుగుచున్నది.

గతంలో నేను ఛైర్మన్‌గా డిసెంబర్ 2013 నుండి జూన్ 2019, నాటికి బ్యాంక్ లో జరిగిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని బ్యాంకు మెంబర్లు అందరూ ఆశీర్వదించి మరల రెండవ సారి మా పేనల్ మొత్తాన్ని అఖండ మెజారిటీతో బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా గెలిపించారు. ఇటీవల ఒక మీడియా ఛానెల్లో వివిధ తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు మా బ్యాంకుపై ప్రచారం చేయుట జరుగుచున్నది.

ఇది కాక కొంత మంది కుట్రదారులు మా బ్యాంకు యొక్క ప్రగతిని చూచి ఓర్వలేక బ్యాంకు డిపాజిటర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఈ నిరాధారమైన ఆరోపణలు మరియు తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు. తద్వారా బ్యాంకు యొక్క ప్రతిష్టను మరియు ప్రజలలో బ్యాంకుపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి నిరాధారమైన కథనాలు మరియు గాలి వార్తలు ఇంతకు ముందు కూడా చాలా సార్లు ప్రచురింపబడినవి. కానీ ఈ బ్యాంకు ప్రతిష్ట చెక్కుచెదరలేదు. ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. ప్రజల బ్యాంకు మరియు 108 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్యాంకు. కావున బ్యాంకు డిపాజిటర్లు, ఖాతాదారులు మరియు సభ్యులు ఎటువంటి తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు పట్టించుకోవద్దని మరియు నమ్మవద్దని తెలియచేస్తున్నాను. బ్యాంకుకు మరింత పురోభివృద్ధి ఆకాంక్షిస్తూ.....

ఇట్లు
శ్రీ చల్లా శంకరరావు - ఛైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు

(c) eenadu

అగ్నికుల క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అగ్నికుల క్షత్రియ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అగ్నికుల క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు 8008621414 & 9154918858 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

గ్రంథాలయాలు.. విజ్ఞాన కేంద్రాలు

▲ ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలు

విజేతలతో ప్రిన్సిపల్ బీవీ తిరుపణ్యం, న్యాయనిర్ణేతలు

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలోని ఎస్‌కేవీటీ కళాశాలలో 'ఈనాడు ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి' పోటీలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీవీ తిరుపణ్యం హాజరై మాట్లాడారు. విద్యార్థులు గ్రంథాలయాలకు ఎక్కువ సమయం వెచ్చించాలని సూచించారు. తెలుగు, ఆంగ్ల పత్రికలు చదవాలన్నారు. గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలని పేర్కొన్నారు. తమ కళాశాలలో 24 గంటలు గ్రంథాలయాలు విద్యార్థులకు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. న్యాయనిర్ణేతలుగా ఎం. విశాలాక్షి, ఎం. శివప్రసాద్, బి. చిరంజీవి, డాక్టర్ బీవీ సంజీవరావు వ్యవహరించారు.

విజేతలు వీరే..

వ్యాసరచన: కె.శ్రేష్ఠ, 8వ తరగతి (హుకుంపేట జడ్పీస్కూలు), ఎం.వెంకట రేణుక 9వ తరగతి, (బొమ్మూరు జడ్పీస్కూలు), జి.మైథిలి 9వ తరగతి (ప్రతిభ స్కూలు) మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.
చిత్రలేఖనం: ఎం.జ్యోతి, స్వరూప 9వ తరగతి (శ్రీ సద్గురు విద్యాలయం), జి.సోహిత్ 8వ తరగతి (ప్రతిభ స్కూలు), జె.యశ్వంత్ 9వ తరగతి (హుకుంపేట జడ్పీ స్కూలు). ఉపన్యాసం: వీఆర్‌ఎస్ శ్రీకర్ 10వ తరగతి (బ్రాహ్మ), పి.స్నేహలత 10వ తరగతి (హుకుంపేట జడ్పీ స్కూలు), జె.సెరినోవ (ప్రతిభ). క్విజ్: వి.మైనీ షారోన్, 7వ తరగతి, (ఎస్టేట్ ప్రైమ్ స్కూలు), కె.శ్యామ్యూల్ ప్రవీణ్, 8వ తరగతి (సిటీ మునిసిపల్ స్కూలు), వి.శ్రీహరి సంజయ్, 9వ తరగతి (శ్రీప్రకాష్ విద్యానికేతన్).

పోటీలతో ఉత్సాహం

పోటీల్లో పాల్గొని బహుమతి సాధించడం ఆనందంగా ఉంది. ఈ విజయం రెట్టింపు ఉత్సాహాన్నిచ్చింది. ఇటువంటి పోటీలకు ఎవరైనా సన్నద్ధమవ్వాలని తెలిపింది. - వి.మైనీ షారోన్

స్నేహభావం పెంపొందడానికి దోహదం

ఇటువంటి పోటీలను 'ఈనాడు' మరిన్ని నిర్వహించాలి. ఇవి విద్యార్థుల మధ్య పోటీతత్వం, స్నేహభావం పెంపొందించేందుకు దోహదపడతాయి. - ఎం.జ్యోతి స్వరూప

మార్కెట్లోకి సుజుకి ఈ-యాక్సెస్ స్కూటర్

టి.నగర్: నగరంలో కంటిపూడి సుజుకి షోరూమ్‌లో శుక్రవారం సుజుకి ఈ-యాక్సెస్ స్కూటర్‌ను మార్కెట్లోకి విడుదల చేశారు. డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్ (డీటీసీ) సురేష్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ నేహాల్ సంపత్ కుమార్ వాహనాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంటిపూడి గ్రూప్ ఛైర్మన్ కంటిపూడి సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలోనే తొలిసారిగా లిథియం ఐరన్ పాస్ఫేట్ బ్యాటరీతో ఈ వాహనం తయారైందన్నారు. హయ్యాసిన్, జీఎస్ఎక్స్, విస్ట్రోమ్ వంటి అత్యాధునిక మోడళ్లకు టెస్టింగ్ జరిగిన తర్వాత జపాన్‌లో ఈ బ్యాటరీ, ఈ-యాక్సెస్ స్కూటర్ పరీక్షలు జరిగాయన్నారు. కేవలం ఒక గంట 12 నిమిషాల్లో 0 నుంచి 80 శాతం వరకూ ఛార్జింగ్ అయ్యే సామర్థ్యం ఉందన్నారు. కీలెస్ సిస్టమ్‌తో స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ, 4.2 అంగుళాల టీఎఫ్‌టీ ఎల్‌సీడీ డిస్‌ప్లేతో అందుబాటులోకి వచ్చిందన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ సత్యనారాయణ మూర్తి, వినయ్‌బాబు, జగన్, మన్మోహన్‌రామ్, వెంకటేష్, నగర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

ప్రిన్‌కన్సర్ వర్సిటీతో నన్నయ ఎంఓయూ

నన్నయ వీసీ ప్రసన్నశ్రీ సమక్షంలో ఎంఓయూ పత్రాలు మార్చుకుంటున్న వర్సిటీ వీసీ విక్టర్‌బాబు, రిజిస్ట్రార్ స్వామి

రాజానగరం, న్యూస్‌టుడే: మానవాళి పురోగతి కోసం విజ్ఞానం, తత్వశాస్త్రం, సార్వత్రిక విజ్ఞానాన్ని ఏకీకృతం చేసే లక్ష్యాల్ని పంచుకునేందుకు దక్షిణ అమెరికాలోని ప్రిన్‌కన్సర్ విశ్వవిద్యాలయంతో నన్నయ విశ్వవిద్యాలయం అవగాహన ఒప్పందం (ఎంఓయూ) కుదుర్చుకుంది. వీసీ ఎస్.ప్రసన్నశ్రీ సమక్షంలో రిజిస్ట్రార్ కె.వి.స్వామి, ప్రిన్‌కన్సర్ విశ్వవిద్యాలయం వీసీ కె.విక్టర్‌బాబు ఎంఓయూ పత్రాలపై శుక్రవారం సంతకాలు చేసి పత్రాలు పరస్పరం మార్చుకున్నారు. వివరాలను వీసీ వివరిస్తూ ప్రిన్‌కన్సర్ వర్సిటీ వీసీగా తెలుగుతేజం కె.విక్టర్‌బాబును యునెస్కో ఎంపికచేయడం గర్వకారణమన్నారు. ఎంఓయూ ద్వారా రెండు వర్సిటీల మధ్య విశ్వజనీనమైన ఆలోచనలతో విద్య, పరిశోధన ఆవిష్కరణలు జరుగుతాయన్నారు. ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థుల మార్పిడి, విద్యార్థుల కోసం కార్యక్రమాలు నిర్వహణ, సందర్శనకు అవకాశం ఉంటుందన్నారు. శాస్త్రీయ, బోధన సామగ్రి మార్పిడి, సంయుక్త పరిశోధనలు, ప్రాజెక్టులు ఓపెన్ జర్నల్ సిస్టమ్ మేనేజ్‌మెంట్, అంతర్జాతీయ సమావేశాలు నిర్వహిస్తామన్నారు. ప్రిన్‌కన్సర్ వీసీ విక్టర్‌బాబు మాట్లాడుతూ యునెస్కో నిధులతో తమ విశ్వవిద్యాలయం నడుస్తోందని చెప్పారు. అనంతరం ఆయనను వీసీ ప్రసన్నశ్రీ సత్కరించి జ్ఞాపిక అందించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నన్నయ వర్సిటీలో డిప్లొమా, సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశాలు

రాజానగరం, న్యూస్‌టుడే: నన్నయ విశ్వవిద్యాలయంలో 2026-27 విద్యా సంవత్సరంలో సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని వీసీ ఎస్.ప్రసన్నశ్రీ తెలిపారు. కోర్సుల వివరాలను శుక్రవారం ఆమె వివరించారు. ఫంక్షనల్ ఇంగ్లిషు, కలినరీ స్కిల్స్, ఫారెన్ లాంగ్వేజస్ (జపనీస్, ఫ్రెంచ్, జర్మన్), ఓరియెంటల్ పీసీ కల్చర్, ఫ్లోరల్ బై ప్రొడక్ట్స్, ఇంటర్నేషనల్ ఎకానమీ, ఫైనాన్స్, ఫౌండేషన్స్ ఆఫ్ డేటా సైన్స్, ఇంట్రడక్షన్ టు హై పెర్ఫామెన్స్ కంప్యూటింగ్, బేసిక్స్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, బేసిక్స్ ఆఫ్ ఇండస్ట్రీయల్ ఇన్‌స్ట్రుమెంటేషన్, న్యూట్రిషన్ తదితర కోర్సులు అందిస్తామన్నారు. పదో తరగతి విద్యార్హతతో మూడు నెలల కాలపరిమితితో సర్టిఫికెట్ కోర్సులు ఉంటాయన్నారు. విద్యార్థులకు రూ.1000, విశ్వవిద్యాలయ సిబ్బందికి రూ.2000, ఇతరులకు రూ.3000 ఫీజుగా నిర్ణయించామని పేర్కొన్నారు. డిప్లొమా కోర్సుల్లో ఫంక్షనల్ ఇంగ్లిషు, ఫైన్ ఆర్ట్స్, మ్యూజిక్, పెయింటింగ్, థియేటర్ ఆర్ట్స్, టూరిజం అండ్ హాస్పిటాలిటీ, కాయిర్ టెక్నాలజీ మేనేజ్‌మెంట్ (పీజీడీఎం), హాస్పిటల్ మేనేజ్‌మెంట్, కంప్యూటేషనల్ మేథమెటిక్స్, లోకల్ గవర్నమెంట్ ఇన్ ఇండియా, గాంధీయన్ ఐడియాలజీ, ఇంటర్నేషనల్ ట్రేడ్ ప్రోగ్రాం, క్వాంటమ్ కంప్యూటింగ్ తదితర అంశాల్లో పీజీ డిప్లొమా కోర్సులు అందిస్తామన్నారు. డిగ్రీ విద్యార్హతతో ఏడాది కాలపరిమితితో పీజీ డిప్లొమా కోర్సులు అందిస్తామని విద్యార్థులకు రూ.3000, విశ్వవిద్యాలయ సిబ్బందికి రూ.4000, ఇతరులకు రూ.5000 ఫీజుగా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు సర్టిఫికెట్, డిప్లొమా, పీజీ డిప్లొమా కోర్సుల్లో ప్రవేశాలకు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు వర్సిటీ వెబ్‌సైట్ లేదా డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ పి.ఉమామహేశ్వరి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు వి.ఎస్.ఎంలో ఉద్యోగమేళా

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఈ నెల 7న రామచంద్రపురంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వి.ఎస్.ఎం కళాశాలలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐటీఐ, ఇంటర్ మెకానికల్ డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులకు టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సంస్థలో ఆపరేటర్స్, ట్రైనీస్, అప్రెంటీస్ మొదలైన ఉద్యోగాలకు అనుభవం ఉన్న వారికి, లేనివారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు వి.ఎస్.ఎం కళాశాలలో జరిగే ముఖాముఖిలో హాజరుకావాలని కోరారు.

పొగాకు బోర్డులో బదిలీలు

గోపాలపురం, న్యూస్‌టుడే: పొగాకు బోర్డుకు సంబంధించి రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలో పని చేస్తున్న పలువురిని బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఇప్పటి వరకు రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి రీజియన్ మేనేజరుగా పని చేసిన జీఎల్‌కే ప్రసాద్ ఒంగోలు, జంగారెడ్డిగూడెం-2లో ఇన్‌ఛార్జి ఆర్ఎంగా పని చేస్తున్న జే.సురేంద్రకుమార్‌ను రాజమహేంద్రవరం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గోపాలపురం వేలం కేంద్ర నిర్వహణాధికారిగా పనిచేస్తున్న రామ్‌మీనాను కందుకూరు బదిలీ చేశారు. జిల్లా పరిధిలో ఉన్న రెండు వేలం కేంద్రాల్లో పని చేస్తున్న సీనియర్ అధికారులు పి.హేమస్మిత దేవరపల్లి నుంచి వెల్లంపల్లి, టి.రామ్ మోహన్ సూరి గోపాలపురం నుంచి పొదిలి బదిలీ అయ్యారు.

8న 'శ్రీ షిర్డిసాయి స్కాలర్ షిప్ టెస్ట్'

టి.నగర్, న్యూస్‌టుడే: శ్రీషిర్డిసాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 8న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్ టి. శ్రీవిద్య శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం ఆల్ బ్యాంకు కాలనీలోని శ్రీ షిర్డిసాయి విద్యానికేతన్ స్కూల్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. అయిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. పరీక్షకు హాజరు కావాలనుకునే వారు శనివారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ స్కాలర్ షిప్‌లు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యా సంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ కోరారు. వివరాలకు 829 732 1119 నంబరును సంప్రదించాలన్నారు.

వలస వచ్చి.. విహరిస్తూ..!

పక్షుల గణనలో అటవీశాఖ అధికారులు

పెద్ద చెరువులో నీలం రంగులో అందమైన పక్షి

పీఈ చిన్నాయిపాలెం: చెట్టుపై వివిధ రకాల పక్షులు

తొండంగి, రౌతులపూడి, న్యూస్‌టుడే: తొండంగి మండలం పీఈచిన్నాయిపాలెం పెద్ద చెరువు 105 ఎకరాల విస్తీర్ణం, రౌతులపూడి మండలంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊర చెరువు వలస పక్షుల దామంగా ప్రసిద్ధి చెందుతున్నాయి. చిత్తడి నేలలు, నీటి వనరులు పుష్కలంగా ఉన్న ప్రాంతాలనే పక్షులు ఆవాసంగా ఎన్నుకుంటాయి. ఏడాదిలో మూడు నెలలపాటు ఇక్కడ ఉండి ఇవి సందడి చేస్తున్నాయి. జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు, ఏలేశ్వరం రేంజ్ అధికారి దుర్గారామ్‌ప్రసాద్, జి.నాగేశ్వరరావు, జాన్సన్, శ్యామ్‌కుమార్ బృందం ఈ పక్షుల గణనను విజయవంతంగా నిర్వహించారు. వారి గణనలో నమోదైన మొత్తం పక్షుల వివరాలు .. విసిలింగ్ టీల్స్ 330, పర్పుల్ మూర్హెన్ 50, పర్పుల్ హెరాన్ 9, స్పాట్ బిల్డ్ బాతులు 24, వైట్ ఐబిస్ 70, నార్తర్న్ పింటైల్ 12, బ్రాంజ్ వింగ్డ్ జకానా 105, ఫీజెంట్ టైల్డ్ జకానా 70, కార్మోరెంట్స్ 30, డార్టర్ 4, కాటన్ టీల్స్ 120, బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిషర్ 10, లిటిల్ గ్రీబ్ 4 ఉన్నట్లు గుర్తించారు. ఈ ప్రాంతంలో పక్షుల గణన చేపట్టడం దశాబ్ద కాలంలో ఇదే మొదటిసారని వారు పేర్కొన్నారు.

వలస పక్షుల ప్రత్యేకతలివే...

☛ సారస కలిహంస, కలివిక అని పిలిచే బాతు లాంటి పక్షే విజిలింగ్ టీల్. చెరువులు, తడి ప్రాంతాల్లో ఎక్కువగా ఉంటాయి. తల, గొంతు చారలతో గోధుమరంగులో ఉంటుంది. ఈల లాంటి శబ్దం చేయడంతో విజిలింగ్ టీల్ అనే పేరుపెట్టారు.

☛ ఉష్ణ మండల ప్రాంతాల్లో కనిపించే సాధారణ బాతు రకపు పక్షే కాటన్ టీల్ లేదా కూళిక పక్షి. గడ్డి, విత్తనాలు, కీటకాలు, చిన్న చేపలను ఆహారంగా తీసుకునే ఈ పక్షి జంటగా, సమూహాలుగా నివసిస్తుంది. చాలా వేగంగా ఎగురుతాయి.

☛ పెద్ద కారడొక్కగా పిలిచే బ్రాన్జ్ వింగ్డ్ జకానా గోధుమ రంగులో ఉండే పక్షి. చెరువులు, నదుల ఒడ్డున గుడు కట్టుకునే ఉండే ఈపక్షుల్లో వర్షాకాలంలో పునరుత్పత్తి జరుగుతుంది. నీటిలో మునిగి ఆహారం తీసుకోవడం, పెద్దగా ఉండడం, శత్రువుల నుంచి తప్పించుకోవడం కోసం వేగంగా ఎగురుతాయి.

☛ బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిషర్‌ను చిట్టి మైల అని పిలుస్తారు. తలపై నల్లటి రంగును కలిగి, శరీరం వివిధ రంగుల్లో ఉంటుంది. ఆడపక్షి 4-6 గుడ్లు వరకూ పెడుతుంది. కీటకాలు, చేపలు, చిన్న జీవులనే కాక నీటిలో ఉండే మొక్కలను ఆహారంగా తీసుకుంటాయి.

☛ ఆసియా, ఆఫ్రికా, యూరప్ ఖండాల్లో కనిపించే పక్షి పేరే పర్పుల్ మూర్‌హెన్ లేదా కమును పక్షి. ఎక్కువగా నీటి ఒడ్డునే ఉంటూ జంటగా, సమూహాలుగా జీవిస్తాయి. పాములు, పెద్ద పక్షుల నుంచి తప్పించుకునేందుకు వేగంగా ఎగురుతాయి.

నాణ్యత తనిఖీలో నకిలీలలు

హోటళ్లకు వెళ్లి దండేస్తున్న వైనం

ఈనాడు, కాకినాడ: హోటళ్లు, ఫలహారశాలలు, వీధి వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని కొందరు దందాలకు పాల్పడుతున్నారు. తాము ఆహార భద్రతా అధికారులమంటూ తనిఖీల పేరుతో హడావుడి చేసి అందినకాడికి దండేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఈ తరహా ఘటనలు తరుచూ వెలుగుచూస్తున్నాయి.

వీధుల్లో బజ్జీల బండి నుంచి హోటళ్లు, ఆహార ఉత్పత్తుల తయారీ, అమ్మకాలు సాగించే ప్రతి వ్యాపారి ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ తీసుకోవాలి. ఫుడ్ సేఫ్టీ అధికారుల ద్వారా ఈ అనుమతులిస్తారు. కొందరు కేటుగాళ్లు తామే లైసెన్స్ ఇస్తామంటూ ఫోర్జరీ సంతకాలతో నకిలీవి జారీ చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆహార భద్రతా ప్రమాణాల శాఖలో తగినంత మంది అధికారులు, సిబ్బంది లేకపోవడం వీరికి అనువుగా మారింది.

● గోకవరంలోని ఓ హోటల్‌కు ఆహారభద్రత అధికారినంటూ ఓ వ్యక్తి వెళ్లి తనిఖీ చేశాడు. 'నాణ్యత బాగోలేదు. పరిసరాలు పరిశుభ్రంగా లేవు. నోటీసులిస్తా.. జరిమానా భారీగా చెల్లించాలి' అని భయపెట్టి, బేరాలాడి వచ్చినకాడికి జేబులో పెట్టుకుని వెళ్లిపోయాడు. కొవ్వూరులోనూ ఇలాంటి సంఘటనే జరిగింది.

● గొల్లప్రోలులోని అల్పాహారశాల యజమానిని లైసెన్స్ తీసుకోకుండా ఎలా అమ్ముతున్నారంటూ ఓ వ్యక్తి గద్దించాడు. నకిలీ గుర్తింపు కార్డు చూపించి హడావిడి చేశాడు. ఇంటిలో వాడాల్సిన సిలిండర్ ఇక్కడ వాడుతున్నా రేంటి? కేసు పెడతానని బెదిరించాడు. ఆ యజమాని రూ.5 వేలు సమర్పించుకున్నాడు.

తెలిసినవాళ్ల పనేనా..

ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్ఎస్ఎస్ఏఐ) ఆహార ఉత్పత్తుల తయారీ, అమ్మకందారులకు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ (ఫోస్టాక్) శిక్షణ ఇచ్చేందుకు థర్డ్ పార్టీ ఏజెన్సీలను నియమించింది. ఆయా సంస్థలు కొంతమందిని నియమించుకుని శిక్షణలు ఇస్తున్నాయి. వీరు ఆహార శుద్ధి, తయారీ, అమ్మకాల్లో జాగ్రత్తలు, నిబంధనలపై ప్రాథమిక తర్ఫీదు ఇస్తారు. ఇందుకు రూ.700 రుసుము తీసుకుంటారు. వీరు అంతటితో ఆగకుండా తర్వాత ఆహార తనిఖీలు మేమే చేస్తామంటూ హోటళ్లకు వెళ్లి దందాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఎఫ్ఎస్ఎస్ఏఐ లైసెన్స్ ఉన్నా కొత్తగా తీసుకోవాలని, కాలపరిమితి దాటిందని మభ్యపెట్టి వసూలు చేస్తున్నారు.

డబ్బులు ఎవరూ అడగరు..

ఆహార తనిఖీల కోసం వచ్చామని, డబ్బులు ఇవ్వాలని ఏ అధికారి అడగరు. ఒకవేళ అడిగితే వారు నకిలీలేనని తెలుసుకోవాలి. ఉమ్మడి జిల్లాలో ఈ తరహా ఫిర్యాదులు వచ్చాయి. లైసెన్స్‌ల కోసమైతే గూగుల్ పే, ఫోన్ పే వంటి చేయనవసరం లేదు. చలానాలు తీయాల్సి ఉంటుంది. నకిలీల పట్ల జాగ్రత్తగా ఉండాలి.
-నందాజీ, సహాయ నియంత్రణాధికారి, ఆహార భద్రత ప్రమాణాలశాఖ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము – దేవదాయ ధర్మాదాయ శాఖ

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా, పడిశలేరు గ్రామం, రంగంపేట మండలంలోయున్న శ్రీ భజే నారాయణ స్వామి దేవాలయం వారు ఈ క్రింది పని కొరకు టెండర్ పిలవబడుచున్నది.

1.	Reconstruction of Rajagopuram, Re Erection of Dwaja Sthambam, Improvements to Mukha Mandapam and Painting to Temple	టెండర్ నోటీసు No. S/COE/1515/2025	Rs.60.00 Lakhs

బిడ్ డాక్యుమెంట్ తేది.06-02-2026 ఉదయం గం.10:00 AM నుండి డౌన్ లోడ్ చేసుకొనవచ్చును. టెండరు దాఖలు చేయుటకు ఆఖరి తేది. 21.02.2026 సాయంత్రం గం॥ 04:30 PM వరకు, మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును.

సం/- ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
శ్రీ భజే నారాయణ స్వామి దేవాలయం, ఫోన్ నెం: 89850 71835

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

LAND FOR SALE

KAKINADA RURAL

కరప గ్రామంలో 1.4 ఎకరాల మెట్టభూమి మరియు 150 గజాల ఇండ్ల స్థలము అమ్మకమునకు కలవు. Cont. Cell: 80748 99712, 86888 84081.

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, ఫైనఇల్లు E/F 120గజాలు, APSP ఎదురు ఇందిరా గాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం ✆ 99121 30247.

GENERAL

కమర్షియల్ సైట్ అమ్మకం
కాకినాడ దగరలో పెనుకుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గ॥లు ఏక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు.
Cont : 73965 27277

EENADU eClassifieds

పిఠాపురం-కందరాడ విలేజ్, 25 సెంట్లు సైట్ (తారు రోడ్ ఫేసింగ్‌తో) అమ్మకమునకు కలదు. Contact Cell: 90594 27352, 83416 21789.

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్ళే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాట్లు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో – తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
☞ 30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి: 93979 50100

JOBS

ESM/Civilian, Age Limit-Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175.

కాకినాడ ఇళ రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

కాకినాడ వాకలపూడి ఇంట్లో పని చేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897, 9440396004

భారతదేశంలో అత్యంత నమ్మకమైన TATA గ్రూపులో వర్క్ చేయడానికి టీం మెంబర్స్/ లీడర్స్ కావలెను. 10th ఆపైన, ఫుల్/పార్ట్ టైమ్. Cont: రామకృష్ణ, Ceell: 8688618813

శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీస్ నందు చేయుటకు డీలర్స్ & అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కమీషన్ ఏజెంట్స్ కావలెను. ✆ 95159 54923, 98854 44091

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER Experience and Freshers Also Apply.
Contact
95738 77211
78938 92777
Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

విజయవాడలో VIP ఇంట్లో 1 సం॥ పాపను 24/7 చూసుకోనుటకు చదువుకున్న 25-30 సం॥ స్త్రీలు కావలెను. జీ: 20 వేలు. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9849053822.

City హోం, Hyd, వృద్ధులు పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. జీతం: 18 to 25K బో+వ ఫ్రీ. 9553684000/9966752121.

కాకినాడలో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 99089 14279, 75692 02292, 82475 65336.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com Cont. Cell: 96698 41000.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

రెస్క్యూ బృందానికి కలెక్టర్ అభినందన

రాయవరం, ద్వారపూడి, న్యూస్‌టుడే: జిల్లాలో వారం రోజులుగా పరుగులు తీస్తూ తప్పించుకుని తిరుగుతున్న పెద్దపులిని బంధించడంలో పుణె రెస్క్యూ బృందం సభ్యులు చూపిన ప్రతిభను జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ప్రశంసించారు. శుక్రవారం రాత్రి కలెక్టర్ మాట్లాడుతూ రాయవరం మండలం కూర్మాపురంలో పులిని అత్యంత జాగ్రత్తగా, శాస్త్రీయ పద్ధతుల్లో పట్టుకున్న రెస్క్యూ బృందాన్ని ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ట్రాంక్విలైజర్ గన్‌తో షూట్‌చేసిన అనంతరం పులి కొంతదూరం వరకు కదలడాన్ని చూసి అటవీ శాఖ బృందాలు అప్రమత్తంగా వ్యవహరించి స్థానికులకు ఎలాంటి హాని కలగకుండా దాన్ని బంధించడంలో విజయం సాధించాయని కలెక్టర్ పేర్కొన్నారు. అటవీ శాఖ ముఖ్య సంరక్షణాధికారి (సీసీఎఫ్) బీఎన్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో అటవీ, పోలీసు, రెవెన్యూ శాఖలు సమన్వయంతో పనిచేశాయన్నారు. ఎస్పీ, జాయింట్ కలెక్టర్, ఏసీపీ నార్త్, డీఎస్పీ ఈస్ట్, డీపీఆర్వో, విశాఖపట్నం నుంచి వచ్చిన జూ వైద్యులు ఫణీంద్ర, భాను ఆపరేషన్‌లో కీలకపాత్ర పోషించారన్నారు. జిల్లా అటవీ శాఖ అధికారి బి.ప్రభాకరరావు మాట్లాడుతూ రెస్క్యూ బృందాల్ని తీసుకురావడానికి సీసీఎఫ్ బీఎన్ఎన్ మూర్తి సహకారం, అటవీ శాఖ బృందం నాయకుడు దావీద్, పోలీస్, రెవెన్యూ, అటవీ శాఖల సిబ్బంది రాత్రింబవళ్లు పులిని సురక్షితంగా బంధించేందుకు కృషి చేశారన్నారు.

చాకచక్యంగా బంధించారు: ఎమ్మెల్యే వేగుళ్ల

మండపేట: జిల్లా ప్రజలకు, అధికారులకు నిద్రాహారాలు లేకుండా చేసిన పెద్దపులిని ఎట్టకేలకు కూర్మాపురంలో బంధించిన సందర్భంగా ఎస్ఈసీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు రెస్క్యూ బృందాల తీరును అభినందించారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి పులిని బంధించిన వారి వివరాలు ఆరా తీశారు. మహారాష్ట్రలో తప్పిపోయిన పులి మండపేట నియోజకవర్గం వరకు రావడం విశేషమైతే ఇక్కడే దాన్ని పట్టుకుని కథ సుఖాంతం చేయడం గొప్పవిషయమన్నారు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)	19,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

పరిపాలనలో మార్పులు అనుసరించాలి

అధికారులకు పత్రాలిస్తున్న ప్రసాదరావు

సామర్లకోట: పంచాయతీరాజ్‌కు సంబంధించి పరిపాలనలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించేందుకు శిక్షణ కార్యక్రమాలను అధికారులు సద్వినియోగం చేసుకుని నైపుణ్యాలు పెంచుకోవాలని సామర్లకోటలోని విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటీసీ) ప్రిన్సిపల్ ప్రసాదరావు సూచించారు. ఇక్కడి కేంద్రంలో గ్రేడ్ 4, 5 పంచాయతీ అభివృద్ధి అధికారులకు నిర్వహించిన ఆరు రోజుల శిక్షణ శుక్రవారంతో ముగిసింది. శిక్షణ పొందిన పీడీవోలకు ధ్రువపత్రాలిచ్చారు. ఉప ప్రిన్సిపల్ రమణ, ఇన్‌స్ట్రక్టర్ శ్రీనివాసరావు, డీడీవో శర్మ, ఎంపీడీవోలు శేషుబాబు, సుశీల, ఫ్యాకల్టీ నిహారిక, రాజశ్రీ, రాజ్ కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

న్యాయసేవలకు ఈ-కోర్ట్

పెద్దాపురం, న్యూస్‌టుడే: అర్హులు సత్వరం న్యాయం పొందేందుకు, న్యాయసేవలను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కోర్ట్ యాప్‌నకు రూపకల్పన చేసింది. జిల్లా న్యాయస్థానాల్లో ఏర్పాటు చేసిన ఈ-కోర్ట్‌లో అందించే సేవలన్నీ చరవాణిలో యాప్ ద్వారా పొందవచ్చు. కక్షిదారులు కేసు వివరాలతోపాటు వాయిదాలు, కోర్టు సెలవులు వంటి వివరాలను ఇందులో తెలుసుకోవచ్చు. ఇంతవరకు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మాత్రమే లభ్యమయ్యే సమాచారమంతా ఇక అందరికీ ఇందులో లభిస్తుంది.

ఇలా పొందండి..

గూగుల్ ప్లే స్టోర్‌లో 'ఈ కోర్ట్స్ సర్వీసెస్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీని ద్వారా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలు కూడా పొందవచ్చు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయసేవల కమిటీల నుంచి ఉచిత న్యాయ సేవలు అందుకోవచ్చు. కేసులకు సంబంధించి కావాల్సిన సాఫ్ట్ కాపీలనూ యాప్ ద్వారా పొందవచ్చు.

ఉపయోగాలివీ..

● సీఎన్ఆర్, ఎఫ్ఐఆర్ సంఖ్యల ఆధారంగా కేసుల వివరాలు తెలుస్తాయి. ● ఏ న్యాయస్థానంలో ఏ న్యాయమూర్తి ఏ కేసులు విచారిస్తున్నారనేది 30 రోజుల వివరాలు కాజ్ లిస్ట్‌లో అందుబాటులో ఉంటాయి. ● కేసు సంఖ్య, ఫైలింగ్ నంబరు, న్యాయవాది పేరు, కేసు, కక్షిదారు వివరాలు, ఇతర సమాచారాన్ని కేసు స్థితిని ఐచ్ఛికం ద్వారా పొందవచ్చు. ● ఈ-పే ఆప్షన్ ద్వారా చలానాలు, ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు జడ్జిమెంట్ సెర్చ్ వంటి సేవలు కూడా అందుకోవచ్చు.

రాజమహేంద్రవరం

19న నరసింహ మాలధారణ

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణ మహోత్సవాలు సందర్భంగా ఏటా నిర్వహించే నరసింహ మాలధారణ ఈ నెల 19న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 19 నుంచి 27వ తేదీ వరకు మాలధారణ ఉంటుందని, 28న ఉదయం గిరి ప్రదక్షిణ అనంతరం దీక్ష విరమణ జరుగుతుందన్నారు. స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కల్యాణ మండపంలో పడి, భిక్ష, కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.

అటవీశాఖ అధికారులందరికీ ప్రశంసలు

రాజానగరం: జనారణ్యంలోకి వచ్చిన పెద్దపులిని సురక్షితంగా బంధించిన అటవీశాఖ అధికారులకు, పుణె నుంచి వచ్చిన రెస్క్యూ బృందానికి, పాపికొండలు నేషనల్ పార్క్ నుంచి వచ్చిన సిబ్బంది, అధికారులను రాజానగరం ఎమ్మెల్యే బలరామకృష్ణ అభినందించారు. శుక్రవారం రాత్రి మాట్లాడుతూ జిల్లాలో పెద్దపులి సంచరించిన వారం రోజుల ప్రక్రియలో సీసీఎఫ్ మూర్తి, డీఎఫ్‌వో ప్రభాకరరావు, ఎఫ్ఆర్‌వో ఎన్.దావీదురాజు తదితరులు చేసిన కృషి అమోఘమన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ఉ॥ 10 - మ॥ 1
83282 39927, 80089 02897

సమస్య: స్థానిక లలితానగర్ కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. - శ్రీకాంత్

సమస్య: స్థానిక నారాయణపురంలో కాలువల్లో పూడిక పేరుకుపోయింది. - ప్రకాష్

సమాధానం: సిబ్బంది పరిశీలించి పూడికను తొలగించడం జరుగుతుంది. - ఎంహెచ్‌ఓ, వినూత్న

న్యూస్‌టుడే, టి.నగర్

పర్యావరణ పరిరక్షణపై పాదయాత్ర అభినందనీయం

టి.నగర్, న్యూస్‌టుడే: 'ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం' పేరుతో పర్యావరణ పరిరక్షణ కోరుతూ పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. శుక్రవారం కాతేరు గ్రామంలో శ్యామలాంబ గుడి వద్ద సామాజిక కార్యకర్త వనజ ఆధ్వర్యంలో చేపట్టిన 'తిరుమలకు పాదయాత్ర' ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పర్యావరణ సమస్య ప్రస్తుతం అంతర్జాతీయ సమస్యగా మారిందన్నారు. సామాజిక కార్యకర్త వనజ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా సకల జీవరాశుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. గారపాటి విజిత, నీరుకొండ అనిత, ముళ్లపూడి శేషకుమారి, ముళ్లపూడి చిట్టి, కాట్రగడ్డ ఉమాదేవితో కలిసి పాదయాత్ర చేస్తున్నామన్నారు. నున్న సూర్య, గంగిన హనుమంతరావు, గంగిన జాహ్నవి, మద్దిపట్ల రాజు, మద్దిపట్ల చిన్ని, కాతేరు సత్తి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు తదితరులు

వైభవంగా శ్రీవారి కల్యాణం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: సీతంపేట రామాలయంలో శ్రీవేంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవం సందర్భంగా అర్చకులు శ్రీనివాసాచార్యులు నిర్వహణలో త్రయాహ్నిక దీక్షా మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం ఉత్సవమూర్తులకు పంచామృతాలతో అభిషేకం చేశారు. స్వామివారికి అష్టోత్తర శతనామ పూజ, నిరాజన మంత్రపుష్పాలు నిర్వహించారు. వివిధ రకాల పూలు, పట్టువస్త్రాలతో అలంకరించి శ్రీవారి కల్యాణ వేడుక వైభవంగా నిర్వహించారు. దద్దోజనం, చక్రపొంగలి నైవేద్యం సమర్పించి భక్తులకు వితరణ చేశారు.

అనధికార నిర్మాణాలపై గురి

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: అనధికార భవన నిర్మాణాల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం విధించిన గడువు ముగియనుంది. మార్చి 11 వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరిస్తామని మున్సిపల్ కమిషనర్ రాహుల్ మీనా స్పష్టం చేశారు. 1985 జనవరి 1 నుంచి 2025 ఆగస్టు 31 మధ్య కాలంలో నిర్మించిన భవనాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటారు. గడువు లోపల దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నారు.

మొదలైన సర్వే

నగరంలో అనధికార భవనాలపై కూడా సర్వే చేస్తున్నారు. అనుమతులు లేకుండా నిర్మించిన శాశ్వత నిర్మాణాలపై నగరపాలక సంస్థ దృష్టి సారించింది. నిబంధనలు పాటించకుండా నిర్మించిన భవనాల సమాచారం సేకరిస్తోంది. వీటిని గుర్తించి చర్యలు తీసుకొనేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. అనధికార నిర్మాణాలు, రోడ్డు ఆక్రమణలు, ట్రాఫిక్ ఇబ్బందులు, రద్దీపై యంత్రాంగం చర్యలు చేపట్టనుంది. వ్యాపారాల పేరిట భారీ భవంతులను సెల్లార్లు లేకుండా నిర్మించడం, ప్రధాన ప్రాంతాల్లో సెల్లార్లలో వ్యాపారాలు నిర్వహించడంపై పరిశీలన చేపట్టింది. పైగా ఎటువంటి అనుమతులు లేకుండా భవనాలు నిర్మించడం, రద్దీ ప్రాంతాల్లో అదనపు భవనాలు నిర్మించడం, నిబంధనలు పాటించకపోవడం ఇవన్నీ పరిగణనలోకి తీసుకోనున్నారు. ఆయా సచివాలయాల పరిధిలో భవనాలు, నిర్మాణాలపై నివేదిక రూపొందించారు. నగరాల విస్తరణతోపాటు అందుకు అనుగుణంగా సౌకర్యాలు మెరుగుపర్చే క్రమంలో సర్వే చేస్తున్నారు.

క్షేత్ర స్థాయిలో నిర్మాణ కొలతలు పరిశీలిస్తున్న కమిషనర్ రాహుల్ మీనా

ఎక్కడెక్కడ అంటే

నగరంలో దానవాయిపేట, ప్రకాశంనగర్, మెయిన్ రోడ్డు, ఏవీఏ రోడ్డు, జెఎన్ రోడ్డు, దేవీచౌక్, కంబాలచెరువు, గోదావరి గట్టు ఆనుకొని ఉన్న ప్రాంతాలు తదితర ప్రధాన ప్రాంతాల్లో ఇటీవల కాలంలో జోరుగా నిర్మాణాలు చేశారు. భవిష్యత్తులో రోడ్ల విస్తరణ, ట్రాఫిక్ నియంత్రణకు ఇవన్నీ ఇబ్బందిగా మారనున్నాయి. ఇప్పటికే కొత్త మాస్టర్ ప్లాన్ అమల్లో భాగంగా ఆటంకంగా మారుతున్నాయి.

సాంకేతికతను వినియోగించి..

అనధికార నిర్మాణాలను జియోగ్రాఫికల్ విధానంలో చేర్చుతున్నారు. ప్రతీ నిర్మాణాన్ని ఎక్కడ నుంచైనా గూగుల్ ద్వారా వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. మాస్టర్ ప్లాన్ అమలు కూడా నేరుగా గూగుల్‌లో పరిశీలించేందుకు ఆస్కారం ఉంటుంది. ఆన్‌లైన్ గూగుల్ మ్యాపింగ్ బట్టి ఏదైనా ప్రాంతం, అక్కడ ఉన్న రోడ్లు, సౌకర్యాలు, ఇబ్బందికర పరిస్థితులు, ఆక్రమణలు, అనధికార నిర్మాణాలు, ప్రస్తుత పరిస్థితి తదితర అంశాలు తెలుసుకునే అవకాశం ఉంది. ఈ విధానం ఇప్పటికే అమల్లోకి వచ్చింది. అనధికార నిర్మాణాలకు చెక్ పెట్టేందుకు యంత్రాంగం సిద్ధపడుతోంది.

మంచి, చెడు స్పర్శపై అవగాహన

ఏవీఏ రోడ్డు: రాజమహేంద్రవరం షాడే పాఠశాల గర్ల్స్ హాస్టల్‌లో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంగాదేవి విద్యార్థినులకు అవగాహన సమావేశం నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వివరించారు. 'శక్తి' యాప్ డౌన్‌లోడ్ వంటి పలు అంశాలు వివరించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై అమీనా బేగం, శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

హరిప్రియకు మంత్రి అభినందన

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం ఆదిత్య కళాశాల విద్యార్థిని పరిమళ హరిప్రియ రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొని విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆమెను అభినందించారు. శుక్రవారం ఉదయం వారి నివాసాల్లో కలిసిన హరిప్రియకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ అధికారి జి.వి.ఎస్. నాగేశ్వరరావు పాల్గొన్నారు.

జీవశాస్త్ర పరిశోధనలపై సదస్సు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ వెబినార్ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి నిర్వహణలో ఆన్‌లైన్‌లో జరిగిన సదస్సులో ఫిలిప్పైన్స్‌కు చెందిన సైంటిస్ట్ డాక్టర్ మహేందర్ అనుమల్లా మాట్లాడుతూ ఆధునిక జీవ పరిశోధనల్లో డేటా ఆధారిత విధానాల ప్రాముఖ్యత, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు పరిశోధనల్లో కీలక పాత్ర ఏవిధంగా పోషిస్తున్నాయో వివరించారు. ముందుగా కందుకూరి రాజ్యలక్ష్మి చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

ప్రయోగ పరీక్షలకు 3702 మంది హాజరు

శ్యామలాసెంటర్: ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రయోగ పరీక్షలు శుక్రవారం 49 కేంద్రాల్లో ప్రశాంతంగా జరిగాయని ఆర్ఐవో శారద ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 1920, మధ్యాహ్నం 1776 మంది హాజరయ్యారన్నారు.

రాజధానిలో నృత్యాభినయం

ప్రత్యేకత చాటిన నగర విద్యార్థినులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: దిల్లీలో జరిగిన రిపబ్లిక్ డే పెరేడ్‌లో దేశ అత్యున్నత పీఠాధిపతి రాష్ట్రపతి, ప్రధానమంత్రి తదితర ప్రముఖుల ఎదుట నృత్య ప్రదర్శన చేసే అవకాశం రాజమహేంద్రవరం విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల విద్యార్థినులకు దక్కింది. అక్కడ నిర్వహించిన ప్రదర్శనలో ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్నారు.

దిల్లీ రిపబ్లిక్ డే పెరేడ్‌లో వందేమాతర గీతానికి నృత్యాభినయం చేసిన బృందం

గొప్ప కళాకారిణిగా ఎదగాలన్నదే లక్ష్యం

విజయ శంకర ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో కూచిపూడి సర్టిఫికెట్ కోర్సు ద్వితీయ ఏడాది అభ్యసిస్తున్నాను. నృత్యంపై ఉన్న ఇష్టంతో సాధన చేస్తున్నా. నా స్నేహితురాలు జస్వంతి ద్వారా రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొనే అవకాశం లభించింది. దిల్లీ గడ్డపై ప్రముఖుల ఎదుట వందేమాతర గీతానికి నృత్యాభినయం చేయడం గర్వంగా అనిపించింది. నేర్చుకుంటున్న కళపై బాధ్యత పెరిగింది. మరింత శ్రద్ధగా నేర్చుకుని గొప్ప కళాకారిణిగా ఎదగాలనే తపన పెరిగింది. 2,500మందితో కలిసి ప్రదర్శించిన నృత్యం మదిలో ప్రత్యేకంగా ముద్ర వేసింది. - మాకిరెడ్డి దేవి, బీబీఏ

ప్రత్యేక శిక్షణతో..

సంగీత నాటక అకాడమీ ద్వారా అవకాశం లభించింది. జనవరి 13న దిల్లీ బయలుదేరి వెళ్లాం. మా బృందానికి నేతృత్వం వహించా. రెండు వారాల పాటు వందేమాతర గీతానికి దేశవ్యాప్తంగా హాజరైన మొత్తం 2,500 మందికి తర్ఫీదునిచ్చారు. కూచిపూడి, భరతనాట్యం, జానపదం తదితర నృత్యాల్లో గీతానికి తగిన విధంగా ఒకేసారి హావభావాలు, స్టెప్పులు ప్రదర్శించే విధంగా శిక్షణ ఇచ్చారు. రిపబ్లిక్ డే రోజున అందరి ముందు చేసిన నృత్యాభినయం ఎంతో సంతోషంగా అనిపించింది. జీవితంలో ఇది ఎప్పటికీ మరిచిపోలేను.
- గుడిపూడి జస్వంతి, అగ్రికల్చర్ బీఎస్సీ, రాజమహేంద్రవరం

ప్రజా సమస్యల పరిష్కారానికే 'జనతా వారధి'

దేవీచౌక్, న్యూస్‌టుడే: భాజపా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'జనతా వారధి' ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని ఆయా శాఖల అధికారులకు వివరించి, పరిష్కారానికి కృషి చేస్తున్నామని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శుక్రవారం రాజమహేంద్రవరంలోని భాజపా జిల్లా కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన వస్తోందన్నారు. పింఛన్లు, ఇళ్ల స్థలాలకు పెద్ద ఎత్తున వినతులు వస్తున్నాయన్నారు. రెండు మూడు నెలల్లో కొత్త పింఛన్లు మంజూరయ్యే అవకాశం ఉందన్నారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి బొమ్ముల దత్తు, నాయకులు ఏపీఆర్ చౌదరి, బండి సత్యప్రసాద్, శివరామరాజు, యానాపు ఏసు, వీరవీరాంజనేయులు, శెట్టిపల్లి శివనాగరాజు, మద్దిపాటి రజని, స్వామి సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

వినతులు స్వీకరిస్తున్న అనపర్తి ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి

కోరుకొండ ఉత్సవాలపై నేడు సమీక్ష

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై శనివారం సమన్వయ కమిటీ సమావేశం జరుగనుందని అన్నవరం దేవస్థానం ఈవో త్రినాధరావు తెలిపారు. ఆలయ కల్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరారు.

CHANGE OF NAME

I KADALI SRI PADMA W/o Kadali Venkata Durga Rao, D.No. 79-13-8, Syamala nagar, I Ace Academy, Official Colony, Rajamahendrvaram, E.G.Dt, A.P. 533103. I have changed my Name from LAKKOJU SRI PADMA (Old Name) to KADALI SRI PADMA (New Name). Henceforth I am being called as KADALI SRI PADMA W/o Kadali Venkata Durga Rao for all purposes.

గేటు వేసినా ఆగం..!

రాజమహేంద్రవరంలో నిత్యం రద్దీగా ఉండే అన్నపూర్ణమ్మపేట రైల్వే గేటు ప్రాంతంలో కొందరి నిర్లక్ష్యం ప్రమాదకరంగా మారుతోంది. గోదావరి స్టేషన్ నుంచి ప్రధాన రైల్వేస్టేషన్‌కు రైళ్లు ఈ మార్గం నుంచే ప్రయాణిస్తుంటాయి. ఈ నేపథ్యంలో తరచూ గేటు వేస్తుంటారు. కొందరు గేటు కింద నుంచి వాహనాలను సైతం దాటించేస్తున్నారు.
-న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

తవ్వారు.. వదిలేశారు

రాజమహేంద్రవరం క్వారీ-లాలా చెరువు మార్గంలో పారిశుద్ధ్య సిబ్బంది మురుగు కాల్వలో వ్యర్థాలు తొలగించి రోడ్డుపైనే వదిలేశారని స్థానికులు వాపోతున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన చెందుతున్నారు. వెంటనే వీటిని తొలగించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, దేవీచౌక్

పొరపాటున తాకితే అంతే

రాజమహేంద్రవరంలోని అనేక ప్రాంతాల్లో ఫ్యూజ్ పెట్టెలకు తలుపులు ఉండటం లేదు. ప్రమాదమని తెలిసినా విద్యుత్తు శాఖ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారు. స్థానిక బొమ్మూరు పోలీస్ స్టేషన్ పక్కన ఉన్న ఫ్యూజ్ పెట్టెకు తలుపులు లేకుండా ప్రమాదకరంగా ఉంది. పొరపాటున ఎవరైనా ముట్టుకుంటే ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉంది. వెంటనే ఫ్యూజ్ పెట్టెకు తలుపులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.
-న్యూస్‌టుడే, దేవీచౌక్

రైతుబజారులో ధరలు(రూ.లో)

దేవీచౌక్: టమాట-15, వంకాయలు నలుపు-20/గులాబీ-26/తెలుపు-20/దొమ్మేరు-26, బెండ-30, కాకర-40, బీర పందిరి-40, దొండ-36, క్యారెట్-24, బీట్‌రూట్-24, గోరు చిక్కుళ్లు-36, దోస-26, ఆనబకాయ-15/17, చిక్కుళ్లు-36, పచ్చిమిర్చి-42, బంగాళదుంపలు-16, ఉల్లిపాయలు-20.

ప్రకటన

జానకి ఇన్‌ఫ్రా (Janaki Infra), రాజమహేంద్రవరం Rep by its Managing Partner నీరుకొండ కృష్ణారావు గారి కుమార్తు నీరుకొండవెంకటేశ్వరరావు గారు నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికిని తెలియజేయునది ఏమనగా,

శిరిపురం, రాజానగరం Mandal గ్రామ కాపురస్తులు 1) కాకర్ల సోమరాజు గారి కుమారుడు కాకర్ల నారాయణరావు గారు మరియు సదరు గ్రామ కాపురస్తులు కాకర్ల నారాయణరావు గారి భార్య మరియు ఆలపాటి ప్రకాశరావు గారి కుమార్తె అయిన ఆలపాటి జాన్సీరాణి గార్లు వారి ఇరువుర్లకు క్రియ దస్తావేజు మరియు సెటిల్‌మెంట్ దస్తావేజుల ద్వారా సంక్రమించిన ఆస్తి అనగా రాజమండ్రిలో విద్యుత్‌కాలనీ ఏరియాలో ఉన్నటువంటి APSEBE Co-op Building Society Layout Plotsలో Plot No.147 రు చ॥గ॥ 500 ఖాళీ నివేశ్న స్థలము అమ్ముచూపగా నా క్లయింట్ క్రియ అగ్రిమెంట్ ద్వారా సదరు స్థలము కొనెను. కావున సదరు స్థలముపై ఎవరికైనా ఎటువంటి క్లయిమ్స్ ఉన్నచో లిఖితపూర్వకముగా ఈ క్రింద తెలిపిన అడ్రస్ గలవారి అడ్వకేట్ గార్కి వారంరోజులలోగా తెలియజేయవలసినదిగా యావన్మందికిని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. సదరు గడువు లోపల ఏవిధమైన క్లయిమ్స్ రానియెడల నా క్లయింట్ సదరు ఆస్తి నిర్వివాద నిష్కళంకితమైనదని భావించి రిజిస్ట్రేషన్ చేయించుకొందురు. తదుపరి వచ్చే క్లయిమ్స్ నా క్లయింట్‌ను బైండు చేయవు.

S.శ్రీరామచంద్రమూర్తి, అడ్వకేట్
Plot No.12, SBI Colony
Syamalanagar, రాజమండ్రి - 533103
రాజమండ్రి,
ది. 06-02-2026.

మెరుగుపడుతున్న సౌకర్యాలు

స్పందనకు వందనం

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం : రాజమహేంద్రవరం ఆర్టీసీ డిపో ఆవరణలో సిబ్బంది విశ్రాంతి మందిరం వద్ద సౌకర్యాలు మెరుగుపడుతున్నాయి. ఇక్కడ సమస్యలపై గతేడాది ఆగస్టు 13న 'విశ్రాంతి మందిరం అవస్థలే ఆసాంతం', అక్టోబరు 4న 'పరుపులు లేని మంచాలు.. తిరగని పంకాలు' శీర్షికలతో 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు ఆర్టీసీ అధికారులు స్పందించి సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇప్పటికే విశ్రాంతి మందిరంలోని మంచాలకు మరమ్మతులు చేపట్టి వాటిపై పరుపులు ఏర్పాటు చేశారు. పంకాలకు మరమ్మతులు చేయించారు. మరుగుదొడ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపారు. పాతవి తొలగించి రూ.15 లక్షల వ్యయంతో ఆధునిక మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టారు. మరుగుదొడ్ల సముదాయ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధమైంది.

ఆధునిక మరుగుదొడ్ల భవన సముదాయం

బాల్యవివాహాలు చట్టరీత్యా నేరం

కోరుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా కోరుకొండలో శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, సతీమణి వెంకటలక్ష్మి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, ఇబ్బందులను వివరించారు. బడి మానేసిన పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాల వయసు రాకుండా వివాహాలు చేయకూడదన్నారు. బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. గర్భిణీలకు బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా సామూహిక సీమంతం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

DEBTS RECOVERY TRIBUNAL (DEPARTMENT OF FINANCIAL SERVICES, MINISTRY FINANCE, GOVERNMENT OF INDIA)
31-31-21, Narayana Bhavan, Sai Baba Street, Daba Gardens, VISAKHAPATNAM-530 020

DEMAND NOTICE

(NOTICE UNDER SECTIONS 25 TO 28 OF THE RECOVERY OF DEBTS AND BANKRUPTCY ACT, 1993 AND RULE 2 OF SECOND SCHEDULE TO THE INCOME-TAX ACT, 1961)

RC/21/2010 05.12.2025

Union Bank of India, Rajahmundry Branch, East Godavari District.
Verus
M/s Dwaraka Auto Motors & Others

To,
(CD-1) M/s Dwaraka Auto Motors ,Rep. by its Prop. Sri Chippada Nageswara Rao, D.No. 85-6-14, V.L Puram, Rajahmundry, East Godavari District.
(CD-2) Sri Chippada Nageswara Rao, D.No. 85-6-14, V.L Puram, Rajahmundry, East Godavari District.
(CD-3) Sri Chippada Kumar, S/o Ch Panduranga Rao, D.No. 85-6-14, V.L Puram, Rajahmundry, East Godavari District.

1) This is to Notify that as per the Recovery Certificate issued in pursuance of orders passed by the presiding officer, Debts Recovery Tribunal Visakhapatnam in **OA/85/2009** an Amount of **Rs. 16,07,891.28 Ps(Rupees Sixteen Lakhs Seven Thousand Eight Hundred Ninety One and Twenty Eight Paise Only)** along with pendentellite and future interst @ 12% p.a compounded with monthly rests from the date of application i.e 06.07.2009 till realization/ date of payment and the costs become due against you (jointly and severally/ fully/limited)

2) You are hereby directed to pay the above sum within 15 days of the receipts of the notice, failing which the recovery shall be made in accordance with the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 and Rules there under

3) You are hereby ordered to declare on an affidavit the particulars of your assets on or before the next date of hearing

4) In addition to the sum aforesaid you will be liable to pay

a) Such interest as is payable for the period, commencing immediately after this notice of the execution proceedings

b) All costs, charges and expenses incurred in respect of the service of this notice and other process that may be taken place for recovering the certificate amount

5) Attention in invited to Rule 16 of the second schedule to the Income Tax Act, 1961 which is reproduced below

16(1) Where a notice has been served on a defaulter under Rule 2, the defaulter or his representative in interest shall not be competent to mortgage, charge, lease or otherwise deal with any property belonging to him except with the permission of the Recovery Officer, nor shall any civil court issue any process against such property in execution of a decree for the payment of money

16(2) Where attachment has been made under this schedule, any private transfer or delivery of the peoperty attached or of any interest therein and any payment to the defaulter of any debt, dividend or other moneys contrary to such attachment shall be void as against all claims enforceable under the attachment

(Given under my hand and the seal of the Tribunal, Visakhapatnam on this day 5th December 2025)

విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

మాట్లాడుతున్న డీఐ బి.దిలీప్‌కుమార్

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్‌కుమార్ అన్నారు. స్థానిక పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల హాజరు, మూల్యాంకన పుస్తకాలను పరిశీలించి సూచనలు చేశారు. మండల మానిటరింగ్ కమిటీ అర్బన్‌లో అన్ని పాఠశాలలను సందర్శిస్తోందని, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాఠశాల రికార్డులను సిద్ధంగా ఉంచాలన్నారు. పాఠశాల కరస్పాండెంట్ వి.పద్మజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలి

గోకవరం, న్యూస్‌టుడే: గిరిజనులు, దళితుల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని సీపీఐ(ఎంఎల్)లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏగుపాటి అర్జునరావు డిమాండ్ చేశారు. గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి అధికారులు వినతిపత్రం అందించారు. జగ్గంపూడి రాజా, రేపల్లి వీరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో నినాదాలు చేస్తున్న నాయకులు

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
Union Bank of India
A Government of India Undertaking
Regional Office, Rajahmundry
Heartly Welcome
Inauguration of our New Branch Gadala, Rajahmundry on Today (07-02-2026) at 9.00 am
Inaugurated by
Dr. H.T. Vasappa
Zonal Head, Visakhapatnam.
In the Presence of
Sri A. Visweshwar Rao
Regional Head, Rajahmundry.
We extend our warm invitation to all, Experience our Banking Services.
Ms N.A. Padma Priya, Branch Head

(c) eenadu

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

19న నరసింహ మాలధారణ

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణ మహోత్సవాల సందర్భంగా ఏటా నిర్వహించే నరసింహ మాలధారణ ఈ నెల 19న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 19 నుంచి 27వ తేదీ వరకు మాలధారణ ఉంటుందని, 28న ఉదయం గిరిప్రదక్షిణ అనంతరం దీక్ష విరమణ జరుగుతుందన్నారు. స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కల్యాణ మండపంలో పడి, భిక్ష, కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు. భక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

అటవీశాఖ అధికారుల కృషి అమోఘం: బత్తుల

రాజానగరం: జనారణ్యంలోకి వచ్చిన పెద్దపులిని సురక్షితంగా బంధించిన అటవీశాఖ అధికారులకు, పూణె నుంచి వచ్చిన రెస్క్యూ బృందానికి, పాపికొండలు నేషనల్ పార్క్ నుంచి వచ్చిన సిబ్బంది, మత్తు వైద్యులు, పోలీసు, రెవెన్యూ అధికారులను రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అభినందించారు. శుక్రవారం రాత్రి ఆయన మాట్లాడుతూ పెద్దపులి తూర్పుగోదావరి జిల్లాలో సంచరించిన దాదాపు వారం రోజుల ప్రక్రియలో సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి, డీఎఫ్‌వో ప్రభాకరరావు, ఎఫ్‌ఆర్‌వో ఎన్.దావీదురాజు తదితరులు చేసిన కృషి అమోఘమన్నారు. అటు ప్రజలకు కాని, ఇటు పులికి కాని ఎటువంటి హాని కలుగకుండా బంధించారని అభినందించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీ సమస్యలను తెలియజేయాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, ఆలమూరు: 91000 20947
ఉ॥ 10 - మ॥ 1

సమస్య: రాజవోలు ఎస్సీ పేటలో కాలువలో పూడికలు తొలగించడం లేదు. – శ్రీను, స్థానికుడు

సమాధానం: చెత్త తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందికి సూచిస్తాం. – శ్రీనివాసరెడ్డి, గ్రామకార్యదర్శి, రాజవోలు – న్యూస్‌టుడే, బొమ్మూరు

సమస్య: శాటిలైట్ సిటీ సీ బ్లాక్ వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక వీధిలో మురుగు కాలువలో చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకుపోయాయి. –కొప్పుల విజయ, స్థానికురాలు

సమాధానం: పంచాయతీ సిబ్బంది ద్వారా వెంటనే చెత్తను తొలగింపచేస్తాం. – కృష్ణ, శాటిలైట్ సిటీ పంచాయతీ కార్యదర్శి

వీధి దీపం ఏర్పాటు

రాజవోలు కాలనీలో వీధి దీపం మూడు రోజుల నుంచి వెలగడం లేదు. కాలనీ వద్ద రాత్రుళ్లు వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా ఉంటుంది. దీనిపై గ్రామ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి స్పందించి కొత్త వీధి దీపం ఏర్పాటు చేశారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

ప్రాంగణంలో మౌలిక వసతులు కరవు

పాత భవనంలోనే విద్యార్థులకు కోర్సులు

బొమ్మూరు, హుకుంపేట, న్యూస్‌టుడే: బొమ్మూరులోని జిల్లా మహిళా ప్రాంగణంలో ఎప్పటిలాగే పాత భవనాల్లో కోర్సులు బుధవారం ప్రారంభించారు. తరగతి సమీపంలో గదిలో తుప్పు పట్టిన విద్యుత్తు లైన్లు ఉన్నాయి. కిటికీల అద్దాలు పగిలిపోవడంతో వర్షం నీరు లోపలి వచ్చే అవకాశం ఉంది. అక్కడే కుట్టుమిషన్లపై శిక్షణ ఇస్తున్నారు. పైగదిలో బ్యూటీషియన్ కోర్సు నిర్వహిస్తున్నారు. అక్కడ కూడా పెచ్చులూడిన గోడలు కనిపిస్తున్నాయి. 15 ఏళ్లలో ఏ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అధ్వాన స్థితిలో ఉంది. గత ఏడాది ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో కోర్సులు నిర్వహించారు. గతంలో కాపు, ఎస్సీ, మైనార్టీ కార్పొరేషన్‌లు శిక్షణలు ఇచ్చేందుకు ముందుకు వచ్చాయి. ప్రస్తుతం కోర్సుల నిర్వహణ అంతంత మాత్రంగా ఉంది.

అధ్వాన స్థితిలో విద్యుత్తు వ్యవస్థ ఇలా..

పగిలిన కిటికీలు

సిబ్బంది కొరత.. పాముల భయం..

కనీస మౌలిక వసతులు కల్పించడానికి కూడా నిధులు లేక పగిలిన అద్దాలు, వెలిసిపోయిన రంగుల భవనం కనిపిస్తుంది. సిబ్బంది లేకపోవడం మరీ సమస్యగా ఉంది. గత ఏడాది అటెండర్‌ను మరో ప్రాంతానికి బదిలీ చేశారు. విశాఖపట్నంలో మహిళా ప్రాంగణం మేనేజర్ విమలకు అదనపు బాధ్యత అప్పగించారు. విశాఖపట్నం నుంచి ఇక్కడకు రావడం కష్టమవడంతో సమస్యలపై పూర్తిస్థాయిలో దృష్టి సారించలేకపోతున్నారు. అటెండర్ నుంచి పైస్థాయి వరకు సిబ్బంది లేరు. కలెక్టరేట్‌కు కూత వేటు దూరంలోనే ఉన్నా ప్రాంగణంపై ఎవరూ శ్రద్ధ పెట్టట్లేదనే విమర్శలు ఉన్నాయి. భవంతి చుట్టూ ఉన్న రక్షణగోడ విరిగిపోయింది. తుప్పలు పెరిగిపోయి పాములకు నిలయంగా మారింది. కొన్నిరోజుల క్రితం పాము సంచరించడంతో ఓ ఉద్యోగిని భయాందోళన చెందింది. గట్టిగా కేకలు వేసినా పట్టించుకునేవారు లేక భయంతో ఉంటున్నామని ఉద్యోగిని చెబుతున్నారు.

ఉన్నతాధికారులకు తెలియజేశాం..

ప్రాంగణ సమస్యలు ఉన్నతాధికారులకు తెలియజేశాం. ప్రస్తుతం విద్యార్థులకు కోర్సులు జరుగుతున్నాయి. తరగతి గదుల్లో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నాం. కొత్త కోర్సులు త్వరలో అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటాం.
– విమల, ప్రాంగణం జిల్లా మేనేజర్

కాంగ్రెస్ బలోపేతానికి కృషి

కోరుకొండ: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడే వెంకట్ అన్నారు. కోరుకొండలో శుక్రవారం జరిగిన రాజానగరం నియోజకవర్గం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలోనే గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలను నియమించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ పథకం పేరును మార్చడాన్ని అడ్డుకుంటామన్నారు. త్వరలో రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల జిల్లా పర్యటన ఉందని, బహిరంగసభ జరుగుతుందన్నారు.

కోరుకొండ ఉత్సవాలపై నేడు సమీక్ష

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి దివ్య కల్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై శనివారం సమన్వయ కమిటీ సమావేశం జరుగనుందని అన్నవరం దేవస్థానం ఈవో త్రినాథరావు తెలిపారు. ఆలయ కల్యాణ మండపంలో ఉదయం 10.30 గంటలకు జరిగే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు.

బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల సేవా కేంద్రం ప్రారంభం

ధవళేశ్వరం, న్యూస్‌టుడే: స్థానిక బీఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్ఛేంజ్‌లో వినియోగదారుల సేవా కేంద్రాన్ని సంస్థ ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ పవిల రాజు శుక్రవారం ప్రారంభించారు. ధవళేశ్వరం పరిసర ప్రాంత ప్రజల కోసం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. త్వరలో మరిన్ని సేవా కేంద్రాలు ప్రారంభిస్తామని, తద్వారా వినియోగదారులకు మరింత చేరువవుతామన్నారు. డీజీఎంలు విజయభాస్కర్, శైలజ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాన్ని ప్రారంభిస్తున్న పీజీఎం రాజు తదితరులు

అట్టహాసంగా ప్రమాణ స్వీకారం

రాజానగరం, న్యూస్‌టుడే: నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రెస్ ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కార్యవర్గం శుక్రవారం రాజానగరంలో ప్రమాణ స్వీకారం చేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ మాట్లాడుతూ ఫొటోగ్రాఫర్ ఎంతో విలువైనదని, జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలను గుర్తుకుతెచ్చేవి ఫొటోలు, వీడియోలేనని పేర్కొన్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా విస్సాకోటి చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శిగా సోమిరెడ్డి నాగకుమార్, కోశాధికారిగా సన్నపు వెంకట్, ఛైర్మన్‌గా అల్లు బాబి, కోఛైర్మన్‌గా దొండపాటి సత్యనారాయణ (లాజర్), గౌరవ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.మురళీకృష్ణ తదితరులు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే గోరంట్ల

కడియం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలపై అధికారులు సత్వరం స్పందించి పరిష్కార మార్గాలు చూపాలని ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్యచౌదరి కోరారు. ఆయన నివాసంలో శుక్రవారం ఉదయం ప్రజా దర్బార్ నిర్వహించారు. గ్రామీణ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన వారు ఎమ్మెల్యే నివాసానికి వచ్చి వినతులు అందించారు. రహదారులు, మురుగు కాలువలు నిర్మించాలని, ముఖ్యమంత్రి సహాయనిధి మంజూరు చేయాలంటూ వినతులు అందించారు.

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే బుచ్చయ్యచౌదరి

కళ్లజోళ్లు అందజేత

మోరంపూడి, న్యూస్‌టుడే: జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం శాటిలైట్ సిటీ గ్రామంలో హైస్కూల్ విద్యార్థులకు కళ్లజోళ్లను ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జాతీయ అంధత్వ నివారణలో భాగంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. మార్చి నెలాఖరున గ్రామంలో వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. అనంతరం వాసిరెడ్డి బాబి ఆధ్వర్యంలో ఎల్.వి. ప్రసాద్ ఆ ఆస్పత్రి యాజమాన్యం సహకారంతో ఆటో కార్మికులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.

పాఠశాల ఇంతేనా...?

బొమ్మూరు రామచంద్రనగర్‌లోని ప్రాథమిక పాఠశాలకు రంగులు వెలిసిపోయాయి. వైకాపా హయాంలో నాడు-నేడులో పనులు చేపట్టినా రంగులు మాత్రం వేయలేదు. దీని పక్కనే నిర్మించిన మరుగుదొడ్లకి రంగు వేయలేదు. కాలనీలో సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రం తళతళలాడుతుంటే పాఠశాల మాత్రం వెలవెలబోతోంది. -న్యూస్‌టుడే, బొమ్మూరు

ప్రకటన

జానకి ఇన్‌ఫ్రా (Janaki Infra), రాజమహేంద్రవరం Rep by its Managing Partner ... Mandal ... APSEBE Co-op Building Society Layout Plots ... Plot No.147 ... 500 చ॥గ॥ ...

రాజమండ్రి, ది.06-02-2026.
S.శ్రీరామచంద్రమూర్తి, అడ్వకేట్
Plot No.12, SBI Colony
Syamalanagar, రాజమండ్రి - 533103

సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలి

గోకవరం, న్యూస్‌టుడే: గిరిజనులు, దళితుల సాగులో ఉన్న భూములకు పట్టాలివ్వాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి ఏసుపాటి అర్జునరావు డిమాండ్ చేశారు. గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. అనంతరం ధర్నా చేపట్టి అధికారులు వినతిపత్రం అందించారు. జగ్గంపూడి రాజా, రేపల్లి వీరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ధర్నాలో నినాదాలు చేస్తున్న నాయకులు

వైకాపా సంస్థాగత కమిటీ సమావేశం

మోరంపూడి, న్యూస్‌టుడే: వైకాపా సంస్థాగత ఎన్నికల సందర్భంగా శుక్రవారం పిడింగొయ్యి గ్రామంలో చెరువుగట్టు వద్ద సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు, కో కన్వీనర్ చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ హాజరై మాట్లాడారు. జిల్లాలోని నాయకులు, కార్యకర్తలు గత ప్రభుత్వంలో జరిగిన సంక్షేమాన్ని వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

यूनियन बैंक ऑफ इंडिया
भारत सरकार का उपक्रम
Union Bank of India
A Government of India Undertaking
Regional Office, Rajahmundry

Heartly Welcome

Inauguration of our New Branch Gadala, Rajahmundry on Today (07-02-2026) at 9.00 am

Inaugurated by
Dr. H.T. Vasappa
Zonal Head, Visakhapatnam.

In the Presence of
Sri A. Visweshwar Rao
Regional Head, Rajahmundry.

We extend our warm invitation to all, Experience our Banking Services.

Ms N.A. Padma Priya, Branch Head

పర్యావరణ రక్షణపై పాదయాత్ర అభినందనీయం

టి.నగర్, న్యూస్‌టుడే: 'ప్లాస్టిక్ వ్యతిరేక ఉద్యమం' పేరుతో పర్యావరణ పరిరక్షణ కోరుతూ పాదయాత్ర చేపట్టడం అభినందనీయమని తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ నున్న తిరుమలరావు అన్నారు. శుక్రవారం కాతేరు గ్రామంలో శ్యామలాంబ గుడి వద్ద సామాజిక కార్యకర్త వనజ ఆధ్వర్యంలో చేపట్టిన 'తిరుమలకు పాదయాత్ర' ప్రారంభ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పర్యావరణ సమస్య ప్రస్తుతం అంతర్జాతీయ సమస్యగా మారిందన్నారు. సామాజిక కార్యకర్త వనజ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. తద్వారా సకల జీవరాశుల ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన ఆవశ్యకత మనపై ఉందన్నారు. గారపాటి విజేత, నీరుకొండ అనిత, ముళ్లపూడి శేషకుమారి, ముళ్లపూడి చిట్టి, కాట్రగడ్డ ఉమాదేవితో కలిసి పాదయాత్ర చేస్తున్నామన్నారు. నున్న కృష్ణ, గంగిన హనుమంతరావు, గంగిన జాహ్నవి, మద్దిపట్ల రాజు, మద్దిపట్ల చిన్ని, కాతేరు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో తిరుమల విద్యా సంస్థల ఛైర్మన్ తిరుమలరావు తదితరులు

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

కోరుకొండ, న్యూస్‌టుడే: ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగంగా కోరుకొండలో శుక్రవారం ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, సతీమణి వెంకటలక్ష్మి ముఖ్యఅతిథులుగా పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలు, ఇబ్బందులను వివరించారు. బడి మానేసిన పిల్లలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి అమ్మాయికి 18, అబ్బాయికి 21 సంవత్సరాల వయసు రాకుండా వివాహాలు చేయకూడదన్నారు. బాలల పరిరక్షణ కమిటీలను బలోపేతం చేయాలన్నారు. గర్భిణులకు బత్తుల వెంకటలక్ష్మి చేతుల మీదుగా సామూహిక సీమంతం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతిభా విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎమ్మెల్యే బలరామకృష్ణ

జీవశాస్త్ర పరిశోధనలపై సదస్సు

రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరం కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాల జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ వెబినార్ నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి నిర్వహణలో ఆన్‌లైన్‌లో జరిగిన సదస్సులో ఫిలిప్పైన్స్‌కు చెందిన సైంటిస్ట్ డాక్టర్ మహేందర్ అనుమల్లా మాట్లాడుతూ ఆధునిక జీవ పరిశోధనల్లో డేటా ఆధారిత విధానాల ప్రాముఖ్యత, కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్ వంటి ఆధునిక సాంకేతికతలు పరిశోధనల్లో కీలక పాత్ర ఏవిధంగా పోషిస్తున్నాయో వివరించారు. ముందుగా కందుకూరి రాజ్యలక్ష్మి చిత్రపటానికి నివాళి అర్పించారు.

హరిప్రియకు ప్రముఖుల శుభాకాంక్షలు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం ఆదిత్య కళాశాల విద్యార్థిని పరిమళ హరిప్రియ రిపబ్లిక్ డే పెరేడ్‌లో పాల్గొని విజయవంతంగా తిరిగి వచ్చిన సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, గ్రామీణ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆమెను అభినందించారు. శుక్రవారం ఉదయం వారి నివాసాల్లో కలిసిన హరిప్రియకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్ఎస్ఎస్ అధికారి జి.వి.ఎస్.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే : విద్యార్థుల హాజరుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అర్బన్ రేంజ్ డీఐ బి.దిలీప్‌కుమార్ అన్నారు. స్థానిక పవర్స్ ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం సందర్శించారు. విద్యార్థుల హాజరు, మూల్యాంకన పుస్తకాలను పరిశీలించి సూచనలు చేశారు.

ఆదరణ కూడిక

జననం: 18-08-1961
మరణం: 03-02-2026

కీ॥శే॥ శ్రీ కుప్పాల ఏడుకొండలు (రాజ్‌కుమార్) గారు
అధినేత: శ్రీ ప్రసన్న రాజ్‌కుమార్ నర్సరీ, కడియం

మంచితనం, మానవత్వం మూర్తీభవించిన మహోన్నతవ్యక్తి, మంచి మనిషి మా అందరి కుటుంబ ఉన్నతికి అహర్నిశలూ శ్రమించి, సమాజంలో మాకు మంచి గుర్తింపు తెచ్చిన మహోన్నతవ్యక్తి శ్రీ కుప్పాల ఏడుకొండలు (రాజ్‌కుమార్) గారు ప్రభువు చెంతకు చేరినారు. వారి పవిత్రాత్మకు శాంతి కలగాలని ప్రార్థిస్తూ...

కుటుంబసభ్యులు

ఆదరణ కూడిక: ది.07-02-2026 శనివారం, కడియం మండలం, కడియపుసావరం రోడ్‌లో మా స్వగృహమునందు జరుపబడును.

చిరునవ్వులో ఆర్థోడాంటిక్స్‌ది కీలకపాత్ర

రాజానగరం, న్యూస్‌టుడే: చిరునవ్వును తీర్చిదిద్దడంలో దంత ఆరోగ్య శాస్త్రంలోని ఆర్థోడాంటిక్స్ విభాగం కీలకపాత్ర పోషిస్తుందని దంత వైద్య నిపుణులు పేర్కొన్నారు. రాజానగరం సమీపంలో జీఎస్ఎల్ దంత వైద్య కళాశాలలో 29వ ఐఓఎస్ పీజీ కన్వెన్షన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఇండియన్ ఆర్థోడాంటిక్ సొసైటీ (ఐఓఎస్) 60 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఈనెల ఎనిమిదో తేదీ వరకు సదస్సు నిర్వహించనున్నారు. సదస్సు జాతీయ సమన్వయకర్త ప్రొఫెసర్ యు.ఎస్.కృష్ణనాయక్ పర్యవేక్షణలో ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.గంటా సునీల్, నిర్వహణ కార్యదర్శి డా.రఘురాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మేళనానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. వైద్య విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తితో తొమ్మిది వర్క్‌షాపులు ఏర్పాటుచేసి 953 పేపర్లు సమర్పించారు. 833 పోస్టర్లు, 125 టేబుల్ క్లినిక్స్ ద్వారా సరికొత్త విషయాలు ఆవిష్కరించారు.

నూతన పరికరాలు పరిశీలిస్తున్న గన్ని, వైద్యులు

మంచి, చెడు స్పర్శలపై అవగాహన

ఏవీఏ రోడ్డు: రాజమహేంద్రవరం షాడే పాఠశాల గర్ల్స్ హాస్టల్‌లో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ మంగాదేవి విద్యార్థినులకు అవగాహన సమావేశం నిర్వహించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ వివరించారు. 'శక్తి' యాప్ డౌన్‌లోడ్ వంటి పలు అంశాలు వివరించారు. మహిళా పోలీస్ స్టేషన్ ఎస్సై అమీనా బేగం, శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

ప్రయోగ పరీక్షలకు 3702 మంది హాజరు

శ్యామలాసెంటర్: ఇంటర్మీడియట్ పబ్లిక్ ప్రయోగ పరీక్షలు శుక్రవారం 49 కేంద్రాల్లో జరిగాయని ఆర్ఐవో శారద ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 1920, మధ్యాహ్నం 1776 మంది హాజరయ్యారన్నారు.

పారిశుద్ధ్యంపై పట్టింపు ఏది..?

బొమ్మూరు జీపీఆర్ రోడ్డు పక్కన రోజు చెత్త మేట వేస్తోంది. రహదారి పక్కనే ఉండటం వల్ల నిత్యం దుర్గంధం వెదజల్లుతోందని స్థానికులు వాపోతున్నారు. గతంలో ఉపయోగించిన చెత్త కుండీ నిరుపయోగంగా పక్కన వదిలేయడం వల్ల తుప్పు పట్టింది. గాలికి చెత్త రహదారిపైకి చేరుతోంది. చెత్త రిక్షాలు రోజు వస్తున్నా కొంతమంది వ్యర్థాలు రోడ్డు పక్కనే వేస్తున్నారు. దీనిపై కార్యదర్శి కాశీ స్పందిస్తూ చెత్త తొలగించాలని సిబ్బందిని ఆదేశిస్తామన్నారు. –న్యూస్‌టుడే, బొమ్మూరు

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్
డి.నెం.20-23-8, మెయిన్ బ్రాంచ్, రాజమండ్రి-533104. ఫోన్: 0883-2475691

అనుబంధం - 16

ఇ-వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరా & స్థిరాస్తుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రాజమండ్రి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద పేర్కొన్న సందర్భాలలో ఛార్జ్ చేయబడిన ఆస్తి/ల యొక్క ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 ప్రకారం) "ఎక్కడ ఉందో అలాగే ఉన్నది" మరియు "ఏది ఉన్నదో అదే విధంగా" పద్ధతిలో తేది.05-03-2026 విక్రయించబడుతుందని మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజానీకమునకు తెలియజేయబడింది. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), బకాయి మొత్తం, స్థిరాస్తి వివరములు మరియు ఋణభారములు, స్వాధీనత విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ పోలుమాటి రవికుమార్,
ఋణగ్రహీత శ్రీ పోలుమాటి రవికుమార్ మరణించినందున వారి చట్టరీత్యా వారసులు : 1) శ్రీమతి పోలుమాటి నిర్మలా కుమారి, భర్త. పోలుమాటి రవి కుమార్, డి.నెం.2-33-1, కప్పల వారి వీధి, ఎసి గార్డెన్స్, రాజమండ్రి. 2) శ్రీమతి పోలుమాటి ధృవిత, తండ్రి. పోలుమాటి రవి కుమార్, డి.నెం.2-33-1, కప్పల వారి వీధి, ఎసి గార్డెన్స్, రాజమండ్రి. 3) శ్రీమతి పోలుమాటి మృదుల, తండ్రి. పోలుమాటి రవి కుమార్, డి.నెం.2-33-1, కప్పల వారి వీధి, ఎసి గార్డెన్స్, రాజమండ్రి.
బకాయి మొత్తం : MORTLN-11902 కు రూ.13,49,555/- (అక్షరాల పదమూడు లక్షల నలభై తొమ్మిది వేల ఐదు వందల యాభై ఐదు రూపాయలు మాత్రమే) మరియు MORTLN-11934 కు రూ.2,99,522/- (అక్షరాల రెండు లక్షల తొంభై తొమ్మిది వేల ఐదు వందల ఇరవై రెండు రూపాయలు మాత్రమే) మొత్తం బకాయి తేది.31.12.2024 నాటికి రూ.16,49,077/- (అక్షరాల పదహారు లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల డెబ్బై ఏడు రూపాయలు మాత్రమే) మరియు తేది.01.01.2025 నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా.
బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్ : ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం బ్రాంచ్ , రాజమండ్రి
స్థిరాస్తుల వివరములు: రిజిష్టర్డ్ రీలింక్విష్‌మెంట్ డీడ్ దస్తావేజు నెం.1057/1997, తేది.24.02.1997 ప్రకారం శ్రీ పోలుమాటి రవి కుమార్, తండ్రి. వెంకన్న గారికి చెందిన తూర్పు గోదావరి జిల్లా, రాజమండ్రి సబ్-రిజిష్ట్రీ ఆఫీస్ పరిధి, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా, అల్కాట్ గార్డెన్స్ నందు విస్తీర్ణం 86.66 చ॥గ॥లు స్థలం నందు డోర్ నెం.2-33-1 తో ఉన్న డాబా ఇల్లు. హద్దులు : తూర్పు : మెయిన్ రోడ్డు - 26.00 అ॥లు, దక్షిణం : పి. నారాయణ గారి డాబా - 30.00 అ॥లు, పడమర : ఎమ్. లక్ష్మీ గారి పూరింటి స్థలం - 26.00 అ॥లు, ఉత్తరం : రాజవీధి - 30.00 అ॥లు.
పైన పేర్కొన్న హద్దుల యందు మొత్తం విస్తీర్ణం 86.66 చ॥గ॥లు లేదా 71.945 చ॥మీ॥లులోని స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులతో కలదు.
సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--

రిజర్వు ధర : రూ.47,50,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.4,75,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

బహిరంగ ఇ-వేలం సమయం మరియు స్థలం లేదా అమ్మకం పూర్తయిన సమయం తర్వాత ఏదైనా ఇతర పద్ధతిలో జరుపబడును
(1) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం :- ఆస్తుల దిగువ తెలుపబడినది, (2) పొడిగింపు): నిరంతర బిడ్డింగ్ ప్రక్రియ కొనసాగే వరకు (3) బిడ్ కరెన్సీ & యూనిట్ కొలత : ఇండియన్ రూపాయలలో ఉండును.

ఇ-వేలం తేది.05-03-2026 న ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గం॥ వరకు నిర్వహించబడుతుంది. అపరిమితంగా (10 నిమిషాల పొడిగింపు)
ఇ.ఎం.డి. చెల్లింపవలసిన తేది & సమయం : తేది.05-03-2026 న మధ్యాహ్నం 03.00 గంటల వరకు
ఆస్తి తనిఖీ కొరకు ఏదైనా బ్యాంక్ పని దినంలో తేది.25-02-2026 నుండి తేది.04-03-2026 వరకు
కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీతో సంప్రదించండి.

చెల్లింపు సమయం మరియు విధానం : విజయవంతమైన బిడ్డర్ ఇప్పటికే చెల్లించిన EMD (10%) ను సర్దుబాటు చేసిన తర్వాత, అమ్మకపు ధరలో 25% డిపాజిట్ చేయాలి, అంటే అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత వెంటనే, అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. అలా చేయకపోతే బిడ్డర్ డిపాజిట్ చేసిన ధనాన్ని జప్తు చేస్తారు. అమ్మకపు ధరలో మిగిలిన 75% సెక్యూర్డ్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన 15వ రోజు లేదా అంతకు ముందు లేదా సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు వేలం కొనుగోలుదారు మధ్య వేలం తేదీ నుండి మూడు నెలలకు మించకుండా వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధిలో చెల్లించబడుతుంది.

విక్రయించబడే స్థిరాస్తుల తనిఖీ తేది.25-02-2026 నుండి తేది.04-03-2026 వరకు కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు ఉద్దేశించిన బిడ్డర్లు ఆస్తులు మరియు వాటి వివరణ గురించి తమకు తామే తెలుసుకుని సంతృప్తి చెందాలి. మొబైల్ నంబర్‌లలో సంప్రదించవలసిన వ్యక్తులు : 1) శ్రీ పందిరి వీర వెంకట కుమార్, తండ్రి : వీరభద్రరావు, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, బ్రాంచ్ : ఆర్యాపురం, రాజమండ్రి. మొబైల్ నంబర్: 96422 22929, 2) శ్రీ టి.వేణుగోపాలరావు (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్: 70753 35636.

ఇతర నిబంధనలు : (ఎ) ఈ-వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com లో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారని మరియు https://www.baanknet.com లో అందించిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఇంటర్న్ డబ్బును డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి. (బి) లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్-డింగ్‌లో నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు https://www.baanknet.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. (సి) అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ (డి) http.www.aryapurambank.com మరియు వెబ్‌సైట్ https://www.baanknet.com లో అందించిన లింక్‌ను చూడండి. & టోల్ ఫ్రీ నంబర్ : + 91 8291220220, మెయిల్ ఐడి : support.baanknet@psballaince.com.

SARFAESI చట్టంలోని నిబంధన 8(6) క్రింద చట్టబద్ధమైన నోటీసు

పైన పేర్కొన్న తేదీన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం వేలం నిర్వహించడం గురించి SARFAESI చట్టం 2002లోని నియమం 8(6) కింద పైన పేర్కొన్న ఋణం యొక్క ఋణగ్రహీతలు / హామీదారులకు ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

తేది : 03.02.2026, ప్రదేశం : రాజమహేంద్రవరం
సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

(c) eenadu

కొవ్వూరు

•కొవ్వూరు •నిడదవోలు •గోపాలపురం

ట్రేడ్ లైసెన్సులు రెన్యువల్ చేయించుకోవాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: పట్టణంలోని ట్రేడ్ లైసెన్సులను ఈనెల 28లోగా రెన్యువల్ చేయించుకోవాలని నిడదవోలు పురపాలక సంఘ కమిషనర్ తోట కృష్ణవేణి కోరారు. ఆలస్యం చేస్తే నెలల వారీగా పెనాల్టీ పడుతుందన్నారు. నోటీస్ అందకపోతే వార్డు కార్యదర్శి సహాయం తీసుకోవాలని శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు.

సచివాలయాలకు రిక్షాల పంపిణీ

పెరవలి: స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని గ్రామాలకు తోపుడు రిక్షాలు ఇచ్చారు. మండలంలోని మల్లేశ్వరం, కడింపాడు, కొత్తపల్లి అగ్రహారం, నడుపల్లి గ్రామాలకు వీటిని కేటాయించినట్లు డిప్యూటీ ఎంపీడీవో చంద్రం వెంకటరమణ తెలిపారు. పెరవలి మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ కార్యదర్శులకు రిక్షాలను ఇవ్వనున్నట్లు చెప్పారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

కొవ్వూరు పట్టణం, పెరవలి, దేవరపల్లి, న్యూస్‌టుడే: దేచర్లసబ్‌స్టేషను పరిధిలో ఫీడర్లలో శనివారం విద్యుత్తు అంతరాయం కలగనుందని ఈఈ నారాయణ అప్పారావు శుక్రవారం తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 వరకు ఉండదన్నారు. వ్యవసాయ సర్వీసులకు ఉదయం 4 నుంచి 8 వరకు, మధ్యాహ్నం 2 నుంచి 6వరకు సరఫరా ఇస్తామన్నారు. ధర్మవరం, ఐ.పంగిడి, కాపవరం, పెనకనమెట్ట ప్రజలు సహకరించాలని కోరారు. ★ మల్లేశ్వరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని ఖండవల్లి, మల్లేశ్వరం, అన్నవరప్పాడు గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 వరకు నిలిపివేయనున్నట్లు తెలిపారు. ★ పల్లంట్లలో శనివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 5 వరకు రాతి చెరువు, చిక్కాల, లక్ష్మీపురం, పాశాలమ్మ ఫీడర్ల పరిధిలో ఉండదన్నారు.

నీటి వృథాను నిలువరించారు..

స్పందనకు వందనం

కొవ్వూరు పట్టణం: కొవ్వూరులోని ఎస్‌బీఐ రోడ్డులో కల్వర్టు నిర్మాణ పనుల్లో భాగంగా రెండు పైపులు విరిగి నీరు వృథాగా పోతోంది. దీంతో కొన్ని వీధులకు నీరందడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం ఇన్‌ఛార్జి కమిషనర్ జి.సందీప్ దృష్టికి తీసుకెళ్లగా ఇంజినీరింగ్ సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయించారు.

మురుగు కాలువ శుభ్రం

తాళ్లపూడి: మలకపల్లి ఎస్సీ కాలనీలోని పదో వార్డులో డ్రెయిన్ వ్యర్థాలతో నిండిపోయి మురుగు పారడం లేదు. దుర్వాసన వస్తుండడంతో అటుగా రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను సర్పంచి రాపాక రాజేశ్వరి, ఇన్‌ఛార్జి కార్యదర్శి కామేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి మురుగు కాలువలో వ్యర్థాల తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

దోమల నివారణకు చర్యలు

నిడదవోలు: నిడదవోలులో దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. దోమల బెడదతో ఇబ్బందులపై గత నెల 8న 'ఈనాడు'లో 'దోమల రొద.. వ్యాధుల బెడద' శీర్షికన ప్రచురితమైన కథనానికి స్పందించిన పురపాలక అధికారులు పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో గురువారం ఫాగింగ్ ప్రారంభించారు.

మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

ఉండ్రాజవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనల మేరకు మధ్యాహ్న భోజనంలో విధిగా మెనూ పాటించాలని ఎంఈవో శారద జ్యోత్స్న అన్నారు. మండలంలోని వడ్లూరు, చివటం, ఉండ్రాజవరం తదితర ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో భోజనాన్ని ఆమె శుక్రవారం పరిశీలించి నిర్వాహకులకు సూచనలిచ్చారు.

బస్‌షెల్టర్లు లేక.. ఎండలో ఎదురుచూపులు

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు ప్రత్యేక శ్రేణి పురపాలక సంఘం. పైగా నియోజకవర్గ ప్రధాన కేంద్రం. చుట్టు పక్కల 50 గ్రామాలకు పైగా ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం ఇక్కడికి వస్తుంటారు. అంతటి ప్రధానమైన ఈ పట్టణంలో బస్సుల కోసం వేచి ఉండేందుకు ప్రధాన కూడళ్లలో సైతం షెల్టర్లు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

గణేష్‌చౌక్ కూడలిలో బస్సు కోసం ఎండలోనే వేచి ఉన్న ప్రయాణికులు

పెట్రోల్ బంకు, దుకాణాలే దిక్కు..

నిత్యం చుట్టు పక్కల గ్రామాల నుంచి పాఠశాల, కళాశాలలకు అనేక మంది విద్యార్థులు వస్తుంటారు. వారంతా బస్సుల కోసం రహదారులపైనా, దుకాణాల ముందు వేచి ఉండాల్సిన పరిస్థితి. యర్నగూడెం వైపు వెళ్లే రహదారిలో అయితే దుకాణదారుల జాగాలోనే వేచి ఉండాల్సి వస్తోంది. గణేష్ చౌక్‌కూడలి వైపుకు వెళ్లేందుకు బస్‌షెల్టర్ లేకపోయినా కనీసం నిల్చునేందుకు నీడనిచ్చే పెద్ద చెట్టు ఉండేది. రహదారి విస్తరణలో భాగంగా పురపాలక అధికారులు ఆ చెట్టును కూడా తొలగించేశారు. గణేష్‌చౌక్‌కూడలి నుంచి రాజమహేంద్రవరం, తణుకు, పాలకొల్లు, నరసాపురం, పంగిడి, పోలవరం, తాళ్లపూడి, దేవరపల్లి వైపుకు వేలాది మంది ప్రయాణికులు వెళ్తుంటారు. షెల్టర్ లేక ఎండలోనే నిల్చుంటున్నారు. తాడేపల్లిగూడెం వైపుకు వెళ్లేవారు పెట్రోల్‌బంకు వద్ద వేచి ఉంటున్నారు. ● గణపతికూడలిలో గత పాలకవర్గ సమయంలో బస్‌షెల్టర్ నిర్మించాలనే ప్రతిపాదన వచ్చినా కార్యరూపం దాల్చలేదు. సంతమార్కెట్ అంబేడ్కర్ విగ్రహం వద్ద కూడా బస్‌షెల్టర్ లేదు. ఇక్కడ ప్రతి శనివారం నిర్వహించే వారపుసంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాదిమంది వస్తుంటారు. వేసవిలో అయితే ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి స్థానికులు తాటాకుతో పందిరి ఏర్పాటు చేస్తుంటారు. ● ఆర్వోబీ వద్ద దాతల సహకారంతో బస్‌షెల్టర్ నిర్మించారు. అయితే అక్కడ బస్సులు ఆపడమనేది డ్రైవర్లపైనే ఆధారపడి ఉంటుంది. దీంతో ప్రయాణికులు బస్సులు ఆపుతారనే నమ్మకం లేక అక్కడ వేచి ఉంటడం లేదు.

ఈ ప్రాంతాల్లో అవసరం..

పట్టణంలో ప్రధానంగా సంతమార్కెట్, గణపతికూడలిలో యర్నగూడెం, గణేష్‌చౌక్‌కూడలి వైపుకు, గణేష్‌చౌక్‌కూడలిలో రాజమహేంద్రవరం, పంగిడి రహదారి వైపుకు బస్‌షెల్టర్లు నిర్మించాల్సి ఉంది.

వేసవి వస్తోంది.. భయమేస్తోంది

ఏటా వేసవిలో పిల్లలు, వృద్ధులతో షెల్టర్లు లేక అనేక అవస్థలు పడుతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. బస్సు ప్రయాణమంటే భయమేస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని పట్టణంలోని ప్రధాన కూడళ్లలో బస్‌షెల్టర్లు నిర్మించాలని కోరుతున్నారు.

మహిళా డిగ్రీ కళాశాలలో కోర్సులపై అవగాహన

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు వెలగపూడి దుర్గాంబ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఓపెన్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రానున్న విద్యా సంవత్సరంలో నూతన అడ్మిషన్లను ప్రోత్సహించే లక్ష్యంతో ఇంటర్ విద్యార్థినులకు డిగ్రీ కోర్సులు, కళాశాల వసతులపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కళాశాల ప్రధానాచార్యులు డా.డి.రుద్ర అధ్యక్షతన ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డా.డి.లావణ్య, అకడమిక్ కోఆర్డినేటర్ కె.సుమలత పర్యవేక్షణలో నిర్వహించారు. పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినులను ఆహ్వానించి వారికి సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లు, డిజిటల్ తరగతి గదులను విద్యార్థులు చూపించారు. వివిధ సబ్జెక్టుల ప్రాముఖ్యత, కెరియర్ అవకాశాలను వారికి వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.ఎం.కంబయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు వివరిస్తున్న డిగ్రీ యువతులు

శానిటేషన్ సర్వేలో చాగల్లు మండలం అగ్రస్థానం

చాగల్లు: శానిటేషన్ సర్వేలో చాగల్లు మండలం జిల్లాలో అగ్రస్థానంలో నిలిచినట్లు ఎంపీడీవో ఆర్.శ్రీదేవి శుక్రవారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ శానిటేషన్‌పై నిర్వహించిన ప్రజా ప్రతిస్పందన కాల్స్ సర్వేలో మండలం సరాసరి 82శాతంతో మొదటి స్థానం సాధించినట్లు అధికారులు ప్రకటించారన్నారు. మండలంలో ఎస్.ముప్పవరం గ్రామ పంచాయతీ 93శాతంతో ప్రథమ స్థానంలో, మల్లవరం 90శాతంతో ద్వితీయ స్థానంలో, చంద్రవరం 87శాతంతో తృతీయ స్థానంలో నిలిచాయన్నారు. ఆయా పంచాయతీల కార్యదర్శులను అభినందించారు.

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

నిడదవోలు, న్యూస్‌టుడే: చట్టాలతో పాటు, వివిధ అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని శక్తి టీం ఇన్‌ఛార్జి, ఏఎస్సై గంగాధర్ అన్నారు. పట్టణంలోని నారాయణ పాఠశాలలో శుక్రవారం వివిధ అంశాలపై బాలికలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డయల్‌లో భాగంగా శక్తి యాప్, 112 అత్యవసర సేవలు, పోక్సో చట్టాలు, సైబర్ నేరాలు, మోసాలు, ఆత్మరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సత్యనారాయణ, రాజ్యలక్ష్మి,

సదస్సులో పాల్గొన్న అధికారులు విద్యార్థినులు

ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ఆకుల రాంప్రసాద్, డీన్ యు. మునేశ్వరరావు, వైస్ ప్రిన్సిపల్ కె.కనకదుర్గ, ఏవో బి.రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదరహిత రీతిలో బాణసంచా తయారీ

కొవ్వూరు పట్టణం: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ప్రమాద రహిత వాతావరణంలో బాణసంచా తయారీ ప్రక్రియ నడవాలని అగ్నిమాపక కేంద్ర అధికారి ఏఎస్ఎస్ వేణు అన్నారు. కేంద్ర పరిధిలోని బాణసంచా తయారీ యజమానులు, కార్మికులకు శుక్రవారం పట్టణంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బాణసంచా తయారీ, నిల్వ చేసే స్థలం వద్ద ప్రమాదాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. అనుకోని ప్రమాదం తలెత్తితే డీసీపీ, సీవోటు సిలిండర్లు, ఇతర సామగ్రి వినియోగంపై శిక్షణ ఇచ్చారు. అనంతరం వేణు మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు 3 రోజుల పాటు శిక్షణ కొనసాగనుందన్నారు. హాజరైన వారికి ధ్రువపత్రాలు అందిస్తామని, లైసెన్సుల క్రమబద్ధీకరణకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందన్నారు.

అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక శాఖ అధికారి ఏఎస్ఎస్ వేణు

మహిళా సాధికారతకు ప్రభుత్వం పెద్దపీట: మంత్రి దుర్గేష్

నిడదవోలు: కూటమి ప్రభుత్వం బీసీల సంక్షేమానికి, మహిళా సాధికారతకు అత్యంత ప్రాధాన్యమిస్తోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మండలంలోని డి.ముప్పవరంలో రూ.20లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన మహిళా స్వయం సహాయక సంఘాల సామాజిక నూతన భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నాయకత్వంలో కూటమి ప్రభుత్వం మహిళల ఉపాధి, ఆర్థిక ప్రగతికి బాటలు వేస్తోందని అన్నారు. బీసీలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ వెన్నుదన్నుగా నిలుస్తుందని అన్నారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య మండల అధ్యక్షురాలు నల్లూరి పుష్పావతి, మండల తెదేపా, జనసేన, భాజపా అధ్యక్షులు సూర్యారావు, వెంకటరత్నం, బాలాజీ, ఏపీఎం మహాలక్ష్మి, ఐబీ సంపత్‌కుమార్, సహకార సంఘ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడు పూర్ణ, సీసీలు, వీవోఏలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

మహిళా స్వయం సహాయక సంఘాల భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి

సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను అమలు చేయాలి

నిడదవోలు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓపీఎస్‌ను అమలు చేయాలని ఏపీ యూటీఎఫ్ రాష్ట్రశాఖ ఆదేశాల మేరకు మండలంలోని డి.ముప్పవరంలో మంత్రి కందుల దుర్గేష్‌కు వినతిపత్రాన్ని అందించారు. 12వ పీఆర్సీ కమిషన్ నియమించాలని, 29 శాతం ఐఆర్ ప్రకటించాలని, రిటైర్డ్ ఉద్యోగులకు గ్రాట్యుటీ, ఉద్యోగులకు చెల్లించాల్సిన రూ.30వేల కోట్ల బకాయిలను చెల్లించాలని ఆ వినతిపత్రంలో కోరారు. ఆయన మాట్లాడుతూ ఈ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు. యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ పి.వెంకటరాయుడు, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎం.రాజ్ కుమార్, యూటీఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అందరి సాయం.. అభినందనీయం

తాళ్లపూడి: వైద్యానికి చేయూతనిచ్చేలా అందరూ స్పందించి సాయం అందించడం అభినందనీయమని తెదేపా ద్విసభ్యకమిటీ సభ్యుడు సుబ్బారాయచౌదరి అన్నారు. మండలంలోని మలకపల్లి ఎంపీడీటీ కల్యాణ మండపంలో చర్మ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆశా లక్ష్మీదుర్గకు రూ.లక్ష, రహదారి ప్రమాదంలో గాయపడిన పట్నాల చిరంజీవికి రూ.10 వేలు శుక్రవారం పలువురు సాయం అందించారు. మాజీ సర్పంచి మద్దిపాటి ప్రకాశం రూ.30వేలు, సుబ్బారాయచౌదరి, ఎంపీడీటీ ట్రస్ట్ చేరో రూ.20వేలు, లయన్స్‌క్లబ్, కూచిపూడి లక్ష్మణరావు చేరో రూ.10వేలు మానవత సంస్థ రూ.6వేలు, మద్దుకూరి శ్యామ్ రూ.5వేలు ఇలా సేకరించిన ఈ మొత్తాన్ని వారికి అందజేశారు. సర్పంచి రాపాక రాజేశ్వరి, తెదేపా ప్రతినిధి పరమేశ్వరరావు, లయన్స్ క్లబ్ జోన్ ఛైర్మన్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

PUBLICATION

In The Court of the 1st Additional Civil Judge Cum Judicial Magistrate of 1st Class, (Junior Division) Tadepalligudem
E.P.No. 61/2025 in O.S.No. 448/2024

Between
Sri Gundabathula Satyanarayana ...Decree Holder
and
Sri Nerusu Balaji ...Judgement Debtor

డిక్రీ హోల్డరు డిక్రీ బాకీ వసూలు చేసుకొనుటకు JDr తాలూకు [illegible] వేలం తేదీ: 23-02-2026

Petition Schedule Property

(Old) West Godavari District, (New) East Godavari Dist. Nallajerla Mandal, Ananthapalli Sub-Registrar Office limits, Marellamudi Revenue Village and Panchayat area, Zeroyithi Dry Landed Property situated in R.S.No. 283/3 (263/3A) an extent of Ac.0.44 cents of landed property is bounded by: **East:** Landed Property of Kaila Yedukondalu, **South:** Road, **West:** Landed property of Nerusu Seethayya, **North:** Landed property of Kaila Yedukondalu. With in the above boundaries Ac.0.44 cents of landed property with all easement rights etc.,
D.Hr. Value: Rs.10,00,000/-
Field Assistant (Amina) Value: Rs.20,00,000/-
J.Dr. Value: Rs.10,00,000/-

Tadepalligudem
Date:06-02-2026

Sd/- **Muddana Srinivasa Rao**
T. Ananthalakshmi Kumari
Advocates, Pedatadepalli, Tadepalligudem
Cell No: 99483 37320

దారి అంచున ప్రమాదం

తాళ్లపూడి మండలంలోని ఏటిగట్టు రహదారి అంచున ఇసుక గుట్టలుగా చేరుతోంది. కొవ్వూరు నుంచి తాళ్లపూడి మీదుగా గోపాలపురం తదితర ప్రాంతాలకు ఇసుక లారీలు రాకపోకలు సాగిస్తున్నాయి. పరిమితికి మించిన లోడు కారణంగా రహదారి మలుపుల వద్ద అతి వేగానికి లారీలోంచి ఇసుక కిందపడిపోతోంది. దీంతో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. తహసీల్దార్ లక్ష్మీలావణ్య స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ఇసుకను తొలగించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, తాళ్లపూడి

డ్రెయిన్లు..దోమలకు ఆవాసాలు

నిడదవోలు పట్టణంలోని దుకాణదారులు టీ కప్పులు, ప్లాస్టిక్ బాటిళ్లను డ్రెయినేజీల్లో వేయడంతో మురుగు నిలచిపోయి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. ఆ వ్యర్థాల కారణంగా దోమల బెడద పెరుగుతోందని ప్రజలు వాపోతున్నారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాలు తొలగించడం లేదని సానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని పురపాలక అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, నిడదవోలు

గుంతల మార్గం.. అవస్థలే నిత్యం

దేవరపల్లి మండలం సంగాయిగూడెం నుంచి గాంధీనగరం వెళ్లే రహదారి గుంతలు పడి రాళ్లు తేలి అధ్వానంగా తయారైంది. రాత్రుళ్లు ఇవి కనిపించక రెండు గ్రామాల ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. కనీసం గుంతలైనా పూడ్చాలని కోరుతున్నారు. ఇన్‌ఛార్జి పీఆర్ ఏఈ షాజహాన్ వద్ద ప్రస్తావించగా నిధులు మంజూరయ్యాయని, త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

చర్చిస్తున్న కార్మికులు, సంఘసభ్యులు

వేతన ఒప్పందంపై చర్చలు విఫలం

దేవరపల్లి: స్టోన్ క్రషర్‌లోని కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందం చేయాలని క్రషర్ యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. దేవరపల్లిలో క్వారీ అండ్ క్రషర్స్ యజమానుల అసోసియేషన్‌తో శుక్రవారం చర్చలు జరిగాయి. కార్మిక నాయకులు మాట్లాడుతూ గతంలో చేసుకున్న వేతన ఒప్పందం జనవరి 8తో ముగిసిందని నూతన ఒప్పందానికి 16 డిమాండ్లతో నోటీసు ఇచ్చామన్నారు. ప్రమాద బీమా పాలసీ, సంక్రాంతి రోజు నెల జీతం బోనస్ ఇవ్వాలన్నారు. పనిలో గాయపడితే వైద్యం, మరణిస్తే రూ.15 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ నోటీస్ ఇవ్వగా డిమాండ్లను పరిశీలిస్తామనడంతో చర్చలు వాయిదా పడ్డాయి.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కొవ్వూరులో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కర్ణాటకలోని గుల్బర్గాకు చెందిన రాయవల్లి వీరభద్రప్ప, భార్య విద్య(28) కొవ్వూరు రైల్వేస్టేషన్ సమీపంలో నివాసముంటున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఓ కర్మాగారంలో స్టోర్ ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న వీరభద్రప్ప రోజూ మాదిరిగానే ఉదయం విధులకు వెళ్లారు. కొద్దిసేపటికి ఇంటికి వచ్చిన బంధువు అనిల్ ఎన్నిసార్లు పిలిచినా ఎవరూ పలకలేదు. బలవంతంగా తలుపులు తెరవగా ఉరి వేసుకున్న విద్య కనిపించారు. కేసు నమోదు చేశామని ఎస్సై వంశీ అలెగ్జాండర్ తెలిపారు.

ఆలయాల్లో ఆధ్యాత్మిక శోభ

ఉండ్రాజవరం, కొవ్వూరు పట్టణం, తాళ్లపూడి: మండలంలోని పాలంగిలో ప్రసిద్ధి చెందిన కనకదుర్గమ్మ తల్లికి శుక్రవారం పురస్కరించుకుని కుంకుమ పూజలు, అభిషేకాలు, లలిత సహస్రనామ పారాయణం, భజనలు చేశారు. ● కొవ్వూరు గోష్పద క్షేత్రంలోని ధర్మజ్ఞాన కళావేదిక, సుందర గోవిందుని గోశాలలో పండితులు ఏలూరి పాటి సుబ్రహ్మణ్య శర్మ పర్యవేక్షణలో సూర్యారాధన, సౌరహోమం, సకల దేవతారాధనల పూజలు నిర్వహించారు. అరుణ పారాయణ, సూర్యనమస్కారాలు, శివునికి అభిషేకం, నక్షత్ర సత్ర యాగాలను చేశారు. ● రాజ్యలక్ష్మీ అమ్మవారి ఆలయంలో మహాలక్ష్మి సహిత శ్రీమన్నారాయణ యజ్ఞ మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. వేదపండితుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు. శ్రీమన్నారాయణ ఉత్సవ విగ్రహాలకు పూజలు చేసి అలంకరించారు.

పాలంగిలో కనకదుర్గమ్మ

పారాయణం చేస్తున్న పండితులు

హిందూ ధర్మాన్ని పరిరక్షించాలి

నల్లజర్ల, న్యూస్‌టుడే: హిందూ ధర్మాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జనసేన వీరమహిళ, మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభరెడ్డి కుమార్తె బి.క్రాంతి పేర్కొన్నారు. ఆవపాడు గ్రామ దేవత ముత్యాలమ్మ, విజయకనక దుర్గ ఆలయాల ముందు స్థానిక సర్పంచి, జనసేన జిల్లా కార్యదర్శి అచ్యుత సత్యనారాయణ తన సొంత నిధులు రూ.10 లక్షలతో ఇనుప మండపం త్వరలో ఏర్పాటు చేయనున్నారు. శుక్రవారం మండపం భూమి పూజలో క్రాంతి పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఆరంభించారు. ఆమె మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. హిందూ ధర్మం మతం కాదని జీవన విధానమన్నారు. నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు మాట్లాడుతూ హిందూ దేవాలయాలను, వాటి ఆచారాలను భావితరాలకు అందించాలన్నారు. జనసేన మండలశాఖ అధ్యక్షుడు చోడసాని బాపిరాజు, అచ్యుత చినపెదకాపు, గద్దే తిలక్, దొండపాటి బాబు, ఉన్నమట్ల సత్య, కొత్తపల్లి హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా బేగ్

కొవ్వూరు పట్టణం: భాజపా మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా జెడ్‌ఏ బేగ్ నియమితులయ్యారు. ఈనెల 5న విజయవాడలో రాష్ట్ర స్థాయి మైనార్టీ మోర్చా సమావేశంలో అధ్యక్షుడు సయ్యద్‌బాషా చేతుల మీదుగా బేగ్ నియామక పత్రం అందుకున్నారు. బేగ్ మాట్లాడుతూ భాజపా బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు.

గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలి

ఉండ్రాజవరం: గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దాలని డివిజనల్ అభివృద్ధి అధికారి అల్లం శ్రీవారెడ్డి అన్నారు. మండలంలోని ఉండ్రాజవరం, చివటం, సత్యవాడ, సూర్యారావుపాలెం, కాల్దరి గ్రామాల్లో బృందంగా శుక్రవారం పర్యటించారు. వర్మీకంపోస్టు, సంపద తయారీ కేంద్రాలు, తాగునీటి సరఫరా, పారిశుధ్య పనులను పరిశీలించి కార్యదర్శులకు సూచనలిచ్చారు.

సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

నిడదవోలు : కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు 12న జరిగే దేశవ్యాప్త

అవీ ఇవీ అన్నీ

సార్వత్రిక సమ్మెలో కార్మికులంతా పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడు భాస్కరరావు కోరారు. నిడదవోలులో రైస్‌మిల్లు, జట్ల కార్మిక సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ముందస్తు పరీక్షలు అవసరం

ఉండ్రాజవరం: క్యాన్సర్ వ్యాధికి సంబంధించి ముందస్తు పరీక్షలు చేయించుకోవాలని బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్, రీసెర్చ్ సెంటర్(హైదరాబాద్) వైద్యులు తెలిపారు. వేలివెన్నులో రెండోరోజు ఉచిత క్యాన్సర్ వైద్య శిబిరాన్ని నిర్వహించారు. పరిసర గ్రామాలకు చెందిన 250 మందికి పరీక్షలు చేశారు.

డిమాండ్ల సాధనకు పోస్టుకార్డు ఉద్యమం

తాళ్లపూడి: రాష్ట్రకమిటీ పిలుపు మేరకు పలు డిమాండ్ల సాధనకు పోస్టుకార్డు ఉద్యమాన్ని నిర్వహిస్తున్నట్లు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి మనోజ్‌కుమార్ తెలిపారు. తాళ్లపూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో యూటీఎఫ్ కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. వేతన సవరణ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని, మధ్యంతర భృతిని 29శాతం ప్రకటించాలన్నారు. ఈనెల 1 నుంచి 15 వరకు సీఎం చంద్రబాబుకు పోస్టుకార్డులు పంపడంతో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు సమస్యల వినతిపత్రాలను అందించాలన్నారు.

పాఠశాలకు నీటిక్యాన్ల అందజేత

గోపాలపురం: విద్యాంజలి 2.0 కార్యక్రమంలో భాగంగా గోపాలపురం ఉన్నత పాఠశాలకు శుద్ధి చేసిన తాగునీరు తీసుకురావడం, నిల్వ చేయడానికి పది నీటి క్యాన్లను మండల మానవత సంస్థ సభ్యులు అందజేశారు. అలానే పలు పాఠశాలలకు అందివ్వనున్నట్లు సభ్యులు తెలిపారు.

పోలీస్ అంటే భరోసా!

చాగల్లు: పోలీసులు, ప్రజల మధ్య స్నేహపూర్వక బంధాలను పెంపొందించేందుకు 'నా పోలీస్-నా స్టేషన్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు, పోలీస్ అంటే భయం కాదు...భరోసా అని చాగల్లు ఎస్సై కె.నరేంద్ర తెలిపారు. మండలంలోని కలవలపల్లి గ్రామంలో ఆయన పల్లె నిద్ర చేశారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

ప్రేమ, ఆప్యాయతలను మాకు పంచి, మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు కృషిచేసి, మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మీరు.. భౌతికంగా మా నుండి దూరమైనా మీ దివ్య స్మృతులు మా హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయం. దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ॥శే॥ యలమాటి కృష్ణమూర్తి గారు
జననం: 02-02-1937 మరణం: 29-01-2026

కుమారుడు: యలమాటి మురళీ శ్రీనివాసబాబా
కోడలు: శ్రీమతి రాజ్యలక్ష్మి మనుమరాలు: సంజన
కుమార్తె: నందిన హేమలత అల్లుడు: నందిన శ్రీనివాస చక్రవర్తి
మనుమడు: నందిన శ్రీనివాస బలరామ్ మరియు బంధుమిత్రులు

పెద్దకార్యం: ది. 8-2-2026 ఆదివారం ఉండ్రాజవరం గ్రామంలో మా స్వగృహానందు జరుగును. కావున తెలియపర్చడమైనది.

శ్రద్ధాంజలి

ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి మా కుటుంబ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మీరు భౌతికంగా మాకు దూరమైనా.. మీ మధురస్మృతులు మా హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయం. దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ చిట్టూరి పద్మ చక్రధరరావు గారు, పామర్రు
జననం: 03-03-1941 మరణం: 01-02-2026
భార్య: శ్రీమతి చిట్టూరి భారతీదేవి

కుమారుడు: చిట్టూరి వెంకట శ్రీనివాసరావు కోడలు: జాహ్నవిలక్ష్మి
మనుమలు: రోహిత్ చక్రధర్, త్రిలోక్ శ్రీసాయితేజ్

కుమార్తెలు:		అల్లుళ్ళు:
మల్లిన లక్ష్మీచిన్న (లేటు)	-	మల్లిన శ్రీనివాస్
కంటిపూడి లలిత కుమారి	-	కంటిపూడి వెంకటకృష్ణారావు
గాడితి లక్ష్మి	-	గాడితి గంగాధరరావు

మనుమలు: మల్లిన సుధీర్ (లేటు), పర్వతీన సూర్య తేజస్విని - రామ్ నారాయణ
కంటిపూడి వెంకట కౌసలేంద్ర, కంటిపూడి తరుణ్
గాడితి నాగదినేష్, గాడితి నాగసౌమ్య మునిమనుమలు: ఆధ్య, అర్జున్

పెద్దకార్యం: ది. 11-2-2026 బుధవారం తణుకు మైహోమ్ అపార్ట్‌మెంట్‌లో ఉన్న మా స్వగృహమునందు జరుగును. కావున తెలియపర్చడమైనది. సెల్: 98484 81001

మండపేట

• మండపేట • అనపర్తి

మత్తు ఇంజక్షన్‌తో కూలబడిన పులి

రాయవరం, ద్వారపూడి న్యూస్‌టుడే: మహారాష్ట్రలోని తడోబా ప్రాంతం నుంచి దారితప్పి నియోజకవర్గానికి వచ్చిన బెబ్బులి కూర్మాపురంలో పట్టుబడడంతో గ్రామస్థులు ఊపిరి పీల్చుకున్నారు. వారం రోజులుగా జిల్లా ప్రజలకు కంటి మీద కునుకు లేకుండా చేసిన పెద్దపులిని బంధించారనే సమాచారంతో స్థానికంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. రాయవరం మండలం కూర్మాపురంలోని పశువుల పాకలో కాసేపు సేదదీరి బయటకు వస్తూ రెస్క్యూ బృందాల మత్తు తుపాకీ దెబ్బకు స్పృహ కోల్పోయిన వ్యాఘ్రాన్ని చూసేందుకు పలు ప్రాంతాల నుంచి కూర్మాపురం తరలివచ్చారు.

కూర్మాపురం.. పులి కథ సుఖాంతం

● రోజంతా భయాందోళనతో గడిపిన గ్రామస్థులు

శుక్రవారం ఉదయం 9 గంటలకు రాయవరం మండలం కూర్మాపురం గ్రామ శివారు పొలాల్లో మందు పిచికారీ చేసేందుకు వచ్చిన వ్యవసాయ కూలీలు చేల గట్లపై పులి పాదముద్రలను గుర్తించారు. వాటిని చూస్తే ఆంజనేయస్వామి గుడి వీధి చివర్లోని పాలచర్ల రాజుకు చెందిన పాత పెంకుటింటిలోకి వెళ్లినట్లు కనిపించడంతో చంద్రమళ్ల సుబ్బయ్య, యడ్ల నారాయణమూర్తి, గుంటూరి వనుములు తదితరులు ఆ ఇంటిలోకి తొంగి చూడగా నిద్రావస్థలో పులి కనిపించింది. వారు భయాందోళనతో పరుగులు తీసి స్థానికులకు సమాచారం అందించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. ఆ వెంటనే పోలీసులు గ్రామానికి చేరుకున్నారు. ద్వారపూడి పరిసర ప్రాంతాల నుంచి రెస్క్యూ బృందాలు, అటవీ, రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. వారంతా చేరుకుని దాన్ని పట్టుకునే పనిలో పడ్డారు. మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో పులి గాండ్రిస్తూ బయటకు వచ్చి కొలగాని సత్తిబాబు పశువుల కొట్టంలోకి చేరింది. ఆ కొట్టం చుట్టూ రెస్క్యూ సిబ్బంది మోహరించి వలలు, ఫ్లడ్ లైట్లు ఇతర ఏర్పాట్లతో సిద్ధమయ్యారు. సాయంత్రం వరకు విశ్రాంతి తీసుకున్న పెద్దపులి బయటకు రాగా రెస్క్యూ సభ్యుడు కొట్టిన మత్తు ఇంజక్షన్‌తో పులి మత్తులో పడి దొరికిపోయింది.

పులిని పట్టుకున్న రెస్క్యూ బృందాలను అభినందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

ఊరంతా భయం.. భయంగా..

పులి గ్రామంలోకి ప్రవేశించిందనే సమాచారంతో స్థానికులంతా తీవ్ర ఉత్కంఠ.. భయాందోళనకు గురయ్యారు. ఇంటి తలుపులకు తాళాలు వేసుకుని బిక్కుబిక్కుమంటూ గడిపినవారు కొందరైతే.. పరిసర గ్రామాల నుంచి పులిని చూసేందుకు వచ్చినవారితో మేడలన్నీ కిక్కిరిశాయి. సాయంత్రం చీకటి పడే వేళకు ఎట్టకేలకు దాన్ని పట్టుకున్నారనే సమాచారం దావానలంలా వ్యాపించింది. ఆ వెంటనే దగ్గరగా చూడాలనే ఆసక్తితో పలువురు గుమిగూడారు. వారిని పోలీసు బృందాలు చెల్లా చెదురుచేశారు. అనంతరం ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు రెస్క్యూ బృందాలతో కరచాలనం చేసి అభినందించారు.

అనపర్తిలో ఉత్కంఠ

అనపర్తి గ్రామీణం: మండపేట మండలం కేశవరం సమీపంలో గురువారం రాత్రి పులి సంచరించినట్లు తెలియడంతో శుక్రవారం అనపర్తి పరిసర ప్రాంతాల వారిలో భయాందోళన నెలకొంది. పీరా రామచంద్రపురంలో ఎక్కువగా తోటలు ఉండడంతో పెద్దపులి గ్రామంలోకి వస్తుందని అంచనా వేసుకుని ఆందోళనకు గురయ్యారు. అయితే శుక్రవారం ఉదయం రాయవరం మండలం కూర్మాపురంలో పులి జాడలు కనిపించడంతో కాస్త ఊపిరి పీల్చుకున్నారు. అదే సమయంలో రెస్క్యూ బృందాలు అక్కడికి వెళ్లాయని తెలుసుకుని తాజా సమాచారం కోసం టీవీలు, సామాజిక మాధ్యమాలను ఆశ్రయించారు. కొంతమంది కూర్మాపురం వెళ్లి వీడియోలు చిత్రీకరించి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. అనపర్తి, మహేంద్రవాడ పరిసర గ్రామాల్లోని పులి పాదముద్రలు ఉన్నాయని కొందరు ఆయా చిత్రాలను పోస్టు చేయడంతో మళ్లీ ఆందోళన చెందారు. ఎట్టకేలకు కూర్మాపురంలోనే దాన్ని బంధించారని తెలియడంతో స్థానికుల్లో ఆందోళన తగ్గింది.

రాష్ట్రాలు దాటి జనారణ్యంలోకి వచ్చి

రాజానగరం, న్యూస్‌టుడే: తోడు కోసమో..? తన నివాస ప్రదేశానికి వెళ్లాలనో.. మహారాష్ట్రలోని తడోబా నుంచి బయటపడిన పెద్దపులి ఛత్తీస్‌ఘడ్‌లోని రిజర్వ్ ఫారెస్ట్ మీదుగా పాపికొండలు దాటి వచ్చింది. తూర్పుగోదావరి జిల్లాలోని జనారణ్యంలోకి వచ్చి మెరుపు వేగంతో పరుగులు తీసి.. ఎన్నో అడ్డంకులు అధిగమించి సుమారు 700 కిలోమీటర్ల దూరం ప్రయాణించింది. తూర్పుగోదావరి జిల్లాలోని గోదావరి నదిని దాటి గాడాల నుంచి గామన్ ఇండియా బ్రిడ్జ్ రహదారిపై పరుగులు తీసి అక్కడి నుంచి జాతీయ రహదారిని దాటుకుని కొండలు, గుట్టలు ఎక్కి దిగింది. ఆఖరికి రైలు పట్టాలు సైతం ఎలాంటి ఇబ్బందిలేకుండా దాటేసి పంటపొలాల మీదుగా కూర్మాపురం చేరుకుని అటవీ అధికారులకు బందీగా చిక్కింది.

పులిని బంధించేందుకు అవసరమైన పరికరాలతో రెస్క్యూ బృందం వచ్చిన వాహనం

మనుషులను వదిలేసి..

జనారణ్యంలోకి వచ్చిన పెద్దపులి ఆవులు, గేదెలు, లేగదూడలను హతమార్చింది. తన 700 కిలోమీటర్ల ప్రయాణంలో ఎక్కడా మనుషులపై దాడి చేయలేదు. ఆవు, జింక మాంసాలు పులికి ప్రీతికరమని, సాధారణంగా మనుషులపై అది దాడి చేయదని అటవీ అధికారులు తెలిపారు. ఫిబ్రవరి ఒకటో తేదీ నుంచి దాన్ని బంధించేందుకు అటవీ శాఖ రాజమహేంద్రవరం సర్కిల్ సీసీఎఫ్ బి.ఎన్.ఎన్.మూర్తి సారథ్యంలో అటవీ శాఖ అధికారులు డీఎఫ్ఓ వి.ప్రభాకరరావు, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎన్.దావీదురాజు, డీఆర్ఓ చల్లా శ్రీనివాసరావు, సిబ్బంది నిర్విరామంగా కృషిచేశారు. ఎట్టకేలకు పుణె నిపుణులు మత్తు ఇంజక్షన్ ఇచ్చి బంధించగలిగారు.

అట్టహాసంగా ప్రమాణ స్వీకారం

ప్రమాణ స్వీకారం చేస్తున్న కార్యవర్గ సభ్యులు

రాజానగరం: నూతనంగా ఎన్నికైన జిల్లా ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్స్, వీడియోగ్రాఫర్స్ కార్యవర్గం శుక్రవారం రాజానగరంలో ప్రమాణ స్వీకారం చేసింది. ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ఎస్.ప్రసన్న వీరయ్యగౌడ్ మాట్లాడుతూ ఫొటోగ్రఫీ ఎంతో విలువైనదని, జీవితంలో మర్చిపోలేని మధుర జ్ఞాపకాలను గుర్తుకుతెచ్చేవి ఫొటోలు, వీడియోలేనని పేర్కొన్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా విస్సాకోటి చిట్టిబాబు, ప్రధాన కార్యదర్శిగా సోమిరెడ్డి నాగకుమార్, కోశాధికారిగా సన్నపు వెంకట్, ఛైర్మన్‌గా అల్లు బాబి, కోఛైర్మన్‌గా దొండపాటి సత్యనారాయణ (లాజర్), గౌరవ అధ్యక్షుడిగా ఎం.శ్రీనివాస్, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా ఎం.మురళీకృష్ణ తదితరులు ప్రమాణ స్వీకారం చేసిన వారిలో ఉన్నారు.

పదిలో శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

అంగర, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని రామచంద్రపురం డివిజన్ ఉప విద్యాశాఖాధికారి పి. రామలక్ష్మణమూర్తి అన్నారు. శుక్రవారం కపిలేశ్వరపురం సర్వారాయ జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఉన్నత పాఠశాలల్లో సీ, డీ గ్రేడ్‌లుగా గుర్తించిన విద్యార్థులకు ఆయా సబ్జెక్టుల నిష్ణాతులైన ఉపాధ్యాయులతో ప్రేరణ పేరిట ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పరీక్షలపై భయాన్ని పోగొట్టి, సులభంగా రాసేలా వారికి అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు. అనంతరం ఏపీలోని ఎస్‌ఎంఎస్ పర్వ ప్రాముఖ్య తరగతి విద్యార్థులకు తప్పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈవో 2 విజయకుమార్, ప్రధానోపాధ్యాయుడు వంగా శ్రీనివాస్, ఉపాధ్యాయులు జీవీఎస్ సుబ్రహ్మణ్యం, మేకా రామలక్ష్మి, వాడ్రేవు శ్రీనివాస్, జనార్దనస్వామి తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురంలో మాట్లాడుతున్న డీవైఈవో రామలక్ష్మణమూర్తి

చైర్‌పర్సన్ అవగాహనతో మాట్లాడాలి

మండపేట, న్యూస్‌టుడే: విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభోత్సవ శిలాఫలకంపై పేరు విషయంలో ప్రోటోకాల్ పాటించలేదని వ్యాఖ్యానించిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ పతివాడ నూకదుర్గారాణి అవగాహన లేకుండా మాట్లాడారని 11వ వార్డు కౌన్సిలర్ కొవ్వాడ బేబి అప్పన్నబాబు, 17వ వార్డు కౌన్సిలర్ కాళ్లకూరి స్వరాజ్యభవాని పేర్కొన్నారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ తనకు అవమానం జరిగిందని మీడియాతో ఆమె మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ప్రోటోకాల్ పాటించక పోవడం మీ హయాంలోనే జరిగిందన్నారు.

జిల్లా పరిషత్ క్రీడా మైదానానికి మహర్దశ

సాధనకు వీలుగా అభివృద్ధి

మండపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు ఆరోగ్యంగా.. ఉత్సాహంగా ఉండాలంటే చదువుతో పాటు క్రీడలు తప్పనిసరి. ఈ విషయాన్ని గుర్తించిన ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తోంది. మండపేట పట్టణంలో ప్రస్తుతం క్రీడాకారులకు అందుబాటులో ఉన్న ఏకైక మైదానం వర్షాకాలంలో నీరు నిలిచి నెలల తరబడి చెరువును తలపిస్తోంది. అందులో పిచ్చిమొక్కలు, తుప్పలు పెరిగి క్రీడా సాధనకు ఉపయోగపడటం లేదు. స్థానికంగా క్రీడాకారులు ఎక్కువ సంఖ్యలో ఉన్నా తగిన సౌకర్యాలు లేక అవస్థలు ఎదుర్కొంటున్నారు. స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో రెండెకరాల విస్తీర్ణంలో ఉన్న మైదానాన్ని మెరక చేయించడంలేక తుప్పలు పెరిగి విద్యార్థులు క్రీడా సాధనకు దూరంగా మిగిలారు. వీరికి సౌకర్యాలు కల్పిస్తే పాఠశాల నుంచి ఎందరో క్రీడాకారులుగా ప్రతిభ చూపించే అవకాశం ఉంది. గతంలో పాఠశాల నుంచి జిల్లా స్థాయి పోటీలకు వెళ్లినవారు అతి కొద్దిమంది మాత్రమే ఉన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన జడ్పీ బదిలీపై వచ్చిన ప్రధానోపాధ్యాయుడు ముంగర వెంకటరాజు చొరవతో క్రీడా మైదానాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఎప్పుడూ తుప్పలతో చిట్టడవిని తలపించేలా మారిన ఈ మైదానాన్ని క్రీడలకు అనుకూలంగా ఆయన మార్పులు చేయిస్తున్నారు. దాతల సహకారంతో ఓఎన్జీసీ సీఎస్ఆర్ నిధుల రూ.15 లక్షలతో మెరక చేయించి గతంలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు చేపట్టారు. ప్రస్తుత హెచ్‌ఎం వెంకటరాజు గతంలో వ్యాయామ ఉపాధ్యాయుడు కావడంతో క్రీడలపై ఆసక్తి చూపుతున్నారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు ఉన్నప్పటికీ ప్రస్తుతం షటిల్ కోర్టు మాత్రమే ఉండగా బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టు, అథ్లెటిక్స్ కోసం 100 మీటర్ల ట్రాక్ వంటివి ఏర్పాటుచేసేందుకు అవకాశం ఉంది.

మెరక పనులను పరిశీలిస్తున్న హెచ్‌ఎం వెంకటరాజు

జిల్లాస్థాయి పోటీలకు అవకాశం..

మైదానాన్ని పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చి అన్ని రకాల కోర్టులు ఏర్పాటుచేస్తే భవిష్యత్‌లో జిల్లా స్థాయి క్రీడా పోటీలు నిర్వహించేందుకు వీలుగా ఉంటుంది. పాఠశాలలో అన్ని క్రీడలకు సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయి. బాలికల క్రీడా పోటీలు నిర్వహించేందుకు అన్ని వసతులు ఉన్నాయి. బస్టాండ్ కూడా చాలా దగ్గరలో ఉండడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చినవారు సులభంగా పాఠశాలకు చేరుకోవచ్చు. దాతల సహకారంతో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తాం.

- ముంగర వెంకటరాజు, ప్రధానోపాధ్యాయుడు, జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల

CHANGE OF NAME

I, GODAVARTHI ANURAJITHA, D/o Kesavarao, D.No. 10-220, Bommala Temple Street, Yedida, Mandapeta (M), Yedida, E.G.Dt, A.P.-533234. I have Changed My Name from MEKA ANURAJITHA (Old Name) to GODAVARTHI ANURAJITHA (New Name). Henceforth I am being called as GODAVARTHI ANURAJITHA, D/o Kesavarao for all purposes.

ప్రజా ప్రకటన

[illegible]

తూర్పు:- 62 అడుగుల 5 అంగుళాలు పంచాయతీ CC రోడ్డు
పడమర:- 62 అడుగుల 5 అంగుళాలు ఆకుల సత్యనారాయణ డాబా ఇల్లు
ఉత్తరం:- 51 అడుగులు రోడ్డు
దక్షిణం:- 51 అడుగులు తల్లాడ కామేశ్వరరావు గారి మేడ భవంతి

Sk.SHAREEF, B.A., B.L
అడ్వకేట్
Cell: 98491 60038

06-02-2026,
ఆలమూరు.

చిరునవ్వులో ఆర్థోడాంటిక్స్‌ది కీలకపాత్ర

రాజానగరం, న్యూస్‌టుడే: చిరునవ్వును తీర్చిదిద్దడంలో దంత ఆరోగ్య శాస్త్రంలోని ఆర్థోడాంటిక్స్ విభాగం కీలకపాత్ర పోషిస్తుందని దంత వైద్య నిపుణులు పేర్కొన్నారు. రాజానగరం సమీపంలో జీఎస్ఎల్ దంత వైద్య కళాశాలలో 29వ ఐఓఎస్ పీజీ కన్వెన్షన్ శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఇండియన్ ఆర్థోడాంటిక్ సొసైటీ (ఐఓఎస్) 60 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా ఈనెల ఎనిమిదో తేదీ వరకు సదస్సు నిర్వహించనున్నారు. సదస్సు జాతీయ సమన్వయకర్త ప్రొఫెసర్ యు.ఎస్.కృష్ణనాయక్ పర్యవేక్షణలో ఆర్గనైజింగ్ ఛైర్మన్ డా.గంటా సునీల్, నిర్వహణ కార్యదర్శి డా.రఘురాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమ్మేళనానికి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులు హాజరయ్యారు. వైద్య విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తితో తొమ్మిది వర్క్‌షాప్‌లు ఏర్పాటుచేసి 953 పేపర్లు సమర్పించారు. 833 పోస్టర్లు, 125 టేబుల్ క్లినిక్స్ ద్వారా సరికొత్త విషయాలు ఆవిష్కరించారు.

నూతన సాంకేతిక పరికరాలను పరిశీలిస్తున్న డా.గన్ని భాస్కరరావు, దంత వైద్యులు

వంతెన శిథిలం.. ప్రయాణం భయం భయం

వంతెన శిథిలమైంది. రక్షణ గోడలు కూడా లేకపోవడంతో ప్రయాణం భయంభయంగా మారింది. పెదపూడి మండలం జి.మామిడాడ నుంచి రామచంద్రపురం వెళ్లే రోడ్డులోని చింతపల్లికి సమీపంలో పంటకాలువపై నిర్మించిన వంతెన శిథిలమైంది. దశాబ్ద కాలంగా వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడం, మధ్యలో కుంగి గొయ్యి ఏర్పడడంతో ఎపుడే ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన నెలకొంది. నిత్యం వందల సంఖ్యలో భారీ వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయని, ఏ వాహనమైనా అదుపుతప్పి పక్కనే ఉన్న పంటకాలువలో పడితే ఆస్తి, ప్రాణనష్టాలు తప్పవని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించి వంతెనను పరిశీలించి రక్షణ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పెదపూడి

భూహక్కు భద్రతకు కృషి: ఎమ్మెల్యే వేగుళ్ల

ద్వారపూడి, న్యూస్‌టుడే: భూములపై సమగ్ర హక్కులు, భద్రత కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండపేట మండలం తాపేశ్వరంలో రెవెన్యూ శాఖ నిర్వహించిన మీభూమి మీహక్కు కార్యక్రమంలో ఆయన 536 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక పద్ధతులతో ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలను హక్కుదారులకు అందిస్తున్నామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేశామని పేర్కొన్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రీసర్వే పేరిట పాస్‌పుస్తకాల్లో తప్పుడు లెక్కలు చూపించి రైతులను ఇబ్బంది పెట్టిన విషయం విదితమేనన్నారు. గత ప్రభుత్వంలో రామచంద్రపురం రెవెన్యూ డివిజన్‌లో రీసర్వే చేశారని, మిగిలిన అమలాపురం, కొత్తపేట రెవెన్యూ డివిజన్లలోని అయిదు నియోజకవర్గాల్లో ఎందుకు చేయలేదో వైకాపా నాయకులు సమాధానం చెప్పాలన్నారు. కార్యక్రమంలో సర్పంచి వాసంశెట్టి రాజేశ్వరి శ్రీనివాస్, ముత్యాల పట్టాభి రామారావు, నూని వీర్రాజు చౌదరి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

తాపేశ్వరంలో మహిళకు పాస్‌పుస్తకం అందిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల

విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించాలి

'ఈనాడు' ప్రతిభా పాటవ ప్రాంతీయ స్థాయి పోటీలకు విశేష స్పందన

పోటీలో పాల్గొన్న విద్యార్థులు

మండపేట, న్యూస్‌టుడే: విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహించడం ద్వారా వారిలో నైపుణ్యం వెలుగులోకి వస్తుందని ఎంఈవో నాయుడు రామచంద్రరావు అన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీవైష్ణవి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ప్రాంతీయ స్థాయి ప్రతిభా పాటవ పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదాన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థులను అభినందించారు. ప్రాంతీయ స్థాయి పోటీల నుంచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికవడం అభినందనీయమన్నారు. మరో ముఖ్యఅతిథి శ్రీవైష్ణవి ఒకేషనల్ జూనియర్ కళాశాల కరస్పాండెంట్ కోనె వీర్రాజు మాట్లాడుతూ ప్రతిభా పోటీలతో విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మస్థైర్యం పెంపొందుతాయని చెప్పారు. పట్టణంలోని 16 ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ విద్యార్థులు పోటీల్లో పాల్గొని నైపుణ్యాన్ని ప్రదర్శించారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులను ముఖ్యఅతిథులు అందించారు.

విజేతలతో అతిథులు, న్యాయనిర్ణేతలు

ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులకు ఎంపికైన వారు..

● వ్యాసరచన: ఆర్.అలేఖ్య వీరమణి, 10వ తరగతి డాక్టర్ పాలడుగు సత్యవతి చంద్రమౌళి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ఎస్.అశ్విత, 9వ తరగతి సెయింట్ ఆన్స్, సాయి సహస్ర 8వ తరగతి, శ్రీఅన్నపూర్ణ హైస్కూలు

● క్విజ్: సీహెచ్.వి.కె.రాఘవరెడ్డి 9వ తరగతి శ్రీఅన్నపూర్ణ హైస్కూలు, డి.శ్రీకావ్య 10వ తరగతి స్వర్ణభారతి ఆంగ్ల మాధ్యమం పాఠశాల, ఎం.ప్రీతిహనుమాన్ 10వ తరగతి, శ్రీఅన్నపూర్ణ.

● ఉపన్యాసం: పి.ఎస్.కె.భానుశ్రీ 7వ తరగతి శ్రీఅన్నపూర్ణ, కె.సాధిక 9వ తరగతి, భాష్యం పాఠశాల, పి.శ్రీహర్షరాజు 9వ తరగతి ఎస్‌వీఎస్ఆర్ మున్సిపల్ పాఠశాల,

● చిత్రలేఖనం: జి.సత్యమహాలక్ష్మి 9వ తరగతి శ్రీగౌతమి మున్సిపల్ పాఠశాల, ఆర్.చక్రి 8వ తరగతి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల, ఎం.వి.కార్తిక్ రోషన్ 7వ తరగతి ఎస్ఎస్‌వీవీ మున్సిపల్ పాఠశాల.

● న్యాయనిర్ణేతలు వీరే: చిత్రలేఖనం పోటీలకు చక్కా రాంబాబు, వ్యాసరచన పోటీలకు జి.పి.వి.సుబ్బారావు, వక్తృత్వ పోటీలు, క్విజ్ పోటీలకు పుణ్యమంతుల శ్రీదేవి న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు.

ఉరేసుకుని యువకుడి బలవన్మరణం

అమలాపురం పట్టణం: ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన అమలాపురంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్సై కిషోర్‌బాబు శుక్రవారం తెలిపిన వివరాల ప్రకారం. . రాయవరం మండలం రాయవరానికి చెందిన పెంట శివ(35) పట్టణంలోని ఒక హోటల్‌లో పనిచేస్తున్నాడు. కల్వకొలనువీధిలో అద్దెకు ఉంటున్నాడు. ఇంటి నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసుస్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. వెళ్లి చూసేసరికి ఉరికి వేలుడుతూ కనిపించాడు. నాలుగురోజులై ఉంటుందని భావిస్తున్నారు. అవివాహితుడని, మద్యం తాగుతాడని, అప్పులు ఉన్నాయని స్థానికులు చెబుతున్నారు. దీనిపై కేసు నమోదు చేసి, కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

విజయ దుర్గాదేవి అమ్మవారి జాతర

అంగర, న్యూస్‌టుడే: కపిలేశ్వరపురం మండలం అంగర వీవర్స్‌కాలనీలో కొలువైన శ్రీవిజయ దుర్గాదేవి అమ్మవారి జాతర శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. ఆలయ అర్చకులు కొలువుల మల్లికార్జునరావు ఆధ్వర్యంలో అమ్మవారికి కుంకుమపూజలు, అభిషేకాలు నిర్వహించారు. అమ్మవారిని వివిధ రకాల పూల మాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. జాతరలో గరగ నృత్యాలు, గారడీ, శక్తి వేషాలు తదితర సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జాతరలో భాగంగా శనివారం ఆలయం వద్ద తీర్థం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు.

అంగరలో విజయ దుర్గాదేవి అమ్మవారి అలంకరణ

నేడు వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

రంగంపేట: మాఘమాసం మూడో శనివారాన్ని పురస్కరించుకుని రంగంపేటలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించనున్నారు. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, రాత్రికి భక్తి భజన కార్యక్రమాలు ఏర్పాటుచేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

వారాహి మాతకు ప్రత్యేక పూజలు

పెదపూడి: పెదపూడి మండలం జి.మామిడాడ మణికంఠస్వామి ఆలయంలో కొలువైన వారాహిమాతకు పంచమి తిథి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు జరిపించారు. అర్చకులు నారాయణ నంబూద్రి అమ్మవారికి గణపతి ఆవాహన, మహా పంచామృతాభిషేకాలు, ఏక హారతి, పంచ నక్షత్ర హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారి నామస్మరణతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

అమ్మవారికి అభిషేకాలు చేస్తున్న పండితులు

శ్రద్ధాంజలి

ఆప్యాయతానురాగాలతో మమ్ములను పెంచి మా కుటుంబ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మీరు భౌతికంగా మాకు దూరమైనా.. మీ మధురస్మృతులు మా హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయం. దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ॥శే॥ చిట్టూరి పద్మ చక్రధరరావు గారు, పామర్రు
జననం: 03-03-1941 మరణం: 01-02-2026

భార్య: శ్రీమతి చిట్టూరి భారతీదేవి

కుమారుడు: చిట్టూరి వెంకట శ్రీనివాసరావు కోడలు: జాహ్నవిలక్ష్మి
మనుమలు: రోహిత్ చక్రధర్, త్రిలోక్ శ్రీసాయితేజ్

కుమార్తెలు:		అల్లుళ్ళు:
మల్లిన లక్ష్మీచిన్న (లేటు)	-	మల్లిన శ్రీనివాస్
కంటిపూడి లలిత కుమారి	-	కంటిపూడి వెంకటకృష్ణారావు
గాడితి లక్ష్మి	-	గాడితి గంగాధరరావు

మనుమలు: మల్లిన సుధీర్ (లేటు), పర్వతిన సూర్య తేజస్విని - రామ్ నారాయణ
కంటిపూడి వెంకట కౌసలేంద్ర, కంటిపూడి తరుణ్
గాడితి నాగదినేష్, గాడితి నాగసౌమ్య మునిమనుమలు: ఆధ్య, అర్జున్

పెద్దకార్యం: ది. 11-2-2026 బుధవారం తణుకు మైహోమ్ అపార్ట్‌మెంట్‌లో ఉన్న మా స్వగృహమునందు జరుగును. కావున తెలియపర్చడమైనది. సెల్: 98484 81001

(c) eenadu

చేస్తున్నారా.. మేస్తున్నారా

చెరువు సుందరీకరణ పేరిట మట్టి దోపిడీ

సాగయ్యేది 111 ఎకరాలే

ఈనాడు-ఏలూరు, న్యూస్‌టుడే-ద్వారకాతిరుమల: చెరువు పటిష్ఠం.. సుందరీకరణ మాట దేవుడెరుగు. దాని అభివృద్ధి పేరుతో మట్టి దోచేస్తున్నారు. జేసీబీ, పొక్లెయిన్ తదితర యంత్రాలతో భారీగా తవ్వి దాన్ని దొడ్డిదారిన తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ అక్రమాల బాగోతం ద్వారకాతిరుమల మండలం రామన్నగూడెంలోని రావులచెరువు కేంద్రంగా సాగుతోంది. ఇంత జరుగుతున్నా.. జల వనరులు, గనుల శాఖ యంత్రాంగం నోరు మెదపడం లేదు. కారణం ఈ దోపిడీ పర్వం వెనుక కూటమి ముఖ్య నేత ఉండటమే.

జిల్లా గనుల ఆదాయం (డీఎంఎఫ్) నిధులతో జిల్లాలో సుందరీకరణ చేస్తున్న ఏకైక చెరువు ఇదే. కలెక్టర్ ఆమోదంతో దీని అభివృద్ధికి రూ.94.30 లక్షలు కేటాయించారు. నిబంధనల ప్రకారం చెరువు తవ్వగా వచ్చిన మట్టిని తిరిగి ఆ చెరువు కట్ట బలోపేతం, ఛానళ్ల పటిష్ఠం, సుందరీకరణకే వినియోగించాలి. కానీ అక్కడ సింహభాగం మట్టి బయటకు వెళ్లిపోతోంది. కట్ట బలోపేతానికి వినియోగిస్తున్నది నామమాత్రమే. ఒక్కో టిప్పర్ మట్టికి రూ.5-6 వేలు వసూలు చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో మట్టికి ఉన్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని సుందరీకరణ పనులకు తెరదీశారనే ప్రచారం లేకపోలేదు.

చెరువు విస్తీర్ణం 49 ఎకరాలు. 111 ఎకరాలకు నీరు వెళ్లడానికి చెరువు చుట్టూ సప్లై ఛానళ్లు, పాడైపోయిన షట్టర్ల పునరుద్ధరణ, మొక్కలు నాటడం వంటివి చేయాలి. దీని కన్నా ఎక్కువ ఆయకట్టు కలిగిన చెరువులు ఉన్నాయి. అయితే మట్టి తరలించడానికి ఇది అనుకూలంగా ఉండటంతో ఎంపిక చేసుకున్నారని వినికిడి. నిత్యం తిమ్మాపురం మీదుగా భీమడోలు, వీరిశెట్టిగూడెం, కామవరపుకోట, జంగారెడ్డిగూడేనికి మట్టి తరలిస్తున్నారు.

ఆడిట్ అధికారులకు బిల్లులే పంపలేదు

పనులు ఎలా జరుగుతున్నాయో ఎప్పటికప్పుడు అధికారులు వెళ్లి పరిశీలించాలి. ఎంబుక్‌లో రికార్డు చేయాలి. బిల్లులు తయారు చేసి లోకల్ ఫండ్ ఆడిట్ అధికారులకు పంపి వారితో తనిఖీ చేయించాలి. ఇన్ని నిబంధనలున్నా ఇప్పటి వరకు ఎంబుక్‌లో నమోదు చేయలేదు. ఆడిట్ అధికారులకు బిల్లులు పంపలేదు.

బయటకు పంపకూడదు

ఒక్క తట్ట మట్టి కూడా బయటకు పంపకూడదు. చెరువు అభివృద్ధికే దాన్ని వినియోగించాలి. ఇప్పటికే 50 శాతానికి పైగా పనులు అయ్యాయి. కానీ ఎంబుక్‌లో నమోదు చేయలేదు. ఎంత మట్టి వినియోగించారో నిర్ధారించాల్సి ఉంది. బయటకు పోతున్న విషయమై విచారించి చర్యలు తీసుకుంటాం.

- సీహెచ్ దేవ ప్రకాశ్, పర్యవేక్షణ ఇంజినీరు, జల వనరుల శాఖ

ట్రాక్టర్‌లో తీసుకెళ్తున్న దృశ్యం

ఒక్క బిల్లు ఇవ్వలేదు

అక్కడ మట్టి అక్కడే వినియోగించాలి. బయటకు పోతున్న విషయమై విజిలెన్స్ బృందాన్ని పంపి చర్యలు తీసుకుంటాం. ఇప్పటి వరకు గుత్తేదారుకు పైసా చెల్లించలేదు. పనులు పక్కాగా ఉంటేనే బిల్లులు చెల్లిస్తాం.

- పాపారావు, ఉప సంచాలకుడు, గనుల శాఖ, ఏలూరు

నేటి నుంచి 'గేట్'

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: గేట్ పరీక్షలు ఏలూరు సమీప వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో 7, 8, 14, 15 తేదీల్లో జరుగుతాయి. సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 8, 14, 15 తేదీల్లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. ఆయా తేదీల్లో ఉదయం, మధ్యాహ్నం రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయని అధికారులు తెలిపారు.

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు అత్యంత వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9247528829 & 8008621414 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

మర్రిగూడెంలో భూములు పరిశీలిస్తున్న అధికారులు

భూములు ఉంటే.. పరిశ్రమలొస్తాయా!

కొలిక్కిరాని ఎంఎస్ఎంఈ పార్కులు

ఈనాడు-ఏలూరు: జిల్లాలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) స్థాపన భూములపైనే గుర్తించారు. వాటి సేకరణకు నిధుల కొరతగా ప్రతిపాదనల దస్త్రం ప్రభుత్వానికి పంపలేదు. తహసీల్దార్ల నుంచి ఆర్డీవోల అక్కడి నుంచి కలెక్టరేట్ తర్వాత ప్రభుత్వానికి వెళ్లాలి. ఈ ప్రక్రియ కనీసం నెల పడుతుంది. గతేడాది డిసెంబరు నాటికే భూముల గుర్తింపు పూర్తిచేసి ఏపీఐఐసీకి అప్పగిస్తే వాటిలో జనవరి కల్లా విద్యుత్తు, నీరు, రహదారులు వంటి మౌలిక వసతులు కల్పించాలనుకున్నారు. ఇప్పటి వరకు లబ్ధిదారుల నుంచి భూముల స్వాధీనం చేసుకోలేదు.

సమగ్రంగా ఒకటి.. ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో ఒక పార్కును మోడల్‌గా తయారు చేసి అందులో 300, 400, 500, 700 గజాల చొప్పున ప్లాట్లు వేసి వాటిని ఔత్సాహికులకు కేటాయించాలని సూచించింది. ఇవి తీసుకుంటే విద్యుత్తు రాయితీలతో పాటు ఎన్నో ప్రోత్సాహకాలు అందుతాయి.

- దెందులూరు నియోజకవర్గం పెదవేగిలో 72.98 ఎకరాల అసైన్డ్ భూమి గుర్తించారు. ఆ ప్రాంతంలో మార్కెట్ ధర ఎకరా రూ.37 లక్షలు ఉండగా తహసీల్దార్ కార్యాలయం నుంచి తాత్కాలిక ప్రతిపాదనలు అందాయి. ఇప్పటికే ఎమ్మెల్యే ప్రభాకర్ నేతృత్వంలో అధికారులు లబ్ధిదారులతో సమావేశమై వారి అభిప్రాయాలు తీసుకున్నారు.
- పోలవరం నియోజకవర్గంలోని టి.నరసాపురం మండలం గుంట్లలో 17.50 ఎకరాలు గుర్తించారు.
- నూజివీడు నియోజకవర్గం తుక్కులూరులో 18.30 ఎకరాల సీలింగ్ మిగులు భూమిని చూశారు. భీమడోలు మండలం అంబర్‌పేటలో 31.84 ఎకరాల డీపట్టా ప్రభుత్వ భూమిని ప్రతిపాదించారు.
- కైకలూరు నియోజకవర్గం మండవల్లి, ముదినేపల్లి మండలాల్లో ప్రభుత్వ, చింతలపూడి, జంగారెడ్డిగూడెంలో అసైన్డ్ భూమి గుర్తించారు.

ఔత్సాహికులకు పరీక్ష

ఎంఎస్ఎంఈ పార్కుల్లో ప్లాట్లు కోరుతూ ఆయా నియోజకవర్గాల్లో ఔత్సాహికులు దరఖాస్తు చేసుకున్నారు. వారు తొలుత స్థలం పొందితే వాటిపై బ్యాంకు రుణాలు పొంది పరిశ్రమల స్థాపన దిశగా వెళ్లాలనే యోచనలో ఉన్నారు. క్షేత్రస్థాయిలో ఇప్పటి వరకు భూములే ఏపీఐఐసీకి అప్పగించకపోతే వాటిని అభివృద్ధి చేసి పరిశ్రమల శాఖ ద్వారా కేటాయింపులు ఎప్పుడు జరుపుతారో మరి.

తుది ఘట్టాలు.. ఘనంగా ఏర్పాట్లు!

ఏలూరు తంగెళ్లమూడి గంగానమ్మ జాతర ఆది, సోమవారాల్లో ఘనంగా నిర్వహించనున్నారు. తదనుగుణంగా గంగానమ్మ మేడలను సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. భక్తులకు ఇబ్బందుల్లేకుండా క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

'ఇడా'ంతా అక్రమం.. చేద్దాం సక్రమం!

ఏప్రిల్ 23 వరకు ఎల్ఆర్ఎస్ గడువు పెంపు

దెందులూరు, ఏలూరు గ్రామీణ- న్యూస్‌టుడే: అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీన్ని సద్వినియోగం చేసుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపడం లేదు. ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ (ఇడా) పరిధిలో వందల అక్రమ లేఅవుట్లు ఉన్నాయి. అవగాహన లేక కొందరు.. ఏమీ కాదన్న ఉదాసీనతతో మరికొందరు దరఖాస్తులు చేసుకోవడం లేదు. వాస్తవానికి గత నెల 23తో క్రమబద్ధీకరణ గడువు ముగియగా.. ఏప్రిల్ 23 వరకు ప్రభుత్వం మరోసారి పొడిగించింది.

సోమవరప్పాడు రోడ్డులో లేఅవుట్

ఇబ్బడిముబ్బడిగా..

ఇడా పరిధిలోని ఏలూరు, దెందులూరు, ఏలూరు గ్రామీణ, పెదవేగి, భీమడోలు, ఉంగుటూరు తదితర మండలాల్లో అనధికారిక లేఅవుట్లు ఇబ్బడిముబ్బడిగా వెలిశాయి. ఇవన్నీ రాజకీయ పలుకుబడి ఉన్నవారు వేసినవే. వాటిని ఎంచక్కా అమ్మేసుకుని సొమ్ము చేసుకున్నారు. ఆయా స్థలాలు క్రమబద్ధీకరణకు నోచుకోకపోవడంతో.. అక్కడ విద్యుత్తు, రహదారులు, తాగునీరు, వీధిదీపాలు, డ్రెయిన్లు తదితర సదుపాయాలు మృగ్యమవుతున్నాయి. దాంతో ప్లాట్లు కొనుగోలు చేసిన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని 2025 జూన్ 30కి ముందు అనుమతుల్లేకుండా ఏలూరు నగరపాలక సంస్థ, ఇడా పరిధిలో వేసిన అనధికార లేఅవుట్లు, ప్లాట్లు, వెంచర్లలో స్థలాలు క్రమబద్ధీకరించుకోవచ్చని జీవోలో పేర్కొంది.

ఇడా పరిధిలోని వివరాలిలా..	
గ్రామ పంచాయతీలు:	727
అనధికారిక లేఅవుట్లు:	500
క్రమబద్ధీకరించుకున్నవి:	270
ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు:	5500
క్రమబద్ధీకరణ:	1400
ఆదాయం:	రూ.20 కోట్లు

అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ప్రభుత్వం అవకాశమిస్తున్నా.. అధికారులు నోటీసులు జారీ చేస్తున్నా యజమానులు ఆసక్తి చూపడం లేదు.

కొరవడిన పర్యవేక్షణ..

అపరిష్కృత దరఖాస్తులపై అధికారులు దృష్టి సారించాలని, అప్పుడే మరికొందరు అక్రమ లేఅవుట్ల క్రమబద్ధీకరణ ముందుకొచ్చే అవకాశముందని పలువురు పేర్కొన్నారు. 'అనధికార లేఅవుట్ల క్రమబద్ధీకరణకు ఇడా ఆధ్వర్యాన గ్రామ, మండల స్థాయిల్లో అవగాహన కల్పిస్తున్నాం. జనవరి నెలాఖరుకు అక్రమ లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవడంలో ఇడా రాష్ట్రంలోనే మూడో స్థానంలో ఉంది' అని ఇడా ప్రణాళిక అధికారిణి సురేఖ తెలిపారు.

తీయనయ్య.. గణపయ్య!

ఏలూరు సత్రంపాడు లక్ష్మీగణపతి ఆలయంలో సంకటహర చతుర్థి సందర్భంగా మూలవిరాట్‌ను వివిధ రకాల మిఠాయిలతో అలంకరించారు. – న్యూస్‌టుడే, ఏలూరు ఆధ్యాత్మికం

లక్ష్యంపైనే గురి

ఏలూరు జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కామవరపుకోట మండలం తడికలపూడి పోలీసు ఫైరింగ్ రేంజ్‌లో శుక్రవారం జిల్లాలోని పోలీసు అధికారులు ఫైరింగ్ సాధన చేశారు. ఇందులో ఏలూరు రేంజ్ ఐజీ జి.వి.జి.అశోక్‌కుమార్, ఎస్పీ ప్రతాప్‌శివకిశోర్, అదనపు ఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు, శిక్షణ ఐపీఎస్ అధికారి జయశర్మ, జంగారెడ్డిగూడెం ఏఎస్పీ సుస్మిత, ఏఆర్ ఎస్పీ జి.మునిరాజా పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, కామవరపుకోట

అన్నవన్నీ చేస్తామా!

డీఆర్సీలో నిర్ణయాలు మాటలకే పరిమితం

ఈనాడు-ఏలూరు

ఏలూరు జిల్లా సమీక్ష కమిటీ (డీఆర్సీ) సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమల్లోనూ జాప్యం చోటుచేసుకుంటోంది. గతేడాది నవంబరు 26న జరిగిన సమావేశంలో ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్.. ఇళ్ల పట్టాల పంపిణీ, టిడ్కో కాలనీల్లో మౌలిక వసతుల కల్పన, అనర్హుల గుర్తింపు, ఉద్యాన విశ్వవిద్యాలయంలో నిధుల దుబారాపై విచారణ, రైతులను మోసగిస్తున్న విత్తన కంపెనీలపై చర్యలు మాటలకే పరిమితమయ్యాయి. శనివారం డీఆర్సీ సమావేశం జరగనుంది.

జిల్లాలో మార్చి నాటికి 38 వేల గృహాలను పూర్తి చేయడంతో పాటు అర్హులైన 2602 మందికి సంక్రాంతికి ఇళ్ల పట్టాలు అందజేయాలని నిర్ణయించారు. మార్చి సమీపిస్తున్నా నిర్మాణాల పూర్తికి అడుగుపడలేదు. టిడ్కో సముదాయాల్లో మౌలిక వసతులు కల్పించలేదు. గత ప్రభుత్వంలో కొందరు రెండు, మూడు చోట్ల స్థలాలు పొందారు. అవి రద్దు చేసి అర్హులకు ఇవ్వాలని ఎమ్మెల్యేలు కోరారు. ఇందుకు మంత్రి పార్థసారథి స్పందించి అనర్హుల జాబితా పంపితే రద్దు చేసి అర్హులకు వాటిని కేటాయించాలని ఆదేశాలిస్తామన్నారు. ఇప్పటి వరకు ఒక్క పట్టా కూడా ఇవ్వలేదు.

ఇంకా పూర్తి కాని టిడ్కో గృహాలు

నిధుల దుర్వినియోగంపై నివేదిక ఏదీ?

వైకాపా హయాంలో తాడేపల్లిగూడెం వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో రూ.కోట్లలో దుర్వినియోగం జరిగింది. కోకో అండ్ అగ్రి రీసెర్చ్ సెంటర్ ద్వారా సీడ్ మొక్కలు ఎన్ని సరఫరా చేశారో ఎమ్మెల్యే హోదాలో వివరాలు కోరినా ఇవ్వలేదని చింతమనేని ప్రభాకర్ చెప్పగా.. వర్సిటీ అధికారులతో మాట్లాడి దుర్వినియోగాన్ని నిగ్గు తేల్చాలని మంత్రి ఆదేశించారు. దానిపై ఎలాంటి పురోగతి లేదు.

విత్తన కంపెనీలపై చర్యలు శూన్యం

వేలేరుపాడులో నకిలీ మొక్కజొన్న విత్తనాలతో కొందరు రైతులు దిగుబడి కోల్పోయారు. వారికి పరిహారమివ్వాలి. సరఫరాదారులపై చర్యలు తీసుకోవాలని పోలవరం ఎమ్మెల్యే బాలరాజు కోరినా చర్యలు లేవు. ఇటీవల కొయ్యలగూడెంలో నాసిరకం మొక్కజొన్న విత్తనాలతో మొలక రాలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు.

సంప్రదింపులతో సరిపుచ్చారు

విశాఖ సీఐఐ సదస్సులో జిల్లాలో పరిశ్రమల స్థాపనకు ముందుకొచ్చిన కంపెనీల కోసం సోమవరప్పాడులో జాతీయ రహదారి పక్కన 200 ఎకరాల భూములైతే గుర్తించారు. రైతులతో మాట్లాడి వాటిని తీసుకోవడానికి ఎమ్మెల్యే చింతమనేని, ఆర్డీవో, రెవెన్యూ అధికారులు కసరత్తు చేశారు. అంతకు మించి పురోగతి లేదు.

గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: ఏపీని దేశంలోనే గ్రీన్ ఎనర్జీ హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పనిచేస్తున్నారని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. పెట్రోలియం అండ్ నాచురల్ గ్యాస్ డ్రైవ్ 2.0లో భాగంగా రాష్ట్రంలో తొలిసారిగా మేఘా సంస్థ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రీ పెయిడ్ గ్యాస్ స్మార్ట్ మీటర్‌ను మంత్రి పార్థసారథి శుక్రవారం ఆగిరిపల్లిలో ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. ఏపీని గ్రీన్ ఆంధ్రా, స్మార్ట్ ఆంధ్రాగా మార్చే దిశగా ఈ ప్రాజెక్టు ఒక కీలక ముందడుగు వేసిందని, ఇది శుభపరిణామం అన్నారు. మెట్రో నగరాలకే పరిమితమైన గ్యాస్ పైప్‌లైన్లు నేడు పల్లెలకు సైతం అందుబాటులోకి వచ్చాయన్నారు. మేఘా గ్యాస్ ఏపీ, టీఎస్ క్లస్టర్ హెడ్ జి.రాజాకుమార్, సీహెచ్ రవికిరణ్ పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్‌ను ప్రారంభిస్తున్న పార్థసారథి

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

అమ్మా.. చదవలేకపోతున్నా

ఒత్తిడితో పది విద్యార్థిని బలవన్మరణం

చాట్రాయి, న్యూస్‌టుడే: తాను చదవలేకపోతున్నానంటూ అమ్మకు చెప్పుకోలేక.. నాన్నను ఒప్పించడానికి ధైర్యం చాలక.. మనసులోని మాట పెదవి దాటని స్థితి ఆ పదో తరగతి బాలికది. ప్రత్యేక తరగతులకు వెళ్లినా అక్కడా పాఠాలపై దృష్టి పెట్టలేకపోయింది. మున్ముందు తన వెనుకబాటుతనం బయట పడుతుందనే కలవరాన్ని దాచుకోలేని ఆ బాలిక తనువు చాలించింది. ఈ ఘటన చాట్రాయి మండలంలో చోటుచేసుకుంది. సంక్రాంతి సెలవుల తర్వాత తరచూ ప్రత్యేక తరగతులకు దూరంగా ఉంటోందని తల్లి మందలించింది. 'అన్నయ్య ఎలాగూ సరిగా చదవలేదు.. నువ్వయినా నాలుగు అక్షరాలు నేర్చుకో' అన్న అమ్మ మాటలతో మరింత ఒత్తిడికి గురైంది. పది రోజుల క్రితం పొలం కోసం తెచ్చిన కలుపు మందు తాగేసింది. ఈ విషయాన్ని దాచి ప్రాణం బాగోలేదంటూ మందులు తీసుకుంటోంది. ఇవేమీ తెలియని అమ్మానాన్నలు చింతలపూడి, ఏలూరు ఆసుపత్రులు తీసుకువెళ్లినా అక్కడేమీ బయటపడలేదు. చివరికి రాజమహేంద్రవరం ఆసుపత్రికి తీసుకువెళ్లారు. రక్త పరీక్షల్లో క్రిమి సంహారక మందు తాగినట్లు వెల్లడైంది. ఇంటికి తీసుకురాగా గురువారం రాత్రి మృతి చెందింది. 'నీ భవిష్యత్తు బాగుండాలని నిన్ను చదవమన్నాం.. కని.. పెంచింది.. నిన్ను చంపుకోవడానికా' అంటూ కుమార్తె మృతదేహంపై పడి విలపిస్తున్న ఆ తల్లిదండ్రులను ఓదార్చడం ఎవరివల్లా కాలేదు.



స్థాపితం 1918

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., రాజమహేంద్రవరం

డిపాజిట్‌దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు విన్నపము

ప్రియమైన డిపాజిట్ దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు నా తరుపున మరియు పాలకవర్గ సభ్యుల తరుపున అభినందనలతో...

- అతిత్వరలో Mobile Banking మరియు UPI Payments అనగా Phonepe, Google Pay తదితర మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలియచేయడంలో ఎంతో ఆనందిస్తున్నాను.
- ఇది చైర్మన్‌గా నా రెండవ టర్మ్, నేను బాధ్యతలు స్వీకరించిన తేది.23-07-2024 నాటి నుండి ది. 31-12-2025 నాటికి బ్యాంకులో జరిగిన అభివృద్ధి గురించి క్రింది విధముగా మీకు తెలియపరుస్తున్నాను.
- డిపాజిట్లు రూ.678.41 కోట్లు నుండి రూ.696.57 కోట్లుకు - రూ.18.16 కోట్లు పెంచుట.
- లోన్స్ రూ.403.04 కోట్లు నుండి రూ.537.32 కోట్లుకు - రూ.134.28 కోట్లు పెంచుట.
- Gross NPAను రూ.90.44 కోట్లు (22.45%) నుండి రూ.26.08 కోట్లు (4.85%) - రూ. 64.36 కోట్లు తగ్గించుట.
- Net NPAను రూ. 46.01 కోట్లు (12.48%) నుండి రూ. 0.00 (0.00%) - కోట్లు . 46.01 కోట్లు తగ్గించుట
- FY 2024 - 25లో మన బ్యాంకు మెంబర్లకు 12% డివిడెండ్ మంజూరు చేయుట
- Cloud Based Data Center మరియు Cloud Based Disaster Recovery Center ఏర్పాటు చేయుట జరిగినది.
- Rupay Debit Cards ఇచ్చుట జరుగుచున్నది.
- సీనియర్ సిటిజన్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇచ్చుట జరుగుచున్నది.

గతంలో నేను చైర్మన్‌గా డిసెంబర్ 2013 నుండి జూన్ 2019, నాటికి బ్యాంక్ లో జరిగిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని బ్యాంకు మెంబర్లు అందరూ ఆశీర్వదించి మరల రెండవ సారి మా పేనల్ మొత్తాన్ని అఖండ మెజారిటీతో బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా గెలిపించారు. ఇటీవల ఒక మీడియా ఛానెల్లో వివిధ తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు మా బ్యాంకుపై ప్రచారం చేయుట జరుగుచున్నది.

ఇది కాక కొంత మంది కుట్రదారులు మా బ్యాంకు యొక్క ప్రగతిని చూచి ఓర్వలేక బ్యాంకు డిపాజిటర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఈ నిరాధారమైన ఆరోపణలు మరియు తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు. తద్వారా బ్యాంకు యొక్క ప్రతిష్టను మరియు ప్రజలలో బ్యాంకుపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి నిరాధారమైన కథనాలు మరియు గాలి వార్తలు ఇంతకు ముందు కూడా చాలా సార్లు ప్రచురింపబడినవి. కానీ ఈ బ్యాంకు ప్రతిష్ట చెక్కుచెదరలేదు. ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. ప్రజల బ్యాంకు మరియు 108 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్యాంకు. కావున బ్యాంకు డిపాజిటర్లు, ఖాతాదారులు మరియు సభ్యులు ఎటువంటి తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు పట్టించుకోవద్దని మరియు నమ్మవద్దని తెలియచేస్తున్నాను. బ్యాంకుకు మరింత పురోభివృద్ధి ఆకాంక్షిస్తూ.....

ఇట్లు

శ్రీ చల్లా శంకరరావు - చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు

(c) eenadu

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుందాం: ఐజీ

మాట్లాడుతున్న ఐజీ అశోక్ కుమార్, చిత్రంలో ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, ఏఎస్పీలు సూర్యచంద్రరావు, సుస్మిత, శిక్షణ ఐపీఎస్ అధికారి జయశర్మ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: నేరాల నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు అందిపుచ్చుకోవాలని ఐజీ అశోక్ కుమార్ సూచించారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా వార్షిక నేర సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఐజీ మాట్లాడుతూ.. 'పోలీసు అధికారులు శాంతిభద్రతలను పరిరక్షిస్తే సరిపోదు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి క్షేత్ర స్థాయిలో ఏం జరుగుతుందో తెలుసుకోవాలి. సీసీటీఎన్ఎస్ ప్రాజెక్టు ద్వారా ప్రతి విషయాన్ని ఉన్నతాధికారులు గమనిస్తుంటారు. ఎప్పటికప్పుడు డేటా పరిశీలిస్తారు. ఈ ప్రాజెక్టు పారా మీటర్లపై పోలీసులు అవగాహన 'పెంచుకోవాలి' అని పేర్కొన్నారు. అంతకుముందు ఎస్పీ జిల్లాలో నేరాల ప్రగతిని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో ఏఎస్పీలు సూర్యచంద్రరావు, సుస్మిత, శిక్షణ ఐపీఎస్ అధికారి జయశర్మ, ఎస్బీ సీఐ మల్లేశ్వరరావు, సంఘ కార్యదర్శి రత్నప్రసాద్, పోక్సో కోర్టు పీపీ అమర శ్రీనివాసరావు, జిల్లా ఎక్సైజ్ అధికారి ఐ.ఆవులయ్య, డీఎస్పీ విజయ తదితరులు పాల్గొన్నారు.

తగ్గిన నేరాలు.. జిల్లాలో నేరాలు తగ్గుముఖం పట్టాయి. వేలి ముద్రల విభాగాలను సీసీ కాల్ డేటాల రిపోర్టు చేయడం ద్వారా ఎక్కువ కేసులు ఛేదిస్తున్నాం. పాఠశాలలు, కళాశాలల వద్ద శక్తి బృందాలు ఏర్పాటు చేసి నేరాలను నియంత్రిస్తున్నాం. బాల్య వివాహాల నిరోధానికి చర్యలు చేపడుతున్నాం. రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నాం. - ప్రతాప్ శివకిశోర్, ఎస్పీ

కృషి అభినందనీయం ఏలూరులో ఇటీవల నిర్వహించిన గంగానమ్మ జాతరకు భారీగా భక్తులు తరలివచ్చారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు శ్రమించిన విధానం అభినందనీయం. ఆధునిక సాంకేతికతో నేరాలను అదుపు చేయడం శుభపరిణామం. - వెట్రిసెల్వి, కలెక్టర్

మత్స్యశాఖలో అవినీతి తిమింగలాలు

చేపపిల్లల పెంపకం పేరుతో భారీగా అవకతవకలు

పోలవరం, కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: మత్స్యశాఖలో అవినీతి తిమింగలాలు చేరాయి. మత్స్యకారుల జీవనం కోసం లక్షలాది చేపపిల్లలను గోదావరిలో వదిలిపెట్టడం కోసం ప్రభుత్వం రూ.కోట్లు వెచ్చిస్తోంది. ఆ శాఖ అధికారులు చెబుతున్నారు. వారి మాటలకు, చేతలకు ఎక్కడా పొంతన లేదన్న విషయం గురువారం పోలవరం, గూటాల రేవుల్లో బహిర్గతమైంది.

★ పోలవరం, గూటాల రేవుల్లో 15 లక్షల చొప్పున మొత్తం 30 లక్షల పిల్లలను గోదావరిలో వదులుతున్నట్లు అధికారులు ప్రకటించారు. ఇందుకోసం బాదంపూడి, కొవ్వలిలోని చేపపిల్లల పెంపకం కేంద్రాల నుంచి మినీ లారీలపై చేప పిల్లలను తీసుకొచ్చారు. పోలవరం రేవుకు వచ్చిన మొదటి లారీలో చేప పిల్లలకు బదులు 150-200 గ్రాముల బరువున్న చేపలు ఉన్నాయి. వల వేసిన వెంటనే వాటిని పట్టుకోవచ్చని, 20, 30 రోజుల చేప పిల్లలు వలలో చిక్కవని మత్స్యకారులు చెప్పారు.

పాతపోలవరం రేవు వద్ద నిలిపిన మినీ లారీ, అంతర చిత్రంలో ట్యాంకు లోపల ఉన్న పెద్ద చేపలు

పిల్లలు వచ్చాయని మత్స్యకారులు గుర్తించారు. మరో రెండు లారీలు ఖాళీగా ఉండటంతో వాటిని నిలిపివేయడంతో రగడ మొదలైంది. అటు గూటాల రేవుకు వచ్చిన ఐదు లారీల్లో రాతిగొరసలు, దొందులు, చేదు చేపలు తదితర కల్తీ చేపలు తీసుకురావడంతో వివాదానికి దారి తీసింది. ఏటా ఇదే తంతు జరుగుతుందని పోలవరం మత్స్యకార సంఘం అధ్యక్షుడు పొన్నాడ దుర్గారావు ఆరోపించారు. ఇదే విషయమై గతేడాది ఏలూరులో జరి

ఖాళీ లారీలు తెచ్చి..

పోలవరం రేవుకు చేరిన మినీ లారీలో పది డ్రమ్ముల్లో పది వేలు, రెండో లారీలో నాలుగు వేల చేప

గిన సమావేశంలో అధికారులను ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పలేదన్నారు.

జనసేన నాయకుల రగడతో..

విషయం తెలిసి రేవుకు వచ్చిన జనసేన నాయకులు అప్పటికప్పుడు డ్రమ్ముల్లోని చేపలను లెక్కించి పది వేలు ఉన్నట్లు గుర్తించారు. 30 లక్షల చేప పిల్లలు తీసుకు రావడానికి వంద మినీ లారీలు అవసరమవుతాయని తేల్చారు. పది లారీల్లో తీసుకొచ్చి గోదావరిలో వేసినట్లు మసిపూసి మారేడు కాయ చేస్తున్నారని ముంగర వెంకట్రావు, మల్లి తాతారావు ఆరోపించారు. చేప పిల్లల పంపిణీలో అధికారులు భారీ కుంభకోణానికి తెర దీశారని మండిపడ్డారు. దీనిపై అక్కడే ఉన్న జిల్లా మత్స్యశాఖ అధికారి రాజకుమారిని 'న్యూస్‌టుడే' ప్రశ్నించగా గూటాల రేవులో చిన్న పిల్లలు, పోలవరం రేవులో కిలోల లెక్కన చేపలను తీసుకొచ్చి వేస్తున్నామన్నారు. చిన్న పిల్లలు ఒకటి రూ.1.70, పెద్ద చేపలు కిలో రూ.289కి కొనుగోలు చేసినట్లు చెప్పారే తప్ప మొత్తం ఎన్ని లక్షలు తీసుకొచ్చారనే వివరాలు దాటవేయటం గమనార్హం.

భోగేశ్వరాలయంలో సాలగ్రామం లభ్యం

శివ లింగాకారంలో ఉన్న శిలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కామినేని, ప్రజా ప్రతినిధులు

కలిదిండి, న్యూస్‌టుడే: కలిదిండిలోని పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామివారి దేవస్థానంలో శివ లింగాకారంలో ఉన్న సాలగ్రామం లభ్యమైంది. ఆలయంలో ప్రాకార మండప నిర్మాణ పనులు చేస్తుండగా ఇది భూమిలో లభించినట్లు ఆలయ ఈవో కింగసపల్లి శ్రీనివాసరావు తెలిపారు. భోగేశ్వరాలయంలో శుక్రవారం జరిగిన ధర్మకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కమ్మిలి విఠలరావు, భక్తుల సమక్షంలో దీనిని బయట పెట్టారు. ఈ సాలగ్రామం శివ లింగాకారంలో ఉండటం ఆశ్చర్యం, ఆనందం కలిగిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు, వేద పండితుల నేతృత్వంలో దీనిని ఆలయ ప్రాంగణంలోని త్వరలోనే నాయు ప్రతిష్ఠ చేయిస్తామని వివరించారు. 1100 ఏళ్ల కిందట లింగాకారంలోని భోగేశ్వరుడి ప్రతిమ పాతాళంలో లభించిన విషయాన్ని గుర్తు చేశారు. భక్తులు శివ లింగాకారంలోని సాలగ్రామాన్ని తిలకించి.. నమస్కరించుకున్నారు.

'గిరిజన చట్టాల అమలులో నిర్లక్ష్యం తగదు'

మాట్లాడుతున్న బాబూరావు, పాల్గొన్న నాయకులు

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: మన్యం ప్రాంతంలో గిరిజన చట్టాలను అమలు చేయడంలో నిర్లక్ష్యం వహించడం తగదని ఆదివాసీ అధికార్ రాష్ట్రీయ మంచ్ జాతీయ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ డా.మిడియం బాబూరావు అన్నారు. ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో బుట్టాయగూడెం మండలం ఇనుమూరులో జిల్లా స్థాయి శిక్షణ తరగతులను శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గిరిజనులకు రాజ్యాంగం ద్వారా కల్పించిన ప్రత్యేక చట్టాలు, హక్కుల పరిరక్షణ, సక్రమంగా అమలు చేయడంలో అధికారులు విఫలమైతే సంఘటితంగా పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. మన్యంలో గిరిజనుల భూములు అభివృద్ధి పేరుతో అన్యాక్రాంతం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివాసీల పోరాటాలపై రెవెన్యూ, పోలీసుల అక్రమ నిర్బంధాలు పెరుగుతున్నాయని ఆరోపించారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అశోక్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తెల్లం రామకృష్ణ, ధర్మాల రమేష్, సహాయ కార్యదర్శి కారం భాస్కర్, జిల్లా ఉపాధ్యక్షుడు పోలోజు నాగేశ్వరరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి మొడియం నాగమణి పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఏఐ ఆధారిత విద్యపై దృష్టి: ఎంపీ

నారాయణపురం(ఉంగుటూరు), న్యూస్‌టుడే: భవిష్యత్తులో కృత్రిమ మేధ(ఏఐ) వినియోగం బాగా పెరుగుతుందని, విద్యార్థులు ఏఐ ఆధారిత సాంకేతిక విద్యపై దృష్టి సారించాలని ఎంపీ పుట్టా మహేశ్ కుమార్ సూచించారు. నారాయణపురం శ్రీఅరవింద శత జయంతి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓఎన్‌జీసీ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్)లో భాగంగా 20 కంప్యూటర్లతో ఏర్పాటు చేసిన ఏఐ ల్యాబ్‌ను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణితో కలిసి శుక్రవారం ఎంపీ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు దూర దృష్టితో ఈ రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రధానాచార్యులు కె.పవన, ఓఎన్‌జీసీ ప్రాజెక్టు అధిపతులు బందారు నేహా, అనిల్, సెంట్రల్ మేనేజర్ రంజిత్ కుమార్, సర్పంచి అలకనంద, కూటమి నాయకులు పాల్గొన్నారు. ★ అంతకుముందు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎంపీ ప్రారంభించారు. కళాశాల ఎన్‌సీసీ యూనిట్ మంజూరు చేయించాలని ప్రణాళిక అభివృద్ధి కమిటీ సభ్యులు బొమ్మిడి అప్పారావు, సాగిరాజు జానకిరామ రాజు వినతిపత్రం అందజేశారు.

ప్రయోగశాలను ప్రారంభిస్తున్న మహేశ్‌కుమార్, చిత్రంలో పత్సమట్ల, గన్ని

అక్రమ రిజిస్ట్రేషన్‌కు యత్నం

పోలీసులకు పట్టించిన సబ్ రిజిస్ట్రార్

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడులో అక్రమ రిజిస్ట్రేషన్‌కు యత్నించిన ఇద్దరిని శుక్రవారం సబ్ రిజిస్ట్రార్ ఎస్.పణి సీతారామరాజు పోలీసులకు పట్టించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. నూజివీడులోని చెందిన ఉద్దేశ్వల వెంకటరత్నం శ్రీరామ్ ఫైనాన్స్‌కు భూమి తనఖా రిజిస్ట్రేషన్ చేసి రూ.కోటి రుణం తీసుకున్నారు. శుక్రవారం ఫైనాన్స్ సంస్థకు సంబంధం లేని దొడ్డి నాగరాజు రిజిస్ట్రార్ వద్దకు వచ్చి వెంకటరత్నం లోన్ క్లియర్ చేసినందున తనఖా రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరారు. వారు ఇచ్చిన పత్రాలపై అనుమానం రావడంతో స్థానిక శ్రీరామ్‌ఫైనాన్స్ బ్రాంచి సిబ్బంది సహకారంతో వెరిఫికేషన్ చేశారు. ఐదులో నకిలీ వీడియో పాటు పలు అంశాలు గుర్తించి ఆ రిజిస్ట్రేషన్‌ను నిలిపేశారు. వెంటనే పట్టణ పోలీసులకు సమాచారం ఇచ్చి వారిని అప్పగించినట్లు సబ్ రిజిస్ట్రార్ ఎస్.పణి సీతారామరాజు తెలిపారు. పట్టణ ఎస్సై నాగేశ్వరరావును సంప్రదించగా.. ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. వారి ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ప్రయోగ పరీక్షలకు 3,924 మంది హాజరు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో శుక్రవారం నిర్వహించిన ఇంటర్ ప్రయోగ పరీక్షలకు 3,924 మంది విద్యార్థులు హాజరయ్యారు. ఉదయం 2,242కి 2,124 మంది; మధ్యాహ్నం 1,842కి 1,800 మంది పరీక్ష రాశారు. రెండు పూటలా కలిసి 160 మంది గైర్హాజరయ్యారు. ఎక్కడా చూచిరాత కేసు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

8న 'శ్రీ షిర్డీసాయి స్కాలర్‌షిప్ టెస్ట్'

టి.నగర్, న్యూస్‌టుడే: శ్రీషిర్డీసాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 8న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్ టి.శ్రీవిద్య శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆల్ బ్యాంక్ కాలనీలో శ్రీ షిర్డీసాయి విద్యానికేతన్ స్కూల్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. ఆయిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరు కావచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు శనివారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ స్కాలర్ షిప్‌లు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యా సంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ కోరారు. మరిన్ని వివరాలకు 829 732 1119 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు రేపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో ఆదివారం రాష్ట్రస్థాయి ఓపెన్ ర్యాపిడ్ చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మాదాసు కిశోర్ తెలిపారు. అండర్- 5, 7, 9, 11, 13, 15 విభాగాల్లో బాల బాలికలకు పోటీలుంటాయని చెప్పారు. మరిన్ని వివరాలకు 90632 24466 నంబరును సంప్రదించాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పాస్‌పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వద్దు: కలెక్టర్

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ వెట్రిసెల్వి హెచ్చరించారు. కలెక్టరేట్ నుంచి ఆమె డివిజనల్ అధికారులు, తహసీల్దార్లతో శుక్రవారం దూర దృశ్య సమావేశం నిర్వహించి మాట్లాడారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీతోపాటు ఈ-కేవైసీ వెంటనే పూర్తి చేయాలన్నారు. టి.నరసాపురం, ఆగిరిపల్లి, జీలుగుమిల్లి, ముసునూరు తదితర మండలాల తహసీల్దార్లు ఈ-కేవైసీని వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు మ్యుటేషన్లు పూర్తయిన భూ వివరాలకు ఈ-కేవైసీ పూర్తి చేసి, సర్వే సంఖ్యలు, విస్తీర్ణం, పట్టాదారు పేరు, క్యూఆర్ కోడ్, రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాస్‌పుస్తకాలను రైతులకు అందజేయాలని ఆమె పిలుపునిచ్చారు. జేసీ అభిషేక్ గౌడ, నూజివీడు సబ్ కలెక్టర్ బి.వినూత్న తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల కొరత రానీయొద్దు..

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లాలో ఎరువుల కొరత రాకుండా చూడాలని కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో ఎరువుల పంపిణీ, 22ఏ కేసులు, వ్యవసాయం, అనుబంధ రంగాలు, రెవెన్యూ తదితరాలపై శుక్రవారం సాయంత్రం అధికారులతో సమావేశమై మాట్లాడారు. మోతాదుకు మించి ఎరువులు వేస్తే భూసారం తగ్గి, ప్రజారోగ్యంపై దుష్ప్రభావం చూపుతోందన్నారు. 22ఏ భూ సమస్యలపై అందిన విజ్ఞప్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెంపుపై దృష్టి సారించాలన్నారు.

ఆన్‌లైన్‌లో నమోదు తప్పనిసరి: జేసీ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ కార్యాలయాల్లోని దస్త్రాలను డిజిటలైజ్ చేసి ఆన్‌లైన్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని జేసీ అభిషేక్ గౌడ ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వివిధ శాఖల అధికారులతో శుక్రవారం ఆయన వీడియో సమావేశం నిర్వహించి మాట్లాడారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలోని ఉత్తర ప్రత్యుత్తరాలు, ఉన్నతాధికారుల ఆదేశాలు, ప్రభుత్వ, కోర్టు కేసుల ఉత్తర్వులను గూగుల్ ఏజెంట్ స్పేస్‌లో డిజిటల్ రూపంలో అప్‌లోడ్ చేయాలన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయానికి దస్త్రాలను అప్‌లోడ్ చేసేందుకు నిర్దేశించిన లక్ష్యాలు సకాలంలో పూర్తి చేయాలని ఆయన దిశానిర్దేశం చేశారు.

వివరాలు తెలుసుకుంటున్న అభిషేక్

నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: నిర్వాసితుల ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ తెలిపారు. జంగారెడ్డిగూడెం మండలం తాడువాయి పంచాయతీ చల్లవారిగూడెం పునరావాస కాలనీని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గృహనిర్మాణ, ఇతర శాఖాధికారుల నుంచి కాలనీకి సంబంధించిన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. అనంతరం నిర్మాణాలను పరిశీలించారు. హౌసింగ్ డీఈ ప్రసాద్, జలవనరుల శాఖ డీఈ సునీత, ఇన్‌ఛార్జి తహసీల్దార్ కె.రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఏపీపీఎస్సీ పరీక్షలు: డీఆర్వో

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వరరావు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో రెవెన్యూ, పోలీసు, విద్యా శాఖల అధికారులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. అటవీ శాఖలో బీట్, సహాయ బీట్ అధికారులు, దేవాదాయ శాఖలో కార్యనిర్వాహణ అధికారులు గ్రేడ్-3 తదితర పోస్టులకు ఈ నెల 9 నుంచి 11 వరకు రాత పరీక్షలు ఉంటాయన్నారు. అభ్యర్థులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

10 వరకు రైల్వే గేటు మూసివేత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు-దెందులూరు స్టేషన్ల మధ్య పంగిడిగూడెం రహదారిలో రైల్వే లైన్ల మరమ్మతుల నిమిత్తం ఈ నెల 10 వరకు గేటు మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఏలూరు సెక్షన్ అధికారులు తెలిపారు. తొలుత శుక్రవారం వరకు గేటు మూసివేస్తున్నట్లు ప్రకటించినా.. పనులు పూర్తవ్వకపోవడంతో గడువు పొడిగించినట్లు వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు. మార్చి 2 నుంచి 30 వరకు ప్రతి సోమ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్-మైసూర్(07033), 3 నుంచి 31 వరకు ప్రతి మంగళ, శనివారాల్లో మైసూర్-కాకినాడ టౌన్(07034) రైళ్లు నడపనున్నట్లు చెప్పారు. మార్చి 6 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం నరసాపురం- ఎస్ఎంవీటీ బెంగళూరు(07153), 7 నుంచి 28 వరకు ప్రతి శనివారం ఎస్ఎంవీటీ బెంగళూరు-నరసాపురం(07154) రైళ్లు తిరుగుతాయని వారు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యుడు విజయ్ కుమార్ సారస్వత్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'డిఫెన్స్ సైన్స్ కాంక్లేవ్'ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రక్షణ వ్యవస్థ ప్రపంచ దేశాలకు దీటుగా పెంపొందించే దిశగా ఈ వార్షిక బడ్జెట్ ఉండటం గమనార్హం అన్నారు. కాబట్టి ఇంజినీరింగ్ విద్యార్థులు డిఫెన్స్ రంగంలో తమ ప్రతిభా పాటవాలు చాటి దేశ సేవకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రక్షణ వ్యవస్థను మన యువ ఇంజినీర్లు పెంపొందించి, శత్రుదేశాలకు సవాల్ విసిరే స్థాయికి చేరారని, దానిని మరింత బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లాలని మరో విశిష్ట అతిథి జేఎన్‌టీయూ హైదరాబాద్ పూర్వ వైస్ ఛాన్సలర్ డా.డి.ఎన్.రెడ్డి కోరారు.



సదస్సు సావనీర్‌తో నీతి ఆయోగ్ సభ్యుడు విజయ్ కుమార్ సారస్వత్, ఇతర అతిథులు

క్షిపణి రంగంలో సూరి భగవంతం పాత్ర కీలకం.. ఈ సందర్భంగా డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు డా.ఎస్‌వీఎస్ నారాయణ మూర్తి, డా.అంకిత్, డా.సి.మోహనరావు, డా.ఆర్.బాల మురళీకృష్ణ, డా.మనోజ్ కుమార్‌లు తమ విలువైన సందేశాలను యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు ఇచ్చారు. వారు మాట్లాడుతూ. . భారత క్షిపణి రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాల్లో భారతదేశాన్ని నిలపడంలో డీఆర్డీవో పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖ మంత్రికి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా.సూరి భగవంతం కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ రక్షణ శాస్త్ర సాంకేతిక రంగంలో భారత దేశం ప్రపంచ పటంలో ప్రముఖ స్థానంలో నిలవడానికి భారత పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, డా.సూరి భగవంతం వేసిన పునాదులే కారణమన్నారు.

సావనీర్ ఆవిష్కరణ.. అనంతరం యువ పరిశోధన శాస్త్రవేత్తలకు జ్ఞాపికలు అందజేశారు. సదస్సు సావనీరును శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జబల్‌పూర్‌కు చెందిన మంగళ్ యాతన్ యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ కె.ఆర్.ఎస్.సాంబశివరావు, కళాశాల ఛైర్మన్ డా.రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా.సి.నాగ భాస్కర్, సీఈవో ఎమ్.తేజ్ సాయి, అకడమిక్ డైరెక్టర్ జి.సాంబశివరావు, ఎ.ఎస్.టి.సి. కార్యదర్శి డా.సి.ఎల్.నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంధుల టీ20 పోటీలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల క్రీడా మైదానంలో మూడ్రోజులపాటు కొనసాగిన అంధుల టీ20 క్రికెట్ పోటీలు ముగిశాయి. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆంధ్ర జట్టు క్లీన్ స్వీప్ చేసింది. నామమాత్రపు మూడో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా జట్టు 2 వికెట్లు కోల్పోయి 261 పరుగులు చేసింది. కె.వైకుంఠ, ఆర్.వెంకటేశ్, అశోక్‌రెడ్డి అర్ధ శతకాలు సాధించారు. లక్ష్య ఛేదనలో తెలంగాణ జట్టు చతికిల పడింది. 12.5 ఓవర్లకు 38 పరుగులకే ఆలౌట్ అయ్యింది. బౌలింగ్‌లో లోకేశ్ 4 వికెట్లు సాధించాడు. విజేత జట్టుకు డీఎస్‌డీవో ఆజీజ్, ఆశ్రం వైద్య కళాశాల వ్యాయామోపాధ్యాయుడు శ్రీనివాస రాజు, నారా ఫౌండేషన్ ఛైర్మన్ నారా శేషు, గుప్తా ఫౌండేషన్ ప్రతినిధి కె.శ్రీనివాస్, అంధుల క్రికెట్ సంఘ రాష్ట్ర కార్యదర్శి జి.రవీంద్రబాబు, అర్జున అవార్డు గ్రహీత ఐ.అజయ్ కుమార్‌రెడ్డి ట్రోఫీ అందజేశారు.

ట్రోఫీ అందుకున్న ఆంధ్రా జట్టు క్రీడాకారులు

గెల.. ఆనంద హేల

టన్ను రూ.20,680

కుక్కునూరు, న్యూస్‌టుడే: ఆయిల్ పామ్ రైతులకు చాలా రోజుల తర్వాత మంచి ధర లభిస్తోంది. ప్రస్తుతం టన్ను గెలల ధర రూ.20,680 పలుకుతోంది. ఎక్కువ ధర ఉండే తెలంగాణను పక్కకుతోసి, ఆంధ్రారైతులకు రూ.224 అదనపు ధర లభిస్తోంది. జిల్లాలో 1.50లక్షల ఎకరాల్లో ఈ పంట సాగులో ఉంది. ధర పెరగడంతో వేలాది కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

గెలల ధరలు ఎప్పుడూ తెలంగాణలో అధికంగా ఉండేవి. ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో-(ఓయుఆర్) వ్యత్యాసంతో ఆ రాష్ట్రంలో పలికినంతగా ఇక్కడ ధర పలకకపోయేది. దీంతో జిల్లాలోని సరిహద్దు మండలాల రైతులు, తెలంగాణ పరిశ్రమలకు తరలించేవారు. దీనిపై అక్కడి రైతాంగం ఆందోళన వ్యక్తం చేసేవారు. ఈ పరిణామాల నేపథ్యంలో ఏడాది ఆరంభంలోనే తెలంగాణను మించి ధర పలుకుతుండటంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. 2025-26లో 20.01% ఓయూఆర్‌ను ప్రభుత్వం ప్రకటించింది. దీంతో ధర పెరిగినట్లు ప్రభుత్వవర్గాలు తెలిపాయి. తెలంగాణలో ప్రస్తుతం రూ.20,456 ధర లభిస్తోంది. జిల్లాలో ప్రభుత్వం ఏర్పాటుచేసిన కర్మాగారం పెదవేగిలో ఉండగా, నవభారత్, గోద్రేజ్, పతంజలి కంపెనీల కర్మాగారాలు జంగారెడ్డిగూడెం, చింతలపూడి మండలం సీతానగరం ప్రాంతాల్లో ఉన్నాయి. 2025లో ఈ ధరలు 19,000-20,000 మధ్యలో ఊగిసలాడాయి. ఈ ఏడాది ఆరంభంలోనే ధర రూ.20,680 పలుకుతోంది. ఓయూఆర్ 20.01%గా ప్రకటించిన దరిమిలా ఇక నుంచి ధరలు ఇలాగే కొనసాగుతాయని ఆయిల్‌పామ్ వర్గాలు తెలిపాయి.

బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు అవకాశం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబా పులే-ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కన్వీనర్ సీహెచ్‌కే శైలజ తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో బాలికలకు నరసాపురం, గోపాలపురం (జంగారెడ్డిగూడెం వద్ద), ఏలూరులలో, బాలురకు సంబంధించి వేములదీవి (మత్స్యకార), పాలకొల్లు, తాడేపల్లిగూడెం, పెనుగొండ, కొవ్వూరులలో విద్యాలయాలు ఉన్నాయన్నారు. అయిదో తరగతి, ఇంటర్మీడియట్ తొలి ఏడాదిలో ప్రవేశాలకు, 6, 7, 8 తరగతుల్లో మిగిలిన ఉన్న సీట్ల భర్తీకి అర్హత పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్‌లైన్ ద్వారా మార్చి 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 98665 59627, 99595 51105 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)
(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

నవోదయ ప్రవేశ పరీక్ష నేడు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి శనివారం పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా మూడు కేంద్రాల్లో ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు తొమ్మిదో తరగతి, ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశ పరీక్ష ఉంటుంది. తొమ్మిదిలో ప్రవేశాలకు 639, ఇంటర్ తొలి ఏడాదిలో ప్రవేశాలకు 677 మంది హాజరు కానున్నారు. అడ్మిట్ కార్డులను http:///www.navodaya.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని డీఈవో వెంకట లక్ష్మమ్మ సూచించారు. పరీక్ష ప్రారంభమయ్యాక కేంద్రంలోకి ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఓఎంఆర్ పత్రం సరిచూసుకోవాలని.. నలుపు లేదా నీలం రంగు బాల్ పాయింట్ పెన్నుతో మాత్రమే బబుల్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఫోన్లు, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 94907 28768, 97048 12546 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని ఆమె పేర్కొన్నారు.

పీపీఏ సీఈవో ప్రాజెక్టు సందర్శన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు అథారిటీ ముఖ్యకార్యనిర్వహణాధికారి యోగేష్ పైథాంకార్ శనివారం ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నట్లు జలవనరుల శాఖాధికారులు తెలిపారు. ప్రాజెక్టు డ్యామ్ నిర్మాణ ప్రాంతం పరిశీలించిన అనంతరం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖాధికారులతో పనుల ప్రగతిపై సమీక్షిస్తారన్నారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

FLAT FOR SALE

Tadepalligudem Opp to Sai mander, Near DS Cheruvu, Sai Plaza, D.No: 4-12-9, Flat No: 202, 2B/R, Flat sale. Ph: 9866368163.

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

JOBS

ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.

WANTED
❖ DTP operator
❖ Receptionist (female) for
ADITYA SCHOOL
Near Bajaj Show-Room, Chivatam, TANUKU.
Send your resume to adctnku@aditya.ac.in
Ph: 9573746662

సెక్యూరిటీ గార్డ్స్, ASO పురుషులు కావలెను. గూడెంలో పని చేయుటకు అర్హత: ఇంటర్ ఆపైన, 12 గంటలు డ్యూటీ, జీతం 15000/-. ✆ 72880 04466

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

City హోం Hydవృద్ధులు పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. జీతం: 18to25K భో+వ ఫ్రీ. 9553684000/9966752121

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

SECURITY GUARDS

దువ్వ, తణుకు ఫ్యాక్టరీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు-16మంది కావలెను. జీతం: 16000/- 8గం॥ డ్యూటీ, W/H, PF & ESI. సంప్ర: ✆ 95818 58667.

TO LET

COMMERCIAL

ఏలూరు శ్రీరామ్‌నగర్ 7వ రోడ్ ఎదురుగా దేవి సూపర్‌బజార్ రోడ్డున G+3 బిల్డింగ్ 2100 sft (Each Floor) బ్యాంకులకు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలకు, హాస్టళ్ళు, పాఠశాలలకు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 94401 87995, 76808 32325.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

రోడ్డు నిబంధనలు పాటించండి

ధ్రువపత్రాలు అందుకున్న చోదకులతో షబ్బం తదితరులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: చోదకులు తప్పనిసరిగా రహదారి నిబంధనలు పాటించాలని జిల్లా ప్రజా రవాణాధికారి షేక్ షబ్బం సూచించారు. ఆర్టీసీలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్‌కు ఎంపికైన 15 మందికి 40 రోజులపాటు ఏలూరులో శిక్షణ తరగతులు నిర్వహించారు. శుక్రవారం ముగింపు కార్యక్రమం జరగ్గా.. చోదకులకు డీటీవో ధ్రువపత్రాలు అందజేశారు. ఏలూరు డిపో మేనేజరు బి.వాణి, సిబ్బంది పాల్గొన్నారు.

గ్రూప్-1 విజేతకు సన్మానం

మధుచరణ్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న ప్రతినిధులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: స్థానిక సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల పూర్వ విద్యార్థి కె.మధుచరణ్ ఇటీవల విడుదలైన గ్రూప్-1లో డీఎస్పీగా ఎంపికయ్యారు. సాధారణ కుటుంబానికి చెందిన ఆయన.. బీటెక్ పూర్తయ్యాక గ్రామ సచివాలయ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఆ విధులు నిర్వర్తిస్తూనే గ్రూప్-1 పరీక్షలకు సన్నద్ధమయ్యారు. తాజాగా డీఎస్పీగా ఎంపికవడంతో.. ఆయన్ను సీఆర్‌ఆర్ విద్యాసంస్థల యాజమాన్య కమిటీ సభ్యుడు కె.హరినారాయణ్‌ప్రసాద్, కరస్పాండెంట్ మల్లికార్జునరావు, ప్రధానాచార్యుడు కె.వెంకటేశ్వరరావు తదితరులు శుక్రవారం పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు.

మురుగు కదలక.. దుర్గంధం వీడక

ఏలూరు నగరం విజయలక్ష్మి థియేటర్ సమీప ఐటీఐ ఎదుట వద్ద మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. వాటిని నెలల తరబడి తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. దోమల బెడద సైతం విపరీతంగా ఉంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు నగరం

చేతికందే ఎత్తు.. నిర్లక్ష్యం నిలువెత్తు

నిడమర్రు మండలం పత్తేపురం నుంచి ఉంగుటూరు మండలం నారాయణపురానికి వెళ్లే మార్గంలో.. పంట కాలువ పక్కన విద్యుత్తు ఫ్యూజ్ పెట్టె ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. చేతికందే ఎత్తులో ఉండటంతో.. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

ఇళ్లలో పోగేసి.. దారంచున పడేసి

ఉంగుటూరు మండలం ఉప్పాకపాడులో పారిశుద్ధ్య సిబ్బంది ఇంటింటా సేకరించిన చెత్తాచెదారాన్ని జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డు అంచున పడేస్తున్నారు. వాటిని రోజుల తరబడి శుభ్రం చేయకపోవడంతో విద్యార్థులు ముక్కులు మూసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. - న్యూస్‌టుడే, ఉంగుటూరు

జారామా.. కాలువలో తేలామా!

నిడమర్రు మండలం పత్తేపురం నుంచి పెదనిండ్రకొలను వెళ్లే రోడ్డును ఇటీవల రూ.3 కోట్లతో అభివృద్ధి చేశారు. పంటకాలువ వంతెన సమీపంలో పంట కాలువ వెంబడి రహదారి నిర్మించారు. గతంలో రోడ్డుకు, కాలువకు మధ్య రక్షణ గోడ ఉండేది. దాన్ని తొలగించకపోవడంతో ప్రమాదకరంగా దర్శనమిస్తోంది. - న్యూస్‌టుడే, నిడమర్రు

ప్రారంభించి అయిదేళ్లు.. పూర్తికి ఎన్నేళ్లు

నిడమర్రు మండలం పెదనిండ్రకొలను గ్రామ ఆరోగ్య కేంద్రం నిర్మాణానికి అయిదేళ్ల కిందట శంకుస్థాపన చేశారు. అప్పట్లో సుమారు రూ.5 లక్షలు వెచ్చించి పునాదులు వేశారు. గుత్తేదారుకు బిల్లు చెల్లించకపోవడంతో పనులను అర్ధాంతరంగా ఆపేశారు. పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

మేమున్నాం.. మీకు తోడుగా..

10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? కొత్తూరు ఇందిరమ్మ కాలనీ ఫేజ్-2 శివారులో వీధి దీపాలు వెలగడం లేదు. సర్పాలు, విష పురుగులు వీధుల్లోకి వచ్చేస్తున్నాయి. పొద్దుపోయాక ఇంట్లో నుంచి బయటకు వచ్చేందుకు పిల్లలు, వృద్ధులు, మహిళలు భయపడుతున్నారు. - నారాయణరావు, స్థానికుడు

✔ సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తవి అమరుస్తాం. - పవన్, విద్యుత్ ఏఈ

దెందులూరు, న్యూస్‌టుడే: ? చాటపర్రులో పారిశుద్ధ్యం లోపించింది. దోమల బెడద ఎక్కువ ఉంటోంది.. రాత్రివేళ కంటిమీద కునుకు వేయలేక పోతున్నాం. - సుబ్బారావు, స్థానికుడు

✔ గ్రామంలో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. దోమల నివారణ మందులు పిచికారీ చేయిస్తాం. - వర్మ, పంచాయతీ కార్యదర్శి

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: ? క్రొవ్విడి ప్రధాన రహదారి వెంబడి మురుగు కాలువలు నిర్మించలేదు. ఫలితంగా మురుగు నీరంతా రోడ్డుపై ప్రవహిస్తోంది. దాంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి. - శ్రీనివాస్, స్థానికులు

✔ గ్రామంలో డ్రెయిన్ల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. సిబ్బందిని పంపి రోడ్డుపై మురుగు నిలవకుండా శుభ్రం చేయిస్తాం. - స్వామి, డిప్యూటీ ఎంపీడీవో

గడువు లేదాయె.. నమోదు కాదాయె!

అప్సడా రిజిస్ట్రేషన్లకు 10వ తేదీ ఆఖరు

30 శాతం మంది రైతులు దూరం

గణపవరం, న్యూస్‌టుడే: ఆక్వా రైతులు సాగు చేస్తున్న చెరువులకు అప్సడా(ఏపీఎస్‌డీఏ) అనుమతులను కూటమి ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ప్రతి చెరువుకూ విద్యుత్తు రాయితీ, ప్రభుత్వ పథకాలు పొందేందుకు అప్సడాను ప్రామాణికంగా చేసింది. 2020కి ముందు తీసుకున్న అనుమతులు చెల్లవని.. వాటి స్థానంలో కొత్తవి పొందాలని స్పష్టం చేసింది. ఇందుకు ఫిబ్రవరి 10 వరకు గడువు విధించింది. దీనిపై మత్స్యశాఖ సిబ్బంది విస్తృత ప్రచారం చేస్తున్నా.. 70 శాతానికి మించి నమోదు కాలేదు. మరో మూడ్రోజులు మాత్రమే సమయం ఉండటంతో.. ఆక్వా రైతులు ముందుకు రావాలని అధికారులు కోరుతున్నారు.

లాభాలెన్నో..: అప్సడా రిజిస్ట్రేషన్‌తో మత్స్య ఉత్పత్తుల ఎగుమతులకు సుగమమవుతుంది. ఎలాంటి అభ్యంతరాలు లేకుండా విదేశీ ఎగుమతులు చేసేందుకు వీలవుతుంది. భవిష్యత్తులో అప్సడా అనుమతులున్న చెరువులకు మాత్రమే విద్యుత్తు రాయితీ వర్తింపనుంది. ప్రకృతి విపత్తులతో నష్టం వాటిల్లినా.. బీమా, పరిహారం పొందాలన్నా రిజిస్ట్రేషన్ తప్పనిసరన్న నిబంధనను ప్రభుత్వం తీసుకొచ్చింది.

ఆక్వా చెరువులో తిరుగుతున్న విద్యుత్తు ఏరియేటర్లు

ఆక్వా సాగు వివరాలిలా (ఎకరాల్లో)

మండలం	విస్తీర్ణం	నమోదు
గణపవరం	7400	5800
నిడమర్రు	14000	9000
ఉంగుటూరు	5718	4303
భీమడోలు	10940	992

అవసరమైన పత్రాలు: రిజిస్ట్రేషన్‌కు భూమి హక్కు పత్రం, యజమాని ఆధార్, కౌలుకు తీసుకున్నట్లైతే లీజు ఒప్పందం, రూ.10 స్టాంప్ పేపర్‌పై అఫిడవిట్, ఎకరాకు రూ.వెయ్యి చొప్పున రుసుం చెల్లించాల్సి ఉంది. జిరాయితీ భూములు కాకుండా అసైన్డ్, దేవాదాయ భూములైతే సర్టిఫికెట్ ఆఫ్ కల్టివేషన్ ఏదైనా కాలం గడువుతో అందజేస్తారు. 'ఆక్వా కట్టు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో రైతులు మత్స్యశాఖ సిబ్బందిని సంప్రదిస్తే.. అక్కడికే వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి చేస్తాం. అవకాశాన్ని ఆక్వా సాగుదారులు సద్వినియోగం చేసుకోవాలి' అని గణపవరం మత్స్య శాఖాభివృద్ధి అధికారి శివరామకృష్ణ తెలిపారు.

అపరిచితులపై అప్రమత్తత అవసరం

మాట్లాడుతున్న రత్నప్రసాద్

దెందులూరు, న్యూస్‌టుడే: అపరిచిత వ్యక్తులపై బాలలు అప్రమత్తంగా ఉండాలని ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాద్ సూచించారు. గోపన్నపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో గుడ్ టచ్, బ్యాడ్ టచ్, బాల్య వివాహాల నిరోధంపై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. రత్నప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు చిన్నతనం నుంచే మంచిచెడు నేర్పించాలన్నారు. కిశోర బాలికలతో తల్లులు, ఉపాధ్యాయులు స్నేహంగా ఉంటూ, వారి సమస్యలు తెలుసుకోవాలని సూచించారు. బాలికలు తమ వ్యక్తిగత విషయాలను అపరిచితులతో పంచుకోకూడదన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండాలని, చదువుపై దృష్టి సారించాలని ఆయన కోరారు. మాస్టర్ ట్రైనర్ పి.రత్నరాజు, ఎంఈవో వరప్రసాద్, పారా లీగల్ వాలంటీర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి: డీఏవో

మట్టి నమూనాలను పరిశీలిస్తున్న హబీబ్‌బాషా తదితరులు

కొక్కిరపాడు(పెదపాడు), న్యూస్‌టుడే: రైతులు తమ సాగు వివరాలను ఈ-పంటలో తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్‌బాషా సూచించారు. కొక్కిరపాడులో ఈ-పంట నమోదును శుక్రవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈ-పంట నమోదుతో ప్రభుత్వ పథకాలు, పెట్టుబడి రాయితీ, పంటల బీమా, ప్రకృతి విపత్తుల సమయంలో నష్టపరిహారం తదితర ప్రయోజనాలు పొందవచ్చన్నారు. భూమి సర్వే నంబరు, విస్తీర్ణం, పంట రకం తదితరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. సమతౌల్య ఎరువుల వినియోగంతో దిగుబడులు పెంచుకోవచ్చని తెలిపారు. అంతకుముందు మట్టి నమూనా సేకరణ, రిజిస్ట్రేషన్‌పై అవగాహన కలిగించారు. మండల వ్యవసాయాధికారి షేక్ ఇమామ్‌ఖాసిం, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు

నిడమర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: బువ్వనపల్లి నుంచి ఎనికేపల్లి వెళ్లే మార్గంలోని చెత్తాచెదారాలను ఎట్టకేలకు శుభ్రం చేశారు. 'చెత్త.. తీయక చింత' శీర్షికన ఈ నెల 2న 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి ఎంపీడీవో విజయకుమారి స్పందించారు. పారిశుద్ధ్య సిబ్బందిని పంపి రోడ్డు అంచున పేరుకుపోయిన వ్యర్థాలను తొలగింపజేసి, బ్లీచింగ్ చల్లించారు.

ఇడా కార్యదర్శిగా సింహాచలం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ కార్యదర్శిగా పి.సింహాచలంను నియమిస్తూ శుక్రవారం రాత్రి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పోస్టింగ్ కోసం నిరీక్షిస్తున్న ఆయన్ను ఇడా కార్యదర్శిగా నియమిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది.

పల్లెల్లో అభివృద్ధి పరుగులు: ఎంపీ

ఎంపీ, ఎమ్మెల్యే, గన్నిలను సత్కరిస్తున్న నాయకులు

ఉంగుటూరు, నిడమర్రు గ్రామీణ- న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెలు అభివృద్ధి పథాన పరుగులు తీస్తున్నాయని ఎంపీ మహేశ్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు మండలం అక్కుపల్లిగోకవరం, కొత్తగూడెం, పందిరెడ్డిగూడెం, యర్రమళ్ల, నీలాద్రిపురం, చింతాయిగూడెం, నిడమర్రు మండలం అడవికొలనులో ఉపాధిహామీ నిధులు రూ.20 లక్షల చొప్పున రూ.1.40 కోట్లతో శ్మశానవాటికల అభివృద్ధి పనులను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, భాజపా నియోజకవర్గ కన్వీనర్ శరణాల మాలతీరాణితో శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఆయా గ్రామాల్లో అంబేడ్కర్, ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు ఎంపీ, ఎమ్మెల్యే, గన్నిలను కూటమి నాయకులు గజమాలతో సత్కరించి స్వాగతం పలికారు.

ప్రజా సంక్షేమానికి పట్టం: చింతమనేని

మహిళకు ఎల్‌వోసీ ఇస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పట్టం కడుతోందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. పెదవేగి మండలం దుగ్గిరాలలోని విడిది కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను పలు గ్రామాల ప్రజలు కలిశారు. తమ సమస్యలు పరిష్కరించాలంటూ అర్జీలు అందజేశారు. అనంతరం నియోజకవర్గంలోని 13 మందికి రూ.11.5 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి ఎల్‌వోసీలను పంపిణీ చేశారు. జిల్లా మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రాజాబాబు చింతమనేనిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమావేశమై మాట్లాడారు. నియోజకవర్గంలోని అధ్వాన రహదారులకు తక్షణమే మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ విషయంలో గుత్తేదారులు అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

గురుకులాల్లో ప్రవేశాలకు దరఖాస్తులు

పెదవేగి, న్యూస్‌టుడే: జ్యోతిరావు పులే సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల(ఆంగ్ల మాధ్యమం)లో అయిదో తరగతి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రధానాచార్యురాలు సలాది భాగ్యలక్ష్మి తెలిపారు. అర్హులైన బాలికలు మార్చి 4లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు అందజేయాలని.. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష ఉంటుందని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

కోకో రైతుల సమావేశం

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పెదవేగి మండలం విజయరాయిలోని గాంధీనగర్ సీతారామ కల్యాణ మండపంలో శనివారం మధ్యాహ్నం కోకో రైతుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏపీ కోకో రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొల్లు రామకృష్ణ, కె.శ్రీనివాస్ తెలిపారు. నేడు కోకో గింజల ధర తగ్గుదల, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమావేశంలో చర్చించనున్నట్లు చెప్పారు. కోకో రైతులు విధిగా హాజరై విజయవంతం చేయాలని వారు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పెదవేగి(పెదపాడు): ఆర్‌డీఎస్ఎస్ పనుల్లో భాగంగా పెదవేగి, గోపన్నపాలెం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ అంబేడ్కర్ తెలిపారు. గోపన్నపాలెం ఫీడర్‌కు తెల్లవారుజామున 4 నుంచి ఉదయం 9 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 6 గంటల వరకు రెండు విడతలుగా వ్యవసాయ విద్యుత్తు సరఫరా చేస్తామని గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

మెగా వైద్య శిబిరం

ఏలూరు గ్రామీణ: స్థానిక అశోక్ నగర్‌లోని శివగోపాల్ లునాని ఆడిటోరియంలో ఎంపీ మహేశ్‌కుమార్, ఎమ్మెల్యే బడేటి చంటి ఆధ్వర్యాన శనివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీ ఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్ శ్రీనివాస్, ఎన్.రామారావు తెలిపారు. ఆయా సేవలను నగర వాసులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అనుసంధానమా.. అంతులేని నిర్లక్ష్యమా!

ప్రమాదకరంగా రహదారులు

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: పదహారో నంబరు జాతీయ రహదారిని ఆరు వరసలుగా విస్తరించిన అధికారులు.. అనుసంధాన రోడ్ల నిర్మాణంలో మాత్రం ఉదాసీనత ప్రదర్శిస్తున్నారు. కొన్నిచోట్ల రోడ్లు నిర్మించినా.. తగిన వసతులు కల్పించలేదు. ఫలితంగా జాతీయ రహదారి సమీప గ్రామాల ప్రజలు ప్రమాదకరంగా రాకపోకలు సాగిస్తున్నారు. అనుసంధాన రోడ్ల వెంబడి మురుగు కాలువలు, నడక దారులు ఏర్పాటు చేసినా.. వాటి నిర్వహణను విస్మరించడంతో శిథిలావస్థకు చేరాయి.

పదహారో నంబరు జాతీయ రహదారి నుంచి పెదవేగి మండలం భోగాపురానికి వెళ్లే సర్వీసు రోడ్డు వెంబడి పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయిన దృశ్యమిది. నడక దారి సైతం దెబ్బతినడంతో.. జాతీయ రహదారిపై బస్సులు, ఆటోలు దిగి గ్రామానికెళ్లే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

నడక దారులు ఛిద్రం

అనుసంధాన రోడ్ల అంచున నిర్మించిన నడక దారులు ఛిద్రమయ్యాయి. వాటిపై నడవలేక కొందరు బాటసారులు రోడ్డుపైనే రాకపోకలు సాగిస్తున్నారు. దాంతో వెనకొచ్చే వాహనాలు ఢీకొని పలువురు మృత్యువాత పడిన ఘటనలు కోకొల్లలు. అధికారులు స్పందించి అనుసంధాన మార్గాలను అభివృద్ధి చేయడంతో పాటు పిచ్చిమొక్కలు తొలగించాలని, నడక దారులకు మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు. 'అనుసంధాన రోడ్లను పరిశీలిస్తాం. అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటాం' అని ఎన్‌హెచ్ఏఐ పీడీ ఆర్పీ సింగ్ తెలిపారు.

రోజూ వేల మంది..

దెందులూరు నియోజకవర్గంలోని కలపర్రు, వట్లూరు, భోగాపురం, అమ్మపాలెం, పినకడిమి, దుగ్గిరాల, సోమవరప్పాడు, దెందులూరు, సత్యనారాయణపురం తదితర గ్రామాల ప్రజలు అనుసంధాన మార్గాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. రోజూ రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు వేల మందికి అనుసంధాన రోడ్లే శరణ్యం. వీటి అంచుల్లో పిచ్చిమొక్కలు పెరిగిపోయి రోడ్డుపైకి వచ్చేస్తున్నాయి. రాత్రివేళ అంచుల్లో వెళ్లే వాహనదారులు, ప్రయాణికులు పిచ్చిమొక్కలు తగిలి అదుపు తప్పి పడిపోతున్నారు.

అంబికాదేవి ఆలయ వార్షికోత్సవం

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: సత్రంపాడు అంబికాదేవి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం నేత్రపర్వంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు, సంప్రోక్షణ చేశారు. అనంతరం పట్టువస్త్రాలు, ఆభరణాలు, విశేష పుష్పాలతో అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.

గంగానమ్మ సేవలో పద్మశ్రీ

ఏలూరు ఆధ్యాత్మికం: తంగెళ్లమూడిలో గంగానమ్మ జాతర నేత్రపర్వంగా కొనసాగుతోంది. మేడలో అమ్మవార్లను జడ్పీ ఛైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, ప్రసాద్ దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. వారికి కొలుపుల కమిటీ సభ్యులు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

కొనసాగుతున్న రామకోటి ఉత్సవాలు

ఏలూరు ఆధ్యాత్మికం: అగ్రహారంలో రామకోటి మహోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం ఉత్సవ పందిట్లో సౌందర్యలహరి, సుందరకాండ పారాయణాలు చేశారు.

బాలికలను వేధిస్తే కఠిన చర్యలు

పెదపాడు: మాట్లాడుతున్న అమీలుజమా

పెదపాడు, న్యూస్‌టుడే: బాలికలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో అమీలుజమా హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో ఐసీడీఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలకు శుక్రవారం శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రాలకొచ్చే పిల్లలకు పోషకాహారం అందజేయాలన్నారు. ఎంఈవో నరసింహమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

గుండుగొలను(భీమడోలు): బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని వైద్యాధికారిణి పి.శరణ్య అన్నారు. బాల్య వివాహ విముక్తి ప్రచార ఉద్యమంలో భాగంగా ప్రచార రథం శుక్రవారం గుండుగొలనుకు చేరుకుంది. ఈ సందర్భంగా బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు.

రెడ్‌క్రాస్ సేవలు అభినందనీయం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలోని రెడ్‌క్రాస్ కార్యాలయంలో శుక్రవారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సమావేశం నిర్వహించారు. డీఆర్వో వి.విశ్వేశ్వరరావు అధ్యక్షత వహించారు. గతేడాది కార్యకలాపాల నివేదిక, ఆర్థిక లెక్కలు, భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికలపై చర్చించారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి గురజాడ శ్రీకాంత్‌ను ఆడిటర్‌గా నియమించారు. విశ్వేశ్వరరావు మాట్లాడుతూ.. రెడ్‌క్రాస్ సొసైటీ తలసీమియా, సికిల్‌సెల్, అనీమియా రోగులకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. సొసైటీ సేవలను మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. సొసైటీ అధ్యక్షుడు ఎంబీఎస్వీ ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు.

తప్పులు ప్రశ్నిస్తే చిత్రహింసలా?

నిరసన తెలుపుతున్న నాయకులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: తిరుపతి సమీప ఓ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న తప్పులను ప్రశ్నించిన విద్యార్థి సంఘాల నాయకులను అపహరించి చిత్రహింసలకు గురిచేయడం దారుణమని విద్యార్థి, యువజన సంఘాల నాయకులు మండిపడ్డారు. స్థానిక పాత బస్టాండ్ కూడలిలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ ఆధ్వర్యాన శుక్రవారం నిరసన చేపట్టారు. వారు మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయంలో విద్యార్థుల నుంచి అదనంగా వసూలు చేసిన సొమ్మును తిరిగి ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు కె.లెనిన్, కె.నాని, డి.శివ తదితరులు పాల్గొన్నారు. సీఐటీయూ, బీకేఎంయూ, సీపీఎం నాయకులు ప్రసాద్, గోపి, బి.వెంకటేశ్వరరావు తదితరులు మద్దతు ప్రకటించారు.

లెక్కగట్టేలా.. చిక్కువీడేలా

భీమడోలు, న్యూస్‌టుడే: స్వయం సహాయక సంఘాల ద్వారా ప్రభుత్వం బ్యాంకు లింకేజీ రుణాలను మంజూరు చేస్తోంది. వాటితో చిన్న వ్యాపారాలు, కుటీర పరిశ్రమలు నిర్వహిస్తూ మహిళలు కుటుంబాలకు ఆర్థికంగా అండగా ఉంటున్నారు. ఆర్థిక లావాదేవీల నిర్వహణలో పొరపాట్లు, అవకతవకలు జరుగుతుండటంతో మహిళలు నష్టపోతున్నారు. దీన్ని నివారించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ప్రత్యేక యాప్: డ్వాక్రా మహిళలు పొదుపు, బ్యాంకు రుణాల చెల్లింపు వంటి ఆర్థిక లావాదేవీలు పారదర్శకంగా నిర్వహించేందుకు 'మన డబ్బులు-మన లెక్కలు' యాప్‌ను రూపొందించింది. ప్రతి సభ్యురాలికి ఒక సంఖ్యను కేటాయించి అప్పు, పొదుపు వివరాలను తెలుసుకునే ఏర్పాటు చేసింది. దీంతో నగదు లావాదేవీల్లో చేతి వాటాలు, వసూళ్లలో మోసాలు, రుణాల పంపిణీలో అక్రమాలు నివారించవచ్చు.

మండలం	సంఘాలు	వీవోలు	సీఆర్పీలు	ఈ-నారీ
భీమడోలు	1,695	45	72	166
ఉంగుటూరు	1,928	54	90	193
నిడమర్రు	1,164	34	54	117
గణపవరం	1,397	46	74	140

ఈ-నారీ: డ్వాక్రా వ్యవస్థలో అవకతవకలు, లోపాలను సరి చేస్తూ 'ఈ-నారీ' ని అందుబాటులోకి తీసుకువచ్చారు. పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉంటూ పదో తరగతి చదివిన మహిళను 'ఈ-నారీ'గా నియమించారు. ఒక మహిళ పది సంఘాలను పర్యవేక్షిస్తారు. ప్రతి నెలా 1 నుంచి 10 వరకు తమ పరిధిలోని డ్వాక్రా సంఘాలతో సమావేశమవుతారు. ప్రభుత్వ పథకాలను వివరించి వాటిని వినియోగించుకునే అవకాశాలను వివరిస్తారు. లావాదేవీల్లో లోపాలు లేకుండా చూసి కంప్యూటర్‌లో నమోదు చేస్తారు.

పథకాల సద్వినియోగం: ప్రభుత్వం, సెర్ప్ పథకాలు విజయవంతమయ్యేలా ఈ-నారీ వ్యవస్థ ఉపయోగపడుతుంది. ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలు జరగకుండా చూడటంలో వీరి పాత్ర కీలకం. - రత్నకుమారి, ఏపీఎం, భీమడోలు

నేర రహిత సమాజాన్ని నిర్మిద్దాం

దెందులూరు, న్యూస్‌టుడే: నేర రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునివ్వాలని పెదవేగి సీఐ రాజశేఖర్ సూచించారు. అలుగులగూడెంలో శుక్రవారం రాత్రి ఎస్సై శివాజీతో కలిసి ఆయన పర్యటించారు. గ్రామస్థులకు నూతన చట్టాలు, సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. యువత వ్యసనాలకు దూరంగా ఉండాలని పేర్కొన్నారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	మన శంకర వరప్రసాద్ గారు
అంబిక మినీ	జగన్నాథ్
సాయి బాలాజీ	హానీ
బాలాజీ	ఆపరేషన్ పద్మ
సత్యనారాయణ 1	అనగనగా ఒక రాజు
సత్యనారాయణ 2	యుఫోరియా
సత్యనారాయణ 3	విత్ లవ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	సుమతీ శతకం
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	నారీ నారీ నడుమ మురారి
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	భర్త మహాశయులకు విజ్ఞప్తి
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	అనగనగా ఒక రాజు

నిధుల దుర్వినియోగంపై కేసు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు గో సంరక్షణ సమితి నిధుల దుర్వినియోగం చేశారన్న ఫిర్యాదు మేరకు అకౌంటెంట్ వి.ప్రభాకర్, కార్యాలయ ఇన్‌ఛార్జి రామశెట్టి సుధారమాపై సమితి కార్యదర్శి మురళీకృష్ణ ఫిర్యాదు చేశారు. ఈ మేరకు రెండో పట్టణ పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. 2020 ఏప్రిల్ నుంచి సొసైటీ రికార్డులు, రసీదులు ఇవ్వాలని కోరినా స్పందించలేదని.. గతేడాది సెప్టెంబరులో నిర్వహించిన ఆడిట్‌లో రూ.7,74,705 వ్యత్యాసం వచ్చిందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రాగి తీగల చోరీపై.. పెదవేగి(పెదపాడు): పెదవేగి మండలం గార్లమడుగులో ఈ నెల 4న గుర్తుతెలియని వ్యక్తులు విద్యుత్తు నియంత్రికను ధ్వంసం చేసి.. అందులోని రాగి తీగను చోరీ చేశారు. విద్యుత్తు ఏఈ ఎస్.ఎన్.ఆచార్యులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఏఎస్సై నూలు లక్ష్మీనారాయణ తెలిపారు.

అయిదేళ్లు నిండిన పిల్లలంతా బడిలోనే

భీమడోలు, న్యూస్‌టుడే: అయిదేళ్లు నిండిన పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎంఈవో-1 ఇ.శ్రీనివాసరావు సూచించారు. సూరప్పగూడెం పంచాయతీ జె.ఎం.ఎం.పురం ప్రాథమిక పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. ఆయన విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ నెల 9 నుంచి నిర్వహించనున్న ఎఫ్ఏ4 పరీక్షల సన్నద్ధతపై ఆరా తీశారు. మధ్యాహ్న భోజన పథకం అమలును తనిఖీ చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు కె.రఘురామరాజు, మండే సుధాకర్ ఉన్నారు.

అధ్వానంగా అంబేడ్కర్ ఉద్యానం

ఆనందం లేక.. ఆహ్లాదం పంచక!


డీఈవో కార్యాలయ ఆవరణలో దెబ్బతిన్న సర్వేపల్లి విగ్రహం

ఏలూరు జిల్లా విద్యా శాఖ కార్యాలయ ప్రాంగణంలో రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ పేరిట ఉద్యానం ఏర్పాటు చేశారు. వివిధ పనుల నిమిత్తం జిల్లా నలుమూలల నుంచి డీఈవో కార్యాలయానికొచ్చే ఉపాధ్యాయులు ఇక్కడ సేదదీరేవారు. తదనుగుణంగా వివిధ రకాల పూల మొక్కలు, జాతీయ నాయకుల విగ్రహాలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం వాటి నిర్వహణను అధికారులు విస్మరించడంతో.. ఉద్యానం అపరిశుభ్రంగా మారింది. బల్లలు శిథిలమయ్యాయి. పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయి సర్పాలకు నిలయంగా మారింది. అధికారులు స్పందించి ఉద్యానాన్ని బాగు చేయించాలని పలువురు ఉపాధ్యాయులు, సిబ్బంది విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, ఏలూరు

ఫ్లెక్సీల చించివేత

భీమడోలు, న్యూస్‌టుడే: పోలసానిపల్లిలో సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ.. సర్పంచి షేక్ రహీమాబేగం హసీనా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను గుర్తు తెలియని వ్యక్తులు చింపేశారు. దాంతో గ్రామంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఫ్లెక్సీలు చించిన వారిపై చర్యలు తీసుకోవాలని సర్పంచి శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కళ్లజోళ్ల పంపిణీ

భీమడోలు, న్యూస్‌టుడే: జాతీయ అంధత్వ నివారణలో భాగంగా స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలోని సుమారు 47 మంది విద్యార్థులకు గుండుగొలను పీహెచ్‌సీ సిబ్బంది శుక్రవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయిని పద్మజ, కంటి పరీక్షల నిపుణులు వెంకటరెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

దేవదాయ ధర్మదాయ శాఖ

షాపు లైసెన్సునకు టెండరు-కం-బహిరంగ వేలం ప్రకటన

ఏలూరు జిల్లా, ఏలూరు మండలం, ఏలూరు నగరం, గన్‌బజారులో గల శ్రీ తలాటం పట్టయ్య సుబేదార్ సత్రం తాలూకు D.No. 19-1-38 లో 800 చ॥గ॥ల విస్తీర్ణంలో గల షాపు నెం.1 నందు వ్యాపారం చేసుకొను లైసెన్సు హక్కు నిమిత్తం 3 సంవత్సరముల కాలమునకు అనగా అప్పగించిన నాటి నుండి ఇచ్చుటకు గాను ది. 19-02-2026న సాయంత్రం 4-00 గంటల నుండి సదరు షాపు వద్ద దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షమున బహిరంగ వేలం పాట నిర్వహించబడును. కావున ఆసక్తి గలవారు పాట సమయంలో వారి ఆధార్ కార్డు ఇచ్చి రూ. 30,000/-లు ధరావతు చెల్లించి పాటలో పాల్గొనవలసినదిగా కోరుచున్నాము.

పాట షరతులు: టెండర్లు దాఖలు చేయువారు తమ బిడ్ వివరములు మరియు చిరునామాతో ధరావతు సొమ్ము సత్రం పేరున డి.డి. రూపేణా జతపరచి సీల్డు కవరు ది. 19-02-2026న మధ్యాహ్నం 2 గం.లలోపు ఈ దిగువ చిరునామాకు చేరునట్లు పంపవలయును. మిగిలిన నియమ నిబంధనల గురించి కార్యాలయం పని చేయు వేళలలో ఈ క్రింది అడ్రస్సు వారిని సంప్రదించగలరు.

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ తలాటం పట్టయ్య సుబేదార్ సత్రం, గన్‌బజారు, ఏలూరు
స్థలం: ఏలూరు C/o శ్రీ రంగ్రేజుల మఠం అనే శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము,
తేది: 06-02-2026 మెయిన్ బజారు, ఏలూరు-1, సెల్: 99481 66689

(c) eenadu

పోలవరం
•పోలవరం •చింతలపూడి

పీహెచ్‌సీకి వైద్య పరికరాలు అందజేత

పోలవరం, న్యూస్‌టుడే: స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అమరావతి సర్కిల్ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా పోలవరం మండలం ఎల్ఎన్డీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి రూ.5లక్షల విలువైన వైద్య పరికరాలు శుక్రవారం అందజేసినట్లు వైద్యాధికారి కె.నిఖిల్ తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన ప్రాథమిక వైద్యసేవలు అందుబాటులోకి తీసుకురావడానికి ప్రసవాల గదిలో బల్ల, ఈసీజీ, నెబ్యూలైజర్లు, పుట్టిన పిల్లలకు అత్యవసర పరిస్థితుల్లో వినియోగించే పరికరాలను అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు ఉద్యోగులను వైద్య సిబ్బందితో పాటు గ్రామస్థులు అభినందించారు.

రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు ఎంపిక

టి.నరసాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలకు మక్కినవారిగూడెం ఉన్నత పాఠశాలలో చదివే యర్రంశెట్టి అనూరుతేజ, నీలగిరి జగన్ వెంకటనాగసాయి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ నెల 1న ఆంధ్ర చెస్ ఆధ్వర్యంలో వి కింగ్స్ చెస్ అకాడమీ చింతలపూడి బ్రహ్మం పాఠశాలలో నిర్వహించిన ఇన్విటేషనల్ చెస్ టోర్నమెంటు 2026 పోటీల్లో విజయం సాధించి, రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఆ విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు శుక్రవారం అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

నేత్రపర్వంగా గ్రామోత్సవం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: తిరు నక్షత్రం సందర్భంగా ద్వారకాతిరుమల శ్రీవారి గ్రామోత్సవం శుక్రవారం నేత్రపర్వంగా జరిగింది. తొలుత స్వామి, అమ్మవార్లను తొళక్కం వాహనంపై కొలువుదీర్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామికి హారతి ఇచ్చి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు.

శ్రీవారి సేవలో అభిషేక్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: గోకులతిరుమల పారిజాతగిరి వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ వి.అభిషేక్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు పూర్ణకుంభంతో ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామికి ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం శ్రీవేంకటేశ్వర లెమన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులుగా పెనుమర్తి సురేశ్‌బాబు, రాజనాల రవికిరణ్ ఎన్నికయ్యారు. ఈ మేరకు స్థానిక మార్కెట్ యార్డు ఆవరణలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పలువురు వక్తలు మాట్లాడుతూ... 2026-27 సంవత్సరానికి నూతన కార్యవర్గం ఎన్నిక జరిగిందని.. నియమితులైన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. నూతన అధ్యక్షుడు పెనుమర్తి సురేశ్‌బాబు ఆర్థిక సహాయంతో హమాలీ కూలీలకు వస్త్రాలు అందించారు.

సభ్యులను అభినందిస్తున్న ప్రముఖులు

రీ సర్వే తుది జాబితా ప్రచురణపై గ్రామసభ

చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం మండల తహసీల్దార్ గజేంద్రమల్లప్ప ఆధ్వర్యంలో లింగపాలెం మండలం పుప్పాలలో రీసర్వే తుది జాబితా ప్రచురణపై శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల భూమి విస్తీర్ణం, పేర్లు తదితర వివరాలను చదివి వినిపించారు. రైతుల అభ్యంతరాలను తెలుసుకున్నారు. సమావేశంలో రీసర్వే డీటీ నాగబాబు పాల్గొన్నారు.

నూతన చట్టంతో అన్యాయం: సీపీఎం

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధి హామీ నూతన చట్టాన్ని ప్రభుత్వం తెచ్చి ప్రజలకు అన్యాయం చేస్తోందని జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి పి.రామకృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, మడివి దుర్గారావు, ధర్ముల రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

అదే.. మా విజయ రహస్యం

గతేడాది పది పరీక్షల్లో రాణించిన విద్యార్థులు

వేలేరుపాడు గ్రామీణ, న్యూస్‌టుడే: వారంతా సాధారణ, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసించారు. అయితేనేం.. గతేడాది జరిగిన పదో తరగతి పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి మండల మొదటి స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా తమ విజయ రహస్యాలను ప్రస్తుతం పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులతో పంచుకుంటున్నారు. వారు పాటించిన సూత్రాలు, మెళకువలు ఇలా తెలియజేశారు.

వచ్చిన వాటినే ముందు రాయండి

గణితం, భౌతిక శాస్త్రం సబ్జెక్టులపై ఎక్కువ సాధన చేశా. పాఠశాలలో నిర్వహించిన పరీక్షల్లో మంచి మార్కులు తెచ్చుకునేదాన్ని. అదే స్ఫూర్తితో పబ్లిక్ పరీక్షలకు సిద్ధమయ్యా. ఉపాధ్యాయుల సూచనల మేరకు పరీక్షల్లో మంచి ప్రదర్శనతో మార్కులొచ్చాయి. వచ్చిన ప్రశ్నలకు ముందుగా సమాధానం రాయడం మంచిది. గాబరా పడొద్దు.

-సీహెచ్ సూర్యదీప్తి, మార్కులు-586, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, కామవరపుకోట

ఒత్తిడిని అధిగమించాలి

ఎక్కువగా ప్రధాన సబ్జెక్టులపై దృష్టి సారించా. తెలుగు, ఆంగ్లం, హిందీలో వ్యాకరణం నేర్చుకోవడంతో సులభంగా రాయగలిగా. పాఠ్య పుస్తకాలపై ఎక్కువగా దృష్టి సారించేదాన్ని. గ్రాండ్ టెస్టుల్లో వచ్చిన తప్పులు సరిచేసుకుంటూ పరీక్షకు సిద్ధమవ్వడంతో ఒత్తిడి లేకుండా పబ్లిక్ పరీక్షలు రాయగలిగా. బుక్‌లెట్‌లో ఇచ్చిన సూచనలు పాటించాలి.

-కట్టా లావణ్య, మార్కులు-579, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, బుట్టాయగూడెం

అవగాహన.. పునఃశ్చరణ

వంద రోజుల ప్రణాళిక ఎంతో ఉపయోగపడింది. చక్కటి ప్రణాళికతో విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే సమయాన్ని సద్వినియోగం చేసుకున్నాను. ప్రతి విషయంపై పూర్తి అవగాహన పెంచుకుని, పునఃశ్చరణ చేశాను. ప్రతి సబ్జెక్టుకు సంబంధించి పాఠ్య పుస్తకాల్లో అంశాలపై సంపూర్ణ అవగాహన పెంపొందించుకోవడంతో రాణించా. ప్రతి ప్రశ్ననూ క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవాలి. పరిధి మేరకు వివరణలతో కూడిన సమాధానాలు స్పష్టంగా రాయడం మంచిది.

-కె.తన్మయి, మార్కులు-562, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, గూటాల

తప్పులు పునరావృతం కానివ్వద్దు

సెల్ఫ్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు ఎక్కువగా సాధన చేశా. అవి ఎక్కువ మార్కుల సాధనకు ఉపయోగపడ్డాయి. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పేది శ్రద్ధగా విని, ఏ రోజుకారోజు చదువుకునేవాడిని. ఎలాంటి సందేహాలు వచ్చినా ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకునేవాడ్ని. పాఠ్య పుస్తకాలను ఎక్కువగా చదివా. చేసిన తప్పులను ఎప్పటికప్పుడు సరిదిద్దుకోవాలి. వాటిని పునరావృతం కానివ్వకుండా చూసుకుంటే ఇబ్బంది ఉండదు.

-రంపరెడ్డి హర్షవర్ధన్, మార్కులు-549, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల, వేలేరుపాడు

10 AM to 1 PM మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: ? చింతలపూడి పట్టణం బోసు బొమ్మ కూడలి, గురుభట్లగూడెం రోడ్డులో ద్విచక్ర వాహనాలు రహదారిపైనే నిలుపుతుండటంతో సాయంత్రం వేళల్లో రద్దీగా మారి ఇబ్బంది పడుతున్నాం. **- ప్రసాద్‌బాబు, వ్యాపారుడు**

✔ రద్దీని క్రమబద్ధీకరించి సమస్య లేకుండా చూస్తాం. **-సతీశ్‌కుమార్, ఎస్సై**

? చింతలపూడిలో విద్యుత్తు స్తంభాలకు వివిధ రకాల ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. అవి గాలికి ఎగురుతూ వాహనాలకు ఇబ్బందిగా ప్రమాదకరంగా మారుతున్నాయి. **-ఇమ్మానుయేలు, సామాజిక కార్యకర్త**

✔ అనుమతులు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే చర్యలు తీసుకుంటాం. **- రాంబాబు, నగర పంచాయతీ కమిషనర్**

చింతలపూడి, న్యూస్‌టుడే: ? పట్టణంలోని అంబేడ్కర్‌నగర్‌లో డ్రైనేజీలు శుభ్రం చేయకపోవడంతో దోమలు వృద్ధి చెంది పిచ్చిమొక్కలు మొలిచాయి. డ్రైనేజీలను శుభ్రం చేయించాలి. **-చిన్నప్ప, అంబేడ్కర్‌నగర్**

✔ చర్యలు తీసుకుంటాం. **- అంబటి రాంబాబు, కమిషనర్**

? ప్రగడవరం రామాలయం సమీపంలో ఇళ్లలో వాడిన మురుగు నీరు రహదారుల పక్కనే నిలుస్తోంది. **- చందు, ప్రగడవరం**

✔ డ్రైనేజీలను శుభ్రం చేసి మురుగు నీరు సక్రమంగా పారేలా చూస్తాం. **- అప్పాజీ, పంచాయతీ కార్యదర్శి**

టి.నరసాపురం, న్యూస్‌టుడే: ? మా గ్రామం నుంచి బొర్రంపాలెం చేరే ఆర్‌అండ్‌బీ రహదారి ఛిద్రంగా మారింది. దానిపై వాహన రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **-వెంకటేశ్వరరావు, వెలగపాడు**

✔ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే రహదారి పనులు ప్రారంభిస్తాం. **- సుందరరావు, ఆర్‌అండ్‌బీ ఏఈ**

కొయ్యలగూడెం, న్యూస్‌టుడే: ? కొయ్యలగూడెంలోని బాలుర ఉన్నత పాఠశాల వెనుక రహదారి వద్ద చెత్త పేరుకుపోయింది. రోజుల తరబడి చెత్తను తొలగించడం లేదు. **-ఎస్.రామకృష్ణ, స్థానికుడు**

✔ చెత్త లేకుండా చర్యలు తీసుకుంటాం. **-కె.కిరణ్‌కుమార్, ఎంపీడీవో**

రైతులందరికీ శాశ్వత భూ హక్కు: ఎమ్మెల్యే

టి.నరసాపురం, న్యూస్‌టుడే: భూ తగాదాలు తలెత్తకుండా శాశ్వత భూహక్కుతో రైతులకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తెలిపారు. తెడ్లం పంచాయతీలో రీసర్వే నిర్వహించిన కృష్ణాపురం పాలెం రైతులకు శుక్రవారం ఆయన పట్టాదారు పాసు పుస్తకాలను అందజేశారు. అనంతరం మాట్లాడుతూ.. రైతుల భూములను రక్షించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమన్నారు. మండలంలోని భూ సమస్యలు పరిష్కరించి అర్హులైన పేదలకు భూపంపిణీ జరిగేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శులు జయవరపు శ్రీరామమూర్తి, శీలం వెంకటేశ్వరరావు, మండల అధ్యక్షుడు నాయుడు రామకృష్ణ గౌడ్, జనసేన మండలాధ్యక్షుడు అడపా నాగరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు బొంతు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్న బాలరాజు

ఎన్డీపీ మద్యం రవాణాపై నిఘా

రికార్డులు పరిశీలిస్తున్న నాగప్రభుకుమార్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఎన్డీపీ మద్యం రవాణాపై సిబ్బంది నిఘా ఉంచాలని ప్రొహిబిషన్, ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ కేవీ నాగప్రభుకుమార్ అన్నారు. జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్‌ను ఆయన శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం జీలుగుమిల్లి సమీపంలోని తెలంగాణ-ఆంధ్ర సరిహద్దులో గల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ చెక్‌పోస్టును నాగప్రభుకుమార్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనుబాబు, ఎస్సై సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధితో భరోసా

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: పేద కుటుంబాల వారు మెరుగైన వైద్యం పొందేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ట్రైకార్ ఛైర్మన్, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ బొరగం శ్రీనివాసులు అన్నారు. బుట్టాయగూడెం మండలం బూసరాజుపల్లిలోని నియోజకవర్గ క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను లబ్ధిదారులకు శుక్రవారం అందజేశారు. పదిమంది లబ్ధిదారులకు రూ.8,16,555 మంజూరైనట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం ప్రజా సమస్యలపై వినతులు స్వీకరించారు.

చెక్కు అందజేస్తున్న శ్రీనివాసులు

దరఖాస్తుల ఆహ్వానం

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల, కళాశాలకు సంబంధించి 2026-27 విద్యా సంవత్సరానికి గానూ 5వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ (ఎంఈసీ, సీఈసీ గ్రూపుల్లో) వరకు ప్రవేశానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ టి.గంగాభవాని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 5వ తరగతికి 80 సీట్లు, ఇంటర్మీడియట్‌కు 80 సీట్లు ఖాళీలు ఉన్నాయని, ఆసక్తిగల విద్యార్థులు ఈనెల 19లోగా ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 22 మంది బాలికలకు కళ్లజోళ్లను అందజేశారు. మండల విద్యాధికారులు జె.సురేశ్‌బాబు, సీహెచ్.వెంకటేశ్వరరావు కళ్లద్దాల పంపిణీని ప్రారంభించారు. జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో గుర్తించిన దృష్టిలోపం గల బాలలకు కళ్లద్దాలను అందజేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నేత్ర వైద్యుడు సీహెచ్.చక్రవర్తి తెలిపారు. టి.నరసాపురం మండలంలో 378 మంది పిల్లలకు కళ్లద్దాలను అందజేశామన్నారు.

నేడు మెగా వైద్య శిబిరం

కుక్కునూరు, న్యూస్‌టుడే: కుక్కునూరు పోలీసుల ఆధ్వర్యంలో శనివారం చీరవల్లి పాఠశాలలో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఎస్సై రాజారెడ్డి తెలిపారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 వరకు ఈ శిబిరం ఉంటుందన్నారు. ప్రసూతి, జనరల్ మెడిసిన్, ఎముకలు, కీళ్లు, చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధులు, కార్డియాలజీ, గైనకాలజీ, నేత్ర వైద్య నిపుణులు అందుబాటులో ఉంటారన్నారు.

అనుకున్న సమయానికి.. అన్నీ చేసేలా..

పట్టిసీమలో టికెట్ కౌంటర్ల కోసం వేస్తున్న పందిరి

పట్టిసీమ వద్ద అఖండ గోదావరి మధ్యలోని భద్రకాళీ సమేత వీరేశ్వరస్వామి ఆలయంలో మరో వారం రోజుల్లో ప్రారంభమయ్యే మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఇసుక తిన్నెలపై చలువ పందిళ్లు, మహిళలు దుస్తులు మార్చుకునే గదులు, మరుగుదొడ్ల నిర్మాణ పనులు చేస్తున్నారు. పట్టిసీమ రివర్ ఇన్ సమీపంలో టికెట్ల కౌంటర్ల కోసం పందిళ్లు వేయడంతో పాటు భక్తులు గట్టు దిగి.. ఎక్కే మార్గానికి రెండు వైపులా తడికలు కట్టారు. ప్రధానంగా గోదావరిపై భక్తులు రాకపోకలకు వీలుగా కొంతమేర ఇసుకతో గట్టు వేసి ఇరువైపులా తడికలు కట్టారు. మిగిలిన ఖాళీలో ఆరు పంట్లు గట్టుతో అనుసంధానం చేయాల్సి ఉంది. **-న్యూస్‌టుడే, పోలవరం**

నాణ్యమైన పొగాకు పండించాలి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఉత్తమ యాజమాన్య పద్ధతులను అవలంబించి నాణ్యమైన పొగాకును పండించాలని పొగాకు బోర్డు ఆర్ఎం జీఎల్కే ప్రసాద్ అన్నారు. జంగారెడ్డిగూడెంలోని రెండు పొగాకు వేలం కేంద్రాల పరిధిలోని తాడువాయి, చల్లవారిగూడెం, మంగిశెట్టిగూడెం, బుట్టాయగూడెం, మార్కండేయపురం, సూరపవారిగూడెం గ్రామాల్లో పొగాకు పంటలను రైతు మిత్ర బృందం శుక్రవారం పరిశీలించింది. ఈ మేరకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎన్ఐఆర్సీఏ శాస్త్రవేత్త డా.వెంకటేశన్ సిబ్బంది పాల్గొన్నారు.

తోటను పరిశీలిస్తున్న బృందం

'అమెరికాతో వాణిజ్య ఒప్పందం రద్దు చేయాలి'

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మన వ్యవసాయాన్ని దెబ్బతీసి రైతులకు తీవ్రంగా నష్టం కలిగించే అమెరికాతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఎం.నాగులపల్లిలోని పాల కేంద్రం వద్ద పాడి, మొక్కజొన్న రైతులు శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ట్రంప్, మోదీ దిష్టి బొమ్మలను దహనం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని రద్దు చేయాలని నినాదాలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్, జిల్లా అధ్యక్షుడు కట్టా భాస్కరరావు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో ఫ్రీ ట్రేడ్ ఒప్పందం చేసుకుందన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధమైంది. మంటలు చెలరేగడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన ద్వారకాతిరుమల మండలం తిమ్మాపురంలో గురువారం అర్ధరాత్రి జరిగింది. గ్రామానికి చెందిన మనెల్లి యేసుపాదం కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రాత్రి ఇంట్లో నిద్రిస్తుండగా.. షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కసారిగా ఉలిక్కి పడి లేచి బయటకు పరుగులు తీశారు. యేసుపాదం మంటలను అదుపు చేసే క్రమంలో ఇంటి హాల్లో ఉండిపోయాడు. దీంతో అతని కుమారుడు ఉదయ్ కిరణ్ చొరవ చూపి తండ్రిని బయటకు తీసుకొచ్చారు. ఈ క్రమంలో ఉదయ్ కిరణ్‌కు గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇల్లు పూర్తిగా కాలిపోయింది. బాధితులకు మాదిగ కుల సంఘ సభ్యులు రూ.15వేలు ఆర్థిక సాయం అందించారు. అలాగే ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు ఆదేశాల మేరకు తెదేపా రాజమహేంద్రవరం పార్లమెంట్ అధికార ప్రతినిధి ఏపూరి దాలయ్య, ఎంపీటీసీ సభ్యుడు కొయ్యలమూడి వెంకట సరిత, తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు గంటా శ్రీనివాసరావు బాధితులను పరామర్శించారు. ప్రభుత్వం ద్వారా పక్కా ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చి కొంత ఆర్థిక సాయం అందించారు.

రేషన్ బియ్యం స్వాధీనం

చింతలపూడి, న్యూస్‌టుడే: కంచనగూడెంలో ఆటోలో అక్రమంగా తరలిస్తున్న మూడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని రెవెన్యూ, పౌరసరఫరాల శాఖాధికారులు శుక్రవారం దాడి చేసి పట్టుకున్నారు. ఈ బియ్యం ఎక్కడి నుంచి ఎక్కడికి తీసుకు వెళ్తున్నారో విచారణ చేస్తున్నామని పౌరసరఫరాలశాఖ డీటీ దుర్గాప్రసాద్ తెలిపారు.

ఆరుబయటే వండాలి.. పాఠశాలలోనే ఉండాలి

గురుకులంలో వీడని సమస్యలు

అసంపూర్తిగా వసతిగృహ భవనం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: చింతలపూడి అంబేడ్కర్ బాలుర గురుకుల వసతిగృహంలో సమస్యలు వెంటాడుతున్నాయి. 80మంది విద్యార్థులతో మొదలైన పాఠశాలలో ప్రస్తుతం 500 మంది విద్యార్థులు వసతి పొందుతూ చదువుతున్నారు. 2014లో భవన నిర్మాణాలకు రూ.8.95 కోట్ల నిధులతో 80 శాతం పనులు పూర్తి చేశారు. వైకాపా హయాంలో పనులు పూర్తిగా ఆగిపోయాయి. ఎన్నికల ముందు హడావుడిగా పాఠశాల భవనం పూర్తిచేసి విద్యార్థులను అక్కడికి తరలించారు. వంటశాల, వసతిగృహ భవనం పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో పాఠశాల భవనంలోనే విద్యార్థులు చదువుతూ వసతి పొందుతున్నారు.

శిథిలమవుతున్న భవనాలు...

2014లో మొదలుపెట్టిన నిర్మాణాలు ఇంకా కొనసాగుతునే ఉండటంతో భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి పనులు చేపట్టిన ఆ భవనాలు ఎంతకాలం నిలబడతాయే ఎవరికీ అర్థం కావడంలేదు.

తాగునీటి సౌకర్యం లేక..

నీటి సౌకర్యం లేక సమీపంలోని రైతులను అడిగి విద్యార్థుల అవసరాలు తీర్చుతున్నారు. తెలేసోమవారం మీదుగా లక్షల రూపాయిలు ఖర్చు చేసి పైపులైన్లు వేసినా నీరు రావడం లేదు. దీంతో వంటకు ఆలస్యం అవుతోందని విద్యార్థులు చెబుతున్నారు. భవనం పనులు చాలా వరకూ పూర్తిచేసినా విద్యుత్తు, తలుపులు ఏర్పాటు చేయకపోవడంతో సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఆరుబయట బరకం ఏర్పాటు చేసి అక్కడే వంటచేసి విద్యార్థులకు వడ్డిస్తున్నారు.

శౌచాలయాలూ లేవు

500 మంది విద్యార్థులకు పాఠశాలలో 20 శౌచాలయాలే ఉండటంతో ఉదయం సాయంత్రం నానా అవస్థలు పడుతున్నారు. ఉదయం అందరు ఒకేసారి స్నానాలు, కాలకృత్యాలు తీర్చుకోవడానికి ఇబ్బంది పడుతున్నారు. మురుగునీరు నిలిచి, దోమలతో విద్యార్థులు అల్లాడిపోతున్నారు.

త్వరలో ప్రారంభిస్తాం..

వంటశాల మరమ్మతులకు నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభిస్తాం. వసతిగృహం నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. **- ఉమాకుమారి, డీసీవో**

లేబర్ కోడ్‌ల రద్దుకు డిమాండ్

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు కార్మికుల హక్కులను పూర్తిగా హరించేలా ఉన్నాయని పలువురు నాయకులు అన్నారు. జంగారెడ్డిగూడెం ప్రజాసంఘాల కార్యాలయంలో సీఐటీయూ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ, ఇఫ్టూ, సీపీఎం, సీపీఐ, ఇతర ప్రజాసంఘాల నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. లేబర్ కోడ్‌లను పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కె.వసంతరావు, పసల సూర్యారావు, జి.సూర్యకిరణ్, కేవీ రమణ, సీహెచ్ మాణిక్యాలరావు, ఆరేటి రామచంద్రరావు, జి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సంఘీభావం తెలుపుతున్న నాయకులు

సార్వత్రిక సమ్మె విజయవంతానికి పిలుపు

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కేంద్రం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, పంచాయతీ కార్మికుల హక్కులను పరిరక్షించాలని, కొత్త ఉపాధి చట్టం రద్దు తదితర డిమాండ్లతో ఈ నెల 12న జరగనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శుక్లబోయిన రాంబాబు కోరారు. పరింపూడి పంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏపీ గ్రామపంచాయతీ వర్కర్లు, హెల్పర్ల సంఘం సభ్యులు పలువురు పాల్గొన్నారు.

కూల్చిన చోటే కొత్త దాన్ని నిర్మించాలి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: బుట్టాయగూడెంలో గిరిజన కళాశాల బాలుర వసతిగృహం శిథిల భవనాన్ని కూల్చిన స్థలంలోనే కొత్త దాన్ని నిర్మించాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బన్నే వినోద్ మాట్లాడుతూ.. ఈ స్థలంలో దుకాణ సముదాయాన్ని నిర్మించడం తగదన్నారు. వసతిగృహానికి కొత్త భవనాన్ని మూడు కిలోమీటర్ల దూరంలోని బూసరాజుపల్లిలో నిర్మించడంతో విద్యార్థులు పలు అవస్థలు పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు తేజ, జంపన్న తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి వైద్యానికి ఎల్‌వోసీ మంజూరు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మెదడులో రక్తస్రావం అవుతున్న చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు రూ.3.02 లక్షలు ఎల్‌వోసీ మంజూరు చేయించారు. మండలంలోని బుట్టాయగూడేనికి చెందిన కొక్కిరిపాటి రాకేశ్, ప్రియాంకా దంపతుల కుమారుడు పుట్టి నెల కూడా నిండకుండానే మెదడులో రక్తస్రావం వల్ల విజయవాడలోని ఓ ఆసుపత్రిలో చేర్పించారు. వైద్యులు రూ.12లక్షల వరకు ఖర్చు అవుతుందని చెప్పడంతో దిక్కుతోచని పరిస్థితిలో గోపాలపురం ఎమ్మెల్యేను సంప్రదించారు. స్పందించిన ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఎల్‌వోసీ మంజూరు చేశారు.

పాఠశాలలో పరీక్షా పే చర్చా

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: మండలంలోని పంగిడిగూడెం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ప్రధాన మంత్రి పరీక్షా పే చర్చా కార్యక్రమం శుక్రవారం జరిగింది. పరిశీలకుడిగా దూబచర్ల డైట్ కళాశాల అధ్యాపకుడు సీహెచ్.గోవిందరాజులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థుల 100 రోజుల ప్రణాళికను పరిశీలించి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

భూమి రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని ధర్నా

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: తమకు చెందాల్సిన భూమిని అక్రమ పద్ధతిలో వేరొకరికి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఆరోపిస్తూ ఓ కుటుంబం జంగారెడ్డిగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట శుక్రవారం ధర్నా చేసింది. బాధిత కుటుంబం తెలిపిన వివరాల ప్రకారం.. కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన అంగిన రాంబాబు, చిన్నాయమ్మ భార్యాభర్తలు. రాంబాబుకు ఇద్దరు సోదరులు కాగా.. ఓ సోదరుడు వరప్రసాద్ చిన్ననాడే దత్తతకు వెళ్లిపోయాడు. ఆఖరి సోదరుడు సూరిబాబు చాన్నాళ్ల కిందట మృతి చెందారు. దీంతో రాంబాబుకు తన తల్లిదండ్రుల పేరుమీద కొయ్యలగూడెం మండలం బయ్యన్నగూడెం రెవెన్యూ పరిధిలో సుమారు 59 సెంట్ల భూమి ఉంది. అయితే చిన్ననాడే దత్తతకు వెళ్లిపోయిన వరప్రసాద్ కొయ్యలగూడెం మండలంలోని ఓ వీఆర్వో సహాయంతో తప్పుడు పత్రాలు సృష్టించి సదరు భూమిని 2019లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని బాధితులు ఆరోపించారు. అయితే కొద్ది కాలానికి విషయం తెలుసుకున్న తాము రిజిస్ట్రేషన్ రద్దు చేయాల్సిందిగా 2021లో కోర్టులో కేసు వేశామన్నారు. ఈ ప్రక్రియ కొనసాగుతుండగా.. ఈ ఏడాది జనవరి నెలలో వరప్రసాద్ సదరు భూమిని.. వీఆర్వోకు అత్తయ్య అయిన కోరం అమ్మాజీకి విక్రయించినట్లు ఆన్‌లైన్‌లో చూపుతుందన్నారు. కాగా తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని ధర్నా వారు తెలిపారు. వారికి పలు ప్రజాసంఘాల నాయకులు మద్దతు తెలిపారు. 'సదరు భూమికి సంబంధించి కోర్టు నుంచి ఎటువంటి మధ్యంతర ఉత్తర్వులు రాలేదు. రెవెన్యూ రికార్డులు, లింక్ డాక్యుమెంట్లు, ఆధార్ కార్డులు, తదితర పత్రాల ఆధారంగా నిబంధనల ప్రకారమే రిజిస్ట్రేషన్ చేశాం.' అని సబ్‌రిజిస్ట్రార్ ఎం.భూషణం తెలిపారు.

విద్యతో పేదరికం దూరం

కుక్కునూరు, న్యూస్‌టుడే: పేదరికాన్ని పారదోలేది విద్య మాత్రమేనని, చదువులో రాణించిన వారు ఉన్నత స్థానాలకు చేరుకుంటున్నారని సమగ్ర శిక్షా అడిషనల్ కోఆర్డినేటర్ పంకజ్ కుమార్ అన్నారు. కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తున్నట్లు వివరించారు. శుక్రవారం కుక్కునూరు, వేలేరు గ్రామాల్లోని ఆ పాఠశాలల వార్షికోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా బాలికాభివృద్ధి అధికారిణి(జీసీడీవో) నవీనతో కలిసి ఆయన హాజరయ్యారు. మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, మంచి విద్యా ప్రమాణాలు పెంపొందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అనంతరం విద్య, సాంస్కృతిక, క్రీడల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఐటీడీఏ జీసీడీవో రాజేశ్వరి, పాఠశాలల అధ్యాపక బృందం, తెదేపా, జనసేన మండలాధ్యక్షులు ములిశెట్టి నాగు, యుగంధర్, భాజపా నాయకుడు లక్ష్మణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

వేలేరు: విద్యార్థినుల నృత్యం

పొగాకు బోర్డులో బదిలీలు..

గోపాలపురం, న్యూస్‌టుడే: పొగాకు బోర్డుకు సంబంధించి రాజమహేంద్రవరం రీజియన్ పరిధిలో పని చేస్తున్న పలువురిని బదిలీ చేస్తూ శుక్రవారం రాత్రి ఉత్తర్వులు విడుదల అయ్యాయి. ఇప్పటి వరకు రాజమహేంద్రవరం ఇన్‌ఛార్జి రీజియన్ మేనేజరుగా పని చేసిన జీఎల్‌కే ప్రసాద్ ఒంగోలు, అలాగే జంగారెడ్డిగూడెం-2లో ఇన్‌ఛార్జి ఆర్ఎంగా పని చేస్తున్న జే.సురేంద్రకుమార్ రాజమహేంద్రవరం బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. గోపాలపురం వేలం కేంద్ర నిర్వహణాధికారిగా పని చేస్తున్న కే రామ్‌మీనాను కందుకూరు బదిలీ చేశారు. జిల్లా పరిధిలో ఉన్న రెండు వేలం కేంద్రాల్లో పని చేస్తున్న సీనియర్ అధికారులు పి.హేమస్మిత దేవరపల్లి నుంచి వెల్లంపల్లి, టి.రామ్ మోహన్ సూరి గోపాలపురం నుంచి పొదిలి బదిలీ అయ్యారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, ELURU
(Senior Division) Eluru District
EP 11/2024 OS 606/2014
Belwen :
Mullapudi Veera Raju..- DHR
V/S
Vaddi Rataiah.. - JDR
పై నెంబర్ గ్రంధములోని ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని డిక్రీ భాకీ వసూలు చేసుకొనుటగాను, JDR స్వాధీన హక్కు భుక్తంతో ఉన్న ఆస్తిని ది.23/2/2026 తేదీన ఉదయం 10:30 నిమిషాలకు పై కోర్టు వారు ఎదుట బహిరంగంగా వేలం వేయబడును అని ఇందుమూలంగా తెలియజేయడం అయినది. కావున వేలము పాటలో పాల్గొనదలచిన వారు తమ ఆధార్ కార్డుతో పై కోర్టు వారి ఎదుట హాజరుకాగలరు.
షెడ్యూలు
Item No.2 : Amberpet Village in RS.No.710/2 Subsequintly Subdivided us R.S.No.710/2c1A on extent of Ac.0-30 cents and in R.S.No.710/1 on extent of Ac.0-27 in total Ac.0-57 Cents or 0.230 hectors of Land Boundd by
EAST = Land Belongs to Kurella Jayalakshmi
South = Water Chanel (Panta Bode)
West = Vaagu
North = Part Property of vaddi Venkatarao and Kuchaela Somalamma
D.Hr.Value - 600000/-
Amina Value - 1995000/-
Market Value - 1197000/-
ఇట్లు
P. BHASKAR NARASIMHA MURTHY
ADVOCATE
ELURU
CELL : 9848143125

(c) eenadu

నూజివీడు

•నూజివీడు •కైకలూరు

ఆర్అండ్‌బీ రహదారి పరిశీలన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నుంచి విజయవాడ వెళ్తున్న మంత్రి కొలుసు పార్థసారథి శుక్రవారం సాయంత్రం ఆగిరిపల్లి సమీపంలో ఆకస్మికంగా తన కాన్వాయ్‌ను ఆపించి ఆర్అండ్‌బీ రహదారిని తనిఖీ చేశారు. స్థానికంగా ఉన్నవారి నుంచి సమాచారం సేకరించడమే కాకుండా నిబంధనల మేరకు రహదారి నాణ్యత ఉందా లేదా అని ఆరా తీశారు. అధికారులు విధిగా గుత్తేదారులతో నూటికి నూరు శాతం నాణ్యత ఉండేలా పనులను చేయించాల్సిందేనన్నారు. లేని పక్షంలో సంబంధిత అధికారులను బాధ్యులు చేస్తూ సిఫార్సు చేస్తానని స్పష్టం చేశారు. పనులను పర్యవేక్షిస్తున్న గుత్తేదారుల ప్రతినిధులకు పలు సూచనలు ఇచ్చారు.

చట్టాలపై బాలికలకు అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న హిమబిందు

ముసునూరు, న్యూస్‌టుడే: బాలికలపై జరుగుతున్న లైంగిక వేధింపుల నిరోధక చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డీఈఐసీ సైకాలజిస్టు హిమబిందు అన్నారు. శుక్రవారం ముసునూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఎంఈవో బీవీఎస్ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయురాలు శైలజ ఆధ్వర్యంలో విద్యార్థులకు లైంగిక దాడులపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నేటి సమాజంలో జరుగుతున్న బాలికలు, యువతులపై వేధింపులు, బలన్మరణాలపై అవగాహన కల్పించాలన్నారు. బాలికలపై లైంగిక దాడులను నిరోధించేందుకు పోక్సో చట్టం అమలులో ఉందన్నారు.

ఎస్పీ నుంచి ప్రశంసా పత్రం అందుకుంటున్న వెంకటేశ్వరరావు

కలిదిండి ఎస్సైకి ప్రశంస

కలిదిండి, న్యూస్‌టుడే: కేసుల సత్వర పరిష్కారం, పౌరులకు ఉత్తమ సేవలు అందించడంలో కలిదిండి పోలీస్ స్టేషన్ జిల్లాలో రెండో స్థానంలో నిలిచింది. ఈ మేరకు ఏలూరులో పోలీసు ఉన్నతాధికారులు శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎస్పీ ప్రతాప్ శివ కిశోర్ చేతుల మీదుగా కలిదిండి ఎస్సై వెంకటేశ్వరరావు ప్రశంసాపత్రం అందుకున్నారు. మున్ముందు మరింత ప్రతిభను కనబరిచి తొలి స్థానంలోకి రావాలని ఎస్పీ సూచించినట్లు ఎస్సై తెలిపారు. ఇది సమష్టి కృషికి ఫలితమని పేర్కొన్నారు. ఏలూరు డీఎస్పీ శ్రావణ్ కుమార్, కైకలూరు గ్రామీణ సీఐ రవికుమార్ ఎస్సై వెంకటేశ్వరరావును అభినందించారు.

మూడో కన్ను.. కేసుల దర్యాప్తులో కీలకంగా నిఘా నేత్రం
నేరాల అదుపునకు దన్ను

కైకలూరు, న్యూస్‌టుడే: సులభ మార్గాల్లో డబ్బు సంపాదించాలనే అత్యాశతో కొందరు చోరులుగా మారుతున్నారు. నిత్యం ఏదో ఓ చోట వివిధ రకాల చోరీలు జరుగుతూనే ఉన్నాయి. నిఘా నేత్రాలతో నిందితుల ఆచూకీ కనిపెట్టవచ్చని, నేరాలను అదుపు చేయొచ్చని పోలీసులు చెబుతున్నారు. ఇందుకోసం సీసీ కెమెరాల ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు.

● కైకలూరు అరటి పండ్ల గోదాముల్లో రూ.3 లక్షల చోరీ జరగ్గా నిందితుడిని గుర్తించడంలో నిఘా నేత్రాలు కీలక పాత్ర వహించాయి.

● కొన్ని నెలల కిందట మండవల్లి మండలం గన్నవరంలో జరిగిన హత్య కేసు ఛేదనలోనూ సీసీ కెమెరాలే నిందితులను పట్టించాయి.

● ఇటీవల ఆలపాడులో కలకలం రేపిన కిడ్నాప్ యత్నం నిందితుల జాడను సీసీ కెమెరాల ద్వారా గుర్తించారు.

పట్టణమంతా కెమెరాలు

నూరుశాతం నిఘా కెమెరాల ఏర్పాట్లలో భాగంగా కైకలూరు పట్టణ పోలీస్ స్టేషన్‌ను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశారు. సుమారు ఏడాది నుంచి ప్రజలు, వ్యాపారులకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దాతలను మేల్కొలిపి ప్రధాన కూడళ్లు, విద్యాసంస్థలు, రైల్వే స్టేషన్, బస్టాండ్లు, వ్యాపార, గృహ సముదాయాల్లో రూ.15 లక్షలకు పైగా వ్యయంతో కెమెరాలు అమర్చారు. రెండు నెలల్లో 10కి చోరీల్లో కీలకమైన 7 కేసుల్లో అయిదుగురు నిందితులను సీసీ కెమెరాల ఆధారంగానే గుర్తించారు. కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండల కేంద్రాలకే పరిమితమైన కెమెరాలను 110 గ్రామ పంచాయతీల్లోనూ ఏర్పాటు చేసేలా పోలీసు యంత్రాంగం కృషి చేస్తోంది.

ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

ఆక్వా ఆధారిత దుకాణాల సంఖ్య అధికమైన కైకలూరులో ట్రాఫిక్ సమస్య జటిలమైంది. గాంధీ బొమ్మ, సంత మార్కెట్ ఏలూరు రోడ్డు, తాలూకా, మసీదు వంటి ప్రధాన కూడళ్లలోని సీసీ కెమెరాల దృశ్యాలను పోలీస్ స్టేషన్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌లలో నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. ట్రాఫిక్‌కు ఏమాత్రం విఘాతం కలిగించినా అక్కడ ఉన్న ట్రాఫిక్ పోలీసు సిబ్బందికి సమాచారం ఇచ్చి సమస్య పరిష్కరిస్తున్నారు. ద్విచక్ర వాహనాలను ఇష్టానుసారంగా నడిపినా మూడో నేత్రంతో నంబర్ ప్లేట్లను క్యాప్చర్ చేసి ఆన్‌లైన్ జరిమానాలు విధిస్తున్నారు.

పోలీసు స్టేషన్ నుంచి ట్రాఫిక్‌ను పర్యవేక్షిస్తున్న కానిస్టేబుల్

అవగాహన కల్పిస్తున్నాం

చోరీలు, ఏదైనా సంఘటన జరిగితే సీసీ కెమెరాలతో నిందితులను సులభంగా గుర్తించొచ్చు. వారం రోజుల్లో చేయాల్సిన దర్యాప్తు ఒకరోజులో పూర్తవుతోంది. గ్రామాల్లో వీటి అవసరంపై అవగాహన కల్పిస్తున్నాం. - ఏవీఎస్ రామకృష్ణ, సీఐ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

ముదినేపల్లి, న్యూస్‌టుడే: ? వణుదుర్రు శివారు కొత్తపల్లిలో మూడు రోజులుగా కుళాయి నీరు రావడం లేదు. దీంతో కనీసం వాడుకోవడానికి సైతం నీళ్లు లేక పిల్లల స్నానాలకు సైతం మినరల్ వాటర్ కొనుక్కోవాల్సి వస్తోంది. - చిన్ని, కొత్తపల్లి

✔ ప్రధాన పైపులైను పగిలి పోయింది. గత రెండు రోజులుగా దానికి మరమ్మతులు చేయిస్తున్నాం. పూర్వవగానే కుళాయిలకు నీరు విడుదల చేస్తాం. - జన్ను ఈశ్వరీ కుమారి, పంచాయతీ కార్యదర్శి

కైకలూరు, న్యూస్‌టుడే: కైకలూరు సంత మార్కెట్‌కు వెళ్లే రోడ్డుపై మురుగునీరు తిష్ట వేసింది. రాకపోకలకు వాహనదారులు, పాదచారులు అవస్థలు పడుతున్నారు. దీనిపై స్థానికుడు సునీల్ 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ ఈవో ఫణి రాజకుమారి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన ఆమె మురుగు నీరు మళ్లించేలా ఏర్పాటు చేసి సమస్య పరిష్కరించారు.

పాత ఘటనలు పునరావృతం కాకూడదు: సబ్‌కలెక్టర్

మాట్లాడుతున్న వినూత్న

ముసునూరు, న్యూస్‌టుడే: గత ఉత్సవాల సమయంలో తమ్మిలేరులో జరిగిన ఘటనలు పునరావృతం కాకుండా ఏర్పాట్లు చేయాలని నూజివీడు సబ్ కలెక్టర్ వినూత్న అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం ముసునూరు మండలం బలివే రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఈ నెల 14 నుంచి 16 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లపై అన్ని శాఖల అధికారులతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ.. ఉత్సవాలకు లక్షలాది భక్తులు వస్తారని, తొక్కిసలాట జరగకుండా రహదారుల వెంట దుకాణాలు ఏర్పాటు చేయనివ్వకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా వైద్యం, విద్యుత్తు, బందోబస్తుపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్నానాల ఘాట్ల వద్ద భక్తులకు సౌకర్యాలు కల్పించాలని, మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు గదులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పార్కింగ్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేద్దామన్నారు. ఈవో పామర్తి సీతారామయ్య, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కూరపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలి: మంత్రి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ప్రజలకు వేసవి కాలంలో తాగు నీటి సమస్యలు లేకుండా చూడాలని, ఇప్పటి నుంచే అధికారులు దృష్టి సారించాలని మంత్రి కొలుసు పార్థసారథి సూచించారు. తాగు నీటి సమస్యపై పత్రికల్లో కథనాలు వస్తే బాధ్యులైన అధికారులపై చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. శుక్రవారం నూజివీడు పురపాలక సంఘంలో 2026-27కు సంబంధించి బడ్జెట్ అంచనాలపై చైర్‌పర్సన్ రామిశెట్టి త్రివేణి దుర్గ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ కృష్ణా జలాల సరఫరా ప్రణాళికలు ఉండాలన్నారు. లీకుల మరమ్మతులను సకాలంలో పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఇప్పటికే ఒక ట్యాంకరు అందించానని, అవసరమైతే మరో ట్యాంకరు ఇస్తామన్నారు. డైరెక్ట్ పంపింగ్ స్కీముల ఏర్పాటు చేయాలన్నారు. పార్కుల అభివృద్ధిపై దృష్టి సారించాలన్నారు. హనుమాన్ జంక్షన్ రోడ్డులో మోటార్ చెరువు కట్ట దిగువ ప్రభుత్వ స్థలంలో కింద మున్సిపల్ కాంప్లెక్స్, పైన గృహలను నిర్మిస్తే బాగుంటుందని, అన్ని పార్టీల కౌన్సిల్ సభ్యులు ఆమోదిస్తే ముందుకు వెళ్తామన్నారు. దీనిపై పురపాలక సంఘానికి ఆదాయం లభిస్తుందన్నారు.

మాట్లాడుతున్న పార్థసారథి, పక్కన త్రివేణి

పురపాలక సంఘానికి రూ.16 కోట్ల విద్యుత్తు బిల్లుల బకాయిలు ఉన్నాయని సోలార్ ఏర్పాటు చేసుకుంటే ప్రయోజనంపై చర్చించాలన్నారు. బడ్జెట్ అంచనాలు వాస్తవానికి అనుగుణంగా లేవన్నారు.

పని చేయకపోతే వెళ్లిపోవచ్చు.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, పని చేయడం ఇష్టం లేనివారు వెళ్లిపోవచ్చని, అలాంటివారిని అధికారులే తొలగిస్తారని మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. కొంతమంది పని చేయకుండా రాజకీయ నాయకులను ఆశ్రయిస్తున్నారని, ఇటువంటి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కమిషనర్ కొరపాటి వీరయ్యకు సూచించారు. శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులతో మాట్లాడారు. మీకు అవసరమైన పుష్‌కార్టులు, డస్ట్‌బిన్లు తదితరాలన్నింటిని సమకూర్చామన్నారు. వాటిని సద్వినియోగం చేసుకుని పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారు. శానిటేషన్ వర్కర్లు ఏ వార్డుల్లో పని చేస్తున్నారో అందరికి తెలిసేలా వారి పేర్లను ఫ్లెక్సీలో వేసి ఫోన్ నంబర్లు సహా ప్రజలకు తెలపాలని సూచించారు. కార్మికులకు అవసరమైన నూనెలు, సబ్బులు త్వరలోనే అందిస్తామన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో ప్రమాణస్వీకారం చేస్తున్న పాలకవర్గం

దేవాలయ పరిరక్షణకు పాటుపడాలి: కామినేని

ముదినేపల్లి, న్యూస్‌టుడే: దేవాలయ పరిరక్షణకు అందరూ పాటుపడాలని నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం నిర్వహించిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ పాలకవర్గం ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చైర్మన్‌గా రాఘవరెడ్డి రవికుమార్‌ను ఎన్నుకున్నారు. సభ్యులుగా ఉప్పలపాటి విమల, వడ్లమాని నాగలిత, నీలం శివమేక్, పరసా కృష్ణ, బూరాభోయిన సోమమ్మ, కొట్టె సుబ్బలక్ష్మి, దగాని నాగలక్ష్మి, బెజవాడ నాగ వెంకట రాధాకృష్ణ, బట్టిప్రోలు నాగ శిరీశ్, శౌరి నాగకొండలతో ప్రమాణస్వీకారం చేయించారు. అంతకుముందు సుమారు వంద ద్విచక్ర వాహనాలు, కార్లు, ట్రాక్టర్లతో పెదపాలపర్రు నుంచి సింగరాయపాలెం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్, తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, నాయకులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, చలమయ్య ఆలయ సహాయ కమిషనర్ గంగాశ్రీ దేవి తదితరులు పాల్గొన్నారు.

తోపుడు బళ్లు, డంపర్లు వచ్చాయ్!

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు పురపాలక సంఘంలో పారిశుద్ధ్య సమస్య పరిష్కారానికి మంత్రి పార్థసారథి చొరవ చూపుతున్నారు. పారిశుద్ధ్య కార్మికులకు అవసరమైన పరికరాలను సమకూర్చడంతో పాటు పుష్‌కార్టులు, డంపర్లను సమకూర్చారు. ఆయా వార్డుల్లో పనిచేసే పారిశుద్ధ్య సిబ్బందికి వీటిని అందించనున్నారు. ప్రజలు ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండా ఇక నుంచి కఠిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ ఇతర సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా సచివాలయ ఉద్యోగులు విధిగా పర్యవేక్షించాలని ఆదేశించారు. రానున్న మూడు సంవత్సరాల్లో పట్టణాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.

ఆపరేటర్ ఉద్యోగాలకు దరఖాస్తుల ఆహ్వానం

కైకలూరు, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్త సేకరణలో భాగంగా గ్రామీణ ప్రాంతాలకు రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా స్వచ్ఛ రథాలను అందిస్తోంది. ఈ క్రమంలో స్వచ్ఛ రథంలో పనిచేసే ఆపరేటర్ పోస్టులను భర్తీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో రాజాబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. ఈనెల 4 నుంచి 19 వరకు మండల పరిషత్తు కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొన్నారు. పూర్తి సమాచారం కోసం ఎంపీడీవో కార్యాలయ సిబ్బందిని సంప్రదించాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్‌తో పేద కుటుంబాలకు ఆసరా

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్‌ఎఫ్) నుంచి చేస్తున్న ఆర్థిక సాయం పేద కుటుంబాలకు ఆసరాగా ఉంటుందని మంత్రి పార్థసారథి తెలిపారు. పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన 36 మందికి మొత్తం రూ.23,22,943 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. దీనికి ముందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ శాఖల అధికారులకు ఆయా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సూచించారు.

నిర్లక్ష్యం చేయకండి.. చదువుపై దృష్టి పెట్టండి

చాట్రాయి, న్యూస్‌టుడే: నిర్లక్ష్యం చేయకుండా పది పరీక్షలపై దృష్టి పెట్టి రోజూ చదివిన పాఠ్యాంశాలపై పునశ్చరణ చేస్తూ క్రమం తప్పకుండా ప్రత్యేక తరగతులకు రావాలని నూజివీడు డీవైఈవో డాక్టర్ సుధాకర్ తెలిపారు. చనుబండ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఎంఈవో-1 మాసగిరి శ్రీనివాస్, ఎంఈవో వీఎస్వీ బ్రహ్మాచారిలతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. పది విద్యార్థులకు బోధిస్తున్న ఉపాధ్యాయులతో వారి సబ్జెక్టులపై సమీక్ష చేశారు. పది విద్యార్థులకు అలసట తీర్చుకునే విరామం ఇస్తూ ఆ సమయంలో సామాజిక అంశాలపై మాట్లాడాలని వారికి సూచించారు. పది విద్యార్థులతో వారి గదిలో వివిధ అంశాలపై మాట్లాడుతూ మధ్యలో పరీక్షల్లో తీసుకునే ప్రత్యేక ప్రశ్నలపై ప్రశ్నిస్తూ వారి ఏకాగ్రతకు పరీక్ష పెట్టారు. భోజనం, అల్పాహారంలో ఏమైనా ఇబ్బందులుంటే తెలపాలని, వాటిని సరి చేస్తామన్నారు. మంచి ఫలితాలను సాధిస్తే మంచి భవిష్యత్తు లభిస్తుందని డాక్టర్ సుధాకర్ విద్యార్థులకు తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు రవీంద్రనాథ్, ఉపాధ్యాయులు వీరకోటి, పాకాల రత్తయ్య, శోభన్‌బాబు, నాగమణితో ప్రత్యేక తరగతులపై మాట్లాడారు.

భాస్కరరావుపేట : ప్రశంసా పత్రాలతో విద్యార్థులు

స్థిరమైన కృషితోనే విజయం

భాస్కరరావుపేట(కలిదిండి), న్యూస్‌టుడే : స్థిరమైన కృషితో సాధన చేస్తేనే ఆశించిన విజయం సాధించగలమని కెరీర్ గైడెన్స్ నిపుణుడు ప్రొఫెసర్ విజయ్‌కుమార్ అన్నారు. భాస్కరరావుపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు 'మంచి భవిష్యత్తుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు' అంశంపై అవగాహన కల్పించారు. 2024-25 విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ఏడుగురు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. సంస్థ మండల అధ్యక్షుడు నూకల శ్యామలరావు గుప్తా, గోదావరి సత్యనారాయణ, పత్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అన్నదాతలకు అండగా నిలవాలి

వెంకటాపురం (కలిదిండి), న్యూస్‌టుడే : ఎరువులు, పురుగు మందులు సకాలంలో అందించడం, ధాన్యం కొనుగోలు, రుణాల మంజూరు వంటి అంశాల్లో అన్నదాతలకు త్రిసభ్య కమిటీ సభ్యులు అండగా నిలవాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ సూచించారు. వెంకటాపురం సొసైటీ త్రిసభ్య కమిటీ అధ్యక్షుడిగా మారుబోయిన మల్లికార్జున రావు, సభ్యుడిగా కోలా శ్రీకాంత్ శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు.

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు

ముసునూరు, న్యూస్‌టుడే: అర్హులందరికీ ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని తహసీల్దార్ ప్రశాంతి అన్నారు. 2018 తెదేపా ప్రభుత్వ హయాంలో ముసునూరు మండలం కాట్రేనిపాడులో 116 మంది లబ్ధిదారులకు 2 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేశారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం పట్టాలు మంజూరు చేసిన వారికి పొజిషన్ చూపలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక నాయకులు, లబ్ధిదారులు ఈ విషయాన్ని మంత్రి పార్థసారథి దృష్టికి తీసుకెళ్లగా లబ్ధిదారులకు ఇళ్ల స్థలాలను అందించాలనే ఉద్దేశంతో శుక్రవారం లేఅవుట్లకు సరిహద్దుల ఏర్పాట్ల పనులు తహసీల్దార్ ప్రారంభించారు. వైకాపా నాయకులు కొంతమంది మహిళలతో అక్కడకు వచ్చి తాము చెప్పిన వారికి కూడా ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పట్టుబట్టారు. ఇవి ప్రభుత్వ లేఅవుట్లని అర్హులకు మాత్రమే ఇళ్లస్థలాలు అందిస్తామని తహసీల్దార్ చెప్పారు. ఇళ్ల స్థలాలకు సంబంధించి తమ దగ్గర ఏమైనా ఆధారాలు ఉంటే అందించాలన్నారు. విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

ఆర్అండ్‌బీ రహదార్ల నిర్మాణానికి రూ.65.85 కోట్లు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: నూజివీడు నియోజకవర్గంలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో అస్తవ్యస్తంగా ఉన్న రహదార్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'ఈనాడు'లో ఈ రహదార్ల అధ్వాన పరిస్థితులు, ప్రజలు పడుతున్న ఇబ్బందులు, ప్రమాదాలు తదితరాలపై ఆయా మండలాల్లో ప్రత్యేక కథనాలు వచ్చాయి. దీంతో మంత్రి పార్థసారథి ఆర్అండ్‌బీ ఉన్నతాధికారులతో మాట్లాడి అంచనాలు తయారు చేయించి ప్రభుత్వానికి పంపాలని ఆదేశాలు ఇచ్చారు. ఇప్పటికే 17 పనులకు రూ. 65.85 కోట్ల నిధులను మంజూరు చేయించారు. ఆయా పనులు వివిధ దశల్లో ఉన్నాయని నూజివీడు ఆర్అండ్‌బీ డీఈఈ సీహెచ్. బాబూరావు 'న్యూస్‌టుడే'కు తెలిపారు.

● నూజివీడు నుంచి రామన్నగూడెం మీదుగా ఆగిరిపల్లి విజయవాడ రహదారి నిర్మాణానికి విపత్తు నిర్వహణ నిధులు రూ. 31.50 కోట్లు మంజూరు అయ్యాయి. చిత్తపూరు నుంచి బూరుగుగూడెం రహదారికి రూ.3 కోట్లు, కొన్నంకుంట రహదారికి రూ. కోటి, మంకొల్లు నుంచి చీపురుగూడెం రహదారికి రూ.97 లక్షలు, గోపవరం నుంచి మీర్జాపురం రహదారిలో సిమెంటు రోడ్డుకు రూ.1.80 కోట్లు, గోగులంపాడు నుంచి లోపూడి వెళ్లే దారిలో వంతెనకు రూ. 60లక్షలు, రావిచర్ల అడ్డ రోడ్డు నుంచి 5.8 కి.మీ రహదారికి రూ.2.50 కోట్లు, అడవినెక్కలం నుంచి వెల్వడం వెళ్లే 9 కి.మీ రహదారికి రూ. 3 కోట్లు, ముసునూరు మండలంలో గోపవరం నుంచి మీర్జాపురం వెళ్లే 9.8 కి.మీ రహదారికి రూ.3.93 కోట్లు, లోపూడి నుంచి కొత్తగూడెం వెళ్లే 2 కి.మీ బీటీ రహదారికి రూ. 2.35 కోట్లు, నూజివీడు నుంచి రావిచర్ల 3.95 కి.మీ దూరానికి, తుమ్మగూడెంలో కి.మీ సిమెంటు రహదారికి రూ. 3.30 కోట్లు, జంగంగూడెం నుంచి ముసునూరు పోలీసు స్టేషన్‌కు వెళ్లేందుకు సిమెంటు రహదారికి రూ. 20 లక్షలు, నూజివీడు పట్టణంలో రామయమ్మారావుపేటలో ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో 525 మీటర్ల సిమెంటు రహదారికి రూ.2 కోట్లు మంజూరు అయ్యాయన్నారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

కొనసాగుతున్న పనులు..

పోతురెడ్డిపల్లి నుంచి తూర్పు దిగవల్లి మీదుగా రమణక్కపేట సీసీ రహదారికి 70 లక్షలతో, వట్టిగుడిపాడు క్రాస్ రోడ్ నుంచి వీరవల్లి వెళ్లే 5 కి.మీ రహదారికి రూ.3 కోట్లు, పోతనపల్లి నుంచి గంటిపాడు వెళ్లే రహదారిలో 7 మీటర్ల సిమెంటు రహదారికి రూ.3 కోట్లతో పనులు జరుగుతున్నాయన్నారు.

పూర్తయిన రోడ్డు

నాబార్డు నిధులు రూ. కోటితో మంకొల్లు, కోటపాడు వెళ్లే 2కి.మీ దూరం రహదారి నిర్మాణం పూర్తి చేశామన్నారు.

అటవీ అనుమతులు రాక..

రమణక్కపేట నుంచి బాసవరప్పాడు వెళ్లే 3.2 కి.మీ.కు రూ. 2 కోట్లు కేటాయించగా అటవీశాఖ అనుమతి కోసం పంపామన్నారు. రాగానే పనులు ప్రారంభిస్తామని డీఈఈ సీహెచ్ బాబూరావు తెలిపారు.

ఆంగ్ల క్విజ్‌లో విద్యార్థి ప్రతిభ

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: జాతీయ స్థాయిలో జరిగిన ఆంగ్ల క్విజ్ పోటీల్లో నూజివీడుకు చెందిన మారెంరెడ్డి హన్మిత్‌రెడ్డి అద్భుత ప్రతిభ కనబరిచి ద్వితీయ స్థానం సాధించినట్లు కుమార్ సీబీఎస్ఈ పాఠశాల ఛైర్మన్ పిన్నమనేని వెంకట కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ లీడ్ సంస్థ ఆధ్వర్యంలో జాతీయ ఛాంపియన్‌షిప్-2025 గ్రాండ్ ఫినాలే ప్రతి సంవత్సరం నిర్వహిస్తారన్నారు. ఈ ఏడాది బెంగళూరులోని రాయల్ ఆర్కిడ్ సెంటర్‌లో ఈ నెల 1న నిర్వహించినట్లు పేర్కొన్నారు. తమ పాఠశాలలో ఈ విద్యార్థి ఏడో తరగతి చదువుతూ కష్టతరమైన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చినట్లు తెలిపారు. రూ.10 వేలు బహుమతి సాధించారన్నారు.

కోడి పందేలపై దాడి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని పాత రావిచర్లలో నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న కోడి పందేలకు రూరల్ పోలీసులు చెక్ చెప్పారు. గురువారం రాత్రి ఇక్కడ పందేలను నిర్వహిస్తున్నారన్న సమాచారంతో రూరల్ ఎస్ఐలు లక్ష్మణ్‌బాబు, జ్యోతిబాసు సంఘటన స్థలానికి వెళ్లారు. అక్కడ వీరిని చూసిన పదుల సంఖ్యలో ఉన్న జూదరులు పారిపోయారు. ఏడుగురు వ్యక్తులను, రూ. 33,740 నగదు, రెండు కోళ్లు, రెండు కత్తులు, మూడు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ.లు తెలిపారు.

నిత్యం జూదమే... పాత రావిచర్ల, నూజివీడుకు చెందిన కొందరు వ్యక్తులకు కోడి పందేలను వ్యాపారంగా నిర్వహిస్తున్నారు. దీంతో పలు కుటుంబాలు ఛిన్నాభిన్నమవుతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. సంక్రాంతి సందర్భంగా పందేలను పెద్ద ఎత్తున నిర్వహించిన వారే నిత్యం ఈ పందేలను వేస్తున్నారని చెబుతున్నారు. ఈ వ్యవహారంలో అధికార, ప్రతిపక్ష పార్టీల ద్వితీయ శ్రేణి నాయకులు కుమ్మక్కయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సుంకొల్లు, సిద్ధార్థనగర్ గ్రామాల్లోనూ ఈ పరిస్థితి నెలకొంది. పోలీసు ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో జరుగుతున్న ఈ ఆగడాలను అరికట్టాలని మహిళలు కోరుతున్నారు.

క్వాంటం టెక్నాలజీతో.. ఉజ్వల భవిత

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: క్వాంటం టెక్నాలజీ, క్వాంటం కంప్యూటింగ్ తదితర సాంకేతికతలతో ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని, జీవన నాణ్యత మెరుగు పడుతుందని కువెంపు యూనివర్సిటీ విశ్రాంత వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.చిదానంద గౌడ తెలిపారు. ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగం, విజయవాడ పీబీ సిద్ధార్థ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల కంప్యూటర్ సైన్స్ విభాగం సంయుక్త ఆధ్వర్యంలో రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం జాతీయ క్వాంటం మిషన్‌లో భాగంగా క్వాంటం టెక్నాలజీకి ప్రాధాన్యమిచ్చి, పరిశోధనల కోసం భారీ నిధులు కేటాయించిందని తెలిపారు. క్వాంటం టెక్నాలజీ, డీప్ లెర్నింగ్, ఏఐ మొదలైన నూతన సాంకేతికతలతో అనేక పరిష్కార మార్గాలు సాధ్యమవుతాయని అన్నారు. కంప్యూటింగ్, ఆరోగ్య సంరక్షణ, వాతావరణం, సైబర్ భద్రత, వంటి రంగాల్లో కీలక పురోగతి మానవాళికి వరం అన్నారు. ఈ సదస్సులో వివిధ రాష్ట్రాలకు చెందిన 38 విద్యాసంస్థల నుండి 52 పరిశోధన పత్రాలు వచ్చినట్లు ఎన్ఆర్ఐ కళాశాల ఛైర్మన్ రావి వెంకటరావు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మగడ్డ లలిత, ఎం.తేజ్ సాయి, సి.నాగభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఫాగింగ్ యంత్రాలు మూలకు..

ముసునూరు, న్యూస్‌టుడే: పారిశుద్ధ్య నిర్వహణలో ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వ్యాధుల బారిన పడాల్సిందే. ముసునూరు మండలంలోని పలు సచివాలయాల పరిధిలో దోమల నివారణకు వినియోగించే ఫాగింగ్ యంత్రాలు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. కొన్ని చోట్ల వాటిని అరకొరగా వినియోగిస్తున్నా.. మరికొన్ని చోట్ల మూలనపడ్డాయి. కొన్ని పంచాయతీల్లో ఫాగింగ్ యంత్రాలు ఎవరి వద్ద.. ఎక్కడ ఉన్నాయో తెలియని పరిస్థితి నెలకొంది. కనీసం వాటి గురించి విస్తరణ అధికారులు పట్టించుకోలేదు. డీఎల్‌పీవో స్థాయిలోనూ పర్యవేక్షించిన పరిస్థితి లేదు. దీంతో కొంతకాలంగా గ్రామాల్లో ఫాగింగ్ చేపట్టడం లేదు. దీంతో దోమల బెడద ఎక్కువై.. రోగాల బారిన పడుతున్నామని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ఎంపీడీవో ఏసుబాబును వివరణ కోరగా యంత్రాలను అందుబాటులోకి తెచ్చి ఫాగింగ్ చేయిస్తామని చెప్పారు.

ఎక్స్ఛేంజి విధానంతో ఉత్తమ ఫలితాలు

విద్యార్థులతో సర్ సీఆర్ రెడ్డి కళాశాల అధ్యాపక బృందం

కైకలూరు, న్యూస్‌టుడే: అధ్యాపకుల మార్పిడి(ఎక్స్ఛేంజి) విధానంతో రెండు కళాశాలలకు ఎంతో ప్రయోజనం ఉంటుందని సర్ సీఆర్ రెడ్డి కళాశాల కరస్పాండెంట్ విష్ణుమోహన్ తెలిపారు. కైకలూరు వైవీఎన్నార్ కళాశాల.. ఏలూరు సర్ సీఆర్ రెడ్డి కళాశాలల్లో వారం రోజులు అధ్యాపకుల ఎక్స్ఛేంజి కార్యక్రమం నిర్వహించారు. కెమిస్ట్రీ, ఫిజిక్స్, జువాలజీ, కంప్యూటర్ సైన్స్ విభాగాల్లో పాఠ్యాంశాలను బోధించారు. అధునాతనమైన ప్రయోగశాలలు, గ్రంథాలయం, జిమ్నాజియాన్ని చూపించారు. కైకలూరు అధ్యాపకులు సీఆర్ రెడ్డి కళాశాలలో బోధించారు. వైవీఎన్నార్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీలత, సీఆర్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ రామరాజు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భోగేశ్వరాలయ ధర్మకర్తల ప్రమాణ స్వీకారం

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండిలోని పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామివారి ఆలయ అనువంశిక ధర్మకర్తల మండలి ఛైర్మన్‌గా అడవి శ్రీరామ సుబ్రహ్మణ్య సాంబ శివ ప్రసాద్, మరో ఎనిమిది మంది సభ్యులు శుక్రవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఎక్స్ అఫీషియో సభ్యుడిగా అయిలూరి పాపారావు నియమితులయ్యారు. నూతన పాలక మండలి సభ్యులను ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ కమ్మిలి విఠల్‌రావు అభినందించారు. తెదేపా, భాజపా మండలాధ్యక్షులు పోకల జోగిరాజు, దుర్గా ప్రసాద్, కూటమి నేతలు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీరు ఎలా? పట్టించుకోని అధికారులు

మండవల్లి, న్యూస్‌టుడే: మండవల్లి మండలం తక్కెళ్లపాడు సామూహిక రక్షిత మంచినీటి పథకం ద్వారా 12 గ్రామాలకు నీటిని అందించాల్సి ఉన్నా ప్రస్తుతం 3 గ్రామాలకు మాత్రమే నీటిని అందిస్తోంది. వస్తున్న వేసవిని తట్టుకోవడానికి సరైన ప్రణాళిక లేకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు తాగునీటికోసం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మైక్రో ఫిల్టర్‌లు పాడైపోవడంతో రెండు ఫిల్టర్ బెడ్డుల్లో ఒకదాన్ని మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకువచ్చారు. ఫిల్టర్ బెడ్డులలోని ఇసుక పూర్తిగా పాడైపోవడం వల్ల నీరు పూర్తి స్థాయిలో శుద్ధి కాకపోవడంతో రంగుమారిన నీరు వస్తోందని గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మరోపక్క మంచి నీటి చెరువుకు చుట్టూ కంచె లేకపోవడంతో యథేచ్ఛగా పశువులు చెరువులో సంచరిస్తూ గట్లను పాడు చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరవయ్యారు. ఇప్పటికే నీరందకపోవడంతో ప్రత్తిపాడు, ఆనందపురం, నుచ్చుమిల్లి, పులపర్రు, చింతపాడు, కొవ్వాడలంక, దెయ్యంపాడు గ్రామాల ప్రజలు వేసవిలో ఎన్ని కష్టాలను ఎదుర్కోవాల్సి వస్తుందోనని ఆందోళన చెందుతున్నారు. సామూహిక రక్షిత పథకానికి మరమ్మతులు చేసి సమర్థంగా నీటిని అందించేందుకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ నాగబాబును వివరణ కోరగా.. ఫిల్టర్‌బెడ్‌కు మరమ్మతులు చేసి పూర్తిస్థాయిలో నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

పాడైన మైక్రోఫిల్టర్

తక్కెళ్లపాడు మంచినీటి చెరువులో పశువులు

సినిమాలు

నూజివీడు పట్టణం

సత్యనారాయణ	యుఫోరియా
సత్యనారాయణ మినీ	ఆరెంజ్
ద్వారక సినిమాస్ స్క్రీన్ 1	భర్త మహాశయులకు విజ్ఞప్తి
ద్వారక సినిమాస్ స్క్రీన్ 2	మన శివశంకరవరప్రసాద్ గారు
ద్వారక సినిమాస్ స్క్రీన్ 3	....
ఆగిరిపల్లి: శ్రీఅను డీలక్స్	మన శివశంకరవరప్రసాద్ గారు
కైకలూరు: శ్రీవిజయలక్ష్మి జీ3	నారీ నారీ నడుమ మురారి
మాగంటి సినిమాస్	ఓం శాంతి శాంతి శాంతి
శ్రీవెంకటరమణ సినిమాస్	మన శివశంకరవరప్రసాద్ గారు
ముదినేపల్లి: పూర్ణిమ	నారీ నారీ నడుమ మురారి

(c) eenadu

భయపెట్టిన పులి.. బందీగా తరలి..

● కూర్మాపురంలో చిక్కడంతో ఊపిరిపీల్చుకున్న ప్రజలు

కూర్మాపురంలో ఇళ్ల మధ్య నుంచి వెళ్తున్న పులి

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, రాయవరం, మండపేట గ్రామీణం, రాజానగరం: మహారాష్ట్రలోని తడోబా జాతీయ పార్కు నుంచి దారితప్పి జనారణ్యంలోకి వచ్చిన పెద్ద పులి ఉభయగోదావరి జిల్లాల్లో సంచరించి దాదాపు 17 రోజుల తర్వాత పట్టుబడింది. శుక్రవారం రాయవరం మండలం కూర్మాపురంలో రోజంతా భయాందోళన నెలకొంది. జనావాసాల్లోనే గంటలకొద్దీ ఉన్న దీనిని ఎట్టకేలకు పుణె రెస్క్యూ బృందం, అటవీశాఖ అధికారుల బృందం శ్రమించి బంధించాయి.

ముప్పతిప్పలు పెట్టి..: పట్టిసీమ నుంచి గోదావరి దాటిన పులి సీతానగరం మండలం చినకొండేపూడిలో ఈ నెల 1న ప్రత్యక్షమైంది. అప్పటి నుంచి దొరికిన పశువులను చంపి తింటూ.. వివిధ ప్రాంతాల్లో సంచరించింది. 3న రాత్రి దివాన్‌చెరువులోని ఎస్‌వీపీసీ ఫంక్షన్ హాలు వద్ద స్థానికులకు కనిపించింది. 5న భూపాలపట్నం, జి.యర్రంపాలెంలోని పామాయిల్, కొబ్బరి తోటల్లో సంచరించింది. ఆరోజు మధ్యాహ్నానికే పుణె నుంచి నిపుణులు చేరుకున్నారు. శుక్రవారం రాయవరం మండలం కూర్మాపురంలో ఓ పాత భవనంలో పులి ప్రత్యక్షమైంది. ఆ తర్వాత పశువుల పాకలోకి ప్రవేశించి దాడి చేయడంతో అధికారులు, నిపుణులు పక్కా ప్రణాళికతో మత్తు ఇంజక్షన్ ప్రయోగించి పట్టుకున్నారు.

మత్తు ఇంజెక్షన్‌తో కూడిన గన్‌తో గురిపెడుతూ..

పులిని చూసేందుకు మేడపైకి చేరిన స్థానికులు

రోజంతా ఉత్కంఠ

- పులి పాదముద్రలు రాయవరం మండలం కూర్మాపురం గ్రామ పొలాల్లో గుర్తింపు
- అక్కడే పాత ఇంట్లో ఉన్నట్లు గుర్తింపు, గ్రామస్థులు, స్థానికుల్లో భయాందోళన
- అటవీ శాఖ, నిపుణులు, పోలీసుల రాక. పులి పట్టివేతపై సమాలోచనలు.
- పాడుబడిన ఇంటి నుంచి బయటకు వచ్చి పొలాల మీదుగా పశువుల పాకలోకి చేరిక
- పాకలోంచి బయటకు వచ్చిన పెద్దపులిపై మత్తు ఇంజక్షన్ ప్రయోగించిన నిపుణులు..
- చిక్కిన పులిని ప్రత్యేక వాహనంలో వైద్య పరీక్షలకు రాజమహేంద్రవరం తరలింపు

జారే దారి.. జాగ్రత్త మరి!

నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగించే కాకినాడ పోర్టు రహదారి పరిస్థితి ఇది. ఇటువైపు వెళ్లే ఆయిల్ ట్యాంకర్ల నుంచి లీకయిన చమురుతో ఈ మార్గం అత్యంత ప్రమాదకరంగా మారింది. వాహనాలు జారి పలువురు అదుపుతప్పి పడిపోతున్నారు. రాత్రి పూట మరీ ప్రమాదకరంగా మారింది. పోర్టు యాజమాన్యం, అధికారులు రహదారిపై పేరుకుపోయిన చమురును శుభ్రం చేయించాలని వాహనదారులు విజ్ఞప్తిచేస్తున్నారు. – ఈనాడు, కాకినాడ

నాణ్యత తనిఖీలో నకిలీలలు

హోటళ్లకు వెళ్లి దండేస్తున్న వైనం

ఈనాడు, కాకినాడ: హోటళ్లు, ఫలహారశాలలు, వీధి వ్యాపారులను లక్ష్యంగా చేసుకుని కొందరు దందాలకు పాల్పడుతున్నారు. తాము ఆహార భద్రతా అధికారులమంటూ తనిఖీల పేరుతో హడావిడి చేసి అందినకాడికి దండేసుకుంటున్నారు. ఉమ్మడి జిల్లాలో ఈ తరహా ఘటనలు తరుచూ వెలుగుచూస్తున్నాయి.

వీధుల్లో బజ్జీల బండి నుంచి హోటళ్లు, ఆహార ఉత్పత్తుల తయారీ, అమ్మకాలు సాగించే ప్రతి వ్యాపారి ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ తీసుకోవాలి. ఫుడ్ సేఫ్టీ అధికారుల ద్వారా ఈ అనుమతులిస్తారు. కొందరు కేటుగాళ్లు తామే లైసెన్స్ ఇస్తామంటూ ఫోర్జరీ సంతకాలతో నకిలీవి జారీచేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. ఆహార భద్రతా ప్రమాణాల శాఖలో తగినంత మంది అధికారులు, సిబ్బంది లేకపోవడం వీరికి అనువుగా మారింది.

● గోకవరంలోని ఓ హోటల్‌కు ఆహారభద్రత అధికారినంటూ ఓ వ్యక్తి వెళ్లి తనిఖీ చేశాడు. 'నాణ్యత బాగోలేదు. పరిసరాలు పరిశుభ్రంగా లేవు. నోటీసులిస్తా.. జరిమానా భారీగా చెల్లించాలి' అని భయపెట్టి, బేరాలాడి వచ్చినకాడికి జేబులో పెట్టుకుని వెళ్లిపోయాడు. కొవ్వూరులోనూ ఇలాంటి సంఘటనే జరిగింది.

● గొల్లప్రోలులోని అల్పాహారశాల యజమానిని లైసెన్స్ తీసుకోకుండా ఎలా అమ్ముతున్నారంటూ ఓ వ్యక్తి గద్దించాడు. నకిలీ గుర్తింపు కార్డు చూపించి హడావిడి చేశాడు. ఇంటిలో వాడాల్సిన సిలిండర్ ఇక్కడ వాడుతున్నారేంటి? కేసు పెడతానని బెదిరించాడు. ఆ యజమాని రూ.5 వేలు సమర్పించుకున్నాడు.

తెలిసినవాళ్ల పనేనా..

ఆహార భద్రతా ప్రమాణాల ప్రాధికార సంస్థ (ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ) ఆహార ఉత్పత్తుల తయారీ, అమ్మకందారులకు ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ అండ్ సర్టిఫికేషన్ (ఫోస్టాక్) శిక్షణ ఇచ్చేందుకు థర్డ్ పార్టీ ఏజెన్సీలను నియమించింది. ఆయా సంస్థలు కొంతమందిని నియమించుకుని శిక్షణలు ఇస్తున్నాయి. వీరు ఆహార శుద్ధి, తయారీ, అమ్మకాల్లో జాగ్రత్తలు, నిబంధనలపై ప్రాథమిక తర్ఫీదు ఇస్తారు. ఇందుకు రూ.700 రుసుము తీసుకుంటారు. వీరు అంతటితో ఆగకుండా తర్వాత ఆహార తనిఖీలు మేమే చేస్తామంటూ హోటళ్లకు వెళ్లి దందాలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయి. ఎఫ్‌ఎస్‌ఎస్‌ఏఐ లైసెన్స్ ఉన్నా కొత్తగా తీసుకోవాలని, కాలపరిమితి దాటిందని మభ్యపెట్టి వసూలు చేస్తున్నారు.

డబ్బులు ఎవరూ అడగరు..

ఆహార తనిఖీల కోసం వచ్చామని, డబ్బులు ఇవ్వాలని ఏ అధికారి అడగరు. ఒకవేళ అడిగితే వారు నకిలీలేనని తెలుసుకోవాలి. ఉమ్మడి జిల్లాలో ఈ తరహా ఫిర్యాదులు వచ్చాయి. లైసెన్స్‌ల కోసమైతే గూగుల్ పే, ఫోన్ పే వంటి చేయనవసరం లేదు. చలానాలు తీయాల్సి ఉంటుంది. నకిలీల పట్ల జాగ్రత్తగా ఉండాలి.

-నందాజీ, సహాయ నియంత్రణాధికారి, ఆహార భద్రత ప్రమాణాలశాఖ

అందుబాటులో 4,603 టన్నుల యూరియా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌కు 4,603 టన్నుల యూరియాను రైతులకు అందుబాటులోకి తెచ్చినట్లు జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రైవేటు డీలర్ల వద్ద 2,607 టన్నులు, పీఏసీఎస్‌ల్లో 587 టన్నులు, ఆర్ఎస్‌కేల్లో 1,116 టన్నులు, ఏపీ మార్క్‌ఫెడ్ వద్ద 259 టన్నులు, టోకు వ్యాపారుల వద్ద 34 టన్నుల యూరియాను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు ఎమ్మార్పీ ధరలకే కొనుగోలు చేయాలని, ఎక్కడైనా ఉల్లంఘనలు జరిగే ఫిర్యాదు చేయాలని సూచించారు.

బాలల బడి.. నిర్మాణాల మాటేది?

సామర్లకోట గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత గూడు కరవవుతుంది. జిల్లాలో కేంద్రాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. దశాబ్దాల కాలంగా అద్దె భవనాలు, ఇరుకు గదుల్లోనే బాలల బడి నిర్వహించాల్సి వస్తుంది. కొన్నిచోట్ల ఆటస్థలం, మరుగుదొడ్లు, మంచినీటి వసతి వంటి కనీస సౌకర్యాలు సైతం ఒక్కో కేంద్రం వద్ద కనిపించడం లేదు. బాలింతలు, చిన్నారుల క్షేమం కోసం ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా క్షేత్రస్థాయిలో మాత్రం ఇబ్బందులు తప్పటం లేదు.

అద్దె భవనంలో నిర్వహిస్తున్న గుంచాల అంగన్‌వాడీ కేంద్రం

అంగన్‌వాడీ కేంద్రాలు	1986
సొంత భవనాలు	738
అద్దె భవనాలు	1061
అద్దె లేని భవనాలు	187

155 భవనాలకు నిధుల కొరత

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ప్రాథమిక విద్యపై ఆసక్తి కలిగేవిధంగా ఆటపాటలతో కూడిన ప్రాథమిక విద్య, బాలింతలు, గర్భిణీలు, స్త్రీలకు పౌష్టికాహారం పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నా అవసరం మేరకు వసతులు లేక ఇబ్బందులు తప్పటం లేదు. జిల్లాలో 1986 కేంద్రాలకు గాను 1061 అద్దె భవనాల్లో నిర్వహిస్తున్నారు. ఎన్‌ఆర్‌ఈజీఎస్, ఐసీడీఎస్, మన బడి, మన బాధ్యత తదితర నిధులతో జిల్లా వ్యాప్తంగా 160 కేంద్రాలకు నూతన భవన నిర్మాణాలు చేపట్టిన నిధుల కొరత కారణంగా 155 భవనాల పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. నిర్మాణాలకు అవసరం అయిన నిధుల కోసం ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఐసీడీఎస్ పీడీ లక్ష్మీ తెలిపారు.

ఏ ఘాట్‌లో స్నానం చేసినా పుణ్యఫలమే

పుష్కరాలపై సమీక్షా సమావేశంలో మంత్రి దుర్గేశ్

ఈనాడు, రాజమహేంద్రవరం: వచ్చే ఏడాది జూన్ 26 నుంచి జులై 7 వరకు గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా, భక్తులకు ఇబ్బందులు లేకుండా విజయవంతంగా నిర్వహించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేశ్ అన్నారు. పుష్కరాలపై శుక్రవారం రాజమహేంద్రవరం కలెక్టరేట్‌లో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతంలో ఏ ఘాట్‌లో స్నానం చేసినా పుణ్యఫలమే అన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఇందుకు ప్రముఖ ప్రవచనకారులు చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావు తదితరుల ద్వారా విస్తృత ప్రచారం చేపడతామన్నారు.

నేతల సలహాలు.. సూచనలు..: ● తితిదే బోర్డు సభ్యుడు, జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, రాజమహేంద్రవరం గ్రామీణం, అనపర్తి ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. . పుష్కరాలకు వచ్చే యాత్రికులు ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించాలన్నారు. ● రాజమహేంద్రవరంలో తితిదే నమూనా ఆలయం ఏర్పాటు, రోజుకు 5 వేల మందికి అన్నదానం, వసతి కల్పించేందుకు తితిదే సిద్ధంగా ఉందని నెహ్రూ అన్నారు.

ప్రభుత్వ సొమ్మునూ వదిలేశారు!

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

బ్యాంకుల్లో ఏళ్ల తరబడి లావాదేవీలు నిర్వహించని ఖాతాలకు ఆధారాలు చూపితే సొమ్ములు చెల్లించడానికి రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా చర్యలు చేపట్టింది. కాకినాడ జిల్లాలో సుమారు రూ.102 కోట్లు ఇలా ఉన్నాయని గుర్తించారు. ప్రజలు, వ్యాపారులు, ప్రైవేటు సంస్థలు, ఇతర ఖాతాలకు ఈ సొమ్ములు తిరిగి చెల్లించే ప్రక్రియను రెండు నెలల నుంచి ప్రారంభించారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వ శాఖలకు సంబంధించి గత 20 ఏళ్లగా లావాదేవీలు నిర్వహించిన ఖాతాలను గుర్తించారు. ఆయా శాఖల డీడీవోల ద్వారా ఈకేవైసీ చేసి, వీటిని మనుగడలోకి తీసుకువచ్చే బాధ్యతను ఖజానా శాఖకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది.

రూ.20 లక్షలకు పైగా సొమ్ము ఉన్న శాఖలు	
శాఖ	సొమ్ము(రూ.ల్లో)
రెవెన్యూ	2,07,42,023
డీఆర్‌డీఏ	44,12,727
పురపాలక	81,78,724
పంచాయతీరాజ్	41,15,071
పీఆర్ ఇంజినీరింగ్	31,45,609
మండల పరిషత్తు	26,44,124
వైద్య,ఆరోగ్యం	24,80,100
అటవీ	21,49,654

79 శాఖలకు సంబంధించి..

జిల్లాలో 79 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన 3,487 బ్యాంకు ఖాతాల్లో రూ.6,31,93,769 నిల్వ ఉన్నట్లు గుర్తించారు. గత 20 ఏళ్లుగా చేపట్టిన పథకాల్లో కొన్ని నిలిచిపోయినా, వాటికి సంబంధించి తెరిచిన ఖాతాల్లో సొమ్ములు మిగిలిపోయాయి. డీడీవోలు పేరుతో ఉన్న ఖాతాలు వారు ఉద్యోగ విరమణ చేయడం, బదిలీ కావడం వంటి కారణాలతో మనుగడలో లేకుండా పోయాయి. ఇప్పుడు డీడీవోలుగా ఉన్న అధికారులతో ఈ ఖాతాలను మనుగడలోకి తెచ్చి.. ఆయా సొమ్ములను తిరిగి రప్పించి, అభివృద్ధి పనులకు వినియోగించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగా శుక్రవారం ఖజానా శాఖ సంచాలకులు కె.పద్మజ అమరావతి నుంచి జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాకినాడ జిల్లా ట్రెజరీ కార్యాలయం నుంచి డీటీవో గణేశ్ హాజరై, జిల్లాలో పరిస్థితిని వివరించారు.

కలెక్టర్ల ఖాతాలకు మళ్లింపుపై తర్జన భర్జన

ఆయా ఖాతాల్లో సొమ్ములు తిరిగి పొందే చర్యలపై జిల్లా కలెక్టర్లకు రాష్ట్ర ప్రభుత్వం సమాచారం అందించింది. దీంతో కొన్ని జిల్లాల్లో ఈ సొమ్ములను వారి అధికారిక ఖాతాకు మళ్లించాలని ఆదేశాలు జారీ చేశారు. కొన్నిచోట్ల ఇలా చేసి, వాటిని ఖర్చు కూడా పెట్టారు. కాకినాడ జిల్లా కలెక్టర్ కూడా ఈ విధమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఖజానా శాఖ సంచాలకులు వివరించారు. ప్రభుత్వం సూచించిన విధంగా ముందు ఈ ఖాతాలను మనుగడలోకి తెచ్చి.. ఆ వివరాలను సమర్పించాలని, అప్పటి వరకు సొమ్ముల మళ్లింపుపై ఏవిధమైన చర్యలు చేపట్టవద్దని అధికారులకు సూచించారు. దీంతో డీటీవోలు తర్జన భర్జన పడుతున్నారు.

7 'ఎన్టీఆర్ వైద్యసేవ' నెట్‌వర్క్ ఆసుపత్రులకు జరిమానా

వైద్యాధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: డాక్టర్ ఎన్టీఆర్ వైద్యసేవ పథకం కింద చికిత్స పొందిన రోగుల నుంచి అక్రమంగా డబ్బులు వసూలు చేసిన ఏడు నెట్‌వర్క్ ఆసుపత్రులకు జరిమానా విధిస్తూ కలెక్టర్ షాన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. వీటిలో జిల్లా కేంద్రం కాకినాడతో పాటు చుట్టుపక్కల ఉన్న ఆసుపత్రులు ఉన్నాయి. శుక్రవారం కలెక్టరేట్‌లో పథకం జిల్లాస్థాయి క్రమశిక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయాలని ఆదేశించారు. ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా నమోదు చేయాలని సూచించారు. నగదు రహిత సేవలు అందించని ఆసుపత్రులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డీఎంహెచ్‌వో నరసింహనాయక్, డీసీహెచ్ఎస్ మహేశ్వరరావు, జిల్లా సమన్వయకర్త రాధాకృష్ణ, జిల్లా మేనేజరు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

శేషవాహనంపై శ్రీవారి విహారం

కాకినాడ రామకృష్ణారావుపేటలోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామివారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఉదయం విశేష పూజలు, అర్చనలు జరిగాయి. సాయంత్రం బాణాసంచా కాలుస్తూ, మంగళ వాయిద్యాలు, కోలాట భజనల మధ్య స్వామి అమ్మవార్లను శేషవాహనంపై ఊరేగించారు. పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, గాంధీనగర్

కాకినాడ టౌన్-మైసూరు రైలు పొడిగింపు

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ టౌన్-మైసూరు(07033), మైసూరు-కాకినాడ టౌన్ (07034)కు ప్రత్యేక రైలును మార్చి 30వ తేదీవరకు పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ నుంచి మార్చి 2 నుంచి 30వ తేదీ వరకు ప్రతి సోమ, శుక్రవారాల్లో, మైసూరు నుంచి కాకినాడకు మార్చి 3 నుంచి 31వ తేదీ వరకు ప్రతి మంగళ, శనివారాల్లో ఈ ప్రత్యేక రైలు నడుస్తుందన్నారు.

9న ఉద్యోగ మేళా

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈనెల 9న కలెక్టరేట్‌లోని వికాస కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు పీడీ కె.లచ్చారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టాటా ఎలక్ట్రానిక్స్, డెక్కన్ కెమికల్, హ్యుందాయ్ మోబీస్, అపోలో టైర్స్, కల్లాబ్ ఇంజినీరింగ్ సర్వీసెస్, రాయల్ ఇన్సూరెన్స్ బ్రోకింగ్ ఇండియా కంపెనీల్లో ఉద్యోగాల కల్పనకు ముఖాముఖి నిర్వహిస్తారని తెలిపారు. విద్యార్హత, పోస్టుల వివరాలకు www.vikasajobs.com వెబ్‌సైట్, 7799376222 ఫోను నంబరులో సంప్రదించాలని సూచించారు. ఆసక్తి ఉన్నవారు సోమవారం ఉదయం 9 గంటలకు విద్యార్హత పత్రాలతో హాజరు కావాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669



స్థాపితం 1918

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., రాజమహేంద్రవరం

డిపాజిట్‌దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు విన్నపము

ప్రియమైన డిపాజిట్ దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు నా తరుపున మరియు పాలకవర్గ సభ్యుల తరుపున అభినందనలతో...

- అతిత్వరలో Mobile Banking మరియు UPI Payments అనగా Phonepe, Google Pay తదితర మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలియచేయడంలో ఎంతో ఆనందిస్తున్నాను.
- ఇది చైర్మన్‌గా నా రెండవ టర్మ్, నేను బాధ్యతలు స్వీకరించిన తేది.23-07-2024 నాటి నుండి ది. 31-12-2025 నాటికి బ్యాంకులో జరిగిన అభివృద్ధి గురించి క్రింది విధముగా మీకు తెలియపరుస్తున్నాను.
- డిపాజిట్లు రూ.678.41 కోట్లు నుండి రూ.696.57 కోట్లుకు - రూ.18.16 కోట్లు పెంచుట.
- లోన్సు రూ.403.04 కోట్లు నుండి రూ.537.32 కోట్లుకు - రూ.134.28 కోట్లు పెంచుట.
- Gross NPAను రూ.90.44 కోట్లు (22.45%) నుండి రూ.26.08 కోట్లు (4.85%) - రూ. 64.36 కోట్లు తగ్గించుట.
- Net NPAను రూ. 46.01 కోట్లు (12.48%) నుండి రూ. 0.00 (0.00%) - కోట్లు . 46.01 కోట్లు తగ్గించుట
- FY 2024 - 25లో మన బ్యాంకు మెంబర్లకు 12% డివిడెండ్ మంజూరు చేయుట
- Cloud Based Data Center మరియు Cloud Based Disaster Recovery Center ఏర్పాటు చేయుట జరిగినది.
- Rupay Debit Cards ఇచ్చుట జరుగుచున్నది.
- సీనియర్ సిటిజన్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇచ్చుట జరుగుచున్నది.

గతంలో నేను చైర్మన్‌గా డిసెంబర్ 2013 నుండి జూన్ 2019, నాటికి బ్యాంక్ లో జరిగిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని బ్యాంకు మెంబర్లు అందరూ ఆశీర్వదించి మరల రెండవ సారి మా పేనల్ మొత్తాన్ని అఖండ మెజారిటీతో బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా గెలిపించారు. ఇటీవల ఒక మీడియా ఛానెల్లో వివిధ తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు మా బ్యాంకుపై ప్రచారం చేయుట జరుగుచున్నది.

ఇది కాక కొంత మంది కుట్రదారులు మా బ్యాంకు యొక్క ప్రగతిని చూచి ఓర్వలేక బ్యాంకు డిపాజిటర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఈ నిరాధారమైన ఆరోపణలు మరియు తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు. తద్వారా బ్యాంకు యొక్క ప్రతిష్టను మరియు ప్రజలలో బ్యాంకుపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి నిరాధారమైన కథనాలు మరియు గాలి వార్తలు ఇంతకు ముందు కూడా చాలా సార్లు ప్రచురింపబడినవి. కానీ ఈ బ్యాంకు ప్రతిష్ట చెక్కుచెదరలేదు. ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. ప్రజల బ్యాంకు మరియు 108 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్యాంకు. కావున బ్యాంకు డిపాజిటర్లు, ఖాతాదారులు మరియు సభ్యులు ఎటువంటి తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు పట్టించుకోవద్దని మరియు నమ్మవద్దని తెలియచేస్తున్నాను. బ్యాంకుకు మరింత పురోభివృద్ధి ఆకాంక్షిస్తూ.....

ఇట్లు
శ్రీ చల్లా శంకరరావు - చైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు

(c) eenadu

అగ్నికుల క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం



నేడు, రేపు అగ్నికుల క్షత్రియ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిణయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అగ్నికుల క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (15 అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసు కోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరులు బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

వలస వచ్చి.. విహరిస్తూ..!

పక్షుల గణనలో అటవీశాఖ అధికారులు

తొండంగి, రౌతులపూడి, న్యూస్‌టుడే: తొండంగి మండలం పీతచిన్నాయిపాలెం పెద్ద చెరువు 105 ఎకరాల విస్తీర్ణం, రౌతుల పూడి మండలంలో 25 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఊర చెరువు వలస పక్షుల దామంగా ప్రసిద్ధి చెందుతున్నాయి. విస్తృత నీటి వనరులు పుష్కలంగా ఉన్న ప్రాంతాలనే పక్షులు ఆవాసంగా ఎన్నుకుంటాయి. ఏటా దీంతో మూడు నెలలపాటు ఇక్కడ ఉండి అవి సందడి చేస్తున్నాయి. జిల్లా అటవీశాఖ అధికారి రామచం ద్రరావు, ఏలేశ్వరం రేంజ్ అధికారి దుర్గాప్రసాద్, జి. నాగేశ్వరరావు, జాస్పన్, శ్యామక మార్ బృందం ఈ పక్షుల గణ నను విజయవంతంగా నిర్వ హించారు. వారి గణనలో నమోదైన మొత్తం పక్షుల వివ రాలు... వినిరింగ్ టీల్స్ 330, పర్పుల్ మూర్హెన్ 50, పర్పుల్ హెరాన్ 9, స్పాట్ బిల్డ్ బాతులు 24, వైట్ ఐబిస్ 70, గ్రార్నర్ పింటైల్ 12, బ్రాంజ్ వింగ్ జకానా 105, పింటెయిల్ జకానా 70, కార్మొరెంట్స్ 30, డార్టర్ 4, కాటన్ టీల్స్ 120, బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిషర్ 10, లిటిల్ గ్రేబ్ 4 ఉన్నట్టు గుర్తిం చారు. కాలంలో ఇవే మొదటిసారి వారు పేర్కొన్నారు.

పెద్ద చెరువులో నీలం రంగులో అందమైన పక్షి

పీతల చిన్నాయిపాలెం: చెట్లపై వివిధ రకాల పక్షులు

వలస పక్షుల ప్రత్యేకతలివే...

☛ సారస కలిహంస, కలి విక లని పిలిచే బాతు లాంటి పక్షే వినిరింగ్ టీల్. చెరు వులు, తడి ప్రాంతాల్లో ఎక్కు వగా ఉంటాయి. తల, గొంతు చారలతో గోధుమరంగులో ఉంటుంది. ఈల లాంటి శబ్దం చేయడంతో వినిరింగ్ టీల్ అనే పేరు పెట్టారు.

☛ ఉప్ప మండల ప్రాంతాల్లో కనిపించే చిన్న రకం బాతు రకపు పక్షే కాటన్ టీల్ లేదా కూళిక పక్షి. గడ్డి, విత్తనాలు, కీటకాలు, చిన్న చేపలను ఆహారంగా తీసుకునే ఈ పక్షి జంటగా, సమూహా లుగా నివసిస్తుంది. చాలా వేగంగా ఎగురుతుంది.

☛ పెద్ద కాళ్లతో పిలిచే బ్రాన్జ్ వింగ్డ్ జకానా గోధుమ రంగులో ఉండే పక్షి. చెరు వుల, నదుల ఒడ్డున గుడు కట్టుకుని ఉంటే ఈపక్షుల్లో వర్షాకాలంలో పునరుత్పత్తి జరుగు తుంది. నీటిలో మునిగి ఆహారం తీసుకుంటాయి. పెద్దగా ఉండడం, శత్రువుల నుంచి తప్పించు కోవడం కోసం వేగంగా ఎగురుతాయి.

☛ బ్లాక్ క్యాప్డ్ కింగ్‌ఫిష ర్‌ను చిట్టి పిట్ట అని పిలు స్తారు. తలపై నల్లటి రంగును కలిగి, శరీరం వివిధ రంగుల్లో ఉంటుంది. ఇవి ఒకేసారి 4-6 గుడ్లు వరకు పెడుతుంది. కీటకాలు, చేపలు, చిన్న జీవులనే కాక నీటిలో ఉండే మొక్కలను ఆహారంగా తీసుకుంటాయి.

☛ ఆసియా, ఆఫ్రికా, యూరప్ ఖండాల్లో కనిపించే పక్షి పర్పుల్ మూర్‌హెన్ లేదా కమును పక్షి. ఎక్కు వగా నీటి ఒడ్డునే ఉంటూ జంటగా, సమూహాలుగా జీవి స్తాయి. పాములు, పెద్ద పక్షుల నుంచి తప్పించుకునేం దుకు వేగంగా ఎగురుతాయి.

న్యాయసేవలకు ఈ-కోర్ట్

పెద్దాపురం, న్యూస్‌టుడే: అర్హులు సత్వరం న్యాయం పొందేందుకు, న్యాయసేవలను అందరికీ అందుబాటులో తీసు కొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కోర్ట్ యాప్‌ను రూపకల్పన చేసింది. జిల్లా న్యాయస్థానాల్లో ఏర్పాటు చేసిన ఈ-కోర్ట్‌లో అందించే సేవలన్నీ చరవాణిలో యాప్ ద్వారా పొందవచ్చు. కక్షిదారుల కేసు వివరాలతోపాటు వాయిదాలు, కోర్టు సెల వుల వంటి వివరాలను ఇందులో తెలుసుకో వచ్చు. ఇంతవరకు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మాత్రమే లభ్యమయ్యే సమాచార మంతా ఇక అందరికీ ఇందులో లభిస్తుంది.

ఇలా పొందండి..

గూగుల్ ప్లే స్టోర్‌లో 'ఈ-కోర్ట్ సర్వీసెస్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేసుకో వాలి. దీని ద్వారా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలు కూడా పొందవచ్చు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయసేవల కమిటీల నుంచి ఉచిత న్యాయ సేవలు అందుకో వచ్చు. కేసులకు సంబంధించి కావాల్సిన సాఫ్ట్ కాపీలను యాప్ ద్వారా పొందవచ్చు.

ఉపయోగాలివీ..

● సీఎన్ఆర్, ఎఫ్ఐఆర్ సంఖ్యల ఆధారంగా కేసుల వివరాలు తెలుస్తాయి. ● ఏ న్యాయస్థానంలో ఏ న్యాయమూర్తి వద్ద కేసు విచారణ జరుగుతోంది 30 రోజుల వివ రాలు కాజ్ లిస్ట్‌లో అందుబాటులో ఉంటాయి. ● కేసు సంఖ్య, ఫైలింగ్ నంబరు, న్యాయ వాది పేరు, కేసు, కక్షిదారు వివరాలు, ఇతర సమాచారాన్ని కేసు స్థితిని ఐచ్ఛికం ద్వారా పొందవచ్చు. ● ఈ-పే ఆప్షన్ ద్వారా చలా నాలు, ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు జడ్జిమెంట్ సెర్చ్ వంటి సేవలు కూడా అందుకోవచ్చు.

అన్నవరంలోని అమ్మవారి ఆలయం విస్తరణకు ప్రణాళిక

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం సత్యదేవుని క్షేత్ర రక్షకులుగా కొలిచే వనదుర్గ అమ్మవారి ఆలయం విస్తరించేందుకు అధికారులు ప్రణాళిక చేస్తున్నారు. అమ్మవారి ఆలయంలో ప్రతి శుక్రవారం చండీ హోమం, పౌర్ణమి రోజున ప్రత్యంగిరి హోమం నిర్వహిస్తున్నారు. ఆయా సందర్భాల్లో ప్రాంగణం సరిపడటం లేదు. ముఖ్యంగా ఈనెల 20 నుంచి కొత్తగా ఖడ్గమాల పూజ ప్రారంభించనున్నారు. ఆ సేవ ద్వారా అమ్మవారి ఆలయాన్ని విస్తరించనున్నారు. ఆలయం ప్రస్తుతం 40 అడుగుల పొడవు ఉంది. ఈ మేరకు ఆలయ ప్రాంగణాన్ని దేవాదా యశాఖ ఇన్‌ఛార్జ్ స్థపతి శ్రీనివాసాచారి పరిశీలించి ప్లాన్ రూపొందించారు. ఈవో (త్రినాధరావు), ఈఈ రామకృష్ణలతో చర్చించారు. మరో 30 అడుగుల పెంచేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నారు. దీంతో భక్తు లకు సౌకర్యవంతంగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయండి

సామర్లకోట, న్యూస్‌టుడే: మహాశివరాత్రి ఉత్సవాల్లో స్వామిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికా రులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ షాన్ మోహన్ సూచించారు. ఈ నెల 13 నుంచి 18వ తేదీ వరకు సామర్లకోట భీమేశ్వరాలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను శుక్ర వారం ఆయన పరిశీలించారు. తొలుత ఆల యంలో దర్శనం చేసుకున్నారు. అనంతరం కోనేరు, భక్తులు వచ్చి వెళ్లే మార్గాలను పరిశీలిం చారు. పురపాలిక, ఇరిగేషన్, వైద్యశాఖ, దేవాదా యశాఖ, రెవెన్యూ, అగ్నిమాపక అధికారులతో మాట్లాడారు. గోదావరి కాలువలో కలుషిత జలాలు కలవకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఆర్డీవో శ్రీరమణి, డీఎస్పీవో నర సింహనాయుడు, ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ జగదీష్‌మోహన్, ఈవో నీలకంఠం, డీఎస్పీ శ్రీహరిరాజు, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, సీఐలు కృష్ణభగవాన్, అంకబాబు తదితరులు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ షాన్‌మోహన్

లడ్డూలో నెయ్యి కల్తీ చేసిన వైకాపాకు శిక్ష తప్పదు

సర్పవరం, న్యూస్‌టుడే: వైకాపా నాయకు లకు దేవుడన్నా భక్తి కన్నా.. దేవుడి సొమ్ము దోచుకోవడం అంటేనే మక్కువని, తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ చేసినందుకు శిక్ష తప్పదని, ఈ విషయంలో వైకాపా తీరు దొంగే దొంగ.. దొంగ.. అని అరిచినట్లుగా ఉందని కాకినాడ **ఎంపీ తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్** ఆరోపించారు. శుక్రవారం ఎంపీ మాట్లాడుతూ హిందువుల పవిత్రంగా కొలిచే కలియుగ దైవం శ్రీనివాసుడి ప్రసాదమైన లడ్డూలో కల్తీ నెయ్యి ద్వారా వైకాపా నాయకులు కమిషన్లకు కక్కుర్తిపడి భారీ అవినీతికి పాల్పడ్డారన్నారు. ఎన్‌డీడీబీ ప్రాథమిక నివేదికలో నెయ్యిలో జంతు కొవ్వు కలిపారని, సిట్ నివేదికలో పాలు లేకుండా రసాయనాలతో నెయ్యి తయారు చేసినట్లు తెలిపిందన్నారు. వైకాపా నాయకుల తప్పుడు ప్రచారం మానుకో వాలన్నారు. ప్రజలు అన్నివిషయాలు గమనిస్తున్నారని ఎంపీ పేర్కొన్నారు.

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

బ్యాక్ ఆఫీస్, 4వ అంతస్తు, ఉత్తర విభాగం, జీవన్ సమృద్ధి, న్యూ ఇన్వెస్ట్‌మెంట్ భవనం, ఎల్ఐసి ఎస్ఓ భవనం, ఆశ్వర్థ రోడ్డు, విశాఖపట్నం - 530004.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద తనఖా చేయబడిన స్థిరాస్తి అమ్మకము

LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (LIC HFL) యొక్క అధీకృత అధికారిగా క్రింద సంతకందారు ఆస్తి ఆస్తులు యొక్క సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002లోని సెక్షన్ 13(12) క్రింద అందించబడిన అధికారాలను ఉపయోగించి... [illegible]

1	ఋణగ్రహీత పేరు : శ్రీ చెన్నా ఉదయ్ భాస్కర్ & శ్రీమతి చెన్నా శ్రీప్రియ (సహ-ఋణగ్రహీత) — ఏరియా ఆఫీస్: కాకినాడ
	లోన్ ఖాతా నెం. : 7003090000147
	ఆస్తి వివరాలు: [illegible]
	బ్యాంక్ వివరములు: Account Number : LHFLVK7003090000147, IFSC Code : HDFC0004011 Bank : HDFC Bank, Seethammadhara, VSP, Beneficiary Name : LIC Housing Finance Ltd, Visakhapatnam
	రిజర్వు ధర: రూ.26,70,000/- — ధరావత్తు (రిజర్వు ధరలో 10%) రూ.2,67,000/-
	ఇ-వేలం యొక్క వెబ్‌సైట్ — https://www.bankeauctions.com
	ఆస్తి తనిఖీ కొరకు తేదీ & సమయం — 23.02.2026 ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 01.00 గంటల మధ్యన
	బిడ్లను / బిడ్ సమర్పించుటకు చివరి తేదీ — 09.03.2026 సా॥ 04.00 గంటల లోపు (ఆన్‌లైన్ విధానం ద్వారా మాత్రమే)
	ఇ-వేలం తేదీ మరియు సమయం — 10.03.2026 ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 1.00 గం॥ వరకు

వేలం ద్వారా విక్రయం యొక్క నియమములు & నిబంధనలు ఈ దిగువ పొందుపరిచెను

1) ... [illegible]

2) ... https://www.bankeauctions.com ... టోల్: 91-7191981124/25/26, ... ఫోన్.నెం.99481 82222, ఈ-మెయిల్ : andhra@c1india.com ...

3) బిడ్ పెంపుదల కొరకు ఒక్కొక్క బిడ్‌కు రూ.10,000/- పొడిగింపబడును.

4) పైన పేర్కొన్న తేదీలలో ముందస్తు అపాయింట్‌మెంట్ కొరకు పైన పేర్కొన్న ఆస్తుల తనిఖీని చేసుకోవచ్చు. ఇతర వివరములకు కొరకు సంప్రదించుటకు ఫోన్ నెం. : 9348222077 / 9676775059.

* వేలం యొక్క అన్ని ఇతర నిబంధనలు మరియు షరతులు అధికారిక వెబ్‌సైట్‌లో అనుబంధం -2 గా పేర్కొనబడ్డాయి - https://online.lichousing.com/eauction/

ఆమోదిత ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ "మెస్సర్స్ సి1 ఇండియా ప్రై లి"., at https://www.bankeauctions.com వారి వెబ్‌సైట్ దర్శించి వేలం ద్వారా విక్రయం చేయు ఆస్తి యొక్క పూర్తి వివరములు మరియు అందలి పూర్తి నియమములు మరియు నిబంధనలు తెలుసుకొనవచ్చును.

తేది : 06.02.2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

నెయ్యి పక్కదారి పట్టించిన అర్చకుడు మళ్లీ విధుల్లోకి

ప్రాధాన్య స్థానంలో నియమించాలని ఒత్తిడి

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో పూజకు వినియోగించాల్సిన నెయ్యి పక్కదారి పట్టించిన వ్యవహారంలో సస్పెండైన ఉప ప్రధాన అర్చకుడిని తిరిగి విధుల్లోకి తీసుకు న్నారు. తనకు ప్రాధాన్యమున్న చోట విధులు కేటాయించాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు సమాచారం.

గతంలో ఏం జరిగిందంటే..

పూజకు వినియోగించాల్సిన నెయ్యి దేవస్థానం స్టోర్స్ నుంచి కొంత దిగమింగి కనకదుర్గ అమ్మవారి ఆలయానికి గత ఏడాది జూలై 17న రాగా అందులో 15 కేజీలను అప్పట్లో విధుల్లో ఉన్న అర్చ కుడు పక్కదారి పట్టించిన ప్రయత్నం చేశారు. సొంత కారులో తర లిస్తున్నారని అధికారులకు అందిన ఫిర్యాదుతో తక్షణం తనిఖీ చేసి పట్టుకున్నారు. దీంతో ఆయన్ను విధుల నుంచి సస్పెండ్ చేశారు. సీఎంవో ఆదేశాలతో దీనిపై నివేదిక పంపించారు. తనకు ఉన్న పలుకుబడితో ఒత్తిడి నేపథ్యంలో తిరిగి విధుల్లోకి తీసుకుంటూ శుక్ర వారం ఆదేశాలిచ్చారని తెలుస్తోంది. అంతేకాకుండా తనకు ప్రాధా న్యమున్న ప్రధానాలయం, యంత్రాలయం, అమ్మవారి ఆలయాల్లో విధులు కేటాయించాలని అధికారులపై ఒత్తిడి తెస్తున్నట్లు దేవస్థా నంలో చర్చ జరుగుతోంది.

మత్స్యకారులను ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్రానిదే

✦ రాజ్యసభలో ఎంపీ సానా సతీష్‌బాబు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజలకు ఆహా ర్యభద్రతను మత్స్యసంపదను అందించే మత్స్యకా రులను ఆదుకోవాల్సిన ప్రధాన బాధ్యత కేంద్రం పైన ఉందని రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు అన్నారు. శుక్రవారం పార్లమెంట్‌లో ఎంపీ (తెదేపా) బీద మస్తా న్‌రావు మత్స్యకారుల సంక్షేమం ప్రైవేటు బిల్లును ప్రవేశ పెట్టారు. దీనిపై చర్చలో సతీష్‌బాబు పాల్గొన్నారు. ఈ బిల్లు మత్స్యకారుల సంక్షేమ పథకాలు, పరిశోధనలు, నైపుణ్యాభివృద్ధి, ఆర్థిక, పర్యావరణ సమ స్యల నివారణ, తదితర అంశాలకు పరిష్కారం చూపుతుందన్నారు.

నేడు జిల్లాకు సైక్లథాన్ ర్యాలీ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వందేమా తరం 150 వసంతాల వేడుకలను పురస్కరించు కుని సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కోస్టల్ సైక్లథాన్ ర్యాలీ శనివారం సాయంత్రం ఉప్పాడ చేరుకుంటుందని సీఐఎస్ఎఫ్ సింహాద్రి యూనిట్ ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలి పారు. గతనెల 26న పశ్చిమబంగలో ప్రారంభ మైన ఈ ర్యాలీ ఈనెల 22కు కేరళలోని కొచ్చికి చేరుకుంటుందని తెలిపారు. దీనిలో భాగంగా జిల్లాకు వచ్చే ర్యాలీకి ఎస్పీ బిందుమాధవ్, ప్రముఖులు స్వాగతం పలుకుతారని చెప్పారు.

రెప్పపాటు నిర్లక్ష్యం.. తలకిందులే జీవితం

తుని పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాలపై వాహనచోదకులకు అవగాహన కల్పించేందుకు కాకినాడ జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. హైవేపై అధికంగా ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి ఛిద్రమైన కార్లను ఉంచారు. రెప్ప పాటు నిర్లక్ష్యం ఇలా ప్రమాదానికి గురి కావాల్సి వస్తుందని ఆలోచించేలా వినూత్న కార్యక్రమం చేపట్టారు. రాత్రి వేళల్లో కూడా కనిపించేలా వీటికి రేడియం స్టిక్కర్లు అంటించారు. వాహనదారులు వేగంగా వెళ్తే ప్రమాదాలు జరిగితే కుటుంబాలు వీధిన పడతాయని అప్రమత్తం చేస్తున్నామని పోలీసులు చెబుతున్నారు.

తేటగుంట వద్ద రోడ్డు పక్కన ఉంచిన ప్రమాదానికి గురైన కారు

పోర్టు జెట్టీ విస్తరణపై ప్రజాభిప్రాయ సేకరణ

ఈనాడు, కాకినాడ: కాకినాడ సీ పోర్టు జెట్టీ విస్తరణ నిమిత్తం శుక్రవారం మారిటైం బోర్డు కార్యాలయంలో పర్యావ రణ ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిం చారు. కాలుష్య నియంత్రణ మండలికి చెందిన జాయింట్ చీఫ్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీర్ శంకర్ నాయక్, ఈఈ సూర్యకళ, ఆర్డీవో మల్లిబాబు ఆధ్వ ర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానికులతో పాటు ప్రజా సంఘాల నాయకులు తమ వాణి విని పించారు. పోర్టు కార్యకలాపాలతో నిర్వాసి తులైనవారికి, చేపల వేట సాగక ఇబ్బం దులు పడుతున్న మత్స్యకారులకు ఉపాధి కల్పించాలని స్థానికులు కోరారు. పోర్టులో పని కల్పిం చాలని డిమాండ్ చేశారు. మత్స్యకార గ్రామాల అభి వృద్ధి, వైద్య సేవలపై దృష్టిసారించాలని కోరారు. మత్స్యకారుల ఉన్నతికి పోర్టు తరపున చేయనున్న పనుల గురించి సీఈవో మురళీధర్, కెప్టెన్ జాకబ్ వివరించారు. ప్రస్తుతం ఉన్న జెట్టీకి అనుబంధంగా ఫింగర్ జెట్టీ నిర్మించడం వల్ల భవిష్యత్తులో సరకు రవాణా భారీగా పెరుగుతుందని, మరింత మందికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు.

వేదికపై పీసీబీ ఈఈ సూర్యకళ, ఆర్డీవో మల్లిబాబు, జేసీఈఈ శంకర్ నాయక్

జిల్లాలో రూ.125 కోట్లతో 710 అభివృద్ధి పనులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో జిల్లాలో 710 అభివృద్ధి పనులు నిర్వహించేం దుకు రూ.125 కోట్లు మంజూరయ్యాయని డ్వామా పీడీ వెంకటలక్ష్మి తెలిపారు. గొల్లప్రోలు మండలంలో పనుల నిర్వహణకు సంబంధించి కూటమి నాయకులు, గుత్తేదారులతో శుక్రవారం సాయంత్రం సమావేశం నిర్వహించారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. పనులు ప్రారంభమై వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఈ నెలాఖరులోగా పూర్తిచేయడంతోపాటు బిల్లులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సిఉందన్నారు. జిల్లాలో మినీ గోకులాలు 2 వేలు మంజూరయ్యాయని, పనులు నెలాఖరులోగా పూర్తిచేయాలన్నారు. గొల్లప్రోలు మండ లంలో రూ.8 కోట్లతో 96 పనులు మంజూరయ్యా యని, వెంటనే ప్రారంభించాలని పీడీ కోరారు. ఏపీడీ వసంతమాధవి, ఎంపీడీవో సలాట్‌రాజు, మండల ఇంజినీరింగ్ అధికారి కృష్ణమోహన్, ఏపీవో గంగాభ వానీ, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ పాల్గొన్నారు.

నాయకులు, గుత్తేదారులతో చర్చిస్తున్న డ్వామా పీడీ వెంకటలక్ష్మి

మహిళను కాపాడిన పోలీసులు

పెద్దాపురం: పెద్దాపురం పట్టణం రెండో వార్డు బొమ్మలగుడివీధికి చెందిన మహిళ శేషమ్మ ఆర్థిక ఇబ్బందులతో శుక్రవారం సమీపంలోని చెరువులో దూకింది. గమనించిన స్థానికులు పోలీసులకు సమా చారం ఇచ్చారు. తక్షణం స్పందించిన ఎస్సై మౌనిక సిబ్బందితో వచ్చి స్థానికుల సాయంతో ఆమెను ఒడ్డుకు చేర్చి ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఆత్మహత్య చేసుకోవడం మంచిదికాదంటూ కౌన్సెలింగ్ చేశారు.

చెరువులో దూకిన మహిళను కాపాడి పైకి తీసుకొస్తున్న ఎస్సై

మొక్కల పెంపకంతోనే పచ్చదనం

తాళ్లరేవు: రహదారులకు ఇరువైపుల మొక్కలు నాటడంతో పర్యావరణ రక్ష ణతో పాటు పచ్చదనం సాధ్యమని జిల్లా అటవీశాఖ అధికారి ఎన్.రామచంద్ర రావు పేర్కొన్నారు. తాళ్లరేవు మండలం పి.మల్లవరంలో ఓఎన్జీసీ సంస్థ పరిసర ప్రాంతాలు పి.మల్లవరం, గ్రాంటు, మూలపొలం, రాంజీనగర్ రహదారుల ఇరు వైపుల మొక్కలు నాటేందుకు డీఎఫ్‌వో, సోషల్ ఫారెస్ట్ రేంజ్ అధికారిణి సత్య పద్మజ శుక్రవారం పరిశీలించారు. నాలుగు కిలోమీటర్లలో 2వేల మొక్కలు నాటేం దుకు ప్రతిపాదనలు తయారు చేస్తామన్నారు. సోషల్ ఫారెస్ట్ డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ రవి, తెదేపా మండల అధ్యక్షుడు ధూళిపూడి వెంకటరమణ, నాయకులు రాయుడు సింహాచలం, సూరంపూడి రాజు తదితరులు పాల్గొన్నారు.

స్థల పరిశీలనలో జిల్లా అటవీశాఖ అధికారి రామచంద్రరావు

సుజుకి ఈ-యాక్సెస్ స్కూటర్ మార్కెట్‌లోకి విడుదల

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ నగరంలోని కంటి పూడి సుజుకి షోరూంలో శుక్రవారం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఎం.హరి నాథరెడ్డి సుజుకి ఈ-యాక్సెస్ స్కూటర్‌ని మార్కెట్‌లోకి విడుదల చేశారు. ఈసందర్భంగా కంటిపూడి సుజుకి జీఎం రాజారావు మాట్లాడుతూ దేశంలోనే తొలి సారిగా లిథియం ఐరన్ ఫాస్ఫేట్ బ్యాటరీతో ఈ వాహనం తయా రుచేశారని చెప్పారు. కేవలం ఒక గంట 12 నిమిషాల్లోనే 0 నుంచి 80 శాతం వరకు ఛార్జ్ అయ్యే సామర్థ్యం ఉందన్నారు. కీ-లెస్ సిస్టమ్‌తోపాటు స్మార్ట్ ఫోన్ కనెక్టివిటీ, 4.2 అంగుళాల టీఎఫ్‌టీ ఎల్‌సీడీ డిస్‌ప్లేతో అందుబాటులోకి వచ్చిందన్నారు. కంటిపూడి గ్రూప్ ఛైర్మన్ కంటిపూడి సర్వారాయుడు, మేనే జింగ్ డైరెక్టర్ సిహెచ్ సత్యనారాయణమూర్తి(చినబాబు), కె.వినయ్‌బాబు, ఎం.జగన్, కె.మన్మోహన్‌రామ్, జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

వాహనాన్ని విడుదల చేస్తున్న ఎంవీఐ హరినాథరెడ్డి

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

LAND FOR SALE

KAKINADA RURAL

కరప గ్రామంలో 1.4 ఎకరాల మెట్టభూమి మరియు 150 గజాల ఇండ్ల స్థలము అమ్మకమునకు కలవు. Cont. Cell: 80748 99712, 86888 84081.

PLOT FOR SALE

KAKINADA CITY

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120గజాలు, APSP ఎదురు ఇందిరా గాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం ✆ 99121 30247.

GENERAL

కమర్షియల్ సైట్ అమ్మకం

కాకినాడ దగ్గరలో పెనుగుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గ॥లు ఏక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు. Cont :73965 27277

పిఠాపురం-కందరాడ విలేజ్, 25 సెంట్లు సైట్ (తారు రోడ్ ఫేసింగ్‌తో) అమ్మకమునకు కలదు. Contact Cell: 90594 27352, 83416 21789.

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్ళే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాట్లు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో - తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
☞ 30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి: 93979 50100

JOBS

ESM/Civilian, Age Limit-Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175.

కాకినాడ ఐత రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

కాకినాడ వాకలపూడి ఇంట్లో పని చేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897,9440396004

భారతదేశంలో అత్యంత నమ్మకమైన TATA గ్రూపులో వర్క్ చేయడానికి టీం మెంబర్స్/ లీడర్స్ కావలెను. 10th ఆపైన, ఫుల్/పార్ట్ టైమ్. Cont: రామకృష్ణ, Ceell: 8688618813

శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీస్ నందు చేయుటకు డీలర్స్ & అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కమీషన్ ఏజెంట్స్ కావలెను. ✆ 95159 54923, 98854 44091

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER Experience and Freshers Also Apply. Contact 95738 77211 78938 92777 Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

విజయవాడలో VIP ఇంట్లో 1 సం॥ పాపను 24/7 చూసుకొనుటకు చదువుకున్న 25-30 సం॥ స్త్రీలు కావలెను. జీ: 20 వేలు. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9849053822.

City హోం, Hyd, వృద్ధులు పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబికేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. జీతం: 18 to 25K బో+వ ఫ్రీ. 9553684000/9966752121.

కాకినాడలో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్సుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 99089 14279, 75692 02292, 82475 65336.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com Cont. Cell: 96698 41000.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	19,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	20,000-22,000
కొత్త (పచ్చి) కాయ	19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

8న 'శ్రీ షిర్డిసాయి స్కాలర్ షిప్ టెస్ట్'

టి.నగర్: శ్రీషిర్డిసాయి విద్యా సంస్థల ఆధ్వ ర్యంలో 8న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్ టి. శ్రీవిద్య శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉ.9.30 గంటలకు రాజ మహేంద్రవరం ఆల్ బ్యాంకు కాలనీలోని శ్రీ షిర్డిసాయి విద్యానికేతన్ స్కూల్‌లో పరీక్ష జరు గుతుందన్నారు. అయిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. పరీక్షకు హాజరు కావాలనుకునే వారు శని వారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రే షన్ చేసుకోవాలని సూచించారు. అర్హులకు స్కాలర్‌షిప్‌లు అందిస్తామన్నారు. ఈ అవకా శాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకో వాలని విద్యా సంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ కోరారు. వివరాలకు 829 732 1119 నంబరును సంప్రదించాలన్నారు.

పరిపాలనలో మార్పులు అనుసరించాలి

సామర్లకోట: పంచాయతీరాజ్‌కు సంబంధించి పరిపాల నలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ప్రజలకు సేవలు అందించేందుకు శిక్షణ కార్యక్రమాలను అధికారులు సద్విని యోగం చేసుకుని నైపుణ్యాలు పెంచుకోవాలని సామర్లకోట లోని విస్తరణ శిక్షణ కేంద్రం(ఈటీసీ) ప్రిన్సిపల్ ప్రసాదరావు సూచించారు. ఇక్కడి కేంద్రంలో గ్రేడ్ 4, 5 పంచాయతీ అభి వృద్ధి అధికారులకు నిర్వహించిన ఆరు రోజుల శిక్షణ శుక్ర వారంతో ముగిసింది. శిక్షణ పొందిన పీడీవోలకు ధ్రువపత్రా లిచ్చారు. ఉప ప్రిన్సిపల్ రమణ, ఇన్‌స్ట్రక్టర్ శ్రీనివాసరావు, డీడీవో శర్మ, ఎంపీడీవోలు శేషుబాబు, సుశీల, ఫ్యాకల్టీ నిహా రిక, రాజశ్రీ, రాజ్‌కుమార్, రామకృష్ణ పాల్గొన్నారు.

అధికారులకు పత్రాలిస్తున్న ప్రసాదరావు

కాకినాడ

ఉద్యోగుల బకాయిలకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయి ఉన్న ఆర్థిక ప్రయోజనాలు విడుదలకు రానున్న రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయింపులు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం(ఏపీజీఈఏ) జిల్లా శాఖ కోరింది. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే పంతం నానాజీని స్థానిక గొడారిగుంట వద్ద ఉన్న ఆయన నివాసంలో ఏపీజీఈఏ జిల్లా అధ్యక్షుడు ఎం.జగన్నాథం ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. జ్యోతుల రాంబాబు, రత్నరాజు, మోకా భానుప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే: ఆనంద్ సినిమాస్ 4స్క్రీన్- విత్‌లవ్, ఎర్రచీర, ఓంశాంతి శాంతి శాంతిః, మన శంకరవరప్రసాద్ గారు, భర్త మహాశయులకు విజ్ఞప్తి, దేవీ మల్టీప్లెక్స్ 4స్క్రీన్- విత్ లవ్, హనీ, భర్త మహాశయులకు విజ్ఞప్తి, లక్ష్మి- యుఫోరియా, సత్యగౌరి - సుమతీ శతకం, తిరుమల- మన శంకరవరప్రసాద్ గారు, సీఅండ్‌సీ 1- అనగనగా ఒక రాజు, సీఅండ్‌సీ 2- నారీనారీ నడుమ మురారి, శ్రీప్రియ - బరాబర్ ప్రేమిస్తా(ఉ.సా) శ్రీచిదంబరం గారు, పద్మప్రియ- ఆరెంజ్(ఉ.సా), అనగనగా ఒకరాజు, సూర్య1(వాకలపూడి) - భర్త మహాశయులకు విజ్ఞప్తి, సూర్య 2.- మన శంకరవరప్రసాద్ గారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

శిథిల కాలువలో మురుగు పారేదెలా..?

భానుగుడి సెంటర్, న్యూస్‌టుడే: కాకినాడ విద్యుత్తునగర్‌లోని వాటర్ ట్యాంకుల సమీపంలో మురుగు కాలువ శిథిలమైంది. మట్టితో మొత్తం పూడిపోవడంతో మురుగు పారడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుర్వాసనకు తోడు సాయంత్రమైతే దోమల కాటుకు గురవుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

వృథాను అరికట్టరూ..

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జయేంద్రనగర్ ప్రధాన రహదారి పక్కన మంచినీటి పైపులైను పగిలిపోయి నీరు వృథాగా పోతుంది. గతకొంత కాలంగా ఇదే పరిస్థితి నెలకొని ఉందని స్థానికులు వాపోతున్నారు. వేసవికాలం వస్తున్న నేపథ్యంలో నీటి ఎద్దడి సమస్యలు ఏర్పడకుండా లీకులను అరికట్టాలని నగరవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

పచ్చదనం ముచ్చట.. ఏదండీ ఇచ్చట!

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడలోని నగరపాలక సంస్థ ఉద్యానవిభాగం ఆధ్వర్యంలో చేపట్టిన పచ్చదనం పెంపు కార్యక్రమం మూణ్నాళ్ల ముచ్చటగానే మిగిలింది.

లక్ష్యం మేరకు మొక్కలు నాటేశాం.. అవే పెరుగుతాయిలే అని వదిలేశారు. వాటి సంరక్షణకు సరైన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించారు. దీంతో పలు చోట్ల డివైడర్ల వద్ద నాటినవన్నీ ఎండిపోయాయి. మరికొన్నిచోట్ల అసలు పచ్చదనానికి చర్యలే తీసుకోలేదు. ఆయా ప్రాంతాలు కళావిహీనంగా మారాయి.

సురేష్‌నగర్ వద్ద మొక్కల్లేక వెలవెలబోతున్న డివైడర్

నగరంలో ఇదీ పరిస్థితి..

- గొడారిగుంట మూడుగుళ్ల నుంచి శశికాంత్‌నగర్ వీఎస్ లక్ష్మీ మహిళా కళాశాల వరకు బైపాస్ రహదారిలో డివైడర్ల వద్ద గతంలో రెండుసార్లు మొక్కలు నాటారు. నిర్వహణను నోచుకోక, పశువులకు ఆహారం మారాయి. అందులో ప్రస్తుతం పిచ్చిమొక్కలు, ముళ్ల పొదలు మొలిచి కళావిహీనంగా దర్శనమిస్తున్నాయి.
- దుమ్ములపేట బైపాస్ రహదారిలో ఇదే దుస్థితి నెలకొంది. ఏడాదిన్నర కిందట రహదారి నిర్మాణం పూర్తి చేసి మధ్యలో డివైడర్ ఏర్పాటు చేశారు. ఇంతవరకు అందులో మొక్కలు నాటలేదు. జగన్నాథపురం వంతెన దిగువన ఉన్న డివైడర్ కూడా వెలవెలబోతోంది.
- ఆర్టీవో కార్యాలయం రహదారి, పళ్లంరాజునగర్ ప్రధాన రహదారిలో మొక్కలు ఉన్నా వాటికి సరిగా నీరు పోయకపోవడంతో ఎండిపోయే దశకు చేరుకున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని నగరవాసులు కోరుతున్నారు.

డీఆర్వో వెంకటరావుకు ఆత్మీయ వీడ్కోలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: బదిలీపై వెళుతున్న డీఆర్వో జె.వెంకటరావుకు జిల్లా అధికార యంత్రాంగం ఆత్మీయ వీడ్కోలు పలికింది. కలెక్టరేట్‌లో శుక్రవారం కాకినాడ ఆర్డీవో ఎస్.మల్లిబాబు అధ్యక్షతన ఆయనకు సత్కార సన్మాన సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ షాన్ మోహన్ మాట్లాడుతూ 22 నెలల పాటు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని చక్కని పాలన అందించారని డీఆర్వోను అభినందించారు. తనకు సహకరించిన సిబ్బందికి డీఆర్వో వెంకటరావు ధన్యవాదాలు తెలిపారు. అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, ఆర్డీవో కె.శ్రీరమణి, కాకినాడ మున్సిపల్ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ,

డీఆర్వోను సత్కరించి, జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులు

బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి సాధనాల రామ్మోహన్, సూపరింటెండెంట్ ఎం.జగన్నాథం, శివకుమార్, ఏపీఎన్‌జీజీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జి.రామ్మోహన్, పాలపర్తి మూర్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల బృందం పరిశీలన

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: నగరంలోని మూడుచోట్ల రైల్వే లెవల్‌క్రాసింగ్ గేట్ల వద్ద ఆర్వోబీలు ప్రతిపాదించిన నేపథ్యంలో శుక్రవారం ఆర్‌అండ్‌బీ, రైల్వే, పురపాలకశాఖ ఇంజినీర్ల బృందం పరిశీలన ప్రక్రియ నిర్వహించింది. కేంద్ర ప్రభుత్వం గతిశక్తి పథకం కింద ఒక్కో ఆర్వోబీకి రూ.75 కోట్లు మంజూరు చేస్తోంది. అత్యంత రద్దీగా ఉండే ఎస్.అచ్యుతాపురం రైల్వేగేటు వద్ద పరిశీలించి ఇక్కడ భూసేకరణ, ప్రభుత్వ భూమి, ప్రైవేటు భూమి, భవనాలు, ఇతర అంశాలను నమోదు చేశారు.

సమస్యలు పరిష్కరించాలని ధర్నా

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ పిలుపు మేరకు కాకినాడ ఆర్టీసీ డిపో గ్యారేజ్ వద్ద నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ (ఎన్‌ఎంయూఏ) నాయకులు శుక్రవారం ధర్నా, గేట్ మీట్ నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి కె.పద్మ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో కార్యదర్శి ఓబర్ బాబు, డిపో అధ్యక్షుడు గోవింద్, కార్యదర్శి బీవీ చక్రం, యునైటెడ్ వర్కర్స్ యూనియన్ నాయకులు పీవీల్ రాజు తదితరులు మాట్లాడారు. ఈ సందర్భంగా కండక్టర్ల ప్రమోషన్లు ఇవ్వాలని, కొత్త బస్సు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

ధర్నా చేస్తున్న ఎన్‌ఎంయూఏ నాయకులు, ఉద్యోగులు

ఇంటర్ ప్రయోగ పరీక్షలు ప్రశాంతం

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు శుక్రవారం ప్రశాంతంగా ముగిశాయి. మొత్తం 64 కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. ఉదయం 2,626 మంది, మధ్యాహ్నం 2,036 మంది హాజరయ్యారని డీఐఈవో వి.శేషరావు తెలిపారు.

సమ్మోహనంగా గాత్ర కచేరి

గాంధీనగర్, న్యూస్‌టుడే: సరస్వతి గానసభ వార్షిక సంగీత నృత్య నాటకోత్సవాలు(రెండో విడత) శుక్రవారం రాత్రి సూర్యకళామందిరంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. గానసభ అధ్యక్షుడు, జీవితకాల ఛైర్మన్ కొమ్మిరెడ్డి శ్రీరామనరసింగరావు, గౌరవాధ్యక్షులు పెద్దాడ సూర్యకుమారి, డాక్టర్ ముత్యాల నాగేశ్వరరావు, అల్లురాజు సత్యనారాయణ, పేపకాయల రామకృష్ణ తదితరులు జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలిరోజు కార్యక్రమంలో హుబ్బళ్లికి చెందిన జయ తీర్థ్ మెవుండీ చేసిన హిందుస్థానీ గాత్ర సంగీత కచేరి ప్రియులను సమ్మోహితుల్ని చేసింది. గానసభ సభ్యులు చెరుకువాడ సత్యనారాయణ, అన్నంరాజు సీతారామిరెడ్డి, వి.నండ్, సుబ్రహ్మణ్యం, చావలి సూర్యకుమారి, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

కచేరి చేస్తున్న పండిత్ జయ తీర్థ్ మెవుండీ

ఉత్సాహంగా కొనసాగుతున్న హాకీ పోటీలు

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: కాకినాడ డీఎస్‌ఏలో జరుగుతున్న కోకనాడ గోల్డ్ కప్ హాకీ టోర్నమెంట్-2026 ఉత్సాహంగా సాగుతుంది. మూడో రోజు శుక్రవారం డీఈవో పి.రమేష్, మాజీ జిల్లా హాకీ కార్యదర్శి వి.సూర్యకాంతం, రాష్ట్ర హాకీ జాయింట్ సెక్రటరీ రవిరాజు, ఎన్.వీరబాబు, వెంకటేశ్వర్లు, రమేష్ తదితరులు హాజరై క్రీడాకారులను పరిచయం చేసుకుని, మ్యాచ్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డులు అందజేశారు. కోకనాడ కోస్టల్ స్పోర్ట్స్ క్లబ్ ఫౌండర్, టోర్నమెంట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కె.రవిచంద్రప్రసాద్, క్లబ్ అధ్యక్షుడు ఎ.బాబ్జీ, కోశాధికారి ఎం.వినయకుమార్ పర్యవేక్షించారు.

మూడోరోజు ఫలితాలివీ..

మహిళల విభాగంలో హరియానా, బీపీసీఎల్ జట్ల మధ్య మ్యాచ్ 0-0తో డ్రాగా ముగిసింది. ఎన్టీపీసీ సోనిపట్ జట్టు 4-0తో యూనియన్‌బ్యాంక్ జట్టుపై గెలిచింది. పురుషుల విభాగంలో తెలంగాణపై 9-0 గోల్స్ తేడాతో పంజాబ్ నేషనల్ బ్యాంక్ మన విజయం సాధించింది. సీబీడీటీ జట్టుపై 7-0తో టాటా నేవల్ అకాడమీ జట్టు గెలుపొందింది

క్రీడాకారుడికి అవార్డు అందజేస్తున్న ముఖ్యఅతిథులు

శిశుగృహాను సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా శుక్రవారం జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్) సాధికారత అధికారిణి సిహెచ్.లక్ష్మీతో కలిసి ప్రభాస్‌నగర్‌లోని శిశుగృహాను సందర్శించారు. ఈసందర్భంగా శిశుగృహ పరిసరాలను పరిశీలించి అందులో పిల్లల ఆరోగ్య స్థితిగతులను పీడీ, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. నోడల్ అధికారి జెన్ని పోలిన్స్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి సిహెచ్.వెంకట్రావు, సిబ్బంది పాల్గొన్నారు.

మసీదు సెంటర్ (కాకినాడ): కాకినాడ జీజీహెచ్ ప్రాంగణంలో జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను అసిస్టెంట్ కలెక్టర్ మనీషా శుక్రవారం సందర్శించారు. సెంటర్ అడ్మిన్ ఆర్.శైలజ ఓయస్‌సీలో రిజిస్టర్ అయిన కేసులపై ఆమెకు వివరించారు.

సిబ్బందితో మాట్లాడుతున్న అసిస్టెంట్ కలెక్టర్ మనీషా

భక్తుల విశ్వాసాలు దెబ్బతీసేలా వ్యవహరించొద్దు

గాంధీనగర్, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ అపవిత్రత విషయంలో రాష్ట్రంలో ఒక రాజకీయ అంశంగా మారుతుందని, దీని వల్ల దార్శనికత, భక్తుల విశ్వాసాలకు భంగం వాటిల్లుతుందని విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షుడు ఆర్.రవిశంకర్ పట్నాయక్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాజకీయ పరస్పర ఆరోపణలకు లడ్డూ అంశాన్ని, పవిత్ర తిరుమలను వేదిక చేసుకోవద్దని రాజకీయ పార్టీలకు హితవు పలికారు. భక్తుల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతినేలా ఎవరూ ప్రకటనలు చేయవద్దని కోరారు.

రేచర్లపేటలో జనహితం సైకిల్ యాత్ర

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని జనసేన ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక 6వ డివిజన్‌లో జనహితం పేరుతో సైకిల్ యాత్ర నిర్వహించారు. రేచర్లపేట ఆంజనేయ స్వామి ఆలయం వద్ద ప్రారంభమైన యాత్రలో నగర జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. వినతులు స్వీకరించారు. స్థానిక గ్రేస్ అంబేడ్కర్ విగ్రహం వద్ద తెదేపా నగర ఎస్సీ సెల్ అధ్యక్షుడు అంబటి చిన్న సైకిల్ యాత్రకు స్వాగతం పలికారు. డివిజన్ జనసేన ఇన్‌ఛార్జ్ పచ్చిపాల శ్రీను, ఉపాధ్యక్షుడు పచ్చిపాల మధు, మోసా ఏసేపు, తదితరులు పాల్గొన్నారు.

జనహితం సైకిల్ యాత్రలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఛైర్మన్ సుధీర్, తదితరులు

పక్కకు వెళ్తే పడిపోయినట్టే!

గోదారిగుంట ప్రధాన రహదారి మధ్యలో కొత్త మేర డివైడర్ లేక ప్రమాదకరంగా పరిణమిస్తోంది. విభాగిని నిర్మించకపోవడంతో వాహనదారులు కొంచెం పక్కగా వెళ్లినా పడిపోతున్నారు. పలుచోట్ల గాయాల పాలవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి విభాగిని నిర్మించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

వీధి దీపాలు వెలిగించరూ..!

అది నగర రద్దీగా ఉండే గాంధీనగర్ ప్రాంతం. ఇక్కడ రైతు బజారు, దుర్గమ్మ ఆలయం, అబ్కారీ దుకాణం ఉంది. ఇటుగా టౌన్ రైల్వే స్టేషన్ వెళ్లే ప్రధాన రహదారి ఉంది. గత 15 రోజులుగా ఈ ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రి పూట ప్రజలు, వాహనచోదకులు ఇబ్బంది పడుతున్నారు. నగరపాలక అధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లినా [illegible] వెంటనే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

ప్రధాన కాలువ.. మురుగుపారేదెలా..

కాకినాడ నగరంలో మురుగు నీరు ప్రవహించే అత్యంత ప్రధాన కాలువల్లో ఒకటైన డీలెపాం కాలువ పరిస్థితి ఇది. కొండయపాలెం వంతెన సమీపంలో నూతన రహదారికి ఆనుకొని ఉన్న దీనిలో పూడిక, గుర్రపుడెక్క, తూడు పేరుకు పోయింది. దీంతో ప్రవాహం ముందుకు కదలడం లేదు. అధికారులు కాలువలో పూడిక తొలగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

– ఈనాడు, కాకినాడ

అడ్డుగా ఉన్నా.. అడ్డంగా వదిలేశారు

కాకినాడ భాస్కర్‌నగర్ ప్రధాన రహదారిలో ఓ విద్యుత్తు స్తంభం రాకపోకలకు అడ్డంగా ఉంది. రహదారి విస్తరణలో భాగంగా ఎప్పుడో తొలగించాల్సిన స్తంభాన్ని అలాగే ఉంచేయడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏ మాత్రం అజాగ్రత్తగా వెళ్లినా స్తంభాన్ని ఢీకొనే ప్రమాదముంది. సంబంధిత అధికారులు స్పందించి దీనిని తొలగించాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

నేత్రదానంతో అంధులకు వెలుగునిద్దాం...

గాంధీనగర్, న్యూస్‌టుడే: మనం చేసే నేత్రదానంతో అంధుల జీవితాల్లో వెలుగులు నింపవచ్చని బాదం బాలకృష్ణ ఐబ్యాంకు కార్యదర్శి బాదం బాలకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ కాకినాడ సఖి వారి 150వ సేవ యజ్ఞంలో భాగంగా శుక్రవారం ఐబ్యాంకు ఆవరణలో క్లబ్ ప్రెసిడెంట్ దారా సునీత, సెక్రటరీ సావిత్రి, కోశాధికారి రమణి వారి కుటుంబ సభ్యులు, మిత్రులు 20మంది నేత్రదాన ప్రతిజ్ఞ పత్రాలను బాలకృష్ణకు అందజేశారు. క్లబ్ సభ్యులు రూపారాణి, వెంకటలక్ష్మి, తేజస్విని తదితరులున్నారు.

నేత్రదాన పత్రాలు అందజేస్తున్న కాకినాడ సఖి క్లబ్ సభ్యులు

మోతమోగిస్తే జరిమానాల వాత

మసీదు సెంటర్ (కాకినాడ), న్యూస్‌టుడే: శబ్దకాలుష్య నివారణ చేయడమే లక్ష్యంగా నగరంలో మోడిఫైడ్ సైలెన్సర్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు కాకినాడ ట్రాఫిక్-2 సీఐ డి.రామారావు అన్నారు. గత వారంరోజులుగా ట్రాఫిక్-2 పరిధిలో మోడిఫైడ్ సైలెన్సర్లపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి 60 వాహనాల నుంచి అధిక శబ్దం చేసే సైలెన్సర్లను తొలగించి భారీ జరిమానా విధించారు. అనంతరం వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ట్రాఫిక్ ఎస్సైలు రత్నం, అప్పారావు, ఎంఎస్ఎన్ రాజు, అప్పలరాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన సైలెన్సర్లను పరిశీలిస్తున్న ట్రాఫిక్-2 సీఐ డి.రామారావు

అధిక ధరలకు మద్యం అమ్మితే చర్యలు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా జిల్లాలో అధిక ధరలకు మద్యం అమ్మితే కఠిన చర్యలు తప్పవని కలెక్టర్ షాన్‌మోహన్ హెచ్చరించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఎస్పీ బిందుమాధవ్‌తో కలిసి అబ్కారీ శాఖ అధికారులు, మద్యం దుకాణదారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ అబ్కారీ శాఖ బృందాలు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. అధిక ధరలకు విక్రయాలు చేస్తున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చిందని, ఈ విషయంలో ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్స్‌లు రద్దు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్పీ మనిష్‌దేవరాజ్‌పాటిల్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఎం.కృష్ణకుమారి, డీఎస్పీ(ఎస్‌బీ) సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సూచనలిస్తున్న కలెక్టర్ షాన్‌మోహన్, చిత్రంలో ఎస్పీ బిందుమాధవ్

వెబ్‌సైట్‌లో టీటీసీ హాల్ టిక్కెట్లు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీటీసీ)కు హాజరయ్యే అభ్యర్థులు తమ టైం టేబుల్, హాల్ టిక్కెట్లను www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని డీఈవో పిల్లి రమేష్ సూచించారు. టైలరింగ్ లోయర్ పరీక్ష ఫిబ్రవరి 18న, హయ్యర్ 18 నుంచి 19 వరకు, డ్రాయింగ్ లోయర్, హయ్యర్ పరీక్షలు 18 నుంచి 21 వరకు ఎంపిక చేసిన కేంద్రాల్లో జరుగుతాయన్నారు.

14, 15 తేదీల్లో హెచ్‌ఎం అకౌంట్ టెస్టులు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: హెడ్ మాస్టర్ అకౌంట్ టెస్టులు ఈ నెల 14, 15 తేదీల్లో జరుగుతాయని డీఈవో పిల్లి రమేష్ పేర్కొన్నారు. హాజరయ్యే అభ్యర్థులు టైం టేబుల్, హాల్ టిక్కెట్లను www.bse.ap.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు.

14న పాట్ పరీక్ష

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ప్రొఫెషనల్ అడ్వాన్స్‌మెంట్ పరీక్ష (పాట్) ఈ నెల 14న జరుగుతుందని డీఈవో పిల్లి రమేష్ తెలిపారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులు టైం టేబుల్, హాల్ టిక్కెట్ల కోసం www.bse.ap.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలి

సాంబమూర్తినగర్(కాకినాడ): రాష్ట్ర నాయకత్వంతో సమన్వయంతో పనిచేస్తూ సామాజికవర్గ అభ్యున్నతికి నిరంతరం కృషి చేయాలని ఏపీ రాష్ట్ర వాడబలిజ(మత్స్యకార) సంక్షేమ సంఘం అధ్యక్షుడు డా.అర్జాల వి.రమణ పిలుపునిచ్చారు. వాడబలిజ సామాజిక వర్గ జిల్లాస్థాయి సమావేశం నామగల్లితోట కూడలిలోని ఆంధ్రా బ్యాంకు కాలనీలో శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సమాజ ఐక్యత, క్రమశిక్షణ, నాయకత్వ వికాసం ద్వారా మాత్రమే వాడబలిజ సామాజిక వర్గానికి తగిన స్థానం లభిస్తుందన్నారు. భవిష్యత్తులో తమ వర్గానికి న్యాయమైన ప్రాతినిధ్యం, అవకాశాలు కల్పించేందుకు సమష్టిగా పోరాడాలని తీర్మానించారు. కోడ వెంకటరమణ, కోనాడ ప్రకాష్, విద్యాసాగర్ మైలపల్లి, బడే గోవింద్, చొక్కా జగన్, చొక్కా గిరి తదితరులు పాల్గొన్నారు.

ఎంబీయూ గుర్తింపు రద్దు చేయాలని నిరసన

గాంధీనగర్, న్యూస్‌టుడే: తిరుపతి జిల్లాలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న మోహన్ బాబు యూనివర్సిటీ(ఎంబీయూ)పై చర్యలు తీసుకోవాలని, దాని గుర్తింపు రద్దు చేయాలని శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూకే ప్రధాన ద్వారం వద్ద విద్యార్థి, యువజన సంఘాలు మానవహారం, నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు లోవరాజు, గంగాసూరిబాబు, ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై.బాబి, పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శి వి.సతీష్, విద్యార్థి జేఏసీ రాష్ట్రనేత రవితేజ మాట్లాడుతూ అధిక ఫీజుల వసూలుపై ఆందోళన చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులను కిడ్నాప్ చేయడం దుర్మార్గమన్నారు. రాష్ట్రంలో ప్రైవేట్, డీమ్డ్ యూనివర్సిటీల ఆగడాలను ప్రభుత్వం నియంత్రించాలని చెప్పారు. వివిధ సంఘాల నాయకులు వీరబాబు, దుర్గారావు, సిద్ధు, బాలాజీ, సంజయ్, మణికంఠ, సత్యం తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ, విద్యార్థి, యువజన సంఘాలనాయకులు

పశువులతో.. ప్రాణసంకటం..

న్యూస్‌టుడే, మసీదు సెంటర్ (కాకినాడ)

- గతేడాది కాకినాడకు చెందిన ఓ కళాశాల లెక్చరర్ ద్విచక్రవాహనంపై వెళ్తుండగా స్థానిక డీమార్ట్ సమీపంలో రహదారికి అడ్డుగా చీకట్లో ఉన్న ఆవును ఢీకొట్టారు. తీవ్రగాయాలతో అపస్మారకస్థితిలో ఉన్న అతడిని జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే మృతిచెందారు.
- స్థానిక జగన్నాథపురంలో ఓ వృద్ధుడు నడిచి వెళ్తుండగా ఓ ఆవు దాడిచేసింది. దాంతో అతను పక్కనే ఉన్న డ్రెయిన్‌లో పడిపోవడంతో తీవ్రంగా గాయపడ్డాడు. జీజీహెచ్‌లో చేర్చగా.. చికిత్సపొందుతూ మృతిచెందాడు.

కాకినాడలో పశువుల సంచారంతో ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు. నగరంలోని పలు ప్రధాన రహదారులు, కూడళ్ల వద్ద పశువుల సంచారం రోజురోజుకూ ఎక్కువైంది. దాంతో ప్రజలు, వాహనదారులు, దుకాణదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గుంపులు గుంపులుగా యథేచ్ఛగా సంచరిస్తున్నాయి. దీంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. నగరపాలకసంస్థ అధికారులు ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టి పశువుల సంచారాన్ని అరికడుతున్నామని చెబుతున్నా ఫలితం మాత్రం ఉండడం లేదు.

గొడారిగుంట కూడలి వద్ద రహదారికి అడ్డుగా పశువులు

ఎక్కడెక్కడంటే..?

కాకినాడ పెదమార్కెట్, రైతుమార్కెట్లు, డెయిరీఫాం సెంటర్, గొడారిగుంట, పళ్లంరాజునగర్, శాంతినగర్, మెయిన్‌రోడ్డు, సినిమారోడ్డు, గాంధీనగర్, దుమ్ములపేట, సంజయ్‌నగర్, జగన్నాథపురం, గాటీసెంటర్, ముస్లిబు కూడలి తదితర కూడళ్లు, ప్రధాన రహదారులు, వీధుల్లో సైతం నిత్యం పశువులు అడ్డుగా ఉంటున్నాయి. రాత్రిపూట మరింత ఎక్కువగా తిష్ఠ వేస్తున్నాయి. చీకట్లో అవి కనిపించక పలువురు వాహనచోదకులు ఢీకొని పడిపోతున్నారు. ఆనందభారతి, డీఎస్ఏ, జేఎన్‌టీయూ, మెక్లారిన్ తదితర మైదానాల్లో సైతం పశువులు సంచారం ఎక్కువగానే ఉందని వాపోతున్నారు. వాటి వల్ల పరిసరాలు అధ్వానంగా మారడంతో పాటు దాడులకు పాల్పడుతున్నాయి. వీధిల్లో, రహదారులపై తోపుడు బండ్లు, సైకిళ్లు, వాహనాలపై పండ్లు, కూరగాయాలు వ్యాపారం చేసుకునేవారు నష్టపోతున్నారు.

అధికారులు చర్యలు తీసుకోవాలి

నగరంలో అనేక వీధుల్లో పశువులు తిష్ఠ వేస్తున్నాయి. దాంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. వాహనాలపై వెళ్తున్న సమయంలో దాడి చేస్తున్నాయి. పిల్లలు సైతం రహదారులపై నడవాలంటే భయపడుతున్నారు. అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నాం.

- శ్రీను, నగరవాసి

భాజపా జగన్నాథపురం మండలాధ్యక్షురాలిగా మాలతి

గాంధీనగర్, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ కాకినాడ జగన్నాథపురం మండలాధ్యక్షురాలిగా వంక మాలతిని నియమించారు. శుక్రవారం గొల్లపేటలోని శ్రీకృష్ణ ఆలయం వద్ద కల్యాణ మండపంలో మండల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మొసలిగంటి సురేష్ హాజరై మాలతి పేరును ప్రకటించారు. పార్టీ జిల్లా కార్యదర్శి మేడ విజయలక్ష్మి, పరమేశ్వరరావు, బర్రె శ్రీను, కాదా మూర్తి, శైలజ, గంగరాజు తదితరులున్నారు.

కొనసాగుతున్న జీఎన్‌ఎం పరీక్షలు

సాంబమూర్తినగర్, మసీదుసెంటర్, న్యూస్‌టుడే: జనరల్ నర్సింగ్, మిడ్‌వైఫరీ(జీఎన్‌ఎం) పరీక్షలు రెండోరోజు శుక్రవారం కూడా కొనసాగాయి. ఉదయం జరిగిన ద్వితీయ సంవత్సరం పరీక్షకు 1155 మంది, మధ్యాహ్నం జరిగిన తృతీయ సంవత్సరం పరీక్షకు 850 మంది విద్యార్థులు హాజరైనట్లు జీజీహెచ్ అధికారులు తెలిపారు. తొలిరోజు పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా 15 నిమిషాల పాటు ఆలస్యమైందని, ఉన్నతాధికారుల అనుమతితో సమయాన్ని పొడిగించామని అధికారులు పేర్కొన్నారు. రెండోరోజు ఎలాంటి ఇబ్బందులు తలెత్తలేదని, సజావుగా సాగాయన్నారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

ఎంపీ ప్రజాదర్బార్‌కు 24 అర్జీలు

సమస్యలు వింటున్న కార్యాలయ సిబ్బంది, నాయకులు

సామర్లకోట గ్రామీణం: ప్రజా సమస్యల పరిష్కారం కోసం కొప్పవరంలోని ఎంపీ సానా సతీష్‌బాబు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. పింఛన్లు, విద్య, ఇళ్ల స్థలాలు, ముఖ్యమంత్రి సహాయనిధి తదితరాలకు సంబంధించి 24 అర్జీలు అందినట్లు కార్యాలయ ఇన్‌ఛార్జి లక్ష్మణమూర్తి తెలిపారు. శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

తాళ్లరేవు: మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో యూనివర్సల్ వెల్ఫేర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు నిత్యావసర సరకుల కిట్లను మండల పరిషత్తు పరిపాలనాధికారి కె.సత్యనారాయణ శుక్రవారం పంపిణీ చేశారు. ట్రస్ట్ అధ్యక్షుడు వరవరాజు డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

పెద్దాపురం: పెద్దాపురం సుధాకాలనీలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం తెదేపా నియోజకవర్గ పరిశీలకుడు బొళ్ల వెంకటరమణ గ్రీవెన్స్‌లో దరఖాస్తులు స్వీకరించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సత్వరం పరిష్కారం చూపుతామన్నారు. తెలుగు రైతు అధ్యక్షుడు శ్రీనివాసాచార్యులు, మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణమూర్తి, నూనె రామారావు, రంధి సత్యనారాయణ పాల్గొన్నారు.

సమ్మెకు పిలుపు

పెద్దాపురం: దేశవ్యాప్తంగా ఈ నెల 12న చేపట్టే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరుతూ శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లి వినతిపత్రాలు అందించారు. కార్మికులకు కనీస వేతనాలు అమలుకావడం లేదని, ఇతర సదుపాయాలు కల్పించడం లేదని సీఐటీయూ నాయకుడు క్రాంతికుమార్ అన్నారు. అనంతరం తహసీల్దార్, పురపాలిక మేనేజర్‌కు వినతిపత్రాలు అందించారు.

సేవలకు సూచన

తాళ్లరేవు: రోగులకు సక్రమంగా సేవలందించాలని డీసీహెచ్ఎస్ డాక్టర్ మహేష్ సూచించారు. తాళ్లరేవు సీహెచ్‌సీని శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్టీఆర్ ఆరోగ్య పథకం, ఓపీ, రోగులకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. సూపరింటెండెంట్ సునీతకు సూచనలు చేశారు. వైద్యులు అజయ్, హెడ్ నర్స్ సరళ పాల్గొన్నారు.

ఆపదలో సాయం

గొల్లప్రోలు: గొల్లప్రోలులో ముగ్గురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను జనసేన నాయకులు శుక్రవారం పంపిణీ చేశారు. రూ.1.08 లక్షల విలువైన చెక్కులను వారి ఇళ్లకు వెళ్లి అందజేశారు. గొల్లప్రోలు పట్టణ జనసేన ఇన్‌ఛార్జి మామిడాల సూరిబాబు, వైస్ ఇన్‌ఛార్జి కడారి సత్యనారాయణ, నాయకులు బలిరెడ్డి గంగబాబు, బస్సా చిట్టిబాబు, వార్డు జనసేన ఇన్‌ఛార్జులు తదితరులు పాల్గొన్నారు.

అపర్ణాదేవికి అర్చన

గొల్లప్రోలు: తాటిపర్తి అపర్ణాదేవి ఆలయంలో అభిషేకాలు, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మాఘ మాస బహుళ పంచమి సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

క్రమబద్ధీకరణకు గడువు

పెద్దాపురం: ఎల్ఆర్ఎస్‌లో స్థలాలు, భూముల క్రమబద్ధీకరించుకోవడానికి ప్రభుత్వం మూడు నెలల గడువు పెంచి నందున వాటిపై దృష్టిసారించాలని పెద్దాపురం పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం పురపాలిక కార్యాలయంలో ప్లానింగ్ కార్యదర్శులు, లైసెన్స్‌డ్ సర్వేయర్లతో సమావేశం నిర్వహించారు.

పరిశీలన: జనులందరిలో జలమెందరికో

పిఠాపురం: పురపాలికలో రోజుకు 6 ఎంఎల్‌డీ నీటిని కుమారపురం వాటర్ వర్క్స్ నుంచి పట్టణంలోని రాజుగారికోట, అగ్రహారంలోని మూడు ట్యాంకులకు సరఫరా చేస్తారు. అక్కడి నుంచి పట్టణంలో 7 వేల కుళాయి కనెక్షన్లకు నీరు ఇస్తున్నారు. పది ప్రాంతాలకు రోజువారీ ట్యాంకర్లను పంపి ప్రజలకు నీరు సరఫరా చేస్తున్నారు. ప్రస్తుతం చైతన్య పాఠశాల ఎదుట, విరవాడ రోడ్డు, జగ్గయ్యచెరువు శివారు, కాకినాడ రోడ్డు, వైఎస్సార్ గార్డెన్స్, దత్తనగర్, రాజుగారికోట, అయితేనగర్, టిడ్కోగృహాలు, డ్రైవర్స్ కాలనీలకు మంచినీటి పైపులైన్లు ఏర్పాటు చేయలేదు.

పెద్దాపురం: పట్టణంలో 8,168 కుళాయిల ద్వారా 7 ఎంఎల్‌డీ నీటిని 29 బోర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు. రాజీవ్ గృహకల్ప, పాత ఎంపీడీవో కార్యాలయం, తలుపులమ్మతల్లి కాలనీ తదితర ప్రాంతాలకు ట్యాంకర్లతో నీటిని ఇస్తున్నారు. ఈ ప్రాంతాలకు పైపులైన్ లేదు. సామర్లకోట వద్ద రిజర్వాయర్ నీరు అడుగంటుతోంది. దీనివల్ల నీటి ఎద్దడి తప్పదు.

సామర్లకోట: మున్సిపాలిటీలో 6,278 కుళాయిల ద్వారా రోజుకు 7.2 ఎంఎల్‌డీ నీటిని ఇస్తున్నారు. పలు కాలనీలకు ట్యాంకర్లతో ఉదయం, సాయంత్రం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా కోదండరామపురం, టిడ్కో గృహాలు, జగనన్నకాలనీ, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలకు 20 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ అవసరం ఉంది. వేసవి ప్రణాళికపై దృష్టి సారించారు.

గొల్లప్రోలు: నగర పంచాయతీలో కొత్తకాలనీలో ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నారు. సూరంపేట బావుల్లో నీటిని వినియోగించుకుంటున్నారు. 4,004 కుళాయిలకు 2.9 ఎంఎల్‌డీ నీటిని ఇస్తున్నారు. కొత్తగా 20 కిలోమీటర్ల పైపులైన్ ఏర్పాటు చేయాల్సి ఉంది. సమ్మర్ యాక్షన్ ప్లాన్‌పై అధికారులు దృష్టి సారించారు.

– న్యూస్‌టుడే, పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట, గొల్లప్రోలు

పిఠాపురం, పెద్దాపురం, సామర్లకోట పురపాలికలతో పాటు గొల్లప్రోలు నగర పంచాయతీలో దాహార్తి సమస్య రోజురోజుకూ అధికమవుతోంది. విస్తీర్ణం, జనాభాపరంగా పట్టణాలు విస్తరిస్తున్నా.. అందుకు తగ్గట్టుగా మంచినీటి సరఫరా వ్యవస్థ మెరుగుపడడం లేదు. చాలాచోట్ల పైపులైన్ల నిర్మాణం కూడా జరగడం లేదు. ఈ నేపథ్యంలో స్థానికులు తాగునీటి ఎద్దడి ఎదుర్కొంటున్నారు. ఇదే సందర్భంలో చేసేది లేక నీటిని కొనుక్కుని తాగుతున్నారు. వేసవి సమీపిస్తుండడంతో ఇబ్బంది మరింత ఎక్కువయ్యేలా ఉంది. పన్నులు కట్టించుకుంటున్నా.. ఆ మేరకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదని కౌన్సిలర్లు ప్రతి సమావేశంలో నిలదీస్తున్నా ఫలితం ఉండడం లేదు. సాధారణ నిధులు, 14, 15వ ఆర్థిక సంఘం నిధులు, ఇతర ప్రత్యేక నిధులతో రోడ్లు, డ్రెయిన్లు ఇతర నిర్మాణాలు మాత్రమే చేపడుతున్నారు. నేటికీ సమ్మర్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయలేదంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో ప్రజలకు తాగునీటిని ఎలా అందిస్తారనేది ప్రశ్నార్థకంగా మారింది.

గొల్లప్రోలులో కొత్తకాలనీకి ట్యాంకర్‌తోనే నీటి సరఫరా

తాగునీటి సమస్య రానివ్వం

పురపాలిక, నగర పంచాయతీల్లో తాగునీటి సమస్య లేదు. కొత్తగా ఏర్పాటైన ప్రాంతాలకు ట్యాంకర్లతో నీటిని సరఫరా చేస్తున్నాం. అమృత్ 2.0లో ఆయా ప్రాంతాలకు కొత్తగా పైపులైన్ నిర్మాణం త్వరలోనే చేపట్టబోతున్నాం. వేసవిలో దాహార్తి సమస్య లేకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం.

– ఎ.శ్రీకాంత్‌రెడ్డి, శ్రీవిద్య, ఎన్.కనకారావు, శ్రీనివాసులు, మున్సిపల్ కమిషనర్లు

రూ.3 కోట్లతో డ్రెయిన్ల నిర్మాణం

గొల్లప్రోలు: గొల్లప్రోలు నగర పంచాయతీ పరిధిలో రూ.3 కోట్లతో డ్రెయిన్లు నిర్మించేందుకు ప్రతిపాదనలు రూపొందిస్తున్నామని కమిషనర్ శ్రీనివాసులు, ఏఈ అలీషా తెలిపారు. గొల్లప్రోలులోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి డ్రెయిన్ల నిర్మాణం అవసరమైన ప్రాంతాలను శుక్రవారం పరిశీలించారు. వార్డుల వారీగా చేపట్టాల్సిన పనుల జాబితా రూపొందిస్తున్నట్లు చెప్పారు.

ఉత్సవాలు విజయవంతం చేయాలి

పిఠాపురం: పిఠాపురం కుక్కుటేశ్వరస్వామి ఆలయంలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ నాయకులు కలెక్టర్‌ను కోరారు. శుక్రవారం కాకినాడలో ఆయన్ను కలిసి భక్తులకు కల్పించాల్సిన సౌకర్యాలపై వినతి పత్రం ఇచ్చారు. పరిషత్ అధ్యక్షుడు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ లక్షలాదిగా వచ్చే భక్తులకు శివయ్య దర్శనం సులభంగా జరిగేలా చూడాలన్నారు. వీఐపీ టిక్కెట్లు రద్దు చేయాలన్నారు. పోలీసు బందోబస్తు, కొనేరు వద్ద రక్షణ కల్పించాలన్నారు. సూర్య, మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ నాయకుల సమావేశం

సర్పవరం: దేశవ్యాప్తంగా ఈ నెల 12న నిర్వహించనున్న సమ్మెను గ్రామపంచాయతీ స్థాయి నుంచి విజయవంతం చేయాలని సీఐటీయూ కార్యదర్శి చింతపల్లి అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. కాకినాడ సుందరయ్యభవన్‌లో శుక్రవారం పంచాయతీ కార్మికులు, సీఐటీయూ నాయకులతో సమావేశం నిర్వహించారు. మారేష్, శివరామకృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వారాహి మాతకు ప్రత్యేక పూజలు

అభిషేకం చేస్తున్న పండితులు

పెదపూడి, న్యూస్‌టుడే: పెదపూడి మండలం జి.మామిడాడ మణికంఠస్వామి ఆలయంలో కొలువైన వారాహిమాతకు పంచమి తిథి సందర్భంగా శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేకాలు జరిపించారు. అర్చకులు నారాయణ నంబూద్రి అమ్మవారికి గణపతి ఆవాహన, మహా పంచామృతాభిషేకం, ఏక హారతి, పంచ, నక్షత్ర హారతులు ఇచ్చారు. అధిక సంఖ్యలో హాజరైన భక్తులు అమ్మవారి నామస్మరణతో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

హిందూముస్లింల ఐక్యత చాటే ఆలయం

ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే నానాజీ

కొత్తపల్లి, న్యూస్‌టుడే: హిందూముస్లింల ఐక్యత చాటే ఈ ఆలయాన్ని పునర్నిర్మాణం అనంతరం ప్రారంభోత్సవం చేయడం సంతోషంగా ఉందని కాకినాడ గ్రామీణ ఎమ్మెల్యే నానాజీ అన్నారు. శుక్రవారం కొత్తపల్లి మండలం పొన్నాడలో జనసేన నేత జ్యోతుల శ్రీనివాస్ రూ.10 లక్షలతో పునర్నిర్మించిన ఆలయాన్ని ఉరుసు ఉత్సవాల సందర్భంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ 300 ఏళ్లనాటి ఈ ఆలయ అభివృద్ధికి ఎన్నికలపుడు హామీ ఇచ్చారన్నారు. ఆయన ఆశయసాధనకు శ్రీనివాస్ కృషి చేశారన్నారు. అనంతరం అమ్మవారిని నాయకులు దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు, డీసీసీబీ ఛైర్మన్ తుమ్మల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మాధవిపై అనుచిత వ్యాఖ్యలు తగవు

వలసపాకలలో మాట్లాడుతున్న రజక ఫెడరేషన్ ప్రతినిధులు

సర్పవరం, న్యూస్‌టుడే: రజక సామాజిక వర్గానికి చెందిన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవిపై వైకాపా నాయకులు అంబటి రాంబాబు, జక్కంపూడి రాజా చేసిన అనుచిత వ్యాఖ్యలు తగవని, వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామని రాష్ట్ర రజక సాధికారత, రజక ఫెడరేషన్ ప్రతినిధులు డిమాండ్ చేశారు. వలసపాకలలోని కార్యాలయంలో రాష్ట్ర రజక సాధికారత కమిటీ సభ్యుడు, జిల్లా టీఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి తాతపూడి రామకృష్ణ, ఫెడరేషన్ రాష్ట్ర సభ్యుడు ఏవీడీ మెంటారావు మట్లాడుతూ జక్కంపూడి రాజా మహిళా ఎమ్మెల్యే అని చూడకుండా జుట్టుపట్టుకుని లాక్కువచ్చి కొడతామని చేసిన వ్యాఖ్యలతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రజక సామాజికవర్గ అందరి మనోభావాలు దెబ్బతిన్నాయన్నారు. సత్యనారాయణ, గంగరాజు, లోవరాజు, సత్యనారాయణ, సాయిబాబు, రమాదేవి పాల్గొన్నారు. ● పెద్దాపురం: మాధవిని దూషించిన మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నాయకుడు జక్కంపూడి రాజా బేషరుతుగా క్షమాపణ చెప్పాలని తెదేపా రాష్ట్ర కార్యదర్శి, రజక చైతన్య సేవాసంస్థ రాష్ట్ర అధ్యక్షుడు కాకినాడ రామారావు శుక్రవారం పేర్కొన్నారు.

పరిశుభ్రతకు ప్రాధాన్యం

సర్పవరం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని కరప, కాకినాడ గ్రామీణ మండలంలోని గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యమిస్తున్నామని, ఇందుకోసం స్వచ్ఛ రథాలు ప్రారంభిస్తున్నారు. పాత సామగ్రికి ధర కట్టి నిత్యావసర సరకులు ఇస్తారని ఎమ్మెల్యే పంతం నానాజీ తెలిపారు. కాకినాడ కార్యాలయంలో శుక్రవారం కరప ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా కరప మండలానికి చెందిన స్వచ్ఛ రథాన్ని ప్రారంభించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందామని ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం ఎమ్మెల్యే పలువురు లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించారు. డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు, నాయకులు పాల్గొన్నారు.

సాగునీరు.. కదిలేదెలా సారూ..

కరపలోని పంట కాలువ గుర్రపుడెక్క, తూటికాడతో మూసుకుపోవడంతో సాగునీరు సరిగా ప్రవహించిక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాలువలో గడ్డి, తూటి కాడ తొలగింపు పనులు తూతూమంత్రంగా చేపడుతుండడంతో కొద్ది రోజులకే కాలువలు మూసుకుపోతున్నాయని రైతులు వాపోతున్నారు. దీనిపై సాగునీటి పారుదల శాఖ ఏఈ గంగాభవానీకి తెలుపగా కాలువ శుభ్రతకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

ఈ స్తంభం తొలగించరేం

గొల్లప్రోలు ప్రధాన రహదారిపై దేవుని గుడి రామాలయం దగ్గర ఇనుప విద్యుత్తు స్తంభం భవనంపైకి ఒరిగి ప్రమాదకరంగా ఉండడంతో వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. రోడ్డు పక్కనున్న స్తంభాన్ని గతంలో వాహనం ఢీకొట్టడంతో ఒరిగిపోగా మరో సిమెంటు స్తంభం ఏర్పాటు చేశారు. ఇనుప స్తంభాన్ని తొలగించలేదు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

మురుగు.. ముక్కు మూసుకునేలా

పిఠాపురం మండలం భీమనగర్‌లో మురుగు కాలువలు అధ్వానంగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. కాలనీ శివారులో పంట పొలాలు లేఔట్లుగా మార్చారు. దాంతో మురుగు పోయే మార్గం ఉండడం లేదు. ఈ నేపథ్యంలో కాలువల పక్కన ఉండేవారు అవస్థలు పడుతున్నారు. ఈవోపీఆర్డీ రామకృష్ణకు చెప్పగా చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

ప్రయాణం భయం భయం

పెదపూడి మండలం జి.మామిడాడ నుంచి రామచంద్రపురం వెళ్లే రోడ్డులోని చింతపల్లికి సమీపంలో పంటకాలువపై నిర్మించిన వంతెన శిథిలమైంది. దశాబ్ద కాలంగా వంతెనకు ఇరువైపులా రక్షణ గోడలు లేకపోవడం, మధ్యలో కుంగి గొయ్యి ఏర్పడడంతో ఎపుడే ప్రమాదం ముంచుకొస్తుందోనని ఆందోళన నెలకొంది. అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పెదపూడి

పబ్లిక్ నోటీస్

మా క్లయింట్ **CHIEF MANAGER INDIAN BANK, Gold Market Centre, Main Branch Kakinada** వారు ఇచ్చిన సంజాయిషీ మేరకు యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

తూర్పు గోదావరి జిల్లా గండేపల్లి మండలం K. నాయకంపల్లి గ్రామ కాపురస్తురాలు శ్రీ మాసిన వీరవెంకట రావు గారి భార్య శ్రీమతి మాసిన అమరావతి గారు దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి అయిన 45-51 చ॥గ॥ అవిర్దిష్ట అవిభాజ్య విస్తీర్ణంలో గల అపార్ట్మెంట్ ఫ్లాట్ నం.సి-6, డోర్.నెం.2-8-17 సర్వే నంబర్. 4-3-915 రామారావు పేట, పెద్దాపురం మున్సిపాలిటీ, పెద్దాపురం పట్టణంలో రెసిడెన్షియల్ ఫ్లాట్ ను, M/s. Balaji Builders మేనేజింగ్ పార్టనర్ శ్రీ జల్లూరి బుచియ్య వగైరాలు వద్ద ది.19-01-2010 తేదిన రిజిస్టర్డ్ క్రయ దస్తావేజు నం. 94/2010 గా కొనుగోలు చేసి స్వాధీనం పొంది ఉన్నారు.

సదరు స్థలం, ఫ్లాట్ నిర్మాణం నిమిత్తం, శ్రీమతి అమరావతి గారు, నా క్లయింట్ బ్యాంక్ వారినుంచి ఋణం పొంది, సదరు ఫ్లాట్ ను అస్వాధీన తనఖా రిజిస్ట్రేషన్ చేసి ఒరిజినల్ క్రయ దస్తావేజు లు మరియు లింక్ దస్తావేజులు బ్యాంక్ వారి వద్ద డిపాజిట్ చేసి పెద్దాపురం సబ్ రిజిస్టర్ ఆఫీస్ లో దస్తావేజులు నం. 299/2018 గా రిజిస్ట్రేషన్ గావించి ఉన్నారు.

శ్రీమతి అమరావతి గారు ఒరిజినల్ క్రయ దస్తావేజు నం.94/2010, ఒరిజినల్ కన్స్ట్రక్షన్ అగ్రిమెంట్ నం. 95/2010, వాటి లింక్ దస్తావేజులు, జిరాక్స్ కాపీ ప్లాన్ అప్రూవల్ మరియు ఇతర కాపీ దస్తావేజులు నా క్లయింట్ బ్యాంక్ వద్ద డిపాజిట్ చేసి ఉన్నారు.

కాలక్రమేణా కరోనా వైరస్ వ్యాప్తి చెందుతున్న సమయంలో వర్షాల కారణంగా, చెద పురుగులు పట్టి పూర్తి గా శిథిలమై నందున, ఒరిజినల్ దస్తావేజులు 94/2010 మరియు 95/2010 పూర్తి స్థాయిలో పాడైన కారణంగా సదరు ఒరిజినల్ దస్తావేజులు స్థానం లో రిజిస్టర్డ్ నకలు మాత్రమే ఇచ్చుటకు నిర్ణయం చేసి ఉన్నారు.

సదరు హౌసింగ్ లోన్ బకాయిలు చెల్లించ వలసిందిగా, నా క్లయింట్ బ్యాంక్ వారు రిమైండర్ లు ఇచ్చినప్పటికీ, చెల్లించనందున, నా క్లయింట్ బ్యాంక్ వారు Sarfaesi Act ప్రకారం నోటీసులు పంపి ఉన్నారు. సదరు లోన్ చెల్లింపు విషయంలో అన్ని విషయాలు పరిగణించి, లోన్ క్లియర్ అయిన తర్వాత, రిజిస్టర్డ్ నకలు దస్తావేజులు మాత్రమే ఇవ్వగలరని తెలియపరచడమైనది.

సదరు ఆస్తిపై, దస్తావేజులు విషయం లో ఇతరుల నుండి అభ్యంతరాలు ఉన్న యెడల, ఈ ప్రకటన ఇచ్చిన తేదీ నుంచి వారం రోజుల లోగా, క్రింద ఇవ్వబడిన అడ్రస్ కి వ్రాత పూర్వకంగా తెలియజేయగలరని, లేని యెడల, మాసిన అమరావతి గారు సదరు ఫ్లాట్ విషయంలో పూర్తి హక్కులు కలిగి ఉన్నారని, నా క్లయింట్ బ్యాంక్ వారు దస్తావేజులు విషయంలో వివరణ ఇచ్చి, సర్టిఫికెట్ ఇవ్వనున్నారు. పబ్లిక్ నుండి ఎటువంటి అభ్యంతరాలు రాని యెడల మాసిన అమరివతి గారు సదరు ఫ్లాట్ విషయంలో పూర్తి హక్కులు కలిగివున్నదిగా, నిర్వివాద, నిష్పేచి గల ఆస్తిగా యావన్మందికి తెలిపరచడమైనది.

షెడ్యూలు: తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురం మున్సిపాలిటీ పెద్దాపురం మండలం, పెద్దాపురం పట్టణం వార్డు నెం.15, బ్లాక్ నెం.2, డోర్.నెం. 2-8-17/16, 2nd floor, Flat no.C-6, T.S.No. 4-13-915, an extent of 45-51 sq.yds un divided and un specified share of 1365-33 sq.yds. residential flat bounded by: **East**:96-0 ft. - Court Quarter Site. **West**: 96-0 ft. - Canal and Road. **North**: 128-0 ft - Site of Vendors. **South**: 128-0 ft - Road. సదరు హద్దులు మధ్యస్థమైన ఫ్లాట్ నెం. C-6, అన్ని ఈజ్‌మెంట్ హక్కులతో సహా.

కాకినాడ **K.V.S. రమణమూర్తి**, అడ్వకేట్

ది.06-02-2026 డో.నెం. 7-8-12, రామారావుపేట,కాకినాడ. సెల్: 98485 02492

నేడు కాలభైరవుడి తీర్థం

తాళ్లరేవు, న్యూస్‌టుడే: తాళ్లరేవు మండలం చొల్లంగిపేటలో కాలభైరవుడి తీర్థం శనివారం జరుగుతుందని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఈ తీర్థానికి జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారన్నారు. పూర్తి ఏర్పాట్లు చేశామన్నారు.

ఎలుకల నివారణకు సామూహిక చర్యలు

కరప: పొలాల్లో ఎలుకలను నియంత్రించకపోతే వరి పంటకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని, రైతులందరూ సామూహిక చర్యలు చేపట్టాలని జేడీఏ విజయ్‌కుమార్ సూచించారు. జడ్.భావారం, కరపల్లో శుక్రవారం రైతులకు జాగ్రత్తలు వివరించారు. ఏడీఏ బాబూరావు, ఏవో సత్య, ఏఈవోలు సతీష్, శ్రీరాములు పాల్గొన్నారు. ● **తాళ్లరేవు**: తెదేపా నేతలు మందాల సత్తిబాబు, కందిళ్ల గంగబాబు చొల్లంగిపేట, చొల్లంగి, జి.వేమవరం, పి.మల్లవరంలలో ఏవో ప్రశాంతి ఆధ్వర్యంలో రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ● **గొల్లప్రోలు**: ఏవో సత్యనారాయణ చేబ్రోలులో సామూహిక ఎలుకల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ● **కాజులూరు**: ఏవో అశోక్ రైతులకు ఎలుకల నివారణ మందు పంపిణీ చేశారు. ● **సర్పవరం**: కాకినాడ గ్రామీణ మండలంలోని 13 రైతుసేవా కేంద్రాల్లో రైతులకు ఎలుకల నిర్మూలన మందు ఉచితంగా అందిస్తున్నామని ఏవో సత్యనారాయణ తెలిపారు. కొవ్వూరులో అవగాహన కల్పించారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీ.. వ్యక్తి దుర్మరణం

విశాఖపట్నం: విశాఖలోని బీఆర్టీఎస్ మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. కాకినాడ ఏపీఎస్పీ క్వార్టర్స్‌కు సమీపంలో నివాసం ఉంటున్న బంగారు రాజేష్(35) స్వస్థలమైన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో రాజులమ్మ పండగకు కుటుంబ సభ్యులతో శుక్రవారం కారులో బయలుదేరారు. ధారపాలెం సమీపంలో ఆర్టీసీ బస్సు వీరి కారును ఢీకొనగా రాజేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. భార్య, కుమారుడుసహా బంధువులకు గాయాలు కావడంతో ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

ఉ॥ 10 - మ॥ 1

సమస్య: పాపయ్యచావడి వీధి కూడలిలో రోడ్డుపక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. – స్థానికులు

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

సమస్య: స్థానిక వీర్రాజుపేట ప్రాంతంలో రహదారిపై చెత్తపోగు ఉన్నాయి. తొలగించేలా చర్యలు తీసుకోవాలి. – భద్రరావు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు తెలుపగా కార్మికులతో శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: కరప మండలం కూరాడ బీసీపేట నీళ్లట్యాంకు వీధిలో వీధి దీపాలు సరిగా వెలగడం లేదు. – సత్తిబాబు

పరిష్కారం: పంచాయతీ కార్యదర్శి దుర్గాప్రసాద్‌కు చెప్పగా సిబ్బందితో మరమ్మతులు చేయించారు. – న్యూస్‌టుడే, కరప

సమస్య: పిఠాపురంలోని సీతయ్యగారితోట, విద్యుత్తునగర్ ప్రాంతాల్లో డ్రెయిన్‌లు అధ్వానంగా ఉన్నాయి. – అప్పారావు

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పిఠాపురం

పొక్లెయిన్‌తో పూడిక తొలగింపు

గొల్లప్రోలు: గొల్లప్రోలు ప్రధాన రహదారి పక్కన డ్రెయిన్‌లలో పూడిక తొలగింపు పనులు శుక్రవారం పొక్లెయిన్‌తో చేపట్టారు. గత నెల 20న 'ఈనాడు'లో పారిశుద్ధ్యమా.. పరిహాసమా.. శీర్షికతో వచ్చిన కథనానికి నగర పంచాయతీ అధికారులు స్పందించారు. కమిషనర్ శ్రీనివాసులు, ఏఈ అలీషా పనులను పర్యవేక్షించారు.

పైపులైన్లకు మరమ్మతులు

గొల్లప్రోలు: గొల్లప్రోలులోని రక్షిత నీటి పథకం పైపులైన్లకు మరమ్మతులు చేపట్టారు. గత నెల 26న 'ఈనాడు'లో సమస్యపై కథనం రావడంతో అధికారులు స్పందించారు. కొత్తపేట మార్గంలోని పైపులైన్‌కు శుక్రవారం మరమ్మతులు చేపట్టారు.

ఈనాడు కథనానికి స్పందన

సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యం

సామగ్రి అందిస్తున్న ప్రత్యేక అధికారి సునీల్‌కుమార్

పిఠాపురం: సంపూర్ణ అక్షరాస్యతే లక్ష్యంగా అక్షర ఆంధ్రా కార్యక్రమం నిర్వహిస్తున్నామని మండల ప్రత్యేకాధికారి సునీల్‌కుమార్ తెలిపారు. శుక్రవారం పిఠాపురం మండల పరిషత్ కార్యాలయం వద్ద అక్షరాంధ్ర కార్యక్రమంలోని వాలంటీర్లు, అక్కడ విద్య నేర్చుకుంటున్నవారికి ప్రత్యేక అభ్యసన సామగ్రిని ఆయన అందజేశారు. గ్రామాల్లో నిరక్షరాస్యులకు చదువు నేర్పడం, సమాజంపై అవగాహన కల్పించడంకోసం ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని వయోజన విద్యాశాఖ ఉప సంచాలకుడు పసుపులేటి పోశయ్య తెలిపారు. గణాంక సహాయకులు సునీల్, ఆనందబాబు, రాజేష్, ఎంపీడీవో స్వప్న పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ ఇద్దరి మృతి

గొల్లప్రోలు: గొల్లప్రోలు శివారు జాతీయ రహదారిపై టోల్‌ప్లాజా సమీపంలో గత నెల 31న జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తమ్మవరానికి చెందిన గరికిన సత్యవతి(51) చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందిందని ఎస్సై రామకృష్ణ తెలిపారు. సత్యవతి కుమారుడు అమ్మోరయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు చెప్పారు. సమీప బంధువు మోటారు సైకిల్‌పై కత్తిపూడిలోని బ్యాంకుకు వెళ్లి తిరిగొస్తుండగా టోల్‌ప్లాజా వద్ద చీర కుచ్చిళ్లు వాహనం వెనుక చక్రంలో పడి చుట్టుకుపోయి పడిపోయి సత్యవతి తీవ్రంగా గాయపడింది. కాకినాడ జీజీహెచ్‌కు తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు. సత్యవతి మృతితో భర్త, నలుగురు కుమార్తెలు, కుమారుడు విలపిస్తున్నారు. ● **పెద్దాపురం**: పెద్దాపురం పట్టణం బంగారమ్మగుడివీధికి చెందిన సమ్మిట సత్యనారాయణ(30) కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. పట్టణంలోని ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్న సత్యనారాయణ ఇంట్లో మంద లించారని గురువారం పురుగుమందు తాగాడని ఎస్సై మౌనిక తెలిపారు.

దేశవ్యాప్త సమ్మె గోడపత్రికను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలి

కరప: కేంద్రం తెచ్చిన నూతన లేబర్ కోడ్‌లు అమలులోకి వస్తే కార్మికులు బానిస వ్యవస్థలోకి వెళ్తారని, వాటిని వెంటనే రద్దు చేసేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కోశాధికారి వెంకటరమణ కోరారు. కరపలో శుక్రవారం ఆయన సీఐటీయూ చేపడుతున్న దేశవ్యాప్త సమ్మెలో భాగంగా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. వీరవేణి, వెంకటలక్ష్మి, వరలక్ష్మి, రాంప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజలు సహకరించాలని వినతి

కరప: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడంతోపాటు తడి, పొడి చెత్తను పారిశుద్ధ్య సిబ్బందికి అందించేందుకు ప్రజలు సహకరించాలని డిప్యూటీ ఎంపీడీవో వెంకటశ్రీనివాసరావు సూచించారు. వలసపాకలలో శుక్రవారం ఆయన తడి, పొడి చెత్త సేకరణపై మహిళలకు అవగాహన కల్పించారు. ఎస్‌డబ్ల్యూపీసీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించేలా సిబ్బంది కృషి చేయాలన్నారు. ప్లాస్టిక్ వాడకం నిషేధంపై ప్రజలను చైతన్యం చేయాలని సూచించారు.

31వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

కరూర్ వైశ్యా బ్యాంక్
పెద్దాపురం శాఖ

ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు విశిష్ట సేవలు అందిస్తూ 30 వసంతాలు పూర్తి చేసుకొని 31వ వసంతంలోకి అడుగిడుచున్న సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ గార్కి మరియు బ్యాంక్ సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

శ్రీ బాలాజీ ఫైనాన్స్ టూ & ఫోర్ వీలర్స్
మే॥పా॥ M.శ్రీనివాసరావు
రాజుగారి వీధి, పెద్దాపురం

తూతిక రాజు & బ్రదర్స్
శ్రీ వీరవెంకటరమణ ఐస్ పార్లర్
పెద్దాపురం

శ్రీ కృష్ణా బేకరి
ప్రొ: కనకాల బ్రదర్స్
మెయిన్‌రోడ్, పెద్దాపురం, సెల్: 90301 69447

జగన్నాథ్ మోటార్స్
హీరో షోరూమ్
సామర్లకోట రోడ్, పెద్దాపురం

జల్లూరి శ్రీనివాస్ & ఈశ్వరరావు
వెండి, బంగారం వ్యాపారం, పెద్దాపురం

తాళ్ళూరి రమాపద్మ
తాళ్ళూరి VVSRL స్వామి (సురేష్)
పెద్దాపురం

తుని

•తుని •ప్రత్తిపాడు •జగ్గంపేట

పరిశుభ్రతపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఆరోగ్య సిబ్బంది

కోటనందూరు, న్యూస్‌టుడే: ఫ్రైడే - డ్రైడే సందర్భంగా ఆరోగ్య సిబ్బంది మండలంలోని పలు గ్రామాల్లో పరిశుభ్రతపై శుక్రవారం అవగాహన కల్పించారు. నీరు నిల్వ ఉండకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రదర్శనలతో వివరించారు. ప్రజలతో నేరుగా మాట్లాడి ఆరోగ్యమైన జీవన విధానాలను తెలియజేశారు. హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం నేడు

తొండంగి: బెండపూడి ఫీడర్‌పై మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో శనివారం ఉదయం పది నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ వీరభద్రరావు తెలిపారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఐఎస్ఎఫ్ సైకిల్ ర్యాలీ రేపు

తొండంగి, న్యూస్‌టుడే: వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్ర పారిశ్రామిక భద్రతా దళం (సీఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సైకిల్ ర్యాలీ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు తొండంగి మండలం అద్దరిపేట ఉన్నత పాఠశాల వద్దకు చేరుకుంటుందని హెచ్ఎం దుర్గాకుమారి తెలిపారు. అక్కడ నుంచి ఉప్పాడ మీదుగా కాకినాడ వెళతారన్నారు.

విపత్తుల వేళ అప్రమత్తంగా ఉండాలి

అవగాహన కల్పిస్తున్న ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది

కోటనందూరు, న్యూస్‌టుడే: విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండాలని ఎన్డీఆర్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సుశాంత్ కుమార్ సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి శుక్రవారం ఆయన అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో ప్రదర్శనల ద్వారా చూపించారు. ఎమ్మార్వో సత్యనారాయణ, ఎంపీడీవో వెంకటనారాయణ, అగ్నిమాపక సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే నెహ్రూకు వినతి అందిస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల వేతనాల పెంపు, సంక్షేమ పథకాల అమలు, దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రావతి అన్నారు. ఈ మేరకు మండలంలోని ఇర్రిపాక చేరుకుని ఎమ్మెల్యే, తితిదే పాలకవర్గ సభ్యులు జ్యోతుల నెహ్రూకి వినతిపత్రం అందజేశారు. రానున్న అసెంబ్లీ, బడ్జెట్ సమావేశాల్లో అంగన్‌వాడీ కార్యకర్తలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడి పరిష్కారానికి కృషిచేయాలన్నారు.

ట్రాఫిక్ నిలుస్తోంది..!

తుని పట్టణంలోని గొల్లప్రోలు సెంటర్ నుంచి పాయకరావుపేట వెళ్లే మార్గంలో రోజూ ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ఎక్కడపడితే అక్కడ ఆటోలు నిలపడం, వ్యాపారులు రోడ్డు ఆక్రమించడంతో రాకపోకలు సాగించలేకపోతున్నామని ప్రజలు వాపోతున్నారు. మరోపక్క జీఎన్‌టీ రోడ్డులో గాంధీసత్రం వద్ద కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ఆటోలు, ఆర్టీసీ బస్సులు రోడ్డుపైనే నిలిపివేస్తుండటంతో వెనుక ఉన్న వాహనదారులకు అవస్థలు తప్పడంలేదు. ఆక్రమణలు తొలగించి రాకపోకలకు వీలుగా చర్యలు తీసుకోవాలని పురపాలక, పోలీస్ శాఖల అధికారులను వాహనదారులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, తుని

దోమా..దోమా ఎందుకు కుట్టావ్..!

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్యలోపం..

న్యూస్‌టుడే, తుని గ్రామీణం:

దోమా దోమా ఎందుకు కుట్టావంటే నా నివాసం కోసం ఖర్చుచేసే సొమ్ము పక్కదారి పడుతుందని చెబుతుంది. దోమల నివారణకు యంత్రాంగం ఏటా రూ. లక్షల్లో నిధులు ఖర్చు చేసినట్లు దస్త్రాలు చెబుతున్నాయి. స్వచ్ఛభారత్ పేరుతో అవగాహన సదస్సులు, ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇవన్నీ కేవలం ఫొటోలు, ఉన్నతాధికారులకు నివేదికల సమర్పణకు పరిమితమయ్యాయి. దీంతో క్షేత్రస్థాయిలో దోమల సంతతి వృద్ధి చేసుకొని గ్రామీణుల అనారోగ్యానికి కారణమవుతున్నాయి.

రాజుపేటలో దోమల ఉత్పత్తి కేంద్రంగా మురుగు

నియోజకవర్గంలో ఇలా..

తుని నియోజకవర్గంలో తుని, తొండంగి, కోటనందూరు మండలాల పరిధిలో సుమారు 62 పంచాయతీలు, వాటిలో 1.84 లక్షల మంది జనాభా ఉన్నారు. కేవలం 301 మంది సిబ్బందితో రోజువారి పారిశుద్ధ్య పనులు చేపట్టేందుకు సరిపోవడం లేదు. దీంతో పక్షానికో, నెలకో మారు తూతూమంత్రంగా కాలువల్లో పూడిక తీస్తున్నారు.

నిధుల లభ్యత ఇలా..

గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం అందించే 15 ఆర్థిక సంఘం నిధుల్లో 30 శాతం, గ్రామ పంచాయతీ పన్నుల ద్వారా వచ్చే నిధుల్లో 15 శాతం, ఎన్ఆర్‌హెచ్ఎం నిధులు ప్రతి పంచాయతీకి రూ.10 వేలు చొప్పున మంజూరవుతాయి. అత్యవసర సమయంలో మండల, జడ్పీ నుంచి నిధులు మంజూరు చేస్తున్నారు. నిధులు పూర్తిగా వినియోగించకపోవడంతో దోమలు విజృంభిస్తున్నాయి.

అలంకారప్రాయంగా ఫాగింగ్ పరికరాలు

ప్రతి మండలంలో రెండు పంచాయతీలకు ఒకటి చొప్పున ఫాగింగ్ పరికరాలు సరఫరా చేశారు. కొన్ని పంచాయతీల్లో నేటికి వాటిని వాడిన దాఖలాల్లేవు. మరి కొన్ని పంచాయతీల్లో మరమ్మతులకు గురై మూలన చేరాయి. కేవలం ఒకటి, రెండు పంచాయతీల్లో మాత్రమే వాటిని వాడుతున్నారు. ఫాగింగ్ పరికరాల్లో వాడే రసాయనాలు నిల్వలు పంచాయతీల్లో లేకపోవడం గమనార్హం.

ప్లాస్టిక్ వినియోగం..

ప్లాస్టిక్ వినియోగించే వాటిని విచ్చలవిడిగా కాలువల్లో పడేయడంతో మురుగు ముందుకు సాగడం లేదు. దీంతో దోమల వ్యాప్తి పెరుగుతోంది. గ్రామీణుల్లో చైతన్యం కొరవడింది.

చర్యలు చేపడుతున్నాం

దోమల నివారణ, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నాం. స్వచ్ఛభారత్ పేరుతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నాం. పంచాయతీ నిధుల లభ్యతను ఆధారంగా చేసుకొని ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను నియమించి కాలువల్లో పూడికతీత పనులు చేపడుతున్నాం.
- మరిడియ్య, డిప్యూటీ ఎంపీడీవో, తుని మండలం.

సర్వీసుల తగ్గింపుతో ఒత్తిడి పెరుగుతోంది

డిపో వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

తుని పట్టణం, న్యూస్‌టుడే: తుని ఆర్టీసీ డిపోలో నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులు శుక్రవారం నిరసన చేపట్టారు. డిపో పరిధిలో కాకినాడ, నర్సీపట్నం మార్గాల్లో బస్సు సర్వీసులు తగ్గించడం వల్ల ప్రయాణికుల రద్దీతో కండక్టర్లు, డ్రైవర్లు తీవ్ర ఒత్తిడికి గురికావాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. బస్సులు సరిపడా లేకపోవడంతో స్త్రీశక్తి పథకంతో ప్రయాణికుల రద్దీ పెరిగి పనిభారంతో ఇబ్బందిగా ఉందన్నారు. పదోన్నతులు కల్పించాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్యదర్శి సీహెచ్ సాయిరాం ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు.

కేఈ చిన్నాయిపాలెంలో పల్లెనిద్ర

కేఈ చిన్నాయిపాలెంలో అవగాహన కల్పిస్తున్న ఎస్సై రామకృష్ణ

కోటనందూరు, న్యూస్‌టుడే: అసాంఘిక కార్యకలాపాల నివారణకు గ్రామాల్లో పల్లె నిద్ర కార్యక్రమాన్ని పోలీసు శాఖ నిర్వహిస్తోందని ఎస్సై టి.రామకృష్ణ తెలిపారు. కేఈ చిన్నాయిపాలెంలో శుక్రవారం రాత్రి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. లైంగిక నేరాలు, ఈవ్ టీజింగ్, గృహ హింస, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా హెల్ప్ డెస్క్ వినియోగంపై ప్రచారం చేశారు. తక్షణ సహాయం కోసం 112కు సమాచారం అందించాలని కోరారు.

శివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

పందిరి రాట వేస్తున్న భక్తులు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: సిరిపురం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీపర్వత వర్ధిని సమేత రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో శివరాత్రి ఉత్సవాలకు గురువారం శ్రీకారం చుట్టారు. దేవాదాయశాఖ ఆధీనంలోని ఈ చారిత్రక ఆలయంలో స్వామికి అభిషేకాలు, అర్చనలు అనంతరం ఆలయ అర్చకులు వై.రామకృష్ణమూర్తి భక్తులచే పందిరి రాట వేయించారు. ఈనెల 11న స్వామి వారిని పెండ్లికుమారుడ్ని చేస్తారు. 12 రాత్రి దివ్య స్వామివారి కల్యాణం జరుగుతుంది. 13, 14 తేదీల్లో హోమాలు నిర్వహిస్తారు.. 15న శివరాత్రి సందర్భంగా లింగోద్భవ కాల అభిషేకాలు చేస్తారు. 16న గ్రామోత్సవం, 17న త్రిశూలస్నానం శ్రీపుష్పయాగంతో ఉత్సవాలు ముగుస్తాయి.

శ్రీనివాసుని కల్యాణానికి నమూనా ఆలయం సిద్ధం

ఇర్రిపాకలో నిర్మించిన శ్రీవారి నమూనా ఆలయం

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఇర్రిపాకలో శనివారం నిర్వహించనున్న శ్రీనివాసుని కల్యాణానికి నమూనా ఆలయం సిద్ధం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి వచ్చిన బృందం నాలుగు రోజులుగా శ్రమించి ఆలయాన్ని సుందరంగా నిర్మించింది. ప్రహరీపై వేంకటేశ్వరస్వామి కల్యాణం ఫ్లెక్సీలతో కనువిందు చేసే విధంగా అలంకరించారు. సాయంత్రం 6గంటల నుంచి జరిగే కల్యాణం తిలకించేందుకు వచ్చే భక్తుల కోసం అన్ని సౌకర్యాలు ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా సీఐ వైఆర్‌కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎస్సైలు, సిబ్బందితో పటిష్ఠ చర్యలు చేపట్టనున్నారు.

ఘనంగా కిరాణా వర్తక సంఘం స్వర్ణోత్సవాలు

తుని, న్యూస్‌టుడే: కిరాణా వర్తక సంఘం స్వర్ణోత్సవాలు ఘనంగా శుక్రవారం రాత్రి జరిగాయి. పట్టణంలోని బెల్లపువీధిలో ఉన్న ఆర్య వైశ్య భవనంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రాజా అశోక్‌బాబు, పురపాలక ఛైర్‌పర్సన్ నార్ల భువన సుందరి తదితరులు మాట్లాడుతూ.. వర్తకులు 50 ఏళ్లల్లో అనేక ఒడుదుడుకులు ఎదుర్కొని తమ జీవనాన్ని సాగించారన్నారు. తుని కిరాణా వర్తక సంఘానికి వివిధ ప్రాంతాల్లో మంచి పేరుందన్నారు. అనంతరం కేకును కోసి మిఠాయిలు పంచారు. సంఘ అధ్యక్షుడు గ్రంధి కొండలరావు, యినుగంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

అనధికార విభాగినులు మూసివేత

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై రోడ్డు దాటేందుకు అనధికారికంగా ఉన్న డివైడర్ల వద్ద అధికారులు రక్షణ చర్యలు చేపట్టారు. ఎన్‌హెచ్ నిర్మాణ సమయంలో రోడ్డుకు ఇరువైపుల ఉన్న ప్రజలు.. రోడ్డు దాటేందుకు పలుచోట్ల కూడళ్లు ఏర్పాటు చేశారు. కూడళ్లు లేని ప్రాంతంలో ఉన్న నివాసితులు, వాహనదారులు అనధికారికంగా ఏర్పాటు చేసుకుని రోడ్డు దాటేస్తున్నారు. దీంతో ప్రమాదాల బారిన పడుతున్నారు. గమనించిన అధికారులు అనధికారికంగా ఉన్న మార్గాలను మూసివేసి రక్షణ చర్యలు చేపడుతున్నారు. రామవరం పెట్రోలు బంకు సమీపంలో ఉన్న మార్గం వద్ద శుక్రవారం గడ్డర్లు నిర్మించారు.

నిబంధనలు పాటించాలి

కోటనందూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని ఎస్సై టి.రామకృష్ణ అన్నారు. కోటనందూరు రహదారిపై శుక్రవారం వాహన తనిఖీలు నిర్వహించారు. ద్విచక్ర వాహనాలపై ప్రయాణించినప్పుడు శిరస్త్రాణం తప్పనిసరిగా ధరించాలని సూచించారు.

బాధితులకు రెడ్‌క్రాస్ సంస్థ సాయం

తొండంగి: శృంగవృక్షం గ్రామ శివారులో నివాసం ఉంటున్న ఆరు తాటాకిళ్లు విద్యుదాఘాతానికి గురై దగ్ధమయ్యాయి. రెడ్‌క్రాస్ సంస్థ ఆ కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, బియ్యం, దుస్తులు, ఇతర సామగ్రి సమకూర్చింది. వాటిని శుక్రవారం నాయకులు యనమల రాజేష్, దూలం అప్పారావు, గంపల కాసు తదితరులు ఆ కుటుంబాలకు అందజేశారు.

కూడలిలో రక్షణ కరవు

గండేపల్లి మండలంలో జాతీయ రహదారిపై అత్యంత ప్రమాదకర కూడళ్లలో తాళ్లూరు దాబాల సెంటర్ ఒకటి. ఈ కూడలి వద్ద నిత్యం పాఠశాలల, కళాశాలల బస్సులు, రాత్రివేళల్లో వాహనాలు, ఆటోలు దాటుతుంటాయి. ఇక్కడ ఎటువంటి విద్యుత్తు దీపాలు, సూచికలు లేకపోవడంతో ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు చెబుతున్నారు. రక్షణ చర్యలు తీసుకునే విధంగా అధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, గండేపల్లి

అన్నవరంలో ప్రారంభమైన కోటి తులసి పూజ

తులసి దళాలు సమర్పిస్తున్న ఛైర్మన్, ఈవో తదితరులు

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో కోటి తులసి పూజ ఘనంగా శుక్రవారం ప్రారంభించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను ఆలయ ప్రాంగణంలోని రామాలయం పక్కనే వార్షిక కల్యాణ వేదికపై ఆసీనులను చేశారు. అర్చకులు, పండితులు, పురోహితుల బృందం ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, ఆశీర్వచనం, మండపారాధన పూజలు నిర్వహించారు. రుత్విక్కులకు ఛైర్మన్ రోహిత్, ఈవో వి.త్రినాథరావుల చేతుల మీదుగా దీక్షా వస్త్రాలు అందించారు. ఈనెల 15 వరకు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

రుసుము తగ్గిస్తే..

భక్తులు రూ.50 వేలు చెల్లిస్తే ఒక రోజు పూజలో పాల్గొనే అవకాశంతో పాటు వారి కుటుంబసభ్యుల పేర్లమీద 10 రోజులు పూజ చేయించి స్వామివారి ప్రసాదం, చిత్రపటం, కండువ, రవిక, కుంకుమ, అక్షింతలు అందిస్తారు. రూ. 1,500 చెల్లిస్తే పదిరోజుల్లో వారుకోరిన రోజున పూజ చేయించి ప్రసాదం పంపిస్తారు. రుసుము తగ్గిస్తే సామాన్య భక్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని భక్తుల్లో అభిప్రాయం వ్యక్తమవుతుంది.

గ్రామాల్లో అడవి రాజులబాబు పండగలు

జగన్నాథపురం ఆలయం వద్ద భక్తుల సందండి

కోటనందూరు, శంఖవరం, తుని గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బొద్దవరం, కె.కొట్టాం, జగన్నాథపురం గ్రామాల్లో శుక్రవారం ఘనంగా రాజులబాబు పండగలు నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ● నెల్లిపూడి గ్రామంలో కొండ రాజులబాబు పండగను నిర్వహించారు. గ్రామానికి చెందిన జనసేనపార్టీ మండల ఉపాధ్యక్షుడు తలపంటి బుజ్జి గ్రామస్థులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు. ● డి.పోలవరం గ్రామంలో కొలువుదీరిన అడవిరాజుల ఆలయం వద్ద ఘనంగా రాజులబాబు పండుగను ఆలయ నిర్వాహకులు చేశారు.

మామిడి రైతులకు అవగాహన సదస్సులు

ప్రత్తిపాడు: మామిడి రైతులకు సూచనలిస్తున్న ఉద్యాన అధికారిణి కె.దివ్యశ్రీ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: పెద్దిపాలెం, వేములపాలెం, శరభవరం, చింతలూరు గ్రామాల్లో మామిడి, జీడిమామిడి రైతులకు ఉద్యానశాఖ అధికారులు గురువారం అవగాహన సదస్సులు నిర్వహించారు. ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డా.సీవీ నరసింహారావు, ఉద్యాన అధికారిణి కె.దివ్యశ్రీ రైతులతో కలిసి తోటలను పరిశీలించారు. పూత మాడిపోవడం, పిందె నిలవకపోవడం తదితర సవాళ్లను అధిగమించేందుకు రైతులు చేపట్టాల్సిన సస్యరక్షణ చర్యలను, చీడపీడల నివారణ పద్ధతులను వివరించారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జలజ తదితరులు పాల్గొన్నారు.

శంఖవరం, న్యూస్‌టుడే: మేలైన ఎరువుల యాజమాన్య పద్ధతులనే రైతులంతా పాటించాలని ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సీతంపేట, శంఖవరం, జి.కొత్తపల్లి ఉద్యానశాఖాధికారి దివ్యశ్రీ ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు.

ఎలుకల నివారణకు చర్యలు చేపట్టాలి

బూరుగుపూడిలో తయారీ విధానాన్ని వివరిస్తున్న ఏవో

కిర్లంపూడి, తొండంగి, శంఖవరం, తుని గ్రామీణం, న్యూస్‌టుడే : రబీ పంటలో ఎలుకల నివారణకు రైతులు సామూహికంగా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయాధికారిణి ఎన్.సుధామాధురి వివరించారు. బూరుగుపూడి గ్రామంలోని రైతు సేవాకేంద్రం వద్ద శుక్రవారం స్థానిక రైతులకు ఎలుకల నివారణ మిశ్రమం తయారుచేసే విధానాన్ని ఏవో వివరించారు. ●తొండంగిలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో రైతులకు ఎలుకల నివారణ మందును ఏవో పద్మశ్రీ, ఏఈవో సతీష్ అందించారు. ●ఏరువాక శాస్త్రవేత్త ఎం.శ్రీనివాస్, మండల వ్యవసాయాధికారి గాంధీ ఆధ్వర్యంలో శంఖవరం, జి.కొత్తపల్లి గ్రామాల్లో రైతులకు అవగాహన కల్పించారు. ●మండల వ్యవసాయాధికారి అశోక్‌కుమార్ ఆధ్వర్యంలో డి.పోలవరం, టి.వెంకటాపురం, గవరపేట గ్రామాల్లో బ్రోమోడియల్ మందును పంపిణీ చేసి వాటి వినియోగాన్ని రైతులకు వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066 ఉ 10 - మ 1

సమస్య: జగ్గంపేట ఎస్సీ కాలనీలో మురుగు కాలువల్లో పూడికలు, చెత్త పేరుకుపోయి అపరిశుభ్రంగా ఉన్నాయి. ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. - సలాది వెంకటేశ్వరరావు

సమాధానం: సమస్య ఉన్న ప్రాంతాన్ని గుర్తించి శుభ్రత చర్యలు చేపట్టి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
-శివప్రసాద్, పంచాయతీ కార్యదర్శి
- న్యూస్‌టుడే, జగ్గంపేట

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక చొరవ చూపాలి

గండేపల్లి, న్యూస్‌టుడే: వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక చొరవ చూపుతూ ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని ఎంపీడీవో హరికృష్ణసత్యరెడ్డి అన్నారు. మండల కేంద్రమైన గండేపల్లి ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులతో ఎంపీడీవో, ఎంఈవోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులందరూ ప్రతి రోజు పాఠశాలలకు హాజరయ్యే విధంగా చొరవ తీసుకోవాలని, అవసరమైతే వారి తల్లిదండ్రులతో మాట్లాడాలన్నారు. ఎంఈవో నాయక్, ప్రధానోపాధ్యాయుడు రామకృష్ణ ఉపాధ్యాయులు శ్రీప్రకాష్, రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరా ఏర్పాటు

న్యూస్‌టుడే, తొండంగి: ఏవీనగరం సమీపంలో ఉన్న పంట కాలువలో ఇటీవల రసాయన వ్యర్థాల ట్యాంకర్ బోల్తాపడ్డ విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ఆ ట్యాంకర్ ఎవరిది, ఎక్కడ నుంచి వచ్చింది అనే వివరాలు తెలియరాలేదు. ఆ ట్యాంకర్‌ను బయటకు తీసేందుకు అధికారులు వారం రోజులు శ్రమించాల్సి వచ్చింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదని అధికారులు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా శుక్రవారం రావికంపాడు, కొమ్మనాపల్లి, ఏవీనగరం కూడలిలో ఉన్న దుర్గామాత ఆలయం వద్ద ఎంపీడీవో సాయినవీన్, కార్యదర్శి గంపల రాము సిమ్ ఆధారిత సీసీ కెమెరాను ఏర్పాటు చేయించారు.

కుమ్మరిలోవకు.. పోలవరం

రూ.18 కోట్లతో మౌలిక వసతులు

న్యూస్‌టుడే, తుని గ్రామీణం.

తెదేపా ప్రభుత్వం 40 ఏళ్ల క్రితం అధికారం చేపట్టినప్పుడు నందమూరి తారకరామారావు పేరుతో నియోజవర్గంలో పేదలకు తొలిసారి 250 పెంకుటిళ్లతో కాలనీ నిర్మించారు. అనంతరం శిథిలమైపోయి బిక్కుబిక్కున జీవనం సాగిస్తున్న తరుణంలో 15 ఏళ్ల కిందట పోలవరం కాలువ ప్రతిపాదనలు తెరమీదకొచ్చాయి. ఈ కాలువ నిర్మాణంలో భాగంగా కాలనీని తొలగించాల్సి ఉందని అధికారులు నిర్ధారించారు. నాటి నుంచి నేటివరకు అనేక ఒడుదుడుకులు ఎదుర్కొన్న కాలనీవాసులకు కూటమి ప్రభుత్వంలో పోలవరం కాలువ పేరుతో పూర్తి నష్టపరిహారాన్ని అందజేశారు. కాలనీలో నివాసం ఉంటున్న 364 ఇళ్లకు నష్టపరిహారంతోపాటు ఆ ఇంటిలో ఉంటున్న 19 ఏళ్లు నిండిన వారికి ఆర్అర్ ప్యాకేజీ ద్వారా రూ.12 లక్షలు, అయిదు సెంట్ల స్థలం కేటాయించారు. దీంతో పోలవరం పుణ్యమా అని కుప్పకూలుతున్న ఇళ్లను విడిచిన నిర్వాసితులు నేడు కొత్తగా గ్రామానికి సమీపంలో కేటాయించిన సుమారు 288 మంది ఇళ్ల స్థలాల్లో జీ ప్లస్ టూ, త్రీ ఇళ్లను నూతన హంగులతో నిర్మించుకుంటుండడం విశేషం. రోడ్లు, కాలువలు, విద్యుత్తు, తాగునీరు, పాఠశాల, అంగన్‌వాడీ, గుడి, చర్చి, బస్టాండ్, పార్కు తదితర మౌలికవసతుల కల్పనకు ప్రభుత్వం రూ.18 కోట్లకు పైగా నిధులు వెచ్చించి చేపట్టిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

రూపుదిద్దుకుంటున్న పోలవరం నిర్వాసితుల కాలనీ

నిత్యాన్నదానానికి రూ. లక్ష విరాళం

అన్నవరం, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తురాలు రూ.లక్ష విరాళాన్ని శుక్రవారం అందించారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారికి చెందిన ఇంద్రగంటి సుజాత ఈ విరాళం చెక్కును పీఆర్వో ప్రసాద్‌కు ఇచ్చారు. దాతకు సత్యదేవుని దర్శనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసి స్వామివారి ప్రసాదాన్ని అందించారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

తుని మార్కెట్ బ్రాంచ్ (20768), సూర్య జగపతి కాంప్లెక్స్, మెయిన్‌రోడ్, తుని-533 401, కాకినాడ జిల్లా, ఆం.ప్ర

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ ఎస్.సత్య కిషోర్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. 9441320036 / బ్రాంచ్ మేనేజర్ : శ్రీ టి. విజయ రామారావు, మొబైల్‌నెం.9848202432, e-mail ID: sbi.20768@sbi.co.in, టి. రామచంద్రబాబు మొబైల్ నెం. 89788 22777

ఇ-వేలం అమ్మకం ప్రకటన

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మార్కెట్ బ్రాంచ్, తుని, కాకినాడ జిల్లా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ - వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏముున్నదో అదే" పద్ధతి పై నిర్వహించ బడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు/హామీదారులు: శ్రీ కోన శ్రీనివాస్, తండ్రి : కె. సీతబాబు, డోర్‌నెం. 5-14-13/2ఎ, సమితి ఆఫీస్ వీధి, కొత్తపేట, మీ సేవ వద్ద, తుని, కాకినాడ జిల్లా - 533 401, **మరియొక చిరునామా : శ్రీ కోన శ్రీనివాస్, తండ్రి :** కె. సీతబాబు, "చిట్టూరీస్ మెట్రో టవర్ డి" అపార్ట్‌మెంట్, గ్రౌండ్ ఫ్లోర్, ఫ్లాట్ నెం. డి-102, వీరవరం గ్రామం, తుని, కాకినాడ జిల్లా - 533 402. **బకాయి మొత్తం ది.09-07-2025 నాటికి హౌసింగ్ లోన్ అకౌంట్ నెం. 42393467598 చెల్లించవలసిన బకాయి: రూ. 29,60,983/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవై వేల తొమ్మిదివేల ఎనభైమూడు రూపాయలు మాత్రమే) మరియు **సురక్ష లోన్ అకౌంట్ నెం. 42458806711 చెల్లించవలసిన బకాయి రూ. 2,39,748/-** (అక్షరాల రెండు లక్షల ముప్పై తొమ్మిదివేల ఏడువందల నలభై ఎనిమిది రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ + కాస్ట్ + ఇతర ఖర్చులు

స్థిరాస్థి వివరములు

తుని ఎస్.ఆర్.వో. చేరిన రిజిస్టర్డ్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం13262/2023 తేది 18-11-2023 శ్రీ కోన శ్రీనివాస్, తండ్రి : కె. సీత బాబు గారి ఆస్థి

షెడ్యూల్ 'ఎ' : తూర్పు గోదావరి జిల్లా, తుని సబ్ రిజిస్ట్రీ, తుని మండలం, తుని మున్సిపల్ ఏరియా వీరవరం గ్రామంలో ఎస్.ఆర్. 185/3, 186/1తో ఎ.7.50 సెంట్ల విస్తీర్ణంలోఉడా ఆర్.సి.నెం. 7751/2015/పిఎల్‌జి/ఎల్1, తేది 02-01-2016, ఎల్.పి.నెం. 131/2015తో ఇండ్ల స్థలములకొరకు విభజించబడి డోర్‌నెం. 1-80-1/1కు దగ్గరలో 355 చ॥గ॥లు లేదా 296.93 మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్‌నెం 66ఎ,67,68, 869 నెంబర్లు గల ఖాళీ స్థలమునకు సరిహద్దులు : తూర్పు : మార్కెట్‌యార్డ్ స్థలం మరియు లేఅవుట్ చేయబడిన పార్కు; దక్షిణం : లేఅవుట్ పార్కు; పడమర: లేఅవుట్ రోడ్డు, ఉత్తరం : ప్లాట్‌నెం. 66బి స్థలం. అన్ని ఈజిమెంటరీ హక్కులు మొదలైన వాటితో సహా.

పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్‌లో 355 చదరపు గజాలు =296.93 చదరపు మీటర్లు గ్రౌండ్ ఫ్లోర్‌లో "బి" షెడ్యూల్ ఫ్లాట్ నెం.డి-102తో 44.375 చదరపు గజాల విభజించబడని మరియు పేర్కొనబడని వాటా.

పైన పేర్కొన్న "ఎ" షెడ్యూల్ నుండి 355 చదరపు గజాలు =296.93 చదరపు మీటర్లు "చిట్టూరీస్ మెట్రో టవర్ - డి" అపార్ట్‌మెంట్ గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లాట్ నం. డి-102, సాధారణ ప్రాంతాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా 1170 చదరపు అడుగుల విస్తీర్ణం (900 చ॥గ॥యొక్క ప్లింత్ ఏరియా) సరిహద్దులు : తూర్పు: ఓపెన్ స్కై, దక్షిణం : ఓపెన్ స్కై, పడమర : ఓపెన్ స్కై, ఉత్తరం : కామన్ కారిడార్, అన్ని ఈజిమెంటరీ హక్కులు మొదలైన వాటితో సహా.

రిజర్వు ధర: రూ.35,80,000/- ధరావత్తు: రూ.3,58,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇవేలం తేది : 10-03-2026 సమయం: ఉ. 11.00 గం॥ల నుండి సా. 4.00 వరకు

ఆస్తి తనిఖీ తేది: ది.07-02-2026 నుండి ది. 09-03-2026 వరకు ఉ: 11.00 గం.లనుండి సా. 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు సెక్యూర్ క్రెడిటర్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్‌సైట్ www.sbi.co.in/ öwww.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, EMD, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ PSB Alliance ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/x.Login టోల్ ఫ్రీ ఫోన్ నెం. : 91-82912 20220, Mail ID: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.
2) ఆస్థి రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు, బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేట్యూటరీ బకాయిలు, ఎలక్ట్రికల్ బిల్లులు, పనుశీలు, రేట్లు, ఎసెస్మెంట్ చార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
3) ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.యమ్.డి. (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.యమ్.డి. మొత్తం PSB Alliance బ్యాంక్ అక్కౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డర్లు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకకుండా తమ ప్రీ-బిడ్ ఇ.యమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) అనుసరించి చట్టబద్ధమైన నోటీసు: ఈ నోటీసు ప్రకటన పై లోనులకు సంబంధించిన ఋణగ్రహీత(ల)కు, హామీదారు(ల)కు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8(6) క్రింద పైన తెలిపిన తేదీన వేలం ద్వారా అమ్మకం జరుపబడునని తెలియజేస్తూ ఇచ్చిన ప్రకటనగా కూడా పరిగణించవలెను.

తేది: 07-02-2026 ప్రదేశం: తుని సం/-అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఉచిత విద్యకు దరఖాస్తుల ఆహ్వానం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రైవేటు పాఠశాలల్లో ఉచిత విద్యకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డీఈవో సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 20వ తేదీ నుంచి మార్చి 10వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మరిన్ని వివరాలకు టోల్‌ఫ్రీ నంబరు 1800 425 8599కు సంప్రదించాలని కోరారు.

టమాటా.. చివరి పాట

● నేటి నుంచి మార్కెట్‌లో కొనుగోళ్లు బంద్

పత్తికొండ, పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు, వ్యాపారులు, కూలీలు, సరకును తరలించే వాహనాలు, ఆటోలతో రద్దీగా ఉన్న పత్తికొండ టమాటా మార్కెట్ శనివారం నుంచి బోసిపోనుంది. ఎర్రటి టమాటా దిగుబడులతో కళకళలాడిన మార్కెట్ ప్రాంగణం కళ తప్పనుంది. పత్తికొండ మార్కెట్‌లో టమాటా కొనుగోళ్లు బంద్ కానున్నాయి. రాష్ట్రంలో మదనపల్లి తర్వాత అత్యధిక స్థాయిలో టమాటా క్రయ విక్రయాలు జరిగే మార్కెట్ పత్తికొండ మార్కెట్. 2025-26 సీజన్‌కు సంబంధించి సుమారు ఏడు నెలల పాటు కొనసాగిన టమాటా కొనుగోళ్లు శనివారం నుంచి నిలిపివేస్తున్నట్లు మార్కెట్ యార్డు కార్యదర్శి కార్తీక్ తెలిపారు. గత ఏడాది ఆగస్టు 3 నుంచి మార్కెట్లో టమాటా క్రయ విక్రయాలు ప్రారంభం కాగా శుక్రవారంతో ముగిశాయి. సుమారుగా రెండు వారాల నుంచే సరకు దిగుబడి తగ్గడంతో పాటు సరకు నాణ్యత ఆధారంగా ధర సైతం క్రమంగా తగ్గుతూ వచ్చింది. వ్యాపారులు సరకు కొనుగోళ్లు చేసేందుకు విముఖత చూపారు. దీంతో కొనుగోళ్లు నిలిపివేస్తున్నట్లు యార్డు కార్యదర్శి వెల్లడించారు. టమాటా కొనుగోళ్లు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు మార్కెట్‌కు 42,890 క్వింటాళ్ల సరకు వచ్చింది. గత ఏడాది సీజన్‌లో 73,482 క్వింటాళ్లు వచ్చింది. ఈ ఏడాది సుమారు 30వేల క్వింటాళ్లు తక్కువగా వచ్చింది. 2024-25 సీజన్ ధరల కన్నా ఈ ఏడాది ధరలు రైతులకు ఊరట కల్పించాయి. ఈ ఏడాది అక్టోబరులో ఒకటి రెండు రోజులు మినహా మిగతా రోజుల్లో ఎక్కడా ధరలు పతనం కాలేదు. ఏటా ధర పతనమై తగ్గిన కారణంగా రోడ్లపై పారబోసే పరిస్థితి ఉండగా.. ఈ సారి ఆరంభం నుంచి ధరలు ఆశాజనకంగానే ఉన్నాయి. నవంబరు, డిసెంబరు నెలల్లో క్వింటాలు గరిష్ఠ ధర రూ.5వేలకు పైగానే (కిలో రూ.50), కనిష్ఠ ధర రూ.3,500 ధర పలకటంతో నష్టాల నుంచి బయట పడినట్లు రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు.

పశ్చిమాన ప్రతి ఎకరాకు నీరిస్తాం

● పొరుగు రాష్ట్రాలను ఒప్పించి గుండ్రేవుల నిర్మాణం

● కలుగొట్ల సభలో సీఎం చంద్రబాబునాయుడు

కలుగొట్లలో మీ భూమి.. మీ హక్కు సభలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఈనాడు, కర్నూలు, ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, గోనెగండ్ల, నందవరం న్యూస్‌టుడే : కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు నీరిచ్చినప్పుడే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు నీళ్లిచ్చినట్లవుతుంది.. గుండ్రేవుల జలాశయాన్ని కచ్చితంగా నిర్మిస్తాం.. ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాల పరిధిలోని అంశం.. ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో శుక్రవారం నిర్వహించిన మీ భూమి.. మీ హక్కు సభలో మాట్లాడారు. వేదవతి ప్రాజెక్టు ద్వారా 80 వేల ఎకరాలకు నీళ్లిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తుంగభద్ర జలాశయం నుంచి ఎక్కువ నీటిని కర్నూలు జిల్లాలో వినియోగించుకునేలా చూస్తామన్నారు. ఆర్డీఎస్ ప్రాజెక్టుతో 40 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. దీన్నీ పూర్తి చేస్తామని స్పష్టత ఇచ్చారు. పులికనుమ సామర్థ్యాన్ని 1.23 టీఎంసీల నుంచి 3.20 టీఎంసీలకు పెంచే అంశాన్ని పరిశీలిస్తామన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యాన్ని 4.5 టీఎంసీల నుంచి 5.5 టీఎంసీలకు పెంచుతామని వెల్లడించారు. కలుగొట్ల సర్పంచి చిట్టెమ్మను వేదికపై కూర్చోపెట్టకపోవడంపై స్థానికులు చర్చించుకున్నారు. రైతుతో ముఖాముఖి సందర్భంగా బి.జి.నడిపన్న ముఖ్యమంత్రితో మాట్లాడుతూ తాను బుడగజంగాల సామాజిక వర్గానికి చెందినప్పటికీ పాసు పుస్తకంలో ఒ.సి. అని ముద్రించారని ఫిర్యాదు చేశారు.

ముఖ్యమంత్రికి రుణ పడి ఉంటా - బుడగజంగాల నడిపన్న, కలుగొట్ల

మాట్లాడుతున్న రైతు నడిపన్న

నాకు రెండెకరాల పొలం ఉంది. గతంలో ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకంపై జగన్ బొమ్మ వేశారు.. మా తాత, ముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన భూమికి సంబంధించి పత్రాలపై ఎవరి చిత్రాలో వేయడం ఎంతవరకు సబబు.. ఇప్పుడు రాజముద్రతో కూడిన పుస్తకం ఇవ్వడం సంతోషం. రైతులకు నిజమైన హక్కు కల్పించారు. ఈ పుస్తకం మార్పుకు విడిగా బుడగ జంగాల సమస్యను తీర్చే మా పిల్లల భవిష్యత్తు మారుతుందన్నారు. "ఇందుకు వెంటనే సీఎం స్పందిస్తూ బుడగ జంగాలను ఎస్సీలో చేర్చాలని సిఫార్సు చేశాం.. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం.. రిజర్వేషన్ మినహా ఎస్సీలకు వర్తించే మిగిలిన సంక్షేమ పథకాలన్నీ బుడగ జంగాలకు అందించేలా ఉత్తర్వులు జారీ చేశాం.. ఎస్సీ హోదా దక్కే వరకు అండగా ఉంటాం.. బుడగ జంగాల తరఫున పోరాడుతామని ముఖ్యమంత్రి భరోసానిచ్చారు.

పాలకోవా రుచి చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

చేనేతపురికి వరాల జల్లు

● రూ.44 కోట్లు వెచ్చించి గురురాఘవేంద్ర ప్రాజెక్టు మరమ్మతులు చేయిస్తాం.. దాని పరిధిలోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

● ఎమ్మిగనూరు ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, రూ.15 కోట్లు వెచ్చిస్తాం.. త్వరగా పూర్తిచేసి రెండు వేల మందికి ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

● ఎమ్మిగనూరు బైపాస్‌రోడ్డు నిర్మాణానికి కేంద్రం రూ.138 కోట్లు వెచ్చించేందుకు కేంద్రం అంగీకరించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

● ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా రూ.138 కోట్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.

● జల్‌జీవన్ మిషన్ కింద పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేస్తామని ప్రకటించారు.

● కర్నూలు-బళ్లారి నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు.

● కలుగొట్ల గ్రామంలో శ్మశానవాటిక నిర్మాణాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరికి ఆదేశాలిచ్చారు. దీంతోపాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో శ్మశానవాటికలుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

● బుడగజంగాలకు రిజర్వేషన్ మినహా ఎస్సీలతో సమానంగా మిగిలిన అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆమేరకు దస్త్రంపై సంతకం చేశానని గుర్తుచేశారు.

సీమకు జగన్ చేసింది శూన్యం

– నిమ్మల రామానాయుడు, నీటి పారుదల శాఖ మంత్రి

రాయలసీమ బిడ్డగా చెప్పుకొనే జగన్ సీమకు చేసింది శూన్యం. జలవనరుల అభివృద్ధికి 2014-19 మధ్య తెదేపా పాలనలో రూ.71 వేల కోట్లు కేటాయించారు.. వైకాపా పాలనలో కేవలం రూ.31 వేల కోట్లే కేటాయించారు. అందులోనూ భారీ అవినీతి జరిగింది. సీమను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీటి రంగానికి పెద్దపీట వేస్తూ నిధులు కేటాయిస్తున్నారు. ఇందుకు నిదర్శనం కలుగొట్ల వద్ద కొండమ్మ చెరువు. హంద్రీనీవా నీటితో జలకళ సంతరించుకోవడమే. రూ.3,860 కోట్లు వెచ్చించి హంద్రీనీవాను విస్తరించడంతో రాయలసీమలో జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వం గుండ్రేవుల, గురురాఘవేంద్ర ప్రాజెక్టులను పట్టించుకోలేదు.. వాటిని పూర్తి చేస్తాం.

ఓర్వకల్లు హబ్‌తో అభివృద్ధి

– టీజీ భరత్, పరిశ్రమల శాఖ మంత్రి

పట్టాదారు పాసుపుస్తకం, పాసుపోర్టు, కరెన్సీ విలువతో సమానమైనది. వాటిపై గత ప్రభుత్వం జగన్ బొమ్మ ముద్రించి భూములు కొట్టేయాలని ప్రణాళిక రూపొందించింది. చంద్రబాబునాయుడు లాంటి దార్శనిక నాయకుడు సీఎంగా ఉండటం వల్లే రాష్ట్రానికి పెట్టుబడులు వెల్లువలా వస్తున్నాయి. గూగుల్, సింగపూర్, దుబాయ్ అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ స్థిరమైన ప్రభుత్వాలు ఉండటమే.. రాష్ట్ర అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ ప్రభుత్వం దీర్ఘకాలంగా కొనసాగాలి. మార్చిలో జిల్లాకు ముఖేశ్ అంబానీ రాబోతున్నారు. దీంతో జిల్లాకు మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌గా చేయడంతో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

పశ్చిమ ప్రాంతాన్ని వైకాపా పట్టించుకోలేదు

– బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే, ఎమ్మిగనూరు

పశ్చిమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులను గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు.. నిర్వహణ లేక పూర్తిగా ధ్వంసమయ్యాయి.. గురురాఘవేంద్ర ప్రాజెక్టు ట్రాన్స్‌ఫార్మర్లు వాగు పాలయ్యాయి.. 'కూటమి' ప్రభుత్వం వచ్చిన వెంటనే జల వనరులపై ప్రధానంగా దృష్టి సారించింది.. ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల జాబితాలో గాజులదిన్నెను చేర్చడం సంతోషకరం. గుండ్రేవుల, వేదవతి, గురురాఘవేంద్ర, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలం అవుతుంది. ఆయా ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని సీఎంకు విన్నవిస్తున్నా. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు పనుల అమలుకు మంత్రివర్గ ఆమోదం లభించింది. దీంతో వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తుంది.

ఆకట్టుకొన్న స్టాళ్లు

● గ్రామ సభ ప్రాంగణంలో చేనేత, జౌళి శాఖ, సెర్ప్, స్వచ్ఛాంధ్ర, ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామికవేత్త, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గృహ నిర్మాణ శాఖ, ఆర్‌అండ్‌బీ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. మిషన్ పాట్‌హోల్ స్టాల్ వద్ద పాలకోవా రుచి చూశారు. స్వయం సహాయక సంఘాలకు మెగా చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు.

● చేనేత స్టాళ్ల సందర్శనలో ఎమ్మిగనూరు ప్రాంతంలో నేసిన పట్టుచీరలు, వస్త్రాల ప్రాధాన్యం గురించి జౌళి శాఖ అధికారి నాగరాజారావు వివరించారు. పట్టుచీర, చేనేత స్టాళ్ల వద్ద చీరలను పరిశీలించారు. హ్యాండ్‌లూమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చేనేతలకు అందిస్తున్న ఉచిత విద్యుత్తు నుంచి అందించనున్న ఉచిత విద్యుత్తు గురించి ముఖ్యమంత్రి ఆరా తీశారు.

కర్నూలు-బళ్లారి రహదారి విస్తరించాలి

– బస్తిపాటి నాగరాజు, ఎంపీ, కర్నూలు

కర్నూలు-బళ్లారి జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలి. జల్‌జీవన్ మిషన్ కింద జిల్లా పశ్చిమ ప్రాంతంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి. వేదవతి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. ఓర్వకల్లుకు డ్రోన్ హబ్, జైరాజ్ స్టీల్, రిలయన్స్ పరిశ్రమలు రావడం సంతోషకరం. హంద్రీనీవా కాల్వల విస్తరణతో 3 వేలకు పైగా చెరువుల్లోకి నీరు ప్రవహిస్తోంది. 62 చెరువులు జలకళను సంతరించుకొన్నాయి.

భక్తి బాట.. దైవ ధ్యాస

● నేటి నుంచి పాదయాత్ర ప్రారంభం

ఎత్తయిన కొండలు.. లోతైన లోయలు.. పక్షుల కిలకిలరావాలు.. పచ్చని గొడుగు కింద పయనం.. అణువణువునా ఆధ్యాత్మిక చింతన.. దట్టమైన నల్లమలలో నడకదారిలో వారం రోజుల పాటు శివ నామస్మరణ మార్మోగనుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాదిమంది శివ మాలధారులు, మొక్కుబడులున్న భక్తులు ఈ మార్గంలో మల్లన్న సన్నిధికి పాదయాత్రగా వెళ్తారు. నల్లమలలో సాగే ఈ దారిలో ఎన్నో చారిత్రక.. ఆధ్యాత్మిక క్షేత్రాలు కొలువై ఉన్నాయి. పులుల గణన నేపథ్యంలో ఈసారి వారం రోజులే పాదయాత్రకు అటవీ అధికారులు అనుమతించారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం నుంచి పాదబాట మొదలవుతుంది.. 40 కి.మీ నడుచుకొంటూ వెళ్తే శ్రీశైల మల్లన్న క్షేత్రానికి చేరుకొంటారు.

–న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఆత్మకూరు వరకు ఆర్టీసీ బస్సులు నడిపిస్తోంది. అక్కడి నుంచి వెంకటాపురం నడిచి వెళ్లాల్సి ఉంటుంది.

వీటిని తీసుకెళ్లొద్దు

● అగ్గిపెట్టెలు, బీడీలు, సిగరెట్ వంటివి తీసుకెళ్లడానికి అనుమతించరు. అడవికి నిప్పు పెట్టకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి భక్తుల సంచులు తనిఖీలు చేస్తున్నారు. అటవీ మార్గంలో కి.మీ.లకు ఒకటి రెండు చొప్పున దాదాపు 100 చెత్తకుండీలు ఏర్పాటు చేస్తున్నారు.

● 2, 5 లీటర్ల ప్లాస్టిక్ నీటి సీసాలు వెంట తీసుకెళ్లడానికి అనుమతి ఇవ్వరు. స్టీల్, రాగి సీసాలు, వస్త్ర సంచుల్లో నీటిని తీసుకెళ్లొచ్చు.

● గుండె, ఆస్తమా వంటి జబ్బులు, 70 ఏళ్ల పైబడిన వారు పాదయాత్ర చేయటం శ్రేయస్కరం కాదు.

విడిది కేంద్రాలు

● పల్లెకట్ట, పాతపెంట, నాగలూటి, పంగిడి, దామర్లకుంట, పెచ్చెర్వు, వీరభద్రుని తాపలు, మఠంబావి, భీమునికొలను, కైలాసద్వారం, హఠకేశ్వరం ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకోవచ్చు.



చరవాణులు పనిచేయవు

● అభయారణ్యం ప్రాంతం కావడంతో ఎటుపడితే అటు వెళ్లడం సరికాదు. అలా వెళ్తే దారి తప్పే ప్రమాదం ఉంది.. అటవీ మార్గంలో చరవాణులు పని చేయవు. కాబట్టి అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సూచికలను అనుసరిస్తూ ముందుకుసాగాలి.

● మూడు ప్రాంతాల్లో నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తున్నారు. 40 మంది ప్రొటెక్షన్ వాచర్స్, 70 మంది వాలంటీర్లు పర్యవేక్షిస్తుంటారు.

● అటవీమార్గంలో 40 కి.మీల పొడవునా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు.. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేశాం.. అందరూ సహకరించాలని ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అన్నారు.

వైద్య శిబిరాలు

● మార్గమధ్యలో వెంకటాపురం, కృష్ణాపురం, ఆత్మకూరు, ఎస్సార్బీసీ కాలనీ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు.. అనారోగ్య పరిస్థితి తలెత్తితే పాదచారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చు.

అన్నదాన కేంద్రాలు

నాగలూటి, దామర్లకుంట, పెచ్చెర్వు, భీమునికొలను ప్రాంతాల్లో అన్నదాన శిబిరాల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతి ఇచ్చింది. పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదానం చేస్తాయి.

ప్రజలతో మమేకమవ్వాలి

● పని చేయకపోతే ఎవరినైనా మార్చేస్తాం

● కార్యకర్తల సమావేశంలో సీఎం చంద్రబాబునాయుడు

కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, గోనెగండ్ల, నందవరం, న్యూస్‌టుడే: కార్యకర్తలు, బూత్ కమిటీ క్లస్టర్లు, ఎమ్మెల్యేలు, ఎంపీలు.. అందరూ ప్రజలతో మమేకం కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దిశానిర్దేశం చేశారు. కలుగొట్లలో శుక్రవారం నిర్వహించిన తెదేపా కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడారు. బూత్ కమిటీలను క్లస్టర్లుగా తీసుకొని వారు పని చేసే విధానాన్ని గుర్తిస్తున్నట్లు సీఎం తెలిపారు. ఎమ్మెల్యే, ఎంపీల పనితీరు గురించి తన వద్ద చిత్రగుప్త లెక్కలు ఉన్నాయని చమత్కరించారు. సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటి ప్రచారం చేయాలని ఆదేశించారు. పింఛన్ల కోసం వేలాది కోట్లు ఖర్చు చేస్తున్న ఘనత మన రాష్ట్రానిదేనన్నారు. తెదేపా శ్రేణుల భవిష్యత్తును పూర్తిగా మార్చే బాధ్యత తీసుకుంటానని పేర్కొన్నారు. కార్యకర్తలకు అవసరమైతే యూనిట్ వ్యవస్థను అప్పజెబుతామన్నారు. రానున్న ఎన్నికల్లో ఓట్ల శాతం పెరగాలని స్పష్టం చేశారు.

సంపద సృష్టించి ఆదాయం పెంచుతాం

భాజపా, జనసేన పార్టీల బలంతో వచ్చే ఎన్నికల్లో తెదేపా తిరుగులేని మెజారిటీ సాధిస్తుందని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. ప్రస్తుతం రెవెన్యూ సమస్యలు పరిష్కరిస్తే పెద్దగా సమస్యలు ఉండవన్నారు. రాబోయే రోజుల్లో సంపద సృష్టించి ఆదాయాన్ని పెంచుతామన్నారు. ఒక సంస్థ సర్వేలో రాష్ట్రంలో ఎన్డీఏ ఓట్లు మరో 7 శాతం పెరిగినట్లు తేలిందన్నారు. ఇటీవల దేశంలో సర్వే చేయగా.. వాటిలో మూడో స్థానంలో ఉన్నానని తెలిపిందన్నారు. 175 నియోజకవర్గాల్లో కార్యకర్తలతో మాట్లాడతామని చెప్పారు. ప్రభుత్వంలో తప్పులు జరిగినా వాటిని మార్చుకుంటామన్నారు. తాను అన్నీ తెలుసుకొని వివరిస్తున్నానన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సర్వేలు చేయిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బీవీ పని తీరు కూడా తన వద్ద రికార్డు ఉందన్నారు. శాశ్వతంగా ఎమ్మెల్యేగా ఉండాలంటే ప్రజలతో మరింత మమేకం కావాలని ఆదేశించారు. ఎమ్మెల్యేలు, ఎంపీలు ఎవరైనా సరే.. మాట వినకపోతే మార్చేస్తామన్నారు. సిఫారసులు లేకుండా కార్యకర్తలకు నేరుగా పదవులు ఇస్తామన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ ఎన్డీఏ కూటమి తిరుగులేని మెజారిటీ కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, పట్టణ అధ్యక్షుడు మహేష్, తెదేపా మండల అధ్యక్షుడు వెంకటేశ్, మార్కెట్‌యార్డు ఛైర్మన్ మల్లయ్య, నాగరాజు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయితీ పథకాలు రైతులకు అందించాలి

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : జిల్లాలో అందుబాటులో ఉన్న సాగు నీటి వనరుల సద్వినియోగానికి డ్రిప్, స్ప్రింక్లర్ యూనిట్లను ఉద్యానశాఖ ద్వారా రాయితీపై ప్రభుత్వం అందిస్తోందని ఏపీఎంఐపీ టెక్నికల్ ఓఎస్డీ సీహెచ్ పుల్లారెడ్డి తెలిపారు. కర్నూలు ఎ.క్యాంపులోని ఉద్యానభవన్‌లో కర్నూలు, నంద్యాల జిల్లాలకు సంబంధించిన మైక్రో ఇరిగేషన్ కంపెనీల డీసీవోలు, ఎంఐ ఇంజినీర్లతో శుక్రవారం సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ 2025-26 ఆర్థిక సంవత్సరంలో ఐదెకరాలలోపు ఉన్న ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం రాయితీ, ఐదు నుంచి పది ఎకరాల వరకు అన్నివర్గాల రైతులకు 90 శాతం రాయితీపై, పది ఎకరాల పైబడిన రైతులకు 50 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలను అందజేస్తున్నట్లు చెప్పారు. స్ప్రింక్లర్ యూనిట్లను అన్నివర్గాల రైతులకు 50 శాతం రాయితీపై అందిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఉమ్మడి జిల్లాలో 14 వేల హెక్టార్ల భౌతిక లక్ష్యం నిర్దేశించగా.. ఇప్పటి వరకు 9.750 హెక్టార్ల లక్ష్యాన్ని సాధించినట్లు చెప్పారు. మార్చి నెలాఖరులోగా నిర్దేశించిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఏపీ వాట్సప్ గవర్నెన్స్ నంబరు 9552300009 ద్వారా రైతులు ఏపీఎంఐపీ దరఖాస్తును నమోదు చేసుకోవచ్చన్నారు. అనంతరం రాయితీలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

వాము క్వింటా గరిష్ఠ ధర రూ.29 వేలు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : కర్నూలు వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం వివిధ పంట ఉత్పత్తులు వచ్చాయి. వేరుసెనగ కాయలు క్వింటా గరిష్ఠ ధర రూ.9,269, ఆముదాలు రూ.6,099, వాము రూ.29,000 పలికింది. కర్నూలు వ్యవసాయ మార్కెట్‌లో వాముకు మంచి డిమాండ్ ఉందని.. మట్టి, పొట్టు, పుల్లలు లేకుండా శుభ్రం చేసుకొని తీసుకొస్తే రైతులకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ కార్యదర్శి ఆర్.జయలక్ష్మి పేర్కొన్నారు. రైతులు దీనిని గమనించాలని కోరారు.

ఏటికాడ ఇసుకాసులు

● తుంగభద్రను తోడేస్తున్న మాఫియా

● తెలంగాణ, కర్ణాటకకు తరలింపు

నిర్మాణ రంగానికి మేలు చేయాలని భావించిన 'కూటమి' ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం అక్రమార్కులకు కాసులు కురిపిస్తోంది. తుంగభద్ర నది మంత్రాలయం, కౌతాళం, కోసిగి, నందవరం, సి.బెళగల్, కర్నూలు మండల మీదుగా వెళ్తోంది. అటువైపు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలు ఉంటాయి. జిల్లా పరిధిలో ఇసుకను తోడి సరిహద్దులు దాటించి సొమ్ము చేసుకొంటున్నారు.. పట్టపగలే దోపిడీ జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.. కమిటీలు తనిఖీలు చేయడం లేదు.

– న్యూస్‌టుడే, కర్నూలు కలెక్టరేట్

తుంగభద్ర నదిలో ఇసుకను నింపుకొనేందుకు వచ్చిన ట్రాక్టర్లు

పంచలింగాల వద్ద ఇసుక తవ్వి ట్రాక్టర్‌లో తరలింపు

జరిమానా విధిస్తే ఒట్టు

ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో మొదటిసారి ఇసుక అక్రమ రవాణా చేసి పట్టుబడితే రూ.10 వేలు, రెండోసారి పట్టుబడితే రూ.20 వేల వరకు జరిమానా విధించాల్సి ఉంది. పది టైర్ల లారీ పట్టుబడితే రూ.25 వేలు (మొదటిసారి), రెండోసారి రూ.50 వేలు, పది టైర్లకు పైబడిన లారీ పట్టుబడితే రూ.50 వేలు, రెండోసారికి రూ.50 వేల నుంచి రూ.లక్ష వరకు జరిమానా విధించాల్సి ఉంది. మూడోసారి పట్టుబడితే క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్న నిబంధనలు ఉన్నాయి. ఇది ఎక్కడా అమలుకావడం లేదు.

పేరుకే కమిటీలు

● గృహ అవసరాల నిమిత్తం వాగులు, వంకలు, నదుల నుంచి ఇసుకను ఉచితంగా తీసుకెళ్లొచ్చని ప్రభుత్వం ప్రకటించింది. అందుకు గనులు, భూగర్భ శాఖ రూపొందించిన ఏపీ శాండ్ పోర్టల్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి.

● జిల్లా స్థాయి ఇసుక కమిటీ ఛైర్మన్‌గా కలెక్టర్, సభ్యులుగా ఎస్పీ, జేసీ, సబ్ కలెక్టర్, ఆర్డీవోలు తదితరులు సభ్యులుగా ఉన్నారు. వీరందరితో కమిటీ ఛైర్మన్ నెలకోసారి సమీక్షలు నిర్వహిస్తున్నా.. ఇసుక అక్రమ రవాణాకు అడ్డుకట్ట పడటం లేదు. టాస్క్‌ఫోర్స్ కమిటీలు ఏర్పాటు చేసినా తనిఖీల్లేవు.

గుట్టుగా సరిహద్దు దాటింపు

● కర్నూలు గ్రామీణ మండల పరిధిలో పంచలింగాల, ఇ.తాండ్రపాడు, మామిదాలపాడు, మునగాలపాడు, నిడ్జూరు, జి.సింగవరం, ఆర్.కొంతలపాడు తదితర ప్రాంతాల నుంచి పలువురు ఇసుక వ్యాపారం చేస్తున్నారు. రేయింబవళ్లు పదుల సంఖ్యలో ట్రాక్టర్లను తెలంగాణకు తరలిస్తున్నారు. నందవరం, కౌతాళం ప్రాంతాలకు చెందిన కొందరు అధికార పార్టీ నేతలు కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారు.

● కర్నూలు మండలం పంచలింగాలలో ఏకంగా నదిలో పొక్లెయిన్‌తో ఇసుక తవ్వకాలు చేస్తున్నారు. ఓ స్థిరాస్తి వ్యాపారి తన వెంచర్‌కు వందలాది ట్రాక్టర్లతో ఇసుక తరలించి లెవలింగ్ చేయించారు. ఇదే గ్రామం నుంచి రాత్రివేళల్లో టిప్పర్లలో తెలంగాణకు ఇసుక తరలిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఆ రాష్ట్రంలో ట్రాక్టర్ రూ.4 వేలకు.. టిప్పరు ఇసుకను రూ.20 వేల నుంచి రూ.30 వేలకు అమ్ముకుంటున్నారు. నదిలో గత కొన్ని రోజులుగా పొక్లెయిన్‌తో తవ్వకాలు జరుపుతున్నా.. ఇటు రెవెన్యూ, అటు మైనింగ్, పోలీసు, పంచాయతీ అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు.

చెస్ పోటీలు : చదరంగం పోటీలు ఈనెల 8వ తేదీన స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న చెస్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డా.రవికృష్ణ, రామసుబ్బారెడ్డి శుక్రవారం తెలిపారు. – న్యూస్‌టుడే, నంద్యాల పాతపట్టణం

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

కురువ/కురుబ/కురుమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కురువ/కురుబ/కురుమ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి కురువ/కురుబ/కురుమ అవివాహిత వధూవరులకు **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్** కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 07న), రేపు(ఆదివారం, ఫిబ్రవరి 08న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు రైల్వే అధికారులు శుక్రవారం తెలిపారు.

★ 07033/07034 కాకినాడ టౌన్-మైసూర్ ప్రత్యేక రైలు

మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు రాకపోకలు సాగిస్తుంది. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య స్టేషన్లలో ఆగుతుంది.

★ 07153/07154 బెంగళూరు- నర్సాపూర్ ప్రత్యేక రైలు

మార్చి 6వ తేదీ నుంచి మార్చి 28 వరకు రాకపోకలు సాగిస్తుంది. పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది. నిర్వహణ పనుల దృష్ట్యా ఈ నెల 7, 8 తేదీల్లో 67767/67768 విజయవాడ-డోర్నకల్, 67769/67770 విజయవాడ-గుంటూరు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

సభకు వస్తున్న జనం, రైతులు

జిల్లాలో ఆర్‌అండ్‌బీ శాఖ చేసిన రహదారుల మరమ్మతుల ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

వేదిక సమీపంలోని పాఠశాల ఆవరణలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లు

అన్నదాత ఆనందానికి.. రాజముద్ర

రాజముద్రతో కూడిన పాస్‌బుక్ పుస్తకాలు అందజేయడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మిగనూరులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. వాటిని అందుకోవడానికి రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పాస్ పుస్తకాలను సరిచూసుకొని సంతోషం వ్యక్తం చేశారు.



పాస్‌బుక్ అందుకున్న మహిళ

నడవలేని స్థితిలో సభకు వచ్చిన రైతు

అధినేతకు ఘన స్వాగతం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : కలుగొట్లలో నిర్వహించిన 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి నేతలు ఘన స్వాగతం పలికారు. గ్రామ శివారులో కొండమ్మ చెరువు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 12.20 గంటలకు ముఖ్యమంత్రి చేరుకొన్నారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యామ్‌బాబు, బి.పార్థసారథి, బొగ్గుల దస్తగిరి, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డా.సంజీవ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, తెదేపా మంత్రాలయం, ఆలూరు ఇన్‌ఛార్జులు రాఘవేంద్రరెడ్డి, వైకుంఠం జ్యోతి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు బాస్కర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై వినతిపత్రాల స్వీకరణ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలుగొట్లలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు వినతులు స్వీకరించారు. ఇందుకు స్థానిక ప్రజావేదిక సమావేశ సమీపంలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. భూమి కొలతలు, పేర్ల తప్పులు, ఇతర లోపాలపై ప్రజలు వినతులు అందజేశారు. పేర్లు తప్పులు పడ్డాయని కొందరు, ఫొటోలు తప్పుల పడినట్లు మరికొందరు వినతులు అందజేశారు. దాదాపు 25కిపైగానే భూ సమస్యలపై అర్జీలు వచ్చినట్లు సిబ్బంది తెలిపారు.

రిమాండ్‌కు ఆత్మకూరు కమిషనర్, బిల్ కలెక్టర్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా ఆత్మకూరు మున్సిపల్ కమిషనర్ రమేష్‌బాబు, బిల్ కలెక్టర్ భాస్కర్ జైలుపాలయ్యారు. వీరు ఈనెల 5వ తేదీన రూ.20 వేలు లంచం తీసుకుంటూ అనిశా అధికారులకు పట్టుబడ్డారు. నిందితులను అనిశా కోర్టు న్యాయమూర్తి శ్రీవిద్య ఎదుట శుక్రవారం సాయంత్రం హాజరుపరిచారు. 14 రోజుల రిమాండ్ ఆదేశించటంతో వీరిని కర్నూలు మండలం పంచలింగాల పరిధిలోని జిల్లా కారాగారానికి తరలించారు. కమిషనర్ ఇంటిలో అనిశా అధికారులు సోదాలు నిర్వహించారు. కర్నూలు వైన్యపురి కాలనీలోని అపార్ట్‌మెంట్‌లో ఒక ఫ్లాట్, వేర్వేరు ప్రాంతాల్లో మూడు ఖాళీ స్థలాలు, ఒక కారు గుర్తించినట్లు తెలిసింది. వీటిని ఎలా కొనుగోలు చేశారన్న కోణంలో విచారిస్తున్నారు.

లంచం కేసులో జైలుశిక్ష

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: లంచం తీసుకున్న కేసులో అప్పటి కడప జిల్లా ఆసుపత్రి సేవా సమన్వయ అధికారి డా.మదమంచి శేషాద్రికి ఏడేళ్ల జైలుశిక్ష, రూ.2 లక్షల జరిమానా విధిస్తూ కర్నూలు అనిశా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎస్.శ్రీవిద్య శుక్రవారం తీర్పు ఇచ్చారు. కడప జిల్లా ఆసుపత్రి సేవా సమన్వయ కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ సాతి రాధిక వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేసేందుకు డా.మదమంచి శేషాద్రి రూ.5 వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితురాలు అనిశాకు ఫిర్యాదు చేశారు. 2015, ఆగస్టు 27వ తేదీన లంచం తీసుకుంటుండగా కడప రేంజి అనిశా అధికారులు దాడి చేసి పట్టుకుని కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువవడంతో జైలుశిక్ష, జరిమానా విధించారు. బాధితురాలికి రూ.లక్ష ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు.

పట్టపగలు బంగారు గొలుసు లాక్కెళ్లారు

ఆదోని నేరవార్తలు, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో శుక్రవారం పట్టపగలు మహిళ మెడలో బంగారు గొలుసు లాక్కెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఆదోని పట్టణంలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహం సమీపంలో ఆనంద్, అపూర్వ రాజేశ్వరి దంపతులు కిరాణా దుకాణం నిర్వహిస్తున్నారు. ఉదయం ఆరు గంటలకు రాజేశ్వరి దుకాణం తెరిచారు. గుర్తుతెలియని ఇద్దరు యువకులు దుకాణం వద్దకు వచ్చి మహిళను మంచినీళ్ల వాటర్ బాటిల్ అడిగారు. ఆ తర్వాత కూల్‌డ్రింక్ బాటిల్ ఇవ్వమని చెప్పారు. రాజేశ్వరి కూల్‌డ్రింక్ బాటిల్ ఇస్తుండగా.. ఆమె మెడలోని బంగారు గొలుసును యువకులు లాక్కొని బైక్‌పై పరారయ్యారు. ఈ ఘటనలో మహిళ మెడకు, చేతికి గాయాలు కావడంతో చికిత్స కోసం ఆదోని ప్రభుత్వ ఆస్పత్రిలో చేరింది. రెండో పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

పిల్లలతో సహా తల్లి ఆత్మహత్యాయత్నం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: కర్నూలులో ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులతో కలిసి రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించగా నాలుగో పట్టణ పోలీసులు శుక్రవారం కాపాడారు. నగరంలోని దేవనగర్‌కు చెందిన ఓ మహిళ.. తన భర్తతో గొడవ పడి తన ఇద్దరు కుమార్తెలను తీసుకుని రైలు కింద పడి ఆత్మహత్య చేసుకునేందుకు బయలుదేరింది. స్థానికులు పోలీసులకు సమాచారం అందించగా స్పందించిన నాలుగో పట్టణ సిబ్బంది ఆ మహిళను అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చారు.

శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానము

యస్.కొత్తూరు గ్రామము, పాణ్యం మండలం, నంద్యాల జిల్లా.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు టెండర్-కం-బహిరంగ వేలము

పై దేవస్థానము నందు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం హద్దుల యందు టెంకాయలు విక్రయించుకొనెడి హక్కు 1 సంవత్సరము కాలమునకు అనగా తేది: 20-02-2026 నుండి 19-02-2027 వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు టెండర్-కం-బహిరంగ వేలము తేది: 13-02-2026న ఉ॥ 12.00 గం॥లకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వహణాధికారి కార్యాలయము నందు నిర్వహించబడును.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పాల్గొనదలచిన వారు

1. టెండర్ షెడ్యూలు డౌన్‌లోడ్ చేసుకొనుటకు ప్రారంభపు తేది: 06-02-2026 ఉ॥ 10.00 గం॥లకు
2. టెండర్ షెడ్యూలు సమర్పించుటకు చివరి తేది: 13-02-2026 ఉ॥ 10.00 గం॥లకు
3. టెండర్ షెడ్యూలు తెరచు తేది: 13-02-2026 మ॥ 12.00 గం॥లకు

గమనిక: ఇ-ప్రొక్యూర్‌మెంట్‌లో పాల్గొనదలచినవారు www.apeprocurement.gov.in లో సంప్రదించగలరు. 12.00గంటలకు బహిరంగ వేలము అనంతరము సీల్డ్ టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఓపెన్ చేయబడును. మూడింటిలో ఏది హెచ్చుపాట వచ్చిన వాటిని మాత్రమే హెచ్చుపాటదారుని ఖరారు చేయబడును.

అదేవిధముగా పై కౌలుకాలము ప్రకారము దేవస్థానము నందు గాజులు, పటములు మరియు పూలు విక్రయించుకొనెడి హక్కు గుత్త బహిరంగవేలము తేది 13.2.2026న 12.30గం॥కు నిర్వహించబడును. వేలము షరతులు వేలము సమయంలో చదివి వినిపించబడును.

శ్రీ స్వామివారి సేవలో యం.రామక్రిష్ణ, కార్యనిర్వహణాధికారి, సెల్: 99892 52908 | అర్చకులు సిబ్బంది గ్రామ పెద్దలు, ప్రజలు

Nandi Automotives

(Authorised Dealer for Ashok Leyland Light-Vehicle)

ASHOK LEYLAND Koi Manzil Door Nahin

Wanted

Management
- General Manager - 1
- HR Manager -1

Sales
- Team Leader - 4
- Sales Executive -19
- Finance Coordinator - 1
- Insurance & RTO Coordinator - 1

Service
- Service Manager - 2
- Senior Technician - 15
- Helper - 15
- Service CRE- 3
- Service Advisor - 1
- Electrician- 2

★ Preferable small & Light commercial vehicle experience
★ Freshers also can apply

Location at: Kurnool, Adoni, Nandyal Ananthapur, Hindupur, Kalyandurg

Candidates with relevant experience may Walk-In for Interview on 08-02-2026 between 9.30 AM to 5 PM.
Along with Bio-data and Certificates.
Drop your Resume to: nandiautomotives3699@gmail.com

Interview

Address: Behind Sri Divya Restaurant (Kunda Biryani) Hyderabad - Bangalore Highway, Kurnool.

Cell: 99486 36339, 89195 06614, 80195 25535

నగర అభివృద్ధే లక్ష్యం

కర్నూలు నగరపాలకసంస్థ, న్యూస్‌టుడే: నగరాభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలులోని నగరపాలక భవనంలో అధికారులు, గుత్తేదారులతో వార్డుల వారీగా అభివృద్ధి పనుల పురోగతిపై శుక్రవారం సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో అలసత్వాన్ని సహించేది లేదన్నారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నాణ్యత ప్రమాణాలు లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పెండింగ్ ట్రేడ్ లైసెన్సు రుసుములు పాత రుసుముల మేరకే వసూలు చేయాలన్నారు. వీధి కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకోవడంతోపాటు సంతాన నియంత్రణ కేంద్రంలో రోజువారీ చికిత్స సామర్థ్యాన్ని పెంచాలన్నారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో కమిషనర్ పి.విశ్వనాథ్, డిప్యూటీ కమిషనర్ సతీష్‌కుమార్‌రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

జ్యోతిర్లింగం.. ఆధ్యాత్మిక రూపం

ఆదోని సాంస్కృతికం, న్యూస్‌టుడే: శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదోని పట్టణంలో వెలసిన శంభులింగేశ్వరస్వామి సన్నిధిలో శివస్వాములు దీపోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ ఆవరణలో లింగాకారంలో దీపాలు వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. గురుస్వామి త్రైలింగనాథ్‌స్వామి ఆధ్వర్యంలో ఆలయంలో వెలసిన స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

బాధ్యతల అప్పగింత

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో సీనియర్ అసిస్టెంట్, ఉప తహసీల్దార్లు, తహసీల్దార్లకు డిప్యుటేషన్‌పై స్థానాలు కేటాయించారు. చిప్పగిరి డిప్యూటీ తహసీల్దార్ టి.ఎజాజ్ అహ్మద్‌ను గూడూరు ఎంఎల్ఎస్ పాయింట్ ఇన్‌ఛార్జిగా, గూడూరు ఎంఎల్ఎస్ పాయింట్ సీనియర్ అసిస్టెంట్ కె.నాగ మద్దయ్యను కలెక్టరేట్ సీనియర్ అసిస్టెంట్‌గా నియమించారు. ఎన్‌హెచ్ ఎక్స్‌ప్రెస్‌వే ఉప తహసీల్దారు ఎస్ఎండీ రఫీని చిప్పగిరి మండల ఇన్‌ఛార్జి తహసీల్దారుగా, పత్తికొండ ఆర్డీవో కార్యాలయ ఏవోగా ఉంటూ ప్రస్తుతం సెలవులో ఉన్న ప్రసాద్‌ను ఎన్‌హెచ్ ఎక్స్‌ప్రెస్‌వే ఉప కలెక్టర్ కార్యాలయ అధికారిగా నియమిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చారు.

సర్వీస్ రూల్స్‌పై అవగాహన తప్పనిసరి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: విద్యాశాఖలోని సర్వీస్ రూల్స్‌పై ప్రతి ఎంఈవోకు అవగాహన ఉండాలని ప్రాథమిక విద్య రాష్ట్ర జేడీ సుబ్బారావ్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో 'క్రమశిక్షణ, కోర్టు కేసులు, సేవా నిబంధనలు' అంశంపై శుక్రవారం కార్యశాల నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యాశాఖలో ఎక్కువ మంది కారుణ్య నియామకంతో ఉద్యోగాలు పొందారని చెప్పారు. వీరందరికీ ఏటా అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. విద్యాశాఖలో పనిచేసే ఉద్యోగులకు ప్రతి అంశంపై పట్టు ఉండాలన్నారు. ఈ సమావేశంలో ఆర్‌జేడీ శామ్యూల్, డీఈవోలు సుధాకర్, జనార్దన్‌రెడ్డి, ఏడీలు, ఎంఈవోలు పాల్గొన్నారు.

పోలీసు స్టేషన్‌లో నాయకులు

ఐకాస నాయకుల అరెస్టు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మండలంలోని కలుగొట్లలో శుక్రవారం నిర్వహించిన సీఎం సభకు వెళ్లేందుకు ప్రయత్నించిన ఆదోని జిల్లా సాధన ఐకాస నాయకులను పోలీసులు అరెస్టు చేశారు. నాయకులు కృష్ణమూర్తిగౌడ్, రాఘురామయ్య, భాస్కర్, సత్యనారాయణరెడ్డి, గణేష్, భాస్కర్, ఖాజా, ఆఫ్రిది, రాజీవ్ తదితరులను ఎమ్మిగనూరు గ్రామీణ స్టేషన్‌కు తరలించారు.

10న కలెక్టరేట్ వద్ద ధర్నా

ఐక్యత చాటుతున్న ఎస్టీయూ నాయకులు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఎస్టీయూ ఆధ్వర్యంలో ఈనెల 10వ తేదీన కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సహాధ్యక్షుడు గోకారి తెలిపారు. నగరంలోని సలాంఖాన్ భవనంలో జిల్లా అధ్యక్షుడు జనార్దన్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలన్నారు.

చూడ చూడ కొంగ్రకొంగలు వేరయా

హాలహర్వి మండలంలోని పప్పుశనగ పొలాల్లో కొంగ్రకొంగలు ఇలా వాలుతూ.. ఎగురుతూ కనువిందు చేస్తున్నాయి. ఏటా జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఈ పక్షులు వలస వస్తాయి. పప్పుశనగ పొలాల్లో వాలి వాటిని తిని కడుపు నింపుకొంటాయి. వీటి ద్వారా ఎలాంటి నష్టం లేదనుకుంటే పొరపాటే.. పంట కోత సమయంలో శనగ పంటను కుప్పలుగా వేసుంటారు. అలాంటి పొలంలో వేలాది సంఖ్యలో కొంగ్రకొంగలు వాలితే రైతులు పూర్తిగా నష్టపోవడం ఖాయం. ఉదయం, సాయంత్రం సమయంలో అన్నదాతలు ఇవి వాలకుండా పొలంలో కాపలా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. - న్యూస్‌టుడే, హాలహర్వి

రోడ్డు ప్రమాదంలో శివ భక్తుడి దుర్మరణం

కోడుమూరు, కోడుమూరు పట్టణం న్యూస్‌టుడే: శ్రీశైలానికి పాదయాత్రగా వెళుతున్న శివ భక్తుడు రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. ఈ ఘటన కోడుమూరు పోలీసుస్టేషన్ పరిధిలోని కోడుమూరు-ప్యాలకుర్తి గ్రామాల మధ్య కర్నూలు-బళ్లారి ప్రధాన రహదారిలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. ఎమ్మిగనూరు మండలంలోని దైవందిన్నె గ్రామానికి చెందిన వీరన్న (39) ఆటో మొబైల్ దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల శివమాల ధరించారు. కాగా ఆయన శ్రీశైలానికి శుక్రవారం కోడుమూరు మీదుగా పాదయాత్రగా వెళుతుండగా వెనుకనుంచి ద్విచక్రవాహనం బలంగా ఢీకొట్టింది. దీంతో ఆయనకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. మృతునికి కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కోడుమూరు ఎస్సై డీవై స్వామి తెలిపారు.

పాదయాత్రలో రాయి తగిలి..

తుగ్గలి, న్యూస్‌టుడే: పగిడిరాయి గ్రామానికి చెందిన సురేష్(33) శివమాల ధరించారు. ఇరుముడి సమర్పించేందుకు పాదయాత్రగా శ్రీశైలం బయల్దేరారు. బేతంచెర్ల వద్ద శుక్రవారం మృతిచెందినట్లు గ్రామస్థులు తెలిపారు. బృందంతో పాటు నడుస్తున్న సురేష్ కాలుకు రాయి తగిలి కింద పడ్డారు. ఆ తర్వాత ఫిట్స్ రావడంతో బేతంచెర్లలోని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందారు. మృతుడికి భార్య రాజేశ్వరి, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సురేష్ కుటుంబం హైదరాబాద్‌లో చెత్త పేపర్లు ఏరుకొని వాటిని అమ్ముకొని వచ్చిన దాంతో జీవించేవారు. కుటుంబాన్ని పోషించే పెద్ద మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకిసేవ కార్యక్రమం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి అందులో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకితో ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

ఆకులు రాలే కాలం.. అప్రమత్తతే ముఖ్యం

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఈ ఏడాది వేసవికి ముందే ఎండలు మండుతున్నాయి. మరోవైపు అడవిలో చెట్ల ఆకులు రాలి పోగవుతున్నాయి. వీటికి నిప్పు అంటుకుంటే మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. వేసవి సమయంలో అడవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శివరాత్రి, ఉగాది పర్వదినాల్లో నల్లమల మీదుగా పాదచారులు నడిచి వెళ్తుంటారు. పొలపర్లు, వేటగాళ్లు అనుమతుల్లేకుండా అక్రమంగా తిరుగుతుంటారు. కొందరు నిప్పు పెట్టి అడవిని బుగ్గి చేస్తుంటారు. ఈ నేపథ్యంలో అడవిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నల్లమల చుట్టూ రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో దాదాపు 220 గ్రామాలుండగా ఆత్మకూరు డివిజన్ పరిధిలో 26 వరకు ఉన్నాయి. చాలామంది అటవీ సంపదపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో విలువైన అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ఆయా ప్రాంతాల ప్రజలపై ఉంది. మరోవైపు అడవులు, వన్యప్రాణుల ప్రాధాన్యాన్ని ప్రచార రథాల ద్వారా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నల్లమలలో వ్యాపిస్తున్న మంటలు

అడవిని సంరక్షించేలా..

- నల్లమలలో నిప్పు రేగకుండా సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. గడ్డి, చెట్ల ఆకులు రాలిన ప్రాంతాల్లో నిప్పు అంటుకున్నా మంటలు వ్యాపించకుండా ఫైర్‌లైన్, వ్యూలైన్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు.
- మంటలను ఆర్పేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బ్లోయర్‌ను వినియోగిస్తున్నారు. దీంతో మంటలను త్వరగా అదుపులోకి తీసుకురావచ్చు.

ఆత్మకూరు డివిజన్ పరిధిలో గత మూడేళ్లలో జరిగిన చిన్నచిన్న అగ్ని ప్రమాదాల వివరాలు

సం॥	ప్రమాదాలు
2021-22	1,007
2022-23	1,026
2023-24	1,037
2024-25	904

మంటలకు కారణాలెన్నో..

- నల్లమలలోని అన్ని రేంజ్‌ల పరిధిలో వేసవిలో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి, శ్రీశైలం-దోర్నాల దారి వెంబడి కొందరు వాహనదారులు, పాదచారులు పడేసే బీడీ, సిగరెట్ల కారణంగా మంటలు రేగుతున్నాయి.
- వెదురు బొంగుల మధ్య రాపిడి కారణంగా నిప్పు రాజుకుంటోంది.
- శ్రీశైల జలాశయం విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్తు సరఫరా చేసే భారీ తీగలు నల్లమల మీదుగా వెళుతున్నాయి. అప్పుడప్పుడు వాటి నుంచి రాలిపడే నిప్పురవ్వలు మంటలకు ఓ కారణమవుతున్నాయి.
- సాంకేతిక పరికరాల కొరత సిబ్బందిని వేధిస్తోంది.

ఫైర్ ట్రాక్‌ల ఏర్పాటు

పొరపాటున అడవికి నిప్పంటుకున్నా అగ్నికీలలు వ్యాపించకుండా మధ్యలోనే ఆగిపోయేందుకు వీలుగా అడవిలో ఫైర్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారు. నడక మార్గంతో పాటు అడవిలోని పలు దారుల్లో వీటిని సిద్ధం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నా వ్యాపించకుండా కొంత దూరంలోనే ఆగిపోయేలా ఈ ట్రాక్‌లు ఉపయోగపడతాయి.

ఎండు గడ్డి తొలగింపు

వేసవిలో ఎండు గడ్డి, ఎండిన ఆకులపై నిప్పు రవ్వలు పడిన క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగసిపడుతాయి. ఈ నేపథ్యంలో ప్రమాద స్థాయిని తగ్గించేందుకు అడవిలో ఎండిన గడ్డిని తొలగించడంతోపాటు ప్రధాన మార్గాల్లో ఎండు ఆకులను ఎక్కడికక్కడ తొలగిస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

ఎన్ఎస్‌టీఆర్ పరిధిలో ఆత్మకూరు, నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం అటవీ డివిజన్ల పరిధిలో 25 రేంజ్‌లు 250 బీట్‌లు ఉన్నాయి. 750 మంది సిబ్బందికి గాను 250 మంది మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. అగ్ని ప్రమాదాల సమయంలో మంటలు ఆర్పేందుకు ఫైర్ ప్రొటెక్షన్ వాచర్లు పనిచేస్తున్నారు. మంటలు ఆర్పేందుకు ఎన్ఎస్‌టీఆర్ పరిధిలో 100 బ్లోయర్లు అందుబాటులో ఉండగా.. అందులో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 30 వరకు ఉన్నాయి.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/-ల నుండి 15,000/- నో టార్గెట్. మంచి కమీషన్. 63055 97809.

హెల్పర్లు (బాయ్స్) సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ (M/F) కావలెను. అర్హత: అనుభవానికి జీతం ఉండును. Add: MN రాయల్ ఫర్నిచర్, స్క్వేర్ మాల్ ఎదురుగా, కర్నూలు. ✆ 88869 95345.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663.

REAL ESTATE

4BHK విల్లాస్, ప్లాట్లు, పొలాలు: కర్నూలు సిటీలో 4BHK విల్లాస్ అమ్మబడును. నంద్యాల హైవేకు ప్లాట్లు సిటీ అన్ని రోడ్డులకు పొలాలు అమ్మబడును. ✆ 9989115558.

LAND REQUIRED

Required Land above 3 Acres for Development at Kurnool, Munagala padu, Peddapadu. Contact: 97015 49945.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 96698 41000.

TO LET

COMMERCIAL

Shop Available for Rent, Opp. New Busstand, Nr. Ganesh Temple Kurnool, Brokers are not allowed. Contact: 94900 81533.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

JOBS

Wanted ASO's and Sr. ASO's. Exp. Req: 2-6 Yrs. in Steel, MS Pipes, Hardware, Cement Sales, Qlf: Any Degree, Age below 35 Yrs. Pls share ur CV to: 89770 27037.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్‌రికవరీ బాయ్స్ కావలెను. ✆ 97039 71968.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటన కర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

ఆలూరు, న్యూస్‌టుడే: మెరుగైన ఆరోగ్యం కోసం ప్రభుత్వం గర్భిణులు, బాలింతలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఉచితంగా అందిస్తున్న పౌష్టికాహారం కిట్లను సద్వినియోగం చేసుకోవాలని పర్యవేక్షకురాలు పద్మావతి సూచించారు. ఆలూరులోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు.

ఆదోని పురపాలక కమిషనర్‌గా నయ్యూం అహ్మద్

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం కమిషనర్ కృష్ణను అమరావతి సీఆర్డీఏ విభాగానికి బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2024 సెప్టెంబరు 23న ఆదోని కమిషనర్‌గా నియమితులయ్యారు. గుంతకల్లు పురపాలక సంఘం కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న నయ్యూం అహ్మద్ ప్రస్తుతం ఆదోని బాధ్యతలు చేపట్టనున్నారు. కోసిగి ముగింపు గడువు దగ్గర పడటంతో బదిలీ చర్చనీయాంశంగా మారింది.

ముగిసిన మద్దమ్మ జాతర

మద్దికెర, న్యూస్‌టుడే: గ్రామ దేవత మద్దమ్మ జాతర శుక్రవారం ముగిసింది. అమ్మవారికి విశేష పూజలు అనంతరం అర్చకులు వేడుకలను ముగింపు పలికారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

కన్నడిగుల పాదయాత్ర

హాలహర్వి, న్యూస్‌టుడే: మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కన్నడిగులు శ్రీశైల పాదయాత్ర ప్రారంభించారు. ఇందులో భాగంగా శుక్రవారం కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా శిరుగుప్ప తాలుకా కొంచగేరి గ్రామానికి చెందిన 150 మంది యువకులు హాళగుంద మండలం మీదుగా పాదయాత్రగా వెళ్లారు. వారం, పది రోజుల్లో శ్రీశైలానికి చేరుకుంటామని వారు పేర్కొన్నారు. పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు స్థానికులు తాగునీరు, మజ్జిగ పంపిణీ చేశారు.

శివస్వాముల ప్రత్యేక పూజలు

నెట్టెకల్ (ఆదోని గ్రామీణం), న్యూస్‌టుడే: నెట్టెకల్ గ్రామంలో కొండలో వెలసిన శివాలయంలో శివస్వాములు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో అన్నదానం చేశారు. శివస్వాములు అధ్యక్ష్ గౌడ, రామాంజనేయులు, చంద్రశేఖర్, సుదర్శనింగ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మగుండక్షేత్రంలో తాగునీటి సౌకర్యం

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి సమీపంలోని బ్రహ్మగుండక్షేత్రంలో భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పించినట్లు ఆలయ పర్యవేక్షణాధికారి హనుమంతరావ్ తెలిపారు. వ్యాపారవేత్త ప్రశాంత్‌కుమార్ సహకారంతో రూ.లక్ష నిధులతో కొత్త బోరుకు మోటారు, బ్రహ్మేశ్వరస్వామి, కామేశ్వరి దేవి గర్భాలయాలకు నీటి వసతి, కోనేటికి నీటి సరఫరా కోసం పైపులైను, ట్యాంకులు ఏర్పాటు చేశారు. దీంతో స్వామివారి అభిషేకానికి ఇబ్బందులు ఉండవని ఆయన అన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు బొమ్మన పెద్దిరెడ్డి, ఆలయ ఈవో అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు ఎస్సీ కమిషన్ ఛైర్మన్ రాక

తుగ్గలి, న్యూస్‌టుడే: పత్తికొండ నియోజకవర్గం తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామానికి ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ జవహర్ శనివారం మధ్యాహ్నం రానున్నారు. ఎమ్మార్పీఎస్ఎస్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ ఇటీవల హత్యకు గురైన సంగతి తెలిసిందే. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు ఎస్సీ కమిషన్ ఛైర్మన్, సభ్యులు బొందిమడుగుల గ్రామ పర్యటన ఖరారైంది.

భూ సమస్యలు పరిష్కరిస్తాం

కొత్తపల్లి (మద్దికెర), న్యూస్‌టుడే: రైతులు ఎదుర్కొంటున్న రెవెన్యూ పరమైన సమస్యలు పరిష్కరిస్తామని తహసీల్దారు గుండాల నాయక్ పేర్కొన్నారు. కొత్తపల్లి గ్రామంలో ఆయన శుక్రవారం రైతులతో మాట్లాడారు. రీ-సర్వే సమయంలో తలెత్తిన ప్రతి సమస్య పరిశీలించి, అవసరమైన పరిష్కారం చూపుతామన్నారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలపై ప్రచారం

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ ఎన్నికలు ఈ నెల 13న నిర్వహించనున్నారు. సీనియర్ న్యాయవాదులు విశ్వనాథ్‌రెడ్డి, మాధవకృష్ణ, వీరన్ననాయుడు, తిమ్మయ్య తమ అభ్యర్థి ఎన్.వి.సుమంత్‌కు ఓటు వేయాలని ఆలూరు బార్ అసోసియేషన్ న్యాయవాదులను కోరారు. కార్యక్రమంలో ఆలూరు బార్ అసోసియేషన్ కార్యదర్శి షాకీర్, న్యాయవాదులు సిద్ధప్ప, యుగంధర్, విజయభాస్కర్, రంగప్ప, చాంద్‌బాషా పాల్గొన్నారు.

విద్యుత్తు బిల్లు చెల్లింపు కేంద్రం ఏర్పాటు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తిలో విద్యుత్తు బిల్లుల చెల్లింపు కేంద్రం ఏర్పాటు చేసినట్లు విద్యుత్తు ఏఈ వెంకటేశ్వర్లు తెలిపారు. నెలలో కొద్దిరోజులే బిల్లుల చెల్లింపు కేంద్రం ఉండటం వల్ల వినియోగదారులు ఇబ్బందులు పడేవారన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని శాశ్వతంగా విద్యుత్తు బిల్లు కేంద్రం కొనసాగాలని విన్నవించారు. ప్రజల విన్నపం మేరకు రోజూ విద్యుత్తు బిల్లుల చెల్లింపు కేంద్రం కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు.

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

భక్తిశ్రద్ధలతో మస్తాన్‌వలి ఉరుసు

కొత్తపేట (దేవనకొండ), న్యూస్‌టుడే: కొత్తపేట గ్రామంలో వెలసిన హజరత్ మస్తాన్‌వలి ఉరుసు శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారి అశ్వాన్ని వెండి ఆభరణాలతో అలంకరించి ప్రధాన వీధుల్లో ఊరేగించారు. చుట్టు ప్రాంతాల భక్తులతో కిటకిటలాడింది. భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) ఆదోని: 77996 66004 ఆలూరు: 80085 62277 పత్తికొండ: 80085 73822

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: ?: నకలదొడ్డి గ్రామంలో పొలాల్లోని విద్యుత్తు తీగలు ప్రమాదకరంగా మారాయి. **- అల్లీపీరా, రైతు, నకలదొడ్డి** ✓: పరిశీలించి, విద్యుత్తు తీగలను పైకి ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. **- మహేశ్వరరెడ్డి, ఏఈ, విద్యుత్తుశాఖ, పత్తికొండ**

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెర గ్రామ పంచాయతీ వెనుక ప్రధాన రహదారిపైన వ్యర్థాలు పేరుకుపోయాయి. **- నారాయణ, మద్దికెర** ✓: తొలగించేలా చర్యలు తీసుకుంటాం. **- సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, మద్దికెర**

వెల్దుర్తి, న్యూస్‌టుడే: ?: గోవర్ధనగిరి గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిలో విద్యుత్తు స్తంభం రోడ్డుపై ఉంది. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందిగా ఉంది. **- శేఖర్, గోవర్ధనగిరి** ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, తగు చర్యలు తీసుకుంటాం. **- వెంకటేశ్వర్లు, విద్యుత్తు శాఖ ఏఈ**

తుగ్గలి, న్యూస్‌టుడే: ?: చిగుర్లగుట్ట తండాలో తాగునీటి సరఫరా నిలిచిపోయింది. సమీపంలోని వ్యవసాయ బోరు నుంచి నీరు తెచ్చుకుంటున్నాం. **- బాలునాయక్, చిగుర్లగుట్ట తండా** ✓: తాగునీటి పథకం పైపులైన్ సమస్య వల్ల నీటి సరఫరా నిలిచి పోయింది. మరమ్మతు పనులు జరుగుతున్నాయి. **- మయాంక్ ఏఈ గ్రామీణ నీటి సరఫరా విభాగం**

టి.గోకులపాడు(కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: టి.గోకులపాడు గ్రామంలో రామాపురం వెళ్లే ప్రధాన రహదారిపై మురుగు నిలుస్తోంది. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. **- మణిధర్, టి.గోకులపాడు** ✓: మురుగు కాల్వల నిర్మాణ విషయం అధికారుల దృష్టికి తీసుకెళ్తా. **-రామాంజనేయులు, సర్పంచి, టి.గోకులపాడు**

సరిహద్దు దారుల్లో కష్టాల ప్రయాణం

- కర్ణాటక వరకు కంకరపైనే..
- గోతులు దాటాలంటే గగనమే

రహదారి | కి.మీ. | ప్రయాణ సమయం | ? సమస్య

పరిశీలన

పశ్చిమ ప్రాంతం దాటి ఇతర పట్టణాలకు వెళ్లాలంటే నరకమే. రాష్ట్ర సరిహద్దుల రహదారులన్నీ కంకర తేలి, గుంతల మయంగా దర్శనమిస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రయాణికులను, సరకు చేరవేసే ఆటోలు, ఇతర వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయి. ఏళ్ల తరబడి మరమ్మతులకు నోచుకోక ప్రజలు అవస్థలు పడుతున్నారు. ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల పరిధిలోని పలు దారులను 'న్యూస్‌టుడే' పరిశీలించింది.

2.5 కి.మీ. నరకం

ఆదోని-శిరుగుప్ప బైపాస్ రహదారి | సుమారు 2.5 కి.మీ. | 20 నిమిషాలు

? ఆదోని పట్టణం మీదుగా కర్ణాటక రాష్ట్రం నుంచి వాహనాలు రాకపోకలు సాగించేందుకు ఆదోని-శిరుగుప్ప బైపాస్ రహదారి ఏర్పాటు చేశారు. రెండున్నర కి.మీ. పెద్ద పెద్ద గుంతలు పడటంతో పాటు కంకర తేలి ప్రమాదకరంగా మారింది. దీంతో భారీ వాహనాలు ఈ రహదారిలో వెళ్లకుండా పట్టణం మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాయి. ఫలితంగా ఆదోని పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది.

పరిష్కారం: ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి శిథిలావస్థకు చేరిన ఆదోని-శిరుగుప్ప బైపాస్ రహదారిని మరమ్మతు చేయాలి. భారీ వాహనాలు పట్టణం మీదుగా కాకుండ ఈ బైపాస్ రహదారి మీదుగా రాకపోకలు సాగించవచ్చు. ఆ దిశగా జిల్లా అధికారులు చర్యలు చేపట్టాలి.

– న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

ఏళ్ల తరబడి అదే పరిస్థితి

పత్తికొండ- గుంతకల్లు | 10 కి.మీ. | గంట

? అనంతపురం జిల్లా గుంతకల్లు నుంచి మద్దికెర, పత్తికొండ, కర్నూలు వెళ్లేందుకు ఇదే ప్రధాన మార్గం. పత్తికొండ నియోజకవర్గంలోని పత్తికొండ, తుగ్గలి, మద్దికెర ప్రాంత ప్రజలు కర్ణాటకలోని బళ్లారికి వెళ్లేందుకు ఇదే దగ్గరి దారి కూడా. నిత్యం ఈ దారిలో ఐదువేలకు పైగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. మండలంలోని మద్దికెర, పెరవలి, బురుజుల, అగ్రహారం, యడవలి, హంప, బొమ్మనపల్లి, బొజ్జనాయునిపేట, కొత్తపల్లి తదితర గ్రామాల నుంచి కళాశాలలు, పాఠశాలలకు నిత్యం వందల సంఖ్యలో విద్యార్థులు రాకపోకలు సాగిస్తుంటారు. కార్మికులు, కూలీలు సైతం ప్రయాణం సాగిస్తుంటారు.

– న్యూస్‌టుడే, పత్తికొండ, మద్దికెర

మద్దికెర– కసాపురం మధ్య ప్రధాన రహదారిలో గుంతల్లో వాహనదారుల అవస్థలు

అక్కడ అలా.. ఇక్కడ ఇలా

ఛత్రగుడి - సరిహద్దు | 3 కి.మీ.లు | 20 నిమిషాలు

? కర్ణాటక రాష్ట్రం పరిధిలోని రహదారిపై మూడేళ్లలో రెండు దఫాలు పనులు చేపట్టారు. మన రాష్ట్రం పరిధిలోని దారిపై కనీసం తట్టెడు మట్టికూడా వేయలేని పరిస్థితి. ఛత్రగుడి నుంచి సరిహద్దు వరకు గత తెదేపా ప్రభుత్వంలో పంచాయతీరాజ్ అధికారులు రూ.3 కోట్లు ఖర్చు చేసి రహదారి నిర్మించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక ఎలాంటి పనులు చేపట్టలేదు. ఫలితంగా గుంతలు పడిన రహదారిలో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు.

పరిష్కారం: ఛత్రగుడి నుంచి రహదారి నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు అధికారులు చెబుతున్నా.. ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభించలేదు. ఇప్పటికైనా వాహనదారుల అవస్థలు గుర్తించి అధికారులు పనులు చేపట్టాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

కొత్త తొట్టె నిర్మాణానికి చర్యలు

స్పందనకు వందనం

హాలహర్వి, న్యూస్‌టుడే: మూగజీవుల దాహం తీర్చేందుకు ఏర్పాటు చేసిన తొట్టెలో నీరు నిల్వ ఉండటం లేదని.. దాని స్థానంలో కొత్త తొట్టె నిర్మించేందుకు పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టినట్లు గ్రామస్థులు తెలిపారు. గత నెల 26న 'గుక్కెడు నీటికి మూగజీవాల ఆరాటం' అనే శీర్షికన 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనికి అధికారులు చర్యలు తీసుకున్నారని స్థానికులు తెలిపారు. కొత్తది నిర్మిస్తున్నట్లు వారు తెలిపారు.

ముఖ్యమంత్రిని కలిసిన నేతలు

ఎమ్మిగనూరు పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబును హెలిప్యాడ్ వద్ద కలిసిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, తెదేపా జిల్లా అధ్యక్షురాలు కృష్ణమ్మ, తెదేపా ఆదోని బాధ్యుడు మీనాక్షినాయుడు, ఆలూరు ఇన్‌ఛార్జి వైకుంఠం జ్యోతి

కల్యాణం.. కమనీయం

స్వామివారి కల్యాణోత్సవ తంతు నిర్వహిస్తున్న పురోహితులు

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండలో శ్రీమద్విరాట్‌పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ కల్యాణోత్సవం శుక్రవారం కనుల పండువగా సాగింది. స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా జరిగే కల్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. శనివారం స్వామి వారి రథోత్సవం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

ఆలయంలో జడ్జి పూజలు

మొక్కులు తీర్చుకుంటున్న న్యాయమూర్తి జ్యోత్స్నదేవి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పత్తికొండ శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా పత్తికొండ జూనియర్ సివిల్ జడ్జి జ్యోత్స్నదేవి శుక్రవారం సాయంత్రం పూజల్లో పాల్గొన్నారు. ఆమె వెంట పత్తికొండ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వై.మధుబాబు, న్యాయవాదులు సురేశ్‌కుమార్, ఎల్లారెడ్డి, నాగేశ్, శ్రీకాంత్‌రెడ్డి, మధు తదితరులు ఉన్నారు.

ఉత్సాహంగా వార్షికోత్సవం

నృత్యాలు చేస్తున్న విద్యార్థులు

వెల్దుర్తి, న్యూస్‌టుడే: వెల్దుర్తి పీఎంశ్రీ బాలికల జడ్పీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం పాఠశాల ప్రధానోపాధ్యాయిని చంద్రావతి, ఛైర్మన్ రాజేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా యూటీఎఫ్ రాష్ట్ర నాయకులు నక్క వెంకటేశ్వర్లు, సురేష్, డైట్ కళాశాల ప్రిన్సిపల్ మువ్వ గోవిందు, జడ్పీటీసీ మాజీ పుష్పావతి హాజరయ్యారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి.

కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు

ఆలూరు, న్యూస్‌టుడే: పదో తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధిస్తే.. ఉజ్వల భవిష్యత్తు సొంతమవుతుందని ఆలూరు గిరిజన గురుకుల బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని రేఖామణి అన్నారు. స్థానిక పాఠశాలలో శుక్రవారం పదో తరగతి విద్యార్థినులు సరస్వతి పూజ నిర్వహించారు. ముందుగా అర్చకులు సరస్వతి దేవి చిత్ర పటానికి ప్రత్యేక పూజలు జరిపారు.

సరస్వతీ పూజలో పాల్గొన్న విద్యార్థినులు, ఉపాధ్యాయులు

ఉపాధి నైపుణ్యం పెంపొందించాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులకు చదువుతో పాటు ఉపాధి నైపుణ్యాలు పెంపొందించేలా అధ్యాపకులు బోధించాలని కళాశాల ఛైర్మన్ విట్టా సతీశ్, కరస్పాండెంట్ దైవాదీనంరెడ్డి, ఎన్ఐటీ ఫౌండేషన్ రీజనల్ అధికారి విజయ్ అన్నారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అధ్యక్షతన అధ్యాపకులకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు.

మాట్లాడుతున్న కళాశాల ఛైర్మన్ విట్టా సతీశ్

విశ్రాంత ఉపాధ్యాయుడికి సత్కారం

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: తుగ్గలి మండలం రామలింగాయపల్లె ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేసి జనవరి 30న పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయుడు నాగేటి ప్రసాద్‌ను పత్తికొండ శాంతి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు. అరసం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని విజయలక్ష్మి అధ్యతన జరిగిన కార్యక్రమంలో అరసం నాయకులు లక్ష్మణస్వామి, సీపీఐ నాయకులు రాజాసాహెబ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రసాద్‌ను సత్కరిస్తున్న అరసం నాయకులు సత్యనారాయణ తదితరులు

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించండి

సభ్యత్వ నమోదు పత్రాలతో ఏపీటీఎఫ్ సంఘం నాయకులు

హొళగుంద, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ సంఘం జిల్లా కార్యదర్శి ముత్తన్న, రాందాస్, జాంబునాథ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం, సుళువాయి పాఠశాలలను సందర్శించి, ఉపాధ్యాయులు సమస్యలను తెలుసుకుని, సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు గోపి నాయక్ చ లక్ష్మీనారాయణ, రామసుబ్బారెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

పోస్టుకార్డు ఉద్యమం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుకు పోస్టుకార్డులు పంపనున్నట్లు యూటీఎఫ్ నాయకులు తెలిపారు. ఆదోని పట్టణంలో యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు శుక్రవారం పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు. స్థానిక నెహ్రూ మెమోరియల్ పురపాలక ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో యూటీఎఫ్ జిల్లా కో-ఆర్డినేటరు సునిల్‌రాజ్‌కుమార్ మాట్లాడారు.

వారి సందేశం.. యువతకు ఊతం

కృత్రిమ మేధపై దృష్టి

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థుల సందేశం.. యువతకు, రైతులకు ప్రయోజనకరంగా ఉందని నిర్వాహకులు ప్రశంసలు అందుకున్నారు ఆ విద్యార్థులు. అనంతపురం జిల్లాలో ఇటీవల జరిగిన జాతీయ సదస్సులో పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పత్ర సమర్పణ చేశారు. డిపార్టుమెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ అప్లికేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో 'సుస్థిరాభివృద్ధిలో ఏఐ పాత్ర' అనే అంశంపై వారు పాల్గొని ప్రసంగించారు. ఆయా కళాశాలల నుంచి వచ్చిన అధ్యాపకులు, నిర్వాహకులు వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేలా తర్ఫీదు ఇచ్చిన పత్తికొండ ప్రభుత్వ కళాశాల అధ్యాపకులు హనుమంతరెడ్డిని కళాశాల ప్రిన్సిపల్ డా.మాధురి, వైస్ ప్రిన్సిపల్ పవన్‌కుమార్, ఇతర అధ్యాపక బృందం అభినందించారు.

స్పష్టమైన ఎంపికతోనే ప్రశంసలు

– హనుమంతరెడ్డి, ప్రోగ్రాం అధికారి, పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల

జాతీయ సదస్సులో వివిధ అంశాలపై ప్రసంగించి పత్ర సమర్పణ చేసేలా విద్యార్థులకు తర్ఫీదు ఇచ్చాం. మా నమ్మకాన్ని వమ్ము చేయకుండా వారు ఎంచుకున్న విభాగాల్లో అద్భుత ప్రదర్శన చేసి, నిర్వాహకుల ప్రశంసలు పొందారు. జాతీయ స్థాయిలో జరిగే ఏ సదస్సులోనైనా ప్రసంగించేలా విద్యార్థులు సన్నద్ధం కావటం అభినందనీయం.

మేధను వినియోగించుకోవాలి - తరుణ్‌కుమార్, బీఎస్సీ కంప్యూటర్స్

ప్రపంచ వ్యాప్తంగా కృత్రిమ మేధస్సును వినియోగించుకునే దేశాల సంఖ్య ఏటా అంతకంతకూ పెరిగిపోతోంది. భారత్‌లోనూ ఇటీవల ఏఐ వినియోగం పెరిగింది. దీని వల్ల సమాజానికి ఉపయోగకరంగా ఉంది. యువత విద్యతో పాటు ఉపాధిలో సైతం కీలక పాత్ర పోషిస్తోంది. ఎన్నో తెలియని విషయాలు తేలికగా అర్థమయ్యేలా వివరిస్తోంది. సరైన మార్గంలో వినియోగిస్తే.. విజయం సాధించవచ్చు.

నైపుణ్యం పెంచుకోవచ్చు - రంజిత, బీఎస్సీ కంప్యూటర్స్

ప్రస్తుతం ఉన్న పోటీ ప్రపంచంలో విద్యార్థులు, నిరుద్యోగ యువత అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం సాధించేందుకు ఏఐ ఎంతో ఉపకరిస్తుంది. విద్య, ఉద్యోగ కల్పన, ఇతర వ్యాపకాలకు సంబంధించిన కొత్త కొత్త యాప్‌ల ద్వారా ఇంటి నుంచే ఉద్యోగ, ఉపాధవకాశాలు పొందే సౌలభ్యం అందిపుచ్చుకోవచ్చు. అవసరమైన సలహాలు, సూచనలు, సందేహాల నివృతికి ఏఐ ఎంతో ఉపకరిస్తుంది.

మొక్కుబడిగా సర్వసభ్య సమావేశం

ఆలూరు, న్యూస్‌టుడే: ఆలూరు ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ రంగమ్మ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగింది. ఒకరిద్దరు ఎంపీటీసీ సభ్యులు మినహాయిస్తే మిగితా సభ్యులెవరూ సమస్యలపై ప్రస్తావించలేదు. మొలగవల్లి, మొలగవల్లి కొట్టాల గ్రామంలోని కొన్ని వీధుల్లో 20 రోజులకు పైగా తాగునీటి సరఫరా చేయడం లేదని వైస్ ఎంపీపీ శ్రీరాములు ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాంనీలాను ప్రశ్నించారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం అయ్యేలా చూడాలని ఎంపీడీవో మద్దిలేటిస్వామి, ఎంపీపీ రంగమ్మ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు పాల్గొన్నారు.

తలచుకుంటే వణుకు

ఆలూరు మండలంలోని అగ్రహారం తాగునీటి పథకం పంపుహౌస్ గది కూలేందుకు సిద్ధంగా ఉంది. కొన్నేళ్ల కిందట నిర్మించిన ఈ భవనంలో తాగునీటి పంపింగ్ మిషన్లు, పెద్ద పెద్ద మోటార్లు ఉన్నాయి. బాపురం జలాశయం నుంచి అగ్రహారం పంపుహౌస్‌కు.. అక్కడి నుంచి ఆలూరు, ఆస్పరి మండలంలోని 14 గ్రామాలకు తాగునీటి సరఫరా జరుగుతోంది. అధికారులు స్పందించి కొత్త భవనాన్ని నిర్మించాలని అగ్రహారం గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, అగ్రహారం(ఆలూరు గ్రామీణం)

నిల్వనీరు.. పొలాలు చేరు

తుంగభద్ర దిగువ కాల్వకు గత నెల 13న డ్యాం నుంచి నీరు బంద్ చేశారు. కాల్వలో నీరు పూర్తిగా తగ్గితే సాగు చేసుకున్న పంటలకు నీటి కొరత ఏర్పడుతోంది. హొళగుంద శివారులో ఇసుక బస్తాలతో కాల్వలో నీటికి అడ్డుకట్ట వేశారు. దీంతో మూడు, నాలుగు కి.మీ. వరకు రెండు నుంచి మూడు అడుగుల ఎత్తు మేర నీరు నిలిచింది. రైతులు సాగుకు నీటిని వినియోగిస్తున్నారు. ప్రస్తుతం కాల్వ కింద వరి, సజ్జ, ఇతర కూరగాయల పంటలు సాగు చేశారు. నీటి నిల్వతో పంటలు కాపాడుకోవచ్చని స్థానిక అన్నదాతలు తెలిపారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

క్రీడా దుస్తుల పంపిణీ

దుస్తులు అందుకున్న క్రీడాకారులతో అర్జున్

కోసిగి, న్యూస్‌టుడే: కోల్మాన్‌పేట గ్రామానికి చెందిన తెదేపా యువ నాయకుడు ఉప్పలపాటి అర్జున్ కోసిగికి చెందిన యువ భారత్ కబడ్డీ జట్టుకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు కోసిగిలో శుక్రవారం రేణుక యల్లమ్మవ్వ జాతర సందర్భంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ఎస్సై రమేష్‌రెడ్డి ప్రారంభించారు. జాతర ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సై సూచించారు.

భూపత్రాల భద్రతే లక్ష్యం

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: భూపత్రాల భద్రతే లక్ష్యంగా ప్రభుత్వం పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తోందని కర్నూలు కలెక్టర్ డా.ఎ.సిరి పేర్కొన్నారు. పాసు పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రావడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం రీ సర్వే చేసి రైతులకు తప్పులు లేని రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు అందిస్తోందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

గూడూరు, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని రాజ వీధిలో తాగునీటి సమస్య నెలకొంది. - రవికుమార్, స్థానికుడు

?: పడమటి బీసీ కాలనీలో పారిశుద్ధ్యం లోపించింది. - స్థానికులు ✔: తాగునీటి సమస్య పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటాం. పారిశుద్ధ్య సిబ్బందితో పనులు చేయిస్తాం. - రమేష్, కమిషనర్

చేనేతపురిలో చంద్రన్న

సీఎంకు స్వాగతం పలికిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే జయనాగేశ్వరరెడ్డి, తెదేపా మంత్రాలయం ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి, జనసేన నేతలు

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎమ్మిగనూరు మండలంలోని కలుగొట్లలో పర్యటించిన నేపథ్యంలో ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డితో పాటు పలువురు స్థానిక నేతలు ఆయన్ను కలిశారు. సీఎంకు జ్ఞాపికలు బహూకరించారు. సీఎం సభకు పెద్దఎత్తున జనం తరలివెళ్లారు. వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు ఏర్పాట్లు చేశారు. తెదేపా శ్రేణులు సభలో సందడి చేశారు. - న్యూస్‌టుడే బృందం

కార్యదర్శిపై ఆగ్రహం

గ్రామపంచాయతీ ఒక్కొక్కరి తలసరి ఆదాయం రూ.26 వేలుగా పంచాయతీ కార్యదర్శి చెప్పడంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. తన వద్ద మొత్తం సమాచారం ఉందని.. చెప్పేటప్పుడు కచ్చితమైన వివరాలు చెప్పాలని ఒకింత ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు కాకిలెక్కలు చెప్పొద్దని హెచ్చరించారు. సమావేశాలకు వచ్చేటప్పుడు తగిన కసరత్తు చేసుకురావాలని హితవు పలికారు. ఆయా లెక్కలను పరిశీలించాలని కలెక్టర్‌కు సూచించారు.

ముఖ్యమంత్రి సభకు తరలివచ్చిన జనం, రైతులు

ముఖ్యమంత్రి పర్యటన సాగిందిలా..

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: 'మీ భూమి- మీ హక్కు' ద్వారా రాజముద్రతో కూడిన భూ యాజమాన్య పత్రాలు పంపిణీ చేసేందుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి ప్రజలు నీరాజనాలు పలికారు. మంత్రులు, తెదేపా ముఖ్య నేతలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. సీఎం పర్యటన వివరాలివీ.

- 12:20 నిమిషాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హెలిప్యాడ్‌కు చేరుకున్నారు
- 12:30 మంత్రులు నిమ్మల రామానాయుడు, టీజీ భరత్, అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి, కలెక్టర్ డాక్టర్ సిరితో పాటు ప్రజాప్రతినిధులు ఆయన్ను కలిశారు.
- 12:40కి హెలిప్యాడ్ నుంచి రోడ్డు మార్గంలో సీఎం సభా స్థలానికి చేరుకున్నారు
- 12:40 నుంచి 3 గంటల వరకు సభ జరిగింది
- 2:00 గంటల నుంచి 3:00 గంటల వరకు ముఖ్యమంత్రి సుదీర్ఘ ప్రసంగం చేశారు.
- సభలో స్వర్గీయ బీవీ మోహన్‌రెడ్డి, ఎన్టీఆర్‌కు ఎంతో అనుబంధం ఉండేదని ముఖ్యమంత్రి సభలో గుర్తు చేశారు. దీంతో ప్రజల ఈలలు వేసి కేరింతలు కొట్టారు.
- జగన్‌బొమ్మ తొలగించి రాజముద్ర పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పడంతో ప్రజలు, రైతులు నుంచి స్పందన లభించింది
- ఆదోని జిల్లా చేయాలని సీఎం సభలో ఓ వ్యక్తి ఫ్లెక్సీతో నిరసన చేపట్టారు
- మధ్యాహ్నం 3:30 నుంచి 4:50 వరకు తెదేపా కార్యకర్తలతో సమావేశమై కార్యకర్తలతో ఫొటోలు దిగారు
- 4:50కి హెలిప్యాడ్‌కు చేరుకుని తాడేపల్లికి బయలుదేరి వెళ్లారు
- ముఖ్యమంత్రి చంద్రబాబు కార్యక్రమాన్ని ముగించుకొని హెలిప్యాడ్‌కు చేరుకున్నారు. అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, సీఎం ప్రోగ్రాం కో ఆర్డినేటర్ వెంకటేశ్, డీఐజీ కోయ ప్రవీణ్‌కుమార్, జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి, జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్, ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి వీడ్కోలు పలికారు.

గుంతల దారులతో 'చింత'మానుపల్లె

మండలంలోని చింతమానుపల్లెలో 20 ఏళ్ల క్రితం బీటీ రహదారి నిర్మించారు. నాటి నుంచి ఎలాంటి మరమ్మతులు చేపట్టలేదు. ప్రస్తుతం ఈ మార్గం గుంతమయంగా మారి వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కూటమి ప్రభుత్వంలోనైనా నిధులు మంజూరు చేసి బీటీ రహదారి నిర్మాణ పనులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, చింతమానుపల్లె (సి.బెళగల్)

భక్తులకు మెరుగైన సేవలందించాలి

సమావేశమైన డిప్యూటీ కమిషనర్ వాణి

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: కర్నూలు జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద నరసింహ ఈరన్నస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించాలని ఆలయ డిప్యూటీ కమిషనర్ వాణి ఆదేశించారు. ఆలయంలో శుక్రవారం అర్చకులు, అధికారులు, సిబ్బందితో ఆమె సమావేశం నిర్వహించారు. ఆలయంలో నెలకొన్న సమస్యలపై చర్చించారు. ఆమె మాట్లాడుతూ.. భక్తుల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరిస్తే చర్యలు కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు వెంకటేశ్వర్లు, మల్లికార్జున, ప్రధాన అర్చకుడు ఈరప్పస్వామి తదితరులు పాల్గొన్నారు.

పుర స్థలాలపై గద్దలు

- కబ్జాకు గురవుతున్నా చర్యలు కరవు
- ఫిర్యాదులు చేస్తున్న బాధితులు



ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ఖాళీ స్థలాలు కబ్జా చేస్తున్నారని ఇటీవల మిలటరీకాలనీ వాసులు ఫిర్యాదు చేశారు. రూ.కోట్ల విలువ చేసే స్థలాలపై కొందరు నేతల కన్ను పడింది. ఎక్కడ ఖాళీ స్థలాలు కనిపించినా ఆక్రమించుకుంటున్నారు.

○ పురపాలక సంఘంలో 34 వార్డుల్లో సామూహిక మరుగుదొడ్లు నిర్మించారు. లక్ష్మీపేట, సంజీవ్‌నగర్, ఆంజనేయ స్వామి వీధి, సోమేశ్వర, ముగతిపేట, 5వ వార్డు, ఎస్సీ కాలనీ, చెన్నకేశవకాలనీ, సోమప్ప నగర్ కాలనీల్లో ఉన్న పాతవాటిని కూల్చారు. ఆయా ప్రాంతాల మహిళలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించారు. ప్రస్తుతం 27 స్థలాలకు రక్షణ లేదు.

స్థలాలకు బోర్డులు, కంచె ఏర్పాటు చేస్తాం

: గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

సామూహిక మరుగుదొడ్లు కూల్చిన చోట బోర్డులు, ప్రహరీల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం. కొన్ని చోట్ల కంచె ఏర్పాటు చేశాం. అన్నీ చోట్ల వివరాలతో బోర్డులు ఏర్పాటు చేసి పురస్థలాలకు రక్షణ కల్పిస్తాం.

చిత్రంలో కనిపిస్తున్నది సోమేశ్వర కూడలిలో పురపాలికకు చెందిన స్థలం. గతంలో సామూహిక మరుగుదొడ్డి ఉండగా కూల్చివేశారు. ఈ స్థలం పక్కనే ప్రైవేటు వ్యక్తుల స్థలాలు ఉన్నాయి. దీంతో దీన్ని దక్కించుకునేందుకు వైకాపా నేతలు కన్నేశారు. కబ్జా చేసేందుకు ప్రయత్నించగా స్థానికులు, అధికారులు అడ్డుకోవడంతో వదిలేశారు. దీనిపై మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సభ్యులు సమస్యను లేవనెత్తారు. దాదాపు పది సెంట్లు స్థలం రూ.కోటిపైగానే పలుకుతోంది.

ఈ ఘటనలే తార్కాణం

- మిలటరీ కాలనీలో ఖాళీ స్థలాన్ని కొందరు ఆక్రమించేందుకు యత్నించగా.. వారం రోజుల కిందట కాలనీవాసులు అడ్డుకుని కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. దాని విలువ దాదాపు రూ.20 లక్షల దాకా ఉంటుంది.
- వెంకటాపురంలో రూ.30 లక్షల విలువైన ఏడు సెంట్లు ఖాళీ స్థలం ఉంది. దాన్ని కొందరు వ్యక్తులు కబ్జా చేసేందుకు ప్రయత్నించగా.. స్థానికులు అడ్డగించడంతో వదిలేశారు.
- కోర్టు వీధి సమీపంలో మరుగుదొడ్ల కూల్చడంతో ఖాళీ స్థలం ఏర్పడింది. కొందరు వ్యక్తులు ఈ స్థలాన్ని తమ పూర్వీకుదని అధికారులకు వివరించారు. స్వాధీనం చేసుకునేందుకు ప్రయత్నించగా వాటిని మున్సిపల్ అధికారులు అడ్డుకున్నారు. రికార్డులు పరిశీలించి పురపాలిక స్థలంగా తేల్చారు.
- మైనారిటీ కాలనీకి వెళ్లే దారిలో 40 అడుగుల రహదారికి తమకు పట్టా ఇచ్చారని చెప్పి ఓ వ్యక్తి నిర్మాణం ప్రారంభించారు. గుర్తించిన అధికారులు అక్కడ ఉన్న బండలను పగులగొట్టి బోర్డు ఏర్పాటు చేశారు.

తాగునీటికి కటకట

● గూడూరులో దాహం కేకలు

గూడూరు, న్యూస్‌టుడే: నగర పంచాయతీలో తాగునీటికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం మూడు రోజులకోసారి అరకొరగా కుళాయిలకు నీళ్లు వస్తుండటంతో అవి చాలక ఇబ్బందులు తప్పడం లేదు. రూ.వేలల్లో పన్నులు వసూలు చేస్తున్నా.. సరిగా తాగునీరు సరఫరా చేయకపోవడంపై ప్రజలు పెదవి విరుస్తున్నారు.

○ నగర పంచాయతీలోని 20 వార్డుల్లో సుమారు 28 వేల జనాభాకు మేజర్ పంచాయతీగా ఉన్నప్పుడు పాతికేళ్ల కిందట ఏర్పాటు చేసిన పైపులైన్ల ద్వారానే నీటి సరఫరా జరుగుతోంది. అక్కడక్కడా పైపులు శిథిలావస్థకు చేరి లీకవుతూ నీటి వృథా కావడంతో పాటు కలుషితం అవుతున్నాయి. ఈ నేపథ్యంలో 2019లో తెదేపా ప్రభుత్వం అమృత్ పథకం ద్వారా రూ.53 లక్షలు నిధులు మంజూరు చేసింది. పడమర బీసీ కాలనీలో శుద్ధ జలం కేంద్రం, జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో, ప్యాలకుర్తి దారి సమీపంలో రెండు ఓహెచ్‌ఆర్ ట్యాంకులు నిర్మించే పనులు చేపట్టారు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం బిల్లులు నిలిపివేయడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా తగినంత సరఫరా లేకపోవడంతో ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారు.

పల్లెటూరు కంటే అధ్వానం - పరశురాముడు, గూడూరు

గూడూరు పేరుకే నగరపంచాయతీ. కానీ పల్లెటూరు కంటే అధ్వానంగా ఉంది. మూడు రోజులకోసారి కుళాయిల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. అవి సరిపోక ఇబ్బందులు ఉంది. నిత్యం సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలి. కనీసం ట్యాంకుల ద్వారానైనా అందించాలి.

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం - రమేష్‌బాబు, కమిషనర్

నగరపంచాయతీ ప్రజలను నీటి సమస్య వెంటాడుతుంది. ప్రస్తుతం ఉన్న పైపు లైన్లతో పూర్తి స్థాయిలో నీటిని అందించడం సాధ్యపడదు. నిలిచిపోయిన పనులు పూర్తి చేయాలని పాలకులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. పాలకమండలితో చర్చించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుని నీటి ఎద్దడి నివారిస్తాం.

ఒరిగింది.. ఎప్పుడు కూలుతుందో

కృష్ణాపురంలోని పాఠశాలకు వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభం ఓ పక్కకు వాలి ప్రమాదకరంగా ఉంది. దీంతో ఇటుగా బిక్కుబిక్కుమంటూ స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. ఇటీవలే కర్నూలులో ఓ విద్యుత్తు స్తంభం కూలినప్పుడు ఓ విద్యార్థి తృటిలో ప్రాణపాయం నుంచి తప్పించుకున్న దృశ్యం సామాజిక మాధ్యమాల్లో వైరలైంది. సంబంధిత అధికారులు స్పందించి విద్యుత్తు స్తంభాన్ని సరిచేయాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

నిర్మించి.. నిరుపయోగంగా వదిలేసి

మండల కేంద్రమైన సి.బెళగల్‌లో వైకాపా హయాంలో 'నాడు- నేడు' రెండో విడతలో రూ.12 లక్షలతో భవనం నిర్మాణం చేపట్టి అసంపూర్తిగా వదిలివేశారు. భవనానికి రంగులు వేసి, విద్యుత్తు పనులు చేపట్టి కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని చిన్నారుల తల్లిదండ్రులు కోరుతున్నారు. పోలకల్‌లో నూతన అంగన్‌వాడి కేంద్రం నిర్మించి ఐసీడీఎస్ అధికారులకు అప్పచెప్పడంతో కేంద్రంలో చిన్నారులు చేరి చదువులు కొనసాగిస్తున్నారు. అలాగే సి.బెళగల్ అంగన్‌వాడీ భవనాన్ని త్వరగా ప్రారంభించాల్సిన అవసరముంది. ప్రస్తుతం ఇక్కడి కేంద్రాన్ని అద్దె భవనంలో కొనసాగిస్తున్నారు. - న్యూస్‌టుడే, సి.బెళగల్

పాదయాత్ర భక్తులకు అన్నదానం

కర్నూలు విద్య : శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు నగర పరిధిలోని వెంకాయపల్లె రేణుకా ఎల్లమ్మ ఆలయ సమీపంలో 12వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వీర శైవ లింగాయతి రెడ్డి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు వీర చంద్రారెడ్డి తెలిపారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మాట్లాడుతున్న విజయ

మంత్రాలయం గ్రామీణం (కౌతాళం), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బంది విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని పీడీ విజయ హెచ్చరించారు. మంత్రాలయంలో శుక్రవారం మంత్రాలయం ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని నాలుగు మండలాల అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ.. మంత్రాలయం ఐసీడీఎస్ ప్రాజెక్టు అన్ని రంగాల్లో ముందు ఉండన్నారు. కార్యక్రమంలో సీడీపీవో రాజేశ్వరి పాల్గొన్నారు.

పొట్ట చేత పట్టుకుని..



గుంటూరుకు వాహనంలో తరలివెళ్తున్న కూలీలు

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కరవుకు పెట్టింది పేరు కర్నూలు పశ్చిమ ప్రాంతం. పొలం పనులు లేకపోవటంతో ఏటా రైతులు వలస బాట పడుతారు. ఎక్కువ శాతం కేవలం వర్షాధారంపై ఆధారపడే పంటలు సాగవుతాయి. దాంతో కూలీ పనులు చేసుకునే వారికి రబీలో పనులు నామమాత్రంగానే ఉంటున్నాయి. ఇప్పటికే చాలా కుటుంబాలు వలసబాట పట్టాయి. అదే కోవలో శుక్రవారం కోడుమూరులో 40 మంది కూలీలు పొట్ట చేత పట్టుకుని తల్లిదండ్రులు, పిల్లలను సైతం వెంట తీసుకెళ్లారు. రబీలో గుంటూరులో మిరపకాయలు తీసేందుకు పనులు చూసుకున్నట్లు వివరించారు. నెలన్నర పాటు పనులు చేసుకుని తిరిగి వస్తామని తెలిపారు.

ముగిసిన అలీ హుస్సేన్‌స్వామి ఉరుసు

కిస్తీల వద్ద భక్తులతో కిటకిటలాడుతున్న దర్గా

కోడుమూరు గ్రామీణం: వర్కూరులోని చింత తోటలో వెలసిన సద్గురు అలీహుస్సేన్ స్వామి ఉరుసును మూడు రోజుల పాటు నిర్వహించారు. చివరి రోజు శుక్రవారం కిస్తీని భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. ఎద్దుల బండ్లలో నైవేద్యాలను ఊరేగింపు తీసుకెళ్లి కిస్తీగూనలో వేసి పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో ప్రసాదాలను పొందేందుకు పోటీ పడ్డారు. కానుకలు చదివించి మొక్కులు తీర్చుకున్నారు.

శాశ్వత భవనం లేక.. నాణ్యమైన విద్య అందక

● అతిథి అధ్యాపకులతోనే బోధన

నందవరం, న్యూస్‌టుడే: నందవరం మండలంలోని అన్ని గ్రామాల విద్యార్థులకు ఇంటర్ విద్యను దగ్గర చేయాలన్న సంకల్పం నెరవేరడం లేదు. 2019లో తెదేపా ప్రభుత్వంలో అప్పటి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నందవరం మండలంలోని నాగలదిన్నెకు జూనియర్ కళాశాల మంజూరు చేయించారు. కానీ శాశ్వత భవనం నిర్మించలేదు. దీంతో అద్దె భవనంలో తరగతులు కొనసాగిస్తున్నారు. సరైన వసతులు లేవు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కళాశాలకు తరగతులు, ప్రయోగశాలల భవనాల నిర్మాణానికి కనీసం రెండెకరాల భూమి ఉండాలి. ప్రస్తుతం పాఠశాల భవనంలో తరగతులు కొనసాగిస్తున్నారు. అంతేగాక కళాశాల ఏర్పాటు చేసినప్పటి నుంచి ఇప్పటి వరకు ఒక్క ప్రభుత్వ అధ్యాపకుడు కూడా లేకపోవడం గమనార్హం. దీంతో అతిథి అధ్యాపకులతోనే విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్నారు. ప్రస్తుతం కళాశాలలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ బోధిస్తున్నారు. ఒక్కో కోర్సులో 88 సీట్లు ఉన్నాయి. మొత్తం 140 విద్యార్థులు చదువుతున్నారు. అందరూ పేద కుటుంబాల వారే. కళాశాలకు భవనం లేకపోవడం వల్ల ఇతర కొత్త కోర్సులు ప్రారంభించేందుకు అవకాశం లేకుండా పోయింది.

నాగలదిన్నెలో తాత్కాలిక భవనం

ప్రభుత్వం ముందుకు రావాలి

జూనియర్ కళాశాల ఏర్పాటుకు ఆర్‌డీటీ సంస్థ ముందుకు వచ్చినప్పటికీ ప్రభుత్వం స్థలాన్ని చూపడంలేదని ప్రిన్సిపల్ ధనుంజయ్ తెలిపారు. మండలంలో పేరుకు మాత్రమే కళాశాలను ఏర్పాటు చేసి సౌకర్యాలు మాత్రం గాలికి వదిలేశారు. అంతేగాక కళాశాలలో ఎలాంటి వసతులు, ల్యాబ్ సౌకర్యం కూడా లేవు. ఉన్నత చదువులు చదవాలన్న విద్యార్థుల ఆశలపై ప్రభుత్వమే నీళ్లు చల్లుతుండటంతో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ అధికారులపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యాధికారులు స్పందించి కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేసి కళాశాలలో అధ్యాపకులను నియమించి విద్యనందించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చర్చా వేదికలు సద్వినియోగం చేసుకోండి

గోడ పత్రాలు విడుదల చేస్తున్న అధ్యాపకులు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ఫార్మసీ రంగంలో చోటుచేసుకున్న మార్పులపై చర్చించే వేదికలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎర్రకోట సెయింట్ జాన్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు సూచించారు. కళాశాలలో శుక్రవారం ఈనెల 27, 28వ తేదీల్లో నిర్వహించే జాతీయ ఫార్మస్యూటికల్ సదస్సు గోడ పత్రాలను అధ్యాపకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ సదస్సుకు హైదరాబాదు, ఇతర ప్రాంతాలకు చెందిన శాస్త్రవేత్తలు, డాక్టర్లు హాజరవుతారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నగేష్, తదితరులు పాల్గొన్నారు.

దారంతా బురద.. దాటాలంటే వ్యధ

నగర పంచాయతీలోని మునుగాల దారి నుంచి పడమర బీసీ కాలనీకి వెళ్లే రహదారి బురద మయంగా మారడంతో ఈ మార్గంలో వెళ్లేవారు అవస్థలు పడుతున్నారు. నిత్యం ఇటుగా రైతులు తమ పొలాలకు రాకపోకలు సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాలతో పాటు ట్రాక్టర్లతో పశుగ్రాసం, పంట దిగుబడులు తరలిస్తుంటారు. మట్టిరోడ్డు కావడం, పక్కనే డంపుయార్డు, మురుగునీటి నిల్వ ఉండటంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. రహదారికి అధికారులు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గూడూరు గ్రామీణం

ఎల్లమ్మ దేవతకు ఘనంగా పూజలు

ఈర్లదిన్నె (సి.బెళగల్), న్యూస్‌టుడే: మండలంలోని ఈర్లదిన్నె గ్రామంలో శుక్రవారం ఎల్లమ్మ దేవతకు ఘనంగా పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు ప్రత్యేక అభిషేకాలులతో పాటు కుంకుమార్చన జరిపారు. ఆలయం ఆవరణలో భక్తులు పొంగళ్లు పెట్టి అమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

అభిమానం వెల్లివిరిసె

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోరంట్లలో అప్రోచ్ రోడ్డుకు ఎట్టకేలకు కూటమి ప్రభుత్వంలో పూర్తయ్యింది. గత వైకాపా ప్రభుత్వంలో నాటి ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి రూ.21 కోట్లతో పనులు చేపడుతున్నట్లు శిలాఫలకం ప్రారంభించారు. బిల్లులు రాకపోవటంతో గుత్తేదారు నిలిపివేశాడు. దాంతో కంకర తేలిన దారిలోనే రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆ దారికి ఇప్పటికి మోక్షం కలిగింది. కొత్తపల్లికి దాదాపు 4.5 కి.మీ. మేర ప్రభుత్వం తారు రోడ్డు వేసింది. దాంతో ఆ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, కూటమి నాయకుల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు.

ముఖ్యమంత్రి ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేస్తున్న గ్రామస్థులు

రైతన్నా.. భరోసాతో సాగు

● ఈ-పంట నమోదు పెరిగేలా
వ్యవసాయశాఖ కృషి

వివరాలు నమోదు చేస్తున్న వ్యవసాయశాఖ సిబ్బంది

గోనెగండ్ల, గూడూరు గ్రామీణం, న్యూస్‌టుడే: రబీ, ఖరీఫ్ సీజన్లలో రైతులు సాగుచేస్తున్న పంటలకు గిట్టుబాటు ధరలు, ఎరువుల పంపిణీ, సాగునీటి విడుదల, విపత్తుల సమయంలో రైతులకు నష్టపరిహారం అందించేందుకు ఈ-పంట నమోదు తప్పనిసరి. ప్రస్తుతం సాగు చేస్తున్న రైతుల వివరాలను సేకరించి జియో ట్యాగింగ్ చేసే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. దీంతో అన్నదాతలు ఏ పంట వేశారు, సాగు విస్తీర్ణం, దిగుబడి, వివరాలు ఎవరికి ఎంత ఎరువుల పంపిణీ చేయాలన్న సమగ్ర సమాచారం అధికారులు తెలుసుకోవచ్చు. దీన్ని బట్టి రైతులకు తగు సలహాలు, సూచనలు ఇస్తారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్నాం - మహ్మద్ ఖాద్రి, ఏడీఏ, ఎమ్మిగనూరు

ఈ పంట నమోదుపై గ్రామాల్లో వ్యవసాయ శాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. రైతు సేవాకేంద్రాల సహాయకులు పొలాన్ని సందర్శించే ముందు రైతు చరవాణికి సమాచారాన్ని చేరవేస్తారు. సాగులో ఉన్న పంటతో రైతు ఫొటోను యాప్‌లో నమోదు చేస్తారు. ఇదంతా జీపీఎస్ కో ఆర్డినేటర్‌తో అనుసంధానమై ఉంటుంది. చివరిగా రైతు వేలిముద్రలు, ఐరిస్ స్కాన్ చేస్తారు.

● రబీ సీజన్‌లో ఈ పంట నమోదుకు ఈ నెల 20వ తేదీ వరకు గడువు ఉంది. రైతులంతా పంట నమోదు చేసుకోవాలని అధికారులు తెలిపారు.

ఎమ్మిగనూరు సబ్ డివిజన్ పరిధిలో ఈ-కేవైసీ చేయించుకున్న రైతుల వివరాలు.

మండలం	మొత్తం రైతులు	ఈ కేవైసీ పూర్తైన వారు
మంత్రాలయం	28061	15,214
గోనెగండ్ల	33892	16349
ఎమ్మిగనూరు	37941	15249
నందవరం	42881	17778

ఖరీఫ్ సీజన్‌లో మాదిరిగా రబీలో కూడా రైతులు తగిన సహకారం అందించాలని కోరారు.

● గూడూరు మండలంలో రబీలో అత్యధికంగా శనగ, మొక్కజొన్న, వేరుసెనగ, కుసుమలు సాగు చేస్తున్నారు. ఫిబ్రవరిలో ఆయా పంట ఉత్పత్తుల దిగుబడి ప్రారంభమయ్యే అవకాశం ఉండగా, అమ్మకాలకు వీలుగా ఈ కేవైసీ పూర్తి చేయాలని అధికారులు నిర్దేశించారు. ఇప్పటివరకు 38 శాతం పంట నమోదు చేశారు.

సాగు చేసిన పంటల వివరాలు (హెక్టార్లలో)
భూ విస్తీర్ణం - 12190
రబీలో పంట విస్తీర్ణం - 2191
శనగ పంట - 600
మొక్కజొన్న - 504
కుసుమలు - 146

మేమున్నాం.. మీకు తోడుగా..
(10 AM TO 1 PM)
కర్నూలు : 80085 52632,
కర్నూలు గ్రామీణ : 85010 05408
ఓర్వకల్లు : 63004 66875

?: కృష్ణానగర్ ప్రధాన రహదారి, ఐటీసీ కూడలి సమీపంలో రహదారి గుంతలమయంగా మారింది. రాకపోకలు సాగే క్రమంలో ప్రమాదాలు జరుగుతున్నాయి. వెంటనే మరమ్మతులు అవసరం. - అజయ్

?: గణేశ్ నగర్‌లో దోమల బెడద అధికంగా ఉంది. నియంత్రణ చర్యలు చేపట్టాలి. - స్థానికులు

✓: ఆయా ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తాం. - నగరపాలక సంస్థ అధికారులు - న్యూస్‌టుడే, కర్నూలు నగరపాలకసంస్థ

?: బాలాజీ నగర్‌లోని పలు ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయి. రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నాం. - రవికుమార్, ఆంజనేయులు

?: కృష్ణానగర్‌లోని పలు వీధుల్లో కాలువలు శిథిలావస్థకు చేరాయి. వెంటనే మరమ్మతులు చేస్తే ఉపయోగంగా ఉంటుంది. - సుధీర్

కర్నూలు

• కర్నూలు • పాణ్యం

వినతిపత్రం ఇస్తున్న ప్రజలు

ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం

కల్లూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెదేపా నంద్యాల జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. మాధవనగర్‌లోని తన క్యాంపు కార్యాలయ ఆవరణలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల ప్రజలు వినతిపత్రాలు అందజేశారు.

In The Court of The Prl. Dt. Judge, Kurnool
E.P. No. 110/2023 in O.S. No. 80/2018
A.V.Nageswara Reddy ...D.Hr.
-VS-
Kamma Venu Gopal Choudary (died) his LRS, Kamma Leelavathi and Others ...J.Drs

వేలం ప్రకటన

పై నెంబరు E.P.లో D.Hr. తనకు రావలసిన E.P. మొత్తం రాగోరి J.Drs తాలూకు షెడ్యూలు ఆస్తిని వేలంనకు తెచ్చినారు. వేలం వాయిదా 23-02-2026 తేదిన ఉన్నది. సదరు వేలం పై వేలం తేదిన పగలు 10-30 గం॥ల నుండి జరిగే వేలంలో పాల్గొని సవాలు పాడవచ్చును.

షెడ్యూలు: Land property are situated in Kurnool District Orvakal Sub-Registration District with in Village limits of Nannur, Orvakal Mandal bearing the following Properties. Extent AC- 7.90 Cents.
Item No.1 - Sy.No-852/3
Boundaries: East- Land of K.Krishnudu, **West-** Land of Muli Sekar Reddy, **North-** Land of Kummari Rangaiah, **South-** Land of Y.Bhakthavathasala Reddy.
Approximate Value: Rs. 2,00,000/-
Ameena Value: Rs. 6,00,000
Sub-Reg. Value: Rs. 67,15,000
Item No.2 - Sy.No- 918
East- Land of K.Thirupal Reddy, **West-** Land of Venkat Rami Reddy, **North-** Land of B.Y.Reddy, **South-** Marimanukata.
Approximate Value: Rs. 5,00,000/-
Ameena Value: Rs. 30,00,000
Sub-Reg. Value: Rs. 17,00,000
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
D.వర్గపహలు, D.Hr. అడ్వకేట్, కర్నూలు. Cell: 93938 26928

సీఎంను కలిసిన మంత్రి టీజీ భరత్, ఎంపీ నాగరాజు, మాజీ ఎంపీ డా.సంజీవ్‌కుమార్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి, కలెక్టర్ డా.సిరి

ముఖ్యమంత్రికి నేతల సాదర స్వాగతం

ఎమ్మిగనూరు నియోజకవర్గ పరిధిలోని కలుగొట్ల గ్రామంలో శుక్రవారం నిర్వహించిన 'మీ భూమి.. మీ హక్కు' సభకు హాజరయ్యేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విచ్చేశారు. హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర మంత్రి టీజీ భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, మాజీ ఎంపీ సంజీవ్‌కుమార్, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, కలెక్టర్ డా.సిరి తదితరులు పుష్పగుచ్ఛాలు అందించి సాదర స్వాగతం పలికారు. వారితో మాట్లాడిన అనంతరం ముఖ్యమంత్రి సభకు బయలుదేరి వెళ్లారు. - ఈనాడు, కర్నూలు

హైకోర్టు బెంచి ఏర్పాటుకు వినతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: జిల్లాకు శుక్రవారం విచ్చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కలిసేందుకు జిల్లా న్యాయవాదుల సంఘం కార్యవర్గ సభ్యులు కలుగొట్ల గ్రామానికి వెళ్లారు. మంత్రి టీజీ భరత్ స్పందించి వారిని సీఎం వద్దకు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా న్యాయవాదులు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలను విన్నవించారు. జిల్లాకు హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు అభ్యర్థించగా.. త్వరలోనే ఏర్పాటవుతుందని సీఎం హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి.హరినాథ్ చౌదరి, ఎం.వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శి బాలసుబ్రహ్మణ్యం, న్యాయవాదులు అరుణకుమారి, గణేశ్ సింగ్, దీపిక తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్లే దిక్కు

కల్లూరు 19వ వార్డు మదర్‌ల్యాండ్‌కు వెళ్లే దారి అధ్వానంగా మారింది. మట్టిరోడ్డు కావడంతో చిన్నపాటి వర్షం కురిసినా జనం నడవలేని పరిస్థితి. ఏళ్లుగా ఈ మార్గం అభివృద్ధికి నోచుకోవడం లేదు. దీనికితోడు వీధి దీపాలు లేకపోవడంతో రాత్రివేళల్లో రాకపోకలు సాగించేందుకు కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. సమస్యను నగరపాలక సంస్థ సిబ్బందికి విన్నవించినా పట్టించుకోవడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

పరిశీలన

మురుగు కదలక..

కల్లూరు పట్టణ పరిధిలోని టీచర్స్ కాలనీలో కాలువలు అధ్వానంగా ఉన్నాయి. కొన్ని ప్రాంతాల్లో నిర్మించకపోవడంతో మురుగు నీరంతా రహదారులపై ప్రవహిస్తోంది. ఖాళీ స్థలాల్లో మురుగు చేరి మడుగులను తలపిస్తున్నాయి. దోమల బెడదతో జనం అల్లాడుతున్నారు. రోగాల బారినపడి ఆసుపత్రుల పాలవుతున్నారు. అవసరమైన ప్రాంతాల్లో కాలువలు నిర్మించాలని కాలనీవాసులు విన్నవిస్తున్నారు.

విలీనం చేసి.. వసతులు విస్మరించి

☛ అభివృద్ధికి నోచుకోని కల్లూరు కాలనీలు

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కల్లూరు కాలనీల్లో కనీస వసతులు కరవయ్యాయి. ఫలితంగా జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నగరపాలక సంస్థలో కల్లూరు విలీనమై ఏళ్లు గడుస్తున్నా సౌకర్యాలు కల్పించడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారన్న ఆరోపణలున్నాయి. కల్లూరు పట్టణ పరిధిలో 16 వార్డులు ఉండగా.. 3 లక్షలకుపైగా జనాభా ఉంది. ఈ కాలనీల నుంచి నగరపాలక సంస్థకు వివిధ రకాల పన్నుల రూపంలో ఏటా రూ.45 కోట్ల వరకు సమకూరుతుంది. కాలనీలు రోజురోజుకు విస్తరిస్తున్నా.. జనాభా పెరుగుతున్నా సదుపాయాలు మాత్రం కానరావడం లేదు. చాలా ప్రాంతాల్లో సీసీ రహదారులు, మురుగు కాలువలు నిర్మించలేదు.

ఆహ్లాదం కరవే

కాలనీల్లోని ఉద్యానవనాల అభివృద్ధిని పూర్తిగా విస్మరించారు. కొన్ని ప్రాంతాల్లో పిచ్చి చెట్లు ఏపుగా పెరిగిపోయాయి. మరికొన్ని ప్రాంతాల్లో పార్కులు ఆక్రమణలకు గురవుతున్నా పట్టించుకునేవారే కరవయ్యారు. వ్యాయామ పరికరాలు దెబ్బతిన్నా మరమ్మతులు చేయించడం లేదు. ఆహ్లాదం కరవవడంతో జనం పార్కులకు రావడం మానేశారు.

దిమ్మెలు శిథిలం.. రక్షణ గగనం

కర్నూలు సి.క్యాంపు నుంచి గణేశ్ నగర్‌కు వెళ్లే మార్గంలో సుద్ద వాగుపై వంతెన ఉంది. దీనికి ఇరువైపులా రక్షణ దిమ్మెలు ఏర్పాటుచేశారు. ఇవి కాలక్రమేణ కిందకు ఒరిగిపోయాయి. ఆ తర్వాత మరమ్మతులు చేయకపోవడంతో ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. సంబంధిత శాఖ అధికారులు స్పందించి వెంటనే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - న్యూస్‌టుడే, కల్లూరు గ్రామీణ

పనులు దారిన పడుతున్నాయ్

నగర పరిధిలో ఈత కొలను నుంచి శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. ఫలితంగా వాహనదారులు నరకయాతన అనుభవించారు. ఈ క్రమంలో రహదారులకు మరమ్మతులు పనులు చేపట్టారు. నగరంలో రహదారులపై గుంతలు పూడ్చి ఇబ్బందులు లేకుండా చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు వి.క్యాంపు

8న క్రికెట్ జట్ల ఎంపిక

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 8వ తేదీన నగరంలోని డీసీఏ స్టేడియంలో అండర్-19, అండర్-23, సీనియర్ లీగ్ విభాగాల్లో జిల్లా జట్ల ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ కార్యదర్శి కె.దేవేంద్రగౌడ్ శుక్రవారం తెలిపారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: తిరుపతిలో 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు జరిగే ఐదో జూనియర్ దక్షిణ మండలం షూటింగ్ బాల్ పోటీలకు ప్రభుత్వ గిరిజన పాఠశాలకు చెందిన తొమ్మిదో తరగతి విద్యార్థులు అభిలాష్, మధు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివకృష్ణ, వ్యాయామ ఉపాధ్యాయురాలు రమ్య తెలిపారు. వీరు జాతీయస్థాయి పోటీల్లో రాణించి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు.

ఎంపికైన విద్యార్థులు

పరిశోధనలపై దృష్టి అవసరం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే: చదువుతోపాటు పరిశోధనలపై విద్యార్థులు దృష్టి సారించాలని వీసీ వెంకట బసవరావు పేర్కొన్నారు. ఆర్‌యూలో భౌతికశాస్త్ర విభాగ అధిపతి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశం నిర్వహించారు. వీసీ మాట్లాడుతూ "భౌతిక, రసాయన శాస్త్రాల్లో అభివృద్ధి, పరిశోధనలు" అంశంపై ఈనెల 13వ తేదీన జాతీయ స్థాయి సదస్సు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అనంతరం సదస్సుకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న వీసీ తదితరులు

PUBLIC NOTICE

[illegible]

షెడ్యూలు

[illegible]

Item -1: Plot No.11: తూర్పు : 30 అ॥ వెడల్పు గల రోడ్డు, పడమర : ప్లాటు నెం. 12, ఉత్తరం : 30 అ॥ వెడల్పు గల రోడ్డు, దక్షిణం : ప్లాటు నెంబరు 13, ప్లాటు నెంబరు 11 విస్తీర్ణము 151.66 చ॥గ॥.
Item -2: Plot No.12: తూర్పు : ప్లాటు నెం. 11, పడమర : ప్లాటు నెం. 27, ఉత్తరం : 30 అ॥ వెడల్పు గల రోడ్డు, దక్షిణం : ప్లాట్ల నెంబర్లు 13, 26, ప్లాటు నెంబరు 12 విస్తీర్ణము 146.61 చ॥గ॥.
Item -3: Plot No.27: తూర్పు : ప్లాటు నెం. 12, పడమర : 30 అ॥ వెడల్పు గల రోడ్డు, ఉత్తరం : 30 అ॥ వెడల్పు గల రోడ్డు, దక్షిణం : ప్లాట్ల నెం. 26, ప్లాటు నెంబరు 27 విస్తీర్ణము 146.61 చ॥గ॥.
Sd/- G.S.Vijaya Bhaskar Reddy, B.A., B.L.,
Advocate, Kurnool. Cell: 9347928866, 9985474567.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: నగరంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని కర్నూలు డివిజన్ ఈఈ శేషాద్రి ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు తీగలు, సబ్‌స్టేషన్లలో మరమ్మతుల నేపథ్యంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ధనలక్ష్మి నగర్, నంద్యాల చెక్‌పోస్ట్ తదితర ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా ఉండదని డీ2 సెక్షన్ డీఈఈ చంద్రమోహన్ చెప్పారు.

సంక్షిప్త సమాచారం

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు గాయత్రీఎస్టేట్‌కు చెందిన మహేశ్వరి శుక్రవారం గాయపడ్డారు. ఇంట్లో వంట చేస్తున్న క్రమంలో వేడి నూనె పైన పడటంతో గాయాలయ్యాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఆసుపత్రిలో చేర్పించారు.

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : తెలంగాణ రాష్ట్రం చేవెళ్ల బార్ అసోసియేషన్ న్యాయవాది స్వప్న. రంగారెడ్డి జిల్లా పరిధిలో దారుణంగా హత్యకు గురవడంతో భారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి రంగనాథ్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికాంత్ ప్రసాద్‌లు ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. నిందితులను కఠినంగా శిక్షించాలని, న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలుచేయాలని డిమాండ్ చేశారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: రజకులకు సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గురుశేఖర్ డిమాండు చేశారు. కర్నూలులోని కేకే భవన్‌లో శుక్రవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: హక్కుల సాధన కోసం కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ నగర కార్యదర్శి ఆర్.నరసింహులు ఒక ప్రకటనలో కోరారు. ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పర్యటన నేపథ్యంలో సీపీఐ, ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య శుక్రవారం ఖండించారు.

కర్నూలు నగరం, న్యూస్‌టుడే: సంగీత గురువు బలరాముడిని రంగస్థల కళాకారుల సంఘం జిల్లా కార్యదర్శి పి.హనుమంతరావుచౌదరి శుక్రవారం కర్నూలులో సత్కరించారు.

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: కర్నూలుకు వచ్చిన జలవనరులశాఖ ముఖ్య ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్‌ను కలెక్టర్ డా.సిరి, సీఈ కబీర్‌బాషా, ఎస్‌ఈ బాలచంద్రారెడ్డి, ఆర్‌డీఎస్ డీఈఈ రామకృష్ణ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: విజయవాడలో 8వ తేదీన ఏపీ ఎన్జీవో అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ ఎన్నికలు జరగనున్నాయని.. జిల్లా కార్యవర్గంతోపాటు తాలూకాల కార్యవర్గాలు, ఉద్యోగ సంఘ నాయకులు తదితరులు పాల్గొనాలని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి.జవహర్‌లాల్, ఎంసీ కాశన్న పేర్కొన్నారు. వారు శుక్రవారం మాట్లాడుతూ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు విద్యాసాగర్, డి.వి.రమణ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని వారి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

నిరసన తెలుపుతున్న విద్యార్థి సంఘాల నేతలు

ఫీజుల దోపిడీ అరికట్టాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: విద్యార్థి సంఘాల నాయకుల కిడ్నాప్‌నకు కారకులైన మోహన్‌బాబు, విష్ణుపై తక్షణమే చర్యలు తీసుకోవాలని విద్యార్థి ఐక్య సంఘాల నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రైవేటు డీమ్డ్ యూనివర్సిటీల ఫీజుల దోపిడీని అరికట్టాలని కోరుతూ ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ వద్ద ధర్నా చేశారు. ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. జిల్లా అధ్యక్షుడు ఉదయ్, పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు భాస్కర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సోమన్న తదితరులు మాట్లాడుతూ విద్యా కమిషన్ నియమాలను మోహన్‌బాబుకు చెందిన వర్సిటీ తుంగలో తొక్కుతున్నా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలో విఫలమైందన్నారు.

పాదయాత్ర భక్తులకు అన్నదానం

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు నగర పరిధిలోని వెంకాయపల్లె రేణుకా ఎల్లమ్మ ఆలయ సమీపంలో 12వ తేదీ వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వీరశైవ లింగాయతి రెడ్డి సేవాసమితి జిల్లా అధ్యక్షుడు వీరచంద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరూ సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మొదటి రోజైన శుక్రవారం భక్తులకు అన్నదానంతోపాటు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నాగిరెడ్డి, మహేశ్వరరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, కోదండరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ సిటీ రైలు నడపాలి

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే: కర్నూలు నుంచి విజయవాడకు ఇంటర్‌సిటీ రైలు నడపాలని సీపీఐ సీనియర్ నేత జగన్నాథం, నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. పెండింగ్ రైల్వే ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కోరుతూ పలు కూడళ్లలో ప్రజల నుంచి పోస్టుకార్డులపై సేకరించిన సంతకాలను శుక్రవారం కర్నూలు ప్రధాన కార్యాలయం వద్ద కేంద్ర రైల్వే శాఖ మంత్రికి పోస్ట్ చేశారు. వారు మాట్లాడుతూ వ్యాగన్ వర్క్‌షాపు ఎప్పుడూ పూర్తవుతుందో తెలియని పరిస్థితి నెలకొందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జిల్లాలోని రైల్వే ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు డి.శ్రీనివాసరావు, వెంకటేశ్, నల్లన్న, అన్వర్, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే: చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యమివ్వాలని కంటి వైద్యులు సుధాకర్,

సాధించిన పతకాలతో విద్యార్థినులు

మాంటిస్సోరి పాఠశాల డైరెక్టర్ రాజశేఖర్, జిల్లా ఒలింపిక్ సంఘం సీఈవో విజయకుమార్ అన్నారు. గుత్తి పెట్రోలు బంకు సమీపంలో నిర్వహించిన పాఠశాల వార్షిక క్రీడా మీట్-2026లో భాగంగా స్కేటింగ్ పోటీలను జిల్లా అధ్యక్షుడు ఎస్.సుధాకర్‌బాబుతో కలిసి ప్రారంభించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డా.సావిత్రి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష

కర్నూలు జలమండలి, న్యూస్‌టుడే: రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శుక్రవారం ఉదయం నగరంలోని ప్రభుత్వ అతిథిగృహానికి చేరుకోగా కలెక్టర్ డా.సిరి, జలవనరుల శాఖ సీఈ కబీర్‌బాషా, హంద్రీనీవా ఎస్ఈ పి.పాండురంగయ్య తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పురోగతి, ఆయకట్టుకు సాగునీరు తదితర అంశాలపై చర్చించారు. హంద్రీనీవా కాలువ ద్వారా ప్రవాహం కొనసాగుతోందని మంత్రికి ఎస్ఈ వివరించారు.

సభ్యత్వ నమోదు

హొళగుంద, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయుల దీర్ఘకాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ సంఘం జిల్లా కార్యదర్శి ముత్తన్న, రాందాస్ తదితరులు డిమాండ్ చేశారు. మండల కేంద్రంతోపాటు సుళువాయి పాఠశాలలను శుక్రవారం సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను తెలుసుకున్నారు. సభ్యత్వ నమోదు చేపట్టారు.

రగ్బీ పోటీలు ప్రారంభం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : చిన్నారులకు క్రీడా స్ఫూర్తి అవసరమని, అప్పుడే విజయాలు వరిస్తాయని డా.శంకర్‌శర్మ అన్నారు. బి.క్యాంపులోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఉమ్మడి జిల్లాల అంతర్ పాఠశాలల అండర్-12 బాలబాలికల రగ్బీ ఛాంపియన్‌షిప్ పోటీలను ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, హాకీ సంఘం జిల్లా ప్రతినిధి దాసరి సుధీర్, వ్యాయామ ఉపాధ్యాయులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు పద్మలత, మహబూబ్ సుభాని, లక్ష్మన్న, చిన్న సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారిణులను పరిచయం చేసుకుంటున్న డా.శంకర్‌శర్మ

బహిరంగ ప్రకటన (భూమి కొనుగోలు గురించి)

ఇందుమూలంగా యావన్మందికి నా క్లయింటు-అనంత ప్రీతిక రెడ్డి D/o అనంత వెంకట రామ రెడ్డి, ఇంటి నెంబరు 3-89, బూరెడ్డిపల్లి, జడ్చెర్ల మండలము, మహబూబ్‌నగరు జిల్లా, తెలంగాణా రాష్ట్రం (మొబైల్ నెంబరు 90004 04333) తెలియజేయడం ఏమనగా, కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, కె.మార్కాపురం గ్రామములోని 1) సర్వే నెంబరు 212/ఎ నందలి ఎ.15.02 సెంట్లు 2) సర్వే నెంబరు 212/సిలో ఎ. 11.90 సెంట్లు, 3) సర్వే నెంబరు 67 నందలి ఎ. 16.25 సెంట్లు గల భూమి, రిజిష్టరు విభాగ దస్తావేజు నెంబరు 885/1969లో సి షెడ్యూలు ద్వారా, 1) కేశవరెడ్డి గారి నారాయణ రెడ్డి 2) కేశవరెడ్డి గారి మద్దిలేటి రెడ్డి 3) కేశవరెడ్డి గారి తిరుపతి రెడ్డి గార్లకు చెందియుండెను. వారు సదరు ఆస్తులను మౌఖికముగా విభజించుకొనగా, సర్వే నెంబరు 212/ఎ నందలి ఎ.15.02 సెంట్లు భూమి నారాయణరెడ్డి గారి వాటాకు చెంది, అతని పేరు 1-ఎ నమూనాలోనూ, తదుపరి అతని పేరు భార్య ఎల్లమ్మ మరియు ఇరువురి కుమారులు కె.జగన్‌మోహన్‌రెడ్డి, కె.పరమేశ్వరరెడ్డి పేర్లు రెవెన్యూ రికార్డులలో, సర్వే నెంబరు 212/ఎలో వివిధ విస్తీర్ణములలో ఫసలీ 1397 (1987) నుండి కొన్ని అడంగల్‌లలో చూపబడెను. తదుపరి నారాయణరెడ్డి గారి కుటుంబసభ్యులందరి సమ్మతితో, కుటుంబ ఆస్తులన్నింటినీ, వారు మౌఖికముగా విభజించుకొనగా, కె.జగన్‌మోహన్‌రెడ్డి గారి వాటాకు 212/ఎ నందలి ఎ. 7.50 సెంట్లు, అతని సోదరుడు కె.రామేశ్వరరెడ్డి గారి వాటాకు ఎ.7.50 సెంట్లు వచ్చి వారి పేరిట రెవెన్యూ రికార్డులలో (అడంగల్ మరియు 1-బి, పట్టానెంబరు 419తో పట్టాపాసు బుక్కు)లో నమోదయి ఉండెను. సదరు భూమిపై కెడిసిసి బ్యాంకు నందు కె.జగన్‌మోహన్‌రెడ్డి, ఋణముతీసుకొని డాక్యుమెంటు నెంబరు 41/2015గా మార్టిగేజు చేసి, తిరిగి రశీదు డాక్యుమెంటు నెంబరు 69/2026గా విడిపించుకొనడమైనది. తదుపరి కె.జగన్‌మోహన్‌రెడ్డి, సర్వే నెంబరు 212-ఎ లో ఎ.5.21 భూమిని రిజిష్టరు దస్తావేజు నెంబరు 5329/2010 తేది 19.12.2020 ద్వారా జేరక్ గారి కిరణ్‌కుమారుకు విక్రయముచేసివుండెను. అదే తేదీన అనగా 19-12-2020 వారసత్వ ఆస్తికావున కె.జగన్మోహన్‌రెడ్డి గారి కుమారుడు కె.రాఘవేందర్ కుమార్ రెడ్డి మరియు కూతురు కె.చాముండేశ్వరి సదరు అమ్మకమును ఒప్పుకొనుచూ, అన్‌రిజిష్టరు ఒప్పుదల దస్తావేజు వ్రాసి ఇచ్చిరి. తిరిగి జేరక్ గారి కిరణ్‌కుమార్ గారు సర్వే నెంబరు 212-ఎ లో ఎ.5.2280 భూమిని రిజిష్టరు దస్తావేజు నెంబరు 4657/2025 తేది 8-10-2025 ద్వారా రాచ పవన కుమారికి విక్రయము చేయగా, ప్రస్తుతము రాచ పవన కుమారి గారు షెడ్యూలు ఆస్తికి యజమానిగా వుండి, నా క్లయింటుకు అమ్ముటకు తెలిపినారు. నా క్లయింటు పై విధముగా కొనుగోలుచేసిన రాచ పవన కుమారి నుండి షెడ్యూలు ఆస్తిని, కొనుటకు నిర్ణయించుకొని కొంత అడ్వాన్సు సొమ్ము చెల్లించి అగ్రిమెంటు చేసుకొనుటకు లేదా పూర్తి క్రయధనమును చెల్లించి రిజిష్టరు దస్తావేజును పొందుటకు సిద్ధమవుతున్నారు. సదరు విషయములు తెలిపినకారణమేమన ఎవ్వరికైననూ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ హక్కులు గాని, ఆక్షేపణలు, అభ్యంతరములు, క్లెయిములు, తాకట్టులు, రిజిష్టరు ఆయకములు ఏమైన వున్న యెడల, ఈ దినము నుండి 5 రోజులలోపు, సరైన ఆధారములతో, నన్నుగాని, నా క్లయింటును గాని సంప్రదించగలరు. గడువులోగా ఎటువంటి క్లెయిములు రానిచో, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని రిజిష్టరు చేసుకొనెదరు. గడువు తేది తరువాత వచ్చిన ఎటువంటి క్లెయిములు పరిశీలించబడవు.

షెడ్యూలు: కర్నూలు డి. గూడూరు సబ్.డి., కల్లూరు మండల ప్రజాపరిషత్ ఏరియాకు చెందిన కె.మార్కాపురం గ్రామ పంచాయతి, కె.మార్కాపురం గ్రామములోని సర్వే నెంబరు 212-ఎ పైకి ఎ. 15.02 సెంట్లు ఈ పైకి ఎ. 5.2280 సెంట్ల భూమికి చెక్కుబంది: **ఇందుకు చెక్కుబంది: తూర్పు:** కేశవరెడ్డి గారి జగన్‌మోహన్‌రెడ్డి భూమి మరియు రామేశ్వరరెడ్డి భూమి, **పడమర:** బోయ చంద్ర, లక్ష్మీరెడ్డి, మద్దిరెడ్డి వగైరాల భూములు, **ఉత్తరం:** కె.నాగలాపురం-చిన్నటేకూరు రోడ్డు, **దక్షిణం:** కాజీపేరా భూమి, ఈ నలుదిశలకు లోనైన ఎ. 5.2280 సెంట్లు గల భూమి.

సం/- Chittella Joga Rao, M.A., L.LB., Advocate,
40/808-G, Srinivasa Nagar, Kurnool-518004, Mobile: 99598 57257.

బహిరంగ ప్రకటన (భూమి కొనుగోలు గురించి)

ఇందుమూలంగా యావన్మందికి నా క్లయింటు-అనంత ప్రీతిక రెడ్డి D/o అనంత వెంకట రాం రెడ్డి, ఇంటి నెంబరు 3-89, బూరెడ్డిపల్లి, జడ్చెర్ల మండలము, మహబూబ్‌నగరు జిల్లా, తెలంగాణా రాష్ట్రం (మొబైల్ నెంబరు 90004 04333) తెలియజేయడం ఏమనగా, కర్నూలు జిల్లా, కల్లూరు మండలం, కె.మార్కాపురం గ్రామములోని 1) సర్వే నెంబరు 212/ఎ నందలి ఎ. 15.02 సెంట్లు, 2) సర్వే నెంబరు 212/సిలో ఎ. 11.90 సెంట్లు, 3) సర్వే నెంబరు 67 నందలి ఎ. 16.25 సెంట్లు గల భూమి, రిజిష్టరు విభాగ దస్తావేజు నెంబరు 885/1969లో సి షెడ్యూలు ద్వారా, 1) కేశవరెడ్డి గారి నారాయణ రెడ్డి 2) కేశవరెడ్డి గారి మద్దిలేటి రెడ్డి 3) కేశవరెడ్డి గారి తిరుపతి రెడ్డి గార్లకు చెందియుండెను. వారు సదరు ఆస్తులను మౌఖికముగా విభజించుకొనగా, సర్వే నెంబరు 212/సి నందలి ఎ. 11.90 సెంట్లు భూమి కేశవరెడ్డి గారి వాటాకు చెంది, అతని పేరు 1-ఎ నమూనాలోనూ, తదుపరి అతని పేరు భార్య సరోజమ్మ పేర్లు ఫసలీ 1397 (1987) నుండు నమోదై, తదుపరి కొడుకు నాగార్జున రెడ్డి పైన ఎ.6.90 మరియు భార్య సరోజమ్మ పేరిట ఎ. 5.00, తదుపరి కె.తిరుపతి రెడ్డి గారి పేరిట ఎ. 6.90 మరియు సరోజమ్మ పేరిట ఎ. 5.00గా నమోదైనది. తిరుపతి రెడ్డి గారికి చిదంబర రెడ్డి, నాగార్జున రెడ్డి కుమారులు కె.తిరుపతి రెడ్డి గారు 212/సి నందలి ఎ. 5.00 పర్ల సహకార బ్యాంకుకు దస్తావేజు నెంబరు 27/1993 తేది 1.3.1993గా తాకట్టు వుంచి, తిరిగి రిజిష్టరు రశీదు దస్తావేజు నెంబరు 2023/2010 ద్వారా తాకట్టును విడిపించుకొనినారు. తిరుపతి రెడ్డి గారి కుటుంబసభ్యులందరి సమ్మతితో, కుటుంబ ఆస్తులన్నింటినీ, వారు మౌఖికముగా విభజించుకొనగా, కె.తిరుపతి రెడ్డి గారి వాటాకు షెడ్యూలు ఆస్తి(212/సి నందు ఎ. 6.90 సెంట్లు) రాగా, పట్టా నెంబరు 416తో పట్టా పాసుబుక్కులో నమోదయి వుండెను. కేశవరెడ్డి గారి తిరుపతి రెడ్డి గారు షెడ్యూలు ఆస్తిని రిజిష్టరు విక్రయ దస్తావేజు నెం.3892/2010 తేది 16.12.2010 ద్వారా బి.పెద్దమల్లికార్జున గారికి విక్రయించెను. మరియు బి.పెద్దమల్లికార్జున గారి పేరిట రెవిన్యూ రికార్డులలో నమోదైనది. తదుపరి బి.పెద్దమల్లికార్జున గారు షెడ్యూలు ఆస్తిని విక్రయదస్తావేజు నెంబరు 35/2013 తేది 9.1.2013 ద్వారా యస్.రమేష్‌కుమార్ గారికి విక్రయించగా, క్రయధనమును ఇవ్వనికారణముగా, ఇరుపార్టీలు కలిసి రద్దు దస్తావేజు నెంబరు 4032/2021 తేది 17.08.2021 ద్వారా, విక్రయదస్తావేజు నెంబరు 35/2013ను రద్దుచేసినారు. తదుపరి బి.పెద్దమల్లికార్జున గారు రిజిష్టరు విక్రయదస్తావేజు నెంబరు 7896/2023 తేది 5.6.2023 ద్వారా షెడ్యూలు ఆస్తిని పెద్దకురువ శ్రీనివాసులు గారికి విక్రయించినారు. సదరు పెద్ద కురువ శ్రీనివాసులు గారు షెడ్యూలు ఆస్తికి యజమానిగా వుండి, నా క్లయింటుకు అమ్ముటకు తెలిపినారు. నా క్లయింటు పై విధముగా కొనుగోలుచేసిన రాచపవన కుమారి నుండి షెడ్యూలు ఆస్తిని, కొనుటకు నిర్ణయించుకొని కొంత అడ్వాన్సు సొమ్ము చెల్లించి అగ్రిమెంటు చేసుకొనుటకు లేదా పూర్తి క్రయధనమును చెల్లించి రిజిష్టరు దస్తావేజును పొందుటకు సిద్ధమవుతున్నారు. సదరు విషయములు తెలిపినకారణమేమన, ఎవ్వరికైననూ షెడ్యూలు ఆస్తిపై ఎవరికైననూ హక్కులు గాని, ఆక్షేపణలు, అభ్యంతరములు, క్లెయిములు, తాకట్టులు, రిజిష్టరు ఆయకములు ఏమైన వున్న యెడల, ఈ దినము నుండి 5 రోజులలోపు, సరైన ఆధారములతో, నన్నుగాని, నా క్లయింటును గాని సంప్రదించగలరు. గడువులోగా ఎటువంటి క్లెయిములు రానిచో, నా క్లయింటు షెడ్యూలు ఆస్తిని రిజిష్టరు చేసుకొనెదరు. గడువు తేది తరువాత వచ్చిన ఎటువంటి క్లెయిములు పరిశీలించబడవు.

షెడ్యూలు: కర్నూలు డి. గూడూరు సబ్.డి., కల్లూరు మండల ప్రజాపరిషత్ ఏరియాకు చెందిన కె.మార్కాపురం గ్రామ పంచాయతి, కె.మార్కాపురం గ్రామములోని సర్వే నెంబరు 212/సి పైకి ఎ. 11.90 సెంట్లు ఈ పైకి ఎ. 4.00 సెంట్ల భూమికి చెక్కుబంది: **ఇందుకు చెక్కుబంది: తూర్పు:** కేశవరెడ్డి గారి తిరుపతిరెడ్డి గారి మిగులు భూమి **పడమర:** పసుల నాగన్న పసుల నాగేంద్ర వగైరాల భూమి, **ఉత్తరం:** చిదంబర రెడ్డి గారి భూమి, **దక్షిణం:** బస్తిపాడు -కె.నాగలాపురం రోడ్డు. ఈ నలుదిశలకు లోనైన ఎ. 4.00 సెంట్లు గల భూమి.

సం/- Chittella Joga Rao, M.A., L.LB., Advocate, 40/808-G, Srinivasa Nagar, Kurnool-518004, Mobile: 99598 57257.

సమాయపాలనే

☛ విధి నిర్వహణలో సిబ్బంది అలసత్వం

కర్నూలు నిఘా విభాగం, న్యూస్‌టుడే : సచివాలయ వ్యవస్థ నేటికీ గాడిన పడలేదు. కార్యాలయంలో పనిచేసే ఉద్యోగులు ఎక్కడ విధులు నిర్వహిస్తున్నారన్నది ప్రశ్నార్థకంగానే మారింది. కర్నూలు రూరల్ మండలం.. పంచలింగాల సచివాలయంలో మొత్తం పది మంది ఉద్యోగులు ఉండాల్సి ఉండగా శుక్రవారం సాయంత్రం 4 నుంచి 5 గంటల మధ్యలో ఒక్కరంటే ఒక్కరు కూడా అందుబాటులో లేరు. సచివాలయం తలుపులు తెరిచి ఎక్కడికెళ్లారో తెలియని పరిస్థితి ఏర్పడింది. ఉద్యోగులు లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం సచివాలయానికి వచ్చిన జనం నిరాశతో వెనుదిరిగి వెళ్లారు.

పంచలింగాల సచివాలయంలో కానరాని సిబ్బంది జాడ

ఎక్కడికి వెళ్లారో..

ఏకీకృత సర్వే, పంట నమోదు తదితర పనులపై వెళ్లారా.. లేక తమ అవసరాల నిమిత్తం వెళ్లారా అన్నది తెలియని పరిస్థితి. ఎంపీ స్వగ్రామం లోని సచివాలయంలోనే పరిస్థితి ఇలా ఉంటే.. ఇక ఇతర గ్రామాల్లో ఎలా ఉంటుందో దీనిని బట్టే అర్థమవుతోందని పలువురు పేర్కొంటున్నారు.

● ఐవీఆర్ఎస్ సర్వేలో వచ్చిన ప్రజాభిప్రాయ సేకరణను పరిశీలిస్తే సచివాలయ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండటం లేదన్నది అక్షరాల నిజమేనని అనిపిస్తోంది.

నైపుణ్యం పెంపొందించాలి

ఆదోని విద్య, న్యూస్‌టుడే: కళాశాల విద్యార్థులకు చదువుతో పాటు ఉపాధి నైపుణ్యాలు పెంపొందించేలా అధ్యాపకులు బోధించాలని కళాశాల ఛైర్మన్ విట్టా సతీశ్, కరస్పాండెంట్ ధైవాదీనం రెడ్డి, ఎన్ఐఐటీ ఫౌండేషన్ రీజనల్ అధికారి విజయ్ అన్నారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖర్ అధ్యక్షతన అధ్యాపకులకు రెండు రోజుల శిక్షణ తరగతులు నిర్వహించారు.

క్రీడా చక్రవర్తి

☛ హ్యాండ్‌బాల్, రగ్బీలో రాణింపు

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : నగరంలోని ఆదర్శ విద్యా మందిరంలో ఏడో తరగతి చదువుతున్న చక్రవర్తి స్వగ్రామం.. కోడుమూరు మండల పరిధిలోని ప్యాలకుర్తి. అతని తల్లిదండ్రులు జయమ్మ, శేషు. వీరి వృత్తి వ్యవసాయం. అతను గత కొన్నేళ్లుగా క్రీడలపై ఆసక్తి పెంచుకున్నాడు. హ్యాండ్‌బాల్‌పై దృష్టి సారించి మెలకువలు నేర్చుకున్నాడు. వివిధ పోటీల్లో పాల్గొని విజయాలు సాధిస్తుండటం విశేషం.

అందుకున్న పతకం చూపుతున్న చక్రవర్తి

సాధించిన విజయాలివే..

● గతేడాది సెప్టెంబరులో నగరంలో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 హ్యాండ్‌బాల్ పోటీల్లో కాంస్య పతకం అందుకున్నాడు. సెప్టెంబరు 28న హైదరాబాద్‌లో జరిగిన జాతీయస్థాయి అండర్-14 పోటీల్లో ఏపీకి ప్రాతినిధ్యం వహించాడు. అదే ఏడాది అక్టోబరులో కర్నూలు బీక్యాంపు ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో జట్టును మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేశాడు.

● ఈ ఏడాది ఫిబ్రవరి 6వ తేదీన కర్నూలు బి.క్యాంపు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జరిగిన జిల్లాస్థాయి రగ్బీ పోటీల్లో బంగారు పతకం అందుకోవడం విశేషం. హ్యాండ్‌బాల్‌తోపాటు రగ్బీలో జాతీయ స్థాయిలో రాణించడమే తన లక్ష్యమని చక్రవర్తి చెప్పాడు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గాండ్ల/తేలి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు గాండ్ల/తేలి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గాండ్ల/తేలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబీకులు నేడు (07, ఫిబ్రవరి 2026, శనివారం) రేపు (08, ఫిబ్రవరి, 2026 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సాప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో నేడు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు

ఒంగోలు, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు ఫిబ్రవరి 7న (నేడు) శనివారం జరగనున్నాయి. ఒంగోలు నగరంలోని పేర్నమిట్ట సమీపంలోని ఈనాడు కార్యాలయం వద్ద ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఒంగోలు, అద్దంకి, సింగరాయకొండ, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి, దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు పట్టణాల్లోని 100 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రాంతీయ స్థాయిలో నాలుగు విభాగాల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన 12 మంది చొప్పున విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు ఈనాడు యూనిట్ కార్యాలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

రిమ్స్‌లో ఆధునిక వైద్యసేవలు!

● సమకూరిన రూ.2 కోట్ల విలువైన యంత్ర పరికరాలు

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్‌లో) అధునాతన వైద్యసేవల దిశగా అడుగులు వేస్తోంది. ఆసుపత్రి ప్రారంభమై 14 ఏళ్లు పూర్తయినప్పటికీ సరైన వైద్య సౌకర్యాలు, నిపుణులు అందుబాటులో లేక సమస్యాత్మక కేసులు, క్లిష్టమైన శస్త్రచికిత్సలకు గుంటూరు జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి వచ్చేంది. గత మూడేళ్లలో వైద్యుల సంఖ్య పెరిగినా అధునాతన పరికరాలు, వ్యాధి నిర్ధారణ సౌకర్యాలు సమకూరలేదు. రోగులు కొన్ని పరీక్షలు బయట చేయించుకోవాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. తాజాగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలకు రూ.2 కోట్ల విలువైన వ్యాధి నిర్ధారణ యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. –న్యూస్‌టుడే, రిమ్స్

కంటి వైద్య విభాగంలో రూ.25 లక్షలతో కొనుగోలు చేసిన ఎన్‌డీ యాగ్ లేజర్ మిషన్‌ను శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.మాణిక్యరావు ప్రారంభించారు. దీని ద్వారా శుక్లాల శస్త్రచికిత్సకు ముందస్తు పరీక్షలు చేయవచ్చు. గ్లకోమాకు సంబంధించి ఖచ్చితత్వంతో పరిస్థితిని అంచనా వేయొచ్చు. ఇప్పటివరకు పూర్వం కొనుగోలు చేసిన యంత్రాన్నే వినియోగిస్తున్నారు.

ఇటీవల రూ.40 లక్షల వ్యయంతో మైక్రోస్కోప్ డిజిటల్ ఎక్స్‌రే మిషన్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెండు ఎక్స్‌రే మిషన్లు ఉన్నా నిత్యం వందలాది మందికి అవసరం కావడంతో సకాలంలో రిపోర్టు అందక ఇబ్బందులు పడుతున్నారు. కొత్త మిషన్‌లో పది నిమిషాల వ్యవధిలో రిపోర్టు చేతికొస్తుంది.

పల్మనాలజీ విభాగంలో ఊపిరితిత్తుల సామర్థ్యం, ఇతర సమస్యలు గుర్తించే పీఎఫ్‌టీ పరికరం అందుబాటులోకి వచ్చింది. స్కిన్ యాగ్ లైజర్ కొనుగోలు చేశారు. త్వరలో రూ.10 లక్షల విలువైన డెంటల్ ఎక్స్‌రే మిషన్ రానుంది.

☛ యూరాలజీ విభాగంలో రూ.50 లక్షలతో యురెటెరోస్కోప్ యంత్రం ఏర్పాటు చేశారు. దీని ద్వారా మూత్ర సంబంధ వ్యాధులకు అధునాతన పరీక్షలు చేయవచ్చు. ☛ ఈఎన్‌టీ విభాగంలో ఆధునిక ఆడియో మెట్రీ పరికరం సమకూరింది. దీని ద్వారా వినికిడి లోపం ఎంత ఉందనేది స్పష్టంగా తెలుసు కోవచ్చు. ☛ రూ.5 లక్షలతో గైనకాలజీ విభాగంలో హిస్టరోస్కోపీ మిషన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా గర్భసంచిలో గడ్డలు, సూక్ష్మస్థాయిలో ఉన్న బుడగలు గుర్తించవచ్చు.

ప్రయాణమంటేనే గుండెల్లో రైళ్లు!

◗ సౌకర్యాలు సమకూర్చకుండానే వినియోగంలోకి అయిదో ప్లాట్‌ఫాం
◗ ఒంగోలు రైలునిలయంలో ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ఒంగోలు రైలునిలయంలో బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తిరుపతి వెళ్లేందుకు తిరుమల ఎక్స్‌ప్రెస్ కోసం పెద్దసంఖ్యలో ప్రయాణికులు మూడో నంబరు ప్లాట్‌ఫాంపై వేచి ఉన్నారు.. మరో ఐదు నిమిషాల్లో రైలు అయిదో నంబరు ప్లాట్‌ఫాంపైకి రానుందని ప్రకటన వచ్చింది. దీంతో ప్రయాణికులు రైలు ఎక్కేందుకు చివరన ఉన్న ఒక్కగానొక్క పాదచారుల వంతెన (పుట్‌ఓవర్ బ్రిడ్జి) మీదుగా కిలోమీటరు దూరం పరిగెత్తి, దిగిన అనంతరం మరో కిలోమీటరు దూరం పరిగెత్తి ఎట్టకేలకు రైలెక్కారు.. ఆ తరువాత కాకినాడ-తిరుపతి రైలు ప్రయాణికులు సైతం ఇదే మాదిరిగా అయిదో నంబరు ప్లాట్‌ఫాంకు పరుగులు తీశారు. వరుసగా నాలుగైదు రైళ్లు ఇదే మాదిరి అయిదో నంబరు ప్లాట్‌ఫాంకు రావడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వృద్ధులు, మహిళలు, చంటిబిడ్డ తల్లులు ఆయాసంతో పరుగులు తీస్తూ నరకయాతన పడ్డారు. -ఈనాడు, ఒంగోలు

అంధకారంలో ఒంగోలు రైలు నిలయంలో 4, 5 ప్లాట్‌ఫాంలు

కనీస సౌకర్యాల్లేవ్...

ఒంగోలు రైలునిలయంలో నాలుగు, అయిదు నంబరు ప్లాట్‌ఫారాలను ఇటీవల అభివృద్ధి చేశారు. ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు సమకూర్చలేదు. కనీసం విద్యుద్దీపాలు అమర్చలేదు. ఏ బోగి ఎక్కడ వస్తుందో తెలిపే ఇండికేటర్లు ఏర్పాటు చేయలేదు. కనీసం ఆ ప్లాట్‌ఫాంలపైకి చేరుకునేందుకు మార్గమే లేదు. నెల్లూరు వైపు మూడో రైలు మార్గం అందుబాటులోకి రావడంతో ఆ మార్గంలో రైళ్లు పరుగెట్టిస్తున్నారు. చెన్నై, తిరుపతి వైపునకు పది గంటల అనంతరం ఏక కాలంలో వరుసగా వస్తున్న రైళ్లలో కొన్నింటిని అయిదో నంబరు ప్లాట్‌ఫాంలోకి వదులుతున్నారు. సాధారణంగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లు ఒకటో నంబరులోకి, తిరుపతి, చెన్నై వైపు వెళ్లే రైళ్లు మూడో నంబరు ప్లాట్‌ఫాంలపైకి వస్తుంటాయి. రైలునిలయం ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ఉన్న డిస్‌ప్లే బోర్డులో మూడో నంబరు ప్లాట్‌ఫాంపైకి రైలు రానుందని చూపించి చివరి క్షణంలో ప్లాట్‌ఫాం మార్చుతున్నారు. అప్పటి వరకు మూడో నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న ప్రయాణికులందరూ పిల్లలు, లగేజీలతో ఆదరాబాదరాగా పరుగులు తీయాల్సి వస్తోంది.

ఎక్కడో చివర ఒకే ఒక మార్గం

రైలునిలయానికి తూర్పు వైపున చివర ఎక్కడో ఒక పాదచారుల వంతెన కొత్తగా నిర్మించారు. ప్రధాన ద్వారం నుంచి కిలోమీటరు దూరం నడిస్తేనే గానీ చేరుకోలేం. ఎంతో కష్టపడి అది ఎక్కి అయిదో నంబరు ప్లాట్‌ఫాంలోకి దిగితే చెన్నై, తిరుపతి రైళ్లకు చివరలోనే ఉంటున్నారు. ఒకవైపు రైలు కదిలిపోతుందని భయంతో లగేజీలు పట్టుకుని కిలోమీటరు దూరం నడిస్తేనే రైలు ఎక్కలేని పరిస్థితి నెలకొంది. రైల్వే అధికార యంత్రాంగానికి మా కష్టాలు పట్టవా.. అని ప్రయాణికులు దుమ్మెత్తి పోస్తున్నారు. పైగా విద్యుద్దీపాలు లేకపోవడంతో చిమ్మచీకటిలో, ఏ బోగి ఎక్కడ ఉందో తెలియక లగేజీలు పట్టుకొని వెళ్లడం సాహసంగా మారిందని వాపోతున్నారు. ఇప్పటికైనా రైల్వేశాఖ అధికారులు ప్రయాణికుల కష్టాలు దృష్టిలో పెట్టుకుని అయిదో ప్లాట్‌ఫాంలో సౌకర్యాలు కల్పించిన అనంతరమే వినియోగంలోకి తీసుకురావాలని సామాన్య ప్రయాణికులు వేడుకుంటున్నారు.

జగదాంబకు లక్ష పుష్పార్చన

మార్కాపురం పట్టణంలోని మార్కండేశ్వరస్వామి ఆలయంలో జగదాంబ అమ్మవారి ఆలయ 9వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం లక్ష పుష్పార్చన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వివిధ రకాల పూలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని పెద్దసంఖ్యలో భక్తులు దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. –న్యూస్‌టుడే, మార్కాపురం పట్టణం

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు

విజయవాడ రైలునిలయం, న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

● **07033/07034 కాకినాడ టౌన్-మైసూరు ప్రత్యేక రైలు:** మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తుంది. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య రైలునిలయాల్లో ఆగుతుంది.

● **07153/07154 బెంగళూరు-నర్సాపూర్ ప్రత్యేక రైలు:** మార్చి 6వ తేదీ నుంచి మార్చి 28వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తుంది. పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం రైలునిలయాల్లో ఆగుతుంది.

పర్యాటకాభివృద్ధితో స్థానికులకు ఉపాధి అవకాశాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : పర్యాటకాభివృద్ధితోనే స్థానికులకు ఉపాధి అవకాశాలొస్తాయని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలో శుక్రవారం ఆయన కలెక్టర్ రాజాబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి పాకల బీచ్ ఉత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతో పాటు సముద్రతీరాల అభివృద్ధికి పాటుపడుతోందని మంత్రి పేర్కొన్నారు. చీరాల, సూర్యలంక బీచ్‌లు అభివృద్ధి చేయడంతో 1,100 గదులు అందుబాటులోకొచ్చాయని, తద్వారా స్థానికులకు ఉపాధి పెరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14, 15వ తేదీల్లో నిర్వహించే పాకల బీచ్ ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఉత్సవాలకు అన్ని డిపోల నుంచి బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పర్యాటకాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. తొలుత పాకల బీచ్ ఉత్సవాల వీడియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పాకల బీచ్ ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ రాజాబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

భోజన శాలలోనే బోధన

కంభం అర్బన్ కాలనీలోని ఉర్దూ మోడల్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వసతులు లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఒకటి నుంచి అయిదో తరగతి మొత్తం 119 మంది పిల్లలు ఉండగా రెండు గదులు మాత్రమే ఉన్నాయి. దీంతో రెండు తరగతులను వరండాలో, మరో తరగతిని డైనింగ్ హాల్‌లో నిర్వహిస్తున్నారు. మధ్యాహ్న భోజనం సమయంలో వీరంతా బయటకు రావాల్సి వస్తోంది. పిల్లలకు ఆట స్థలం లేదు. వసతుల మెరుగుకు అధికారులు చర్యలు తీసుకోవాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఎంఈవో-2 శ్రీనివాసులు స్పందిస్తూ మరో మూడు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. – న్యూస్‌టుడే, కంభం

విద్యార్థులూ.. శాసనసభ సమావేశాలు వీక్షిస్తారా?

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాసనసభలో గతేడాది నవంబరులో 'విద్యార్థి అసెంబ్లీ సమావేశాలు' నిర్వహించడం తెలిసిందే. తాజాగా బడ్జెట్ సమావేశాలను నేరుగా తిలకించే అవకాశాన్ని విద్యార్థులకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కల్పించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలను రోజుకు 30 మంది విద్యార్థులు 45 నిమిషాల పాటు వీక్షించనున్నారు. చట్టసభలపై భావి భారత పౌరులైన విద్యార్థులకు అవగాహన పెంచడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రధానోపాధ్యాయులు లేదా ప్రధానాచార్యులు తమ పాఠశాల, కళాశాల నుంచి శాసనసభ సమావేశాల సందర్శనకు వెళ్లే విద్యార్థుల జాబితాతో పాటు వారి సంతకాలు, ఆధార్ నంబరు తదితర వివరాలతో కూడిన జాబితాను స్కాన్ చేసి legis.passes@gmail.comకు పంపాలి. మరింత సమాచారం కోసం 8632449184 లేదా 8632449185 చరవాణి నంబర్లకు ఫోన్ చేయవచ్చునని పేర్కొన్నారు. –న్యూస్‌టుడే, సీఎస్‌పురం

శ్రీశైలం భక్తులకు ఊరట

శ్రీశైలం భక్తులకు రాష్ట్రప్రభుత్వం ఊరట కల్పించింది. పెదదోర్నాలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల కోసం ఆర్టీసీ బస్టాండు నిర్మాణానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు ఇక్కడ తాత్కాలికంగా నిర్మించిన రేకుల షెడ్డులోనే బస్సుల కోసం పడిగాపులు కాస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు స్పందించి స్థానిక నటరాజ్ కూడలిలోని 43 సెంట్ల ఆర్‌అండ్‌బీ స్థలాన్ని ఆర్టీసీకి బదలాయించేందుకు కృషి చేశారు. ఆ స్థలంలో బస్టాండు నిర్మాణానికి ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. దీనిలో భాగంగా మూడు ప్లాట్‌ఫాంల నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించగా, త్వరలో పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు. –న్యూస్‌టుడే, పెదదోర్నాల

బోగస్ ప్రవేశాలు!

◗ ఉమ్మడి ప్రకాశంలో 42 ఎయిడెడ్ పాఠశాలల్లో గుర్తింపు
◗ త్రిసభ్య కమిటీల నివేదికతో యూడైస్ నుంచి తొలగింపు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 42 ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ ప్రవేశాలు జరిగినట్లు గుర్తించారు. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డీఈవో సీవీ రేణుక అన్ని ఎయిడెడ్ పాఠశాలలను తనిఖీ చేయడానికి త్రిసభ్య కమిటీలు నియమించారు. నేరుగా పాఠశాలలకు వెళ్లి తరగతి గదిలో ఎంతమంది ఉన్నారు. ఎన్ని రోజుల నుంచి ఎంతమంది గైర్హాజరవుతున్నారు. ఉపాధ్యాయులు ఎంతమంది తదితర వివరాలు సేకరించారు. మొత్తం 90 ఎయిడెడ్ పాఠశాలలుండగా, 42 చోట్ల బోగస్ ప్రవేశాలు జరిగినట్లు నిర్ధారించారు. విద్యాశాఖ యూడైస్ లెక్కల్లో లేని పిల్లలను చూపుతూ పోస్టులు కొనసాగిస్తున్నట్లు గతంలోనే అధికారులకు ఫిర్యాదులందాయి. బోగస్ లెక్కలు చూపించి ఉపాధ్యాయుల నియామకాలు జరిపి లబ్ధి పొందుతున్నట్లు సమాచారం. తెరచాటున జరుగుతున్న బాగోతంతో వేతనాల రూపంలో ప్రభుత్వంపై భారం పడుతోంది. – న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

◗ బోగస్ ప్రవేశాలు జరిగిన 42 పాఠశాలల్లో లేని పిల్లల పేర్లు యూడైస్‌లో తొలగించే ప్రక్రియ చేపట్టారు. డీఈవో ఆదేశాలతో ఎంఈవోలు ఆయా పాఠశాలలకు వెళ్లి హెచ్‌ఎంల లాగిన్ ద్వారా పేర్లు తొలగిస్తున్నారు. కనిగిరిలోని ఓ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 16 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నట్లు కమిటీ నివేదికలో పేర్కొన్నారు. తనిఖీల సమయంలో తరగతి గదిలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు యూడైస్‌లో సంఖ్యకు మధ్య 20 లోపు తేడా ఉన్నవాటిని మినహాయించి అంతకన్నా ఎక్కువ ఉన్న పాఠశాల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. కొంతమంది విద్యార్థులు అనారోగ్యంతో రాలేదంటూ ఉపాధ్యాయులు చెప్పడంతో 20 వరకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రస్తుతానికి వదిలేశారు. గిద్దలూరు రైల్వే కాలనీలోని ఎయిడెడ్ పాఠశాలలో యూడైస్ ప్రకారం 267 మంది విద్యార్థులు ఉన్నట్లు చూపించగా, తనిఖీల సమయంలో 91 మంది మాత్రమే ఉన్నారు. అక్కడే సొసైటీ కాలనీలోని పాఠశాలలో 165 మంది విద్యార్థులకు 89 మంది మాత్రమే ఉన్నారు. ఇలా మొత్తం 42 పాఠశాలల్లో కలిపి యూడైస్ లెక్కల్లో 4,620 మంది ఉండగా, వాస్తవంగా 2,700 మంది హాజరవుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు యూడైస్ లెక్కల ప్రకారం కేటాయిస్తుండడంతో దుర్వినియోగమవుతోంది. అదనపు ఉపాధ్యాయులను కూడా అక్కడ నుంచి ఇతర పాఠశాలలకు బదిలీ చేయనున్నారు.

ఆసుపత్రి సిబ్బంది తొలగింపుపై విచారణ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: యర్రగొండపాలెం ప్రాంతీయాసుపత్రిలో కొంతమంది పారిశుద్ధ్య సిబ్బంది తొలగింపుపై అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు గౌతమ్‌రాజు విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన సూపరింటెండెంట్‌తోపాటు వైద్యులు, వైద్యసిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులను విచారించి వారి వివరాలు నమోదు చేసుకున్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ఒక్కొక్కరి వద్ద నుంచి రూ.లక్ష వసూలు చేశారని, ఏడాదిపాటు పనిచేయించుకుని జీతాలు సైతం చెల్లించలేదని పారిశుద్ధ్య సిబ్బంది ఫిర్యాదు చేశారు. విచారణ నివేదికను ఛైర్మన్‌కు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఆయనవెంట జిల్లా సాంఘిక సంక్షేమశాఖ డీడీ లక్ష్మీనాయక్, తహసీల్దారు మంజునాథ్ రెడ్డి తదితరులున్నారు.

వైద్యం... అందక దయనీయం

గ్రామీణ ప్రజలకు వైద్యసేవలందించేందుకు రూ.కోటితో కనిగిరి మండలం చినఇర్లపాడులో నిర్మించిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ఏడాదిగా మూతపడింది. ఇక్కడ పనిచేసే సిబ్బంది విధుల నుంచి తప్పుకోవడంతో పాటు ఏఎన్‌ఎం ఆరోగ్య సమస్యలతో దీర్ఘకాలిక సెలవులో ఉండడంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇక్కడ కేంద్రానికి సమీప కేంద్రాల నుంచి సిబ్బందిని డిప్యుటేషన్‌పై నియమించినప్పటికీ సక్రమంగా రావడంలేదని, వైద్యసేవలందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో చిన్నపాటి జలుబు చేసినా 10 కిలోమీటర్ల దూరంలోని కనిగిరికి వెళ్లాల్సివస్తోందని వారంతా వాపోతున్నారు. ఏడాదిగా కేంద్రం మూతపడడంతో విలువైన వైద్య పరికరాలు పనికి రాకుండాపోయాయి. పదుల సంఖ్యలో సెలైన్ సీసాలు వృథాగా పడి ఉన్నాయి. రూ.వేలు విలువైన మందులు నిరుపయోగంగా మారాయి. ఈ విషయమై డిప్యూటీ డీఎంహెచ్‌వో డా.సుజన మాట్లాడుతూ వెంటనే వైద్య సిబ్బందిని నియమించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, కనిగిరి

నిరుపయోగమైన మందులు

ఘనంగా క్విస్ ఫెస్ట్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం క్విస్ ఫెస్ట్ -26 ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజు ఇస్రో ఐపీఆర్‌సీ యూనిట్ మాజీ డైరెక్టర్ బదరీ నారాయణమూర్తి, బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కృపా కిరణ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ఛైర్మన్ నిడమానూరి సూర్యకల్యాణ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రీ దేవి నేతృత్వంలో జరుగుతున్న కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1,200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ పరుగులు పెడుతోందని, దానికి తగినట్లు విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను తిలకించారు. ఫెస్ట్ కన్వీనరుగా సమీర్‌కుమార్, కో-కన్వీనర్లుగా లక్ష్మీవరప్రసాద్, అరుణ్ వ్యవహరిస్తుండగా, ప్రిన్సిపల్ వైవీ హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టును పరిశీలిస్తున్న కళాశాల ప్రతినిధులు

ఉపాధిలో ఉరుకులు పరుగులు!

37 రోజుల్లో రూ.112.63 కోట్ల విలువైన పనులు పూర్తిచేయకుంటే వెనక్కే

న్యూస్‌టుడే, కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టాన్ని సవరించింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి వీబీజీ రామ్‌జీ పథకంగా పేరు మార్పు చేశారు. ఈ నేపథ్యంలో ఉపాధిహామీ పథకం కింద ఇచ్చిన నిధులన్నీ ఆలోపే ఖర్చు చేయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామాల్లో నీటి సంరక్షణ పనులతోపాటు మెటీరియల్ కాంపొనెంట్ కింద పంచాయతీకి శాశ్వత ఆస్తులు సమకూరేలా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త పథకం అమలు కానున్న నేపథ్యంలో పాత పథకం కింద మంజూరైన పనుల పూర్తి చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేసేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపీడీవోలు, ఏపీవోలు, పీఆర్ ఏఈలు పర్యవేక్షిస్తున్నారు.

ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో జరుగుతున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులు

◗ **మార్చి 15లోపు పూర్తి :** 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో సీసీ, బీటీ రహదారుల తోపాటు మురుగు కాలువల నిర్మాణం నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి రూ.15 కోట్ల చొప్పున మంజూరు చేశారు. నిధుల కొరతను దృష్టిలో ఉంచుకుని 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.5 కోట్ల చొప్పున 4 కేటాయించారు. ఆయా పనులకు కూడా ఇటీవలే మంజూరు తీసుకున్నారు. ప్రస్తుతం పురోగతిలో ఉన్న 1,173 పనులకు 868 పనులు గతేడాది మంజూరైనవే. మార్చి 15వ తేదీ లోగా పనులు పూర్తిచేయకుంటే నిధులు వెనక్కి వెళ్లిపోతాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో క్షేత్రస్థాయిలో అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు వికాస కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌తోపాటు సీసీ, బీటీ, మెటల్ రహదారులతోపాటు మ్యాజిక్ డ్రెయిన్లు, పశువుల గోకులం షెడ్ల పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను మార్చి నెలాఖరులోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇలా మంజూరైన పనులన్నీ ప్రస్తుతానికి ఆన్‌లైన్‌లో పురోగతిలో చూపిస్తున్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు మిగిలిన 37 రోజుల్లో రూ.112.63 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉండటంతో అధికార యంత్రాంగానికి సంక్లిష్టంగా మారింది.

2025-26 ఆర్థిక సంవత్సరానికి మంజూరైన పనుల పురోగతి వివరాలు	మంజూరైన మొత్తం పనులు : 1,570	నిధుల అంచనా: రూ.189.72 కోట్లు	ఇప్పటివరకు పూర్తయిన పనులు: 397	ఖర్చు చేసింది: రూ.77.09 కోట్లు	పురోగతిలో ఉన్న పనులు: 1,173	ఖర్చు చేయాల్సింది: రూ.112.63 కోట్లు

ఉద్యోగ ప్రకటన

శివసాయి ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల, 32వ బ్లాక్, మార్కాపురం, మార్కాపురం జిల్లా.

ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారిగారు, ఒంగోలు వారి ఉత్తర్వులు ఆర్.సి.నెం. 6579/సి2/2024 తేది: 05/02/2026 మేరకు మా పాఠశాలలో ఖాళీగా గల 3 ఎయిడెడ్ పోస్టులకు భర్తీ చేసుకొనుటకు గతంలో ఇచ్చిన అనుమతి మేరకు 20-01-2026 తేదీ నాటికి 134 దరఖాస్తులు మాత్రమే ఆన్‌లైన్‌లో వచ్చినవి. ఈ పోస్టులకు ఆన్‌లైన్ ద్వారా సిబిటి విధానంలో పరీక్ష జరుగును. కానీ తగినంత మంది అభ్యర్థులు రాని కారణంగా దరఖాస్తులు చేసుకొనడానికి 15-02-2026 వరకు గడువును పొడిగించడమైనది. కావున అర్హత గల అభ్యర్థులు ఎస్.ఎ-మ్యాథ్స్ (ఓసి)-1, ఎస్.ఏ. సాంఘీకశాస్త్రం (ఓసి)-1, గ్రేడ్2 హిందీ (ఓసి)-1 ఎయిడెడ్ పోస్టులకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా మరియు పోస్టు ద్వారా కరస్పాండెంటుకు పంపుకొనవలసినదిగా కోరడమైనది.

ఇట్లు కరస్పాండెంట్

(c) eenadu

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రిన్సిపల్ తిరుమలయ్య, ఎంఈవోలు అబ్దుల్‌సత్తార్, శ్రీనివాసులు

ఉత్సాహంగా ప్రతిభా పాటవ పోటీలు

కంభం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా కంభం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన రీజనల్ స్థాయి పోటీలు సందడిగా సాగాయి. నియోజకవర్గంలోని వివిధ పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ తిరుమలయ్య, ఎంఈవోలు అబ్దుల్ సత్తార్, శ్రీనివాసులు, అధ్యాపకుడు ఏవీ సుబ్రహ్మణ్యం బహుమతులు అందజేశారు.

విజేతల వివరాలు.. **వ్యాసరచన:** డి.హుడుస్సా (అరుణోదయ పాఠశాల), ఎ.మనోజ్, జె.వర్షిత (వాసవి), **చిత్రలేఖనం:** కె.భువనేశ్వరి, ఐ.వర్షిణి (బాలికల గురుకులం), సీహెచ్.అనన్య (అల్ఫా హైస్కూల్), **ఉపన్యాసం:** బి.నరసింహ తేజ (అల్ఫా పాఠశాల), జి.వి.వింధ్య (ప్రభుత్వ ఉన్నత పాఠశాల), సీహెచ్.చందన (అల్ఫా), **క్విజ్:** డి.రిచర్డ్ లెవీ (అరుణోదయ), పి.రుతిక్ (వాసవి), ఎం.నాగచైతన్య (అల్ఫా).. వరుసగా తొలి మూడు స్థానాల్లో నిలిచారు.

పొగాకు బోర్డులో భారీగా బదిలీలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పొగాకుబోర్డులో భారీగా బదిలీలు జరిగాయి. ఈ మేరకు బోర్డు కార్యదర్శి వివి వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బోర్డు ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి ఎస్.రామారావును గుంటూరులోని ప్రధాన కార్యాలయానికి బదిలీ చేయగా, రాజమహేంద్రవరం ఆర్.ఎం.జీవిరెడ్డి ప్రసాద్‌ను ఒంగోలుకు నియమించారు. వేలం కేంద్రాల నిర్వహణాధికారుల్లో జి.సునీల్ (కొండపి), కేవీ.రామకృష్ణ (వెల్లంపల్లి)ను కర్ణాటకకు బదిలీ చేశారు. సత్యశ్రీనివాస్ (ఆర్.ఎం.కార్యాలయం), గిరి రాజ్‌కుమార్ (పొదిలి)లను గుంటూరు ప్రధాన కార్యాలయానికి మార్చారు. రాజాగోపాల్ (కందుకూరు-27)ను రాజమహేంద్రవరం, ఆర్ఎంవో.శివకుమార్ (కందుకూరు-26)ను కొయ్యలగూడెం, ఆబ్జారి శ్రీనివాసరావు (టంగుటూరు)ను జంగారెడ్డిగూడెం-2, కర్ణాటక నుంచి సిద్ధరామ డొంగేను టంగుటూరు, శంకరరావు (గుంటూరు)ను కొండపికి, పి.హేమస్మితను దేవరపల్లి నుంచి వెల్లంపల్లికి, టి.రామ్మోహన్ సూరి గోపాలపురం నుంచి పొదిలికి, బి.చంద్రశేఖర్ (కందుకూరు-2) నుంచి కందుకూరు-1, హెచ్‌బి.విజయకుమార్ (హెచ్‌డీ కోట)ను కందుకూరు-2కు బదిలీ చేశారు.

అతివలే రథసారథులు

☛ పాల సేకరణతో ఏటా రూ.7 కోట్ల ఆదాయం

వ్యవసాయంలో అనుకున్న దిగుబడులు రాకపోవడం.. ప్రతికూల పరిస్థితులు వెంటాడుతుండటంతో రైతులు ప్రత్యామ్నాయంగా పశుపోషణ వైపు అడుగులు వేశారు. లాభసాటిగా మారిన పాల సేకరణతో ఆర్థికంగా కీలకపాత్ర పోషిస్తూ కుటుంబానికి చుక్కానిలా నిలుస్తున్నారు. జిల్లాలో అధిక పాల ఉత్పత్తి చేసే గ్రామాల్లో ఒకటైన రాజంపల్లిలో వారిది కీలకపాత్ర. అక్కడి నారీలోకం విజయ ప్రస్థానంపై కథనం.

-న్యూస్‌టుడే, దర్శి, అద్దంకి

దర్శి మండలంలోని రాజంపల్లిలో దాదాపు 350 రైతు కుటుంబాలు పశు పోషణతో ఉపాధి పొందుతున్నాయి. గ్రామంలో దాదాపు 1,200 నుంచి 1,500 వరకు గేదెలున్నాయి. అక్కడి ఏడు పాల కేంద్రాల ద్వారా రోజుకు 2.5 వేల లీటర్ల పాలు సేకరిస్తున్నారు. కొన్ని కుటుంబాల వారు 15 నుంచి 30 వరకు పశువులను పోషిస్తున్నారు. ఈ క్రమంలో ఏడాదికి 9 లక్షల లీటర్ల పాలు సరఫరా చేసి ఏడాదికి రూ.7 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.

ప్రతి దశలోనూ వారే..

పశుపోషణ కొంత కష్టసాధ్యమైనా మహిళామణులే ముందుండి నడిపిస్తున్నారు. నిత్యం పశుగ్రాసం అందించటం మొదలు, పాలు పితకటం, కేంద్రాలకు తరలించటంలో వారే ప్రధానపాత్ర పోషిస్తున్నారు. కొందరు స్వయంగా రిక్షాపై పశుగ్రాసాన్ని తీసుకొస్తున్నారు. పాల ఉత్పత్తి కారణంగా ఆదాయం పెరగడంతో పిల్లలను ఉన్నత చదువులు చదివించుకుంటున్నారు. వ్యవసాయ పెట్టుబడికి కూడా ఇదే మూలధనంగా ఉపయోగించుకుంటున్నారు. [illegible] కుటుంబ సభ్యులు అందరూ దీనిలో భాగస్వామ్యం వహించటంతో పని తేలికై నిరవధిక ఆదాయం పొందుతున్నారు. వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకుని నష్టాలను తగ్గించుకుంటున్నారు. పశువైద్యులు వచ్చి అవసరమైన వైద్యం అందించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నామని మహిళా రైతులు ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు.

కేంద్రంలో పాలు పోస్తున్న రాజంపల్లికి చెందిన రమణమ్మ

నాణ్యత ఉంటేనే పొగాకుకు గిట్టుబాటు ధర

పొగాకులో తెగుళ్లను పరిశీలిస్తున్న బోర్డు ఈడీ విశ్వశ్రీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పొగాకు పంటలో నాణ్యమైన గ్రేడింగ్ ద్వారా మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభిస్తుందని బోర్డు ఈడీ బి. విశ్వశ్రీ సూచించారు. ఒంగోలు మండలం త్రోవగుంటలో పొగాకు తోటను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట దిగుబడుల గురించి రైతులతో మాట్లాడారు. పేనుబంక, మల్లె తెగులు ఉన్నట్లు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. తెగుళ్ల నివారణకు పురుగు మందును నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అందుకు అవసరమైన సలహాల కోసం వేలం కేంద్రం అధికారులను సంప్రదించాలన్నారు. క్యూరింగ్, గ్రేడింగ్ సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి ఎస్.రామారావు, ఒంగోలు-2 వేలం కేంద్రం నిర్వహణాధికారి తులసి పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలని వినతి

జేసీ కల్పనాకుమారికి మొక్క అందజేస్తున్న వీఆర్వోల సంఘం నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో ఇతర శాఖలకు సంబంధించిన సర్వేల ద్వారా వీఆర్వోలపై పనిభారం ఎక్కువగా ఉంటుందని ఆ సంఘం నాయకులు సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారికి విన్నవించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో శుక్రవారం జిల్లా వీఆర్వోల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. వెబ్‌ల్యాండ్‌లో 'ఇతరులు'గా నమోదైన భూమి యజమానులను విచారించి ధ్రువీకరించడం, హక్కుదారుల పేర్లను ఆన్‌లైన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి, నాయకులు ఎం.సురేష్, ఎస్.కె.దాని, జయలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

షాట్‌పుట్‌లో వెన్నూరు విద్యార్థి ప్రతిభ

షాట్ పుట్ విసురుతున్న ప్రసన్న కుమార్

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి మండలం వెన్నూరు గ్రామానికి చెందిన వెలిది శ్రీమారుతి ప్రసన్నకుమార్.. దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పెషల్ ఒలింపిక్స్ భారత్ ఛాంపియన్‌షిప్‌లో షాట్‌పుట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ప్రస్తుతం అతడు కనుమళ్లలోని ఓ కళాశాలలో వెల్డర్ కోర్సు చదువుతున్నాడు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదివే సమయంలో క్రీడలపై శ్రీమారుతి ప్రసన్నకుమార్ చూపుతున్న ఆసక్తిని గమనించిన.. పాఠశాల ఉపాధ్యాయుడు కోనూరి హనుమంతరావు ప్రోత్సహించారు. దీంతో 2025 ఏప్రిల్‌లో ఏలూరు జిల్లా తోటపల్లిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీమారుతి ప్రసన్నకుమార్ పాల్గొని 200 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దిల్లీలో గురువారం నిర్వహించిన షాట్‌పుట్ పోటీల్లో రాణించి బంగారు పతకం అందుకున్నాడని అతడి తల్లిదండ్రులు వి.వెంకటేశ్వర్లు, కళ్యాణి తెలిపారు. దీంతో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భారీ లారీ.. రోడ్డు మధ్యలో ఆగి!

లారీని పక్కకు తీయిస్తున్న ఎస్సైలు అజయ్‌బాబు, కృష్ణయ్య

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎండ్లూరుడొంక వద్దనున్న కల్వర్టుపై పెద్ద లారీ ఒకటి ఇరుక్కుపోయింది. పెద్ద మిషనరీతో కంటైనర్ ఒకటి చెన్నై నుంచి బళ్లారికి వెళ్తుంది. ఎండ్లూరు డొంక వద్ద తాత్కాలికంగా వేసిన కల్వర్ట్ వద్ద కంటైనర్ కింది భాగం రోడ్డుకు తాకడంతో వాహనం అక్కడికక్కడే నిలిచిపోయింది. రోడ్డు మొత్తం సగం లారీ ఉండటంతో రెండు వైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉదయం రెండు గంటలకు పైగా ట్రాఫిక్ చిక్కు ఏర్పడింది. సంతనూతలపాడు, చీమకుర్తి ఎస్సైలు అజయ్ బాబు, కృష్ణయ్యలు సంఘటనా స్థలానికి చేరుకుని రోడ్డు మధ్యలో నిలిచిన భారీ వాహనాన్ని పక్కకు లాగించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

నేడు, రేపు బాలోత్సవాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో శని, ఆదివారాల్లో ప్రకాశం బాలోత్సవాలు జరపడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ, సభ్యులు వివరాలు తెలియజేశారు. బాలోత్సవ తృతీయ పిల్లల పండుగను అపురూపంగా నిర్వహించేందుకు సిద్ధం చేశామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలతో తొలిరోజు ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ రాజాబాబు, డీఈవో రేణుక, నగర మేయర్ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతున్నారు. దేశభక్తి, రాజ్యాంగం పట్ల అవగాహన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతోపాటు అకడమిక్, సాంస్కృతిక అంశాల్లో పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడమే ఈ వేడుకల లక్ష్యమన్నారు. వ్యాసరచన, వక్తృత్వం, కథారచన, సైన్స్ మోడల్స్, ఆటలు, గీతాలాపన, జానపద నృత్యాలు, కోలాటం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, 200 పాఠశాలల నుంచి 3,500 మంది విద్యార్థులు పాల్గొంటారని అంచనా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

లైంగిక వాంఛ తీర్చలేదని హత్య

గోగినేనివారిపాలెం కేసును ఛేదించిన పోలీసులు

పొదిలి, న్యూస్‌టుడే: లైంగిక వాంఛ తీర్చలేదన్న కోపంతో ఓ మహిళ మెడకు ప్లాస్టిక్ తాడు బిగించి హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పొదిలి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సీఐ ఎం.రాజేష్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.. పొదిలి మండలం గోగినేనివారి పాలెం గ్రామానికి చెందిన మేడబలిమి ఏడుకొండలుకు గ్రామంలో కొంతమంది మహిళలతో అక్రమ సంబంధం ఉన్నట్లు బుల్లెమ్మ ఏడుకొండలు భార్యకు చెప్పింది. దీంతో ఏడుకొండలు భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి నిందితుడు బుల్లెమ్మపై పగ పెంచుకున్నాడు. నాలుగు నెలల క్రితం బుల్లెమ్మ భర్త మల్లికార్జునరావు అనారోగ్యంతో మరణించాడు. అప్పటినుంచి ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. ఇదే అవకాశంగా డిసెంబర్ 18వ తేదీ రాత్రి బుల్లెమ్మపై పగ తీర్చుకునేందుకు లైంగిక కోరిక తీర్చాలని ఇంట్లోకి వెళ్లాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. విషయం బయటకు తెలిస్తే పరువుపోతుందని ఏడుకొండలు అక్కడే ఉన్న ప్లాస్టిక్ తాడుతో బుల్లెమ్మ మెడకు చుట్టి హత్య చేసి పారిపోయాడు. అప్పుడు పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేశారు. అప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా జాగ్రత్త పడ్డాడు. ఎప్పటికైనా పోలీసుల నుంచి తప్పించుకోలేనని భావించిన నిందితుడు శుక్రవారం గ్రామ వీఆర్వో కిలారి సుబ్బారావు ఎదుట నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ కేసులో ప్రతిభ కనపర్చిన పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ షాకీర్, కానిస్టేబుల్ కోటేశ్వరరావులను డీఎస్పీ అభినందించారు. కానిస్టేబుళ్లకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

వివరాలు వెల్లడిస్తున్న కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
2వ లైన్, భాగ్య నగర్, ఒంగోలు-523001,
☎ 08592-280410, 8332997013

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9 నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 24.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 24.02.2026, ఉ॥ 11.30 గం.ల నుండి మ॥ 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 23.02.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, కలుజువ్వలపాడు బ్రాంచ్ (13689), ఫోన్: 94409 05274, 83329 97013

1. ఋణగ్రహీత: శ్రీ బండారు వెంకట నారాయణ, తండ్రి: శ్రీ సుబ్బయ్య, శ్రీమతి బండారు రమాదేవి, భర్త: శ్రీ బండారు వెంకట నారాయణ, హామీదారు : శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న, తండ్రి: శ్రీ పెద్దన్న.
మొత్తం బకాయి : తేది.14.01.2026 నాటికి రూ.25,96,697/- + తేది.15.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, పొదిలి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం మండలం, రాయవరం గ్రామం, రాయవరం పంచాయితీ, రైల్వే స్టేషన్ రోడ్డు, దుర్గమ్మ కాలనీ, రామాలయం దగ్గర, సర్వే నెం.77/4 నందు 451.00 చ॥గ॥ స్థలం మరియు అందులోని అసంపూర్తిగా నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: రైల్వే స్టేషన్ రోడ్డు, దక్షిణం: తమ్మిశెట్టి పెద్దన్న గారి స్థలం & గోగులదిన్నె రస్తా, పడమర: రస్తా, ఉత్తరం: కుంచల వెంకటయ్య & తమ్మిశెట్టి వెంకట రత్నం గార్ల స్థలం.
రిజర్వు ధర: రూ. 54,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 5,40,000/-

కెనరా బ్యాంక్, మార్కాపూర్ బ్రాంచ్ (13667), ప్రకాశం జిల్లా. ఫోన్: 94409 05281

2. ఋణగ్రహీత(లు): M/s గిరిజ స్లేట్ స్టోన్, ప్రొప్రయిటర్ : శ్రీ బండారు వెంకట నారాయణ, హామీదారు : శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న, తండ్రి : శ్రీ పెద్దన్న
మొత్తం బకాయి : తేది.31.12.2025 నాటికి రూ.16,05,831/- + తేది.01.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం ఎస్ఆర్ఒ, మున్సిపల్ పరిధి మరియు టౌన్, మార్కాపురం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎస్.నెం. 1204 మరియు 1205, ప్లాట్ నెం. 21 సగభాగం, డోర్ నెం. 1/346B, (మార్కాపురం, ఎస్ఆర్ఒ రిజిస్టర్డు సేల్‌డీడ్ తేది 16/03/2015 డాక్యుమెంట్ నెం.2132/2015) బండారు వెంకట నారాయణ, తండ్రి: సుబ్బయ్య పేరుసగల మొత్తం 707.92 చ॥గ॥ ఇండస్ట్రియల్ స్థలం మరియు అందులోని జిఐ షీట్ రూఫింగ్ షెడ్. హద్దులు: ఉత్తరం: రోడ్డు నెం.3, దక్షిణం: రావి భాషాపతి రెడ్డి స్థలం, తూర్పు: రోడ్డు నెం.2, పడమర: కనమర్లపూడి రాజశేఖర్ మరియు ప్లాట్ నెం. 21 భాగం.
రిజర్వు ధర: రూ. 30,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,00,000/-

కెనరా బ్యాంక్, కురిచేడు బ్రాంచ్ (13665), ప్రకాశం జిల్లా. ఫోన్: 89193 90313 & 94409 05279

3. మరణించిన ఋణగ్రహీత శ్రీ కంభంపాటి నాగేశ్వర రావు, తండ్రి : శ్రీ నాగయ్య యొక్క చట్టరీత్యా వారసులు : శ్రీమతి కంభంపాటి రాణి, భర్త : లేటు శ్రీకంభంపాటి నాగేశ్వర రావు. మరణించిన హామీదారు యొక్క చట్టరీత్యా వారసులు : శ్రీమతి కంభంపాటి నాగమణి, భర్త : లేటు శ్రీ దేవిడ్ కంభంపాటి
మొత్తం బకాయి : తేది.19.01.2026 నాటికి రూ.9,82,213/- + తేది.20.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ నాగయ్య పేరునగల ఆస్తి: ప్రకాశం జిల్లా, మార్కాపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్ జిల్లా, కురిచేడు మండలం, సర్వే నెం.178/2, డి.నెం. 5-113 నందు 76 చ॥గ॥ స్థలం మరియు అందులోని బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: లక్కెపోగు జాన్ స్థలం, దక్షిణం: లోనికి వెలుపలకు వెళ్లేరోడ్డు, పడమర: కోలా రత్నం ఇల్లు, ఉత్తరం: కంభంపాటి జాన్ స్థలం.
రిజర్వు ధర: రూ. 6,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 65,000/-

4. ఋణగ్రహీత : శ్రీ మేకల చౌడయ్య, తండ్రి: వెంకటేశ్వర్లు మరియు హామీదారు: శ్రీ కట్రాజు నాగరాజు, తండ్రి: అంకయ్య
మొత్తం బకాయి : తేది.19.01.2026 నాటికి రూ.9,44,759/- + తేది.20.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
పకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్-జిల్లా, కురిచేడు మండలం, నమశివాయపురం గ్రామపంచాయతీ ఏరియా, నమశివాయపురం గ్రామం, సర్వే నెం. 309/3 నందు మొత్తం ఎ. 0.80 సెంట్లులో ఎ. 0.73.87 సెంట్లు ఖాళీ స్థలం మరియు 384 చ॥గ॥లో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్. ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు: కాట్రాజు చిన వెంగయ్య యొక్క భూమి, దక్షిణం: పెద్దవరం నుండి కురిచేడు రోడ్డు, పడమర: మేకల వీరయ్య కుమారుల యొక్క భూమి, ఉత్తరం: కాట్రాజు నాగరాజు. (దర్శి ఎస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 5264/2010 తేది 28/07/2010 గల ఆస్తి).
రిజర్వు ధర: రూ. 19,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,95,000/-

కెనరా బ్యాంక్, సంతనూతలపాడు బ్రాంచ్ (13662), ప్రకాశం జిల్లా. ఫోన్: 89193 90313

5. ఋణగ్రహీత: మెస్సర్స్ వి.ఎస్.ఎస్.కె. ఇండస్ట్రీస్, ప్రొప్రయిట్రిక్స్: శ్రీమతి పి. ధనలక్ష్మి, భర్త: రామకృష్ణారెడ్డి మరియు హామీదారులు : 1) శ్రీ పి రామకృష్ణారెడ్డి, తండ్రి : పి. నాగి రెడ్డి మరియు 2) శ్రీ కాజా వెంకటరెడ్డి, తండ్రి : వెంకటేశ్వర రెడ్డి
మొత్తం బకాయి : తేది.31.12.2025 నాటికి రూ.45,64,220/- + తేది. 01.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ఐటమ్ నెం-1: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పిడతలగుడిపాడు గ్రామం, సర్వే నెం. 264/8 నందు ఎ. 0.98 సెంట్లలోనున్న ఎ. 0.05 సెంట్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, దక్షిణం: కాజా అయ్యప్ప రెడ్డి భూమి, పడమర: మల్లవరపు వెంకట సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం: బోదపాలెం డొంక.
ఐటమ్ నెం-2: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పిడతలగుడిపాడు గ్రామం, సర్వే నెం. 264/4ఎ నందు ఎ. 0.02 సెంట్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, దక్షిణం: లంకపోతు బసవమ్మ భూమి, పడమర: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, ఉత్తరం: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి.
రెండు ప్లాట్లు కలిపి మొత్తం ఒకే ప్లాటుగా మరియు అందులో నిర్మించిన ఎసిసి షీట్ రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క భూమి, దక్షిణం: కాజ అయ్యప్ప రెడ్డి & లంకపోతు బసవమ్మ యొక్క ఆస్తి, పడమర: మల్లవరపు వెంకట సుబ్బారెడ్డి & తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం: బోదపాలెం డొంక/రోడ్డు & తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క భూమి.
రిజర్వు ధర: రూ. 9,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 90,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08592-280410, 8332997013.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 31.01.2026, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య

ముండ్లమూరు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో రైతు విష రసాయనం తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దఉల్లగల్లు గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్సై వెంకటేశ్వర రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మోతుకూరి సుబ్బారావు (47), భార్య సుభాషిణి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి వారు మళ్లీ గొడవ పడ్డారు. శుక్రవారం ఉదయం వరి చేనుకు మందు పిచికారీ చేసేందుకు దంపతులతో పాటు సహాయకుడు శ్రీను పొలం వెళ్లారు. మనస్తాపానికి గురైన సుబ్బారావు ఒక్కసారే పురుగుల మందు తాగడంతో అతన్ని ఆటోలో దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలిస్తుండగా, మార్గమధ్యలో మృతిచెందారు. మృతదేహాన్ని ఎస్సై కమలాకర్ పరిశీలించారు. ఏఎస్సై వెంకటేశ్వరరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ అభయాంజనేయస్వామి విగ్రహం సమీపంలో గురువారం పోలీసులు ఓ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే వివరాలేమీ లభ్యంకాకపోవడంతో మృతుని చిత్రాన్ని రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్లకు పంపారు. ఆర్టీసీ బస్సులపై గోడపత్రం అతికించారు. ఆచూకీ తెలిసిన వారు వెంటనే అద్దంకి పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ సుబ్బరాజు కోరారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.ల్లో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 133, రిటైల్ లైవ్ - 160, చికెన్ విత్ స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్- 264

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మోటారు సైకిళ్ల దొంగతనం చేసినట్లు నమోదైన కేసులో నిందితుడు బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలేనికి చెందిన ఉయ్యూరు మణికంఠకు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు శుక్రవారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. మణికంఠ కొత్తపట్నం మండలం అల్లూరులో 2025 జనవరి 1న ఇంటి ముందు నిలిపి ఉంచిన పి.రామకృష్ణారెడ్డి మోటారు సైకిల్‌ను చోరీ చేశాడు. జులై 31న అదే గ్రామంలో కె.వెంకటనారాయణ ద్విచక్ర వాహనాన్ని అపహరించాడు. నిందితుడి వద్ద చోరీ సొత్తు గుర్తించిన చీరాల పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. చీరాల పోలీసుల సమాచారం మేరకు. . కొత్తపట్నం పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి నిందితుడిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువైనందున ఏడాది జైలు శిక్ష విధించారు.

ఎట్టకేలకు ఎల్ఐసీ డీవోపై కేసు నమోదు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు ఎల్ఐసీ కార్యాలయ పరిధిలో ఏజెంటుగా ఉన్నప్పుడు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి.. బీమా నగదు స్వాహా చేసిన.. ప్రస్తుత మార్కాపురం కార్యాలయ డీవో పూజల శ్రీనివాసులుపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. శ్రీనివాసులు తన బంధువులను నామినీలుగా చేర్చి.. కొందరి పేరిట పాలసీలు కట్టాడు. మూడేళ్ల తరువాత పాలసీదారులు మృతిచెందినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, బీమా సొమ్మును తొలుత నామినీల ఖాతాల్లో జమచేయించి.. అనంతరం వారి నుంచి తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. అయితే పాలసీదారులుగా ఉన్న వారి పేరిట ఇతర పాలసీలు కూడా ఉండటం.. ఎల్ఐసీలో కొత్త సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టి అన్నింటిని ఆన్‌లైన్ చేస్తుండటంతో నకిలీ పాలసీల వ్యవహారం బయటపడింది. దీనిపై 10 రోజుల క్రితం శ్రీనివాసులును ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అనంతరం విచారణ చేయగా.. మొత్తం నాలుగు పాలసీల్లో అవకతవకలకు పాల్పడి రూ. 6.83 లక్షల మోసానికి పాల్పడినట్లు గుర్తించారు. ఆ మేరకు కందుకూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగరాజు తెలిపారు.

ప్రార్థనా మందిరంపై దాడిచేసిన వారిపై..

రామ్‌నగర్(అద్దంకి): అద్దంకి రామ్‌నగర్‌లోని ఓ ప్రార్థనా మందిరంపై దాడి చేసి, ఫర్నీచర్ అపహరించిన సంఘటనపై కేసు నమోదైంది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. సీఐ సుబ్బరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జె.పంగులూరు మండలం భగవాన్‌రాజుపాలేనికి చెందిన ఓ వ్యక్తి రెండు దశాబ్దాల క్రితం అద్దంకి రామ్‌నగర్ సమీపంలో ఓ ప్రార్థనామందిరం నిర్మించారు. ప్రతిరోజూ అక్కడ ప్రార్థనలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి పట్టణానికి చెందిన మరో వ్యక్తి 15 మందితో వచ్చి ప్రార్థనా మందిరాన్ని ధ్వంసం చేసి అందులోని ఖరీదైన వస్తువులు అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

అదుపు తప్పి కారు బోల్తా

మద్దిపాడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి వేగంగా వెళ్తున్న కారు జాతీయ రహదారి డివైడర్‌పై బోల్తా పడిన సంఘటన మద్దిపాడు మండల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు నుంచి అద్దంకి వైపు వేగంగా ఈ కారు వెళ్తుంది. సీతారామపురం కొష్టాల్ వద్దకు రాగానే అడ్డుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి డివైడర్ పైకి ఎక్కి విద్యుత్తు స్తంభాలను ఢీకొట్టి బోల్తా పడింది. స్థానికులు కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను బయటకు తీశారు. వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కారును హైవే జేసీబీతో బయటకు తీశారు. విరిగిపోయిన రెండు స్తంభాలను హైవే అధికారులు తొలగింపజేసి మరమ్మతులు చేపట్టారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై కొంత సమయం ట్రాఫిక్ నిలిచిపోగా.. పోలీసులు పునరుద్ధరించారు.

ప్రమాదానికి గురైన కారు, విరిగిపోయిన విద్యుత్తు స్తంభం

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

WANTED

We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617

HEALTH & CARE

ఆఫర్:- ఆయుర్వేదిక్ ద్వారా బరువు, పొట్ట, లావు తగ్గించుకొండి కీళ్ల నొప్పులు, డయబెటిస్ రివర్సల్ Dr.RK శర్మ వాట్సాప్ కన్సల్టేషన్, కొరియర్ స్పాట్‌బుక్. 7993522774

REAL ESTATE

HOUSE FOR SALE

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

PLOT FOR SALE

కర్నూల్‌రోడ్ SSN కాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్ ఫేస్ వె॥100x పొ॥240, 334 గదుల స్థలం అమ్మబడును. 1గది 95,000/- సంప్ర: 88979 87799.

కర్నూల్‌రోడ్ SSNకాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్‌ఫేస్ వె॥104xపొ॥215 కొలతలుగల తూర్పు మరియు, దక్షిణంరోడ్‌గల 311గదుల స్థలం అమ్మబడును. 1గది 1,25,000/- ✆ 88979 87799.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే దానకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

JOBS

Lakshmi Spares Corporation, Vijayawada. Authorised Dealer for Atlas C pco Air Compressors. Wanted:Service Engineers Qul:B.Tech/Diploma Location:Krishna,Guntur&Prakasam Districts. Note: Complete field work please send your resumes to Mail ID:hr.lakshmispares@gmail.com 90325 74443

ఒంగోలు ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ హాస్పిటల్‌లో పని చేయుటకు బ్యూటీషన్ కావలెను (అనుభవంగల వారికి ప్రాధాన్యత) ✆ 98667 00420, 92939 49335.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ JL'S కావలెను. అర్హత: M.Sc ఆకర్షణీయమైన జీతం. ✆ 87121 64111

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు:22 సం॥లు నుండి 40సం॥లవరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/w 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

విద్యుత్తు బిల్లు భారం తగ్గించిన ఘనత కూటమిదే

కొమరోలులో శిలాఫలకం ఆవిష్కరిస్తున్న మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి

కొమరోలు గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు ఛార్జీల భారం తగ్గించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. కొమరోలు మండలం కసినేపల్లెలో రూ.4 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వం ట్రూ అప్ పేరిట విద్యుత్తు వినియోగదారులపై రూ.30 వేల కోట్ల భారం మోపితే... కూటమి ప్రభుత్వం ట్రూడౌన్ పేరుతో యూనిట్‌కు 13 పైసలు తగ్గించిందని చెప్పారు. మరింత ప్రయోజనం చేకూరేలా రూ.1.30 తగ్గించేందుకు చర్యలు తీసుకొంటోందని వివరించారు. గిద్దలూరులో ట్రాన్స్‌కో డివిజనల్ కేంద్రం, బయోగ్యాస్ ప్లాంటు, ఉప కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మంత్రిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ పి.రాజాబాబు, సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ట్రాన్స్‌కో ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఈఈలు పి.నాగేశ్వరరావు, ఎం.నాగేశ్వరరావు, డీఈఈ శేషగిరిరావు, ఏఈ శ్రీనివాసరావు, కొమరోలు సహకార సంఘ అధ్యక్షుడు ముత్తుముల సంజీవరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు బోనేని వెంకటేశ్వర్లు, తెదేపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.

▶ **అభివృద్ధి పనుల ప్రారంభం:** కంభం: తురిమెళ్లలో రూ.50 లక్షలు, ఎల్.కోటలో రూ.5 కోట్లతో నిర్మించిన రహదారులను మంత్రి గొట్టిపాటి, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రారంభించారు. నర్సిరెడ్డిపల్లి రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఎల్.కోటలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, సర్పంచి మాదా సుభద్ర, మాజీ సర్పంచి నారిశెట్టి వీరమ్మ పాల్గొన్నారు. ▶ **రాచర్ల:** అనుములపల్లి బస్టాండ్ నుంచి గౌతవరం వరకు రూ.73 లక్షలతో నిర్మించనున్న రహదారి పనులకు భూమి పూజ చేశారు. రంగనాయకులు, తహసీల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

సరఫరా నాణ్యత మెరుగుకు చర్యలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: విద్యుత్తు ఉప కేంద్రాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని ఆ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గిద్దలూరులోని 132/33 కేవీఏ ఉప కేంద్రాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. నిర్వహణ పరమైన అంశాలపై అధికారులతో చర్చించారు. శ్రీశైలం జల విద్యుత్తు ప్లాంట్ నుంచి సరఫరా నిలిస్తే అంధకారంలో ఉండాల్సి వస్తోందని... ప్రత్యామ్నాయంగా కడప థర్మల్ ప్లాంట్ నుంచి విద్యుత్తు తీసుకునేలా కొమరోలు మండలం అల్లినగరంలో 220 కేవీఏ ఉప కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మంత్రిని కోరారు. రైతులకు నిరంతర విద్యుత్తు సరఫరా వీలుగా అదనంగా ఉప కేంద్రాలు మంజూరు చేయాలని, గిద్దలూరు, కంభం, బేస్తవారపేటలో అదనపు పరివర్తకాలు ఏర్పాటు చేయాలని విన్నవించారు. 220కేవీఏ ఉప కేంద్రం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపాలని అధికారులకు మంత్రి సూచించారు. కలెక్టర్ పి.రాజాబాబు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

సమష్టి కృషితోనే సంపూర్ణ అక్షరాస్యత

పి.సి.పల్లి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో జీవీ.కృష్ణారావు కోరారు. ఈ మేరకు ఏపీఎం, ఏపీవో, ఎంఈవోలు, పంచాయతీ కార్యదర్శులతో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో నిరక్షరాస్యులను గుర్తించి, వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు వెంటనే అక్షర కేంద్రాలను ప్రారంభించాలని పేర్కొన్నారు. అధికారులు సమన్వయంతో పర్యవేక్షించి అక్షరాస్యతా శాతం పెంచేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం అభ్యాసకులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను అధికారులకు అందజేశారు. ఏపీఎం సత్యానందం, ఏపీవో చినకొండయ్య, ఎంఈవోలు సంజీవ్, శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

యాప్ ద్వారానే పన్ను వసూళ్లు

దస్త్రాలను పరిశీలిస్తున్న డివిజనల్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరెడ్డి

సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో పన్ను వసూళ్లను వంద శాతం పూర్తిచేయాలని కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. చింతపూడి సచివాలయాన్ని శుక్రవారం తనిఖీ చేశారు. స్వర్ణ పంచాయతీ యాప్ ద్వారా మాత్రమే పన్నులు వసూలు చేయాలన్నారు. తడి, పొడి, హానికారక చెత్తను వేర్వేరుగా హరితరాయబారులకు అందజేసేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. ఐవీఆర్ఎస్ కాల్స్‌పై సీఆర్పీల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. వినియోగంలో లేని చెత్త సంపద కేంద్రాన్ని వెంటనే అందుబాటులోకి తెచ్చి వర్మీ కంపోస్టు తయారీకి చర్యలు తీసుకోవాలని పంచాయతీ అభివృద్ధి అధికారిని ఆదేశించారు. ఏకీకృత కుటుంబ సర్వే, అక్షర ఆంధ్ర సర్వే పురోగతిపై సమీక్షించారు. అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

అభివృద్ధి పనులపై సమీక్ష

పామూరు, న్యూస్‌టుడే: పామూరు మేజర్ పంచాయతీలో చేపడుతున్న వివిధ పనుల పురోగతిని డివిజనల్ అభివృద్ధి అధికారి కె.శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఇంటింటి చెత్త సేకరణ, ఐవీఆర్ఎస్ కాల్స్, కుటుంబ సర్వేకు సంబంధించి పలు సూచనలు చేశారు. ఈనెల 15లోగా వంద శాతం పన్నులు వసూలు చేయాలని పేర్కొన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: **బేస్తవారపేట:** జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల వద్ద వ్యర్థాలు పేరుకుపోవడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బంది పడుతున్నారు. – ఉపాధ్యాయులు, స్థానికులు

✓: సిబ్బందిని పంపి చెత్త తొలగిస్తాం. సమస్య లేకుండా అక్కడ చెత్త కుండీ ఏర్పాటు చేస్తాం. – రామిరెడ్డి, పంచాయతీ అభివృద్ధి అధికారి

?: **అర్ధవీడు:** బొమ్మిలింగం చెంచుకాలనీలో చేతిపంపు పనిచేయక ఇబ్బంది పడుతున్నాం. – లింగన్న

✓: మరమ్మతులు చేయించి... అందుబాటులోకి తెస్తాం. – కాశీంపీరా, ఎంపీడీవో

?: **అర్ధవీడు:** యాచవరం జడ్పీ ఉన్నత పాఠశాల సమీపంలో రహదారిపైనే వ్యర్థాలు పడేస్తున్నారు. రాకపోకలకు సమస్యగా ఉంది. – నాగయ్య

✓: ఆ ప్రాంతంలో పారిశుద్ధ్య పనులు చేపట్టి సమస్య లేకుండా చూస్తాం. – నరేష్, పంచాయతీ కార్యదర్శి

?: **కంభం:** అర్బన్ కాలనీలో పలు చోట్ల రహదారిపై మట్టికుప్పలు పేరుకుపోయి రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. – నారాయణ

✓: మట్టి కుప్పలు తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. – నరసింహ, పంచాయతీ కార్యదర్శి

గిద్దలూరు గొంతు ఎండకుండా!

▶ రూ.182 కోట్ల ఏఐఐబీ పథకానికి మోక్షం   త్వరలో ప్రారంభం కానున్న పనులు

న్యూస్‌టుడే - గిద్దలూరు పట్టణం

గిద్దలూరు వాసుల కన్నీటి సమస్య శాశ్వత పరిష్కారానికి అప్పటి తెదేపా ప్రభుత్వం చేపట్టిన సమగ్ర రక్షిత పథకం పనులు... వైకాపా సర్కారు నిర్లక్ష్యంతో నిలిచిపోయాయి. తాజాగా కూటమి ప్రభుత్వం చొరవ చూపి నిధులు మంజూరు చేయడంతో పట్టణవాసుల కలల ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కనుంది.

గత వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పంపింగ్ స్టేషన్ నిర్మాణం

పెరిగిన అంచనాల మేరకు...

వేసవి వచ్చిందంటే గిద్దలూరులో తాగు నీటి కష్టాలు వర్ణనాతీతం. సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వం ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు (ఏఐఐబీ) నిధులు రూ.89.24 కోట్లు మంజూరు చేసింది. కొంతమేర పనులు పూర్తయ్యాయి. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కారు బిల్లులు చెల్లించకుండా నిర్లక్ష్యం చేయడంతో పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి సమస్యను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లడంతో... పథకం పనుల పునఃప్రారంభానికి పెరిగిన అంచనాల ప్రకారం రూ.182 కోట్లు మంజూరు చేశారు. టెండర్ ప్రక్రియ పూర్తికావడంతో త్వరలో పనులు ప్రారంభం కానున్నాయి.

గొట్టిపడియ నుంచి జలాలు చేరుకునేందుకు కొంత సమయం పట్టే అవకాశం ఉన్నందున... అప్పటి వరకు ఇబ్బంది లేకుండా రామన్నకత్తువ నుంచి నీటిని తీసుకోవాలని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి ప్రజా ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. ఆ మేరకు ప్రతిపాదనలు చేశారు. నల్లమల అటవీ ప్రాంతంలో కురిసే వర్షాలు ఇక్కడ పెద్ద మొత్తంలో నీరు చేరుతుండడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు.

చేపట్టనున్న నిర్మాణాలివి...

రానున్న ముప్పై ఏళ్ల జనాభా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పథకం నిర్మించనున్నారు. రోజుకు 90 లక్షల లీటర్ల శుద్ధి జలాలు అందించాలన్నది లక్ష్యం. వెలిగొండ ప్రాజెక్టులో భాగమైన గొట్టిపడియ నుంచి గ్రావిటీ ద్వారా రాచర్ల మండలం అనుములపల్లి వరకు నీటిని తెచ్చి... అక్కడి నుంచి గిద్దలూరులోని పంపింగ్ స్టేషన్‌కు సరఫరా చేస్తారు. రాచర్ల రహదారిలోని సెయింట్ పాల్స్ బీఈడీ కళాశాల వెనుక కొండపై ట్రీట్‌మెంట్‌ప్లాంట్, పంపింగ్ స్టేషన్ నిర్మిస్తారు. ఎస్సీ కాలనీలో, కృష్ణ థియేటర్ వెనుక కొండపై, వివేకానందకాలనీ, పీఆర్‌కాలనీలో ఈఎల్ఎస్ఆర్‌లు, నరసింహస్వామి కొండ ప్రాంతంలో రెండు, కృష్ణ థియేటర్ వెనుక కొండపై జీఎల్ఎస్ఆర్ నిర్మాణం చేపట్టనున్నారు. గత వైకాపా ప్రభుత్వం బిల్లులు చెల్లించక ట్రీట్‌మెంట్‌ప్లాంట్‌తో పాటు పీఆర్‌కాలనీ, వివేకానందకాలనీలో ఈఎల్ఎస్ఆర్ పనులు నిలిచిపోయాయి.

లోక్ అదాలత్ సద్వినియోగంతో ప్రయోజనం

న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న న్యాయమూర్తులు ఓంకార్, భరత్ చంద్ర

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: మార్చి 14న గిద్దలూరు కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులంతా సద్వినియోగం చేసుకునేలా న్యాయవాదులు చొరవ చూపాలని మండల న్యాయసేవాధికార సంస్థ ఛైర్మన్ ఎ.ఓంకార్ సూచించారు. ఈ మేరకు కోర్టు ప్రాంగణంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. రాజీ పడదగిన కేసులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కేసుల రాజీతో ఇరుపక్షాలూ విజయం సాధించినట్లేనని... విలువైన సమయం, డబ్బులు ఆదా అవుతాయన్న విషయం తెలియజేయలన్నారు. గిద్దలూరు అదనపు కోర్టు న్యాయమూర్తి కె.భరత్ చంద్ర, న్యాయవాదుల సంఘం కార్యదర్శి తిరుమల ప్రసాద్, సీనియర్ న్యాయవాదులు వెంకటరామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, వెంకటేశ్వరరావు, మల్లికార్జునరావు పాల్గొన్నారు.

గిద్దలూరు ఆసుపత్రిలో కణితి తొలగింపు శస్త్రచికిత్స

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరులోని ప్రాంతీయ వైద్యశాలలో శుక్రవారం ఉదయం... చల్లా వెంకటరెడ్డి అనే వ్యక్తికి శస్త్రచికిత్స నిర్వహించి మెడపై ప్రమాదకరంగా ఉన్న కణితిని తొలగించారు. బాధితుడు గత ఆరేళ్లుగా కణితితో ఇబ్బంది పడుతూ స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు వచ్చారు. వైద్యశాల పర్యవేక్షకుడు, జనరల్ సర్జన్ డాక్టర్ ఆదాం, డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డి పరీక్షించి శస్త్రచికిత్స అవసరమని గుర్తించారు. ఆ మేరకు వైద్యశాలలోనే విజయవంతంగా ఆపరేషన్ చేసి బాధితుడికి సాంత్వన కల్పించారు.

సర్వీసు క్రమబద్ధీకరణకు వినతి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఒప్పంద విద్యుత్తు కార్మికుల సర్వీసును క్రమబద్ధీకరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వి.రమణ, కార్యదర్శి కట్టా నాగరాజు... గిద్దలూరులో మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కలిసి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. పనికి తగ్గ వేతనం, గతంలో చేసిన ఒప్పందం ప్రకారం ఉద్యోగ విరమణ చేసిన కార్మికులకు రూ.5 లక్షలు అందజేయాలని విన్నవించారు.

▶ **విద్యుత్తు సేవలు మెరుగు పరచాలి:** కంభం: జంగంగుంట్లలో విద్యుత్తు వ్యవస్థ ఆధునికీకరణకు ఆర్‌డీఎస్ఎస్ పథకాన్ని అమలు చేయాలని స్థానిక తెదేపా నాయకుడు కొప్పుల పాపిరెడ్డి మంత్రి గొట్టిపాటికి వినతి పత్రం అందజేశారు. కంభం నుంచి గ్రామానికి తీగలు వెళ్లాలంటే గుంటూరు-గుంతకల్లు రైల్వే మార్గం దాటాల్సి ఉందని... ట్రాక్ దిగువగా తీగలు లాగేందుకు రూ.18 లక్షలు చెల్లించాలని రైల్వే వారు కోరినట్లు తెలిపారు. ▶ కంభం చెరువును పర్యాటకంగా అభివృద్ధి చేయాలని పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు దేవిరెడ్డి నాగేంద్రుడు, రమణ వినతిపత్రం అందజేశారు.

జాగ్రత్తలతోనే సైబర్ నేరాలకు అడ్డుకట్ట

అవగాహన కల్పిస్తున్న సీఐ శ్రీనివాసరావు

పామూరు, న్యూస్‌టుడే: సైబర్ నేరగాళ్ల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని పామూరు సీఐ శ్రీనివాసరావు, ఎస్సై అనూక్ తెలిపారు. వీవోఏలు, పొదుపు సంఘాల మహిళలకు శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు ఖాతా, పిన్ వివరాలు తెలియజేయరాదన్నారు. మోసానికి గురైతే తక్షణం ఎటువంటి చర్యలు తీసుకోవాలన్నది తెలియజేశారు. కొత్త క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. ▶ **హనుమంతునిపాడు:** బాల్య వివాహాల నియంత్రణకు అందరూ కృషి చేయాలని ఎస్సై కె.మాధవరావు పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో పొదుపు మహిళలకు నిర్వహించిన సదస్సులో మాట్లాడారు. నేరగాళ్లు కొత్త పోకడలు అవలంబిస్తున్నందున అప్రమత్తంగా ఉండాలన్నారు. శక్తి యాప్ వినియోగంపై అవగాహన కల్పించారు. ఏపీఎం జీవరత్నం, సిబ్బంది పాల్గొన్నారు.

ఆటో ఢీకొని ద్విచక్ర వాహనదారు దుర్మరణం

పామూరు, న్యూస్‌టుడే: జాతీయ రహదారి-565పై వగ్గంపల్లి సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. ఎస్సై అనూక్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నిమ్మచెట్లపల్లికి చెందిన రాగిపిండి గురునారాయణ (35)... ద్విచక్ర వాహనంపై వగ్గంపల్లి నుంచి స్వగ్రామానికి వస్తున్నారు. ఈ క్రమంలో వెనుకగా వస్తున్న ఆటో బలంగా ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని కనిగిరి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

రాజుపేటలో అగ్ని ప్రమాదం

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: గిద్దలూరు మండలం కంచిపల్లె పంచాయతీ రాజుపేటలో శుక్రవారం సాయంత్రం అగ్ని ప్రమాదం చోటుచేసుకుని... పోతుగంటి ఈశ్వరయ్యకు చెందిన పూరిల్లు దగ్ధమైంది. ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ఒక్కసారిగా విస్తరించడంతో స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు అక్కడకు చేరుకుని మంటలు మరింత విస్తరించకుండా పరిస్థితిని అదుపులోకి తేవడంతో పెద్ద ముప్పు తప్పింది. ఇంటోని సామగ్రి పూర్తిగా కాలిపోవడంతో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. రూ.1.90 లక్షల మేర ఆస్తినష్టం వాటిల్లినట్లు వాపోయారు.

లేబర్ కోడ్‌లతో కార్మికులకు నష్టం

పామూరు, న్యూస్‌టుడే: కార్మిక హక్కులు హరించేలా కేంద్రం తెచ్చిన లేబర్ కోడ్‌లను తక్షణం రద్దు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. పామూరులో శుక్రవారం నిర్వహించిన సంఘం మండల కమిటీ సమావేశంలో మాట్లాడారు. కొత్త చట్టాలు కార్పొరేట్‌శక్తులకు కొమ్ముకాస్తూ... కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిని రద్దు చేసేవరకు పోరు కొనసాగుతుందన్నారు. ఈ మేరకు 12న చేపట్టనున్న దేశవ్యాప్త సమ్మెలో అందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పలు సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిటు జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్

గ్రూప్-2 అభ్యర్థుల విజయం స్ఫూర్తిదాయకం

సదస్సులో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఉగ్ర, వేదికపై అతిథులు, గ్రూప్-2 విజేతలు

కనిగిరి, న్యూస్‌టుడే: చదువుకు పేదరికం అడ్డుకాదని ఎమ్మెల్యే, తెదేపా ఒంగోలు పార్లమెంటరీ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పేర్కొన్నారు. ఇటీవలి గ్రూప్-2 ఫలితాల్లో కనిగిరి నియోజకవర్గం నుంచి విజయం సాధించిన ఇరవై మందికి... కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం రాత్రి ఘనంగా సత్కరించారు. ఉమ్మడి జిల్లాలో కనిగిరి నుంచే అత్యధికంగా ఎంపిక కావడం ఆనందంగా ఉందన్నారు. విజయం సాధించిన వారిలో చాలా మంది కూలీ, వ్యవసాయ కుటుంబాల నుంచి వచ్చిన వారే కావడం... పట్టుదలగా అనుకున్న లక్ష్యాన్ని సాధించడం ఔత్సాహిక అభ్యర్థుల్లో స్ఫూర్తి నింపుతుందన్నారు. కొందరు ఉద్యోగాలు చేస్తున్నా ఉన్నత స్థానాలకు చేరుకోవలన్న తపన గ్రూప్స్‌కు సిద్ధమై విజయం సాధించడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులో కనిగిరి అభివృద్ధికి అందరూ తమవంతు కృషి చేయాలన్నారు. డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, కడప ఆర్డీవో జాన్ ఇర్విన్, ఎంఈవోలు సంజీవి, నారాయణరెడ్డి, శ్రీనివాసరావు, తెదేపా నాయకులు గాయం తిరుపతిరెడ్డి, కొండా కృష్ణారెడ్డి, కత్తులపల్లి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు. విజేతలను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు.

నిరసన తెలుపుతున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

గ్యారేజీ సిబ్బంది తొలగింపు తగదు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి ఆర్టీసీ డిపోలో తొలగించిన గ్యారేజీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కేశవరావు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిపో ప్రాంగణంలో కార్మికులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేళ్లుగా పని చేస్తున్న వారిని తొలగించడం సరికాదన్నారు. వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని... లేదంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు నరేంద్ర, చెన్నారెడ్డి, శాంతాకుమార్, శైలజ, వేణుగోపాల్, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు, పథకాలను పునరుద్ధరించాలని ఆ సంఘం నాయకులు డి.శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ నెల 12న చేపట్టనున్న సార్వత్రిక సమ్మె గోడ పత్రాలను గిద్దలూరు సిటు కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలు అమలు చేయకపోవడంతో ప్రమాద బాధిత కార్మికులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఇప్పటికైనా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. జె.యోహాన్, బి.శేఖర్, ఏ.రఫాయేలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అల్పాహారం పంపిణీ

బేస్తవారపేట, న్యూస్‌టుడే: బేస్తవారపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నారు. వీరికి ఇక్కడ ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన కొత్త వెంకటరమణయ్య శుక్రవారం అల్పాహారం సమకూర్చారు. ప్రధానోపాధ్యాయిని శ్రీదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లింపుపై అవగాహన

బేస్తవారపేట: ఇంటి పన్నును స్వర్ణ గ్రామ పంచాయతీ పోర్టల్, క్యూఆర్ కోడ్ ద్వారా చెల్లించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని డిప్యూటీ ఎంపీడీవో షేక్ జిలానీబాషా పేర్కొన్నారు. మోక్షగుండంలో చేపడుతన్న పన్ను వసూళ్ల ప్రక్రియను శుక్రవారం తనిఖీ చేశారు. పురోగతిని పరిశీలించి పంచాయతీ అభివృద్ధి అధికారి రమేష్, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆన్‌లైన్‌లో ఇంటి పన్ను చెల్లింపు విధానంపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు.

పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

కనిగిరి: కనిగిరి పట్టణంలో పారిశుద్ధ్యం మెరుగుకు నూతనంగా కాలువలు నిర్మిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీధర్ తెలిపారు. 16వ వార్డులో చేపడుతున్న కాలువ పనులకు శుక్రవారం భూమిపూజ చేశారు. పట్టణంలోని ఇరవై వార్డుల్లో రూ.6 కోట్లతో కొత్త నిర్మాణాలు చేపడుతున్నట్లు వివరించారు. శిథిలావస్థకు చేరిన, పూర్తిగా కాలువలు లేని ప్రాంతాలకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. తెదేపా నాయకులు మనోహరరావు, ఫిరోజ్, జక్రయ్య, రవి, తిరుపాలు, శ్రీనివాసులరెడ్డి, రెహ్మాన్, గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి ఊరేగింపు

పురవీధుల్లో ఊరేగుతున్న స్వామివారు

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజున శేష వాహనంపై స్వామి వారిని పురవీధుల్లో ఊరేగించారు. ముందుగా ఉభయదాతలు వాడేల రామకోటేశ్వరరావు కుటుంబ సభ్యులు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

తప్పులు సవరించి రాజముద్రతో పాసుపుస్తకాలు

పట్టాదారు పాసుపుస్తకాలు అందజేస్తున్న ఇన్‌ఛార్జి ఆర్డీవో జాన్సన్, తహసీల్దార్ జయలక్ష్మి

కనిగిరి, న్యూస్‌టుడే: తప్పులకు తావు లేకుండా రాజముద్రతో పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఆర్డీవో ఎస్.జాన్సన్ తెలిపారు. చిన ఇర్లపాడులో శుక్రవారం నిర్వహించిన గ్రామసభలో రైతులకు కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గతంలో ఇచ్చిన వాటిపై ఉన్న వ్యక్తుల చిత్రాలను తొలగించడంతో పాటు రీసర్వే తప్పులను సరిచేసి అధికారిక ముద్రతో కూడిన పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దార్ ఎన్.జయలక్ష్మి మాట్లాడుతూ ప్రస్తుతం ఇస్తున్న పుస్తకాల్లో అన్నీ సక్రమంగానే ఉంటేనే వేలిముద్ర వేయాలన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు కొండా బాలకృష్ణారెడ్డి, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నాగూర్ మీరావలి గంధ మహోత్సవం

జెండా ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

కనిగిరి, న్యూస్‌టుడే: కనిగిరి మండలం చిన ఇర్లపాడులో నాగూర్ మీరావలి 24వ గంధ మహోత్సవాన్ని శుక్రవారం రాత్రి భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కనిగిరితో పాటు పామూరు, పొన్నలూరు, మర్రిపూడి, పొదిలి, సి.ఎస్.పురం, వెలిగండ్ల, పి.సి.పల్లి తదితర మండలాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. నూర్‌బాషా సంఘం సభ్యులు, సికేరా, ఖుర్షీద్, ఎర్రబాషా, చిన్న హుస్సేన్, చిన్న పాచ్చా, షరీఫ్, ఖాశిం తదితరులు జెండాను ఎత్తి పూజాదికాలు నిర్వహించారు. కులమతాలకు అతీతంగా భక్తులు రావడంతో సందడి నెలకొంది.

వెంగపల్లిలో అక్షర ఆంధ్రపై సమీక్షిస్తున్న ప్రత్యేక అధికారి గౌస్ బాషా

సర్వేలు మరింత వేగవంతం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: మండలంలో చేపడుతున్న వివిధ సర్వేలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి గౌస్ బాషా పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సర్వే సిబ్బందితో మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షలో మాట్లాడారు. ఇప్పటి వరకు జరిగిన సర్వే వివరాలు తెలుసుకుని పలు సూచనలు చేశారు. అనంతరం వెంగపల్లిలో నిర్వహించిన అక్షరాస్యత కార్యక్రమంలో మాట్లాడారు. నూరుశాతం అక్షరాస్యత సాధించేలా కార్యకర్తలు కృషి చేయాలని తెలిపారు. ఎంపీడీవో రంగసుబ్బారాయుడు, డిప్యూటీ ఎంపీడీవో ప్రకాష్, పంచాయతీ కార్యదర్శి చాంద్‌బాషా పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

పామూరు, న్యూస్‌టుడే: నూతన విద్యుత్తు లైను పనుల కారణంగా శనివారం ఉదయం 9 నుంచి 11 గంటల వరకు... పామూరులోని విరువూరు రోడ్డు, కరెంట్ ఆఫీసు కాలనీ, ఎన్‌జీవో కాలనీ, నెల్లూరు రోడ్డు ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ జిలానీబాషా తెలిపారు. వినియోగదారులు విషయం గమనించి సిబ్బందికి సహకరించాలని కోరారు.

8వ వర్ధంతి

కీ.శే. శ్రీ బండి సుబ్బారెడ్డి గారు
Ex.Army, కంభం
జననం: 01-06-1976
మరణం: 07-02-2018

మీరు మా నుండి దూరమై 8 సం.లు గడిచినమా మీ రూపం మా హృదయాంతరాలలో పదిలమై ఉంటుంది. మీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

భార్య: బండి నారాయణమ్మ
కుమారుడు: బండి కేశవ్ విష్ణువర్ధన్‌రెడ్డి
కుమార్తె: నాగలక్ష్మి, మనవరాలు: డి.అనన్య

గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే: గిరిజనుల గృహాలకు దాదాపు రూ.4.3కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన వ్యక్తిగత సోలార్ విద్యుత్తు యూనిట్లను మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. నల్లమలలోని పాలుట్ల గిరిజన గ్రామానికి ప్రత్యేక వాహనాల్లో చేరుకున్న ఆయన శుక్రవారం రాత్రి లబ్ధిదారులకు అంకితం చేశారు. జిల్లాలోని మారుమూల అడవిలో ఉండే 611గృహాలకు వీటిని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈయన వెంట కలెక్టర్ రాజాబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి, వై.పాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, ఎస్ఈ వెంకటేశ్వర్లు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

శిలాఫలకం వద్ద మంత్రి గొట్టిపాటి, కలెక్టర్ రాజాబాబు, ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి, ఎరిక్షన్‌బాబు

స్వచ్ఛ గ్రామాల వైపు అడుగులేద్దాం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో తాగునీటి వసతి, పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ చేపట్టి ప్రజల అవసరాలు తీర్చాలని జిల్లా ఇన్‌ఛార్జి పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. మార్కాపురం మండలంలోని పడమటిపల్లిలో శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీల్లోని సమస్యలను గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. ఐవీఆర్ఎస్ సర్వేలో ప్రజల నుంచి వ్యతిరేక సమాధానం రావటానికి వీల్లేదని సిబ్బందికి సూచించారు. ఆయన మాట్లాడుతూ.. 15వ తేదీ నాటికి గ్రామ పంచాయతీల్లో నూరుశాతం ఇంటి పన్ను, ఇతరత్రా పన్నులు వసూలు చేయాలని తెలిపారు. ప్రణాళికాబద్ధంగా ఇంటిపన్ను వసూలు లక్ష్యాలను నిర్దేశించుకొని పనిచేయాలన్నారు. ప్రతి రోజూ ఉదయం 6-9 గంటల వరకు గ్రామ పంచాయతీ సిబ్బంది క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించాలన్నారు. హరిత రాయబారుల సేవల్ని సద్వినియోగం చేసుకుంటూ చెత్తను సంపద కేంద్రాలకు మాత్రమే తరలించాలన్నారు. తడి చెత్త ద్వారా వానపాముల తయారీ, వర్మీ కంపోస్టు యూనిట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఆయన వెంట ఉప మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.స్వర్ణలత, గ్రామ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పడమటిపల్లిలో గ్రామస్థులతో మాట్లాడుతున్న డీపీవో వెంకటేశ్వరరావు

నూరు శాతం పన్నుల వసూళ్లకు చర్యలు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఇంటి పన్ను చెల్లించి అధికారులకు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి ఎం.వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం మండలంలోని తోకపల్లి, కుంభంపాడు, పెద్దారవీడు గ్రామాల్లో పర్యటించి ఇంటి పన్నులు చెల్లింపులపై స్థానికులకు అవగాహన కల్పించారు. సిబ్బందికి సహకరించి ఇంటి పన్నులు చెల్లించాలని, వాటిని గ్రామాభివృద్ధి కోసమే వినియోగిస్తారని వివరించారు. 15 తేదీ లోపు వందశాతం పన్ను వసూలు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

స్థానికులతో మాట్లాడుతున్న పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు

బాల్య వివాహాలతో అనర్థం

పెద్దారవీడులో ప్రతిజ్ఞ చేస్తున్న స్థానికులు, అధికారులు

పెద్దారవీడు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నివారించడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ డివిజన్ కో ఆర్డినేటర్ కె.నయోమి అన్నారు. శుక్రవారం మండలంలోని బద్వీడు చెర్లోపల్లి గ్రామంలో స్థానికులకు అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని సహకరించిన తల్లిదండ్రులను ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తారని తెలిపారు. అనంతరం స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు.

మార్కాపురం

•మార్కాపురం •యర్రగొండపాలెం

కార్మికుల పథకాల పునరుద్ధరణ

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ పథకాలు కూటమి ప్రభుత్వం పునరుద్ధరించటంతో గడియార స్తంభం సెంటర్‌లో శుక్రవారం భాజపా నాయకులు, కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భాజపా నాయకుడు కృష్ణారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆనందం వ్యక్తం చేస్తున్న భాజపా నాయకులు, కార్మికులు

భక్తజన వేడుకకు వేళాయె..!

• నేటి నుంచి నిర్మ మహేశ్వరుని బ్రహ్మోత్సవాలు

న్యూస్‌టుడే, పొదిలి: దక్షిణ కాశిగా పేరొందిన పొదిలిని పూర్వం పృథులాపురం అని పిలిచేవారు. కాల క్రమేణా పొదిలిగా మారింది. ఇక్కడ ఉన్న నిర్మమహేశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 7 నుంచి 21 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఇతర జిల్లాల నుంచి పెద్దఎత్తున భక్తజనం ఇక్కడికి తరలివస్తారు. దీంతో దేవాలయాన్ని రంగులతో తీర్చిదిద్దారు. నిర్మమహేశ్వరస్వామి దేవాలయ ఆవరణలో అయిదు ఆలయాలున్నాయి. పార్వతీదేవి సమేత నిర్మమహేశ్వరస్వామి దేవస్థానం, కామాక్షి సమేత కైలాసనాథ స్వామి వారి దేవస్థానం, త్రిపురసుందరీ సహిత భీమేశ్వరస్వామి దేవస్థానం, శ్యామలా సహిత నగరేశ్వరస్వామి దేవస్థానం, నిమ్మవ్వ గుడి ఉన్నాయి. బ్రహ్మోత్సవాల్లో స్వామివారు రోజుకో అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. పొదిలిలోని నిర్మమహేశ్వరస్వామి దేవాలయాన్ని శ్రీకృష్ణదేవరాయలు కాలంలో శ్రీయల్లంరాజు పెదకొండమరాజు నిర్మించినట్లు స్థల పురాణాలు చెబుతున్నాయి.

నిర్మమహేశ్వరుని దేవాలయం ముందు పార్వతీ పరమేశ్వరులు

16న రథోత్సవం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ నెల 16న రథోత్సవం అత్యంత వైభవంగా జరగనుంది. 1916 సంవత్సరంలో వెంకటగిరిరాజు కాలం నుంచి ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు, రథోత్సవం జరుగుతున్నాయని పెద్దలు చెబుతున్నారు. శివరాత్రి పండుగ అయిన మరుసటి రోజు పొదిలిలో రథోత్సవం జరుగుతుంది. దీనికి భక్తులు వేలాదిగా హాజరవుతారు. అన్ని కులాలు, మతాలకు చెందిన ప్రజలు సామూహికంగా రథోత్సవంలో పాల్గొని మత సామరస్యం చాటుతారు. గతేడాది నుంచి స్వామి తెప్పోత్సవం నిర్వహిస్తున్నారు. 21 రాత్రి జరిగే వేడుకలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని ఛైర్మన్ ఒగ్గు వెంకట్రామయ్య తెలిపారు.

వైభవంగా వేణుగోపాల స్వామి ఊరేగింపు

తర్లుపాడు, న్యూస్‌టుడే: తర్లుపాడులో వెలసిన శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజున శేష వాహనంపై స్వామి వారిని పురవీధుల్లో ఊరేగించారు. ముందుగా ఉభయదాతలు వాడేల రామకోటేశ్వరరావు కుటుంబ సభ్యులు నూతన వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆవరణలో నిర్వహించిన కోలాట ప్రదర్శన ఆకట్టుకుంది.

పురవీధుల్లో ఊరేగుతున్న స్వామివారు

వెలిగొండకు నిధులు కేటాయించాలి

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: రానున్న బడ్జెట్‌లో వెలిగొండ ప్రాజెక్టు పూర్తికి అవసరమైన నిధులు కేటాయించాలని అఖిల పక్షం నాయకులు డిమాండ్ చేశారు. పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో శుక్రవారం నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ సంఘాల నాయకులు మాట్లాడారు. బడ్జెట్‌లో ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ నాటికి ప్రాజెక్టు ద్వారా జలాలను ప్రజలకు అందించాలన్నారు. దశాబ్దాలుగా వెనుకబడిన ఈ ప్రాంత అభివృద్ధికి, జీవనోపాధుల మెరుగుకు చర్యలు తీసుకోవాలని ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఎం.శ్యాంప్రసాద్ విజ్ఞప్తి చేశారు. వెలిగొండ పూర్తయితేనే ఈ ప్రాంతం సుభిక్షంగా ఉంటుందన్నారు. నాయకులు షేక్. సైదా, అందె నాసరయ్య, గాలి వెంకటరామిరెడ్డి, సోమయ్య, ఖాసిం, రఫీ, బాలనాగయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న అఖిలపక్ష నాయకులు

ఎంఎస్ఎంఈ శిక్షణను సద్వినియోగం చేసుకోండి

పొదిలి, న్యూస్‌టుడే: కొత్తగా వ్యాపారం ప్రారంభించాలనుకునేవారు పొదిలిలో ఎంఎస్ఎంఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఏపీ ఎంఎస్ఎంఈ (థర్డ్ ఐటీ) కోఆర్డినేటర్ జి.రవికుమార్ చెప్పారు. పొదిలి శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రిన్సిపల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. యువతీ యువకులు, మహిళలను స్వయం ఉపాధి వైపు నడిపించడమే ముఖ్యలక్ష్యమన్నారు. వ్యాపార నైపుణ్యాలు, మార్కెటింగ్‌పై అవగాహన, ఆర్థిక నిర్వహణపై శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. యువతకు మెటీరియల్ అందజేశారు.

హాజరైన యువతకు మెటీరియల్ అందజేసిన దృశ్యం.

విద్యుత్తు కాంతులతో ముస్తాబైన ముఖద్వారం

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: శ్రీశైల క్షేత్రంలో 08 నుంచి 18వరకూ జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని దిగువ శ్రీశైలంగా పేరొందిన పెద్దదోర్నాలలో శ్రీశైల ముఖద్వారాన్ని రంగులు విద్యుత్తు దీపాలతో సుందరంగా అలంకరించారు. రాత్రి వేళ విద్యుత్తు వెలుగులతో శ్రీశైలం వెళ్లే భక్తులను ఆకట్టుకుంటుంది. దీంతో నటరాజ్ కూడలిలో బ్రహ్మోత్సవాల వాతావరణం నెలకొంది.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాల్సిన బాధ్యత తెదేపా నాయకులు, కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని తెదేపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందేలా క్షేత్రస్థాయిలో చొరవ చూపాలన్నారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. వైకాపా చేస్తున్న దుష్ప్రచారాన్ని సమర్థంగా తిప్పికొట్టాలన్నారు. నాయకులు కె.బాలవెంకటరమణ, నాసర్‌రెడ్డి, మస్తానయ్య తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313
యర్రగొండపాలెం : 8008552658

కొనకనమిట్ల, న్యూస్‌టుడే:

?: చౌటపల్లి-వద్దిమడుగు రహదారి గోతులతో అధ్వానంగా తయారైంది. సమస్యను పరిష్కరించాలి. – రమణయ్య, వద్దిమడుగు
✓: త్వరలోనే పనులు ప్రారంభిస్తాం.
– శ్రీనువాసరెడ్డి, పీఆర్ ఏఈ

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే:

?: పట్టణంలోని తహసీల్దారు కార్యాలయం వద్ద ఉన్న బోరు నుంచి రోజు నీరు విడుదల చేయాలి. – ప్రసాద్, ఇందిరానగర్.
✓: ప్రతి రోజు నీరు విడుదల చేసేందుకు చర్యలు తీసుకుంటాం.
– రామసుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి.

నిధుల కేటాయింపులపై వివాదం

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: ఇటీవల మార్కాపురం వ్యవసాయశాఖ సబ్‌డివిజన్ పరిధిలోని రైతు సేవా కేంద్రాలకు 2025-26 ఏడాదికి సంబంధించి నిర్వహణ ఖర్చుల నిమిత్తం 5.28 లక్షలు మంజూరయ్యాయి. ఒక్కొక్క కేంద్రానికి రూ.8 వేలు చొప్పున కేటాయించారు. ఈ నగదంతా వ్యవసాయ శాఖలోని సహాయ వ్యవసాయ సంచాలకుల ఖాతాల్లో ఇటీవల జమయ్యాయి. ఈ నగదును ఆర్‌ఎస్‌కే సిబ్బంది ద్వారా బిల్లులు సేకరించిన అనంతరం వారి ఖాతాల్లో జమచేయాలి. ఆ మొత్తాన్ని కేంద్రాల నిర్వహణ ఖర్చులకు వినియోగించుకుంటారు. ఈ నేపథ్యంలో పలువురు వీఏఏలు కార్యాలయ అధికారులను కలవగా, ఒక్కో వీఏఏకు రూ.2 వేలు మాత్రమే ఇస్తామని చెప్పడంతో వారు తమకు రావాల్సిన కార్యాలయ నిర్వహణ ఖర్చులు మొత్తం కేటాయించాలంటూ పట్టుబట్టారు. దీంతో వారి మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. గతంలోనూ కేంద్రాలకు రావాల్సిన బిల్లులను స్వాహా చేసినట్లు పలువురు వీఏఏలు ఆరోపిస్తున్నారు.

రహదారి ప్రమాదాల్లో పలువురికి గాయాలు

మార్కాపురం అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సు, బొలెరో వాహనం జాతీయ రహదారిపై ఎదురెదురుగా ఢీకొన్న ఘటన మండలంలోని తిప్పాయిపాలెం వద్ద చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నంద్యాల నుంచి మార్కాపురంకి వస్తున్న ఆర్టీసీ బస్సు... కుంట నుంచి కంభం వెళుతున్న బొలెరో వాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు వాహనాల్లో ఉన్న ఆరుగురు ప్రయాణికులు తీవ్రంగా గాయపడ్డారు. క్షత గాత్రులను చికిత్స నిమిత్తం 108 వాహనంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వారిలో సాయి, కృష్ణయ్య, సుబ్బులక్షమ్మతో పాటు మరో ముగ్గురు ఉన్నారు.

తాగునీరు రోడ్డు పాలు

పొదిలి ఎంపీడీవో కార్యాలయం ముందు రహదారి పక్కనే సాగర్‌పైపులైన్ లీకైంది. దీంతో సాగర్‌జలాలు వదిలినప్పుడల్లా నీరుంతా వృథాగా పోతుంది. దీని వల్ల కార్యాలయానికి వచ్చే ప్రజలు, వాహనచోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు స్పందించి పైపులైన్‌కి మరమ్మతులు చేయాలని ప్రజలు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, పొదిలి

పర్యాటకులను ఆకట్టుకుంటున్న విజ్ఞానకేంద్రం

నల్లమల అటవీ ప్రాంతం రోళ్లపెంట చెంచు గిరిజన గూడెంలో అటవీశాఖ ఏర్పాటు చేసిన పర్యావరణ విజ్ఞాన కేంద్రం పచ్చదనంతో ఆ రహదారి వెంట ప్రయాణించే పర్యాటకుల దృష్టి ఆకర్షిస్తుంది.
–న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

జీవనశైలి మార్పుతోనే ఆరోగ్యం

మార్కాపురం పట్టణం, న్యూస్‌టుడే: యువత చదువుతో పాటు ఆరోగ్యంపై దృష్టి పెట్టాలని డాక్టర్ బి.శరత్ పేర్కొన్నారు. పట్టణంలోని సాధన డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య అవగాహన సదస్సులో మాట్లాడారు. మారిన జీవన శైలి, ఆహార అలవాట్ల కారణంగా చిన్న వయసులోనే రక్తపోటు, మధుమేహం వంటి సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఆహారంలో ఉప్పు పరిమాణం తగ్గించి... పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు, పొటాషియం ఎక్కువగా ఉండే అరటి పండు, పెరుగు వంటివి తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు కనీసం అర గంట పాటు వ్యాయామం, కనీసం ఏడు గంటల నిద్ర అవసరమని తెలిపారు.

క్రమశిక్షణతోనే ఉన్నత శిఖరాలకు

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని మాచర్ల రోడ్డు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల్లో శుక్రవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ పెద్దిరాజు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఈవోలు ఆంజనేయులు, మల్లు నాయక్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారున్నారు. పదో తరగతి బోధనలే ఎక్కువగా విద్యార్థి జీవితాల్లో ప్రభావం చూపుతాయన్నారు. పదిలో మంచి మార్కులు సాధించుకుంటే చదివిన పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుల్లలచెరువు ఎంఈవో ఇందిరా ప్రసాదు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ పెద్దిరాజు

రైతుల సంక్షేమమే ధ్యేయం

పెద్దారవీడు, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ పాలనలో రైతులకు ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకాలపై ఫొటోలు ముద్రించుని వ్యక్తిగత ప్రచారానికి వాడుకున్నారని, ప్రస్తుత కూటమి ప్రభుత్వం రాజముద్రతో ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్నామని తెదేపా యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు అన్నారు. శుక్రవారం మండలంలోని గొబ్బూరు గ్రామంలో రైతులకు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, నాగేశ్వరరావు, గొట్టం శ్రీనివాస రెడ్డి, జడ్డా రవి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎరిక్షన్‌బాబు

రేషన్ దుకాణాల్లో జేసీ తనిఖీలు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలంలోని చిన్నారికట్ల రేషన్ దుకాణాన్ని మార్కాపురం జేసీ శ్రీనువాసులు శుక్రవారం తనిఖీ చేశారు. దస్త్రాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. దుకాణదారుడు లబ్ధిదారులకు సక్రమంగా బియ్యం పంపిణీ చేయడం లేదని సమాచారం రావడంతో తనిఖీ చేయడంతో అక్రమంగా నిల్వ చేసిన 2,974 కేజీల బియ్యం ఉన్నట్లు గుర్తించాం. రేషన్ దుకాణదారుడిపై ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు 6ఏ కేసు నమోదు చేశారు. అనంతరం దుకాణం నిర్వహించే బాధ్యతలను వీఆర్వో అప్పగించారు. ఆయనతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నారికట్ల రేషన్ దుకాణం దస్త్రాలను పరిశీలిస్తున్న మార్కాపురం జేసీ శ్రీనువాసులు

పిల్లల్లో అభ్యసన సామర్థ్యాలు పెంపొందించాలి

తర్లుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మార్చి చివరినాటికి విద్యార్థుల్లో శాశ్వత అభ్యసన సామర్థ్యాలు, చతుర్విధ ప్రక్రియలు ప్రాథమిక స్థాయిల్లోనే పెంపొందించాలి అని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి సుజాత సూచించారు. జిల్లా విద్యా శిక్షణ సంస్థ పరిశీలకులు మహేంద్రతో కలిసి ఎంఈవో మండలంలోని గొల్లపల్లి, మీర్జాపేట ప్రాథమిక పాఠశాలలను శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 'ముస్తాబు' కార్యక్రమాన్ని అన్ని పాఠశాల్లో ఏర్పాటు చేయాలన్నారు. అప్పుడే పిల్లల్లో పరిశుభ్రత పట్ల ఆసక్తి చూపడంతోపాటు ఉత్సాహంగా బడికి వస్తారన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

అభివృద్ధి ప్రణాళికలపై శిక్షణ

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: గ్రామీణ మహిళలు ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు వేయాలని ఏపీఎం రామయోగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు వెలుగు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన శిక్షణ సదస్సులో మాట్లాడారు. పొదుపు సంఘాల్లోని మహిళలు ఇప్పటి వరకు సాధించిన ఆర్థిక విజయాలను తెలుసుకున్నారు. వచ్చే అయిదేళ్లలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు జయమ్మ, సీసీలు నాగయ్య, ఆశీర్వాదం, అకౌంటెంట్ మల్లేశ్వరి పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల సంరక్షణకు కృషి

మార్కాపురం పట్టణం: ఊరి బడిని కాపాడుకునేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు నడుం బిగించాలని డిప్యూటీ డీఈవో ఎం.శ్రీనివాసులు పేర్కొన్నారు. యుటీఎఫ్ ఆధ్వర్యంలో పట్టణంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం - ఊరు బడిని కాపాడుకుందాం' గోడపత్రాలను ఆవిష్కరించారు. ఏటా ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటు విద్యాలయాలకు విద్యార్థులు తరలిపోతున్నారని తెలిపారు. ఊరి బడి బతకాలంటే అందరి సహకారం అవసరమని తెలిపారు. యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓవీ.వీరారెడ్డి, కోశాధికారి బి.శ్రీరాములు, నాయకులు పి.ప్రభాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు

చెత్త సేకరణ రిక్షాల మంజూరు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి మండల పరిధిలోని పలు పంచాయతీలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా చెత్తసేకరణ రిక్షాలు మంజూరైనట్లు ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు వెల్లడించారు. యేలూరు గ్రామ పంచాయతీకి రెండు, ఆముదాలపల్లి, మల్లవరం, ఈగలపాడు, కుంచేపల్లి, తలమల్ల, జువ్వలేరు పంచాయతీలకు ఒక్కొక్కటి చొప్పున వచ్చాయన్నారు. వీటితో పాటు తడిచెత్త, పొడిచెత్త వేరుగా సేకరించేందుకు ఒక్కొక్క రిక్షాకు ఆరు డబ్బాలు ఇచ్చినట్లు చెప్పారు. త్వరలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఆయా పంచాయతీలకు వీటిని పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

ఎంపీడీవో కార్యాలయానికి చేరిన రిక్షాలు

డిజిటల్ మాధ్యమాల్లో పన్ను చెల్లింపులు

పొదిలి, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామ పంచాయతీల్లోని ఇంటి యజమానులు సకాలంలో పన్నులు చెల్లించాలని ఎంపీడీవో ఎ.శ్రీనివాసరావు తెలిపారు. పొదిలి మండలంలో ఇప్పటి వరకు పన్నుబకాయిలు 32.93 శాతం వసూలయ్యాయన్నారు. ఇంటి యజమానులు పన్నులను డిజిటల్ మాధ్యమాల్లో కూడ చెల్లించవచ్చన్నారు. పన్నులు సకాలంలో చెల్లించినప్పుడే గ్రామాల్లో అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పనకు అవకాశం ఉంటుందన్నారు. ప్రజలందరూ మార్చి 30 లోపు పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకారం అందజేయాలని కోరారు.

నేడు ప్రజాదర్బార్

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మార్కాపురం మండల తహసీల్దారు కార్యాలయంలో శాసనసభ్యుడు కందుల నారాయణరెడ్డి అధ్యక్షతన శనివారం ప్రజాదర్బార్ నిర్వహించబడుతుందని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 గంటల నుంచి జరిగే కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు పాల్గొంటారు. పట్టణ, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసించాలి

పొదిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలనే ఉద్దేశంతో విద్యనభ్యసించాలని తహసీల్దార్ ఎం.వి.క్రిష్ణారెడ్డి అన్నారు. స్థానిక వీరిశెట్టి విద్యాసంస్థల్లో శుక్రవారం జరిగిన సీనియర్ విద్యార్థులు వీడ్కోలు వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. మీ లక్ష్యసాధనలో మంచిమిత్రులను ఎంచుకోవాలన్నారు. ప్రస్తుత సమాజంలో సామాజిక మాధ్యమాల ప్రభావంతో విద్యార్థులు చెడు వ్యసనాలకు బానిసలయ్యే ప్రమాదం ఉందన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల నడవడికను గమనిస్తూ ఉండాలన్నారు. కళాశాల కరస్పాండెంట్ ఎం.శ్రీనివాసులు మాట్లాడుతూ. సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలంటే విద్యార్థులు ప్రతి ఒక్కరూ కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ వి.కృష్ణంరాజు, నరసింహారావు, రవికుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

కేతగుడిపిలో ఇల్లు దగ్ధం

తర్లుపాడు, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు దగ్ధమైన సంఘటన మండలంలోని కేతగుడిపి పంచాయతీలో శుక్రవారం చోటు చేసుకుంది. బాధితుడు వెలుగు రమణ తెలిపిన వివరాల ప్రకారం విద్యుత్తు తీగల్లో ఒక్కసారిగా మంటలు రావడంతో స్థానికులు మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా అదుపులోకి రాకపోవడంతో మార్కాపురం అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. సుమారు రూ.2లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామసచివాలయ సిబ్బంది సంఘటన స్థలాన్ని పరిశీలించారు.

(c) eenadu

రక్షణ గోడు వినండి!

బనగానపల్లి శివారులో ఎస్సార్బీసీ ప్రధాన కాలువ 91వ కిలో మీటరు వద్ద వంతెన ఉంది. ఈ కాలువ వెంట ట్రాక్టర్లు, లారీలు, ఇతర వాహనాలు వెళుతుంటాయి. బేతంచెర్ల నుంచి వచ్చే వాహనాలు, యాగంటిపల్లె నుంచి వచ్చే వాహనాలు నిత్యం తిరుగుతుంటాయి. పదేళ్ల క్రితం ఓ వాహనం ఢీకొట్టడంతో రక్షణ గోడలు విరిగిపోయాయి. ఇప్పటి వరకు రక్షణ గోడ నిర్మించలేదు. ఇక్కడ చిన్న మొత్తంలో నిధులు వెచ్చించి రక్షణ గోడ ఏర్పాటు చేస్తే మరో ప్రమాదం జరుగకుండా ఉంటుంది. ఇప్పటికైనా ఎస్సార్బీసీ అధికారులు స్పందించి రక్షణ గోడ ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బనగానపల్లి

కోనేరు తాగలేరు

ఆళ్లగడ్డ మండలంలోని దొరకొట్టాల సమీపంలోని పురాతన కోనేరు అధ్వానంగా మారింది. ప్రాచీన చరిత్ర సంపదగా కళకళలాడాల్సిన పుష్కరిణి మురుగు నీటితో నిండి కళావిహీనమై కనిపిస్తోంది. బాచేపల్లె తండాకు వెళ్లే రహదారి సమీపంలో పొలాల్లో ఈ కోనేరు ఉంది. ప్రతాపరుద్ర మహారాజు కాలంలో నిర్మితమైన ఈ కట్టడాన్ని రక్షించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

పశ్చిమాన ప్రతి ఎకరాకు నీరిస్తాం

- పొరుగు రాష్ట్రాలతో మాట్లాడి గుండ్రేవుల నిర్మాణం
- కలుగొట్ల సభలో సీఎం చంద్రబాబునాయుడు

కలుగొట్లలో మీ భూమి.. మీ హక్కు సభలో రైతులను ఉద్దేశించి మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

ఈనాడు, కర్నూలు, ఎమ్మిగనూరు, ఎమ్మిగనూరు గ్రామీణం, గోనెగండ్ల, నందవరం, న్యూస్‌టుడే: కర్నూలు పశ్చిమ ప్రాంతంలోని ప్రతి ఎకరాకు నీరిచ్చినప్పుడే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు న్యాయం జరుగుతుంది. గుండ్రేవుల జలాశయాన్ని త్వరితగతిన నిర్మిస్తాం. ఈ ప్రాజెక్టు మూడు రాష్ట్రాల పరిధిలో ఉంది. ఆయా రాష్ట్రాలతో సంప్రదింపులు చేసి ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు చేపడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. ఎమ్మిగనూరు మండలం కలుగొట్లలో శుక్రవారం నిర్వహించిన మీ భూమి.. మీ హక్కు సభలో మాట్లాడారు. వేదవతి ప్రాజెక్టు ద్వారా 80 వేల ఎకరాలకు నీళ్లిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. తుంగభద్ర జలాశయం నుంచి ఎక్కువ నీటిని కర్నూలు జిల్లాలో వినియోగించుకునేలా చూస్తామన్నారు. ఆర్డీఎస్ ప్రాజెక్టుతో 40 వేల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉంది. డీపీఆర్ పూర్తి చేస్తామని స్పష్టత ఇచ్చారు. పులికనుమ సామర్థ్యాన్ని 1.23 టీఎంసీల నుంచి 3.20 టీఎంసీలకు పెంచే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. గాజులదిన్నె ప్రాజెక్టు సామర్థ్యాన్ని 4.5 టీఎంసీల నుంచి 5.5 టీఎంసీలకు పెంచుతామని వెల్లడించారు. కలుగొట్ల సర్పంచి చిట్టెమ్మ వేదికపై కూర్చోపెట్టకపోవడంపై స్థానికులు చర్చించుకున్నారు. రైతుతో ముఖాముఖి సందర్భంగా బి.జి.నడిపన్న ముఖ్యమంత్రితో మాట్లాడుతూ తాను బుడగ జంగాల సామాజిక వర్గానికి చెందినప్పటికీ పాసు పుస్తకంలో ఓ.సి. అని ముద్రించారని ఫిర్యాదు చేశారు.

ముఖ్యమంత్రికి రుణ పడి ఉంటాం -బుడగజంగాల నడిపన్న, కలుగొట్ల

మాట్లాడుతున్న రైతు నడిపన్న

నాకు రెండెకరాల పొలం ఉంది. గతంలో ఇచ్చిన పట్టాదారు పాసు పుస్తకంపై జగన్ బొమ్మ వేశారు. మా తాత, ముత్తాతల నుంచి వారసత్వంగా వచ్చిన భూమికి సంబంధించి ఎవరి చిత్రాలో వేయడం ఎంత వరకు సబబు.. ఇప్పుడు రాజముద్రతో కూడిన పుస్తకం ఇవ్వడం సంతోషం. రైతులకు నిజమైన హక్కు కల్పించారు. ఈ పుస్తకం మార్చిన విధంగా బుడగ జంగాల సమస్యను తీరిస్తే మా పిల్లల భవిష్యత్తు మారుతుందన్నారు. "ఇందుకు వెంటనే సీఎం స్పందిస్తూ బుడగ జంగాలను ఎస్సీలో చేర్చాలని సిఫార్సు చేశాం.. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం.. రిజర్వేషన్లు మినహా ఎస్సీలకు వర్తించే మిగిలిన సంక్షేమ పథకాలన్నీ బుడగ జంగాలకు అందించేలా ఉత్తర్వులు జారీ చేశాం.. ఎస్సీ హోదా దక్కే వరకు అండగా ఉంటాం.. బుడగ జంగాల తరఫున పోరాడుతామని ముఖ్యమంత్రి భరోసానిచ్చారు.

పాలకోవా రుచి చూస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

చేనేతపురికి వరాల జల్లు

- రూ.44 కోట్లు వెచ్చించి గురురాఘవేంద్ర ప్రాజెక్టు మరమ్మతులు చేయిస్తాం.. దాని పరిధిలోని ఆయకట్టుకు పూర్తిస్థాయిలో నీరందేలా చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.
- ఎమ్మిగనూరు ఇంటిగ్రేటెడ్ హ్యాండ్‌లూమ్ టెక్స్‌టైల్ పార్కు నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని, రూ.15 కోట్లు వెచ్చిస్తాం.. త్వరగా పూర్తి చేసి రెండు వేల మందికి ఉపాధి లభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.
- ఎమ్మిగనూరు బైపాస్‌రోడ్డు నిర్మాణానికి కేంద్రం రూ.138 కోట్లు వెచ్చించేందుకు కేంద్రం అంగీకరించిందని ముఖ్యమంత్రి చెప్పారు.
- ఎమ్మిగనూరు పురపాలక సంఘం పరిధిలో తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు వీలుగా రూ.138 కోట్లు మంజూరు చేస్తామని వెల్లడించారు.
- జల్‌జీవన్ మిషన్ కింద పెండింగ్‌లో ఉన్న పనులన్నింటినీ పూర్తి చేస్తామని ప్రకటించారు.
- కర్నూలు-బళ్లారి నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి చర్యలు చేపడతామని తెలిపారు.
- కలుగొట్ల గ్రామంలో శ్మశానవాటిక నిర్మాణాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ డా.ఎ.సిరికి ఆదేశాలిచ్చారు. దీంతోపాటు జిల్లాలోని అన్ని గ్రామాల్లో శ్మశానవాటికలుండేలా చర్యలు తీసుకోవాలన్నారు.
- బుడగజంగాలకు రిజర్వేషన్ మినహా ఎస్సీలతో సమానంగా మిగిలిన అన్నిరకాల సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఆమేరకు దస్త్రంపై సంతకం చేశానని గుర్తుచేశారు.

సీమకు జగన్ చేసింది శూన్యం

– నిమ్మల రామానాయుడు, నీటి పారుదల శాఖ మంత్రి

రాయలసీమ బిడ్డగా చెప్పుకొనే జగన్ సీమకు చేసింది శూన్యం.. జలవనరుల అభివృద్ధికి 2014-19 మధ్య తెదేపా పాలనలో రూ.71 వేల కోట్లు కేటాయించాం.. వైకాపా పాలనలో కేవలం రూ.31 వేల కోట్లే కేటాయించారు. అందులోనూ భారీ అవినీతి జరిగింది. సీమను సస్యశ్యామలం చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సాగునీటి రంగానికి పెద్దపీట వేశారు. నిధులు కేటాయిస్తున్నారు.. ఇందుకు నిదర్శనం కలుగొట్ల వద్ద కొండమ్మ చెరువు.. హంద్రీనీవా నీటితో జలకళ సంతరించుకోవడమే. రూ.3,860 కోట్లు వెచ్చించి హంద్రీనీవాను విస్తరించడంతో రాయలసీమలో జలాశయాలు నిండుకుండను తలపిస్తున్నాయి. గత వైకాపా ప్రభుత్వం వేదవతి, గుండ్రేవుల, గురురాఘవేంద్ర ప్రాజెక్టులను పట్టించుకోలేదు.. వాటిని పూర్తి చేస్తాం.

ఓర్వకల్లు హబ్‌తో అభివృద్ధి

– టీజీ భరత్, పరిశ్రమల శాఖ మంత్రి

పట్టాదారు పాసుపుస్తకం.. పాసుపోర్టు, కరెన్సీ విలువతో సమానమైనది. వాటిపై గత ప్రభుత్వం జగన్ బొమ్మ ముద్రించి భూములు కొట్టేయాలని ప్రణాళిక రూపొందించింది. చంద్రబాబునాయుడు లాంటి దార్శనిక నాయకుడు సీఎంగా ఉండటం వల్లే రాష్ట్రానికి వెల్లువలా పెట్టుబడులు వస్తున్నాయి. గుజరాత్, సింగపూర్, దుబాయ్ అభివృద్ధికి ప్రధాన కారణం అక్కడ స్థిరమైన ప్రభుత్వాలు ఉండటమే.. రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ఎన్డీఏ ప్రభుత్వం దీర్ఘకాలంగా కొనసాగాలి. మార్చిలో జిల్లాకు ముఖేశ్ అంబానీ రాబోతున్నారు. దీంతో జిల్లాకు మరిన్ని పరిశ్రమలు వచ్చే అవకాశం ఉంది. ఓర్వకల్లును పారిశ్రామిక హబ్‌గా చేయడంతో స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు పెరుగుతాయి.

పశ్చిమ ప్రాంతాన్ని వైకాపా పట్టించుకోలేదు

– బీవీ జయనాగేశ్వరరెడ్డి, ఎమ్మెల్యే, ఎమ్మిగనూరు.

పశ్చిమ ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టులను గత వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు.. నిర్వహణ లేక పూర్తిగా ధ్వంసమయ్యాయి.. గురురాఘవేంద్ర ప్రాజెక్టు ట్రాన్స్‌ఫార్మర్లు బాగు చేయలేదు... 'కూటమి' ప్రభుత్వం వచ్చిన వెంటనే జల వనరులపై ప్రధానంగా దృష్టి సారించింది.. ముఖ్యమైన సాగునీటి ప్రాజెక్టుల జాబితాలో గాజులదిన్నెను చేర్చడం సంతోషకరం. గుండ్రేవుల, వేదవతి, గురురాఘవేంద్ర, ఆర్డీఎస్ ప్రాజెక్టులు పూర్తి చేస్తే పశ్చిమ ప్రాంతం సస్యశ్యామలమవుతుంది. ఆయా ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని సీఎంకు విన్నవిస్తున్నా. ఎమ్మిగనూరులో టెక్స్‌టైల్ పార్కు పనుల అమలుకు మంత్రివర్గ ఆమోదం లభించింది. దీంతో వేలాది మంది కార్మికులకు ఉపాధి లభిస్తుంది.

ఆకట్టుకొన్న స్టాళ్లు

- గ్రామ సభ ప్రాంగణంలో చేనేత, జౌళి శాఖ, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర, ప్రతి కుటుంబంలో ఓ పారిశ్రామికవేత్త, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ, గృహ నిర్మాణ శాఖ, ఆర్ అండ్‌బీ శాఖలు అమలు చేస్తున్న పథకాలపై ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకొన్నాయి. వాటిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. మిషన్ పాట్‌హాల్ స్టాల్ వద్ద పాలకోవా రుచి చూశారు. స్వయం సహాయక సంఘాలకు మెగా చెక్కును ముఖ్యమంత్రి అందజేశారు.
- చేనేతల స్టాళ్ల సందర్శించగా ఎమ్మిగనూరు ప్రాంతంలో నేసిన పట్టుచీరలు, వస్త్రాల ప్రాధాన్యం గురించి జిల్లా జౌళిశాఖ అధికారి నాగరాజు రావు వివరించారు. పట్టుచీర, చేనేత స్టాళ్ల, చేనేత సొసైటీలో నేసిన దుప్పటి, తువాళ్లను అందజేశారు. రాట్నం, జాకెట్, రంగులన్నింటిని సీఎం పరిశీలించారు. హ్యాండ్‌లూమ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం చేనేతలకు అందిస్తున్న థ్రిఫ్ట్ ఫండ్, ఏప్రిల్ నుంచి అందించనున్న ఉచిత విద్యుత్తు గురించి ముఖ్యమంత్రి ఆరా తీశారు.

కర్నూలు-బళ్లారి రహదారి విస్తరించాలి

– బస్తిపాటి నాగరాజు, ఎంపీ, కర్నూలు

కర్నూలు-బళ్లారి జాతీయ రహదారిని నాలుగు వరుసలుగా విస్తరించాలి. జల్‌జీవన్ మిషన్ కింద జిల్లా పశ్చిమ ప్రాంతంలోని ప్రతి ఇంటికి తాగునీరు అందించాలి. వేదవతి ప్రాజెక్టును త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. ఓర్వకల్లుకు డ్రోన్ హబ్, జైరాజ్ స్టీల్, రిలయన్స్ పరిశ్రమలు రావడం సంతోషకరం. హంద్రీనీవా కాల్వను విస్తరించడంతో 3 వేలకు పైగా క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది.. 62 చెరువులు జలకళను సంతరించుకొన్నాయి.

దీవెనలీయవా.. దేవదేవా

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పార్వేటోత్సవాల్లో కీలక ఘట్టం స్వామివార్ల ఉత్సవ పల్లకి ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలో ప్రవేశించింది. స్వామివార్ల రాకతో వందలాది దుకాణాలతో ఆళ్లగడ్డలో సందడి నెలకొంది. శుక్రవారం స్వామివారు పి.చింతకుంట, దేవరాయపురంలో పూజలు అందుకున్నారు. భక్తులు పల్లకిని మోస్తూ దేవరాయపురం నుంచి గూబగుండానికి వీడ్కోలు పలికారు.

మల్లన్న హుండీ ఆదాయం రూ.3.76 కోట్లు

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల ఉభయ దేవాలయాల హుండీ లెక్కింపు శుక్రవారం చంద్రావతి కల్యాణ మండపంలో జరిగింది. రూ.3,73,32,470లను భక్తులు కానుకలుగా సమర్పించినట్లు అధికారులు వెల్లడించారు. అప్రైజర్ హాజరుకాని కారణంగా బంగారు, వెండి లెక్కించలేదని ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు అన్నారు.

భక్తి బాట.. దైవ ధ్యాస

- నేటి నుంచి పాదయాత్ర ప్రారంభం

ఎత్తయిన కొండలు.. లోతైన లోయలు.. పక్షుల కిలకిలరావాలు.. పచ్చని గొడుగు కింద పయనం.. అణువణువునా ఆధ్యాత్మిక చింతన.. దట్టమైన నల్లమలలో నడకదారిలో వారం రోజుల పాటు శివనామస్మరణ మార్మోగనుంది. మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది శివ మాలధారులు, మొక్కుబడులున్న భక్తులు ఈ మార్గంలో మల్లన్న సన్నిధికి పాదయాత్రగా వెళ్తారు. నల్లమలలో సాగే ఈ దారిలో ఎన్నో చారిత్రక.. ఆధ్యాత్మిక క్షేత్రాలు కొలువై ఉన్నాయి. పులుల గణన నేపథ్యంలో ఈసారి వారం రోజులే పాదయాత్రకు అటవీ అధికారులు అనుమతించారు. ఆత్మకూరు మండలం వెంకటాపురం గ్రామం నుంచి పాదబాట మొదలవుతుంది.. 40 కి.మీ నడుచుకొంటూ వెళ్తే శ్రీశైల మల్లన్న క్షేత్రానికి చేరుకొంటారు.

–న్యూస్‌టుడే, ఆత్మకూరు

ఉమ్మడి జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి ఆత్మకూరు వరకు ఆర్టీసీ బస్సులు నడిపిస్తోంది. అక్కడి నుంచి వెంకటాపురం నడిచి వెళ్లాల్సి ఉంటుంది.

వీటిని తీసుకెళ్లొద్దు

- అగ్గిపెట్టెలు, బీడీలు, సిగరెట్ వంటివి తీసుకెళ్లడానికి అనుమతించరు. అడవికి నిప్పు పెట్టకుండా చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి భక్తుల సంచులు తనిఖీలు చేస్తున్నారు. అటవీ మార్గంలో కి.మీ.లకు ఒకటి రెండు చొప్పున దాదాపు 100 చెత్తకుండీలు ఏర్పాటు చేస్తున్నారు.
- 2, 5 లీటర్ల ప్లాస్టిక్ నీటి సీసాలు వెంట తీసుకెళ్లడానికి అనుమతి ఇవ్వరు. స్టీల్, రాగి సీసాలు, వస్త్ర సంచుల్లో నీటిని తీసుకెళ్లొచ్చు.
- గుండె, ఆస్తమా వంటి జబ్బులు, 70 ఏళ్ల పైబడిన వారు పాదయాత్ర చేయటం శ్రేయస్కరం కాదు.

విడిది కేంద్రాలు

- పల్లెకట్ట, పాతపెంట, నాగలూటి, పంగిడి, దామర్లకుంట, పెచ్చెర్వు, వీరభద్రుని తాపలు, మఠంబావి, భీముని కొలను, కైలాసద్వారం, హఠకేశ్వరం ప్రాంతాల్లో విశ్రాంతి తీసుకోవచ్చు.

శ్రీశైలం నడక దారిలో ఎన్నో ప్రత్యేకతలు

- అటవీమార్గంలో 40 కి.మీల పొడవునా జంగిల్ క్లియరెన్స్ పనులు చేపట్టారు.. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు చేశాం.. అందరూ సహకరించాలని ఆత్మకూరు అటవీ డివిజన్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అన్నారు.

చరవాణులు పనిచేయవు

- అభయారణ్యం ప్రాంతం కావడంతో ఎటుపడితే అటు వెళ్లడం సరికాదు. అలా వెళ్తే దారి తప్పే ప్రమాదం ఉంది.. అటవీ మార్గంలో చరవాణులు పని చేయవు. కాబట్టి అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన సూచికలను అనుసరిస్తూ ముందుకుసాగాలి.
- మూడు ప్రాంతాల్లో నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేస్తున్నారు. 40 మంది ప్రొటెక్షన్ వాచర్స్, 70 మంది వాలంటీర్లు పర్యవేక్షిస్తుంటారు.

వైద్య శిబిరాలు

- మార్గమధ్యలో వెంకటాపురం, కృష్ణాపురం, ఆత్మకూరు, ఎస్సార్బీసీ కాలనీ వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు.. అనారోగ్య పరిస్థితి తలెత్తితే పాదచారులు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవచ్చు.

అన్నదాన కేంద్రాలు

నాగలూటి, దామర్లకుంట, పెచ్చెర్వు, భీమునికొలను ప్రాంతాల్లో అన్నదాన శిబిరాల ఏర్పాటుకు అటవీశాఖ అనుమతి ఇచ్చింది. పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదానం చేస్తాయి.

మాట్లాడుతున్న మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, ఫరూక్, చిత్రంలో తెదేపా జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత, ఎమ్మెల్యే జయసూర్య

రాయలసీమ ద్రోహి జగన్

- మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి విమర్శ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: గత ఐదేళ్ల వైకాపా పాలనలో రాయలసీమ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి ఇప్పుడు కేవలం రాజకీయ ఉనికి కోసం తిరుమల లడ్డూ కల్తీ పాపాన్ని పక్కదారి పట్టించడానికి నాటకాలు ఆడుతున్నారని మంత్రులు ఫరూక్, బీసీ జనార్దన్‌రెడ్డి, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గౌరు చరిత, ఎమ్మెల్యే జయసూర్యలు అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా జిల్లా కార్యాలయంలో వారు మాట్లాడారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని ఎలాంటి అనుమతులు లేకుండా ప్రారంభించి మట్టి పనుల పేరుతో తన అనుచరుల జేబులు జగన్ నింపారని ఆరోపించారు. అనుమతులు లేకపోవడంతో ఎన్‌జీటీ జరిమానా వేసినా.. అధికారంలో ఉన్న ఐదేళ్లు ఆ స్టేను తొలగించే ప్రయత్నం ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. సొంత జిల్లాలో అన్నమయ్య ప్రాజెక్టు వైఫల్యం జగన్ నిర్లక్ష్యానికి పరాకాష్ఠ అన్నారు. తుంగభద్ర ప్రాజెక్టు గేట్లు కొట్టుకుపోయినప్పుడు కేవలం ఐదు రోజుల్లో యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేయించి రబీ పంటలను కాపాడిన ఘనత సీఎం చంద్రబాబుదన్నారు. వైకాపా ఐదేళ్లలో సాగునీటి రంగానికి కేవలం రూ.2వేల కోట్లు ఖర్చు చేస్తే కూటమి ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లోనే రూ.8 వేల కోట్లు కేటాయించిందన్నారు. జగన్ నిజంగా రాయలసీమ బిడ్డ అయితే సీమ అభివృద్ధిపై చర్చకు అసెంబ్లీకి రావాలని మంత్రులు సవాల్ విసిరారు. తిరుమల లడ్డూ అపవిత్రతపై ప్రజల్లో వస్తున్న ఆగ్రహాన్ని తట్టుకోలేక దాన్ని పక్కదారి పట్టించేందుకే వైకాపా నేతలు ఇప్పుడు చలో పోతిరెడ్డిపాడు వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆరోపించారు. బుగ్గన రాజేంద్రనాథరెడ్డి తన సొంత ఊరిలో కట్టిన షాదీఖానాకే నిధులు తెచ్చుకోలేకపోయారని అన్నారు. అభివృద్ధిపై చర్చించే అర్హత వైకాపా నేతలకు లేదన్నారు.

కాలువలో ఉప్పొంగంగా

- 8 వేల క్యూసెక్కుల పెంపునకు ప్రతిపాదనలు
- రూ.393.09 కోట్లతో అంచనాలు



తెలుగుగంగ ప్రధాన కాల్వ

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: తెలుగుగంగ ప్రధాన కాల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రతిపాదించారు. ప్రధాన కాల్వ ప్రారంభమయ్యే వెలుగోడు రిజర్వాయరు నుంచి 96.130 కి.మీ వరకు సామర్థ్యం పెంచేందుకు అధికారులు ఇటీవల ప్రతిపాదనలు తయారు చేశారు. ప్రస్తుతం కాల్వ నుంచి 5 వేల క్యూసెక్కుల నీళ్లు విడుదల అవుతున్నాయి. సామర్థ్యం పెరిగితే 8 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసేందుకు వీలుంటుంది.

ఎక్కడి నుంచి ఎక్కడి వరకు

- కాల్వ సామర్థ్యం పెంపులో భాగంగా 0 కి.మీ నుంచి 96.13 కి.మీ వరకు పలు చోట్ల మరమ్మతులు, ఆధునీకరణ పనులు చేయనున్నారు. ప్రధాన కాల్వ నుంచి 10 కి.మీల వరకు చేసే పనులు చేపడతారు.
- శ్రీశైలం నియోజకవర్గంలో 10 కి.మీ నుంచి 38.380 కి.మీ వరకు చేసే పనులకు రూ.111.09 కోట్లు అంచనా వేశారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని 38.380 కి.మీ నుంచి 58 కి.మీ వరకు రూ.39.16 కోట్లు, 58 కి.మీ నుంచి 96.13 కి.మీ వరకు రూ.203.79 కోట్లు ప్రతిపాదించారు.

చెదిరిన లైనింగ్

- తెలుగుగంగ ప్రాజెక్టు కింద జిల్లాలో 1,24,459 ఎకరాల స్థిరీకరించిన ఆయకట్టు ఉంది. నీళ్ల సమృద్ధిగా ఉండే ఖరీఫ్ సీజన్‌లోనే 1,04,476 ఎకరాలకు నీళ్లు అందుతున్నాయి. ఇందుకు 22 టీఎంసీల నీటిని విడుదల చేస్తున్నారు. రబీ సీజనులో కేవలం 84 వేల ఎకరాలకు మాత్రమే నీళ్లు అందుతున్నాయి.
- రూ.239.03 కోట్ల వ్యయంతో ప్రారంభించిన తెలుగుగంగ ప్రధాన కాల్వ లైనింగ్ పనులు 90 శాతం పూర్తయ్యాయి. లైనింగ్ పనులు పూర్తి చేసిన తర్వాత 3,500 క్యూసెక్కుల సరఫరా సామర్థ్యం.. 5వేల క్యూసెక్కులకు పెరిగినట్లు అధికారులు చెబుతున్నారు. కానీ చాలా చోట్ల లైనింగ్ పనులు పూర్తి కాకపోవడం, మరికొన్ని చోట్ల దెబ్బతినడం, గండ్లు, గేట్లు సరిగా లేకపోవడం తదితర విషయాలను గుర్తించిన అధికారులకు కాల్వకు నీటి విడుదల 2 వేల క్యూసెక్కులకే పరిమితం చేశారు.

1.2 మీటర్లను ఉపయోగించుకుని

- తెలుగుగంగ ప్రధాన కాల్వకు ప్రస్తుతం 1.2 మీటర్ల ఫ్రీబోర్డు ఉంది. కాల్వలో ప్రవహించే నీటి ప్రవాహానికి పై భాగంలో ఉండే ఖాళీ ప్రదేశాన్ని ఫ్రీబోర్డు అంటారు. ప్రస్తుతం 5 వేల క్యూసెక్కుల నీటిని కాల్వలో వదిలే విధంగా ఆకృతి ఉంది. ఖాళీగా ఉన్న 1.2 మీటర్లను ఉపయోగించుకుంటే 5 వేల క్యూసెక్కులకు బదులు 8 వేల క్యూసెక్కులను పారించవచ్చు. కానీ 8 వేల క్యూసెక్కుల నీరు పారేలా కాల్వ పొడవునా పరిస్థితులు ఉండాలి.
- అవసరమైన లైనింగ్ పనులు, గేట్ల మరమ్మతులు, తదితర ప్యాచ్ వర్కులు చేయనున్నారు. మధ్యలో ఉన్న డిస్ట్రిబ్యూటరీలను ఆధునికీకరించనున్నారు. దీంతో స్థిరీకరించిన ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీటిని విడుదల చేసే అవకాశం ఉంటుంది. ఇదే సమయంలో చెన్నైకు తాగునీటిని తక్కువ సమయంలో ఎక్కువగా విడుదల చేసేందుకు అవకాశం ఉంటుంది. వైఎస్సార్ కడప జిల్లాతో పాటు, తిరుపతి జిల్లాకు సాగునీటిని అందించవచ్చు.

చివరి ఆయకట్టుకు కటకట

- తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో చివరి ఆయకట్టుకు సాగునీటి విడుదల కష్టంగా మారింది. ప్రత్యేకించి రబీ సీజనులో ఈ సమస్య ఎక్కువ. ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని రుద్రవరం మండలంలో 16వ బ్లాక్ నుంచి 22 వరకు సాగు నీరు అందుతుండగా.. ఆళ్లగడ్డ మండలంలోని 24వ బ్లాక్ నుంచి చాగలమర్రి మండలంలోని 58వ బ్లాక్ వరకు సాగునీరు అందడం ఇబ్బందిగా మారింది.
- ప్రత్యేకించి రెండో పంట సాగు చేసే సమయంలో రైతులు నీళ్లు కట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో కాల్వ లైనింగ్ దెబ్బతింది. గతంలో ఇక్కడ పనులు ప్రారంభించిన గుత్తేదారు సంస్థ పనులను మధ్యలోనే నిలిపివేసింది. దీంతో రిజర్వాయరు సమీపంలోనే ఉన్నప్పటికీ సాగునీరు అందని పరిస్థితి నెలకొంది.

8న జిల్లాస్థాయి చెస్ పోటీలు

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: జిల్లాస్థాయి చదరంగం పోటీలు ఈనెల 8వ తేదీన స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న చెస్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు డా.రవికృష్ణ, రామసుబ్బారెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోటీలో పాల్గొనే అభ్యర్థులు ఈనెల 7వ తేదీ సాయంత్రం 6 గంటలలోపు ఏపీ చెస్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు త్వరలో జరగబోయే రాష్ట్రస్థాయి చదరంగం పోటీల్లో పాల్గొంటారని తెలిపారు.

ఈ నెల 9న కోవెలకుంట్లలో ఉద్యోగమేళా

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలోని శ్రీవాసవీ బొమ్మిడాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 9న ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ వేణుగోపాల్ అన్నారు. స్థానిక కళాశాలలో ఉద్యోగ మేళాకు సంబంధించిన గోడపత్రాలను ప్రిన్సిపల్, అధ్యాపకులు కలిసి శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెటిరో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్, యంగ్ ఇండియా, పుష్కల ఆగ్రో, డిక్సన్ ఇండియా వంటి 12 రకాల కంపెనీల ప్రతినిధులు హాజరై నిరుద్యోగులకు ఇంటర్వ్యూ నిర్వహించి ఎంపిక చేస్తారన్నారు. పదోతరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్, డిగ్రీ, బీటెక్, ఎంఫార్మసీ, పీజీ చదివిన అభ్యర్థులు అర్హులన్నారు.

(c) eenadu



పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా...

కురువ/కురుబ/కురుమ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు కురువ/కురుబ/కురుమ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి కురువ/కురుబ/కురుమ అవివాహిత వధూవరులకు **ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్** కార్యక్రమాన్ని రాజ్‌విహార్ సెంటర్‌లో రాజ్ థియేటర్ ఎదురుగా ఉన్న ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 07న), రేపు(ఆదివారం, ఫిబ్రవరి 08న) ఉదయం 9 గం॥ నుంచి సాయంత్రం 5.30 గం॥ వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ వధూవరుల బయోడేటా & ఫొటోలను క్రింద తెలిపిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు **91543 66099 & 91547 72006**

సభకు వస్తున్న జనం, రైతులు

జిల్లాలో ఆర్అండ్‌బీ శాఖ చేసిన రహదారుల మరమ్మతుల ఫొటో ప్రదర్శనను తిలకిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు

వేదిక సమీపంలోని పాఠశాల ఆవరణలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేసేందుకు ఏర్పాటు చేసిన కౌంటర్లు

అన్నదాత ఆనందానికి.. రాజముద్ర

రాజముద్రతో కూడిన పాస్‌బుక్ పుస్తకాలు అందజేయడంతో రైతుల్లో ఆనందం వెల్లివిరిసింది. ఎమ్మిగనూరులో జరిగిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలు అందజేశారు. వాటిని అందుకోవడానికి రైతులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. పాస్ పుస్తకాలను సరిచూసుకొని సంతోషం వ్యక్తం చేశారు.



పాస్‌బుక్ అందుకున్న మహిళ

అధినేతకు ఘన స్వాగతం

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే : కలుగొట్లలో నిర్వహించిన 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమానికి వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి నేతలు ఘన స్వాగతం పలికారు. గ్రామ శివారులో కొండమ్మ చెరువు వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు మధ్యాహ్నం 12.20 గంటలకు ముఖ్యమంత్రి చేరుకొన్నారు. మంత్రులు అనగాని సత్యప్రసాద్, టీజీ భరత్, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యామ్‌బాబు, బి.పార్థసారథి, బొగ్గుల దస్తగిరి, తెదేపా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ, డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా కలెక్టర్ డా.ఎ.సిరి, ఎస్పీ విక్రాంత్ పాటిల్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ డా.సంజీవ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు, మాజీ ఎమ్మెల్సీ ఇక్బాల్, తెదేపా మంత్రాలయం, ఆలూరు ఇన్‌ఛార్జులు రాఘవేంద్రరెడ్డి, వైకుంఠం జ్యోతి, కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు బాస్కర్ల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై వినతిపత్రాల స్వీకరణ

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: మీ భూమి- మీ హక్కు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలుగొట్లలో ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులు వినతులు స్వీకరించారు. ఇందుకు స్థానిక ప్రజావేదిక సమావేశ సమీపంలో ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటు చేశారు. భూమి కొలతలు, పేర్లు తప్పులు, ఇతర లోపాలపై ప్రజలు వినతులు అందజేశారు. పేర్లు తప్పులు పడ్డాయని కొందరు, ఫొటోలు తప్పుల పడినట్లు మరికొందరు వినతులు అందజేశారు. దాదాపు 25కిపైగానే భూ సమస్యలపై అర్జీలు వచ్చినట్లు సిబ్బంది తెలిపారు.

నడవలేని స్థితిలో సభకు వచ్చిన రైతు

రైతు సంబరాలు కరపత్రాల ఆవిష్కరణ

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: మహానందిలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 16న నిర్వహించే 'రైతు సంబరాలు' కరపత్రాలను మంత్రి ఎన్ఎండీ ఫరూక్ ఆవిష్కరించారు. మహానంది మండల తెదేపా రైతు కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకల కరపత్రాలను శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కేసీ.కెనాల్ ప్రాజెక్టు ఛైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, నరాల మౌళీశ్వరరెడ్డి, కంచర్ల శివ, రాముడు, ఉల్లి మధు, పాశం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. మరోవైపు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. తన క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మరికొన్ని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక అందించాలని సూచించారు.

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి

సమన్వయంతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేద్దాం

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: అధికారులు సమన్వయంతో పనిచేసి యాగంటి ఉమామహేశ్వరస్వామి శివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేద్దామని రహదారి, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. యాగంటి ఉమామహేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆలయాధికారి పాండురంగారెడ్డి అధ్యక్షతన ఉత్సవాలపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శివరాత్రి ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్నారు. తాగునీరు, పారిశుద్ధ్యం, రవాణా, శాంతిభద్రతలపై అధికారులు దృష్టి సారించాలని సూచించారు. సామాన్య భక్తులకు సులువుగా దర్శనం దక్కేలా సౌకర్యం ఉండాలన్నారు. ఆలయ వరుసల్లో ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు బాధ్యతతో పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. శివరాత్రి రోజున టోల్‌గేట్ రుసుము రద్దు చేశారు. అలాగే మంత్రి సొంత నిధులతో లడ్డూ ప్రసాదం ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో నరసింహులు, తహసీల్దారు నారాయణరెడ్డి, ఎంపీడీవో నాగరాజు, సీఐ ప్రవీణ్‌కుమార్, ఆలయ ఛైర్మన్ మౌళీశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ-పంట నమోదులో జిల్లాకు మూడో స్థానం

సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్లు

డోన్, న్యూస్‌టుడే: రబీలో ఈ-పంట నమోదులో రాష్ట్రంలోనే నంద్యాల జిల్లా మూడో స్థానంలో నిలిచిందని జిల్లా వ్యవసాయాధికారి వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం డోన్‌లోని ఏడీఏ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా డోన్ డివిజన్‌కు సంబంధించి వ్యవసాయ పథకాల అమలుతీరు, రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో రబీలో 5.20 లక్షల ఎకరాలకు గాను 4.56 లక్షల ఎకరాల పంటల సాగు నమోదైందన్నారు. ఇందులో వరి, మొక్కజొన్న పంట అధికంగా సాగైందన్నారు. ఖరీఫ్‌లో 2.39 లక్షల హెక్టార్లకు గాను 2.95 లక్షల హెక్టార్లలో పంట సాగైందన్నారు. రైతులు ఆధునిక సాంకేతిక పద్ధతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం రైతు సంఘాల ద్వారా 47 డ్రోన్లను రైతులకు రాయితీపై అందించినట్లు తెలిపారు. వీటితో పాటు ప్రైవేటు డ్రోన్లు 100 వరకు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో ఏడీఏ సునీత, వ్యవసాయాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యంపై శ్రద్ధ చూపాలి

చాగలమర్రి, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజల ఆరోగ్యంపై వైద్య, ఆరోగ్య సిబ్బంది ఎప్పటికప్పుడు శ్రద్ధ వహించాలని సంచార చికిత్స జిల్లా నోడల్ అధికారి డా.జగదీష్‌చంద్రారెడ్డి తెలియజేశారు. చాగలమర్రి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లతో శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు వేయాల్సిన టీకాలను సమయానికి వేయాలన్నారు. క్రమం తప్పకుండా గ్రామాల్లో సిబ్బంది పర్యటిస్తూ ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఈనెల 17న నిర్వహించే జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైద్యులు ఇమ్రాన్, అంజలి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డా.జగదీష్ చంద్రారెడ్డి

ఉత్సవమూర్తులకు మంగళహారతి ఇస్తున్న అర్చకుడు

వైభవంగా భ్రమరాంబాదేవికి ఊయల సేవ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలో శుక్రవారం శ్రీభ్రమరాంబాదేవికి వైభవంగా ఊయలసేవ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో విశేష పుష్పాలంకరణలో శ్రీస్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఊయలపై కొలువుదీర్చారు. ఆలయ అర్చకులు స్వామిఅమ్మవార్లకు షోడశోపచార పూజలు నిర్వహించారు. అమ్మవారికి అష్టోత్తరం, త్రిశతి, ఖడ్గమాల, సహస్ర నామపూజలు, స్వామివారికి సహస్ర నామార్చనలు జరిపారు. అనంతరం విశేష పుష్పార్చనలు నిర్వహించి మంగళహారతులు సమర్పించారు.

బ్రహ్మోత్సవాలకు లక్ష విస్తరాకుల విరాళం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైల మహాక్షేత్రంలోని దేవస్థాన అన్నప్రసాద వితరణ విభాగానికి శుక్రవారం చీరాలకు చెందిన శ్రీభ్రమరాంబికా సేవా సమితి వారు లక్ష విస్తరాకులను విరాళంగా అందజేశారు. అన్నదాన విభాగం ఏఈవో సతీష్, పర్యవేక్షకులు దేవికకు విస్తరాకులను సంస్థ అధ్యక్షులు ఎం.వి. మహాలక్ష్మి ప్రతినిధులు అప్పగించారు. వీటి విలువ రూ.9లక్షలు ఉంటుందన్నారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం వినియోగించాలని విజ్ఞప్తి చేశారు.

జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లెలో ఈ నెల 10 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు పుల్లారెడ్డి, మాధవరెడ్డి శుక్రవారం తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో పోటీలు జరుగుతాయని తెలిపారు. విజేత జట్టుకు వరుసగా రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేల నగదు బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. పూర్తి వివరాలకు 9030980708, 9966728043 నంబర్లలో సంప్రదించాలని వారు కోరారు.

చూడ చూడ కొర్రకొంగలు వేరయా

హాలహర్వి మండలంలోని పప్పుశనగ పొలాల్లో కొర్రకొంగలు ఇలా వాలుతూ.. ఎగురుతూ కనువిందు చేస్తున్నాయి. ఏటా జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఈ పక్షులు వలస వస్తాయి. పప్పుశనగ పొలాల్లో వాలి వాటిని తిని కడుపు నింపుకొంటాయి. వీటి ద్వారా ఎలాంటి నష్టం లేదనుకుంటే పొరపాటే.. పంట కోత సమయంలో శనగ పంటను కుప్పలుగా వేసుకుంటారు. అలాంటి పొలంలో వేలాది సంఖ్యలో కొర్రకొంగలు వాలితే రైతులు పూర్తిగా నష్టపోవడం ఖాయం. ఉదయం, సాయంత్రం సమయంలో అన్నదాతలు ఇవి వాలకుండా పొలంలో కాపలా ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. – న్యూస్‌టుడే, హాలహర్వి

నేత్రపర్వంగా పల్లకి ఉత్సవం

నందవరం(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: బనగానపల్లి మండలం నందవరం గ్రామంలోని చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో శుక్రవారం నేత్రపర్వంగా పల్లకిసేవ కార్యక్రమం ఆలయ సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకిని అందంగా అలంకరించి అందులో ఉత్సవ విగ్రహాలుంచి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పల్లకితో ప్రాకార ఉత్సవం గావించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

గ్రామీణ జీవనోపాధుల బలోపేతమే లక్ష్యం

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి, కలెక్టర్ రాజకుమారి

ఎస్.రంగాపురం (ప్యాపిలి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర జీవనోపాధుల అభివృద్ధే లక్ష్యంగా నాబార్డు ఆర్థిక సహకారంతో, ఎస్ఆర్ఈడీ సంస్థ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్.రంగాపురం గ్రామంలో చేపట్టనున్న వాటర్‌షెడ్ ప్రాజెక్ట్ పనులకు సంబంధించి శుక్రవారం వారు శిలాఫలకాన్ని ఆవిష్కరించి, భూమి పూజ చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాటర్‌షెడ్ కార్యక్రమం ద్వారా మట్టి సంరక్షణ, నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూసార అభివృద్ధికి దోహదపడుతుందన్నారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. స్వయం సహాయక సంఘాల లబ్ధిదారులకు చెక్కు అందజేసి ఆదాయ వనరులు పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సౌరశక్తితో పనిచేసే ఆటోమేటిక్ బయో రిసోర్స్ సెంటర్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో నాబార్డ్ డీడీఎం కేఆర్‌డీ కార్తీక్, ఎస్ఆర్ఈడీ ఎన్జీవో అధ్యక్షులు దామోదర్‌రెడ్డి, జిల్లా లీడ్ మేనేజర్ రవీంద్రకుమార్, డ్వామా, డీఆర్‌డీఏ పీడీలు సూర్యనారాయణ, శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రాజారేణుక, తెదేపా నాయకులు లక్కసాగరం లక్ష్మీరెడ్డి, లక్ష్మీనారాయణయాదవ్, టి.శ్రీనివాసులు, బత్తుల రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

పోలీస్ సిబ్బంది సమస్యలు తెలుసుకుంటున్న ఎస్పీ సునీల్ షొరాణ్

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే: పోలీస్ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత నిస్తూ పోలీస్ సంక్షేమ దివస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్పీ సునీల్ షొరాణ్ అన్నారు. శుక్రవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ నిర్వహించారు. జిల్లాలోని వివిధ పోలీస్‌స్టేషన్, విభాగాలలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది, హోంగార్డ్స్ సమస్యలను ఆయన తెలుసుకున్నారు. పోలీసు కుటుంబాలకు అండగా ఉంటానని వారికి రావాల్సిన బెనిఫిట్స్‌ను త్వరగా అందించేందుకు కృషి చేస్తానని ఎస్పీ అన్నారు. స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో ముచ్చుమర్రి పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన హెడ్ కానిస్టేబుల్ ఎం.నాగేష్ కుటుంబానికి రూ.20.45లక్షల చెక్కును అందజేశారు. మృతుడి కుటుంబానికి పోలీస్ శాఖ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. నంద్యాల పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్‌స్టేషన్, ఫింగర్ ప్రింట్ కార్యాలయం, తిక్కసారి దర్గా బందోబస్తును ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని దస్త్రాలను పరిశీలించి, బాధితులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. దర్గాను సందర్శించే భక్తులకు, పట్టణ ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దొంగతనాలు, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం సిబ్బందిని అప్రమత్తం చేస్తూ జాగ్రత్తగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవస్థానము

యస్.కొత్తూరు గ్రామము, పాణ్యం మండలం, నంద్యాల జిల్లా.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు టెండర్-కం-బహిరంగ వేలము

పై దేవస్థానము నందు భక్తుల సౌకర్యార్థం దేవస్థానం హద్దుల యందు టెంకాయలు విక్రయించుకొనెడి హక్కు 1 సంవత్సరము కాలమునకు అనగా తేది: 20-02-2026 నుండి 19-02-2027 వరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మరియు టెండర్-కం-బహిరంగ వేలము తేది: 13-02-2026న ఉ॥ 12.00 గం॥లకు దేవాదాయ శాఖ అధికారుల సమక్షములో కార్యనిర్వహణాధికారి కార్యాలయము నందు నిర్వహించబడును.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా పాల్గొనదలచిన వారు

1. టెండర్ షెడ్యూలు డౌన్‌లోడ్ చేసుకొనుటకు ప్రారంభపు తేది: 06-02-2026 ఉ॥ 10.00 గం॥లకు
2. టెండర్ షెడ్యూలు సమర్పించుటకు చివరి తేది: 13-02-2026 ఉ॥ 10.00 గం॥లకు
3. టెండర్ షెడ్యూలు తెరచు తేది: 13-02-2026 మ॥ 12.00 గం॥లకు

గమనిక: ఇ-ప్రొక్యూర్‌మెంట్‌లో పాల్గొనదలచినవారు www.apeprocurement.gov.in లో సంప్రదించగలరు. 12.00గంటలకు బహిరంగ వేలము అనంతరము సీల్డ్ టెండర్ మరియు ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ఓపెన్ చేయబడును. మూడింటిలో ఏది హెచ్చుపాట వచ్చిన వాటిని మాత్రమే హెచ్చుపాటదారుని ఖరారు చేయబడును.

అదేవిధముగా పై కౌలుకాలము ప్రకారము దేవస్థానము నందు గాజులు, పటములు మరియు పూలు విక్రయించుకొనెడి హక్కు గుత్త బహిరంగవేలము తేది 13.2.2026న 12.30గం॥కు నిర్వహించబడును. వేలము షరతులు వేలము సమయంలో చదివి వినిపించబడును.

శ్రీ స్వామివారి సేవలో యం.రామక్రిష్ణ, కార్యనిర్వహణాధికారి, సెల్: 99892 52908 | అర్చకులు సిబ్బంది గ్రామ పెద్దలు, ప్రజలు

Nandi Automotives

(Authorised Dealer for Ashok Leyland Light-Vehicle)

ASHOK LEYLAND Koi Manzil Door Nahin

Wanted

Management
- General Manager - 1
- HR Manager -1

Sales
- Team Leader - 4
- Sales Executive -19
- Finance Coordinator - 1
- Insurance & RTO Coordinator - 1

Service
- Service Manager - 2
- Senior Technician - 15
- Helper - 15
- Service CRE- 3
- Service Advisor - 1
- Electrician- 2

★ Preferable small & Light commercial vehicle experience
★ Freshers also can apply

Location at: Kurnool, Adoni, Nandyal Ananthapur, Hindupur, Kalyandurg

Candidates with relevant experience may Walk-In for **Interview on 08-02-2026 between 9.30 AM to 5 PM.**
Along with Bio-data and Certificates.
Drop your Resume to: nandiautomotives3699@gmail.com

Interview

Address: Behind Sri Divya Restaurant (Kunda Biryani) Hyderabad - Bangalore Highway, Kurnool.

Cell: 99486 36339, 89195 06614, 80195 25535

ఆకులు రాలే కాలం.. అప్రమత్తతే ముఖ్యం

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ఈ ఏడాది వేసవికి ముందే ఎండలు మండుతున్నాయి. మరోవైపు అడవిలో చెట్ల ఆకులు రాలి పోగవుతున్నాయి. వీటికి నిప్పు అంటుకుంటే మానవాళి మనుగడకే ముప్పు వాటిల్లుతుంది. వేసవి సమయంలో అడవిలో అగ్నిప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. శివరాత్రి, ఉగాది పర్వదినాల్లో నల్లమల మీదుగా పాదచారులు నడిచి వెళ్తుంటారు. పొలపర్లు, వేటగాళ్లు అనుమతుల్లేకుండా అక్రమంగా తిరుగుతుంటారు. కొందరు నిప్పు పెట్టి అడవిని బుగ్గి చేస్తుంటారు. ఈ నేపథ్యంలో అడవిలో అగ్ని ప్రమాదాలు సంభవిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. నల్లమల చుట్టూ రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో దాదాపు 220 గ్రామాలుండగా ఆత్మకూరు డివిజన్ పరిధిలో 26 వరకు ఉన్నాయి. చాలామంది అటవీ సంపదపై ఆధారపడి జీవిస్తున్నారు. ఈ నేపథ్యంలో విలువైన అటవీ సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ఆయా ప్రాంతాల ప్రజలపై ఉంది. మరోవైపు అడవులు, వన్యప్రాణుల ప్రాధాన్యాన్ని ప్రచార రథాల ద్వారా వివరిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.

నల్లమలలో వ్యాపిస్తున్న మంటలు

అడవిని సంరక్షించేలా..

- నల్లమలలో నిప్పు రేగకుండా సంరక్షణ చర్యలు తీసుకుంటున్నారు. గడ్డి, చెట్ల ఆకులు రాలిన ప్రాంతాల్లో నిప్పు అంటుకున్నా మంటలు వ్యాపించకుండా ఫైర్‌లైన్, వ్యూలైన్స్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు.
- మంటలను ఆర్పేందుకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన బ్లోయర్‌ను వినియోగిస్తున్నారు. దీంతో మంటలను త్వరగా అదుపులోకి తీసుకురావచ్చు.

ఆత్మకూరు డివిజన్ పరిధిలో గత మూడేళ్లలో జరిగిన చిన్నచిన్న అగ్ని ప్రమాదాల వివరాలు

సం॥	ప్రమాదాలు
2021-22	1,007
2022-23	1,026
2023-24	1,037
2024-25	904

మంటలకు కారణాలెన్నో..

- నల్లమలలోని అన్ని రేంజ్‌ల పరిధిలో వేసవిలో తరచూ అగ్ని ప్రమాదాలు సంభవిస్తుంటాయి. కర్నూలు-గుంటూరు ప్రధాన రహదారి, శ్రీశైలం-దోర్నాల దారి వెంబడి కొందరు వాహనదారులు, పాదచారులు పడేసే బీడీ, సిగరెట్ల కారణంగా మంటలు రేగుతున్నాయి.
- వెదురు బొంగుల మధ్య రాపిడి కారణంగా నిప్పు రాజుకుంటోంది.
- శ్రీశైల జలాశయం విద్యుదుత్పత్తి కేంద్రం నుంచి విద్యుత్తు సరఫరా చేసే భారీ తీగలు నల్లమల మీదుగా వెళుతున్నాయి. అప్పుడప్పుడు వాటి నుంచి రాలి పడే నిప్పురవ్వలు మంటలకు ఓ కారణమవుతున్నాయి.
- సాంకేతిక పరికరాల కొరత సిబ్బందిని వేధిస్తోంది.

ఫైర్ ట్రాక్‌ల ఏర్పాటు

పొరపాటున అడవికి నిప్పంటుకున్నా అగ్నికీలలు వ్యాపించకుండా మధ్యలోనే ఆగిపోయేందుకు వీలుగా అడవిలో ఫైర్ ట్రాక్‌లు ఏర్పాటు చేశారు. నడక మార్గంతో పాటు అడవిలోని పలు దారుల్లో వీటిని సిద్ధం చేస్తున్నారు. ప్రమాదవశాత్తు మంటలు అంటుకున్నా వ్యాపించకుండా కొంత దూరంలోనే ఆగిపోయేలా ఈ ట్రాక్‌లు ఉపయోగపడతాయి.

ఎండు గడ్డి తొలగింపు

వేసవిలో ఎండు గడ్డి, ఎండిన ఆకులపై నిప్పు రవ్వలు పడిన క్షణాల్లోనే మంటలు ఉవ్వెత్తున ఎగసిపడుతాయి. ఈ నేపథ్యంలో ప్రమాద స్థాయిని తగ్గించేందుకు అడవిలో ఎండిన గడ్డిని తొలగించడంతోపాటు ప్రధాన మార్గాల్లో ఎండు ఆకులను ఎక్కడికక్కడ తొలగిస్తున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

ఎన్ఎస్‌టీఆర్ పరిధిలో ఆత్మకూరు, నంద్యాల, గిద్దలూరు, మార్కాపురం అటవీ డివిజన్ల పరిధిలో 25 రేంజ్‌లు 250 బీట్‌లు ఉన్నాయి. 750 మంది సిబ్బందికి గాను 250 మంది మాత్రమే ఉన్నారు. సిబ్బంది కొరత తీవ్రంగా వేధిస్తోంది. అగ్ని ప్రమాదాల సమయంలో మంటలు ఆర్పేందుకు ఫైర్ ప్రొటెక్షన్ వాచర్లు పనిచేస్తున్నారు. మంటలు ఆర్పేందుకు ఎన్ఎస్‌టీఆర్ పరిధిలో 100 బ్లోయర్లు అందుబాటులో ఉండగా.. అందులో ఆత్మకూరు డివిజన్ పరిధిలో 30 వరకు ఉన్నాయి.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్/ప్రైవేట్ తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి అధిక ధరకు కొంటాము. స్వాప్ క్యాష్/ సిల్వర్ గోల్డ్ ట్రేడింగ్ కం॥ ✆ 73821 14647.

REAL ESTATE

4BHK విల్లాస్, ప్లాట్స్ పొలాలు: కర్నూలు సిటీలో 4BHK విల్లాస్ అమ్మబడును. నంద్యాల హైవేకు ప్లాట్స్ సిటీ అగ్రికల్చరల్ పొలాలు అమ్మబడును. ✆ 9989115558.

LAND REQUIRED

Required Land above 3 Acres for Development at Kurnool, Munagala padu, Peddapadu. Contact: 97015 49945.

TO LET

COMMERCIAL

Shop Available for Rent, Opp. New Busstand, Nr. Ganesh Temple Kurnool, Brokers are not allowed. Contact: 94900 81533.

JOBS

Wanted ASO's and Sr. ASO's. Exp. Req: 2-6 Yrs. in Steel, MS Pipes, Hardware, Cement Sales, Olf: Any Degree, Age below 35 Yrs. Pls share ur CV to: 89770 27037.

ఫీల్డ్ ఆఫీసర్, టెలికాలర్స్, సిస్టమ్ ఆపరేటర్స్ శ్రీరామ్/ ముత్తూట్/ మణప్పురం స్టాఫ్, HDFC/AXIS బ్యాంక్, క్లర్క్, లోన్‌రికవరీ బాయ్స్ కావలెను. ✆ 97039 71968.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. జీతం రూ.10,000/- నుండి 15,000/- + ఇన్సెంటివ్. ✆ 63055 97809.

హెల్పర్ (బాయ్స్) సేల్స్ ఎగ్జిక్యూటివ్ (M/F) కావలెను. అర్హత: ఇంటర్మీడియట్ తెలిసి ఉండవలెను. Add: MN రాయల్ ఎన్‌క్లేవ్, స్టేషన్ వద్ద ఎదురుగా, కర్నూలు. ✆ 88869 95345.

ఒమేగా హాస్పిటల్‌లో స్టాఫ్‌నర్సు /మేనేజర్స్/ ఫిజియోథెరపిస్టులు /నర్సులు/ వర్కర్లు కావలెను. జీతం: రూ.18-20K. 89776 39662, 89776 39663.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@cswalhydraulics.com ✆ 96698 41000.

అన్నిరకాల బిజినెస్ ప్రకటనలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించే సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

•నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

సమస్యలపై పార్లమెంట్‌లో గళం వినిపించండి

ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న ఎస్టీయూ నాయకులు

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ-విద్యారంగ సమస్యలపై పార్లమెంట్‌లో గళం వినిపించాలని ఎస్టీయూ జిల్లా సంఘం నాయకులు ఎంపీ డా.బైరెడ్డి శబరిని కోరారు. దిల్లీలోని ఎంపీ నివాస గృహంలో శుక్రవారం సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.చంద్రశేఖర్, అజాం బేగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.శివశంకర్ తదితరులు ఆమెను కలిసి విజ్ఞప్తి చేశారు. వారు మాట్లాడుతూ రెండేళ్లలో టెట్ ఉత్తీర్ణత కావాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు సీనియర్ ఉపాధ్యాయుల్లో ఆందోళన కలిగిస్తోందన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛను విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఆర్థిక కార్యదర్శి నూరుల్లా, కమిటీ సభ్యులు పి.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మహానందీశునికి ఘనంగా పల్లకి సేవ

మహానంది, న్యూస్‌టుడే: మహానంది పుణ్యక్షేత్రంలో గంగా కామేశ్వరీదేవి సహిత మహానందీశ్వర స్వామివార్లకు ఘనంగా పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు. శుక్రవారం రాత్రి వేదపండితులు శాంతారామ్ భట్, నాగేశ్వరశర్మ, అర్చకులు శరభయ్య, ధర్మతేజలు వేదోక్తంగా పూజలు చేశారు. అనంతరం అంతర ప్రాకారోత్సవాన్ని చేశారు.

మహానందిలో పల్లకీ సేవలో పండితులు, భక్తులు

ముగిసిన తితిదే ధార్మిక పూజలు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: మండలంలోని జీ.వీరాపురం గ్రామంలో గత రెండు రోజులుగా చెన్నకేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న తితిదే ధార్మిక పూజలు శుక్రవారం ముగిశాయి. దేవతామూర్తులకు విశేష పూజలు నిర్వహించి గోపూజతో ముగించారు.

ఉద్యోగ భద్రత కల్పించాలి

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకంలో విధులు నిర్వహిస్తున్న క్షేత్రసహాయకులకు ఉద్యోగ భద్రత కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయకుడు రత్నమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంపీడీవో గాయత్రికి సమ్మె నోటీసు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నోటీసు అందజేశామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ?: మండలంలోని అనుపూరు, గగ్గటూరు గ్రామాల్లో దోమల బెడద అధికంగా ఉంది. **-రసూల్, రాకేష్**

✔: గ్రామాల్లో దోమల మందును పిచికారి చేయిస్తాం.
-వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో పాణ్యం

మిడుతూరు,న్యూస్‌టుడే : ?: మిడుతూరులోని కరువపేట, తొగట పేటల్లో ఉన్న మురుగు కాలువలు నిండి దుర్వాసన వస్తోంది. **-శ్రీనివాసులు, కురువపేట, మిడుతూరు.**

- మిడుతూరులోని బొడ్రాయి ప్రాంతంలో, కూడలిలో ఉన్న చిన్న నీటి ట్యాంకు కుళాయి బిరడాలు సక్రమంగా లేక నీరు వృథాగా పోతోంది. **-రమణయ్య, మిడుతూరు.**

✔: త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తాం.
- చాందిని, పంచాయతీ కార్యదర్శి, మిడుతూరు.

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని ప్రియాంక నగర్‌లో, సరస్వతినగర్‌లో కాల్వలు సరిగా శుభ్రం చేయడంలేదు. **-రాజు, రమణ, స్థానికులు**

?: పట్టణంలోని విశ్వనగర్‌లో వీధి కుక్కలతో ఇబ్బందులు పడుతున్నాం. **-ఆనంద్, స్థానికుడు**

✔: సిబ్బందిని పంపి కాల్వలు శుభ్రం చేయిస్తాం. మురుగును తొలగిస్తాం. కుక్కల సమస్య పరిష్కరిస్తాం.
- లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పల్లె వైద్యం.. అందక దైన్యం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాల భవనాలు లేక రోగులు, వైద్య సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైకాపా ప్రభుత్వంలో 2021లో 17.50 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రాలను నిర్మించేందుకు పనులు ప్రారంభించింది. కానీ చేసిన పనులకు బిల్లులు చెల్లించక, భవనాల పురోగతిపై వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడంతో పనులు మధ్యలోనే నిలిచిపోయాయి. కొన్ని పునాదులకే పరిమితమయ్యాయి. మరికొన్ని పైకప్పు వరకు పనులు చేసి మధ్యలో నిలిచిపోయాయి. దాంతో చాలా గ్రామాల్లో ఆ భవనాలు మందుబాబులకు అడ్డాగా మారాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆ భవనాలపై దృష్టి సారించి నిర్మాణాలు పూర్తి చేసి.. అందుబాటులోకి తీసుకురావాలని గ్రామీణ ప్రజలు విన్నవిస్తున్నారు.


ముసలిమడుగు గ్రామంలో దిమ్మెలకే పరిమితమైన ఆరోగ్య ఉపకేంద్రం

☛ పాములపాడు మండలంలోని జూటూరు గ్రామంలో 2021 సంవత్సరంలో ఆరోగ్య ఉపకేంద్రం పనులు ప్రారంభించి 2022లోపు పైకప్పు వరకు పనులు పూర్తి చేశారు. తర్వాత చేసిన పనులకు నిధులు మంజూరు కాకపోవడంతో ఆపేశారు. ప్రస్తుతం జూటూరు గ్రామంలో ఒక చిన్న అద్దె భవనంలో ఆరోగ్య ఉప కేంద్రం సేవలు అందిస్తున్నారు. అక్కడ రోగులకు ప్రాథమిక వైద్యం అందించేందుకు కూడా సరైన వసతులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆ గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తరచూ రోగాల బారిన పడుతున్నామని, ఆరోగ్య ఉప కేంద్రం నిర్మాణం త్వరగా పూర్తి చేసి వినియోగంలోకి తీసుకుని రావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

నిలిచిన ఆరోగ్య ఉప కేంద్ర భవనాలు

☛ పాములపాడు మండలంలోని చెలిమిల్ల గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం నిర్మాణం పూర్తయి రంగులు కూడా వేశారు. కానీ తలుపులు, కిటికీలు, బండలు వేయకపోవడంతో వినియోగంలోకి రాలేదు. దాంతో మందుబాబులకు అడ్డాగా మారింది.

☛ కొత్తపల్లి మండలంలోని ముసలిమడుగు గ్రామంలో పునాదులకే పరిమితమయ్యాయి. ప్రస్తుతం గ్రామానికి చివర ఉన్న ఒక చిన్న ప్రభుత్వ భవనంలో ఆరోగ్య ఉపకేంద్రం సేవలు అందిస్తున్నారు. ఆ భవనం చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగి, ఆ భవనం వద్దకు వెళ్లేందుకు ఆరోగ్య కేంద్రం సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం
నరేంద్ర, ముసలిమడుగు

ఆరోగ్య ఉప కేంద్రం భవనం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. చిన్న భవనంలో చికిత్స చేయించుకునేందుకు సరైన వసతులు లేవు. అధికారులు స్పందించి ఆరోగ్య ఉపకేంద్రం నూతన భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలి.

జగన్మాత సేవలో శ్రీశైలం ట్రస్టు బోర్డు ఛైర్మన్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన దుర్గమ్మను శ్రీశైలం దేవస్థానం ట్రస్టు బోర్డు ఛైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు శుక్రవారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఆదిదంపతుల పల్లకీ సేవలో దుర్గగుడి ట్రస్టుబోర్డు ఛైర్మన్ రాధాకృష్ణతో కలిసి రమేష్ నాయుడు పాల్గొన్నారు. దేవస్థానం అధికారులు ఆయనకు అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

పాఠశాల బలోపేతానికి కృషి

మాట్లాడుతున్న డీఈవో జనార్దన్‌రెడ్డి

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం విద్యాంజలి వాలంటరీ కార్యక్రమం తీసుకువచ్చిందని జిల్లా విద్యాశాఖాధికారి జనార్దన్‌రెడ్డి, సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు సమన్వయకర్త నిత్యానంద రాజులు పేర్కొన్నారు. పట్టణంలోని కేవీఎస్ పురపాలక పాఠశాలలో విద్యా వాలంటీర్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేసేందుకు ప్రజల భాగస్వామ్యం పెంచే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారులు, జిల్లా, మండల విద్యాధికారులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలు అందజేస్తాం

నంద్యాల గాంధీచౌక్, నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేస్తామని పురపాలక కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలోని నూనెపల్లె పురపాలక పాఠశాలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు చలపతితో మాట్లాడి విద్యార్థులు ఉత్తీర్ణత శాతాన్ని అడిగి తెలుసుకున్నారు. పదోతరగతిలో 580 పైగా మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు రూ.5వేలు ఉపకార వేతనాలను అందజేస్తామన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఉపాధ్యాయులు సుబ్బయ్య, వరప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. నంద్యాల పట్టణంలోని అన్ని కాలనీల్లో సమస్యలు పరిష్కరిస్తామని పురపాలక కమిషనర్ బండి శేషన్న పేర్కొన్నారు. పట్టణంలోని గాంధీనగర్, మల్లార్‌పేట, సంజీవనగర్, విశ్వనగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఆయన వెంట డీఈ నాగభూషణ్‌రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి నరసింహమూర్తి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మురళీధర్, శివప్రసాద్‌రెడ్డి, లక్ష్మీనారాయణశర్మ ఉన్నారు.

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న కమిషనర్

ఫీజుల దోపిడీని అరికట్టాలి

మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రైవేటు, డీమ్డ్ యూనివర్సిటీల ఫీజుల దోపిడీని అరికట్టాలని విద్యార్థి సంఘాల ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎంకర్ నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎర్రిస్వామి, సూర్యప్రకాష్ డిమాండు చేశారు. నంద్యాల పట్టణంలో శుక్రవారం విద్యార్థి సంఘాల నాయకులు మానవహారం చేపట్టి నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ తిరుపతిలో విద్యార్థి సంఘాల నాయకులపై దాడి చేసిన మోహన్ బాబు యూనివర్సిటీ సిబ్బంది, యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్, మహేష్, సమీర్, పునీత్, శశిధర్‌రెడ్డి, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగి మృతికి ఈవో సంతాపం

మహానంది, న్యూస్‌టుడే: మహానంది దేవస్థానంలో రికార్డు అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మదన్‌కుమార్(33) అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం ఈవో నల్లకాల్వ శ్రీనివాసరెడ్డి.. మదన్ మృతదేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. దేవస్థానం తరఫున అంత్యక్రియల నిమిత్తం రూ.25 వేల చెక్కును మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

స్పెల్‌బీ రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

అర్పనను అభినందిస్తున్న ప్రిన్సిపల్ అబ్బర్ రఫీ, ఉపాధ్యాయులు

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: స్పెల్‌బీ రాష్ట్ర స్థాయి పోటీల్లో బండిఆత్మకూరు ఆదర్శ పాఠశాలకు చెందిన బండపల్లి అర్పన తృతీయ స్థానం సాధించినట్లు ప్రిన్సిపల్ అబ్బర్ రఫీ తెలిపారు. శుక్రవారం విద్యార్థినిని అభినందించారు. ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న అర్పన జనవరి 31న విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని తృతీయ స్థానం సాధించినట్లు ఆయన వివరించారు. ఇందుకు కృషి చేసిన గైడ్ టీచర్లు అలీయాస్, నూర్జహాన్, అనూరాధను ప్రిన్సిపల్ అభినందించారు.

నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యం

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యంగా ప్రభుత్వం అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని చేపట్టిందని ఎంపీడీవో చంద్రశేఖర్ అన్నారు. పాములపాడు, తుమ్మలూరు గ్రామాల్లో అక్షర ఆంధ్ర సెంటర్లను శుక్రవారం తనిఖీ చేశారు. ప్రతి ఒక్కరూ చదువుకుని వేలిముద్రతో కాకుండా సంతకం చేయాలని సూచించారు. కేంద్రంలో చదువుతున్న వారికి పెన్సిళ్లు పంపిణీ చేశారు

పైప్‌లైన్ లీకేజీ.. నీరు వృథా

నంద్యాల పట్టణంలోని ఏపీఎస్‌పీ నగర్‌లో రహదారిపై పైప్‌లైన్ లీకవుతోంది. దీంతో నీరు రహదారి వెంట వృథాగా పారుతోంది. వేసవి సమీపిస్తుండటంతో నీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు లీకులకు మరమ్మతులు చేసి నీటి వృథాను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

మరమ్మతులు లేక.. నిరుపయోగం

చేతిపంపుల మరమ్మతులు అధికారులు పట్టించుకోకపోవడంతో నిరుపయోగంగా మారుతున్నాయి. బిజనవేముల గ్రామ ప్రారంభంలో ఉన్న చేతిపంపు ఏళ్ల తరబడి మరమ్మతులు చేయకపోవడంతో నిరుపయోగంగా మారి రోడ్డు నిర్మాణంతో పూడుకుపోయింది. అలాగే దుకాణాల సముదాయాల సమీపంలో ఉన్న చేతి పంపు కూడా కంప చెట్లలో కలిసిపోయింది. అధికారులు స్పందించి వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నందికొట్కూరు గ్రామీణం

గుంతల దారి.. ప్రమాదకరంగా మారి

నంద్యాల నుంచి నందమూరినగర్ మీదుగా రాయమాల్పురం వెళ్లే దారి దెబ్బతిని గుంతలమయంగా మారింది. రాత్రి సమయాల్లో గుంతలను గమనించకుండా ప్రయాణిస్తూ వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు. అధికారులు చర్యలు చేపట్టి రహదారికి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

ఇబ్బందులు పడుతున్న వాహనదారులు

నంద్యాల పట్టణంలోని రాజ్ థియేటర్ నుంచి టీటీడీ రోడ్డుకు వెళ్లే దారి నిత్యం వాహనదారులతో రద్దీగా ఉంటుంది. ఈ దారిలో మ్యాన్‌హోల్ పైకప్పు కుంగిపోవడంతో వాహనదారులకు రాత్రి సమయంలో దూరం నుంచి కనపడక తరచూ ప్రమాదాలబారిన పడుతున్నారు. దీంతో కొందరు గమనించి మ్యాన్‌హోల్‌పై రాళ్లను ఉంచారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని వాహనదారులు కోరుకుంటున్నారు.

–న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

సరళీకృత విధానాన్ని తీసుకురావాలి

సమావేశంలో మాట్లాడుతున్న మౌలానా

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: ప్రజలు తమ ఓటు హక్కు చూసుకోవడానికి సరళీకృత విధానాన్ని ప్రభుత్వం తీసుకురావాలని నంద్యాల ముస్లిం ఐకాస కన్వీనర్ మౌలానా, గౌరవాధ్యక్షులు అబులైస్, అబ్దుల్ సమద్ డిమాండు చేశారు. పట్టణంలో శుక్రవారం నంద్యాల ముస్లిం ఐకాస నాయకులు సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఎస్ఐఆర్(స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియ ద్వారా కొన్ని రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీలు, ఇతర వర్గాల ఓట్లను తొలగిస్తున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో అక్రమాలు జరగకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో తమీమ్ అన్సారీ, మౌలానా హాది, రహంతుల్లా, బాబాఫకృద్దీన్, ఎజాస్ హుస్సేన్, జక్రియా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా నిమిషాంబ దేవి ఆలయ వార్షికోత్సవం

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం ఆత్మకూరు బస్టాండు ప్రాంతంలో ఉన్న నిమిషాంబదేవి ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం ఆర్య క్షత్రియ చిత్తారి సంఘం ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృతాభిషేకాలు, అర్చనలు విశేషమైన పూజలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. ప్రతి మంగళవారం, శుక్రవారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు.

ప్రత్యేకాలంకరణలో నిమిషాంబదేవి

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: గర్భస్థ లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరమని ఆర్డీఓ నాగజ్యోతి అన్నారు. వైద్య ఆరోగ్య సిబ్బంది అనుమానిత ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆత్మకూరు డివిజన్‌లో బాలికల లింగ నిష్పత్తి తక్కువగా ఉందన్నారు. ఆర్డీఓ కార్యాలయంలో శుక్రవారం గర్భస్థ లింగ నిర్ధారణ చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద అవగాహన కరపత్రాలు పంపిణీ చేయాలన్నారు. కమిటీ సభ్యులు సయ్యద్, కాంతారావ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ నాగజ్యోతి

రైతు యాప్‌లో నమోదు చేసుకోవాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం రైతుల ప్రయోజనార్థం అందుబాటులోకి తెచ్చిన రైతు యాప్‌లో స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి రైతు పేరు నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు హేమలత తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 'రైతన్నా మీకోసం' కార్యక్రమం సందర్భంగా యాప్‌ను ప్రారంభించారన్నారు. వివిధ ప్రయోజనాలు పొందేందుకు ఫార్మర్ అప్లికేషన్ ఒక తప్పనిసరి వేదిక అన్నారు. వ్యవసాయానికి సంబంధించిన వివిధ రకాల సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

మిడుతూరు, న్యూస్‌టుడే: మిడుతూరు మండలంలో ఇప్పటి వరకు నిర్వహించిన గ్రీవెన్స్‌లో ప్రజల నుంచి వచ్చిన 240 దరఖాస్తుల్లో 200 సమస్యలను పరిష్కరించినట్లు నియోజకవర్గ ఎమ్మెల్యే జయసూర్య వెల్లడించారు. శుక్రవారం మండల కేంద్రం మిడుతూరులోని తహసీల్దారు కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక(గ్రీవెన్స్) ఎమ్మెల్యే అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ.. గత వైకాపా హయాంలో ప్రజల సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. వేసవిలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రజలకు సంక్షేమం, అభివృద్ధి చేస్తున్నారని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీని గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని పేర్కొన్నారు. వైకాపా నాయకులు ప్రసాదాలను కల్తీ చేసి భక్తుల మనోభావాలను దెబ్బతీశారని అన్ని విషయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దారు శ్రీనివాసులు, ఎంపీడీవో దశరథరామయ్య, సీడీపీవో మంగవల్లి, ఎస్సై ఓబులేసు, మండల అధ్యక్షుడు కాతా రమేష్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి వినతులు తీసుకుంటున్న ఎమ్మెల్యే జయసూర్య

బాల్య వివాహాలతో భవిష్యత్తుపై ప్రభావం

తమ్మడపల్లె, (మహానంది), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు వారి భవిష్యత్‌పై తీవ్ర ప్రభావం చూపుతాయని నంద్యాల డివిజన్ శక్తి బృందం హెడ్‌కానిస్టేబుల్ డీఎస్ ప్రసాద్ పేర్కొన్నారు. మహానంది మండలం తమడపల్లె గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిభను వెలికి తీసేందుకు విద్యార్థులు కృషి చేయాలన్నారు. హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, పోలీసులు రఫీ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

నేడు కానాల గ్రామ భూములపై విచారణ

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కానాల గ్రామంలోని జగనన్న కాలనీ కోసం గ్రామంలోని సీలింగ్ ల్యాండ్ కొనుగోలు చేసి సాగు చేసుకొంటున్న రైతుల నుంచి భూమిని సేకరించి అందులో కొంత భాగాన్ని రైతులకు తిరిగి ఇచ్చారు. అలా కొనుగోలు చేసి సాగు చేసుకొంటున్న రైతులందరినీ శనివారం జేసీ కార్యాలయంలో విచారణకు హాజరు కావాలని జేసీ కొల్లా బత్తుల కార్తీక్ ఆదేశాలు జారీ చేశారు. గతేడాది జులై 10వ తేదీన 'కానాలపై కన్నేసిన భూతాలు' శీర్షిక కథనాన్ని 'ఈనాడు'లో ప్రచురించారు. దీనిపై రెవెన్యూ అధికారులు తహసీల్దారు, రెవెన్యూ డివిజనల్ అధికారి పలు దఫాలుగా విచారణ చేపట్టారు. చివరకు ల్యాండ్ కొనుగోలు చేసిన శ్రీనివాసరెడ్డి, ఆశన్‌బీ, ముత్యావతి, వెంకటశివమ్మ, లక్ష్మీదేవి, పోలూరు శ్రీదేవి, పాటూరు శ్రీదేవి, అహమ్మద్ హుసేన్, గౌస్‌బీ, చుక్కా మహాలక్ష్మమ్మ, అల్లాబాకస్, 11 మందికి నోటీసులు ఇచ్చారు. వీరితో పాటు గ్రామీణ తహసీల్దారు, కానాల గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ సర్వేయరు, హాజరుకావాలని నోటీసులను జేఈ కార్యాలయం పంపింది.

సంక్షిప్త సమాచారం

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్ విద్యార్థులు కళాశాలలో కల్పించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రమణ్యం అన్నారు. శుక్రవారం కళాశాలలో న్యూరో స్పార్క్స్ 2కే26 కార్యక్రమం నిర్వహించారు.

గడివేముల, న్యూస్‌టుడే: గడివేములలోని కే బొల్లవరం రహదారిలో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రమాదంలో నలుగురు విద్యార్థులు గాయపడ్డారు. గాయపడిన వారిని గడివేముల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో చికిత్స నిర్వహించారు.

మహానంది, న్యూస్‌టుడే: విద్యార్థులకు మెరుగైన భోజనంతో పాటు మంచి విద్యను అందించాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. మహానంది మండలంలోని అబ్బీపురం, పుట్టుపల్లె, శ్రీనగరం గ్రామాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న ప్రభుత్వ పథకాల వివరాలను తెలుసుకున్నారు.

నందికొట్కూరు గ్రామీణం,న్యూస్‌టుడే: పాములపాడు మండలంలోని లింగాల గ్రామంలో వెంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని గ్రామ సర్పంచి మల్లేశ్వరరెడ్డి అన్నారు. తహసీల్దార్ సుభద్రమ్మకు వినతి పత్రం అందజేశారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: కార్మికులు పోరాడి సాధించుకున్న చట్టాలను పునరుద్ధరించాలని ఐఎఫ్‌టీయూ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయకులు డిమాండు చేశారు. పట్టణంలోని శుక్రవారం దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని గోడపత్రికలు ఆవిష్కరించారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు డిమాండు చేశారు.

మిడుతూరు,న్యూస్‌టుడే: గ్రామాల్లో పన్ను వసూళ్లను వేగవంతం చేయాలని డీఎల్పీవో అన్వరాబేగం ఈవోఆర్డీ సంజన్న, గ్రామ కార్యదర్శిని ఆదేశించారు. మిడుతూరు సచివాలయాన్ని ఆమె తనిఖీ చేశారు.

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే: నంద్యాల పట్టణం సాయిబాబానగర్‌లో ఉన్న తిక్కస్వామి దర్గాలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

యువకుడి ఆత్మహత్య

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ శివారులోని నందమరి నగర్‌కు చెందిన షమీఉల్లా(23) గురువారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు గ్రామీణ సీఐ ఈశ్వరయ్య శుక్రవారం తెలిపారు. యువకుడు గౌండా పనిచేసేవాడు. తండ్రి కొన్నేళ్ల క్రితం మృతి చెందాడు. తల్లి రమీజాతో పాటు ఇద్దరు చెల్లెళ్లు ఉన్నారు. కొద్ది నెలల నుంచి షమీఉల్లా మద్యానికి బానిసయ్యాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ వెల్లడించారు.

తాళం వేసిన ఇంట్లో చోరీ

నందికొట్కూరు గ్రామీణం, న్యూస్‌టుడే: బ్రాహ్మణకొట్కూరులో తాళం వేసి ఉన్న ఇంట్లో గురువారం రాత్రి చోరీ జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన సయ్యద్‌బాషా లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తుంటారు. సయ్యద్‌బాషా వేరే ప్రాంతానికి వెళ్లారు. ఆయన భార్య సొహస్త ఇంటికి తాళం వేసి, అదే గ్రామంలో ఉన్న పుట్టింటికి వెళ్లింది. గురువారం అర్ధరాత్రి దొంగలు ఇంట్లోకి చొరబడి బీరువా పగలగొట్టారు. 20 తులాల వెండి, అర తులం బంగారు అపహరించారు. ఉదయాన్నే గమనించిన కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. ముగ్గురు వ్యక్తులు ద్విచక్రవాహనంపై వచ్చి దొంగతనం చేసినట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు

వ్యర్థాలకు విలువ కట్టి

◆ గ్రామాలకు స్వచ్ఛ రథాలు

నంద్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ ప్రజారోగ్యానికి భద్రత కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తోంది. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఘన వ్యర్థాల సేకరణకు అధికారులు చర్యలు చేపట్టారు. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్(ఆర్‌జీఎస్ఏ) పథకం పేరుతో దీన్ని అమలు చేస్తున్నారు. ఇందుకు స్వచ్ఛ రథాలు అందుబాటులోకి తెచ్చారు.

ప్రయోగాత్మకంగా..

గ్రామాల్లో సరకులు అందజేస్తున్న సిబ్బంది

జిల్లా పరిధిలో మొత్తం 9 మండలాల్లో ప్రయోగాత్మకంగా దీన్ని అమలు చేస్తున్నారు. నంద్యాల, పాణ్యం, కొలిమిగుండ్ల, శిరివెళ్ల, బండిఆత్మకూరు, డోన్, సంజామల, నందికొట్కూరు, అవుకు మండలాల్లో అమలు చేస్తున్నారు. స్వచ్ఛ వాహనాల్లో వ్యర్థాలు నిలువ చేసేందుకు ప్రత్యేకంగా అరలు ఏర్పాటు చేశారు. ఒక్కో వాహనం ఏర్పాటుకు ప్రభుత్వం ముందుగా రూ.50 వేల సాయం అందించింది. ఒక్కో దానికి ఒక ఆపరేటర్‌ను నియమించారు. అతనికి ప్రతి నెలా రూ.25వేల చొప్పున ఇస్తున్నారు.

ప్రతి ఇంటికి తిరుగుతూ..

ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో స్వచ్ఛ రథం ఆయా గ్రామాల్లో తిరుగుతుంది. ప్రతి ఇంటికీ వెళ్లి పాడైపోయిన, పక్కన పడేసిన ఘన వ్యర్థాలను సేకరించి తూకం వేస్తారు. బరువు ఆధారంగా ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం విలువకు తగిన నిత్యావసరాలు ఇస్తారు. సేకరించిన వస్తువులను ఆపరేటర్.. బహిరంగ మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకొంటాడు.

కొనుగోలు చేస్తున్న వస్తువులకు కిలో ధర

ఇనుము రూ.20, పేపర్లు రూ.15, పుస్తకాలు రూ.10, అట్టపెట్టెలు రూ.10, ప్లాస్టిక్ సీసాలు రూ.20, గాజు సీసాలు రూ.2, స్టీల్ వస్తువులు రూ.40, అల్యూమినియం రూ.120 చెల్లిస్తారు.

అందుబాటులో ఉన్న సరకుల ధరలు

కొబ్బరినూనె సీసా రూ.18, సర్ఫ్ ప్యాకెట్ రూ.12, బట్టల సబ్బు రూ.10, ఒంటి సబ్బు రూ.10 , టీ, బ్రూ, కాఫీ పొడి ప్యాకెట్ రూ.3, షాంపు రూ.2, టూత్ పేస్టు రూ.10, ఉల్లిపాయలు రూ.23, టూత్‌బ్రష్ రూ.11, పెన్నులు రూ.3, గోధుమ పిండి రూ.60, వేరుసెనగ గుళ్లు పావు కేజీ రూ.32, మినప గుళ్లు పావుకేజీ రూ.30, కందిపప్పు పావు కేజీ రూ.30.

(c) eenadu

నాటక పోటీల్లో విద్యార్థి ప్రతిభ

రుద్రవరం, న్యూస్‌టుడే: గత జనవరిలో జరిగిన రాష్ట్రస్థాయి ఆన్‌లైన్ మోనో యాక్షన్ పోటీల్లో ఆదర్శ పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థి యతీంద్ర సింహ ప్రథమ స్థానం సాధించాడని ప్రిన్సిపల్ నాగేశ్వర్‌రావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ యగోడా చారిటబుల్ ట్రస్ట్(గుంటూరు) ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థి ప్రథమ స్థానం సాధించాడన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు.

అందుబాటులో యునానీ మందులు

సంజామల, న్యూస్‌టుడే: సంజామల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల వ్యాధులకు యునానీ మందులు అందుబాటులో ఉన్నాయని యునానీ వైద్యులు గోకారి చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం యునానీ మందులను పంపిణీ చేసిందన్నారు. మండల ప్రజలు వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆళ్లగడ్డ

• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిర్మూలనకు సమష్టి కృషి అవసరమని జేకేఆర్ సంస్థ అధ్యక్షులు బ్రహ్మానందచారి పేర్కొన్నారు. పలుకూరు గ్రామంలో ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు, ఆరోగ్యంగా ఉన్న గర్భిణులకు ప్రోత్సాహక బహుమతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM) ఆళ్లగడ్డ: 8008 574916 డోన్ పట్టణం: 94408 57790 బనగానపల్లె: 80085 73763

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని చాకలిపేట-పెద్దమార్కెట్ రహదారికి మరమ్మతులు చేపట్టాలి. - **శశి కుమార్, బేతంచెర్ల.** ✔: పరిశీలించి త్వరలో పనులు చేయిస్తాం. - **మధుతేజరెడ్డి, మున్సిపల్ ఏఈ.** ?: నంద్యాల క్రాస్ రోడ్డు వద్ద ఉన్న పెద్దకాలువ వ్యర్థాలతో నిండిపోయింది. - **సురేష్, బేతంచెర్ల.** ✔: కాల్వలో పేరుకపోయిన వ్యర్థాలను తొలగిస్తాం. - **మధుకుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని వీరారెడ్డిపల్లెలో బీసీ కాలనీలో వీధిదీపాలు ఏర్పాటు చేయాలి. - **పార్వతీశం.** ✔: నూతన వీధిదీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం. - **లక్ష్మీమనోహర్, పంచాయతీ కార్యదర్శి.**

కోటకందుకూరు(ఆళ్లగడ్డ గ్రామీణం), న్యూస్‌టుడే: ?: కోటకందుకూరు గ్రామంలో ఆళ్లగడ్డ పొలం రస్తాలో చెత్త వేసి నిప్పంటిస్తున్నారు. - **హుశేన్, కోటకందుకూరు.** సమాధానం: చెత్తను కాల్చకుండా చర్యలు తీసుకుంటాం. - **నూర్జహాన్, ఎంపీడీవో.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: కోవెలకుంట్ల పట్టణంలోని రంగరాజుపేటలో కుక్కలను బెడద అధికమైంది. - **శివుడు, స్థానికుడు.** ✔: తగిన చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

డిగ్రీ కళాశాలలో మెరుగైన సౌకర్యాలు

కార్యక్రమంలో మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.భారతి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని, కళాశాలలో చేరాలని కళాశాల ప్రిన్సిపల్ డా.ఎం.భారతి ఇంటర్ విద్యార్థులకు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు అవగాహన పెంచేందుకు 'ఓపెన్ డే' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కళాశాలలో అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన, విద్యార్థుల్లో వివిధ కోర్సుల ద్వారా నైపుణ్యాలు పెంపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాశాలలో సువిశాలమైన క్రీడా మైదానం, ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్, వ్యాయామ పరికరాలు, గ్రంథాలయం, ఎన్ఎస్ఎస్ తదితర సౌకర్యాలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.వీరాచారి, ఐక్యూ కోఆర్డినేటర్ డా.లలితకుమారి పాల్గొన్నారు.

ఆరోగ్య సర్వే పరిశీలన

యర్రగుంట్ల (శిరివెళ్ల), న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారా అనారోగ్య సమస్యలు దూరమవుతాయని శిరివెళ్ల, యర్రగుంట్ల పీహెచ్‌పీ వైద్యాధికారులు ఆంజనేయులునాయక్, భవ్యశ్రీ పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని క్యాన్సర్, బీపీ, షుగర్ వ్యాధుల సర్వేను వైద్యాధికారులు శుక్రవారం తనిఖీ చేసి సిబ్బంది ద్వారా పలు వివరాలను అడిగి తెలుసుకున్నారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిబ్బంది ఇంటింటికి వెళ్లి సర్వే చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమ లేఅవుట్లు.. నిబంధనలకు తూట్లు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అక్రమాలను అరికట్టడంపై దృష్టి కేంద్రీకరించింది. పురపాలికల్లో స్థిరాస్తి, ఇళ్లు, భవన నిర్మాణాల్లో అక్రమాలను కట్టడి చేసేందుకు ఎల్‌ఆర్‌ఎస్(లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్) ఈ పథకానికి ప్రచారం నిర్వహించినా స్పందన మాత్రం అనుకున్నంతగా కన్పించడం లేదు. ఆళ్లగడ్డ పట్టణంలో పుట్టగొడుగుల్లా అక్రమ లేఅవుట్ వెంచర్లు వెలిశాయి. లేఅవుట్ల క్రమబద్ధీకరణ పూర్తయితే కనీసం రూ.60లక్షల ఆదాయం వస్తుంది. మరోవైపు ఇళ్ల నిర్మాణాలకు ఉన్న అడ్డంకి తొలగుతుంది. ఇది కూడా పురపాలికకు ఆదాయాన్నిస్తుంది.

ఆళ్లగడ్డ పరిధిలో కోటకందుకూరు దారిలో ఏర్పడిన అక్రమ లేఅవుట్ ఇది. యథేచ్ఛగా ప్లాట్లు వేసి విక్రయాలకు సిద్ధమవుతున్నారు. ఆళ్లగడ్డ జాతీయ రహదారి, బైపాస్ రహదారికి ఇరువైపులా పదుల సంఖ్యలో అక్రమ లేఅవుట్‌లు ఉన్నాయి. ఎంపీడీవో కార్యాలయం, శిల్పకళామందిరాల వద్ద పెద్ద ఎత్తున అక్రమ స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నారు. అనుమతులు లేని ప్లాట్లను కొనుగోలు చేసిన సామాన్యులు ఇల్లు కట్టుకోవడానికి మున్సిపల్ కార్యాలయానికి వెళ్తేగాని అసలు విషయం తెలియడం తెలియడం లేదు.

కనిపించని స్పందన

ఆళ్లగడ్డ పురపాలిక పరిధిలో 27 లేఅవుట్‌లు ఉన్నాయి. వాటిలో కేవలం 12 లేఅవుట్‌లకు మాత్రమే అన్ని అనుమతులు ఉన్నాయి. మిగతా 17 లేఅవుట్‌లకు యజమానులకు నోటీసులు ఇచ్చారు. కొన్ని అక్రమ లేఅవుట్ ప్రహరీలను కూల్చివేశారు. ఎల్‌ఆర్‌ఎస్‌కు గడువును మరో రెండునెలలు పెంచడంతో ఈ సమయంలోనైనా క్రమబద్ధీకరణకు స్థిరాస్తి వ్యాపారులు ముందుకు వస్తారన్న ఆశతో టీపీవో సిబ్బంది ఉన్నారు. ఎల్‌ఆర్ఎస్ పథకంపై ప్రచారం చేస్తున్నా స్థిరాస్తి వ్యాపారుల నుంచి స్పందన కన్పించడం లేదు.

డోన్ మున్సిపాలిటీలో..

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పేరంటాళ్లమ్మ గుడి సమీపంలో 1.5 ఎకరాల స్థలంలో అక్రమంగా లేఅవుట్‌లు వేసి ప్లాట్లను విక్రయిస్తున్నారు. సెంటు రూ.2.5 లక్షలకు పైగానే విక్రయిస్తున్నారు. పురపాలక పరిధిలో 2023-24 ఏడాదిలో ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా 27 దరఖాస్తులు రాగా రూ.10 లక్షల వరకు ఆదాయం వచ్చింది. ప్రస్తుతం రైతు మిత్ర కాలనీ, కంబాలపాడు రోడ్డు ప్రాంతం తదితర ప్రాంతాల నుంచి ఎల్‌ఆర్‌ఎస్ ద్వారా 92 దరఖాస్తులు వచ్చాయని, దీని ద్వారా రూ.80 లక్షల దాకా ఆదాయం వచ్చింది. ఎల్‌ఆర్‌ఎస్ స్కీమ్ గడువు పెంచడంతో మరిన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

రంజాన్ మాసం విశిష్టతపై సదస్సు


గోడపత్రాలను విడుదల చేస్తున్న ధార్మిక పండితులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రంజాన్ నెల విశిష్టతపై నంద్యాలలో శనివారం జరగబోయే సదస్సును విజయవంతం చేయాలని మౌలానా అబ్దుల్ హాది అన్నారు. పట్టణంలోని ఈద్గా మసీదులో సదస్సుకు హాజరు కావాలని ముస్లింలకు ఆహ్వానం పలుకుతూ గోడపత్రాలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ నెలను ధార్మిక ఆచరణలతో ముస్లింలు సద్వినియోగం చేసుకోవాలని, ఉపవాసం, ప్రత్యేక నమాజులు, దానధర్మాలతో కలిగే లాభాలను ధార్మిక పండితులు సదస్సులో వివరిస్తారన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ జేఏసీ కన్వీనరు బీరువాల బాషా, ఇస్లాం ధార్మిక పండితులు మహమ్మద్ హుస్సేన్, షరీఫ్, ఖలీద్, హబీబుల్లా, మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

వృథాగా నీరు.. కనిపించని తీరు

ఉయ్యాలవాడ మండలం సర్వాయిపల్లె గ్రామంలోని బస్టాపు వద్ద బోరు మరమ్మతులకు గురైంది. దీంతో వారం రోజులుగా తాగునీరు వృథాగా అవుతుంది. ఈ కారణంగా గ్రామంలోని కుళాయిలకు నీరు సరిగా సరఫరా కావడం లేదు. నీరు అందక గ్రామస్థులు అవస్థలు పడుతున్నారు. మరమ్మతులు చేయాలని పంచాయతీ అధికారులకు గ్రామస్థులు విన్నవించినా చర్యలు తీసుకోవడం లేదు. వృథా నీటిని అరికట్టేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సర్వాయిపల్లె(ఉయ్యాలవాడ)

ప్లాస్టిక్ వ్యర్థాలు.. అపరిశుభ్రంగా వీధులు

డోన్ పట్టణంలోని పలు కాలనీల్లోని రహదారుల పక్కన డంపర్ బిన్నుల వద్ద చెత్తాచెదారం పేరుకపోయి అపరిశుభ్రంగా దర్శనమిస్తున్నాయి. పట్టణంలోని ఎస్బీఐ సమీపంలో, ఉపరితల వంతెన కింద వ్యర్థాలు పేరుకపోయి అపరిశుభ్రత తాండవిస్తోంది. ప్లాస్టిక్ కవర్లు సమీపంలోని దుకాణాల ముందుకు గాలికి కొట్టుకుని వస్తుండటంతో యజమానులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మున్సిపల్ యంత్రాంగం స్వచ్ఛ ఆంధ్రపై ర్యాలీలు నిర్వహిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. పట్టణంలోని పారిశుద్ధ్యం పడకేసింది ప్రజలు అసహనం చెందుతున్నారు. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

గుంతలు.. వాహన దారుల తిప్పలు

ఐదేళ్ల వైకాపా పాలనలో అభివృద్ధి గాలికొదిలేయడంతో రహదారులు పూర్తిగా దెబ్బతిన్నాయి. కనీస మరమ్మతులకు సైతం నిధులు మంజూరు చేయక పోవడంతో రోడ్డు ప్రయాణం కష్టంగా మారింది. బేతంచెర్ల నుంచి వెల్దుర్తి వరకు 32 కి.మీ. మేర రెండు వరుసల రహదారిని రూ.42 కోట్లతో నిర్మించారు. ముద్దవరం పాఠశాల సమీపంలో, పెండేకల్లు గ్రామంలోని ప్రధాన రహదారిని విస్తరించి నిర్మించక పోవడంతో గుంతలు పడి వాహన చోదకులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, ముద్దవరం(బేతంచెర్ల)

భవనం.. నిరుపయోగం

బనగానపల్లి మండలం యాగంటి క్షేత్రం సమీపంలో గతంలో ప్రభుత్వం క్లస్టర్ స్థాయి జీవనోపాధుల వనరుల కేంద్రాన్ని జిల్లా నీటి యాజమాన్య సంస్థ నిర్మించింది. గతంలో పలు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేవారు. అయితే చాలా సంవత్సరాలుగా ఇక్కడ ఎటువంటి కార్యక్రమాలు జరపడం లేదు. రూ.లక్షలు వెచ్చించిన భవనం నిరుపయోగంగా మారింది. అధికారులు చర్యలు తీసుకొని వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

ముగిసిన శిక్షణ కార్యక్రమం

ముత్యాలపాడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలో బర్డ్స్ స్వచ్ఛంద సంస్థ, బర్డ్స్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లాలోని

శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న సువర్చల

కస్తూర్బా గాంధీ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, వార్డెన్‌లకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. స్థానిక శిక్షణ కేంద్రంలో జీసీడీవో సువర్చల మాట్లాడుతూ కేజీబీవీల్లో ప్రిన్సిపాళ్లు, వార్డెన్లు తీసుకోవాల్సిన చర్యలపై సూచించారు. విద్యాభివృద్ధికి, బాలికల ఆరోగ్యం, ఇతర అంశాలపై సూచనలిచ్చారు. అలాగే నిధుల వినియోగంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బర్డ్స్ సంస్థల అధినేత పాల్‌రాజారావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ముగిసిన ఉరుసు

బేతంచెర్ల, అవుకు, న్యూస్‌టుడే: కొలుములపల్లె గ్రామంలో వన్నూరువలీ స్వామి దర్గా ఉరుసు ఉత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్గాలో ప్రార్థనలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భక్తులకు అన్నదానం చేశారు. తెదేపా సింగిల్ విండో అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్, తెదేపా నాయకులు పోలూరు రామిరెడ్డి, ఉన్నం సుధాకర్, రామ్మూర్తి, భాజపా నాయకులు ఉపేంద్ర పాల్గొన్నారు. అవుకు మండలం కునుకుంట్ల సమీపంలో టెక్కెస్వామి దర్గాలో శుక్రవారం నిర్వహించిన ఉరుసు ముగిసింది. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు నిర్వాహకులు గూడాల ప్రతాప్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. స్థానిక ఎస్సై అశోక్ ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు నిర్వహించారు.

కల్యాణ మండపం షెడ్డు ఏర్పాటు

మూడురాళ్లపల్లె(చాగలమర్రి), న్యూస్‌టుడే: చాగలమర్రి మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో శ్రీదేవి, భూదేవి సమేత లక్ష్మీవెంకటేశ్వరస్వామి

నూతనంగా నిర్మించిన కల్యాణ మండపం షెడ్డు

ఆలయం ఆవరణలో కల్యాణ మండపం, భోజనశాల షెడ్డును ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన పులి చిన్న ఓబుల్ రెడ్డి, పద్మావతమ్మ దంపతులు ఆలయ అభివృద్ధికి రూ.14 లక్షలు వెచ్చించి కల్యాణ మండపానికి రేకుల షెడ్డును ఏర్పాటు చేశారు. ఆలయ వార్షికోత్సవం రోజున ప్రారంభిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కోరుమానుపల్లె గ్రామ సమీపంలో నిర్మిస్తున్న గుండం ఆంజనేయస్వామి దేవాలయానికి కొలిమిగుండ్ల తెదేపా నాయకులు గూలి నాగేశ్వరరెడ్డి దేవాలయం చుట్టు గ్రిల్ ఏర్పాటుకు రూ.1.30వేలు విరాళంగా ఇచ్చినట్లు శుక్రవారం తెలిపారు. దేవాలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మికం

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

హెచ్‌కొట్టాల(బేతంచెర్ల), న్యూస్‌టుడే: బేతంచెర్ల మండల పరిధిలోని శైవ క్షేత్రమైన ముచ్చట్ల మల్లికార్జున స్వామి ఆలయం నుంచి శివ మాలధారులు ఇరుముడులు సమర్పించేందుకు శ్రీశైలానికి బయలుదేరి వెళ్లారు. శుక్రవారం ఆలయ అర్చకులు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శివ మాలధారులు యోగేంద్ర బాబు, మధు, రాము, చక్రపాణి రెడ్డి స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

యాగంటి(బనగానపల్లి గ్రామీణం), న్యూస్‌టుడే: యాగంటిలో శివరాత్రి ఉత్సవాలను సందర్భంగా నిర్వహిస్తున్న వృషభాల బండలాగుడు పోటీలు విజయవంతం చేద్దామని మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణంలో పోటీల కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఆలయ ఛైర్మన్ మౌళీశ్వరరెడ్డి పాల్గొన్నారు.

కల్తీ నెయ్యి కారకులను అరెస్టు చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న డా.కుంచం వెంకటసుబ్బారెడ్డి

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: తితిదేకు కల్తీ నెయ్యి సరఫరా చేసిన కారకులను అరెస్టు చేయాలని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపకుడు డా.కుంచం వెంకటసుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ అతిథి గృహంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. నెయ్యిని కల్తీ చేసి రూ.కోట్లు సంపాదించాలన్న ఉద్దేశంతో 2020లో ఎలాంటి అధ్యయనం, శాస్త్రీయత లేకుండా టెండర్ నిబంధనలను మార్చారన్నారు. కల్తీకి కారకులైన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని లేకపోతే తిరుపతిలోని ఈవో కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేస్తానన్నారు.

యువతకు ఉపాధి కల్పించాలని వినతి

మంత్రి నారా లోకేశ్‌తో శ్రీనివాసులుయాదవ్

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బూత్ ఇన్‌ఛార్జీలకు సంబంధించి అబ్జర్వర్లకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులకు తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటనాయునిపల్లె శ్రీనివాసులుయాదవ్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్‌ను తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిశారు. డోన్ నియోజకవర్గ అభివృద్ధి గురించి చర్చించినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు.

ఇళ్ల నిర్మాణాలకు పంచాయతీ అనుమతులు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు ఇస్తామని ఈవో సతీష్‌కుమార్‌రెడ్డి శుక్రవారం తెలిపారు. ఇళ్లు నిర్మించుకునే యజమానులు 300 చదరపు మీటర్ల కంటే తక్కువ ఉంటే (7.41 సెంట్లు) 'కుడా'కు వెళ్లాల్సిన పనిలేదన్నారు. గతంలో కుడాకు వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి అధికారులతో మాట్లాడి పంచాయతీ అనుమతులతో ఇళ్లు కట్టుకునే విధంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. వ్యాపార సముదాయాలకు మాత్రం తప్పకుండా 'కుడా' అనుమతులు తీసుకోవాలని అన్నారు. ప్రజలు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆయన వెల్లడించారు.

అవిశ్వాస తీర్మానంపై స్పందించని అధికారులు

శెట్టివీడు(చాగలమర్రి), న్యూస్‌టుడే: శెట్టివీడు గ్రామ పంచాయతీలో ఉపసర్పంచి ప్రభావతమ్మపై ఆరుగురు వార్డు సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై జిల్లా పంచాయతీ అధికారి చర్యలు తీసుకోకుండా తిరిగి సర్పంచిగా బాధ్యతలు అప్పగించడం విడ్డూరంగా ఉందని తెదేపా నాయకులు నరసింహారెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ రాజ్ చట్టాన్ని అతిక్రమించి ఈ విధంగా చేయడంపై కలెక్టరుకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

పరిశుభ్రతతోనే రోగాలు దూరం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణ పరిధిలోని బుడగ జంగాల కాలనీలో పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా.నరసింహ ఆధ్వర్యంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కాలనీ ప్రజలతో మాట్లాడుతూ వృథా నీటి నిల్వల్లో దోమలు పెరుగుతాయని, ఇవి ప్రమాదకరంగా మారతాయన్నారు.

లక్ష్యం ఘనం.. పూర్తికాని వైనం

అప్పలాపురంలో పూర్తయిన నిర్మాణం

బనగానపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పాడి రైతులను ఆదుకోవాలనే లక్ష్యంతో ముందుకు సాగుతోంది. అందులో భాగంగా ఎండావానల నుంచి మూగజీవాలను రక్షణ కల్పించేందుకు పశువుల మినీ గోకులం షెడ్డు నిర్మాణానికి రాయితీ అందిస్తోంది. ఒక్కో షెడ్డు నిర్మాణానికి రూ.2లక్షల ఆర్థిక సాయం మంజూరు చేస్తోంది. అయితే వాటి నిర్మాణంలో కొంతమేర జాప్యం కొనసాగుతోంది.

నత్తనడకన గోకులం షెడ్డు పనులు

అవగాహన కల్పించడంలో విఫలం

● బనగానపల్లి నియోజకవర్గంలో 128 షెడ్లు నిర్మాణం చేయాలని లక్ష్యం నిర్ణయించింది. వాటిలో ప్రస్తుతానికి 63 మాత్రమే నిర్మాణం పూర్తయ్యాయి. మిగిలిన పనులు వివిధ దశల్లో ఉండి దర్శనమిస్తున్నాయి. అధికారులు రైతులకు అవగాహన కల్పించి వాటిని పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. బనగానపల్లి నియోజకవర్గంలో ఇప్పటి వరకు దాదాపుగా 50 శాతం పనులు పూర్తికాగా మరో 50 శాతం మిగిలి ఉన్నాయి. గ్రామాల్లోని పాడిరైతులకు తగిన సూచనలు చేసి పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. ● గతేడాది ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు బిల్లులు మంజూరు కాకపోవడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. కూటమి ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని కోరుతున్నారు. అప్పు చేసి మరీ నిర్మించుకున్నామని ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు.

నియోజకవర్గంలో గోకులం షెడ్డు నిర్మాణ వివరాలు

మండలం	మంజూరైంది	పూర్తైనవి
బనగానపల్లి	32	17
కోవెలకుంట్ల	24	18
సంజామల	40	12
అవుకు	15	06
కొలిమిగుండ్ల	17	10

మార్చి నాటికి పూర్తి చేస్తాం - వెంకటరమణ, ఏపీవో, బనగానపల్లి.

మార్చి నెలాఖరుకు పూర్తి చేస్తాం. వాటికి సంబంధించిన బిల్లులు పెండింగ్ లేకుండా చేస్తాం. అప్పటికి పూర్తికాని వాటికి మళ్లీ అనుమతులు వచ్చేంత వరకు ఉండాల్సి ఉంటుంది. పాడిరైతులకు అవగాహన కల్పించి త్వరితగతిన పూర్తి చేస్తాం. రైతులు సైతం పనులు చేసేందుకు ముందుకురావాలి.

సంక్షిప్త సమాచారం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: సురక్ష డిపాజిట్ పథకాన్ని ఆసక్తి ఉన్న వారు సద్వినియోగం చేసుకోవాలని కేడీసీసీ బ్రాంచి మేనేజర్ రేణుకాదేవి పేర్కొన్నారు. డిపాజిట్ ఇన్సూరెన్స్ గ్యారెంటీ సదుపాయం ఉందని ఖాతాదారులకు కోరారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో ప్రజా సమస్యల పరిష్కారానికి పంచాయతీ కార్యదర్శులు ప్రాధాన్యం ఇవ్వాలని ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప పేర్కొన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో శుక్రవారం తనిఖీ చేశారు. జనన, మరణ వివరాలను తప్పనిసరిగా రికార్డు చేయాలని ఆదేశించారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని వ్యవసాయాధికారి శారద శుక్రవారం చెప్పారు. ఐడీ నంబరు ఉంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు వర్తిస్తాయని తెలిపారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర ద్వారా నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చి అక్షరాస్యత పెంచేలా కృషి చేయాలని మండల ప్రత్యేక అధికారి శ్రీహరిగోపాల్ సూచించారు. నల్లగట్ల గ్రామంలోని సచివాలయంలో అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేశారు.

బేతంచెర్ల, న్యూస్‌టుడే: పార్టీని బూత్ స్థాయిలో బలోపేతం చేసేలా మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులకు కార్యశాల నిర్వహించినట్లు తెదేపా పట్టణ కార్యదర్శి షేక్షావలిచౌదరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతోపాటు తిరుమలేష్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని ప్రాథమిక పాఠశాలలను రాష్ట్ర సమగ్ర శిక్ష నుంచి అధికారి రాజేష్ శుక్రవారం సందర్శించారు. మీర్జాపురం మెయిన్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల నైపుణ్యాలు, అభ్యసనా సామర్థ్యాలను పరిశీలించారు.

చాగలమర్రి, న్యూస్‌టుడే: చిన్నవంగలి గ్రామంలో వైద్యులు తస్లీమా సుల్తానా ఆధ్వర్యంలో శుక్రవారం కుష్ఠువ్యాధి నివారణపై ర్యాలీ నిర్వహించారు. హెచ్ఈ వెంకటేశ్వర్లు, సీహెచ్‌వో నర్మద, ఏఎన్ఎం భూదేవి పాల్గొన్నారు.

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: అమడాల గ్రామంలో ఓ రైతు విద్యుత్తు మోటారు తీగలను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: డి.కొట్టాల గ్రామంలో రైతులకు వరి పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఏవో సుమతి తెలిపారు.

రుద్రవరం, న్యూస్‌టుడే: రుద్రవరంలోని ఆదర్శ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను జిల్లా సైన్స్ అధికారి సుందర్‌రావు శుక్రవారం పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: వీధి కుక్కలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని జనసేన నాయకులు కమిషనర్ పి.కిశోర్‌కు వినతిపత్రం ఇచ్చారు. జనసేన పార్టీ సమన్వయకర్త మైలేరి మల్లయ్య, నాయకులు వెంకటసుబ్బయ్య, శ్రీరాములు పాల్గొన్నారు.

పిట్ట వాలకుండా పంటకు రక్షణ

చాగలమర్రి మండలంలో ఈ ఏడాది సజ్జ పంట అధికంగా సాగైంది. అయితే సజ్జ పంట ప్రస్తుతం గింజలు పడి పంట చేతికొచ్చే సమయం కావడంతో రైతులు పంట రక్షణలో పడ్డారు. నిత్యం పక్షుల బెడద ఉండటంతో కొందరు రైతులు వినూత్నంగా ఆలోచన చేస్తున్నారు. గొడిగనూరు గ్రామానికి చెందిన కొందరు రైతులు పంట రక్షణ పొందేందుకు దోమ తెరలు ఏర్పాటు చేశారు. దోమ తెరలాంటి తెరలు కలిగిన వాటిని చేనంతా పంటపై పరిచారు. దీంతో పక్షులు వాలడం లేదని రైతులు తెలిపారు. రైతులు పంటలను కాపాడుకునేందుకు తంటాలు పడుతున్నారు. - న్యూస్‌టుడే, గొడిగనూరు(చాగలమర్రి)

అంతర్జాతీయ స్థాయిలో రాణించాలి

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో జడ్పీ పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ లూథియమ్మ పతకాలు సాధించడం హర్షణీయమని ప్రధానోపాధ్యాయురాలు మైమున్నీసాబేగం పేర్కొన్నారు. ఇటీవల అజ్మీర్‌లో 55 ప్లస్ వయస్సు విభాగంలో జరిగిన జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ షాట్‌పుట్ పోటీల్లో లూథియమ్మ రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా లూథియమ్మను హెచ్ఎంతో పాటు ఉపాధ్యాయులు సన్మానించారు. అంతర్జాతీయ స్థాయిలో పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని కోరారు.

గ్రామంలో లోపించిన పారిశుద్ధ్యం

చాగలమర్రి, న్యూస్‌టుడే: చక్రవర్తులపల్లె గ్రామంలో పారిశుద్ధ్యం లోపించింది. గ్రామంలో రెండేళ్ల కాలంగా పారిశుద్ధ్య పనులు చేపట్టలేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాలనీల్లో రహదారి వెంట మురుగు పేరుకుపోయి దోమలు అధికమై రోగాల బారినపడుతున్నామని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేయండి

ఎంపీ బైరెడ్డి శబరికి వినతిపత్రం ఇస్తున్న ఎస్టీయూ నాయకులు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై పార్లమెంట్‌లో గళం వినిపించాలని ఎస్టీయూ నంద్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శి చంద్రశేఖర్, ఆజాంబేగ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు శివశంకర్ పేర్కొన్నారు. దిల్లీలో ఎంపీ బైరెడ్డి శబరి స్వగృహంలో ఆమెను మర్యాద పూర్వకంగా కలిసి వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, పదోన్నతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై పార్లమెంట్‌లో గళం వినిపించాలని నంద్యాల ఎంపీని కోరారు. కార్యక్రమంలో ఎస్టీయూ నంద్యాల జిల్లా ఆర్థిక కార్యదర్శి నూరుల్లా, కమిటీ సభ్యులు ప్రసాద్ పాల్గొన్నారు.

ట్యాంకుల శుభ్రత తప్పనిసరి

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో నీటి ట్యాంకుల శుభ్రతను పాటించేలా పంచాయతీ కార్యదర్శులు చర్యలు తీసుకోవాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ త్రిలింగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. శిరివెళ్ల మూడో సచివాలయం పరిధిలో ట్యాంకు శుభ్రతను ఏఈ శుక్రవారం పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో 15 రోజులకు ఒకసారి తప్పనిసరిగా మినీ, ఓవర్‌హెడ్ ట్యాంకులను శుభ్రపరచాలన్నారు. నిర్ణీత మోతాదులో బ్లీచింగ్ పౌడర్‌ను పిచికారీ చేయాలన్నారు.

CHANGE OF NAME

I, KHALEEULLA KHAN PATTAN (Old Name), S/o. P NABI KHAN, R/o. H.No: 3-7-46, Revenue Quarters, Near Sab Jail, Allagadda - 518543, Nandyal District, Andhra Pradesh, India. I changed my name to **KHALEELULLA KHAN PATTAN**. Henceforth, I will be Known as **KHALEELULLA KHAN PATTAN**.

(c) eenadu

ఈనాడు పల్నాడు
శనివారం ఫిబ్రవరి 7, 2026

విద్యుత్తు వెలుగుల్లో వేదిక

కొండవీడు ఘాట్ రోడ్డు

కొండవీడు వైభవం చూసొద్దాం రండి!

నేటినుంచి ఉత్సవాలు

చిలకలూరిపేట గ్రామీణ, యడ్లపాడు, న్యూస్‌టుడే: యడ్లపాడు మండలంలోని కొండవీడు కోట వైభవం శని, ఆదివారాల్లో పర్యాటకులకు కనువిందు చేయనుంది. కొండవీడును రాజధానిగా చేసుకుని క్రీ.శ.1325 నుంచి 1425 మధ్య రెడ్డిరాజుల పాలన సాగింది. కొండవీడు కోటపై మొత్తం 23 బురుజులున్నాయి. అప్పట్లో శత్రు మూకలను పసిగట్టి సైన్యాన్ని అప్రమత్తం చేసేందుకు వీటిని ఉపయోగించేవారు. రెడ్డి రాజుల అనంతరం కొండవీడు కోటను అనేక రాజవంశీకులు పరిపాలించారు. వారంతా శైవ, వైష్ణవ ఆలయాలను నిర్మించారు. కొండపై లక్ష్మీనరసింహ ఆలయం, శివాలయం, రెండు మసీదులున్నాయి. కోట దిగువ భాగంలో గోపినాథ ఆలయాన్ని విజయనగర రాజుల కాలంలో నిర్మించారు. 40 స్తంభాలతో గర్భగుడి, అంతరాలయం, అర్ధ మండపం, ముఖ మండపం, ప్రాకారం, దీపపు స్తంభాలు ఇక్కడి ప్రత్యేకత. అచ్యుతరాయల కాలంలో భాస్కరుడు అనే మంత్రి తనవద్ద పనిచేసిన 72 మంది పాలెగాళ్లు తిరుగుబాటు చేయగా వారిని గోపినాథ ఆలయ ఉత్సవాలకు పిలిచి గుడి బావిలో కత్తులు అమర్చి అందులో పడి వారు మరణించేలా పథకాన్ని రచించాడని కొండవీటి చరిత్ర చెబుతోంది. చెంఘీజ్‌ఖాన్‌పేటలో దేశంలో ఎక్కడా లేని విధంగా చేత వెన్నముద్దతో బాలకృష్ణుడు కొలువై ఉన్నాడు.

17 మలుపులతో ఘాట్‌రోడ్డు

కొండవీడు ఘాట్ రోడ్డు 5.1 కి.మీ. పొడవున 30 అడుగుల వెడల్పు, 17 మలుపులతో మెలికలు తిరిగి ఉంటుంది. రోడ్డుపై ప్రయాణిస్తున్నంత సేపు పచ్చల హారం అద్దుకున్న ప్రకృతి రమణీయత పలకరిస్తుంది. కొండవీడు అడవుల్లో 56 రకాల ఔషధ మొక్కలు ఉన్నట్లు వృక్షశాస్త్ర నిపుణులు చెబుతున్నారు. కొండవీడు కోట ఉత్సవాలకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే పుల్లారావు పర్యవేక్షణలో అన్ని సౌకర్యాలు కల్పించారు. సాయంత్రం 5 గంటల తర్వాత ఘాట్ రోడ్డు దిగువన సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు.

ఏర్పాట్లలో అలసత్వం వద్దు

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడు ఉత్సవ ఏర్పాట్లలో అధికారులు అలసత్వానికి తావు లేకుండా విధులు నిర్వహించాలని కలెక్టర్ కృతికాశుక్లా అన్నారు. కొండవీడు కోటను ఆమె శుక్రవారం సందర్శించారు. పర్యాటకుల హెలీరైడ్‌కు సిద్ధం చేసిన హెలికాప్టర్‌ను వీక్షించారు. కొండపైన విద్యార్థులు, పర్యాటకులకు ఏర్పాటు చేసిన వసతి సౌకర్యాలు, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు నిర్మించిన వేదికను పరిశీలించారు. కొండ దిగువ బజర్దస్త్ తదితర వినోద, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు ఏర్పాటుచేసిన వేదిక, పార్కింగ్, పలు శాఖలు ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. పర్యాటకులకు మెరుగైన వసతులు కల్పించాలని అధికారులకు సూచించారు. త్వరగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, డీఎఫ్‌వో కృష్ణప్రియ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాటేసిన ప్రమాదం

- కల్వర్టుల వద్ద పొంచి ఉన్న ముప్పు
- అనేకచోట్ల గుంతలతో ఇబ్బందులు

ఈ చిత్రం.. పొంచి ఉన్న ప్రమాదానికి నిదర్శనం. ప్రాణాంతక పరిస్థితులకు సాక్ష్యం. గుంటూరు నుంచి మేడికొండూరు వెళ్లే దారిలో 12 కిలోమీటర్ల పరిధిలో ఎనిమిది కల్వర్టులు ఉండగా.. ఏడుచోట్ల రక్షణ గోడలు లేక, కుంగి పోయి.. దుర్భర స్థితిలో దర్శనమిస్తున్నాయి. వాహనదారులు ఏమాత్రం ఆదమరిచినా.. వాహనాలు కాలువలోకి దూసుకెళ్లడం ఖాయం. సిరిపురం ఆర్‌అండ్‌బీ రోడ్డుతో పాటు విశదల అడ్డ రోడ్డు, భీమినేనివారిపాలెం, నరుకుళ్లపాడు పంట కాలువ, పేరేచర్ల శివారులో, మేడికొండూరు శివారులో ఈ పరిస్థితి కనిపిస్తోంది.

ఈనాడు, అమరావతి

ప్రమాదం మాటేసింది.. కుంగిన కల్వర్టులు, పట్టు తప్పిన రక్షణ గోడలు, కానరాని సూచికలతో ప్రయాణానికి భద్రత కరవైపోయింది. ఉమ్మడి జిల్లాలోని గ్రామీణ, జిల్లా, రాష్ట్రస్థాయి రహదారులపై కొన్నిచోట్ల రక్షణ గోడలు లేక వాహనాలు కల్వర్టుల నుంచి పంట కాలువల్లోకి పడిపోయిన ఉదంతాలు కోకొల్లలు. మరమ్మతులు, తిరిగి నిర్మించడానికి అధికారులు ప్రతిపాదనలు పంపినా.. ఇంతవరకు మంజూరు కాలేదు.

ఇదీ పరిస్థితి.. ❖ గుంటూరు జిల్లాలో రాష్ట్ర రహదారుల్లో 143 కిలోమీటర్లు.. జిల్లా ప్రధాన రోడ్లలో 508 కిలోమీటర్ల మేర గుంతలు పడినట్లు అధికారులు గుర్తించారు. వీటిలో 85 శాతం గుంతలను పూడ్చినట్లు చెబుతున్నారు. ఈ నెలాఖరులోగా మొత్తం పూర్తి చేస్తామంటున్నారు. 40 కల్వర్టులు దెబ్బతిన్నట్లు తేల్చి.. పునర్నిర్మాణానికి ప్రతిపాదించగా నిధులు మంజూరు కాలేదు.

❖ పల్నాడు జిల్లాలో 899 కిలోమీటర్ల మేర గుంతలు పడినట్లు తేల్చి.. 800 కిలోమీటర్లలో పూడ్చినట్లు అధికారులు చెబుతున్నారు. మొంథా తుపాను దెబ్బకు మళ్లీ 130 కిలోమీటర్ల పరిధిలో దెబ్బతినగా.. మరమ్మతులకు ప్రతిపాదనలు వెళ్లాయి. 40 కల్వర్టులు దెబ్బతినగా.. అంచనాలు సిద్ధం చేసి రోడ్డు భద్రత కింద నిధులకు ప్రతిపాదించారు.

❖ బాపట్ల జిల్లాలో కుంగిన, పెద్దగోతులు పడ్డ రహదారులు 152. ఇందులో ఆర్‌అండ్‌బీ రోడ్లు 32, పంచాయతీ రాజ్‌వి 120 ఉన్నాయి. చందోలు-ఇంటూరు-తెనాలి రోడ్డు దారుణంగా ఉంది. ఈ మార్గంలో వాహనాలు అదుపు తప్పి పడిపోతున్నాయి. గత ఏడేళ్లలో 20కు పైగా ప్రమాదాల్లో 10 మంది ప్రాణాలు కోల్పోయారు.



❖ బాపట్ల జిల్లా అమృతలూరు మండలం పెదపూడి వెలుపల ఎల్‌టీ ఛానల్‌పై వంతెన గోడల్లేక కుడా గడ్డర్ జారి ప్రమాదకరంగా కనిపిస్తోంది. వాహనాల రద్దీ ఎక్కువ. ఇదే మండలంలో కృష్ణా పశ్చిమ డెల్టా మధ్య కాలువపై వంతెనపై రక్షణ గోడల్లేవు. మలుపు ఉండటంతో వాహనాలు వంతెనపై నుంచి కాలువలో పడిన సంఘటనలున్నాయి. పలువురు తీవ్రంగా గాయపడ్డారు.

పేరుకే సూపర్.. సేవలకు రెఫర్!

గుంటూరు ప్రభుత్వ వైద్యశాలలో దయనీయ పరిస్థితి

ఈనాడు – అమరావతి

పేదల పెద్దాసుపత్రి జీజీహెచ్‌లో పేరుకే సూపర్ సేవలు.. వైద్యుల కొరత వల్ల నిత్యం రెఫర్లకే పరిమితమవుతోంది.. నెలల తరబడి ఇదే పరిస్థితి. సమస్య చక్కదిద్దాలని ఉన్నతంగా నివేదించినా ఫలితం శూన్యం. అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులు విజయవాడ, హైదరాబాద్‌కు పరుగు పెట్టాల్సి వస్తోంది.

35 విభాగాలుండగా.. ఇందులో మూడొంతుల్లో వైద్యుల కొరత ఉంది. అత్యంత కీలకమైన సూపర్ స్పెషాలిటీ సేవల పరంగానూ ఇదే పరిస్థితి. మెరుగైన వైద్యం కోసం సుదూర ప్రాంతాల నుంచి వ్యయప్రయాసలకోర్చి రోగులు వచ్చాక... ఆ సేవలు అందుబాటులో లేవని చెబుతుండటంతో ఏం చేయాలో అర్థం కావడం లేదు. కొందరు తప్పనిసరై విజయవాడకు... మరికొందరు ఎయిమ్స్‌కు వెళ్తున్నారు. అక్కడా పడకల కొరతను సాకు చెబుతుండడంతో హైదరాబాద్ దిక్కవుతోంది.

ఇదీ పరిస్థితి.....

❖ జీజీహెచ్‌లో పలువురు వైద్యులు బదిలీలపై వెళ్లిపోవడం, ఎప్పటికప్పుడు ఖాళీలు భర్తీ కాకపోవడంతో సమస్య జటిలంగా మారింది.

❖ నెఫ్రాలజీలో ఒకరు, న్యూరాలజీలో ఇద్దరు ఉండగా.. ఇటీవల ఒకరు వచ్చారు. కార్డియాలజీ, సీటీవీఎస్, ప్లాస్టిక్ సర్జరీ, యూరాలజీల్లో ముగ్గురు చొప్పున, న్యూరోసర్జరీ, మెడికల్ అంకాలజీ, సర్జికల్ అంకాలజీ, గ్యాస్ట్రో, రేడియేషన్ థెరపీలోల ఇద్దరేసి చొప్పున, సర్జికల్ గ్యాస్ట్రోలో ఒకరు ఉన్నారు. ఒకరు సెలవులో ఉంటే.. ఒకరు లేదా ఇద్దరు వందలాదిమందికి చికిత్స చేయాల్సిన పరిస్థితి. వారూ తమ షిఫ్ట్ టైమ్ అవ్వగానే వెళ్లిపోతుంటారు. రోజూ ఒక్క న్యూరాలజీ విభాగానికే 400 మంది వరకు రోగులు వస్తుంటారంటే ఎంత రద్దీ ఉంటోందో అర్థం చేసుకోవచ్చు.

నెఫ్రాలజీలో మరీ దారుణం

పాయిజన్, పాముకాటు కేసులతో పాటు అతిసారం తదితర ఇబ్బందులతో వచ్చే రోగులు నిత్యం రెండొందలమందికిపైగానే ఉంటారు. 24 గంటలూ వీరి తాకిడి ఉంటుంది. నెఫ్రాలజీ వైద్యులు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలి. ఇక్కడ ఒక్కరే ఉండడంతో అధికారులు తలపట్టుకుంటున్నారు. కార్డియాలజీ, సీటీవీఎస్‌లోనూ ఇబ్బందులున్నాయి.

స్పందించరాయె..

వైద్యుల కొరత పరిష్కరించాలని ఆసుపత్రి ఉన్నతాధికారులు రాష్ట్రస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అయినా.. ఖాళీలు భర్తీ కావడం లేదు. ఉన్న వైద్యుల్లో కొంతమంది సమయపాలన పాటించకపోవడం మరో సమస్య. జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్ఎస్‌వీ రమణ 'ఈనాడు'తో మాట్లాడుతూ.. వైద్యుల ఖాళీల అంశం ఉన్నతస్థాయిలో నివేదించామని, త్వరలోనే భర్తీ అయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం రోగులకు ఇబ్బందుల్లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.

ఇంత అన్యాయమా?

అధునాతన బోగీలు వచ్చినా ఇతర జోన్లకు తరలింపు

గుంటూరు రైల్వే డివిజన్‌పై అధికారుల పక్షపాతం

ఈనాడు – అమరావతి

ఇది అన్యాయమనాలా..? సవతి తల్లి ప్రేమ అనాలా...? గుంటూరు డివిజన్ అంటే లెక్కే లేదనుకుంటున్నారనుకోవాలా...? అడిగేవారు లేరనా..? ఇక్కడేం చేసినా అసలేం పట్టించుకోరనా...? సింహాద్రి, పల్నాడు, గుంటూరు- తిరుపతి రైళ్లకు వచ్చిన అధునాతన ఎల్‌హెచ్‌బీ బోగీలను వేరే జోన్లకు తరలించేశారు. ఇలా ఒకటీ రెండూ కాదు.. ఏకంగా 60 కోచ్‌లు. ఇవే కాదు... గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్ రైళ్లకు కేటాయించిన నాన్‌ఏసీ కోచ్‌లు 26 సైతం వేరే జోన్లకు వెళ్లిపోయాయి.

ఎల్‌హెచ్‌బీ (లింక్ హాఫ్‌మెన్ బుష్) బోగీల ప్రత్యేకత

- తేలిగ్గా ఉంటాయి. వేగం ఎక్కువ.
- సురక్షితం.. సౌకర్యంగా ఉంటాయి.
- ప్రమాదాలు సంభవించినప్పుడు ఒక బోగీపై మరో బోగీ ఎక్కే అవకాశం తక్కువ. దీనివల్ల అధిక ప్రాణ నష్టం ఉండదు.
- రైలు ప్రారంభమయ్యే సమయంలో, ఆగేటప్పుడు, ప్రయాణ సమయంలో కుదుపులు ఉండవు.
- బ్రేక్ సిస్టం మెరుగ్గా ఉంటుంది.
- శబ్దం తక్కువ.
- పెద్ద కిటికీలు, బయో టాయ్‌లెట్లు ఉంటాయి.

గుంటూరు రైల్వే డివిజన్‌లో సింహాద్రి, పల్నాడు, గుంటూరు- తిరుపతి రైళ్లు కీలకం. నిత్యం అధిక సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుంటారు. అనేక ఏళ్లుగా ఉన్న పాత బోగీలతో ఇబ్బందులు.. భద్రతపరంగానూ అనుకూలం కావడంతో రైల్వేబోర్డుకు ఫిర్యాదులు వెళ్లాయి. ఎట్టకేలకు సింహాద్రి, పల్నాడు రైళ్లకు 3 రేకుల్లో 60 ఎల్‌హెచ్‌బీ కోచ్‌లు కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 28న ఉత్తర్వులు వెలువడ్డాయి. అవి చెన్నైలోని ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ నుంచి గతేడాది సెప్టెంబరు 13 - నవంబరు 19 మధ్య సరఫరా అయ్యాయి. వీటిని సకాలంలో వినియోగంలోకి తీసుకురాకపోవడంతో 33 కోచ్‌లను వేరే జోన్లకు కేటాయించాలని రైల్వేబోర్డు చెప్పింది. మిగిలిన 27 బోగీలనూ దక్షిణ మధ్య రైల్వే అధికారులు కాచిగూడ-అకోలా, కాచిగూడ-నాగర్‌సోల్ రైళ్లతోపాటు విజయవాడ నుంచి పినాకిని, శాతవాహన, ఇంటర్‌సిటీ రైళ్లకు వినియోగిస్తున్నారు.

❖ గుంటూరు-తిరుపతి ఎక్స్‌ప్రెస్‌కు నాన్‌ఏసీ కోచ్‌లు 26 అనుసంధానించాలని రైల్వేబోర్డు గతేడాది నవంబరు 14న ఆదేశించింది. చెన్నైలోని ఐసీఎఫ్ ఈ మేరకు సరఫరా చేసింది. వీటిలో ఏడింటిని సకాలంలో వినియోగించకపోవడంతో ముంబై కేంద్రంగా ఉన్న పశ్చిమ రైల్వేకు బదిలీ చేయాలని రైల్వేబోర్డు సూచించింది.

❖ మిగిలిన 19 బోగీలను కాచిగూడ-రేపల్లె, సికింద్రాబాద్-మణుగూరు రైళ్లతోపాటు కాకినాడ నుంచి రాకపోకలు సాగించే శేషాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వినియోగిస్తున్నారు.

❖ ఇలా.. గుంటూరుకు కేటాయించిన ఎల్‌హెచ్‌బీ బోగీలన్నీ వేరే ప్రాంతాలకు వెళ్లిపోవడంతో పరిస్థితి ఇబ్బందికరంగా తయారైంది. పల్నాడు, సింహాద్రి కోసం వచ్చిన ఏసీ ఛైర్‌కార్ బోగీలు ఇప్పటికీ మూలన పడి ఉండడం గమనార్హం. ఈ సమస్యపై శుక్రవారం ప్రయాణికులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్‌కు, రైల్వేబోర్డుకు ఫిర్యాదు చేశారు. దీనిపై అధికారులు అధ్యయనం చేస్తున్నట్లు సమాచారం.

నయనానందం.. నారసింహుడి కల్యాణం

కల్యాణమూర్తులు

యడ్లపాడు, న్యూస్‌టుడే: కొండవీడులోని శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయ ద్వితీయ వార్షిక మహోత్సవాల్లో భాగంగా శుక్రవారం స్వామివారి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. అర్చకులు మూలవిరాట్‌ను ప్రత్యేకంగా అలంకరించి విశేష పూజలు చేశారు. ఉత్సవ విగ్రహాలకు పుష్పాలంకరణ చేసి వధూవరులుగా స్వామి, అమ్మవార్లను కొలువుదీర్చారు. మంగళవాయిద్యాలు, వేద మంత్రాల నడుమ నిర్వహించిన స్వామి కల్యాణోత్సవం భక్తులకు నయనానందం కలిగించింది. పెద్ద సంఖ్యలో దంపతులు పూజల్లో పాల్గొన్నారు. దేవాదాయ శాఖ అధికారి కృష్ణప్రసాద్ పర్యవేక్షించారు.

మిర్చి రైతుకు అన్నం పెట్టేదెప్పుడు?

ఇంకా ఖరారుకాని టెండర్లు

న్యూస్‌టుడే – గుంటూరు

గుంటూరు మిర్చియార్డులో అన్నదాతలకు ఉచిత భోజన పథకం ఇంకా ప్రారంభం కాలేదు. ఏటా మాదిరిగానే ఈసారీ ఆలస్యమవుతోంది. గతేడాది సంక్రాంతి ముగిశాక జనవరి 23న ప్రారంభించారు. ఈ ఏడాది ఫిబ్రవరి మొదటి వారం ముగుస్తున్నా ఇప్పటివరకు టెండర్ల దశలోనే ఉంది. సంక్రాంతి తరువాత మిర్చి సీజన్ ఊపందుకుంటుంది. ఒక్క గుంటూరు జిల్లా నుంచే కాకుండా.. పల్నాడు, ప్రకాశం, కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటు రాయలసీమ, పొరుగు రాష్ట్రమైన తెలంగాణ నుంచి కూడా పెద్ద సంఖ్యలో రైతులు వస్తారు. ప్రస్తుతం రోజూ 90 వేలకుపైగానే మిర్చి బస్తాలు యార్డుకు వస్తున్నాయి.

వెయ్యిమందికిపైగానే..

సీజన్లో నిత్యం వెయ్యి మంది వరకు రైతులు యార్డుకు వస్తుంటారు. వీరంతా ఉదయంపూట అల్పాహారం, మధ్యాహ్నం భోజనం పథకాన్ని ఉచితంగా వినియోగించుకుంటుంటారు. మార్చి, ఏప్రిల్ నెలల్లో అయితే రోజూ 1,500 మందికిపైగానే వస్తుంటారు.

అల్పాహారం మెనూ.. ❖ రోజూ రెండు ఇడ్లీలు పెద్దవి, చట్నీ, కారం పొడి. కప్పు టీ ❖ సోమవారం కట్టె పొంగలి సాంబారుతో.. ❖ మంగళవారం టమాటా బాత్ ❖ బుధవారం కట్టె పొంగలి సాంబారుతో ❖ గురువారం టమాటా బాత్

మధ్యాహ్నం భోజనం ఇలా...

సోనా మసూరి లేదా బీపీటీ బియ్యంతో వండిన అన్నం, స్వీటు, గుడ్డు, పప్పు, వేపుడు, చట్నీ, సాంబారు, ఇగురు కూర, గడ్డపెరుగు, పాపడ్.

తక్కువ ధరకు సాధ్యమేనా?

- ఇటీవల అధికారులు టెండర్లు పిలిచారు. రూ.99కే అల్పాహారం, భోజనం పెడతామని ఒక గుత్తేదారు... రూ.88కే పెడతామని మరొకరు ముందుకొచ్చారు. ఒకవేళ రూ.99 ధర ఖరారు చేస్తే అల్పాహారానికి రూ.22, భోజనానికి రూ.77 చొప్పున అన్ని పన్నులతో కలిసి భరించాల్సి ఉంటుందని అధికారులు లెక్క కట్టారు. మరింత లోతుగా ఆరా తీయగా.. అంత తక్కువ ధరకు నాణ్యమైన ఆహారం అందించడం సాధ్యం కాదని తేలడంతో టెండర్లను ఖరారు చేయలేదు. పాలకవర్గం కొలువుదీరేవరకు ఇది కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు.

- గతేడాది అల్పాహారానికి రూ.42.75 చొప్పున, భోజనానికి రూ.89.90 చొప్పున ఇచ్చేలా గుత్తేదారుతో ఒప్పందం కుదిరింది. ఇంత ధర చెల్లించినా.. గుత్తేదారు నాసిరకం ఆహారం పెట్టడంతో రైతులు ఆందోళన చేశారు.
- 2024లో అల్పాహారానికి రూ.50, భోజనానికి రూ.వంద కేటాయించారు.
- గతంలో కొన్ని సందర్భాల్లో గుత్తేదారులు మెనూలో కోత పెట్టిన ఉదంతాలున్నాయి. నాసిరకం వడ్డించడంతో రైతులు ఆందోళనలకు దిగారు.

కోటయ్య సన్నిధికి పురపాలిక ప్రభ

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: పట్టణ ప్రజల యోగక్షేమాలు త్రికోటేశ్వరస్వామికి విన్నవించేందుకు ప్రభ నిర్మించి ఆయన సన్నిధికి తరలించాలని నరసరావుపేట జమీందార్‌కు వచ్చిన ఆలోచనే పురపాలక సంఘం ప్రభ నిర్మాణానికి శ్రీకారం చుట్టిందనేది చరిత్ర. అప్పటి నుంచి ఇప్పటివరకు పురపాలక సంఘ కార్యాలయ అధికారులు, సిబ్బంది నిర్విరామంగా ప్రభ కడుతున్నారు. 1932లో ప్రభ నిర్మాణం ప్రారంభమైంది. ఈ నెల 15న జరగనున్న మహాశివరాత్రి ఉత్సవానికి ప్రభను నిర్మించి తరలించేందుకు పనులు ప్రారంభించారు. ఏకాదశి రోజు (ఈ నెల 13న) పురపాలక సంఘం ప్రభకు ప్రత్యేక పూజలు నిర్వహించి కొండకు తరలిస్తారు. అదేరోజు రాత్రికి తిరిగి కార్యాలయానికి చేరుస్తారు. అనంతరం అయిదు రోజులపాటు ప్రభ వద్ద ప్రత్యేక పూజలు చేసి చివరిరోజు అన్నదానం నిర్వహిస్తారు. పురపాలక సంఘం ప్రభ కొండకు తరలివెళ్లిన తరువాతే నరసరావుపేటలోని మిగిలిన ప్రాంతాల ప్రభలు తరలివెళ్లడం ఆనవాయితీగా వస్తోంది.

బాల్యం.. రక్తహీనం

విద్యార్థులను వేధిస్తున్న రుగ్మత

బాలుడికి రక్త పరీక్ష చేస్తున్న వైద్య సిబ్బంది

నరసరావుపేట, న్యూస్‌టుడే: రక్తం తక్కువగా ఉండి అనారోగ్య సమస్యలతో బాల్యం సతమతమవుతోంది. హిమోగ్లోబిన్ తగినంత లేకపోవడంతో నీరసం, ఏకాగ్రత కోల్పోవడం, జ్ఞాపకశక్తి తగ్గడం, గుండె బలహీనంగా మారడం వంటి సమస్యలతో భావి భారతం ఇబ్బందిపడుతోంది. పౌష్టికాహారం లేమి, పొట్టలో నులిపురుగులు, జంక్‌ఫుడ్ రక్తహీనతను పెంచుతున్నాయి. బాలురతో పోల్చితే బాలికల్లో సమస్య ఎక్కువగా ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడవుతోంది.

❖ ప్రభుత్వ పాఠశాలల్లో ఆరు నుంచి 10వ తరగతి వరకు చదివే 10 నుంచి 19 ఏళ్లలోపు బాలబాలికలకు రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య కార్యక్రమం (ఆర్‌కేఎస్‌కే) కింద పరీక్షలు నిర్వహిస్తున్నారు. ❖ పిల్లల్లో రక్తహీనత సమస్యను అధిగమించేందుకు ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమానికి కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు, పర్యవేక్షకులు ప్రతి గురువారం ఒక పాఠశాలకు వెళ్లి రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులకు ఇనుము (ఐరన్) ఔషధాలు అందించడమే కాకుండా కౌన్సెలింగ్ ఇస్తున్నారు.

గుర్తించారు ఇలా..

❖ పరీక్షలు నిర్వహిస్తున్న మొత్తం ప్రభుత్వ పాఠశాలలు : 1582 ❖ స్క్రీనింగ్ చేసిన విద్యార్థుల(10-19) సంఖ్య : 66,760 (బాలురు 29,147, బాలికలు 37,613) ❖ ఎనీమియా సాధారణంగా ఉన్న విద్యార్థులు : 46,824 (బాలురు 21,582, బాలికలు 25,242) ❖ తేలికపాటి సమస్య ఉన్నవారు : 13,320 (బాలురు 5,116, బాలికలు 8,204) ❖ మితమైన సమస్య ఉన్నవారు : 6,527 (బాలురు 2,417 బాలికలు 4,110) ❖ తీవ్ర సమస్యను ఎదుర్కొంటున్న వారు : 89 (బాలురు 32, బాలికలు 57)

ఆహార అలవాట్లు మార్చాలి

పిల్లలకు సమతుల, ఆరోగ్యకర ఆహారాన్ని అందించడం ద్వారా రక్తహీనత సమస్యను అధిగమించవచ్చని ఆర్‌కేఎస్‌కే జిల్లా సమన్వయకర్త డాక్టర్ రాజ రాజేశ్వరి తెలిపారు. రోజూ అందించే ఆహారంలో ఏదో ఒక ఆకు కూర ఉండేలా చూడాలన్నారు. తాజా కూరగాయలు, పండ్లు తినడాన్ని అలవాటు చేయాలన్నారు. రక్తహీనత తీవ్రంగా, మధ్యస్తంగా ఉన్న వారికి ఐరన్ మాత్రలు అందించడం తప్పనిసరి అన్నారు. మానసిక, ఆరోగ్య సమస్యలున్న పిల్లల్ని గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తున్నట్లు వివరించారు.

అప్పుడూ.. ఇప్పుడూ ఆయనే!

కోడిగుడ్ల కాంట్రాక్టు కోసం ఓ గుత్తేదారు యత్నం

ఈనాడు – నరసరావుపేట : మధ్యాహ్న భోజన పథకం కోడిగుడ్ల సరఫరా కాంట్రాక్టును చేజిక్కించుకునేందుకు ఓ గుత్తేదారు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వైకాపా హయాంలో అప్పటి ప్రభుత్వ పెద్దలతో సన్నిహితంగా ఉండి గుడ్లు సరఫరా చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ప్రస్తుత పెద్దల్ని ప్రసన్నం చేసుకుని ఏడాదిన్నర కిందట కాంట్రాక్టు దక్కించుకున్నారు. గడువు ముగియడంతో ప్రభుత్వం టెండర్లను ఆహ్వానించింది. ఎవరూ టెండరు వేయకుండా చేసి మరోసారి కైవసం చేసుకోవాలని ఆ గుత్తేదారు ప్రయత్నిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా వేసినా వారితో మంత్రాంగం నడిపి ఒక్కరే టెండరు దాఖలు చేసేలా చక్రం తిప్పుతున్నట్లు సమాచారం.

నిబంధనలకు విరుద్ధంగా.. గతంలో కోడిగుడ్ల కాంట్రాక్టు దక్కించుకున్న ఈ గుత్తేదారు నిబంధనలకు విరుద్ధంగా సరఫరా చేశారనే ఆరోపణ ఉంది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలకు ప్రతి నెలలో నాలుగు విడతలుగా సరఫరా చేయాలి. అయితే రవాణా ఖర్చులు మిగుల్చుకోవడానికి రెండుసార్లు మాత్రమే అందిస్తున్నారు. ఈ కారణంగా 20 రోజులకు పైగా నిల్వ ఉండటంతో అవి పాడైపోతున్నాయి.

పెద్ద వాటి మధ్యలో చిన్నవి.. విద్యార్థులకు సరఫరా చేసే గుడ్లు 50 గ్రాముల్లోపు ఉండకూడదు. కానీ కొన్ని గుడ్లు 30 - 35 గ్రాములకు మించి ఉండటం లేదు. గుడ్ల ట్రేలలో పెద్ద గుడ్ల మధ్యలో వీటిని పెట్టి పంపిస్తున్నారు. నాలుగు విడతలుగా సరఫరా చేసే గుడ్లకు నాలుగు రంగులు వేయాలి. అయితే రంగులు వేయకుండానే పాఠశాలలకు తరలిస్తున్నారు. గతంలో పేపరు ధరపై 70 పైసలు అదనంగా టెండరు దక్కించుకొని వాటిని శాఖలుగా విభజించి వైకాపా వారిని పెట్టి నడిపించారు. పక్క జిల్లాలో పేపరు ధరపై 48 పైసలకే కోడిగుడ్లు సరఫరా చేస్తున్నారు. ఇక్కడ పోటీ లేకుండా చేసి టెండర్లు వేయడంతో ప్రభుత్వం అదనంగా చెల్లించాల్సి వచ్చింది. అయినా సరే మళ్లీ అదే గుత్తేదారు టెండరు దక్కించుకోవాలని చూస్తున్నారు.

కళాతరంగం.. భారత్ రంగ్ మహోత్సవం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా, తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం (వేదిక -యడ్లపాడు) సంయుక్తంగా అంతర్జాతీయ నాటకోత్సవాలు శుక్రవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గుంటూరు శ్రీవేంకటేశ్వర విజ్ఞాన మందిరంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యమిస్తూ కోలాటం, చెక్కభజనలు, డప్పులు, జానపద నృత్యాలు తదితర కళారూపాలను ప్రదర్శించారు. అంతకుముందు కళాకారులు సాంస్కృతిక ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన సభకు వేదిక అధ్యక్షుడు డాక్టర్ ముత్తవరపు సురేష్‌బాబు అధ్యక్షత వహించారు.

కన్నార్పనివ్వని కనుప్రియ నాటకం. ఉత్సవాల్లో తొలి రోజు మణిపురి నుంచి వచ్చిన కళాకారులు కనుప్రియ నాటకాన్ని ప్రదర్శించారు. ధరమ్ వీర్ భర్తీ రచించగా.. పద్మశ్రీ రతన్ థీయం దర్శకత్వంలో మైతై భాషలో నాటకం ప్రదర్శితమైంది.

సాంకేతికత అండగా.. సేకరణ సులభంగా..

హాయ్ చెబితే ఇంటికే వచ్చి ధాన్యం కొనుగోళ్లు

ఈనాడు, నరసరావుపేట

ధాన్యం కొనుగోళ్ల విషయంలో మునుపెన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం అన్నదాతలు సామాజిక మాధ్యమాన్ని వినియోగించుకుంటున్నారు. వాట్సప్‌లో హాయ్ చెబితే పౌరసరఫరాల సంస్థ, ఆర్‌ఎస్‌కే సిబ్బంది ఇంటికే వచ్చి ధాన్యం కొనుగోలు చేశారని.. సమయం ఆదాతో పాటు శ్రమ, అదనపు ఖర్చులు తప్పాయని పలువురు రైతులు అభిప్రాయ పడుతున్నారు. ఇలా వాట్సప్ ద్వారా ధాన్యం సేకరణలో జిల్లా రాష్ట్రంలో 6వ స్థానంలో ఉంది. ధాన్యం విక్రయించడానికి అన్నదాతలు రైతు సేవా కేంద్రాల చుట్టూ తిరగకుండా.. దళారులను నమ్మి మోసపోకుండా ఉండేలా చూసేందుకు ప్రభుత్వం వాట్సప్‌ను వినియోగించుకుంటోంది. ధాన్యం రైతులు 73373 59375 నంబరుకు హాయ్ చెబితే చాలు సమీప పౌరసరఫరాల సంస్థ సిబ్బంది పేర్లు నమోదు చేసుకుంటున్నారు. ఈ వివరాల్ని సమీప మిల్లర్లకు తెలియజేస్తారు. వారు ఇంటికే వచ్చి తేమ శాతం పరీక్షించి, పలు సూచనలు చేసి వెళ్తారు. అనంతరం గోతాలతో వచ్చి ధాన్యం నింపి.. కాటా వేసి కొనుగోళ్లు చేపడుతున్నారు.

వాట్సప్ ద్వారా గతేడాది కొనుగోళ్లు : 50 మెట్రిక్ టన్నులు

ఈ ఏడాది : 5,151 మెట్రిక్ టన్నులు (701 మంది రైతులు)

❖ పదిహేను రోజుల కిందట వాట్సప్‌లో పౌరసరఫరాల సంస్థకు మెసేజ్ చేస్తే వారే వచ్చి కొనుగోలు చేశారని తనకున్న ఎకరంలో వరి పంట పండించిన శావల్యాపురం మండలం బొందిలపాలేనికి చెందిన శ్రీనివాసరావు తెలిపారు.

❖ నెల రోజుల కిందట వాట్సప్‌లో హాయ్ చెబితే నాలుగు ఎకరాల్లో పండిన ధాన్యాన్ని రైతుసేవా కేంద్ర సిబ్బంది వచ్చి కొనుగోలు చేశారని, అధికారుల చుట్టూ తిరిగే శ్రమ తప్పిందని వినుకొండ మండలం పెదకంచర్లకు చెందిన రాముడు తెలిపారు.

కోటప్పకొండ తిరునాళ్లకు 618 బస్సులు

నత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాష్ట్రంలోనే అతి పెద్ద జాతర కోటప్పకొండ తిరునాళ్లకు నాలుగు జిల్లాల నుంచి 618 బస్సులు నడపాలని రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) నిర్ణయించింది. ఈ నెల 14న అర్ధరాత్రి నుంచి 16వ తేదీ సాయంత్రం వరకు ప్రత్యేక బస్సులు తిప్పనున్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట డిపో నుంచి కోటప్పకొండకు 308 బస్సులు తిరగనున్నాయి. వీటిలో 95 బస్సులు కోటప్పకొండ ఘాట్ రోడ్డులోనే ప్రత్యేకంగా నడపనున్నారు. మిగిలిన 213 నరసరావుపేట - కోటప్పకొండ మధ్య రాకపోకలు సాగిస్తాయి. జిల్లాలోని చిలకలూరిపేట నుంచి 121, వినుకొండ నుంచి 50, మార్కాపురం జిల్లా అద్దంకి నుంచి 39, ప్రకాశం జిల్లా ఒంగోలు నుంచి 50, బాపట్ల జిల్లా చీరాల నుంచి 50 ప్రత్యేక బస్సులు కోటప్పకొండకు నడవనున్నాయి. లక్షలాదిగా తరలివచ్చే ప్రయాణికులకు ఇబ్బందుల్లేకుండా కోటప్పకొండ తిరునాళ్లకు 618 బస్సులు నడపనున్నట్లు పల్నాడు డీపీటీవో అజితకుమారి తెలిపారు.

(c) eenadu

మంటల్లో కాలిన బస్సు పరిశీలన.. వినుకొండ: తిరుపతి నుంచి తిరిగొస్తుండగా నాయుడుపేట వద్ద గురువారం రాత్రి వినుకొండ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సులో మంటలు అంటుకున్న విషయం తెలిసిందే. వైరింగ్ పాయింట్ షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు రేగి ఓ సీటు కాలడంతో పాటు పైపులు కరిగి పెద్దులాడింది. డిపో మేనేజర్ నాగేశ్వరరావు సిబ్బందితో కలిసి శుక్రవారం బస్సును పరిశీలించారు.

ABC
44వ వార్షికోత్సవ వేడుకలకు స్వాగతం - సుస్వాగతం
ABC@44 CELEBRATIONS
తేది & సమయం : 07-02-2026
శనివారం సాయంత్రం 5 గంటలకు
వేదిక : ABC ఓపెన్ ఎయిర్ ఆడిటోరియం, పిడుగురాళ్ళ, పల్నాడు జిల్లా
ABC Making Students Future-Ready
PIDUGURALLA - 522413
Affiliated to CBSE, New Delhi
ముఖ్య అతిథులు :
గౌ|| శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు గారు
నరసరావుపేట ఎంపి, టిడిపి పార్లమెంటరీ ఫ్లోర్ లీడర్
గౌ|| శ్రీ యరపతినేని శ్రీనివాసరావు గారు
శాసనసభ్యులు, గురజాల
విశిష్ట అతిథులు
గౌ|| శ్రీ డి.రామజోగయ్య శాస్త్రి గారు
Eminent Indian Telugu Film Lyricist
గౌ|| శ్రీ మా శర్మ గారు
సీనియర్ జర్నలిస్ట్, కొప్పోలు కవుల కలాపీఠం వ్యవస్థాపకులు, హైదరాబాద్
సభాధ్యక్షులు
గౌ|| శ్రీ వింజమూరి అనంత కృష్ణ అయ్యంగార్ గారు
ఫౌండర్ - ఛైర్మన్, ABC
స్టూడెంట్స్‌కు ప్రైజెస్ మరియు వివిధ కల్చరల్ ఈవెంట్స్ జరుగును.
అభినందనలతో...
The Dream School of Every Child..
TINY TOTS
Nursery to 10th Class (English Medium)
గ్లోబల్ స్కూల్ | ఒలింపియాడ్ స్కూల్ | హైస్కూల్
నరసరావుపేట
డైరెక్టర్: పాతూరి శ్రీనివాసరావు
One School Many Promises
గీతాంజలి
THE SCHOOL OF LEARNING
వినుకొండ
డైరెక్టర్: యెండ్లూరి లక్ష్మణ కిషోర్

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా
విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు సువర్ణావకాశం

నేడు, రేపు విశ్వబ్రాహ్మణ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, విశ్వబ్రాహ్మణ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. గుంటూరు ఈనాడు కార్యాలయంలో (9వ లైను, పోలీసుస్టేషన్ ఎదురుగా, అరండల్‌పేట) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు, రేపు (7 & 8 ఫిబ్రవరి 2026)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్సు ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు. ★ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు క్రింద తెలిపిన ఫోన్ నెంబర్లను సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మరిన్ని వివరాలకు
92475 20500 & 95501 28306
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

వైకాపాకు చేపలు.. బలైంది పేదలు

ఒట్టిపోయిన ఫిష్ ఆంధ్రా దుకాణాలు ★ ఉపాధి కోల్పోయిన చిరువ్యాపారులు

బెల్లంకొండలో మూతపడ్డ ఫిష్ ఆంధ్రా దుకాణం

పెదకూరపాడు, బెల్లంకొండ, కొండమోడు, న్యూస్‌టుడే

మత్స్యకారులు, చిరు వ్యాపారులకు ఉపాధి కల్పన పేరిట గత వైకాపా ప్రభుత్వం అన్ని ప్రాంతాల్లో ఫిష్ ఆంధ్రా దుకాణాలు ఏర్పాటు చేసింది. దీన్ని వైకాపా నాయకులు సొంత కార్యక్రమంలా మార్చేశారు. అనుయాయులకు చేపలు, రొయ్యల సరఫరా బాధ్యతలు అప్పగించి అధిక ధరలు వసూలు చేశారు. అధిక రాయితీ యూనిట్లు వైకాపా వాళ్లకు, మినీ ఔట్‌లెట్లు పేద, మధ్యతరగతి వర్గాలకు అన్నట్లు కేటాయించారు. ఉత్పత్తుల సరఫరా సక్రమంగా లేకపోవటం, నిర్వహణ భారంతో దుకాణాలు మూతపడ్డాయి. దీంతో పేద, మధ్యతరగతి వర్గాల వ్యాపారులు నష్టాల పాలయ్యారు.

వేప రాలేదు.. రాయితీ అందలేదు.

బెల్లంకొండ మండలానికి చెందిన వెంకటేశ్వర్లును 2022లో ఫిష్ ఆంధ్రా దుకాణం ఏర్పాటు చేసుకోవాలని అధికారులు ప్రోత్సహించారు. ముందుగా రూ.1.5లక్షల పెట్టుబడి పెడితే ప్రభుత్వం రూ.70 వేల రాయితీ అందిస్తుందని చెప్పారు. అన్ని రకాల చేపలను ఆర్డర్లపై దుకాణానికి అందిస్తామని తెలిపారు. నమ్మి ఆయన రూ.1.50లక్షలు వెచ్చించి దుకాణం ఏర్పాటు చేసుకున్నారు. ఇందతా జరిగి మూడేళ్లు గడిచింది. చేప వచ్చింది లేదు.. రాయితీ ఇచ్చింది లేదని, పెట్టుబడి మొత్తం కోల్పోవాల్సి వచ్చిందని బాధితుడు వాపోతున్నారు. ఇలానే పెదకూరపాడులోనూ బాధితులున్నారు.

లక్ష్యం నీరుగారిందిలా..

గత వైకాపా పాలనలో జిల్లాలో చేపలు, రొయ్యలు తదితర ఆక్వా ఉత్పత్తులను విక్రయించడంతో పాటు వాటితో వంటకాలు చేసి అందించేందుకు అనువుగా రెస్టారెంట్లు కూడా పెట్టించారు. పల్నాడు జిల్లాలో ప్రస్తుతం పట్టుమని పది చోట్ల సైతం అవి కొనసాగడంలేదు. సరైన ప్రణాళిక లేకపోవడం, దుకాణాలకు చేపల సరఫరాపై యంత్రాంగం దృష్టి పెట్టకపోవడంతో లక్ష్యం నీరుగారింది. దుకాణాలకు తాజా చేపలు, రొయ్యల సరఫరాకు ఫిష్ హబ్‌లు ఏర్పాటు చేయాలనుకున్నా ఒక్క చోట కూడా ఏర్పాటు చేయలేకపోయారు. దీంతో బయటి నుంచి సరకు తెచ్చుకుని విక్రయించాల్సి రావడం, బహిరంగ మార్కెట్‌కు, ఫిష్ ఆంధ్రా దుకాణాలకు ధరల్లో వ్యత్యాసం లేకపోవడంతో వినియోగదారులు తగ్గిపోయారు. నిర్వహణ భారంగా మారడంతో దుకాణాలు ఒక్కొక్కటిగా మూతబడ్డాయి. రూ.లక్షలు ఖర్చు చేసి ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు నష్టాలపాలయ్యామని వాపోతున్నారు.

చంద్రబాబుపై నమ్మకంతో భూములు ఇస్తున్నా

16.50 ఎకరాలు సీఆర్డీఏకి అప్పగించిన కర్లపూడి రైతు



సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ రాజగోపాల్‌కు భూమి పత్రాలు అందజేస్తున్న రైతు శ్రీనివాసరావు

అమరావతి, న్యూస్‌టుడే: పల్నాడు జిల్లా అమరావతి మండలంలోని కర్లపూడి గ్రామానికి చెందిన రైతు మందలపు శ్రీనివాసరావు 16.50 ఎకరాలను శుక్రవారం సీఆర్డీఏకి అప్పగించారు. ఈసందర్భంగా రైతు మాట్లాడుతూ రాజధాని అమరావతి మహానగరంగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆయనపై ఉన్న నమ్మకంతో భూములు ఇస్తున్నానని చెప్పారు. ఇటీవల యండ్రాయిలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ఫిబ్రవరి పదో తేదీలోపు భూములు ఇచ్చిన రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామని చెప్పారని, అందుకే ముందుగానే ఇచ్చానని తెలిపారు. రైతుకు సీఆర్డీఏ అధికారులు ఫారం-2 అందజేశారు. సీఆర్డీఏ డిప్యూటీ కలెక్టర్ రాజగోపాల్, తహసీల్దార్ ఫణీంద్ర, ఎంపీటీసీ సభ్యులు రాంబాబు పాల్గొన్నారు.

అభివృద్ధిని అడ్డుకునేందుకే జగన్ పరామర్శలు

ప్రభను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

రెంటచింతల, న్యూస్‌టుడే : పరామర్శల పేరుతో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని అడ్డుకునేందుకు వైకాపా అధినేత జగన్ మోహన్‌రెడ్డి పర్యటిస్తున్నారని గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. మండలంలో విద్యుదాఘాతానికి గురై మృతిచెందిన రాళ్ల చెంచయ్య అంత్యక్రియల్లో శుక్రవారం పాల్గొని కుటుంబీకులను ఓదార్చారు. మిట్టగుడిపాడు తిరునాళ్ల సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. మూడు విద్యుత్తు ప్రభలను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ బూతులు తిట్టి రాష్ట్రంలో అలజడులు సృష్టించాలన్న లక్ష్యంతోనే అంబటి రాంబాబు, జోగి రమేష్ పనిచేస్తున్నారన్నారు. తిరుపతి లడ్డు వ్యవహారం, పరకామణి ఘటనలను రాష్ట్ర ప్రజలు మర్చిపోయేలా కుట్ర రాజకీయాలు చేస్తున్నారన్నారు. సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. వీరి వెంట అబ్బిరెడ్డి, సుమంత్‌రెడ్డి, మట్టయ్య, వెంకటేశ్వర్లు, శివ, నరసింహారావు, నర్సిరెడ్డి, హనిమిరెడ్డి, రామకృష్ణ ఆయా గ్రామాల నేతలు ఉన్నారు.

అపరిచిత ఫోన్ ఎత్తితే.. ఖాతాలో నగదు గల్లంతు!

సైబర్ నేరగాళ్ల నయా మోసం

ఈపూరు, న్యూస్‌టుడే: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని సైబర్ నేరగాళ్లు కొత్త మోసాలకు తెరదీస్తున్నారు. ఎవరికీ ఓటీపీలు చెప్పకుండానే.. లింకులు ఓపెన్ చేయకుండానే.. కేవలం ఫోను ఎత్తితే చాలు ఖాతాలో నగదు కొల్లగొట్టే కొత్త పద్ధతులు అవలంబిస్తున్నారు. ఈపూరు మండలం అంగలూరు గ్రామానికి చెందిన పురుగుమందుల దుకాణం యజమాని గజపతి ఉదయభాస్కర్ ఇదే తరహాలో సైబర్ నేరగాళ్ల బారిన పడ్డారు. అతని బ్యాంకు ఖాతా నుంచి మోసగాళ్లు రూ.3,89,623 దోచుకున్నారు. బాధితుడి కథనం ప్రకారం గురువారం రాత్రి 8.05 గంటల సమయంలో అపరిచిత నంబర్ నుంచి ఫోను వచ్చింది. దానికి లిఫ్ట్ చేసి వెంటనే కట్ చేశారు. అనంతరం 8.18గంటల నుంచి వరుసగా అతని బ్యాంకు ఖాతా నుంచి తొలుత రూ.47వేలు మళ్లించారు. వెంటనే ఫిర్యాదు చేయడానికి ప్రయత్నించారు. ఈలోగా మిగతా నగదు కూడా డ్రా అయింది. సైబర్ నేరగాళ్లు మొత్తం ఎనిమిది లావాదేవీల ద్వారా రూ.3,89,623 నగదు డ్రా చేసుకున్నారు. ఖాతాలో రూ.744 మాత్రమే మిగిల్చారు. బాధితుడు వెంటనే 1930సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేయగా వాళ్లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పంజాబ్ నేషనల్ బ్యాంకులోకి మూడుసార్లు, ఎయిర్‌టెల్ బ్యాంకులోకి అయిదుసార్లు డబ్బులు జమ అయినట్లు గుర్తించారు. సంబంధిత బ్యాంకు ఖాతాలను నిలుపుదల చేసినట్లు సైబర్‌క్రైం పోలీసులు బాధితుడికి సమాచారం ఇచ్చారు.

ది గుంటూరు జిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, గుంటూరు
రిజిస్టర్ నెం. ఐ-908
మహాజన సభ సమావేశపు నోటీసు
అయ్యా
ది గుంటూరు జిల్లా కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ గుంటూరు వారి మహాజన సభ సమావేశము ది. 27-02-2026 శుక్రవారము మధ్యాహ్నం 2.30 గం.లకు గుంటూరులోని మెడికల్ కాలేజీ రోడ్డు, కన్నావారితోట, సంఘ ప్రధాన కార్యాలయము నందు జరుగును. గాన సంఘ మహాజన సభ సభ్యులందరు హాజరు కావలసినదిగా కోరడమైనది. ఎజెండా అంశములు సభ్యులకు విడిగా పంపించబడును.
స్థలము: గుంటూరు | శ్రీ డి.హరగోపాలం, బిజినెస్ మేనేజర్ | శ్రీ వడ్రాణం హరిబాబు, పర్సన్-ఇన్-ఛార్జీ
తేది: 06-02-2026
అన్ని సభ్య సంఘములకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం - దేవదాయ ధర్మాదాయ శాఖ
శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము, గోరంట్ల గ్రామము, గుంటూరు రూరల్ మండలం, గుంటూరు జిల్లా
ఇ-టెండర్, సీల్డ్ టెండర్ - కమ్ - బహిరంగ వేలం ప్రకటన
శ్రీ ఆంజనేయ స్వామి వారి దేవస్థానము హక్కు భుక్తమునకు చెందిన గోరంట్ల గ్రామం సర్వే నెం. 138/3లో గల య. 2-56 సెంట్లు బీడు మెట్ట భూమిని 1 ప్లాట్‌గా మరియు 503/3లో గల య. 9-76 సెంట్ల మెట్ట భూమిని 4 ప్లాట్‌గా విభజించినది. 11 సం||ములకు కాలమునకు లీజుకు ది: 26-2-2026 గురువారము ఉదయం 11-00 గం||లకు శ్రీయుత ఉప కమిషనర్ దేవదాయ శాఖ వారి కార్యాలయం, నాజ్ సెంటర్, గుంటూరు నందు దేవదాయ శాఖ అధికారులచే బహిరంగ వేలం నిర్వహించబడుచున్నది.
వివరముల కొరకు www.apeprocurement.gov.in లో చూడగలరు.
Ph: 98666 08387 సం/- కార్యనిర్వహణాధికారి

ఎరువుల కొరత సృష్టిస్తే లైసెన్స్ రద్దు

ఈనాడు కథనానికి స్పందన

మాట్లాడుతున్న డీఏవో జగ్గారావు, రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం అధికారులు

ఈనాడు - అమరావతి, నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: ఎరువుల కొరత సృష్టించినా, అధిక ధరలకు అమ్మినా, నిబంధనలు పాటించకపోయినా డీలర్ల లైసెన్స్ రద్దు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ కమిషనర్ కార్యాలయం సంయుక్త సంచాలకుడు వీడీవీ కృపాదాసు, సహాయ సంచాలకుడు ప్రేమసాగర్, డీఏవో జగ్గారావు హెచ్చరించారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో యూరియా బస్తా రూ.350కు విక్రయిస్తున్న వైనంపై 'ఈనాడు'లో శుక్రవారం ప్రచురితమైన కథనంపై వారు స్పందించి తక్షణం తనిఖీలు నిర్వహించారు. అనంతరం సహాయ సంచాలకులు, మండల వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలో అన్ని ఎరువుల దుకాణాల్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, నిల్వలు పరిశీలించి ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించేలా చూడాలని ఆదేశించారు. కృత్రిమ కొరత సృష్టించకుండా, అధిక ధరకు అమ్మకుండా చూడాలని సూచించారు. నకరికల్లు, పిడుగురాళ్ల మండలాల్లో ఎరువుల రవాణాను తనిఖీ చేశారు. జిల్లాలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అలాగే ఎరువులు, పురుగుమందుల డీలర్లతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. లింక్ ఉత్పత్తులు అంటగట్టి రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దని సూచించారు. గతేడాదితో పోలిస్తే రబీ సీజన్‌లో సుమారు పది వేల హెక్టార్ల సాగు విస్తీర్ణం పెరిగిందని, అదనంగా యూరియా నిల్వలు జిల్లాకు సరఫరా అయ్యేలా ప్రతిపాదనలు పంపామన్నారు.

'సంబంధం లేదని చెప్పినా వినిపించుకోరా?'

ముగిసిన పిన్నెల్లి సోదరుల కస్టడీ విచారణ

ఈనాడు, నరసరావుపేట: తెదేపా నేతల జంట హత్య కేసుతో తమకు సంబంధం లేదని చెప్పినా వినిపించుకోరా? అని పోలీసుల్ని పిన్నెల్లి సోదరులు ప్రశ్నించినట్లు తెలిసింది. ఒకరోజు కస్టడీలో భాగంగా శుక్రవారం నెల్లూరు కేంద్ర కారాగారంలో గురజాల డీఎస్పీ జగదీశ్, మాచర్ల గ్రామీణ సీఐ నఫీజ్ బాషా విచారించారు. మొదట్నుంచీ తాము ఒకటే చెబుతున్నామని.. ఆ కేసులో తమను అక్రమంగా ఇరికించారని, కక్ష సాధింపు చర్యల్లో భాగంగా కస్టడీకి తీసుకుంటున్నారని మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నట్లు తెలిసింది. కాగా, ఈ నెల 9న బెయిల్ పిటిషన్ విచారణకు రానుంది.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం విడిపించి అధికధరకు కొనబడును (స్పాట్ క్యాష్). ✆ 87907 41166.

WANTED

We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617.

BUILDING CONSTRUCTION

చిర్రావూరులోని పాత భవనాన్ని (చర్చిని) తొలగించు వారు మరియు రద్దు, (టేకు) కలప, ఐరన్ ట్రస్సులు, బంగళా పెంకులు మొత్తంగా కానీ విడివిడిగా కానీ కొనుగోలు చేయుటకు ఆసక్తిగలవారు సంప్రదించండి. 95334 86482, 88867 32208.

HEALTH & CARE

ఆఫర్:- ఆయుర్వేదిక్ ద్వారా బరువు, పొట్ట, లావు తగ్గించుకొండి కిళ్లనొప్పులు, డయబెటిస్ రివర్సల్ Dr.RK శర్మ వాట్సాప్ కన్సల్టేషన్, కొరియర్ స్పాట్‌బుక్. 7993522774.

REAL ESTATE

GENERAL

గుంటూరుసిటీ MG ఇన్నర్ రింగ్‌రోడ్డు ఫేజ్-1, ఫేజ్-2, ఫేజ్-3 & జనచైతన్య ప్లాట్స్, గోరంట్ల, లాం నందు ఇళ్ళు, ఇళ్ళ స్థలాలు అమ్మాలన్నా, కొనాలన్నా 8978056257.

HOUSE FOR SALE

NALLAPADU ROAD

గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్‌లో వెస్ట్ ఫేసింగ్ 217 sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. ✆ 6302549602.

GENERAL

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్థుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

PLOT FOR SALE

TENALI

తెనాలిలో రాబోవు బైపాస్, ఇన్నర్ రింగ్‌రోడ్‌కు ప్రక్కనే CRDAవెంచర్లో స్థలాలు గ|| 13వేలకే కలవు. 50లక్షలకే 2BR ఇల్లు బుకింగ్స్. ✆: 7673930924.

GENERAL

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే దానకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

TO LET

COMMERCIAL

గుంటూరు, అరండల్‌పేట 11/1, నెం:6-11-42నందు 2వ & 3వ ఫ్లోర్స్ ఆఫీస్‌పర్పస్ & హౌస్ పార్కింగ్ సౌకర్యంతో అద్దెకు కలవు. 73968 87273, 9492716403.

JOBS

Saripudi Suzuki is hiring for the following positions: Workshop Manager, MIS executives, System Operators, CRM, CRE & Service Advisors. Both experienced & Freshers can apply. Interview Dt: 10-02-2026, Location: Guntur. ✆ 77999 60199, 149.

We are hiring Open Positions Pre Primary, Secondary, Middle School Teachers, Marketing Executives, PET, Art & Craft Councillors and Front Office Staff. Cont: International Delhi Public School, Sattenapalli. 70955 00572, watsapp @ 90303 21818. corporate@idpshyderabad.com

Lakshmi Spares Corporation, Vijayawada. Authorised Dealer for Atlas Copco Air Compressors. Wanted:Service Engineers Qul:B.Tech/Diploma Location:Krishna,Guntur & Prakasam Districts. Note: Complete field work please send your resumes to Mail ID: hr.lakshmispares@gmail.com ✆: 90325 74443.

SKILL Flex Academy Bapatla Hiring Jr. Marketing Executives MBA (Marketing) 0-2 Yrs. Exp. Eligible Candidates Apply Via. Contact: 89770 07055.

గుంటూరు దగ్గరలో మేడికొండూరు గ్రామంలో గల చిల్లీస్ పౌడర్ ఫ్యాక్టరీ నందు పనిచేయుటకు అనుభవం కలిగిన ఆపరేటర్లు మరియు ఎలక్ట్రీషియన్లు కావలెను. 94948 63859, 99089 20230.

ఇంటీరియర్ కంపెనీ నందు గుంటూరు, తెనాలి, నరసరావుపేట, మంగళగిరి ఏరియాలో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. 98855 37058.

అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు వెటర్నరీ డాక్టర్, వెటర్నరీ అసిస్టెంట్ కావలెను. ఆసక్తి గల వారు సంప్రదించగలరు. ✆ : 88864 43969.

అమర్‌నాద్ డైరీ ఫామ్స్ నాదెండ్లలో పనిచేయుటకు అకౌంటెంట్ కావలెను. ఆసక్తి గల వారు ఈ నెంబరుకు సంప్రదించగలరు. ✆: 88864 43969.

గుంటూరులోని ప్రముఖ హాస్పిటల్‌లో పనిచేయుటకు ఫార్మసిస్టు, నర్సింగ్ స్టాఫ్, రిసెప్షనిస్ట్, (డిగ్రీ చదువుకున్న ఫిమేల్స్ స్టాఫ్ & డ్రైవర్ వీరికి వసతి+జీతం). ✆:7799977855.

DTDC కొరియర్ గోరంట్ల, కన్నావారితోట నందు ఫుల్ టైమ్‌గా పనిచేయుటకు యువకులు కావలెను. లోకల్స్‌కు ప్రాధాన్యత. 91003 47997, 98661 08599.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌ఛార్జీస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు: 22 సం||లు నుండి 40సం||ల వరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు బ్యాచ్ ఇన్‌ఛార్జీస్, క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 21,000/- వరకు ఇవ్వబడును. విద్యా అర్హతలు: ఇంటరు నుండి పి.జి. వరకు. వయస్సు: 21 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు ఫోన్ నెంబర్: ✆: 9248713335.

ప్రముఖ దినపత్రికలో పని చేయుటకు ఇంటర్/ డిగ్రీ అర్హత కలిగి తెలుగు, ఇంగ్లీష్ టైపింగ్ చేయగల DTP ఆపరేటర్ కావలెను. QuarkXPress, Photoshop, MS Excel వచ్చిన వారికి ప్రాధాన్యత. జీతం: మీ అనుభవాన్ని బట్టి రూ.20,000/- నుండి రూ.30,000/- వరకు ఇవ్వబడును. ✆ 80085 51769 (టైం: 9.00-5.30 PM).

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు ఆటో నడుపుటకు డ్రైవర్లు కావలెను. జీతం: 15000 - 20000. Ph. No. 9347166699.

గుంటూరు సిరి స్వీట్స్ షాపు నందు పనిచేయుటకు సేల్స్ గర్ల్స్ / బాయ్స్ కావలెను. Q: 10th P/F, జీతం: 10K - 20K అర్హతను బట్టి. ✆ 93471 66699.

గుంటూరు, JKC కాలేజీ రోడ్ స్టోన్ క్రషర్ ఆఫీస్ నందు 8-12 సం|| అనుభవమున్న GST & TDS వచ్చిన అకౌంటెంట్ (Male) కావలెను. 8008295361.

పద్మాప్రియ ఆటో ఫైనాన్స్‌లో పనిచేయుటకు టెలికాలర్ (F) కావలెను. 7th లైన్, గుంటూరు వారితోట, సాయికృష్ణ లాడ్జ్ పక్కన, గుంటూరు. 8074590361.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663.

ప్రముఖ హాస్పటల్ నందు పని చేయుటకు నర్సింగ్ స్టాఫ్ (B.Sc., GNM, ANM) మరియు ఫార్మసిస్టు, అనస్థీషియా అసిస్టెంట్ కావలెను. (3 సం|| అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత) సం|| 8886077467.

HUDA DATE'S నందు డ్రైవర్/ సేల్స్‌మ్యాన్ కావలెను. భోజనం & వసతి కల్పించబడును. తగిన జీతం ఇవ్వబడును. Huda Inpex & General Trading, చిలకలూరిపేట, పల్నాడు జిల్లా. ✆: 96187 71495, 94911 33960.

ఆఫీస్ గర్ల్స్ కావలెను. 9th, 18 to 35 సం||ల లోపు వారు తమ పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్ కార్డ్‌తో కళ్యాణి యాడ్స్, 5/1, అరండల్‌పేట (SBI ప్రక్కన) గుంటూరుకు హాజరు కాగలరు.

WANTED
WANTED MARKETING PROFESSIONALS TO WORK AS BUSINESS ASSOCIATE TO A FINTECH SOFTWARE COMPANY IN VIJAYAWADA, GUNTUR, HYDERABAD.
QUA: MBA FRESHERS FROM 2025, 2026 BATCH WITH STRONG COMMUNICATION & PRESENTATION SKILLS
CONTACT: SINDHU HR-EXECUTIIVE
7416240240
EMAIL : jaysoftechltd@gmail.com

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 96698 41000.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం..
ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

Book your 5 lines Classified Colour Rs.770/- | 3Ads Package Rs.1945/-
5 lines Classified B/W Rs.650/- | 3Ads Package Rs.1625/-
ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

రాజీయే రాజమార్గం

మాట్లాడుతున్న 13వ అదనపు జిల్లా న్యాయాధికారి శ్యాంబాబు

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: వచ్చే నెల 14న జరగనున్న జాతీయ లోక్‌అదాలత్‌తో ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి చేయాలని 13వ అదనపు జిల్లా కోర్టు ఇన్‌ఛార్జి న్యాయాధికారి శ్యాంబాబు అన్నారు. శుక్రవారం కోర్టు ఆవరణలో పలు ఆర్థిక సంస్థల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. కేసుల పరిష్కారంలో రాజీయే రాజమార్గమన్నారు. మనీసూట్లు, ఈపీలు, చెల్లని చెక్కు కేసులు పెద్ద సంఖ్యలో రాజీమార్గంలో పరిష్కారమయ్యేలా తీసుకోవాల్సిన చర్యలపై వివరించారు. కేసుల పరిష్కారంలో తలెత్తే సాంకేతిక సమస్యలకు వివరణ ఇచ్చారు. సమావేశంలో ఫైనాన్స్ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

382 మందికి 40 కంపెనీల్లో ఉద్యోగాలు

ఉద్యోగ నియామక పత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏడాదిన్నర పాలనలోనే ఉద్యోగాల విప్లవాన్ని రాష్ట్రంలో తీసుకొచ్చిందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని విద్యాకేంద్రం కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళాలో ఆయన మాట్లాడారు. నైపుణ్యాలతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలను యువత అందుకోవాలన్నారు. నిరుద్యోగ సమస్యను రూపుమాపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. జాబ్‌మేళాకు 1125 మంది హాజరవ్వగా 382 మందికి 40 కంపెనీలు ఉద్యోగాలు కల్పించాయి. జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు, అదనపు జిల్లా అధికారి రామాంజనేయులు, జిల్లా ఉపాధి కల్పన అధికారి రవీంద్రనాయక్, మార్కెట్ యార్డు ఛైర్మన్ శోభారాణి, కూటమి పార్టీల నాయకులు రామస్వామి, నాగేశ్వరరావు, శ్రీనివాసరావు, శారదాదేవి, మస్తాన్ వలి, భవన్నారాయణ, శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ బీటెక్ విద్యార్థి మృతి

తట్టుకోలేక తల్లి ఆత్మహత్యాయత్నం

షేక్ ఇమ్రాన్

పెదకూరపాడు, న్యూస్‌టుడే: చేతికందొచ్చిన కుమారుడు నిర్జీవంగా మారటాన్ని చూసి ఆ తల్లి గుండె తల్లడిల్లింది. కుమారుడు ఇక లేడని తెలిసి ఆత్మహత్యాయత్నం చేసింది. ఈ ఘటన శుక్రవారం పెదకూరపాడులో చోటుచేసుకుంది. గ్రామంలోని గుంటూరు రోడ్డుకు చెందిన షేక్ సుభాని-ఫాతిమాలకు హసీనా, ఇమ్రాన్ ఇద్దరు సంతానం. సుభాని వైకాపా మైనారిటీ విభాగంలో కీలక నేతగా వ్యవహరిస్తున్నారు. ఫాతిమా గతంలో క్రోసూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా సేవలు అందించారు. బీటెక్ రెండో సంవత్సరం చదువుతున్న చిన్నకుమారుడు ఇమ్రాన్ (22) గత నెల 29న ఎలుకల మందు తిని ఆత్మహత్యాయత్నం చేశాడు. అతన్ని కుటుంబ సభ్యులు మంగళగిరి ఎన్నారై ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతున్న ఇమ్రాన్ శుక్రవారం తెల్లవారుజామున మృతిచెందాడు. విషయం తెలిసి తల్లి ఫాతిమా తన కుమారుడు లేని లోకంలో తాను ఉండలేనంటూ ఉరి వేసుకుంది. కుటుంబ సభ్యులు వెంటనే పెదకూరపాడు ఆసుపత్రిలో చేర్పించారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై గిరిబాబు తెలిపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 133, రిటైల్ ధర - 160, చికెన్ విత్‌స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్ - 264.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 147, 156, 167 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
కాలేజీ స్టైల్	సా. 5 - రా. 9
ఈఎఫ్ఎం సరాగాలు	రా. 9 - రా. 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 11 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

నరసరావుపేట

•నరసరావుపేట • వినుకొండ • చిలకలూరిపేట

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ గ్రామీణ : 9440009293

? పట్టణంలో ఎన్‌టీఆర్ కాలనీ నుంచి ఏఎంజీ పాఠశాలకు వెళ్లే దారిలో రోడ్డుపైనే విద్యుత్తు స్తంభం ఉండటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. - **వేణుగోపాల్** ✔ పరిశీలించి స్తంభాన్ని పక్కకు మార్చేందుకు చర్యలు తీసుకుంటాం. - **లావణ్య, ఏఈ, విద్యుత్తు శాఖ** - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

? మండలంలోని ముప్పరాజుపాలెంలో మురుగునీరు ఆర్అండ్‌బీ రోడ్డుపైకి చేరుతోంది. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారడంతో పాటు రోడ్డు దెబ్బతింటోంది. - **కోదండరామయ్య, ముప్పరాజుపాలెం** ✔ మురుగు రోడ్డుపైకి రాకుండా చర్యలు తీసుకుంటాం. కాలువలు నిర్మించి సమస్య పరిష్కరిస్తాం. - **చిట్టిబాబు, పంచాయతీ కార్యదర్శి** - న్యూస్‌టుడే, నూజండ్ల

గ్రామదేవతలకు పొంగలి నైవేద్యం

సాతులూరు (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం సాతులూరులో గ్రామ దేవతల ఆలయం (పోలేరమ్మ, మునిబంధమ్మ, వినుకొండ అంకమ్మ, ఊర అంకమ్మ, నాభి శిలలు) 11వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం పెద్ద ఎత్తున మహిళలు పొంగళ్లు పొంగించి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు.

చేనేతలను ఆదరించండి

చేనేత వస్త్రాలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అరవిందబాబు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: చేనేతలను ప్రోత్సహించడం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే అరవిందబాబు అన్నారు. పట్టణంలోని భువనచంద్ర టౌన్‌హాల్‌లో శుక్రవారం చేనేత, హస్తకళల ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేనేతలకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని తెలిపారు. హస్తకళలు జీవనోపాధికి దోహదం చేస్తాయన్నారు. **సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ:** పేదల ఆరోగ్య సంరక్షణకు ప్రభుత్వం ఇతోధికంగా సాయం అందిస్తుందని ఎమ్మెల్యే అరవింద బాబు అన్నారు. 33 మందికి మంజూరైన మొత్తం రూ.20.17 లక్షల చెక్కులను తెదేపా కార్యాలయంలో శుక్రవారం అందజేశారు.

ఏజీపీగా చెన్నుపాటి బాధ్యతల స్వీకరణ

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: నరసరావుపేట సబ్‌కోర్టు ఏజీపీగా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది చెన్నుపాటి నాగేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.

లెక్క తేలినా.. తప్పని నిరీక్షణ

వినుకొండ, న్యూస్‌టుడే

వైకాపా ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా నిలిపేసిన పేదల ఇళ్ల నిర్మాణం బిల్లులు విడుదల చేస్తామని అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఇచ్చిన మాటకు కట్టుబడి సర్వే నిర్వహించి బకాయిల లెక్కలు తేల్చినప్పటికీ నిధులు విడుదల చేయలేదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు. పేదల సొంతింటి కలను నిజం చేయాలని గత తెదేపా ప్రభుత్వం 2016-19 మధ్య ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద సొంత స్థలం ఉన్న అర్హులైన పేదలకు పక్కా గృహాలు మంజూరు చేసింది. ఒక్కో ఇంటికి ఎస్సీ, ఎస్టీలకు రూ.2.50 లక్షలు, ఇతరులకు రూ.2లక్షల చొప్పున యూనిట్ విలువగా నిర్ణయించింది. అలా ఇళ్లు నిర్మించుకున్న వారికి ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా మొండిచేయి చూపింది. కొందరు లబ్ధిదారులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకోగా మరికొందరికి బిల్లులు మంజూరు కాక పనులు నిలిపేశారు. నాటి పాలకుల చుట్టూ లబ్ధిదారులు తిరిగినా పట్టించుకోలేదు. వినుకొండ నియోజకవర్గంలో మొత్తం 3364 మందిని గుర్తించారు. మొత్తం రూ.7.44 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉంది. బకాయిల లెక్కలు తేల్చిన కూటమి ప్రభుత్వం నిధులు ఎప్పుడు విడుదల చేస్తుందా అని లబ్ధిదారులు నిరీక్షిస్తున్నారు. ఈ విషయమై జిల్లా గృహ నిర్మాణ సంస్థ పీడీ యూవీఎన్ ప్రసాద్‌ను సంప్రదించగా బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం సుముఖంగా ఉందని, త్వరలో నిధులు విడుదలవుతాయన్నారు.

ఎన్టీఆర్ గ్రామీణ గృహనిర్మాణం పథకం కింద నిర్మించిన ఇల్లు

నియోజకవర్గంలో పక్కా గృహాలు, బిల్లుల పెండింగ్ ఇలా (రూ.కోట్లలో)

మండలం	గృహాలు	బకాయిలు
ఈపూరు	702	1.75
నూజండ్ల	627	1.43
శావల్యాపురం	548	1.10
వినుకొండ	747	1.57
బొల్లాపల్లి	740	1.57

ఆంధ్రులకు గర్వకారణం కొండవీడు: ప్రత్తిపాటి

చిలకలూరిపేట పట్టణం, యడ్లపాడు, న్యూస్‌టుడే: దక్షిణ భారతదేశంలోనే చారిత్రక ప్రదేశం కొండవీడు కోట ఆంధ్రులకు గర్వకారణంగా నిలుస్తోందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. శని, ఆదివారాల్లో కొండవీడు ఉత్సవాలకు పర్యాటకులు పెద్ద ఎత్తున హాజరుకావాలని శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. కొండవీడు కోట అందాలు చూసేందుకు అందరూ తరలిరావాలన్నారు. కొండవీడును హెరిటేజ్ టూరిజం హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో గతంలో తెదేపా ప్రభుత్వం కోటను అభివృద్ధి చేసిందన్నారు. తిరిగి 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొండవీడు కోటకు మహర్దశ మొదలైందన్నారు. ఆ క్రమంలో గతంలో నిర్మించిన ఘాట్‌రోడ్డుకు అనుసంధానమిస్తూ రాజధాని అమరావతి ప్రాంతం నుంచి కొండవీడుకు తరలివచ్చే పర్యాటకుల సౌలభ్యం కోసం చౌడవరం వద్ద రూ.220 కోట్లతో కొండను తొలిచి టన్నెల్ నిర్మించే ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు దృష్టిపెట్టారన్నారు. తొలిరోజు శనివారం యోగాతో ప్రారంభమయ్యే ఉత్సవాలు ఆదివారం రాత్రి వరకు కొనసాగే సాంస్కృతిక కార్యక్రమాలతో ముగుస్తాయన్నారు. ఉత్సవాల్లో భాగంగా హెలీరైడ్, సాండ్ ఆర్ట్, రాక్ క్లైంబింగ్, ఫైర్ క్రాకర్‌షో, బోటింగ్ ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రధాన ఆకర్షణగా నిలవనున్నాయన్నారు. కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు ఉత్సవాలను ప్రారంభిస్తారన్నారు.

✦ నియోజకవర్గ ప్రజలు, యువత పెద్ద ఎత్తున ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలని పురపాలక సంఘ ఛైర్మన్ ఎస్‌కే రఫాని పిలుపునిచ్చారు. కోట ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పడం, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారన్నారు.

కాంతులీనుతున్న ఘాట్‌రోడ్డు

ఉత్సవాల సందర్భంగా కొండవీడును రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. దీంతో ఘాట్‌రోడ్డు కాంతులీనుతూ చూపరులకు కనువిందు చేస్తోంది.

ప్రకృతి వ్యవసాయం.. భావితరాలకు వరం

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయం భావితరాలకు వరమని జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు మేనేజర్ అమలకుమారి అన్నారు. మండలంలోని పెద్దరెడ్డిపాలెంలో ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ క్షేత్ర భవనంలో కోటేశ్వరమ్మ చేపట్టిన ఏటీఎం (నిరంతర ఆదాయం) మోడల్‌ను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా అమల కుమారి మాట్లాడుతూ ఈ విధానంలో బీట్‌రూట్, చెట్టు చిక్కుడు, ముల్లంగి, ఉల్లి, క్యారెట్, కొత్తిమీర, కాకర, టమాటా వంటి పంటలను సాగు చేయడం వల్ల ప్రతి నెల ఆదాయం వస్తుందని చెప్పారు. రసాయన ఎరువుల వాడకంతో నేల, నీరు, మానవ ఆరోగ్యం దెబ్బతింటున్నాయన్నారు. రానున్న రోజుల్లో ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో సౌజన్యలక్ష్మి, రాణి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

వినుకొండ మున్సిపల్ కమిషనర్ బదిలీ

వినుకొండ, న్యూస్‌టుడే: వినుకొండ మున్సిపల్ కమిషనర్ ఎం.సుభాష్‌చంద్ర బోస్ బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్‌లో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న శివరామ్ ప్రసాద్‌ను (ఓన్‌పే) నియమించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఏరికోరి సుభాష్‌చంద్ర బోస్‌ను మున్సిపల్ కమిషనర్‌గా తీసుకొచ్చారు. 2024 ఆగస్టు నుంచి ఇప్పటి వరకు పని చేశారు. పొరుగు సేవల సిబ్బంది నియామకం ఇతరత్రా కొన్ని అంశాల్లో ఆయన తీరు వివాదాస్పదమైంది. తాజా బదిలీల్లో ఆయనను డీఎంఏ వద్ద రిపోర్టు చేయాలని పురపాలకశాఖ ముఖ్య కార్యదర్శి ఎస్.సురేష్‌కుమార్ ఆదేశించారు.

ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు

యడ్లపాడు: కొండవీడు ఉత్సవాలకు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చిలకలూరిపేట గ్రామీణ సీఐ సుబ్బానాయుడు తెలిపారు. కొండవీడును ఆయన శుక్రవారం సందర్శించారు. చారిత్రక కట్టడాలు, పార్కింగ్, వినోద, సాంస్కృతిక కార్యక్రమాల వేదిక తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శని, ఆదివారాల్లో నిర్వహించే కొండవీడు ఉత్సవాలకు హాజరయ్యే సందర్శకులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా పోలీసు యంత్రాంగాన్ని పూర్తిస్థాయిలో సన్నద్ధం చేసినట్లు చెప్పారు. ఎస్పీ కృష్ణారావు, డీఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో ముగ్గురు సీఐలు, 15 మంది ఎస్సైలు, 180 మంది పోలీసు సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

నిరుపయోగంగా పోలీస్ పోస్టు

నరసరావుపేట పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన పోలీసు పోస్టులు నిరుపయోగంగా మారాయి. సత్తెనపల్లి రోడ్డు, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ ఎక్కువగా ఉంటుంది. రద్దీ సమయంలో అయినా పోలీసు పోస్టు వద్ద సిబ్బంది ఉండేలా చర్యలు తీసుకోవాలని వాహనచోదకులు కోరుతున్నారు. దీనిపై ట్రాఫిక్ సీఐ లోకానందం అడగ్గా ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - **న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)**

ఎన్జీవో కాలనీలో మురుగు చింత

నరసరావుపేట పట్టణంలోని ఎన్జీవో కాలనీలో ఓ కాలువ చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండి మురుగు నీరు సక్రమంగా పారక దుర్వాసన వెదజల్లుతోంది. దోమలు వృద్ధి చెంది రాత్రిళ్లు స్థానికులకు కంటి మీద కునుకు ఉండటం లేదు. కాలువ సక్రమంగా లేక ఎక్కడ నీరు అక్కడే నిలబడుతోంది. ఈ విషయమై పారిశుద్ధ్య అధికారి రామకోటయ్యను వివరణ కోరగా వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపి శుభ్రం చేయిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, ఎన్జీవో కాలనీ (నరసరావుపేట టౌన్)**

ఇలాగైతే.. రాకపోకలెలా!

అనంతపురం-గుంటూరు జాతీయ రహదారిపై వినుకొండ పట్టణంలో ముళ్లమూరు బస్టాండ్ వద్ద యథేచ్ఛగా రహదారిపైనే వాహనాలు నిలపడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. ఇక్కడ ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆటోలు బారులు తీరుతున్నాయి. దీంతో ఆర్టీసీ బస్సులను వాటి పక్కగా ఆపడంతో ఇతర వాహనాలు వెళ్లడానికి వీలు లేక రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ విషయాన్ని పట్టణ సీఐ ప్రభాకర్ దృష్టికి తేగా మున్సిపల్ అధికారుల సమన్వయంతో సమీపంలో ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు చేపట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, వినుకొండ**

ప్రమాదాలకు 'మూత' ఎప్పుడో?

నరసరావుపేట పట్టణంలో బరంపేట చాకిరాలమిట్ట నుండి హోసన్నా మందిరం వెళ్లే మార్గంలో భూగర్భ డ్రెయినేజీపై మూత సక్రమంగా లేదు. రోడ్డుకు సమాంతరంగా లేకపోవడంతో ఈ మార్గంలో ప్రయాణించే ద్విచక్రవాహనాలు అదుపు తప్పుతున్నాయి. ఇనుప చువ్వలు పైకి తేలి ఉండటంతో టైర్లు దెబ్బతింటున్నాయి. దానిని సరిచేయాలని స్థానికులు, వాహనచోదకులు కోరుతున్నారు. దీనిపై మున్సిపల్ ఏఈ జ్యోతిని వివరణ అడగ్గా ఆ ప్రాంతాన్ని పరిశీలించి మూత సరిచేయిస్తానని తెలిపారు. - **న్యూస్‌టుడే, మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట)**

కూలేదాకా.. చూస్తుంటారా?

నరసరావుపేట పట్టణంలో జొన్నలగడ్డ సమీపంలో ఓ విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. ఇది పూర్తిగా నేలవాలితే విద్యుత్తు తీగలు సమీప రహదారికి అడ్డంగా పడతాయి. వాహనాలు సంచరించే సమయంలో అనుకోకుండా కూలితే భారీ ప్రమాదం తప్పదు. ఇలాంటి స్తంభంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని రైతులు, పాదచారులు ఆందోళన చెందుతున్నారు ఈ విషయమై నరసరావుపేట ఏఈ ఆనంద్‌ను వివరణ కోరగా వెంటనే ఆ ప్రాంతానికి సిబ్బందిని పంపి మరమ్మతులు చేయిస్తామన్నారు. - **న్యూస్‌టుడే, నరసరావుపేట టౌన్**

26వ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

శ్రీ & శ్రీమతి పెండ్యాల సురేష్ - శ్యామల
సూర్య దాల్ & ఫ్రైడ్ గ్రామ్ మిల్, వినుకొండ

26 వసంతాలు దాటి మరో వసంతంలోకి అడుగుపెట్టిన వేళ,
మీ జంట నిత్య నూతనంగా వెలగాలి!
కలకాలం పచ్చగా, నిండు నూరేళ్లు
ముచ్చటైన ముచ్చటతో మీ ప్రయాణం సాగాలి.
మిత్రులు, శ్రేయోభిలాషులు,
శ్రీ & శ్రీమతి పెండ్యాల సురేష్ - శ్యామల గార్లకు
వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

యర్రగడ్డ లెనిన్ కుమార్ - వినుకొండ నియోజకవర్గ జ.సే.పి నాయకులు
ముప్పాళ్ళ జ్ఞానేశ్వరరావు - అడ్వకేట్, AGP (అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్)
గడిపూడి విశ్వనాథం - సొసైటీ చైర్మన్, శావల్యాపురం

రావూరి శ్రీనివాసరావు - శివప్రియ దాల్ & ఫ్రైడ్ గ్రామ్ మిల్, వినుకొండ
వీరగంధం ఆనంద్ - సర్పంచ్, ఉమ్మడివరం
నలబోతుల శ్రీనివాసరావు - తెలుగుదేశం పార్టీ నాయకులు, వినుకొండ

బొడేపూడి వెంకటేశ్వర్లు - మాజీ MPTC, కనమర్లపూడి
వడ్డెగుంట శ్రీనివాసరావు - Agent LIC of India MDRT (USA), వినుకొండ
బొడేపూడి నాగేశ్వరరావు - తెలుగుదేశం పార్టీ నాయకులు, పిచికలపాలెం

ఫిరంగిపురం - కొండవీడు మార్గం (గతేడాది అక్టోబరులో ఇలా..)

ప్రస్తుతం కొత్తగా వేసిన రోడ్డు

రహదారులకు ఉత్సవ శోభ

వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్ల పాటు రోడ్ల అభివృద్ధిని పట్టించుకోలేదు. గుంటూరు జిల్లా ఫిరంగిపురం నుంచి యడ్లపాడు మండలం సొలస వరకు 12 కి.మీ దూరం రోడ్డు గుంతలతో నిండింది. ఆ మార్గంలో ప్రముఖ పర్యాటక ప్రదేశం కోటప్పకొండకు పర్యాటకులు వచ్చేందుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొనేవారు. ఈ రోడ్డు దుస్థితిపై గత ఏడాది అక్టోబరు 25న 'చరిత్ర ఘనం.. రోడ్లు అధ్వానం' శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. పాత రోడ్డు తవ్వేసి సుమారు రూ.14 కోట్లతో కొత్త రోడ్డు నిర్మించారు. ప్రస్తుతం కొండవీడు ఉత్సవాల నేపథ్యంలో పర్యాటకులకు సానుకులంగా మారింది. - **ఈనాడు, అమరావతి**

బాల భటుల ప్రమాణ స్వీకారం

స్కౌటింగ్‌లో ప్రధాన ఘట్టం దీక్షా స్వీకారమని ఎంఈవో నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని శంకరభారతీపురం జడ్పీ పాఠశాలలో శుక్రవారం జరిగిన భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ దీక్షా స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. బాల భటులు దేవునికి, దేశానికి సేవ చేస్తామని, ఇతరులకు సహాయపడతామని, స్కౌటు చట్టాన్ని గౌరవిస్తామని ప్రమాణం చేయడం అభినందనీయమన్నారు. డీఈవో ఆదేశాల మేరకు పల్నాడు జిల్లాలో ఎక్కువ యూనిట్లు తయారు చేస్తామన్నారు. హెచ్.ఎం. పార్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, నరసరావుపేట సెంట్రల్

కొండ అభివృద్ధికి మాస్టర్ ప్లాన్

కొండపై పరిశీలిస్తున్న అశోక్‌కుమార్ ఇతర అధికారులు

వినుకొండ, న్యూస్‌టుడే: విను'కొండ' అభివృద్ధిలో భాగంగా మాస్టర్ ప్లాన్ తయారీ బాధ్యతను హైదరాబాద్‌కు చెందిన సావిల్స్ ప్రాపర్టీ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్‌కు అప్పగించారు. ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు సూచన మేరకు శుక్రవారం సంస్థ సీనియర్ మేనేజర్ ఆర్‌జే గణేష్‌తో కూడిన బృందం కొండపై తిరిగి కొలతలు తీసుకున్నారు. నిర్మాణంలో ఉన్న గుడిని మినహాయించి కల్యాణ మండపం, భోజనశాల, క్యూ కాంప్లెక్సు, ప్రసాదశాల, పార్కింగ్ ఇతరత్రా వసతుల కల్పనకు స్థలాలను గుర్తించారు. వీటిని డిజైన్ చేసి త్వరలో తీసుకొస్తామని, ఈలోగా ఆలయ ప్రాకారానికి పునాది పూర్తి చేయాలని ఈ ప్రాజెక్టు సలహాదారు, ఆర్అండ్‌బీ విశ్రాంత కార్యనిర్వాహక ఇంజినీరు అశోక్‌కుమార్ గుడి నిర్మాణ కమిటీ సభ్యులకు సూచించారు. ఆతర్వాత ఘాట్ రోడ్డు విషయమై చర్చించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4కోట్లకు టెండర్ పూర్తయిందని త్వరలో పనులు మొదలు పెడతామని పంచాయతీరాజ్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికారి సుధాకరరెడ్డి, పీఆర్ డీఈఈ గంగయ్య, రామలింగేశ్వరస్వామి గుడి అధ్యక్షుడు అచ్యుత కోటేశ్వరరావు ఉన్నారు.

ఆగి ఉన్న ట్రాక్టర్‌ను ఢీకొని వ్యక్తి మృతి

నరసరావుపేట సెంట్రల్: చెత్త సేకరించే ట్రక్కును వెనుక నుండి ఢీకొట్టి తీవ్ర గాయాలపాలైన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. రెండో పట్టణ పోలీసుల కథనం మేరకు పట్టణంలో పెద్దచెరువు ప్రాంతానికి చెందిన బత్తుల చంద్రశేఖర్ (31) ద్విచవాహనంపై చిలకలూరిపేట పైవంతెన మీదుగా గురువారం రాత్రి ప్రయాణిస్తూ చెత్త సేకరించే ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలైన అతన్ని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, కుమారుడు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

చికిత్స పొందుతూ మహిళ..

గొరిజవోలు(చిలకలూరిపేట గ్రామీణ): నాదెండ్ల మండలం గొరిజవోలు గ్రామానికి చెందిన జొన్నల సామ్రాజ్యం (60) అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 1న ఎలుకల పేస్టు తిని అపస్మారక స్థితిలోకి వెళ్లింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను నరసరావుపేటలోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందింది. మృతురాలి కుమారుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

వయ్యకల్లు ఇన్‌ఛార్జి సర్పంచిగా రాజేశ్వరి

వయ్యకల్లు(శావల్యాపురం): మండలంలో వయ్యకల్లు పంచాయతీలో ఒకటో వార్డు సభ్యురాలు, ఉప సర్పంచి వయ్యకంటి రాజేశ్వరిని ఇన్‌ఛార్జి సర్పంచిగా నియమిస్తూ జిల్లా పంచాయతీ అధికారి ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య శుక్రవారం తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఇందుకు సంబంధించిన నియామక ధ్రువపత్రాన్ని ఆమెకు అందచేశారు. ఈ స్థానంలో ఉన్న గోనుగుంట్ల వెంకటేశ్వర్లు రెండు నెలల క్రితం మృతి చెందడంతో ఉప సర్పంచిగా ఉన్న ఆమెకు సర్పంచి బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొన్నారు. వారితో పాటు పంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు ఉన్నారు

క్యాటరింగ్ అసోసియేషన్ ప్రమాణస్వీకారం

వినుకొండ రూరల్: వినుకొండ నియోజకవర్గ క్యాటరింగ్ అసోసియేషన్ కార్యవర్గం శుక్రవారం కొలువుదీరింది. స్థానిక గంగినేని కల్యాణ మండపంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు గట్టా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గౌరవాధ్యక్షులు జాజుల మాల్యాద్రి, షేక్ సైదా అధ్యక్షతన ఏర్పాటైన కార్యక్రమంలో సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

పాఠశాలకు సామగ్రి బహూకరణ

రొంపిచర్ల: మండలంలో కొత్తపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు మూడు బల్లలు, పది కుర్చీలను గ్రామస్థుడు గుజ్జుల ప్రభాకరరెడ్డి శుక్రవారం అందజేశారు. దాతను గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచి కె.వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

జూనియర్స్ విభాగంలోనూ అదే జోరు

నాదెండ్ల (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల నందికుంట విఘ్నేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం సందర్భంగా జరుగుతున్న ఒంగోలు జాతి ఎడ్ల బలప్రదర్శన పోటీల్లో శుక్రవారం జూనియర్స్ విభాగంలో హోరాహోరీ పోరు సాగింది. ఈ పోటీల్లో 3156.6 అడుగుల దూరం బండ లాగిన అనంతపురం జిల్లా చక్రాయపేటకు చెందిన రవీంద్రనాథ్‌రెడ్డి ఎడ్ల జత మొదటి స్థానం, 3వేల అడుగుల దూరం లాగి ప్రకాశం జిల్లా మద్దిరాల ముప్పాళ్ల గ్రామానికి చెందిన పుచ్చకాయల శేషాద్రి చౌదరి ఎడ్ల జత ద్వితీయ స్థానం, 2758 అడుగుల దూరం లాగి పల్నాడు జిల్లా పమిడిమర్రు గ్రామానికి చెందిన ఎర్రసాని సుబ్బయ్య ఎడ్ల జత తృతీయస్థానం సాధించాయి. పోటీలను నిర్వాహకుడు నల్లమోతు కోటేశ్వరరావు పర్యవేక్షించారు.

హోరాహోరీగా సాగుతున్న పోటీ

దీప్తిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గ్రూపు-2 విజేతకు సత్కారం

నూజండ్ల, న్యూస్‌టుడే: ఇటీవల వెలువడిన గ్రూపు-2 ఫలితాల్లో డిప్యూటీ తహసీల్దార్‌గా ఎంపికైన దీప్తికి కంభంపాడు పాఠశాలలో ఉపాధ్యాయులు శుక్రవారం అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా ఉన్న వల్లెపు శ్రీరాములు కుమార్తె కావడంతో పాఠశాలలో సన్మానం నిర్వహించారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని సూచించారు. కష్టపడి చదివితే ప్రభుత్వ ఉద్యోగం సాధించవచ్చని దీప్తి పేర్కొన్నారు. ఎన్ఐటీలో బీటెక్ పూర్తి చేసి ప్రభుత్వ ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో ముందడుగు వేసినట్లు వివరించారు. ఉపాధ్యాయులు అచ్చయ్య, శ్రీనివాసరావు, ఫాతిమా, సునీల తదితరులు ఉన్నారు.

Sri Pothakamuri Sundara Raja
Narasaraopet

17th Anniversary

Precious memories

Dad....!
Another year without you."
You are just a person to the world, but to us, you are the world. You have taught and given us everything, but you never taught us how to live without you. "Any occasion without you is truly painful.
Bless us, Dad."

-Your's family members

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

క్రీడాకారులతో ప్రిన్సిపల్, పీఈటీ

రామకృష్ణాపురం (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: సత్తెనపల్లి మండలం రామకృష్ణాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల బాలుర పాఠశాల విద్యార్థులు జె.సురేష్, కె.ఆనంద్, కె.ప్రవీణ్ షూటింగ్ బాల్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఇటీవల జరిగిన సబ్ జూనియర్ విభాగం జిల్లా జట్టు ఎంపికలో ఉత్తమ ప్రతిభ కనబరిచి జట్టులో స్థానం సాధించారు. త్వరలో గుడివాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లాజట్టు తరఫున తలపడనున్నారు. వారిని ప్రిన్సిపల్ శ్రీనివాసరావు, వైస్‌ప్రిన్సిపల్ మంజుల, పీఈటీ రత్నాకర్, ఉపాధ్యాయులు అభినందించారు.

కనకదుర్గమ్మ ఆలయంలో కోటి కుంకుమార్చన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని భవానీనగర్‌లో ఉన్న కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం కోటి కుంకుమార్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కుంకుమార్చనలో పాల్గొన్న మహిళలు

నేడు తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

దేవరంపాడు (రాజుపాలెం), న్యూస్‌టుడే: దేవరంపాడులో కొలువుదీరిన నేతి వెంకన్న పొల్లాల మాస ఉత్సవాల ఏర్పాట్లపై శనివారం అధికారులు, ప్రజాప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించనున్నట్లు ఈవో గంపతి సురేష్ తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే కన్నా రానున్నారు, అధికారులు పాల్గొనాలని ఆయన కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
కారంపూడి: 80085 73185 గురజాల: 80085 7 3176

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ? తాలూకా సెంటర్‌లోని తపాలా కార్యాలయం ఎదురుగా ఉన్న వీధి దీపం వెలగక రాత్రిపూట ఇబ్బందులు పడుతున్నాం. వీధి దీపం వెలిగేలా చర్యలు తీసుకోవాలి. **- స్థానికులు, ఏడోవార్డు.** ✔ సిబ్బందిని పంపి మరమ్మతులు చేపట్టి వెలిగేలా చూస్తాం. **- మధుసూదనరావు, డీఈ.**
? పట్టణంలోని నాలుగోవార్డు సంగం బజారులో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది. పిల్లలు, వృద్ధులపై దాడి చేస్తున్నాయి. **- స్థానికులు, నాలుగోవార్డు.** ✔ వీధి కుక్కలను సంరక్షణ కేంద్రానికి తరలించి శస్త్రచికిత్సలు చేయిస్తున్నాం. కుక్కలతో ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూస్తాం. **- విజయసారథి, శానిటరి ఇన్‌స్పెక్టర్.**

ఆరోగ్య భాగ్యం.. పతకాల యోగం

సత్తెనపల్లి, రఘురామ్‌నగర్, న్యూస్‌టుడే

సత్తాచాటుతున్న శక్తి యోగా కేంద్రం సాధకులు

యాంత్రిక జీవనంలో ఆరోగ్యాన్ని పదిలం చేసుకోవడం.. ఉల్లాసం, ఉత్తేజంతో వృత్తి బాధ్యతలు నిర్వహణకు చాలామంది యోగా బాట పడుతున్నారు. వ్యాయామ ప్రక్రియల తర్వాత కాయంకా ముందుగానే మేల్కొని యోగాసనాలు, ధ్యానంతో శారీరక, మానసిక దృఢత్వాన్ని పొందుతున్నారు. ఆరోగ్య భాగ్యమైన యోగా సాధనతో స్థానిక శక్తి యోగా కేంద్రంలో సాధకులు పతకాల పంట పండిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు.

జాతీయస్థాయికి సన్నద్ధం

నా పేరు **మునులూరి సునీల్‌కుమార్.** రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్‌లో కన్‌స్ట్రక్షన్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నా. ఐదేళ్లుగా యోగా చేస్తున్నా. మొదట్లో సరదాగా నేర్చుకున్నా. క్రమంగా ఆసక్తి పెరిగింది. ఆసనాలతో శరీరం ఆరోగ్యంగా ఉంటోంది. యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విజేతగా నిలిచా. తాడేపల్లిగూడెంలో జరిగిన 6వ రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో ఫార్వర్డ్ బెండింగ్ విభాగంలో నాలుగోస్థానం సాధించా. జిల్లా, రాష్ట్రస్థాయి పోటీల్లో పతకాలు సాధించడంతో జాతీయస్థాయి పోటీల్లో రాణించేందుకు సాధన చేస్తున్నా.

రోజువారి జీవనంలో భాగమైంది

నా పేరు **తల్లం అంజనేయులు.** వ్యాపారిగా ఉరుకుల పరుగుల జీవితంతో ఒత్తిడి ఉండేది. యోగాతో చేసే సాధన మొదలు పెట్టిన తర్వాత ఒత్తిడిపోయింది. ఐదున్నరేళ్లుగా సాధన చేస్తున్నా. రోజువారి జీవనంలో యోగ భాగంగా మారింది. ఎన్‌వైఎస్‌ఎఫ్ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ నరసరావుపేటలో నిర్వహించిన పోటీల్లో సుపీన్ విభాగంలో జిల్లా విజేతగా నిలిచి పతకం అందుకున్నా.

విద్యార్థులకు నేర్పిస్తా



నా పేరు **నబ్బనేని చంద్రశేఖర్.** ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నా. ఏడాదిగా యోగా సాధన చేస్తున్నా. సాధన ఆరంభించిన కొద్దికాలంలోనే ఆసనాలపై పట్టు సాధించా. గతేడాది గుంటూరులో జరిగిన జిల్లాస్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబర్చా. యోగాను విద్యార్థులకు నేర్పించి వారిని పోటీల్లో విజేతలుగా నిలపడానికి కృషి చేస్తా.

బాడీ ట్విస్టింగ్‌లో ప్రతిభ

నా పేరు **ధనేకుల సాంబశివరావు.** ఐదేళ్లుగా యోగా సాధన చేస్తున్నా. జిల్లాస్థాయి పోటీల్లో అనేక పతకాలు సాధించా. తాడేపల్లిగూడెంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో బాడీ ట్విస్టింగ్ విభాగంలో మూడోస్థానంలో నిలిచా. యోగాసన భారత్ జాతీయస్థాయిలో నిర్వహించిన పోటీల్లోనూ ప్రతిభ చాటాను. జాతీయస్థాయి పోటీల్లో పతకాల సాధనే ధ్యేయంగా శిక్షకుడు రమేష్ వద్ద మెలకువలు నేర్చుకుంటున్నా.

స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డవారికి ప్రాధాన్యం

మాట్లాడుతున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు

మాచవరం, న్యూస్‌టుడే: వాటర్ గ్రిడ్ కింద నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలు తప్ప అన్ని గ్రామాలకు రూ.550 కోట్లు విడుదల అయ్యాయని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. ఆకురాజుపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని కొత్తపాలెంలో శుక్రవారం పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీలో ఆయన పాల్గొని ప్రసంగించారు. నియోజకవర్గం వ్యాప్తంగా నిర్వహించిన గ్రీవెన్స్‌లో స్వీకరించిన ఫిర్యాదులను చాలావరకు పరిష్కరించినట్లు చెప్పారు. మాచవరం, గురజాల మండలాల్లోని పంచాయతీరాజ్ రహదారుల నిర్మాణానికి రూ.8.79 కోట్లు మంజూరయ్యాయని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కష్టపడ్డ కార్యకర్తలకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా ఎన్నికల ప్రణాళికలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. కార్యక్రమంలో తెదేపా నియోజకవర్గ పరిశీలకులు కల్లం రాజశేఖర్‌రెడ్డి, ఆర్డీవో మురళీ కృష్ణ, ఎంపీపీ కొక్కెర అంజమ్మ, ఇన్‌ఛార్జి సర్పంచి యామని బ్రహ్మయ్య, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కోయ రజనీకుమారి, ఎంపీడీవో విష్ణుచిరంజీవి, తహసీల్దారు నాగమల్లేశ్వరరావు, సొసైటీ అధ్యక్షుడు పసుపులేటి పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కేసుల పరిష్కారానికి చొరవ చూపండి

సమీక్ష నిర్వహిస్తున్న జిల్లా జడ్జి ప్రియదర్శిని, న్యాయవాదులు

గురజాల, న్యూస్‌టుడే: మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ పడే విధంగా పనిచేయాలని జిల్లా 10వ అదనపు కోర్టు జడ్జి జి.ప్రియదర్శిని అన్నారు. కోర్టు ఆవరణలో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను స్నేహపూర్వకంగా పరిష్కరించుకునేందుకు లోక్ అదాలత్ గొప్ప అవకాశమన్నారు. కక్షిదారులకు ఈ విషయాలను తెలియచేసి చైతన్య పర్చాలన్నారు. సమావేశంలో సివిల్ జడ్జి వై.శ్రీనివాసరావు, పిడుగురాళ్ల జూనియర్ సివిల్ జడ్జి టి.ప్రవల్లిక, బార్‌అసోసియేషన్ అధ్యక్షుడు కోట శ్రీనివాసరావు, ఏపీపీ కందిమళ్ల సూర్యరాజు, ఏపీపీ జానీబాషా, న్యాయవాదులు చీతిరాల కోటేశ్వరరావు, కర్రా కోటేశ్వరరావు, సురేష్ పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యం

సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న ఛైర్మన్ మధార్

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మౌలిక వసతుల కల్పనే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని మున్సిపల్ ఛైర్మన్ మధార్ తెలిపారు. శుక్రవారం మాచర్ల పట్టణంలోని 10, 31వ వార్డులలో రూ.35.50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. మాచర్ల నియోజకవర్గం అభివృద్ధికి అత్యధిక నిధులు తెచ్చిన ఘనత శాసనసభ్యుడు బ్రహ్మారెడ్డికి దక్కుతుందన్నారు. మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, పట్టణ తెదేపా అధ్యక్షుడు కొమెర దుర్గారావు, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మన్ యాగంటి మల్లికార్జునరావు, కజ్జం సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు చేరువగా ప్రభుత్వ పాలన


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : ప్రజలకు చేరువగా కూటమి ప్రభుత్వ పాలన ఉందని, వారానికి ఒకసారి నిర్వహించే ప్రజాదర్బార్‌తో సమస్యలకు సత్వర పరిష్కారం చూపిస్తున్నామని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. రఘురామ్‌నగర్‌లోని తన కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి ఎమ్మెల్యే కన్నా వినతులు స్వీకరించారు. గడువులోపు సమస్యల్ని పరిష్కరించే విధంగా అధికారులకు సూచనలు చేశారు. ◆ ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన వివిధరకాల పెండింగ్ బకాయిల విడుదలకు ఎమ్మెల్యేలు చొరవ చూపించాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు స్వర్ణ చినరామిరెడ్డి ఎమ్మెల్యే కన్నాను కోరారు. ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు కలసి వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని కన్నా చెప్పారు. సంఘ నాయకులు వెంకటేశ్వర్లు, సంపత్‌కుమార్, రోశయ్య, చంద్రశేఖర్, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సెంటర్ సేవలపై అవగాహన ముఖ్యం

ధూళిపాళ్ల (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే: జెండర్ రిసోర్స్ సెంటర్ అందించే సేవలపై మహిళలకు, పీడిత వర్గాలకు విస్తృత ప్రచారం ద్వారా అవగాహన కల్పించాలని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ సూచించారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్లలో జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీపీఎం మల్లేశ్వరి, ఏపీఎం సమాధానం, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజని, మండల సమాఖ్య అధ్యక్షురాలు గద్దె అనూరాధ, తెదేపా నాయకులు దరువూరి నాగేశ్వరరావు, సదనం అంబిక తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ప్రాంతాన్ని పూర్వ గ్రామంగా గుర్తించాలి

స్థల వివరాలు సేకరిస్తున్న ఆర్డీవో రమణకాంత్

అచ్చంపేట, న్యూస్‌టుడే: అచ్చంపేట మండలం పుట్లగూడెం, బెల్లంకొండ మండలం వెంకటాయపాలెం మధ్య అటవి ప్రాంతంలో ఉన్న తుల్జా భవాని మునేశ్వర స్వామి ఆలయం వద్ద పూర్వం గ్రామం ఉన్న ఆనవాళ్లు ఉన్నాయని, కాలక్రమేణ ఆ గ్రామ సరిహద్దులు కనుమరుగయ్యాయని ఆర్డీవో రమణకాంత్‌కు ప్రజలు వివరించారు. శుక్రవారం ఆర్డీవోతో పాటు అటవీ, రెవెన్యూ అధికారులు ఆ ప్రదేశాన్ని పరిశీలించారు. ఆర్డీవో మాట్లాడుతూ జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎంపీపీ భూక్య స్వర్ణమ్మ, రమేష్ నాయక్, వెంకటాయపాలెం మాజీ సర్పంచ్ మేళం శ్రీరామమూర్తి, అఖిల భారత వికాస్ పరిషత్ అధ్యక్షుడు బీటీ నాయక్, నెహ్రూనాయక్, రామాంజినాయక్, తదితరులు పాల్గొన్నారు.

వివాదాస్పద భూమి పరిశీలన

విజయపురిసౌత్, న్యూస్‌టుడే: మాచర్ల మండలం లచ్చమ్మబావి గామంలో వివాదాస్పద పొలాన్ని మాచర్ల తహశీల్దారు కిరణ్‌కుమార్ గురువారం సందర్శించారు. జిల్లా కలెక్టరు కార్యాలయంలో జరిగిన రెవెన్యూ క్లినిక్‌లో అందిన అర్జీ మేరకు తహశీల్దారు ఈ పొలాన్ని సందర్శించారు. గ్రామానికి చెందిన బోయ కృష్ణకుమారికి చెందిన దస్తావేజులను పరిశీలించారు. అదే పొలానికి చెందిన మరొకరి దస్తావేజులను కూడా పరిశీలించారు. రెవెన్యూ రికార్డుల ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. గురజాల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్, సర్వేయరు, రెవెన్యూ అధికారి ఉన్నారు.

నైతికతపై జగన్ మాట్లాడటం హాస్యాస్పదం

గ్రామసభలో సమస్యలు వింటున్న ఎమ్మెల్యే ప్రవీణ్, పక్కన అధికారులు

పరస (పెదకూరపాడు), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేసిన ఆ పార్టీ అధినేత జగన్ మాజీ మంత్రి అంబటి కుటుంబ సభ్యుల పరామర్శకు వచ్చి నైతికత, చట్టం, న్యాయం అంటుంటే హాస్యాస్పదంగా ఉందని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రజల వద్దకు ప్రవీణ్ కార్యక్రమంలో భాగంగా 38వ రోజు శుక్రవారం పరస గ్రామంలో ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజల సమస్యలపై అర్జీలు స్వీకరించి అధికారుల సమక్షంలో పలు సమస్యలు పరిష్కరించారు. గిలకలబాయి నుంచి హిందూ శ్మశానం వరకు రూ.20 లక్షలతో సీసీ రహదారి నిర్మాణ పనులకు నేతలతో కలిసి శంకుస్థాపన చేశారు. మండలంలో పలువురికి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. గ్రామంలో సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలన్నారు. సీనియర్ నాయకులు వెన్నా సాంబశివారెడ్డి, ఏటుకూరి బ్రహ్మయ్య, 75త్యాళ్లూరు సొసైటీ అధ్యక్షుడు రత్నకుమార్, గ్రామపార్టీ అధ్యక్షుడు గంగాధర్, కృష్ణకుమారి, నాగేశ్వరరావు, శివకృష్ణ, అనీల్, హృదయరాజు, కొండలు, అమరయ్య తదితరులు ఉన్నారు.

రక్షణ గోడ ఏర్పాటు చేయరూ!

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గురజాల పట్టణంలోని వెంకటరావు కాలనీకి వెళ్లే సీసీ రహదారి ప్రమాదకరంగా మారింది. కాలనీకి దగ్గరగా ఏర్పాటు చేసిన మురుగు కాలువ దగ్గర రక్షణ గోడలు ఏర్పాటుచేయకపోవడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రి సమయాల్లో రహదారి కనిపించక పక్కనున్న కాలువలోకి పడే అవకాశం వుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

మార్కెట్ యార్డుకు నూతన శోభ

సత్తెనపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే: సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు నూతన శోభ సంతరించుకుంది. ఏళ్ల తరబడి నోచుకోని ప్రధాన ద్వారాల నిర్మాణాలు యార్డు ఛైర్మన్ కోమటినేని శోభారాణి చొరవతో సమకూరాయి. ప్రభుత్వ నిధులతో రెండు ప్రధాన ద్వారాల నిర్మాణం, విద్యుత్తు స్తంభాలు, దీపాలు ఏర్పాటు చేశారు. దీనికితోడు పలువురు తెదేపా నేతలు, ఛైర్మన్ విరాళాలతో రెండు ద్వారాల వద్ద ఏర్పాటు చేసిన ఒంగోలు గిత్తల ప్రతిమలు ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రతిమల ఏర్పాటును రైతులు స్వాగతిస్తున్నారు. సొంత నగదు వెచ్చించి ఇనుప గేట్లను ఏర్పాటు చేశారు. రైతుబజారు ప్రక్షాళనపై దృష్టి సారించారు.

పొలానికి చీరలే రక్షణ

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: రహదారి పక్కనే ఉన్న పొలాల్లో పంటను కాపాడుకునేందుకు రైతులు పొలం చుట్టూ చీరలను కంచెగా కడుతున్నారు. గురజాల మండలంలోని చర్లగుడిపాడు, మాడుగుల, గురజాల, పల్లెగుంత వంటి ప్రాంతాల్లో రైతులు ఎక్కువగా మొక్కజొన్న సాగుచేశారు. పశువులు, పక్షుల బారి నుంచి పంటను కాపాడుకునేందుకు చీరలను కంచెగా ఏర్పాటు చేస్తున్నారు. ఆ మార్గంలో రాకపోకలు సాగించే వారు ఆసక్తిగా చూస్తున్నారు.



కాలువ శుభ్రం చేయండి సారూ!

ఇనిమెట్ల ఎస్సీ కాలనీలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు ఎదురుగా ఉన్న సైడు కాలువలో మురుగు ముందుకు కదలడం లేదు. మురుగు నీరు పారేందుకు సరైన మార్గం లేక అక్కడే నిలిచిపోయింది. కాలువ నుంచి దుర్వాసన వెదజల్లుతోంది. పక్కనే చిన్నారులు మధ్యాహ్న భోజనం తినాల్సి వస్తోంది. కాలువలు శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, రాజుపాలెం

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

బస్టాండు కూడలిలో విద్యార్థుల మానవహారం

దుర్గి, న్యూస్‌టుడే: విద్యార్థులు, యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని కారంపూడి సీఐ శరత్‌బాబు అన్నారు. శుక్రవారం స్థానిక ఆదర్శ పాఠశాలలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలకు అలాటుపడితే కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించారు. సామాజిక మాధ్యమాల్లో అసత్య వీడియోలు పెట్టకూడదని, సైబర్ నేరగాళ్లవలలో పడకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అంతకు ముందు విద్యార్థులు పాఠశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం, ముటుకూరు అడ్డరోడ్డు, బస్టాండు కూడలి మీదుగా బ్యాంకు కూడలి వరకు ప్రదర్శన నిర్వహించారు. బస్టాండు కూడలిలో మానవహారంగా ఏర్పడ్డారు. ఈగల్‌టీమ్ ఎస్సై శ్యామ్యూల్ రాజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ రెహమాన్, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఖోఖో క్రీడాకారులకు అభినందన

విజేతలతో ఉపాధ్యాయులు

కారంపూడి, న్యూస్‌టుడే: గుంటూరులోని విజ్ఞాన్ యూనివర్సిటీ నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి ఖోఖో పోటీల్లో కారంపూడి బ్రహ్మానాయుడు ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. వివిధ మండలాలకు చెందిన 40 జట్లు పోటీల్లో పాల్గొనగా 14 ఏళ్లలోపు బాలుర విభాగంలో ప్రథమ స్థానం, 17 ఏళ్లలోపు విభాగంలో ద్వితీయ స్థానం సాధించారు. శుక్రవారం విజేతలైన విద్యార్థులను పాఠశాలలో అభినందించారు. కార్యక్రమంలో ఎంఈవో రవికుమార్, ప్రధానోపాధ్యాయుడు శివశేషిరెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: పట్టణంలోని మిలటరీకాలనీలో ఉన్న పాథమిక పాఠశాల విద్యార్థులకు శుక్రవారం ఒలంపియాడ్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఎంఈవోలు ఎ.శ్రీనివాసరెడ్డి, వై శ్రీనివాసరావు, సొసైటీ ప్రెసిడెంట్ వడ్డవల్లి సర్వేశ్వరరావు, పట్టణ తెదేపా అధ్యక్షుడు పిల్లి చెన్నారావు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాగిడి కోటేశ్వరరావు, ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఎల్‌వీ రామిరెడ్డి, ఉన్నం ఆంజనేయులు, వర్ల రత్నం, బి వెంకట్రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

అచ్చంపేట, న్యూస్‌టుడే : స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల 2000-01 పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 40 కుర్చీలు పాఠశాలకు ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.కళ్యాణికి వాటిని శుక్రవారం అందజేశారు. పూర్వ విద్యార్థుల ప్రతినిధులు సైదానాయక్, సాంబశివరావు, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

123 మంది విద్యార్థులకు కళ్లజోళ్లు

అమరావతి, న్యూస్‌టుడే : స్వర్ణ గ్రామ ఆరోగ్యదర్శినిలో భాగంగా మండల పరిధిలోని లేమల్లె జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో కళ్లజోళ్లు పంపిణీ చేశారు. మండలంలో కంటి పరీక్షలు చేసిన 123 మంది విద్యార్థులకు ఉచితంగా అందజేసినట్లు నేత్రవైద్యాధికారి సుబ్బారావు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నీలిమ, చిలకా కోటేశ్వరరావు పాల్గొన్నారు.

అవీ ఇవీ

తిరుమలకు పాదయాత్ర

రాజుపాలెం, -న్యూస్‌టుడే: వైకాపా హయాంలో అక్రమ అరెస్టు అయిన చంద్రబాబునాయుడు క్షేమంగా బయటకు రావాలని మండలంలోని పెదనెమలిపురికి చెందిన దివ్యాంగుడైన తెదేపా కార్యకర్త నల్లగొర్ల నరసింహారావు వెంకన్నకు మొక్కుకున్నాడు. సినీ నటుడు బండ్ల గణేష్ అదే తరహా మొక్కుతో వెళ్తుండటంతో తెలిసి నరసింహారావు ఆయనతోపాటు పాదయాత్రలో పాల్గొన్నాడు.

ఆక్రమణలు తొలగించండి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా పట్టణంలో ఆలయాలు, ప్రార్థనా మందిరాలు ఆక్రమించిన ప్రాంతాన్ని ఖాళీ చెయ్యాలని తహసీల్దార్ కోరారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో పట్టణంలోని ఆలయం, చర్చి, అంబేడ్కర్ పార్కుకు చెందిన ప్రతినిధులతో మాట్లాడారు. పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్సిపల్ కమిషనర్ వేణుబాబు, పట్టణ సీఐ వెంకటరమణ పాల్గొన్నారు.

భూమి కొలిపించండి

మాచర్ల పట్టణం: మాచర్ల శ్రీలక్ష్మీచెన్నకేశవ స్వామి ఆలయానికి చెందిన సర్వే నంబరు 697లో 35 సెంట్లు, 698లో 1.35 ఎకరాలు భూమిని రక్షించాలని కోరారు. ఆలయ ఛైర్మన్ కొమెర అనంత రాములు, ఈవో సైదయ్యలు తహసీల్దార్ కిరణ్ కుమార్‌కు శుక్రవారం ఫిర్యాదు చేశారు. ఏప్రిల్‌లో జరగనున్న చెన్నకేశవస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ఇబ్బందులు లేకుండా భూమి కొలిచి ఇవ్వాలని కోరారు.

కంప్యూటర్ అందజేత

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మండలం లోని నార్నెపాడు గ్రామానికి చెందిన వేమూరి సాంబశివరావు మండల తహసీల్దార్ కార్యాలయానికి నూతన కంప్యూటర్‌ను శుక్రవారం బహూకరించారు. ఈ సందర్భంగా ఆయనను తహసీల్దార్ నగేష్ అభినందించారు.

క్రీడా పోటీల్లో ప్రతిభ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే : శ్రీచైతన్య విద్యాసంస్థలు గురువారం పిడుగురాళ్లలో నిర్వహించిన డాక్టర్ బీఎస్ రావు స్మారక క్రీడా పోటీల్లో స్థానిక పార్కు ఏరియా శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. క్రీడల్లో రాణించిన విద్యార్థుల్ని ప్రిన్సిపల్ మస్తాన్‌వలి, వ్యాయామోపాధ్యాయుడు విజయ్ ఆనంద్ అభినందించారు.

334 దరఖాస్తులు పెండింగ్

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్ల నియోజకవర్గంలో ఓటర్ల జాబితా సవరణకు 334 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తహసీల్దార్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలో ఏర్పాటు చేసిన అన్నిపార్టీల నాయకుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.

ఆలయంలో చోరీకి యత్నం

ముప్పాళ్ల, న్యూస్‌టుడే : మండలంలోని చాగంటివారిపాలెం గ్రామంలోని జగన్నాథస్వామి ఆలయంలోకి శుక్రవారం దొంగలు ప్రవేశించారు. కుక్క అరవడం, వాచ్‌మెన్ నాగేశ్వరరావు కేకలు వేయడంతో దొంగలు పారిపోయారు. దొంగల రెక్కీ ఆలయ సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యింది. ఆలయ బాధ్యుడు రంగారెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

బోరు వైర్లు అపహరణ

బెల్లంకొండ, న్యూస్‌టుడే: బెల్లంకొండ మండల కేంద్రంలోని శ్రీగౌతమేశ్వర నాగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దాతల సహకారంతో ఏర్పాటు చేసిన బోరు వైర్లను గురువారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు ఆలయ పూజరి రామారావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో భద్రత కల్పించాలన్నారు.

ఫ్లెక్సీ చింపివేతపై ఫిర్యాదు

నిరసన తెలుపుతున్న జనసైనికులు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: మాచర్లలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ చింపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ జనసేన పార్టీ నేతలు గురువారం పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన ప్రాంతంలో జనసేన నాయకులు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సంఘటన జరిగిన ప్రదేశాన్ని పట్టణ ఎస్సై వెంకటరావు సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఇలాంటి ఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు తీసుకోవాలని జనసేన నేతలు సీఐ వెంకటరమణని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ మదీన్, గుండెబోయిన సాంబశివరావు, దాసరి వినోద్, ఎల్ కృష్ణ, శ్రీహరి పాల్గొన్నారు.

కార్యదర్శుల్లేక.. పాలన సాగక

అమరావతి, అచ్చంపేట, క్రోసూరు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల కొరతతో సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఒక్కో కార్యదర్శికి రెండు, మూడు పంచాయతీల బాధ్యతలు అప్పగిస్తున్నారు. దీంతో ఎక్కడా న్యాయం చేయలేకపోతున్నారు. కార్యదర్శి ఏ రోజు ఏ పంచాయతీలో ఉంటారో తెలియక ప్రజలు తికమకపడుతున్నారు. కొందరు కార్యదర్శులు దీర్ఘకాలంగా సెలవుపై వెళ్లడంతో మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పేరుకుపోతున్న బకాయిలు.. కార్యదర్శుల కొరత కారణంగా గ్రామాల్లో వసూలు చేయాల్సిన ఇంటి, నీటి పన్నుల బకాయిలు పేరుకుపోతున్నాయి. అమరావతి, క్రోసూరు, అచ్చంపేట మండలాల్లో పన్నులు వసూలు కాక, పంచాయతీకి ఆదాయం రావడం లేదు. ఫలితంగా సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. పల్లెల్లో పారిశుద్ధ్య నిర్వహణపై దృష్టి కేంద్రీకరించడం లేదు. ఎక్కడ చూసినా రోడ్లమీద చెత్త కనిపిస్తోంది. చెత్త నిర్వహణ కేంద్రాల ఊసే లేదు.

ఇదీ పరిస్థితి.. ❖ అమరావతి మండలంలో 20 పంచాయతీలకు గాను 13 మంది మాత్రమే కార్యదర్శులు విధులు నిర్వహిస్తున్నారు. మిగతా ఏడుచోట్ల ఇన్‌ఛార్జులను నియమించి, గ్రామ సచివాలయ సిబ్బంది సహకారంతో నెట్టుకొస్తున్నారు. అమరావతికి పర్యాటకంగా ఎంతో పేరుంది. అటువంటి మేజరు పంచాయతీలో ఏడాదిగా రెగ్యులర్ కార్యదర్శి లేరు. ❖ అచ్చంపేట మండలంలో 22 పంచాయతీలకు గాను 17 పంచాయతీల్లోనే కార్యదర్శులు ఉన్నారు. ఇన్‌ఛార్జులుగా ఉన్న కార్యదర్శులకు సమయం చాలక ఒక చోట మాత్రమే అందుబాటులో ఉంటున్నారు.

❖ క్రోసూరు మండలంలో 18 పంచాయతీలకు గాను 15 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఇక్కడ సిబ్బంది అందుబాటులో లేని గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. పన్నుల వసూళ్లు సక్రమంగా జరగక బకాయిలు పేరుకుపోతున్నాయి.

శతాధిక వృద్ధుడి మృతి

గురుస్వామి (దాచిన చిత్రం)

లింగంగుంట్ల: లింగంగుంట్ల గ్రామానికి చెందిన శతాధిక వృద్ధుడు గంగినేని గురుస్వామి(105) శుక్రవారం మృతి చెందారు. 1921 గ్రామంలో రామాలయం నిర్మాణ సమయంలో జన్మించిన గురుస్వామి సుదీర్ఘకాలం పాటు వ్యవసాయం చేస్తూ సాగులో భిన్నమైన పంటలు సాగుచేసి అధిక దిగుబడులు సాధించారు. యువగళం పాదయాత్రలో లింగంగుంట్ల గ్రామానికి వచ్చిన లోకేశ్‌ను కలసి పూలమాల వేసి స్వాగతం పలికారు. గురుస్వామి మృతదేహానికి జిల్లా తెదేపా కార్యదర్శి అర్తిమళ్ల రమేష్, డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్ వడ్లమూడి అప్పారావు, ఏటుకూరి బ్రహ్మయ్య, మద్దినేని సత్యనారాయణ నివాళులర్పించారు.

यूनियन बैंक ऑफ इंडिया Union Bank of India
పిడుగురాళ్ల బ్రాంచి
నిర్మల భవన్, మెయిన్ రోడ్డు, మాచర్ల బస్టాప్ దగ్గర, పిడుగురాళ్ళ
E-mail:ubin0804479@unionbankofindia.bank

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తిపై)

రూలు 8(1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 ప్రకారం

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ప్రకారం **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిడుగురాళ్ళ బ్రాంచి** యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారుడు సదరు చట్టంలోని సెక్షన్ 13(12)కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నందలి రూలు 3 ప్రకారం సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ **ఋణగ్రహీత: మెస్సర్స్ శ్రీ వెంకట రమణ మెటల్ తరుపున యజమాని: శ్రీ గుంటి వెంకటరావు గారు** చెల్లించవలసిన బకాయి సొమ్ము **రూ.89,79,780/- (అక్షరాల ఎనభై తొమ్మిది లక్షల డెబ్బైతొమ్మిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రము) తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు** నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసినదిగా **ది.28-10-2025న డిమాండు నోటీసు జారీచేయడమైనది.**

బకాయిసొమ్ము చెల్లించడంలో ఋణగ్రహీతలు విఫలమైనందున సదరు చట్టంలోని సెక్షన్ 13(4)తో అనుబంధమైన సదరు రూల్స్ నందలి రూలు 8 ప్రకారం సంక్రమించిన అధికారములను వినియోగిస్తూ దిగువ పేర్కొన్న ఆస్తిని **ది.05-02-2026న** స్వాధీనం చేసుకోవడమైనదని ఋణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయడమైనది.

సదరు ఆస్తికి సంబంధించి ఎటువంటి లావాదేవీలు జరుపరాదని, ఎటువంటి లావాదేవీలైనా బకాయి పడిన సొమ్ము **ది.28-10-2025 నాటికి రూ.89,79,780/- (అక్షరాల ఎనభై తొమ్మిది లక్షల డెబ్బైతొమ్మిది వేల ఏడు వందల ఎనభై రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిడుగురాళ్ళ బ్రాంచి** వారి ఛార్జీకి లోబడి ఉంటాయని ఇందుమూలముగా ముఖ్యముగా ఋణగ్రహీతలను మరియు సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమైనది.

సదరు చట్టంలో సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) ప్రకారం ఋణగ్రహీతలు తనఖా ఆస్తిని గడువులోపల విడిపించుకొనుటకు గాను దృష్టిసారించవలసి ఉన్నది.

స్థిరాస్తి వివరములు

పల్నాడు జిల్లా, రాజుపాలెం మండలం, తార్ ప్లాంట్ దగ్గర, పౌల్ట్రీఫామ్స్‌కు వెళ్ళే రోడ్డుకు ఎదురు, రెడ్డిగూడెం గ్రామం, డి.నెం.127-1 నందలి 0.45 ఎకరాల విస్తీర్ణం గల భూమి మరియు అందులోని ఫ్యాక్టరీ భవనమునకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు:** కుంకలగుంట షేక్ మస్తాన్ షరీఫ్ యొక్క ఆస్తి, **పడమర:** సర్కారు డొంక, **ఉత్తరం:** సర్కారు డొంక, **దక్షిణం:** సయ్యద్ అన్వర్ బేగం యొక్క ఆస్తి.

తేది : 05-02-2026 సం/- చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
స్థలం: పిడుగురాళ్ళ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పిడుగురాళ్ళ బ్రాంచి, పల్నాడు జిల్లా.

(c) eenadu

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వాల్తేరు డివిజన్ మేనేజర్ లలిత్ బోహ్రా అన్నారు. విజయనగరం రైల్వేస్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫారం వద్ద ఏర్పాటు చేసిన ఐఆర్‌సీటీసీ డార్మెటరీ, రిటైరింగ్ గదులను ఆయన ప్రారంభించారు. ఏసీ, సాధారణ గదులు ఏర్పాటు చేశామని, పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. లగ్జరీ రూమ్‌లు, ఉచిత వైఫై వంటి సదుపాయాలు కల్పించామన్నారు. పీఎన్ఆర్(పాసింజర్ నేమ్ రికార్డ్) కలిగినవారు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

జాలరి/బెస్త అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, జాలరి/బెస్త అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

లైకులు కాదు.. ఊచలే లెక్కెట్టాలి!

సామాజిక మాధ్యమాల్లో అతిచేస్తే అంతే

కేసులు నమోదు చేస్తున్న పోలీసులు

'పార్వతీపురం గ్రామీణ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉడుమును చంపి, కూర వండారు. సంబంధిత వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి చూసి అటవీశాఖ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారిపై కేసు నమోదైంది'

'విజయనగరానికి చెందిన ఓ పార్టీ కార్యకర్త మరో పార్టీ నేతపై దుర్భాషలాడుతూ వీడియో చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు అదుపులోకి తీసుకోగా.. వైరల్ కావాలని అలా చేసినట్లు పేర్కొన్నాడు'

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, పార్వతీపురం పట్టణం

ఇలా కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టి జైలు పాలవుతున్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగమైపోయింది. పిల్లల నుంచి పెద్దల దాకా చాలామంది అందులో లీనమైపోతున్నారు. ఈ క్రమంలో కొందరు రీల్స్‌కు అలవాటు పడ్డారు. సొంతంగా క్రియేట్ చేస్తూ అప్‌లోడ్ చేస్తున్నారు. ఇవి అభ్యంతరకరంగా, అసభ్యకరంగా ఉంటే కేసులు తప్పడం లేదు.

ఇవి చేయొద్దు..

- ★ అడల్ట్ కంటెంట్ పెట్టడం, షేర్ చేయడం
- ★ వ్యక్తిగత దూషణ, అసభ్యకర పదజాలం
- ★ మహిళలను కించపరచడం
- ★ మహనీయుల మాటలను మార్చడం
- ★ మతం, కులం, ప్రాంతం గురించి తప్పుగా మాట్లాడడం
- ★ రెచ్చగొట్టే వ్యాఖ్యలు
- ★ ఫొటోలు, వీడియోల మార్ఫింగ్
- ★ జంతు బలులు

ఇవి చేయొచ్చు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చే పథకాలను తెలియజేయొచ్చు. ఆరోగ్యం, విద్య, పర్యాటకం, ఆధ్యాత్మికత, విజయ గాథలు, మహనీయుల పుస్తకాలు, సామాజిక అంశాలు, ప్రకృతి వైపరీత్యాలు, రక్తదానం తదితర అంశాలపై పోస్టులు పెట్టొచ్చు. ప్రజలకు ఉపయోగపడే ఏ విషయాన్నైనా అది నిజమైతే తెలియజేయొచ్చు.

గత మూడేళ్లలో కేసులు	
2023	12
2024	12
2025	06

- ● రాజకీయ సంబంధిత అంశాలు: **19**
- ● మన్యంలో గతేడాది **28** కేసులు నమోదయ్యాయి

విద్యార్థులు, యువతే ఎక్కువ

మూడేళ్లలో నమోదైన కేసుల్లో విద్యార్థులు, యువతే ఎక్కువ మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ఓ కంట కనిపెడుతూ ఉండాలి. సామాజిక మాధ్యమాల ఖాతాలకు పేరెంట్స్ కంట్రోల్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. లేకుంటే చిక్కులు తప్పవు. వ్యక్తిగత, బ్యాంకుల వివరాలను 'ఆటో సేవ్' చేయకూడదు. అలా చేస్తే సైబర్ నేరగాళ్లకు చిక్కినట్లే. ★ కొన్నాళ్ల క్రితం రాజాం పట్టణానికి చెందిన ఓ బాలుడు ఫేస్‌బుక్‌లో వచ్చిన ప్రకటన చూసి క్లిక్ చేయగా.. క్షణాల వ్యవధిలోనే రూ.వేలు మాయమయ్యాయి.

సంప్రదించండి..

- ● ఎవరైనా అభ్యంతరకర పోస్టు పెడితే 1930ను సంప్రదించవచ్చు.
- ● నిబంధనలు పాటించని వారిపై ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేస్తారు.
- ● తీవ్రమైన నేరమైతే జైలు, జరిమానా.. ఒక్కోసారి రెండూ ఉంటాయి.
- ● అసత్య ప్రచారం చేస్తే అయిదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు.
- ● మార్ఫింగ్ చేస్తే ఏడేళ్ల ఊచలు లెక్కెట్టాల్సిందేనని సైబర్‌క్రైం సీఐ శోభనబాబు హెచ్చరించారు.

నైపుణ్యాలతో ఉజ్వల భవిత

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే విషయ పరిజ్ఞానం పెంపొందించుకుని, నైపుణ్యాలతో ఉజ్వల భవిత దిశగా అడుగులు వేయాలని పేర్కొన్నారు. 'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో విజయనగరంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. డీఈవో మాణిక్యం నాయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందించారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి [illegible] తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

తత్కాల్‌లో పరీక్షల ఫీజు చెల్లింపు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: వచ్చే నెలలో జరగనున్న పదోతరగతి పరీక్షలకు సంబంధించి తత్కాల్ విధానంలో ఫీజు చెల్లించుకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని డీఈవో బ్రహ్మాజీరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్ విద్యార్థులు, ఒక సారి పరీక్ష తప్పిన వారు, ఇంకా ఫీజు చెల్లించని పక్షంలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.1000 ఆలస్య రుసుముతో 12 లోగా చెల్లించాలన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

నేడు పది విద్యార్థులకు ప్రేరణ

పార్వతీపురం పట్టణం: జిల్లాలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై భయం పోగొట్టి, ఆత్మ విశ్వాసం పెంచేందుకు శనివారం 'ప్రేరణ' కార్యక్రమం నిర్వహించనున్నట్లు డీఈవో బ్రహ్మాజీరావు తెలిపారు. మధ్యాహ్నం 3గంటలకు కలెక్టర్ ప్రభాకర రెడ్డి విద్యార్థులతో ఆన్‌లైన్‌లో మాట్లాడతారన్నారు. ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ద్వారా ఇది ఉంటుందన్నారు.

బిడ్డా.. నువ్వు ఎప్పటికీ బతికే ఉంటావ్..

చెట్టంత కొడుకు దూరమై.. ఆ కన్నవారి కంటినిండా నీరే.. బిడ్డ కన్నుమూసినా.. అతని కళ్లు.. వెలుగు పంచాలనుకున్నారు దుఃఖాన్ని పంటిబిగువున భరిస్తూ ఆ ఊపిరితిత్తుల మరొకరికి ఊపిరి పోయాలనుకున్నారు ప్రేమ పాశంతో పెంచిన ప్రాణం దూరమైనా పలువురికి పునర్జన్మనిచ్చేలా సజీవుడిగా నిలిపారు



కుమారుడి మృతదేహం వద్ద తల్లిదండ్రులు

మృతుడు గణేశ్

పాచిపెంట, న్యూస్‌టుడే: కొడమలవలస సమీప హైవేలో ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా వీరిలో మంచాల గణేశ్(22) గురువారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ యువకుడిది కోటకొండ పంచాయతీ గరిశెల వలస. తీవ్ర గాయాలపాలైన గణేశ్‌కు బ్రెయిన్ డెడ్ కావడంతో శ్రీకాకుళం జిల్లా జెమ్స్ ఆసుపత్రి వైద్యులు తల్లిదండ్రులు సత్యవతి, పద్మారావులకు అవయవదానంపై అవగాహన కల్పించారు. వారి అంగీకారంతో శుక్రవారం కిడ్నీలు, కార్నియా, ఊపిరితిత్తులు, కాలేయం సేకరించారు. ప్రత్యేక అంబులెన్సులో స్వగ్రామానికి శుక్రవారం రాత్రి యువకుడి మృతదేహాన్ని తీసుకువచ్చారు.

రుణ మేళాలతో లబ్ధి

పార్వతీపురం, న్యూస్‌టుడే: లబ్ధిదారులకు తక్షణ ఆర్థిక సాయం అందించేందుకు వీలుగా బ్యాంకులు రుణమేళాలను నిర్వహించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు. మంగళ, బుధ, గురువారాల్లో అన్ని బ్యాంకుల శాఖల వారీగా మేళాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ క్షేత్రస్థాయిలో సమాచారాన్ని చేరవేయాలన్నారు. బ్యాంకులు వ్యాపార సంస్థలుగా మాత్రమే కాదని, సేవా సంస్థలుగా కూడా పనిచేయాలని సూచించారు. ఇప్పటి వరకు ఆర్థిక సహకారం వినియోగించుకుని విజయవంతంగా నిర్వహిస్తున్న వారి విజయగాథలను ప్రజలకు తెలియజేయాలన్నారు. నిర్వీర్యంగా ఉన్న ప్రభుత్వ శాఖల ఖాతాలను పునరుద్ధరించి వినియోగంలోకి తెచ్చేందుకు చర్యలు చేపట్టాలన్నారు. దీనికోసం శాఖల వారీగా నియమించిన అధికారులతో సమన్వయం చేసుకోవాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్ సోమశేఖర్, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి, జిల్లా ఖజానాధికారి ప్రసాదరావు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రభాకరరెడ్డి

మా అమ్మవు కదూ.. కాస్త తిను

- ● గర్భిణుల్లో రక్తహీనత
- ● పోషకాహారం తీసుకోక ఇబ్బందులు

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

జిల్లాలో ఏటా 12 వేల నుంచి 14 వేల వరకు ప్రసవాలు నమోదవుతున్నాయి. వీరిలో రక్తహీనతతో బాధ పడుతున్నవారు ఎక్కువగా ఉంటున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా నెలకు 15-30 వరకు గుడ్లు, ఇతర పోషకాహారం ఇస్తున్నారు. వాటిని కుటుంబం మొత్తం రెండు, మూడు రోజుల్లో తినేస్తుండడంతో నెలంతా గర్భిణులకు పోషకాహారం అందడం లేదు.

జిల్లా ఆసుపత్రిలో నెలవారీ పరీక్షలకు వచ్చిన గర్భిణులు

ఏవీ ఆహార బుట్టలు

రక్తలేమిని మూడు రకాలుగా గుర్తిస్తున్నారు. ఏడు గ్రాముల కంటే తక్కువ హిమోగ్లోబిన్ ఉంటే సివియర్, 8.9 గ్రాములుంటే మోడరేట్, 9-10.9 మైల్డ్ ఎనీమియాగా నిర్ధారిస్తున్నారు. జిల్లాలో గతేడాది 10,645 మందికి రక్తలేమి ఉన్నట్లు రికార్డులు చెబుతున్నాయి. ఈ ఏడాది ఇప్పటి వరకు 8,071 మంది బాధితులను గుర్తించారు. గిరిజనుల్లో ఎదురవుతున్న పౌష్టికాహార లోపాన్ని నివారించేందుకు గత తెదేపా హయాంలో ఆహార బుట్టల పథకం అమలు చేశారు. ఇందులో తొమ్మిది రకాల పదార్థాలు ఉండేవి. వైకాపా వచ్చాక ఇది అటకెక్కింది. దీంతో సమస్య ఎక్కువవుతూ వస్తోంది. మళ్లీ కూటమి ప్రభుత్వం రావడంతో గిరిజన ప్రాంతాల్లో కర్జూరం, ఇతర పోషక పదార్థాలు అందిస్తున్నారు.

గత రెండేళ్లలో ఇలా..

సంవత్సరం	గర్భిణులు	సాధారణం	మైల్డ్	మోడరేట్	తీవ్రం
2024–25	15,235	4589	6679	3966	1
2025–26 (ఫిబ్రవరి)	12,371	4300	5622	2449	0

అవగాహన కల్పిస్తున్నాం

ఆసుపత్రికి ప్రసవం కోసం వచ్చే గిరిజనుల్లో రక్తలేమి ఎక్కువగా కనిపిస్తోంది. నెలవారీ తనిఖీల్లో గుర్తించి వైద్యం అందిస్తున్నాం. ఆశాలు, అంగన్‌వాడీలు అవగాహన కల్పిస్తున్నారు. అవసరమైన మందులు, బెల్లం, ఆకుకూరలు, మునగ ఆకు, డ్రైఫ్రూట్స్ తీసుకోవాలి.

– నాగశివజ్యోతి, జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకురాలు

ప్రత్యేక దృష్టిసారిస్తున్నాం..

గర్భిణుల్లో రక్తహీనత సమస్యపై దృష్టిసారిస్తున్నాం. పర్యవేక్షణ పెంచాం. గర్భిణులు నాలుగో నెల నుంచి రోజుకు రెండు ఐరన్ మాత్రలు వేసుకోవాలి. కాల్షియం ఉండే ఆహారం తీసుకోవాలి. అలసట, నీరసం ఉంటే వైద్యులను సంప్రదించాలి. రెండో త్రైమాసికం నుంచి మంచి ఆహారానికి ప్రాధాన్యం ఇవ్వాలి.

– భాస్కరరావు, డీఎంహెచ్‌వో

★ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు: **37** ★ సీహెచ్‌సీలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు: **08**
★ ప్రాంతీయాసుపత్రులు: **03** ★ జిల్లా ఆసుపత్రి: **01** ★ ఏటా జరుగుతున్న ప్రసవాలు: **14** వేలు

శిక్షణ ఉచితం.. అవకాశాలు అనేకం

నైరడ్‌లో 9 నుంచి కోర్సులు ప్రారంభం

న్యూస్‌టుడే– రాజాం

రాజాం పట్టణంలోని నైరడ్‌లో ఉచిత స్వయం ఉపాధి శిక్షణలు ఈనెల 9 నుంచి ప్రారంభమవుతాయని డైరెక్టర్ ఎం.రాజేష్ శుక్రవారం తెలిపారు. పురుషులు, మహిళలకు వేర్వేరు విభాగాల్లో శిక్షణ ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని కోర్సులకు పదో తరగతి చదివి 18-50 ఏళ్ల మధ్య ఉన్న వారు అర్హులని తెలిపారు.

అవకాశాలు ఇలా..

★ ఉచిత శిక్షణ, వసతి, భోజన సదుపాయం, ఏకరూప దుస్తులు, టూల్ కిట్లు ఉచితంగా సమకూర్చుతారు. ★ హోం నర్సింగ్‌పై ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు చూపిస్తారు. ★ ఇతర కోర్సులు చేసి, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి బ్యాంకు రుణాలు అందించడంలో సహకారం అందిస్తారు.

మహిళలకు..

★ మగ్గం, ఎంబ్రాయిడరీవర్క్‌పై 31 రోజుల శిక్షణ ఉంటుంది. ★ బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్‌పై 35 రోజులు ★ కంప్యూటర్ టాలీపై 38 రోజులు ★ హోంనర్సింగ్‌పై 25 రోజులు శిక్షణ ఇస్తారు.

పురుషులకు..

హౌస్ వైరింగ్, ఫ్యాన్ వైండింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, సర్వీసింగ్‌పై 30 రోజుల పాటు తర్ఫీదు ఉంటుంది.

అవసరమైన పత్రాలు..

★ ఆధార్‌కార్డు, విద్యార్హత పత్రాలతో ఈనెల 9న ఉదయం 10 గంటలకు రాజాం జీఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రి మైదానంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (నైరడ్)లో హాజరుకావాలి. ★ 90147 16255, 70954 66798 నంబర్లను సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవచ్చు.

అమ్ముదామంటే అడవి!

గిరి ఉత్పత్తుల విక్రయానికి తప్పని తంటాలు

న్యూస్‌టుడే, సీతంపేట

గిరిజన సహకార సంస్థ(జీసీసీ) ద్వారా గతంలో 20 రకాల వరకు అటవీ ఉత్పత్తులను వారపు సంతలు, తండాల్లో కొనుగోలు చేసేవారు. పలు కారణాల వల్ల ప్రస్తుతం ఇవి తగ్గిపోయాయి. దీంతో గిరిజనులతో పాటు జీసీసీ కూడా నష్టపోతోంది.

ఎందుకిలా..

★ కొండపోడు వ్యవసాయం పెరగడం, ఇతరత్రా కారణాలతో వృక్ష సంపద తగ్గడంతో పంటల లభ్యత తగ్గింది. ★ జీసీసీ సేకరించిన అటవీ ఉత్పత్తులు సరైన ధరకు అమ్ముడు పోక నిల్వలు పేరుకుపోయాయి. ★ ప్రస్తుత తరం ఆసక్తి చూపకపోవడంతో సేకరణదారులు తగ్గారు. ★ జీసీసీకి సిబ్బంది కొరత వేధిస్తోంది. చాలాకాలంగా కొత్త నియామకాలు లేవు. ★ జీసీసీ మద్దతు ధర ప్రకటించినా, అంతకంటే ఎక్కువకు వ్యాపారులు కొనడంతో వారికే విక్రయిస్తున్నారు.

ఇవి కొనేవారు..

చింతపండు, కొండ చీపుర్లు, నరమామిడి తొక్క, ఎండు ఉసిరి, కరక్కాయలు, నల్లజీడి, ఇండుగ పిక్కలు, కాగు పిక్కలు, ముసిడికి పిక్కలు, కుంకుడుకాయలు, విప్ప పప్పు. ఇలా సీజనల్‌గా లభ్యమయ్యేవి కొనేవారు. జీసీసీ ప్రభుత్వరంగ సంస్థ కావడంతో మద్దతు ధర ఆధారంగా కొనుగోలు చేసేవారు. ఆదివాసీలకు ప్రయోజనం ఉండేది. ప్రస్తుతం కొండ చీపుర్లు, చింతపండు, కరక్కాయలు, నల్లజీడి పిక్కలు, కుంకుడుకాయలు మాత్రమే ఎక్కువగా తీసుకుంటున్నారు.

కొన్న ఉసిరి కాయలను బస్తాల్లో వేసి రవాణాకు సిద్ధం చేస్తున్న సిబ్బంది

నాలుగేళ్లలో కొన్ని కొనుగోళ్లు ఇలా (క్వింటాళ్లలో)..

పంట	2022-23	23-24	24-25	25-26
చింతపండు	212.76	113.99	504.5	–
కుంకుడుకాయలు	20.81	506.76	–	2.10
కరక్కాయలు	11.43	2.47	–	40
నల్లజీడి పిక్కలు	10.25	0.55	–	0.55

ఇలా చేస్తే ఉపయుక్తం

★ అనాస, దబ్బ, చెట్టుపనస, జీడి, పచ్చి ఉసిరి, మామిడి, అరటి, సీతాఫలాలు ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేయాలి. ★ రసాలు, జామ్, పచ్చళ్లు, ఐస్‌క్రీమ్, సోడా తయారీ పరిశ్రమలు నెలకొల్పవచ్చు. ★ వాణిజ్య పంటలైన జీడి పిక్కలు, పసుపు వంటివి కొని.. జీసీసీ వ్యాపారం చేయాలి. ★ పంటలను విలువ ఆధారిత వస్తువులుగా తీర్చిదిద్ది జీసీసీ ద్వారా మార్కెటింగ్ చేస్తే ఆదాయం వస్తుంది.

అవగాహన కల్పిస్తున్నాం...

వారపు సంతల్లో ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి అటవీ ఉత్పత్తులు కొంటున్నాం. గిరిజన గ్రామాలకు సైతం వెళ్లి కొనుగోలుతో పాటు గిరిజనులకు అవగాహన కల్పిస్తున్నాం.

– దాసరి కృష్ణ, జి.నర్సింహులు, మేనేజర్లు, జీసీసీ, సీతంపేట, పాతపట్నం బ్రాంచీలు

కొత్తవలస సమీపంలో తారుపోయి రూపుమారిన పీకే రోడ్డు

ఆదమరిస్తే.. జీవితాలు తారుమారే!

బట్టివలస చెక్‌డ్యాం వద్ద రోడ్డుపై గొయ్యి

మూడు రాష్ట్రాల దారి దుస్థితి ఇది. పార్వతీపురం నుంచి ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు వెళ్లే అంతర్రాష్ట్ర రహదారిలో పలుచోట్ల గోతులు ఏర్పడి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో నిత్యం వేల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. తారు ఊడిపోయి మట్టి దారిని తలపిస్తోంది. ధూళి రేగుతూ వెనక వచ్చే వారి కళ్లల్లో పడుతోంది. దీనికి తోడు బట్టివలస చెక్‌డ్యాం దిగువ ఖానా సమీపంలో పెద్ద గొయ్యి ఏర్పడడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమి ప్రభుత్వం ఇటీవల వెంకంపేట గోళీల నుంచి ఎమ్మార్‌నగరం వరకు కొంత బాగుచేసినా సమస్య తీరలేదు. ర.భ.శాఖ డీఈఈ అప్పాజీ వద్ద ప్రస్తావించగా.. పరిశీలించి బాగు చేస్తామన్నారు.

– న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

కనిపించలేదా.. కుమ్మక్కయ్యారా?

- ● రూ.కోటి పన్ను బకాయిల రద్దుకు చర్యలు
- ● మున్సిపల్ అధికారుల తీరుపై పలువురి విస్మయం

న్యూస్‌టుడే, సాలూరు

పురపాలికలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రూ.లక్షల్లో పన్ను బకాయిలు పేరుకుపోయాయి. బకాయిదారులను చట్టం పరిధిలోకి తీసుకుని పన్నులు వసూలు చేయాల్సి ఉన్నా అలా చేయడం లేదు. ఇది చాలదన్నట్లు లక్ష్యాలను చేరుకోవడంలో వెనుకబడుతున్నామని నిబంధనలకు విరుద్ధంగా రూ.కోటి విలువైన పన్ను బకాయిలను రద్దు చేసేందుకు చర్యలు చేపట్టారు. పుర ఆదాయం పెంచి, అభివృద్ధికి దోహదపడాల్సిన అధికారులు బకాయిదారులతో కుమ్మక్కై గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

పట్టణంలో ఇంటిపన్ను అసెస్మెంట్లు 12,116 ఉండగా రూ.4,40,73,000 డిమాండ్ ఉంది. ఇందులో 106 అసెస్మెంట్లు నుంచి సుమారు రూ.40 లక్షల బకాయిలు, ఖాళీ స్థలాలపై 816 పన్ను అసెస్మెంట్లుండగా రూ.87.25 లక్షలు డిమాండ్‌కు 39 అసెస్మెంట్ల నుంచి సుమారు రూ.70 లక్షలు ఉన్నాయి. ఆస్తి, ఖాళీ స్థలాలపై ఉన్న మొండి బకాయిలను రద్దు చేసేందుకు.. నిబంధనలను గాలికొదిలేసి టేబుల్ అజెండాగా ప్రవేశపెట్టారు. ఆర్థిక లావాదేవీలపై ప్రభావం చూపే ఆస్కారం ఉందని అజెండాలో పాలకవర్గం ముందుంచారు.

ప్రముఖులను వదిలేస్తూ..

పట్టణంలో పేరుమోసిన ఎంతోమంది ఎక్కడ ఉన్నారో గుర్తించలేక రద్దు చేస్తున్నట్లు అధికారులు చర్యలు చేపట్టడం మరో విశేషం. ఇంటి పేరులో చిన్న తప్పిదం ఉన్నా, ఆస్తికి వారసులున్నా, వారిని గుర్తించకుండా రద్దు చేసేందుకే మొగ్గు చూపారు.

ఆర్థిక లావాదేవీలపై ప్రభావం

పన్ను చెల్లింపుదారులు మృతి చెందడం, కొంతమందిని గుర్తించలేక, ఏళ్ల తరబడి మొండి బకాయిలు ఉండడంతో వడ్డీ రూపంలో రూ.లక్షల్లో పేరుకుపోయింది. ఆర్థిక లావాదేవీలపై ప్రభావం పడుతోంది. రద్దు చేసినా ఏడాదికి రూ.4.36 లక్షలు పన్నులు మాత్రమే తగ్గుతాయి. అందువల్ల నిబంధనల మేరకే రద్దుకు ప్రతిపాదించామని పుర రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నారాయణరావు చెప్పడం గమనార్హం.

హృదయపూర్వక శుభాకాంక్షలు

ఆం॥ప్ర॥ రాష్ట్ర చిన్న, మధ్యతరహా పరిశ్రమ శాఖల మంత్రివర్యులు గౌ॥ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారికి అంతర్జాతీయ పురస్కారం US - ఇండియా ఎస్.ఎం.ఈ కౌన్సిల్ అందించే "ది ప్రెసిడెంట్స్ వాలంటీర్ సర్వీస్" అవార్డును స్వీకరించిన శుభసందర్భంగా మా హృదయపూర్వక శుభాకాంక్షలు.

గౌ॥ శ్రీ కొండపల్లి శ్రీనివాస్ గారు
M.S. USA
AP రాష్ట్ర MSME, SERP మరియు NRI రిలేషన్స్ శాఖామాత్యులు

ఎస్. రాంసుందర్‌రెడ్డి, IAS
కలెక్టర్ & జిల్లా మెజిస్ట్రేట్ మరియు ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డి.ఆర్.డి.ఏ
విజయనగరం

శ్రీనివాస్ పాణి
M.Sc., M.Phil, B.Ed
పథక సంచాలకులు డి.ఆర్.డి.ఏ. వెలుగు
విజయనగరం

జిల్లా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ - వెలుగు
విజయనగరం

(c) eenadu

ఉద్యోగుల బకాయిలు చెల్లింపునకు చర్యలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీజీఈఏ(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం) నాయకులు శుక్రవారం విజయనగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. అందుబాటులో ఉన్న నిధులను బట్టి విడతల వారీగా అందించే అవకాశం ఉందని చెప్పారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పువ్వల శ్రీనివాసరావు, బాల భాస్కర్ తదితరులున్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT RAJAM
E.P. 16/2021 IN A.C.P. NO. 94/2013

Between:
Margadarsi Chit Fund Private Limited, Srikakulam Branch, Rep.by its Branch Manager ...Decree Holder

And:
Potnuru Srinivasa Rao and others ...Judgment Debtors

PROCLAMATION OF SALE

Notice is hereby given that by an order of the Court named above, the property of **1st Jdr (i.e.. Potnuru Srinivasa Rao S/o. Malleswara Rao)** mentioned in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above E.P for a sum of **Rs.36,54,983/- (Excluding publication charges and battas)** up to date of sale in the aforesaid dispute against the judgment debtor mentioned above.

Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 AM to 5-00 P.M on 19-02-2026** at public court i.e., **SENIOR CIVIL JUDGE'S COURT, RAJAM, VIZIANAGARAM DISTRICT.**

At the sale the public are generally inited to bid, either personally or by duly authorized agent subject to terms and conditions of sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder.

SCHEDULE OF PROPERTY

THE IMMOVABLE PROPERTY OF JDR-1:

The site area including RCC slabbed building at **Ground Floor measuring: Width** (East to West) 13 feet, 4 Inches (4.08 meters) & **Length:** (North to South) 41 Feet, 3 Inches (12.6 meters) & **1st. Floor measuring: Width:** (East to West) 13 feet. 4 inches (4.08 meters) & **Length:** (North to South) 41 feet, 3 inches (12.6 meters) i.e., **total 553.42 Sq. Feet. Total site area measuring Width: (East to West)** 15 feet, 8 inches (4.82meters) and **Length: (North to South)** 86 feet (26.24 meters) i.e., **152 sq. Yds.** at D.No.10-20 & 10-21, SC No. 369, 4960 & 7416, present New D.No.10-1-17, 10-1-18 & 11-113 at Ward No.10, Survey No.109, Assessment No. 1255/04-05, Document No. 4028/2005 in the registration of Rajam Sub-Registry, at Kondaka Street, Rajam Mandalam, Srikakulam Dist., Present Vizianagaram Dist., and with following Boundaries: **As per doucment: East:** Goru Rudrayya RCC House, **West:** Yadavilli Subba Lakshmi Tiled House, **North:** Kondaka Street Road and canal **South:** Open site of Balla Gumpa Swamy. **As per present verification: East:** Goru Devalingam RCC house **West:** Kintali Bhaskara Rao House **North:** Kondaka Street Road and canal **South:** Balla Gumpaswamy property.

DHR Value: Rs.50,00,000/- **Ameen Value:** Rs. 80,00,000/-
VALUE OF JDR: Not known as the JDR did not furnish the same.

ADVOCATE FOR DECREE HOLDER
Sri PURIPANDA SRINIVASA RAO
ADVOCATE
Rajam RAJAM, VIZIANAGARAM DISTRICT.
Dt. 06-02-2026 CELL: 7386203448

మాట్లాడుతున్న డీఈవో మాణిక్యం నాయుడు, చిత్రంలో శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల చైర్మన్ ఎ.ఎస్.ఎం.రాజు, డిప్యూటీ డీఈవో రమణ, 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి, ప్రధానాచార్యుడు పీబీబీఎల్ఎన్.రాజు తదితరులు

పోటీలకు హాజరైన ఉమ్మడి జిల్లా విద్యార్థులతో సహాయకులు, న్యాయనిర్ణేతలు

పత్రికలతో విషయ పరిజ్ఞానం మెరుగు

విజయనగరం విద్యావిభాగం, బాబామెట్ట, న్యూస్‌టుడే: 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం నగరంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, విజయనగరం, రాజాం, పాలకొండ, బొబ్బిలి ప్రాంతాల నుంచి 64 పాఠశాలల విద్యార్థులు తరలి వచ్చారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

చరవాణులతో ముప్పు..

డీఈవో మాణిక్యం నాయుడు మాట్లాడుతూ 'ఈనాడు' పత్రిక సమాచారానికే కాకుండా సామాజిక పరంగా ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంపొందిస్తోందని పేర్కొన్నారు. వీటిని బాలలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చరవాణులు, సామాజిక మాధ్యమాలను అవసరం మేరకే వినియోగించాలని, మితిమీరితే ముప్పు తప్పదని హెచ్చరించారు.

పోటీతత్వం అవసరం..

ఉప విద్యాశాఖాధికారి కె.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమన్నారు. ప్రతిభా పాటవ పోటీల్లో రాణించిన వారు అదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రధానాచార్యుడు పీబీబీఎల్ఎన్.రాజు మాట్లాడుతూ మనలోని ప్రతిభ, నైపుణ్యాన్ని గుర్తించగలిగేది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులే నన్నారు. ఆ బాధ్యతను 'ఈనాడు' భుజానకెత్తుకోవడం మంచి పరిణామమన్నారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి మాట్లాడుతూ 'ఈనాడు' వార్తలకే పరిమితం కాకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు పెట్టినట్లు వెల్లడించారు. పాఠశాల, ప్రాంతీయ స్థాయిలో నెగ్గి చాలామంది జిల్లాస్థాయికి వచ్చారని, పోటీల్లో పాల్గొన్న అందరూ విజేతలేనన్నారు. న్యాయనిర్ణేతలుగా జి.రామకృష్ణ, వి.సురేష్, జి.అర్జునరావు వ్యవహరించారు.

తొలి మూడు స్థానాల్లో నిలిచినవారు..

- **వ్యాసరచన:** డి.హేమాని(తొమ్మిదో తరగతి- డీవీఎంఎం ఉన్నత పాఠశాల, పార్వతీపురం), డి.కుష వర్షిణి(తొమ్మిదో తరగతి- కె.పి.ఎం.హెచ్ పాఠశాల, పార్వతీపురం), బి.జోషిక(పదో తరగతి- ది సన్ పాఠశాల, రాజాం)
- **చిత్రలేఖనం:** డి.చిరంజీవి(తొమ్మిదో తరగతి- వివేకానంద పాఠశాల, పాలకొండ), డి.వేద వర్షిత(తొమ్మిదో తరగతి- ది సన్ పాఠశాల, రాజాం), ఎస్.కె.హఫీజా సుహనా(ఏడో తరగతి- భాష్యం పాఠశాల, విజయనగరం)
- **ఉపన్యాసం:** ఆర్.ఎన్.ఎస్.నందిని(పదో తరగతి- నేషనల్ పాఠశాల, విజయనగరం), ఆర్.గౌతమ్ శ్రీనివాస్(పది- దీప్తి ఉన్నత పాఠశాల, సాలూరు), ఎస్.తేజస్విని(పదో తరగతి- జడ్పీహెచ్ఎస్, జిన్నాం)
- **క్విజ్:** బి.తేజస్విని(తొమ్మిదో తరగతి-వి.ఎస్.ఎస్.జడ్పీహెచ్ఎస్, సాలూరు), పి.శ్రీహిత(ఏడో తరగతి- నారాయణ పాఠశాల, పార్వతీపురం), పి.సాయిహర్షిణి(తొమ్మిదో తరగతి-ది సన్ పాఠశాల, రాజాం)

గొప్ప అవకాశం..

ఇలాంటి పోటీల్లో పాల్గొనడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎదురవుతున్న సవాళ్లు, వాటిని ఎలా ఎదుర్కోవాలి.. వ్యక్తిగత లక్ష్యాలు.. విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం తదితర అంశాలపై అవగాహన వచ్చింది.
– లోహిత, నేషనల్ పాఠశాల, విజయనగరం

సృజనాత్మకత పెరుగుతుంది..

పోటీల్లో మంచి అంశాలు ఇచ్చారు. ఇలాంటి వాటిల్లో పాల్గొంటే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత బయటకు వస్తుంది. నైపుణ్యాలు పెరుగుతాయి. ప్రతిభ గల వారే ఎంపికయ్యారు.
– ఆర్.గౌతమ్‌కుమార్, దీప్తి పాఠశాల, సాలూరు

భయం పోయింది..

మూడు స్థాయిల్లో విజేతగా నిలిచా. వేదికపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. గతంలో స్టేజ్ ఫియర్ ఉండేది. ఇప్పుడది పోయింది. ధైర్యంగా ముందుకెళ్లగలుగుతున్నా. మా తల్లిదండ్రులూ సంతోషిస్తున్నారు. ఇలాంటి పోటీలు మరిన్ని నిర్వహించాలి.
– నందిని, నేషనల్ పాఠశాల, విజయనగరం

విజ్ఞానం మెరుగు..

ఇలాంటి పోటీలతో విజ్ఞానం పెంపొందుతుంది. ఈ రోజు జిల్లా స్థాయి వరకు వచ్చాను. మరోసారి రాష్ట్రస్థాయి వరకు వెళ్లేందుకు కృషి చేస్తా. ఎన్నో విషయాలు తెలిశాయి. విజ్ఞానం పెంచుకున్నా. – వి.దీక్షిత, శ్రీచైతన్య పాఠశాల, బొబ్బిలి

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రామకృష్ణను అభినందిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చిత్రంలో ఎమ్మెల్యేలు అదితి, బేబీనాయన, ప్రభుత్వ విప్ జగదీశ్వరి తదితరులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రతిఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తోందని చెప్పారు. గ్రంథాలయాల సంస్థ ఉమ్మడి జిల్లా ఛైర్మన్‌గా డొంకాడ రామకృష్ణ శుక్రవారం నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. పార్టీలో కష్టపడేవారికి గుర్తింపు దక్కుతుందన్నారు. తాను డిగ్రీ చదువుకున్న రోజుల్లో ఇక్కడి పుస్తకాలతోనే విద్యనభ్యసించేదాన్నని సంధ్యారాణి పేర్కొన్నారు. విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుని, మరో నలుగురికి పంచాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు. ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, బేబీనాయన, తోయక జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు కె.మల్లీశ్వరరావు, సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి, ఏఎంసీ ఛైర్మన్ కళావతి, కళింగవైశ్య అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	137	244	254

పశువుల అక్రమ రవాణాపై నిఘా

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జంతు సంక్షేమానికి అధికారులంతా కృషి చేయాలని జంతు సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు, విజయనగరం ఆర్డీవో డి.కీర్తి ఆదేశించారు. విజయనగరంలోని కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సంతల్లో మూగజీవాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ విజయనగరం డివిజన్‌లో అక్రమ రవాణా, మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నా కేసులు నమోదు చేయడం లేదన్నారు. మండల స్థాయిలో తహసీల్దారు అధ్యక్షతన కమిటీలు వేయాలని కోరారు. పశుసంవర్ధక శాఖ డీడీ దామోదర్‌రావు, ఎస్సై శ్రీనివాసరావు, ఏవో శ్రీనివాస్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కీర్తి

సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వండి: ఎమ్మెల్యే

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రసిద్ధ క్షేత్రం పుణ్యగిరి, సన్యాసయ్య పాలెం ఆలయాల్లో మహాశివరాత్రి జాతరకు పక్కా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే లలితకుమారి ఆదేశించారు. శుక్రవారం ఎస్.కోటలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసరావు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. స్నానమాచరించే మహిళల కోసం సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్తు సరఫరా ఆగితే ప్రత్యామ్నాయంగా జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. బందోబస్తుపై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దేవాదాయశాఖ ఈవోలు నాగేంద్ర(పుణ్యగిరి), సాంబశివరావు(సన్యాసయ్యపాలెం), ఉత్సవ కమిటీ ఛైర్మన్ రాజు, ఏపీఈపీడీసీఎల్ డీఈ జీఎస్.నాయుడు, నాయకులు అప్పలనాయుడు, చంద్రశేఖర్, ఎస్సై చంద్రశేఖర్, డీఎం సుదర్శనరావు పాల్గొన్నారు.

ఉత్సవ గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

V.V.S. కన్‌స్ట్రక్షన్స్

రాయగడ రోడ్ (పరమేశ్వరి నగర్), పార్వతీపురం Cell: 9440195262

ఇండివిడ్యువల్ హౌస్‌లు, Duplex హౌస్‌లు అమ్మకమునకు కలవు

- 100% బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు.
- D.T.P అప్రూవ్డ్ లే-అవుట్
- మున్సిపల్ అప్రూవ్డ్ హౌస్
- 1500 Square Feet, Individual Houses
- 2200 Square Feet, Duplex Houses అమ్మకమునకు కలవు
- అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. ఇలా కొని ఆలా ఇంట్లో ఉండడమే మరి వెంటనే సంప్రదించండి
- పార్వతీపురం నుండి రాయగడ వెళ్లే మెయిన్‌రోడ్‌కు అనుకొని జగన్నాధపురం ప్రక్కన విశాలమైన వాతావరణంలో కలవు.

వివరములకు

వడ్డే వెంకట సుబ్బయ్య చైర్మన్: V.V.S. కన్‌స్ట్రక్షన్స్ పార్వతీపురం
Cell: 9440195262

కొట్టక్కి వద్ద భూములు ఏపీఐఐసీవే: ఆర్డీవో

బొబ్బిలి, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి సమీపంలో కాకర్లవలస వద్ద ఎస్సీ, ఎస్టీలకు పట్టాలు కేటాయించిన భూములు ఏపీఐఐసీవేనని ఆర్డీవో రామ్మోహనరావు స్పష్టం చేశారు. పనులను అడ్డగిస్తున్న కాకర్లవలస ప్రజలతో శుక్రవారం రెవెన్యూ, పోలీస్, ఏపీఐఐసీ అధికారుల సమక్షంలో చర్చలు జరిపారు. ఏపీఐఐసీ ప్రభుత్వం నుంచి రూ.7.50 కోట్లతో కాకర్లవలస వద్ద ఎంఎస్ఎంఈ పార్కు కోసం భూములను కొనుగోలు చేసిందన్నారు. 28 మంది లబ్ధిదారులకు సాగు పట్టాలు ఇవ్వడం వాస్తవమేనని, ఆ భూములు వేరే సర్వే నంబర్లలో ఉన్నాయని చెప్పారు. అక్కడ సాగుకు పనికిరావనుకుంటే వాటి సాగుకు అనుకూలంగా చదును చేసి అప్పగిస్తామన్నారు. పనులు అడ్డగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ భవ్యారెడ్డి హెచ్చరించారు. తరతరాలుగా సాగుచేసుకుంటున్నామని, ఇదే జీవనాధారమని పలువురు మహిళలు కంటతడి పెట్టారు. ఏపీఐఐసీ జోనల్ ఉప ప్రబంధకుడు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు. ★ అనంతరం సీపీఎం నాయకులు కామేశ్వరరావు, గోపాలం, శంకరరావు విలేకరులతో మాట్లాడారు. లబ్ధిదారులను అధికారులు బెదిరిస్తున్నారని ఆరోపించారు.

అధికారులతో చర్చిస్తున్న ఆర్డీవో రామ్మోహనరావు, డీఎస్పీ భవ్యారెడ్డి

మంత్రి కొండపల్లికి శుభాకాంక్షలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు (ప్రెసిడెంట్ వాలంటీర్ సర్వీస్ అవార్డు) దక్కడం అభినందనీయమని తెదేపా విశాఖ ఉత్తర నియోజకవర్గం రాష్ట్ర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, గజపతినగరం, గంట్యాడ మండలాలకు చెందిన నాయకులు కొనియాడారు. నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను సత్కరించారు. కొండపల్లి భాస్కర నాయుడు, కొండలరావు, స్వామినాయుడు, మక్కువ శ్రీధర్, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. ★ మంత్రికి లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ శుభాకాంక్షలు తెలిపారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

PLOT FOR SALE

"Vizag-Vizianagaram" TagarapuValasa, near Avanti College, 603 N/E Corner Plot for Sale Sq.Yd, Rs.25000/-. Also Available for Lands Layout Purpose. We Buy Plots and Lands around Vizag-Vizianagaram. Cont: 9849356645.

320 Sq.yds Plot for sale in D L Nagar, Near Lakiddam junction Vizianagaram. Contact: 9866411373

223 Sq.yds Plot For Sale in Maruti Nagar Phase 2, K L Puram Vizianagaram. contact: 9866411373

COMMERCIAL SPACE FOR SALE

Family Restaurant in running condition for sale / lease prime location Ringroad, VZM. fully equipped with kitchen, AC, fridges, furniture, interiors and more. No Br. C: 9676867368.

JOBS

Software Job Training in Vizianagaram Q: any Degree / BE / B.Tech / MCA / MSC / MBA any Year passout Cont: 7075909913.

Do you need Workers? Hire with ease www.mrvijay.in HR solutions call: 8309661801.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ VZM, PPM జిల్లాలో పనిచేయుటకు పర్మినెంట్ జాబ్స్ BDE, ABMలు కావలెను. Q:డిగ్రీ, Age:28y above. జీ: 20k+TA DA + ఇన్సెంటివ్. Con: 7794903939, 9676669176.

BR INFRACON నందు పనిచేయుటకు సైట్ ఇంజినీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/M.Tech అర్హతకలిగి పైపులైన్లు, ఇరిగేషన్ వర్క్ నందు 3to4 సం||లు అనుభవం కలిగి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలనందు పనిచేయుటకు కావలెను. బయోడేటాను info@brinfracon.comకి పంపగలరు. ✆ 79955 57831

Rks ఫౌండేషన్‌లో పనిచేయుటకు GNM B.Sc నర్సు అనుభవంగల స్టాఫ్, 20 వేలు జీతం & వార్డ్‌బాయ్స్, ఆయాలు, జీతం 15 వేలు, ఫుడ్, అకామిడేషన్ ఫ్రీ. సికింద్రాబాద్- 9676532323.

నో టెన్షన్, నో వర్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి సులువైన మార్గం ఈజీ ఎర్నింగ్ మనీ ✆ 94915 22769.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

వైజాగ్ హాస్టల్‌లో వంట మాస్టర్‌కు హెల్పర్‌గా పనిచేయుటకు మగ లేదా భార్యభర్తలు కావలెను. ఉచిత భోజనం, వసతి కల్పించబడును. 6300442703.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

మురుగు, వ్యర్థాలు కనిపించకూడదు

కోరుకొండపాలెంలో మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలిస్తున్న కమిషనర్ కృష్ణతేజ

విజయనగరం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలని, ఎక్కడా మురుగు, వ్యర్థాలు కనిపించకూడదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ స్పష్టం చేశారు. శుక్రవారం విజయనగరం మండలం కోరుకొండపాలెంలో పర్యటించారు. మ్యాజిక్ డ్రైన్‌ను తనిఖీ చేశారు. స్థానికులతో మాట్లాడారు. ఈ డ్రైన్‌తో నీళ్లు, మురుగు ఇంకిపోతున్నట్లు ఓ మహిళ వెల్లడించారు. దోమల బెడద తగ్గిందన్నారు. ఇది పవన్ కల్యాణ్ కాలువని చెప్పడంతో అక్కడంతా నవ్వులు విరిశాయి. డ్వామా పీడీ శారదాదేవి, ఎంపీడీవో వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అడ్డుకోవాలి.. విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: నేటికీ అనేక చోట్ల బాల్య వివాహాలు జరుగుతుండడం బాధాకరమని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ధర్మపురి జడ్పీహెచ్ఎస్‌లో శుక్రవారం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు.

ఇరవై సూత్రాలు.. ప్రగతికి నిచ్చెనలు

నేడు అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ పర్యటన

ఈనాడు, విజయనగరం: స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం 20 సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సక్రమంగా ముందుకెళితే ప్రజలకు మేలుతో పాటు ప్రగతికి నిచ్చెనగా నిలుస్తుంది. అయితే కొన్నివర్గాల భాగస్వామ్యం కొరవడి జిల్లాలో ఆశించినంత ప్రగతి కానరావడం లేదు. పరిస్థితిని చక్కదిద్దేందుకు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు.

అధికారులతో సమీక్ష..

★ ప్రభుత్వ పథకాలను ప్రజల దరి చేర్చి స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేసేందుకు దోహదపడే డ్వామా, పంచాయతీరాజ్, జల జీవన్ మిషన్, పీఎం జన్‌మన్, సూర్యఘర్, పీఎంఏవై, పీఎం కుసుమ్, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, భోగాపురం విమానాశ్రయ నిర్మాణ అంశాలపై ఆయన అధికారులతో సమీక్షిస్తారు. ★ జల్‌జీవన్ మిషన్ కింద గ్రామీణంలో 1,99,834 కుళాయిలు వేశామని అధికారులు చెబుతున్నా అత్యధిక శాతం అలంకారప్రాయమయ్యాయి. ప్రధాన నీటి వనరు నుంచి కనెక్షన్ ఇవ్వక ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ★ జేజేఎం కింద 3,126 పనులకు రూ.1081.22 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. రూ.646.61 కోట్ల విలువైన 1688 పనులు రద్దయ్యాయి. రూ.434.61 కోట్ల వ్యయంతో చేపట్టిన 1,438 పనుల్లో 1,187 పూర్తయ్యాయి. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

వైకాపా హయాంలో..

★ గత ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉపాధి పథకంలో సుమారు రూ.600 కోట్లకుపైగా మెటీరియల్ కాంపొనెంట్ నిధులు మురిగిపోయాయి. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలి. ★ పీఎం సూర్యఘర్, కుసుమ్ కింద ఇప్పటి వరకు 14,225 దరఖాస్తులు అందాయి. 4,751 మంది సోలార్ యూనిట్లు అమర్చుకున్నారు. మరో 243 మంది దరఖాస్తుదారులు పనులు చేపట్టారు. ★ పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే తాటిపూడి జలాశయం నీటిని పూర్తిగా జిల్లాలోనే వినియోగించుకునే అవకాశం లభిస్తుంది.

బొబ్బిలిలో యువకుడి ఆత్మహత్యాయత్నం

కాపాడిన రైల్వే పోలీసులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఇంట్లో గొడవల కారణంగా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఓ యువకుడిని ఆర్పీఎఫ్ పోలీసులు పట్టుకుని కాపాడిన ఘటన బొబ్బిలి రైల్వేస్టేషన్‌లో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను ఆర్పీఎఫ్ సీఐ పండా శుక్రవారం వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలానికి చెందిన ఓ యువకుడు చెన్నైలో పెట్రోల్‌బంకులో పనిచేస్తున్నాడు. ఇటీవల పండగకు వచ్చి గ్రామంలోనే ఉంటున్నాడు. గురువారం సాయంత్రం బొబ్బిలి రైల్వేస్టేషన్‌కు చేరుకుని, ఒకటో నంబరు ప్లాట్‌ఫారంలో రైలు కింద పడి ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నించాడు. రైలు వచ్చే సమయమైందని, ప్లాట్‌ఫారం చివర అనుమానాస్పదంగా యువకుడు ఉన్నాడని స్టేషన్ మాస్టర్ నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఏఎస్సైలు పాణిగ్రాహి, రమణ, హెచ్‌సీ ఈశ్వరరావు వెంటనే చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇంటి వద్ద గొడవల కారణంగా ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడినట్లు జేబులో లేఖ రాసి ఉందని, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించామని సీఐ తెలిపారు.

సినీ ఫక్కీలో నిందితుడి పట్టివేత

ఏటూరునాగారం(ములుగు), న్యూస్‌టుడే: బెయిల్‌పై బయటకు వచ్చి తప్పించుకు తిరుగుతున్న నిందితులను ఏటూరునాగారం పోలీసులు సినీ ఫక్కీలో పట్టుకున్నారు. అక్కడి ఎస్సై రాజ్‌కుమార్ కథనం ప్రకారం.. విజయనగరానికి చెందిన వాసుగౌడ్, ఎన్.మోహన్ చీటింగ్, అత్యాచారం కేసుల్లో నిందితులు. ఈ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదు. ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండల కేంద్రంలో వస్త్ర దుకాణం నిర్వహిస్తూ అక్కడే నివాసముంటున్నారు. వారిపై విజయనగరం కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. స్థానిక పోలీసులు విచారణ చేపట్టి నిందితులు ఏటూరునాగారంలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసులను ఆశ్రయించారు. అద్దె ఇంట్లో ఉన్నవారిని పట్టుకునేందుకు వెళ్లగా.. అప్పటికే పోలీసుల రాకను పసిగట్టి కారులో పారిపోయేందుకు ప్రయత్నించారు. ఏటూరు నాగారం పోలీసులు కారును వెంబడించి మోహన్‌ను అదుపులోకి తీసుకొని ఆంధ్రా సిబ్బందికి అప్పగించారు. వాసుగౌడ్ తప్పించుకోవడంతో అతడి కోసం గాలిస్తున్నారు.

బిన్లకు చిల్లు.. చెత్త చెల్లాచెదురు

పాలకొండ పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసింది. ప్రధాన కూడళ్ల వద్ద ఉన్న డంపర్‌బిన్లు పూర్తిగా పాడయ్యాయి. దీంతో చెత్త బయటకు వచ్చేస్తూ పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. నిర్వహణలేక ఇలా తయారయ్యాయని పలువురు చెబుతున్నారు. ప్రధాన రహదారి, ఉలువూరు వారి వీధికూడలి, గేదెలవానిపేట కూడలి, ఆర్టీసీ చర్చి సమీపంలో ఈ దుస్థితి ఉంది. కొత్తగా 11 డంపర్‌బిన్లు కొనుగోలు చేసేందుకు టెండర్లు పిలిచామని నగరపంచాయతీ కమిషనర్ రత్నరాజ్ తెలిపారు. - న్యూస్‌టుడే, పాలకొండ

కొండెక్కాలంటే కష్టమే..

గుమ్మలక్ష్మీపురం మండలంలోని గిరిశిఖర గ్రామమైన జజ్జువాయికి రోడ్డు సౌకర్యం లేక రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. దారంతా రాళ్లు తేలి అధ్వానంగా మారింది. కనీసం పాదచారులు నడవలేని పరిస్థితి. నిత్యవసర సరకులు, ఇతర సామగ్రి తీసుకొచ్చేందుకు నరకయాతన పడుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో డోలీలే దిక్కవుతున్నాయని వాపోతున్నారు. గతంలో గిరిజనులంతా శ్రమదానంతో తాత్కాలికంగా గోతులను పూడ్చారు. రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని ఎమ్మెల్యే జగదీశ్వరి తెలిపారు. - న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

ఊళ్లన్నారు.. చిట్టడవి చేశారు!

పేదల ఇళ్ల నిర్మాణం పేరుతో వైకాపా ప్రభుత్వం చేసిన దందా ఇదని ఆరోపిస్తున్నారు. ఇళ్లు కాదు ఊళ్లు కడుతున్నామని ఊదరగొట్టారు. భామినిలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 21 మందికి ఇళ్లు మంజూరు చేశారు. 14 మంది పునాదులు వేశారు. సౌకర్యాలు లేక అక్కడితో ఆపేశారు. పూర్తి చేసేందుకు లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. దీంతో పిల్లర్లు, పునాదులకు ఇలా తీగలు అల్లుకుని, పొదలు పెరిగి చిట్టడవిని తలపిస్తున్నాయి. గృహ నిర్మాణ శాఖ ఏఈ శ్రీనివాసరావుని వివరణ కోరగా లబ్ధిదారులకు అవగాహన కల్పించి పూర్తి చేసేలా చూస్తామన్నారు. - న్యూస్‌టుడే, భామిని

కాలువ కప్పారు.. అవస్థలు తెచ్చారు

సాలూరులోని గుమడాం కూడలి నుంచి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లేదారి దుస్థితి ఇది. సాలూరు-మక్కువ రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా ఆర్‌అండ్‌బీ అధికారులు పాత తారురోడ్డు తవ్వి, మట్టితో పక్కనున్న కాలువ కప్పేశారు. దీంతో మురుగునీరు ముందుకు సాగడం లేదు. ఎక్కడికక్కడ నిలిచిపోతోంది. దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. పుర ఏఈ అలెక్ కుమార్ వద్ద వివరణ కోరగా ర.భ. శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, సాలూరు

ప్రహరీ సరే.. గేటు ఎక్కడండి?

కురుపాం మండలంలోని ఇర్తాపురం గ్రామంలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల పరిస్థితి ఇది. ఐదేళ్ల క్రితం ఉపాధి పథకం కింద ప్రహరీ నిర్మించారు. బిల్లుల చెల్లింపుల్లో జాప్యం కారణంగా గేటు ఏర్పాటు చేయలేదు. దీంతో ఇలా వెదురు కర్రలతో తాత్కాలికంగా తడక ఏర్పాటు చేశారు. దీనివల్ల విద్యార్థులకు రక్షణ కరవవుతోందని, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని ఉపాధ్యాయులు అంటున్నారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఎంఈవో సత్యనారాయణ తెలిపారు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం

మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

? చినబొండపల్లి బీసీ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం వద్ద గొట్టపుబావి పాడైంది. - శంకరయ్య. ● పరిశీలించి, కార్యదర్శిని అప్రమత్తం చేస్తాం. - సాపారావు, ఉప ఎంపీడీవో - న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

? పాలకొండ మొనికిబీదిలో చేతిపంపు పాడైంది. - దుర్గారావు ● మరమ్మతులు చేపడతాం. - దేవీవరప్రసాద్, ఏఈ - న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

? అనంతరాయుడుపేట ఎస్సీ కాలనీలో రహదారి అధ్వానంగా ఉంది. - రాముడు ● చర్యలు తీసుకుంటాం. - ప్రసాద్, ఎంపీడీవో - న్యూస్‌టుడే, సీతానగరం

? లివిరి పంచాయతీలో కాలువలు మురుగుతో నిండిపోయాయి. - స్థానికులు ● పారిశుద్ధ్య పనులు చేపడతాం. - జగన్నాథం, ఈవో పీఆర్‌డీ - న్యూస్‌టుడే, భామిని

? రామాలయానికి వెళ్లే రహదారి పాడైంది. - స్థానికులు ● చర్యలు చేపడతాం. - సింహాచలమమ్మ, సర్పంచి - గరుగుబిల్లి

రూ.కోట్లున్నా గూడు కట్టరు.. అద్దిల్లే ముద్దంటారు

ఇదీ పరిస్థితి..

★ బీసీ మండలం 16 ఏళ్లవుతున్నా నేటికీ అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నారు. అద్దె ఏడాదికి రూ.9లక్షలు అవుతోంది. భవన నిర్మాణానికి రూ.5కోట్లు వచ్చినా, స్థలం కేటాయించక వెనక్కి పోయాయి. ప్రస్తుతం ఉన్నతీకరణకు రూ.40కోట్లు వచ్చాయి. ఇప్పటికైనా చర్యలు తీసుకోకుంటే ఇవీ రద్దు అవుతాయి.

★ 2019లో మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల మంజూరు కాగా, నెలకు రూ.2.50లక్షలు చెల్లిస్తూ అద్దెల్లో కొనసాగిస్తున్నారు. ఏడాదికి రూ.30 లక్షలు అవుతోంది. 480 సీట్లు కేటాయించగా వసతి సమస్యతో 400 కుదించారు. 80 సీట్లకు ప్రవేశాలు జరగాల్సి ఉండగా ఈ ఏడాది 40 సీట్లకే పరిమితం కానుంది. నాడు-నేడులో రూ.17కోట్లు మంజూరైనా స్థలం చూపక వెనక్కిమళ్లాయి. ఈ ఏడాది నిధులు వచ్చాయి. వసతి చాలక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు.

సాలూరు, న్యూస్‌టుడే: నిధులివ్వక పనులు జరగకపోవడం సాధారణమే. కానీ రూ.కోట్లలో నిధులు మంజూరవుతున్నా భవనాలు నిర్మించేందుకు స్థలాలు కేటాయించకపోవడం సాలూరు ప్రత్యేకం. ప్రభుత్వ బీసీ, జ్యోతిబాపూలే గురుకుల బాలికల పాఠశాల, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్‌వాడీ, సచివాలయాలకు సొంతభవనాలు లేవు. అద్దెల్లోనే నడుస్తున్నాయి. ఏటా రూ.లక్షల్లో అద్దెలు చెల్లిస్తున్నారు. కానీ స్థలాలు చూపడం లేదు. దీంతో నిధులు వెనక్కి వెళ్లిపోతున్నాయి.

అద్దె భవనంలో నడుస్తున్న పట్టణ ఆరోగ్య కేంద్రం

స్థలాలు చూపక వెనక్కి పోతున్న నిధులు

★ 2019లో రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మంజూరయ్యాయి. ఒకదానికి భవనం నిర్మించారు. రెండో కేంద్రానికి స్థలం చూపక ఇబ్బందులు తప్పడం లేదు. ★ 14 వార్డు సచివాలయాలు (అద్దె-రూ.9లక్షలు), 33 అంగన్‌వాడీ కేంద్రాలదీ(అద్దె-రూ.12లక్షలు) ఇదే పరిస్థితి. సిబ్బంది ఇరుకు గదుల్లో విధులకకు అవస్థలు పడుతున్నారు. ★ మినీ స్టేడియం నిర్మాణానికి నిధులొచ్చినా స్థలం లేక చర్యలు కానరావడం లేదు.

పరిశీలిస్తున్నాం..

బీసీ, జ్యోతిబాపూలే పాఠశాలలకు స్థలాలు పరిశీలించాం. మిగిలిన ప్రభుత్వ భవనాలకు స్థలాలు పరిశీలించి కేటాయించేలా త్వరలో చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ నీలకంఠరావు తెలిపారు.

మక్కువ రోడ్డుకు మహర్దశ

రూ.2.26 కోట్లతో పనులకు నేడు శంకుస్థాపన

మక్కువ, న్యూస్‌టుడే: మక్కువ ప్రధాన రహదారికి మోక్షం లభించింది. దశాబ్ద కాలంగా రాళ్లు తేలిన ఈ రోడ్డులో దుమ్ము, ధూళితో ప్రజలు అవస్థలు పడ్డారు. ఎట్టకేలకు కూటమి ప్రభుత్వం రావడంతో ఐటీడీఏ ద్వారా విస్తరణకు రూ.2.6 కోట్లు మంజూరయ్యాయి. శనివారం మంత్రి సంధ్యారాణి పనులకు శంకుస్థాపన చేయనున్నారు. మజ్జిగౌరి ఆలయం నుంచి సువర్ణముఖి వంతెన వరకు చేయనున్నారు.

నిర్మాణాలు తొలగిస్తే మరింత అభివృద్ధి

నాలుగు దశాబ్దాల కిందట సువర్ణముఖి వంతెన నిర్మాణం చేపట్టారు. కానీ నాలుగురోడ్ల కూడలి నుంచి వంతెన వరకు ఆక్రమణలు తొలగించలేదు. దీంతో రహదారి విస్తరించలేదు. ట్రాఫిక్ సమస్య తలెత్తింది. శంబర పోలమాంబ ఆలయానికి ఇదే మార్గం కావడంతో ఇబ్బందులు తప్పడం లేదు. మక్కువ-పార్వతీపురానికి వెళ్లేందుకు చినభోగిలి వరకు, మక్కువ-సాలూరు మార్గం పనులు చేశారు. మక్కువ ప్రధాన రోడ్డు పూర్తయితేనే అవస్థలు తీరేది.

ఒక్కొక్కటిగా పరిష్కరిస్తాం

రోడ్డు విస్తరణ పనులు పూర్తిస్థాయిలో చేపడతాం. బస్టాండ్, మరుగుదొడ్ల నిర్మాణాలపై చర్యలు తీసుకుంటాం. అన్ని గ్రామాలకు రోడ్లు ఏర్పాటు చేయాలన్నదే తమ లక్ష్యం. - గుమ్మిడి సంధ్యారాణి, మంత్రి

తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం

రూ.86 కోట్ల నిధుల మంజూరు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయ చంద్ర, ఛైర్మన్ గౌరీశ్వరి

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పుర ప్రజల తాగునీటి కష్టాలు శాశ్వతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే విజయ చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం పుర ఛైర్మన్ బి.గౌరీశ్వరి అధ్యక్షతన జరిగిన బడ్జెట్, అత్యవసర సమావేశంలో పాల్గొన్నారు. అధికారులు బడ్జెట్‌ను చదవి వినిపించగా, కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి వార్డుకు తాగునీరు అందించేలా నీటి పథకానికి రూ.86కోట్లు మంజూరైనట్లు ప్రకటించారు. 30 వార్డులకు 100 అభివృద్ధి పనులు మంజూరు చేశామన్నారు. వీధుల పేర్లు కులం పేరిట ఉండకుండా మార్చుతున్నట్లు చెప్పారు. పురపాలికలో చుట్టుపక్కల పంచాయతీలను విలీనం చేసి కార్పొరేషన్‌గా అప్‌గ్రేడ్ కోసం ఆలోచన చేస్తున్నామని వివరించారు. రాజకీయాలకు అతీతంగా పట్టణాభివృద్ధి చేపడతామన్నారు. ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు శ్రీకారం చుడుతూ సమావేశంలో గాజు సీసాలతో సభ్యులకు తాగునీరు అందించామన్నారు. కౌన్సిల్ సభ్యులందరికీ ట్రావెల్ బ్యాగ్‌లను ఎమ్మెల్యే బహూకరించారు. కమిషనర్ పావని, వైస్ ఛైర్మన్లు గున్నేశ్వరరావు, రుక్మిణి, డీఈఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈకేవైసీ తప్పనిసరి

మహిళా రైతుతో మాట్లాడుతున్న జేసీ

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: భూ దస్త్రాల ప్రక్షాళనలో భాగంగా ప్రతి గ్రామంలో రైతులకు ఈకేవైసీ విధిగా చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ యశ్వంత్‌కుమార్ రెడ్డి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని చినమరికి గ్రామంలో ఈకేవైసీ నమోదును పరిశీలించారు. ఈ ప్రక్రియలో తప్పులు దొర్లకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రెవెన్యూ, సచివాలయ సిబ్బంది రైతుల ఇళ్లకు వెళ్లి నమోదు చేయాలన్నారు. అభ్యంతరాలు, సవరణలుంటే తెలియజేయాలన్నారు. త్వరితగతిన పూర్తి చేయాలని తహసీల్దార్ సురేష్‌కు సూచించారు. వీఆర్వో చిట్టిబాబు ఉన్నారు. ★ **పార్వతీపురం:** జిల్లాలో అన్ని ఇంజినీరింగు శాఖలు అభివృద్ధి కార్యక్రమాల ప్రగతి లక్ష్యాన్ని చేరుకోవాలని జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఇంజినీరింగు అధికారులు, సిబ్బందితో కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. గృహ నిర్మాణాలు, ఉపాధి పనులు గడువులోగా పూర్తి చేసి, బిల్లులు అప్‌లోడ్ చేయాలన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణ తాగునీటి కల్పన, గిరిజన సంక్షేమశాఖ ఇంజినీరింగు అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. డ్వామా పీడీ రామచంద్రరావు, పీఆర్ ఇంజినీరింగు అధికారి నగేష్, ఈఈ మణిరాజు తదితరులు ఉన్నారు.

అందరూ శిరస్త్రాణం ధరించాలి

సిబ్బందికి సూచనలిస్తున్న ఎస్పీ మాధవరెడ్డి

బలిజిపేట, న్యూస్‌టుడే: చట్టం దృష్టిలో అందరం సమానమేనని, ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు పోలీసులూ విధిగా శిరస్త్రాణం ధరించాలని ఎస్పీ మాధవరెడ్డి అన్నారు. బలిజిపేట పోలీస్‌స్టేషన్‌ను శుక్రవారం ఆయన తనిఖీ చేసి, దస్త్రాలు పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీసులు వినియోగిస్తున్న శిరస్త్రాణాలను తనిఖీ చేశారు. పోలీసు యంత్రాంగం సమాజానికి ఆదర్శంగా నిలవాలన్నారు. రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సై సింహాచలంకు సూచనలిచ్చారు.

విద్యా ప్రమాణాల పెంపునకు కృషి

మాట్లాడుతున్న డీఈవో బ్రహ్మాజీరావు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు అందరి బాధ్యతని, అందుకు దాతల తోడ్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని డీఈవో బ్రహ్మాజీరావు అన్నారు. శుక్రవారం ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో విద్యాంజలి 2.0 జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. దాతల సహకారంతో మౌలిక సదుపాయాలు సమకూర్చవచ్చన్నారు. దీని ద్వారా నిపుణులు, విశ్రాంత ఉపాధ్యాయులు, ప్రభుత్వ అధికారులు, ఎన్‌జీవోలు, కార్పొరేట్ సంస్థలు పాఠశాలలకు స్వచ్ఛందగా సేవలు అందించడం, అవసరమైన వస్తువులు, పరికరాలు విరాళంగా ఇవ్వడం వంటివి చేయొచ్చన్నారు.

వ్యాధి కారకాలపై దృష్టి

సాలూరు, న్యూస్‌టుడే: వ్యాధులు రావడానికి గల కారణాలపై దృష్టిసారించాలని జిల్లా వైద్యాధికారి భాస్కరరావు సూచించారు. శుక్రవారం మండలంలోని దిగువమెండంగి గ్రామంలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్నారు. రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పలుశాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి వ్యాధులు నియంత్రించాలన్నారు. అనంతరం తోణాం పీహెచ్‌సీ సందర్శించారు. జిల్లా ఎన్‌సీడీ అధికారి జగన్ మోహనరావు, ప్రోగ్రాం అధికారి శివకుమార్, డీఎల్‌పీవో నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు. ✦ **సీతానగరం, జియ్యమ్మవలస:** మండలంలో డీపీవో టి.కొండలరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. సీతానగరంలోనూ నిర్వహించారు.

ఎంఈవోపై విచారణ

సీతంపేట, న్యూస్‌టుడే: ఎంఈవో ఆనందరావుపై వచ్చిన అభియోగాలపై అందిన ఫిర్యాదు మేరకు శుక్రవారం డీఎస్‌ఈవో కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్, విచారణాధికారి బి.గౌరీశంకరరావు విచారించారు. ఆయన సరెండర్ లీవ్‌లు డ్రా చేసిన తర్వాత వాటిని సర్వీస్ రిజిస్టర్‌లో నమోదు చేయడం లేదని, కొందరు ఉపాధ్యాయులు ఇంటి వద్ద ఎఫ్‌ఆర్‌సీ వేస్తూ పాఠశాలలకు గైర్హాజరవుతున్నా మేనేజ్ చేస్తున్నారు. క్రమశిక్షణ చర్యలు తీసుకున్న ఉపాధ్యాయుల పేర్లను పురస్కారాలకు ప్రతిపాదించారని, ఫిర్యాదు చేశారు. దీనిపై డీఈవో ఆదేశాల మేరకు విచారణ చేపట్టామని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని విచారణాధికారి చెప్పారు.

ప్రణాళికాబద్ధంగా చదవాలి

విద్యార్థుల సామర్థ్యాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఈవో నారాయుడు

సీతంపేట, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షలు దగ్గర పడుతుండటంతో ప్రణాళికాబద్ధంగా విద్యార్థులు చదవాలని డిప్యూటీ డీఈవో పి.నారాయుడు అన్నారు. మండలంలోని బాలుర ఆశ్రమ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించారు. వందరోజుల కార్యాచరణ అమలు తీరుపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలకు సంబంధించిన దస్త్రాలు, పాఠశాల పరిసరాలు, మరుగుదొడ్లను పరిశీలించారు. ఆయనతో పాటు హెచ్.ఎం సుందరరావు, వ్యాయామ ఉపాధ్యాయుడు రమణమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో లోపాల కుప్పలు

వివరాలు వెల్లడిస్తున్న సిబ్బంది

పాలకొండ, గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో ఉపాధిహామీ పథకంలో గత ఏడాది జరిగిన పనుల్లో లోపాలను ప్రత్యేక బృందాలు గుర్తించాయి. ఏపీడీలు శ్రీహరి, త్రివిక్రమ్, అసిస్టెంటు విజిలెన్స్ అధికారి వెంకటరావు ఆధ్వర్యంలో సామాజిక తనిఖీ బృంద సభ్యులు వివరాలను వెల్లడించారు. ఎమ్మెల్యే జయకృష్ణ బుక్కూరులో గ్రామసభ నిర్వహించినా క్షేత్రసహాయకురాలు హాజరుకాలేదని పలువురు ఫిర్యాదు చేశారు. గ్రామంలో 199 మీటర్ల మేర కాలువ పనులు జరగ్గా రికార్డుల్లో 429 మీటర్లు జరిగినట్లు రాసినట్లు గుర్తించారు. జంపరకోటలో 200 మొక్కలు నాటగా, వీటిలో కేవలం 75 మాత్రమే ఉన్నాయన్నారు. సామాజిక తనిఖీల ముందు వరకు 185 మొక్కలు బతికి ఉన్నట్లు వ్యయం చేశారని గుర్తించారు. సింగన్నవలసలో పనులు చేసిన ప్రదేశంలో బోర్డులు ఏర్పాటు చేయలేదని, లుంబూరులో వేతనదారుల్లో అక్షరాస్యులు ఉన్నప్పటికీ మస్టర్లలో అన్నీ వేలిముద్రలే ఉన్నాయి. పలు గ్రామాల్లో అవకతవకలపై సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో ఎంపీపీ బి.భాను, ఎంపీడీవో రంగారావు, మండల ప్రత్యేక పరిశీలకుడు శ్రీధర్, తెదేపా సీనియర్ నాయకులు కర్నేన అప్పలనాయుడు, ఎస్‌ఆర్‌పీ కె.మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్ సమయం మార్పు

పార్వతీపురం, న్యూస్‌టుడే: పార్వతీపురం ఐటీడీఏ కార్యాలయంలో ప్రతి శుక్రవారం నిర్వహించే పీజీఆర్ఎస్ సమయం మార్పు చేసినట్లు పీవో యశ్వంత్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి 11 గంటల వరకు మాత్రమే వినతులు స్వీకరించనున్నట్లు తెలిపారు.

విజయవంతం చేయాలి

బలిజిపేట: అన్ని గ్రామాల్లో ఈ నెల 10న బోద వ్యాధి నివారణ మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేద్దామని ఎంపీడీవో వాణిశ్రీ అన్నారు. మండల స్థాయి అధికారులు, వైద్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. వైద్యాధికారిణి క్రాంతి కిరణ్మయి మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం అనంతరం అందరితో డీఈసీ మాత్ర మింగించి, ఆల్బెండజోల్ ఇవ్వాలన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు శిక్షణ

పార్వతీపురం పట్టణం: శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సాయుధ బలగాలకు మాబ్ ఆపరేషన్ విధులపై శిక్షణ ఇచ్చారు. గొడవలు, అల్లర్లు జరిగే సమయంలో ఎలా అడ్డుకోవాలో వివరించారు. ముఖ్య వ్యక్తుల భద్రత, రోడ్డు ఓపెనింగ్, కల్వర్టుల చెకింగ్‌పై అవగాహన కల్పించారు. ఏఆర్ డీఎస్పీ థామస్ రెడ్డి, ఏఆర్ ఆర్ఐ రాంబాబు, నాయుడు, ఎస్సైలు పాల్గొన్నారు.

ఉద్యోగాలకు 36 మంది ఎంపిక

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జవహర్ నాలెడ్జ్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉద్యోగ మేళాకు 50 మంది హాజరుకాగా, 36 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపల్ శ్రీను తెలిపారు. జేకేసీ సమన్వయాధికారి రాంబాబు, త్రినాథ, అమర్ పాల్గొన్నారు.

కమిటీ ఆధ్వర్యంలో పరీక్షలు

వీరఘట్టం: ఈ నెల 23వ తేదీ నుంచి జరగనున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షలు కలెక్టర్ అధ్యక్షతన హైపవర్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వై.నాగేశ్వరరావు తెలిపారు. వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడారు.

గణిత క్విజ్ పోటీలు

వీరఘట్టం, న్యూస్‌టుడే: సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వీరఘట్టంలో మండలస్థాయి గణిత క్విజ్ పోటీలు శుక్రవారం నిర్వహించారు. 70 మంది పాల్గొనగా, హుస్సేనుపురం ప్రాథమికోన్నత, తెట్టంగి జడ్పీ ఉన్నత, పీవీఆర్‌పురం ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులు మొదటి మూడు స్థానాలు సాధించారు. గణిత ఉపాధ్యాయులు ఎస్.సతీష్, బీవీనాయుడు, జి.శ్రీనివాసరావు, జగన్, శివప్రసాద్, వాసుదేవరావు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అధిక వడ్డీల వసూలు నేరం

పార్వతీపురం పురపాలక: అధిక వడ్డీలు వసూలు చేసి, ప్రజలను వేధించడం చట్టరీత్యా నేరమని పట్టణ సీఐ వెంకటరావు అన్నారు. వడ్డీ వ్యాపారులతో సమావేశంలో మాట్లాడారు. అనుమతులు లేకుండా వడ్డీ వ్యాపారం చేయొద్దన్నారు. ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఎస్సైలు ప్రయోగమూర్తి, గోవింద్, సిబ్బంది పాల్గొన్నారు.

వ్యక్తికి తీవ్ర గాయాలు

పార్వతీపురం పట్టణం, సీతానగరం: సీతానగరం మండలం గుచ్చిమి గ్రామానికి చెందిన మహేష్ ద్విచక్రవాహనంపై బయటకు వెళ్తూ.. ముందున్న వాహనాన్ని ఢీకొట్టి కింద పడిపోయాడు. తలకు గాయాలవడంతో కుటుంబీకులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం విశాఖ తరలించారు. వివరాలు సేకరిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

శిలాఫలకం ఆవిష్కరణ

బలిజిపేట: కొత్తగళావల్లిలో రూ.2కోట్లతో నిర్మించిన తారురోడ్డుకు శిలాఫలకాన్ని ఎమ్మెల్యే విజయచంద్ర ప్రారంభించారు. రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యేను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. తెదేపా అరకు పార్లమెంట్ ఉపాధ్యక్షుడు రామ్మోహనరావు, సీతారాం, రాజశేఖర్, అప్పలనాయుడు, జనార్దన్, శ్రీను పాల్గొన్నారు. **పార్వతీపురం పురపాలక:** మూడో వార్డులో డీజీ లక్ష్మీ సేవా కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. కమిషనర్ పావని, కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఆటల్లో మేటి.. చదువుల్లో సాటి

అథ్లెటిక్స్‌లో పతకాలు సొంతం చేసుకున్న విద్యార్థులు

గుమ్మలక్ష్మీపురం, భామిని, న్యూస్‌టుడే: చదువులోనే కాదు క్రీడల్లోనూ తమకు సాటిలేరని నిరూపిస్తున్నారు మన్యం గిరిజన విద్యార్థులు.. సరైన క్రీడా మైదానం లేకున్నా నిరంతరం సాధన చేస్తూ ప్రతిభ చూపుతున్నారు.

క్రికెట్ ఛాంపియన్‌గా..

గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థులు వివిధ పోటీల్లో పాల్గొని పతకాలు సొంతం చేసుకుంటున్నారు. గత నెలలో విజయనగరంలో నిర్వహించిన విశ్వవిద్యాలయం క్రికెట్ పోటీల్లో మొత్తం 73 జట్లు పాల్గొని ఛాంపియన్‌లుగా నిలిచారు. ఇటీవల విప్ జగదీశ్వరి, కలెక్టర్ ప్రభాకరరెడ్డి కళాశాలను సందర్శించి వీరిని అభినందించారు. ప్రస్తుతం విశాఖలో నిర్వహించనున్న జోనల్ స్థాయి పోటీలకు సాధన చేస్తున్నారు. ప్రిన్సిపల్ శ్రీవరం, వ్యాయామ అధ్యాపకుడు శ్రీకాంత్ ప్రోత్సహిస్తున్నారు.

రాష్ట్ర స్థాయిలో సత్తా..

కళాశాలకు చెందిన బిడ్డిక స్పందన ఇటీవల విశాఖలో డిసెంబర్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో 800 మీ., 4×400 మీటర్ల పరుగులో స్వర్ణ పతకాలు, 400 మీటర్ల హార్డిల్స్‌లో ద్వితీయ స్థానం సాధించింది. ★ పువ్వల నీలమ్మ 400×400 మీ. రిలేలో ప్రథమం, జావెలిన్‌త్రోలో తృతీయ స్థానంలో నిలిచి ప్రశంసలందుకుంది. ★ సీహెచ్ ప్రశాంతి 400×400 మీ.ల రిలేలో స్వర్ణం, 100 మీ.ల పరుగులో కాంస్యం దక్కించుకుంది. ★ పత్తిక అరుణ హైజంప్, 400×400 మీ.ల రిలేలో బంగారు పతకాలు సాధించింది. ★ పత్తిక రాము 400 మీ.ల హార్డిల్స్ ద్వితీయ స్థానంలో నిలిచాడు.

ఎస్సై అవుతా..

పి.హేమంత్ (ఇంటర్, ద్వితీయ) గుంటూరులో జరిగిన ఎస్‌జీఎఫ్‌ఐ రాష్ట్ర స్థాయి పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాల్లో అథ్లెటిక్స్ పోటీల్లో కాంస్య పతకాలు సాధించాడు. ఎస్సై ఉద్యోగమే లక్ష్యంగా సాధన చేస్తున్నట్లు చెప్పాడు. ● ఇదే పోటీల్లో పాల్గొన్న ఎ.సంతు (ఇంటర్, ద్వితీయ) వెయిట్ లిఫ్టింగ్‌లో కాంస్య పతకం సాధించాడు. సాఫ్ట్‌వేర్ ఉద్యోగమే లక్ష్యమని వివరించాడు.

పీఈటీగా చేయాలని

ఎస్.తిరుపతి (ఇంటర్, ద్వితీయ) 2025 అక్టోబర్‌లో బాపట్లలో జరిగిన సౌత్‌జోన్ జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో తృతీయ స్థానంలో నిలిచి కాంస్యం దక్కించుకున్నారు. గతంలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని బంగారు, రజత, కాంస్య పతకాలు సాధించాడు. పీఈటీగా చేరాలనే లక్ష్యం పెట్టుకున్నట్లు చెప్పాడు.

నూతన సాంకేతిక పద్ధతులు తెలుసుకోవాలి

జెండా ఊపి బస్సును ప్రారంభిస్తున్న పీవో స్వప్నిల్ జగన్నాథ్

సీతంపేట, న్యూస్‌టుడే: సాగులో కొత్త సాంకేతిక పద్ధతులను తెలుసుకోవాలని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. రైతు కిసాన్ మేళా కార్యక్రమంలో భాగంగా సీతంపేట ఐటీడీఏ పరిధిలోని వంద మంది గిరిజన రైతులను ఆమదాలవలస కేవీకేకు శుక్రవారం పంపించారు. బస్సును జెండా ఊపి ప్రారంభించారు. ఏపీవో జి.చిన్నబాబు, పీహెచ్‌వో ఎస్.వి.గణేష్, వెలుగు అసోసియేషన్ డైరెక్టర్ బి.సంజీవరావు పాల్గొన్నారు. ✦ ఐటీడీఏ కార్యాలయంలో పీవో ఆధ్వర్యంలో శుక్రవారం పీజీఆర్ఎస్ నిర్వహించారు. వివిధ ప్రాంతాలకు చెందిన గిరిజనులు వినతులు అందజేశారు. డిప్యూటీ డీఈవో పి.నారాయుడు, డిప్యూటీ డీఎంహెచ్‌వో కె.విజయపార్వతి, క్రీడా అధికారి ఎన్.జాకోబ్‌దయానందం, జీసీడీవో రాములమ్మ పాల్గొన్నారు.

అదనపు తరగతి గదులు ప్రారంభం

వీరఘట్టం, న్యూస్‌టుడే: వీరఘట్టం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొత్తగా నిర్మించిన అదనపు తరగతి భవనాలను జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి వై.నాగేశ్వరరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ కళాశాలలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించిన తరగతులు కూడా జరుగుతాయన్నారు. కమిషనర్ ఆదేశాల మేరకు ఎక్యుమిలేటెడ్ ఫీజు ఫండ్ నుంచి రూ.5లక్షలు మంజూరు చేసి నిర్మాణాలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో జీజేసీ ప్రిన్సిపల్ త్రినాథ్, జీడీసీ ప్రిన్సిపల్ సుధాకరరెడ్డి పాల్గొన్నారు.

(c) eenadu

ప్రతీ సమస్య పరిష్కారానికి కృషిచేస్తాం
ఎమ్మెల్యే శిరీషాదేవి

సమస్యలను తెలుసుకుంటున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

రాజవొమ్మంగి: ప్రతీ సమస్య పరిష్కారానికి తాము కృషి చేస్తామని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి అన్నారు. వట్టిగెడ్డ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ దరఖాస్తుదారులు ఎలాంటి ఇబ్బంది పడకూడదనే ఆయా మండల కేంద్రాల్లో ప్రజాదర్బార్‌ను ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్నాం. సింగంపల్లిలో మౌలిక సదుపాయాల సమస్యలపై గ్రామస్థులు తెలుపగా చరవాణిలో సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. పలు గ్రామాల ప్రజలు గృహనిర్మాణ బిల్లులు మంజూరు, బోరుపంపుల ఏర్పాటు తదితర పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభాని, అడ్డతీగల సొసైటీ చైర్మన్ బి.హరిబాబు, జనసేన రాజవొమ్మంగి మండలశాఖ అధ్యక్షుడు బి.త్రిమూర్తులు, రంపచోడవరం మండల తెదేపా అధ్యక్షుడు పి.అనంత మోహన్ పాల్గొన్నారు.

కళాత్మకం.. సంగీత నృత్యోత్సవం

గాయత్రీ నృత్య కళానికేతన్ నాట్యాచారిణి గాయత్రీ పట్నాయక్ సారథ్యంలో సంగీత నృత్యోత్సవం శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. రాజమహేంద్రవరం ఆనం కళాకేంద్రంలోని వేదికపై ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన నాట్య గురువులు తమ శిష్యులతో సంగీత, నృత్య ప్రదర్శనలు చేశారు.
- న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం సాంస్కృతికం

వసతిగృహంలో భోజనాన్ని పరిశీలిస్తున్న బీసీ సంక్షేమాధికారి కృష్ణారావు

మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి కృష్ణారావు ఆదేశించారు. శుక్రవారం ఆయన రంపచోడవరం బీసీ బాలికల వసతిగృహాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు పెడుతున్న ఆహారాన్ని, కూరగాయలను పరిశీలించారు. వసతిగృహంలో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి ఐవీఆర్ఎస్ యాప్ గురించి తల్లిదండ్రులకు చెప్పాలని సూచించారు. తాను కొయ్యూరు, రాజవొమ్మంగి వసతిగృహాలతో పాటు ఇక్కడ కూడా తనిఖీ చేశానని మెనూ సక్రమంగానే అమలు చేస్తున్నట్టు తెలిపారు. వసతిగృహ సంక్షేమాధికారి కలవల రాజేశ్వరి, సిబ్బంది తాటిపూడి రాజేశ్వరి, గన్నెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రి ఉత్సవాలకు పక్కా ఏర్పాట్లు
ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్


మాట్లాడుతున్న పీవో స్మరణ్‌రాజ్

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంప శివాలయం వద్ద ఈ నెల 15 నుంచి మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహించేందుకు చర్యలు చేపట్టామని రంపచోడవరం ఐటీడీఏ పీవో స్మరణ్‌రాజ్ తెలిపారు. ఈసందర్భంగా శుక్రవారం స్థానిక ఐటీడీఏ సమావేశమందిరంలో పీవో స్మరణ్‌రాజ్, డీఎస్పీ సాయిప్రశాంత్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పీవో మాట్లాడుతూ రంపలో జరిగే శివరాత్రి ఉత్సవాలకు ఏజెన్సీ ప్రాంతంతో పాటు మైదాన, పట్టణ ప్రాంతాలకు వేల సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని ఇందుకోసం పక్కా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఉత్సవాలలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆశాఖ అధికారులను ఆదేశించారు. భక్తులకు రంపచోడవరం పంచాయతీ కార్యాలయం నుంచి రంపకు ఆర్టీసీ బస్సు సర్వీసులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయ ఏవో సావిత్రి, డీఎంహెచ్‌వో సరిత, తహసీల్దార్ బాలాజీ, ఏపీఈపీడీసీఎల్ ఈఈ బి.వి రమణ, ఆర్‌అండ్‌బీ డీఈ భవాని, గోకవరం ఆర్టీసీ డిపో మేనేజర్ సుజరిత మార్గరేట్, రంప ఆలయ కమిటీ సభ్యులు పల్లాల వెంకటరమణారెడ్డి, విశ్వారెడ్డి, పండురెడ్డి, రాజేశ్వరి, శాంతిరాజు, సుందర్‌కుమార్, కర్నేంద్రబాబు పాల్గొన్నారు.

వాట్సాప్‌లో ఈ-చలానా

మీ కోసం

రంపచోడవరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ సేవలన్నీ వాట్సప్ గవర్నెన్స్‌లో ఒక్క క్లిక్‌తో చరవాణిలోనే పొందవచ్చు. తాజాగా పోలీసు సేవలు కూడా అందులో చేర్చారు. దీంతో మీ వాహనంపై ఉన్న ఈ-చలానాల వివరాలు తెలుసుకొని ఆన్‌లైన్‌లోనే చెల్లింపులు చేయవచ్చు. ఈ సేవలు పొందేందుకు 95523 00009 నెంబర్‌ను ఫోన్‌లో సేవ్ చేసుకోవాలి. 'హాయ్' అని మెసేజ్ చేస్తే మన మిత్ర వాట్సప్ గవర్నెన్స్ వస్తుంది. కింద భాగంలో ఉన్న సేవల్లో పోలీసు సేవలను ఎంచుకోవాలి. అందులో ఎఫ్ఐఆర్ స్థితి, ఈ-చలానా ఆప్షన్లు కనిపిస్తాయి. ఈ-చలానా ఎంచుకొని వాహనం నెంబరు నమోదు చేయాలి. వాహనం రిజిస్ట్రేషన్ నంబరుపై ఉన్న ఈ-చలానా మొత్తాన్ని ఆన్‌లైన్‌లో చెల్లించి రసీదు పొందవచ్చు. ఒక వేళ చలానాలు లేకపోతే.. నో చలానాస్ ఫౌండ్ అని వస్తుంది.

చెల్లింపులు ఇలా..

నిబంధనలు ఉల్లంఘించిన వాహన చోదకులపై రవాణాశాఖ చలానాలు విధిస్తోందని రంపచోడవరం మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్ తెలిపారు. వీటిని ప్రత్యేకంగా పరివాహన్ సేవ అనే వెబ్‌సైట్‌లో చూడవచ్చు. Parivahan.gov.in వెబ్‌సైట్‌లోకి వెళ్లి ఈ-చలానా పేమెంట్ ఆప్షన్‌ను క్లిక్ చేయండి. వాహనం నెంబరు నమోదు చేసి క్లిక్ చేస్తే ఈ-చలానాలు కనిపిస్తాయి. ఇక్కడ రవాణా శాఖ చలాన్లతో పాటు పోలీసుశాఖ నమోదు చేసిన చలానాలు కనిపిస్తాయి. అక్కడే పేమెంట్ ఆప్షన్ ఉంటుంది. దాన్ని క్లిక్ చేసి ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు.

నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణపు పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని డీఈ ఎస్.శివ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు, స్నానపు గదుల భవన సముదాయాల నిర్మాణ పనులను శుక్రవారం డీఈ పరిశీలించి గుత్తేదారుడికి పలు సూచనలు చేశారు. డీఈ శివ మాట్లాడుతూ రాజవొమ్మంగి గురుకుల పాఠశాలలో ఒక్కొక్కటి రూ.3 లక్షల చొప్పున రూ.48 లక్షల నిధులతో 16 యూనిట్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అడ్డతీగల గురుకుల పాఠశాలలో రూ.36 లక్షలతో 12 యూనిట్లు, కళాశాలలో రూ.90 లక్షలతో 30 యూనిట్లు నిర్మిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జేఈ సీతారాం, ప్రిన్సిపల్ సత్యవేణి పాల్గొన్నారు.

రాజవొమ్మంగి గురుకుల పాఠశాలలో నిర్మాణ పనులను పరిశీలిస్తున్న డీఈ

జలాశయం.. సస్యశ్యామలం
రబీ నాట్లకు పుష్కలంగా సాగునీరు

రంపచోడవరం, అడ్డతీగల, న్యూస్‌టుడే: వర్షాకాలంలో పడే ప్రతి నీటిబొట్టును ఒడిసిపట్టి భూగర్భంలోకి నింపి రైతులకు సాగునీటిని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం రంపచోడవరం మండలంలో భూపతిపాలెం, ముసురుమిల్లి, అడ్డతీగలలో మద్దిగెడ్డ జలాశయాలను నిర్మించారు. ఆయా జలాశయాల ద్వారా రైతులకు పుష్కలంగా సాగునీటిని అందిస్తున్నారు. దీంతో పాటు పంటలు సాగుకు సస్యశ్యామలం చేసేందుకు రైతులకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిలో భాగంగానే ఎన్టీఆర్ పేరుతో రైతు భరోసా కింద రైతులకు పెట్టుబడి కింద పరిహారాన్ని అందించి పంటల సాగుకు ప్రోత్సహిస్తుంది. దీంతో వర్షా కాలంలో వచ్చే ఖరీఫ్ సీజన్‌తో పాటు రబీ సీజన్‌లో రెండో పంట సాగును చేపట్టేందుకు రైతులు ఉత్సాహాన్ని చూపిస్తున్నారు.

భూపతిపాలెం జలాశయం

భూపతిపాలెం జలాశయంలో..

రంపచోడవరం మండలంలో రూ.187 కోట్లతో భూపతిపాలెం జలాశయాన్ని నిర్మించారు. రంపచోడవరం, గంగవరం మండలంలో 14,028 ఎకరాలకు సాగునీరందించాలనే లక్ష్యంతో నిర్మించిన ఈ జలాశయాన్ని 2012లో ప్రారంభించారు. ఈ జలాశయంలోకి మారేడుమిల్లి ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న సీతపల్లి వాగుతో పాటు భూసిగూడెం, చిలకమామిడి నుంచి వచ్చే కొండవాగు నీరు చేరుతోంది. ప్రతి ఏడాది జూన్‌లో ఖరీఫ్ సీజన్‌తో పాటు రబీ సీజన్‌లో జలాశయం నుంచి పంట కాలువకు నీటిని విడుదల చేస్తారు. అయితే రంపచోడవరం మండలం వరకే పంట కాలువ ద్వారా నీరు పారుతోంది. గంగవరం మండలంలో సాగునీరు సరఫరా కావడంలేదు. దీంతో ఈ ప్రాంతంలో రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

ముసురుమిల్లిలో..

మండలంలో 27వేల ఎకరాలకు సాగునీటిని అందించాలనే లక్ష్యంతో రూ.205 కోట్లతో ముసురుమిల్లి జలాశయాన్ని నిర్మించారు. రంపచోడవరం మండలంతో పాటు దేవీపట్నం, గోకవరం, కోరుకొండ మండలాలకు సాగునీరు అందుతోంది. పంట కాలువ పనులు పూర్తయ్యాయి. జలాశయ హెడ్‌వర్క్స్‌కు సంబంధించి ఒక గేటు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సీతపల్లి వాగుతో పాటు రంప కాలువ, ఐ.పోలవరంలో పాలకాలువ, గిన్నెపల్లి కాలువలోని జలాశయంలోకి చేరుతోంది.

మద్దిగెడ్డ జల భాండాగారంలో..

అడ్డతీగల మండలంలో 4వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటిని అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మద్దిగెడ్డ జలాశయాన్ని నిర్మించింది. ఎగువన ఉన్న మూడు కొండవాగుల ద్వారా వస్తున్న నీరు జలాశయంలోకి చేరుతోంది. దీంతో అడ్డతీగల, భీముడుపాకలు, పాపంపేట, బొడ్లంక, అచ్చయ్యపేట, గొండోలు, వెంకటనగరం, ఎల్లవరం, రాజవరం, తిమ్మాపురం గ్రామాలతో పాటు ఏలేశ్వరం మండలం మర్రివీడు గ్రామం వరకు సాగునీరు అందుతోంది. అయితే రబీలో చివరి గ్రామం వరకు సాగునీరందని పరిస్థితులు నెలకొన్నాయి.

బొజ్జిరెడ్డికి వినతిపత్రాన్ని అందిస్తున్న గిరిజనులు

ఆదివాసీలకు అన్యాయం జరిగితే సహించేది లేదు: బొజ్జిరెడ్డి

రంపచోడవరం, న్యూస్‌టుడే: రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ సోళ్ల బొజ్జిరెడ్డి శుక్రవారం విజయవాడ కమిషన్ కార్యాలయంలో సమస్యలపై వినతులను స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనులకు జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలపై ఆర్జీలు వచ్చాయని బొజ్జిరెడ్డి తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగ భద్రత లేకపోవడంతో సమస్యలు ఎదురవుతున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. వివిధ శాఖలలో అన్యాయంగా ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని ఆదివాసీలు మొరపెట్టుకోవడం జరిగిందన్నారు. గిరిజనుల హక్కులు, చట్టాలను కాపాడాల్సిన బాధ్యత కమిషన్‌పై ఉందన్నారు. అన్యాయాలను ఎట్టిపరిస్థితుల్లో సహించేదిలేదన్నారు.

భయపెట్టిన పులి.. బందీగా తరలి

రోజంతా ఉత్కంఠ

- పులి పాదముద్రలు రాయవరం మండలం కూర్మాపురం గ్రామ పొలాల్లో గుర్తింపు
- అక్కడే పాత ఇంట్లో ఉన్నట్లు గుర్తింపు, గాండ్రింపుతో స్థానికుల్లో భయాందోళన
- అటవీ శాఖ, నిపుణులు, పోలీసుల రాక. పులి పట్టివేతపై సమాలోచనలు.
- పాడుబడిన ఇంటి నుంచి బయటకు వచ్చి పొలాల మీదుగా పశువుల పాకలోకి చేరిక
- పాకలోంచి బయటకు వచ్చిన బెబ్బులి, మత్తు ఇంజక్షన్ ప్రయోగించిన నిపుణులు..
- చిక్కిన పులిని ప్రత్యేక వాహనంలో వైద్య పరీక్షలకు రాజమహేంద్రవరం తరలింపు

ఈనాడు, రాజమహేంద్రవరం; న్యూస్‌టుడే, రాయవరం, మండపేట గ్రామీణం, రాజానగరం: మహారాష్ట్రలోని తడోబా జాతీయ పార్కు నుంచి దారితప్పి జనారణ్యంలోకి వచ్చిన పెద్దపులి ఉభయ గోదావరి జిల్లాల్లో సంచరించి దాదాపు 17 రోజుల తర్వాత పట్టుబడింది. శుక్రవారం రాయవరం మండలం కూర్మాపురంలో రోజంతా భయాందోళన నెలకొల్పింది. జనావాసాల్లోనే గంటలకొద్దీ ఉన్న దీనిని ఎట్టకేలకు పుణె రెస్క్యూ బృందం, అటవీశాఖ అధికారుల బృందం శ్రమించి బంధించాయి.

కూర్మాపురంలోని పశువుల పాకకు ఇళ్ల మధ్య నుంచి వెళ్తున్న పెద్దపులి

కూర్మాపురంలో పులి చిక్కడంతో ఊపిరిపీల్చుకున్న ప్రజలు

జనవరి 20న ప్రవేశించి..

ఏలూరు జిల్లా కొయ్యలగూడెంలోకి జనవరి 20న ప్రవేశించిన పులి.. 31న పట్టిసీమ నుంచి గోదావరి దాటింది. సీతానగరం మండలం చినకొండేపూడిలో ఈ నెల 1న ప్రత్యక్షమైంది. అప్పటి నుంచి దొరికిన పశువులను చంపి తింటూ.. వివిధ ప్రాంతాల్లో సంచరించింది. 2న రాజమహేంద్రవరం గ్రామీణం తొర్రేడులో పశువులను వధించి.. గాడాల మీదుగా 3న రాత్రి దివాన్‌చెరువులోని ఎస్‌వీపీసీ ఫంక్షన్ హాలు వద్ద స్థానికులకు కనిపించింది. దీంతో పులి ఆకృతిపై ఓ నిర్ధారణకు వచ్చిన అధికారులు దాని వయసు మూడేళ్ల వయసు ఉంటుందని తేల్చారు. 4న శాటిలైట్ సిటీ పరిధి అక్కమ్మతల్లి కొండపైకి చేరింది. 5న భూపాలపట్నం, జి.యర్రంపాలెంలోని పామాయిల్, కొబ్బరి తోటల్లో సంచరించింది. ఆరోజు మధ్యాహ్నానికే పుణెలోని 'రెస్క్యూ' ఛారిటబుల్ ట్రస్ట్ నుంచి అయిదుగురు నిపుణులు చేరుకుని ఆపరేషన్ ప్రారంభించినా జాడ కనిపించలేదు. దీని కదలికపై అంచనా వేసి మండపేట నియోజకవర్గం కేశవరం పరిసర ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేశారు. రాయవరం మండలం కూర్మాపురంలో ఓ పాత భవనంలో పులి ప్రత్యక్షమైంది. ఆ తర్వాత పశువుల పాకలోకి ప్రవేశించి దౌడు తీయడంతో నిపుణులు పక్కా ప్రణాళికతో శుక్రవారం మత్తు ఇంజక్షన్ ప్రయోగించి పట్టుకున్నారు.

పులిని చూసేందుకు మేడపైకి చేరిన స్థానికులు

భీకర గాండ్రింపులతో..

నిత్యం ప్రశాంతంగా ఉండే పల్లెలో పులి భీకర గాండ్రింపులతో రాయవరం మండలం కూర్మాపురం వాసులు వణికిపోయారు. చివరికి ఆటంకాలన్నీ అధిగమించి సురక్షితంగా పులిని పట్టుకోగలిగారు.

వారం పాటు తూర్పుగోదావరి జిల్లాలో తిరిగిన పులి ఎనిమిది పశువులను హతమార్చింది. తొర్రేడులో రెండు ఆవులు, ఓ లేగదూడ.. రఘునాథపురంలో గేదె, భూపాలపట్నంలో ఆవు, జి.యర్రంపాలెంలో రెండు ఆవులు, లేగదూడను చంపేసింది. కూర్మాపురంలో పశువుల పాకలోనే 5 గంటలుండడంతో అందులో ఉన్న 2 గేదెల పరిస్థితిపై ఆందోళన నెలకొంది. కాని పులి ఏ పశువులకు హాని చేయలేదు.

నత్తనడకన ఏకీకృత సర్వే
ఆఫ్‌లైన్ అవకాశం ఇస్తేనే పూర్తయ్యే పరిస్థితి

చింతూరులో సర్వే చేస్తున్న సిబ్బంది

చింతూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని కుటుంబాల స్థితిగతులు తెలుసుకుని వాటి ఆధారంగా ప్రభుత్వం చేపట్టాల్సిన పథకాలు అమలు చేసేందుకు వీలుగా చేపట్టిన ఏకీకృత సర్వేలు సాఫీగా సాగడం లేదు. ప్రధానంగా పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతం కావడంతో అన్ని గ్రామాల్లో చరవాణి సిగ్నల్స్ లేకపోవడంతో సిబ్బంది ఈ సర్వేను సకాలంలో చేయలేకపోతున్నారు. వాస్తవంగా అయితే ఈ నెల 10లోగా ఈ సర్వే పూర్తి చేయాల్సి ఉంది. కాగా మన్యానికి ఆఫ్‌లైన్ సర్వే అవకాశం ఇస్తేనే పూర్తి చేసేందుకు అవకాశం ఉందంటూ సిబ్బంది అధికారులకు విన్నవించినట్లు తెలుస్తుంది. వాస్తవంగా గత నెల 12 లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం చెప్పింది. కానీ కొన్నిచోట్ల సర్వే పూర్తి స్థాయిలో జరగకపోవడంతో ఈ నెల 10 వరకు గడువు పెంచారు. అయినా సర్వే పూర్తయ్యే పరిస్థితి కనపడటం లేదు.

పోలవరం జిల్లాలో ప్రస్తుత సర్వే తీరు

- పంచాయతీలు: 139
- సర్వే చేయాల్సిన కుటుంబాలు: 121716
- ఇప్పటివరకు చేసినవి: 30300
- రంపచోడవరం డివిజన్‌లో సర్వే జరిగిన శాతం: 24.68
- చింతూరు డివిజన్‌లో సర్వే జరిగిన శాతం: 25.24

సర్వే ఎందుకంటే..

ప్రభుత్వం సర్వేలోని కుటుంబ పరిస్థితుల ఆధారంగా స్మార్ట్ ఫ్యామిలీ కార్డు జారీ చేస్తుంది. దీని ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు డిజిటలైజ్ చేసేలా కార్డును తయారు చేసి అందించనున్నారు. ఈ సర్వే ద్వారా అనర్హులను గుర్తించే అవకాశం ఏర్పడుతుంది. ★ కుటుంబ సభ్యుల సంఖ్య, విద్య, ఉపాధి, కులం, మతం, ఆస్తులు, ప్రస్తుతం పొందుతున్న పథకాలపై సర్వే చేపట్టారు. ★ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి ఆధార్ ఈ-కేవైసీతో కూడిన కుటుంబ సమాచారాన్ని సేకరిస్తున్నారు.

వరదలకు ముందే నిర్వాసితులకు కాలనీలు

చింతూరు, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు చింతూరు డివిజన్‌లోని గిరిజనేతర నిర్వాసితులకు రానున్న వరదలకు ముందే కాలనీల నిర్మాణాలను పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు ప్రారంభించినట్లు ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్ పేర్కొన్నారు. ఏలూరు జిల్లా తాడ్వాయిలో గిరిజనేతరుల కోసం చేపట్టిన గృహ నిర్మాణాలను శుక్రవారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చింతూరు డివిజన్‌లోని ఫేజ్ 1ఏకు సంబంధించిన గిరిజనేతరుల నిర్వాసితులకు తాడ్వాయిలో కాలనీల నిర్మాణాలను ప్రారంభించినట్లు వివరించారు. వీలైనంత త్వరగా పునరావాసం పనులు పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే వివిధ దశల్లో కాలనీల నిర్మాణాలు ఉన్నాయని, కాలనీల్లో అంతర్గత రహదారులు, తాగునీటి సరఫరా, విద్యుత్తు, మురుగు కాలువలు, పారిశుద్ధ్యంతో పాటు మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఫేజ్ 1బికి సంబంధించిన పునరావాస పనులను త్వరలో చేపడతామని వెల్లడించారు. నిర్వాసితులకు కేటాయించిన భూములను అభివృద్ధి చేసి ప్లాట్లుగా మార్చేందుకు చర్యలు చేపడతామన్నారు. వారికి అనుకూలమైన విధంగా నిర్మాణాలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.

మ్యాప్‌ను పరిశీలిస్తున్న పోలవరం ప్రాజెక్టు అడ్మినిస్ట్రేటర్ అభిషేక్

గండిపోశమ్మ దర్శనానికి ముమ్మర ఏర్పాట్లు

దేవీపట్నం: గోదావరిలో నీటిమట్టం తగ్గడంతో గండిపోశమ్మ అమ్మవారి ఆలయ దర్శనాలకు ఆలయాధికారులు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. వేసవి రానున్న క్రమంలో నాలుగు నెలల పాటు అమ్మవారి ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు రానున్నారు. భక్తుల రద్దీ క్రమంలో గోదావరి నది వైపునకు వెళ్లకుండా అమ్మవారి ఆలయ సమీపంలో కంచెలను ఏర్పాటు చేస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి జి.వి.లక్ష్మీకుమార్ పేర్కొన్నారు. దర్శనాలకు ముందుగానే జిల్లా దేవాదాయశాఖ అధికారులు అమ్మవారి ఆలయాన్ని పరిశీలించనున్నారు. వారి పర్యటన అనంతరం వచ్చే వారంలో అమ్మవారి దర్శనాలకు అనుమతులు ఇవ్వనున్నట్లు ఈవో తెలిపారు.

Dr.PAUL RAJ ENGINEERING COLLEGE
(Affiliated to JNTUK, Kakinada & Approved by AICTE, New Delhi)
Laxmidevipeta(V), Yetapaka(post&Mdl.), Polavaram (Dist), AP
Phone: 8297122250, 9494180808, Email: principal@dprec.ac.in

RECRUITMENT NOTIFICATION

Applications are invited from the eligible Candidates for the Posts of **Professors, Associate Professors & Assistant Professors** in the Departments of CSE, AI&ML, ECE, EEE, ME, CIVIL and S&H (Physics, Chemistry, Maths, English & MEFA) for B.Tech and M.Tech Courses.

Qualifications: As per AICTE Regulations, **Salary:** As per norms

Non Teaching Staff: Lab Programmers, Lab Technician, System Administrator, Hardware Technician, Librarian, Training & Placement Officer.

Filled-in applications along with copies of certificates in support of academic qualifications, experience and other relevant documents should be sent through **Email: principal@dprec.ac.in on or before 15-02-2026.**

Date:7-2-2026 Sd/- V.Varalakshmi, Chairman

నిరక్షరాస్యత నిర్మూలనే లక్ష్యం
అక్షర ఆంధ్రాకు శ్రీకారం

చింతూరు, న్యూస్‌టుడే: గ్రామాల్లో వయోజన విద్యను ప్రోత్సాహించి ప్రతి వయోజనుడిని అక్షరాస్యుడిగా మార్చేందుకు అధికారులు వడివడిగా అడుగులు వేస్తున్నారు. రాష్ట్రంలో వంద శాతం అక్షరాస్యతను సాధించే విధంగా విద్యావంతులను తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం 'అక్షర ఆంధ్రా' కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఈమేరకు పోలవరం జిల్లాలో నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చేందుకు కావాల్సిన వాలంటీర్ల ఎంపికను అధికారులు చేపడుతున్నారు. మండల సమాఖ్య, ఉపాధి కూలీల్లో నిరక్ష్యరాస్యులను గుర్తించి ప్రతి 10 మందికి ఒక వాలంటీర్‌ను ఏర్పాటు చేసేందుకు సిద్ధమవుతున్నారు. వచ్చే నెల 8న అంతర్జాతీయ అక్షరాస్యతా దినోత్సవం సందర్భంగా లాంఛనంగా ఈకార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. దీని కోసం మండల పరిషత్తు అధికారులు నిరక్ష్యరాస్యులను గుర్తించే పనిలో పడ్డారు.

వాలంటీర్ల ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సిబ్బంది

జిల్లాలో వివరాలు..

పంచాయతీలు	: 139
అవసరమైన వాలంటీర్లు	: 4150
ఇప్పటివరకు గుర్తించినవాళ్లు	: 2424
నిరక్షరాస్యుల సంఖ్య	: 41500
ఆన్‌లైన్‌లో నమోదైన వారు	: 11605

ఏం నేర్పుతారంటే..

గ్రామాల్లో చదువురాని వారిని గుర్తించి వంద గంటల పాటు వయోజనవిద్యలో నిర్దేశించిన అంశాలపై శిక్షణ ఇస్తారు. అంతేకాకుండా మహిళా సమాఖ్య యానిమేటర్లతో సాయంత్రం వేళ వయోజనులకు ప్రాథమిక అక్షరాస్యత, డిజిటల్ విద్య, ఆర్థిక విద్య, జీవన నైపుణ్యాలపై తరగతులు నిర్వహిస్తారు. అక్షరాలను గుర్తించడం, రాయడం, చదవడం నేర్పిస్తారు. దీని కోసం రోజు ఒక గంటసేపు అక్షరాలు రాయడం, పదాలు పలకడం వంటివి నేర్పుతారు. ఆ తరువాత నాలుగో వారంలో పరీక్షలు నిర్వహించి ధ్రువ పత్రాలను అందజేస్తారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97607
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80082 34669

(c) eenadu

అగ్నికుల క్షత్రియ కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అగ్నికుల క్షత్రియ కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అగ్నికుల క్షత్రియ కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. **రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, శ్యామల థియేటర్ ఎదురు)** ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

● మరిన్ని వివరాలకు **8008621414 & 9154918858** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

మల్లన్న తలపాగాకు గ్రామోత్సవం

అప్పనపల్లిలో మల్లన్న తలపాగాను ఊరేగిస్తున్న భక్తులు

శివరాత్రి పర్వదినంలో శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆలయ శిఖరాన్ని అలంకరించేందుకు మామిడికుదురు మండలం మొగలికుదురులో కారుపర్తి గణపతి 200 మీటర్ల మేర నేసిన నూలు తలపాగాతో అప్పనపల్లిలో శుక్రవారం గ్రామోత్సవం నిర్వహించారు. అనేకమంది భక్తిపూర్వకంగా దర్శించుకున్నారు. దీనిని శ్రీశైలం దేవస్థానానికి సమర్పిస్తామని గణపతి తెలిపారు. స్థానికులు పిచ్చుక పోలిశెట్టి, నుదురుమాటి సత్యమాణిక్యం తదితరులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, మామిడికుదురు

బడ్జెట్‌పై ప్రధానితో మాట్లాడాలనుకుంటున్నారా..?

ప్రచార పత్రం

ఆలమూరు, న్యూస్‌టుడే: కేంద్ర బడ్జెట్ అంటే దేశ పరిపాలనకు సంబంధించినది. ఉద్యోగులకు జీతాలు, సంక్షేమం, అభివృద్ధి కోసం కేటాయింపులు, చెల్లించాల్సిన అప్పులు.. వగైరా అన్నీ బడ్జెట్ పరిధిలో ఉంటాయి. భావి భారత పౌరులైన యువతకు బడ్జెట్‌పై అవగాహన కల్పించేందుకు కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. బడ్జెట్ క్వెస్ట్-2026 పేరిట యువత నుంచి ఆలోచనలు ఆహ్వానిస్తోంది. విజేతలకు ప్రధానమంత్రి నరేంద్రమోదీతో వర్చువల్‌గా మాట్లాడే అవకాశాన్ని కల్పిస్తోంది.

వేదిక: mybharat.gov.in వెబ్‌సైట్‌లో యువత పేర్లు నమోదు చేసుకుని పోటీల్లో పాల్గొనాలి. **అర్హత:** 15-29 ఏళ్లలోపు **సమయం:** ఈ నెల 17వ తేదీ వరకు.. **ప్రక్రియ ఇలా:** బడ్జెట్ నిబంధనలపై అవగాహనను అంచనా వేసేందుకు ఆన్‌లైన్‌లో క్విజ్ పోటీలుంటాయి. 15 నిమిషాల్లో 30 ప్రశ్నలకు సమాధానాలివ్వాలి. క్విజ్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వారికి రాష్ట్ర స్థాయిలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తారు. విజేతలకు ప్రధానితో వర్చువల్‌గా మాట్లాడే అవకాశం కల్పిస్తారు.

చింతలూరులో వేంకటేశ్వరస్వామి

నేటి నుంచి చింతలూరు వెంకన్న బ్రహ్మోత్సవాలు

ఆలమూరు, న్యూస్‌టుడే: గోదావరి జిల్లాల్లో ఏకైక ఉత్తరముఖ వేంకటేశ్వరస్వామి ఆలయంగా ప్రసిద్ధి చెందిన చింతలూరు వేంకటేశ్వరస్వామి వారి తృతీయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి నిర్వహించనున్నారు. గత ఏడాది బ్రహ్మోత్సవాలకు 60 వేలమందికి పైగా భక్తులు తరలివచ్చారని ఈసారి అంతకుమించి వస్తారని భావిస్తున్నామని ... తెలిపారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామన్నారు. ● 7న తెల్లవారుజామున ... కార్యక్రమాలు మొదలవుతాయి. ... ● 9న వసంతోత్సవం, గంధోత్సవం, వేంకటేశ్వర వ్రతం, గజవాహన సేవ, అయనోత్సవం, డోలోత్సవం, ఆయుష్‌హోమం. ● 10న అధ్యయనోత్సవం, చూర్ణోత్సవం, మాఘమాస వ్రతం, హనుమద్‌వాహనం. ● 11న శ్రద్ధోత్సవం, చక్రస్నానం, పూర్ణాహుతి, కల్పవృక్ష వాహన సేవ, శ్రీవారి దివ్య కల్యాణోత్సవం, పుష్పయాగం, మహదాశీర్వచనం.

అంతర్వేది ఆలయదర్శిని

అంతర్వేది, న్యూస్‌టుడే: ● అంతర్వేది లక్ష్మీనరసింహస్వామివారి ఆలయాన్ని తెల్లవారుజామున 4.45 గంటలకు తెరిచి సుప్రభాత సేవ చేస్తారు. ● 6కు పంచామృతాలతో స్వామివారి మూలవిరాట్‌కు అభిషేకం, 7కు స్వామివారికి అలంకారోత్సవం, భక్తులకు దర్శనం, 10కి నిత్య సుదర్శన నారసింహ హోమం. ● మధ్యాహ్నం 1 గంటకు ఆలయాన్ని మూసివేసి సాయంత్రం 3 గంటలకు తెరుస్తారు. ● రాత్రి 7.30 గంటలకు స్వామివారి పవళింపు సేవ అనంతరం ఆలయాన్ని మూసివేస్తారు. ● ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2.30 గంటల వరకు అన్నప్రసాదం పంపిణీ ఉంటుంది.

అవగాహన కల్పిస్తున్న డీఈవో నాగేశ్వరరావు

శతశాతం ఉత్తీర్ణతకు 'ప్రేరణ'

● 4,500 మంది విద్యార్థులకు ప్రయోజనం

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్ష ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత లక్ష్యంగా జిల్లా విద్యాశాఖ, జిల్లా పరీక్షల విభాగం (డీసీఈబీ) సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'ప్రేరణ' కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. పదో తరగతిలో 'డి' గ్రేడు విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా సబ్జెక్టు నిపుణులతో ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించి అందజేశారు. వాటిని సాధన చేసేలా మూడు రోజులు శిక్షణ ఇచ్చినట్లు జిల్లా విద్యాశాఖాధికారి పి.నాగేశ్వరరావు, డీసీఈబీ కార్యదర్శి బి.హనుమంతరావు తెలిపారు. జిల్లాలో 4,500 మంది విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకున్నారన్నారు. ప్రతి మండలంలో నిర్వహించామన్నారు. తద్వారా శత శాతం ఉత్తీర్ణత సాధించే అవకాశం ఉందన్నారు. సబ్జెక్టు నిపుణులు ప్రభావతి (తెలుగు), మహేశ్వరి (హిందీ), ఆర్ వెంకటేశ్వరరావు, సురేఖ రాణి (ఆంగ్లం), టీవీ సూర్యనారాయణమూర్తి (గణితం), జీవీఎస్ సుబ్రహ్మణ్యం (భౌతిక, రసాయన శాస్త్రం), మేక రామలక్ష్మి (బయోలజీ), కేఎస్‌వీ కృష్ణారెడ్డి (సోషల్) ప్రత్యేక స్టడీ మెటీరియల్‌ను రూపొందించారు. ఉప విద్యాశాఖాధికారులు పి.రామలక్ష్మణమూర్తి, కె.వెంకటేశ్వరరావు, గుబ్బల సూర్యప్రకాశం పర్యవేక్షణలో విజయవంతం చేశారని హనుమంతరావు తెలిపారు.

ఆలయ అభివృద్ధికి పాలకమండలి చేయూతనివ్వాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఈవో ఎన్ఎస్ చక్రధరరావు

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి పాలకమండలి సభ్యులు తమవంతు సహకారం అందించాలని దేవాదాయ డిప్యూటీ కమిషనర్(ఈవో) నల్లం సూర్యచక్రధరరావు కోరారు. శుక్రవారం దేవస్థానం పరిపాలన భవనంలో ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అధ్యక్షతన పాలకమండలి సర్వసభ్య సమావేశం జరిగింది. దర్శనాల సమయంలో, టోల్ గేట్ల వద్ద సభ్యులను గౌరవించకుండా విస్మరిస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నా అధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతి శనివారం ప్రాంగణ వద్ద ఉండే సిబ్బందిని మార్పు చేస్తూ ఉండాలని డిమాండ్ చేశారు. వేదాశీర్వచనం (1,116) టిక్కెట్టు తీసుకున్నవారికి అంతరాలయ దర్శనం కల్పించడం లేదని, తదితర సమస్యలను ప్రస్తావించారు. 1,116 టిక్కెట్ తీసుకున్నవారికి అంతరాలయం దర్శనం కల్పించాలని, రూ. 200 టిక్కెట్ తీసుకున్న ప్రతి భక్తునికి ఒక లడ్డూ ఉచితంగా ఇవ్వాలని, రూ.10 వేలు విరాళం అందించిన దాతకు స్వామివారి చిత్రపటం అందించాలని, వచ్చేనెల 28 నుంచి 7 రోజులపాటు కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించాలని.. పలు తీర్మానాలను ఆమోదించారు. ఛైర్మన్ వెంకటరాజు మాట్లాడుతూ సభ్యులు పేర్కొన్న సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈవో మాట్లాడుతూ నిబంధనల ప్రకారం సభ్యులు మాత్రమే సమావేశాల్లో పాల్గొనాలని తెలిపారు.

8న 'శ్రీ షిర్డిసాయి స్కాలర్ షిప్ టెస్ట్'

టి.నగర్, న్యూస్‌టుడే: శ్రీషిర్డిసాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈనెల 8న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్ టి. శ్రీవిద్య శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు రాజమహేంద్రవరం ఆల్ బ్రాంచ్ కాలనీలోని శ్రీ షిర్డిసాయి విద్యానికేతన్ స్కూల్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. ఐదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులు హాజరు కావాలని తెలిపారు. పరీక్షకు హాజరు కావాలనుకునే వారు శనివారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ స్కాలర్ షిప్‌లు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యా సంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ కోరారు. వివరాలకు 829 732 1119 నంబరును సంప్రదించాలన్నారు.

పరీక్షల్లో విరామం.. ఒత్తిడి దూరం

● చదువుపై దృష్టిపెడితే సత్ఫలితాలు

న్యూస్‌టుడే – కొత్తపేట

పదో తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు మార్చి 16 నుంచి ఏప్రిల్ 1 వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది ప్రతి పరీక్షకు మధ్య ఒక రోజు విరామం రావడం విద్యార్థులకు ప్రయోజనకరం కానుంది. మొదటి భాష, రెండో భాష, ఆంగ్లం, గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సామాజిక శాస్త్రం వంటి ప్రధాన సబ్జెక్టులన్నింటికీ మధ్యలో తగిన విరామం ఉండేలా షెడ్యూల్ రూపొందించారు. దీనివలన విద్యార్థులు ప్రతి పరీక్ష పూర్తయ్యాక తదుపరి సబ్జెక్టుపై దృష్టి సారించేందుకు సమయం లభిస్తుందని ఉపాధ్యాయులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా గణితం, సైన్స్ వంటి సబ్జెక్టులను పునశ్చరణ చేసుకునేందుకు ఈ విరామం ఎంతో ఉపయోగపడుతుందని అంటున్నారు.

జిల్లాలో పాఠశాలల వివరాలు..	
ప్రభుత్వ	1,563
ప్రైవేటు	472
విద్యార్థులు	19,296

ఒత్తిడికి దూరం.. ఏకాగ్రతకు అవకాశం

పదో తరగతి వార్షిక పరీక్షల సమయంలో మధ్యలో సెలవులు రావడం వల్ల విద్యార్థులపై మానసిక ఒత్తిడి, అలసట కొంతమేర తగ్గుతుంది. పూర్తిగా పుస్తకాలకే పరిమితం కాకుండా తగిన విశ్రాంతి తీసుకోవడం అవసరం. సరిపడా నిద్ర, భోజనం, కొద్దిపాటి వ్యాయామం మానసిక ప్రశాంతతను అందించి ఏకాగ్రతను పెంపొందిస్తాయని నిపుణులు చెబుతున్నారు.

సరైన ప్రణాళికతోనే విజయపథం

పరీక్షల మధ్య సెలవులు కేవలం విరామం మాత్రమే కాకుండా విద్యార్థులను విజయపథంలో నడిపించడంలో కీలకంగా మారుతున్నాయి. చదువు, విశ్రాంతి మధ్య సమతుల్యత పాటిస్తూ సెలవు రోజుల్లో సరైన ప్రణాళికతో ముఖ్యమైన పాఠ్యాంశాల పునఃసమీక్ష, నమూనా ప్రశ్నల అభ్యాసం చేస్తూ సరైన రీతిలో వినియోగించుకోవడం ద్వారా ఆత్మవిశ్వాసం మరింత పెరిగి ఫలితాలు మెరుగ్గా వస్తాయని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు. పిల్లలపై తల్లిదండ్రులు అధిక ఒత్తిడి పెట్టకుండా వారి చదువుకు, ప్రణాళికకు అనుగుణంగా సహకరించాలి. అవసరమైన వసతులు కల్పిస్తూ సహకారం అందిస్తే వారు మంచి ఫలితాలు సాధిస్తారని విద్యాశాఖ అధికారులు చెబుతున్నారు.

కొత్తపేటలో విద్యార్థులకు బోధన

మంచి ఫలితాలు సాధించాలి..

విద్యార్థులందరూ పరీక్షల మధ్య సెలవులను సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధిస్తారని ఆశిస్తున్నాం. పాఠశాలలో 100 రోజుల శిక్షణ ప్రణాళికను పక్కాగా అమలు చేశాం. ఈ విద్యా సంవత్సరం మంచి ఉత్తీర్ణత ఫలితాలు సాధించి రాష్ట్రంలో ప్రథమస్థానంలో నిలుస్తాం. – నాగేశ్వరరావు, జిల్లా విద్యాశాఖాధికారి

సమస్యలుంటే పురమిత్ర యాప్‌లో ఫిర్యాదు

అమలాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణవాసులకు ఏమైనా సమస్యలుంటే పురమిత్ర యాప్ ద్వారా తెలియజేయాలని, వాటిని పరిష్కరించేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని మున్సిపల్ ఆర్జేడీ సీహెచ్ నాగనరసింహారావు శుక్రవారం తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయంలో అమలాపురం, రామచంద్రపురం, మండపేట, కొవ్వూరు, నిడదవోలు, ముమ్మిడివరం మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘాలు, నగర పంచాయతీలకు సంబంధించిన పన్నుల వసూళ్లు, ట్రేడ్ లైసెన్సు వసూళ్ల వివరాలు తెలుసుకున్నారు. మార్చి నెలాఖరుకు పూర్తిగా వసూలు అయ్యేలా చూడాలని సూచించారు. ప్రజలకు పౌరసేవలు, పురమిత్ర యాప్ ద్వారా అందుతున్న సేవల పురోగతిపై తెలియజేయాలన్నారు. ఎల్ఆర్ఎస్, బీపీఎస్ సేవల వివరాలు తెలుసుకున్నారు. ట్రాఫిక్ సిగ్నల్స్, అన్న క్యాంటీన్ల నిర్వహణ, ఈ-ఆఫీసు తదితర అంశాలపై సమీక్షించారు.

దేవాలయాల నిర్మాణానికి విరాళాల వెల్లువ

విరాళం అందజేస్తున్న సాగిరాజు గోపిరాజు

ఆత్రేయపురం: ఆత్రేయపురంలోని బాలాత్రిపురసుందరీ సమేత రాజరాజేశ్వర స్వామి, రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయాల పునర్నిర్మాణానికి గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రులు వేగేశ్న రామకృష్ణంరాజు గోపిలీల రూ.20 లక్షలు, ముదునూరి వెంకటరాజు రామభద్రిరాజు సోదరులు, పాతపాటి సోదరులు రూ.10 లక్షలు చొప్పున, గొట్టుముక్కల వైభవ్, రేణుక రూ.9 లక్షల విరాళాలను శుక్రవారం అందజేశారు. కూసంపూడి కిరణ్‌వర్మ, సిందూరి, సినీ డైరెక్టర్ వేగేశ్న అజయ్‌భూపతి, సాగిరాజు గోపి దంపతులు, మంతెన ఆనందరాజు, చిలువూరి లక్ష్మీపతిరాజు, ముదునూరి రామకృష్ణంరాజు రూ.5 లక్షలు చొప్పున, ఎమ్మార్కే రూ.1.23 లక్షలు, ముదునూరి వెంకటరాజు రూ. లక్ష చొప్పున విరాళాలు ఇచ్చారు. ఈ మొత్తాలను ఆలయాల నిర్మాణ ప్రోత్సాహకర్త, వాడపల్లి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజుకు అందజేశారు. దేవస్థానం ఛైర్మన్లు వేగేశ్న ప్రసాదరాజు, పులవర్తి కాశీవిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం

▲ ఉత్సాహంగా 'ఈనాడు' ప్రతిభా పాటవ పోటీలు

ప్రాంతీయ స్థాయి చిత్రలేఖనం పోటీలో పాల్గొన్న విద్యార్థులు

విజేతలతో పేరి లక్ష్మీనరసింహం, కరాటం మనోహర్, ప్రవీణ్, కృష్ణకామేశ్వర్

అమలాపురం పట్టణం: బాల్యదశలోనే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని వాటిని సాధించేందుకు పట్టుదలతో విద్యార్థులు ప్రయత్నించాలని సాహితీవేత్తలు పేరి లక్ష్మీనరసింహం, సేవారత్న కరాటం ప్రవీణ్ పేర్కొన్నారు. భూపయ్యఅగ్రహారం శ్రీవేంకటేశ్వర డిగ్రీ కళాశాలలో 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రాంతీయస్థాయి ప్రతిభాపాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. ప్రిన్సిపల్ కె. మనోహర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వీరు పాల్గొన్నారు. లక్ష్మీనరసింహం, ప్రవీణ్ పాల్గొన్నారు. రచయిత పుత్సా కృష్ణకామేశ్వర్ మాట్లాడారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో వ్యాసరచన, క్విజ్, ఉపన్యాసం, చిత్రలేఖనం పోటీలు విద్యార్థుల్లో నైపుణ్యం పెంపొందిస్తాయన్నారు. ఇక్కడ గెలుపొందిన వారు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారు. న్యాయనిర్ణేతలుగా అధ్యాపకులు యాలంగి వరప్రసాద్, చోడే జాన్‌పాల్, కె.వెంకటేష్ పాల్గొన్నారు. విజేతలకు 'ఈనాడు' సమకూర్చిన బహుమతులు, ప్రశంసాపత్రాలను కళాశాల కార్యదర్శి కేవీఆర్ నరసింహారావు, శిష్టా శ్రీహరి, మనోహర్, కృష్ణకామేశ్వర్, లక్ష్మీనరసింహం, ప్రవీణ్ అందజేశారు.

విజేతలు వీరే..: మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలు. ● **వ్యాసరచన:** ఎస్.జె.ఆర్ షణ్ముఖీ (9వ తరగతి, శ్రీరామ పబ్లిక్ స్కూల్), బీజీవీ సూర్య (9వ తరగతి, శ్రీవాగ్దేవి స్కూల్), ఈతకోట సంజేయ్ (9వ తరగతి, దివ్య తేజనికేతన్) ● **చిత్రలేఖనం:** ఎ. సిరి రమ్యమణి (8వ తరగతి, శ్రీరామ పబ్లిక్ స్కూల్), పి.పూర్వసత్య దేవి (9వ తరగతి, శ్రీరామ పబ్లిక్ స్కూల్), ఎస్ఎస్ మహాలక్ష్మి (10వ తరగతి, నాద్ స్కూల్) ● **ఉపన్యాసం:** ఆర్.అశ్విన్ (8వ తరగతి, శ్రీవాగ్దేవి), సీహెచ్ హాసిని (8వ తరగతి, ఢిల్లీ పబ్లిక్ స్కూల్), జి.గిరివాణి (9వ తరగతి, భాష్యం) ● **క్విజ్:** ఎ.జయ ప్రకాష్ (10వ తరగతి, తులిప్స్), జీబీఎస్.ఈశ్వర్ (9వ తరగతి, నాద్ విద్యానికేతన్), టి.సౌజన్య (9వ తరగతి, శ్రీవాగ్దేవి స్కూల్).

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి)		19,000
పాతకాయ	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి): పాత (ముక్కుడు) కాయ		20,000-22,000
కొత్త (పచ్చి) కాయ		19,000-20,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లలో

ఫారంరేటు	133-00
రిటైల్ లైవ్	160-00
డ్రెస్డ్	232-00
స్కిన్‌లెస్	264-00

'ఎస్సీ, ఎస్టీలకు అండగా ఉండాలి'

అమలాపురం పట్టణం: ఎస్సీ, ఎస్టీలకు ఎక్కడైనా అన్యాయం జరిగితే వారికి అండగా నిలవడమే జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ ప్రధాన ఉద్దేశమని ఆర్డీవో మాధవి తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో డివిజన్ స్థాయి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ కమిటీ నాయకులు, అధికారులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. అట్రాసిటీ కేసులు, పౌరహక్కుల ఉల్లంఘన బాధితులకు పరిహారం దర్యాప్తులో పురోగతి వంటి అంశాలపై సమీక్షించారు. ఆమె మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించాలని సూచించారు. సామాజిక సమానత్వం, చట్టాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు.

పోలీసుల సంక్షేమానికి ప్రాధాన్యం: ఎస్పీ

అమలాపురం పట్టణం: విధి నిర్వహణలో ఒత్తిడిని అధిగమించేలా పోలీసు అధికారులకు, సిబ్బంది సంక్షేమానికి పెద్దపీట వేస్తామని ఎస్పీ రాహుల్‌మీనా తెలిపారు. అమలాపురం ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ గ్రీవెన్స్ సెల్ నిర్వహించారు. అందులో ఎస్పీ పాల్గొని జిల్లా నుంచి వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందికి సంబంధించిన వ్యక్తిగత, వృత్తి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

న్యాయసేవలకు ఈ-కోర్ట్

పెద్దాపురం, న్యూస్‌టుడే: అర్హులు సత్వరం న్యాయం పొందేందుకు, న్యాయసేవలను అందరికీ అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ-కోర్ట్ యాప్‌నకు రూపకల్పన చేసింది. జిల్లా న్యాయస్థానాల్లో ఏర్పాటు చేసిన ఈ-కోర్ట్‌లో అందించే సేవలన్నీ చరవాణిలో యాప్ ద్వారా పొందవచ్చు. కక్షిదారులు కేసు వివరాలతోపాటు వాయిదాలు, కోర్టు సెలవులు వంటి వివరాలను ఇందులో తెలుసుకోవచ్చు. ఇంతవరకు న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి మాత్రమే లభ్యమయ్యే సమాచారమంతా ఇక అందరికీ ఇందులో లభిస్తుంది.

ఇలా పొందండి..

గూగుల్ ప్లే స్టోర్‌లో 'ఈ కోర్ట్స్ సర్వీసెస్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేసుకోవాలి. దీని ద్వారా జిల్లా న్యాయసేవాధికార సంస్థ సేవలు కూడా పొందవచ్చు. సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయసేవల కమిటీల నుంచి ఉచిత న్యాయ సేవలు అందుకోవచ్చు. కేసులకు సంబంధించి కావాల్సిన సాఫ్ట్ కాపీలనూ యాప్ ద్వారా పొందవచ్చు.

ఉపయోగాలివీ..

● సీఎన్ఆర్, ఎఫ్ఐఆర్ సంఖ్యల ఆధారంగా కేసుల వివరాలు తెలుస్తాయి. ● ఏ న్యాయస్థానంలో ఏ న్యాయమూర్తి ఏ కేసులు విచారిస్తున్నారనేది 30 రోజుల వివరాలు కాజ్ లిస్ట్‌లో అందుబాటులో ఉంటాయి. ● కేసు సంఖ్య, ఫైలింగ్ నంబరు, న్యాయవాది పేరు, కేసు, కక్షిదారు వివరాలు, ఇతర సమాచారాన్ని కేసు స్థితిని ఐచ్ఛికం ద్వారా పొందవచ్చు. ● ఈ-పే ఆప్షన్ ద్వారా చలానాలు, ఈ-ఫైలింగ్, వర్చువల్ కోర్టు జడ్జిమెంట్ సెర్చ్ వంటి సేవలు కూడా అందుకోవచ్చు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

LAND FOR SALE
KAKINADA RURAL

కరప గ్రామంలో 1.4 ఎకరాల మెట్టభూమి మరియు 150 గజాల ఇండ్ల స్థలము అమ్మకమునకు కలదు. Cont. Cell: 80748 99712, 86888 84081.

PLOT FOR SALE
KAKINADA CITY

కాకినాడ, కుళాయిచెరువు, నూకాలమ్మ గుడిదగ్గర 2 షాపులు, పైనఇల్లు E/F 120గజాలు, APSP ఎదురు ఇందిరా గాంధీ బొమ్మలోపల 100 గజాల స్థలం అమ్మకం ✆ 99121 30247.

GENERAL

కమర్షియల్ సైట్ అమ్మకం
కాకినాడ దగ్గరలో పెనుకుదురు - కరప మెయిన్‌రోడ్‌కు చేర్చి సౌత్ ఈస్ట్ కార్నర్ 1200 చ॥గ॥లు ఏక మొత్తంగా గాని, విడిగా గాని, అమ్మకమునకు కలదు.
Cont :73965 27277

పిఠాపురం-కందరాడ విలేజ్, 25 సెంట్లు సైట్ (తారు రోడ్ ఫేసింగ్‌తో) అమ్మకమునకు కలదు. Contact Cell: 90594 27352, 83416 21789.

మీ భవిష్యత్తుకు అద్భుతమైన పెట్టుబడి!
మంచి విలువ పెరుగుదల కలిగిన ప్లాట్లు
Airport వెళ్ళే 60 అడుగుల రోడ్‌కు ఆనుకొని, తూర్పు మరియు పడమర వున్న Open Plots అమ్మకానికి కలవు
★ 4 ఎంట్రెన్సులు కలిగిన లేఅవుట్
★ 4 వైపులా 30 అడుగుల వెడల్పైన రోడ్లలో ప్లాట్లు కలవు
ఎయిర్‌పోర్ట్ సమీపంలో – తొర్రేడు
మొత్తం 48 ప్లాట్లు విక్రయానికి
ప్లాట్ సైజులు: 175, 180, 190, 200 & 225 చదరపు గజాలు
30 అడుగుల వెడల్పైన రోడ్డుపై ప్లాట్లు
వివరాలకు సంప్రదించండి: 93979 50100

JOBS

ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.

Rjy Exports Company need Female Computer Office work. any Degree. Tally Good Salary. KE Exports and Imports. 8919549175.

కాకినాడ ఇటి రెడీమేడ్ షోరూమ్ నందు పనిచేయుటకు లేడీ రిసెప్షనిస్ట్, క్యాషియర్, ఫ్లోర్ మేనేజర్ కావలెను. ఫోన్: ✆ 92466 77388, 99089 91239.

కాకినాడ వాకలపూడి ఇంట్లో పని చేయుటకు ఆడమనిషి కావలెను. వయస్సు: 25to35, 7am to 7pm జీతం: 10,000/- ✆ 9492433897,9440396004

భారతదేశంలో అత్యంత నమ్మకమైన TATA గ్రూపులో వర్క్ చేయడానికి టీం మెంబర్స్/ లీడర్స్ కావలెను. 10th ఆపైన, ఫుల్/పార్ట్ టైమ్. Cont: రామకృష్ణ, Ceell: 8688618813

శ్రీ బాలాజీ సోలార్ ఎనర్జీస్ నందు చేయుటకు డీలర్స్ & అనుభవంగల మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టెక్నీషియన్స్, కమీషన్ ఏజెంట్స్ కావలెను. ✆ 95159 54923, 98854 44091

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

URGENT REQUIREMENT FOR MEMORYZ BAR & RESTAURANT CHEF(INDIAN / CHINESE) BARTENDERS CAPTAIN STEWARD HELPER Experience and Freshers Also Apply.
Contact 95738 77211 78938 92777
Building : 13-1-56/1 14th Ward, Main Road, Kakinada, Beside Unlimited Store 533001

విజయవాడలో VIP ఇంట్లో 1 సం॥ పాపను 24/7 చూసుకొనుటకు చదువుకున్న 25-30 సం॥ స్త్రీలు కావలెను. జీ: 20 వేలు. రూం+ భోజనం ఫ్రీ. ✆ 9849053822.

City హోం, Hyd, వృద్ధులు పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. జీతం: 18 to 25K బో+వ ఫ్రీ. 9553684000/9966752121.

కాకినాడలో ఎలక్ట్రిక్ స్కూటర్ షోరూం నందు ITI, పాలిటెక్నిక్ చదివిన అభ్యర్థులు టెక్నీషియన్లుగా కావలెను. మరియు టెక్నీషియన్ కోర్సు నేర్పబడును. ✆ 99089 14279, 75692 02292, 82475 65336.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com Cont. Cell: 96698 41000.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-85 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

రోగకారకంగా రొయ్యల పరిశ్రమ వ్యర్థాలు

రొయ్యల పరిశ్రమ వద్ద కొబ్బరితోటలో వ్యర్థ జలం

అయినవిల్లి, న్యూస్‌టుడే: పోతుకుర్రు గ్రామంలో రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమను రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు కంచర్ల సందీప్ శుక్రవారం పరిశీలించారు. పరిశ్రమ నిర్వాహకులు వ్యర్థ జలాలను సమీపంలోని కొబ్బరితోటల్లోకి వదిలివేయడంతో దుర్వాసన, దోమల కారణంగా రోగాల బారిన పడుతున్నట్లు సమీప గ్రామాలప్రజలు, కూటమి నాయకులు ఫిర్యాదు చేశారు. మురుగు కాలువలోకి వ్యర్థాలు వదిలేస్తుండటంతో ఇబ్బంది పడుతున్నామని కె.జగన్నాథపురం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలిపారు. భూగర్భ జలాలు కలుషితం అవుతున్నాయని, దుర్వాసన భరించలేకపోతున్నామని పలువురు ఆయనకు వివరించారు. చుట్టుపక్కల నీటి నమూనాలను ల్యాబ్‌కు పంపుతామని, వాటి నివేదికల ఆధారంగా చర్యలు తీసుకుంటామని సందీప్ తెలిపారు. మాజీ సర్పంచులు మోత సత్తిబాబు, జి.సాగర్, రైతులు మిద్దె పట్టాభి, బొబ్బిలి బాలాజీ, పైబోటి వెంకటేశ్వరరావు, బళ్లా ఆనందం, పెచ్చెట్టి శ్రీనివాసరావు, మద్దా చంటిబాబు, తోలేటి ఉమ గ్రామస్థులు పాల్గొన్నారు.

నేడు వి.ఎస్.ఎంలో ఉద్యోగమేళా

రామచంద్రపురం, న్యూస్‌టుడే: ఈ నెల 7న రామచంద్రపురంలో సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో వి.ఎస్.ఎం కళాశాలలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఐటీఐ, ఇంటర్ మెకానికల్ డిప్లొమా పూర్తి చేసిన అభ్యర్థులకు టాటా అడ్వాన్స్డ్ సిస్టమ్స్ సంస్థలో ఆపరేటర్స్, ట్రైనీస్, అప్రెంటీస్ మొదలైన ఉద్యోగాలకు అనుభవం ఉన్న వారికి, లేనివారికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిగల వారు వి.ఎస్.ఎం కళాశాలలో జరిగే ముఖాముఖిలో హాజరుకావాలని కోరారు.

అసంపూర్తిగా సచివాలయ భవనం

గుర్తేడు మండల పరిధిలోని ధారగడ్డ గ్రామ సచివాలయ భవనం అసంపూర్తిగా మిగిలిపోయింది. సుమారు రూ.35లక్షల వ్యయంతో భవనాన్ని నిర్మించేందుకు గత ప్రభుత్వం పనులు ప్రారంభించింది. అనంతరం నిధులు మంజూరు చేయకపోవడంతో పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి. దీంతో సచివాలయ సిబ్బంది నేటికీ భవనానికి ఎదురుగా ఉన్న షెడ్డులోనే విధులు నిర్వర్తించాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి భవన నిర్మాణం పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మారేడుమిల్లి

బస్ షెల్టర్ నిర్మించరూ..?

మారేడుమిల్లి మండలం చావడికోట పంచాయతీ పరిధి ఆకుమామిడికోట కూడలిలో బస్‌షెల్టర్ శిథిలావస్థకు చేరుకోవడంతో ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. మారేడుమిల్లి, గుర్తేడు మండలాల్లోని పలు పంచాయతీల పరిధిలోని గ్రామాల ప్రజలు వివిధ ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు ఇక్కడి వస్తారు. దీంతో వాహనాలు వచ్చేంత వరకు ఎండలో నిల్చొని ఉండాల్సిన పరిస్థితి నెలకొంటుందని ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు స్పందించి చర్యలు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, మారేడుమిల్లి

దారి ఇలా.. ప్రయాణం ఎలా

రాజవొమ్మంగి నుంచి విద్యానగర్ మీదుగా చినరేలంగిపాడు, బడదనాంపల్లి వెళ్లే రహదారి అధ్వానంగా ఉంది. చాలా చోట్ల రాళ్లు పైకి తేలి గోతులు ఏర్పడ్డాయి. వాహనాలు మరమ్మతులకు గురవుతుండడంతో పాటు తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

ఖాళీ ప్రదేశాలే.. డంపింగ్ యార్డులు

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: మారేడుమిల్లిలోని పలు వీధుల్లో సేకరించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు తోపుడు బండ్లపై తీసుకువచ్చి మారేడుమిల్లి నుంచి రంపచోడవరం వెళ్లే ప్రధాన రహదారిలోని శివాలయం సమీపంలో ఉన్న వంతెన పక్కన పారేస్తున్నారు. అంతేకాకుండా చెత్తకు నిప్పు పెట్టి కాలుస్తున్నారు. దీంతో విపరీతమైన పొగ కమ్మేసి పరిసర ప్రాంతాలు, వీధులు కాలుష్య భరితంగా మారుతున్నాయి. చెత్తలో వ్యర్థాలు ఉండడంతో పొగతో పాటు ఘాటైన దుర్వాసన వస్తోందని స్థానికులు వాపోతున్నారు. శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నామని ఆవేదన చెందుతున్నారు. దీనిపై సంబంధిత ప్రభుత్వ శాఖల, పంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతుందని ఆరోపిస్తున్నారు.

● డంపింగ్ యార్డుకు అవసరమైన స్థలాన్ని కేటాయించడంలో ప్రభుత్వ శాఖలు పూర్తిగా విఫలమయ్యాయి. దీంతో వీధుల్లో సేకరించిన చెత్తను గ్రామ శివార్లలోనే పడేసి వాటినే డంపింగ్ యార్డులుగా మార్చేస్తున్నారు. స్థానిక శివాలయం వద్ద, వేటుకూరు వెళ్లే మార్గంలో చెత్త కుప్పలు భారీగా పేరుకుపోయాయి.

● మారేడుమిల్లిలో సంపద తయారీ కేంద్రాన్ని నిర్మించినప్పటికీ ప్రస్తుతం అది నిరుపయోగంగా ఉంది. రూ.లక్షల ప్రజా ధనం వృథాగా పోతుంది.

● మారేడుమిల్లి ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందడంతో పర్యాటకులు, అటవీ ఉత్పత్తులను కొనేందుకు వ్యాపారులు నిత్యం ఇక్కడికి తరలి వస్తున్నారు. దీంతో కార్యకలాపాలు మెరుగై ఎక్కడబడితే అక్కడే చెత్త పేరుకుపోతుంది.

మారేడుమిల్లి - రంపచోడవరం వెళ్లే దారిలో కమ్మేసిన పొగ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1
రంపచోడవరం 9490877172 అడ్డతీగల 9491575045
దేవీపట్నం 7673936638 గంగవరం 9493541083

సమస్య: మారేడుమిల్లి మండలం కుండాడలో నిర్మించ తలపెట్టిన రైతుసేవా కేంద్రం భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి. - రామిరెడ్డి, జీఎంవలస

సమాధానం: చర్యలు చేపడతాం.- రవికిశోర్, ఎంపీడీవో, మారేడుమిల్లి

- న్యూస్‌టుడే, మారేడుమిల్లి

హెచ్చరిక బోర్డుల ఏర్పాటు

స్పందనకు వందనం

చెరుకుంపాలెం నుంచి వైకుంఠపురం వరకు ఇటీవల రహదారి నిర్మించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. విషయాన్ని స్థానికులు 'మేమున్నాం..మీకు తోడుగా' దృష్టికి తీసుకురావడంతో 'ఈనాడు' వార్త ప్రచురితమైంది. దీనికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. శుక్రవారం పలు చోట్ల హెచ్చరిక బోర్డులు ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, రాజవొమ్మంగి

డైస్ కోడ్ ఒక చోట.. చదివేది మరో చోట

చింతూరు, న్యూస్‌టుడే: ఆశ్రమ పాఠశాలలను నిర్వహిస్తున్న గ్రామాల్లో ఒకటి, రెండు తరగతులు చదివే విద్యార్థుల పట్ల అధికారుల నిర్లక్ష్యపు నీడలు కమ్ముకున్నాయి. స్థానికంగా చదువుకోవడానికి వస్తున్న విద్యార్థులు మధ్యాహ్న భోజనం పథకానికి దూరమౌతున్నారు. చింతూరు డివిజన్‌లోని 20 ఆశ్రమ పాఠశాలలు ఉండగా ఏడు ఆశ్రమ పాఠశాలలున్న గ్రామాల్లో ఈ పరిస్థితి తీవ్రంగా ఉంది.

ఇవీ సమస్యలు..

✦ మల్లెతోట ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు భోజనాల క్యారేజీలు వెంట తెచ్చుకుంటున్నారు. కాగా వీరు ఉలుమూరు మండల పరిషత్తు పాఠశాల పరిధిలోని డైస్ కోడ్ కింద ప్రవేశాలు పొంది ఉన్నారు.

✦ నర్సింహపురం ఆశ్రమ పాఠశాల పరిధిలో గ్రామంలో ప్రత్యేకంగా ఈ రెండు తరగతులకు ఒక పాక ఏర్పాటు చేసి నిర్వహిస్తుండగా వీరి ప్రవేశాలు మామిళ్లగూడెం పాఠశాలలో ఉన్నాయి.

✦ చింతూరు డివిజన్‌లో ఏడు పాఠశాలల్లో డే స్కాలర్‌గా 132 మంది విద్యార్థులు వివిధ ఆశ్రమ పాఠశాలల్లో చదువుతుండగా వీరు ఏ పాఠశాల పరిధిలో చదువుతున్నారో వారికే తెలియని పరిస్థితి నెలకొంది. చదువు ఎక్కడ చదువుతున్నా ప్రభుత్వం కల్పిస్తున్న మధ్యాహ్నం భోజనం వంటి సౌకర్యాలను వారికి అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు.

ఆశ్రమ పాఠశాలలు	డే స్కాలర్‌గా ఉన్న విద్యార్థులు
మల్లెతోట	33
మంగంపాడు	32
కన్నులూరు	09
నర్సింగపేట	22
సోములగూడెం	11
కల్లేరు	25
తూలుగొండ	09

క్యారేజీలతో పాఠశాలకు వస్తున్న విద్యార్థులు

జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం

ఆశ్రమ పాఠశాలల్లో డే స్కాలర్‌గా చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందడం లేదని తమ దృష్టికి వచ్చింది. దీనిపై జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. వచ్చే విద్యా సంవత్సరంలో ప్రారంభం నుంచి వారికి భోజన సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తక్షణ సమస్య పరిష్కార మార్గాన్ని అన్వేషించి చర్యలు తీసుకుంటాం.

- రామ తులసి, ఏపీవో, ఐటీడీఏ చింతూరు

ప్రణాళికతోనే మంచి ఫలితాలు

మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ స్మరణ్ రాజ్

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు ప్రణాళికాయుతంగా చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఐటీడీఏ పీవో, జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. విద్యార్థులు పదో తరగతిలో మంచి మార్కులతో రాణించేలా ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. తరగతి గదులను పరిశీలించి పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. ఇంటర్‌లో చేరే ముందే ప్రతి ఒక్కరూ లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించాలన్నారు. నిబంధనల ప్రకారం మెనూ పక్కాగా అమలుచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంఈవో సత్యనారాయణ దొర ఉన్నారు.

సీసీ రహదారికి మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

కూనవరం నుంచి భద్రాచలం వెళ్లే మార్గంలో పోలిపాక వద్ద ఉన్న సిమెంట్ దారికి ర.భ.శాఖ అధికారులు మరమ్మతులు చేయిస్తున్నారు. దారి వేసిన నాలుగు నెలలకే సిమెంట్ లేచిపోయి రాళ్లు బయటపడడంపై ఈ నెల 4వ తేదీన 'ఈనాడు'లో 'నాసిరకం పనులు... నాలుగు నెలలకే రాళ్లు' శీర్షికతో ప్రచురితమైన కథనానికి ర.భ.శాఖ అధికారులు స్పందించారు. గుత్తేదారుడిని పిలిపించి మరమ్మతులు పనులు ప్రారంభించారు. - న్యూస్‌టుడే, కూనవరం

శత శాతం ఉత్తీర్ణత సాధించాలి

చింతూరు, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించాలని బీసీ సంక్షేమ జిల్లా అధికారి కృష్ణారావు పేర్కొన్నారు. శుక్రవారం చింతూరులోని బీసీ బాలికల వసతి గృహాన్ని ఆయన సందర్శించారు. భోజన సౌకర్యం, మెనూ అమలు తీరును విద్యార్థినిలను అడిగి తెలుసుకున్నారు. ఇన్‌ఛార్జి గృహ సంక్షేమ అధికారిణి దుర్గా భవాని పాల్గొన్నారు.

సూచనలిస్తున్న బీసీ సంక్షేమ జిల్లా అధికారి కృష్ణారావు

ధ్రువపత్రాలు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

ముగిసిన శిక్షణ తరగతులు

చింతూరు, న్యూస్‌టుడే: డిగ్రీ కళాశాలలో చేపట్టిన డ్రోన్ పైలెట్, భూసార పరీక్షల శిక్షణ కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ప్రిన్సిపల్ రత్న మాణిక్యం మాట్లాడుతూ పీఎం ఉషా పథకం ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు.

చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

రంపచోడవరం, న్యూస్‌టుడే: విద్యార్థులంతా క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత ఉద్యోగాలను సాధించాలని రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యురాలు గొర్లె సునీత పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో సునీత మాట్లాడుతూ చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి విద్యార్థులంతా పోలవరం జిల్లాకు పేరుప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రిన్సిపల్ రవికుమార్, తెదేపా నాయకులు చక్రవర్తి, అధ్యాపకులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న ఎస్టీ కమిషన్ సభ్యురాలు సునీత

పైపులైన్ల ఏర్పాటుకు శంకుస్థాపన

ఆలయంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్

ఎటపాక, న్యూస్‌టుడే: మండల పరిధి నందిగామ శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం స్థానిక రైతు బొడ్డు చంద్రరావు తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. దీనికి సంబంధించిన పైపులైన్లను నిర్మించేందుకు మండల పరిషత్ నిధులతో వైస్‌ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, సర్పంచ్ పులుసు బాలకృష్ణలు శుక్రవారం శంకుస్థాపన పనులను ప్రారంభించారు. తెదేపా నాయకులు పెనుబల్లి సాయిబాబు, చంద్ర రఘు, యాలం సీతయ్య, పులుసు కొండలరావు, యాలం సంతోష్, ఆర్‌డబ్ల్యూఎస్ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం కోరుతూ పిలుపు

మాట్లాడుతున్న సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి కిరణ్

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మండలంలో రహదారుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమం చేపట్టనున్నట్లు సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ తెలిపారు. త్వరలో ఉద్యమ తేదీ ప్రకటిస్తామన్నారు. పార్టీ ముఖ్య కార్యకర్తలతో శుక్రవారం దుర్గానగర్‌లో సభ్యుడు జర్తా రాజు ఆధ్వర్యంలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ నెల 12న కేంద్ర కార్మిక సంఘాలు చేపట్టనున్న దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.రామారావు, మండల కార్యదర్శి కె.సూరిబాబు, మండల నాయకులు టి.శ్రీను, పి.రామరాజు, పి.రాంబాబు, పి.పాపారావు తదితరులు పాల్గొన్నారు.

గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజనులు పండించే అటవీ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు దక్కడం లేదని రైతుకూలీ సంఘ నాయకుడు కె.విజయ కుమార్‌రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో గిరిజనులు ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. దళారులు తక్కువ మొత్తం చెల్లించి గిరిజనులను మోసం చేస్తున్నారని ఆవేదన చెందారు. ఆయా డిమాండ్ల సాధనకు ఈ నెల 9వ తేదీన రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

వైద్యసేవలు సద్వినియోగం చేసుకోవాలి

కూనవరం: సచివాలయాల్లోని గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న వైద్య సేవలను గ్రామస్థులు సద్వినియోగం చేసుకోవాలని ఏఐఐఎంఎస్ హెల్త్ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం చినార్కూరు సచివాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆరోగ్య కేంద్రాల్లో 14 రకాల టెస్టులు అందుబాటులో ఉంటాయన్నారు. సర్పంచి సున్నం రాంబాబు, ప్రధానోపాధ్యాయుడు కన్నారావు, ఆరోగ్య కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు

సంస్థాగతంగా పార్టీ బలోపేతం

కోరుకొండ: కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బోడే వెంకట్ అన్నారు. కోరుకొండలో శుక్రవారం జరిగిన రాజానగరం నియోజకవర్గం పార్టీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. త్వరలోనే గ్రామ, మండల, నియోజకవర్గ కమిటీలను నియమించి పార్టీని బలోపేతం చేస్తామన్నారు. కేంద్రప్రభుత్వం ఉపాధిహామీ పథకం పేరును మార్చడాన్ని అడ్డుకుంటామన్నారు. త్వరలో రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల జిల్లా పర్యటన ఉందని, బహిరంగసభ జరుగుతుందన్నారు.

19న నరసింహ మాలధారణ

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణ మహోత్సవాలు సందర్భంగా ఏటా నిర్వహించే నరసింహ మాలధారణ ఈ నెల 19న జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. 19 నుంచి 27వ తేదీ వరకు మాలధారణ ఉంటుందని, 28న ఉదయం గిరిప్రదక్షిణ అనంతరం దీక్ష విరమణ జరుగుతుందన్నారు. స్థానిక సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి కల్యాణ మండపంలో పడి, భిక్ష కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

కోరుకొండ ఉత్సవాలపై నేడు సమీక్ష

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి వారి దివ్య కల్యాణ మహోత్సవాల ఏర్పాట్లపై శనివారం సమన్వయ కమిటీ సమావేశం జరుగనుందని అన్నవరం దేవస్థానం ఈవో త్రినాధరావు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు తప్పనిసరిగా హాజరుకావలసిందిగా కోరారు.

సంక్షేమ ఫలాలు అందరికీ చేరాలి: ఎమ్మెల్యే

చిన్నారులతో అక్షరాభ్యాసం చేయిస్తున్న ఎమ్మెల్యే శిరీషాదేవి

గంగవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు పారదర్శకంగా క్షేత్రస్థాయిలో ప్రజలందరికీ చేరేలా అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి ఆదేశించారు. శుక్రవారం మండలంలోని గంగవరం ఆశ్రమబాలికోన్నత పాఠశాలలో ఏబీఎఫ్ హేమమాధురి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆస్పిరేషన్ బ్లాక్ ప్రోగ్రాం సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. నీతి అయోగ్‌లో భాగంగా గంగవరం, వై.రామవరం, మారేడుమిల్లి మండలాలను ప్రత్యేకంగా ఎంపిక చేసి అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. విద్య, ఆరోగ్యం, పోషణ, వ్యవసాయం, మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి పెడుతున్నట్లు పేర్కొన్నారు. తొలుత మండలంలోని అధికారులు, ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించి స్థానిక వైజంక్షన్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి సామూహిక సీమంతాలు, విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. అంగన్‌వాడీలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచి కలుముల అక్కమ్మ, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు గొర్లె సునీత, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సుభానీ, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు బేబిరత్నం, మొల్లేరు పీఏసీఎస్ ఛైర్మన్ పాము అర్జున్, మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ, తెదేపా మండలాధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి, ఏబీఎఫ్ హేమమాధురి, సీడీపీవో సుచరిత ఆదిలక్ష్మి, ఎంఈవో టి.మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు..

ఆశ్రమబాలికోన్నత పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యేను అంగన్‌వాడీ కార్యకర్తలు కలసి తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో గంగవరం ప్రాజెక్టు లీడర్లు కె.రాణి, నాగదేవి, సుజాత, లక్ష్మి అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యతో ఉన్నత శిఖరాలు..

సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆశ్రమబాలికోన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులతో ముచ్చటించారు. విద్యతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని సూచించారు. పాఠశాలలో సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థి జీవితానికి పదో తరగతి మైలురాయివంటిదని తెలిపారు. డిజిటల్ తరగతుల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. పాఠశాల హెచ్‌ఎం ఝాన్సీ, వార్డెన్ లావణ్య, ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థినులకు వివరిస్తూ..

హోటళ్ల ఏర్పాటుకు రాయితీలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఎస్టీ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు హోటల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొస్తే.. ప్రభుత్వం 45 శాతం రాయితీ అందించి ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉన్నట్లు జిల్లా పరిశ్రమల అధికారి ఆర్.వి.రమణ రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. హోటల్ రంగానికి ప్రాధాన్యం ఇచ్చేందుకు ప్రభుత్వం సానుకూలంగా ఉన్నట్లు చెప్పారు. హోటల్ నిర్మించేందుకు అవసరమైన భూమి, ఫర్నిచర్, వంట సామగ్రిని పెట్టుబడి కింద పరిగణించి 45 శాతం రాయితీ అందించనున్నట్లు చెప్పారు. విద్యుత్తు ఛార్జీలలోనూ యూనిట్‌కు రూ.1.5 చొప్పున చొప్పున ఐదు సంవత్సరాల వరకూ రాయితీ వర్తిస్తుందన్నారు. కలెక్టర్ అధ్యక్షతన దరఖాస్తుల పరిశీలన జవాబుదారీతనంగా, పారదర్శకంగా నిర్వహిస్తామన్నారు. ఔత్సాహికులు అదనపు వివరాల కోసం జిల్లా పరిశ్రమల కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు 8 నుంచి

పాడేరు పట్టణం: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి లీప్ యాప్ క్రీడా పోటీలు ఈ నెల 8, 9 తేదీల్లో గుంటూరులో నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి రామకృష్ణారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పురుషులు, మహిళలకు త్రోబాల్ పోటీలు జరుగుతాయన్నారు. క్రికెట్ జట్టు కెప్టెన్‌గా ముంచంగిపుట్టు మండలానికి చెందిన ఉపాధ్యాయులు కిముడు సింహాద్రి, మేనేజర్‌గా వ్యాయామ సంచాలకులు పాంగి సూరిబాబు వ్యవహరించనున్నట్లు తెలిపారు. మహిళల త్రోబాల్ పోటీలకు కెప్టెన్‌గా గాంధీనగర్ పాఠశాల పీఈటీ చిన్నమ్మి.. మేనేజర్‌గా జి.మాడుగుల స్పోర్ట్స్ కో-ఆర్డినేటర్ కుమారి రాజులమ్మను నియమించినట్లు పేర్కొన్నారు.

భూసమస్యలు పరిష్కరించాలని వినతి

వినతిపత్రం అందజేస్తున్న తెదేపా మండల నాయకులు

ఎటపాక, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మీపురం పంచాయతీ పరిధి ఆరు గ్రామాల్లో ఉన్న వివిధ భూ సమస్యలను పరిష్కరించాలని తెదేపా మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి కనితి మధు ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతి పత్రం అందజేశారు. పది ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉందని గత ప్రభుత్వంలో పెన్షన్ నిలిపివేశారని తెలిపారు. దీంతో వృద్ధులు, వితంతువులు ఇబ్బంది పడుతున్నారన్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి భూమిలో కొంత వారసులకు కేటాయించి వృద్ధులు, వితంతువులకు పెన్షన్ వచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు. బాలరాజు, రంగమ్మ, లక్ష్మీదేవి, మహేష్, రాము, శ్రీను, ప్రసాద్, మనోసుబాబు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టనున్న సమ్మెకు సంబంధించిన నోటీసును ఎటపాక మండల పరిధి వీఆర్ఏలు శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాసరావుకు అందించారు. రాష్ట్ర నాయకుల పిలుపు మేరకు ఈ నెల 12వ తేదీన స్థానిక తహసీల్దార్, 18న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట సమ్మె నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. వీఆర్ఏలు డేగల వెంకట్, ఎస్.ప్రసాద్, జె.ప్రసాద్, జి.ప్రమీల, అనిత, వెంకన్నబాబు, భానుప్రసాద్, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రోశయ్య పాల్గొన్నారు.

ఈ పంట.. మాదేనంట!

చింతపల్లి, న్యూస్‌టుడే: చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానానికి అనుబంధంగా నడుస్తున్న సేంద్రియ వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులంతా.. కోర్సులో భాగంగా వ్యవసాయంలో మెలకువలు నేర్చుకుంటుంటారు. రైతుల తరహాలోనే వీరు కొంత వ్యవసాయ క్షేత్రాలను తీసుకుని అందులో వివిధ రకాల పంటలు పండిస్తుంటారు. వ్యవసాయ విద్యలో ఇది ఒక భాగమే ఎటువంటి రసాయనిక ఎరువులూ వినియోగించకుండా కేవలం ఘనబీజామృతం వంటి విధానాలతో ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారు. అన్ని రకాల కాయగూరలు, ఆకుకూరలు పండిస్తున్నారు. ఇక్కడ వ్యవసాయ పాలిటెక్నిక్‌లో చదువుతున్న విద్యార్థులంతా వసతిగృహంలో భోజనశాలను వారే స్వయంగా నిర్వహిస్తున్నారు. విద్యార్థులకు అవసరమైన కాయగూరలన్నీ వారికి సరిపడా వినియోగించుకోగా.. మిగిలినవి విక్రయిస్తున్నారు. ఇలా విద్యార్థులు పండించిన సేంద్రియ కాయగూరలను వారే వినియోగించుకోవడం వల్ల ఎటువంటి అనారోగ్య సమస్యలూ తలెత్తడం లేదు. మిగిలిన కాయగూరలను విక్రయించడం ద్వారా వచ్చే ఆదాయాన్ని భోజనశాల నిర్వహణకు వినియోగిస్తున్నారు. గిరిజన రైతులను పూర్తిగా సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించి.. వారి పంటలకు మంచి ఆదాయం, గుర్తింపు తీసుకురావాలన్న లక్ష్యంతోనే తాము విద్యార్థులతో ఈ పంటలు పండించి.. ప్రదర్శనా క్షేత్రాల్లో సాగు చేయిస్తున్నట్లు వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అప్పలస్వామి తెలిపారు.

పూర్తిగా సేంద్రియ విధానంలో పండించిన టమాటాలతో విద్యార్థులు

అవయవదానంపై అవగాహన

ర్యాలీ చేస్తున్న పీఎంపీ వైద్యులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: అవయవదానం ఎంతో గొప్పదని ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలని కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్‌కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బల్లా శ్రీనివాస్, దేవానంద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న 'జీవన్‌దాన్' కార్యక్రమంలో భాగంగా అసోసియేషన్ జిల్లా కన్వీనర్ డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో రంపచోడవరంలో అవయవదానంపై సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ సంఘం తరపున పలు సేవా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. జీవన్‌దాన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కో-కన్వీనర్ చిన్నం సిల్వెస్టర్, వెల్ఫేర్ కో-కన్వీనర్ వెలమలకోట వెంకటేశ్వరరావు, సభ్యులు రవికుమార్, నాగబాబు, గంగాధర్, వెంకటేశ్వరరావు, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గాండ్ల/తెలి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు రేపు గాండ్ల/తెలి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాల ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి' గాండ్ల/తెలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతోపాటు సంబంధిత కుటుంబసభ్యులు నేడు (07, ఫిబ్రవరి 2026, శనివారం) రేపు (08, ఫిబ్రవరి, 2026 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
9154772006,
9154366099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

✪ ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు సంబంధించిన వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన నంబర్లకు వాట్సప్‌లో పంపవచ్చు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

'ఈనాడు - ఈటీవీ' ఆధ్వర్యంలో

నేడు జిల్లాస్థాయి ప్రతిభా పాటవ పోటీలు

ఒంగోలు, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి ప్రకాశం జిల్లా స్థాయి పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు ఫిబ్రవరి 7వ (నేడు) శనివారం జరగనున్నాయి. ఒంగోలు నగరంలోని పేర్నమిట్ట సమీపంలోని ఈనాడు కార్యాలయం వద్ద ఉదయం 9.30 గంటలకు ప్రారంభమవుతాయి. నాలుగు నెలలుగా ఒంగోలు, అద్దంకి, సింగరాయకొండ, కందుకూరు, కనిగిరి, మార్కాపురం, పొదిలి, దర్శి, యర్రగొండపాలెం, గిద్దలూరు పట్టణాల్లోని 100 ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీలు జరిగాయి. ప్రాంతీయ స్థాయిలో నాలుగు విభాగాల్లో తొలి మూడు స్థానాల్లో నిలిచిన 12 మంది చొప్పున విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు హాజరవుతారు. విద్యార్థులు ఉదయం 9 గంటలకు ఈనాడు యూనిట్ కార్యాలయానికి చేరుకోవాలని నిర్వాహకులు సూచించారు.

కూలబడితే ప్రమాదమే!

చిత్రంలో కనిపిస్తోంది ముండ్లమూరు మండలం పూరిమెట్ల లోని అంగన్‌వాడీ కేంద్ర భవనం పక్కన పాడుబడిన పాఠశాల భవనం. భవనం స్లాబు శిథిలావస్థకు చేరుకుని కూలిపోయేందుకు సిద్ధంగా ఉన్నాయి. ఈ భవనం పక్కనే అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులు నిత్యం ఆడుకుంటుంటారు. ఏక్షణంలో ఏ ప్రమాదం జరుగుతుందోనని చిన్నారుల తల్లిదండ్రులు, సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. ప్రమాదం జరగకుండా తక్షణమే భవనాన్ని తొలగించాలని వారంతా కోరుతున్నారు. – ఈనాడు, ప్రకాశం, న్యూస్‌టుడే, ముండ్లమూరు

ప్రయాణమంటేనే గుండెల్లో రైళ్లు!

- సౌకర్యాలు సమకూర్చకుండానే వినియోగంలోకి అయిదో ప్లాట్‌ఫాం
- ఒంగోలు రైలునిలయంలో ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ఒంగోలు రైలునిలయంలో బుధవారం రాత్రి 11 గంటల సమయంలో తిరుపతి వెళ్లేందుకు తిరుమల ఎక్స్‌ప్రెస్ కోసం పెద్దసంఖ్యలో ప్రయాణికులు మూడో నంబరు ప్లాట్‌ఫాంపై వేచి ఉన్నారు.. మరో ఐదు నిమిషాల్లో రైలు అయిదో నంబరు ప్లాట్‌ఫాంపైకి రానుందని ప్రకటన వచ్చింది. దీంతో ప్రయాణికులు రైలు ఎక్కేందుకు చివరన ఉన్న ఒక్కగానొక్క పాదచారుల వంతెన (ఫుట్‌ఓవర్ బ్రిడ్జి) మీదుగా కిలోమీటరు దూరం పరిగెత్తి, దిగిన అనంతరం మరో కిలోమీటరు దూరం పరిగెత్తి ఎట్టకేలకు రైలెక్కారు.. ఆ తరువాత కాకినాడ-తిరుపతి రైలు ప్రయాణికులు సైతం ఇదే మాదిరిగా అయిదో నంబరు ప్లాట్‌ఫాంకు పరుగులు తీశారు. వరుసగా నాలుగైదు రైళ్లు ఇదే మాదిరి అయిదో నంబరు ప్లాట్‌ఫాంకు రావడంతో ప్రయాణికులు పడుతున్న ఇబ్బందులు అన్నీ ఇన్నీ కావు. వృద్ధులు, మహిళలు, చంటిబిడ్డ తల్లులు ఆయాసంతో పరుగులు తీస్తూ నరకయాతన పడ్డారు.

-ఈనాడు, ఒంగోలు

అంధకారంలో ఒంగోలు రైలు నిలయంలో 4, 5 ప్లాట్‌ఫాంలు

ఎక్కడో చివర ఒకే ఒక మార్గం

రైలునిలయానికి తూర్పు వైపున చివర ఎక్కడో ఒక పాదచారుల వంతెన కొత్తగా నిర్మించారు. ప్రధాన ద్వారం నుంచి కిలోమీటరు దూరం నడిస్తేనే గానీ చేరుకోలేం. ఎంతో కష్టపడి అది ఎక్కి అయిదో నంబరు ప్లాట్‌ఫాంలోకి దిగితే చెన్నై, తిరుపతి రైళ్లకు చివరలోనే ఉంటున్నారు. ఒకవైపు రైలు కదిలిపోతుందని భయంతో లగేజీలు పట్టుకుని కిలోమీటరు దూరం నడిస్తేనే రైలు ఎక్కలేని పరిస్థితి నెలకొంది. రైల్వే అధికార యంత్రాంగానికి మా కష్టాలు పట్టవా.. అని ప్రయాణికులు దుమ్మెత్తి పోస్తున్నారు. పైగా విద్యుద్దీపాలు లేకపోవడంతో చిమ్మచీకటిలో, ఏ బోగి ఎక్కడ ఉందో తెలియక లగేజీలు పట్టుకొని వెళ్లడం సాహసంగా మారిందని వాపోతున్నారు. ఇప్పటికైనా రైల్వేశాఖ అధికారులు ప్రయాణికుల కష్టాలు దృష్టిలో పెట్టుకుని అయిదో ప్లాట్‌ఫాంలో సౌకర్యాలు కల్పించిన అనంతరమే వినియోగంలోకి తీసుకురావాలని సామాన్య ప్రయాణికులు వేడుకుంటున్నారు.

కనీస సౌకర్యాలేవీ...

ఒంగోలు రైలునిలయంలో నాలుగు, అయిదు నంబరు ప్లాట్‌ఫారాలను ఇటీవల అభివృద్ధి చేశారు. ఇక్కడ ఎలాంటి సౌకర్యాలు సమకూర్చలేదు. కనీసం విద్యుద్దీపాలు అమర్చలేదు. ఏ బోగి ఎక్కడ వస్తుందో తెలిపే ఇండికేటర్లు ఏర్పాటు చేయలేదు. కనీసం ఆ ప్లాట్‌ఫాంలపైకి చేరుకునేందుకు మార్గమే లేదు. నెల్లూరు వైపు మూడో రైలు మార్గం అందుబాటులోకి రావడంతో ఆ మార్గంలో రైళ్లు పరిగెట్టిస్తున్నారు. చెన్నై, తిరుపతి వైపునకు పది గంటల అనంతరం ఏక కాలంలో వరుసగా వస్తున్న రైళ్లల్లో కొన్నింటిని అయిదో నంబరు ప్లాట్‌ఫాంలోకి వదులుతున్నారు. సాధారణంగా విజయవాడ వైపు వెళ్లే రైళ్లు ఒకటో నంబరులోకి, తిరుపతి, చెన్నై వైపు వెళ్లే రైళ్లు మూడో నంబరు ప్లాట్‌ఫాంలపైకి వస్తుంటాయి. రైలునిలయం ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ఉన్న డిస్‌ప్లే బోర్డులో మూడో నంబరు ప్లాట్‌ఫాంపైకి రైలు రానుందని చూపించి చివరి క్షణంలో ప్లాట్‌ఫాం మార్చుతున్నారు. అప్పటి వరకు మూడో నంబరు ప్లాట్‌ఫాంపై ఉన్న ప్రయాణికులందరూ పిల్లలు, లగేజీలతో ఆదరాబాదరాగా పరుగులు తీయాల్సి వస్తోంది.

బోగస్ ప్రవేశాలు!

- ఉమ్మడి ప్రకాశంలో 42 ఎయిడెడ్ పాఠశాలల్లో గుర్తింపు
- త్రిసభ్య కమిటీల నివేదికతో యూడైస్ నుంచి తొలగింపు

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని 42 ఎయిడెడ్ పాఠశాలల్లో బోగస్ ప్రవేశాలు జరిగినట్లు గుర్తించారు. విద్యాశాఖ కమిషనర్ ఆదేశాల మేరకు డీఈవో సీవీ రేణుక అన్ని ఎయిడెడ్ పాఠశాలలను తనిఖీ చేయడానికి త్రిసభ్య కమిటీలు నియమించారు. నేరుగా పాఠశాలలకు వెళ్లి తరగతి గదిలో ఎంతమంది ఉన్నారు. ఎన్ని రోజుల నుంచి ఎంతమంది గైర్హాజరవుతున్నారు. ఉపాధ్యాయులు ఎంతమంది తదితర వివరాలు సేకరించారు. మొత్తం 90 ఎయిడెడ్ పాఠశాలలుండగా, 42 చోట్ల బోగస్ ప్రవేశాలు జరిగినట్లు నిర్ధారించారు. విద్యాశాఖ యూడైస్ లెక్కల్లో లేని పిల్లలను చూపుతూ పోస్టులు కొనసాగిస్తున్నట్లు గతంలోనే అధికారులకు ఫిర్యాదులందాయి. బోగస్ లెక్కలు చూపించి ఉపాధ్యాయుల నియామకాలు జరిపి లబ్ధి పొందుతున్నట్లు సమాచారం. తెరచాటున జరుగుతున్న బాగోతంతో వేతనాల రూపంలో ప్రభుత్వంపై భారం పడుతోంది.

– న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

బోగస్ ప్రవేశాలు జరిగిన 42 పాఠశాలల్లో లేని పిల్లల పేర్లు యూడైస్‌లో తొలగించే ప్రక్రియ చేపట్టారు. డీఈవో ఆదేశాలతో ఎంఈవోలు ఆయా పాఠశాలలకు వెళ్లి హెచ్ఎంల లాగిన్ ద్వారా పేర్లు తొలగిస్తున్నారు. కనిగిరిలోని ఓ ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 16 మంది బోధన, బోధనేతర సిబ్బంది ఉన్నట్లు కమిటీ నివేదికలో పేర్కొన్నారు. తనిఖీల సమయంలో తరగతి గదిలో ఉన్న విద్యార్థుల సంఖ్యకు యూడైస్‌లో సంఖ్యకు మధ్య 20 లోపు తేడా ఉన్నవాటిని మినహాయించి అంతకన్నా ఎక్కువ ఉన్న పాఠశాల యాజమాన్యాలకు నోటీసులు జారీ చేశారు. కొంతమంది విద్యార్థులు అనారోగ్యంతో రాలేదంటూ ఉపాధ్యాయులు చెప్పడంతో 20 వరకు ఉన్న వ్యత్యాసాన్ని ప్రస్తుతానికి వదిలేశారు. గిద్దలూరు రైల్వే కాలనీలోని ఎయిడెడ్ పాఠశాలలో యూడైస్ ప్రకారం 267 మంది విద్యార్థులు ఉన్నట్లు చూపించగా, తనిఖీల సమయంలో 91 మంది మాత్రమే ఉన్నారు. అక్కడే సొసైటీ కాలనీలోని పాఠశాలలో 165 మంది విద్యార్థులకు 89 మంది మాత్రమే ఉన్నారు. ఇలా మొత్తం 42 పాఠశాలల్లో కలిపి యూడైస్ లెక్కల్లో 4,620 మంది ఉండగా, వాస్తవంగా 2,700 మంది హాజరవుతున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు యూడైస్ లెక్కల ప్రకారం కేటాయిస్తుండడంతో దుర్వినియోగమవుతోంది. అదనపు ఉపాధ్యాయులను కూడా అక్కడ నుంచి ఇతర పాఠశాలలకు బదిలీ చేయనున్నారు.

విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలు తప్పనిసరి

ఒంగోలు నగరం: వికసిత్ భారత్‌లో విద్యార్థులు భాగస్వాములు కావాలని ఏకేయూ ప్రిన్సిపల్ నిర్మలామణి కోరారు. శుక్రవారం విశ్వవిద్యాలయ సమావేశమందిరంలో ప్రధాని మోదీ పాల్గొన్న మంత్ర కార్యక్రమాన్ని విద్యార్థులు వీక్షించడానికి ఏర్పాటు చేశారు. విద్యార్థులు వృత్తినైపుణ్యాలు పెంచుకోవాలని, సమయపాలన అలవరుచుకోవాలని సూచించారు. వికసిత్ భారత్ 2047లో ప్రాధాన్యం వివరించారు.

రిమ్స్‌లో ఆధునిక వైద్యసేవలు!

- సమకూరిన రూ.2 కోట్ల విలువైన యంత్ర పరికరాలు

ఒంగోలు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి (రిమ్స్‌లో) అధునాతన వైద్యసేవలు దిశగా అడుగులు వేస్తోంది. ఆసుపత్రి ప్రారంభమై 14 ఏళ్లు పూర్తయినప్పటికీ సరైన వైద్య సౌకర్యాలు, నిపుణులు అందుబాటులో లేక సమస్యాత్మక కేసులు, క్లిష్టమైన శస్త్రచికిత్సలకు గుంటూరు జనరల్ ఆసుపత్రికి రిఫర్ చేయాల్సి వచ్చేంది. గత మూడేళ్లలో వైద్యుల సంఖ్య పెరిగినా అధునాతన పరికరాలు, వ్యాధి నిర్ధారణ సౌకర్యాలు సమకూరలేదు. రోగులు కొన్ని పరీక్షలు బయట చేయించుకోవాల్సి వచ్చేది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. తాజాగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలకు రూ.2 కోట్ల విలువైన వ్యాధి నిర్ధారణ యంత్ర పరికరాలు అందుబాటులోకి వచ్చాయి. –న్యూస్‌టుడే, రిమ్స్

కంటి వైద్య విభాగంలో రూ.25 లక్షలతో కొనుగోలు చేసిన ఎన్‌డీ యాగ్ లేజర్ మిషన్‌ను శుక్రవారం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ డి.మాణిక్యరావు ప్రారంభించారు. దీని ద్వారా శుక్లాల శస్త్రచికిత్సకు ముందస్తు పరీక్షలు చేయవచ్చు. గ్లకోమాకు సంబంధించి ఖచ్చితత్వంతో పరిస్థితిని అంచనా వేయొచ్చు. ఇప్పటివరకు పూర్వం కొనుగోలు చేసిన యంత్రాన్నే వినియోగిస్తున్నారు.

ఇటీవల రూ.40 లక్షల వ్యయంతో మైక్రోస్కోప్ డిజిటల్ ఎక్స్‌రే మిషన్‌ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం రెండు ఎక్స్‌రే మిషన్లు ఉన్నా నిత్యం వందలాది మందికి అవసరం కావడంతో సకాలంలో రిపోర్టు అందక ఇబ్బందులు పడుతున్నారు. కొత్త మిషన్‌లో పది నిమిషాల వ్యవధిలో రిపోర్టు చేతికొస్తుంది.

పల్మనాలజీ విభాగంలో ఊపిరితిత్తుల సామర్థ్యం, ఇతర సమస్యలు గుర్తించే పీఎఫ్‌టీ పరికరం అందుబాటులోకి వచ్చింది. స్కిన్ యాగ్ లైజర్ కొనుగోలు చేశారు. త్వరలో రూ.10 లక్షల విలువైన డెంటల్ ఎక్స్‌రే మిషన్ రానుంది.

☛ యూరాలజీ విభాగంలో రూ.50 లక్షలుతో యుటరోస్కోప్ యంత్రం ఏర్పాటు చేశారు. దీని ద్వారా మూత్ర సంబంధ వ్యాధులకు అధునాతన పరీక్షలు చేయవచ్చు. ☛ ఈఎన్‌టీ విభాగంలో ఇటీవల ఆడియో మెట్రీ పరికరం సమకూరింది. దీని ద్వారా వినికిడి లోపం ఎంత ఉందనేది స్పష్టంగా తెలుసు కోవచ్చు. ☛ రూ.5 లక్షలతో గైనికాలజీ విభాగంలో హిస్టరోస్కోపి మిషన్ ఏర్పాటు చేశారు. దీని ద్వారా గర్భసంచిలో గడ్డలు, సూక్ష్మస్థాయిలో ఉన్న బుడగలు గుర్తించవచ్చు.

తవ్వేస్తారు.. కాజేస్తారు

న్యూస్‌టుడే, పేర్నమిట్ట(సంతనూతలపాడు)

సంతనూతలపాడు మండలం పేర్నమిట్ట కొండ ప్రాంతాన్ని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయానికి కేటాయించారు. దీంతో చుట్టుపక్కల భూములకు డిమాండు ఏర్పడింది. ఇదే అదనుగా చేసుకుని కొందరు కొండను ఆక్రమించే యత్నం చేస్తున్నారు. కర్నూలు రోడ్డు వైపు విశ్వవిద్యాలయానికి వెళ్లే మార్గం సమీపంలో కొండను తవ్వేస్తున్నారు. రాత్రుళ్లు ఎర్రమట్టిని తవ్వి బయటకు చేరవేస్తున్నారు. దాన్ని ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. మరో వైపు ఎర్రమట్టి తీసిన ప్రదేశాన్ని నెమ్మదిగా చదును చేసుకొని ఆక్రమించేందుకు యత్నాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ తతంగమంతా అధికారులకు తెలిసినా పట్టించుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. పేర్నమిట్టలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయానికి సంబంధించి 109 ఎకరాల వరకు భూమి ఉంది. దాన్ని ఆనుకొని కొన్ని ప్రాంతాల్లో కొండ పోరంబోకు, డొంక పోరంబోకు ఇలా పలు ప్రభుత్వ భూములున్నాయి. విశ్వ విద్యాలయం రావడంతో ఎవరికి వారు ఖాళీగా ఉన్న భూమిని ఆక్రమించుకొని నిర్మాణాలు సాగిస్తున్నారు. గతంలో పలు ఆక్రమణలు జరిగినా వీటిని నిలువరించడంలో అధికారులు విఫలమయ్యారు. ప్రస్తుతం ఉన్న కాస్తంత ప్రభుత్వ భూమిని కాపాడేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

కొండను తవ్వి ఎర్రమట్టిని తరలించిన ప్రాంతం

విద్యార్థులూ.. శాసనసభ సమావేశాలు వీక్షిస్తారా?

భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా శాసనసభలో గతేడాది నవంబరులో 'విద్యార్థి అసెంబ్లీ సమావేశాలు' నిర్వహించడం తెలిసిందే. తాజాగా బడ్జెట్ సమావేశాలను నేరుగా తిలకించే అవకాశాన్ని విద్యార్థులకు శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కల్పించారు. ఈ నెల 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్న రాష్ట్ర బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలను రోజుకు 30 మంది విద్యార్థులు 45 నిమిషాల పాటు వీక్షించనున్నారు. చట్టసభలపై భావిభారత పౌరులైన విద్యార్థులకు అవగాహన పెంచడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ప్రధానోపాధ్యాయులు లేదా ప్రధానాచార్యులు తమ పాఠశాల, కళాశాల నుంచి శాసనసభ సమావేశాల సందర్శనకు వెళ్లే విద్యార్థుల జాబితాతో పాటు వారి సంతకాలు, ఆధార్ నంబరు తదితర వివరాలతో కూడిన జాబితాను స్కాన్ చేసి legis.passes@gmail.comకు పంపాలి. మరింత సమాచారం కోసం 8632449184 లేదా 8632449185 చరవాణి నంబర్లకు ఫోన్ చేయవచ్చునని పేర్కొన్నారు.

–న్యూస్‌టుడే, సీఎస్‌పురం

టిడ్కో ఇళ్లకు మెరుగులు!

పేద ప్రజలు నివాసం ఉండేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన టిడ్కో గృహాలకు కూటమి ప్రభుత్వంలో తుది మెరుగులు దిద్దుతున్నారు. గత అయిదేళ్ల వైకాపా ప్రభుత్వంలో పేదల నివాసాలను గాలికొదిలేశారు. 2018, ఆగస్టులో రాష్ట్రవ్యాప్తంగా టిడ్కో గృహాలను ప్రభుత్వం మంజూరు చేయగా, 2019, జులై నాటికి నిర్మాణాలు పూర్తయ్యాయి. తుది మెరుగులు అనంతరం లబ్ధిదారులకు పంపిణీ చేయడమే మిగిలింది. అద్దంకి పురపాలక సంఘం పరిధిలో రూ.54 కోట్లతో 960 ఇళ్లు పూర్తి చేశారు. ఇందులో 300 చదరపు అడుగుల వైశాల్యం కలిగినవి 768, 360 చ.అ. వైశాల్యం కలిగినవి 48, 430 చ.అ.వైశాల్యం కలిగినవి 144 నిర్మించారు. మౌలిక వసతుల కల్పనలో జాప్యం చోటు చేసుకుంది.

–న్యూస్‌టుడే, శింగరకొండ(అద్దంకి)

శింగరకొండ సమీపంలో నిర్మించిన టిడ్కో గృహసముదాయం

కూటమి ప్రభుత్వంతో పేదల కళ్లల్లో వెలుగులు: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం టిడ్కో గృహ లబ్ధిదారుల కళ్లల్లో ఆశలు కనిపించాయి. మొత్తం 960 మంది అనేక పర్యాయాలు తమకు కేటాయించిన గృహసముదాయాలను చూసుకుని వచ్చారు. నెల రోజుల కిందట గృహ సముదాయం పక్కన ఎకరా విస్తీర్ణంలో 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రం నిర్మాణానికి భూమిపూజ చేశారు. గృహాల మధ్య విద్యుత్తు నియంత్రికలు ఏర్పాటు చేశారు. తీగలు లాగి దీపాలు అమరుస్తున్నారు. నైపుణ్యం గల 35 మంది మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఎల్అండ్‌టీ యాజమాన్యం ఆధ్వర్యంలో ఎక్కడా రాజీపడకుండా ఉపరితల భవనాలకు రంగులు, విద్యుద్దీకరణ, సుందరీకరణ పనులు చకచకా జరుగుతున్నాయి. రూ.24 కోట్లతో మరమ్మతులు జరిపిస్తున్నారు. మురుగునీటిని శుద్ధి చేసే ప్రాజెక్టు నిర్మాణ పనులు సైతం చేపట్టనున్నారు. ఈ విషయమై ఏఈ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ ఏడాది జూన్ నాటికి లబ్ధిదారులకు గృహాలను అందించేందుకు మరమ్మతు పనులు చురుగ్గా జరుగుతున్నట్లు వివరించారు.

ఘనంగా క్విస్ ఫెస్ట్

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ఒంగోలు నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం క్విస్ ఫెస్ట్ -26 ఘనంగా ప్రారంభమైంది. తొలి రోజు ఇస్రో ఐపీఆర్‌సీ యూనిట్ మాజీ డైరెక్టర్ బదరీ నారాయణమూర్తి, బ్యాంక్ ఆఫ్ బరోడా రీజనల్ మేనేజర్ కృపా కిరణ్‌రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. కళాశాల ఛైర్మన్ నిడమానూరి సూర్యకల్యాణ చక్రవర్తి, వైస్ ఛైర్మన్ డాక్టర్ గాయత్రీ దేవి నేతృత్వంలో జరుగుతున్న కార్యక్రమంలో వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 1,200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణమూర్తి మాట్లాడుతూ ప్రస్తుతం టెక్నాలజీ పరుగులు పెడుతోందని, దానికి తగినట్లు విద్యార్థులు నైపుణ్యాలు పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను తిలకించారు. ఫెస్ట్ కన్వీనరుగా సమీర్‌కుమార్, కో-కన్వీనర్లుగా లక్ష్మీవరప్రసాద్, అరుణ్ వ్యవహరిస్తుండగా, ప్రిన్సిపల్ వైవీ హనుమంతరావు, ఫార్మసీ ప్రిన్సిపల్ కిషోర్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

ప్రాజెక్టును పరిశీలిస్తున్న కళాశాల ప్రతినిధులు

పర్యాటకాభివృద్ధితో స్థానికులకు ఉపాధి అవకాశాలు

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే : పర్యాటకాభివృద్ధితోనే స్థానికులకు ఉపాధి అవకాశాలొస్తాయని రాష్ట్ర విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. గిద్దలూరు పట్టణంలో శుక్రవారం ఆయన కలెక్టర్ రాజాబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డితో కలిసి పాకల బీచ్ ఉత్సవాల గోడపత్రికలను ఆవిష్కరించారు. ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుతోపాటు సముద్రతీరాల అభివృద్ధికి పాటుపడుతోందని మంత్రి పేర్కొన్నారు. చీరాల, సూర్యలంక బీచ్‌లు అభివృద్ధి చేయడంతో 1,100 గదులు అందుబాటులోకొచ్చాయని, తద్వారా స్థానికులకు ఉపాధి పెరిగిందన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 14, 15వ తేదీల్లో నిర్వహించే పాకల బీచ్ ఉత్సవాలను జయప్రదం చేయాలన్నారు. ఉత్సవాలకు అన్ని డిపోల నుంచి బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు వివరించారు. ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి మాట్లాడుతూ పర్యాటకాభివృద్ధికి కూటమి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందన్నారు. తొలుత పాకల బీచ్ ఉత్సవాల వీడియోను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సబ్‌కలెక్టర్ శివరామిరెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పాకల బీచ్ ఉత్సవాల గోడపత్రికను ఆవిష్కరిస్తున్న విద్యుత్తుశాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, కలెక్టర్ రాజాబాబు, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు

విజయవాడ రైలునిలయం, న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

07033/07034 కాకినాడ టౌన్-మైసూర్ ప్రత్యేక రైలు: మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తుంది. సామర్లకోట, రాజ మహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య రైలు నిలయాల్లో ఆగుతుంది.

07153/07154 బెంగళూరు- నర్సాపూర్ ప్రత్యేక రైలు: మార్చి 6వ తేదీ నుంచి మార్చి 28వ తేదీ వరకు రాకపోకలు సాగిస్తుంది. పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం రైలు నిలయాల్లో ఆగుతుంది.

శ్రీశైలం భక్తులకు ఊరట

పెదదోర్నాల, న్యూస్‌టుడే: శ్రీశైలం భక్తులకు రాష్ట్రప్రభుత్వం ఊరట కల్పించింది. పెదదోర్నాలతోపాటు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల చిరకాల కోరిక ఆర్టీసీ బస్టాండు నిర్మాణానికి చర్యలు చేపట్టింది. తెదేపా నియోజకవర్గ బాధ్యుడు గూడూరి ఎరిక్షన్‌బాబు స్పందించి స్థానిక నటరాజ్ కూడలిలోని 43 సెంట్ల ఆర్అండ్‌బీ స్థలాన్ని ఆర్టీసీకి బదలాయించేందుకు కృషి చేశారు. మూడు ప్లాట్‌ఫాంల నిర్మాణానికి టెండర్లు ఆహ్వానించగా, త్వరలో పనులు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.

ఉపాధిలో ఉరుకులు పరుగులు!

37 రోజుల్లో రూ.112.63 కోట్ల విలువైన పనులు పూర్తిచేయకుంటే వెనక్కే

న్యూస్‌టుడే, కలెక్టరేట్

కేంద్ర ప్రభుత్వం ఇటీవల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టాన్ని సవరించింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి వీబీజీ రామ్‌జీ పథకంగా పేరు మార్పు చేశారు. ఈ నేపథ్యంలో ఉపాధిహామీ పథకం కింద ఇచ్చిన నిధులన్నీ ఆలోపే ఖర్చు చేయాల్సి ఉంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామాల్లో నీటి సంరక్షణ పనులతోపాటు మెటీరియల్ కాంపొనెంట్ కింద పంచాయతీకి శాశ్వత ఆస్తులు సమకూరేలా పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. 2026-27 ఆర్థిక సంవత్సరం నుంచి కొత్త పథకం అమలు కానున్న నేపథ్యంలో పాత పథకం కింద మంజూరైన పనుల పూర్తి చేయడానికి కేంద్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో క్షేత్రస్థాయిలో పనులు వేగవంతం చేసేందుకు ఉమ్మడి ప్రకాశం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో ఎంపీడీవోలు, ఏపీవోలు, పీఆర్ ఏఈలు పర్యవేక్షిస్తున్నారు.

ఒంగోలు మండలం ఉలిచి గ్రామంలో జరుగుతున్న విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులు

మార్చి 15లోపు పూర్తి : 2024-25 ఆర్థిక సంవత్సరానికి ఉపాధిహామీ పథకం కింద గ్రామాల్లో సీసీ, బీటీ రహదారుల తోపాటు మురుగు కాలువల నిర్మాణం నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి రూ.15 కోట్ల చొప్పున మంజూరు చేశారు. నిధుల కొరతను దృష్టిలో ఉంచుకుని 2025-26 ఆర్థిక సంవత్సరానికి రూ.5 కోట్ల చొప్పున 4 కేటాయించారు. ఆయా పనులకు కూడా ఇటీవలే మంజూరు తీసుకున్నారు. ప్రస్తుతం పురోగతిలో ఉన్న 1,173 పనులకు 868 పనులు గతేడాది మంజూరైనవే. మార్చి 15వ తేదీ లోగా పనులు పూర్తిచేయకుంటే నిధులు వెనక్కి వెళ్లిపోతాయని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఆదేశాలు జారీ చేసింది. దీంతో క్షేత్రస్థాయిలో అసంపూర్తిగా ఉన్న గ్రామ సచివాలయాలు, రైతు వికాస కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్‌తోపాటు సీసీ, బీటీ, మెటల్ రహదారులతోపాటు మ్యాజిక్ డ్రెయిన్లు, పశువుల గోకులం షెడ్లు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. పూర్తయిన పనులకు సంబంధించిన బిల్లులను మార్చి నెలాఖరులోపు అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఇలా మంజూరైన పనులన్నీ ప్రస్తుతానికి ఆన్‌లైన్‌లో పురోగతిలో చూపిస్తున్నారు. నిర్దేశిత లక్ష్యం మేరకు మిగిలిన 37 రోజుల్లో రూ.112.63 కోట్ల విలువైన పనులు చేయాల్సి ఉండటంతో అధికార యంత్రాంగానికి సంక్లిష్టంగా మారింది.

2025-26 ఆర్థిక సంవత్సరానికి మంజూరైన పనుల పురోగతి వివరాలు	మంజూరైన మొత్తం పనులు	నిధుల అంచనా	ఇప్పటివరకు పూర్తయిన పనులు	ఖర్చు చేసింది	పురోగతిలో ఉన్న పనులు	ఖర్చు చేయాల్సింది
	1,570	రూ.189.72 కోట్లు	397	రూ.77.09 కోట్లు	1,173	రూ.112.63 కోట్లు

ఉద్యోగ ప్రకటన

శివసాయి ఎయిడెడ్ ప్రాథమికోన్నత పాఠశాల, 32వ బ్లాక్, మార్కాపురం, మార్కాపురం జిల్లా.

ప్రకాశం జిల్లా విద్యాశాఖాధికారిగారు, ఒంగోలు వారి ఉత్తర్వులు ఆర్.సి.నెం. 6579/సి2/2024 తేది: 05/02/2026 మేరకు మా పాఠశాలలో ఖాళీగా గల 3 ఎయిడెడ్ పోస్టులకు భర్తీ చేసుకొనుటకు గతంలో ఇచ్చిన అనుమతి మేరకు 20-01-2026 తేదీ నాటికి 134 దరఖాస్తులు మాత్రమే ఆన్‌లైన్‌లో వచ్చినవి. ఈ పోస్టులకు ఆన్‌లైన్ ద్వారా సిబిటి విధానంలో పరీక్ష జరుగును. కానీ తగినంత మంది అభ్యర్థులు రాని కారణంగా దరఖాస్తులు చేసుకొనడానికి 15-02-2026 వరకు గడువును పొడిగించడమైనది. కావున అర్హత గల అభ్యర్థులు ఎస్.ఎ-మ్యాథ్స్ (ఓసి)-1, ఎస్.ఏ. సాంఘీకశాస్త్రం (ఓసి)-1, గ్రేడ్2 హిందీ (ఓసి)-1 ఎయిడెడ్ పోస్టులకు దరఖాస్తులు ఆన్‌లైన్ ద్వారా మరియు పోస్టు ద్వారా కరస్పాండెంటుకు పంపుకొనవలసినదిగా కోరడమైనది.

ఇట్లు కరస్పాండెంట్

(c) eenadu

సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తాం

మాట్లాడుతున్న ధనుంజయరెడ్డి

చీమకుర్తి, న్యూస్‌టుడే: సాంకేతికపరమైన అంశాల గురించి అవగాహన కల్పించేందుకు మైనింగ్ ఇంజినీర్లకు తరచూ సదస్సులు ఏర్పాటు చేస్తామని అఖిల భారత మైనింగ్ ఇంజినీర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ధనుంజయ రెడ్డి పేర్కొన్నారు. చీమకుర్తి మండలం రామతీర్థంలోని గ్రానైట్ వృత్తి శిక్షణ కేంద్రంలో శుక్రవారం జరిగిన ఒంగోలు, విజయవాడ చాప్టర్ మైనింగ్ ఇంజినీర్ల అసోసియేషన్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ చాప్టర్ ఛైర్మన్‌గా వీబీసీ కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యరెడ్డి ఎన్నికయ్యారు. అఖిల భారత కార్యదర్శి బి.సాహుకుయింటి పాల్గొన్నారు. వైస్ ఛైర్మన్‌గా గనుల శాఖ ఏజీ రవి వర్మ, కార్యదర్శిగా పి.వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శిగా కోదండపాణి, కోశాధికారిగా ఏ.రవిబాబు ఎన్నుకున్నారు. సమావేశంలో పలు అంశాలు చర్చించి తీర్మానించారు. గెలాక్సీ గ్రానైట్ యజమానుల సంఘం ప్రతినిధులు భక్త భరత్, ఆదిశేషు, ఆర్.పి. రమణన్, చలువాది బదరీనారాయణ, పలువురు మైనింగ్ ఇంజినీర్లు పాల్గొన్నారు.

పొగాకు బోర్డులో భారీగా బదిలీలు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పొగాకుబోర్డులో భారీగా బదిలీలు జరిగాయి. ఈ మేరకు బోర్డు కార్యదర్శి దివి వేణుగోపాల్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బోర్డు ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి ఎస్.రామారావును గుంటూరులోని బోర్డు ప్రధాన కార్యాలయానికి బదిలీ చేయగా, రాజమహేంద్రవరం ఆర్.ఎం.జీఎల్‌కె ప్రసాద్‌ను ఒంగోలుకు నియమించారు. వేలం కేంద్రం నిర్వహణాధికారులు జి.సునీల్ (కొండపి), కేవీ.రామకృష్ణ (వెల్లంపల్లి)ను కర్ణాటకకు బదిలీ చేశారు. సత్యశ్రీనివాస్ (ఆర్.ఎం.కార్యాలయం), గిరి రాజకుమార్ (పొదిలి)లను గుంటూరు ప్రధాన కార్యాలయానికి మార్చారు. రాజగోపాల్ (కందుకూరు-27)ను రాజమహేంద్రవరం, ఆర్‌ఎంవో. శివకుమార్ (కందుకూరు-26)ను కొయ్యలగూడెం, అట్లూరి శ్రీనివాసరావు (టంగుటూరు)ను జంగారెడ్డిగూడెం-2, కర్ణాటక నుంచి సిద్ధరామ్ దాంగేను టంగుటూరు, శంకరరావు (గుంటూరు)ను కొండపికి, పి. హేమసుందరను దేవరపల్లి నుంచి వెల్లంపల్లికి, టి.రామాంజనేయులు హారే గోపాలపురం నుంచి పొదిలికి, బి. చంద్రశేఖర్ (కందుకూరు-2) నుంచి కందుకూరు-1, హెచ్‌వీ.విజయకుమార్ (హెచ్‌డీ కోట)ను కందుకూరు-2కు బదిలీ చేశారు.

జిల్లా పంచాయతీ కార్యాలయంలో కమాండ్ కంట్రోల్ రూమ్

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య నిర్వహణ, ఇంటిపన్ను వసూళ్లపై రోజువారీ పర్యవేక్షణ నిమిత్తం స్థానిక జిల్లా పంచాయతీ కార్యాలయంలో మూడు బృందాలతో కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు డీపీవో ఎం.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆయా బృందాలు ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోల నుంచి మండలాల వారీగా నివేదికల సేకరణతోపాటు, ప్రజల్లో సంతృప్తి శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

అతివలే రథసారథులు

☛ పాల సేకరణతో ఏటా రూ.7 కోట్ల ఆదాయం

వ్యవసాయంలో అనుకున్న దిగుబడులు రాక పోవడం.. ప్రతికూల పరిస్థితులు వెంటాడుతుండటంతో రైతులు ప్రత్యామ్నాయంగా పశుపోషణ వైపు అడుగులు వేశారు. లాభసాటిగా మారిన పాల సేకరణలో అతివలే కీలకపాత్ర పోషిస్తూ కుటుంబానికి చుక్కానిలా నిలుస్తున్నారు. జిల్లాలో అధిక పాల ఉత్పత్తి చేసే గ్రామాల్లో ఒకటైన రాజంపల్లిలో వారిది కీలకపాత్ర. అక్కడి నారీశక్తి విజయ ప్రస్థానం ఇది.

—న్యూస్‌టుడే, దర్శి, అద్దంకి

దర్శి మండలంలోని రాజంపల్లిలో దాదాపు 350 రైతు కుటుంబాలు పశు పోషణతోనే ఉపాధి పొందుతున్నాయి. గ్రామంలో దాదాపు 1,200 నుంచి 1,500 వరకు గేదెలున్నాయి. అక్కడి ఏడు పాల కేంద్రాల ద్వారా రోజుకు 2.5 వేల లీటర్ల పాలు సేకరిస్తున్నారు. కొన్ని కుటుంబాల వారు 15 నుంచి 30 వరకూ పశువులను పోషిస్తున్నారు. ఈ క్రమంలో ఏడాదికి 9 లక్షల లీటర్ల పాలు సరఫరా చేసి ఏడాదికి రూ.7 కోట్లకు పైగా ఆదాయాన్ని ఆర్జిస్తున్నారు.

ప్రతి దశలోనూ వారే..

తరుణి

పశుపోషణ కొంత కష్టసాధ్యమైనా మహిళామణులే ముందుండి నడిపిస్తున్నారు. నిత్యం పశుగ్రాసం అందించటం మొదలు, పాలు పితకటం, కేంద్రాలకు తరలించటంలో వారే ప్రధానపాత్ర పోషిస్తున్నారు. కొందరు స్వయంగా రిక్షాలపై పశుగ్రాసాన్ని తీసుకొస్తున్నారు. పాల ఉత్పత్తి కారణంగా ఆదాయం పెరగడంతో పిల్లలను ఉన్నత చదువులు చదివించుకుంటున్నారు. వ్యవసాయం పెట్టుబడికి కూడా ఇదే మూలధనంగా ఉపయోగించుకుంటున్నారు. గతంలో లీజుకు తీసుకున్న స్థలాల్లో గ్రాసం పెంపకం లేదా కొనుగోలు చేసేవారు. దీనివల్ల ఖర్చులు పెరగటంతో సొంతంగా పశుగ్రాసాన్ని సాగు చేస్తున్నారు. పచ్చిగడ్డితో పాటు, దాణా, మాగుడుగడ్డి, తవుడు అదనంగా అందిస్తున్నారు. కుటుంబ సభ్యులు అందరూ దీనిలో భాగస్వామ్యం వహించడంతో పని తేలికై నిరంతర ఆదాయం పొందుతున్నారు. వ్యాధులబారిన పడకుండా చర్యలు తీసుకుని నష్టాలు వీలైనంత మేర తగ్గించుకుంటున్నారు. పశువైద్యులు వచ్చి అవసరమైన వైద్యం అందించేలా ఏర్పాట్లు చేసుకుంటున్నామని మహిళా రైతులు ఆత్మవిశ్వాసంతో చెబుతున్నారు.

కేంద్రంలో పాలు పోస్తున్న రాజంపల్లికి చెందిన రమణమ్మ

నాణ్యత ఉంటేనే పొగాకుకు గిట్టుబాటు ధర

పొగాకులో తెగుళ్లను పరిశీలిస్తున్న బోర్డు ఈడీ విశ్వశ్రీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: పొగాకు పంటలో నాణ్యమైన గ్రేడింగ్ ద్వారా మార్కెట్‌లో గిట్టుబాటు ధర లభిస్తోందని బోర్డు ఈడీ బి. విశ్వశ్రీ సూచించారు. ఒంగోలు మండలం త్రోవగుంటలో పొగాకు తోటను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పంట దిగుబడుల గురించి రైతులతో మాట్లాడారు. పేనుబంక, మల్లె తెగులు ఉన్నట్లు ఆమె దృష్టికి తీసుకొచ్చారు. తెగుళ్ల నివారణకు పురుగు మందును నీటిలో కలిపి పిచికారీ చేయాలని సూచించారు. అందుకు అవసరమైన సలహాల కోసం వేలం కేంద్రం అధికారులను సంప్రదించాలన్నారు. క్యూరింగ్, గ్రేడింగ్ సమయంలో యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బోర్డు ప్రాంతీయ కార్యనిర్వహణాధికారి ఎస్. రామారావు, ఒంగోలు-2 వేలం కేంద్రం నిర్వహణాధికారి తులసి పాల్గొన్నారు.

పనిభారం తగ్గించాలని వినతి

జేసీ కల్పనాకుమారికి మొక్క అందజేస్తున్న వీఆర్వోల సంఘం నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో రీ సర్వే జరుగుతున్న నేపథ్యంలో ఇతర శాఖలకు సంబంధించిన సర్వేల ద్వారా వీఆర్వోలపై పనిభారం ఎక్కువగా ఉంటుందని ఆ సంఘం నాయకులు కలెక్టర్ కల్పనాకుమారికి విన్నవించారు. స్థానిక ప్రకాశం భవన్‌లోని ఛాంబర్‌లో శుక్రవారం జిల్లా వీఆర్వోల సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి మొక్క అందజేశారు. వెబ్‌ల్యాండ్‌లో 'ఇతరులు'గా నమోదైన చోట భూ యజమానులను విచారించి దస్త్రాలు సరిచేయడంతోపాటు, హక్కుదారుల పేర్లను ఆన్‌లైన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదిరెడ్డి, నాయకులు ఎం.సురేష్, ఎస్‌కేఎస్.దాని, జయలక్ష్మి, అనూష తదితరులు పాల్గొన్నారు.

షాట్‌పుట్‌లో వెన్నూరు విద్యార్థి ప్రతిభ

షాట్ పుట్ విసురుతున్న ప్రసన్న కుమార్

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి మండలం వెన్నూరు గ్రామానికి చెందిన వెలిది శ్రీమారుతీ ప్రసన్నకుమార్.. దిల్లీలో నిర్వహించిన జాతీయ స్థాయి స్పెషల్ ఒలింపిక్స్ భారత్ ఛాంపియన్‌షిప్‌లో షాట్‌పుట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకం సాధించాడు. ప్రస్తుతం అతడు కనుమళ్లలోని ఓ కళాశాలలో వెటర్నరీ కోర్సు చదువుతున్నాడు. గ్రామంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఆరో తరగతి చదివే సమయంలో క్రీడలపై శ్రీమారుతీ ప్రసన్నకుమార్ చూపుతున్న ఆసక్తిని గమనించి.. పాఠశాల ఉపాధ్యాయుడు కోనూరి హనుమంతరావు ప్రోత్సహించారు. దీంతో 2025 ఏప్రిల్‌లో ఏలూరు జిల్లా తోటపల్లిలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లో శ్రీమారుతీ ప్రసన్నకుమార్ పాల్గొని 200 మీటర్ల పరుగు పందెం, షాట్‌పుట్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. దిల్లీలో గురువారం నిర్వహించిన షాట్‌పుట్ పోటీలో రాణించి బంగారు పతకం అందుకున్నట్లు అతడి తల్లిదండ్రులు వి.వెంకటేశ్వర్లు, కల్యాణి తెలిపారు. దీంతో వారంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

భారీ లారీ.. రోడ్డు మధ్యలో ఆగి!

లారీని పక్కకు తీయిస్తున్న ఎస్సైలు అజయ్‌బాబు, కృష్ణయ్య

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: స్థానిక ఎండ్లూరుడొంక వద్దనున్న కల్వర్టుపై పెద్ద లారీ ఒకటి ఇరుక్కుపోయింది. పెద్ద మిషనరీతో కంటైనర్ ఒకటి చెన్నై నుంచి బళ్లారికి వెళ్తుంది. ఎండ్లూరు డొంక వద్ద తాత్కాలికంగా వేసిన కల్వర్ట్ వద్ద కంటైనర్ కింది భాగం రోడ్డుకు తగలడంతో వాహనం అక్కడికక్కడే నిలిచిపోయింది. రోడ్డు మొత్తం సదరు లారీ ఉండటంతో రెండు వైపులా వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. ఉదయం రెండు గంటలకు పైగా ట్రాఫిక్ చిక్కు వీడలేదు. సంతనూతలపాడు, చీమకుర్తి ఎస్సైలు అజయ్‌బాబు, కృష్ణయ్యలు మరో పెద్ద లారీని తీసుకొచ్చి రోడ్డు మధ్యలో నిలిచిన భారీ వాహనాన్ని పక్కకు లాగించారు. ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు.

నేడు, రేపు బాలోత్సవాలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో శని, ఆదివారాల్లో ప్రకాశం బాలోత్సవాలు జరపడానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు బండారు లక్ష్మీనారాయణ, సభ్యులు వివరాలు తెలియజేశారు. బాలోత్సవం తృతీయ పిల్లల పండగకు అవసరమైన వేదిక సిద్ధం చేశామన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలతో తొలిరోజు ప్రారంభమవుతుందన్నారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, కలెక్టర్ రాజాబాబు, డీఈవో రేణుక, నగర మేయర్ సుజాత, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు. దేశభక్తి, రాజ్యాంగం పట్ల అవగాహన, శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడంతోపాటు అకడమిక్, సాంస్కృతిక అంశాల్లో పిల్లల్లో దాగివున్న సృజనాత్మకతను వెలికి తీయడమే ఈ వేడుకల లక్ష్యమన్నారు. వ్యాసరచన, వక్తృత్వం, కథారచన, సైన్స్ మోడల్స్, అభ్యుదయ గీతాలాపన, జానపద నృత్యాలు, కోలాటం వంటి కార్యక్రమాలు జరుగుతాయని, 200 పాఠశాలల నుంచి 3,500 మంది విద్యార్థులు పాల్గొంటారని అంచనా వేశామన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ వీరాంజనేయులు, ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

లైంగిక వాంఛ తీర్చలేదని హత్య

గోగినేనివారిపాలెం కేసును ఛేదించిన పోలీసులు

పొదిలి, న్యూస్‌టుడే: లైంగిక వాంఛ తీర్చలేదన్న కోపంతో ఓ మహిళ మెడకు ప్లాస్టిక్ తాడు బిగించి హత్య చేసిన నిందితుడిని పోలీసులు అరెస్టు చేశారు. పొదిలి సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం కనిగిరి డీఎస్పీ పి.సాయి ఈశ్వర్ యశ్వంత్ సీఐ ఎం.రాజేష్‌కుమార్‌తో కలిసి విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు.. పొదిలి మండలం గోగినేనివారిపాలెం గ్రామానికి చెందిన మేడబలిమి ఏడుకొండలుకు గ్రామంలో కొంతమంది మహిళలతో అక్రమ సంబంధం ఉన్నట్లు బుల్లెమ్మ ఏడుకొండలు భార్యకు చెప్పింది. దీంతో ఏడుకొండలు భార్య పిల్లలను తీసుకుని పుట్టింటికి వెళ్లిపోయింది. అప్పటి నుంచి నిందితుడు బుల్లెమ్మపై పగ పెంచుకున్నాడు. నాలుగు నెలల క్రితం బుల్లెమ్మ భర్త మల్లికార్జునరావు అనారోగ్యంతో మరణించాడు. అప్పటినుంచి ఆమె ఇంట్లో ఒంటరిగా ఉంటుంది. ఇదే అవకాశంగా డిసెంబర్ 18వ తేదీ రాత్రి బుల్లెమ్మపై పగ తీర్చుకునేందుకు లైంగిక కోరిక తీర్చాలని ఇంట్లోకి వెళ్లాడు. ఆమె ఒప్పుకోకపోవడంతో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగింది. విషయం బయటకు తెలిస్తే పరువుపోతుందని ఏడుకొండలు అక్కడే ఉన్న ప్లాస్టిక్ తాడుతో బుల్లెమ్మ మెడకు చుట్టి హత్య చేసి పారిపోయాడు. అప్పుడు పోలీసులు అనుమానాస్పద కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేశారు. అప్పటి నుంచి పోలీసులకు చిక్కకుండా జాగ్రత్త పడ్డాడు. ఎప్పటికైనా పోలీసుల నుంచి తప్పించుకోలేనని భావించిన నిందితుడు శుక్రవారం గ్రామ వీఆర్వో కిలారి సుబ్బారావు ఎదుట నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ కేసులో ప్రతిభ కనపర్చిన పొదిలి సీఐ ఎం.రాజేష్‌కుమార్, హెడ్‌కానిస్టేబుల్ షాకీర్, కానిస్టేబుల్ కోటేశ్వరరావులను డీఎస్పీ అభినందించారు. కానిస్టేబుళ్లకు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు.

వివరాలు వెల్లడిస్తున్న కనిగిరి డీఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్

కుటుంబ కలహాలతో రైతు ఆత్మహత్య

ముండ్లమూరు, న్యూస్‌టుడే: కుటుంబ కలహాల నేపథ్యంలో రైతు విష రసాయనం తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన పెద్దఉల్లగల్లు గ్రామంలో చోటు చేసుకుంది. ఏఎస్సై వెంకటేశ్వర రెడ్డి తెలిపిన వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మోతుకూరి సుబ్బారావు (47), భార్య సుభాషిణి మధ్య గత కొంతకాలంగా గొడవలు జరుగుతున్నాయి. గురువారం రాత్రి వారు మళ్లీ గొడవ పడ్డారు. శుక్రవారం ఉదయం వరి చేనుకు మందు పిచికారీ చేసేందుకు దంపతులతో పాటు సహాయకుడు శ్రీను పొలం వెళ్లారు. మనస్తాపానికి గురైన సుబ్బారావు ఒక్కసారే పురుగుల మందు తాగడంతో అతన్ని ఆటోలో దర్శి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్య కోసం ఒంగోలు తరలిస్తుండగా, మార్గంమధ్యలో మృతిచెందారు. మృతదేహాన్ని ఎస్సై కమలాకర్ పరిశీలించారు. ఏఎస్సై వెంకటేశ్వరరెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గుర్తు తెలియని మృతదేహం స్వాధీనం

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే: శింగరకొండ అభయాంజనేయస్వామి విగ్రహం సమీపంలో గురువారం పోలీసులు ఓ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అయితే వివరాలేమీ లభ్యంకాకపోవడంతో మృతుని చిత్రాన్ని రాష్ట్రంలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు పంపారు. ఆర్టీసీ బస్సులపై గోడపత్రం అతికించారు. ఆచూకీ తెలిసిన వారు వెంటనే అద్దంకి పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని సీఐ సుబ్బరాజు కోరారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 133, రిటైల్ లైవ్ - 160, చికెన్ విత్ స్కిన్ - 232, చికెన్ స్కిన్‌లెస్- 264

ద్విచక్ర వాహనాల చోరీ కేసులో నిందితుడికి జైలు

ఒంగోలు న్యాయవిభాగం, న్యూస్‌టుడే: మోటారు సైకిళ్ల దొంగతనం చేసినట్లు నమోదైన కేసులో నిందితుడు బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపూరుపాలేనికి చెందిన ఉయ్యూరు మణికంఠకు ఒంగోలు మొబైల్ కోర్టు ప్రథమశ్రేణి న్యాయమూర్తి వి.వెంకటేశ్వరరావు శుక్రవారం జైలు శిక్ష విధించారు. కేసు వివరాల ప్రకారం.. మణికంఠ కొత్తపట్నం మండలం అల్లూరులో 2025 జనవరి 1న ఇంటి ముందు నిలిపి ఉంచిన పి.రామకృష్ణారెడ్డి మోటారు సైకిల్‌ను చోరీ చేశాడు. జులై 31న అదే గ్రామంలో కె.వెంకటనారాయణ ద్విచక్ర వాహనాన్ని అపహరించాడు. నిందితుడి వద్ద చోరీ సొత్తు గుర్తించిన చీరాల పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకొని విచారించగా.. నేరాన్ని అంగీకరించాడు. చీరాల పోలీసుల సమాచారం మేరకు. . కొత్తపట్నం పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేసి నిందితుడిపై కోర్టులో ఛార్జిషీటు దాఖలు చేశారు. కేసు విచారించిన న్యాయమూర్తి నిందితుడిపై నేరం రుజువైనందున ఏడాది జైలు శిక్ష విధించారు.

ఎట్టకేలకు ఎల్ఐసీ డీవోపై కేసు నమోదు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కందుకూరు ఎల్ఐసీ కార్యాలయ పరిధిలో ఏజెంటుగా ఉన్నప్పుడు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి.. బీమా నగదు స్వాహా చేసిన.. ప్రస్తుత మార్కాపురం కార్యాలయ డీవో పూజల శ్రీనివాసులుపై పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. శ్రీనివాసులు తన బంధువులను నామినీలుగా చేర్చి.. కొందరి పేరిట పాలసీలు కట్టాడు. మూడేళ్ల తరువాత పాలసీదారులు మృతిచెందినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రాలు సృష్టించి, బీమా సొమ్మును తొలుత నామినీల ఖాతాల్లో జమచేయించి.. అనంతరం వారి నుంచి తన ఖాతాలోకి మళ్లించుకున్నాడు. అయితే పాలసీదారులుగా ఉన్న వారి పేరిట ఇతర పాలసీలు కూడా ఉండటం.. ఎల్ఐసీలో కొత్త సాఫ్ట్‌వేర్ ప్రవేశపెట్టి అన్నింటిని ఆన్‌లైన్ చేస్తుండటంతో నకిలీ పాలసీల వ్యవహారం బయటపడింది. దీనిపై 10 రోజుల క్రితం శ్రీనివాసులును ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. అనంతరం విచారణ చేయగా.. మొత్తం నాలుగు పాలసీల్లో అవకతవకలకు పాల్పడి రూ. 6.83 లక్షల మోసానికి పాల్పడినట్లు గుర్తించారు. ఆ మేరకు కందుకూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగరాజు తెలిపారు.

ప్రార్థనా మందిరంపై దాడిచేసిన వారిపై..

రామ్‌నగర్(అద్దంకి): అద్దంకి రామ్‌నగర్‌లోని ఓ ప్రార్థనా మందిరంపై దాడి చేసి, ఫర్నీచర్ అపహరించిన సంఘటనపై కేసు నమోదైంది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. సీఐ సుబ్బరాజు కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. జె.పంగులూరు మండలం భగవాన్‌రాజుపాలేనికి చెందిన ఓ వ్యక్తి రెండు దశాబ్దాల క్రితం అద్దంకి రామ్‌నగర్ సమీపంలో ఓ ప్రార్థనామందిరం నిర్మించారు. ప్రతిరోజూ అక్కడ ప్రార్థనలు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి పట్టణానికి చెందిన మరో వ్యక్తి 15 మందితో వచ్చి ప్రార్థనా మందిరాన్ని ధ్వంసం చేసి అందులోని ఖరీదైన వస్తువులు అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ వెల్లడించారు.

అదుపు తప్పి కారు బోల్తా

ప్రమాదానికి గురైన కారు, విరిగిపోయిన విద్యుత్తు స్తంభం

మద్దిపాడు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి వేగంగా వెళ్తున్న కారు జాతీయ రహదారి డివైడర్‌పై బోల్తా పడిన సంఘటన మద్దిపాడు మండల పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒంగోలు నుంచి అద్దంకి వైపు వేగంగా ఈ కారు వెళ్తుంది. సీతారామపురం కొష్టాల్ వద్దకు రాగానే అడ్డుగా వచ్చిన ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి అదుపు తప్పి డివైడర్ పైకి ఎక్కి విద్యుత్తు స్తంభాలను ఢీకొట్టి బోల్తా పడింది. స్థానికులు కారులో ఉన్న ఇద్దరు వ్యక్తులను బయటకు తీశారు. వారికి ఎటువంటి గాయాలు కాకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. కారును హైవే జేసీబీతో బయటకు తీశారు. విరిగిపోయిన రెండు స్తంభాలను హైవే అధికారులు తొలగింపజేసి మరమ్మతులు చేపట్టారు. ఈ ఘటనతో జాతీయ రహదారిపై కొంత సమయం ట్రాఫిక్ నిలిచిపోగా.. పోలీసులు పునరుద్ధరించారు.

కెనరా బ్యాంక్ Canara Bank భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ప్రాంతీయ కార్యాలయం : ఒంగోలు
2వ లైన్, భాగ్య నగర్, ఒంగోలు-523001,
☎ 08592-280410, 8332997013

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9 నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద ఆస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులు చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది **24.02.2026** న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 24.02.2026, ఉ॥ 11.30 గం.ల నుండి మ॥ 12.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ఆ పోర్టల్‌లో చలానా జెనరేట్ చేసుకొని చలాన్‌లోని ఖాతా వివరములుకు ధరావత్తును RTGS/NEFT ద్వారా తేది: 23.02.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

కెనరా బ్యాంక్, కలుజువ్వలపాడు బ్రాంచ్ (13689), ఫోన్: 94409 05274, 83329 97013

1. ఋణగ్రహీత: శ్రీ బండారు వెంకట నారాయణ, తండ్రి: శ్రీ సుబ్బయ్య, శ్రీమతి బండారు రమాదేవి, భర్త: శ్రీ బండారు వెంకట నారాయణ, హామీదారు : శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న, తండ్రి: శ్రీ పెద్దన్న
మొత్తం బకాయి : తేది.14.01.2026 నాటికి రూ.25,96,697/- + తేది.15.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, పొదిలి సబ్-రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం మండలం, రాయవరం గ్రామం, రాయవరం పంచాయితీ, రైల్వే స్టేషన్ రోడ్డు, దుర్గమ్మ కాలనీ, రామాలయం దగ్గర, సర్వే నెం.77/4 నందు **451.00 చ॥గ॥** స్థలం మరియు అందులోని అసంపూర్తిగా నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: రైల్వే స్టేషన్ రోడ్డు, దక్షిణం: తమ్మిశెట్టి పెద్దన్న గారి స్థలం & గోగులదిన్నె రస్తా, పడమర: రస్తా, ఉత్తరం: కుంచల వెంకటయ్య & తమ్మిశెట్టి వెంకట రత్నం గార్ల స్థలం.
రిజర్వు ధర: రూ. 54,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 5,40,000/-

కెనరా బ్యాంక్, మార్కాపూర్ బ్రాంచ్ (13667), ప్రకాశం జిల్లా. ఫోన్: 94409 05281

2. ఋణగ్రహీత(లు): M/s గిరిజ స్లేట్ స్టోన్, ప్రొప్రయిటర్ : శ్రీ బండారు వెంకట నారాయణ, హామీదారు : శ్రీ తమ్మిశెట్టి పెద్దన్న, తండ్రి : శ్రీ పెద్దన్న
మొత్తం బకాయి : తేది.31.12.2025 నాటికి రూ.16,05,831/- + తేది.01.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు సబ్ రిజిస్ట్రేషన్ జిల్లా, మార్కాపురం ఎస్ఆర్ఒ, మున్సిపల్ పరిధి మరియు టౌన్, మార్కాపురం, ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఎస్.నెం. 1204 మరియు 1205, ప్లాట్ నెం. 21 సగభాగం, డోర్ నెం. 1/346B, (మార్కాపురం, ఎస్ఆర్ఒ రిజిష్టర్డు సేల్‌డీడ్ తేది **16/03/2015** దాక్యుమెంట్ నెం.**2132/2015**) బండారు వెంకట నారాయణ, తండ్రి: సుబ్బయ్య పేరుసగల మొత్తం **707.92 చ॥గ॥** ఇండస్ట్రియల్ స్థలం మరియు అందులోని జిఐ షీట్ రూఫింగ్ షెడ్. హద్దులు: ఉత్తరం: రోడ్డు నెం.3, దక్షిణం: రావి భాషాపతి రెడ్డి స్థలం, తూర్పు: రోడ్డు నెం.2, పడమర: కనమర్లపూడి రాజశేఖర్ మరియు ప్లాట్ నెం. 21 భాగం.
రిజర్వు ధర: రూ. 30,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 3,00,000/-

కెనరా బ్యాంక్, కురిచేడు బ్రాంచ్ (13665), ప్రకాశం జిల్లా. ఫోన్: 89193 90313 & 94409 05279

3. మరణించిన ఋణగ్రహీత శ్రీ కంభంపాటి నాగేశ్వర రావు, తండ్రి : శ్రీ నాగయ్య యొక్క చట్టరీత్యా వారసులు : శ్రీమతి కంభంపాటి రాణి, భర్త : లేటు శ్రీకంభంపాటి నాగేశ్వర రావు. మరణించిన హామీదారు యొక్క చట్టరీత్యా వారసులు : శ్రీమతి కంభంపాటి నాగమణి, భర్త : లేటు శ్రీ దేవిడ్ కంభంపాటి
మొత్తం బకాయి : తేది.19.01.2026 నాటికి రూ.9,82,213/- + తేది.20.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
శ్రీ కంభంపాటి నాగేశ్వరరావు, తండ్రి: శ్రీ నాగయ్య పేరునగల ఆస్తి: ప్రకాశం జిల్లా, మార్కాపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్ జిల్లా, కురిచేడు మండలం, సర్వే నెం.178/2, డి.నెం. 5-113 నందు **76 చ॥గ॥** స్థలం మరియు అందులోని బిల్డింగ్ యావత్తు. హద్దులు: తూర్పు: లక్కెపోగు జాన్ స్థలం, దక్షిణం: లోనికి వెలుపలకు వెళ్లేరోడ్డు, పడమర: కోలా రత్నం ఇల్లు, ఉత్తరం: కంభంపాటి జాన్ స్థలం.
రిజర్వు ధర: రూ. 6,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 65,000/-

4. ఋణగ్రహీత : శ్రీ మేకల చౌదయ్య, తండ్రి: వెంకటేశ్వర్లు మరియు హామీదారు: శ్రీ కట్రాజు నాగరాజు, తండ్రి: అంకయ్య
మొత్తం బకాయి : తేది.19.01.2026 నాటికి రూ.9,44,759/- + తేది.20.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ప్రకాశం జిల్లా, మార్కాపురం రిజిస్ట్రేషన్ జిల్లా, దర్శి సబ్-జిల్లా, కురిచేడు మండలం, నమశివాయపురం గ్రామపంచాయతీ ఏరియా, నమశివాయపురం గ్రామం, సర్వే నెం. 309/3 నందు మొత్తం ఎ. 0.80 సెంట్లులో ఎ. 0.73.87 సెంట్లు ఖాళీ స్థలం మరియు 384 చ॥గ॥లో నిర్మించిన ఆర్‌సిసి రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్. ఖాళీ స్థలానికి హద్దులు: తూర్పు: కాట్రాజు చిన వెంగయ్య యొక్క భూమి, దక్షిణం: పెద్దవరం నుండి కురిచేడు రోడ్డు, పడమర: మేకల వీరయ్య కుమారుల యొక్క భూమి, ఉత్తరం: కాట్రాజు నాగరాజు. (దర్శి ఎస్.ఆర్.ఒ, రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. **5264/2010** తేది **28/07/2010** గల ఆస్తి).
రిజర్వు ధర: రూ. 19,50,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 1,95,000/-

కెనరా బ్యాంక్, సంతనూతలపాడు బ్రాంచ్ (13662), ప్రకాశం జిల్లా. ఫోన్: 89193 90313

5. ఋణగ్రహీత: మెస్సర్స్ వి.ఎస్.ఎస్.కె. ఇండస్ట్రీస్, ప్రొప్రయిట్రిక్స్: శ్రీమతి పి. ధనలక్ష్మి, భర్త: రామకృష్ణారెడ్డి మరియు హామీదారులు : 1) శ్రీ పి రామకృష్ణారెడ్డి, తండ్రి : పి. నాగి రెడ్డి మరియు 2) శ్రీ కాజా వెంకటరెడ్డి, తండ్రి : వెంకటేశ్వర రెడ్డి
మొత్తం బకాయి : తేది.31.12.2025 నాటికి రూ.45,64,220/- + తేది. 01.01.2026 నుండి తదుపరి వడ్డీ, వ్యయాలు & ఇతర ఛార్జీలు.
బ్యాంకుకు తెలిసిన సమాచారం ప్రకారం ఎటువంటి ఎన్‌కంబ్రెన్స్‌లు లేని స్థిరాస్తి వివరములు :
ఐటమ్ నెం-1: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పిడతలగుడిపాడు గ్రామం, సర్వే నెం. 264/8 నందు ఎ. 0.98 సెంట్లలోనున్న ఎ. **0.05** సెంట్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, దక్షిణం: కాజా అయ్యప్ప రెడ్డి భూమి, పడమర: మల్లవరపు వెంకట సుబ్బారెడ్డి భూమి, ఉత్తరం: బోడపాలెం డొంక.
ఐటమ్ నెం-2: ప్రకాశం జిల్లా, సంతనూతలపాడు సబ్-రిజిస్ట్రేషన్, పిడతలగుడిపాడు గ్రామం, సర్వే నెం. 264/4ఎ నందు ఎ. **0.02** సెంట్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, దక్షిణం: లంకపోతు బసవమ్మ భూమి, పడమర: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి, ఉత్తరం: తాటిపర్తి అనసూర్యమ్మ భూమి.
రెండు ప్లాట్లు కలిపి మొత్తం ఒకే ప్లాటుగా మరియు అందులో నిర్మించిన ఎసిసి షీట్ రూఫ్డ్ గ్రౌండ్ ఫ్లోర్ రెసిడెన్షియల్ బిల్డింగ్‌కు హద్దులు: తూర్పు: తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క భూమి, దక్షిణం: కాజ అయ్యప్ప రెడ్డి & లంకపోతు బసవమ్మ యొక్క ఆస్తి, పడమర: మల్లవరపు వెంకట సుబ్బారెడ్డి & తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క ఆస్తి, ఉత్తరం: బోడపాలెం డొంక/రోడ్డు & తాటిపర్తి అనసూర్యమ్మ యొక్క భూమి.
రిజర్వు ధర: రూ. 9,00,000/- | ధరావత్తు సొమ్ము: రూ. 90,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ సంబంధిత బ్రాంచ్ మేనేజర్ గారిని లేదా కెనరా బ్యాంక్, ఒంగోలు ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారి గారిని బ్యాంకు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 08592-280410, 8332997013.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది: 31.01.2026, ప్రదేశం: ప్రాంతీయ కార్యాలయం, ఒంగోలు | సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నది విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

WANTED

We are interested in taking over of schools in Guntur, Bapatla and Prakasam Districts. Interested may call on: 9985537617

HEALTH & CARE

ఆఫర్:- ఆయుర్వేదిక్ ద్వారా బరువు, పొట్ట, లావు తగ్గించుకొండి కీళ్ల నొప్పులు, డయబెటిస్ రివర్సల్ Dr.RK శర్మ వాట్సాప్ కన్సల్టేషన్, కొరియర్ స్పాట్‌బుక్. 7993522774

REAL ESTATE

HOUSE FOR SALE

House For Sale చీరాల కొత్తపేట RTC కాలనీలో 9 సెంట్ల విస్తీర్ణములో 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. ✆ 9177644898, 7093321399.

PLOT FOR SALE

కర్నూల్‌రోడ్ SSN కాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్ ఫేస్ వె॥100x పొ॥240, 334 గదుల స్థలం అమ్మబడును. 1గది 95,000/- సంప్ర: 88979 87799.

కర్నూల్‌రోడ్ SSNకాలేజీ ఎదురు కర్నూల్‌రోడ్‌ఫేస్ వె॥104xపొ॥215 కొలతలుగల తూర్పు మరియు, దక్షిణంరోడ్‌గల 311గదుల స్థలం అమ్మబడును. 1గది 1,25,000/- ✆ 88979 87799.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే దానకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

JOBS

Lakshmi Spares Corporation, Vijayawada. Authorised Dealer for Atlas C pco Air Compressors. Wanted:Service Engineers Qul:B.Tech/Diploma Location:Krishna,Guntur&Prakasam Districts. Note: Complete field work please send your resumes to Mail ID:hr.lakshmispares@gmail.com 90325 74443

ఒంగోలు ప్రముఖ ప్లాస్టిక్ సర్జరీ హాస్పిటల్‌లో పని చేయుటకు బ్యూటీషన్ కావలెను (అనుభవంగల వారికి ప్రాధాన్యత) ✆ 98667 00420, 92939 49335.

ఒంగోలులోని ప్రముఖ విద్యాసంస్థ నందు పనిచేయుటకు మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ JL'S కావలెను. అర్హత: M.Sc ఆకర్షణీయమైన జీతం. ✆ 87121 64111

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు... B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి. B&W : రూ. 500 Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజీ నందు క్లాసు ఇన్‌చార్జిస్, వార్డెన్స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము 12,000/- నుండి 14,000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యా అర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు. వయస్సు:22 సం॥లు నుండి 40సం॥లవరకు ఉండవలెను. వివరములకు ఫోన్ : 9248733320.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కందుకూరు

• కందుకూరు • కొండపి

బయటకు రావాలంటేనే దడ!

గతుకులమయంగా గుండంకట్ట అప్రోచ్ రోడ్డు

కాలనీ కష్టాలు

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే

అసలే గతుకుల రోడ్లు.. ఆపై బయటకు వెళ్తే వెంబడించే వీధి కుక్కలతో పలు కాలనీల వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలోని శివాలయం వీధి, గుండంకట్ట ప్రాంతాల్లో దాదాపు 30 ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన రోడ్లు కావడంతో కొన్ని చోట్ల గతుకులమయంగా మారాయి. గుండంకట్ట నుంచి దిగువకు వచ్చే రెండు ప్రాంతాల్లోని అప్రోచ్‌లు రాళ్లు తేలి ఇబ్బందికరంగా తయారయ్యాయి. వాహనాల రాకపోకలకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. అలాగే కట్ట కింద ప్రాంతాల్లో, శివాలయం వీధిలో వీధి కుక్కల బెడద అధికంగా ఉంటోంది. గుడి ముందు గుంపులుగా తిరుగుతుండటంతో భక్తులు భయపడుతూ వెళ్లాల్సి వస్తోంది.

రాత్రి పూట అటు వైపు రావాలంటేనే బెంబేలెత్తే పరిస్థితి నెలకొంది. సమస్యపై మున్సిపల్ అధికారులకు అనేకసార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ నామమాత్రపు చర్యలు చేపడుతున్నారని స్థానికుల నుంచి విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

వార్డు: 23
కాలనీలు: వరపర్లవారిపాలెం, శివాలయం, గుండంకట్ట, గుర్రంవారిపాలెం, ముత్తరాశిపాలెం
నివాసాలు: 500
జనాభా: 1750

◗ గుర్రంవారిపాలెం నుంచి వరపర్లవారిపాలెం వెళ్లే రోడ్డు రాళ్లుతేలి అధ్వానంగా ఉంది. ఈ ప్రాంతంలోనూ వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంటుంది. రాత్రి 10 నుంచి మరుసటి రోజు ఉదయం 5 గంటల వరకు అటుగా ద్విచక్ర వాహనాలపై వెళ్లే వారిని వెంబడిస్తున్నాయి. ◗ ముత్తరాశిపాలెంలో అంతర్గత రోడ్లు, మురుగు కాలువలు లేక వర్షాకాలంలో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం చేపట్టాలని ఏళ్లుగా చేస్తున్న ప్రతిపాదన అపరిష్కృతంగా ఉంది. దీంతో ఆయా ప్రాంతాల్లో వేసవిలో నీటి ఎద్దడి నెలకొంటోంది. గత వైకాపా ప్రభుత్వంలో ఒక్కటంటే ఒక్క అభివృద్ధి పనిచేయలేదన్న ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం చొరవ చూపి మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

సీఐగా బాధ్యతల స్వీకరణ

నరేశ్‌కుమార్

గుడ్లూరు, న్యూస్‌టుడే: గుడ్లూరు సీఐగా నియమితులైన డి.నరేశ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన మంగారావు గుంటూరు రేంజ్ వీఆర్‌కు బదిలీ అయ్యారు. తాడేపల్లిలో ట్రాఫిక్ సీఐగా విధులు నిర్వహిస్తున్న నరేశ్‌కుమార్ బదిలీపై గుడ్లూరు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు. ఆయన వెంట ఎస్సై వెంకటరావు ఉన్నారు.

పేదింటి బిడ్డలు.. క్రీడల్లో దిట్టలు!

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: వారంతా పేదింటి బిడ్డలు. ఓవైపు చదువు మరోవైపు తమకు ఇష్టమైన క్రీడలో రాణిస్తూ అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. ఇప్పటికే విశ్వవిద్యాలయం, సౌత్‌జోన్, రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి ప్రత్యేక గుర్తింపు సాధించారు. గత నెలలో ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం పరిధిలో జరిగిన వాలీబాల్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించారు. మరింత సాధన చేసి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు.. కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు.

జాతీయ స్థాయే లక్ష్యం

నా తల్లిదండ్రులు జగ్జీవన్, ఎస్తేరమ్మ. బీఏ మూడో సంవత్సరం చదువుతున్నా. వాలీబాల్‌లో ఏకేయూ జట్టుకు ఎంపికై కాకినాడలో జరిగిన అంతర విశ్వవిద్యాలయాల పోటీల్లో ప్రతిభ చూపా. జాతీయస్థాయిలో రాణించాలన్నది నా లక్ష్యం. –వి.జాన్, పాకల

అయిదుసార్లు ప్రాతినిధ్యం

బీఏ రెండో సంవత్సరం చదువుతున్నా. తల్లిదండ్రులు వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి. హ్యాండ్‌బాల్‌లో అయిదు సార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్-19 విభాగంలో జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపా. మూడు నెలల క్రితం సీనియర్స్ విభాగంలో సౌత్‌జోన్ పోటీల్లో పాల్గొన్నా. సైన్యంలో చేరి దేశసేవ చేస్తా. –కె.వెంకట్‌సాయి, మార్కాపురం

చిన్నప్పటి నుంచి ఆసక్తి

నా తల్లిదండ్రులు తిరుపతయ్య, మస్తానమ్మ. బీఏ మూడో సంవత్సరం చదువుతున్నా. చిన్నప్పటి నుంచి కబడ్డీ, వాలీబాల్ క్రీడలంటే ఆసక్తి. పాఠశాల స్థాయిలో రెండుసార్లు ఏపీ సీఎం కప్ పోటీల్లో కబడ్డీ, వాలీబాల్ విభాగాల్లో జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహించా. ఏకేయూ పరిధిలో అద్దంకిలో ఇటీవల జరిగిన వాలీబాల్ పోటీల్లో టీఆర్ఆర్ జట్టు తరఫున పాల్గొని ప్రతిభ చూపా. ప్రభుత్వ ఉపాధ్యాయుడు కావాలన్నది లక్ష్యం. కె.శివకుమార్, పాకల

నాన్న కల నెరవేర్చుతా..

బీకాం మొదటి సంవత్సరం చదువుతున్నా. తల్లిదండ్రులు తిరుపతి, గోవిందమ్మ. చిన్నప్పటి నుంచి వాలీబాల్ సాధన చేస్తున్నా. ఏకేయూ జట్టుకు ఎంపికై గత నెలలో కాకినాడలో జరిగిన పోటీల్లో పాల్గొన్నా. ఇప్పటి వరకు మూడుసార్లు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నా. నా తండ్రి కల అయిన పోలీసు ఉద్యోగం సాధిస్తాం.

–వి.రాఘవేంద్ర, అలగాయపాలెం

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం

ఉలవపాడు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని కందుకూరు డీఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అన్నారు. వీరేపల్లి ఆదర్శ పాఠశాలలో ప్రధానాచార్యుడు శ్రీనివాసరావు అధ్యక్షతన శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాలతో కలిగే నష్టాలు, మహిళలపై జరుగుతున్న నేరాలను వివరించారు. యువత సత్ప్రవర్తనతో మెలగుతూ తల్లిదండ్రులకు చేదోడువాదోడుగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు, పాఠశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

సమ్మె నోటీసు అందజేత

వైద్యాధికారి రమేష్‌కు అందజేస్తున్న ఆశా కార్యకర్తలు

లింగసముద్రం, న్యూస్‌టుడే: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 12న తలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాలని ఆశా కార్యకర్తలు పిలుపునిచ్చారు. శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో లింగసముద్రం వైద్యాధికారి రమేష్‌కు సమ్మె నోటీసు అందజేశారు. కనీస వేతనాన్ని రూ.26వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు కె.రమణమ్మ, శ్రీలక్ష్మి, సీఐటీయూ నాయకులు అలీషా, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

ఉలవపాడు, న్యూస్‌టుడే: మండలంలోని రాజుపాలెం గ్రామంలో జాతీయ రహదారి పక్కనున్న సాయిబాబా ఆలయ 24వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబా వారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి సందర్శించి.. బాబాను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు.

పాకల బీచ్‌లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి

తీరం వెంబడి వ్యర్థాలు తొలగిస్తున్న కార్మికులు

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాకల తీరంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని డీపీవో వెంకటేశ్వరరావు ఆదేశించారు. ఈ నెల 14, 15 తేదీల్లో బీచ్ ఫెస్టివల్ నిర్వహించనున్న నేపథ్యంలో శుక్రవారం 200 మంది కార్మికులతో వ్యర్థాలు, చెత్త తొలగించారు. అనంతరం డీపీవో మాట్లాడుతూ.. తీర ప్రాంత ప్రజలు పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని, బీచ్ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడం ద్వారా సందర్శకులు అధిక సంఖ్యలో వస్తారన్నారు. తద్వారా స్థానికంగా పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కార్యక్రమంలో డీఎల్పీవో పద్మ, ఈవోపీఆర్డీ రమేష్‌బాబు, సర్పంచి చంద్రశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

నేల చప్టా.. రాకపోకలకు అవస్థ

పట్టణం నుంచి చుట్టుగుంట, కంద్రావారిపాలెం ప్రాంతాలకు వెళ్లే దారిలోని నేల చప్టా గోతులమయంగా ఉంది. ఏడాది క్రితం బీటీ రోడ్డు వేసినా అది మూణ్నాళ్ల ముచ్చటగా మిగిలింది. గోతులు పడి వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారింది. మరమ్మతులు చేయించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, కందుకూరు పట్టణం,

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

కూలీలతో మాట్లాడుతున్న ఎస్ఆర్పీ మల్లికార్జున

కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: కొండపి మండలంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీ చేస్తున్నట్లు ఎస్ఆర్పీ మల్లికార్జున తెలిపారు. ఇందులో భాగంగా శుక్రవారం ముప్పరాజులపాలెంలో కూలీలను అడిగి వివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో అవకతవకలు జరుగుతున్నట్లు ఉన్నత అధికారుల దృష్టికి రావడంతో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. అవకతవకలకు సంబంధించిన ఆధారాలు ఉంటే నేరుగా తమకు తెలియజేయాలని కోరారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

కళ్లద్దాలతో బాలబాలికలు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండల కేంద్రం గుడ్లూరు ఉన్నత పాఠశాలలో పీహెచ్‌సీ వైద్యాధికారిణి సాయి ప్రియాంక ఆధ్వర్యంలో విద్యార్థులకు శుక్రవారం కంటి పరీక్షలు నిర్వహించారు. దృష్టి లోపం గుర్తించిన 11 మందికి నెల్లూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచితంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు రామ్మోహన్, సీహెచ్‌వో సుబ్బారావు, కంటి వైద్య నిపుణుడు చంద్రశేఖర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తప్పిపోయిన బాలుడి అప్పగింత

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని చేవూరులో ఓ పాఠశాలకు చెందిన బాలుడు(12) శుక్రవారం ఉదయం అదృశ్యమయ్యాడు. దీంతో అతడి తల్లిదండ్రులు గుడ్లూరు పోలీసులను ఆశ్రయించారు. అప్రమత్తమైన ఎస్సై వెంకటరావు, సిబ్బంది బాలుడి ఆచూకీ కోసం వెతుకులాట ప్రారంభించగా.. రుద్రకోట సమీపంలోని అయ్యప్పస్వామి ఆలయం వద్ద కనిపించాడు. స్వామి దర్శనానికి వెళ్లినట్లు చెప్పగా.. తీసుకొచ్చి తల్లి స్వరూపకు అప్పగించారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

ఆకతాయిల బెడదతో ఆందోళన

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరాయకొండ బాలికల ఉన్నత పాఠశాల సైకిల్ స్టాండ్ మందుబాబులు, ఆకతాయిలకు అడ్డాగా మారింది. రాత్రి సమయంలో వివిధ ప్రాంతాలకు చెందిన యాచకులు, గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ మద్యం తాగి తినుబండారాలు, సీసాలను పాఠశాల ప్రాంగణంలో వేస్తుండటంతో అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. మలమూత్ర విసర్జన సైతం చేస్తున్నారని ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆకతాయిలు సాయంత్రం సమయంలో పాఠశాల విద్యార్థినులను వేధింపులకు గురిచేస్తున్నారని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. దీనిపై ఎస్సై మహేంద్ర మాట్లాడుతూ సిబ్బందితో పహారా నిర్వహించి, ఆకతాయిలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

ఆటో డ్రైవర్లు నిబంధనలు పాటించాలి

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఆటో డ్రైవర్లు నిబంధనల మేరకే ప్రయాణికులను తరలించాలని సీఐ అన్వర్ బాషా తెలిపారు. ఉలవపాడు బైపాస్‌లో శుక్రవారం వారికి అవగాహన కల్పించారు. పరిమితికి మించి ప్రయాణికులను తరలించడం ద్వారా జరుగుతున్న ప్రమాదాలను వివరించారు. మద్యం తాగి వాహనం నడిపే వారికి రూ.10వేల వరకు జరిమానా విధిస్తామని చెప్పారు. మైనర్లు ద్విచక్ర వాహనాలు నడిపితే యజమానిపై క్రిమినల్ కేసు నమోదు చేస్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సై సుబ్బారావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యుత్తు మోటార్లు చోరీ

లింగసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని రాళ్లపాడు జలాశయం కుడి కాలువ సమీపంలో ఏర్పాటు చేసిన రెండు విద్యుత్తు మోటార్లు గురువారం రాత్రి చోరీకి గురయ్యాయి. రాళ్లపాడు గ్రామానికి చెందిన ముసలయ్య, వెంకటేశ్వర్లు అనే రైతులు వారి వరి పొలాలకు సాగునీరందించేందుకు మోటార్లు ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం ఉదయం వెళ్లి చూడగా.. అవి కనిపించలేదు. దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితులు తెలిపారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరి దుర్మరణం

లింగసముద్రం: ద్విచక్ర వాహనం అదుపు తప్పి పడిపోవడంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని చినపవని వద్ద గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. ఎస్సై రాంబాబు తెలిపిన వివరాల మేరకు.. గుడ్లూరు మండలం గుండ్లపాలేనికి చెందిన బి.వేణు(37) అనే వ్యక్తి నెల్లూరు జిల్లా కలిగిరికి ద్విచక్ర వాహనంపై వెళుతుండగా..చినపవని సమీపంలో వాహనం అదుపు తప్పి కిందపడిపోయాడు. ఈ ఘటనలో అతడి తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాక్టర్ బోల్తా.. తప్పిన ప్రమాదం

మర్రిపూడి, న్యూస్‌టుడే: పొలంలో కూలీలను దించి వెళ్తున్న ట్రాక్టర్ అదుపు తప్పి ట్రక్కుతో సహా బోల్తాపడిన సంఘటన శుక్రవారం ఉదయం గంగపాలెం సమీపంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని శివరాయునిపేట గ్రామానికి చెందిన ఓ రైతు కంది కోత కూలీలను ట్రాక్టర్‌లో ఎక్కించుకుని గంగపాలెంలో దించారు. అనంతరం తిరిగి గ్రామానికి వెళుతుండగా.. వంతెన వద్ద వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. చోదకుడు అప్రమత్తమై పక్కకు దూకడంతో ప్రాణాపాయం తప్పింది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624
కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సింగరాయకొండ గ్రామీణం, న్యూస్‌టుడే:

?: సింగరాయకొండ పంచాయతీ పరిధి హనుమాన్‌నగర్‌లో తాగునీటి పైపులైన్ ధ్వంసమై రెండు నెలలవుతోంది. ఈ కారణంగా నీరు రహదారిపై ప్రవహిస్తోంది. దీంతో పరిసర ప్రాంతాలు బురదమయంగా మారుతున్నాయి.
–బ్రహ్మయ్య, స్థానికుడు

✓: మరమ్మతులు చేయించి నీరు వృథా కాకుండా చర్యలు చేపడతాం.
–రమేష్‌బాబు, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

మర్రిపూడి, న్యూస్‌టుడే

?: చిలంకూరు బీసీ కాలనీలో బోరు పనిచేయడం లేదు. దీంతో నీటికి ఇబ్బందులు పడుతున్నాం. –వెంకటరావు, స్థానికుడు

✓: మెకానిక్‌ను పంపి మరమ్మతు చేయిస్తాం.
–నాగూర్‌వలి, ఎంపీడీవో

?: వెంకటకృష్ణాపురం ఎస్సీ కాలనీలో వీధిదీపాలు వెలగడం లేదు. దీంతో చీకట్లో రాకపోకలు సాగించాల్సి వస్తోంది.
–తిరుపతయ్య, స్థానికుడు

✓: మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –నాగూర్‌వలి, ఎంపీడీవో

ఉలవపాడు, న్యూస్‌టుడే

?: భీమవరం చెరువు నుంచి కాలువ ద్వారా రాజుపాలెం పొలాలకు వచ్చే నీటిని ఇంజిన్ల ద్వారా జామాయిల్ తోటలకు మళ్లిస్తున్నారు. దీంతో రాజుపాలెం పొలాలకు నీరందక ఇబ్బందులు పడుతున్నాం. –శ్రీనివాసరావు, రాజుపాలెం

✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
–సీతారామయ్య, జేఈ జలవనరులశాఖ

విద్యాంజలిని విజయవంతం చేద్దాం

గుడ్లూరు, న్యూస్‌టుడే: సమాజాన్ని పాఠశాలలకు అనుసంధానం చేసే విద్యాంజలి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఈవో-2 గోవర్ధన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యాంజలి ద్వారా పాఠశాలలకు అవసరమైన మౌలిక వసతులు ఎలా సమకూర్చుకోవాలో వివరించారు. మండలంలోని అన్ని పాఠశాలలను పోర్టల్లో రిజిస్ట్రేషన్ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామ్మోహన్, శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లుయాదవ్, ప్రత్యేక అధికారిణి అమృతజ్యోత్స్న పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

అభివృద్ధి చేయనున్న గుడ్లూరు-నరసాపురం మార్గం

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లోని ప్రధాన రోడ్లు అధ్వానంగా ఉన్నా.. వైకాపా ప్రభుత్వ హయాంలో తట్ట మట్టి వేసిన దాఖలాల్లేవు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు అయిదేళ్లపాటు తీవ్ర అవస్థలు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పల్లెపండగ పేరుతో గ్రామీణ రోడ్లకు మహర్దశ కలిగించింది. కందుకూరు నియోజకవర్గంలోని వలేటివారిపాలెం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల్లోని అయిదు కీలక పంచాయతీ రోడ్ల(29.2 కిలోమీటర్లు)కు రూ.11.43 కోట్లు మంజూరు చేసింది. * గుడ్లూరు- నరసాపురం వయా మొగళ్లూరు, చినలాటరిపి 11.08 కి.మీకు రూ.4.03 కోట్లు, గుడ్లూరు-కేజీటీ రహదారి నుంచి ఉలవపాడు మండలం భీమవరం వరకు 5.59 కి.మీకు రూ.2.77 కోట్లు, తెట్టు-రామాయపట్నం 4.6 కి.మీకు రూ.1.52 కోట్లు, ఉలవపాడు మండలం జాతీయ రహదారి నుంచి పొట్లూరు వయా వీరేపల్లి వరకు 2.76 కి.మీకు రూ.1.52 కోట్లు, వలేటివారిపాలెం మండలం పోకూరు నుంచి కేపీఎస్ఎం రహదారి వయా సింగమనేనిపల్లి వరకు 5.17 కి.మీకు రూ.1.59 కోట్లు కేటాయించారు. త్వరలో ఆయా రహదారుల పనులు చేపట్టనున్నట్లు పంచాయతీరాజ్ శాఖ పీఐయూ జేఈ హనుమంతరావు తెలిపారు.

అన్నదానానికి బియ్యం వితరణ

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: లింగసముద్రం మండలం రామకృష్ణాపురానికి చెందిన చప్పిడి కొండలరావు, బి.మధు, మాల్యాద్రి, శ్రీకాంత్ అనే యువకులు గ్రామంలో సేకరించిన బియ్యాన్ని ప్రతి శనివారం మాలకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించే అన్నదాన కార్యక్రమానికి శుక్రవారం వితరణగా అందజేశారు. 25 కేజీల బియ్యం బస్తాల(75)ను ఆలయ ఈవో చంద్రశేఖర్‌కు ఇచ్చారు. ఈ సందర్భంగా సదరు యువకులను అభినందించారు. కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకుడు ప్రసాద్ పాల్గొన్నారు.

ఆలయ ఈవో చంద్రశేఖర్‌కు బియ్యం అందజేస్తున్న యువకులు

నిషేధిత లైట్ల ఏర్పాటు చట్ట విరుద్ధం

వాహనదారులకు సూచనలిస్తున్న ఆర్టీవో నాగలక్ష్మి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: ఇతరులకు ఇబ్బంది కలిగించే లైట్లను వాహనాలకు ఏర్పాటు చేయడం చట్ట విరుద్ధమని ఆర్టీవో టీవీ నాగలక్ష్మి సూచించారు. శుక్రవారం దూబగుంట సమీపంలో ఎల్ఈడీ లైట్ల వినియోగంపై ప్రత్యేక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాలుగు ఆర్టీసీ అద్దె బస్సులు, 12 ఆటోలు, 10 ద్విచక్ర వాహనాలు, 3 కళాశాల బస్సులు ఆయా లైట్లు వినియోగిస్తున్నట్లు గుర్తించి వాటిని తొలగింపజేశారు. మిరుమిట్లు గొలిపే, తీవ్రమైన తెల్ల కాంతి వెదజల్లే లైట్లు నిషేధమని చెప్పారు. ప్రమాదాల నివారణలో వాహనదారులు సైతం భాగస్వాములు కావాలని ఆమె కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ప్రవేశాలు పెంచేలా కృషి

వలేటివారిపాలెంలో గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న ఎంఈవోలు, యూటీఎఫ్ నాయకులు

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: ఫిబ్రవరి నుంచే ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెరిగేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని యూటీఎఫ్ సీనియర్ నాయకుడు ముప్పరాజు కోటేశ్వరరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు.. మండల శాఖ ఆధ్వర్యంలో 'ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం.. ఊరి బడిని కాపాడుకుందాం' నినాదంతో రూపొందించిన గోడ పత్రాలను వలేటివారిపాలెంలో ఎంఈవోలు మాల్యాద్రి రెడ్డి, మల్లికార్జునరావులు యూటీఎఫ్ నాయకులతో కలిసి శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమల్‌కుమార్, మాధవరావు, హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

మేల్కొకుంటే.. దాహం కేకలే..!

టంగుటూరు సమీపంలో ఎయిర్ వాల్వు వద్ద నీటి వృథా

టంగుటూరు, న్యూస్‌టుడే: కరవు ప్రాంతమైన కొండపి నియోజకవర్గంలో గతంలో బిందెడు నీటి కోసం కిలోమీటరుకు పైగా నడిచి వెళ్లిన గడ్డు పరిస్థితులను ఇక్కడి ప్రజానీకం చవిచూసింది. 2018లో తెదేపా ప్రభుత్వ హయాంలో రామతీర్థం జలాలు తెచ్చి కాస్త ఉపశమనం కలిగించారు. అయితే ఏటా వేసవిలో వాటి పైపులు, మోటార్లు మరమ్మతులకు గురవుతున్నాయి.

ప్రస్తుతం ఎండలు తీవ్రత క్రమంగా పెరుగుతోంది. నీటి సరఫరాపై అధికారులు ముందస్తు చర్యలు చేపడితేనే వేసవిలో దాహం కేకలు తప్పుతాయి.

రామ తీర్థం పరిధిలో 28 గ్రామాలకు..

కొండపి నియోజకవర్గ పరిధిలోని సింగరాయకొండ, కొండపి, జరుగుమల్లి, టంగుటూరు మండలాల్లో 28 గ్రామాల ప్రజలకు నిత్యం 58 లక్షల లీటర్ల రామతీర్థం జలాలు అందుతున్నాయి. మరికొన్ని గ్రామాలకు పీడబ్ల్యూఎస్, సమగ్ర రక్షిత మంచినీటి పథకాలు, డైరెక్ట్ పంపింగ్ ద్వారా నీటిని అందిస్తున్నారు. అయితే పూర్తిస్థాయిలో అందని పరిస్థితి నెలకొంది. నీటి పంపకాల్లో భాగంగా ఒక్కో కాలనీకి 3 నుంచి 5 రోజులకోసారి విడుదల చేస్తున్నారు. మండల కేంద్రం టంగుటూరులో నేటికీ సమృద్ధిగా జలాలు అందడం లేదు. గ్రామాల్లో అదనపు నిల్వ సంపులు లేకపోవడమే కారణమంటున్నారు.

వృథాతో శివారుకు కటకట..

రామతీర్థం జలాలు పైపుల ద్వారా సుమారు 60 కి.మీ మేర ప్రయాణిస్తాయి. ఈ క్రమంలో రోడ్లు, ఇతరత్రా పనులు చేపట్టే క్రమంలో తరచూ దెబ్బతింటున్నాయి. నీటి ప్రవాహానికి పైపులు దెబ్బతినడం, ఎయిర్ వాల్వులు లీకై నీరంతా వృథాగా పోతోంది. కొండపి నుంచి సింగరాయకొండ మధ్య సుమారు 64 ఎయిర్ వాల్వులు ఉన్నాయి. ఇవి ఏర్పాటు చేసి ఏళ్లు కావడంతో తాగునీరు నేలపాలవుతోంది. ఫలితంగా శివారు గ్రామాలకు నీరందడం లేదు. దీంతో పీడబ్ల్యూఎస్, డైరెక్ట్ పంపింగ్ స్కీంల ద్వారా అందించాల్సి వస్తోంది.

బాగు చేయిస్తాం

ఈ ఏడాది వేసవిలో నీటి సమస్య రాకుండా చూస్తాం. రామతీర్థం జలాలు ఆగస్టు వరకు సరిపోతాయి. ఎయిర్ వాల్వులను పరిశీలించి బాగు చేయిస్తాం. –కిశోర్, ఏఈ ఆర్‌డబ్ల్యూఎస్

(c) eenadu

అద్దంకి

•అద్దంకి •దర్శి

విద్యార్థులకు కళ్లద్దాల పంపిణీ

కంటి అద్దాలు అందుకున్న విద్యార్థులు

కురిచేడు, న్యూస్‌టుడే: బోధనంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 18 మంది విద్యార్థులకు ఉచిత కళ్లద్దాలను కురిచేడు పీహెచ్‌సీ వైద్యాధికారి రవితేజకుమార్ శుక్రవారం పంపిణీ చేశారు. ఇటీవల మండలంలోని అన్ని పాఠశాలలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, 120 మంది విద్యార్థులకు దృష్టి లోపం ఉన్నట్లు గుర్తించామని ఆయన తెలిపారు. మిగతా వాళ్లకు త్వరలోనే అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అవీ... ఇవీ.. అన్నీ..

● **మానవత సంస్థ సభ్యుల చేయూత:** దర్శి, న్యూస్‌టుడే: దర్శి పట్టణంలోని జడ్పీ బాలికోన్నత, గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థులు 125 మందికి మానవత సేవా సంస్థ సభ్యులు శుక్రవారం పరీక్షా సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ సభ్యులు వరప్రసాదరావు, పెద్దిరాజు, రోశారావు, శ్రీనివాసరెడ్డి, వెంకటరెడ్డి, బజవయ్య, తిరుపతిరెడ్డి, ఇతరులు పాల్గొన్నారు.

● **అందరూ ఇంటి పన్నులు చెల్లించాల్సిందే : తాళ్లూరు** : మండలంలోని ప్రతీ ఒక్కరూ విధిగా ఇంటి పన్నులు చెల్లించాల్సిందేనని ఎంపీడీవో అజిత స్పష్టంచేశారు. కొర్రపాటివారిపాలెంలో శుక్రవారం ఆమె సిబ్బందితో కలసి ఇంటింటికి తిరిగి పన్నులు వసూలు చేశారు. ఈ సందర్భంగా పన్నులు చెల్లించాల్సిన ఆవశ్యకత గురించి ప్రజలకు వివరించారు. కార్యదర్శి శేషమ్మ, తెదేపా నాయకుడు వేణు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

రాత పుస్తకాల అందజేత..

దర్శి, న్యూస్‌టుడే: ఎల్ఐసీ మేనేజర్ హనుమంతరావు సహకారంతో దర్శి మున్సిపల్ పరిధిలోని శివరాజ్‌నగర్ ఎంపీపీ పాఠశాల విద్యార్థులకు రాత పుస్తకాలు, ఇతర సామగ్రిని శుక్రవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వెంకటరెడ్డి, ఎల్ఐసీ ఏజంట్లు వెంకటేశ్వరరెడ్డి, బిక్షాలురెడ్డి, వీవీ.రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సామగ్రి అందికున్న వారితో సంస్థ సభ్యులు

సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

మహిళలకు సూచనలిస్తున్న సీఐ సుబ్బరాజు

అద్దంకి, న్యూస్‌టుడే : పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల మహిళలు మరింత అప్రమత్తంగా ఉండాలని సీఐ సుబ్బరాజు అన్నారు. మెప్మా కార్యాలయం వద్ద శుక్రవారం మధ్యాహ్నం రిసోర్సు పర్సన్‌లతో మాట్లాడారు. ఇటీవల అద్దంకి పట్టణానికి చెందిన విశ్రాంత బ్యాంక్ ఉద్యోగి రూ.1.25 కోట్లు మోసపోయారని, డబ్బులు పూర్తిగా బదిలీ చేశాక, తిరిగి రికవరీ కష్టంగా మారుతుందన్నారు. అనుమానం కలిగినపుడు వెంటనే సమస్యను కుటుంబ సభ్యులు, పోలీసులకు తెలియజేయాలన్నారు. డిజిటల్ అరెస్టులనే పదమే రాజ్యాంగంలో లేదన్నారు. బంగారం ధరించి ఒంటరిగా బయటకు వెళ్లడం, తాళాలు వేయకుండా ఇళ్లకు, బీరువాను వదిలేయడం వంటివి చేయరాదన్నారు. అనంతరం రిసోర్సు పర్సన్‌లతో కలిసి దక్షిణ అద్దంకిలో ప్రదర్శన నిర్వహించారు. ఏఎస్ఐ జేవీవీ నాగేశ్వరరావు, మహిళా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా సవరణ నిరంతర ప్రక్రియ

మాట్లాడుతున్న ఈఆర్వో జాన్సన్

దర్శి, న్యూస్‌టుడే: ప్రతి పోలింగ్ కేంద్రానికి ఒక బీఎల్వోను నియమిస్తున్నట్లు, ఓటర్ల జాబితా సవరణ అనేది నిరంతర ప్రక్రియ అని దర్శి నియోజకవర్గ ఎలక్ట్రోరల్ నియోజకవర్గ అధికారి ఎస్.జాన్సన్ అన్నారు. దర్శి తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో శుక్రవారం ఈఆర్వో సమావేశం నిర్వహించారు. జాన్సన్ మాట్లాడుతూ పార్టీల ప్రతినిధులు బూత్ లెవల్ ఏజెంట్ల నియామకానికి జాబితాను ఇవ్వాలని ఆయన కోరారు. అధికారులు శ్రావణ్‌కుమార్, ఫణీంద్ర, రామారావు, దేవప్రసాద్, ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

జె.పంగులూరు, న్యూస్‌టుడే: ముప్పవరం విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో ముప్పవరం వద్ద 33 కేవీ విద్యుత్తు లైను పనులు చేపడుతున్న కారణంగా శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నారు. ముప్పవరం, కొండమూరు, బైటమంజులూరు, భగవాన్‌రాజుపాలెం గ్రామాలకు సరఫరా ఉండదని ఆ శాఖ ఏఈ ఆంజనేయులు తెలిపారు. విద్యుత్తు అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

ఏళ్లుగా నీలినీడ.. జల్‌జీవన్‌తోనే మనుగడ!

న్యూస్‌టుడే, జె.పంగులూరు, అద్దంకి

పరిశీలన

రూ.లక్షల వ్యయంతో నిర్మించిన రక్షిత మంచినీటి పథకాలు అలంకారప్రాయంగా మిగిలాయి. దీంతో స్థానికులకు మంచినీటి కష్టాలు తప్పడం లేదు. ముప్పవరంలో 2006లో రూ.2 కోట్లతో ఒద్దెల చెరువును ఆధునికీకరించి ముప్పవరం, కొండమూరు, బైటమంజులూరు, భగవాన్‌రాజుపాలెం గ్రామాలకు రక్షిత మంచినీరు అందించే లక్ష్యంతో పనులు చేపట్టారు. మొదటి దశలో రూ.80 లక్షల వ్యయంతో ముప్పవరం, కొండమూరు, భగవాన్‌రాజుపాలెం గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మించి పైపులైను నిర్మాణం చేపట్టడంతో తమకు రక్షిత మంచినీరు అందుతుందని స్థానికులు ఆశగా ఎదురుచూశారు. రెండో దశ నిర్మాణానికి నిధులు మంజూరు కాకపోవడంతో అప్పటికే నిర్మించిన ఓవర్‌హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా మిగిలాయి. రెండు దశాబ్దాలుగా రక్షిత మంచినీరన్నది కలగానే మిగిలిందని ఆయా గ్రామాల వాసులు వాపోతున్నారు.

☛ చొరవచూపితే గ్రామాలకు స్వచ్ఛజలం

ఆధునికీకరించాల్సిన చెరువు

ఎన్నో అనుకూలతలున్నా..

ముందుగా ఒద్దెల చెరువును ఆధునికీకరించి అవసరాల మేరకు ఓవర్‌హెడ్ ట్యాంకు, ఫిల్టర్ బెడ్లు నిర్మించాలి. అక్కడి నుంచి ఆయా గ్రామాలకు పైపులైను నిర్మాణం చేపడితే సరిపోతుంది. దానికి తోడు ఒద్దెల చెరువు ఎన్నెస్పీ కాలువ పమిడిపాడు మేజరుకు కేవలం వంద మీటర్ల దూరంలోనే ఉంది. దీనివల్ల సాగర్ జలాలు అందించడం అన్నది కష్టమేమీ కాదని నిపుణులు సూచిస్తున్నారు. అలా కాకుండా ఆయా గ్రామాల్లోనే డీప్‌బోర్లు వేసి నీరందించడం వల్ల స్థానికులు స్వచ్ఛమైన సాగర్ జలాలకు దూరమైన అవకాశముంది. ఈ నేపథ్యంలో సాగర్‌తో అనుసంధానం చేస్తూ పథకాన్ని పునరుద్ధరిస్తే మంచిదని ఆయా గ్రామాల వాసులు కోరుతున్నారు.

త్వరలో జలాలు అందిస్తాం..

ఓవర్‌హెడ్ ట్యాంకులు నిరుపయోగంగా ఉన్న మాట వాస్తవమే. జలజీవన్ మిషన్‌లో భాగంగా నిధులు మంజూరయ్యాయి. త్వరలో పనులు చేపట్టి ఓవర్‌హెడ్ ట్యాంకులు వినియోగంలోకి తీసుకొస్తాం. ఇంటింటికీ మంచినీరందిస్తాం.

– శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

పాల ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక చర్యలు

పశు వైద్యశాలను పరిశీలిస్తున్న జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు

అద్దంకి, న్యూస్‌టుడే : పాల ఉత్పత్తి పెంపునకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డాక్టర్ ఎన్.వెంకటేశ్వరరావు అన్నారు. అద్దంకి పశువుల ఆసుపత్రిని శుక్రవారం ఉదయం సందర్శించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించారు. పడ్డదూడకు అందుతున్న చూడీ పరీక్షలను గమనించారు. ఆసుపత్రి ప్రాంగణంలో అసంపూర్తిగా ఉన్న భవనం గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని పశువుల ఆసుపత్రుల పరిధిలో వసతిగృహాల ఏర్పాటుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. జిల్లాలో పశువులకు అవసరమైన 207 టన్నుల జొన్నలు పంపిణీకి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. అద్దంకి పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కేవీ.బ్రహ్మయ్య మాట్లాడుతూ కొత్తగా మోదేపల్లి, ధర్మవరం గ్రామాల్లో నూతన పశు వైద్యశాలల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు చెప్పారు. బొమ్మనంపాడు పశు వైద్యశాలకు పూర్తిస్థాయి వైద్యులు, సిబ్బంది నియామకానికి కొంత సమయం పడుతుందన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి

మాట్లాడుతున్న ఎస్సై రఫీ

మేదరమెట్ల, న్యూస్‌టుడే: సమాజంలో ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై మహమ్మద్ రఫీ అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్ల గ్రామంలో హెల్ప్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన శుక్రవారం పాల్గొని మాట్లాడారు. బాలలపై లైంగిక వేధింపులు, బాల్య వివాహాల నిర్మూలన చట్టాల గురించి వివరించారు. ఆన్‌లైన్‌లో అపరిచిత వ్యక్తులతో పరిచయాలు పెంచుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ బీవీ సాగర్, దిశ అధికారి కిరణ్, సిబ్బంది దుర్గా సురేంద్ర, మహేష్, కృష్ణవేణి, దుర్గాభవానీ, హరిత, మౌనిక పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

అద్దంకి, న్యూస్‌టుడే

?: రేణంగివరం రహదారిలో గరటయ్యకాలనీ వద్ద ద్విచక్ర వాహన చోదకులు మితిమీరిన వేగంతో ప్రయాణిస్తున్నారు. చిన్నపిల్లలతో రోడ్డుపైకి రావాలంటే ఇబ్బంది పడుతున్నాం. వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలి.
–కె.నాగబ్రహ్మాచారి, గరటయ్యకాలనీ, అద్దంకి

✓: వాహనాల వేగం నియంత్రించేందుకు స్టాపర్స్‌ను ఏర్పాటు చేయిస్తాం.
– ఏ సుబ్బరాజు, సీఐ అద్దంకి

అద్దంకి పి.గుడిపాడు (మేదరమెట్ల)

?: పి.గుడిపాడు గ్రామం నుంచి జాతీయ రహదారికి వచ్చే దారిలో చివరి వీధిలో కరెంటు దీపాలు ఏర్పాటు చేయాలి.
–వీరాంజనేయులు, స్థానికుడు

✓: వెంటనే ఆ ప్రదేశంలో వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం.
– అజయ్, పంచాయతీ కార్యదర్శి, పి.గుడిపాడు

?: తూర్పు తక్కెళ్లపాడులోని పోలేరమ్మ దేవస్థానం వద్ద చేతి పంపు పని చేయడం లేదు. మరమ్మతు చేసి వినియోగంలోకి తీసుకురావాలి.
– తూర్పు తక్కెళ్లపాడువాసులు

✓: రెండు రోజుల్లో మరమ్మతు చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.
–డిప్యూటీ ఎంపీడీవో కె.సుమంత్

కురిచేడు, న్యూస్‌టుడే

?: కురిచేడు పంచాయతీలోని పేరుంబొట్లపాలెంలోని గుట్టమీదపల్లెలో ఉన్న అన్ని వీధుల్లో సిమెంట్ రహదారులు నిర్మించి, పక్కా కాలువలు విస్మరించారు. దీంతో నివాసాల నుంచి వచ్చే మురుగంతా రహదారి పక్కనే చేరుతోంది. కాలువలు నిర్మించి సమస్యను పరిష్కరించాలి.
– వెంకటేశ్వర్లు, స్థానికుడు

✓: కాలువలు నిర్మించాలని ప్రతిపాదనలు చేశాం. అనుమతులు, నిధులు రాగానే వాటి నిర్మిస్తాం. – కృష్ణయ్య, సర్పంచి

తాళ్లూరు, న్యూస్‌టుడే

?: బొద్దికూరపాడులో మంచినీరు సక్రమంగా రాకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని వీధుల్లో వృథాగాపోతోంది. అధికారులు తక్షణం స్పందించి సమస్య పరిష్కరించాలి. – వీరనాగిరెడ్డి, బీకేపాడు

✓: పైపులు పగిలినందువల్ల మంచినీరు లీకై ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రెండ్రోజుల్లోపే మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. –వాలీ, ఏఈ, గ్రామీణ మంచినీటి సరఫరా విభాగం.

మెరుగుపడిన రహదారి

స్పందనకు వందనం

జె.పంగులూరు, న్యూస్‌టుడే: కొండమూరు నుంచి ముప్పవరం వెళ్లే రోడ్డు రాళ్లు తేలి ప్రయాణానికి ఇబ్బందిగా ఉందని ఈ నెల 3న 'మేమున్నాం మీతోడు'లో వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన అధికారులు గుత్తేదారు సంస్థతో శుక్రవారం పనులు చేపట్టారు. మరమ్మతులు పూర్తయితే ప్రయాణ కష్టాలు దూరమవుతాయని స్థానికులంటున్నారు.

నామ్‌పై ప్రయాణం నరకప్రాయం

నామ్ రాష్ట్రీయ రహదారిపై ఒకటిన్నర కి.మీ. మేర ప్రయాణం నరకప్రాయంగా మారింది. 2008లో రహదారి విస్తరణ చేపట్టారు. అయితే గోపాలపురం వాసుల భూ పరిహారం విషయం తేలకపోవడంతో విస్తరణ పనులు నిలిచిపోయాయి. దీంతో గోపాలపురం, చక్రాయపాలెం పరిసరాల్లో రహదారి ఛిద్రమై, ప్రయాణికులు నానా కష్టాలు పడుతున్నారు. ఇటీవల ఆయా గ్రామాల భూముల యజమానులకు పరిహారం కింద రూ.3.34 కోట్లు మంజూరయ్యాయని, వాటిని త్వరలోనే బ్యాంక్ ఖాతాలకు జమ చేస్తామని తహసీల్దార్ శ్రీచరణ్ తెలిపారు. పరిహారం అందిన అనంతరం రహదారి విస్తరణ, అభివృద్ధి పనులు చేపడతామన్నారు. **- అద్దంకి, న్యూస్‌టుడే**

అక్షరం జీవిత పాఠాలు నేర్పుతుంది

అక్షరాలు నేర్చుకోవడం ద్వారా జీవితంలో ముందడుగు వేయొచ్చని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అన్నారు. ముండ్లమూరులో అక్షర ఆంధ్ర కార్యక్రమాన్ని శుక్రవారం రాత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వయోజనులతో మాట్లాడారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు చదువుకోవాలని సూచించారు. తద్వారా ప్రపంచ జ్ఞానం సొంతమవుతుందన్నారు. పిల్లలను కూడా ఉన్నతంగా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో క్షేత్ర సహాయకుడు తిరుమలరావు, బీఎఫ్‌టీ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **- ముండ్లమూరు, న్యూస్‌టుడే**

అర్జీలకు సత్వర పరిష్కారం

అర్జీలకు అధిక ప్రాధాన్యాన్నిచ్చి త్వరితగతిన పరిష్కరిస్తున్నామని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న స్పష్టం చేశారు. బొద్దికూరపాడు, దోసకాయలపాడు, బెల్లంకొండవారిపాలెం, మాధవరం, విఠలాపురం గ్రామాలను ఆమె తహసీల్దారు రమణారావుతో పాటు సందర్శించారు. ఈ సందర్భంగా అందజేసిన అర్జీలను స్వయంగా విచారించారు. అనంతరం బొద్దికూరపాడు వద్ద కొందరు రైతులకు పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ చేశారు. క్షేత్రస్థాయిలో పర్యటించి భూ సమస్యలపై ఆరా తీశారు. తహసీల్దారు రమణారావు, సర్వేయరు మహేష్, వీఆర్వోలు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. **-తాళ్లూరు, న్యూస్‌టుడే**

'పదిలో నూరు శాతం ఉత్తీర్ణతకు కార్యాచరణ

అద్దంకి, న్యూస్‌టుడే : పదో తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణత సాధించేందుకు రాష్ట్రప్రభుత్వ కార్యాచరణను అమలుచేస్తున్నట్లు ఉప విద్యాధికారి డి.గంగాధరరావు అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రం వద్ద శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. వందరోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. పదో తరగతిలో వెనుకబడిన విద్యార్థుల ('డీ' గ్రేడ్) జాబితాను సిద్ధంచేసి, వారికి సోమవారం నుంచి ప్రత్యేక వసతిగృహాల్లో 20 రోజుల పాటు రెసిడెన్షియల్ తరహాలో ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా అకడమిక్ ఫోరం ద్వారా వెనుకబడిన విద్యార్థులను మెరుగైన స్థితిలోకి తెచ్చేందుకు కొందరు ఉపాధ్యాయులను ఎంపిక చేసినట్లు చెప్పారు. 20 మార్కులకు పరీక్షలు నిర్వహిస్తున్నామని, అందులో కనీసం ఏడు మార్కులు సాధించలేని వారిని 'డీ-గ్రేడ్' విద్యార్థులుగా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ఎంపికైన విద్యార్థులకు చీరాల కొత్తపేట జడ్పీ ఉన్నత పాఠశాల, బాలికలకు బల్లికురవ, చీరాల కేజీబీవీ ఉన్నత పాఠశాలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహిస్తామన్నారు. ఉపవిద్యాధికారి వెంట అద్దంకి ఎంఈవో-2 కేవీ శ్రీనివాసరావు ఉన్నారు.

వస్త్ర దుకాణంలో దొంగతనం

అద్దంకి, న్యూస్‌టుడే : వస్త్ర దుకాణంలో జరిగిన దొంగతనంపై అద్దంకి పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. సీఐ సుబ్బరాజు అందించిన సమాచారం మేరకు..చీరాలకు చెందిన ముగ్గురు పురుషులు, ఇద్దరు మహిళలు ఓ ఆటోలో అద్దంకి వచ్చారు. కమలేశ్వరాలయం పక్కనున్న వస్త్ర దుకాణంలో దుస్తులు కొనుగోలు చేస్తున్నట్లు నటించి, చొక్కాలు, ప్యాంట్లు తీసుకుని అక్కడే నిలిపిన ఆటోలో పరారవుతుండగా దుకాణ యజమాని గుర్తించారు. వారు ప్రయాణిస్తున్న ఆటో సమీపంలోని నూడిల్స్ బండిని ఢీకొని నిలిచిపోగా, వెంటనే వస్త్రదుకాణ యజమాని ఒకరిని పట్టుకోగా మిగిలిన వారు పరారయ్యారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని చీరాలకు చెందిన నిందితుడు కె.మధు, ఆటో, అపహరించిన దుస్తులను స్వాధీనం చేసుకున్నారు. వస్త్ర దుకాణ యజమాని శివారెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

పరివర్తకాలు ధ్వంసం చేసి..

ముండ్లమూరు: చింతలపూడి గ్రామ పొలాల్లో విద్యుత్తు పరివర్తకాలను గురువారం రాత్రి ధ్వంసం చేసి అందులోని రాగి తీగను చోరీ చేశారు. పోలీసుల కథనం మేరకు..పసుపుగల్లు, చింతలపూడికి చెందిన పేరం సుబ్బారెడ్డి, మీసాల ఆంజనేయులు, బిజ్జం శ్రీనివాసులరెడ్డికి చిలకలేరు వాగు ఒడ్డున మూడు పరివర్తకాలున్నాయి. గురువారం రాత్రి వాటిని ధ్వంసం చేసి రాగి తీగను అపహరించుకు వెళ్లారు. విద్యుత్తు ఏఈ అంకబాబు స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా ఎస్సై కమలాకర్ సంఘటన ప్రాంతాన్ని పరిశీలించారు. క్లూస్‌టీమ్ సభ్యులు వేలిముద్రలు సేకరించారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

దెబ్బతిన్న పరివర్తకాన్ని పరిశీలిస్తున్న పోలీసులు, విద్యుత్తు సిబ్బంది

ఆకస్మికంగా వృద్ధుడి మృతి

సంతమాగులూరు, న్యూస్‌టుడే: సంతమాగులూరు నుంచి బల్లికురవ వెళ్లే కూడలి ప్రాంతంలో 63 ఏళ్ల వృద్ధుడు ఆకస్మికంగా మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. మార్టూరుకు చెందిన మౌలాలి (63) సంతమాగులూరు మండలం కామేపల్లిలోని తన బంధువుల ఇంటికి వచ్చి స్వగ్రామానికి తిరిగి వెళుతూ సంతమాగులూరు బస్టాండు కూడలికి చేరుకున్నాడు. అకస్మాత్తుగా కింద పడిపోగా, స్థానికులు గుర్తించి బంధువులకు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని కుటుంబ సభ్యులు స్వాధీనం చేసుకుని ఇంటికి తీసుకెళ్లారు.

వీఆర్వోకు గాయాలు..

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి రామ్‌నగర్ వద్ద జరిగిన ప్రమాదంలో మహిళా వీఆర్వో ఎన్.ధారవికి గాయాలయ్యాయి. 108 సిబ్బంది అందించిన సమాచారం మేరకు మణికేశ్వరం వీఆర్వోగా పనిచేస్తున్న ఆమె స్కూటీపై వెళుతుండగా రామ్‌నగర్ కూడలిలో ద్విచక్రవాహనం ఢీకొట్టగా ఆమెకు గాయాలయ్యాయి.

చదువుల దీపాలు వెలిగించి..

న్యూస్‌టుడే, తాళ్లూరు

☛ గ్రామాల్లో ఉత్సాహంగా అక్షర ఆంధ్ర

తరుణి

నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలుచేస్తోంది. అయినా పేదలు విద్యకు దూరంగా ఉండిపోతున్నారు. తాజాగా ప్రభుత్వం పలు శాఖల సహకారంతో నిరక్షరాస్యులను గుర్తించి వారికి పలు రకాల అంశాలపై బోధన చేయించి అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఈమేరకు జిల్లాలో 1,29,497 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చేందుకు జిల్లా వయోజన విద్యా శాఖ 'అక్షర ఆంధ్ర' కార్యక్రమాన్ని ప్రారంభించింది. దర్శి నియోజకవర్గంలోని అయిదు మండలాల్లోని 19,864 మంది నిరక్షరాస్యులకు బోధించేందుకుగాను 1987 మంది స్వచ్ఛంద బోధకులను ఎంపికచేశారు. ఈపాటికే దాదాపు అన్నిచోట్లా కేంద్రాలను ప్రారంభించి బోధన ప్రారంభించారు. ఈ దఫా డీఆర్‌డీఏ పరిధిలోని వీవోఏల ద్వారా స్వయం సహాయక సంఘాల్లోని నిరక్షరాస్యులైన మహిళలను గుర్తించి అక్షరాస్యులుగా అభివృద్ధి పర్చేందుకు ఏర్పాట్లు చేశారు. ఇదేరీతిలో డ్వామా పరిధిలోని ఏపీవోల ద్వారా శ్రమశక్తి సంఘాల్లోని నిరక్షరాస్యులైన పురుషులను అభ్యాసకులుగా నమోదు చేసి శిక్షణ ఇస్తున్నారు.

పుస్తకాల పంపిణీ..

ప్రతి పదిమంది అభ్యాసకులకు ఒక్కొక్కరు వంతున టీచరును ఎంపికచేశారు. ప్రతిరోజూ గంటపాటు అక్షరాలు రాయడం, పదాలు పలికించడం లాంటివి నేర్పుతున్నారు. వయోజన విద్యాశాఖ ద్వారా రూపొందించిన పాఠ్య, వర్కు పుస్తకాలను పంపిణీ చేశారు. వంద గంటల్లో ప్రణాళిక ప్రకారం బోధన చేయించి అక్షరాస్యులుగా అభివృద్ధి చేయనున్నారు. నిత్యం తరగతులకు హాజరయ్యే అభ్యాసకుల సంఖ్యను అక్షర ఆంధ్ర యాప్‌లో నమోదు చేయాలని ఉన్నతాధికారులు సూచించారు. దర్శి అర్బన్ పరిధిలో 1613 అభ్యాసకులుండగా, 161 మంది స్వచ్ఛంద బోధకులున్నారు. దర్శి రూరల్‌లో 4407 అభ్యాసకులు, 441 మంది బోధకులను, తాళ్లూరులో 3073 అభ్యాసకులు, 307 బోధకులను నియమించారు.

శివరాజ్‌నగర్‌లో అభ్యాసకులు

సంపూర్ణ అక్షరాస్యతకు కృషి

నియోజకవర్గంలో సంపూర్ణ అక్షరాస్యత సాధనకు కృషి చేస్తున్నాం. అక్షర ఆంధ్రతో అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తాం. వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తోడ్పాటు తీసుకుంటున్నాం.

– వై.చౌడిరెడ్డి, పర్యవేక్షకులు, వయోజన విద్య, దర్శి నియోజకవర్గం



శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానము

సింగరకొండ గ్రామము, అద్దంకి మండలం, ప్రకాశం జిల్లా.

సీల్డు టెండర్-కం-బహిరంగ వేలము ప్రకటన

ఆర్.సి.నెం.08/2026, తేది:06.02.2026

ప్రకాశం జిల్లా, అద్దంకి మండలం, సింగరకొండలో వెలసియున్న శ్రీ ప్రసన్నాంజనేయస్వామి వారి దేవస్థానములో ఈ క్రింద తెలిపిన అంశములకు లైసెన్స్ హక్కు తేది 01.04.2026 నుండి 31.3.2027 వరకు పొందుటకుగాను బహిరంగ వేలము పాట తేది. 11.02.2026 బుధవారం ఉదయం గం. 11.00ల నుండి కార్యనిర్వహణాధికారి వారి కార్యాలయము నందు పర్యవేక్షణాధికారి దేవాదాయశాఖ వారి సమక్షములో నిర్వహించబడును. మరియు క్రింద తెలిపిన వాటికి 1 సంవత్సర కాలము దేవస్థానమునకు అవసరమగునవి సప్లయి చేయుట, దేవస్థానము నందు జరుగు తిరునాళ్ళకు అవసరమగు వాటికి, మరియు ఇతర వర్క్స్ చేయుటకుగాను సీల్డు టెండర్స్ ఆహ్వానించడమైనది.

వ.నెం	వివరములు	ధరావత్తు	కాలము	నిర్వహించు విధానము
1.	టి.టి.డి. కళ్యాణ మండపం నందు జరుగు వివాహములకు ఫ్లవర్ డెకరేషన్, షామియానాలు & వంట పాత్రలు సప్లయర్స్ నిర్వహించుకొనెడి హక్కు.	రూ.10,000/-	01.04.2026 నుండి 31.03.2027	సీల్డు టెండర్/ బహిరంగ వేలము
2.	నిత్య అన్నదానమునకు అరిటాకులు సప్లయి చేయుట	రూ.10,000/-	01.04.2026 నుండి 31.03.2027	సీల్డు టెండర్ మాత్రమే
3.	వంట చేయుటకు & క్యాటరింగ్ మనుషులు సప్లయి (తిరునాళ్ళకు 3 రోజులు మాత్రమే)	రూ.10,000/-	28.02.2026 నుండి 02.03.2026	సీల్డు టెండర్ మాత్రమే
4.	సౌండ్ సిస్టమ్స్ (టెండపుల్, ఆఫీస్, మరియు టిటిడి కళ్యాణ మండపంలకు) సప్లయి చేయుట	రూ.2,000/-	-	సీల్డు టెండర్ మాత్రమే
5.	కార్యాలయములో ఫ్లేవుడ్‌తో సి.సి. కెమెరాలు క్యాబిన్ యూనిట్ మరియు టి.వి. క్యాబిన్ యూనిట్ వర్క్ చేయుటకు.	రూ.2,000/-	-	సీల్డు టెండర్ మాత్రమే
6.	షాపుల ముందు రేకుల షెడ్ ఏర్పాటు చేయుట	రూ.2,000/-	-	సీల్డు టెండర్ మాత్రమే

కొన్ని అంశములకు సీల్డు టెండర్ షెడ్యూల్స్ తేది 07.02.2026 నుండి 15.02.2026 వరకు కార్యాలయము పని వేలలో షెడ్యూల్ 1కి 500/- చెల్లించి తీసుకొనగలరు. సీల్డు టెండర్ షెడ్యూల్స్ తీసుకున్నవారు మాత్రమే టెండర్ షెడ్యూల్ ఫారమ్‌ని పూర్తి చేసి, పైవిధంగా కనపరచిన ధరావత్తును ఇ.ఓ. శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానము పేరు మీద డి.డి. తీసి, టెండర్ షెడ్యూల్స్‌తోపాటు డి.డి.ని జతపరచి తేది 16.02.2026 ఉ. గం. 11.00 లోపు కార్యాలయము నందు ఉన్న టెండర్ బాక్స్ నందు వేయవలెను. తేది 16.02.2026 మ.గం. 12.00లకు టెండర్ బాక్స్ తెరవబడును.

ఇట్లు స్వామివారి సేవలో...

చుండూరి మురళీసుధాకరరావు
ధర్మకర్తల మండలి ఛైర్మన్
మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

మదమంచి తిమ్మానాయుడు
సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి

ఒంగోలు

•ఒంగోలు • సంతనూతలపాడు

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ కిట్లు అందజేస్తున్న జేసీ కల్పనాకుమారి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సరైన అవగాహన కలిగి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా రుతుక్రమ సంబంధిత సమస్యలు రాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి సూచించారు. సింహపురి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్, మేకింగ్ ది డిఫరెన్స్ ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో స్థానిక భాగ్యనగర్‌లోని దామచర్ల సక్కుబాయమ్మ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా జేసీ మాట్లాడారు. మహిళలందరికీ సహజమైన రుతుక్రమంపై కిశోరప్రాయం నుంచే బాలికలకు అవగాహన అవసరమన్నారు. సామాజిక అడ్డంకులను అధిగమించి రుతుక్రమ సంబంధిత సమస్యలపై స్వేచ్ఛగా చర్చించాలని సూచించారు. ఈ దిశగా అవగాహన కల్పిస్తున్న ట్రస్టు ప్రతినిధులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం 650 మంది విద్యార్థినులకు శానిటరీ ప్యాడ్స్ కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు సీహెచ్.శ్రీనివాసరావు, సింహపురి ఎక్స్‌ప్రెస్ లిమిటెడ్ ఆపరేషనల్ మేనేజర్ జి.శ్రీనివాసులు, ట్రస్టు ప్రతినిధి గైక్వాడ్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల సంత ప్రారంభం

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: సంతనూతలపాడులోని మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎట్టకేలకు పశువుల సంత ప్రారంభమైంది. వైకాపా ప్రభుత్వంలో అప్పటి ప్రజాప్రతినిధులు ఇక్కడున్న సంతను మరో ప్రాంతానికి తరలించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ఏఎంసీలో పశువుల సంత మూతపడింది. శుక్రవారం ఏఎంసీ ఛైర్‌పర్సన్ మన్నం రాజేశ్వరి, వైస్ ఛైర్మన్ షేక్ ఖాజావలి, డైరెక్టర్లు టెంకాయలు కొట్టి ప్రారంభించారు.

ఇక నిరంతర వెలుగులు!

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

ఒంగోలులో గృహ, పరిశ్రమ, వాణిజ్య అవసరాల రీత్యా విద్యుత్తు వినియోగం ఎక్కువగా ఉంటుంది. పలు చోట్ల 25 సంవత్సరాల కిందట వేసిన తీగలు కావడంతో కాలం చెల్లాయి. వినియోగదారులకు నాణ్యమైన సేవలు అందించాలన్న ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం విద్యుత్తు సమస్యల నివారణకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆర్డీఎస్ఎస్ పథకం కింద రూ.11 కోట్లతో చేపట్టనున్న పనులకు గతేడాది జులైలో స్థానిక మంగమూరు రోడ్డు, మరో రూ.4 కోట్లతో హౌసింగ్ బోర్డు కాలనీలో ఉపకేంద్రాలకు శంకుస్థాపన చేశారు. లో ఓల్టేజీ సమస్యతోపాటు, అత్యవసర సమయంలో ప్రత్యామ్నాయ సరఫరా నిమిత్తం నగరంలో కొత్తగా 250 టవర్ల నిర్మాణాలు చేపట్టారు. ఇప్పటికే ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల పరిధిలోని ఆరు మండలాల్లో ఆర్డీఎస్ఎస్ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.

రూ.140 కోట్లతో పనులు..

ఆర్డీఎస్ఎస్ (రీవ్యాప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీం) కింద గ్రామాల్లోనూ 24 గంటల పాటు త్రీఫేజ్ విద్యుత్తు ఇవ్వాలన్నదే ఈ పథకం ఉద్దేశం. ప్రస్తుతం పట్టణాలకు త్రీఫేజ్ సరఫరా కొనసాగుతోంది. గ్రామీణ ప్రాంతాలకు ఈ అవకాశం లేకపోవడంతో సరఫరాలో ఆటంకాలు ఎదురవుతున్నాయి. వ్యవసాయానికి ఇస్తున్న తొమ్మిది గంటల సమయంలో మినహాయిస్తే మిగిలిన సమయం అంతా సింగిల్ ఫేజ్ సరఫరా అవుతోంది. దీంతో చిన్న, మధ్య తరగతి పరిశ్రమల నిర్వహణకు ఇబ్బందులు నెలకొన్నాయి. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం పల్లెలకు త్రీఫేజ్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించింది. ఆర్డీఎస్ఎస్ ఫేజ్-1 పథకం కింద ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాలకు రూ.140 కోట్లు నిధులు మంజూరయ్యాయి.

ఒంగోలు హౌసింగ్‌బోర్డు కాలనీలో నిర్మాణంలో ఉన్న విద్యుత్తు ఉపకేంద్రం

పరిశ్రమలకు ఉపయుక్తం..

ఒంగోలుతోపాటు, మద్దిపాడు, చీమకుర్తి మండలాల పరిధిలో పరిశ్రమలు ఎక్కువగా ఉన్నాయి. త్రీఫేజ్ ద్వారా విద్యుత్తు ఇస్తే 24 గంటలూ పరిశ్రమలు నడిపించడానికి వీలుంటుంది. తద్వారా ఉత్పత్తితోపాటు, ఉపాధి పెరుగుతుంది. ఈ మేరకు ఆయా గ్రామాలకు కొత్తగా స్తంభాలు, తీగలు, నియంత్రికలు ఏర్పాటు చేస్తున్నారు. వాటిని గ్రామాల్లోని ఉప విద్యుత్తు కేంద్రాలకు అనుసంధానిస్తున్నారు. ప్రస్తుతం గ్రామాల్లో గృహ వినియోగదారులు, వ్యవసాయ కనక్షన్లకు ఒకే లైన్ మీద విద్యుత్తు సరఫరా జరుగుతోంది. ఆర్డీఎస్ఎస్ పథకంలో భాగంగా గృహాలు, వ్యవసాయానికి వేర్వేరు లైన్లు ఏర్పాటు చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం : 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు : 8247324766
కొత్తపట్నం : 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

?: మద్దిపాడు మండలం మల్లవరం బొద్దాయి సెంటర్‌లో కుక్కల బెడద విపరీతంగా ఉంది. ఇటీవల చాలా మందిని గాయపరిచాయి. వృద్ధులు, చిన్నారులు భయాందోళన చెందుతున్నారు. –ఎం.రామకృష్ణ, గ్రామస్థుడు

✓: పశు సంవర్ధక శాఖ అధికారులతో చర్చించి గ్రామంలో కుక్కల బెడద లేకుండా చర్యలు తీసుకుంటాం. –నీలిమ, పంచాయతీ కార్యదర్శి

?:కొలకనకోటలో విద్యుత్తు వీధి దీపాలు పగలు, రాత్రి తేడా లేకుండా వెలుగుతున్నాయి. –డి.ఆదినారాయణ, స్థానికుడు

✓:మా పంచాయతీ సిబ్బందిని పంపించి పగటిపూట వీధి దీపాలు వెలగకుండా తగిన చర్యలు తీసుకుంటాం. – మీరా, పంచాయతీ కార్యదర్శి

?:ఒంగోలు నగరంలోని నెల్లూరు బస్టాండ్ వద్ద గల విమ్మేశ్వర దేవాలయంలో ఎక్కువ శబ్దంతో పాటలు పెట్టడం వల్ల చుట్టుపక్కల ఇళ్లవారికి, విద్యార్థులకు ఇబ్బందిగా ఉంది. – స్థానికులు

✓:పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. – కె.వెంకటేశ్వరరావు, కమిషనర్

?: మంగమూరురోడ్డు, ఉరచెరువు రోడ్డులో ఆవుల బెడద ఎక్కువగా ఉంది. రహదారులపై అడ్డంగా పడుకొని ఉండటం వల్ల ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. – రమేష్, మంగమూరురోడ్డు వాసి

✓:ఆవులను రోడ్లమీదికి వదలకుండా సంబంధిత చుకోవాలని యజమానులకు హెచ్చరికలు జారీచేస్తాం.– ఎన్.పిచ్చయ్య, శానిటరీ సూపర్‌వైజర్

- న్యూస్‌టుడే, మద్దిపాడు, ఒంగోలు నగరం

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

చీమకుర్తి: చీమకుర్తి మండలం ఆర్ఎల్‌పురం ఉపకేంద్రం పరిధిలో నూతన లైన్ నిర్మాణ పనుల కారణంగా శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పలు ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా నిలిచిపోనుందని డీఈఈ ఆర్.మోహన్‌రావు, ఏఈ శ్రీనివాసరావులు తెలిపారు. కంభంపాడు పరిధిలో ఉన్న గృహ, పరిశ్రమలకు విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలగనుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు రక్త పరీక్షలు

లింగంగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో రక్త (గ్రూపు) పరీక్షలు నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది

మద్దిపాడు, న్యూస్‌డుడే: మండల పరిధిలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం రక్త గ్రూపు పరీక్షలు నిర్వహించారు. వైద్యుడు శ్రవణ్ కుమార్, సిబ్బంది మద్దిపాడు, పెదకొత్తపల్లి, లింగంగుంట ఉన్నత పాఠశాలలు, నేలటూరు ప్రాథమికోన్నత పాఠశాలలో మొత్తం 970 మంది విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు. తమ రక్త గ్రూపులను వారికి తెలియజేశారు.

ఎన్నాళ్లకెన్నాళ్లకో..!

● రూ.73.94 కోట్లతో సమగ్ర మంచినీటి పథకానికి టెండర్ల ఖరారు

చీమకుర్తిలో పనులు నిలిచి పోయిన ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణం

న్యూస్‌టుడే, చీమకుర్తి

గెలాక్సీపురి చీమకుర్తి పట్టణానికి రామతీర్థం జలాశయం నుంచి తాగునీటి సరఫరా కోసం రూ.73.94 కోట్లతో ప్రతిపాదించిన సమగ్ర మంచినీటి పథకానికి టెండర్లు ఖరారయ్యాయి. ఆసియా అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన బ్యాంకు (ఏఐఐడీబీ) నిధులతో చేపట్టనున్న ఈ పనులు మెఘా సంస్థ దక్కించుకున్నట్లు తెలిసింది. త్వరలోనే పనులు పట్టాలెక్కనున్నాయి. రామతీర్థం జలాశయం నుంచి చీమకుర్తికి నేరుగా సాగర్ జలాలు అందజేసే సమగ్ర మంచినీటి పథకం నిర్మాణానికి 2019లో అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో నిధులు మంజూరయ్యాయి. ఆ సంవత్సరం ఫిబ్రవరిలో ఈ పథక నిర్మాణ పనులకు శిలాఫలకం ఆవిష్కరించారు. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మరోసారి భూమి పూజ చేశారు. పనులు చేపట్టకుండా రెండేళ్ల పాటు పథకానికి రాజకీయ గ్రహణం పట్టించారు. అనంతరం పనులు ప్రారంభించిన గుత్తేదారు సంస్థ ఆయా ప్రాంతాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. చేసిన పనులకు సంబంధించి బిల్లులు చెల్లించలేదంటూ పనులు నిలిపివేసింది. సామగ్రిని కూడా ఇతర ప్రాంతాలకు తరలించుకు పోయింది. ఈ రీతిలో పనులు అర్ధాంతరంగా నిలిచి పోయిన విషయమై 'ఈనాడు'లో అనేకసార్లు కథనాలు కూడా ప్రచురితమయ్యాయి.

కూటమి ప్రభుత్వం రాకతో కదలిక..

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకాన్ని మళ్లీ పట్టాలెక్కించే విధంగా చర్యలు ప్రారంభమయ్యాయి. గతంలో ఉన్న టెండర్లను రద్దు చేసి తిరిగి రూ.73.94 కోట్లతో అంచనాలు రూపొందించారు. విజయవాడకు చెందిన సంస్థ ద్వారా డీపీఆర్ చేయించారు. డీపీఆర్ ఆమోదం పొందిన తర్వాత ఇటీవల టెండర్లు నిర్వహించారు. మూడు జిల్లాల పరిధిలోని వివిధ పట్టణాల్లో నిర్మించనున్న నీటి పథకాలకు సంబంధించి ఒకే టెండరు నిర్వహించినట్లు తెలిసింది. ఈ పథకం పూర్తయితే చీమకుర్తి వాసుల తాగునీటి ఇబ్బందులు తొలగిపోనున్నాయి. రామతీర్థం జలాశయం నుంచి పట్టణ శివారు గరికమిట్ట వరకు పైపులైను నిర్మాణం చేస్తారు. గరికమిట్టలో గతంలో ప్రతిపాదించిన ప్రాంతంలో ఫిల్టర్‌బెడ్, నీటి ట్రీట్‌మెంట్ ప్లాంటు ఏర్పాటు చేస్తారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, రెవెన్యూ కార్యాలయాల ఆవరణలో ఓవర్‌హెడ్ ట్యాంకులను నిర్మిస్తారు. వీటి నుంచి వివిధ ప్రాంతాలకు పైపులు వేసి కుళాయిల ద్వారా నీరు సరఫరా చేస్తారు.

భూమిపై కన్నేసి.. ఆపై అమ్మేసి!

● కార్పొరేటర్ భూ దాహానికి ఇబ్బందుల్లో సామాన్యుడి కుటుంబం

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలు బాలాజీనగర్‌లో ఓ భూమి ఖాళీ స్థలం ఖాళీగా ఉంది. దానిపై ఓ కార్పొరేటర్ కన్నేశారు. మూడేళ్ల క్రితం దానిని ఆక్రమించేశారు. అనంతరం వేరొకరికి రూ.ఇరవై లక్షలకు అమ్మేశారు. కొనుగోలు చేసిన వ్యక్తులు ఆ స్థలంలో ఏనాడో క్రితం ఇల్లు నిర్మిస్తుండగా కొప్పోలుకు చెందినవారు ప్రశ్నించారు. ఆ భూమి తమదని, మీరు నిర్మాణాలు ఎలా చేస్తున్నారని ప్రశ్నించారు. తాము కార్పొరేటర్ నుంచి కొనుగోలు చేశామని, మాకు హక్కులు ఉన్నాయని వారు బదులిచ్చారు. దీంతో ఆ వ్యవహారం పోలీసు వద్దకు చేరింది. పోలీసులు ఆ స్థలం తమదని వాదిస్తున్న ఇద్దరితో పాటు.. విక్రయించిన కార్పొరేటర్‌ను పిలిపించి మాట్లాడారు. స్థల వివాదాన్ని పరిష్కరించుకోవాలని సదరు కార్పొరేటర్‌కు సూచించారు. గతంలో వైకాపా నుంచి గెలిచిన ఆయన ప్రస్తుతం అధికార పార్టీ పంచన చేరారు. అతను సదరు వివాదస్పద... పోలీసు సూచనల్ని బేఖాతరు చేశారు. ఇంతలో సదరు స్థలం కొనుగోలు చేసినవారు దానిలో ఇంటిని నిర్మించుకున్నారు. ఈ క్రమంలో ఆది నుంచీ సదరు స్థలం తమదని క్లెయిమ్ చేస్తున్నవారు తమ మద్దతుదారులతో కలిసి ఇటీవల ఆ స్థలంలోకి వెళ్లి సదరు గృహస్తులను బెదిరించి బయటకు గెంటేశారు. ఇంటికి తాళాలు వేశారు. ఈ మొత్తం వ్యవహారంలో స్థలాన్ని ఆక్రమించి తిరిగి విక్రయించిన కార్పొరేటర్ మాత్రం స్పందించటం లేదు. ఇప్పుడీ వ్యవహారం వివాదాస్పదంగా మారింది. దీనిపై బాధితులు తమకు ఫిర్యాదు అందిందని, రెవెన్యూ అధికారుల ద్వారా పరిశీలన చేసి తదుపరి చర్యలు తీసుకుంటామని ఒంగోలు రెండో పట్టణ సీఐ మేడా శ్రీనివాసరావు తెలిపారు. మొత్తంగా సదరు కార్పొరేటర్ భూ ఆక్రమణ ఇప్పుడు చర్చకు దారితీసింది.

● **నైతిక విలువలు పెంపొందించుకోవాలి: చీమకుర్తి:** విద్యార్థులు నైతిక విలువలు, జీవన నైపుణ్యాలు అలవరచుకోవాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు యామినిపద్మ సూచించారు. చీమకుర్తి మండలం బండ్లమూడి జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు శుక్రవారం ఏర్పాటు చేసిన వ్యక్తిత్వ వికాస కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రల గురించి తెలియజేశారు. భావవ్యక్తీకరణ నైపుణ్యాలు ఎంతో అవసరమన్నారు. ప్రధానోపాధ్యాయుడు పి.భాస్కర శాస్త్రి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు కృషి

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: నాగులుప్పలపాడు ఎస్సైగా బి.వి. మహేంద్ర నాయక్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన కందుకూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్సై రజియా సుల్తానా సెలవుపై వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్వచ్ఛత ఎక్కడ?

స్వచ్ఛ సంక్రాంతి, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల పేరుతో అధికారుల హడావుడి తప్ప, గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడటం లేదు. అందుకు నిదర్శనమే ఈ చిత్రం. మద్దిపాడు వద్ద జాతీయ రహదారి పక్కనే సాయిబాబా ఆలయానికి వెళ్లే మార్గంలో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలు పేరుకు పోయాయి. పల్లెలను పరిశుభ్రంగా తీర్చిదిద్దేలా నిర్వహణ చేయాల్సిన ప్రభుత్వాలు ఎన్ని ప్రయత్నాలు చేస్తున్నా.. క్షేత్ర స్థాయిలో మార్పు రావడం లేదు. గ్రామాల్లో ఎక్కడికక్కడే రోడ్ల పక్కన చెత్తకుప్పలు కనిపిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు గ్రామాల శుభ్రతకు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, మద్దిపాడు**

గుట్టగా వేసి.. నిప్పు రాజేసి

ఈ చిత్రరం ఒంగోలు నగరంలోని పాత మర్కెట్ వద్దది. ఇక్కడ ఖాళీ స్థలంలో పండ్ల దుకాణాలు, ఇతర షాపుల నుంచి వచ్చిన వ్యర్థాలను తెచ్చి గుట్టలుగా పోస్తున్నారు. కొందరు వాటికి నిప్పు పెడుతున్నారు. చుట్టూ దుకాణాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. వ్యర్థాలను అక్కడ పారబోయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, ఒంగోలు అంజయ్యరోడ్డు**

క్రమబద్ధీకరించుకోని ప్లాట్లు బ్లాక్‌లిస్టులోకి

లైసెన్స్‌డ్ ఇంజినీర్ల సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: లేఅవుట్ రెగ్యులరైజేషన్ పథకానికి దరఖాస్తు గడువును ప్రభుత్వం మరోసారి పొడిగించినట్లు కమిషనర్ కె.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో లైసెన్స్‌డ్ ఇంజినీర్లతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్ పథకం గడువు జనవరి 23తో ముగియగా, మళ్లీ మూడు నెలలు ఏప్రిల్ 23 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులిచ్చారన్నారు. లైసెన్స్‌డ్ టెక్నికల్ పర్సన్లు అనధికార లేఅవుట్‌దారులకు విషయం తెలియజేసి దరఖాస్తు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. క్రమబద్ధీకరించుకోని ప్లాట్లను బ్లాక్‌లిస్ట్‌లో పెడతామని హెచ్చరించారు. బీపీఎస్ గడువు మార్చి 11తో ముగుస్తున్నందున అక్రమ నిర్మాణదారులు వెంటనే క్రమబద్ధీకరించుకోవాలని కోరారు. లేని పక్షంలో వాటికి ప్లాట్లు రిజిస్ట్రేషన్ జరగకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటివరకు బీపీఎస్ ద్వారా రూ.7 కోట్లు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టీపీఎస్ రసూల్, ఎల్‌టీపీలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై ఫిర్యాదు చేయండి

మహిళలకు చట్టాలపై అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకటసూర్య

మద్దిపాడు, న్యూస్‌టుడే: మహిళలను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వెంకటసూర్య స్పష్టం చేశారు. స్థానిక వెలుగు కార్యాలయంలో ఏపీఎం సుబ్బారావు అధ్యక్షతన శుక్రవారం మండలంలోని సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో స్త్రీ, పురుషులకు సమాన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ యాక్షన్ కమిటీ సభ్యులు గ్రామాల్లో మహిళలపై అఘాయిత్యాలు, బాల్య వివాహాలు జరిగితే తక్షణమే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన కల్పించారు. అనంతరం గ్రామ మహిళా సమాఖ్య మహిళలతో ర్యాలీ నిర్వహించారు.

అక్షరాంధ్ర కేంద్రాల పరిశీలన

సంతనూతలపాడు, న్యూస్‌టుడే: నిరక్షరాస్యులకు అక్షర జ్ఞానం విలువను తెలియజేయాలని ఎంపీడీవో సురేష్ బాబు సూచించారు. సంతనూతలపాడులోని మంగళపాలెం, అంబేడ్కర్ నగర్‌లో అక్షర ఆంధ్ర కేంద్రాలను పరిశీలించారు. ముందుగా తన కార్యాలయంలో ఈ కార్యక్రమంపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఏపీవో బాబూరావు, కార్యాలయ ఏవో ప్రసూన, సిబ్బంది పాల్గొన్నారు. ● కామేపల్లివారిపాలెంలోని ఎస్టీ కాలనీలో ఇంటింటా చెత్త సేకరణను ఎంపీడీవో పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లులు, గర్భిణులకు పౌష్టికాహారం అందించాలని సూచించారు.

ఇళ్లు కూల్చిన వారిపై చర్యలకు డిమాండు

బాధితులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మికనగర్‌లోని ఇళ్లు కూల్చివేతకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఒంగోలు నగర పరిధిలోని ముక్కినూతలపాడు గ్రామ సర్వే నం.186లో పేదలు నిర్మించుకున్న 60 ఇళ్లు కూల్చివేసిన సంఘటన సమాచారం తెలుసుకున్న బాధిత కుటుంబాలను శుక్రవారం సీపీఎం నాయకుల బృందం పరామర్శించింది. బాధితులకు తక్షణ పునరావాసం, ఆహారం, తాగునీరు, నిత్యావసర సరకులు అందించాలని కోరారు. పార్టీ నాయకులు బీకాటి శ్రీనివాసరావు, తంబి శ్రీనివాసులు, ఎస్కే హుస్సేన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

గోడపత్రాలను ఆవిష్కరిస్తున్న విద్యాశాఖాధికారులు, ఉపాధ్యాయులు

చీమకుర్తి, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పిద్దాం-మన ఊరి బడిని కాపాడుకుందాం అనే నినాదంతో యూటీఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమానికి సంబంధించిన గోడపత్రాలను చీమకుర్తి విద్యావనరుల కేంద్రంలో ఎంఈవోలు డీ.వి.నరసింహారావు, కె.శివాజీలు శుక్రవారం ఆవిష్కరించారు. సంఘం జిల్లా కోశాధికారి ఎన్.చినస్వామి, కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరరావు, మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు టి.రోజారావు, సీహెచ్.శ్రీనివాసరావు, కోశాధికారి పి.వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జూద శిబిరంపై పోలీసులు దాడి

ఒంగోలు నేరవిభాగం: ఒంగోలు శివారులోని కుంటలో నిర్వహిస్తున్న జూద శిబిరంపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేశారు. సీఐ యం.సుధాకర్ ఆధ్వర్యంలోని బృందం దాడి చేసి అక్కడ కోతముక్క ఆడుతున్న ముగ్గురిని పట్టుకున్నారు. వారి నుంచి రూ.9,070 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడుల్లో ఎస్సై సుదర్శన్, ఎస్సై మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

దాడిపై కేసు నమోదు

మార్టూరు, న్యూస్‌టుడే: తనపై అల్లుడు, అతని తండ్రి దాడి చేసి గాయపరిచారంటూ దేవరకొండ వెంకటేశ్వర్లు శుక్రవారం ఫిర్యాదు చేసినట్లు మార్టూరు పోలీసులు తెలిపారు. చీమకుర్తి ప్రాంతానికి చెందిన వెంకటేశ్వర్లు కొంతకాలంగా మార్టూరు మండలం కోలలపూడిలో బాతులు మేపుకొంటూ జీవిస్తున్నారు. గురువారం రాత్రి తన అల్లుడు పాలపర్తి సుధాకర్, అతని తండ్రి వేణు తన వద్దకు వచ్చి నగదు ఇవ్వాలని కోరారని, తాను తిరస్కరించడంతో గొడవ జరిగిందన్నారు. దీంతో తనపై గడ్డపారతో దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకటేశ్వర్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు వెల్లడించారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాలి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెలో మున్సిపల్ కార్మికులంతా పాల్గొనాలని యూనియన్ జిల్లా కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం నగరంలోని శానిటేషన్ మస్టర్ కేంద్రాల వద్ద నిరసనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేస్తూ వాటి స్థానంలో నాలుగు కోడ్లు ప్రవేశపెట్టిందన్నారు. దీనికి వ్యతిరేకంగా దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేపట్టనున్నారన్నారు. లేబర్ కోడ్స్‌ను రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లా కేంద్రంలో ఈఎస్ఐ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నరసింహం, వెంకటేశ్వర్లు, రాజశేఖర్, సుజాత, సంతోషమ్మ తదితరులు పాల్గొన్నారు. ● **ఒంగోలు అంజయ్యరోడ్డు:** ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నగరంలోని బాపూజీ మార్కెట్ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సీపీఐ నగర కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ● **చీమకుర్తి:** కార్మిక వర్గానికి నష్టం కలిగించే నూతన లేబర్‌కోడ్‌లను రద్దు చేయాలని కోరుతూ తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ మాబు తెలిపారు. స్థానిక పంగులూరి కృష్ణయ్య భవనంలో పి.సురేష్ అధ్యక్షతన జరిగిన మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఒంగోలులో సమ్మెను జయప్రదం చేయాలని ముఠా కార్మికులను కోరుతున్న ఏఐటీయూసీ నాయకులు

నాటి తప్పులు.. నేటికీ చిక్కులు!

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

దస్త్రాల్లో కనిపించే పన్ను బకాయిలు దాదాపు రూ.2 కోట్లు ఉన్నట్లు కార్పొరేషన్ అధికారులు గుర్తించారు. కార్యాలయంలో సిబ్బంది చేసిన తప్పిదాల వల్ల ఒకే ఇంటికి రెండు పన్ను డిమాండ్లు, ఒకే ఇంటి నంబర్ (అసెస్‌మెంట్)పై రెండు కుళాయిలు ఉన్నట్లు నమోదయ్యాయి. దానివల్ల ఏటా పన్ను బకాయిలు రూ.కోట్లలో తేడాలు వస్తున్నాయి. రాష్ట్ర స్థాయి పన్ను వివరాల్లో బాకీలు కనిపిస్తున్నా, అవి వసూలు చేయడానికి వీలుకానివి కావడంతో అధికారులకు తలనొప్పిగా మారింది. ఇప్పుడు వాటిని చక్కదిద్దే పనిలో నిమగ్నమయ్యారు. సచివాలయాల వారిగా డబుల్ ఎంట్రీల వివరాలు సేకరిస్తున్నారు. గత కౌన్సిల్ సమావేశంలో 132 ఇంటి పన్నులను తొలగిస్తూ తీర్మానం ఆమోదించారు. ఈ నెల 10న జరగబోయే సమావేశంలో మరో 143 వరకు తొలగించడానికి అజెండాలో చేర్చారు.

లోపాలు సవరించకుండానే నెట్టుకొస్తూ..

పన్ను డిమాండులో లోపాలు పదేళ్లుగా కొనసాగుతున్నాయి. ఏదైనా ఇంటికి, కుళాయికి పన్ను వేసినప్పుడు ఆన్‌లైన్‌లో రాష్ట్ర కార్యాలయం పోర్టల్‌లో నమోదవుతుంది. అప్పుడు లోపాలు జరిగితే వాటిని సరిచేయడం అంత తేలికైన పనికాదు. సరిదిద్దడానికి సహేతుకమైన కారణాలు పేర్కొంటూ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కార్యాలయానికి ప్రతిపాదనలు పంపితే వారు పరిశీలించి తొలగిస్తారు. దీనికి నెలలపాటు సమయం పడుతుంది. దీనివల్ల వాటి గురించి పట్టించుకోకుండా వచ్చిన మేరకు పన్నులు వసూలు చేస్తూ కాలం వెళ్లబుచ్చారు. నగరపాలక సంస్థలో 62 వేల ఇంటిపన్ను అసెస్‌మెంట్లు ఉండగా, వాటి ద్వారా ఏడాదికి రూ.33 కోట్లు ఆదాయం వస్తోంది. 29 వేలు ఇంటి కుళాయిలు ఉండగా.. నీటి పన్ను రూపంలో రూ.4 కోట్లు ఖజానాకు రావాల్సి ఉంది. డబుల్ ఎంట్రీల వల్ల ఇంటి యజమానికి రెండు నోటీసులు పంపుతున్నారు. ఆ విధంగా నోటీసు అందుకున్న ఇళ్ల యజమానులు సమస్యను వివరించి ఒకదానికే పన్ను చెల్లిస్తున్నారు.

రెండింటినీ కొనసాగించడం వల్లే..

ఎవరైనా ఇంటి స్థలంలో రేకులు షెడ్డు ఉన్నపుడు పన్ను వేయించుకొని, తరువాత అక్కడ భవన నిర్మాణం చేస్తే ముందు ఉన్న పన్ను రద్దు చేసి అదే స్థలంలో నిర్మించిన భవనానికి పన్ను విధించాలి. సిబ్బంది తప్పుల వల్ల రెండూ కొనసాగుతున్నాయి. అదే విధంగా ఖాళీ స్థలంగా ఉన్నప్పుడు కొళాయి తీసుకొని ఉంటే ఇల్లు కట్టాక దానిని రద్దు చేయాలి. అది చేయకుండా రెండింటినీ అలాగే ఉంచడం వల్ల సమస్య తలెత్తింది.

సరిచేసే అధికారం కమిషనర్లకు..

పన్నుల్లో లోపాలను సరిచేసే అధికారం కూటమి ప్రభుత్వం వచ్చాక కమిషనర్లకు అప్పగించింది. దీనిలో ఇప్పుడు తప్పులు వెతికి సరిచేసే పనుల్లో నిమగ్నమయ్యారు. ఉదాహరణకు సంతపేటలోని ఒక అపార్ట్‌మెంట్‌కు రూ.50 వేలు పన్ను చెల్లిస్తుండగా, అదనంగా మరో రూ.50 వేలకు మళ్లీ డిమాండ్ నోటీసు ఇస్తున్నారు. అదే విధంగా ఒక కుళాయి ఉన్న ఇంటికి రెండుసార్లు పన్ను నమోదవుతోంది. లేని కుళాయిలు ఉన్నట్లుగా 360 ఇళ్లకు నోటీసులు అందుతున్నాయి.

NOTICE

The Hon'ble Family Court, Theni

G.W.O.P No. 418 of 2025

Soundirapandi, S/o Nagaraj, No. 45, Railway Colony, Bodinayakanur Town, Theni District. **.... Petitioner**

Vs

Sunitha W/o Soundirapandi, No. 1-59-2-6 Near Venkateswara Swamy Temple Thurpu Kammapalem, Prakasam District. Andhra Pradesh. **.....Respondent**

Minor Child: Navaneethapandiyan

Notice is hereby given that the above petition has been filed before the Hon'ble Family Court, Theni, Seek ing to declare the petitioner as the lawful guardian and for custody of the minor child Navaneethapandiyan.

The case is posted for hearing on 16.02.2026 at 10.00 A.M.

The respondent is directed to appear and file objections if any failing which the case will be decided exparte.

Sd/- **K.S.N. SHIVA MANI,** M.A, B.L
ADVOCATE, 2A/2nd Middle St.Milk Society South St. Jeeva Nagar Bodinayakanur - 625 513

(c) eenadu

ఎవరిష్టం వారిది.. ప్రమాదానికి దారిది

వెంకటాచలం మండలం ఆర్టీసీ శిక్షణ కళాశాల మలుపు వద్ద జాతీయ రహదారిపై వాహనాలు ప్రమాదకరంగా మలుపు తిరుగుతున్నాయి. హైవేపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు భద్రతా ప్రమాణాలు పాటించక తరచూ.. ప్రాణాలు కోల్పోతున్నారు. రహదారిపై నుంచి గ్రామాలకు వెళ్లడానికి సర్వీస్ రోడ్డు లేకపోవడంతో వాహనాలు అపసవ్య దిశలో వెళ్లి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇంత జరుగుతున్నా.. పోలీసులు, నేషనల్ హైవే అధికారులు, సిబ్బంది రోడ్లపై కనిపించడం లేదు.
– ఈనాడు, నెల్లూరు

9 నుంచి ప్రీ ఫైనల్ పరీక్షలు

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్స్ ఈ నెల 9 నుంచి 19వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి ఆర్. బాలాజీ రావు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 వరకు ఎన్‌సీఈఆర్‌టీ వారు ఇచ్చిన ప్రశ్నపత్రాలతో పరీక్ష నిర్వహించాలని తెలిపారు. అలాగే 1 నుంచి 9వ తరగతి విద్యార్థులకు ఫార్మేటివ్ అసెస్మెంట్-4 పరీక్షలు 9 నుంచి 12వ తేదీ వరకు నిర్వహించాలన్నారు. పరీక్షల అనంతరం ఉపాధ్యాయులు మూల్యాంకనం చేసి మార్కులు అప్‌లోడ్ చేయాలని తెలిపారు.

అరచేతిలో.. పౌరసేవలు

వాట్సప్ గవర్నెన్స్‌పై ప్రజల్లో పెరిగిన అవగాహన

ఈనాడు, నెల్లూరు: కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిన వాట్సప్ గవర్నెన్స్(మన మిత్ర)పై ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారులు సఫలీకృతమయ్యారు. ఫలితంగా ప్రభుత్వ పౌరసేవలు ప్రజలకు మరింత చేరువయ్యాయి. 161 సేవలతో.. గత ఏడాది ఏప్రిల్‌లో ప్రారంభించిన ఈ కార్యక్రమంపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినా.. మొదట్లో సిబ్బంది పెద్దగా ఆసక్తి చూపలేదు. జిల్లాలో ఈ బాధ్యతను 5,633 మంది అధికారులకు అప్పగించినా.. గత డిసెంబరులో కలెక్టర్ల సదస్సు జరిగే సమయానికి 1,779 మంది కనీస చర్యలు తీసుకోలేదు. దాంతో ఐవీఆర్ఎస్ సర్వేలో దీనిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమైంది. యంత్రాంగం ఎట్టకేలకు దృష్టిసారించడంతో.. వాట్సప్ ద్వారా సర్వీసులు పొందడంలో జిల్లా రాష్ట్రంలోనే నాలుగో స్థానంలో నిలిచింది.

వాట్సప్ గవర్నెన్స్‌పై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

30 రోజుల్లో.. 12,750 సర్వీసులు

గడిచిన నెల రోజుల్లో జిల్లాలో 34 ప్రభుత్వ శాఖలకు సంబంధించి.. మొత్తం 12,750 సర్వీసులను ప్రజలు ఉపయోగించుకున్నారు. వీటిలో ఎక్కువగా విద్య, విద్యుత్తు, రెవెన్యూ, తితిదే, ఆర్టీసీ, పోలీసు శాఖలకు చెందినవి ఉన్నాయి.

మీరూ ప్రయత్నించారా.?

- 95523 00009 నంబర్‌కు వాట్సప్‌లో 'హాయ్' అనే సందేశం పంపాలి.
- ఆ తర్వాత తెలుగులో 'సేవను ఎంచుకోండి' అని కనిపిస్తుంది.
- దాన్ని ఎంచుకుంటే.. అందుబాటులో ఉన్న సేవలు కనిపిస్తాయి.
- అవసరమైన దాన్ని ఎంచుకోవచ్చు.
- తర్వాత ఆధార్ నంబరు, ఇతర వివరాలు నమోదు చేయాలి.
- కాసేపటికి ఆ సమస్య ఎన్ని రోజుల్లో పరిష్కారమవుతుందో సందేశం వస్తుంది.

శాఖల వారీగా..

శాఖ	పొందిన సర్వీసులు
విద్య	2364
విద్యుత్తు	2468
తితిదే	1481
పౌర సరఫరాలు	1240
రెవెన్యూ	980
ఏపీఎస్ఆర్టీసీ	607
దేవాలయాలు	566
పోలీసు	401
పంచాయతీరాజ్	371
హెల్త్ కార్డు	323
గ్రీవెన్స్ రెడ్రెసల్	299
అన్నదాత సుఖీభవ	276
మున్సిపల్	233

సింహపురిపై.. దోమల దండు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: ఎక్కడికక్కడ చెత్తకుప్పలు.. మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోవడం.. రోడ్లపై నీటి నిల్వలు.. అన్నింటికీ మించి నగరపాలక సంస్థ నిష్క్రియాపరత్వంతో నెల్లూరు నగరంలో దోమలు విజృంభిస్తున్నాయి. అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నా.. సాయంత్రమైతే.. తలుపులు తెరిచి ఉంచేందుకూ హడలిపోతున్న దుస్థితి కనిపిస్తోంది. ఇతర దైనందిన వ్యవహారాలకు వెచ్చించినట్లే.. దోమల నివారణ ప్రయత్నాలకు ప్రతి ఇల్లు ప్రత్యేక బడ్జెట్ కేటాయించుకోవాల్సి వస్తుండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది.

జాడ లేని స్ప్రేయింగ్, ఫాగింగ్

తొలుత నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో.. అనంతరం లార్వా పెరగకుండా.. ఆపై ఫాగింగ్.. ఇలా మూడు దశల్లో దోమల నివారణకు చర్యలు చేపట్టాల్సి ఉండగా.. ఆచరణే సరైన రీతిలో కనిపించడం లేదు. కొన్ని డివిజన్లలో వారానికి ఒకసారి కూడా స్ప్రేయింగ్ జరగడం లేదు. ఇక 50 ఫాగింగ్ యంత్రాలు, 160 స్ప్రేయర్లు, అదనంగా 5 పవర్ స్ప్రేయర్లు ఉన్నట్లు అధికారులు లెక్కలు చెబుతున్నా.. సిబ్బంది కొరత లేకున్నా.. నగరంలో ఎక్కడికక్కడే చెత్త పేరుకుపోవడం ఇక్కట్లను పెంచుతోంది.

ఏటా రూ. 50 కోట్ల ఖర్చు

నగరంలో 54 డివిజన్లు.. సుమారు పది లక్షల మంది జనాభా ఉండగా.. నగరపాలక సంస్థ బడ్జెట్‌లో ఫాగింగ్‌కు రూ.30 లక్షలు, ఆయిల్ బాల్స్‌కు రూ. 20 లక్షలు, స్ప్రేయింగ్‌కు రూ. 5లక్షలు కేటాయించారు. ఏటా బడ్జెట్‌లో ఇదే రీతిలో నిధులు కేటాయిస్తున్నా.. ఖర్చు చేస్తున్నా.. యాంటీ లార్వా ఆపరేషన్, ఫాగింగ్, దోమల నివారణ మందు పిచికారీ తదితరాలు సక్రమంగా సాగుతున్న పరిస్థితి కనిపించడం లేదు. పారిశుద్ధ్య సిబ్బంది జీతాలు, అద్దె యంత్రాల ఖర్చు కలుపుకొంటే రూ. 50 కోట్ల వరకు ఖర్చు పెడుతున్నా.. దోమల నియంత్రణ సాధ్యపడటం లేదు. ప్రభుత్వం ఆధునిక యంత్రాలు అందిస్తున్నా.. వినియోగించడంలో విఫలమవుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

- నగరపాలక సంస్థ కమిషనర్ వైవో నందన్ మాట్లాడుతూ.. 'రోజూ ఫాగింగ్, స్ప్రేయింగ్‌తోపాటు నీటి నిల్వ ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ వేసి దోమల నివారణ చేపడుతున్నాం. కాలువల్లో పూడిక పనులు చేపట్టి నీటి పారుదలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నాం' అన్నారు.

ఇటు పేచీ.. అటు నిలిచి..

జలాశయ పనుల్లో తొలగని ప్రతిష్టంభన

అసంపూర్తిగా ఆప్రాన్

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆప్రాన్ రక్షణ పనులపై నాన్చివేత ధోరణి ఓవైపు.. క్రస్ట్‌గేట్లు, రెగ్యులేటర్ గేట్ల మరమ్మతులకు నీటి నిల్వ అడ్డంకి మరోవైపు. ఇలా సోమశిల సమస్యలు విచిత్ర పరిస్థితులను ఎదుర్కొంటుండగా- వీటి మధ్య విలువైన కాలం కరిగిపోతోంది. ప్రభుత్వ వ్యవస్థలు ఈ పరిస్థితిని తక్షణం అధిగమించాల్సిన అవసరం ఉందని రైతులు భావిస్తున్నారు.

ఏదీ కదలిక?

జలాశయం రక్షణ కట్టడాల పనుల్లో కదలికన్నదే రావడం లేదు. గుత్తేదారు నిలిపివేసి చాలా కాలం కాగా.. అధికారులు నోటీసులు ఇవ్వడం, చేపడుతామని సమాధానం ఇవ్వడం రివాజుగా మారింది. అలాగని జాప్యమైనా పర్వాలేదా? అంటే.. కట్టడం మనుగడనే ప్రభావితం చేసేవే. కానీ, ఆ స్థాయిలో అప్రమత్తత లేదనే ఆందోళన వ్యక్తమవుతోంది. రూ. 99 కోట్ల విలువైన పనులు చేపట్టి.. నాలుగేళ్లకుపైనే గడిచినా.. ఇప్పటికీ 30శాతంలోపే పురోగతి ఉండటం నిదర్శనంగా మారింది.

మిగిలినవి.. సరేసరి

స్టిల్లింగ్ బేసిన్ జోలికి వెళ్లనేలేదు. ఆప్రాన్‌పై స్టీల్ మెస్‌తో కాంక్రీట్ స్లాబ్ చేపట్టనేలేదు. స్టెప్డ్ ఆప్రాన్ పనులు మిగిలే ఉన్నాయి. గత రెండేళ్ల వరద కాలాన్ని అధికారులు మేలైన నిర్వహణతో సురక్షితంగా అధిగమించారు. 'పెన్నా రాక.. పోక.. పెరుమాళ్లకెరుక' అన్నది తరతరాల నానుడి. ఆకస్మిక భారీ వరదలను అదుపు చేయడం కష్టమే. ప్రస్తుత అనుకూల కాలాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉంది.

నీటి నిల్వ కారణంగా...

జలాశయం క్రస్ట్‌గేట్ల మరమ్మతులను రూ. 2.4 కోట్లతో, కండలేరు వరద కాలువ రెగ్యులేటర్ పనులను రూ.. 5.5 కోట్లతో చేపడుతున్నారు. వీటికి జలాశయంలోని 70 టీఎంసీల నీటి నిల్వ కొంత అడ్డంకిగా మారింది. గుత్తేదారు క్రస్ట్‌గేట్ల క్లీనింగ్ చేపట్టారు. కండలేరు వరద కాలువ రెగ్యులేటర్ పనుల డిజైన్ కొలిక్కి తెచ్చి.. గేట్లు సిద్ధం చేసే క్రమంలో ఉన్నారు. ఈ పనులకు నీటి నిల్వ అడ్డంకిగా ఉండగా.. ఆప్రాన్ పనులు తిరిగి మొదలు కాలేదు.

- ఈ పరిస్థితులపై సోమశిల ప్రాజెక్టు ఈఈ శ్రీనివాసకుమార్ మాట్లాడుతూ.. ఆప్రాన్ పనులు మొదలుపెట్టాలని గుత్తేదారుకు నోటీసులు ఇచ్చాం. త్వరలో మొదలయ్యే అవకాశం ఉందని అన్నారు.

అంత్యక్రియలు

మంచితనానికి మారుపేరుగా నిలిచి,
మా అందరి హృదయాలలో
చెరగని ముద్రవేసిన
మా తండ్రి గారైన
శ్రీ మేడేపల్లి వెంకటస్వామి గారు
తేది: 05-02-2026 గురువారం
స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని ప్రార్థిస్తూ...

స్వర్గీయ శ్రీ మేడేపల్లి వెంకటస్వామి గారు
Rtd. Head Master,
S.R. పురం, SPSR నెల్లూరు జిల్లా.
జననం : 01-07-1940 ● మరణం : 05-02-2026

ఇట్లు :
కుటుంబసభ్యులు

అంతిమయాత్ర : తేది: 07-02-2026 శనివారం సాయంత్రం 3.00 గం॥లకు నేలటూరు గ్రామం, ఉదయగిరి మండలంలో జరుగును. కావున తెలియజేయడమైనది.

వేడుకగా సుదర్శన యాగం

నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: పండితుల వేద పఠనాల మధ్య.. భక్తుల జయ జయ ధ్వానాలతో నెల్లూరులో శుక్రవారం శ్రీ శ్రీనివాస లక్ష్మీ నరసింహ సుదర్శన యాగం ప్రారంభమైంది. నరసింహస్వామి పీఠం వ్యవస్థాపకులు సాయిస్వామి ఆధ్వర్యంలో నగరంలోని దర్గామిట్ట శబరి శ్రీరామ క్షేత్రానికి సంబంధించిన శ్రీరామ స్తూపం ప్రాంగణంలో యాగానికి శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా 114 కుండలతో అగ్ని ప్రతిష్ఠ చేశారు. దేవేరులతో కలిసి శ్రీనివాసునికి 108 విశేష సుగంధ ద్రవ్యాలతో సహస్ర కలశాభిషేకం, పూలంగిసేవ, సహస్ర నామార్చన కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమ పర్యవేక్షకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతలారా వినండహో... రైతు విశిష్ట సంఖ్య తప్పనిసరి

ఇప్పటికీ పొందని వారు లక్ష మందిపైనే

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట), న్యూస్‌టుడే: అన్నదాతలు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య పొందడం ఎంతో కీలకం. ఇది ఉంటేనే భవిష్యత్తులో పథకాల లబ్ధి అందే అవకాశం ఉంది. అన్నదాత-సుఖీభవ- పీఎం కిసాన్ లబ్ధిపొందుతున్నవారిలో ఇంకా లక్ష మంది ఇందుకు దూరంగా ఉండటం త్వరపడాల్సిన ఆవశ్యకతను చాటుతోంది.

విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదుచేస్తున్న ఉద్యోగులు

2.69 లక్షల మంది...

జిల్లాలో రబీలో 4.75 లక్షలు, ఖరీఫ్‌లో 3 లక్షల ఎకరాల్లో పంటల సాగు జరుగుతుండగా- వరి, వేరుసెనగ, మినుము, పత్తి, పెసర, సెనగ తదితరాలతో అరటి, టమాట, జామ, బొప్పాయి తదితర ఉద్యాన పంటలు, బంతి, మల్లె తదితరాలు వేస్తున్నారు. ఈ క్రమంలో 2.69 లక్షల మంది రైతులు అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకం కింద లబ్ధి పొందుతున్నారు.

ఆధార్ తరహాలో...

ఆధార్ తరహాలో.. అన్నదాతలకు 14 అంకెల విశిష్ట గుర్తింపు(యూనిక్ ఐడీ) సంఖ్య ఇచ్చే కార్యక్రమాన్ని కేంద్రం అమలు చేస్తుండగా- జిల్లాలోనూ నమోదు ప్రక్రియ ప్రారంభమైంది. సొంత భూమి కలిగిన ప్రతి రైతు పాసుపుస్తకం నకలు, 1-బీలో ఏదో ఒకటి.. ఆధార్ పత్రం, దానికి అనుసంధానమైన సెల్ నంబరు వివరాలు ఇస్తే.. రైతు సేవా కేంద్రాల్లోని సిబ్బంది నమోదు చేస్తారు. ఈ సెల్ నంబరుకే విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది.

పొందకుంటే.. ఇబ్బందులే...

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు, కార్యక్రమాలు, పీఎం కిసాన్, అన్నదాత-సుఖీభవ, పెట్టుబడి, ఎరువుల రాయితీలు, పంటల బీమా, దిగుబడుల విక్రయానికి అర్హత, పంట రుణాలు పొందేందుకు ఈ సంఖ్య తప్పనిసరి కానుంది. జిల్లాలో అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ లబ్ధి పొందుతున్న రైతుల్లో ఇప్పటి వరకు దీన్ని పొందిన వారు 1.69 లక్షల మందే. ఇంకా లక్ష మంది తీసుకోవాల్సి ఉంది. త్వరలో పీఎం కిసాన్ లబ్ధి అందే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులు త్వరపడాలని అధికారులు సూచిస్తున్నారు. రైతు సేవా కేంద్రాల్లో వివరాలు అందిస్తే వెంటనే నమోదు చేస్తారని జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి సత్యవాణి సూచించారు.

శ్రద్ధాంజలి

మాకు మార్గదర్శకులు,
సహృదయులు, సౌమ్యశీలి,
ఆదర్శమూర్తి అయిన
శ్రీ భట్టారం సుధాకర్ గారు
తేది. 30-1-2026న
స్వర్గస్తులైనారు.
వారి పవిత్రమైన
ఆత్మకు శాంతి కలగాలని
భగవంతుని
కోరుకుంటూ...

శ్రీ భట్టారం సుధాకర్ గారు
స్టాటిస్టిక్స్ మాజీ విభాగాధిపతి
V.R. కళాశాల, నెల్లూరు.

కుమార్తె - అల్లుడు : శ్రీమతి శ్రీవిద్య - కాళహస్తి దినకర్ (బెంగుళూరు)
సెల్: 94826 02433

దశాహస్సు : తేది 08-02-2026 ఆదివారం, వైకుంఠ సమారాధన తేది 11-02-2026 బుధవారం ట్రంకురోడ్డు తిప్పరాజు సుబ్బయ్య బ్రాహ్మణ కర్మక్రతువులు సత్రం, గ్రౌండ్ ఫ్లోర్ నందు జరుగును. కావున తెలియజేయడమైనది.

దుర్గం అడవుల్లో పెద్దపులి కలకలం

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఉదయగిరి దుర్గం అడవుల్లో పెద్దపులి సంచారం మళ్లీ కలకలం రేపింది. కొన్ని రోజులుగా ఇక్కడి అడవుల్లో.. రహదారుల్లో.. గ్రామాల సమీపంలో పెద్దపులి సంచరించిన విషయం తెలిసిందే. తర్వాత దాని ఆనవాళ్లు కనిపించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. తిరిగి ఇప్పుడు దుర్గం కొండపైన.. కోన కాలువ సమీపంలోని బొంగులగడ్డ ప్రాంతంలో ఆవు కళేబరాన్ని జీవాల కాపర్లు గురువారం గుర్తించారు. పెద్దపులి ఆవును చంపిందనే సమాచారంతో అటవీశాఖ కావలి సబ్ డీఎఫ్‌వో శ్రీకాంత్‌రెడ్డి, రేంజ్ అధికారి బీఎస్ కుమార రాజా సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. కళేబరమున్న ప్రాంతమంతా కొండ రాళ్లు, గడ్డి పెరిగి ఉండటంతో పాదముద్రలు లభ్యం కాలేదు. జీవాల కాపర్లు మాత్రం ఆవుపై దాడి చేసింది పెద్దపులినే అని, కోనకాలువ పైభాగంలో దాడి చేసి.. బొంగులగడ్డ చెట్ల పొదల్లోకి తీసుకెళ్లిందని, ఆనవాళ్లు కూడా కనిపిస్తున్నాయని చెబుతున్నారు. గండిపాళెం పశు వైద్యాధికారి రాఘవేంద్రశర్మ ఆవు కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించారు.

కొండపై ఆనవాళ్లను పరిశీలిస్తున్న అటవీశాఖాధికారులు

దాడి చేసింది చిరుతా? పెద్దపులా అన్నది నిర్ధారించలేమని.. పోస్టుమార్టం నివేదిక వచ్చిన తర్వాత వివరాలు వెల్లడిస్తామని అటవీశాఖాధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఎస్‌వో చిన్నవెంకటయ్య, ఏబీవో బి. వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వాణి వినిపించేందుకు సమాయత్తం

నేడు నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: అధికారుల ఉదాసీనతతో నగరంలో పారిశుద్ధ్యం లోపించి.. ప్రజలు అవస్థలు పడుతున్నారు. ప్రధానంగా దోమల సమస్య పీడిస్తోంది. వీధుల్లో కుక్కలు, పశువుల సంచారం అధికంగా ఉండి.. ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇక ప్రజా సమస్యల సంగతి సరేసరి. ఇలాంటి పరిస్థితుల్లో నగరపాలక సంస్థ ప్రత్యేక సర్వసభ్య సమావేశం నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. గత మేయర్ పొట్లూరి స్రవంతి అధ్యక్షతన నాలుగేళ్లలో ఏడు సమావేశాలు జరగ్గా.. కూటమి ప్రభుత్వం మేయర్ పీఠం దక్కించుకున్న తర్వాత 40 రోజుల్లోనే రెండో సమావేశం జరుగుతోంది.

అజెండాగా.. 26 అంశాలు.. సమావేశంలో 26 అంశాలు.. అజెండాగా ప్రవేశపెట్టనున్నారు. ప్రతి కార్పొరేటర్.. తమ డివిజన్‌లోని సమస్యలను చర్చించేందుకు అవకాశం కల్పించనున్నారు. అధికార కూటమికి 42 మంది కార్పొరేటర్ల బలం ఉండగా.. వైకాపాకు పది మంది ఉన్నారు. మాజీ మేయర్ వైకాపాకు రాజీనామా చేసి తటస్థంగా ఉండగా, డిప్యూటీ మేయర్ ఖలీల్ రాజీనామాతో ఖాళీ ఏర్పడింది. పలువురు కార్పొరేటర్లు సమస్యలపై ప్రశ్నించేందుకు సిద్ధమవుతున్నారు.

ఒకే రోజు.. రెండు హత్యలు

మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేస్తూ... శుక్రవారం జిల్లాలో ఒకే రోజు జరిగిన రెండు హత్యలు కలకలం రేపాయి.

కుటుంబ సభ్యులే నిందితులు..

కావలి, న్యూస్‌టుడే: కావలి మండలం రుద్రకోటలో ఓ రైల్వే ఉద్యోగిని దారుణంగా హత్య చేసిన నిందితులు.. ఆపై ఉదంతాన్ని పక్కదోవ పట్టించే క్రమంలో పోలీసులకు దొరికిపోయారు. ఈ దారుణ సంఘటనలో హతుడి భార్య, కుమారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కావలి గ్రామీణ సీఐ గుడి రాజేశ్వరరావు కథనం మేరకు... రుద్రకోటకు చెందిన ఆరె నాగరాజు(48) అడవిరాజుపాలెం రైల్వే గేట్ వద్ద విధులు నిర్వహిస్తున్నారు. ఈయనకు 24 ఏళ్ల కిందట మాధవితో వివాహమైంది. వీరికి ముగ్గురు కుమారులు. దంపతుల మధ్య కలహాల నేపథ్యంలో 12 ఏళ్లుగా మాధవి బాపట్ల జిల్లా చిన్నగంజాంలోని పుట్టినింట్లో.. నాగరాజు గ్రామంలో ఒంటరిగా ఉంటున్నారు. శుక్రవారం పక్కనే ఉన్న మేనత్త శేషమ్మ రోజులాగే ఇల్లు శుభ్రం చేసేందుకు వెళ్లగా.. మేనల్లుడు విగతజీవిగా పడి ఉండటం చూసి బంధువులకు సమాచారం ఇచ్చారు. సీఐ సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఇంటిని తమ పేరిట రాసివ్వాలని భార్య, కుమారులు నాగరాజుపై ఒత్తిడి తెస్తున్నారు. ఆ క్రమంలో పలు దఫాలు గ్రామానికి వచ్చి వెళుతున్నారు. తన బాగోగులు కోరిన సోదరుల కుటుంబాలకు రాసిస్తానని ఆయన చెబుతుండేవారని, అందువల్లే అంతమొందించినట్లు దర్యాప్తులో వెల్లడైందని సీఐ తెలిపారు.

అనుమానం రాకుండా... నాగరాజు వివాహేతర సంబంధం కొనసాగిస్తున్నట్లు ప్రచారం చేశారు. వివాహేతర సంబంధం వల్లే హతమైనట్లు పోలీసులు భావించేలా జననాంగంపై గాయం చేశారు. ఈ పరిణామాలకు తోడు.. హతుడి పెద్ద కుమారుడు మహేశ్ ఉదయం పది గంటలకల్లా ఇంటికి రావడంతో పోలీసులకు అనుమానం బలపడింది. అతడి ఫోన్ స్వాధీనం చేసుకుని పరిశీలించారు. హత్యలో పాల్గొన్నట్లు నిర్ధారణకు వచ్చి భార్య కుమారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సీఐ తెలిపారు.

సహజీవనం చేస్తున్న మహిళను..

నెల్లూరు(నేర విభాగం) : తల్లి ఇంటికి వెళ్లనీయలేదన్న ఆగ్రహంతో తనతో సహజీవనం చేస్తున్న వివాహితను ఓ యువకుడు హత్య చేశాడు. నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. బి.జయలక్ష్మి(38), జగన్ దంపతులు. రెండేళ్ల క్రితం విడిపోయారు. జయలక్ష్మి ఆర్ఎస్ఆర్ స్కూలు ఎదురు వీధిలో ఉంటూ పాచిపనులు చేసుకుంటోంది. వరుసకు అల్లుడయ్యే కుమార్‌తో సహజీవనం చేస్తోంది. ఇతడు ఆటో డ్రైవరుగా ఉంటూ.. పెయింటింగ్ పనులకు వెళ్తుంటాడు. రెండు రోజుల క్రితం కుమార్ తల్లి మృతి చెందగా. కర్మక్రియలకు జయలక్ష్మి వెళ్లనీయలేదు. దాంతో మనస్తాపం చెందిన అతడు శుక్రవారం మద్యం తాగి ఆమెతో గొడవ పడ్డాడు. కత్తితో ఛాతీ మీద పొడిచాడు. దాంతో ఆమె మృతి చెందింది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 800 800 1790

(c) eenadu



బాగుచేస్తే.. ప్రత్యామ్నాయమే

వెంకటేశ్వరపురంలో పెన్నానదిపై నూతనంగా బ్రిడ్జి నిర్మిస్తున్నారు. అందుకు సర్వీసు రోడ్డు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరపురం నుంచి నగరానికి ఈ రహదారి మీదుగానే రావాల్సి ఉంది. కానీ పాత రోడ్డును అలాగే వదిలేశారు. బాగుచేస్తే ప్రత్యామ్నాయంగా ఉపయోగపడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురికాకుండా ఉంటారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

– న్యూస్‌టుడే, నెల్లూరు (వేదాయపాలెం)

మార్పులో ఎందుకా నిర్లక్ష్యం!

నగరంలోని బాలాజీనగర్ ప్రధాన మార్గం కాకుమానివారి వీధి మొదట్లో ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన ఇనుప విద్యుత్తు స్తంభం వంగిపోయి ప్రమాదంగా మారింది. దాన్ని మార్చాలని పక్కనే సిమెంట్ స్తంభం ఏర్పాటు చేశారు. ఇది జరిగి నెలలు గడిచిపోయింది. ఇనుప స్తంభం తొలగించి కొత్తదానికి కనెక్షన్లు ఇవ్వలేదు. ప్రధాన మార్గం కావడంతో ప్రమాదం జరగకముందే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు (స్టోన్‌హౌస్‌పేట)

పేరుకే ఫస్ట్ ఎయిడ్ బాక్సులు

ప్రమాదాలు జరిగినప్పుడు అత్యవసర చికిత్స కోసం ఆర్టీసీ బస్సుల్లో ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అలంకారప్రాయంగా మారాయి. జిల్లాలో పేరుకే బాక్సులు అన్నట్లు చికిత్సకు అవసరమైన వైద్య పరికరాలు ఉండడం లేదు. అందులో బస్సుకు సంబంధించిన పత్రాలు, పనికిరాని దుస్తులు భద్రపరుస్తున్నారు. ఒకవేళ రహదారులపై ప్రమాదం జరిగితే తాత్కాలిక చికిత్సకూ వైద్యశాలకు వెళ్లాల్సిందే.

–ఈనాడు, నెల్లూరు

బోధన.. పరిశోధనల్లో ఏఐ పాత్ర కీలకం

వెంకటాచలం: ఉద్యోగ నియామకాలు, శిక్షణ, పనితీరు మూల్యాంకనం వంటి విభాగాల్లో కృత్రిమ మేధ కీలకమని... బోధన, పరిశోధనల్లో వీటి వినియోగంతో కొత్త అవకాశాలు లభిస్తాయని వీఎస్‌యూ రిజిస్ట్రార్ సునీత తెలిపారు. వీఎస్‌యూలో బిజినెస్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో 'హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్‌లో కృత్రిమ మేధ' అనే అంశంపై రెండు రోజులు నిర్వహించనున్న కార్యశాలను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. ఆచార్య విజయానంద కుమార్ బాబు, వినోద్ నాయర్ పాల్గొన్నారు.

అతిథులను సన్మానిస్తున్న రిజిస్ట్రార్, ఆచార్యులు

విద్యార్థులతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఈవో జానకిరామయ్య

విద్యార్థిని కొట్టిన ఉపాధ్యాయుడు
డీడీఈవో విచారణ

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: ఏఎస్‌పేటలోని మోడల్ పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థిపై చేయి చేసుకున్న ఘటనపై శుక్రవారం ఆత్మకూరు డిప్యూటీ డీఈవో జానకి రామయ్య విచారణ చేపట్టారు. వివరాల మేరకు.. బుధవారం పాఠశాలలో ప్రత్యేక స్టడీ అవర్‌లో పదో తరగతి చదువుతున్న చరణ్‌ను సైన్సుఉపాధ్యాయుడు వెంకట్రామయ్య కొట్టారు. విద్యార్థి తండ్రి శ్రీనివాసులురెడ్డికి విషయం తెలపడంతో గురువారం ఆయన డీఈవోకు ఫిర్యాదు చేశారు. ఆయన ఆదేశాల మేరకు డిప్యూటీ డీఈవో విచారణ చేశారు. ప్రిన్సిపల్, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నివేదికను జిల్లా అధికారులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. విచారణలో ఏఎస్‌పేట ఎంఈవో జ్యోతి, డిప్యూటీ ఎంఈవో సాయిప్రసాద్ పాల్గొన్నారు.

వీడని ప్రయత్నం దర్శకత్వం..

కో డైరెక్టర్‌గా రాణిస్తున్న భానురాజు

డ్యాన్సర్‌గా రాణించాలని తలచి.. రూ.2వేలు జేబులో ఉంచుకుని హైదరాబాద్ వెళ్లారు. అక్కడ కొరియోగ్రాఫర్ కావాలన్న కల సాకారం చేసుకునేందుకు ఎన్నో కష్టాలు పడ్డారు. డ్యాన్సర్‌గా గుర్తింపు తెచ్చుకున్నా.. కొరియోగ్రాఫర్ కార్డు కొనే ఆర్థిక స్తోమత లేక సినిమాల్లో కో డైరెక్టర్‌గా రాణిస్తున్నారు.. జిల్లాకు చెందిన అశోక్‌రాజు.

న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్), చేజర్ల

చేజర్ల మండలం పెళ్లేరుకు చెందిన అశోక్‌రాజుకు చిన్నప్పటి నుంచి డ్యాన్స్ అంటే ఇష్టం. నగరంలోని చింతారెడ్డిపాలెం పాలిటెక్నిక్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ డిప్లొమా చదువుతూ కోదండపాణి మాస్టర్ వద్ద డ్యాన్స్ నేర్చుకున్నారు. నరేష్ మాస్టర్‌తో కలిసి పలు పాఠశాలల్లో విద్యార్థులకు నృత్యం నేర్పిస్తూ, వేదికలపై ఈవెంట్స్ చేసేవాడు. సినిమాల్లో నృత్య దర్శకుడిగా రాణించాలని తలచి 2010 మేలో హైదరాబాద్ వెళ్లి రాకేష్ మాస్టర్ వద్ద చేరారు.

హోటల్‌లో సర్వర్‌గా చేరి..

హైదరాబాద్‌లో ఉండేందుకు గది, ఖర్చులకు డబ్బులు లేక ఓ హోటల్‌లో సర్వర్‌గా చేరారు. ఉదయం పనికి వెళుతూ సాయంత్రం నృత్యం నేర్చుకునేవారు. హోటల్ నిర్వాహకులు డబ్బులు ఇవ్వకపోవడంతో ఉమాశంకర్ డ్యాన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో చేరారు. అక్కడ మాస్టర్ లేనప్పుడు విద్యార్థులకు నృత్యం నేర్పించారు. అక్కడి నుంచి వచ్చి యూట్యూబ్ ఆల్బమ్ సాంగ్స్‌కు కొరియోగ్రఫీ చేశారు. బెంగళూరుకు వెళ్లి స్నేహ మాస్టర్ డ్యాన్స్ క్లాస్‌లో చేరి ఆమె ద్వారా ఈటీవీ ఢీ షోలో అసిస్టెంట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తూ డ్యాన్స్ స్టూడియో ఏర్పాటు చేశాడు.



దర్శకత్వం చేస్తున్న భానురాజు

ఆర్థిక స్తోమత లేక..

సినిమాలో డ్యాన్సర్ కావాలంటే కార్డు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇందుకు డ్యాన్సర్‌కు రూ.2.5లక్షలు, కొరియోగ్రాఫర్ కార్డుకు రూ.4లక్షలు చెల్లించాలి. ఆర్థిక స్తోమతలేని అశోక్‌రాజు దర్శకత్వంపై దృష్టి సారించారు. చిన్నచిన్న సినిమాలకు దర్శకత్వం చేస్తూ దర్శకుడు సముద్ర వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా చేరారు. రూ.15వేలు వెచ్చించి చీఫ్ అసోసియేట్ డైరెక్టర్ కార్డు తీసుకున్నారు. అశోక్‌రాజు పేరును భానురాజు భూలోకగా మార్చుకుని దర్జా, రామజన్మభూమి, వరద రాజు గోవిందం వంటి పలు సినిమాలకు అసోసియేట్ డైరెక్టర్‌గా, కో డైరెక్టర్‌గా పని చేశారు. ప్రస్తుతం దర్శకత్వంపై దృష్టిసారించారు.

సరిహద్దుల్లేని దోపిడీ..!

విద్యానగర్ ఇసుక డంపింగ్ యార్డులో నిండుకున్న నిల్వలు

డిసిల్టేషన్ పేరుతో సహజ వనరుల విధ్వంసం

వైకాపా ప్రభుత్వ హయాంలో భవన నిర్మాణదారులు ఇసుక కోసం ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కొలువుదీరాక దానికి చరమగీతం పాడుతూ ఇసుకను ఎక్కడి నుంచైనా ఉచితంగా తీసుకెళ్లేందుకు నిబంధనలను సరళతరం చేశారు. అంత వరకూ బాగానే ఉన్నా.. పేదలకు మాత్రం ఇసుక అందని పరిస్థితి నెలకొంది. గృహ నిర్మాణాలు చేపట్టాలంటే ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది.

న్యూస్‌టుడే, చిల్లకూరు

గూడూరు నియోజకవర్గ పరిధిలో కోట, చిల్లకూరు, వాకాడు, చిట్టమూరు మండలాల్లో కొందరు అక్రమార్కులు ఉచితం మాటున ఇసుకను అక్రమంగా అధిక ధరలకు విక్రయిస్తున్నారు. దూరాన్ని బట్టి ట్రాక్టర్ ఇసుక రూ.3,000 నుంచి 4,500 వరకు పలుకుతోంది. డిసిల్టేషన్ పేరిట ప్రభుత్వం నుంచి అనుమతులు పొందిన కొందరు యంత్రాలను వినియోగించి ఎడాపెడా తవ్వకాలు చేస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో సహజ వనరులను ధ్వంసం చేస్తున్నారు.

డంపింగ్ యార్డులో కానరాని నిల్వలు..

కోట మండలం గూడలి స్వర్ణముఖి నదిలో డిసిల్టేషన్ ద్వారా వెలికి తీసిన ఇసుకను విద్యానగర్‌లోని డంపింగ్ యార్డుకు తరలించాలి. అక్కడి నుంచి నామమాత్రపు ధరతో విక్రయాలు చేపట్టాలి. కనీసం 50 వేల టన్నులకు తగ్గకుండా డంపింగ్ యార్డులో నిల్వలు ఉండాలని ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలిచ్చినా వ్యాపారులు ఖాతరు చేయడం లేదు. నదిలోనే యంత్రాలతో తవ్వి ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇక్కడి నుంచి నిత్యం చెన్నై, బెంగళూరు తదితర ప్రాంతాలకు తరలిపోతోంది. నదిలో నీరున్నా ఏ మాత్రం తవ్వకాలు ఆగడం లేదని స్థానికులు వాపోతున్నారు.

ఉచితం మాటున అక్రమం

గూడలి వద్ద నదీ పరివాహకంలో దాదాపు 2,300 హెక్టార్లలో ఇసుక తిన్నెలున్నట్లు జలవనరులశాఖ అధికారులు గుర్తించారు. మానవశక్తిని వినియోగించి డిసిల్టేషన్ చేయాలని నిర్ణయించారు. అక్కడ హద్దులు నిర్ణయించకపోవడంతో దోపిడీకి మార్గం సుగమమైంది. గనులశాఖ నిర్దేశించిన యార్డుకు ఇసుకతరలించి నిల్వచేయాలి. టన్నుకు రూ.135 రాయల్టీ చెల్లించాలి. రెవెన్యూ, గనులశాఖల సంయుక్త పర్యవేక్షణలో స్థానిక అవసరాలకు టన్ను రూ.250కు విక్రయించాలి. ఇందుకు భిన్నంగా గృహనిర్మాణదారుల అవసరాన్ని ఆసరాగా తీసుకుని అధికమొత్తంలో వసూలు చేస్తున్నారు.

మెలకువలతోనే నాణ్యమైన దిగుబడి

మర్రిపాడు, కలిగిరి, న్యూస్‌టుడే: పొగాకు సాగులో మెలకువలు పాటిస్తే నాణ్యమైన దిగుబడి పొందవచ్చని డీసీపల్లి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారి జి.రాజశేఖర్ అన్నారు. శుక్రవారం పొగాకు బోర్డు, కంపెనీ ప్రతినిధులతో కూడిన రైతు మిత్ర బృందం బోర్డు పరిధిలోని గుండెమడకల, భైరవరం, తురకపల్లి, గాండ్లవీడు, డీసీపల్లి గ్రామాల్లో పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యూరింగ్ సమయంలో గొట్టాలపై తప్పనిసరిగా ఇనుప జాలి అమర్చుకోవడం వల్ల అగ్ని ప్రమాదాల నుంచి బ్యారన్‌ను కాపాడుకోవచ్చన్నారు. గ్రేడింగ్‌లోనూ గ్రేడ్ల వారీగా బేళ్లను కట్టాలని సూచించారు. మల్లె ఉద్ధృతి దృష్ట్యా పుష్పించే దశలోనే తొలగించి పొలానికి దూరంగా వేసి కాల్చేయాలని వివరించారు. డిమాండ్ కన్నా పొగాకు ఎక్కువగా సాగు చేయడం వల్ల ఆశించిన ధరలు రాక రైతులు నష్టపోవాల్సి వస్తుందన్నారు. ఇప్పటికీ కొందరు పొగాకు నాట్లు వేస్తున్నారని, ఇది నాణ్యత రాదని, దీనివల్ల రైతులు నష్టాలపాలవుతారని సూచించారు. పొగాకు బోర్డు సిబ్బంది సత్యశ్రీనివాసరావు, ఆదర్శ్, ఐటీసీ ప్రతినిధి వెంకటరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలిగిరి బోర్డు పరిధిలోని కృష్ణారెడ్డిపాలెం, శెట్టిపాలెం, జంగాలపల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు.

జాగ్రత్తలను వివరిస్తున్న వేలం నిర్వహణాధికారి రాజశేఖర్

చికిత్స పొందుతూ బాలిక మృతి

కోవూరు, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ బాలిక మృతిచెందిన ఘటన కోవూరు మండల పరిధిలో జరిగిందని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం మేరకు... కోవూరు మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన పన్నెండేళ్ల బాలిక ఏడో తరగతి చదువుతోంది. గత నెల 30న సాయంత్రం తినుబండారాలు కొనుగోలు చేసి ఇంటికొస్తుండగా అదే గ్రామానికి ఇద్దరు బాలురు బెదిరించి బైకుపై ఎక్కించుకొని శివారు ప్రాంతానికి తీసుకెళ్లారు. ద్రవం తాగమని బెదిరించడంతో బాలిక తాగి స్పృహ కోల్పోయింది. రాత్రయినా కుమార్తె ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు పలుచోట్ల గాలించారు. అపస్మారక స్థితిలో ఉండగా కోవూరులోని ప్రభుత్వాసుపత్రిలో చేర్పించగా మెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు, అక్కడి నుంచి చెన్నైకు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం మృతిచెందింది. ప్రాథమిక విచారణలో నిందితులు ద్రవం తాగించడంతో తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందినట్లు తేలిందని పోలీసులు తెలిపారు. ఇద్దరు నిందితులను ఈనెల 2న అదుపులోకి తీసుకొని జువెనైల్ కోర్టులో హాజరుపరిచి, అనంతరం హోంకు తరలించారు. బాలిక మృతికి గల కారణాలు పంచనామా నివేదిక ద్వారా నిర్ధారణ కావాల్సి ఉందని, దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా నిర్మిస్తే చర్యలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అక్రమ నిర్మాణాలను, లేఅవుట్లను క్రమబద్ధీకరించుకునేందుకు అవకాశమిచ్చిందని, పట్టణ ప్రణాళిక అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వేగవంతం చేయాలని గుంటూరు ఆర్‌డీడీసీపీ (రీజనల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ కంట్రీ ప్లానింగ్) మధుకుమార్ తెలిపారు. గూడూరులోని పురపాలక కార్యాలయంలో శుక్రవారం పట్టణ ప్రణాళిక, సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గడువు పూర్తయ్యేలోగా భవనాలు, లేఅవుట్లు క్రమబద్ధీకరణ పూర్తిచేయాలని చెప్పారు. పట్టణంలో ఎక్కడైనా నిబంధనలకు విరుద్ధంగా భవనాలు నిర్మిస్తే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీపీవో ప్రకాశ్, అధికారులు పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్‌డీడీసీపీ మధుకుమార్

అవగాహనతో కుష్ఠు నివారణ

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: అవగాహన పెంచుకోవడం ద్వారా కుష్ఠుని నివారించవచ్చని జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఎస్‌కె.ఖాదర్‌వలి పేర్కొన్నారు. నగరంలోని రామ్మూర్తినగర్ మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో లెప్రసీపై అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రారంభ దశలో గుర్తిస్తే వైకల్యం రాకుండా చేయవచ్చని, చికిత్స ద్వారా నయం చేసుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా చికిత్స అందిస్తుందని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శివరాం ప్రసాద్, పీసీ నాయుడు, యూపీహెచ్‌సీ సిబ్బంది, డీపీఎంవో డాక్టర్ సుబ్బయ్య, కరుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ నివారణ అధికారి ఖాదర్‌వలి

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ.14,500
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ.1,16,000
వెండి గ్రాము :	రూ.264.40

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	133
లేయర్	90
బ్రాయిలర్స్	236
బ్రాయిలర్స్‌స్కిన్‌లెస్	262
లేయర్ మాంసం	153

గుంతలో పడి పసికందు దుర్మరణం

చిల్లకూరు, న్యూస్‌టుడే: తిక్కవరం సమీపంలోని సిమెంట్ ఇటుకల తయారీ పరిశ్రమ వద్ద నీటి గుంతలో ఏడాదిన్నర పసికందు మృతిచెందిన ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. స్థానికుల వివరాల మేరకు.. ఝార్ఖండ్ ప్రాంతానికి చెందిన కొందరు పరిశ్రమలో కూలీ పనులు చేస్తున్నారు. తండ్రి పనులకెళ్లగా తల్లి వంట చేసుకుంటోంది. పసికందు ఆడుకుంటూ సమీపంలోని నీటిగుంతలో పడింది. గమనించిన తల్లి చిన్నారిని బయటకు తీసి చికిత్స నిమిత్తం గూడూరు వైద్యశాలకు తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. దీనిపై ఎస్సై సురేష్‌బాబును వివరణ కోరగా ఘటనపై తమకెలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

సమస్యల పరిష్కారానికి 'జనతా వారధి'

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో జనతా వారధి కార్యక్రమం చేపడతామని ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సన్నపురెడ్డి సురేష్ రెడ్డి, భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేంద్ర రెడ్డి, జిల్లా అధ్యక్షుడు వంశీధర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరు నగరంలోని పార్టీ కార్యాలయంలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. అనంతరం మాట్లాడుతూ సమస్యలను అధికారులకు తెలియజేసి పరిష్కరిస్తామన్నారు. విశ్వకర్మ యోజన ద్వారా ప్రజలకు ఉపాధి కల్పించడం ముఖ్య ఉద్దేశం అని అన్నారు. దిల్లీ నుంచి రాష్ట్రం వరకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా భాజపా పనిచేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం విజయ కుమార్, కమల, సుభాషిణి, రాజేష్, మాల్యాద్రి, రత్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో అర్జీలు స్వీకరిస్తున్న ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

గాండ్ల/ తేలి కుల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు గాండ్ల/ తేలి కుల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', గాండ్ల/ తేలి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహంకోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (ఫిబ్రవరి 7, శనివారం) రేపు (ఫిబ్రవరి 8, ఆదివారం) ఉ. 9 గం. నుంచి సా. 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

పావని ట్రైడెంట్, మాగుంట లేఅవుట్ నందు 1660 Sq.ft. 3 BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ✆ 73869 13216

PLOT FOR SALE

నెల్లూరు ఆత్మకూరు బస్టాండ్ దగ్గరగా 20 లక్షలకే ప్లాట్ నుడా అప్రూవల్ స్పాట్ రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్ కలదు. ✆ 91214 59131, 76619 63007

ఆత్మకూరు బస్టాండ్ Opp: కొత్తకాలువ సెంటర్, గూడూరు, మనుబోలు హైవేకి ప్లాట్స్, స్పాట్ రిజి॥, బ్యాంకు లోన్, గోల్డ్ కాయిన్ గిఫ్ట్. ✆ 99633 20167, 9440046140

TO LET

TOLET
3000 S.ft. available @ GVR Enclave, GT Road, Nellore. Above Valli Silks. Lift facility available. Suitable for Corporate Offices.
Connect @
98850 11223

నెల్లూరు కరెంట్ ఆఫీస్ సెంటర్, AK నగర్‌లో గ్రౌండ్ ఫ్లోర్ 1600 Sft బిల్డింగ్ కమర్షియల్/ హాస్పిటల్/బ్యాంకులకు బాడుగకు కలదు. ✆ 99666 66612

నెల్లూరు బి.వి.నగర్ RTO ఆఫీసు దగ్గర 2000 S.ft. ఇండిపెండెంట్ ఇల్లు ఆఫీసు, గెస్ట్‌హౌస్, ఫ్యామిలీలకు అద్దెకు. 90322 88699, 94401 49982

JOBS

We are Hiring an experienced HR Professional with 5- 10 years of proven experience in talent acquisition, headhunting, recruitment through job portals & Candidate interviewing. Payroll- Only Profiles not preferred. ✆ 8885423099

కోవూరులోని ఫీడ్ ఫ్యాక్టరీకి మార్కెటింగ్ సూపర్‌వైజర్స్ 10th పాస్ / ఫెయిల్, 1 సం॥ అనుభవం ఉన్నవారు కావలెను.(Two వీలర్ ఉండాలి) సంప్ర॥ 9701515664

చిల్డ్రన్స్ పార్క్ మెయిన్ రోడ్‌లో Pecka Boo ప్లే జోన్‌లో పనిచేయుటకు Art, Craft & కంప్యూటర్స్ అనుభవం గల మహిళలు కావలెను. 94930 83073

ABC సోలార్ పవర్ నెల్లూరు జిల్లాలోని అన్ని మండలాలలో పనిచేయుటకు మార్కెటింగ్ అనుభవం కలిగిన స్టాఫ్ కావలెను. జీతం: 25000 + అలవెన్స్. ✆ 88011 39300

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే
వివరాలకు..
నెల్లూరు
80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 600
Colour : రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

అద్దె భవనం.. సమస్యలే సమస్తం

నిధులున్నా నిర్మాణాలకు నోచుకోని అంగన్‌వాడీ కేంద్రాలు

- జిల్లాలోని కొడవలూరు మండలంలో 13 చోట్ల, కావలి మండలంలో 20కి పైగా.. కోవూరు మండలంలో 12 గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో నడుస్తున్నాయి. ఇక్కడ చాలీచాలని ఇరుకు గదుల్లో కాలం నెట్టుకొస్తున్నారు. చిన్న పిల్లలు ఆడుకునేందుకు స్థలం ఉండదు. వెళ్లినప్పటి నుంచి ఒకేచోట మగ్గిపోవాల్సిందే..
- ఈ మూడు మండలాల్లోనే కాదు.. ప్రతి మండలంలో ఇదే పరిస్థితి.

–న్యూస్‌టుడే, నెల్లూరు (జడ్పీ), విడవలూరు

విడవలూరు మండలం దంపూరులో అంగన్‌వాడీ కేంద్రం దుస్థితి

పేద పిల్లల్ని అక్కున చేర్చుకుని వారికి పోషకాహారం అందిస్తూ, ప్రాథమిక విద్య నేర్పించాలి. కేంద్రాల భవనాలపై గత వైకాపా పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. మంజూరు చేసినా పంచాయతీరాజ్ అధికారులు నిర్మాణాలను వేగవంతం చేయక.. నిర్లక్ష్యానికి గురయ్యాయి.

కార్యరూపం దాల్చక.. కేంద్రాలకు ప్రతినెలా రూ.లక్షల్లో అద్దె చెల్లిస్తున్నారు. వాస్తవానికి ఏటా ఉపాధి, పంచాయతీరాజ్, జడ్పీశాఖల ద్వారా అంగన్‌వాడీ భవనాలకు నిధులు కేటాయిస్తున్నా ఫలితం లేదు. అద్దె భవనాలను అధిగమించలేకున్నారు. 2018 నుంచి 494 భవనాలు మంజూరయ్యాయి. 60 శాతం కూడా పూర్తికాలేదు. పంచాయతీ రాజ్ శాఖ అధికారులు దృష్టిసారించక సొంత భవనాలకు నోచుకోలేదు.

ఇబ్బంది లేకుండా కేంద్రాల నిర్వహణ

హేనాసుజన్ పీడీ, ఐసీడీఎస్.. పిల్లలకు ఇబ్బందిగా ఉన్న కేంద్రాలపై వెంటనే నివేదికను తెప్పిస్తాం. ప్రస్తుతం నిధులకు ఇబ్బంది లేదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎక్కడా సమస్యలు తలెత్తకుండా నిర్వహిస్తున్నాం. కొత్తభవనాల మంజూరులో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

1037 కేంద్రాలకే సొంత గూడు

జిల్లావ్యాప్తంగా 2,934 అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. వీటిలో కేవలం 1,037కే సొంత భవనాలున్నాయి. ఏళ్లుగా 732 అద్దె గదుల్లో నడుస్తున్నాయి. 1,165 ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. అద్దె భవనాలకు గ్రామీణ ప్రాంతాల్లో రెండువేల రూపాయలు, పట్టణప్రాంతాల్లో ఆరువేల రూపాయలు చెల్లిస్తున్నారు. పేద, మధ్య తరగతి కుటుంబానికి చెందిన 1,27,277 మంది ఆరేళ్లలోపు చిన్నారులు కేంద్రాలకు వస్తున్నారు. ఇక్కడ గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నారు.

పురుగు మందు తాగి బలవన్మరణం

కోలగట్ల (సంగం), న్యూస్‌టుడే: పురుగు మందు తాగి ఓ వ్యక్తి బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం సంగం మండలం కోలగట్ల గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. సి.హెచ్.వెంకటరమణారెడ్డి (55) కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆ క్రమంలో జీవితంపై విరక్తితో ఇంటిలోనే పురుగు మందు తాగారు. కుటుంబసభ్యులు గమనించి ఆత్మకూరు ప్రభుత్వవైద్యశాలకు తరలించగా.. చికిత్స పొందుతూ మరణించారు. భార్య దొరసానమ్మ, కుమారుడు కిశోర్ ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.రాజేష్ తెలిపారు.

మూడు సవర్ల బంగారం చోరీ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరులోని రాణిపేట ప్రాంతంలో ఒక ఇంట్లో గుర్తుతెలియని వ్యక్తులు ప్రవేశించి మూడుసవర్ల బంగారం అపహరించిన ఘటన గురువారం అర్ధరాత్రి జరిగింది. పట్టణ సీఐ శేఖర్‌బాబు వివరాల మేరకు స్థానికంగా నివాసముంటున్న మునిరత్నం పనుల నిమిత్తం రెండు రోజుల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి ఊరికెళ్లారు. శుక్రవారం ఇంటికొచ్చి చూడగా తాళాలు ధ్వంసం చేసి ఉండడంతో చోరీ జరిగిందని భావించి ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఒకటో పట్టణ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు ఆరా తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రేరణ.. ఆచరణ

డిజిటల్ సోల్జర్స్ పేరుతో యువత సేవలు

డిజిటల్ సోల్జర్స్ పేరుతో నలుగురితో మొదలైన సేవా కార్యక్రమాలు నేడు వందలాది మంది రెండు రాష్ట్రాల్లో కొనసాగిస్తున్నారు. విద్యార్థులు చదువుల్లో రాణించేలా మోటివేషన్ తరగతులు నిర్వహిస్తున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు(నవాబుపేట)

నెల్లూరు నగరం ఉస్మాన్‌సాహెబ్‌పేటకు చెందిన షేక్ ఇమామ్ సాహెబ్, హమీదున్నీసా బేగం కుమారుడు ఖాజామస్తాన్ షరీఫ్. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తిని పెంచడం బాలకార్మికులు లేకుండా చేయడం, అధునాతన సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం, సాంకేతికతను విద్యార్థులకు తెలియజేయడమే లక్ష్యంగా డిజిటల్ సోల్జర్స్‌ను నెలకొల్పారు. సమాజాభివృద్ధికి తనవంతుగా సేవా కార్యక్రమాలు చేయాలనే ఆలోచనతో ఎంటెక్ రెండో సంవత్సరం చదువుతూ 2016లో సంస్థను నెలకొల్పారు. అప్పటి నుంచి చదువుకుంటూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో డిజిటల్ అవగాహన కార్యక్రమాలు, విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, ప్రేరణాత్మక శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నారు. ఇంజినీరింగ్ పూర్తయిన వెంటనే సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆయన సేవలకు గుర్తుగా ఎన్నో అవార్డులు వరించాయి.

మోటివేషన్ తరగతుల్లో మాట్లాడుతున్న ఖాజామస్తాన్ షరీఫ్

నలుగురితో ప్రారంభించి..

రెండు తెలుగు రాష్ట్రాలలో 18 జిల్లాల్లో డిజిటల్ సోల్జర్స్ సేవలు అందిస్తోంది. సంస్థను ప్రారంభించిన మొదట్లో నలుగురు సభ్యులుండేవారు. ప్రస్తుతం ఒక్కో జిల్లాలో 10 నుంచి 20 మంది వరకు ఉన్నారు. ఎడ్యుకేషన్, మోటివేషన్ తరగతులు నిర్వహిస్తూ.. వీటితో పాటు ప్రస్తుతం ప్రతి ఒక్కరికి న్యాయ చట్టాలు, మానవ హక్కులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కోరితే అక్కడ కూడా తరగతులను నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు రెండు రాష్ట్రాల్లో 100కి పైగా శిక్షణ తరగతులు చేపట్టారు. అన్న, వస్త్ర దానం, రక్తదానం గ్రామీణ ప్రాంతాల్లో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందుకు సొంత నిధులు వెచ్చిస్తున్నారు.

సేవలు విస్తృతం చేస్తాం

ఖాజామస్తాన్ షరీఫ్

ప్రస్తుతం అందిస్తున్న సేవలతో పాటు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కృత్రిమ మేధస్సు పరిజ్ఞానంపై అవగాహన కల్పించే డిజిటల్ లెర్నింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తాం. ప్రతి ఒక్క చిన్నారి చదువుకోవాలి. ఎక్కడా బాల కార్మికులు ఉండకూడదు. తల్లిదండ్రులు పిల్లలను పాఠశాలలకు పంపాలి.

(c) eenadu

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

ప్రత్యేక వాహనంలో వెంగమాంబ దంపతులు

నేత్రపర్వం.. వెంగమాంబ రథోత్సవం

దుత్తలూరు, న్యూస్‌టుడే: నర్రవాడలోని వెంగమాంబ పేరంటాలు అమ్మవారికి మాఘకొసారి నిర్వహించే సముద్రస్నానం(జలధిపూజ) మహోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన రథోత్సవం నేత్రపర్వంగా సాగింది. ఈ సందర్భంగా వెంగమాంబ దంపతులను పూలతో దేదీప్యమానంగా అలంకరించిన ప్రత్యేక వాహనంలో ఊరేగించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

జలాశయానికి 2,884 క్యూసెక్కుల వరద

అనంతసాగరం: సోమశిల జలాశయానికి శుక్రవారం నాటికి ఎగువ ప్రాంతాల నుంచి 2,884 క్యూసెక్కుల వరద నీరు వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 70.048 టీఎంసీల నీరు నిల్వ ఉంది. -17, -18 రివర్ స్లూయిస్ ద్వారా 50, క్రస్ట్‌గేట్ లీకేజీల ద్వారా 50, పవర్ టన్నెల్ ద్వారా 2,250 క్యూసెక్కులు డెల్టాకు విడుదల చేస్తున్నారు. కండలేరు వరద కాలువకు 400, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)
కావలి : 80080 51666, 91548 46698
ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: సంగం మండలం దువ్వూరు శివారులో కనిగిరి జలాశయం గట్టు మీదున్న ముళ్ల చెట్లను తొలగించిన గుత్తేదారులు నెల్లూరు ముంబయి జాతీయ రహదారి వైపు పడేశారు. ప్రమాదాలు జరుగుతున్నాయి. **- శ్రీనివాసులు, దువ్వూరు**

సమాధానం: వాటిని తొలగించి ఇబ్బందులు లేకుండా చేస్తాం. **- శ్రీనివాసులు, ఏఈ**

? మర్రిపాడు మండలంలోని పొలిరెడ్డిపల్లిలో ఏళ్లుగా మట్టి రోడ్డే ఉన్నది. సీసీ రోడ్డు నిర్మించాలి. **- తిరుపతి, సానికుడు**

✓ సీసీ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు పంపుతాం. **- శ్రీవాణి, పీఆర్ ఏఈ**

? కావలి పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ కూడలి వద్ద చిరువ్యాపారులు రోడ్డుపైకి ఆక్రమిస్తున్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు ఉంది. **- రఘురెడ్డి**

✓ ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం. **- సుమన్, ఎస్సై - కావలి, న్యూస్‌టుడే**

? వీధుల్లో ఆవులు సంచరిస్తుండటంతో ఇబ్బందిగా ఉంది. **- రామయ్య, అల్లూరు**

✓ ఇప్పటికే ఆవుల యజమానులకు నోటీసులు ఇచ్చాము. సమస్య పరిష్కరిస్తాం. **- ఉమామహేశ్వరరావు, కమిషనర్, అల్లూరు, న్యూస్‌టుడే**

ఆస్తులు కొంటున్నారా.. జాగ్రత్త మరి!

ముక్తసర్

మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం), న్యూస్‌టుడే: ఇంటి స్థలం, భూములు క్రయవిక్రయాలు చేయాలంటే రిజిస్ట్రేషన్ తప్పనిసరి. హక్కుదారులు ఎవరు? నిబంధనల ప్రకారం వివరాలు ఉన్నాయా.. లేవా అన్న విషయాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. లేదంటే తర్వాత కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుంది. ➡ గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీల్లో లేఅవుట్లలో ఇళ్ల స్థలాలు కొనుగోలు చేసేటప్పుడు ఆయా స్థలాలను వ్యవసాయ భూమి నుంచి వ్యవసాయేతరంగా (కన్వర్షన్) మార్చారా లేదా అన్నది తెలుసుకోవాలి. వెంచర్‌కు అన్ని అనుమతులు ఉన్నాయా లేదో చూడాలి. ➡ భూమి కొనుగోలు సమయంలో మీ భూమి వెబ్‌ల్యాండ్ ద్వారా భూ యాజమాన్య హక్కు, పత్రం అడంగల్, 1బీ తనిఖీ చేసి అమ్మకందారు పేరిట ఉన్నాయా అన్నది సరి చూసుకోవాలి. హక్కుదారు భూములు తనఖా పెట్టారా, ఏమైనా బకాయిలు ఉన్నాయా అన్న విషయం నిర్ధారించుకోవాలి. ➡ దస్తావేజు ప్రతులు, ఈసీ ద్వారా ఆస్తిపై హక్కు, ఎవరిది. వారికి ఎలా సంక్రమించిందన్న విషయాలు తెలుసుకునే వీలుంది. ➡ పవర్ ఆఫ్ అటార్నీ ద్వారా ఆస్తి పొందిన వ్యక్తి అమ్ముకునే హక్కులు ఉన్నాయా లేవా అన్నది చూడాలి. ➡ వివాదాలు, ఇతరులకు హక్కులు లేవన్న విషయం క్షేత్రస్థాయిలో ధ్రువీకరించుకున్నాకే ముందడుగు వేయాలి. ➡ క్రయ దస్తావేజు రాసుకునే సమయంలో సదరు ఆస్తికి సంబంధించి ఆస్తి, నీటి పన్నులు, విద్యుత్తు బిల్లుల బకాయిలు లేకుండా చూసుకోవాలి.

శుద్ధజల యంత్రం.. అలంకారప్రాయం

అంగన్‌వాడీల్లో తాగునీటికి ఇబ్బందులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు శుద్ధ జలం అందించాలనే లక్ష్యంతో గతంలో ప్రభుత్వం నీటి శుద్ధి యంత్రాలను అందజేసింది. చాలా కేంద్రాల్లో వీటిని వినియోగిస్తున్న దాఖలాల్లేవు. మరి కొన్ని కేంద్రాల్లో బిగించి అలాగే వదిలేయడంతో అవి అలంకారప్రాయంగా దర్శనమిస్తున్నాయి. మరికొన్ని చోట్ల మరమ్మతులకు గురికావడంతో తాగునీటికి కొన్ని ఇక్కట్లు వస్తోంది.

ఉమ్మడి నెల్లూరు జిల్లాలో మొత్తం 38 మండలాలుండగా 12 ఐసీడీఎస్ ప్రాజెక్టులున్నాయి. వీటిపరిధిలో మొత్తం 2,934 అంగన్‌వాడీ కేంద్రాలుండగా శాశ్వత భవనాలతో పాటు విద్యుత్తు సౌకర్యం ఉన్న 401 కేంద్రాలను సక్రమ పథకం కింద ఎంపిక చేశారు. ఒక్కో చోట రూ.10 వేలు విలువ చేసే శుద్ధజల యూనిట్లను ప్రభుత్వం మంజూరు చేయగా.. వాటికి ఐసీడీఎస్ అధికారులు ఆర్వోప్లాంట్లు ఏర్పాటు చేశారు. అయితే చాలా చోట్ల పూర్తిస్థాయిలో పనిచేయడం లేదు. కార్యకర్తలు కూడా పట్టించుకోకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. దీంతో ప్రస్తుతం ఆయా కేంద్రాల్లో 31,727 మంది చిన్నారులు, 2,954 మంది గర్భిణులు, 3,892 మంది బాలింతలు ఇబ్బందులు పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి శుద్ధజల యంత్రాలను వినియోగంలోకి తీసుకురావాలని పలువురు కోరుతున్నారు.

దుత్తలూరు అంగన్‌వాడీ కేంద్రంలో నిరుపయోగంగా నీటిశుద్ధి యంత్రం

చర్యలు తీసుకుంటాం

- హేనాసుజన్, ఐసీడీఎస్ పీడీ

జిల్లాలో 401 కేంద్రాలకు గతంలో నీటి శుద్ధి యంత్రాలు ఉన్నాయి. ఎక్కడ పనిచేయడం లేదో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. మరమ్మతులకు గురైన వాటిని వెంటనే బాగు చేయిస్తాం. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు స్వచ్ఛమైన నీరు అందించేలా చూస్తాం.

ఘనంగా సరస్వతీదేవి పూజలు

ఉదయగిరి, మర్రిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని గడ్డంవారిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం సరస్వతీదేవి పూజ కార్యక్రమాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సరస్వతీ దేవి చిత్రపటాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. గతేడాది పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు దాతలు నగదు ప్రోత్సాహకాలు అందించారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటేశ్వర్లు, ప్రధానోపాధ్యాయుడు మాలకొండయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శుక్రవారం మర్రిపాడు కస్తూర్బా విద్యాలయంలో విద్యార్థులు సరస్వతీదేవి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చదువుల తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ లక్ష్మీదేవి మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ఏకాగ్రతతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.

పూజలో ప్రిన్సిపల్ లక్ష్మీదేవి, విద్యార్థులు

సర్వేలను పూర్తి చేయాలి

అనంతసాగరం, న్యూస్‌టుడే: ఆక్వాంధ్ర కార్యక్రమం, ఏకీకృత కుటుంబ సర్వేపై సిబ్బంది దృష్టి సారించి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం అనంతసాగరం ఎంపీడీవో కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. మండలంలో జరుగుతున్న పలు కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సిబ్బందికి సూచనలు అందించారు. ఎంపీడీవో జనాక్ ప్రవీణ్, డిప్యూటీ ఎంపీడీవో రాముడు ప్రయ్య మస్తాన్, సిబ్బంది పాల్గొన్నారు. **సీతారామపురం :** సచివాలయ ఉద్యోగులు సర్వేలను త్వరితగతిన పూర్తిచేయాలని డీఎల్పీవో రమణయ్య సూచించారు. సింగారెడ్డిపల్లి, అయ్యవారిపల్లి, జనినేపల్లి, బాలాయపల్లి, పబ్బులేటిపల్లి సచివాలయాలను తనిఖీ చేశారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, సిటిజన్ ఈ-కేవైసీ, ఆక్వాంధ్ర సర్వేల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. సర్వేల్లోసీతారామపురం మండలం వెనుకంజలో ఉన్నారు. డిప్యూటీ ఎంపీడీవో శివప్రసాద్‌రావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జడ్పీసీఈవో ఎల్.శ్రీధర్ రెడ్డి

విద్యార్థుల ధర్నా

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరులో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం తిరుపతి విద్యార్థి నాయకులను కిడ్నాప్ నిరసనగా ధర్నా నిర్వహించారు. మోహన్‌బాబు యూనివర్సిటీలో అధిక ఫీజుల వసూలు చేయడంపై ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ సంఘటనపై ఆత్మకూరు ఆర్డీవో పావనికి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు విక్రమ్, పట్టణ నాయకులు బాదర్‌బాషా ఇతర విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవోకు వినతి అందజేస్తున్న విద్యార్థిసంఘాలు

మహిళలకు అండగా శక్తి టీం

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: విద్యార్థినులు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని శక్తి టీం సభ్యులు అన్నారు. ఏఎస్‌పేట మోడల్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థినులకు ఆత్మ రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఏదైనా ప్రమాదం ఎదురైతే శక్తి టీంకు సమాచారం ఇవ్వాలని తెలియచేశారు. కార్యక్రమంలో ఏఎస్ఐ భాస్కర్‌రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ వెంగయ్య తెలిపారు.

నేడు రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం

ఉదయగిరి: తహసీల్దార్ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నామని సహాయ ఎలక్ట్రోల్ రిజిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్ తెలిపారు. ఏఈఆర్వోలు, ఎన్నికల సిబ్బంది, నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు.

రోడ్డుపైనే బస్సులు

దుత్తలూరులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సుల యజమానులు రోజురోజుకు నిబంధనలు బేఖాతరు చేస్తున్నారు. ఇష్టారాజ్యంగా పామూరు మార్గంలో జాతీయ రహదారిపై పదుల సంఖ్యలో బస్సులను గంటల కొద్ది నిలిపేస్తున్నారు. వాహన చోదకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎస్ఐ ఆదిలక్ష్మి స్పందిస్తూ చర్యలు తీసుకుంటామన్నారు. **- న్యూస్‌టుడే, దుత్తలూరు**

దారులు కరవై..

మర్రిపాడులో గత ప్రభుత్వంలో నిర్మించిన కాలనీలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీధుల్లో చిన్న పాటి వర్షాలు కురిసినా రోడ్లు బురద మయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఇరువైపులా కంపచెట్లు పెరిగాయి. అధికార యంత్రాంగం సమస్యలను గుర్తించి కాలనీలో వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)**

సద్వినియోగంతో సత్ఫలితాలు

అల్లూరు పోలీస్ క్వార్టర్స్ ప్రాంతం ఏళ్లుగా నిరుపయోగంగా ఉంది. చెత్త, వ్యర్థాలతో నిడిపోతోంది. స్థలాన్ని ప్రజా ప్రయోజనం కోసం వినియోగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, అల్లూరు**

చిన్నారుల క్షేత్ర పర్యటన

సంగంలోని జి.బి.కె.ఆర్ జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు శుక్రవారం వృత్తివిద్య క్షేత్ర పర్యటన కోసం దుత్తలూరు వెళ్లారు. ప్రధానోపాధ్యాయులు పి.బుజ్జయ్య ఆధ్వర్యంలో అక్కడ సీడ్స్ స్వచ్ఛంధ సంస్థ ప్రాంగణంలో వ్యవసాయం, నైపుణ్య అభివృద్ధి,నేత్ర వైద్యం, కుట్టు శిక్షణ తదితర అంశాల గురించి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు టి.సుబ్రహ్మణ్యం, ఏ.రాధ,స్వరూప్, శిరీష పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, సంగం**

కూలేదాకా.. పట్టించుకోరా?

కావలి-ఉదయగిరి రహదారిపై నుంచి సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే రోడ్డు పక్కన విద్యుత్తు స్తంభం కూలేందుకు సిద్ధంగా ఉంది. ఆసుపత్రికి విద్యుత్తు సరఫరా నిలిచిపోయే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై డిస్కం ఏఈఈ నాగూర్‌వలీ మాట్లాడుతూ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. **- న్యూస్‌టుడే, వింజమూరు**

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

మర్రిపాడు, న్యూస్‌టుడే: మర్రిపాడు అచ్చమాంబ గుడి సమీపంలో నెల్లూరు-ముంబయి జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు గాయాలపాలయ్యారు. పోలీసుల వివరాలమేరకు బెంగళూరు నుంచి విశ్వక్‌రెడ్డి అనే యువకుడు ఆత్మకూరు వెళుతుండగా.. నెల్లూరు నుంచి బద్వేల్ వైపు వెళుతున్న ప్రైవేటు అంబులెన్స్ ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడిన క్షతగాత్రుడ్ని 108 వాహనంలో చికిత్స నిమిత్తం ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మద్యం మత్తులో డ్రైవర్ హల్‌చల్

దగదర్తి,న్యూస్‌టుడే: మద్యం మత్తులో ఉన్న కంటైనర్ లారీ డ్రైవర్ డివైడర్‌లను ఢీకొట్టడంతో లారీ బోల్తా పడింది. ఈ ప్రమాదం అల్లూరు రోడ్డు వద్ద జాతీయ రహదారిపై శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం మేరకు.. విజయవాడ నుంచి చెన్నైకు ఖాళీ కంటైనర్‌తో లారీ వెళుతోంది. మద్యం మత్తులో ఉన్న డ్రైవర్ సురేశ్ ఒక్కసారిగా వాహనాన్ని అవతలి మార్గం వైపు తిప్పాడు. దీంతో వాహనం డివైడర్‌లను ధ్వంసం చేసుకుంటూ అవతలి వైపునకు దూసుకు వెళ్లి బోల్తా పడింది. ప్రమాదంలో డ్రైవరు స్వల్ప గాయాలతో బయట పడ్డాడు. హైవే సిబ్బంది ప్రాథమిక చికిత్స అందజేశారు.



బోల్తా పడిన కంటైనర్ లారీ

వైకాపా ప్రచారం హాస్యాస్పదం

ఆత్మకూరు, న్యూస్‌టుడే: తిరుమల లడ్డూలో కల్తీలేదని వైకాపా చేస్తున్న ప్రచారం విడ్డూరంగా ఉందని జనసేన నియోజకవర్గ నాయకులు చదలవాడ హరీష్‌కుమార్ అన్నారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్ద శుక్రవారం భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేసి గోవింద నామాలతో ర్యాలీ నిర్వహించారు. కల్తీలేదని దర్యాప్తు సంస్థలు ఎటువంటి నివేదికలు ఇవ్వకపోయినా ఇచ్చినట్లు అసత్య ప్రచారాలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు భానుకిరణ్, పసుపులేటి శ్రీరామ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కావలిని కనకపట్నం చేయడమే ధ్యేయం

కావలి, న్యూస్‌టుడే: కావలి నియోజకవర్గాన్ని కనకపట్నం చేయడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే డీవీ కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం కావలిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను పరిశీలించారు. పారిశ్రామల ఏర్పాటుతో యువతకు ఉద్యోగాలు విస్తృతంగా రానున్నాయన్నారు. కమిషనర్ జీ శ్రావణ్‌కుమార్, డీఈ సాయిరాం, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలనలో ఎమ్మెల్యే

భాజపా జిల్లా కార్యవర్గ సభ్యుడి నియామకం

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని గంగిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాజపా సీనియర్ నాయకుడు మన్నేటి శ్రీనివాసులురెడ్డిని జిల్లా కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. ఈ మేరకు శుక్రవారం నెల్లూరులో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు వంశీధర్‌రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్ రెడ్డిల చేతులమీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా కార్యవర్గంలో స్థానం కల్పించిన భాజపా సీనియర్ నాయకులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు అన్నీ రంగాల్లో రాణించాలి

దగదర్తి, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు అన్నీ రంగాల్లో రాణించాలని ఎంఈవో భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పీఎంశ్రీ ఉన్నత పాఠశాలలో జరిగిన 'ఏక్ భారత్- శ్రేష్ఠ భారత్' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని భవిష్యత్తులో రాణించాలన్నారు. విద్యార్థులకు పలు అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులందించారు. ఎంఈవో- 2 విజయరత్నం, ప్రధానోపాధ్యాయిని వెంకట మారుతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈవో భాస్కర్

పశు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: పశు సంవర్ధక శాఖ ద్వారా ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై పాడి రైతులకు అవగాహన కల్పించాలని ఉదయగిరి పశు వైద్యశాల సహాయ సంచాలకులు శశిధర్ పేర్కొన్నారు. స్థానిక స్త్రీశక్తి భవనంలో శుక్రవారం ఉదయగిరి, సీతారామపురం మండలాల పశు వైద్యులు, సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మూగ జీవాలకు వచ్చే సీజనల్ వ్యాధులపై పోషకులకు అవగాహన కల్పించి ముందస్తుగా టీకాలు వేయాలన్నారు. పశు పోషణలో శాస్త్ర సాంకేతికతను జోడించే రైతులను ఛాంపియన్ రైతులుగా ఎంపిక చేయాలన్నారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారులు రాఘవేంద్రశర్మ, అనూష, సిబ్బంది పాల్గొన్నారు.

శిథిలమైన వారధి.. ప్రత్యామ్నాయం ఏది?

సంగం, న్యూస్‌టుడే: అన్నారెడ్డి పాళెం వద్ద అతిపురాతనమైన వంతెన శిథిలావస్థకు చేరుకుంది. ఆత్మకూరు, కోవూరు నియోజకవర్గాలకు వారధిగా ఉండగా ఏ క్షణంలోనైనా కుప్పకూలే స్థితిలో ఉంది. కనిగిరి జలాశయం నుంచి సాగునీటిని తరలించే సదరన్ ఛానల్‌పై 1882-85లో ఏకవరుస వంతెన నిర్మించారు. నేటికీ దానిపైనే ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు.

అన్నారెడ్డిపాళెం వద్ద సదరన్ చానల్‌పై అత్యంత పురాతనమైన వంతెన

నిర్వహణ కొరవడి

ఈ వంతెన పడమర భాగంలో ఆత్మకూరు నియోజకవర్గం ముగిస్తే, తూర్పు భాగంలో కోవూరు నియోజకవర్గం(బుచ్చిరెడ్డిపాళెం మండలం) ప్రారంభమవుతుంది. జలవనరుల శాఖ పరిధిలోని ఈ వంతెన నిర్వహణ గురించి విస్మరించడం, 140 ఏళ్లకు పైబడిన కట్టడం కావడంతో కాలక్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. వంతెన అడుగు భాగంలో ఇనుప కమ్ములు బయట పడి పెచ్చులు ఊడుతున్నాయి. పైభాగంలో పెద్ద రంధ్రం ఏర్పడి రాకపోకలకు ప్రమాదకరంగా మారింది. వంతెనను తొలగించి నూతన నిర్మాణం చేపట్టాలని గ్రామస్థులు ఏళ్లుగా ప్రజాప్రతినిధులను, అధికారులను కోరినా అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు. జలవనరుల శాఖ ఏ.ఈ శ్రీనివాసులుని వివరణ కోరగా రూ.40లక్షల వ్యయంతో రెండు వరుసల వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. ఆమోదం కోసం వేచి ఉన్నామని నిధులు మంజూరయితే పనులు చేపడతామన్నారు.

లేబర్‌కోడ్స్ రద్దు చేసే వరకు పోరాటం

గోడప్రతులను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

అనుమసముద్రంపేట, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం లేబర్‌కోడ్స్‌ను రద్దు చేసేవరకు పోరాడతామని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు, కార్యదర్శి కె. హజరత్తయ్య, శివప్రసాద్ అన్నారు. ఏఎస్‌పేటలో శుక్రవారం సీఐటీయూ, అనుబంధ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 12న జరగబోయే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. **ఆత్మకూరు :** లేబర్ కోడ్ వల్ల కార్మికులకు తీవ్ర నష్టం జరుగుతుందని వెంటనే ప్రభుత్వాలు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని సీఐటీయూ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆత్మకూరులో గోడ ప్రతులను ఆవిష్కరించారు. **కావలి :** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ చట్టాన్ని పునరుద్ధరించాలని సీపీఐ నాయకులు దమ్ము దర్గాబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ విషయమై చలంచర్ల గ్రామంలో కరపత్రాలు పంపిణీ చేశారు.

అధిక సంఖ్యాకులకు అధికారం కల్పించడమే లక్ష్యం

కావలి, న్యూస్‌టుడే: అధిక సంఖ్యాకులను అధికారంలో భాగస్వామ్యం కల్పించడమే లక్ష్యంగా తమ పార్టీ ఆవిర్భవించిందని లిబరేషన్ కాంగ్రెస్ వ్యవస్థాపకుడు, విశ్రాంత ఐఏఎస్ అధికారి విజయకుమార్ తెలిపారు. కాపులను కూడా కలుపుకొని దళితగిరిజనులంతా ఏకమవుదామని పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి కావలి పట్టణంలో దళిత నాయకులు, కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం పార్టీ నియోజకవర్గ బాధ్యుడిగా ఆత్మకూరు రామకోటయ్యతో పాటు కమిటీ ప్రతినిధులతో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ తమ వారంతా కాపులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. గత ఎన్నికల ముందు వరకు కాపులకు సరైన నాయకుడు లేరన్నారు. అలాంటి సందర్భంలో పవన్‌కల్యాణ్ వారికి దిక్సూచిగామారారన్నారు. ప్రస్తుతం ఆయన పట్ల ఆ సామాజికవర్గం అసంతృప్తితో ఉందన్నారు. జ్యోతిరావుపులే, నెల్సన్‌మండేలా స్ఫూర్తితో 2029 ఎన్నికల్లో పాలకపగ్గాలు చేపడదామన్నారు.

రామకోటయ్యకు నియామకపత్రం అందజేస్తున్న విజయకుమార్

ప్రమాదం అంచున ప్రయాణం

పొగాకు సాగు అధికంగా ఉండే మర్రిపాడు ప్రాంతంలో నిత్యం కూలీలు ఇలా ప్రయాణం చేస్తున్నారు. ఏటా జనవరి నుంచి ఎక్కువగా పొగాకు రెల్లింగ్, క్యూరింగ్ పనులకు వేరే జిల్లా నుంచి కూలీలు ఇక్కడకు వస్తుంటారు. తోటల్లోని పొగాకును ట్రాక్టర్‌లో నింపిన అనంతరం అదే ట్రక్కు వెనుక, పక్కల కూర్చొని ప్రమాదకరం స్థితిలో ప్రయాణిస్తున్నారు. పోలీసులు, రవాణాశాఖ అధికారులు ట్రాక్టర్ల డ్రైవర్లకు, కూలీలకు అవగహన కార్యక్రమాలు నిర్వహించాలని పలువురు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, మర్రిపాడు (ఆత్మకూరు గ్రామీణం)**

బాధ్యతల స్వీకరణ

దగదర్తి : దగదర్తి తహసీల్దార్‌గా లాజరస్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన గతంలో నెల్లూరు రూరల్ తహసీల్దార్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ భాగ్యలక్ష్మి, ఆర్ఐ ప్రియాంక, సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారానికి అందరం కలిసి పనిచేయాలని సూచించారు.

పొలాల్లో చోరీలు..
హడలిపోతున్న రైతులు

➡ ఇటీవల కలిగిరి మండలం నాగిరెడ్డిపాలెం ప్రాంతంలో సుమారు 10 వ్యవసాయ బోర్లకు సంబంధించిన కేబుల్ చోరీకి గురయింది. కమ్మవారిపాలెంలో సోలార్ సిస్టంను పాడుచేసి, వ్యవసాయ మోటారుకు అమర్చిన కేబుల్‌ను తీసుకెళ్లారు. కలిగిరిలోనూ ఓ వ్యాపార సంస్థ బోరు కేబుల్‌ను అపహరించారు. పలుచోట్ల రక్షిత మంచినీటి పథకాల బోర్ల వైర్లను సైతం చోరీకి గురయ్యాయి. ఈ నేపథ్యంలో వింజమూరు బంగ్లా సెంటర్లో చోరీకి పాల్పడుతున్న ఓ దొంగకు స్థానికులు దేహశుద్ధి చేశారు.

➡ దుత్తలూరు మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన చుండి అంజిరెడ్డి పొలంలో ఇటీవల ఎనిమిది మోటార్లకు చెందిన వైరు,స్టార్టర్లను దొంగిలించారు. వాటివిలువ రూ.1.5లక్షలు ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

కలిగిరి, దుత్తలూరు, న్యూస్‌టుడే: పొలాల్లోని వ్యవసాయ మోటార్లు, విద్యుత్తు తీగలను, స్టార్టర్లను దొంగలు చోరీ చేస్తున్నారు. అక్కడక్కడ నియంత్రికలను సైతం ధ్వంసం చేస్తున్నారు. వరుస చోరీల నేపథ్యంలో రైతులు లబోదిబోమంటున్నారు. దొంగలు, మద్యంబాబులు.. రైతులు, యజమానులు సంచరించని పొలాలు, తోటలను ఎంచుకుని, రెక్కీ నిర్వహించి, రాత్రిళ్లు చోరీలకు పాల్పడుతున్నారు. విద్యుత్తు పెట్టెల నుంచి మోటారు వరకు 50 నుంచి వంద మీటర్లకు పైగా తీగలు లాగిన వాటిని చాకచక్యంగా కత్తిరించి తీసుకెళ్తున్నారు.

కేబుల్ చోరీకి గురైన సోలార్ సిస్టం

ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటాం: ఉమాశంకర్, ఎస్సై, కలిగిరి

ఎక్కడైనా చోరీ జరిగిన వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అలాగే ఉండిపోరాదు. ఫిర్యాదు అందితే చర్యలు తీసుకుంటాం. కొన్ని సంఘటనలు తమ దృష్టికి రాలేదు. ఏదేమైనా చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టాం. రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఎవరైనా అనుమానాస్పదంగా సంచరిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలి.

కుష్ఠుపై అవగాహన

ఆత్మకూరు, న్యూస్‌టుడే: కుష్ఠుపై అవగాహన కలిగి ఉండాలని అర్బన్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ అస్మా అన్నారు. శుక్రవారం ఆత్మకూరు బాలికల గురుకుల పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వంటశాలలు తనిఖీ చేశారు. విద్యార్థినులకు జ్వరాలు ఇతర అనారోగ్య సమస్యలు ఉంటే వెంటనే తెలపాలన్నారు. హెచ్‌వో సుధాకర్, హెచ్‌ఏ రవీంద్రరెడ్డి, ఆశ కార్యకర్తలు గురుకుల పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, వింజమూరు

ఆర్.సి.నెం.6/A1/2025 తేది: 06-02-2026

వేలం ప్రకటన

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, వింజమూరు మండలం, వింజమూరు గ్రామ పంచాయతీ కార్యాలయము వద్ద తేది **13-02-2026 ఉదయం 10.30** గంటల నుండి గ్రామ పంచాయతీకి చెందిన 3 (మూడు) షాపు నెం. 3, 5, 17 వరకు తేది **01-02-2026** నుండి తేది **30-09-2027** వరకు ఒక సంవత్సరం ఏడు నెలలు కాలమునకు బహిరంగ వేలం వేయబడును. వేలం పాటలో పాల్గొనువారు రూ. 1,00,000/-లు ఆస్తి విలువ ఇంటిపై పంచాయతీ కార్యదర్శి వారి నుండి, పొలంపై శ్రీ తహసీల్దారు వింజమూరు మండలం వారి నుండి వాల్యుయేషన్ సర్టిఫికేట్ పొంది రూ. 20,000/-లు డిపాజిట్టు చెల్లించి వేలం పాటలో పాల్గొనవలెను. వేలం అధికారికి ముందుగా ఆస్తి విలువ సర్టిఫికేట్ ఇవ్వవలెను. మిగతా వివరములు గ్రామ పంచాయతీ కార్యాలయము పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	వేలం వివరములు	లీజు కాలము	ధరావత్తు రూ.లలో
1)	షాపు నెం. 3,5,17 వరకు వేలములు కాలపరిమితి (తేది. 01-02-2026 నుండి తేది. 30-09-2027వరకు)	తేది 01-02-2026 నుండి తేది 30-09-2027 వరకు	రూ.20,000.00

నోట్: 1) వేలం నిర్వహించు తేదిని ప్రభుత్వము వారు అనివార్య కారణముల వలన సెలవు దినముగా ప్రకటించిన ఎడల మరుసటి కార్యాలయము పనిదినమున వేలం నిర్వహించబడును. 2) వేలం పాక్షికముగా కాని, పూర్తిగా కాని రద్దుపరుచుటకు లేదా వాయిదా వేయుటకు లేదా నిలుపుదల చేయుటకు పంచాయతీ కార్యదర్శి వారికి అధికారము కలదు. 3) వేలందారులు గ్రామ పంచాయతీ విధించు నియమ నిబంధనలు మరియు ప్రభుత్వ ఉత్తర్వులకు లోబడి యుండు పద్ధతిపైనే వేలం దాఖలు పరచవలయును.

సం/- **కె.రామారావు,** పంచాయతీ కార్యదర్శి
వింజమూరు గ్రామ పంచాయతీ.

(c) eenadu

దస్త్రాలు పరిశీలిస్తున్న తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్

ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులకు సంబంధించి స్థానిక మండల కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు తనిఖీల ఆధారంగా సిద్ధం చేసిన దస్త్రాలు పరిశీలించారు. రూ.19 వేలు రికవరీ చేయాలని ఆదేశించారు. కొన్ని పనుల్లో నాణ్యత లేకపోవడంతో క్షేత్రస్థాయి సిబ్బందికి రూ.90 వేలు జరిమానా విధించారు. ఏపీడీ వరప్రసాద్, ఎస్సార్పీ లోకేశ్, ఏవీవో గణేష్, ఎంపీడీవో గోపి, ఏపీవో గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

గూడూరు

•గూడూరు •కోవూరు •సర్వేపల్లి

నీటి పైపులు ధ్వంసం

కొడవలూరు, న్యూస్‌టుడే: కొడవలూరు మండలం పరిధిలోని నార్తురాజుపాళెం రైటర్‌తోపులో రెండురోజుల నుంచి తాగు నీరు రాక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. స్థానికులు ఎంపీడీవో సుబ్బారావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. మోటార్లు పనిచేస్తున్నా, ఎక్కడో పైపులు ధ్వంసమవడంతో సమస్య ఏర్పడిందని శనివారం నీరువచ్చేలా చేస్తామని హామీఇచ్చారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు :79950 67034, సర్వేపల్లి : 80085 73980

సమస్య: కోట మండలం రాఘవాపురానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా ఉంది. వాహనచోదకులు అవస్థలు పడుతున్నారు. వర్షమొస్తే ప్రమాదాలకు నిలయంగా మారింది. – జీఆర్‌స్వామి, స్థానికుడు

సమాధానం: మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదించాం. –మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

? పొదలకూరు మండలం డేగపూడి రాజుపాలెం సమీపంలో ప్రధాన రహదారిపై దెబ్బతిన్న కల్వర్టును తాత్కాలికంగా మరమ్మతులు చేసి వదిలేశారు. – శివరామయ్య, రైతు

✓ నిధులు మంజూరైన వెంటనే నిర్మిస్తాం. – శ్రీనివాసులు, ర.భ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం వెంకన్నపాలెంలో వీధులు అధ్వానంగా ఉన్నాయి. వర్షాలకు గుంతలు పడి రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. – చంద్రశేఖర్, స్థానికుడు

✓ మరమ్మతులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటాం. – రమేశ్, పంచాయతీరాజ్ ఏఈ

? తోటపల్లిగూడూరు మండలం ముంగలదొరువు వద్ద పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. కొన్ని రోజులుగా రోడ్డు పక్కనే పేడదిబ్బలు, వ్యర్థాలు పడేస్తున్నారు.– మోహన్, స్థానికుడు

✓ రోడ్డు పక్కన వ్యర్థాలు వేయకుండా చూస్తాం. – లక్ష్మీనారాయణ, డిప్యూటీ ఎంపీడీవో

? పొదలకూరు రూరల్ పరిధిలోని యాదవ వీధిలో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. – రసూల్, స్థానికుడు

✓ సిబ్బందికి చెప్పి శుభ్రం చేయిస్తాం. – యశ్వంత్ సింగ్, పంచాయతీ కార్యదర్శి

? గూడూరులోని మసీదు వీధిలో దీపాలు వెలగడం లేదు. దీంతో రాత్రి సమయాల్లో రాకపోకలు సాగించాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. – జమీర్, గూడూరు

✓ వీధి దీపాలు వేసేలా చర్యలు తీసుకుంటాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్

? రాపూరు మండలం కోటూరుపాడులో వీధుల వెంట మురుగు ప్రవహిస్తోంది. దుర్వాసనతో పాటు దోమల బెడద ఎక్కువగా ఉంది. – స్థానికులు

✓ పాగింగ్ చేయిస్తాం – భవాని, ఎంపీడీవో

? రాపూరులోని ఈదల చెరువుకు వెళ్లేదారి ఆక్రమణలకు గురవుతోందని అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. – రైతులు

✓ సిబ్బందికి చెప్పి త్వరలో ఆక్రమణలు తొలగిస్తాం. – తహసీల్దారు, రాపూరు

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం

ముత్తుకూరు, పొదలకూరు, న్యూస్‌టుడే: రైతు సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ముత్తుకూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద శుక్రవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు అందజేసి మాట్లాడారు. రైతులకు రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో ఉన్న పాసుపుస్తకాలు అందిస్తున్నామన్నారు. వైకాపా ప్రభుత్వం రీసర్వేలో జరిగిన తప్పిదాలు సరిదిద్దడం ప్రస్తుత అధికారులకు తలకు మించిన భారంగా మారిందన్నారు. గతంలో జరిగిన తప్పులను సరిదిద్దిన తరువాతే రైతులకు పాసుపుస్తకాలు ఇస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు. ● పొదలకూరులోని చోళుల కాలంనాటి పురాతన శివాలయంలో ఈనెల 14 నుంచి 19 వరకు నిర్వహించే శివరాత్రి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో శుక్రవారం సాయంత్రం సోమిరెడ్డి ఆయన నివాసంలో గోడపత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించారు. అర్చకులు ప్రసాద్‌స్వామి, ఈవో ప్రసాద్‌రెడ్డి తెదేపా నాయకులు మస్తాన్‌బాబు, మల్లికార్జున్ నాయుడు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ● పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా మారిందని సోమిరెడ్డి తెలిపారు. నెల్లూరులోని వేదాయపాలెం వద్ద ఉన్న ఆయన కార్యాలయంలో 38 మందికి రూ.27.24 లక్షల చెక్కులను అందించారు.

ముత్తుకూరు : పాసుపుస్తకం అందజేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి

వందల్లో కేంద్రాలు.. కొన్నింటికే శుద్ధజల యంత్రాలు

న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు, ముత్తుకూరు

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పోషకాహారంతో పాటు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు సొంత భవనాలు ఉన్నచోట ప్రభుత్వం సక్షం కేంద్రాల పేరుతో శుద్ధ జల యంత్రాలు అందజేసింది. కొన్ని కేంద్రాల్లో తాగునీటి సరఫరా లేకపోవడం, మిగతా చోట్ల యంత్రాలు వినియోగంలో లేక దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు సురక్షిత తాగు నీటికి దూరమవుతున్నారు.

సర్వేపల్లి, కోవూరు, గూడూరు, వెంకటగిరి నియోజకవర్గాల్లో సొంత భవనాలు ఉన్నచోట శుద్ధ జల యంత్రాలు సమకూర్చారు. వీటిని అనుసంధానం పరికరాలకు, తాగునీరు అందేలా ట్యాంకులు నిర్మించేందుకు ఒక్కో కేంద్రానికి రూ.16 వేల వంతున మంజూరు చేసి పనుల పర్యవేక్షణ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖకు అప్పగించారు. ఇప్పటి వరకు వీటి నిర్మాణం గురించి పట్టించుకోలేదు. దీంతో అంగన్‌వాడీ కార్యకర్తలు సీసాల్లో నీరు తీసుకొచ్చి పిల్లల దాహం తీరుస్తున్నారు. చిన్నారులకు శుద్ధజలం అందకుంటే కాలానుగుణ వ్యాధుల బారిన పడే అవకాశముంది. కొంత మంది ఇంటి నుంచి నీళ్ల సీసాలు తెచ్చుకోవాల్సి వస్తోంది. మరి కొందరు సమీపంలోని కుళాయి నీరే తాగుతున్నారు. పలువురు చిన్నారులు జలుబు, దగ్గు, జ్వరం తదితర సమస్యలతో తరచూ ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు.

మల్లికార్జునపురం కేంద్రంలో నిరుపయోగంగా శుద్ధజల యంత్రం

నాలుగు నియోజకవర్గాల పరిధిలో వివరాలు..

నియోజకవర్గం	అంగన్‌వాడీ కేంద్రాలు	శుద్ధ జల యంత్రాలున్నవి
సర్వేపల్లి	379	78
కోవూరు	407	95
గూడూరు	279	22
వెంకటగిరి	238	73

● ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్ మాట్లాడుతూ ఎంపిక చేసిన అంగన్‌వాడీ కేంద్రాలకు శుద్ధ జల యంత్రాలు అందజేశామన్నారు. తాగునీటి ట్యాంకుల నిర్మాణంపై పరిశీలించి తాగునీరు అందుబాటులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు.

పాడితో రైతులకు అదనపు ఆదాయం

బుచ్చిరెడ్డిపాళెం: పాడితో రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని పశుసంవర్ధకశాఖ జేడీ రమేష్‌నాయక్ తెలిపారు. బుచ్చి పురపాలక పరిధిలో వవ్వేరులో లేగదూడల అందాల ప్రదర్శన, పశువైద్యశిబిరం శుక్రవారం జరిగాయి. ఆయన మాట్లాడుతూ లేగ దూడల ప్రాముఖ్యతను వివరించారు.

దారిని అడ్డగించారని ఫిర్యాదు

కోట, న్యూస్‌టుడే: కోట మండల పరిధిలోని గూడలిలోని ప్రకాశంకాలనీ నుంచి ఎన్టీఆర్‌కాలనీకి వెళ్లే రోడ్డును కొందరు అడ్డగించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని జడ్పీటీసీ సభ్యుడు కోటయ్య ఆధ్వర్యంలో స్థానికులు ఇన్‌ఛార్జి ఎంపీపీ సౌజన్యరెడ్డి, డీటీ మల్లికార్జునరావుకు వినతిపత్రాలు అందజేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలు పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరులోని నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్‌లో శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ముందుగా వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు సమస్యలపై వినతులు అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు త్వరగా సమస్యలు పరిష్కరించేలా చూడాలని కోరారు. ఎంపీడీవో మధుసూదన్‌రావు, తెదేపా నేతలు బిల్లు చెంచురామయ్య, వెంకటేశ్వర్లురాజు, మట్టం శ్రావణి, వాటంబేటి శివకుమార్, పిట్టి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. ● గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాలు శుభ్రంగా ఉంచేలా స్వచ్ఛ రథాలను గ్రామాలకు పంపించి సరకులు అందించే కార్యక్రమానికి సీఎం చంద్రబాబు శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే సునీల్‌కుమార్ తెలిపారు. గూడూరులోని ఎంపీడీవో కార్యాలయంలో గూడూరు, చిట్టమూరు మండలాల స్వచ్ఛ రథాలను ఆయన ప్రారంభించారు.

స్వచ్ఛరథం ప్రారంభిస్తున్న గూడూరు ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్

వైభవంగా లక్ష తులసీ పూజ

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: గూడూరులోని బాలాజీనగర్‌లో ఉన్న ప్రసన్న వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి భక్తులు దర్శనమిచ్చారు. మహిళా భక్తులు లక్ష తులసీ పూజ కార్యక్రమాన్ని చేపట్టారు. అన్నదాన దాతలుగా మాజీ పుర అధ్యక్షురాలు పొణకా దేవసేన, ప్రముఖ పారిశ్రామికవేత్త శివకుమార్ రెడ్డి చేపట్టారు.

పూజలో పాల్గొన్న మహిళా భక్తులు

విజేతలతో నిర్వాహకులు

విజేతలకు బహుమతుల ప్రదానం

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని బూదనం సమీపంలోని ఒక హోటల్‌లో వారం రోజులుగా నిర్వహించిన పురుషుల సింగిల్స్, డబుల్స్ ఆలిండియా టెన్నిస్ పోటీలు శుక్రవారంతో ముగిశాయి. వివిధ ప్రాంతాల నుంచి దాదాపు 80 మంది క్రీడాకారులు పోటీపడ్డారు. విజేతలకు జ్ఞాపికలతో పాటు ధ్రువపత్రాలను నిర్వాహకులు అందజేశారు.

శిథిలం.. తొలగింపులో జాప్యం

పొదలకూరు పట్టణ పరిధిలోని పోలీసు క్వార్టర్లు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఎవరూ లేకపోవడంతో దుర్గంధమయంగా మారింది. పక్కనే మసీదు, సమీపంలో ఆంజనేయస్వామి దేవాలయాలు ఉండడంతో ఎప్పుడు కూలుతాయోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తొలగించాలని విన్నవిస్తున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

పూర్తయినా వినియోగించరేం

గ్రామాల్లో చెత్తను సేకరించి సంపద సృష్టించాలన్న ప్రభుత్వ ఆశయానికి తూట్లు పడుతున్నాయి. తోటపల్లి గూడూరులో కేంద్రం నిర్మించి ఏళ్లు గడుస్తున్నా వినియోగించడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు ఆదేశించినా క్షేత్రస్థాయిలో పట్టించుకునేవారే లేరు. వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

ఏళ్ల తరబడి.. మూలన పడి

కోట పంచాయతీ పరిధిలో గత వైకాపా పాలనలో ఇంటింటికి పొడి, తడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు బుట్టలు సరఫరా చేశారు. 16 వార్డుల్లో వీటిని అందజేయాల్సి ఉండగా ఎన్నికల కోడ్ కారణంగా పంపిణీ నిలిచిపోయింది. ఎంపీడీవో దిలీప్‌కుమార్ మాట్లాడుతూ పరిశీలించి తదుపరి నిర్ణయం తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, కోట

రోడ్డు ధ్వంసం.. రాకపోకలకు సంకటం

పొదలకూరు మండలం లింగంపల్లి ప్రధాన రోడ్డు నుంచి గ్రామానికి వెళ్లే రోడ్డుపై ఏర్పడిన గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. ఎదురెదురుగా వాహనాలు రాకపోకలు సాగించే సమయంలో గుంతల వద్ద అదుపుతప్పి గాయపడుతున్నామని వాపోతున్నారు. అధికారులు స్పందించి తాత్కాలిక మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

ప్రహరీ లేక అవస్థలు

పొదలకూరు ఏసీ కాలనీలో సుమారు ఎనిమిదేళ్ల క్రితం అంగన్‌వాడీ భవనం నిర్మించినా నేటికీ ప్రహరీ నిర్మాణం చేపట్టలేదు. ప్రాంగణంలో నిత్యం కుక్కలు, పందులు, కోతుల బెడద అధికంగా ఉండడంతో తల్లిదండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రహరీ నిర్మించాలని స్థానికులు వేడుకుంటున్నారు. – న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్

సర్వర్ పనిచేయక.. సర్వే సాగక..

న్యూస్‌టుడే, పొదలకూరు రూరల్, వెంకటాచలం

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అర్హుల గుర్తింపునకు చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో నెమ్మదిగా కొనసాగుతోంది. గత వైకాపా ప్రభుత్వం నిర్వహించిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో తప్పిదాలతో పలువురు సంక్షేమ పథకాలను పొందలేకపోయారు. ప్రతి కుటుంబంలో అర్హుల వివరాలు తెలిసేలా కూటమి ప్రభుత్వం సర్వే చేయిస్తోంది. దీని వల్ల ఎవరు ఏ పథకానికి అర్హులో సేకరిస్తున్నారు. ఫలితంగా సంక్షేమ పథకాలు లబ్ధిదారులందరికీ దక్కే అవకాశముంటుంది. పొదలకూరు, మనుబోలు, ముత్తుకూరు మండలాల్లో 90 శాతం మేర పూర్తికాగా, వెంకటాచలం, తోటపల్లిగూడూరు మండలాల్లో 40 శాతం కూడా పూర్తి కాలేదు.

వివరాల నమోదుతో ఆలస్యం.. వాస్తవానికి సర్వే జనవరి 12 నాటికి పూర్తి చేయాలని గతంలో ప్రభుత్వం ఆదేశించింది. కొన్ని చోట్ల ముఖ్యంగా గ్రామాల్లో యాప్‌నకు సంబంధించిన ఇబ్బందులతో ఈనెల 15 వరకు పొడిగించారు. అప్పటికీ కుడా పూర్తయ్యే అవకాశం కనిపించడం లేదు. సర్వేకు ఎక్కడికక్కడ సాంకేతిక సమస్యలు ఏర్పడటంతో మరి కాస్త ఆలస్యం కానుందని అధికారులు చెబుతున్నారు. ఒక్కో ఇంటికి వెళ్లి 20 రకాల సమాచారం సేకరించాలి. వ్యక్తిగత, ఆర్థిక వివరాలు, విద్యానైపుణ్యం, ఉపాధి, కుటుంబ స్థాయి వివరాలు, ఓటరు ఐడీ, పాస్‌పోర్టు, వివాహ ధ్రువ పత్రాలు ఇలా ప్రతి ఒక్కటీ యాప్‌లో నమోదు చేయాలి. ప్రతి ఇంటికీ సర్వే చేయాలంటే కనీసం 50 నిమిషాలు పడుతోంది. అన్ని వివరాలు నమోదు చేశాక యాప్ పనిచేయకపోతే మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాల్సి ఉంటుంది. దీంతో సమయం వృథా అవడంతో పాటు సర్వే ఆలస్యమవుతోందని అధికారులు చెబుతున్నారు.

పొదలకూరులో సర్వే నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

సర్వేపల్లి నియోజకవర్గ పరిధిలో వివరాలు

మండలం	గృహాలు	పూర్తయిన శాతం
పొదలకూరు	14019	90
మనుబోలు	8869	100
ముత్తుకూరు	8558	100
వెంకటాచలం	12215	30
టీపీ గూడూరు	11729	45.5

కాలుష్యమే కబళిస్తోంది

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలం సర్వేపల్లి పంచాయతీ పరిధి కుటిన్ చెరువు కింద వరి పంట ఎర్రగా మారి ఎండిపోయిందని, పరిశ్రమల నుంచి వచ్చిన కాలుష్యమే కారణమని శాస్త్రవేత్తలు ప్రాథమికంగా తేల్చారు. పరిశ్రమల్లో నుంచి వచ్చే కాలుష్యం కారణంగా పంట దెబ్బతిన డంపై 'ఈనాడు'లో బుధవారం 'కాలుష్యం.. సాగుదారులకు శరాఘాతం' శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన నెల్లూరు వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు వినీత, మధుసూదన్, వెంకటాచలం వ్యవసాయ అధికారి హరికరుణాకర్ రెడ్డిలు శుక్రవారం వచ్చి పంటలను పరిశీలించారు. పంట బాగుందని, ఎండిపోయేలా మారడానికి ఎరువుల లోపం, తెగుళ్లు కాదన్నారు. సల్ఫర్‌కు అనుబంధంగా ఉండే వాయువులు పంటపై పడడంతో అలా మారి ఉంటుందని అభిప్రాయపడ్డారు. పరిశ్రమల నిర్వాహకులతోనూ మాట్లాడారు. వీటిపై నివేదిక ఇవ్వనున్నట్లు చెప్పారు. ఈ ఘటనపై కాలుష్యం నియంత్రణ మండలి అధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు రైతులు తెలిపారు.

పంట పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

డిగ్రీ పరీక్షలకు 116 మంది గైర్హాజరు

వెంకటాచలం: వీఎస్‌యూ పరిధిలో జిల్లాలో శుక్రవారం జరిగిన డిగ్రీ పరీక్షలకు మొత్తం 1083 మంది విద్యార్థులకు 967 మంది హాజరుకాగా... 116 మంది గైర్హాజరయినట్లు వీఎస్‌యూ పరీక్షల నిర్వహణ అధికారి మధుమతి తెలిపారు.

ఏఎంసీ మాజీ ఛైర్మన్ మృతికి సంతాపం

చిల్లకూరు, న్యూస్‌టుడే: గూడూరు ఏఎంసీ మాజీ ఛైర్మన్ యరటపల్లి జానకిరామిరెడ్డి మృతికి పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళి, వైకాపా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, కోట మాజీ ఎంపీపీ వినోద్‌కుమార్‌రెడ్డి, పేర్నాటి శ్యాంప్రసాద్‌రెడ్డి తదితరులు ఆయన స్వగ్రామమైన వరగలికి శుక్రవారం చేరుకొని మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం

విడవలూరు కోవూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి 'విద్యాంజలి' కీలకమని సమగ్ర శిక్ష అభియాన్ జిల్లా ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య పేర్కొన్నారు. కోవూరులోని జేబీఆర్ జడ్పీ హైస్కూల్‌లో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో 'విద్యాంజలి' ఒక రోజు శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వాలంటీర్ల భాగస్వామ్యం, సమాజంలోని విద్యావంతులు, విశ్రాంత అధికారులు, దాతలు పాఠశాలల అభివృద్ధిలో భాగస్వాములు కావడమే కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వివరించారు. అకడమిక్ మానిటరింగ్ అధికారి సుధీర్‌బాబు, ఏపీవో ప్రసాద్, మండల విద్యాశాఖాధికారులు రహీమ్, చెంచులక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్ఎస్ఏ జిల్లా కోఆర్డినేటర్ వెంకటసుబ్బయ్య

దాడి ఘటనలో ఇద్దరికి ఏడాది జైలు

పొదలకూరు రూరల్ న్యూస్‌టుడే: దాడి ఘటనలో నేరం రుజువు కావడంతో కల్యాణ్, సునీల్ సోదరులకు ఏడాది జైలు శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా విధిస్తూ గూడూరు సివిల్ కోర్టు న్యాయమూర్తి సులోచన శుక్రవారం తీర్పు వెలువరించినట్లు ఎస్సై హనీఫ్ తెలిపారు. 2020 ఆగస్టు 16న జరిగిన వివాదంలో నరసమ్మ ఫిర్యాదుతో అప్పటి ఎస్సై రహీంరెడ్డి వీరిద్దరిపై పొదలకూరు పీఎస్‌లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

కుక్కల్ని తప్పించబోయి ఆటో బోల్తా

బుచ్చిరెడ్డిపాళెం: కుక్కల్ని తప్పించబోయి ఆటో బోల్తాపడిన ఘటన బుచ్చి పురపాలక పరిధిలో శుక్రవారం జరిగింది. పోలీసుల వివరాల మేరకు.. బుచ్చి పరిధిలోని పెద్దూరులో ఆటోలో ప్రయాణికులను తీసుకెళుతున్న సమయంలో రోడ్డుకు అడ్డంగా కుక్కలు వచ్చాయి. ఆటోడ్రైవర్ వాటిని తప్పించబోయి అకస్మాత్తుగా పక్కకు తిప్పడంతో బోల్తాపడింది. పలువురికి గాయాలవగా వారిని స్థానిక వైద్యశాలలో చేర్పించారు.

In the Court of the Senior Civil Judge, Kovur
E.P.No: 14/2019
O.S.No. 66/2016
Mallineni Suresh, Rep. by G.P.A., **Mallineni Srinivasa Rao** ... DHR
Vs.
Nadendla Mallikarjuna Rao ... JDR

వేలం ప్రకటన

పై నెంబరున డిక్రీ హోల్డర్ డిక్రీ బాకీ రాబట్టుకొనుటకు జె.డి.ఆర్. తాలూకు ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తేది: 27-02-2026న ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపల పై తెలిపిన కోర్టులో బహిరంగ వేలంపాట జరుపబడును. కావున పాటదారులు ఎవ్వరైనా వేలంపాటలో పాల్గొని పాట పాడుకొనవచ్చును.

SCHEDULE

SPSR Nellore District - Registration, Kovur - Sub - Registration, Kodavaluru Mandal, within North Rajupalem Grama Panchayat area, Circar Thopu, 3rd Ward, out of 58 ankanams 30 ankanams or 240 sq.yards southern side and within the said 30 ankanams, 6 ankanams or 432 sft. terraced building and 9 ankanams or 648 of sft. of asbestos sheeted house with all doors, door frames, windows and other fixtures with electricity connection No. 161 and with all easementary rights within the following boundaries. East: House of Nadendla Hazarathaiah, South: Houses of Devarapalli Srilakshmi, Sk. Babu Saheb, West: House of Sayyed Nizamuddin, North: House belonging to executant / JDR / Defendant.

DHR Value Rs: 1,75,000
Amin Value Rs: 33,00,000
Market Value Rs: 12,60,000

పి. వెంకటేశ్వర్లు, B.Com., B.L.,
డిక్రీ హోల్డరు తరపు అడ్వకేటు, కోవూరు. సెల్: 85220 58344



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న చేనేత కార్మికులు

చేనేత గర్జన జయప్రదం చేయండి

మనుబోలు, న్యూస్‌టుడే : చేనేత కార్మిక సంఘాలు, సహకార సంఘాల ఆధ్వర్యంలో జరగబోయే 'చేనేత గర్జన' మహాసభను జయప్రదం చేయాలని ఏపీ చేనేత సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సభ్యుడు కటికాల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం మండలంలోని మడమనూరు, మనుబోలు గ్రామాల్లో చేనేత కార్మికుల ఇంటికి వెళ్లి కరపత్రాలు అందజేశారు. స్థానిక చౌడేశ్వరి ఆలయం వద్ద గోడపత్రికను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ చేనేతల న్యాయమైన డిమాండ్ల సాధనకై ఈ నెల 22న చలో మంగళగిరి పేరిట చేనేత గర్జన చేస్తున్నామని చెప్పారు. సభ్యులు పముజుల శంకరయ్య, హరి, చింతగింజల సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మూడు దశాబ్దాలుగా నిరుపయోగం

కోట: కోట మండలం చిట్టేడు సమీపంలో మూడు దశాబ్దాలుగా మైక్రోటవర్ నిరుపయోగంగా ఉంది. యాభై ఏళ్ల క్రితం విమానాల రాకపోకలకు సిగ్నల్స్ నిమిత్తం విమానయాన సంస్థ వంద అడుగులకు పైగా ఉండేలా ఏర్పాటు చేశారు. అక్కడే కంట్రోల్ రూంను నిర్మించి సిబ్బందిని నియమించారు. స్థానికంగా ఈ ప్రాంతాన్ని మైక్రో టవర్ కాలనీగా పిలుస్తారు. క్రమంగా సాంకేతిక పరిజ్ఞానంతో అధునాతన పరికరాలు రావడంతో టవర్ నిరుపయోగంగా ఉంది. కోట మండలం కొండుగుంట నుంచి విద్యానగర్ వరకు, ఇతర ప్రాంతాలకు బీఎస్ఎన్ఎల్ చరవాణులకు సిగ్నల్ సక్రమంగా అందడం లేదు. స్థానికంగా అంతర్జాల సేవలు సక్రమంగా లేవు. పదేళ్లుగా ప్రతిపాదనలు పంపుతున్నా ఎవరికీ పట్టడం లేదని పలువురు వాపోతున్నారు. ఉన్నతాధికారులకు విన్నవించామని వారి ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

చిట్టేడు సమీపంలో మైక్రోటవర్

ప్రైవేటు బస్సుల దోపిడీని అరికట్టాలి

నెల్లూరు(పద్మావతిసెంటర్): నెల్లూరు నగరం నుంచి ఇందుకూరుపేట వెళ్లే ఏడు ప్రైవేటు బస్సుల దోపిడీతో ఆటోవాలాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం జిల్లా ఉప రవాణా శాఖ కార్యాలయంలో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి మదనికి సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు.

వనితలకు డిజిలక్ష్మి

మెప్మా సహకారంతో ఆర్థికాభివృద్ధి దిశగా అడుగులు

న్యూస్‌టుడే, గూడూరు పట్టణం

పురపాలక సంఘాల్లో పొదుపు సంఘాల్లో మహిళలకు ఉపాధి కల్పించి, ఆర్థికాభివృద్ధి చెందేందుకు కూటమి ప్రభుత్వం డిజిలక్ష్మి పథకానికి శ్రీకారం చుట్టింది. పురపాలక సంఘాల్లో అమలు నామమాత్రంగా జరుగుతోంది. మెప్మా ఆధ్వర్యంలో అర్హులను గుర్తించి వారి ద్వారా మినీ మీసేవా కేంద్రాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహిస్తున్నారు. సాధారణ డిజిటల్ సేవా కేంద్రాలు నిర్వహించే విధంగా డిజిలక్ష్మి-సీఎస్‌సీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. వారిలో 69 మంది ఎంపిక చేయగా 49 మందికి మాత్రమే శిక్షణ ఇచ్చారు.

250 సేవలు అందుబాటులో...

పొదుపు సంఘాల్లో చదువుకున్న ఎస్ఎల్ఎఫ్ స్థాయిలోని సభ్యులు డిజిలక్ష్మీ కియోస్క్ కేంద్రాల ఏర్పాటుకు అర్హులు. స్వయం సహాయక సంఘాల్లో ఉంటూ డిగ్రీ విద్యార్హత, కంప్యూటర్ పరిజ్ఞానం గల సభ్యులను ఎంపిక చేస్తారు. పురపాలక సంఘంలో పూర్తి స్థాయిలో జరగలేదు. కియోస్క్ కేంద్రాల ఏర్పాటుకు కంప్యూటర్, ప్రింటర్, స్కానర్, ఇతర పరికరాలకు బ్యాంకులు రూ.2 లక్షలు రుణాలిస్తాయి. డిజిలక్ష్మి కియోస్క్ కేంద్రాలు ఏర్పాటు చేసి బ్యాంకింగ్, విద్యుత్తు బిల్లులు, పాన్, ఆధార్ నవీకరణ బీమా, ఆరోగ్య సేవలు, ప్రయాణం, పన్నుల చెల్లింపు, రైల్వే, బస్సు టిక్కెట్లు తదితర 250 సేవలు అందనున్నాయి. ఆయా విభాగాల ద్వారా మహిళలకు కమీషన్ రూపంలో ఆదాయం సమకూరి ఆర్థికాభివృద్ధి చెందేలా ప్రణాళికలు రూపొందించారు. కియోస్క్ కేంద్రాలను పురపాలికల్లో ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ఒక డిజిలక్ష్మికి నెలకు రూ.30వేలు ఆదాయం సమకూర్చాలని ప్రభుత్వం సంకల్పం. పూర్తిస్థాయిలో అమలైతే మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశాలున్నాయి.

గూడూరు

మెప్మా సీఎంఎం చందన మాట్లాడుతూ... పురపాలక సంఘంలో డిజిలక్ష్మిలుగా కొందరిని ఎంపిక చేశామన్నారు. మొత్తం 69 ఎస్ఎల్ఎఫ్‌లు ఉన్నాయని, చరవాణుల ద్వారా ఎంపిక చేసిన వారు సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. కియోస్క్‌ల ఏర్పాటుకు బ్యాంకు నుంచి రుణాలు అందలేదని, త్వరలో ఏర్పాటు చేసి పూర్తి స్థాయిలో పట్టణ ప్రజలకు సేవలందించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

● వార్డులు **34** ● స్వయం సహాయక సంఘాలు **1800** ● సభ్యులు **18000**
● మొత్తం ఎస్ఎల్ఎఫ్‌లు **69** ● ఏర్పాటు చేయాల్సిన డిజిలక్ష్మిలు **69** ● ఇప్పటి వరకు ఏర్పాటు చేసినవి **49**

కామాక్షితాయికి పల్లకీసేవ

బుచ్చిరెడ్డిపాళెం: జొన్నవాడ మల్లికార్జునస్వామి కామాక్షితాయి అమ్మవారికి శుక్రవారం విశేషపూజలు జరిగాయి. భక్తులు ఎక్కువసంఖ్యలో పాల్గొని స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఉదయం నవావరణపూజలు, హోమాలు జరిగాయి.

గ్రామ పంచాయతీ కార్యాలయము - కాగితాలపూరు

బహిరంగ వేలం ప్రకటన తేది: 06-02-2026

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, మనుబోలు మండలం, కాగితాలపూరు గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న గంగచెరువు, మొగళాచెరువు, నల్లచెరువు, వినాయక చెరువులలో ప్రకృతి సహజసిద్ధంగా వచ్చిన మత్స్య సంపదను పట్టుకొను హక్కుపై 1434వ ఫసలీ కాలము (తేది 30-06-2026)నకు బహిరంగ వేలమును కాగితాలపూరు గ్రామ పంచాయతీ కార్యాలయం నందు తేది: 13-02-2026 ఉదయం గం. 11.00లకు నిర్వహించబడును. వేలం పాటలో పాల్గొనదలచిన వారు 5000/- డిపాజిట్ చెల్లించి ఎవరైనా పాల్గొనవచ్చును. షరతులకు లోబడి వేలం పాట నిర్వహించబడును. ఇతర వివరములకు కార్యాలయ పనివేళల యందు సంప్రదించగలరు.

సం/- పంచాయతీ కార్యదర్శి, కాగితాలపూరు గ్రామ పంచాయతీ, మనుబోలు మండలం. ఫోన్: 7382430591

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

పనులు నాణ్యతతో పూర్తి చేయాలి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: సీసీ రోడ్ల నిర్మాణ పనులు నిర్దేశించిన సమయానికి పూర్తయ్యేలా పర్యవేక్షించాలని నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం 40వ డివిజన్ ఈసీజీఆర్‌ఎం మున్సిపల్ పాఠశాల ప్రాంతంలో జరుగుతున్న ఎండీఎంఎస్ సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు. అలాగే 38వ డివిజన్ శోధన్‌నగర్‌లో కాలువల పూడికతీత పనులను పరిశీలించారు. కార్యక్రమంలో ఎస్ఈ రహంతుజానీ, ఈఈ శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన సంగీత కచేరీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్): నగరంలోని ఎస్‌పీబీ ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన సంగీత కచేరీ అలరించింది. మాఘ బహుళ పంచమి పురస్కరించుకుని కార్యక్రమం నిర్వహించారు. పలువురు కళాకారులు ఆలపించిన పలు గీతాలు ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్సిపల్ మునికుమార్ పాల్గొన్నారు.

పోలీసు సంరక్షణలో నెల్లూరు చిన్నారులు

వేటపాలెం, న్యూస్‌టుడే: బాపట్ల జిల్లా చీరాల నియోజకవర్గం చీరాల-వేటపాలెం బైపాస్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం తిరుగుతున్న ముగ్గురు చిన్నారులను గుర్తించిన ఎస్సై పి.జనార్దన్ వారితో మాట్లాడగా జ్యోతి, చందన, మిధున్ అని పేర్లతో సహా కుటుంబ వివరాలు చెప్పారు. నెల్లూరు హోం నుంచి పారిపోయి వచ్చినట్లు ఎస్సైకి తెలిపారు. ప్రస్తుతం ఈ ముగ్గురు వేటపాలెం పోలీసుల సంరక్షణలో ఉన్నారు. వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా! (10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: రవీంద్రనగర్ రెండో వీధిలోని నాలుగో స్తంభానికి విద్యుద్దీపం వెలగడం లేదు. రాత్రివేళ వీధిలో ఉండి ఇబ్బంది పడుతున్నాం. - రమాదేవి, స్థానికురాలు

సమాధానం: విద్యుద్దీపాన్ని ఏర్పాటు చేస్తాం. - ముజాహిద్దీన్, నగరపాలక సంస్థ డీఈ

? శివగిరికాలనీలో కాలువలు శుభ్రం చేయడం లేదు. మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. - శారదమ్మ

✓ కాలువలను శుభ్రం చేయిస్తాం. - నందన్, నగరపాలకసంస్థ కమిషనర్

? మైపాడు రోడ్డు నవలాకులతోట అంబేడ్కర్ నగర్ వాటర్ ట్యాంకు సమీప ప్రాంతంలో చెత్త తీయడం లేదు. ఇబ్బందిగా ఉంది. - అంకయ్య

✓ కార్మికులను పంపి చెత్త తీయిస్తాం. - నందన్, నగరపాలకసంస్థ, కమిషనర్

? నగరంలోని శోధన్‌నగర్ ప్రాంతంలో దోమలు విపరీతంగా ఉన్నాయి. నివారణ చర్యలు తీసుకోవాలి. - సుబ్బయ్య

✓ దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. - నందన్, నగరపాలకసంస్థ కమిషనర్

-న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, నవాబుపేట)

పన్నులు చెల్లించకుంటే చర్యలు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థకు 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి చెల్లించాల్సిన ఆస్తి, ఖాళీ స్థలం, డ్రైనేజీ, కుళాయి పన్నులను చెల్లించేందుకు 55 రోజులు మిగిలి ఉందని కమిషనర్ వైవో నందన్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పన్నుల బకాయిలు సుమారు రూ.250 కోట్లు ఉన్నాయని, చెల్లించి నగరాభివృద్ధికి సహకరించాలని కోరారు. పన్నులు సకాలంలో చెల్లించని వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, రెవెన్యూ అధికారులు సమద్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం 8న

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు మూలాపేటలోని మూలస్థానేశ్వర స్వామి ఆలయ నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవం ఈ నెల 8వ తేదీన జరుగుతుందని ఆలయ ఈవో వెంకట శ్రీనివాసులు రెడ్డి ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

పేదలకు సంజీవనిలా ముఖ్యమంత్రి సహాయనిధి

నెల్లూరు(నగరపాలకసంస), న్యూస్‌టుడే: పేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి సంజీవనిలా మారిందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం వేదాయపాలెంలోని కార్యాలయంలో 38 మందికి రూ.27.24 లక్షల చెక్కులను అందించారు. ఆయన మాట్లాడుతూ ఎస్‌పీపీలో ఇప్పటివరకు 672 మందికి రూ.6.28 కోట్ల సాయం అందించినట్లు తెలిపారు.



కలల వనం.. కొలువుల వికాసం

మూడో ప్రయత్నంలో ఉద్యోగం

రైల్వేలో అధికారిగా చేస్తూనే..

న్యూస్‌టుడే, నెల్లూరు(విద్య)

నెల్లూరు నగరంలోని శోధన్‌నగర్‌లో నివాసం ఉంటూ ప్రైవేట్ స్కూల్లో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన రమణ కుమార్ - కుసుమ దంపతుల కుమారుడు తాళ్లూరి వెంకటసాయిరాం. బీటెక్ పూర్తిచేశారు. తను నివాసం ఉంటున్న ప్రాంతంలో జిల్లాస్థాయి ప్రభుత్వ అధికారి ఉండేవారు. ఆయన ఇంటికి రోజూ వస్తున్న ప్రభుత్వ వాహనాన్ని చూసి స్ఫూర్తిని పొందారు. తను కూడా ఉన్నత చదువుల అనంతరం గ్రూప్స్‌లో రాణించాలని.. తమ ఇంటికి ప్రభుత్వ వాహనంలో రావాలని నిర్ణయించుకున్నారు. గ్రూప్స్‌నకు శిక్షణ ఇప్పించి కుమారుడి ఆశయానికి తల్లిదండ్రులు సహకరించారు.

ఇంజినీరింగ్ పూర్తిచేసిన యువకుడు.. పట్టు వదలని విక్రమార్కుడిలా మూడో ప్రయత్నంలో రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ అధికారిగా ఉద్యోగం సాధించారు. ఒకవైపు గ్రూప్స్‌నకు సిద్ధమవుతూనే.. మరోవైపు పోటీ పరీక్షలు రాస్తున్నారు. గ్రామ సచివాలయంలో కొలువు వచ్చినా చేరలేదు. రైల్వేలో అధికారి హోదాలో ఉద్యోగం సాధించి.. లక్ష్యంగా పెట్టుకున్న గ్రూప్స్ పరీక్షలకు సిద్ధమయ్యారు. ఎట్టకేలకు అనుకున్న కొలువు కొట్టేశారు.

నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ పూర్తిచేసిన వెంకటసాయిరాం గ్రూప్స్‌పై దృష్టి సారించారు. 2016లో గ్రూప్-2 మొదటి ప్రయత్నంలో అవకాశం చేజారింది. 2018లో రెండో ప్రయత్నంలో 1:2 నిష్పత్తిలో షార్ట్‌లిస్ట్ అయినా తుది ఎంపికలో సాధ్యపడలేదు. అనంతరం గ్రామ సచివాలయ పరీక్షలో వార్డు అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీగా ఉద్యోగం సాధించారు. ఉద్యోగంలో చేరకుండా రైల్వే పరీక్షలో నెగ్గి భారతీయ రైల్వేలో ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా ఎంపికై గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్‌లో అధికారిగా ఉద్యోగం సాధించారు. అంతటితో సంతృప్తి చెందని యువకుడు ఉద్యోగం చేస్తూనే గ్రూప్స్‌నకు మరింతగా శ్రమించారు. 2023లో గ్రూప్-2 రాసి.. మూడో ప్రయత్నంలో మంచి మార్కులు సాధించి రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. సివిల్స్ సాధనే లక్ష్యంగా సాగుతున్నారు.

లక్ష్యం నెరవేరే వరకు పట్టు వదలకూడదు

అమ్మ, నాన్న, భార్య ప్రోత్సాహంతో ఉద్యోగం సాధించా. అనుకున్న లక్ష్యం నెరవేరే వరకు పట్టు వదలకూడదు. ఇదే పట్టుదలతో సివిల్స్ సాధిస్తా.

– వెంకటసాయిరాం

పూజలో పాల్గొన్న భక్తులు

అమ్మవారికి రాహుకాల ఉద్యాపన పూజలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: నగరంలోని దర్గామిట్ట శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారికి శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. రాహుకాల ఉద్యాపన పూజలను అర్చకులు సంప్రదాయబద్ధంగా జరిపించారు. భక్తులు అమ్మవారికి చీరజాకెట్టు, 108 నిమ్మకాయల మాలలు సమర్పించి, రాహుకాల దీపాలు వెలిగించారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ శిరీష, ఈవో జనార్దన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: అధికారంతో సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లు తెదేపా నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో శుక్రవారం ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ప్రతి వారం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భానుశ్రీ, చెక్కా సాయిసునీల్, మురళి, అస్లాం, నాగమణి, దిలీప్‌రెడ్డి, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

నాడు జగన్ చుట్టూ తిరిగి అలసిపోయా..

రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్ హయాంలో అభివృద్ధి పనుల కోసం నిధులు అడిగి.. అడిగి.. అలసిపోయానని, ఒక్క అభివృద్ధి కూడా చేయలేకపోయానని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం నెల్లూరులోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు జాతరలా జరుగుతున్నాయన్నారు. రూరల్ నియోజకవర్గ అభివృద్ధికి రూ.236 కోట్లు విడుదలై టెండర్లు కూడా పూర్తయ్యాయని తెలిపారు. వీటితో 200 కి.మీ. దూరం తాగునీటి పైపులైన్లు అన్ని విలీన గ్రామాల్లో ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. పలు చోట్ల తాగునీటి ట్యాంకులు నిర్మించనున్నట్లు తెలిపారు. వీటి కోసం రూ.125 కోట్లు ఖర్చు చేస్తున్నామన్నారు. మరో రూ.111 కోట్లతో 18, 19, 20, 30, 35, 41 డివిజన్లలో 51 కి.మీ. భూగర్భ డ్రైనేజీ పనులు చేస్తామని తెలిపారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారాయణ చొరవ తీసుకుని నిధులు విడుదల చేశారని ధన్యవాదాలు తెలిపారు.

మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

నెల్లూరు(విద్యుత్తు), న్యూస్‌టుడే: నగరంలోని రాజేంద్రనగర్ సబ్‌స్టేషన్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపులో భాగంగా గుప్తాపార్కు, ములుమూడి బస్టాండ్, చిన్నబజార్, జ్ఞానమ్మతోట, సంతపేట, రామిరెడ్డి వీధి పరిసర ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్తుకు అంతరాయం ఉంటుందని ఈఈ ఎం.శ్రీధర్ ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని కోరారు.

ఉద్యానవనం.. అధ్వానం

మినీబైపాస్‌రోడ్డు రామూర్తినగర్ వద్ద ఉన్న చిన్న పార్కు చెత్తాచెదారాలు, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా దర్శనమిస్తోంది. అందులో పచ్చని చెట్లు, వాకింగ్ ట్రాక్, సేదదీరేందుకు బెంచీలు ఏర్పాటు చేసినా సక్రమంగా శుభ్రం చేయడం లేదు. సాయంత్రం వేళ సేదదీరాలంటే వాకర్లు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి పార్కును శుభ్రం చేయించాలని స్థానికులు కోరుతున్నారు.

–న్యూస్‌టుడే, నెల్లూరు(మార్కెట్ సెంటర్)

ఇళ్ల మధ్య మురుగు.. దోమల దరువు

నెల్లూరు వెంకటేశ్వరపురంలోని టిడ్కో గృహ సముదాయంలో డ్రైనేజీ నీరు పొంగి పొర్లుతోంది. ఇళ్ల మధ్య మడుగులా చేరడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. టిడ్కో ఇళ్లలో నివసించే వారంతా నిరుపేదలు కావడంతో వ్యాధులు వ్యాపించి ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన భరించలేక పోతున్నామని, అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

చెత్తకు నిప్పు.. ముప్పు

జిల్లా ప్రభుత్వాస్పత్రి ఆవరణంలో చెత్తాచెదారాలకు పారిశుద్ధ్య సిబ్బంది నిప్పంటించారు. దాంతో ఒక్కసారి మంటలు పెద్దవయ్యాయి. పక్కనే చిన్న పిల్లల విభాగం ఉండటంతో పొగలు ఆ బ్లాక్‌లోకి వెళ్లాయి. దీంతో అక్కడ ఉండే రోగులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. చెత్తాచెదారాలను తరలించాల్సిన సిబ్బంది అక్కడికక్కడే నిప్పంటించడం వివాదమైంది.

– న్యూస్‌టుడే, నెల్లూరు(జీజీహెచ్)

కంకర తేలి.. కష్టాలు

నెల్లూరు గ్రామీణ మండలం మాదరాజు గూడూరు గ్రామంలో పలు రోడ్లు గుంతలు పడ్డాయి. ముత్తుకూరు రోడ్డు నుంచి మాదరాజు గూడూరులోకి వెళ్లే ప్రధాన మార్గం గ్రామ సమీపంలో కంకరతేలి గుంతలు పడి ఉండడంతో వాహనదారులు రాకపోకల సమయంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్రామ పరిధిలో పలుచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయని స్థానికులు వాపోతున్నారు. మరమ్మతులు చేయాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరుగ్రామీణం

పూడిక తీయక.. వ్యర్థాలతో అవస్థ

వసంతోపు హరేకృష్ణనగర్‌లో కాలువ పూడికతో నిండిపోయింది. గత కొన్ని నెలలుగా శుభ్రం చేయకపోవడంతో వ్యర్థాలు పేరుకుపోయాయి. ప్లాస్టిక్ కవర్లు, చెత్తాచెదారం చేరడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. నెలల తరబడి వ్యర్థాలు కుళ్లి దుర్వాసన వస్తున్నాయి. దోమల కారణంగా వ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

కార్పొరేషన్‌లో దుబారా ఖర్చులు తగ్గించాం

మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్

నెల్లూరు(నగరపాలక సంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలకసంస్థకు సంబంధించిన దుబారా ఖర్చులను దాదాపు తగ్గించేశామని నగర ఇన్‌ఛార్జి మేయర్ రూప్‌కుమార్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటరులో కమిషనర్ నందన్‌తో కలిసి పట్టణ ప్రణాళిక విభాగంతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్‌కు ఆదాయం తీసుకొచ్చే ఎల్ఆర్ఎస్, బీపీఎస్ పథకాలపై ప్లానింగ్ కార్యదర్శులు, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. బీపీఎస్, ఎల్ఆర్ఎస్ పథకాల అమలు కోసం అందుకున్న దరఖాస్తులను ఆన్‌లైన్‌లో పరిశీలించి పెండింగ్ లేకుండా త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఏసీపీలు వేణు, సతీష్, టీపీబీవోలు, వార్డు సచివాలయాల ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

జెండా ఊపి ర్యాలీని ప్రారంభిస్తున్న శ్రీనివాసులు

నెల్లూరు (విద్య), న్యూస్‌టుడే: కార్మికులకు సమస్యగా మారిన నాలుగు లేబర్ కోడ్స్ రద్దుచేసి కార్మిక చట్టాలను పునరుద్ధరించాలంటూ సీఐటీయూ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 12న దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు కోరారు. శుక్రవారం నగరంలోని పలు ప్రాంతాల్లో జాతాలు, ర్యాలీలు చేపట్టారు. ఆత్మకూరు బస్టాండు నుంచి సీఐటీయూ నగర కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ప్రచార జాత ఆత్మకూరు బస్టాండ్ నుంచి పప్పుల వీధి, శెట్టిగుంట రోడ్డు, వెంకటేశ్వరపురం, ఇనమడుగు సెంటర్, లారీ యార్డు వరకు సాగింది. కార్యక్రమంలో నగర కార్యదర్శి జి.శ్రీనివాసులు, నగర అధ్యక్షులు శ్రీనివాసులు, నగర కార్యదర్శి వర్గ సభ్యులు కత్తి శ్రీనివాసులు, డీవైఎఫ్ఐ నాయకులు జగదీష్, ఐద్వా నాయకురాలు కత్తి పద్మ తదితరులు పాల్గొన్నారు. ● హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నగరంలోని ఏసీ మార్కెట్ నుంచి నెహ్రూ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. నగరంలోని దర్గామిట్ట వాటర్ ట్యాంక్ నుంచి పద్మావతి సెంటర్ వరకు మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది.

రంగుమారిన జలం.. గరళం

నగర జనాభా:	10 లక్షలు
డివిజన్లు:	54
కుటుంబాలు:	1.56 లక్షలు
తాగునీటి బావులు:	21
పంపింగ్ కేంద్రాలు:	3
ప్రతిరోజూ పంపిణీ:	80 ఎంఎల్‌డీ

న్యూస్‌టుడే, నెల్లూరు(పొదలకూరురోడ్డు)

నెల్లూరు నగర ప్రజలకు రక్షిత జలం కలగానే మిగిలింది. పలు కాలనీల్లో కలుషిత నీరే సరఫరా అవుతోంది. ప్రతిరోజూ ఏదో ఒక కాలనీలో రంగుమారిన తాగునీరు వస్తోంది. ఇటీవల పొదలకూరు రోడ్డు వెంబడి ప్రాంతాల్లో కలుషిత జలం సరఫరా జరిగింది. ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా..నిధులు పక్కదారి పట్టిస్తూ.. నీటిని సక్రమంగా శుద్ధి చేయకుండానే సరఫరా చేస్తున్నారని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు.

కుళాయిలో వచ్చిన రంగుమారిన నీరు

రూ.50కోట్లు ఏమవుతున్నాయ్..

నగరపాలకసంస్థలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఏటా రూ.40-50 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. నీటి శుద్ధి, పైపులైన్ల లీకేజీలు ఇతర పనుల కోసం నిధులు కేటాయిస్తున్నారు. నిధులు భారీగా వెచ్చిస్తున్నా.. శుద్ధ జలాన్ని అందించలేకపోతున్నారు. నగరంలోని పలు వీధుల్లో నీరు బురదరంగులో సరఫరా అవుతున్నాయి. ఈ పరిస్థితి శివారు ప్రాంతాల్లో నెలకొంది. నగరంలో నీటి పరీక్షల ఊసేలేదు. సచివాలయ సిబ్బంది తమ పరిధిలోని ప్రాంతాల్లో రోజూ నీటి నమూనాలు పరీక్షించాల్సి ఉంది. వారు కిట్లను మూలన పడేశారు. నీటి పరీక్షల మాటే మరిచిపోయారు. నగరపాలక అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. మరో వైపు నీటి సరఫరాలో సమయపాలన పాటించడం లేదు. పరీక్షల విభాగం సిబ్బంది నెలలో రెండు సార్లు వివిధ ప్రాంతాల్లో నమూనాలు తీసుకెళ్లి పరీక్షించాల్సి ఉంది. నగరపాలకలో నీటి పరీక్షల విభాగం ఉందో లేదో కూడా తెలియని పరిస్థితి. పలు ప్రాంతాల్లో పైపులు మురుగునీటి కాలువల్లో వెళుతున్నాయి. అధికారులు స్పందించి రక్షిత నీరు సరఫరా చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.

ఎన్‌సీసీ మొదటి అధికారిగా నరేంద్రబాబు

నెల్లూరు(విద్య) : నగరంలోని వెంగళరావు నగర్ మున్సిపల్ హైస్కూల్లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తూ ఎన్‌సీసీ సెకండ్ ఆఫీసర్‌గా ఉన్న గుండాల నరేంద్రబాబు ఎన్‌సీసీ ఫస్ట్ ఆఫీసర్‌గా శుక్రవారం ఉద్యోగోన్నతి పొందారు. ఆయన్ని పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

అణగారిన వర్గాలకు అండగా బీసీవై పార్టీ

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: జిల్లాలో భారత చైతన్య యువజన పార్టీని బలోపేతం చేస్తామని ఆ పార్టీ రాష్ట్ర యూత్ కో కన్వీనర్‌గా నియమితులైన లీలాకృష్ణయాదవ్ తెలిపారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాలకు బీసీవై అండగా నిలుస్తుందన్నారు. ఈ సందర్భంగా బీసీవై కార్యవర్గ సభ్యులు ఆయన్ని సన్మానించారు. కార్యక్రమంలో పార్టీ పీఏసీ మెంబర్ ఎస్ఎస్‌యాదవ్, జిల్లా కన్వీనర్ బాలాజీ, రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సోమగోపాల్, యూత్ కన్వీనర్ హరినాథ్‌యాదవ్, కోకన్వీనర్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

యువకుల కుటుంబాలకు పరిహారం చెల్లించాలి

నెల్లూరు(స్టోన్‌హౌస్‌పేట) : విద్యుదాఘాతంతో మృతిచెందిన ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం తూర్పు రొంపిదొడ్ల గ్రామానికి చెందిన తలపల రమేష్, మేకల గణేష్‌ల కుటుంబాలకు ప్రభుత్వం రూ.50లక్షల పరిహారం చెల్లించాలని యానాది మహానాడు డిమాండ్ చేసింది. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆ మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చౌటూరు శ్రీనయ్య మాట్లాడుతూ గత నెలలో అదే గ్రామం రోడ్డు పక్కనే ఉన్న కంది చేను పంట చుట్టూ కంది పైరుకు విద్యుత్తు వైర్లు చుట్టి ట్రాన్స్‌ఫార్మర్ నుంచి నేరుగా కరెంటు సరఫరా వచ్చేలా చేశారన్నారు. అవి తగిలి ఇద్దరు యువకులు సజీవ దహనమైనట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి ఒక్కో కుటుంబానికి రూ.5లక్షల పరిహారం అందేలా చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారన్నారు. ఇప్పటి వరకు ఇవ్వలేదని ఆరోపించారు.

ప్రైవేటు బస్సుల దోపిడీని అడ్డుకోండి

నెల్లూరు(పద్మావతిసెంటర్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం నుంచి ఇందుకూరుపేట వెళ్లే ఏడు ప్రైవేటు బస్సుల దోపిడీతో ఆటోవాలాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు జిల్లా ఆటో కార్మిక సంఘం నాయకులు తెలిపారు. శుక్రవారం జిల్లా ఉప రవాణా శాఖ కార్యాలయంలో ప్రాంతీయ రవాణా శాఖ అధికారి మదనికి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజు రోజుకు ప్రైవేటు బస్సు యాజమాన్యాల దౌర్జన్యం ఎక్కువైందన్నారు. ఈ విషయంపై రవాణా శాఖ అధికారులకు మూడుసార్లు తెలియజేసినా పట్టించుకోలేదని ఆరోపించారు.

ప్రాంతీయ రవాణా శాఖ అధికారి మదనికి వినతి పత్రం ఇస్తున్న ఆటో కార్మిక సంఘం నాయకులు

మార్కెట్ రంగంపై అవగాహన అవసరం

నెల్లూరు(విద్య), న్యూస్‌టుడే: విద్యార్థులు మారుతున్న మార్కెట్ రంగాలపై అవగాహన పెంచుకోవాలని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సెక్యూరిటీస్ అసిస్టెంట్ మేనేజర్ బర్కా నిఘం పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని నారాయణ ఇంజినీరింగ్ కళాశాలలో ఆ కళాశాల ఎన్ఐఎంఎస్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మార్కెట్‌కు అనుగుణంగా అవసరమైన కోర్సులను విద్యార్థులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ డాక్టర్ బి.దత్తాత్రేయశర్మ, ప్రిన్సిపల్ రవిప్రసాద్, డీన్ గంగినేని ధనుంజయ్, విభాగాధిపతి మాల్యాద్రి, డాక్టర్ రెడ్డిస్రవంత్ తదితరులు పాల్గొన్నారు.

శిథిల భవనం.. సిబ్బంది అయోమయం

తెలుగు గంగ క్యాంపు కార్యాలయంలో శిథిలావస్థకు చేరిన భవనం

న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతిసెంటర్)

ఉద్యోగులు పనిచేసేందుకు.. బస చేసేందుకు నిర్మించిన భవనాలు శిథిలావస్థలో ఉన్నాయి. కండలేరు జలాశయ నిర్మాణ పనుల్లో పనిచేసే ఉద్యోగులకు నగరంలోని కొత్తూరు వద్ద తెలుగు గంగ క్యాంపు కార్యాలయ పరిధిలోని 16 ఎకరాల విస్తీర్ణంలో నివాసాలు ఏర్పాటు చేశారు. క్యాంపు కార్యాలయం పరిధిలో పని చేసే ఉద్యోగుల కోసం 1985లో 27 క్వార్టర్స్‌ను అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సుమారు 130 కుటుంబాలు నివాసం ఉండేందుకు వీలుగా నిర్మించారు. ప్రస్తుతం అక్కడ 11 కుటుంబాలే ఉంటున్నాయి. ఇప్పటికి 40 సంవత్సరాలు కావడంతో భవనాలు శిథిలావస్థకు చేరి కూలే స్థితిలో ఉన్నాయి.

త్వరలో తాత్కాలిక మరమ్మతులు

స్వర్ణముఖి బ్యారేజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు రామచంద్రమూర్తి మాట్లాడుతూ.. సమస్యను జలవనరుల శాఖ అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకుపోవడంతో రూ.19 లక్షల మంజూరు చేశారు. త్వరలోనే తాత్కాలిక మరమ్మతులు చేపడతామని తెలిపారు.

భయం.. భయంగా విధులు

నివాస భవనాలు అలా ఉంటే అధికారులు పనిచేసే సోమశిల స్వర్ణముఖి లింకు కెనాల్, స్వర్ణముఖి బ్యారేజ్ ఉప విభాగం, సోమశిల ప్రాజెక్టు ఆరో డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు, నాణ్యత నియంత్రణ ఉప కార్యనిర్వాహక ఇంజినీరు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకుల వారి కార్యాలయాల స్లాబులు పడిపోయే స్థితిలో ఉన్నాయి. ప్రతిరోజు ఉద్యోగులు భయపడుతూ విధులు నిర్వహిస్తున్నారు. దీనికి రోడ్లు సరిగా లేకపోవడంతో వివిధ పనుల నిమిత్తం అక్కడికి వచ్చే రైతులు, గుత్తేదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత వైకాపా ప్రభుత్వం ఈ సమస్యను గాలికొదిలేసింది. మరో వైపు నీటిపారుదల శాఖ ఉన్నత అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ఎటు చూసినా పెద్ద ఎత్తున చెట్లు పెరిగి అడవిని తలపిస్తోంది.

పార్వీ సినిమాస్ (ఎం.ఐ) షెడ్యూల్ స్క్రీన్..1.. ఆరెంజ్ (తెలుగు) స్క్రీన్ 2.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్ 3. అనగనగా ఒక రాజు (తెలుగు), యుఫోరియా (తెలుగు) పార్వీ సినిమాస్ (స్పైస్) స్క్రీన్..1. అనగనగా ఒక రాజు (తెలుగు), యుఫోరియా (తెలుగు) స్క్రీన్ 2. విత్ లవ్ (తెలుగు), హనీ (తెలుగు), మర్దానీ 3 (హిందీ) స్క్రీన్ 3. ఎర్ర చీర (తెలుగు), బార్డర్ 2, (హిందీ), శ్రీ చిదంబరం గారు (తెలుగు) స్క్రీన్.4.. బరాబర్ ప్రేమిస్తా (తెలుగు), స్కార్లెట్ (జపనీస్) స్క్రీన్. 5.. మన శంకర వరప్రసాద్ (తెలుగు) రైన్ సినిమా షెడ్యూల్ స్క్రీన్..1. అనగనగా ఒక రాజు (తెలుగు), విత్ లవ్ (తెలుగు) స్క్రీన్ 2. యుఫోరియా (తెలుగు), సుమతి శతకం (తెలుగు) స్క్రీన్ 3. మన శంకర వరప్రసాద్ (తెలుగు) స్క్రీన్.4.. శ్రీ చిదంబరం గారు (తెలుగు), ఆపరేషన్ పద్మ, ఆరెంజ్ (తెలుగు)

ఎర్ర దుంగలు స్వాధీనం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: ఆరుగురు ఎర్రదొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 34 దుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో శుక్రవారం రాత్రి ఉదయగిరి సీఐ ఎన్.వెంకట్రావు నిందితుల వివరాలను వెల్లడించారు. గత నెల 20న ఉదయగిరి మండలం ఆర్లపడియ గ్రామ సమీప భైరవాని కొండ అటవీ ప్రాంతంలో అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన వాహనంతో పాటు 30 ఎర్రదుంగలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సాంకేతికత ఆధారంగా నిందితులు ఉదయగిరి మండలం ఆర్లపడియ గ్రామానికి చెందిన ఎం.మాలకొండయ్య అలియాస్ గొడ్డలి రాయుడు, ఉప్పరపల్లికి చెందిన ఆర్.నాగార్జున, ఆత్మకూరు మండలం కరటంపాడుకు చెందిన షేక్ ఖాజా రసూల్, నెల్లూరు బీవీ నగర్‌కు చెందిన కె.రమణయ్య అలియాస్ రాము, జాకీర్‌హుస్సేన్ నగర్‌కు చెందిన షేక్ షాన్ అలియాస్ షానవాజ్, చేజర్ల మండలానికి చెందిన తిరుపతిగా గుర్తించి శుక్రవారం నెల్లూరుగ్రామీణ మండలం నరసింహస్వామి కొండ సమీపంలో అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి అక్రమంగా తరలించేందుకు సిద్ధంగా ఉంచిన రూ.10లక్షల విలువజేసే మరో 34 ఎర్రచందనం దుంగలు, ఏడు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు.

రాళ్లు తేలిన రహదారి

నెల్లూరు (టౌన్) న్యూస్‌టుడే : నగరంలోని దర్గామిట్ట పోలీసు కాలనీ నాలుగోవీధిలో సిమెంటు రోడ్డు కంకర తేలి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. ఇదే పరిస్థితి మూడో వీధిలో కూడా నెలకొంది. అధికారులు చర్యలు తీసుకొని శాశ్వత మరమ్మతులు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

ట్రాక్టర్ ఢీకొని ద్విచక్ర వాహనదారుడి దుర్మరణం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: మితిమీరిన వేగంతో వెళుతున్న ట్రాక్టరు..బైక్‌ను ఢీకొనడంతో యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన ఘటన నూతన బ్రిడ్జిపై చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. లేగుంటపాడుకు చెందిన షేక్ రఫి(30), బషీర్ ఖాన్ స్నేహితులు. ఇద్దరూ కార్పెంటర్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం వీరు నెల్లూరు హరనాథపురంలో పనులు ముగించుకొని సాయంత్రం బైక్‌పై జాతీయ రహదారి మీదుగా ఇంటికి బయల్దేరారు. రఫి బైక్ నడుపుతుండగా, బషీర్ ఖాన్ వెనుక కూర్చొన్నారు. కొత్త పెన్నానది బ్రిడ్జిపైకి రాగా మితిమీరిన వేగంతో ట్రాక్టర్ వెనక వైపు నుంచి బైక్‌ను ఢీకొంది. రఫి రోడ్డుపై పడటంతో తలకు తీవ్రగాయమై మృతి చెందారు. సమాచారం అందుకున్న నార్త్ ట్రాఫిక్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మృతునికి భార్య, పిల్లలు ఉన్నారు.

దావా నోటీసు

గౌరవనీయ నెల్లూరు 1వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టునందు

E.P.No. 16 / 2025

O.S.No. 450 / 2017

కొత్తవలస హరి ..డిక్రీ హోల్డర్

Vs.

శీలం చంద్రశేఖర్ ..జడ్జిమెంట్ డెటార్

జడ్జిమెంట్ డెటార్: శీలం చంద్రశేఖర్, తండ్రి: సుబ్రహ్మణ్యం, 50 సం॥లు, నెం. 308, 4వ అంతస్తు, హరివిల్లా అపార్ట్‌మెంట్, LIC ఆఫీసు వెనుక, సుజాతమ్మ కాలనీ, నెల్లూరు - 524004.

పై తెలిపిన డిక్రీ హోల్డరు మీమీద లోగడ పొందిన డిక్రీ అమలుకు పై నెంబరుగల E.P. దాఖలు చేసియున్నారు. సదరు E.P. వాయిదా తే. 09-02-2026దిన మీ హాజరు నిమిత్తం ఉన్నది. కావున తే. 09-02-2026దిన ఉదయం గం॥ 10.30 లకు మీరు గానీ మీ వకీలు ద్వారా గానీ కోర్టుకు హాజరై మీ వాదన తెలుపుకోవలసినది. లేనిచో కేసు మీ పరోక్షమున నిర్ణయింపబడునని తెలియజేయడమైనది.

అరిగెల నాగేంద్ర సాయి B.A., B.L., డిక్రీ హోల్డర్ తరపు న్యాయవాది. మాగుంట లేఅవుట్, నెల్లూరు. సెల్: 98661 87036

(c) eenadu

రేపు ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాల వేడుకలు

అనంత సాంస్కృతికం, న్యూస్‌టుడే: తెలుగువారి ప్రియ పత్రిక ఈనాడు దినపత్రిక 50 వసంతాలు పూర్తి చేసుకుంది. తెలుగు ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచింది. 'ఈటీవీ.. మీటీవీ' అంటూ మూడు దశాబ్దాలుగా ఈటీవీని తెలుగు ప్రజలు అక్కున చేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఈనాడు @50, ఈటీవీ @30 వసంతాల వేడుకలకు అనంతపురం వేదిక కాబోతోంది. ఈనెల 8న అనంతపురం జేఎన్‌టీయూ కాలేజ్ గ్రౌండ్స్‌లో ఈ వేడుకలు సాయంత్రం 6 గంటల నుంచి జరగనున్నాయి. సినీ గీతాలు, డ్యాన్స్ పెర్ఫార్మెన్స్‌లతో ఉర్రూతలూగించేలా పలు కార్యక్రమాలు దీనిలో ఉంటాయి. ప్రముఖ గాయని సునీత, వర్ణం బ్యాండ్ సంగీత విభావరితో అలరించనున్నారు. వీరితోపాటు వందేమాతరం శ్రీనివాస్, రోహిత్, దీపు, మోహన భోగరాజు, శ్రీలలిత తమ గానంతో ఉర్రూతలూగించనున్నారు. జబర్దస్త్ ఫేమ్ హైపర్ ఆది పంచ్ డైలాగ్‌లతో కడుపుబ్బా నవ్వించనున్నారు. ఢీ ఫేమ్ అభి మాస్టర్, సాకేత్ డాన్స్‌లతో హోరెత్తించనున్నారు. బుల్లితెర ప్రయోక్త, సినీనటుడు ప్రదీప్ యాంకర్‌గా వ్యవహరిస్తారు. ఆద్యంతం వినోదభరితంగా సాగే ఈ కార్యక్రమంలో పాల్గొనాలంటే పాస్‌లు తప్పనిసరి.

నేడు పాస్‌ల పంపిణీ

ఈరోజు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జేఎన్‌టీయూ కాలేజ్ గ్రౌండ్స్ వద్ద పరిమిత సంఖ్యలో పాస్‌లు పంపిణీ చేస్తారు. అంతేకాదు పాస్‌తో పాటు ప్రత్యేక ఆకర్షణగా ఇచ్చే రిస్ట్‌బ్యాండ్‌లను ధరించిన వారికి మాత్రమే ప్రవేశం ఉంటుంది.

శ్రీవారి కల్యాణం.. భక్తజన పరవశం

హిందూపురంలోని బాలాజీనగర్‌లో ఉన్న వెంకటరమణస్వామి ఆలయంలో శుక్రవారం మూలవిరాట్‌కు ప్రత్యేక పుష్పాలంకరణ, పూజలు చేశారు. అనంతరం ముత్యాలపందిరిలో శ్రీదేవి, భూదేవి సమేతుడైన శ్రీవారిని కొలువుదీర్చి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు వెంకటరమణుడి కల్యాణతంతును తిలకించి పులకించిపోయారు.

-న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

గుట్టుగా గుట్కా దందా

■ ఉమ్మడి జిల్లాలో జోరుగా అక్రమ సరఫరా

ఈనాడు, అనంతపురం: కొందరు గుట్కా వ్యాపారులు రెచ్చిపోతున్నారు. ఉమ్మడి అనంత జిల్లాలో సిండికేట్‌గా ఏర్పడి అక్రమ రవాణా సాగిస్తున్నారు. గుట్కా, పాన్‌మసాలాపై ఉన్న నిషేధంపై కోర్టు స్టే విధించడం.. ఇటీవల పన్నుల శాతాన్ని పెంచడం వంటి కారణాలతో అడ్డదారులు వెతుకుతున్నారు. పన్ను చెల్లించకుండానే జిల్లాలోకి సరకును అక్రమంగా తీసుకొస్తున్నారు. పార్శిళ్లు, నిత్యావసర వస్తువుల మధ్యలో ఉంచి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అక్రమ రవాణా సాగిస్తూ ఖజానాకు గండి కొడుతున్నారు.

● ధర్మవరంలో వారం రోజుల కిందట రూ.10 లక్షల విలువైన గుట్కాను తరలిస్తున్న వాహనాన్ని విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. పన్నులు కట్టకుండానే సరకు రవాణా చేస్తున్నట్లు గుర్తించి ఏసీటీవోకు అప్పగించారు.

● అనంత నగరంలో గురువారం గుట్కాను పార్శిల్ రూపంలో తరలిస్తుండగా స్పెషల్ బ్రాంచి పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తుండటంతో డీసీటీవోకు అప్పగించి విచారిస్తున్నారు.

అక్రమార్కులు పాన్‌మసాలా, గుట్కాతో పాటు చిన్న ప్యాకెట్లతో నిషేధిత గుట్కాను సరఫరా చేస్తున్నారు. సాధారణంగా గతంలో పాన్‌మసాలాపై 28 శాతం పన్ను చెల్లించాల్సి ఉండగా ఫిబ్రవరి 1 నుంచి 40 శాతానికి

పెరిగిన పన్ను శాతంతో..

పెంచారు. ఎక్సైజ్ డ్యూటీ, పరిహార సెస్సు అదనంగా చెల్లించాలి. ఇవేమి కట్టకుండానే ఇతర రాష్ట్రాల నుంచి సరకు తీసుకొస్తున్నారు. వినియోగదారులకు మాత్రం అన్ని రకాల పన్నుల భారం వేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. ఇదంతా బహిరంగంగానే జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు.

డాన్ కనుసన్నల్లోనే..

గతంలో ధర్మవరం కేంద్రంగా ఓ వ్యాపారి గుట్కా అక్రమ రవాణా చేసేవారు. గుట్కా డాన్‌గా పేరొందిన ఆయనపై ఇరు జిల్లాల్లో పదుల సంఖ్యలో కేసులు నమోదయ్యాయి. గంజాయి సరఫరా చేసినట్లుగా కేసులున్నాయి. కొంతకాలంగా ఆతను అనంతపురానికి మకాం మార్చినట్లు తెలుస్తోంది. కర్ణాటక, మహారాష్ట్ర నుంచి సరకును తీసుకొచ్చి అనంత నగరంలో దుకాణాలకు సరఫరా చేస్తున్నారు. ధర్మవరం కేంద్రంగా మరో ముగ్గురు దందాలో భాగస్వాములుగా ఉన్నట్లు తెలుస్తోంది. అడ్డుకునేవారు లేకపోవడంతో నకిలీవి సరఫరా చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.

దృష్టి సారించకపోతే దిగబడాల్సిందే..

మీరు చూస్తున్నది ధర్మవరం పట్టణంలో నిత్యం రద్దీగా ఉండే పీఆర్టీ కూడలి. ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన మ్యాన్‌హోళ్లు అధ్వానస్థితికి చేరాయి. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదంలో చిక్కుకుపోవాల్సిన దుస్థితి. కొందరు స్థానికులు రక్షణగా చుట్టూ రాళ్లను ఉంచారు. పురపాలక అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని స్థానికులు, ప్రయాణికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, ధర్మవరం**

పాసుపుస్తకాలపై బొమ్మలేసుకున్న చరిత్ర జగన్‌దే..

■ మంత్రి సత్యకుమార్‌యాదవ్

ముదిగుబ్బ, న్యూస్‌టుడే: సరిహద్దు రాళ్లపై, పాసుపుస్తకాలపై బొమ్మలేసుకున్న చరిత్ర ప్రపంచంలో ఎక్కడా లేదు. హెల్త్‌కార్డులపై కూడా ఆ పని చేయలేదని వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ జగన్‌నుద్దేశించి విమర్శించారు. శుక్రవారం ముదిగుబ్బ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశానికి మంత్రి, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, జనసేన రాష్ట్ర కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గుంజేపల్లి గ్రామంలో సర్వేనంబర్ 907, 908లో ఉన్న 13.59 ఎకరాల ఇళ్ల స్థలాలు నిషేధిత జాబితాలో ఉండటంతో గత పదిహేనేళ్లుగా రిజిస్ట్రేషన్లు, గృహనిర్మాణం, బ్యాంకు రుణాలకు ఆ కుటుంబాలు దూరమయ్యారన్నారు. గ్రామస్థుల సమస్యను ఈ దృష్టికి తీసుకురావడంతో 22-ఎ నిషేధిత జాబితా నుంచి తొలగించి 226 కుటుంబాలకు అధికారికంగా ఎన్‌ఓసీ ధ్రువపత్రాలు పంపిణీ చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రెవెన్యూ సంస్కరణలను ఒక యజ్ఞంలాగా చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందిరెడ్డి శ్రీనివాసులు, ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, తెదేపా కన్వీనర్ ప్రభాకర్, రమేశ్‌బాబు, మనోహర్, సోమల ప్రకాశ్‌నాయుడు, మాలపాటి రామకృష్ణ, ఆర్డీవో మహేశ్, వివిధ శాఖాధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందిస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

తిరుమల పవిత్రతను దెబ్బతీశారు

వైకాపా నాయకులు అవినీతి చేసే క్రమంలో తిరుమల పవిత్రతను దెబ్బతీశారని రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ ఆరోపించారు. ఒక లీటరు పాలు కొనకుండా 68 లక్షల లీటర్ల నెయ్యిని తయారు చేశారు. అందులో 59 లక్షల కిలోల నెయ్యిని పవిత్రమైన తిరుమలకు సరఫరా చేసి ప్రతిష్ఠను దెబ్బతీశారు. 2020లో టెండరు నిబంధనలను మార్చారు. 2022 సంవత్సరంలో అప్పటి ఈవోగా ఉన్న ధర్మారెడ్డి నెయ్యి నాణ్యతను పరిశీలించాలని సీఎఫ్‌టీఆర్‌ఐ సంస్థకు పంపించారు. నెయ్యి కల్తీ జరిగినట్లు తేల్చినా మూడేళ్లు దాన్ని తొక్కిపెట్టారు. బయట దేశాల నుంచి తెచ్చిన కెమికల్స్, పామాయిల్ కలిపారు. దేశవ్యాప్తంగా కోట్ల మంది స్వామివారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. ఇప్పుడు తప్పు చేసి నాలుగు ఎదురు దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. అవినీతి కోసం చేశారా.. లేక వాళ్ల డీఎన్‌ఏలోనే హిందూ మత విశ్వాసాలను దెబ్బతీయాలనే ఆలోచన ఉందో తెలీదని జగన్‌ను ఉద్దేశించి మంత్రి మాట్లాడారు.

లెక్క తేల్చారు..

■ 27,589 మంది లబ్ధిదారులకు రూ.31.99 కోట్ల బకాయిలు

■ సొంతింటి కల సాకారానికి అడుగులు

పుట్టపర్తి, ధర్మవరం పట్టణం, కదిరి, న్యూస్‌టుడే: పేదల సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అప్పటి తెదేపా ప్రభుత్వం ఎన్టీఆర్ గ్రామీణ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసింది. చాలా మంది నిర్మాణాలు కూడా చేపట్టారు. ఆతర్వాత అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం ఈ పథకాన్ని ఉద్దేశపూర్వకంగా నిలిపివేసింది. ఏడేళ్లుగా లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా బిల్లులు మాత్రం మంజూరు చేయలేదు. కొందరు లబ్ధిదారులు అప్పులు చేసి ఇళ్లు నిర్మించుకోగా, మరికొందరు ఎక్కడికక్కడే నిలిపివేశారు. అప్పట్లోనే ఇంటి నిర్మాణానికి రూ.2.50 లక్షలు చొప్పున నిధులు ఇవ్వడంతో సొంత స్థలం ఉన్న వారు ముందుకు వచ్చి నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. తర్వాత ప్రభుత్వం మారిపోయి బిల్లులు రాక మొండిగోడలతోనే వదిలేశారు. చాల మంది అద్దె ఇళ్లలో జీవనం సాగిస్తున్నారు. కూటమి ప్రభుత్వం త్వరితగతిన బిల్లులు మంజూరు చేయాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

★ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ బిల్లుల లెక్క తేల్చింది. 2016-19 వరకు శ్రీసత్యసాయి జిల్లాలో ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద 27,589 లబ్ధిదారులకు రూ.31.99 కోట్లు బకాయిలు ఉన్నట్లు గుర్తించారు. అత్యధికంగా పుట్టపర్తి నియోజకవర్గంలో 5,461 మంది లబ్ధిదారులకు రూ.5.38 కోట్లు, అత్యల్పంగా మడకశిర నియోజకవర్గంలో 3,572 మందికి రూ.3.22 కోట్లు బకాయిలు ఉన్నాయి.

ప్రభుత్వానికి నివేదించాం

- వెంకటనారాయణ, హౌసింగ్ పీడీ

జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్ గృహ పథకం కింద ఇళ్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లు బకాయిల జాబితాను ప్రభుత్వానికి నివేదించాం. నిధులు విడుదలైన వెంటనే జమ చేస్తాం.

2016-19 మధ్య ఇళ్ల లబ్ధిదారులకు బకాయిలు (రూ.కోట్లలో)

నియోజకవర్గం	గృహాలు	బకాయిలు
ధర్మవరం	3,126	4.88
హిందూపురం	3,900	4.87
కదిరి	4,137	5.53
మడకశిర	3,572	3.22
పెనుకొండ	4,786	4.39
పుట్టపర్తి	5,461	5.38
రాప్తాడు	2,607	3.72

బాలికల ఉన్నత చదువుకు చేయూత

కొత్తచెరువు: స్థానిక విజయనగర కాలనీలో తల్లిదండ్రుల మృతితో అనాథలుగా మారిన ఇద్దరు కుమార్తెలు రేణుక, యశోదల ఉన్నత చదువులకు దాతలు ముందుకు వచ్చినట్లు పీఆర్‌డీఎస్ సంస్థ కార్యదర్శి ప్రభాకరరెడ్డి తెలిపారు. 'నాడు తల్లి... నేడు తండ్రి' మృతి శీర్షికన గత నెల 7న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన దాతలు అంజెలిక, కమల, వేణుగోపాల్, అనిల్ కుమార్‌రెడ్డి, సౌమిత్రి, ఈశ్వరరెడ్డిలు రూ.67500 ఆర్థిక సాయం అందించారని ఆయన తెలిపారు. భవిష్యత్తులో వారి చదువులకు అండగా ఉంటామని ప్రభాకరరెడ్డి అన్నారు.

ఎక్కడి నుంచైనా పంటకు నీటి తడులు

■ సూక్ష్మ సేద్యంలో ఆటోమేషన్‌కు శ్రీకారం

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: రైతులు పంటలకు నీరందించాలంటే పొలం వద్దే ఉండాల్సి వస్తోంది. ఎంతో ప్రయాస పడుతున్నారు. ఈనేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ద్వారా చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం రాయితీతో, ఇతర రైతులకు 45 శాతంతో ఏపీఎంఐపీ ద్వారా ఆటోమేషన్‌కు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది.

ఆటోమేషన్ పరికరాలు

ఏమిటీ సాంకేతికత ఈ వ్యవస్థ ఒక ఆధునిక సాంకేతిక పరిష్కారం. రైతు స్మార్ట్ మొబైల్ యాప్ ద్వారా పొలాన్ని ఎక్కడి నుంచైనా నియంత్రించేందుకు అవకాశం ఉంటుంది.

పనిచేసే విధానం స్మార్ట్ కంట్రోల్, సెన్సర్లు, వాల్వు కంట్రోల్ యూనిట్లు, మొబైల్ యాప్.. ఇలా అన్ని కలిసి ఆటోమేటెడ్ వ్యవస్థగా పనిచేస్తాయి. రైతు తన మొబైల్ యాప్‌లో మోటారు ఆన్, ఆఫ్ చేయవచ్చు. ఏ వాల్వు ఎప్పుడు తెరవాలి అనేది షెడ్యూల్ చేయవచ్చు. ఎంతసేపు నీరు ఇవ్వాలో అనేది ఏర్పాటు చేసుకోవచ్చు. రోజువారి నీటి వినియోగం నివేదికను చూసుకోవచ్చు.

40 నుంచి 60 శాతం ఆదా

సంప్రదాయ సాగునీటి పద్ధతుల్లో నీటి వృథా అధికంగా ఉంటుంది. ఆటోమేషన్ ద్వారా మొక్కకు అవసరమైన నీరే అందుతుంది. మరోవైపు 60 శాతం వరకు వృథా తగ్గుతుంది.

ప్రయోజనం ఎలాగంటే.. నీటి ఆదా, ఖర్చు తగ్గింపు, దిగుబడి పెరుగుదల, కూలీల మీద ఆధారపడాల్సిన అవసరం ఉండదు. ఇంట్లో నుంచే నియంత్రణ, సులభమైన యాప్‌ను సిద్ధం చేశారు. సాంకేతికత ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ముఖ్య ఉద్దేశం.

దరఖాస్తు చేసుకునే విధానం

డ్రిప్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లుగానే ఆటోమేషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు ఏపీఎంఐపీ, ఎంఐఏవోలను సంప్రదించవచ్చని అధికారులు చెబుతున్నారు.

వ్యక్తిగత క్రమశిక్షణతోనే ఉత్తమ సమాజం

కదిరి పట్టణం : వ్యక్తిగత క్రమశిక్షణతోనే ఉత్తమ సమాజం సాధ్యమవుతుందని ఎస్పీ సతీష్‌కుమార్, కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ అన్నారు. శుక్రవారం కదిరిలో మీభద్రత -మాబాధ్యత కార్యక్రమంలో భాగంగా మహిళల భద్రతపై అవగాహన కల్పించి ప్రదర్శన నిర్వహించారు. బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, మహిళలకు ఉండే రక్షణ చట్టాలను వివరించారు. వివిధ రంగాలలో సేవలందించిన మహిళలను ఎస్పీ, ఎమ్మెల్యే సత్కరించారు. అనంతరం కళాశాల విద్యార్థులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ వీవీఎస్‌శర్మ, డీఎస్పీలు శివనారాయణస్వామి, ఇందిర, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ స్మిత, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ భానూజ, సీఐలు నారాయణరెడ్డి, నిరంజన్‌రెడ్డి, నాగేంద్ర పాల్గొన్నారు.

మహిళను సత్కరిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

రెవెన్యూ డీటీల పోస్టింగ్‌పై మతలబు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లా రెవెన్యూ శాఖలో పని చేస్తున్న సీనియర్ సహాయకులు/ఎంఆర్‌ఐలకు ఉప తహసీల్దార్లగా పదోన్నతుల బాగోతంలో వివాదం రాజుకుంది. ఉమ్మడి అనంత జిల్లా స్థాయిలో రెండు వారాల క్రితం జరిగిన పదోన్నతుల్లో ఏ సమస్య తలెత్తలేదు. కానీ పోస్టింగ్‌ల వ్యవహారంలోనే చేతివాటం ప్రదర్శించారన్న ఆరోపణలు తెరపైకి వచ్చాయి. సీనియార్టీ జాబితాలో పైన ఉన్న వారికేమో శ్రీసత్యసాయి జిల్లాకు, కిందన ఉన్న వారికి అనంత జిల్లాకు పోస్టింగ్ ఇచ్చిన తీరుపై అసలు సమస్య మొదలైంది. పోస్టింగ్‌లో ప్రభుత్వ మార్గదర్శకాలను పరిగణనలోకి తీసుకోనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే. అన్యాయం జరిగిందంటూ కొందరు న్యాయస్థానం మెట్లు ఎక్కడంతో అసలు తతంగం ఆరంభమైంది. ఇదే తంతుపై కొందరు బాధిత ఉద్యోగులు కలెక్టర్ ఆనంద్‌ను కలిసి తమ గోడును చెప్పుకున్నట్లు సమాచారం.

16 మందికి..

డీటీ పోస్టులు ఖాళీలు ఉన్నాయా లేదా అన్న దానిపై ఇప్పటికే చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో 16 మంది సీనియర్ సహాయకులు/ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్(ఎంఆర్‌ఐ)లకు డీటీలుగా పదోన్నతి కల్పించారు. గత నెల 9న అప్పటి ఇన్‌ఛార్జి కలెక్టర్/జేసీ శివనారాయణ శర్మ పదోన్నతులు కల్పించారు. ఆ రోజు ఇచ్చిన ఉత్తర్వు ప్రకారం పదోన్నతి పొందిన వారిలో శ్రీసత్యసాయి జిల్లాలో ఒకరు, అనంత జిల్లాలో 15 మంది ఉన్నారు. కేటాయింపును చూస్తే.. శ్రీసత్యసాయి జిల్లాకు నలుగురు, అనంత జిల్లాకు 12 మందిని కేటాయించారు.

వైకాపా కీలకనేత సిఫార్సు..

తొలి ఉత్తర్వును రివైజ్డ్‌గా గత నెల 13న మరొక ఉత్తర్వుతో అనంతకు పోస్టింగ్ ఇచ్చిన ముగ్గురికి శ్రీసత్యసాయి జిల్లాకు కేటాయించారు. వీరు ముగ్గురూ సీనియార్టీ జాబితాలో పైన ఉన్నవారే. ఇందులో ఒక ఉద్యోగి అన్యాయం చేశారంటూ కోర్టుకు వెళ్లి యథాస్థితి(స్టేటస్కో) తెచ్చుకున్నారు. పోస్టింగ్ వ్యవహారంలో సిఫార్సులకే ప్రాధాన్యం ఇచ్చారన్న విమర్శ లేకపోలేదు. రాష్ట్ర స్థాయిలో వైకాపాకు చెందిన ఓ కీలక నేత సిఫార్సు సైతం పని చేసింది. సీసీఎల్‌ఏ కార్యాలయంలో పని చేసే ఓ కింద స్థాయి అధికారి మాట కూడా చెల్లినట్లు సమాచారం. అప్పటి జేసీ పేరుతో ఓ వ్యక్తి బ్లాక్‌మెయిల్ చేసి దగ్గర పోస్టింగ్ ఇప్పించుకున్నారన్న ఆరోపణ ఉంది. ఇలా సిఫార్సు ఉన్న కొందరికి సముచిత స్థానాలు లభించాయన్న చర్చ జోరుగా సాగుతోంది.

ఏమి జరిగిందో తెలుసుకుంటా..

- ఆనంద్, కలెక్టర్, అనంతపురం

డీటీలుగా పదోన్నతి కల్పించిన సమయంలో తాను శిక్షణలో ఉన్నా. ఏమి జరిగిందో తెలుసుకుంటా. ఏదైనా ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగానే చేస్తాం. పోస్టింగ్ ప్రక్రియను పరిశీలిస్తాం.



(c) eenadu

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/ షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| © 7382114647.

REAL ESTATE

HOUSE FOR SALE

G+2 Independent residential cum commercial House. Ward 100- 3rd Block, 3rd Stage. Basaveswara Nagar, 18''x54'' Size. Ph: 9246547670, 9885142641

TO LET

ఇల్లు అద్దెకు ఇవ్వబడును. అనంతపురం టౌన్‌లోని 3వ రోడ్డు D.No. 3/219, 10వ క్రాస్ డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఖాళీ ఉన్నది. కావలసినవారు. సంప్రదించండి. © 8520845922.

JOBS

అనంతపురం పట్టణంలో ప్రముఖ కంపెనీ నందు టెలికాలర్స్‌గా పనిచేయుటకు యువతులు కావలెను. జీతం: 9000 - 11000 + Incentive సెల్: 9052160413.

ATP ప్రముఖ హోటల్ నందు పనిచేయుటకు 4 సం|| అనుభవంకల దోశమాస్టర్ కావలెను. జీతం 30K అనుభవం కల స్టాల్ బాయ్స్ కావలెను. © 9441143515

మా MTE Foundationలో పనిచేయుటకు టెలికాలర్స్ కావలెను. అర్హత: డిగ్రీ/ B.Tech., © 6303511233/ 6281841572.

ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు ఎక్స్‌పీరియన్స్ నర్సు, అర్జెంటుగా కావలెను. సంప్ర: 7989290348.

అనంతపురం G-Studio నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ పురుషులు, స్త్రీలు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాముఖ్యత కలదు. సంప్ర: © 9151590505

పారుల్ యునివర్సిటీ, ATP నందు పనిచేయుటకు 1 సం|| అనుభవం కల ఫిమేల్ టెలికాలర్లు కావలెను. అర్హత: డిగ్రీ. సెల్: 8074171792.

ప్రముఖ Bank అనుబంధ సంస్థలో Part Timeగా పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు మరియు స్త్రీలు కావలెను. 9వ తేదీ City Function Hall శ్రీనగర్ పార్కు దగ్గర, రామనగర్, ATP నందు ఉదయం 10గం|| Seminar నిర్వహించనున్నారు. Free Registration కొరకు సంప్ర: Lunch Follows. 9441355500

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com © 9669841000

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

5 లైన్ల ప్రకటన రూ. 395/- మాత్రమే

తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...

వివరాలకు : 8008709784

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

ప్రభుత్వం కరుణించినా..
అధికారులు మెలిక పెట్టారు!
పండ్ల తోటల రైతులకు అందని ప్రోత్సాహం

గుత్తి, ఉరవకొండ, తాడిపత్రి, పామిడి, న్యూస్‌టుడే : ఉద్యాన రైతులకు ప్రభుత్వం విడుదల చేసిన సొమ్మును వెలుగు అధికారులు ఇవ్వడానికి పేచీ పెడుతున్నారు. పండ్ల మొక్కలు బతికి ఉంటేనే ఇస్తామని అధికారులు మెలికపెడుతున్నారు. జిల్లాలోని పలు మండలాల్లోని వెలుగు అధికారులు వెండర్ల ఖాతాల ద్వారా రైతులకు సొమ్ము చెల్లిస్తుండగా మరి కొందరు పండ్ల తోటలు సాగులో ఉంటేనే ఇస్తామని రైతులతో అంటున్నారు.

గత తెదేపా ప్రభుత్వంలో..

2014-18 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం ఉపాధిపథకం కింద వెలుగు అధికారుల ఆధ్వర్యంలో పండ్ల మొక్కలను రైతులతో నాటించారు. అప్పట్లో రైతులు నంద్యాల జిల్లా పాణ్యం, రాజమండ్రి, కడియం నర్సరీల నుంచి చీనీ, జామ, మామిడి తదితర మొక్కలు కొనుగోలు చేసి తమ పొలాల్లో నాటుకున్నారు. ప్రభుత్వం మారిపోవడంతో రైతులకు బిల్లులు ఇవ్వలేదు.

గుత్తి మండలంలో సాగులో ఉన్న చీనీతోట

● ఈక్రమంలో కూటమి ప్రభుత్వం జిల్లాలోని 31 మండలాల్లోని 2,508 మంది రైతులకు రూ. 1.66 కోట్లు విడుదల చేసింది. రెండు నెలల కిందటే ప్రభుత్వం నిధులు ఇవ్వగా ఇప్పటికీ చాలా మందికి ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఎలాంటి నిబంధనలు పెట్టలేదు. అధికారులు సొంత నిర్ణయాలు తీసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

కొందరికే చెల్లింపులు

● ఉరవకొండలో 31 మంది, వజ్రకరూరులో 112 మంది రైతులకు నిధులు రాగా అక్కడ ఓ వెండర్ పేరుమీద ఇచ్చారు. ఇప్పటి వరకు 70 శాతం సొమ్ము పంపిణీ చేశారు. పామిడి, పెద్దవడుగూరు, తాడిపత్రిలోనూ రైతులకు చెల్లింపులు జరిగాయి.

● గుత్తి మండలంలోని 196 మంది రైతులు పండ్ల తోటలను సాగు చేశారు. పలు గ్రామాల్లో మొక్కలు ఎండిపోయాయి. వాటికి డబ్బులు రావని చెబుతున్నారు. దీంతో అధికారుల తీరుపై రైతులు మండిపడుతున్నారు.

మొక్కలుంటేనే సొమ్ము ఇస్తున్నాం

గత తెదేపా ప్రభుత్వ హయాంలో పండ్ల మొక్కలను నాటుకున్న రైతులకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం బిల్లుల చెల్లింపునకు నిధులు ఇచ్చింది. మొక్కలు ఉంటేనే సొమ్ము ఇస్తున్నాం. తోటల్లో మొక్కలులేకపోతే ఇవ్వడం లేదు.

-అరుణకుమారి, ఏపీఎం, గుత్తి

పెళ్లి సంబంధాల కోసం చూస్తున్నారా...

భావసార క్షత్రియ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు భావసార క్షత్రియ అవివాహిత వధూవరులకు

ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లి పందిరి', భావసార క్షత్రియ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం ఫిబ్రవరి 07న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 08న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 91543 66099, 91547 72006 ఫోన్ నంబర్లకు సంప్రదించవచ్చు.

వధూవరుల ఫొటోలను పైన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్ యాప్ ద్వారా చేసుకోవచ్చు.

జడ్పీలోకి విలీనం చేస్తే పథకం నిర్వీర్యం
శ్రీసత్యసాయి తాగునీటి సరఫరాపై మంత్రి సత్యకుమార్ యాదవ్

ఈనాడు, పుట్టపర్తి: శ్రీసత్యసాయి తాగునీటి సరఫరా నిర్వహణ బాధ్యతలను జిల్లా పరిషత్తుకు అప్పగిస్తే పథకం నిర్వీర్యమైనట్లేనని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి వాటర్ సప్లయ్ ప్రాజెక్టు బోర్డు నుంచి కాకుండా జిల్లా పరిషత్తు నిధులతో నిర్వహించి, ఆర్‌డబ్ల్యూఎస్ విభాగంలోని సీడబ్ల్యూఎస్‌లో విలీనం చేయాలని ఆశాఖ ఉన్నతాధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు కార్మికులు ఆరోపించారు. ఈ అంశంపై జడ్పీలోకి విలీనం చేస్తారా.. నిర్వహిస్తారా? శీర్షికన ఈనెల 3న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో శుక్రవారం ముదిగుబ్బలో జరిగిన ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమానికి హాజరైన మంత్రిని తాగునీటి పథకం కార్మికులు కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పథకాన్ని జడ్పీలో విలీనం చేస్తే మూడురకాల నష్టం జరుగుతుందన్నారు. స్వామి ఏ ఉద్దేశంతో ప్రారంభించారో అది నిరుగారిపోతుంది. ఇప్పటిలా సమర్థంగా నడుస్తుందన్న నమ్మకం లేదు. జీతాలు పడినా.. పడకపోయినా ఇన్నేళ్లుగా దీన్నే నమ్ముకొని పనిచేస్తున్న వందలాదిమంది కార్మికులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. శ్రీసత్యసాయి తాగునీటి పథకం గురించి సీఎంకు బాగా తెలుసని, నిర్వహణ బాధ్యతలను బాబా నాడు ఆయనకే అప్పగించారని గుర్తు చేశారు. దీన్ని బోర్డు పరిధిలోనే కొనసాగించాలని సీఎం చంద్రబాబుకు లేఖ రాశాను. త్వరలో ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను కూడా కలుస్తానని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల్లోనూ మాట్లాడుతానని మంత్రి హామీ ఇచ్చారు.

మానసికోల్లాసానికి క్రీడలు దోహదం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నిత్యం విధుల్లో బిజీగా ఉండే పోలీస్ సిబ్బందికి స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫిజికల్ ఫిట్‌నెస్‌తో పాటు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్పీ జగదీష్ అభిప్రాయపడ్డారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ -2025ను స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం ఆయన ప్రారంభించారు. జిల్లాలోని ఏఆర్, స్పెషల్ పార్టీ విభాగాలతో కలిపి ఏడు క్రీడా బృందాలు పాల్గొన్నాయి. ముందుగా క్రీడల ప్రారంభానికి సంకేతంగా కాగడా(జ్యోతి) వెలిగించారు. పతాకాలను ఆవిష్కరించారు. శుభసూచికగా తెల్లకపోతాలు, బెలూన్లను ఎగురవేశారు. టీమ్‌లను పరిచయం చేసుకొని వారి నుంచి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం 800 మీటర్ల పరుగు, వాలీబాల్ క్రీడలను ఎస్పీ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఏఎస్పీ రోహిత్‌కుమార్ చౌదరి, ట్రైనీ ఐపీఎస్ అశ్విని మణిదీప్, ఏఆర్ అదనపు ఎస్పీ ఇలియాస్ బాషా, డీఎస్పీలు శ్రీనివాసరావు, నీలకంఠేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి పోటీలు ప్రారంభిస్తున్న ఎస్పీ జగదీశ్

సేవాలాల్ ఉత్సవాలకు పకడ్బందీ ఏర్పాట్లు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: శ్రీ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల నిర్వహణకు అన్ని రకాల ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని అన్ని శాఖల జిల్లా అధికారులను జేసీ విష్ణు చరణ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో శ్రీ సేవాలాల్ మహరాజ్ ట్రస్టు సభ్యులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈనెల 13 నుంచి మూడు రోజులపాటు గుత్తి మండలం సేవాగఢ్‌లో జరిగే సేవాలాల్ మహరాజ్ ఉత్సవాలకు అత్యంత పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జేసీ సూచించారు. ఆర్టీసీ తగినన్ని బస్సులను తిప్పాలన్నారు. 104, 108 అంబులెన్స్, వైద్య శిబిరాలను నిర్వహించాలని చెప్పారు. గుంతకల్లు ఆర్డీఓ శ్రీనివాసులు, డీఎస్పీ శ్రీనివాస్, డీటీడబ్ల్యూఓ శ్రీనివాసరావు, డీఎల్‌డీఓ విజయలక్ష్మి, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసులు, ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో జిల్లాకు రెండు స్వర్ణాలు

అనంతపురం క్రీడలు, న్యూస్‌టుడే: చిత్తూరులో శుక్రవారం ముగిసిన రాష్ట్ర స్థాయి అండర్-20 కుస్తీ పోటీల్లో జిల్లాకు చెందిన ఇద్దరు క్రీడాకారులు స్వర్ణ పతకాలు సాధించారు. 86 కిలోల విభాగంలో బి. శాంతు, 57 కిలోల విభాగంలో అమర్‌కుమార్ నిషాద్ రాణించి స్వర్ణాలు సొంతం చేసుకొని జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. క్రీడాకారులను డీఎస్‌డీఓ ఎస్ఎం మంజుల, కుస్తీ శిక్షకుడు రాఘవేంద్ర తదితరులు అభినందించారు.

పతకాలతో అమర్‌కుమార్, శాంతు

కోటంకలో అంతర్జాతీయ పరిశోధనా బృందం

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని కోటంక గ్రామంలో వర్షాధార ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులు, రసాయన వ్యవసాయం చేస్తున్న పొలాలను ఏపీసీఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయం ఆధ్వర్యంలో శుక్రవారం అంతర్జాతీయ పరిశోధనా బృందం సభ్యులు పర్యటించి తోటలను పరిశీలించారు. సహజ వ్యవసాయ విధానాలను అధ్యాయనం చేయడానికి వచ్చిన పరిశోధన బృందం రైతులతో వారు సాగుచేస్తున్న ప్రకృతి వ్యవసాయం, రసాయన వ్యవసాయం గురించి రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఫ్రాన్స్ సీనియర్ ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ బ్రూనో డోరిన్, పీహెచ్‌డీ పరిశోధకురాలు డాక్టర్ క్లేర్ లేపాల్ట్, బృందం సభ్యులు లక్ష్మానాయక్, సీనియర్ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ నవీన్, రైతులు పాల్గొన్నారు.

తోటలను పరిశీలిస్తున్న ఫ్రాన్స్ శాస్త్రవేత్తలు

సంజీవపురంలో చిరుత కలకలం

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : మండల పరిధిలోని సంజీవపురం గ్రామ పంటపొలాల్లో శుక్రవారం మళ్లీ చిరుత రైతుల కంటపడటంతో భయంతో వణికిపోయారు. మూడు రోజుల కిందట సంజీవపురంలో ఒకరు, బొందలవాడలో ముగ్గురిపై చిరుతలు దాడిచేసి గాయపరిచిన విషయం తెలిసిందే. తాజాగా శుక్రవారం మొక్కజొన్న తోటలో పనిచేస్తున్న రైతులకు చిరుత తారసపడటంతో రైతులు గుంపుగా ఉండటంతో అది బెదిరి పారిపోయింది. రైతులు గ్రామస్థులకు సమాచారమివ్వడంతో అందరూ కర్రలు తీసుకుని చిరుత కోసం పంట పొలాల్లో గాలించారు. పొలాల్లో చిరుతలు సంచరిస్తున్నా అటవీశాఖ అధికారులు వాటిని పట్టుకోవడానికి ఎలాంటి చర్యలు తీసుకోలేదని గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చిరుతలను బంధించడానికి బోనులు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

సంజీవపురం పొలాల్లో కర్రలతో తిరుగుతున్న గ్రామస్థులు

వాట్సప్‌లో ఆర్డర్లు తీసుకొని ద్విచక్రవాహనాల చోరీ
ఇద్దరు నిందితులు అరెస్ట్

ధర్మవరం, న్యూస్‌టుడే: జల్సాలకు అలవాటు పడిన ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనాల చోరీలకు పాల్పడ్డారు. వీరిలో ఇద్దరిని ధర్మవరం టూటౌన్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ రెడ్డప్ప విలేకరుల సమావేశంలో పూర్తి వివరాలు వెల్లడించారు. ధర్మవరం పట్టణంలోని ఇందిరానగర్‌కు చెందిన సాకే మల్లికార్జున అలియాస్ చౌటోడు, ముదిగుబ్బకు చెందిన మద్దినేని నాగరాజును స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు వద్ద పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 12 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రధాన నిందితుడు అనంత్‌బాబు పరారీలో ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. అనంత్‌బాబు వాట్సప్ ద్వారా ఎవరికి ఏ ద్విచక్ర వాహనాలు కావాలో ఆర్డర్లు తీసుకునేవాడు. అలాంటి వాహనాలను మల్లికార్జున, నాగరాజుతో చోరీ చేయించి విక్రయించేవాడు. మల్లికార్జున ఆటోడ్రైవర్ కాగా నాగరాజు విద్యుత్తు సబ్‌స్టేషన్‌లో ఆపరేటర్‌గా పనిచేసేవాడు. ఈ ముగ్గురూ ధర్మవరం, హిందూపురం, తాడిమర్రి ప్రాంతాల్లో ద్విచక్రవాహనాలను చోరీ చేసి విక్రయించేవారు. ఇద్దరిని పోలీసులు కోర్టులో హాజరుపరిచి రిమాండుకు తరలించారు.

వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ హేమంత్‌కుమార్, సీఐ రెడ్డప్ప

వ్యాపారం పేరుతో రూ.28.7 లక్షలు మోసం
వైకాపా నాయకురాలిపై కేసు నమోదు

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : మేడా రామలక్ష్మి వ్యాపారం పేరుతో రూ. 28.7 లక్షలు తీసుకుని తనను మోసగించారని బాధితుడు ఆనంద్‌గుప్తా బుక్కరాయసముద్రం పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు బుక్కరాయసముద్రం ముసలమ్మకట్ట దగ్గర రఘురామట్రేడర్ పేరుతో చక్కెర, బియ్యం, జొన్నలు వ్యాపారం చేస్తున్నానని తెలిపారు. మేడా రామలక్ష్మి చక్కెర సరఫరా చేస్తానని, తనతో బ్యాంకు లావాదేవీల రూపంలో రూ. 28.7 లక్షలు తీసుకున్నారన్నారు. 18 నెలలుగా సరకు, ఇచ్చిన డబ్బులు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. డబ్బులు ఇవ్వాలని కోరితే చంపుతామని బెదిరింపులకు గురిచేస్తున్నారన్నారు. వైకాపాకు చెందిన సీడబ్ల్యూసీ ఛైర్‌పర్సన్ హోదాలో ఉన్న రామలక్ష్మి, భర్త అరవింద్ ఇలా మోసాలకు పాల్పడటం దారుణమన్నారు. పోలీసులు చర్యలు తీసుకుని, డబ్బులు వచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. సీఐ పుల్లయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యోగివేమన తత్వం సమాజానికి దిక్సూచి

గాండ్లపెంట, న్యూస్‌టుడే : యోగివేమన తత్వం సమాజానికి దిక్సూచి లాంటిదని అఖిల భారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు, అమరావతి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ డాక్టర్ జాస్తి వీరాంజనేయులు అన్నారు. శుక్రవారం కటారుపల్లిలోని యోగివేమన సమాధిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. తిమ్మమాంబ బంధు గణ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు లేపాక్ష గంగరాజు, హరినాథ్‌బాబు, మేకలచెరువు సిద్దయ్య, బోయ కొండ గంగమ్మ దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి ఎద్దుల రామలింగ మోహన్ పాల్గొన్నారు.

'ప్రాజెక్టులపై మాట్లాడే హక్కు వైకాపాకు లేదు'

రామగిరి, న్యూస్‌టుడే: రాయలసీమ ప్రాజెక్టుల గురించి మాట్లాడే నైతిక హక్కు వైకాపా నాయకులకు లేదని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మండలంలోని కుంటిమద్ది చెరువును శుక్రవారం పరిశీలించి, గ్రామస్థులతో కలసి గంగపూజ చేశారు. అనంతరం ఆయకట్టులో సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 19 నెలల్లోనే సీమ ప్రాజెక్టులకు రూ.8 వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు. ఉనికి కోసమే వైకాపా ప్రాజెక్టులపై అసత్య ఆరోపణలు చేస్తోందని ఆమె మండిపడ్డారు. మారుతీప్రసాద్, జయచంద్రనాయుడు పాల్గొన్నారు.

కుంటిమద్ది చెరువులో హంద్రీనీవా జలాలను చూపుతున్న ఎమ్మెల్యే సునీత

Nandi Automotives
(Authorised Dealer for Ashok Leyland Light-Vehicle)
ASHOK LEYLAND Koi Manzil Door Nahin

Wanted

Management
General Manager - 1
HR Manager - 1

Sales
Team Leader - 4
Sales Executive -19
Finance Coordinator - 1
Insurance & RTO Coordinator - 1

Service
Service Manager - 2
Senior Technician - 15
Helper - 15
Service CRE- 3
Service Advisor - 1
Electrician- 2

★ Preferable small & Light commercial vehicle experience
★ Freshers also can apply

Location at: Kurnool, Adoni, Nandyal Ananthapur, Hindupur, Kalyandurg

Candidates with relevant experience may Walk-In for Interview on 08-02-2026 between 9.30 AM to 5 PM.
Along with Bio-data and Certificates.
Drop your Resume to: nandiautomotives3699@gmail.com

Interview
Address: Behind Sri Divya Restaurant (Kunda Biryani) Hyderabad - Bangalore Highway, Kurnool.
Cell: 99486 36339, 89195 06614, 80195 25535

పదోతరగతి పరీక్ష ఫీజు 12లోపు చెల్లించాలి

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని అన్ని యాజమాన్యాల గుర్తింపు పొందిన ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు 2026 సంవత్సరానికి పదో తరగతి పబ్లిక్ పరీక్ష ఫీజు అపరాధ రుసుంతో 7వ తేదీ నుంచి 12వ తేదీలోపు చెల్లించాలని డీఈవో క్రిష్ణప్ప, ఏడీ లాజర్ ఒక ప్రకటనలో తెలిపారు. రెగ్యులర్, పరీక్ష తప్పిన విద్యార్థులు ప్రభుత్వ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసి రూ. 1,000 అపరాధ రుసుం చెల్లించాలని కోరారు. పరీక్ష ఫీజు చెల్లింపు గడువు పొడిగించినట్లు వారు తెలిపారు.

ప్రయోగ పరీక్షలకు 2,569 మంది విద్యార్థుల హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: జిల్లాలోని 30 కళాశాలల్లో గురువారం నిర్వహించిన ఇంటర్ జనరల్, ఒకేషనల్ మూడో విడత ప్రయోగ పరీక్షలకు 2,569 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో చెన్నకేశవప్రసాద్ తెలిపారు. ఉదయం జరిగిన పరీక్షలకు 1,485 మందికిగాను 1,437 మంది హాజరవగా 48 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం పరీక్షకు 1167 మందికి 1132 మంది హాజరవగా 35 మంది గైర్హాజరయ్యారని తెలిపారు.

అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపిక

బుక్కపట్నం, న్యూస్‌టుడే: అంతర్జాతీయ స్థాయి కరాటే పోటీలకు మహాత్మా జ్యోతిరావు పులె పాఠశాల విద్యార్థినిలు ఎంపిక కావటం గర్వకారణమని ప్రిన్సిపల్ రమాదేవి తెలిపారు. పాఠశాలలో ఎనిమిదో తరగతికి చదువుతున్న కె.పల్లవి, ఇందు, తనుశ్రీ, సుజిత, ఏడో తరగతి వామిషా అంతర్జాతీయ కరాటే పోటీలకు ఎంపికయ్యారన్నారు. 8న హైదరాబాద్‌లోని సరోజర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో పాల్గొననున్నట్లు కరాటే మాస్టర్ జ్యోతి తెలిపారు. వీరిని గ్రాండ్‌మాస్టర్ రామచంద్ర, తదితరులు అభినందించారు.

విద్యార్థినులను అభినందిస్తున్న ప్రిన్సిపల్ రమాదేవి

బిందు సేద్యంతోనే నీటి పొదుపు

ధర్మవరం పట్టణం, చెన్నేకొత్తపల్లి, న్యూస్‌టుడే: బిందు సేద్యం తదితర సాంకేతిక పరిజ్ఞానంతో పంటలను సాగుచేస్తే నీటిని పొదుపుగా వాడుకోవచ్చని ఏపీఎంఐపీ రాష్ట్ర ఓఎస్‌డీ(టెక్నికల్) రవికుమార్ తెలిపారు. శుక్రవారం ధర్మవరం మండలంలోని పోతులనాగేపల్లి, నిమ్మలకుంట, రేగాటిపల్లి, చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కలలో బిందుసేద్యం పరికరాలతో సాగులో ఉన్న పంటలను ఆయన పరిశీలించారు. కొత్త సాంకేతికతపై రైతులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంఐపీ జిల్లా పీడీ సుదర్శన్, ఎంఐఏవో శివశంకర్ పాల్గొన్నారు.

రహదారి ప్రమాదంలో మహిళ దుర్మరణం

పెనుకొండ, న్యూస్‌టుడే: పొరకలు కట్టుకోవడానికి గడ్డి కోసుకోస్తున్న ఓ మహిళను గుర్తుతెలియని కారు ఢీకొన్న ఘటన శుక్రవారం పెనుకొండ మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాలిలా.. మండలంలోని అమ్మవారిపల్లి గ్రామానికి చెందిన రామాంజినమ్మ కొంతకాలంగా కియా ఇండస్ట్రియల్ ఏరియా పోలీస్‌స్టేషన్‌లో స్వీపర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. 15ఏళ్ల క్రితం భర్త నారాయణ స్వామి నుంచి విడిపోయి సోదరి దగ్గర ఉంటోంది. ఈక్రమంలో శుక్రవారం పొరకల గడ్డి కోసుకుని తీసుకొస్తుండగా కియా ఇండియా కూడలి సమీపంలో 44వజాతీయ రహదారి పై గుర్తుతెలియని కారు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందింది. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు శవపరీక్షల కోసం మృతదేహాన్ని పెనుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ఆమె సోదరి వెంకటలక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

రామాంజినమ్మ



బీసీ సంక్షేమాధికారి ఇంట అనిశా తనిఖీలు
నగలు, నగదు స్వాధీనం

రాయచోటి, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా కదిరి బీసీ సంక్షేమశాఖ సహాయాధికారి బాలాజీ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ అధికారుల సోదాలు 24 గంటలపాటు కొనసాగాయి. గురువారం కదిరిలో అదే శాఖకు చెందిన వసతి గృహ సంక్షేమాధికారి లక్ష్మీనారాయణ పెట్టిన భోజనం బిల్లుల ఆమోదానికి బాలాజీ రూ. 15 వేలు లంచం తీసుకొంటుండగా అనిశా డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, సీఐలు మోహన్‌ప్రసాద్, రామకృష్ణయ్య, హమీద్, జయమ్మ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొని కేసు నమోదు చేశారు. ఆయన స్వస్థలమైన అన్నమయ్య జిల్లా రాయచోటిలోని చలపతివీధిలోని నివాసంలో అనిశా సీఐ జయమ్మ ఆధ్వర్యంలో రాత్రి పొద్దుపోయే వరకు కొనసాగిన తనిఖీల్లో భారీగా నగదు, వెండి, బంగారు నగలున్నట్లు అధికారులు గుర్తించారు. శుక్రవారం రాత్రి 9 గంటల వరకు ఈ తనిఖీలు కొనసాగాయి. పట్టణంలోని ఓ బ్యాంకులో బాలాజీ కుటుంబ సభ్యుల పేరిట ఉన్న లాకర్‌ను ఓపెన్ చేశారు. రూ. 21 లక్షల నగదు, 38 తులాల బంగారు నగలు, నాలుగు కిలోల వెండి వస్తువులను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. తనిఖీలలో బాలాజీ, కుటుంబ సభ్యుల పేరిట రాయచోటి, తిరుపతి, ఇతర ప్రాంతాల్లో ఉన్న ఆస్తులకు సంబంధించిన దస్త్రాలను స్వాధీనం చేసుకున్నామన్నారు. వాటిలో రిజిస్టర్ పత్రాలతో పాటు అగ్రిమెంట్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. పట్టుబడిన ఆస్తుల విలువ రూ. కోట్లలోనే ఉండొచ్చని, పూర్తిస్థాయిలో పరిశీలించాల్సి ఉంటుందని ఆమె తెలిపారు.

బాలాజీ ఇంట్లో సోదాలు చేస్తున్న ఏసీబీ అధికారులు

స్వాధీనం చేసుకున్న నగలు, వెండి, ఆస్తుల పత్రాలు

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

వెంకటేశ్వరస్వామికి పట్టు వస్త్రాల సమర్పణ

పట్టు వస్త్రాలు అందజేస్తున్న పామిశెట్టి చంద్రశేఖర్

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బాలాజీనగర్‌లో వెలసిన శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం 22వ వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముద్దిరెడ్డిపల్లికి చెందిన తెదేపా సీనియర్ నాయకుడు పామిశెట్టి చంద్రశేఖర్ ఈ సందర్భంగా శ్రీవారికి 10 పట్టుచీరలు, పంచెలు సమర్పించారు. రాత్రి డోలోత్సవం, నాద నీరాజనం, వేద విన్నపం, శయనోత్సవం కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, కార్యదర్శి ఆంజనేయులు, కోశాధికారి ప్రసాద్, కార్యవర్గ సభ్యుడు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య: ఆమిదాలగొంది బస్టాండు ప్రాంతంలో వీధి దీపాలు వెలగడం లేదు. **- రాజన్న**
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **- విష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: ఒంటిపాళ్యంలో కుళాయి నీరు రోడ్డుపైకి చేరుతోంది. **- హనుమంతప్ప**
సమాధానం: కుళాయిని వేరేచోటకు మార్చుతాం. **-అశ్వర్థరెడ్డి, పంచాయతీ కార్యదర్శి**
సమస్య: పరిగిలో షుగర్‌ఫ్యాక్టరీ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, 90 ఇళ్ల కాలనీ వద్ద నీటి సరఫరా పైప్‌లైన్లు దెబ్బతిన్నాయి. **-మున్నా**
సమస్య: బోయపేటలో మురుగు రహదారిపై ప్రవహిస్తోంది. **-ప్రేమ్‌కుమార్**
సమాధానం: కొత్త పైపులు ఏర్పాటు చేయిస్తాం. అలాగే మురుగును కార్మికులతో శుభ్రం చేయిస్తాం. **-అరుణ ఇన్‌ఛార్జి కార్యదర్శి, పరిగి.**
సమస్య: వీరజ్జనపల్లి బీసీ కాలనీలో వీధి దీపాలు లేక అంధకారంలో ఉంటున్నాం. **-దినేశ్**
– న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం, పరిగి
సమాధానం: రెండు రోజుల్లో ఏర్పాటు చేస్తాం. **-తిప్పేస్వామి, సర్పంచి, మోరుబాగల్**
సమస్య: నాచేపల్లి రోడ్డుపై మురుగు ప్రవహిస్తోంది. **- గంగాధర్**
సమాధానం: హరితరాయబారులతో తొలగిస్తాం. **-నాగరాజునాయక్, డిప్యూటీ ఎంపీడీఓ**
సమస్య: శ్రీనివాస థియేటర్ పక్క వీధిలో కాలువలు శుభ్రం చేయడం లేదు. **-సంతోశ్**
సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం.**
–న్యూస్‌టుడే, గుడిబండ, హిందూపురం సాంస్కృతికం

ఘాట్ రోడ్డుపై నిర్లక్ష్యపు కంప

ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు

కొండపైకి వెళ్లే ఘాట్‌రోడ్డు మలుపుల్లో ఏపుగా పెరిగిన ముళ్ల పొదలు

పెనుకొండ, న్యూస్‌టుడే: చారిత్రక నగరం పెనుకొండలో రెండేళ్ల క్రితం కొండమీదకు పర్యాటకులు సులభంగా చేరుకునేలా రెండు వరసల ఘాట్‌రోడ్డు నిర్మించారు. అప్పటి నుంచి వారంతంలో కొండమీదకు టెకీలు వందల సంఖ్యలో వరుస కడుతున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. రహదారి నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో కొండమీదకు వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పర్యాటకులు రోడ్డు పక్కన నిలబడి ఫొటోలు, స్వీయచిత్రాలు తీసుకునేందుకు రక్షణ గోడపక్కన నిలబడడానికి జంకుతున్నారు. పర్యాటకులను ఆకట్టుకునేందుకు కొండ మీద ఇటీవల రూ.2 కోట్లతో నగరవనం నిర్మిస్తున్నారు. ఇస్కాన్ ఆధ్వర్యంలో కొండపై శ్రీలక్ష్మీనసింహస్వామి ఆలయం నిర్మాణానికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఇంతటి ఘన చరిత్ర కలిగిన కొండకు వెళ్లే దారి పక్కన ముళ్లపొదలు పెరిగిపోయినా అధికారులు పట్టించుకోకపోవడం శోచనీయం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

పరిశీలించి వెంటనే తొలగిస్తాం

క్షేత్రస్థాయిలో సమస్యలు పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. రహదారి పక్కన ప్రమాదకరంగా పెరిగిన ముళ్ల పొదలు తొలగిస్తాం. పర్యాటకులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తాం.
-వెంకటేశ్, ర.భ.శాఖ ఏఈఈ, పెనుకొండ

పల్లె వెలుగు చూడని గ్రామాలు!

ఆర్టీసీ బస్సు సౌకర్యం కోసం గ్రామీణుల ఎదురుచూపులు

న్యూస్‌టుడే: లేపాక్షి, పరిగి

గ్రామాల్లో 'పల్లె వెలుగు'లు నింపాల్సిన బస్సులు మచ్చుకైనా కనిపించడం లేదు. ఫలితంగా తప్పనిసరి పరిస్థితుల్లో ప్రజలు ప్రైవేటు వాహనాలను ఆశ్రయించక తప్పడం లేదు. తమ పల్లెలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. హిందూపురం, పెనుకొండ నియోజకవర్గాల్లో వివిధ గ్రామాల ప్రజలు ఆర్టీసీ బస్సు కోసం ఏళ్ల తరబడి ఎదురు చూస్తున్నారు. కొన్ని గ్రామాల్లో ప్రజలు బస్సులు ఎక్కడం లేదనే సాకుతో వాటిని తిప్పడం మానేయడంతో గ్రామీణులకు అష్టకష్టాలు తప్పడం లేదు.

● హిందూపురం నియోజకవర్గంలోని లేపాక్షి మండలంలోని శిరివరం, గోపిందేవరపల్లి, కోడిపల్లి, కొత్తపల్లి, నాగేపల్లి, వీబూదిపల్లి, పులమతి, మానేపల్లి, కంచిసముద్రం, మద్దిపి, మామిడిమాకులపల్లి, బయన్నపల్లి, మైదుగోళం, ఉప్పరపల్లి గ్రామాలకు, హిందూపురం గ్రామీణ మండలంలోని చౌళూరు, కిరికెర, చలివెందుల, మలుగూరు, చిలమత్తూరు మండలంలోని వీరాపురం, వెంకటాపురం, కొడికొండ, కోడూరు పెనుకొండ నియోజకవర్గం పరిగి మండలంలో మోద, శాసనకోట, నేతులపల్లి, ధనాపురం, ఎస్.బీరేపల్లి, ఎన్.కొత్తపల్లి, నరసాపురం, ఎర్రగుంట తదితర గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదు.

పరిగి నుంచి శ్రీరంగరాజులపల్లికి ఆటోలో వెళ్తున్న మహిళలు

రాత్రివేళ ప్రయాణానికి ఇక్కట్లు

ఆర్టీసీ సౌకర్యం లేని గ్రామాల్లో ప్రైవేటు వాహనాలే ప్రయాణికులను చేరవేస్తున్నాయి. పగలు గమ్యస్థానాల నుంచి పట్టణాలకు ప్రజలను చేరవేస్తున్న ఆ వాహనాలు చీకటిపడితే మచ్చుకు కనిపించని దుస్థితి నెలకొంది. ప్రజలు పట్టణానికి వచ్చి తిరిగి వెళ్లేందుకు ఆలస్యమైతే మాత్రం ఆటోలు, కార్ల చోదకులు పల్లెలకు నడిపేందుకు ససేమిరా అంటున్నారు. ఫలితంగా ఒక్కోసారి ఆందోళన చెందాల్సిన పరిస్థితులు ప్రయాణికులను వేధిస్తున్నాయి.

సర్వే చేయించి పునరుద్ధరిస్తాం

గతంలో గ్రామీణ ప్రాంతాలకు పల్లె వెలుగు బస్సులు నడిపేవాళ్లం. ఆయా రూట్లలో ఆటోలు ఎక్కువగా ఉండటంతో బస్సుల్లో ప్రయాణించే వారి సంఖ్య తగ్గి సర్వీసులు నష్టాల్లో నడిచేవి. మరోమారు గ్రామాల్లో సర్వే చేసి అవసరమైతే సర్వీసులను పునరుద్ధరిస్తాం.
-శ్రీకాంత్, డీఎం, హిందూపురం

సిద్దేశ్వరాలయంలో హుండీ లెక్కింపు

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని హేమావతి సిద్దేశ్వరాలయంలో శుక్రవారం హుండీలోని కానుకలను లెక్కించగా రూ.2,63,240 ఆదాయం సమకూరినట్లు ఈవో నరసింహరాజు తెలిపారు. ఈ మొత్తాన్ని దేవాదాయశాఖ ఆలయ ఖాతాలోకి జమ చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారి రమేశ్, ఉత్సవ కమిటీ ఛైర్మన్ కరేగౌడ, మాజీ ఛైర్మన్ నాగరాజు, సర్పంచి తిప్పేస్వామి, ఎస్సై వలీబాషా, ఏఎస్సై రామాంజినేయులు పాల్గొన్నారు.

ఆలయ పరిసరాల్లో శుభ్రత చర్యలు

అమ్మవారి ఆలయ పరిసరాల పరిశుభ్రతకు సంఘటితమైన నాయకులు

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: కొడిగెనహళ్లి పంచాయతీ పెద్దరెడ్డిపల్లిలో వెలసిన కొల్హాపురమ్మ, ముత్యాలమ్మ అమ్మవార్ల జాతర సందర్భాన్ని పురస్కరించుకుని గ్రామస్థులు సంఘటితమై శుక్రవారం పరిసరాల శుభ్రతకు శ్రీకారం చుట్టారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రవీణ్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సోమప్ప, పంచాయతీ కార్యదర్శి అరుణ ఆధ్వర్యంలో పంచాయతీ నిధులతో పొక్లెయిన్ ఏర్పాటు చేసి ఆలయ పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలు, కంపచెట్లను తొలగించి పరిశుభ్రం చేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు జూలారెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, కృష్ణారెడ్డి, ఎస్.నారాయణరెడ్డి, సదాశివరెడ్డి, అక్కులప్ప, ఉగ్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ట్రాక్టర్

ఇద్దరికి తీవ్ర గాయాలు

సోమందేపల్లి, న్యూస్‌టుడే: స్థానిక కొత్తపల్లి మలుపు వద్ద శుక్రవారం రాత్రి రహదారి పక్కన నిలిపిన ద్విచక్ర వాహనాన్ని ట్రాక్టర్ ఢీకొంది. దీంతో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న సోదరులు గీతానగర్‌కు చెందిన ఆపుల వెంకటేశ్, రాజు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకొని ఒక వాహనంలో పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు.

మరో ప్రమాదంలో ఒకరికి ..

గోరంట్ల, న్యూస్‌టుడే: మండలంలోని మల్లెల గ్రామ సమీపంలో శుక్రవారం జరిగిన ద్విచక్రవాహన ప్రమాదంలో కొలిమిపల్లి గ్రామానికి చెందిన మోహన్ తీవ్రంగా గాయపడ్డారు. అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్లు గ్రామస్థులు తెలిపారు. క్షతగాత్రుణ్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో అక్కడి నుంచి నేరుగా బెంగళూరు తరలించారు.

రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

జాతీయ రహదారిపై ఆక్రమణలు తొలగించండి

కొడికొండ చెక్‌పోస్టు(చిలమత్తూరు), న్యూస్‌టుడే: జాతీయ రహదారికి సంబంధించిన స్థలాన్ని చాలామంది ఆక్రమించారని, వాటిని వెంటనే తొలగించాలని హైవే అథారిటీ అధికారులు దుకాణదారులను హెచ్చరించారు. శుక్రవారం వారు కొడికొండ చెక్‌పోస్టులో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమించుకున్న స్థలాలను పరిశీలించారు. దుకాణదారులు ఇష్టారాజ్యంగా ఆక్రమించుకున్నారని, లారీలు, బస్సులు, పెద్ద వాహనాలు రోడ్డుపై ఇబ్బందులు పడుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డుకు ఆనుకుని ఉన్న చాలా బోర్డులను వెంటనే తొలగించాలని వారికి నోటీసులు జారీ చేయాలని కిందిస్థాయి అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి అధికారులు మురళి, భరత్, తదితరులు పాల్గొన్నారు.

సీఐ, కానిస్టేబుల్‌కు బాలయ్య ఫోన్‌లో పరామర్శ

హిందూపురం, న్యూస్‌టుడే: రౌడీషీటర్ కావడి నాగేంద్రను అరెస్ట్ చేయడానికి వెళ్లగా అతను కత్తితో తిరగబడటంతో గాయపడిన గ్రామీణ అప్‌గ్రేడ్ సీఐ ఆంజనేయులు, కానిస్టేబుల్ రవీలను ఎమ్మెల్యే బాలకృష్ణ ఫోన్‌లో పరామర్శించారు. స్థానిక జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వీరికి ఫోన్ చేసి సంఘటన వివరాలు అడిగి తెలుసుకొన్నారు. కరుడుగట్టిన నిందితుడిని అరెస్ట్ చేసినందుకు చూపిన ధైర్యసాహసాలకు ఎమ్మెల్యే పోలీసులను అభినందించారు. వీరికి అవసరమైన వైద్యసేవలు దగ్గరుండి చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. ఏపీ ఆగ్రో మాజీ ఛైర్మన్ నవీన్‌నిశ్చల్, ఎమ్మెల్యే కార్యదర్శి బాలజీ గాయపడిన పోలీసులను పరామర్శించారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

కెమెరాలు ఏర్పాటు చేయిస్తున్న ఎస్సై వీరాంజనేయులు

రొద్దం, న్యూస్‌టుడే: తురకలపట్నంలో చోరీల నియంత్రణతో పాటు, మరింత నిఘా పెంపడానికి దాతలు అందించిన రూ.1.05 లక్షల విరాళంతో ఎస్సై వీరాంజనేయులు వీధుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. గ్రామానికి చెందిన నాగేంద్ర, టైలర్ వెంకటరాముడు, శ్రీరాములు, ప్రశాంత్‌లు విరాళంగా నగదు అందించారని తెలిపారు. పోలీసులు శ్రావణ్, గోపాల్, గ్రామస్థులు పాల్గొన్నారు.

సర్వేలు వేగవంతంగా పూర్తి చేయాలి

గోరంట్ల, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఆదేశాలతో మండల వ్యాప్తంగా కొనసాగుతున్న వివిధ రకాల సర్వేలు వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి సమత సచివాలయ సిబ్బంది, కార్యదర్శులను ఆదేశించారు. బూదిలి, గోరంట్ల, మల్లాపల్లి, మందలపల్లి గ్రామాల్లో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, వాట్సప్ డోర్‌టూడోర్, అక్షరాంధ్ర తదితర సర్వేలను డీపీవో, స్థానిక ఎంపీడీవో కమలాబాయితో కలిసి శుక్రవారం పరిశీలించారు.

ట్రాఫిక్ ఇబ్బందులు ఎప్పుడు తొలగేనో...!

పట్టణంలోని చిన్నమార్కెట్ సర్కిల్, పొట్టి శ్రీరాములు సర్కిల్‌లో నిత్యం ఉదయం, సాయంత్రం వేళల్లో ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, పాదచారులు ట్రాఫిక్ సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ రహదారిలో ఎక్కువగా పాఠశాలలు, కళాశాలలు ఉండటంతో వాహనదారులకు సమస్యలు తప్పడం లేదు. గౌరిబిదనూరు, బెంగళూరు, చింతామణి తదితర ప్రాంతాలకు ఈ రహదారి నుంచి వెళ్లాల్సిందే. ప్రజలు సమయానికి గమ్యస్థానానికి చేరుకోవాలన్న ఆత్రుతతో ప్రమాదాలు జరిగే అవకాశముంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

గర్భిణులకు అన్నదానం

కొడిగెనహళ్లి, న్యూస్‌టుడే: పరిగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం వైద్య పరీక్షలకు హాజరైన గర్భిణులకు పరిగి దివ్య ఎడ్యుకేషనల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ పరిగి వేణుగోపాలరావు అన్నదానం చేశారు. 2018 నుంచి ట్రస్ట్ తరఫున అన్నదానం చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు డా.స్వరూపారెడ్డి, డా.నవీన, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మలుపుల్లో పొదలు.. చోదకులకు ఇక్కట్లు

కొడిగానపల్లి నుంచి కంబాలపల్లికి వెళ్లే రోడ్డు మలుపుల్లో చెట్లు ఏపుగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనపడక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ రోడ్డులో రెండు, మూడు మలుపుల్లో చెట్లు ఏపుగా పెరిగి ఇబ్బందికరంగా మారింది. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి నరేంద్ర మాట్లాడుతూ మలుపుల్లో చెట్లను తొలగిస్తామని తెలిపారు.
-న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

నియంత్రిక.. ప్రమాద ఘంటిక



కొడిగెనహళ్లి పంచాయతీ పరిధిలోని మారుతీనగర్‌లో రహదారి పక్కనే విద్యుత్తు నియంత్రికకు రక్షణ కంచె లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. నియంత్రికకు ఏర్పాటు చేసిన కటౌట్ ఫ్యూజులు చేతికి అందే ఎత్తులో ఉన్నాయి. అటుగా వెళ్లే మూగజీవాలు, చిన్నారులు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. పరిగి ఏఈ సంజీవప్పను వివరణ కోరగా రక్షణ కంచె ఏర్పాటు చేయిస్తామని తెలిపారు.
- న్యూస్‌టుడే, కొడిగెనహళ్లి(పరిగి)

కంకర రోడ్డుతో కష్టాలు

కొత్తపల్లి, నాగేపల్లి గ్రామాలకు వెళ్లే రహదారి కంకర తేలి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా ఉంది. ద్విచక్ర వాహనదారులు తరచూ ప్రమాదాలకు గురవుతున్నారు. వర్షం వస్తే రహదారి మొత్తం బురదమయమై నడవలేని పరిస్థితి. ఈ విషయమై ఎంపీడీవో శ్రీనివాస్‌ను వివరణ కోరగా, రహదారి ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదనలు పంపామని నిధులు విడుదలైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

-న్యూస్‌టుడే, లేపాక్షి

నిండిన నీరు.. నియంత్రికపై జారు

సోమందేపల్లిలోని బాలాజీ నగర్‌లో ఉపరితల ట్యాంకు నిండి విద్యుత్తు నియంత్రికపై నీరు పడుతోంది. తరచూ ఇలా జరుగుతున్నా విద్యుత్తు అధికారులు, సిబ్బంది పట్టించుకోవడం లేదని, తమకు ఎప్పుడు ఏ ప్రమాదం చోటుచేసుకుంటుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఏఈ పరమేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపడతామన్నారు.
-న్యూస్‌టుడే, సోమందేపల్లి

నూర్పిడితో ప్రమాదాలు

మండలంలోని గ్రామాల రైతులు ఉలవ, కంది, రాగి తదితర పంటలను రోడ్డుపైన నూర్పిడి చేస్తున్నారు. దీంతో రోడ్డుపై ప్రమాణిస్తున్న ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. నూర్పిడి సమయంలో దుమ్ము, ధూళి కళ్లలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయి. చక్రాల్లో పంట ఇరుక్కుని వాహనాలు కాలిపోయిన ఘటనలు ఉన్నాయి. ఈ విషయంపై ఎస్సై గౌతమిని వివరణ కోరగా రోడ్లపైన ఎవరైనా నూర్పిడి చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.
- న్యూస్‌టుడే, రొళ్ల

నవోదయ ప్రవేశ పరీక్ష

లేపాక్షి, న్యూస్‌టుడే: లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయంలో 2026-27 సంవత్సరానికి 9వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు శనివారం ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ నాగరాజు తెలిపారు. 9వ తరగతికి సంబంధించి హిందూపురం అజీజియా, ఎంజీఎం, ముద్దిరెడ్డిపల్లి ఉన్నత పాఠశాలలో పరీక్షలు నిర్వహిస్తామని, ఇంటర్ మొదటి సంవత్సరానికి లేపాక్షి జ్యోతిబా పులె బీసీ గురుకుల పాఠశాల, నవోదయ విద్యాలయాల్లో నిర్వహిస్తామన్నారు. దరఖాస్తు చేసిన విద్యార్థులు అడ్మిట్ కార్డులు తీసుకుని ఉదయం 10గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన సూచించారు.

నియోజకవర్గంలో నేడు

పరిగి మండల సర్వసభ్య సమావేశం

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: పరిగిలో స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శనివారం ఉదయం 10 గంటలకు పరిగి మండల సర్వసభ్య సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో పూలరెడ్డప్ప తెలిపారు. ఎంపీపీ సవిత అధ్యక్షతన నిర్వహించనున్న సమావేశానికి మండల ప్రాదేశిక సభ్యులు, జడ్పీటీసీ సభ్యుడు, సర్పంచులు, వివిధ శాఖల అధికారులు హాజరు కావాలని సూచించారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

గుడిబండ, న్యూస్‌టుడే: గుడిబండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం బెంగళూరు శంకర్ కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మైనగానపల్లి జ్ఞానవృక్ష ఛారిటబుల్ ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకుడు వరప్రసాద్ తెలిపారు. రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు, ఫొటోతో హాజరై శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

చల్లంగా దీవించు చదువులమ్మ

సోమందేపల్లి, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షల్లో సాధించిన మార్కులే భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని కస్తూర్బా విద్యాలయం ఇన్‌ఛార్జి ప్రత్యేకాధికారి సుబ్బలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని పాపిరెడ్డిపల్లి కస్తూర్బా విద్యాలయంలో పదో తరగతి, ఇంటర్ విద్యార్థినులు సరస్వతి పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విద్యతోనే పేదల అభివృద్ధి సాధ్యమనే విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తించుకొని ఈనెల రోజులు ఇష్టంతో చదువుకోవాలని విద్యార్థినులకు ఎస్వో పిలుపునిచ్చారు. సీఆర్టీలు, పీజీటీలు, సిబ్బందితో కలిసి గుర్తుగా విద్యార్థినులు ఎంతో ఉత్సాహంగా బృంద చిత్రాలను తీయించుకొన్నారు.

పెనుకొండ: చదువుల తల్లి చల్లంగా దీవించాలని కోరుతూ పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలలోనూ విద్యార్థులు భక్తి శ్రద్ధలతో సరస్వతీదేవికి పూజలు నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

సోమందేపల్లి: విద్యాలయం సీఆర్టీలు, సిబ్బందితో విద్యార్థినులు

'వాల్మీకుల అభ్యున్నతికి పాటుపడతాం'

సోమందేపల్లి, న్యూస్‌టుడే: వాల్మీకులు/బోయ కులస్థుల అభ్యున్నతి కోసం కలసికట్టుగా పాటుపడతామని మహర్షి వాల్మీకి సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేణుగోపాల్, రాష్ట్ర యువత అధ్యక్షుడు దాము తెలిపారు. శుక్రవారం అనంతపురంలో జరిగిన వాల్మీకి సేవాదళ్ నూతన కమిటీ కార్యవర్గాన్ని రాష్ట్ర అధ్యక్షుడు అక్కులప్ప ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా తమను ఎన్నుకొన్నట్లు వేణుగోపాల్, దాము వివరించారు. వాల్మీకుల హక్కులు, సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు.

సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అక్కులప్ప నుంచి నియామక పత్రాలను అందుకుంటున్న దాము, వేణుగోపాల్

మొక్కజొన్నకు తెగులు..

రైతన్న దిగాలు

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి, ఆదాయాన్నిచ్చే మొక్కజొన్న పంటకు తెగుళ్లు సోకాయి. దిగుబడి తగ్గి రైతుకు నష్టం వాటిల్లుతోంది. మూడు నెలల క్రితం సాగుచేసిన మొక్కజొన్న పంట కోతకు వచ్చింది. పంటకు ప్రస్తుతం లేట్ విల్ట్, కాండపు పురుగు సోకడంతో పంట ఎండుముఖం పడుతోంది. కంకి బలిచే సమయంలో తెగుళ్లు సోకడంతో విత్తనాలు నాణ్యతగా ఉండడం లేదు. దీంతో దిగుబడితో పాటు ధర కూడా తగ్గుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మరువపల్లి వద్ద తెగుళ్లు సోకిన మొక్కజొన్న పంట

సగానికి పడిపోయిన దిగుబడి

మొక్కజొన్న పంట సాగుకు రైతులు మొగ్గుచూపుతున్నారు. నియోజకవర్గంలోని రొళ్ల, అగళి, గుడిబండ, అమరాపురం, మడకశిర మండలాల్లో 2వేల ఎకరాల్లో సాగు చేశారు. దాదాపు 36 వేల క్వింటాళ్ల దిగుబడి రావాల్సి ఉండగా తెగుళ్ల కారణంగా 20వేల క్వింటాళ్లు కూడా రావడం లేదని రైతులు అంటున్నారు.

సాగులో జాగ్రత్తలు పాటించాలి

నిరంతరం మొక్కజొన్న పంట సాగుచేయడం వల్ల లేట్ విల్ట్ వ్యాధి తీవ్రత పెరుగుతుంది. ప్రస్తుతం సోకిన టర్సికమ్ బ్లైట్ నివారణకు సాఫ్ మందును లీటరు నీటికి ఒక గ్రాము కలిపి పిచికారి చేయాలి. అలాగే పంట ఆరోగ్యం, నేలసారాన్ని కాపాడేందుకు నూనె గింజలు, పప్పుధాన్యాల సాగు చేయాలి. సూక్ష్మపోషక లోపాన్ని నివారించేందుకు జింక్ సల్ఫేట్‌ను ఎకరాకు 10 కిలోల మోతాదులో మూడేళ్లకోసారి నేలలో వేయాలి.
- తిమ్మప్ప, వ్యవసాయాధికారి, మడకశిర మండలం

అన్నదాన సత్రానికి వంటగది నిర్మిస్తాం

అమరాపురం, న్యూస్‌టుడే: మండలంలోని హేమావతి సిద్దేశ్వరాలయం పక్కన సిద్దేశ్వరస్వామి అన్నదాసోహ సత్రం వద్ద వంటగది నిర్మాణాన్ని పావగడ ఛారిటబుల్ ట్రస్ట్ రూ.8లక్షలతో నిర్మిస్తామని ట్రస్ట్ అధ్యక్షుడు బెళ్లిబట్లు కృష్ణారెడ్డి తెలిపారు. మానవరూపంలో ఉన్న పురాతన సిద్దేశ్వరాలయానికి వందలాది మంది భక్తులు హాజరవుతారని ఉత్సవాల సమయంలో వచ్చే భక్తులకు ఈవంట గది అనుకూలంగా ఉంటుందని తెలిపారు. అన్నదాసోహ కమిటీ నిర్వాహకులు అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బిరడా లేక.. వృథా ఆగక..!

మండలంలోని కలిపి- మరువపల్లి ప్రధాన రహదారి పక్కనే ఏర్పాటు చేసిన పబ్లిక్ కుళాయికి బిరడాను తొలగించడంతో వందల లీటర్ల నీరు వృథాగా పోతున్నాయి. ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు స్పందించి నీటి వృథాను అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఏఈ సూర్యను వివరణ కోరగా పరిశీలించి పంచాయతీ కార్యదర్శి ద్వారా బిరడాలను ఏర్పాటుకు చర్యలు తీసుకొంటామన్నారు. **-న్యూస్‌టుడే, రొద్దం**

IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE:: MADAKASIRA
I.A.No. 591/2025 in O.S.No. 171/2025
Between:
Lakshmidevamma ....Petitioner-Plaintiff
And
Nagaraju and others ....Respondents- Defendants
Notices to R13 to R15
R13) Ranganath S/o Late Sanjeevappa R/o Kalluroppam, Madakasira Tq
R14) Yashodamma W/o Ranganath R/o Mynaganipalli H/o Rallapalli, Madakasira Tq
R15) Hanumantharaya S/o Sanjeevaray, Mynaganipalli, Madakasira Tq.
Please take Notices that as the petitioner filed a petition to you to add as you defendants in the suit. The same is posted to 25-02-2026 for your appearance. If you got any objections you can appear either in person, or through an advocate during working hours at Madakasira court. Otherwise the matter will be decided Exparte.
Hg. Date:- 25-02-2026
Place:- Madakasira.
P.Raghunatha Sastry, Advocate, Madakasira.

(c) eenadu

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం • కదిరి •రాప్తాడు

తహసీల్దార్‌కు సన్మానం

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మండల తహసీల్దార్ వేదంద్రనాయక్‌ను శుక్రవారం మండల తెదేపా కన్వీనర్ శ్రీరాములునాయుడు, సింగిల్‌విండో అధ్యక్షులు చంద్రశేఖర్‌నాయుడు సన్మానించారు. తెదేపా నాయకులు సద్భావన్‌సిక్స్, సీబీయా నాయకుడు నాగరాజు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సురక్షిత నీరు

ధర్మవరం పట్టణం: గ్రామాల్లో ప్రతి ఇంటికి సురక్షితనీరు అందించడమే లక్ష్యమని ఎంపీడీఓ సాయి మనోహర్ తెలిపారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ట్రాక్ (వేసవిలో చేపట్టాల్సిన మరమ్మతు కార్యక్రమం)ను ఎంపీడీఓ ప్రారంభించారు. గ్రామాల్లో మరమ్మతులకు గురైన చేతిపంపులను గుర్తించి బాగు చేస్తామన్నారు. డిప్యూటీ ఎంపీడీఓ వెంకటేశ్‌చౌదరి, ఏవో నవీరసూల్ పాల్గొన్నారు.

వాసవీ కన్యకాపరమేశ్వరికి ప్రత్యేక పూజలు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరంలో వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి 24వ వార్షికోత్సవాన్ని శుక్రవారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించి 24 ఏళ్లు అయిన సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారికి పాలాభిషేకం చేసి, ప్రత్యేకంగా పూలతో అలంకరించారు. వాసవీ మహిళా మండలి సభ్యులు పారాయణం అనంతరం అమ్మవారిని రథంపై ఊరేగించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శనగుప్త, భక్తులు పాల్గొన్నారు.

అలంకారంలో అమ్మవారు

జీరామ్‌జీతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం

బత్తలపల్లి, న్యూస్‌టుడే: పేదల కోసం ఎన్డీఏ ప్రభుత్వం జీరామ్‌జీ పథకాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. శుక్రవారం బత్తలపల్లిలో జీరామ్‌జీ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా మంత్రి, జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి హాజరై మాట్లాడారు. ఉపాధి హామీలో పని చేస్తున్న శ్రామికుల కష్టం ఎవరికీ దక్కాలనే సంకల్పంతో నరేంద్రమోదీ జీరామ్‌జీ పథకాన్ని తీసుకొచ్చారన్నారు. ఈ పథకంలో 100 పని దినాలను 125కు పెంచారన్నారు. కొందరు ఓర్వలేక బురద చల్లుతున్నారని మండిపడ్డారు. అనంతరం ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. బత్తలపల్లిలో క్రికెట్ క్రీడాకారులకు కిట్లు అందజేశారు. కార్యక్రమంలో డ్వామా పీడీ విజయప్రసాద్, ఎంపీడీఓ నరసింహనాయుడు, తహసీల్దార్ స్వర్ణలత, జడ్పీటీసీ సభ్యురాలు కోటీ

మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్

సుధా, ధర్మవరం మార్కెట్‌యార్డు వైస్ ఛైర్మన్ అయ్యప్ప, నాయకులు భాస్కర్, వీరనారు, నారాయణరెడ్డి, చల్లా శ్రీనివాసులు, నెట్టెం రమణ, అమర్నాథ్‌చౌదరి, సురేంద్రనాయుడు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం: పట్టణంలోని ఎన్డీయే కార్యాలయంలో నియోజకవర్గ భాజపా మండల కమిటీల నాయకులతో మంత్రి సత్యకుమార్‌యాదవ్ శుక్రవారం సమావేశం నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించాలన్నారు. నాయకులు హరీష్‌బాబు, ఓబులేసు, జింకా చంద్రశేఖర్ పాల్గొన్నారు.

అడ్డదిడ్డంగా వాహనాలు.. రాకపోకలకు బేజారు

ధర్మవరంలో పార్కింగ్ స్థలాల సమస్య తీవ్రం

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: శ్రీసత్యసాయి జిల్లా ఏర్పడిన తరువాత వేగంగా విస్తరిస్తున్న పట్టణాల్లో ధర్మవరం ఒకటి. ఇక్కడ చేనేత పరిశ్రమతోపాటు ఇతర వ్యాపారాలు జోరుగా సాగుతుంటాయి. పట్టణం చుట్టూ 35 కి.మీ.ల పరిధిలో సుమారు 250 గ్రామాలు ఉంటాయి. ఈ గ్రామాల ప్రజలతోపాటు స్థానికులు వివిధ పనుల నిమిత్తం సుమారు 30 వేలకు పైగానే వస్తుంటారు. వీరిలో సగం మంది ద్విచక్ర వాహనాల్లో రాకపోకలు సాగిస్తుంటారు. మార్కెట్, వ్యాపార సముదాయాల వద్ద పార్కింగ్ స్థలాలు లేకపోవడంతో వాహనాలను రోడ్లపై అడ్డదిడ్డంగా ఆపుతున్నారు. వాటిని దాటుకొని వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు తప్పడం లేదు.

పట్టణం	ధర్మవరం
వార్డులు	40
జనాభా	1,65,000
నివాస గృహాలు	42,500
ద్విచక్ర వాహనాల సంఖ్య	34,412
ఇతర వాహనాలు	14,600

ఎక్కడెక్కడంటే..

● మార్కెట్‌తోపాటు రిజిస్ట్రేషన్ శాఖ, తపాల, విద్యుత్తు శాఖ కార్యాలయాలతోపాటు ప్రభుత్వ పాఠశాలల వద్ద వాహనాలను అడ్డంగా నిలిపి వెళ్తున్నారు.

● పీఆర్టీ స్ట్రీట్ నుంచి అంజుమాన్ సర్కిల్ వరకు ప్రధాన రహదారి ఇరుకుగా ఉంటుంది. ఈ దారిలోనే వస్త్ర, కిరాణ, పండ్ల దుకాణాలు ఉండటంతో ప్రజలు రావాలంటేనే హడలెత్తుతున్నారు. వాహనాలు ఎదురుదురుగా వస్తే గంటలకొద్దీ నిలబడాల్సి వస్తుంది.

● ప్రభుత్వ ఆసుపత్రి దారిలో ఇరువైపులా ద్విచక్ర వాహనాలను అడ్డంగా ఉంచి వెళ్తున్నారు. దీనికితోడు అన్నక్యాంటీన్ ఆసుపత్రి సమీపంలోనే ఉండటంతో అందులో వెళ్లి భోజనం చేయాలంటే తిప్పలు తప్పడం లేదు.

● కాలేజ్ సర్కిల్, బస్టాండ్ పరిసరాలు, గాంధీనగర్‌లోనూ ఇదే పరిస్థితి ఉంది.

● గతంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనపై అధికారులు పునరాలోచన చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మార్కెట్‌కు వెళ్లే దారిలో అడ్డంగా నిలిపిన ద్విచక్రవాహనాలు

అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతాం

పట్టణంలో ట్రాఫిక్ సమస్యపై దృష్టిసారించాం. ఆర్డీవో, మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి వాహనాల పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం. - **హేమంత్‌కుమార్, డీఎస్పీ**

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి : 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: ముదిగుబ్బలో కాలువ నిర్మాణాలు పూర్తిచేయకపోవడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - **మూర్తి, ముదిగుబ్బ**

సమాధానం: నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని గుత్తేదారుడికి సూచిస్తాం. - **లక్ష్మీనరసయ్య, ఎన్‌హెచ్ ఏఈ**

సమస్య: మసీదు వీధిలోని కాలువల్లో మురుగు, చెత్త పేరుకుపోతోంది. దుర్వాసన భరించలేకపోతున్నాం. - **గ్రామస్థులు**

సమాధానం: పారిశుద్ధ్య సిబ్బందితో శుభ్రం చేయిస్తాం. - **ప్రమోద్, పంచాయతీ కార్యదర్శి**

- న్యూస్‌టుడే, ముదిగుబ్బ

ప్రాంగణ నియామకాల్లో విద్యార్థుల ఎంపిక

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: కదిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ప్రాంగణ నియామకాల ద్వారా ముగ్గురు విద్యార్థులు ఉద్యోగానికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ భాస్కర్ తెలిపారు. శుక్రవారం ఇండిగ్రిడ్ కంపెనీ ప్రతినిధులు రాత, మౌఖిక పరీక్షలు నిర్వహించారు. వెలిగల్లు వద్ద సౌరపలకలు ద్వారా విద్యుదుత్పత్తి చేస్తున్న కంపెనీ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదువుతున్న 14మంది రాతపరీక్షకు హాజరవగా వారిలో 9మంది ఎంపికయ్యారని వారు వివరించారు.

ఇంటర్మీడియట్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: ముత్యాల చెరువు పంచాయతీ గట్లు వద్ద ఉన్న గిరిజన బాలికల ప్రతిభా కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపల్ వెంకట్‌రామ నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ గ్రూపులో 40, బైపీపీ గ్రూపులో 40 సీట్లు ఉన్నాయి. 2025-26 సంవత్సరంలో పదో తరగతి చదువుతున్న గిరిజన బాలికలు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 9 నుంచి మార్చి 4 వరకు రూ. 50 రుసుం చెల్లించి ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

పరిశ్రమల ఏర్పాటుతోనే ఉపాధి అవకాశాలు

అమడగూరు(ఓబుళదేవరచెరువు), న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించవచ్చని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం అమడగూరు మండలంలో రిలయన్స్ కంపెనీ ప్రతినిధులు, ప్రభుత్వాధికారులతో కలిసి వారు పర్యటించారు. అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ప్రజాప్రతినిధులు, రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మండలంలో 25వేల ఎకరాల్లో సుమారు 5వేల మెగావాట్ల సోలార్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి కంపెనీ, రైతులతో ఒప్పంద చేసుకోవడానికి సిద్ధంగా ఉందన్నారు. ఏడాదికి ఒక ఎకరాకు రూ.30వేలు చొప్పున, రెండేళ్ల తర్వాత 5శాతం చొప్పున పెంచుతూ 30 సంవత్సరాల కాలపరిమితికి ఒప్పందంతో రైతుల అంగీకారంతోనే ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు. అలాగే ఓడీసీ, నల్లమాడ మండలాల్లో మరో 70వేల ఎకరాల్లో మరో ప్రాజెక్ట్ ఏర్పాటుకు ముందుకు వచ్చిందని ఎమ్మెల్యే వివరించారు. తహసీల్దార్ రామనాథరెడ్డి, కూటమి పార్టీల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

రైతులకు వేపనూనె పంపిణీ

రామగిరి, న్యూస్‌టుడే: సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించేందుకు రైతులకు ఉచితంగా వేప చెక్క, నూనెను పంపిణీ చేస్తున్నట్లు టింబక్టు కలెక్టివ్ ఎకాలజీ ప్రోగ్రామ్ మేనేజర్ శ్రీకాంత్ పేర్కొన్నారు. శుక్రవారం రామగిరి మండల కేంద్రంలో టింబక్టు కలెక్టివ్ సంస్థ ఆధ్వర్యంలో చెలిమి కార్యక్రమం, రాయలసీమ వాటర్ ప్రాజెక్టులో భాగంగా రామగిరి మండలంలోని దుబ్బార్లపల్లి, పోలేపల్లి, రామగిరి, శేషంపల్లి గ్రామాలకు చెందిన 100 మంది రైతులకు ఒక్కొక్కరికి 80 కిలోల చొప్పున 8 టన్నుల వేపచెక్కతో పాటు ఒక టన్ను నూనెను పంపిణీ చేశారు. సమన్వయకర్త రవి, సీఈఓ చిరంజీవి, సన్నప్పయ్య, మహశక్తి సొసైటీ సీఈఓ కాంచన, సుజాతమ్మ, ముత్యాలయ్య, శెట్టిపల్లెప్ప, వసుంధర పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం

ధర్మవరం పట్టణం: పోస్టుకార్డులను ప్రదర్శిస్తున్న యూటీఎఫ్ నాయకులు

తాడిమర్రి, న్యూస్‌టుడే: పీఆర్సీ కమిషన్‌ను వెంటనే నియమించి, 30 శాతం మధ్యంతర భృతి, పెండింగ్‌లో ఉన్న వాటిని పరిష్కరించాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదును నాయకులు చేపట్టారు. జిల్లా కార్యదర్శి వెంకటనారాయణరెడ్డి, మండల అధ్యక్షుడు నారాయణస్వామి, గౌరవాధ్యక్షుడు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం పట్టణం: ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే వరకు పోస్టుకార్డు ఉద్యమం ఆగదని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రామకృష్ణనాయక్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని శాంతినగర్ ఉన్నత పాఠశాల్లో యూటీఎఫ్ ఆధ్వర్యంలో పోస్టుకార్డు ఉద్యమాన్ని ఆ సంఘం నాయకులు చేపట్టారు.

గాండ్లపెంట: పీఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయకుండ ఉద్యోగుల బకాయిలు చెల్లించకపోవడంపై యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ తాహిర్‌వలి, జిల్లా కార్యదర్శి మల్లికార్జున, మండల అధ్యక్షుడు రమణనాయక్, ప్రధాన కార్యదర్శి ఖాదార్‌బాషా, జిల్లా కౌన్సిల్ సభ్యుడు లక్ష్మిప్రసాద్‌లు మండలంలోని పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో పోస్టుకార్డుల ప్రదర్శన చేశారు.

నల్లచెరువు: యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి రవి వర్ధన్ రెడ్డి, మండల నేతలు నజీర్‌బాషా, బ్రహ్మేంద్ర పలువురు ప్రధానోపాధ్యాయులు పోస్టు కార్డులను ప్రదర్శించారు.

దోషులను శిక్షించాలని వినతి

ధర్మవరం పట్టణం, న్యూస్‌టుడే: శింగనమల మండలంలోని తరిమెలలో అంగన్‌వాడీ కార్యకర్త ఎల్లమ్మ హత్యకేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని సీఐటీయూ, అంగన్‌వాడీ ప్రాజెక్టు యూనియన్ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం హత్యకు నిరసనగా తహసీల్దార్ కార్యాలయం వద్ద నాయకులు ధర్నా నిర్వహించారు. దోషులను శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని తహసీల్దార్ సురేష్‌బాబుకు వినతిపత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అయూబ్‌ఖాన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న, నాయకులు మారుతి, బాషా, రమణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి మస్తాన్‌వలి ఉరుసు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: కొత్తచెరువులో హజరత్ మస్తాన్‌వలి దర్గాలో ఉరుసు మహోత్సవాలు నేటి నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ముతవలి, దర్గా కమిటీ మేనేజరు మాణిక్యం బాబా తెలిపారు. శనివారం మస్తాన్‌వలి సమాధికి చాదర్ సమర్పిస్తారు. రాత్రి 10 గంటలకు ఫకీరు దప్పులు, పూల చాందినీ ఊరేగింపు, గంధంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. 8వ తేదీ ఆదివారం రాత్రి 9గంటలకు దీపారాధన నిర్వహిస్తారు. 9వ తేదీ సోమవారం జియారత్‌తో ఉత్సవాలు ముగుస్తాయని మాణిక్యంబాబా తెలిపారు.

ఈద్గాలో అభివృద్ధి పనులు

కదిరి: పట్టణంలోని ఈద్గా మైదానంలో రూ.50 లక్షలతో పలు అభివృద్ధి పనులకు శుక్రవారం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ భూమిపూజ చేశారు. సీసీరోడ్లు, సిమెంటు ప్లాట్‌ఫాం ఖబరస్థాన్‌లో నాలుగుచోట్ల హైమాస్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ కమిషనర్ కిరణ్‌కుమార్, ఖాజీలు మౌలానా నూరూరెహ్మాన్, మైలానా అబ్దుల్ రెహమాన్ ఉమ్రి, కౌన్సిలర్లు ఇస్మాయిల్, ముస్తఫా, నాయకులు ఇర్ఫాన్, పీరా, ఖాదర్‌బాషా, నౌషాద్, షానవాజ్‌లు పాల్గొన్నారు.

గొర్రెలపై రెండు చిరుతల దాడి

తనకల్లు, న్యూస్‌టుడే: తురకవాండ్లపల్లి గ్రామంలో గొర్రెల మందపై రెండు చిరుతలు దాడి చేశాయి. కాపరి వెంకటరమణ తనకున్న 80 గొర్రెలను శుక్రవారం చెరువు వద్ద మేతకు తీసుకెళ్లగా రెండు చిరుతలు దాడి చేశాయి. రెండు గొర్రెలకు మెడ వద్ద గాట్లు పడ్డాయి. ఇది గమనించి గట్టిగా కేకలు వేయడంతో చిరుతలు గొర్రెలను వదిలి వెళ్లినట్లు కాపరి తెలిపారు.

జాతీయస్థాయి జూడో పోటీలకు విద్యార్థి

కదిరి, న్యూస్‌టుడే: జాతీయస్థాయి జూడో పోటీలకు నారాయణ పాఠశాల విద్యార్థి షాజాద్ ఎంపికైనట్లు మాస్టర్ అక్బర్‌అలీ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన జూడో మిక్సింగ్ మార్షల్ ఆర్ట్స్ రాష్ట్రస్థాయి 45 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించాడు. జాతీయస్థాయిలో రాణించాలని పాఠశాల డీన్ విష్ణు, ఏవో జక్రియ, తల్లిదండ్రులు షాజాద్ అభినందించారు.

ప్రయాణికుల ప్రాంగణానికి దారేదీ?

కదిరి పట్టణంలోని కాలేజీ కూడలిలో దాతల సహకారంతో నిర్మించిన ప్రయాణికుల ప్రాంగణాన్ని ఫ్లెక్సీతో కప్పేశారు. అనంతపురం, పులివెందుల వైపు వెళ్లే ప్రయాణికులు వేచి ఉండేందుకు ఓ దాత బస్‌షెల్టర్ కట్టించారు. ప్రయాణికులు కూర్చేందుకు వీలుగా అరుగులు నిర్మించారు. వ్యాపార ఫ్లెక్సీని షెల్టర్‌కు అడ్డంగా కట్టేయడంతో ప్రయాణికులు రోడ్డుపైనే నిరీక్షించాల్సి వస్తోంది. ఈ విషయాన్ని కమిషనర్ కిరణ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా షెల్టర్‌కు అడ్డంగా కట్టిన ఫ్లెక్సీని తొలగిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, కదిరి పట్టణం

రహదారికి మోక్షమెన్నడో

నల్లమాడ మండలం రెడ్డిపల్లి పంచాయతీ పరిధిలోని తిప్పయ్యగారిపల్లి వెళ్లే రహదారి తారు లేచిపోయి కంకర తేలి గుంతలు పడి అధ్వానంగా మారింది. మండల కేంద్రానికి వచ్చేందుకు గ్రామస్థులు ఈ దారి గుండా ప్రయాణం కొనసాగించాలి. రెండు రోజుల కిందట అదే గ్రామానికి చెందిన వెంకటరంగారెడ్డి అనే రైతు ఈ దారి గుండా నల్లమాడకు వెళుతుండగా అదుపుతప్పి కిందపడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు బాగు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, నల్లమాడ

ఇంటర్‌నెట్ సమస్య.. గుట్టలెక్కి పింఛన్ అందజేత

గొడ్డువెలగల సచివాలయ పరిధిలోని గ్రామాల్లో ఇంటర్నెట్ సమస్యతో లబ్ధిదారులకు సామాజిక పింఛన్ పంపిణీకి అధికారులు శుక్రవారం 2 కిలోమీటర్ల దూరంలో కదిరి మండలానికి సమీపంలోని గుట్టల్లో, పొలాల్లో అందజేశారు. వృద్ధులు గుట్ట వద్దకు వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారు. గ్రామంలో నెట్‌వర్క్ సమస్యలను పరిష్కరించాలని లబ్ధిదారులు వేడుకుంటున్నారు. లేదంటే ఇంటర్నెట్ సమస్య తీరేవరకు అధికారులే ఆఫ్‌లైన్‌లో పంపిణీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని వృద్ధులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గాండ్లపెంట

బహిరంగ ప్రకటన

యావన్మంది ప్రజలకు తెలియజేయడం ఏమనగా నెట్టెం మంజునాథ్ S/o ప్రభాకర్ B. పప్పూరు గ్రామం నార్పల (M) అయిన నేను 27-05-2025వ సం॥ న 1) చిగండి శ్రీరాములు S/o C.ముత్యాలప్ప 2) సి.ముత్యాలమ్మ W/o శ్రీరాములు 3) సి.సాంబశివ S/o శ్రీరాములు 4) సి.పవన్‌కుమార్ S/o శ్రీరాములు. అందరు శేషాద్రి భట్రహళ్లి గ్రామం, రామగిరి మండలము, శ్రీసత్యసాయి జిల్లా వారితో విక్రయ అగ్రిమెంట్ పొందినాము. నా నుండి వారు 10,00,000- అక్షరాల పది లక్షల రూపాయలు తీసుకొని రిజిష్టర్ చేయకుండా కాలయాపన చేయుచున్నారు. నేను మిగతా మొత్తం కట్టుటకు సిద్ధంగా ఉన్నాను అయినను వారందరు రిజిష్టరు చేయడంలేదు కావున నేను ధర్మవరం మండలము న్యాయసేవాధికారి సంస్థను అర్జీ దాఖలు చేయడం జరిగినది. P.L.C. No. 1/2026 వచ్చినది. కావున ఎవరు ఈ క్రింది కనబరచిన భూమిపైన ఎలాంటి లావాదేవీలు జరపకూడదు అని తెలియజేయడమైనది.

షెడ్యూల్

గంతిమర్రి గ్రామ పొలం, రామగిరి మండలం చెన్నేకొత్తపల్లి సబ్‌రిజిష్టర్, పుట్టపర్తి .జిల్లా రిజిష్టర్ S.No. 371-2B A.C. 1-30 సెంట్లు ఖాతా No. 1910

అర్జీదారుడు **N.మంజునాథ్**
9052323949
K.గిరీష్, అడ్వకేట్, అనంతపురం

భద్రతా ప్రమాణాలతో రైతులకు యాజమాన్య హక్కులు

రైతులకు పాసు పుస్తకాలు అందజేస్తున్న జేసీ మౌర్య భరద్వాజ్

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పట్టాదారు పాసు పుస్తకాలు అత్యంత భద్రత, నాణ్యతా ప్రమాణాలతో ముద్రించిన క్యూర్ కోడ్‌తో అందించడం జరుగుతోందని శ్రీసత్యసాయి జిల్లా సంయుక్త కలెక్టర్ మౌర్య భరద్వాజ్ పేర్కొన్నారు. శుక్రవారం కదిరి మండల మొటుకుపల్లి గ్రామ సచివాలయం వద్ద 71 మంది రైతులకు నూతన పాసు పుస్తకాలను అందజేశారు. ఆర్డీవో వీవీఎస్ శర్మ, తహసీల్దార్ రెడ్డి శేఖర్, సచివాలయ సిబ్బంది, రైతులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

రీసర్వే పూర్తయిన గ్రామాల సందర్శన : నల్లచెరువు మండల పరిధిలో రీ సర్వే పూర్తయిన పంతల చెరువు, తవలంమర్రి రెవెన్యూ గ్రామాల సమీపంలో పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీకి జరుగుతున్న ఈకేవైసీని, యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేలను జేసీ మౌర్య భరద్వాజ్ అధికారులతో కలిసి పరిశీలించారు. జాయింట్ ఎల్‌పీఎం పై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి ఎల్‌పీఎంలను విభజించి సమస్యను పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఆర్డీవో వీవీఎస్ శర్మ, తహసీల్దార్ రవినాయక్, రెవెన్యూ సిబ్బంది జేసీ వెంట ఉన్నారు.

నిర్మించారు.. నిరుపయోగంగా వదిలేశారు

రూ.40 లక్షల ప్రజాధనం వృథా

తలుపుల, న్యూస్‌టుడే: తలుపుల మేజర్ పంచాయతీలో రూ.40 లక్షల నాబార్డు నిధులతో వ్యవసాయ గోదామును నిర్మించారు. అయితే అనువుగానిచోట నాసిరకంగా నిర్మించారనే విమర్శలు ఉన్నాయి. తలుపులకు రెండు కిలోమీటర్ల దూరంలో జగనన్న కాలనీ పక్కన నిగ్గిడివంక సమీపంలో రోడ్డుకు దాదాపు వందమీటర్ల లోపల ఈ గోదాము ఉంది. దీనికి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి (పీఏసీఎస్) పేరుతో బహుళ ప్రయోజన సౌకర్య గోదాము అంటూ బోర్డు పెట్టారు. అందులో ఎలాంటి పరికరాలు లేవు. ఇక్కడ గోదాము నిర్మించినట్లు రైతులకు కూడా తెలియని పరిస్థితి. రైతులు పండించిన పంటను నిల్వ చేసుకోవడానికి, ఆరబెట్టుకోవడానికి గోదామును వినియోగించుకోవచ్చు. అయితే అనువుగానిచోట నిర్మిస్తే రైతులు ఎలా వస్తారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

దొంగల బెడద ఎక్కువ..

వర్షాకాలంలో నిగ్గిడివంక ప్రవహిస్తే గోదాముకు దారి ఉండదు. పరిసర ప్రాంతమంతా చౌడు నేల కావడం, రోడ్డుకు దూరంగా ఉండడంతోపాటు దొంగల భయం ఎక్కువగా ఉంది. గత వైకాపా ప్రభుత్వంలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన భవనం నిరుపయోగం కావడమే కాక, ప్రభుత్వ ఆశయం నీరుగారిపోయిందనే విమర్శలు లేకపోలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గోదామును రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంపై తలుపుల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) సీవో చంద్రశేఖర్‌ను వివరణ కోరగా రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామన్నారు. అద్దెకు కావాల్సిన వారు సంప్రదించాలన్నారు.

ప్రారంభానికి నోచుకోని గోదాము

విద్యార్థి దశలో బాధ్యతలను గుర్తించాలి

బుక్కపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో బాధ్యతలను గుర్తించి వ్యవహరించాలని జాతీయ సేవా పథకం అధికారి ఓబులేసు, సామాజిక కార్యకర్త భాస్కర్‌నాయుడులు తెలిపారు. శుక్రవారం బుక్కపట్నం సత్యసాయి ప్రభుత్వ డిగ్రీకళాశాలలో విద్యార్థులు 'కర్తవ్యం-బాధ్యత 'అనే అంశంపై ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉంటే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని వారు వివరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందించారు.. బోరు వేయించారు

కదిరి గ్రామీణం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని కదిరి బ్రాహ్మణపల్లి పంచాయతీ మల్లయ్యగారిపల్లి గ్రామంలో తాగు నీటి సమస్య ఉండటంతో స్థానిక నాయకులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే శుక్రవారం గ్రామంలో నూతన బోరు బావిని వేయించి సమస్యను పరిష్కరించడంతో స్థానిక నాయకులు, గ్రామస్థులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా యోగివేమన ఉన్నతపాఠశాల వార్షికోత్సవం

గాండ్లపెంట, న్యూస్‌టుడే : కటరుపల్లి యోగివేమన ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యాధికారి కృష్ణానాయక్, ప్రధానోపాధ్యాయురాలు సరళ, ఉపాధ్యాయులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థుల నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. గతేడాది పదిలో పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచిన కావ్యశ్రీకి జ్ఞాపిక అందచేసి అభినందించారు. పాఠశాలకు ప్రయోగపరికాలు అందజేపిన దాత ప్రభావతిని సత్కారించారు. సర్పంచి గంగోజమ్మ, పాఠశాల కమిటీ ఛైర్మన్ మాధవిలత, వైస్‌ఛైర్మన్ బాషాఖాన్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ద్వితీయ వర్ధంతి

కీ॥శే॥ అరిగెల సాలమ్మ గారు
W/o కీ॥శే॥ అరిగెల పోతన్న గారు
వ్యవస్థాపకులు: సిద్ధార్థ లక్ష్మినారాయణ థియేటర్స్,
అరిగెల పోతన్న రైస్‌మిల్, శివకేశవుల దేవాలయం,
అరిగెల పోతన్న హాస్పిటల్ ధర్మవరం.

అనురాగము ఆప్యాయతలు పంచుతూ కుటుంబ ఉన్నతికై అహర్నిశలు శ్రమించిన మీరు. దైవ సన్నిధికి చేరి నేటికీ రెండు సంవత్సరములు గడచిననూ మీ జ్ఞాపకాలు మేము ఎప్పటికీ మరువజాలము. భగవంతుని సన్నిధికి చేరిన పవిత్రమైన మీ ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థిస్తూ.. బాధాతప్త హృదయాలతో

అరిగెల కుటుంబ సభ్యులు, ధర్మవరం.

గమనిక: వీరి ద్వితీయ వర్ధంతి కార్యక్రమం నేడు 7-02-2026 శనివారం ధర్మవరం, పుట్టపర్తి రోడ్డు అరిగెల పోతన్న రైస్ మిల్ పక్కన, శివాలయం నందు జరుగును.

(c) eenadu



ఆ డబ్బంతా.. ఇసుకలో పోసిన పన్నీరేనా..!

న్యూస్‌టుడే, గార(శ్రీకూర్మం)

అర్ధాంతరంగా నిలిపేసిన నగర వనం పనులు

ఆ స్థలంలో బీచ్ శాండ్ తవ్వకాలకు అనుమతి

అదిగో.. ఇదిగో.. నగర వనం వచ్చేస్తోందని ఊరించారు. ఇక ఆహ్లాదానికి ఢోకా లేదంటూ అరచేతిలో స్వర్గం చూపించారు. ఇంతలోనే చేతులెత్తేశారు. గార మండలం శ్రీకూర్మం పంచాయతీ ఎస్.మత్స్యలేశం సాగరతీరంలో అటవీశాఖ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నగర వనం పనులు అర్ధాంతరంగా ఆపేశారు. ఈ స్థలంలో అణుధార్మిక బీచ్ శాండ్ తవ్వకాలకు అనుమతులు ఇవ్వడమే అందుకు కారణమని తెలుస్తోంది.

ఎస్.మత్స్యలేశంలో రూ.1.60 కోట్ల అంచనా వ్యయంతో 40 హెక్టార్లలో నగర వనం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వ్యూ పాయింట్లు, పగోడాలు, విజ్ఞాన కేంద్రం, బల్లలు, చుట్టూ రక్షణ గోడ, రెస్టారెంట్, ఫొటోగ్రఫీ, టికెట్ కౌంటర్, పరిపాలన కార్యాలయం, ప్రధాన ద్వారం, అంతర్గత రహదారులు, కూర్మనాథ క్షేత్రానికి గుర్తుగా తాబేలు స్తూపం నిర్మాణం వంటి పనులు చేపట్టాలని నిర్ణయించారు. ఆ మేరకు ఇప్పటి వరకు సుమారు రూ.97 లక్షలు వెచ్చించి 60 శాతం పనులు చేశారు. ఇంతలో ఉన్నతాధికారులు నుంచి ఆదేశాలు రావడంతో పనులు ఆపేశారు.

ప్రజాధనం వృథా..

గత ప్రభుత్వ హయాంలో ఈ ప్రాంతంలో అణుధార్మిక బీచ్ శాండ్ తవ్వకాలకు 909.85 హెక్టార్లు కేటాయించినట్లు సమాచారం. కూటమి అధికారంలోకి వచ్చాక అదే స్థలంలో నగర వనం ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇప్పుడు మళ్లీ ఇసుక తవ్వకాల కోసం ఈ నిర్మాణాన్ని నిలిపివేశారు. ఫలితంగా చేసిన ఖర్చంతా బూడిదలో పోసిన పన్నీరులా మారింది. అధికారుల మధ్య సమన్వయం లోపం కారణంగా ఇలా జరిగిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై స్పష్టత ఇచ్చేందుకు అధికారులెవరూ సుముఖత చూపించకపోవడం గమనార్హం.

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

జాలరి/బెస్త అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, జాలరి/బెస్త అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు **91549 18858, 80086 21414** ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సాప్ నంబర్లకు పంపవచ్చు.

చూడండి సముదాయం.. చూపండి పరిష్కారం..!

ఆమదాలవలస పట్టణంలో కొన్నేళ్ల కిందట రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన మున్సిపల్ వాణిజ్య దుకాణ సముదాయం ఇది. వినియోగంలో లేకపోవడంతో పరిస్థితి ఇలా తయారైంది. పరిసరాలు చెట్లు, పాముల పుట్టలు పెరిగిపోయాయి. దీని ఆవరణలోనే మెట్టక్కివలస-1 వార్డు సచివాలయం నిర్వహిస్తున్నారు. నిత్యం పాములు సంచరిస్తుండటం, పైకప్పు పెచ్చులూడుతుండటంతో ఉద్యోగులు బెంబేలెత్తిపోతున్నారు. వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలు సైతం ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై వార్డు సచివాలయాల మేనేజర్ ఈశ్వరరావు మాట్లాడుతూ పరిశీలించి.. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. **– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం**

పాలకొండ రహదారి విస్తరణ పనుల్లో కదలిక

స్పందనకు వందనం

జిల్లా కేంద్రంలో పాలకొండ రహదారి విస్తరణ పనుల్లో కదలిక వచ్చింది. రెండో తేదీ కింద డే అండ్ నైట్ కూడలి నుంచి కొత్త వంతెన కూడలి వరకు పనులు ఎట్టకేలకు ప్రారంభమయ్యాయి. నిలిచిన విస్తరణ పనులపై 'ఈనాడు'లో గత నెల 14న 'స్థల సేకరణే అడ్డంకి' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దానిపై అధికారులు స్పందించారు. రెండు రోజులుగా పనులు చేస్తున్నారు. తొలి దశలో రహదారికి ఇరువైపులా వివాదాస్పదం కాని స్థలాలను సేకరించి అక్కడ ఉన్న నిర్మాణాలను తొలగిస్తున్నారు. ప్రభుత్వ శాఖల కార్యాలయాలకు సంబంధించి ప్రహరీలను కూల్చివేసి విస్తరణకు అవసరమైన స్థలం సేకరిస్తున్నారు. మిగిలిన భాగంలో గోడలు పునర్నిర్మిస్తున్నారు. త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని నగరపాలక సంస్థ కమిషనర్ కమలాకర్ తెలిపారు. **– న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం**

మహాశివరాత్రి ఉత్సవాలు విజయవంతం చేద్దాం

ఏర్పాట్లపై అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, చిత్రంలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగంలో ఈ నెల 15 నుంచి 18 వరకు జరిగే మహాశివరాత్రి ఉత్సవాలను విజయవంతం చేద్దామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. శ్రీముఖలింగంలో శుక్రవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో కలిసి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గతేడాది కంటే భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశముందని, అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. పార్కింగ్, క్యూలైన్లు, ఉచిత, ప్రత్యేక దర్శనాల బోర్డులు భక్తులకు కనిపించే విధంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, జనరేటర్లు, 108, 104 వాహనాలు సిద్ధంగా ఉంచాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో కె.సాయిప్రత్యూష, దేవాదాయశాఖ ఏసీ ప్రసాద్ పట్నాయక్, ఈవో ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

నగరపాలక సంస్థ కమిషనర్‌గా కూర్మారావు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్‌గా ఏపీ ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజర్, వ్యవసాయ శాఖకు చెందిన డీఈఈ హనుమంతు కూర్మారావు నియమితులయ్యారు. ఈమేరకు ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో ఇక్కడ కమిషనర్‌గా పని చేసిన పీవీవీడీ ప్రసాదరావు ఇటీవల బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నగరపాలక సంస్థ డీఈ కమలాకర్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా వ్యవహరిస్తున్నారు. కమిషనర్ పోస్టు ఖాళీగా ఉండటంతో ఏడాది పాటు డిప్యుటేషన్‌పై కూర్మారావును నియమించింది. జిల్లాకు చెందిన ఈయన గతంలో డ్వామా పీడీగా పని చేశారు. కొద్ది రోజుల్లో ఆయన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు.

మోగుతున్నాయ్.. మృత్యుగంటలు..!



బండితో రోడ్డెక్కగానే ఎవరో తరుముతున్నట్లు మితిమీరిన వేగంతో దూసుకుపోతారు. శిరస్త్రాణం ధరించాలని ఎంత చెబుతున్నా పట్టించుకోరు. ప్రమాదాలను కోరి తెచ్చుకుని కుటుంబాలను కష్టాల్లోకి నెట్టేస్తున్నారు. మరీ ముఖ్యంగా సాయంత్రం కాగానే గమ్యస్థానానికి త్వరగా చేరుకోవాలనే తపనతో అతి వేగంగా వాహనాలు నడుపుతున్నారు. జిల్లాలో గతేడాది జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 174 ఘటనలు సాయంత్రం 6 నుంచి 9 గంటల మధ్యే జరిగాయంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. – ఈనాడు డిజిటల్, శ్రీకాకుళం

జిల్లావ్యాప్తంగా గతేడాది 699 రహదారి ప్రమాదాలు జరిగాయి. వాటిలో 266 మంది మృత్యువాత పడగా.. 801 మంది క్షతగాత్రులయ్యారు. వీటిలో 40 శాతం ప్రమాదాలు సాయంత్రం పూటే జరుగుతున్నాయని అధికారుల నివేదికలో వెల్లడైంది. ఆ సమయంలోనే 61 మంది చనిపోగా.. 113 మంది గాయపడ్డారు. ఉద్యోగులు, కార్మికులు, విద్యార్థులు ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో ఆ వేళల్లో ఎక్కువ రద్దీ ఉండటం, దీనికి తోడు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడంతో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు తేలింది.

గతేడాది వివరాలు..

సమయం(గంటల్లో..)	ప్రమాదాలు
అర్ధరాత్రి 12 - 3	16
ఉదయం 3 - 6	34
ఉ॥ 6 - 9	76
ఉ॥ 9 - 12	102
మధ్యాహ్నం 12 - 3	100
మ॥ 3 - 6	137
సాయంత్రం 6 - 9	174
రాత్రి 9 - 12	60

- జరిగిన ఘటనల్లో ద్విచక్ర వాహన ప్రమాదాల సంఖ్య 316గా ఉంది. అన్నింట్లో ఇదే అత్యధికం. వాటిల్లో 115 మంది దుర్మరణం చెందగా.. 201 మందికి క్షతగాత్రులయ్యారు.
- శిరస్త్రాణం ధరించకపోవడం, మద్యం తాగి నడపడం, అతివేగం, ట్రిపుల్ డ్రైవింగ్ వంటి కారణాలతో ఎక్కువ మంది ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు.
- తర్వాత స్థానంలో 130 కారు ప్రమాదాలున్నాయి. ఆయా ఘటనల్లో 43 మంది మృత్యువాత పడగా.. 87 మంది గాయపడ్డారు. అతివేగం, చరవాణి మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడమే వీటికి కారణం.
- 62 మంది లైసెన్సులు రద్దు చేశారు. సీటు బెల్టు, శిరస్త్రాణాలు ధరించని 43 వేల మందికి జరిమానాలు విధించారు.
- లారీలు 81, ఆటోలు 78, ట్రక్/ట్రాక్టర్ 30, ఆర్టీసీ బస్సులు 21, ప్రైవేటు బస్సులు 12, ఇతర వాహన ప్రమాదాలు 31 జరిగాయి. మరో వాహనం, డివైడర్లను ఢీకొట్టడం, బోల్తాపడటంతో ఎంతో మంది బాధితులుగా మారారు.
- గతేడాది మద్యం తాగి వాహనాలు నడిపిన 38 మందికి జైలు శిక్ష విధించారు.

హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నాం.. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నాం. ఎక్కడికక్కడ వేగ నియంత్రికలు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తున్నాం. విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాం. వాహనదారులు కూడా జాగ్రత్తలు పాటించాలి. నిబంధనలు పాటించకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. – కె.వి.మహేశ్వరరెడ్డి, ఎస్పీ

ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: విద్యా హక్కు చట్టం-2009 ప్రకారం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఒకటో తరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సమగ్ర శిక్షా ఏపీసీ పి.వేణుగోపాలరావు తెలిపారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఓసీ వర్గాల పిల్లలకు వారి నివాస ప్రాంతాల్లోని ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ప్రవేశాలకు ఈ నెల 20 నుంచి మార్చి 10 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. 25 శాతం కోటా కింద ప్రవేశం కల్పించనున్నట్లు పేర్కొన్నారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ 18004258599, 94404 84672కు ఫోన్ చేయొచ్చని తెలిపారు.

M.Sc NURSING ADMISSION NOTIFICATION

M.Sc Nursing Management Quota Admissions are open at GEMS College of Nursing for the year 2025-26

Specialities:

1. Master of Nursing in Medical -Surgical Nursing - 02 seats
2. Master of Nursing in Child Health Nursing - 02 seats
3. Master of Nursing in Obstetrics and Gynaecological Nursing - 02 seats
4. Master of Nursing in Mental Health Nursing - 02 seats
5. Master of Nursing in Community Health Nursing - 02 seats

Eligibility Criteria:

1. B.Sc (Nursing) or P.B.Bsc (N) with 55% of aggregate marks and 5% relaxation of marks for SC and ST candidates
2. Should not completed 45 years of Age
3. Minimum of 1 year work experience after registration.

Contact us on:
+ 91 7680945334 and 7337330132

జెమ్స్‌లో మాస్టర్ ఆఫ్ నర్సింగ్ ప్రవేశ ప్రకటన

శ్రీకాకుళం, రాగోలులో స్థానిక జెమ్స్ నర్సింగ్ కాలేజిలో 2025 - 26 విద్యా సంవత్సరంలో మాస్టర్ ఆఫ్ నర్సింగ్ కోర్సులో మేనేజ్‌మెంట్ సీట్స్ కొరకు అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

స్పెషాలిటీస్:

1. మాస్టర్ ఆఫ్ నర్సింగ్ ఇన్ మెడికల్ సర్జికల్ నర్సింగ్ - 02 సీట్లు
2. మాస్టర్ ఆఫ్ నర్సింగ్ ఇన్ కమ్యూనిటీ హెల్త్ నర్సింగ్ - 02 సీట్లు
3. మాస్టర్ ఆఫ్ నర్సింగ్ ఇన్ అబ్స్టెట్రికల్ నర్సింగ్ - 02 సీట్లు
4. మాస్టర్ ఆఫ్ నర్సింగ్ ఇన్ చైల్డ్ హెల్త్ నర్సింగ్ - 02 సీట్లు
5. మాస్టర్ ఆఫ్ నర్సింగ్ ఇన్ మెంటల్ హెల్త్ నర్సింగ్ - 02 సీట్లు

కనీస విద్యార్హత: బ్యాచిలర్ ఆఫ్ నర్సింగ్ రిజిస్ట్రేషన్ తర్వాత ఒక ఏడాది వృత్తి అనుభవం.

సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:
+ 91 7680945334, 7337330132

ఆత్మవిశ్వాసమే వెన్నుదన్నుగా..!

న్యూస్‌టుడే, మెళియాపుట్టి

జ్ఞానసాయి

పుట్టినప్పటి నుంచి వైకల్యం వెంటాడుతోంది. చేయిపట్టి నడిపించాల్సిన నాన్న దూరమయ్యాడు. రెక్కల కష్టాన్ని నమ్ముకుని తల్లే ఆలనాపాలనా చూస్తోంది. ఆర్థిక ఇబ్బందులు చుట్టుముట్టినా చెక్కుచెదరని ఆత్మ విశ్వాసంతో విజయ పథంలో దూసుకెళ్తున్నాడు. ఆటలో రాణిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నాడు జ్ఞానసాయి.

■ మెళియాపుట్టి మండలం హీరాపురం గ్రామానికి చెందిన వెలుగు కిరణ్, పద్మ దంపతుల కుమారుడు జ్ఞానసాయి. ఎముకల లోపం, వెన్నెముక సమస్యలతో జన్మించాడు. ప్రస్తుతం చాపర జడ్పీ హెచ్‌ఎస్‌లో 9వ తరగతి చదువుతున్నాడు. సరైన వైద్యం అందించేందుకు ఆర్థిక పరిస్థితులు అడ్డంగా మారాయి. 2020లో ఎముకల వ్యాధి ఉందని దివ్యాంగ ధ్రువపత్రం ఇవ్వడంతో అప్పటి నుంచి ప్రభుత్వ పింఛను పొందుతున్నాడు. 2021లో కిరణ్ అనారోగ్యంతో చనిపోవడంతో ఆ కుటుంబం మరిన్ని కష్టాల్లో కూరుకుపోయింది. సొంత గూడు కూడా లేకపోవడంతో పద్మ.. పిల్లలతో పాటు కన్నవారింటికి వెళ్లిపోయింది. అక్కడే అంగన్‌వాడీ కేంద్రంలో ఆయాగా పని చేస్తూ వారిని పోషించుకుంటోంది. 2024లో పింఛన్ల పునఃపరిశీలన సమయంలో వెన్నెముక సమస్య కూడా బయటపడింది.

■ 2025లో సమగ్ర శిక్షా ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అడ్వెంచర్ స్పోర్ట్స్ మీట్‌లో ప్రతిభ కనబరిచి దివ్యాంగుల విభాగంలో ఎవరెస్ట్ శిఖరం అధిరోహించేందుకు ఇచ్చే శిక్షణకు ఎంపికయ్యాడు. జనవరి 22 నుంచి వైఎస్‌ఆర్ కడప జిల్లా గండికోటలో తర్ఫీదు పొందాడు. లద్దాఖ్‌లో త్వరలో జరిగే శిక్షణ కార్యక్రమంలోనూ పాల్గొనను న్నాడు. అందులోనూ ప్రతిభ చూపితే ఎవరెస్ట్ శిఖరం అధిరోహించేందుకు పంపుతారు.

■ గతేడాది డిసెంబరులో జరిగిన జిల్లా స్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో పరుగు పందెంలో ప్రథమ స్థానంలో నిలిచాడు. జోనల్ స్థాయిలోనూ సత్తా చాటాడు. అనంతరం నెల్లూరులో జరిగిన రాష్ట్ర స్థాయి పారా అథ్లెటిక్స్‌లో 100 మీటర్లు, 200 మీటర్లు, లాంగ్ జంప్ విభాగాల్లో అత్యుత్తమ ప్రదర్శన చూపి ఛాంపియన్‌షిప్ దక్కించుకున్నాడు.

కల్తీపాపం వైకాపాదే



రహదారి పనులకు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి అచ్చెన్నాయుడు, చిత్రంలో అధికారులు, నాయకులు

టెక్కలి, న్యూస్‌టుడే: తితిదేలో కల్తీనెయ్యి పాపం ముమ్మాటికీ వైకాపాదేనని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టెక్కలిలో శుక్రవారం ఆయన మాట్లాడారు. భక్తుల మనోభావాలతో ఆడుకున్నవారు జరిగిన తప్పులను సైతం సమర్థించుకుంటున్నారే తప్ప ఒప్పుకోవడం లేదని మండిపడ్డారు. నాడు వ్యవస్థల్ని నిర్వీర్యం చేసి నిబంధనలకు తిలోదకాలిచ్చి పాపాలు చేశారన్నారు. అప్పటి తితిదే ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి తెలివి లేకుండా సంతకాలు పెట్టారా అని ప్రశ్నించారు. ముందుగా సంతబొమ్మాళి మండలం నౌపడా నుంచి టెక్కలి మండలం డమర వరకు రూ.7 కోట్లతో నిర్మించనున్న రహదారి పనులకు శంకుస్థాపన చేశారు.

నేడు ఆక్వాకల్చర్ నమోదు, సేవలపై ఫోన్ ఇన్

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆక్వా రైతుల సమస్యలు, సేవలకు సంబంధించి సందేహాల నివృత్తికి శనివారం ఫోన్ ఇన్ నిర్వహించనున్నారు. మత్స్య శాఖ జిల్లా అధికారి వై.సత్యనారాయణ, కేవీకే మత్స్య శాస్త్రవేత్త బాలకృష్ణ సమాధానాలు ఇవ్వనున్నారు. ఉదయం 11 గంటల నుంచి 77995 55541, 94407 92616లకు ఫోన్ చేయొచ్చని ఏడీ గోపాలకృష్ణ తెలిపారు.

డీఆర్సీ సమావేశం వాయిదా

శ్రీకాకుళం అర్బన్, న్యూస్‌టుడే: అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమలుపై చర్చించేందుకు ఈ నెల 7న నిర్వహించాల్సిన జిల్లా సమీక్షా కమిటీ (డీఆర్సీ) సమావేశం వాయిదా వేశామని సీపీవో లక్ష్మీప్రసన్న తెలిపారు. సమావేశం ఎప్పుడు నిర్వహిస్తామనేది త్వరలో తెలియజేస్తామన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి

80085 97609

నియంత్రికలే లక్ష్యం.. ఎవరిదీ నిర్లక్ష్యం..!

న్యూస్‌టుడే, పాతపట్నం, శ్రీకాకుళం అర్బన్

విద్యుత్తు నియంత్రికల దగ్గరకు వెళ్లాలంటేనే ఎవరైనా భయపడతారు. అలాంటిది కొందరు దుండగులు వాటిపైనే కన్నేసి చోరీలకు పాల్పడుతున్నారు. కాదేదీ చోరీకి అనర్హం అన్నట్లు వాటిలో ఉండే విలువైన రాగి తీగలు, ఆయిల్ ఎత్తుకుపోతున్నారు. సాగునీరందించే ఎత్తిపోతల పథకాలు, పంప్ హౌస్‌లకు సంబంధించిన విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లనే లక్ష్యంగా చేసుకోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. పోలీసు కేసులు పెడుతున్నా ఫలితం లేకపోవడంతో లబోదిబోమంటున్నారు.

● గ్రామ శివారు ప్రాంతాల్లో ఉండే ఎత్తిపోతల పథకాలు, పంట పొలాల్లో వినియోగించే మోటార్లకు అనుసంధానంగా ఉండే నియంత్రికల్లోని రాగి తీగలు, ఆయిల్‌ను ఎత్తుకుపోతున్నారు. దీంతో విద్యుత్తు సరఫరా నిలిచిపోయి.. సమీప రైతులకు ఇబ్బందులు తప్పట్లేదు. సాధారణంగా పొలాలకు విద్యుత్తు సరఫరా చేసేందుకు సింగిల్ ఫేజ్, ఎత్తిపోతల పథకాలకు త్రీ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లను వినియోగిస్తారు. సింగిల్ ఫేజ్ నియంత్రిక ధర సుమారు రూ.లక్ష వరకు ఉంటుంది. త్రీ ఫేజ్ అయితే రూ.2 లక్షల నుంచి 7 లక్షలు వరకు ఉంటుంది.

● విద్యుత్తు ట్రాన్స్‌ఫార్మర్లలో చోరీలతో రైతులకు తీవ్ర నష్టం

సంవత్సరం	నియంత్రికల్లో చోరీలు
2025	13
2026	3

(ఇప్పటి వరకు)

● వాళ్లు దొరకరు. చోరీలు ఆగవు..

పాతపట్నం మండలం కొరసవాడ, జలుమూరు మండలం లింగాలవలస, సారవకోట మండలం తొగిరి ఎత్తిపోతల పథకంతో పాటు టెక్కలి, కోటబొమ్మాళి మండలాల్లోని ఎత్తిపోతల పథకాల్లో వరుస ఘటనలు జరిగాయి. వాటిపై స్థానిక రైతులు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఇంత వరకు నిందితులు దొరకలేదు. మరోవైపు చోరీలూ ఆగడం లేదు. ఎచ్చెర్ల నియోజకవర్గంలోనూ చోరీలు జరుగుతున్నాయి. కొన్ని చోట్ల బాధిత రైతులు ఫిర్యాదులిచ్చినా పోలీసులు కేసులు నమోదు చేయడం లేదు.

అప్రమత్తంగా ఉండాలి.. విద్యుత్తు నియంత్రికల చోరీల విషయంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి. ఎత్తిపోతల పథకాల వద్ద ఉన్న ట్రాన్స్‌ఫార్మర్లను సంరక్షించుకునేందుకు ఎవరికివారే చర్యలు చేపట్టాలి. పొలాల్లోని మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లపై నిఘా ఉండాలి. ఇప్పటి వరకు జరిగిన ఘటనలపై పోలీసు కేసులు నమోదయ్యాయి. – కృష్ణమూర్తి, ఎస్ఈ, ఈపీడీసీఎల్

(c) eenadu

తపాలా సేవ.. సాంకేతిక తోవ

'న్యూస్‌టుడే'తో సూపరింటెండెంట్ హరిబాబు

ముఖాముఖి

న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

'మారుతున్న కాలానికి అనుగుణంగా అనేక అధునాతన సేవలు అందిస్తున్నాం. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటున్నాం' అని తపాలా శాఖ జిల్లా సూపరింటెండెంట్ వి.హరిబాబు తెలిపారు. ఇప్పటికే అందుబాటులోకి వచ్చిన యాప్‌లో అన్ని సేవలు అందుబాటులో ఉన్నాయని.. పూర్తిస్థాయిలో వినియోగించుకోగలిగితే కార్యాలయానికి రానవసరం లేదని వెల్లడించారు. కవర్లు, పార్సిళ్ల బట్వాడా వ్యవస్థను మరింత బలోపేతం చేసి వేగవంతంగా అందుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కొన్నేళ్లుగా జిల్లాలో వ్యాపార కార్యకలాపాలు గణనీయంగా పెరిగాయని పేర్కొన్నారు. ఆయా వివరాలు 'న్యూస్‌టుడే'కు ఇచ్చిన ముఖాముఖిలో వివరించారు.

డిజిటల్ చెల్లింపులకు అవకాశం

తపాలా శాఖ ఉద్యోగులు రూపొందించిన డాక్ సేవ యాప్‌ను వినియోగంలోకి తీసుకొచ్చాం. దీని ద్వారా డిజిటల్ రూపంలో చెల్లింపులకు వీలుంది. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు చెందిన పార్సిళ్లు పెద్ద ఎత్తున తీసుకుని బట్వాడా చేస్తున్నాం. యాప్‌లో బట్వాడా అవుతున్న పార్సిల్ ఎక్కడుందో తెలుసుకోవచ్చు. అందులో రిక్వెస్ట్ పెట్టిన వారి ఇంటికి సిబ్బంది వెళ్లి సేవలందిస్తున్నారు.

బట్వాడా వ్యవస్థ బలోపేతం

అన్ని పట్టణాల్లో సమగ్ర బట్వాడా కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నాం. పార్సిళ్లు ప్రధాన తపాలా కార్యాలయానికి వచ్చాక మరుసటి రోజు పంపే బదులు నేరుగా ఉప తపాలా కార్యాలయాలకు చేర్చి అక్కడి నుంచి ఇళ్లకు పంపితే సమయం ఆదా అవుతుంది. బట్వాడాకు ఆలస్యమైతే కారణాలు తెలుసుకుని అందుకు బాధ్యులు ఎవరనే వివరాలు ఆరా తీస్తున్నాం.

స్పీడ్ పోస్ట్ మరింత వేగవంతం

- రిజిస్టర్డ్ పోస్టు సేవను పూర్తిగా నిలిపివేయనున్నాం. దీనికి బదులు స్పీడ్ పోస్టును మరింత వేగవంతం చేస్తున్నాం. రిజిస్టర్డ్ పోస్టులో సేవలన్నీ స్పీడ్ పోస్టులోనూ లభ్యమవుతున్నాయి.
- శ్రీకాకుళం నగరం, జిల్లాలోని అన్ని ఉప తపాలా కార్యాలయాల్లో ఆధార్, స్పీడ్ పోస్టు సేవలు అందుబాటులోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నాం. దీని ద్వారా ప్రజలు శ్రమపడి పట్టణాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదు.
- జిల్లాలో ఎస్‌బీ ఖాతాలు 2023-24 ఆర్థిక సంవత్సరంలో 81,504 ఉండగా.. 2024-25లో 1,08,041కు పెరిగాయి. తపాలా జీవిత బీమా చెల్లింపులు 2023-24లో రూ.38.88 కోట్లు కాగా 2024-25లో రూ.43.53 కోట్లకు పెరిగాయి. గ్రామీణ తపాలా జీవిత బీమా చెల్లింపులు 2023-24లో రూ.27.67 కోట్లు ఉండగా, గత ఆర్థిక సంవత్సరంలో రూ.39.1 కోట్లకు పెరిగాయి.
- జిల్లాలో 3 ప్రధాన తపాలా కార్యాలయాలు, 65 ఉప, 508 శాఖా తపాలా కార్యాలయాలు అందుబాటులో ఉన్నాయి.
- తొలి విడతలో శ్రీకాకుళం నగరం, పట్టణాల్లోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థులకు తపాలా కార్యకలాపాలపై అవగాహన కల్పిస్తాం. వారు ఖాతాలు తెరిచేలా అవసరమైన చర్యలు తీసుకుంటాం. వాటిని సద్వినియోగం చేసుకునేలా ప్రయత్నిస్తాం.

కూల్చి ఏం చేస్తారు..?

పొట్టిశ్రీరాములు మార్కెట్‌లో దుకాణ సముదాయాల కూల్చివేతపై గందరగోళం

న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

ప్రభుత్వ ఆస్తులను సంరక్షించడం, మరమ్మతులకు గురైన భవనాలను పునరుద్ధరించి వాటిని వినియోగంలోకి తీసుకురావడం ఆయా శాఖల అధికారుల బాధ్యత. శ్రీకాకుళం నగరంలో దీనికి విరుద్ధంగా అభివృద్ధి, ఆధునికీకరణ పేరిట అనుమతులు లేకపోయినా పాలకుల ఆదేశాలతో వివిధ నిర్మాణాలను కూల్చివేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి.



జరుగుతోంది ఇదీ..

శ్రీకాకుళం నగరం, సమీప మండలాల ప్రజలకు అందుబాటులో ఉండే పొట్టి శ్రీరాములు కూరగాయల మార్కెట్‌లో వాణిజ్య భవనాల సముదాయాల కూల్చివేత పనులను నగరపాలక సంస్థ అధికారులు ప్రారంభించారు. గతంలో కేంద్ర ప్రభుత్వ నిధులతో వివిధ బ్లాకులుగా భవనాలు నిర్మించారు. వ్యాపారులకు లీజుకు ఇవ్వడంతో ఏటా రూ.లక్షల్లో ఆదాయం నగరపాలక సంస్థకు సమకూరుతోంది. ఇక్కడి రహదారులు, పార్కింగ్ స్థలాలు ఆక్రమణకు గురవడంతో ప్రజలు మార్కెట్‌లోకి వెళ్లడానికి అవకాశం ఉండటం లేదు. వాణిజ్య సముదాయాల్లో పై అంతస్తుల్లోని దుకాణాలు ఖాళీగా ఉన్నాయి. సమస్యలు పరిష్కరించి వాటిని ఉపయోగించేలా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు, పాలకులు ఆధునికీకరణ పేరిట ఎలాంటి అనుమతులు లేకపోయినా ఆయా బ్లాక్‌లు తొలగించాలని నిర్ణయించారు. ఓ బ్లాక్‌ను కూల్చివేసే పనులు కొద్ది రోజులుగా జరుగుతున్నాయి. కింద అంతస్తులో ఉన్న వారిని ఖాళీ చేయించి తాత్కాలిక ప్రాతిపదికన ఇతర బ్లాకుల్లో ఖాళీగా ఉన్న దుకాణాలు కేటాయించారు.

ప్రతిపాదనలు లేవు..

కలెక్టర్ ఆదేశాల మేరకు పొట్టి శ్రీరాములు కూరగాయాల మార్కెట్‌లో భవనాలు కూల్చివేయాలని నిర్ణయించాం. ఇందుకు సంబంధించి కౌన్సిల్‌లో తీర్మానం తీసుకున్నాం. పునర్నిర్మాణం విషయమై ఎటువంటి ప్రతిపాదనలు సిద్ధం చేయలేదు. – కమలాకర్, కమిషనర్, నగరపాలక సంస్థ

చూసొద్దాం.. వాసుదేవుని బ్రహ్మోత్సవం

మందసలో నేటి నుంచి వేడుకలు

న్యూస్‌టుడే, హరిపురం (మందస)

మందసలో చారిత్రక నేపథ్యం కలిగిన వాసుదేవ స్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. శనివారం నుంచి ఈ నెల 13 వరకు అంగరంగ వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ప్రధానార్చకుడు జి.ఎన్.కూర్మాచార్యులు తెలిపారు. దేవాలయంలో శుక్రవారం ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి సమావేశం నిర్వహించారు. వీఐపీలు ముందస్తుగా సమాచారమిస్తే ప్రొటోకాల్ ప్రకారం స్వామి దర్శనం కల్పిస్తామని స్పష్టం చేశారు. భక్తుల రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉండటంతో భద్రతకు సంబంధించి పకడ్బందీగా చర్యలు తీసుకున్నామన్నారు. అహోబిల జీయర్ స్వామి, దేవనాథ జీయర్ స్వామి పర్యవేక్షణలో ఉత్సవాలు జరుగుతాయని వివరించారు.

క్రతువులు ఇలా..

● 7న ఆంజనేయస్వామికి అభిషేకం ● 8న వాసుదేవస్వామికి అర్చన ● 9న గరుడపూజ, ధ్వజారోహణం, అగ్ని ప్రతిష్ఠ, హనుమద్వాహన సేవ, శ్రీరామ పూజ, శేషవాహన సేవ ● 10న కల్పవృక్ష వాహన సేవ, లక్ష్మీపూజ, ఎదుర్కోలు ఉత్సవం, హంస వాహన సేవ ● 11న వాసుదేవస్వామి కల్యాణ మహోత్సవం, జీయర్ స్వామి మంగళా శాసనాలు, గరుడ వాహన సేవ, తిరువీధి ఉత్సవం ● 12న పొన్నవాహన సేవ, వేంకటేశ్వరస్వామి కల్యాణం, తెప్పోత్సవం, అశ్వవాహన సేవ, దోపిడీ ఉత్సవం ● 13న రథోత్సవం, చక్రతీర్థం, అవబృధ స్నానం, పుష్ప యాగం, ద్వాదశారాధన.

తీర ప్రాంత భద్రతపై అవగాహన అవసరం

తీర ప్రాంత భద్రతపై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్ పేరిట చేపట్టిన ప్రదర్శనకు శుక్రవారం అరసవల్లిలోని సూర్యనారాయణస్వామి ఆలయం వద్ద జెండా ఊపి వీడ్కోలు పలికారు. జిల్లా తరపున జ్ఞాపిక అందజేశారు. ఎమ్మెల్యే గొండు శంకర్, సీఐఎస్ఎఫ్ అధికారులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, శ్రీకాకుళం నగరం

సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించండి

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: రైతులు సమీకృత వ్యవసాయంపై దృష్టి సారించాలని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. కృషి విజ్ఞాన కేంద్రం, శ్రీకాకుళం వ్యవసాయ శాఖ సంయుక్తంగా శుక్రవారం స్థానిక కృషి విజ్ఞాన కేంద్రంలో కిసాన్ మేళా(వ్యవసాయాధారిత వ్యాపారాభివృద్ధి) కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులతో కలిసి కృషి విజ్ఞాన కేంద్రంలోని ఉద్యానాలు, వ్యవసాయ ఉత్పత్తులు, ఆధునిక యాంత్రీకరణతో ఏర్పాటు చేసిన స్టాళ్లను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు సంఘాలుగా ఏర్పడి పంటను మార్కెట్ చేసుకునేలా ఉండాలని సూచించారు. ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి డా.ఆర్.శారద జయలక్ష్మీదేవి మాట్లాడుతూ ప్రతీ వ్యవసాయ కుటుంబం వ్యవసాయాధారిత వ్యాపారాభివృద్ధిపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. రైతులకు ఉపయోగపడే వ్యవసాయ పుస్తకాల ఆవిష్కరణ, ఉత్తమ రైతులకు సన్మానం, బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆచార్య ఎన్‌జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకుడు డా. శివనారాయణ, పరిశోధనా సంచాలకుడు డా.పి.వి.సత్యనారాయణ, డా.సీహెచ్. ముకుందరావు, కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.కె.భాగ్యలక్ష్మి ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ అధిపతి నూక సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు రూపొందించిన పుస్తకాలు ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గొండు శంకర్, వ్యవసాయ శాఖ అధికారులు

పీఏసీఎస్ భవనంలో తాత్కాలికంగా కోర్టు..!

అభ్యంతరం చెప్పిన సంఘ అధికారులు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పట్టణంలోని పీఏసీఎస్ కొత్త భవనంలో తాత్కాలిక కోర్టు ఏర్పాటు స్థానికంగా గందరగోళానికి దారి తీసింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. పది రోజుల కిందట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎదురుగా ఉన్న నూతన భవనాన్ని కృష్ణాపురం వ్యవసాయ పరపతి సంఘం(పీఏసీఎస్)కు కేటాయించారు. దీన్ని స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్ ఇటీవల ప్రారంభించారు. పట్టణంలో ప్రస్తుతమున్న కోర్టు భవనం శిథిలావస్థకు చేరుకోవడంతో దాన్ని తొలగించి, నూతన భవనం నిర్మించేవరకు పీఏసీఎస్ భవనంలో తాత్కాలికంగా జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటు చేసి, విధులు నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోర్టు, కలెక్టర్‌కు లిఖిత పూర్వకంగా జూనియర్ కోర్టు కార్యాలయం తరపున న్యాయవాదులు విన్నవించారు. ఇంతలోనే ఆ భవనం పరిశీలనకు వచ్చిన న్యాయవాదులతో కృష్ణాపురం పీఏసీఎస్ ఛైర్మన్ శిమ్మ మాధవితో పాటు కొందరు అధికారులు భవనం తమదని, రైతుల సొమ్ముతో నిర్మించామని పేర్కొంటూ వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో న్యాయవాదులు జిల్లా కోర్టుతో పాటు, కలెక్టర్ దృష్టికి సమస్య తీసుకెళ్లారు. ఆయన స్పందించి కొత్త భవనంలోనే తాత్కాలిక జూనియర్ సివిల్ కోర్టు ఏర్పాటుకు లిఖిత పూర్వకంగా ఉత్తర్వులిచ్చారు. ఈ నేపథ్యంలో న్యాయవాదులు శుక్రవారం ఉత్తర్వులతో భవనం వద్దకు చేరుకుని ప్రధాన గేటుకు తాళాలు వేసి.. కోర్టు పేరిట బోర్డు ఏర్పాటు చేశారు.

బోర్డు ఏర్పాటు చేసిన న్యాయవాదులు

తితిదే ఆధ్వర్యంలో శ్రీవారి కల్యాణోత్సవాలు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు శ్రీవారి కల్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తితిదే కల్యాణం ప్రాజెక్టు సూపరింటెండెంట్ హరికృష్ణ, హిందూ ధర్మప్రచార పరిషత్తు సూపరింటెండెంట్ ఎం.క్రాంతికుమార్, జిల్లా ప్రోగ్రాం అసిస్టెంట్ జె.శ్యాంసుందర్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న సాయంత్రం ఇచ్ఛాపురం మండలం టి.బరంపురం ప్రాథమిక పాఠశాలలో, 10న కళింగపట్నం సాగరతీరంలోని మత్స్య నారాయణస్వామి దేవస్థానం ఆవరణలో, 11న శ్రీకాకుళం నగరం ఏడు రోడ్ల కూడలి వద్ద నగరపాలక సంస్థ క్రీడా మైదానంలో కల్యాణోత్సవాలు జరుగుతాయని పేర్కొన్నారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

గౌతు శివాజీతో లోకేశ్ భేటీ

తెదేపా నేత, మాజీ మంత్రి గౌతు శివాజీతో మంత్రి నారా లోకేశ్ భేటీ అయ్యారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయానికి శుక్రవారం వచ్చిన శివాజీకి లోకేశ్ ఎదురెళ్లి స్వాగతం పలికారు. అనంతరం ఇద్దరు నేతలు కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ప్రస్తుత, గత రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం సహా వివిధ అంశాలపై ఇద్దరు నేతలు చర్చించుకున్నారు. ఈ సమావేశంలో గౌతు శిరీష కుమారుడు శ్రావణ్ పాల్గొన్నారు. -ఈనాడు, అమరావతి

చక్రస్నాన తీర్థ ఘట్టానికి పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మహాశివరాత్రి సందర్భంగా శ్రీముఖలింగ క్షేత్రంలో నిర్వహించే ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డితో శుక్రవారం ఆయన ఫోన్లో మాట్లాడి ఏర్పాట్లపై సమీక్షించి సూచనలు చేశారు. ఈ నెల 15 నుంచి 18 వరకు ఉత్సవాలు నిర్వహించనున్న నేపథ్యంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. వంశధారలో చక్రస్నాన తీర్థ ఘట్టం నాడు భద్రతా ఏర్పాట్లు పటిష్ఠంగా ఉండాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా పెంచాలని ఎస్పీకి ఆదేశించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు.

నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ.. సింధియా, న్యూస్‌టుడే : నిరుద్యోగ యువతకు 'ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై)-4.0' ద్వారా ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్టు విశాఖలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్(సెమ్స్) సీఓఓ కమాండర్ (రిటైర్డ్) గోపీకృష్ణ శివ్వం తెలిపారు. వేర్‌హౌస్‌ల్లో ఎగ్జిక్యూటివ్‌లు, సహాయకులు, సూపర్‌వైజర్లు, రోబోటిక్ ఆటో మెషిన్ (పీఎల్‌సీ) అండ్ ఎస్‌సీఏడీఏ కోర్సులకు సంబంధించి 3 నెలల ఉచిత శిక్షణ ఉంటుందన్నారు. విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల పరిధిలో 18-30 ఏళ్ల వయసు ఉండి, పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణత కలిగిన అభ్యర్థులు అర్హులన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత ప్రభుత్వ గుర్తింపు నైపుణ్య సంస్థ ధ్రువీకరణ పత్రం జారీ చేసి, ఉపాధికి మార్గదర్శకత్వం చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు స్కిల్ ఇండియా డిజిటల్ హబ్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు విశాఖలోని సెమ్స్ కార్యాలయం, 77948 40934, 83319 01237, 86884 11100 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఉపాధి హామీ పథకం రద్దు తగదు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం తగదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్.అన్నాజీరావు అన్నారు. శ్రీకాకుళం నగరంలోని కలెక్టర్ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామీణ ప్రాంతాల్లో వలసలను అరికట్టడానికి తీసుకొచ్చిన పథకాన్ని రద్దు చేసి వీబీజీ రామ్‌జీ పేరిట కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడం అన్యాయమన్నారు. వేతనదారులు పని హక్కు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతనాల పెరుగుదలలో వ్యత్యాసాలు, పని దినాల కల్పనలో తేడాలొస్తాయని.. గుత్తేదారుల చేతుల్లో కూలీలు నలిగిపోతారన్నారు. నూతనంగా తీసుకొచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండు చేశారు. ఆ పార్టీ జిల్లా ఇన్‌ఛార్జి జీవీ త్రినాథరావు, నగర అధ్యక్షుడు ఆర్.సురేష్, కె.మధుసూదనరావు, కె.మల్లేశ్వరరావు, ఎం.చక్రవర్తి రెడ్డి, బి.గోవింద గోపాల్, రమణ, ఈశ్వరి తదితరులు పాల్గొన్నారు.

నిరసన తెలుపున్న కాంగ్రెస్ నాయకులు

రాష్ట్రాభివృద్ధికి కేంద్ర బడ్జెట్ దోహదం

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రాష్ట్రాభివృద్ధికి దోహదపడేలా కేంద్ర బడ్జెట్ ఉందని ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్ని జిల్లాల్లో ఉద్యోగ, ఉపాధి కల్పనకు నైపుణ్య శిక్షణ కార్యక్రమం, ఎంఎస్ఎంఈల ఏర్పాటుకు రూ.వేల కోట్లు కేటాయించారన్నారు. విశాఖపట్నం, విజయవాడ నగరాలు మరింత అభివృద్ధి చెందుతాయని తెలిపారు. గ్రామ్ స్వరాజ్ పథకంలో కేటాయింపులతో పొందూరు, ధర్మవరం, పెడన, మంగళగిరి ప్రాంతాల్లోని నేతన్నలకు మంచి రోజులు రానున్నాయన్నారు. జాతీయ కొబ్బరి మిషన్ నిధులతో ఉద్దానంలో కొబ్బరి, జీడిమామిడి తోటలు, తీరప్రాంతాల్లో గంధం చెట్లు పెంచే వారికి మరింత చేయూత లభిస్తుందని తెలిపారు. భాజపా జిల్లా అధ్యక్షుడు సిరిపురం తేజేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైడి వేణుగోపాలం, పలువురు నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఈశ్వరరావు, చిత్రంలో భాజపా జిల్లా నాయకులు

సాగుకు లేదు సాయం.. వరదొస్తే ముంపు ఖాయం!

భీమసముద్రం గెడ్డతో రైతులకు తప్పని ఇక్కట్లు

న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

'భారీ వర్షం కురిస్తే నీటి ఉద్ధృతి పెరిగి పంటల్ని ముంచేస్తోంది. సాగుకు సాయం చేయకపోయినా కోత దశలో ఉన్నప్పుడు నష్టం వాటిల్లేలా చేస్తోంది' అని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ఒడిశా కొండల నుంచి ముచ్చింద్ర, కేదారిపురం, బెన్నుగానిపేట, బాలకృష్ణాపురం, మునిభద్ర, మండపల్లి మీదుగా రత్తకన్నకు చేరుకుని.. ఆ తర్వాత బాహుదా నదీ జలాలతో కలిసి సాగరంలో సంగమం అవుతోంది భీమసముద్రం గెడ్డ. వర్షం కురిసినప్పుడు ఎగువ ప్రాంతాలు, కొండల మీదుగా జాలు వారిన నీరు గెడ్డగా రూపాంతరం చెందుతోంది. దీన్ని సద్వినియోగం చేసుకునే చర్యలు లేకపోవడంతో ఏడాదిలో 9 నెలలు నీరు లేకుండానే దర్శనమిస్తుంది.

రెండు నెలల కిందట కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన రోడ్డు, పంట పొలాలు

పరిష్కారం చూపాలి

గతేడాది వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ఇంజిను బోర్లు ఉపయోగించి నాట్లు వేశాం. మూడెకరాలకు రూ.50 వేలు వ్యయమైంది. ఆ తర్వాత వరద నీరు వచ్చి పంటను ముంచేసింది. రబీ సాగుకు బోరునే నమ్ముకున్నాం. ఏటా ఇదే వేదన. పంట చేతికొచ్చే వరకూ అనుమానమే. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి.

– సీహెచ్ రామయ్య, రైతు, రత్తకన్న

ఇదీ సమస్య

భీమసముద్రం గెడ్డలోకి ఎగువ నుంచి ఒక్కసారిగా నీరు చేరుతుంది. అక్కడి నుంచి దిగువకు పారే క్రమంలో ఉద్ధృతి ఎక్కువగా ఉంటే పంట పొలాల మీదుగా పారుతోంది. గెడ్డ ప్రవాహానికి సమీపంగానే ఉన్నా మండపల్లి, బుడ్డెపుపేట, బాలకృష్ణాపురం, మునిభద్ర, డెప్పూరు తదితర గ్రామాల్లో భూగర్భజలాలు వృద్ధి చెందడం లేదు. బోరు వేసినా నీరు పడని ప్రాంతాలెన్నో. గ్రామాల్లో నీటి అవసరాలకు చెరువుల పైనే ఆధారపడుతున్నారు. వర్షానికి చెరువులో నీరు నిలిస్తే పంటల సాగు చేస్తూ పశువుల్ని పెంచుతున్నారు.

ఇలా చేస్తే మేలు

గెడ్డ ప్రవాహ మార్గంలో కేదారిపురం నుంచి రత్తకన్న వరకు 12 చెరువులున్నాయి. వీటిని గొలుసుకట్టు చెరువులుగా గతంలో గుర్తించారు. వాటిలో నీరు తక్కువగా ఉంటోంది. గెడ్డలో వరద నీరు చేరినప్పుడు చెరువులకు మళ్లించగలిగితే ఒకదాని తర్వాత మరొకటి నిండి భూగర్భజలాల వృద్ధికి తోడ్పడతాయి. అదే సమయంలో తేలుకుంచి, రత్తకన్న, మండపల్లి ప్రాంతాలకు ముంపు సమస్య తప్పుతుందని ప్రణాళిక రూపొందించినా అమలు చేయలేదు. ఈ విషయమై మరోసారి ఇంజినీర్ల బృందం అధ్యయనం చేస్తే ఒకే చర్యతో మూడు సమస్యలకు పరిష్కారం లభించినట్లే. కరవు గ్రామాల్లోనూ రెండు పంటల సాగుకు వీలవుతుంది. ఒక పంట పండినా రైతులకు మేలు జరుగుతుంది.

అధ్యయనం చేయిస్తాం

భీమసముద్రం గెడ్డ పరిసర ప్రాంతాల్లో పంటల సాగుకు ఎదురవుతున్న ఇబ్బందులు తెలుసుకున్నాం. పరిష్కారానికి చర్యలు, అవసరమైన నిధుల విషయమై అధికారుల బృందంతో అధ్యయనం చేయిస్తాం. గతంలో నీరు-చెట్టు పథకం కింద అభివృద్ధి చేయడానికి ప్రణాళిక రూపొందించాం. ఆ ప్రయత్నం కొనసాగి ఉంటే సమస్య తప్పేది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఉపయోగపడేలా మంచి పథకాలు అమలు చేస్తున్నాయి. గెడ్డ కారణంగా అన్నదాతలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటాం.

– బెందాళం అశోక్, ప్రభుత్వ విప్, ఇచ్ఛాపురం

విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

కొత్తూరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి చెందిన ఘటన కొత్తూరు మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు కథనం మేరకు వివరాలివి. జోగిపాడు గ్రామానికి చెందిన ముందూరు ప్రకాశరావు (55) మెట్టూరులో కాలనీలో నివాసముంటున్నారు. ఈయన 40 ఏళ్లుగా ఈ ప్రాంతంలో విద్యుత్తు పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఎప్పటిలాగానే ఉప్పరపేట గ్రామంలోని ఓ ఇంటికి వైరింగ్ చేసేందుకు వెళ్లారు. పనిచేస్తూ విద్యుదాఘాతానికి గురై ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. సమాచారం అందుకున్న భార్య జానకి, కుటుంబ సభ్యులు కొత్తూరు సామాజిక ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. కుమార్తెలు అశ్విని, లక్ష్మి, కుమారుడు అనీల్‌రాజ్ ఉన్నారు. పెద్ద కుమార్తెకు వివాహమైంది. భార్య ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ తిరుపతిరావు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం పాతపట్నం సామాజిక ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు పేర్కొన్నారు.

ప్రకాశరావు (పాత చిత్రం)

ఆసియా సెపక్‌తక్రా పోటీలకు ఎంపిక

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: రాగోలుకు చెందిన గేదెల దుర్గాప్రశాంతి శ్రీలంకలో ఈ నెల 6 నుంచి నిర్వహించనున్న ఆసియా సెపక్‌తక్రా పోటీలకు ఎంపికైంది. ఇటీవల ఒంగోలు, గోవాలో నిర్వహించిన రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ చూపింది. ఈ సందర్భంగా ఆమెను జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ అధ్యక్షుడు ఎమ్మెస్సార్ కృష్ణమూర్తి, డీఎస్ఏ కోచ్ అర్జున్‌రావు రెడ్డి, క్రీడాకారిణులు అభినందించారు.

దుర్గాప్రశాంతి

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	150	255	275

ఆర్టీసీ బస్సు, కారు ఢీకొని చోదకుడి దుర్మరణం

విశాలాక్షినగర్ (విశాఖపట్నం), న్యూస్‌టుడే: బీఆర్టీఎస్ మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆ వివరాలిలా.. కాకినాడ ఏపీఎస్పీ క్వార్టర్స్‌కు సమీపంలో నివాసం ఉంటున్న బంగారు రాజేష్(35) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్వగ్రామమైన రణస్థలంలో అమ్మవారి పండగకు కుటుంబ సభ్యులతో శుక్రవారం కాకినాడ నుంచి కారులో బయలుదేరాడు. సింహాచలంలో కొంతమంది బంధువులను ఎక్కించుకుని మొత్తం ఏడుగురితో అడివివరం మీదుగా హనుమంతువాక బీఆర్టీఎస్ మధ్య దారిలో శ్రీకాకుళం వైపు వెళ్తుండగా ధారపాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నడుపుతున్న రాజేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. అతని భార్య, కుమారుడు సహా బంధువులకు స్వల్ప గాయాలు కావడంతో వారిని సమీపంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

FLAT FOR SALE

శ్రీకాకుళం DEO ఆఫీసు వెనుక శ్రీచైతన్య స్కూల్ దగ్గర లక్ష్మీనగర్ 3వలైన్‌లో AAప్లాజా 2nd ఫ్లోర్ 1070 SFT గల 2BHK ఫ్లాట్ నెం:301 అమ్మకమునకు కలదు 6 స్టీల్ డోర్స్ &ఫుల్ స్టీల్ గ్రిల్స్ ✆ విశ్వప్రభాకరరావు, సోంపేట 9490489471, 9182423492

HOUSE FOR SALE

శ్రీకాకుళం విశాఖ 'బి' కాలనీ సాయిబాబా ఆలయం వెనుక 2079 చ॥అ॥ల విస్తీర్ణంలో 2 BHK ఇండిపెండెంట్ ఇల్లు అమ్మబడును. రేటు- 1.5Cr నో బ్రోకర్స్. ✆ 9440195959.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

PLOT FOR SALE

320 Sq.yds Plot for sale in D L Nagar, Near Lakiddam junction Vizianagaram. Contact: 9866411373

223 Sq.yds Plot For Sale in Maruti Nagar Phase 2, K L Puram Vizianagaram. contact: 9866411373

Bhogapuram East NH-16, Nr. International Airport Gated Community Open Plots in PH-1, 2, 3, 4.... Size: 167, 200, 400, 600 Syds. Sale. ✆ 9346516388.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

COMMERCIAL

శ్రీకాకుళం RTC కాంప్లెక్స్ దగ్గర 2 G+3 బిల్డింగ్స్ 15500 & 5500SFT విద్యాసంస్థలు హాస్పిటల్స్ బ్యాంక్స్ అద్దెకు ✆9703779230 -9398873241.

JOBS

ఉచిత శిక్షణ భోజనం మరియు వసతి సౌకర్యం & ఉద్యోగావకాశాలు గాజువాకలో అర్హత: 10 ఆపైన. వయసు : 18-30. ✆ 9490441513, 7331144861.

BR INFRACON నందు పనిచేయుటకు సైట్ ఇంజినీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/M.Tech అర్హతకలిగి పైపులైన్లు, ఇరిగేషన్ వర్క్ నందు 3to4 సం॥లు అనుభవం కలిగి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలనందు పనిచేయుటకు కావలెను. బయోడేటాను info@brinfracon.com కి పంపగలరు. ✆ 79955 57831

క్లినిక్‌లో పనిచేయుటకు 30సం॥లు దాటిన 10th పాస్ అయిన ఫిమేల్ అసిస్టెంట్స్ శ్రీకాకుళం డే&నైట్ జం॥కి దగ్గరగా ఉన్నవారు (జీ:12వేలు) 8885555513

Rks ఫౌండేషన్‌లో పనిచేయుటకు GNM B.Sc నర్సు అనుభవంగల స్టాఫ్, 20 వేలు జీతం & వార్డ్‌బాయ్స్, ఆయాలు, జీతం 15 వేలు, ఫుడ్, అకామిడేషన్ ఫ్రీ. సికింద్రాబాద్- 9676532323.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

వైజాగ్ హాస్టల్‌లో వంట మాస్టర్‌కు హెల్పర్‌గా పనిచేయుటకు మగ లేదా భార్యభర్తలు కావలెను. ఉచిత భోజనం, వసతి కల్పించబడును. 6300442703.

FACULTY/ TEACHERS

క్రాంతి విద్యానికేతన్ సింగుపురంలో హయ్యర్ క్లాసులకు ఇంగ్లీషు & బయాలజీ సబ్జెక్టులను బోధించుటకు టీచర్స్ కావలెను జీతం 25000/- అనుభవం గలవారికి ప్రాధాన్యత సంప్ర: 9441359684, 7893805797.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranja@oswalhydraulics.com ✆ 9669841000

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

నిర్లక్ష్యం వీడరు.. సమస్య పరిష్కరించరు

నెలల తరబడి శుద్ధజలం వృథా అవుతున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర నిరసన వ్యక్తం చేస్తున్నారు. సోంపేటలో ట్యాంకులకు నీరు సరఫరా అయ్యే పైపులు మూడు నెలలుగా మరమ్మతులకు గురై స్థానిక బాలికోన్నతపాఠశాలకు సమీపంలో శుద్ధజలం వృథాగా పోతూ ఈ మార్గం బురదమయమవుతోంది. వాహనాదారులు, పాదచారులు, విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. 'ఈనాడు'లో కథనం రాగానే లీకేజీ ప్రాంతంలో గొయ్యి తవ్వి విడిచిపెట్టారే తప్ప సమస్య పరిష్కరించడం లేదని పలువురు పేర్కొంటున్నారు. దీనిపై పంచాయతీ అభివృద్ధి అధికారిణి ఎం.శాంతి కుమారి మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

క్రమశిక్షణతోనే సేవాభావం

స్కౌట్స్ విద్యార్థులకు క్రమశిక్షణ అలవడుతుందని, అదే సమయంలో సేవాకార్యక్రమాల్లో పాల్గొనే అవకాశాలు ఉంటాయని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, స్కౌట్స్ మాస్టర్ కె.సూర్యారావు అన్నారు. సురంగిరాజా ప్రభుత్వ ఉన్నత పాఠశాల (పీఎంశ్రీ హైస్కూల్)లో రెండు స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్లను శుక్రవారం ప్రారంభించారు. స్కౌట్స్, గైడ్స్ విద్యపై అవగాహన కల్పించారు. స్కౌట్స్ మాస్టర్ సాయిబాబా, గైడ్స్ కెప్టెన్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. –న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కూటమితోనే ప్రజారంజక పాలన

మందస, న్యూస్‌టుడే : కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రంలో ప్రజారంజక పాలన సాగుతోందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. మందసలో జల్‌జీవన్ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. అంతకుముందు జల్‌జీవన్ ద్వారా ఇంటింటికీ కుళాయిలు, హొన్నాలి పంచాయతీ కొరడాబడిలో నిర్మించిన అంగన్‌వాడీ భవనం, గౌడుగురంటి-అంబటికంబారం మధ్య నిర్మించిన తారు రోడ్డు, సిద్ధిగాం పంచాయతీ శ్రీరాంపురం వద్ద రూ.40 లక్షలతో నిర్మించిన ఎంపీఎఫ్‌సీ గిడ్డంగి, సొండిపూడిలో హెల్త్ క్లినిక్‌లను ప్రారంభించారు. కార్యక్రమాల్లో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మందసలో జల్‌జీవన్ మిషన్ పథక పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గౌతు శిరీష

పీఆర్సీ అమలు చేయండి

మందసలో ప్రతులు ప్రదర్శిస్తున్న ఉపాధ్యాయులు

మందస, కవిటి గ్రామీణం, న్యూస్‌టుడే: పీఆర్సీ అమలు చేయాలని యూటీఎఫ్ మండలశాఖ సభ్యులు డిమాండు చేశారు. మందసలోని విద్యా వనరుల కేంద్రం వద్ద 'ఊరి బడి కాపాడుకుందాం' ప్రతులను శుక్రవారం ఆవిష్కరించారు. వినతి పత్రాన్ని ఎంఈవోలు లక్ష్మణరావు, భాస్కరరావులకు అందజేశారు. ★ కవిటి విద్యావనరుల కేంద్రం వద్ద యూటీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎం.మురళీ ప్రకాశ్, సభ్యులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించేలా చొరవ చూపాలి

పలాస, వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగుల ఆర్థిక బకాయిలు చెల్లించేలా సర్కారు దృష్టికి తీసుకెళ్లాలని ఆ సంఘం ప్రతినిధులు విన్నవించారు. పలాస తెదేపా కార్యాలయంలో ఎమ్మెల్యే గౌతు శిరీషకు శుక్రవారం సోంపేట, పలాస తాలూకా యూనిట్ ఉద్యోగులతో కలిసి వినతిపత్రం అందించారు. జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ఎస్.సోమేశ్వరం, సోంపేట యూనిట్ అధ్యక్షుడు ఎం.లక్ష్మణరావు, కార్యదర్శి ఆర్.వెంకటరమణ పాల్గొన్నారు. ★ ఏపీటీఎఫ్ వజ్రపుకొత్తూరు మండలశాఖ ప్రతినిధులు విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో దశరథకు వినతి పత్రం అందించారు.

విద్యార్థి విహారం.. విజ్ఞాన చైతన్యం

క్షేత్రస్థాయి పర్యటనలకు డిగ్రీ విద్యార్థులు

– న్యూస్‌టుడే– పలాస పట్టణం

విద్యార్థుల్లో వివేకానికి, వికాసానికి విజ్ఞాన సముపార్జనకు విహారయాత్రలు ఎంతో దోహదం చేస్తాయి. చారిత్రక ప్రదేశాలను సందర్శిస్తే మన సాంస్కృతిక వైభవం అవగతమవుతుంది. శాస్త్రీయ సంబంధిత ప్రదేశాలైతే క్షేత్రస్థాయిలో ప్రయోగాత్మక, విశ్లేషనాత్మక జ్ఞానాన్ని అలవరచుకోవచ్చు. వాణిజ్య పర్యటనైతే ఆయా ప్రదేశాల్లో సుంకాలు, వ్యాపారాలు తదితర విషయాలపై అవగాహన కలుగుతుంది. పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల కాలంలో ఈ తరహా పర్యటనలు చేస్తున్నారు.

బ్రహ్మపుర ఐఐఎస్ఈఆర్ వద్ద పలాస డిగ్రీ కళాశాల విద్యార్థులు

✤ శాస్త్ర పర్యటనలో భాగంగా 85 మంది సైన్సు విద్యార్థులు 10 మంది అధ్యాపకులతో కలిసి బ్రహ్మపురలోని ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు అండ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్‌ను సందర్శించారు. అక్కడి నిపుణుల ద్వారా ప్రయోగశాలల్లోని శాస్త్రీయ అంశాలతో పాటు కోర్సుల వివరాలు తెలుసుకున్నారు.

✤ చారిత్రక పర్యటనలో భాగంగా ప్రాచీన బౌద్ధక్షేత్రం శాలిహుండం, ఏకైక కూర్మనాథ క్షేత్రంతో పాటు సంప్రదాయ జీవనశైలికి చిరునామాగా మారిన కూర్మ గ్రామాన్ని సందర్శించారు. శాలిహుండంలో శాక్యముని స్మృతులు, కూర్మనాథక్షేత్రంలో క్షేత్ర మహత్యంతో పాటు అక్కడి దేవాలయ నిర్మాణశైలి, కూర్మ గ్రామంలోని సంప్రదాయ జీవనశైలిని చూసి ముగ్ధులయ్యారు.

కెరీర్ అభివృద్ధికి దోహదం

విద్యార్థులు పాఠాలు విన్నదానికంటే ప్రత్యక్షంగా, ప్రయోగాత్మకంగా ఎక్కువ విషయాలు గ్రహిస్తారు. తద్వారా సృజనాత్మకత, విశ్లేషణాత్మక జ్ఞానాన్ని పెంచుకుంటారు. విద్యార్థి జీవితంలో అత్యంత ముఖ్యమైన కెరీర్ అభివృద్ధికి ఈ పర్యటనలు ఎంతో దోహదం చేస్తాయి.

– జె.వెంకటలక్ష్మి, ప్రిన్సిపల్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పలాస

✤ వాణిజ్య పర్యటనలో భాగంగా బ్రహ్మపురలోని మార్కెట్‌ను సందర్శించారు. మన రాష్ట్రానికి, ఒడిశా రాష్ట్రానికి పన్నుల వ్యత్యాసాలను తెలుసుకున్నారు. ఛత్రపూర్‌లోని ప్రపంచ ఏడు వింతలు నమూనాలను సందర్శించి వాటి విశేషాల పట్ల ఆకర్షితులయ్యారు.

✤ భూగర్భ విశేషాల పర్యటనలో భాగంగా బొర్రాగుహలను సందర్శించి సహజంగా ఏర్పడిన కోట్ల ఏళ్లనాటి గుహల విశేషాలను తెలుసుకున్నారు. భూ ఉపరితలంపై ఆక్సిజన్ స్థాయి, అక్కడి నుంచి గుహల్లో కిందకు వెళ్లే కొద్దీ గాలిలోని ఆక్సిజన్ శాతం, పీడనం వ్యత్యాసాలను అనుభవ పూర్వకంగా అవగతం చేసుకున్నారు.

శాస్త్రీయ అంశాలపై అవగాహన..

శాస్త్రీయ పర్యటన మాకెంతో అనుభూతికి లోను చేసింది. కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలోని ఐఐఎస్ఈఆర్‌లో అక్కడున్న నిపుణుల ద్వారా ఎలాంటి అవకాశాలుంటాయి, వివిధ కోర్సులు, వాటి ప్రయోజనాలు తెలుసుకున్నాం.

– సౌమ్యానాయక్, ద్వితీయ బీఎస్సీ

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 8008574279 9063144707

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: పలాస మండలం దానగోరలో డ్రైనేజీలు లేక ఇబ్బంది పడుతున్నాం. - **స్థానికులు** **సమాధానం:** త్వరలోనే సమస్య పరిష్కరిస్తాం. - **సుధాకర్, పంచాయతీ కార్యదర్శి, తర్లాకోట** – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

? మార్కెట్ రోడ్డు ముఖద్వారం వద్ద దుకాణాలు ఏర్పాటు చేయడంతో వాహన రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. - **వి.నాగరాజు, ఇచ్ఛాపురం** ★ ఆక్రమణలు తొలగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతాం.
- **ఎన్.రమేష్, కమిషనర్, ఇచ్ఛాపురం**
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? కంచిలి మండలం జాడుపూడి కాలనీ పరిసరాల్లో మురుగు కాలువలపై పలకలు లేకపోవటంతో దోమలు బెడద ఎక్కువగా ఉంది.
- **నాగు, స్థానికుడు** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - **ఈశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి, జాడుపూడి**
– న్యూస్‌టుడే, కంచిలి గ్రామీణం

దుర్వాసన.. దోమల బెడద

ఇచ్ఛాపురం మండలం మండపల్లి గ్రామంలో నివాసాల సమీపంలో ప్లాస్టిక్, ఇతర వ్యర్థాలు దర్శనమిస్తున్నాయి. నెలలు గడుస్తున్నా వాటిని తరలించకపోవడంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని స్థానికులు పేర్కొంటున్నారు. రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దృష్టికి పలుమార్లు తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని వాపోతున్నారు. ఈ విషయమై ఏవో కె.రామారావును వివరణ కోరగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

రాకపోకలకు అవస్థ..

పలాస-కాశీబుగ్గ పురపాలక సంఘంలో టెలికాం ఎక్స్ఛేంజ్ కార్యాలయం కూడలి వద్ద కల్వర్టు ప్రమాదకరంగా తయారైంది. కూడలి వద్ద ఉన్న కాలువపై పలకలు ఎగుడుదిగుడుగా ఉండటంతో వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పరిశీలించి మరమ్మతులు చేయించేలా చర్యలు తీసుకుంటామని ఏఈ కిరణ్ తెలిపారు. – న్యూస్‌టుడే, పలాస

పూడిక తొలగించండి సారూ...

పలాస మండలం శాసనాంలోని ప్రధాన వీధిలో కాలువలు శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు. పూడిక పేరుకుపోయి మురుగు ముందుకు కదలట్లేదని స్థానికులు పేర్కొంటున్నారు. అధికారులు స్పందించి తొలగింపు పనులు చేపట్టాలని కోరుతున్నారు. ఈ విషయం పలాస డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు దృష్టికి తీసుకెళ్లగా త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

బంగ్లామార్గం.. పగుళ్లమయం

ఇచ్ఛాపురం పాత జాతీయ రహదారి నుంచి రైల్వే స్టేషన్‌కు వెళ్లే బంగ్లారోడ్డు మార్గం పగుళ్లు ఏర్పడి అధ్వానంగా మారింది. సీసీ రహదారి కావడం ఏప్పుడు ఏం జరుగుతుందోనని వాహన చోదకులు వాపోతున్నారు. ప్రమాదాల బారిన పడకుండా నిత్యం రద్దీగా ఉండే ఈ మార్గాన్ని మరమ్మతులు నిర్వహించాలని కోరుతున్నారు. దీనిపై పుర కమిషనర్ నల్ల రమేష్ స్పందిస్తూ పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

మార్కెట్ క్రమబద్ధీకరణ

సోంపేట కూరగాయల మార్కెట్ క్రమబద్ధీకరణ చర్యలు ప్రారంభమయ్యాయి. గతంలో బజారు లోపల పార్కింగ్ లేకపోవడం, మార్కెట్ నిర్వాహకులు స్థలం కొరతతో ఎక్కడ పడితే అక్కడ వాహనాలు నిలిపేవారు. చెత్త కూడా పేరుకుపోయేది. పరిస్థితి గమనించి పంచాయతీ ఈవో ఎం.శాంతికుమారి బజారు క్రమబద్ధీకరణకు పూనుకున్నారు. కూరగాయలు, చేపలు, మాంసం విక్రయ కేంద్రాలను మెరుగుపర్చడంతోపాటు వాహనాలు నిలిపేందుకు ప్రత్యేకంగా స్థలాలు కేటాయించారు. దీంతో కష్టాలు తీరనున్నాయని వినియోగదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, సోంపేట

కేసుల పరిష్కారం దిశగా చర్యలు తీసుకోండి

మాట్లాడుతున్న జడ్జి కిశోర్‌బాబు. చిత్రంలో న్యాయమూర్తులు, న్యాయవాదులు

సోంపేట, న్యూస్‌టుడే: ఈ నెల 14న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆరో అదనపు జిల్లా జడ్జి కోడూరు కిశోర్‌బాబు సూచించారు. శుక్రవారం సోంపేట కోర్టులో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజీకి అనుకూలమైన కేసులన్నింటినీ పరిష్కరించాలన్నారు. సీనియర్ సివిల్‌జడ్జి జె.శ్రీనివాసరావు, జూనియర్ సివిల్‌జడ్జి కె.శ్రీనివాస్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఎస్.ఎస్.శైలేంద్ర, ప్రభుత్వ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

సర్వే వేగవంతం చేయండి

హిమగిరిలో సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో ఐవీ రమణ

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వేను త్వరగా పూర్తి చేయాలని డీఎల్‌పీవో ఐవీ రమణ పేర్కొన్నారు. పలాస మండలంలోని హిమగిరి, కేదారిపురం, చినంచల, పెదంచల, బ్రాహ్మణతర్లాల్లో సచివాలయ ఉద్యోగులు చేస్తున్న సర్వే తీరును డిప్యూటీ ఎంపీడీవో మెట్ట వైకుంఠరావుతో కలిసి ఆయన శుక్రవారం పర్యవేక్షించారు.

విజన్ బిల్డింగ్‌పై శిక్షణ

పలాస గ్రామీణం: పలాస స్త్రీ శక్తి భవనంలో విజన్ బిల్డింగ్-3పై వీవోఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులకు రెండో రోజు శిక్షణ ఇచ్చారు. ఆరోగ్యం, విద్య, వ్యవసాయం, సామాజిక భద్రత, ఆస్తుల సృష్టి, ప్రవర్తనల మార్పు, సుస్థిర జీవనం, సామర్థ్యాల పెంపు అనేవి ప్రాధాన్యత అంశాలపై ప్రణాళికలు తయారు చేసుకోవడానికి శిక్షణ ఇస్తున్నట్లు ఏపీఎం జాంబవతి తెలిపారు.

చక్రాల కుర్చీ అందజేత

కాశీబుగ్గ: కాశీబుగ్గలోని పెసరపాడుకు చెందిన బి.రాజమ్మకు వీల్‌ఛైర్‌ను జిల్లా సైనిక బోర్డు అధికారి శైలజ అందజేశారు. రాజమ్మ భర్త బాబూరావు విశ్రాంత ఆర్మీ ఉద్యోగి. రాజమ్మ నడవలేని స్థితిలో ఉండటంతో ఈ మేరకు సైనిక బోర్డు తరఫున వీల్‌ఛైర్ అందజేశారు.

పోటీతత్వంతో ముందుకు సాగాలి

వజ్రపుకొత్తూరు గ్రామీణం: ప్రాథమిక దశ నుంచే విద్యలో పోటీతత్వంతో ముందుకుసాగాలని ప్రధానోపాధ్యాయుడు బి.సతీశ్‌కుమార్ పేర్కొన్నారు. మండలస్థాయి క్విజ్ పోటీలో పెద్దమురహరిపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతగా నిలవడంతో విద్యార్థులను అభినందించారు.

విజేతకు అభినందన

వజ్రపుకొత్తూరు: వజ్రపుకొత్తూరు మండలం గరుడభద్రలోని శ్రీ గాయత్రీ విద్యాలయ పదో తరగతి విద్యార్థి ఐ.శివశంకర్ ఇటీవల ఇండోనేషియాలో జరిగిన స్కేటింగ్ ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో బంగారు పతాకం సాధించాడు. ఈ మేరకు ఉపాధ్యాయులు శుక్రవారం విద్యార్థిని అభినందించారు.

అంగన్‌వాడీ కేంద్రానికి వితరణ

పలాస గ్రామీణం: క్రెడిట్ యాక్సెస్ గ్రామీణ లిమిటెడ్ మందస శాఖ ఆధ్వర్యంలో పలాస మండలం లొత్తూరు అంగన్‌వాడీ కేంద్రం చిన్నారులకు పది చిన్న పిల్లల కుర్చీలు వితరణ చేశారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా వితరణ చేసినట్లు ఏరియా మేనేజర్ పి. చక్రధర్‌రావు తెలిపారు. సూపర్‌వైజర్ లత పాల్గొన్నారు.

సోలార్ దీపాలు ప్రారంభం

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: మత్స్యసాగర మాల కార్యక్రమంలో భాగంగా రెండో విడతలో వజ్రపుకొత్తూరు మండలం మంచినీళ్లపేట సముద్ర తీరంలో శుక్రవారం సోలార్ దీపాలను ప్రారంభించారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత ఆశయాలు నిర్దేశించుకోండి

కంచిలి, న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత ఆశయాలను నిర్దేశించుకుని ఆ దిశగా కృషిచేయాలని గురుకుల పాఠశాలల జిల్లా సమన్వయ అధికారి యశోధలక్ష్మి సూచించారు. కంచిలి అంబేడ్కర్ గురుకుల పాఠశాల ఆవరణలో వీడ్కోలు సభను ప్రిన్సిపల్ ఎన్‌వీ రమణయ్య సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

రోడ్డు పనులకు శ్రీకారం

ఇచ్ఛాపురం, వజ్రపుకొత్తూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురంలో మంగళవారంపేట అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రణాళికేతర నిధులు రూ.5 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శుక్రవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి, వార్డు తెదేపా బాధ్యుడు రంగాల శ్రీనివాస రెడ్డి, పట్టణ తెదేపా ప్రధాన కార్యదర్శి నందిగాం కోటి, పి.వెంకటరావు పాల్గొన్నారు. ★ వజ్రపుకొత్తూరు మండలంలోని గూనాళపాడులో సీసీ రోడ్డు పనులకు తెదేపా ప్రధాన కార్యదర్శి కర్ని రమణ శంకుస్థాపన చేశారు.

జనసేన నాయకుల పర్యటన

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే : పురుషోత్తపురంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ లోల్ల రాజేష్ ఆధ్వర్యంలో నాయకులు పర్యటించారు. ఇక్కడి సమస్యలను ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లి, సాధ్యమైనంత త్వరగా పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు.

క్విజ్ విజేతలకు ప్రశంసలు

కంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: మకరాంపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో సిక్కోలు గణిత ఉపాధ్యాయ వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి గణిత క్విజ్ పోటీలు నిర్వహించారు. 6, 7వ తరగతుల వారు పాల్గొన్న ఈ పోటీల్లో ఎంఎస్‌పల్లి పీఎంశ్రీ ఆదర్శపాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచారు. విజేతలకు పాఠశాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

ఆకట్టుకున్న ప్రదర్శన

ఒడిశా సొన్నాపూర్ సాగరతీర ఉత్సవాల్లో (బీచ్ ఫెస్టివల్స్) పలు నృత్యాలతో ఆకట్టుకున్న ఇచ్ఛాపురం కళాకారులను ఒడిశా అధికారులు సత్కరించారు. స్థానిక శ్రీస్వేచ్ఛ నృత్యతరంగణి సంస్థ కళాకారులు గురువారం రాత్రి కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలిచ్చారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

విద్యా పరికరాల పంపిణీ.. సోంపేట, న్యూస్‌టుడే: యువత, విద్యార్థులకు వేటూ సక్సెస్ సంస్థ ఆదర్శనీయమైన సేవలు అందిస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం సంస్థ వ్యవస్థాపకుడు దామోదరరావు ఆధ్వర్యంలో ఎర్రముక్కాం, నడుమూరు పాఠశాలలో జరిగిన కార్యక్రమాల్లో వక్తలు మాట్లాడారు. విద్యార్థులకు అవసరమైన విద్యాపరికరాలు, పరీక్షల సామగ్రి కిట్‌లు అందించారు.

ఈదుపురంలో వైభవంగా దీపయాత్ర

ఇచ్ఛాపురం మండలం ఈదుపురంలో ఇందుకేశ్వర స్వామివారి ఆలయ పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు మహా శివరాత్రి పూజల్లో భాగంగా శివమాలలు ధరించారు. శుక్రవారం గ్రామంలో దీక్ష చేపట్టిన భక్తులంతా ప్రత్యేక దీపారాధన కార్యక్రమాన్ని చేపట్టారు. పలు వీధుల మీదుగా దీపయాత్ర నిర్వహించారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

సందడిగా పాఠశాల వార్షికోత్సవం

ఇచ్ఛాపురంలోని పురుషోత్తపురంలో శుక్రవారం పుర ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవం సందడిగా జరిగింది. ఎంఈవో కె.అప్పారావు హెచ్ఎం వెంకటరావు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

విద్యాంజలి 2.0 కార్యక్రమంపై అవగాహన

ఇచ్ఛాపురం, కంచిలి, కవిటి గ్రామీణం : విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దే ప్రభుత్వ విద్యాలయాల అభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం చేయడమే విద్యాంజలి 2.0 అని మండల విద్యాశాఖాధికారులు అన్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం వ్యాప్తంగా ప్రధానోపాధ్యాయులు, సీఆర్ఎంటీ, స్కూల్ మేనేజ్‌మెంట్ అధ్యక్షులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.

బ్రహ్మపురపై రాయగడ విజయం

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: బ్రహ్మపుర రాజ్‌పుత్ క్లబ్‌పై ఒడిశా రాయగడ క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఇచ్ఛాపురం రాజావారి మైదానంలో జరుగుతున్న వెచ్చాజయంతి స్మారక టీ20 అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం ఈ రెండు జట్ల మధ్య మ్యాచ్ నిర్వహించారు. నిర్వాహకులు సత్తాచాటిన వారికి నగదు, జ్ఞాపికను అందజేశారు.

బాలలను పనిలో పెడితే చర్యలు.. కాశీబుగ్గ, న్యూస్‌టుడే: బాలలతో పనులు చేయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సహాయ కార్మిక శాఖాధికారి విజయ్‌కుమార్ అన్నారు. బడి బయట పిల్లలను గుర్తించడానికి కాశీబుగ్గలో పలు ప్రాంతాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు.

పల్లెల్లో అభివృద్ధికి బాటలు

బూర్జపాడులో సీసీ రోడ్డు నిర్మాణం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

గత వైకాపా సర్కారు పల్లెల అభివృద్ధిని పూర్తిగా విస్మరించింది. ఎక్కడ చూసినా గుంతల రోడ్లతో ప్రజలు నరకం చూశారు. రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ సమస్యపై ప్రత్యేక దృష్టిసారించింది. అభివృద్ధికి బాటలు వేస్తోంది. దీంతో గ్రామీణ ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇచ్ఛాపురం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో రూ.120 కోట్లకు పైగా నిధులతో రహదారి పనులు చేపడుతున్నారు. ప్రధాన మార్గాలతోపాటు అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోంది.

✦ ప్రస్తుతం 2025-26 సంవత్సరానికి ఉపాధి నిధులతో పల్లెల్లో నిర్మిస్తున్న అంతర్గత రహదారులతో పాటు తదితర అభివృద్ధి పనులు చేసేందుకు కార్యాచరణ రూపొందించారు. ఈ నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో ఇప్పటికే కొన్ని పనులు పూర్తి కాగా మరి కొన్ని పనులకు ఇటీవల స్థానిక ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేశారు.

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో చురుగ్గా రహదారి పనులు

ఫేజ్-1, ఫేజ్-2లో రహదారుల వివరాలు

మండలం	సీసీ రోడ్లు	నిధులు (రూ.కోట్లు)	బీటీ రోడ్లు	నిధులు (రూ.కోట్లు)
ఇచ్ఛాపురం	274	15.75	19	10.70
కవిటి	236	38.85	18	21.20
కంచిలి	80	10.85	25	11.55
సోంపేట	217	34.87(లక్షలు)	23	11.56

ఇబ్బందులు తీరాయి..

మా గ్రామంలో కొన్నేళ్లుగా గుంతల రోడ్లపై రాకపోకలపై సాగించేందుకు నానా ఇబ్బందులు ఎదుర్కొనేవాళ్లం. ప్రస్తుతం పలు వీధుల్లో రహదారులు నిర్మాణం పూర్తి చేశారు. మరి కొన్నిచోట్ల పనులు ప్రారంభం కావడంతో సంతోషంగా ఉంది. – దుర్యోధన రెడ్డి, బెనుగానిపేట

నాణ్యతతో రోడ్లు..

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో రోడ్ల నిర్మాణాలు అధికారుల పర్యవేక్షణలో నాణ్యతతో జరిగేలా జాగ్రత్తలు తీసుకున్నాం. గ్రామాల్లో సీసీ రహదారులు, అంతర్గత రహదారులు, మురుగు కాలువల నిర్మాణాలు వేగంగా చేస్తున్నాం. రోడ్లు పటిష్ఠంగా ఉండాలని గుత్తేదారులకు సూచించాం. నిర్మించిన ప్రతి రోడ్డును క్వాలిటీ కంట్రోల్ బృందాలు తనిఖీలు చేపడుతున్నాయి. – హిమసాగర్, ఏఈ, పంచాయతీరాజ్, ఇచ్ఛాపురం.

మహిళలపై దాడులకు వ్యతిరేకంగా పోరాడుదాం

సమావేశంలో మాట్లాడుతున్న లక్ష్మి

పలాస గ్రామీణం, న్యూస్‌టుడే: మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం(పీవోడబ్ల్యూ) రాష్ట్ర అధ్యక్షురాలు ఎం.లక్ష్మి పిలుపునిచ్చారు. పలాస మండలం బొడ్డపాడులో ప్రగతిశీల మహిళా సంఘం సర్వసభ్య సమావేశంలో శుక్రవారం ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా బతకల ఈశ్వరమ్మ, ఉపాధ్యక్షురాలిగా బాగు చిన్నప్పన్నమ్మ తదితరులను ఎన్నుకున్నారు.

(c) eenadu

టెక్కలి

●టెక్కలి ●నరసన్నపేట ●పాతపట్నం

మాట్లాడుతున్న ప్రిన్సిపల్ పోలినాయుడు

పర్యావరణంపై అవగాహన

నరసన్నపేట, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణంపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో శ్రీకాకుళం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వై.పోలినాయుడు మాట్లాడారు. ప్రధానోపాధ్యాయుడు పి. వెంకటరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

నందిగాం, న్యూస్‌టుడే: స్థానిక జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల విద్యార్థులు మాదక ద్రవ్యాలపై శుక్రవారం నందిగాం పుర వీధుల్లో అవగాహన ర్యాలీ చేపట్టారు. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కె. హైమావతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ర్యాలీ చేస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

సమస్యలపై చర్చించండి

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక సమస్యలపై చర్చించి, చర్యలు తీసుకోవాలని యూటీఎఫ్ నేతలు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడికి వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం నిమ్మాడలో మంత్రిని కలిసి సమస్యలు వివరించారు. కూటమి ప్రభుత్వం బకాయిలు చెల్లిస్తున్నప్పటికీ చాలా వరకు పెండింగ్‌లో ఉన్నట్లు చెప్పారు. 29 శాతం ఐఆర్ ప్రకటించాలని కోరారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కిశోర్‌కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బాబూరావు, శ్రీరామ్మూర్తి, గౌరవాధ్యక్షుడు వైకుంఠరావు పాల్గొన్నారు.

మంత్రి అచ్చెన్నాయుడికి వినతిపత్రం అందిస్తున్న యూటీఎఫ్ నేతలు

మహాశివరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

శ్రీముఖలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శుభరాట వేస్తున్న ఈవో ఏడుకొండలు, పాలకమండలి సభ్యులు

జలుమూరు, న్యూస్‌టుడే: శైవక్షేత్రం దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగేశ్వరస్వామి క్షేత్రంలో ఈనెల 15 నుంచి 18 వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. ఉదయం ఆలయ ప్రాంగణంలో శుభరాట వేశారు. దేవాదాయ శాఖ ఈవో ఏడుకొండలు, పురోహితులు బంకుపల్లి భూషణశర్మ అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. పాలకమండలి అధ్యక్షుడు శివ ప్రసాద్ పాఢి, సర్పంచి టి. సతీష్‌కుమార్, అర్చక సంఘం అధ్యక్షుడు శేషాద్రి వెంకటాచలం, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నీరు పల్లమెరగదు.. అన్నదాత కన్నీరాగదు

– న్యూస్‌టుడే, నందిగాం

ఎటువంటి సాగునీటి వనరులు లేని ప్రాంతాల్లో వ్యవసాయానికి చెరువులే పెద్ద దిక్కు. వర్షం కురిస్తే కాసారాలు నిండుతాయి. ఆ నీరు పొలాలకు చేరాలంటే కాలువలుండాలి. ఉన్నా పూడిక పేరుకు పోవడం, పనికిరాని మొక్కలు పెరిగి పోవడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. నందిగాం మండలంలో ఆరేళ్ల నుంచి నిర్వహణ పనులు చేపట్టక పోవడంతో కాలువలు దయనీయంగా మారాయి. చుక్క నీరు సైతం పొలాలకు చేరడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైకాపా హయాంలో వ్యవసాయ రంగంపై పెద్దగా దృష్టి సారించలేదని, కూటమి ప్రభుత్వమైనా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

హుకుంపేట సమీపంలో అధ్వానంగా ఎదళ్ల చెరువు కాలువ

పూడికతో దయనీయంగా కాలువలు

ఇదీ పరిస్థితి..

నందిగాం మండలంలో వంశధార ప్రధాన ఎడమ కాలువ ఆధారంగా 12,500 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. ఎటువంటి సాగునీటి వనరులు లేని కొండ, మెట్ట ప్రాంతాల్లో చెరువుల్లో లభ్యమయ్యే నీటితోనే పంటలు పండిస్తున్నారు. మండలం మొత్తం మీద 432 చిన్నా, పెద్ద చెరువులుండగా సాగునీటి వనరులు లేని ప్రాంతాల్లో 232 ఉన్నాయి. ఆయా చెరువుల మదుముల నుంచి పొలాలకు సుమారు 750 వరకు కాలువలున్నాయి.

పట్టించుకునే వారే కరవు

కొండ ప్రాంతానికి ప్రధాన నీటి వనరైన పద్మనాభసాగరం కాలువ ద్వారా హర్షబాడ, కైజోల, హుకుంపేట, సింగుపురం, కాపుతెంబూరు గ్రామాల పరిధిలోని సుమారు 2,500 ఎకరాలకు సాగునీరందుతోంది. ఆరేళ్ల నుంచి కనీసం దీని గురించి పట్టించుకునే వారే లేకుండా పోయారు. దీనబంధుపురం పట్నాయక్ చెరువు, దిమ్మిడిజోల, తమలాపురం ఊర చెరువులు, కర్లపూడి స్వామి చెరువు కాలువల పరిస్థితి ఇలాగే ఉంది.

సొంతంగా బాగు చేసుకున్నాం



పద్మనాభసాగరం మాకు ప్రధాన ఆధారం. కొండ ప్రాంతాల్లో వర్షాలు కురిస్తే చెరువు నిండుతుంది. దీని కాలువ సుమారు 3 కి.మీ. పొడవు ఉంటుంది. కొన్నేళ్లుగా అందులో పూడిక తీయలేదు. సాగరంలో నీరు ఉన్నా ప్రయోజనం లేకుండా పోయింది. వేరే దారి లేక రైతులంతా కలిసి సొంతంగా బాగు చేసుకున్నాం. – తెంబూరు లోకనాథం, కైజోల

అధికారులను ఆదేశిస్తాం

ఉపాధిహామీ పథకం వేతనదారుల ద్వారా అన్ని చెరువుల కాలువల్లో పనులు చేయించాలని అధికారులను ఆదేశిస్తాం. త్వరలో ప్రారంభించాలని సూచిస్తాం. ముందుగా కొండల, మెట్ట ప్రాంతాల్లో ఉన్న వాటికి ప్రాధాన్యమిస్తాం.

– కుమార్‌పట్నాయక్, ఎంపీడీవో, నందిగాం

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం లట్టిగాంలో గత ప్రభుత్వ హయాంలో రీసర్వే చేశారు. మా ఇంటిని పోరంబోకు స్థలంగా గుర్తించి, నంబరు కేటాయించక పోవడంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నాం. – డి.వాసు, గ్రామస్థుడు

● క్షేత్రస్థాయిలో పరిశీలించి మరలా రీసర్వే చేపట్టి ఇంటి నంబరు కేటాయిస్తాం. – రామారావు, రీసర్వే డీటీ, నందిగాం

- న్యూస్‌టుడే, నందిగాం

ఫిర్యాదుదారుడు లేక వెనక్కి

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: రేగులపాడులో ఆశా కార్యకర్త నియామకంలో అవకతవకలు జరిగాయంటూ గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. దీనిపై డిప్యూటీ డీఎంహెచ్‌వో కేథరిన్ శుక్రవారం విచారణకు వెళ్లారు. ఫిర్యాదుదారుడు అందుబాటులో లేకపోవడంతో ఆమె వెనుదిరిగారు.

వంతెన.. తీరని యాతన

నరసన్నపేట మండలం కోమర్తి నుంచి సారవకోట మండలం బుడితి వెళ్లే మార్గంలో జలుమూరు మండలం కూర్మనాథపురం వద్ద శింగినాథం కాలువపై వంతెన అధ్వానంగా మారింది. ఇరువైపులా రక్షణగోడలు కూలిపోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందోనని వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించాలని కోరుతున్నారు. సమస్యను ర.భ.శాఖ జేఈ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా.. చర్యలు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

ఏపుగా మొక్కలు.. రోగుల ఇక్కట్లు

కొత్తూరు సామాజిక ఆసుపత్రి చుట్టూ పనికిరాని మొక్కలు ఏపుగా పెరిగాయి. దీంతో దోమలు స్వైర విహారం చేయడంతో పాటు, దుర్గంధంతో ఇక్కట్లు ఎదుర్కొంటున్నామని రోగులు, సహాయకులు వాపోతున్నారు. పాములు, విష కీటకాలు లోపలకు వచ్చే ప్రమాదముందని ఇబ్బందులు తీర్చాలని కోరుతున్నారు. దీనిపై ఆసుపత్రి సూపరింటెండెంట్ లీలాకృష్ణ మాట్లాడుతూ.. సిబ్బందికి తెలియజేసి, పనికిరాని మొక్కలు తొలగిస్తామని చెప్పారు. – న్యూస్‌టుడే, కొత్తూరు

నిబంధనలు ఇసుమంతైనా పట్టవా..?

ట్రాక్టర్లు, లారీలతో ఇసుక తరలిస్తున్న వారు ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా వాహనాలపై పరదాలు కప్పాలి. సదరు వ్యక్తులు నిబంధనలు గాలికొదిలేయడంతో పలువురు అవస్థలు పడుతున్నారు. కళ్లల్లో ఇసుక రేణువులు పడుతున్నాయని, చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. నందిగాం మండలం నౌగాంలో పరిస్థితిని చిత్రంలో చూడొచ్చు. నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ షేక్ మహ్మద్ ఆలీ పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, నందిగాం

నిర్వహణ గాలిలో దీపం..!

సారవకోట మండలం చోడసముద్రం గ్రామంలో సుమారు 20 స్తంభాలకు ఏర్పాటుచేసిన వీధి దీపాలు రాత్రి, పగలు వెలుగుతున్నాయి. కొన్ని రోజులుగా పరిస్థితి ఇలాగే ఉండటంతో అటుగా రాకపోకలు సాగించే వారు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు వృథాతో పాటు దీపాలు వేగంగా కాలిపోయే అవకాశముందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి శ్రీను మాట్లాడుతూ.. దీపాలు రాత్రి మాత్రమే వెలిగేలా చూస్తామని తెలిపారు.

– న్యూస్‌టుడే, సారవకోట

దారి కాదండి.. దారుణం

ఎల్ఎన్‌పేట మండలం జాడుపేట రోడ్డు అధ్వానంగా మారింది. గత ప్రభుత్వం దీని గురించి పట్టించుకోలేదు. గుంతలైనా పూడ్చలేదని వాహనదారులు వాపోతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రూ.2 కోట్లు నిధులు మంజూరైనా.. ఇంతవరకు పనులు ప్రారంభించలేదు. స్థానిక ఎమ్మెల్యే గోవిందరావు స్పందించి రోడ్డు పనులు ప్రారంభించేలా చూడాలని కోరుతున్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడతామని ఎంపీడీవో శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

– న్యూస్‌టుడే, ఎల్ఎన్‌పేట

పాతపట్నంలో పుస్తకావిష్కరణ

పాతపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థుల ప్రగతికి భౌతిక శాస్త్రం ఎంతగానో తోడ్పడుతుందని పాతపట్నం మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కె.చక్రపతి అన్నారు. శుక్రవారం కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగాధిపతి పి. కామేశ్వరరావు రచించిన పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఘన పదార్థాల్లో ఉండే అంతర్గత నిర్మాణాల గురించి ఇందులో విపులంగా వివరించినట్లు చెప్పారు. అధ్యాపకులు పాల్గొన్నారు.

నూతన విధానాలతో మేలైన దిగుబడులు

పాతపట్నం, న్యూస్‌టుడే: నూతన సాగు విధానాలతో మేలైన దిగుబడులు వస్తాయని జిల్లా వ్యవసాయాధికారి కె.త్రినాథస్వామి అన్నారు. శుక్రవారం పాతపట్నం మండలంలోని కొరసవాడ, తీమర గ్రామాలకు చెందిన పలువురు రైతులకు ఆమదాలవలస కృషి విజ్ఞాన్ కేంద్రంలో నూతన సాగు విధానాలపై అవగాహన కల్పించారు. సాంకేతికతను వినియోగించి సాగు చేస్తున్న వేరుశనగ, పెసర, మొక్కజొన్న పంటలను అన్నదాతలు క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. టెక్కలి వ్యవసాయ సహాయ సంచాలకుడు కె.జగన్మోహనరావు, వ్యవసాయాధికారి సింహాచలం పాల్గొన్నారు.

రైలు ఢీకొని ఉపాధ్యాయుడికి గాయాలు

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నంలో శుక్రవారం రైలు ఢీకొని ఓ ఉపాధ్యాయుడికి గాయాలయ్యాయి. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సాయంత్రం గుణుపురం నుంచి రవ్వర్కెలా వెళ్లే రాజ్యరాణి ఎక్స్‌ప్రెస్ కోదూరు గ్రామానికి చెందిన ఎం.సింహాచలంను ఢీకొంది. ప్రమాదంలో కాలు మడమ వరకు తెగి పడింది. గమనించిన రైల్వే అధికారులు పోలీసులకు సమాచారమందించారు. క్షతగాత్రుడిని పాతపట్నం సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఆయన స్టువర్టుపురం ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు.

గోడప్రతులు విడుదల

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: చిన్నహరిశ్చంద్రపురం పంచధామక్షేత్రంలో ఈనెల 14 నుంచి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో కార్యక్రమానికి సంబంధించిన గోడ ప్రతులను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం నిమ్మాడలో ఆవిష్కరించారు. క్షేత్ర ప్రతినిధి ఉప్పాడ కనకరాజు, హరిశ్చంద్రపురం, చీపుర్లపాడు, లఖందిడ్డి మాజీ సర్పంచులు పూజారి శైలజ, గొండు లక్ష్మణరావు, కర్రి అప్పారావు, సహకార సంఘ డైరెక్టర్ ఆనందరావు ఉన్నారు. అనంతరం జరిగిన ప్రజా దర్బార్‌లో మంత్రి వినతులు స్వీకరించారు.

ప్రకృతి వ్యవసాయంతో నేల సారవంతం

నరసన్నపేట, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంతో భూసారం పెరుగుతుందని ప్రకృతి వ్యవసాయం ప్రాంతీయ అధికారి హేమసుందర్ అన్నారు. సత్యవరంలో శుక్రవారం భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను రైతులకు వివరించారు. గోవిందరెడ్డి, తోట రమణ పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

నరసన్నపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ఉర్లాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఆదేశాల మేరకు కిమ్స్ ఫౌండేషన్ అండ్ రీసెర్చ్ కేంద్రం, జెమ్స్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమాన్ని తెదేపా రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చంద్రమౌళి ప్రారంభించారు. శిబిరానికి 250 మంది హాజరైనట్లు నిర్వాహకుడు అల్లు మల్లేశ్, పీఆర్వో శంకరరావు తెలిపారు. వైద్య నిపుణులు సీహెచ్.శ్వేత, కె. సునీల్‌కుమార్, హరిత, సుధ సేవలందించారు.

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న తెదేపా రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి చంద్రమౌళి

వైభవంగా వార్షికోత్సవం

జలుమూరు, న్యూస్‌టుడే: కొమనాపల్లిలో వెలసిన శ్రీరామ మందిరం వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా ప్రారంభమైంది. సుప్రభాతసేవతో స్వామిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీరామనామ సంకీర్తన, అర్థ ఏకాహం జరిగింది. భజన బృందాల సభ్యులు పాల్గొని భక్తి గీతాలు ఆలపించారు. మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

భక్తిగీతాలు ఆలపిస్తున్న భజన బృందం

నరసన్నపేటలో మాట్లాడుతున్న ఎంఈవో శాంతారావు

సమాజ భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి

టెక్కలి పట్టణం, నరసన్నపేట, పోలాకి, సారవకోట, మెళియాపుట్టి, ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: సమాజ భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి చెందుతాయని విద్యా శాఖాధికారులు పేర్కొన్నారు. శుక్రవారం టెక్కలి, పాతపట్నం, నరసన్నపేట నియోజకవర్గాల వ్యాప్తంగా విద్యాంజలి 2.0 కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. సాధారణ పౌరులతో పాటు పూర్వ విద్యార్థులు, పారిశ్రామికవేత్తలు, ఎన్ఆర్ఐలు పాఠశాలల అభివృద్ధికి ముందుకు రావాలని కోరారు. దీనికోసం సంబంధిత పోర్టల్‌లో నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంపై మరింత అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నాం

టెక్కలి, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టిస్తోందని రాష్ట్రమంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం నౌపడా- దమర రోడ్డు పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు నర్సింగపల్లిలో మూడు సీసీ రహదారులను ప్రారంభించారు. టెక్కలిలో కొండ్రవీధి రహదారి విస్తరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మిస్సమ్మబంగ్లా స్థలాన్ని పరిశీలించి అభివృద్ధి పనులకు పలు సూచనలు చేశారు. ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు. అనంతరం నౌపడాలో నిర్వాసితులకు పట్టాలు పంపిణీ చేశారు. మూలపేట గ్రామస్థులకు త్వరలోనే రేకులు అందజేస్తామని, గ్రామాన్ని ఖాళీ చేసి నిర్వాసిత కాలనీకి చేరుకోవాలని సూచించారు. తాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.

కోత యంత్రం తగిలి వ్యక్తికి గాయాలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: సంతబొమ్మాళి మండలం నౌపడా ఆర్అండ్ఆర్ కాలనీలో కర్రపని చేస్తున్న యువకుడు వై.కల్యాణ్ ప్రమాదవశాత్తూ శుక్రవారం గాయపడ్డారు. పార్వతీపురం ప్రాంతానికి చెందిన ఈయన కొద్దిరోజులుగా ఇక్కడ పనిచేస్తున్నాడు. కర్ర కోస్తున్న సమయంలో అదుపుతప్పి కుడి కాలికి తీవ్ర గాయమైంది. క్షతగాత్రుడికి టెక్కలి జిల్లా ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

వంతెన నిర్మాణం చేపట్టాలి



దిల్లీలో కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసిన వారధి కమిటీ సభ్యులు

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట మండలం నుంచి కూర్మ, శ్రీముఖలింగం పుణ్యక్షేత్రాలకు వెళ్లేందుకు వంశధార నదిలో బంగారుతల్లి ఎర్రన్న వంతెన నిర్మాణం చేపట్టాలని ఆ వారధి కమిటీ సభ్యులు కోరారు. ఈ మేరకు కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడిని దిల్లీలో కలిసి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పాండురాజు, వెంకటరావు, గోళ్ల సింహాచలం పాల్గొన్నారు.

కొత్తమ దర్శనానికి పోటెత్తిన భక్తులు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: కొత్తమ్మ తల్లి దర్శనానికి భక్తులు పోటెత్తారు. జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన వారు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముర్రాటలు సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు చర్యలు తీసుకున్నారు.

పూజలందుకుంటున్న అమ్మవారు

హుండీ ఆదాయం లెక్కింపు

జలుమూరు, న్యూస్‌టుడే: శ్రీముఖలింగేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని ఈవో ఏడుకొండలు ఆధ్వర్యంలో శుక్రవారం లెక్కించారు. 58 రోజుల ఆదాయం లెక్కించగా రూ.2,92,148 వచ్చినట్లు ఈవో తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ సిబ్బంది, అర్చకులు, శ్రీసత్య సాయి భజన మండలి సభ్యులు పాల్గొన్నారు.

వినూత్నం విద్యార్థులతో మమేకం

– న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

నరసన్నపేట మండలం బసివలస ప్రాథమిక పాఠశాలలో సేవలందిస్తున్న ఉపాధ్యాయుడు నక్క అప్పయ్య వినూత్నంగా బోధిస్తూ విద్యార్థులతో మమేకమవుతున్నారు. తనదైన శైలి, సరళమైన భాష, ఒకటో తరగతి నుంచే విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఉన్న భయం పోగొట్టేలా ప్రత్యేక శిక్షణ అందిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం గతేడాది జిల్లాలో ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసి సత్కరించింది.

పిల్లలకు బోధిస్తున్న ఉపాధ్యాయుడు అప్పయ్య

పాత్రల రూపంలో సంభాషణలు

'ముందు వినడం నేర్చుకోండి.. ఆ తరువాత చదువుకోండి' అంటూ ఒకటో తరగతి నుంచే ఆంగ్ల భాషలో విద్యార్థులు మాట్లాడే విధంగా నక్క అప్పయ్య తీర్చిదిద్దుతున్నారు. ముందుగా సరళమైన ఆంగ్ల భాషలో పాఠ్యాంశాలను వినిపించడం.. వారికి అవగాహన కల్పించిన అనంతరం పిల్లలచే చిన్న చిన్న పాత్రల రూపంలో సంభాషణలు చెప్పిస్తున్నారు. దీంతో ఎక్కువకాలం వారికి జ్ఞాపకం ఉండేందుకు అవకాశం కలుగుతుంది. ప్రతి రోజు బడిలో చదువుతున్న 29 మంది విద్యార్థులకు యోగా, నృత్యం తదితర అంశాలపై తర్ఫీదు ఇస్తున్నారు. ఇటీవల జరిగిన జోనల్ స్థాయిలో స్పెల్‌బీ పోటీల్లో బమ్మిడి యశ్విక (రెండో తరగతి), ఇంటివెనుక నిహారిక (మూడో తరగతి), పాగోటి వెంకటనవీన్ (మూడో తరగతి) ప్రథమ స్థానం పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. విశాఖపట్నంలో ఆర్‌జేడీ విజయభాస్కర్ చేతుల మీదుగా గతనెల 26న ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

బసివలస పాఠశాల పేరిట ఏర్పాటు చేసిన ది నెక్స్‌జెన్స్ యూట్యూబ్ ఛానల్

ది నెక్స్‌జెన్స్ పేరిట యూట్యూబ్ ఛానల్

పాఠశాల పేరిట ది నెక్స్‌జెన్స్ యూట్యూబ్ ఛానల్‌ను ఏర్పాటు చేశారు. కృత్యాధార బోధన ద్వారా విద్యార్థుల్లో సామర్థ్యాలు, భాషా నైపుణ్యాలు పెంపొందించేలా పాఠాలను, నీతి కథలను నాటికలుగా తయారు చేస్తున్నారు. వాటిని ఛానల్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. తద్వారా ఆ వీడియోలు తల్లిదండ్రులకు చేరేలా చేస్తున్నారు. గణితంపై విద్యార్థులకు భయం పోయేలా పద సమస్యలు, కూడికలు, గుణకారాలు, భాగాహారాలు సులభంగా అర్థమయ్యే రీతిలో చెబుతున్నారు.

ప్రత్యేక శిక్షణ

ప్రతి తరగతిలో విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రేడులుగా విభజించి వెనకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నాం. వారు మిగతా వారితో సమానంగా ముందుండేలా చర్యలు తీసుకుంటున్నాం. ఎప్పటికప్పుడు పిల్లల ప్రగతిపై తల్లిదండ్రులతో మాట్లాడుతున్నాం.

– నక్క అప్పయ్య, ఉపాధ్యాయుడు, బసివలస



శ్రీకాకుళం
•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

నాణ్యతా ప్రమాణాల పరిశీలన

రోడ్డుపై నమూనాలు సేకరిస్తున్న అధికారులు

పొందూరు గ్రామీణం, జి.సిగడాం, న్యూస్‌టుడే: జి.సిగడాం మండల పరిధిలో చిలకపాలెం- రామభద్రపురం ప్రధాన రహదారిలోని గేదెలపేట కూడలి నుంచి పొందూరు రైల్వే వంతెన వరకు రూ.2.75 కోట్లతో బీటీ రహదారి పనులు చేపడుతున్నారు. శుక్రవారం నాటికి 4 కి.మీ మేర చేపట్టిన పనులను క్వాలిటీ కంట్రోల్ ఈఈ శ్రీనివాస్‌నాయక్, డీఈ గౌరీశ్వరరావు పరిశీలించారు. డీఈ గణపతిరావు, జగన్మోహనరాజు, వాసు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

★ ఎస్‌వీసీ (రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు ★ మారుతి : సుమతీ శతకం, హనీ ★ [illegible] : విత్ లవ్ ★ కీర్తన : భర్త మహాశయులకు విజ్ఞప్తి ★ కీర్తిక : నారీ నారీ నడుమ మురారి ★ సూర్య : అనగనగా ఒక రాజు ★ సన్‌మ్యాక్స్ : యుఫోరియా ★ సరస్వతి: ఆరెంజ్ (2010), శ్రీ చిదంబరం – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

నీటి పథకం గొట్టానికి మరమ్మతులు

స్పందనకు వందనం

గార (పోలవానిపేట), న్యూస్‌టుడే: గార - చింతాడ రహదారిలో బోరవానిపేట సమీపంలో శిథిలావస్థకు చేరిన మంచినీటి పథకం నీటి గొట్టం పగిలి నీరు వృథాగా పోవడంతో జనవరి 31న 'పట్టని.. నీటి వృథా' శీర్షికన ఈనాడులో వెలువడిన కథనానికి ప్రజారోగ్య అధికారులు స్పందించారు. జేసీబీతో గొట్టాలను తవ్వించి మరమ్మతులు చేశారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సమన్వయకర్త యశోదలక్ష్మి

బూర్జ, న్యూస్‌టుడే: విద్యార్థులు శతశాతం ఉత్తీర్ణతకు సిబ్బంది కృషి చేయాలని గురుకులాల జిల్లా సమన్వయకర్త వై.యశోదలక్ష్మి పేర్కొన్నారు. కొల్లివలస గురుకులంలో శుక్రవారం ప్రధానాచార్యుడు ఎన్.రామకృష్ణ అధ్యక్షతన వార్షికోత్సవం నిర్వహించారు. ప్రధానాచార్యురాలు జి.సుష్మ, డి.దేవేందరరావు పాల్గొన్నారు

నిర్వాసితులకు ఇబ్బంది లేకుండా విస్తరణ పనులు

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: కొత్తరోడ్డు కూడలి నుంచి డేఅండ్ నైట్ వరకు బృహత్ ప్రణాళిక పొందుపరిచిన విధంగా 80 అడుగుల మేర రహదారి విస్తరణ పనుల్లో నిర్వాసితులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పనులు చేపడతామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. శుక్రవారం ఆయన పాలకొండ రహదారి విస్తరణ పనులు పరిశీలించారు. అనంతరం బలగ ఆసుపత్రి కూడలిలోని ఓ భవనంలో నిర్వాసితులతో సమావేశం నిర్వహించారు. నగరపాలక సంస్థ కమిషనర్ కమలాకర్ పాల్గొన్నారు.

గణిత పోటీల విజేతగా వాడాడ పాఠశాల విద్యార్థులు

గార (వాడాడ), న్యూస్‌టుడే: సిక్కోలు గణిత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం గార ప్రాథమిక పాఠశాలలో గణిత క్విజ్ పోటీల్లో వాడాడ ప్రభుత్వ పాఠశాల, అంపోలు ఉన్నత పాఠశాల, వమరవల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు వరుస మూడు స్థానాల్లో నిలిచారు. మండల విద్యాధికారి రామకృష్ణ, పి.వినోదినిలు విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు.

పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు అందరూ విద్యాంజలి 2.0 లాగిన్‌లో నమోదై పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలని ఎంఈవో డి.బాలరాజు తెలిపారు. కొత్తకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో శుక్రవారం దీనిపై సమావేశం నిర్వహించారు. ఎంఐఎస్ పైడి మురళీకృష్ణ, సీఆర్ఎంటీలు తదితరాలు పాల్గొన్నారు.

వామ్మో కుక్కలు.. పీకేస్తున్నాయి పిక్కలు

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

పొందూరు మార్కెట్లో శునకాల సంచారం

ఆమదాలవలస నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో కుక్కల తీవ్రత ఎక్కువైంది. ప్రధాన రహదారుల్లో శునకాలు గుంపులు గుంపులుగా సంచరిస్తుండటంతో ప్రజలు వణికిపోతున్నారు. ఒంటరిగా వెళ్లేవారిపై దాడులు చేయడంతో రాకపోకలకు ప్రజలు భయపడుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులను వెంబడిస్తుండటంతో పలువురు రోడ్లు ప్రమాదాలకు గురవుతున్నారు.

బయటకు రావాలంటే భయం..

ఆమదాలవలస పట్టణం, సరుబుజ్జిలి, బూర్జ, పొందూరు మండలాల్లో శునకాలు పగలు, రాత్రి తేడా లేకుండా స్వైరవిహారం చేస్తున్నాయి. ఒంటరిగా వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని రాకపోకలు సాగించాల్సి వస్తోంది. రాత్రిపూట సినిమాలకు వెళ్లి వస్తున్న సమయంలో ద్విచక్ర వాహనాల వెంటపడి మరి దాడిచేస్తున్నాయి. ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హోటళ్లు, మాంసం దుకాణాలు నుంచి వ్యర్థాలు పక్కన పడేయడంతో వాటిని తినేందుకు విచ్చలవిడిగా తిరుగుతూ వాటి సంతతిని పెంచుకుంటున్నాయి.

ఇదీ పరిస్థితి..

★ నియోజకవర్గంలో దళ్లవలస, లోలుగు, రాపాక, కనిమెట్ట, పురుషోత్తపురం, పాలవలస, రొట్టవలస, లక్ష్మపురం, అన్నంపేట, మునగవలస, జొన్నవలస తదితర గ్రామాల్లో రోడ్ల వెంట తిరుగుతున్న శునకాలు ఒంటరిగా వెళుతున్న వారిని లక్ష్యంగా చేసుకొని పగటి పూటే దాడులు చేసి తీవ్రంగా గాయపరుస్తున్నాయి. ఆమదాలవలస మండల కేంద్రంలో రైల్వే స్టేషన్, కొర్లకోట, చీమలవలస, కొత్తవలస, శ్రీహరిపురం, తొగరాం, దూసి తదితర గ్రామాల్లో అధికంగా శునకాలు సంచరిస్తున్నాయి. పొందూరులో గల ప్రధాన రహదారితో పాటు, మహారాజ మార్కెట్, పాత బస్టాండు, నాయుడు వీధి, కస్పావీధిలో ఈ సమస్య తీవ్రంగా ఉంది. మండల కేంద్రాల్లో ఈ రెండు నెలల్లో సుమారు 40 మందికి పైగా కుక్కలు దాడిలో గాయపడ్డారు. అందులో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉన్నా అధికారులు మొక్కుబడి చర్యలతో సరిపెడుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఈ నెలలో లోలుగులో పిచ్చి కుక్క ఒక్కరోజే 10 మందిని గాయపరిచింది. పొందూరు మండలం కొంచాడ గ్రామంలో గత డిసెంబర్ 2న కుక్కల దాడిలో 42 గొర్రెలు, మేకలు మృతిచెందాయి.

చర్యలు తీసుకుంటాం... శునకాల సంచారంపై ఇప్పటికే ఫిర్యాదులు వచ్చాయి. గ్రామాల్లో వాటి సంతతి నివారిస్తాం. జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి ఆదేశాల మేరకు చర్యలు చేపడతాం. – వాసుదేవరావు, పావని, రామ్మోహనరావు, తిరుపతిరావు, నాలుగు మండలాల ఎంపీడీవోలు

నైపుణ్యాలు పెంపొందించుకోవాలి

విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవడం ద్వారా భవిష్యత్తులో మంచి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పేర్కొన్నారు. కళాశాలలోని మూడు రోజుల పాటు వ్యక్తిత్వ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం పీఎం ఉషా పథకం కింద నిర్వహించారు. ఎస్.కోట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సీహెచ్.కేశవరావు, పీఎం ఉషా కోర్డినేటర్ వాసుదేవరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

జాతర సజావుగా జరిగేందుకు సహకరించండి

గార (వత్సవలస), న్యూస్‌టుడే: గార మండలం వత్సవలసలో ప్రతి శని, ఆదివారాల్లో జరిగే రాజరాజేశ్వరి అమ్మవారు (రాజమ్మతల్లి) ఉత్సవం సజావుగా జరిగేందుకు సహకరించాలని గార ఎస్సై గంగరాజు గ్రామ పెద్దలను కోరారు. గార పోలీస్ స్టేషన్లో వత్సవలస గ్రామ పెద్దలతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.

ఎయిమ్స్ నర్సింగ్ అధికారిణిగా వాణిశరణ్య

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీహెచ్‌వోగా పనిచేస్తున్న కురుమోజు వాణి శరణ్య ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) భువనేశ్వర్‌లో నర్సింగ్ అధికారిణిగా ఎంపికయ్యారు. ఈమె బీఎస్సీ నర్సింగ్ పూర్తిచేసి ధర్మవరం పీహెచ్‌సీలో 2019 నుంచి సీహెచ్‌వోగా పని చేస్తున్నారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన పరీక్షల్లో తుది దశలో 78 మందిని ఎంపిక చేయగా వారిలో ఒకరుగా ఈమె నిలిచారు.

8న డీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్యా సదస్సు

కలెక్టరేట్(శ్రీకాకుళం): డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8న భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సెమినార్ హాలులో విద్యా సదస్సు నిర్వహించనున్నట్లు సమాఖ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పూజారి హరిప్రసన్న, పేడాడ కృష్ణారావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మట్టి దారే దిక్కు..

వాకలవలస నుంచి లింగాలవలస వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. ఎన్నో ఏళ్లుగా మరమ్మతులకు నోచుకోకపోవడంతో గోతులమయంగా మారిందని ప్రయాణికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. దుమ్మురేగి వెనక వచ్చే వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. పీఆర్ ఏఈ మహంతి మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపించామని, మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు. – న్యూస్‌టుడే,(రాగోలు) శ్రీకాకుళం గ్రామీణం

నిర్లక్ష్యపు వెలుగులు

పొందూరు మండలం లైదాం గ్రామపంచాయతీ పరిధిలో గల కొల్లిపేట గ్రామంలో వీధి దీపాలు పగటిపూట వెలుగుతుండటంతో విద్యుత్తు వృథా అవుతుందని స్థానికులు పేర్కొంటున్నారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని, ఇప్పటికైనా స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా కార్యదర్శితో మాట్లాడి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

స్పందించండి.. సమస్య తొలగించండి

విజయరాంపురం-కే.జే. పేట గ్రామాల మధ్య రహదారికి ఇరు వైపులా పెరిగిన పనికిరాని మొక్కలతో ఇబ్బందులు పడుతున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. ఈ రోడ్డులో ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించడం లేదని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి పనికిరాని మొక్కలను తొలగించాలని కోరుతున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా వాటిని తొలగించేందుకు కృషి చేస్తామని ఏపీవో ఎం.పావని అన్నారు. – న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

కాలువలు లేవు.. మురుగుపోదు

ఆమదాలవలస మండలం కొత్తవలస గ్రామంలో పలు వీధుల్లో కాలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాలు పడితే మురుగు నీరంతా రోడ్డు పైనే ప్రవహిస్తుందని, రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి కాలువలు నిర్మించాలని గ్రామస్థులు కోరుతున్నారు. ఈ విషయమై ఈవోపీఆర్డీ గోపాలరావు మాట్లాడుతూ త్వరలోనే కాలువలు నిర్మాణం చేపడతామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

గణేశ్ నేత్రాలు సజీవం

బలగ(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: గణేశ్ నేత్రాలు మరో ఇద్దరి జీవితంలో వెలుగును ప్రసాదిస్తూ సజీవంగా ఉంటాయని రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ పి.జగన్మోహనరావు అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా పాలకొండకు చెందిన ఎం.గణేశ్(23) మృతి చెందగా.. ఆయన కుటుంబ సభ్యులు నేత్రాలు దానం చేశారు.

రైల్వే కేసులు పరిష్కారం

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రోడ్డు రైల్వేస్టేషన్‌లో పెండింగ్‌లో ఉన్న రైల్వే యాక్ట్ 400 కేసులను రైల్వే న్యాయమూర్తి జి.శ్రీ శుక్రవారం పరిష్కరించినట్లు రైల్వే ఎస్సై ఎస్.శాంతారావు తెలిపారు. రైల్వే పోలీసులు, న్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రిమ్స్ అన్నపూర్ణ పథకానికి విరాళం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రిమ్స్‌లో సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్యసాయి నిత్యాన్నదాన పథకానికి దాతలు రూ.30 వేలు విరాళం ఇచ్చారు. నగరానికి చెందిన వి.శ్రీనివాసరావు, జ్యోతిరావు పెళ్లి రోజు సందర్భంగా రూ.10వేలు, బరాటం శ్రీనివాసరావు, శ్రీదేవి దంపతులు తమ కుమారుడు యుగంధర్ జ్ఞాపకార్థం రూ.10 వేలు, వంగా అప్పారావు కుమారుడు విశ్వనాథం పుట్టిన రోజు సందర్భంగా రూ.10 వేలు విరాళాన్ని పథక ఉపాధ్యక్షుడు పల్లపు బారావుకు అందజేశారు.

లేబర్ కోడ్‌లు రద్దు చేయాల్సిందే

శ్రీకాకుళం నగరం, పొందూరు గ్రామీణం, జి.సిగడాం, న్యూస్‌టుడే: పురపాలక సంఘాల్లో పని చేస్తున్న కార్మికుల సమస్యల్ని ప్రభుత్వం పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి ఎన్.బలరాం డిమాండ్ చేశారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శుక్రవారం కార్మికులు నిరసన తెలిపారు. లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని నినాదాలు చేస్తూ ఏడు రోడ్ల కూడలి వరకు ప్రదర్శన చేశారు. ★ సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ అమ్మన్నాయుడు ఆధ్వర్యంలో జి.సిగడాంలో బులెటిన్లు ఆవిష్కరించి కార్మికులకు సమ్మె ప్రాధాన్యతను వివరించారు.

తెదేపా కార్యాలయంలో ప్రజాదర్బారు

ఆమదాలవలస పట్టణం: ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ తమ్మినేని గీతాసాగర్ అన్నారు. శుక్రవారం స్థానిక తెదేపా కార్యాలయంలో వినతులు స్వీకరించారు.

ఫ్లోరోసిస్ రహిత సమాజమే లక్ష్యం

పొందూరు గ్రామీణం, జి.సిగడాం, న్యూస్‌టుడే: ఫ్లోరోసిస్ నివారణే లక్ష్యంగా మనమంతా బాధ్యత పాటించాలని, తద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించగలమని జిల్లా డీఎంహెచ్‌వో కార్యాలయ ల్యాబ్ టెక్నీషియన్ ఎం.మోహిక తెలిపారు. శుక్రవారం పాలఖండ్యాం ఎంపీయూపీ పాఠశాలలో జరిగిన జాతీయ ఫ్లోరోసిస్ నివారణ, నియంత్రణ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు.

పథకాలు, రాయితీపై శిక్షణ

బూర్జ, న్యూస్‌టుడే: మండలంలోని పెద్దపేట అగ్రోస్ సర్వీస్ సెంటర్‌లో ఎస్.సన్యాసిరావు ఆధ్వర్యంలో వాల్‌మార్ట్ గ్రీన్ ట్రస్టు, తదితర సంస్థల సౌజన్యంతో ఈ-పామ్ ప్రాజెక్టులో భాగంగా శిక్షణ తరగతులు నిర్వహించారు. దీనిలో 25 రైతు ఉత్పత్తిదారుల సంస్థల సీఈవోలు, సభ్యులు పాల్గొన్నారు.

మహాకుంభాభిషేక ఉత్సవాలు ప్రారంభం

కోదండరాముడి తిరువీధి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పాలకొండ రోడ్డులో కోదండ రామాలయంలో సుదర్శన, లక్ష్మీనారాయణ యజ్ఞ సహిత మహా కుంభాభిషేక మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈవో కె.సర్వేశ్వరరావు, ఆలయ అర్చకులు బంకుపల్లి శేషాచార్యుల నిర్వహణలో శుక్రవారం సాయంత్రం కోదండరామ స్వామి ఉత్సవ మూర్తుల తిరువీధి మహోత్సవం జరిగింది.

ముగిసిన సహస్ర చండీయాగం

మహాపూర్ణాహుతి పూజల్లో పాల్గొన్న భక్తులు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలోని గోవిందనగర్ కాలనీలో రాజరాజేశ్వరీ దేవి ఆలయంలో నిర్వహించిన సహస్ర చండీ మహాయాగ మహోత్సవాలు శుక్రవారం మహాపూర్ణాహుతి పూజలతో ముగిశాయి. ఆలయ ధర్మకర్త ముదిలవలస ఉపాసాని, ఆలయ అర్చకులు బంకుపల్లి చరణ్ నిర్వహణలో సామూహిక కుంకుమార్చన, హోమం చేశారు.

మోహన్‌బాబు విశ్వవిద్యాలయ గుర్తింపు రద్దు చేయాలి

నిరసన తెలుపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కలెక్టరేట్(శ్రీకాకుళం): విద్యార్థి సంఘ నేతలను కిడ్నాప్ చేసిన కేసులో మోహన్‌బాబు విశ్వవిద్యాలయ గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. శ్రీకాకుళం ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల రహదారిలో శుక్రవారం నిరసన తెలిపారు. సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.చిన్నారావు, పట్టణ కార్యదర్శి హేమంత్, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రావెల్ రోడ్డు నిర్మాణంపై గ్రామస్థుల ఆందోళన

రహదారిపై [illegible] గ్రావెల్

ఎచ్చెర్ల: కేశవరప్పేట పంచాయతీలో లక్ష్మయ్యపేట నుంచి కేశవరప్పేటకు వేస్తున్న గ్రావెల్ రోడ్డు నిర్మాణంపై గ్రామస్థులు ఆందోళనకు దిగారు. స్థానిక యువకులు ఎవరికీ అవసరం లేని రోడ్డును ఎందుకు వేస్తున్నారని ప్రశ్నించారు. సొంత వారి రహదారి పనులను అడ్డుకున్నారు. పైగా పంచాయతీ నిధులు ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. సమస్యను పంచాయతీరాజ్ ఏఈ డి.సూర్యచంద్రరావు, కార్యదర్శి ఎం.అనిల్‌కుమార్ దృష్టికి న్యూస్‌టుడే తీసుకెళ్లగా పంచాయతీ ఆమోదం పొందిన పనులే జరుగుతున్నాయని తెలిపారు.

ఆమదాలవలస గ్రామీణం: దండేవలస నుంచి తురకపేటకు వెళ్లే దారిలోని రైతులు జిరాయితీ పొలాల, గోర్జిలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా రహదారి నిర్మిస్తున్నారు. తక్షణమే నిలిపివేయాలని దండేవలసకు చెందిన ఆమదాలవలస కోర్టు మాజీ ఏజీపీ సీపాన గోవిందరావు అధికారులను కోరారు.

PUBLIC NOTICE

Upon instructions of my client **YAGALLA APPAJI PRAVEEN**, S/o **Late Bala Rama Murty,** R/o 786 Towers, Bakersahebpeta, Srikakulam Town, PO & Dist., this notice is issued to all concerned.

All the public concerned is hereby alerted that one **Gorti Rama Krishna**, S/o Late Venkata Rama Joga Rao, Old G.T. Road, New Colony, Srikakulam, who had got exclusive title, ownership over the notice schedule described site, had reached an agreement of development Dt.05-10-2011 with my client having agreed to sell Ac.0.14 cents out of 1951 Sq. Yds. belongs to him i.e., notice schedule property, after receiving total sale consideration of Rs.15,00,000/-, at intervals, in favour of my client and having delivered physical possession of the same by acknowledging under receipt / acknowledgement dated 05-06-2013, and in turn the above referred Gorti Rama Krishna had also agreed under the abovementioned development agreement, to deliver physical possession of remaining site (excluding Ac.0.14 cents agreed to sell in my client's favour), for development by my client at his expenses for construction of multi-storied building complex, after the said Gorti Rama Krishna executing registered development agreement in my client's favour within three years therefrom.

Earlier, my client had issued legal Notice Dt. 22-10-2014 and 27-05-2015 to said Gorti Rama Krishna, demanding him to execute and register registered sale deed with respect to the notice schedule described site and also execute and register development agreement as agreed and to deliver physical possession of remaining extent of site (excluding Ac.0.14 cents) out of 1951 Sq. Yds., for development as my client is and has been always ready to perform his remaining part of developing the same, and when the said Rama Krishna in order to deprive the legitimate rights of my client accrued under the abovementioned agreement of development, which includes the sale transaction of the above referred Ac.0.14 cents, when he is about to create documents of alienation, transfer, lease, sale agreements, mortgages etc., in favour of 3rd parties with respect to the notice schedule described site and also the remaining site i.e., total of 1951 Sq. Yds. which is abutting or facing New Colony Road.

As the said **Gorti Rama Krishna** did not come forward to fulfil his remaining part of development agreement, my client had filed OS 38/2015 for specific performance of the aforementioned development agreement, against the said **Gorti Rama Krishna** before the Hon'ble Court of IV Addl. Dist. Judge-cum-Special Judge to try cases under SC ST (POA) Act, Srikakulam and the said suit is being tried by the said Hon'ble Court and posted to 09-02-2026.

Hence the public is hereby informed that any such alienations like sale, sale agreement, lease, mortgage etc., transactions if executed by the said **Gorti Rama Krishna** who is the defendant in the above mentioned suit, in favour of 3rd parties, does not bind my client and such transactions are illegal, legally unenforceable and void documents and does not bind my client and the persons who transacts such transactions inspite of this public notice, are liable for both civil and criminal action that is to be taken by my client in a proper court of law and my client is, at liberty, to proceed against them for his proper remedies.

NOTICE SCHEDULE

The land of which the aforementioned **Gorti Rama Krishna** is required to execute registered sale deed is all that an extent of Ac.0.14 cents of land situated throughout towards South of the total extent of 1951 Sq. Yds. (about Ac.0.14 cents) Plot No.A6 of "New Colony Lay Out" of Srikakulam Cooperative House Building Society, facing the New Colony Road, bounded on :

East: New Colony Road, **South:** Remaining land of about an extent of 1273 Sq. Yds. out of total extent of 1951 Sq. Yds. belonging to Gorti Rama Krishna.

West: Plot No. A5 of Patti people, present CMR Shopping Mall.

North: Plot No. A3 of late Varanasi Subrahmanyam garu.

YAGALLA APPAJI PRAVEEN
Mobile No. 9573901114
SRIKAKULAM,
DATE: 06-02-2026.

CHAMALLA NARSIMHA MURTY
ADVOCATE, SRIKAKULAM
Mobile: 9440344929

(c) eenadu

తిరుచ్చిపై శ్రీపద్మావతీ అమ్మవారు

తిరుచానూరు, న్యూస్‌టుడే: తిరుచానూరు శ్రీపద్మావతీ అమ్మవారు శుక్రవారం సాయంత్రం తిరుచ్చిపై తిరుమాడ వీధుల్లో ఊరేగారు. ఇందులో భాగంగా ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.

గాజుసీసాలో శ్రీవారి గోపురం



తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల వేంకటేశ్వరస్వామి భక్తుడైన మధ్యప్రదేశ్‌లోని మదాలకు చెందిన త్రిలోక్ శింధ్య సూక్ష్మ కళాకారుడు. ఇతను గాజు సీసాలో చెక్కతో రూపొందించిన శ్రీవారి గోపురం నమూనాను ఆలయం ఎదుట ప్రదర్శించారు. ఇది భక్తులను ఆకట్టుకుంది. నమూనా తయారు చేయడానికి నెల రోజులపట్టిందని త్రిలోక్ శింధ్య తెలిపారు.

చేతివృత్తికి నైపుణ్యం

నూతన నైపుణ్యాలు పెంపొందించుకునేందుకు నిత్యం శ్రమించే ఐఐటీ విద్యార్థులు విరామ సమయంలో నచ్చిన చేతివృత్తులపై శిక్షణ పొందుతున్నారు. కుండల తయారీని ఆసక్తిగా తిలకిస్తుండగా 'న్యూస్‌టుడే' క్లిక్‌మనిపించింది.

- న్యూస్‌టుడే, ఏర్పేడు

ఆలోచన ఉంటే రండి!

జేబులో పైసా లేకున్నా 'రతన్ టాటా' ఇన్నోవేషన్ హబ్ తోడ్పాటు

ఈనాడు డిజిటల్, తిరుపతి: మన వద్ద అద్భుతమైన ఆలోచన ఉన్నా.. దాన్ని అమలు చేయడానికి అనేక అవాంతరాలు ఎదురవుతుంటాయి. ఇలాంటి వారి బాధ్యతను తిరుపతిలోని 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్' (ఆర్టీఐహెచ్) భుజానికెత్తుకుంది. అంకుర పరిశ్రమ (స్టార్టప్) అంటే కేవలం ఐటీ కుర్రాళ్లకే పరిమితం కాదు. అది బడికి వెళ్లే విద్యార్థి కావొచ్చు.. పెరటిలో పని చేసుకునే గ్రామీణ మహిళ కావొచ్చు.. కష్టాల్లో ఉన్న ఎంఎస్ఎంఈ యజమాని కావొచ్చు.. మీ బుర్రలో ఒక చిన్న ఆలోచన మెరిస్తే చాలు.. దాన్ని వ్యాపారంగా మలిచేవరకు తోడుంటారు.

ఆర్టీఐహెచ్‌లోని కోవర్క్ స్పేస్ స్టేషన్ మెంటర్స్, సిబ్బంది

- 'మీ ఆలోచనలో లోపాలున్నా.. దాన్ని వ్యాపారంగా ఎలా మలచాలో నేర్పిస్తాం' అంటూ భరోసానిస్తోంది రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్, పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ (పీపీపీ) మోడల్‌లో నడుస్తున్న ఆర్టీఐహెచ్. ఐఐటీ తిరుపతి నాలెడ్జ్ పార్టనర్‌గా, అదానీ, నవయుగ, అమరరాజ వంటి దిగ్గజ సంస్థలు కార్పొరేట్ భాగస్వాములుగా ఉన్నారు.

కొన్ని ఆవిష్కరణలు ఇలా..

- చెన్నైకి చెందిన ఓ స్టార్టప్ తిరుపతి హబ్‌లో ఇంక్యుబేట్ అయ్యింది. ట్రాఫిక్ పోలీసులు ప్రతి వాహనాన్ని ఆపి చెక్ చేసే పని లేకుండా.. కారులో అమర్చే ఒక డివైజ్‌ను వీరు తయారు చేశారు. డ్రైవర్ లైసెన్స్ ఉందా? కారు దొంగిలించిందా? డ్రైవర్ నిద్రపోతున్నాడా? వంటి విషయాలను ఈ పరికరం గుర్తించి గ్రీన్, ఆరెంజ్ లేదా రెడ్ లైట్ల ద్వారా పోలీసులకు సమాచారం ఇస్తుంది.
- సౌర ఫలకాలు చెడిపోతే పారేయకుండా, ఏఐ సాయంతో వాటిని ఎప్పటికప్పుడు మానిటర్ చేస్తూ, సర్వీసింగ్ చేసే సబ్‌స్క్రిప్షన్ మోడల్ స్టార్టప్ కూడా ఇక్కడ రూపుదిద్దుకుంది.

చేరడం ఎలా?

ఇక్కడ అత్యాధునిక కో-వర్కింగ్ స్పేస్ ఉంది. నెలకు రూ. 2500- రూ. 3000 చెల్లించి ఆఫీస్ స్పేస్ తీసుకోవచ్చు. సోషల్ మీడియాలో (ఆర్. టి. ఐ. హెచ్. తిరుపతి) పేజీ ద్వారా లేదా నేరుగా రేణిగుంట రోడ్డులోని హబ్‌ను సంప్రదించి రిజిస్టర్ చేసుకోవచ్చు.

గ్రాంట్లు ఇలా..

తిరుపతిని ఇన్నోవేషన్ హబ్‌గా మార్చడమే మా లక్ష్యం. ఐడియా ఏ దశలో ఉన్నా మా దగ్గరకు రావొచ్చు. టెక్నాలజీ నుంచి ఫండింగ్ వరకు సాయం చేస్తాం. ప్రొటోటైప్ డెవలప్‌మెంట్ కోసం రూ. 2-7 లక్షలు, స్కేల్ అప్ కోసం రూ. 10-15 లక్షలు గ్రాంట్లు వస్తాయి. ఎంఎస్ఎంఈలను స్టార్టప్‌లుగా మార్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాం.

- విజయ్, సీఈఓ, ఆర్.టి.ఐ.హెచ్, తిరుపతి

అడుగడుగునా అండ..

- **స్పార్క్:** ఇది ఐదు రోజుల ఉచిత ప్రోగ్రాం. మీ ఆలోచన మార్కెట్‌కు పనికొస్తుందా? లేదా? అని చూస్తారు. పిచ్ డెక్ ఎలా తయారు చేయాలి.. మేధోహక్కులు ఎలా పొందాలని అవగాహన కల్పిస్తారు. ఇప్పటికే 60 మందికి పైగా శిక్షణ పొందారు.
- **ఫ్యూచర్ ఫౌండర్స్:** ఇది 45 రోజుల ప్రోగ్రాం. ఆలోచన ఉన్నవారికి మెంటార్లను కేటాయించి, ప్రొటోటైప్ (నమూనా) తయారు చేయడంలో సాయం చేస్తారు. ఐఐటీ లాబ్స్, పద్మావతి మహిళా వర్సిటీ నిపుణుల సహకారం ఉంటుంది.
- **క్యాటలిస్ట్:** ఇది 4 నుంచి 6 నెలల ఇంక్యుబేషన్ ప్రోగ్రాం. ప్రొడక్ట్ సిద్ధంగా ఉన్నవారికి ఇన్వెస్టర్లను వెతికి పెట్టడం, మార్కెటింగ్, ఫండింగ్ ఇప్పించడం దీని ముఖ్య ఉద్దేశం.

రూసా నిధుల వ్యయంలో పర్సంటేజీలు!

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఆర్థిక లోటుపాట్లతో తల్లడిల్లుతున్న ఎస్వీ యూనివర్సిటీని రూసా నిధులే కామధేనువులా ఆదుకుంటున్నాయి. నిధుల వ్యయంలో పర్సంటేజీల వ్యవహారం అభివృద్ధి పనులకు అడ్డుపడుతోంది. నిధుల వ్యయం బాధ్యత ఓ ప్రైవేటు ఉద్యోగి చేతిలో పెట్టడంతో గడువు పెంచినా వినియోగించడం కష్టమనే పరిస్థితి నెలకొంది. ఎస్వీయూకు మొదటి విడతలో మంజూరైన రూ. 20 కోట్ల రూసా నిధులతో భవనాలు నిర్మించారు. రెండో విడత రూ. 100 కోట్లు వచ్చినా రూ. 20 కోట్లు మాత్రమే ఖర్చు చేయగలిగారు. ఆపై పలు పనుల కోసం రూ. 45 కోట్లతో టెండర్లు పిలిచారు.

ఇష్టానుసారం చేస్తున్నారని రాజీనామా

పరికరాల కొనుగోలు, నైపుణ్యాభివృద్ధి తదితరాలు పరిశీలించేందుకు రూసా సమన్వయకర్తగా ఆచార్య రమాశ్రీ వ్యవహరించారు. రూసా డైరెక్టర్ వంశీ రాయల్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తుండటంతో పనులు ప్రణాళిక ప్రకారం జరగటం లేదని ఆమె గతేడాది సెప్టెంబర్ 4న తన పదవికి రాజీనామా సమర్పించారు. తర్వాత ఆచార్య సుచరిత, ఆచార్య బాలాజీలు సమన్వయకర్తలుగా నియమితులయ్యారు. వర్సిటీలో నిర్మాణ పనుల్ని బయట గుత్తేదారులకు పనులు అప్పజెప్పి వారి నుంచి ఉన్నత స్థాయి వ్యక్తులు వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలున్నాయి.

అప్పటికీ కష్టమే.. నిధుల వ్యయానికి మార్చి 31 వరకు గడువు ఉండగా సగం కూడా వినియోగించుకోలేకపోవడం గమనార్హం. అయితే కేంద్రం సెప్టెంబర్ వరకు వినియోగించుకోవచ్చని అనుమతి ఇచ్చినా కష్టమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. 'నేను కొత్తగా వచ్చాను. ఆన్‌లైన్ల ద్వారా టెండర్లు నిర్వహిస్తున్నాం. లోటుపాట్లు ఉంటే చర్చించి సరిచేస్తాం. ఆడిట్ నివేదిక ప్రకారం బిల్లులు చేస్తాం' అని వీసీ టి. నర్సింగరావు తెలిపారు.



ఏడాదన్నారు.. మరో ఏడాదికీ కష్టంగా..

- తిరుమలలో నత్తనడకన పాపవినాశనం రోడ్డు నిర్మాణం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల నుంచి పాపవినాశనం చేరుకునేందుకు కొత్తగా నిర్మిస్తున్న ప్రత్యామ్నాయ రోడ్డు పనులు నత్తనడకన సాగుతున్నాయి. గోగర్భం డ్యామ్ మీదుగా పాపవినాశనం వెళ్లే వాహనాల రద్దీతో డ్యామ్ పటిష్టత దెబ్బతింటుందని ఇంజినీరింగ్ నిపుణులు పేర్కొనడంతో తితిదే ప్రత్యామ్నాయంగా రోడ్డు కం బ్రిడ్జి నిర్మాణం చేపట్టింది. రింగురోడ్డు నుంచి కాకులమాను తిప్ప మీదుగా పాపవినాశనం వరకు రోడ్డు నిర్మించాలి. రూ. 40 కోట్లతో చేపట్టిన ఈ పనులు ఏడాది కాలంలో పూర్తిచేయాలి. గతేడాది ఫిబ్రవరిలో గుత్తేదారు పనులు ప్రారంభించగా. . ప్రస్తుతం గోగర్భం డ్యామ్ నుంచి నీరు ప్రవహించే ప్రాంతంలో బ్రిడ్జి పనులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పనుల పూర్తికి మరో ఏడాది అదనపు సమయం పట్టేలా ఉంది. ఈ క్రమంలోనే రోడ్డు కమ్ బ్రిడ్జి నిర్మాణం ఆలస్యం కానుంది.

'పనులు ఏప్రిల్‌కే ముగించాల్సి ఉంది. బ్రిడ్జి నిర్మాణంతో ఆలస్యమవుతోంది. ఇప్పటికే బ్రిడ్జిపై ఒక బీమ్ వేశాం. మరో వైపు బీమ్ పూర్తికాగానే రోడ్డు నిర్మాణం పూర్తవుతుంది. త్వరలోనే పనులు పూర్తిచేసేలా గుత్తేదారును ఆదేశించాం' అని ఈఈ-1 ఇంచార్జి శ్రీనివాసులు తెలిపారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ. 300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. గురువారం శ్రీవారిని 661,655 మంది దర్శించుకున్నారు. రూ. 3.89 కోట్ల హుండీ కానుకలు లభించాయి.

15 వేల టోకెన్ల జారీ: తిరుపతిలో శ్రీవారి దర్శనానికి సంబంధించి శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద శుక్రవారం భక్తులకు 15 వేల సర్వ దర్శన టోకెన్లు జారీ చేశారు. వీరికి శనివారం వేకువ జామున మూడు గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు 2 వేల టోకెన్లు జారీ చేశారు.



(c) eenadu

రూ.608 కోట్లతో ఆలయాల పునర్నిర్మాణం

❖ దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, నాయకులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా రూ.608 కోట్ల వ్యయంతో 495 ఆలయాల పునర్నిర్మాణానికి చర్యలు చేపట్టినట్లు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణకు సంబంధించి శుక్రవారం జిల్లా స్థాయి అధికారులతో సమీక్షించారు. ముక్కంటికి ప్రభుత్వం తరఫున ఫిబ్రవరి 14న పట్టువస్త్రాల సమర్పణ చేయాల్సి ఉందని, ఇందుకు ముఖ్యమంత్రిని ఆహ్వానించామని, అదే రోజున బడ్జెట్ ఉండటంతో సాధ్యాసాధ్యాలు పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి, దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్ర మోహన్, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, ట్రస్టు బోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి ఉన్నారు.

భారత్.. గ్లోబల్ నాలెడ్జ్ హబ్ కావడమే లక్ష్యం

✦ అకడమిక్ - ఇండస్ట్రీ అంతరాలు తగ్గించడానికే 'వికాస్ -2026'

ఇంటర్వ్యూ

'న్యూస్‌టుడే'తో యూజీసీ కార్యదర్శి మనీష్‌జోషి

తిరుపతి (మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: దేశంలో ఉన్నత విద్య విస్తరణ వేగంగా జరుగుతున్నా.. విద్యార్థుల ఉద్యోగ యోగ్యతపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. డిగ్రీలున్నా నైపుణ్యాలేమితో యువత ఉద్యోగాల కోసం పోరాడాల్సిన పరిస్థితి. దీన్ని అధిగమించేందుకు అకాడమియా- ఇండస్ట్రీ మధ్య సమన్వయం అవసరమని నిపుణులు భావిస్తున్నారు. ఉన్నత విద్యలో గుణాత్మక మార్పులకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) నడుం బిగించింది. దీనిలో భాగంగా శుక్రవారం తిరుపతి శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో 'వికాస్-2026' జోనల్ స్థాయి సదస్సు నిర్వహించారు. యూజీసీ కార్యదర్శి ఆచార్య మనీష్‌జోషి పలు అంశాలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు. భారత్‌ను గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా మార్చేందుకు యూజీసీ కృషి చేస్తోందని చెప్పారు.

నైపుణ్యాలతో ఉన్నత విద్య..

'వికాస్-2026' కేవలం సదస్సు కాదు. ఉన్నత విద్యా వ్యవస్థలో నాణ్యత పెంచే సంస్కరణాత్మక ప్రక్రియ. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను విద్యార్థులకు అందించడమే ఉద్దేశం. దేశంలో 5 కోట్ల మందికి పైగా ఉన్నత విద్య అభ్యసిస్తున్నా.. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు కలిగిన వారు పరిమితమే. ఈ అంతరాన్ని తగ్గించేందుకు ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది.

అంతరానికి ప్రధాన కారణం..

పరిశ్రమలు వేగంగా మారుతున్నాయి. టెక్నాలజీ రోజుకో కొత్త రూపం దాల్చుతోంది. కానీ విద్యాసంస్థల్లో పాఠ్యాంశాలు మారడం లేదు. విద్యాసంస్థలు సిలబస్ ఆధారిత బోధనపై దృష్టి సారిస్తున్నాయి. పరిశ్రమలు సమస్య పరిష్కారం, కమ్యూనికేషన్, ప్రాక్టికల్ స్కిల్స్ కలిగిన వారిని కోరుకుంటున్నాయి. ఈ రెండింటి మధ్య అనుసంధానం లేకపోవడమే అంతరానికి ప్రధాన కారణం

శాశ్వత అధ్యాపకులు అవసరం

తగినంత మంది శాశ్వత అధ్యాపకులు లేకుండా నాణ్యమైన బోధన, పరిశోధనలు అసాధ్యం. చాలా విశ్వవిద్యాలయాల్లో ఖాళీలున్నాయి. వీటి భర్తీపై యూజీసీ రాష్ట్ర ప్రభుత్వాలకు సూచనలు చేస్తుంది. రెగ్యులర్ ఫ్యాకల్టీ ఉంటే విద్యా ప్రమాణాలు మెరుగుపడుతాయి. సమస్య పరిష్కారానికి ఉపయోగపడే పరిశోధనల సంఖ్య పెరగాలి. పరిశ్రమలతో కలిసి చేసే పరిశోధనలు ఎక్కువ ఫలితాన్నిస్తాయి. అందుకే ఇండస్ట్రీ ప్రాజెక్టులు, సర్టిఫికేషన్లు, ఫండెడ్ రీసెర్చ్ అబ్జెక్టివ్‌లపై యూజీసీ దృష్టి పెడుతోంది.

ఏఈడీపీ అమలే పరిష్కారం

అంతరాన్ని అధిగమించేందుకు అప్రెంటిషిప్ ఎంబెడెండ్ డిగ్రీ ప్రోగ్రాం (ఏఈడీపీ)తో పరిష్కారం చూపవచ్చు. విద్యార్థి దశలోనే పరిశ్రమలో పని అనుభవం సంపాదిస్తాడు. డిగ్రీ పూర్తయ్యే సమయానికి ఉద్యోగానికి సిద్ధంగా ఉంటారు. ఇది విద్యార్థి, విద్యా సంస్థ, పరిశ్రమలకు లాభదాయకం. కరికులం అప్‌డేట్, ఇండస్ట్రీ భాగస్వామ్యం, ఫ్యాకల్టీ అప్‌స్కిల్లింగ్ తదితర అంశాలు సమపాళ్లలో ఉండేలా చూస్తున్నాం. ● స్వయం ప్లస్‌లో రూపొందించిన స్కిల్ ఆధారిత కోర్సులు అందుబాటులోకి వస్తాయి. స్కిల్ ఓరియెంటెడ్, అసెస్‌మెంట్ ఆధారితంగా ఉండటంతో గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నాణ్యమైన విద్య పొందగలుగుతారు.

ప్రతి మహిళ పారిశ్రామికవేత్తగా ఎదగాలి: నారా భువనేశ్వరి

శాంతిపురం, న్యూస్‌టుడే: మహిళలు పారిశ్రామిక వేత్తలుగా రాణించాలని సీఎం చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టు ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మండలంలోని గుండిశెట్టిపల్లె వద్ద ప్రభుత్వ సహకారంతో స్థాపించిన చరిష్మా డెయిరీ ఉత్పత్తుల తయారీ పరిశ్రమను శుక్రవారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. సీఎం చంద్రబాబు ఆశయం మేరకు ప్రతి ఇంట్లోనూ ఒక మహిళ పారిశ్రామిక, వ్యాపారవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం సంతోషంగా జీవనం సాగించేలా మహిళలు ఎదగాలని కోరారు. స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఆర్టీసీ వైస్ ఛైర్మన్ మునిరత్నం, పీఎంకే ఉడా ఛైర్మన్ సురేష్‌బాబు, డెయిరీ వ్యవస్థాపకులు అనసూయ పాల్గొన్నారు.

డెయిరీ ఉత్పత్తుల తయారీ పరిశ్రమను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (NRI) ప్రవాస భారతీయ అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల (NRI) ప్రవాస భారతీయ అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (NRI) ప్రవాస భారతీయ అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. తిరుపతి, దేవేంద్ర థియేటర్ రోడ్డు, రైల్వే కాలనీలోని ఈనాడు కార్యాలయం వేదికగా నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధూవరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు
91547 72006
91543 66099
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ వాట్సప్ ద్వారా చేసుకోవచ్చు. అందుకు వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన తెలిపిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
ది ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ఆర్ట్స్, క్రాఫ్ట్స్ మరియు కల్చరల్ సొసైటీ
ప్లాట్ నెం.56, డోర్ నెం.54-16-1/18బి, రోడ్ నెం.2, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, లయోలా కాలేజీ రోడ్, విజయవాడ -520008

టెండరు ప్రకటన

టెండరు ప్రకటన నెం.3818/ ఏపి శిల్పారామం / ఫుడ్‌కోర్టు / టెండర్ /టిపిటి/ 2026, తే.06-02-2026

శిల్పారామం, తిరుపతి వద్ద లీజు ప్రాతిపదికన ఫుడ్‌కోర్ట్ ఆపరేషన్ మరియు నిర్వహణ కోసం సమర్ధులైన మరియు అర్హత కలిగిన ఏజెన్సీల నుండి టెండర్లు ఆహ్వానించబడుచున్నాయి. పైన పేర్కొన్న టెండరు పత్రాన్ని AP SACCS website: https://shilparamam.ap.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండరు ధరఖాస్తును విజయవాడ శిల్పారామంలోని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కార్యాలయం నుండి రూ.5,000/- ధరఖాస్తు ధర ఏదైన షెడ్యూలు వాణిజ్య బ్యాంక్ నుండి "Chief Executive Officer, the APSACCS" పేరు మీద పొందిన డి.డి. విజయవాడలో చెల్లుబాటు అగునట్లు చెల్లించి పొందవచ్చును. టెండరు షెడ్యూల్ జారీ తేది.07.02.2026. టెండర్లు సమర్పించడానికి చివరి తేది.26.02.2026 మధ్యాహ్నం 3 గంటలు. మరిన్ని వివరాలకు దయచేసి విజయవాడలోని కార్యనిర్వహణ అధికారి మొబైల్ నెంబరు: 88866 52023 ను సంప్రదించగలరు.

సం/- ముఖ్య కార్యనిర్వహణ అధికారి

దేవాదాయ ధర్మాదాయ శాఖ
శ్రీకందాల గోవిందాచార్యులు ట్రస్ట్, తిరుపతి పట్టణము మరియు జిల్లా

ఖాళీ స్థలము లైసెన్సు హక్కునకు ఈ- టెండరు కమ్ సీలు టెండరు కమ్ బహిరంగ వేలము ప్రకటన

తిరుపతి జిల్లా తిరుపతి పట్టణము నందు గల శ్రీ కందాల గోవిందాచార్యులు ట్రస్టుకు తిరుపతి పట్టణము మరియు జిల్లా నందు T.S.No.3347లో 4,513 చదరపు అడుగులు /501.44 చదరపు గజములు ఈ క్రింద షెడ్యూల్ దాఖలు ఖాళీ స్థలము 11 సంవత్సరముల కాలపరిమితికి లైసెన్సు నిమిత్తం శ్రీ గాలిగోపురం వద్ద, తిరుపతి ప్రాంగణం వద్ద తేది 26.02.2026 ఉదయం 11.00 గంటలకు G.O.Ms.No.866 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ తేది 08.08.2003 మరియు G.O.Ms.No.426 రెవెన్యూ (ఎండోమెంట్స్-1) శాఖ తేది 09.11.2015 అనుసరించి ఖాళీ స్థలము లైసెన్సు హక్కునకు [illegible]

క్రమ సంఖ్య	గ్రామం / మండలం	సర్వే నెంబరు	విస్తీర్ణం	హద్దులు	ధరావత్తు రూ.	పాట ఉన్న ప్రదేశము	కాలపరిమితి
1.	తిరుపతి	T.S No 3347	4,513 చదరపు అడుగులు / 501.44 చదరపు గజములు	[illegible]	రూ. 30,00,000/-	[illegible]	11సం.

[illegible] https://tender.apeprocurement.gov.in(Tender ID:895179) [illegible] 26.02.2026 [illegible] Room.No.705, 7th Floor B Block, Collectorate Building, Tirupati [illegible]

సం/- కార్యనిర్వహణాధికారి, శ్రీ కందాల గోవిందాచార్యులు ట్రస్ట్, తిరుపతి

భక్తుల సేవే ఉద్యోగుల పరమావధి: తితిదే ఈవో

తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: భక్తుల సేవే పరమావధిగా తితిదే అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పనిచేయాలని తితిదే ఈవో ముద్దాడ రవిచంద్ర పేర్కొన్నారు. తిరుమలలో బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఆయన తిరుపతిలోని తితిదే పరిపాలన భవనంలోని ఆయన ఛాంబర్‌లో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం తితిదే విభాగాలకు చెందిన ఉన్నతాధికారులతో సమీక్షించారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జేఈవోలు వీరబ్రహ్మం, శరత్, సీవీఎస్వో మురళీకృష్ణ పాల్గొన్నారు. **తిరుచానూరు:** తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారిని తితిదే నూతన ఈవో రవిచంద్ర దంపతులు దర్శించుకున్నారు. ఆయనకు ఆలయం వద్ద జేఈవో వీరబ్రహ్మం, సీవీఎస్వో మురళీకృష్ణ, డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్ స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాటు చేశారు. **గోడప్రతుల ఆవిష్కరణ.. తిరుపతి (తితిదే):** నాగలాపురం శ్రీ వేదవల్లీ సమేత వేదనారాయణస్వామివారి ఆలయ విమాన జీర్ణోద్ధరణ అష్టబంధన మహాసంప్రోక్షణ కార్యక్రమాల గోడప్రతులను తితిదే ఈవో ఎం.రవిచంద్ర శుక్రవారం ఆవిష్కరించారు. తితిదే పరిపాలన భవనంలోని ఈవో ఛాంబర్‌లో కార్యక్రమం జరిగింది. ఫిబ్రవరి 17 నుంచి 22వ తేదీ వరకు కార్యక్రమాలు జరగనున్నాయి.

ఏడీ భవనంలో అధికారులతో సమీక్షిస్తున్న ఈవో ముద్దాడ రవిచంద్ర

స్విమ్స్‌కు రూ.10 లక్షల విరాళం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: స్విమ్స్ శ్రీ బాలాజీ ఆరోగ్య వరప్రసాదిని పథకానికి రూ.పది లక్షల నూట పదహారు విరాళంగా అందింది. బెంగళూరు నారాయణ సిల్క్స్ అధినేత నమ్రత ఆర్ దేవత తరఫున తిరుపతికి చెందిన వై.రాఘవేంద్ర విరాళ డీడీని స్విమ్స్ సంచాలకులు డాక్టర్ ఆర్‌వీ కుమార్‌కు శుక్రవారం అందజేశారు. దాత తండ్రి డీఎస్ రాఘవేంద్ర కోరిక మేరకు విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. స్విమ్స్ పేద రోగులకు అందిస్తున్న వైద్య సేవలు గుర్తించి విరాళానికి ముందుకొచ్చినట్లు తెలిపారు. నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్న స్విమ్స్‌కు దాతలు సహకరించాలని సంచాలకులు డాక్టర్ ఆర్‌వీ కుమార్ కోరారు.

వై.రాఘవేంద్ర నుంచి డీడీ అందుకుంటున్న డాక్టర్ ఆర్‌వీ కుమార్

అర్హులకు పట్టాల పంపిణీ

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: అర్హులైన అందరికీ ఇళ్ల పట్టాలు, పింఛన్లు అందించేందుకు చర్యలు తీసుకుంటామని కలెక్టరు వెంకటేశ్వర్ అన్నారు. స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద శుక్రవారం ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, తెదేపా నియోజకవర్గ కోఆర్డినేటర్ కూరపాటి శంకర్‌రెడ్డితో కలిసి ఆయన 94 మంది బీజీఆర్ గిరిజనకాలనీ, అనీల్‌కాలనీ వాసులకు ఇళ్ల పట్టాలు లాటరీ పద్ధతి ద్వారా పంపిణీ చేశారు. 65మంది రైతులకు ఈ-పాసుపుస్తకాలు అందించారు. ఆర్డీవో కిరణ్మయి, తహసీల్దారు సుధీర్‌రెడ్డి, ఎంపీడీవో విజయమ్మ, తెదేపా మండల అధ్యక్షుడు యుగంధర్ రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ నందకిషోర్‌రెడి తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆదిమూలం, నియోజకవర్గ ప్రోగ్రాం కోఆర్డినేటరు కూరపాటి శంకర్‌రెడ్డి మధ్య దాదాపు ఏడాది కాలంగా ఆధిపత్యపోరు జరుగుతున్న నేపథ్యంలో.. ఒకే వేదికలో వీరు పాల్గొనడం సర్వత్రా చర్చనీయాంశమైంది.

ఇంటిపట్టాలను పంపిణీ చేస్తున్న కలెక్టరు, ఎమ్మెల్యే, కోఆర్డినేటర్

ఉన్నత విద్య నాణ్యతా ప్రమాణాలు పెంచుతాం

జ్యోతి వెలిగించి సదస్సును ప్రారంభిస్తున్న యూజీసీ కార్యదర్శి మనీష్‌జోషి, ఆప్సీ వైస్ ఛైర్మన్ విజయభాస్కరరావు, వీసీ ఉమ, రిజిస్ట్రార్ ఉష తదితరులు

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: ఉన్నత విద్యలో నాణ్యతా ప్రమాణాలను పెంచడం, వికసిత్ భారత్ లక్ష్య సాధనవైపు యువతను నడిపించడమే వికాస్-26 లక్ష్యమని యూజీసీ కార్యదర్శి మనీష్‌జోషి పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో యూజీసీ ఆధ్వర్యంలో శుక్రవారం 'వికాస్-26: పరిశ్రమ జ్ఞానం, అప్రెంటిస్‌షిప్, స్కిల్లింగ్ వైపు అడుగులు' అంశంపై దక్షిణ జోనల్ సదస్సు జరిగింది. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ అప్రెంటిస్‌షిప్ ఎంబెడెడ్ డిగ్రీ ప్రోగ్రాం గైడెన్స్ అమలు చేసిన విద్యాసంస్థలు పరస్పరం ఉపయోగాలను పంచుకోవాలన్నారు. ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్ ఆచార్య ఎన్.విజయభాస్కర్‌రావు మాట్లాడుతూ కొత్త ప్రణాళికలు, ఎంటర్‌ప్రెన్యూర్స్‌ను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం రూపకల్పన చేస్తోందని చెప్పారు. మహిళా వర్సిటీ వీసీ ఆచార్య వి.ఉమ మాట్లాడుతూ ఎన్ఈపీ -2020ను అమలు చేయడం, ఇండస్ట్రీ అకాడమియా అనుసంధానం, స్వయం ప్లస్ మాడ్యూల్స్ రూపకల్పన వంటి ముఖ్యమైన అంశాలపై అర్థవంతమైన చర్చలు జరపడం ముఖ్యమన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ ఉష, యూజీసీ సంయుక్త కార్యదర్శి అవిచల్‌కపూర్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటరు విద్యావతి, శోభారాణి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వీయూ వీసీకి గౌరవ ఫెలోషిప్

ఆచార్య నరసింగరావు

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య నరసింగరావుకు విజయవాడలో శుక్రవారం రక్షణ విజ్ఞాన సదస్సులో గౌరవ ఫెలోషిప్ అందించారు. 'అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్, ఎంఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ' సంయుక్తంగా నిర్వహించిన సదస్సుకు ఆయన హాజరయ్యారు. విజ్ఞానశాస్త్రం, సాంకేతికత, పరిశోధన, ఆవిష్కరణలు, శాస్త్రీయ దృక్పథం తదితర అంశాల్లో విశేష సేవలు గుర్తించి ఈ గౌరవాన్ని ప్రకటించారు.

నేటి నుంచి పల్లికొండేశ్వరాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు

నాగలాపురం, న్యూస్‌టుడే: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. నేటి నుంచి 17వ తేదీ ఉత్సవాలు జరగనున్నాయి. 'దాతలు సమకూర్చిన రూ.80 లక్షల వ్యయంతో నూతనంగా రథం, రథగమనానికి దారి నిర్మించాం. రథోత్సవం ఈ నెల 14న ఘనంగా నిర్వహించనున్నామ'ని ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజు తెలిపారు.

నేడు కల్యాణ వెంకన్న ఆలయంలో అంకురార్పణ

చంద్రగిరి, న్యూస్‌టుడే: శ్రీనివాస మంగాపురంలో వెలసిన శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు శనివారం అంకురార్పణ జరగనుంది. ఈనెల 8వ తేదీ నుంచి 16 వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఫిబ్రవరి 8న ఆదివారం ఉదయం 8.15 నుంచి 8.35 గంటల మధ్య కుంభ లగ్నంలో ధ్వజారోహణంతో స్వామివారి బ్రహ్మోత్సవాలు ఆరంభం కానున్నాయి.

ప్రయోగ పరీక్షలకు 6,722 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లాలో పరిధిలోని ఇంటర్ కళాశాలల్లో శుక్రవారం ఇంటర్ విద్యార్థులకు ప్రయోగ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఉదయం 57 కేంద్రాల్లో ఒకేషనల్ ప్రథమ, జనరల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 3,785 మందికి గాను 3,697 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం ఒకేషనల్, జనరల్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు సంబంధించి 85 కేంద్రాల్లో 3,080 మందికి గాను 3,025 మంది హాజరయ్యారు.

32 మంది డిగ్రీ విద్యార్థుల డిబార్

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ పరిధిలోని కళాశాలల్లో డిగ్రీ మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ పరీక్షలు జరుగుతున్నాయి. పలు కేంద్రాల్లో జరుగుతున్న తెలుగు, సంస్కృతం పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడిన 32 మంది విద్యార్థులను డిబార్ చేసినట్లు ఎస్వీయూ పరీక్షల నియంత్రణాధికారి డాక్టర్ రాజమాణిక్యం ఓ ప్రకటనలో తెలిపారు.

పీఎస్‌హెచ్‌ఎం జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మొదటి ప్రైమరీ పాఠశాలల ప్రధానోపాధ్యాయుల పోరం జిల్లా కార్యవర్గాలను ఏర్పాటు చేసి అధికారిక సమస్యపై సమగ్ర ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని రాష్ట్ర పోరం కార్యదర్శి శ్రీనివాసులు, అసోసియేట్ ఉపాధ్యక్షుడు జి.వి.రమణ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా పీఎస్‌హెచ్‌ఎం తిరుపతి జిల్లా నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. అధ్యక్షుడిగా వెంకటరమణ(నాగలాపురం), జిల్లా గౌరవాధ్యక్షుడిగా గోపి(ఏర్పేడు), ప్రధాన కార్యదర్శిగా మధుసూదనరాజు(తిరుపతి రూరల్) ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, కార్యనిర్వాహక సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రకటించారు.

ఎన్‌ఏఆర్‌ఎల్‌లో స్వచ్ఛతా పక్షోత్సవాలు

పాకాల, న్యూస్‌టుడే: స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా గాదంకిలోని జాతీయ వాతావరణ పరిశోధన ప్రయోగశాల (ఎన్‌ఏఆర్‌ఎల్) ఆధ్వర్యంలో ఈనెల 1వ తేదీ నుంచి 15 వరకు స్వచ్ఛతా పక్షోత్సవాలు ప్రారంభించారు. సంస్థ సంచాలకులు అమిత్‌కుమార్‌పాత్రా, అధికారులు పరిసరాల్లో స్వచ్ఛ పారిశుద్ధ్య సాధన, వ్యర్థాల నిర్వహణ, ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించడంపై దృష్టి సారించారు. గాదంకి, తిరుపతి పరిసరాల్లో నీటి వ్యవస్థలను శుభ్రత గురించి అవగాహన కల్పించారు. ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు.

స్వచ్ఛభారత్ లోగో (కళ్లజోడు) ఆకారంలో మానవహారం

శ్రీసిటీని సందర్శించిన జపాన్ వాణిజ్య బృందం

జపాన్ వాణిజ్య ప్రతినిధులకు వివరిస్తున్న వైస్ ప్రెసిడెంట్

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: జపాన్‌కు చెందిన ఎన్‌పీఓ టీపీఓ(జపాన్ విదేశీ వాణిజ్య సంఘం) వాణిజ్య ప్రతినిధుల బృందం శుక్రవారం శ్రీసిటీని సందర్శించింది. అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలు, పారిశ్రామిక సహకార బలోపేతం లక్ష్యంగా ఎన్‌పీఓ టీపీఓ కార్యదర్శి జనరల్ మసాహిరో నిషియోరి నేతృత్వంలో విచ్చేసిన ఈ బృందానికి శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్(మార్కెటింగ్) ఆర్.శివకుమార్ స్వాగతం పలికారు. అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్(బిజినెస్ డెవలప్‌మెంట్) బొడ్గాన్ జార్జ్ వారికి ఇక్కడి ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వివరించారు. అనంతరం శ్రీసిటీ ఎండీ డా.రవీంద్రసన్నారెడ్డితో సమావేశమై పారిశ్రామిక, వాణిజ్య వివరాలపై చర్చించారు.

సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడా దినోత్సవం

నారాయణవనం, న్యూస్‌టుడే: సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల రజతోత్సవ వేడుకల్లో భాగంగా 10వ రోజు స్పోర్ట్స్‌డే కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం జేఎన్‌టీయూ అనంతపురం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కృష్ణయ్య, సినీ నటి మీనాక్షి చౌదరి హాజరయ్యారు. కళాశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారికి వీరు బహుమతులు అందజేశారు. ఆదివారం జరిగే వేడుకల్లో నటీమణులు నిధి అగర్వాల్, శ్రీలీల, నటుడు తేజా సజ్జా పాల్గొంటారని తమన్ సంగీత విభావరి, నటరాజ్ నృత్య ప్రదర్శన ఉంటాయని ఛైర్మన్ డా.అశోకరాజు తెలిపారు. వైస్ ఛైర్మన్ ఇందిరావేణి తదితరులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న నటి మీనాక్షి చౌదరి, ప్రొఫెసర్ కృష్ణయ్య, ఛైర్మన్ డా.అశోకరాజు, వైస్ ఛైర్మన్ ఇందిరావేణి

కల్యాణి డ్యాం పీటీసీలో వార్షిక ఫైరింగ్

చంద్రగిరి గ్రామీణ, న్యూస్‌టుడే: కల్యాణి డ్యాం పోలీసు శిక్షణ కళాశాలలో పోలీసుల వార్షిక ఫైరింగ్ క్యాంపును శుక్రవారం ఎస్పీ సుబ్బరాయుడు హాజరయ్యారు. మొదటిరోజు కలెక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పోలీసులలో అత్యాధునిక ఆయుధ పరిజ్ఞాన నైపుణ్యం మెరుగుపరుచుకోవచ్చని ఎస్పీ తెలిపారు. పీటీసీ ప్రిన్సిపల్ కె.సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రచందనం స్వాధీనం.. స్మగ్లర్ అరెస్టు

భాకరాపేట, న్యూస్‌టుడే: వాహనంతో సహా ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు భాకరాపేట ఎఫ్ఆర్వో వెంకటరమణ శుక్రవారం తెలిపారు. మండల పరిధిలోని ఉస్తికాయలపెంట అటవీ ప్రాంతం నుంచి అక్రమంగా ఎర్రచందనం తలిస్తున్నారనే సమాచారం రావడంతో ప్రసాద్ నగర్ వద్ద వాహన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం 4 గంటలకు ఓ వాహనం అతి వేగంగా.. ఎల్లమంద జంక్షన్ వైపు వెళ్లిపోయింది. దీంతో సిబ్బంది ఆ వాహనాన్ని వెంబడించి యల్లమంద సమీపంలోని మామిడికాయల మండీ వద్ద పట్టుకున్నారు. అందులోని చిత్తూరు జిల్లా గుడిపాల మండలం తుమ్మెద పాలెం గ్రామానికి చెందిన జె.పవన్‌ను అరెస్టు చేశారు. వాహనంలో 763 కిలోల 49 ఎర్రచందనం దుంగలు కనిపించాయి. వాటి విలువ రూ. 35 లక్షలు ఉంటుంది. నిందితుడితో సహా వాహనం, దుంగలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఆయన వివరించారు. అటవీ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీకొని బాలుడి మృతి

తిరుపతి (నేరవిభాగం), న్యూస్‌టుడే: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ప్రమాదంలో బాలుడు మృతి చెందారు. తిరుపతి తూర్పు పీఎస్ ఎస్ఐ హేమాద్రి వివరాల మేరకు.. పీలేరుకు చెందిన బాబు (17) ఇంటర్ వరకు చదివారు. కూలి పనులు చేస్తున్న తల్లి పద్మావతికి తోడ్పాటు అందించేందుకు ఉద్యోగం నిమిత్తం తిరుపతికి వచ్చారు. పెద్దమ్మ ఇంట్లో ఉంటున్నారు. శుక్రవారం మధ్యాహ్నం బాబు ద్విచక్ర వాహనంలో ఎయిర్ బైపాస్ రోడ్డులో వెళుతుండగా.. టీవీఎస్ సర్కిల్ నుంచి అన్నమయ్య కూడలి వైపు వస్తున్న మరో ద్విచక్ర వాహనదారుడు వేగంగా ఢీకొట్టారు. ఇద్దరూ రోడ్డుపై పడి గాయాలకు గురయ్యారు. తీవ్రంగా గాయపడ్డ బాబును రుయా ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. మరో ద్విచక్ర వాహనదారుడి వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

ఇద్దరు ఎర్ర దొంగలపై పీడీ యాక్ట్

తిరుపతి (మంగళం), న్యూస్‌టుడే: పలు ఎర్రచందనం అక్రమ రవాణా కేసుల్లో నిందితులైన కర్ణాటకకు చెందిన నారాయణ స్వామి, తమిళనాడుకు చెందిన సయ్యద్ అబ్దుల్ లతీఫ్ అలియాస్ సేటు బాయ్‌పై టాస్క్‌ఫోర్స్ అధికారులు శుక్రవారం పీడీ యాక్ట్ నమోదు చేశారు. ఈ మేరకు శుక్రవారం కలెక్టర్ వెంకటేశ్వర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎర్రచందనం అక్రమ రవాణానే వృత్తిగా చేసుకుని, ముఠాగా ఏర్పడి స్మగ్లింగ్ చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు నిర్ణయం తీసుకున్నారు. వారిద్దరూ వన్యమృగాలను వేటాడుతూ, ఎర్రచందనం తరలింపులో కీలకంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వారిని అరెస్టు చేసి కడప సెంట్రల్ జైలుకు తరలించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధకంలో భాగంగా పీడీ యాక్ట్ అమలు చేయడానికి వెనుకాడబోమని టాస్క్‌ఫోర్సు ఎస్పీ శ్రీనివాస్ హెచ్చరించారు. స్మగ్లర్లకు శిక్షతో పాటు ఆస్తులూ జప్తు చేస్తామని తెలిపారు.

ఇద్దరు స్మగ్లర్లకు ఐదేళ్ల జైలు

తిరుపతి (లీగల్), న్యూస్‌టుడే: ఇద్దరు ఎర్రచందనం స్మగ్లర్లపై మోపిన నేరం నిరూపితం కావడంతో వారికి ఐదేళ్ల జైలు, రూ.6 లక్షల చొప్పున జరిమానా విధించారు. ఈ మేరకు రాష్ట్రస్థాయి ఎర్రచందనం కోర్టు ప్రత్యేక అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి ఎ.నరసింహమూర్తి శుక్రవారం తీర్పు వెలువరించినట్లు ప్రత్యేక పీపీ అమరనారాయణ తెలిపారు. 2016లో టాస్క్‌ఫోర్సు పోలీసుస్టేషన్ పరిధిలో ఎర్రచందనం దుంగలు అక్రమ రవాణాపై అందిన సమాచారం మేరకు పోలీసులు అటవీ ప్రాంతంలో కూంబింగ్ చేశారు. తమిళనాడులోని తిరువణ్ణామలై జిల్లాకి చెందిన శివమూర్తి సేతు, తిరుపతి శివమణిను అరెస్టు చేశారు. వారి నుంచి ఎర్రచందనం దుంగలు స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశారు. నేరం సాక్ష్యాధారాలతో నిరూపితమైంది.

EENADU Classifieds

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

తిరుపతి కపిలతీర్థం దగ్గరలో NGO's కాలనీలో అపార్ట్‌మెంట్ నందు Ready to Occupy 2 BHK Pent House అమ్మకానికి కలదు. ✆ 96668 21667.

PLOT FOR SALE

GENERAL

తొండవాడ మెయిన్‌రోడ్డు జె.ఎస్. రోడ్డు సర్వే నెం: 220-3, 220-4 ప్లాట్ (టేక్ వుడ్ ట్రీస్) 219 అంకణములు అమ్మకానికి కలదు. Cont: 98497 55977.

తిరుపతి IIT, IISERకేంద్ర ప్రభుత్వవిద్యాసంస్థల దగ్గరలో ఫైనల్‌అప్రూవ్డ్ గల ప్లాట్లు అతి తక్కువ ధరకే, డైరెక్ట్ ఓనర్. 9966262221/9502774175.

ఏర్పేడు to వెంకటగిరి రోడ్డు పల్లం నందు అప్రోవెల్ కలిగిన 36.66 అంకణాల ప్లాట్ కేవలం రూ.6,25,000/- మాత్రమే. సంప్ర: 80997 85333.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

TO LET

తిరుపతిలో 80x100, 40x100కొలతలు గల 2 గోడౌన్‌లు అద్దెకు కలవు. రామాపురం రోడ్డు, CPR Villas &GATEకాలేజ్‌కి Opp. ✆ 9346211020.

JOBS

WANTED Female Office Asst. our Tirupati Office. Skilled in MS Office, Tally, Salary 15000/-, PF, ESI, Cont: 99490 08909.

ప్రముఖ MNC కంపెనీ తిరుమల కొండపై గెస్ట్‌హౌస్‌లో పనిచేయుటకు కాఫీ సర్వీస్ బాయ్స్, హౌస్‌కీపింగ్ వర్కర్స్, ఎలక్ట్రీషియన్ వెంటనే కావలెను. Ph: 9866355113.

తిరుపతిలో ఒక CBSE స్కూల్‌లో అర్హత కలిగిన ఫ్రంట్ ఆఫీస్ ఎగ్జిక్యూటివ్, రిసెప్షనిస్ట్ & టెలీకాలర్లు (స్త్రీ/ పు) కావలెను. ఏదైనా డిగ్రీ చదివిన మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాలు (తెలుగు, ఇంగ్లీష్, హిందీ, కన్నడ, తమిళ్) ఉన్నవారు అలానే గర్ల్స్ హాస్టల్ వార్డన్ కొరకు (లేడీస్) దరఖాస్తు చేసుకోవచ్చు. టైమింగ్స్: ఫుల్‌టైమ్. జీతం పని ఆధారంగా ఉంటుంది. సం: 63019 59921, 63019 59922. E-mail ID: hrvsstpt@gmail.com

కారు డ్రైవర్ తిరుపతిలో 3 స్టార్ హోటల్ కోసం పనిచేయుటకు కావలెను. Cont: 9000095333.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ F/M కావలెను. ఇంటర్నేషనల్ మ్యాట్రిమోనియల్ కన్సల్టెన్సీ తిరుపతి బ్రాంచ్ కొరకు. 9866698833, 9885528453.

తిరుపతి ఎయిర్‌పోర్ట్‌రోడ్‌లో గల KVR జ్యువెలరీలో పనిచేయుటకు Sales Executives కావలెను. Q-డిగ్రీ, Age 25 - 35Y. ఆకర్షణీయమైన జీతం. 7702496916, 8639768068.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663

ప్రముఖ కంపెనీలో టీం లీడర్స్‌గా చిత్తూరు, తిరుపతి ఏరియాలలో On/ Off Roleలో M/F కావలెను. Q: డిగ్రీ, MBA, MCA etc., ✆94403 51657.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

THE EENADU WAY CLASSIFIEDS
B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

104FM Tirupati
104 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజీ స్టైల్	సా॥ 5 - రా॥ 9
ఈఎఫ్ఎమ్ సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

శ్రీవారి సేవలో మీనాక్షి

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారిని పలువురు ప్రముఖులు శుక్రవారం దర్శించుకున్నారు. తెల్లవారుజామున శ్రీవారి అభిషేక సేవలో సినీనటి మీనాక్షిచౌదరి ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో కర్ణాటకలోని శ్రీయోగానందేశ్వర సరస్వతి పీఠం, శ్రీబ్రహ్మానంద భారతి స్వామీజీ దర్శించుకున్నారు.

ఎంపీపీగా మాధవరెడ్డి

తిరుపతి (గ్రామీణం), న్యూస్‌టుడే: ఎంపీపీగా వైస్ ఎంపీపీ -2 వి.మాధవరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం ముత్యాలరెడ్డిపల్లిలోని ఎంపీడీవో కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. గొల్లపల్లి సర్పంచి రవి, ఏవో రంగనాథ్ సన్మానించారు.

బిగ్గెస్ట్ జ్యుయలరీ ఎగ్జిబిషన్ ప్రారంభం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: స్థానిక పీఎల్ఆర్ కన్వెన్షన్ హాల్లో శుక్రవారం రెడ్ కార్పెట్ బిగ్గెస్ట్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని సతీమణి సుధారెడ్డి, తుడా ఛైర్మన్ దివాకర్ రెడ్డి సతీమణి మౌనిక దేవితో కలిసి రెడ్ కార్పెట్ నిర్వాహకులు ఆర్కే నాయుడు, శైలజ రామ్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఉదయం పదిగంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని తెలిపారు.

ఎగ్జిబిషన్ ప్రారంభోత్సవంలో అతిథులు సుధారెడ్డి, మౌనికాదేవిని సన్మానిస్తున్న నిర్వాహకులు

తిరుమల చేరిన మంత్రి పయ్యావుల కేశవ్

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి దర్శనార్థం రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ శుక్రవారం తిరుమల చేరుకున్నారు. స్థానిక శ్రీభాగ్య అతిథిగృహం వద్ద మంత్రికి తితిదే ఓఎస్డీ సత్రేనాయక్, వింగ్ వీజీవో రామ్‌కుమార్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. శనివారం ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో మంత్రి శ్రీవారి మూలమూర్తిని దర్శించుకోనున్నారు.

మంత్రి పయ్యావుల కేశవ్‌కు స్వాగతం పలుకుతున్న తితిదే ఓఎస్డీ సత్రేనాయక్, వింగ్ వీజీవో రామ్‌కుమార్

'ఎదురుదాడులతో వితండవాదం తగదు'

తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: వైకాపా నేతలు తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి అంశంలో పాప పరిహారం చేసుకోవాలన్న ఆలోచన లేకుండా.. ఎదురుదాడులతో వితండవాదం చేయడం సరికాదని శాప్ ఛైర్మన్ రవినాయుడు హితవు పలికారు. శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. తాతయ్య గుంట గంగమ్మ గుడి ఛైర్మన్ మహేష్ యాదవ్, తోట వాసు తదితరులు పాల్గొన్నారు. ● ఆలయాల పవిత్రతను దెబ్బతీయడమే వైకాపా లక్ష్యమని, వారి పాలనలో శ్రీవారి లడ్డూలో కల్తీ నెయ్యి, 219 దేవాలయాలపై దాడులు జరిగాయని రథాలను తగలబెట్టి, విగ్రహాలు ధ్వంసం చేశారని జనసేన తిరుపతి నగర అధ్యక్షుడు రాజారెడ్డి విమర్శించారు. శుక్రవారం ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.

నగరపాలిక ముసాయిదా బడ్జెట్ సిద్ధం

● 2026-27కు రూ.351 కోట్లతో ప్రతిపాదనలు ● రూ. 199 కోట్లకు పెరగనున్న రెవెన్యూ రాబడి

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్ అంచనాలు సిద్ధమయ్యాయి. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.351 కోట్ల అంచనాలతో రూపొందించిన ముసాయిదా బడ్జెట్‌పై ఈనెల 10న జరిగే కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించనున్నారు. గతేడాది రెవెన్యూ రాబడి రూ. 170.31 కోట్లుగా అంచనా వేయగా.. సవరించిన బడ్జెట్‌లో పొందుపరిచిన మేరకు రూ.177.60 కోట్లకు పెరిగింది. 2026-27 సంవత్సరానికి సంబంధించి రాబడి మరింత పెరిగి రూ.199 కోట్లకు చేరుతుందని అధికారులు అంచనా వేశారు. మూలధన రాబడి విషయంలో మాత్రం 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.92.42 కోట్లు అంచనా వేయగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఇతర సంస్థల నుంచి రావాల్సిన నిధులు తగ్గి సవరించిన బడ్జెట్‌లో రూ.68.40 కోట్లకే పరిమితమైంది. కానీ 15, 16వ ఆర్థిక సంఘం నిధులు, తితిదే నుంచి రావాల్సిన నిధులను పరిగణలోకి తీసుకున్న అధికారులు 2026-27లో మూలధన రాబడి రూ.137.32 కోట్లకు చేరుతుందని అధికారులు అంచనాలు సిద్ధం చేశారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలు రూ.271.97 కోట్లకు అమోదం లభించగా.. సవరించిన బడ్జెట్ ప్రకారం రూ.265.87 కోట్లకు పరిమితమైంది. 2026-27 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలు రూ.351 కోట్లకు పెంచడంతో ఆదాయం పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

44 అంశాలకు కేటాయింపులు

తిరుపతి నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం ఈనెల 10న ఎస్వీయూ సెనేట్ హాల్లో నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు. అదే రోజు ఉదయం బడ్జెట్ సమావేశం అనంతరం నగర మేయర్ శిరీష అధ్యక్షతన 44 అజెండా అంశాలపై సాధారణ సమావేశంలో సభ్యులు చర్చించనున్నారు. నగరపాలిక ఉద్యోగుల పదోన్నతులు, పొరుగు సేవల ఉద్యోగుల జీతాలు, అధికారుల అద్దె వాహనాలకు అద్దెల చెల్లింపు, స్పెషింగ్ స్ట్రీట్ మార్పు, పలు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపులు చేశారు. సుప్రీంకోర్టు ఆదేశానుసారం నగరంలోని 500 వీధి కుక్కలకు షెల్టర్ల నిర్మాణం కోసం రూ. 65 లక్షల నిధులు మంజూరుకు ఆమోదం లభించనుంది. ప్రకాశం పార్కులో అభివృద్ధి పనులు, కల్యాణి ఫిల్టర్, అలిపిరి ఫిల్టర్ హౌస్‌కు రంగులు వేయడం, నీటి శుద్ధి కోసం రసాయనాలు, బ్లీచింగ్ కొనుగోలు, వీధి దీపాల మరమ్మతులు, కొత్త దీపాల కొనుగోలుకు రూ. 30 లక్షలు నిధుల కోసం అనుమతి కోరారు.

జెరియాట్రిక్ కేర్‌తో వృద్ధుల సంరక్షణ

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: వృద్ధుల వైద్య, మానసిక, సామాజిక అవసరాలు తీర్చేలా జెరియాట్రిక్ కేర్ సేవలు బలోపేతం చేయాలని తిరువనంతపురానికి చెందిన వైద్య అధ్యాపకురాలు డాక్టర్ రాధా వెంకటేశన్ పేర్కొన్నారు. శ్రీవారి వైద్యసేవలో భాగంగా స్విమ్స్ నొప్పి, పాలియేటివ్ కేర్ విభాగాన్ని సందర్శించారు. ఆ విభాగ బాధ్యులు డాక్టర్ ప్రాణబంధు దాస్, సంబంధిత వైద్య బృందంతో చర్చించారు. వైద్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ రాధా వెంకటేశన్

నేడు మహిళా వర్సిటీలో కార్యశాల

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో శనివారం రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహిస్తున్నట్లు కో-ఆర్డినేటర్ ఆచార్య అముదవల్లి శుక్రవారం తెలిపారు. 'కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ స్టేక్ హోల్డర్స్ ఫర్ నేషన్‌వైడ్ రోల్ అవుట్ ఆఫ్ ఎన్‌పీఎస్‌టీ అండ్ ఎన్ఎంఎం' అంశంపై జరిగే కార్యశాలలో ఎన్ఎంఎం కమిటీ సభ్యులు జ్ఞానేంద్రకుమార్, మహిళా వర్సిటీ వీసీ ఉమ, తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ పాల్గొంటారని పేర్కొన్నారు.

నెయ్యి కుంభకోణంలో శిక్ష తప్పదు

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తితిదే మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అబద్ధాలతో ప్రజలు, భక్తులను తప్పుదోవ పట్టిస్తున్నారని జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ పసుపులేటి హరిప్రసాద్ అన్నారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుతో కలిసి శుక్రవారం విలేకర్లతో మాట్లాడారు. నెయ్యిలో కల్తీ జరిగిందని అనేక పరిశోధనలు ప్రకటిస్తుంటే, వైకాపా నాయకులు అపద్ధాలు చెబుతున్నారని ఆరోపించారు. కల్తీ నెయ్యి కుంభకోణంలో శిక్ష తప్పదన్నారు.

జాతీయ అధ్యక్షుడికి శ్రీవారి ప్రసాదాలు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: భాజపా జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన నితిన్ నబీన్‌ను ఆ పార్టీ రాష్ట్ర మీడియా ప్యానలిస్ట్ గాలి పుష్పలత మర్యాదపూర్వంగా కలిశారు. దిల్లీలో ఆయన్ను శాలువతో సత్కరించి శ్రీవారి ప్రసాదాలు అందజేశారు.

నితిన్ నబీన్‌కు శ్రీవారి ప్రసాదాలు అందజేస్తున్న గాలి పుష్పలత →

క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా అందరూ పని చేయాలని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్, ఆపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం మంగళగిరిలోని ఆపార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన బూత్ కమిటీ వర్క్‌షాపులో జిల్లా సీనియర్ నాయకులు పాల్గొన్నారు. ప్రతి బూత్‌లో పార్టీకి మంచి మెజార్టీ వచ్చేలా ఇప్పటి నుంచే పార్టీ శ్రేణులు కష్టపడి పనిచేయాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలని కోరారు. నాయకులు, కార్యకర్తల సమన్వయంతో పని చేసి ప్రతిపక్ష పార్టీల ఆరోపణలు తిప్పికొట్టాలని దిశానిర్దేశం చేశారు. తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ నరసింహయాదవ్, ఉప మేయర్ ఆర్సీ మునికృష్ణ, ఊకా విజయకుమార్, రుద్రకోటి సదాశివం, కుమారమ్మ పాల్గొన్నారు.

కార్యశాలలో పనబాక లక్ష్మి, నరసింహయాదవ్, ఆర్సీ మునికృష్ణ తదితరులు

ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం నాయకులు

స్థలం కేటాయింపునకు చర్యలు

తిరుపతి(గాంధీరోడ్డు), న్యూస్‌టుడే: మెకానిక్‌ల సంక్షేమం, అసోసియేషన్ కార్యకలాపాలకు అవసరమైన స్థలం కేటాయింపునకు చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు హామీ ఇచ్చారు. నైనారు శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంఘం నేతలు ఎమ్మెల్యేను కలిశారు. **తిరుపతి (విద్య):** పరిష్కారానికి అసెంబ్లీలో చర్చించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులును యూటీఎఫ్ నేతలు కోరారు. ముత్యాలరెడ్డి పాల్గొన్నారు.

రైల్వే సీఐ బాధ్యతల స్వీకరణ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి రైల్వే సీఐగా ఎన్.వరప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాళహస్తి మండలం ఈంద్రపల్లికి చెందిన అతను 2009లో ఎస్ఐగా విధుల్లో చేరారు. పలు చోట్ల పనిచేసి 2021లో సీఐగా ఉద్యోగోన్నతి పొందారు. భద్రతకు ప్రాధాన్యమిస్తామని తెలిపారు.

సీఐ వరప్రసాద్

బడ్జెట్‌పై అవగాహన అవసరం

తిరుపతి(మహిళా వర్సిటీ), న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టే బడ్జెట్లపై ఆర్థిక శాస్త్ర విద్యార్థినులు అవగాహన పెంచుకోవాలని ఎస్వీయూ ఎకనామిక్స్ విభాగం విశ్రాంత ఆచార్యులు ఎంకే నాయుడు పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో శుక్రవారం నిర్వహించిన బడ్జెట్‌పై అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. బడ్జెట్ అనేది కేవలం ఆర్థిక పత్రం కాదని, దేశ అభివృద్ధి దిశను నిర్ణయించే సాధనమన్నారు. తర్వాత బడ్జెట్ అంశంపై విద్యార్థినులకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు నగదు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో మహిళా అధ్యయన విభాగం ఆచార్యులు నీరజ, ఆచార్య కాత్యాయిని, పద్మావతి పాల్గొన్నారు.

← విజేతలతో ఆచార్య ఎంకే నాయుడు, అధ్యాపకులు

మహారాజశ్రీ తిరుపతి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో

O.E.P.NO. 123 0f 2023

OS.NO. 643 0F 2020

T. Umadevi W/o T. Prasad. ... Petitioner / DHr.

V/s

1.C.Ammulu W/o C. Bhaskar

2. C. Bhaskar S/o C. Narayana ... ...Respondents /J.Dr.

వేలం ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడ ఏమనగా DHr.కు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం క్రింద కనిన J.Dr. యొక్క షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని వేలమునకు తెచ్చియున్నాము. వేలములో పాల్గొనదలచినవారు **23-02-2026** వ తేది పై కోర్టులలో ఉదయం: 10.30 గం.లకు హాజరై వేలం షరతులకు లోబడి పాడుకొనవచ్చును.

వేలం తేది :23-02-2026

SCHEDULE

In Chittoor District, Now Tirupati district Sri Balaji registration district, Tirupati-Renigunta Sub-district- Tirupati, Rural mandal-No.11, Tiruchanoor group, Tiruchanoor Grama Panchayath - ward no.1- Thanapalli road, Chandra sekhar colony) -residential area - NO.36, Tiruchanoor village accounts- surey No.418-2, D.no. 1-50-28 - ACC asbestos Sheets roofed house and vacant site - **bounded on: East :** House of C. Devi, **North:** Panchayat Road,**West:** House of Anand Iyor, **South:** Land of Vasundhara Layout,In between the said boundaries site measuring East To West on Northern side 41-75 fts, or 12-733 mtrs., East to West on Southren side 38 fts., or 11-590 mtrs., North to south on both sides 37 fts., or 11-285 mtrs., in total 1475.375 sq.fts., or 163.93 sq. yards and in the said site constructed ACC asbestos sheet roofed house and measuring East to West 16 fts., or 4-880 mtes., North to south 21 fts, or 6-405 mtrs., in total 336 sq.fts along with door,door frames, windows, alamarah, floor, Cealing, service meter connection bearing No.2132, panchayat tap connection etc.,

D.Hr.Value Rs.20,00,000/-

Amins Value Rs.25,00,000/-.

E.C. for 29 years E.C. from 24-03-1994 to 07-02-2023 and another E.C. E.C. from for 29 years 24-03-1995 to 04-01-2024 as per E.C The sechduled mention property mortgage for (Rs.3,00,000) without Possession Executed by C.Ammulu/jdr no.1 in favour P.venkateswarlu vide doc.no 5551 of 2018 (1) of SRO Renigunta . Hence subject to mortgage.

NOTE: The scheduled mentioned property was already attached in I.A.No. 513 of 2020 in O.S. No. 643 of 2020, attachment ordered on 19-11-2020 and attachment effected on 28-11-2020 attachment made absolute on 18-02-2022.

శ్రీ యమ్. రవికుమార్, డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాది. తిరుపతి. సెల్:9985464229

IN THE COURT OP THE PRINCIPAL DISTRICT JUDGE::CHITTOOR

Tr.O.P.NO.93of 2024

A.Narayana and another ...Petitioners

And:

S.Sri Devi and others ...Respondent

NOTICE TO RESPONDENT NO.4

Sola Mallikarjuna Reddy, S/o Late. S. Subramanyam Reddy, Hindu, aged about 55 years, Residing at D.No. 14-301,Panchali Nagar Mandal, Renigunta village, post & Mandal Tirupati District.

Please take notice that the Petitioners here in have filed the above Tr.O.P.NO. 93/2024 to transfer suit O.S.No. 204/2022 filed by the 1st Petitioner on the file of I Additional Junior Civil Judge Tirupati to the Honble V Additional District Judge, court Tirupati for joint trial and disposal along with O.S.No.92/2021 filed by the 1st respondent and O.S.NO. 95/2021 filed by you (4th respondent) and the above Tr.O.P.No.93/2024 is posted to 26-02-2026 for your appearance. If you fail to appear before the above said court on 26-02-2026 at 10-30 A.M. either in person or through an advocate and file your objections, failing which the above Tr.O.P. NO.93/2024 will be decided in your absence.

Hearing date: 26-02-2026 at 10-30 A.M.

Sri K. RAMANARAYANA REDDY,
Advocate, Tirupati

సౌర విద్యుత్తు యూనిట్లపై అవగాహన

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: ప్రధానమంత్రి సూర్యఘర్ మఫ్త్ బిజిలీ యోజన పథకంలో భాగంగా సోలార్ వినియోగం పెంచడానికి ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఏపీఎస్పీడీసీఎల్ కృషి చేస్తున్నట్లు సంస్థ సీఎండీ శివశంకర్ లోతేటి తెలిపారు. శుక్రవారం తిరుపతిలోని ఓ ప్రైవేట్ హోటల్‌లో సోలార్ విద్యుత్తు వినియోగంపై గుత్తేదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో సీఎండీ శివశంకర్ లోతేటి వర్చువల్‌గా మాట్లాడారు. ఎంఎస్ఆర్ఈ శాస్త్రవేత్త హిరేన్, ఆసియన్ డెవలప్‌మెంట్ బ్యాంకు ఎనర్జీ స్పెషలిస్టు జిగర్ భట్, హెచ్‌కేపీపీ కన్సల్టెంట్ సచిన్, డిస్కం డైరెక్టర్లు ఆయూబ్‌ఖాన్, గురవయ్య, సీజీఎంలు ఆదిశేషయ్య, ఉమాపతి, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

'వండర్ కిడ్స్' విద్యార్థుల ప్రతిభ

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: స్థానిక అవిలాల పంచాయతీలోని వండర్ కిడ్స్ ఆక్టివిటీ బేస్డ్ స్కూల్ విద్యార్థులు యునైటెడ్ వరల్డ్ రికార్డ్స్ కార్యక్రమంలో ప్రతిభ చూపినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపారు. 25 మంది నాన్-చాక్ పెర్ఫార్మెన్స్ విజయవంతంగా నిర్వహించి సర్టిఫికెట్లు, మెడల్స్ పొందారు. వారిని ఛైర్మన్ రవికుమార్ నాగిశెట్టి, అప్సా జిల్లా అధ్యక్షులు డాక్టర్ రమేష్ బాబు, కరాటే కోచ్ అనిల్ అభినందించారు.

విద్యార్థులతో యాజమాన్యం, ఉపాధ్యాయులు

సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డుకు నిధులు కేటాయించినందుకు సీఎం చంద్రబాబుకు ఆ సంఘం నాయకులు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా అధ్యక్షులు శ్రీరాములు శుక్రవారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ పాల్గొన్నారు.

అరెస్టు చేయాలి

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: విద్యార్థి సంఘ నాయకుల కిడ్నాప్‌కు కారకులైన మోహన్ బాబు, విష్ణులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఎస్వీ యూనివర్సిటీలో పలు విద్యార్థి సంఘాల నేతృత్వంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.

వానరాల బెడద

చంద్రగిరి: చంద్రగిరి పంచాయతీలో వానరాలు బెంబేలెత్తిస్తున్నాయి. రోజురోజుకూ వాటి సంతతి పెరుగుతుండటంతో.. వీధుల్లో గుంపులుగా దర్శనమిస్తున్నాయి. ఇళ్లు, దుకాణాల్లోకి చొరబడి భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. పిల్లలను బయటికి పంపించడానికి పెద్దలు భయపడుతున్నారు. వాటిని పట్టుకొని అటవీ ప్రాంతానికి తరలించాలని స్థానికులు కోరుతున్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

పాకాల, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం తాజాగా రూపొందించిన లేబర్‌కోడ్‌ల రద్దును డిమాండ్ చేస్తూ ఈ నెల 12న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా నేత మధుసూదన్‌రావు విజ్ఞప్తి చేశారు. సీఐటీయూ, కేవీపీఎస్ సంఘాల నేతలతో కలిసి ఇందుకు సంబంధించిన గోడపత్రికను ఆయన శుక్రవారం ఆవిష్కరించారు. కార్మికులు, రైతులు, విద్యార్థులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, ప్రజలంతా సమ్మెలో పాల్గొనాలన్నారు.

ఎరక్కపోయి వచ్చి.. ఇరుక్కుపోయి

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: ఇది తిరుపతి నగరంలోని వైకుంఠపురం ఆర్చి నుంచి తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లే మార్గంలోని పైకప్పు లేని మురుగు కాలువలో ఇరుక్కున్న పశువు దుస్థితి. కాలువ వ్యర్థాలతో నిండి పోవడంతో గుర్తించలేని పరిస్థితి. ఈ మార్గంలో వెళ్లేందుకు యత్నించిన పశువు కాలువలో ఇరుక్కుంది. ఇది గమనించిన స్థానికులు పశువును కాపాడేందుకు ఎంతో శ్రమించారు. పశువు తల భాగం తప్ప మొత్తం శరీరం కాలువలో ఇరుక్కుపోవడం, తాళ్లు కట్టి బయటకు తీసేందుకు కూడా అవకాశం లేకపోవడంతో రెండు, మూడు గంటలు పాటు చేసిన ప్రయత్నం విఫలం అయింది. జేసీబీని రప్పించి దానిని బయటకు తీసేందుకు కూడా స్థానికులు యత్నించారు. పశువు ప్రాణాలకే ప్రమాదం అని భావించి మురుగు తొలగించి పశువును అతి కష్టం మీద బయటకు తీశారు.

జేసీబీతో పశువును బయటకు లాగేందుకు స్థానికుల ప్రయత్నం

సస్యరక్షణ చర్యలతో చీడపీడల నివారణ

చిన్నగొట్టిగల్లు, న్యూస్‌టుడే: మామిడిలో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం వల్ల చీడపీడలను నివారించవచ్చని ఉద్యాన శాస్త్రవేత్త సుధాకర్ తెలిపారు. శుక్రవారం మండలంలోని తిప్పిరెడ్డిగారిపల్లి గ్రామంలో కోకోకోలా ఫౌండేషన్, రాస్ ఆధ్వర్యంలో మామిడిలో మట్టి సేకరణ, భూసార పరీక్షల ప్రాముఖ్యతపై రైతులకు అవగాహన కల్పించారు. భూసార పరీక్షల ద్వారా పోషక యాజమాన్యంతో అధిక నాణ్యమైన దిగుబడి సాధ్యమవుతుందని తెలిపారు.

కాకర్లవారిపల్లిలో ఏనుగుల తిష్ఠ

పాకాల, న్యూస్‌టుడే: మండలంలోని దామలచెరువు పంచాయతీ కాకర్లవారిపల్లిలో మూడు రోజులుగా అడవి ఏనుగులు తిష్ఠ వేశాయి. పంటలను ధ్వంసం చేస్తూ రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తున్నాయి. గురువారం రాత్రి గ్రామానికి చెందిన ఎస్.లక్ష్మీపతినాయుడు, భాస్కర్‌నాయుడుకు చెందిన పొలాల్లో పశుగ్రాసం, కాకర్లనాయుడు తోటలో మామిడి చెట్లు, జనార్దన్‌నాయుడుకు చెందిన కొబ్బరి చెట్లను తొక్కి విరిచేశాయి. ఇనుప కంచెకు ఏర్పాటు చేసిన స్తంభాలను ధ్వంసం చేస్తున్నాయి.

ధ్వంసమైన పంట

నేంద్రగుంటలో పట్టపగలే చోరీ

పాకాల, న్యూస్‌టుడే: మండలంలోని నేంద్రగుంట కూడలిలో గుర్తు తెలియని దుండగులు శుక్రవారం పట్టపగలే చోరీకి పాల్పడ్డారు. స్థానికుల కథనం మేరకు గ్రామానికి చెందిన రవి కుటుంబ సభ్యులు ఇంటికి తాళం వేసి దైవదర్శనానికై కాణిపాకం వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికి తిరిగి వచ్చే సరికి తాళం పగులగొట్టి ఉంది. బీరువాలోని బంగారు నెక్లెస్, జుంకీలు, ఉంగరాలు చోరీకి గురైనట్లు గుర్తించిన బాధితులు పోలీసులకు సమాచారమిచ్చారు. పాకాల సీఐ ఆధ్వర్యంలో పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించారు. వేలిముద్రల నిపుణులు ఆధారాలను సేకరించారు.

జరిమానా.. తిరుపతి (లీగల్): రేణిగుంట రైల్వే కోర్టు పరిధిలో టికెట్ లేకుండా రైలులో ప్రయాణిస్తున్న ఐదుగురికి రూ.1625 జరిమానా విధిస్తూ రైల్వే కోర్టు ప్రత్యేక రెండో తరగతి న్యాయమూర్తి మజ్జిగ చంద్రశేఖర్ శుక్రవారం తీర్పు వెలువరించినట్లు కోర్టు సిబ్బంది తెలిపారు.

ఆలయ హుండీ చోరీ

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: గిరిపురంలోని ముత్యాలమ్మ ఆలయంలోని హుండీకి కన్నం వేశారు. తిరుపతి పడమర సీఐ మురళీమోహన్ వివరాల మేరకు.. ఏకాంత సేవ అనంతరం గురువారం రాత్రి ఆలయాన్ని మూసివేశారు. ఉదయం వచ్చి చూడగా ఆలయ ప్రాంగణంలోని హుండీ తెరిచి ఉంది. కిటికీల నుంచి దొంగ వచ్చి చోరీకి పాల్పడినట్లు గుర్తించారు. కమిటీ సభ్యులు బాలాజీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి క్లూజ్ టీమ్ ఆధారాలు సేకరించినట్లు సీఐ తెలిపారు.

శుభస్వీకరణ

కీ॥శే॥ తూకేకుల హనుమంతరెడ్డి గారు

మాజీ సర్పంచ్, పెరుమాళ్లపల్లి & లైఫ్ మెంబర్, టౌన్‌క్లబ్, తిరుపతి

మరణం: 27.01.2026

క్రమశిక్షణకు మారుపేరుగా, నిరాడంబరతే ఆలంబనగా ... అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ...
మాకు మంచి చెడులు నేర్పిన మా మార్గదర్శి మా ఇంటి దైవం శ్రీ తూకేకుల హనుమంతరెడ్డి గారు
తేది: 27.01.2026 సాయంత్రం స్వర్గస్తులైనారు.

కర్మక్రియలు : తేది: 08.02.2026న ఆదివారం ఉ.9.00గం॥లకు తిరుపతి రూరల్ మండలం, తుమ్మలగుంట లోని వైకుంఠధామం నందు జరుగునని తెలియజేయడమైనది.

మీ పవిత్రాత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

ఇట్లు : కుటుంబసభ్యులు

కర్మక్రియల అనంతరం భోజనం & ఇత్యాది కార్యక్రమాలు : డి.నెం.5-318/4, గాయత్రినగర్, మహిళా యూనివర్సిటీ మెయిన్‌గేట్ ఎదురుగా, తిరుపతి నందు జరుగును

(c) eenadu

కాటేసేవరకు.. లైటు వేయరా?

బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే: స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంతో పాటు సమీపంలోని నివాసాలు, పాఠశాల విద్యార్థులు నిత్యం సంచరించే వీధుల్లో లైట్లు వెలగడం లేదు. మూడు నెలల నుంచి పలుమార్లు అధికారులకు సమస్యను విన్నవించినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. గురువారం రాత్రి విష సర్పం వీధుల్లోకి వచ్చి, విద్యార్థులను కాటేయబోగా త్రుటిలో తప్పించుకున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

నేడు మహిళా వర్సిటీలో కార్యశాల

తిరుపతి(మహిళా వర్సిటీ): నేషనల్ కౌన్సిల్ ఫర్ టీచర్స్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా వర్సిటీలో శనివారం రాష్ట్రస్థాయి కార్యశాల నిర్వహిస్తున్నట్లు కో-ఆర్డినేటర్ ఆచార్య ఉమాదేవి శుక్రవారం తెలిపారు. 'కెపాసిటీ బిల్డింగ్ ఆఫ్ స్టేక్ హోల్డర్స్ ఫర్ నేషన్‌వైడ్ రోల్ అవుట్ ఆఫ్ ఎన్‌పీఎస్‌టీ అండ్ ఎన్ఎంఎం' కార్యక్రమం జరగనుందని ఎర్కొన్నారు.

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

'ఎదురుదాడులతో వితండవాదం తగదు'.. తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే: వైకాపా నేతలు తిరుమల శ్రీవారి లడ్డూ కల్తీ నెయ్యి అంశంలో పాప పరిహారం చేసుకోవాలన్న ఆలోచన లేకుండా.. ఎదురుదాడులతో వితండవాదం చేయడం సరికాదని శాప్ ఛైర్మన్ రవినాయుడు హితవు పలికారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308
ఓబులవారిపల్లె: 99664 67525
రైల్వేకోడూరు: 97035 72572

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని కోడిశెట్టి నగర్‌లో చెత్త పేరుకుపోయింది. **- సుమంత్, స్థానికుడు**
సమాధానం: పరిశీలించి శుభ్రం చేయిస్తాం. **- బి. శివయ్య, సర్పంచి, రైల్వేకోడూరు**

తీగలు తొలగించారు

తొట్టంబేడు: మండలంలోని బంగారమ్మ కాలనీ మూడో వీధిలో విద్యుత్తు స్తంభానికి తీగలు అల్లుకున్నాయి. సిబ్బంది నిర్లక్ష్యంపై గురువారం ఈనాడులో 'అల్లుకున్న నిర్లక్ష్యం' వార్త ప్రచురితమైంది. స్పందించిన ఏఈ బాలాజీ సమస్య పరిష్కరించారు.

మోటారుకు మరమ్మతులు..

వరదయ్యపాళెం: మండలంలోని పంచాయతీ మోటారు పాడవడంతో ఈ నెల 3న 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షికన వార్త ప్రచురితమైంది. స్పందించిన ఇన్‌ఛార్జి కార్యదర్శి బసిరెడ్డి మరమ్మతులు చేపట్టడంతో తాగునీటి సమస్య తొలగింది.

బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం


దర్శనానికి వెళ్తున్న దేవాదాయశాఖ మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, అధికారులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి వార్షిక బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు వసతులు కల్పిస్తామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. ఈ నెల 10 నుంచి ప్రారంభమయ్యే ఉత్సవాలకు సంబంధించి శుక్రవారం బ్రహ్మంగారి ఆవరణలో జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ప్రణాళికలు రూపొందించాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి హరిజవహర్‌లాల్, కమిషనర్ రామచంద్రమోహన్, కలెక్టర్ వెంకటేశ్వర్ సూచించారు. నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టనున్నట్లు ఎస్పీ సుబ్బరాయుడు తెలిపారు. గతంలో లాగా ఈ ఏడాది కూడా విజయవంతం చేస్తామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి తెలిపారు. సమావేశంలో ఆలయ ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్, ఈవో బాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాదర్బార్‌లో సమస్యల ఆరా

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ ఎంతో ఉపకరిస్తుందని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.

ఉద్యోగ భద్రత కల్పించండి

ఉద్యోగ భద్రత కల్పించాలని పొరుగు సేవకులు దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఏళ్లుగా తాము ముక్కంటీశుని సేవ చేసుకుంటున్నామని, ప్రస్తుతం టెండర్ పేరుతో తమకు అన్యాయం చేయొద్దని కోరారు.

ముక్కంటి సన్నిధిలో హెబ్బాపటేల్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో రాహు, కేతు పూజలతో పాటు దర్శనానికి సహకారం అందించాలని సినీనటి హెబ్బాపటేల్ ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్‌ను కోరారు. ఆమెకు బ్రహ్మోత్సవ ఆహ్వాన పత్రికతో పాటు ముక్కంటీశుని చిత్రపటాన్ని ఆయన బహూకరించారు.

హెబ్బాపటేల్‌కు ఆహ్వాన పత్రిక అందిస్తున్న ట్రస్టుబోర్డు ఛైర్మన్ కొట్టే సాయిప్రసాద్

సీసాలో నీరు.. రోగాలు దరిచేరు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దామని ప్రభుత్వాలు ప్రచారం చేస్తున్నా.. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన విరివిగా వాడుతున్నారు. ముఖ్యంగా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనం పెడుతున్నారు కానీ, సురక్షితమైన నీటిని అందించలేకపోతున్నారు. దీంతో 90 శాతం మంది విద్యార్థులు ఇంటి నుంచి ప్లాస్టిక్ బాటిళ్లలో నీటిని తెచ్చుకుంటున్నారు. వాటిని ఎక్కువ కాలం వినియోగిస్తున్నారు.

ప్లాస్టిక్ సీసాలతో భోజనం చేస్తున్న చిన్నారులు

పాఠశాలల వివరాలు..

మండలాలు: ఓబులవారిపల్లె, పుల్లంపేట, పెనగలూరు, చిట్వేలి, కోడూరు.
ప్రాథమిక పాఠశాలలు: 315
ప్రాథమికోన్నత పాఠశాలలు:31
ఉన్నత పాఠశాలలు: 35
మొత్తం విద్యార్థులు: 22,788 మంది
వీరిలో 90శాతం ప్లాస్టిక్ సీసాలు వాడుతున్నారు.

పనుల నిమిత్తం వెళ్తూ..

నియోజకవర్గంలో 2.86 లక్షల జనాభా ఉంది. వీరిలో ఎక్కువ మంది నిత్యం వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్తుంటారు. వీరిలో సగం వరకు ఇంటి నుంచి సీసాల్లో నీటిని తీసుకెళ్లగా మరికొందరు దుకాణాల్లో ప్లాస్టిక్ సీసాల్లో అమ్మే నీటిని కొని తాగుతుంటారు. ఇలా ప్రతి ఒక్కరు ప్రమాదకరమైన ప్లాస్టిక్ సీసాలనే ఉపయోగిస్తున్నారు.

అనర్థాలివి.. ● ప్లాస్టిక్ సీసాల వినియోగం వల్ల మహిళలు, పురుషుల్లో సంతానోత్పత్తి సమస్యలు వస్తాయని వైద్యనిపుణులు చెబుతున్నారు. ● సీసాల్లో కలుషితనీరు తాగడం వల్ల వాంతులు, విరేచనాలు, జ్వారాలు వ్యాపిస్తాయి. ● ఆడపిల్లల్లో గర్భ సంబంధిత సమస్యలు తలెత్తుత్తాయి. ● సీసాలను ఎండలో పెట్టడం వల్ల నీరువేడెక్కి సీసా తయారీలో ఉపయోగించిన రసాయనాలు నీటిలో కలుస్తాయి. ఈ నీటిని తాగితే చర్మవ్యాధులు వస్తాయి.

జాగ్రత్తలు తప్పనిసరి..

అత్యవసరమైతే తప్ప ప్లాస్టిక్ సీసాలను వాడకూడదు. పాఠశాలల్లో విద్యార్థులకు సురక్షితమైన నీటిని అందించాలి. విద్యార్థులకు తరగతి గదుల్లో మట్టితో తయారు చేసిన కుండల ద్వారా నీటిని అందించాలి.

శ్వాస సంబంధ వ్యాధులు

రసాయనాలతో తయారు చేసిన ప్లాస్టిక్ సీసాలను ఎక్కువ కాలం ఉపయోగించడం వల్ల శ్వాస సంబంధ వ్యాధులు వస్తాయి. బాటిళ్లను నిత్యం శుభ్రం చేసుకోకపోవడంతో దుమ్మూధూళి చేరి నీరు కలుషితమవుతోంది. వీటిని ఎక్కువ కాలం ఉపయోగించకపోవడం సురక్షితం. చర్మ సంబంధిత వ్యాధులతో పాటు వాంతులు, విరేచనాలు కలుగుతాయి.
- వి.ఎన్.అంజన్ కుమార్, పిల్లల వైద్య నిపుణులు, తిరుపతి

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం, ఏవో త్రివిక్రమరావు తదితరులు

పేదలందరికీ ఉచిత వైద్యం

సత్యవేడు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పేదలందరికీ ఉచిత వైద్యం అందుతుందని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అన్నారు. శుక్రవారం మండలంలోని కాలమనాయుడుపేట, పెద్దీటిపాకం గ్రామాల్లో హెల్త్ క్లినిక్‌లకు భూమిపూజ చేశారు. కార్యక్రమంలో ఏవో త్రివిక్రమరావు, ఎంఈవో రవి, న్యాయవాది రాజా, రమణ తదితరులు ఉన్నారు.

నీటి నిల్వతో దోమల ఉద్ధృతి

రేణిగుంట, న్యూస్‌టుడే: ఇంటి పరిసరాల్లో నీటిని చాలా రోజులు నిల్వ చేసుకుంటే లావా ఏర్పడి దోమలు ఎక్కువవుతాయని పీహెచ్‌సీ అధికారులు తెలిపారు. శుక్రవారం మండలంలోని తూకివాకం ఎస్సీ కాలనీలో ఇంటింటికి తిరిగి ప్రజలకు అవగాహన కల్పించారు. హెల్త్ సూపర్‌వైజర్ కామరాజు, సబ్ యూనిట్ అధికారి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

సీపీఆర్‌పై శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు

విద్యార్థులకు ప్రాథమిక చికిత్సపై శిక్షణ

సత్యవేడు, న్యూస్‌టుడే: శ్రీసిటీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఎయిమ్స్ వైద్య సిబ్బంది సహకారంతో ప్రాథమిక చికిత్సలపై రెండు రోజులు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఇరుగుళం జడ్పీ హైస్కూల్, చిన్నయా విద్యాలయలో ఈ కార్యక్రమం చేయగా శనివారం అకార్డ్ స్కూల్ శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో జరగనుంది. శిక్షణలో సీపీఆర్, ముక్కు రక్తస్రావం, ఫిట్స్, ఊపిరి ఆడకపోవడం వంటి అత్యవసర పరిస్థితిల్లో తీసుకోవాల్సిన చర్యలను వివరించారు.

ఆనందవల్లీదేవికి ప్రత్యేక పూజలు

దర్శనమిస్తున్న అమ్మవారు

ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని గుడిమల్లం పరశురామేశ్వరస్వామి ఆలయంలో వెలిసిన ఆనందవల్లీ దేవికి శుక్రవారం ప్రత్యేక పూజలు చేపట్టారు. వేదపండితులు వివిధ సుగంధ ద్రవ్యాలతో అమ్మవారికి అభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

జలవినాయకుడి ఆలయ వార్షికోత్సవం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని జలవినాయకుడి ఆలయంలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వినాయకుడికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

ఆధ్యాత్మికం

మనోన్మణికి విశేష హారతులు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమనోన్మణికి విశేష పూజలు నిర్వహించారు. అమ్మవారికి శుక్రవారం ప్రత్యేక ఊంజల్‌సేవను జరిపారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

శివయ్యా.. కనుమా..

పిచ్చాటూరు నుంచి శ్రీకాళహస్తికి వెళ్లే మార్గంలో అరణియార్ జలాశయం కాలువ కల్వర్టుకు రక్షణ పిల్లర్లు లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉంది. నిత్యం భక్తులు, ప్రయాణికులు, విద్యార్థులు, రైతులు రాకపోకలు సాగిస్తుంటారు. ఏదేని అనుకోని ఘటన జరగక ముందే సంబంధిత అధికారులు పర్యవేక్షించి రక్షణ పిల్లర్లు ఏర్పాటు చేయించాల్సి ఉంది. **- ఈనాడు, తిరుపతి**

సంపద తయారీ ఇదేనా..?

ఏర్పేడు మండలం పంగూరులో చెత్త సంపద కేంద్రం ఇది. ఇక్కడ నిర్మించిన తొట్టెలు శథిలావస్థకు చేరుకోవడంతో పాటు చుట్టూ పిచ్చిమొక్కలు పెరిగాయి. దీన్ని సక్రమంగా నిర్వహించాల్సిన పంచాయతీ అధికారులు దృష్టి సారించకపోవడంతో, రోజూ సేకరించిన చెత్తను కాల్చుతూ చేతులు దులుపుకుంటున్నారు. సంపద తయారీ దిశగా చర్యలు తీసుకోవాల్సి ఉంది.
- న్యూస్‌టుడే, ఏర్పేడు

మైదానం.. మురుగుమయం

పిచ్చాటూరు ఉన్నత పాఠశాల క్రీడామైదానం మురికినీటి చెరువులా తయారైంది. కీళపూడి గ్రామంలోని మురుగు నీటి కాలువల వ్యర్థాలను పాఠశాల ఆవరణలోకి వదిలిపెట్టడంతో దుర్వాసన, దోమలతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి చర్యలు విద్యార్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, పిచ్చాటూరు**

దీపం వెలగదు.. కొత్తది వేయరు

కరకంబాడి పంచాయతీలో తారకరామానగర్‌కు వెళ్లే మార్గంలో ఉన్న ఒక విద్యుత్తు దీపం ప్రమాదంగా మారింది. దీపం ముందు భాగంలో ఉన్న అద్దం సగభాగం పగిలిపోవడంతో మిగతా సగభాగం అలాగే ఉంది. అందులో ఉన్న తీగలు కిందికి వేలాడుతున్నాయి. దీన్ని తొలగించి కొత్తదాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు విన్నవించినా పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు.
- న్యూస్‌టుడే, రేణిగుంట

పశువులు ఇలా.. రాకపోకలు ఎలా

ఏర్పేడు-వెంకటగిరి ప్రధాన రహదారిపై గుంపులుగా పశువులను తోలుకెళ్తున్నారు. దీంతో ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. వాటిని రోడ్డుకు చివరలో తోలుకొని పోవాలని చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.
- న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

07033/07034 కాకినాడ టౌన్-మైసూర్ ప్రత్యేక రైలు

మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు రాకపోకలు సాగిస్తుంది. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య స్టేషన్లలో ఆగుతుంది.

07153/07154 బెంగళూరు- నర్సాపూర్‌కు..

మార్చి 6వ తేదీ నుంచి మార్చి 28 వరకు రాకపోకలు సాగిస్తుంది. పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది.

డివిజన్‌లో పలు రైళ్ల రద్దు

నిర్వహణ పనుల దృష్ట్యా ఈ నెల 7, 8 తేదీల్లో డివిజన్‌లో నడిచే రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

67767/ 67768 విజయవాడ-డోర్నకల్	67769/ 67770 విజయవాడ-గుంటూరు

అవీ.. ఇవీ.. అన్నీ..

● **పాఠశాలల అభివృద్ధి దాతలతోనే సాధ్యం.. చిట్వేలి, పుల్లంపేట, పెనగలూరు, న్యూస్‌టుడే:** ప్రభుత్వ పాఠశాలల సమగ్ర అభివృద్ధి దాతలతోనే సాధ్యమని ఎంఈవోలు నాగతిరుమలరావు, ఖాజామొహిద్దీన్ అన్నారు. ఆయా మండలాల్లో విద్యాంజలిపై ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.

● **సివిల్స్ సాధనే జీవితాశయం.. పుల్లంపేట, న్యూస్‌టుడే:** రంగంపల్లె పంచాయతీ గొల్లపల్లెకు చెందిన నరసింహారెడ్డి, వసుంధర కుమారుడు హర్షవర్ధన్‌రెడ్డి గ్రూపు 2లో ఏఎస్‌వోగా ఎంపికయ్యాడు. పలువురు అతణ్ని అభినందించారు. సివిల్స్ సాధించడమే నా జీవితాశయమని అతడు అన్నాడు.

● **పిల్లలతో పనిచేయించొద్దు.. రైల్వేకోడూరు, న్యూస్‌టుడే:** మాధవరంపోడుకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు హెచ్‌ఎంఎం పాఠశాల వద్దకు వచ్చి శుక్రవారం కరస్పాండెంట్ దేవసుందరంతో గొడవ పడ్డారు. ఆయన తన ఇంట్లో పనులు చేయించుకోవడానికి ఎనిమిదో తరగతికి చెందిన ఇద్దరు విద్యార్థులను తీసుకుపోయారన్నారు. మండల సీపీఐ కార్యదర్శి రాజశేఖర్‌తో వారు ఆయనను నిలదీశారు. పిల్లలతో పనిచేయించడం నేరమన్నారు.

● **ప్యాసింజర్ రైలు ఆపాలి.. పుల్లంపేట, న్యూస్‌టుడే:** నంద్యాల నుంచి రేణిగుంట వరకు వెళ్లే డెమో ప్యాసింజర్ రైలును పుల్లంపేట స్టేషన్‌లో ఆపాలని సర్పంచి శ్రీనివాసులురెడ్డి, నాయకులు స్టేషన్ మాస్టర్‌కు శుక్రవారం వినతిపత్రం ఇచ్చారు.

● **సమస్యల పరిష్కారానికి కృషి.. ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే:** కార్మికుల సమస్యలపై నిత్యం పోరాటం చేస్తామని సీఐటీయూ రాష్ట్ర నాయకులు మురళి, ఓబులు అన్నారు. శుక్రవారం మంగంపేటలోని ఏపీఎండీసీ, త్రివేణి సంస్థలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా నిర్వహించే సమ్మెను విజయవంతం చేయాలన్నారు.

● **సమ్మె విజయవంతం చేయండి.. ఏర్పేడు, న్యూస్‌టుడే:** కార్మికుల హక్కుల పరిరక్షణ లక్ష్యంతో ఈ నెల 12న చేపట్టిన సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పేడులో గోడపత్రికలను ఆవిష్కరించారు. రాంబాబు, రంగయ్య, వెంకటాద్రి, వెంకటేష్, షేక్ కరిముల్లా పాల్గొన్నారు. **బీఎన్‌కండ్రిగ, న్యూస్‌టుడే:** ఈ నెల 12న దేశవ్యాప్త సమ్మెను విజయంతం చేయాలని తిరుపతి జిల్లా రైతు సంఘం కార్యదర్శి సుధాకర్‌రెడ్డి కోరారు. శుక్రవారం సీపీఐ నాయకులతో కలిసి బీఎన్‌కండ్రిగలో సమ్మె పోస్టర్లను ఆవిష్కరించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి చిన్నిరాజ్, మండల కార్యదర్శి ధర్మయ్య ఉన్నారు.

నేడు విద్యుత్తు ఉండని ప్రాంతాలు

రేణిగుంట, న్యూస్‌టుడే: మండల పరిధిలో పలు ప్రాంతాల్లో శనివారం ఉదయం 8 నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎస్పీడీసీఎల్ డీఈ రమేష్‌బాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 132 కేవీ లైన్ మార్పు పనుల కారణంగా శనివారం జ్యోతినగర్, రైల్వే క్వార్టర్స్, రామకృష్ణాపురం పరిసరా ప్రాంతాలకు విద్యుత్తు సరఫరా ఉండదని చెప్పారు.

అభివృద్ధి పనుల పరిశీలన

నాగలాపురం, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా పనులను వేగవంతం చేయాలని జడ్పీ సీఈవో రవికుమార్‌నాయుడు అధికారులను ఆదేశించారు. మండలంలోని క్రిష్టాపురం, బీరకుప్పంలలో 15వ ఆర్థిక సంఘ నిధులు, పీఎంజీపై నిధులతో చేపడుతున్న పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. జడ్పీటీసీ సుమతి, ఎంపీడీవో గుణశేఖర్‌రాజు, స్థానిక నాయకులు మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

విద్యతోనే సమాజంలో గుర్తింపు

ప్రధాని మోదీ సందేశాన్ని వినిపిస్తున్న ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు

చిట్వేలి, పెనగలూరు, పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని చిట్వేలి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దుర్గరాజు అన్నారు. శుక్రవారం ప్రధానమంత్రి పిల్లలతో చర్చించిన సమాచారాన్ని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో వినిపించారు.

పదో తరగతే భవితకు పునాది

పుల్లంపేట, న్యూస్‌టుడే: విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి పునాది లాంటిదని ఎంఈవోలు చక్రధర్‌రాజు, నాగతిరుమలరావు అన్నారు. శుక్రవారం స్థానిక బీపీ శేషయ్య సంస్కృత పాఠశాలలో ఫేర్‌వెల్ డే నిర్వహించారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ప్రధానోపాధ్యాయుడు వరదారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నృత్యం చేస్తున్న విద్యార్థినులు

పౌష్టికాహారం అవసరం

బీఎన్‌కండ్రిగ: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో టాటా ట్రస్టు ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు పౌష్టికాహార పంపిణీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం రమణయ్య పాల్గొన్నారు.

పోషకాహారం.. ఆరోగ్య భరోసా

☛ అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఔషధ కిట్లు

కేవీబీపురం, నారాయణవనం, న్యూస్‌టుడే: కేవీబీపురం మండలంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి ఆడుకుంటూ పడిపోయింది. బాలిక చేతులు, కాళ్లకు స్వల్ప గాయాలై రక్తస్రావమైంది. ప్రథమచికిత్స చేద్దామంటే అంగన్‌వాడీలోని ఔషధ పెట్టెలో మందుల్లేవు. వెంటనే అంగన్‌వాడీ కార్యకర్త ఏఎన్‌ఎం వద్దకెళ్లి రక్తస్రావం నిలిచేలా ప్రథమ చికిత్సకు అవసరమైన మందులు తీసుకొచ్చి వైద్యం చేసింది. ఇది నాటి వైకాపా పాలనలో జరిగిన ఉదంతం. నేడు కూటమి ప్రభుత్వం వచ్చాక పరిస్థితి మారింది. చిన్నారుల భద్రతపై దృష్టిసారిస్తూ గత ప్రభుత్వం హయాంలో నిలిచిన ఔషధ కిట్లను కేంద్రాలకు మళ్లీ సరఫరా చేస్తోంది.

ఏమేం ఉంటాయంటే..

కేంద్రాలకు అందజేసిన ఆరోగ్య కిట్లలో 11 రకాల ఔషధాలున్నాయి. జ్వరం, చిన్నచిన్న గాయాలు, కళ్లు ఎర్రబడటం, చెవిపోటు, దగ్గు, జలుబు, విరేచనాలు, చేతులు శుభ్రపరిచేందుకు క్రిమిసంహారక ద్రావణం తదితర వస్తువులు ఇందులో ఉన్నాయి.

అంగన్‌వాడీ కేంద్రాలకు పంపిణీ చేస్తున్న ఔషధ కిట్లు..

ఔషధాల వినియోగంపై అవగాహన..

పిల్లలకు సమస్య ఏర్పడినపుడు ఔషధ కిట్లను వినియోగించే విధానంపై అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కల్పిస్తున్నాం. ఎంత మోతాదులో పిల్లలకు ఇవ్వాలో వైద్యులతో శిక్షణ కల్పించాం. తల్లిదండ్రులను చైతన్యవంతుల్ని చేసి, వారికి మందులు ఇవ్వాలని సిబ్బందికి సూచిస్తున్నాం. **- సౌభాగ్యమ్మ, సీడీపీవో, పిచ్చాటూరు**

చిన్న పిల్లల సంరక్షణకు

అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులకు పోషకాహారంతో పాటు ఆరోగ్య భరోసాను కల్పించేలా కూటమి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వైకాపా పాలనలో ప్రథమచికిత్స కిట్ల పంపిణీ నిలిపివేశారు. ఇక్కడ ఉండేది చిన్నపిల్లలు కావడంతో ఆడుకునే సమయంలో అడపాదడపా గాయాలపాలయ్యేవారు. ఈ సమయంలో అంగన్‌వాడీ కార్యకర్తలే కాకుండా తల్లిదండ్రులు కూడా ఇబ్బంది పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధికి దశలవారీ చర్యలు చేపట్టింది. తాజాగా పిల్లల ఆరోగ్య పరిరక్షణకు కిట్ల పంపిణీని పునరుద్ధరించింది.

సత్యవేడు నియోజకవర్గంలోని వివరాలు.. అంగన్‌వాడీలు: **378** ఏడు నెలలు- ఆరు సంవత్సరాల లోపు పిల్లలు : **15,027** గర్భిణులు, బాలింతలు: **3,204**

బండ్ల గణేష్‌ను గజమాలతో స్వాగతిస్తున్న అభిమానులు

బండ్ల గణేష్‌కు స్వాగతం

పుల్లంపేట, న్యూస్‌టుడే: ప్రముఖ సినీనిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన సంకల్ప యాత్ర శుక్రవారం పుల్లంపేటకు చేరింది. అభిమానులు, తెదేపా నాయకులు గజమాలతో ఆయణ్ని స్వాగతించారు. వైకాపా హయాంలో చంద్రబాబునాయుడిని 53 రోజుల పాటు జైల్లో పెట్టడంతో, ఆయన క్షేమంగా బయటకు వస్తే తిరుమలకు వస్తానని మొక్కుకున్నారు. దాన్ని తీర్చుకోవడానికే ఈ సంకల్ప పాదయాత్ర చేపట్టారు. మండల తెదేపా నాయకులు ఆయనను సత్కరించారు.

ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఎంపిక

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని మండల పరిషత్తు కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం రైల్వేకోడూరు నియోజకవర్గ ప్రభుత్వ ఉపాధ్యాయుల సంఘం ఎన్నికలు నిర్వహించారు. నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎస్. ఇస్మాయిల్‌బాషా, అసోసియేట్ అధ్యక్షుడిగా బాలకృష్ణ, కార్యదర్శిగా జీవీ రమణయ్యను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. ఏపీజీఈఏ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్. లక్ష్మీపతి, జిల్లా సంయుక్త కార్యదర్శులు పి. మధుసూదన్‌రెడ్డి, ఎన్. కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

సభ్యులను అభినందిస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి తదితరులు

(c) eenadu

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

స్థల వివాదంపై విచారణ

విచారిస్తున్న తహసీల్దారు, ఎంపీడీవో

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని మెట్టు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో స్థల వివాదం గత పది రోజులుగా సాగుతోంది. విషయం జిల్లా అధికారుల దృష్టికి వెళ్లడంతో శుక్రవారం తహసీల్దార్ రామయ్య, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు సంయుక్త సర్వే చేసి విచారణ చేపట్టారు. గత 30 ఏళ్ల నుంచి ఇళ్లు నిర్మించుకొని జీవిస్తున్నాం. తమకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పంచాయతీ అధికారులు ఖాళీ చేయమంటున్నారని గ్రామస్థులు వాపోయారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపుతామని తహసీల్దార్, ఎంపీడీవో అన్నారు.

మహా శివరాత్రి ఉత్సవాల పోస్టరు విడుదల

వాకాడు, న్యూస్‌టుడే: పుణ్యక్షేత్రమైన పంబలిగంలో కామాక్షిదేవి సమేత పాండురంగేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 15న నిర్వహించనున్న మహాశివరాత్రి ఉత్సవాల పోస్టర్లను ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ శుక్రవారం విడుదల చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఆర్టీసీ బస్సులను ప్రత్యేకంగా నడపాలని సూచించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు దువ్వూరు మధురెడ్డి, కమిటీ సభ్యులు వల్లీ ప్రసాద్, కుందుర్తి సుధాకర్‌శర్మ, ఆలయ ఈవో పెంచల వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పులికాట్ సరస్సు పరిసర ప్రాంతాల సందర్శన

బోటింగ్ ద్వారా పరిశీలిస్తున్న అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే

సూళ్లూరుపేట పట్టణం, వాకాడు, దొరవారిసత్రం న్యూస్‌టుడే: పులికాట్ సరస్సు పరిసర ప్రాంతాలను రెండు రోజులు (గురు, శుక్ర) అడిషనల్ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ శాంతిప్రియ పాండే సందర్శించారు. కొండూరుపాలెం సమీపంలో మడ మొక్కల పెంపకాలను తనిఖీ చేసి, ఆలీవ్ రిడ్లే సముద్రపు తాబేళ్ల సంరక్షణను పరిశీలించారు. అనంతరం గ్రేట్ గ్రీన్ వాల్ పథకం కింద కోస్టల్ బెల్టులో నాటిన తాటి మొక్కల పెరుగుదల, వేనాడు సమీపంలో ప్రతిపాదిత ఎకో టూరిజం టెంటెడ్ అకామిడేషన్, బోటింగ్ ప్రాంతాలను సందర్శించారు. కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ జూ క్యూరేటర్ సెల్వం, డీఎఫ్‌వో ఇ.హారిక, అటవీ క్షేత్ర అధికారి డి.వి రమణయ్య, పులికాట్ రేంజ్ సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర కుటుంబ సర్వే తప్పనిసరి

తడ, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ సమగ్ర కుటుంబ సర్వేలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేసుకోవాలని ఎంపీడీవో శేఖర్‌నాయక్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాలంటే సర్వేలో పేరు నమోదు కావాలన్నారు. కొత్తగా పెళ్లయినవారు వివాహ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ ద్వారా పిల్లల జనన ధృవీకరణ పత్రం పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈనెల 10లోపు సర్వే పూర్తయ్యే అవకాశం ఉందన్నారు.

ప్రజల గుండెల్లో ప్రయాణమంటలు

● వరుస ఘటనలతో ఆందోళన

న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం, గత ఏడాది అక్టోబరు 23న పెళ్లకూరు మండలం పెన్నేపల్లి 71వ నంబరు జాతీయ రహదారిపై వెళుతున్న ఓ ప్రైవేట్ (ట్రావెల్స్) బస్సులో మంటలు ఎగసిపడ్డాయి. ప్రయాణికులు వెనుక భాగం నుంచి దిగేయడంతో ప్రమాదం తప్పింది. * నెల్లూరు నుంచి బెంగళూరుకు వెళ్లే పెళ్లి బస్సులో 29 మంది ప్రయాణికులున్నారు. ప్రైవేటు ట్రావెల్స్‌కు చెందిన బస్సులో ఏసీ యంత్రాల నుంచి వచ్చే వైర్లలో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగాయి. బస్సు పూర్తిగా కాలిపోయింది. వరుస మంటలతో జాతీయ రహదారిపై రాకపోకలకు ప్రయాణికులు భయాందోళనకు లోనవుతున్నారు.

మరికొన్ని ప్రమాదాలు..

● నెల రోజుల క్రితం నాయుడుపేట ఆర్టీసీ బస్టాండు నుంచి బెంగళూరు వెళ్లే ప్రైవేటు ట్రావెల్స్ బస్సును కొందరు ప్రయాణికులు ఎక్కారు. బస్సు వెళ్తుండగా ఇంజిన్ నుంచి పొగలు రావడాన్ని రోడ్డుపై వెళ్లే యువకులు గమనించారు. ద్విచక్ర వాహనంపై బస్సును వెంబడించి ఆపేశారు. ప్రయాణికులు వేరే వాహనాల్లో తిరుగు ప్రయాణం అయ్యారు.

● తాజాగా తిరుపతి నుంచి వినుగొండ వెళ్లే ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులో గురువారం రాత్రి వెనుక భాగంలో మంటలు చెలరేగాయి. వెనుక భాగాన ఉన్న ప్రయాణికుడు పొగలు వస్తున్నాయని అరవడంతో డ్రైవర్ బస్సును పక్కన నిలిపారు. ఇంతలోనే మంటలు పెద్దవిగా మారడంతో ప్రయాణికులు బస్సు దిగేశారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చారు. ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

పెళ్లకూరు మండలం పెన్నేపల్లి వద్ద మంటల్లో కాలిపోయిన ప్రైవేటు బస్సు

రాత్రి వేళల్లో ప్రయాణం

బెంగళూరు, చెన్నై, హైదరాబాదుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, వాళ్ల కుటుంబసభ్యులు నిత్యం కొన్ని వందల మంది రాకపోకలు సాగిస్తున్నారు. ఎక్కువగా రాత్రివేళల్లో ప్రయాణిస్తుంటారు. బస్సుల్లో రాత్రి పడుకుంటే ఉదయం వరకు దిగే వద్ద దిగాలన్న ఆలోచనతో సాగుతుంటారు. కానీ ఇటీవల కాలంలో జరుగుతున్న ఘటనలతో ఉదయం నిద్రలేచేసరికి పొగలు కమ్ముకుంటున్నాయి. తలుపులు తెరుచుకునేసరికి ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం నెలకొంటోంది.

పర్యవేక్షణ కొరవడి

ప్రైవేటు బస్సులపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. ఎలక్ట్రికల్, మెకానిక్ పద్ధతుల్లో లోపాలు ఉంటున్నాయి. మితిమీరిన వేగం, షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఏర్పడుతున్నాయి. ప్రయాణికుల భద్రతను గాలికి వదిలేస్తున్నారు. నాయుడుపేట ప్రాంతంలో జరుగుతున్న ఘటనలతో ప్రయాణమంటే ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

మానవ తప్పిదంతోనే ఆర్టీసీ బస్సులో మంటలు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట విన్నమాల వద్ద 16వ నంబరు జాతీయ రహదారిపై ఆర్టీసీ బస్సు నుంచి మంటలు వచ్చిన ఘటన మానవ తప్పిదంతో జరిగిందని సూళ్లూరుపేట ఆర్టీసీ డీఎం డి.కళ శుక్రవారం తెలిపారు. గురువారం రాత్రి తిరుపతి నుంచి వినుగొండకు 29 మంది ప్రయాణికులతో బయల్దేరిన బస్సు వెనుక భాగంలో మంటలేర్పడి ప్రయాణికులు భయభ్రాంతులకు గురైన సంగతి తెలిసిందే. తిరుపతి ఆర్టీసీ ఆర్‌ఎం జగదీష్, సూళ్లూరుపేట డీఎం కళ ఎలక్ట్రీషియన్ సిబ్బంది బస్సులో తనిఖీలు చేశారు. బ్యాటరీ తీగలు షార్ట్ సర్క్యూట్‌తో మంటలు వచ్చాయని అధికారులు అనుమానించారు. తీరా అధికారులు బస్సులో తనిఖీలు చేయగా తీగలు ఎక్కడా దెబ్బతినలేదని, వెనుక కూర్చున్న వాళ్లు బీడీ, సిగరెట్ తాగే క్రమంలో అగ్గిపుల్ల గీసి అక్కడే పడేయడంతో మంటలు వచ్చాయన్నారు. సీటుకు అమర్చిన వస్త్రం నుంచి మంటలు బస్సులోని తీగలు, ఫోమ్ అంటుకుని పెద్దవిగా మారాయన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

నాయుడుపేట: 80085 73970
సూళ్లూరుపేట: 88979 08890
వెంకటగిరి: 80085 73966
సమయం 10 AM TO 1 PM

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని గోపాల్‌రెడ్డి పాళెం, దావాదిగుంట గ్రామాల్లో వీధి దీపాలు నిత్యం వెలుగుతున్నాయి. విద్యుత్తు వృథా అవుతోంది. - **తిరుమల** * పరిశీలించి దీపాలు రాత్రి వేళ మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - **శేఖర్‌బాబు, విద్యుత్తు శాఖ ఏడీ**

ఓజిలి, న్యూస్‌టుడే: మనవాలి గ్రామంలో ర.భ రోడ్డు పక్కనే పేడదిబ్బలు వేయడంతో దుర్వాసన వస్తోంది. రాకపోకలు సాగించలేక పోతున్నాం. - **శ్రీనివాసులు, స్థానికుడు** * పరిశీలించి పేడ దిబ్బలు తొలగిస్తాం. ఎవరూ అక్కడ వేయకుండా చర్యలు చేపడతాం.
- **అనీల్‌కుమార్, పంచాయతీ కార్యదర్శి**

సమస్యలకు సత్వర పరిష్కారం: ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఆర్య వైశ్య కల్యాణ మండపం సమీపంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. పురపాలిక పరిధిలో రూ.5.91 కోట్లతో తాగునీరు, సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల పనులు ఇప్పటికే మొదలు పెట్టామని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.చిన్నయ్య, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, చిట్టేటి పెరుమాళ్, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల వినతులు..

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి శాసనసభలో ప్రస్తావించాలని సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీకి శుక్రవారం నాయుడుపేట తాలూకా అధ్యక్షుడు భారతాల సాయిరాం కిశోర్, కమిటీ సభ్యులు వినతిపత్రం అందించారు. పీఆర్‌సీ, డీఏ అరియర్స్, సరెండర్ లీవ్‌లు, మధ్యంతర భృతిపై ఆమెకు వివరించారు.

గుంతలు.. ప్రయాణికులకు చిక్కులు

మండలంలోని కొణ్ణెంబట్టు గ్రామానికి వెళ్లే రహదారిపై గుంతలు ఏర్పడడంతో రోడ్డు అధ్వానంగా దర్శనమిస్తోంది. దీంతో రాకపోకలకు ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. వర్షాలకు గుంతలు పెద్దవి కావడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, సూళ్లూరుపేట పట్టణం**

ఏ నిమిషానికి ఏమి జరుగునో?

మండలంలోని గ్రద్దగుంట సమీపంలో ఉన్న పంట పొలాల్లో విద్యుత్తు స్తంభం పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారింది. రైతుల వ్యవసాయ మోటార్లకు తీగలు ఏర్పాటు చేశారు. పంట పొలాల్లో స్తంభం ఒరగడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, ఓజిలి**

విద్యాంజలి కార్యక్రమం



వివరిస్తున్న జిల్లా పరిశీలకుడు సురేష్

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట పట్టణంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యాంజలి కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పరిశీలకుడు సురేష్ పాల్గొని కార్యక్రమం యొక్క ఉద్దేశం, ప్రాముఖ్యాన్ని ప్రధానోపాధ్యాయులకు వివరించారు. విద్యాశాఖాధికారులు సునీల, శీనయ్య, హెచ్‌ఎం కె.శ్రీనివాసులు, ఆర్పీ చంద్రమౌళి, భారతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధి సమావేశం: ఓజిలి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిపై హెచ్‌ఎంలతో ఎంఈవో శైలజ శుక్రవారం సమావేశం నిర్వహించారు. విద్యాంజలి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేయాలన్నారు. పాఠశాలల్లో సమస్యలను దాతల దృష్టికి తీసుకెళ్లి, సామగ్రి సమీకరించుకోవాలన్నారు. మండల స్థాయిలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు.

స్వచ్ఛరథాన్ని ఉపయోగించుకోండి

స్వచ్ఛరథం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలో పచ్చదనం పరిశుభ్రతలో భాగంగా ఏర్పాటు చేసిన స్వచ్ఛ రథంను ప్రజలు ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. శుక్రవారం చిట్టమూరు మండల స్వచ్ఛరథాన్ని గూడూరులో ప్రారంభించారు. ప్రతి ఇంట్లో పాత సామగ్రి, ఇతర వస్తువులను రథానికి అందజేసి, వాటికి బదులుగా ఇంటికి అవసరమైన వస్తువులను కొనుగోలు చేసుకోవచ్చన్నారు. ప్రజలకు ఇచ్చే వస్తువులు నాణ్యతగా ఉండాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కాశీనాయక్, తెదేపా మండలాధ్యక్షుడు గణపర్తి కిశోర్‌నాయుడు, సహకార సంఘం ఛైర్మన్ కస్తూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య భద్రతకు కూటమి ప్రాధాన్యం

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో సంక్షేమం- అభివృద్ధితో పాటు ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం 26 మంది లబ్ధిదారులకు రూ.27,19,779 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే అందించారు. అనంతరం మాట్లాడుతూ.. పేదలు సీఎం సహాయ నిధిని వినియోగించుకోవాలని ఆరోగ్యంగా ఉండాలన్నారు.

షార్ స్పేస్ సెంట్రల్ పాఠశాల వార్షికోత్సవం

విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న షార్ డైరెక్టర్ పద్మకుమార్, వీఎస్‌యూ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ శ్రీనివాసరావు

సూళ్లూరుపేట, న్యూస్‌టుడే: సతీష్ ధవన్ అంతరిక్ష కేంద్రం షార్‌లో స్పేస్ సెంట్రల్ పాఠశాల వార్షికోత్సవం ఘనంగా స్థానిక ఎం.ఆర్.కే ఆడిటోరియంలో నిర్వహించారు. శుక్రవారం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు జిల్లా, విక్రమ సింహపురి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ప్రొఫెసర్ అల్లం శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. షార్ డైరెక్టర్ ఇ.ఎస్.పద్మకుమార్ అధ్యక్షత వహించారు. వేడుకల్లో భాగంగా ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కంట్రోలర్ రమేష్ బాబు, ప్రిన్సిపల్ రామకృష్ణ, డిప్యూటీ డైరెక్టర్లు, మేనేజ్‌మెంట్ ప్రతినిధులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: బాల్యవివాహాల రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాన్ని శుక్రవారం మామిళ్లపాడు ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఐసీడీఎస్, వైద్య, పోలీసు శాఖల ఆధ్వర్యంలో కార్యక్రమం చేపట్టారు. బాల్య వివాహాల నిర్మూలన, వ్యక్తిగత పరిశుభ్రత, బాలికల చట్టాలు, హెల్ప్‌లైన్ నంబర్లపై అవగాహన కల్పించారు. పాఠశాల ప్రిన్సిపల్ సుమలత, ఎస్సై అజయ్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో జ్యోతికిరణ్, సూపర్‌వైజర్ అంకమ్మ తదితరులు పాల్గొన్నారు.

రూ. 9.80 లక్షలతో అభివృద్ధి పనులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాలకేంద్రం నుంచి సాయిబాబా మందిరం వరకు దెబ్బతిన్న ర.భ.శాఖ రోడ్డుకు మరమ్మతులు చేపట్టారు. వెంకటగిరి నుంచి యాతలూరు, పాళెంకోట, జీకేపల్లి, తీర్థంపాడు ప్రాంతాలకు వెళ్లే రోడ్డులకు మరమ్మతులు చేపడుతున్నట్లు ర.భ.శాఖ ఏఈ డాక్టర్ బాబు తెలిపారు. కాశీపేట నుంచి కుర్జాగుంట గ్రామానికి వెళ్లే మార్గంలో పనులకు ప్రతిపాదనలు పంపామన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం రూ.24 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చెంగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఈ నెల 12న చేపట్టే సమ్మె కరపత్రాలను విడుదల చేశారు.

సమాజ భాగస్వామ్యంతో పాఠశాలల అభివృద్ధి

తడ, న్యూస్‌టుడే: సమాజ భాగస్వామ్యంతో పాఠశాలలు మరింత అభివృద్ధి సాధించగలవని సమగ్ర శిక్షా కార్యాలయం సీఎంవో సురేష్ అన్నారు. కాసింగాడుకుప్పం ప్రధానోపాధ్యాయుడు ఎస్.శ్రీనివాసరావు రూ.5 లక్షలు పాఠశాల భవన నిర్మాణానికి అందజేశారు.

నాయుడుపేటలో 10న రెవెన్యూ క్లినిక్

నాయుడుపేట, న్యూస్‌టుడే: తహసీల్దారు కార్యాలయ ప్రాంగణంలో ఈనెల 10న ఉదయం పది నుంచి రెండు గంటల వరకు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ క్లినిక్ నిర్వహించనున్నారు. నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు మండలాల్లో రెవెన్యూ పరమైన సమస్యలకు ఆర్డీవో కిరణ్మయి సమక్షంలో రెవెన్యూ అధికారులు పరిష్కారం చేయనున్నారు. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తహసీల్దారు సూచించారు.

రహదారి అంచుల్లోనే ధాన్యం విక్రయాలు

దొరవారిసత్రం, న్యూస్‌టుడే: మండలంలోని జాతీయ రహదారి పక్కనే పంట పొలాలు ఉన్న రైతులు కోతలు చేపట్టారు. ధాన్యాన్ని రహదారి అంచుల్లోనే పోసి విక్రయాలు జరుపుతున్నారు. మండలంలోని నెలబల్లి, కలగుంట, అక్కరపాక, ఎన్.ఎం.అగ్రహారం, పోలిరెడ్డిపాలెం, తల్లంపాడు తదితర గ్రామాల వద్ద రైతులు రహదారి పక్కనే ధాన్యం పోస్తున్నారు. అక్కడే బస్తాలకు నింపి తూకాలు వేసి లారీలకు లోడు చేస్తున్నారు. నిత్యం జాతీయ రహదారిపై వేగంగా వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. రైతులు అప్రమత్తంగా లేకపోతే ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశముంది.

ఎన్‌ఎంఅగ్రహారం వద్ద జాతీయ రహదారి పక్కన లారీని ధాన్యం బస్తాలతో లోడు చేయిస్తున్న వ్యాపారులు

సర్పంచి పదవి బాధ్యతాయుతమైంది

కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు

వాకాడు, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల్లో సర్పంచి పదవి కీలకమైందని, బాధ్యతాయుతమైందని ఎంపీపీ కొడవలూరు అనసూయమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కొడవలూరు దామోదర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీపీ అనసూయమ్మ అధ్యక్షతన పదవీ కాలం పూర్తి చేసుకోనున్న సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, జడ్పీటీసీ సభ్యులకు సన్మానం చేశారు. మండల వైకాపా అధ్యక్షుడు ఏనుగు సుధాకర్‌నాయుడు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ వాకాటి జనార్దన్ రెడ్డి, వైకాపా నేతలు పెంచల్‌రెడ్డి, మహేంద్ర, మధుసూదన్‌రెడ్డి, రవిరెడ్డి, ఉపసర్పంచి రాజశేఖర్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

శిథిలావస్థలో తుపాన్ రక్షిత భవనం

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పులికాట్ తీర ప్రాంత పరిసర గ్రామాల్లో తుపాను సమయాల్లో తలదాచుకోవడానికి రక్షిత భవనాన్ని నిర్మించారు. వీటి కోసం కొంత నిధులు కూడా కేటాయించి నిర్మాణాలు చేపట్టారు. తర్వాత నిర్వహణ పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరాయి. ఇప్పటికైన అధికారులు స్పందించి వీటిని బాగు చేస్తే తీర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు ఉపయోగపడతాయని స్థానికులు వాపోతున్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

ఇనుగుంటలో విద్యుత్తు మరమ్మతులు

ఓజిలి, న్యూస్‌టుడే: కరెంటోళ్ల జనబాటలో భాగంగా మండలంలోని ఇనుగుంట గ్రామంలో విద్యుత్తు శాఖ ఏఈ అనీల్‌కుమార్ ఆధ్వర్యంలో సిబ్బంది శుక్రవారం దీపాలు, తీగలు, నియంత్రికల మరమ్మతులు చేపట్టారు. లైన్ ఇన్‌స్పెక్టర్లు, అమీర్‌మస్తాన్, లైన్‌మ్యాన్ మధు, వెంకటేష్, జేఎల్‌ఎంలు పాల్గొన్నారు.

వ్యర్థాల నిర్వహణపై అవగాహన

తడ, న్యూస్‌టుడే: అండగుండాల మోడల్ ప్రైమరీ పాఠశాలలో శుక్రవారం కోల్గేట్ పామోలివ్ కంపెనీ, నెప్రా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘన వ్యర్థాల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఎస్‌కే ఉస్మాన్ బాషా, కోల్గేట్ ప్రతినిధులు దేవామృత, శ్రీనివాసమూర్తి, నెప్రా సంస్థ సభ్యులు డాలి, ఖ్యాతి, అగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని మెట్టు గ్రామంలో చెందోడుకు చెందిన ఎంవీ రావు సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యులు రమేష్ కంటి పరీక్షలు చేశారు. సంస్థ నిర్వాహకులు లీలామోహన్‌కృష్ణ, విజయలక్ష్మి, నాయకులు పుచ్చలపల్లి నరేష్‌రెడ్డి, చెన్నూరు శ్రీహరిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జూద స్థావరంపై పోలీసుల దాడి

డక్కిలి, న్యూస్‌టుడే: వెలికల్లు సమీప అడవిలో శుక్రవారం జూద స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించారు. 8 మందిని అదుపులోకి తీసుకుని రూ.4,850 నగదు, 6 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై శివశంకర్‌రావు తెలిపారు.

యువకుడి ఆత్మహత్య: బాలాయపల్లి, న్యూస్‌టుడే: హస్తకావేరి కాలనీలో హనుమంతు (23) పొలాల్లో ఉరేసుకుని శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతికి కారణాలు తెలియలేదు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతానికి గురై వ్యక్తి మృతి: వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని 25వ వార్డుకు చెందిన ఈగ రమణయ్య (52) విద్యుదాఘాతంతో మృతి చెందారు. గురువారం కట్టెలు కొడుతున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. విషయం తెలుసుకున్న ఆయన భార్య, కుమార్తె బోరున విలపిస్తున్నారు.

వీఆర్‌కు ఏఎస్సై, కానిస్టేబుళ్లు, హోంగార్డు

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: నాయుడుపేట, పెళ్లకూరు, దొరవారిసత్రం మండలాల్లో పని చేస్తున్న పోలీసు సిబ్బందిని వీఆర్‌కు పంపిస్తూ ఎస్పీ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెళ్లకూరు ఏఎస్సై రాఘవయ్య, కానిస్టేబుల్ అనీల్, దొరవారిసత్రం కానిస్టేబుల్ దయాకర్, హోంగార్డు వెంకీలను వీఆర్‌కు పంపారు. వీరిపై ఆరోపణలు రావడంతో చర్యలు తీసుకున్నారు.

కబ్జాపై విచారణ చేపట్టాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాలకు తప్పుడు పత్రాలు సృష్టించి దురాక్రమణకు పాల్పడుతున్న వారిపై విచారణ చేపట్టాలని రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రమణయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం శ్రీకాళహస్తి శేషయ్య స్మారక భవనంలో పౌరసమితి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. రూ.కోట్ల విలువ చేసే ఈ స్థలాలను రక్షించాలని కోరారు. ఆక్రమించుకునే వారిపై న్యాయపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో పౌరసమితి అధ్యక్షుడు బి.కె.ప్రసాద్, కార్యదర్శి అల్లం రాజా, నేత కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవే పరమావధిగా..!

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కళాశాల విద్యార్థులు జాతీయ సేవా పథకంలో ముందుకు సాగుతున్నారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో తమ వంతు పాత్ర పోషిస్తున్నారు. 50 మంది విద్యార్థులు బృందాలుగా పది రోజులు ఒక గ్రామాన్ని ఎంపిక చేసుకొని ప్రజలతో పరిశుభ్రత, పచ్చదనం, వైద్య శిబిరాలు, ఆటల పోటీలు, సర్వేలు నిర్వహిస్తున్నారు. సమాజాభివృద్ధిలో భాగస్వాములు అవుతున్నారు.

ఆదర్శ గ్రామంలో సేవలు

ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఇటీవల పది రోజులు పెళ్లకూరు మండలం తాళ్వాయిపాడు ఆదర్శ గ్రామంలో పరిశుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. పాఠశాల, ఆలయం, ప్రభుత్వ కార్యాలయాల వద్ద పిచ్చిమొక్కలు తొలగించి శుభ్రం చేశారు. చెత్తతో వర్మీ కంపోస్టు తయారు చేసే పద్ధతిని తెలుసుకున్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు..

శ్రీవేమ డిగ్రీ కళాశాల విద్యార్థులు సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. గతేడాది వాకాడు మండలం తూపిలిపాళెం వెళ్లి అక్కడ తీర ప్రాంతంలో పర్యాటకులకు ప్లాస్టిక్ వాడకంతో కలిగే నష్టాలను వివరించారు. ఏడాదికి రెండుసార్లు జాతీయ సేవా పథకం శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఈసారి నాయుడుపేట మండలం పుదూరు గిరిజన కాలనీల్లో వివిధ కార్యక్రమాలు నిర్వహించారు.

వాకాడు మండలం తూపిలిపాళెం సముద్రతీరంలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగిస్తున్న విద్యార్థులు

సేవాభావం అలవడుతుంది

జాతీయ సేవా పథకంతో విద్యార్థులకు సేవాభావం అలవడుతుంది. సమాజానికి సేవ చేయాలనే ఆలోచనతో ముందుకు సాగుతారు. తోటి విద్యార్థులతో కలిసి బృందాలుగా పని చేయడంతో కలిగే ప్రయోజనాలను అలవర్చుకుంటారు.

- **వాసప్ప, సమన్వయకర్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల**

నాయకత్వ లక్షణాలు సొంతం

ఎన్ఎస్ఎస్ శిబిరంలో పాల్గొంటే సమాజంపై అవగాహన కలుగుతుంది. మన బాధ్యత పెరుగుతుంది. ప్రజల జీవన శైలి, సమస్యలు, ఆరోగ్య పరిస్థితులు, వసతులు, ఎన్నో విషయాలు తెలుసుకుంటాం. వీటి పరిష్కారానికి పాటు పడాలనే ఆలోచన కలుగుతుంది. భయం, బిడియం పోయి నాయకత్వ లక్షణాలు అలవడతాయి.

- **జి. భావన, బీకాం కంప్యూటర్**

ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక రైళ్లు

విజయవాడ(రైల్వేస్టేషన్), న్యూస్‌టుడే: ప్రయాణికుల సౌకర్యార్థం విజయవాడ మీదుగా వివిధ ప్రాంతాలకు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు విజయవాడ రైల్వే అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

07033/07034 కాకినాడ టౌన్-మైసూర్ ప్రత్యేక రైలు

మార్చి 2వ తేదీ నుంచి మార్చి 31 వరకు రాకపోకలు సాగిస్తుంది. సామర్లకోట, రాజమహేంద్రవరం, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, పిడుగురాళ్ల, నడికుడి, మిర్యాలగూడ, నల్గొండ, సికింద్రాబాద్, బేగంపేట, లింగంపల్లి, వికారాబాద్, తాండూర్, మంత్రాలయం, ఆదోని, గుంతకల్, అనంతపురం, ధర్మవరం, హిందూపురం, యలహంక, బెంగళూరు, మాండ్య స్టేషన్లలో ఆగుతుంది.

07153/07154 బెంగళూరు-నర్సాపూర్ ప్రత్యేక రైలు

మార్చి 6వ తేదీ నుంచి మార్చి 28 వరకు రాకపోకలు సాగిస్తుంది. పాలకొల్లు, వీరవాసరం, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, తెనాలి, బాపట్ల, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట, కాట్పాడి, జోలార్‌పేట, కృష్ణరాజపురం స్టేషన్లలో ఆగుతుంది.

డివిజన్‌లో పలు రైళ్ల రద్దు

నిర్వహణ పనుల దృష్ట్యా ఈ నెల 7, 8 తేదీల్లో డివిజన్‌లో నడిచే రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

67767/67768 విజయవాడ-డోర్నకల్

67769/67770 విజయవాడ-గుంటూరు

(c) eenadu

పోటీలతో వెలుగులోకి ప్రతిభ

గోపాలపట్నం, న్యూస్‌టుడే: 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థాయి ప్రతిభా పాటవ పోటీలు శుక్రవారం నిర్వహించారు. గోపాలపట్నంలోని శ్రీమురళీకృష్ణ డిగ్రీ కళాశాల ఇందుకు వేదికైంది. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు ముఖ్య అతిథి, విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్, కళాశాల కరస్పాండెంట్ వి.నిరంజన్‌సాయి ప్రసన్నకుమార్ బహుమతులు అందించి అభినందించారు. విద్యార్థుల్లోని ప్రతిభ వెలుగులోకి తెచ్చేందుకు ఇలాంటి పోటీలు దోహదపడతాయని అతిథులు వివరించారు.

14లో

మాట్లాడుతున్న విశాఖ డీఈవో ప్రేమకుమార్...పోటీలకు హాజరైన విద్యార్థులు

నిరుద్యోగ యువతకు ఉపాధి శిక్షణ

సింధియా, న్యూస్‌టుడే : నిరుద్యోగ యువతకు 'ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై)-4.0' ద్వారా ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నట్లు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైం అండ్ షిప్‌బిల్డింగ్(సెమ్స్) సీఓఓ కమాండర్ (రిటైర్డ్) గోపీకృష్ణ శివ్వం తెలిపారు. వేర్‌హౌస్‌ల్లో ఎగ్జిక్యూటివ్‌లు, సహాయకులు, సూపర్‌వైజర్లు, రోబోటిక్ ఆటోమేషన్ (పీఎల్‌సీ) అండ్ ఎస్‌సీఏడీఏ కోర్సుల్లో మూడు నెలల శిక్షణ ఉంటుందన్నారు. 18-30 ఏళ్ల వయసు ఉండి.. పది, ఇంటర్, డిగ్రీ, బీటెక్ ఉత్తీర్ణులు అర్హులన్నారు.

'జన గణన'కు కసరత్తు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: సుదీర్ఘ విరామం తర్వాత జరగనున్న జనాభా లెక్కల సేకరణకు అధికార యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇప్పటికే విడుదలైన షెడ్యూలు దిశగా సాగుతోంది. పారిశ్రామిక, ఐటీ రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తున్న విశాఖ జిల్లాలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ఎక్కువే ఉన్నారు. 2011తో పోల్చితే జనాభా సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశం ఉంది. జిల్లాలో అత్యధిక ప్రాంతం జీవీఎంసీ పరిధిలో ఉంది. గ్రామీణ ప్రాంతంలో కేవలం 4 మండలాలు, 168 గ్రామాలే ఉన్నాయి. నగర పరిధిలో జనాభా లెక్కల సేకరణ జీవీఎంసీ కమిషనర్, గ్రామీణ ప్రాంతంలో కలెక్టర్ ఆధ్వర్యంలో జరుగుతుంది. మొత్తంగా కలెక్టర్ పర్యవేక్షణలో ఈ ప్రక్రియ సాగుతుంది.

★ జిల్లాలో ప్రస్తుతం 25 లక్షల జనాభా ఉన్నట్లు అధికారుల అంచనా. ఈ ఏడాది ఏప్రిల్- సెప్టెంబరు మధ్య ఇంటింటికి వెళ్లి జనాభా లెక్కలు సేకరించనున్నారు. అప్పుడే వాస్తవ గణాంకాలు తేలనున్నాయి.

★ నగరంలో నౌకాదళానికి చెందిన అనేక నివాస సముదాయాలున్నాయి. భద్రతా పరంగా సున్నిత ప్రాంతాలు కావడంతో యంత్రాంగం నియమించే గణకులు అక్కడికి వెళ్లే పరిస్థితి లేకపోవడంతో నేవీ అధికారులే వివరాలు సేకరించనున్నారు. ★ జిల్లాలో దాదాపు ఎనిమిది లక్షల వరకు కుటుంబాలుండే అవకాశం ఉంది. 250 నుంచి 300 కుటుంబాలకు ఒక ఎన్యూమరేటర్‌ను నియమించాలి. ఈ లెక్కన దాదాపు మూడు వేల మంది వరకు అవసరమని అంచనావేశారు. ★ రానున్న రెండు నెలల వ్యవధిలో ఎన్యూమరేటర్ల నియామకం, వారికి శిక్షణ తరగతుల నిర్వహణ ప్రక్రియ పూర్తి చేయనున్నారు.

కళ్ల ముందు మొక్క.. తెర వెనుక మరో లెక్క

ఇష్టారాజ్యంగా రెచ్చిపోతున్న ఆక్రమణదారులు

హెచ్చరికబోర్డులు పెట్టినా పట్టించుకోని వైనం

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములు ఆక్రమణలకు గురవుతున్నాయి. ఆయా ప్రాంతాల్లో నీలగిరి, జీడిమామిడి, మామిడి మొక్కలు నాటినా రెవెన్యూ యంత్రాంగం పట్టించుకోవడం లేదు. వీటిపై ప్రజల నుంచి ఫిర్యాదు రాగానే క్షేత్రస్థాయి సిబ్బంది హెచ్చరికబోర్డులు పెట్టి మమ అనిపించేయడం సర్వసాధారణమైపోయింది. ఇదే అదనుగా ఆక్రమణదారులు రెచ్చిపోతూ హెచ్చరిక బోర్డులను మాయం చేసి వారనుకున్న రీతిలో చేసుకుంటూపోతున్నారు.

హెచ్చరిక బోర్డు తొలగించి రామవరంలో నాటిన నీలగిరి మొక్కలు

శొంఠ్యాం రెవెన్యూ గ్రామంలో నాటిన మొక్కలు

దర్జాగా కబ్జా: రామవరం, తంగుడుబిల్లి, గిడిజాల, శొంఠ్యాం, బాకురపాలెం, పందలపాక, గండిగుండం, భీమన్నదొరపాలెం, ముచ్చర్ల, మామిడిలోవ, దబ్బంద, కుసులవాడ రెవెన్యూ గ్రామాల్లోని ప్రభుత్వ భూములను ఆక్రమించి దాదాపు 200 ఎకరాల్లో దర్జాగా నీలగిరి మొక్కలు నాటారు. వీటిపై రెవెన్యూ ఉన్నతాధికారులకు ప్రజలు ఫిర్యాదు చేస్తున్నా.. అప్పటికే కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది స్థానిక నాయకులతో కుమ్మక్కై మొక్కలను కొద్దిగానే తొలగిస్తున్నారు. అధికారులకు మాత్రం పూర్తిగా తొలగించినట్లు నివేదిక ఇస్తున్నారు. ఈ విషయం మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లగా సదరు వ్యక్తులపైనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని పలువురు వాపోతున్నారు. అక్రమ నిర్మాణాలపై సమాచారం ఇచ్చిన వారి పేర్లు, ఫోన్ నెంబర్లు కూడా ఆక్రమణదారులకు చేరవేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ విషయమై భీమిలి ఆర్డీవో సంగీత్‌మాథుర్ వద్ద ప్రస్తావించగా క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

'సైక్లోథాన్'కు ఘన స్వాగతం

సీఐఎస్ఎఫ్ బృందం చేపట్టిన 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్-2026' శుక్రవారం సాయంత్రం విశాఖ చేరుకుంది. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు, పలువురు అధికారులు ఘన స్వాగతం పలికారు. -ఈనాడు, విశాఖపట్నం

బైక్ రేసింగ్ పోటీలకు.. సై

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : జాతీయ స్థాయి మోటార్ బైక్ ఛాంపియన్‌షిప్ పోటీలు శనివారం సాయంత్రం నగరంలోని ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో జరగనున్నాయి. విశాఖ చేరుకున్న పలువురు రైడర్లు శుక్రవారం రాత్రి స్టేడియంలో ట్రయల్ నిర్వహించి సాహస విన్యాసాలతో ఆకట్టుకున్నారు.(చిత్రాల్లో) స్టేడియంలో ఏర్పాట్లు సీపీ శంఖబ్రతబాగ్చి పరిశీలించారు. పోటీల నేపథ్యంలో భద్రత కట్టుదిట్టం చేయాలని, ట్రాఫిక్ నియంత్రణకు ప్రణాళికలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు. షాప్ డ్రైవర్ రాజా ఆధ్వర్యంలో ఈ పోటీలు జరగనున్నాయి.

మీరలా.. నీరెలా!!

★ విస్తరిస్తున్న నగరానికి తగ్గట్టు ప్రణాళికలేవీ?

★ పాలకులు దృష్టిసారించాల్సిన కీలక అంశమిది

కార్పొరేషన్, న్యూస్‌టుడే: విశాఖ నగర విస్తీర్ణంతో పాటు జనాభా సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. అందుకు తగ్గట్టుగా నీటి సరఫరా వ్యవస్థ లేదు. దీంతో పలు ప్రాంతాల్లో నీటి కష్టాలు తప్పడం లేదు. ప్రస్తుతం ఇతర జిల్లాల వనరులపై ఆధారపడుతున్న మహా విశాఖ నగరపాలక సంస్థ శాశ్వత పరిష్కారానికి గతంలో చేసిన ప్రయత్నాలను నిలిపివేసింది. కొన్నేళ్లుగా వర్షాలు సమృద్ధిగా కురవడంతో సమస్యలు ఉత్పన్నం కాలేదు. వర్షపాతం తక్కువైతే పరిస్థితులు పూర్తిగా తారుమారవుతాయి.

గతంలో చేసిన ప్రయత్నాలిలా: విశాఖలో తాగునీటికి, పరిశ్రమలకు అవసరమైన నీటిని అందిస్తున్న ఏలేరు కాలువకు నిత్యం 300 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ఇందులో 60 శాతమే నగరానికి చేరుతోంది. ఏలేరు నుంచి మంచినీటి పైపులైను వేస్తే 2050 వరకు నగర అవసరాలకు ఇబ్బంది ఉండదని రూ.4 వేల కోట్ల వ్యయం అంచనాతో ప్రాజెక్టు తయారు చేసి, డీపీఆర్ (సవివర పథక నివేదిక)ను అధికారులు గత వైకాపా ప్రభుత్వానికి సమర్పించారు. తరువాత ఆ ప్రభుత్వం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వంలోనూ దానిపై కదలిక లేదు.

★ పోలవరం ప్రాజెక్టు పూర్తయితే ఎడమ ప్రధాన కాలువ ద్వారా నీటిని నగరానికి తరలించడానికి అనువుగా చర్యలు చేపట్టాల్సి ఉందని, వర్షాకాలంలోనే నీరు వచ్చే అవకాశం ఉండటంతో, ఐదు ప్రాంతాలలో నీటిని నిల్వ చేయడానికి రిజర్వాయర్లు నిర్మించాలని స్థల పరిశీలన చేశారు.

★ సముద్ర నీటిని మంచినీరుగా మార్చేందుకు రూ.80 కోట్లతో డీశాలినేషన్ ప్లాంట్ నిర్మాణానికి గతంలో ప్రతిపాదనలు రూపొందించారు.

★ ఇప్పటి వరకు అనుకున్న ఏ ప్రాజెక్టు పనులు కూడా ముందుకు వెళ్లలేదు. ఓ వైపు పరిశ్రమలు, మరో పక్క ఐటీ రంగంలో ఎన్నో ప్రాజెక్టులొస్తున్నాయి.

★ భోగాపురం విమానాశ్రయం నిర్మాణం తరువాత మరింతగా నగరం విస్తరించనుంది. డిమాండ్‌కు తగ్గట్టుగా నీటిని అందించాలంటే ఏలేరు నుంచి నగరానికి పైపులైను పనులు చేపట్టాల్సి ఉంది.

★ నగర అవసరాలకు ప్రస్తుతం 463 ఎంఎల్‌డీ (మిలియన్ లీటర్ పర్ డే)లు కావాలి. కానీ, 400 ఎంఎల్‌డీ మాత్రమే అందుబాటులో ఉంటోంది. నివాసాలకు 310 ఎంఎల్‌డీలు, పరిశ్రమలకు 90 ఎంఎల్‌డీలు సరఫరా చేస్తున్నారు. ఏలేరు ద్వారా 58 శాతం, రైవాడ నుంచి 16 శాతం, తాటిపూడి నుంచి 11 శాతం, మిగతా వనరులు ముడసర్లోవ, గోస్తని, మేఘాద్రి, రాజులు నుంచి 15 శాతం నీరు తీసుకుంటున్నారు. నగరానికి వచ్చిన నీటిని వివిధ ప్రాంతాలకు సరఫరా చేయడానికి అవసరమైన పనులు చేస్తున్న అధికారులు వనరుల నుంచి నగరానికి సరిపడా నీటిని ఎలా తరలించాలి, భవిష్యత్తు అవసరాలకు ఎలా అన్న అంశాలపై దృష్టి కేంద్రీకరించి పకడ్బందీగా ప్రణాళికలు అమలు చేయాలనే సూచనలొస్తున్నాయి.

కళారాధన.. ఆసక్తిగా సాధన!

కర్ణాటక సంగీతం.. కూచిపూడి నృత్యం

'మైనర్ డిగ్రీ'గా విద్యార్థులకు శిక్షణ

ఈనాడు, విశాఖపట్నం: సాంకేతిక పరికరాలతో తలమునకలయ్యే విద్యార్థులు.. సంప్రదాయ నృత్యంతో అందరినీ మంత్రముగ్ధులను చేయగలరు. కంప్యూటర్లలో కోడింగ్ నేర్చుకుంటూనే.. వీనులవిందుగా కర్ణాటక సంగీతం ఆలపించగలరు. గీతం విశ్వవిద్యాలయంలోని ఫైన్, పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగంలో కనిపించే దృశ్యాలివి. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానంలో భాగంగా విద్యార్థులు కోర్ సబ్జెక్టులతోపాటు మైనర్ డిగ్రీగా తమకు నచ్చిన అంశం నేర్చుకునే వీలుంది. అర్థిక శాస్త్రం, సైన్స్, హ్యూమానిటీస్ చదువుతూనే మైనర్ డిగ్రీగా కూచిపూడి, భరతనాట్యం తదితర లలితకళల్లో ప్రతిభ చూపుతున్నారు. వివిధ కళారూపాలను ఇష్టంగా నేర్చుకుంటూ ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతున్నారు.

ప్రతి రోజూ తరగతులు..

★ గీతంలోని స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్, స్కూల్ ఆఫ్ బిజినెస్, స్కూల్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ విద్యార్థులకు ఇది వర్తిస్తుంది.

★ ప్రస్తుతం ఆయా విభాగాలకు చెందిన 293 మంది విద్యార్థులు అండర్ గ్రాడ్యుయేషన్ కింద కూచిపూడి, భరతనాట్యం, కర్ణాటక సంగీతం, మృదంగం, థియేటర్ ఆర్ట్స్, చిత్రలేఖనం నేర్చుకుంటున్నారు. ★ పాఠ్య ప్రణాళిక ప్రకారం సోమవారం నుంచి శుక్రవారం వరకు మిగిలిన సబ్జెక్టుల మాదిరిగానే తరగతులు నిర్వహిస్తారు. రోజుకు 2 నుంచి 3 గంటలు వీటిని నేర్పిస్తారు.

ఏటా ప్రదర్శనలు

అక్టోబరులో ప్రపంచ కూచిపూడి దినోత్సవం సందర్భంగా ఆ విభాగం విద్యార్థులు నృత్య ప్రదర్శన ఇచ్చారు. ఏటా 'వాగ్గేయకార వైభవం-అన్నమాచార్య' పేరిట సంగీత ప్రదర్శన నిర్వహిస్తున్నారు. అందులో కర్ణాటక సంగీతం నేర్చుకునే విద్యార్థులు పాల్గొంటున్నారు. ఏడాది చివరిలో 'సంకల్ప' పేరిట కార్యక్రమం నిర్వహిస్తారు.

★ ఆ ఏడాది మొత్తం విద్యార్థులు నేర్చుకున్న అంశాలపై ప్రదర్శనలిస్తారు. విద్యార్థులకు మిగిలిన కళలపైనా అవగాహన కల్పించేందుకు 'కళావృక్ష' పేరిట ఆర్ట్ హబ్ ఏర్పాటుచేశారు.

విద్యార్థినులతో ఆచార్య కె.మాల్యద, తదితరులు

★ ఇంజినీరింగ్ విద్యార్థులు ప్రతి సెమిస్టర్‌లో ఎలక్టివ్స్‌లో భాగంగా వీటిని ఎంపిక చేసుకుంటున్నారు.

★ మిగతా సబ్జెక్టుల మాదిరిగానే మిడ్, సెమిస్టర్, ప్రాక్టికల్, థియరీ పరీక్షలు జరుగుతాయి. కోర్సు పూర్తయిన అనంతరం ధ్రువపత్రాలు కూడా అందిస్తారు. మూడేళ్లకు గాను 24 క్రెడిట్లు కేటాయిస్తారు. దీని ద్వారా భవిష్యత్తులో ఎంఏ చదివేందుకు అవకాశముంది.

ఆసక్తి పెరుగుతోంది: చిన్నప్పుడు చాలా మంది సంగీతం, నృత్యం నేర్చుకుంటున్నారు. తర్వాత పరిస్థితులు అనుకూలించక మానేస్తుంటారు. అలాంటివారు మళ్లీ ఆ ఆసక్తిని కొనసాగిస్తున్నారు. విద్యార్థుల్లో సంప్రదాయ కళలు నేర్చుకోవాలనే ఆసక్తి పెరుగుతోంది. ఈ తరం పిల్లలకు సరైన మార్గనిర్దేశం చేస్తే తప్పనిసరిగా నేర్చుకుంటారు.

– డా.కె.మాల్యద, అసోసియేట్ ప్రొఫెసర్

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..!

నేడు, రేపు వెలమ అవివాహితులకు 'ఈనాడు పెళ్లిపందిరి' ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదికైన 'ఈనాడు పెళ్లిపందిరి' వెలమ అవివాహితుల కోసం ఉచిత ప్రొఫైల్, రిజిస్ట్రేషన్ నిర్వహిస్తోంది. అక్కయ్యపాలెం ప్రధాన రహదారిలోని రత్నమాల రెసిడెన్సీలో ఉన్న 'ఈనాడు' కార్యాలయం వేదికగా కార్యక్రమం జరుగుతుంది.

★ వివాహం కోసం ఎదురు చూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు(శనివారం, ఫిబ్రవరి 07న), రేపు (ఆదివారం, ఫిబ్రవరి 08న) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పాల్గొని ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు 91549 18858, 80086 21414 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చు. ఫోన్ లేదా యాప్ ద్వారా కూడా ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. బయోడేటా, ఫొటోలను పైన తెలియజేసిన వాట్సప్ నంబర్లకు పంపొచ్చు.

–న్యూస్‌టుడే, అక్కయ్యపాలెం

JOB OPPORTUNITY
A well established ORG No:1 Position in 2 states. expansion new branches in VSP division. Required following staff.
❖CHIEF MANAGERS: M/F.
☛Qlf: Working/ Retd. VRS Govt. and Private Companies in any departments.
☛Yearly Package: 18 Lakhs (Salary + Incentives)
❖BUSINESS DEVELOPMENT MANAGERS: M/F.
☛Qlf: Banking, Non - Banking, Chitfund Companies and any Insurance sectors. Minimum 1 year experience.
☛Yearly Package: 12 Lakhs (Salary + Incentives)
Note: Interviews at Office Premises.
INTERVIEWS ON: 7th & 8th - Feb-26
Con: N. SRINIVASA RAO
DOCTORS COLONY, VSP
Ph: 9290441547, 9849211444

8న సింహాచలం నూతన ఈవో బాధ్యతల స్వీకరణ!

దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో నూతన ఈవో వెంకటరావు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం నూతన కార్యనిర్వహణాధికారిగా స్పెషల్ గ్రేడ్ ఉప కలెక్టర్ జె.వెంకటరావు విధుల్లో చేరడానికి సన్నాహాలు పూర్తయ్యాయి. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వ సాధారణ పరిపాలనా విభాగం ఉత్తర్వులు జారీ చేయగా శుక్రవారం రాష్ట్ర దేవాదాయ శాఖ కార్యదర్శి డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఏడాది కాలం ఈవోగా పని చేసేందుకు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన విధుల్లో చేరడంతో పాటు ప్రస్తుతం ఈవోగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న విశాఖ జిల్లా దేవాదాయ శాఖ ఉప కమిషనర్ ఎన్.సుజాతను విధుల నుంచి రిలీవ్ చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆదేశించారు. వెంకటరావు ఆదివారం సింహాచలంలో బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా... వెంకటరావు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

'వికసిత్ భారత్' లక్ష్యాల సాధనపై దృష్టి

వివరాలు 14లో

నేషనల్ సిల్క్ ఎక్స్‌పో
డైరెక్ట్ వీవర్స్ ప్రదర్శన మరియు అమ్మకం
వివాహ సీజన్ ప్రత్యేకం
7 నుండి 11 ఫిబ్రవరి
హోటల్ గ్రీన్ పార్క్
వాల్తేరు మెయిన్ రోడ్డు, విశాఖపట్నం
భారతదేశం నలుమూలలా ప్రామాణికమైన & నమ్మకమైన సిల్క్ & కాటన్ చీరలు వీవర్స్ ధరకు మాత్రమే
అన్ని లేటెస్ట్ వెరైటీలు & కొత్త డిజైన్‌లు
సిల్క్ & కాటన్ శారీ | డిజైనర్ వేర్ | ఎథ్నిక్ వేర్ | కుర్తీ & డ్రెస్సెస్ | ఫ్యాషన్ జ్యూయలరీ | హ్యాండ్ క్రాఫ్టెడ్ టెక్స్‌టైల్స్
UP TO 50% DISCOUNT
M: 9441987009 | Entry Free | All UPI Online / Debit & Credit Cards Accepted

జిల్లాకు 500 ఎఫ్‌సీఎం ఇంజక్షన్లు

ఈనాడు, విశాఖపట్నం: గర్భిణులు, బాలింతల్లో రక్తహీనత సమస్య నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. బాలింతల్లో రక్తహీనత తగ్గించడానికి ఇప్పటికే ఫెర్రిక్ కార్బాక్సీ మాల్టోజ్ (ఎఫ్‌సీఎం) ఇంజక్షన్లు సరఫరా చేసింది. తొలిదశలో 500 జిల్లాకు వచ్చాయి. వాటిని తొమ్మిది ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు సరఫరా చేశారు. ఒక్కో ఇంజక్షన్ ధర రూ.1,478.40. ఇకపై గర్భిణులకు సైతం వీటిని ఇవ్వనున్నారు. వారి కోసం కేటాయించిన నిల్వలు త్వరలో జిల్లాకు రానున్నాయి. గర్భిణులు, బాలింతల్లో తీవ్ర, మితంగా ఉన్న రక్తహీనత తగ్గించడానికి ఎఫ్‌సీఎం ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం సిఫార్సు చేసింది. దీని వల్ల ఐరన్ లోపం త్వరగా తగ్గుతుంది. వారంలోనే ఫలితం కనిపిస్తుంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

వేడుక ఏదైనా..
ఈనాడు ను చేసుకోండి వేదిక
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
80087 09638

యువతకు నచ్చేలా.. వసతులు మెచ్చేలా!

'జెన్-జి' పోస్టాఫీసు

సరికొత్తగా తపాలా కార్యాలయం

ఈనాడు, విశాఖపట్నం: ఇక్కడికి వస్తున్న యువత సోఫాలో కూర్చొని, కాఫీ తాగుతూ చిట్‌చాట్ చేసుకుంటారు. టీవీ చూస్తూ ఆలోచనలు పంచుకుంటారు. ఇదేదో కేఫ్ అనుకుంటే పొరపాటే. ఇదొక పోస్టాఫీసు. యువతరానికి తపాలాశాఖ సేవలను మరింత చేరువ చేసేందుకు 'జెన్-జి పోస్టాఫీసు' విధానం తీసుకువచ్చారు. ఆంధ్రవిశ్వవిద్యాలయంలోని తపాలా కార్యాలయంలో దీనిని ఏర్పాటు చేశారు.

పలు వసతులతో..

★ ఈ ఆధునిక తపాలా కార్యాలయంలో ఏసీ గది, కూర్చొని మాట్లాడుకునేందుకు సోఫా సెట్, వైఫై సౌకర్యం ఉన్నాయి. కొంతసేపు కాలక్షేపం చేసేందుకు చిన్న గ్రంథాలయం ఉంది. మైక్రోవేవ్, కెటిల్ వంటివి ఏర్పాటు చేశారు.

★ ఎంబీఏ, లా, ఇతర పీజీ కోర్సులు చదువుతున్న యువత తరచూ వచ్చి బృంద చర్చలు నిర్వహించుకుంటారు. వారి సబ్జెక్టులకు సంబంధించి సందేహాల నివృత్తి, పరీక్షల షెడ్యూల్, సిలబస్ గురించి చర్చలు సాగిస్తారు.

★ స్పీడ్ పోస్టు సేవలు, ఇతర వాటిని ఆన్‌లైన్‌లో ఎలా ఉపయోగించుకోవాలో తెలుసుకునేందుకు క్యూఆర్ కోడ్‌లు ఏర్పాటు చేశారు. సందేహాల నివృత్తికి సహాయక సిబ్బంది ఒకరు ఉంటారు.

★ సృజనాత్మక అంశాలను అక్కడ ప్రదర్శించొచ్చు. బజ్ బోర్డులో మన ఆలోచనలను కాగితంపై రాసి ఇతరులతో పంచుకోవచ్చు.

అటువైపు నడిపించేలా: యువతరాన్ని ఆకట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ విధానానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినట్లు కాకుండా...కార్పొరేట్ ఆఫీసుకు వచ్చామా అన్న అనుభూతి కలిగేలా పలు వసతులతో ఆకట్టుకునేలా దీన్ని ఏర్పాటు చేశారు. లోపలికి ప్రవేశించగానే వినోదాత్మక వాతావరణం కట్టిపడేస్తుంది. విద్యార్థులు విసుగు చెందకుండా అక్కడ కొంత సమయం గడిపేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా విదేశీ విద్యార్థులు ఇక్కడి సౌకర్యాలను ఉపయోగించుకుంటున్నారు. ఆఫ్రికన్ దేశాలకు చెందిన వారైతే ఫిదా అవుతున్నారు.

స్నేహపూర్వకంగా ఉండడంతో: స్నేహపూర్వక వాతావరణం కల్పించడంతో చాలా మంది వచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఇష్టాగోష్ఠి వేదికగా ఉపయోగిస్తున్నారు. ఇది పోస్టాఫీసు సేవలను మరింత విస్తరించడానికి ఉపకరిస్తుంది. దీనివల్ల రెవెన్యూ పెరుగుతోంది. కొందరు ఇక్కడికొచ్చి శిక్షణ పొంది సేవల గురించి మిగిలిన వారికి వివరిస్తున్నారు. విదేశీ విద్యార్థులు మరింతగా ఆసక్తి చూపుతున్నారు. దీన్ని అన్ని వర్గాల వారు ఉపయోగించుకోవచ్చు.

– సతీష్‌కుమార్, పోస్టుమాస్టర్

The Largest Jewellery Exhibition Ever in Vizag
7 8 9
FEB 2026 | 10AM - 9PM
Novotel Visakhapatnam Varun Beach
Summit Hall, Level (C)
Reach us at:
72077 73263 / 73861 38880
1g GOLD COIN on jewellery purchase over ₹5 lakhs
0.5g GOLD COIN on jewellery purchase over ₹2.5 lakhs
Certified VVS-EF Diamond Jewellery Starting from ₹51,999/ct (0.200gms)
100% Old Gold Exchange
*T&C Apply
Sri Krishna Jewellers
SINCE 1967
Vizag: VIP Road, AP | Hyderabad: Rd. 10, Banjara Hills | USA: Dallas, Texas
+91 96399 96399 | srikrishnajewellers | srikrishna.com

(c) eenadu

అటు బౌలర్లు.. ఇటు బ్యాటర్లు..!

ప్రతిభ చూపిన క్రీడాకారులు

కశ్యప్ (129 పరుగులు)

దివాకర్ (98 పరుగులు)

విశాఖ క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న శేఖరరావు స్మారక క్రికెట్ పోటీల్లో భాగంగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌ల్లో బౌలర్లు, బ్యాటర్లు తమ సత్తా చాటారు. ★ పీఎంపాలెంలోని ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో సూపర్‌స్టార్స్ సీసీ జట్టు 35 పరుగులతో కెంట్ సీసీ జట్టుపై గెలుపొందింది. ఇరు జట్ల బౌలర్లు తిరుపతి 4, శ్యామ్ 3, శివుడు 3 చొప్పున వికెట్లు తీశారు. రెండో మ్యాచ్‌లో యునైటెడ్ సీసీ జట్టు 86 పరుగుల తేడాతో డైనమిక్ సీసీ జట్టుపై విజయం సాధించింది. యునైటెడ్ జట్టు బ్యాటర్ కశ్యప్ 129 పరుగులు చేశాడు. ఇరు జట్ల బౌలర్లు శ్రీను, కశ్యప్, భార్గవ్ మూడేసి చొప్పున వికెట్లు తీశారు. ★ ఏసీఈ (అకాడమీ ఆఫ్ సెంట్రల్ ఫర్ ఎక్స్‌లెన్స్-శొంఠ్యాం) క్రికెట్ మైదానంలో జరిగిన తొలి మ్యాచ్‌లో శివాజీ సీసీ జట్టు 7 వికెట్ల తేడాతో క్లాసిక్ సీసీ జట్టుపై విజయం సాధించింది. రెండో మ్యాచ్‌లో స్టాలియన్స్ సీసీ జట్టు 123 పరుగుల భారీ తేడాతో సీసీ వాల్తేర్ జట్టుపై గెలుపొందింది. స్టాలియన్స్ బ్యాటర్లు కె.దివాకర్ 98 , ప్రభాస్ 50 పరుగులు చేశారు.

త్వరితగతిన అభివృద్ధి పనులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లాలో రహదారులు భవనాల శాఖ (ఆర్అండ్‌బీ) ఆధ్వర్యంలో చేపట్టిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. శుక్రవారం ఆయన కలెక్టరేట్‌లో ఆర్అండ్‌బీ శాఖ అధికారులతో సమావేశమై, వివిధ అంశాలపై ఆరా తీశారు. అభివృద్ధి ప్రాజెక్టుల పురోగతిపై సమీక్షించారు. పద్మనాభం రోడ్డు పనులను మార్చిలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్అండ్‌బీ పర్యవేక్షక ఇంజినీర్ జాన్ సుధాకర్, ఈఈలు, డీఈఈలు పాల్గొన్నారు.

మార్గదర్శి చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్

ఈ క్రింది చిట్ గ్రూపులు మా అనకాపల్లి బ్రాంచి వద్ద లభించును

చిట్ గ్రూపు	వ్యవధి నెలల్లో	నెలవారీ వాయిదా	చిట్ విలువ
LT V	50	1,00,000	50,00,000
LT D	50	50,000	25,00,000
LT X	50	20,000	10,00,000
LT T	50	10,000	5,00,000
LT S	50	6,000	3,00,000
LT A	50	3,000	1,50,000
FT N	40	12,500	5,00,000

తదుపరి వివరాల కొరకు బ్రాంచి మేనేజర్ శ్రీ ఎం. సుధీర్ గారిని సంప్రదించగలరు.
మొబైల్ నెం.లు 80082-46969, ల్యాండ్‌లైన్: 08924-224988

సమయం సద్వినియోగమే విజయానికి మార్గం

విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్. ప్రేమకుమార్ ◆ 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీలు

గోపాలపట్నం, న్యూస్‌టుడే: విద్యార్థి దశలో చదువుపైనే దృష్టి కేంద్రీకరించాలని, ఇతర వ్యాపకాలతో సమయాన్ని వృథా చేయకుండా.. సద్వినియోగం చేసుకోవాలని విశాఖ జిల్లా విద్యాశాఖాధికారి ఎన్.ప్రేమకుమార్ సూచించారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో ప్రతిభా పాటవ పోటీల్లో భాగంగా శుక్రవారం గోపాలపట్నం శ్రీమురళీకృష్ణ డిగ్రీ కళాశాలలో 'ఉమ్మడి విశాఖ జిల్లా స్థాయి' పోటీలు నిర్వహించారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ విభాగాల్లో జరిగిన పోటీల్లో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో డీఈవో మాట్లాడుతూ ఒకప్పుడు ప్రతిభ చాటాలన్నా కనీస అవకాశాలు లేవని, 'ఈనాడు' ఆధ్వర్యంలో కొన్నేళ్లుగా ఇటువంటి పోటీలు నిర్వహిస్తుండటంతో విద్యార్థులకు మంచి అవకాశం కలుగుతోందన్నారు. శ్రీ మురళీకృష్ణ డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ వి.నిరంజన్ సాయిప్రసన్నకుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అంశంలో శ్రద్ధ చూపితే విజయాలు వెన్నంటే వస్తాయని, తల్లిదండ్రులు కోరుకున్న విధంగా ప్రతి ఒక్కరు ఆశించిన స్థాయిలో ఎదగాలన్నారు.

విజేతలు వీరే...

వ్యాసరచన: ప్రథమ: బి.మౌనిసారెడ్డి(9వ తరగతి, నారాయణ స్కూల్, నర్సీపట్నం); ద్వితీయ: ఎస్.లోహిత(10వ తరగతి, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పాయకరావుపేట); తృతీయ: ఎస్.మెహర్ లక్ష్మీ(10వ తరగతి, కేవీఎన్‌ఆర్ఎం సిటీ హైస్కూల్, అనకాపల్లి).

చిత్రలేఖనం: ప్రథమ: పి.సాయిశివతేజ (10వ తరగతి, నారాయణ స్కూల్, నర్సీపట్నం); ద్వితీయ: ఎస్.రేష్మ(9వ తరగతి, శ్రీవిజేత స్కూల్, మధురవాడ); తృతీయ: కె.మంజుశ్రీ(8వ తరగతి, సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం స్కూల్, పాయకరావుపేట).

ఉపన్యాసం: ప్రథమ: ఎం.అమృత (9వ తరగతి, విద్యార్థి ఇంగ్లిష్ మీడియం స్కూల్, అనకాపల్లి); ద్వితీయ: ఎస్.భువనేశ్వరి(9వ తరగతి, ప్రియాంక విద్యోదయ స్కూల్, అక్కయ్యపాలెం, విశాఖ); తృతీయ: కె.హారిక(10వ తరగతి, పెన్ స్కూల్, డాబాగార్డెన్స్, విశాఖ)

క్విజ్: ప్రథమ: ఎన్.భరద్వాజ్(9వ తరగతి, శ్రీప్రకాశ్ స్కూల్, పాయకరావుపేట); ద్వితీయ: ఎం.పార్థ నాగచైతన్య (10వ తరగతి, జీవీఎంసీ స్కూల్, అనకాపల్లి); తృతీయ: కె.కార్తికేయ(10వ తరగతి, పెన్‌స్కూల్, డాబాగార్డెన్స్, విశాఖ).

ఆత్మస్థైర్యం పెరిగింది: పాఠశాల స్థాయిలో విద్యార్థులకు 'ఈనాడు' నిర్వహిస్తున్న పోటీలతో నాలో ఆత్మస్థైర్యం మరింత పెరిగింది. విద్యావంతులుగా ఎదిగేందుకు ఈ తరహా పోటీలు దోహద పడతాయి. -ఎం.అమృత

ఎదిగేందుకు దోహదం: అందరితో కలిసి పోటీల్లో పాల్గొనడం వల్ల నాలో భయం పోయింది. ఆలోచనాశక్తితో పాటు అనేక అంశాలపై అవగాహన పెరిగి జీవితంలో ఎదిగేందుకు ఇటువంటి పోటీలు దోహదం చేస్తాయి. -ఎస్.భువనేశ్వరి

ఆనందంగా ఉంది: చిన్నతనం నుంచే పోటీలంటే ఇష్టం. చదువుతో పాటు పలు రకాల పోటీల్లో పాల్గొన్నా. నాకు ఇష్టమైన దినపత్రిక 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీల్లో పాల్గొని బహుమతి అందుకోవడం ఆనందంగా ఉంది. -ఎన్.భరద్వాజ్

ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపనకు సన్నాహాలు

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్ర పాలకుడు త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపనకు శైవాగమ పండితులు ముహూర్తం ఖరారు చేశారు. సింహాచలం దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 23 నుంచి 27వ తేదీ వరకు అయిదు రోజుల పాటు పంచదిన దీక్షతో వేడుకలు జరుగుతాయని ఈవో ఎన్.సుజాత తెలిపారు. ఫాల్గుణ మాస శుక్ల పక్ష ఏకాదశిని పురస్కరించుకుని 27న ఉదయం 11.25 గంటలకు నూతన ధ్వజస్తంభం పునః ప్రతిష్ఠాపన జరుగుతుందన్నారు.

'వికసిత్ భారత్' లక్ష్యాల సాధనపై దృష్టి

20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ దినకర్

మాట్లాడుతున్న దినకర్, చిత్రంలో ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, కలెక్టర్ హరేంధిరప్రసాద్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : దేశాభివృద్ధిలో భాగంగా ప్రధానమంత్రి మోదీ ఆధ్వర్యంలో ప్రవేశపెట్టిన వికసిత్ భారత్, సీఎం చంద్రబాబు నిర్దేశించిన స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునేందుకు ప్రభుత్వ అధికారులు సమన్వయంతో పని చేయాలని 20 సూత్రాల అమలు కమిటీ ఛైర్మన్ లంకా దినకర్ సూచించారు. విశాఖ పర్యటనకు వచ్చిన ఆయన శుక్రవారం మధ్యాహ్నం జడ్పీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజుతో కలిసి విద్య, వైద్యం, జలజీవన్ మిషన్, పీఎం సూర్య ఘర్ తదితర పథకాల అమలుపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. "విశాఖ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపాలి. సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడాలి. జలజీవన్, అమృత్ పథకాల పురోగతి పర్యవేక్షిస్తూ, లక్ష్యాలను చేరుకోవాలి. ఉపాధి హామీ పథకం అమలులో పారదర్శకత పెంచేలా కేంద్రం తీసుకొచ్చిన వీబీ జీ రామ్ జీ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఉపాధి హామీ పనులు 100 రోజుల నుంచి 125కు పెరిగాయి. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మాతాశిశు మరణాల నివారణకు చర్యలు చేపట్టాలి. పీఎం సూర్యఘర్ పథకంలో ఎస్సీ, ఎస్టీలు అధికంగా లబ్ధి పొందేలా పర్యవేక్షించాలి" అని దినకర్ పేర్కొన్నారు. సమావేశంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

నేడు ఎన్నికల కమిషనర్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల కమిషనర్ నీలం సాహ్నీ శనివారం విశాఖ రానున్నారు. విజయవాడలో బయలుదేరి, ఉదయం 8.30 గంటలకు నగరానికి చేరుకుంటారు. అనంతరం కలెక్టర్, ఇతర అధికారులతో సమావేశమవుతారు. 8వ తేదీ మధ్యాహ్నం తిరుగుపయనమవుతారు.

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ A Government of India Undertaking

ఎ ఆర్ ఎమ్ బ్రాంచ్ (13591), విశాఖపట్నం
మెలోడీ సినిమా థియేటర్ ఎదురుగా, సూర్యాబాగ్, విశాఖపట్నం-530020,
ఫోన్: 8332956773, 7095199455, ఇ-మెయిల్: cb13591@canarabank.com

స్థిరాస్తుల అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని 8(6) & 9(1) నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం అమ్మకం ప్రకటన. కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నం వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీత(లు)/హామీదారు(లు) చెల్లించవలసిన బకాయి మొత్తంను రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్ అధీకృత అధికారిచే భౌతికంగా స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేసిన దిగువ వివరించిన స్థిరాస్తులను తేది 25.02.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని యావన్మంది ప్రజానీకానికి మరియు ముఖ్యంగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయడమైనది. బ్యాంకు వారి పరిజ్ఞానం మేరకు తాకట్టు రుణభారాలు లేని స్థిరాస్తుల వివరములు.

ఇ-వేలం తేది & సమయం: 25.02.2026, మ॥ 01.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు (అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)

ధరావత్తు సమర్పించుటకు ఆఖరి తేది: 24.02.2026, సాయంత్రం 6.00 గం॥ల లోపు

వ. నెం	ఋణగ్రహీత / హామీదారులు (అన్ని ఖాతాలు ఎ.ఆర్.ఎం బ్రాంచ్ విశాఖపట్నంకు బదిలీ చేయడమైనవి)	బకాయి మొత్తం	ఆస్తుల వివరములు	రిజర్వు ధర	ఇ.ఎం.డి (రిజర్వు ధరలో 10%)
1	(1) M/s. యమ్.యస్.రామయ్య కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాతినిధ్యం వహిస్తున్న శ్రీ మొగ్గ సీతారామయ్య (మేనేజింగ్ డైరెక్టర్), (2) శ్రీ. మొగ్గ సీతారామయ్య (మేనేజింగ్ డైరెక్టర్), (3) శ్రీ. గుమ్ముడు రమేష్ (డైరెక్టర్), (4) శ్రీమతి. మొగ్గ దాక్షాయని (డైరెక్టర్), (5) శ్రీమతి మొగ్గ గీతా శంకర్ (డైరెక్టర్), (6) లేటు శ్రీ. మొగ్గ మణికంఠ (డైరెక్టర్), ప్రాతినిధ్యం వహిస్తున్న ఆయన యొక్క చట్టపరమైన వారసులు: (ఎ) శ్రీమతి మొగ్గ నాగ వరలక్ష్మీ, (బి) శ్రీమతి మొగ్గ కనకరత్నం, భర్త: లేటు శ్రీ మొగ్గ మణికంఠ, (సి) మాస్టర్ మొగ్గ రాధామనోహర్, తండ్రి: లేటు శ్రీ మొగ్గ మణికంఠ, ప్రాతినిధ్యం వహిస్తున్న సహజ సంరక్షకురాలు - తల్లి: శ్రీమతి మొగ్గ కనకరత్నం, (7) శ్రీమతి మొగ్గ నాగవరలక్ష్మి (డైరెక్టర్), (8) శ్రీ పీలా రాజబాబు (డైరెక్టర్), (9) శ్రీ రంపె సాయి హరీష్ (డైరెక్టర్), (10) శ్రీ మొగ్గ సుందర శ్యామ్ మనోహర్ (డైరెక్టర్), (11) M/s యమ్.యస్. రామయ్య డవలపర్స్ & కన్‌స్ట్రక్షన్స్	రూ. 2634.02 లక్షలు తేది 31.01.2026 నాటికి + తదుపరి వడ్డీ + ఇతర ఛార్జీలు (ఏవైనా ఉంటే)	ఐటమ్ నెం.1: ఎ: (దస్తావేజు నెం.2391/2013): విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం యస్.ఆర్.ఓ. లిమిట్స్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలో, గోపాలపట్నం గ్రామము, సర్వే నెం.4/1 లోని "నరసింహా నగర్", ప్లాట్ నెం.10 పార్ట్(ఎ) నందు 969.72 చ॥గ॥ లేదా 810.811 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీ స్థలము యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం. బి: (దస్తావేజు నెం.2392/2013): విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం యస్.ఆర్.ఓ. లిమిట్స్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలో, గోపాలపట్నం గ్రామము, సర్వే నెం.4/1 లోని "నరసింహా నగర్", ప్లాట్ నెం.10 పార్ట్(ఎ) నందు 436.31 చ॥గ॥ లేదా 364.811 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీ స్థలము యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం. సి: (దస్తావేజు నెం.2393/2013): విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం యస్.ఆర్.ఓ. లిమిట్స్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలో, గోపాలపట్నం గ్రామము, సర్వే నెం.4/1 లోని "నరసింహా నగర్", ప్లాట్ నెం.10 పార్ట్(బి) నందు 375.40 చ॥గ॥ లేదా 313.883 చ॥మీ॥ విస్తీర్ణము గల ఖాళీ స్థలము యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం. డి: (దస్తావేజు నెం.38/2014): విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం యస్.ఆర్.ఓ. లిమిట్స్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్, గోపాలపట్నం గ్రామము, సర్వే నెం.4/1 లోని "నరసింహా నగర్" ప్లాట్ నెం.10 పార్ట్(ఎ) నందు 72.58 చ॥గ॥ విస్తీర్ణము గల ఖాళీస్థలము మరియు అందలి డోర్ నెం.14-8/9 గల షెడ్డు యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 1051.22 లక్షలు	రూ. 105.13 లక్షలు
			ఐటెం నెం.2: ఎ: (దస్తావేజు నెం.2438/2013): విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం యస్.ఆర్.ఓ. లిమిట్స్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ యొక్క పరిధిలో, వేపగుంట గ్రామము, సర్వే నెం.123పి & 124పి లోని బాలాజీ గార్డెన్స్, ప్లాట్ నెం.9ఎ పార్ట్(బి) నందు 861.66 చ॥గ॥ లేదా 720.459 చ॥మీ॥లోని ఖాళీ స్థలము యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం. బి: (దస్తావేజు నెం.2437/2013): విశాఖపట్నం జిల్లా, గోపాలపట్నం యస్.ఆర్.ఓ. లిమిట్స్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, వేపగుంట గ్రామము, సర్వే నెం.123పి & 124పి లోని బాలాజీగార్డెన్స్, ప్లాట్ నెం.9ఎ పార్ట్(బి) నందు 884.34 చ॥గ॥ లేదా 739.42 చ॥మీ॥లోని ఖాళీ స్థలము యావత్తు. హద్దులు డీడ్ ప్రకారం.	రూ. 990.00 లక్షలు	రూ. 99.00 లక్షలు

ఆస్తి తనిఖీ తేదీ & సమయం: 18.02.2026, ఉ॥ 10.00 గం॥ల నుండి సా॥4.00 గం॥ల వరకు.
అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనలకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.com లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్ ఎ.ఆర్.ఎం బ్రాంచ్, విశాఖపట్నం అధీకృత అధికారి గారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 8332956773, 7095199455.

రిజర్వు ధరలో 10% సొమ్మును ధరావత్తుగా ఆర్.టి.జి.ఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా https://baanknet.com లోని E-వాలెట్‌కు బిడ్డర్ లాగిన్ అయి తేది: 24.02.2026, సా॥ 6:00 గం.ల లోపుగా చెల్లించవలెను.

※ బ్యాంకుకు తెలిసిన/తెలియని బకాయిలు/టాక్స్‌లు ఏవైనా ఉన్నచో అవి వేలం కొనుగోలుదారే భరించాలి మరియు తుది బిడ్ మొత్తంతోపాటు అవి కూడా చెల్లించవలసి ఉంటుంది. బిడ్డర్లు తమ ఆఫర్‌లను, ఆస్తి రిజర్వు ధర 25 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 10,000/- గుణింపులో హెచ్చించవలెను. రిజర్వు ధర 25 లక్షల నుండి 100 లక్షల వరకు ఉన్నవాటికి రూ. 25,000/- గుణింపులో హెచ్చించవలెను మరియు రిజర్వు ధర 100 లక్షల కన్నా ఎక్కువ ఉన్నట్లయితే రూ. 50,000/- గుణింపులో హెచ్చించవలెను. 'ఆన్‌లైన్' వేలం ముగిసేలోపు అత్యధిక బిడ్ (రిజర్వు ధర కన్నా ఎక్కువ) సమర్పించిన బిడ్డర్ విజయవంతమైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు.
ఇ-వేలం విధానం, నియమ నిబంధనల కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పీఎస్‌బి అలయన్స్(baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com, హెల్ప్‌డెస్క్: 7046612345/6354910172/8291220220/9892219848 / 8160205051, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com

తేది:03.02.2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

సింహగిరిపై 15న మహా శివరాత్రి వేడుక

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరిపై కొలువైన త్రిపురాంతక స్వామి, కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయాల్లో ఈ నెల 15న మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని విశేష అభిషేకాలు, పూజలు జరుగుతాయని ఈవో ఎన్.సుజాత తెలిపారు. ఈ రెండు ఆలయాల్లో ఆ రోజు తెల్లవారుజామున 5 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు అభిషేకాలు, దర్శనాలు జరుగుతాయన్నారు. రాత్రి 10 గంటల నుంచి లింగోద్భవ కాలం వరకు మహా రుద్రాభిషేకం జరుగుతుందన్నారు.

నిందితుడికి జైలు, జరిమానా

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : రోడ్డు ప్రమాదంలో ఇద్దరి మృతికి కారణమైన నిందితుడికి ఐదున్నరేళ్ల జైలుశిక్ష, రూ.16 వేలు జరిమానా విధిస్తూ.. గాజువాక 8వ అదనపు జిల్లా సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎస్.కవిత శుక్రవారం తీర్పు ఇచ్చారని పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంబాబు తెలిపారు. ఆ వివరాలు... 2019 జనవరి 16న భీమునిపట్నానికి చెందిన షేక్ సిరాజ్, అతడి భార్య, ఇద్దరు పిల్లలతో ద్విచక్ర వాహనంపై పెదగంట్యాడ గ్రామీణ మండలం చినపాలెం నుంచి స్వగ్రామానికి బయలుదేరాడు. చినపాలెం మసీదు వద్దకు వచ్చేసరికి వెనుక నుంచి వేగంగా వచ్చిన జీపు ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో సిరాజ్‌తో పాటు కుమారుడు షబ్బీర్ మృతి చెందారు. భార్య, కుమార్తె స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ప్రమాదానికి కారణమైన జీపు డ్రైవర్ డి.బండారురెడ్డిపై అప్పట్లోనే పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పై విధంగా తీర్పు ఇచ్చారు.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	125	117
లైవ్	152	137
డ్రెస్డ్	220	244
స్కిన్‌లెస్	251	254

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం-03

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, వాహనముల తనిఖీ కొరకు : 79951 98451

ఇ.-వేలం ద్వారా వాహనముల అమ్మకం (హైపోథికేషన్)

1) ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ విజయ లాజిస్టిక్స్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీమతి జనుమల విజయ సుందరి, ఎస్ఎఫ్-ఎ 181, ఆటో నగర్, ఎస్ఆర్ఎమ్‌టి దగ్గర, విశాఖపట్నం-530012. ప్రొప్రయిటర్ & హామీదారు: శ్రీమతి జనుమల విజయ సుందరి, భర్త : పల్లెకొండ క్రాంతి ప్రకాష్, ఇ.నెం.5-25-36, ఆటో నగర్, గాజువాక, విశాఖపట్నం-530012. హామీదారు: శ్రీ పల్లెకొండ క్రాంతి ప్రకాష్, తండ్రి : ఇస్సాక్ ప్రకాష్ కుమార్, ఇ.నెం.5-25-36, ఆటో నగర్, గాజువాక, విశాఖపట్నం-530012.

క్ర. నెం.	వాహనము నెం.	కంపెనీ / ఫ్యూయల్ / మోడల్	కలర్ / కి.మీ.	కనీసపు ధర	ధరావత్తు
1	AP 39 VC 1248	MAHINDRA FURIO 17 D BS6 49 D HW2 / DIESEL / 2023	C1GLDNBRWN / 23,580.8 KM	Rs.19,00,000/-	Rs.1,90,000/-
2	AP 39 WA 9425	MAHINDRA JAYO OBD2 HSD / DIESEL / 2023	WHITE / 5,241 KM	Rs.7,80,000/-	Rs.78,000/-

2) ఋణగ్రహీత పేరు : మెస్సర్స్ ఎల్.ఆర్. ఆగ్రో, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : అరసవెల్లి మౌనిక, భర్త : గోరుపూటి కృష్ణ మోహన్, డి.నెం.10-41-7, రామ్ నగర్, కేర్ హాస్పిటల్ డౌన్, మహారాణిపేట, విశాఖపట్నం-530002. శ్రీమతి అరసవెల్లి మౌనిక, భర్త : గోరుపూటి కృష్ణ మోహన్, డి.నెం.31-27-31/24, ఫ్లాట్ నెం.406, సంపత్ వినాయగర్ ప్యారడైజ్, కాశీపట్నం, ముస్తఫా సెంటర్ దగ్గర, కూర్మన్నపాలెం, విశాఖపట్నం-530046.

క్ర. నెం.	వాహనము నెం.	కంపెనీ / ఫ్యూయల్ / మోడల్	కలర్ / కి.మీ.	కనీసపు ధర	ధరావత్తు
1	AP 39 UQ 6737	TATA INTRA V30 PICKUP LX CLB BSVI / DIESEL / 2023	JOSH-BLUE / 16,142 KM	Rs.4,50,000/-	Rs.45,000/-

ఇ-వేలం తేది మరియు సమయం : 23-02-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥04-00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో వేలం రద్దు చేయబడును మరియు ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) ఐడెంటిఫికేషన్ రుజువు (కెవైసి) అనగా స్వయం ధృవీకతతో ఆధార్ కార్డు / ఓటరు ఐడి కార్డు/డ్రైవింగ్ లైసెన్స్/పాస్‌పోర్ట్ వగైరా కాపీ జతపరచవలెను. ఇవి లేనిచో బిడ్డు తిరస్కరణకు గురికాగలదు. 5) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 6) తేది.07-02-2026 నుండి 22-02-2026 వరకు బ్యాంక్ పనివేళలలో వాహనములను తనిఖీ చేసుకోగలరు. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

తేది : 05-02-2026, ప్రదేశం : విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, SBI, SARB, విశాఖపట్నం

EENADU Classifieds

BUSINESS SERVICES

లోకేష్ గోల్డ్ లోన్స్ బ్యాంక్/ ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి అదేరోజు మార్కెట్ రేటుకు కొనబడును. ✆ 9848488068, 7799223300.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్. ✆ 93969 99669.

REAL ESTATE

FLAT FOR SALE

AUTONAGAR

1000 Sft East & West facing Flat for sale at Mindi Village, Nr. BHPV Vijayadurga Colony. Flat cost 33 Laks. Ph: 9951316250.

GAJUWAKA

కూర్మన్నపాలెం MVVపార్క్, గేటెడ్ కమ్యూనిటీ E/F 2 BHK 895 Sft., 8th ఫ్లోర్ D-బ్లాక్, ఫ్లాట్ నెం.814, టూవీలర్ పార్కింగ్-2, 32L అమ్మకం. 7075553377

KURMANNAPALEM

3BHK 1223 Sft. 3 Yrs. Old S/W Facing with Cupboards, Lift, Car Parking, Vadlapudi, Near Sivalayam, VEPZ Road. 9949701827.

MURALINAGAR

New 2 B.H.K flat for sale at Madhavadhara near East park E\F, car parkg & lift availble. Ph: 9855321992

3BHK, 2210 sft East Facing F/10 2400 sft West Facing F/3 & 4 Flats for Sale @ Hema Abodes Pvt Ltd, Birla Junction, Muralinagar, VSP. Ph: 9885553333, 7036553333

N A D

2BHK 940 Sft S/F (UDS 35 Sq.yd) Car parking, Sampat Enclave NAD Jn., Subramanyam Swamy Temple Ct : 9441101303.

SIRIPURAM

1.16 CR Siri Avenue Apartment 3BHK N/F 1375 Sft UDS 46 Sqy Jos Alukas Jewellery Road Opp Sampath Vinayaka Swamy Temple. 9849352323.

SUJATHANAGAR

3BHK with modern wood work, E/F, 1350 sft 6yrs old, 100ft Road 50L & 2BHK 1060 sft, W/F 2yrs old 38L ✆7997274447, 8639168165.

YENDADA

MK One Seaview Luxury Flat 2350 Sft. 14th Floor West Facing Flat for Sale at Yendada, VSP. ✆ 8074879185, 7093508848.

HOUSE FOR SALE

ATCHYUTAPURAM

121Sq. yards నార్త్, ఈస్ట్ కార్నర్ రెండు అంతస్తులు, మంచి లోకేషన్, మంచి రెంట్స్ వస్తాయి. తక్షణమే అమ్మకానికి ✆9885824528.

LAND FOR SALE

GENERAL

పూసపాటిరేగ 'మం' గోవిందాపురం రోడ్డు హైవేకి 1/2KM తారురోడ్డు ఫేసింగ్ 9&4 ఎకరాలు కొబ్బరితోట అమ్మకం & హోటల్ లీజుకు కలదు. ✆ 9440255187.

PLOT FOR SALE

ANAKAPALLI

అనకాపల్లి బుచ్చయ్యపేట రోడ్‌కి దగ్గరలో అతి తక్కువ ధరలో ప్లాట్స్ కలవు. ✆ 9866022961.

అనకాపల్లి RTC కాంప్లెక్స్ దగ్గర AMAL కాలేజ్ వెనుక 162 గ॥ N/F పంచాయతీ లేఅవుట్‌లో ప్లాటు అమ్మకం. స్పాట్ రిజిస్ట్రేషన్ సంప్ర॥ 6302888458

ATCHYUTAPURAM

అచ్యుతాపురం టు గాజువాక మెయిన్ రోడ్డు ఫేసింగ్ కమర్షియల్ బిట్ 20 సెంట్లు భూమి సుమారు 960 గజాలు అమ్మకమునకు కలదు. Cell: 9393271777.

BHOGAPURAM

CMR Gold Fields @ Savaravelli Jn. towards Sun-Ray Resort Road Premium Plots E/N Facing 251, 267, 402, 533 Sq.Yds. 8309646918.

Plots for sale in Prime area exactly opposite to Bhogapuram Airport in Redcarpet North facing 471 sq.yds and 266 sq.yds. contact: 9848605355

VMRDA Apprvd. Plots in Ayinada, Korada, Kothavalasa & Bhogapuram Nr to Beach & Airport with Bank Loan. Cont: 9030762360.

భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు అతి దగ్గరలో హైవేకు 2KM లో కేవలం 6.5 లక్షలకు ఇళ్ల స్థలాలు అమ్మకంనకు కలవు. ఫోన్: 7660080270.

CHODAVARAM

SS Vally A. కొత్తపల్లి K. కోటపాడు దగ్గర 23 ఎకరాల లేఅవుట్‌లో 145 చ॥గ॥ 521 Plots అమ్మకానికి కలదు. Ph.: 8977612333.

KOTHAVALASA

13,500/- కే గజం కొత్తవలస జంక్ కేవలం 1KM లో ఉడా అప్రూవ్డ్. వెంటనే ఇల్లు కట్టుకునేలా ఇళ్ళ స్థలం అమ్మకం. ✆ 9652635807.

SABBAVARAM

PLOTS FOR SALE
సబ్బవరం: V.V. రామారావు VUDA లే-అవుట్ కాలనీలో 433.33 గజాలు, 40 ఫీట్ రోడ్స్, 2 స్థలాలు, ఈస్ట్ ఫేసింగ్‌లో వెంటనే అమ్మబడును.
CONTACT 9542166678

SIMHACHALAM

VUDA LP 200Sqyds N/F 40ftRoads at SRPuram Near Adavivaram to Sontyam Road, Rdy to Build House Rate PerSqy. 23000/- Rate Per Sqy.23,000/- Bank Loan Available. ✆9346109000

TAGARAPUVALASA

"Vizag-Vizianagaram" Tagarapu Valasa, near Avanti College 603 N/E Corner Plot for Sale Sq.Yd, Rs.25000/- Also Available for Lands Layout Purpose we buy Plots and Lands Around Vizag-Vizianagaram. Cont: 9849356645.

GENERAL

వారాహి ఫామ్‌హౌస్ వైజాగ్‌లో 290Sq.Yd. (6 సెంట్లు) స్థలం ఆఫర్ 5,55,555/- (1 BHK, రెయిన్‌డాన్స్ & పూల్) MNR స్పేస్, 9393120181, 7675873076

COMMERCIAL SPACE FOR SALE

GENERAL

2600 Sq.Ft. Commercial Space for Sale. Near Madhavadhara VUDA Colony Corner Building. Near 48 Last Bus Stop, Vizag. Now receiving Rs.70,000/- Month Rent. ✆ 8143099665.

డాబా గార్డెన్స్ నందు 1000 చ.గ.ల గోడౌన్స్ అమ్మకమునకు కలదు. Ph: 7337231537

LEASE/ RENT

GENERAL

Long Lease/Rent 5000 Sft. with Shed, 2 Floors Building with Shop, Near to Highway B Block, Autonagar, Vizag. Ph: 9949082222, 9949775504, 9437783111

WANTED

GENERAL

WANTED
One Independent Building for School purpose or old School setup in front of big road within main city of Vizag.
Contact Ph: 94408 78272

JOBS

We are Hiring 1. Telecaller- Full Time BIM ERA is looking for Experienced with at Least 1Year Exp. ✆ 9133665544.

Wanted Cashier-1 Waiters -5, Stall Boys-5, Captain-1 to work at Subbaiahgaru Hotel, Vizag. Contact (✆): 8919836717.

VBC On TV News Channel Req News Readers-2, Reporters-3, Content Writers-3, Video Editor-1 Dwarakanagar, VSP. ✆ 9032535228

Wanted*BPO Trainer *Logistics Trainer *MS Office, Tally Trainer *English & Softskills, Trainer @ srikalash Rushikonda 8074349460

Require Accountant-Male only. Qlf: B.Com., M.Com., MBA(Finance) Salary 15K-20K(Negotiable) Job @ Madhurawada, Job Role-Tally, Prime, E-Invoicing, M.S.Office, GST TDS. Walk-In: Sat-Sunday. 9942323499. 10AM-1PM.

WANTED
BTAH, Gajuwaka, Vizag.
1. SUPERVISORS Mechanical for Dumpers
2. WELDERS
3. ELECTRICIAN for Dumpers
4. MECHANICS for Loaders & Excavators
5. SUPERVISORS (STORE) for Dumper Spares
9966228132

WORKSHOP CALL
"CAREER OPPORTUNITY IN REPUTED BANK & FINANCIAL SERVICES - TRAINING PROVIDED"
LOOKING FOR STABLE INCOME + LONG TERM CAREER
Join our career opportunity workshop designed for career restart, Retired but not tired officials, Educated House wives and anyone intrested in finance and wealth creation.
BENEFITS:
❖Flexible working opportunity
❖Unlimited income potential
❖Career as an financial Partner
❖Stock market basics & fundamentals
❖Certifications included
HAND HOLDING AND MENTORSHIP PROVIDED
CAD LABS, R&B Jn., NAD Jn., VSP
✆7036416761

ప్రముఖ పేరుపొందిన కంపెనీలో పనిచేయుటకు రిటైర్డ్ పర్సన్స్ / హౌస్‌వైఫ్స్ టెలీకాలర్స్ M/F కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత కలదు. సంప్ర॥ 7330799416.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు *బ్రాంచ్ మేనేజర్స్, *టీమ్‌లీడర్స్ & టెలీకాలర్స్ (F) జీతం+కమీషన్ ఇవ్వబడును. Ph.: 7075301602

VZM మల్టీస్పెషాల్టీ హాస్పిటల్‌లో పనిచేయుటకు జనరల్‌సర్జన్, గైనకాలజిస్ట్, ENT, రేడియాలజీ, న్యూరాలజీ& స్టాఫ్‌నర్స్ కావలెను. C:9440193650, 9440181635.

హౌస్‌కీపింగ్ మహిళలు జగదాంబకి దగ్గరగా మరియు MVPకి దగ్గరగా ఉన్నవారు కావలెను. జీతం: 12 వేలు. సంప్రదించండి. Ph: 8885555513.

Wanted Computer ఆపరేటర్ టైపింగ్ తెలుగు,ఇంగ్లీషులో ప్రావీణ్యం కల్గి స్పీడుగా టైప్ చేయగల Exp. కావలెను. 9989765615, 9912208283

ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు అనుభవజ్ఞులైన సిబ్బంది కావలెను. విశ్రాంత ఉద్యోగులు, గృహిణులు, టీచర్స్, బిజినెస్‌వారు. Ph: 7893938040, 9553529529.

Rks ఫౌండేషన్‌లో పనిచేయుటకు GNM B.Sc నర్సు అనుభవంగల స్టాఫ్, 20 వేలు జీతం & వార్డ్‌బాయ్స్, ఆయాలు, జీతం 15 వేలు, ఫుడ్, అకామిడేషన్ ఫ్రీ. సికింద్రాబాద్- 9676532323.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

ప్రముఖ FMCG సంస్థలో పనిచేయుటకు ఫ్రెషర్స్ (M) సేల్స్/ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను ఆకర్షణీయమైన జీతం, పెట్రోల్, ఇన్సెంటివ్. ✆ 8897455789, 9390918114

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో పనిచేయుటకు మార్కెటింగ్ లీడర్స్ మరియు టెలీకాలర్స్ కావలెను. మంచి జీతం + కమీషన్ ఇవ్వబడును. Con: 9030542929.

కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేయుటకు * కంప్యూటర్ ఆపరేటర్ (F) * సూపర్‌వైజర్ * ఆఫీస్‌బాయ్ * సర్వెంట్స్ కావలెను. వాట్సప్: 9949129054, 9347473257.

ప్రముఖ రియల్‌ఎస్టేట్ కంపెనీ ఆంధ్రలో చేపడుతున్న న్యూప్రాజెక్ట్స్ ముఖ్యంగా భోగాపురం ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ విజయనగరం అయినాడ జంక్షన్ గ్రేటర్ కమ్యూనిటీ లేఅవుట్ ప్రాజెక్ట్స్ కొరకు వైజాగ్ సీతమ్మధార ఆఫీస్‌నందు వర్క్ చేయుటకు మేనేజర్స్ కావలెను. M/F, వయస్సు: 30+ డిగ్రీ, రిటైర్డ్, వి.ఆర్.యస్, ఎనీ బిజినెస్ పర్సన్స్, హౌస్‌వైఫ్స్ అర్హులు. పార్ట్/ఫుల్‌టైం జాబ్+కమీషన్ 1,60,000/-+ మంత్లీ ట్రావెల్‌బిల్స్ ఇవ్వబడును. 7330811149

BPO కాల్‌సెంటర్‌లో వాయిస్, నాన్‌వాయిస్, చాట్‌ప్రోసెస్ నెట్‌వర్కింగ్, ఎనీక్వాలిఫికేషన్ below 45 Yrs. ✆ 8341177761, 8019647888.

FACULTY/ TEACHERS

Wanted Teachers for KG to 7th Class Maths, Schience, Hindi, English, Social, Chinnamusidiwada Cont: 9110723438, 9573968872.

గాజువాకలో విశాఖ డిఫెన్స్ అకాడమీ కొరకు టెలీకాలర్స్ Female కావలెను. ఇంటర్/ డిగ్రీ, జీ॥ 8K. 9AM to 6PM. 9848577745/ 9666694545

DRIVERS

సీతమ్మధారలోని ప్రముఖ కంపెనీ నందు ఆటోగేర్ కార్లు నడుపుటకు 5 సం॥లు అనుభవం గల డ్రైవర్ కావలెను. Ct: 9355558899.

ENGINEERING

We Are Hiring - Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

MEDICAL

Wanted Female Pharmacist (B Pharmacy) for Kameswari Medicals, Gopalapatnam, Visakhapatnam. Cont: 9393031193.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పెందుర్తి

తెరపై ఈనాడు
లక్ష్మీకాంత్ థియేటర్-1: శ్రీ చిదంబరం గారు
థియేటర్-2: మన శంకర వరప్రసాద్ గారు

నైపుణ్య శిక్షణతో మహిళలకు ఉపాధి

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: చినముషిడివాడ అశోక్‌నగర్‌లోని సత్యసాయి బాబా భజన మండలి ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా మహిళలకు కుట్టు శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఈ మేరకు భజన మండలి భవనంలో శుక్రవారం జరిగిన శిబిరాన్ని కార్పొరేటర్ శానాపతి వసంత ప్రారంభించారు. ఇక్కడ 40 రోజుల పాటు మహిళలకు కుట్టు శిక్షణ అందిస్తామని నిర్వాహకులు తెలిపారు.

రైతులకు అందుబాటులో డ్రోన్ సేవలు

పెందుర్తి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం యాంత్రీకరణ పథకం ద్వారా ఏపీఏఐఎం 2.0 యాప్ ద్వారా రైతులకు పలు ఆన్‌లైన్ సేవలు అందిస్తున్నట్లు పెందుర్తి మండల వ్యవసాయాధికారిణి చంద్రావతి తెలిపారు. రైతులు ఈ యాప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని సర్వీస్ ప్రొవైడర్‌ను ఎంపిక చేసుకోవడం ద్వారా అవసరమైన పనిముట్లను ఇంటి వద్దకు ఆర్డర్ చేసుకోవచ్చునని తెలిపారు. క్యాబ్ బుకింగ్ తరహాలో డ్రోన్ సేవలను కూడా బుక్ చేసుకోవచ్చునన్నారు. డ్రోన్‌ల ద్వారా పురుగు మందులు, ఎరువులు, విత్తనాలు వెదజల్లవచ్చునన్నారు. గూగుల్ ప్లే స్టోర్ ద్వారా యాప్ డౌన్‌లోడ్ చేసుకుని సంబంధిత సేవలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట వరకు

పెందుర్తి, న్యూస్‌టుడే: ?: పెందుర్తి ప్రశాంతినగర్ గిరిజన ప్రైమరీ పాఠశాల సమీపంలోని 15వ/3తో పాటు మరో స్తంభానికి విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. – బుడుమూరు రాజేశ్, ప్రశాంతినగర్. ✓: త్వరలో మరమ్మతులు చేయించి సమస్య పరిష్కరిస్తాం. – సోమేశ్, విద్యుత్తు నిర్వహణ ఏఈ, 96వ వార్డు

వేపగుంట, న్యూస్‌టుడే: ?: 94వ వార్డు నాయుడుతోట ప్రధాన గెడ్డలో చెత్త పేరుకుపోయింది. – శ్రీముఖి ✓: వెంటనే శుభ్రత చర్యలు చేపడతాం. – ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: సబ్బవరం కోమటి వీధిలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. – అర్.వెంకటరావు ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – పి.ఆనందరావు, గ్రామ కార్యదర్శి, సబ్బవరం

?: గోపాల్‌నగర్‌లో చెత్త తొలగించకపోవడంతో దోమలు వ్యాప్తి చెందుతున్నాయి. – కె.గోపాలేశ్వరరావు, సబ్బవరం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సబ్ స్టేషన్ కూడలిలో బస్‌షెల్టర్ లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – నాగేశ్వరరావు, పరవాడ ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం. – రమేశ్‌నాయుడు, ఎంపీడీవో, పరవాడ

ఆరోగ్య భాగ్యం.. జలాల చెంత ఆహ్లాదం

రూ.2కోట్లతో పెందుర్తి పెద్ద చెరువు అభివృద్ధి

పెందుర్తి, న్యూస్‌టుడే: ప్రతిరోజు ఉదయాన్నే అలా నడిస్తే ఆరోగ్యానికి మేలని వైద్యులు సూచిస్తున్నారు. అలాంటి నడకను ఆహ్లాదకరమైన పరిసరాల్లో ప్రకృతి ఒడిలో సాగిస్తే మనసుకు సాంత్వన చేకూరుతుంది. పెందుర్తి పెద్ద చెరువు వద్ద ఇది సాకారం కానుంది. రూ. 2కోట్ల వ్యయంతో జీవీఎంసీ 96వ వార్డు కార్పొరేటర్, మేయర్ పీలా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చెరువు గట్టు పటిష్ఠం చేయడం, వాకింగ్ ట్రాక్ పనులు వేగంగా జరుగుతున్నాయి.

చెరువు గట్టుపై వాకింగ్ ట్రాక్ నిర్మాణ పనులు

■ సుమారు పదిహేను ఎకరాల ఆయకట్టు ఉన్న పెందుర్తి పెద్ద చెరువుకు ఎగువ ప్రాంతాల నుంచి పెద్దఎత్తున వరద నీరు చేరడం వల్ల నిత్యం జలకళతో ఉంటుంది. పెందుర్తి పరిసర ప్రాంతాల్లో భూగర్భ జలాలు ఇంకిపోకుండా ఈ చెరువు ఎంతో ఉపయోగపడుతోంది. ఈ నేపథ్యంలో చెరువు చుట్టూ సుమారు 2.5 కిలోమీటర్ల మేర గట్టును పటిష్ఠం చేసే పనులు చేపట్టడం ద్వారా జల సంరక్షణకు ప్రాధాన్యం కల్పించారు.

■ పెందుర్తి పరిసర ప్రాంతాల ప్రజలు ఉదయం నడక కోసం రహదారులను ఆశ్రయిస్తున్నారు. గతంలో పెందుర్తి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు వెళ్లే వారు. ఇప్పుడు అక్కడ అంతర్జాతీయ నేపథ్యంలో జాతీయ రహదారిపై నడకకు వెళ్లాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో చెరువు గట్టుపై సుమారు 1.5 కిలోమీటర్ల మేర వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నారు. దీంతో పాటు కూర్చొనే సౌకర్యం, వ్యాయామ పరికరాలు, సిమెంటు బెంచీలు, మినీ క్రికెట్, గేమ్ జోన్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో పెద్దలతో పాటు పిల్లలకు కూడా పెద్ద చెరువు ఆహ్లాదం, ఆరోగ్యం పంచనుంది. ఈ నెలాఖరుకు వాటన్నింటినీ సిద్ధం చేయాలన్న లక్ష్యంతో వేగంగా పనులు చేయిస్తున్నట్లు వార్డు ఏఈ గొల్లవిల్లి శివరామ్ ప్రసాద్ తెలిపారు.

విజేతలకు బహుమతులు అందజేత

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సమీప కలపాకలో దుర్గమాంబ పండగ సందర్భంగా నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ పోటీల విజేత జట్టుకు గురువారం రాత్రి బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో వరుస విజేతలుగా నిలిచిన వాడచీపురుపల్లి-1, కలపాక, వాడచీపురుపల్లి-2 జట్లకు వరుసగా రూ. 6వేలు, రూ. 4వేలు, రూ. 3వేలు చొప్పున నగదు బహుమతులతో పాటు జ్ఞాపికలను స్థానిక నాయకులు నగిరెడ్డి చిన్నారావు, ఇందల అశోక్, బొండా పవన్‌కల్యాణ్ చేతుల మీదుగా అందజేశారు.

జగన్ గగ్గోలు చూస్తుంటే జాలేస్తోంది: ఎమ్మెల్యే

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు విషయంలో మాజీ సీఎం జగన్‌మోహన్ రెడ్డి గగ్గోలు చూస్తుంటే ఎంతో జాలేస్తోందని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు వ్యాఖ్యానించారు. ఈ విషయంలో వైకాపా ప్రదర్శిస్తున్న హైడ్రామా నేపథ్యంలో శుక్రవారం ఆయన రత్నగిరినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. వైకాపా నాయకులు తప్పులు చేసి చట్టానికి దొరికిపోయే పరిస్థితి వచ్చినపుడు.. ఆ విషయాన్ని తప్పుదోవ పట్టించడంలో జగన్ సిద్ధహస్తుడని ఆరోపించారు. కల్తీ నెయ్యి వ్యవహారంలో నిజంగా చిత్తశుద్ధి ఉంటే త్వరలో జరగనున్న శాసనసభ సమావేశాలకు ఆ పార్టీ ఎమ్మెల్యేలు హాజరై ప్రజా వేదికపై స్పష్టత ఇవ్వాలని సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు అయితి సింహాచలంనాయుడు, గొరపల్లి సోమునాయుడు, ఆర్ఎస్‌నాయుడు, సదరం భీమేశ్, శానాపతి సోమశేఖర్‌నాయుడు, కంచిపాటి మధు, పిన్నింటి పార్వతి, వరూధిని, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో 'పీఎం పరీక్షా పే చర్చా'

పెందుర్తి, న్యూస్‌టుడే: దేశ ప్రధాని నరేంద్రమోదీ నిర్వహించిన పరీక్షా పే చర్చా కార్యక్రమాన్ని పెందుర్తి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రదర్శించారు. విద్యార్థులు ప్రధాని సందేశాన్ని తిలకించేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని చేసిన సూచనలను విద్యార్థులు శ్రద్ధగా విన్నారు. మండల ఎంఈవో-1, 2 సువర్ణ, మధుమూర్తి ఏర్పాట్లను సమీక్షించారు.

నియోజకవర్గంలో అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి

97వ వార్డులో రూ.5.86 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: కూటమి పాలనలో గత ప్రభుత్వంలో చూడని విధంగా నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేసేందుకు ప్రజాప్రతినిధులంతా సమష్టిగా కృషి చేస్తున్నట్లు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు అన్నారు. జీవీఎంసీ 97వ వార్డు పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రూ. 5.86 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. వార్డు కార్పొరేటర్ శానాపతి వసంత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రమేశ్‌బాబు, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే, మేయర్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల విషయంలో గత, ప్రస్తుత ప్రభుత్వాల తీరును, జరుగుతున్న పురోగతిని ప్రజలు గమనిస్తున్నారన్నారు. తొలుత వార్డు పరిధిలోని సిద్ధార్థనగర్, శ్రమశక్తినగర్, భాస్కర రెడ్డి లేఅవుట్, నరవవానిపాలెం, కుమ్మరికాలనీ, పులగానిపాలెం, తదితర ప్రాంతాల్లో రోడ్లు, ప్రహరీల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి జెడ్పీ సీహెచ్.శంకరరావు, ఈఈ దిలీప్, డీఈ పార్వతి, పెందుర్తి పీఏసీఎస్ ఛైర్మన్ అయితి సింహాచలంనాయుడు, నాయకులు శానాపతి శంకరరావు, శానాపతి సోమశేఖర్ నాయుడు, వివిధ కాలనీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

నరవవానిపాలెంలో రహదారుల నిర్మాణానికి శిలాఫలకాలు ఆవిష్కరించిన ఎమ్మెల్యే పంచకర్ల, మేయర్ పీలా, కార్పొరేటర్ వసంత, తదితరులు

■ 8 నుంచి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

పరవాడ, న్యూస్‌టుడే: శ్రీపైడిమాంబ అమ్మవారి ఉత్సవాల సందర్భంగా పరవాడలో ఈనెల 8వ తేదీ నుంచి గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు వర్రి చంద్రశేఖర్, బత్తి లోకేశ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 95428 40541 నంబరుకు ఫోనులో సంప్రదించాలని కోరారు.

■ ఆధార్ సెంటర్ ప్రారంభం

లంకెలపాలెం(పరవాడ), న్యూస్‌టుడే: లంకెలపాలెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ సెంటర్‌ను వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలంతా ఈ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

■ యంత్రాలతో పరిసరాల శుభ్రత పనులు

పరవాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వవార్డు పరిధి లంకెలపాలెం పరిసరాల్లో శుక్రవారం పరిశుభ్రత పనులు చేపట్టారు. కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు పర్యవేక్షణలో యంత్రాల సహాయంతో లంకెలపాలెం పైవంతెన వద్ద పేరుకుపోయిన ఫ్లైయాష్ బూడిదను తొలగించి పరదేశిమాంబ ఆలయ రహదారిని శుభ్రపర్చారు.

■ రక్తదాన శిబిరానికి స్పందన

నరవ(వేపగుంట), న్యూస్‌టుడే: నరవ బెహరా విద్యాసంస్థల ప్రాంగణంలో శుక్రవారం జరిగిన మెగా రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో 71మంది విద్యార్థులు, అధ్యాపకుల నుంచి స్టీల్‌సిటీ లయన్స్ క్లబ్ వైద్య బృందం రక్తాన్ని సేకరించింది. లయన్స్ క్లబ్ రక్తనిధి కేంద్రం కోఆర్డినేటర్ మంత్రి జగన్నాథరావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోవిందరాజు, నిర్వాహకులు పాల్గొన్నారు.

■ రహదారి నిర్మాణానికి భూమి పూజ

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం అంతకాపల్లి శివారు రావులమ్మపాలెం మేడపురెడ్డి వారి ఇళ్ల నుంచి బీసీ హాస్టల్ మీదుగా సబ్బవరం గుల్లేపల్లి రోడ్డును కలుపుతూ ఉపాధి హామీ నిధులు రూ. 80లక్షలతో నిర్మించనున్న పనులకు శుక్రవారం భూమి పూజ జరిగింది. ఎంపీటీసీ సభ్యుడు చొక్కాకుల గోవింద, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు కర్రి కనకరాజు తదితర నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

■ 8న పండగ ఏర్పాట్లపై గ్రామసభ

వేపగుంట, న్యూస్‌టుడే: వేపగుంట పరిసర 14 గ్రామాల ప్రజల ఆరాధ్యదైవం ముత్యమాంబ అమ్మవారి పండగ నిర్వహణపై ఈనెల 8వ తేదీన గ్రామసభ జరుగుతుందని గ్రామపెద్దలు బల్ల శ్రీనివాసరావు, ముత్తానాయుడు తెలిపారు. ఆరోజు ఉదయం 9 గంటలకు వేపగుంట రామాలయంలో ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు.

■ ద్విచక్ర వాహన చోదకులకు అవగాహన

పరవాడ, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని పరవాడ డీఎస్పీ విష్ణుస్వరూప్ సూచించారు. పరవాడ ఫార్మాసిటీలోని రాంకీ ఎస్ఈజెడ్ కూడలిలో శుక్రవారం డీఎస్పీ విష్ణుస్వరూప్, సీఐ మల్లికార్జునరావు ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా రాకపోకలు సాగిస్తున్న ద్విచక్రవాహనదారులను గుర్తించి కౌన్సెలింగ్ చేపట్టారు. ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించాలన్నారు.

విద్యార్థులను అన్ని విధాలా తీర్చిదిద్దాలి

సబ్బవరం, న్యూస్‌టుడే: కస్తూర్బా పాఠశాలల విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కేజీబీవీ అధికారులు కృషి చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి జి.అప్పారావునాయుడు అన్నారు. సబ్బవరం కేజీబీవీలో కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ అండ్ ప్లానింగ్ (ఎన్ఐఈపీఏ) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డెన్లు, ప్రిన్సిపాళ్లనుద్దేశించి మాట్లాడారు. ఇక్కడ తెలుసుకున్న అంశాలను అమలు చేసి కస్తూర్బా విద్యాలయాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఇక్కడ శిక్షణ పొందిన వారికి ధ్రువపత్రాలు అందించారు. జీసీడీవో జమీమా, రిసోర్సు పర్సన్లు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖాధికారి అప్పారావునాయుడు

వృద్ధులను ఆదరించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: వృద్ధులు, దివ్యాంగుల పట్ల పిల్లలు ఆదరణతో మెలగాలని జిల్లా దివ్యాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ పద్మావతి సూచించారు. పెందుర్తికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ పాఠశాల విద్యార్థులు శుక్రవారం స్థానిక లయోలా వృద్ధాశ్రమాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో పద్మావతి వృద్ధుల సంక్షేమానికి చట్టంలో ఉన్న అంశాలను పిల్లలకు వివరించారు. బాల బాలికలు నిరాశ్రయులతో కలిసి ఆటలాడి సందడి చేశారు. పిల్లల్లో సేవాభావాన్ని పెంచడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది.

నిరాశ్రయులతో కలిసి చదరంగం ఆడుతున్న విద్యార్థులు

విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి

పరవాడ, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించాలని సీఐ మల్లికార్జునరావు అన్నారు. పరవాడ సర్వజ్ఞ పబ్లిక్ స్కూల్లో డ్రగ్స్‌కు వ్యతిరేకంగా శుక్రవారం ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం డ్రగ్స్‌కు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు. ప్రిన్సిపల్ సుగుణ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ మల్లికార్జునరావు

పెందుర్తి జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

పెందుర్తి, న్యూస్‌టుడే: బాలలు చిన్న వయసు నుంచే క్రమశిక్షణ అలవరచుకోవాలని పెందుర్తి ఎస్ఐ పి.లక్ష్మి సూచించారు. పాత పెందుర్తిలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం పిల్లలకు వివిధ అంశాలపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. దురలవాట్ల వల్ల కలిగే అనర్థాలపై వివరించి వారిని చైతన్యపర్చారు. ట్రాఫిక్ నియమాలు, సామాజిక భద్రతపై సూచనలు చేశారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి పెద్దపీట

రాంపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: సామాన్య ప్రజలు ఎదుర్కొనే ప్రతి సమస్యను పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యమిస్తోందని ఏపీ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మన్, పెందుర్తి నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ అన్నారు. పెందుర్తి మండలం రాంపురంలోని పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్పొరేటర్‌లు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలు స్వీకరిస్తున్న పెందుర్తి తెదేపా ఇన్‌ఛార్జి గండి బాబ్జీ



శ్రీనివాసుడికి వైభవంగా స్నపన తిరుమంజనం

పెందుర్తి, వేపగుంట, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై కొలువుదీరిన శ్రీనివాసుడికి శుక్రవారం విశేష స్నపన తిరుమంజనం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు స్వామికి విశేష నివేదనలు సమర్పించాక భక్తులకు దర్శనం కల్పించారు.

★ సింహపురికాలనీ రామాలయం వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం సామూహిక కుంకుమపూజలు జరిగాయి. సాయంత్రం భజన కార్యక్రమాలు నిర్వహించారు.

కనకదుర్గమ్మకు నీరాజనం

ఎస్ఆర్‌పురం (పెందుర్తి), న్యూస్‌టుడే: పెందుర్తి మండలం ఎస్ఆర్‌పురంలో కొలువైన కనకదుర్గ అమ్మవారు శుక్రవారం వివిధ వర్ణాల చామంతుల అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు జగన్మాతను ప్రత్యేకంగా అలంకరించి సహస్రనామార్చన చేశారు.

చెరువు అభివృద్ధి మాటలకే పరిమితమా!

దేశపాత్రుని పాలెం(పరవాడ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 79వ వార్డు పరిధి దేశపాత్రునిపాలెంలో నివాసాల మధ్యనున్న చెరువు నిర్లక్ష్యానికి గురైందని స్థానికులు వాపోతున్నారు. ఇక్కడి శివాలయాన్ని ఆనుకుని ఉన్న చెరువును ఉద్యానవనంగా అభివృద్ధి చేస్తామని అధికారులు తరచూ చెబుతున్నారే తప్ప.. కార్యాచరణ లేదని అంటున్నారు. ఈ చెరువు గట్టు వెంబడి వాకింగ్ ట్రాక్, కూర్చోవడానికి బెంచీలు, ఎల్ఈడీ దీపాలు, బోటు షికారు తదితర సౌకర్యాలు కల్పించాలని పలువురు కోరుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

'సింహాద్రి'లో విద్యుదుత్పత్తి పునఃప్రారంభం

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ సింహాద్రి ఎన్టీపీసీ రెండో యూనిట్‌లో గురువారం అర్ధరాత్రి విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించారు. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఈ యూనిట్‌లో సాంకేతిక లోపం తలెత్తడంతో ఈ నెల 2వ తేదీన సంస్థ అధికారులు ఉత్పత్తిని నిలుపుదల చేశారు. కార్మికులు, ఉద్యోగులు ఎంతో శ్రమించి మరమ్మతుల ప్రక్రియ పూర్తి చేయడంతో ఉత్పత్తిని పునఃప్రారంభించారు. ఇదిలాఉంటే 500 మెగావాట్ల సామర్థ్యం గల 1వ యూనిట్‌లో మరమ్మతులు జరుగుతున్నాయి. ప్రస్తుతం 2, 3, 4 యూనిట్‌లలో ఉత్పత్తి యథావిధిగా కొనసాగుతోందని కార్మిక వర్గాలు పేర్కొన్నాయి.

సబ్బవరంలో కలగా మిగిలిన కాలనీ ఇళ్లు

సబ్బవరం, న్యూస్‌టుడే: అధికారుల అలసత్వం వల్ల 150 కుటుంబాలకు సొంతింటి కల నెరవేరలేదు. ఆ వివరాలిలా.. సబ్బవరం మండల కేంద్రంలో ఎన్టీఆర్ కాలనీ కోసం 2016-17లో సర్వే సంఖ్య 271లో స్థలాన్ని చూపించారు. చదును చేశాక పట్టాలిస్తామని చెప్పారు. కాలనీ నిర్మాణానికి ఆటంకం లేకుండా సంబంధిత లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్లు ఇచ్చారు. అప్పటి పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ఈ కాలనీకి శంకుస్థాపన చేశారు. తర్వాత కొండపై స్థలాన్ని చదును చేసి కొంత మంది లబ్ధిదారులు సొంత నిధులు వెచ్చించి శ్లాబ్‌ల వరకు ఇళ్లు నిర్మించుకోగా, మరికొన్ని పునాదుల దశలో ఉండిపోయాయి. ఆ తర్వాత అప్పటి తెదేపా ప్రభుత్వ పదవీ కాలం పూర్తి కావడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచిపోయాయి. తరువాత అధికారంలోకి వచ్చిన వైకాపా సర్కార్ ఈ కాలనీని పూర్తిగా నిర్లక్ష్యం చేసింది. సంబంధిత అధికారులకు వినతులిచ్చినా ప్రయోజనం లేకపోయిందని లబ్ధిదారులు వాపోతున్నారు. కూటమి నేతలు ఈ విషయంలో వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు.

దుర్గంధం బెడద

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం వంగలి గ్రామంలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయి స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీనివల్ల నిత్యం దుర్వాసనతో సతమతం అవుతున్నామని ప్రయాణికులు, వాహన చోదకులు వాపోతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు చేపట్టి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

ఈతరం

youthpage@eenadu.in

ప్రేమ పండగ మొదలు..

ఫిబ్రవరి 14 వస్తుందంటేనే.. ప్రేమికులకు పండగ. ఆ సందడి వారం ముందు నుంచే మొదలవుతుంది. ఇవాళ రోజ్ డే. మనసుకు నచ్చిన మనిషికి అందమైన ఓ గులాబీ ఇచ్చి ప్రేమను తెలియజేసే రోజు. ఇక్కడి నుంచి మరో వారంపాటు ప్రతిరోజూ ప్రత్యేకమే. వరసగా ప్రపోజ్ డే, చాక్లెట్ డే, టెడ్డీ డే, కిస్ డే, హగ్ డే.. వచ్చేస్తాయి. ఆఖరుగా వాలంటైన్స్‌డేతో ప్రేమ పండగ రసకందాయంలో పడుతుంది. ఇంతకీ రోజ్ డే ప్రత్యేకత ఏంటంటే..

రిలేషన్‌లో ఒక్కొక్కరు ఒక్కో ఫేజ్‌లో ఉంటారు. ప్రతి అనుభూతిని ఒక్కో రంగుతో పోల్చి.. ఏ ఎమోషన్‌కు తగిన రంగు గులాబీని అందించే వారికి ఇస్తారీ రోజు. గాఢమైన రొమాంటిక్ లవ్‌కు రెడ్, స్వచ్ఛమైన స్నేహపూర్వక భావాలను తెలియజేయడానికి ఎల్లో, స్వచ్ఛమైన అభిమానాన్ని చూపించడానికి తెల్లని గులాబీలను నచ్చిన వ్యక్తికి ఇస్తారు. లేత గులాబీ రంగు రోజ్‌లను కృతజ్ఞత, అడ్మిరేషన్ చూపడానికి బహూకరిస్తారు. మరి మీ వాలంటైన్‌కు ఏ కలర్ రోజ్ ఇవ్వాలో ఆలోచించి కొండి!

కెరియర్ కప్పగెంతులు

జెన్ జీలు పనిలో సీనియర్‌గా ఉంటారు. కానీ ప్రమోషన్ల కోసం ఏళ్ల తరబడి ఎదురుచూడమంటే వారి వల్ల కాదు. గ్రోత్ ఎప్పుడైతే తగ్గుతుందో కళ్లు కనపడవు.. ఉండలేరు. లేదంటే రారా రారా వెళ్లే యడమే! అందుకే చాలామంది తరచూ కంపెనీలు మారుతున్నారు.

మీకు తెలుసా?

ఎక్కువ జీతం, మంచి పొజిషన్ వచ్చే ఉద్యోగాల వేటలో నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ పనికి వారు పేరు కూడా పెట్టుకున్నారు.. అదే 'ఆఫీస్ హాపింగ్'! అంటే కప్పలా అటూఇటూ గెంతడం అని వీరి ఉద్దేశం. ఇటీవల నిర్వహించిన ఓ సర్వేలో.. ఇలా తరచూ స్థానాలు మారేందుకు 27శాతం మంది ఎప్పుడూ సిద్ధంగా ఉంటున్నారని తెలిసింది.

ఆదివారం.. అదో అద్భుతం!

ఇప్పుడంటే ఓటీటీలో సినిమాలు, టీవీలో కొత్త కొత్త ప్రోగ్రామ్స్‌తో ప్రతిరోజూ ఒకేలా గడిచిపోతోంది. కానీ అప్పటి రోజులు వేరు. వారమంతా స్కూలు, ట్యూషన్లు.. చదవడం తప్ప అన్నీ చేసేవాళ్లం! అంత ఆటలాడినా సరే వారం వస్తుంది అనగానే ఓ సరదా, ఎందుకంటే నెక్ట్స్ ఆదివారం కాబట్టి! మామూలు రోజుల్లో అమ్మ పొద్దున్న లేపితే కానీ నిద్ర లేచిందే లేదు. కానీ ఆదివారం మాత్రం ఆరింటికే లేచేవాళ్లం. నాన్న వెంట సంచి పట్టుకుని రైతుబజారుకు వెళ్లడం, వచ్చాక మళ్లీ డ్రాయింగ్, పెయింటింగ్ క్లాసులకు పరుగు. నచ్చిన ఆటలు ఆడుకోవడానికి, ఇష్టమైనవి నేర్చుకోవడానికి ఆదివారం ఓ మంచి అవకాశంలా ఉండేది. మధ్యాహ్నం అమ్మ చేసిన చికెన్ కర్రీ ఓ పట్టు పట్టి, ఓ మంచి యాక్షన్ మూవీ చూసేసరికి సాయంత్రమైపోయేది. ఇక అప్పుడు బ్యాట్లు పట్టుకుని బయటకు వెళ్తే చీకటిపడ్డా ఇంట్లోవాళ్లకు చిక్కేది లేదు. తీరా చూస్తే అప్పుడు గుర్తొచ్చేది హోంవర్క్!! గబగబా కూర్చుని రాసేసి మళ్లీ టీవీ చూస్తూ భోజనం పూర్తిచేసి పడుకుంటే.. ఒళ్లు అలసిపోయి, ఎంత మత్తుగా పట్టేదో నిద్ర. ఆరోజు చేసిన అల్లర్లన్నీ తెల్లారి స్కూల్లో గొప్పగా చెప్పుకొంటుంటే.. ఎక్కడలేని ఆనందం! మళ్లీ ఆదివారం కోసం మొదలయ్యేది ఆరాటం.

– వివేక్‌వర్ధన్, బొబ్బిలి

'యువత తలచుకుంటే ప్రపంచ చరిత్రనే తిరగరాయగలరు. అలాంటిది అంగవైకల్యం ఒక లెక్కా' అనుకున్నారు వీరు. ముందునుంచి సంతోషంగా సాగిన జీవితం ఒక్కసారిగా మారిపోయినా కుంగిపోలేదు. పరిస్థితులకు ఎదురునిలిచి తమ లక్ష్యాలను సాధించారు. ప్రభుత్వ కొలువులు కొట్టి.. మేమే ఓ బ్రాండ్ అని నిరూపించారు!

వైకల్యం.. వెక్కిరించినా ధిక్కరించారు

చక్రాల కుర్చీకే పరిమితమైనా..

ఆటలు ఆడుతూ తిరిగే కుర్రాడు. తండ్రి వాచ్‌మెన్‌గా పనిచేస్తుంటే కష్టం చూస్తూ పెరిగాడు. బాధ్యతగా ఎంబీఏ పూర్తిచేసి చక్కని కొలువులో కుదురుకున్నాడు. తన జీతంతో అమ్మానాన్నలను బాగా చూసుకోవాలని కలలు కన్న ఆ అబ్బాయి.. అనుకోకుండా వారికే భారమయ్యే పరిస్థితి తలెత్తింది. అరుదైన వెన్నెముక వ్యాధి దాడిచేయడంతో ఒక్కసారిగా మంచానికి పరిమితం అయ్యాడు. జీవితం కుప్పకూలిపోతోంది అనిపించే ఆ బాధ నుంచి.. తిరిగి ఎదిగాడు. తాజాగా విడుదలైన గ్రూప్-2 ఫలితాల్లో సత్తాచాటిన **మోతుకూరు సురేష్‌బాబు** ప్రయాణమిది!

వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు పట్టణానికి చెందిన సురేష్.. పది, ఇంటర్, డిగ్రీ అక్కడే చదివాడు. అమ్మానాన్నలు సుబ్రహ్మణ్యం, అంజనమ్మ. తండ్రి స్థానిక చెన్నకేశవస్వామి దేవాలయంలో వాచ్‌మెన్, అమ్మ గృహిణి. కడపలో పీజీ పూర్తి చేసిన తర్వాత సురేష్‌కు తిరుపతిలో ఓ ప్రైవేటు సంస్థలో అకౌంటెంట్‌గా ఉద్యోగం లభించింది. హఠాత్తుగా ఒక రోజు కాళ్లు, చేతులు పనిచేయడం మానేశాయి. హుటాహుటిన ఇంట్లో వారు ఆసుపత్రికి తీసుకెళ్లారు. నెలరోజులు ఐసీయూలోనే ఉండిపోయాడు. లక్షల రూపాయలు అక్కడా ఇక్కడా తెచ్చి కట్టినా ఫలితం లేదు. పది లక్షల మందిలో ఒకరికి వచ్చే ఆటోఇమ్యూన్ డిజార్డర్‌గా వైద్యులు నిర్ధారించారు. మరింత ఉత్తమశ్రేణి వైద్యానికి వెళ్లే స్తోమత లేకపోయింది. ఫిజియోథెరపీ, ధ్యానంతో కొంత మెరుగుపడవచ్చన్న వైద్యుల సలహాతో.. చేసేదేమీ లేక ఇంటి బాట పట్టారు.

కోచింగ్ లేకుండా..

తర్వాత రెండేళ్లపాటు పూర్తిగా మంచం మీదే. అమ్మానాన్న సపర్యలు చేస్తుంటే, తమ్ముడు భుజాన వేసుకుని బయటకు తీసుకెళ్తుంటే.. సురేష్ గుండె తల్లడిల్లేది. ఏదైనా రంగంలో రాణించాలని ప్రయత్నించాడు. మెల్లగా డాక్టర్లు చెప్పినట్టు చేస్తూ చేతులు, కాళ్లు కదిలించడం ప్రాక్టీస్ చేసేవాడు. స్పోర్ట్స్ వైపు వెళ్లాలనుకున్నా.. చేతులు అంతగా సహకరించక కుదర్లేదు. అప్పుడే గ్రూప్-1 ఉద్యోగం సాధించాలి అనే ఆలోచన కలిగింది. కానీ వ్యాసరూప ప్రశ్నలకు సమాధానం రాయడం కష్టమనిపించింది. దాంతో గ్రూప్-2 ఎంచుకున్నాడు. కోచింగ్‌కు వెళ్లే పరిస్థితులు లేక యూట్యూబ్ మీదే ఆధారపడ్డాడు. అప్పటి నుంచి పుస్తకాలే లోకమయ్యాయి. విధిని ఎదిరించి జీవితంలో పైకొచ్చిన వారి వీడియోలు చూసి ఉత్తేజితం అయ్యేవాడు. తనను తాను మానసికంగా, శారీరకంగా పరీక్షలకు సిద్ధం చేసుకునేందుకు చక్రాల కుర్చీలో ఉంటూనే ప్రతి నిమిషం కష్టపడ్డాడు.

● 2018 గ్రూప్-2 నోటిఫికేషన్‌లో మెయిన్స్ వరకూ వెళ్లినా రెండు మార్కుల దూరంలో పోస్టు దక్కలేదు. తిరిగి 2023 నోటిఫికేషన్ ప్రిలిమ్స్, మెయిన్స్‌లో సత్తా చాటి రాష్ట్ర సచివాలయంలో ఏఎస్‌వో(జీపీడీ) ఉద్యోగానికి ఎంపికయ్యాడు. ఫలితాలు తెలిసిన మరుక్షణం అమ్మానాన్నల కళ్లల్లో ఆనందం చూశాకే.. తనకు తృప్తిగా అనిపించింది అంటాడు సురేష్. ఇన్నేళ్ల కష్టం తర్వాత కూడా తను విశ్రాంతి తీసుకోవాలని అనుకోవడం లేదు. ఈసారి గ్రూప్-1లో పోస్టు దక్కించుకోవాలని మరింత గట్టిగా ప్రయత్నిస్తున్నాడు!

– పెద్దిరెడ్డిగారి పవన్‌కుమార్‌రెడ్డి, కడప

కాలు, చేయి లేకున్నా..

ఊహించని విద్యుత్ ప్రమాదం.. 11 ఏళ్ల వయసులో ఒక కాలు, చేయి కోల్పోయింది ఆ అమ్మాయి. అమ్మానాన్నలు దినసరి కూలీలు. ఏం చేయాలో, ఎలా బతకాలో తెలియని స్థితి. అలాంటి రోజు నుంచి నేడు గ్రూప్-1లో 'స్టేట్ ట్యాక్స్ అసిస్టెంట్ కమిషనర్'గా ఎంపికయ్యే వరకూ తన ప్రస్థానం అద్భుతం.. స్ఫూర్తిమంతం. ఆ వివరాలు తన మాటల్లోనే..

'నా పేరు **కృష్ణవేణి**. మాది చిత్తూరు జిల్లా శ్రీరంగరాజపురం మండలం జీఎంఆర్ పల్లి కండ్రిగ గ్రామం. పదకొండేళ్ల వయసులో ఒకరోజు ఇంటిపైన దుస్తులు ఆరబెడుతుండగా.. కరెంటు తీగలు తగిలి షాక్ కొట్టింది. అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయిన నేను.. ఆసుపత్రిలో కళ్లు తెరిచి చూశాను. అప్పటికే ఒక కాలు, చేయి పూర్తిగా తొలగించారు వైద్యులు. ఒక్కసారిగా జీవితం తారుమారు అయ్యింది.

అయినా కష్టపడి, కుటుంబ సభ్యుల సాయంతో స్థానిక ప్రభుత్వ పాఠశాలలోనే పదోతరగతి వరకు చదివాను. తర్వాత కూడా చదువు కొనసాగించాలని చాలా శ్రమించా. 2021లో ట్రిపుల్ ఐటీ ఇడుపులపాయలో సివిల్ ఇంజినీరింగ్ పూర్తి చేశా! ఎలాగైనా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే పట్టుదలతో హైదరాబాద్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో చేరా. శిక్షణ సమయంలో చాలా ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. దాంతో నా చదువుకు అయ్యే ఖర్చులు భరించడం కష్టంగా ఉండేది. నా పరిస్థితి గమనించిన ఉపాధ్యాయులు బాసటగా నిలిచి నన్ను ముందుకు నడిపించారు. 2022లో మొదటి ప్రయత్నంలో విఫలమైనా... తర్వాత జరిగిన గ్రూప్-2లో ఎంపికయ్యా. ఆ వెంటనే వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లో విజయం సాధించడంతో ఆనందానికి అవధుల్లేవు!

అయితే ఇదేమీ అంత సులువుగా జరగలేదు. నాన్న దొరస్వామి, అమ్మ రత్నమ్మ, అన్నాతమ్ముళ్లు ఇద్దరూ నేను ఐఏఎస్ కావాలని ఆకాంక్షించారు. కూలి పనులకు వెళ్తూ.. నాకు డబ్బులు పంపేవారు. నేను ట్రిపుల్ ఐటీలో చదువుతున్న సమయంలో ఫ్రెండ్ అన్నపూర్ణ పరిచయమైంది. నా వెన్నంటే ఉంటూ ముందుకు నడిపేది. నేను కోచింగ్‌కు వెళ్లిన సమయంలో తను కూడా హైదరాబాద్ వచ్చింది. నా విజయానికి ఎంతో సహకరించింది. ప్రమాదం జరిగిన సమయంలో సహాయం కోసం కలెక్టర్ కార్యాలయానికి తిరిగే క్రమంలోనే.. 'నేనే ఐఏఎస్ ఎందుకు కాకూడదు' అనే ఆలోచన వచ్చింది. ఆ పట్టుదలతోనే గ్రూప్-1కు ప్రిపేర్ అయ్యాను. త్వరలో మరింత కష్టపడి సివిల్స్ రాస్తాను.'

– తలారి నవీన్ కుమార్, తిరుపతి

బ్రూచ్.. భంభం బోలే!

కుర్తా వేసినా, కోటు ధరించినా.. బ్రూచ్ పెడితే వచ్చే రాయల్ లుక్ వేరు! అందుకే కుర్రాళ్లకు ఇవంటే భలే సరదా. కానీ ఎక్కువశాతం పాశ్చాత్య సంస్కృతిని ప్రతిబింబించేలా ఉంటాయివి. అయితే తాజాగా ఇందులో లోకల్ లుక్ తీసుకొచ్చేలా కొత్త డిజైన్లు ఆకట్టుకుంటున్నాయి. అందులోనివే పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్న ఈ లార్డ్ శివ థీమ్ బ్రూచెస్. ఈ శివరాత్రికి మీరు కూడా ధరించేయండి మరి!

తెలుగు పరిరక్షణకు మండలి వెంకటకృష్ణారావు కృషి ఎనలేనిది

స్పీకర్ అయ్యన్నపాత్రుడు

మహా పురుషుడు మండలి నాటక ప్రదర్శనలో..

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: 'ప్రపంచ తెలుగు మహాసభలను మొదటిసారిగా తెరపైకి తెచ్చిన వ్యక్తి మండలి వెంకటకృష్ణారావు. తెలుగు భాష పరిరక్షణకు విశేష కృషి చేశారు' అని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కొనియాడారు. విద్యా వ్యవస్థ కోసం ఆయన నిరంతరం శ్రమించారన్నారు. ఇంట్లో పిల్లలతో తల్లిదండ్రులు తెలుగులోనే మాట్లాడాలని కోరారన్నారు. శుక్రవారం పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో విశాఖ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడమీ (కళాభారతి), రైటర్స్ అకాడమీ, గాంధీ సెంటర్ విశాఖపట్నం, గాంధీ కళాక్షేత్రం (అవనిగడ్డ) సంయుక్త ఆధ్వర్యంలో మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్పీకర్ మాట్లాడుతూ మండలి వెంకటకృష్ణారావు నీతి, నిజాయతీ గల వ్యక్తి అని ఆయన సేవలను ప్రస్తావించారు.

రోడ్లపై కాదు.. అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలి..: ఓట్లు వేసి గెలిపించింది రహదారులపై మాట్లాడి ప్రజలను తప్పుదోవ పట్టించడానికి కాదు , చేతనైతే అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని వైకాపా నాయకులను ఉద్దేశించి స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు వ్యాఖ్యానించారు. 'ప్రభుత్వ ఉద్యోగి ఉద్యోగానికి రాలేనప్పుడు నో పే, నో వర్క్ అమలవుతుంది. అసెంబ్లీకి రాని వారికి జీతాలు ఎందుకివ్వాలి. అసెంబ్లీకి వచ్చి మాట్లాడితే కావాల్సినంత సమయం ఇస్తాను. వాటికి సమాధానం సంబంధిత మంత్రితో చెప్పిస్తాను. రాజకీయాలు శాశ్వతం కాదు, ఎన్టీఆర్, ఇందిరాగాంధీ లాంటి వాళ్లే ఓటమి చెందారు. ప్రజాప్రతినిధులు గెలిచిన తరువాత అసెంబ్లీకి వచ్చి ఆయా ప్రాంతాల సమస్యలపై మాట్లాడితే బాగుంటుంది. రాజకీయాలను విడిచి పెట్టాలి అనుకుంటున్నాను. కొనసాగితే ఉన్న గౌరవం పోతుంది ఏమో' అంటూ స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు.

★ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష పరిరక్షణ కోసం తన తండ్రి వెంకటకృష్ణారావు ఎంతో కృషి చేశారన్నారు. తన తండ్రి అప్పట్లో ఖర్చు లేకుండా గెలిచారని, ప్రస్తుతం పంచాయతీ సభ్యులు కూడా లక్షల్లో ఖర్చు పెట్టాల్సి వస్తోందన్నారు. ఓటుకు నోటు నుంచి ప్రజలకు విముక్తి కలిగించాలన్నారు. అసెంబ్లీని తెలుగు భాషలో కొనసాగిస్తున్న ఘనత స్పీకర్ అయ్యన్నపాత్రుడుదే అని అన్నారు. కార్యక్రమంలో భాగంగా అరవింద్ ఆర్ట్స్ (తాడేపల్లి) వారు... గంగోత్రిసాయి దర్శకత్వం వహించిన, డాక్టర్ విజయభాస్కర్ రచించిన 'మహాపురుషుడు మండలి' నాటకాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో పూర్వ ఉపకులపతి ఆచార్య బాలమోహన్‌దాస్, కళాభారతి నిర్వాహకులు ఎం.ఎస్.ఎన్.రాజు, జీఆర్కే ప్రసాద్ (రాంబాబు), కృష్ణా యూనివర్సిటీ పూర్వ ఉపకులపతి ప్రొఫెసర్ ఎస్.రామకృష్ణారావు, రైటర్స్ అకాడమీ ఛైర్మన్ వి.వి.రమణమూర్తి, పైడా కృష్ణప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడుని సత్కరిస్తున్న నిర్వాహకులు

దేశ భద్రత...ప్రతి ఒక్కరి బాధ్యత

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు 'సీఐఎస్‌ఎఫ్ సైక్లోథాన్'కు విశాఖలో ఘన స్వాగతం

ఈనాడు, విశాఖపట్నం, పెదవాల్తేరు– న్యూస్‌టుడే: 'మోదీ నాయకత్వంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న భారత్‌తో భాగస్వామ్యం కావటానికి ప్రపంచం ఎదురు చూస్తోంది. ఇలాంటి సమయంలో మనం మరింత భద్రతగా ఉన్నామనే విషయం చాటిచెప్పాలి. ఇందులో తీర ప్రాంత భద్రత ప్రత్యేకమైంది. సీఐఎస్ఎఫ్ చేపట్టిన కార్యక్రమం కేవలం సైక్లోథాన్ కాదు... దేశాన్ని సురక్షిత వైపు నడిపే ఉద్యమం. దేశం సురక్షితంగా ఉండాలంటే ఖాకీనే కాదు, ప్రజలందరూ బాధ్యతగా భద్రతలో భాగస్వామ్యం కావాలి' అని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. శుక్రవారం ఆర్కేబీచ్‌లో నిర్వహించిన 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్-2026' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. 'సీఐఎస్ఎఫ్, సైకిల్, కోస్టల్ ఇలా మూడు 'సి' అక్షరాల మధ్య దేశం అభివృద్ధి వైపు పయనిస్తోంది. రాష్ట్రంలో దానికి తోడుగా మరో 'సి' సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ల ఆధ్వర్యంలో మరింత వేగంగా అభివృద్ధి లక్ష్యాలను సాధిస్తుంది. సైక్లిస్టుల్లో సగానికిపైగా మహిళలు ఉండటాన్ని ఎన్డీఏ ప్రభుత్వ మహిళా సాధికారతకు నిదర్శనం. ప్రపంచం ఇప్పుడు విశాఖ గురించి మాట్లాడుతోంది. ఇందుకు నాయకుల నిర్ణయాలే కాదు... ప్రజల ప్రేమ కూడా ఒక కారణం. దేశరక్షణలో సామాన్యులను భాగస్వామ్యం చేయాలని సీఐఎస్ఎఫ్ తలపెట్టిన సైక్లోథాన్ అభినందనీయం' అని మంత్రి పేర్కొన్నారు.

బినీత ఠాకూర్ (సీఐఎస్ఎఫ్ అడిషనల్ డీజీపీ): 351 ముఖ్యమైన సంస్థలకు రక్షణ కల్పిస్తూ 2లక్షలకు పైగా సిబ్బందితో అగ్రగామి బలగంగా సీఐఎస్ఎఫ్ ఎదిగింది. 2026 ఆఖరికి సీఐఎస్ఎఫ్ దళంలో 10శాతం మహిళా ప్రాతినిధ్యం సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ సైక్లోథాన్ ఫిబ్రవరి 22న కొచ్చిలో ముగుస్తుంది. రెండో సీఐఎస్ఎఫ్ 'వందేమాతరం కోస్టల్ సైక్లోథాన్' బృందం అద్భుతమైన పనితీరు కనబర్చింది.

శరవణన్ (సీఐఎస్ఎఫ్ ఇన్‌స్పెక్టర్ జనరల్): ఇది 6,600 కి.మీ. సైకిల్ ప్రయాణమే కాదు. తీర ప్రాంత భద్రతపై అవగాహన కల్పిస్తూ, దేశభక్తిని పెంపొందిస్తూ సాగే మహత్తర ప్రయాణం. ఇప్పటికే 2,400 కి.మీ. పూర్తి చేశాం. ఆరు లక్షల మంది ప్రజలను ప్రత్యక్షంగా కలుసుకుని డిజిటల్ మాధ్యమాల ద్వారా మిలియన్ల మందితో సంభాషిస్తూ సైక్లిస్టులు ముందుకు సాగుతున్నారు.

★ భీమిలి నుంచి ఆర్కేబీచ్ వరకు సైక్లిస్టులకు అధికారులు శుక్రవారం సాయంత్రం ఘన స్వాగతం పలికారు. ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పోర్టు డిప్యూటీ ఛైర్మన్ రోషిణి అపరంజి, సీఐఎస్ఎఫ్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ ఎంజీ రాఘవేంద్ర కుమార్, ఎన్.ప్రకాశ్‌రెడ్డి, రేఖా నంబియార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ అరుణ్ ప్రసాద్, సీనియర్ కమాండెంట్ సతీష్‌కుమార్ బాజ్‌పాయ్ పాల్గొన్నారు.

సైక్లోథాన్ బృందం

జ్యోతి వెలిగిస్తున్న కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, చిత్రంలో సీఐఎస్ఎఫ్ అధికారులు

అభివృద్ధి ప్రాజెక్టులపై సమీక్ష

జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ అధికారులతో మాట్లాడుతున్న మంత్రి నారాయణ

కార్పొరేషన్, న్యూస్‌టుడే: జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో చేపడుతున్న పలు అభివృద్ధి ప్రాజెక్టులపై మున్సిపల్‌శాఖ మంత్రి పి.నారాయణ సమీక్షించారు. శుక్రవారం విజయవాడలో జరిగిన సమావేశంలో జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ కమిషనర్లు కేతన్‌గార్గ్, తేజ్‌భరత్, ఇతర అధికారులు పాల్గొన్నారు. నగరంలోని వెలంపేట, శ్రీకన్య థియేటర్ ఆనుకుని ఉన్న మురికివాడల్లో గృహాల నిర్మాణానికి డీపీఆర్ తయారు చేయాలని మంత్రి సూచించారు. మధురవాడలో తాగునీటి సరఫరా, భూగర్భ మురుగునీటి వ్యవస్థ ఏర్పాటు పనులను త్వరితగతిన ప్రారంభించాలన్నారు. అర్హులైన వారికి టీడీఆర్‌లు జారీ చేయాలన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి సహకారం

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పూర్తి సహాయ, సహకారాలు అందిస్తుందని అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆటోనగర్ ఐలా ప్రతినిధులు శుక్రవారం స్పీకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. ఆటోనగర్‌లో ఆర్వోబీ పనులతో పాటు, ఇతర అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని స్పీకర్‌కు వివరించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో ఐలా ఛైర్మన్ కె.సత్యనారాయణరెడ్డి, వైస్ ఛైర్మన్ కె.ఈశ్వరరావు, కార్యదర్శి చీకటి సత్యనారాయణ, కోశాధికారి పద్మావతి, ఇతర ప్రతినిధులు ఉన్నారు.

స్పీకర్ అయ్యన్నపాత్రుడికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఐలా ప్రతినిధులు

22 వరకు వజ్రాభరణాల ప్రదర్శన

ఆభరణాలు ప్రదర్శిస్తున్న నిర్వాహక ప్రతినిధులు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: నగరంలోని సంపత్ వినాయగర్ ఆలయ సమీప జోయాలుక్కాస్ దుకాణంలో శుక్రవారం ప్రారంభమైన బ్రిలియన్స్ డైమండ్ జ్యువెలరీ షో ఈనెల 22 వరకు కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. సంప్రదాయ పద్ధతిలో వజ్రాభరణాల తయారీకి ఆధునిక హంగులు జోడించి మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దినట్లు వారు పేర్కొన్నారు. జోయాలుక్కాస్ గ్రూప్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జోయ్ అలుక్కాస్ మాట్లాడుతూ...రూ.లక్ష అంత కంటే ఎక్కువ విలువైన డైమండ్ ఆభరణాలు కొనుగోలు చేసిన వారికి బంగారు నాణెం ఉచితంగా ఇస్తున్నామన్నారు.

ఆశల దీపం ఆరిపోయింది..

అదుపు తప్పి చెట్టును ఢీకొట్టిన కారు

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం కలపాక వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ముగ్గురు గాయపడినట్లు ఎస్సై భీమరాజు తెలిపారు. ఆ వివరాలిలా.. వడ్లపూడి ఆర్‌హెచ్ కాలనీకి చెందిన **ఈర్ల అనిల్‌కుమార్** (30) మెడ్‌టెక్‌జోన్‌లోని ఓ కంపెనీలో స్టోర్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నాడు. ఇతడు అప్పికొండ శ్రీరామ్‌నగర్‌కు చెందిన కె.పవన్ కుమార్, ధరిమిరెడ్డి అప్పారావు అలియాస్ మధు, ఈర్ల సతీష్‌లతో కలిసి గురువారం రాత్రి పరవాడ మండలం మరిశవానిపాలెం పండగకు వచ్చారు. అర్ధరాత్రి దాటాక 2 గంటల సమయంలో తిరుగు ప్రయాణంలో కలపాక వైఎస్ఆర్ కూడలి వద్దకు చేరుకునేసరికి కారు అదుపుతప్పి ఓ చెట్టును బలంగా ఢీకొట్టి పక్కనున్న కాలువలోకి దూసుకుపోయింది. ఈ ఘటనలో కారు నడుపుతున్న అనిల్‌కుమార్ అక్కడికక్కడే మృతి చెందగా మిగతా ముగ్గురికి గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రులను పరవాడలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. అనిల్‌కుమార్‌కు గతేడాది అక్టోబరులో వివాహమైంది. పెళ్లి జరిగిన 3 నెలలకే అతడు మృతి చెందడంతో కుటుంబసభ్యులు బోరున విలపించారు.

మానవ నైపుణ్యాలతోనే సంస్థల ప్రగతి

మాట్లాడుతున్న సీఐఐ ఛైర్మన్ నారాయణ రాజు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: జాతీయస్థాయి వృత్తి నిపుణుల సంస్థ ఇండియన్ సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ డెవలప్‌మెంట్ (ఐఎస్‌టీడీ) దక్షిణ ప్రాంత 'బిల్డింగ్ సస్టైనబుల్ ఆర్గనైజేషన్స్-న్యూ ఏజ్ టాలెంట్ ఆఫ్ రెడీనెస్' అనే అంశాలపై రెండు రోజుల పాటు జరిగే సమావేశాలు గీతం డీమ్డ్ వర్సిటీలో శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా భారత పరిశ్రమల సమాఖ్య (సీఐఐ) విశాఖ ఛైర్మన్, డెక్కన్ ఫైన్ కెమికల్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డీవీఎస్ నారాయణరాజు మాట్లాడారు. కృత్రిమమేధ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చినప్పటికీ మానవ నైపుణ్యాల ద్వారా మాత్రమే సంస్థల ప్రగతి ఆధారపడి ఉంటుందన్నారు. జీఎంఆర్ ఎయిర్‌పోర్టుల బోర్డు సభ్యుడు డాక్టర్ ఇ.శంకరరావు మాట్లాడుతూ దేశంలోని వివిధ రంగాల్లో దాదాపు 50 శాతం ప్రైవేటు రంగం పెట్టుబడులు ఉండటంతో మానవనరులకు మాత్రమే భవిష్యత్తులో అవకాశాలు లభిస్తాయన్నారు. యువత ఏఐతో పోటీపడుతూ అవకాశాలను అందుకోవాలన్నారు. ఐఎస్‌టీడీ జాతీయ అధ్యక్షుడు అతుల్‌షా, ఉపాధ్యక్షుడు అతుల్‌శర్మ, దక్షిణ భారత విభాగం ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ కె.ఎ.జకారియా, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ డీన్ ప్రొఫెసర్ రాజాఫణి పప్పు, ఐఎస్‌టీడీ సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భారతీయ ఆయుర్వేదానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు

ప్రత్యేక సంచికను ఆవిష్కరిస్తున్న అతిథులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: భారతీయ ఆయుర్వేదానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని నేషనల్ కమిషన్ ఆఫ్ ఇండియన్ సిస్టమ్ ఆఫ్ మెడిసిన్ (ఎన్.సి.ఐ.ఎస్.ఎం) ఛైర్‌పర్సన్ డాక్టర్ మనీష కొటేకర్ అన్నారు. సాగరతీరంలోని ఏయూ కన్వెన్షన్ సెంటర్ వేదికగా ఆయుష్ మంత్రిత్వ శాఖ సహకారంతో విశ్వ ఆయుర్వేద పరిషత్, ఏయూ డాక్టర్ దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్న తొలి జాతీయ మహిళా ఆయుర్వేద పరిషత్ కాన్ఫరెన్స్ (వేప్‌కాన్ -2026)ను ఆమె ప్రారంభించారు. తొలిసారిగా మహిళల కోసం నిర్వహిస్తున్న జాతీయ సదస్సును వంద సంవత్సరాల చరిత్ర కలిగిన ఏయూలో నిర్వహించడం అందులో తాను భాగస్వామ్యం కావడం ఆనందంగా ఉందన్నారు. ఆయుష్ మంత్రిత్వ శాఖ ఏర్పాటుకు సుష్మా స్వరాజ్ ఎంతో కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. ప్రతి జిల్లాలో ఆయుష్ ఆయుర్వేద వైద్యాలయాలు, ఫార్మసీలు నెలకొల్పడానికి కృషి చేస్తున్నామన్నారు. విశ్వ ఆయుర్వేద్ పరిషత్ అధ్యక్షులు మహేష్ వ్యాస్ మాట్లాడుతూ ఆయుర్వేదానికి ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. భాజపా రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ మహిళా శక్తికి, మేధో సంపదకు నిదర్శనంగా ఈ వేదిక నిలుస్తోందన్నారు. అనంతరం సదస్సు ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య జీపీ రాజశేఖర్, దుర్గాబాయి దేశ్‌ముఖ్ మహిళా అధ్యయన కేంద్రం సంచాలకులు ఆచార్య ఎ.పల్లవి, విశ్వ ఆయుర్వేద పరిషత్ కార్యదర్శి, సదస్సు కన్వీనర్ డాక్టర్ సాహితి, విశ్వ ఆయుర్వేద పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మాధవరావు చౌదరి, తమిళనాడు అధ్యక్షులు డాక్టర్ క్రితిక, తదితరులు పాల్గొన్నారు.

నకిలీ ధ్రువీకరణ పత్రాల కేసులో నిందితుడి అరెస్టు

మాధవధార, న్యూస్‌టుడే: నకిలీ దస్తావేజులు, స్టాంపులు, వివిధ ధ్రువీకరణ పత్రాలతో పలువురిని మోసం చేసిన నిందితుడిని శుక్రవారం పోలీసులు అరెస్టు చేసి, రిమాండ్‌కు తరలించారు. కంచరపాలెం పోలీసులు తెలిపిన వివరాలివి. మురళీనగర్ సుదర్శన్‌పార్క్ సమీపంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివాసం ఉంటున్న **కె.లీలాభరత్** (35) కొంతకాలంగా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. పలు స్థలాలకు సంబంధించి నకిలీ డాక్యుమెంట్స్‌తో పాటు జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు, ఫ్యామిలీ సర్టిఫికెట్లు... ఇలా ప్రభుత్వానికి సంబంధించిన అన్ని పత్రాలు, స్టాంపులు నకిలీవి సిద్ధం చేసి విక్రయిస్తున్నాడు. మోసపోయిన పలువురు బాధితులు సీపీ శంఖబ్రతబాగ్చీకి ఫిర్యాదు చేశారు. ఆయన సూచనలతో టాస్క్‌ఫోర్స్, కంచరపాలెం పోలీసులు లీలాభరత్ ఇంట్లో సోదాలు చేశారు. నకిలీ పత్రాలతో పాటు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకుని.. అతడిని అదుపులోకి తీసుకున్నారు. కంచరపాలెం సీఐ కె.రవికుమార్ ఆధ్వర్యంలో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ★ నిందితుడిపై గతంలో పలు కేసులు ఉన్నాయి. అతడు జైలు శిక్ష అనుభవించి, బయటకు వచ్చి మోసాలకు పాల్పడ్డాడని తెలిపారు.

(c) eenadu

భీమిలి

సినిమాలు
చిట్టివలస (తగరపువలస), న్యూస్‌టుడే
గణేశ్ - మన శంకర వరప్రసాద్ గారు
రామలక్ష్మి - భర్త మహాశయులకు విజ్ఞప్తి
తాతా - చిదంబరం గారు
సప్తగిరి - విత్‌లవ్

'పది'లో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి

పద్మనాభం, న్యూస్‌టుడే: పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో శత శాతం ఉత్తీర్ణత సాధించాలని మండల ప్రత్యేకాధికారిణి కె.జ్ఞానవేణి విద్యార్థులకు సూచించారు. బాపిరాజు తాళ్లవలస జిల్లా పరిషత్ ఉన్నత పరిషత్ పాఠశాలను శుక్రవారం సందర్శించారు. వంద రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలును పరిశీలించారు. ఇన్‌ఛార్జి ఎంపీడీవో వి.నగేష్, మండల విద్యాశాఖాధికారి పి.రమణ, ప్రధానోపాధ్యాయుడు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన రోడ్ల విస్తరణకు చర్యలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి జోన్ పరిధిలో ప్రధానమైన రోడ్లను త్వరితగతిన విస్తరించేందుకు సమగ్ర ప్రణాళికను రూపొందించాలని ఎమ్మెల్యే గంటా పేర్కొన్నారు. భీమిలిలోని తన విడిది కార్యాలయంలో శుక్రవారం భీమిలి, మధురవాడ జోన్లకు సంబంధించి ఆయా అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ నెలకొన్న సమస్యలతో పాటు చేపట్టాల్సిన అభివృద్ధి పనుల గురించి చర్చించారు. జెడ్సీలు టి.నాగేంద్రకుమార్, వి.అయ్యప్పనాయుడు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు శాంతిరాజు, నాయకులు చిక్కాల విజయబాబు, మన్యాల సోంబాబు, గంటా నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా
99122 22247 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

ఎండాడ, న్యూస్‌టుడే: ?: ఆర్టీవో లేఅవుట్ (సాగర్‌నగర్) ప్రధాన దారిలోని కాలువల్లో మురుగునీరు రోడ్డుపైకి రావడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది. - సతీష్‌కుమార్
✓: రోడ్డుపైకి మురుగు నీరు రాకుండా చర్యలు చేపడతాం. - రవి, వార్డు ఇన్‌స్పెక్టర్

?: లేఅవుట్(ఎండాడ)లో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. - స్థానికులు ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: సినీ పోలీసు (మధురవాడ) ఎదురుగా ఉన్న పరిసరాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. - రాజేష్ ✓: వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. - వేణు, విద్యుత్ ఏఈ

?: (ఫ్రేమ్ అపార్ట్‌మెంట్ పరిసరాల్లో వీధి కుక్కల బెడదతో ఆందోళన చెందుతున్నాం. - అపార్ట్‌మెంట్ వాసులు ✓: వీధి కుక్కల నివారణకు చర్యలు తీసుకుంటాం. - రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: సాంకేతిక కళాశాల (పీఎంపాలెం) దారిలో స్పీడ్ బ్రేకర్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. - స్థానికులు. ✓: పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - పీఎంపాలెం ట్రాఫిక్ పోలీసులు

?: జూ పార్కు(సాగర్‌నగర్) ఎదురుగా ఉన్న సముద్రపు ఒడ్డు ప్రాంతం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది.- సాగర్‌నగర్ వాసులు ✓: క్షేత్రస్థాయిలో దృష్టి సారించి చర్యలు తీసుకుంటాం. - ఆరిలోవ గస్తీ పోలీసులు.

స్వచ్ఛ ర్యాంకు ఊరికే రాదు

భీమునిపట్నం, న్యూస్‌టుడే

ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాల్సిన జీవీఎంసీ భీమిలి జోనల్ కార్యాలయం ముందే మురుగు తాండవిస్తోంది. ఇక్కడ పరిసరాలు ఆహ్లాదకరంగా ఉండాల్సి పోయి అపరిశుభ్రతకు నిలయంగా మారుతోంది. అటుగా వెళ్లే వారు ఇది చూసి ముక్కున వేలేసుకుంటున్నారు. భీమిలి ఉప్పుటేరు ఒడ్డున ప్రభుత్వం 2006లో రూ.50 లక్షలతో జోనల్ కార్యాలయాన్ని నిర్మించింది. దీని పరిధిలో జీవీఎంసీ 1, 2, 3, 4 వార్డులున్నాయి. ఆయా ప్రాంతాల్లో పారిశుద్ధ్య సిబ్బంది పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. దీనికి కేంద్ర బిందువుగా ఉండే జోనల్ కార్యాలయ పరిసరాలు మాత్రం అధ్వానంగా కనిపించడంతో పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. భూగర్భ డ్రైనేజీ ఈ కార్యాలయం ముందు నుంచి ప్రవహిస్తూ ఉప్పుటేరులో కలుస్తోంది. ఈ క్రమంలో అక్కడ మురుగు నిలిచిపోయి పరిసరాలు అధ్వానంగా ఉంటున్నాయి. ఇక్కడ విధులు నిర్వహించే సిబ్బంది సైతం నిత్యం అటు నుంచే రాకపోకలు సాగిస్తుంటారు. అయినా ఇక్కడి పరిసరాల పరిశుభ్రతపై దృష్టిని కేంద్రీకరించకపోవడం శోచనీయమని స్థానికులు పేర్కొంటున్నారు.

పరిశుభ్రతకు సరైన ప్రాధాన్యం ఇవ్వకపోతే జీవీఎంసీకి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమ ర్యాంకు ఎలా సాధ్యమవుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. అంటువ్యాధులు ప్రబలకుండా పరిశుభ్రత చర్యలు తీసుకునే ప్రయత్నంలో భాగంగా జీవీఎంసీ ప్రయాణికుల కోసం బస్‌స్టాండ్ల వద్ద, పర్యాటకుల కోసం బీచ్ వద్ద, వ్యాపారుల కోసం మార్కెట్ల వద్ద ప్రజా శౌచాలయాలను నిర్మించింది. క్లాప్ వాహనాలతో ఇంటింటికీ చెత్తను సేకరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ నెలా మూడో శనివారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర చేపడుతోంది. ఇటువంటి అంశాలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న అధికారులు కొన్ని అంశాలపై ఉదాసీనత విడనాడకపోతే అనుకున్న లక్ష్యాలు సాధ్యం కాదని పలువురు పేర్కొంటున్నారు.

భీమిలి జోనల్ కార్యాలయం ముందు నిలిచిన మురుగు నీరు

సుందరీకరణకు ఇలా చేయాలి..:
జోనల్ కార్యాలయం పరిసరాల్లో పచ్చదనం పెంచాలి. కాలువ ద్వారా ప్రవహిస్తూ వచ్చే మురుగునీరు నిలిచిపోకుండా నేరుగా ఉప్పుటేరులోకి వెళ్లేలా ఏర్పాటు చేయాలి. అలాగే మురుగునీటి శుద్ధి ప్రక్రియ చేపట్టాలి. కార్యాలయానికి వచ్చే సందర్శకులు కూర్చునేందుకు బెంచీలు ఉండాలి. ఆకర్షణీయమైన విద్యుద్దీపాలను ఏర్పాటు చేయాలి. ఇవన్నీ చేపడితే కార్యాలయం శోభాయమానంగా సంతరించుకుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఆ దిశగా అడుగులు వేయాలని కోరుతున్నారు.

ప్రాంగణ ఎంపికలో 55 మందికి ఉద్యోగాలు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెంలో ఉన్న సాంకేతిక పాలిటెక్నిక్ (ఎస్‌పీపీ) కళాశాలలో మద్రాస్ ఇంజినీరింగ్ ఇండస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రాంగణ నియామకాల ప్రక్రియ నిర్వహించారు. 270 మంది విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్, మెకానికల్, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు చెందిన 55 మంది విద్యార్థులు ఉద్యోగ అర్హత సాధించారని సంస్థ హెచ్ఆర్ తిరుపతి తెలిపారు. డిప్లొమా కోర్సును పూర్తి చేసిన వెంటనే చెన్నైలో ఉన్న తమ కార్యాలయంలో ఉద్యోగాలు చేయనున్నట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఆళ్వార్‌దాస్ గ్రూపు కార్యదర్శి డాక్టర్ ఎస్.వి.హెచ్.రాజేంద్ర, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుంకరి రాహుల్ ఆళ్వార్‌దాస్, వినీత రాహుల్, అకడమిక్ డైరెక్టర్ వి.శివరాంప్రసాద్, హెచ్ఆర్ అక్షతకొండూర్, ఉపాధికల్పనాధికారి కె.తులసీకృష్ణకుమార్, తదితరులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో నిర్వాహకులు

పాఠశాలల్లో 'పరీక్షా పే చర్చా'

భీమునిపట్నం, న్యూస్‌టుడే: విశాఖ జిల్లాలోని పరీక్షా పే చర్చా (పీపీసీ) కార్యక్రమాన్ని శుక్రవారం అన్ని యాజమాన్య హైస్కూళ్లు, జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు ప్రత్యక్షంగా వీక్షించడంతో విజయవంతమైందని భీమిలి ప్రభుత్వ డైట్ కళాశాల ప్రధానాచార్యులు జి.జి.ఎస్.నాగేశ్వరరావు అన్నారు. విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని లేకుండా చేయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమన్నారు.

ఆనందపురం, న్యూస్‌టుడే: నీళ్లకుండీల కూడలిలోని శ్రీసాయి స్వామి వివేకానంద పాఠశాలలో పరీక్ష పే చర్చా కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగాన్ని శుక్రవారం విద్యార్థులు వీక్షించారు. పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే మానసిక ఒత్తిడిని ఎలా అధిగమించాలి, ఏకాగ్రత పెంచుకునే మార్గాలు వంటి అంశాలను ప్రస్తావించినట్లు పాఠశాల కరస్పాండెంట్ లెంక సురేష్ తెలిపారు.

శతశాతం ఇంటి పన్ను వసూలు

ఆనందపురం, న్యూస్‌టుడే: ఆనందపురం మండలంలో శతశాతం ఇంటి పన్ను వసూలుతో బంటుపల్లి వారి కళలు పంచాయతీ చేరుకుంది. గ్రామ పంచాయతీలోని మొత్తం 536 ఇళ్లు, 14 దుకాణాలకు ఇంటి పన్ను వసూలు చేసినట్లు ఎంపీడీవో వి.జానికి శుక్రవారం వెల్లడించారు. ఈ ఏడాది పాత బకాయిలతో కలిపి రూ.9.79 లక్షలు వసూలు చేసినట్లు పేర్కొన్నారు. ఆమె పంచాయతీ కార్యదర్శి షేక్ షమ్మిని అభినందించారు.

టీం తారక్ ట్రస్టు అధ్యక్షునిగా వినోద్

చిట్టివలస(తగరపువలస),న్యూస్‌టుడే: సినీ హీరో జూనియర్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం టీం తారక్ ట్రస్ట్ విశాఖపట్నం జిల్లా అధ్యక్షునిగా తగరపువలసకి చెందిన **చోడి వినోద్** నియమితులయ్యారు. ట్రస్ట్ కేంద్ర కమిటీ నుంచి శుక్రవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రస్తుతం తగరపువలస సిటీవైడ్ ఎన్టీఆర్ అభిమానుల సంఘం అధ్యక్షునిగా ఉన్న తనకు ఈ పదవి మరింత బాధ్యతను పెంచిందన్నారు.

అధునాతన బస్ కాంప్లెక్స్ నిర్మాణం

చిట్టివలస (తగరపువలస),న్యూస్‌టుడే: తగరపువలసలో అధునాతన బస్ కాంప్లెక్స్‌ను త్వరలోనే నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే గంటా చెప్పారు. స్థానిక బంగ్లామెట్ట శివాలయానికి ఎదురుగా ఉన్న ప్రాంతంలో కాంప్లెక్స్ నిర్మాణానికి కేటాయించిన నాలుగు ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఆర్టీసీ ఆర్ఎం అప్పలనాయుడుతో కలిసి శుక్రవారం పరిశీలించారు. కాంప్లెక్స్‌తో పాటు వాణిజ్య అవసరాలకు అనుగుణంగా షాపింగ్ మాల్‌ను అందుబాటులోకి తేనున్నామన్నారు. జోనల్ కమిషనర్ నాగేంద్రకుమార్, జడ్పీటీసీ సభ్యులు గాడు వెంకటప్పడు, జీవీఎంసీ కోఆప్షన్ సభ్యురాలు, మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ కొప్పల ప్రభావతి, కొప్పల రమేష్, కార్పొరేటర్ గాడు చిన్నికుమారి లక్ష్మి పాల్గొన్నారు.

ద్విచక్రవాహన నిందితుల అరెస్టు

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: భీమునిపట్నం పోలీసు స్టేషన్ పరిధిలో ద్విచక్రవాహనాల దొంగతనానికి పాల్పడిన నలుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు క్రైం ఎస్ఐ శ్రీనివాసరావు తెలిపారు. గతనెల 27వ తేదీ రాత్రి చిట్టివలస సంతపేటలో భరత్‌కుమార్ రెడ్డి అనే ఉపాధ్యాయుడు తన ఇంటి ముందు పార్కింగ్ చేసుకున్న ద్విచక్రవాహనం చోరీకి గురైంది. దర్యాప్తు చేపట్టిన పోలీసులు తగరపువలసకి చెందిన కోట మనోహర్, ఐతి జగదీష్, చిప్పాడ వెంకట సాయి ఆకాశ్, సరగడ పోలయ్యరెడ్డిలను అరెస్టు చేశారు. స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.

ఆరోగ్య సంరక్షణపై అవగాహన

ఎండాడ, న్యూస్‌టుడే: స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సాధనలో భాగంగా పారిశుద్ధ్య సిబ్బందికి వాష్, సహాష్ సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చారు. శుక్రవారం ఎండాడలో జీవీఎంసీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో వాష్ ఇన్‌స్టిట్యూట్ జిల్లా కో-ఆర్డినేటర్ పి.లతాదేవి, రిసోర్స్ పర్సన్ హరి వెంకటరమణ పాల్గొని సుమారు 125 మంది పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య రక్షణ, జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.

నిర్వహణ కరవై.. స్వచ్ఛత దూరమై

స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఉత్తమంగా నిలవాలని అవగాహన సదస్సులు, చైతన్య ర్యాలీలు, ప్రకటనలు గుప్పిస్తున్నారు తప్ప అధ్వానంగా ఉన్న ప్రజా మరుగుదొడ్లను ఆధునికీకరించడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. మధురవాడ జోన్ పరిధిలో 5, 6, 7, 8 వార్డుల్లో బహిరంగ మల, మూత్ర విసర్జన రహితంగా చేయాలనే లక్ష్యంతో 2017లో రూ.లక్షలు వెచ్చించి సామాజిక మరుగుదొడ్లను నిర్మించారు. ప్రస్తుతం సరైన నిర్వహణ లేక పలుచోట్ల అధ్వానంగా మారాయి. 5వ వార్డు శివశక్తినగర్ పరిసరాల్లోని గాంధీనగర్ వద్ద ఉన్న ప్రజామరుగుదొడ్డి తలుపులు ఊడిపోయి దర్శనమిస్తున్నాయి. ఇదే సమస్యపై గతంలో తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టడంతో పరిస్థితి యథాస్థితికి చేరింది. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో ఆధునికీకరించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కొమ్మాది

తలుపులు ఊడిపోయి ఉన్న మరుగుదొడ్లు

నివాసాల చెంత.. సమస్యల తిష్ఠ

జీవీఎంసీ 6వ వార్డు జోసీ లే-అవుట్‌లో విష సర్పాలతో స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నివాసాల చెంతన పార్కు ఉండటం, దానిని జీవీఎంసీ అభివృద్ధి చేయకపోవడంతో తుప్పలు మొలిచి అధ్వానంగా మారింది. పార్కుకు ఆనుకుని ప్రధాన మురుగు కాలువ ప్రవహించడంతో విష సర్పాలు ఇళ్లలోకి ప్రవేశిస్తున్నాయని ఆవేదన చెందుతున్నారు. ఇదే ప్రాంతంలో ప్రైవేటు పాఠశాలలు సైతం ఉన్నాయి. విద్యుత్తు స్తంభాలు లేకపోవడంతో రాత్రివేళ రాకపోకలకు భయపడుతున్నారు. పాలకులు స్పందించి ఆయా సమస్యలను పరిష్కరించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కొమ్మాది

తుప్పలతో అధ్వానంగా మారిన పార్కు

అస్తవ్యస్తంగా బస్సు షెల్టర్

ఎండాడలో జాతీయ రహదారి పక్కనున్న బస్సు షెల్టర్ అస్తవ్యస్తంగా దర్శనమిస్తోంది. చుట్టూ పిచ్చి మొక్కలతో విష సర్పాలకు ఆవాసంగా మారింది. దీంతో ప్రయాణికులు వేచి ఉండేందుకు భయభ్రాంతులకు గురవుతున్నారు. దీంతో రోడ్ల పక్కన నిల్చొని బస్సు కోసం నిరీక్షించాల్సి వస్తోందని పలువురు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎండాడ

పేరుకున్న చెత్త.. దుర్వాసనతో చింత

8వ వార్డు పరిధి ముబారక్‌కాలనీ (ఎండాడ) ప్రధాన దారిలో వ్యర్థాలు పేరుకుపోవడంతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. దుర్వాసనతో పాటు దోమల తాకిడి అధికమైందని ఆవేదన చెందుతున్నారు. ఆయా ప్రాంతాల్లో చెత్త కుండీలు ఏర్పాటు చేస్తే ఈ బెడద కొంత తగ్గే అవకాశముందని చెబుతున్నారు. అలాగే ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఎండాడ

వైభవంగా మదన్‌మోహన్ స్వామి దేవాలయం వార్షికోత్సవం

ఆనందపురం, న్యూస్‌టుడే: గంభీరం ఐఐఎం రోడ్డులోని హరే కృష్ణ వైకుంఠంలో కొలువుదీరిన రాధా మదన్‌మోహన్ స్వామి మందిరం మొదటి వార్షికోత్సవం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ఉదయం పంచసూక్త హోమం, సాయంత్రం ఐఐఎం రోడ్డులో రంగురంగుల వస్త్రాలతో అలంకరించిన రథంలో స్వామి వారి ఉత్సవ విగ్రహాలను కొలువుదీర్చి రథోత్సవాన్ని హరి నామ సంకీర్తనలతో శోభాయమానంగా చేపట్టారు. అనంతరం అభిషేకాలు నిర్వహించారు. హరేకృష్ణ మూవ్‌మెంట్ తెలుగు రాష్ట్రాల అధ్యక్షుడు సత్యగౌరచంద్ర దాస, విశాఖ జిల్లా అధ్యక్షుడు డా.నిష్కించిన భక్తదాస, అంబరీష దాస తదితరులు పాల్గొన్నారు.

స్వామివారి రథోత్సవం

శ్రీరాధామదన్‌మోహన్ స్వామికి అభిషేకాలు నిర్వహిస్తున్న పండితులు

శరవేగంగా అభివృద్ధి పనులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి వాటిని సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. భీమిలి జోన్ మూడో వార్డు కృష్ణాకాలనీలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో రూ.1.27 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనతో పాటు కొత్తగా రూ.42 లక్షలతో నిర్మించిన సామాజిక భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వార్డుల్లో నిర్వహిస్తున్న పర్యటనల్లో భాగంగా గుర్తించిన సమస్యలకు జీవీఎంసీ తరపున నిధులను మంజూరు చేస్తున్నామన్నారు. ఇందు కోసం ప్రతీ వార్డులో రూ.15 కోట్లకు తక్కువ కాకుండా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కృష్ణాకాలనీలో అసంపూర్తిగా ఉండిపోయిన సామాజిక భవనాన్ని అన్నిరకాల హంగులతో పూర్తిచేసి అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కొత్తగా కేటాయించిన రూ.1.27 కోట్లతో మూడో వార్డులోని గొల్లలపాలెం, స్మిత్‌వీధి, నల్లివీధి, నేరెళ్లవలస కాలనీ, ఎగువపేట, అప్పికొండవీధి ప్రాంతాల్లో రోడ్లు, కాలువల వంటి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. జెడ్సీ టి.నాగేంద్రకుమార్, కార్పొరేటర్లు గంటా అప్పలకొండ, గాడు చిన్నికుమారి లక్ష్మి, పబ్లిక్‌వర్క్స్ ఈఈ వెంకటవాసు, డి.ఇ.ఇ. సురేష్, కూటమి నాయకులు గంటా నూకరాజు, గొలగాని నరేంద్ర కుమార్, కంటుభుక్త సునీత పాల్గొన్నారు.

కృష్ణాకాలనీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

సైబర్ దోపిడీకి అడ్డుకట్ట

ఎండాడ, న్యూస్‌టుడే: డిజిటల్ అరెస్టు పేరుతో విశ్రాంత హెడ్‌నర్సును బెదిరించి నగదు కాజేసేందుకు యత్నించిన సైబర్ కేటుగాళ్ల కుట్రను పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. నగరానికి చెందిన విశ్రాంత హెడ్‌నర్సుకు ఇటీవల గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేశారు. గతంలో కంబోడియాలో సైబర్ నేరాలకు పాల్పడి పోలీసులకు చిక్కిన ప్రధాన ఏజెంట్ షాదత్‌ఖాన్ వద్ద మీ పేరు కల్గిన కొన్ని డాక్యుమెంట్లు దొరికాయన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ సైబర్ నేరం కేసులో మీరూ ఉన్నారని భయపెట్టారు. ఈ అరెస్టు నుంచి తప్పించుకోవాలంటే తమ ఖాతాల్లో రూ.50 లక్షలు జమ చేయాలని, లేని పక్షంలో జైలుకు వెళ్లాల్సి వస్తుందని బెదిరించారు. దీంతో భయభ్రాంతులకు గురైన మహిళ ఎవరికీ చెప్పకుండా హడావుడిగా నగరంలోని యూనియన్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయానికి వెళ్లారు. తన పేరున ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్లు రద్దు చేసి నగదు తీసుకోవాలని సహాయ మేనేజర్ ఎం.అనిల్‌కుమార్‌కు తెలిపారు. ఆ సమయంలో సదరు మహిళ ఆందోళనను గమనించిన సహాయ మేనేజర్ ఆమెను విచారించి జరిగిన విషయం తెలుసుకున్నారు. ఈ వ్యవహారంపై అనుమానం వచ్చి గతంలో సీపీ శంఖబ్రతబాగ్చీ ఇచ్చిన వ్యక్తిగత ఫోన్ నెంబరుకు కాల్ చేసి విషయం తెలియజేశారు. ఆపై సైబర్ క్రైం పోలీసులు అప్రమత్తమై నగదు బదిలీ జరగకుండా చర్యలు తీసుకున్నారు. ఆపై బాధిత మహిళకు కౌన్సిలింగ్ ఇచ్చి భరోసా కల్పించారు. డిజిటల్ అరెస్టుల పేరుతో ఎవరైనా ఫోన్ చేసి బెదిరిస్తే నమ్మవద్దని వెంటనే సైబర్ పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు.

'కోస్టల్ సైక్లోథాన్'కు స్వాగతం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: సీఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పశ్చిమబెంగాల్ రాష్ట్రం బకాలి నుంచి కేరళ రాష్ట్రం కొచ్చిన్ వరకు చేపట్టిన కోస్టల్ సైక్లోథాన్ ర్యాలీ శుక్రవారం మధ్యాహ్నం భీమిలి తీరానికి చేరుకున్న సందర్భంగా వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. వందేమాతరం గీతం రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా ఈ కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. భీమిలి బీచ్‌వద్ద జరిగిన కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండంట్ సిద్ధాంత గోస్వామి మాట్లాడారు. తీర ప్రాంత రక్షణలో మత్స్యకారులు భాగస్వాములు కావాలన్నారు. స్థానిక మత్స్యకార నాయకులు మైలపల్లి షణ్ముఖరావు, గంటా నూకరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఐఎస్ఎఫ్ అధికారులు వికాస్ గుప్తా, రామకృష్ణ, సునీల్‌కుమార్, ఎ.కె.మహాపాత్ర, లలిత్‌కుమార్‌లను ఘనంగా సత్కరించారు.

సైకిళ్లతో ర్యాలీగా భీమిలి చేరిన సీఐఎస్ఎఫ్ అధికారులు, జవాన్లు

అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: న్యూరోటాలజీ విభాగంలో ప్రపంచవ్యాప్తంగా వస్తున్న మార్పులు, అత్యాధునిక జ్ఞానాన్ని ఏకీకృతం చేసి రోగులకు మెరుగైన చికిత్స అందించడమే లక్ష్యంగా సాయిప్రియా రిసార్ట్స్ (రుషికొండ)లో ఏషియన్ సూపర్ స్పెషాలిటీ ఈఎన్టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఇంటిగ్రేటెడ్ బ్యాలెన్స్ ఫోరమ్ (ఐబీఎఫ్)ఇండియా అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ముఖ్య అతిథి ప్రముఖ ఈఎన్టీ సర్జన్ డాక్టర్ ప్రదీప్ ఉండవల్లి మాట్లాడారు. యువ వైద్యులకు ఆచరణాత్మక శిక్షణ అందించడం వైద్య ప్రమాణాలను పెంచడమే ఈ సదస్సు నిర్వహణ ఉద్దేశమన్నారు. భారత్‌తో పాటు అమెరికా, లండన్ తదితర దేశాల నుంచి 300 మంది వైద్య నిపుణులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో ఈఎన్టీ సర్జన్ డాక్టర్ ప్రదీప్, తదితరులు

నర్సింగ్ వృత్తిలో ఉన్నత ప్రమాణాలపై దృష్టి

సాగర్‌నగర్: నర్సింగ్ వృత్తిలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడానికి ఆంధ్రప్రదేశ్ నర్సింగ్ కౌన్సిల్ ప్రత్యేక దృష్టి సారించిందని సంబంధిత రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.సుశీల పేర్కొన్నారు. గీతం డీమ్డ్ వర్సిటీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ నర్సింగ్‌లోని మెడికల్ సర్జికల్ నర్సింగ్ విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన జాతీయ సదస్సును ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆమె ప్రారంభించి మాట్లాడారు. నర్సింగ్ వృత్తిలోకి ప్రవేశించే ప్రవేశించేవారు ప్రతి ఐదేళ్లకోసారి తమ వివరాలను కౌన్సిల్‌లో విధిగా రిజిస్టర్ చేసుకోవాలన్నారు. జిమ్సర్ ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి, సంస్థల నిపుణులు హనీఫ్ మ్యాక్‌వెల్, డాక్టర్ ఎ.సీతాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సావనీర్‌ను ఆవిష్కరిస్తున్న కె.సుశీల, గీతాంజలి తదితరులు

శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: మధురవాడ పరిసర ప్రాంతాల్లో శాంతిభద్రతలను మరింత పటిష్ఠం చేయడం, నేర కార్యకలాపాలను అరికట్టడం లక్ష్యంగా ప్రాంతాల వారీగా కార్డెన్ సెర్చ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పీఎంపాలెం పోలీసు స్టేషన్ సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. శుక్రవారం కొమ్మాది దరి సేవానగర్, సాయిరాం కాలనీల్లో ఎస్సై సంతోష్, సిబ్బంది పాల్గొని కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా విస్తృతంగా గాలింపు చర్యలు, వాహనాల తనిఖీలు నిర్వహించారు. రెండు నివాస సముదాయాల్లో అనధికారికంగా బెల్టు మద్యం విక్రయిస్తున్నట్లు నిర్ధారించుకుని ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఎలాంటి పత్రాలు లేని నాలుగు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకుని స్టేషన్‌కు తరలించారు.

మధురవాడ, న్యూస్‌టుడే: పీఎంపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో పలు ప్రాంతాల్లో సీఐ బాలకృష్ణ సారథ్యంలో సేవానగర్, సాయిరాంకాలనీ ప్రాంతాల్లో ఎస్ఐ సంతోష్, సిబ్బంది కలిసి తనిఖీలు చేపట్టారు. రెండు బెల్టు దుకాణాలను గుర్తించి సీసాలను స్వాధీనం చేసుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. రికార్డులు లేని నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.

బహిరంగ ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటయిన విశాఖపట్నం బస్తీ, టి.పి.టి. కాలనీ కాపురస్తులు లేటు మునకాల పూర్ణ రామచంద్ర రెడ్డి గారి భార్య శ్రీమతి మునకాల ప్రభావతి గారికి అక్షర జ్ఞానం లేకపోవటం ఆసరాగా తీసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆమెవద్ద కొన్ని దస్తావేజులపై వేలిముద్రలు వేయించి తీసుకునియున్నారు. ఉత్తరోత్తర సదరు దస్తావేజులను వినియోగించి ఆమె ఆస్తులపై అక్రమ లాభం పొందుటకు ప్రయత్నిస్తున్నారని తెలియవచ్చినది. కాబట్టి సదరు దస్తావేజులపై ఎటువంటి లావాదేవీలు జరిపిననూ అవి చెల్లనేరవనియు, నా క్లయింటును బంధింపజాలవనియు యిందుమూలంగా యావన్మందికి హెచ్చరించడమైనది.

ఎం. రాందాస్, అడ్వకేట్
ప్లాట్ నెం.191, డోర్ నెం.50-116-1,
1వ అంతస్తు, రాయల్ కోర్ట్, సీతమ్మధార,
విశాఖపట్నం-530013.
విశాఖపట్నం
తేది. 06.02.2026 సెల్: 9348186105

అర్ధరాత్రి ద్విచక్రవాహనానికి నిప్పు

పీఎంపాలెం, న్యూస్‌టుడే: పీఎంపాలెం పరిధి ఆర్‌హెచ్ కాలనీలో ఆకతాయిలు బరి తెగిస్తున్నారు. మద్యం మత్తులో ఆస్తుల విధ్వంసానికి ఒడిగడుతున్నారు. గురువారం అర్ధరాత్రి ఓ ద్విచక్రవాహనానికి నిప్పు పెట్టిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపిన వివరాలిలా.. ఆరో వార్డు ఆర్‌హెచ్ కాలనీలో నివసిస్తున్న ఓ.గౌరీశంకర్ (29) సీతమ్మధార కిమ్స్ ఆసుపత్రిలో వార్డు బాయ్‌గా పని చేస్తున్నాడు. గురువారం రాత్రి 9 గంటలకు తన ఇంటి ముందు ద్విచక్రవాహనం (యాక్టివా) పార్కింగ్ చేసి నిద్రపోయాడు. ఉదయం 7.20 గంటలకు బయటకు వచ్చి చూస్తే వాహనం కనిపించలేదు. దీంతో పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో పోలీసులు పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలించగా ఎ.రాము అనే యువకుడితో పాటు మరికొందరు అర్ధరాత్రి స్కూటీని స్థానిక యూపీహెచ్‌సీ సమీపానికి తీసుకొచ్చి నిప్పు పెట్టినట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నామని సీఐ తెలిపారు. ★ ఆర్‌హెచ్ కాలనీకి చెందిన ఓ రౌడీషీటర్ నేర సంబంధిత కేసులో రిమాండ్ ఖైదీగా కారాగారంలో ఉన్నాడు. గురువారం అతని పుట్టినరోజు కావడంతో కొంత మంది యువకులు అర్ధరాత్రి స్థానికంగా నివాసాల మధ్య రోడ్లపై వేడుకలు నిర్వహించారు. మద్యం మత్తులో కాలనీలో తీవ్ర హంగామా సృష్టించారు. మద్యం సీసాలను రోడ్లపై బద్దలకొట్టి, కేకలు వేస్తూ స్థానికులను భయభ్రాంతులకు గురిచేశారు. ఇదే మత్తులో ఇంటి ముందు పార్కింగ్ చేసిన ద్విచక్రవాహనాన్ని దూరంగా తీసుకువెళ్లి నిప్పు పెట్టి తగలబెట్టారని భావిస్తున్నారు.

ఆర్‌హెచ్ కాలనీలో ఆకతాయిలు నిప్పు పెట్టడంతో కాలిపోయిన ద్విచక్రవాహనం

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

పీఎంపాలెం, న్యూస్‌టుడే: కారుషెడ్డు కూడలి వద్ద మూడు రోజుల క్రితం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గుర్తు తెలియని వృద్ధ మహిళ కేజీహెచ్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందిందని పీఎంపాలెం సీఐ జి.బాలకృష్ణ తెలిపారు. జాతీయ రహదారిపై కూడలి దాటుతుండగా గుర్తు తెలియని వాహనం ఆమెను ఢీకొట్టిందన్నారు. తీవ్ర గాయాలవ్వడంతో కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమెకు 65 నుంచి 70 ఏళ్ల వయసు ఉంటుందన్నారు. మృతదేహం కేజీహెచ్ శవాగారంలో ఉందని, ఆచూకీ లభిస్తే 9440796060 నెంబర్లకు తెలియజేయాలన్నారు.

అదనపు ఆర్టీసీ సర్వీసులు పెంచాలని ఆందోళన

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా అదనపు ఆర్టీసీ సర్వీసులను పెంచాలని సీపీఎం కార్పొరేటర్ డా.బి.గంగారావు డిమాండ్ చేశారు. శుక్రవారం భీమిలి గంటస్తంభం నుంచి పాత బస్‌స్టాండ్ వరకు కార్యకర్తలతో కలిసి ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్టీసీ బస్సుల ముందు నిరసన వ్యక్తం చేశారు. కరపత్రాలను పంపిణీ చేశారు. సీపీఎం నాయకులు ఎస్.అప్పలనాయుడు, డి.బాలాజీ, ఆర్.నర్సింగరావు, పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఉప విద్యాశాఖాధికారి ఆకస్మిక తనిఖీ

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి సన్‌స్కూలును జిల్లా ఉప విద్యాశాఖాధికారి సోమేశ్వరరావు శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. పదోతరగతి విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ రానున్న పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణులు అయ్యేందుకు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని కోరారు. అలాగే సాయంత్రం వేళ విద్యార్థులకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

(c) eenadu

విశాఖ తూర్పు

10న రాతపరీక్ష

విశాఖలీగల్, న్యూస్‌టుడే: జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ (డీఎల్‌ఎస్‌ఏ)లో శాశ్వత ప్రాతిపదికన నియమించే ఉద్యోగాలకు 10న రాతపరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గతంలోనే దరఖాస్తులు ఆహ్వానించామని, అభ్యర్థులకు హాల్‌టికెట్లు పంపించామన్నారు. ఆ రోజున ఏయూ ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాలలో పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు సంబంధిత వెబ్‌సైట్‌లో, జిల్లా కోర్టు ప్రాంగణంలోని సంస్థ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ 12 గంట మధ్య

పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769

మద్దిలపాలెం: 9912120229

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: 11వ వార్డు పరిధి కైలాస్‌నగర్‌లో మూడు రోజులుగా కొళాయి నీరు సరఫరా జరగక ఇబ్బందులు పడుతున్నాం. -వి.సత్యనారాయణ, కైలాస్‌నగర్ ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి సమస్య పరిష్కరిస్తాం. -చంద్రశేఖర్, సూపర్‌వైజర్, మంచినీటి సరఫరా విభాగం

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ?: 19వ వార్డు లాసెన్స్‌బే కాలనీలో రహదారిపై వ్యర్థాలు పేరుకుపోయాయి. - అప్పలనాయుడు ✓: తక్షణమే సిబ్బందిని పంపించి సమస్య పరిష్కరిస్తాం. - శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

స్పందనకు వందనం

ఎట్టకేలకు శుభ్రత పనులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పరిధి శ్రీకృష్ణాపురం వీధి కాలువల్లో కొద్ది రోజులుగా వ్యర్థాలు పేరుకుపోయాయి. దీనివల్ల స్థానికులు దుర్వాసన, దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ఇటీవల 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి శానిటరీ ఇన్‌స్పెక్టర్ పి.వెంకటేశ్వరరావు స్పందించారు. సిబ్బందితో శుభ్రత పనులు చేపట్టి సమస్య పరిష్కరించారు.

వీధి దీపాలకు మరమ్మతులు

ఆరిలోవ, న్యూస్‌టుడే: 11వ వార్డు పరిధి బీసీ పాయింట్, భరత్‌నగర్ కొండ సమీప వీధుల్లో కొన్ని వీధి దీపాలు కొద్ది రోజులుగా వెలగడం లేదు. ఈ సమస్యపై 'ఈనాడు'లో వెలువడిన వార్తాంశానికి వీధి దీపాల పర్యవేక్షకులు ఎం.రామకృష్ణ స్పందించారు. సిబ్బందితో మరమ్మతులు చేపట్టి సమస్య పరిష్కరించారు.

12న ఆటో బంద్

హెచ్‌బీకాలనీ, (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ఆటో, మోటార్ డ్రైవర్ల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని ఏఐటీయూసీ ఆటో ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి పడాల.గోవింద్ అన్నారు. శుక్రవారం ఎంవీపీకాలనీలో, ఉడా అపార్ట్‌మెంట్ కోస్టల్ బ్యాటరీ ఆటోస్టాండ్ వద్ద ఆటో యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించారు. నాయకులు మధురెడ్డి, ఎ.శ్రీను, గోవింద్, పి.కృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

వినతుల స్వీకరణ

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: లాసన్స్‌బే కాలనీ భాజపా కార్యాలయంలో శుక్రవారం ఉదయం వారధి కార్యక్రమంలో భాగంగా ఉత్తర ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు, 20 సూత్రాల కమిటీ ఛైర్మన్ లంక దినకర్ ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు మాట్లాడుతూ దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. జనసేన వారధి రాష్ట్ర ఇన్‌ఛార్జి పావని, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి సుజాతరాజ్, జనసేన వారధి కోఆర్డినేటర్ మూల వెంకటరావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసిని ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రాకపోకలకు ఇక్కట్లు

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఉషోదయ కూడలి నుంచి బీచ్‌రోడ్డు వైపు వెళ్లున్న మార్గంలో సందిగుడి వద్ద సుమారు అర కిలోమీటరు మేర రహదారి దెబ్బతినడంతో ద్విచక్ర వాహన చోదకులు అవస్థలు పడుతున్నారు. ప్రమాదాల బారిన పడుతున్నారు. ఈ విషయం ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు వద్ద ప్రస్తావించగా ఉషోదయ, లాసన్స్‌బే కాలనీలో పలు రహదారుల నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. త్వరలో పనులు చేపడతామన్నారు.

ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: శ్రీనగర్ యాత్రకు వెళ్లే వారికి ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఎయిర్ ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. మార్చి 13 నుంచి 18 వరకు సాగే యాత్రకు రూ.44,490, రూ.45,915, రూ.56,070 ధరల్లో ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గలవారు విశాఖ రైల్వేస్టేషన్‌లో ఐఆర్‌సీటీసీ కార్యాలయంలో గాని, 89789 31964 నంబరులో గాని సంప్రదించాలని సూచించారు.

యువ క్రికెటర్లకు అభినందనలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: భారత అండర్-19 క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలుపొందడం దేశానికే గర్వకారణమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు అభిప్రాయపడ్డారు. జట్టులో చెలరేగి ఆడిన వైభవ్ సూర్యవంశీతో పాటు, ఇతర క్రికెటర్లకు వారు అభినందనలు తెలిపారు.

మార్చిలో ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: హోలీ పండగ దృష్ట్యా మార్చిలో ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేరు సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. సంబల్‌పుర్-ఈరోడ్, విశాఖ-తిరుపతి, విశాఖ-బెంగళూరు, విశాఖ-చర్లపల్లి, విశాఖ-షాలిమార్, పూరీ-పట్నా, పూరీ-ఉధ్నా, భువనేశ్వర్-యశ్వంత్‌పుర్, భువనేశ్వర్-దనపూర్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నారు.

అంతర్జాతీయ సదస్సు ప్రారంభం

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సౌత్‌ప్రియా రిసార్ట్ (రుషికొండ)లో ఏపీయన్ సూపర్ స్పెషాలిటీ ఈఎన్‌టీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగే ఇంటిగ్రేటెడ్ బ్యాలెన్స్ ఫోరం (ఐబీఎఫ్)ఇండియా అంతర్జాతీయ సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. ఈఎన్‌టీ సర్జన్ డాక్టర్ ప్రదీప్ ఉండవల్లి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. యువ వైద్యులకు ఆచరణాత్మక శిక్షణ అందించడం, వైద్య ప్రమాణాలను పెంచడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశమన్నారు.

తీరానికొచ్చే... కనువిందు చేసే

విశాఖ తీరంలో త్వరలో జరగబోయే నౌకాదళ పండగ ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ(ఐఎఫ్‌ఆర్)కు నగరం ముస్తాబవుతోంది. ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించతలపెట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా సాగర జలాల్లో తీరానికి చేరువగా వచ్చిన నౌక బీచ్‌కు వచ్చిన సందర్శకులకు కనువిందు చేసింది. - ఈనాడు, విశాఖపట్నం

నత్తనడకన కుటుంబ సర్వే

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

తూర్పు నియోజకవర్గంలో యూఎఫ్‌ఎస్ (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) నత్తనడకన సాగుతోంది. ప్రతి వార్డులో సచివాలయ సిబ్బంది గత కొద్ది రోజులుగా ఈ ప్రక్రియలో నిమగ్నమై ఉన్నప్పటికీ ఒక ఇంటి వద్దే దాదాపు అరగంట సమయం పడుతుండడంతో ఒక రోజులో అయిదారు ఇళ్లకు మించి సర్వే జరగడం లేదు.

★ కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల సంఖ్య, అందరి ఆధార్ వివరాలు, ఇంటి చిరునామా, ఫొటో, వార్షికాదాయ ధ్రువపత్రం, ప్రభుత్వం నుంచి అందుతున్న పథకాల వివరాలు, కరెంట్ బిల్లు, టీవీ, వాహన రకం, రిజిస్ట్రేషన్ నంబరు, వారి వద్ద ఉన్న ఫోన్ రకం, చరవాణి సంఖ్య ఇలా 30 రకాల ప్రశ్నలు నమోదు చేయాలి. వివరాలతో కార్యదర్శి బయోమెట్రిక్ వేయాలి. ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమంది వివరాలు నమోదు చేసి అన్ని సార్లు ఆధార్‌ఓటీపీ లేదా బయోమెట్రిక్ వేయాల్సి ఉంటుంది. దీంతో సచివాలయంలో నిత్య విధులకు అదనంగా గడపగడపకూ ఈ సర్వే చేపట్టాల్సి రావడంతో సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.

★ ఈ ప్రక్రియలో సిబ్బంది ఎంతో ఓపికగా ఉంటూ వివరాలు సేకరించడానికి వెళ్తుంటే దాదాపు 20 నుంచి 30 నిమిషాల సమయం కేటాయించేందుకు ప్రజలు నిరాకరిస్తున్నారు. అలాగే అన్ని వివరాలు చెబితే పథకాలు ఆగిపోతాయేమోనని వెనకడుగు వేస్తున్నారు.

ఓ ఇంటి వద్ద సర్వే నిర్వహిస్తున్న సచివాలయ సిబ్బంది

నియోజకవర్గంలోని సచివాలయాలు	93
సర్వేకు వినియోగిస్తున్న సిబ్బంది	640
కుటుంబాల సంఖ్య	1,06,504
ఇప్పటి వరకు సర్వే పూర్తయినవి	30,000

ప్రజలు సహకరించాలి

ఇంటింటికీ వచ్చే సచివాలయ సిబ్బందికి ప్రజలు వివరాలు అందించి సహకరించాలి. ఇది కేవలం కుటుంబాల సంఖ్య కోసం చేస్తున్న సర్వే మాత్రమే. ప్రజల ఆర్థిక స్థితిగతులు తెలుసుకుని వారి సంక్షేమానికి ఇంకా ఎలాంటి చర్యలు చేపట్టాలో తెలుసుకునేందుకు ఈ ప్రక్రియ జరుగుతోంది. ప్రస్తుతం పొందుతున్న పథకాలన్నీ యథావిధిగా అందుతాయి. అపోహలు నమ్మవద్దు. సిబ్బందికి వివరాలు అందించి సహకరించాలి. -శివప్రసాద్, జెడ్సీ, జోన్-3

బీచ్‌రోడ్డు సుందరీకరణ

తీరంలో గట్టు నిర్మాణ పనులు చేపడుతున్న సిబ్బంది

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐ.ఎఫ్.ఆర్)కు దేశ విదేశాల నుంచి అధిక సంఖ్యలో అతిథులు, పర్యాటకులు రానుండడంతో నగరంలోని బీచ్‌రోడ్డును అంతర్జాతీయ ప్రమాణాలకు తగిన రీతిలో తీర్చిదిద్దుతున్నారు. ఆర్.కె.బీచ్ కాళీమాత ఆలయం నుంచి పార్క్ హోటల్ వరకు సుమారు 2.50 కిలోమీటర్ల మేర బీచ్‌రోడ్డు రూపురేఖలను రూ.2కోట్ల వ్యయంతో అందంగా తీర్చిదిద్దుతున్నారు. ఇప్పటికే బీటీ రహదారుల నిర్మాణ పనులు పూర్తయ్యాయి. ★ పలు చోట్ల కాలిబాటలు విరిగిపోవడంతో వాటికి మరమ్మతులు చేపట్టి రంగులు వేస్తున్నారు. ★ బీచ్‌రోడ్డులోని బొమ్మలకు రంగులు వేస్తున్నారు. డివైడర్లపై ఉన్న వాటితో పాటు తీరానికి ఎదురుగా ఉన్న పూలు, ఏనుగు, తదితర బొమ్మలను అందంగా కనిపించేలా తీర్చిదిద్దుతున్నారు. విద్యుత్ లైట్లు ఏర్పాటు చేసి పచ్చదనం కోసం వివిధ రకాల మొక్కలు నాటారు. మిగిలిన పనులు త్వరలో చేపడతామని ఏఈ దేవి తెలిపారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మద్దిలపాలెం, విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: 18వ వార్డులో రూ.13లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించనున్న మురుగు కాలువల నిర్మాణానికి వార్డు కార్పొరేటర్ గొలగాని మంగవేణితో కలిసి ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన స్థానికుల నుంచి సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వార్డు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి సిబ్బందికి సూచనలు చేశారు. ఏఈ అప్పలనాయుడు, వార్డు నాయకులు గొలగాని పోలారావు, కారి రామారావు, సింహాద్రి, మసేను కాలనీ సంఘాల ప్రతినిధులు, పొదుపు సంఘాల మహిళలు పాల్గొన్నారు.

ఆరిలోవ, న్యూస్‌టుడే: 13వ వార్డు పరిధి లక్ష్మీపార్వతినగర్, వెర్నిదుర్గానగర్, శివశంకర్‌నగర్, సిద్ధార్థనగర్‌లలో సీసీ రోడ్లు, కాలువల నిర్మాణానికి శుక్రవారం కార్పొరేటర్ కె.సునీతతో కలిసి ఎమ్మెల్యే రామకృష్ణబాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ వార్డులో రూ.77.15 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షుడు ఏడువాక సన్యాసిరావు, టి.బాలాస్వామి, పి.ధర్మారావు, ఎం.జక్కన్న, వెంకటరావు, షేక్ ఖాదర్ బాషా, కూటమి నాయకులు, జీవీఎంసీ ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వెలగపూడి తదితరులు

ఆర్థిక స్థైర్యం సాధన దిశగా 2026-27 బడ్జెట్

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ప్రపంచ ఆర్థిక అస్థిరతలు, అంతర్జాతీయ పరిణామాల మధ్య ఉత్పాదకత పెంపు, ఆర్థిక స్థైర్యం సాధన దిశగా ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రయత్నిస్తోందని సిదార్ సంస్థ ఉపాధ్యక్షుడు ఆచార్య డి.హరినారాయణ అన్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం అర్థశాస్త్ర సెమినార్ హాలులో బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న టారిఫ్‌లు, ఆర్థిక ఆంక్షలు, వ్యూహాత్మక వాణిజ్య మార్పుల నేపథ్యంలో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందాల వైపు దేశాలు కదులుతున్నాయన్నారు. కొన్ని సందర్భాల్లో ప్రధాన కరెన్సీలపై ఆధారపడకుండా వాణిజ్య వ్యవస్థలను పరిశీలిస్తున్నాయని పేర్కొన్నారు. విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం పూర్వ ఉపకులపతి ఆచార్య ఆర్.సుదర్శనరావు మాట్లాడుతూ ఆర్థిక క్రమశిక్షణ కొనసాగింపుతో పాటు వృద్ధి సాధనపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. విభాగాధిపతి ఆచార్య బి.లిల్లీ గ్రేస్ యూనిస్, చార్టర్డ్ అకౌంటెంట్ వై.సూర్యచంద్రరావు, ఆచార్య డి.ఆశాలత, ఆచార్య వి.వి.ఎస్.రామకృష్ణ, విద్యార్థులు, పరిశోధకులు పాల్గొన్నారు.

ఆచార్య హరినారాయణను సత్కరించి జ్ఞాపిక అందిస్తున్న ఏయూ అర్థశాస్త్ర విభాగ ఆచార్యులు

'తప్పుడు కేసులు సరికావు'

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: అంబటి రాంబాబుపై దాడి చేసి ఆయనపైనే తప్పుడు కేసులు పెట్టడం సరికాదని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ఆరోపించారు. తప్పుడు కేసుల వ్యవహారంపై తాము న్యాయపరంగా పోరాటం చేస్తామన్నారు. శుక్రవారం మద్దిలపాలెంలో ఉన్న వైకాపా కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సిట్ నివేదికలో జంతు కొవ్వు కలవలేదని చెప్పిన తరువాత కూడా మరో కమిటీ ఎందుకు అని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, చింతలపూడి వెంకటరామయ్య, తదితరులు పాల్గొన్నారు.

వయోజనులు చదువుపై దృష్టి పెట్టాలి

పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ఇప్పటి వరకు చదువుకోని వారు అక్షరాంధ్ర కార్యక్రమంలో పాల్గొని చదువు నేర్చుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిరప్రసాద్ సూచించారు. రామ్‌నగర్ సమీప భానోజీనగర్‌లోని అక్షరాంధ్ర సెంటర్‌ను శుక్రవారం సాయంత్రం కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సందర్శించారు. సెంటర్‌లోని వయోజనులతో, వారికి స్వచ్ఛందంగా బోధిస్తున్న పొదుపు సంఘాల మహిళలతో మాట్లాడారు. ఈ కేంద్రం నిర్వహణ తీరుతెన్నులపై వివరాలు తెలుసుకున్నారు. యూసీడీ పీడీ సరోజిని తదితరులు పాల్గొన్నారు.

వైకాపా పాలనలో వైఫల్యాలెన్నో..

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: తిరుమలలో హిందూ సంప్రదాయాలను నిర్వీర్యం చేసే విధంగా అప్పటి వైకాపా నేతలు వ్యవహరించారని 20 సూత్రాల కార్యక్రమాల అమలు ఛైర్మన్ లంక దినకర్ ఆరోపించారు. లాసన్స్‌బే కాలనీ భాజపా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ నెయ్యి వినియోగించి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ పాలనలో ఎన్నో వైఫల్యాలు ఉన్నాయని, వాటిని కప్పిపుచ్చుకునేందుకు ప్రాంతాల వారీగా ప్రజల్ని రెచ్చగొట్టారని వ్యాఖ్యానించారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుజాతరాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి సుహాసినీ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న లంక దినకర్

బూత్ నిర్వహణపై తెదేపా కార్యశాల

హాజరైన పట్టాభిరామ్, కృష్ణ, ఇతర నాయకులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : అమరావతిలోని తెదేపా రాష్ట్ర కార్యాలయంలో 'స్టేట్ టు బూత్, లీడర్ టు క్యాడర్' పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బూత్ మేనేజ్‌మెంట్‌పై కార్యశాల నిర్వహించారు. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు చోడె వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణతో పాటు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న, కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు, మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ గౌస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై శిక్షణ ఇచ్చి, బూత్ నిర్వహణపై మెలకువలు సూచించారని వారు పేర్కొన్నారు.

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

కార్పొరేషన్, జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సైబర్ మోసాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ సూచించారు. శుక్రవారం నగరంలోని మహిళా కళాశాల సమీప డబ్ల్యూఎన్ఎస్ సంస్థలో సైబర్ నేరాల నివారణ, భద్రత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ... డిజిటల్ లావాదేవీల సమయంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ మోసం జరిగినట్టు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఫోరం సంయుక్త కార్యదర్శి కిషోర్, సహాయ సంచాలకురాలు సీమా సిక్రీ, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

క్రికెట్ పోటీల విజేత గాయత్రి కళాశాల

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఆంధ్రవిశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల క్రికెట్ పోటీలలో భాగంగా శుక్రవారం టీబీకే కళాశాల, రుషికొండ గాయత్రి కళాశాల మధ్య పోటీ జరిగింది. ఇందులో గాయత్రి కళాశాల విజయం సాధించింది. విజేత, రన్నర్‌గా నిలిచిన రెండు కళాశాలల క్రీడాకారులను ఏయూ వ్యాయామ విద్యా సంచాలకులు ఆచార్య ఎన్.విజయ మోహన్ అభినందించి జ్ఞాపికలు, సర్టిఫికేట్లు అందించారు. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గాయత్రి కళాశాల క్రీడాకారుడు మహేష్‌కు లభించింది.

విజేతలను అభినందిస్తున్న ఆచార్య ఎన్.విజయమోహన్

దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

విశాలాక్షినగర్, మద్దిలపాలెం, న్యూస్‌టుడే: లేబర్ కోడ్స్ రద్దుకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన నిర్వహించనున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ విశాఖ జిల్లా ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ కాసుబాబు కోరారు. ఈ మేరకు హనుమంతువాక ఆటో స్టాండ్ వద్ద శుక్రవారం నిర్వహించిన గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటలకు సరస్వతి పార్కు నుంచి సాగే ర్యాలీలో పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

★ ఇదే విషయంపై మద్దిలపాలెం ఆటోమోటివ్ ముఠా కార్మికుల(సీఐటీయు)తో కూడా సమావేశం నిర్వహించారు.

మాట్లాడుతున్న ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుబ్బారావు

చెల్లని చెక్కు కేసులో ఏడాది జైలు

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: చెల్లని చెక్కు కేసులో విశాఖలోని పెద్దవాల్తేరుకు చెందిన దేవినేని ప్రమీల అనే మహిళకు ఏడాది జైలుశిక్షతోపాటు ఫిర్యాదుదారుకు రూ.8 లక్షలు చెల్లించాలని ఆదేశిస్తూ ఖమ్మం రెండో అదనపు ప్రథమశ్రేణి కోర్టు న్యాయమూర్తి శుక్రవారం తీర్పు వెలువరించారు. ఖమ్మం నగరంలోని పాకబండ బజార్‌కు చెందిన ఫిర్యాదుదారు అంబల వెంకటేశ్వర్లు తన న్యాయవాది ద్వారా దాఖలు చేసిన కేసులో ఈ తీర్పునిచ్చారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: బీఆర్టీఎస్ మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆ వివరాలిలా.. కాకినాడ ఏపీఎస్పీ క్వార్టర్స్‌కు సమీపంలో నివాసం ఉంటున్న బంగారు రాజేష్(35) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్వస్థలమైన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరుగుతున్న రాజులమ్మ పండగకు కుటుంబ సభ్యులతో శుక్రవారం కాకినాడ నుంచి కారులో బయలుదేరారు. సింహాచలంలో కొంతమంది బంధువులను ఎక్కించుకుని మొత్తం ఏడుగురితో అడివివరం మీదుగా హనుమంతువాక బీఆర్‌టీఎస్ మధ్య దారిలో వెళ్తుండగా ధారపాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నడుపుతున్న రాజేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇదే వాహనంలో మృతుడి భార్య, కుమారుడు సహా బంధువులకు స్వల్పగాయాలు కావడంతో వారిని సమీప ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

జైలు నుంచి సీపీఎం నాయకుడి విడుదల

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: అనకాపల్లి జిల్లా సీపీఎం కార్యదర్శి వర్గ సభ్యుడు ఎం.అప్పలరాజు శుక్రవారం సాయంత్రం కేంద్ర కారాగారం నుంచి విడుదలయ్యారు. ఆయనకు సీపీఎం నాయకులు ఆర్కేఎస్వీ కుమార్, పి.శంకర్, నరేంద్రకుమార్ తదితరులు స్వాగతం పలికారు. 'అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేట పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వం అధిక సంఖ్యలో మందుల పరిశ్రమలు, మిత్తల్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటుకు బలవంతపు భూసేకరణ ప్రక్రియ చేపడుతోంది. ఇందుకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న అప్పలరాజును గత ఏడాది డిసెంబరు 24వ తేదీన అక్రమంగా అరెస్ట్ చేశారు. గతంలో హెటిరో పరిశ్రమ ఏర్పాటుపైనా పోరాటం చేయగా 19 అక్రమ కేసులు నమోదు చేశారు.' అని సీపీఎం నాయకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలని వ్యక్తిత్వ వికాస శిక్షకులు మేధా చిరంజీవి అన్నారు. శుక్రవారం వెంకోజీపాలెం సీఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో పదోతరగతి విద్యార్థులకు కె.ఎస్.డి.ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పరీక్షలను ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతున్నప్పుడు సమయపాలన పాటించాలన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు మాట్లాడుతూ ఇటువంటి సదస్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం విశ్రాంత వీసీ ఎం.ముత్యాలనాయుడు, ట్రస్టు నిర్వాహకులు కాకి.గంగరాజు, రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు

టూరిజం ప్రాజెక్టు అభివృద్ధిపై దృష్టి

సిరిపురం (ఏయూ ప్రాంగణం), న్యూస్‌టుడే: కైలాసగిరి, కంబాలకొండ, జూపార్క్‌లను కలిపి టూరిజం ప్రాజెక్టుగా అభివృద్ధి చేయాలని మంత్రి నారాయణ అధికారులను ఆదేశించారు. వెలగపూడిలోని తన కార్యాలయంలో వీఎంఆర్డీఏ కమిషనర్ ఎన్.తేజ భరత్ ఇతర అధికారులతో శుక్రవారం వీఎంఆర్డీఏ చేపడుతున్న బృహత్తర ప్రణాళిక, రహదారుల ప్రగతి తదితర కీలక అంశాలపై సమీక్షించారు. నిర్దేశిత కాల వ్యవధిలో పనులన్నీ పూర్తి కావాలని ఆదేశించారు. ప్రస్తుతం జరుగుతున్న పనుల పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ విద్యుల్లత, జీవీఎంసీ కమిషనర్ కేతన్‌గార్గ్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

యిందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటయిన విశాఖపట్నం బస్తీ, టి.పి.టి. కాలనీ కాపురస్తులు లేటు మునకాల పూర్ణ రామచంద్ర రెడ్డి గారి భార్య శ్రీమతి మునకాల ప్రభావతి గారికి అక్షర జ్ఞానం లేకపోవటం ఆసరాగా తీసుకుని కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆమెవద్ద కొన్ని దస్తావేజులపై వేలిముద్రలు వేయించి తీసుకునియున్నారు. ఉత్తరోత్తర సదరు దస్తావేజులను వినియోగించి ఆమె ఆస్తులపై అక్రమ లాభం పొందుటకు ప్రయత్నిస్తున్నారని తెలియవచ్చినది. కాబట్టి సదరు దస్తావేజులపై ఎటువంటి లావాదేవీలు జరిపినను అవి చెల్లనేరవనియు, నా క్లయింటును బంధింపజాలవనియు యిందుమూలంగా యావన్మందికి హెచ్చరించడమైనది.

ఎం. రాందాస్, అడ్వకేట్
ప్లాట్ నెం.191, డోర్ నెం.50-116-1, 1వ అంతస్తు, రాయల్ కోర్ట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013.
విశాఖపట్నం
తేది. 06.02.2026 సెల్: 9348186105

పొంచి ఉన్న ప్రమాదం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: కైలాసగిరి కొండ పైనుంచి కిందికి వచ్చే దారి మొదటి మలుపులో కొండ చరియలు విరిగిపడే విధంగా ఉన్నాయి. గతంలో ఇక్కడ రక్షణగోడ పనులు కొంతవరకు చేపట్టి వదిలేశారు. నిత్యం వేలాది మంది పర్యాటకులు రాకపోకలు జరిపే ఈ మార్గంలో సంబంధిత అధికారులు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ముగిసిన శిక్షణ

పరిశోధనలు చేస్తున్న విద్యార్థులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే: ఐసీఏఆర్-సీఐఎఫ్‌టీ పరిశోధన కేంద్రం ఆధ్వర్యంలో ఈనెల 2వ తేదీ నుంచి నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఇందులో బయోకెమికల్, సెన్సరీ క్వాలిటీ ఎవాల్యుయేషన్ ఆఫ్ సీఫుడ్ అనే అంశంపై ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం బయోకెమిస్ట్రీ, బయోటెక్నాలజీ, ఫుడ్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ విభాగాలు, డాక్టర్ ఎస్.వి.కృష్ణా ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల బయోటెక్నాలజీ విభాగం విద్యార్థులు 13 మంది పాల్గొన్నారు. ఇందులో సముద్ర ఆహారం, పోషక ప్రాముఖ్యత, చేపల సమీప కూర్పు, ఆహార భద్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ పి.విజి నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో డాక్టర్ మధుసూదనరావు తదితరులు పాల్గొన్నారు.

జాతర మహోత్సవం కరపత్రాల ఆవిష్కరణ

శివాజీపాలెం, (మద్దిలపాలెం), న్యూస్‌టుడే: జీవీఎంసీ పరిధి 22వ వార్డు శివాజీపాలెంలో వెలసి ఉన్న శ్రీచినపోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను శుక్రవారం ఆలయ ప్రాంగణంలో శ్రీకృష్ణసేవా సంఘం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఏప్రిల్ 19 నుంచి 28 వరకు అమ్మవారికి పూజా కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న శ్రీకృష్ణసేవా సంఘం సభ్యులు

(c) eenadu

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

బూత్ నిర్వహణపై తెదేపా కార్యశాల

వన్‌టౌన్, న్యూస్‌టుడే: అమరావతిలోని తెదేపా రాష్ట్ర కార్యాలయంలో 'స్టేట్ టు బూత్, లీడర్ టు క్యాడర్' పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బూత్ మేనేజ్‌మెంట్‌పై కార్యశాల నిర్వహించారు. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షులు కోడి వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణతో పాటు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న, కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు, మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ గౌస్ హాజరయ్యారు.

హాజరైన పట్టాభిరామ్, కృష్ణ, ఇతర నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

విశాఖ ఉత్తరం: 8008574796

విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: గాంధీనగర్ అభయాంజనేయస్వామి ఆలయం వెనుక కాలువలో తొలగించిన పూడికలు తరలించలేదు. – రామకృష్ణ. ✓: సంబంధిత సిబ్బందిని పంపించి తరలిస్తాం. – వెంకటేశ్వరరావు (24వ వార్డు పారిశుద్ధ్య అధికారి).

మాధవధార, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 50వ వార్డు మురళీనగర్ సెక్టార్-5లోని కాలువలు వ్యర్థాలతో నిండి, మురుగునీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నాం. – ఆర్.కె.మూర్తి. ✓: మా సిబ్బందిని పంపించి కాలువను శుభ్రం చేయిస్తాం. – వి.సుధాకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

మర్యాదపూర్వక కలయిక

కేంద్రమంత్రికి జ్ఞాపిక అందిస్తున్న పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: విశాఖ నగరానికి వచ్చిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును శుక్రవారం పోర్టు అధికారులు మర్యాదపూర్వకంగా కలిశారు. పోర్టు అతిథి గృహంలో బస చేసిన కేంద్రమంత్రికి పోర్టు డిప్యూటీ చైర్‌పర్సన్ అపరంజి జ్ఞాపిక అందించారు. సీఐఎస్ఎఫ్ కమాండెంట్ ఎన్.కె.బాజ్‌పాయ్, ఎఫ్ఏ, సీఏఓ రమణమూర్తి పాల్గొన్నారు.

ఘనంగా వార్షిక కల్యాణ వేడుకలు

పూజలు చేస్తున్న అర్చకులు

సీతంపేట, న్యూస్‌టుడే: సీతంపేటలోని శ్రీ పార్వతీశ్వరస్వామి వార్షిక కల్యాణ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం ప్రత్యేక పూజలు, సాయంత్రం హోమం, స్వామి కల్యాణం నిర్వహించారు.

బాబా ఆలయ వార్షికోత్సవం

మాధవధార, న్యూస్‌టుడే: జీవీఎంసీ 51వ వార్డు భీమ్‌నగర్‌లోని శ్రీ సంపత్ శిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక హారతి, పుష్పాలంకరణ చేశారు. అనంతరం స్వామిని ఊరేగించారు. నిర్వాహకులు బి.సత్యనారాయణ, పైడిరాజు, వెంకట్రావు, సాగర్ పర్యవేక్షించారు.

వేతనాల చెల్లింపులకు డిమాండ్

సీతంపేట, న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖలో ఒప్పంద, పొరుగు సేవల విధానంలో పని చేస్తున్న ఉద్యోగులకు సకాలంలో వేతనాలు చెల్లించాలని కోరారు. నేషనల్ హెల్త్ మిషన్‌లో ఉన్న వారికి జనవరి నెల వేతనాలు అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

ఆర్టీసీ బస్సు, కారు ఢీకొని వ్యక్తి దుర్మరణం

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: బీఆర్టీఎస్ మార్గంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందినట్లు ఆరిలోవ సీఐ మల్లేశ్వరరావు తెలిపారు. ఆ వివరాలిలా.. కాకినాడ ఏపీఎస్పీ క్వార్టర్స్‌కు సమీపంలో నివాసం ఉంటున్న బంగారు రాజేష్(35) కారు డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. స్వస్థలమైన శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో జరుగుతున్న రాజులమ్మ పండగకు కుటుంబ సభ్యులతో శుక్రవారం కాకినాడ నుంచి కారులో బయలుదేరారు. సింహాచలంలో కొంతమంది బంధువులను ఎక్కించుకుని మొత్తం ఏడుగురితో అడివివరం మీదుగా హనుమంతువాక బీఆర్‌టీఎస్ మధ్య దారిలో వెళ్తుండగా ధారపాలెం సమీపంలో ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు, కారు ఢీకొన్నాయి. ఈ ఘటనలో కారు నడుపుతున్న రాజేష్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇదే వాహనంలో మృతుడి భార్య, కుమారుడు సహా బంధువులకు స్వల్పగాయాలు కావడంతో వారిని సమీప ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

సత్ప్రవర్తనతో లక్ష్యసాధన

కంచరపాలెం, న్యూస్‌టుడే: విద్యార్థులు సత్ప్రవర్తనతో ఉంటూ, లక్ష్యసాధనకు కృషి చేస్తే.. ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అయిదో పట్టణ ఎస్సై అజయ్‌కుమార్ సూచించారు. ఊర్వశికూడలి న్యూటన్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథి హాజరైన ఎస్సై పలు అంశాలపై బాలలకు వివరించారు. ర్యాగింగ్‌కు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ బి.శ్రీనివాసరావు, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ అజయ్‌కుమార్

కేటాయింపుల్లో నిర్లక్ష్యం.. పనుల్లో జాప్యం..!

'దక్షిణం, ఉత్తరం' అభివృద్ధిపై కౌన్సిల్‌లో ప్రస్తావన

కార్పొరేషన్, న్యూస్‌టుడే: అభివృద్ధి పనుల కేటాయింపులో పాతనగరాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, మహా విశాఖ నగర పాలక సంస్థ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో జీవీఎంసీ ఆధ్వర్యంలో చేపట్టే అభివృద్ధి పనుల్లో కేవలం 3.59 శాతం (రూ.21.95కోట్లు) మాత్రమే పాతనగరానికి కేటాయించారు. మిగిలిన ప్రాంతాలతో పోల్చుకుంటే, ఇది చాలా తక్కువన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బడ్జెట్‌పై చర్చ సందర్భంగా..

ఇదే అంశాన్ని ఉత్తరం ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు రెండు రోజుల కిందట జీవీఎంసీ కౌన్సిల్‌లో ప్రస్తావించారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో చేపట్టిన పనులు, కేటాయింపులను అధికారులు చదివి వినిపించారు. ఆ సందర్భంలో ఎమ్మెల్యే స్పందించి... అన్ని ప్రాంతాలకు సమానంగా పనులు కేటాయించాలని, వివక్ష చూపొద్దని అధికారులను కోరారు.

ఇదీ జరుగుతోంది..!

★ ఉత్తరం, దక్షిణం నియోజకవర్గాల పరిధిలో కొంత మంది కార్పొరేటర్లు మాత్రమే అభివృద్ధి పనులు కేటాయించాలని, వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని గళం వినిపిస్తుండగా, మిగిలిన వారు నామమాత్రంగానే జీవీఎంసీ కార్యాలయానికి వచ్చి వెళ్తున్నారు. అభివృద్ధి పనులపై, ప్రజా సమస్యల పరిష్కారంపై పట్టించుకోకపోవడంతో... కొన్ని ప్రాంతాలకు నిధుల కేటాయింపులో అన్యాయం జరుగుతోంది.

★ అదే మిగిలిన నియోజకవర్గాల్లో కార్పొరేటర్లు తమ వార్డుల్లో సమస్యల్ని అధికారులకు తెలియజేయడంతో పాటు, అభివృద్ధి పనులకు సంబంధించి ప్రతిపాదనలు తయారు చేయించి.. కౌన్సిల్, స్థాయీ సమావేశాల అజెండాల్లో ఉండేలా చూస్తున్నారు. ఆ తర్వాత ఇంజినీరింగ్ అధికారుల చుట్టూ తిరుగుతూ, టెండర్లు పిలిపించడం నుంచి పనులు ప్రారంభమయ్యేంత వరకు పట్టు వదలడం లేదు. దీంతో ఆయా ప్రాంతాల్లోనే పనులు ఎక్కువగా జరుగుతున్నాయి.

★ కొంతమంది కార్పొరేటర్లు తమ నియోజకవర్గం ఎమ్మెల్యేలను కలిసి, పనుల ప్రతిపాదనలకు సహకరించాలని కోరడంతో పాటు, కొన్ని సందర్భాల్లో నేరుగా జీవీఎంసీ కార్యాలయానికి వచ్చి అధికారులపై ఒత్తిడి తీసుకొస్తుండడంతో... ఆయా వార్డుల్లో పనులు జరుగుతున్నాయి.

రహదారి పక్కన కాలువ పనులు చేపడుతున్న కార్మికులు

అరకొరగానే..!

★ మురికివాడలు, కొండవాలు ప్రాంతాలు ఉన్న దక్షిణం, ఉత్తరం నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదు. పాతనగరంలోని రెల్లివీధి, అల్లిపురం, జ్ఞానాపురం, పూర్ణమార్కెట్, రామకృష్ణ బజార్ పరిసరాల్లో కాలువలు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆయాచోట్ల తాత్కాలికంగానే మరమ్మతులు చేస్తున్నారు. పూర్తిస్థాయిలో పనులు చేపట్టడం లేదు. ★ భూగర్భ విద్యుత్తు కేబుళ్ల ఏర్పాటు పనులతో ఎక్కడికక్కడ రహదారులు గోతులమయంగా మారడంతో స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాతనగరంతో పాటు, దక్షిణంలోని ఇతర ప్రాంతాలు, ఉత్తరం నియోజకవర్గానికి పనులు కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

స్థలం కేటాయింపునకు విన్నపం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: పోలియో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత, దివంగత డాక్టర్ ఎస్.వీ.ఆదినారాయణరావు కాంస్య విగ్రహాన్ని నగరంలో ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వాలని ఆంధ్ర వైద్య కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం (అంకోసా) అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ ఎన్.కే.కే. అప్పారావు, డాక్టర్ పీవీ.సుధాకర్ కోరారు. శుక్రవారం వారు కలెక్టరేట్‌లో కలెక్టర్ హరేంధిరప్రసాద్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. విగ్రహం ఏర్పాటుకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ అప్పారావు, డాక్టర్ సుధాకర్

పరిశోధనల్లో 'ఏఐ' కీలకపాత్ర

జ్ఞానాపురం, న్యూస్‌టుడే: జ్ఞానాపురం సెయింట్ జోసెఫ్ కళాశాల వృక్షశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం 'జీవశాస్త్రాల్లో ఏఐ ఆధారిత కంప్యూటేషనల్ బయాలజీ విధానాల'పై కార్యశాల నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ షైజీ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జీవవిజ్ఞాన శాస్త్రాల విద్య, పరిశోధన రంగాల్లో ఏఐ కీలకపాత్ర పోషిస్తోందని వివరించారు. బయాలజీ సంబంధిత రంగాల్లో వస్తున్న నూతన మార్పులపై అధ్యాపకులు కె.మాణిక్యం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ఆర్.సత్యనారాయణ, పీజీ.జయలక్ష్మి, ఎం.పద్మ, సుందరి, సిస్టర్ హేమ, ఎస్.నాగరాజ్ పాల్గొన్నారు.

కార్యశాలకు హాజరైన అధ్యాపకులు, విద్యార్థులు

10న రాతపరీక్ష

విశాఖలీగల్, న్యూస్‌టుడే: జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ)లో శాశ్వత ప్రాతిపదికన నియమించే ఉద్యోగాలకు 10న రాతపరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు గతంలోనే దరఖాస్తులు ఆహ్వానించామని, అభ్యర్థులకు హాల్‌టికెట్లు పంపించామన్నారు. ఆ రోజున ఏయూ ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాలలో పరీక్ష జరుగుతుందన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలకు https://districts.ecourts.gov.in/visakhapatnam వెబ్‌సైట్‌లో, జిల్లా కోర్టు ప్రాంగణంలోని సంస్థ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

యువ క్రికెటర్లకు అభినందనలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: భారత అండర్-19 క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలుపొందడం దేశానికే గర్వకారణమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు అభిప్రాయపడ్డారు. జట్టులో చెలరేగి ఆడిన వైభవ్ సూర్యవంశీతో పాటు, ఇతర యువ క్రికెటర్లకు వారు అభినందనలు తెలిపారు.

'బలవంతపు భూసేకరణ నిలిపివేయాలి'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: అనకాపల్లిలో బలవంతపు భూసేకరణ ప్రక్రియ నిలిపివేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం ఎల్లమ్మతోటలోని సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భూసేకరణతో పాటు, వివిధ సంస్థల ఏర్పాటుతో పర్యావరణానికి విఘాతం కలుగుతుందనే ఉద్దేశంతో సీఐటీయూ ఆధ్వర్యంలో అప్పలరాజు అడ్డగించారన్నారు. అప్పలరాజుపై పీడీ యాక్టు కింద కేసు నమోదు చేయడం అన్యాయమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి... పర్యావరణానికి విఘాతం కలిగించే పరిశ్రమల ఏర్పాటును నిలిపివేయాలన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు జగన్నాథం, కేతేశ్వరరావు, ఆర్కే ఎస్‌వీ.కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు

నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: నైపుణ్యాభివృద్ధితో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని పలువురు వక్తలు పేర్కొన్నారు. పీఎం ఉషా కమిటీ ఆధ్వర్యంలో ఎస్.కోట మహిళా కళాశాల సహకారంతో శిక్షణ పొందిన విద్యార్థులకు శుక్రవారం నగరంలోని ప్రభుత్వ మహిళా కళాశాలలో ధ్రువీకరణపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్‌ప్రిన్సిపల్ టీఎం నివేదిత మాట్లాడుతూ... బీకాం, బీఎస్సీకి చెందిన 150 మంది విద్యార్థులు అమెజాన్ వెబ్ సర్వీస్, సేల్స్ ఫోర్స్ కోడింగ్ సర్టిఫికెట్ కోర్సులు విజయవంతంగా నిర్వహించామన్నారు. శిక్షకులు కల్యాణ్‌బాబు, విద్యార్థులు పాల్గొన్నారు.

శిక్షణ పొందిన విద్యార్థులతో అధ్యాపకులు

సంస్థల ప్రైవేటీకరణతో తీవ్ర నష్టం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాలతో బడుగుబలహీన వర్గాల ప్రజలు, కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారని కుల వివక్ష పోరాట సమితి నాయకులు ఎం.సుబ్బన్న అన్నారు. శుక్రవారం సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా 8న జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద నిరసన చేపట్టనున్నామని, ప్రతి ఒక్కరూ హాజరై మద్దతు తెలపాలన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కేవీపీఎస్ నాయకుడు సుబ్బన్న

తెలుగు సినిమా వేడుకలు

సీతంపేట, న్యూస్‌టుడే: సినీ దర్శకుడు హెచ్.ఎం.రెడ్డి ఆధ్వర్యంలో రూపొందించిన భక్త ప్రహ్లాద చిత్రం విడుదలై 94 ఏళ్లు పూర్తయిన సందర్భంగా వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం విశాఖ పౌర గ్రంథాలయంలో తెలుగు సినిమా వేడుకలు నిర్వహించారు. సొసైటీ అధ్యక్షులు, కార్యదర్శులు కాశీ విశ్వేశ్వరరావు, నరవ ప్రకాశరావు ఇతరులు హాజరై దర్శకుడు హెచ్.ఎం.రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తెలుగు సినీరంగంలో అనేక మంది మేటి దర్శకులు ఉన్నారని, వారి సేవలు మరువలేనివన్నారు. నేటి యువ దర్శకులంతా వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని సభ్యులు అభిప్రాయపడ్డారు. అనంతరం 1938లో జి.రామబ్రహ్మం దర్శకత్వంలో రూపొందించిన 'మాల పిల్ల'చిత్రాన్ని ప్రదర్శించారు.

హెచ్.ఎం.రెడ్డి చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న సభ్యులు

'వాహనాలకు వీఎల్‌టీడీ తప్పనిసరి'

మాధవధార, న్యూస్‌టుడే: నూతనంగా కొనుగోలు చేసే రవాణా వాహనాలకు 'లొకేషన్ ట్రాకింగ్ డివైజ్ (వీఎల్‌టీడీ)' తప్పనిసరిగా అమర్చుకోవాలని రవాణా శాఖ డీటీఓ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. ప్రయాణికులు, చిన్నారులు, మహిళల భద్రత దృష్ట్యా ఈ ఏడాది జనవరి నుంచి వీఎల్‌టీడీని తప్పనిసరి చేసినట్టు పేర్కొన్నారు.

ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. విజయనగరం రైల్వేస్టేషన్‌లో ప్రయాణికుల సౌకర్యార్థం ఐఆర్‌సీటీసీ ఆధ్వర్యంలో సిద్ధం చేసిన విశ్రాంత గదులు, డార్మిటరీని శుక్రవారం డీఆర్ఎం ప్రారంభించారు. సాధారణ, మధ్య, ఉన్నత తరగతుల ప్రయాణికులను దృష్టిలో ఉంచుకుని గదుల ధరలు నిర్ణయించినట్టు పేర్కొన్నారు. వాటిని నిర్వహణ బాధ్యతలను తొమ్మిదేళ్ల పాటు ఐఆర్‌సీటీసీకి అప్పగించినట్లు తెలిపారు.

కార్యక్రమంలో డీఆర్ఎం లలిత్‌బోహ్రా, ఇతర అధికారులు

పాత్రికేయులకు వైద్య పరీక్షలు

డైరీని విడుదల చేస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, తదితరులు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరంలోని పాత్రికేయుల ఆరోగ్యం దృష్ట్యా, ఈనెల 11 నుంచి వైద్య పరీక్షలు చేయించేందుకు చర్యలు చేపడతామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ హామీ ఇచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ఏపీ వర్కింగ్ జర్నలిస్టుల సమాఖ్య, ఏపీ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల సంఘం వేర్వేరుగా రూపొందించిన నూతన సంవత్సర డైరీలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయా సంఘాల ప్రతినిధులు శ్రీనుబాబు, నారాయణ, రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లలో శుభ్రతకు పెద్దపీట

మాధవధార, న్యూస్‌టుడే : నగరంలోని అన్న క్యాంటీన్ వద్ద శుభ్రతకు పెద్దపీట వేయాలని, భోజనాలు చేసే వారికి నిరంతరం తాగునీరు అందించేలా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ ఏడీసీ నల్లనయ్య ఆదేశించారు. శుక్రవారం ఆయన 53వ వార్డు ఆర్అండ్‌బీ వద్ద ఉన్న క్యాంటీన్‌ను పరిశీలించారు. రోజూ ఎంతమంది వినియోగదారులు వస్తున్నారు..? మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా..?, సకాలంలో క్యాంటీన్ తెరుస్తున్నారా..? వివిధ అంశాలపై ఆరా తీశారు. క్యాంటీన్లలో అందించే ఆహారం నాణ్యత, రుచిపై పలువురిని ప్రశ్నించారు. కార్యక్రమంలో వార్డు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

సౌకర్యాలపై ఆరా తీస్తున్న ఏడీసీ నల్లనయ్య

ఉత్తమ సేవలకు గుర్తింపు

అప్పారావును సత్కరించిన పోలీసులు

మాధవధార, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించే వారికి సమాజంలో గుర్తింపు ఉంటుందని ఎయిర్‌పోర్టు సీఐ వి.శంకర్‌నారాయణ పేర్కొన్నారు. ఎయిర్‌పోర్ట్ పోలీస్‌స్టేషన్‌లో ఉద్యోగ విరమణ పొందిన హెడ్‌కానిస్టేబుల్ బి.అప్పారావును శుక్రవారం స్టేషన్‌లో ఘనంగా సత్కరించారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు రాత్రి విధుల్లో ఆయన సేవల్ని ప్రశంసించారు. కార్యక్రమంలో స్టేషన్ ఎస్సైలు సీహెచ్.ప్రసాద్, కార్తీక్, నాగమణి, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: విశాఖ నగర ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్ల మిత్రుల ఆధ్వర్యంలో రైల్వే స్టేడియంలో జరుగుతున్న ఫ్రెండ్లీ క్రికెట్ లీగ్ పోటీలు శుక్రవారం ముగిశాయి. విజేతలకు వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, కమిషనర్ తేజ్ భరత్ చేతుల మీదుగా ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా ప్రణవ్‌గోపాల్ మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పాలనలో క్రీడలకు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తున్నామన్నారు. నిర్వాహకులు గిరీష్, హేమంత్, మురళీకృష్ణ, జి.సురేష్, ప్రవీణ్, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులతో వీఎంఆర్డీఏ ఛైర్మన్ ప్రణవ్‌గోపాల్, తదితరులు

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

కార్పొరేషన్, జగదాంబకూడలి, న్యూస్‌టుడే : సైబర్ మోసాల నియంత్రణకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని నగర పోలీసు కమిషనర్ శంఖబ్రతబాగ్చీ సూచించారు. శుక్రవారం నగరంలోని మహిళా కళాశాల సమీప డబ్ల్యూఎన్ఎస్ సంస్థలో సైబర్ నేరాల నివారణ, భద్రత అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సీపీ మాట్లాడుతూ... డిజిటల్ లావాదేవీల సమయంలో జాగ్రత్తలు పాటించాలని, సైబర్ మోసం జరిగినట్లు అనుమానం వస్తే వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సైబర్ సెక్యూరిటీ ఫోరం సంయుక్త కార్యదర్శి కిషోర్, సహాయ సంచాలకురాలు సీమా సిక్రీ, ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రతబాగ్చీ

గంజాయి నిందితులకు జైలు, జరిమానా

విశాఖలీగల్, న్యూస్‌టుడే : గంజాయిని అక్రమంగా రవాణా చేస్తూ పట్టుబడిన నేరం రుజువు కావడంతో ఇద్దరు నిందితులకు 45 నెలల చొప్పున కఠిన కారాగార శిక్షతో పాటు చెరో రూ.5 వేలు జరిమానా విధిస్తూ మెట్రోపాలిటన్ సెషన్స్ న్యాయస్థానం న్యాయమూర్తి ఎం.వెంకటరమణ శుక్రవారం తీర్పు ఇచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో నిందితులు మరో నెల రోజుల పాటు సాధారణ జైలుశిక్ష అదనంగా అనుభవించాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసుకు సంబంధించి ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు అందించిన వివరాలివి. విశాఖకు చెందిన డి.ప్రసాద్‌రాజు, కె.సునీల్‌కుమార్ 2022 మే 10న మూడు కిలోల గంజాయితో విశాఖ రైల్వే స్టేషన్ వద్ద ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులకు పట్టుబడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి, నిందితులను న్యాయస్థానంలో హాజరుపరిచారు. సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి పైవిధంగా శిక్ష విధించారు.

ఐఎఫ్ఆర్ నేపథ్యంలో అప్రమత్తత

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నౌకాదళం ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ ఫ్లీట్‌రివ్యూ, మిలాన్ కార్యక్రమాల దృష్ట్యా సముద్రంలో చేపలవేట సాగించే మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని మత్స్యశాఖ విశాఖ జిల్లా సంయుక్త సంచాలకులు పి.లక్ష్మణరావు సూచించారు. శుక్రవారం సాయంత్రం చేపలరేవు సమీప గాంధీబొమ్మ వద్ద పెదజాలరిపేటకు చెందిన మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సాగర్‌నగర్ నుంచి ఫిషింగ్ హార్బర్ మధ్య సముద్ర జలాల్లో ఈనెల 14- 21 మధ్య చేపల బోట్లు సంచారం నిలిపివేయాలన్నారు. తీర ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచేందుకు మత్స్యకారులు సహకరించాలని సూచించారు. నేవీ అధికారి మధుసూదన్, మత్స్యశాఖ ఏడీ ఆశాజ్యోతి, పోలీసులు, మెరైన్ పోలీసులు, మత్స్యకార నాయకులు పోతురాజు, వాసు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న మత్స్యశాఖ జేడీ లక్ష్మణరావు

పరిశుభ్రతకు ప్రాధాన్యం

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కార్పొరేటర్ గొలగాని వీరారావు, మలేరియా ఇన్‌స్పెక్టర్ రాంబాబు సూచించారు. శుక్రవారం 27వ వార్డు దొండపర్తి చుక్కావారి వీధిలో 'ఫ్రైడే- డ్రైడే' పేరిట స్థానికులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. బయాలజిస్ట్ సాంబమూర్తి, జిల్లా మలేరియా అధికారి వరప్రసాద్‌రెడ్డి, వార్డు పారిశుద్ధ్య ఇన్‌ఛార్జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'బందీల విముక్తి విన్యాసాలు'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్ఎస్‌జీ) ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు కంబాలకొండ రిజర్వ్ ఫారెస్ట్‌లో జరిగిన కార్యక్రమాలు విజయవంతంగా ముగిశాయని గ్రేహౌండ్స్ గ్రూప్ కమాండర్ డాక్టర్ సుమిత్ గరుడ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. వాస్తవ పరిస్థితులను అనుకరించి 'అడవిలో బందీల విముక్తి విన్యాసాలు(హెచ్ఆర్ ఓజే)'నిర్వహించామన్నారు. ఒక్కసారిగా సంభవించే ముప్పులను ముందుగా అంచనా వేయడం, పటిష్ఠమైన భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయడం, సమన్వయ ప్రక్రియ సాధించడమే లక్ష్యంగా విన్యాసాలు చేపట్టామన్నారు. ఏపీ పోలీసు, గ్రేహౌండ్స్, ఆక్టోపస్ విభాగాలు, ప్రథమ స్పందన దళాలు పాల్గొనగా.., సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ, ఎస్‌డీఆర్ఎఫ్, అటవీ, అగ్నిమాపకం, వైద్య ఆరోగ్య శాఖల నుంచి సహాయ సహకారాలు అందాయన్నారు. విన్యాసాల్లో భాగంగా సిబ్బందికి వివిధ అంశాలపై అవగాహన కల్పించామన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎస్‌జీ గార్డులు

ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: కశ్మీర్ యాత్రకు వెళ్లే వారికి ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఎయిర్ ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకొచ్చిందని నిర్వాహకులు తెలిపారు. మార్చి 13 నుంచి 18 వరకు సాగే యాత్రకు రూ.44,490, రూ.45,915, రూ.56,070 ధరల్లో ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు విశాఖ రైల్వేస్టేషన్‌లో ఐఆర్‌సీటీసీ కార్యాలయంలో గాని, 89789 31964 నంబర్‌లో గాని సంప్రదించాలని సూచించారు.

మార్చిలో ప్రత్యేక రైళ్లు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: హోలీ పండగ దృష్ట్యా మార్చిలో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు వాల్తేర్ సీనియర్ డీసీఎం కె.పవన్‌కుమార్ తెలిపారు. సంబల్‌పూర్- ఈరోడ్, విశాఖ- తిరుపతి, విశాఖ- బెంగళూర్, విశాఖ- చర్లపల్లి, విశాఖ- షాలిమార్, పూరీ-పట్నా, పూరీ-ఉద్నా, భువనేశ్వర్- యశ్వంత్‌పూర్, భువనేశ్వర్- ధన్‌బాద్ మధ్య ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు తెలిపారు.

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

నీటిశుద్ధి ప్లాంట్‌ను పరిశీలిస్తున్న కార్పొరేటర్ జగన్, తదితరులు

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : రానున్న వేసవి కాలంలో నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని 87వ వార్డు కార్పొరేటర్ బొండా జగన్ అన్నారు. శుక్రవారం ఆయన సిద్ధార్థనగర్‌లోని 12 ఎంఎల్‌డీ నీటి శుద్ధిప్లాంట్‌ను పరిశీలించారు. వార్డు ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అదనపు మోటార్లు అందుబాటులో ఉంచాలని ఏఈ కేదార్‌నాథ్‌కు సూచించారు. సకాలంలో నీటి శుద్ధి చేసి సరఫరా చేయాలన్నారు. వార్డు కూటమి నాయకులు ఎస్.కనకరాజు, బి.ప్రకాష్, రాజన్‌రాజు, బి.సన్యాసి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి భూమిపూజ

కార్యక్రమంలో పాల్గొన్న న్యాయమూర్తి షణ్ముఖరావు, న్యాయవాదులు

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక కోర్టు న్యాయవాదుల సంఘం నూతన భవనానికి శుక్రవారం 13వ అదనపు జిల్లా న్యాయమూర్తి షణ్ముఖరావు భూమిపూజ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత న్యాయస్థానం అనుమతి మేరకు న్యాయవాదుల సొంత నిధులు రూ.16 లక్షలతో నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో అదనపు జిల్లా జడ్జి కవిత, న్యాయమూర్తులు ఎం.శేషమ్మ, వై.శ్రీలక్ష్మి, పి.పల్లవి, గాజువాక బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వై.వేదమణి, డి.చిరంజీవి, న్యాయవాదులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు ఎల్లపువానిపాలెంలో శిథిలమైన బోరుకు మరమ్మతులు చేపట్టాలి. **- రాము, ఎల్లపువానిపాలెం.** ✓: పరిశీలించి మరమ్మతులు చేపడతాం. **- గోవిందరావు, మంచి నీటి విభాగం సూపర్‌వైజర్.**

?: జీవీఎంసీ 90వ వార్డు ఏపీఎస్‌ఈబీ కాలనీలో అధ్వానంగా ఉన్న కాలువ నిర్మాణ పనులు చేపట్టాలి. **- నాయుడు, ఏపీఎస్‌ఈబీకాలనీ.** ✓: కాలువ నిర్మాణానికి చర్యలు చేపడతాం. **- ఎస్.వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ.**

గాజువాక, న్యూస్‌టుడే: ?: గాజువాక కణితి రోడ్డులో కొత్తగా నిర్మించిన నడకమార్గాల్లో అనధికార దుకాణాలు ఏర్పాటు చేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.
- కామేశ్వరరావు, సత్యం, గాజువాక
✓: ప్రణాళిక సిబ్బందిని పంపి చర్యలు తీసుకుంటాం. **- శేషాద్రి, జెడ్సీ**

?: గంగవరం మత్స్యకార గ్రామాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. **- అప్పారావు, 64వ వార్డు** ✓: పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. **- శివ, వీధి దీపాల నిర్వాహకుడు**

అటు విస్తరణ.. ఇటు ఆధునికీకరణ..!

ఎట్టకేలకు అభివృద్ధి పనుల్లో కదలిక

గాజువాక, న్యూస్‌టుడే

తరబడి అధ్వానంగా ఉన్న రహదారితో పాటు ప్రధాన కూడలి అభివృద్ధి పనులకు కదలిక వచ్చింది. జీవీఎంసీ సాధారణ నిధులు రూ.12 కోట్లతో గాజువాక వంటిల్లు జంక్షన్ నుంచి చినగంట్యాడ జగ్గుసెంటర్ వరకు ఉన్న కణితి రోడ్డును విస్తరించనున్నారు.

■ ప్రస్తుతం మహా విశాఖ నగర పాలక సంస్థ(జీవీఎంసీ) అధికారులు రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. మరో నెల రోజుల్లో వంటిల్లు కూడలి ఆధునికీకరణ, రహదారి విస్తరణ పూర్తి చేయాలన్న లక్ష్యంతో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు.

■ కూడలి విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించారు. వంటిల్లు కూడలి నుంచి పోర్టు వై.జంక్షన్ వరకు 1.5 కి.మీ మార్గాన్ని పూర్తి చేయడానికి వీలుగా మూడు ప్యాకేజీలు కింద విభజించి టెండర్లు పిలిచారు.

కాలువ నిర్మాణానికి పునాది

ఏళ్ల నుంచి ఇక్కట్లు.. : ■ నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారిని 66 అడుగుల వెడల్పుతో విస్తరించడానికి ఆరేళ్ల కిందట జీవీఎంసీ అధికారులు మాస్టర్‌ప్లాన్ తయారు చేశారు. అయితే నిధులకు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతులు రాకపోవడంతో ఇన్నాళ్లు జాప్యం జరిగింది.

■ ఇక్కడి ప్రధాన రహదారి మొత్తం గోతులమయంగా ఉండడంతో... స్థానిక సనత్‌నగర్, ప్రశాంతినగర్, గొంతెనవానిపాలెం, మెహర్‌నగర్, చినగంట్యాడ, నాయుడోరువీధి ప్రజలు బయటకు రావాలంటే అవస్థలు పడుతున్నారు.

■ దీనికితోడు సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వర్షం నీటితో పాటు, మురుగునీరు ముందుకెళ్లే వీల్లేక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

■ ఎట్టకేలకు అభివృద్ధి పనుల్లో కదలికలు రావడంతో నివాసితులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చకచకా పనులు: అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు పెద్దపీట వేస్తున్నాం. పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులు పర్యవేక్షిస్తున్నారు. నూతన నిర్మాణాలతో పాటు కొత్తగా విద్యుత్తు స్తంభాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం.
- శేషాద్రి, జోనల్ కమిషనర్

అలా తొలగించి.. ఇలా వదిలేసి..!

గాజువాక, న్యూస్‌టుడే

రహదారి విస్తరణ పనుల్లో భాగంగా తొలగించిన విద్యుత్తు స్తంభాలను, సిమెంట్ గొట్టాలను రహదారి పక్కన నిర్లక్ష్యంగా వదిలేయడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. గాజువాకలోని వెంపల్లినగర్ నుంచి అంబేద్కర్‌కాలనీ మీదుగా కైలాస్‌నగర్ మార్గాన్ని ఇటీవల విస్తరించారు. పనుల్లో భాగంగా తొలగించిన స్తంభాలు, గొట్టాలు, కేబుళ్లను అడ్డదిడ్డంగా పడేశారు. నిత్యం రద్దీగా ఉండే రహదారి పక్కన ప్రమాదకరంగా ఉన్న వాటిని తొలగించాలని నివాసితులు కోరుతున్నారు.

దర్పణం

రహదారి పక్కనే ఇలా.

యువ క్రికెటర్లకు అభినందనలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : భారత అండర్-19 క్రికెట్ జట్టు ప్రపంచకప్ గెలుపొందడం దేశానికే గర్వకారణమని ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు కేశినేని శివనాథ్, సానా సతీష్‌బాబు అభిప్రాయపడ్డారు. జట్టులో చెలరేగి ఆడిన వైభవ్ సూర్యవంశీతో పాటు, ఇతర యువ క్రికెటర్లకు వారు అభినందనలు తెలిపారు.

10న రాతపరీక్ష

విశాఖలీగల్, న్యూస్‌టుడే : జిల్లా న్యాయసేవల సాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ)లో శాశ్వత ప్రాతిపదికన నియమించే ఉద్యోగాలకు 10న రాతపరీక్ష నిర్వహించనున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రాజు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజున ఏయూ ప్రాంగణంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ న్యాయ కళాశాలలో పరీక్ష జరుగుతుందన్నారు.

■ కనకదుర్గమ్మకు పూజలు

మల్కాపురం, న్యూస్‌టుడే : హిందుస్థాన్ షిప్‌యార్డు సమీప సాగరగిరి కొండపై ఉన్న శ్రీ కనక దుర్గాదేవి ఆలయంలో అమ్మవారికి శుక్రవారం పూజలు చేశారు. అర్చకుల పణి కుమార్‌శర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని అలంకరించి, భక్తులకు దర్శనాలు కల్పించారు.

■ నేడు కంటి వైద్య శిబిరం

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : పెదగంట్యాడ సమీప వాంబేకాలనీ వెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో శనివారం పుష్పగిరి కంటి ఆసుపత్రి, మెడికవర్, వీ డెంటల్ ఆసుపత్రుల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ ట్రస్ట్ ఛైర్మన్ దొడ్డి రమణ, ధర్మకర్త మంత్రి మంజుల శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

■ 8న ఉక్కు నిర్వాసితుల సభ

గ్రామీణనగర్(గాజువాక), న్యూస్‌టుడే : ఉక్కు నిర్వాసితుల ఐక్య సంఘం, కాంట్రాక్ట్ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో ఈనెల 8న పాతగాజువాక లంకా మైదానంలో నిర్వాసితుల ప్రజాగ్రహ సభ నిర్వహిస్తున్నట్లు సభ నిర్వాహణ కమిటీ సభ్యులు శుక్రవారం తెలిపారు. ఆ రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి సభ ప్రారంభమవుతుందన్నారు.

■ ప్రజారోగ్యానికి పెద్దపీట

గాజువాక, న్యూస్‌టుడే : గాజువాక కణితి రోడ్డు విజ్ఞాన్ భారతి పాఠశాల విద్యార్థులు శుక్రవారం కుష్ఠు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సమాజం నిర్మాణంపై ప్రతిజ్ఞ చేశారు. వార్డు మాజీ కార్పొరేటర్ ఎంటీ రెడ్డి, తెదేపా వార్డు అధ్యక్షుడు గోమాడ వాసు మాట్లాడుతూ... కూటమి ప్రభుత్వం పాలనలో ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్, ప్రిన్సిపల్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, సిబ్బంది

■ నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే : జీవీఎంసీ 69వ వార్డు హరిజన జగ్గయ్యపాలెం, నాతయ్యపాలెంలో చేపడుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి పరిశీలించారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ, సకాలంలో పూర్తి చేయాలని గుత్తేదారులకు సూచించారు. సచివాలయ సిబ్బంది, వార్డు కూటమి నాయకులు పాల్గొన్నారు.

పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ గోవిందరెడ్డి

కనులపండువగా శ్రీవారి కల్యాణం

సింధియా(జవహర్‌నగర్), న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు శ్రీహరిపురం సమీప జవహర్‌నగర్ రోడ్డులోని రెండు ఆలయాల వద్ద శుక్రవారం శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామిని ప్రత్యేకంగా అలంకరించారు. శ్రీహరిపురం, గోపాలపట్నం ప్రాంతాలకు చెందిన పలువురు భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు. మహిళల కోలాట ప్రదర్శన, ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

శిక్షణ తరగతులు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గణబాబు

'బూత్ స్థాయి నుంచే బలోపేతం'

గోపాలపట్నం, న్యూస్‌టుడే : బూత్‌స్థాయి నుంచే తెదేపా బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని పశ్చిమ ఎమ్మెల్యే పి.గణబాబు సూచించారు. శుక్రవారం విజయవాడలోని రాష్ట్ర తెదేపా ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ తరగతులకు ఆయన హాజరయ్యారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన శ్రేణులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే వారికి భవిష్యత్తులో అనేక పదవులు వస్తాయని సూచించారు.

బూత్ నిర్వహణపై తెదేపా కార్యశాల

గాజువాక, న్యూస్‌టుడే : అమరావతిలోని తెదేపా రాష్ట్ర కార్యాలయంలో 'స్టేట్ టు బూత్, లీడర్ టు క్యాడర్' పేరిట నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బూత్ మేనేజ్‌మెంట్‌పై కార్యశాల నిర్వహించారు. విశాఖ లోక్‌సభ నియోజకవర్గం తెదేపా అధ్యక్షుడు చోడే వెంకట పట్టాభిరామ్, ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణతో పాటు, కార్పొరేటర్లు పల్లా శ్రీనివాసరావు, గంధం శ్రీనివాసరావు, శరగడం రాజశేఖర్, గల్లా చిన్న, కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి శ్రీనివాసరావు, మైనార్టీ విభాగం ప్రధాన కార్యదర్శి మహ్మద్ గౌస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై శిక్షణ ఇచ్చి, బూత్ నిర్వహణపై మెలకువలు సూచించారని వారు పేర్కొన్నారు.

హాజరైన పట్టాభిరామ్, తెదేపా కార్పొరేటర్లు

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న సంఘం నాయకులు

22న విజయవాడలో బీసీ గర్జన

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : ఈనెల 22న విజయవాడలో భారత చైతన్య యువజన పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీ గర్జనను విజయవంతం చేయాలని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అల్లు రమణారావు, రాష్ట్ర మహిళా కో-కన్వీనర్ అనుపమ పిలుపునిచ్చారు. శుక్రవారం గాజువాక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ గర్జన గోడపత్రిక ఆవిష్కరించారు. నగర వ్యాప్తంగా ఉన్న బీసీలు తరలిరావాలని వారు కోరారు. సభ్యులు దుర్గబాబు, వెంకట అప్పారావు, మరిడిబాబు తదితరులు పాల్గొన్నారు.

'కార్మికుల పని గంటలు పెంచడం తగదు'

సింధియా, న్యూస్‌టుడే : కొత్తగా తీసుకొచ్చిన కార్మిక చట్టాలతో కార్మికుల పని గంటలను 8 నుంచి 12కు పెంచడం సరైంది కాదని విశాఖ జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షులు ఎం.జగ్గునాయుడు అన్నారు. శుక్రవారం 61వ వార్డు వెంకన్నపాలెం సంఘం కార్యాలయంలో జరిగిన అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపా ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ స్థాయిలో కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. నాలుగు లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని కోరారు. కేంద్రం తీరుకు వ్యతిరేకంగా 12న దేశ వ్యాప్తంగా చేపట్టేసమ్మెల్లో పారిశ్రామిక ప్రాంత ఉద్యోగులు, కార్మికులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె గోడపత్రిక విడుదల చేశారు. జిల్లా ఇంటక్ ప్రధాన కార్యదర్శి బోగవల్లి నాగభూషణం, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

గోడపత్రిక ప్రదర్శిస్తున్న కార్మిక సంఘాల నాయకులు

స్థలాల రిజిస్ట్రేషన్‌కు శ్రీకారం

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంత నిరుపేదలకు ప్రభుత్వం మంజూరు చేసిన సెంటు ఇళ్ల స్థలాలకు సంబంధించిన డాక్యుమెంటేషన్ ప్రక్రియకు శుక్రవారం ప్రారంభమైంది. దీంతో పలువురు లబ్ధిదారులు 59వ వార్డు మాజీ సైనికుల కాలనీ సచివాలయానికి హాజరై తమ వివరాలు నమోదు చేయించుకున్నారు. అనకాపల్లి జిల్లా పరిధిలో స్థలాలు కేటాయించడంతో అంత దూరం వెళ్లి జీవనం సాగించడం కష్టమని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు పునరాలోచించి స్థానికంగానే స్థలాలు కేటాయిస్తే బాగుంటుందని వారు పేర్కొన్నారు.

సచివాలయానికి వచ్చిన లబ్ధిదారులు

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 92వ వార్డు నందమూరినగర్‌లో సుమారు రూ.37.52 లక్షల జీవీఎంసీ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శుక్రవారం వార్డు తెదేపా ఇన్‌ఛార్జి దాడి రమేశ్‌నాయుడు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కంపర ఆనంద్, కార్యకర్తలు, నివాసితులు పాల్గొన్నారు. ★ జీవీఎంసీ 89వ వార్డు డీఏఆర్‌నగర్‌లో సుమారు రూ.19 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శుక్రవారం వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేశ్ చేతుల మీదుగా శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో వార్డు తెదేపా అధ్యక్షులు బొడ్డేటి విజయ్ కుమార్, స్థానికులు పాల్గొన్నారు.

డీఏఆర్‌నగర్ కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ రమేశ్, స్థానికులు

అప్రమత్తతతో సీజనల్ వ్యాధులు దూరం

అవగాహన కల్పిస్తున్న మలేరియా ఇన్‌స్పెక్టర్ రవికుమార్

మల్కాపురం, న్యూస్‌టుడే : సీజనల్ వ్యాధులు సోకకుండా ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని పశ్చిమ జోన్ మలేరియా ఇన్‌స్పెక్టర్ రవికుమార్ అన్నారు. జీవీఎంసీ 62వ వార్డు దుర్గానగర్‌లో శుక్రవారం నిర్వహించిన 'ఫ్రైడే-డ్రైడే' అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఇంటి పరిసరాల్లో పరిశుభ్రత, దోమల నివారణ చర్యలు, తడి-పొడి చెత్త నిర్వహణ, తదితర అంశాలపై స్థానిక నివాసితులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మల్కాపురం ఏరియా మలేరియా సూపర్‌వైజర్లు శ్రీనివాసరావు, రాంబాబు, ఆర్పీలు హేమలత, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ప్యాకేజీ

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : కశ్మీర్ యాత్రకు వెళ్లే వారికి ఐఆర్‌సీటీసీ ప్రత్యేక ఎయిర్ ప్యాకేజీలు అందుబాటులోకి తీసుకొచ్చిందని నిర్వాహకులు తెలిపారు. మార్చి 13 నుంచి 18 వరకు సాగే యాత్రకు రూ.44,490, రూ.45,915, రూ.56,070 ధరల్లో ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల వారు విశాఖ రైల్వేస్టేషన్‌లో ఐఆర్‌సీటీసీ కార్యాలయంలో గాని, 89789 31964 నంబర్‌లో గాని సంప్రదించాలని సూచించారు.

విద్య, క్రమశిక్షణతో గుర్తింపు

మాట్లాడుతున్న సినీనటుడు తనికెళ్ల భరణి

ఉక్కునగరం (స్టీల్‌సెక్టారు-3), న్యూస్‌టుడే : విద్య, క్రమశిక్షణ కలిగిన వారికి సమాజంలో గుర్తింపు దక్కుతుందని సినీనటుడు, రచయిత తనికెళ్ల భరణి అన్నారు. శుక్రవారం ఉక్కునగరంలోని అరబిందో ఐడియల్ హైస్కూల్ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విద్యతో ఉన్నత శిఖరాలకు చేరుకుని, తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ వి.రామారావు, ఉక్కు జీఎం ఎం.మధుసూదనరావు, పాఠశాల సమన్వయకర్త టి.ఎల్లేశ్వరరావు, ప్రిన్సిపల్ సూరిబాబు, పాఠశాల ఛైర్మన్ ఎం.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే : తమిళనాడులోని ఈ-రోడ్‌లో ఇటీవల జరిగిన జాతీయస్థాయి బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో కాపుజగ్గరాజుపేట విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల సీఎస్సీ మూడో ఏడాది విద్యార్థిని కావ్య ప్రతిభ చూపింది. కాంస్య పతకం సాధించిన కావ్యను శుక్రవారం ప్రిన్సిపల్ బి.అరుంధతి అభినందించారు. కార్యక్రమంలో పీడీ, అధ్యాపకులు పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందిస్తున్న ప్రిన్సిపల్ అరుంధతి, తదితరులు

అక్రమాలు అరికట్టాలని డిమాండ్

ధర్నాలో పాల్గొన్న విద్యార్థి సంఘం నాయకులు

గాజువాక, న్యూస్‌టుడే : రాష్ట్రంలో విద్యాసంస్థల పేరిట సాగుతున్న దౌర్జన్యాలు, అక్రమాలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ బీఎస్ఎఫ్ గాజువాక కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం పాత గాజువాకలో నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. సంఘం అధ్యక్ష కార్యదర్శులు వినయ్, మౌనిక, వినయ్ మాట్లాడారు. రాష్ట్రంలో పలుచోట్ల జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలను ప్రశ్నించే విద్యార్థులపై దాడులకు తెగబడుతున్న సంస్థల గుర్తింపు రద్దు చేయాలని కోరారు. సంఘం సభ్యులు పాల్గొన్నారు.

నృత్య చిన్నారులతో స్పీకర్ అయ్యన్నపాత్రుడు, తదితరులు

నృత్య బాలలకు అభినందనలు

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : అనకాపల్లి ఉత్సవ్‌లో కూచిపూడి, భరతనాట్యం ప్రదర్శనలతో అలరించిన గాజువాక కళారాధన డ్యాన్స్ మ్యూజిక్ అకాడమీ చిన్నారులను అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, హోంమంత్రి అనిత అభినందించారని నాట్యాచార్యుడు తాళ్లపాక సందీప్‌కుమార్ శుక్రవారం తెలిపారు. మొత్తం 12 మంది బాలికలు నాట్య ప్రదర్శనలు ఇచ్చారన్నారు. వారికి ఉత్సవ్ నిర్వహకులు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు అందించారన్నారు.

వేగంగా దూసుకొచ్చి.. ఢీకొట్టి..!

సింధియా, న్యూస్‌టుడే : పారిశ్రామిక ప్రాంతం నేవల్ డాక్‌యార్డు గోదాముల సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో కారు, కాంక్రీట్ లారీ బలంగా ఢీకొట్టుకున్నాయి. స్థానికుల వివరాల మేరకు.. తెల్లవారుజాము 2 గంటల సమయంలో డాక్‌యార్డు నుంచి సింధియావైపు అతి వేగంగా వెళ్తున్న నేవీ ఉద్యోగుల కారు ఎదురుగా వస్తున్న కాంక్రీట్ లారీని బలంగా ఢీకొట్టి బోల్తా పడింది. ఆ సమయంలో లారీ డ్రైవర్ చాకచక్యంగా వ్యవహరించి, లారీని పక్కకు మళ్లించి రైల్వే ట్రాక్ పక్కన ఉన్న స్తంభాన్ని ఢీకొట్టి లారీని అదుపు చేశాడు. కారు నడుపుతున్న రాహుల్‌తో పాటు మరో ముగ్గురికి స్వల్ప గాయాలయ్యాయి. లారీ డ్రైవర్‌కు గాయాలయ్యాయి. ఈ ఘటనపై మల్కాపురం ట్రాఫిక్ సీఐ షణ్ముఖరావు పర్యవేక్షణలో ఎస్సై కె.శ్రీనివాసరావు వివరాలు సేకరిస్తున్నారు.

ధ్వంసమైన లారీ ముందు భాగం

బోల్తాపడిన కారు

ఆదర్శమూర్తికి అశ్రునివాళి

మంచితనానికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, ముక్కుసూటిగా మాట్లాడుతూ.. కుటుంబ అభివృద్ధికి నిరంతరం పాటుపడిన నిగర్వి, నిరాడంబరులు అయిన మా నాన్నగారు శ్రీ గుల్లల వీర్రాజు గారు మమ్మల్ని వీడి దివికేగిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కీ॥శే॥ శ్రీ G.V. రాజు గారు (గుల్లల వీర్రాజు)
మరణం: 27-01-2026

G.S. బాలు మరియు కుటుంబ సభ్యులు

పెద్దకర్మ: తేది. 07-02-2026 శనివారం మధ్యాహ్నం 12:00 గంటలకు
SAS Function Hall, Upstairs of City Union Bank, B.C.Road, New Gajuwaka City, Visakhapatnam-26 నందు జరుపబడును. Cell: 9866818899

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

బ్యాంక్ ఆఫ్ బరోడా

ROSAR బ్రాంచ్, రీజనల్ ఆఫీస్, 10-1-44/10&11, పీజె ప్లాజా, 4వ ఫ్లోర్, విఐపి రోడ్డు, హోటల్ టైకూన్ ఎదురుగా, విశాఖపట్నం - 530003 (ఆం.ప్ర)

స్కాన్ చేయగలరు / నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 6 (2) & 8 (6)])

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారు/ తనఖాదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (బండ్ల పృథ్వీరాజ్ గారిచే తనఖా పెట్టిన ఆస్తి) Property ID - BARBJNA06676301	మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
1. శ్రీ బండ్ల పృథ్వీ రాజ్ (ఋణగ్రహీత), తండ్రి : బండ్ల కాంతారావు, డి.నెం.6-37-4/3, ఎల్.వి. నగర్, రోడ్డు నెం.4, డ్రైవర్స్ కాలనీ, పాత గాజువాక, విశాఖపట్నం - 530026. వేరొక చిరునామా: 2. శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : బండ్ల కాంతారావు, ఫ్లాట్ నెం.జిఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, పవన్ హైట్స్, కూర్మన్నపాలెం, గాజువాక, విశాఖపట్నం - 530046. వేరొక చిరునామా: 3. శ్రీ బండ్ల పృథ్వీరాజ్, తండ్రి : బండ్ల కాంతారావు, 7-6-1032, 1/4వ లైన్, వెంగళరావు నగర్, మార్స్ పబ్లిక్ స్కూల్ దగ్గర, గుంటూరు - 522002.	షెడ్యూలు-ఎ: దిగువ తెలిపిన షెడ్యూలు-బి ఆస్తిలోని 193.575 చ॥గ॥లు లేదా 161.853 చ॥మీ॥ల దెవలపర్స్ వాటా విస్తీర్ణంలో 36.71 చ॥గ॥లు లేదా 30.694 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "పవన్ హైట్స్" క్రింది అంతస్తు నందు 1144 చ॥అ॥ల ప్లింత్ ఏరియా మరియు స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్ ప్రదేశంతో గల సెమి ఫినిష్‌డ్ నివాస యూనిట్ ఫ్లాట్ నెం.జిఎఫ్-1 నకు హద్దులు: తూర్పు : ఓపెన్ స్పేస్, దక్షిణం : ఓపెన్ స్పేస్, పడమర : కామన్ కారిడార్, మెట్లు మరియు లిఫ్ట్, ఉత్తరం : ఓపెన్ స్పేస్. షెడ్యూలు-బి: విశాఖపట్నం జిల్లా, గాజువాక జాయింట్ సబ్-రిజిస్ట్రార్ ఆఫీస్ అధికార పరిధి, విశాఖపట్నం, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గాజువాక మండలం,	తేది.09.06.2024 నాటికి రూ.39,64,946/- + తేది.10-06-2024 నుండి అన్‌సర్వీస్డ్ వడ్డీ మరియు వర్తించని వడ్డీ, ఖర్చులు మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి. తదుపరి ఆస్తుల విక్రయం ద్వారా గ్రహించవలసి ఉంటుంది.	26-02-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) / స్వాధీనత స్వభావం: భౌతిక / ఆస్తులను తేది.19-02-2026 న ఉ॥11.00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ.42,03,000/- ధరావతు : రూ.4,20,300/- బిడ్ పెంపుదల : రూ.25,000/-

కూర్మన్నపాలెం గ్రామం, సర్వే నెం.36/పి మరియు పట్టా నెం.308, ప్లాట్ నెం.1 లోని 500 చ॥గ॥లు మొత్తం విస్తీర్ణంలో ఉత్తరం వైపున 267 చ॥గ॥లు లేదా 223.246 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో నిర్మించిన స్టిల్ట్ (పార్కింగ్ కొరకు) మరియు క్రింది మరియు మొదటి మరియు రెండవ మరియు మూడవ అంతస్తులతో కూడిన పవన్ హైట్స్ అను పేరు గల గ్రూప్ హౌస్ / అపార్ట్‌మెంట్‌నకు హద్దులు: తూర్పు : రోడ్డు, దక్షిణం : సరిపల్లి గోవిందరావు గారికి చెందిన ఆస్తి, పడమర : షేక్ గుల్షాన్, భర్త: అస్సర్ గారికి చెందిన ఆస్తి, ఉత్తరం : గోర్జా. ఈ హద్దుల మధ్య కొలతలు : తూర్పు : 50 అ॥లు లేదా 15.24 మీ॥లు, దక్షిణం : 60 అ॥లు లేదా 18.29 మీ॥లు, పడమర : 30 అ॥లు లేదా 09.14 మీ॥లు, ఉత్తరం : 60 అ॥లు లేదా 18.29 మీ॥లు.

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ : https://bankofbaroda.bank.in/e-auction నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, ఫోన్ నెం.0891-2576001, మొబైల్ నెం. 8790448777ను సంప్రదించగలరు.

తేది : 06-02-2026, ప్రదేశం : విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, ROSAR BRANCH, బ్యాంక్ ఆఫ్ బరోడా

(c) eenadu

ఆర్టీసీ బస్సులతో సమస్యలా? అధికారికి చెప్పండి

మీ ప్రాంతంలోకి వచ్చే బస్ సర్వీసులు నిలిచిపోయాయా.. సమయానికి చేరడం లేదా.. సిబ్బంది ప్రవర్తనతో ఇబ్బంది పడుతున్నారా.. స్త్రీశక్తి పథకం అమలులో లోపాలేమైనా ఉన్నాయా.. బస్టాండ్లలో సమస్యలు కనిపిస్తున్నాయా.. తీర్థయాత్రలకు వెళ్లే సర్వీసుల వివరాలు కావాలా.. ఆర్టీసీకి సంబంధించి ఎలాంటి సమాచారాన్నైనా తెలుసుకునేందుకు.. అధికారులకు సూచనలు, సలహాలు అందించేందుకు 'ఈనాడు' మీకు అవకాశం కల్పిస్తోంది. నేరుగా జిల్లా ప్రజా రవాణాధికారిణితో మాట్లాడొచ్చు. మీరు చేయాల్సిందల్లా ఒక్క ఫోన్ కాల్ మాత్రమే.

నేడు ఈనాడు ఫోన్ ఇన్ కార్యక్రమం

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

తేదీ: 07/02/26(శనివారం)
సమయం: సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు
సంప్రదించాల్సిన నంబరు:
99592 25604

నైపుణ్యాలతో ఉజ్వల భవిత

విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే విషయ పరిజ్ఞానం పెంచుకోవాలని, నైపుణ్యాలుంటే ఉజ్వల భవిత దక్కుతుందని పలువురు వక్తలు పేర్కొన్నారు. 'ఈనాడు-ఈటీవీ' ఆధ్వర్యంలో విజయనగరంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో శుక్రవారం ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు జరిగాయి. డీఈవో మాణిక్యం నాయుడు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి తదితరులు పాల్గొన్నారు.

– న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

ఆయిల్ కర్మాగారానికి 60.12 ఎకరాలు

బొబ్బిలి, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి వద్ద రాధికా ఆయిల్ కర్మాగారానికి భూములు కేటాయించినట్లు ఏపీఐఐసీ జోనల్ ఉప ప్రబంధకుడు జయచంద్ర అన్నారు. శుక్రవారం బొబ్బిలి పారిశ్రామికవాడలో విలేకరులతో మాట్లాడారు. కొట్టక్కి వద్ద ఎంఎస్ఎంఈ పార్కుకు కేటాయించిన స్థలం పక్కనే ఏపీఐఐసీకి స్థలం ఉందని, దీనిలో 60.12 ఎకరాలు కావాలని కర్మాగార యాజమాన్యం దరఖాస్తు చేసుకుందన్నారు. అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కర్మాగారం ఏర్పాటైతే ఆ ప్రాంత రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు.

నగరపాలక సంస్థ కమిషనర్‌గా బాలస్వామి



విజయనగరం పట్టణం, న్యూస్‌టుడే: అనంతపురం నగరపాలక కమిషనర్‌గా పనిచేస్తున్న బి.బాలస్వామి విజయనగరం నగరపాలికకు రానున్నారు. గతంలో కమిషనర్‌గా పనిచేసిన పి.నల్లనయ్య విశాఖకు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి సహాయ కమిషనర్ కె.అప్పలరాజు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

లైకులు కాదు.. ఊచలే లెక్కెట్టాలి!

'పార్వతీపురం గ్రామీణ మండలానికి చెందిన ఇద్దరు వ్యక్తులు ఉడుమును చంపి, కూర వండారు. సంబంధిత వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యక్తి చూసి అటవీశాఖ జిల్లా అధికారులకు సమాచారం ఇవ్వడంతో వారిపై కేసు నమోదైంది'

'విజయనగరానికి చెందిన ఓ పార్టీ కార్యకర్త మరో పార్టీ నేతపై దుర్భాషలాడుతూ వీడియో చేశాడు. బాధితుడి ఫిర్యాదుతో పోలీసులు అదుపులోకి తీసుకోగా.. వైరల్ కావాలని అలా చేసినట్లు పేర్కొన్నాడు'

– న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట, పార్వతీపురం పట్టణం

ఇలా కొందరు సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టి జైలు పాలవుతున్నారు. నేటి ఆధునిక ప్రపంచంలో సోషల్ మీడియా ప్రతి ఒక్కరి జీవితంలో అంతర్భాగమైపోయింది. పిల్లల నుంచి పెద్దల దాకా వాటిమందు అందులో లీనమైపోతున్నారు. ఈ క్రమంలో కొందరు రీల్స్‌కు అలవాటు పడ్డారు. సొంతంగా క్రియేట్ చేస్తూ అప్‌లోడ్ చేస్తున్నారు. ఇవి అభ్యంతరకరంగా, అసభ్యకరంగా ఉంటే కేసులు తప్పడం లేదు.

సామాజిక మాధ్యమాల్లో అతిచేస్తే అంతే

ఇవి చేయొద్దు..

★ అడల్ట్ కంటెంట్ పెట్టడం, షేర్ చేయడం
★ వ్యక్తిగత దూషణ, అసభ్యకర పదజాలం
★ మహిళలను కించపరచడం
★ మహనీయుల మాటలను మార్చడం
★ మతం, కులం, ప్రాంతం గురించి తప్పుగా మాట్లాడడం
★ రెచ్చగొట్టే వ్యాఖ్యలు
★ ఫొటోలు, వీడియోలు మార్ఫింగ్
★ జంతు బలులు

ఇవి చేయొచ్చు..

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకొచ్చే పథకాలను తెలియజేయొచ్చు. ఆరోగ్యం, విద్య, పర్యాటకం, ఆధ్యాత్మికత, విజయ గాథలు, మహనీయుల పుస్తకాలు, సామాజిక అంశాలు, ప్రకృతి వైపరీత్యాలు, రక్తదానం తదితర అంశాలపై పోస్టులు పెట్టొచ్చు. ప్రజలకు ఉపయోగపడే ఏ విషయాన్నైనా అది నిజమైతే తెలియజేయొచ్చు.

గత మూడేళ్లలో	కేసులు
2023	12
2024	12
2025	06

కేసులు నమోదు చేస్తున్న పోలీసులు

● రాజకీయ సంబంధిత అంశాలు: 19
● మన్యంలో గతేడాది 28 కేసులు నమోదయ్యాయి

విద్యార్థులు, యువతే ఎక్కువ

మూడేళ్లలో నమోదైన కేసుల్లో విద్యార్థులు, యువతే ఎక్కువ మంది ఉన్నారు. ఈ నేపథ్యంలో తల్లిదండ్రులు ఓ కంట కనిపెడుతూ ఉండాలి. సామాజిక మాధ్యమాల ఖాతాలకు పేరెంట్స్ కంట్రోల్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. లేకుంటే చిక్కులు తప్పవు. వ్యక్తిగత, బ్యాంకుల వివరాలను 'ఆటో సేవ్' చేయకూడదు. అలా చేస్తే సైబర్ నేరగాళ్లు దోచేస్తారు. ★ కొన్నాళ్ల క్రితం రాజాం పట్టణానికి చెందిన ఓ బాలుడు 'ఫేసు బుక్‌'లో వచ్చిన ప్రకటన చూసి క్లిక్ చేయగా.. క్షణాల వ్యవధిలో రూ.వేలు మాయమయ్యాయి.

సంప్రదించండి..

● ఎవరైనా అభ్యంతరకర పోస్టు పెడితే 1930కు సంప్రదించవచ్చు.
● నిబంధనలు పాటించని వారిపై ఐటీ చట్టం కింద కేసులు నమోదు చేస్తారు.
● తీవ్రమైన నేరమైతే జైలు, జరిమానా.. ఒక్కోసారి రెండూ ఉంటాయి.
● అసత్య ప్రచారం చేస్తే అయిదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు.
● మార్ఫింగ్ చేస్తే ఏడేళ్ల ఊచలు లెక్కెట్టాల్సిందేనని సైబర్‌క్రైం సీఐ శోభనబాబు హెచ్చరించారు.

రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు

శిలాఫలకం వద్ద వాల్తేరు డీఆర్ఎం లలిత్ బోహ్రా, ఇతర అధికారులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: రైల్వే ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు వాల్తేరు డివిజన్ మేనేజర్ లలిత్ బోహ్రా అన్నారు. విజయనగరం రైల్వేస్టేషన్‌లోని ఒకటో నంబరు ప్లాట్‌ఫారం వద్ద ఏర్పాటు చేసిన ఐఆర్‌సీటీసీ డార్మిటరీ, రిటైరింగ్ గదులను ఆయన ప్రారంభించారు. ఏసీ, సాధారణ గదులు ఏర్పాటు చేశామని, పరిశుభ్రమైన మరుగుదొడ్లు అందుబాటులో ఉంటాయని చెప్పారు. లగ్జరీ రూమ్‌లు, ఉచిత వైఫై వంటి సదుపాయాలు కల్పించామన్నారు. పీఎన్ఆర్(పాసింజర్ నేమ్ రికార్డ్) కలిగినవారు సద్వినియోగం చేసుకోవచ్చన్నారు. అనంతరం అమృత్‌భారత్ పథకంలో భాగంగా జరుగుతున్న పనులను పరిశీలించారు. స్టేషన్ అవతలి వైపునున్న ద్వారాన్ని తెరిచేందుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రయాణికుల భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. సీనియర్ డీసీఎం పవన్, ఐఆర్‌సీటీసీ రీజనల్ ప్రబంధకుడు అనూజ్‌దత్తా, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ ఆర్కే.రావు, స్టేషన్ ప్రబంధకుడు ఎస్‌వీబీ.రావు, ఏడీఎం గౌరినాయుడు తదితరులు పాల్గొన్నారు.

శిక్షణ ఉచితం.. అవకాశాలు అనేకం

నైరడ్‌లో 9 నుంచి కోర్సుల ప్రారంభం

న్యూస్‌టుడే- రాజాం

రాజాం పట్టణంలోని నైరడ్‌లో ఉచిత స్వయం ఉపాధి శిక్షణలు ఈనెల 9 నుంచి ప్రారంభమవుతాయని డైరెక్టర్ ఎం.రాజేష్ శుక్రవారం తెలిపారు. పురుషులు, మహిళలకు వేర్వేరు విభాగాల్లో శిక్షణ ఉంటుందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని కోర్సులకు పదో తరగతి చదివి 18-50 ఏళ్ల మధ్య ఉన్నవారు అర్హులని తెలిపారు.

మహిళలకు..

● మగ్గం, ఎంబ్రాయిడరీవర్క్‌పై 31 రోజుల శిక్షణ ఉంటుంది. ● బ్యూటీ పార్లర్ మేనేజ్‌మెంట్‌పై 35 రోజులు ● కంప్యూటర్ టాలీపై 38 రోజులు ● హోంనర్సింగ్‌పై 25 రోజులు శిక్షణ ఇస్తారు.

పురుషులకు..

● హౌస్ వైరింగ్, ఫ్యాన్ వైండింగ్, సెల్‌ఫోన్ రిపేరింగ్, సర్వీసింగ్‌పై 30 రోజుల పాటు తర్ఫీదు ఉంటుంది.

అవకాశాలు ఇలా..

● ఉచిత శిక్షణ, వసతి, భోజన సదుపాయం, ఏకరూప దుస్తులు, టూల్ కిట్లు ఉచితంగా సమకూర్చుతారు. ● హోం నర్సింగ్‌పై ఇతర దేశాల్లో ఉపాధి అవకాశాలు చూపిస్తారు. ● ఇతర కోర్సులు చేసి, స్వయం ఉపాధి పొందాలనుకునే వారికి బ్యాంకు రుణాలు అందించడంలో సహకారం అందిస్తారు.

అవసరమైన పత్రాలు..

● ఆధార్‌కార్డు, విద్యార్హత పత్రాలతో ఈనెల 9న ఉదయం 10 గంటలకు రాజాం జీఎంఆర్ వరలక్ష్మి కేర్ ఆసుపత్రి మైదానంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (నైరడ్)లో హాజరుకావాలి. ● 90147 16255, 70954 66798 నంబర్లలో సంప్రదించి, పేర్లు నమోదు చేసుకోవచ్చు.

భూ సమస్యలు పరిష్కరిస్తున్నాం

లబ్ధిదారుకు పాసుపుస్తకం అందిస్తున్న మంత్రి కొండపల్లి

గజపతినగరం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన రీసర్వేలోని తప్పులు సవరిస్తూ, వివాదాలను పరిష్కరిస్తూ ప్రభుత్వ రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చెప్పారు. పిడిశీల గ్రామంలో 'మీ భూమి మీ హక్కు' కార్యక్రమంలో శుక్రవారం పాల్గొన్న ఆయన రైతులకు తప్పులు లేని పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. రైతులు క్రమంగా సేంద్రియ వ్యవసాయం వైపు అడుగులు వేయాలని ఆకాంక్షించారు. పంటల్లో అధికంగా యూరియా, ఇతర పురుగు మందులు వినియోగించడం వల్ల క్యాన్సర్ బారిన పడే ప్రమాదముందన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ పరిధిలో లేని వ్యాధులకు ఆర్థిక ఇబ్బందులతో వైద్యం చేయించుకోలేని వారికి సీఎం సహాయనిధి అండగా ఉంటుందన్నారు. మండలానికి చెందిన పాతబగ్గాం, వేమలి, ముచ్చర్ల, భూదేవిపేట, రామన్నపేట గ్రామాలకు చెందిన ఏడుగురు లబ్ధిదారులకు రూ.4.81 లక్షల విలువైన చెక్కులు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ అధ్యక్షుడు గోపాలరాజు, ఆర్డీవో రామ్మోహనరావు, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీధర్, మండలాధ్యక్షురాలు శ్రీదేవి, పీఏసీఎస్ అధ్యక్షుడు బంగారునాయుడు, ప్రదీప్‌కుమార్, రాంజీరాజు, భాజపా జిల్లా ఓబీసీ అధ్యక్షుడు దొగ్గ దేముడు తదితరులు పాల్గొన్నారు.

నిండుగా దేశభక్తి.. యువతకు స్ఫూర్తి

భోగాపురం, న్యూస్‌టుడే: వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సీఐఎస్ఎఫ్ చేపట్టిన 'కోస్టల్ సైక్లోథాన్' కార్యక్రమం యువతలో దేశభక్తిని, స్ఫూర్తిని నింపుతుందని ఎస్పీ ఏఆర్ దామోదర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం భోగాపురం చేరుకున్న సైకిల్ యాత్రకు ఆయన స్వాగతం పలికారు. సీఐఎస్ఎఫ్ సౌత్ జోన్ డీఐజీ ఎం.జి.రాఘవేంద్ర కుమార్ మాట్లాడుతూ జనవరి 28న పశ్చిమ బెంగాల్‌లో ప్రారంభమైన ఈ యాత్ర తీర ప్రాంతాల వెంబడి సుమారు 6,500 కిలోమీటర్లు ప్రయాణించి ఫిబ్రవరి 22న కొచ్చిలో ముగుస్తుందన్నారు. కమాండర్లు దువ్వాడ జితేంద్రబాబు, సిద్ధార్థ్ గౌర్, వికాస్‌కుమార్, డిప్యూటీ కమాండర్ అవినాష్‌కుమార్, సీఐ దుర్గాప్రసాద్, ఎస్సై పాపారావు పాల్గొన్నారు.

యాత్రికులను ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ ఏ.ఆర్.దామోదర్

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కృష్ణతేజ

పనులు ఆగకూడదు.. పైసలు మిగల్చకూడదు

ఈనాడు, విజయనగరం: జిల్లాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులేవీ ఆగకూడదని.. నిధులను సకాలంలో ఖర్చు చేయాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ పేర్కొన్నారు. నగరంలోని ఓ ప్రైవేటు వేడుకా మందిరంలో నీటి యాజమాన్య సంస్థ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి ఉపాధి పథకం 'వీబీజీరామ్‌జీ'గా మారుతుందని చెప్పారు. ఈ నేపథ్యంలో మార్చిలోగా అభివృద్ధి కార్యక్రమాలు, బిల్లుల అప్‌లోడ్ ప్రక్రియ పూర్తికావాలన్నారు. అదే నెల 31 నాటికి మెటీరియల్ కాంపొనెంట్ చెల్లింపులు జరిగిపోవాలని స్పష్టం చేశారు. గంట్యాడ, వేపాడ, గరివిడి, గజపతినగరం, జామి మండలాలు పురోగతిలో వెనకబడ్డాయని, వీటిపై దృష్టిసారించాలన్నారు. సాంకేతిక సమస్యలుంటే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. అనంతరం విజయనగరం మండలం కోరుకొండపాలెంలో పర్యటించారు. జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ, డ్వామా పీడీ ఎస్.శారదాదేవి, పీఆర్ ఎస్ఈ ఎం.శ్రీనివాస్, వివిధ విభాగాల ఇంజినీరింగ్ అధికారులు హాజరయ్యారు.

bhoomatha భూమాత గ్రూప్ group
THE ULTIMATE REAL ESTATE LEADER

విశాఖపట్నంలో అత్యంత ప్రజాదరణ పొందిన భూమాత సంస్థ 3 ప్రతిష్ఠాత్మకమైన గేటెడ్ కమ్యూనిటీ వెంచర్లను రిలీజ్ చేసిన సందర్భంగా, నూతనంగా ప్రారంభించబడిన విజయనగరం బ్రాంచి కొరకు ఈ క్రింది మార్కెటింగ్ సభ్యులను కోరడమైనది.

Sr. Vice President :
రియల్ ఎస్టేట్‌లో అనుభవం కలిగి, బ్రాంచ్‌ని అభివృద్ధి చేయగల టీమ్స్ ఉన్న డైనమిక్ లీడర్స్ కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ + ఆకర్షణీయమైన కమీషన్

Vice President :
రియల్ ఎస్టేట్‌లో డైరెక్ట్ ఫీల్డ్‌లో 1 నుండి 2 సం.ల అనుభవం కలిగిన వారు కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ + ఆకర్షణీయమైన కమీషన్

Promoters :
టెలీకాలింగ్ / సోషల్ మీడియా ద్వారా మార్కెటింగ్ చేయగల ఆసక్తి కలవారు & రియల్ ఎస్టేట్, ఎల్ఐసి ఏజెంట్స్ పార్ట్‌టైంగా చేయు ఆసక్తి కలవారు అర్హులు. శాలరీ + కమీషన్.

Walk-in on 7th & 8th Feb, 2026 from 10 am to 6 pm
K. Vijaya Bhaskar Reddy
Branch Manager, VZM ✆ 92814 05158
B.O: 4th Floor, Adityahrudayam, Beside Surya Hospital, Ring Road, Vizianagaram - 535 001

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడు లో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
ప్రకటనల కొరకు సంప్రదించండి
9000866020, 8008597609

ఉద్యోగుల బకాయిలు చెల్లింపునకు చర్యలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు బకాయిలు చెల్లించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీజీఈఏ(ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం) నాయకులు శుక్రవారం విజయనగరంలోని క్యాంపు కార్యాలయంలో ఆయనకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. అందుబాటులో ఉన్న నిధులను బట్టి విడతల వారీగా అందించే అవకాశం ఉందని చెప్పారు. సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పువ్వల శ్రీనివాసరావు, బాల భాస్కర్ తదితరులున్నారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT RAJAM

E.P. 16/2021 IN A.C.P. NO. 94/2013

Between:
Margadarsi Chit Fund Private Limited, Srikakulam Branch, Rep.by its Branch Manager ...**Decree Holder**

And:
Potnuru Srinivasa Rao and others ...**Judgment Debtors**

PROCLAMATION OF SALE

Notice is hereby given that by an order of the Court named above, the property of **1st Jdr (i.e.. Potnuru Srinivasa Rao S/o. Malleswara Rao)** mentioned in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above E.P for a sum of **Rs.36,54,983/- (Excluding publication charges and battas)** up to date of sale in the aforesaid dispute against the judgment debtor mentioned above.

Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 AM to 5-00 P.M on 19-02-2026** at public court i..e., **SENIOR CIVIL JUDGE'S COURT, RAJAM, VIZIANAGARAM DISTRICT.**

At the sale the public are generally inited to bid, either personally or by duly authorized agent subject to terms and conditions of sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished hereunder.

SCHEDULE OF PROPERTY

THE IMMOVABLE PROPERTY OF JDR-1:

The site area including RCC slabbed building at **Ground Floor measuring: Width** (East to West) 13 feet, 4 Inches (4.08 meters) & **Length:** (North to South) 41 Feet, 3 Inches (12.6 meters) & **1st. Floor measuring: Width:** (East to West) 13 feet. 4 inches (4.08 meters) & **Length:** (North to South) 41 feet, 3 inches (12.6 meters) i.e., **total 553.42 Sq. Feet. Total site area measuring Width: (East to West)** 15 feet, 8 inches (4.82meters) and **Length: (North to South)** 86 feet (26.24 meters) i.e., **152 sq. Yds.** at D.No.10-20 & 10-21, SC No. 369, 4960 & 7416, present New D.No.10-1-17, 10-1-18 & 11-113 at Ward No.10, Survey No.109, Assessment No. 1255/04-05, Document No. 4028/2005 in the registration of Rajam Sub-Registry, at Kondaka Street, Rajam Mandalam, Srikakulam Dist., Present Vizianagaram Dist., and with following Boundaries: **As per doucment: East:** Goru Rudrayya RCC House, **West:** Yadavilli Subba Lakshmi Tiled House, **North:** Kondaka Street Road and canal **South:** Open site of Balla Gumpa Swamy. **As per present verification: East:** Goru Devalingam RCC house **West:** Kintali Bhaskara Rao House **North:** Kondaka Street Road and canal **South:** Balla Gumpaswamy property.

DHR Value: Rs.50,00,000/- **Ameen Value:** Rs. 80,00,000/-

VALUE OF JDR: Not known as the JDR did not furnish the same.

ADVOCATE FOR DECREE HOLDER
Sri PURIPANDA SRINIVASA RAO
ADVOCATE
RAJAM, VIZIANAGARAM DISTRICT.
Rajam
Dt. 06-02-2026 **CELL: 7386203448**

విజయనగరం విద్యావిభాగం, బాబామెట్ట, న్యూస్‌టుడే: 'ఈనాడు- ఈటీవీ' ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు శుక్రవారం నగరంలోని శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించారు. పార్వతీపురం, సాలూరు, గజపతినగరం, విజయనగరం, రాజాం, పాలకొండ, బొబ్బిలి ప్రాంతాల నుంచి 64 పాఠశాలల విద్యార్థులు తరలి వచ్చారు. వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాసం, క్విజ్ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఈవో మాణిక్యం నాయుడు, చిత్రంలో శ్రీచైతన్య డిగ్రీ, పీజీ కళాశాల ఛైర్మన్ ఎ.ఎన్.ఎం.రాజు, డిప్యూటీ డీఈవో రమణ, 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి, ప్రధానాచార్యుడు పీబీబీఎల్ఎన్.రాజు తదితరులు

పోటీలకు హాజరైన ఉమ్మడి జిల్లా విద్యార్థులతో సహాయకులు, న్యాయనిర్ణేతలు

పత్రికలతో విషయ పరిజ్ఞానం మెరుగు

చరవాణులతో ముప్పు..

డీఈవో మాణిక్యం నాయుడు మాట్లాడుతూ 'ఈనాడు' పత్రిక సమాచారానికే కాకుండా సామాజిక పరంగా ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలను పెంపొందిస్తోందని పేర్కొన్నారు. వీటిని బాలలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చరవాణులు, సామాజిక మాధ్యమాలను అవసరం మేరకే వినియోగించాలని, మితిమీరితే ముప్పు తప్పదని హెచ్చరించారు.

పోటీతత్వం అవసరం..

ఉప విద్యాశాఖాధికారి కె.వి.రమణ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వం అవసరమన్నారు. ప్రతిభా పాటవ పోటీల్లో రాణించినవారు అదే స్ఫూర్తితో ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కళాశాల ప్రధానాచార్యుడు పీబీబీఎల్ఎన్.రాజు మాట్లాడుతూ మనలోని ప్రతిభ, నైపుణ్యాన్ని గుర్తించగలిగేది ఉపాధ్యాయులు, తల్లిదండ్రులేనన్నారు. ఆ బాధ్యతను 'ఈనాడు' భుజానకెత్తుకోవడం మంచి పరిణామమన్నారు. 'ఈనాడు' శ్రీకాకుళం యూనిట్ ఇన్‌ఛార్జి షేక్ కాలేషా వలి మాట్లాడుతూ 'ఈనాడు' వార్తలకే పరిమితం కాకుండా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంత విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసేందుకు ఈ పోటీలు పెట్టినట్లు వెల్లడించారు. పాఠశాల, ప్రాంతీయ స్థాయిలో నెగ్గి చాలామంది జిల్లాస్థాయికి వచ్చారని, పోటీల్లో పాల్గొన్న అందరూ విజేతలేనన్నారు. న్యాయనిర్ణేతలుగా జి.రామకృష్ణ, వి.సురేష్, జి.అర్జునరావు వ్యవహరించారు.

తొలి మూడు స్థానాల్లో నిలిచినవారు..

- **వ్యాసరచన:** డి.హేమాని(తొమ్మిదో తరగతి- డీవీఎంఎం ఉన్నత పాఠశాల, పార్వతీపురం), డి.కుష వర్షిణి(తొమ్మిదో తరగతి- కె.పి.ఎం.హెచ్ పాఠశాల, పార్వతీపురం), బి.జోషిక(పదో తరగతి- ది సన్ పాఠశాల, రాజాం)
- **చిత్రలేఖనం:** డి.చిరంజీవి(తొమ్మిదో తరగతి- వివేకానంద పాఠశాల, పాలకొండ), డి.వేద వర్షిత(తొమ్మిదో తరగతి- ది సన్ పాఠశాల, రాజాం), ఎస్.కె.హాఫీజా సుహనా(ఏడో తరగతి- భాష్యం పాఠశాల, విజయనగరం)
- **ఉపన్యాసం:** ఆర్.ఎన్.ఎస్.నందిని(పదో తరగతి- నేషనల్ పాఠశాల, విజయనగరం), ఆర్.గౌతమ్ శ్రీనివాస్(పది- దీప్తి ఉన్నత పాఠశాల, సాలూరు), ఎస్.తేజస్విని(పదో తరగతి- జడ్పీహెచ్ఎస్, జిన్నాం)
- **క్విజ్:** బి.తేజస్విని(తొమ్మిదో తరగతి-వి.ఎస్.ఎస్.జడ్పీహెచ్ఎస్, సాలూరు), పి.శ్రీహిత(ఏడో తరగతి- నారాయణ పాఠశాల, పార్వతీపురం), పి.సాయిహర్షిణి(తొమ్మిదో తరగతి-ది సన్ పాఠశాల, రాజాం)

గొప్ప అవకాశం..

ఇలాంటి పోటీల్లో పాల్గొనడం గొప్ప అవకాశంగా భావిస్తున్నా. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఎదురయ్యే సవాళ్లు, వాటిని ఎలా ఎదుర్కోవాలి, వ్యక్తిత్వ వికాసం, విజ్ఞానాన్ని పెంపొందించుకోవడం తదితర అంశాలపై అవగాహన వచ్చింది.
– రోహిత, నేషనల్ పాఠశాల, విజయనగరం

సృజనాత్మకత పెరుగుతుంది..

పోటీల్లో మంచి అంశాలు ఇచ్చారు. ఇలాంటి వాటిల్లో పాల్గొంటే విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత బయటకు వస్తుంది. నైపుణ్యాలు పెరుగుతాయి. ప్రతిభ గలవారే ఎంపికయ్యారు.
– ఆర్.గౌతమ్‌కుమార్, దీప్తి పాఠశాల, సాలూరు

భయం పోయింది..

మూడు స్థాయిల్లో విజేతగా నిలిచా. వేదికపై మాట్లాడేందుకు అవకాశం ఇచ్చారు. గతంలో స్టేజ్ ఫియర్ ఉండేది. ఇప్పుడది పోయింది. ధైర్యంగా ముందుకెళ్లగలుగుతున్నా. మా తల్లిదండ్రులూ సంతోషిస్తున్నారు. ఇలాంటి పోటీలు మరిన్ని నిర్వహించాలి.
– నందిని, నేషనల్ పాఠశాల, విజయనగరం

విజ్ఞానం మెరుగు..

ఇలాంటి పోటీలతో విజ్ఞానం పెంపొందుతుంది. ఈ రోజు జిల్లా స్థాయి వరకు వచ్చాను. మరోసారి రాష్ట్రస్థాయి వరకు వెళ్లేందుకు కృషి చేస్తా. ఎన్నో విషయాలు తెలిశాయి. విజ్ఞానం పెంచుకున్నా.
– బి.దీక్షిత, శ్రీచైతన్య పాఠశాల, బొబ్బిలి

గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ రామకృష్ణను అభినందిస్తున్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్, చిత్రంలో ఎమ్మెల్యేలు అదితి, బేబినాయన, ప్రభుత్వ విప్ జగదీశ్వరి తదితరులు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: ప్రతిభకు ప్రతిబింబం పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని, గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రులు గుమ్మిడి సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్ సూచించారు. ఇందులో భాగంగా ప్రభుత్వం గ్రంథాలయాలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకొస్తోందని చెప్పారు. గ్రంథాలయాల సంస్థ ఉమ్మడి జిల్లా ఛైర్మన్‌గా దొంతల రామకృష్ణ శుక్రవారం నగరంలోని కేంద్ర గ్రంథాలయంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడారు. పార్టీలో కష్టపడేవారికి గుర్తింపు దక్కుతుందన్నారు. తాను చదువుకున్న రోజుల్లో ఇక్కడి పుస్తకాలతోనే విద్యాసక్తిని పెంచుకున్నానని సంధ్యారాణి పేర్కొన్నారు. విషయ పరిజ్ఞానాన్ని పెంచుకుని, నలుగురికి పంచాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని రామకృష్ణ తెలిపారు. ఎమ్మెల్యేలు అదితి గజపతిరాజు, బేబినాయన, తోయక జగదీశ్వరి, రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు కె.మల్లేశ్వరరావు, సంస్థ డైరెక్టర్ లక్ష్మి రామ్మూర్తి, ఏఎంసీ ఛైర్మన్ కావటి, కళింగవైశ్య అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ వి.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు

రకం	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	137	244	254

పశువుల అక్రమ రవాణాపై నిఘా

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జంతు సంక్షేమానికి అధికారులంతా కృషి చేయాలని జంతు సంక్షేమ కమిటీ అధ్యక్షురాలు, విజయనగరం ఆర్డీవో డి.కీర్తి ఆదేశించారు. విజయనగరంలోని కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. సంతల్లో మూగజీవాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. అక్రమ రవాణా జరగకుండా నిఘా పెట్టాలని స్పష్టం చేశారు. గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ విజయనగరం డివిజన్‌లో అక్రమ రవాణా, మాంసం విక్రయాలు జోరుగా సాగుతున్నా కేసులు నమోదు చేయడం లేదన్నారు. మండల స్థాయిలో తహసీల్దారు అధ్యక్షతన కమిటీలు వేయాలని కోరారు. పశుసంవర్ధక శాఖ డీడీ దామోదర్‌రావు, ఎస్సై శ్రీనివాసరావు, ఏవో శ్రీనివాస్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కీర్తి

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా

జాలరి/బెస్త అవివాహితులకు సువర్ణావకాశం
నేడు, రేపు అవివాహితులకు ఈనాడు పెళ్లిపందిరి
ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, జాలరి/బెస్త అవివాహితులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఈనాడు వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న అవివాహితులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026 శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026 ఆదివారం) ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

★ మరిన్ని వివరాలకు **91549 18858, 80086 21414** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు. ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్, యాప్ ద్వారా కూడా రిజిస్ట్రేషన్ చేయదలచిన అవివాహితుల బయోడేటా, ఫొటోలు పైన తెలియచేసిన వాట్సప్ నంబర్లకు పంపవచ్చు.

V.V.S. కన్‌స్ట్రక్షన్స్

రాయగడ రోడ్ (పరమేశ్వరి నగర్), పార్వతీపురం Cell: 9440195262

ఇండివిడ్యువల్ హౌస్‌లు, Duplex హౌస్‌లు అమ్మకమునకు కలవు

- 100% బ్యాంక్‌లోన్ సదుపాయం కలదు. • D.T.P అప్రూవ్డ్ లే-అవుట్ • మున్సిపల్ అప్రూవ్డ్ హౌస్
- 1500 Square Feet, Duplex Houses • 2200 Square Feet, Duplex Houses అమ్మకమునకు కలవు
- అన్ని వసతులతో అమ్మకమునకు కలవు. ఇలా కొని అలా ఇంట్లో ఉండడమే మన వెంచర్ సంప్రదించండి
- పార్వతీపురం నుండి రాయగడ వెళ్లే మెయిన్‌రోడ్‌కు ఆనుకొని జగన్నాథపురం ప్రక్కన విశాలమైన వాతావరణంలో కలదు.

వివరములకు

వడ్డే వెంకట సుబ్బయ్య
ఛైర్మన్: V.V.S. కన్‌స్ట్రక్షన్స్
Cell: 9440195262 పార్వతీపురం

కొట్టక్కి వద్ద భూములు ఏపీఐఐసీవే

బొబ్బిలి, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలం కొట్టక్కి సమీపంలో కాకర్లవలస వద్ద ఎంఎస్ఎంఈ పార్కుకు కేటాయించిన భూములు ఏపీఐఐసీవేనని ఆర్డీవో రామ్మోహనరావు స్పష్టం చేశారు. పనులను అడ్డగిస్తున్న కాకర్లవలస ప్రజలతో శుక్రవారం రెవెన్యూ, పోలీసు, ఏపీఐఐసీ అధికారుల సమక్షంలో చర్చలు జరిపారు. ఏపీఐఐసీ ప్రభుత్వం నుంచి రూ.7.50 కోట్లతో కాకర్లవలస వద్ద ఎంఎస్ఎంఈ పార్కు కోసం భూములను కొనుగోలు చేసిందన్నారు. 28 మంది లబ్ధిదారులకు సాగు పట్టాలు ఇవ్వడం వాస్తవమేనని, ఆ భూములు వేరే సర్వే నంబర్లలో ఉన్నాయని చెప్పారు. అక్కడ సాగుకు పనికిరావనుకుంటే వాటి సాగుకు అనుకూలంగా చదును చేసి అప్పగిస్తామన్నారు. పనులు అడ్డగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ భవ్యారెడ్డి హెచ్చరించారు. తరతరాలుగా సాగుచేసుకుంటున్నామని, ఇదే జీవనాధారమని పలువురు మహిళలు కంటతడి పెట్టారు. ఏపీఐఐసీ జోనల్ ఉప ప్రబంధకుడు జయచంద్ర తదితరులు పాల్గొన్నారు. ★ అనంతరం సీపీఎం నాయకులు కామేశ్వరరావు, గోపాలం, శంకరరావు విలేకరులతో మాట్లాడారు. లబ్ధిదారులను అధికారులు బెదిరిస్తున్నారని ఆరోపించారు.

అధికారులతో చర్చిస్తున్న ఆర్డీవో, డీఎస్పీ

మురుగు, వ్యర్థాలు కనిపించకూడదు

విజయనగరం గ్రామీణం: గ్రామాల్లో పారిశుద్ధ్యానికి అధిక ప్రాధాన్యమివ్వాలని, ఎక్కడా మురుగు, వ్యర్థాలు కనిపించకూడదని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ ఎం.కృష్ణతేజ స్పష్టం చేశారు. శుక్రవారం కోరుకొండపాలెంలో పర్యటించారు. మ్యాజిక్ డ్రైన్‌ను తనిఖీ చేశారు. స్థానికులతో మాట్లాడారు. ఈ డ్రైన్‌తో నీళ్లు, మురుగు ఇంకిపోతున్నట్లు ఓ మహిళ వెల్లడించారు. దోమల బెడద తగ్గిందన్నారు. ఇది పవన్ కల్యాణ్ కాలువని చెప్పడంతో అక్కడంతా నవ్వులు విరిశాయి.

కోరుకొండ పాలెంలో మ్యాజిక్ డ్రైన్‌ను పరిశీలిస్తున్న కృష్ణతేజ

EENADU Classifieds

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

PLOT FOR SALE

"Vizag-Vizianagaram" TagarapuValasa, near Avanti College, 603 N/E Corner Plot for Sale Sq.Yd, Rs.25000/-. Also Available for Lands Layout Purpose. We Buy Plots and Lands around Vizag-Vizianagaram. Cont: 9849356645.

320 Sq.yds Plot for sale in D L Nagar, Near Lakiddam junction Vizianagaram. Contact: 9866411373

223 Sq.yds Plot For Sale in Maruti Nagar Phase 2, K L Puram Vizianagaram. contact: 9866411373

COMMERCIAL SPACE FOR SALE

Family Restaurant in running condition for sale / lease prime location Ringroad, VZM. fully equipped with kitchen, AC, fridges, furniture, interiors and more. No Br. C: 9676867368.

JOBS

Software Job Training in Vizianagaram Q: any Degree / BE / B.Tech / MCA / MSC / MBA any Year passout Cont: 7075909913.

Do you need Workers? Hire with ease www.mrvijay.in HR solutions call: 8309661801.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం **315 /-** (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: **8008597609**

శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ VZM, PPM జిల్లాలో పనిచేయుటకు పర్మినెంట్ జాబ్స్ BDE, ABMలు కావలెను. Q:డిగ్రీ, Age:28y above. జీ: 20k+TA DA + ఇన్సెంటివ్. Con: 7794903939, 9676669176.

BR INFRACON నందు పనిచేయుటకు సైట్ ఇంజినీర్లు కావలెను. Q: డిప్లొమా, B.Tech/M.Tech అర్హతకలిగి పైపులైన్లు, ఇరిగేషన్ వర్క్ నందు 3to4 సం||లు అనుభవం కలిగి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలనందు పనిచేయుటకు కావలెను. బయోడేటాను info@brinfracon.comకి పంపగలరు. ✆ 79955 57831

Rks ఫౌండేషన్‌లో పనిచేయుటకు GNM B.Sc నర్సు అనుభవంగల స్టాఫ్, 20 వేలు జీతం & వార్డ్‌బాయ్స్, ఆయాలు, జీతం 15 వేలు, ఫుడ్, అకామిడేషన్ ఫ్రీ. సికింద్రాబాద్- 9676532323.

నో టెన్షన్, నో వర్రీ రిటైర్డ్ ఎంప్లాయిస్‌కి సులువైన మార్గం ఈజీ ఎర్నింగ్ మనీ ✆ 94915 22769.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

వైజాగ్ హాస్టల్‌లో వంట మాస్టర్‌కు హెల్పర్‌గా పనిచేయుటకు మగ లేదా భార్యాభర్తలు కావలెను. ఉచిత భోజనం, వసతి కల్పించబడును. 6300442703.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సామాన్య భక్తులకు ప్రాధాన్యమివ్వండి

ఉత్సవ గోడప్రతులను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే తదితరులు

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: ప్రసిద్ధ క్షేత్రం పుణ్యగిరి, సన్యాసయ్యపాలెం ఆలయాల్లో మహాశివరాత్రి జాతర్లకు పక్కా ఏర్పాట్లు చేయాలని ఎమ్మెల్యే లలితకుమారి ఆదేశించారు. శుక్రవారం ఎస్.కోటలోని రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు శ్రీనివాసరావు అధ్యక్షతన వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతరకు వచ్చే సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వాలని, శాఖల సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. స్నానమాచరించే మహిళల కోసం సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్తు సరఫరా ఆగితే ప్రత్యామ్నాయంగా జనరేటర్లు సిద్ధంగా ఉంచాలన్నారు. బందోబస్తుపై పోలీసులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. దేవాదాయశాఖ ఈవోలు నాగేంద్ర(పుణ్యగిరి), సాంబశివరావు(సన్యాసయ్యపాలెం), ఉత్సవ కమిటీ ఛైర్మన్ రాజు, పీఏసీఎస్ ఛైర్మన్ జీఎస్.నాయుడు, నాయకులు అచ్చింనాయుడు, చంద్రశేఖర్, ఎస్సై చంద్రశేఖర్, డీఎం సుదర్శనరావు పాల్గొన్నారు.

స్పీడ్ పోస్టు సౌకర్యం.. ఎస్.కోట: గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని సేవలు అందుబాటులోకి తెచ్చినట్లు విజయనగరం పోస్టల్ సూపరింటెండెంట్ కె.శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం ఎస్.కోటలో మాట్లాడారు. స్పీడ్ పోస్టు, పార్సిల్ బుకింగ్ సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఈనెల 18 నుంచి జరిగే బీమా మేళాను విజయవంతం చేయాలన్నారు. ఇన్‌స్పెక్టరు సతీష్ పాల్గొన్నారు.

ఇరవై సూత్రాలు.. ప్రగతికి నిచ్చెనలు

నేడు అమలు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ పర్యటన

ఈనాడు, విజయనగరం: స్వర్ణాంధ్ర సాకారానికి రాష్ట్ర ప్రభుత్వం 20 సూత్రాల కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. సక్రమంగా ముందుకెళితే ప్రజలకు మేలుతో పాటు ప్రగతికి నిచ్చెనగా నిలుస్తుంది. అయితే కొన్నివర్గాల భాగస్వామ్యం కొరవడి జిల్లాలో ఆశించినంత ప్రగతి కానరావడం లేదు. పరిస్థితిని చక్కదిద్దేందుకు కమిటీ ఛైర్మన్ లంక దినకర్ శనివారం జిల్లాలో పర్యటించనున్నారు.

అధికారులతో సమీక్ష..

★ ప్రభుత్వ పథకాలను ప్రజల దరి చేర్చి స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేసేందుకు దోహదపడే డ్వామా, పంచాయతీరాజ్, జలజీవన్ మిషన్, పీఎం జన్‌మన్, సూర్యఘర్, పీఎంఏవై, పీఎం కుసుమ్, కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం, భోగాపురం విమానాశ్రయ నిర్మాణ అంశాలపై ఆయన అధికారులతో సమీక్షిస్తారు. ★ జల్‌జీవన్ మిషన్ కింద గ్రామీణంలో 1,99,834 కుళాయిలు వేశామని అధికారులు చెబుతున్నా అత్యధిక శాతం అలంకారప్రాయమయ్యాయి. ప్రధాన నీటి వనరు నుంచి కనెక్షన్ ఇవ్వక ప్రజలు తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. ★ జేజేఎం కింద 3,126 పనులకు రూ.1081.22 కోట్లను కేంద్రం మంజూరు చేసింది. రూ.646.61 కోట్ల విలువైన 1688 పనులు రద్దయ్యాయి. రూ.434.61 కోట్ల వ్యయంతో చేపట్టిన 1,438 పనుల్లో 1,187 పూర్తయ్యాయి. మిగిలినవి పురోగతిలో ఉన్నాయి.

వైకాపా హయాంలో..

★ గత ప్రభుత్వ హయాంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఉపాధి పథకంలో సుమారు రూ.600 కోట్లకుపైగా మెటీరియల్ కాంపొనెంట్ నిధులు మురిగిపోయాయి. ఈ పరిస్థితి పునరావృతం కాకుండా చూడాలి. ★ పీఎం సూర్యఘర్, కుసుమ్ కింద ఇప్పటి వరకు 14,225 దరఖాస్తులు అందాయి. 4,751 మంది సోలార్ యూనిట్లు అమర్చుకున్నారు. మరో 243 మంది దరఖాస్తుదారులు పనులు చేపట్టారు. ★ పోలవరం ప్రాజెక్ట్ పూర్తయితే తాటిపూడి జలాశయం నీటిని పూర్తిగా జిల్లాలోనే వినియోగించుకునే అవకాశం లభిస్తుంది.

బొబ్బిలిలో యువకుడి ఆత్మహత్యాయత్నం

కాపాడిన రైల్వే పోలీసులు

బొబ్బిలి, న్యూస్‌టుడే: ఇంట్లో గొడవల కారణంగా ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన ఓ యువకుడిని ఆర్పీఎఫ్ పోలీసులు పట్టుకుని కాపాడిన ఘటన బొబ్బిలి రైల్వేస్టేషన్‌లో జరిగింది. దీనికి సంబంధించిన వివరాలను ఆర్పీఎఫ్ సీఐ పండా శుక్రవారం వెల్లడించారు. పార్వతీపురం మన్యం జిల్లా బలిజిపేట మండలానికి చెందిన ఓ యువకుడు చెన్నైలో పెట్రోల్‌బంకులో పనిచేస్తున్నాడు. ఇటీవల పండగకు వచ్చి గ్రామంలోనే ఉంటున్నాడు. గురువారం సాయంత్రం బొబ్బిలి రైల్వేస్టేషన్‌కు చేరుకుని, ఒకటో నంబరు ప్లాట్‌ఫారంలో రైలు కింద పడి ప్రాణాలు తీసుకునేందుకు ప్రయత్నించాడు. రైలు వచ్చే సమయమైందని, ప్లాట్‌ఫారం చివర అనుమానాస్పదంగా యువకుడు ఉన్నాడని స్టేషన్ మాస్టర్ నుంచి సమాచారం వచ్చింది. దీంతో ఏఎస్సైలు పాణిగ్రాహి, రమణ, హెచ్‌సీ ఈశ్వరరావు వెంటనే చేరుకుని యువకుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇంటి వద్ద గొడవల కారణంగా ఆత్మహత్య చేసుకునేందుకు సిద్ధపడినట్లు జేబులో లేఖ రాసి ఉందని, కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపించామని సీఐ తెలిపారు.

సినీ ఫక్కీలో నిందితుడి పట్టివేత

ఏటూరునాగారం(ములుగు), న్యూస్‌టుడే: బెయిల్‌పై బయటకు వచ్చి తప్పించుకు తిరుగుతున్న నిందితులను ఏటూరునాగారం పోలీసులు సినీ ఫక్కీలో పట్టుకున్నారు. అక్కడి ఎస్సై రాజ్‌కుమార్ కథనం ప్రకారం.. విజయనగరానికి చెందిన వాసుగౌడ్, ఎన్.మోహన్ చీటింగ్, అత్యాచారం కేసుల్లో నిందితులు. ఈ కేసులో జైలుకు వెళ్లి బెయిల్‌పై వచ్చారు. కోర్టు వాయిదాలకు హాజరు కావడం లేదు. ఏడాది కాలంగా తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లాలోని ఏటూరునాగారం మండల కేంద్రంలో వస్త్ర దుకాణం నిర్వహిస్తూ అక్కడే నివాసముంటున్నారు. వారిపై విజయనగరం కోర్టు అరెస్టు వారెంట్ జారీ చేసింది. స్థానిక పోలీసులు విచారణ చేపట్టి నిందితులు ఏటూరునాగారంలో ఉన్నట్లు గుర్తించి అక్కడి పోలీసులను ఆశ్రయించారు. అద్దె ఇంట్లో ఉన్నవారిని పట్టుకునేందుకు వెళ్లగా.. అప్పటికే పోలీసుల రాకను పసిగట్టి కారులో పారిపోయేందుకు ప్రయత్నించారు. ఏటూరు నాగారం పోలీసులు కారును వెంబడించి మోహన్‌ను అదుపులోకి తీసుకొని ఆంధ్రా సిబ్బందికి అప్పగించారు. వాసుగౌడ్ తప్పించుకోవడంతో అతడి కోసం గాలిస్తున్నారు.

(c) eenadu

బొబ్బిలి

●బొబ్బిలి ●రాజాం ●గజపతినగరం ●చీపురుపల్లి

లలితాదేవి నమోస్తుతే..!

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని సంతమార్కెట్‌లో మల్లికార్జునస్వామి ఆలయం వద్ద లలితాదేవి అమ్మవారికి భక్తులు శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో లలితా పారాయణం చేశారు. పోలిపల్లి పైడితల్లి ఆలయం వద్ద పూజలు జరిగాయి. ✦ చీపురుపల్లి గ్రామీణం: నాగంపేటలో వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షికోత్సవం ఘనంగా జరిగింది. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో శుక్రవారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ✦ టమాటా: 20 ✦ వంకాయలు: 25 ✦ దొండ: 40 ✦ బీర: 50 ✦ బెండ: 40 ✦ కాకర: 45 ✦ చిక్కుడు: 30 ✦ ఆనపకాయ (ఒకటి): 26 ✦ అరటి (జత): 20 ✦ మునగ: 85 ✦ ఉల్లి: 28 ✦ బంగాళదుంపలు: 25 ✦ అల్లం: 80 ✦ వెల్లుల్లి: 120 ✦ పచ్చిమిర్చి: 70 ✦ క్యాబేజీ: 15/20 ✦ క్యారెట్: 40 – న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

రాజాంలో.. ● ఎస్‌వీసీ సీతారామా: బరాబర్ ప్రేమిస్తా ● ఎస్‌వీసీ సీతారామా మినీ: ఆపరేషన్ పద్మ ● ఎస్‌వీసీ అప్సర: మన శంకరవరప్రసాద్‌గారు బొబ్బిలిలో.. ● లక్ష్మీ: యుఫోరియా ● వాసవి: బరాబర్ ప్రేమిస్తా, ఆపరేషన్ పద్మ ● టీబీఆర్ స్క్రీన్-1: మన శంకరవరప్రసాద్ గారు ● టీబీఆర్ స్క్రీన్-2: బరాబర్ ప్రేమిస్తా

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

బొబ్బిలి	80085 74367
గజపతినగరం	80085 74332
రాజాం	80085 74308
గరివిడి	80085 74348

?: ఇటకర్లపల్లి- జి.ములగాం దారిలో కాలువలు లేవు. మురుగు రోడ్డుపైకి వస్తోంది. - **చోదకులు** ★ కాలువల నిర్మాణానికి ప్రతిపాదిస్తాం. ఇక్కట్లు తీరుస్తాం. - **చంద్రశేఖర్, జేఈఈ** – న్యూస్‌టుడే, చీపురుపల్లి గ్రామీణం

?: పొనుగుటివలస వార్డు పరిధిలోని ప్రధాన వీధి కాలువల్లో చెత్త పేరుకుపోయింది. - **స్థానికులు** ★ చెత్తను తొలగింపజేస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – రాజాం పట్టణం

?: కొప్పరవలస రామ మందిరం వీధిలో తాగునీటి బోరు లేదు. - **స్థానికులు** ★ ఏర్పాటుకు చర్యలు చేపడతాం. - **చిన్నయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ** – న్యూస్‌టుడే, వంగర

?: మర్రివలస గంగిరెడ్డుల కాలనీలో కాలువలు పనికిరాని మొక్కలతో నిండాయి. - **స్థానికులు** ★ చర్యలు తీసుకుంటాం. - **వెంకటరమణ, ఈవోపీఆర్డీ** – న్యూస్‌టుడే, రామభద్రపురం

?: గొడియాడలో రోడ్లు పాడయ్యాయి. - **స్థానికులు** ★ బాగుచేస్తాం. - **విజయ్‌కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** – గంట్యాడ గ్రామీణం

అవకతవకలు చెరువంత.. వసూళ్లు గోరంత

ఉపాధిహామీ పనుల్లో లెక్కలేనన్ని అక్రమాలు

న్యూస్‌టుడే – గరివిడి, గుర్ల, చీపురుపల్లి గ్రామీణం, బొబ్బిలి గ్రామీణం, రామభద్రపురం, తెర్లాం, రాజాం గ్రామీణం, సంతకవిటి

గ్రామీణ ఉపాధిహామీ పథకంలో అక్రమాలకు లెక్కలేదు. చేయని పనులు చేసినట్లు చూపించి బిల్లులు తీసుకోవడం.. కొలతల్లో తేడాలు.. పనుల్లో నాణ్యత కొరవడడం.. ఒకరికి బదులు మరొకరు పనిచేయడం.. హాజరుకానివారి పేరిట మస్తర్లు వేయడం.. మొక్కలు నాటకుండా నాటినట్లు చూపడం.. ఇలా అనేక అక్రమాలతో కొందరు సిబ్బంది, అధికారులు నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. ఏటా సామాజిక తనిఖీ బృందాలు వీటిని గుర్తిస్తున్నా.. బాధ్యుల నుంచి రికవరీ మాత్రం జరగడం లేదు. తనిఖీలు కేవలం మొక్కుబడి తంతుగా మారుతున్నాయి.

రాజాం: గురవాం వద్ద పనులు చేసినట్లు చూపుతున్న ప్రాంతం

2023- 24 సామాజిక తనిఖీల వివరాలు..

మండలం	జరిమానాలు (రూ.లలో)	వసూలు చేసింది
గుర్ల	19,00,000	0
తెర్లాం	7,47,309	1,34,420
సంతకవిటి	1,43,000	0
రామభద్రపురం	1,25,000	75,000
చీపురుపల్లి	1,17,336	85,340
గరివిడి	80,000	0
బొబ్బిలి	19,125	0

ఇటీవల గుర్తించినవి ఇవీ..

రాజాం మండలంలో 2024- 25లో జరిగిన పనులపై ఇటీవల సామాజిక తనిఖీ నిర్వహించారు. సుమారు రూ.42 లక్షలు అవకతవకలు జరిగినట్లు గుర్తించారు. ● పొగిరి గ్రామంలో మస్తర్ల దిద్దుబాట్లు, వి.ఆర్ అగ్రహారంలో అంచనాల పనులు కంటే ఎంబుక్‌లో ఎక్కువగా చూపించారు. ● బొద్దాంలో సిమెంటు రోడ్డు నిర్మాణంలో 5 మీటర్ల తేడా.. మారేడుబాకలో చెరువు కొలతలు 23 శాతం తేడా గుర్తించారు.

● గురవాంలో గెడ్డ నుంచి అప్పలనాయుడు చెరువుకు రూ.1.87 లక్షలతో పనిచేసినట్లు చూపారు. వాస్తవంగా పని జరగలేదని నిర్ధారించారు.

● 2023-24లో సంతకవిటి మండలం ఎస్.రంగారాయపురంలో చెరువు, కాలువ పనుల్లో రూ.98 వేలు తేడా జరిగినట్లు గుర్తించారు. మండలంలో రూ.1.43 లక్షల మేర అక్రమం జరిగింది.

● గుర్ల మండలంలో జరిగిన పనుల్లో అక్రమాలకు రూ.19 లక్షల వరకు జరిమానాలు విధించారు. బాధ్యుల నుంచి వసూలు చేయాల్సి ఉన్నా.. చర్యలు లేవు. జరిమానా రూ.10 వేలు దాటినవారంతా అప్పీలు చేసుకున్నారని, విచారణ అనంతరం చర్యలు చేపడతామని ఇన్‌ఛార్జి ఏపీవో శివప్రసాద్ రాజు తెలిపారు.

శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం..

జరిమానా కట్టని క్షేత్రసహాయకులు, టెక్నికల్ సిబ్బంది జీతాల నిలుపుదలకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కచ్చితంగా చెల్లించాలి. లేని పక్షంలో జీతాల నుంచి కటింగ్ చేస్తాం. జీతం కంటే ఎక్కువగా ఉండి.. కట్టకుండా నిర్లక్ష్యం చేస్తే శాఖాపరంగా చర్యలు తీసుకుంటాం. – శారదాదేవి, డ్వామా పీడీ

తప్పులు పునరావృతం కాకుండా చర్యలు

పాసుపుస్తకాలు పరిశీలిస్తున్న ప్రమీలాగాంధీ

సంతకవిటి, న్యూస్‌టుడే: గతంలో నిర్వహించిన భూముల రీసర్వేలో జరిగిన తప్పులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జి ఆర్డీవో ప్రమీలాగాంధీ అధికారులకు సూచించారు. శుక్రవారం సంతకవిటి మండలం శ్రీహరినాయుడుపేటలో పట్టాదారు పాసుపుస్తకాల సవరణపై రైతులతో గ్రామసభ ఏర్పాటు చేశారు. మార్చి 2 నుంచి 9 వరకు మండలంలోని 10 రెవెన్యూ గ్రామాల్లో తప్పుల్లేని పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. తహసీల్దారు బి.సుదర్శనరావు, డీటీ మధు పాల్గొన్నారు. ✦ రేగిడి: పట్టాదారు పాసుపుస్తకాల్లో ఎలాంటి తప్పులు దొర్లకుండా చూడాలని ఇన్‌ఛార్జి ఆర్డీవో ప్రమీలాగాంధీ అన్నారు. వావిలవలస, వెంకంపేట, రంగరాయపురం గ్రామాలను సందర్శించి, రైతులతో మాట్లాడారు. తహసీల్దార్ కృష్ణలత ఉన్నారు.

పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలి

వంగర, న్యూస్‌టుడే: శివ్వాం పీఏసీఎస్‌లో పంట రుణాలు పొందిన రైతులు ఈ నెలాఖరులోగా రెన్యువల్ చేసుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షుడు బి.రవికుమార్ తెలిపారు. శుక్రవారం బ్యాంకు ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. పీఏసీఎస్‌లో రూ.9.60 కోట్లు రుణాలు పొందారని, ఇంతవరకు రూ.2 కోట్లు మాత్రమే రెన్యువల్ చేశారన్నారు. మార్చి 15 లోగా 7 శాతం వడ్డీతో నవీకరించుకునే అవకాశం ఉందని, రైతులు బ్యాంకు పుస్తకం, ఆధార్, వన్‌బీ జిరాక్స్ తీసుకురావాలని సీఈవో పోలినాయుడు అన్నారు.

యువత.. మార్చుకో భవిత

☛ ఉచితంగా దేహదారుఢ్య శిక్షణ

న్యూస్‌టుడే – రాజాం

ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్, నేవీతో పాటు బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్, సీఆర్‌పీఎఫ్, ఐటీబీపీ వంటి పారామిలటరీ బలగాల్లో ఉద్యోగాలు సాధించేందుకు సరైన తర్ఫీదు లేక గ్రామీణ ప్రాంత యువత ఇబ్బందులు పడుతున్నారు. రాత పరీక్షల్లో నెగ్గుతున్నా.. సాధనకు సరైన మైదానం, శిక్షకులు లేక అవకాశాలు కోల్పోతున్నారు. రాజాం పరిసర ప్రాంతాల నుంచి విజయనగరం, శ్రీకాకుళం, విశాఖపట్నం వంటి పట్టణాలకు వెళ్తుంటారు. పేద మధ్యతరగతి కుటుంబాలు ఆర్థికంగా కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటిని గుర్తించిన రాజాం పట్టణానికి చెందిన లోలుగు సుశీల మెమోరియల్ ఫౌండేషన్ నిర్వాహకులు యువతకు ఉచితంగా శిక్షణ ఇప్పిస్తున్నారు. విశ్రాంత ఆర్మీ ఉద్యోగులను శిక్షకులుగా నియమించి, నోటిఫికేషన్లకు అనుగుణంగా తర్ఫీదు ఇస్తున్నారు. తెలియక చాలా మంది అవకాశం కోల్పోతున్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువత ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యమని ఫౌండేషన్ ఛైర్మన్ మదన్ తెలిపారు. ఇప్పటివరకు 330 మందికి శిక్షణ ఇవ్వగా, సుమారు 127 మంది ఉద్యోగాలు సాధించారన్నారు. అంతా ఉచితంగా ఉంటుందని, రాజాం, సంతకవిటి పరిసర మండలాల యువత వినియోగించుకోవాలని కోరారు.

ఇవి నేర్పిస్తారు.. ● ట్రెక్కింగ్, ఇసుకపై పరుగు ● శారీరక దారుఢ్యం, మానసిక ధృడత్వం పెంపొందించేందుకు శిక్షణ ఇస్తారు. ● ప్రేరణ తరగతులు నిర్వహిస్తారు. శిక్షణ ఇచ్చేవారు విశ్రాంత ఆర్మీ ఉద్యోగులు కావడంతో భద్రతా దళాలకు కావాల్సినట్లుగా తీర్చిదిద్దుతారు. ● అభ్యర్థులందరికీ జెర్సీలు, ప్రతినెలా పౌష్టికాహారం అందిస్తారు. ● ప్రస్తుతం రాజాంలో 120 మంది, సంతకవిటిలో 40 మంది శిక్షణ పొందుతున్నారు.

సంప్రదించాల్సిన నంబర్లు: 94581 78715, 63029 99409, 83096 25367

తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

తాగునీటి సరఫరాపై వివరాలు వెల్లడిస్తున్న ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు

చీపురుపల్లి, న్యూస్‌టుడే: వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని మండల పరిషత్తు సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. మండల పరిషత్తు సమావేశం ఎంపీపీ కరిమజ్జి వెంకటరమణమ్మ అధ్యక్షత శుక్రవారం జరిగింది. పెదనడిపల్లిలో తాగునీటి ట్యాంకు నిర్మించాలని సర్పంచి కోరారు. సుజలధార పథకం ద్వారా తాగునీటిని సక్రమంగా సరఫరా చేయాలని, లేదంటే నీటి ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పలువురు అన్నారు. సరిపడినంత యూరియా సరఫరా చేయలేదని పలువురు సభ్యులు ప్రస్తావించారు. గుండెపోటుకు గురైన రోగులను వెంటనే ఆసుపత్రికి తీసుకొస్తే ఉచితంగా రూ.45 వేల విలువైన ఇంజెక్షన్లను చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో వేస్తారని వైద్యాధికారి సుధీర్ తెలిపారు. జడ్పీటీసీ సభ్యురాలు వలిరెడ్డి శిరీష, వైస్ ఎంపీపీ పతివాడ లక్ష్మి, మండల పరిషత్తు కార్యాలయం పరిపాలన అధికారి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులకు అన్యాయం

బొబ్బిలి: కొత్త మోటారు వాహన చట్టంతో ఆటో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పి.శంకరరావు అన్నారు. శుక్రవారం బొబ్బిలి చర్చి సెంటర్‌లో సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. 12న దేశవ్యాప్త సమ్మె నిర్వహించనున్నట్లు తెలిపారు.

చిన్నమ్మతల్లి పండగకు ఏర్పాట్లు

రామభద్రపురం: రామభద్రపురంలోని చిన్నమ్మతల్లి పండగ ఈనెల 23 నుంచి ఘనంగా నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం శివాలయంలో సమావేశం నిర్వహించారు. పండగకు వచ్చే వేలాది మంది భక్తులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పిస్తామన్నారు.

14, 15 తేదీల్లో హిందీ పరీక్షలు

రాజాం: చెన్నై దక్షిణభారత హిందీ ప్రచారసభ నిర్వహించనున్న హిందీ పరీక్షల హాల్ టికెట్లు వచ్చాయని హిందీ ప్రచారక్ కె.మధుసూదనరావు తెలిపారు. ఈనెల 14, 15న ప్రథమ, మాధ్యమిక, రాష్ట్రభాష పరీక్షలు, 15న మధ్య, రాష్ట్రభాష పరీక్షలు ఉంటాయన్నారు.

కుష్ఠు రోగులపై వివక్ష వద్దు

బాడంగి: కుష్ఠు రోగులపై వివక్ష చూపకూడదని, వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని వైద్యులు, నేతలు అన్నారు. బాడంగి మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని పాకలలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. సర్పంచి పాలవలస పార్వతి, వైస్ ఎంపీపీ పాలవలస గౌరు పాల్గొన్నారు.

పాఠశాలల బలోపేతానికి కృషి

బొబ్బిలి: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు కృషి చేద్దామని యూటీఎఫ్ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం పాతబొబ్బిలిలో పట్టణశాఖ అధ్యక్షుడు తేలు స్వామినాయుడు అధ్యక్షతన తల్లిదండ్రులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. యూటీఎఫ్ నాయకులు విజయగౌరి, కృష్ణదాసు, హేమసుందర్ పాల్గొన్నారు.

దళితుల సమస్యలు పరిష్కరించాలి

రేగిడి: సరసనాపల్లిలోని దళితుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి జె.నీలయ్య అన్నారు. శుక్రవారం మండల నాయకులతో కలిసి గ్రామంలో పర్యటించారు. సమస్యలను ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.

12న దేశవ్యాప్త సమ్మె

గజపతినగరం: లేబర్ కోడ్‌లు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఈనెల 12న సమ్మె చేపడుతున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి టీవీ రమణ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు పాల్గొనాలన్నారు.

అద్దె భవనంలో ఎన్నాళ్లీ అవస్థలు?

రాజాంలోని ఉప తపాలా కార్యాలయానికి సొంత భవనం లేదు. సరైన రహదారి సౌకర్యం కూడా లేదు. దీని పరిధిలో 20 కార్యాలయాలు ఉన్నాయి. ఆధార్ సేవలకు రోజూ అధిక సంఖ్యలో జనాలు వస్తుంటారు. స్థలం కేటాయించాలని తహసీల్దారుకు విన్నవించినా, భవనం ఏర్పాటు చేస్తామని శ్రీకాకుళం సూపరింటెండెంట్ హరిబాబు చెప్పారు. – న్యూస్‌టుడే, రాజాం పట్టణం

మురుగు పారదు.. సమస్య తీరదు

బొండపల్లిలోని ప్రత్యేక పాఠశాల ప్రహరీ పక్కన మురుగు కాలువ వ్యర్థాలతో నిండిపోయింది. దీంతో మురుగు పారక దుర్గంధం వ్యాపిస్తోందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై పలుమార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా చర్యలు తీసుకోవడంలేదని చెబుతున్నారు. చర్యలు తీసుకుంటామని డిప్యూటీ ఎంపీడీవో జనార్దనరావు అన్నారు. – న్యూస్‌టుడే, బొండపల్లి

చిల్లులతో వృథా.. నీరు సరిపోక వ్యథ

బొబ్బిలి పురపాలికలో నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నారు. పురపాలక కార్యాలయం సమీపంలో ఉన్న రిజర్వాయర్ వద్ద ట్యాంకర్లు నింపి ఆయా ప్రాంతాలకు తీసుకెళ్తారు. ట్యాంకర్లకు చిల్లులు పడటంతో సగం నీరు వృథాగా పోతోంది. తాగునీరు అందడంలేదని పురవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతులు చేయిస్తామని పురపాలక కమిషనరు రామలక్ష్మి అన్నారు. – న్యూస్‌టుడే, బొబ్బిలి

క్షేత్ర పర్యటన.. సరికొత్త ఆలోచన

రాజాం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు స్థానిక బొబ్బిలి రహదారిలోని జూట్ మిల్లును శుక్రవారం సందర్శించారు. పరిశ్రమలో ఉత్పత్తిని స్వయంగా చూసి అవగతం చేసుకున్నారు. దశలవారీగా పురి, వాటి నుంచి గోనెసంచుల తయారీ దశలను అడిగి తెలుసుకున్నారు. ఒకొక్క యంత్రం నుంచి ఉత్పత్తిని పరిశీలించి ప్రత్యక్ష అనుభవం పొందారు. క్షేత్రస్థాయి పర్యటనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను బయటకు తీస్తాయని హెచ్‌ఎం అచ్యుత్‌కుమార్ తెలిపారు.

విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన.. బొండపల్లి, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులకు ఫిబ్రవరి 9 నుంచి 19 వరకు ప్రీ ఫైనల్ పరీక్షలు జరుగుతాయని, పాఠశాలలు పరిశీలించాలనే ఎస్‌సీఈఆర్‌టీ డైరెక్టర్ ఎం.వీ కృష్ణారెడ్డి ఆదేశాల మేరకు పాఠశాలలు పరిశీలిస్తున్నట్లు పాఠశాల విద్యాశాఖ ఆర్జేడీ బి.విజయ్‌భాస్కర్ తెలిపారు. విద్యార్థుల సామర్థ్యాలు తెలుసుకుంటున్నామన్నారు. శుక్రవారం బొండపల్లి మండల విద్యాశాఖ కార్యాలయాన్ని సందర్శించి, దస్త్రాలు పరిశీలించారు.

‘ఆసుపత్రిలో సదుపాయాల్లేవని పంపించేశారు’

బొబ్బిలి, న్యూస్‌టుడే: చిన్న పిల్లల తల్లిదండ్రులు కుక్కలతో జాగ్రత్తగా ఉండాలని, తమలా బిడ్డను కోల్పోవద్దని ఇటీవల కుక్క కాటుతో మృతిచెందిన బాలుడు రామవరపు రమణ తల్లిదండ్రులు సంగమేశ్వరావు, వెంకటలక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం గ్రామంలో విలేకరులతో మాట్లాడారు. గ్రామం నిండా కుక్కలు ఉన్నాయన్నారు. కరిచిన వెంటనే ఆసుపత్రికి తీసుకెళ్లామని, అయిదు రోజులు ఉంచాక, ఇంటికి పంపించేశారన్నారు. పండగ అనంతరం మళ్లీ తీసుకెళ్తే ఆసుపత్రిలో సరైన సౌకర్యాలు లేవని విజయనగరం పంపించారన్నారు. అక్కడ మృతి చెందాడని కన్నీటిపర్యంతమయ్యారు. మెరుగైన వైద్యం కోసమని జిల్లా కేంద్రానికి పంపామని సీహెచ్‌సీ ఇన్‌ఛార్జి శశిభూషణరావు చెప్పారు.

విద్యార్థిని అదృశ్యంపై ఫిర్యాదు

గరివిడి, న్యూస్‌టుడే: గరివిడి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (15) కనిపించడంలేదని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై లోకేశ్వరరావు తెలిపారు. బాలిక చీపురుపల్లిలోని వసతి గృహంలో ఉంటూ పదో తరగతి చదువుతోంది. గత నెల 30న కడుపు నొప్పిగా ఉందని, ఇంటికి వస్తానని చెప్పడంతో తీసుకొచ్చి గ్రామంలో ఆర్‌ఎంపీ వైద్యుడి వద్ద వైద్యం చేయించామని, ఈనెల 2న పాఠశాలకు వెళ్తానని చెప్పి బయలుదేరి వెళ్లిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈనెల 3న పాఠశాల నుంచి ఉపాధ్యాయులు ఫోన్ చేసి అమ్మాయి రెండు రోజులుగా పాఠశాలకు రావడం లేదని చెప్పారని, బంధువుల ఇళ్లకు వెళ్లిందేమోనని ఆరా తీయగా ఆచూకీ తెలియలేదన్నారు. దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై చెప్పారు.

ఎక్కువ కేసులు పరిష్కారమవ్వాలి

రాజాం, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ చేయడమే లక్ష్యంగా కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి కె.శారదాంబ కోరారు. శుక్రవారం రాజాం కోర్టులో పోలీసులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మార్చి 14న లోక్‌అదాలత్‌లో రాజీకి అనుకూలమైన అన్ని సివిల్, ప్రీలిటిగేషన్, క్రిమినల్ కేసులు ఇక్కడ పరిష్కరించుకోవచ్చని చెప్పారు. సీఐ కె.అశోక్‌కుమార్, రాజాం, రేగిడి, సంతకవిటి ఎస్సైలు పి.ఉమామహేశ్వరరావు, వి.బాలకృష్ణ, ఆర్.గోపాలరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అండగా ప్రభుత్వం

చిన్నయ్యపేటలో గోకులం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బేబినాయన

తెర్లాం, న్యూస్‌టుడే: రైతులకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటోందని ఎమ్మెల్యే బేబినాయన అన్నారు. తెర్లాం మండలం చిన్నయ్యపేటలో ఉపాధిహామీ నిధులతో నిర్మించిన గోకులాలను శుక్రవారం ప్రారంభించారు. ఏఎంసీ ఛైర్మన్ నర్సుపల్లి వెంకటినాయుడు, తెదేపా మండలాధ్యక్షుడు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ★ లింగాపురం గ్రామానికి చెందిన రేట్ల ఈశ్వరరావు అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయనకు ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.లక్ష మంజూరైంది. సంబంధిత చెక్కును బాధితునికి ఎమ్మెల్యే అందజేశారు. ★ బొబ్బిలి: నియోజకవర్గంలోని 14 మందికి మంజూరైన రూ.17,38,713ల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కోటలో అందజేశారు.

ఉద్యోగ, కార్మిక యూనియన్ ఎన్నిక

బొబ్బిలి, న్యూస్‌టుడే: బొబ్బిలి పురపాలిక ఉద్యోగ, కార్మిక యూనియన్‌కు ఎన్నికలు శుక్రవారం కార్యాలయంలో జరిగాయి. గౌరవ అధ్యక్షుడిగా ఎస్.ఎఫ్ అహ్మద్, కార్యదర్శిగా పి.సురేష్ బాబు, అసోసియేట్ అధ్యక్షుడిగా విజయగౌరి, ఉపాధ్యక్షులుగా ఎస్.ఎస్.ఎస్.కిశోర్‌కుమార్, డి.భానుప్రకాష్, సంయుక్త కార్యదర్శులుగా గుప్తా, వి.ఈశ్వరరావు, పి.జయలక్ష్మి, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా సంజయ్ పట్నాయక్, కె.వసంత, కోశాధికారిగా సత్యనారాయణ, మహిళా కార్యదర్శిగా నూర్జహాన్‌బేగం, మీడియా కార్యదర్శిగా డి.త్రినాథరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మరికొంతమంది సభ్యులుగా ఎన్నికయ్యారు.

ప్రతిజ్ఞలు చేస్తాం.. పరిశుభ్రత పట్టించుకోం..!

న్యూస్‌టుడే - సంతకవిటి, వంగర, రేగిడి, రాజాం గ్రామీణం

గ్రామాల్లోని పరిసరాలు శుభ్రపరచడం, ప్లాస్టిక్ రహిత పల్లెలుగా తీర్చిదిద్దడం స్వచ్ఛభారత్ మిషన్ లక్ష్యం. అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి, ప్రజా భాగస్వామ్యంతో పరిసరాలు శుభ్రంగా ఉంచాలి. దీని కోసం ప్రతినెలా మూడో శనివారం గ్రామాల్లో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నారు. అయినప్పటికీ ఫలితం ఉండడంలేదు. గ్రామాల్లో ఎక్కడ చూసినా అపరిశుభ్రత తాండవిస్తోంది.

● గ్రామాల్లో వ్యర్థాలు ఎక్కడికక్కడే పేరుకుపోవడంతో ఈగలు, దోమల బెడద ఎక్కువగా ఉంటోంది. దీంతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారు. రహదారుల పక్కన, గ్రామాల సమీపంలో చెరువులు, కాలువల గట్లుపై వ్యర్థాలు పారబోస్తున్నారు. దీంతో తాగు, వాడుక, సాగునీరు కలుషితమవుతోంది. అధికారులు, సర్పంచులు దోమల నివారణకు గ్రామాల్లో ఎటువంటి చర్యలు తీసుకోవడంలేదు.

మండలం	పంచాయతీలు
సంతకవిటి	34
రాజాం	21
వంగర	29
రేగిడి	39

ఆదేశాలు ఇచ్చాం.. చెత్త కుప్పలు తొలగించాలని ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చామని, చర్యలు తీసుకుంటామని సంతకవిటి, రాజాం, వంగర, రేగిడి ఎంపీడీవోలు కె.సురేష్‌కుమార్, వి.శ్రీనివాసరావు, రాజారావు, శ్యామలాకుమారి తెలిపారు.

వాస్తవ పరిస్థితి ఇదీ..

సంతకవిటి మండలం గోళ్లవలస, వాసుదేవపట్నం, సిరిపురం, మోదుగులుపేట, రామరాయపురం, గరికిపాడు తదితర పంచాయతీల్లోని రహదారులు, చెరువులు, కాలువల వద్ద చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. పంట పొలాలకు వెళ్లే సాగునీరు కలుషితమై పంటలకు నష్టం కలుగుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ● రేగిడి మండలం ఖండ్యాం, సోమరాజుపేట, అంబఖండి, లింగాలవలస, ఉంగరాడ, ఉణుకూరు, కాగితాపల్లి, తోకలవలస పంచాయతీల్లో రోడ్డు పక్కన పెంటకుప్పలు ఉన్నాయి.

● రాజాం మండలం గడ్డిముడిదాం, బొద్దాం, అమరాం, శ్యాంపురం, అంతకాపల్లి, రామానుజంపేట గ్రామాల్లో వ్యర్థాలతో రాకపోకలకు పాట్లు పడాల్సి వస్తోంది.

● వంగరలో చెత్తను మడ్డువలస జలాశయం పరిసరాల్లో వేస్తున్నారు. వర్షం పడితే చెత్త జలాశయంలోకి వెళ్తోంది. ఎం.సీతారాంపురం, మద్దివలస, కింజంగి ఆర్‌ఆర్ కాలనీ, నీలయ్యవలస పంచాయతీల్లో రోడ్డుపై చెత్త కళ్లల్లో ఎగిరిపడుతోందని చోదకులు చెబుతున్నారు.

విద్యార్థులకు గణిత క్విజ్ పోటీలు

విజేతలకు జ్ఞాపికలు అందిస్తున్న ఉపాధ్యాయులు

సంతకవిటి, న్యూస్‌టుడే: సిక్కోలు గణిత ఉపాధ్యాయుల సంఘం, ఏపీఎంఎఫ్ విజయనగరం ఆధ్వర్యంలో శుక్రవారం సంతకవిటి జడ్పీ ఉన్నత పాఠశాలలో 6, 7 తరగతుల విద్యార్థులకు మండలస్థాయి గణిత క్విజ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు హెచ్‌ఎం సాయీశ్వరి, గణిత ఉపాధ్యాయుల సంఘం ప్రతినిధులు కృష్ణంరాజు, కిశోర్‌కుమార్, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, కాశీనాయుడు, రూపవతి తదితరులు బహుమతులు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ✦ రేగిడి: సంకిలి ఉన్నత పాఠశాలలో పోటీలు జరిగాయి. ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు ఆర్.గౌరీశంకర్ విజేతలకు బహుమతులు అందజేశారు. గణిత ఉపాధ్యాయులు శివప్రసాద్, రవికిరణ్, అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఫైన్ ఆర్ట్స్‌లో ప్రతిభ

గరివిడి, న్యూస్‌టుడే: మండపేటకు చెందిన మదర్ థెరెసా ఫైన్ ఆర్ట్స్ అకాడమీ గతేడాది డిసెంబరులో ఆన్‌లైన్‌లో రాష్ట్ర స్థాయిలో ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పోటీలు నిర్వహించింది. కాపుశంభాం ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. క్రాఫ్ట్‌లో పి.చైతువర్షిణి (7వ తరగతి), డ్రాయింగ్‌లో కె.యామినీ దుర్గాశ్రీ (8వ తరగతి), స్టోరీ రైటింగ్‌లో కె.పావని (10వ తరగతి) బంగారు పతకాలు సాధించారు. మరో 9 మంది ప్రశంసాపత్రాలు అందుకున్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి.శివాజీ, ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులను శుక్రవారం అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఒకే చేపల మార్కెట్ ఉండేలా చర్యలు

రాజాం: పట్టణంలో ఒకే చేపల మార్కెట్ ఉండేలా చర్యలు తీసుకుంటామని రాజాం పురపాలిక కమిషనర్ రామచంద్రరావు అన్నారు. చీపురుపల్లి రహదారిలోని చేపల మార్కెట్‌ను శుక్రవారం పరిశీలించారు. పట్టణంలో వేర్వేరు చోట్ల ఉండడం వల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, పక్కా భవనాలు నిర్మించి ఒకే చోట నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

రూ.4.50 లక్షలతో కుళాయి పైపులైన్లు

చీపురుపల్లి: మండల పరిషత్తు నిధులు రూ.4.50 లక్షలతో పట్టణంలోని జి.అగ్రహారంలో చేపట్టనున్న కుళాయి పైపులైను పనులకు సర్పంచి మంగళగిరి సుధారాణి, ఉప సర్పంచి బెల్లాన శ్రీదేవి శుక్రవారం శంకుస్థాపన చేశారు. వేసవిలో తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు 1) శ్రీమతి పసుపులేటి పద్మ విజయ (పి.ఇ.చిన్నయ్య పాలెం గ్రామ ప్రెసిడెంట్) మరియు 2) రెడ్డిపల్లి శ్రీని ప్రసాద్ (తండ్రి: సీతన్న) ల ఆదేశాల మేరకు, ఈ క్రింది విషయమును ప్రజలందరికీ తెలియజేస్తున్నాను. నా క్లయింట్లు తమ కుటుంబ సభ్యులు మరియు ఇతర మూడవ పక్షాల (3rd parties) పై పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి కోర్టులో OS No. 14/2024గా ఆస్తి పంపకాల (Partition Suit) కోసం దావా వేశారు.

నా క్లయింట్ల తల్లి మరియు సోదరి అయిన శ్రీమతి రెడ్డిపల్లి హైమావతి గారు మరియు శ్రీమతి కటిక సుజాత గారు నోటీసు షెడ్యూల్లో పేర్కొన్న 1 నుండి 5 ఐటమ్ ప్రాపర్టీలను (ఉమ్మడి కుటుంబ ఆస్తులు) విక్రయించడానికి లేదా మూడవ పక్షాలతో (రియల్ ఎస్టేట్ ఫెసిలిటేటర్స్ మొదలైనవారు) లావాదేవీలు జరపడానికి ప్రయత్నిస్తున్నట్లు నా క్లయింట్లకు నమ్మదగిన సమాచారం అందింది. కావున, ఎవరైనా ఈ షెడ్యూల్ ఆస్తులను విక్రయించడానికి లేదా కొనుగోలు చేయడానికి ప్రయత్నిస్తే, అటువంటి లావాదేవీలు నా క్లయింట్లకు కట్టుబడి ఉండవు. అంతేకాకుండా, అటువంటి వ్యక్తులపై నా క్లయింట్లు తగినసివిల్ మరియు క్రిమినల్ చర్యలుతీసుకుంటారు..

షెడ్యూల్ ఆస్తుల వివరాలు

ఐటమ్ నం.1: కాకినాడ జిల్లా, తొండంగి మండలం, పి.ఇ. చిన్నయ్య పాలెం గ్రామం, పట్టా నం.645, సర్వే నంబర్ 368/3 లో ఉన్న5.00 ఎకరాల మామిడి తోట.

తూర్పు: రాయుడు అప్పారావు భూమి, దక్షిణం: మహేశ్వరి మినరల్స్, పశ్చిమం: శ్రీమతి పసుపులేటి పద్మ విజయ భూమి, ఉత్తరం:పసుపులేటి సౌజన్య భూమి

ఐటమ్ నం.2: కాకినాడ జిల్లా, తొండంగి మండలం, పి.ఇ. చిన్నయ్య పాలెం గ్రామం, పట్టా నం.386, సర్వే నంబర్ 319/5 లో ఉన్న0-80 సెంట్ల మాగాణి భూమి.

తూర్పు: వీసం సూరి బాబు మరియు ఇతరుల భూమి, దక్షిణం: పడాల రజని భూమి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: పసుపులేటి సౌజన్య భూమి

ఐటమ్ నం. 3: కాకినాడ జిల్లా, తొండంగి మండలం, పి.ఇ.చిన్నయ్య పాలెం గ్రామం, సర్వే నంబర్ 313/2 లో ఉన్న1-00 ఎకరం భూమి.

తూర్పు: పాములూరు కనక నరసింహం భూమి, దక్షిణం: నరహరిశెట్టి రవి కృష్ణ భూమి, పశ్చిమం: పసుపులేటి నారాయణ భూమి, ఉత్తరం: రోడ్డు

ఐటమ్ నం.4: కాకినాడ జిల్లా, తొండంగి మండలం, పి.ఇ. చిన్నయ్య పాలెం గ్రామం, సర్వే నంబర్ 109, డోర్ నంబర్ 4-56 గలఆర్.సి.సి (RCC) నివాస భవనం, కొత్త అసెస్మెంట్ నంబర్ 1998670007 76, పాత అసెస్మెంట్ నంబర్ 716, విస్తీర్ణం 174.99 చదరపు గజాలు లేదా 146.32 చదరపు మీటర్లు,

తూర్పు: పసుపులేటి పద్మ విజయకు చెందిన భూమి/ఇల్లు, దక్షిణం ఇతరుల భూమి, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: పసుపులేటి సౌజన్యకు చెందిన భూమి/ఇల్లు

ఐటమ్ నం.5: విజయనగరం జిల్లా, గజపతినగరం మండలం, మారుపల్లి గ్రామం, డాక్యుమెంట్ నంబర్ 762/2016 (గజపతినగరం సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం),సర్వే నంబర్ 343-4-A-2 (Ac.4.14 cents) & 343-4-B (Ac. 4.14 cents) లో ఉన్నమెట్ట భూమి.

తూర్పు: బ్రూలి చిన్నం నాయుడు. స్వామి నాయుడు మరియు ఇతరుల మెట్ట భూమి, దక్షిణం: గెడ్డ, పశ్చిమం: రోడ్డు, ఉత్తరం: తిక్క శ్రీదేవి మరియు ఇతరుల మెట్ట భూమి

ప్రకటించినవారు: **పి.వి.ఎస్.కుక్కుటేశ్వరరావు,** న్యాయవాది (Advocate) డి.నం. 39-27-42/1/9, ఫ్లాట్ నం.303, శ్రీహిల్స్ అపార్ట్మెంట్స్, గోల్డ్‌స్మిత్ కాలనీ, మాధవధార, విశాఖపట్నం - 530018. ఫోన్: 9553781779.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	8008574326
భోగాపురం	70959 54646

సమస్య: చింతపల్లిలో వీధి కాలువల్లో చెత్త పేరుకుపోయి అధ్వానంగా ఉన్నాయి. దుర్వాసన వస్తుంది. -స్థానికులు, చింతపల్లి

సమాధానం: పరిశీలించి, చెత్త తొలగించే చర్యలు తీసుకుంటాం. -ఈవోపీఆర్డీ, జ్యోత్స్న రాణి -న్యూస్‌టుడే, పూసపాటిరేగ

సమస్య: చొల్లంగిపేటలో ప్రధాన మార్గంలో కాలువలేక మురుగు రోడ్డుపైకే చేరుతోంది. - స్థానికులు, చొల్లంగిపేట

సమాధానం: సీసీ కాలువల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాం. నిధులొచ్చాక పనులు చేపడతాం. -జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి - న్యూస్‌టుడే, డెంకాడ

తెరపై ఈనాడు

ఎస్సీఎస్: 3 (తెలుగు), యుఫోరియా శ్రీదృష్టి: అనగనగా ఒక రాజు ఆదిత్య: నారీ నారీ నడుమ మురారి లీలామహల్: బార్డర్ (హిందీ) శివరంజని స్క్రీన్-1: మన శంకరవరప్రసాద్‌గారు శివరంజని స్క్రీన్-2: ఆపరేషన్ పద్మ, యుఫోరియా, బార్డర్ (హిందీ) హిమాని: మన శంకరవరప్రసాద్‌గారు సప్తగిరి: శ్రీ చిదంబరం గారు, విత్ లవ్ - న్యూస్‌టుడే, కంటోన్మెంట్

భక్తిశ్రద్ధలతో రామాయణ పారాయణం

నెల్లిమర్ల: రామతీర్థం దేవస్థానంలో రామాయణ పారాయణం శుక్రవారం భగవద్రామానుజ దాస బృందం సభ్యులు ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా శ్రీరామవైభవం 18 అధ్యాయములు చెప్పారు. శ్రీరామవైభవం పారాయణం తమిళనాడులో మహా క్షేత్రమైన శ్రీరంగంలో మొదటి పారాయణం చేసి శుక్రవారం రామతీర్థంలో 2వ పారాయణం జరిపించారు. ఇలా 108 క్షేత్రాల్లో పారాయణం చేస్తామని శ్రీమాన్ రాజ గోపాలాచార్యులు తెలిపారు.

భగభగ మంటే ధగధగలే!!

- పెద్దఎత్తున సౌర ప్లాంట్ల ఏర్పాటు
- డివిజన్‌లో 7 వేల కేవీల విద్యుత్తు ఉత్పత్తి

విజయనగరంలో ఓ ఇంటిపై ఏర్పాటు చేసిన యూనిట్

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఏటా వేసవికి జిల్లాలో విద్యుత్తు డిమాండు పెరుగుతోంది. దీంతో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. ఈ పరిస్థితిని అధిగమించేందుకు అధికారులు సౌర ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలని వినియోగదారులకు సూచిస్తున్నారు. పీఎం సూర్యఘర్ పథకం కింద రాయితీలు సైతం అందిస్తున్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ఉచితంగా మంజూరు చేస్తున్నారు. ఇప్పటికే ప్రభుత్వం నియోజకవర్గానికి 10 వేల చొప్పున లక్ష్యం విధించింది.

ఇక్కడే ఎక్కువ..

విజయనగరం టౌన్ డివిజన్ పరిధిలో మూడు సబ్ డివిజన్లు ఉన్నాయి. నెల్లిమర్ల కింద గంట్యాడ, గుర్ల, నెల్లిమర్ల, విజయనగరం సబ్ డివిజన్ కింద అయ్యన్నపేట, బుచ్చన్నకోనేరు, దాసన్నపేట, ఫూల్‌బాగ్, వీటీ.అగ్రహారం, ఉడా సెక్షన్లు కొనసాగుతున్నాయి. చీపురుపల్లి సబ్‌డివిజన్‌కు సంబంధించి చీపురుపల్లి, గరివిడి, మెరకముడిదాంలో ఇప్పటికే 5475 మంది దరఖాస్తు చేసుకున్నారు. వీరిలో 2381 మంది ప్లాంట్లు పెట్టుకోగా.. రోజుకు 7636.3 కిలోవాట్ల మేర సౌర విద్యుత్తు ఉత్పత్తి అవుతోంది.

వెసులుబాటు ఇలా..

కేంద్ర ప్రభుత్వం ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, 2కేవీ- రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు రూ.78 వేల చొప్పున రాయితీ ఇస్తోంది. బ్యాంకులు తక్కువ వడ్డీకే రుణాలు అందిస్తున్నాయి. ఒకసారి పెట్టుబడితో గృహ వినియోగదారులు 20 ఏళ్ల పాటు ఉచిత విద్యుత్తు పొందే అవకాశం ఉంటుందని ఈఈ పి.త్రినాథరావు తెలిపారు. మిగులు విద్యుత్తు ఉంటే యూనిట్ రూ.2.20 చొప్పున తమ శాఖకు అమ్ముకోవచ్చని చెప్పారు. రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత ఏజెన్సీల ఆధ్వర్యంలో పనులు జరుగుతున్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులకు సంబంధించి టెండరు ప్రక్రియ నడుస్తోందని, అర్హులను గుర్తించి వారికి రెండు కిలోవాట్ల ప్లాంట్లు పెడతామని వెల్లడించారు.

సర్వే పూర్తి..

సర్వే ద్వారా మూడు సబ్ డివిజన్లలో ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు 9671 మందిని గుర్తించారు. అర్హత కలిగిన వారిలో 3660 మంది ముందుకొచ్చారు. మిగిలిన వారికి స్థలాలు లేకపోవడంతో దరఖాస్తు చేసుకోలేదు. వీరందరి ఇళ్లపై త్వరలో ప్లాంట్లు పెట్టనున్నారు.

జనవరి నాటికి ఇలా..

సబ్ డివిజన్	నెల్లిమర్ల	విజయనగరం	చీపురుపల్లి
దరఖాస్తులు	867	2650	1958
ప్లాంట్లు	468	1702	211
ఉత్పత్తి(కి.వా)	1399	5580	65

ముఖాముఖి

15 నాటికి కుటుంబ సర్వే పూర్తి

న్యూస్‌టుడే, శృంగవరపుకోట

మండలంలో యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే చురుగ్గా సాగుతోందని డిప్యూటీ ఎంపీడీవో(ఎస్‌జీఎస్‌డబ్ల్యూ) జి.విష్ణుమూర్తి అన్నారు. ఈనెల 15వ తేదీ నాటికి సర్వే పూర్తి చేస్తామన్నారు. సచివాలయాల పనితీరు, సిబ్బంది కొరతతో ఇబ్బందులు, ఆధార్ కేంద్రాలు, నిర్మాణాలపై 'న్యూస్‌టుడే'తో మాట్లాడారు.

సిబ్బంది కొరత

22 సచివాలయాల్లో 9 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మూడు జేఎల్‌ఎంలు, గ్రేడ్-5 పంచాయతీ కార్యదర్శులు ముగ్గురు, వెటర్నరీ అసిస్టెంట్లు ఇద్దరు, డిజిటల్ అసిస్టెంటు పోస్టులు వీటిలో ఉన్నాయి. ● దారపర్తి, ధర్మవరం, పోతనాపల్లి, ఎస్.కోట-1, -4 సచివాలయ భవనాల నిర్మాణాలు ప్రారంభ దశలో ఉన్నాయి.

7,820 కుటుంబాలకు..

మండలంలో 23,511 కుటుంబాలుండగా 7,820 కుటుంబాలకు సర్వే పూర్తయింది. 163 మంది సిబ్బంది సర్వే చేస్తున్నారు. ఈ నెల 15నాటికి పూర్తి చేస్తాం.

నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు

సిబ్బంది అందరూ 10.30 గంటల్లోపు, సాయంత్రం 5 గంటలు దాటాక బయోమెట్రిక్ వేయాలి. హాజరు లేకుంటే జీతాలు చెల్లించం. క్షేత్రస్థాయిలోకి వెళ్తే తప్పకుండా రిజిస్టరులో రాయాల్సిందే. లేకుంటే చర్యలు తప్పవు. ప్రతి నెలా తనిఖీ చేస్తాం. ఈనెల నుంచి సచివాలయాల నిర్వహణకు నెలకు రూ.1,000 చొప్పున ప్రభుత్వం చెల్లిస్తుంది.

ఆధార్ కేంద్రంలో ఇబ్బంది

మండలంలో నాలుగు సచివాలయాల్లో ఆధార్ కేంద్రాలున్నాయి. అందులో తలారిలో కేంద్రం పని చేయడం లేదు. కిట్ సమస్యతో ప్రజలకు ఇబ్బంది ఎదురవుతోంది.

కల్యాణం.. కమనీయం

నగరంలోని అయ్యన్నపేట అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో దశమి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి కల్యాణం ఘనంగా జరిగింది. అంతకుముందు సుప్రభాత సేవ, నిత్యారాధన, బాలభోగ నివేదన, మంగళశాసనం, శ్రీమన్నారాయ పారాయణం నిర్వహించారు. – న్యూస్‌టుడే, కంటోన్మెంట్

విద్యార్థులకు అందని రక్షిత నీరు

జామి జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులకు గురైంది. దీంతో విద్యార్థులకు శుద్ధజలం అందడంలేదు. మరమ్మతులు చేయించేందుకు నిధులు లేక వదిలేశారు. బోరు నీరే ఆధారమవుతోంది. పూర్వ విద్యార్థులు, దాతలు స్పందించాలని హెచ్ఎం కుమార్ శేఖర్ తెలిపారు. విషయం ఉన్నతాధికారులకు తెలియజేసినట్లు వెల్లడించారు. –న్యూస్‌టుడే, జామి

మరుభూమికే ఎసరు పెట్టారు

విశాఖపట్నానికి ఆనుకుని ఉన్న వేపాడ మండలంలో ఆక్రమణదారులు ఏకంగా మరుభూమికే ఎసరు పెట్టారు. వేపాడ మండలంలోని వీలుపర్తి పంచాయతీ రాయుడుపేట రెవెన్యూలోని సర్వే నంబరు 50/1లో 11.70 ఎకరాల ప్రభుత్వ భూమిని ఆక్రమణదారులు జేసీబీలతో చదును చేశారు. ఇందులో ఉన్న సర్కారు వాగులు, శ్మశానవాటికలను సైతం వదిలిపెట్టలేదు. విషయం తెలుసుకున్న వేపాడ తహసీల్దారు జె.రాములమ్మ ఆక్రమిత స్థలంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేయించారు. – న్యూస్‌టుడే, వేపాడ

సంతపేట దారి సతాయిస్తోంది

ఎల్.కోట మండలంలోని సంతపేట సమీపంలో ఉన్న రైల్వే గేటు దారి గుంతలమయంగా మారింది. సంతపేట-ముసిరాం వరకు 15 కి.మీ. రోడ్డు ర.భ శాఖ అధికారులు మరమ్మతులు చేశారు. రైల్వే గేటుకు సమీపంలో పనులు విస్మరించారు. దీంతో వాహనచోదకులు అక్కడ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. దీనిపై ర.భ.శాఖ జేఈ ఎల్లమ్మను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఆ పరిధి రైల్వే శాఖకు సంబంధించినదన్నారు. రైల్వే శాఖ జేఈ అయ్యప్ప దృష్టికి తీసుకెళ్లగా ఆర్వోబీ ప్రతిపాదన ఉందని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

పొంచి ఉన్న ప్రమాదం

జామి గోస్తనీమాత విగ్రహం సమీపంలోని రామాలయం నిర్మాణం చేపడుతున్నారు. దీనికి సమీపంలో విద్యుత్తు తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయని స్థానికులు వాపోతున్నారు. పనులు చేస్తున్న సమయంలో ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని కూలీలు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు అధికారులు స్పందించి స్తంభాలు మార్పు చేయాలని కోరుతున్నారు. దీనిపై ఏఈ జ్యోతీశ్వరరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, జామి

కేంద్రం.. సేవలకు దూరం

విజయనగరం మండలం బియ్యాలపేట సమీపంలో గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన రైతు సేవా కేంద్రం నిర్మాణ పనులు మధ్యలోనే ఆగిపోయాయి. పిల్లర్ల ఏర్పాటుకుగానూ ఇనుప ఊచలు బిగించి వదిలేశారు. దీంతో సేవలు కానరావడం లేదు. ప్రస్తుతం ఆ ప్రాంతం వ్యర్థాలకు నిలయంగా మారింది. తుప్పలతో దర్శనమిస్తోంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, పనులు జరిగేలా చూస్తామని ఎంపీడీవో వెంకటరావు తెలిపారు. – న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

బాల్య వివాహాలను అడ్డుకోవాలి

మాట్లాడుతున్న న్యాయమూర్తి కృష్ణప్రసాద్

విద్యావిభాగం, ఎస్.కోట: నేటికీ అనేక చోట్ల బాల్య వివాహాలు జరుగుతుండడం బాధాకరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి, న్యాయమూర్తి ఎ.కృష్ణప్రసాద్ పేర్కొన్నారు. ధర్మపురి జడ్పీహెచ్‌ఎస్‌లో శుక్రవారం జరిగిన న్యాయ అవగాహన సదస్సులో మాట్లాడారు. చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. ఇబ్బందులుంటే 1098, 15100ను సంప్రదించాలని కోరారు. ఎంఈవో ఆనందమూర్తి, ప్రధానోపాధ్యాయిని సత్యవతి పాల్గొన్నారు. ● ఎస్.కోట మండలం వెంకటరమణపేటలో ఐసీడీఎస్ పీవో అచ్చుతాంబ కిశోర బాలికలు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

సంక్షిప్త సమాచారం

అనుమతులు రద్దు చేయాలి

విజయనగరం అర్బన్, ఎస్.కోట: మోహన్ బాబు యూనివర్సిటీ అనుమతులు రద్దు చేయాలని కోరుతూ శుక్రవారం ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థులు విజయనగరం, ఎస్.కోటల్లో ర్యాలీలు తీశారు. మానవహారాలు నిర్వహించి నినాదాలు చేశారు.

ప్రమాదాల నియంత్రణకు చర్యలు

పూసపాటిరేగ: మండలంలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ దామోదర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. సీఐ రామకృష్ణ, ఎస్బీ సీఐ లీలారావు, ఎస్సై దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పదోన్నతులు కల్పించాలి

విజయనగరం అర్బన్, గ్రామీణం: జిల్లాకు వచ్చిన పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజను పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ అధ్యక్షుడు సంగమేశ్వరరావు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావు, నాయకులు శంకరరావు, బాలకృష్ణ మర్యాదపూర్వకంగా కలిసి బొబ్బిలి వీణను బహూకరించారు. కార్యదర్శులకు పదోన్నతులు కల్పించాలని కోరారు. ● మండల పరిషత్తు సమావేశాల్లో తీసుకున్న తీర్మానాలు అమలు కాకుండా విజయనగరం ఎంపీడీవో వెంకటరావు అడ్డుకుంటున్నారని ఎంపీపీ అప్పలనాయుడు ఆరోపించారు. పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజకు ఫిర్యాదు చేశారు.

భక్తిశ్రద్ధలతో పూజలు

విజయనగరం గ్రామీణం: విజయనగరం మండలం కొండకరకాంలో శుక్రవారం అంకసత్తమ్మ తల్లి పండగను ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించారు.

గిరిజన వర్సిటీ ప్రహరీకి రూ.49లక్షలు

ఈనాడు, అమరావతి: కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం ప్రహరీ నిర్మాణానికి సంబంధించి రూ.49.81 లక్షలకు పరిపాలనా అనుమతులు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రెల్లి గ్రామ సమీపంలో గిరిజన విశ్వవిద్యాలయం ప్రహరీ నిర్మాణానికి గతంలో ప్రభుత్వం రూ.50 లక్షలకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది.

అభినందన.. విద్యావిభాగం: కేంద్రసాయుధ దళాలకు సత్య డిగ్రీ కళాశాలకు చెందిన ఎన్‌సీసీ విద్యార్థులు ఎంపికయ్యారు. సీఐఎస్ఎఫ్, బీఎస్ఎఫ్‌ల్లో ఉద్యోగాలు సాధించారు. కళాశాలలో వీరిని అభినందించారు. కరస్పాండెంట్ బొత్స ఝాన్సీలక్ష్మి, సంచాలకుడు శశిభూషణరావు, ప్రధానాచారిణి మణి పాల్గొన్నారు.

ఆర్థికంగా ఎదిగారు.. ఆదర్శంగా నిలిచారు

జిల్లాలోనే ప్రథమ స్థానంలో ఎల్.కోట మహిళా సంఘం

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: వారంతా ఒక మారుమూల పల్లెలోని గృహిణులు. ప్రభుత్వం అందిస్తున్న డ్వాక్రా రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందుతున్నారు లక్కవరపుకోట మండలంలోని గ్రామైక్య సంఘం సభ్యులు. వారు అభివృద్ధి చెందుతూ విజయనగరం జిల్లాకే ఆదర్శంగా నిలిచిన తీరుపై న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.

2024 ఏప్రిల్ 1వ తేదీన ఏర్పాటైంది. గ్రామంలోని 20 సంఘాల్లో మొత్తం 205 మంది సభ్యులు ఉన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఇప్పటివరకు రూ.1.16 కోట్లు బ్యాంకు లింకేజీ రుణాలు తీసుకున్నారు. స్త్రీనిధి నుంచి మరో రూ.50 లక్షలు రుణంగా తీసుకున్నారు. పెట్టుబడి నిధిలో రూ.5లక్షలు, ఉన్నతిలో రూ.2లక్షలు, అంతర్గత రుణాలు రూ.లక్ష తీసుకున్నారు. వ్యవసాయం, పాడి పరిశ్రమ, పిండి మిల్లు నిర్వహణ తదితరాలకు వాడుతూ లాభాలు పొందుతున్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా రుణ వాయిదాలు చెల్లిస్తున్నారు.

కలెక్టర్, ఎస్పీల నుంచి పురస్కారం అందుకుంటున్న గ్రామైక్య సంఘ అధ్యక్ష, కార్యదర్శులు నాగమణి, వెంకటలక్ష్మి

సంఘాలకు ఆసరా..

గ్రామైక్య సంఘం కేవలం ఆర్థిక బలోపేతానికే కాదు.. తోటి సంఘాలు ఇబ్బందుల్లో ఉంటే ఆసరాగా నిలుస్తున్నారు. ఎవరికైనా అంతర్గతంగా రుణాలు అత్యవసరమైతే వెంటనే సాయం చేస్తున్నాం. ప్రతి సంఘం 'ఏ' గ్రేడులో ఉండాలన్న లక్ష్యంతో సమష్టి కృషితో అడుగులు వేస్తున్నాం. ప్రతి నెలా సకాలంలో చెల్లించేలా చూసుకుంటున్నాం.

కుటుంబానికి అండగా ఉంటున్నా..

పొదుపు సంఘంలో చేరి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా వృద్ధి చెందాం. స్త్రీనిధి ద్వారా రూ.50 వేలు, బ్యాంకు లింకేజీ నుంచి రూ.1.50లక్షలు, పీఎంఎఫ్ఎంఈ నుంచి రూ.లక్ష (రూ.35 వేలు రాయితీ) పొందాం. దీంతో ఇంటి దగ్గరే పిండి మిల్లు పెట్టుకుని పసుపు, కుంకుమ తయారు చేసి విక్రయిస్తున్నాం.

– ద్వారపూడి ఉమా, శ్రీ అభయాంజనేయస్వామి పొదుపు సంఘం, సీతారాంపురం.

శతశాతం చెల్లింపులు

గ్రామైక్య సంఘంగా ఏర్పడి పలువురు యూనిట్లు పెట్టుకున్నారు. రుణ వాయిదాల చెల్లింపులు 100 శాతం ఉంటుంది. జిల్లాలో ఉత్తమ గ్రామైక్య సంఘంగా నిలిచారు. –సింహాచలం, వెలుగు ఏపీఎం, ఎల్.కోట

సిలిండర్ పేలి ఇల్లు దగ్ధం

నెల్లిమర్ల: సిలిండర్ పేలి ఇల్లు దగ్ధమైన ఘటన నెల్లిమర్ల మండలంలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఒమ్మి గ్రామంలోని లెంక కసవయ్య దంపతులు రైతు కూలీలు. ఎప్పటిలాగే వారు శుక్రవారం పనులకు వెళ్లారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంట్లో గ్యాస్ సిలిండర్ లీకై పేలింది. పూరిల్లు కావడంతో మంటలు వ్యాపించాయి. స్థానికుల సమాచారంతో అగ్నిమాపక వాహన సిబ్బంది వచ్చి మంటలు ఆర్పారు. ఇంట్లో ఉన్న తులం బంగారం, రూ.30 వేల నగదు కాలి బూడిదయ్యాయి. బాధితు ఫిర్యాదు మేరకు అధికారులు వివరాలు నమోదు చేసుకున్నారు.

అన్న క్యాంటీన్ కమిటీ నియామకం

నెల్లిమర్ల: పంచాయతీలోని అన్నాక్యాంటీన్ పర్యవేక్షక కమిటీ ఛైర్‌పర్సన్‌గా జనసేన పార్టీ నాయకురాలు, కౌన్సిలర్ సంధారాణి నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. సభ్యులుగా కె.పవన్‌కుమార్, ఎన్.సునీత, ఎస్.కృష్ణమోహన్, ఎం.లక్ష్మి, కె.శివ నియమితులయ్యారు.

అశ్వాలు.. పరుగు అదిరె

మండలంలోని జమ్మాదేవిపేటలో నందీశ్వరస్వామి తీర్థం శుక్రవారం ప్రారంభమైంది. ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తప్పెటగుళ్లు, కోలాటం ప్రదర్శించారు. గుర్రాల పోటీలు ఉత్సాహంగా నిర్వహించారు. తొలి మూడు స్థానాల్లో సోడమాంబిక (రామన్నపాలెం), నవీన్ విజయ దుర్గ, దేవ గుర్రం(తలారి) నిలిచాయి. మొత్తంగా ఆరుస్థానాల్లో ఉన్న అశ్వాల యజమానులకు నగదు బహుమతులు అందజేశారు. – న్యూస్‌టుడే, లక్కవరపుకోట

మంత్రి కొండపల్లికి శుభాకాంక్షలు

సత్కరించిన నాయకులు

విజయనగరం అర్బన్: మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌కు ప్రెసిడెంట్స్ వాలంటీర్ సర్వీస్ అవార్డు దక్కడం అభినందనీయమని తెదేపా విశాఖ ఉత్తర నియోజకవర్గం రాష్ట్ర పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్, గజపతినగరం, గంట్యాడ మండలాలకు చెందిన నాయకులు కొనియాడారు. నగరంలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఆయన్ను సత్కరించారు. భాస్కర నాయుడు, కొండలరావు, స్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు. ● మంత్రికి లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బాబ్జీ శుభాకాంక్షలు తెలిపారు.

మహనీయులను గౌరవించాలి

సరస్వతీ దేవి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ, డీఈవో తదితరులు

విద్యావిభాగం: మహనీయుల విగ్రహాల ఏర్పాటు అభినందనీయమని ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులనాయుడు, డీఈవో మాణిక్యంనాయుడు పేర్కొన్నారు. ఫూల్‌బాగ్ కాలనీ జడ్పీ పాఠశాల సిబ్బంది రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన సరస్వతీదేవి, అబ్దుల్ కలాం, గాంధీజీ, సర్వేపల్లి రాధాకృష్ణన్, శ్రీనివాస రామానుజన్, వివేకానంద విగ్రహాలను శుక్రవారం ప్రారంభించారు. సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు, డీడీఈవో రమణ, ఎంఈవోలు ఆనందమూర్తి, సత్యవతి, కార్పొరేటర్ ఆనంద్‌బాబు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ

నెల్లిమర్ల: సాధికారతే లక్ష్యంగా మహిళలకు నైపుణ్యాభివృద్ధిలో శిక్షణ ఇస్తున్నట్లు శిక్షకురాలు అనసూయ తెలిపారు. బొప్పడాంలో చేనేత పనులపై శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నామని, అన్ని రంగాల్లో రాణించాలని ఆమె తెలిపారు.

యల్లారమ్మ జాతరకు ఆహ్వానం

జామి: ఈ నెల 23, 24, 25 తేదీల్లో నిర్వహించే యల్లారమ్మ జాతరకు రావాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్‌ను శుక్రవారం తెదేపా నాయకులు రమణ, స్వామినాయుడు, కమిటీ అధ్యక్షుడు ఎర్నాయుడు విజయనగరంలో ఆయనను కలిసి ఆహ్వానపత్రులు అందజేశారు.

CHANGE OF NAME

I, GEESALA SARITHA (New Name), W/o. Penke Surya Venkata Ramarao, R/o. D.No.8-30-6/1, Sai Nagar, Naidu Colony, Thotapalem, Vizianagaram, Vizianagaram District-535003, A.P., I do hereby solemnly affirm and state that, I have changed my name from PENKE SARITHA (Old Name) to GEESALA SARITHA (New Name) Hereafter all documents & correspondence will be continued with GEESALA SARITHA (New Name).

భూములు పరిశీలించిన అధికారులు

అధికారులతో మాట్లాడుతున్న ఆర్డీవో

భోగాపురం, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటు కోసం ఆర్ఎంజెడ్ సంస్థ ప్రతినిధులతో కలిసి రెవెన్యూ అధికారులు శుక్రవారం రహస్యంగా భూములు పరిశీలించారని మండలంలోని సుందరపేట గ్రామస్థులు ఆరోపించారు. వారి వివరాల ప్రకారం.. మండలంలో ఐటీ హబ్‌ల ఏర్పాటు ప్రతిపాదనలు, గ్రామాల్లో భూముల పరిశీలనను కొన్నాళ్లుగా రైతులు వ్యతిరేకిస్తున్నారు. జీవనోపాధి దెబ్బతింటుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆర్ఎంజెడ్ సంస్థ ప్రతినిధులతో కలిసి సుందరపేట సమీపంలో జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న భూములను ఆర్డీవో దాట్ల కీర్తి, సంబంధిత శాఖల అధికారులు పరిశీలించారు. భూముల స్వభావం, రహదారి సౌకర్యాలు, నీటి వనరులు వంటి అంశాలను పరిశీలించినట్లు సమాచారం. రైతులు ప్రశ్నిస్తే అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోయినట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు.

సకాలంలో పన్నులు చెల్లించాలి

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో శతశాతం పన్ను వసూళ్లే లక్ష్యంగా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తున్నట్లు కమిషనర్ కె.అప్పలరాజు తెలిపారు. వార్డు పర్యటనలో భాగంగా శుక్రవారం 32, 33 సచివాలయాల పరిధిలో సమస్యలను తెలుసుకున్నారు. దీర్ఘకాలంగా నీటి ఛార్జీల బకాయిలున్న వారి కుళాయిలను తొలగించారు. దుకాణదారులు ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించాలని ఆదేశించారు. కొందరి నుంచి రెన్యువల్ ఫీజులు వసూలు చేశారు. ● నగరంలోని పలు ప్రాంతాల్లో విచ్చలవిడిగా సంచరిస్తున్న కుక్కలను కమిషనర్ ఆదేశాలతో సంబంధిత సిబ్బంది పట్టుకున్నారు. కొత్తపేటలో ఉన్న డాగ్ స్టెరిలైజేషన్ సెంటర్‌కు తరలించారు.

కుళాయి కనెక్షన్ తొలగిస్తున్న కమిషనర్

వెట్టిచాకిరీ నిర్మూలనకు కృషి

మాట్లాడుతున్న కార్మికశాఖ ఉప కమిషనర్ ప్రసాదరావు

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: వెట్టిచాకిరీ నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని కార్మికశాఖ ఉప కమిషనర్ ఎస్‌డీవీ.ప్రసాదరావు పిలుపునిచ్చారు. నేచర్‌సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కేఎల్.పురంలోని యూత్ వసతిగృహంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రమ దోపిడీకి పాల్పడినా, పనికి తగ్గ వేతనం ఇవ్వకపోయినా సంబంధిత యజమానులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. నెల రోజుల పాటు జిల్లాలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నేచర్ సంస్థ ప్రతినిధి జీకే.దుర్గ తెలిపారు. సంస్థ సభ్యులు చైతన్య, కె.బంగారుబాబు, గౌరీశంకర్ పట్నాయక్, సీహెచ్.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

మా స్థలాలు ఎక్కడ..?

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: నగరంలో తమకు ఇళ్ల కోసం కేటాయించిన స్థలాలు ఎక్కడున్నాయో తెలియడం లేదని దాసన్నపేటకు చెందిన పలువురు లబ్ధిదారులు ప్రశ్నించారు. శుక్రవారం ఎమ్మెల్యే అదితి గజపతిరాజు నిర్వహించిన ప్రజాదర్బార్‌లో వినతిపత్రం అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో జమ్ము ప్రాంతంలో పట్టాలు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించి, నేటికీ స్థలాలు ఇవ్వలేదన్నారు. అప్పట్లో పేర్లు నమోదు కావడంతో కొత్తగా దరఖాస్తులు చేసుకోలేకపోతున్నామన్నారు. న్యాయం చేయాలని కోరారు.

ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

శ్రద్ధాంజలి

ఎంతకాలం జీవించామన్నది కాదు... ఎలా జీవించాలో నేర్పించారు. ఆశలు - ఆశయాలు - గమ్యాలు వీటన్నిటి కంటే ముందు మనిషివైతేచాలన్న మీ మాట గొప్పది. ఇది మీరు ఇచ్చిన జన్మ... సార్థకం చేసుకునేలా సదా దీవించండి... ఎంత కాలధర్మమైన... ఇక మీరు లేరు అన్న మాట జీర్ణించుకోలేక పోతుంది మనసు. ఇకపై మీ జ్ఞాపకాలతో...

జననం: 04-11-1950 మరణం: 28-01-2026

కీ॥శే॥ కాండ్రేగుల దుర్గాప్రసాదరావు

స్టేట్ జనతాదల్ (U) Ex. ప్రెసిడెంట్

Ex. టెలిఫోన్ అడ్వయిజర్ కమిటీ మెంబర్ &

President HIND Mazdoor Kisan Panchayat

విజయనగరం

భార్య: కె. పార్వతి

కుమారులు - కోడలు

కె.వి. జ్వాలాముఖి - వెంకటలక్ష్మి

CEO, Andhra Chess Association

కె.కె. జగన్నాథ్ - వీరలక్ష్మి

Advocate

కుమార్తె: కె. మీనాక్షి, Advocate

మనుమలు, మనుమరాండ్రు: సాయిశ్రీనివాస్ సాత్విక్, ప్రహ్లాద్, సోమనాథ్, హరిప్రియా అమృతవర్షిణి

మరియు కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు

పెద్దకర్మ: తేది: 07-02-2026 శనివారం మా స్వగృహం డాల్ఫిన్ హైట్స్ B. బ్లాక్ విజయనగరం నందు జరుపబడును.

తలకెక్కించుకోం ఎంత చెప్పినా..

కలెక్టరేట్ రోడ్డులో ప్రమాదానికి గురైన వాహనచోదకులు

శిరస్త్రాణం ధరించాలంటూ ఏర్పాటు చేసిన బారికేడ్ చెంతనే హెల్మెట్ ధరించని వాహనదారులు

ఓవైపు రహదారి భద్రత వారోత్సవాల్లో శిరస్త్రాణం ధరించాలంటూ జిల్లాలోని ఉన్నతాధికారులు ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పిస్తూనే ఉన్నారు. రహదారి నిబంధనలు పాటించాలంటూ చైతన్యపరుస్తున్నారు. ఇన్ని చేసినా ఎవరూ తలకెక్కించుకోవడం లేదు. ఉల్లంఘిస్తున్న వారు తరచూ ప్రమాదాల బారిన పడుతున్నారు. భీమవరం పట్టణంలో పైవంతెన రోడ్డులో కనిపించిన చిత్రాలే ఇందుకు నిదర్శనం. - ఈనాడు, భీమవరం

ధాన్యలక్ష్మీ నమోస్తుతే

భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా అమ్మవారు శుక్రవారం ధాన్యలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మ సాయంత్రం అమ్మవారికి సహస్రనామ కుంకుమ పూజ, పంచ హారతులు ఇచ్చారు.
- న్యూస్‌టుడే, భీమవరం ఆధ్యాత్మికం

ముదుపులిస్తే చాలు.. సిబ్బంది అండతో ఆక్రమణల పర్వం
వినరు.. కనరు.. ఆపరు!

☛ సిద్ధాంతం పంచాయతీలో చెరువు భూమి సుమారు మూడు సెంట్లను కొందరు ఆక్రమించుకుని రాత్రికి రాత్రే షెడ్డు వేసి సొంత పనులకు వాడుకుంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

☛ తణుకు మండలంలో దువ్వ-వరిఘేడు ప్రధాన రహదారిని ఆనుకుని విలువైన భూమిని కొందరు ఆక్రమించి దుకాణ సముదాయం నిర్మించారు. సంబంధిత అధికారులు ఆక్రమణదారులకు నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకొన్నారు.

☛ మొగల్తూరు పాతకాలువ కూడలి సమీపాన ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించి షెడ్డు వేశారు. తరువాత దానిలో దుకాణాలు నిర్వహిస్తున్నారు.

ఈనాడు డిజిటల్, భీమవరం, తణుకు, మొగల్తూరు, ఆకివీడు, పాలకోడేరు, భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: కొందరు అధికారులు, సిబ్బంది అండతో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. కాదేదీ కబ్జాకు అనర్హం అన్నట్లుగా కాలువ గట్లు, చెరువు భూములు, ఊరి మధ్యలో స్థలాలను సైతం ఆక్రమించి గేలంగా కబ్జా చేస్తున్నారు. ఎవరైనా ఫిర్యాదు చేసినపుడు మాత్రం నోటీసులు జారీ చేశామంటూ అధికారులు హడావుడి చేయడం.. తర్వాత మామూలే దాల్లడం పరిపాటిగా మారింది.

ఆకివీడులో రికార్డుల్లో పంట ఎకరాల్లో ప్రభుత్వ భూములుంటే క్షేత్రస్థాయిలో చాలా వరకు ఆక్రమణల్లో ఉన్నాయి. ఇక్కడ డంపింగ్ యార్డు సమస్య ఉంది. దీనికి ఆనుకుని రెండు, మూడు ఎకరాల ప్రభుత్వ స్థలముందని చెప్పడమే గానీ స్వాధీనం చేసుకునే దిశగా ఎలాంటి చర్యలు లేవు. దొరగారి చెరువు భూమి దస్త్రాల ప్రకారం అయిదెకరాలు కాగా క్షేత్రస్థాయిలో రెండెకరాల లోపే ఉందంటే పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.

ఆకివీడులో ఆక్రమణలకు గురైన దొరగారి చెరువు

సర్వేకు ఆదేశాలు

ఆక్రమణల చెరలో ఉన్న ప్రభుత్వ భూములు, ఆస్తుల స్వాధీనానికి చర్యలు తీసుకుంటున్నాం. వాటిపై సర్వే చేసి జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించినట్లు డీఆర్వో శివనారాయణ రెడ్డి తెలిపారు.

ఒకర్ని చూసి మరొకరు

ప్రభుత్వ భూముల్లో తొలుత గడ్డి మేట్లు, పశువుల పాకలు వేస్తున్నారు. తర్వాత షెడ్డు వేసి మట్టి గోడలు కడుతున్నారు. ఇలాంటి నిర్మాణాలపై స్థానికులు పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేసినా సంబంధిత అధికారులు ఆక్రమణదారులతో చర్చలు జరపడం మినహా వాటి తొలగింపునకు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. పాలకోడేరు మండలం వేండ్ర పంచాయతీ పరిధిలో ఓ పెట్రోలు బంకు ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిని పలువురు ఆక్రమించారు.

నేతలూ.. ఆదమార్చి ఉండొద్దు!

● వీరవాసరం మండలం జగన్నాథరావుపాలెంలో గత పాలనలో రైతు సేవా కేంద్రం నిర్మించతలపెట్టారు. నిధుల విడుదల్లో జాప్యం కారణంగా నాలుగేళ్ల కిందట గుత్తేదారు పనులు నిలిపివేశారు. నేతలు, అధికారులు చొరవ తీసుకుంటేనే ఇలాంటి భవనాలు పూర్తవుతాయి. లేకుంటే నిధులన్నీ వృథా అయినట్లే.

వచ్చే నెల లోగా భవనాలు నిర్మించాలి

లేకుంటే దిష్టిబొమ్మలే

వీరవాసరం, భీమవరం అర్బన్, న్యూస్‌టుడే

ఉపాధి హామీలో 'వీబీజీ రామ్‌జీ' శకం ప్రారంభం కానుంది. 2015 నుంచి ఇప్పటివరకు మంజూరైన, పెండింగ్‌లో ఉన్న పనులను మార్చి 31 నాటికి పూర్తి చేయాలని, అవసరం లేని వాటిని క్లోజ్ చేయాలని [illegible] ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది.

ఇకపై పది పనులు మాత్రమే

ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్ నిధులతో ఒక గ్రామ పంచాయతీలో ఒకేసారి 20 పనులు మంజూరు చేసేవారు. దీని వల్ల వీటిలో అంతగా ప్రాధాన్యం లేని పనులను గుత్తేదారులు మధ్యలో నిలిపివేస్తున్నారు. స్థానిక అధికారులు, నాయకులు కూడా వాటి ప్రగతిపై ఆరా తీయకపోవడంతో ఏళ్ల తరబడి రికార్డుల్లో కొనసాగుతున్నట్లే చూపించాల్సి వస్తోంది. వీబీజీ రామ్‌జీ పథకంలో ఇకపై ఒక గ్రామానికి ఒకేసారి 10 పనులు మంజూరు చేస్తారు. వాటి ప్రగతిపై అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ ఉంటుంది. ఒక పని పూర్తయిన తర్వాత మరొకటి మంజూరవుతుంది.

పాత పనులపై నీలినీడలు

గత వైకాపా హయాంలో జిల్లాలో సచివాలయాలు, రైతు సేవా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, పాల శీతలీకరణ భవనాల నిర్మాణం చేపట్టారు. చాలాచోట్ల ఆయా పనులు మధ్యలో నిలిచిపోయాయి. వీబీజీ రామ్‌జీ పథకం అమలులోకి వచ్చే లోపు ఈ పనుల్లో 30 శాతానికి పైబడి పూర్తయిన వాటిని పూర్తి చేయడానికి అవకాశం కల్పించారు. 30 శాతం కంటే తక్కువ పూర్తయిన పనులను కొనసాగించే అవకాశం లేదని అధికారులు తెలిపారు. గృహ నిర్మాణం, ఉద్యాన శాఖల ద్వారా చేపట్టిన పనులకు మినహాయింపు కల్పించారు.

ఇదీ పరిస్థితి..

జిల్లావ్యాప్తంగా 2015 నుంచి చేపట్టిన 30,445 పనుల్లో ఇప్పటి వరకు 6,500 పనులకు సంబంధించి బిల్లులను క్లోజ్ చేశారు. గృహనిర్మాణానికి సంబంధించి 8,379, ఉద్యాన శాఖలో 2,125 మినహాయించగా ఇంకా 13,441 పనులకు సంబంధించిన బిల్లులను క్లోజ్ చేయాల్సి ఉంది. పాత పనులకు సంబంధించిన ఎంబుక్‌లు తమకు అందజేస్తే వాటి బకాయిలను చెల్లించేలా చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ కేసీహెచ్. అప్పారావు తెలిపారు.

అన్ని కులాల అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని కులాల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం



తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, అన్ని కులాల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తోంది. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు నేడు (07 ఫిబ్రవరి 2026, శనివారం), రేపు (08 ఫిబ్రవరి 2026, ఆదివారం) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

మరిన్ని వివరాలకు 9247528829 & 8008621414 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు.

ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ మరియు యాప్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయదలచిన వధూవరుల బయోడేటా, ఫోటోలు పైన తెలిపిన ఫోన్ నెంబర్లకు సంప్రదించి వాట్సాప్ చేయగలరు.

చిరునామా: ఈనాడు లోకల్ ఆఫీస్, హోటల్ గ్రాండ్ ఆర్య & మార్గదర్శి రోడ్డు, నరసింహారావు పేట, ఏలూరు

అమ్మలా.. కలెక్టరమ్మ

ఆకివీడులోని బీసీ వసతి గృహాన్ని శుక్రవారం రాత్రి కలెక్టర్ నాగరాణి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం వడ్డించారు.
– న్యూస్‌టుడే, ఆకివీడు

ఇక్కడే ఉండండి.. సచివాలయాల్లో పనిచేయని పరికరాలు
కంప్యూటర్ సెంటర్‌కు వెళ్లొస్తాం!

ఆకివీడు, పాలకొల్లు, మొగల్తూరు, న్యూస్‌టుడే

➡ ఆకివీడు నగర పంచాయతీ పరిధిలో 5 వార్డు సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 4వ సచివాలయంలో ఉన్న రెండు కంప్యూటర్లు కొన్ని నెలలుగా పనిచేయడం లేదు. మిగిలిన వాటిలో ఒక్కో కంప్యూటర్, ప్రింటరు, యూపీఎస్‌లు మరమ్మతులతో మూలకు చేరాయి.

➡ మొగల్తూరు మండల పరిధిలో 20 గ్రామ సచివాలయాలు ఉన్నాయి. వీటిలో 12 కంప్యూటర్లు, 14 ప్రింటర్లు పనిచేయడం లేదు.

గత ప్రభుత్వంలో ఒక్కో సచివాలయానికి రెండు కంప్యూటర్లు, ప్రింటర్, లామినేషన్ యంత్రం, యూపీఎస్ ఇచ్చారు. అప్పట్లో సరైన పర్యవేక్షణ, పరిశీలన లేక, కాసులకు కక్కుర్తిపడి నాణ్యత లేనివి అందజేశారనే విమర్శలు వచ్చాయి. అప్పటి నుంచి చాలా యంత్రాలు మొరాయిస్తూ వచ్చాయి. ప్రస్తుతం చాలా సచివాలయాల్లో మూలకు చేరాయి. కంప్యూటర్లు అందుబాటులో లేకపోవడంతో సేవలు అందడం లేదు.

ఆకివీడు 1వ వార్డు సచివాలయంలో ఇలా

నిధులూ ఇవ్వలేదు

గత ప్రభుత్వం ఫర్నిచర్ కోసం రూ.2 లక్షల చొప్పున కేటాయించినా నిధులు విడుదల చేయలేదు. పలువురు ఉద్యోగులు సొంత ల్యాప్‌టాప్‌లతో విధులు నిర్వర్తిస్తున్నారు. సర్వేలకు ఉద్యోగులు సొంత ఫోన్‌లు వినియోగిస్తున్నారు. వాటి అంతర్జాల ఛార్జీలు తామే భరిస్తున్నామని వాపోతున్నారు. సచివాలయాల్లో నిర్వహణ ఖర్చులు ఏ శాఖ భరించాలో గత ప్రభుత్వం స్పష్టం చేయలేదు.

కొత్త వాటిని సమకూరుస్తాం.. ప్రస్తుతం కొత్త ప్రింటర్లు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. పాడైన కంప్యూటర్లు తదితర సామగ్రిని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకుంటుంది. ఇక నుంచి ప్రతి నెలా ఒక్కో సచివాలయం నిర్వహణకు రూ.వెయ్యి ఇవ్వనుంది.
- దోసిరెడ్డి, గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి

సచివాలయాలు 535 ఉద్యోగులు 4,064

తోడేస్తున్నారు.. తోలేస్తున్నారు

ఈనాడు డిజిటల్, భీమవరం: జిల్లాలో ఇసుక, మట్టి అక్రమ తవ్వకాలు ఆగడం లేదు. వశిష్ఠ గోదావరిలో సిద్ధాంతం నుంచి నరసాపురం వరకూ ఎలాంటి అనుమతులు లేకపోయినా తెగబడుతున్నారు. ఇటీవల సిద్ధాంతం శివారున (గోపాలపురం వైపు) లంక భూముల్లో బొండు ఇసుక తవ్వకాలు మొదలుపెట్టేందుకు యత్నించారు. దీనిపై కొందరు ప్రశ్నించడం, ఫిర్యాదులు చేయడంతో ఆపేశారు. అనంతరం ఆచంట నియోజకవర్గ పరిధిలోని పెదమల్లం అనగర్లంక భూముల్లో బాట ఏర్పాటు చేసి అంబేడ్కర్ కోనసీమ జిల్లా మీదుగా తరలించేందుకు ప్రయత్నించారు. ఇదిలా ఉండగా గోదావరిలో పలుచోట్ల నదీ గర్భానికి తూట్లు పొడుస్తూ రూ.కోట్ల విలువ చేసే మట్టి, బొండు ఇసుక కొల్లగొడుతున్నారు. ఓ రాజకీయ దళారీ ఆధ్వర్యంలోనే ఇదంతా సాగుతోందని, అవసరమైన పొక్లెయిన్లు, ఇతర వాహనాలు సమకూర్చారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. పంటలు వేసిన లంక భూముల పక్కనే తవ్వేస్తున్నారని, ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని స్థానికులు, రైతులు వాపోతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఆచంట మండలం పెదమల్లం పరిధిలో తవ్వకాలు

నేటి నుంచి 'గేట్'

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: గేట్ పరీక్షలు ఏలూరు సమీప వట్లూరులోని సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో 7, 8, 14, 15 తేదీల్లో జరుగుతాయి. సీఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో 8, 14, 15 తేదీల్లో పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేశారు.

రైతుకు అందజేస్తున్న ఉపసభాపతి రఘురామకృష్ణరాజు

రైతు ఆస్తి పాస్ పుస్తకం

పాములపర్రు (ఉండి), న్యూస్‌టుడే: అర్హులైన రైతులందరికీ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. పాములపర్రులో 331 పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. సర్పంచి కేశన శాంతకుమారి అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ గత తప్పిదాలను సరిదిద్ది ఆస్తిహక్కు పత్రం అనే భరోసా కల్పించేలా భూయజమానుల చిత్రాలు, రాజముద్రతో పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. గ్రంథాలయాల సంస్థ ఛైర్మన్ జుత్తిగ నాగరాజు పాల్గొన్నారు.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు
ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

లీగల్ ప్రకటనలు
ఈనాడు క్లాసిఫైడ్స్
వేడుక ఏదైనా.. ఈనాడు ను చేసుకోండి వేదిక
పదవీ విరమణ శుభాకాంక్షలు
జన్మదిన శుభాకాంక్షలు
అంత్యక్రియలు, వర్ధంతి, జయంతి
ఈనాడు యాడ్స్ ద్వారా తెలియజేయండి
జి.ఎస్.టి. 5% అదనం

ప్రకటనల కొరకు సంప్రదించండి: 80080 12494

హలో మా ఫోన్ దొరకలేదు!

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: చరవాణి అపహరణకు గురైనా, ఎక్కడైనా జారిపోయినా తమకు సమాచారమిస్తే దొరకగానే బాధితుడి ఇంటికి వెళ్లి అప్పగిస్తున్నామని పోలీసులు చెప్తున్నారు. కానీ కొందరికి నిరాశే మిగులుతోంది.

◗ వీరవాసరానికి చెందిన పవన్ చరవాణి ఏడాది కిందట పోయింది. దాని ఆచూకీ కేరళలో ఉన్నట్టు గుర్తించారు. అక్కడికి వెళ్లి తీసుకొచ్చేవారు లేకనో, మరే కారణమో తెలీదు గాని చరవాణిపై ఆశలు వదులుకున్నాడు పవన్.

◗ ఐఫోన్ గత ఏడాది సెప్టెంబరులో అపహరణకు గురైంది. పోలీసు యాప్‌లో సమాచారం ఇచ్చినా ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం లేదంటున్నారు భీమవరం పట్టణానికి చెందిన రాజేంద్ర.

పోలీసులు స్వాధీనం చేసుకున్న చరవాణులు

ప్రజల్లో ఆందోళనే

చరవాణి దొరికే వరకు బాధితులను ఆందోళన వెంటాడుతోంది. అందులోని వ్యక్తిగత సమాచారం దుర్వినియోగం చేస్తారేమోనని భయపడుతున్నారు. ఏటీఎం కార్డు, దాని పిన్ నంబరు, కొత్తగా కొనుగోలు చేసుకున్న సిమ్‌ను చరవాణి పౌచ్‌లోనే ఉంచుకున్నారు తాడేపల్లిగూడేనికి చెందిన ప్రైవేటు ఉద్యోగి. ఆమె చరవాణి అపహరణకు గురైన గంటల వ్యవధిలోనే ఏటీఎం కార్డుపై రాసుకున్న పిన్ నంబరు ఆధారంగా రూ.54 వేలు లాగేశారు.

పోలీస్‌స్టేషన్‌లో చెప్పొచ్చు

ఫోన్ పోతే జిల్లా పోలీసులు ఆధ్వర్యంలో 91549 66503 వాట్సాప్ నంబరుకు మెసేజ్ చేసి వారి లింక్ ద్వారా ఆన్‌లైన్‌లో మొబైల్‌కు సంబంధించిన వివరాలివ్వాలి. ఆ మేరకు గత రెండేళ్లలో 1788 చరవాణులు స్వాధీనం చేసుకున్నారు. http://www.ceir.gov.in వెబ్‌సైట్‌లో బ్లాక్ స్టోలిన్/లాస్ట్ మొబైల్ ఆప్షన్ మీద క్లిక్ చేసి వివరాలివ్వాలి. ఫిర్యాదును స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడా ఇవ్వవచ్చు. ఆయా స్టేషన్ల నుంచి జిల్లా పోలీసు కార్యాలయానికి వస్తే అక్కడ ఉన్న ఐటీకోర్ బృందం పరిశీలిస్తుంది.

విడిభాగాలు అమ్మేస్తున్నారు..చరవాణులు స్వాధీనం చేసుకున్న వెంటనే బాధితుల ఇంటికే తీసుకెళ్లి ఇస్తున్నాం. ఫోన్ వినియోగంలోకి వస్తే ట్రాకింగ్ చేయడానికి వీలవుతుంది. చాలా ఫోన్ల విడి భాగాలుగా విక్రయించడం వల్ల కొన్నింటి ఆచూకీ కష్టమవుతోంది - ఎస్పీ అద్నాన్ నయీం అస్మి

ధర్మకర్తల మండలి నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండ క్షేత్రంలోని నగరేశ్వర, మహిషాసురమర్దని, వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్ జారీ అయిందని ఈవో గుబ్బల రామపెద్దింట్లు రావు తెలిపారు. ఆసక్తి, అర్హత ఉన్న వారు దరఖాస్తులను 20 రోజుల లోపు భీమవరంలోని దేవాదాయ, ధర్మాదాయశాఖ జిల్లా కార్యాలయంలో అందజేయాలన్నారు.



స్థాపితం 1918

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., రాజమహేంద్రవరం

డిపాజిట్‌దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు విన్నపము

ప్రియమైన డిపాజిట్ దారులకు, ఖాతాదారులకు మరియు సభ్యులకు నా తరుపున మరియు పాలకవర్గ సభ్యుల తరుపున అభినందనలతో...

- అతిత్వరలో Mobile Banking మరియు UPI Payments అనగా Phonepe, Google Pay తదితర మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందచేయుటకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అని తెలియచేయడంలో ఎంతో ఆనందిస్తున్నాను.
- ఇది ఛైర్మన్‌గా నా రెండవ టర్మ్, నేను బాధ్యతలు స్వీకరించిన తేది.23-07-2024 నాటి నుండి ది. 31-12-2025 నాటికి బ్యాంకులో జరిగిన అభివృద్ధి గురించి క్రింది విధముగా మీకు తెలియపరుస్తున్నాను.
- డిపాజిట్లు రూ.678.41 కోట్లు నుండి రూ.696.57 కోట్లుకు - రూ.18.16 కోట్లు పెంచుట.
- లోన్సు రూ.403.04 కోట్లు నుండి రూ.537.32 కోట్లుకు - రూ.134.28 కోట్లు పెంచుట.
- Gross NPAను రూ.90.44 కోట్లు (22.45%) నుండి రూ.26.08 కోట్లు (4.85%) - రూ. 64.36 కోట్లు తగ్గించుట.
- Net NPAను రూ. 46.01 కోట్లు (12.48%) నుండి రూ. 0.00 (0.00%) - కోట్లు . 46.01 కోట్లు తగ్గించుట
- FY 2024 - 25లో మన బ్యాంకు మెంబర్లకు 12% డివిడెండ్ మంజూరు చేయుట
- Cloud Based Data Center మరియు Cloud Based Disaster Recovery Center ఏర్పాటు చేయుట జరిగినది.
- Rupay Debit Cards ఇచ్చుట జరుగుచున్నది.
- సీనియర్ సిటిజన్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు ఇచ్చుట జరుగుచున్నది.

గతంలో నేను ఛైర్మన్‌గా డిసెంబర్ 2013 నుండి జూన్ 2019, నాటికి బ్యాంక్ లో జరిగిన అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని బ్యాంకు మెంబర్లు అందరూ ఆశీర్వదించి మరల రెండవ సారి మా పేనల్ మొత్తాన్ని అఖండ మెజారిటీతో బ్యాంకు పాలకవర్గ సభ్యులుగా గెలిపించారు. ఇటీవల ఒక మీడియా ఛానెల్లో వివిధ తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు మా బ్యాంకుపై ప్రచారం చేయుట జరుగుచున్నది.

ఇది కాక కొంత మంది కుట్రదారులు మా బ్యాంకు యొక్క ప్రగతిని చూచి ఓర్వలేక బ్యాంకు డిపాజిటర్లకు తప్పుడు సమాచారం ఇస్తున్నారు. ఈ నిరాధారమైన ఆరోపణలు మరియు తప్పుడు సమాచారాన్ని నమ్మవద్దు. తద్వారా బ్యాంకు యొక్క ప్రతిష్టను మరియు ప్రజలలో బ్యాంకుపై ఉన్న నమ్మకాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇటువంటి నిరాధారమైన కథనాలు మరియు గాలి వార్తలు ఇంతకు ముందు కూడా చాలా సార్లు ప్రచురింపబడినవి. కానీ ఈ బ్యాంకు ప్రతిష్ట చెక్కుచెదరలేదు. ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. ప్రజల బ్యాంకు మరియు 108 సంవత్సరాల చరిత్ర కలిగిన బ్యాంకు. కావున బ్యాంకు డిపాజిటర్లు, ఖాతాదారులు మరియు సభ్యులు ఎటువంటి తప్పుడు మరియు అబద్ధపు ఆరోపణలు పట్టించుకోవద్దని మరియు నమ్మవద్దని తెలియచేస్తున్నాను. బ్యాంకుకు మరింత పురోభివృద్ధి ఆకాంక్షిస్తూ.....

ఇట్లు
శ్రీ చల్లా శంకరరావు - ఛైర్మన్ మరియు పాలకవర్గ సభ్యులు

(c) eenadu

విధి నిర్వహణలో అశ్రద్ధ వద్దు: డీఎంహెచ్‌వో

మాట్లాడుతున్న గీతాబాయి

వీరవాసరం, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి గీతాబాయి సిబ్బందిని హెచ్చరించారు. వీరవాసరం పీహెచ్‌సీలో శుక్రవారం జిల్లా స్థాయి ఏఎన్ఎంల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కొందరు సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటూ ఆశా కార్యకర్తలకు బాధ్యతలు అప్పగిస్తున్న విషయం తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించి ఆసుపత్రిలో ప్రసవాలు పెంచేలా సిబ్బంది కృషి చేయాలన్నారు.

ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి

రక్తదానం చేస్తున్న జిల్లా రవాణాధికారి కృష్ణారావు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని జిల్లా రవాణాధికారి కృష్ణారావు అన్నారు. ఆ శాఖ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన శిబిరంలో ఆయనతో పాటు ఉద్యోగులంతా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో సందర్భాల్లో సకాలంలో సరిపడా రక్తం అందక ఎంతో మంది మృత్యువాత పడుతున్నారన్నారు. మనం ఇచ్చే రక్తం ఎదుటి వారి ప్రాణాలు నిలపడానికి ఉపయోగపడుతుందనే విషయం అంతా గ్రహించాలన్నారు. జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆ సంస్థ ఛైర్మన్ శివరామభద్రిరాజు ధ్రువీకరణపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. మోటారు వాహన తనిఖీ అధికారులు ప్రసాద్, నాయక్, శ్రీనివాస్, నరేంద్ర, సత్యనారాయణ, తేజ తదితరులు పాల్గొన్నారు.

బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు అవకాశం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబా పులే- ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కన్వీనర్ సీహెచ్‌కే శైలజ తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో బాలికలకు నరసాపురం, గోపాలపురం (జంగారెడ్డిగూడెం వద్ద), ఏలూరులలో, బాలురకు సంబంధించి వేములదీవి (మత్స్యకార), పాలకొల్లు, తాడేపల్లిగూడెం, పెనుగొండ, కొవ్వూరులలో విద్యాలయాలు ఉన్నాయన్నారు. అయిదో తరగతి, ఇంటర్మీడియట్ తొలి ఏడాదిలో ప్రవేశాలకు, 6, 7, 8 తరగతుల్లో మిగిలిన ఉన్న సీట్ల భర్తీకి అర్హత పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్‌లైన్ ద్వారా మార్చి 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 98665 59627, 99595 51105 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

ట్రోఫీ అందుకున్న ఆంధ్రా జట్టు క్రీడాకారులు

ముగిసిన అంధుల క్రికెట్ పోటీలు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: ఏలూరు ఆశ్రం వైద్య కళాశాల క్రీడా మైదానంలో మూడ్రోజులుగా కొనసాగిన అంధుల టీ20 క్రికెట్ పోటీలు ముగిశాయి. మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను ఆంధ్ర జట్టు క్లీన్ స్వీప్ చేసింది. నామమాత్రపు మూడో మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆంధ్రా జట్టు 2 వికెట్లు కోల్పోయి 261 పరుగులు చేసింది. కె.వైకుంఠ్, ఆర్. వెంకటేశ్, అశోక్‌రెడ్డి అర్ధ శతకాలు సాధించారు. లక్ష్య ఛేదనలో తెలంగాణ జట్టు చతికిల పడింది. 12.5 ఓవర్లకు 38 పరుగులకే ఆలౌట్ అయ్యింది. బౌలింగ్‌లో లోకేశ్ 4 వికెట్లు సాధించాడు. విజేత జట్టుకు డీఎస్‌పీ ఆజీజ్, ఆశ్రం వైద్య కళాశాల వ్యవస్థాపక ఛైర్మన్ శ్రీనివాస రాజు, నారా ఫౌండేషన్ ఛైర్మన్ నారా శేషు, గుప్తా ఫౌండేషన్ ప్రతినిధి కె.శ్రీనివాస్, అంధుల క్రికెట్ సంఘ రాష్ట్ర కార్యదర్శి జి.రవీంద్రరాజు, అర్జున అవార్డు గ్రహీత ఐ.అజయ్ కుమార్‌రెడ్డి ట్రోఫీ అందజేశారు.

రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకం

సదస్సు సావనీర్‌తో నీతి ఆయోగ్ సభ్యుడు విజయ్ కుమార్ సారస్వత్, ఇతర అతిథులు

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యుడు విజయ్ కుమార్ సారస్వత్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'డిఫెన్స్ సైన్స్ కాంక్లేవ్'ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రక్షణ వ్యవస్థ ప్రపంచ దేశాలకు దీటుగా పెంపొందించే దిశగా ఈ వార్షిక బడ్జెట్ ఉండటం గమనార్హం అన్నారు. కాబట్టి ఇంజినీరింగ్ విద్యార్థులు డిఫెన్స్ రంగంలో తమ ప్రతిభా పాటవాలు చాటి దేశ సేవకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రక్షణ వ్యవస్థను మన యువ ఇంజినీర్లు పెంపొందించి, శత్రు దేశాలకు సవాల్ విసిరే స్థాయికి చేరారని, దానిని మరింత బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లాలని మరో విశిష్ట అతిథి జేఎన్‌టీయూ హైదరాబాద్ పూర్వ వైస్ ఛాన్సలర్ డా. డి. ఎన్. రెడ్డి కోరారు.

క్షిపణి రంగంలో సూరి భగవంతం పాత్ర కీలకం

ఈ సందర్భంగా డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు డా. ఎస్‌వీఎస్ నారాయణ మూర్తి, డా. అంకిత్, డా. సి. మోహనరావు, డా. ఆర్. బాల మురళీకృష్ణ, డా. మనోజ్ కుమార్‌లు తమ విలువైన సందేశాలను యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. భారత క్షిపణి రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాల్లో భారతదేశాన్ని నిలపడంలో డీఆర్డీవో పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖ మంత్రికి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా. సూరి భగవంతం కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ రక్షణ శాస్త్ర సాంకేతిక రంగంలో భారత దేశం ప్రపంచ పటంలో ప్రముఖ స్థానంలో నిలవడానికి భారత పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, డా. సూరి భగవంతం వేసిన పునాదులే కారణమన్నారు.

సావనీర్ ఆవిష్కరణ.. అనంతరం యువ పరిశోధన శాస్త్రవేత్తలకు జ్ఞాపికలు అందజేశారు. సదస్సు సావనీరును శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జబల్‌పూర్‌కు చెందిన మంగళ్‌యాతన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కె. ఆర్. ఎస్. సాంబశివరావు, కళాశాల ఛైర్మన్ డా. రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా. సి. నాగ భాస్కర్, సీఈవో ఎమ్. తేజ్ సాయి, అకడమిక్ డైరెక్టర్ జి. సాంబశివరావు, ఎ. ఎస్. టి. సి. కార్యదర్శి డా. సి. ఎల్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు. మార్చి 2 నుంచి 30 వరకు ప్రతి సోమ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్-మైసూర్(07033), 3 నుంచి 31 వరకు ప్రతి మంగళ, శనివారాల్లో మైసూర్-కాకినాడ టౌన్(07034) రైళ్లు నడపనున్నట్లు చెప్పారు. మార్చి 6 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం నరసాపురం- ఎస్ఎంవీటీ బెంగళూరు(07153), 7 నుంచి 28 వరకు ప్రతి శనివారం ఎస్ఎంవీటీ బెంగళూరు-నరసాపురం(07154) రైళ్లు తిరుగుతాయన్నారు.

10 వరకు రైల్వే గేటు మూసివేత

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు-దెందులూరు స్టేషన్ల మధ్య పంగిడిగూడెం రహదారిలో రైల్వే లైన్ల మరమ్మతుల నిమిత్తం ఈ నెల 10 వరకు గేటు మూసివేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే ఏలూరు సెక్షన్ అధికారులు తెలిపారు. తొలుత శుక్రవారం వరకు గేటు మూసివేస్తున్నట్లు ప్రకటించినా.. పనులు పూర్తవ్వకపోవడంతో గడువు పొడిగించినట్లు పేర్కొన్నారు.

అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు: కలెక్టర్

మాట్లాడుతున్న నాగరాణి

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అలసత్వంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ నాగరాణి హెచ్చరించారు. ఏకీకృత కుటుంబ సర్వే, అప్పడా రిజిస్ట్రేషన్లు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె శుక్రవారం గూగుల్‌మీట్ నిర్వహించారు. ఈ సర్వేలను తక్షణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తగినంత సిబ్బందిని ఏర్పాటు చేస్తామని అప్పటికీ లక్ష్యాలు సాధించడంలో వెనకబడితే చర్యలు తప్పవన్నారు. కుటుంబ సర్వేలో కాళ్ల, పాలకోడేరు, పోడూరు, తణుకు మండలాలు బాగా వెనకబడి ఉన్నాయన్నారు. ఈపీటీఎస్ ఫైళ్ల అప్‌లోడింగ్‌లో అత్తిలి, గణపవరం, పాలకొల్లు, పెనుమంట్ర, తాడేపల్లిగూడెం, ఉండి మండలాలు వెనుకబడ్డాయన్నారు. ఆయా సర్వేలపై రాష్ట్రస్థాయి అధికారులు రోజూ సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రతి మండలంలో రోజుకి 100 ఈకేవైసీలు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, డ్వామా పీడీ అప్పారావు, మత్స్యశాఖ జేసీ సురేష్, ఏడీ ఎల్ఎల్ఎన్ రాజు, ఎంపీడీవోలు, ఎఫ్‌డీవోలు తదితరులు పాల్గొన్నారు.

★ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనుల బిల్లుల చెల్లింపుల కోసం ఫిబ్రవరి 28 నాటికి అప్‌లోడింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ నాగరాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పథకాన్ని మార్చి 31 నాటికి ముగించి దాన్ని ఏప్రిల్ ఒకటి నుంచి వీబీజీరామ్‌జీ పథకంగా ప్రారంభం కానుందని తెలిపారు. ★ జిల్లా పరిశ్రమలు, పౌరసరఫరాల సంస్థ సంయుక్తాధ్వర్యంలో పెదఅమిరం నిర్మలాదేవి వేడుక హాల్‌లో శనివారం ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. రైస్‌మిల్లర్లు, పారిశ్రామికవేత్తలు, యువ విద్యార్థులు, నిపుణులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

నవోదయ ప్రవేశ పరీక్ష నేడు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి శనివారం పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా మూడు కేంద్రాల్లో ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు తొమ్మిదో తరగతి, ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశ పరీక్ష ఉంటుంది. తొమ్మిదిలో ప్రవేశాలకు 639, ఇంటర్ తొలి ఏడాదిలో ప్రవేశాలకు 677 మంది హాజరు కానున్నారు. అడ్మిట్ కార్డులను http:///www.navodaya.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని డీఈవో వెంకటలక్ష్మమ్మ సూచించారు. పరీక్ష ప్రారంభమయ్యాక కేంద్రంలోకి ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఓఎంఆర్ పత్రం సరి చూసుకోవాలని.. నలుపు లేదా నీలం రంగు బాల్ పాయింట్ పెన్నుతో మాత్రమే బబుల్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఫోన్లు, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 94907 28768, 97048 12546 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని ఆమె పేర్కొన్నారు.

ఏపీపీఎస్సీ పరీక్షలకు ఏర్పాట్లు

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఉద్యోగ నియామక పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేస్తున్నట్లు డీఆర్వో విశ్వేశ్వరరావు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లో పలు శాఖల అధికారులతో శుక్రవారం సమావేశమై మాట్లాడారు. అటవీ శాఖలో బీట్, సహాయ బీట్ అధికారులు, దేవాదాయ శాఖలో కార్యనిర్వాహణ అధికారులు గ్రేడ్-3 తదితర పోస్టులకు ఈ నెల 9 నుంచి 11 వరకు రాత పరీక్షలు ఉంటాయన్నారు. అభ్యర్థులకు అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.

పీపీఏ సీఈవో ప్రాజెక్టు సందర్శన

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం ప్రాజెక్టు అథారిటీ సీఈవో యోగేష్ పైథాంకార్ శనివారం ప్రాజెక్టు సందర్శనకు వస్తున్నారు. ప్రాజెక్టు డ్యామ్ నిర్మాణ ప్రాంతం పరిశీలించిన అనంతరం క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖాధికారులతో పనుల ప్రగతిపై సమీక్షిస్తారన్నారు.

8న 'శ్రీ షిర్డీసాయి స్కాలర్‌షిప్ టెస్ట్'

టి.నగర్, న్యూస్‌టుడే: శ్రీషిర్డీసాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 8న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్ టి. శ్రీవిద్య శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ దగ్గర ఉన్న శ్రీ షిర్డీసాయి ఒలింపియాడ్ స్కూల్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. అయిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరు కావచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు శనివారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ స్కాలర్ షిప్‌లు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యా సంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ కోరారు. మరిన్ని వివరాలకు 829 732 1119 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు రేపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక సిద్ధార్థ క్విస్ట్ పాఠశాలలో ఆదివారం రాష్ట్ర స్థాయి ఓపెన్ ర్యాపిడ్ చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మాదాసు కిశోర్ తెలిపారు. అండర్- 5, 7, 9, 11, 13, 15 విభాగాల్లో బాలబాలికలకు పోటీలుంటాయని చెప్పారు. మరిన్ని వివరాలకు 90632 24466 నంబరును సంప్రదించాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పది పరీక్షలు.. పక్కాగా.. పారదర్శకంగా!

కేంద్రీకృత విధానంలో పర్యవేక్షకుల నియామకం

పెనుమంట్ర (మార్టేరు), అత్తిలి (గ్రామీణ, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న కూటమి ప్రభుత్వం విద్యార్థి దశలో కీలకమైన పదో తరగతి పరీక్షల్లోనూ పలు సంస్కరణలకు నాంది పలికింది. తొలిసారిగా కేంద్రీకృత విధానంలో పరీక్షల పర్యవేక్షణ, నిర్వహణ యంత్రాంగాన్ని నియమించనుంది. ముఖ్య పర్యవేక్షకులు, డిపార్ట్‌మెంటు అధికారులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది నియామకాన్ని రాష్ట్ర స్థాయిలో చేయనున్నారు. ఏటా జిల్లాల్లో స్థాయిలో జరిగే ఈ ప్రక్రియపై పలు సందర్భాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని విద్యాసంస్థలు పైరవీలు చేసి అనుకూలమైన వారిని నియమించుకుని పరీక్షల్లో లబ్ధి పొందుతున్నారు. ఈ ఏడాది నుంచి అమలు చేసే నూతన విధానంలో వీటికి తెర పడనుంది.

ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

జిల్లాలో ఇలా..
పదో తరగతి విద్యార్థులు: 17,125
పరీక్ష కేంద్రాలు: 135

లీప్ యాప్ ద్వారా ఉత్తర్వులు

టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(టీఐఎస్)లో సమాచారం ఆధారంగా ఉపాధ్యాయుల సర్వీసు, పాఠశాల నుంచి పరీక్ష కేంద్రాల మధ్య దూరాన్ని ప్రాతిపదికగా తీసుకుని నియామకాలు చేస్తారు. గతం నుంచి టీఐఎస్ ఉన్నా ఈసారి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ల ద్వారా ఉపాధ్యాయుల వ్యక్తిగత, సర్వీసు వివరాలను పొందుపరిచారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి పలు మార్పులు సైతం చేశారు. ఈ వివరాల ఆధారంగానే పరీక్ష కేంద్రాలకు వారిని కేటాయిస్తారు. ఈ నెల 14 నాటికి సీఎస్, డీఎస్‌లను, మార్చి 1 నాటికి ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయనున్నారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు సైతం విద్యా శాఖ ఉపయోగించే లీప్ యాప్‌లో నేరుగా అందుతాయిన ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

ప్రశాంతంగా ప్రయోగ పరీక్షలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు శుక్రవారం సజావుగా జరిగాయని డీఐఈవో జి. ప్రభాకర్ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 3618కి 3584 మంది హాజరయ్యారన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our BHIMAVARAM Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT I	50	40,000	20,00,000
LT T	50	10,000	5,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT U	40	7,500	3,00,000

Please Contact Branch Manager **Mr. A. MADHAVA RAO,** for further details.
Mobile No. **91549-87870**, Landline: **08816-224967.**

భోగేశ్వరాలయంలో సాలగ్రామం లభ్యం

శివ లింగాకారంలో ఉన్న శిలకు నమస్కరిస్తున్న ఎమ్మెల్యే కామినేని, ప్రజా ప్రతినిధులు

కలిదిండి, న్యూస్‌టుడే : కలిదిండిలోని పార్వతీ సమేత పాతాళ భోగేశ్వరస్వామివారి దేవస్థానంలో శివ లింగాకారంలో ఉన్న సాలగ్రామం లభ్యమైంది. ఆలయంలో ప్రాకార మండప నిర్మాణ పనులు చేస్తుండగా ఇది భూమిలో లభించినట్లు ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు తెలిపారు. భోగేశ్వరాలయంలో శుక్రవారం జరిగిన ధర్మకర్తల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కమ్మిలి విఠల్‌రావు, భక్తుల సమక్షంలో దీనిని బయట పెట్టారు. ఈ సాలగ్రామం శివ లింగాకారంలో ఉండటం ఆశ్చర్యం, ఆనందం కలిగిస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దేవాదాయ శాఖ అధికారులు, వేద పండితుల నేతృత్వంలో దీనిని ఆలయం ప్రాంగణంలో త్వరలోనే వాయు ప్రతిష్ఠ చేయిస్తామని వివరించారు. 1100 ఏళ్ల కిందట లింగాకారంలోని భోగేశ్వరుడి ప్రతిమ పాతాళంలో లభించిన విషయాన్ని గుర్తు చేశారు. భక్తులు శివ లింగాకారంలోని సాలగ్రామాన్ని తిలకించి.. నమస్కరించుకున్నారు.

పోలీసుల రక్షణ కోరుతున్న ప్రేమికులు

భీమవరం పట్టణం, తణుకు, న్యూస్‌టుడే: తమకు పోలీసులు రక్షణ కల్పించాలంటూ ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ జంట విడుదల చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ చేస్తోంది. బాధితుల సమాచారం మేరకు.. ఇరగవరం మండలానికి చెందిన యువతి, భీమవరం మండలానికి చెందిన యువకుడు కొన్నేళ్లుగా ప్రేమించుకుంటున్నారు. తనతో వివాహం చేయడానికి ఇష్టం లేని యువతి తల్లిదండ్రులు ఇప్పటి వరకు ఆమెను బంధించారని సదరు యువకుడు వాపోయారు. ఇద్దరం మేజర్లమని, తమ వివాహం ఇష్టం లేని యువతి తల్లిదండ్రులు తమను విడదీయడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వారి నుంచి ప్రమాదం ఉందన్నారు. ఈ విషయాన్ని జాతీయ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసినట్లు యువతి పేర్కొంది. అక్కడ్నుంచి ఎస్పీ కార్యాలయానికి సమాచారం వస్తుందన్నారు. రెండు కుటుంబాల సభ్యులకు కౌన్సెలింగ్ ఇవ్వాలని వేడుకొంటున్నారు. మరోవైపు సదరు యువతి ఈ నెల 2 నుంచి కనిపించడంలేదని ఇరగవరం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు అందినట్లు ఎస్సై జానా సతీశ్ తెలిపారు.

యూకో బ్యాంక్ అత్తిలి బ్రాంచి: ఎస్‌విఎస్‌ఎస్ డిగ్రీ కాలేజి ఎదుట, రామన్నపేట, అత్తిలి-534134, ఫోన్ నం: 99596 02578, ఇమెయిల్: attili@ucobank.co.in

ఇ-వేలం అమ్మకమునకు బహిరంగ ప్రకటన (స్థిరాస్తి కొరకు)

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (SARFAESI) యాక్ట్ 2002 నందలి నిబంధనల మేరకు) SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి ఒక డిమాండు నోటీసును జారీచేశారు మరియు SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(12) క్రింద SARFAESI చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) ప్రకారం బ్యాంక్‌కు తనఖాపెట్టబడిన ఆస్తిని స్వాధీనపర్చుకున్నారు. అధీకృత అధికారి హోదాలో దిగువ సంతకందారు దిగువ తెలిపిన స్థిరాస్తిని ఈ-వేలం ద్వారా ప్రజలకు విక్రయించాలని నిర్ణయించారు మరియు ఔత్సాహిక కొనుగోలుదార్ల నుండి బిడ్స్‌ను ఆహ్వానించి, దిగువ తెలిపిన స్థిరాస్తిని **"ఎక్కడ ఏది ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** స్థితిలో విక్రయించాలని యోచిస్తున్నారు.

వారికి చెందిన చిరునామాలతో సహా రుణగ్రహీత(లు) మరియు గ్యారంటర్(లు) పేర్లు:	డిమాండు నోటీసు తేది మరియు నోటీసు ప్రకారం బకాయి ఉన్న సొమ్ము	లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకొన్న తేది:	ప్రస్తుత బకాయి:
రుణగ్రహీతల పేరు మరియు చిరునామా: శ్రీమతి కాకులపాటి మార్గరెట్, తండ్రి పేరు కె.ఆశీర్వాదం, ఇ.నెం.10-8-82, గౌతమి నగర్, కొవ్వూరు, తూగో జిల్లా-534350. **శ్రీ కె.నవీన్ కుమార్, తల్లి పేరు కె.మార్గరెట్,** ఇ.నెం.10-3-82, గౌతమి నగర్, కొవ్వూరు, తూ.గో. జిల్లా-534350. **గ్యారంటర్ పేరు మరియు చిరునామా: శ్రీ వి.వెంకటేశ్వరరావు, తండ్రి పేరు సుబ్బారావు,** ఇ.నెం.2-115, శివాలయం వీధి, అరవల్లి, అత్తిలి మండలం, ప.గో.జిల్లా-534287. **శ్రీ గుగులోతు శ్రీధర్, తండ్రి పేరు భగవాన్,** ఇ.నెం. 2-256/1, రామన్నపేట, అత్తిలి, ప.గో.జిల్లా-534134.	30.10.2023 మరియు రూ.9,41,097 వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు అదనం.	15.01.2014.	రూ.36,62,853 అదనంగా 31.01.2026 నుంచి వడ్డీ మరియు ఇతర ఛార్జీలు.
స్థిరాస్తి వివరణ: ఫ్లాట్ నం.209, రెండవ అంతస్తు, అంబె సత్యనారాయణ అపార్ట్‌మెంట్, డి.నం.2-1-162, ఆర్.ఎస్.నం.831/1/, 831/2 మరియు 832, అత్తిలి గ్రామం మరియు గ్రామ పంచాయతి, అత్తిలి మండలం, పశ్చిమగోదావరి జిల్లా-534134. విస్తీర్ణం 855 చ.అడుగులు (728 చ.అడుగుల ఫ్లింత్ ఏరియా మరియు 127 చ.అడుగుల కామన్ ఏరియా) మరియు 40 చ.గజాలు అవిభాజ్య వాటా. **షెడ్యూలు ఆస్తి హద్దులు:** (స్థలం: 1269.50 చ.గజాలు): **తూర్పు:** 24'0" వెడల్పు రోడ్డు. **పడమర:** ఉమ్మడి రోడ్డు. **ఉత్తరం:** కానుమిల్లి మంగారావు స్థలం కొంతమేర మరియు కరక అప్పారావు స్థలం కొంతమేర. **దక్షిణం:** కానుమిల్లి మంగారావు స్థలం కొంతమేర మరియు దొడ్డ రాజకుమారి స్థలం కొంతమేర. ఫ్లాటు హద్దులు: **తూర్పు:** ఖాళీ స్థలం (ఓపెన్ టు స్కై). **పడమర:** ఉమ్మడి నడవా. **ఉత్తరం:** ఖాళీ స్థలం (ఓపెన్ టు స్కై). **దక్షిణం:** ఉమ్మడి నడవా.	ఎ) ఆస్తి తనిఖీకి తేది మరియు సమయం 23.02.2026 ఉ.10.00 గం. నుంచి సా. 5.00 గం. మధ్య.	బి) బిడ్‌లను దాఖలు చేయు ఆఖరి తేది BAANKNET మార్గదర్శకాల ప్రకారం.	సి) వేలం తేది మరియు సమయం. 24.02.2026న ఉ.11.00 గం. నుంచి సా.5.00 గం. మధ్య.

ఎ) రిజర్వు ధర: రూ.9,36,000/- బి) ధరావతు: రూ.93,600/- సి) బిడ్ హెచ్చింపు మొత్తము: రూ.25,000/-.

నియమ నిబంధనలు 1. వేలం అమ్మకం వెబ్‌సైట్ **https://BAANKNET.com/education-psb/home** ద్వారా "ఆన్‌లైన్ ఇ-వేలం" బిడ్డింగ్‌లో చేపట్టబడుతుంది 2. **ఆస్తి తనిఖీ తేది & సమయం: 23.02.2026 వరకు ఉ.10.00 గం.నుండి సా. 5.00 గం. మధ్య** 3. **వేలం తేది మరియు సమయం: 24.02.2026 న ఉ. 11.00 గం. నుండి సా. 5.00 గం. మధ్య** (IST) ప్రకారం. 4. తొలుత 360 నిమిషాలపాటు వేలం నిర్వహించబడును. చివరి 10 నిమిషాలలో చెల్లుబాటగు బిడ్ అందిన పక్షంలో, ప్రతిసారి 10 నిమిషాల అపరిమిత పొడిగింపులతో వేలం నిర్వహించబడును. 5. పైన తెలిపిన విధంగా రిజర్వు ధర వద్ద వేలం ప్రారంభమవుతుంది. బిడ్డర్లు వారి ఆఫర్లను **రూ.25,000/- (ఇరవై ఐదు వేల రూపాయలు మాత్రమే)** గుణిజాలలో పెంచుకొనవచ్చును. 6. పాల్గొనగోరు బిడ్డర్లు వారి యూజర్ ఐడిలు మరియు పాస్‌వర్డ్‌లు కల్పించుకొనుటకు ఇ-వేలం పోర్టల్‌లో నమోదు చేసుకొనవలెను. బిడ్డర్లు సర్వీస్ ప్రొవైడర్ **(EBIKRAY)**చే నిర్దేశించబడిన విధంగా వారి కెవైసి డాక్యుమెంట్లు మరియు నమోదు రుసుం అందచేయడం ద్వారా ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకొనవచ్చును. ఒకసారి కెవైసి డాక్యుమెంట్లు **BAANKNET**చే పరిశీలించబడిన తర్వాత, అన్ని కెవైసి డాక్యుమెంట్లు మరియు నమోదు రుసుం దాఖలు చేసిన తేదీ నుండి గరిష్ఠంగా రెండు పని రోజుల వ్యవధిలోగా రిజిస్ట్రేషన్ క్రియాత్మకం అవుతుంది. 7. బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో భాగంగా వారి బిడ్లు దాఖలు చేసేముందు వేలం అమ్మకం యొక్క వివరమైన నియమ నిబంధనలు, లాగిన్ ఐడి & పాస్‌వర్డ్, డాటా అప్‌లోడింగ్, బిడ్ దాఖలు, శిక్షణ/ ప్రదర్శన, అంతర్గత బిడ్డింగ్ కొరకు వెబ్‌సైట్ **https://BAANKNET.com/education-psb/home**ను అనుసరించవల్సిందిగా విజ్ఞప్తి. 8. సంబంధిత వివరాలతో నిర్దిష్ట నమూనాలో ఆన్‌లైన్ ద్వారా మాత్రమే బిడ్స్ దాఖలు చేయవలెను. 9. 10% ధరావతు (ఇఎండి)ను **https://BAANKNET.com/education-psb/home**లో చలాన్ తీయడం ద్వారా **EBIKRAY** వ్యాలెట్ జమకు **NEFT** ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా డిపాజిట్ చేయవలెను. బిడ్డింగ్ విజయవంతం అయిన తర్వాత మిగిలిన మొత్తాన్ని **యూకో బ్యాంక్, అత్తిలి శాఖ, IFSC code: UCBA0000229 తో శాఖ ఖాతా నెం. 02290210000137కు జమచేయవలెను.** 10. ఆన్‌లైన్‌లో దాఖలు చేసిన ఎన్‌క్లోజర్‌తోపాటు బిడ్ ఫారం కాపీ (యుటిఆర్ నెంబరు కూడా తెలుపవలెను)ని పైన తెలిపిన చిరునామాలోని **అధీకృత అధికారి, యూకోబ్యాంక్‌కు అందచేయవలెను** లేదా సదరు వాటి సాఫ్ట్ కాపీలను **attili@ucobank.co.in**కు ఇ-మెయిల్ చేయవలెను. 11. **కృతార్థుడైన బిడ్డరు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్ ముగిసిన వెంటనే పైన తెలిపిన విధంగా తెలుపబడిన విధానంలో అమ్మకం రోజున లేదా మరుసటి పని రోజున అమ్మకం మొత్తంలో 25% (వ్యాలెట్ ద్వారా ఇప్పటికే చెల్లించిన ధరావతు కలుపుకొని)ను చెల్లించవలెను మరియు అమ్మకం మొత్తంలో మిగిలిన 75%ను అధీకృత అధికారిచే అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలోగా లేదా సదరు పొడిగించబడిన సమయంలోగా చెల్లించవలెను. విఫలమైనచో, డిపాజిట్ చేసిన ధరావతుతో సహా ఇప్పటి వరకు చెల్లించిన మొత్తాలు జప్తు చేసుకోబడతాయి.** 12. కృతార్థులుకాని బిడ్డర్ల ఇఎండి ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్ ముగిసిన 3 రోజులలోగా వాపసు ఇవ్వబడును మరియు దానికి ఎలాంటి వడ్డీ చెల్లించబడదు. 13. అమ్మకం బ్యాంకు నిర్ధారణకు లోబడి ఉంటుంది. రుణగ్రహీత అమ్మకం లోగా పూర్తి మొత్తం చెల్లించినచో, అమ్మకం నిర్వహించబడదు. 14. ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలానే"** నిబంధన ప్రకారం విక్రయించబడుతుంది మరియు ఔత్సాహిక బిడ్డరు బ్యాంక్ ఛార్జీలతోపాటు ఏదేని అథారిటీతో ఆస్తికి సంబంధించి తన విచక్షణ మేరకు విచారణలు చేపట్టవలెను మరియు వారి బిడ్ దాఖలు చేయుటకు ముందు ఆస్తి టైటిల్, విస్తీర్ణం, నాణ్యత మరియు పరిమాణం గురించి సంతృప్తి చెందవలెను. ఆన్‌లైన్‌లో బిడ్ దాఖలు చేసిన తర్వాత అమ్మకానికి ఉంచిన ఆస్తికి సంబంధించి ఎలాంటి క్లెయిములు, ఏవేని ఇతర విషయాలు వగైరాలలో ఆస్తి మీద గల ఎన్కంబ్రెన్సుల ఛార్జీలు అనుమతించబడవు. 15. ఎలాంటి కారణాలు తెలుపకనే మరియు ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండానే అమ్మకం యొక్క ఏవేని నియమనిబంధనలు మార్పుచేయు/ అమ్మకాన్ని నిలిపివేయు/వాయిదావేయు/ రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ను అంగీకరించు లేదా తిరస్కరించు పూర్తి హక్కు మరియు విచక్షణను దిగువ సంతకందారు కలిగిఉన్నారు. 16. ఆస్తికి సంబంధించి ప్రస్తుతం మరియు భవిష్యత్‌లో ప్రభుత్వానికి లేదా ఏదేని అథారిటీకి చెల్లించాల్సిన అమ్మకం రిజిస్ట్రేషన్ ఛార్జీలు, అన్ని పన్నులు, రేట్లు, చట్ట బద్ధమైన ఛార్జీలు కలుపుకొని స్టాంప్ డ్యూటీలు, ఛార్జీలను కొనుగోలుదారే భరించాలి. అమ్మకం సర్టిఫికెట్ కృతార్థుడైన బిడ్డరు పేరున మాత్రమే జారీ చేయబడుతుంది. 17. ఔత్సాహిక కొనుగోలుదారు సంబంధిత ఆస్తులకు ఎదురుగా తెలిపిన తేది మరియు సమయాన ఆస్తిని తనిఖీ చేసుకొనవచ్చును. 18. అమ్మకం SARFAESI చట్టం/ రూల్స్ 2002లో రూపొందించిన నిబంధనలకు మరియు పైన తెలిపిన నియమాలకు లోబడి ఉంటుంది. 19. పూర్తి బకాయి మొత్తాలు చెల్లించబడనిచో, పైన తెలిపిన తేదీలలో SARFAESI చట్టం 2002లోని రూలు 9(1) క్రింద పైన తెలిపిన విధానంలో వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణం యొక్క రుణగ్రహీత/ తనఖారుణగ్రస్తులకు ఈ ప్రచురణ **15 రోజుల** నోటీసుగా కూడా ఉంటుంది. 20. ఆస్తి విలువ 50 లక్షలకు మించినచో, కృతార్థుడైన బిడ్డరు 1% టిడిఎస్ చెల్లించాలి. 21. ఇఎండి మరియు డాక్యుమెంట్ల దాఖలుకు చివరి తేది మరియు సమయం: BAANKNET మార్గదర్శకాల ప్రకారం

ప్రత్యేక సూచన/ హెచ్చరిక

చివరి నిమిషం/సెకనులో బిడ్ చేయడాన్ని నివారించే బాధ్యత బిడ్డర్లదే. అట్టి సందర్భాల్లో వెండార్ పక్షాన ఏదేని కాలాతీతం/ వైఫల్యాల (ఇంటర్నెట్ వైఫల్యం, విద్యుత్ వైఫల్యం వగైరా)కు యూకో బ్యాంక్ గాని లేదా సర్వీస్ ప్రొవైడర్‌గాని బాధ్యత వహించరు. అట్టి అత్యవసర పరిస్థితిని అధిగమించుటకు బ్యాకప్ పవర్ సప్లయిలాంటి అన్ని అవసరమైన ఏర్పాట్లు/ ప్రత్యామ్నాయాలు మరియు ఏది అవసరమైతే అది ఏర్పాటు చేసుకోవల్సిందిగా బిడ్డర్లకు విజ్ఞప్తి. తద్వారా వారు అట్టి పరిస్థితిని అనుకూలముగా మలచుకోగలుగుతారు మరియు వేలంలో విజయవంతంగా పాల్గొనగలుగుతారు.

ప్రదేశం: అత్తిలి. తేది: 04.02.2026 **సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్**

ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి దుర్మరణం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం రెండో పట్టణంలో అదృశ్యమైన వ్యక్తి మృతదేహాన్ని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం దేగలవారిపాలేనికి చెందిన నల్ల వీరవెంకట సత్య హరిప్రసాద్ (49) కొన్నేళ్లుగా భీమవరం మండలం చినఅమిరంలో ఉంటున్నారు. జనవరి 30న ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీనిపై అతని భార్య ఈ నెల ఒకటిన ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. చినఅమిరం శ్మశానం సమీపంలో మృతదేహం ఉందని పోలీసులకు శుక్రవారం సమాచారం అందడంతో అక్కడికి వెళ్లి చూడగా సత్య హరిప్రసాద్‌గా గుర్తించారు. అతడి తల కింద చెప్పులు, పక్కన పురుగు మందు డబ్బా ఉందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మల్లికార్జునరావు తెలిపారు.

చెరుకువాడ కాలువలో మృతదేహం

చెరుకువాడ (ఉండి), న్యూస్‌టుడే: ఉండి ప్రధాన పంట కాలువలో చెరుకువాడ వద్ద గుర్తు తెలియని వృద్ధుడి మృతదేహాన్ని కనుగొన్నామని ఎస్సై ఎండీ నసీరుల్లా శుక్రవారం రాత్రి తెలిపారు. నీలి రంగు లుంగీ ధరించి ఉన్నాడని.. శరీరం బాగా దెబ్బతిందని తెలిపారు. వయసు 60-65 సంవత్సరాల మధ్య ఉండొచ్చని వివరించారు. భీమవరం ప్రభుత్వాసుపత్రికి శవాన్ని తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

మహిళ మెడలో బంగారం దోపిడీ

ఆకివీడు, న్యూస్‌టుడే: గృహిణి మెడలోని నాలుగు కాసుల బంగారు గొలుసు తెంచుకెళ్లిన సంఘటన ఆకివీడులో చోటుచేసుకుంది. స్థానిక గుమ్ములూరు కూడలి సమీపంలోని గాంధీనగర్ ప్రాంతానికి చెందిన చెన్నంశెట్టి మౌనిక శుక్రవారం తెల్లవారుజామున ఇంటి ఆవరణలో మూత్రవిసర్జన కోసం వెళ్లారు. అప్పటికే మరుగు దొడ్డి పైన నక్కి ఉన్న ఆగంతుకుడు కిందకు దూకి ఆమె మెడపై కత్తి పెట్టి బెదిరించాడు. మెడలోని బంగారు గొలుసును తెంచుకొని వెళ్లిపోయాడు. మెడపై కత్తి పెట్టడంతో కేకలు వేయలేకపోయానని బాధితురాలు తెలిపారు. ఎస్సై నాగరాజు సంఘటనా స్థలాన్ని పరిశీలించి, దర్యాప్తు ప్రారంభించారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మార్టేరు-అత్తిలి రహదారిలో బ్రాహ్మణచెరువు- శ్రీరామపురం మధ్య ఈ నెల 14న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థి పొలమూరి పవన్ గంగాధర్(14) చికిత్స పొందుతూ మృతి చెందాడు. గరువు గ్రామానికి చెందిన ఈ విద్యార్థి అత్తిలిలోని ప్రైవేటు విద్యా సంస్థలో చదువుతున్నాడు. రోడ్డు ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయకావడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. ఉపాధి నిమిత్తం మరో దేశంలో ఉంటున్న ఇతడి తండ్రి రోడ్డు ప్రమాద సమాచారం తెలిసి స్వదేశానికి వచ్చారు.

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES

స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

FLAT FOR SALE

Tadepalligudem Opp to Sai mander, Near DS Cheruvu, Sai Plaza, D.No: 4-12-9, Flat No: 202, 2B/R, Flat sale. Ph: 9866368163.

LAND FOR SALE

2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

JOBS

ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.

WANTED
❖ DTP operator
❖ Receptionist (female) for
ADITYA SCHOOL
Near Bajaj Show-Room, Chivatam, TANUKU.
Send your resume to adctnku@aditya.ac.in
Ph: 9573746662

సెక్యూరిటీ గార్డ్స్, ASO పురుషులు కావలెను. గూడెంలో పని చేయుటకు అర్హత: ఇంటర్ ఆపైన, 12 గంటలు డ్యూటీ, జీతం 15000/-. ✆ 72880 04466

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

City హోం Hydవృద్ధులు పేషెంట్ల సేవకు ఇంటి/వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. జీతం: 18to25K భో+వ ఫ్రీ. 9553684000/9966752121

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

SECURITY GUARDS

దువ్వ, తణుకు ఫ్యాక్టరీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు-16మంది కావలెను. జీతం: 16000/-8గం॥ డ్యూటీ, W/H, PF & ESI. సంప్ర: ✆ 95818 58667.

TO LET

COMMERCIAL

ఏలూరు శ్రీరామ్‌నగర్ 7వ రోడ్ ఎదురుగా దేవి సూపర్‌బజార్ రోడ్డున G+3 బిల్డింగ్ 2100 sft (Each Floor) బ్యాంకులకు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలకు, హాస్టళ్ళు, పాఠశాలలకు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 94401 87995, 76808 32325.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.85 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

(c) eenadu

భీమవరం
•భీమవరం •ఉండి

ఏకీకృత కుటుంబ సర్వే పరిశీలన

పరిశీలిస్తున్న జేసీ రాహుల్‌కుమార్‌రెడ్డి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే : ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కుటుంబాలకు చేరాలంటే ఏకీకృత కుటుంబ సర్వే ప్రక్రియకు పూర్తిస్థాయిలో సహకరించాలని సంయుక్త కలెక్టర్ టి. రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భీమవరం 21వ వార్డు పెదపేటలో సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించి ప్రజలతో మాట్లాడారు. కొన్ని కుటుంబాలకు చెందినవారి ఫొటోలు స్వయంగా తీసి వారి వివరాలను యాప్‌లో పొందుపరిచారు. కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయండి

ఆకివీడు, న్యూస్‌టుడే: స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని ఆకివీడు 18వ వార్డుకు చెందిన కె.సుబ్బారావు శుక్రవారం అధికారులతో మొరపెట్టుకున్నారు. ఐదు నెలలుగా పసర్లు బారిన నీరే సరఫరా అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కుళాయి నుంచి వచ్చిన కలుషిత నీటిని అధికారులకు చూపించారు. ఈ విషయంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాలేదని వాపోయారు. ఇప్పటికైనా స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.

16 నుంచి ఆధార్ శిబిరాలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: మండల వ్యాప్తంగా 16 నుంచి ఐదు రోజుల పాటు ఉచిత ఆధార్ మొబైల్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు పాలకోడేరు ఎంపీడీవో వి. రెడ్డియ్య తెలిపారు. ఉచితంగా ఆధార్ నమోదుతో పాటు బయోమెట్రిక్ నవీకరణ చేస్తారని ఆయన పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? దొంగపిండి, గూట్లపాడు ప్రధాన కూడళ్ల వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. - శ్రీను
✔ రహదారి పనులు చేసినప్పుడు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయిస్తాం
- రాజశేఖర్, ర.భ.శాఖ ఏఈ, భీమవరం

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? బ్యాంక్ కాలనీలో ఓవర్‌హెడ్ ట్యాంకు సమీపంలో పైపు లైన్ లీకేజీ అవుతోంది. ఉదయం, సాయంత్రం తాగు నీరు వృథాగా డ్రెయినేజీలోకిపోతోంది. - కె.రామారావు, స్థానికుడు.
✔ పైపులైనుకు మరమ్మతులు చేయిస్తాం
- రెడ్డియ్య, పురపాలక నీటి సరఫరా ఇన్‌స్పెక్టర్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ? యనమదుర్రు రోడ్డులోని మున్సిపల్ ఎంప్లాయీస్ కాలనీ ప్రాంతంలో కుళాయి నీరు అందడం లేదు. రెండు మూడు బిందెలే వస్తున్నాయి. - శ్రీను, స్థానికుడు
✔ సమస్య గుర్తించి వెంటనే పరిష్కరిస్తాం.
- తాతబ్బాయి, తాత్కాలిక ఎంఈ

పాలకోడేరు, న్యూస్‌టుడే: ? పెన్నాడపాలెం వెళ్లే రోడ్డులో పెదపేట వద్ద మురుగు నీరు రోడ్డుపై నిలిచి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. - ఎం.రామారావు, పెన్నాడ.
✔ మురుగు నీరు తొలగింపజేస్తాం
- వెంకట్రాజు, కార్యదర్శి, పెన్నాడ.

కాళ్ల, న్యూస్‌టుడే: ? కాళ్లకూరు సచివాలయం, పోలీస్ స్టేషన్ పక్కనే చెత్త విపరీతంగా పేరుకుపోయింది. - దుర్గాప్రసాద్.
✔ పరిస్థితి పరిశీలించి తొలగిస్తాం.
-సునీల్, కార్యదర్శి, కాళ్లకూరు.

ఉండి, న్యూస్‌టుడే: ?కృష్ణమ్మ మంచినీటి చెరువుగట్టుపై చెత్త, ఇతర వ్యర్థాలతో అపరిశుభ్రంగా ఉన్నాయి. - సుబ్బరాజు, రాజులపేట, ఉండి.
✔ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. - అనిల్‌కుమార్, గ్రామ పంచాయతీ అభివృద్ధి అధికారి,

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: పెదగరువు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలో లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలతోపాటు ఆక్వా చెరువులు, గోదావరి ఆక్వా మెగాఫుడ్ పార్కుకు విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.

శునకం.. పల్లెల్లో భయానకం

వీధుల్లో గ్రామసింహాల స్వైరవిహారం

వృద్ధి చెందిన సంతతి

నియోజకవర్గంలో 2015 లెక్కల ప్రకారం కుక్కలు సుమారు 15 వేల వరకు ఉండొచ్చని అప్పట్లో అధికారులు అంచనా వేశారు. ప్రస్తుతం వాటి సంఖ్య 25 వేలకుపైగా ఉంటుందని అంచనా. భీమవరం పట్టణంతో పాటు రెండు మండలాల్లోనూ ఏ వీధిలో చూసినా గుంపులుగా సంచరిస్తున్నాయి. 2020 కరోనా తరువాత కూరగాయలతోపాటు చేపలు, మాంసం దుకాణాల వరకు ప్రధాన రహదారులను అనుకుని ఏర్పాటు చేయడంతో అప్పుడు మార్కెట్లలో మాత్రమే ఎక్కువగా ఉండే వీధి కుక్కలు ఇప్పుడు ప్రధాన రహదారులపై సైతం గుంపులుగా సంచరిస్తున్నాయి. ఇళ్ల వద్ద కూడా కోళ్లు, పశువులపైనా కుక్కలు దాడి చేసి గాయపరుస్తున్నాయి.

వీరవాసరం, న్యూస్‌టుడే: గ్రామ సింహాలు గర్జిస్తున్నాయ్.. వీధిలోకి ఒస్తే వెన్నులో ఒణుకు పుట్టిస్తున్నాయ్.. పిల్లా..పాపా.. ముసలీ.. ముతకా.. చివరికి గొడ్డూ గోదా.. కూడా కుక్క కాటుకు గురవుతున్నాయి. భీమవరం నియోజకవర్గంలో ఇటీవల కుక్కల సంతతి విపరీతంగా పెరిగిపోయింది. నిత్యం పదుల సంఖ్యలో బాధితులు కుక్క కాటుకు గురై ఆసుపత్రులకు వెళ్తున్నారు. గత మూడేళ్లలో మూడు వేల మందికి పైగా ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకున్నట్లు గణాంకాలు చెబుతున్నాయి. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకునేవారి సంఖ్య దీనికి అదనం.

గ్రామాల్లో గుంపులుగా తిరుగుతూ...

కానరాని శస్త్ర చికిత్సలు

కుక్కల సంతతి వృద్ధి చెందకుండా వాటికి సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించాలని పదేళ్ల కిందట భీమవరం పట్టణంలో ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అది నేటికీ నిరుపయోగంగానే ఉంది.

ఒక్క నెలలో 191 మందిపై దాడి

వీరవాసరం, భీమవరం మండలాల్లోని నాలుగు పీహెచ్‌సీల పరిధిలో ఒక్క జనవరి నెలలోనే 191, తాజాగా ఫిబ్రవరిలో ఇప్పటి వరకూ 45 కుక్క కాటు కేసులు నమోదయ్యాయి. దీనికి తోడు ఇటీవల భీమవరం పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీ, చినరంగపాలెం, బలుసుమూడి ప్రాంతాల్లో చిన్నారులు, వృద్ధులపై దాడి చేసి గాయపరిచాయి. ఇటీవల వీరవాసరం మండలంలో ఒకే రోజు ఎనిమిది మందిని గాయపరిచాయి.

సబ్బుతో శుభ్రం చేయాలి

కుక్క కాటు ప్రాంతాన్ని వెంటనే సబ్బుతో శుభ్రంగా కడగాలి. వీలైనంత త్వరగా చికిత్స అందజేయడం వల్ల ఎటువంటి ప్రమాదం ఉండదు. అవసరమైన వారికి సీరమ్ ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్ చేయాల్సి ఉంటుంది. వీరవాసరం పీహెచ్‌సీలో వ్యాక్సిన్ అందుబాటులో ఉంది. కుక్కల బెడద నివారించేలా పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తాం.
- శిరీష, వీరవాసరం పీహెచ్‌సీ వైద్యురాలు
- కేఎం.వైభవతి, ఎంపీడీవో

వంతెనపై వెలుగులు..!

భీమవరంలోని పైవంతెనపై విద్యుత్తు స్తంభాలకు కాంతులీనే తీగలు చుట్టడంతో ధగధగలాడుతున్నాయి. దీంతో నగరం కొత్తశోభ సంతరించుకుంది. - ఈనాడు, భీమవరం

కార్మికులకు నష్టం కలిగేలా కేంద్ర ప్రభుత్వ విధానాలు

మాట్లాడుతున్న బలరాం

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు, కార్మికులకు నష్టం కలిగించే విధానాలు రూపొందిస్తోందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు బి.బలరాం విమర్శించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ అధ్యక్షతన సీపీఎం జిల్లా కార్యవర్గ సమావేశాన్ని భీమవరం పుచ్చలపల్లి సుందరయ్య భవనంలో శుక్రవారం నిర్వహించారు. ఉపాధి హామీ పథకాన్ని మార్పు చేయడం గ్రామీణ ప్రజలకు తీవ్ర నష్టం కలిగించేలా ఉందన్నారు. కవురు పెద్దిరాజు, పీవీ. ప్రతాప్, కర్రి నాగేశ్వరరావు, బి. వాసుదేవరావు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన

ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్న త్రిమూర్తులు తదితరులు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి పాలన సాగుతోందని కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ ఇందుకూరి రామలింగ రాజు అన్నారు. తెదేపా భీమవరం నియోజకవర్గ కార్యాలయంలో వారు శుక్రవారం ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజల నుంచి నేరుగా వినతులు స్వీకరించి వాటిని సత్వరం పరిష్కరించేందుకు ప్రతి శుక్రవారం ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యురాలు తోట సీతారామలక్ష్మి ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో 80 మంది నుంచి అర్జీలు స్వీకరించినట్లు వెల్లడించారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు మద్దుల రాము, మండల కమిటీ అధ్యక్షుడు కొయ్యగుండ్ల గణపతి, ప్రధాన కార్యదర్శి కోళ్ల సీతారాం, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు ఉప్పులూరి చంద్రశేఖర్, పామర్తి వెంకట్రామయ్య, ఎండీ షబీనా తదితరులు పాల్గొన్నారు.

'హమాలీలకు కార్మిక చట్టాలు అమలు చేయాలి'

నినదిస్తున్న నాయకులు, కూలీలు

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: హమాలీ కార్మికులకు సమగ్ర కార్మిక చట్టాన్ని అమలు చేసి ఈఎస్ఐ, బీమా సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా కమిటీ కోరింది. శుక్రవారం భీమవరం హమాలీ కార్మికుల సమావేశాన్ని డి.నాగేశ్వరరావు అధ్యక్షతన సీఐటీయూ కార్యాలయంలో నిర్వహించారు. హక్కుల సాధన కోసం ఫిబ్రవరి 12న నిర్వహించే దేశవ్యాప్త సమ్మెలో హమాలీ కార్మికులు పాల్గొనాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు పిలుపునిచ్చారు.

రైతులకు అండగా కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే

పాస్ పుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే రామాంజనేయులు, నాయకులు

యనమదుర్రు(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: రైతుల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తోందని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు అన్నారు. యనమదుర్రులో శుక్రవారం నిర్వహించిన పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత వైకాపా పాలనలో రైతులు అన్ని విధాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. దానికి భిన్నంగా ఇప్పుడు ప్రభుత్వం రైతుల కోసం పని చేస్తోందన్నారు. రాజముద్రతో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ అనేది ఎంతో మంచి నిర్ణయమన్నారు. తప్పులు లేకుండా వాటిని అందించడంపై అధికారులు శ్రద్ధ చూపాలని సూచించారు. కృష్ణబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ గంటా త్రిమూర్తులు, తహసీల్దార్ రావి రాంబాబు, సర్పంచి బూరాబత్తుల రామ్మూర్తి, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

కోలనపల్లి(కాళ్ల), న్యూస్‌టుడే: రైతుల సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప సభాపతి కనుమూరు రఘురామకృష్ణరాజు అన్నారు. కాళ్ల మండలం కోలనపల్లిలో శుక్రవారం పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో పాల్గొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పాస్ పుస్తకంపై జగన్ ఫొటోతో ఉన్నవాటి స్థానంలో కూటమి ప్రభుత్వం రాజముద్ర, క్యూఆర్ కోడ్‌తో పాస్‌పుస్తకాలు అందిస్తోందని తెలిపారు. వీటిలో ఏదైనా లోపాలు ఉంటే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కరించుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచి కొణకంచి సూర్యనారాయణమూర్తి, తెదేపా మండల అధ్యక్షుడు ఆరేటి వెంకటరత్న ప్రసాద్, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

శాశ్వత నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాతకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ధర్మకర్తలు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయంలో శాశ్వత నిత్యాన్నదాన పథకానికి పట్టణానికి చెందిన సుంకర శ్యామల, బ్రహ్మాజీరావు దంపతుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ. 1,12,000 విరాళం సమర్పించారు. వారితో ప్రధానార్చకుడు మల్లికార్జునశర్మ ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయం తరపున అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రం, ప్రసాదం ధర్మకర్తలు పాపోలు ఏడుకొండలు, గొంతిన రమణ అందజేసినట్లు ఆలయ సహాయ కమిషనర్ బి.ఎం.నగేశ్ తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE (SENIOR DIVISION), MADANAPALLI
IP.NO.9 OF 2022
Petitioner: Godditi Kiran Kumar
Vs
Respondents: Appikatla Sunitha and others
NOTICE TO 7th RESPONDENT
R-7 Hari, S/o. Ramaraju, Prop of Lakshmi Ganapathi Medical and Sugical, D.No.227-39/0, Prakash Chowk, Bhimavaram -534201. (R-7)
Please take notice that the above I.P.is posted for giving notice to you on 17-02-2026 to appear before the Honourable court at 10.30 A.M on that day either by person or through your counsel to represent to matter on your behalf if you fail to appear on that day before the Honourable court the matter will be decided in exparte.
(By Order of the Court)
Hearing Date: 17-02-2026
Time: 10:30AM.
C.R.REDDAPPA REDDY B.COM, LLB.,
K.SRINIVASULU B.A.,LLB.,
Advocate for Petitioner, Madanapalli

మహారాజ శ్రీ తాడేపల్లిగూడెం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
EP NO.54/2025 O.S No. 439/2021
బిట్వీన్ :
ఉప్పలపాటి శేషారత్నం ... D.H.R
Vs
1. పులమోలు వల్లీ ప్రియ
2. పులమోలు అభిలాష్ @ సాయి
3. పులమోలు విజయలక్ష్మి
... J.D.Rs
(J.D.Rs 2 & 3 మైనర్లు అయినందున వారి తరపున సంరక్షకురాలు తల్లి అయిన 1st J.D.R)
పై నంబరు ఎగ్జిక్యూషన్ పిటీషన్ నందు DHR వేలం కొరకు దాఖలు చేయగా సదరు పిటీషన్ నందు JDRs అయిన పులమోలు వల్లీ ప్రియ, W/o లేటు వెంకటరత్నం, D/o తమ్మినీడి శేషగిరి, అండలూరు, వీరావాసరం మండలం మరియు వారి కుమారుడు పులమోలు అభిలాష్ @ సాయి మరియు వారి కుమార్తె పులమోలు విజయలక్ష్మి గార్లు కోర్టు నోటీసు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు JDRs కు నోటీసులు Substituted సర్వీసు ద్వారా అమలు చేయుటకుగాను ఉత్తర్వులు యిచ్చినారు. కావున పైన ఉదహరించిన ప్రతివాదులు/JDRs ది.19-02-2026న పై కోర్టులో ఉదయం 10.30 గంటలకు ప్రత్యక్షముగా గాని, పరోక్షముగా గాని హాజరయి తమ అక్షేపణలు తెలుపగలరు. లేని యెడల వారి పరోక్షమున తీర్పు గావింతురు అని తెలియజేయడమైనది.
తాడేపల్లిగూడెం 04-02-2026 చిత్తగించవలెను D.H.R తరపు అడ్వకేటు

మురుగు.. రహదారులపై పరుగు

ఎఫ్‌సీఐ గోదాముల పక్కన కాలువలో పొక్లెయిన్‌తో పూడికతీత పనులు

భీమవరంలోని చినరంగనిపాలెం, ఇండస్ట్రియల్ ఏరియాల్లో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా మారింది. కాలువలన్నీ పూడికపోవడంతో మురుగు నీరు రహదారులపైకి పోటెత్తింది. కాలనీవాసులంతా మురుగులోనే రాకపోకలు సాగిస్తున్నారు. నిల్వ ఉన్న నీటిలో దోమలువ్యాప్తి చెందడంతో రోగాలబారిన పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పరిశీలించి కాలనీ అవసరాలకు అనుగుణంగా కాలువలు నిర్మించాలని కోరుతున్నారు. - ఈనాడు, భీమవరం

ఇండస్ట్రియల్ ఏరియాలో రహదారిపై ఇలా..

అల్లుకున్న ప్రమాదం

కాళ్ల, న్యూస్‌టుడే: ప్రధాన కూడలిలో రహదారి పక్కన ఉన్న విద్యుత్తు స్తంభంతో పాటు తీగల ఆధారంగా రెండో వైపునకు పాకి ప్రమాదకరంగా కనిపిస్తోంది. దీని వల్ల కొన్ని సందర్భాల్లో విద్యుత్తు అంతరాయం ఏర్పడుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. సాధారణ మరమ్మతులు, తీగలకు అడ్డువచ్చిన చెట్లు తొలగింపు అంటూ విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్న అధికారులకు ఇవి కానరావడం లేదా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.

అన్న క్యాంటీన్‌లో ఆహారంపై ఆరా..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జువ్వలపాలెంరోడ్డులోని 35వ వార్డు అన్న క్యాంటీన్‌ను కలెక్టర్ చదలవాడ నాగరాణి శుక్రవారం పరిశీలించారు. ఆహార పదార్థాల నాణ్యతపై అక్కడ భోజనం చేస్తున్నవారిని అడిగి తెలుసుకున్నారు. పదార్థాలను స్వయంగా రుచి చూశారు. భీమవరం కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులకు కళ్లజోళ్ల పంపిణీ..

చినఅమిరం(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో చినఅమిరం ఉన్నత పాఠశాల విద్యార్థులకు శుక్రవారం కళ్లజోళ్లు పంపిణీ చేశారు. నాలుగు నెలల కిందట ఇక్కడ 600 మంది విద్యార్థులకు ఉచిత నేత్ర పరీక్షలు చేశారు. వారిలో 30 మందికి అంధత్వ సమస్య ఉన్నట్లు గుర్తించారు. ఇప్పుడు ప్రభుత్వం ద్వారా వారికి కళ్లజోళ్లను అందజేశారు. ప్రభుత్వ నేత్రవైద్యుడు రామకృష్ణ, ప్రధానోపాధ్యాయిని అనురాధ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరం ఒకటో పట్టణానికి చెందిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై కృష్ణాజీ తెలిపిన వివరాల ప్రకారం 15వ వార్డుకు చెందిన ఎన్.సురేశ్(55) ప్రైవేటు పనులు చేస్తుంటారు. గురువారం సాయంత్రం మద్యం తాగి ఇంటికి వెళ్లగా ఇంట్లో ఘర్షణ జరిగింది. అనంతరం బయటకు వెళ్లాడు. తాగడం మానుకోలేకపోతున్నానని, తాగడానికి డబ్బులు ఉండకపోవడంతో చచ్చిపోవాలనుకుంటున్నానని కుమారుడికి ఫోన్ చేసి చెప్పాడు. పురుగుమందు తాగానని, భీమవరం ప్రాంతీయ ఆసుపత్రి దగ్గర ఉన్నానని చెప్పడంతో అతని భార్య, కుమారుడు వచ్చేటప్పటికి పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్సకు పట్టణంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందగా కుమారుడు మహేశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

నిందితుడికి రూ.10 వేల జరిమానా.. ఉండి, న్యూస్‌టుడే: పోలీసు స్టేషన్‌లో కానిస్టేబుల్ విధులకు ఆటంకం కలిగించి ఎస్సై గదిలోకి ప్రవేశించారనే కేసులో ఉండికి చెందిన ఒక వ్యక్తికి రూ.10 వేల జరిమానా విధిస్తూ భీమవరం ద్వితీయ శ్రేణి ఏజేఎఫ్‌సీఎం కోర్టు న్యాయమూర్తి నామాల జ్యోతి తీర్పునిచ్చారని ఎస్సై నసీరుల్లా శుక్రవారం రాత్రి తెలిపారు. 2020 ఫిబ్రవరి 17న ఉండిలో జరిగిన ఒక దాడి కేసుకు సంబంధించి కొండ్రొతుపేటకు చెందిన బొప్పడాల రాంబాబు కానిస్టేబుల్ ఎన్.శ్రీనివాసరావు విధులకు ఆటంకం కలిగించి ఎస్సై గదిలోకి ప్రవేశించారనేది నిందారోపణ. నిందితుడికి రూ.10 వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారని ఎస్సై తెలిపారు.

అదనపు కట్నం వేధింపులపై ఫిర్యాదులు.. భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: తన భర్త, అత్తమామలు అదనపు కట్నం తేవాలని వేధిస్తున్నారంటూ ఒకటో పట్టణానికి చెందిన భాగ్యదీప్తి ఫిర్యాదు చేశారని పోలీసులు తెలిపారు. ఏలూరుకు చెందిన జయరాం వంశీతో నాలుగేళ్ల కిందట వివాహమైందన్నారు. ఏఎస్సై జుల్ఫాకర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారన్నారు.

లోసరి(భీమవరం గ్రామీణ), న్యూస్‌టుడే: అదనపు కట్నం తేవాలని వేధిస్తున్నాడంటూ లోసరి పంచాయతీ బర్రెవానిపేటకు చెందిన నాగిడి క్రాంతిరేఖ ఫిర్యాదు చేసినట్లు గ్రామీణ ఎస్సై వీర్రాజు తెలిపారు. ఈ మేరకు ఆమె భర్త సోమశేఖర్‌పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

విద్యుత్తు మోటార్ల చోరీ.. ఆకివీడు, న్యూస్‌టుడే: మండలంలోని కోళ్లపర్రుకు చెందిన కేశిరెడ్డి శ్రీనివాసరావు గ్రామ సమీపంలో 2.5 ఎకరాల చెరువు లీజుకు తీసుకుని రొయ్యల సాగుచేస్తున్నారు. గత ఏడాది నవంబరు 11వ తేదీ రాత్రి 8 గంటలకు చెరువు దగ్గర ఏరియేటర్లు ఆఫ్ చేసి ఇంటికి వెళ్లారు. మరుసటి రోజు వచ్చి చూస్తే 6 ఏరియేటర్లలోని విద్యుత్తు మోటార్లు కనిపించలేదు. దీంతో ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

రహదారి ప్రమాదంలో ఇద్దరికి గాయాలు.. ఆరేడు (ఉండి), న్యూస్‌టుడే: ఆరేడులో రాష్ట్రీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాలతో ఇద్దరు యువకులు భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన ఆలస్యంగా వెలుగుచూసింది. శుక్రవారం నమోదైన కేసు వివరాలిలా ఉన్నాయి. ఏలూరు జిల్లా టి.నరసాపురానికి చెందిన గొండే భరత్‌కుమార్, అతడి స్నేహితుడు మద్దిపాటి మదుబాబు బుధవారం జంగారెడ్డిగూడెం నుంచి ద్విచక్ర వాహనంపై భీమవరానికి బయలుదేరారు. ఆరేడు సమీపంలో ద్విచక్ర వాహనాన్ని పొక్లెయిన్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. క్షతగాత్రులను భీమవరంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. భరత్‌కుమార్ శుక్రవారం ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

రేపు జిల్లా యాదవ సంఘం ప్రమాణ స్వీకారం..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పశ్చిమ గోదావరి జిల్లా యాదవ సంఘం ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని భీమవరంలో ఆదివారం నిర్వహించనున్నారు. ఆనంద ఫంక్షన్ హాల్‌లో ఆ రోజు ఉదయం 10 గంటలకు జరిగే కార్యక్రమంలో అధ్యక్షుడిగా కందుల భానుప్రసాద్ యాదవ్ ప్రమాణ స్వీకారంతోపాటు విస్సాకోడేరు వంతెన సమీపంలోని సంఘం జిల్లా కార్యాలయ ప్రారంభోత్సవాల్లో యాదవ సంఘీయులు పాల్గొని విజయవంతం చేయాలని సంఘం ప్రతినిధులు ఒక ప్రకటనలో కోరారు.

అలరించిన సినీ సంగీత విభావరి..

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: మావుళ్లమ్మ ఆలయ వార్షికోత్సవాలు ముగింపు దశకు చేరడంతో అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం రాత్రి ఆలయ కళా వేదికపై వెంకి ఆర్కెస్ట్రా (భీమవరం) వారిచే సినీ సంగీత విభావరిలో గాయనీ గాయకులు నేటితరం యువళ గీతాలతో యువతను విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం మావుళ్లమ్మ నాట్యమండలి సమర్పించు 'రెండు రత్నములు' నాటకం ప్రదర్శించారు.

అవి ఇవి అన్నీ

ప్రణాళికబద్ధంగా చదివి ఉత్తీర్ణత సాధించాలి..

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు సూచించిన విధంగా విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని సమగ్ర శిక్షా ఏపీసీ శ్యాంసుందర్ అన్నారు. రాయకుదురు జడ్పీ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఆయన సందర్శించి పది విద్యార్థులతో మాట్లాడారు. అనంతరం పాఠశాలలో ప్లస్‌టూ విద్యార్థుల కోసం నూతనంగా నిర్మిస్తున్న ప్రయోగశాలను పరిశీలించారు. ప్రధానోపాధ్యాయుడు కానుకొలను శ్రీనివాసరావు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: క్యాన్సర్ నివారణ దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీల్లో విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేసినట్లు డీఎంహెచ్‌వో గీతాబాయి తెలిపారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలో గుర్తించేలా ప్రజల్లో అవగాహన కల్పించి చైతన్యపరచడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు.

ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ..

వీరవాసరం, న్యూస్‌టుడే: వీరవాసరం పంచాయతీ సర్పంచి చికిలే మంగతాయారు అధ్యక్షతన శుక్రవారం పంచాయతీ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలో 2024-25 ఆర్థిక సంవత్సరంలో రూ. 55 లక్షలతో చేపట్టిన 79 పనులకు సంబంధించి సామాజిక తనిఖీ చేసినట్లు సిబ్బంది వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి కె.లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్.ఎఫ్.ఐ. ఆధ్వర్యంలో ఆందోళన..

ఉండి, న్యూస్‌టుడే: తిరుపతిలోని మోహన్‌బాబు విశ్వవిద్యాలయంలో ఫీజుల రూపంలో అక్రమంగా వసూలు చేసిన మొత్తాన్ని విద్యార్థులకు అందజేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బి.గణేశ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉండిలో విద్యార్థులు శుక్రవారం నిరసన వ్యక్తంచేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, మండల కార్యదర్శి కె.గోవింద్, సహాయ కార్యదర్శి రేష్మ, సాయి ఫణి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఆర్‌డీఎస్ విద్యార్థులకు ఉద్యోగాలు..

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఆర్ఆర్‌డీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ప్రాంగణ నియామకాలు నిర్వహించారు. కేప్ స్టోన్ సర్వీసెస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో వివిధ కంపెనీలు పాల్గొన్నాయి. పలు కళాశాలలకు చెందిన 70 మంది ప్రాంగణ నియామకాలకు హాజరు కాగా 30 మంది ఉద్యోగాలు పొందారని తాత్కాలిక ప్రిన్సిపల్ అరవింద స్వామి తెలిపారు. ప్రాంగణ నియామకాల్లో ఉద్యోగాలు పొందిన ఆర్ఆర్‌డీఎస్ విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారన్నారు.

ఈ యాక్సిస్ వాహనం ప్రారంభం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని శ్రీకృష్ణ సుజుకి షోరూమ్‌లో సరికొత్త హంగులతో బ్యాటరీ వాహనం ఈ యాక్సిస్‌ను శుక్రవారం ప్రారంభించారు. డీటీసీ కేఎస్ఎంవీ కృష్ణారావు, ప్రసాద్, శ్రీకృష్ణ సుజుకి స్టాఫ్ పాల్గొన్నారు. ఈ యాక్సిస్ 4 రెట్లు లాంగ్ ఆర్ బ్యాటరీ లైఫ్, అద్భుతమైన బైక్ స్కీమ్‌తో లభిస్తుందని డీటీసీ తెలిపారు.

నాణ్యతలో రాజీ వద్దు..

ఆకివీడు, న్యూస్‌టుడే: అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తిచేయాలని ఏఎంసీ ఛైర్మన్ బొల్లా వెంకట్రావు గుత్తేదారులకు సూచించారు. శుక్రవారం ఆయన 7వ వార్డు పరిధిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి మాట్లాడారు. తెదేపా పట్టణ అధ్యక్షుడు గంధం ఉమా, డీవీ రమణమూర్తి, కిమిడి నాగరాజు, పెద్దిరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

వానొస్తే బురద .. ఎండ కాస్తే దుమ్ము

18 వార్డు నివేదన
జనాభా- 3,900

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జాతీయ రహదారి పక్కన..ఓ వైపు రైల్వే స్టేషన్.. మరోవైపు బస్టాండు విస్తరించిన వార్డు ఇది. గ్రామీణ దారుల కంటే ఇక్కడి రహదారులు అధ్వానంగా తయారై వానొస్తే ముంపు బారిన పడుతూ ఎండకు దుమ్ము రేగుతున్నాయి. వాహనాలు వెళ్లేటప్పుడు రాళ్లు లేచి ఇళ్ల కిటికీ అద్దాలు పగులుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. దీనిపై పురపాలక కమిషనర్ కె. రామచంద్రారెడ్డి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పరిశీలించి వెంటనే సమస్య పరిష్కరిస్తానని తెలిపారు.

ప్రధాన సమస్యలు.. డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఔట్‌లెట్లు లేకపోవడంతో వర్షాకాలంలో ముంపు, వేసవిలో మురుగు ఇబ్బందులున్నాయి

- వీధి దీపాలు వెలగడం లేదు. సచివాలయంలో ఫిర్యాదు చేసినా ఫలితం ఉండదు
- రహదారుల అంచుల్లోకి వెళ్తే పడిపోతున్నారు. కొంతభాగం పనులు అసంపూర్తిగా మిగిలాయి
- పైపులైన్ల లీకేజీ కారణంగా కలుషిత నీరు కుళాయిల్లోంచి వస్తోంది.

రాళ్లు లేచిన దారిలో ప్రయాణికుల పాట్లు

IN THE COURT OF THE CIVIL JUDGE (SENIOR DIVISION): BHIMAVARAM
S.O.P.No. 1/2026
Petitioner: Madipalli Annapurna Devi alias Guggilam Annapurna Devi Sresty D/o Madipalli Sri Krishna Murthy W/o Guggilam Chalamaiah Sresty Rep., by her GPA Holder Madipalli Chandra Sekhara Subrahmaneswara Swamy, R/o Bhimavaram
Respondent: Addepalli Mani Kumari
Respondent: Addepalli Mani Kumari, W/o Gopala Krishna, D/o (Late) Madipalli Sri Krishna Murthy, Sector 8, Plot 80, Muvvalavanipalem, (M.V.P. Colony), Visakhapatnam, AP 530 041.
The above named petitioner has filed the above succession O.P. to issue a succession certificate in her name so as to enable her to receive the half share of the dividends and shares, in the petition "A" and "B" schedule shares, held by the deceased petitioner's parents 1. Madipalli Sri Krishna Murthy and 2. Madipalli Chandravathi. It is made known by this publication to all the public that if the respondent or any others have any objections, they have to appear before this Hon'ble Court at 10.30 A.M. on 20-2-2026 and submit their objections. Or else the above petition will be decided in the absence of the respondent and others and Succession certificate will be granted in the name of the petitioner.
Sd/- K.V.Suryanarayana, Advocate
Bhimavaram, Bhimavaram-1, W.G.Dt.
Dt. 5-02-2026 A.P., Cell: 98494 04488

శ్రద్ధాంజలి

చెదరని చిరునవ్వుతో, అందరినీ ఆప్యాయంగా పలకరించే మహోన్నత వ్యక్తి, మా కుటుంబ మార్గదర్శకురాలు
శ్రీమతి ఆకన సత్యవతి గారు మృతికి చింతిస్తూ...
శేరేపాలెం (కొత్తపాలెం)
జననం: 01-01-1944 మరణం: 27-01-2026 శోకతప్త హృదయాలతో...
భర్త: ఆకన నాగేశ్వరరావు (లేటు)
కుమారులు: కోడళ్లు:
ఆకన రామాంజనేయులు (రాము) - ఆదిలక్ష్మి
ఆకన వెంకటేశ్వరరావు (బుజ్జి) - సూర్యకుమారి
కుమార్తె: అల్లుడు:
అందే లక్ష్మీకుమారి - వీరవెంకట సత్యనారాయణ M.Sc.,
మనుమలు, మనుమరాళ్లు:
ఆకన లక్ష్మీదుర్గాకృష్ణకాంత్ - హిమ వెంకటలక్ష్మీభార్గవి
B.Tech., Software Engineer Director: Vignesh Scientific Technologies
డా॥ ఆకన మోహన్ ఫణీంద్ర M.B.B.S. (Army Major)
ఆకన లోకేష్ కల్కి మణిసాయి (Ph.D.) USA
ఆకన దుర్గా నాగమల్లేశ్ B.Tech., Software Engineer
అందే సందీప్ B.Tech., Software Engineer
అందే రమాదేవి B.Tech., (BME)
పెద్దకర్మ: ది. 08-02-2026 (ఆదివారం) మొగల్తూరు మండలం, శేరేపాలెం (కొత్తపాలెం) గ్రామంలోని మా స్వగృహం నందు జరుపబడును.

(c) eenadu

నరసాపురం
• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

15 నుంచి శివరాత్రి మహోత్సవాలు

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు పరిధి కొత్తపేటలో ఉన్న భద్రకాళీ వీరభద్ర స్వామి ఆలయంలో మహాశివరాత్రి మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు దేవస్థానం ఛైర్మన్ వట్టం గణేశ్వరరావు తెలిపారు. ఆలయ ప్రాంగణంలో శుక్రవారం పాలక మండలి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15 నుంచి 22వ తేదీ వరకు ఉత్సవాలు జరుగుతాయన్నారు. మహాశివ రాత్రి రోజున అభిషేకాలు, 500 కలశాలతో ఊరేగింపు, సాయంత్రం గ్రామోత్సవం, అనంతరం నిప్పుల గుండం వేడుక జరుగుతాయన్నారు. సభ్యులు బాసిన వీర్రాజు, బాసిన సత్యనారాయణ, మానెం బసవరాజు, ఆనెం భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉమా సోమేశ్వరస్వామికి రుద్రాభిషేకం

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: స్థానిక లింగాలవీధిలో ఉన్న ఉమాసోమేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం రుద్రాభిషేకం చేశారు. రాత్రి స్వామి, అమ్మవార్ల కల్యాణం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వైభవంగా శిర్డీ సాయిబాబా ఊరేగింపు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం స్వరాజ్య రామం వీధిలో ఉన్న శిర్డీసాయి మందిరం వార్షికోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. దీనిలో భాగంగా శుక్రవారం 108 కలశాలతో తెచ్చిన గోదావరి జలాలతో బాబాకు అభిషేకం చేశారు. సాయంత్రం మేళతాళాలు, విచిత్ర వేషధారణ కళాకారుల నృత్యాలు, బాణసంచా కాల్పులతో బాబాను పుర వీధుల్లో ఊరేగించారు.

మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణమైతే.. దానికి తల్లిదండ్రులు బాధ్యత వహించాల్సి వస్తుందని సీఐ బి. యాదగిరి పేర్కొన్నారు. నరసాపురం పట్టణంలో పోలీసులు శుక్రవారం వాహన తనిఖీలు చేపట్టగా 14 ఏళ్ల బాలుడు ద్విచక్ర వాహనంపై మరో ఇద్దరిని ఎక్కించుకుని వెళ్తు పట్టుబడ్డాడు. దీంతో సీఐ అతడి తల్లిదండ్రులను పిలిపించి కౌన్సెలింగ్ ఇచ్చారు. మైనర్లకు వాహనాలు ఇస్తే బండి యాజమాని, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

బాల్య వివాహాలు నేరం

మొగల్తూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు పి.విజయకుమారి పేర్కొన్నారు. బాల్య వివాహ ముక్తిభారత్ కార్యక్రమంలో భాగంగా మొగల్తూరు పంచాయతీ పరిధి పితానివారిపాలెంలో శుక్రవారం నిర్వహించిన అవగాహన కార్యక్రమాల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.

చికిత్స కోసం.. ప్రయాసల ప్రయాణం!

గ్రామీణ ఆసుపత్రుల్లో అందని వైద్య సేవలు

పాలకొల్లు, పాలకొల్లుమార్కెట్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో తగినన్ని వైద్యశాలలు లేకపోగా.. ఉన్న వాటిలోనూ వైద్యులు, సిబ్బంది కొరతతో రోగులకు అవస్థలు తప్పడం లేదు. గైనకాలజిస్టు అందుబాటులో లేకపోవడంతో నెలలు నిండిన గర్భిణులు, బాలింతలు సైతం వ్యయ ప్రయాసలకోర్చి పట్టణాల్లో ప్రాంతీయ ఆసుపత్రుల వరకు రావాల్సి వస్తోంది.

ఇదీ పరిస్థితి.. ప్రతి 30వేల మందికి ఒక ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉండాలనే నిబంధన ఉంది. కానీ పాలకొల్లు మండలంలో సుమారు 70 వేల జనాభా ఉంటే లంకలకోడేరులో మాత్రమే పీహెచ్‌సీ ఉంది. దీంతో ఇతర గ్రామాలకు పేదలు పట్టణంలో ప్రాంతీయ ఆసుపత్రిని ఆశ్రయించాల్సి వస్తోంది. ఎంతదూరమైనా.. ఒంట్లో ఓపిక లేకున్నా కాళ్లు ఈడ్చుకుంటూ రావాల్సిన పరిస్థితి. పాలకొల్లు మండలం అరట్లకట్టకు చెందిన దివ్యాంగుడు బి.ఏడుకొండలు ఎముకలకు సంబంధించిన చికిత్స కోసం మారుమూల గ్రామం నుంచి మరొకరి సహకారం తీసుకుని పాలకొల్లు వరకు రావాల్సి వచ్చిందంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఈ అంశంపై డిప్యూటీ డీఎంహెచ్‌వో వరప్రసాద్ స్పందిస్తూ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.

• ఈ వృద్ధుడి పేరు పి. వీర్రాజు. ఊరు శివదేవుని చిక్కాల. అనారోగ్య సమస్యలతో 12 కిలోమీటర్ల దూరంలో ఉన్న పాలకొల్లు ప్రాంతీయ ఆసుపత్రికి శుక్రవారం వచ్చారు. ఈయనకు ఎర్ర రక్తకణాల శాతం తక్కువగా ఉందని వైద్య పరీక్షల్లో తేలింది. సమీప ఆసుపత్రుల్లో వైద్యం అందే అవకాశం లేక ఇంత దూరం రావాల్సి వచ్చిందని ఈ పెద్దాయన వాపోయారు.

• యలమంచిలి మండలం మేడపాడుకు చెందిన గర్భిణి కేవీ నాగలక్ష్మి స్థానిక పీహెచ్‌సీలో గైనకాలజిస్టు లేకపోవడంతో పాలకొల్లు ఆసుపత్రికి రావాల్సి వచ్చిందని తెలిపారు. ప్రస్తుతం మేడపాడు- పాలకొల్లు రహదారి పనులు జరుగుతుండటంతో ఆటోలు, బస్సులు తిరగడం లేదు. కానీ వైద్య సేవల నిమిత్తం ఈమె కుటుంబ సభ్యుడితో కలిసి ద్విచక్రవాహనంపై మరో మార్గంలో అతికష్టమ్మీద ఆసుపత్రికి చేరుకున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

వినతి స్వీకరిస్తున్న ఎమ్మెల్యే నాయకర్

నరసాపురం, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన 'ప్రజా దర్బార్'లో ఆయన పాల్గొని వినతులు స్వీకరించారు. సంక్షేమ పింఛన్లు, ఇళ్లస్థలాలు, ఇతర పథకాల మంజూరు కోరుతూ పలువురు వినతులు అందించారు. వీటికి పరిష్కారానికి వెంటనే చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. • తమకు జీఎన్ఎంలుగా అవకాశం కల్పించాలని కోరుతూ స్టాఫ్ నర్సులు ఎమ్మెల్యే నాయకర్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు.

తెదేపా కార్యాలయంలో.. నరసాపురం, న్యూస్‌టుడే: పట్టణంలోని తెదేపా కార్యాలయంలో 'ప్రజా వినతుల పరిష్కార వేదిక'ను ఏఎంసీ ఛైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఆయనతో పాటు పలువురు నాయకులు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వీటిని పరిష్కారం నిమిత్తం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజుతో కలిసి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామన్నారు. నాయకులు కొప్పాడ రవీంద్రనాథ్‌ఠాగూర్, శిరిగినీడి రాజ్యలక్ష్మి, వాతాడి ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో చదివితే ఉన్నతి

విద్యార్థికి జ్ఞాపిక అందిస్తున్న సంస్థ సభ్యులు

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం దిగమర్రు జడ్పీ ఉన్నత పాఠశాలలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం కెరీర్ గైడెన్స్‌పై శుక్రవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సంస్థ అధ్యక్షుడు బి.రామాకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివితే నిర్దేశిత లక్ష్యాలను చేరుకొని ఉన్నత స్థాయికి ఎదగవచ్చన్నారు. అనంతరం 8, 9, 10 తరగతుల విద్యార్థులకు ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

గ్రూప్-2 విజేతకు సత్కారం

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పూర్వ విద్యార్థులు ఈ తరం విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలుస్తున్నారని నరసాపురంలోని మిషన్ హైస్కూల్ సెక్రటరీ, కరస్పాండెంట్ టి.సామ్యుల్ బాబు అన్నారు. ఇటీవల వెలువడిన గ్రూప్- 2 ఫలితాల్లో ఈ పాఠశాల పూర్వ విద్యార్థి శేరు తాతయ్య ఉప తహసీల్దారుగా కొలువు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు శుక్రవారం ఆయనను ఘనంగా సత్కరించారు. విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని చేరుకొనే వరకు పోరాడుతూనే ఉండాలని.. అప్పుడే విజయం సాధించగలరని ప్రధానోపాధ్యాయుడు విజయానంద్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం : 80085 74504	ఆచంట: 90631 44737
పాలకొల్లు : 80085 74510	వాసవీ పెనుగొండ: 80085 74469
పోడూరు : 90631 44741	పెనుమంట్ర: 91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పువ్వాడ వారి వీధిలో మురుగు నిలిచిపోతోంది. - ఆర్. శ్రీనివాస్, నరసాపురం
✔ డ్రెయినేజీని శుభ్రం చేయిస్తాం. - పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: ?వాసవీమాత ఆలయ వీధిలో డ్రెయిన్ పూడిపోవడంతో మురుగు నిలిచిపోయి దుర్వాసన వస్తోంది. - సి.సత్యనారాయణ రెడ్డి, వాసవీ పెనుగొండ
✔ పూడిక తీయిస్తాం. - కృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి

మొగల్తూరు, న్యూస్‌టుడే: ? ప్రధాన రహదారిలో వీధి దీపాలు వెలగడం లేదు. - సత్యనారాయణ, కేపీపాలెం
✔మరమ్మతులు చేయిస్తాం. - నవీన్ కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో

వీధిదీపాలకు మరమ్మతులు.. **వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే:** కోడిపందేల దిబ్బ కాలనీలో వీధి దీపాల సమస్యపై ఈ నెల 4న ప్రచురితమైన వార్తకు సర్పంచి శ్యామలాసోని, కార్యదర్శి టి.కృష్ణారెడ్డి స్పందించి మరమ్మతులు చేయించారు.

ప్రమాదకర తీగల తొలగింపు.. **పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే:** దగ్గులూరులో అంగన్‌వాడీ కేంద్రం వద్ద పరివర్తకం దిగువన తీగలు ప్రమాదకరంగా ఉన్న తీరుపై ఈ నెల 6న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. దీనిపై ఏఈ శ్రీనివాసరావు స్పందించి తీగలు, ఫ్యూజు బ్యాక్సును సరిచేయించారు.

శ్రద్ధాంజలి

చెదరని చిరునవ్వుతో,
అందరినీ ఆప్యాయంగా
పలకరించే మహోన్నత వ్యక్తి,
మా కుటుంబ మార్గదర్శకురాలు
శ్రీమతి ఆకన సత్యవతి గారి
మృతికి చింతిస్తూ..
శోకతప్త హృదయాలతో...
శ్రీమతి ఆకన సత్యవతి గారు
శేరేపాలెం (కొత్తపాలెం)
జననం: 01-01-1944 మరణం: 27-01-2026
భర్త: ఆకన నాగేశ్వరరావు (లేటు)
కుమారులు: / కోడళ్ళు:
ఆకన రామాంజనేయులు (రాము) - ఆదిలక్ష్మి
ఆకన వెంకటేశ్వరరావు (బుజ్జి) - సూర్యకుమారి
కుమార్తె: / అల్లుడు:
అందే లక్ష్మీకుమారి - వీరవెంకట సత్యనారాయణ M.Sc.,
మనుమలు, మనుమరాలు:
ఆకన లక్ష్మీదుర్గాకృష్ణకాంత్ - హిమ వెంకటలక్ష్మీభార్గవి
B.Tech., Software Engineer Director: Vignesh Scientific Technologies
డా॥ ఆకన మోహన్ ఫణీంద్ర M.B.B.S. (Army Major)
ఆకన లోకేష్ కల్కి మణిసాయి (Ph.D.) USA
ఆకన దుర్గా నాగమల్లేశ్ B.Tech., Software Engineer
అందే నవీన్ B.Tech., Software Engineer
అందే రమాదేవి B.Tech., (BME)
పెద్దకార్యం: ది. 08-02-2026 (ఆదివారం) మొగల్తూరు మండలం, శేరేపాలెం (కొత్తపాలెం) గ్రామంలోని మా స్వగృహం నందు జరుపబడును.

శ్రద్ధాంజలి

మంచితనానికి మారుపేరుగా
కల్మషం ఎరుగని మంచి
మనసుతో మా అందరి
హృదయాలలో నిలిచిన
అమృతమూర్తి
శ్రీమతి కంచర్ల
అన్నపూర్ణ గారి
మరణానికి
చింతిస్తూ..
శోకతప్త
హృదయాలతో..
శ్రీమతి కంచర్ల అన్నపూర్ణ గారు
W/o. కంచర్ల శ్రీరామమూర్తి (లేటు)
LB చర్ల (బైనపాలెం)
కుమారులు: కంచర్ల త్రినాథులు (బాబ్జి) కోడళ్ళు: వెంకటరమణ
కంచర్ల రామకృష్ణ శ్రీలక్ష్మీ శారద
కంచర్ల నరసింహమూర్తి (తాతాజి) భవానితాయారు
శ్రీ దివ్య జ్యూయలర్స్, నరసాపురం
మనుమలు: కంచర్ల రఘురామ్ యమున
పంచాయతీ డెవలప్‌మెంట్ ఆఫీసర్ GMSK
కంచర్ల సూరిబాబు దుర్గానాగలక్ష్మి MCA
శ్రీకర్ జ్యూయలర్స్, నరసాపురం
మనుమరాండ్రు: శ్రీగిరిశెట్టి మానస M.Com జగదీష్
AGM, Green Co. Pvt. Ltd.
కోర్ల సురేఖనందిని B.Sc. సతీష్ బాబు
Software Engineer, France
పసుపులేటి నవీన B.Sc. Computers ప్రేమ్‌రాజ్
Sub Inspector of Police, అత్తిలి
కంచర్ల మౌనిక, B.Com
మునిమనుమలు: శ్రీ గిరిశెట్టి జనిత్, కోర్ల షయాన్
మునిమనుమరాండ్రు: శ్రీ గిరిశెట్టి దర్శిని, కోర్ల ఇషాన్వి
పెద్దకార్యం: ది. 08.02.2026 (ఆదివారం)
L.B. చర్ల (బైనపాలెం)లో మా స్వగృహం నందు జరుగును.

సంవత్సరీకము
తేది. 08-02-2026 ఆదివారం,
ఉదయం 11 గంటల నుండి
మొగల్తూరు అగ్రహారం లో,
మా స్వగృహము నందు జరుగును
కావున తెలియపరచడమైనది.
ఇట్లు
కుటుంబ సభ్యులు
కీ॥శే॥ శ్రీ కత్తుల కృష్ణమూర్తి
(చిన్నకాపు) గారు
జననం : 1951 స్వర్గస్తం : 19-02-2025

(c) eenadu

ప్రకృతి సేద్యంతో సమాజానికి మేలు

మాట్లాడుతున్న ఏడీఏ రమేష్

మార్టేరు, న్యూస్‌టుడే: ప్రకృతి సేద్యంతో ఆరోగ్యకరమైన పంట ఉత్పత్తులను పొందవచ్చని.. దీని ద్వారా ప్రజలకు, సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఏడీఏ రమేష్ తెలిపారు. వ్యవసాయ శాఖ, డీఆర్‌డీఏ, ప్రకృతి వ్యవసాయ విభాగం ఉద్యోగులకు సమన్వయ సమావేశం మార్టేరులో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సేద్యం ద్వారా తక్కువ వ్యయంతో దిగుబడులను సైతం సాధించవచ్చని చెప్పారు. ప్రకృతి వ్యవసాయ విభాగం డివిజన్ అధికారి తిరుపతి, ఏపీఎం పి.పద్మ, ఏవో స్వరూప తదితరులు పాల్గొన్నారు.

రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి

పాస్ పుస్తకం అందజేస్తున్న తహసీల్దారు, కూటమి నాయకులు

పోడూరు, న్యూస్‌టుడే: రైతుల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని నీటి సంఘం అధ్యక్షుడు పెన్మెత్స రామభద్రరాజు పేర్కొన్నారు. రావిపాడులో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు కొత్త పాస్ పుస్తకాలు అందజేశారు. తహసీల్దారు ఎస్ఎం ఫాజిల్ మాట్లాడుతూ పాస్ పుస్తకాల్లో ఏమైనా తప్పులు దొర్లితే వెంటనే సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి సరిచేయించుకోవాలని సూచించారు. 354 మంది రైతులకు రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేశారు. సర్పంచులు పెన్మెత్స విజయలక్ష్మి, వక్షపాటి రాజేంద్రప్రసాద్, ఎంపీటీసీ సభ్యురాలు విప్పర్తి శారద, తెదేపా మండల అధ్యక్షుడు రుద్రరాజు రమేశ్‌రాజు పాల్గొన్నారు.

బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు అవకాశం

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మహాత్మా జ్యోతిబా ఫులే- ఏపీ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా కన్వీనర్ సీహెచ్ శైలజ తెలిపారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలో బాలికలకు నరసాపురం, గోపాలపురం (జంగారెడ్డిగూడెం వద్ద), ఏలూరులలో, బాలురకు సంబంధించి వేములదీవి (మత్స్యకార), పాలకొల్లు, తాడేపల్లిగూడెం, పెనుగొండ, కొవ్వూరులలో విద్యాలయాలు ఉన్నాయన్నారు. అయిదో తరగతి, ఇంటర్మీడియట్ తొలి ఏడాదిలో ప్రవేశాలకు, 6, 7, 8 తరగతుల్లో మిగిలిన ఉన్న సీట్ల భర్తీకి అర్హత పరీక్షకు హాజరయ్యేందుకు ఆన్‌లైన్ ద్వారా మార్చి 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పూర్తి వివరాలకు 98665 59627, 99595 51105 నంబర్లలో సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకం

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: రక్షణ రంగంలో ఆవిష్కరణలు, పరిశోధనలు కీలకమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్, నీతి ఆయోగ్ సభ్యుడు విజయ్ కుమార్ సారస్వత్ తెలిపారు. ఆగిరిపల్లి సమీపంలోని ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్ఆర్ఐ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, హైదరాబాద్‌కు చెందిన ఏఎస్‌టీసీ(అకాడమీ ఫర్ సైన్స్, టెక్నాలజీ అండ్ కమ్యూనికేషన్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 'డిఫెన్స్ సైన్స్ కాంక్లేవ్'ను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశ రక్షణ వ్యవస్థ ప్రపంచ దేశాలకు దీటుగా పెంపొందించే దిశగా ఈ వార్షిక బడ్జెట్ ఉండటం గమనార్హం అన్నారు. కాబట్టి ఇంజినీరింగ్ విద్యార్థులు డిఫెన్స్ రంగంలో తమ ప్రతిభా పాటవాలు చాటి దేశ సేవకు ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రక్షణ వ్యవస్థను మన యువ ఇంజినీర్లు పెంపొందించి, శత్రు దేశాలకు సవాల్ విసిరే స్థాయికి చేరారని, దానిని మరింత బాధ్యతగా ముందుకు తీసుకువెళ్లాలని మరో విశిష్ట అతిథి జేఎన్‌టీయూ హైదరాబాద్ పూర్వ వైస్ ఛాన్స్‌లర్ డా. డి. ఎన్. రెడ్డి కోరారు.

సదస్సు సావనీర్‌తో నీతి ఆయోగ్ సభ్యుడు విజయ్ కుమార్ సారస్వత్, ఇతర అతిథులు

క్షిపణి రంగంలో సూరి భగవంతం పాత్ర కీలకం

ఈ సందర్భంగా డీఆర్‌డీవో శాస్త్రవేత్తలు డా. ఎస్‌వీఎస్ నారాయణ మూర్తి, డా. అంకిత్, డా. సి. మోహనరావు, డా. ఆర్. బాల మురళీకృష్ణ, డా. మనోజ్ కుమార్‌లు తమ విలువైన సందేశాలను యువ శాస్త్రవేత్తలు, విద్యార్థులకు ఇచ్చారు. వారు మాట్లాడుతూ.. భారత క్షిపణి రంగంలో ప్రపంచంలో మొదటి మూడు స్థానాల్లో భారతదేశాన్ని నిలపడంలో డీఆర్‌డీవో పూర్వపు డైరెక్టర్ జనరల్, రక్షణ శాఖ మంత్రికి పూర్వ శాస్త్ర విజ్ఞాన సలహాదారు డా. సూరి భగవంతం కీలక పాత్ర పోషించారని అన్నారు. దేశ రక్షణ శాస్త్ర సాంకేతిక రంగంలో భారత దేశం ప్రపంచ పటంలో ప్రముఖ స్థానంలో నిలవడానికి భారత పూర్వ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, డా. సూరి భగవంతం వేసిన పునాదులే కారణమన్నారు.

సావనీర్ ఆవిష్కరణ.. అనంతరం యువ పరిశోధన శాస్త్రవేత్తలకు జ్ఞాపికలు అందజేశారు. సదస్సు సావనీరును శాస్త్రవేత్తలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జబల్‌పూర్‌కు చెందిన మంగళ్ యాతన్ యూనివర్సిటీ వైస్ ఛాన్స్‌లర్ కె. ఆర్. ఎస్. సాంబశివ రావు, కళాశాల ఛైర్మన్ డా. రావి వెంకటరావు, ప్రిన్సిపల్ డా. సి. నాగ భాస్కర్, సీఈవో ఎమ్. తేజ్ సాయి, అకడమిక్ డైరెక్టర్ జి. సాంబశివరావు, ఎ. ఎస్. టి. సి. కార్యదర్శి డా. సి. ఎల్. నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక రైళ్ల సేవల పొడిగింపు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక రైళ్ల సేవలను పొడిగిస్తున్నట్లు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్ పీఆర్వో కార్యాలయ అధికారులు తెలిపారు. మార్చి 2 నుంచి 30 వరకు ప్రతి సోమ, శుక్రవారాల్లో కాకినాడ టౌన్-మైసూరు(07033), 3 నుంచి 31 వరకు ప్రతి మంగళ, శనివారాల్లో మైసూరు-కాకినాడ టౌన్(07034) రైళ్లు నడపనున్నట్లు చెప్పారు. మార్చి 6 నుంచి 27 వరకు ప్రతి శుక్రవారం నరసాపురం- ఎస్ఎంవీటీ బెంగళూరు(07153), 7 నుంచి 28 వరకు ప్రతి శనివారం ఎస్ఎంవీటీ బెంగళూరు-నరసాపురం(07154) రైళ్లు తిరుగుతాయన్నారు.

అవగాహన కల్పిస్తే.. వేధింపుల కట్టడి

ఆచంట, న్యూస్‌టుడే: చిన్నారులకు తగిన అవగాహన కల్పించడం ద్వారా వారిపై లైంగిక వేధింపులను అడ్డుకట్ట వేయవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఆచంటలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ఇతర క్షేత్ర స్థాయి సిబ్బందికి శుక్రవారం అవగాహన, శిక్షణ శిబిరం నిర్వహించారు. వైద్యుడు కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయి సిబ్బంది చిన్నారులతో సన్నిహితంగా ఉంటూ వారికి శారీరక, మానసిక స్థితుల గురించి వివరించాలన్నారు. సామాజికంగా వారికి ఎదురయ్యే సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. ఎంపీడీవో కృష్ణమోహన్, ఎస్సై కె.వెంకటరమణ, ఎంఈవోలు సీహెచ్ శ్రీనివాస్, పి.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్వా రైతులను ఆదుకోండి

పెనుమంట్ర, న్యూస్‌టుడే: ఆక్వా రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని ఆ సంఘం రాష్ట్ర నాయకుడు బి.బలరాం డిమాండ్ చేశారు. పెనుమంట్రలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రూ. వేల కోట్ల ఆదాయం తెచ్చిపెడుతున్న ఆక్వా రంగాన్ని ప్రభుత్వాలు విస్మరించడం దారుణమన్నారు. రొయ్యల ధర విషయంలో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మేతల తయారీలో ఉపయోగించే ముడి సరకుల ధరలు తగ్గినప్పటికీ వాటి ప్రయోజనాలను తయారీ సంస్థలు రైతులకు బదలాయించడం లేదని ఆరోపించారు.

అలసత్వం వహిస్తే క్రమశిక్షణ చర్యలు: కలెక్టర్

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: విధి నిర్వహణలో అలసత్వంగా ఉంటే క్రమశిక్షణ చర్యలు తప్పవని కలెక్టర్ నాగరాణి హెచ్చరించారు. ఏకీకృత కుటుంబ సర్వే, ఆస్తుల రిజిస్ట్రేషన్ల తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆమె శుక్రవారం గూగుల్‌మీట్ నిర్వహించారు. ఈ సర్వేను తక్షణం పూర్తి చేయాలని స్పష్టం చేశారు. తగినంత సిబ్బంది ఏర్పాటు చేస్తామని అప్పటికీ లక్ష్యాలు సాధించకపోతే చర్యలు తప్పవన్నారు. కుటుంబ సర్వేలో కాళ్ల, పాలకోడేరు, పోడూరు, ఉండి మండలాలు బాగా వెనకబడి ఉన్నాయన్నారు. ఈ-కేవైసీ ప్రక్రియలో అత్తిలి, గణపవరం, పాలకొల్లు, పెనుమంట్ర, తాడేపల్లిగూడెం, ఉండి మండలాలు వెనుకబడ్డాయన్నారు. ఆయా సర్వేలపై రాష్ట్రస్థాయి అధికారులు రోజూ సమీక్షిస్తున్నారని తెలిపారు. ప్రతి మండలంలో రోజుకి 100 ఈకేవైసీలు పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీఆర్‌డీఏ పీడీ వేణుగోపాల్, డ్వామా పీడీ అప్పారావు, మత్స్యశాఖ జేసీ సురేశ్, ఏడీ ఎల్ఎల్ఎన్ రాజు, ఎంపీడీవోలు, ఎఫ్‌డీవోలు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగరాణి

★ ఉపాధి హామీ పథకానికి సంబంధించిన పనుల బిల్లుల చెల్లింపు కోసం ఫిబ్రవరి 28 నాటికి ఆపరేటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని కలెక్టర్ నాగరాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ పథకాన్ని మార్చి 31 నాటికి ముగించి ఏప్రిల్ ఒకటి నుంచి వీబీజీరామ్‌జీ పథకాన్ని ప్రారంభించనున్నారని తెలిపారు. ★ జిల్లా పరిశ్రమలు, పౌరసరఫరాల సంస్థ సంయుక్తాధ్వర్యంలో పెదఅమిరం నిర్మలాదేవి వేడుక హాల్‌లో శనివారం ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు కలెక్టర్ నాగరాణి ఒక ప్రకటనలో తెలిపారు. రైస్‌మిల్లర్లు, పారిశ్రామికవేత్తలు, యువ విద్యార్థులు, నిపుణులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని కోరారు.

నవోదయ ప్రవేశ పరీక్ష నేడు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జవహర్ నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి శనివారం పరీక్ష నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా మూడు కేంద్రాల్లో ఉదయం 11.15 నుంచి మధ్యాహ్నం 1.45 గంటల వరకు తొమ్మిదో తరగతి, ఉదయం 11 నుంచి 1.30 గంటల వరకు ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశ పరీక్ష ఉంటుంది. తొమ్మిదిలో ప్రవేశాలకు 639, ఇంటర్ తొలి ఏడాదిలో ప్రవేశాలకు 677 మంది హాజరు కానున్నారు. అడ్మిట్ కార్డులను http://www.navodaya.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. విద్యార్థులు గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని డీఈవో వెంకట లక్ష్మమ్మ సూచించారు. పరీక్ష ప్రారంభమయ్యాక కేంద్రంలోకి ఎవరినీ అనుమతించబోమని స్పష్టం చేశారు. ఓఎంఆర్ పత్రం సరి చూసుకోవాలని.. నలుపు లేదా నీలం రంగు బాల్ పాయింట్ పెన్నుతో మాత్రమే బబుల్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రంలోకి ఫోన్లు, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురావద్దన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, ఏమైనా ఇబ్బందులు ఎదురైతే 94907 28768, 97048 12546 నంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చని ఆమె పేర్కొన్నారు.

విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన

నరసాపురం: నినాదాలు చేస్తున్న సంఘ నాయకులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: అధిక రుసుములపై ఆందోళనకు దిగిన విద్యార్థి సంఘ నాయకులను కిడ్నాప్ చేసిన వ్యవహారంలో విద్యాసంస్థ గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం నరసాపురం పట్టణంలోని గాంధీ బొమ్మ కూడలి వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రసాద్, సీఐటీయూ జిల్లా నాయకుడు ఎం. త్రిమూర్తులు మాట్లాడుతూ విద్యార్థులపై దాడులు చేయించిన ఎంబీయూ విద్యాసంస్థ నిర్వాహకులను వెంటనే అరెస్టు చేయాలన్నారు.

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: విద్యార్థి నాయకులపై దౌర్జన్యం చేసిన వారిని అరెస్టు చేయాలని ఎస్ఎఫ్ఐ పూర్వ నాయకుడు కేతా గోపాలన్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కళాశాల సెంటర్, పార్కు ఆవరణలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన, ధర్నా చేశారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎస్‌వీఎస్ శర్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కె. ఈశ్వర్, సీఐటీయూ నాయకుడు ఎస్. వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

8న 'శ్రీ షిర్డీసాయి స్కాలర్‌షిప్ టెస్ట్'

టి.నగర్, న్యూస్‌టుడే: శ్రీషిర్డీసాయి విద్యా సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 8న స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు విద్యా సంస్థల డైరెక్టర్ టి. శ్రీవిద్య శుక్రవారం తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటలకు తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం ఆల్ బ్యాంకు కాలనీలో శ్రీ షిర్డీసాయి విద్యానికేతన్ స్కూల్‌లో పరీక్ష జరుగుతుందన్నారు. అయిదో తరగతి నుంచి తొమ్మిదో తరగతి చదువుతున్న విద్యార్థులు హాజరు కావచ్చని తెలిపారు. ఆసక్తి ఉన్న వారు శనివారం సాయంత్రంలోపు ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. అర్హులందరికీ స్కాలర్ షిప్‌లు అందిస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవాలని విద్యా సంస్థల ఛైర్మన్ తంబాబత్తుల శ్రీధర్ కోరారు. మరిన్ని వివరాలకు 829 732 1119 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

రాష్ట్రస్థాయి చదరంగ పోటీలు రేపు

ఏలూరు నగరం, న్యూస్‌టుడే: స్థానిక సిద్ధార్థ క్వెస్ట్ పాఠశాలలో ఆదివారం రాష్ట్ర స్థాయి ఓపెన్ ర్యాపిడ్ చదరంగ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకుడు మాదాసు కిశోర్ తెలిపారు. అండర్- 5, 7, 9, 11, 13, 15 విభాగాల్లో బాలబాలికలకు పోటీలుంటాయని చెప్పారు. మరిన్ని వివరాలకు 90632 24466 నంబరును సంప్రదించాలని ఆయన శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పది పరీక్షలు.. పక్కాగా.. పారదర్శకంగా!

కేంద్రీకృత విధానంలో పర్యవేక్షకుల నియామకం

పెనుమంట్ర (మార్టేరు), అత్తిలి గ్రామీణ, భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెస్తున్న కూటమి ప్రభుత్వం విద్యార్థి దశలో కీలకమైన పదో పదో తరగతి పరీక్షల్లోనూ పలు సంస్కరణలకు నాంది పలికింది. తొలిసారిగా కేంద్రీకృత విధానంలో పరీక్షల పర్యవేక్షణ, నిర్వహణ యంత్రాగాన్ని నియమించనుంది. ముఖ్య పర్యవేక్షకులు, డిపార్ట్‌మెంటు అధికారులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది నియమాకాన్ని రాష్ట్ర స్థాయిలో చేయనున్నారు. ఏటా జిల్లాలో స్థాయిలో జరిగే ఈ ప్రక్రియపై పలు సందర్భాల్లో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొన్ని విద్యాసంస్థలు పైరవీలు చేసి అనుకూలమైన వారిని నియమించుకుని పరీక్షల్లో లబ్ధి పొందుతున్నారు. ఈ ఏడాది నుంచి అమలు చేసే నూతన విధానంలో వీటికి తెర పడనుంది.

ప్రత్యేక తరగతుల్లో విద్యార్థులు

జిల్లాలో ఇలా..
పదో తరగతి
విద్యార్థులు: 17,125
పరీక్ష కేంద్రాలు: 135

లీప్ యాప్ ద్వారా ఉత్తర్వులు

టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్(టీఐఎస్)లో సమాచారం ఆధారంగా ఉపాధ్యాయుల సర్వీసు, పాఠశాల నుంచి పరీక్ష కేంద్రాల మధ్య దూరాన్ని ప్రాతిపదికగా తీసుకుని నియామకాలు చేస్తారు. గతం నుంచి టీఐఎస్ ఉన్నా ఈసారి యూజర్ ఐడీ, పాస్‌వర్డ్‌ల సాయంతో ఉపాధ్యాయుల వ్యక్తిగత, సర్వీసు వివరాలను పొందుపరిచారు. ప్రస్తుత విద్యా సంవత్సరానికి సంబంధించి పలు మార్పులు సైతం చేశారు. ఈ వివరాల ఆధారంగానే పరీక్ష కేంద్రాలకు వారిని కేటాయిస్తారు. ఈ నెల 14 నాటికి సీఎస్, డీఎస్‌లను, మార్చి 1 నాటికి ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి చేయనున్నారు. దీనికి సంబంధించి ఉత్తర్వులు సైతం విద్యా శాఖ ఉపయోగించే లీప్ యాప్‌లో నేరుగా అందుతాయిన ఆ శాఖ వర్గాలు చెబుతున్నాయి.

ప్రశాంతంగా ప్రయోగ పరీక్షలు

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రయోగ పరీక్షలు శుక్రవారం సజావుగా జరిగాయని డీఐఈవో జి. ప్రభాకర్ తెలిపారు. ఉదయం, మధ్యాహ్నం జరిగిన పరీక్షలకు మొత్తం 3618కి 3584 మంది హాజరయ్యారన్నారు.

అసలే ఇరుకు.. ఆపై రద్దీ!

మొగల్తూరు, న్యూస్‌టుడే: మొగల్తూరులో ప్రధానమైన గాంధీబొమ్మ కూడలిలో ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ స్తంభించిపోవడంతో వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ ప్రాంతంలో రహదారి వెడల్పు తక్కువ, కూడలి కూడా ఇరుకుగా ఉంది. దీనికి తోడు రద్దీ వేళల్లో కూడా పోలీసు సిబ్బంది ఇక్కడ విధులు నిర్వహించడం లేదు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యం వేల సంఖ్యలో మండల కేంద్రమైన మొగల్తూరుకు వస్తుంటారు. కూడలిలో తరచూ వాహనాలు నిలిచిపోతుండటంతో ఇలాంటి వారంతా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఎస్సై జి.వాసు దృష్టికి తీసుకువెళ్లగా ఆ కూడలిలో రద్దీ నియంత్రణకు ఉదయం, సాయంత్రం వేళల్లో పోలీసులు సిబ్బందిని నియమిస్తామని చెప్పారు.

వ్యర్థ జలాలతో దుర్వాసన

మొగల్తూరు, న్యూస్‌టుడే: కాళీపట్నంపడమరలో ఉన్న రొయ్యల ప్రాసెసింగ్ పరిశ్రమకు చెందిన వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా బయటకు వదులుతున్నారు. దీంతో నిత్యం తీవ్ర దుర్గంధంతో ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటి వల్ల ఆ ప్రాంతంలో భూగర్భ జలాలు కూడా కలుషితమవుతున్నాయని.. పంచాయతీ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు చేపట్టడంలేదని స్థానికుడు బాలాజీ తెలిపారు. ఈ సమస్యను 'న్యూస్‌టుడే' డిప్యూటీ ఎంపీడీవో ఎం. నవీన్‌కిరణ్ దృష్టికి తీసుకువెళ్లగా పరిశీలించి తగు చర్యలు చేపడతామన్నారు.

MARGADARSI CHIT FUND PVT. LTD.
Chit Groups are available at our **BHIMAVARAM** Branch

Chit Group	Duration In Months	Monthly Installment	Chit Value
LT I	50	40,000	20,00,000
LT T	50	10,000	5,00,000
FT VZ	40	1,25,000	50,00,000
FT U	40	7,500	3,00,000

Please Contact Branch Manager **Mr. A. MADHAVA RAO**, for further details. Mobile No. 91549-87870, Landline: 08816-224967.

యుకో బ్యాంక్ అత్తిలి బ్రాంచి: ఎస్‌వీఎస్ డిగ్రీ కాలేజి ఎదుట, రామన్నపేట, అత్తిలి-534134, ఫోన్ నెం: 99596 02578, ఈమెయిల్: attili@ucobank.co.in

ఈ-వేలం అమ్మకానికి బహిరంగ ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	30.10.2023 మరియు రూ.9,41,097	15.01.2014	రూ.36,62,853
[illegible]	23.02.2026 ఉ.10.00 ను. నుంచి సా. 5.00 ను. మధ్య	BAANKNET	24.02.2026

ఎ) రిజర్వు ధర: రూ.9,36,000/- బి) ధరావతు: రూ.93,600/- సి) బిడ్ పెంపు మొత్తము: రూ.25,000/-

[illegible]

ప్రదేశం: అత్తిలి, తేదీ: 04.02.2026 సం/- అధీకృత అధికారి, యూకో బ్యాంక్

నిధుల కేటాయింపులో వివక్ష సరికాదు

మండల సమావేశంలో సభ్యుల ధ్వజం

మాట్లాడుతున్న ఎంపీపీ సుమంగళి

పోడూరు, న్యూస్‌టుడే: మండల సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై సభ్యులకు అజెండా ప్రతులు ఎందుకు ఇవ్వడం లేదని ఎంపీటీసీ సభ్యులు బీహెచ్ సరస్వతి, పోడూరి నాగరాజారావు, అంబటి సుధాకర్ తదితరులు అధికారులను నిలదీశారు. పోడూరు మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం ఎంపీపీ సబ్బితి సుమంగళి అధ్యక్షతన శుక్రవారం జరిగింది.

● జిన్నూరులో బోరు నీరు సరఫరా చేస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు ఏడాదిన్నర నుంచి చెబుతున్నా అధికారులు పట్టించుకోలేని ఎంపీటీసీ సభ్యురాలు బీహెచ్ సరస్వతి ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బుద్ధేశ్వరరావు వివరణ ఇస్తూ రోజుకు ఒక పూట చొప్పున వేడంగి సీపీడబ్ల్యూ పథకం నుంచి ఆ గ్రామానికి మంచినీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ● తమ గ్రామానికి 15వ ఆర్థిక సంఘం నిధులు ఎంత కేటాయించారో తనకు తెలియదని వైస్ ఎంపీపీ గుబ్బల సత్యనారాయణ పేర్కొనగా.. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పలేదని వేడంగిపాలెం ఎంపీటీసీ సభ్యుడు దూసనపూడి దొరబాబు నిలదీశారు. ● అంగన్‌వాడీ కేంద్రాల వద్ద పోషణ వాటికల నిమిత్తం పైపులైన్లు, గుంతల తవ్వకాల పనులు చేశామని.. దీనికి బిల్లులు చేయడంలో ఏఈ తీవ్ర జాప్యం చేశారని పెనుమదం, పోడూరు సర్పంచులు తానేటి బాబూరావు, చెట్టిబత్తుల సువర్ణరాజు ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో తహసీల్దారు ఎస్ఎం ఫాజిల్, వైస్‌ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

● పెనుమదం ఎంపీటీసీ సభ్యుడు మానేపల్లి సుధాకర్ మాట్లాడుతూ అయిదేళ్ల పదవీ కాలం ముగిసిపోయింది రూ. 20 లక్షలు ఖర్చు చేసి గెలిచా.. కానీ గ్రామంలో కనీసం రూ. 10 లక్షల విలువైన పనులు కూడా చేయలేక పోయా.. అని ఆవేదన వ్యక్తం చేశారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా)

(కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -133 రిటైల్ ధర 160 చికెన్ విత్ స్కిన్ - 232 చికెన్ స్కిన్‌లెస్ - 264.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 150, 159, 170 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

చికిత్స పొందుతూ విద్యార్థి మృతి

పెనుమంట్ర, న్యూస్‌టుడే: మార్టేరు- అత్తిలి రహదారిలో బ్రాహ్మణచెరువు- శ్రీరామపురం మధ్య ఈ నెల 14న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పదో తరగతి విద్యార్థి పొలమూరి పవన్ గంగాధర్(14) చికిత్స పొందుతూ మృతి చెందాడు. గరువు గ్రామానికి చెందిన ఈ విద్యార్థి అత్తిలిలోని ప్రైవేటు విద్యా సంస్థలో చదువుతున్నాడు. రోడ్డు ప్రమాదంలో అతడి తలకు తీవ్ర గాయకావడంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక శుక్రవారం మృతి చెందాడు. ఉపాధి నిమిత్తం మరో దేశంలో ఉంటున్న ఇతడి తండ్రి రోడ్డు ప్రమాద సమాచారం తెలిసి స్వదేశానికి వచ్చారు.

92.7 FM Rajamahendravaram
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు శనివారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
కాలేజ్ స్టైల్	సా॥ 5 - రా॥ 9
EFM సరాగాలు	రా॥ 9 - రా॥ 11
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 11 - ఉ॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 8142292071.

FINANCIAL SERVICES
స్థిరాస్తులపై ఆంధ్రప్రదేశ్ అంతటా మార్టిగేజ్ లోన్స్ మరియు స్థిరాస్తి ఏ సంస్థలో ఉన్నా Xerox పేపర్స్‌పై 2nd మార్టిగేజ్ లోన్. సిబిల్, ITR అవసరంలేదు. అయోధ్య కోఆపరేటివ్ సొసైటీ బ్యాంక్, ✆ 93969 99669.

REAL ESTATE

FLAT FOR SALE
Tadepalligudem Opp to Sai mander, Near DS Cheruvu, Sai Plaza, D.No: 4-12-9, Flat No: 202, 2B/R, Flat sale. Ph: 9866368163.

LAND FOR SALE
2 ఎకరాల 20 సెంట్లు చేపల చెరువు అమ్మకం. దొడ్డనపూడి గ్రామం కాళ్ల మండలం, భీమవరం, ప॥ గో॥ జిల్లా. సెల్: 8500405678, 9885912559

JOBS
ESM/Civilian, Age Limit- Below 45Y, Post- Operation Manager, Area- East, West Godavari Dt. ✆ 8925801859, 8939815415.

WANTED
❖ DTP operator
❖ Receptionist (female) for
ADITYA SCHOOL
Near Bajaj Show-Room, Chivatam, TANUKU.
Send your resume to adctnku@aditya.ac.in
Ph: 9573746662

సెక్యూరిటీ గార్డ్స్, ASO పురుషులు కావలెను. గూడెంలో పని చేయుటకు అర్హత: ఇంటర్ ఆపైన, 12 గంటలు డ్యూటీ, జీతం 15000/-. ✆ 72880 04466

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ:18-20K. 89776 39662, 89776 39663

City హోం Hyదవృద్ధులు పేషెంట్ల సేవకు ఇంటి/ వంట బేబీకేర్‌కు స్త్రీ/పు వర్కర్లు కావలెను. జీతం: 18to25K భో+వ ఫ్రీ. 9553684000/9966752121

ENGINEERING
We Are Hiring – Sales & Service Mech. Engineer. 1-2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

SECURITY GUARDS
దువ్వ, తణుకు ఫ్యాక్టరీలలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డులు- 16మంది కావలెను. జీతం: 16000/- 8గం॥ డ్యూటీ, W/H, PF & ESI. సంప్ర: ✆ 95818 58667.

TO LET

COMMERCIAL
ఏలూరు శ్రీరామ్‌నగర్ 7వ రోడ్ ఎదురుగా దేవి సూపర్‌బజార్ రోడ్డున G+3 బిల్డింగ్ 2100 sft (Each Floor) బ్యాంకులకు, ప్రైవేట్, ప్రభుత్వ కార్యాలయాలకు, హాస్టళ్ళు, పాఠశాలలకు అన్ని వసతులతో అద్దెకు ఇవ్వబడును. సంప్రదించండి: ✆ 94401 87995, 76808 32325.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.85 పైసలు
తణుకు ఆఫీసు: 08819-224254

తాడేపల్లిగూడెం
• తాడేపల్లిగూడెం • తణుకు

బాల్య వివాహాలతో అనర్థాలు

మాట్లాడుతున్న పర్యవేక్షకురాలు శ్రీదేవి

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బాల్య వివాహాల నిషేధ చట్టాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన అవసరమని తణుకు ఐసీడీఎస్ ప్రాజెక్టు తిరుపతిపురం సెక్టార్ పర్యవేక్షకురాలు మేకా శ్రీదేవి తెలిపారు. శుక్రవారం అత్తిలి మండలం తిరుపతిపురంలోని గ్రామ సచివాలయంలో బాల్య వివాహాల ప్రొహిబిషన్, మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. బాల్య వివాహాల సమాచారం తెలియగానే కమిటీ సభ్యులు వివాహం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు.

నల్లబ్యాడ్జీలతో నిరసన

నినాదాలు చేస్తున్న న్యాయవాదులు

తాలూకాఫీసు కూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తెలంగాణా మహిళా న్యాయవాది స్వప్న దారుణ హత్యను ఖండిస్తూ తాడేపల్లిగూడెం బార్ ఆసోసియేషన్ అధ్యక్షుడు శిరిగినీడి విజయకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల భద్రత కోసం అడ్వకేట్ ప్రొటెక్షన్ యాక్టు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తాడేపల్లిగూడెం	99488 53114
తణుకు	85558 50851
తణుకు గ్రామీణం	63005 79402
అత్తిలి	91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాళ్లముదునూరుపాడు ఎస్సీ కాలనీ శివారులో మురుగు బోదె నిండి నీరు నిల్వ ఉండటంతో దుర్వాసన వస్తోంది. -వెంకట్

✔ వ్యర్థాలు తొలగించి నీరు సాఫీగా ముందుకు సాగేలా చర్యలు చేపడతాం. -సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? భాగ్యలక్ష్మిపేట శివారు పార్కు వెనక రహదారులు అధ్వానంగా మారాయి. -శ్రీధర్, స్థానికుడు

✔ రహదారుల అభివృద్ధికి కృషి చేసేలా చర్యలు చేపడతాం. -ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

వంతెన.. ప్రమాదం చెంతన

వణికిస్తున్న వారధులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే

అత్తిలి మండలంలోని పలు కాలువలపై నిర్మించిన వంతెనలకు గత ఐదేళ్ల కాలంలో కనీస నిర్వహణ లేకపోవడంతో శిథిలావస్థకు చేరి కూలడానికి సిద్ధంగా ఉన్నాయి.

● అత్తిలి మండలం మంచిలిలో పంట కాలువపై నిర్మించిన వంతెన పూర్తిగా పాడై ప్రయాణికులను, స్థానికులను భయాందోళనకు గురిచేస్తోంది. 65 ఏళ్ల క్రితం నిర్మించిన వంతెన కావడంతో దీనికి ఇరువైపులా రక్షణ గోడలు ధ్వంసమయ్యాయి. దీనికితోడు రెండువైపులా మలుపులతోపాటు పెద్దపెద్ద గోతులు ఏర్పడటంతో ప్రయాణికులు గమనించక అదుపుతప్పి ప్రమాదాలబారిన పడుతున్నారు. వంతెన కింద భాగం పెచ్చులు పెచ్చులుగా ఊడిపోయి భయభ్రాంతులకు గురిచేస్తోంది. 'నిత్యం వంతెన వద్ద ఎవరో ఒకరు ప్రమాదాలబారిన పడుతున్నారు. దీనిపై అనేకసార్లు అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా ఎవరూ పట్టించుకోలేదు. ప్రస్తుత ప్రభుత్వమైనా వంతెన నిర్మాణానికి కృషి చేయాలి' అని మంచిలికి చెందిన కొటికలపూడి సుబ్బారావు అన్నారు.

లక్ష్మీనారాయణపురంలో ఇలా..

మంచిలి: బయటకొచ్చిన ఇనుప ఊచలు

మండలంలో.. అత్తిలి మండలంలో అన్ని గ్రామాల్లో పంట కాలువలపై ఉన్న వంతెనలు, కల్వర్టులు శిథిలావస్థకు చేరాయి. ఆరవల్లి, దంతుపల్లి, లక్ష్మీనారాయణపురం, ఉరదాళ్లపాలెం, వరిఘేడు, పాలి, కంచుమర్రు, కొమ్మర గ్రామాల్లోని వారధులు ప్రయాణికులను భయపెడుతున్నాయి.

అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు: డ్వామా పీడీ

మాట్లాడుతున్న అప్పారావు, పాల్గొన్న అధికారులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని డ్వామా పీడీ అప్పారావు హెచ్చరించారు. అత్తిలి మండల పరిషత్తు కార్యాలయం వద్ద శుక్రవారం సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలో గత ఏడాది డిసెంబరు 18 నుంచి ఈ ఏడాది జనవరి 31 వరకు అత్తిలి మండలంలో రూ. 8.21 కోట్ల విలువైన 663 పనులు జరగ్గా.. రూ. 76,112 అవకతవకలు జరిగాయని సామాజిక తనిఖీ సిబ్బంది గుర్తించింది. గతంలో చేసిన పనులను కొత్తగా చేసినట్లు చూపించి బిల్లులు చేసుకోవడం, నాటాల్సినవాటి కంటే తక్కువ మొక్కలు నాటడం, చేసిన పనులకు చూపించే బిల్లులకు పొంతన లేదని వెల్లడైంది. ఈ సందర్భంగా పీడీ అప్పారావు మాట్లాడుతూ చేసిన ప్రతి పనికి వర్క్ ఫైల్ ఉండాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. అవకతవకలు చేసిన వారి నుంచి రూ. 76,112 రికవరీ చేయాలని ఆదేశించారు. వారికి రూ. 12 వేల చొప్పున జరిమానా చెల్లించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మక్కా సూర్యనారాయణ, ఎంపీడీవో శామ్యూల్, డ్వామా ఏపీడీ మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు ఉప కేంద్రం నిర్మాణానికి సన్నాహాలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం అత్తిలిలో 220కేవీ/132/33 కేవీ సబ్ స్టేషన్ నిర్మాణం కోసం గుర్తించిన స్థలాన్ని తహసీల్దార్ దశిక వంశీతో కలిసి పరిశీలించారు. నియోజకవర్గంలో పారిశ్రామిక రంగాలకు చేయూత నిచ్చే విధంగా సబ్‌స్టేషన్ నిర్మాణాలు చేపడుతున్నట్లు రాధాకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో విజయవాడ ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్ టి.సుధీవన్, సివిల్ ఇంజినీర్ నరసింహరావు, రాజమహేంద్రవరం ఎస్ఈ టి.మనోహర్, ఎస్ఈ బిందు, ఏలూరు ఈఈ రామారావు, తాడేపల్లిగూడెం డీఈ నరసింహమూర్తి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో

సభ నిర్వహణకు సమన్వయ సమావేశం

తాలూకాఫీసు కూడలి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో నిర్వహించే ఇస్తెమాయె మహా దూర్హా సభ నిర్వహణకు సమన్వయ సమావేశాన్ని ఆర్డీవో ఖతీబ్ కౌసర్ బానో అధ్యర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో పెంటపాడు, తాడేపల్లిగూడెం రూరల్ డిపార్ట్‌మెంట్ అధికారులతో మాట్లాడారు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం తరపు నుంచి తాగునీరు, పారిశుద్ధ్యం, ట్రాఫిక్, శాంతి భద్రతలు, రవాణా తదితర ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు. సమావేశంలో డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి ఎం.ప్రభాకరరావు, తహసీల్దార్ ఎం.సునీల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఎం.ఏసుబాబు, పెంటపాడు ఎంపీడీవో రాంప్రసాద్, ధార్మిక సభ సమన్వయకర్త షేక్‌బాజీ, నిర్వాహకుడు షేక్ బాజా, పోలీసు, రవాణా, మెడికల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి

అలంపురం(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: దాతల సహకారంతో పాఠశాలల అభివృద్ధి సాధ్యమవుతుందని పెంటపాడు ఎంఈవో-2 టీవీ రామకృష్ణ అన్నారు. శుక్రవారం పెంటపాడు మండలం అలంపురంలోని మోడల్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన సమావేశానికి ఎంఈవో-1 శ్రీనివాసరావుతో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి చెందిన గుణ్ణం సుబ్బారావు మనవడు ఈదుగుంటి యువకుమార్(ఎన్నారై) తాను చదువుకున్న పాఠశాలకు రూ.20 వేల విలువైన ఆధునిక మైక్‌ను అందించారు. ఈ సందర్భంగా సుబ్బారావుని సత్కరించారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల ఉపాధ్యాయిని జె.సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వానికి సహకరించండి: బొలిశెట్టి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్

గణేష్‌నగర్(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: నిరంతరం ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం పనిచేస్తున్న కూటమి ప్రభుత్వానికి సహకరించండని ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే వివిధ కార్యాలయాల్లో నిర్వహించిన ప్రజాదర్బార్‌లో పాల్గొని మాట్లాడారు. ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. అధికారులతో మాట్లాడి పలు సమస్యలను పరిష్కరించారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు. తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజీ తదితర వసతుల కల్పనకు చర్యలు చేపట్టనున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఇల్లులేని నిరుపేదలకు ఇళ్లు కట్టించి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, నాయకులు వర్తనపల్లి కాశి, పులి బాబి, ఆదాబ్ ప్రసాద్, చాపల రమేష్, పాలూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

తాడేపల్లిగూడెం పురపాలక సహాయ కమిషనర్‌గా చండీ దేవసేన

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మున్సిపాలిటీకి అసిస్టెంట్ కమిషనర్‌గా ఆర్.చండీ దేవసేన నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె ఒంగోలు మున్సిపాలిటీలో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలో సెక్రటరీగా పనిచేస్తున్నారు.

కొండాలమ్మకు విశేష పూజలు

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం ఏపీ నిట్ సమీపంలోని కొండాలమ్మకు శుక్రవారం విశేష పూజలు నిర్వహించారు. ముందుగా అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఈ క్రతువులో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

సమస్యల పరిష్కారానికి సమష్టి కృషి: ఆరిమిల్లి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాధాకృష్ణ

తణుకు, న్యూస్‌టుడే: తెదేపా, జనసేన, భాజపా నాయకులు, కార్యకర్తల సమన్వయంతోనే తణుకు నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల సత్వర పరిష్కారానికి కూటమి శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కూటమి కార్యాలయంలో భాజపా జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన భాజపా నేతల నియోజకవర్గ స్థాయి ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తణుకు నియోజకవర్గానికి కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ... రైల్వే స్టేషన్‌లో హాల్టు ఇప్పేలా ఆయన చేసిన కృషిని అభినందించారు. తణుకు డిపో కూ శాల ఆవరణలో సింథటిక్ వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.30 లక్షలు, ఇరగవరం మండలం అగ్గిరాయిచెరువు వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి రూ.25 లక్షలు, అత్తిలి లో సెంటర్ నిర్మాణానికి రూ.70 లక్షలు చొప్పున ఎంపీ నిధులు కేటాయించారని గుర్తు చేశారు. మరో రూ.3.75 కోట్ల ప్రతిపాదనలు దశలో ఉన్నాయన్నారు. కార్యక్రమంలో భాజపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉపాధి శ్రామికుల హక్కులపై ధర్నా

ఇరగవరం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన వీబీజీ-రామ్‌జీ పథకంతో ఉపాధి హామీ శ్రామికుల హక్కులకు విఘాతం కలుగుతుందని సీపీఎం మండల కార్యదర్శి కామన మునిస్వామి అన్నారు. ఈ మేరకు స్థానిక రెవెన్యూ కార్యాలయం వద్ద శుక్రవారం ధర్నా చేసి అనంతరం తహసీల్దార్ ఎం.సుందరరాజుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బళ్ల చినవీరభద్రరావు, నాయకులు సత్యనారాయణ, రామాంజనేయులు పాల్గొన్నారు.

శ్రద్ధాంజలి

ఆప్యాయతానురాగాలతో మమ్మలను పెంచి మా కుటుంబ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేసి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మీరు భౌతికంగా మాకు దూరమైనా.. మీ మధురస్మృతులు మా హృదయాలలో ఎప్పటికీ చిరస్మరణీయం. దివికేగిన మీ పవిత్ర ఆత్మకు శాంతిని ప్రసాదించమని భగవంతుని ప్రార్థిస్తూ..

కీ.శే. చిట్టూరి పద్మ చక్రధరరావు గారు
జననం: 03-03-1941 మరణం: 01-02-2026
భార్య: శ్రీమతి చిట్టూరి భారతీదేవి

కుమారుడు: చిట్టూరి వెంకట శ్రీనివాసరావు కోడలు: జాహ్నవిలక్ష్మి
మనుమలు: రోహిత్ చక్రధర్, తిలోక్ శ్రీసాయితేజ్

కుమార్తెలు:		అల్లుళ్లు:
మల్లిన లక్ష్మీచిన్న (లేట్)	-	మల్లిన శ్రీనివాస్
కంటిపూడి లలిత కుమారి	-	కంటిపూడి వెంకటకృష్ణారావు
గాడితి లక్ష్మి	-	గాడితి గంగాధరరావు

మనుమలు: మల్లిన సుధీర్ (లేట్), పర్వతిని సూర్య తేజస్విని - రామ్ నారాయణ
కంటిపూడి వెంకట కౌసలేంద్ర, కంటిపూడి తరుణ్
గాడితి నాగదినేష్, గాడితి నాగసౌమ్య మునిమనుమలు: ఆధ్య, అర్జున్

పెద్దకార్యం: ది. 11-2-2026 బుధవారం తణుకు మైహోమ్ అపార్ట్‌మెంట్‌లో ఉన్న మా స్వగృహమునందు జరుగును. కావున తెలియపర్చడమైనది. సెల్: 98484 81001

హామీలను అమలు చేయాలి

తణుకు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన ఉద్యోగుల హామీలను తక్షణమే అమలు చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి వి.రామమోహన్ డిమాండ్ చేశారు. ఏపీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని తేతలి, దువ్వ పాఠశాలలను సందర్శించారు. సీపీఎస్ రద్దు చేయాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు జీపీఎఫ్ ఖాతాలు తెరవాలని, 33 శాతం ఐఆర్ ప్రకటించి, 12వ పీఆర్సీ అమలు చేయాలని, డీఏ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏపీటీఎఫ్ కాలమానిని ఆవిష్కరించారు. కార్యక్రమంలో నాయకులు కోట రామ్ ప్రసాద్, వి.వీరభద్రరావు, పి.పెద్దిరాజు, ఎన్.జయరాజు, పి.సన్ని, బి.ఉదయ భాస్కర్ పాల్గొన్నారు.

మహిళ ఆచూకీ గుర్తింపు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే: అత్తిలి కాలువ గుమ్మంపాడు వంతెన వద్ద గురువారం మహిళ మృతదేహాన్ని పోలీసులు గుర్తించిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆమె తణుకు మండలం మండపాకకు చెందిన మహిళగా గుర్తించినట్లు ఇన్‌ఛార్జి ఎస్సై శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పంచనామా అనంతరం మృతదేహాన్ని బంధువులకు అందించినట్లు పేర్కొన్నారు.

పార్టీలకు అతీతంగా అభివృద్ధి

చంటి తదితరులను తెదేపాలోకి ఆహ్వానిస్తున్న బాబ్జి

భాగ్యలక్ష్మిపేట(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పార్టీలకు అతీతంగా కూటమి ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందని ఏపీ భవన నిర్మాణ, ఇతర కార్మికుల సంక్షేమబోర్డు ఛైర్మన్ వలవల బాబ్జీ అన్నారు. పట్టణంలోని తెదేపా విడిది కార్యాలయంలో పెంటపాడు మండల అధ్యక్షుడు కిలపర్తి వెంకట్రావు అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా పెంటపాడు మండలంలోని పడమర విప్పర్రు గ్రామానికి చెందిన వైకాపా నాయకుడు, మాజీ సర్పంచి పసల చంటి తన అనుచరులతో కలిసి తెదేపాలో చేరారు. వారికి బాబ్జీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 40 సంవత్సరాలు దాటిన కార్మికులకు ప్రత్యేక రక్షణ, ఏడేళ్ల పిల్లల ఆరోగ్యానికి ఆరోగ్యశ్రీ పరిధి దాటితే సీఎం రిలీఫ్ ఫండ్, ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారన్నారు. నాయకులు ఆకాశపు స్వామి, కృష్ణ మోహన్, పట్నాలాసని మురళి, పాల్గొన్నారు.

పద్మశాలీలకు సముచిత స్థానం కల్పించాలి

సమావేశంలో పాల్గొన్న నాయకులు

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: పద్మశాలీ సేవాసంఘం ఆధ్వర్యంలో శుక్రవారం తాడేపల్లిగూడెం ఫంక్షన్ హాల్‌లో జిల్లా సమావేశం జరిగింది. సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జగ్గారపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏప్రిల్ 26న మంగళగిరిలో పద్మశాలీల మహాసభను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరవుతారని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలకు ఇతర కులస్తులకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

తేనెటీగల పెంపకంతో బహుళ ప్రయోజనాలు

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: తేనెటీగల పెంపకంతో బహుళ ప్రయోజనాలు పొందవచ్చని వెంకటరామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు రవి తెలిపారు. స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే)లో శాస్త్రీయ పద్ధతుల్లో తేనెటీగల పెంపకంపై మూడు రోజుల శిక్షణ తరగతులు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కేవీకే శాస్త్రవేత్త పి.విజయలక్ష్మి దేవి, ఏడీ ప్రసాద్ రెడ్డి, పెదబాబు పాల్గొన్నారు.

అవీ ఇవీ అన్నీ

విద్యాంజలి పోర్టల్‌పై అవగాహన.. ఇరగవరం, న్యూస్‌టుడే: విద్యాంజలి ఆన్‌లైన్ పోర్టల్‌పై మండలంలోని 56 పాఠశాలల ఉపాధ్యాయులకు ఇరగవరంలో శిక్షణ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాలకు సంబంధించిన మౌలిక అవసరాలను ఈ పోర్టల్‌లో నమోదు చేయడం ద్వారా పూర్వ విద్యార్థులు, దాతలు, ఎన్‌జీఓలు, పారిశ్రామిక సంస్థలు పాఠశాల అభివృద్ధికి తోడ్పాటునందించడానికి ముందుకు వస్తారన్నారు. కార్యక్రమంలో ఎంఈవో-2 ప్రసాదరావు రిసోర్సు పర్సన్లు ఆర్.మణిబాబు, జె.కిశోర్ కుమార్ పాల్గొన్నారు.

దివ్యాంగులకు ప్రతిభా పురస్కారాలు.. పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: విద్య, క్రీడ, సంగీతం, చిత్రలేఖనం వంటి రంగాల్లో అత్యంత ప్రతిభావంతులైన పోస్ట్‌మెట్రిక్ ఉన్నతపాఠశాల విద్యార్థులకు మానవత అధ్యక్షుడు వెలగపల్లి మోహనరావు సౌజన్యంతో ప్రతిభా పురస్కారాలు, పతకాలను శుక్రవారం అందించారు. కార్యక్రమంలో ఎంఈవో శ్రీనివాస్, రామకృష్ణ, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ కోలంగ లక్ష్మణరావు, మానవత కార్యవర్గ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీఆర్వోల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక.. ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండల గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం కార్యవర్గ సమావేశం కంతేరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా యర్రగుళ్ల రాజు, ఉపాధ్యక్షుడిగా ఎన్.సూర్యనారాయణ, కార్యదర్శిగా ఎం.గణపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీఆర్వోలకు రావాల్సిన ఇంక్రిమెంట్లు, ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

చిన్నారుల్లో ప్రత్యేక శ్రద్ధ అవసరం.. తణుకు, న్యూస్‌టుడే: చిన్నారుల పోషకాల సక్రమంగా వెళ్తాలా లేదా అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ప్రత్యేక శ్రద్ధ చూపాలని దువ్వ గ్రామ సర్పంచి అడ్డా బాబు, పీడీఎస్ సూపర్‌వైజర్ సిహెచ్ వెంకటలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దువ్వలో వెంకటలక్ష్మి అధ్యర్యంలో గ్రామస్థాయి పైలట్ ప్రాజెక్ట్ వెల్ఫేర్ కమిటీని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా కమిటీ విధి విధానాలను వివరించి ప్రతిజ్ఞ చేయించారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం.. తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం కొండ్రుకోట శివారులో మహాత్మా జ్యోతిరావు పూలే ఏపీ వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో 40 సీట్లు, 6, 8 తరగతుల్లో ఖాళీలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని పాఠశాల ప్రిన్సిపల్ వీవీ నారాయణ శుక్రవారం తెలిపారు. ఫిబ్రవరి 4 నుంచి మార్చి 4 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు.

నీటి నిల్వలు లేకుండా చూడాలి.. తణుకు, న్యూస్‌టుడే: ఖర్దు రహిత (డ్రైడే) పాటించి దోమల నివారణకు కృషి చేయాలని తణుకు సబ్ యూనిట్ అధికారి జి.వెంకటేశ్వరరావు కోరారు. పట్టణంలోని వడిలి వారి వీధిలో నిర్వహిస్తున్న డ్రైడే కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించి మాట్లాడారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాంబాబు మలేరియా సూపర్‌వైజర్ కె.సత్యనారాయణ, వార్డు కార్యదర్శులు అరవింద్, మంజుల, ప్రధానోపాధ్యాయిని సుజాత పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను రద్దు చేయడం అన్యాయం

మాట్లాడుతున్న రామకృష్ణ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం పండమార్కెట్ జట్టు సర్వసభ్య సమావేశం శుక్రవారం స్థానిక పండమార్కెట్‌లో ఉన్న యూనియన్ కార్యాలయంలో సీఐటీయూ పట్టణ కన్వీనర్ జవ్వాది శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో సంఘ జిల్లా కార్యదర్శి కరెడ్ల రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దు చేయడం అన్యాయమని, పాతచట్టాలనే పునరుద్ధరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు బి.పెద్దిరాజు, కె.ప్రసాద్, సారిక శ్రీను, పుట్టా యేసు, మద్దాల ఆనంద్, సభ్యులు పాల్గొన్నారు.

కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు

రమ్యశ్రీని సత్కరిస్తున్న సర్పంచి అన్నవరం తదితరులు

పెదతాడేపల్లి(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లికి చెందిన జాలాది కుటుంబరావు, సునీత కుమార్తె రమ్యశ్రీ ఇటీవల విడుదలైన గ్రూప్-1లో అసిస్టెంట్ ట్రెజరీ కమిషనర్‌గా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పెదతాడేపల్లి సర్పంచి పోతుల అన్నవరం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం రమ్యశ్రీని ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అన్నారు. రమ్యశ్రీ ఆదర్శంగా తీసుకుని మరింతమంది ఉన్నతస్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో ఉప సర్పంచి ఆత్తులి సోమశేఖర్‌రావు, ఎంపీటీసీ సభ్యులు కటికాల గోవిందరాజు, పసుమర్తి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి రమునారాయణ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

డి.నెం.20-23-8, మెయిన్ బ్రాంచ్, రాజమండ్రి-533104. ఫోన్ : 0883-2475691

అనుబంధం - 16

ఇ-వేలం అమ్మకం నోటీసు

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002, క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరా & స్థిరాస్థుల అమ్మకము)

ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, ఆర్యాపురం, రాజమండ్రి యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు SARFAESI చట్టం యొక్క సెక్షన్ 13(4) ప్రకారం ఈ క్రింది ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలను వసూలు చేయడానికి క్రింద పేర్కొన్న సందర్భాలలో ఛార్జ్ చేయబడిన ఆస్తి/ల యొక్క ఇ-వేలం (SARFAESI చట్టం, 2002 ప్రకారం) "ఎక్కడ ఉందో అలాగే ఉన్నది" మరియు "ఏది ఉన్నదో అదే విధంగా" పద్ధతిలో తేది.05-03-2026 విక్రయించబడుతుందని మరియు ఇక్కడ పేర్కొన్న నిబంధనలు మరియు షరతులపై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజానీకముసకు తెలియజేయబడింది. ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు), బకాయి మొత్తం, స్థిరాస్తి వివరములు మరియు ఋణభారములు, స్వాధీనత విధానం, రిజర్వు ధర మరియు ధరావత్తు మొదలగు వివరములు దిగువ తెలుపబడినవి.

1 ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: బెజవాడ సురేష్ (టిజి-1139), తండ్రి: బి.రంగారావు, డి.నెం.6-2-6/2, మసీదు సెంటర్, తాడేపల్లిగూడెం, ప.గో.జిల్లా., ఆం.ప్ర.
బకాయి మొత్తం : తేది.31.10.2023 నాటికి చెల్లించవలసిన బకాయి MORT లోన్ ఖాతా నెం.426కు చెంది రూ.11,89,083/- (అక్షరాల పదకొండు లక్షల ఎనభై తొమ్మిది వేల ఎనభై మూడు రూపాయలు మాత్రమే) మరియు తేది.01-11-2023 నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా.
బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్ : ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తాడేపల్లిగూడెం బ్రాంచ్
స్థిరాస్థుల వివరములు : తాడేపల్లిగూడెం మున్సిపల్ కార్పోరేషన్ ఏరియా, తాడేపల్లిగూడెం సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ పరిధిలో, పశ్చిమ గోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, మున్సిపల్ అసెస్‌మెంట్ నెం.8128, ప్రస్తుత వార్డు నెం.10, పాత వార్డు నెం.18 లోని డోర్ నెం.6-2-6/1తో 145 చ.గ.లు లేదా 117.04 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలములోని రెండు పోర్షన్‌ల పెంకుటిల్లు గిఫ్టు సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.3638/2009, తేది.03-08-2009 ప్రకారం బెజవాడ సురేష్, తండ్రి: రంగారావు గారి కి చెందిన తనఖా ఆస్తినకు
హద్దులు : తూర్పు : దూసపూడి సత్యనారాయణ గారి స్థలము. దక్షిణం : కోట నాగు గారి స్థలము, పడమర : షేక్ సుభాన్ గారి ఉమ్మడి గోడలోని మధ్య లైన్ మరియు షెడ్యూలు ఆస్థి, ఉత్తరం : రెండు గజములు వెడల్పు ఉమ్మడి నడకదారి.
ఈ పై హద్దులలో 145 చ॥గ॥లు లేదా 117.04 చ.మీ.లు విస్తీర్ణం గల స్థలము మరియు పెంకుటిల్లు పోర్షన్ అన్ని ఈజుమెంటరీ హక్కులతో సహా.
సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--
రిజర్వు ధర : రూ.32,10,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.3,21,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

2 ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ మాగాపు శ్రీ రామ చంద్ర మూర్తి, శ్రీ మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ
ఋణగ్రహీత మరణించినందున వారి చట్టరీత్యా వారసులు :
1) శ్రీమతి దేశరాజు వీర సత్యవతి, (తేది.13-05-2021 కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు శ్రీరామ చంద్రమూర్తి గారి చట్టపరమైన వారసులు), తండ్రి : ఎమ్.యన్.ఆర్.సిహెచ్. మూర్తి, డి.నెం.: 12-33-4, యస్‌బిఐ కాలనీ, చివటం రోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు
2) శ్రీమతి అన్నప్రగడ లలిత కుమారి, (తేది.13-05-2021 నాటి కుటుంబ సభ్యుల సర్టిఫికేట్ ప్రకారం, శ్రీ మాగాపు శ్రీరామ చంద్ర మూర్తి యొక్క పట్టపరమైన వారసులు), తండ్రి : ఎమ్.యన్.ఆర్.సిహెచ్. మూర్తి, డి.నెం.: 12-33-4, యస్‌బిఐ కాలనీ, చివటం రోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు.
3) శ్రీమతి మాగాపు ఇందిరా ప్రియదర్శిని, (మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, తేది.01-04-2025 యొక్క లీగల్ వారసుడు సర్టిఫికేట్ ప్రకారం), భర్త : శ్రీ మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, డి.నెం.: 12-33-4, యస్‌బిఐ కాలనీ, చివటం రోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు.
4) మాగాపు హిరణ్మయి, తండ్రి : శ్రీ మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ (మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ తేది.01-04-2025 యొక్క లీగల్ వారసుడు సర్టిఫికేట్ ప్రకారం), డి.నెం.:12-33-4, యస్‌బిఐ కాలనీ, చివటంరోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు.
5) మాగాపు ప్రణవి, (మాగాపు యస్‌యస్‌వియస్ పూర్ణ ప్రభాకర గాంధీ తేది.01-04-2025 యొక్క లీగల్ వారసుడు సర్టిఫికేట్ ప్రకారం), శ్రీ మాగాపు ఎస్ ఎస్ వి ఎస్ పూర్ణ ప్రభాకర గాంధీ, డి.నెం.: 12-33-4, యస్‌బిఐ కాలనీ, చివటం రోడ్, బెల్లం మార్కెట్ దగ్గర, తణుకు.
బకాయి మొత్తం : MORT LOAN ఖాతా నెం.170 కు చెంది రూ.2,71,993/- (అక్షరాల రెండు లక్షల డెబ్బై ఒక్క వేల తొమ్మిది వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే), MORT LOAN ఖాతా నెం.97 కు చెంది రూ.6,85,375/- (అక్షరాల ఆరు లక్షల ఎనభై ఐదు వేల మూడు వందల డెబ్బై ఐదు రూపాయలు మాత్రమే) మొత్తం కలిపి తేది.30-11-2024 నాటికి రూ.9,57,368/- (అక్షరాల తొమ్మిది లక్షల యాభై ఏడు వేల మూడు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + తేది.01.12.2024 నుండి జమకూడు తదుపరి వడ్డీ+ ఇతర ఖర్చులతో సహా.
బ్రాంచ్ పేరు మరియు చిరునామా, సెక్యూర్డ్ క్రెడిటార్ : ది ఆర్యాపురం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, తణుకు బ్రాంచ్
స్థిరాస్థుల వివరములు : రిజిష్టర్డు అమ్మకం దస్తావేజు డాక్యుమెంట్ నెం.1376/1987, తేది.03-04-2018 ప్రకారం శ్రీ మాగాపు శ్రీరామచంద్రమూర్తి, తండ్రి : సత్యనారాయణ గారికి చెందిన పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు మండలం, తణుకు సబ్-రిజిస్ట్రార్ వారి కార్యాలయం పరిధిలోని, తణుకు మున్సిపల్ కార్పోరేషన్, తణుకు గ్రామం తాలూకా, వార్డు నెం.7, జిరాయితీ మెట్ట ఆర్.యస్.నెం.6/3బి లోని ఎ.0.50 సెంట్లు భూమి లోని తూర్పు వైపు మార్చబడిన లే అవుట్ ప్లాను లోని పూర్తి విస్తీర్ణం ఎ.1.09 సెంట్లు లే అవుట్ ప్లాను నెం.602/1985, ఆమోదిత ప్లాటు నెం.15, డోర్ నెం.12-33-4గా గల సమాన నిష్పత్తిలో తనఖా చేయబడిన ఆస్తినకు హద్దులు : తూర్పు : సైపురెడ్డి పుణ్యవతిదేవి గారి ప్లాటు నెం.16లోని స్థలము---61.00 అ.లు, దక్షిణం : పబ్లిక్ పర్పస్ కొరకు విడిచిపెట్టబడిన స్థలము---40.00 అ.లు, పడమర : 33 అ.లు వెడల్పు లే అవుట్ రోడ్డు---61.00 అ.లు, ఉత్తరం : లే అవుట్ రోడ్డు---40.00 అ.లు.
పై హద్దుల మధ్య 271.1 చ.గ.లు విస్తీర్ణం గల స్థలము మరియు ఆర్‌సిసి భవనము అన్ని యాజిమెంట్ హక్కులతో కలదు.
సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తెలిసిన మేరకు ఎన్‌కంబరెన్స్‌ల వివరములు : -- ఏమి లేవు--
రిజర్వు ధర : రూ.87,00,000/- ఇ.ఎం.డి. (బయానా) : రూ.8,70,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

బహిరంగ ఇ-వేలం సమయం మరియు స్థలం లేదా అమ్మకం పూర్తయిన సమయం తర్వాత ఏదైనా ఇతర పద్ధతిలో జరుపబడును
(1) బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం :- ఆస్తుల దిగువ తెలుపబడినది, (2) పొడిగింపు : నిరంతర బిడ్డింగ్ ప్రక్రియ కొనసాగే వరకు (3) బిడ్ కరెన్సీ & యూనిట్ కొలత : ఇండియన్ రూపాయలలో ఉండును.

ఇ-వేలం తేది.05-03-2026 న ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గం॥ వరకు నిర్వహించబడుతుంది. అపరిమితంగా (10 నిమిషాల పొడిగింపు)
ఇ.ఎం.డి. చెల్లింపవలసిన తేది & సమయం : తేది.05-03-2026 న మధ్యాహ్నం 03.00 గంటల వరకు
ఆస్థి తనిఖీ కొరకు ఏదైనా బ్యాంక్ పని దినంలో తేది.25-02-2026 నుండి తేది.04-03-2026 వరకు
కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు పరస్పరం అంగీకరించిన సమయం మరియు తేదీతో సంప్రదించండి.

చెల్లింపు సమయం మరియు విధానం : విజయవంతమైన బిడ్డర్ అప్పటికే చెల్లించిన EMD (10%) ను సర్దుబాటు చేసిన తర్వాత, అమ్మకపు ధరలో 25% డిపాజిట్ చేయాలి, అంటే అధీకృత అధికారి ఆఫర్‌ను అంగీకరించిన తర్వాత వెంటనే, అదే రోజు లేదా తదుపరి పని దినం తర్వాత కాదు. అలా చేయకపోతే బిడర్ డిపాజిట్ చేసిన ధనాన్ని జప్తు చేస్తారు. అమ్మకపు ధరలో మిగిలిన 75% సెక్యూర్డ్ ఆస్తి అమ్మకాన్ని నిర్ధారించిన 15వ రోజు లేదా అంతకు ముందు లేదా సెక్యూర్డ్ క్రెడిటర్ మరియు వేలం కొనుగోలుదారు మధ్య వేలం తేదీ నుండి మూడు నెలలకు మించకుండా వ్రాతపూర్వకంగా అంగీకరించబడిన పొడిగించిన వ్యవధిలో చెల్లించబడుతుంది.

విక్రయించబడే స్థిరాస్తుల తనిఖీ తేది.25-02-2026 నుండి తేది.04-03-2026 వరకు కార్యాలయ సమయాల్లో ముందస్తు సమాచారం మరియు ఉద్దేశించిన బిడ్డర్లు ఆస్తులు మరియు వాటి వివరణ గురించి తమకు తామే తెలుసుకుని సంతృప్తి చెందాలి. మొబైల్ నంబర్‌లలో సంప్రదించవలసిన వ్యక్తులు : 1) శ్రీ ఎమ్.హరినాథ్, తండ్రి : రాధా శ్యామ్, అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, (బ్రాంచ్ : తణుకు, తాడేపల్లిగూడెం బ్రాంచ్ మొబైల్ నెం. : 9703531842, 2) శ్రీ టి.వేణుగోపాలరావు (అసోసియేట్, మెస్సర్స్ సూర్యాన్ష్ అసోసియేట్స్, బ్యాంక్ ఆమోదించిన రిజల్యూషన్ ఏజెంట్లు), మొబైల్: 70753 35636.

ఇతర నిబంధనలు : (ఎ) ఈ-వేలం బ్యాంక్ ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ SISL ఇన్ఫోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ ద్వారా వారి వెబ్ పోర్టల్ https://www.baanknet.com లో నిర్వహించబడుతుంది. ఆసక్తిగల బిడ్డర్లు ఈ-వేలం వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారని మరియు https://www.baanknet.com లో అందించిన మార్గదర్శకాల ప్రకారం సర్వీస్ ప్రొవైడర్ సృష్టించిన వర్చువల్ వాలెట్‌లో ఇంటర్న్ డబ్బును డిపాజిట్ చేశారని నిర్ధారించుకోవాలి. (బి) లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను సృష్టించడం, డేటాను అప్‌లోడ్ చేయడం, బిడ్ పత్రాలను సమర్పించడం, శిక్షణ/ప్రదర్శన, ఆన్‌లైన్ ఇంటర్-సే బిడ్-డింగ్‌లో నిబంధనలు & షరతులు మొదలైన వాటిలో సహాయం అవసరమైన ఆసక్తిగల బిడ్డర్లు https://www.baanknet.com వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు. (సి) అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం, దయచేసి ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్, సెక్యూర్డ్ క్రెడిటర్ వెబ్‌సైట్ (డి) http.www.aryapurambank.com మరియు వెబ్‌సైట్ https://www.baanknet.com లో అందించిన లింక్‌ను చూడండి. & టోల్ ఫ్రీ నంబర్ : + 91 8291220220, మెయిల్ ఐడి : support.baanknet@psbaliaince.com.

SARFAESI చట్టంలోని నిబంధన 8(6) క్రింద చట్టబద్ధమైన నోటీసు

పైన పేర్కొన్న తేదీన సెక్యూర్డ్ ఆస్తుల అమ్మకం కోసం వేలం నిర్వహించడం గురించి SARFAESI చట్టం 2002లోని నియమం 8(6) కింద పైన పేర్కొన్న ఋణం యొక్క ఋణగ్రహీతలు / హామీదారులకు ఈ ప్రకటన ద్వారా తెలియపర్చడమైనది.

తేది : 03.02.2026, ప్రదేశం : రాజమహేంద్రవరం
సం/- అధీకృత అధికారి, ది ఆర్యాపురం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

ఈనాడు
వైఎస్సార్ కడప
శనివారం ఫిబ్రవరి 7, 2026

వేడుకలకు హాజరైన అశేష జనసందోహం..

వేదికపై నృత్యం చేస్తున్న వ్యాఖ్యాత సుమ.. జత కలిపిన యువతులు

పసిడిపురి.. ఉర్రూతలూగి!

అంబరాన్నంటిన 'ఈనాడు' 50, 'ఈటీవీ' 30 వసంతాల వేడుకలు

పసిడిపురి ప్రొద్దుటూరు.. స్వర నీరాజనం, నృత్య నర్తనంతో ఓలలాడింది. తెలుగువారి గుండె చప్పుడు 'ఈనాడు' అర్ధ శతాబ్ది ప్రస్థానాన్ని, 'ఈటీవీ' ముప్పై ఏళ్ల ప్రయాణాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకలకు ప్రొద్దుటూరు శుక్రవారం వేదికైంది. పట్టణ సమీపంలోని చాపాడు మండలం పల్లవోలు గ్రామం విద్యానగర్‌లోని సీబీఐటీ మైదానంలో నిర్వహించిన వేడుకలు అంబరాన్నంటాయి. ప్రముఖ గాయనీ, గాయకులు గీతా మాధురి, రేవంత్, సాహితీ చాగంటి, పృథ్వీ చంద్ర నేతృత్వంలో సాగిన 'సంగీత ప్రళయం' ప్రేక్షకులను ఉర్రూతలూగించింది. వేడుక ప్రారంభంలో గీతా మాధురి బృందం ఆలపించిన పాటతో మైదానమంతా పులకించింది. పండు, భూమిక బృందం తమ నృత్య రూపకాలతో అలరించారు. హాస్యనటుడు, జబర్దస్త్ ఫేం అవినాష్ తన హాస్య చతురోక్తులతో కడుపుబ్బా నవ్వించారు.

- **చిందులేసి సందడి చేశారు:** గాయనీ గాయకుల పాటలకు విద్యార్థులు కాళ్లు కదిపారు. కుర్చీల నుంచి లేచి నృత్యాలు చేశారు. తాము కూడా స్వరం కలిపి ఆడిపాడారు. ప్రముఖ బుల్లి తెర ప్రయోక్త సుమ చలోక్తులు విసురుతూ తనదైన శైలిలో వ్యాఖ్యానం చేసి మరింత జోష్ నింపారు.

- ఈనాడు, కడప, న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు

మైమరపింపజేసిన గీతామాధురి, రేవంత్, సాహితీల గీతాలాపన

హుషారెత్తించిన ఢీ ఫేం పండు, భూమిక.. పూజ, తేజస్విని బృందాల నృత్య ప్రదర్శన

- **ప్రొద్దుటూరు.. మా అత్తగారి ఊరు:** మా అత్త తరచూ ప్రొద్దుటూరు గురించి ప్రస్తావిస్తుంటారు. మా అత్తది ప్రొద్దుటూరు. ఇక్కడ ఈనాడు, ఈటీవీ నిర్వహించిన ఈ కార్యక్రమానికి అశేష జనం తరలిరావడం ఆనందంగా ఉంది. **- సుమ, యాంకర్**
- **జనంతో ఈనాడు, ఈటీవీ మమేకం:** 'ఈనాడు, ఈటీవీ' జనంతో మేమకమై సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నాయి. మరో వైపు సంగీత, నృత్య కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో ఆనందాన్ని నింపుతున్నాయి. ఆ సంస్థలకు ప్రజలు ఎంతో రుణపడి ఉంటారు. **- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, మంత్రి**
- **మీడియా రంగంలో ప్రత్యేక గుర్తింపు:** మీడియా రంగంలో 'ఈనాడు, ఈటీవీ'కి ప్రత్యేక గుర్తింపు ఉంది. ఏ కార్యక్రమం నిర్వహించినా విజయవంతమవుతుంది. ఎప్పుడూ ప్రజల ప్రక్షాన నిలుస్తుంది. ఎంతో మంది గాయకులకు గుర్తింపు తీసుకొచ్చింది. **- ఎన్.వరదరాజులురెడ్డి, ఎమ్మెల్యే, ప్రొద్దుటూరు**
- **పండగలా కార్యక్రమాలు ఆనందదాయకం:** ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు పూర్తి చేసుకోవడం ఎంతో సంతోషం. ప్రజల్లో మమేకమై ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. మా నియోజకవర్గంలో పండగ వాతావరణంలో కార్యక్రమాలను నిర్వహించడం ఆనందంగా ఉంది. యాజమాన్యానికి కృతజ్ఞతలు చెబుతున్నా. **- పుట్టా సుధాకర్ యాదవ్, ఎమ్మెల్యే, మైదుకూరు**
- **ప్రజల జీవనంలో సంస్థలు మమేకం:** 'ఈనాడు, ఈటీవీ' సంస్థలు ఎంతో ఖ్యాతిని గడించి ప్రజల సేవలో తరిస్తున్నాయి. ప్రజల జీవన విధానంలో మార్పులు తీసుకురావడంతో పాటు చైతన్యాన్ని తీసుకొస్తున్నాయి. **- చెరుకూరి శ్రీధర్, కలెక్టర్**

గుటుక్కుమనిపించేవన్నీ గడువున్నవేనా!

◆ బేకరీల్లో కానరాని అనుమతులు

జమ్మలమడుగులోని ఓ బేకరీలో ఇటీవల ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న ప్రొద్దుటూరు ఫుడ్ సేఫ్టీ అధికారిణి హరిత

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: బేకరీలు ఉండని ఊరు లేదు. పిల్లలు మొదలు పెద్దల వరకు పలువురు జంక్ ఫుడ్‌ను లొట్టలేసుకుని తింటుంటారు. ఇదే అదనుగా కొందరు నిర్వాహకులు నిబంధనలకు నీళ్లొదులుతున్నారు. ఇష్టారీతిన ఆహార పదార్థాలను అందిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన ఫుడ్ సేఫ్టీ అధికారులు అడపాదడపా తూతూ మంత్రంగా తనిఖీలు చేసి చేతులు దులుపుకొంటున్నారు.

పుట్టగొడుగుల్లా దుకాణాలు

జిల్లాలో సుమారు 700 వరకు బేకరీలు ఉంటాయని అంచనా. నిబంధనల ప్రకారం ప్రతి బేకరీ యజమాని ఫుడ్ లైసెన్స్, ట్రేడ్ లైసెన్స్‌లు కలిగి ఉండాలి. చాలా వరకు ఎవ్వరూ తీసుకున్న అనుమతులతో నెట్టుకొస్తున్నారు. వీటితోడు ఇటీవల కాలంలో బేకరీల ఎదుట గోబీ, నూడుల్స్, చికెన్ పకోడీ దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. వీటి నిర్వాహణలోనూ పలువురు నిబంధనలు పాటించడం లేదు. కొన్ని చోట్ల రోజుల తరబడి నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను వినియోగదారులకు అంటగడుతున్నారు. తూకంలోనూ తేడా ఉంటోంది. ఇష్టారీతిన కృత్రిమ రంగులు కలిపి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారు.

అగ్ని రేగితే అంతే సంగతులు

రానున్నది వేసవి కాలం. అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఎక్కువ. బేకరీల్లో పదార్థాలన్నీ నూనెతో తయారు చేసేవి ఉంటాయి. చిన్న ప్రమాదం జరిగినా ఆస్తి నష్టం ఎక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో బేకరీల్లో కచ్చితంగా అగ్ని ప్రమాద నిరోధక పరికరాలు ఉండాలని నిబంధనలు చెబుతున్నాయి. అయినా జమ్మలమడుగులోని ఏ ఒక్క దుకాణంలోనూ ఇవి లేవు. అధికారులు కూడా తనిఖీలు నామమాత్రంగా సాగిస్తున్నారు. ఇటీవల జమ్మలమడుగులో ఫుడ్ సేఫ్టీ అధికారులు బేకరీలను తనిఖీ చేసేందుకు వచ్చారు. ఈ సమయంలో కొందరు సిబ్బంది కక్కుర్తి ప్రదర్శించారు. నమూనాల పేరుతో పెద్ద పెద్ద బాక్సుల్లో తినుబండారాలను నలుగురు సిబ్బంది మోసుకెళ్లారు. సిబ్బంది తీరు ఇలా ఉంటే నిర్వాహకులు ఎలా మారతారంటూ వినియోగదారులు చర్చించుకుంటున్నారు.

రంగనాథుని కల్యాణం.. చూసిన కనులదే భాగ్యం

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని పురాతన శ్రీరంగనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు కనులపండువగా సాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి, భూదేవి సమేత రంగనాథ స్వామి కల్యాణాన్ని శుక్రవారం వైభవంగా నిర్వహించారు. తొలుత దేవతలను ప్రత్యేకంగా అలంకరించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన వేదికపై కొలువుదీర్చారు. అనంతరం వేద మంత్రాలు, మంగళవాయిద్యాల మధ్య కల్యాణ క్రతువు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు జై శ్రీరంగ.. జైజై శ్రీరంగా అంటూ చేసిన నామ స్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

కలలు కూల్చి.. కాసులు పోగేసుకుని!

● పులివెందుల లేఅవుట్‌లో అక్రమాలు ● నిగ్గు తేల్చిన విజిలెన్స్ అధికారులు

పులివెందుల జగనన్న మెగా లేఅవుట్‌లో నాణ్యత లేని ఇళ్ల నిర్మాణాలు

ఈనాడు, కడప: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందులలో గత ప్రభుత్వంలో అభివృద్ధి మాటున చోటుచేసుకున్న అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఇళ్లు కాదు ఊళ్లు నిర్మిస్తున్నామంటూ బాకాలూదారు. జగనన్న లేఅవుట్‌ల పేరుతో లబ్ధిదారులకు రంగుల కలలు చూపారు. ఆచరణలో కాసులు పోగేసుకుని అర్హుల కలలు కూల్చివేశారు. ఇక్కడ చేపట్టిన పనులపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారించింది. అన్నింటా అక్రమాలే చోటుచేసుకున్నాయని నిగ్గు తేల్చింది. లబ్ధిదారులు కోరుకోకపోయినా వైకాపాకు చెందిన మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి బంధువులకు చెందిన రాక్రీట్ కంపెనీకి నిర్మాణ బాధ్యతలు అప్పగించి.. పూర్తిచేయకుండానే బిల్లులు కట్టబెట్టినట్లు నివేదికలో పేర్కొంది.

ఇదీ గూడులో లోగుట్టు

- మొత్తంగా 5,117 ఇళ్ల నిర్మాణ బాధ్యతలు రాక్రీట్ సంస్థకు అప్పగించగా.. 4,937 మాత్రమే చేపట్టింది. వీటిలోనూ ఇప్పటి వరకు ఒక్కటీ పూర్తి కాలేదు.
- లేఅవుట్‌లో సెంట్ స్థలం చొప్పున 4,937 ఇళ్ల నిర్మాణాలకు రూ. 60.10 కోట్ల ప్రజాధనాన్ని వ్యయం చేశారు.
- చేపట్టినంత వరకు నిర్మాణాలు కూడా నాసిరకంగా ఉన్నాయి. ఒక్కో ఇంటికి 490 కిలోల స్టీల్ వాడాల్సి ఉండగా.. ఆ మేరకు వినియోగించలేదు. అయినా బిల్లుల చెల్లింపులు పూర్తిస్థాయిలో చేశారు.
- గోడలు నాసిరకంగా నిర్మించడంతో లబ్ధిదారులు పూర్తి చేసుకోవడానికి సిద్ధంగా కనిపించడం లేదు.
- అక్రమాల్లో భాగస్వామ్యులైన అధికారులు పలువురు ఉద్యోగ విరమణ చేసినా.. నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు దాదాపు పూర్తి చేశారు.
- రాక్రీట్ కంపెనీ వెళ్లిపోగా.. తదుపరి పనుల్ని డీఈసీ ఇన్‌ఫ్రా, వినాయక ఏజెన్సీలు చేపట్టాయి. వీటికి చెల్లించాల్సిన బిల్లుల్లో కొంత రాక్రీట్ ఖాతాల్లోకి మళ్లాయి.

ప్రయోగ పరీక్షలకు 3,243 మంది హాజరు

కడప విద్య, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ జనరల్ విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రయోగ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా శుక్రవారం 3,243 మంది హాజరయ్యారు. ఉదయం 51 కేంద్రాల్లో 1,836 మందికి గాను 1,791 మంది, మధ్యాహ్నం 44 కేంద్రాల్లో సాగిన పరీక్షకు 1,452 మంది హాజరయ్యారు. మొత్తంగా 3,307 మందికి గాను 64 మంది గైర్హాజరయ్యారు. ఆర్ఐవో వెంకటేశ్వర్లు పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు.

నమోదు చేయించుకో రైతన్నా!

◆ ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

వివరాలు నమోదు చేస్తున్న గ్రామ వ్యవసాయ సహాయకులు

కమలాపురం, న్యూస్‌టుడే: వ్యవసాయాభివృద్ధికి, అన్నదాతల శ్రేయస్సుకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు, పథకాలు అమలు చేస్తుంటాయి. వీటి లబ్ధి పొందేందుకు 'ఫార్మర్ రిజిస్ట్రీ' నమోదు తప్పనిసరి అంటున్నారు వ్యవసాయాధికారులు. అసైన్‌మెంట్ పొలాలు మినహా సాగు భూమి ఉన్న ప్రతి రైతుకూ 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి కానుంది.

- **ఇవీ ప్రయోజనాలు:** పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, పెట్టుబడి సహాయం, ఎరువుల రాయితీ, పంటల బీమా, పంట దిగుబడుల విక్రయాలతో పాటు బ్యాంకుల నుంచి వ్యవసాయ రుణాలు పొందడానికి విశిష్ట సంఖ్య అవసరం.

ఇలా చేసుకోవచ్చు:

గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల్లో ఫార్మర్ రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. ఆధార్ కార్డు నంబర్, భూమి పట్టాదారు పాసుపుస్తకం వివరాలు, ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి వివరాలు వ్యవసాయ సహాయకులకు అందిస్తే నమోదు చేస్తారు. అనంతరం ఆధార్‌తో అనుసంధానించిన రైతు చరవాణికి 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తుంది. ఈ సంఖ్యతో మీ సేవా కేంద్రాల్లో స్మార్ట్ కార్డు డౌన్‌లోడ్ చేయించుకోవచ్చు.

గంగ నుదుట సూర్యతిలకం

ఒంటిమిట్ట చెరువు శుక్రవారం సాయం సంధ్య వేళ పసిడి వర్ణ కాంతులతో కనువిందు చేసింది. చూసే నేత్రాలకు ఆహ్లాదాన్ని పంచింది. ఆకాశం నుంచి భానుడి కిరణాలు గిరులు మధ్యగా తటాకంలోని జలాలను తాకాయి. ఈ సుందర దృశ్యం గంగమ్మ నుదుట తిలకంలా కిరణాభిషేకం చేసినట్లు కనిపించింది. చూసిన యాత్రికుల మది మురిసింది. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

భాజాభజంత్రీలు మోగే వేళలివే!

కమలాపురం, గోపవరం, న్యూస్‌టుడే: వివాహం అనేది ఇద్దరు వ్యక్తుల కలయిక మాత్రమే కాదు.. రెండు కుటుంబాలను కలిపే పవిత్రమైన బంధం. జంటలు ఒకింటి వారయ్యేందుకు హిందూ సంప్రదాయంలో ముహూర్తం ఎంతో ముఖ్యం. శుక్ర మౌఢ్యమి కారణంగా ఈ నెల 17 వరకు సదరు ఘడియలు లేవు. తర్వాత 19వ తేదీ నుంచి ఉన్నట్లు పండితులు చెబుతున్నారు.

ఇవీ శుభ ముహూర్తాలు..

- ఫిబ్రవరి 19, 20, 21, 24, 25, 26
- మార్చి 1, 3, 4, 7, 8, 9, 11, 12
- 21, 22, 23, 24, 25, 26, 27, 29
- జులై 1, 6, 7, 11
- ఆగస్టు- అక్టోబరు
- చాతుర్మాస, శూన్యమాసం ముహూర్తాలు లేవు.
- నవంబరు 21, 24, 25, 26
- డిసెంబరు 2, 3, 4, 5, 6, 11, 12

భక్తులకు ఇక్కట్లు తలెత్తకుండా ఏర్పాట్లు

ప్రచార గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్, ఎస్పీ విశ్వనాథ్ నచికేత్, అధికారులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: మహా శివరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించుకునేలా పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ శ్రీధర్ ఆదేశించారు. కడప కలెక్టరేట్‌లో ఎస్పీ విశ్వనాథ్ నచికేత్‌తో కలిసి ఏర్పాట్లపై అధికారులతో శుక్రవారం సమీక్షించారు. ఇవీ ఆ వివరాలు...

- శైవక్షేత్రాల్లో పారిశుద్ధ్య పనులను సంబంధిత అధికారులతో కలిసి చేపట్టాలి.
- ప్రతి ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలి.
- భక్తులు ఎక్కువగా వచ్చే శివాలయాలకు ప్రత్యేకంగా బస్సులు నడపాలి.
- తాగునీటి సౌకర్యం కల్పించాలి.
- వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి. అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలి.
- తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి.
- ప్రతి క్షేత్రం వద్ద పోలీస్ కంట్రోల్ రూం ఉండాలి.
- ఈ సందర్భంగా డీఆర్వో విశ్వేశ్వర నాయుడు, దేవాదాయ శాఖ సహాయక కమిషనర్ బాలాజీ, ఆర్డీవోలు జాన్‌ఇర్విన్, సాయిశ్రీ, చంద్రమోహన్, చిన్నయ్య, కడప కార్పొరేషన్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, కడప డీఎస్పీ వెంకటేశ్వర్లుతో కలిసి సిద్దవటం మండలంలోని నిత్యపూజ స్వామి మహా శివరాత్రి ఉత్సవాలకు సంబంధించిన ప్రచార గోడపత్రాలను ఆవిష్కరించారు.

ఉగాదికి సొంతిల్లు

జిల్లా లక్ష్యం 32,876 పక్కా గృహాలు | **పూర్తి కాకుంటే నిలిచిపోనున్న బిల్లులు**

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: పేద, మధ్య తరగతి వర్గాల సొంతింటి కల సాకారానికి కూటమి ప్రభుత్వం వడి వడిగా అడుగులేస్తోంది. ఉగాది నాటికి అందించేలా చర్యలు చేపట్టింది. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న పనుల వేగవంతానికి గృహ నిర్మాణ శాఖ అధికారులను ఆదేశించింది. క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని, వారాంతం లక్ష్యాన్ని నిర్దేశించింది.

నిర్మాణానికి ప్రణాళికలు

జిల్లాలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన 1.0లో 32,876 పక్కాగృహాలు మంజూరయ్యాయి. పట్టణ(బీఎల్‌సీ), గ్రామీణ విభాగానికి సంబంధించి పునాదుల దశలో 29,194, కిటికీల వరకు 806, పైకప్పు 2,876 గృహాలు ఉన్నాయని గృహ నిర్మాణ శాఖ అధికారులు గుర్తించారు. వచ్చే నెల నాటికి పూర్తి చేయించి ఉగాది వేళ గృహ ప్రవేశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. దీంతో యంత్రాంగం మండల, డివిజన్, జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక రూపొందించింది.

ఒంటిమిట్ట శివారులో నిర్మాణంలో ఉన్న పక్కా గృహాలు

త్వరపడి నిర్మించుకుంటేనే మేలు

గత వైకాపా ప్రభుత్వంలో జగనన్న కాలనీలు(ప్రస్తుతం పీఎంఏవై-ఎన్టీఆర్) పేరుతో మంజూరు చేసిన పక్కాగృహాలు అసంపూర్తిగా నిలిచిపోయాయి. బిల్లులు చెల్లింపులో అంతులేని జాప్యంతో లబ్ధిదారులు విసిగివేసారి నిర్మాణాలు నిలిపేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆగిన పనులను పూర్తి చేయించాలని ముందుకొచ్చింది. ఎస్టీలకు ఒక్కో ఇంటికి రూ. 75 వేలు, ఎస్సీ, బీసీలకు రూ.50 వేలు చొప్పున ఆర్థిక సాయానికి అనుమతిచ్చింది. దశలవారీగా చేసిన పనులకు బిల్లులు ఇస్తున్నారు. ఈ ఏడాది మార్చి నెలాఖరులోగా నిర్మాణాల్ని పూర్తి చేయకుంటే బిల్లుల చెల్లింపు నిలిచిపోయే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో పూర్తి చేయాల్సిన ఇళ్లు...

నియోజకవర్గం	లక్ష్యం
రాజంపేట	531
కమలాపురం	1,166
మైదుకూరు	1,590
పులివెందుల	2,401
జమ్మలమడుగు	2,692
బద్వేలు	2,938
ప్రొద్దుటూరు	9,927
కడప	11,631

(c) eenadu

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రతినిధి కృష్ణారెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి, సీబీఐటీ అధినేత జయ చంద్రారెడ్డి

నరసింహా చైతన్య (ఫ్రీడమ్ హెల్దీ కుకింగ్ ఆయిల్స్ కడప జిల్లా సేల్స్ ఎగ్జిక్యూటివ్)

అనిల్ కుమార్ (తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సేల్స్ ఆఫీసర్)

మంత్రి చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న బలరామకృష్ణ (మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్)

జయచంద్రారెడ్డి, మాధవి (సీబీఐటీ అధినేత, ప్రెసిడెంట్)

లోహిత్‌రెడ్డి (ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రొద్దుటూరు సెక్రటరీ)

హరినాథ్‌రెడ్డి (గ్రాస్ సర్కిల్ స్టోర్ మేనేజర్)

విశాల్‌రెడ్డి (పృధ్విరాజ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్)



రంగ మురళీధర్ (స్పందన్స్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్)

శ్రీనివాసులు (సాహితి టైల్స్ మాల్ డైరెక్టర్)

రాజశేఖర్, రమేష్‌కుమార్ (బుశెట్టి జువెలర్స్ యాజమాన్యం)

స్పాన్సర్లకు ఘన సత్కారం

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు నిండిన సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ సమీపంలో విద్యానగర్‌లోని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుక విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం తరఫున జ్ఞాపికలు అందజేశారు. సీబీఐటీ విద్యా సంస్థల అధినేత జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రతినిధి కృష్ణారెడ్డి, ఫ్రీడమ్ హెల్దీ కుకింగ్ ఆయిల్స్ కడప జిల్లా సేల్స్ ఎగ్జిక్యూటివ్ నరసింహా చైతన్య, తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సేల్స్ ఆఫీసర్ అనిల్ కుమార్, సీబీఐటీ ప్రొద్దుటూరు చైర్మన్ వి.జయచంద్రారెడ్డి, ప్రెసిడెంట్ మాధవి, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ బలరామకృష్ణ, ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రొద్దుటూరు సెక్రటరీ లోహిత్‌రెడ్డి, పృధ్విరాజ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రొద్దుటూరు ఫౌండర్ బొగ్గుల ఓబులరెడ్డి, డైరెక్టర్లు విశాల్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, కడప గ్రాస్ సర్కిల్ షాపింగ్ మాల్ స్టోర్ మేనేజర్ కె.హరినాథ్‌రెడ్డి, స్పందన్స్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ రంగ మురళీధర్, ప్రొద్దుటూరు బుశెట్టి జువెలర్స్ యాజమాన్యం రాజశేఖర్, రమేష్‌కుమార్, ప్రొద్దుటూరు సాహితి టైల్స్ మాల్ డైరెక్టర్లు కె.శ్రీనివాసులు, కె.ప్రవీణ్, శ్రీనిధి పాల మేనేజింగ్ డైరెక్టర్ రేగంటి సురేష్‌బాబు, నాగసాయి, డిగ్ సేల్ వెట్స్, బ్రీఫ్స్ కడప డిస్ట్రిబ్యూటర్లు కె.నరసింహారావు, చక్రపాణి, శ్రీగురురాఘవేంద్ర జువెలర్స్ ప్రొద్దుటూరు యాజమాన్యం సోమిసెట్టి శ్రీకాంత్, సుధామయి, ఆర్టోస్ కూల్ డ్రింక్స్ ప్రొద్దుటూరు డిస్ట్రిబ్యూటర్ బండి బాబా ఫక్రుద్దీన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప రీజనల్ హెడ్ ఎ.లక్ష్మి తులసీ, శ్రీ గోసాలైట్స్ మెడికల్ అకాడమీ విజయవాడ ప్రతినిధి దాసరి కేశవ, కెనరా బ్యాంక్ కడప రీజనల్ హెడ్ అరుణ జ్యోతి, మన వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు మేనేజర్ ఐ.జే.వెంకటేశ్వర్లు, అంబికా దర్బార్ బత్తి ప్రొద్దుటూరు రామ్ డిస్ట్రిబ్యూటర్ రాజేష్, హోటల్ కొవ్వూరు గ్రాండ్ ప్రొద్దుటూరు మేనేజింగ్ డైరెక్టర్ కొవ్వూరు సురేంద్రరెడ్డి, కె.కృష్ణసౌమ్య, కేబుల్ టీవీ నెట్‌వర్క్ ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు అందించారు. - న్యూస్‌టుడే బృందం

ఎమ్మెల్యే వరద నుంచి జ్ఞాపిక స్వీకరిస్తున్న చక్రపాణి (డిగ్ సేల్ వెట్స్, బ్రీఫ్స్ కడప డిస్ట్రిబ్యూటర్లు)

రేగంటి సురేష్‌బాబు, నాగసాయి (శ్రీనిధి పాలు మేనేజింగ్ డైరెక్టర్)

ఎమ్మెల్యే పుట్టా నుంచి జ్ఞాపిక అందుకుంటున్న బాబా ఫక్రుద్దీన్ (ఆర్టోస్ కూల్‌డ్రింక్స్ ప్రొద్దుటూరు డిస్ట్రిబ్యూటర్)

సోమిసెట్టి శ్రీకాంత్ (శ్రీగురురాఘవేంద్ర జువెలర్స్ (ప్రొద్దుటూరు)

అరుణజ్యోతి (కెనరా బ్యాంక్ కడప రీజనల్ హెడ్)



దాసరి కేశవ (శ్రీ గోసాలైట్స్ మెడికల్ అకాడమీ ప్రతినిధి)

లక్ష్మీతులసీ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప రీజనల్ హెడ్)

రాజేష్ (అంబికా దర్బార్ బత్తి ప్రొద్దుటూరు రామ్ డిస్ట్రిబ్యూటర్)

వెంకటేశ్వర్లు (మన వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు మేనేజర్)

ప్రతాప్‌కుమార్ (అయ్యప్ప స్వామి కేబుల్ నెట్‌వర్క్, ప్రొద్దుటూరు ఎంఎస్‌వో)

కృష్ణసౌమ్య (హోటల్ కొవ్వూరు గ్రాండ్ (ప్రొద్దుటూరు)

నారాయణ రెడ్డి (ఎర్రగుంట్ల కేబుల్ నెట్ వర్క్ ఎంఎస్‌వో)

సతీష్‌రెడ్డి (ఆంజనేయ కేబుల్ నెట్‌వర్క్ (ప్రొద్దుటూరు)

రవిచంద్రారెడ్డి (శ్రీ వెంకటేశ్వర కేబుల్ నెట్‌వర్క్, ముద్దనూరు)

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని (All Caste) కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధువరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం , ఫిబ్రవరి 07న) , రేపు (ఆదివారం , ఫిబ్రవరి 08న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు .

మరిన్ని వివరాలకు
9154366099 &
9154772006
ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

బండ్ల గణేశ్‌తో కలిసి నడుస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు, వేమన సతీశ్

సంకల్ప యాత్రకు ఘన స్వాగతం

రాజంపేట, న్యూస్‌టుడే : ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ చేపట్టిన సంకల్ప యాత్రకు తెదేపా నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. రాజంపేట పట్టణం పాతబస్టాండు బైపాస్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి శుక్రవారం తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు, తానా మాజీ అధ్యక్షుడు వేమన సతీశ్‌తో కలిసి బండ్ల గణేశ్ గజమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాదయాత్రలో పాల్గొన్నారు.

జిల్లా అగ్నిమాపక అధికారిగా శరత్‌బాబు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: కడప జిల్లా అగ్నిమాపక అధికారిగా శరత్ బాబును నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈయన విజయవాడలోని సీఆర్‌డీఏలో విధులు నిర్వహిస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న ధర్మారావును అగ్నిమాపక శిక్షణ కేంద్రానికి బదిలీ చేశారు.

లంచం కేసులో ఏడేళ్ల జైలు శిక్ష

కడప, నేరవార్తలు, కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే: లంచం తీసుకున్న కేసులో అప్పటి కడప జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి డా.మదభూషి శేషాద్రి పద్మజకు ఏడేళ్ల జైలుశిక్ష, రూ.2 లక్షల జరిమానా విధిస్తూ కర్నూలు అనిశా ప్రత్యేక కోర్టు న్యాయమూర్తి ఎన్.శ్రీవిద్య శుక్రవారం తీర్పు ఇచ్చారు. కడప జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ కార్యాలయంలో పనిచేసే జూనియర్ అసిస్టెంట్ సాతె రాధికకు వార్షిక ఇంక్రిమెంట్ మంజూరు చేసేందుకు డా.మదభూషి శేషాద్రి పద్మజ రూ.5 వేలు లంచం డిమాండ్ చేశారు. లంచం ఇవ్వడం ఇష్టం లేని బాధితురాలు అనిశాకు ఫిర్యాదు చేశారు. 2015, ఆగస్టు 27వ తేదీన లంచం తీసుకుంటుండగా కడప రేంజి అనిశా అధికారులు దాడి చేసి పట్టుకుని కేసు నమోదు చేశారు. విచారణలో నేరం రుజువవడంతో జైలుశిక్ష, జరిమానా విధించారు. బాధితురాలికి రూ.లక్ష ఇవ్వాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసును అప్పటి ఏసీబీ డీఎస్పీ నాగభూషణం, సీఐ శ్రీనివాసరెడ్డిలు దర్యాప్తు చేశారని కడప జిల్లా ఏసీబీ డీఎస్పీ సీతారామారావు వివరించారు.

ANDHRA PRADESH CENTRE FOR ADVANCED RESEARCH ON LIVESTOCK LIMITED
Pulivendula, Y.S.R. Kadapa Dt., A. P. - 516 391

TENDER NOTICE

Note. No. 164/APCARL/2025-26 Dt: 06.02.2026

e-Procurement tenders are invited from the Printer and Publisher for Designing, Printing, Binding and Supply of Annual Reports from 2008-09 to 2018-19 books (5060 Copies) at Andhra Pradesh Centre for Advanced Research on Livestock (APCARL), Pulivendula, Y.S.R Kadapa District, A.P vide **Tender I.D. No. 895486** (https://tender.apeprocurement.gov.in/login.html).

Sd/- Chief Executive Officer, APCARL, Pulivendula.
Contact.No.9849391451, 7842969457, APCARL, Pulivendula.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కడప

బాక్స్ షార్ట్ టెండర్ ప్రకటన

లేఖ నెం. AE1/2025-26/ టెండర్ ప్రకటన Dt: 06.02.2026.

వై.యస్.ఆర్ కడప జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కడప జిల్లాలో స్మార్ట్ కిచెన్స్‌కి బయో డైజెస్టర్ రేటు కొరకు బాక్స్ టెండరు మరియు బహిరంగ వేలము ప్రకటన. పై విలువ కొరకు నమోదిత సంస్థలు మరియు కాంట్రాక్టర్ల నుండి బాక్స్ టెండరు ద్వారా సీల్డ్ కొటేషన్లు కోరబడుతున్నవి. టెండర్ దరఖాస్తు స్వీకరణ 11.02.2026 Up to 12.00 Noon, టెండరు డాక్యుమెంట్లు జారీ 11.02.2026 Up to 3.30 PM, బాక్స్ టెండరు దాఖలుకు చివరి తేదీ 11.02.2026 Before 4.00 PM, బాక్స్ టెండరు తెరుచు చివరి తేదీ 11.02.2026 At 4.15 PM.
టెండర్ దరఖాస్తు స్వీకరణ కొరకు ఈ క్రింది కార్యాలయంను సంప్రదించవలెను. Ph.No.9100122301 O/o Superintending Engineer, RWS&S Circle, Kadapa Z.P. Compound, Kadapa
వేదిక :- బాక్స్ టెండర్ నిర్వహించు కార్యాలయం - O/o In the Chamber of Joint Collector Office, New Collectorate, Kadapa, YSR Kadapa District.
CONDITIONS: 1. The Tender rate should be quoted excluding all taxes only basic rate. 2. Tenderer should be accompanied with Valid GST & Registration. 3. Towards cost of tender schedule: Rs. 1,000/- in the shape of DD in favour of " Executive Engineer, RWS&S Division, Kadapa". 4. All the Tenderers should submit the Quoted rates in the same copy issued by this office.

Sd/- కె.ఏడుకొండలు, పర్యవేక్షక ఇంజనీరు,
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కడప, వై.యస్.ఆర్.జిల్లా.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, జబీవుల్లా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రమణారెడ్డి తదితరులు

నేడు తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం కడపలో వైభవంగా జరగనుంది. ఇటీవల పార్టీ కడప పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడిగా జమ్మలమడుగుకు చెందిన భూపేష్‌రెడ్డిని పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నియోజకవర్గానికి ఏడు మంది చొప్పున జిల్లా కమిటీలో వివిధ హోదాల్లో నియమించారు. మరియాపురం ప్రాంతంలోని అక్కాయపల్లె వద్ద పార్టీ జిల్లా కార్యాలయ భవనం నిర్మాణం జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, రాయలసీమ జోన్ బాధ్యులు బీద రవిచంద్రతో పాటు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

పని ఒత్తిడి తట్టుకోలేక ఇన్‌ఛార్జి హెచ్‌ఎం ఆత్మహత్యాయత్నం

బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జమీమా సుందరం

కడప నేరవార్తలు, విద్య, న్యూస్‌టుడే: పని ఒత్తిడి ఎక్కువగా ఉంది.. ఇన్‌ఛార్జి హెచ్‌ఎంగా బాధ్యతలు స్వీకరించలేనని చెబుతున్నా బాధ్యతలు అప్పగించారు. దీంతో నేను మానసికంగా కుంగిపోతున్నా. నా బాధను చూడలేని నా భర్త మద్యానికి బానిసయ్యాడు.. వీటన్నింటి దృష్ట్యా ఆత్మహత్య చేసుకుంటున్నా' అని కడప నగరపాలక ప్రధాన ఉన్నత పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్‌ఎం జంకా జమీమా సుందరం (49) ఉపాధ్యాయుల వాట్సాప్ గ్రూప్‌లో వాయిస్ మెసేజ్ పోస్ట్ చేసి శుక్రవారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ సంఘటన వైఎస్సార్ కడప జిల్లాలో శుక్రవారం జరిగింది. బాధితురాలి తండ్రి జింకా సామేల్ బాలసుందరం పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల ప్రకారం.. కడప నగరంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో నివాసం ఉంటున్న జమీమా సుందరం (49) కడప నగరపాలక ప్రధాన ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్నారు. ఆమె భర్త పుష్పరాజు అదే ప్రాంతంలోని రామరాజుపల్లె ప్రభుత్వ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ఈ నేపథ్యంలో జమీమా సుందరానికి గతేడాది డిసెంబర్‌లో పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయురాలిగా నియమించారు. తనకు ఆ పోస్టు వద్దని చెప్పినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారులు వినిపించుకోలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేస్తూ వాట్సాప్ గ్రూప్‌లో వాయిస్ మెసేజ్‌లు ఉంచి తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకున్నారు. ఆ సందేశాన్ని విన్న గాంధీనగర్ పాఠశాలలోని ఓ ఉపాధ్యాయుడు వెంటనే అటెండర్ ఉమామహేశ్వర్‌ను ఆమె ఇంటి వద్దకు పంపించారు. అప్పటికే ఆమె భర్త పుష్పరాజు ఇంటి వద్దకు చేరుకుని తలుపు తెరవగా ఆమె ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించింది. వెంటనే ఆమెను కిందకు దించి సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో ఆమె తండ్రి తన కుమార్తె ఆత్మహత్యాయత్నానికి కారకులైన డీఈవో, డిప్యూటీ డీఈవోలపై చర్యలు తీసుకోవాలని నగరంలోని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనారోగ్యంగా ఉందని విన్నవించినా శుక్రవారం సెలవు మంజూరు చేయలేదని. . పైగా ప్రధానోపాధ్యాయుల సమావేశం ఉండడంతో అధికారులకు ఏమి చెప్పాలో తెలియక ఆమె దిక్కుతోచక ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. విషయం తెలుసుకున్న ఆర్డీవో జాన్ ఇర్విన్, నగరపాలక కమిషనర్ మనోజ్‌రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి షంషుద్దీన్, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి ఆమె ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

తామర పూల కోసం చెరువులో దిగి మృత్యువాత

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: దేవుని కడప చెరువులో తామర పూల కోసం దిగి ప్రమాదవశాత్తు మునిగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కడప చిన్నచౌక్ ఠాణా పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారుల వివరాల మేరకు.. నగరంలోని శ్రీరాములగుడి వీధికి చెందిన పెంచలయ్య (28) ఆటో నడుపుకొంటూ జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం మధ్యాహ్నం తామర పూల కోసం దేవుని కడప చెరువులోకి దిగారు. ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వడంతో జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి యోగేశ్వర్‌రెడ్డి సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. నీటిలో గాలించి పెంచలయ్య మృతదేహాన్ని బయటికి తీశారు. చిన్నచౌకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోయిన అరటి తోట

కాలిపోతున్న అరటి తోట

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని మలకాటిపల్లెలో వ్యవసాయ విద్యుత్తు నియంత్రికలో ఏర్పడిన షార్ట్ సర్క్యూట్‌తో మంటలు ఎగిసిపడి అరటి తోటలోని బిందు సామగ్రి శుక్రవారం దగ్ధమైంది. ఇదే గ్రామంలోని ప్రమీళకు చెందిన మూడెకరాలు, ఒంటిమిట్ట రైతు భాస్కర్‌కు చెందిన 0.60 ఎకరాలను సుబ్బారెడ్డి అనే రైతు కౌలుకు తీసుకుని గత ఏడాది అరటి పంట సాగు చేశారు. ఈ పంట ముగింపు దశలో ఉంది. ట్రాన్స్‌ఫార్మర్ పైన తీగలపై పక్షి వాలడంతో షార్ట్ సర్క్యూట్ ఏర్పడి నిప్పు రవ్వలు పడ్డాయి. ఎండిన ఆకులకు తాకడంతో ఒక్కసారి మంటలు చెలరేగిపోయాయి. అరటి పంటకు సాగునీరు ఇవ్వాలని ఏర్పాటు చేసిన పీవీసీ పైపులు, నీటి మరలు, లేటర్లు, చెట్లు వాలిపోకుండా, గెలలు పడిపోకుండా ఏర్పాటు చేసిన ఊత కర్రలు మొత్తం కాలిపోయాయి. ఈ అగ్నిప్రమాదంతో రూ.2 లక్షలమేర నష్టం జరిగినట్లు బాధిత కౌలు రైతు సుబ్బారెడ్డి తెలిపారు. నియంత్రిక వద్ద ఏర్పడిన షాట్ సర్క్యూట్ వల్ల జరిగిన ప్రమాదంలో బిందు సేద్యం పరికరాలు కాలిపోయిన విషయాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఎస్పీడీసీఎల్ ఏఈ జయకేశవ్‌రెడ్డి తెలిపారు.

నీటి ట్యాంకరులో ఎర్రచందనం తరలింపు

సుండుపల్లి, న్యూస్‌టుడే : ఎర్రచందనం అక్రమ రవాణా జరుగుతోందని సమాచారం తెలియడంతో ఓ వైపు అటవీశాఖ బృందం, మరో వైపు సుండుపల్లి కేంద్రంగా ఉన్న పోలీసు కార్యదళం, ఇంకోవైపు తిరుపతి కేంద్రంగా పనిచేసే ఎర్రచందన అక్రమ రవాణా నివారణ కార్యదళ బృందం వేర్వేరుగా గురువారం రాత్రి నుంచి గాలింపు చేపట్టారు. పీలేరు మార్గంలో పించ - దేవాండ్లపల్లి మధ్య నీటి ట్యాంకరులో ఎర్రచందనం దుంగలు తరలిస్తుండగా తిరుపతి కార్యదళ బృందం పట్టుకున్నట్లు విశ్వసనీయం సమాచారం. అందులో 40కి పైగా ఎర్రచందనం దుంగలు ఉన్నట్లు తెలిసింది. ఇద్దరు వ్యక్తులు కూడా పట్టుబడ్డారని సమాచారం. అక్రమ రవాణాకు అనువుగా నీటి ట్యాంకర్‌ను మార్పులు చేసి దుంగలు తరలించడం స్మగ్లర్ల సరికొత్త వ్యూహానికి దర్పణం పడుతోంది.

15 దుంగలు స్వాధీనం : రాజంపేట గ్రామీణ: రాజంపేట మండలం రేణింతల గ్రామ పరిధిలో అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలించడానికి సిద్ధంగా ఉన్న 15 ఎర్రచందన దుంగలను మన్నూరు పోలీసులు శుక్రవారం స్వాధీనం చేసుకున్నారు. ఎర్రచదనం దుంగలుతోపాటు వాటిని అక్రమంగా తరలించే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయంపై మన్నూరు పోలీసులను వివరణ కోరగా పూర్తి వివరాలు శనివారం వెల్లడిస్తామని చెప్పారు.

ఆక్రమిత ప్రభుత్వ భూముల్లో సర్వే

మూలపల్లెలో సర్వే చేస్తున్న రెవెన్యూ అధికారులు

కాశినాయన, న్యూస్‌టుడే : మండలంలోని మూలపల్లె రెవెన్యూ పొలంలో భూ కబ్జాదారులు చేస్తున్న అరాచకాలపై ఫిర్యాదులు రావడంతో గురువారం ఆర్డీవో చంద్రమోహన్ పొలాలను పరిశీలించారు. అక్కడ అక్రమంగా మట్టి తోలుతున్న పొక్లెయిన్, టిప్పర్లను సీజ్ చేసి కేసు నమోదు చేశారు. అక్కడ ఉన్న మొత్తం పొలంపై సర్వే చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని తహసీల్దారు వెంకటసుబ్బయ్యను ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం తహసీల్దారు అక్కడికి వెళ్లి మూలపల్లె-1లో అటవీశాఖకు భూమి ఎంత కేటాయించారు.. పేదలకు ఏమేర భూపట్టాలు పంపిణీ చేశారు.. మిగిలిన ప్రభుత్వ భూమి ఎంత ఉందనే దానిపై సర్వే చేశారు. నివేదికను అధికారులకు సమర్పించి వారి ఆదేశానుసారం చర్యలు తీసుకుంటామని తహసీల్దారు పేర్కొన్నారు.

నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలి

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలో బీమా సంకల్ప్ 3.0 మెగా మేళా లక్ష్యాన్ని అధిగమించాలని ఏపీ పోస్టల్ సర్కిల్ సహాయ సంచాలకుడు అనిల్‌కుమార్ స్పష్టం చేశారు. శుక్రవారం స్థానిక అయోధ్యనగర్‌లో సమావేశం నిర్వహించారు. పీఎల్ఐ, ఆర్పీఎల్ఐ పాలసీలు ప్రజలు తీసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ కిరణ్, సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్లు, డీవోలు, బీపీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశమైన తపాలా శాఖాధికారులు, సిబ్బంది

లడ్డూ తయారీలో కల్తీ నెయ్యిపై జగన్ క్షమాపణ చెప్పాలి

మాట్లాడుతున్న శ్రీనివాసరెడ్డి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: తిరుమల లడ్డూ తయారీలో కల్తీ వ్యవహారం విషయంలో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని.. నైతికంగా ఆయనే పూర్తి బాధ్యత తీసుకోవాలని తెదేపా పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసరెడ్డి డిమాండ్ చేశారు. కడపలోని తన నివాసంలో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అదేవిధంగా వైకాపా నేతల పరామర్శ పేరిట 500 కార్లను తీసుకెళ్లడం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మతాలు, ప్రాంతీయవాదాన్ని తెరపైకి తీసుకొచ్చేలా వైకాపా నాయకులు ప్రయత్నిస్తున్నారన్నారు. గత ప్రభుత్వంలో అయిదేళ్లలో జరిగిన విధ్వంసం తర్వాత నవ్యాంధ్రకు సీఎం చంద్రబాబు పునాదులు వేస్తున్నారన్నారు. వైకాపా మాయలో పడకుండా రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలు గమనించాలని ఆయన కోరారు.

మరియ మాత సన్నిధి అందరి పెన్నిధి

ప్రత్యేక అలంకరణలో లూర్దుమాత

మారుతీనగర్, న్యూస్‌టుడే: మరియమాత సన్నిధి సకల మేలుల పెన్నిధి అని, భక్తి విశ్వాసంతో ప్రార్థనలు చేస్తే ఎంతో మేలని ఫాదర్ ఈరి సుందర్ అన్నారు. లూర్దుమాత మహోత్సవాలల్లో భాగంగా శుక్రవారం మరియాపురం పాతచర్చి ఆవరణంలో దివ్యబలిపూజ సమర్పించారు. సృష్టికి మూలమైన దేవుని తల్లి మరియ మాత మానువుల రక్షకుడైన ఏసుక్రీస్తు ప్రేమను, కరుణను ఆమె తన అనేక దర్శనాల ద్వారా ప్రత్యక్ష పరిచి పరమపావనిగా కీర్తించబడుతోందన్నారు. ఫాదర్ ధర్మరాజ్ సీఏజీ ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు.

ప్రయాణికులతో స్నేహ పూర్వకంగా మెలగాలి

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తించరాదని.. స్నేహ పూర్వకంగా మెలగాలని ఆర్టీసీ ఆర్ఎం గోపాల్‌రెడ్డి అన్నారు. కడప ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలో శుక్రవారం పలువురు డ్రైవర్లు, కండక్టర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఆర్ఎం మాట్లాడుతూ.. ప్రయాణికుల పట్ల దురుసుగా ప్రవర్తించరాదన్నారు. ఆర్టీసీ సంస్థకు ప్రయాణికులు వెన్నెముకలాంటి వారన్నారు. ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు అప్రమత్తంగా బస్సులు నడపాలన్నారు. ఏకాగ్రతతో విధులకు హాజరు కావాలని సూచించారు. అసిస్టెంట్ మేనేజర్ లావణ్య, రక్షణాత్మక డ్రైవర్ కృష్ణారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

భోజనంలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు

కమలాపురంలోని విద్యార్థినులతో మాట్లాడుతున్న ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి

కమలాపురం, వల్లూరు, పులివెందుల, వీఎన్‌పల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి అన్నారు. కమలాపురం, పులివెందుల, వల్లూరు, వేంపల్లె, వీఎన్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలను శుక్రవారం ఆయన తనిఖీ చేశారు. అక్కడి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి వివరాలను తెలుసుకున్నారు. ఏవైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. పిల్లలకు పెట్టే ఆహారంలో నాణ్యతో లోపిస్తే చర్యలు తప్పవని సిబ్బందిని హెచ్చరించారు. పులివెందులలోని చౌడమ్మవీధిలో ఒకేచోట మూడు అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు సమాచారం అందుకున్న ఆయన అక్కడికి చేరుకుని చిన్నారులకు, బాలింతలకు అందించే పౌష్టికాహారాన్ని పరిశీలించారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

JOBS

Wanted ASO's and Sr. ASO's. Exp. Req: 2-6 Yrs. in Steel, MS Pipes, Hardware, Cement Sales. Qlf: Any Degree, Age below 35 Yrs. Pls share ur CV to: 8977027037.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులను/ పేషంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ|| 330/- మాత్రమే

Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

రాజంపేట
•రాజంపేట •బద్వేలు

వంతెన నిర్మించాలని మంత్రి లోకేశ్‌కు వినతి

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటం మండలంలోని మాధవపల్లె - భాకరాపేట వద్ద పెన్నానదిపై వంతెన నిర్మాణానికి కృషి చేయాలని మంత్రి నారా లోకేశ్‌ను కోరినట్లు సిద్దవటం మండలానికి చెందిన దూదేకుల వెల్ఫేర్, ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వీరభద్రుడు, తెదేపా నాయకులు మోహన్‌రెడ్డి, దశరథరామనాయుడు, శంకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో నారా లోకేశ్, ఎమ్మెల్యే రాంగోపాల్‌రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. వంతెన నిర్మాణానికి 1988లో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు శంకుస్థాపన చేశారని, అది నేటికీ నిర్మాణం పూర్తి కాలేదన్నారు. వంతెన నిర్మాణానికి గతంలో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌తో పాటు తమకు హామీ ఇచ్చారని నారా లోకేశ్‌కు గుర్తుచేసినట్లు వారు తెలిపారు.

చేనేత గర్జన జయప్రదానికి విజ్ఞప్తి

సిద్దవటం, న్యూస్‌టుడే : చేనేతల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 22న చేపట్టిన చలో మంగళగిరి చేనేత గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన చేనేత సంఘాల నాయకులు శ్రీరాందాసు వెంకట్, ఆవ్వారు రవీంద్రబాబు పిలుపునిచ్చారు. శుక్రవారం మాధవరం-1లో వారు విలేకరులతో మాట్లాడారు. చేనేత గర్జనకు జిల్లాలోని అన్ని చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. నాయకులు సుబ్బరాయుడు, అంజనేయులు, బాబురావు, నరసింహులు, మస్తాన్‌బాబు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ బహూకరణ

సుండుపల్లి, న్యూస్‌టుడే : రాష్ట్ర స్థాయి ఉపాధ్యాయ క్రికెట్ పోటీల్లో పాల్గొననున్న మండల ఉపాధ్యాయ జట్టుకు ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎన్.రమేంద్రనాథ్‌రెడ్డి శుక్రవారం క్రికెట్ కిట్ వితరణగా అందజేశారు. రాష్ట్ర పోటీల్లో ప్రతిభ చూపి రాణించాలని ఆయన ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

ఈసారైనా వెతలు తీరేనా!

• శివరాత్రి వేళ నిత్యపూజస్వామి కోనలో నిలుస్తున్న రాకపోకలు

సిద్దవటం, న్యూస్‌టుడే : జిల్లాలోని ప్రముఖ శైవ క్షేత్రాల్లో సిద్దవటం మండలం వంతాటిపల్లె శివారులోని లంకమల అభయారణ్యంలో ఉన్న నిత్యపూజస్వామి కోన ఒకటి. అయితే ఇక్కడ ఏటా జరిగే మహా శివరాత్రి మహోత్సవాల్లో భక్తులకు ఎదురయ్యే ఇబ్బందులు వర్ణనాతీతం. శివరాత్రి వేళ ఈ అటవీ ప్రాంతం అంతా భక్తులతో నిండి రాకపోకలు స్తంభించిపోతున్నాయి. ఏటా ఇదే పరిస్థితి ఎదురవుతుండడంతో భక్తులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. దేవదాయ శాఖ పరిధిలో ఉన్న నిత్యపూజస్వామికోనలో ఈనెల 14 నుంచి 16 వరకు మహా శివరాత్రి మహోత్సవాలు జరుగనున్నాయి. పరిసర ప్రాంతాల నుంచే గాక ఇతర ప్రాంతాల నుంచి కూడా భక్తులు భారీగా తరలివస్తారు. వారి కోసం ఆర్టీసీ అధికారులు పదుల సంఖ్యలో బస్సులు ఏర్పాటు చేస్తారు. పోలీసులు కూడా వందల సంఖ్యలోనే బందోబస్తుగా విచ్చేస్తారు. ఈ మేరకు దేవదాయశాఖ అధికారులు ఇప్పటికే పలు ఏర్పాట్లను ప్రారంభించారు. సిద్దవటం నుంచి పంచలింగాల గుడి వరకు అక్కడక్కడ వాహనాల నిలుపుదల కోసం పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి యంత్రాలతో చదును పనులు చేపడుతున్నారు. అటవీశాఖ అధికారులు రహదారికి మరమ్మతులు చేయించారు. అయితే పంచలింగాల గుడి నుంచి గర్భగుడి వరకు మార్గ మధ్యలో ఉన్న కొండలోయలో ప్రధానంగా సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. భక్తులు నడిచే దారిలో పెద్ద గుండురాళ్లు అడ్డంగా ఉంటున్నాయి. ఇవి వర్షాలు కురిసినప్పుడు దారికి అడ్డంగా వచ్చి చేరుతున్నాయి. ముఖ్యంగా అయిదు ప్రదేశాల్లో భక్తుల రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతున్నాయి. ఎత్తైన బండరాళ్లు ఉండడంతో వాటిని దాటేందుకు వీలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ ప్రదేశాల్లో బండరాళ్లను తొలగించకపోవడంతో గతంలో పలుమార్లు రాకపోకలు స్తంభించడంతో గంటల తరబడి భక్తులు నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే గర్భగుడి సమీపంలోని కొన్ని ప్రదేశాల్లో కొండ తాపలు ఇరుకుగా ఉండడంతో తోపులాటలు వంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఈ మహాశివరాత్రి మహోత్సవాలకు ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

నిత్యపూజస్వామికోనలో ఇరుకైన రహదారి

చర్యలు తీసుకుంటున్నాం

శివరాత్రి మహోత్సవాల్లో భక్తుల రాకపోకలు సజావుగా సాగేందుకు కృషి చేస్తున్నాం. ఇప్పటికే పలు రకాల పనులు చేపట్టాం. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నాం. **- శ్రీధర్, ఇన్‌ఛార్జి ఈవో, నిత్యపూజస్వామి కోవెల, సిద్దవటం**

నమ్మండీ.. ఇది జగనన్నకాలనీయే!

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిరుపేదలకు సొంత గూడు కల్పించాలని జగనన్న కాలనీలను ఏర్పాటు చేశారు. ఒక్కో లబ్ధిదారుకు ఒకటిన్నర సెంటు స్థలమిచ్చారు. పక్కా గృహాన్ని మంజూరు చేశారు. తాత్కాలిక మౌలిక వసతులతో సరిపెట్టేశారు. శాశ్వత సదుపాయాలు కల్పించాలనే మాటను విస్మరించారు. ఒంటిమిట్ట శివారులో జగనన్నకాలనీ (ప్రస్తుతం ఎన్టీఆర్ నగర్)లో 189 ఇంటి ప్లాట్లు ఏర్పాటు చేశారు. అందులో 163 మందికి ఇళ్లు మంజూరు చేశారు. 69 మంది మాత్రమే పూర్తి చేసుకున్నారు. మిగతావి వివిధ దశల్లో ఉన్నాయి. గుట్ట ప్రాంతం కావడంతో వీధులు అధ్వానంగా ఉన్నాయి. ముళ్లపొదలు, కంప చెట్లు, గడ్డి, ఇతర మొక్కలు ఎత్తుగా పెరిగాయి. కొన్ని వీధుల బాటలు కనీసం నడక సాగించడానికి అనువుగా లేవు. నాటి ప్రభుత్వం సౌకర్యాల కల్పనపై దృష్టి సారించలేదు. దీంతో చాలామంది ఇళ్లను మధ్యలోనే ఆపేశారు. ఈ ప్రాంతం అడవిలా ఉంది.

ఒంటిమిట్ట శివారులో ఉన్న జగనన్నకాలనీలో ఓ వీధి దుస్థితి ఇలా

సదుపాయాల కల్పనలో ఎందుకీ చిన్నచూపు అంటూ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా ఇటువైపు తొంగి చూడలేదు. ఇలా ఉంటే ఎవరు నివాసం ఉంటారని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ సమస్యను గృహనిర్మాణ శాఖ ఒంటిమిట్ట ఇన్‌ఛార్జి ఏఈ చెన్నయ్య దృష్టికి తీసుకెళ్లగా.. జగనన్న కాలనీల్లో వసతులు లేక లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు చేపట్టలేదనే విషయాన్ని తమ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు. వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
బద్వేలు గ్రామీణ : 8008573493

?: రాజంపేట మండలం మదనగోపాలపురం గ్రామంలో రోడ్డుపై మురుగు పారుతోంది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. పరిసరాలు దుర్వాసన వస్తున్నాయి. **- సోమశేఖర్, స్థానికుడు**

✓: ప్రజలకు ఇబ్బందులు లేకుండా రెండు రోజుల్లో పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. **- వరప్రసాద్, ఎంపీడీవో, రాజంపేట.** **- న్యూస్‌టుడే, రాజంపేట గ్రామీణ**

?: పురపాలకలోని దిగువ బ్రాహ్మణ వీధిలో ఉన్న మురుగు కాలువలో కొంత కాలంగా పూడిక తీయలేదు. దీంతో మురుగు పారక దుర్వాసన వస్తోంది. **- విద్యాసాగర్, దిగువ బ్రాహ్మణవీధి, బద్వేలు**

✓: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందిని పంపి పూడిక తీయించి సమస్యను పరిష్కరిస్తాం.

?: పురపాలకలోని శోత్రియం రామపురంలో పలు చోట్ల విద్యుత్తు దీపాలు వెలగడం లేదు. **- నాగయ్య, శోత్రియం రామపురం**

✓: వెంటనే సిబ్బందిని పంపి వెలగని దీపాలను గుర్తించి మరమ్మతులు చేయిస్తాం.

?: పురపాలకలోని చింతపుత్తాయిపల్లె నుంచి పంగవాండ్లపల్లెకు పోయే రహదారికి ఇరువైపులా కంప చెట్లు పెరిగి ఇరుకుగా మారింది. దీంతో వాహనాల్లో పోయేవారికి తగులుతున్నాయి. **- నిరంజన్‌రెడ్డి, చింతపుత్తాయిపల్లె**

✓: దారికి ఇరువైపులా ఉన్న కంప చెట్లను తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. **(పై సమస్యలకు బద్వేలు పురపాలక కమిషనర్ నరసింహారెడ్డి సమాధానం చెప్పారు)** **- న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ**

స్పందించారు.. రోడ్డు నిర్మించారు..

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే : బద్వేలు ఆంజనేయనగర్‌లో నౌషద్ హాల్ దగ్గర రోడ్డు సరిగ్గా లేకపోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి పురపాలిక అధికారులు స్పందించారు. సుమారు 300 అడుగులమేర సిమెంట్ రోడ్డు, కాలువపై కల్వర్టు నిర్మించారు. చాల ఏళ్లుగా కంకర తేలిన రోడ్డుపై రాకపోకలు సాగించిన ప్రజలు సిమెంట్ రోడ్డు వేయడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వైభవంగా వేంకటేశ్వరుడి అభిషేకం

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే : రాజంపేట మండలం బోయనపల్లి 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద తితిదే నూతనంగా నిర్మించిన శ్రీవారి ఆలయంలో శుక్రవారం వైభవంగా శ్రీవారి అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజంపేట, నందలూరు, పెనగలూరు మండలాలు నుంచి భక్తులు పెద్దఎత్తున వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. స్వామి వారికి పట్టు వస్త్రాలను ఆలయ అధికారులు, భక్తులు, దాతలు కలిసి సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీ, వేదపారాయణం స్వామి కృష్ణ, ఆలయ అర్చకులు పార్థసారథి పాల్గొన్నారు.

స్వామి వారికి పట్టు వస్త్రాలను తీసుకొస్తున్న ఆలయ అధికారులు, భక్తులు

రీ సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం రీసర్వే చేసి కొత్త పాసు పుస్తకాలు పంపిణీ చేస్తుందని బద్వేలు తెదేపా ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దమ్మన్నపల్లిలో నూతనంగా తప్పులు లేకుండా ముద్రించిన పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గతంలో రైతులు ఈ తప్పుల వల్ల అనేక ఇబ్బందులు పడ్డారన్నారు. అటువంటి ఇబ్బందులు రాకుండా ఎటువంటి తప్పులు లేకుండా నూతనంగా పాసు పుస్తకాలు ముద్రించారన్నారు. రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్, బద్వేలు మార్కెట్ యార్డు ఛైర్మన్ సుప్రజ, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటసుబ్బయ్య, తెదేపా నాయకులు బ్రహ్మయ్య, జనార్దన్, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

పాసుపుస్తకాలు పంపిణీ చేస్తున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి రితేష్‌రెడ్డి

నాయకత్వ లక్షణాలు మెరుగు పరుచుకోవాలి

సిద్దవటం, న్యూస్‌టుడే : నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించుకుని స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యలను బలోపేతం చేయాలని వెలుగు కార్యాలయ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు సుజాత సూచించారు. శుక్రవారం సిద్దవటంలోని వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాలు, మండల సమాఖ్య ప్రతినిధులకు విజన్ బిల్డింగ్-3పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సంఘాల విజన్, లక్ష్యాల రూపకల్పన, నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవాలన్నారు. బాధ్యతాయుతంగా సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె అన్నారు. సీసీలు, మండల సమాఖ్య నాయకులు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

8న సుండుపల్లిలో ఉచిత ఆర్థో వైద్య శిబిరం

సుండుపల్లి, న్యూస్‌టుడే : సుండుపల్లి ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఆదివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు కడప విద్యాసాగర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత ఆర్థో వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు మానవత సంస్థ మండల ఛైర్మన్ ఎం.గంగిరెడ్డి, జిల్లా కోశాధికారి జె.హరికుమార్ తెలిపారు. ఆర్థో వైద్యులు సి.విద్యాసాగర్‌రెడ్డి బృందం ఆధ్వర్యంలో మోకాలు, కీళ్ల నొప్పులకు పరీక్షలు చేసి వైద్యసేవలు, సలహాలు అందజేస్తారన్నారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

రాజంపేట, న్యూస్‌టుడే : రాజంపేటలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శుక్రవారం శివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయంలో గణపతి పూజ, నవగ్రహ పూజ, హోమాలు, కుంకుమార్చన చేశారు. గర్భాలయంలోని గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామికి పంచామృతాభిషేకాలు నిర్వహించారు. రాజంపేటలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు స్వామిని దర్శించుకున్నారు.

కుంకుమార్చనలో భక్తులు

గంగమ్మ జాతర నిర్వహణపై సమావేశం

వీరబల్లి: వీరబల్లి గంగమ్మ జాతర ఏర్పాట్లపై ఆలయ ధర్మకర్త, కమిటీ సభ్యులు శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. జాతర ఈ నెల 28, మార్చి 1న నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. ఏర్పాట్లపై కూడా చర్చించారు. ఎటువంటి కార్యక్రమాలు చేపట్టాలని గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వి.శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆలయ వార్షిక వేడుకలు మొదలు

కలసపాడు, న్యూస్‌టుడే : కలసపాడులోని పోలేరమ్మ ఆలయ తొలి వార్షిక ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ దేవతలకు గ్రామస్థులు చల్ల బువ్వ పెట్టి ప్రత్యేక పూజలు చేశారు. పంటల బాగా పండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు

రాష్ట్ర కార్యదర్శి నియామకం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : ముస్లిం మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా పోరుమామిళ్లకు చెందిన షకీలాబేగం నియమితులయ్యారు. విజయవాడలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు నియామకపత్రాన్ని ఆమెకు అందజేశారు. ఆమె గతంలో జిల్లా మైనారిటీ మోర్చా కార్యదర్శిగా పని చేశారు.

శుద్ధి జల కేంద్రం నిరుపయోగం

బద్వేలు గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని అబ్బుసాహెబ్‌పేట ఎస్సీ కాలనీలో తాగు నీటి శుద్ధి కేంద్రం నిరుపయోగంగా ఉంది. ఇక్కడ సుమారు 100 కుటుంబాల వరకు నివాసం ఉంటున్నారు. ఇళ్లకు వస్తున్న నీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండడంతో బిందెకు రూ.10లు వెచ్చించి కొనుగోలు చేస్తున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై ఎంపీడీవో మల్లేశ్వరిని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా నీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించి.. మరమ్మతులు చేయిస్తాం. ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీటిని అందిస్తామన్నారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

రాజంపేట, న్యూస్‌టుడే : పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు అండగా ఉంటామని తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొందరు కార్యకర్తలు అర్జీల రూపంలో సమస్యలు విన్నవించారు. పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారికి ఆయన సూచించారు.

పార్టీ కార్యకర్తల సమస్యలు తెలుసుకుంటున్న తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు

సమస్యల పరిష్కారానికి కృషి

వీరబల్లి, న్యూస్‌టుడే : గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకు పంచాయతీల వారీగా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెదేపా మండల అధ్యక్షులు ఎం.భానుగోపాల్‌రాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని తాటిగుంటపల్లి షికారుపాళెంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాన సమస్యలతో పాటు కార్యకర్తల కష్టసుఖాలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలు గురించి ఆయన తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు నాయకులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎం.భాస్కర్‌రాజు, రామాంజనేయులు, ఆంజనేయులు, దస్తగిరి, మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వీధి దీపాలకు మరమ్మతులు

వీరబల్లి, న్యూస్‌టుడే : వీరబల్లిలో ఇటీవల జరిగిన ప్రజా దర్బార్‌లో గ్రామస్థులు ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారంపై ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు దృష్టి సారించారు. గ్రామాల్లో వీధి దీపాల మరమ్మతులు, కొత్తవి ఏర్పాటు చేయాలని సూచించడంతో సంగంవాండ్లపల్లిలో సర్పంచి రామాంజనేయులు వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.

ఎస్సై బాధ్యతల స్వీకరణ

గోపవరం న్యూస్‌టుడే: గోపవరం రూరల్ ఎస్సైగా శుక్రవారం **రంగారావు** బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మండలంలో శాంతి భద్రతలకు ఆటంకం కలిగించేలా.. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామన్నారు.

పేదలకు భూ పంపిణీ చేయాలి

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

అట్లూరు, న్యూస్‌టుడే : ప్రజల విశ్వాసాన్ని పాలక, ప్రతి పక్ష పార్టీలు కోల్పోతున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం మండలంలోని ఎస్.వెంకటాపురం అంబేడ్కర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేయాలని పాలకులు చూస్తున్నారన్నారు. భూమి లేని పేదలందరికీ భూ పంపిణీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్వేష్, మండల కార్యదర్శి వెంకటరమణ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చాంద్ బాషా, కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి ప్రధాన కార్యదర్శి జకరయ్య పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్యశిబిరం రేపు

బద్వేలు : బద్వేలులోని శ్రీరాచపూడి నాగభూషణం డిగ్రీ, పీజీ కళాశాలలో ఆదివారం పుష్పగిరి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆ కళాశాల ఏవో వెంకటసాయికృష్ణ శుక్రవారం తెలిపారు.

ఇరువురికి గాయాలు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : మండలంలోని అచ్చంపేట శివారులో కారు, ఆటో ఢీకొన్న ప్రమాదంలో ఇరువురు గాయపడ్డారు. తిరుపతి జిల్లా పెనగలూరు మండలం ఈటమాపురం గ్రామానికి చెందిన శ్రావణి (24) కడపలో జరుగుతున్న నర్సింగ్ పరీక్ష రాయడానికి సమీప బంధువు రవికుమార్ (37) కారులో వస్తుండగా కడప నుంచి రాజంపేట వైపు వెళ్తున్న సరకు రవాణా ఆటో ఢీకొనడంతో గాయపడ్డారు. రెండు వాహనాలు మోస్తరుగా దెబ్బతిన్నాయి. క్షతగాత్రులను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంపై విచారణ చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

పాఠశాలల అభివృద్ధే విద్యాంజలి లక్ష్యం

సుండుపల్లి: మాట్లాడుతున్న రాయచోటి ఉప విద్యాధికారి నాగయ్య

సుండుపల్లి, న్యూస్‌టుడే : పాఠశాలల సమగ్రాభివృద్ధికి పాటుపడే కార్యక్రమమే విద్యాంజలి అని రాయచోటి ఉప విద్యాధికారి నాగయ్య పేర్కొన్నారు. శుక్రవారం సుండుపల్లిలో నిర్వహించిన హెచ్‌ఎంల శిక్షణ తరగతుల్లో ఆయన మాట్లాడారు. దాతలు స్వచ్ఛందంగా విద్యాంజలి పోర్టల్‌లో నమోదు చేసుకుని పాఠశాలల అభివృద్ధికి సహకరించాలని కోరారు. స్వచ్ఛంద సంస్థలను, దాతలను గుర్తించి.. అవగాహన కల్పించి పాఠశాలల మౌలిక సదుపాయాల అభివృద్ధికి సహకారం పొందడమే ఈ పథకం లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఆర్పీ చంద్రశేఖర్, సాహెబ్‌పీర్, ఎంఈవోలు వెంకటేశ్‌నాయక్, రవీంద్రనాయక్ విద్యాంజలి పథకం గురించి తెలియజేశారు.

ఒంటిమిట్ట: విద్యార్థులకు మెరుగైన విద్యాబోధన చేయాల్సిన బాధ్యత గురువులపై ఉందని ఎంఈవోలు బి.లావణ్య, వల్లూరు బ్రహ్మయ్య అన్నారు. శుక్రవారం ఒంటిమిట్ట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యాంజలి 2.0పై ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. ఎంఈవోలు మాట్లాడుతూ బడుల అభివృద్ధిపై హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు. దాతల చేయూతతో పిల్లలకు కావాల్సిన వసతులు కల్పించడానికి చర్యలు తీసుకోవాలని వివరించారు.

కల్వర్టు ప్రమాదకరం.. చర్యలు శూన్యం

బద్వేలు శివానగర్‌లో కల్వర్టు ప్రమాదకరంగా మారింది. అది దెబ్బతిని ఇనుప కడ్డీలు పైకి లేచి ఉండటంతో రాకపోకల్లో స్థానికులు ప్రమాదం బారిన పడుతున్నారు. దీనిపై మున్సిపల్ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై పురపాలక కమిషనర్ నరసింహారెడ్డిని వివరణ కోరగా త్వరలోనే నూతన కల్వర్టును నిర్మించి వాహనాల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. - న్యూస్‌టుడే, బద్వేలు గ్రామీణ

తల్లిదండ్రుల ఆశయాలు నెరవేర్చండి

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సీఐ హేమసుందరరావు విద్యార్థులకు సూచించారు. శుక్రవారం స్థానిక వాగ్దేవి కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇంటర్మీడియట్ విద్య విద్యార్థుల భవిష్యత్తు నిర్ణయిస్తుందన్నారు. క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని చెప్పారు. చదువుకున్న కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ పుల్లపనాయుడు, శ్రీవైష్ణవి పాఠశాల డైరెక్టర్ రామకృష్ణ, కళాశాల యాజమాన్యం వెంకటరెడ్డి, అధ్యాపకులు వెంకటమోహన్‌రెడ్డి, నాగరాజు, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐ హేమసుందరరావు

గర్భిణులకు అవగాహన కల్పించండి

సుండుపల్లి : గర్భిణులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని రాయవరం వైద్యాధికారి శేఖర్‌రెడ్డి వైద్య సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని సొంఠంవారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈవో వీరనారాయణ, సీహెచ్‌ఓ సుకన్య, ఏఎన్ఎం రమాదేవి పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెకు పిలుపు

కరపత్రాలను విడుదల చేస్తున్న ఏఐటీయూసీ, కార్మిక సంఘాల నాయకులు

రాజంపేట : ఈ నెల 12న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మె కార్మికులపై నిరంకుశత్వంగా వ్యవహరిస్తున్న కేంద్రానికి కనువిప్పు కావాలని ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి సికిందర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయం వద్ద దేశ వ్యాప్త సమ్మెకు సంబంధించిన కరపత్రాలను వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి భద్రత కల్పించాలని డిమాండు చేశారు. సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు కదిలి రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు రమణ, అజయ్, సురేశ్, రాఘవ, మున్నా, రమేశ్, తిరుపాలు, వెంకట్, కృష్ణ పాల్గొన్నారు.

స్థలం లేక.. నిర్మాణం సాగక

• బ్యాంకులో మూలుగుతున్న నిధులు
• అద్దె భవనంలోనే కార్యాలయ నిర్వహణ

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్టలో చెర్లోపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం నిర్వహణకు సొంత గూడు కరవైంది. కొన్నేళ్లుగా అద్దె భవనంలో నడుస్తోంది. ఈ సొసైటీ 1958 నవంబరు 25న ఏర్పాటైంది. ప్రస్తుతం 1,503 మంది రైతులు సభ్యులుగా ఉన్నారు. కోదండ రామాలయం దక్షిణ గోపురానికి సమీపాన 40 సెంట్ల స్థలంలో నిర్మించిన భవనాలను 2015లో ప్రభుత్వం తీసుకుంది. 2015 మార్చి 30న రూ.14,52,094 ప్రభుత్వం పరిహారం చెల్లించింది. ఈ సొమ్ము బ్యాంకులో ప్రస్తుతం రూ.28,64,468కు చేరింది. భవన నిర్మాణానికి మండల రెవెన్యూ కార్యాలయం వెనుక సర్వే నం: 1516/15లో 25 సెంట్లు కేటాయించాలని నిర్ణయించారు. 2016 నవంబరు 30న రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి శంకుస్థాపన చేశారు. అధికారికంగా స్థలం కేటాయించకపోవడంతో నిర్మాణంలో ఎలాంటి కదలిక లేదు. కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో అద్దెకు తీసుకుని నిర్వహిస్తున్నారు. నిధులున్నా స్థలం కేటాయింపుల్లో జాప్యం జరుగుతోంది. అదిగో కేటాయిస్తాం. ఇదిగో పత్రాలు తీసుకోండి అంటూ రెవెన్యూ శాఖాధికారులు ఊరిస్తూ వస్తున్నారు. స్థలం కేటాయించాలని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ దృష్టికి తీసుకెళ్తామని సహకార సంఘం అధ్యక్షుడు మాడ జయకృష్ణ, సీఈవో వేణుగోపాల్ 'న్యూస్‌టుడే'కు తెలిపారు. భవన నిర్మాణం కోసం నిధులు రూ.28.64 లక్షలు అందుబాటులో ఉన్నాయని వారు చెప్పారు.

కార్యాలయం ఇదే..

అడవి పందుల దాడితో పంట ధ్వంసం

కలసపాడు, న్యూస్‌టుడే: చేతికి వచ్చిన మొక్కజొన్న పంటను అడవి పందులు ధ్వంసం చేశాయని రైతులు శుక్రవారం చెప్పారు. మండల పరిధి ముసల్‌రెడ్డిపల్లెకు చెందిన పలువురు రైతులు మొక్కజొన్న పంటను పండిస్తున్నారు. అయితే పంట చేతికి వచ్చే సమయానికి సుమారు రూ. 5 లక్షలకు పైగా నష్టపోయామని రైతులు రామకృష్ణారెడ్డి, వెంకటలక్షుమ్మ, వెంకటేశ్వర్లు తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే : ఒంటిమిట్ట కోదండ రామాలయం వద్ద పెనుప్రమాదం తప్పింది. కేంద్ర పురావస్తుశాఖ కార్యాలయం నిర్వహణకు కర్నూలు నుంచి శుక్రవారం లారీలో కంటైనర్‌ను తీసుకొచ్చారు. లారీ రేణిగుంట వైపు వెళ్లడానికి జాతీయ రహదారిలోకి వస్తుండగా మహారాష్ట్ర నుంచి తిరుమలకు వెళ్తున్న కారు మలుపులో ఢీకొంది. అందులో ప్రయాణిస్తున్న భక్తులు సురక్షితంగా బయటపడ్డారు. కాసేపు రెండు వాహనాల చోదకులు మధ్య వాగ్వాదం జరిగింది. స్థానికులు జోక్యం చేసుకుని సర్దుబాటు చేయడంతో వివాదం సద్దుమణిగింది.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu

సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రతినిధి కృష్ణారెడ్డికి జ్ఞాపిక అందిస్తున్న మంత్రి రాంప్రసాద్ రెడ్డి, సీబీఐటీ అధినేత జయ చంద్రారెడ్డి

స్పాన్సర్లకు ఘన సత్కారం

ఈనాడు 50, ఈటీవీ 30 వసంతాలు నిండిన సందర్భంగా ప్రొద్దుటూరు పట్టణ సమీపంలో విద్యానగర్‌లోని సీబీఐటీ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించిన వేడుక విజయవంతం కావడానికి సహకరించిన స్పాన్సర్లకు 'ఈనాడు-ఈటీవీ' యాజమాన్యం తరఫున జ్ఞాపికలు అందజేశారు. సీబీఐటీ విద్యా సంస్థల అధినేత జయచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి, మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్, జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ చేతుల మీదుగా జ్ఞాపికలు అందజేశారు. జ్ఞాపికలు అందుకున్న వారిలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ ప్రతినిధి కృష్ణారెడ్డి, ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ కడప జిల్లా సేల్స్ ఎగ్జిక్యూటివ్ నరసింహ చైతన్య, తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సేల్స్ ఆఫీసర్ అనిల్ కుమార్, సీబీఐటీ ప్రొద్దుటూరు ఛైర్మన్ వి.జయచంద్రారెడ్డి, ప్రెసిడెంట్ మాధవి, మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ బలరామకృష్ణ, ఇంటర్నేషనల్ దిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రొద్దుటూరు సెక్రటరీ లోహిత్‌రెడ్డి, పృధ్వీరాజ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్ ప్రొద్దుటూరు ఫౌండర్ బొగ్గుల ఓబులరెడ్డి, డైరెక్టర్లు వినోద్‌రెడ్డి, విశాల్‌రెడ్డి, కడప డ్రస్ సర్కిల్ షాపింగ్ మాల్ స్టోర్ మేనేజర్ కె.హరినాథ్‌రెడ్డి, స్కందాన్సీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ రంగ మురళీధర్, ప్రొద్దుటూరు బుశెట్టి జువెలర్స్ యాజమాన్యం రాజశేఖర్, రమేష్‌కుమార్, ప్రొద్దుటూరు సాహితి టైల్స్ మాల్ డైరెక్టర్లు కె.శ్రీనివాసులు, కె.ప్రవీణ్, శ్రీనిధి పాల మేనేజింగ్ డైరెక్టర్ రేగంటి సురేష్‌బాబు, నాగసాయి, డిగ్ సేల్ వెట్స్, బ్రీఫ్స్ కడప డిస్ట్రిబ్యూటర్లు కె.నరసింహరావు, చక్రపాణి, శ్రీగురురాఘవేంద్ర జువెలర్స్ ప్రొద్దుటూరు యాజమాన్యం సోమిసెట్టి శ్రీకాంత్, సుధామయి, ఆర్టోస్ కూల్ డ్రింక్స్ ప్రొద్దుటూరు డిస్ట్రిబ్యూటర్ బండి బాబా ఫకృద్దీన్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప రీజనల్ హెడ్ ఎ.లక్ష్మి తులసీ, శ్రీ గోసాలైట్స్ మెడికల్ అకాడమీ విజయవాడ ప్రతినిధి దాసరి కేశవ, కెనరా బ్యాంక్ కడప రీజనల్ హెడ్ అరుణ జ్యోతి, మన వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు మేనేజర్ ఐ.జే.వెంకటేశ్వర్లు, అంబికా దర్బార్ బత్తి ప్రొద్దుటూరు రామ్ డిస్ట్రిబ్యూటర్ రాజేష్, హోటల్ కొవ్వూరు గ్రాండ్ ప్రొద్దుటూరు మేనేజింగ్ డైరెక్టర్ కొవ్వూరు సురేంద్రరెడ్డి, కె.కృష్ణసౌమ్య, కేబుల్ టీవీ నెట్‌వర్క్ ఎంఎస్‌వోలకు జ్ఞాపికలు అందించారు. - న్యూస్‌టుడే బృందం

నరసింహ చైతన్య (ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ కడప జిల్లా సేల్స్ ఎగ్జిక్యూటివ్)

అనిల్ కుమార్ (తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ సేల్స్ ఆఫీసర్)

మంత్రి చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న బలరామకృష్ణ (మార్గదర్శి చిట్‌ఫండ్స్ ప్రైవేట్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్)

జయచంద్రారెడ్డి, మాధవి (సీబీఐటీ అధినేత, ప్రెసిడెంట్)

లోహిత్‌రెడ్డి (ఇంటర్నేషనల్ దిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రొద్దుటూరు సెక్రటరీ)

హరినాథ్‌రెడ్డి (డ్రస్ సర్కిల్ స్టోర్ మేనేజర్)

విశాల్‌రెడ్డి (పృధ్వీరాజ్ ఇన్‌ఫ్రా డెవలపర్స్)


రంగ మురళీధర్ (స్కందాన్సీ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్)

శ్రీనివాసులు (సాహితి టైల్స్ మాల్ డైరెక్టర్)

రాజశేఖర్, రమేష్‌కుమార్ (బుశెట్టి జువెలర్స్ యాజమాన్యం)

ఎమ్మెల్యే వరద నుంచి జ్ఞాపిక స్వీకరిస్తున్న చక్రపాణి (డిగ్‌సేల్ వెట్స్, బ్రీఫ్స్ కడప డిస్ట్రిబ్యూటర్లు)

రేగంటి సురేష్‌బాబు, నాగసాయి (శ్రీనిధి పాలు మేనేజింగ్ డైరెక్టర్)

ఎమ్మెల్యే పుట్టా నుంచి జ్ఞాపిక అందుకుంటున్న బాబా ఫకృద్దీన్ (ఆర్టోస్ కూల్‌డ్రింక్స్ ప్రొద్దుటూరు డిస్ట్రిబ్యూటర్)

సోమిసెట్టి శ్రీకాంత్ (శ్రీగురురాఘవేంద్ర జువెలర్స్ ప్రొద్దుటూరు)

అరుణజ్యోతి (కెనరా బ్యాంక్ కడప రీజనల్ హెడ్)


దాసరి కేశవ (శ్రీ గోసాలైట్స్ మెడికల్ అకాడమీ ప్రతినిధి)

లక్ష్మీతులసీ (యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కడప రీజనల్ హెడ్)

రాజేష్ (అంబికా దర్బార్ బత్తి ప్రొద్దుటూరు రామ్ డిస్ట్రిబ్యూటర్)

వెంకటేశ్వర్లు (మన వీవీఐటీ యూనివర్సిటీ గుంటూరు మేనేజర్)

ప్రతాప్‌కుమార్ (అయ్యప్ప స్వామి కేబుల్ నెట్‌వర్క్, ప్రొద్దుటూరు ఎంఎస్‌వో)

కృష్ణసౌమ్య (హోటల్ కొవ్వూరు గ్రాండ్ ప్రొద్దుటూరు)

నారాయణ రెడ్డి (ఎర్రగుంట్ల కేబుల్ నెట్ వర్క్ ఎంఎస్‌వో)

సతీష్‌రెడ్డి (ఆంజనేయ కేబుల్ నెట్‌వర్క్ ప్రొద్దుటూరు)

రవిచంద్రారెడ్డి (శ్రీ వెంకటేశ్వర కేబుల్ నెట్‌వర్క్, ముద్దనూరు)

పెళ్లి సంబంధాల కోసం వెతుకుతున్నారా..

అన్ని కులాల (All Caste) అవివాహితులకు సువర్ణావకాశం

నేడు, రేపు అన్ని (All Caste) కులాల అవివాహిత వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన 'ఈనాడు పెళ్లిపందిరి', అన్ని కులాల (All Caste) అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది. వివాహం కోసం ఎదురు చూస్తున్న వధువరులతో పాటు సంబంధిత కుటుంబీకులు నేడు (శనివారం , ఫిబ్రవరి 07న) , రేపు (ఆదివారం , ఫిబ్రవరి 08న) ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు తమ ప్రొఫైల్ ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు .

మరిన్ని వివరాలకు 9154366099 & 9154772006 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చు

● వధూవరుల బయోడేటా & ఫొటోలను పక్కన ఇచ్చిన వాట్సాప్ నంబర్లకు పంపి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్‌ను ఫోన్‌లో యాప్ ద్వారా కూడా చూసుకోవచ్చు.

ANDHRA PRADESH CENTRE FOR ADVANCED RESEARCH ON LIVESTOCK LIMITED
Pulivendula, Y.S.R. Kadapa Dt., A. P. - 516 391

TENDER NOTICE

Note. No. 164/APCARL/2025-26 Dt: 06.02.2026

e-Procurement tenders are invited from the Printer and Publisher for Designing, Printing, Binding and Supply of Annual Reports from 2008-09 to 2018-19 books (5060 Copies) at Andhra Pradesh Centre for Advanced Research on Livestock (APCARL), Pulivendula, Y.S.R Kadapa District, A.P vide **Tender I.D. No. 895486** (https://tender.apeprocurement.gov.in/login.html).

Sd/- Chief Executive Officer, APCARL, Pulivendula.
Contact.No.9849391451, 7842969457, APCARL, Pulivendula.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కడప
బాక్స్ షార్ట్ టెండర్ ప్రకటన
లేఖ నెం. AE1/2025-26/ టెండర్ ప్రకటన Dt: 06.02.2026.

వై.యస్.ఆర్ కడప జిల్లాలో గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కడప జిల్లాలో స్మార్ట్ కిచెన్స్‌కి బయో డైజెస్టర్ రేటు కొరకు బాక్స్ టెండరు మరియు బహిరంగ వేలము ప్రకటన. పై విలువ కొరకు నమోదిత సంస్థలు మరియు కాంట్రాక్టర్ల నుండి బాక్స్ టెండరు ద్వారా సీల్డ్ కొటేషన్స్ కోరబడుతున్నవి. టెండర్ దరఖాస్తు స్వీకరణ 11.02.2026 Up to 12.00 Noon, టెండరు డాక్యుమెంట్ల జారీ [illegible] 11.02.2026 Up to 3.30 PM, [illegible] 11.02.2026 Before 4.00 PM, [illegible] 11.02.2026 At 4.15 PM. [illegible] Ph.No.9100122301 O/o Superintending Engineer, RWS&S Circle, Kadapa Z.P. Compound, Kadapa. [illegible] O/o In the Chamber of Joint Collector Office, New Collectorate, Kadapa, YSR Kadapa District.

CONDITIONS: 1. The Tender rate should be quoted excluding all taxes only basic rate. 2. Tenderer should be accompanied with Valid GST & Registration. 3. Towards cost of tender schedule: Rs. 1,000/- in the shape of DD in favour of "Executive Engineer, RWS&S Division, Kadapa". 4. All the Tenderers should submit the Quoted rates in the same copy issued by this office.

Sd/- [illegible], పర్యవేక్షక ఇంజనీరు, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ, కడప, వై.ఎస్.ఆర్.జిల్లా.

నేడు తెదేపా జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం

ఏర్పాట్లను పరిశీలిస్తున్న తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, జబీవుల్లా, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ రమణారెడ్డి తదితరులు

అరవిందనగర్ (కడప), జమ్మలమడుగు, న్యూస్‌టుడే: తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకారం శనివారం కడపలో వైభవంగా జరగనుంది. ఇటీవల పార్టీ కడప పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడిగా జమ్మలమడుగుకు చెందిన భూపేష్‌రెడ్డిని పార్టీ అధిష్ఠానం ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నియోజకవర్గానికి ఏడు మంది చొప్పున జిల్లా కమిటీలో వివిధ హోదాల్లో నియమించారు. మరియాపురం ప్రాంతంలోని అక్కాయపల్లె వద్ద పార్టీ జిల్లా కార్యాలయ భవనం నిర్మాణం జరిగే ప్రాంతంలో ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి సవిత, రాయలసీమ జోన్ బాధ్యులు బీద రవిచంద్రతో పాటు పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో హాజరవుతారని పార్టీ వర్గాలు తెలిపాయి.

సోలార్ ప్లాంట్ ఏర్పాటు భూముల పరిశీలన

భూములను పరిశీలిస్తున్న జేసీ నిధిమీనా, ఆర్డీవో చంద్రమోహన్

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: మండల పరిధిలోని చెంచయ్యగారిపల్లె సమీపంలో సోలార్ పవర్‌కు కేటాయించిన భూములను శుక్రవారం జేసీ నిధి మీనా, ఆర్డీవో చంద్రమోహన్ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. సోలార్ పవర్‌కు కేటాయించిన స్థలంలో 20 ఏళ్లుగా వ్యవసాయం చేస్తున్నామని తమకు న్యాయం చేయాలని జేసీని గ్రామస్తులు విన్నవించారు.

నేటి నుంచి గీతజ్ఞాన యజ్ఞంపై ప్రవచనాలు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు ;పట్టణంలోని కన్యకాపరమేశ్వరీదేవి ఆలయంలో ఈ నెల 7, 8వ తేదీల్లో గీతజ్ఞాన యజ్ఞంపై ప్రవచనాలు ఉంటాయని ఆర్యవైశ్యసభ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత, భగవద్గీత ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ గంగాధర శాస్త్రి ఆధ్వర్యంలో జరుగుతాయని స్పష్టం చేశారు. ప్రొద్దుటూరు పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

జిల్లా కమిటీలో చాపాడు వాసికి చోటు

చాపాడు, న్యూస్‌టుడే: భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా కమిటీలో చాపాడు మండలం నుంచి ముగ్గురు సభ్యులను ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిన్నగోపాల్‌రెడ్డి తెలిపారు. కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా కుచ్చుపాపకు చెందిన చింతకుంట సబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శిగా శ్రీరాములపేటకు చెందిన పాలగిరి ఎల్లారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడిగా లక్ష్మీపేటకు చెందిన మార్తల గురివిరెడ్డిని ఎన్నుకున్నారు.

భాజపా నేతలతో నూతన కమిటీ సభ్యులు


గురుకుల విద్యాలయంలో విద్యార్థినుల ప్రదర్శన

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు

కొండాపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి గురుకుల విద్యాలయాలు ఎంతగానో దోహదపడుతున్నాయని కొండాపురం గురుకులం ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మాధవి పేర్కొన్నారు. గురుకుల విద్యాలయంలో శుక్రవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చదువులో ప్రతిభ చాటిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. గతేడాది పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో మంచి ఫలితాలు వచ్చేలా కృషి చేసిన ఉపాధ్యాయులకు అవార్డులు అందించారు.

క్షేత్ర పర్యటనతో విజ్ఞాన సముపార్జన

రాజుపాళెం, న్యూస్‌టుడే: రాజుపాళెం మండలంలోని గాదెగూడురు జడ్పీపాఠశాల విద్యార్థులు శుక్రవారం ఎర్రగుంట్లలోని జువారీ సిమెంటు పరిశ్రమను సందర్శించారు. పరిశ్రమల సందర్శనతో విద్యార్థులకు విజ్ఞానం పెరుగుతుందన్నారు. పరిశ్రమ గురించి విద్యార్థులకు అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం డీవీఎస్ నాయుడు, అధికారులు కృష్ణవీరవర్మ, వేణుగోపాల్ రెడ్డి, పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న పరిశ్రమ అధికారి

EENADU eClassifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్/ఫైనాన్స్‌లో తాకట్టు ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొంటాము. స్పాట్ క్యాష్/షిఫ్టింగ్ గోల్డెన్ ట్రేడింగ్ కం|| ✆ 7382114647.

ENGINEERING

We Are Hiring – Sales & Service Mech. Engineer. 1–2 yrs exp. in MNC industrial products. Field work, customer handling & reporting. Hydraulics knowledge preferred. Location: Vizag (AP). pranjal@oswalhydraulics.com ✆ 9669841000

JOBS

Wanted ASO's and Sr. ASO's. Exp. Req: 2-6 Yrs. in Steel, MS Pipes, Hardware, Cement Sales. Qlf: Any Degree, Age below 35 Yrs. Pls share ur CV to: 8977027037.

ఒమేగా హోంకేర్‌లో వృద్ధులు/పేషెంట్స్‌ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్/ నర్సులు కావలెను. ఫ్రీ వసతి, భోజనం. జీ: 18-20K. 89776 39662, 89776 39663

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. [illegible]

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ: 330/- మాత్రమే

Contact: KDP: 9989997626 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

పట్టణ ప్రణాళిక సహాయ అధికారి సస్పెన్షన్

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక పట్టణ ప్రణాళిక విభాగ సహాయ కమిషనర్ (ఏసీపీ) ఐ.నాగరాజును సస్పెన్షన్ విధిస్తూ ఉన్నతాధికారులు శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. [illegible] 'ఈనాడు' ప్రధాన పత్రికలో '1/3 [illegible]' శీర్షికన ఈ నెల 6న వార్త ప్రచురితమైంది. స్పందించిన కమిషనర్ రవిచంద్రారెడ్డి సహాయ అధికారి నాగరాజుకు షోకాజ్ నోటీసులు జారీ చేసి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. ఈ మేరకు ఉన్నతాధికారులు నాగరాజును సస్పెండ్ చేశారు. అలాగే పురపాలక సంఘంలో [illegible] విభాగంలో పనిచేస్తున్న బి.వెంకటేశ్వర్లును విధుల నుంచి తొలగిస్తూ కమిషనర్ రవిచంద్రారెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు.

నిర్దేశించిన లక్ష్యాలు చేరుకోవాలి

సమావేశమైన తపాలా శాఖాధికారులు, సిబ్బంది

ప్రొద్దుటూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలో బీమా సంకల్ప్ 3.0 మెగా మేళా లక్ష్యాన్ని అధిగమించాలని ఏపీ పోస్టల్ సర్కిల్ సహాయ సంచాలకుడు అనిల్‌కుమార్ స్పష్టం చేశారు. స్థానిక అయోధ్యనగర్‌లో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో పోస్టల్ సూపరింటెండెంట్ కిరణ్, సబ్ డివిజన్ ఇన్‌స్పెక్టర్, డీవోలు, బీపీఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

కూల్చివేతల పరిశీలన

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పెన్నా నది తీరంలోని రామేశ్వరం రిజర్వు ఫారెస్టులో ఉన్న నిర్మాణాలను కూల్చివేస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వీటిని తహసీల్దార్ గంగయ్య శుక్రవారం పరిశీలించారు. పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదిస్తామని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి సైతం కూల్చివేతలను పరిశీలించి అటవీశాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్చరించారు.

కబళించిన కాలువ / ఇద్దరు యువకుల మృతి

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు బ్రహ్మంసాగర్ కాలువలో పడి ఇద్దరు యువకులు మృతి చెందిన ఘటన బి.మఠం మండలం చిన్నాయపల్లె సమీపంలో జరిగింది. గుండాపురం గ్రామానికి చెందిన పి.ఓబులేశు(19) బుధవారం రాత్రి జౌకుపల్లెలో బంధువుల ఇంట్లో శుభకార్యానికి వచ్చారు. అదే గ్రామానికి చెందిన స్నేహితుడు కోడూరు సతీష్(17)తో కలిసి సమీపంలోని బ్రహ్మంసాగర్ కాలువ వద్దకు వెళ్లారు. ప్రమాదవశాత్తు అందులో గల్లంతయ్యారు. గురువారం ఓబులేశు మృతదేహం లభ్యమైన విషయం తెలిసిందే. శుక్రవారం సతీష్ మృతదేహం లభ్యమైంది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శివప్రసాద్ తెలిపారు.

ట్రాక్టర్ ఢీకొని వృద్ధురాలి దుర్మరణం

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: ట్రాక్టర్ ఢీకొనడంతో వృద్ధురాలు మృతి చెందిన ఘటన శుక్రవారం ఎర్రగుంట్లలో చోటుచేసుకుంది. ప్రకాష్‌నగర్‌లో నివాసం ఉంటున్న **షేక్ కమాల్‌బీ**(80) ఇంటి వద్ద చీపురుతో కసువు ఊడ్చుతుండగా ట్రాక్టర్ ఢీకొంది. గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతురాలి కుమార్తె ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన చోదకుడు..

కొండాపురం : రోడ్డు ప్రమాదంలో గాయపడిన టిప్పర్ డ్రైవర్ గుర్రం ఓబులనాయుడు (36) చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై జయరాములు శుక్రవారం తెలిపారు. అనంతపురం జిల్లా శింగనమల మండలానికి చెందిన ఓబులనాయుడు గత నెల 29న ఆర్టీపీపీ నుంచి టిప్పర్‌లో బూడిదను తీసుకెళ్తుండగా చౌటిపల్లె వద్ద ఆగిఉన్న లారీని ఢీకొట్టారు. తీవ్రంగా గాయపడిన అతడిని అనంతపురం సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఒకరు..

ఖాజీపేట : మండలపరిధిలోని నందిపాడు కాలనీకి చెందిన చౌడం చంద్ర (62) రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. సొంత పని నిమిత్తం ఖాజీపేటకు వెళ్లి తిరిగి వస్తుండగా నందిపాడు వద్ద రోడ్డు దాటే క్రమంలో గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ప్రమాదంలో చంద్రకు తలకు తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవ పరీక్ష నిమిత్తం కడప రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

నర్సరీ సామగ్రి దగ్ధం

దువ్వూరు : కడప-కర్నూలు జాతీయ రహదారిపై టంగుటూరు మెట్ట వద్ద ఉన్న నర్సరీలో ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గదిలోని సామగ్రి కాలిపోయినట్లు బాధితుడు గంగాధర్ తెలిపారు. గదిలో గ్యాస్ స్టవ్‌ను వెలిగించి వంట పూర్తయ్యాక అలాగే మరిచిపోయినట్లు వివరించారు. తర్వాత నర్సరీలో పని చేసుకుంటుండగా సామగ్రికి నిప్పంటుకుని నర్సరీకి సంబంధించిన నెట్, గదిలోని సామగ్రి సుమారు రూ.5 లక్షల విలువైన వస్తువులు కాలిపోయినట్లు బాధితుడు వాపోయారు.

మట్కా నిర్వాహకుల అరెస్టు

దువ్వూరు : దువ్వూరు మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఇద్దరు మట్కా నిర్వాహకులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై ధనుంజయుడు తెలిపారు. అందిన సమాచారం మేరకు మట్కా నిర్వాహక కేంద్రంపై దాడి చేసి మట్కా నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.6100 నగదు స్వాధీనం చేసుకున్నారు.

ప్రొద్దుటూరు

• ప్రొద్దుటూరు • జమ్మలమడుగు • మైదుకూరు

పెద్దమ్మ దర్శనానికి పోటెత్తిన భక్తులు

అమ్మవారి దర్శనానికి తరలివచ్చిన భక్తులు

ప్రత్యేక అలంకరణతో పెద్దమ్మతల్లి

మైదుకూరు, న్యూస్‌టుడే : మైదుకూరు పాతూరులో పెద్దమ్మతల్లిని శుక్రవారం ప్రత్యేకంగా అలంకరించారు. వార్షికోత్సవంలో భాగంగా చివరిరోజు కావడంతో పట్టణంతో పాటు పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలను స్వీకరించారు. అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

24 నుంచి మఠాధిపతి పట్టాభిషేక మహోత్సవం

బ్రహ్మంగారి మఠం, న్యూస్‌టుడే: స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి మఠం 12వ మఠాధిపతిగా వీరధర్మజ వేంకటాద్రిస్వామి పట్టాభిషేక మహోత్సవ ఆహ్వాన పత్రికను శుక్రవారం మఠం మేనేజర్ ఈశ్వరయ్య ఆచారి, దత్తాత్రేయస్వామి, ప్రసాద్ ఆవిష్కరించారు. ఈ నెల 24వ తేదీ నుంచి మూడు రోజులు వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

రెవెన్యూ క్లినిక్‌లు సద్వినియోగం చేసుకోండి

దువ్వూరు, న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ వై.సంజీవరెడ్డి తెలిపారు. దువ్వూరు తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే కార్యక్రమంలో మండల స్థాయి అధికారులందరూ పాల్గొంటారని వివరించారు.

కొండాపురం: స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఈ నెల 9న రెవెన్యూ క్లినిక్ నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గుర్రప్ప తెలిపారు. ఇందుకు ఆర్డీవో సాయిశ్రీ హాజరవుతారని వివరించారు.

సమస్యలు అనేకం.. చూపాలి పరిష్కారం

ప్రొద్దుటూరు, న్యూస్‌టుడే: పసిడిపురిగా పేరొందిన ప్రొద్దుటూరు పురపాలక సంఘానికి వందేళ్ల చరిత్ర ఉంది. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో మురుగు కాలువలు, తాగునీటి పైపులైన్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. దోపిడీ మీద ఉన్న శ్రద్ధ ప్రజలకు కనీస వసతులను కల్పించడంతో పాలకులు దృష్టి సారించలేదనే ఆరోపణలున్నాయి. ప్రస్తుత వార్షిక బడ్జెట్ రూ.100 కోట్లుగా ఉంది. 41 పురపాలక వార్డులు, 40 వేల కుటుంబాలు, సుమారు 3 లక్షల జనాభా ఉంది.

మడూరు కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు

● మురుగు పారుదల, పాత తాగునీటి పైపులైను సమస్యలను అధిగమించేందుకు గత వైకాపా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించింది. కొత్త పైపులైను ఏర్పాటుకు రూ.119 కోట్లు, మురుగు కాలువల ఆధునికీకరణకు రూ.163 కోట్లు కేటాయించి గత సీఎం శంకుస్థాపన చేశారు. అయిదేళ్ల పాటు ఒక్క ఇటుక కూడా వేయక కాలయాపన చేయడంతో పనులు రద్దయ్యాయి. ఈ పనుల మంజూరుకు ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి అధ్యక్షతన ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామని పురపాలక అధికారులు చెబుతున్నారు.

● పట్టణంలో ప్రధానంగా 5 మురుగు కాలువలున్నాయి. ఇవి ఎగుడు దిగుడుగా ఉన్నాయి. వీటిలో ప్లాస్టిక్ వస్తువులు, వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారడం లేదు. దోమలు, దుర్వాసనతో వ్యాధులు వస్తుండటంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

● పట్టణంలో 60 ఏళ్ల నాటి భూగర్భ తాగునీటి పైపులైను తుప్పుపట్టింది. దీంతో లీకేజీలతో మురుగు పైపుల్లోకి చేరి తాగునీరు కలుషితమవుతోంది. రూ.కోట్లు పన్నుల రూపంలో చెల్లిస్తున్నా వసతులు కల్పించ లేదని పుర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్

ఎర్రగుంట్ల, న్యూస్‌టుడే: తమ సమస్యలను పరిష్కరించాలని రాయలసీమ థర్మల్ పవర్ ప్రాజెక్టు భూ నిర్వాసితుల హక్కుల పరిరక్షణ ఐక్య వేదిక నాయకులు డిమాండ్ చేశారు. డాక్టర్ ఎంవీఆర్ ఆర్టీపీపీ ఆరో యూనిట్ వద్ద శుక్రవారం ఐక్యవేదిక ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. భూనిర్వాసితులకు ఇచ్చిన హామీ ప్రకారం శాశ్వత ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు.

దాతల దాతృత్వం అభినందనీయం

దాతలను సన్మానిస్తున్న ఎంఈవో నరహరిశర్మ, ఉపాధ్యాయులు

మైదుకూరు, న్యూస్‌టుడే : మండల పరిధిలోని నంద్యాలంపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో రూ.21 లక్షలతో దాతలు సమావేశ మందిరాన్ని నిర్మించడం అభినందనీయమని ఎంఈవో నరహరిశర్మ పేర్కొన్నారు. ఈ మేరకు సభాభవనాన్ని శుక్రవారం ఎంఈవో ప్రారంభించారు. వరదాయపల్లెకు చెందిన దాతలు జి.నరేంద్ర కుమార్‌రెడ్డి, రవీంద్ర కుమార్‌రెడ్డి, రాజేంద్ర కుమార్‌రెడ్డిలను ఎంఈవో ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

పాఠశాలల అభివృద్ధికి కృషి

కొండాపురం(ముద్దనూరు), న్యూస్‌టుడే: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులకు విద్యాంజలి కార్యక్రమంపై ఎంఈవోలు అన్నయ్య, నాగేశ్వరనాయక్ శిక్షణా కార్యక్రమాన్ని ముద్దనూరులోని జడ్పీ బాలుర పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. దాతలు, పూర్వ విద్యార్థులు, పారిశ్రామిక వేత్తలు, స్వచ్ఛంద సమాజ సేవకుల భాగస్వామ్యంతో పాఠశాలలను అభివృద్ధి చేయడమే దీని ప్రధాన ఉద్దేశమన్నారు.

బ్యాక్‌లాగ్ అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: స్థానిక మహాత్మా జ్యోతిబా పులే బాలుర గురుకుల పాఠశాలలో 5 నుంచి 8వ తరగతి వరకు బ్యాక్‌లాగ్ అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సునీత శుక్రవారం పేర్కొన్నారు. 2026-27 విద్యా సంవత్సరానికి మార్చి 4వ తేదీలోగా దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాలని కోరారు.

సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి

మైదుకూరు, న్యూస్‌టుడే : జిల్లాలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల పనులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి రైతాంగానికి సాగునీరందించాలని రైతు సేవా సమితి జిల్లా అధ్యక్షుడు ఏవీ రమణ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మైదుకూరులో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని ప్రాజెక్టుల అభివృద్ధికి చేయూతనందించాలని కోరారు. నాయకులు రామ్మోహన్, రామచంద్రారెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

బ్రహ్మంగారిమఠం: స్థానిక కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 120 మంది పదో తరగతి, కళాశాల విద్యార్థులకు శుక్రవారం వివేకానంద ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యుడు రామకృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రత ముఖ్యం

దువ్వూరు: ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని వ్యాధుల నివారణకు కృషి చేయాలని ఆరోగ్య సహాయాధికారి జనార్దన్‌రావు పిలుపునిచ్చారు. దువ్వూరు మండలం మనేరాంపల్లె గ్రామంలో శుక్రవారం ఫీవర్ సర్వే నిర్వహించారు. దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు. వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు సూచించారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే ఫలితాలు

చాపాడు, న్యూస్‌టుడే: పదోతరగతి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రత్యేకాధికారిణి దేవి పద్మలత కోరారు. అయ్యవారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలను ఆమె పరిశీలించారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా సమయం కేటాయించుకుని ఆరోగ్యంపై శ్రద్ధ ఉంచి చదువుకోవాలన్నారు. విద్యార్థుల పురోగతిపై హెచ్‌ఎంతో ఆరా తీశారు.













(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

గజ వాహనంపై శ్రీరంగడు

గజవాహనంపై శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగడు

పులివెందుల, న్యూస్‌టుడే: పులివెందులలోని శ్రీరంగనాథ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు శుక్రవారం గజవాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా శ్రీదేవి, భూదేవి సమేత శ్రీరంగనాథస్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. అనంతరం ప్రధాన వీధుల్లో మంగళవాయిద్యాల నడుమ స్వామి వారిని ఊరేగించారు. స్వామి వారికి శనివారం రథోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో రమణ, ఛైర్మన్ సుధీకర్‌రెడ్డిలు తెలిపారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు చేరుకోవాలి

అలరించిన విద్యార్థినుల నృత్యం

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఇంటర్మీడియట్ ఆర్ఐవో వెంకటేశ్వర్లు ఆకాంక్షించారు. స్థానిక ఆదిత్య కళ్యాణ మండపంలో శుక్రవారం శ్రీవివేకానంద బాలికల జూనియర్ కళాశాల ఫేర్‌వెల్ డే సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఈ దశ ఎంతో కీలకమైందన్నారు. ఇక్కడ తీసుకునే నిర్ణయాలు వారి ఉజ్వల భవిష్యత్తును నిర్ణయిస్తాయన్నారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కళాశాల కరస్పాండెంట్ డీఎస్ఆర్ మనోహర్‌రెడ్డి, డైరెక్టర్స్ డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, ప్రిన్సిపల్ కాంచర్ పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..
కడప: 8008573428, 8074174832
పులివెందుల: 8008573466
కమలాపురం: 8008573475

?: రాత్రి వేళ కడప ఆర్టీసీ బస్టాండ్ నుంచి సుబ్రహ్మణ్యం సర్కిల్ వరకు పశువులు రోడ్లపై సంచరిస్తున్నాయి. దీంతో ప్రమాదాలు జరిగే వీలుంది. - శ్రీనివాసులురెడ్డి, హౌసింగ్ బోర్డు కాలనీ, కడప

✓: రహదారులపై పశువులు సంచారం లేకుండా చర్యలు తీసుకుంటాం. పశు సంరక్షణశాలకు తరలించేలా చూస్తాం. - రాకేష్, అదనపు కమిషనర్, నగరపాలక సంస్థ కడప

సూపర్‌స్పెషాలిటీలో దాహం కేకలు!

• కడప వాసులకు తప్పని తిప్పలు

కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి, న్యూస్‌టుడే : కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆవరణంలో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో తాగునీటి వసతిలేదు. దాహం తీర్చుకునేందుకు రోగులు, వారి సహాయకులు పడరానిపాట్లు పడుతున్నారు. రూ.కోట్లు వెచ్చించి నిర్మించిన సూపర్‌స్పెషాలిటీలో ఆర్వో ప్లాంటు ఏర్పాటు చేయకపోవడం విచారకరం.

సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐపీ విభాగంలో వైద్యం పొందుతున్న రోగులు

రాత్రి వేళ వెళ్లలేక..

రోజూ సూపర్‌స్పెషాలిటీకి ఓపీ రోగులు 130 మంది, 80 మంది ఐపీ రోగులు చికిత్స పొందుతున్నారు. వారితోపాటు సహాయకులూ ఉంటున్నారు. చికిత్స కోసం వచ్చేవారికి.. చికిత్స పొందుతున్న వారు తాగునీటి కోసం అర కిలో మీటరు దూరాన ఉన్న ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్వో ప్లాంటు వద్దకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. వృద్ధులు, వికలాంగులు అంత దూరం వెళ్లి నీళ్లు తీసుకొచ్చుకునేందుకు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. ఇక రాత్రి వేళ చీకటిగా ఉండటంతో మహిళలు ఒంటరిగా వెళ్లేందుకు జంకుతున్నారు.

రాత్రి వేళ నీటి కోసం వెళ్లలేక ఐపీ వద్ద కూర్చుని ఉన్న రోగుల బంధువులు

దయనీయ పరిస్థితి..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఆర్వో ప్లాంటులో రోగులకు సరిపడా నీరు ఉండట్లేదు. అప్పుడు సర్వజన ఆసుపత్రి ప్రధాన గేటు ముందున్న దుకాణాల్లో నీళ్ల సీసా కొని దాహం తీర్చుకోవాల్సి వస్తోందని రోగులు పేర్కొంటున్నారు. రోగుల అవసరాన్ని దృష్టిలో ఉంచుకుని అధిక ధరకు నీళ్ల సీసాలు విక్రయిస్తూ దుకాణాదారులు సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి వేళ అక్కడికి వెళ్లాలన్నా చీకటిగా ఉంటోందని రోగుల సహాయకులు వాపోతున్నారు. రాత్రి వేళ అంత దూరం వెళ్లి నీరు తెచ్చుకోలేక కొందరు రోగులు మరుగుదొడ్లలోని కుళాయి నీటిని తాగి దాహం తీర్చుకుంటున్నారని ఆసుపత్రి సిబ్బంది చెబుతున్నారు. మరి కొందరు ఆ నీరు తాగలేక దాహంతో అలమటిస్తున్నారు. ఇప్పటికైనా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అధికారులు రోగులకు తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని రోగులు కోరుతున్నారు.

ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ ఏమన్నారంటే..

తాగునీటి కోసం రోగులు పడుతున్న ఇబ్బందులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ సునీల్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా తాగునీటి వసతి లేని విషయాన్ని కడప జీజీహెచ్ సూపరింటెండెంట్, వైద్య కళాశాల ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఆర్వో ప్లాంటు ఏర్పాటుకు వారు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. రోగులు పడుతున్న ఇబ్బందులు మరోసారి వారి దృష్టికి తీసుకెళ్తామన్నారు.

తెదేపా నేతలకు అమరావతిలో శిక్షణ

అరవిందనగర్(కడప), న్యూస్‌టుడే: తెదేపాకు చెందిన జిల్లాలోని బూత్ కన్వీనర్లకు అమరావతిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో శిక్షణ శిబిరం శుక్రవారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డితో పాటు ఆప్కాబ్ ఛైర్మన్ యాటగిరి రాంప్రసాద్, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ మల్లేష్ తదితరులు శిక్షణ శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ట్రైనర్లు పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించాల్సిన అంశాలపై వారికి అవగాహన కల్పించారు.

ఎన్‌సీసీతో నాయకత్వ లక్షణాలు

శిక్షణ తీసుకుంటున్న ఎన్‌సీసీ క్యాడెట్లు

కడప విద్య, న్యూస్‌టుడే: ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని కడప కోటిరెడ్డి మహిళా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో శుక్రవారం తిరుపతి-5 ఆంధ్ర ఎన్‌సీసీ బెటాలియన్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ క్యాడెట్లకి రెండు శిక్షణ తరగతులు నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ సీటీవో హిమకుమారి, అధ్యాపకులు, ఎన్‌సీసీ క్యాడెట్లు పాల్గొన్నారు.

విద్యాంజలి 2.0 పాఠశాలలకు వరం

మాట్లాడుతున్న ఎంఈవో రమాదేవి

చింతకొమ్మదిన్నె, వీఎన్‌పల్లి, న్యూస్‌టుడే: కేంద్రం అమల్లోకి తెచ్చిన విద్యాంజలి 2.0 ప్రభుత్వ పాఠశాలలకు వరమని ఎంఈవోలు వెంకటసుబ్బయ్య, రమాదేవిలు అన్నారు. సీకేదిన్నె జడ్పీ హైస్కూల్లో శుక్రవారం ఆయా హెచ్ఎంలకు 2.0పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలు, సమాజం మధ్య అనుసంధానం పెంచడం ద్వారా విద్య యొక్క నాణ్యతను పెంచవచ్చన్నారు. వీఎన్‌పల్లి మండలం గంగిరెడ్డిపల్లె ఉన్నత పాఠశాలలో ఎంఈవో-2 అనిత విద్యాంజలి-2ను ప్రారంభించి మాట్లాడారు. పాఠశాలలను దాతల సహకారంతో అభివృద్ధి చేసుకోవాలన్నారు.

ద్విచక్రవాహనాలు ఢీ.. ఇద్దరికి గాయాలు

తొండూరు, న్యూస్‌టుడే: రెండు ద్విచక్రవాహనాలు పరస్పరం ఢీకొనడంతో ఇద్దరు వ్యక్తులు గాయపడిన ఘటన మండలంలోని బూచుపల్లె వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. సింహాద్రిపురం మండలంలోని వ్యవసాయ సిబ్బందిగా పనిచేస్తున్న రవికుమార్, ఐవీ రమణ విధులు ముగించుకుని తొండూరుకు ఒకే వాహనంపై బయలుదేరారు. ఇదే సమయంలో బూచుపల్లెకు చెందిన గణేష్ అతివేగంగా ఎదురుగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రమణ, గణేష్‌లను స్థానికులు ఆసుపత్రికి తరలించారు.

తిరుమల పవిత్రతను దెబ్బతీస్తున్న కూటమి నేతలు

చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: మాజీ సీఎం వైఎస్ జగన్‌ను రాజకీయంగా దెబ్బ తీయడం కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని మాజీ ఎంపీ తులసిరెడ్డి చెప్పారు. వేంపల్లెలో శుక్రవారం ఆయన మాట్లాడారు. దేశంలో అత్యున్నత న్యాయస్థానమైన సుప్రీంకోర్టు ఏర్పాటు చేసిన సిట్, ఏసీబీ నివేదికలో తితిదేకి సరఫరా చేసిన నెయ్యిలో జంతువుల కొవ్వు ఉందని నిర్ధారణ కాలేదన్నారు. అయినా పదేపదే జంతువుల కొవ్వు లడ్డూలో కలిసిందని కూటమి నేతలు చెప్పడం శోచనీయం అని అన్నారు.

యోగా సాధనతో మానసిక ప్రశాంతత

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: యోగా సాధనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని పోలీస్ పిరమిడ్ ధ్యాన కేంద్రం అధ్యక్షుడు జీవీ రెడ్డి అన్నారు. కడప శివారులోని పోలీసు శిక్షణ కేంద్రంలో శిక్షణ పొందుతున్న కానిస్టేబుళ్లతో శుక్రవారం ఆయన యోగా సాధన చేయించారు. యోగాతో కలిగే ప్రయోజనాలను వివరించారు. నేటి పోటీ ప్రపంచంలో యోగా, ధ్యానం అత్యవసరమన్నారు. వ్యాధి నిరోధక శక్తి పెంచుకోవాలన్నా, ఏదైనా రోగాన్ని నయం చేయాలన్నా యోగా అవసరమన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ టైటాస్, సంజీవి, మురళీ, ప్రసాద్ ఉన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి

అవగాహన కల్పిస్తున్న సీఐ దస్తగిరి

కమలాపురం, న్యూస్‌టుడే: వాహనదారులంతా రోడ్డు నిబంధనలు పాటించి ప్రమాదాలను నివారించాలని సీఐ దస్తగిరి అన్నారు. స్థానిక క్రాస్ రోడ్డులో శుక్రవారం ఆయన ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మద్యం తాగి వాహనాలు నడిపితే లైసెన్స్ రద్దు చేస్తామన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని.. ఏదైనా జరిగితే తల్లిదండ్రులదే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. కార్యక్రమంలో పోలీసులు, ప్రజలు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న లేగ దూడల ప్రదర్శన

లేగ దూడల ప్రదర్శనను ప్రారంభిస్తున్న ఈవో, డీఎల్‌డీఏ డాక్టర్ తిమ్మారెడ్డి

చక్రాయపేట (వేంపల్లె), న్యూస్‌టుడే: మేలు జాతి లేగ దూడల పెంపకంపై పశుపోషకులు మరింత ఆసక్తి చూపాలని పశుసంవర్ధక ఈవో, డీఎల్‌డీఏ డాక్టర్ తిమ్మారెడ్డి పేర్కొన్నారు. వేంపల్లె మండలంలోని చింతలమడుగులో శుక్రవారం ఆయన లేగ దూడల ప్రదర్శనను ప్రారంభించారు. పశుసంరక్షణలో మెరుగైన యాజమాన్య పద్ధతులు అనుసరించాలని కోరారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ ఏడీ రవీంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్లు సాదిక్‌బాష, ఓబల్‌రెడ్డి పాల్గొన్నారు.

పీపీపీ విధానంతో ప్రభుత్వ ఆస్తులకు ఎసరు

నినాదాలు చేస్తున్న సీపీఎం నాయకులు

మారుతీనగర్: నగరంలో వందల కోట్లు విలువ చేసే ప్రభుత్వ ఆస్తులను పీపీపీ విధానంతో ప్రైవేట్ వ్యక్తులకు ఇవ్వడం తగదని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర, సీపీఎం నగర కార్యదర్శి వర్గ సభ్యులు రామ్మోహన్ అన్నారు. స్థానిక కళాక్షేత్రాన్ని వారు శుక్రవారం పరిశీలించి నిరసనలు తెలిపారు. ఈ నెల 10న జరగనున్న నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశంలో నగరపాలక సంస్థకు చెందిన వైఎస్సార్ ఆడిటోరియం, నేక్‌నాం కళాక్షేత్రం, అంబేడ్కర్ భవన్, పాతమున్సిపల్ కార్యాలయాలను పీపీపీ విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రతిపాదించారన్నారు. ఈ విధానం అమలు చేస్తే పెద్దెత్తున నిరసనలు చేపడతామని చెప్పారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాదుల్లా, మద్దిలేటి, సుబ్బరాయుడు, సునీల్ పాల్గొన్నారు.

అరవిందనగర్ (కడప): నగరంలోని విలువైన ప్రభుత్వ స్థలాలను విక్రయానికి పెట్టడం దుర్మార్గమని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు సగిలి గుర్రప్ప ఆరోపించారు. కడపలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

పేదలకు ఆపన్నహస్తంలా సీఎం సహాయ నిధి

లబ్ధిదారులతో జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి

పులివెందుల, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యప్రమాణాలు మెరుగుపడ్డాయని పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డి అన్నారు. పులివెందులలోని తెదేపా కార్యాలయంలో మంజూరైన సహాయ నిధి చెక్కులను శుక్రవారం ఆమె లబ్ధిదారులకు అందజేశారు. ఎన్టీఆర్ వైద్య సేవకిందకి రాని అనారోగ్య సమస్యలకు సీయం సహాయ నిధి ద్వారా లబ్ధి పొందవచ్చునన్నారు. 56 మంది లబ్ధిదారులకు గాను దాదాపు రూ.33 లక్షల విలువగల చెక్కులను అందించామన్నారు.

హానికరమైన వ్యర్థాలను నివారించండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: పర్యావరణానికి హానికరమైన వ్యర్థాలను నివారించాలని కలెక్టర్ శ్రీధర్ సిబ్బందిని ఆదేశించారు. కడప కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘన, ద్రవ వ్యర్థాలపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పట్టణాల్లో ఎప్పటికప్పుడు ఉత్పన్నమయ్యే వ్యర్థాలను డంపింగ్‌యార్డులకు తరలించడం వంటి ప్రక్రియలపై ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోజ్‌రెడ్డి, పబ్లిక్‌హెల్త్ ఈఈ సతీష్, పీసీబీ ఏఈ అనిల్‌కుమార్, ప్రొఫెసర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఎంబీయూ గుర్తింపు రద్దు కోరుతూ నిరసన

కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థి సంఘాల నేతలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అధిక ఫీజుల పే విద్యార్థులను వేధిస్తున్న మోహన్‌బాబు విశ్వవిద్యాలయం (ఎంబీయూ) గుర్తింపును తక్షణమే రద్దు చేయాలని కోరుతూ పలు విద్యార్థి సంఘాలు శుక్రవారం కడప కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేశాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. విద్యార్థి సంఘాల నేతలను అపహరించి దాడి చేయడం దుర్మార్గమన్నారు. అక్కడ జరుగుతున్న అక్రమాలపై ఉన్నత విద్యామండలి అధికారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలన్నారు.

మంత్రి లోకేశ్‌కు వినతి

సిద్దవటం, న్యూస్‌టుడే : సిద్దవటం మండలంలోని మాచుపల్లె - ఖాదర్‌బంగ్లా పెన్నానదిపై వంతెన నిర్మాణానికి కృషి చేయాలని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్‌ను కోరినట్లు సిద్దవటం మండలానికి చెందిన దూదేకుల వెల్ఫేర్, ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ వీరభద్రుడు, తెదేపా నాయకులు మోహన్‌రెడ్డి, దశరథరామనాయుడు, శంకర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మంగళగిరిలోని తెదేపా కార్యాలయంలో నారా లోకేశ్, ఎమ్మెల్సీ రాంగోపాల్‌రెడ్డిని కలిసి వినతి పత్రాలు అందజేసినట్లు వారు తెలిపారు. వంతెన నిర్మాణానికి దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు 1988లో కోసం శంకుస్థాపన చేశారని, అది నేటికీ నిర్మాణానికి నోచుకోలేదన్నారు. వంతెన నిర్మిస్తామని గతంలో చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్‌తో పాటు తమరు హామీ ఇచ్చారని నారా లోకేశ్‌కు గుర్తుచేసినట్లు వారు తెలిపారు.

నాయకత్వ లక్షణాలు మెరుగు పరుచుకోవాలి

సిద్దవటం, న్యూస్‌టుడే : నాయకత్వ నైపుణ్యాలు పెంపొందించుకుని స్వయం సహాయక సంఘాలు, సమాఖ్యలను బలోపేతం చేయాలని వెలుగు కార్యాలయ మండల అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజరు సుజాత సూచించారు. శుక్రవారం సిద్దవటంలోని వెలుగు కార్యాలయంలో గ్రామ సంఘాలు, మండల సమాఖ్య ప్రతినిధులకు విజన్ బిల్డింగ్-3పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ సంఘాల విజన్, లక్ష్యాల రూపకల్పన, నాయకత్వ లక్షణాలను మెరుగు పరుచుకోవాలన్నారు. బాధ్యతాయుతంగా సమన్వయంతో పనిచేసి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె అన్నారు. సీసీలు, మండల సమాఖ్య నాయకులు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

విద్యుత్తు తీగలా.. మృత్యు పాశాలా!

కొండాయపల్లిలో ఓ ఇంటి గోడను తగులుతూ స్తంభం..

విద్యుత్తు తీగలు తగిలి ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్న కొందరిలో మార్పురావడం లేదు. నగరంలోని కొండాయపల్లిలో కొందరు ప్రమాదకరంగా విద్యుత్తు స్తంభాలను ఇళ్లకు ఆనుకుని ఉండేలా నిర్మించారు. ఇంటి బాల్కనీలకు వెళ్లేప్పుడు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. విద్యుత్తు సిబ్బంది స్పందించి ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే చర్యలు చేపట్టాల్సి ఉంది. **-ఈనాడు,కడప.**


అక్కాయపల్లిలో ప్రమాదకరంగా

చేనేత గర్జన జయప్రదానికి విజ్ఞప్తి

సిద్దవటం, న్యూస్‌టుడే : చేనేతల న్యాయపరమైన డిమాండ్ల సాధనకు ఈ నెల 22న చేపట్టిన చలో మంగళగిరి చేనేత గర్జన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన చేనేత సంఘాల నాయకులు శ్రీరాందాసు వెంకట్, అవ్వారు రవిశంకర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మాధవరం-1లో వారు విలేకరులతో మాట్లాడారు. చేనేత గర్జనకు జిల్లాలోని అన్ని చేనేత సంఘాల ప్రతినిధులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రాష్ట్ర కార్యదర్శి నియామకం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే : ముస్లిం మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా పోరుమామిళ్లకు చెందిన షకీలా బేగం నియమితులయ్యారు. విజయవాడలో జరిగిన రాష్ట్ర అధ్యక్షుడు నియామక పత్రాన్ని ఆమెకు అందజేశారు.

వైకాపా సన్నాహక సమావేశం

బిల్టప్ (కడప) న్యూస్‌టుడే: ఈ నెల 10వ తేదీన జరగనున్న నగరపాలక సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో వైకాపా కార్పొరేటర్లతో కడపలో శుక్రవారం సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. అజెండాలోని ముఖ్య అంశాలపై చర్చించారు. బడ్జెట్ సమావేశాన్ని సైతం అదే రోజు నిర్వహిస్తే బడ్జెట్ పద్దుల గురించి ప్రస్తావించడం కష్టతరమవుతుందని పలువురు కార్పొరేటర్లు అన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ సురేష్‌బాబు, వైకాపా కడప ఇన్‌ఛార్జి అంజాద్‌బాషా పాల్గొన్నారు.

రైతుబజారులో కూరగాయల ధరలు

కడప వ్యవసాయం, న్యూస్‌టుడే: రైతుబజారులో కూరగాయల ధరలు కిలో (నిన్నటివి) ఇలా.. బంగాళదుంప-35, క్యాబేజి-30, క్యారెట్-40, బీన్స్-50, బీట్‌రూట్-35, కీర-40, దోస-40, దొండకాయలు-45, ముల్లంగి-30, అల్లం-80, కాలీఫ్లవర్-25, క్యాప్సికం-60, టమాట-12, మిరపకాయలు 35, వంకాయలు-20, బెండకాయలు-40, బీర-40, కాకర-40, మటిక్కాయ-40, చిక్కుడు-30, అలసందకాయలు-30, అనపకాయలు-40, ఉల్లిపాయలు-25.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

చెత్తను శుభ్రం చేసిన ప్రాంతంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, అధ్యాపకులు

కమలాపురం, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని నగర పంచాయతీ కమిషనర్ ప్రహ్లాద్ అన్నారు. స్థానిక సీఎస్ఎస్ఆర్ అండ్ ఎస్ఆర్ఆర్ఎం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో శుక్రవారం స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 2014లో ప్రధాని మోదీ ప్రారంభించిన స్వచ్ఛభారత్ ఉద్యమం రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతుందన్నారు. పరిశుభ్రమైన భారత్‌ను సాధించడమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ పల్లా కృష్ణ, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

భూ సమస్యలు పరిష్కరించండి

తాగునీటి బోరు ప్రారంభిస్తున్న ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి

చక్రాయపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కోరారు. మండలంలోని గొంది, కాట్టగంటివారిపల్లెలో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు సమస్యలు రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. అనంతరం కాట్లగంటివారిపల్లెలో తాగునీటి బోరును ఆయన ప్రారంభించారు.

CHANGE OF NAME
I, PERUGULU NAGA LAXMI, (D/o POTHURAJU VENKATARAMANA), holder of Indian Passport No. X0993746, having permanent address Door No.229, Nagireddypalli, Chinthakomma Dinne, Y.S.R. Kadapa District, Andhra Pradesh - 516003, India. Here by declare that henceforth my name will be read as GOPISETTY NAGA LAXMI for all future purposes.

డివైడర్లపై పచ్చదనమేదీ!

• కొరవడిన అధికారుల పర్యవేక్షణ

కడప శివారులోని డివైడర్‌పై దుస్థితి

కడప చిన్నచౌకు, సీకే దిన్నె, న్యూస్‌టుడే: కడప నగరంతో పాటు శివారు ప్రాంతాల్లోని డివైడర్లపై పచ్చదనం కనుమరుగైంది. నగరాన్ని సుందరంగా ఉంచాలనే లక్ష్యంతో కొన్నేళ్ల కిందట డివైడర్ల మధ్య మొక్కలు నాటారు. సాధారణంగా వాటి మధ్యనున్న మొక్కలకు తరచూ నీరందించాల్సి ఉంది. అయితే వాటి నిర్వహణ సరిగ్గా లేక అవి ఎండిపోవడంతో డివైడర్లు చూసేందుకు కళావిహీనంగా ఉన్నాయి. బుగ్గవంక వంతెనలపై ఉంచిన పూలకుండీల్లో మొక్కలు లేక దిష్టిబొమ్మలా మారాయి. అప్సర కూడలి నుంచి వై.కూడలి వరకు రోడ్డుకిరువైపులా ఒక్క మొక్క కూడా లేదు. రానున్న వేసవిలో చెట్టు నీడ కూడా కరవవుతోంది.

ఇదీ పరిస్థితి..

● కడప నగరంలో కొన్ని డివైడర్ల మధ్యలో వేసిన మొక్కల ఎదుగుదల అంతంత మాత్రంగానే ఉంది. ప్రభుత్వం రూ.లక్షలు పోసి మొక్కలు నాటినా.. వాటికి నిత్యం నీరందించక పోవడంతో అవి ఎండిపోతున్నాయి.

● కడప శివారులోని జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్లపై మొక్కలు ఎండిపోవడంతో పచ్చదనం కనిపించకుండా పోయింది. కేఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాల నుంచి వైవీయూకు వెళ్లే దారిలో జాతీయ రహదారి మధ్యలో ఉన్న డివైడర్‌పై గతంలో పూల మొక్కలు ఉండేవి. ప్రస్తుతం అవి ఎండిపోవడంతో పాటు కొందరు ఆకతాయిలు మొక్కలకు నిప్పు పెట్టారు. దీంతో డివైడర్లపై పచ్చదనం ప్రశ్నార్థకంగా మారింది.

● డివైడర్లపై మొక్కలు లేకపోవడంతో వాటిపై చెత్తాచెదారం చేరింది. అంబేడ్కర్ కూడలి నుంచి కోటిరెడ్డి కూడలి వరకు రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్లపై అక్కడక్కడ మొక్కలు లేవు. కొన్ని చోట్ల డివైడర్లపై నాటిన మొక్కలను పశువులు తినేస్తున్నాయి. దీంతో ఆహ్లాదమనేది కరవైంది. జాతీయ రహదారి పక్కనే నగరంలోని చెత్తాచెదారాన్ని తీసుకొచ్చి పడేస్తున్నారు. దీంతో రహదారి పక్కన అపరిశుభ్రత వాతావరణం ఏర్పడింది. అధికారులు స్పందించి డివైడర్లపై పచ్చదనం ఉండేలా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu